ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE.

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★

Regd. No. H/VJ-36

68 సం॥ గా
దేశఖ్యాతిగాంచిన బాలసింహ వైద్యము
పాలామిశ్ర్పీ, వసేదామిశ్ర్పీ, రజితము, కుంకుమపువ్వు, పు అనేక వస్తు సముదాయము. అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, వటుత్వము, వికృతి బలము కలిగించుటలో అత్యుత్తమమైనది 220 గ్రా డబ్బా రు 5.50 పోస్టేజి అదనము.
పి.శి.ఏ. అండ్ కో., పెరిదేపి, ప్రకాశంజిల్లా
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము విజ్ఞప్తిలు యివ్వబడును

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 59 విజయవాడ 2-3-1974 శనివారం 6 పేజీలు 20 పైసలు

సంపూర్ణ ఆరోగ్యం పొందండి

నరముల బలహీనతకు టక్కు ము మునకు శీఘ్రస్ఖలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
డా. రాయ్
సుఖరోగముల నివారణ నిపుణులు.
అలంకార్ టాకీసు ఎదుట,
గాంధినగరం, విజయవాడ—3.
సంప్రదించు వేళలు. ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు.

ఉత్తరప్రదేశ్‌లో వచ్చేవారంలోనే నూతన మంత్రివర్గం ఏర్పాటుకు సన్నాహాలు

1962 తరువాత కాంగ్రెస్‌కు తొలిసారిగా పూర్తి మెజారిటీ: గవర్నర్‌తో శ్రీ బహుగుణ సమావేశం

చలే-చత్తే

తదనవు చుయరు సేకరణ కోసం ఆయన వేస్తున్న పథకం అవస్యం పరిశీలించదగింది మొదట్లో ఆయన్ని వశీకరణ చేసుకొన్నాడు ఇప్పుడు "బుద్ధి శుద్ధి కార్యక్రమం ప్రారంభించాడు.

లక్నో, మార్చి 1;

దేశం అంతటినీ ఆకర్షించిన ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో నేడు వోట్ల లెక్కింపు తుదిరోజున కాంగ్రెసుకు తక్కిన అన్ని పార్టీలకంటే అత్యధిక స్థానాలు లభించినట్లు స్పష్టం కావడంతో నూతన మంత్రివర్గం ఏర్పాటుకై అప్పుడే రాజకీయ సంచలనం తీవ్రస్థాయిలో మొదలైంది. మొత్తం 425 స్థానాలుగల యు. పి. అసెంబ్లీకి 1962 అనంతరం కాంగ్రెసుకు ఇంత మెజారిటీ లభించడం ఇదే మొదటిపర్యాయం కూడా.

నేటి మధ్యాహ్నం వరకు, ప్రకటించిన 403 స్థానాల ఫలితాలలకుకాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ లభించేందుకు 213వ స్థానం ఫలితాలు ప్రకటించ గానే ముఖ్యమంత్రి శ్రీ హెచ్ ఎన్ బహుగుణ తన రాజీనామాను గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్‌కు అంద చేయడానికి రాజభవన్‌కు బయల్దేరివెళ్ళారు.

గవర్నర్ శ్రీ ఖాన్, శ్రీ బహుగుణ రాజీనామాను ఆమోదిస్తూ, నూతన ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు అధికారంలో కొనసాగవలసిందిగా శ్రీ బహుగుణను కోరారు.

కాంగ్రెస్ కొత్త లెజిస్లేచర్‌పార్టీ, నాయకుణ్ణి ఎన్నుకోడానికై ఆదివారం సమావేశం కావచ్చు కొత్త ప్రభుత్వం కూడా వెనువెంటనే ఏర్పాటు కావచ్చు.

కాంగ్రెస్‌కు పూర్తి మెజారిటీ రావడానికి కారణమైన 213వ స్థానం 'బ' నియోజకవర్గం ఈ నియోజకవర్గం నుంచి శ్రీమతి శ్యామాదేవి ఎన్నికయ్యారు. చివరిక్షణంవరకు కాంగ్రెస్‌కు మంత్రివర్గం ఏర్పాటుచేసే మెజారిటీ లభిస్తుందో లేదో చెప్పలేని పరిస్థితి ఏర్పడింది

1962 ఎన్నికల అనంతరం ఇంతవరకు, యు పి లో కాంగ్రెసుకు ఎప్పుడూ పూర్తి మెజారిటీ రాలేదు. 1962లో శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ హయాంలో కాంగ్రెసుకు 249 స్థానాలు లభించాయి కాగా, 1967లో 199 మాత్రమే లభించాయి. 1969లో జరిగిన మధ్యంతర ఎన్నికలలో కాంగ్రెసుకు 211 స్థానాలు మాత్రమే వచ్చాయి

శ్రీ బహుగుణ, గవర్నర్‌కు రాజీనామా సమర్పించిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ, రాజీనామాను సమర్పించడానికిముందు తాను ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీతో సంప్రదించానని చెప్పారు

నూతన మంత్రివర్గం ఏర్పాటుపై కేంద్ర నాయకులతో చర్చలు జరపడానికై తాను రేపే ఢిల్లీకి బయలేరివెళ్ళనున్నట్లు కూడా శ్రీ బహుగుణ ప్రకటించారు.

ప్రజాస్వామ్యానికి సమాధి: చరణ్‌సింగ్ వ్యాఖ్య

ఉత్తర ప్రదేశ్ ఎన్నికలలో విజయం సాధించడానికై కాంగ్రెస్ అనుసరించిన పద్ధతులు, ప్రజాస్వామ్యాన్ని సమాధి చేశాయని భారతీయ క్రాంతిదళ్ అధ్యక్షుడు శ్రీ చరణ్‌సింగ్ వ్యాఖ్యానించారు

నేడు ఒక ప్రకటన చేస్తూ కాంగ్రెస్ చట్ట విరుద్ధంగా వ్యవహరించిందనీ, కొంతమంది ప్రభుత్వోద్యోగులు నిబంధనలను సైతం ధిక్కరించి కాంగ్రెస్‌విజయానికై కృషి చేశారని శ్రీ చరణ్‌సింగ్ అన్నారు

ఉత్తర అలహాబాద్‌లో మంత్రి గెలుపు

ఉత్తర అలహాబాద్ నియోజకవర్గంనుంచి యు పి ఆహార, సివిల్ సప్లైస్ మంత్రి డాక్టర్ రాజేంద్ర కుమారి వాజపేయి గెలుపొందారు ఆమెకు తన సమీప ప్రత్యర్థి అయిన బి కె డి అభ్యర్థి శ్రీ రామ్ఎజర్ యాదవ్ కంటె 2188 ఓట్లు ఎక్కువగా వచ్చాయి

ఇదేవిధంగా మొరాదాబాద్ (రూరల్) నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ లెజిస్లేచర్‌పార్టీ కార్యదర్శి శ్రీ రియాసత్ హుస్సేన్ ఎన్నికయ్యారు

మిగతా 2వ పేజీలో

సుంకాల హెచ్చింపువలన ధరలు పెరిగే అవకాశం లేదు'

ఆర్థిక వ్యవహారాల సలహాదారు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 1: 1974—75 బడ్జెట్‌లో ఎక్సైజు సుంకాల హెచ్చింపువలన హోల్‌సేల్ ధరలు ఏ మాత్రం పెరగబోవని కేంద్ర ప్రభుత్వ ఆర్థిక వ్యవహారాల ప్రధాన సలహాదారు శ్రీమన్‌మోహన్‌సింగ్ నేడు స్పష్టం చేశారు. ఈ సుంకాల హెచ్చింపువలన టోకు ధరల సూచికలో 0.5 శాతం పెరుగుదల ఉంటుందని అంచనా వేసినట్లు డాక్టర్ సింగ్ నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తెలియజేశారు.

గత సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలలో కూడా ఆయన ఈ విధంగానే చెప్పారని, కని ఆ తర్వాత ధరలు పెరిగినాయని, ఒక విలేఖరి అనగా, "సుంకాల హెచ్చింపు ప్రభావం ధరలపై పెద్దగా ఉండదనే తాను ఇంకా భావిస్తున్నానని శ్రీ సింగ్ అన్నారు. "కేవలం పన్నులు హెచ్చించినంత మాత్రానే ధరలు పెరగవు. ధరల పెరుగుదలకు అనేక ఇతర కారణాలు ఉంటాయి. ఈ కారణాలతో ఆర్థిక శాఖకు సంబంధంలేదు అని ఆయన వివరించారు.

వివిధ సరుకుల ధరలపై సుంకాల హెచ్చింపు ప్రభావం గురించి ప్రభుత్వం వేసిన అంచనాలను త్వరలో ప్రకటించనున్నట్లు డాక్టర్ సింగ్ తెలియజేశారు.

బడ్జెట్‌లో రు. 125 కోట్ల లోటు వలన ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణ ప్రభావం ఉండదని శ్రీ సింగ్ హామీ ఇచ్చారు.

సుంకాల హెచ్చింపు వలన, ఇతర వస్తువులన్నింటికంటె, పొగాకు, సిగరెట్, బీడీల ధరలు, సౌందర్య పోషక పదార్థాలు (కాస్మెటిక్స్) ధరలు అధికంగా పెరుగుతాయి.

హుక్కాలలో ఉపయోగించే పొగాకు ధర 12శాతం, బీడీలు, సిగరెట్ల ధరలు 6.7 శాతం. టూత్‌పేస్టుల ధరలు 6.9 శాతం నమిలే పొగాకు ధర 3శాతం, హెయిర్‌ఆయిల్ ధరలు 8.0 శాతం, దోవతుల ధరలు 33 శాతం ఇతర వస్త్రాల ధరలు 1.2 నుండి 7శాతంవరకు, పెరుగుతాయి. పోస్టు కార్డుల ధర 50 శాతం, రైల్వే చార్జీలు 6.4 శాతం పెరుగుతాయి.

ఆదాయపు పన్ను నుండి మినహాయింపు లభించే మొత్తాన్ని రు. 6 వేలకు హెచ్చించటం వలన, ప్రస్తుతం పన్నుచెల్లిస్తున్న వారిలో దాదాపు 4 లక్షల మంది ఇక ముందు ఆదాయపుపన్ను చెల్లించవలసిన పని ఉండదు.

వాంచూ కమిషన్ సిఫారసుల ననుసరించి పన్నుల ఎగవేతను అరికట్టటానికై ఆదాయంపై గరిష్ట పన్నును 97 నుండి 75 శాతానికి తగ్గించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ సింగ్ వివరించారు.

నాగాలాండ్ కొత్త అసెంబ్లీ 7న ప్రారంభం

కోహిమా, మార్చి 1 నాగాలాండ్ తృతీయ లెజిస్లేచర్ అసెంబ్లీ ప్రథమ సమావేశం ఈ నెల 4 న జరుగనున్నట్లు అధికార వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

కాంగ్రెస్‌నుంచి చిమన్‌భాయ్ పటేల్ తొలగింపు

పార్టీ ఆదేశాన్ని ధిక్కరించి శాసనసభ్యత్వానికి రాజీనామా చేసినదృష్ట్యా అధిష్ఠానవరం చర్య

న్యూఢిల్లీ, మార్చి 1: గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్‌ను నేడు కాంగ్రెసు పార్టీ సభ్యత్వం నుంచి తొలగించారు.

శ్రీ పటేల్, అధిష్ఠానవర్గం ఆదేశాన్ని పురస్కరించుకుని, లెజిస్లేచర్ పార్టీ నాయకత్వానికి కాక శాసన సభ్యత్వానికే రాజీనామా చేసిన దృష్ట్యా, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్‌శర్మ ఈ చర్య గైకొన్నారు.

కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ నేడిక్కడ ఈ విషయం ప్రకటించారు.

గుజరాత్ లెజిస్లేచర్ పార్టీ నాయకత్వం నుంచి వైదొలగవలసిందిగా పార్టీ నాయకత్వం విన్నవే శ్రీ పటేల్‌ను ఆదేశించింది.

కేంద్రన్యాయశాఖమంత్రి శ్రీహెచ్.ఆర్. గోఖలే, అధిష్ఠానవర్గం నిర్ణయాన్ని ఆయనకు తెలియచేయగానే, తాను ఈ రోజు లోగా ఒక నిర్ణయానికి రాగలనని శ్రీ పటేల్ తెలియచేశారు.

బహుశః అధిష్ఠానవర్గం వైఖరికి నిరసనగానే శ్రీ పటేల్‌శాసనసభ్యత్వానికి రాజీనామా చేసివుండవచ్చు.

గుజరాత్ శాసనసభ స్పీకరు ఆయన రాజీనామాను ఆమోదించారు. శ్రీ పటేల్ తాను అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేసిన విషయాన్ని నేడు అహ్మదాబాద్‌లో విలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు. ఈ విషయాన్ని తాను కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాళ్‌శర్మకు, కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్.ఆర్. గోఖలేకు టెలిఫోను ద్వారా తెలియచేసినట్లు కూడా శ్రీ పటేల్ ప్రకటించారు.

అధిష్ఠానవర్గం అభిమతానికి విరుద్ధంగా వ్యవహరించినందుకు, పార్టీ క్రమశిక్షణ చర్య గైకొనే వీలున్నదా అని ప్రశ్నించగా, తాను అంతరాత్మ ప్రబోధం పైన, రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో వుంచుకుని రాజీనామా చేశానని శ్రీపటేల్‌స్పష్టం చేశారు.

అంతేకాక రాష్ట్ర ప్రజల అభిమతాన్ని గౌరవించడానికి, రాష్ట్రంలో తిరిగి మామూలు ప్రశాంత పరిస్థితులు పునరుద్ధరించడానికి అసెంబ్లీని రద్దుచేయవలసి అవసరం వున్నదని తాను భావిస్తున్నట్లు కూడా ఆయన ప్రకటించారు.

మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, తాను శాసనసభ్యత్వానికి రాజీనామా చేయడం అధిష్ఠాన వర్గాన్ని ధిక్కరించడం ఎంతమాత్రం కాదని కూడా ఆయన అన్నారు.

శ్రీ పటేల్ గుజరాత్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా క్రిందటి సంవత్సరం జూలైలో ఎన్నికయ్యారు. ఈ ఏడాది జనవరి 9వ తేదీన శ్రీ పటేల్ మంత్రివర్గం రాజీనామా చేసింది

మరి 15మంది కాంగ్రెస్ శాసనసభ్యుల రాజీనామా

అహమ్మదాబాద్, మార్చి 1: మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్, మరి ఐదుగురు మాజీ మంత్రులతోబాటు మరి 15 మంది గుజరాత్ అసెంబ్లీలోని కాంగ్రెస్ సభ్యులు నేడు రాజీనామా చేశారు.

అసెంబ్లీని రద్దుచేయాలన్న వాదం ఇప్పుడు పరాకాష్ఠ నందుకున్నది.

ఈ రాజీనామాలన్నింటినీ స్పీకర్ ఆమోదించారు. వీరితో కలుపుకుని ఇంత వరకు 44మంది సభ్యుల రాజీనామాను స్పీకర్ ఆమోదించడం జరిగింది.

గవర్నర్‌కు మరొక సలహాదారు

న్యూఢిల్లీ, మార్చి 1: శ్రీ కె టి సతారావాలాను గుజరాత్ గవర్నర్‌కు మరొక సలహాదారుగా నియమించారు.

నదుల పరీవాహక ప్రాంతాల అభివృద్ధికి బృహత్పథకాలు

ఏడు కమిషన్‌లను నియమించటానికి కేంద్ర ప్రభుత్వ సంకల్పం

న్యూఢిల్లీ, మార్చి 1 ఇరిగేషన్ కమిషన్ సిఫారసుల ననుసరించి, దేశంలోని పెద్ద నదులపరీవాహక ప్రాంతాల అభివృద్ధికి సమగ్రమైన బృహత్పథకాలను తయారు చేయ గలిగేందుకై ఏడు 'నదీజలాల కమిషన్' లను నియమించడానికి కేంద్రప్రభుత్వం సంకల్పించింది. 1974-75 బడ్జెట్‌లో ఇరిగేషన్ శాఖకు సంబంధించిన ప్రతిపాదనల ద్వారా ఈ విషయం వెల్లడి అవుతున్నది.

ముందుగా ఐదవ ప్రణాళికా కాలంలో మూడు కమిషన్‌లను ప్రభుత్వం నియమిస్తుంది.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ పథకాలకు బడ్జెట్‌లో మొత్తం రు. 125.14 కోట్లు కేటాయించారు. ఈ మొత్తంలో విద్యుచ్ఛక్తిపథకాలకు రు. 93.17 కోట్లు లభిస్తుంది.

నేపాల్‌తో సహకారంతో నిర్మిస్తున్న గండకి ప్రాజెక్టు, పశ్చిమ కోసికాలువ, జల్పాపూర్ ప్రాజెక్టుల కొరకు యు పి. బీహార్ ప్రభుత్వాలకు కేంద్రం వచ్చే సంవత్సరంలో రు. 448 లక్షలు రుణాలుగా గాని, గ్రాంటుగాని మంజూరు చేస్తుంది

పశ్చిమ బెంగాల్ బడ్జెట్‌లో రు. 24 కోట్ల మేరకు కొత్త పన్నులు

కలకత్తా, మార్చి 1: 1974—75 సంవత్సరానికి పశ్చిమ బెంగాల్ బడ్జెట్‌లో మొత్తం రు 24 కోట్ల మేరకు అదనపు పన్నులు విధించారు. బడ్జెట్‌ను ఆర్థికమంత్రి శ్రీ శంకర్ ఘోష్ నేడు రాష్ట్ర శాసనసభకు సమర్పించారు.

4వ తేదీకల్లా ఒరిస్సాలో కాంగ్రెస్‌ప్రభుత్వంఏర్పాటు

నేడు లెజిస్లేచర్‌పార్టీ సమావేశం; శ్రీమతి నందినీ శతపథి ప్రకటన

భువనేశ్వర్, మార్చి 1 వచ్చే సోమవారం నాటికల్లా ఒరిస్సాలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అవుతుందని ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షురాలు శ్రీమతి నందినీ శతపథి నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు

కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని సి పి ఐ సమర్థిస్తుందని కూడాఆమె చెప్పారు

ఒరిస్సా అసెంబ్లీలో మొత్తం స్థానాలు 147 ఇప్పటికి 146 స్థానాలకు ఫలితాలు వెలువడినవి ఇంకా ఒక్క స్థానానికి మాత్రం ఫలితం ప్రకటించవలసి ఉంది కాంగ్రెస్‌కు 69 స్థానాలు, దానితో పొత్తు కుదుర్చుకున్న సి. పి. ఐ కి 7 స్థానాలు లభించాయి

తాను నేటి ఉదయం గవర్నర్ శ్రీ బి డి జెట్టిని కలుసుకుని, రాష్ట్రంలో సుస్థిర మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేసే పరిస్థితిలో తమ పార్టీ ఉన్నదని తెలిపారు

కొత్తగా ఏర్పాటు అయిన రాష్ట్ర కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశాన్ని ఇక్కడ శనివారం ఏర్పాటు చేస్తున్నాము, ఆ సమావేశంలో పార్టీ నాయకుని ఎన్నుకుంటారని శ్రీమతి శతపథి చెప్పారు

ఈ సమావేశానికి ఎ ఐ సి సి ప్రతినిధిని ఒకరిని పంపవలసినదిగా తాను ప్రధాన మంత్రి ఇందిరాగాంధిని టెలిఫోనులో అభ్యర్థించినట్లు కూడా ఆమె వెల్లడించారు

పార్టీ నాయకుని ఎన్నిక జరిగిన ఒక రోజులోగానే కొత్త మంత్రివర్గం పదవీ ప్రమాణ స్వీకారం చేస్తుందనిఆమె అన్నారు

నాయకత్వానికి మీరు పోటీ చేస్తున్నారా అని ప్రశ్నించగా అందుకు శ్రీమతి శతపథి చిరునవ్వునవ్వి, మామూలు ప్రకారమే పార్టీ తన నాయకుని ఎన్నుకుంటుందని సమాధానం చెప్పారు.

తనకై తాను స్వయంగా సొంతబలంతో పూర్తి మెజారిటి సంపాదించలేని కాంగ్రెస్ పార్టీ సుస్థిర ప్రభుత్వం ఎలా ఏర్పాటు చేయగలుగుతుందని ప్రశ్నించగా శతపథి "మేము సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పా చేస్తాము అందులో సందేహంలేదు అని స్పష్టం చేశారు

ఎన్నికల పొత్తు కుదుర్చుకున్న కాంగ్రెస్ సి. పి. ఐ. కి, మధ్యంతర ఎన్నికలలో స్పష్టమైన మెజారిటి సంపాదించుకున్నవని ఆమె అన్నారు.

అగ్రశ్రేణి సినీతారల ఆదాయపు పన్ను బకాయిలు

న్యూఢిల్లీ, మార్చి 1: 1973 డిసెంబరు 31 నాటికి ఆదాయపుపన్ను ఒకలక్ష ఉన్న అగ్రశ్రేణికి చెందిన సినీతారలు, నిర్మాతలు, నర్తకుల జాబితా ఒకటి నేడు ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె ఆర్ గణేశ్ లోక్‌సభకు సమర్పించారు ఈ జాబితాలో 56 మంది పేర్లు ఉన్నాయి

సీరిలో సునీల్‌దత్, దేవానంద్, స్వర్గీయ విశ్వాకుమారి, దిలీపుకుమార్, రాజకపూర్, ఎహిదారెహమాన్, జాయ్‌ముఖర్జీ, ఎం జి రామచంద్రన్, హేమమాలిని, ఒ పి రల్హాన్, కమల్ అమ్రోహి, జెమినీపిక్చర్సు, జూపిటర్ పిక్చర్సు మున్నగువారు ఉన్నారు

బకాయిలు రాబట్ట డానికి తగు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి చెప్పారు.

అన్ని దశలలో అవినీతి నిర్మూలనకు తీవ్ర కృషి

జిల్లా పరిపాలనను పటిష్ఠంచేయాలని కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి ఉద్బోధ

హైదరాబాద్, మార్చి 1 జిల్లా పరిపాలనలో అన్ని దశలలోను అవినీతిని నిర్మూలించవలసినదని పూర్వం బ్రిటిష్,నైజాం పరిపాలనకాలంలో ప్రజలకుగల మనస్తత్వాన్ని పోగొట్టి ప్రజల సమస్యలపట్ల అనుసరించే వైఖరిని మార్చుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు కలెక్టర్లకు సూచించారు.

ఇక్కడ జూబిలీ హాలులో ప్రారంభమైన రెండురోజుల కలెక్టర్ల సమావేశంలో ఆయన ప్రసంగించారు ఉద్యోగులు పరిపాలనలోఉన్న కలెక్టరేట్ ప్రజల తక్షణ సమస్యలపట్ల ప్రజల సమస్యలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి దీక్షతో వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి ఉద్బోధించారు

జిల్లాలలోను, పట్ణాలలోను ఎంతవరకు ప్రభుత్వ భూమి లభ్యం కాగలదో ఇంత వరకూ ఖచ్చితమైన లెక్కలు వివరాలు అందక పోవడం ఆశ్చర్యంగా ఉన్నదని ఆయన అన్నారు.

సవరించబడిన భూ పరిమితుల చట్టం రాష్ట్రపతి ఆమోదం పొంది రాజ్యాంగం 9 వ షెడ్యూలులో త్వరలోనే చేర్చబడుతుం దని తాను ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు గ్రామీణ ప్రాంతాలలో సాంఘిక ఆర్థిక విప్లవం తీసుకురావడానికి భూ సంస్కరణల పటిష్ఠ అమలు జరిగే ఉన్నదని జిల్లా స్థాయిలో ఈ విషయమై కలెక్టరు కీలకమైన పాత్ర నిర్వహించవలసి ఉంటుందని ఆయన తెలియజేశారు

మీ పరిపాలనావ్యవహారాలలో నేను జోక్యం కలిగించుకోను అధికారులు, అనధికారులు ఎవ్వరూ కూడా లేదు. సమైంతో ప్రజా సేవకై అంకితమైన ఒకే కుటుంబానికి చెందినవారము. కృత్రిమమైన వ్యత్యాసాలను మనం సృష్టించరాదు. అనధికారులు చెప్పే విషయాలను విచ్ఛిన్నం చేయడానికి అధికారులు ప్రయత్నించరాదు' అని ముఖ్యమంత్రి అన్నారు.

మంత్రులు జిల్లాలలో పర్యటిస్తున్నప్పుడు కలెక్టర్లు వారి సిబ్బంది హోదాభేదం మంత్రుల వెంటవుండే ప్రస్తుత ఆచారాన్ని

(మిగతా 2వ పేజీలో)

ప్రజాస్వామ్య వ్యవస్థ విచ్ఛిత్తికి పెద్ద కుట్ర

గుజరాత్ ఆందోళన వెనక దుష్టశక్తులు కలవని ప్రధానమంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 1: దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థనంతటినీ విచ్ఛిన్నం చేయడానికిగాను గుజరాత్ ఆందోళన వెనుక ఒక పెద్ద కుట్ర జరిగినట్లు ప్రభుత్వానికి సమాచారం అందినదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

ఆదర్శవంతమైన యువజనుల కోర్కెలను దుర్బుద్ధి, కుతంత్రాలు గల వివిధ సంస్థలు తెలివిగా, స్వప్రయోజనాల కోసం వినియోగించుకోడం జరిగినదని ఆమె అన్నారు.

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై జరిగిన చర్చకు ప్రధాన మంత్రి సమాధానం యిచ్చారు.

గుజరాత్‌లో మామూలు పరిస్థితి, శాంతి భద్రతలు తిరిగి నెలకొనేటట్లు చేయడంలో తోడ్పడవలసినదిగా గుజరాత్ ప్రజలకు, విద్యార్థులకు, ఉపాధ్యాయులకు శ్రీమతి గాంధి విజ్ఞప్తి చేశారు.

నిన్న రాజ్యసభలో చెప్పినట్లుగానే, ఇవాళ లోక్‌సభలోకూడా ప్రధానమంత్రి మామూలు పరిస్థితులు నెలకొన్న తరువాతనే గుజరాత్ అసెంబ్లీ రద్దుచేయాలన్నవిషయాన్ని గురించి ఆలోచించడం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. అంతేకాని, ఒత్తిడులకు లొంగి నిర్ణయాలు గైకొనడం జరగదని ఆమె అన్నారు.

పలువురు ఎం.ఎల్.ఏ.లను రాజీనామా చేయవలసినదిగా బెదిరించడం జరుగుతున్న ది. వారి కుటుంబాలను కూడా కొందరు బెదిరిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఒక తుది నిర్ణయం గైకొనడానికి ముందు మనం ఈ విషయాలన్నీ చర్చించవలసి వుంది. తర్వాత ఏంచేయాలన్న విషయంలో కూడా మనకు స్పష్టమైన అవగాహన వుండడం అవసరం" —అన్నారు ప్రధాన మంత్రి.

అవసరమైనంత వరకే గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన వుంటుందని కూడా ఆమె స్పష్టం చేశారు.

తక్కిన దేశమంతటా భారీయెత్తున సాగించాలనుకున్న కుట్రకు గుజరాత్ సంఘటనలు రిహార్సల్స్ మాత్రమేనని ప్రధాన మంత్రి పేర్కొన్నారు.

దేశం చుట్టూ సైనిక స్థావరాలు, ఆయుధాల సమీకరణ జరుగుతున్నదని అందువల్ల మనం నిరంతరం జాగరూకతతో మెలగవలసి వున్నదని ప్రధాన మంత్రి హెచ్చరించారు. ఉద్రిక్తతలు, ప్రమాదాలు యింకా పెచ్చు పెరుగుతూనే వున్నవని ఆమెఅన్నారు. బాంగ్లాదేశ్ స్వాతంత్ర్య పోరాట సమయంలో వలెనే ఆత్మ విశ్వాసం, కృతనిశ్చయం కలుగడానికి తోడ్పడవలసినదిగా ప్రతిపక్షాలకు ప్రధాన మంత్రి విజ్ఞప్తి చేశారు.

పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ను గుర్తించడంపట్ల హర్షం వెలిబుచ్చారు. త్వరలోనే త్రైపాక్షిక చర్చలు జరగగలవని ఈ నెలాఖరున బాంగ్లాదేశ్ ప్రధాని యిక్కడికి వస్తారని ఆమె వెల్లడించారు.

ప్రస్తుత కష్టాలను మనం అధిగమించినప్పటికీ, మారుతున్న ప్రపంచం మరికొన్ని క్లిష్ట పరిస్థితులను, ప్రమాదాలను తెచ్చి పెడుతుందని, మనం ఎప్పటికీ జాగ్రత్తగా వీటిని ఎదుర్కోడానికి సిద్ధం అవుతూనే వుండాలని ఆమె తెలియజేశారు.

ప్రధాని సమాధానం యిచ్చిన పిదప తీర్మానానికి ప్రతిపక్ష సభ్యులు ప్రతిపాదించిన సవరణలు కొన్ని మూజువాణి ఓటు ద్వారాను, మరికొన్ని ఓటింగ్ ద్వారాను త్రోసివుచ్చబడినవి ఆతరవాత తీర్మానాన్ని సభఆమోదించింది

అడిస్ అబాబా సేనల అధీనం

అడిస్ అబాబా, మార్చి 1: ఇథియోపియాలో రాజకీయ సంక్షోభం మరింత తీవ్రరూపం దాల్చి రాజధానీ నగరం నేడు తిరుగుబాటు సేనల అధీనంలోనే వుంది

నగరంలో నేటి సాయంత్రం నుంచి రేపు ఉదయం వరకు కర్ఫ్యూ విధించారు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయి బుధవారం నాడు రాజీనామా చేసిన మంత్రివర్గ సభ్యులను సైనికులు నిర్బంధించసాగినట్లు, వారి మాజీ ప్రధాని శ్రీ అక్లిలు హబ్టెవోల్డ్ వున్నట్లు తెలిసింది.

ఇదిలా వుండగా మంగళవారం సైనిక తిరుగుబాటు జరిగిన అస్మరా నగరంలో సైనికులు రోడ్లపై అవరోధాలు తొలగించడానికి నిర్ణయించినట్లు తెలిసింది.

బ్రిటన్ ఎన్నికల్లో లేబర్‌పార్టీకి హెచ్చు స్థానాలు

లండన్, మార్చి 1: నిన్న జరిగిన బ్రిటిష్ జనరల్ ఎన్నికలలో ప్రధాని హీత్ నాయకత్వాన ఉన్న కన్సర్వేటివ్ పార్టీ ఇంతవరకు ప్రకటించిన ఫలితాల ప్రకారం అధిక స్థానాలు లభించాయి. అన్ని సీట్ల ఓట్లను లెక్కించలేదు.

ఇంతవరకు కన్సర్వేటివ్‌లకు 294 సీట్లు, లేబర్‌పార్టీ 300 సీట్లు, లిబరల్స్‌కు 11 స్థానాలు, ఇతరులకు ఆరు సీట్లు లభించాయి

ఎడ్వర్డ్‌హీత్, విల్సన్ గెలుపు

లండన్, మార్చి 1: బ్రిటిష్ ప్రధాని శ్రీ ఎడ్వర్డ్ హీత్, సిడ్‌కప్ జిల్లానుంచి బ్రిటిష్ కామన్స్ సభకు తిరిగి ఎన్నికయ్యారు.

లేబర్ పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్‌కూడా హ్యూటన్ నుంచి ఎన్నికయ్యారు.

అర్ధనపు గంటలలో రాజ్యసభ సమావేశం

న్యూఢిల్లీ మార్చి 1 : రాజ్యసభ వచ్చే వారం నుంచి మామూలుగా కాక అదనపు గంటలు కూడా సమావేశమౌతుంది,

ప్రతిరోజూ సాయంత్రం 6 గంటలవరకూ సమావేశం జరుగుతుందని అవసరమైతే ఆ తరువాత కూడా కొనసాగవచ్చునని, ఉపాధ్యక్షుడు శ్రీ బి. మురహరి నేడు తెలియజేశారు.

భర్తలకు వొక్కొక్కప్పుడు, తమ భార్యలు ఏం చేస్తున్నదీ తెలియదు. ఇంటి ఖర్చులో ఇక్కడ కొంత, అక్కడ కొంత, ఏదోవిధంగా తగ్గించడం, ఆ విధంగా పొదుపయిన మొత్తాన్ని నెలనెలా మార్గదర్శి చిట్‌లలో వేసుకోవడం ఇదీ, వారు చేసుకొనేది అయితే, మార్గదర్శి చెల్లించే డివిడెండ్ల బట్టి, ఖర్చులో పొదుపు మొదటినెల తర్వాత, అంత ఎక్కువ బాధ అనిపించదు. చిట్‌కి చెల్లించవలసి ఉన్న అసలు వాయిదా మొత్తంకన్నా నెలనెలా మీరు ఎంతో కొంత తక్కువే చెల్లిస్తూ ఉంటారు పొదుపు చేసుకోడానికి ఇదే అన్నింటికన్నా, ఎక్కువ లాభసాటి సౌకర్యం అని మీరు అనుకోవడం లేదామరి? ముఖ్యంగా నెలనెలా పొందే డివిడెండ్లు మినహాయించుకొని నెలసరి వాయిదాలు చెల్లిస్తూ, అవసరమైనప్పుడు, ఒకేసారి పెద్దమొత్తం పొందే సౌకర్యం మార్గదర్శి మీకు కల్గిస్తున్నప్పుడు?

'డబ్బుకోసమేనా మీ చింత ? మార్గదర్శి ఉన్నది మీ చెంత!

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు అబిడ్ సెంటర్, హైద్రాబాద్
బ్రాంచీలు హైద్రాబాద్, సికింద్రాబాద్, వరంగల్
విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు
రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం

ఇంత డబ్బు ఒకేసారి ఏ దేవత నీ కిచ్చింది?



కొత్త చీటీలు

50000 రు 1000 నెలకి	50 నెలలు		
20000 రు 400 నెలకి	50 నెలలు	5000 రు 100 నెలకి	50 నెలలు
10000 రు 200 నెలకి	50 నెలలు	2500 రు. 100 నెలకి	25 నెలలు
5000 రు 200 నెలకి	25 నెలలు	2500 రు. 50 నెలకి	50 నెలలు

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
ఫాల్గుణ శుద్ధ అష్టమి
1974 మార్చి 2, శనివారం
శుద్ధ అష్టమి ప 7-29
నవమి తె 5-27
రోహిణి ఉ 7-01 వరకు
వర్జ్యం: వ 12-18 నుంచి
12-53 వరకు

పూర్ణయోగ ప్రక్రియ

మన హృదయాంతర్వర్తి యగుటతోపాటు సర్వములయుడూ ఎల్లాతీతుడూ ఐన పరమేశ్వరునకు మన సర్వస్వాన్ని ఆ ఒక్కడిపై, ఏక కారణముచే ఏక లక్ష్యముగా ఒప్పజెప్పుడూ ఐన ఆ భగవానుని యందు మన బుద్ధి, మన హృదయము, మన యిచ్ఛ సంపూర్ణముగ అర్పించవలెను. అహంకారమునుంచి మన సకల ఎత్తులనూ విశేషముగా విడిచిపెట్టవలెను. అహంకారముని ఈశ్వరునికు అనన్య సమర్పణమే ఆ అవశ్యము గా ఈశ్వరాధీన మైపోవుటకు నిశ్చిత సాధన ప్రక్రియ పూర్ణయోగ ప్రక్రియ.

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1974 మార్చి 2, శనివారం

కేంద్ర ఆర్థికమంత్రి "వ్యాయామం"

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవన్ గురువారం పార్లమెంటునకు సమర్పించిన 1974-75 వ సంవత్సరం బడ్జెట్ ప్రతిపాదనలను స్వతంత్ర పార్టీ సభ్యులనుంచి మార్క్సిస్టుపార్టీ నాయకులవరకూ తీవ్రంగా విమర్శించడంలో ఆశ్చర్య పడవలసిందేమీ లేదు. క్రొత్త పన్ను ప్రతిపాదనలపట్ల తీవ్ర నిరసనను తెలియచేయడానికి "భారత బంద్"ను పాటించాలని మార్క్సిస్టుపార్టీనాయకుడు శ్రీ ఎ. కె. గోపాలన్ సలహా ఇస్తున్నారు. సామాన్యప్రజల భారాన్ని అధికం చేస్తున్నవని సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ యస్. జి. గోరే క్రొత్త ప్రతిపాదనలను విమర్శించారు. జనసంఘ్ నాయకుడు శ్రీ వాజ్‌పేయి దుబారా ఖర్చులను తగ్గించుకునేందుకు ప్రభుత్వం ప్రయత్నించలేదని ఆరోపిస్తూ ప్రజల నిత్యజీవితం దుర్భరం కానున్నదని హెచ్చరించారు. కాంగ్రెసుపార్టీ సభ్యులు సహజంగా ప్రస్తుత పరిస్థితులలో ఆర్థికమంత్రి శ్రీ చవన్ ఇంతకుమించి ఏమీ చేయజాలరని క్రొత్త ప్రతిపాదనలను సమర్థించారు. కాంగ్రెసు సభ్యులు 1974-75 బడ్జెట్ అభివృద్ధికి తోడ్పడగలదని వెల్లడించిన అభిప్రాయంతో ఏకీభవించడం కష్టం. కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ చవన్ ఒకే ఒక లక్ష్యంతో ఈ బడ్జెట్‌ను తయారుచేశారన్నది స్పష్టం. ఆ లక్ష్యం ఎంతవరకు సిద్ధించగలదో క్రమంగాగాని వెల్లడిగాదు.

వర్తమాన ఆర్థికసంవత్సరంలో ఎంత పొదుపు చేయడానికి ప్రయత్నించినా, తరుగు ద్రవ్య విధానంపై ఆధారపడకుండా, అవసరాలకు నిధులను సేకరించాలని ఎంత ప్రయత్నించినా 650 కోట్ల రూపాయిల లోటు తేలింది 1973-74 సంవత్సరం పన్నుల విధానం ప్రకారం 1974-75వ సంవత్సరంలో ఆదాయం 5455 కోట్ల రూపాయిలుంటుందని అంచనా. రివెన్యూ ఖాతా క్రింద వర్తమాన సంవత్సరం పన్నుల ప్రమాణంలో మిగులు తేలినా పెట్టుబడి ఖాతా క్రింద 358 కోట రూపాయిల లోటు తేలే సూచనలు కన్పించినందున ఆర్థికమంత్రి దాదాపు 212 కోట్ల రూపాయిల మేరకు అదనపు ఆదాయాన్ని పొందడానికి ప్రయత్నింపవలసి వచ్చింది క్రొత్త ప్రతిపాదనలవల్ల కేంద్ర ప్రభుత్వానికి 186 కోట్ల రూపాయిలవరకూ ఆదాయం లభించినా 1974-75వ సంవత్సరం బడ్జెట్‌లో ప్రస్తుత అంచనాల ప్రకారం 125 కోట్ల రూపాయిల లోటు వుండిపోతుంది గత నాలుగు సంవత్సరాల అనుభవాన్నిబట్టి ఈ లోటు పెరిగే అవకాశాలు ఎక్కువగా వున్నందున కేంద్ర ఆర్థికమంత్రి నిత్యావసర వస్తువుల ధరలపై క్రొత్త పన్నుల ప్రభావం వీలైనంత తక్కువగా వుండేటట్లు చేయడానికి ఈ లోటు పెరగకుండా జాగ్రత్తపడవలసి వుంటుంది

కేంద్ర ఆర్థికమంత్రి రానున్న ఆర్థిక సంవత్సరంలో వీలున్నంత వరకు తరుగుద్రవ్య విధానంపై ఆధారపడి నిధులను సేకరింపవలసిన అవసరం కలగకుండా, అభివృద్ధి కార్యక్రమాలకు నిధులకొరత ఏర్పడకుండా కొంతకాలం యథాస్థితిని సాగించాలన్న అభిప్రాయంతో పన్ను ప్రతిపాదనలను రూపొందించినట్లు కన్పిస్తుంది మధ్యతరగతికి ఆదాయపు పన్ను విషయంలో కొద్ది రాయితీలు కల్పించి ఆ విధంగా ప్రత్యక్ష పన్నుల ద్వారా ఎక్కువ ఆదాయాన్ని పొందడానికి ప్రయత్నించలేదన్న ప్రశంసలకు పాత్రమై పరోక్ష పన్నులను, ముఖ్యంగా ఎక్సయిజ్ సుంకాలద్వారా పెంచి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచేందుకు ప్రయత్నించారు. ఆదాయపు పన్ను విధించే కనిష్ఠ ఆదాయాన్ని 6000 రూపాయిలకు పెంచడం ద్వారా క్రొత్తగా ఆదాయపుపన్ను చెల్లింపవలసి వచ్చే వారికి ప్రత్యేక వడుపాయాలు కల్పించి అధికసంఖ్యాకుల సానుభూతిని పొందగలిగారు. అయితే ఆ వడుపాయాలు, ఆ రాయితీలు పై ఆదాయం వర్గానికి వర్తింపకపోవడంవల్ల పొదుపు చేయడానికి ఉత్సాహంగాని, అవకాశంగాని లేకుండాపోతున్నది సంవత్సరానికి 70,000 రూపాయిల ఆదాయం గలవారు నూటికి 70 వంతులు ఆదాయపు పన్నును, 10 వంతులు సర్‌చార్జీని చెల్లింపవలసి వున్నప్పుడు పన్ను ఎగవేత ఆలోచనలు కలగడం సహజమే సంవత్సరానికి పాతికవేల రూపాయిల ఆదాయం గలవారు నూటికి 30 వంతులు పన్ను మరొక పది వంతులు సర్‌చార్జి చెల్లించిన తరువాత వారి ఆర్థిక పరిస్థితులు ఏ విధంగా వుంటవో శ్రీ చవన్ విచారించి యుండవలసింది ఆదాయపు పన్ను విషయంలో కల్పించిన సదుపాయాలవల్ల కేంద్ర ఆర్థిక మంత్రి అంచనాల మేరకు సదుపాయాలు కలగడం లేదు.

ఆర్థికమంత్రి శ్రీ చవన్ 212 కోట్ల రూపాయిల మేరకు అదనపు ఆదాయాన్ని పొందడానికి రంగుల మీదా, బాటరీలమీదా, సోడా మీదా, చివరికి టూత్‌పేస్టుమీదా పన్నులను విధింపవలసిన అవసరం లేదు ప్రస్తుత పన్నులు, ధరలు అధికంగా వుండే అనేక అవసర వస్తువులు విలాస వస్తువులుగా మారిపోవడం జరిగినది 1974-75 ప్రతిపాదనల పర్యవసానంగా ఈ వస్తువుల జాబితా ఇంకా పెరిగిపోయే అవకాశం వుంది కార్డు, కవరు, మొదలైనవాటిపై బాంగ్లాదేశ్ కాందిశీకుల సహాయార్థం విధించిన సర్‌చార్జీలను ఖరీదులోనే ఇప్పుడు కలిపివేయడం జరిగింది. కొద్ది రోజులపాటు ఈ సుంకాన్ని రద్దుచేసినందువల్ల కలిగిన ప్రయోజనం ఏమీ లేదు తపాలా చార్జీలతోపాటు తంతి చార్జీలను టెలిఫోను చార్జీలను పెంచివేయడంవల్ల చిన్నతరగతి వ్యాపారస్థులు, పారిశ్రామికులు ఎక్కువ చిక్కులను ఎదుర్కోవలసి వస్తుంది వ్యాపారంలో, పరిశ్రమలో వారు నిలవడమే కష్టం కావచ్చును

కేంద్ర ఆర్థిక మంత్రిని ఈ మాత్రపు పన్ను భారంతో కొన్ని వర్గాలను వదలినందుకు అభినందింపవలసి వుంది. ద్రవ్యోల్బణ విషఫలితాలను తగ్గించేందుకుగాని, ధరలపై లోటు ద్రవ్య విధాన ప్రభావాన్ని అదుపు చేయడానికి గాని ఈ బడ్జెట్ తోడ్పడదు. ఆ దృష్టితో శ్రీ చవన్ ఈ ప్రతిపాదనలను రూపొందించినా, లక్ష్యం మాత్రం సిద్ధించలేదు

రైలుచార్జీల హెచ్చింపుపై శ్రీ భరత్‌రాం విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 1: రైలుబండ్ల ప్రయాణీకుల చార్జీలు రు. 136 కోట మేరకు హెచ్చించడం మున్నెన్నడూ కనివిని ఎరుగని చర్య అని భారత వాణిజ్య పరిశ్రమ మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ భరత్ రాం అన్నారు. ఈ చర్య మన ఆర్థిక వ్యవస్థపై మరింత దెబ్బతీస్తుందని కూడా ఆయన వ్యాఖ్యానించారు.

బొగ్గు ఇతర సరుకులపై రు. 88 కోట్ల మేరకు రవాణా చార్జీలు పెంచడంవల్ల రవాణా ఖర్చులు దాదాపు 1½ శాతం పెరిగిపోయి ఆ విధంగా వినియోగ వస్తువులు ముడి పదార్థాలు — అనేకం వాటి ధరలు కూడా పెరిగిపోయే పరిస్థితి వస్తుందని శ్రీ భరత్‌రామ్ పేర్కొన్నారు.

కార్మిక రంగంలో అశాంతి, సామాజిక గొడవలు ఆర్థిక పరిస్థితి చాలా అస్తవ్యస్తంగా ఉండడం వేరనాల బిల్లు పెరిగడం — వీటివల్ల ఇప్పుడు కష్టాలు వచ్చాయని ఆయన అభిప్రాయపడ్డారు.

'భద్రతా మండలికి ఫిర్యాదు చేయటం నిష్ప్రయోజనకరం'

డీగోగార్షియాలో నౌకాస్థావరం ఏర్పాటు సమస్యపై శ్రీ స్వరణ్‌సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 1: హిందూ మహా సముద్రంలోని డీగో గార్షియా ద్వీపంలో అమెరికా, బ్రిటన్‌లు నౌకా స్థావరం నెలకొల్పటంపై భద్రతా మండలికి ఫిర్యాదు చేసే యోచన భారత ప్రభుత్వానికి లేదని విదేశీ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు.

"ఈవిషయంలో మనం వాస్తవిక దృక్పథం అవలంబించటం అవసరం. భద్రతా మండలికి ఫిర్యాదు చేసినంతమాత్రాన ఏమీ ప్రయోజనం ఉండదు. అని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు. అమెరికా, బ్రిటన్‌లు భద్రతా మండలిలో శాశ్వత సభ్యదేశాలని, ఈ రెండు దేశాలలో ఏ ఒకటి అంగీకరించకపోయినా మండలిలో ఏ అంశాన్నైనా ప్రస్తావించటం సాధ్యం కాదని, ఆయన వివరించారు.

అంతకుముందు శ్రీ హరికిశోర్ సింగ్ అడిగిన ఒకప్రశ్నకు ఉపమంత్రి శ్రీ సురేంద్ర పాల్‌సింగ్ సమాధానమిస్తూ, హిందూ మహా సముద్రంలో ఏ అగ్రరాజ్యమైనా నౌకా స్థావరాలు నెలకొల్పుకొనటాన్ని భారత ప్రభుత్వం మొదటినుండి వ్యతిరేకిస్తూ వచ్చిందని తెలియజేశారు.

డీగో గార్షియా ద్వీపంలో అమెరికా, బ్రిటన్‌లు నౌకా స్థావరం ఏర్పాటు చేసుకొనే సమస్యపై చర్చలు జరప నైకై ఈ సముద్ర ప్రాంతంలోని దేశాల సమావేశం ఏర్పాటుచేసే యోచన భారత ప్రభుత్వానికి లేదని శ్రీ సురేంద్ర పాల్ సింగ్ తెలియ జేశారు

రష్యాచే కొత్తరకం ఖండాంతర రాకెట్ పరీక్ష

వాషింగ్‌టన్, మార్చి 1: సోవియట్ యూనియన్ నిన్న అత్యంత శక్తివంతమైన ఖండాంతర రాకెట్‌ను పసిఫిక్ సముద్ర ప్రాంతంలో పరీక్షించిందని అమెరికా రక్షణ శాఖ ప్రకటించింది. ఇది ప్రయోగాత్మకంగా జరిగిన పరీక్ష మాత్రమే. రష్యా ప్రస్తుతం నాలుగు కొత్తరకం ఖండాంతర రాకెట్లను పరీక్షిస్తున్నది. వీటిలో ఎక్కువ వాటిని రష్యా భూభాగంలో పరీక్షిస్తూ వచ్చారు జనవరినుండి పసిఫిక్ సముద్రం మీద గా పరీక్షించడం ప్రారంభించారు.

న్యూఢిల్లీ, మార్చి 1: 1973—74లో విదేశాల నుండి మొత్తం రు. 712.24 కోట్ల మేరకు ఆర్థిక సహాయం లభించగా, 74—75లో మొత్తం రు. 849.79కోట్ల విదేశీ సహాయం లభించగలదని బడ్జెట్‌ను అంచనా వేశారు.

యు.పి.లో మంత్రివర్గం ఏర్పాటుకు కృషి

(1వ పేజీ తరువాయి)

ఆయ్యారు ఈవియోజకవర్గం నుంచి మొత్తం 10మంది పోటీ చేశారు.

చత్రాతా ఎడ్యూల్డ్ జాతుల రిజర్వుడు నియోజకవర్గం నుంచి డిప్యూటి మంత్రి శ్రీ గులాబ్‌సింగ్(కాం) ఎన్నికయ్యారు. సీస్వా నియోజకవర్గంలోకి వగాజీమంత్రి శ్రీ యాదవేందర్‌సింగ్ (కాం) గెలుపొందారు.

యు.పి. ప్రజలు, రాష్ట్రంలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడంలో తోడ్పడుతూ, ఎంతో విజ్ఞతతో వ్యవహరించినందుకు, ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు వారిని అభినందించారు

కలెక్టర్ల సభలో ముఖ్యమంత్రి ఉద్బోధ

(1 వ పేజీ తరువాయి)

ముఖ్యమంత్రి ఆమోదించలేదు. దీనివల్ల కాలం డబ్బు, శక్తి వృథా అవుతుందని ఆయన అన్నారు. అధికారికమైన పనిమీద వారు మంత్రులను కలుసుకోవచ్చునని, మంత్రులు ఎక్కడికి వెడితే అక్కడికి వారు వెంట రావలసిన పని లేదని శ్రీ వెంగళరావు తెలియచేశారు.

తహసిల్దార్లు, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, గుమస్తాలు, వారి స్వంత తాలూకాలలో ఉద్యోగాలలో నియమింపబడకుండా కూడా ముఖ్యమంత్రి ఒక సూచన చేశారు. స్థానిక రాజకీయాలు, స్థానిక వర్గాల ప్రభావానికి లోను కావడం మానవ సహజమని, సమావేశం ఈ విషయాన్ని గురించి ఆలోచించాలని ఆయన అన్నారు

రెవిన్యూ పరిపాలన అంతటికి మూలాధారమైన రెవిన్యూ రికార్డులు అనేక ఏండ్లనుండి పాత ఎర్రతి ఉంటున్నవని, గ్రామోద్యోగుల స్థాయిలోనే కాక, సూపర్వైజరి స్థాయిలలో కూడా ఈ లోపం ఉన్నదని ఆయన చెప్పారు రెవిన్యూపని అంత ముఖ్యమైనది కాదన్న భావంతో దానిపట్ల తగినంత శ్రద్ధ చూపడం జరుగడంలేదేమోనన్న భయం సందేహం ను ముఖ్యమంత్రి వ్యక్తం చేశారు ప్రధానమైన రెవిన్యూ రికార్డులు సవ్యంగా లేకపోతే ఏ అభివృద్ధి కార్యక్రమం కూడా సక్రమంగా సాగదని స్పష్టం చేశారు

భూమిశిస్తు వసూళ్లవిషయంలో గ్రామోద్యోగులు సవ్యంగా రికార్డులలో నమోదుచేయడం జరుగడం లేదని, రైతులకు పూర్తి వివరాలు అందజేయడం లేదని, శిస్తు వసూళ్లలో భారీఎత్తున గ్రామోద్యోగులు దుర్వినియోగం చేస్తున్నట్లు కూడా కొన్ని జిల్లాల నుండి ఫిర్యాదులు వచ్చినవని ముఖ్యమంత్రి విమర్శించారు ఈ పద్ధతిని కలెక్టర్లు మొదలు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ల వరకు తగు చర్యలు తీసుకొని ఈ పరిస్థితిని అరికట్టాలని ఆయనసూచించారు రెవిన్యూ ఇన్‌స్పెక్టర్లు, తహశీల్‌దార్లు, గ్రామోద్యోగుల పనిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షణ చేస్తుండాలని చెప్పారు

భూమి, ఇళ్లస్థలాలకోసం, శిస్తు రెమిషన్ కోసం ప్రజలు పెట్టుకునే దరఖాస్తులను పరిష్కరించి చర్యలు తీసుకోవడంలో రెవిన్యూ శాఖలో విపరీతమైన జాప్యం జరుగుతున్నదని ముఖ్యమంత్రి విమర్శించారు

విరుపులు అధికారరీత్యా పంపిణీ జరగాలని అన్నారు

హరిజనులు, గిరిజనులపై జరిగే అత్యాచారాలను గురించి కలెక్టర్లు, పోలీసు సూపరింటెండెంట్లు దర్యాప్తు జరుపాలని ముఖ్యమంత్రి కోరారు హరిజనులకు 1,500 హాస్టళ్లు ఉన్నవని, ప్రభుత్వ యాజమాన్యంలో 65 వేలమంది బోర్డర్లు ఉన్నారని, ఏడాదికి రు 4 కోట్లు వ్యయం అవుతునదని ఈ హాస్టళ్లు సక్రమంగా నిర్వహించబడేటట్లు కలెక్టర్లు చూడాలని శ్రీ వెంగళరావు అన్నారు

దీనికి ముందు గవర్నరు శ్రీ ఖండూభాయ్ దేశాయ్ సమావేశాన్ని ప్రారంభించారు.

నెల్లూరులో రు. 5 వేలు అపహరణ

నెల్లూరు, మార్చి 1: స్థానిక పర్తక సంస్థ ప్రతినిధి ఒకరు నేడు ట్రంకు రోడ్డు బజారులోని ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంకు బ్రాంచిలో రు 4,985 లు చెల్లించడానికి వెళ్లగా ఎవరో అపహరించినట్లు తెలియజేయబడింది

ఆయన నోట్ల కట్టను, బ్యాంకు గుమాస్తాకు ఇవ్వడానికి కౌంటరుపై పెట్టారని ఇంతలో ఎవరో కొత్తవ్యక్తి వచ్చి వేలమీద నా పేరు ఎందని అడిగి తీసుకోపోనీ అన్నాడని అతడు ఆ నామం తీయకుంటుండగా ఆ కొత్త వ్యక్తి నోట్ల కట్టతో పరారీ అయ్యాడు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు

కొవ్వూరు బెల్లంమార్కెట్‌లో రు. 60 లక్షల వరకు నిల్వ

కొవ్వూరు, మార్చి 1 ఇక్కడనుంచి గుజరాత్, మహారాష్ట్రలకు బెల్లం ఎగుమతి చెయ్యడానికి వ్యాగన్ల కొరత కారణంగా దాదాపు రు 60 లక్షల విలువగల బెల్లం దిమ్మలు బెల్లం మార్కెట్‌లో విరిచి పోయాయి బెల్లం ధర పడిపోయినందున రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు

హైదరాబాదు, మార్చి 1: 1954 ఆహారకల్తీ నిరోధక చట్టాన్ని అమలుపరచడానికి సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌కు చెందిన ఏడుమందిని ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు ఆహార ఇన్‌స్పెక్టర్లుగా వ్యవహరించడానికి అనుమతి ఇచ్చారు.

పాకిస్తాన్ సాయుధ దళాల హెచ్చింపు

భారతదేశం గమనించి తగుచర్యలు గైకొంటున్నట్లు రాజ్యసభలో శ్రీ శుక్లా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 1: భారత సాయుధ దళాల బలాన్ని నిర్ణయించే విషయంలో ఇటీవల పాకిస్తాన్ సాయుధ దళాలను హెచ్చించిన విషయాన్ని ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొన్నదని రక్షణశాఖ స్టేట్‌మంత్రి శ్రీ విద్యాచరణ శుక్లా నేడు రాజ్యసభకు తెలియచేశారు.

పాకిస్తాన్ సైనిక బలగం హెచ్చింపుపై శ్రీమతి ఆర్. ఎస్. రావు, ఇతరులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ, పాక్ సాయుధ దళాలకు సంబంధించిన తాజా సమాచారం ప్రభుత్వం దగ్గర కలదని, అయితే ప్రజాశ్రేయస్సు దృష్ట్యా దానిని బహిర్గతం చేయలేదని శ్రీ శుక్లా అన్నారు.

రక్షణకు సంబంధించి పాకిస్తాన్‌లో కలుగుతున్న మార్పులనన్నింటినీ ప్రభుత్వం శ్రద్ధతో గమనిస్తున్నదని, ఆ మార్పుల కనుగుణంగా మనదేశం రక్షణకు సంబంధించి చర్యలు గైకొంటున్నదని ఆయన వెల్లడించారు.

పాక్ సాయుధ దళాలపై శ్వేత పత్రాన్ని తీసుకొనిరావడానికి ఇదితరుణంకాదని ప్రభుత్వం భావిస్తున్నట్లు శ్రీ శుక్లా శ్రీ ఎన్.జి. గోరేకు తెలిపారు.

విదేశీ సహాయంతో విమానాలను ఉత్పత్తి చేసేఫ్యాక్టరీని పాకిస్తాన్ ఏర్పాటుచేసే ప్రతిపాదనేదీ లేదని సమాచారం అందిందని ఆయన తెలిపారు.

పాకిస్తాన్‌ను సమర్థిస్తూ ఇరాన్ ఇటీవల చేసిన ప్రకటనల పట్ల భారత దేశం ఆందోళన చెందవలసిన అగత్యంలేదని రక్షణశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ జె. బి. పట్నాయక్ అన్నారు. లాహోర్‌లో లిబియా అధ్యక్షుడు కల్నల్ గడ్డాఫీ పాకిస్తాన్‌కు అనుకూలంగా చేసిన ప్రకటనలు అసాధారణమైనవి కాదని, పాకిస్తాన్ మిత్రులు ఆ విధంగా మాట్లాడడం మామూలేనని శ్రీ వి. సి. శుక్లా శ్రీ గోరేకు తెలిపారు.

ప్రణాళిక మునాయిదాలోని లక్ష్యం మేరకు అభివృద్ధి సాధ్యమే

రాజ్యసభలో ప్లానింగ్‌మంత్రి శ్రీ ధార్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 1: ఐదవ ప్రణాళికలో 5.5 శాతం అభివృద్ధి సాధించటం సాధ్యంకాదని డాక్టర్ మిన్హాస్ వెల్లడించిన అభిప్రాయంతో ప్రణాళికా సంఘంలోని ఇతర సభ్యులు ఏకీభవించలేదని ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఈ విషయంలో భేదాభిప్రాయాల ఫలితంగానే డాక్టర్ మిన్హాస్, ప్రణాళికా సంఘంలో తన సభ్యత్వానికి రాజీనామా సమర్పించారు.

డాక్టర్ మిన్హాస్ వెల్లడించిన అభిప్రాయాలపై శ్రీ ఎ.జి. కులకర్ణి అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ ధార్ సమాధానమిస్తూ, డాక్టర్ మిన్హాస్ అభిప్రాయాలతో తాము ఏకీభవించజాలమని స్పష్టం చేశారు.

ప్రణాళికలో పేర్కొన్న లక్ష్యానికి మించి అభివృద్ధి సాధించగల శక్తి సామర్థ్యాలు ఉన్నట్లు ఈ దేశం నిరూపించుకొంటుంది. ఈ అభిప్రాయం సరి అయినదని చరిత్ర రుజువు చేస్తుంది అని శ్రీ ధార్ ఉద్ఘాటించారు.

అంతకుముందు శ్రీ ముషీర్ అడిగిన ఒక ప్రశ్నకు ఉప మంత్రి శ్రీ మోహన్ ధారియా సమాధానమిస్తూ, ప్రస్తుతం ఏర్పడిన ఆయిల్ సంక్షోభం, ధరల పెరుగుదల దృష్ట్యా, ఐదవ ప్రణాళిక వనరులకు సంబంధించిన అంచనాలను పునఃపరిశీలించటం జరుగుతుందని తెలియ జేశారు.

ప్రణాళిక మునాయిదాలో నిర్దేశించుకున్న లక్ష్యం మేరకు అభివృద్ధి సాధించటానికి ప్రభుత్వం సాధ్యమైనంతగా కృషి చేస్తుందని శ్రీ ధారియా అన్నారు

ఇండియాలో కాఫీ ధర పెరిగే సూచన

బోర్డు చైర్మన్ శ్రీ రెడ్డి వివరణ

విశాఖపట్నం, మార్చి 1: ఇండియాలో కాఫీధర పెరగడం తప్పదని కాఫీబోర్డు చైర్మన్ శ్రీ హెచ్.బి.వి. రెడ్డి నేడు ఇక్కడ అన్నారు.

కూలిరేట్లు, ఎరువులు, క్రిమినాశక ఆవుధాలు, రవాణా, విద్యుచ్ఛక్తి ధరలు పెరగడం వల్ల కాఫీ ఉత్పత్తిధర అపరిమితంగా పెరిగినదని ఆయన విలేకరుల గోష్ఠిలో అన్నారు. విదేశాలకు పంపే కాఫీధర ఇండియాలో అమ్మేధరకన్నా 40 శాతం ఎక్కువ. ఇంతవరకూ ఇక్కడ మార్కెట్‌లో ధరను అదుపులో వుంచగలిగాము. ఇకమీదట సాధ్యం కాదు అని ఆయన అన్నారు. విదేశాలకుపంపే కాఫీ గింజలధర టన్ను రు 12,000 లకు పెరిగింది. కాఫీపొడిధర టన్ను రు 14,000 లు వుంది. ఈ ఏడాది కాఫీ ఎగుమతులు (1973—74) రు 40 కోట్ల వరకూ జరిగాయి. గత ఏడాది రు. 32 కోట్లు 1974—75లో రు 48 కోట్లకు పెంగవచ్చును అని భావించబడుతున్నది అని ఆయన అన్నారు.

బెజిల్, కొలంబియాల పోటీవున్నా భారత దేశం యూరోపియన్ దేశాలకు సోవియట్ యూనియన్, అమెరికాలకు కాఫీ ఎగుమతి చేయకలుగుతున్నదని ఆయన చెప్పారు.

సింగరేణి వద్ద కొత్తగా రెండు బొగ్గు గనులు

కొత్తగూడెం, మార్చి 1: సింగరేణి కాలరీస్‌వద్ద బెల్లంపల్లిలో కోట్ల టన్నుల బొగ్గు నిక్షేపాలుగల రెండు గనులలో తవ్వకం ప్రారంభించారు. ఈ గనులనుండి 1976 వాటికి బొగ్గు ఉత్పత్తి ప్రారంభమవుతుందని, సుమారు 3 వేలమందికి ఉపాధి కల్పించే ఆయా గనులలో ఫ్రెంచి నిపుణుల సహకారంతో తవ్వకం జరుగుతుందని, కలెక్ ప్రతినిధి ఒకరు తెలిపారు.

త్వరలో భారత, బాంగ్లా, పాక్ విదేశాంగమంత్రుల చర్చలు

—పాకిస్తాన్ రేడియో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 1: యుద్ధనేరాలకు బాంగ్లాదేశ్ విచారణ జరపదలచుకొన్న 195 మంది పాకిస్తానీ యుద్ధఖైదీల భవితవ్యాన్ని గురించి చర్చించే నిమిత్తం భారత, పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌ల విదేశాంగ మంత్రులు రెండు వారాలలో ఢాకాలో సమావేశం కానున్నట్లు పాక్ రేడియో నిన్న తెలియచేసింది.

ఈ సమావేశం చాలా క్లిష్టంగా జరుగుతుందని ఇస్లామాబాద్‌లోని విదేశాంగ కార్యాలయ వర్గాలను ఉటంకిస్తూ ఆ రేడియో పేర్కొన్నది.

త్రైపాక్షిక సమావేశంలో పాల్గొనే నిమిత్తం పాక్ అధికారులు ఎప్పుడైనా, ఎక్కడికైనా వెళ్లడానికి సుముఖంగా వున్నట్లు ఈ వర్గాలు తెలిపాయి.

ఇది ఇలా వుండగా, మూడు దేశాల మధ్య శిఖరాగ్ర సమావేశం జరగడానికి వీలు కల్పించేటందుకై మూడు దేశాల విదేశాంగ మంత్రులు ఈ వేసవికాలం వాటికి సమావేశం జరుపగలరని బాంగ్లాదేశ్ ప్రభుత్వ వార్తా పత్రిక మార్నింగ్ న్యూస్, తెలియచేసింది

నిక్సన్‌కు ఈజిప్టు అధ్యక్షుని ఆహ్వానం

కైరో, మార్చి 1: ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వార్‌సాదత్ వాషింగ్టన్‌తో పూర్తి దౌత్య సంబంధాలను పునరుద్ధరిస్తూ ఈజిప్టులో పర్యటనకై రావలసిందిగా ప్రెసిడెంట్ నిక్సన్‌ను ఆహ్వానించారు.

శ్రీ సాదత్ నిన్న యిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, ఈ విషయం వెల్లడించినప్పుడు అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కీసింగర్ ఆయన ప్రక్కనే ఉన్నారు.

అంతకు ముందు డాక్టర్ కీసింగర్ ప్రెసిడెంట్ సాదత్‌తో మూడున్నర గంటలసేపు చర్చలు జరిపారు

అగ్నిప్రమాదంలో స్త్రీ మృతి

హైదరాబాద్, పలరి 1. కర్నూలు జిల్లాలో సార పల్లి గ్రామంలో మంగళవారం నాడు ఒక పూరిపాకకు నిప్పు అంటుకోగా అందులోని ఒక స్త్రీ మరణించింది

మార్చి 28 నుంచి బాంగ్లా ప్రధాని భారత పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 1: బాంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఆహ్వానంపై మార్చి 28 నుండిఏప్రిల్ 3వ తేదీవరకు సునదేశంలో పర్యటిస్తారని నిన్న యిక్కడ అధికారరీత్యా ప్రకటించారు

తెలుగునాడు

కంచిమల్లయపల్లి

బ్రహ్మంగారి మఠంలో మహా శివరాత్రికి శ్రీ విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారి కళ్యాణోత్సవాలు జరిగాయి. మఠాధిపతులు శ్రీ వీరభోగవసంత వేంకటేశ్వరరావు స్వాములవారికి యాత్రికుల ఏకాంత గురుపూజా కార్యక్రమం జరిగింది. బ్రహ్మ జ్ఞాన మహాసభ జరిగింది. శ్రీ వీరగురుడు స్వాగతంచెప్పారు. ధర్మాచార్య శ్రీ కొండూరు వీర రాఘవాచార్యులు బ్రహ్మంగారి అవతార తత్వంగూర్చి వివరించారు.

రేపల్లె

రేపల్లె తాలూకా రిటైర్డు టీచర్ల సభ శ్రీ గొల్లపూడి సూర్యనారాయణరావు అధ్యక్షతన జరిగింది. 1969 సంవత్సరానికిపూర్వం రిటైర్డు అయిన టీచర్లకు, ప్రభుత్వ పెన్షన్ దార్లకు కలిగించిన ఆర్థిక సదుపాయాలు కల్పించవలసినదిగా కోరుతూ తీర్మానించారు. శ్రీయుతులు కోనూరు సుబ్బారావు, దాసరి పరిపూర్ణయ్య బి. రామలింగయ్య, వంగర కృష్ణమూర్తి, కె. సాంబశివరావు, కె. అప్పల నరసింహం ప్రభృతులు ప్రసంగించారు.

రేపల్లె తాలూకా వ్యవసాయ కార్మికసభ శ్రీ జి. వి. నారాయణ అధ్యక్షతన జరిగింది. శ్రీ టి. వెంకటప్పదాసు నివేదిక సమర్పించారు. శ్రీ యడ్ల చెన్నయ్య (ఎం. ఎల్. ఏ.) ప్రతి గ్రామంలో చౌక డిపోలు ప్రారంభించేటట్లు కృషి చేస్తానని అన్నారు. అధ్యక్షుడుగా శ్రీ సముద్రాల పందనం, కార్యదర్శిగా శ్రీ వెంకట స్వాము, కోశాధికారిగా శ్రీ కనుపర్తి ధన్మరావు ఎన్నికైనారు.

ఒంగోలు

క్లస్టర్ పథకం క్రింద కొరిసిపాడు పంచాయతి సమితిలోని 66 గ్రామాలకు త్వరలో విద్యుచ్ఛక్తి సౌకర్యం కలుగుతుందని అధ్యక్షుడు శ్రీ ఎం. రామచంద్రారెడ్డి సమితి సర్వసభ్య సమావేశంలో ప్రకటించారు.

ప్రకాశం జిల్లా గ్రంథాలయ సమితికి నూతన భవనాలలో రాష్ట్ర గ్రంథాలయాల మంత్రి డాక్టర్ సిహెచ్. దేవానందరావు ప్రారంభోత్సవం చేశారు. కేంద్ర గ్రంథాలయం అభివృద్ధికి రు. 1 లక్ష కేటాయించినట్లు మంత్రి చెప్పారు. సర్వస్వతి గ్రంథాలయాన్ని ఆవరణతో సహా అధికారులకు అప్పగించినందుకు మంత్రి శ్రీ టి. ఎల్. స్వామి, శ్రీ పి. వి. ఎల్. శాస్త్రిలను అభినందించారు.

మాజీ మంత్రి శ్రీ వి. ఆర్. నారపరెడ్డి శ్రీ వి. వెంకటప్పయ్య ప్రసంగించారు

శ్రీశైలం

రాష్ట్ర మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి ఇటీవల శ్రీశైలం వచ్చిన సందర్భంగా దేవస్థానం అధికారులు అలయ మర్యాదలతో స్వాగతం చెప్పారు. శ్రీ భ్రమరాంబా మల్లికార్జునులకు మంత్రి పూజలు జరిపారు. నిర్మాణంలో వున్న సాక్షిగణపతి దేవాలయంనందర్శించారు.శిశువిహార్,హరిజన కాలనీలు చూశారు.ధర్మాలలో శాసనసభ్యురు శ్రీయం.నాసర్‌బేగ్, ఆర్.డి.ఓ. డి యస్. పి. స్వాగతం చెప్పారు.

నర్సాపురం

నర్సాపురం పట్టణంలో స్వర్ణకారులు కేంద్ర సంఘం ఆదేశానుసారం హర్తాళ్ జరిపి, పూరేగింపుతో సబ్ కలెక్టర్ శ్రీ ఎం. డి. యాకూబ్‌కు వినతి పత్రం సమర్పించారు. తమవృత్తిదార్లు ఎదుర్కొంటున్న యిబ్బందులు తెలియ చేశారు.

బందరు

ఇటీవల బందరులో మచిలీపట్నం రిక్షా డ్రైవర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం జరిగింది. ప్రతొక్కరికి రిక్షా లైసెన్సు యివ్వాలనీ, బీద కార్మికులకు ఇళ్ల స్థలాల పట్టాలు, వ్యవసాయ బంజరు భూములు పంచిపెట్టాలని తీర్మానించారు. శ్రీ పేర్ని కృష్ణమూర్తి అధ్యక్షత వహించారు. శాసన సభ్యుడు శ్రీ పెదసింగు లక్ష్మణరావు వివిధ కార్మిక సంఘాల నాయకులు మాట్లాడారు. శ్రీదాసరిరాములువందనసమర్పణచేశారు.

ప్రఖ్యాత తబలా విద్వాన్ శ్రీ కమ్మూరి నరసింహారావు స్మారక కళానిలయం తృతీయ వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శ్రీ కావి భోట్ల చంద్రశేఖరశర్మ మాట్లాడారు. శ్రీ బి. రామారావు అధ్యక్షత వహించారు. కళానిలయం సభ్యులు లలిత సంగీత కచేరీ చేశారు. శ్రీ డి.కె. అయ్యవారు వందన సమర్పణ చేశారు.

బందరు ఆంధ్ర సారస్వత సమితి ఆధ్వర్యాన ఇటీవల సాహిత్య సభ జరిగింది. శ్రీమతి వాసిరెడ్డి కాశీరత్నం, శ్రీమతి ఇంద్రగంటి జానకీ బాలసవల, కథ సాహిత్యంపై మాట్లాడారు. శ్రీమతి అక్కల సరస్వతీ బాయి అధ్యక్షత వహించారు. శ్రీ కాళిదాసు స్వాగతం చెప్పారు. శ్రీ గుత్తికొండ సుబ్బారావు వక్తలను పరిచయం చేశారు. శ్రీ బి. శ్యామసుందరరావు వందన సమర్పణ చేశారు

గూటాల

గూటాల గ్రామంలో శ్రీ త్యాగరాజ ఆరాధనోత్సవాలు, శ్రీ లక్ష్మీ నృసింహస్వామి ఆలయంవద్ద జరిగాయి. 24 వ తేదీ ఉదయం శ్రీ స్వామివారి పూరేగింపు, సహస్రనామార్చన, పంచరత్న సేవ జరిగాయి. శ్రీవిద్యా సంగీత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులు కీర్తనలు పాడారు. సాయంకాలం శ్రీ మానేచక్రవర్తుల శ్రీ రామాచార్యులు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ బుర్రా సాంబయ్యశాస్త్రి సభను ప్రారంభిస్తూ, సద్గురు శ్రీ త్యాగరాజస్వామి ఈశ్వరాంశసంభూతుడని అన్నారు. శ్రీ అమ్మనమంచి కృష్ణశాస్త్రి (తాడేపల్లిగూడెం) శ్రీమతి పెద్దాడ సూర్యకుమారి (పిఠాపురం) కుమారి అల్లు శేషరత్నం, (రాజమండ్రి), గాత్రకచేరీలు, శ్రీ అంబటిపూడి శివరామకృష్ణ మూర్తి (విజయవాడ) శ్రీ కూచిభొట్ల కోటేశ్వరరావు (విజయవాడ) హరికథలు చెప్పారు. ఇంకా శ్రీ మహేంద్రవాడ కామేశ్వరరావు, షేక్ శేషసాహెబ్, సంగివాడ మల్లికార్జునరావు, వారణాసి యజ్ఞనారాయణశాస్త్రి ప్రభృతులు పాల్గొన్నారు.

ఉంగుటూరు

తాడేపల్లిగూడెం తాలూకా ఉంగుటూరు గ్రామంలో శ్రీ పార్వతి భీమేశ్వర కళ్యాణ మహోత్సవం జరిగింది శ్రీ వర్తిపూడి బాలకృష్ణ బాబాజీ అధ్యాత్మిక విషయాలపై ప్రసంగించారు. శ్రీ దళిగనుబ్బయ్య కృతజ్ఞతలు తెలిపారు.

గిద్దలూరు

ప్రథమ తెలుగు బాప్టిస్టు క్రైస్తవచర్చి మహాసభను ఆంధ్రప్రదేశ్ స్త్రీ శిశు సంక్షేమ మంత్రిని శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ప్రారంభించారు. శాసన సభ్యుడు శ్రీ యం. నాసర్‌బేగ్ అధ్యక్షత వహించారు. గ్రామ పంచాయతి తరపున శ్రీ చలపతి, క్రైస్తవుల తరఫున శ్రీ టి. మహానందం నివేదికలు చదివారు. మంత్రి తన ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం సర్వ విధముల అందరికీ సహాయం చేస్తున్నదని అన్నారు

శ్రీ యం ఆజిక్ వందన సమర్పణ చేశారు. రెవరెండ్ యం. దేవదానం ఆశీర్వచనాలు పలికారు.

అనకాపల్లి

ఘంటసాల ఆభిమానసంఘం ఆధ్వర్యాన లింగర కార్తి హాలులో శ్రీ గ్రంధి రంగారావు అధ్యక్షతన జరిగిన బహిరంగసభలో పద్మశ్రీ ఘంటసాలకు పలువురు ప్రముఖులు జోహార్లు అర్పించారు. ఘంటసాల పేరిట సంగీత పీఠం నెలకొలని స్థానిక అభిమాన సంఘాన్ని సలహాయిచ్చారు. శ్రీయుతులు వి. వీర్రాజు, ఎస్. రామారావు, ఎస్. అనకాచారి, కె నారాయణరావు ప్రసంగాలు చేసి కొన్ని పద్యాలు పఠించారు. కవీశ్వరు శ్రీ వి పార్వతీశం స్వాగతం చెప్పారు. శ్రీ కె. టి.పి. జోగేశ్వరం కృతజ్ఞతలు తెలిపారు.

బయ్యారం

యువవాణి సంఘం సర్వసభ్య సమావేశం ఫిబ్రవరి 20 న సర్పంచ్ శ్రీ టి సెల్వరాజు అధ్యక్షతన జరిగింది. అధ్యక్షుడుగా శ్రీ పుట్ట వెంకట శ్రీరంగరావు కార్యదర్శిగా శ్రీ తిరుమల నంజిరెడ్డి, కోశాధికారిగా శ్రీ తమిరి రంగారెడ్డి ఎన్నికైనారు.

బెల్లంపల్లి

ఆదిలాబాదు జిల్లా బెల్లంపల్లి సరస్వతి శిశుమందిర్ ఆవరణలో పంచదార్య గ్రంథ విష్కరణ జరిగింది. శ్రీ సింగాడే అధ్యక్షత వహించారు. శ్రీ బ్రహ్మానందరావు పంచజన్యం గ్రంథం ఆవిష్కరించారు. శ్రీ వరాటేకర్‌రావు శ్రీ గురుజీ జీవితంలోని కొన్ని ఘట్టాలు వివరించారు. శ్రీ ఖైరాబాయిజహవాలి. ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

కళ్యాణదుర్గం

కళ్యాణదుర్గం ఫిర్కా దళితజాతుల కార్యకర్తలు ఇటీవల శ్రీ వై. ఇబ్రహీం అధ్యక్షతను సమావేశమైనారు. ఫిర్కా సమాఖ్య ఏర్పాటుచేశారు. శ్రీ రామకృష్ణ (చిన్నంపల్లి) శ్రీ సిద్దప్ప, శ్రీరామప్ప, శ్రీ కురుబ అంజనయ్య, అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కార్యదర్శి, కోశాధికారిగా ఎన్నికైనారు.

కుందిర్పి ఫిర్కా దళితజాతుల కార్యకర్తలు ఫిర్కా సమాఖ్యను ఏర్పాటు చేశారు. శ్రీ హనుమంతప్ప కుందిర్పి అధ్యక్షుడుగా శ్రీ కె. రామప్ప ఉపాధ్యక్షుడుగా, శ్రీ తలారి రాముప్ప కార్యదర్శిగా ఎన్నికైనారు.

కరీంనగర్

జిల్లా కేంద్ర గ్రంథాలయాన్ని రాష్ట్ర గ్రంథాలయశాఖ, మంత్రి డాక్టర్ సిహెచ్ దేవానందరావు సందర్శించారు. జిల్లా కలెక్టరు రు. 1500 లు విద్యార్థులకు కావలసిన గ్రంథాలకు సంగాలకు ఇచ్చారు. మంత్రి వెంట ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ డైరెక్టరు శ్రీ జి. మనోహరరావు ప్రభృతులు వున్నారు. మంత్రికి జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. వెంకటరామారావు స్వాగతం చెప్పారు

గూఢచారి కారిగిన్

విలియమ్సన్ అర్చి గుడ్విన్



ఒక కోటి విరాళంయిచ్చి ప్రధానితో ఇంటర్వ్యూపొందినదొంగవ్యాపారి

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

ప్రఖ్యాత జ్యోతిష సాముద్రిక పండితులు, ప్రొఫెసర్ డి. ఎస్. రెడ్డి, బి. ఎస్‌సి, ఎమ్. ఏ., ఎల్. ఎల్. బి., బి. జె. కేరాఫ్ కల్కి ప్రింటింగ్ ప్రెస్, హిమాయత్ నగర్, హైదరాబాద్,29 ఫోన్: 61322.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఐ.హెచ్.ఒ. గ్రూపులు 2, 3 6 స్వామివివేకానందరోడ్డు,పోస్టుబాక్సునం6914 బొంబాయి.54 ఏ.ఎస్.

స్థలము: నల్లూరు తే. 22.2.74

శ్రీమతి పుట్టగుంట తారాబాయి గారి జీవితముపై లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూనిట్ ఆయినన్యూఇండియా ఇన్సూరెన్సు కంపెనీ వారిచే జారీచేయబడిన పాలసీ నెంబరు 978701 పోయినట్లు ఇందుమూలకముగా తెలియచేయడమైనది. ఈ తేదీ నుండి వెలదినములు లోగా ఆక్షేపణ మాకు తెలియచేయని యెడల పై పాలసీపై సరెండర్ వాల్యూ చెల్లించబడును.

(సం) జె. మాధన్,
జోనల్ మేనేజర్.

వేలం ప్రకటన

1/4/1974వ తేదినుండి 31/3/75వ తేదీవరకు ఎమ్మిగనూరు మ్యునిసిపాల్టీలోని రోజువారి మరియు వారపు మార్కెట్లలో కమేలాలలో, వారపు పశువుల మార్కెట్లు, గొర్రెలమార్కెట్లు,మాంసపుమార్కెట్లలో ఫీజులు వసూలు చేసుకొను హక్కు మరియు డబ్బా అంగళ్ళు, మున్సిపల్‌జాగాలు అద్దెకుగాను ఉపయోగించుకొను హక్కులు మొదలగునవి 11—3—74వ తేదీసోమవారం ఉదయం 10 గం. లకు మున్సిపల్ కమీషనర్‌చేగాని, వారి అనుమతి పొందిన మరి ఏయితరులచేగాని మున్సిపల్ ఆఫీసువద్ద బహిరంగముగా వేలం వేయబడును.

పై వేలములకు సంబంధించిన వివరములు, షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలిసి కొనవచ్చును.

(సం) జి. సత్యశీరామ్,
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసర్,
ఎమ్మిగనూరు మున్సిపాలిటి.

ధవళేశ్వరం గ్రామపంచాయితి కార్యాలయం,ది 25—2—74.
తిరుగు వేలంనోటీసు
Roc No. 99/74 A2.

తూర్పు గోదావరిజిల్లా, ధవళేశ్వరం గ్రామ పంచాయితీవారిచే ది 14—2—74 వ తేదీ ఆంధ్రప్రభ (దిన పత్రిక) లో ప్రకటించిన 1974—75 సం. రం. తాలుక్కు వేలంపాటలు తిరిగి ది 4—3—1974 తేదీ మంగళవారం ఉదయం 10 గం. ల నుండి బహిరంగముగా వేలము వేయబడును. వివరములు ఆఫీసు పనిచేయువేళలలో తెలుసుకొనవచ్చును.

ఇ. సత్యనారాయణ, బి. ఏ.,
కార్యనిర్వాహకాధికారి,
ధవళేశ్వరం గ్రామపంచాయితికార్యాలయం.

టెండరు నోటీసు

దోర్నాలలోని గిరిజన సంక్షేమ వసతి గృహాము మరియు పాఠశాల భవనములకు అభివృద్ధి మరియు చేర్పులుచేయుట" అను పనికి ఒంగోలు జిల్లాపరిషత్‌లోని రిజిస్టర్డు కాంట్రాక్టర్లనుండి ఈ క్రింది సంతకందారుకే సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరుఫారముకొరకు దరఖాస్తులు ది 4—3—74 సాయంత్రం గం 5.00 ల వరకు స్వీకరించబడును. టెండర్లు ది6—3—'74సాయంత్రం గం.4—30 ల వరకు స్వీకరించబడి ,ఆదేరోజుసాయంత్రం గం 4—30 లకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఇతరవివరములు ఈ ఆఫీసు పనిచేయు వేళలలో స్వయముగాతెలుసు కొనవచ్చును.

(సం) కె.రాధాకృష్ణయ్య,
23—2—74,
ఎగ్జిక్యూటివ్ యింజనీరు
జిల్లాపరిషత్, ఒంగోలు.

గ్రామ పంచాయతి, సిరిపురం
ఆర్ ఒ. పి. నెం. 24/74. ది 23.2.74

గుంటూరు జిల్లా, సత్తెనపల్లితాలూకా శిరిపురం గ్రామపంచాయతి ఏరియాలో యీ దిగువ పనిని చేయుటకు ది 11.3.74 తేదీ సా. 4 గంటలకు గ్రామపంచాయతి ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడును. ఆదేరోజు సా 4—30 ని లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో సీల్డు టెండరు తెరువబడును డిపాజిటు లేని టెండర్లు, సకాలములోరాని టెండర్లు స్వీకరించబడవు. టెండరు షరతులు, ఇతరవివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

పనిపేరు.
15వ వార్డులో శ్రీ మార్నేని చిన్నయ్య గారి స్థలముపద్ద పబ్లిక్‌బావి నిర్మాణం.
ఎస్టిమేటు రు. 3500
డిపాజిట్టు రు. 175

(Sd) S. J. RAMA RAO,
Executive Officer

అద్దెకు

స్వరాజ టాకీస్, తెనాలి.
10 సం. కు అద్దెకివ్వబడును.
12—3—74 లోగా సంప్రదించవలెను.
వివరములకు: రత్నాటాకీస్, తెనాలి.

ఏజంట్లు కావలెను

మా ప్రఖ్యాత భవాని సిల్కు, కాటన్ తివాశీలకు,పక్కదుప్పట్లకు కమీషన్ ఏజెంట్లు కావలెను. ఇంగ్లీషులో వివరాలకు వ్రాయండి.

Sree Veerabhadra Industrials,
P B No 24, Bhavani P. O.
(Via) Erode (Tamil Nadu)

మా సుప్రసిద్ధ టార్పాలిన్‌లకు, నైలాన్‌దోమ తెరలకు, నైలాన్ సంచులకు ధారాళమైన కమిషన్ పద్ధతి ఆర్డర్లు బుక్‌చేయుటకు ఏజెంట్లు కావలెను—ఇవిగాక నారగుడ్డ, గోనెసంచులు పాలిథిన్ సంచులు, పంపుసెట్లు—ఇంగ్లీషులో వ్రాయండి.

ANIL ENTERPRISES.
Gadag-Betgeri -582101

వేలం నోటీసు

లారి వేలం
మహారాజశ్రీ రాజమండ్రి సబార్డినేటు జడ్జివారి కోర్టులో
I. A. 667/73 in O.S. 77/73
పుండవిల్లి వెంకట సుబ్బారావు—వాది పిటీషనరు
ఎదిరి
వెంకటేశర అండ్ కంపెనీ రిజిష్టర్డు పార్టనర్‌షిప్
Represented by Managing Partners
1. యస్. సత్యనారాయణరాజు, 2. కుమారగణపతివర్మ మరియు ఇతరులు ప్రతివాది.

సదరు పై గ్రంధములో శ్రీ కోర్టువారు తిరిగి త. 22—2—74 ను ఆర్డరుచేసినందున బుధవారం ది. 6—3—74 తేదీని ఉదయం 10—30 గంటలకు సబ్‌కోర్టు ప్రక్కన స్టేటుబ్యాంకు దిగువభాగమున విల్చివున్న ఏ. ఏ. పి. 1374 నెంబరుగల 12టన్నుల డి మోడల్ బెంజిలారీ అమ్మివేయబడును. సదరులారీ కొనుక్కునేవారు ¼ సొమ్ము కట్టుటకు సిద్ధముగా రావలెను. మిగతాసొమ్ము 7 రోజులలోగా కట్టవలెను. పాట కోర్టు కన్‌ఫర్మ్ చేస్నే తర్వాత లారీ కొన్నవార్కి రిలీజు చేయబడును. లారీని కొనుక్కునేవారు తనిఖి చేసుకొనవచ్చును.

రాజమండ్రి, ఎస్. నబీవుల్లాషా,
26—2—74. కోర్టు రిశీవరు

టెండర్లకు పిలుపు

నోటీసు

దిగువ పేర్కొన్న పనులకు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్(పిఅండ్‌టి)హెచ్.నెం.3—4—847 బర్కత్‌పుర, హైదరాబాద్—500027 వారిచే సెంట్రల్ పి.డబ్ల్యు.డి.కి చెందిన అర్హతగల అప్రూవుడు కాంట్రాక్టరులనుంచి రాష్ట్ర పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్. రైల్వేలకుచెందిన తగు జాబితాలోని కంట్రాక్టరుల నుంచి 15.3.74 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు సీలువేయబడిన ఐటం రేటు టెండర్లు కోరబడుతున్నవి.

భీమవరం వద్ద హెడ్‌పోస్టాఫీసు బిల్డింగు నిర్మాణం. ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ సర్వీసెస్ సహా.

టెండరుకు అంచనా వేయబడిన మొత్తము: రు. 4,24,785 —
ఎర్నెస్టుమనీ: రు. 10,620—
టెండరు ఖరీదు (వాపసు యివ్వబడదు): రు. 15+3¼% (అమ్మకం పన్ను)
గడువు: 16 (పదహారు) నెలలు

టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు తెరువబడును. ఎర్నెసు మనీ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గ్యారంటీ గల ఏ షెడ్యూల్డు బ్యాంకిలోనైనా డిపాజిట్ చేసి తీసుకొన్న డిమాండు డ్రాఫ్టుగాని, డిపాజిట్ ఎట్ కాల్‌రిసీట్ గాని టెండరుతో పాటు సీలువేసిన కవరులో పంప వలెను. షరతులు, టెండరు ఫారాలు ఈ ఆఫీసు నుంచి ఆఫీసు పనిచేసే అన్ని రోజులలోను సెట్టు 1కి రు. 15 +3¼% చొప్పున ప్రతీ సెట్టుకు చెల్లించి, 13.3.74 లోపుగా ఒరిజినల్ కరెంట్ ఇన్‌కంటాక్సు సర్టిఫికేట్, కంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ దాఖలాతో పాటు పంప వలెను.

పైన చెప్పిన విధంగా ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సివిల్ డివిజన్ (పిఅండ్‌టి)
హైదరాబాద్— 500027

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వారపత్రిక

ప్రకటన

మచిలీపట్నం మునిసిపాలిటి
ఫారం నెం. 13.
Roc. No. 3402/73 A2

ఆంధ్రప్రదేశ్ టవును ప్లానింగు రూలు 43 క్రింద డ్రాఫ్టు డిటైల్డు టవును ప్లానింగు స్కీము నెం. 6 టి. పి. నెం. 35—63 ప్రచురణ చేయబడినది.

1. ఇందుమూలముగా తెలియ పరచునదేమన ఈ క్రింది షెడ్యూలులో వివరించబడిస్థలములలో కౌన్సిలు వారిచే తయారు చేయబడిన డ్రాఫ్టు స్కీము నెం. 6 టి. పి. నెం. 35—63 డి. 11—2—74 తేదీన మునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డు మీద ప్రచురణ చేయబడినది.

2. స్కీముపూర్తిగాను జతపరచబడినది. మరియు ప్లాను, మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు వేళలయందు ఉచితముగా తనికీ చేసుకొనవచ్చును. స్కీము ప్లాను కాపీలు మునిసిపల్ ఆఫీసు వద్ద యీ క్రింద ధరలకు అమ్మకమునకు లభ్యముగా మన్నవి.

స్కీము నెం. 6. మ్యాపు నెం. 2, రూ. 25—00.

3. డ్రాఫ్టు స్కీమువలన ఇబ్బంది కలిగిన వారెవరైనను ది. 30—4—74 తేదీలోగా కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు గారికి ఏవిధమైన ఆక్షేపణలు లేక సంహాలు దానికి సంబంధించినవి వ్రాత పూర్వకముగా తెలియపర్చవలెను.

షెడ్యూలు.
....

ఉత్తరము:— మునిసిపల్ కసరిహద్దు
తూర్పు: సర్వే వార్డు నెం. 4 నంద. యస్. యస్. నెం. 49 భాగము, 48, 47, 15, 13, వెంబడి సదరు సర్వే వార్డులోని మునిసిపల్ సరిహద్దును కలియు వరకు.
దక్షిణం:— సర్వేవార్డు నెం. 2. నందు యస్. యస్. నెం. 159, 155, 154, 142 130, 131, 103, 93, 95, 78, 70, 72, 73, 31, 32 వెంబడి సదరు వార్డులోని ఆర్. యస్. నెం. 228 మరియు 227 వెంబడి యస్. యస్. నెం. 49 సర్వేవార్డు నెం. 4 ను కలియు వరకు.
పడమర:— సర్వేవార్డు నెం. 6 నందు యస్. యస్. నెం. 159 భాగము, మరియు సర్వేవార్డు నెం. 2 నందు యస్. యల్. నెం 19, 20, 18, 1, 2 4 వెంబడి అదే వార్డులోని మునిసిపల్ సరిహద్దును కలియు వరకు వెరసి ఎకరముల 376.40 సెంట్లు విస్తీర్ణము గలది.

మచిలీపట్నం, సం. ఎస్. మంంగాచార్యులు,
.2...1974. కమీషనరు మరియు
స్పెషల్ ఆఫీసరు.

మచిలీపట్నం మునిసిపాలిటి
ఫారం నెం. 13.

డిటైల్డు టవున్ ప్లానింగు స్కీము నెం 7 డ్రాఫ్టు స్కీము నెం. 34—63 ఆంధ్రప్రదేశ్ టవున్ ప్లానింగు రూలు నెం. 43 క్రింద ప్రచురణ చేయుట.

ఇందుమూలముగా తెలియ పరచునదేమనగా క్రింది షెడ్యూలులో వివరించబడిన స్థలములలో మునిసిపల్ కౌన్సిలు వారిచే తయారుచేయబడిన డ్రాఫ్టు స్కీము నెం. 34—63 మునిసిపల్ ఆఫీసునోటిసుబోర్డు మీద21.2.1974 న ప్రచురణచేయబడినది.

2. స్కీము పూర్తిగా, దానికి సంబంధించిన కాగితములు మరియు ప్లాను మునిసిపల్ ఆఫీసులో ఆఫీసు వేళలందు ఉచితముగా తనిఖి చేసుకొనవచ్చును. స్కీము ప్లానుకాపీలు మునిసిపల్ ఆఫీసు వద్ద క్రింది ధరకు అమ్మకమునకు లభ్యముగా వున్నవి.

స్కీము ప్లాను కాపి ఒకటికి రూ. 25.

డ్రాఫ్టు స్కీము వలన ఇబ్బంది కలిగిన వారెవరైనను 30—4—1974 తేదిలోగా కార్యనిర్వాహకాధికారి గారికి ఏవిధమైన ఆక్షేపణలు లేక సంహాలు దానికిసంబంధించినవి వ్రాతపూర్వకముగా తెలియపర్చవలెను.

షెడ్యూలు:—
హద్దులు:—
ఉత్తరము:— డి. వి. సుబ్బారావు రోడ్డు కబేళావరకు యస్. యస్. నెం. 149, 150, 152, 170, 35.
తూర్పు: పోర్టు రోడ్డు యస్. యల్. నెం. 94, 218, 217 డి. వి. సుబ్బారావు రోడ్డు జంక్షను నుండి మునిసిపల్ హద్దు వరకు.
దక్షిణం:— మునిసిపల్ హద్దు.
పడమర:— మునిసిపల్ కబేళా ముందు నుండి పుల్లింగిపాలెం వరకు యస్. యర్. నెం. 205, 148 లను కలుపు రేఖ.

మచిలీపట్నం (సం) ఎస్. మంగాచార్యులు,
మునిసిపాలిటి, కమీషనరు అండ్ స్పెషల్
... 2...1974. ఆఫీసరు,

ఉచితము! ఉచితము!
తెల్లపచ్చలు
అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.
PREM TRADING CO. (S.N.),
P.O. Katri Sarai (GAYA).

పత్రికల ఫైనాన్స్ కార్పొరేషన్ ఈఏడాదిలోనే ఏర్పాటయ్యే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 1: 1974—57 వార్షిక బడ్జెట్ ప్రతిపాదనలను పురస్కరించుకుని వార్తాపత్రికల ఫైనాన్సు కార్పొరేషన్ ఈ ఏడాదిలోనే ఏర్పాటు కావచ్చు.

ఈ కార్పొరేషన్ మూలధనం నిమిత్తం బడ్జెట్‌లో రు. 20 లక్షలు కేటాయించడం జరిగింది.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

11 కె.వి ఆయిల్ ఫీల్డ్ ఔట్ డోర్ టైపు పొటెన్షియల్ ట్రాన్స్‌ఫార్మర్లకు టెండరు స్పెసిఫికేషన్ : 2/74 గడువు తేదీ పొడిగింపు

స్పెసిఫికేషన్ నెం. 2/74 క్రింద టెండర్లు స్వీకరించే తుదితేదీ 15—3—74 మధ్యాహ్నం 3—00 గంటలవరకు పొడిగించ బడింది. అవి ఆదేరోజున సాయంత్రం 4—00 గంటలకు తెరువబడతాయి. టెండరుషెడ్యూల్సు 14—3—74 తేదీ సాయంత్రం 5—00 గంటల వరకు విక్రయించబడును.

ఫోన్ : 2258 జె. ఎస్. ఎన్. మూర్తి,
తంతి: ఆపరేషన్. సూపరింటెండింగ్ ఇంజనీర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

లారీ బాడీ బిల్డింగ్‌కు టెండరు స్పెసిఫికేషన్ 1/74

స్పెసిఫికేషన్ నెం. 1/74 పరంగాటెండర్లుస్వీకరించడానికి తుది తేదీ 16.3.1974 తేదీ మధ్యాహ్నం 3— 00 గంటల వరకు పొడిగించబడింది టెండర్లు అదేరోజు సాయంత్రం 4— 00 గంటలకు తెరువబడతాయి. టెండరు షెడ్యూల్సు 15— 3— 1974 తేదీ సాయంత్రం 5— 00 గంటల వరకు విక్రయించబడతాయి.

ఫోన్: 2258, జె. ఎస్. ఎన్. మూర్తి,
తంతి: ఆపరేషన్ సూపరింటెండింగ్ ఇంజనీర్

దక్షిణ మధ్య రైల్వే

రైల్వే ప్రమాదం అధికార దర్యాప్తు

25—2—74వ తేదీ దక్షిణమధ్య రైల్వే విజయవాడసెక్షన్‌లో దొనకొండ—గుంటూరు మీటర్‌గేజి సింగిల్ లైన్ సెక్షన్ న సారావుపేట, సాతులూరు స్టేషన్‌లమధ్య కి.మీ. 638/15 వద్ద కాపలాదారు లేని లెవెల్ క్రాసింగు వద్ద ఏపిజి. 3069 నెంబరు గల మోటారు లారీ నెం. 256 సంధ్యా—గుంటూరు ప్యాసింజరుతో ఢీకొన్న ప్రమాదాన్ని గురించి శ్రీ పి.ఎం.ఎస్. మూర్తి డిప్యుటి కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ, సదరన్‌సర్కిల్, బెంగుళూరు (భారత ప్రభుత్వ టూరిజం అండ్ సివిల్ ఏవియేషన్ మంత్రిత్వశాఖ) నరసారావుపేట స్టేషన్ వద్ద 4— 3— 1974 తేదీని ఉదయం 11—00 గంటలకు అధికారరీత్యా విచారణ ప్రారంభిస్తారు.

సదరు ప్రమాదాన్నిగురించి దీనికి సంబంధించిన విషయాలను గురించి తెలిసిన వారెవరైనా సాక్ష్యమీయగోరితే 4—3—74 తేదీని నరసారావుపేట స్టేషన్ వద్ద యివ్వవచ్చు. లేదా అడిషనల్ కమిషనర్ ఆఫ్ రైల్వే సేఫ్టీ నెం. 7, శేషాద్రిరోడ్, గాంధినగర్, బెంగుళూరు—9కి వ్రాయవచ్చు.

జనరల్ మేనేజరు
సికింద్రాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఎక్సయిజ్ డిపార్టుమెంట్

నెం. 4805/73—74/బి4. గవర్నమెంట్ డిస్టిలరీస్ నారాయణగూడ
హైదరాబాద్ ఏ. పి. 12—2—1974.

నోటిఫికేషన్

చల్లపల్లి షుగర్‌మిల్సు లిమిటెడ్, చల్లపల్లి, కృష్ణాజిల్లానుంచి, గవర్నమెంట్ డిస్టిలరీ, కామారెడ్డి సెక్రెయాల్, నిజామాబాద్ జిల్లా, ఏ. పి. కి సుమారుగా 4585 మెట్రిక్ టన్నుల మొలాసెస్ (ఇంకా ఎక్కువ లేదా తక్కువకావచ్చు) తమస్వంత డ్రమ్ములలో రవాణాచేసి సప్లయిచేయుటకు జనరల్ మేనేజర్, గవర్నమెంట్ డిస్టిలరీస్, నారాయణగూడ హైదరాబాద్‌వారికి ట్రాన్సుపోర్టు కంట్రాక్టరులు సీలువేయబడిన టెండర్లు పంపవలసినదిగా కోరబడుతున్నారు. రవాణా చెయ్యవలసిన ఫస్టుగ్రేడ్ మొలాసీలు మెట్రిక్‌టన్నుకి తెలిపేటట్లు యీ క్రిందివి కూడా చేర్చివుండవలెను.

1. ఫస్టుగ్రేడ్ మొలాసెస్ (కంట్రోల్ రేటుకు) ఖరీదు చెల్లిన టెండరుదారుకు కావలసిన పరిమితిమేరకు పై షుగర్ ఫ్యాక్టరీనుంచి, గవర్నమెంటు డిస్టిలరీ, కామారెడ్డికి గొనిపోవడానికి 1961 సం. రపు మొలాసిస్ కంట్రోల్ ఆర్డరు క్రింద ఒకపర్మిట్ జారీ చెయ్యబడును.
2. రవాణాఖరీదు (మెట్రిక్ టన్నుకురేటు).
3. రెండుచోట్ల (మెసర్సు చల్లపల్లి షుగర్ లిమిటెడ్, చల్లపల్లి కృష్ణాజిల్లా, మరియు గమ్యస్థానం, గవర్నమెంటు డిస్టిలరీ, కామారెడ్డివద్ద) లోడింగ్, అన్‌లోడింగ్ వగైరాలు.
4. లీకేజీలు.
5. స్థానిక పన్నులు ఏవైనావుంటే, అవి వెలుమెంటు (తూకం చార్జిలు)
6. గవర్నమెంటు డిస్టిలరీ, కామారెడ్డికి 15 రోజులపాటు రిజర్వుస్టాకులో వుండేటట్లు సప్లయి మెయింటెనెన్సు(రోజుకు సగటున 23 నుంచి 25 మెట్రిక్ టన్నులు కావలసి వుంటుంది).

టెండర్లు అంగీకరించబడిన తరువాత, అంగీకారపు దస్తావేజు పూర్తికాగానే గవర్నమెంటు డిస్టిలరీ, కామారెడ్డికి మొలాసెస్ సప్లయి ప్రారంభం కావలెను.

తుది జూకానికి పిదప గవర్నమెంటు డిస్టిలరీ, కామారెడ్డి వద్ద డెలివరీ యివ్వబడిన సరుకు పరిమితికి మాత్రమే సొమ్ము చెల్లించబడును.

టెండరుదార్లు మొలాసెస్ క్వింటాల్‌కు ఒకరూపాయ వంతున ఎంతవుతుందో దాని సహాసమైన మొత్తాన్ని ఎర్నెస్టుమనీ క్రింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో జనరల్ మేనేజర్, గవర్నమెంట్ డిస్టిలరీస్, నారాయణగూడా, హైదరాబాద్ ఏ. పి. పేర చెల్లించి తీసుకొన్న ఒరిజినల్ చలానా/ఫిక్సెడ్ డిపాజిట్ రసీదు టెండరుకు జతపరచవలెను. ఎర్నెస్ట్‌మనీ ధరావతు జతపరచ బడని టెండర్లు తిరస్కరించబడగలవు.

జనరల్ మేనేజర్, గవర్నమెంట్ డిస్టిలరీస్ నారాయణగూడా హైదరాబాద్‌వారు ఏ టెండరునైనా లేక టెండర్లనైనా ఎట్టి కారణము తెలుపకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు అధికారం కలిగివున్నారు. ఈ కాంట్రాక్టు ఒక వారం రోజుల నోటీసులో టెర్మినేట్ చెయ్యవచ్చు.

టెండర్లు పంపడానికి తుదితేదీ 20—3—74 మధ్యాహ్నం 3—00 గంటలు.

టెండర్లు జనరల్ మేనేజర్, గవర్నమెంట్ డిస్టిలరీస్, నారాయణగూడా వారి ఆఫీసులో జనరల్ మేనేజర్‌చేగాని లేదా ఆయన అధికారం పొందిన ఏ ఇతర ఆఫీసర్‌చే నైనాగాని 20—3—1974 తేదీ మధ్యాహ్నం 3—15గంటలకు అసమయంలో హాజరుకాగల టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

షరతులు, నిబంధనల వివరాలు, టెండరు ఫారాలు, రవాణా కాంట్రాక్టుకు సంబంధించిన ఇతర వివరాలు జనరల్ మేనేజర్, గవర్నమెంట్ డిస్టిలరీస్, నారాయణగూడా హైదరాబాద్ వారి ఆఫీసునుంచి టెండరు డాక్యుమెంటుకు రు. 10 — వంతున ఈ ఆఫీసులో ఏ పనిరోజున అయినా, ఆఫీసు వేళలలో చెల్లించి, పొందవచ్చును.

[సం] జనరల్ మేనేజర్
గవర్నమెంట్ డిస్టిలరీస్.

ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్

(ఒరిస్సా ప్రభుత్వం నిర్వహిస్తున్న సంస్థ)
నౌరంగ్‌పూర్ డివిజన్

టెలిఫోన్: 24 (రెసిడెన్స్)
44 (ఆఫీసు)
తంతి: టింబర్.

కలప వేలం అమ్మకం

తాజా సాల్, సహజ, బిజ, మరియు ఇతరరకాల గుండ్రని కలపదూలాలు మా పెద్దపల్లి సామిల్లు డిపోవద్ద లాటుగా పేర్చబడినవి 13—3—74 తేదీని, నౌరంగపూర్ సామిల్లుడిపోవద్ద పేర్చినవి 14.3.74 తేదీని ప్రతిరోజు ఉదయం 10 గంటలనుంచి ప్రారంభించి వేలం వేయబడును—వివరాలకు దిగువ సంతకందారును సంప్రదించండి.

ఫర్ ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్.

(సం) ఆర్. ఎన్. దాస్,
నౌరంగపూర్ డివిజన్:పోస్టు నౌరంగపూర్
(జిల్లా), కోరాపుట్ (ఒరిస్సా).

ది మైసూర్ ఐరన్ అండ్ స్టీల్ లిమిటెడ్, భద్రావతి

23—2—1972.

విషయం: 4"×3' సైజు ఎం. ఎస్. ఇన్‌గాట్సు అమ్మకానికి టెండరు.

4"×3', సైజు — వేర్వేరు నిడివిలు కల ఎం. ఎస్. ఇన్‌గాట్సు సుమారుగా 150 టన్నులు 'ఉన్నది ఉన్న పద్ధతిలో' అమ్మకానికి సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. ఎంఐఎస్ఎల్— సాధ్యమైనపుడల్లా వాటిని వాగన్లలో రవాణాచేసే ఏర్పాటుకు ప్రయత్నిస్తుంది. అలా వీలుగాకపోతే టెండరుదారులు మెటీరియల్ రోడ్డుమీదుగా గొనిపోవడానికి తమ ఏర్పాట్లు తామేచేసుకోవలెను. దిగువ సంతకందారుచే టెండర్లు స్వీకరించబడడానికి తుదితేదీ 2—3—1974.

(సం) ఎస్. టి. శాస్త్రి,
డివిజనల్ మేనేజర్ (కమ్మర్షియల్).

యు-ఫోమ్ బహుమతిస్కీము-ఆల్ ఇండియా ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్, హైదరాబాదు-1974

1వ మరియు 4వ బహుమతుల క్యాష్ మెమోలు కలిగి యింకా బహుమతులు క్లెయిము చెయ్యని వారు వాటిని గొనివచ్చి తమ బహుమతులను తీసుకు వెళ్ళవలసిన దనీ లేదా యు—ఫోమ్ ప్రైవేట్ లిమిటెడ్, సనత్‌నగర్, హైదరాబాద్—500018 (టెలిఫోన్ నెం:39441) కి రిజిస్టర్డు పోస్టుద్వారా క్యాష్ మెమోలు సంపవలసినదనీ కోరబడుతున్నారు. బహుమతులు 12—3—1974 లోపుగా పొందవలెను. ఆ తరువాత ఏ క్లెయిము అంగీకరించబడదు.

1వ బహుమతి: సియొస్పావ్యాక్రెజ్ మరియు 2 దిండ్లు క్యాష్ మెమో నెం: 12096 4వ బహుమతి: బోల్‌స్టర్ మరియు 2 కుషన్లు క్యాష్ మెమో నెం: 26074 యు—ఫోమ్—ఒరిజనల్ పాలియోరతిపేఫోమ్

శ్రీ జ్ఞానప్రసూనాంబ శ్రీ కాళహస్తీశ్వరస్వామి దేవస్థానము, శ్రీ కాళహస్తి.

చిత్తూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్

శ్రీ చక్రప్రతిష్ట, కలశప్రతిష్ట మరియు అష్టబంధన మహాకుంభాభిషేక మహోత్సవములు, ది. 24-3-74 నుండి 1-4-74

శ్రీకాళహస్తి క్షేత్రము పంచభూత లింగక్షేత్రములలో ప్రశస్తమగు వాయులింగ క్షేత్రము. ఈ క్షేత్రము దక్షిణకైలాస మని పురాణ ప్రసిద్ధము. ఈ పురాతన క్షేత్రమందు కొన్ని శతాబ్దముల క్రిందట కట్టబడిన గోపురములు మరియు యితర కట్టడముల జీర్ణోద్ధరణలు జరుగుచున్నవి. పై మహోత్సవములు శ్రీ కంచికామకోటి పీఠాధిపతుల అనుజ్ఞతో జరుపబడుచున్నవి.

నవకుండయాగము, పంచకుండయాగము, ఏకకుండయాగము మరియు స్థండిలయాగములకు వరుసగా రోజుకి రు. 600—, 250 —, 100—, 50 — చొప్పున చెల్లించిన భక్తుల గోత్రనామములతో సఫలప్పూర్వకముగా, పూజహోమములు జరుపబడును. వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాసిన తెల్పబడును.

ఆస్తిక మహాశయులు భూరివిరాళములొసగి, పై పవిత్ర కార్యక్రమములలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులుగా ప్రార్థన

సరః— 1. "మరమ్మతులు మరియు జీర్ణోద్ధరణ" లకు చెల్లించిన విరాళములకు ఇన్‌కంటాక్సు మినహాయింపబడును.
2. విరాళములు "సెక్రటరీ, మహాకుంభాభిషేకం కమిటి" పేర పంపవలయును.
3. చెల్లించిన విరాళములకు రసీదులు పొంద ప్రార్థన.

సెక్రటరీ,
మహాకుంభాభిషేకము కమిటి.

HAL

హైదరాబాద్ డివిజన్ (ఎలెక్ట్రానిక్స్) కు కావలెను

వరుస నెం.	ప్రకటన నెం.	ఉద్యోగం జీతంస్కేలు	ఉద్యోగాల సంఖ్య	విద్యార్హతలు
1.	హెచ్ఏఎల్/హెచ్‌డి/8/74	ఇన్‌స్ట్రక్టర్ రు. 225—15—405—20—445—ఇబి—20 —485.	1 (షెడ్యూల్డు కులాలకు రిజర్వు చెయ్యబడినది)	మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా
2.	హెచ్ఏఎల్/హెచ్‌డి/9/74	డ్రాఫ్ట్స్‌మన్ బి రు. 160—8—184—9—265—ఇబి—10—285	3 (షెడ్యూల్డుజాతికి రిజర్వు చెయ్యబడినది)	మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా
3.	హెచ్ఏఎల్/హెచ్‌డి/10/74	ప్లానర్—బి రు. 160—8—184—9—265 ఇబి—10—285	1 షెడ్యూల్డుజాతికి రిజర్వు చెయ్యబడినది	మెకానికల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా.
3.	హెచ్ఏఎల్/హెచ్‌డి/11/74	మిల్లర్—బి—టర్నర్—బి, అండ్ షీట్‌మెటల్ వర్కర్—బి రు. 115—5—130—6—172—ఇబి—6—190.	7 (5 షెడ్యూల్డు కులాలకు 2 షెడ్యూల్డు జాతులకు రిజర్వు చెయ్యబడినవి.)	హెచ్ఎస్‌సి.ఐ.టి. ఐ/ఎస్ఎసి. మిల్లింగు/షీట్ మెటల్ ట్రేడ్‌లో

గమనిక :

1. తమకు రిజర్వు చెయ్యబడిన ఉద్యోగాలకు షెడ్యూల్డు కులం షెడ్యూల్డుజాతి అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చెయ్యవలెను.
2. కనీసపుజీతం స్కేలుమీద వరుస నెంబర్ 1 వ ఉద్యోగానికి కట్టే మొత్తం వేతనం రు. 446 — వరుస నెంబరు 2, 3 ఉద్యోగాలకు రు. 351, వరుస నెం. 4 వ ఉద్యోగానికి రు. 281 —
3. అసాధారణమైన అర్హతలు కల అభ్యర్థికి అయిదు అడ్వాన్సు ఇంక్రిమెంట్లమేరకు హెచ్చు ప్రారంభజీతం యివ్వడం విషయమై ఆలోచించ బడగలదు.
4. షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డుజాతుల అభ్యర్థుల విషయంలో కనీసపు అనుభవ కాలపరిమితి రెండేళ్ళ మేరకు సడలించబడవచ్చు.
5. భారత ప్రభుత్వ విద్యా మంత్రిత్వ పరిశ్రమల శిక్షణ కార్యక్రమం క్రింద శిక్షణ పొందిన కాలపరిమితి అనుభవం క్రింద పరిగణించబడగలదు.

30—3—1974 నాటికి అనుభవం :

1 వ ఉద్యోగానికి : కనీసంలో 2 సంవత్సరాల అనుభవం వుండాలి. వేర్వేరు ప్రాజెక్టుకు, జామెట్రికల్ కన్‌స్ట్రక్షన్ ట్రిగ్నామెట్రికల్ కాల్‌క్యులేషన్ వగైరా సవివరమైన డ్రాయింగులు వేయగలిగి వుండాలి. ఫిట్స్, టోలరెన్సెస్, ఇతర వేర్వేరు స్టాండర్డులు తెలిసివుండాలి. ఏషయంలో వేర్వేరు ట్రేడ్ అప్రెంటిస్‌లకు, ట్రెయినీలకు తరగతులు నిర్వహిస్తూ శిక్షణ నివ్వగలశక్తి, భాషా పరిజ్ఞానం, అభిరుచి ముఖ్యంగా వుండాలి.

2 వ ఉద్యోగానికి : అనుభవం, టోలరెన్సులు, ఫిట్సు తెలిసివుండాలి. ప్రిసిషన్ మెట్రోలాజికల్ ఇన్‌స్ట్రుమెంట్లు ఉపయోగించ గలగాలి. వివిధ ముడిపదార్థాలను గురించి, ఇంజనీరింగ్ స్పెసిఫికేషన్‌ను గురించి తెలిసివుండాలి. పార్ట్సు స్కెచెస్‌నుండి వర్కింగ్ డ్రాయింగులు వేయగలగాలి.

3 వ ఉద్యోగానికి: షాప్ ప్లానింగ్, టూల్ ప్లానింగ్, ప్రోగ్రెస్‌చేజింగ్, వేర్వేరు మెషిన్ సెంటర్ల లోడింగ్, ప్రొడక్షన్, డాక్యుమెంటు రక్షణలో ఒక లైట్ ఇంజనీరింగ్ అండ్ అలయిడ్ ఇండస్ట్రీలో అనుభవం వుండాలి.

4 వ ఉద్యోగానికి: ఆయా ట్రేడ్స్‌లో ఐటిఐ సర్టిఫికేట్ కలిగివుండి, పేరుపొందిన సంస్థలో కనీసం ఒక సంవత్సరం అనుభవం కలిగి వుండాలి బ్లూప్రింట్ రీడింగు, ఇంజనీరింగు టోలరెన్సులు, మెట్రోలాజికల్ ఇన్‌స్ట్రుమెంట్లు, వర్కుషాపు మేథమేటిక్స్, మరియు టూల్సు, మెటీరియల్స్‌ను గురించి తెలిసివుండాలి.

వయస్సు: పై ఉద్యోగాలకు చివరితేదీనాటికి 35 సంవత్సరాలుపూర్తిచేసి వుండరాదు. అయితే 5 సంవత్సరాలమేరకు సడలించబడవచ్చు.

దరఖాస్తు ఫారాలకు, ఇతర వివరాలకు అసిస్టెంట్ పెర్సనల్ మేనేజర్, హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, హైదరాబాద్ డివిజన్, హెచ్ఏఎల్ పోస్టు, హైదరాబాద్—500042 కు స్వంత చిరునామా వ్రాసిస్టాంపులు (35పైసలు)అంటించిన 28 సెంమీ ×12 సెంమీ. కవరుతోపాటు రిఫరెన్సు నెంబరు, ఉద్యోగంపేరు కవరుపైన వ్రాసి పంపాలి. పూర్తిచేసిన దరఖాస్తుఫారం ఆయనకు 30—3—74 న గాని అంతకు ముందుగాగాని చేరాలి.

భారతీయ పౌరులు మాత్రమే దరఖాస్తు చెయ్యాలి.

HINDUSTAN AERONAUTICS LTD.

నగల వేలం

3—3—1974, ఆదివారం ఉదయం 10-30 గంటలకు

హొటల్ మనోరమ

కాన్ఫరెన్సు హాలులో

బందరురోడ్డు, విజయవాడ—2 వద్ద ఆకర్షణీయమైన డిజైనులలో విలువైన అవలు వజ్రాలు, వచ్చలు, ముత్యాలు. కెంపులు పొదిగిన ఆభరణాలు. ఆదివారం ఉదయం 9—30 గంటల నుంచి చూడవచ్చును. ఈ నగలు గోల్డు కంట్రోలు చట్టం క్రింద రావు.

మోహిత్ బ్రదర్స్ (రిజిస్టర్డ్) ఆక్షనర్స్

తెల్ల మచ్చలు

మేము గొప్పగా చెప్పుకోవడములేదు. మా ఆయుర్వేదమందు "శ్వేత మోచన్" 3 రోజులలో రంగునుమార్చి కొద్ది రోజులలో తెల్ల మచ్చలను తొలగించును. వేలాది మంది ప్రశంసించారు. ప్రచారానికి ఒక బుడ్డి మందు ఉచితముగా పంపుతాము.

ELEGANT TREATMENT CENTRE,
P.O. Katrisarai. (GAYA).

ఏప్రిల్ 10 తర్వాత సమ్మెకు రైల్వే సిబ్బంది నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 1 : వచ్చే నెల 10 లోగా తమ కోర్కెలు తీర్చని పక్షంలో వివిధ తరగతులకు చెందిన సుమారు 20లక్షల మంది రైల్వే ఉద్యోగులు ఏప్రిల్ 10 తర్వాత ఏరోజునుంచైనా సమ్మె చేయబోతున్నారు. విస్సూటితో ఇక్కడ ముగిసిన రైల్వే సిబ్బంది జాతీయ సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారు. రైల్వే సిబ్బంది కోర్కెలను వచ్చేనెల 10-లోగా పరిష్కరించవలసిందిగా ఈ సమావేశం ఒక తీర్మానం ద్వారా రైల్వేశాఖను కోరింది. అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జార్జి ఫెర్నాండెజు ఈ తీర్మానాన్ని ఇక్కడ పత్రికలకు విడుదల చేశారు.

జీవన వ్యయ సూచికతో కరువుభత్యాన్ని అనుసంధానం చేయాలని, 1971—72, 72 73 సంవత్సరాలకు ఒకనెల వేతనం చొప్పున బోనసును చెల్లించాలని, సబ్సిడీ ధరలకు ఆహార ధాన్యాలు, అత్యవసర వస్తువులను అందచేయాలని, రైల్వే సిబ్బంది పని గంటలు రోజుకు 8 గంటలు మేరకు మాత్రమే పరిమితం చేయాలని, రైల్వే సిబ్బంది అందరిని పారిశ్రామిక కార్మికులుగా పరిగణించాలని రైల్వే సిబ్బంది కోరుతున్నారు.

నిందుగుండలో ఘోర అగ్నిప్రమాదం

బాలిక మృతి:

విశాఖపట్నం, మార్చి 1: నర్సీపట్నం సమీపంలోని నిందుగుండ గ్రామంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మూడు సంవత్సరాల వయస్సు గల ఒక బాలిక మరణించింది. ఈ అగ్నిప్రమాదంలో 550 ఇళ్ళు దగ్ధమైనాయి.

ప్రత్తి పండించే రైతులకు హెచ్చరిక

మెటాసిస్టాక్స్‌ను వాడి సారాన్ని పీల్చే పురుగుల నుండి మీ పంటను కాపాడుకోండి.

ఫోలిథియాన్ తక్కువ విషప్రమాణం గల కీటకనాశని, కొరికితినే నమిలే చీడపురుగులను వెంటనే అరికడుతుంది.

ప్రత్తి కాయను తొలిచే పురుగులపై ఫోలిథియాన్ కాంబి ద్రవమును స్ప్రే చేయండి లేక

మెటాసిడ్ కాంబి పొడిని చల్లండి.

మెటాసిస్టాక్స్, ఫోలిథియాన్, ఫోలిథియాన్ కాంబిలను స్ప్రే చేయుటకు లేక మెటాసిడ్ కాంబి పొడిని చల్లుటకు వాటితో వుండే కరపత్రాలను చదివి అట్లే వాడండి.

చీడపురుగుల వలన ప్రత్తి పంటకు వచ్చే నష్టాన్ని పూర్తిగా ఆపుటకు తప్పక వాడండి.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

ఘ1528 (753)

త్వరలో ప్రారంభం

మెస్సర్స్ శ్రీ లక్ష్మి
మెయిన్‌రోడ్, కొత్తగూడెం (ఏ పి)

గ్వాలియర్ సూటింగ్ GR
ఆథరైజ్డ్ రిటైల్ డీలర్

మీ కొరకై ప్రత్యేకంగా అలంకరించ బడిన మా సరిక్రొత్త షోరూమ్‌కు దయచేయండి
ముచ్చట గొలిపే సూటింగ్, అత్యద్భుతం మరియు అపురూపం
గ్వాలియర్ సూటింగ్/గ్వాలియర్ షర్టింగ్
ది గ్వాలియర్ రేయాన్ సిల్క్ మాన్యుఫ్యాక్చరింగ్ (వీవింగ్) కంపెనీ లిమిటెడ్, బిర్లానగర్, గ్వాలియర్ ఎమ్.పి

ప్రారంభరోజునుండి ఒక వారంరోజులవరకు 5% డిస్కౌంటు

తమిళనాడు రాఫిల్ స్కీము

63 వ స్పెషల్ పొంగల్ బంపర్ డ్రాలో

యివ్వబడిన ప్రత్యేక బహుమతులు

డ్రా తేదీ: 26-2-1974

బహుమతులు గెలిచిన నెంబర్లు

డ్రా జరిగిన చోటు: రాజాజీ హాలు

అన్ని సీరిస్‌కు ఉమ్మడి

మొదటి బహుమతి	రు. 5,00,000
సీరిస్	"కెప"
నంబరు	"618282"
రెండవ బహుమతి	రు. 2,00,000
సీరిస్	"కెయు"
నంబరు	"461712"

'కెటి' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

460004

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

105120 517448 608994 798681
928328

FIFTY THIRD PRIZES OF RUPEES 1,000/- EACH:

021335 065754 080411 083779
089048 172734 209875 225797
235392 238492 248393 254783
256248 296583 299803 311382
315993 316233 327349 335289
356294 360841 411325 415139
427875 434175 437280 449661
502469 503095 506090 508144
527907 531351 554549 578059
623789 625999 629080 735866
764895 776587 817994 821770
835501 837319 840384 882900
898975 918552

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs. 100/- EACH:

1307 2266 2509 3948 4374

THOUSAND FIFTH PRIZES OF Rs. 50/- EACH:

(1) 12

'కెయు' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

219192

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

116881 301590 355045 392727
988722

FIFTY THIRD PRIZES OF RUPEES 1,000/- EACH:

005042 023806 032625 092034
105546 143946 146667 152281
156004 162815 200533 258788
278183 297121 309581 409718
426873 442619 450490 454535
463002 492115 514600 522530
522619 524206 527946 546322
557731 565150 579735 586615
586724 595156 637393 638824
643615 670249 678303 692661
712865 735132 740383 771048
781550 820319 840708 876412
903625 925878

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs. 100/- EACH:

1758 2842 7216 8190 9090

THOUSAND FIFTH PRIZES OF Rs. 50/- EACH:

(1) 412

'కెవి' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

522511

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

137964 208056 538307 850062
863502

FIFTY THIRD PRIZES OF RUPEES 1,000/- EACH:

043292 046790 061662 066214
073222 133985 145921 178320
195363 210169 225280 240939
271163 395885 404421 406528
407841 409954 424279 444410
470131 509602 515560 521822
527685 558948 573602 609061
628766 655472 689387 702477
725869 741429 741482 745481
771704 777299 787861 795484
845351 907706 925038 927504
928327 950064 966606 971168
979450 979735

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs 100/- EACH:

1606 4137 5598 7829 9771

THOUSAND FIFTH PRIZES OF Rs. 50/- EACH:

(1) 595

'కెడబ్ల్యు' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

074221

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

035568 293012 469344 547421
932547

FIFTY THIRD PRIZES OF RUPEES 1,000/- EACH:

012511 024241 069636 096487
121479 128890 152358 210811
210919 214740 237746 260981
279799 298419 305519 319882
338918 347927 349339 379491
396712 407218 423623 426421
481525 489871 496177 538049
557172 558848 595698 607634
627729 628219 629339 656900
658768 734405 770904 777779
787899 816661 825903 839508
865159 881994 893614 898101
909752 999753

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs. 100/- EACH:

1324 4208 6855 8670 9678

THOUSAND FIFTH PRIZES OF Rs. 50/- EACH:

(1) 872

'కెఎక్స్' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

948794

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

287736 338108 407412 466923
537579

FIFTY THIRD PRIZES OF RUPEES 1,000/- EACH:

045151 046670 051727 082124
086820 103626 119946 138386
202787 210053 241493 248717
255021 276669 303218 390994
442367 455484 468732 472542
490372 500780 501835 505170
540663 556321 583953 592093
634312 640469 641195 652539
658174 659323 661511 675910
689578 721413 736266 742405
758019 759685 772279 844468
849080 850935 905813 949824
977613 983811

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs. 100/- EACH:

4608 6235 6251 6696 9960

THOUSAND FIFTH PRIZES OF Rs. 50/- EACH:

(1) 312

'కెవై' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

817734

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

019460 378738 467520 747448
992701

FIFTY THIRD PRIZES OF RUPEES 1,000/- EACH:

052199 062521 067383 090801
116925 142065 148630 197128
288230 336539 338484 339623
356735 356824 389958 419412
429061 438264 452860 493677
519507 532474 538008 543413
545666 552522 558555 563359
564764 599995 609119 646935
662938 754206 758833 763524
778032 788022 803823 806612
826914 829606 864918 866132
880213 909808 915810 934680
946011 985123

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs. 100/- EACH:

1305 2682 3903 4579 5938

THOUSAND FIFTH PRIZES OF Rs. 50/- EACH:

(1) 282

'కెజడ్' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

827939

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

312325 429644 677053 733153
998769

FIFTY THIRD PRIZES OF RUPEEES 1,000/- EACH:

076273 100153 111890 120333
133986 134552 142621 142842
206302 218961 221699 240546
246546 257993 286166 293181
339840 359612 429544 435161
446469 447340 455491 476810
532668 539870 559102 565050
591418 594553 599356 601640
608986 676042 685419 731815
775024 801944 804201 806511
841423 846084 846698 874671
902423 923194 929490 943009
949771 956089

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs. 100/- EACH:

4513 4975 5210 7093 8032

THOUSAND FIFTH PRIZES OF Rs. 50/- EACH:

(1) 092

'ఎల్ఏ' సీరిస్

(సాధారణ బహుమతులు)
ఒక మొదటి బహుమతి
ఒక లక్ష రూపాయలు

389395

FIVE SECOND PRIZES OF Rs. 10,000/- EACH:

225884 514618 655964 826128
839657

FIFTY THIRD PRIZES OF RUPEES 1,000/- EACH:

010046 017573 019506 028846
065813 220081 232833 239603
254018 304378 307309 322217
341335 347105 356894 400829
409229 416968 438391 471332
498936 504536 538743 546445
558706 563800 588389 589493
637090 637984 638915 659385
667400 667675 672589 705137
712926 735995 741571 748415
763545 766258 801688 866835
874753 888222 917091 942541
957601 971495

FIVEHUNDRED FOURTH PRIZES OF Rs. 100/- EACH:

2111 3763 5169 5422 6344

THOUSAND FIFTH PRIZES OF Rs 50/- EACH:

(1) 511

పొంగల్ కానుకలో స్పెషల్, మొదటి రెండవ బహుమతులు గెలుచుకున్న విజేతలు, మామూలు మొదటి, రెండవ బహుమతి గెలుపు టిక్కెట్లు కలవారు తమ క్లెయిమ్‌లను నిర్ణీత ఫారంలో డ్రా జరిగినతేదీ నుంచి 28 రోజులలోపుగా డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్, (రాఫిల్), గవర్నమెంట్ ఎస్టేట్, మద్రాసు—600002 వారికి అందజేయాలి. 3నుంచి 5వ బహుమతి విజేతలు నిర్ణీత ఫారాలతో అదే గడువులో తమిళనాడులోని ఏ ఎబ్ ట్రెజరీలోనైనా తమ క్లెయిములను అందజేయాలి. క్లెయిములు అందజేయడంలో ఆలస్యమేదైనా వుంటే బహుమతి విజేతలు డైరెక్టరు ఆఫ్ స్మాల్ సేవింగ్స్ (రాఫిల్)కు మాత్రమే వ్రాయాలి. క్లెయిములు అందజేయుటకు దరఖాస్తు ఫారాలు బహుమతులిచ్చే అధికారం కల ఆఫీసర్లనుండి పొందవచ్చును. క్లెయిము స్వయంగా అందజేయవచ్చు. లేదా రాష్ట్రంలో గ్రాంటింగ్‌ల ఏ షెడ్యూల్డ్ బ్యాంకు లేదా కోఆపరేటివ్ బ్యాంకు ద్వారా నైనా పంపవచ్చు. డ్రా ఫలితాలు తమిళనాడు ప్రభుత్వ అసాధారణ గెజెట్‌లో 26—2—1974 తేదీనే ప్రచురించబడును. గెజెట్ కాపీ కావలసినవారు సేల్స్ ఆఫీసర్, గవర్నమెంట్ పబ్లికేషన్స్ డిపో, నెం 166 అన్నాశాలై, మద్రాసు—600002 నుంచి నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చును. ఏ విషయంలోనైనా స్పష్టీకరణ కోరేవారు డైరెక్టరు ఆఫ్ స్మాల్ సేవింగ్స్ (రాఫిల్) మద్రాసు—600002 నుంచి పొందవచ్చు.

క్లెయిములు స్వీకరించుటకు తుది తేదీ: 25-3-1974.

64 వ రాఫిల్ డ్రా

64 వ తమిళనాడు రాఫిల్ డ్రా 28 3-1974 న జరుగును.

రెండవ సీరిస్ ఎల్‌బి మరియు ఎల్‌సి

బహుమతుల మొత్తం:	రు. 7,00,000
మొత్తం బహుమతులు:	3,368



రాబోయే డ్రా తేదీ: 28—3—1974

ఇప్పటికి 334 మంది లక్షాధికారులు. మీ వంతు బహుశా దరిదాపులోనే వుండవచ్చు. నేడు ఒక టిక్కెట్టు కొంటే మీ అదృష్టాన్ని పరీక్షించుకోవచ్చును. కావడమేగాక దురదృష్టవంతులైన మీ సోదరులకు తోడ్పడిన వారు కూడా కాగలరు.

ఒక టిక్కెట్టు ఖరీదు రు. 1 — మాత్రమే.

ఏ. ఎం. నబీ, ఐ. ఏ. ఎస్.,
డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ (రాఫిల్) మద్రాసు—600002

నిర్యాణం



మా తండ్రి పూజ్యులు శ్రీగుత్తికొండ లక్ష్మీనారాయణగారు (జననం 15 9 1906) బి ఎ, బి ఇడి, రిటైర్డు హెడ్మాస్టరు, రేపల్లె, ది 24—2—74 న స్వర్గస్థులైనారు పెద్ద కర్మ ది 6—3—74 (బుధవారం) రేపల్లె స్వగృహమున జరుగును

కుమార్డు, భార్య, కుమార్తెలు, అల్లుళ్లు, చెల్లెలు, సోదరుడు

నేడే ఉదయం ఆటతో ప్రారంభం! రాజమండ్రి ఊర్వశి A/c

తప్పక చూడండి! పటమట శ్రీదుర్గామహల్ గుంటూరు రంగ్ మహల్

యాదోం కీ బారాత్ ఈస్ట్మన్ కలర్

నాటికీ, నేటికీ అద్భుత కల్పనలతో నడుస్తున్న గొప్ప మ్యూజికల్ హిట్ చిత్రం!

నిర్మాత, దర్శకుడు నసీర్ హుసేన్ సంగీతం R.D బర్మన్

రామకృష్ణా ఫిలింస్

నేడే ప్రారంభం!

వైజాగ్ - రాజేశ్వరి కళామందిర్‌లో



కుందన్ [కలర్]

క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!

విజయవాడ: శ్రీ వెంకటేశ్వర (ఎ.సి). గుంటూరు: నాజ్ అప్సర (ఎ.సి.)

గుడ్విన్ రిలీజు, రాయలసీమకు- నిషత్ ఫిలిమ్స్, శంభ్ టీడీవరుక్స్ కర్నూలు ఫోన్ 450

రేడియో

శక 1895 ఫాల్గుణ 12
ఆదివారం మార్చి 3

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని 7—04 కార్యక్రమ వివరణ, 7—15 అమరవాణి, 7—30 స్మృతిమాల, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రసీమ, 8—20 లలిత సంగీతం, 8—30 మంచాళ జగన్నాథరావు: వీణ, 9—45 లలిత సంగీతం, మ: 12—40 కార్మికుల కార్యక్రమము 1—10 చిత్రసీమ 1—30 రంగవల్లి, 2—10 బాలవినోదం, 3—05 సంక్షిప్త శబ్దచిత్రం, సా: 5 30 నిఖిల్ బెనర్జీ: సితార్, అహమద్ జాన్ తిరక్వా తబ్లా, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 7—50 చిత్రసీమ, 8—00 టి. మధురమీనాక్షీచంద్రన్, 8—45 లలిత సంగీతం, 9—15 లయ విన్యాసం, 9—30 జానపదగేయాలు, 9—45 టి. మధురమీనాక్షి చంద్రన్, 10—15 చిత్రసీమ, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 అమరవాణి, 7—30 చెరుకులు రేడియో కార్టూన్, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 బొమ్మరిల్లు, మ: 11—45 కల్పలత, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి, 1—30 రంగవల్లి, 2—10 చల్లా కృష్ణమూర్తిశాస్త్రి: గాత్రం, 3—05 సంక్షిప్త శబ్దచిత్రం (హైదరాబాద్ నుండి రిలే), సా: 5—30 హైదరాబాద్ వల, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 బుర్రకథ, 6—50 కబుర్లు, 7—45 యువవాణి, 8—30 సరసవినోదిని నవుస్యాపూరణం, 9—30 జానపదగేయాలు, 9—45 లాల్గుడి జి.జయరామన్: వయొలిన్ 10—30 ప్రసార సమాప్తి.

ఉచితం ఉచితం ఉచితం

తెల్లమచ్చలు

ఏరకం తెల్లమచ్చలైనా సరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు, మా ప్రఖ్యాత ఔషధం 'డాగ్ వినాశక్' వాడిన యెడల మూడుదినములలో మారును అటుపైన మామూలు చర్మం వలెనుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా మందు ఉచితంగా పంపెదము వెంటనే వ్రాయండి

RUPANTAR BHAVAN (U C)
P O Katrasarai (Gaya)

విదేశ ప్రయాణం

కృష్ణాజిల్లా కపిలేశ్వరపురం వాస్తవ్యులు శ్రీ సూర్యదేవర శీతారామయ్యగారి అల్లుడు **డా. సజ్జా సీతారామప్రసాద్** ఎం.బి.బి.ఎస్. ఉన్నత విద్యకై ది 4.3.74న ఉదయం 6-45 గం. హైదరాబాద్ నుండి విదేశములకు బయలుదేరి వెళ్లు సందర్భంలో వారికి హృదయపూర్వక శుభాకాంక్షలు.

బంధు, మిత్రులు.

సుస్వాగతము

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మైక్రో బయాలజీ యు.ఎస్.ఎస్.ఆర్. అకాడమీ ఆఫ్ సైన్సెస్, మాస్కోనుంచి కీర్తి చంద్రికలతో పిహెచ్‌డి, డిగ్రీ పొందిన డాక్టర్ వి. రాజా రామమోహన రావు ఎం. ఎస్‌సి., పి. హెచ్‌డి (శ్రీ వానిలాల వీరభద్రరావుగారి కుమారుడు; గుంటూరు) స్వస్థానానికి తిరిగివచ్చిన సందర్భంలో మనః పూర్వకమైన స్వాగతమిస్తున్నాము. డాక్టర్ వి. ఆర్. రావు, ఎం. ఎస్‌సి., పిహెచ్‌డి. మాస్కోనుంచి ఢిల్లీకి 2—3—1974 న వస్తున్నారు

కుటుంబ సభ్యులు, మిత్రులు

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
చదవండి.

10 వ వారం

నేటి యువతీ యువకుల అభిరుచులకు సమస్యలకు అపూర్వరూపకల్పన!



కృష్ణ సమర్పించు విజయకృష్ణ ఫిలింస్

నిర్మాతలు పి.వి.రమణయ్య జి.పి.మల్లయ్య
సంగీతం రమేష్ నాయుడు, శ్రీఫిలింస్

మీనా

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం విజయనిర్మల

50 వ రోజు

శ్రీ అనంతలక్ష్మీ ఆర్ట్ పిక్చర్సు

ప్రేమలు-పెళ్ళిళ్ళు

అన్నపూర్ణ ఫిలింస్ రిలీజ్
ఎస్.ఆర్ కంబైన్స్ (బరిస్సా)

కథ మాదిరెడ్డి సులోచన మాటలు ఆత్రేయ పాటలు ఆత్రేయ, సి.నారాయణరెడ్డి, దాశరధి సంగీతం ఎమ్.ఎస్.విశ్వనాధం ఛాయ సెల్వరాజ్ కళ వి.వి.సుబ్బారావు మార్కెస్ మార్ ఆర్ట్

దర్శకత్వం: వి.మధుసూదనరావు నిర్మాత డి.భాస్కరరావు

Printed and Published by E. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

ఆరోగ్యమే మహాభాగ్యము
అట్టిదానిని ఆయుర్వేదౌషధములు సేవించుటవలన పొందవచ్చును.
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
చిలకలూరుపేట
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 80516?
సంపుటి: 39 సంచిక: 60 విజయవాడ 3-3-1974 ఆదివారం 8 పేజీలు 25 పైసలు


తాజ్యతకు, మన్నికకు
JANCHE WICK STOVE
తయారు చేయువారు: JANCHE INDUSTRIES, MADURAI
వివరములకు: ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, విజయవాడ—10.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో ఎన్నికల అనంతరం పరిస్థితి

కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమీక్ష; కమ్యూనిస్టుల సహకారంపై పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 2:— కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడిక్కడ సమావేశమై ఎన్నికల ఫలితాలను గురించి, ముఖ్యంగా ఉత్తర ప్రదేశ్, ఒరిస్సాలలో పరిస్థితిని గురించి సమీక్షించింది.

ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెస్, కమ్యూనిస్టు పొత్తు ఫలింగా కాంగ్రెసుకు మెజారిటీ రావడమేకాక, కమ్యూనిస్టు పార్టీ కూడా హెచ్చు స్థానాలు సంపాదించ గలిగింది. ఇక్కడ పాత కాంగ్రెస్ పూర్తిగా దెబ్బ తిన్నది.

ఒరిస్సాలో ఈ సారి కాంగ్రెస్ పరిస్థితి లోగడ కంటె మెరుగైంది. కమ్యూనిస్టులతో కలిసి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగల స్థితిలో ఉన్నది.

ఈ రెండు రాష్ట్రాలలో కాంగ్రెస్‌పార్టీ కమ్యూనిస్టులతో ఎన్నికల ఒప్పందం కుదుర్చుకున్నప్పటికీ, ఇప్పుడు మంత్రి వర్గాలు ఏర్పాటు చేసే సందర్భంలో కమ్యూనిస్టుల పట్ల ఏ రూపంలో అరించాల్సి విషయమై, ముఖ్యముగా పార్లమెంటరీ బోర్డు నేటి సమావేశంలో పరిశీలించినట్లు విశ్వసించబడుతున్నది.

పుదుచ్చేరి పరిస్థితి

మద్రాసు, మార్చి 2: పుదుచ్చేరి అసెంబ్లీలో అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎస్. రామస్వామి నేడిక్కడ విలేఖరులతో మాట్లాడుతూ, సి. పి. ఐ. మద్దతుతో అక్కడ ఉమ్మడి పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ రామస్వామి పుదుచ్చేరిలో లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ చెడ్డీలాల్‌ను కలుసుకుని, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కామిచెటితో (యూదాం) చర్చలు జరిపి నేటి మధ్యాహ్నం ఇక్కడికి వచ్చారు.

పరిస్థితి తనకు అనుకూలంగా ఉన్నట్లు ఆయన చెప్పారు. తమ పార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ ఎం. జి. రామచంద్రన్‌ను కలుసుకుని రేపు తిరిగి పుదుచ్చేరి వెళ్ళగలనని కూడా ఆయన తెలియజేశారు.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 2: రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు ఈ నెల 21న జరుగుతాయని చీఫ్ ఎలక్టోరల్ అధికారి శ్రీ ఆర్. విటల్‌రావు తెలియచేశారు. నామినేషన్లు దాఖలు చెయ్యడానికి ఈనెల 11 చివరిరోజు. ఆ మరుసటిరోజున నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. ఉపసంహరణకు 14 వ తేదీ చివరిరోజు. ప్రస్తుతం రిటైరవుతున్న సభ్యుల పేర్లివి: శ్రీయుతులు ఎన్. జోసెఫ్, కె. వి. రఘునాథరెడ్డి, ఎం. ఆనందం, సందా నారాయణప్ప, ఎం. శ్రీనివాసరెడ్డి, జాగర్లమూడి చంద్రమౌళి.

శ్రీ ఎన్. జి. రంగా కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయవచ్చు.

రాజ్యసభలో కాంగ్రెస్ బలంపెరిగే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 2: రాజ్యసభకు ఈ నెలలో జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో అధికార కాంగ్రెస్ బలం అయిదు లేక ఆరు స్థానాలమేరకు పెరగగలదని భావిస్తున్నారు. ప్రస్తుతం 243 మంది సభ్యులు కల రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు 128 మంది వున్నారు.

18 రాష్ట్రాలు, ఢిల్లీకి చెందిన 70 మంది సభ్యులు, మరినలుగురు నామినేటెడ్ సభ్యులు ఈ ఏడాది రిటైరవుతారు. ఏవో కొన్నిస్థానాలుతప్ప, మిగిలిన స్థానాలన్ని వచ్చేనెల 2 వ తేదీలలో భర్తీ కావలసి వున్నది.

పెక్కు రాష్ట్రాలలో ఈ నెల 21 న రాజ్యసభకు ఎన్నికలు జరుగవచ్చు. జమ్ము కాశ్మీర్‌లో మాత్రం ఈ నెల 27 న జరుగవచ్చు.

క్రొత్తగా ఎన్నికలు జరిగిన యు. పి., ఒరిస్సాలలోనూ, పంజాబులోనూ ఈ ఎన్నికల

(మిగతా 2వ పేజీలో)

అన్ని పార్టీలకు ఎన్నికల నిధులు

శ్రీ వాజ్‌పాయ్ సూచన

న్యూఢిల్లీ మార్చి 2: దేశంలోని గుర్తించబడిన అన్ని రాజకీయ పార్టీలకు వాంఛూ కమిటీ సిఫార్సు మేరకు ఎన్నికల నిధులు సమకూర్చాలని జనసంఘ నాయకుడు శ్రీ అటల్‌బిహారీవాజపాయ్ నిన్న లోక్‌సభలో డిమాండ్ చేశారు.

స్వేచ్ఛగానూ, స్వచ్ఛందంగానూ ఎన్నికలు జరగడానికి కొన్ని సూచనలు చేస్తూ ఆయన ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

ప్రభుత్వ వాహనాలను మంత్రులు ఎన్నికల ప్రచారాలకు వుపయోగించకుండా నిరోధించాలని, పెద్దరాజకీయ పక్షాలకు వాటిని వినియోగించుకునేందుకు అనుమతి నిచ్చినట్లయితే వారు వాటినికూడాకొనవచ్చునని ఆయన సూచించారు.

ప్రభుత్వ యంత్రాంగాన్ని ఎన్నికల ప్రచారానికి వినియోగించు కొనడం పట్ల ఆయన తీవ్రమైన ఆక్షేపణ తెలిపారు.

ప్రభుత్వానికి పదేపదే వీటో అధికారాన్ని ఇస్తున్న ఎలక్షన్ కమీషనర్ ఎన్నిక విధానాన్ని మార్పు చేయాలని ఆయన కోరారు.

ఎన్నికలలో ప్రస్తుతం జరుగుతున్న అవకతవకలను అంతమొందించడానికి పెక్కు సూచనలను ఆయన చేశారు.

ఎన్నికల కమిషన్‌లో అన్ని పక్షాల ప్రతినిధులకు ప్రాతినిధ్యం వుండాలి. వోటింగ్ వయోపరిమితిని 18 యేళ్లకు తగ్గించాలి. జనాభా వారీగా వోట్ల లెక్కింపు జరపాలి. వీటితో బాటు సంయుక్త సంఘం సిఫార్సుల మేరకు ఎన్నికల చట్టాన్ని సవరించాలి. అన్ని పక్షాలకు ఎన్నికల ప్రచారానికి రేడియోలో సమాన అవకాశంతో బాటు సమాన కాలపరిమితిని కేటాయించాలి— అని సూచనలు చేస్తూ శ్రీ వాజపాయ్ ఎన్నికలకు నిధులను అన్ని రాజకీయ వర్గాలకు కేటాయించడం వల్ల ప్రస్తుతం ఎన్నికల సమయంలో మితిమీరిన వ్యయం అరికట్టబడుతుందని, ప్రధాని ఉపన్యాసాలకు హెచ్చు కాలాన్ని యిచ్చిన ఆకాశవాణి, టి. వి. కేంద్రాలు ప్రతిపక్షాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశాయని" స్పష్టం చేశారు.
చేశారు.

సి.పి.ఎం. సభ్యుడు శ్రీ సమర్‌గుహా శ్రీ వాజపాయ్‌ని సమర్థిస్తూ ఎన్నికలలో ప్రభుత్వం అవలంబిస్తున్న అవినీతికర విధానాలను తీవ్రంగా విమర్శించారు.

కాంగ్రెసు సభ్యుడు శ్రీ విభూతి మిశ్రా శ్రీ వాజపాయ్ సూచనలను ఆమోదిస్తూ అన్ని స్థాయిలలోను ఎన్నికల కమిషన్ స్వేచ్ఛగా వ్యవహరించేటట్లు వుండాలని" అభిప్రాయ పడ్డారు

ఇరాక్ ప్రతినిధివర్గం న్యూఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 2: ఇరాక్ నుంచి ఉన్నతాధికార ప్రతినిధివర్గం ఒకటి నేడిక్కడికి వచ్చింది. ఉభయ దేశాల మధ్య సహాయసహకార రంగంలో, నూనె అన్వేషణలోను సాంకేతిక సహకారం విషయమై వీరు భారత అధికారులతో చర్చలు జరుపుతారు.

డాక్టర్ సుహిదీమేక్ అలీ నాయకత్వాన గల ఈ ప్రతినిధివర్గంలో 5గురు సభ్యులున్నారు.

ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధార్‌తోను, పెట్రోలియం రసాయనిక ద్రవ్యాలమంత్రి శ్రీ బారువాతోను, నూనె, సహజవాయువుల కమిషన్ అధికారులతోను ఈ ప్రతినిధివర్గ సభ్యులు వచ్చేవారం చర్చలు జరుపుతారు.

ప్రతినిధివర్గ సభ్యులు ఇక్కడ ఉండే వారం రోజులలోనూ బొంబాయి, జలోడా, డెహ్రాడూన్ మున్నగు ప్రదేశాలు సందర్శించవలసి ఉంది

బొంబాయిలో అక్రమ రవాణాదార్ల ముఠా అరెస్టు

బొంబాయి, మార్చి 2: ఆహార ధాన్యాలను అక్రమంగా రవాణా చేసే ముఠాకు చెందిన 17 మందిని బొంబాయి పోలీసు క్రైమ్ విభాగం వారు నిన్న అరెస్టు చేశారు. ధాన్యాలు రవాణా చేయుచుండుతున్న ఒక హోటలారు బోటు సిబ్బందిని కూడా అరెస్టు చేశారు.

పోలీసులు పడవ నుండి రు. 48,000 విలువ చేసే ఆహార ధాన్యాలను లక్షరూపాయల విలువగల ఉల్లిపాయలను స్వాధీనం చేసుకొన్నారు.

అక్రమ రవాణాయురాలు ధాన్యాలను సరఫరా చేసిన ఒక వర్తకుని కూడా అరెస్టు చేశారు.

ఒరిస్సా ఎన్నికలలో తేలిన వివిధ పార్టీల బలాబలాలు

భువనేశ్వర్, మార్చి 2: ఒరిస్సా అసెంబ్లీకి ఇటీవల జరిగిన ఎన్నికలలో కాంగ్రెసు పార్టీని [illegible] ఏరించింది. ఇంతవరకు ఒరిస్సాలో జరిగిన ఎన్నికలలో ఒక్క 1961 లో తప్ప మిగిలిన అన్ని సందర్భాలలోనూ కాంగ్రెసుపార్టీ అధిక సంఖ్యాబలంగల పార్టీగా వుంటూవచ్చిందేకాని పూర్తి మెజారిటీని సంపాదించుకొన లేదు. 1961 లో మాత్రం ఈ పార్టీ 82 స్థానాలను సంపాదించుకున్నది. 1952 లో మొత్తం 140 స్థానాలలోను 68 స్థానాలను కాంగ్రెసుపార్టీ సంపాదించుకున్నది.

మొన్న జరిగిన ఎన్నికలలో వోటర్లు తిరిగి మిశ్రమ ప్రభుత్వం ఏర్పడడానికే వీలు కలుగజేసింది. ఎన్నికల సందర్భంగా సి.పి.ఐ. తో కుదుర్చుకున్న పొత్తును ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి కూడా విస్తరింపజేస్తే కాంగ్రెసు రాష్ట్రంలో మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసుకొన గలుగుతుంది.

ఈ ఎన్నికలలో తేలిన మరొక విశేష మేమిటంటే స్వతంత్రపార్టీ బాగా దెబ్బ తిన్నది. ఈ పార్టీకి 1952 లో 31 స్థానాలు వుండగా, ఇప్పుడు ఆ బలం 21 స్థానాలకు పడిపోయింది. ఉత్కళ కాంగ్రెసు గతంలోకన్నా మరొక మూడు స్థానాలను ఎక్కువగా సంపాదించుకున్నది. 1957, 1967 లలో వలెనే సి. పి. ఐ. 7 స్థానాలను మాత్రమే సంపాదించుకున్నది. 1967 ఎన్నికల తర్వాత స్వతంత్ర పార్టీతో కలిసి అధికారానికి వచ్చిన జనకాంగ్రెసుపార్టీ 1971లో వలెనే ఇప్పుడు కూడా ఒక్క స్థానాన్ని మాత్రమే సంపాదించుకో గలిగింది

నందినీ శతపథికి బిజూ పట్నాయక్ అభినందన

భువనేశ్వర్, మార్చి 1: ఒరిస్సా ఎన్నికలలో కాంగ్రెస్ విజయం సాధించినందుకు రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి నందినీశతపథికి ప్రగతి పార్టీ నాయకుడు శ్రీ బిజూపట్నాయక్ నేడు అభినందనలు తెలిపారు.

ఎన్నికలలో గెలుపొందడం కోసం అధికార యంత్రాంగాన్ని, నిధులను కాంగ్రెస్ దుర్వినియోగం చేసినందుకే అధికార స్థానాన్ని ఆక్రమించ తన పార్టీ చేసిన ప్రయత్నం విఫలమైనదని ఆయన అన్నారు. కొత్త ప్రభుత్వానికి ప్రగతిపార్టీ అవకాశం ఇస్తున్నదని, కాంగ్రెస్—సి. పి. ఐ. కూటమి ప్రజలలో చాలా ఆశలు సృష్టించాయని ఆయన అన్నారు.

ఒరిస్సా పార్టీ నాయకురాలిగా శ్రీమతి శతపథి ఎన్నిక

నేడే నూతన మంత్రివర్గం ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, మార్చి 2: కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకురాలిగా మాజీ ముఖ్యమంత్రి, ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి నందినీ శతపథి నేడు ఏకగ్రీవంగా ఎన్నికయారు. శ్రీమతి శతపథి నాయకత్వంలో నూతన మంత్రివర్గం రేపు ప్రమాణ స్వీకారం చేయవచ్చునని తెలుస్తున్నది.

కొత్తగా ఎన్నికైన పార్టీసభ్యుల సమావేశం ముగిసిన వెంటనే శ్రీమతి నందినీ శతపథి నేరుగా రాజభవన్‌కు వెళ్లి, తాను కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ నాయకురాలిగా ఎన్నికైనట్లు తెలియజేస్తూ గవర్నర్ శ్రీ బి. డి. జట్టికి ఒక లేఖ అందజేశారు.

పార్టీ లెజిస్లేటర్ల జాబితాను కూడా ఆమె గవర్నర్‌కు అందజేశారు.

రాష్ట్రంలో నూతన మంత్రివర్గం ఏర్పాటుకై వెంటనే తనను ఆహ్వానించవలసిందిగా గవర్నర్‌కు శ్రీమతి శతపథి విజ్ఞప్తి చేశారు.

నేటి సాయంత్రం జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్‌పార్టీ సమావేశానికి హైకమాండ్ ప్రతినిధులుగా కేంద్ర పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బారువా, ఏ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌లు హాజరయ్యారు.

కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ కార్యదర్శి శ్రీ వి. ఎన్. గాడ్గిల్, ఉప రక్షణ మంత్రి శ్రీ జె. బి. పట్నాయక్‌లు కూడా పాల్గొన్నారు.

ఎన్నికలలో కాంగ్రెసుతో పొత్తు కుదుర్చుకున్న సి. పి. ఐ. మిశ్రమ ప్రభుత్వంలో చేరగలదని కాంగ్రెసు వర్గాలవారు తెలియజేశారు.

కొత్త మంత్రివర్గం రేపు పదవీ ప్రమాణ స్వీకారం చేయవచ్చు.

ఉభయ కాంగ్రెసులమధ్య మరింత సహకారానికి కృషి

త్వరలోనే శ్రీ కామరాజ్ మరల ప్రధానితో చర్చలు జరిపే సూచన

న్యూఢిల్లీ, మార్చి 2: పుదుచ్చేరిలో ఉభయ కాంగ్రెసులు కలిసి ఒక పార్టీగా పనిచేయాలని నిర్ణయించుకోడం సహకారాన్ని పటిష్టం చేసుకొని, ఆ తరవాత రెండు పార్టీల విలీనానికి అవకాశం కలిగించవచ్చునని యిక్కడ వ్యాఖ్యానిస్తున్నారు.

ఉభయ కాంగ్రెసులు కలిసి పుదుచ్చేరిలో 12 స్థానాలు గెలుచుకున్నవి.

ఈ ఎన్నికల ఫలితాల పట్ల శ్రీ కామరాజ పూర్తి సంతృప్తిని వ్యక్తం చేశారు. శ్రీ ఎం.జి. రామచంద్రన్ అంటే సినిమా నటుడుగా మహిళ ఓటర్లకు, యువజన ఓటర్లకు పెద్ద మోజు వున్నదన్న విషయం తనకు తెలుసని ఆయన అన్నారు.

మరి కొద్ది రోజులలో శ్రీ కామరాజ యిక్కడకు రాగలరని, అనుకుంటున్నారు. ఆయన ప్రధాన మంత్రితో మరోసారి సమావేశం జరపవచ్చు. తమిళనాడు, పుదుచ్చేరిలలో వచ్చిన పరిణామాలను గురించి ఇరువురూ సమీక్షించవచ్చు.

పుదుచ్చేరిలో ఉభయ కాంగ్రెసులు కలియడం, యు.పి.లో ఉభయులూ ఒకరి కొకరు ప్రత్యర్థులుగా వుండడం— ఈ పరిస్థితి ఎట్ల కొంత గందరగోళం ఉత్పన్నమైనది, ఈ విషయాన్ని గురించి శ్రీ కామరాజ వివరించవచ్చునని అనుకుంటున్నారు

యు.పి.లో పాత కాంగ్రెసు, కొత్త కాంగ్రెసుతో సహకరించే విషయంలో శ్రీ కామరాజ మధ్యవర్తిత్వం నిర్వహిస్తారేమో ఇప్పుడప్పుడే చెప్పలేము.

గుజరాత్ పరిస్థితి విషయంలో, సమస్యల పరిష్కారానికి అక్కడ శ్రీ మొరార్జీదేశాయ్ పూనుకు తిరుగురేరు. యు.పి.లో తమ పార్టీ తీవ్రంగా దెబ్బతిన్న తరవాత ఇప్పుడు శ్రీ మొరార్జీ అభిప్రాయం ఎలా వున్నదీ తెలియదు.

ఏమైనా ఫిబ్రవరి 29 శ్రీ మొరార్జీ జన్మదినోత్సవమున ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పార్లమెంటులో గుర్తు చేయడం అన్నివర్గాల సహకారం స్వీకరించడానికి ప్రధాని మంత్రి సిద్ధంగా వున్నారని సూచిస్తున్నది. శ్రీ కామరాజ మధ్యవర్తిత్వం నెరపడానికి యిది కూడా కొంత తోడ్పడవచ్చు.

రాజస్థాన్ అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

జైపూర్, ఫిబ్రవరి 2: రాజస్థాన్ విధాన సభలో నేడు బడ్జెట్ సమావేశాలు ప్రారంభమైన సందర్భంగా, గవర్నర్ ప్రసంగాన్ని సి. పి. ఐ., సోషలిస్టు, జనసంఘంపార్టీలు బహిష్కరించాయి.

గవర్నర్ శ్రీ జోగేంద్రసింగ్ తన ప్రసంగాన్ని ప్రారంభిస్తున్న సమయంలో సి. పి. ఐ. వర్గనాయకుడులేచి, ధరలపెరుగుదల, అత్యవసరవస్తువుల కొరత — వీటివల్ల సామాన్య ప్రజలపరిస్థితి దుర్భరమైపోయిందని తెలియజేశారు.

గవర్నర్ జవాబు చెప్పకుండా ప్రసంగాన్ని కొనసాగిస్తుండగా సి. పి. ఐ. సభ్యులు, సోషలిస్టుపార్టీ సభ్యులు సభనుండి వాకౌట్‌చేశారు. ఆ తరవాత జనసంఘసభ్యులు తమంతట తామే సభనుంచి వెళ్లిపోయారు.

ఎరువుల పంపిణీ ప్రభుత్వ స్వాధీనానికి నిర్ణయం

ముఖ్యమంత్రి ప్రకటన

అనంతపురం, మార్చి 2: ప్రస్తుత పద్ధతిలో ఇబ్బందులు వుత్పన్నంగా వున్నందున ఎరువుల పంపిణీని రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా స్వాధీనం చేసుకునేందుకు నిర్ణయించినదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న యిక్కడ తెలియజేశారు.

అనంతపురం జిల్లా పరిషత్తు సభ్యుల సమావేశంలో ప్రసంగిస్తూ, శ్రీ వెంగళరావు జిల్లా, పంచాయతీ సమితి స్థాయిలలో ఎరువుల పంపిణీకి ప్రభుత్వం కమిటీలు ఏర్పాటు చేస్తుందని అన్నారు.

కర్నాటక రాష్ట్రంలో అమలులో వున్న పద్ధతి ప్రకారం రైతులకు ప్యాస్‌బుక్ పద్ధతి ప్రవేశపెడతామని చెబుతూ ప్రతి రైతుకు వారి కనీస అవసరాలను అనుసరించి కంట్రోలు ధరలపై ఎరువులు లభించగలవని హామీ ఇచ్చారు.

దేశవ్యాప్తంగా విద్యుత్ ఉద్యోగులు సమ్మెచేసే సూచన

హైదరాబాద్, మార్చి 2: దేశమంతటా విద్యుత్ ఉద్యోగులకు జీతాలు, ఉద్యోగ పరిస్థితులు ఒకే విధంగా వుండాలన్న విద్యుత్ ఉద్యోగుల కోర్కెను కేంద్ర ప్రభుత్వం అంగీకరించని పక్షంలో, దేశ వ్యాప్తంగా విద్యుత్ కార్మికుల సమ్మె చేయడం అనివార్యం కాగలదని అఖిల భారత ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ ఏ.బి. ఖాన్ నేడిక్కడ హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ బోర్డు వర్కర్స్ యూనియన్ జనరల్ కౌన్సిల్ సమావేశంలో శ్రీ ఖాన్ ప్రసంగిస్తూ, భారత విద్యుత్ కార్మికుల జీతాలు ఎట్టి పరిస్థితులలో కూడా సిమెంట్, ఇనుము, ఉక్కు పరిశ్రమ కార్మికుల జీతాల కంటే తక్కువ ఉండరాదని కూడా విద్యుత్ ఉద్యోగులసమాఖ్య కోరినట్లు తెలియజేశారు.

మార్చి 17 నుంచి ఢిల్లీలో మూడు రోజుల పాటు సమావేశం కానున్న కేంద్ర వేతనసూత్రాల నిర్దేశక కమిటీ, దేశంలోని విద్యుత్ ఉద్యోగుల జీతాల సమస్యను కూడా పరిశీలించగలదని ఆయన చెప్పారు,

రాష్ట్ర ఎలక్ట్రిసిటీ బోర్డు వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అబ్దుల్ రసూల్, ఉపాధ్యక్షుడు శ్రీ వెంకటేశం, కార్యదర్శి సయ్యద్ హబీబుల్లా, రామగుండం ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ అనిరుద్ధిని బాబా ప్రభృతులు ప్రసంగించారు.

రాష్ట్రంలో అణువిద్యుత్ కేంద్రం ఏర్పాటుకు స్థలం

సోమశిల, నాగార్జునసాగర్ ప్రాంతాలలో నిపుణుల పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 2: ఆంధ్రప్రదేశ్‌లోని సోమశిల, నాగార్జునసాగర్ ఎడమ కాలువ గట్టు ప్రాంతాలలో ఏదో ఒకచోట అణువిద్యుత్ కేంద్రం నెలకొల్పే అవకాశాలున్నాయి.

ఈ ప్రాంతాలలో యీ కేంద్రం ఏర్పాటుకుగల అవకాశాల గురించి పరిశీలనలు జరుగుతున్నాయి. అంతేకాక యీ కేంద్రం ఏర్పాటుకు తగు స్థలాన్ని నిర్ణయించే నిపుణుల కమిటీ ప్రస్తుతం దక్షిణ భారతంలోని వివిధ ప్రాంతాల గురించి పరిశీలనలు జరుపుతుంది.

ఈ కమిటీ నివేదిక సమర్పించిన అనంతరం యీఅంశంపై ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకొంటుంది

పదవిలో కొనసాగడానికి బ్రిటిష్ ప్రధాని అభిలాష

లండన్, మార్చి 1: ప్రభుత్వాధిపతిగా తాను వుండాలని అభిలషిస్తున్నట్లు ప్రధాని శ్రీ ఎడ్వర్డ్‌హీత్ బ్రిటిషు రాణికి తెలియచేశారని బి.బి.సి. టెలివిజన్ నిన్న వెల్లడించింది.

మొన్న దేశంలో జరిగిన సాధారణ ఎన్నికల తరువాత ఏర్పడిన 'దొంగరాజకీయ పరిస్థితి'ని గురించి రాణికి శ్రీ హీత్ నివేదించడానికి వెళ్ళి వచ్చిన తర్వాత ఈ వార్త వెల్లడించింది.

భారత కాలమానం ప్రకారం గత అర్ధరాత్రి గం 12–30 లకు వెలువడిన ఎన్నికల ఫలితాలు యివి:

కన్సర్వేటివ్‌లు	296
లేబర్	300
లిబరల్.	11
ఇతరులు	21

ఇంకా ఏడు స్థానాల ఫలితాలు ప్రకటించవలసి ఉన్నది.

హీత్ రాణితో మాట్లాడిన సందర్భంలో తన పదవికి రాజీనామా ఇవ్వలేదని తెలుస్తున్నది.

కామన్సుసభలో కన్సర్వేటివ్‌లకన్న లేబర్ పార్టీకి స్వల్పంగా మెజారిటీ లభించే సూచనలు కనిపిస్తున్నాయి. ఆ పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ మైనారిటీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చెయ్యడానికి నేడు సంసిద్ధత వ్యక్తపరిచారు.

కన్సర్వేటివ్‌లు, లిబరల్స్‌ల మధ్య ఈ విషయంలో చర్చలు జరుగుతున్నవని అభిజ్ఞవర్గాల ద్వారా తెలియ వచ్చింది.

జూనియర్ డాక్టర్ల సమ్మె కొనసాగింపు

హైదరాబాద్, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్లు నిరవధికంగా చేస్తున్న సమ్మెలో నేడు 11వ రోజున కూడా ఆస్పత్రుల వద్ద పికెటింగ్ జరిపారు. వివిధ ఆస్పత్రులలో సాధారణవార్డులలో పని స్తంభించి వున్నప్పటికి అత్యవసర వార్డులలో మామూలుగానే వైద్య సదుపాయాలు అందినట్లు జూనియర్ డాక్టర్ల ప్రతినిధి తెలిపారు.

ఇథియోపియా సోమాలియా సరిహద్దులలో పోరాటం

అడిస్‌అబాబా, మార్చి 2: ఇథియోపియా సోమాలియా సరిహద్దులలో నేడు జరిగిన పోరాటంలో ఇథియోపియా యుద్ధ విమానాలు కొన్ని సోమాలియా విమానాలను కూల్చివేసినట్లు ఇక్కడ అధికార వర్గాలవారు ప్రకటించారు.

సోమాలీసేనలు ఇథియోపియా సైన్యాలపై తీవ్రంగానే దెబ్బ తీస్తున్నాయని కూడా ఈ వర్గాలవారు చెప్పారు.

ఇది ఇలాఉండగా, అడిస్ అబాబాలో ప్రభుత్వ వ్యతిరేకప్రదర్శనలకు దిగిన వేలాది మందిని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపిన ఫలితంగా ఒక విద్యార్థి మరణించాడు. పది మంది గాయపడ్డారు.

ప్రధాని మకొనెన్ విలేఖరులతో మాట్లాడుతూ, శాంతి, భద్రతల పరిరక్షణకు చర్యలు తీసుకొంటున్నట్లు ప్రకటించారు. అంతేకాక సైనిక తిరుగుబాటును అణిచివేయగలనన్న విశ్వాసం తనకున్నదనికూడా ఆయన తెలియచేశారు

'రిఫైనరీల స్వాధీనం' విధానానికి విదేశీ కంపెనీల అవరోధాలు

న్యూఢిల్లీ, మార్చి 2: దేశంలోని విదేశీ ఆయిల్ రిఫైనరీలను క్రమంగా స్వాధీనం చేసుకోవాలన్న భారత ప్రభుత్వ విధానానికి కొన్ని విదేశీఆయిల్ సంస్థలు అవరోధాలు కలిగించటానికి ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తున్నది.

అమెరికన్ కంపెనీ అయిన ఎస్సో ఆయిల్ సంస్థ, రిఫైనరిని ఏడు సంవత్సరాలలో భారత ప్రభుత్వంపూర్తిగా స్వాధీనం చేసుకొనటానికి ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ప్రకారం ఏప్రిల్ ఒకటిగా ఎస్సో సంస్థలోని మొత్తం వాటాలలో 76 శాతం వాటాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుంటుంది.

ఈ వాటాల స్వాధీనం కొరకు ప్రభుత్వం పార్లమెంటులో ఒకబిల్లును ప్రతిపాదించింది.

బర్మాషెల్, కాల్టెక్స్ సంస్థలను కూడా స్వాధీనం చేసుకొనటానికి నిశ్చయించినట్లు ఈ రెండు సంస్థలకు ప్రభుత్వం తెలియజేసింది. ఇందు కొరకు సంప్రదింపులను త్వరలో ప్రారంభించనున్నట్లు కూడా ఈ సంస్థలకు ప్రభుత్వం తెలియ జేసింది.

భారత ప్రభుత్వం ఎస్సోకంపెనీలోని వాటాలను స్వాధీనం చేసుకొనటానికి సంబంధించిన ఒప్పందానికి మార్చి 14 వ తేదీలోగా తుదిరూపం ఇవ్వవలసి ఉంది. ఆ గడువులోగా ఒప్పందంకుదరకుండా కొన్ని విదేశీ ఆయిల్ కంపెనీలు ఇప్పటికే పరోక్షంగా భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నట్లుతెలుస్తున్నది.

క్రూడాయిల్‌ను శుద్ధిచేసే పెట్రోలియం ఉత్పత్తి చేయటానికి అధిక ధరలను చెల్లించాలని ఒక విదేశీ రిఫైనరీ భారత ప్రభుత్వాన్ని కోరుతున్నది.

పాలలో కల్తీకి 6 నెలలు శిక్ష, రు. వేయి జరిమానా

కాకినాడ, మార్చి 2: అచ్యుతాపురంకు చెందిన పాలవ్యాపారి కోటికలపూడి సోమరాజు అను నతడు పాలలో 41 శాతం నీళ్ళుకలిపి విక్రయించిన నేరారోపణపై సెకండ్ అదనపు జుడిషియల్ మేజస్ట్రేట్ శ్రీ ఎం. శ్రీధరరావు, ఆరు నెలలు కఠిన శిక్ష, వేయి రూపాయలు జరిమానా విధించారు.

కాకినాడ మునిసిపాలిటి ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. వెంకటేశ్వర్లు అభియోగం దాఖలు చేశారు (స. వి)

అహమ్మదాబాద్‌లో కాల్పులు: ఇద్దరి మృతి

బంద్ సందర్భంగా దౌర్జన్యకాండ

అహమ్మదాబాద్, మార్చి 2: నేటి ఉదయం ఇక్కడ ఖడియా ప్రాంతంలో దౌర్జన్యానికి దిగిన జన సమూహాలపై పోలీసులు కాల్పులు జరిపిన సందర్భంలో ఒకరు గాయపడ్డారు.

నిన్న ఇక్కడ విద్యార్థులు వూరేగింపు జరిపినప్పుడు పోలీసులు అత్యాచారాలకు ఒడిగట్టారని ఆరోపిస్తూ అందుకు నిరసనగా నేడు అహమ్మదాబాద్ బంద్ జరిగింది. నవనిర్మాణ యువక్ సమితి ఈ బందుకు పిలుపు ఇచ్చింది.

అలాగే నేటి ఉదయం గోల్వాడ్ ప్రాంతంలో ఒకపెద్ద జనసమూహం కొన్ని దుకాణాలను, ఒక బ్యాంకును బద్దలు కొట్టడానికి ప్రయత్నించిన సందర్భంలో పోలీసులు కాల్పులు జరపగా ఇద్దరుమరణించారు.

మొదట బాష్పవాయువు ప్రయోగించగా ఫలితంలేక పోయింది. జనసమూహం రోడ్లపై అవరోధాలు కల్పించారు. ఎలెక్ట్రిక్, టెలిఫోన్ స్తంభాలను పెకలించి రోడ్లకు అడ్డంగా పడవేశారు. జనాన్ని చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపవలసి వచ్చింది.

కల్లోలిత ప్రాంతాలలో మార్కెట్లు, దుకాణాలు, బ్యాంకులు మూసివేశారు. అనేక రూట్లలో ఉదయం నడచిన బస్సులను మధ్యాహ్నానికి ఉపసంహరించుకున్నారు.

పెక్కుచోట్ల జనం గుంపులుకూడి, రాళ్ళు రువ్వడంలాంటి చర్యలకు దిగినట్లు వార్తలు అందాయి. ఖడియా ప్రాంతంలో ఒక పోలీసు పార్టీపై జనంరాళ్ళతోను, ఇటుకలతోను దాడిచేశారు.

రాజ్‌కోట్‌లో కూడా నేడు బంద్ జరిగింది. వాణిజ్య సంస్థలు, బ్యాంకులు మూసివేశారు. సినిమాహాళ్ళు, ప్రభుత్వ కార్యాలయాలు కూడా పనిచెయ్యలేదు.

విద్యాసంస్థ లన్నింటిని నిరవధికంగా మూసివేశారు.

పోలీసులు కాల్పులలో చనిపోయిన ఇరువురూ బాలురని అధికార వర్గాలవారు వెల్లడించారు.

సారస్‌పూర్ ప్రాంతంలో గుంపులు దుకాణాలు కొల్లగొడుతున్న సందర్భంలో పోలీసులు ఒక రవుండు కాల్చారని అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

ఈ ప్రాంతంలోనే జన సమూహం ఒక పోలీసు బృందంపై దాడిచేసినప్పుడు పోలీసులు రెండు రవుండ్లు కాల్చారు. ఈ కాల్పుల్లో ఒకరు గాయపడ్డారు.

మార్క్సిస్టు కార్యకర్త హత్య

విజయవాడలో 144 సెక్షను: 54 మంది నిర్బంధం

విజయవాడ, మార్చి 2: గత కొద్ది సంవత్సరాలుగా విజయవాడ సి. పి. ఎం., సి. పి. ఐ. వర్గాల మధ్య అపార్థాలు ఏర్పడినవని, నెలరోజుల క్రితం కృష్ణలంకలో రెండు వర్గాలమధ్య స్వల్ప సంఘర్షణలు జరిగినవని, రెండు రోజుల క్రితం 4 సభ్యులు సి. పి. ఎం. కు చెందినవారు ముగ్గురు వ్యక్తులు సి. పి. ఐ. కి చెందినవారు రెండుచోట్ల తగాదాపడగా వారికి స్వల్ప గాయాలు తగిలినవని కృష్ణాజిల్లా పోలీసులు నేడొక ప్రకటనలో తెలియజేశారు.

గత రాత్రి సి. పి. ఐ. కి చెందిన నలుగురు వ్యక్తులు కూరపాటి వెంకటేశ్వర్లు (సి.పి.ఎం.) అనునతనిని అటకాయించగా అతనికి తీవ్ర గాయాలు తగిలినవని వారు చెప్పారు. కూరపాటి వెంకటేశ్వర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో మృతిచెందాడు.

హతుడు కృష్ణలంకలో సి. పి. ఐ. కార్యకర్తగా లోగడ పనిచేశాడు. ఇటీవల ఆపార్టీతో సంబంధాలు త్రెంచుకొని సి. పి. ఎం. లో మరి కొందరు సభ్యులతోపాటు వచ్చి చేరాడు. కూరపాటి వెంకటేశ్వర్లు హత్యకు కారకులని చెప్పబడుతున్న నలుగురు ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందని పోలీసు సూపరింటెండెంట్ తెలిపారు.

కృష్ణలంక, భాస్కరరావుపేట ప్రాంతాలలో భారీ పోలీసు కాపలా ఉంచారు. సంఘర్షణలు ఇక ఎంతమాత్రం జరగకుండా ఉండటానికి పోలీసు అధికారులు గస్తీ 24 గంటలు తిరుగుతున్నారు. విజయవాడలో నేటి ఉదయం నుండి మూడు రోజులవరకు 144 సెక్షను ఉత్తర్వులు జారీచేశారు. రెండు వర్గాలకు చెందిన 50 మందిని ముందు జాగ్రత్తచర్యగా నిర్బంధంలోకి తీసుకున్నారు

రాష్ట్రంలో బియ్యం ఉత్పత్తి పెరుగుదల

హైదరాబాద్, మార్చి 2: భారతదేశంలో ధాన్యాగారమైన ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుత ఖరీఫ్ పంటకాలంలో 41 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి కావచ్చునని అధికారవర్గాల వారు నేడిక్కడ వెల్లడించారు.

రెండవ పంటను ముందుగానే గత డిసెంబర్‌లో నాటడం జరిగిందని క్లిష్టపరిస్థితులలో కూడా నీటికొరతను ఎదుర్కొన్నారని, పంటకు ఎటువంటి నష్టం కలుగకుండ చర్యలు తీసుకున్నామని అధికారవర్గాలు వివరించాయి.

ప్రస్తుత ఖరీఫ్ పంటకాలంలో 136 లక్షల హెక్టారులలో అధిక ఉత్పత్తిని ఇచ్చే రకాలను పండిస్తున్నారని, 1972–73లో 9.89 లక్షల హెక్టారులలో మాత్రం ఈ పంటను పండించారని వీరు తెలిపారు.

కోరుకొండ సైనిక స్కూలు 1975 ఫిబ్రవరి
ప్రవేశ పరీక్షలకు 74 మార్చి 6 నుండి క్లాసులు ప్రారంభము త్వరపడి చేరిన వారికి మాత్రమే హాస్టల్ వసతి అవకాశము
విజయమునకు మారు పేరు
నేతాజీ ట్యుటోరియల్ కాలేజీ
కొరిటపాడు రోడ్డు గుంటూరు — 2
స్కాలర్‌షిప్ లభించును హైదరాబాద్, ఒమిపాలి (చిత్తూరు జిల్లా) తాడికొండ (గుంటూరుజిల్లా) హిందూపూర్ (అనంతపురం జిల్లా), సర్వేల్ (నల్లగొండ జిల్లా) పబ్లిక్ రెసిడెన్షియల్ స్కూళ్ళ ప్రవేశ పరీక్షలకు పోస్టల్ ట్యూషన్ కూడా కలదు
1 వ తరగతి నుండి మెట్రిక్ వరకు ప్రవేశములు
సంవత్సరమునకు 2 తరగతులు
కోరుకొండ ప్రవేశ పరీక్షా ఫలితాలు
1971—100%, 1972—67%, 1973—90%
1973 పరీక్షలలో మెరిట్‌లో వచ్చిన సైనికస్కూలులో ప్రవేశించినవిద్యార్థులు 18
స్టేట్ ఫస్ట్ నరేంద్ర రెడ్డి మార్కులు 84, 90, 84, 96,
5 వ రేంకు ఎం మోహనరావు మార్కులు 99, 75, 78, 98
వివరములకు ప్రిన్సిపాల్ పి. శివయ్య, బి.ఎ.,

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
ఫాల్గుణ శుద్ధ దశమి
1974 మార్చి 3 ఆదివారం
దశమి రా 3-06
ఆర్ద్ర తె 4-03 వరకు
వర్జ్యం: వ 1-30 నుంచి 3-00 వరకు

మానవజీవిత లక్షణం

మానవ జీవితము సామాన్యముగా, కొంత వరకు స్థిరములా, కొంతవరకు అస్థిరము అయినట్టి ఎక్కువ లోపభూయిష్టమై వస్తుత్తులతో నిండియుండును. ఇంద్రియజ్ఞానములు, మానసిక చింతనలు, హృదయావేశములు, ప్రాణశక్తులు, అభ్యాస వశములైనవి పునః పునః ప్రవర్తనములగు దుర్బల చేష్టలు, మున్నగు నీ ప్రవృత్తులన్నియూ అహంకారము నాక్రమించుకొని యీ జీవిత క్షేత్రమునందు నడయాడుచుండును.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 3, ఆదివారం

సాదత్ న్యూఢిల్లీ సందర్శన

భారత-పాకిస్తాన్ సమస్యలలో ఈజిప్టు అసందిగ్ధంగా భారత ప్రభుత్వ వాదాన్ని సమర్థింపక పోయినా, పాకిస్తాన్ దురాక్రమణను, అక్రమ విధానాలను ఖండింపకపోయినా, భారతదేశం ఈజిప్టుతోగాని, ఇతర అరబ్ రాజ్యాలతోగాని చిరకాలంగా వృద్ధి చెందుతున్న మైత్రీ సంబంధాలకు భంగం కలిగేవిధంగా ఎన్నడూ వ్యవహరింపలేదు. అత్యంత క్లిష్ట పరిస్థితులలో అరబ్ రాజ్యాలు బహిరంగంగా న్యాయం భారత దేశ పక్షంగా వున్నా, సత్యాన్ని అంగీకరించి భారతదేశంతో సహకరింపలేకపోయినవి. భారత దేశ జోక్యంవల్ల స్వతంత్ర రాజ్యంగా అవతరించిన బాంగ్లాదేశ్‌ను గుర్తించే విషయంలో అరబ్ రాజ్యాలు ఎక్కువగా పాకిస్తాన్ ప్రధానమంత్రి జుల్ఫికర్ అలీభుట్టో అభిప్రాయాలను గౌరవిస్తూ వచ్చినవేగాని, బాంగ్లాదేశ్ ముస్లిం రాజ్యం అయినప్పటికీ. బాంగ్లాదేశ్‌ను గుర్తించడం న్యాయం అయినప్పటికీ పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ను గుర్తించేవరకూ టర్కీ, ఇరాన్ వంటి దేశాలు కూడా ఢాకా ప్రభుత్వాన్ని గుర్తింప సాహసింపలేకపోయినవి. ఈ పరిస్థితులలో క్రిందటివారం లాహోర్‌లో ముగిసిన ఇస్లామిక్ శిఖరాగ్ర సమావేశం కనీసం ఇస్లామిక్ రాజ్యాల సమైక్యతనైనా పటిష్ఠం చేయకల్గిందని చెప్పడం కష్టం. లాహోరు సభానంతరం భారత దేశాన్ని సందర్శించిన ఈజిప్టు అధ్యక్షుడు అన్వార్ సాదత్ ప్రకటించినట్లు ఇస్లామిక్ శిఖరాగ్ర సమావేశం సాధించిన "ఘనవిజయం" పాకిస్తాన్ ప్రభుత్వం బాంగ్లాదేశ్‌ను గుర్తించడం మాత్రమే అయింది. ఈ పరిణామం ఉపఖండంలో క్రొత్తశకాన్ని ప్రారంభింపగలదన్న ఆకాంక్షను ఈజిప్టు అధ్యక్షుడు వెల్లడింపలేకపోయినాడు.

ఈజిప్టు అధ్యక్షుడు క్రిందటి వారం లాహోరునుంచి కైరో తిరిగివెళ్తూ భారతదేశం వచ్చి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధితో ఇస్లామిక్ మహాసభ విశేషాలను గురించీ, ఇతర ప్రపంచ సమస్యలను గురించీ చర్చించడానికి ప్రత్యేక ప్రాధాన్యత వున్నదని అంగీకరింపవలసి వుంటుంది. లాహోర్ సభకు పరిశీలకుని హోదాలో భారతదేశ ప్రతినిధులను ఆహ్వానింపకపోవడం ఈజిప్టు అధ్యక్షునకు బాధాకరంగావున్నట్లు వారు ఫిబ్రవరి 25న న్యూఢిల్లీలో విలేఖరులతో జరిపిన ఇష్టాగోష్ఠిలో వెల్లడించిన విషయాలవల్ల స్పష్టమౌతున్నది. ఇందుకు సంబంధించి భారత ప్రభుత్వానికి ఏర్పడిన అపోహలను తొలగించేందుకూ, చమురు విషయంలో అభివృద్ధి చెందుతూవున్న దేశాలకూ, చమురు ఉత్పత్తి దేశాలకూమధ్య విభేదాలు తీవ్రం కాకుండా చూచేందుకు అన్వార్ సాదత్ భారతరాజధానిని సందర్శించినటు కన్పిస్తుంది. అభివృద్ధి చెందుతూవున్న దేశాలకూ, చమురు ఉత్పత్తి దేశాలకూ మధ్య సంఘర్షణకు అవకాశం లేదన్న అభిప్రాయాన్ని కల్గించేందుకు భారత ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రయత్నించినా ఈజిప్టు అధ్యక్షుడు మాత్రం ఈ విషయాలను అల్జీర్స్ అలీన రాజ్యాల సభలోనూ, లాహోర్ ఇస్లామిక్ శిఖరాగ్ర సమావేశంలోనూ చర్చించినట్లు మాత్రం వెల్లడించారు.

భారత - ఈజిప్టు సంబంధాలు రెండు దేశాలు సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందడానికి పూర్వం నుంచీ అత్యంత సన్నిహితంగా వుంటూవున్నవి. ఈ రెండుదేశాలు ఏ కష్టాలను, ఎన్ని కష్టాలను ఎదుర్కొన్నప్పటికినీ ఆ దేశాల ఐకమత్యానికి భంగం రాదని ఈజిప్టు అధ్యక్షుడు ప్రకటించడంవల్ల లోగడ కొన్ని సందర్భాల్లో వ్యక్తమైన భిన్నాభిప్రాయాలున్నా, అవి తొలగి పశ్చిమాసియాలోనేగాక ప్రపంచ వ్యవహారాల్లో న్యూఢిల్లీ, కైరోలు ఎక్కువ సన్నిహితంగా, పరస్పరం సహకరించుకుంటూ పనిచేయగలవని ఆశింపవచ్చును. ఈజిప్టు అధ్యక్షుడు న్యూఢిల్లీ సందర్శనను ఇటీవల శ్రీలంక ప్రధాని శ్రీమతి సిరిమావో బండారనాయకే, యుగస్లావియా అధ్యక్షుడు టిటో శ్రీమతి ఇందిరాగాంధితో జరిపిన చర్చలను తెలుసుకునేందుకు వినియోగించుకొని యుండవచ్చును. చమురు సమస్యల పరిష్కారంలో ఈ మూడు అలీన రాజ్యాల వైఖరిని ఈజిప్టు అధ్యక్షుడు తెలుసుకోవడం అవసరం.

ఇక పశ్చిమాసియా సమస్యల పరిష్కారం విషయంలో ఈజిప్టు అధ్యక్షుడు వెల్లడించిన వివరాలు అత్యంత ఆశావహంగానూ, అధిక ప్రోత్సాహకరంగానూ వున్నవి. అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ హెన్రీ కిసింగర్‌తో జరిపిన సంప్రతింపులు పశ్చిమాసియాలో స్థిరమైన శాంతిస్థాపనకు దోహదం చేయగలవని విశ్వసిస్తున్నట్లు సాదత్ అసందిగ్ధంగా ప్రకటించారు. సూయజ్ కాలవలో తిరిగి నౌకాయానం ప్రారంభం కావడానికి కూడా తగు చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యంగా భారతదేశంలోని ఈజిప్టు మిత్రుల సౌభాగ్యానికి కాల్వ పునఃప్రారంభం తోడ్పడగలదని సాదత్ ప్రకటించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత వుంది.

పశ్చిమాసియా సమస్యలపై ఇస్లామిక్ శిఖరాగ్ర సమావేశం ప్రభావంపై అరబ్ రాజ్యాల ఆశలు ఎంతవరకు సఫలమౌతవో చెప్పడం కష్టం. 1967వ సంవత్సరంలోవలెగాక 1973వ సంవత్సరంలో ఆరబ్ రాజ్యాలు సైనికంగా పరిమిత విజయాలనే సాధించినా రాజకీయంగా చెప్పుకోతగ్గ విజయాలను సాధించేందుకు చమురు అస్త్రం, ప్రపంచ రాజ్యాల అభిప్రాయం ఎక్కువగా పనిచేసినవి. ఇస్రేల్ తిరిగి ఎన్నటికీ 1967వ సంవత్సరంగురించి ఆలోచింపగల స్థితిలో వుండదు. కనుక పశ్చిమాసియాకు శాశ్వత పరిష్కారం లభింపగలదన్న ఈజిప్టు అధ్యక్షుని విశ్వాసానికి గట్టి ఆధారాలున్నవనే ఆశింపవచ్చును.

ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజిల పాటవం పెంచేందుకు చర్యలు

మంత్రి శ్రీ లక్ష్మణదాస్ ప్రకటన

విశాఖపట్నం, మార్చి 2: ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలను మరింత ప్రయోజనకరంచేసి, వాటిపై ఫిర్యాదులను తగ్గించే ఉద్దేశంతో వాటిలో ఏప్రిల్ నుంచి కొన్ని మార్పులు తీసుకురానున్నట్లు కార్మిక, ఉపాధి శాఖమంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు 26న ఇక్కడ అన్నారు.

శ్రీకాకుళం జిల్లాలోని పొందూరులో రు. 70 లక్షల వ్యయంతో బర్మా కాందిశీకులకు ఉద్యోగాలు కల్పించేందుకు, ఒక పోసాయిటీ ఫ్యాక్టరీ నెలకొల్పబడుతుందని అన్నారు.

సమ్మెలు, లాకౌట్లు వాయిదా వేయడంపై మార్చి మూడవ వారంలో విశాఖపట్నంలో రాష్ట్ర స్థాయి సదస్సు రెండు రోజులపాటు జరుగుతుందని ఆయన అన్నారు.

ఆర్. రామభద్రపురంలో అగ్నిప్రమాదం

88 గిరిజన గృహాలు దగ్ధం

శ్రీకాకుళం, మార్చి 2: రావాడ రామభద్రపురంలో ఫిబ్రవరి 20వ తేదీన సంభవించిన అగ్ని ప్రమాదంలో 88 గిరిజన గృహాలు దగ్ధమైనాయి. జిల్లా కలెక్టరు శ్రీ టి. ముని వెంకటప్ప గిరిజనాభివృద్ధిసంస్థ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీ సి. ఎస్. రావు, పార్వతీపురం తాసిల్దారు ఆ గ్రామం సందర్శించి అగ్నిబాధితులకు ఒక్కొక్కఇంటికి రు. 100ల వంతున పంపిణీ చేశారు. అగ్నిబాధితులకు వస్త్రాలు, బియ్యముకూడా పంపిణీ చేశారు.

'దైన్యస్థితిలో ఉన్న గిరిజనులచే బిడ్డల విక్రయం'

విశాఖపరిషత్తుసమావేశంలో గిరిజన సమితి అధ్యక్షుని ప్రకటన

విశాఖపట్నం, మార్చి 2: తీవ్ర అనావృష్టిమూలంగా శోచనీయ స్థితిలో వున్న ఏజెన్సీ ప్రాంతాలలో గిరిజనులు, తమ బిడ్డలను, మైదాన ప్రాంతంలోని ప్రజలకు లేదా పరిగాణాలలోని ఒరిస్సా గ్రామాలలో ప్రజలకు "విక్రయించడం ప్రారంభించారని పెదబయలు గిరిజన పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ ఎం. రాజయ్య పడాల్, 27న ఇక్కడ రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి హాజరైన, జిల్లా పరిషత్తు సమావేశంలో ప్రసంగిస్తూ అన్నారు.

ఈ జిల్లాలో ఎనిమిది గిరిజన సమితులున్నాయనీ, ప్రతి సమితి జనాభా 30,000లకు పైగా వున్నదనీ శ్రీ పడాల్ అన్నారు. వారికి కేటాయించిన బియ్యం కోటా చాలా స్వల్పమనీ, గిరిజనులకు పనిలేదనీ అన్నారు. అందుచేత వారు తమ బిడ్డలను గాని, తమపై ఆధారపడిన వారినిగాని మైదాన ప్రాంతాలకు, ఒరిస్సా గ్రామాలకు తీసుకొని వెళ్ళి విక్రయిస్తున్నారన్నారు. ఈవిధంగా 'విక్రయించిన వారు కొన్నవారు నిర్ణయించిన గౌలతకాలంపాటు వారు చెప్పిన పని చేయాల్సి వుంటుందనీ, అందుకుగాను వారికి ముందుగా కొంత సొమ్ము చెల్లిస్తారనీ అన్నారు. ఈవిధంగా అసంఖ్యాకంగా జరిగాయనీ, ఇంకా జరుగుతున్నాయనీ ఆయన అన్నారు.

అరకు సమితి అధ్యక్షుడు, ప్రముఖ గిరిజన నాయకుడు అయిన శ్రీ ఎల్. బి. దుక్కు కూడా గిరిజన ప్రాంతాలలో ప్రజల పరిస్థితి హృదయ విదారకంగా వున్నదని అన్నారు. గిరిజన ప్రాంతాలలో వేయబడిన మట్టిరోడ్లు కొట్టుకుపోతున్నవన్నారు. కొన్ని గిరిజన 'గావాలను చేరడం చాలా కష్టంగా వుంటుందన్నారు. రోడ్లకు కంకర వేయాలని ఆయన అన్నారు.

విశాఖలో దేవాదాయమంత్రి శ్రీసూర్యనారాయణరాజుకు సన్మానం

విశాఖపట్నం, మార్చి 2: శ్రీ సూర్యనారాయణరాజు సన్మాన సంఘం, దేవాదాయ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజును, 25న జిల్లా పరిషత్తు హాలులో జరిగిన సభలో సన్మానం జరిపింది.

అనేక వాణిజ్య సంస్థలు, కార్మిక సంఘాలు వివిధ దేవాలయాల ధర్మకర్తలు, ప్రముఖ పౌరులు మంత్రిని సత్కరించారు.

శాసన సభ్యుడు డాక్టర్ ఎం. ఆర్. శివ్ అధ్యక్షత వహిస్తూ, జిల్లా శ్రేయస్సు దృష్ట్యా ఈ జిల్లాకు చెందిన ఇద్దరు మంత్రులు హార్దిక్య కృషి జరపాలని కోరారు.

భారత జాతీయ రేడి యూనియన్ కాంగ్రెస్ నాయకుడు శ్రీ ఎం. ఎస్. శాస్త్రి, సన్మాన సంఘం తరఫున సన్మాన పత్రం సమర్పిస్తూ, విశాఖపట్నంకు 'బి—2 నగరం హోదా కలిగించేందుకు కృషి చేయాలనికోరారు.

శ్రీయుతులు కె వి ఎస్. పద్మనాభరాజు, శ్రీ కె కె వి. సత్యనారాయణరాజు, ఎస్ టి పి వి. కూర్మాచార్యులు, ద్రోణంరాజు సత్యనారాయణ, ఎస్. సూర్యారావు, బి. వి. ఎస్ పాత్రుడు, వి. సీతారామయ్య, పువ్వాడి వెంకటేశ్వరరావు, శ్రీమతి రింతింగం సీతాదేవి మంత్రి సేవను, ఆయనను గుణగణాలను ప్రశంసిస్తూ ప్రసంగించారు. విశాఖపట్నం నగర సమస్యల విషయంలో కూడా ఎక్కువ శ్రద్ధ చూపవలసిందిగా కోరారు.

మంత్రి తనకు జరిపిన సత్కారానికి సమాధానం చెబుతూ, ప్రజలకు సేవచేయాలన్ని కొనసాగిస్తామన్నారు.

అంతకుముందు కన్యకాపరమేశ్వరీ దేవాలయంలో ఆర్య వైశ్య యువజన సంఘం సమావేశంలో ప్రసంగిస్తూ, భక్తి భావాన్ని పెంపొందించు కోరవలసిందిగా మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

శ్రీబి వి ఎస్ పాత్రుడు అధ్యక్షతవహిస్తూ ప్రతిపక్షం ధర్మాన్ని అలవరచుకొంటే ఎలాంటి క్లిష్ట స్థితి వుండదన్నారు.

శ్రీఎం.ఎస్ శాస్త్రికూడా ప్రసంగించారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి వచ్చే ఏడు మెరుగుదల

ఆర్థికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి ప్రకటన

విశాఖపట్టణం, మార్చి 1: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి, ఏప్రిల్ 1 నుంచి ప్రారంభం కానున్న వచ్చే ఆర్థిక సంవత్సరం నుంచి, రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కొంత మెరుగు కాగలదని అన్నారు.

షెడ్యూల్డు పథకం క్రింద వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం తగినన్ని నిధులు సమకూరుస్తుందన్నారు.

వాణిజ్య పన్ను వసూళ్ళు పెరుగుతున్నవనీ, భూమిశిస్తు, ఋణాల బకాయిలు రాష్ట్రమంతటా చురుకుగా వసూలు చేయబడుతున్నవనీ ఆర్థిక మంత్రి అన్నారు.

చక్కెర టారిఫ్

న్యూఢిల్లీ, మార్చి 2: స్వచ్ఛంద విపణిలో విక్రయించే చక్కెర టారిఫ్ విధానంలో ఎలాంటి మార్పులు చేయరాదని కేంద్రం నిర్ణయించింది. ఈ టారిఫ్ ప్రస్తుతం క్వింటాలు కు. 270 వుంది.

కేంద్రబడ్జెట్ పై విజయవాడలో విభిన్నవర్గాల అభిప్రాయాలు

బడ్జెట్ రాకముందే అన్ని సరుకుల ధరలు పెరుగుదల

ఆంధ్రప్రభ ప్రతినిధి

విజయవాడ, మార్చి 2 కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై బి చవాన్ నిన్న లోకసభలో ప్రతిపాదించిన బడ్జెట్‌పై స్థానిక వాణిజ్య వర్గాలవారు, విద్యావంతులు, సామాన్య ప్రజలు వివిధ రకాల అభిప్రాయాలు వెలిబుచ్చారు.

పార్లమెంటు సభ్యులు శ్రీ కె ఎల్. ఎన్ ప్రసాద్, ఉత్పత్తి పెంపుదలకు దోహదంచేసే బడ్జెట్‌ను సమర్పించినందుకు ఆర్థికమంత్రిని అభినందించారు.

ఇన్‌కమ్‌టాక్సు పరిమితిని 97.75శాతం 75 శాతానికి తగ్గించడం వల్ల వాణిజ్యవర్గాల వారు విజయంతో వ్యవహరించడానికి వీలవుతుందన్నారు. సామాన్య మానవుడిపై పన్నుల భారం పడకుండా ఆదాయంపన్ను పరిమితిని రు 5000ల నుండి 6000లకు పెంచినట్లు ఆయన హర్షం ప్రకటించారు. రు. 5 లక్షలపైగల ఆస్తిపై ఆస్తిపన్నును రెండున్నర నుండి మూడు శాతానికి పెంచడంసామ్యవాద సమాజసిద్ధాంతాలకనుగుణంగా ఉందన్నారు.

ప్రభుత్వ వ్యయంలో పొదుపు అవసరం

విజయవాడకు చెందిన ప్రముఖ వైద్యులు డాక్టర్ జంధ్యాల శంకర్ ప్రస్తుత పరిస్థితులలో ఎవరూ చేయగలిగింది ఏమీ లేదని పైవర్గాలపై ఎక్కువ ఒత్తిడి తీసుకురాలేని బడ్జెట్ అందరూ ఆమోదించగలరని అన్నారు. అయితే దేశంలో ఉత్పత్తి పెరగడానికి, ధరలను అదుపులోకి తీసుకురావడానికి ప్రైవేటు సంస్థలకు ఉదారంగా లైసెన్సులు, మినహాయింపులు ఇవ్వాలనీ, ప్రభుత్వ సంస్థలలో దుబారా ఖర్చులు అరికట్టి పొదుపు ఎక్కువ జరిగేటట్లు చూడాలని ఆయన సూచించారు.

విజయవాడ వాణిజ్య వర్గాలవారు బడ్జెట్ మీద వ్యాఖ్యానిస్తూ పన్నుల చెల్లింపులో కొన్ని రాయితీలు ఇచ్చినందుకు హర్షం ప్రకటించారు. మేలిరకం వస్త్రాలకు కూడా ఇటీవల సామాన్య, మధ్యతరగతి ప్రజలు ఎక్కువ కోసం విరివిగా కొంటున్నారని వాటిపై సుంకాలను అధికం చేయడం వల్ల అదనపుభారంగా తయారౌతాయని ఆయన అన్నారు.

గృహనిర్మాణ ఖర్చు అధికమయే అవకాశం

ప్లైవుడ్, లామినేట్, పెయింట్లు, వార్నిష్లు, సిమెంటు, స్టీలుపై సుంకాలను పెంచినందున గృహ నిర్మాణ వ్యయం అధికమవుతుంది రైల్వే రవాణా చార్జీలు కూడా పెరగడంతో సిమెంట్, స్టీల్ ధరలు బాగా పెరిగే అవకాశం ఉంది.

స్త్రీలు, పురుషులు వాడే సౌందర్య పోషక పదార్థాలు, పౌడరు, సెంట్, షేవింగ్ లోషన్, హెయిర్ ఆయిల్ మొదలగు వాటి ధరలపై పన్నులు వేయడంతో వాటి ధర అధికమవుతుందని ప్రస్తుతం పాండ్స్ పౌడరు చిన్నది రు 2—10లు పౌడరు రు2.75 ఉన్నది. కొత్త ధరలు సుంకను కంపెనీల నుండి రావలసి యున్నది.

బజారులో బడ్జెట్ పెరగోజులకు సన్నంచనగా సోపుల ధరలు పెరిగినవి. సరుకు కూడ తక్కువగా ఉన్నది. కట్టుకు రెండు డజనులు మించి సరఫరా కావడం లేదు బ్యాటరీలధర మొన్నటి రు. 1.12 ఉండేది ఈ వద్ద రు. 1.30 అయినవి. బడ్జెట్ వచ్చాకతో వాటి ధర రు. 1 50 కావచ్చు.

స్టెయిన్‌లెస్ స్టీల్ సరకుల ధర రెండింతలు

కాగితం ధర 95 పైసలు ఉన్నదుంది పేపరు బోర్డుధర 50 పైసలు ఉంది వాటిమీద కూడా సుంకాలను అధికం చేశారు. చదువుకునే విద్యార్థులపైన పుస్తక పరిశ్రమ ఈ పెంపుదల అదనపు భారం అవుతుంది

స్టెయిన్‌లెస్ స్టీలు పాత్రల ధర విపరీతంగాపెరిగింది లోగడ టన్ను రు. 65,000 ఉండే స్టీలు ఇప్పుడు రు. 90 000లయినది అ లెక్కన కిలో ధర రు 65 నుండి రు. 120 అయిందని లోగడ సెటు రు 19.50 అమ్మేది యిప్పుడు రు. 48లు, గ్లాసురు. 9 50 ఉండే రు. 16లు అయిందని వర్తకులు చెప్పారు బొంబాయి నుండి విజయవాడ వరకు ఉన్న మధ్యవర్తులు భారీఎత్తున సరుకు నిల్వ చేయడం వల్ల ధరలు పెరిగాయని వారన్నారు ప్రెస్టేజ్ప్రెషర్‌కుక్కర్ ధర ఇటీవల రు. 195లు అయింది.

స్కూటర్ ధర బ్లాకులో 8000 లు

స్కూటరుల ధరలను ఇటీవల కంపెనీ వారు రు. 1000ల వరకు పెంచారు. ఇపుడు మార్కెట్‌లో లాంబ్రెట్టా ధర రు 4400లు, బ్లాకులో రు 5600 బజారుధర రు. 4100 బ్లాకులో రు 8000) పలుకుతున్నది మోపెడ్స్ ధర రు 2300(2800) ఉంది. వీటిపై కేంద్ర పన్నులను చేర్చవలసి యున్నది కప్పులు, సాసర్లు, ప్లేటుల ధరలు 30 శాతం పెరిగినవి— బడ్జెట్‌రాకముందే

టేపురికార్డర్ ఎట్ రికార్డరు ధరమార్కెట్‌లో రు 800 నుండ ఉన్నవి. ఎంబైర్ కంటెనర్ 'ఎకయిర్') రు 6302లు, ఆల్విన్‌ఫ్రిజ రు 2655, నుండి రు 3620ల వరకు ఉంది వీటిపై సుంకాలు విపరీతంగా పెంచారు రానున్నది వేసవికాలం వస్తుల అధికమయిన తర్వాత గిరాకీ ఎలా ఉంటుందో చూడాలి ప్రస్తుతం స్టాకులు లేవని డీలరులన్నారు

టూత్‌పేస్టు ధర ఇప్పుడు రు 3లు ఉన్నది ఎన్నిలు పెంపుదలతో రు 3—20లవుతుంది దీనివి హాస్తం ఎవరు సమర్థించలేరు రైలు పోస్టు చార్జీలు, ఇన్‌లాండ్ కవర్లు రిజిస్ట్రేషన్ టెలిగ్రాము చార్జీల ధరల పెంపుదల పలువురు సమంజసం కాదన్నారు.

బడ్జెట్ ఎట్ల మేధావులు, సామాన్యప్రజలు నిరసన తెలియజేయాలని శ్రీ టి. కె. బి. సి. పాల్ విజ్ఞప్తి చేశారు.

పెద్దనోట్లు రద్దయే వదంతి

బడ్జెట్ చిర్పిస్తున్నదనగా పెద్దనోట్లను రద్దు చేయగలరనే వదంతి విజయవాడలో సర్వత్రా వ్యాపించి అనేక బ్యాంకులలోచాలా మంది ధనవంతులు వేల రూపాయలు నిన్న, నేడు 100రూపాయల నోట్లను డిపాజిటు చేశారు.

సిగరెట్ల ధరలు బడ్జెట్ రాకముందే పెరిగినవి బడ్జెట్ వచ్చిన ధరలు ఉలా ఉన్నవి. (బ్రాకెట్‌లో ఇప్పటివి పాతరేట్లు, సిజర్, బరిలే రు 1.10 90పై విల్ ఫ్లేక్ రు 1 20 1.00 విల్ కింగ్ రు 1 90 1 50 గోల్డ్‌ఫ్లేక్ రు 2.40 2రు ఫిలర్ రు. 2 60 రు 2లు చార్మినార్ రు 0 60 0.40పై అగి పెట్టె 12పై 10పై నావిజ్బా రు 0.70 50పై.

బి 2 నగరంగా విజయవాడ పరిగణన

కేంద్ర ప్రభుత్వోద్యోగుల విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 2: విజయవాడను బి2 నగరంగా అప్‌గ్రేడ్ చేయాలని కోరుతూ స్థానిక కేంద్ర ప్రభుత్వోద్యోగుల సమన్వయ సంఘంవారు ప్రధానికి ఒక వినతి పత్రం పంపారు. 1971 లెక్కల ప్రకారం విజయవాడ జనాభా నాలుగు లక్షలు దాటినదనీ పరిసర ప్రాంతాలైన పటమట, గుణదల మొదలగునవి కూడా చేర్చినట్లయితే జనాభా అయిదులక్షలు మించి ఉండగలదనీ, విజయవాడ జీవన వ్యయం ఇటీవల కాలంలో విపరీతంగా పెరిగినదని కనుక విజయవాడ బి2 నగరంగా అప్‌గ్రేడ్ చేయడం ఎంతో అవసరమని ఆ వినతి పత్రం పేర్కొన్నది. అక్టోబరు 1973 లో విజయవాడలో జీవన వ్యయ సూచి 225 ఉన్నట్లు కూడా వారు తెలియజేశారు.

హైదరాబాద్‌లో యువకుని హత్య

పోలీసుల దర్యాప్తు

హైదరాబాద్, మార్చి 2: నిన్న నగరంలో 27 సంవత్సరాల యువకుని హత్యానంతరం వచ్చిన పిటిపోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. నగరశివార్లలో నాచారం నివాసిఅయిన సిద్దేశ్వరరెడ్డి అపస్మారకస్థితిలో వుండగా ఎవరో కనుగొని పోలీసులకు చెప్పారు. అతనిని ఆసుపత్రికి తీసుకొని వెళ్తుండగా దారిలోమరణించాడు.

మృత దేహాన్ని శవపంచాయితీకిపంపారు. ఇది హత్యగా అతని బంధువులు అనుమానిస్తున్నారు.

ఢిల్లీలో రాష్ట్ర అంచనాల సంఘం సభ్యుల చర్చలు

న్యూ ఢిల్లీ, మార్చి 2: శాసనసభ్యురాలు శ్రీమతి టి ఎన్. అనసూయమ్మ నాయకత్వంలో 15 మంది సభ్యులుగల ఆంధ్రప్రదేశ్ ఎస్టిమేట్స్ కమిటీ బృందం వివిధ విషయాల పరిశీలనకై పర్యటన జరుపుతూ ఇక్కడకు వచ్చారు. పార్లమెంట్ ఎస్టిమేట్స్ కమిటి సభ్యులతో వారు కేంద్ర, రాష్ట్ర ఎస్టిమేట్స్ కమిటీలు అనుసరిస్తున్న నియమ నిబంధనలను గురించి చర్చలు జరిపారు.

రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ప్రభృతులతో కూడా రాష్ట్ర ఎస్టిమేట్స్ కమిటీ సభ్యులు చర్చలు జరిపారు.

గిరిజనప్రాంతాలలో రు. 8 కోట్లతో కాఫీతోటల అభివృద్ధి

బోర్డు అధ్యక్షుడు శ్రీ రెడ్డి వివరణ

విశాఖపట్టణం, మార్చి 2: గిరిజన ప్రాంతాలలోని వారికి సహాయం చేసేందుకు రు 8 కోట్లతో పెద్ద ఎత్తున కాఫీ తోటలు పెంచాలని కేంద్ర ప్రభుత్వం సంకల్పించినదని కాఫీబోర్డు చైర్మన్ శ్రీ హెచ్. జి. వి. రెడ్డి ఇక్కడ విలేఖరులకు చెప్పారు.

ఆంధ్ర, ఒరిస్సా, రాష్ట్రాలలో కాఫీతోటలను ఆయన పరిశీలించారు. విశాఖలోని జిల్లాలో 10 వేల ఎకరాలలో కాఫీతోటలు వేసి 10 వేల నుండి గిరిజనులకు పునరావాసం కల్పించాలని ఆలోచన కలదని ఆయన విలేఖరులకు చెప్పారు.

ఎకరానికి రు 3 వేలు వంతున ఋణం ఇచ్చే పథకం కాఫీబోర్డు అమలు చేస్తున్నది

ఆంధ్రప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో కాఫీ తోటలకు సహాయం చేసేందుకు కాఫీబోర్డు అధికారి శ్రీ జయరామరెడ్డి స్పెషల్‌ఆఫీసర్‌గా వుంటారని ఆయన అన్నారు

పాడేరు ఏజెన్సీ ప్రాంతంలోని మినుములూరు వద్ద కాఫీ శోధన ప్రదర్శన క్షేత్రంతో బాటు చింతపల్లి ప్రాంతంలో (విశాఖ జిల్లా) సంగొక్క క్షేత్రం నెలకొల్పనున్నట్లుగా ఆయన చెప్పారు.

రాజ్యసభ ఎన్నికల కార్యక్రమం

(1 వ పేజీ తరువాయి)

కార్యక్రమానికి ఇంకా తుదిరూపం ఇవ్వవలసి వున్నది

గుజరాత్‌లో అనేకమంది శాసనసభ్యులు

సభ్యత్వాలకు రాజీనామా ఇచ్చి వున్నందున, అక్కడ రాజ్యసభకు ద్వైవార్షిక ఎన్నికలు నిర్వహించే విషయాన్ని గురించి కేంద్రం తీవ్రంగా ఆలోచిస్తున్నట్లు తెలియవచ్చింది.

కాంగ్రెస్‌కు చెందిన ఆర్గురుసభ్యులు, స్వతంత్రపార్టీకి చెందిన వారు ఆరుగురు, జనసంఘంసభ్యులు ఏడుగురు, ఇద్దరుడి ఎంకె సభ్యులు, ఇద్దరు సిపి ఐ, ఇద్దరు సి. పి ఐ (ఎం) సభ్యులు, బి. కె. డి., ముస్లింలీగ్ సోషలిస్టు పార్టీలకు చెందిన వారు ఒకొక్కరు ఏడుగురు ఇండిపెండెంట్లు రాజ్యసభ నుండి రిటైరవుతున్న నామినేటెడ్ సభ్యులపేర్లు ఇవి శ్రీయుతులుశరవన్ సిన్హా, కె. రామయ్య, వి. పి. దత్, జోయాకిమ్ ఆల్వా.

ఆంధ్రప్రదేశ్ నుంచి 6, అస్సాంనుంచి 2, బీహారునుంచి 7, గుజరాత్‌నుంచి 3, హిమాచలప్రదేశ్ నుంచి 1, కాశ్మీర్‌నుంచి 1 కర్ణాటక నుంచి 4, కేరళనుంచి 3, మధ్యప్రదేశ్‌నుంచి 5, మహారాష్ట్రనుంచి 6 నాగాలాండ్‌నుంచి ఒకటి, ఒరిస్సానుంచి 3 పంజాబునుంచి 2, రాజస్థాన్ నుంచి 4, తమిళనాడునుంచి 6, యు. పి. నుంచి 12 త్రిపురనుంచి 1, ఢిల్లీనుంచి 1 స్థానాలురాజ్యసభలో ఖాళీ కావలసివున్నవి. హర్యానాకు చెందిన ఇద్దరుసభ్యులు వచ్చే ఆగస్టు మొదటితేదీన రిటైరవుతున్నారు. రాజ్యసభ ఈ నెల 2వ వారంలో వాయిదా పడుతుంది. ద్వైవార్షిక ఎన్నికల తర్వాత తిరిగి సమావేశమవుతుంది.

న్యూఢిల్లీ, మార్చి 2. దేశంలోని జనపనార కార్మికుల వేతనాలను స్థిరీకరించేవిషయమై త్రైపాక్షిక సమావేశం సోమవారంనాడు ఇక్కడ జరుగుతుంది. కార్మిక మంత్రి ఏర్పాటు చేస్తున్న ఈ సమావేశంలో వేతనాలు, కరువుభత్యం వంటి పెక్కు అంశాలను చర్చిస్తారు.

భావ సమైక్యతాభివృద్ధికి భాషలతోడ్పాటు

కేంద్ర న్యాయశాఖమంత్రి గోఖలే ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 2: దేశంలో భావ సమైక్యత ఏర్పడవలసిన అవసరాన్ని గూర్చి కేంద్ర న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నొక్కి చెబుతూ దానికి భాషలు చక్కగా తోడ్పడగలవని అన్నారు.

రాష్ట్ర అధికార భాషల ద్వితీయ సమావేశాన్ని ఆయన నే ఇక్కడ ప్రారంభిస్తూ, "భాషాపరంగా వచ్చిన గొప్పదైన వారసత్వ సంపదను పరిరక్షిస్తూనే దేశ సమైక్యతను అభివృద్ధి పరచాలని ఉద్బోధించారు.

ఇంగ్లీషు భాష కొనసాగడానికి ప్రస్తుతం కొన్ని కారణాలు ఉన్నాయి. అయితే, భాషా పరమైన స్వాతంత్ర్యసాధన లక్ష్యాన్ని విస్మరించకూడదు.

రాష్ట్ర ప్రభుత్వం అధికార భాషలలో త్వరలో ఈ స్థాయి అన్నింటినీ అనువదించాలని ఆయన ఉద్బోధించారు.

8న హైదరాబాద్‌కు శ్రీ రఘురామయ్య రాక

న్యూ ఢిల్లీ, మార్చి 2. పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘు రామయ్య మూడు రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించే నిమిత్తం మార్చి 8న హైదరాబాద్ వెళతారు. ఆయన ఆరోజున మధ్యాహ్నం నరసారావుపేటలో జరిగే నాగార్జునసాగర్ ఆయకట్టుదారుల మహాసభలో పాల్గొంటారు.

జూన్‌నాటికి హైదరాబాద్‌లో మినీ ఉక్కు ఫ్యాక్టరీ

హైదరాబాద్, మార్చి 2: విద్యుత్‌ఆర్క్ పద్ధతి అవసరం లేకుండా పనిచేసే చిన్నతరహా ఉక్కు కర్మాగారాన్ని త్వరలో యిక్కడ నెలకొల్పుతారు ఈ కర్మాగారాన్నిఉప్పుగూడ రంగింలో ఏర్పాటు చేస్తారు. ఇది జూన్‌నాటికి సిద్ధంకాగలదని, భాగ్యనగర్ పౌడర్‌స్టీల్ సంస్థ ఎండీ డైరెక్టర్ శ్రీ పి. బాలనరసింహారావు నిన్న తెలిపారు.

సాలీనా 18 వేల టన్నుల ఉక్కు ఉత్పత్తి చేసే యీ కర్మాగారంలో ఇంధనంగా ఆక్సిజన్ ను ఉపయోగిస్తారు. ఈ కార్మాగారానికి అవసరమయిన ఆక్సిజన్ను సరఫరా చేయుటకు హైదరాబాద్‌లోని ప్రాంతీయ పరిశోధనాలయం అంగీకరించింది.

పెట్రోల్, కిరోసిన్ ధరలు తిరిగి హెచ్చింపు

వంటగ్యాస్ ధర సిలిండర్‌కు మరి రు. 1.02ల మేరకు పెంపుదల: రాత్రినుండికొత్తరేట్లఅమలు

న్యూఢిల్లీ, మార్చి 2: అన్ని పెట్రోలియం ఉత్పత్తుల ధరలను నేటి నుంచి తిరిగి హెచ్చించాలని ప్రభుత్వం నిర్ణయించింది.

మోటార్ స్పిరిట్ (పెట్రోల్), హైస్పీడ్ డీజెల్ ఆయిల్, ఫర్నేస్‌ఆయిల్, గ్రీజులు, కందెన తైలాలతోసహా అన్ని ఉత్పత్తుల ధరలను హెచ్చించడం జరిగింది.

సవరించిన రేట్ల ప్రకారం పెట్రోల్ ధర లీటర్‌కు 34 పైసలు, కిరోసిన్ ధరలీటర్‌కు 15 పైసల చొప్పున పెరుగుతుంది.

అదే విధంగా వంటకు ఉపయోగించే కుకింగ్ గ్యాస్ ధరను 15 కిలోల సిలిండర్‌కు రు. 1 02ల చొప్పున హెచ్చించారు. ఈ కొత్త ధరలను నిన్న అర్ధరాత్రిపొద్దుపోయినతరువాత ప్రభుత్వం ప్రకటించింది.

కడచిన నాలుగు నెలల్లో పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచడం ఇది రెండవ పర్యాయం.

పెట్రోల్, కిరోసిన్‌తో సహా అన్ని రకాల పెట్రోలియం ఉత్పత్తుల ధరలను కడచిన నవంబర్‌లో ప్రభుత్వం విపరీతంగా పెంచివేసింది. అప్పుడు దిగుమతి చేస్తున్న క్రూడ్ ధర పీపా 3 58 డాలర్ల రేటు ప్రాతిపదికగా రేట్లను హెచ్చించడం జరిగింది. ఈ ఏడాది జనవరి ఆగాయతు క్రూడ్ ధరలు సగటున పీపాకు 10 డాలర్ల వంతున పెరిగాయి.

క్రూడ్ ప్రస్తుత ధరల ప్రాతిపదికగా ధరలను నిర్ణయిస్తే, కిరోసిన్, హైస్పీడ్ డీజెల్ ఆయిల్ ధర లీటరుకు 45 పైసల వంతున హెచ్చించవలసి వుంది. అయితే ప్రభుత్వం లీటర్‌కు 15 పైసల చొప్పున మాత్రమే ధరను హెచ్చించింది.

అరెస్టు ఉత్తర్వుపై రిట్ పిటిషన్ హైకోర్టుచే త్రోసివేత

హైదరాబాద్, మార్చి 2: ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టుకు వారంట్ వున్న ఒక వ్యక్తి ముందుగా పోలీసు అధికారులకు లొంగిపోయి, ఆ తర్వాతనే తన అరెస్టును సవాలు చేస్తూ రిట్‌పిటిషను దాఖలు చేయాలని, అధికారులకు లొంగిపోకుండానే అరెస్టు ఉత్తర్వును సవాలు చేస్తూ రిట్‌పిటిషన్ దాఖలు చేయుటానికి వీలులేదని హైకోర్టు డివిజన్ బెంచి నిన్న స్పష్టం చేసింది.

తన అరెస్టు ఉత్తర్వును సవాలు చేస్తూ శ్రీ పి చిన్నమల్లారెడ్డి దాఖలు చేసిన రిట్ పిటిషన్ను డివిజన్ బెంచి త్రోసిపుచ్చింది.

శ్రీ చిన్నమల్లారెడ్డి వరంగల్ జిల్లాలోని పరకాల వ్యవసాయ మార్కెటింగ్ సొసైటీ కార్యదర్శిగా వుండేవారు. సొసైటీకి చెందిన ఆహారధాన్యాలను బ్లాక్‌మార్కెట్‌లో విక్రయించారన్న ఆరోపణలు రాగా, ఆయన అరెస్టుకు అధికారులు ఉత్తర్వు జారీ చేశారు. అయితే శ్రీ చిన్నమల్లారెడ్డి పోలీసులకు లొంగిపోకుండానే, తన అరెస్టు ఉత్తర్వును సవాలు చేస్తూ హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేశారు ఈ పిటిషన్‌ను డివిజన్ బెంచి త్రోసిపుచ్చింది

ఆంధ్ర యూనివర్సిటీ సిబ్బంది కరువు భత్యం హెచ్చింపు

విశాఖపట్నం, మార్చి 2: యూనివర్సిటీలోని ఉపాధ్యాయేతర సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా కరువు భత్యాన్ని ఇంటి అద్దె అలవెన్సును యివ్వడానికి ఆంధ్ర విశ్వవిద్యాలయం నిర్ణయించింది.

యూనివర్సిటీ సిండికేట్ యీవారంలో హైదరాబాద్‌లో సమావేశమై యీ నిర్ణయం గైకొన్నది. సమావేశాలలో పాల్గొని నేటి మధ్యాహ్నం యిక్కడకు తిరిగివచ్చిన వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య యీ విషయాన్ని ప్రకటించి, "యీ వేతనాలలో యీ పెంపుదలవల్ల సాలీనా రు. 8 లక్షలు మేరకు అదనపు వ్యయం జరగగలదని తెలిపారు.

రాష్ట్రంలోని మూడు విశ్వవిద్యాలయాల అధ్యాపక సంఘాల ప్రతినిధులు కలిసి, సంప్రదింపులు జరిపి 'ఆంధ్రప్రదేశ్ యూనివర్సిటీల అధ్యాపకుల సంఘం' అనే సంస్థను స్థాపించారు డాక్టర్ వి శీఘ్రగిరిరావు యీ సంస్థకు కన్వీనర్ ఈ సంఘాన్ని నెలకొల్పినట్లు తాయను ముఖ్యమంత్రికి, విద్యామంత్రికి తెలిపారు.

గుంటూరు, మార్చి 2 అధికారులు స్వంత పనులకై ప్రభుత్వ వాహనాలను వాడుతున్నారని ఆరోపిస్తూ జనసంఘ కార్యకర్తలు ఒక ప్రభుత్వ వాహనాన్ని ఘెరావ్ చేశారు.

గుజరాత్ పి.సి.సి. అధ్యక్షుని రాజీనామా ఆమోదం

త్వరలో అడహాక్ కమిటీ

న్యూఢిల్లీ, మార్చి 2: గుజరాత్ ప్రదేశ్ కాంగ్రెస్‌కమిటి అధ్యక్షపదవి నుండి శ్రీ జీనాభాయ్ దర్జీ రాజీనామా చేశారని, ఆయన రాజీనామాను ఆమోదించినట్లు, కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎస్. డి. శర్మ నేడు చెప్పారు. శ్రీ దర్జీ సూచన అనుసరించి, గుజరాత్‌కు త్వరలో అడ్‌హాక్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు డాక్టర్ శర్మ తెలియజేశారు.

శ్రీ దర్జీ తన రాజీనామాను ఫిబ్రవరి26న సమర్పించారు. ఆయన రాజీనామాలేఖను న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నేడు శ్రీ శర్మకు అందజేశారు.

పటేల్ అనుయాయుల రాజీనామాలు

అహమ్మదాబాద్, మార్చి 1: గుజరాత్ శాసనసభకు మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్ భాయ్ పటేల్‌తో సహా 16 మంది కాంగ్రెస్ శాసనసభ్యులు సమర్పించిన రాజీనామాలను స్పీకర్ శ్రీ ఆర్. టి. లెయ్వా ఆమోదించినట్లు, నేటి రాత్రి ఒక పత్రికా ప్రకటనలో ప్రకటించారు. శ్రీ పటేల్‌ను సమర్థించే కపిలకు చెందిన 12 మంది యం. యల్. ఏ. ల రాజీనామాలను కూడా ఆమోదించారు.

ఈ రాజీనామాలతో మొత్తం 168 మంది సభ్యులున్న అసెంబ్లీలో 28 మంది కాంగ్రెస్‌వారితో సహా మొత్తం 44 రాజీనామాలు ఆమోదించబడినవి.

గ్రహబలం

4-3-74 సోమవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ శుద్ధ ఏకాదశి రాత్రి 12—22 పునర్వసు రా 1—59 పర్యంతము. ఏకాదశి వర్జ్యం—దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకరము, అద్దె ఇండ్ల మార్పు చేయవచ్చును.

మేషం: అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపార రంగాలలో అభివృద్ధి వుంటుంది. చేసిన ప్రయత్నాలు నెరవేరుతాయి. అధికారుల ఆదరణ, సంఘంలో పలుకుబడి సంభవం.

వృషభం: వృత్తి ఉద్యోగాలు భారంగావున్నా లాభసాటిగా వుంటాయి. సంఘంలో కీర్తి ప్రతిష్టలు వాటివల్ల కార్యసాధన సంభవం

మిథునం: అనుకూలమయినరోజు. కుటుంబంలో కొంత శాంతి — సౌఖ్యం ఏర్పడతాయి. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ఆధ్యాత్మిక విషయాసక్తి — శుభకార్యాలలో ప్రవేశం సంభవం.

కర్కాటకం: వృత్తి వ్యాపారాలలో తీవ్రమయిన పోటి నెదుర్కొన్నా గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది. శత్రువులున్నా లొంగివుంటారు. ప్రయాణాలలో మెలకువ చూపాలి.

సింహం: అనుకూలమయిన రోజు. కుటుంబ బాధ్యతలున్నా శుభ పుణ్య కార్యాలలో ఆసక్తి చూపుతారు. పలుకుబడితో కార్యాలు సాధిస్తారు. వృత్తిలో ప్రోత్సాహం లభిస్తుంది.

కన్య: కుటుంబ సమస్యలున్నా వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. తలచిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి.

తుల: అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపారాలలో పోటీవున్నా ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది. దైవబలంవల్ల ప్రయత్నాలు నెరవేరుతాయి. శుభ-పుణ్య కార్యాలలో ఆసక్తి చూపుతారు.

వృశ్చికం: వ్యయ ప్రయాసలుగల కార్యక్రమాలున్నా, బంధు మిత్రుల సహాయం లున్నా ప్రత్యక్షమయిన మంచి ఫలితాలు, వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం సంభవం.

ధనుస్సు: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు అభివృద్ధి దాయకంగా వుంటాయి శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారాలున్నా హాని వుండదు.

మకరం: కుటుంబ సమస్యలు భారంగా వుంటాయి. అధికారిక విరోధాలవల్ల ఆరోగ్యం లోపించవచ్చు. కవి మాట పలుకుబడివల్ల కార్యసాధన సంభవం.

కుంభం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ఆధ్యాత్మిక విషయాసక్తి, శుభ కార్యాలలో ప్రవేశం — కార్యసాధన సంభవం.

మీనం: త్రిప్పట శ్రమగల కార్యక్రమాలు, వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలు వున్నా శత్రు రోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది.

సురాజ్‌మల్స్
నాణ్యమైన వజ్రాలు
గ్యారంటీయైన
22 క్యారట్
బంగారు నగలు
313, నేతాజీ రోడ్.
మద్రాసు-1.

అమ్మకమునకు

ఒక ప్రీక్స్ 10'×3' స్టోన్ క్రషర్‌కు అనువైనది మరియు ఒక బ్లాక్‌స్టోన్ ఇంజన్ 25 హెచ్ పి వివరములకు:

వై. కుప్పుస్వామి అయ్యర్,
క్వారీ కంట్రాక్టర్,
17, సౌందరరాజన్ వీధి,
టి. నగర్, మద్రాసు—600017.
ఫోన్లు: 440473అండ్802221

"ఆత్మా పరమాత్మల ఐక్యతకు తోడ్పడే యాత్రలు"

మితవ్యయం, అధికసుఖం, హెచ్చు యాత్రలు, ఆదర—మర్యాదలతో 27 సం. అనుభవం, సురక్షితము, తృప్తిగా 5 వేలమందిచే యాత్రలు చేయించి, 50 పర్యాయం, ఉత్తమభోజనం, సుఖనిద్ర, వైద్య సేవలతో ది. 26—4—74 న పాల్తేరు — రాజమండ్రి నుండి బస్సు, టు టైర్, టూరిస్టు 3 వ క్లాసు బయలుదేరు చున్నవి.

శ్రీ రామా యాత్రా సర్వీసు

మనకు ఈశ్వరత్వమిచ్చి, జీవితమును సౌందర్యవంత మొనర్చు నేపాల్, ఉత్తరకాశి, గంగోత్రి, కేదార్, బదరీ, కాశ్మీర్, ద్వారకలతో.

వివరములకు: పి. వెం. సుబ్బరాజు (ఎస్.పి.) పోడూరు ప. గో. జిల్లా.



రు. 110 కి మాత్రమే
4 బాండ్లు ఆల్ వరల్డ్
తోషిబా డీలక్స్ ట్రాన్సిస్టర్.
ఈ ట్రాన్సిస్టరుమీద మీరు ప్రపంచంలోని ఏ స్టేషన్‌నైనా, వివిధభారతి, సిలోన్, బి.బి.సి. లండన్, మాస్కో వగైరా వంటి స్టేషన్లనుంచి మధురకంఠ స్వరంలో వినవచ్చును.
మా ఆర్డర్లు నేడే పంపండి.
MADHU TRADERS, (APM-10) 5A/19, Ansari Road, Delhi-6.
ఏజంట్లు కావలెను.

వివాహము వాయిదావేయ పనిలేదు

అనేక దురలవాట్లవలన నరముల సంబంధ వ్యాధులచే బాధపడు యువకులు నిరుత్సాహపడక సంప్రదించండి. మా సలహాచే నూతన ఉత్సాహము, బలము, ధైర్యముపొంది సుఖమయ జీవితము గడపండి. కడుపునొప్పులు (ఆపరేషన్ లేకుండ) చర్మవ్యాధులు, ముఖవ్యాధుల గురించి కూడ వ్రాయండి.

త్వరలో విజయవాడ, ఖమ్మం, వరంగల్, హైద్రాబాద్, కర్నూలు క్యాంపు తేదీలకై వ్రాయండి.

రవీంద్ర నర్సింగ్ హోం (రిజిష్టర్డు) చీరాల-523155

రాజ్యసభకు రాష్ట్రంనుంచి కాంగ్రెస్ అభ్యర్థులు

బ్రహ్మానందరెడ్డి, రఘునాదరెడ్డిలకు స్థానం లభించడం దాదాపు తథ్యం

ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 2: రాజ్యసభకు పోటీ చేసే పార్టీ అభ్యర్థుల జాబితాకు కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు తుదిరూపం ఇవ్వబోతున్న దృష్ట్యా, పార్టీ అభ్యర్థిత్వానికై అప్పుడే పలువురు తీవ్రప్రయత్నాలు ప్రారంభించారు.

ఆంధ్రప్రదేశ్ నుంచి కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, కార్మిక, ఉపాధికల్పన మంత్రి శ్రీ కె. వి. రఘునాథ రెడ్డిలకు నామినేషన్ దాదాపు తథ్యంగా కానవస్తున్నది.

శ్రీ రఘునాథరెడ్డి ఇప్పటికేరెండు టరంలు సభ్యునిగా వున్నారు. మూడవటరం సహజంగా ఎవరికీ మంజూరు చేయడం జరుగదు. కాని పార్టీలోని అభ్యుదయవాదులు ఆయనకు మూడవ టరం నామినేషన్ ఇప్పించడంకోసం తీవ్రంగా యత్నించే అవకాశమున్నది.

మూడవ వ్యక్తి శ్రీ ఎమ్. ఆనందం. ఆయన ఐదేండ్ల టరం మాత్రమే పూర్తి చేశారు. వృత్తిరీత్యా ఆయన చార్టర్డ్ అక్కౌంటెంట్. అనేక కమిటీలలో సభ్యునిగా పనిచేసి మంచిపేరు సంపాదించారు. ఆయనకు మరొక టరంకు నామినేషన్ లభించవచ్చు.

అదే విధంగా శ్రీ శామ్యూల్ వృత్తి ఫలితంగా ఏర్పడిన ఖాళీలో టరంలో కొంతకాలం మాత్రమే పూర్తి చేసిన శ్రీ జోసెఫ్‌కు ముఖ్యమంత్రి నుంచి మద్దతు లభించే అవకాశమున్నది.

లోక్‌సభ మాజీ సభ్యురాలు, రాజ్యసభ మాజీ సభ్యురాలు శ్రీమతి యశోదారెడ్డి కూడా పార్టీ టిక్కెట్టు కోసం ప్రయత్నం చేస్తున్నారు.

ఎగువసభలో రెండు సంవత్సరాలుమాత్రమే ఆమె సభ్యురాలుగా వున్నారు.

అభ్యర్థులలో ఇప్పటికే ఇద్దరు రెడ్లు వున్నందున, మరొక రెడ్డికి కూడా నామినేషన్ లభించే విషయం ప్రశ్నార్థకంగా వున్నది.

మొత్తం ఆరుగురిలో ఇద్దరు మాత్రమే కొత్తవారు కాగల అవకాశమున్నది.

కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సమావేశానికి హాజరయ్యే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వచ్చేవారారంభంలో ఇక్కడకు వస్తున్నారు.

బడ్జెట్‌లో లోటు పెరిగే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 2: వచ్చే ఏడాది బడ్జెట్‌లో లోటు రు. 120 కోట్లు ఉండగలదని ప్రస్తుత పరిస్థితుల ప్రకారం అంచనా వేయగా వచ్చే సంవత్సరంలో పంటలు తగ్గినా ఆహార పదార్థాలను విదేశాల నుండి దిగుమతి చేసుకొనవలసిన పరిస్థితి ఏర్పడినా ఈ లోటు ఇంకా పెరిగే అవకాశం ఉన్నది.

ఆర్థిక శాఖ కార్యదర్శి శ్రీ ఎం. ఆర్. యార్డి నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ ఈ విషయం తెలియజేశారు.

ఆహారధాన్యాలకు సబ్సిడీ కొరకు బడ్జెట్‌లో రు. 100 కోట్లు కేటాయించారు. ఈ వ్యయం ఇంతకు మించితే ఆ మేరకు బడ్జెట్‌లో లోటు బాగా పెరుగుతుంది.

లోక్‌సభలో శ్రీమతిపార్వతీ కృష్ణన్ ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 2: కోయంబత్తూరు నియోజకవర్గంనుంచి లోకసభకు ఎన్నికైన శ్రీమతి పార్వతీకృష్ణను నేడు లోకసభ సభ్యురాలుగా ప్రమాణస్వీకారం చేశారు. ఆమె ప్రమాణస్వీకారం చేయుడానికి వెళ్తుండగా కమ్యూనిస్టులు, కాంగ్రెస్‌పార్టీల సభ్యులు హర్షధ్వానాలుచేశారు.

హిందూ మహాసముద్రంలో అమెరికా నౌకాదళ ఉనికి రాజ్యసభలో జగజీవన్‌రాం వివరణ

న్యూఢిల్లీ, మార్చి 2: గత అక్టోబరునుంచి హిందూమహాసముద్రంలో అమెరికా నౌకాదళం అభివృద్ధి చెందుతూ వచ్చింది. ఇప్పుడు అక్కడ అమెరికా నౌకాదళంలో ఒక విమానవాహకనౌక, దీనికిసరిహద్దుగా ఏడు డిస్ట్రాయర్లు లేక ఫ్రిగేట్లు, మరొక యుద్ధనౌక ఒకటి లేక, రెండు ట్యాంకర్లు వున్నాయి.

ఇవికాక, హిందూమహాసముద్రంలోకొని అనుశక్తి చేత (అమెరికన్) జలాంతర్గాములు కూడా గస్తీ తిరుగుతున్నట్లు తెలుస్తున్నదని రక్షణశాఖమంత్రి శ్రీ జగ్జీవన్ రామ్ నేడు రాజ్యసభలో అన్నారు.

హిందూ మహాసముద్రంలో సోవియెట్ నౌకా దళానికి స్థావరాలేవీలేవు. అయితే కొన్ని మిత్రదేశాల రేవులలో నౌకలు నిలవడానికి మాత్రం కొన్ని సదుపాయాలు రష్యాకు వున్నట్లు తెలుస్తున్నది.

హిందూమహా సముద్రంలో రష్యాకు ఈ సమయాన రెండు క్రూయిజర్లు, 3 లేక 4 డిస్ట్రాయర్లు కొన్ని మామూలు జలాంతర్గాములు, శాస్త్రీయ పరిశోధనా నౌకలు వున్నట్లు అంచనాగా వున్నదని శ్రీ జగ్జీవన్ రామ్ తెలిపారు.

మా తల్లిగారైన
వెల్లాల పెద్ద నరసమ్మ గారు

ఈ నెం 22 వ తేదీ శుక్రవారం నాడు పరమపదించారు. వయస్సు 68సంవత్సరాలు ఈమెకు 15 మంది మనవరాళ్ళు, మనవలు ముదిమనవరాళ్ళు, ముదిమనవలు.

పి. శాంతకుమారి, యం. అన్నమ్మ	కుమార్తెలు
వి. వెంకటేశ్వర్లు, వి వెంకట సుబ్బారావు	కుమారులు
పి. పుల్లయ్య, యం. జే. రావు	అల్లుళ్ళు

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధవైద్యము.



వరిబీజము(బుడ్డ)లకు అచ్చటే వరవుల బల హీనతచేశక్లనష్టము నపుంసకత్వం,మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా నమ్మకముగా చేయబడును.

స్వయంగా రండి.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర టి. బి. రోడ్, ఫోన్: 551, తెనాలి. బ్రాంచి: 9. డి. శివాజీ స్ట్రీట్, మద్రాస్.17.

BUVARNA

శుభవార్త

★

డాక్టర్లకు సాధ్యంగాక వదలి వేయబడిన అన్ని వ్యాధులకు చికిత్స చేయబడును లావు పాటివారు సన్నగను, బల హీనులు బలవంతులుగను చేయబడుదురు మధుమేహము రక్తపు పోటు కుమ బొల్లి కేన్సర్ వంతానము లేనివారు కూడా శ్రీ యోగిగారి కాయకల్ప చికిత్స వల్ల సంపూర ఫలము బడయగలరు ఈ చికిత్సవలన దేహములోని వ్యాధులు తొలగిపోవుటయేగాక నూతన యౌవనము కలుగును వివరములు కోరువారు పోసు ఖర్చులకు రు 2 లు ఎం ఓ పంపవలయును

శ్రీ యోగాశ్రమము
పెదవాల్తేరు పోస్టు,
విశాఖపట్టణము-3

నగల వేలం
నేడే ఉదయం 10-30 గంటలకు
హోటల్ మనోరమ కాన్ఫరెన్సు హాలులో
బందరురోడ్డు, విజయవాడ—2 వద్ద ఆకర్షణీయమైన డిజైనులలో విలువైన అవలు వజ్రాలు పచ్చలు, ముత్యాలు కెంపులు పొదిగిన ఆభరణాలు ఆదివారం ఉదయం 9—30 గంటల నుంచి చూడ వచ్చును ఈ నగలు గోల్డు కంట్రోలు చట్టం క్రింద రావు
మోహిత్ బ్రదర్స్ (రిజిష్టర్డ్) ఆక్షనర్స్

ఆంధ్రప్రదేశ్ ప్రత్తి పండించు రైతులకు మంచి అవకాశము

మీ ప్రత్తిపంటను తెగుళ్లనుండి కాపాడుకొనుటకు సస్యరక్షణ పరికరములు



ఆస్పీహో మిస్ట్ బ్లోయరు కమ్ డస్టర్లు పోర్టెబుల్ హాండ్ రోటరీ డస్టర్లు మరియు అన్నిరకముల సస్యరక్షణ మందులు
(పొడి—ద్రవముల రూపములో)

ఈ తరుణంలో మీరు వీటిని సిద్ధపరచుకొనుట మంచిది సీజను ప్రారంభమైన తర్వాత యివి దొరుకుట కష్టతరమని రైతు సోదరులందరికి అనుభవైక వేద్యమే గదా? గనుక త్వరపడి సంప్రతించండి

శ్రీ రామా కార్పొరేషన్
పి బి నెం 303 ఫోన్ 74428—29 ఏలూరురోడ్డు, విజయవాడ—2
స్టాల్ నెం 11 లాల్‌బహదూర్ స్టేడియం హైదరాబాద్ ఫోన్ 38189
40/30 పార్కు రోడ్డు కర్నూలు, ఫోన్ 765

డిస్ట్రిబ్యూటర్లు మరియు స్టాకిస్టులు

కావలెను

ఆస్బెస్టాస్ కార్యుగేటెడ్ లైట్ రూఫింగ్ షీట్లకు కర్ణాటక మరియు ఆంధ్ర స్టేట్లకు డిస్ట్రిబ్యూటర్లు మరియు స్టాకిస్టులు కావలెను

పూర్తి వివరములతో, కావలిసిన ఏరియా తెల్పుచు వ్రాయండి

సదరన్ రూఫింగ్స్ ప్రైవేట్ లి.,
2, ఆండర్సన్‌రోడ్డు, మద్రాసు-600006
ఫోన్ 812273/4

రాజ్యసభలో ఉభయ కమ్యూనిస్టుల వాగ్యుద్ధం

మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను ప్రోత్సహిస్తున్నట్లు పరస్పర నిందారోపణలు

న్యూఢిల్లీ, మార్చి 2. మితవాద అభివృద్ధి నిరోధక తత్వం విషయంలోను, మితవాద అభివృద్ధి విరోధక శక్తులకు సహాయపడడంలో తమతమ పార్టీలు వహించిన పాత్ర విషయంలోను నేడు ఉభయ కమ్యూనిస్టు పార్టీ సభ్యులు తీవ్రవాగ్యుద్ధానికి తలపడడం సంభవించింది.

ఇండియాలో ఉన్నమొదటి కమ్యూనిస్టు పార్టీని చీల్చడానికి ఏగ్రూపు బాధ్యులన్న విషయంలో ఒకప్పుడు పాత కామ్రేడ్లు — శ్రీ భూపేష్ గుప్తా (సి. పి. ఐ.), శ్రీ నిరేన్ ఘోష్ మార్క్సిస్టు! ల మధ్య తీవ్ర వాగ్వాదం జరిగింది.

ఎట్టి విచారణ లేకుండా పార్లమెంటు సభ్యులను, రాష్ట్ర శాసనసభ్యులను, డిటెన్షన్‌లో వుంచకుండా, వారికి రక్షణ కల్పించాలని కోరుతూ శ్రీ భూపేష్ గుప్త ఒక అనధికార బిల్లును ప్రతిపాదిస్తున్న సమయంలో ఉభయుల మధ్య వాదోపవాదాలు చెలరేగాయి.

ఉభయులు పరస్పరం నిందారోపణలు చేసుకోవడం, బిగ్గరగా కేకలు వేసుకోవడం దాదాపు 45 నిమిషాలసేపు జరిగింది.

పాలకపక్షంలో తమకు పొత్తు వున్నప్పటికి, ఈ అంశంపై కాంగ్రెసు పార్టీతో తమపార్టీ పోరాడ గలదని శ్రీ భూపేష్ గుప్తా అనడం వాగ్వివాదానికి మూలమయింది.

శ్రీమతి ఇందిరాగాంధీ నాయకత్వాన్ని దెబ్బగొట్టడానికి మితవాద అభివృద్ధి నిరోధకశక్తులు చేసే ప్రయత్నాలను సి.పి.ఐ. ఎంతమాత్రమూ సాగనివ్వబోదని శ్రీ భూపేష్ గుప్తా అన్నారు.

దానితో సి. పి. ఐ. విషయంలో శ్రీ భూపేష్‌గుప్తా వెలిబుచ్చిన అభిప్రాయానికి శ్రీ నిరేన్‌ఘోష్ సవాలు చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ "మితవాది" అని, అందువల్లనే సి. పి. ఐ. సమర్థిస్తున్నదని శ్రీ నిరేన్‌ఘోష్ ఆరోపించారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలకి కాంగ్రెసుతో సి. పి. ఐ. పొత్తు కలవడంకోసం శ్రీ గుప్తా ఇదంతా చెప్తున్నారని డాక్టర్ మాత్యూ మరియు వ్యంగ్యంగా అన్నారు.

పశ్చిమ బెంగాలులో మార్క్సిస్టు సంయుక్తప్రభుత్వం కూలిపోయుడంలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులకు సి. పి. ఐ. సహాయ పడుతున్నట్లు మార్క్సిస్టు సభ్యులు ఆరోపించగా, మార్క్సిస్టుల పాలనలో పశ్చిమబెంగాలులో భీతావహ పరిస్థితిని సృష్టించి, రాజకీయ హత్యలనుతే మార్క్సిస్టులు చేయించారని శ్రీ భూపేష్ గుప్తా ఆరోపించారు.

"ఈ సభలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులు గురించి నేను ఎప్పుడు మాట్లాడినా, నామనస్సులలో ఒకటి ఆగ్రహించింది, కాపై కాలుదువ్వడం జరుగుతున్నది. అటువంటి పార్టీలను ఆ భగవంతుడే రక్షించాలి అని శ్రీ భూపేష్‌గుప్తా అభిభాషణ శాఖ్యాన్వించారు.

"కక్షకోదీ కేంద్రం నన్ను బలిచేసింది"

చిమ భాయ్ ఆవేదన

అహ్మదాబాద్, మార్చి 2: కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న కక్ష సాధించే విధానాలకు, పార్టీ అధిష్టానవర్గ నియంతృత్వ ధోరణికి తాను బలిపశువు అయినట్లు మాజీ గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ నేడు తనను కాంగ్రెస్ నుంచి బహిష్కరించినట్లు వార్త వెలువడగానే ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

పార్టీ అధ్యక్షుడు శ్రీ శంకర్‌దయాళ్ శర్మ తనపై మోపిన ఆరోపణలకు సమాధానంగా శ్రీ చిమన్‌భాయ్‌పటేల్ ఒక ప్రకటన చేస్తూ, "నన్ను పార్టీ నుంచి బహిష్కరించడం నాకు వ్యక్తిగతంగా బాధను, దిగ్భ్రాంతిని కలిగించింది. ప్రస్తుత పెలపొంగెను నాయకుల కాంగ్రెసు నుంచి తనను బహిష్కరించినప్పుడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీపట్ల ఎవరైనా చెందారో నేను అదేస్థితంగా వ్యథ చెందుతున్నాను" అని అన్నారు.

తనను నాయకత్వం నుంచి దింపడానికి కేంద్రం ఒక నిర్దిష్టపథకం ప్రకారం చర్యతీసుకున్నదని ఆయన ఆరోపించారు.

"రాష్ట్రంలో తనకు అనుగుణులు మరుగులేని వారని మాత్రమే లెజిస్లేచర్‌పార్టీ నాయకత్వానికి తగిన వ్యక్తులని అధిష్టానవర్గం నిర్ణయిస్తున్న. అందులో ఎజారిటీ అభిప్రాయానికి అసలు పార్టీ అధిష్టానవర్గం విలువ నివ్వరు. ఈ పద్ధతి ఎటువంటిదైనా ప్రజాస్వామ్యానికి మాత్రం అనుగుణమైనది కాదని" అని శ్రీ పటేల్ విశ్కాలి ఆవేదనతో చెప్పారు.

గుజరాత్ లెజిస్లేచర్‌పార్టీ నాయకునిగా తన ఎన్నికను కేంద్రం సహించలేకపోయిందని, తనను పదవిలో నుంచి తొలగించడానికి కేంద్రం ఎన్నోకుటిల యుక్తులు చేసిందని శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ఆరోపించారు.

"అంతేలే ఆహార ధాన్యాల సమస్యపై కేంద్రం తన రాజకీయాలను నామీద అంత తీవ్రంగా ప్రయోగించగలదని నేను ఎన్నడూ ఊహించ లేదు. గుజరాత్‌కు ఆహారధాన్యాలు సప్లయి చెయ్యక పోతే అల్లర్లు ప్రజ్వరిల్లడం అవ్వనుని గత నవంబర్‌లోనే సివిల్ సప్లయి మంత్రి కూడా హెచ్చరించాము. కాని కేంద్ర నాయకులు అంతగా పట్టించు కోలేదు. చివరకు ఆహారధాన్యాల ఆయుధాన్ని నామీదే ప్రయోగించి, నన్ను పదవి నుంచి దింపేరు. నేను అధికారంలో వున్నప్పుడు ఎంత అడిగినా మొండి చెయి చూపిన కేంద్ర ప్రభుత్వం, నా ప్రభుత్వం రాజీనామా చేసిన తర్వాత గుజరాత్‌కు "టూటూ" టినీ ఆహారధాన్యాలను తరలించింది. ఇంతకంటే నిదర్శనం ఏం కావాలి కేంద్రంతనపై కక్ష సాధించింది. అని ఆయన సూటిగా అన్నారు.



పెరుగుచున్న మీ బిడ్డకు ఫారెక్స్ ఏమి సమకూరుస్తున్నదో చూడండి. సులభంగా జీర్ణమయ్యే ప్రోటీన్, ఇంకా విటమిన్, కాల్షియమ్, ఐరన్ మరియు కార్బోహైడ్రేట్స్.

మీ బిడ్డకు పెరుగుదలతో పాటు ఇవ్వవలసిన ఫారెక్స్

బిడ్డ వయస్సు	ఫారెక్స్ ఎంత ఇవ్వవలెను
3_6 నెలలు	1_2 టీ చెంచాలు రోజుకు రెండుసార్లు
6_9 నెలలు	3_4 టీ చెంచాలు రోజుకు మూడుసార్లు
9 నెలల తరువాత	4_6 టీ చెంచాలు రోజుకు నాలుగు సార్లు

ఉచితం ఘన ఆహారముల గురించిన వివరణాత్మకమైన చిన్న పుస్తకం కొరకు (తపాలా ఖర్చుల నిమిత్తం 20 పైసల తపాలా బిళ్లలను జతపంపి) ఈకూపన్ డిపార్ట్‌మెంట్ A-10-R, పోస్టు బాక్స్ నం. 16565, బొంబాయి 400 0163 నుండి ఉచితంగా తెప్పించుకోండి. (ఏ భాషలో కావాలో వ్రాయండి)



గ్లాక్సో ఫారెక్స్
సంపూర్ణ పెరుగుదలకు మీ బిడ్డ యొక్క మొట్టమొదటి ఘన ఆహారం.

వినండి జ్ఞాపకముందా.
మీ బిడ్డకు గ్లాక్సో బేబీ టెండర్ టాక్స్ కొన్నారా?

CMGF.36.302 Tl.

ఆందోళనలు జరుగుతున్న ఈ రోజుల్లో కూడ వేలమంది పనివారు కేవలము కావాలని పుట్టిన రోజు పండుగ జరుపుతూంటే గౌరవముకొద్దీ చేస్తున్నారనే అనాలి!

ఇలా ప్రతి ఏడాది 3వ. మార్చి రోజున జరుపుతున్నారు. వేలాదిమంది టాటా పనివారు డెబ్బది ఐదు ఏళ్ల క్రితము కాలముచేసిన ఒకరి పుట్టిన రోజు పండుగ జరుపుతారు.

ఊరేగింపులు, వేడుకలు, కేరింతాలు, ఆటలూ పాటలూ...వీటి మధ్య వారు ఆ మహానుభావుడి విగ్రహమునకు పూలమాల వేస్తే, వారందరి మనస్సులకు తట్టేది ఒకే ఆలోచన.

అవును, ఉత్సాహవంతులైన, చెలాకైన తన పనివారిని యితరులు పొగుడుతూన్నపుడు ఆయన

'హృదయము ఎంత ఉప్పొంగేదో!

1920 సం॥లో దేశములో మొదటి సారిగా ప్రావిడెంట్ ఫండు స్థాపించబడినది ఆయన అనుకొన్నట్లుగా, ఆయన చేయదలిచినట్లుగానే.)

నేడు, మరి వేలాదిమంది టాటా పనివారు జమ్‌షెట్జీ టాటా పుట్టిన రోజు పండుగ జరుపుతూంటే, వారు కోరుండి కావాలనే జరుపుతున్నారు.

ఆయన జ్ఞాపకార్థము, ఆయన 🙏 ఉన్న గౌరవము కొద్దీ జరుపుతున్నారు.

టాటా స్టీల్

MTA-TH.7249

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

పిఠాపురం మునిసిపాలిటీ

1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83. వ సెక్షన్ క్రింద నోటిఫికేషను తే. 16—2—74 దీ గల పిఠాపురం మునిసిపల్ కౌన్సిలువారి తీర్మానము నెం. 290 రు.

ఇందుమూలముగా యావన్మందికి తెలియ చేయునదేమనగా 1965 వ సం. రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83 వ సెక్షను ననుసరించి, పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్‌వారు తమ 31—12—73 దీ గల నెం. 247 తీర్మానములో తే. 1—4—74 నుండి పిఠాపురం మునిసిపాలిటీ పరిహద్దులలో తిరుగు వాహనములు, బండ్లు మరియు జంతువులపై ప్రస్తుతమున్న పన్ను రేటును 1965 సం. రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టము 81 మరియు 103, 113 సెక్షనుల ప్రకారము సంవత్సరపు పన్ను రేటును హెచ్చుచేసి విధింపుటకు ప్రతిపాదించుచూ తీర్మానము చేసియున్నారు. సదరు చట్టములోని 81 (2) సెక్షను ననుసరించి తే 10—1—74 దీ న తూర్పు గోదావరి జిల్లా ఎక్స్ట్రార్డనరీ గెజెట్టునందును ఆంధ్రపత్రిక దినపత్రికలోను, మునిసిపల్ ఆఫీసులోను, స్థానిక పబ్లిక్ ఆఫీసులలోను, ఉండ్రా ముూలముగాను ప్రకటింపబడెను. సదరు పన్ను రేటు హెచ్చింపుపై, ప్రకటన తేదీ నుండి 30 దినములలోపల అభ్యంతరములున్నచో తెలియపర్చవలసినదిగా ప్రకటించబడెను. సదరు పన్ను విధింపుపై చేరిన అభ్యంతరములు పరిగణలోనికి తీసుకొనబడనైనది.

సదరు ఆక్షేపణలు ప్రస్తుతము సిబ్బంది యొక్క జీతభత్యములు పెరుగుదల దృష్ట్యా పురపాలక సంఘము యొక్క ఆర్థిక పరిస్థితి మెరుగుపరచుటకును, రోడ్ల దుస్థితి బాగుపర్చుటకును, ప్రజలకు కావలసిన కనీస వసతులు కల్పించుటకు అనివార్యమైన కారణమున త్రోసిపుచ్చడమైనది. కౌన్సిలువారు, తే. 31—12—73 దీ గల నెం. 247 తీర్మానములో ప్రతిపాదించిన వాహనములు, బండ్లు మరియు, జంతువుల పన్ను రేట్లను ఖాయపర్చుచూ సదరు రేట్లను తే. 1—4—74 నుండి విధించి వసూలు చేయు టకు తే. 16—2—74 దీ గల నెం.290 రు తీర్మానములో తీర్మానించియున్నారు. కావున పిఠాపురం మునిసిపల్ పరిహద్దులలో తిరుగు వాహనములు, బండ్లు మరియు జంతువులపై సంవత్సరమునకు ఈ దిగువ రేట్లు ప్రకారం తే. 1—4—74 దీ నుండి విధించి వసూలు చేయుడవగునని తెలియ చేయుడమైనది.

వాహనములు, బండ్లు మరియు జంతువులపై ఇదివరకు కనపరచిన రేట్లు కలిగియుండును.

1965 సం. రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క 103, 113 సెక్షనులు మరియు 11 వ షెడ్యూలు జీ.వో 21 (1) రూలు 10—11—71 గల నెం. 860 యం ఏ. గల గవర్నమెంటు ఉత్తరువులో పొందు పరచిన ప్రకారము ననుసరించి పిఠాపురం మునిసిపల్ ఏరియాలో తిరుగు వాహనములు, బండ్లు మరియు జంతువులకు 1—4—74 తే నుండి విధించి వసూలు చేయబడు సంవత్సరపుపన్ను రేట్లు ఈ క్రింది విధముగా యుండును.

సంవత్సరమునకు పన్ను వరుస నెంబరు.
పన్నువేయబడువాని వివరము.

1. ఒకటి లేక ఎక్కువ జంతువులచే లాగబడుటకు నిర్మింపబడిన 4 చక్రముల బండి, స్ప్రింగులతో గాని స్ప్రింగుల పిశేషము యోగపడు ఇతర ఉపకరణములు లేకుండ ప్రతి ఒక్క దానికి
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు 20—00
తే 1—4—74 దీ నుండి అమలు లోకివచ్చు పన్నురేట్లు.
(సంవత్సరమునకు)
(ప్రయివేటు రు 25—00
టాక్సీ (అద్దెకు ఇవ్వబడునది) రు 30—00

2. ఒకటి లేక ఎక్కువ జంతువుల చే లాగబడుటకు నిర్మింపబడిన స్ప్రింగులతో గాని స్ప్రింగులవలె ఉపయోగపడే ఇతర ఉపకరణములుగల 2 రెండు చక్రముల బండి ప్రతి ఒక్కదానికి
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు 4—00
తే 1—4—74 దీ నుండి అమలులో నికివచ్చు పన్నురేట్లు. (సంవత్సరమునకు)
(ప్రయివేటు. రు. 8—00
టాక్సీ అద్దెకు ఇవ్వబడునది
రు. 8—00

3. ప్రతిఒక్క సైకిలిక్షా (సొంతదారు తొక్కుకొనే రిక్షా కాకుండా ఇతర రిక్షాలు)
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు. 4—00
తే 1—4—74 దీ నుండి అమలులోనికి వచ్చు పన్నురేట్లు (సంవత్సరమునకు)
ప్రయివేటు రు —
టాక్సీ (అద్దెకు ఇవ్వబడునది.) రు. 8—00

4. ప్రతీ ఒక్క సైకిలునకు.
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు 3—00
తే. 1—4—74 నుండి అమలులోనికి వచ్చు పన్ను రేట్లు
(ప్రయివేటు రు.

టాక్సీ (అద్దెకు ఇవ్వబడునది) రు. 6—00

5. పెరాంబులేటరు లేక త్రోపుడు బండి తానంతట ప్రతిస్ప్రింగులపై ఉపయోగపడు ఇతర ఉపకరణములుగల ఇతర వాహనములకు.
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు. 4—00
తే. 1—4—74 దీ నుండి అమలులోనికి వచ్చు పన్నురేట్లు. (సంవత్సరమునకు)
(ప్రయివేటు. రు. 4—00
టాక్సీ (అద్దెకు ఇవ్వబడునది. రు. 6—00

జంతువుల పన్ను.

1. ప్రతీ ఏనుగునకు.
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు. 24—00
తే. 1—4—1974 దీ నుండి అమలులోనికి వచ్చు పన్ను రేట్లు.
(సంవత్సరమునకు) రు. 24—00

2. ప్రతీ ఒంటెకు.
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు. 12—00
తే. 1—4—1974 దీ నుండి అమలులోనికి వచ్చుపన్ను రేట్లు. (సంవత్సరమునకు) రు. 12—00

3. ప్రతీ గాడిదకు.
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు. 0—50
తే. 1—4—1974 దీ నుండి అమలులోనికి వచ్చుపన్నురేట్లు (సంవత్సరంకు) రు. 1—00

4. ప్రతీ పందికి.
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు. 0—50
తే. 1—4—1974 దీ నుండి అమలులోనికి వచ్చు పన్నురేట్లు.
(సంవత్సరమునకు) రు. 1—00

5. ప్రతీ మేకకు.
(ప్రస్తుతము అమలులలో పన్ను రేట్లు (సంవత్సరమునకు) రు. 0—50
తే. 1—4—1974 దీ నుండి అమలులోనికి వచ్చు పన్నురేట్లు.
(సంవత్సరమునకు) రు. 1—00

6. ప్రతీ కుక్కకు.
(ప్రస్తుతము అమలులోనున్న పన్నురేట్లు (సంవత్సరమునకు) రు. 0—50
తే. 1—4—1944 దీ నుండి అమలులోకి వచ్చు పన్నురేట్లు
(సంవత్సరములకు) రు. 1—00

పై పన్నులు వసూలు చేయునపుడు వెంబడింగు ఫీజు రు. 0—12 పైసలు అదనముగా వసూలు చేయబడును.

మునిసిపల్ ఆఫీసు (సం) సి. సుబ్రహ్మణ్యం బి.ఏ
పిఠాపురం, కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు,
16—2—1974. పిఠాపురం మునిసిపాలిటీ.

ప్రకటన

భూగర్భ జలపరిశోధకులు పాతాళగంగగల ప్రదేశములను కనిపెట్టి, వాటిలోను, వ్యవసాయమునకునసరిపడుజలాధారము చెప్పగలరు. కొత్త బావులు గొట్టపు బావులు త్రవ్వుటకు ముందర వీరిని సంప్రదించండి. ఎస్. పి. ప్రేమచంద్రరావు, బి. ఎస్. సి., వాటర్ డివైనర్, కేరాఫ్ కల్కి ప్రింటింగ్ ప్రెస్, 3—6—476, హిమాయత్ నగర్, హైదరాబాదు—29, ఫోన్.61322

కె. బి. బ్రాండ్ స్పెషల్ కేశ వ పాడితో స్నానంచేసిన పేల, చుండ్రు, గజ్జి, తామర కల్పాణి అనేక చర్మవ్యాధులు పోవును. మీ చర్మమును ఆరోగ్యముగా వుంచును.
వివరములకు :
సారధి ట్రేడర్సు అండ్ ఏజెన్సీస్,
కె బి అర్జునరావు,
పులిపాటివారి వీధి, విజయవాడ—1

వ్యాపారము

ట్రేడ్‌మార్కులు, పేటెంట్లు, డిజైనులు, కాపీరైటులు, ఆగ్మార్కు, ఫారములు, సొసైటీలు, అసోసియేషనులు, కంపెనీ అగ్రిమెంట్లు, స్మాంలేషన్స్, రిజిస్ట్రేషన్ ఇబ్బందులకు సంప్రదించండి BICCONS 8—2—15 మార్కెట్ వీధి, సికింద్రాబాద్, ఫోన్.72478

FINANCIAL

భూమి, కట్టడము, సాపులు, థియేటర్, వాహనములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, స్కూటే షన్లు వగైరాలమీద అభివృద్ధి నిమిత్తము ఋణమైన్నా దుహేల రూపాయలనుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు. SHAH & COMPANY, 107, C. P. Tank Road, Bombay-4

వివాహ ప్రకటన

వరుడు కావలెను: ఎం ఏ. తెలుగులో కాలేజి లెక్చరరు జీతంరు 600, ఎత్తు 5' 5" కన్యకకు 37—40 మధ్య వయస్సుగం (స్మార్త) బ్రాహ్మణ విద్యాధికుడు, లెక్చరరు, డాక్టర్ లేక ఇంజనీయరు వాంఛనీయము వివరములకు బాక్సునెం 3266, కేరాఫ్ ఆంధ్రపత్రిక విజయవాడ—3కు వ్రాయండి

ఎడ్యుకేషనల్

L.L.B.M.A.; M.Com; B.A. B. Com; ప్రైవేటుగా ప్యాస్ కండి. జయం తధ్యం. ప్రాస్పెక్టస్ రు. 2 (యం. ఓ.)
SHANTHI TUTORIALS
Hanumanpet, Vijayawada-520003.

పోస్టు ద్వారా హోమియోపతి నేర్పబడి అత్యున్నతమైన M.D.H. డిప్లొమా - ఇవ్వబడును. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి.
Premier Homoepathic College
184, Sector 19A, Chandigarh.

రేడియో, ట్రాన్సిస్టర్ ఇంజనీరింగ్—పోస్టల్ ట్యూషన్ విరివిగా ప్రాక్టికల్ ట్రెయినింగ్—రేడియో కిట్లు సప్లయి కాబడును. వివరాలకు Principal, IREE, BANGALORE-4.

ఏజంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు సేకరింప ఏజంట్లు కావలెను. మంచి కమీషను గలదు. వివరములకు:
ఎం. ఎస్. రబ్బరు స్టాంపు వర్క్సు,
విజయవాడ—1.

వాటర్ ప్రూఫ్ టార్పాలిన్‌లకు ధారాళమైన కమిషన్ పద్ధతిని ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. వివరాలకు వ్రాయండి. ఎవరెస్టు వాటర్‌ప్రూఫ్ వర్క్సు, బొంబాయి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసు—పోస్ట్‌బాక్స్ నెం.28 దావణగెరె—577001.

వైద్యము

ఒరుబీజము, పిచ్చుకాయ వాపు, బుడ్డ, వాత రోగములు ప్రత్యేకంగా లోపలిమందులతోను పైపూతలతోను నయమగును. రు. 13.50
Kaviraj R. N. Chakravorthy 24. Debendra Ghosh Road, Calcutta-25

అమ్మకం

కొత్తగా నిర్మించబడిన మోడరన్ 3 బెడ్ రూమ్ బంగళా, మొజాయిక్, ఆధునిక శానిటరి వసతులు, గారేజి, అవుట్‌హవుస్‌తో అమ్మబడును.
డాక్టర్ కె. దుర్గాంబ, అమలాపురం.

హైదరాబాద్ సరూనగర్‌లో 4 ఎకరముల ఫలసాయమిస్తున్న ద్రాక్షతోట, అందులగల బావి, పంపుసెట్లు, ఇల్లుతో సహా అమ్మకమునకు గలవు.
వివరములకు: ఫోన్: 74527
వి. జగన్మోహనరావు,
తారకరామా ఫిలింస్,
గాంధినగర్, విజయవాడ—520003.

మంచి కండిషన్‌లో ఉన్న (అంబాసిడరు) క్రౌన్ పోలియో, మోడలు., 26" కటింగ్ మెషిను, పర్ఫొరేషను మిషను, మోటారు సుమారు 350 కిలోలమెటలుతో అన్నివిధము లైనసామగ్రిఅమ్మకమునకు సిద్ధముగా ఉన్నవి వివరములకు, రెడ్డి, కేరాఫ్ యు.యస్.ప్రింటింగ్ వర్క్సు ఏలూరు, ప. గో. జిల్లా.

ప్రకటన

భారతం

రేడియోలో ప్రతి శనివారం వింటున్న ఉషశ్రీ భారతం మూడుసంపుటాలుగా ప్రచురిస్తున్నాం. మొదటి సంపుటి ఉగాదికి విడుదల. పై మూడు సంపుటాలు కావలసిన వారు ఈ క్రింది చిరునామాకు రు. 10—లు ఎం. ఓ. ద్వారా పంపుతూ తమ చిరునామాను వివరంగా వ్రాయండి.
రా మ వ,
సబ్—ఎడిటర్, ఆంధ్రపత్రిక,
విజయవాడ — 3.

ఆవాపుని గ్రామ కాపురస్థుడు బండి పున్నయ్య గారి కుమారుడు శ్రీరామమూర్తి దురలవాట్లకు లోనై దుస్సాంగత్యమునంద తలిదండ్రులను చూడక, భార్యా పిల్లలతో సరిగ్గా వుండక, అప్పులు చేయవలసినఅగత్యమేమీ లేనప్పటికీ తన దురలవాట్లకొరకు కొద్ది మొత్తములు తీసుకుని ఎక్కువ మొత్తములకు బాకీలు చేయుచున్నట్లు తెలియవచ్చినది. అతనికి స్వంత ఆస్తి కలదు. అతనికి బాకీలు ఎవ్వరూ ఇవ్వకూడదు. ఇచ్చినచో అతనిపైవరు కుమారుని బాధించవు. . అతనికి ఆడపిల్లలు, భార్య కలరు.
(సం) బండి పున్నయ్య. వ్రాలు.

ఆర్థిక వనరులు

అధిక వడ్డీ పొందండి.

3 నెలలకు ఒకసారి 12% వడ్డీ సంపాదించుటకు మీకష్టార్జితసొమ్మును ఉద్రేదించుకొనుటకు, మనికెంద్ర ప్రభుత్వము, విదేశీ సంస్థల సహాయ సంపత్తులుగల మంచి పబ్లిక్ లిమిటెడ్ సంస్థలలో డిపాజిట్ చెసికొనండి. ఇందుకు రిజర్వుబ్యాంకు ద్వారా నిర్ణయించబడిన ఫీటు రేటుకు మాకు వ్రాసి సలహా పొందండి. శి.ఆర్.సి.రావు అండ్ కం.27.23.170, వరంగ్ పాకెన్ సెంటర్, విజయవాడ—2.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

సూక్తిముక్తావళి —2100 శ్లోకములు తెలుగు తాత్పర్యంతో రు 14లు ఎం ఒ చేసిన రిజిస్టర్డు పోస్టుచేరును. కాలచక్రం, ప్రచురణలు, సత్తారామేశ్వరము (ప. గో.)

కొద్ది కాపీలు మాత్రమే కలవు
7వ తరగతి కామన్ పరీక్ష తెలుగు టెస్టు పేపర్సు సెట్: రు. 1—20
అమ్మకమునకు సిద్ధంగా కలవు. డీలర్లకు మంచి కమీషన్ ఇయ్యబడును. ప్రతులకు:
శ్రీ రాధాకృష్ణా బుక్ షాపు,
జగ్గయ్యపేట, కృష్ణాజిల్లా (ఏ. పి)

సబ్ జైలు, భీమునిపట్నం

టెండరు నోటీసు

భీమునిపట్నం సబ్‌జైలులో ఖైదీలకు ఆహార పదార్థములు తే. 1.4.1974 ది నుండి 31.3.75 ది వరకు సరఫరా చేయుటకు సీల్డు టెండర్లు భీమునిపట్నం సబ్‌జైల్ సూపరింటెండెంట్‌వారికి తే.25.3.1974 ది సాయంత్రం 4 గం.లోగా దాఖలు చేయుకొనవలెను. టెండరుతో గూడ రు. 250.00 ఎర్నెస్టు డిపాజిట్టు కట్టవలెను. ఈ టెండర్లు వివరములు భీమునిపట్నం సబ్‌జైలు సూపరింటెండెంట్ వారి ఆఫీసు వద్ద తెలుసుకొనవచ్చును.

(సం) సి. మార్కండేయులు,
సబ్‌జైలు సూపరింటెండెంట్,
భీమునిపట్నం.

మధ్యప్రదేశ్‌లో యురేనియం నిక్షేపాలు

న్యూఢిల్లీ, మార్చి 2—మధ్యప్రదేశ్‌లో యురేనియంనిక్షేపాలున్నట్లు సూచనలు కనిపించినవని ప్రభుత్వం లోక్‌సభలో తెలియజేసింది.

రాజనందగాం, సిర్‌గుజా జిల్లాల్లో ఈ నిక్షేపాలకోసం అణుశక్తి విభాగంలో అణు ఖనిజాల శాఖవారు ప్రస్తుతం సమగ్రమైన అన్వేషణలు కొనసాగిస్తున్నారు.

టెండరు నోటీసు

ఒంగోలులోని గిరిజన సంక్షేమ వసతి గృహము మరియు పాఠశాల భవనములకు అభివృద్ధి మరియు చేర్పులుచేయుట" అన్న పనికి ఒంగోలు జిల్లాపరిషత్‌లోని రిజిస్టరు కాంట్రాక్టర్లనుండి ఈ క్రింది సంతకదారుచే సీలువేయుబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరుఫారముకొరకు దరఖాస్తులు ది 4—3—74 సాయంత్రం గం 5.00 ల వరకు స్వీకరించబడును. టెండర్లు ది6—3—'74 సాయంత్రం గం. 4—30 గవరకు స్వీకరించబడి, ఆదేరోజుసాయంత్రం గం. 4—30 లకు టెండరుదార్ల సమక్షములో తెరువబడును. ఇతరవివరములు ఈ ఆఫీసు పనిచేయు వేళలలో స్వయముగాతెలుసుకొనవచ్చును.

(సం) కె రాధాకృష్ణయ్య,
23—2—74,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు
జిల్లాపరిషత్, ఒంగోలు.

ఉచితము

ఈ నెలలో మా కంపెనీ మందు ప్రచారం కొరకు ఈ క్రింది సెంటర్లలో ప్రకటించిన తేదీలలో సరుకు వున్నంతవరకు ఏ రోగానికైనా ఒక వెల మందు ఉచితంగా ఇయ్యబడును. పరీక్ష ఫీజు రు. 6/—లు మాత్రం చెల్లించితే చాలును.

శుభవార్త స్త్రీలు, పురుషులు, బిడ్డలు శరీరములో ఏ భాగములోనైనా, ఎన్నాళ్లనుండి బాధపడుచున్నా, మొండి వ్యాధుల చికిత్సకు వాడి ప్రవీణులు డాక్టర్ ఎస్. ఎస్. రావు గారిని సంప్రదించండి.

సంప్రదించుటకు కొన్ని ముఖ్య వ్యాధులు :— కడుపునొప్పి, తలనొప్పి, చక్కెర వ్యాధి, ఉబ్బసం, మూర్ఛలు, రక్తప్రసారం ఎక్కువ, తక్కువ, సెమ్మలు, చర్మవ్యాధులు, మొలలు, నరాలలో బలహీనం, మేహవ్యాధులు, స్త్రీలబుతువ్యాధులు, పిల్లలు లేనివారు, లావుపాటివారు, సన్నపాటివారు, అన్నిరకాల బలహీనతలు సంప్రదించవచ్చును.

ఈ దిగువ సెంటర్లలో పర్యటన కార్యక్రమము జరుగును:—

ఈ నెల 5 వ తేదీ: సంధ్యాల: ద్వారకాలాడ్జి, 6 వ తేదీ: కడప: ద్వారకాలాడ్జి, 7 వ తేదీ పొద్దుటూరు: శ్రీలాడ్జి, 8 వ తేదీ: చిత్తూరు: ఎస్. ఎస్. ఆర్. లాడ్జి, 9, 10 తేదీలు మద్రాసు: హరినివాస్, 4, తంబుచెట్టి వీధి, 11, 12 తేదీలు: బెంగుళూరు: నిర్యా మైసూర్ కేఫ్, (కెంపెగౌడరోడ్), 13 వ తేదీ అనంతపూర్: శాంతినివాస్ రిటైరింగ్ రూమ్సు (మునిసిపల్ ఆఫీసు ఎదురుగా), 14 వ తేదీ: దోన్: క్విక్ మిల్సు హోటల్ 15 వ తేదీ: కర్నూలు: న్యూ వుడ్‌లాండ్స్ హోటల్, 16 వ తేదీ: మహబూబ్‌నగర్ గణేష్‌భవన్, 17 వ తేదీ: నుండి హైదరాబాద్.

వ్యాధిని బట్టి చార్జీ చేయబడును.
ఉ. 9 గంటలమండి సా. 5 గంటలవరకు సంప్రదించవచ్చును.
హెచ్. ఓ., అడ్రెసు: నాడీ ప్రవీణ డా. యస్. ఎస్. రావు ఎచ్. బి. హెచ్,
రావూస్ (ప్రొడక్ట్సు)
6—2—961, ఖైరతాబాదు, హైదరాబాదు—4 ఫోన్: 38498

ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మన్: సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు - బెంగుళూరు

Notification No CITB|TA|ACS|44|73-74.
Dated 16-2-1974.

తేదీ : 16—2—1974

దిగువ వివరించబడిన డోమ్లూరు పన్నుస్కీములోని షాపు స్థలాలు. (షాప్ సైట్సు) 4—3—1974 తేదీ ఉదయం 9—00 గంటల నుండి డోమ్లూరు పన్ను స్కీములో 1వ నెంబర్ సైట్ వద్ద బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని యిందుమూలంగా అందరికి తెలియజేయడమైనది.

వేలం అమ్మకం 1972 సం.రపు సిటీ ఆఫ్ బెంగుళూరు ఇంప్రూవ్‌మెంట్ (డిస్పోజల్ ఆఫ్ కార్నర్ సైట్ అండ్‌కమ్మర్షియల్ సైట్స్) రూల్సుకు అనుగుణంగాను, వాటికిలోబడి జరుగును. పాట మొత్తంలో 25 శాతం ఆ క్షణంలోనే హెచ్చు పాటదారుడు రొఖ్ఖం క్రింద చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

ఏ పాటనైనా ఏ కారణాలు తెలుపకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డుకు అధికారం కలదు. బోర్డు ఖాయం చెయ్యడానికి లోబడే వేలం అమ్మకం నిర్వహించబడును షాప్ సైట్ (స్థలాల) వేలం అమ్మకం షరతులు ఇంజనీర్ ఆఫీసర్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు వారి ఆఫీసు నుంచి ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా, ఆఫీసు వేళలలో ఉదయం 11—00 గంటల నుంచి సాయంత్రం 5—00 గంటల లోపుగా పొందవచ్చును.

స్థలాలు "ఉన్నది వున్నస్థితిపద్ధతిని" వేలం వేయబడును. వేలంలో పాల్గొనగోరే వారు వేలం అమ్మకం ప్రారంభమునకు ముందుగా స్థలాలను చూసి, పైన సూచించబడిన వేలం చోటుకు పైసమయమునకు హాజరు కావలసినదిగా కోరబడుతున్నారు.

వ.నెం.	సైట్ నెం.	మహారాంగా కొలత అడుగులలో	ఏరియా చ.గ.లలో	మహారాంగా కొలత మీటర్లలో	సైట్ ఏరియా చ.మీటర్లలో
1.	1	$\frac{20+24}{2}\times\frac{31+28}{2}$	72.11	$\frac{6.10+7.32}{2}\times\frac{9.45+8.54}{2}$	60.28
2.	2	31×20	68.89	9.45×6.10	57.64
3.	3	31×20	68.89	9.45×6.10	57.64
4.	4	31×20	68.89	9.45×6.10	57.64
5.	5	31×20	68.89	9.45×6.10	57.64
6.	6	31×20	68.89	9.45×6.10	57.64
7.	7	31×20	68,89	9.45×6.10	57.64
8.	8	31×20	68.89	9.45×6.10	57.64
9.	9	31×20	68.89	9.45×6.10	57.64
10.	10	31×20	68.89	9.45×6.10	57.64
11.	11	31×20	68.89	9.45×6.10	57.64
12.	12	31×20	68.89	9.45×6·10	57.64

[సం] బి. టి. సోమన్న,
ఛైర్మన్.
సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డు
బెంగుళూరు.



10 కోయిల్స్ గల ప్యాకెట్లోంచి, ఒక డబుల్ కోయిల్ తీసి కామాలా వుండే వైపు భాగాన్ని రెండు వ్రేళ్ళ మధ్య అదిమి పెట్టి నెమ్మదిగా విడదీశాము.



తలుపులు, కిటికీలు మూసేసి కోయిల్‌ను స్టాండ్‌పై వుంచి, ఓ మూల నేల మీద పెట్టి వెలిగించాము ఓ ఇరవై నిమిషాలకు దాని యొక్క పొగ వ్యాపించడం ప్రారంభించగానే... నేను ఓ కిటికీ తెరిచాము దోమలు వెంటనే పారిపోయాయి.

మలేరియా, ఫైలేరియా వ్యాధుల నిరోధానికి అవి సిఫార్సు చేయబడుతున్నాయి... దోమకాట్ల బాధలు ఇక వుండనేవుండవు. ఒక కోయిల్ గదిలో వారందరి కోసం దాదా...8 గంటలు కాలుతుంది. పిల్లలకు కూడా హానిచేయదు.



ఇలాంటి కోయిల్స్ జపాన్, హాంగ్‌కాంగ్ సింగపూర్, కెనడా దేశాలలో బాగా ప్రసిద్ధి కెక్కినవి. ఆశ్చర్యమేమిటంటే ఏటి ధర తక్కువ. కాని ప్రభావం మాత్రం బాగా ఎక్కువే. మా పిల్లలు దోమల బాధ లేకుండా హాయిగా నిద్రపోతున్నారు!

టార్టాయిస్—భారతదేశంలో లభించే ఈ రకపు దోమల నివారిణి ఇదొక్కటే



ఈ మస్కిటో కోయిల్ ఇప్పుడు మంచి ఫలితాల కోసం అభివృద్ధిపరచబడింది కూడా.

తయారుచేయువారు:
బొంబే కెమికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
మానెక్‌జీ వాడియా బిల్డింగ్, 129, మహాత్మా గాంధీ రోడ్
పోస్ట్ బాక్సు బొంబాయి 400 001 టెలిఫోన్: 251970
everest/770/BCL/tel.

ఆంధ్రప్రదేశ్ డిస్ట్రిబ్యూటర్లు: తాడికొండ ఎంటర్‌ప్రైజెస్,
కానూరివారి స్ట్రీట్ విజయవాడ—1. (ఏ పి.) ఫోన్: 74046

GRAM "SAVLOT" Tel Nos 75456, 62388 & 73964

రాజస్థాన్ ప్రభుత్వం స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్ డిపార్ట్‌మెంట్

ఈ క్రిందివి 25—2—1974 న హాల్ - 3, అశోక్‌మార్గ్ సి. స్కీము జైపూర్ వద్ద జరిగిన 42 వ డ్రా ఫలితాలు

మొదటి బహుమతి (1) రు. 1,00,000 బి. 199426 రెండవ బహుమతి: (1) రు 25,000 బి. 178165
మూడవ బహుమతి (3) ఒక్కొక్కటి రు. 5 000. ఏ 275178 బి 165717 సి 111238 నాలుగవ బహుమతి: (12) ఒక్కొక్కటి రు. 1 000
ఏ. 221331, 114265, 247835, 214575. బి. 203267, 143193, 131270, 196366. సి. 135783, 154437, 291137, 133937.

కన్సొలేషన్ బహుమతులు (3600) ఒక్కొక్కటి రు. 50 - చివరి మూడుఅంకెలు క్రిందివి కల అన్ని టిక్కెట్లు
ఏ. 966, 920, 339, 167. బి. 303, 710, 061, 746. సి. 309, 479, 685, 412.

డెయిలీ డ్రా ఫలితం

ఆదివారం స్పెషల్ బహుమతి (6) ఒక్కొక్కటి రు. 1000లు

ఏ— 151977 ఏ— 212828
బి— 285095 బి - 246508
సి— 234678 సి— 194391

డెయిలీ బహుమతి (30) ఒక్కొక్కటి రు. 500లు

A	B	C
149690	132627	173310
131197	152628	182555
251368	177610	204980
263248	28057	294577
202460	138039	214199
273138	248289	232100
181461	214428	232237
189839	253420	113097
103190	134955	164928
139077	240120	228170

All tickets bearing the same number of winning tickets in other series of Rs. 500 of Daily Draw will get consolation prizes of Rs. 50/- each.

The holder of the prize winning tickets are requested to surrender prize winning tickets duly signed by them on reverse along with an advance receipt for the prize money to the Director, Small Savings and State Lotteries Rajasthan, Jaipur within 30 days of the draw.

First six position holders—

I. Shri. G. C. Ajmera Motisingh Bhomia Ka Rasta, Jaipur (Tel. 63125 PP).

(a) Jain Lottery House, Ajmeri Gate Jaipur (b) M/s Archana Lottery Corner, Ajmeri Gate Jaipur (c) M/ Pink Lottery Centre Ajmeri Gate, Jaipur (d) Shri S D. Bhatti 11 Mohan Singh Palace, New Delhi (e) M/s. S. S Marwah, 12 Mohan Singh Palace New Delhi (f) M/s. Renu Lottery House, Jaipur (g) M/s. Kanak Lottery Agency, Patna-3. (h) M/s. Shanker Lottery, Agency Patna (i) Lucky Lottery, Opp. Town Hall, Udaipur.

II Shri B. P Tewari 1766 Govindraji ka Rasta Chanppole Bazar, Jaipur.

(a) M/s Lucky Lottery Sales, Near G.P.O., Jodhpur. (b) Shri J. K Bansal, Indore. (c) M/s Talati Bros, 6 Veer Savarkar Marg, Indore. (d) Shri S. G. Shah 4 Khati Pura, Indore (e) State Lottery Centre, Malhar Ganj, Indore (f) Chhungalal Prem Chand, Jawahar Ganj, Jabalpur. (g) M/s Singhal Enterprises, Bhopal-2. (h) M/s Bedi Lottery Corner Ajmeri Gate Jaipur. (i) M/s Guru Nanak Lottery Emporium, Ajmeri Gate, Jaipur. (j) M/s Lottery Agency, M. G. Hospital Road Jodhpur.

III. M/s Patel Agency, 5 Chandra Bihar Guest House, M G. Road, Ahmedabad.

(a) M/s Gautam Jewellery, 399 T H Road, Madras-5. (b) M/s Lucky Sahitya Centre, Parsa Seri Navapura, Surat. (c) Bhatia Lucky Centre, Ahmedabad.

IV. Shri I. C. Khurana, 3 Khurshid Market, Sadar Bazar, Delhi-6 (a) Sri I C. Khurana 47 Mohan Singh Palace, New Delhi (b) Dr P. C Khurana Ranak Bazar Jullundur city. (c) M/s Arora Lottery House Lucknow. (d) Shri Shyam Lal Agarwal, Lucknow (e) M/s Vandura Agency, Vijayawara.

V. Shri I. C. Thakkar, Outside Kalupura Gate, Ahmedabad-2.

(a) M/s Veepdee Agency Raipur Ahmedabad.

VI. M/s Bharti Agency Sheoraphuly, Disit, Hoogli (W.B.).

M/s Kalyan Agency, Kangrapetti Street Calcutta-7.

OTHER LEADING AGENTS—M/s Raj Kamal Agency Gheewalan ka Rasta Jaipur. M/s Mayur Agency, 4 Amartalla St, Calcutta (3) Sri D S Marwah 3636 Gali Ram Nath Patwa, Pahar Ganj, New Delhi-55 (4) Sri P C. Agarwal Calcutta. (5) Shri A. P. Roy, Calcutta M/s Veera Agency, Calcutta. (6) Sri A. C. Ghai, New Insurance Co Hill Curl Road Silligurt (7) Sri O P. Mituraka Nehru Road, Silliguri (8) Sri Om Prakash Narula Fancy Bazar Gohati (9) Sri G.D Gupta Pan Bazar Gohati (10) Sri K. C. Somam Gangtok, (11) Sri Rameshwar Pd Varanasi (12) M/s Laxmi Lotteries Raipur (13) Sri Atal Gupta 845 Ladiya Alwar (14) M/s Menu Motors Outside Sanganeri Gate Jaipur (15) M/s Mukesh Lottery Emporium Ajmeri Gate Jaipur (16) States Lottery Bhandar Raipur M/s Bharat Lotteries Raipur (17) M/s Maha veer Lotty Bhandar Raipur M/s Sugal Lottery Agency 214 T.H. Road Madras-5 M/s Vana Durga Agency Opp R.T C Bus stand Vijayawada M/s Paradise Lottery Centre Sikandrabad M/s Vasu Dev Rajant Bangalore Sri F. B Thakar Coimbator Sri L.R Agarwal Tirchur M/s S Pal Calcutta Sri Sitaram Ministry Gwalior Sri A. Karmakar Calcutta Sri R. K. Surekha Brakar.

43 వ డ్రా విధానం

డ్రా తేదీ: 26—4—1974

మొదటి బహుమతి (1) రు. 2,50,000 రెండవ బహుమతి (5) ఒక్కొక్కటి రు. 1,00,000 మూడవ బహుమతి (5) ఒక్కొక్కటి రు. 10,000, నాలుగవ బహుమతి (15) ఒక్కొక్కటి రు. 1000 కన్సొలేషన్ బహుమతులు (12,000) ఒక్కొక్కటి రు. 50— 30 రోజులకు ఆదరణీయమైన డెయిలీ డ్రాలు.

సం.
డైరెక్టర్, స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

సమాచారము ప్రచురించు ఫలితాలు జాగ్రత్తగా ప్రచురించుటకు వీలైనంత జాగ్రత్త తీసుకొనబడినది. ముద్రణలో ఏదైనా పొరపాటు వుంటే దానికి డైరెక్టరేట్ బాధ్యత వహించదు.

ఆంధ్రప్రభ

కళాసాహిత్య విజ్ఞాన వేదిక

భాస్కర రామాయణము – మండోదరి

శ్రీ శివలెంక ప్రకాశరావు

కార్యేషు దాసీ కరణేషు మంత్రీ
భోజ్యేషు మాతా, శయనేషు రంభా
రూపేచ లక్ష్మీ, క్షమేచ ధరిత్రీ
షట్కర్మయుక్తా సహధర్మచారిణీ

శ్రీమద్రామాయణమునగల సీత, కైక, కౌసల్య, శబరి మొదలగు స్త్రీ పాత్రలకంటె విలక్షణమైన స్వభావ స్వరూపములు కలది మండోదరి పాత్ర. ఈమె విశ్వకర్మ యగు మయుని కుమార్తె. లంకాధీశ్వరుడైన దశాననుని పట్టమహిషి. అతిలోక సుందరి. రాక్షస స్త్రీయైనను పతిభక్తితో బాటు గురుభక్తి, దైవభక్తి గల పతివ్రతాశిరోమణి. సీతామహాసాధ్విని చెరగొని దెచ్చిన భర్తదుష్కార్యమును గర్హించిన పతివ్రత. కాని చివరకు విధి వంచితురాలైన యభాగ్యురాలు.

రావణుడు సీతను దెచ్చి అశోకవనమున నుంచుట, రాముడు సుగ్రీవుని సహాయమున సీతజాడ కనుగొనుట, అంగద రాయబారమున వారధి, బంధనము అన్నియు ముగిసినవి. యుద్ధము ప్రారంభమైనది. ధూమ్రాక్షుడు అకంపనుడు, మహాకాయుడు ప్రహస్తుడు మొదలుగాగల రాక్షస వీరులందరు నిహతులైరి. ఆవార్త విన్న రావణుడు తానే స్వయముగా రణరంగమునకేగ నిశ్చయించుకొనెను. ఆనిశ్చయమెరింగి మండోదరి యంతఃపురము వీడి యూపాక్షుడు మొదలగు మంత్రులం గొని, అతికాయుడు ముందర నడువగా రావణుని యాస్థాన మండపమున కేతెంచెను. అది చూచి రావణుడు "వనితా! నీవును, నీరును వచ్చిన కార్యమేమి చందమో నాకున్ వినిపింపుము" అని అడిగెను. దానికి మండోదరి "స్వామీ ఈవు పెద్దయు మన్నించుట జనమెరసి, మంత్రుల గొనియే విన్నపము సేయ వచ్చితి, విన్నంగులమెల్ల (బతుకు వి(శాంతి కలదో?) అని తనకాతని యందుగల చనువెరిగి వచ్చుటకు కారణమైనదనియు, తన మాట విన్నచో కులమెల్ల కాపాడబడుననియు తెల్పినది. 'ధూమ్రాక్షాదులు చనిపోవుటచే, వచ్చిరావి యుందరిగి వారిమైన నెత్తిపోసున్న పొరు కీను వెరచి వచ్చితి'నని చెప్పి, స్త్రీకి సహజ సిద్ధమైన భర్తక్షేమమునుగల యాతురతను వెల్లడించినది. తన భర్త చేసిన తప్పిదమును బహిరంగముగా విమర్శించినది.

రావణుం బుణ్యగుణాభిరాము, (దిజగ్ర
క్ష్మాత్క దీక్షాగురున్,
సామాన్య క్షితినాథుగా దలచి తత్సా
మర్థ్య మూహింపకా
భూమీశాగ్రణి దేవి నుత్తమ సతి బూని
(పతన్ నీకుల
క్షేమం బొల్లని దింగి దెచ్చితి (పభు (శీ
నింత గర్వింతురే!

శ్రీరాముడు సామాన్య మానవుడు కాడని తెలియజెప్పుచు

'ఇనకులనాథు మున్న వినమే మనమట్టి
ఖరాదులన్ శరం
బున దునుమాడడే యొకడ పూనివిరాధు
గబంధు దాటకా
తనయువధింప నీపుము తక్కినవేయును
నేల యుమ్మహో
వనచరు వొక కతూపునను వాలి జటా
(కమశాలి గూల్పడే.

'పరవాయకు ఉల్లుడుగాడు భూతనంవీర
మెసర్నమైన గలదల్గిన,వాలియంసాక్షిదానికిన్ అని
దృష్టాంతములు చూపినది. ఇంకను సమ్మిక
గల్గ జేయుటకు రాము జరణ్యమునకేతెంచుట
యందలి పరమార్థమును గూర్చి

'సావిత్రి అగోర్చి శాపన, భూమికి తన
తంత్రి యజ్ఞ భూసుతతోడన్
రాముడు ననుదెంచిన వాత్మీవిష్యముమున
మురల మునుల పెల్లను (బోవన్,

అని చెప్పి 'పరిత్రాణాయ సాధూనాం, వినాశాయ చ దుష్కృతాం, ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగేయుగే' అను గీతా వాక్యము మనకు గుర్తుచేయు చున్నది. (శీరాముని వెంటనున్న సౌమిత్రి కవ్వరునుగూర్చి 'లక్ష్మణుడు నమ్మహితాత్ముని' యుత్సాహాడ యుర్వార జలాధ్య లాకవులు వారల బావులు మున్నె విహారుగజ్ఞారుమ అని వివరించినది. ఇందావు శ్రీరామాదులయందుగల సద్భావమును, సీతయందుగల గౌరవమును, తన కుల గౌరవమునందుగల అనాసక్తి చాటుకొన చున్నది.

సామదాన భేద దండోపాయములను చతురుపాయములలో తగిన యుపాయమును గూర్చి తెల్పుచు 'విగ్రహంబు కార్యంబుగాదు సీతిజ్ఞులైన వారి తెరంగునగల యుపాయములను పాపముచరకు దాపునడకు మనకు శత్రుసేంద్ర అని సామోపాయమును మంచిదని పాపమున చెప్పుచు తన రాజకీయ పరిజ్ఞానమును వెల్లడించుచున్నది. ఇది తన స్వామి (వాయుమేక మంత్రుల మతము గాడ ... హితమును పల్కినది. సితకోపితుడైన విభీషణుని మాటను పెడచెవిని బెట్టి తనను మందోదరి భర్తకు గుర్తుచేసినది. సామమునకు పొసగు వేర్పరులును, హితులునైన అతికాయుడు, సహాయ్యవంతుడు, యూపాక్షుడను మున్నగువారి వంపువని రాయబారమునకు తగిన వ్యక్తులను సూచించినది. ... 'హితమైన సమాపల్కుల జాలు అని చైర్యము చెప్పినది. 'సమరమున శాత

పులే చత్తు రసం జనదాత్మ హాలియున్ నమ
కిసం గెల్వ సందియము. సన్నుతికెక్కిన సామ
భేదదానములు వియుండగా మొదల వాలనేల
నవస్త బంధునాశమునకు నోర్చి రాజిట్లు
సాహసవృత్తి డొడంగు టొప్పురలనే, అని
సామదాన భేదోపాయములవి విడిచి యెట్టు
మొదటనే దండోపాయము జూని వాళ
ముందుట పాడిగాదనివేడుకొనినది. ఈ పద్యము యందు మండోదరి జూపిన ప్రజ్ఞాపాటవములు, రాజకీయ చతురత్వములనన్య సామాన్యములు. ఇంకను మరణించిన ధూమ్రాక్షాదుల శక్తి యుక్తుల నెరిగించి ముందున్నదైన యుద్ధములో వారికీగతి గల్గెనా యని వాపోయెను. అభిమానవంతుడైన రావణుడు తనవారలందరును చనిపోవుట గాంచి యిట్టుల పెద్ద సాహసోపాయమునకు పెనుకడి చుండెనేమోయని మండోదరి తలంచి తన భర్త నవమయమెరింగి పూర్వము ప్రవర్తించిన విధమును గుర్తుచేయుచు 'వెఱవెరిగి కార్తవీర్యునితో గార్యసిద్ధి కొరకు సంధిజేసికొనవె. పరశు జిత సహస్రబాహు భాముని మీరు భాముడేల తగడు సెమనుసకు ? అని ప్రశ్నించినది. విలయనగా రావణుడు కార్తవీర్యార్జునునితో యుద్ధమందోడి సంధి జేసికొనెను. అట్టి కార్తవీర్యార్జునుని జయించిన పరశురాముని గూడ పరాభవించి వోడించిన వాడు శ్రీరాముడు తాను అల్పునితోడనే సంధి కొడంబడగా అధికునితో నేల సంధిచేయరాదు యని తనయ తన వాదనా పటిమను చాటుకొనినది.

తన మాటవిని రావణుడు సంధి కొడంబడనను ఇంత కినిసి తనతో శ్రీరాముడు సంధి కిష్టపడునాయని తన భర్త సందేహించు నేమోయని ముందుగనే యూహించి 'ప్రాంజలియై తనుగన్న మీద విట్టట్టను వాడుగాడు శరణాగత వత్సలు డమ్మహాత్ము తోబుట్టువు లక్ష్మణుండదలపోయగుణాఢ్యుడు విశారదున్నకున్' అని రాము లక్ష్మణు లిద్దరును శరణాగత రక్షణ లని తెల్పినది. సింధు శరధ ఘోటక ఘట బంధుర జలతతులు సుతులుబంధులు తెగినన్ సంధికి రిపులొప్పరు దశకంధర వరనిధియే సంధి కార్యంబునకున్' అని శత్రుపక్షమున కూడ యుపేకులు వేరలెంచిన తరువాత సంధికి వారిష్టపడక పోవచ్చుననియు, కావున సంధి చేసుకొనుట కిదియే మంచి తరుణమనియు హితముచెప్పినది. తన్నుమాలిన ధర్మము మొదలు చెడ్డ బేరము'నంటిదసుటకు తనను శాపవిధమున జైన రక్షింపుకే నినచో తరువాత నన్నియు గల్గునని హితము, నీతి, తగవు, భయము పుట్టగా మండోదరి రావణునితో చెప్పెను.

రావణుడు వహ్మాతము హిమాన్యుడా? ఆ యుబల మాటలకే చలముచు వీడువాడా యతడు? 'సురాసురాదులం జేవలడంచి లావున ప్రసిద్ధికెక్కిన నావేగతి వానరాశితుడైన నరు నెట్లు గాంచ గలడు? అలమున వచ్చిన గడగ్గి యుంగని నిచ్చిన నన్ను నవ్వరే 'మున్న తడే యొగ్గెనరించెను గాన సీతను జెరగొంటిని' 'ఖరాదుల చావునకు చింతింప కున్ననట చెల్ల

లైన శూర్పణఖకు జరిగిన యుపమానమునంది జేసికొనినచో నెట్లు తీరును'? అని ప్రశ్నించి వాడు. 'రామునకు తాను మొక్కినచో సేత్రామాదులు తనకు వెరపరనియు నామె కుమారుడైన యింద్రజిత్తుండగా భయమేల నని నవ్వుజెప్పి లోపలికి పంపివేసెను. ఎంత వాక్యసమత్కృతి గనపరచిన నేమాయె? భర్తకేమని యెదురాడగల దావతివ్రతా శిరోమణి? కిమ్మనక లోనికేగినది. రావణుడంత యుద్ధ సన్నద్ధుడై రణరంగమున కేగెను. కాని రణ రంగమునవిలువలేక యుంటెకరుగుదెంచి కుంభకర్ణుని మేల్కొల్పి పంపెను. రాముని చే వాత డును నిహతుడయ్యెను. లక్ష్మణునిచే అతికాయుడు, విరూపాక్షనమత్తులు, ఇంద్రజిత్తులు వానరులచే కంపనాదులు, సుగ్రీవునిచే కుంభుడు, అనిలాత్మజునిచే నికుంభుడు అంగదునిచే సుపార్శ్వుడు సంహరింపబడిరి. రావణాన్నికి మూలబలము లాహుతి యయ్యెను.

అప్పుడు రావణుడును యుద్ధ రంగమున ప్రవేశించి రాము శరవిద్ధుడై కాందిశీకుడై, చేయునది లేక చింతించి, దేవదేవుని గూర్చి హోమముచేసి దివ్యరథము మహా కవచము, దివ్యచాపమును సంపాదింప నెంచి, యెట్టి విఘ్నము కలుగకుండ రక్షణ నేర్పరచి పరమేశ్వరాలయమున హోమము ప్రవర్తింప నమకట్టెను. అట్టి సమయమున మండోదరి భర్త కడ కేతెంచి రెండవ మారు హితోక్తుల జెప్పినది. కాని అవెప్పటలో కించిత్తు భేదమున్నది. మొదట యాతని శక్తి సామర్థ్యములను గుర్తుచేసి ముని వృత్తి బూనతగనిది జెప్పుచు

'ఆకటా! చాపవిశేష కౌశలము మాయా
కృత్య పాండిత్యమున్
వికటాస్త్రావళి పెంపుదుర్దమ భుజా
వీర్యాది సామగ్రియున్
ప్రకటాడంబర ఘోర సైన్యముల కుంభ
చ్ఛక్తియుంగల్గి, యూ
రక నీకీమునివృత్తి నొందదగునే రక్షో
గణాధీశ్వరా!

అని ఉత్తేజితుని చేసినది. 'కైలాస నగేంద్ర మెత్తి ఘనవిఖ్యాతిం ద్రైలోక్యంబుల నద్దితి గాలిసి హస్తములు గలుగగా భయమేల?' యని పౌరుషము రేకెత్తించినది. నీవు గోపించినచో నిర్జరాధిపుడైనను కుంభిని ధరముల గుహలందడగును. దహనుండు వేడిమి దళపు చూపగ వెరచును. సూర్యుడు తపింపగా భయపడును. సముద్రములు కదలుటకు వెరగొందును. యముడును పాడనాపుటకు వణకును. భూపతి అదరిపోవును. సుర మహోరగ గంధర్వ వరులెవరును నీ పేరు విన్నమాత్రమున నే యుద్ధమున నిలువలేరు. అట్టి నీకు తాపసత్వమేల అని మండోదరి భర్త మత్సాహపరచినది. ఆతడు నిర్భయముగ నన్నింటిని తెగించియే భూమిజను తెచ్చెనని పలికినది. దానికి కార్పణ్యము నొందదగదని బోధించినది. సమస్త జగద్భీరాముడు సాహ్యుడు కాడని తెలియజెప్పినది. పురుహూతుడు కలశానుడు, శమనుడు, అమరాధీశుడు, వరుణుడు, అనిలుడు, ఈశానుడు మొదలగు వారితో సమానుడని ఆ రాముని యెంచితి వని విమర్శించినది. 'ఖరుని గూల్చినవాడు నీ

ప్రభుత్వ రంగంలో పారిశ్రామిక సంస్థల ప్రగతి

ప్రభుత్వ రంగంలోని వివిధ పరిశ్రమలలో జరుగుతున్నది. పెట్టుబడికి ప్రతిఫలం లభించే ఉత్పత్తిని పెంచడానికి, ఉత్పాదన శక్తిని అభివృద్ధి చేసేటట్లు చూడటానికి ఒక "పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ బ్యూరో" ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం ఎన్నో ఇన్‌వెస్ట్‌మెంట్ బోర్డు నెలకొల్పడం పథకాల్ని రూపొందించి, అనేక చర్యలు అమలు జరిగింది కూడా. అంతేకాక ప్రభుత్వ రంగం పారిశ్రామిక సంస్థల కార్యకలాపాలను సమీక్షించడానికి, వివిధ మంత్రిత్వ శాఖల సహకారం పొందటానికి ఉన్నతస్థాయిలో ఒక సమీక్షాసంఘం ఏర్పాటు చేశారు. ఇంతకు పూర్వమే స్థాపించబడిన పరిశ్రమలతో పాటు కొత్తగా నెలకొల్పబడుతున్న సంస్థలలో ఉత్పాదనశక్తి పూర్తిగా వినియోగించడానికి అనువుగా ఏర్పాట్లు చేసేందుకు ప్రణాళికా సంఘం సభ్యుని ఆధ్వర్యంలో ఒక కార్యాచరణ సంఘం ఏర్పడింది. విదేశీ మారక ద్రవ్యం పొదుపు చేయడం ద్వారా ఆర్థిక వ్యవస్థ స్వయం సమృద్ధిని చేసుకోవాలనేది ప్రభుత్వ ప్రధానాశయం.

వెరుగనే వారింపగా శక్యమే అని తానే మున్ను చెప్పెనదినాడు బుజావైపదని సర్మ గర్వితముగా ఎత్తిపొడిచినది. కాని తనయు డైన ఇంద్రజిత్తు రణరంగమున మరణించుట మరువ జాలదుగదా! ఎట్లయినను తన భర్త చే కష్ట సాధింపకోదలచినది మండోదరి. కాని అది మునివృత్తి మూలమున మాత్రము కాదు. అందులకే భర్తను 'మునుపటి శౌర్యమున పహింపు మని యుద్ధోన్ముఖుని చేసినది. "ధైర్యమును విడనాడినచో నిర్జరులు పగుదురు గాన భుజబలము నెలయుండ బగర నోడుచుటొప్పని తెలియజెప్పి తన భర్త లౌకిక వీరుడు, తానొక వీరపత్నిగా కారలచి సహజ సిద్ధమైన స్త్రీ మనశ్చాపల్యమును చాటుకొనినది. తాను మునిపత్ని కాకూడదని యాకాంక్షించినది. దానికి రావణు డంగీకరించి ముని వృత్తిని వీడి యామె కోరిక చెల్లించెను.

అయిన నేమాయె! తనవారి సంతరవకోల్పోయిన రావణుడు శుక్రాచార్యునితో యోచించి పాతాళ హోమము చేయ నారంభించెను. అంగదాదులది తెలిసి దానికి విఘ్నము చేయుటకు మండోదరి నచ్చట కీడ్చి తెచ్చిరి. అప్పుడు మండోదరి భయ లజ్జాశోక పరాభవ రోషపరీతయై రావణునితో నిట్లనుచున్నది "అరణ్యములో రాముని వంచించి యాజానకిని తెచ్చుట ఏమి శౌర్యమని నీకు జెప్పు చందమున దైత్యులు ఏమి చూచు చుండగా నన్నీ వనాటుడు నీ యెద్దకు బట్టి తెచ్చెను. నా కుమారుడే యుండిన వీడి విధముగా సన్నిక్కడకు తేసెప్పునా?" అని కుమారుడైన యింద్రజిత్తు మరణమును గూర్చి మరొకసారి దుఃఖించినది. అప్పు డిక్కట్లకు ఆశ్రిత తన కుమారుని మరణమునకును తన భర్త యే కారణమని తెల్పుచు

మానము లజ్జయున్ విడిచి మదబలంబున హోమానికిప్పుల
ధ్యానపరాయణుండ వయి తాపసవృత్తి జరించి రాపుం
బూని జయింప గోరుటది పొందు తద్దన కార్యమన్యతా
మాసిలీ ముఖసల మహాగ్రత దాస్య్ల గాలుమేర్పడన్

విచ్చోడిగట్టి తెచ్చు ప్రియం సీత నరణ మునలోన నుండగా
దెచ్చిన పాపముయ్యాదియు ద్రెక్కొనికాల్పక పోవనచ్చునే
యున్నవనే రీతిఘ హితత సార్యహితోస దేశముల్
మెచ్చుక యింతచేసితివి మిన్నక పోపుకృతాన రాధముల్''

అని పలికిన పలుకులు మండోదరి హృదయ గత భావనిదర్శకములు. అటువంటి దవు ర్భాగ్య స్థితిలోనున్న తన్ను భర్త చూచుటకైన లేదని తెలుపుచు

శంక యొకింతలేక ద్రిదశ ద్విపము రావణు కూర్మి సుందలం
గొంకక వానరుండొకడు గ్రొవ్వు సముంద లపట్టె యీడ్చెన్
లంకకు నేడు దిక్కునగ లక్షితమై ఘన మైన దుర్యశః
పంకము నిన్నుముంచె మదపానము నేసుగు ముంచు చాడ్పునన్

అని తనభర్త దుర్యశః పంకము నీపుగుడు మదపానము ముంచు విధముగా ముంచెనని దురపిల్లినది. కైలాసపర్వతము నెత్తినట్టి దిక్కరుల దంతముల ద్రుంచినట్టియు, ఇంద్రాదుల మద మడంచినట్టియు, చంద్రహాసాది సాధనముల ధరించినట్టియు అయిన నీ హస్తములతో పారిజాత ప్రసూన మింపెరగా ముడుపబడిన నాకుంతల భారము వన చరుని చేత పట్టుబడెను, అని తన దీనావస్థను గూర్చి తెల్పినది. కాని భర్త ఏమాత్రము చలింపక హోమగుండము వీడి రాకపోవుట సహింపజాలక మండోదరి లేక వీరమరణము నొందుటయో కావలెనని యాకాంక్షించినది. కాని యొక తంత్రవేత్తగా నసుటకు వాంచింపలేరు. ఇదియే ఆమె పీర నారీత్వమునకు ప్రబల నిదర్శనము. ఏమైన నేమి? ఆమె కోరిక ఫలించినది. రావణుడాగ్రహావేశముతో హోమగుండము కడ నుండి లేచి అంగదుని బారినుండి భార్యను విడిపించెను. అప్పటికే అభిమానము మంట గలసిన మండోదరి యేడ్చుచు నంతఃపురమును జేరెను.

[వశేషం]

దీర్ఘకాల జీవితానికి చిన్న చిట్కా

ఎంత ఎక్కువ నడిస్తే మనిషి అంతకాలం జీవించగలుగుతాడని సోవియట్ శాస్త్రజ్ఞులు తెలియజేస్తున్నారు. అన్నింటికన్నా అత్యుత్తమమైన శారీరక వ్యాయామం నడక. శరీర వర్ధనంగా వ్యాయామం చేస్తున్నా నడకద్వారా లోని అన్ని కండరాలు, కీళ్ళు కదులుతాయి. నిదానంగా నడిచినా శరీరానికి ఎంతో ఆరోగ్యం. అనుభవజ్ఞుల వల్ల శరీరంలోనికి ఎన్నిలాభాలున్నాయో చూద్దాం. నడక గుండెకు ఎంతో బలం. నడుస్తున్నప్పుడు గుండెకు రక్తప్రసారం ఎక్కువవుతుంది. చలనానికి తోడ్పడే కండరాలకు రక్త ప్రసారం ఎక్కువగా జరుగుతుంది. ఊపిరితిత్తులకు కూడా ఎంతో లాభం. కదలికకు లోనవుతున్న కండరాలవల్ల ప్రాణవాయువు అవసరం పెరుగుతుంది. దీనివల్ల గాలి ఎక్కువగా పీలుస్తాం.

మనిషి మామూలుగావున్నప్పుడు నిమిషానికి ఆరు లేక ఎనిమిది లీటర్ల గాలి పీల్చుతాడు. పోమదిరిగా నడుస్తున్నప్పుడు ఇది రెట్టింపు అవుతుంది. దీనివల్ల ఊపిరితిత్తులు గట్టిపడతాయి. ఊపిరితిత్తులలోని టిష్యూలు ఎప్పుడూ ఎలాస్టిక్‌గా వుండటానికి తోడ్పడుతుంది.

నడకవల్ల జీవద్రవ్య పరిణామంపై పెను బాలిజం ఎంతో ప్రభావం వుంటుంది. నిమిషానికి 50 మీటర్ల వేగంతో నడిస్తే మెటాబాలిజం 75 లేక 85 శాతం పెరుగుతుందట. నడక నరాలకు కూడా ఎంతో లాభకరం. ఇది నరాలకు ప్రత్యక్షంగా ఆహ్లాదం కలిగించడమే కాక, మానసిక ఆవేశాలను తగ్గిస్తుంది.

ఆరోగ్యవంతమైన వ్యక్తి రోజుకు నడవ వలసిన దూరం 8 లేక 10 కిలోమీటర్లు. కొన్ని చిట్కాలు: మొదట తక్కువదూరంతో ప్రారంభించి క్రమంగా ఎక్కువచేస్తే మంచిది. నడుస్తున్నప్పుడు హాయిగా వున్నట్లుగానూ పిక్నిక్‌కు వెళ్తున్నట్లుగానూ అనిపిస్తే నడక వేగం ఎక్కువచేయండి. దారిలో ఎత్తువల్లాలు, వుండేటట్లుగా చూసుకోండి. దుస్తులు అతి వదులుగా, తేలికగా వుండాలి. అవి మీకు అడ్డంపడకూడదు. ముందుకు వంగడం గాని, తలను వంచడంగాని చేయవద్దు. నడక, మీరు గాలి పీల్చడం లయబద్ధంగా వుండాలి. ఒకవేళ ఇది ఇబ్బందిగా అనిపిస్తే మామూలుగా గాలిపీల్చేయండి.

ఉదయంనడకకు చాలా అనువుగా వుంటుంది. మీరు పనిచేసేప్రదేశానికినగందూరం గానిపూర్తిగానడిచి వెళ్ళడానికిప్రయత్నించండి. ఆఫీసులో లిఫ్టు ఉపయోగించవద్దు. మూడు నాలుగు అంతస్తులమీదమీ ఆఫీసువున్నాసర్వా లేదు. మెట్లు ఎక్కడం దిగడంవల్ల గుండెకు కండరాలకు ఎంతోమంచి వ్యాయామం వస్తుంది. జనుని హృదయం నిమిషానికి 60—75 సార్లు కొట్టుకుంటుంది. నడుస్తున్నప్పుడు గుండె కొట్టుకోవడం సగటున 15—20 శాతం పెరుగుతుంది. శ్వాస నిమిషానికి 40 సార్లు పెరుగుతుంది మామూలు సమయాల్లో అది నిమిషానికి 10—16 సార్లు వుంటుంది. ఏవా శ్వాస, హృదయ చలనం ఈ పరిధిలో లేకపోయినా, మించినా మీరు వైద్యుని చూడటం అవసరం. వాతావరణం పొడిగావున్నప్పుడుమీరు నడక ప్రారంభించడం మంచిది. నడక మీరికు అలవాటైతే వర్షమొచ్చినా గాలి వచ్చినా ఎండగాని ఆపలేదు. రోజుకి 10 కిలో మీటర్లు నడవ డానికి మీకు ఎన్నో నెలలు పట్టవచ్చు అయినా పర్వాలేదు. ప్రయత్నించి చూడండి.

స్త్రీలు దీర్ఘకాలం జీవించడానికి కారణం?

పురుషులకన్నా స్త్రీలు ఎక్కువకాలం జీవిస్తారని వృద్ధాప్య శాస్త్ర నిపుణులు తెలియజేస్తున్నారు. కాని ఇందుకు కారణం ఏమిటో ఇతమిద్ధంగా చెప్పలేక పోతున్నారు. స్త్రీలు పురుషులకన్నా 2 నుంచి 8 ఏళ్ళవరకు ఎక్కువకాలం బ్రతుకుతారట. ప్రస్తుతం ఈ విషయమై సోవియట్ యూనియన్‌లో పరిశోధనలు జరుగుతున్నాయి. దేశం నలు మూలల్లోని, 1,040,000 వయోవృద్ధులపై ఈ శాస్త్రజ్ఞులు పరిశీలనలు జరిపారు. ఈ పరిశీలనలో కొన్ని అంశాలు బయటపడ్డాయి.

పురుషులకన్నా స్త్రీలు ఎక్కువకాలంజీవిస్తారన్నది అందరి స్త్రీలకోసూ నిజంకాదు. దీర్ఘకాలం జీవించిన పురుషుల ఆరోగ్యంతో పోల్చిచూస్తే దీర్ఘకాలం బ్రతికిన స్త్రీల ఆరోగ్యం సన్నంగా లేదట. మంచి దేహదారుఢ్యం ఆరోగ్యం కలిగిన పురుషులు దీర్ఘకాలం జీవిస్తారు కాని స్త్రీలు కూడా ఎక్కువకాలం జీవిస్తున్నారు. పురుషులంతా దేహదారుఢ్యం కలవారుకారు అంతా దీర్ఘకాలం జీవించలేరు. కాని స్త్రీలు దాదాపుగా అంతా పురుషులతో పోల్చితే దీర్ఘకాలం జీవిస్తున్నారు. దీనికి కారణం? ప్రకృతి స్త్రీకి దీర్ఘకాల జీవితాన్ని ప్రసాదించింది జాతిని వృద్ధిచేసే వ్యక్తిగా స్త్రీపాత్ర ఇందుకు ఉదాహరణకావచ్చు పరిణామక్రమంతో స్త్రీ మాతృమూర్తిగా జాలానారిలో ఎంతో ప్రముఖస్థానంలో వుంది. సామాజిక అంశాలైన కూడా స్త్రీ దీర్ఘకాల జీవనం ఆధారపడి వుండవచ్చు. పురుషులు, సారా, సిగరెట్లు వాడకంవల్ల కూడా ఇందుకు కారణమై వుండవచ్చు.

స్మృతి

చెట్టు ముందా? విత్తు ముందా
చెప్పగలవా రెవరు భువిలో?
చెట్టు విత్తుల నొకటి ముందుగ
పుట్టియుండుట సహజమే గద!
ద్రవ్యమే ముందుద్భవించెనో?
శక్తియే ముందుద్భవించెనో?
ద్రవ్య శక్తుల నొకటి ముందు
త్పన్నమై మనుచుండవలె గద!
శక్తి కణమై నట్టి పోటాన్
ముక్తమౌ విద్యుద్వయమ్ముగ,
ఒక ఎలెక్ట్రాన్ బుజా వేళ
మ్మొకటి 'పాసిట్రాన్' దనమ్మలు
మూల కణముల వివిధ రీతుల
మేళనము కూటములు కాగా
వివిధ ధార కణమ్ము లేర్పడి
వివిధ పరమాణువులు పుట్టెనో?
అణువులై ద్రవ్యాణువులు జీ
వాణువులుగా పరిణమించెనో?
ద్రవ్యయుత చైతన్యమే మే
ధస్సుకాగా మనిషి పుట్టెనో?

— శ్రీ ఎనంతరావు వేంకటరావు

హేమంతోషస్సు!

నిరవ స్తబ్ధతా పేరుకొన్న
పట్టణంలో ప్రాత కాలం
శవం లేపిన ఇళ్ళలా వుంది
మినుగుల్లోనో — ముడుచుకుపోయి
నిదుస్తున్నవి ఉశుల్లో ఆహాకుంతలేదు
చెయ్యి చేపినా లోడిస్తున్నట్టు హొస్త
మంచు కన్నీళ్ళు
పొట్ట పొట్టగా కారిపోతోంది
చికటిశవకష్టం జాలుతున్నట్టు
రొడ్ల కూడలిలో వరిమింపుల వెలుగు
రాత్రంతా శవజాగరణ చేసిన
వియోగహైట్ల మొహాలు వెలవెలపోతున్నాయి
ఆకాశాన్ని చొంపెకికాయతో నస్తున్న
ఆశారుణ కిరణచ్ఛాయలు తొంగి చూస్తూ —
నన్ను క్షమించు —
ఆహ్లాదయ చిత్రాలేని తన్ను కేవ్వాను!

— పైడిపాల

ప్రపంచ ఆరోగ్య సూక్తులు

నీటి నమ్ముకుంటూటే నీ వెనుక
పిల్లల కట్టవలదు! తల్లి లేక
యుండ దగును! చెల్లకుండ ఎండపూలు
నీరు లేక యుండ నీకుతగున!
దెబ్బతిన్న కాలు దెబ్బవడక మంచి
విలిగి యున్న యుట్టి కలము దెచ్చి
శాల వెట్టి మొదకు వాటముగ వెపుడు
(వేల గట్ట తగ్గు వాల బాధ

నీటివలన కలుగు నెప్పుడైనను కొన్ని
రోగములు నిజమది! ఆగకుండ
పారునట్టి యేటి నీ రెప్పుడు ప్రవహ
మేలు చేయునండి పాల వలెను

జలపుతొన్నో పుడమిగలవు తలచి చూం
వావిలోస లేడ గానవచ్చు
మంచి నీటి పొపుడు నంచిత మగునట్టి
వాసన రుచి రంగు పరల వెపుడు

పులిచెర్ల సాంబశివరావు

విశిష్టవ్యక్తి శ్రీ మారేపల్లి

శ్రీ మారేపల్లి రామచంద్రశాస్త్రి కృష్ణా జిల్లా జనకపల్లి గ్రామంలో భావసంవత్సర ఆశ్వయుజమాస బహుళ దశమినాడు (1874) సుమారుంలు నంవత్సరాల క్రితం అతిపేదవాన కుటుంబంలో జన్మించారు. విద్యాభ్యాసం కొరకు కాశీనాడుకు, అక్కడినుండి విశాఖపట్నంవెళ్ళటం జరిగింది. అప్పటినుండి ఆయన విశాఖపట్నంలోనే స్థిరనివాస మేర్పరచుకున్నారు. ఆయన నేవారంగానికి కేంద్రము విశాఖజిల్లాయే అయింది. అజిల్లాలోని అనేక గోపాలము ఆయనను ఆప్యాయంగ ''కవిగారు'' అని పిలుచుకుంటారు. ఆయన సుదీర్ఘ జీవిత కాలంలో అనేక వేలమంది యువకులతోను, పెద్దలతోను, సన్నిహితత్వం ఏర్పడింది.

పువ్వుపుట్టగానే పరిమళించినట్లు ఆయన బాల్యదశనుండి కొంతవారంలో అడుగిడిరుమందే సంస్కృతాంధ్ర ఆంగ్ల భాషలలో వైదుష్యము, కవితాశక్తి, రచనాపాటవము, అలవడినది. లెక్కకుమిక్కిలినంతవరకు ఆయన రచనలు 200కు పైగా ఉన్నట్లు తెలిసింది. ఇందులో చెప్పుకోతగ్గ గ్రంథములు, ఋగ్వేదము, మొదలుకొని అత్యంత ఆధునిక కృతులకు అనువాదాలున్నవి. స్వతంత్ర రచనలున్నవి. నాటకాలు, వ్యాసాలు, శతకాలు మొదలైన వివిధ పత్రికలలో వ్రాసిన రచనలున్నవి. కవిగారు తరువాతఉర్దూ, పెరిషి,హిందీ మొదలైన ఇతర భాషలను కూడా అభ్యాసం చేశారు. పెరిషీ లోని సుప్రసిద్ధ కావ్యము 'షేక్‌సాది' వ్రాసిన సుప్రసిద్ధ గులిస్తాన్ నుండి అనేక పద్యాలను తీరు చక్కని వ్యావహారిక మైన శైలిలో అనువదించారు. వీరి రచనలన్నిటిలోను ఆంధ్రులు నేరచి పోలేని రచన ''పింగళి'' అనే నిఘంటువు. జానపదులులోని పదాలకు వ్యుత్పత్తులలోసహా వివరిస్తూ ఉండే మహా కోశ మిది. ఇది ఆయన యావజ్జీవకృషి. అందరు రచయితల పాదిరిగానే యిది శాస్త్రి గారి జీవిత కాలంలో ముద్రణ పొందలేక పోయింది. అరచనయే తెలుగులోనికి వచ్చి వుంటే తెలుగు భాషా చరిత్రలో ఒక విశిష్ట కరమైన అధ్యయనం ప్రారంభమై ఉండేది. శ్రీ రామ చంద్ర శాస్త్రి గారు ఋగ్వేదం

వరకు చదువుకున్నారు. గీర్వాణ పండితులై నప్పటికీఆయనకు తెలుగు భాషపై గలమక్కువ సాటిలేనిది. తెలుగు, సంస్కృత, ప్రాకృతములకు వికృతి అనే వాద్ని ఆయన జమాఖాండం వారు. అంతేకాదు తెలుగు స్వయంగా 'మహాత్మక' అని వారి వాదన.

శ్రీ రామచంద్ర శాస్త్రిగారు నాటకరంగంలోచేసిన కృషి అద్వితీయమైనది. ఆయన నాటక రచయిత మాత్రమే కాదు. అతి ప్రతిభావంతుడైన నటకుడు. ప్రయోక్త దర్శకుడు, చతురుడైన వ్యవస్థాపకుడు. ఆయన స్వయంగా రంగస్థలాలను నిర్మించి నాటక సంఘాలను ఏర్పరచి, ఎన్నోనాటకాలు ప్రదర్శింపచేసి, పండిత పామర ప్రశంసలు పొందారు. ఆంధ్ర రంగస్థల చరిత్రవాసే వారెవరైనా సరే కవిగారి సేవనువిస్మరించ జాలరు.

గాంధీజీ అస్పృశ్యతా నివారణోద్యమానికి ముందే ఆయన అంటరాని తనాన్ని వ్యతిరేకించి కృషిచేశారు. సామాన్య పాటకజనానికి చేరి వారికి విద్యాబుద్ధులు గరిపించికృషిచేశారు. స్త్రీలకు విద్యారంగంలోను, ఇతర రంగాల్లోను సముచిత స్థానము వారుగి పాటుపడ్డారు. ఉచితంగా నేడు బలహీనవర్గాలు లేక దళిత వర్గాలు అని పిలువబడుతున్న ప్రజానీకానికి అనాడే కవిగారు శక్తివంచన లేకుండా సేవచేయడం ఆశ్చర్యకరంగా ఉంటుంది.

ఇక రాజకీయ రంగంలో కవిగారి పాత్ర విశిష్టమైనది. గాంధీమహాత్ముడు ఆదేశం నిర్మాణ కార్యరంగాలన్నిటిలోను ఆయన త్రికరణ శుద్ధిగా పనిచేశారు. పూర్ణస్వరాజ్య ప్రచారం చేశారు. హరిజనసేవ చెప్పనవసరమే లేదు. అయోధ్యసహాయ ప్రచారాన్ని విశాఖజిల్లాలో మొదట ఆరంభించినది వీరే. ఆయన కాంగ్రెస్ ఉద్యమ వ్యవస్థాపకులు నాయకులు ... జిల్లా యుల ఆదరాభిమానాలను చూరగొన్నారు. స్వయంగా శాసనోల్లంఘనచేసి కారాగారశిక్ష ననుభవించారు. ఆయన జీవితంలో ఏపదవీ ఆశించి ఎరుగడు. అయితే అవసరాన్ని గమనించి ప్రజలు, ఆయనను అప్పుడప్పుడు ఏ ఒక పదవికి నియమించి కార్యభారం ఆయన మీద వేసినప్పుడు కార్యనిర్వాహణలో అద్వితీయ సామర్థ్యాన్ని ప్రదర్శించారు. గాంధి మహాత్ముడు ఖద్దరుపుర్వసం ఆరంభించినప్పటి నుండి కవిగారు వెహాశాలు దాటేదాకా ఖద్దరు పంచె, ఖద్దరు శాలువ, ఖద్దరుసంచులు రెంటిని మాత్రం ధరించేవారు. అయితే కవిగారు దారా సుత్రులుగల సామాన్య సంసారి. అయినప్పటికీ కఠోరగ్రహ దీక్షా పరుడు.

కవిగారు మిగతా అన్ని ఉద్యమాలపలనేగం థాలయోద్యమంలోను గొప్ప నాయకులు. ఆంధ్రోద్యమంలోను రామచంద్ర శాస్త్రిగారు తొలినుంచీ కొంతవరకు రంగస్థలంపై కొంత వరకు ఉండి ఆంధ్ర మహా సభలను జరిపించడంలోను, ఆంధ్రోద్యమాన్ని వ్యాప్తిచేయడంలోను ఎంతో కాలం పాటు పడ్డారు.

ఆయన పాండిత్యానికి, ప్రతిభకు, సేవకు ఒకవిశిష్టమైన గుర్తింపు కవిగారి నిస్వార్థ సేవా దీక్షే నిదర్శనం. సాధారణంగా పొగడని స్వర్గీయ శ్రీనురవరం ప్రతాపరెడ్డిగారు ప్రసంగవశాత్తు ఒకసారి మారేపల్లి రామచంద్ర శాస్త్రి గారివంటి మహాపండితులు, నిష్కామ సేవకులు దక్షిణ భారతంలో మరెవ్వరూ లేరన్నారు.

శ్రీ శాస్త్రి గారు జన్మించిన రాగలఆశ్వయుజ బహుళ దశమి (9-11-1974) నాటికి నూరు సంవత్సరాలు. ఆయన శత జయంతిని ఉచిత రీతిని జరుపుకొని ఆంధ్ర దేశం ఆయన నీతరుణంలో స్మరించి ఋణాన్ని కొంతవరకైనా తీర్చుకుంటుందని ఆశిద్దాం.

కోదాటి నారాయణరావు
దేవగుప్తాపు విశ్వేశ్వరరావు



వ్యవసాయరంగం

గోధుమ పరిశోధనలో భారత - సోవియట్ దేశాల ఉమ్మడి కృషి

గోధుమ పరిశోధనాలలో భారత–సోవియట్ దేశాల శాస్త్రజ్ఞులు మరింత ఎక్కువగా సహకరించి గోధుమ ఉత్పత్తికి తోడ్పడే కృషిలో పాల్గొనగలరని ఇటీవల ఢిల్లీలో ఏర్పాటు చేయబడిన ఒక గోష్ఠిలో విశ్వసించబడింది.

పొట్టకు తట్టుకొనగలిగే స్వభావము, అధికతర పాలవి ఉత్పాదనలు కలిగిన మేలైన గోధుమ రకాలను పరస్పరము మార్పిడి చేసుకోవాలనే అంశముకూడా ఈ గోష్ఠిలో అభిప్రాయపడింది.

సోవియట్లోని దక్షిణ ప్రాంతములోను, ఆర్మేనియ కెందిన ఆసియా రిపబ్లిక్లలోను, భారతదేశములోను వ్యవసాయ వాతావరణ పరిస్థితులు ఇంచుమించు ఒకేవిధంగా వుంటునందున ఈ ప్రాంతము లన్నింటిలోను పండించే గోధుమ రకములను పరస్పరము మార్చుకొని, వాటిపై విపులముగా పరిశోధనలు కొనసాగించాలని ఈ గోష్ఠిలో పాల్గొన్న శాస్త్రజ్ఞులు సూచించారు. ప్రయోగాత్మకముగా ఈ గోధుమ రకములను పండించే క్షేత్రములు ఉభయ దేశముల శాస్త్రజ్ఞులు సందర్శించి, వారి వారి దేశములకు అనువైన రకములను ఎన్నుకొనవలసిన అవసరము విశ్వసించబడింది. ఈ విధముగా నిర్వహించిన విత్తనములో కొంత భాగమును ఈ విత్తనములు పంపిన దేశము, తక్కిన భాగమును పరిశోధనలకు పొందిన దేశము పంచుకొనవలెనని కూడా విశ్వసించబడింది.

ఉభయ దేశముల శాస్త్రజ్ఞులు తమ తమ పరిశోధనలను గురించి పరస్పరమూ తెలియపరుచుకొనుటకై రెండు సంవత్సరములకొక పర్యాయము గోష్ఠులు, సమావేశములు ఏర్పాటు చేయవలెనని, ఒక పర్యాయము భారతదేశములోను, ఒక పర్యాయము రష్యాలోను ఇవి జరుగవలెనని తీర్మానించబడింది.

అలాగే తెగుళ్ళ రోగ నిరోధకశక్తిని పరీక్షించుటకై ప్రయోగాత్మకముగా వాటు మొక్కలను ఉభయ దేశములలోనూ ఏర్పాటు చేయవలెనని నిర్ణయించబడింది.

వర్షాభావమునకు తట్టుకొనే గోధుమ రకములకు ప్రాధాన్యమిచ్చి ఉభయ దేశములు అభివృద్ధిపరచిన ఈ రకములను పరస్పరము మార్పిడి చేసుకొనవలెనని, భారతదేశములో రూపొందించబడిన తెగుళ్ల నివారణకు ముందుగానే చేసే పద్ధతిని గురించి సోవియట్ శాస్త్రజ్ఞులతో కలిసి చర్చించి, దానిని అభివృద్ధి చేయుటకు తగిన చర్యలు తీసుకొనవలెనని నిర్ణయించబడింది.

గోధుమ విషయములో రూపొందించిన కార్యక్రమములను బార్లీ, రై, ట్రిటికేల్ మొదలైన ఇతర పంటలకు కూడా వ్యాప్తి చేయవలెనని తీర్మానించబడింది.

అనువైన తెగుళ్లను తట్టుకొనగలిగే మేలిరకపు విత్తనములను రూపొందించే కార్యక్రమములకు కూడా ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.

ఉభయ దేశములలోనూ ప్రధానముగా గోధుమపై పరిశోధనలు కొనసాగించే శాస్త్రజ్ఞుల పరస్పర సహకారము మొదట ఒక సంవత్సరము కాలపరిమితివరకూ జరుగుతుంది.

గోధుమ విత్తనములను గురించిన సాంకేతిక పరిజ్ఞానము, విత్తనముల ఉత్పత్తి రంగములో ఉభయ దేశముల నిపుణులు కలిసి పనిచేస్తారు. ఈ నిపుణుల సహకారము ఇతర పంటలకు కూడా లభించుతుంది. ఈ రెండు దేశములలోను వ్యవసాయ రంగములో ఉపయోగించే పరికరములను సోవియట్, భారతదేశములలో ఉపయోగించి వాటిలో ఏ పరికరములు ఎక్కువ సమర్థతతో పనిచేస్తాయో వాటిని విస్తృతముగా తయారు చేసి రైతులకు సరఫరా చేయుటం జరుగుతుంది. సోవియట్ శాస్త్రజ్ఞులు హిందూకుష్ పర్వత ప్రాంతములలో మేలైన గోధుమ రకములను సేకరించే కార్యక్రమములో భారతదేశమునకు సంబంధించిన శాస్త్రజ్ఞులను కూడా చేర్చడం జరుగుతుంది. ఈ ఉమ్మడి కృషిలో ఉభయ దేశములకు లాభదాయకమైన, మేలైన గోధుమ రకములు రూపొందింపబడగలవని ఆశించవచ్చును.

స్వీకారం

వి. ర. సం. సాహిత్య భండారం:

పుటలు 64, వెల రు. 1–, వజ్ఝల రామప్పనాయుడు, ఆర్కియార్, వీరం రాఘవాచార్ల రచనలు ప్రతులకు యుగ సాహితి అగ్రహారం, నెల్లూరు.

గౌతమ బాలవిహార్

మాట్లాడేవాల సంచిక, ప్రతులకు గౌతమ బాల విహార్, విజయపుర.

అచ్యుత రామాభ్యుదయము

పుటలు 124, వెల రు. 3–, రచయిత గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి, ప్రచురణ మాచిభొట్ల వీరరాఘవశాస్త్రి, కల్యాణి ప్రెస్, తెనాలి.

స్కెచ్ :—

ధూమాసుర సంహార మహోద్యమం

"హృదయం"

ఈశ్వరుడు సర్వవ్యాపి. అంటాడే నమ్మినవాడికే ఈశ్వరుడు. నమ్మని వాడికి ఈశ్వరుడు లేనే లేడు. అలాగే పిశాచ నిశాచర శక్తులు కూడా, వాటిని ఎవరు నమ్ముతారో, ఎవరు ఆహ్వానిస్తారో వాళ్లనే ఆవహిస్తాయి. ఈ ధూమాసురుడు కూడా అంతే! పెద్దపులి మాదిరిగా పొంచివుండి ఎవరు తేలిగ్గా దొరికితే వాళ్ళమీద విరుచుకు పడుతూ వుంటాడు. మనస్థిమితంలేని వాళ్ళు, వింతపోకడల ధరం వుండి పైలాపచ్చీసుగా తిరిగేవాళ్ళు, అల్లరి చిల్లరి కుర్రవాళ్లు తేలిగ్గా ఈ ధూమాసురుడి పాలబడిపోయి వాడికి 'దాసోహం' అనే స్థితికి దిగజారిపోతూ వుంటారు! అందుచేత ధూమాసురుణ్ణి లోకం నుంచి తరిమివేయాలంటే వాడికి 'దాసోహం' అన్నవారంతా ఎవరికి వారే వాడిమీద తిరగబడి వాణ్ణి విధ్వంసం చేయవలసి వుంటుంది.

కాబట్టి ధూమదాసులందరూ—తమకు ధూమదాసు అనే పేరు పెట్టినవాడి నామస్మరణ చేయకుండా—ఈ రోజు నుంచేవాడిమీదతిరుగుబాటు ప్రారంభించి, ధూమ రాక్షసం అంతరించి, విశ్వశ్రేయస్సుకు మార్గం సుకరం చేయవలసిందని ప్రార్థిస్తున్నాను.

ధూమాసురుడు ధూమ దాసులను ఆర్థికంగా కృంగదీస్తూ వుంటాడు. వారి ఆరోగ్యం దెబ్బ తీస్తూ వుంటాడు. క్యాన్సరువ్యాధిని తెచ్చి తేలిగ్గా వారికి అంటిస్తాడు. దాంతో తనదాసుడు తన్నుకు చస్తూంటే తానువిజయగర్వంతో వికటాట్టహాసం చేస్తూ పిశాచ నృత్యం చేస్తాడు!

ధూమదాసులు కానివాళ్ళు కూడా ఈ ధూమ రాక్షస సంహార మహోద్యమంలో పాల్గొనవలసిన అవసరం ఎంతైనా ఉంది. వారి మహోద్యమంలో పాల్గొనే పద్ధతి ఏమిటి అంటే— రైళ్లలో, బస్సులలో, సినిమాహాలులలో, ఏవైనా సమావేశాలు వగైరా జరుగుతున్నప్పుడు మీపక్కను కూర్చున్న వారెవరైనా ధూమాసుర సేవ ప్రారంభించినట్లయితే, వినమ్రతతో అమకోకుండా విరాళచేతులుజోడించి, "అయ్యా, మీధూమాసురుడి దుర్భావన నేను భరించలేకుండా ఉన్నాను, దయయుంచి వాణ్ణి ఆర్పేసి దూరంగా పారెయ్యండి, లేదా వాడూ మీరూ కలిసి దూరంగా దయ చెయ్యండి! వాణ్ణి సేవించడంపూర్తయిన తర్వాతనే మళ్లీ యిక్కడికి దయ చెయ్యండి!" అని నిర్భయంగా విస్పష్టంగా చెప్పవచ్చు గాని వినయంగా మాత్రం చెప్పండి. చట్ట ప్రకారం అలా చెప్పే హక్కు, అధికారం కూడా మీకు ఉన్నాయి! అయితే ఇటువంటి సందర్భాలలో జబర్దస్తీ వినియోగించను కూడే ప్రయత్నం చేసినట్లైతే ఆ అధికారం, హక్కు, బలహీనమై పోయే ప్రమాదం వుంది. కాబట్టి వాటినే మీరు వినయ భావంతో వినియోగించుకుంటే వాటి బలం ఇంతింతలై పెరిగి, మీ అధికారంహక్కు తమ హక్కు శక్తిగా ప్రకాశిస్తాయి! మీ ప్రత్యర్థి అయిన ధూమదాసుగారిని పోంగ బడిలోంగ చేస్తాయి! అందుచేత వినయ భావాన్ని మాత్రం మీరు విస్మరించ కూడదు! ఈ విధంగా మీ అధికారాన్ని మీరు వినియోగించుకోవటంలో ఏమీ తప్పు లేదు! కాగా లోతుగా ఆలోచించినట్లయితే ఇటువంటి సందర్భాలలో ఉపేక్షించి ఊరుకోవడమే పెద్ద తప్పిదం అవుతుంది కూడా! కాబట్టి మీ అధికారాన్ని ఇక్కడ వినియోగించి తీరాలి! అప్పుడే కండక్టర్లు, మిగతా తావులలో నిర్వాహకులు మీకు సహకరిస్తారు. ఈ విధంగా ధూమదాసులమీద ఈ సమరం సలిపితే ధూమాసుర దాస్యం నుంచి వారిని ఉద్ధరించిన వారవుతారు, విశ్వమానవ శ్రేయస్సుకు కొంత కృషి చేసిన వారవుతారు మీరు.

చిన్నతనంలోనే ధూమ దాస్యానికి అలవాటుపడి పెద్దవాళ్లయిన పిమ్మట తమతప్పును తెలుసుకొని కూడా ఆ తప్పిదం నుంచి బయట పడలేమనే పిరికి తనంతో బయట పడలేక, వృద్ధాప్యం నెత్తినెక్కినంతనే ఏదో ఒక వ్యాధి గ్రస్తులయి, 'ఇక నీవు సిగరెట్లు కాలిస్తే చచ్చిపోతావు!' అని డాక్టరు హెచ్చరించిన పిమ్మట సిగరెట్లు పూర్తిగా మానివేసిన వాళ్ళు, నాటికే తొంభై పాళ్ళు తగ్గించుకోవి ఎలాగో ప్రాణాలు కాపాడుకుంటున్నవాళ్లు ఎంతోమంది ఉన్నారు.

అంత తీవ్రమయిన డాక్టరు హెచ్చరికను కూడా లక్ష్యం చేసే ప్రాణాలు కోల్పోయిన వాళ్ళూ కొందరున్నారు!

ఇటువంటి పరిస్థితులు తమకుటుంబాలలో రాకుండా చేసుకోడానికి ప్రతికుటుంబంలోని పిల్లలు పెద్దలు సమిష్టిగా కృషిచేయడం చాలా అవసరం.

ఒక్కొక్క ధూమదాసు సంవత్సరానికిసుమారు వందల రూపాయల నుంచి నాలుగైదు వేల రూపాయలవరకు కేవలం ధూమపానానికే ఖర్చు చేస్తుంటారు. బాగా ధనవంతులైన ధూమదాసులు నెలకు వెయ్యి రూపాయలు మించి ఖర్చుపెట్టే వాళ్లు కూడా కొంతమంది ఉన్నారు. ఆ విధంగా ఏ సంపన్న సంవత్సరాలో ధూమదాస్యం చేసి, పిమ్మట ఏ డాక్టరు హెచ్చరికతోనో ప్రాణాలమీది తీపివల్ల విధిలేక ధూమదాస్యం నుంచి బయటపడి, ఎంతకాలం ఎంతసొమ్ము వృథాగా బూడిద పాలు చేశాను! ఒకరికి పెట్టిన వాణ్ణి కాలేదు! నేను తిన్న వాణ్ణి కాలేదు! ఆరోగ్యం కూడా పూర్తిగా దెబ్బతీసుకున్నాను గదా!.....అని ఎంతగానో విచారిస్తుంటారు!

ఈ రోజున ధూమదాస్యం చేస్తున్నవాళ్లంతా ఒకానొక రోజున తాము కూడా ఇలాగే చింతించవలసివస్తుందనీ, అంతవరకు తెచ్చుకోకుండా ఇప్పుడే వెంటనే మేలుకొని తెచ్చుకోడం మంచిదనీ గ్రహించవలసిందిగా ప్రార్థిస్తాను.

ధూమదాసుల కుటుంబాలలో కూడా తమవారు ధూమదాసులుగా వుండడం ఎవరికీ ఇష్టం వుండదు! అమ్మకు, అర్ధాంగికి, అమ్మమ్మకు, అత్తయ్యలు, పినతల్లి, పెత్తల్లులు, వగైరా స్త్రీలకు అసలే ఇష్టం వుండదు. కనుక తమ వాడిని నుంచి మార్గంలో పెట్టుకోడానికి, తమకుటుంబ ఆరోగ్యార్థిక ప్రయోజనాల్ని కాపాడుకోడానికే కాకుండా విశ్వమానవ సంక్షేమ దృష్టితో కూడా వీరు మరికొంచెం అంటగాసినా పట్టు విడగానా ఇంటా బయటా కూడా ఈ ఉద్యమాన్ని కొనసాగించాలనుకుంటారు! నిజం చెప్పాలంటే వీరు గట్టిగా ఒక పట్టు పట్టినట్లయితే ఈ ఉద్యమం అతితొందరగా విజయవంతమయే అవకాశం ఉంది. కాని వీరు కూడా తమ ప్రయత్నంలో అపోకర్యాన్ని రానీయ కూడదు. ఈ కారణంగా గృహకల్లోలాలు పెంచుకోకూడదు! ఇంటా బయటా వచ్చే ప్రతిఘటనలతో ఎంతమొండి ధూమదాసుయినా దారికి వస్తాడు! వచ్చేవరకు నిజ వ్యంగా నిష్పాదయంగా ప్రేమగా ప్రయత్నం మాత్రం చెయ్యాలి!

చిన్న పిల్లలు స్త్రీలు సహజంగా పుగాకు పొగ వాసనను భరించ లేరు. కనుక ఆత్మీయులు కానీ ఆత్మీయులు కానివాళ్ళు కానీ చుట్ట బీడీ సిగరెట్లతో ఎక్కడ ఏ ధూమదాసు కనిపించినా పైన వివరించిన ప్రకారం వారు తప్పక ప్రతిఘటించాలి. ఈ కృషిలో వారికి విజయం తప్పక లభిస్తుంది.అందువల్ల వారికి ఎంతో ఆనందం కూడా లభిస్తుంది!

తాము తమవారి ధూమ దాస్యాన్ని వదిలించుకో గలిగినట్లు ఈ రచయితకు ఒక్క కార్డు ద్వారా తెలియ జేస్తే తన శ్రమ చరితార్థమయిందని మీతోపాటు ఈ రచయిత కూడా ఎంతో సంతోషిస్తాడు!

ఆత్మీయులు కాని, ఆత్మీయులు కాని వాళ్ళు కాని, ఈ ఉద్యమ సందర్భంగా ఎప్పుడైనా పొరపాటున ఏ కొంచెం అనిష్టంగా ప్రవర్తించినా, వారిమీద కోపగించుకోకుండా, వారి తరఫున ఈ రచయితే ధూమదాసులందరికీ అర్థాన్పూర్వకంగా క్షమాపణ చెప్పుకుంటున్నాడు!

ధూమదాసులూ, ధూమ దాసులు కానివారూ, ధూమదాసుల ఆత్మీయులూ! నాయొక్క ఈ ధూమాసుర సంహార మహోద్యమంలో ఎలా పాల్గొని విజయం సాధించవలసివుంటుందో విశదపరిచాను. ఇక విశ్వశ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని ధూమదాసులు, ధూమదాసులుకాని వారు కూడా కొత్తగా ఎవరూ ధూమపానం ప్రారంభించ కుండా హెచ్చరికతో కనిపెట్టి చూస్తుండాలి. తమకు తెలిసినవాళ్లలో ఎవరైనా కొత్తగా ధూమదాస్యం ప్రారంభిస్తున్నారనగానే వాళ్లను తీవ్రంగా మందలించి, వారి ఆత్మీయులతో ఆ విషయం చెప్పి, అవసరమైతే సహాయ నిరాకరణం చేసి, అదే చిన్న పిల్లలయితే వాళ్లకు ఎంతో బుద్ధి బోధించి అవసరమయితే కఠినంగా దండించి ఎలాగైనా వారిని ధూమదాస్యంలో కూరుకుపోకుండా కాపాడాలి.

విదేశాలలో (ధూమపానవ్యతిరేక సంఘాలు) చాల చోట్ల పనిచేస్తున్నాయి. మన దేశంలో కూడా అటువంటి సంఘాలు స్థాపించి కట్టుదిట్టంగా ఉద్యమం నడపడం, ప్రతి ఇతర సంఘంలోను ఈ ఉద్యమాన్ని తమ కార్యక్రమాలలో చేర్చడం చాల మంచిది.

వారం వారం ఆకాశవాణి

[ఫిబ్రవరి17వతేదీఆదివారంనుంచిఫిబ్రవరి23వతేదీవరకు]

ఈ వారంలో అధికాశం గ్రామాంతరంలోనే ఉండిపోవడం వల్ల, ఎక్కువ కార్యక్రమాలు వినలేక పోయాను. అయినా ఆ విన్న కొద్ది కార్యక్రమాలనే సమీక్షిస్తాను.

నేను విన్న మొదటి కార్యక్రమం, 17వ తేదీ మధ్యాహ్నం ప్రసారమయిన నాటిక, "హంపీ సుందరి". చక్కని, ఉదాత్తమయిన వస్తువు, తదనుకూలమయిన రచన, అందుకు తగ్గ నిర్వహణ. పాత్రధారులు కూడా తమ పాత్రలను సమర్థవంతంగానే నిర్వహించి, నాటికకు రక్తిని కలిగించారు. ఇది హంపీ నిర్మాణగాథ. విద్యానగర సామ్రాజ్య వైభవం. శ్రీనాథ కవి సార్వభౌముని విజయయాత్ర, డిండిమభట్టు ఓటమి, విద్యారణ్యులఆగమనం విజయనగరశైలయాత్ర, ఆమరణ యజ్ఞానంతర పశ్చాత్తాపం, పరితాపన, తదనంతర హంపీక్షేత్ర నిర్మాణం—యిది కథ. ఐతిహాసికంగా ఎంత వరకు సమర్థనీయమో తెలియదు గాని, కృష్ణరాయల మనఃపరివర్తన, అశోకుని కళింగ యుద్ధానంతర మనః పరివర్తనను జ్ఞప్తికి తెచ్చింది. అది అహింస, మహాత్మాగాంధీ ర్యము రచనలో బాగా వ్యక్తీకింపబడింది. అందువల్ల నాటిక బాగా రక్తిగట్టింది. ఇంత వరకు యీ నాటిక ప్రసారమయినదో లేదో నాకు తెలియదు గాని, నేనువినడం యిదే మొదటిసారి.

మళ్లి చాలా రోజులకి మధురవాణులు. కార్యక్రమం విన్నాను శుక్రవారంనాటి రాత్రి 8–45 నిముషాలకు, హైదరాబాదునుంచి యీ నాటి రంగస్థల నటుడు, శ్రీ పేరువల్లి సుబ్బారావు ఆయన జీవిత విశేషాలను ముచ్చటించిన కార్యక్రమ పూర్వార్థభాగం నేను వినలేక పోయాను కాని, వారి నర్తించిన రికార్డులు మాత్రము వినగలిగాను.

ఆ తర్వాత నేను విన్న కార్యక్రమం, శని వారం రాత్రి, 8—30 నిముషాలకు, హైదరాబాదు నుండి ప్రసారమయిన ఆంగ్ల ప్రసంగం. మలేరియా పూర్తిగా రూపుమాసిపోయిందిలని సంతోషిస్తూ, మళ్ళీ దాని కూడా నిర్మూలించడానికి ప్రయత్నిస్తూ ఉన్న ఈ రోజులలో, మళ్లీ మలేరియా పొడచూపే అవకాశాలున్నాయి. పొడచూపుతోంది. అని విన్నవారికి కొంచెం నిరాశ జనించడం సహజమే. అయితే యీ వ్యాధికి మూలకారణమైన దోమలు పూర్తిగా నాశనం కానంత వరకూ, యీ సమస్య నిర్మూలనమైన ంగా భావించడానికి వీలు లేదు. అన్ని దోమలూ యీ వ్యాధిని వ్యాపింప జేయ లేవు" అని సరిపుచ్చుకుంటే చాలదు. దోమల వ్యాప్తికి, అభివృద్ధికి, కారణమైన మురుగు కాలవలు మురికి గుంటలూ లేకుండా చేస్తే తప్ప, యీ వ్యాధిని పూర్తిగా దూరం చేసినట్లు గాదు. ఉదాహరణకు, హైదరాబాదు మహానగరంలోనే, మూసీనది, హుస్సేన్సాగర్ నీటిని బయటకు వదిలే మురుగు కాలవ, వంటివి యింకా యీ దోమల అభివృద్ధికి కారకాలవుతున్నాయంటే, యింక తక్కిన నగరాలను గురించి చెప్పేదేమిటి. విజయవాడ మహాపట్టణంలో కొన్ని విండ్లుగా చేపట్టిన భూగర్భ మురికి నీటి ప్రణాళిక యింకా పూర్తి కాలేదంటే ఎంత శోచనీయం. నిజమయిన అభివృద్ధి సాధించిన పట్టణాలలో, మచ్చుకైనా మురికి కంటికి కనిపించకూడదు. ఆరోజు మనకెప్పుడైనా వస్తుందా అనిపిస్తుంది. మన ప్రముఖ వ్యక్తులు యీ సమస్యలలో ఆసక్తి చూపడం, తాము అట్టి ప్రదేశాలను సందర్శించినట్లు ఆ మురికిని ఒక చీపురు పుచ్చుకుని తుడుస్తున్నట్టో, (నటనేఅయినా) ఒక ఫోటో తీయించుకునేటంతవరకే పరిమితమవుతుంది. యిట్టి మహా కార్యక్రమంలో ప్రభుత్వానికి ఎంత బాధ్యత ఉందో, సామాన్య ప్రజానీకానికి కూడా అంత బాధ్యత ఉంది. తమ యింటి శుభ్రత, అంతకన్నమిక్కిలిగా, తమ పరిసరాల పరిశుభ్రత, పారిశుద్ధ్యం, తమ బాధ్యతగా ప్రతి పౌరుడూ గుర్తించిన నాడు యిటి సమస్యలు పరిష్కారమవడాని కెంతోకాలని పట్టదు. యిందుకు చాలా ప్రచారం అవసరం. రేడియో, సినిమాలు, స్వచ్ఛంద సంస్థలూ యీ ప్రచారం చేపట్టాలి.

ఆ తరువాత నేను విన్న కార్యక్రమం శని వారంనాటి నాటిక. మార్క్ ట్వెయిన్ కథననుసరించి వ్రాసిన నాటిక. ప్రత్యేకత ఏమీ కనిపించ లేదు. కథగా చాలా రక్తిగట్టిన ప్రతిసంఘటనా, నాటిక రక్తిగట్టు నవసరం లేదు అన్న దానికి యీ కార్యక్రమమే ఒక నిదర్శనం. రచన ఒక ప్రాంతీయ జానపద భాషలో సాగించారు రచయిత. దీని అసలు నాకు బోధపడలేదు సరిగదా దానివల్ల కొంత ముప్పు కూడా వచ్చింది. పాత్రధారులకు ఆ ప్రాంతీయ వణితి పూర్తిగా పట్టుబడలేదు. అందువల ఆభాసమయింది. కొంత తెలుగు రెర్లీంయాస కొంత తెలంగాణా యాస, కొంత స్వంత యాస అన్నీ కలిసి కలగూర గంప అయి పూరుకుంది. యిది ఒక వ్యర్థ ప్రయత్నం, అసలే ఫలితశూన్య పరిశ్రమ. యిది రేడియో కళాకారులు, రేడియోనాటికా కార్యక్రమ నిర్వాహకులూ గ్రహించాలి. ఒక ప్రాంతీయ యాసను తప్పులేకుండా నిర్వహించ గలుగుతే తప్ప ప్రయత్నించకుండా ఉండడమే మేలు యిదివరకొకటిరెండుసార్లు నేను యీ విషయాన్ని ముచ్చటించాను. చాలా సాధారణమయిన నాటిక.

"కౌండిన్య"



కాల్గేట్ టూత్ పౌడర్తో
మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి.
చెడుశ్వాసను కూడా అరికట్టండి

కర్కశంగా, గరుకుగాఉండే పళ్ళపొడులు మీ చిగుళ్ళకు హాని కలిగించ వచ్చు. పళ్ళ పైనుండే ఎనామిల్ను అరగదీస్తాయి కూడా. కాల్గేట్ టూత్ పౌడర్ ఎంతో మెత్తగా ఉంటుంది. అది అతి మృదువుగా మీ చిగుళ్ళను తోముతుంది. అంతేగాకుండా, దానిలోని మెరుగునిచ్చే పదార్థం మీ పళ్ళ మీద పాచిపొరలను తొలగిస్తుంది. వాటిని ఎంతో తెల్లగానూ, మెరిసేటట్లుగానూ చేస్తుంది. కాల్గేట్ కొన పుష్కలమైన నురుగునిచ్చే ధర్మ పళ్ళ సందులలోనికి చొచ్చుకొనిపోయి చెడువాసనను, దంతక్షయ కారణమైన సూక్ష్మక్రిములను తొలగిస్తుంది. అందువల్లనే కాల్గేట్ టూత్ పౌడర్ మీ పళ్ళకు, చిగుళ్ళకు అదనమైన రక్షణ నివ్వడమే గాక చెడుశ్వాసను కూడా అరికడుతుంది. దాని వల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు!



మీ కుటుంబంకోరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ నేడే కొనండి! ఒక డబ్బా నెలల తరబడివస్తుంది.



...సరిపూర్ణ దంతరక్షణకోసం శాస్త్రీయముగా రూపొందింపబడిన కాల్గేట్ టూత్ బ్రష్ వాడండి.

TP G 21 TL

గ్రహస్థితి

రవి : వృషభంలో, శని, కేతువులు — మిథునంలో, రాహువు — ధనుస్సులో, శుక్ర, బుధ — మకరంలో, గురు, రవి, బుధులు — కుంభంలో, చంద్రుడు — మిథున, కర్కాటక, సింహరాసులలో.

ఈవారము వేరుశనగ వస్తునూనె ధరలు హెచ్చుగా వుంటవి.

తారాబలం - చంద్రబలం

[మార్చి 3 వ తేదీ మొదలు, మార్చి 9 వ తేదీ వరకు]

మేషం

(అశ్వని, భరణి కృత్తిక1 పా.)

ఈవారము గురుడు రవి బుధ శని కేతువులు అనుకూలురు. ఈవారం మీ పరిస్థితి కొంత బాగా మారుతుంది. తలచిన పనులు సునాయాసంగా నెరవేర్చగలుగుతారు. సంఘంలో సాటి వారి నుంచి గౌరవ మర్యాదలు బాగా వుంటవి. ఉద్యోగ వ్యాపారాదుల యందు ఆదాయాలు వృద్ధి చెంది ప్రోత్సాహకరంగానే వుంటూ వుంటవి. ప్రయాణాలు లాభదాయకమవుతవి. నూతన కార్యక్రమాలు చేపట్ట వచ్చు. ఉద్యోగులకు ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లు గాని వుండవచ్చు. అధికారవర్గ అనుకూలతలు బాగా వుంటవి. శుభకార్యాలు జరిపి వచ్చే కాలం. క్షేత్ర సందర్శన జరుగుతుంది. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృషభం

(కృత్తిక2, 3, 4పా రోహిణి,మృగశిర, 2పా)

ఈవారము రవి బుధ శుక్రులు అనుకూలురు. ఈవారము మీ పరిస్థితులన్నీ కొంత వరకు సుఖంగానే వుంటాయి. ఆర్థిక ఆరోగ్య విషయాలు కూడా బాగుంటాయి. అందు చేత మీ సోదరులు మీకు సహకరిస్తారు. కార్య సాధన కొరకు ప్రయాణాలు చేయవలసివుంటుంది. వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో ఆదాయాలు పెరిగినా ఖర్చు కూడా బాగా పెరుగుతుంది. రాజకీయ రంగాలలో అతి కష్టంమీద మంచి కీర్తి సంపాదించగలరు. క్షేత్ర సందర్శన చేస్తారు. సంఘంలో గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

మిథునం

(మృగశిర3,4పా ఆర్ద్ర పునర్వసు 1,2,3పా)

ఈవారము గురు శుక్రులు మాత్రం అనుకూలురు. ఈవారము ఆర్థిక, వ్యవహారిక సంబంధమైన తొందరలను సర్దుబాటు చేసుకోవటంలో శ్రమపడగా తోచవచ్చు. కాని మనసులో సైన సహాయం ధనసహాయం కూడా అందడి కార్యరంగంలో కొంతవరకు అనుకూలం లభిస్తుంది. ప్రయాణాలు అతి కష్టంమీద ఫలప్రద మవుతవి. అన్ని అప్పులకు సంబంధించిన స్థిరచరాస్తుల వ్యవహారాలు ఒకదారికి వచ్చే సూచనలున్నాయి. చేసే పనులలో విదానం తప్పక కనిపిస్తుంది. సంఘంలో గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. ఉద్యోగ వ్యాపారాల్లో ఆదాయాలు బాగా వున్నా ఖర్చు తట్టుకోవటం కష్టమవుతుంది. పెరుగుతుంది.

కర్కాటకం

(పునర్వసు 4 పా పుష్యమి ఆశ్లేష)

ఈ వారం బుధ, కుజ, రాహువులు అనుకూలురు. ఈవారము స్వంత పనుల కన్నా ఇతరుల పనులు అధికమవుతవి. తరచు ప్రయాణాలు ఖర్చులు విశేషంగా వుంటవి. మధ్య మధ్య కుటుంబంలో అనారోగ్యాలవలన ఆదా ఖర్చు విపరీతంగా పెరుగుతుంది. ఆదాయాలు సామాన్యంగానేవుంటూ వుంటవి. శత్రువుల్ని ఒకకంట కనిపెడుతూ వ్యవహరించాల్సి వుంటుంది. ఉద్యోగులు క్రమ శిక్షణతో వుండాలి. అధికారవర్గంతో పేచీ లకు దిగకుండా జాగ్రత్తగా వ్యవహరించు కుంటూ పోవాలి. సంఘంలో కూడా గౌరవ మర్యాదలకు భిన్నం లాకుండా నడవాలి. పరులకు ఎట్టిహామీలు ఉండవద్దు. ప్రమాదాలొస్తవి. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ సామాన్యం.

సింహం

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈవారము గురు శని కేతువులు అనుకూలురు. ఈవారము ఇంతకుముందుకన్న మీ పరిస్థితులు కొంతవరకు స్థిమితపడి బాగుంటవి. అనుకున్న పనులు చెప్పుది చెప్పుదిగా పూర్తి అవుతూ వుంటాయి. కాని శ్రమ తప్పదు. రాజకీయ వ్యవహారరంగాలల్లో కొంత ప్రయోజనం సాధించగలుగుతారు. గొప్పవారితో ప్రయోజనాలు పరిచయాలు కోరిన సహాయాలు లభించుతాయి. అనుకూల విధంగా ఆదాయాలు కలిసివచ్చి అవసరములు పూర్తిగా గడుపుతవి. వ్యాపార ఉద్యోగాదులలో పుండుదారికి క్రమకు తగ్గ ప్రోత్సాహ ప్రయోజనాలు సమకూర్చుతవి. సంఘంలో సాటి మంచి గౌరవాలు క్రమేపి పెరుగుతవి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కన్య

(ఉత్తర 2, 3 4పా. హస్త, చిత్త 1, 2పా)

ఈ వారం రవి బుధ శుక్రశనులు అనుకూలురు. ఈవారము మీ వ్యవహార ఆర్థిక సంబంధమైన తొందరలను సర్దుబాటు చేసుకోవటంలో శ్రమ తోచవచ్చు. కాని పనులకు ఏదోవిధంగా ధన సహాయం కనపడి మీ కార్యక్రమాలు పూర్తి చేసుకోన గలుగుతారు. ప్రయాణాలు ఫలప్రద మవుతవి. సంఘంలో గౌరవ మర్యాదలు బాగా వుంటవి. వ్యాపార ఉద్యోగులకు ఆదాయాలు బాగానే వుంటవి. కుటుంబ ఆరోగ్యాలు జాగ్రత్తగా కాపాడుకుంటూ పోవాలి. శుభ కార్య ప్రస్తావన లుంటవి. స్పెక్యులేషన్ సామాన్యం.

తుల

(చిత్త 3, 4 పా స్వాతి విశాఖ 1, 2, 3 పా)

ఈవారము గురు శుక్ర రాహువులు అనుకూలురు. ఈవారము క్రమంగా అన్ని విషయాల్లోనూ అనుకూలమైన పరిణామం గోచరిస్తుంది. సంకల్పించిన పనులన్నీ ఎక్కువ శ్రమలేకనే సంతృప్తికరంగా సాగిపోతూవుంటవి. కళా సాహిత్య రాజకీయ రంగాల్లో మీ శక్తి సామర్థ్యాలు రాణించగలవు. పేరు ప్రతిష్ఠలు గౌరవాలు పొందగలుగుతారు. వ్యాపార ఉద్యోగాల్లో వుండు వారికి ఆదాయాలు బాగానే వుంటవి. బంధు మిత్రులవల్ల సహాయాలు కూడా పొందగలరు. సంఘంలో సాటి మంచి గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. కోర్టు వ్యవహారాలు అనుకూల పరిష్కారానికి వస్తాయి. లాభ ప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్ లభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4 పా అనూరాధ జ్యేష్ఠ)

ఈవారము బుధ శుక్రులు మాత్రం అనుకూలురు. ఈవారము ఏదో ఆలోచనలు ఆశయాలు వున్నా అందు ఒక్కటీకూడా కార్యరూపంలో కొనసాగటం చాల కష్టం. స్వల్ప అనారోగ్యాలున్నా ఋణబాధలున్నా వుంటవి. సామాన్యమైన బలహీనత కారణంగా ప్రతి పనీ భారంగా తోస్తుంది. ధనాదాయ మార్గాలల్లో కలసిరాగల అవకాశాలు కనిపిస్తాయి గాని సమయానికి వినియోగించుకోలేకపోతారు. వ్యాపార ఉద్యోగాదులయందు మెళకువ చాలా అవసరం. తగాదావ్యవహారాలలో తలదూర్చకండి. వ్యవహారరంగాల్లో రాజీ మార్గం చాలా మంచిది. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ సామాన్యం.

ధనుస్సు

(మూల పూర్వాషాడ ఉత్తరాషాడ 1 పా)

ఈవారము రవి శుక్ర కుజులు అనుకూలురు. ఈవారము మీ శక్తి సామర్థ్యాలు చేస్తున్న ప్రయత్నాలు ఎందుకు కొరగాకుండా పోయి వుంటవి. నిరుత్సాహం కల్పించుకోవద్దు. పరాజ్వలకు తగినట్లు మీ విధానాలను కూడా మలుపుకొనుచు ధైర్యంగా ముందుకు సాగిపోతూ వుండాలి. పరుల నూటి పోటి మాటలకు లెక్కపెట్టకండి. వృత్తి వ్యాపార ఉద్యోగాదులలో శ్రమకుతగ్గ ప్రయోజనం పొందగలరు. ఆరోగ్యం జాగ్రత్తగా చూసుకోవాలి. సంఘంలో గౌరవ భంగమయ్యే పనులకు దూరంగా వుంటూ వుండండి. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

మకరం

(ఉత్తరాషాడ2 3 4పా శ్రవణంధనిష్ఠ 1 2పా)

ఈవారము గురు శుక్ర బుధ శని కేతువులు అనుకూలురు. ఈవారము మీ పరిస్థితిలో కొంత అనుకూలమైన పరిణామం కనిపిస్తుంది. నమ్మకంగా కార్యరంగంలోకి దిగి మీ పనులు మీ ప్రయత్నాలను కొనసాగించండి. మీరు పడే శ్రమకు ఖర్చుకు తగ్గ ప్రయోజనం పొందగలరు. నూతన వృత్తులను చేపట్టేకాలం. ముందు ముందు బాగా కలిసివస్తుంది. వ్యాపార ఉద్యోగులకు ఆదాయాలుగతకాలంకంటే మెరుగ్గావుంటూ సంఘంలో సాటి మంచి విలువలుకూడా బాగా పెరుగుతుంది. శుభకార్య ప్రస్తావనలుంటవి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ 3 4పా శతభిషంపూ. భా. 1 2 3పా)

ఈవారము శుక్ర రాహువులు మాత్రం అనుకూలురు. ఈవారము ఎక్కువగా ఎదురు చూడని ఆటంకాలతో తలచిన పనులు సవ్యంగా కొనసాగడం చాలా కష్టం. కుటుంబ ఖర్చుమాత్రం తెలియకుండా పెరుగుతుంది. ఆరోగ్యాలు కూడా అంతగా తృప్తినివ్వవు. వ్యాపార ఉద్యోగుల ఆదాయాలు అంతంత మాత్రంగానే వుంటూ వుంటవి. ఉద్యోగులు అధికారవర్గంతో జాగ్రత్తగా వుంటూవుండాలి. వినుగుదల ప్రయాణాలున్నా ఎక్కువగా లాభించవు. సాహసంతో కాలక్షేపం చేయాలి. తగాదావ్యవహారాలకు గావివ్యవర్తి తీర్పులకు గాని దూరంగా వుంటూ వుండండి. స్పెక్యులేషన్ లాభించదు.

మీనం

(పూర్వాభాద్ర 4 పా. ఉత్తరాభాద్ర రేవతి)

ఈవారము శుక్ర కుజులు మాత్రం అనుకూలురు. ఈవారము మీ పరిస్థితులు మిగుల అస్పష్టంగా వుంటూ వుంటవి. సాహసించి ఏ సందర్భంలోనూ ముందుకు పోలేక పోతారు. వృత్తి వ్యాపార కార్యక్రమాలు పెరుగుతుంది. ప్రస్తుతం అభివృద్ధి చేయు యోచనలు అంతగా కలిసిరావు. సంబంధము లేని వ్యవహారాలకు తగాదాలకు సాధ్యమైనంత వరకు దూరంగా వుంటూ వుండండి. హితవుకు చెప్పిన మాటలు కూడా విరుద్ధంగా తోచి విరోధాలకు దారితీస్తవి. ఉద్యోగులకు స్థానచలనాదులుండొచ్చు. సంఘంలో గౌరవ భంగం రాకుండా వ్యవహరించాలి. ఉద్యోగులు అధికారవర్గంతో జాగ్రత్తగా వుంటూ వుండాలి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

—శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి

భర్తల దౌష్ట్యానికి గురైన బ్రిటిష్ గృహిణుల సమస్యలు

భర్తలవల్ల బాధలు పొందుతున్న గృహిణుల సమస్యలను వెంటనే విచారించగలవని బ్రిటిష్ప్రధానమంత్రి ఎడ్వర్డ్ హీత్ వాగ్దానం చేశారు. ఈ గృహిణుల కష్టాలను గురించి ఒక లేబర్ పార్లమెంట్ సభ్యుడు ఫిర్యాదు చేశాడు. మహిళా శాఖల సహకారంతో ఈ విధంగా కష్టాలపాలౌతున్న మహిళల కోసం గృహ నిర్మాణం చేసే పథకం కూడా ఒకటి ఆలోచనలో ఉంది. ఒక గృహిణి గర్భవతిగా ఉండి కూడా విపరీతంగా దెబ్బలు, అన్నులు తిన్నందువల్ల ఆమెకు పుట్టిన బిడ్డ మానసికంగా వికలస్థితిలో ఉండి గుడ్డితనంతో జన్మించటం జరిగింది. ఇటువంటి బాధలకు గురి చేయబడుతున్న మహిళల సమస్యలపొంఘ కసేవకులు కేవలం గృహ సమస్యగానే తీసుకుని తీవ్ర విషయంగా భావించటం లేదు. పోలీసులు కూడా నేరస్తులను గట్టిగా పట్టుకోవటం జరగటంలేదు.

'వివాహానికి నిబంధనలు' రూపొందించే శాసనం

జాతీయ మహిళా సంఘం, మహిళా పట్టభద్రుల సంఘం వారు వివాహానికి కనీస నిబంధనలను రూపొందించే ప్రభుత్వ బిల్లు తయారు కావాలని కోరారు. గత 23 సంవత్సరాలుగా ఇండోనీషియాలో యిటువంటి బిల్లును గురించిచర్చించటం జరుగుతున్నారాజకీయ కారణాలవల్ల దీన్ని ప్రవేశ పెట్టడం జరగలేదని యీ మహిళలు వెల్లడించారు. బాల్యవివాహాలు, బహుభార్యాత్వం,ఏకపక్షంగా విడాకులు తీసుకోవటం యింకా జరుగుతున్నాయని చెప్పారు. ఈ శాసనం రూపొందితేగాని వివాహం, విడాకులు, సమాధాన పడటం మొదలైన విషయాలు చూసే రిజిస్ట్రారులు న్యాయంగావ్యవహరించటం అవసరమని వారు కోరారు.

5 మొదటి బహుమతులు
విమానంలో మీరు కాశ్మీర్వెళ్ళి 5 రోజులు ఉండి తిరిగిరావచ్చు.

10 రెండవ బహుమతులు
విమానంలో బెంగుళూరు. వెళ్ళి అచటి నుంచి మైసూరు తదితర ప్రాంతాలలో 3 రోజులు గడిపి రావచ్చు.

35 మూడవ బహుమతులు
మద్రాసు తదితర సుందర ప్రదేశాలు స్పెషల్ డీలక్స్ బస్లో 3 రోజులపాటు యాత్రలు చేసి రావచ్చు.

ఉచిత ప్రయాణ, తదితర వసతులు అంప్రో ఫుడ్ప్రాడక్ట్స్ వారే సమకూర్చుతారు.

సులభమైన సదవకాశం
ప్రతి అంప్రో గ్లూకోజ్ బిస్కట్స్ "ఫామిలీ పాక్" తో కూడ ఒక బహుమతి "కూపను" ఇవ్వబడును. ఆ కూపనులో మీ పేరు, చిరునామా వ్రాసి అంప్రో గ్లూకోజ్ బిస్కట్స్ మీ కుటుంబానికి ఎందుకు మేలైనవని మీరు అభిప్రాయపడుతున్నారో ఇంగ్లీషులో 6 వాక్యాలలో వ్రాసి ఆ బహుమతి కూపను అంప్రో ఫుడ్ప్రాడక్ట్స్, మార్కెటింగ్ విభాగము, నరూర్నగర్, హైదరాబాదు - 500 035 (ఆంధ్రప్ర.) కు మార్చి 15, 1974 వ తేదీలోగా పంపండి.

ఫలితాలు, బహుమతులు పొందిన వారికి నేరుగా రిజిస్టర్ పోస్టుద్వారా తెలియపరచబడుతుంది, ఏప్రియల్ 2, 1974 వ తేది దినపత్రికలలో కూడ ప్రచురింపబడుతాయి.

ఒకేసారి రెండు లాభాలు

రుచికరమైన, ఆరోగ్యకరమైన
ampro®
GLUCOSE
BISCUITS

"ఫామిలీ పాక్" ను కొనండి. వేసవి శెలవులలో ఉచిత ప్రయాణావకాశాన్ని పొందండి

నిబంధనలు
1. ఈ పోటీలో భారతదేశములోని ప్రతి పౌరుడు పాల్గొనవచ్చును. అంప్రో ఫుడ్ ప్రాడక్ట్స్లో పనిచేయువారు గాని, వారి "అడ్వర్టైజింగ్ ఏజన్సీ" లో పనిచేసే వారుగాని పాల్గొనరాదు.
2. అంప్రో గ్లూకోజ్ బిస్కట్స్ "ఫామిలీ పాక్" తో ఇవ్వబడిన బహుమతి కూపనుకే పోటీకి అంగీకరింపబడును.
3. పోటీకి పంపిన అన్ని "కూపను" లు అంప్రో ఫుడ్ప్రాడక్ట్స్ వారి స్వంతమగును.
4. ప్రవేశ పత్రములు అలస్యముగా చేరినా ఏ యితర కారణములవల్ల చేరకపోయినా, పరిశీలించుటకు వీలుకానివైనా, పోటీ నిర్వాహకులు బాధ్యులుకారు.
5. నిర్వాహకాధికారుల ఆమోదము పొందు వ్యాఖ్యలుగల "ఎంట్రీ"కే పోటీ పరిమితము.
6. నిర్ణయాధికారులదే తుది నిర్ణయము. ఈ నిర్ణయముపై ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరములు జరుపబడవు.
7. ఈ పోటీ అంప్రో ఫుడ్ప్రాడక్ట్స్ వారి ఫ్యాక్టరీ ఆవరణలో 30-3-74 శనివారము నిర్వహింపబడును.
8. నిర్వాహకులచే ఆర్పిత బహుమతి కూపను మీద వ్యాఖ్యలు (Comments) అనుకోని కారణములతో నింపి, మిగతా వివరములన్నీ పూర్తిగానున్న ప్రవేశపత్రములు మాత్రమే పోటీకి అంగీకరింపబడును.

FOSH-AGB-2 TEL

రూపవాణి

పండెలు తీసిన మొనగాడు'లో నాగభూషణం, పద్మనాభం, రాజసులోచన

పండెలుతీసిన మొనగాడు

మార్చి 8 విడుదల

సి. బి. ఐ. ఏజంటు రాజేష్ (కాంతారావు) ఏదో అన్వేషణ కార్యభారంపై విదేశాలకు వెడుతున్నాడు. ఫిలిం నిర్మాత శైవాదినం (నాగభూషణం) లొకేషన్ షూటింగ్ కోసం విదేశాలకు బయలుదేరాడు. రీసెర్చికోసం డాక్టరు కుమార్ (డాక్టర్ ప్రభాకరరెడ్డి) విదేశాలకు బయలుదేరాడు.

నూతన దంపతులు జానీ లూసీ (చంద్రమోహన్, హలం) హనీమూన్‌పై విదేశాలకు బయలుదేరారు. ఫిలిం డైరెక్టర్ (పద్మనాభం) ఫిలిం ఫెస్టివల్‌లో పాల్గొనడానికి ప్రయాణమైనాడు భూపాలరావు — పురావస్తు శాఖాధికారి (త్యాగరాజు) పరిశోధనకై పారిస్ వెడుతున్నాడు. కవి (రావి కొండలరావు) సన్మానానికి పారిస్ బయలుదేరాడు. లేడీ జేమ్స్‌బాండ్ (జ్యోతిలక్ష్మి)! ఎక్కడికి వెడుతుందోగాని — ఎవరోగాని ఆ విమానంలో వుంది. విదేశాల్లో నాట్య ప్రదర్శనలకు ఒక నర్తకి (రాజసులోచన) కూడా బయలుదేరింది. వీరంతాగాక గంగారాం (సత్యనారాయణ) హీరోల్లో హీరోగా విలన్లలో విలన్‌గా ఒక ముఖ్యపాత్రలో కనిపిస్తాడు.

వీరం ప్రయాణిస్తున్న విమానంలో హఠాత్తుగా ఓ సంఘటన జరుగుతుంది. అందరూ ఒక హోటల్‌లోకి చేరుతారు. అబోట్ కొండలతో దాతికి ఢీకొని ముక్కలైంది. ప్రాణాలతో ఒడ్డుకు చేరుకుంటారు. ఆ భయంకర ప్రదేశం నుంచి ఎలా బయటపడ్డారు? ఎవరు విలని లక్ష్మీనాథ్‌లు? హాలీవుడ్ చిత్రాలతో దీటుగా శ్రీ కాంతారావు సంజీవని ఫిలింస్ బ్యానర్ క్రింద ఈస్ట్మన్ కలర్‌లో నిర్మించిన ఈ చిత్రానికి సెన్సార్వారు (ఏ) సర్టిఫికెట్ ఇచ్చారు.

కథ, దర్శకత్వం చక్రవర్తి, రచన సీతారాం. ఛాయ కన్నప్ప సంగీతం సత్యం.

ఆంధ్రలో శ్రీ బాలాజీ (గుంటూరు కృష్ణా, నెల్లూరు) తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలలో కిరణ్, నైజాంలో అశోక్ ఫిలింస్, సీడెడ్ ని రేఖ్ ఫిలిం ఎక్స్ఛేంజిల ద్వారా ఈచిత్రం విడుదల వుతుంది.

భూమికోసం

భూసమస్య ప్రధానంగా 'అనుపమ' బ్యానర్‌పై దర్శకుడు తిలక్ రూపొందిస్తున్న రంగుల చిత్రం ఇది. కొన్ని సెంతంగా ఆంధ్రప్రాంతంలో పలుచోట్ల అవుట్‌డోర్ సన్నివేశాలను చిత్రీకరించారు. చిత్రంలో చాలాభాగం అవుట్‌డోర్ కావడం, సహజత్వం కోసం ఆయా ప్రాంతాల ప్రజలు పాల్గొనడం విశేషం.

ప్రధాన పాత్రలను జగ్గయ్య, జయం, నూతన నటి ప్రభ, ప్రభాకరరెడ్డి, గుమ్మడి మున్నగువారు పోషిస్తున్నారు. వీరుకాక పెద్ద సంఖ్యలో జూనియర్ ఆర్టిస్టులు పాల్గొంటున్నారు. రచన మంకర, సంగీతం పెండ్యాల.

ఇప్పటికి దాదాపు 15 రీళ్లదాకా చిత్రం పూర్తి అయింది. ఒక ఇండోర్ సెట్ షూటింగ్ మిగిలి ఉంది.

సామర్లకోట, జంగారెడ్డిగూడెం ప్రాంతాలలో ఇటీవల షూటింగ్ ముగించుకుని వచ్చిన దర్శకుడు తిలక్, నటుడు జగ్గయ్య, రచయిత మంకర విజయవాడలో పత్రికా విలేఖరులకు చిత్రం విశేషాలను గురించి తెలియజేశారు.

ఒకవిధంగా చెప్పాలంటే ఈ చిత్రంలో హీరో భూమి. ఆర్టిఫిషియాలిటీ లేకుండా, వాస్తవికత ఉట్టిపడేలా ఈ ప్రయోజనాత్మక చిత్రాన్ని రూపొందించడానికి దర్శకుడు తిలక్ దీక్షతో కృషి చేస్తున్నాడు.

దోజానూస్

చాలా కాలానికి పాటిపేయ హేటి నటులుగా అభిమానులమైన కీర్తి గార్జించిన రాజ్‌కపూర్, రాజేంద్రకుమార్‌లు — ప్రేమ్ చోప్రా, శైలేంద్రసింగ్, భావనభట్ మున్నగు — వారితో ఉంపుల్ ఫిలింస్ నిర్మించిన ఈస్ట్మన్ కలర్ హిందీ చిత్రం దోజాసూస్.

ఈ చిత్రానికి కథకుడు కె. ఏ. నాకాజుడ్, సంగీతం లక్ష్మీకాంత్ ప్యారేలాల్. దర్శకుడు, నిర్మాత : నరేష్‌కుమార్.

విడుదల : ఆంధ్రలో రవాఫిలింస్‌ద్వారా.

పెద్దలు మారాలి

శుభలక్ష్మి ప్రొడక్షన్స్ వారి చిత్రం. కృష్ణ, జమున, గుమ్మడి, అంజలీదేవి, జగ్గయ్య, కృష్ణకుమారి, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, సంధ్యారాణి, గీతాంజలి, మాస్టర్ విశ్వేశ్వరరావు, మాస్టర్ ఆదినారాయణ మున్నగువారు నటిస్తున్నారు.

పి. చంద్రశేఖరరెడ్డి దర్శకుడు, సంగీతం బి. గోపాలం, మాటలు అప్పలాచార్య, పాటలు నారాయణరెడ్డి, ఆరుద్ర, నిర్మాతలు: డి. ఎల్. నారాయణ, నాథవరావు.

ఆంధ్రలో విశ్వశాంతి విడుదల.

విశాఖలో ఉత్తమ ఇల్లాలు బృందం

నాగేశ్వర ప్రొడక్షన్స్ బ్యానర్‌తో నిర్మిస్తున్న 'ఉత్తమ ఇల్లాలు' చిత్రం తాలూకు అవుట్‌డోర్ దృశ్యాలను ఇటీవల విశాఖపట్నంలో చిత్రీకరించారు.

చిత్రంలో హీరో కృష్ణ, నటుడు ధూళిపాళ ఈ షూటింగ్‌లో పాల్గొన్నారు. త్వరలో విడుదలకానున్న ఈ చిత్రానికి దర్శకుడు పి. సాంబశివరావు. ఛాయాగ్రహణం వి. ఎస్. ఆర్. కృష్ణారావు.

'ఉత్తమ ఇల్లాలు'లో కృష్ణకుమారి, చంద్రకళ

ప్రముఖ రంగస్థల, సినీనటుడు శ్రీ కె. రఘురామయ్యకు కాకినాడలో కనకాభిషేకం చేసినప్పటి చిత్రం

'మీనా'దర్శకురాలితో మహిళల గోష్ఠి

విజయకృష్ణ పిక్చర్స్ మీనా దర్శకురాలు, కథానాయకి శ్రీమతి విజయనిర్మల విజయవాడ వచ్చిన సందర్భంలో చిత్రం పంపిణీదారులు శ్రీ ఫిలిమ్స్ వారు ఆంధ్ర ఫిలించాంబర్ హాలులో మహిళల సదస్సు జరిపారు. ఈ సభలో 'మీనా' హీరో కృష్ణ కూడా పాల్గొన్నారు. సభకు భారత మహిళామండలి అధ్యక్షురాలు శ్రీమతి గోరీమణి అధ్యక్షత వహించారు. తొలుత శ్రీ కాట్రగడ్డ నరసయ్య స్వాగతం పలికారు.

శ్రీమతి కోకారత్నమ్మ, శ్రీ రెంటాల గోపాలకృష్ణ మాట్లాడుతూ, శ్రీమతి యద్దనపూడి సులోచనారాణి వ్రాసిన నవల 'మీనా'ను అత్యంత రమణీయంగా శ్రీమతి విజయనిర్మల తయారుచేశారని ఆమె దర్శక ప్రతిభను కొనియాడారు. శ్రీమతి విజయనిర్మల, శ్రీ కృష్ణ 25 సంవత్సరాలపాటు వెండితెరమీద కూడా దంపతులుగా ఉండాలనివారు కోరారు. కళాకారిణి అయినందువల్ల సౌందర్యము, రసానుభూతితో నిండిన ఉత్తమ చిత్రం నిర్మించగలరని శ్రీ రెంటాల అన్నారు. శ్రీమతి విజయనిర్మల దర్శకత్వం వహించబోయే రంగుల చిత్రం 'దేవదాసు' కూడా అత్యంత శోభాయమానంగా తయారవగలదని వారు ఆశించారు.

శ్రీమతి విజయనిర్మల మాట్లాడుతూ 'మీనా' విజయవంతం కావడంతో తనబాధ్యత హెచ్చినదని దేవదాసు చిత్రం కూడా చక్కగా తయారయేందుకు తాను శాయశక్తులా కృషి చేయగలనన్నారు. హీరో కృష్ణ మాట్లాడుతూ, క్లబ్ డాన్సులు, ఫైటింగ్స్, రేప్ సీనులు లేకుండా ఈచిత్రం విజయవంతం అవడం ఉత్తమ చిత్రాలపట్ల ఆంధ్రప్రేక్షకులకుగల ఆదరణను వెల్లడిస్తున్నారన్నారు.

తెలుగులో మళ్ళీ 'దేవదాసు'

విజయకృష్ణ మూవీస్ బ్యానర్ క్రింద నటుడు కృష్ణ తెలుగులో తిరిగి దేవదాసు చిత్రాన్ని నిర్మిస్తున్నారు. పార్వతి పాత్రను విజయనిర్మల, దేవదాసు పాత్రను కృష్ణ పోషిస్తారు. దర్శకత్వం విజయనిర్మల.

ముఖ్య పాత్రలకు ఇంతవరకూ గుమ్మడి, రావుగోపాలరావు బుక్ అయినారు. సంగీతం రమేష్ నాయుడు.

లోగడ సావిత్రి, అక్కినేని నాగేశ్వరరావులతో నిర్మించబడిన ఈ చిత్రం గొప్ప విజయాన్ని సాధించింది. తమిళంలో కూడా అదేవిధంగా ప్రజాదరణను పొందింది.

విజయ సురేష్ చిత్రంలో రాజేష్, హేమ

విజయ సురేష్‌వారి ఆదుహరి చిత్రంలో రాజేష్ ఖన్నా, హేమమాలిని నటిస్తున్నారు. రామానాయుడు సమర్పిస్తున్న ఈ చిత్రం త్వరలో సెట్స్‌మీదికి వెళ్ళనున్నది. కె. ఎస్. ప్రకాశరావు దర్శకుడు., విన్సెంట్ ఫొటోగ్రఫీ.

ఇది ఇలా ఉండగా నాగిరెడ్డి సమర్పిస్తున్న 'విజయ సురేష్ కంబైన్స్' — 'ప్రేమనగర్' హిందీ చిత్రం నహినీలో షూటింగ్ పూర్తి కావచ్చింది. మరి రెండు పాటలు చిత్రీకరిస్తే చిత్రం పూర్తి అవుతుంది.

ఏప్రిల్‌లో విడుదల కావచ్చు.

చందన

దర్శక, నిర్మాత గిరిబాబు సమర్పిస్తున్న చిత్రం. అరకులోయ ప్రాంతంలో ఇటీవల అవుట్‌డోర్‌దృశ్యాలు చిత్రీకరించారు.

సత్యనారాయణ, జయంతి, రాజబాబు, సాక్షిరంగారావు, రావుగోపాలరావు, త్యాగరాజు, కె.వి. చలం, రమాప్రభ, విజయభాను, ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. ఎన్. ఆర్. నంది మాటలు. నారాయణరెడ్డి పాటలు. రమేష్ నాయుడు సంగీతం. ఆంధ్రలో తారకరామా వారి విడుదల.

నందినీ ఫిలిమ్స్‌వారి పండంటి సంసారం

''కలవక కలవక కలిశాము
ప్రేమ కడలిలో తడిశాము''

అన్నపాట ఇటీవలభరణిగార్డెన్స్‌లోరికార్డు చేయబడిఅంతమైన సాగర తీరాన రమాప్రభ, రాజబాబులపైనాద చిత్రీకరించబడింది. సర్వజనరంజకంగా తయారవుతున్న యీచిత్రంలో పద్మశ్రీ భానుమతి, జమున, భారతి, సత్యనారాయణ, అల్లురామలింగయ్య ప్రభృతులు ఉన్నారు. దీనికిఅప్పలాచార్య మాటలు, ఆత్రేయ గీతాలు, కె. వి. మహదేవన్ సంగీతం, పి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వం నిర్వహిస్తున్నారు. కె. సుబ్బిరెడ్డి సమర్పిస్తున్నారు.

వినోదం పన్ను హెచ్చింపు సమస్య

ఇటీవల వినోదంపన్ను హెచ్చింపు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేసిన ప్రతిపాదనల వల్లదాదాపు ప్రతిచోటమొదటతరగతిపై కంటె ఆఖరు తరగతిపై రెండు, మూడు, నాలుగు రెట్లంపులపన్ను పడుతుందని, దీనివల్ల మధ్యతరగతి, సామాన్యప్రేక్షకులపై పన్నుభారం పెరిగి వారికి చౌకగా లభించే యీ ఏకైక వినోద సాధనం కూడా ఖరీదైపోతుందని, ఫిలింపరిశ్రమ కూడ తీవ్ర సంక్షోభానికిలోనుకాగలదని ఆంధ్రప్రదేశ్ ఫిలింఛాంబర్ ఆఫ్ కామర్స్ కార్యదర్శి శ్రీ తుమ్మల కుటుంబరావు ప్రకటిస్తున్నారు.

హిందుస్థాన్ కి కసమ్

రాజకుమార్, ప్రియరాజ్ వంశీ, విజయ్ ఆనంద్, అజయ్ సాహ్ని, గౌతమ్ సరిన్, స్వర్గీయ బలరాజ్ సాహ్ని, వీణ, పద్మఖన్నా మున్నగువారితో చేతన్ ఆనంద్ కథ, స్క్రీన్‌ప్లే, మాటలు తనే వ్రాసి డైరెక్టు చేసిన ఈస్ట్మన్ కలర్ హిందీ ప్రెస్టేజీస్ 'హిందుస్థాన్ కి కసమ్' శ్రీ వెంకటరమణా పిక్చర్స్ ద్వారా ఆంధ్రలో విడుదలవుతున్నది. ఈ చిత్రానికి మదన్‌మోహన్ సంగీత దర్శకుడు.



ఎల్లంగిరి కిరుణశ్రీ కళానికేతన్ ఆధ్వర్యాన తబలా విద్వాంసుడు మహమ్మద్ సలాంకు సన్మానం జరిగినప్పటి చిత్రం

చిత్ర సమీక్ష

'మంచివాడు'లో నాగేశ్వరరావు

మంచివాడు

ఒక యువకుడు ఎస్టేట్ యజమాని భార్య బిడ్డ పున్నారు. మరో యువకుడు సౌభాగ్యుడు ఒక పెదపిల్లను ప్రేమించి పెళ్ళాడాడు. ఆమెవల్ల బిడ్డ కూడా కలిగింది.

అయితే చివరవరకూ ఈ ఇద్దరూ ఒకే వ్యక్తి అన్న భ్రమలో ఇద్దరు హీరోయిన్లతో పాటు ప్రేక్షకులు కూడా ఉక్కిరి బిక్కిరి అవుతారు. కాని చివరకు హీరోలు ఇద్దరూ ఒకేరూపంలోగల వేర్వేరు వ్యక్తులని, విచిత్ర పరిస్థితుల్లో చిక్కుకుని ఒక క్రైంను వెలికి తీయడానికి అలా ప్రవర్తించారని, తెలిసినప్పుడు ప్రేక్షకులకు థ్రిల్.

పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు తన నటనా వైదుష్యంలో మరోసారి ప్రేక్షకులను అలరిస్తాడు. వాణిశ్రీ, కాంచన తమ పాత్రల పరిధుల మేరకు బాగా నటించారు. రాజబాబు రమాప్రభ, పద్మనాభం, బేబీ సుమతి, సత్యనారాయణ ప్రేక్షకులను ఆకరిస్తారు.

రంగుల్లో భారీ ఎత్తున గోవిందరాజన్ నిర్మించిన చిత్రం ఇది. సక్సెస్‌ఫుల్ డైరెక్టర్ వి. మధుసూదనరావు చిత్రాన్ని చక్కగా రూపొందించారు. ఫోటోగ్రఫీ చిత్రానికి ప్రాణం పోసింది. మహదేవన్ సంగీతం కర్ణపేయంగా ఉంది. పాటలు ఇంతకు మునుపే ప్రజలలో ప్రచారం పొందాయి. రెండు, మూడు పాటలు హిట్స్. ఆత్రేయ మాటలు అక్కడక్కడ 'ఓహో' అనిపిస్తాయి. క్రైం, సస్పెన్స్ ఫైటింగ్స్ —(అన్ని హంగులూ ఉన్న ఈచిత్రం, అన్ని తరగతుల ప్రేక్షకుల అభిమానాన్ని విశేషంగా సంపాదించుకుంటుంది. నవయుగవారు విడుదల చేశారు.

— రెంటాల

అచానక్

అచ్చాన్ కథను ముగ్గురు దర్శక, నిర్మాతలు—సిప్పీ, హృషీకేశ్ ముఖర్జీ, గుల్జార్‌లు కలిసి తెరకెక్కించారు

శత్రువీరులను చెండాడి, అనూహ్యమైన పరిస్థితులలో భార్యను, స్నేహితుణ్ణి హత్య చేసి ఉరికంబం ఎక్కవలసివచ్చిన ఒక సోల్జర్, డ్యూటీ, చట్టం, మానవధర్మం—వీటిమధ్య నలిగి పోతూ ఆవేదన చెందిన డాక్టర్ ఈ చిత్రములో ప్రధాన పాత్రలు

కథ, అంతకన్నా ట్రీట్‌మెంటు విశిష్టంగా ఉన్నాయి. వినోద్‌ఖన్నా, ఓంశివపురి, లిల్లీ చక్రవర్తి, ఫరీదాజలాల్, ఇఫ్తెకర్ బాగా నటించారు

పూర్ణాపిక్చర్సువారు విడుదల చేశారు.

• • •

ఫ్రాంక్ ఆవలోన్, అనెట్టా ఫునిసెల్లో, ఫాబియన్, చిల్‌విల్ మున్నగు నటీనటులతో ఎలియం యషర్ దర్శకత్వాన అమెరికన్ ఇంటర్నేషనల్ పిక్చర్ వాకావిజన్—కలర్‌లోని నిర్మించిన ఇంగ్లీష్‌చిత్రం యుద్దరు మోటార్ రేస్ నిపుణుల ప్రణయ గాథను వివరిస్తుంది. జయలక్ష్మి ఫిలింస్‌ద్వారా ఆంధ్రలో విడుదల.

'అచానక్'లో వినోద్‌ఖన్నా, ఫర్యాల

'నిర్దోష్'లో యోగితాబాలి, వినోద్ మెహ్రా

నిర్దోష్

తన శీలాన్ని దోచుకున్న దుర్మార్గుని హత్య చేసి, హంతకురాలిగా న్యాయస్థానం ముందు నిలబడిన ఒక యువతి కథ ఇది.

నాయికపాత్రలో యోగితాబాలి, నాయకుడుగా వినోద్‌మెహ్రా, సుజిత్‌కుమార్ నటించారు. చిత్రంలో ఇంకా జానీవాకర్, మెహమూద్, సద్నా ఖన్నా, ఇఫ్తెకర్, మోహన్‌ఛోటీ మున్నగు వారున్నారు.

ప్రేమ, సస్పెన్స్, థ్రిల్, సెక్స్ సన్నివేశాలు గల రంగుల చిత్రం. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీతం. పెద్దలకు మాత్రమే పరిమితం. శ్రీ వెంకటరమణా పిక్చర్స్ వారు విడుదల చేశారు.

భరణి కంబైన్స్ అమ్మాయి పెళ్ళి

పద్మశ్రీ ఎన్. టి. రామారావు, పద్మశ్రీ భానుమతి, లత, రమేష్, శేఖర్, పద్మనాభం మాడా వెంకటేశ్వరరావు, ధూళిపాళ, చంద్రమోహన్ మున్నగువారు ప్రధాన తారాగణం.

స్వంత బ్యానర్‌పై భానుమతి నిర్మిస్తున్న చిత్రం. మాటలు డి. వి. నరసరాజు, దేవులపల్లి, నారాయణరెడ్డి, దాశరథి, ఆత్రేయ, పాటలు దర్శకత్వం భానుమతి. త్వరలో పూర్ణాద్వారా విడుదలకానున్న చిత్రం.

గాలిపటాలు

అనిల్ ఆర్ట్స్ బ్యానర్‌తో దర్శక, నిర్మాత తాతినేని ప్రకాశరావు సమర్పిస్తున్నచిత్రంఇది.

కృష్ణ, ఎస్. వి. రంగారావు, గుమ్మడి, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, అల్లురామలింగయ్య, ముక్కామల, రాజశ్రీ, విజయనిర్మల, శ్రీవిద్య, శీలాజు, సావిత్రి ప్రధాన తారాగణం. రమాప్రభ, జగ్గయ్య గెస్ట్ ఆర్టిస్ట్సు. కెమెరా అశోక్‌కుమార్, మాటలు: భమిడిపాటి, సంగీతం: చలపతిరావు. ఆంధ్రలో తారకరామా వారు విడుదల చేస్తున్నారు.

పూజా పుష్పాలు

జయవాణీ ఆర్ట్స్ పేరులో బి. కృష్ణారావు నిర్మిస్తున్న చిత్రం. సమర్పణ బి. వీర్రాజు. దర్శకుడు: చక్రవర్తి.

జయంతి, సత్యనారాయణ, నాయికా నాయకులు. మోహన్‌కృష్ణ అను క్రొత్త నటుని పరిచయంచేస్తున్నారు. సీతారాం మాటలు, సత్యం సంగీతం, ప్రకాష్ ఛాయా గ్రహణం, నిర్వహిస్తున్నారు.

స్వీకారం

కుల వ్యవస్థ

పుటలు 102, వెల రు. 2— రచన శ్రీ తుమ్మల, ప్రచురణ లోహియా స్మారక ప్రచురణలు, కాళేశ్వరరావురోడ్, విజయవాడ—2.

తెలుగుజాతి మెల్కొనాలి

పుటలు 162, వెల రు. 2— రచన: వనారెడ్ల సుబ్బారావు, ప్రతులకు రామకృష్ణ ప్రచురణలు, చెరుకుపల్లివారి వీధి, గవర్నరుపేట, విజయవాడ—2.

జాగృతి

ప్రవనాదీప దీపావళి సంచిక పుటలు 136 వెల రు. 2— ప్రతులకు జాగృతి ప్రకాశన్ ట్రస్ట్, విజయవాడ—2.

విశాఖ పౌరు పత్రిక

స్వాతంత్ర్య దినోత్సవ సంచిక, వివరాలకు సెక్రటరీ, విశాఖపట్నం, పోర్టుట్రస్ట్, విశాఖపట్నం—1.

పనిమనిషి

పుటలు 84, వెల రు 2— రచన. మల్లవూడి సచ్చిదానందమూర్తి, ప్రతులకు సాహిత్య రంజని, 17—7—355, అజాకుత్‌పురా — బ్రాహ్మణవీధి, హైదరాబాద్—23.

ఎర్రగులాబి

పుటలు. 16, వెల. తెలియదు. విద్యార్థుల రచనల సంకలనం, ప్రచురణ: యువ సాహితి, సాహిత్య సాంస్కృతిక సంస్థ, న్యూటవున్ మహబూబ్‌నగర్.

కొత్త కెరటాలు

పుటలు: 56, వెల: రు. 2—, సంపాదకుడు: వోడపల్లి వెంకటప్పారావు,, ప్రచురణ: సారస్వత మేఖల, మహబూబాబాద్, వరంగల్ జిల్లా.

అక్షరాక్షతలు

పుటలు: 90, వెల: రు. 3—, రచయిత: సురగాలి తిమోతి జ్ఞానానందము, ప్రతులకు: జ్ఞానానందకవి, తెలుగుపండితులు, మెక్లారిన్ హైస్కూలు, కాకినాడ.

ఖైదులో కవితలు

పుటలు: 77, వెల: రు. 2—, మూలం: డాక్టర్ హోచిమిన్, తెలుగుసేత: ఎ. బి. కె. ప్రసాద్, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ, సమర్పణ: జనసాహితి, విజయవాడ.

రేపటి చైనా

పుటలు: 626, వెల: రు. 8—, ఆధారం: శ్రీమతి హాన్‌సుయిన్, ఆంధ్రీకరణ: ఎ. బి. కె. ప్రసాద్, సమర్పణ: జనసాహితి, పెద్దిభొట్లవారివీధి, విజయవాడ.

స్వీయ చరిత్ర

పుటలు: 332, వెల: రు. 6—, రచయిత: శ్రీ ఆచంట లక్ష్మీపతి, ప్రచురణ: ఆవడి ఆరోగ్యాశ్రమ పత్రిక, నెం. 14, 2వ మెయిన్‌రోడ్, సి. ఐ. టి. కాలనీ, మద్రాస్ రోడ్, మద్రాసు—4.

విజ్ఞానలహరి

పుటలు: 32, వెల: రు. 1—, రచన: ప్రచురణ: ఎస్. సుబ్రహ్మణ్య అయ్యర్, నరసింహ భవన్, హోసూరు రోడ్, భద్రావతి, కర్నాటక రాష్ట్రం

ఘనసందేశము

పుటలు: 61, వెల: రు. 2—, అనువాదకుడు: రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి, ప్రతులకు: రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి 13—28—6 మహారాణిపేట, విశాఖపట్నము.

రఘువంశ రత్నాలు

పుటలు: 85, వెల: రు. 2—50, రచయిత: రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి, ప్రచురణ: రచయితల సహకార సంఘము, గుంటూరు, ప్రతులకు: రాంభట్ల లక్ష్మీనారాయణశాస్త్రి, మహారాణిపేట, విశాఖపట్నం.

ప్రసన్న కుసుమాయుధము

పుటలు: 131+100, వెల: రు. 10 రచయిత: ఆచార్య యస్వీ జోగారావు, ప్రతులకు: డాక్టర్ ప్రసాదరాయకులపతి, కార్యదర్శి, రచయితల సహకార సంఘం, గుంటూరు.

శ్రీ వీరబ్రహ్మేంద్ర చరిత్రము

పుటలు: 239, వెల: రు. 10—, గ్రంథకర్త: పూసపాటి నాగేశ్వరరావు, ప్రతులకు: పూసపాటి నాగేశ్వరరావు, సీనియర్ తెలుగు పండిట్, సి. కె. హైస్కూలు, మంగళగిరి, గుంటూరు జిల్లా.

శృంగార శ్రీ విలాసము అను శ్రీ వ్యాస సంభవము

పుటలు: 120, వెల: తెలియదు, రచయిత: శ్రీమాన్ మాడభూషి గోపాలాచార్యులు, రిటైర్డ్ న్యాయవాది, 10—1—18/9, ఏ. సి. గార్డ్స్, శ్యామ్‌నగర్, హైదరాబాద్.4.

ఆవాహన

పుటలు: 84, వెల: రు. 4—, రచయిత: మాదిరాజు రంగారావు, ప్రతులకు: రసధుని పి.జి.సెంటర్, విద్యారణ్యపురం, వరంగల్—1.

ప్రేమించి పెళ్ళిచేసుకో

పుటలు: 51, వెల: రు. 1—50, రచన: మరళి, ప్రతులకు: ఎ. వి. రావు అండ్ కో నర్సాపురం, పశ్చిమ గోదావరి జిల్లా.

కథావాహిని:

పుటలు: 65, వెల: రు. 2—, (యువభారతి సాహితీ మిత్రుల దసరా సంకలనం) ప్రతులకు: యువభారతి, 5, కింగ్స్‌వే, సికిందరాబాదు— 3.

ఆంధ్ర మహాభారతము:

(కర్ణ, శల్య, సౌప్తిక, స్త్రీపర్వముల సంశోధితముద్రణము.

పుటలు: 681, వెల: రు. 15—, ప్రతులకు: తెలుగుశాఖ, ఉస్మానియా విశ్వవిద్యాలయము, హైదరాబాద్.

తాడేపల్లిగూడెం సమాచారం

(స్థానిక దిన పత్రిక)

పుటలు 2, వెల 5 పైసలు, సంపాదకుడు వై. యస్. యస్. మూర్తి, తాడేపల్లిగూడెం.

తమ సోమా జ్యోతిర్గమయ:

పుటలు 56, వెల రు. 1—50, రచన మరళి, ప్రతులకు రమాలక్ష్మి అండ్ కో, నర్సాపురం, ప. గో. జిల్లా.

కథా వాహిని 2:

పుటలు 65, వెల రు. 2—, (యువభారతి సాహితీ మిత్రుల దసరా కథాసంకలనం) ప్రచురణ యువభారతి, 5, కింగ్స్‌వే, సికిందరాబాద్—3.

ఉదయం: (కథలసంపుటి)

పుటలు 68, వెల రు. 2—, ప్రచురణ యువభారతి, 5, కింగ్స్‌వే, సికిందరాబాద్—3.

ది రికార్డు ఆఫ్ మిసెస్ ఇందిరాగాంధీ యాజ్ ప్రైమ్మినిష్టర్:

పుటలు 115, వెల రు. 2—50 (సంకలన గ్రంథం) ప్రతులకు ఛాయిస్ పబ్లికేషన్స్ ప్రయివేట్ లిమిటెడ్, బిల్డింగ్స్, చెట్‌పట్, మద్రాసు.

మందార మకరందాలు

పుటలు 72, వెల రు. 1—, వ్యాఖ్యాత: డా. సి. నారాయణరెడ్డి, ప్రతులకు యువభారతి, 5, కింగ్స్‌వే, సికిందరాబాదు— 3

కథావాహిని మొదటిభాగం

పుటలు 65, వెల రు. 2—, (యువభారతి సాహితీ మిత్రుల దసరాకథాసంకలనం) ప్రతులకు యువభారతి, 5, కింగ్స్‌వే సికిందరాబాదు.

కొత్త కెరటాలు

(కవితా సంకలనం)

పుటలు 56, వెల రు. 2—, ప్రచురణ సారస్వతమేఖల మహబూబాబాద్, వరంగల్లు జిల్లా.

భాగవత చంపూ ప్రబంధము

పుటలు 205, వెల రు. 4—, రచయిత గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి, ప్రాప్తిస్థానము కూచిభొట్ల వీరరాఘవశాస్త్రి, కల్యాణ్ ప్రెస్, తెనాలి.

భానునాటక చక్రము

పుటలు 504, వెల రు. 5—, గ్రంథకర్త గట్టి లక్ష్మీనరసింహశాస్త్రి, ప్రాప్తిస్థానం కూచిభొట్ల వీరరాఘవశాస్త్రి కల్యాణ్ ప్రెస్, తెనాలి.

శ్రీ కనకదుర్గాదేవి మహిమ

పుటలు 42, వెల రు. 1—50, గ్రంథకర్త: పోతుకూచి సుబ్రహ్మణ్యశాస్త్రి, ప్రకాశకులు: శివరామకృష్ణ పబ్లిషర్స్, గాంధీనగర్, విజయవాడ—3

ముక్తాయి సూత్రభాష్యము

పుటలు 295, వెల రు. 25— గ్రంథకర్త: ధర్మాల రామమూర్తి, ప్రతులకు: ధర్మాల రామమూర్తి, రాజమండ్రి—1.

గుడిసెలు కాలిపోతున్నై

పుటలు 140, వెల రు 7—50, రచయిత: బోయి భీమన్న, ప్రతులకు: సుశీలా నికేతన్, 85, హైదరాబాద్.

న్యాయ రక్షామణి

పుటలు 484, వెల రు. 25— శ్రీమద్ అప్పయ్య దీక్షితేంద్ర కృతము, ప్రచురణ: శ్రీమద్ అప్పయ్య దీక్షితేంద్ర గ్రంథావళి ప్రకాశన సమితి, నెం. 223/సి, సికింద్రాబాద్—26.

భారతదేశంలో పరిశ్రమలు

పుటలు 248, వెల రు. 7—, రచయిత: మండే పిచ్చయ్య, ప్రతులకు మండే పిచ్చయ్య, 6వ వార్డు, రేపల్లె, గుంటూరు జిల్లా.

మైక్రోఫైన్డ్ ఆస్ప్రో
త్వరగా కరుగుతుంది,
త్వరగా ఇముడుతుంది
కనుకనే మామూలు బిళ్ళల కన్నా
రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది.





మామూలు బిళ్ళల వలెగాక, ఆస్ప్రో అతి సూక్ష్మమైన అణువులు త్వరగా ఇముడుతాయి. నొప్పిని కలిగించే చోటుకు శీఘ్రగతిని చేరి సత్వర నివారణ కలిగిస్తాయి..

మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను: తలనొప్పి • ఒళ్ళు నొప్పి జలుబు • ఫ్లూ • కీళ్ళ నొప్పులు • గొంతు నొప్పి • పంటి నొప్పులకు వాడండి.

మోతాదు: పెదవారికి: రెండు బిళ్ళలు, అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహా ప్రకారం వేసుకోవాలి.

నొప్పిని అతి శీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది.

నికోలస్ (N) తయారు A.G.37 TEL

'వెంకటగిరి తాలూకాను క్షామప్రాంతంగా ప్రకటించాలి'

రవాణాశాఖ మంత్రికి విజ్ఞప్తి

వెంకటగిరి, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ రవాణాశాఖా మాత్యులు శ్రీ జవ్వాది చొక్కారావు, కోస్తా ఆంధ్రాభివృద్ధి సంఘాధ్యక్షులు శ్రీ రేబాల దశరథరామరెడ్డి, వెంకటగిరితాలూకా జయంపు గ్రామానికి ఇటీవల విచ్చేసిన సందర్భములో జయంపు గ్రామ సర్పంచ్, వెంకటగిరి రాజకుమార్ శ్రీ వి. జి. కె. యాచేంద్ర, శ్రీ మల్లు రమణారెడ్డి, తదితరులు ఘనంగా స్వాగత మిచ్చారు. — ఆ వూరిలో ఉన్నత పాఠశాలకు శ్రీ చొక్కారావు, పంచాయతీ భవనానికి శ్రీ రేబాల దశరథరామరెడ్డి శంకుస్థాపన చేశారు.

అప్పుడు జరిగిన బహిరంగసభకు నెల్లూరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ శ్రీ మేనకూరు గోపాలకృష్ణారెడ్డి అధ్యక్షత వహించారు. వెంకటగిరి శ్రీ రాజకుమార్ తన స్వాగతోపన్యాసములో వెంకటగిరి తాలూకాను క్షామప్రాంతంగా ప్రకటించాలని, గొల్లపల్లి నుండి జయంపు — ఆరిమానుపాడు — పెదవరియ మీదుగా ఆటు గూడూరు — ఇటు నాయుడుపేట, వెంకటగిరికి బస్సు రూటు కావాలని విజ్ఞప్తి చేశారు.

మంత్రి శ్రీ చొక్కారావు ఈ తాలూకాలకి వర్షాభావంవల్ల పైర్లు సరిగా పండలేదనే విషయము గూడూరు సబ్ కలెక్టరు, నెల్లూరు కలెక్టరు అప్పుడేరిపోర్టులు తయారు చేశారని, ప్రభుత్వము ఆ రిపోర్టులను పరిశీలించిన తర్వాత, రైతులకు కావలసిన సదుపాయాలను చేయించగలనని చెప్పారు.

శ్రీ రేబాల దశరథరామిరెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతానికి ఉదయగిరి, రాపూరు, ఆత్మకూరు వెనుకబడిన తాలూకాలుగా ప్రభుత్వము వారికి సిఫారసు చేయడమైనదనీ, వెంకటగిరి తాలూకాను గూడా అదే మాదిరి పరిగణించవలసినదిగా అభివృద్ధి సంఘం సిఫారసు చేయుగలదని అన్నారు.

ఈ సభలో శ్రీ వి. వి. వి. ఆర్. కె. యాచేంద్ర యం. యల్. సి. (శ్రీ వెంకటగిరి రాజా), గూడూరు మాజీ అసెంబ్లీ సభ్యులు శ్రీ వి. రామచంద్రారెడ్డి, శ్రీ కుమారస్వామిరెడ్డి, శ్రీ గోపాలకృష్ణారెడ్డి కూడా మాట్లాడారు. జయంపు గ్రామ రైతాంగం, పంచాయతీ వారు స్వాగత పత్రాలు సమర్పించారు.

వెంకటగిరి పంచాయతీ సమితి ఆఫీసు ఆవరణలో మంత్రిగారు రాగానే సమితి అధ్యక్షులు శ్రీ పెట్లూరు రామిరెడ్డి — ప్రభృతులు స్వాగతం చెప్పారు. స్వాగత పత్రాలు సమితి అధ్యక్షులు, సభ్యులు తరఫున సమర్పించారు.

శ్రీ చొక్కారావుగారు మాట్లాడుతూ, రాష్ట్ర ఆదాయము పెరగనిదే — అభివృద్ధి చేయుట కొంత ఇబ్బందిగానే ఉంటుందనీ, అందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం, పన్నులు విధించవలసి ఉంటుందని అన్నారు.

వక్తృత్వ పోటీలు

వినాసా చిత్రము గురించి 8—3—74 వ తేదీ సాయంత్రం 5 గం లకు విజయవాడ, గవర్నరుపేట లోని భారత మహిళా మండలి యందు, వినావా చిత్ర కళావాహిని, దర్శకురాలు శ్రీమతి విజయ నిర్మల సమక్షమున వక్తృత్వ పోటీలు జరుపబడును ఈ పోటీలో పాల్గొనుటకు యువతులు మాత్రమే అర్హులు. పాల్గొనదలచిన వారు 7—3—74 వ తేదీ సాయంత్రం 7 గం ల లోపల విజయవాడ, శ్రీ రామాటాకీస్‌లో తమ పేరు నమోదు చేయించుకోవలెను విజేతలకు ప్రథమ, ద్వితీయ తృతీయ, బహుమతులు యివ్వబడును

రాజమండ్రి ఊర్వశి A/c లో అన్ని ఆటలు హౌస్‌ఫుల్!
నాసిర్‌హుస్సేన్ సమర్పించు



యాదోంకీ బారాత్
ఈస్ట్‌మన్‌కలర్
గుంటూరు రంగ్‌మహల్‌లో దిగ్విజయంగా నడుస్తుంది
ప్రతివారు మళ్ళీ మళ్ళీ చూడాలని ఇంపైరంగుల హిట్ చిత్రం!
రామకృష్ణా ఫిలింస్



అతి త్వరలో
నేటి సమాజంపై యువతరం తిరుగుబాటు!
వినోద్ ఖన్నా
సైరాబాను
వినోద్ మెహ్రా
జానీవాకర్
ఆరోప్
దర్శక నిర్మాత ఆత్మారామ్
సంగీతం భూపేన్ హజారికా
శ్రీవిజయలక్ష్మీ రిలీజ్
ఈస్ట్‌మన్ కలర్

ఒంగోలు ప్రాంతంలోని డయాబిటిస్ [చక్కెరవ్యాధి]
రోగులకు మహదవకాశం! అన్నం, పంచదార నిషేధంలేదు
హైద్రాబాద్ వాస్తవ్యుల శ్రీ ఎస్. ఎం. ఖాద్రి 3 మార్చి ఉ 9గం నుండి 5 మార్చి సా. 7—00 గం.ల వరకు ఒంగోలు సవినా లాడ్జి (ట్రంక్ రోడ్) లో క్యాంపు చేస్తారు. వంశపారంపర్యా వస్తున్న మహాత్తర విధానముతో రోగగ్రస్తులు నూతన జీవితమును పొందండి. ఒంగోలు తరువాత ప్రోగ్రాము.
చీరాల: 6 నుండి 8వరకు శ్రీ శ్రీనివాసలాడ్జి, ముంతావారిసెంటరు
బాపట్ల: 9నుండి11 వరకు శ్రీ గణేష్‌భవన్, కార్ స్ట్రీట్,
గుంటూరు: 12 నుండి రామాలాడ్జి, మెయిన్‌రోడ్
ఆదివారంతోసహా సంప్రదించువేళలు: ఉ.9నుండి 1గం.వరకు సా 4నుండి7గం వరకు
ఎం. ఎస్ పాషా, మేనేజరు,

ఆలిండియా పాప్యులారిటీ పోటీలో గెలవండి!
మొదటి బహుమతి: రు 2,000 రొఖం
సహాయానికి నమూనా మొత్తం 36

11	10	15
16	12	8
9	14	13

2వ బహుమతి: (200 లేదా అంతకు మించి) ఓంక్సు 3 బ్యాండ్ ఆల్ వరల్డు హై—ఫై జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ల ఖరీదు రు. 270, 3వ బహుమతి: (300 లేద అంతకు మించి) 3 బ్యాండు ఆల్ వరల్డు నేషనల్ ట్రాన్సిస్టర్లు ధర 250 పగంధరకు ఎంట్రీ ఫీ లేదు. మీరేం చెయ్యాలి?

9 (తొమ్మిది) నుంచి 17 (పదిహేడు) వరకుగల అంకెలను చతురస్రములో ఒకే అంకె ఒకేసారి వాడుతూ నిలువు అడ్డం ఐమూలగా ఎటు కూడినా మొత్తం 39 (ముప్పై తొమ్మిది) వచ్చునట్లు వేయాలి. ఎంట్రీఫీ — ఎంట్రీ ఫీ లేదు. ఇది కేవలం పాప్యులారిటీ పోటీ మాత్రమే.

ఆఖరు పోస్టింగ్ తేదీ: 23—3—74. ఫలితం: 25—3—74.

1. దిద్దుబాట్లు, తుడుపులు, అంగీకరించబడవు. 2. ప్రమోటర్ల నిర్ణయమే తుది నిర్ణయం అదే చట్టబద్ధమైనది. ఈపోటీకి అదే ముఖ్యమైన షరతు. 3. ఎంట్రీలు రైటైనది ఆఫీషియల్ సీల్డు పొల్యూషన్‌తో సరిచూసి నిర్ణయించబడును. మూడవ లేదా రెండవ బహుమతులకు రొక్కం యివ్వరదరు. 4. మొదటి బహుమతి 1 ఆఫీషియల్ సొల్యూషన్ "ఏ" తో సమంగావున్నదానికి యివ్వబడును. 5. రెండవ బహుమతి రెండువందలు-అంతకుమించి ఆఫీషియల్ సొల్యూషన్ "బి"తో సమంగా వున్నదానికివ్వబడును 6. మూడవ బహుమతి: మూడు వందలు లేదా అంతకు మించి ఆఫీషియల్ రిజల్ట్స్ ఏ, బిలలో ఏ వరుసలోనైనా — ఏ అంకెలోనైనా సమంగావున్న ఎంట్రీలకివ్వబడును. 7. విజేతలు తాము గెలుచుకొన్న బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్—లైసెన్సు చెల్లించవలెను. 8. 2, 3 బహుమతులు గెలుచుకొన్నవారు సెట్టు ఖరీదులో సగం చెల్లించాలి. 9. ఫలితాన్ని ఎక్స్‌ప్రెస్ డెలివరీలో పొందడానికి 40 పైసలు పోస్టలు స్టాంపులు పంపండి. 10. ముందుముందు రిఫరెన్స్ కోసం రూల్స్ కటింగ్‌గాని — కాపీగాని అట్టేపెట్టుకోండి. 11. మొదటి బహుమతి రైటు ఎంట్రీలు ఒకటి మించి వస్తే బహుమతి మొత్తం సమంగా పంచబడుతుంది.

DIRECTOR CONTEST ~ 1784 Dariba Delhi-6

సెక్సు హాస్పటల్

మనభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రదించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
(సెక్సు స్పెషలిస్టు) N.D.F.N.P.U.(CEYLON) R.A.M.P.
గవర్నరుపేట, మ్యూజియంరోడ్, విజయవాడ-2 (A.P.)
ముఖవ్యాధులకు ప్రత్యేక చికిత్సగలదు

మీకు నచ్చే డిజైనులలో రంగులలో నేడే ఖరీదు చేయండి
ధనరూప్స్
గొప్ప తగ్గింపుధరల అమ్మకం
చీరలు, షర్టింగులు మరియు సూటింగులు
SAVE 25% AND MORE
జిన్నా టవరు వద్ద
స్టేషన్ రోడ్డు, గుంటూరు
ఫోన్: 22550

త్వరలో!
చలన చిత్ర చరిత్రలో అపూర్వమైన అగ్రశ్రేణి తారాలు నటించిన
గొప్ప 'వార్' చిత్రం!
హిందూస్తాన్ కి కసమ్

బంగారు నగల విషయంలో మా పేరు మాకు శ్రీరామరక్ష
వీకంసి జ్యూయలర్స్ 1893 నుంచి
112 నేతాజీ రోడ్డు మద్రాసు-1
ఫోన్: 31408

జాగ్రత్త! వస్తున్నాడు!!
అమ్మాయిల నెత్తురుతాగే సైతాన్!
శత్రుఘ్న సిన్హా
షర్మిలా టాగోర్
సైతాన్
అనిల్ ధవన్... పద్మాఖన్నా
బిందు... అరుణాఇరాని
సంగీతం R.D. బర్మన్
ఆంధ్ర శ్రీవిజయలక్ష్మీ
సీడెడ్ జయలక్ష్మీ పిక్చర్స్

నేడు 4 ఆటలు
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తూంది!
విజయవాడ శ్రీ వెంకటేశ్వర (ఏ సి)
గుంటూరు నాజ్ అప్సర (ఏ సి)
వైజాగ్: రాజేశ్వరి కళామందిర్

కుందన్ [కలర్]
గుడ్విన్ రిలీజు.
SUVARNA

"బర్కిలీ మృదువైనదగుట వల్ల మంచి యుక్తమైనది"

మద్రాసులో ఒక ఖ్యాతి వహించిన ఇండస్ట్రియల్ కన్సల్టెన్సీ యొక్క ఇండస్ట్రియల్ ఇంజనీరు మరియు మానేజింగ్ డైరెక్టరుగా ఉంటున్న మిస్టర్ ఎన్. వి కె మూర్తిగారు అంటారు.

"అవును, నేను ఎల్లప్పుడూ బర్కిలీనే కోరుతాను, కారణం అది రుచికి బాగుండి తక్కువ ఘాటైనది" అంటారు ఘనులైన మద్రాసులో ఇండస్ట్రియల్ ఇంజనీరగు మిస్టర్ ఎస్ వి కె మూర్తి.

వీరి తెచ్చిన వర్జీనియా పొగాకులు మరియు వాటి ఉత్కృష్ట మిశ్రితము బర్కిలీకి సాటిలేని మృదువుగా మత్తెక్కించెడి రుచిని పొందింప చేయును అత్యంత తృప్తికరమైనదని లక్షలాది ప్రజలు గ్రహిస్తారు. మృదువైన ఘాటుకై ముందంజ వేయండి బర్కిలీవైపే మళ్ళండి







బర్కిలీ
కమ్మని రుచి ధారాళమైన పొగ
కారణం అది మృదువైన ఘాటు కలది
ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన వుత్పత్తి
BKMC-1773 TEL

నేడు 4 ఆటలు
విజయవాడ - మేనక (ఏ సి)లో
వైజాగ్ - మనోరమ (డీలక్స్)
గుంటూరు - శ్రీ విజయలక్ష్మి
ఏలూరు - వేదరాజ్
దేశం మొత్తాన్నే ఉర్రూతలూగిస్తున్న హిట్ కవాలి వినండి స్టేజి మీదకు డబ్బులు విసరవద్దని ప్రేక్షకులకు మనవి
ధర్మా
"గుండెలదిరిపోయే వేగంతో పోరాటాలు కల ఈ చిత్రంలో అనేక మార్లు వెస్టర్న్‌లో దిందిపోటు దొంగగా ప్రాణ్ నటనం మహాద్భుతం" — హిందూ సమీక్ష
"చివరి వరకు ఎవరికీ ఒక్కక్షణం కూడా విసుగుతోచని" — మెయిల్ సమీక్ష
ఇంతకుముందు ఇటువంటి చిత్రం వచ్చియుండలేదు
SUVARNA

త్వరలో!
రాధామాధవ్ మూవీస్
స్త్రీ గౌరవం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
యస్.యస్.దేవదాస్

స్త్రీగౌరవమే ఇంటిగౌరవమని నిరూపించే చిత్రం!
ఈ చిత్రం ముగింపు ఎవరికీ చెప్పవద్దు!
నవయుగ
అనిల్ ప్రభాస్ ఎంటర్‌ప్రైజెస్

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.), Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3 Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. H/VJ-36
ఆంధ్రప్రభ
ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు ౮౦౫౧౭౦
సంపుటి: 39 సంచిక: 61 విజయవాడ 4-3-1974 సోమవారం 6 పేజీలు 20 పైసలు


సంపూర్ణ ఆరోగ్యం పొందండి
నరముల బలహీనతకు అన్ని నష్టములకు. శీఘ్రస్ఖలనములకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
డా. రాయ్
గుహ్యరోగముల నివారణ నిపుణులు.
అలంకార్ టాకీసు ఎదుట, గాంధీనగరం, విజయవాడ—3.
సంప్రదించు వేళలు. ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు.

కృత్రిమ వర్షపాతం

న్యూఢిల్లీ, మార్చి 3: మిక్కిలి శక్తివంతమైన ఎలక్ట్రానులను మేఘమాలిక లోనికి విడిచిపెట్టినట్లయితే వాన కురుస్తుంది. విమానాలలో కాని, ఇతర వాహనాలలో కాని, ఈ ఎలక్ట్రానులను 'జలధార'ల సమీపానికి తీసుకువెళ్లి విడిచిపెడితే, ఆ మేఘాలలో విద్యుద్వాహకశక్తి పెరిగి మేఘశకలాలకు నీటిని తయారుచేసే శక్తి పెరుగుతుంది. తద్వారా మనకు కావలసి వచ్చినప్పుడు వాన పడుతుంది. అమెరికా శాస్త్రవేత్త డా. ఎవ్. వెంటర్‌బర్గ్ ఈ సంగతి చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి సాధనలో పంచాయతీరాజ్ సంస్థల ప్రధాన పాత్ర

కలెక్టర్ల, పరిషత్ అధ్యక్షుల సభలో ముఖ్యమంత్రి ఉద్ఘాటన; ప్రభుత్వం సత్వరమే తగు చర్యలు గైకొనగలదని హామీ

చలే-చల్తే

మీరు నిశ్చింతగా ఉండండి! వాళ్ళు ఆహార పదార్థాలు, వంటనూనెలు, అడగటంలేదు మిమ్మల్ని రాజకీయరంగంనుంచి తప్పుకోమని మాత్రమే కోరుతున్నారు ఇక సమస్యలన్నీ వాటంతటవే చక్కబడతాయట

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 3: రాష్ట్రంలో పంచాయితీరాజ్ సంస్థలను గ్రామీణ ప్రాంతాల పురోభివృద్ధికి అవిరళంగా కృషిచేసే పటిష్టమైన సేవా సంస్థలుగా తీర్చిదిద్దడానికి ఇతోధికంగా కృషి జరగాలని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఉద్ఘాటించారు.

నేడిక్కడ జిల్లా కలెక్టర్ల జిల్లాపరిషత్ అధ్యక్షుల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ పంచాయతీరాజ సంస్థలలో ఏవైనా లోపాలు ఉంటే తగినంతగా నిధులు సమకూర్చి తద్వారా వాటిని తొలగించుకోవచ్చునని కూడా ఆయన స్పష్టంచేశారు.

పంచాయతీరాజ సంస్థలద్వారా అధికార వికేంద్రీకరణ సమర్థంగా జరిగినవాడే దేశంలో ప్రజాస్వామ్యం సుస్థిరం కాగలదని పేర్కొంటూ గత 15 సంవత్సరాల అనుభవంద్వారా ఇంతవరకు సాధించిన విజయాలు పొందిన వైఫల్యాలను సమీక్షించుకో వలసిన అవసరం ఉన్నదని ఆయన అన్నారు.

విద్య, వ్యవసాయ విస్తరణ కార్యక్రమాలు కమ్యూనికేషన్ల వంటి రంగాలలో పంచాయతీరాజ సంస్థల్లో గణనీయమైన అభివృద్ధి సాధించామని పేర్కొంటూ "గ్రామీణ ప్రాంతాలలో సాధించిన అభివృద్ధికి పంచాయతీరాజ సంస్థలే ముఖ్యంగా కారణం" అని ముఖ్యమంత్రి అన్నారు.

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా పంచాయతీ రాజ సంస్థల్లో ఉత్సాహం క్రమంగా తగ్గుతున్నదనీ అనేక కారణాలవల్ల క్రమంగా ప్రజల దృష్టిలో వాటి ప్రాముఖ్యం కూడా సన్నగిల్లుతున్నదని ఆయన అన్నారు.

అందుచేత పంచాయతీరాజ సంస్థల ద్వారా ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాలు ప్రభుత్వ సంస్థల ద్వారానే నిర్వహించే పాత పద్ధతిని తిరిగిచేపటాలా లేక పంచాయతీరాజ సంస్థలను సమర్థమైన సంస్థలుగా తీర్చిదిద్దే బాధ్యతను స్వీకరించాలా అనే విషయాన్ని పరిశీలించి కొంత త్వరితగతిని నిర్ణయం గైకొన వలసిన సమయం ఆసన్నమైనదని కూడా శ్రీ వెంగళరావు అన్నారు.

"పంచాయతీరాజ సంస్థలు ఒక క్లిష్ట దశలో ఉన్నాయి. వాటికి ఇంకా ప్రభుత్వం సహాయ సహకారాలు అవసరం. పంచాయతీరాజ సంస్థలకు తగినంతగా నిధులు సమకూర్చి వాటి పాలక యంత్రాంగంలోను, ఎన్నికలు ఆర్థిక వ్యవహారాల నిర్వహణలోను కొన్ని సంస్కరణలు ప్రవేశపెడితే, ఈ సంస్థలలో ప్రస్తుతం ఉన్న లోపాలను, అవి ఎదుర్కొంటున్న వైఫల్యాలను తొలగించవచ్చునని నేను భావిస్తున్నాను" అని శ్రీ వెంగళరావు అన్నారు.

ఈ సంస్థలను పటిష్ఠం చేయడానికి సంబంధించి, తన నాయకత్వంలో ఏర్పాటైన కమిటి సిఫార్సులు, నరసింహంకమిటి సిఫార్సులు ప్రభుత్వ పరిశీలనలో ఉన్నాయని కూడా శ్రీ వెంగళరావు ఈ సందర్భంలో ప్రకటించారు.

అభివృద్ధి కార్యక్రమాలను అమలు జరపడంలోను వాటిని రూపొందించడంలోనూ ప్రజలను భాగస్వాములుగా చేయడానికి పంచాయతీరాజ సంస్థల ఆవశ్యకత ఎంతైనా ఉన్నదని తానుగట్టిగా విశ్వసిస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

ప్రభుత్వం చర్యలు

పంచాయతీరాజ సంస్థలను పటిష్ఠంచేసి వాటిని సమర్థమైన సంస్థలుగా తీర్చిదిద్దడానికి ప్రభుత్వం వెనువెంటనే తగుచర్యలు గైకొంటుందని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.

నిధులకొరత కారణంగా ఇటీవల పంచాయతీరాజ సంస్థలలో కొంత ఉత్సాహం సన్నగిల్లినట్లు కనిపిస్తున్నదని పేర్కొంటూ, పంచాయతీరాజ సంస్థల ఆదాయంలో ఎక్కువ భాగం ఎస్టాబ్లిష్‌మెంట్ కార్యక్రమాలకే ఖర్చవుతున్నదని ఆయన అన్నారు.

అభివృద్ధి కార్యక్రమాలను దీక్షతో, దృఢసంకల్పంతో అమలుపరచడానికి కృషి చేయవలసిందిగా పంచాయతీరాజ నాయకులను ఉద్బోధిస్తూ, ఐదవ ప్రణాళికలో, రోడ్ల నిర్మాణం వంటి కార్యక్రమాలకై పంచాయతీరాజ సంస్థలకు ఎక్కువగా నిధులు లభించగలవని చెప్పారు.

అంతకుముందు పంచాయతీరాజ కార్యదర్శి శ్రీ ఎమ్. వి. రాజగోపాల్ మాట్లాడుతూ ప్రస్తుతసమావేశాలలో పరిశీలించనున్న అంశాలను వివరించారు.

పంచాయతీరాజ సంస్థల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ ఎన్. ఎత్తిరాజారావు మాట్లాడుతూ పంచాయతీరాజ సంస్థలు ఎదుర్కొంటున్న సమస్యలను గురించి వివరించారు.



అనంతపురం సత్యసాయి మహిళా కళాశాల వార్షికోత్సవాలలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఫిబ్రవరి 28న ప్రసంగించినప్పటి చిత్రం. శ్రీ సత్యసాయి బాబానుకూడా చిత్రంలో చూడవచ్చు

ఎలక్ట్రిక్ పంపుసెట్లుగా డీసెల్ పంపుసెట్ల మార్పు

ఒక పథకాన్ని చేపట్టవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు ప్లానింగ్ కమిషన్ సూచన

హైదరాబాద్, మార్చి 3: ప్రస్తుతం వ్యవసాయానికి ఉపయోగిస్తున్న డీజిల్ పంపుసెట్లను ఎలక్ట్రిక్ పంపుసెట్లుగా మార్చడానికి ఒక పథకాన్ని చేపట్టవలసిందిగా ప్రణాళికా సంఘం సూచించింది. అంతేకాక, దీనికి సంబంధించిన సమగ్రమైన కార్యక్రమాన్ని రూపొందించవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

ఈపథకానికి అయ్యేఖర్చును కేంద్రప్రభుత్వమే భరిస్తుందని ప్రణాళిక సంఘం రాష్ట్ర ప్రభుత్వాలకు పంపించిన ఒక సర్క్యులర్‌లో స్పష్టం చేసింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు నిన్న ఇక్కడ జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈ విషయం వెల్లడించారు.

డీజిల్ పంపుసెట్ల మార్పునకు సంబంధించి పథకాన్ని రూపొందించి విద్యుచ్ఛక్తి బోర్డుకు పంపవలసిందిగా ఈ సమావేశంలో వివిధ జిల్లాల కలెక్టర్లను ఆదేశించడంకూడా జరిగింది.

అంతేకాక, 'ఇండి మిల్స్'ను ఉపయోగించి, వ్యవసాయ అవసరాలకు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిచేసే అంశాలను పరిశీలించవలసిందిగా కూడా కలెక్టర్లను కోరడం జరిగింది.

వాల్తేరులో మార్చి 8న విద్యార్థినాయకుల మహాసభ

విశాఖపట్నం, మార్చి 3: ఆంధ్ర యూనివర్శిటీ ఆర్ట్స్, కామర్స్, లా కళాశాలల అధ్యక్ష కార్యదర్శులైన శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, శ్రీ ఎ. వి. సుబ్బారావులు, ఒక సంయుక్త ప్రకటన చేస్తూ, మార్చి 8వ తేదీన వాల్తేరులో విద్యార్థుల సమస్యలపై విద్యార్థినాయకులతో ఒక మహాసభ జరుగుతుందని వెల్లడించారు. సిండికేటులో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించే విషయాన్ని గురించి కళాశాలలకు అనుబంధమైన సంస్థలలో ప్రాతినిధ్యంగురించి, వైస్ చాన్సలర్లు, సిటిజన్ మెస్సుల విషయాలు గురించి ఈ మహాసభలో చర్చించబడతాయని వారు పేర్కొన్నారు.

విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్ ఈ మహాసభను ప్రారంభిస్తారు.

శ్రీ సుబ్బారెడ్డి ప్రకటనపై విద్యార్థి నాయకుల ఖండన

కర్నూలులో ఇటీవల ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి.సుబ్బారెడ్డి ప్రసంగిస్తూ విద్యార్థులను రెచ్చగొట్టే విధంగా మాట్లాడారని, ఆ ప్రసంగం వాస్తవానికివిరుద్ధంగా ఉన్నదనీ, శ్రీ వెంకయ్యనాయుడు, శ్రీ కె. హరిబాబు ఖండించారు. శ్రీ సుబ్బారెడ్డి, ఆయన అనుచరులు తమ సహచరులను వెన్నుపోటు పొడిచి మంత్రివర్గంలో చేరి నమ్మకద్రోహం చేశారని, వారు ప్రజల కళ్లల్లో దుమ్ముకొట్టారని వారు విమర్శించారు.

గుజరాత్ బంద్ సందర్భంగా దౌర్జన్యాలు

బరోడాలో కాల్పులు; పెక్కు పట్టణాలలో పౌరజీవితం స్తంభన

బరోడా, మార్చి 3: అల్లరిమూకలు బరోడాలోని మోతీవా హార్వాడ్, చాక్బంధీ ప్రాంతాలలో లూటీలకు, దహనకాండకు పాల్పడడంతో పోలీసులునేడిక్కడపలువారాలు బాష్పవాయువు ప్రయోగించి, మూడు రౌండ్లు కాల్పులు జరిపారు. ఎవరైనా మృతి చెందినదీ లేనిదీ వివరాలు మాత్రం తెలియరాలేదు.

కాంబేలో అల్లరిమూకలు మున్సిపల్ ఛైర్మన్‌పై దౌర్జన్యం జరిపారు. ఆయనకు తలపై గాయాలు తగిలాయి.

అధిక ధరలకు నిరసనగా ప్రారంభమైన గుజరాత్ అల్లర్లు క్రమంగా అసెంబ్లీనిరద్దు చేయాలనే దోరణిని మారలడంతో ఆందోళన ప్రారంభమైన 52 రోజులు గతించాయి.

ఈ ఆందోళనలో పోలీసుల దౌష్ట్యానికి నిరసనగా 'గుజరాత్ బంద్' జరపాలని నవ నిర్మాణ్ యువక్‌సమితి ఇచ్చిన పిలుపు ననుసరించి నేడు బరోడాలో ప్రజా జీవితం స్తంభించింది. మోటారు వాహనాల రాకపోకలు నిలిచిపోయాయి. వ్యాపార సంస్థలు మూసివేశారు.

ఇలా గుజరాత్‌లో బంద్ జరగడం ఇది మూడవసారి.

అహమ్మదాబాద్‌లో

అహమ్మదాబాద్‌లో బంద్ ప్రశాంతంగా జరిగింది. చిన్న చిన్నసంఘటనలు మినహా నగరంలో చెప్పుకోతగినంత అవాంఛనీయ సంఘటనలేమీ జరగలేదు కాని కాలుపూర్, గోమ్తిపూర్‌లలో అల్లరిమూకలు పోలీసులపై రాళ్ళురువ్వడంతో ఏడురౌండ్లు బాష్పవాయువు ప్రయోగించారు.

సూరత్‌లో కర్ఫ్యూ

సూరత్‌లో ముందు జాగ్రత్త చర్యలకై నిన్నరాత్రి విధించిన కర్ఫ్యూను ఉదయం నుండి సడలించి తిరిగి సాయంత్రంనుండి రేపటి వరకు కర్ఫ్యూను విధించారు.

ఇది ఇలావుండగా నేడు బంద్ జరపవలసి వున్నప్పటికి ఆదివారంకావడంవలన వ్యాపార సంస్థలను ఎవ్వరూ తెరవలేదు. అయితే ఆదివారంకూడా తెరిచేవుండులు ఇతర షాపులను మాత్రం నేడు తెరవలేదు.

పెట్రోలియం ఉత్పత్తుల ధరల హెచ్చింపువల్ల ఆర్.టి.సి. వ్యయం పెరుగుదల

హైదరాబాద్, మార్చి 3: కేంద్ర బడ్జెట్‌లో పెట్రోలియం ఉత్పత్తుల ధరలను హెచ్చించడంలో రాష్ట్ర ఆర్. టి. సి. కి అదనంగా ఏడాదికి రు. 2.40 కోట్లు వ్యయం కాగలదని కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ మొహమ్మద్ కమాలుద్దీన్ అహమ్మద్ నేడిక్కడ తెలియచేశారు.

బస్సుల విడిభాగాల ధరలు కూడా బాగా పెరిగిపోయినఫలితంగా కార్పొరేషన్‌కు వ్యయం అధికమయినట్లు ఆయన యు. ఎన్. ఐ. విలేఖరికి తెలిపారు.

ఆర్. టి. సి. 3 వేల వాహనాలు వున్నాయి. వీటికి పెట్రోలుపైన ఏడాదికి కొన్నికోట్ల రూపాయలు వ్యయం అవుతుంది

బల్గేరియా ప్రధాని నేడే ఢిల్లీరాక

న్యూఢిల్లీ, మార్చి 3. ఆర్థిక రాజకీయ రంగాలలో అతి ముఖ్యమైన చర్చలు జరిపే నిమిత్తం రేపు ఇక్కడకు వస్తున్న బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకో టోడోరోవ్‌కు ఘనమైన స్వాగతం లభించనున్నది. ఆయన మన దేశంలో ఒక వారంపాటు వుంటారు.

శ్రీ స్టాంకో వెంట ఆర్థిక, ప్రణాళికా విదేశ వ్యవహారాల రంగాలలోని నిపుణులతో కూడిన ఒక అత్యున్నత స్థాయి ప్రతినిధివర్గం కూడా ఇక్కడకు వస్తున్నది. శ్రీ స్టాంకో ప్రధాని శ్రీమతి గాంధీతో రెండు పర్యాయాలు చర్చలు జరుపుతారు.

శ్రీ స్టాంకో రాష్ట్రపతి శ్రీ వి వి గిరిని కలుసుకుంటారు. ఆ తర్వాత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్‌తో చర్చలు జరుపుతారు. రాష్ట్రపతి ప్రధాని శ్రీ స్టాంకో దంపతుల గౌరవార్థం విందులు జరుపుతారు.

బల్గేరియా సైన్సు, సాంకేతిక ప్రదర్శనను శ్రీ స్టాంకో ప్రారంభిస్తారు. చరిత్రాత్మకమైన ఎర్రకోటవద్ద ఆయనకు పౌర సన్మానం జరుగుతుంది.

శ్రీ స్టాంకో సతీమణి మేడం సోఫియా టోడోరోవా బాలభవన్ "హాల్ ఆఫ్ నేషన్స్" తాజమహల్‌ను సందర్శిస్తారు.

పారిస్‌వద్ద ఘోర విమాన ప్రమాదం: 345 మంది మృతి

విమానయాన చరిత్రలో దారుణ దుర్ఘటన

పారిస్, మార్చి 3: టర్కీ ఎయిర్ లైన్స్‌కు చెందిన డిసి—10 జెట్ విమానం ఒకటి నేడిక్కడకు ఉత్తరంగాగల అడవిలో కూలిపోయి అందులోని 345 మంది దుర్మరణం పాలయ్యారు. ఈ ఘోర విమాన ప్రమాద పౌర విమానయాన చరిత్రలోకెల్లా అతి దారుణమైనదని అధికారులు తెలిపారు. మృతులలో 334 మంది ప్రయాణీకులు, 11 మంది విమానసిబ్బంది వున్నారు.

ఇస్తాంబుల్ నుంచి పారిస్ మీదుగా లండన్‌కు వెళ్ళే ఈ విమానం భారత కాలమాన ప్రకారం నేటి సాయంత్రం 5 గంటలకు కూలిపోయింది. ఈ విమానం పారిస్‌కు దక్షిణంగాగల ఆర్లీ విమానాశ్రయం నుంచి బయలుదేరిన కొద్ది నిముషాలకే అడవిలో కూలిపోయింది.

విమానం అంతా తునాతునకలై నుగ్గునుగ్గుగా తయారైందని ప్రమాద ప్రాంతంలోని పోలీసు, అగ్నిమాపక సిబ్బంది చెప్పారు.

ఇంతటి ఘోర ప్రమాదం నుంచి ఎవరైనా బ్రతికి బయట పడతే అద్భుతమేనని ఒక అధికారి చెప్పారు.

ఈ విమానంలోకి ఆర్లీ విమానాశ్రయం లోనే 216 మంది ప్రయాణికులు ఎక్కారు. బ్రిటిష్ ఎయిర్‌వేస్ సంస్థ ఈ వారాంతంలో తమ యూరపు సర్వీసులను రద్దుచేయడంలో మిగతా ఎయిర్ లైన్స్‌లో లండన్ వెళ్ళడానికి రద్దీ ఎక్కువైందని విమానాశ్రయాధికారులు తెలిపారు. ఈ 334 మందిలో 200 మంది వరకు బ్రిటిష్ వారున్నారు.

ఈ ప్రమాదంలో ఎవరు బ్రతికి బయటపడకపోతే, పౌర విమానయాన చరిత్రలో ఒక్క విమాన ప్రమాదంలో ఇంతమంది మరణించడం ఇదే ప్రథమం అని అధికారులు చెప్పారు.

ఈ ప్రమాదం భారత కాలమానం ప్రకారం నేటి సాయంత్రం 5 గంటలకు జరిగింది. ఆ తర్వాత రెండుగంటలవరకూ కూడా ఏ ఒక్కరైనా సజీవంగా బయటపడిన జాడలేదని, విమానం శిథిలాలవద్ద అనేక శవాలు కనుపించాయని అగ్నిమాపక సిబ్బంది తెలిపారు

ప్రమాదం జరిగినపుడు విమానానికి ఆర్లీ టవర్‌కు రేడియో సంబంధాలు తెగిపోయాయి. విమానం ఒక్కసారిగ క్రిందకు దిగి చెవులు బద్దలయ్యే ధ్వనితో పేలిపోయిందని ఒక ప్రత్యక్ష సాక్షి తెలిపారు

పారిస్ ప్రజలు ఆదివారాలు విశ్రాంతి తీసుకునే పిక్నిక్ ప్రాంతమైన ఎర్మినాన్ విల్ అడవిలో కూలిపోయింది. ప్రమాద సమయంలో వాతావరణం మామూలుగానే ఎండ కాస్తున్నది.

ఈ అడవి చుట్టూ అనేక పట్టణాలు, పల్లెలు వున్నవి. అయితే జన నివాసంలేని ప్రాంతంలో ఈ విమానం కూలిపోయింది ప్రమాదం సంగతి తెలియగానే పరిసర పట్టణాలనుంచి అగ్నిమాపక సిబ్బంది, అంబులెన్స్ వాన్‌లు హుటాహుటిన తరలి వచ్చాయి.

ఒక సంవత్సరంలోగా పారిస్ వద్ద విమాన ప్రమాదం జరగడం ఇది రెండవసారి గత జూలైలో బ్రెజిలియన్ ఎయిర్ లైన్స్ బోయింగ్ విమానం ఒకటి ఆర్లీకి ఆగ్నేయంగా అగ్ని ప్రమాదానికి గురియై కూలి పోయి 112 మంది మరణించారు ఒక్క బ్రెజిల్ విద్యార్థి మాత్రం ఆ ప్రమాదం నుంచి బయట పడ్డాడు.

త్వరలో అధ్యాపకుల సమస్యల పరిష్కారం

హైదరాబాద్ సభలో విద్యామంత్రి హామీ

హైదరాబాద్, మార్చి 3: అర్థికేతర సమస్యలు అన్నింటినీ ప్రభుత్వం త్వరలో పరిష్కరించి ఉపాధ్యాయులకు మేలు చేకూర్చగలదని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడిక్కడ రాష్ట్రంలోని ఉపాధ్యాయులందరికి హామీని ఇచ్చారు.

ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం, గెజిటెడ్ అధ్యాపకుల సంఘం 7వ వార్షిక సమావేశాన్ని ఆయన ప్రారంభించారు.

నిజాయితీ, క్రమశిక్షణ, వృత్తి పట్ల తాదాత్మ్యత అలవరచుకొని అధ్యాపకులుసమాజానికి తామేం చేశామనే ఆత్మ విమర్శ చేసుకోవాలని, వారు వారి విధులను నిర్వహించుతూవున్నట్లయితే తాను తన విధిని తప్పక నెరవేర్చగలనని, ఆయన నమ్మకంగా అన్నారు.

వ్యవసాయ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ శ్రీ ఎం. ఆర్. పాయ్ అధ్యక్షోపన్యాసం చేస్తూ, "విద్యారంగంలో దోషాలు ఎక్కడ వున్నదీ గుర్తించే నిమిత్తం సమగ్ర పరిశీలన జరగాలని అన్నారు.

ఎంతో విలువయిన విద్యార్థి యువజన శక్తిని కొందరు అధ్యాపకులు స్వప్రయోజనాలకు వినియోగించుకొనడం పట్ల ఆయన ఆందోళన వెలిబుచ్చారు.

అంతేకాక అధ్యాపక సంఘాలలో ట్రేడ్ యూనియన్ మనస్తత్వాన్ని ప్రజలు హర్షించరని, ఆయన హెచ్చరించారు.

ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాల అధ్యాపక సంఘాల నాయకులు శ్రీ కె. జయశంకర రావు, శ్రీ కె. నరసింహారావు ప్రసంగిస్తూ 'పెండరకర్ సర్వీసులో వున్న అధ్యాపకులను రెగ్యులరైజ్ చేయాలని' కోరారు.

ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సంపతి నరసింహాచారి ప్రసంగిస్తూ, "ఉన్నత విద్యా వ్యవహారాలకు ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని" కోరారు.

శ్రీ కె. నరసింహారావు తొలుత స్వాగతం చెప్పారు.

"విద్యా విధానంపైకొన్ని ఆలోచనలు" అనే గ్రంథాన్ని శ్రీ పాయ్ ఆవిష్కరించారు.

బర్మాలో ప్రజా ప్రభుత్వం అవతరణ

అధ్యక్షుడుగా నెవిన్ ఎన్నిక

రంగూన్, మార్చి 3: బర్మా విప్లవ సమితి అధ్యక్షుడుగా ప్రధానిగా గత 12 సంవత్సరాలలో బర్మా ప్రభుత్వాన్ని నడిపించిన జనరల్ నెవిన్ నిన్న నూతన రాజ్యాంగం ప్రకారం అధ్యక్షుడుగా ఎన్నికైనారు.

450 మంది ప్రజా ప్రతినిధులు గల పీపుల్స్ అసెంబ్లీ నిన్న రంగూన్‌లో తొలిసారిగ సమావేశమై 28 మంది సభ్యులుగల 'స్టేట్ కౌన్సిల్'ను కూడా ఎన్నుకున్నది. తరువాత ఈ కౌన్సిల్ శ్రీ నెవిన్‌ను అధ్యక్షుడుగా ఎన్నుకున్నది.

12 సంవత్సరాల క్రితం జనరల్ నెవిన్ బర్మా సాయుధ బలాల ప్రధానాధికారిగా ఉంటూ, ఒక కుట్ర జరిగిన అనంతరం అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు.

ఈ ఏడాది జనవరి 3వ తేదీన నూతన రాజ్యాంగం అమలులోకి వచ్చింది. శ్రీ నెవిన్ నిన్న లాంఛనప్రాయంగా అధికారాన్ని పీపుల్స్ అసెంబ్లీకి అప్పగించారు.

2 యేళ్ళ కితం మరణించిన యువకుని అస్థిపంజరం

పోలీసుల గుర్తింపు

హైదరాబాద్, మార్చి 3: పత్తిగడ్డలో దొరికిన ఒక అస్థిపంజరం, శరీరంలోని కొన్ని ఇతరభాగాలు రామచంద్రపురంలోని భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ సంస్థకు చెందిన 25 ఏళ్ళ యువకునివని పోలీసులు గుర్తించారు.

సుమారు 2 సంవత్సరాల క్రితం ఆ యువకుడు మరణించాడని, ఇతడి అస్థిపంజరం తాలూకు దంతాలను పరిశీలించగా ఈ అంశం విశదమయిందని అయితే ఆత్మహత్యయో, లేక హత్యయో ఇంకా తెలియలేదని పోలీసు డిప్యూటీ కమీషనర్ తెలిపారు.

15 మంది పాక్ సైనికాధికారులకు జైలుశిక్ష

న్యూఢిల్లీ, మార్చి 3: క్రిందటి సంవత్సరం మార్చి నెలలో శ్రీ భుట్టో ప్రభుత్వాన్ని పడగొట్టడానికి కుట్ర చేశారనే ఆరోపణపై పాకిస్తాన్ సాయుధబలాలకు చెందిన 15 మంది అధికారులలో కొందరికి కఠిన కారాగారశిక్ష కొందరికి యావజ్జీవ కారాగారశిక్ష విధించారు

ఆంధ్రప్రదేశ్ రైతుకాంగ్రెస్ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 3: మాజీమంత్రి శ్రీ కె. ప్రభాకరరెడ్డి నాయకత్వాన ఆంధ్రప్రదేశ్ రైతు కాంగ్రెస్ అనే సంస్థ నిన్న ఇక్కడ ఏర్పాటయింది.

రైతులకు ఎరువులు, ఋణాలు వంటివి అందజేయడానికై పాస్ బుక్కులు ఇవ్వాలని, జాతీయంచేసిన బ్యాంకులు రైతులకు 50 శాతం వరకుఋణాలు ఇవ్వాలని, ఈ కాంగ్రెస్ విజ్ఞప్తి చేసింది

ఏప్రిల్ మొదటి వారంలో భారత, పాక్, బాంగ్లా త్రైపాక్షిక చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 3: ఇండియా, బాంగ్లాదేశ్ విదేశాంగమంత్రుల కార్యక్రమాలు ఇప్పటికే నిర్ణయమైన దృష్ట్యా, లోగడ అనుకున్నట్లుగా, విదేశాంగమంత్రుల స్థాయిలో ఇండియా—బాంగ్లాదేశ్—పాకిస్తాన్ త్రైపాక్షిక సమావేశం ఈ నెలలో జరిగే అవకాశం కనిపించడంలేదు.

ఈ సమావేశం వచ్చేనెల మొదటివారంలో జరగవచ్చునని అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

అయితే, ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య కమ్యూనికేషన్ల పునరుద్ధరణపై చర్చలు జరపడానికై, అధికారస్థాయి సమావేశం ఈ నెలలోనే జరుగుతుంది

మూడుదేశాల మధ్య విదేశాంగమంత్రుల స్థాయీ సమావేశం ఉపఖండంలోనే జరుగుతుందని కూడా అభిజ్ఞవర్గాలవారు చెబుతున్నారు.

సాదత్ ఆహ్వానం

కైరో, మార్చి 3: ఉపఖండంలోని మూడు దేశాల మధ్య సత్సంబంధాల పునరుద్ధరణపై చర్చలు జరపడానికై కైరో రావలసిందిగా ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్‌సాదత్ ఇండియా పాకిస్తాన్, బాంగ్లాదేశ్ నాయకులను ఆహ్వానించారని ఈజిప్టు రేడియో ప్రకటించింది.

భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, పాక్ ప్రధాని శ్రీ భుట్టో, బాంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్‌లకు శ్రీ సాదత్ ఆహ్వానాలు పంపారని కూడా ఈ రేడియో వివరించింది.

ఏదశలోనైనా, ఏసమయంలోనైనాసరే ఇండియా, పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌ల మధ్య చర్చలకు తగుఏర్పాట్లుచేయడానికి కైరో ఎప్పుడూ సిద్ధంగానే ఉంటుందని శ్రీ సాదత్ మూడుదేశాల నాయకులకు స్పష్టంచేశారు.

క్రిందటి నెలలో లాహోర్‌లో జరిగిన ఇస్లామిక్ రాజ్యాల మహాసభ సందర్భంగా పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌ల మధ్య రాజీకుదిర్చడంలో శ్రీ సాదత్ ప్రముఖపాత్ర వహించినట్లు ఈజిప్టు వర్గాల వారు చెబుతున్నారు.

కపూర్తలాలో పోలీసులపై రైతుల దౌర్జన్యం

కాల్పులలో ఒకరి మృతి

చండీఘర్, మార్చి 3: కపూర్తలాలోని ఒక పెట్రోల్ బంక్‌వద్దకు పెట్రోలు నిమిత్తం వచ్చిన సుమారు 150 మంది రైతులు దౌర్జన్యకాండకు దిగడంతో ఆత్మరక్షణార్థం పోలీసులు నేడు జరిపిన కాల్పులలో ఒకరు మరణించారు, ఏడుగురికి గాయాలుతగిలాయి.

ఈ రైతులు ట్రాక్టరలలోని ఇటుకలను, రాళ్ళను రువ్వడంతో 20 మంది పోలీసులు గాయపడ్డారు. వీరు పంజాబ్ ఆర్. టి. సి. బస్సును కొంత సేపు ఘెరావ్‌చేశారు. ఈ సంఘటనపై పూర్తి దర్యాప్తు జరపడానికి కమిటీని నియమించారు.

వ్యాగన్ల కొరత కారణంగా మిర్చి వ్యాపారంలో సంక్షోభం

వారంరోజులపాటు గుంటూరులో మార్కెట్ మూసివేత

గుంటూరు, మార్చి 3: గుంటూరు మిర్చి మర్చంట్స్ సంఘం ఈరోజు సమావేశమై రైల్వే అధికారులు వ్యాగనులు సప్లయి చెయ్యనందున ఒకవారం వ్యాపారం ఆపుచెయ్యాలని నిశ్చయించారు.

సభకు అధ్యక్షుడు శ్రీ గోరంట్ల వీరనారాయణ అధ్యక్షత వహించారు.

గుంటూరునుంచి ఇతరరాష్ట్రాలకు ఎగుమతి చేయుటానికి వ్యాగనులు సప్లయి లేనందున ధనియాలు, మిర్చి, పప్పులు ఎగుమతి వెయ్యటం నిలిపివేయాలని తీర్మానించారు.

ఈ ఇబ్బందులు తప్పించే నిమిత్తం మిర్చి, ధనియాలు, పప్పులు అమ్మకానికి మార్కెట్టుయార్డ్‌కు తీసుకొనిరావద్దని శ్రీ వీరనారాయణ విజ్ఞప్తిచేశారు.

పాట్నా, మార్చి 3: శాసనసభ్యుడు శ్రీ రామ్‌సూరత్‌సింగ్ పై ఆయన నివాసంలో గతరాత్రి ఐదుమంది సాయుధ దుండగులు దాడిచేసి, ఆయన వద్దనుంచి రు. 1600 ల నగదు, కొన్ని విలువైన వస్తువులను దొంగిలించినట్లు తెలుస్తున్నది

ఆంధ్రప్రభ
"ఆనంద నామ" సంవత్సర పంచాంగం
బ్రహ్మశ్రీ కె. ఎస్. రామమూర్తి శర్మగారిచే గుణించబడిన మా "ఆనంద" నామ సంవత్సర పంచాగము సిద్ధముగా యున్నది. కావలసినవారు వారి ప్రతిని మా న్యూస్ ఏజంట్లవద్ద రిజర్వు చేసుకొనవలసినదిగా కోరుచున్నాము.
దీని వెల ఒక రూపాయి మాత్రమే
ఇట్లు,
సర్క్యులేషన్ మేనేజర్.

అగ్రికల్చరల్ మార్కెట్ కమిటీ, గుంటూరు
ప్రత్తి పండించు రైతులకు విజ్ఞప్తి
గుంటూరుజిల్లాలో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (కేంద్ర ప్రభుత్వ ప్రత్తి కొనుగోలు సంస్థ) వారు ఈ దిగువ సూచించిన కేంద్రములలో భారీయెత్తున ప్రత్తిని కొనుగోలు చేయుటకు నిర్ణయించిరి. కావున జిల్లాలోని ప్రత్తి పండించు రైతులు తమ వద్దనున్న ప్రత్తిని ఆయా కేంద్రములకు తీసుకొనివెళ్లి సక్రమమైన ధరలు పొందవలసినదిగా కోరడమైనది. ధరలు, శాంపుల్సు చూచి, వాటి ప్రకారము నిర్ణయము చేయబడును. గోతం ఖరీదు, రవాణా చార్జీలు, ఇతర ఖర్చులు కార్పొరేషన్ వారిచే అదనముగా చెల్లించబడును.
1. గుంటూరు : జయభారత కాటన్ ఇండస్ట్రీస్ లాలుపురం రోడ్డు, మిర్చి యార్డు వద్ద.
2. చిలకలూరిపేట : హిందూస్తాన్ కాటన్ ట్రేడర్స్ [గనపవరం] [చుండి రంగనాయకులు ఫాక్టరీ]
ఇట్లు
గుంటూరు. 27—2—74. [సం] ఆర్. యస్. ఎడ్విన్, పర్సన్ ఇన్ చార్జి

తెలుగునాడు

పామూరు

కనిగిరి తాలూకా పామూరు గ్రామంలో ఫిబ్రవరి 18 నుండి 21 వరకు ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని లయన్సు క్లబ్బు ఆధ్వర్యంలో నిర్వహించారు. 180 ఆపరేషన్లు చేశారు. డాక్టర్ బి. రామకృష్ణ ఆపరేషన్లు నిర్వహించారు.

రామన్నపేట

రామన్నపేట తాలూకా హరిజనులు ఫిబ్రవరి 17వ తేదీన సమావేశమై హరిజన కాంగ్రెసు అనే సంస్థను స్థాపించి, ఈ క్రింది వారితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: శ్రీ కూరెంద మల్లయ్య ఉపాధ్యక్షుడు శ్రీ పిల్ల ఆగయ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎకెరెంటి లింగయ్య కార్యదర్శులు: శ్రీ ఏటేటి వెంకట్రాములు, కోశాధికారి శ్రీ కొడ్డు భిక్షపతి.

గుడివాడ

గుడివాడలో పిల్లల వైద్య నిపుణుడు డాక్టర్ ఎన్. పూర్ణప్రసాద్ నిర్వహిస్తున్న ప్రసాద్ నర్సింగ్ హోంకు డాక్టర్ పి. ఎస్. మూర్తి 26వ ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ ఎర్నేని వెంకటేశ్వరరావు, డాక్టర్ ఎం. కుటుంబరావు, డాక్టర్ బలుసు రంగారావు ప్రభృతులు మాట్లాడారు. డాక్టర్ పూర్ణప్రసాద్ వందన సమర్పణ చేశారు.

కవుతరం

గుడివాడ సమితిలోని కవుతరం గ్రామంలో 1973-74 సంవత్సరానికి పంచాయితీ పన్నులు నూటికినూరుపాళ్లు వసూలుచేశారు. సిబ్బంది కృషిని గ్రామ సర్పంచ్ శ్రీ ఉప్పు నాగేశ్వరరావు అభినందించారు

కరీంనగరం

కరీంనగరం జిల్లా, తాలూకా పట్టణ స్వర్ణకారుల సంఘాల నాయకులు (శ్రీయుతులు కె. బ్రహ్మయ్య, ఎస్. రజనీకాంతాచారి, ఎం. వీరయ్య, కె. రామప్ప, జి. ఎం. ఈశ్వరాచారి, ఎస్. బ్రహ్మయ్యలు) శ్రీ వీరబ్రహ్మేంద్ర దేవాలయంలో సమావేశం జరిపారు. అనేక తీర్మానాలు చేశారు వాటిని జిల్లా కలెక్టర్‌కు రాష్ట్ర ముఖ్యమంత్రికి సమర్పించారు.

భట్టిప్రోలు

భట్టిప్రోలులో 25వ తేదీన శ్రీ టి.ఎం. రావు ఉన్నతపాఠశాల 30వ వార్షికోత్సవం, వంస్థాపకుల ఎర్పంతి శ్రీ బి. సుబ్బారావు అధ్యక్షతన జరిగాయి. శ్రీయుతులు మన్నవ గిరిధరరావు (ఎం. ఎల్. సి.), కొండవీటి వెంకటకవి, కె. శివరావు కృష్ణమూర్తి, పురికొండ రాధాకృష్ణ గుప్త మాట్లాడారు. శ్రీ పోలిశెట్టి నారాయణమూర్తి గుప్తను శ్రీ తెల్లాకుల జాలయ్య నాటక ప్రపూక్తో సత్కరించారు పాఠశాల ఉపాధ్యాయులు రు. 116 లు పారితోషికంగా యిచ్చారు. శ్రీ పురికొండ రాధాకృష్ణగుప్త దంపతులు శ్రీ కొండవీటి వెంకటకవిని పండిత శాలువతో సత్కరించారు నవరంగ్ చిత్ర కళానికేతన్ వారు చిత్రకళా ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఉపాధ్యాయులు శాస్త్ర విజ్ఞాన ప్రదర్శన ఏర్పాటు చేశారు శ్రీ ఏడ్పుల కృష్ణమూర్తి విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ టి. వి. గురునాథరావు వందన సమర్పణ చేశారు. విద్యార్థినీ, విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు గావించారు

గొల్లపూడి

గొల్లపూడిలో శ్రీ పోపని నరసింహారావు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం గత నెల 25న జరిగింది. జాలరు పతాకాన్ని శ్రీమతి పోపని నాగభూషణమ్మ ఆవిష్కరించారు. శ్రీ కొల్లూరి ఈశ్వరరావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ వసంత నాగేశ్వరరావు, శ్రీ కోపూరి సుబ్బారావు, శ్రీ చింతా వెంకటేశ్వరరావు, శ్రీ కోపటి భాస్కరరావు, శ్రీ శేజాల బుచ్చిరామకృష్ణ, శ్రీ కొడాలి వెంకటేశ్వర్లు మాట్లాడారు. శ్రీ పోపని మోహనదాసు నివేదిక సమర్పించారు. శ్రీ పి. పూర్ణచంద్రరావు, శ్రీమతి పి. నాగభూషణమ్మ బహుమతులు పంచిపెట్టారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు నాటక, నాటికలు ప్రదర్శించారు.

భద్రాచలం

భద్రాచలం పుణ్యక్షేత్రంలో యాత్రికుల సౌకర్యార్థం హైదరాబాద్ స్టేట్ బ్యాంకు సిబ్బంది సంఘం వారు రామాలయం ప్రక్కలో అతిథి గృహం నిర్మాణం చేపట్టినట్లు స్థానిక బ్రాంచి మేనేజరు శ్రీ తామాలవారి మధుసూదనరావు తెలియ చేశారు

పొన్నూరు

శ్రీ కవిరాజ మానవ స్మృతికి విద్యుత్ప్రోలు ఆయుర్వేద వైద్య సంఘం వారు సంతాపం వ్యక్తం చేశారు. డాక్టర్ టి. కె. నారాయణరావు సభకు అధ్యక్షత వహించారు. [illegible] డాక్టర్ ఎ. ఆర్. కె. మూర్తి కవిరాజ మానవ్ జీవిత చరిత్రను తెలిపారు. కవిరాజు మానవ్ స్మృతి చిహ్నంగా [illegible] విద్యార్థులకు 'రోలింగ్ షీల్డు'ను ఏర్పాటు చేయవలసిందిగా వైద్య సంఘం [illegible] ఆమేరకు సంఘం ఒక తీర్మానం చేయడం జరిగింది

భీమవరం

గునుపూడి - భీమవరం శ్రీ సోమేశ్వర జనార్దన స్వామివారి దేవస్థానానికి శ్రీ కుదికేటి సత్యనారాయణమూర్తి, ధర్మకర్తల సంఘం [illegible] ఎన్నుకున్నారు. శ్రీయుతులు [illegible] చింతలపాటి అచ్యుతరామరాజు, ఎల్లం వెంకటేశ్వరరావు, నక్కా అప్పారావు, అల్లూరి రామరాజు, శ్రీమతి వారణాశి కాశీ అన్నపూర్ణమ్మ ధర్మకర్తలు.

* * *

భీమవరం — రాయలం, ఓస్సాకొడెం గ్రామాలకు చెందిన స్వర్ణకారులు [illegible] వారు చెప్పారు.

శ్రీ కొమ్మాజు వెంకటరత్నం అధ్యక్షతన సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడు: శ్రీ అరసవల్లి వెంకటాచారి, కార్యదర్శి: శ్రీ మంగిపాక పాండురంగాచారి, కోశాధికారి: శ్రీ కొప్పర్తి సోమేశ్వరరావు, ఈ సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మికుల దినం పాటించారు.

•

భీమవరంలో షాప్సు అండ్ ఎస్టాబ్లిష్మెంట్సు ఎంప్లాయిస్ యూనియన్ సమావేశం శ్రీ కటారి రామకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. శ్రీ జేడల అప్పారావు: అధ్యక్షుడు, శ్రీ ఏలూరి వెంకటస్వామి: కార్యదర్శి, శ్రీ డేరం విశ్వనాథం: కోశాధికారిగా ఎన్నికయ్యారు.

•

భీమవరంలో శ్రీ స్వామి విశుద్ధానంద మహారాజుచే స్థాపించబడిన శంకర మఠం ఆస్తిని సొసైటీ చట్టం క్రింద జగద్గురు శంకరాచార్య సేవాసమితి అని రిజిస్టరు చేయబడింది. శ్రీ తాడమళ్ల జగన్నాథస్వామి ఈ సేవాసమితికి కార్యదర్శిగా ఎన్నికైనారు.

•

హైదరాబాద్ భాగవత విజ్ఞాన సమితి భీమవరం శాఖ కార్యవర్గానికి అధ్యక్షుడుగా శ్రీ గాదిరాజు గజగన్నాథరాజు, కార్యదర్శిగా శ్రీ కోటేటి విష్ణ్వేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ వి. వి. రమణరావు ఎన్నికయ్యారు.

చిలకలూరిపేట

సంగీత విద్వాంసుడు శ్రీ మహావాది వెంకటప్పయ్యశాస్త్రి స్మృతికి ఆంధ్రప్రదేశ్ సంగీత వాద్య కళాకారులసంఘం అధ్యక్షుడు శాసనమండలి సభ్యుడు శ్రీ షేకు అదం సాహెబ్ తమ గాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శ్రీ శాస్త్రిగారు కర్నాటక సంగీతానికి చేసిన సేవ అపారమైనదని వారు కొనియాడారు.

ద్రాక్షారామం

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాష్ట్రము నలుప్రాంతాలు, రాష్ట్రేతర భాగముల నుండి వేలాది యాత్రికులు ద్రాక్షారామం శ్రీ భీమేశ్వరస్వామి, శ్రీ మాణిక్యాంబ అమ్మవారిని సందర్శించుకుని పూజాదికములు జరిపించారు. అనంతరం శ్రీ బాలయోగి దర్శనార్థం వారు ముమ్మిడివరం వెళ్లారు.

గుంటూరు

గుంటూరులోని రాష్ట్రేతరసార్వక పండిట్ కాంగ్రెస్ వారు ఫిబ్రవరి 28వ తేదీన దేవాదాయ శాఖ చీఫ్ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరాంకు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పిస్తూ ప్రముఖ విద్యా కేంద్రమైన గుంటూరులో 'చతుర్భాగమ కళాశాల' నస్థాపించ వలసింది గానూ, ఈ కళాశాలలో చతురాగమాలతో పాటు శిల్పం, వేదం బోధించాలని, తెనాలిలోని తర్కక పరీక్ష కేంద్రాన్ని రద్దు చేయాలని కోరారు.

వరంగల్‌లో టూరిస్టుల విశ్రాంతి కేంద్రం

రు. 8 లక్షలతో నిర్మాణం

వరంగల్, మార్చి 3: రు. 8 లక్షల ఖర్చుతో 40మంది టూరిస్టులకు వసతి కల్పించడానికి గాను నిర్మిస్తున్న టూరిస్టు రెస్టుహౌస్ నిర్మాణాన్ని రాష్ట్ర టూరిజం, గ్రంథాలయాల శాఖ మంత్రి డాక్టర్ సి.హెచ్. దేవానందరావు ఆరంభించారు.

ఆర్. అండ్. బి. సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ జపీరుద్దీన్ మంత్రికి వివరాలు తెలియజేశారు. మంత్రి కేంద్ర గ్రంథాలయాన్ని వరంగల్లోని బ్రాంచి గ్రంథాలయాన్ని సందర్శించారు. మంత్రివెంట గ్రంథాలయశాఖ డైరెక్టరు శ్రీ ఎ. మనోహరరావు కూడా వున్నారు.

హైదరాబాదులో వడ్డీ వ్యాపారుల దారుణాలు

17 మంది అరెస్టు

హైదరాబాద్, మార్చి 3: హైకోర్టులో ఉద్యోగి ఒకరు దయా దాక్షిణ్యాలు ఏ కోశానా లేని ఒక వడ్డీ వ్యాపారి వద్దనుంచి రు. 200 లు అప్పు తీసుకుని, వడ్డీ రూపేణా మొత్తం రు. 30 వేలు చెల్లించారు. ఇప్పటికీ ఆ ఉద్యోగి రుణవిముక్తుడుకాలేదు. జీతాలు యిచ్చే రోజున వడ్డీ వ్యాపారులు ఆఫీసుల చుట్టూ మూగి, తాము ఇచ్చిన అప్పులకు పెద్ద యెత్తున వడ్డీలు వసూలు చేసి చాలని ఉద్యోగులను నానా యాతన పెడుతున్నట్లు ఫిర్యాదులు రాగా పోలీసులు వడ్డీ వ్యాపారులపై దాడిచేయగా పై సంఘటన వెలిసింది. మొన్న ఆటువంటి వడ్డీ వ్యాపారులు 17మందిని అరెస్టు చేశారు. ఆంధ్రప్రదేశ్ వడ్డీ వ్యాపారుల చట్టం క్రింద వారిని ప్రాసిక్యూట్ చేస్తున్నారు అని నిన్న ఇక్కడ విడుదల అయిన అధికార ప్రకటనలో తెలిపింది.

రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్లు: కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 3: రాజ్యసభకు జరగనున్న ద్వైవార్షిక ఎన్నికలకు తమ పేర్లను [illegible] పంపవలసిందిగా ప్రదేశ్ కాంగ్రెసు కమిటీలను కాంగ్రెసు కేంద్ర పార్లమెంటరీ బోర్డు నేడు కోరింది. [illegible] మార్చి 7 తేదీన [illegible] నియమావళిని [illegible]

రైల్వే సిబ్బంది అందరికీ ఒకే యూనియన్

మంత్రి శ్రీ మిశ్రా సూచన

న్యూఢిల్లీ, మార్చి 3: రైల్వే శాఖలో సిబ్బంది అందరికీ విస్తృత ప్రాతిపదికపై ఒకే యూనియన్ ఏర్పాటు కొరకై రహస్య బాలట్ పద్ధతిలో ఎన్నికలు జరపటం వాంఛనీయమని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నిన్న లోక్‌సభలో సూచించారు. ఈ విషయమై తాను, ప్రస్తుతం ఉన్న రెండు "రైల్వే సిబ్బంది సంఘాల ఫెడరేషన్ల తోను, కార్మిక శాఖతోను సంప్రతింపులు జరపగలనని ఆయన అన్నారు.

ఇకముందు ఉద్యోగులు అక్రమమైన సమ్మెలు ప్రారంభించినట్లయితే ఇతర క్రమశిక్షణ చర్యలతోబాటు "పనిచేయని రోజులకు వేతనం లేదు" అన్న సిద్ధాంతాన్ని ప్రభుత్వం అమలు జరపగలదని శ్రీ మిశ్రా హెచ్చరించారు.

వివిధ తరగతుల సిబ్బందికి వేర్వేరు యూనియన్లను ప్రత్యేకంగా గుర్తించటానికి శ్రీ మిశ్రా తన విముఖతను వెల్లడించారు.

రాజకీయ నాయకులు తమ స్వంత పలుకుబడికొరకు కార్మిక సంఘాలను వినియోగించుకొనరాదని శ్రీ మిశ్రా విజ్ఞప్తి చేశారు.

డీసెల్ యింజన్ల కొనసాగింపు

రైల్వేలో ఆవిరి ఇంజన్ల స్థానంలో క్రమంగా డీసెల్ ఇంజన్లను ప్రవేశపెట్టే పథకాన్ని ప్రస్తుతం ఆయిల్ కొరత ఏర్పడినప్పటికీ మార్చుకోవలసిన పనిలేదని శ్రీ మిశ్రా స్పష్టం చేశారు.

ఐదవ ప్రణాళికలో దేశంలోని ముఖ్యమైన రైలు మార్గాల విద్యుదీకరణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతుందని శ్రీ మిశ్రా హామీ ఇచ్చారు.

ఏమైనప్పటికీ ప్రస్తుతం ఉన్న ఆవిరి ఇంజన్లను కూడా ప్రభుత్వం కొనసాగిస్తుందని, వాటిని రద్దుచేయదని శ్రీ మిశ్రా అన్నారు.

శ్రీ మల్లారెడ్డి లొంగుబాటు

వరంగల్, మార్చి 3: అంతరంగిక భద్రతా చట్టం క్రింద పెండింగ్ వారంటులో ఉన్న వరంగల్ జిల్లా, పరకాల సహకార మార్కెటింగ్ సొసైటీ కార్యదర్శి శ్రీ మల్లారెడ్డి గత గురువారంనాడు స్థానికకోర్టులో తనకు తాను లొంగిపోయారు. అతనిని వరంగల్ సెంట్రల్ జైలుకు పంపారు. ఎరువుల బ్లాక్ మార్కెటింగ్ చేసినట్లుగా అతనిపై ఆరోపణ చేయబడింది.

మరొక ఎరువుల డీలర్ శ్రీ మార్కండేయ అనే వ్యక్తికై పోలీసులు గాలిస్తున్నారు.

తాలూకా స్థాయిలో అధికార భాషగా తెలుగు

ఉగాదినుంచి అమలుకు చర్యలు గైకొనాలని మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సూచన

హైదరాబాద్, మార్చి 3: గత మూడు రోజులుగా ఇక్కడ జరుగుతున్న రాష్ట్ర జిల్లా కలెక్టర్ల సమావేశం గత రాత్రి యిక్కడ ముగిసింది. తాలూకా స్థాయిలో ఉగాదినుంచి అధికారభాషగా తెలుగును ప్రవేశపెట్టడానికి పటిష్టమైన చర్యలు గైకొనవలసిందిగా విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఉద్బోధించారు.

కలెక్టర్ల సమావేశం పూర్తి అయిన తర్వాత ప్రభుత్వం విడుదలచేసిన ఒక పత్రికా ప్రకటనలో గ్రామీణ లెక్కలను సూక్ష్మీకరించి ప్రజల ఇబ్బందులను తీర్చడంలో జాప్యం తొలగించడానికి విపులమైన ప్రతిపాదనలు రూపొందించాలని కలెక్టర్లకు సలహా యిచ్చినట్లు పేర్కొనడం జరిగింది. రైతులకు రెవిన్యూ పాసు పుస్తకాలు అందజేయడానికి ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కలెక్టర్లను కోరారు.

పూర్తి అయిన నీటిపారుదల ప్రాజెక్టు క్రింద వసూలుచేసే అభివృద్ధి లెవీకి సంబంధించి ఆ చట్టాన్ని తగువిధంగా సవరించడం ద్వారా జాప్యాన్ని తొలగించవచ్చునని సూచించడం జరిగింది.

భూములు లేని పేదలకు భూములు పంచిపెట్టే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని కలెక్టర్లను ఆదేశించడం జరిగింది.

భూ సంస్కరణల చట్టం అమలు దృష్ట్యా దాఖలైన ఆస్తి వివరాలను పరిశీలించాలనికూడా కలెక్టర్లకు సలహా యివ్వడం జరిగింది.

ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ కె. రాజమల్లు ఆహార పదార్థాల కల్తీ సమస్యను గురించి ప్రస్తావించి, ఈ కల్తీని నిరోధించడంలో ప్రజారోగ్య శాఖాధికారులకు తోడ్పడాలని అన్నారు.

గతనెల మధ్య వరకు ప్రభుత్వం 4.75 లక్షల టన్నుల బియ్యాన్ని సేకరించిందని పౌరసరఫరాల కమిషనర్ కలెక్టర్లకు తెలియచేస్తూ, లక్ష్యాన్ని సాధించినప్పటికీ, అంతర నిల్వలు బాగా ఏర్పడడానికి వీలుగా మిల్లులెవీని అమలు పరచాలని కలెక్టర్లను కోరారు.

అమెరికా విదేశాంగ విధానంలో ఆయుధంగా చక్కెర

వాషింగ్టన్, మార్చి 3: భారతదేశం నుండి చక్కెరనెగుమతులను కట్టిపెట్టవలసిందిగా భారత ప్రభుత్వం ఇటీవల అమెరికా ప్రభుత్వాన్ని కోరింది. అంటే అమెరికా విదేశాంగ విధానాన్ని విమర్శించే భారత ప్రభుత్వానికి ఈ సౌకర్యం తాము కల్పించ జాలమని ప్రతినిధుల సభ వ్యవసాయ విషయాల ఉపసంఘం అధ్యక్షుడు స్పష్టం చేశారు.

భారతదేశం అమెరికాకు ప్రస్తుతం లక్ష టన్నుల చక్కెరను ఎగుమతి చేస్తున్నది. ఇకముందు రెండు లక్షల టన్నుల చక్కెరను ఎగుమతి చేయగలనని భారత ప్రభుత్వం సూచించింది.

అంతర్జాతీయ రంగంలో చక్కెర దిగుమతులను కూడా అమెరికా తన రాజకీయాల కొక ఆయుధంగా వినియోగిస్తున్నది. చక్కెర ధర అమెరికాలో కంటె విదేశాలలో తక్కువగా ఉన్నప్పుడు అమెరికా ప్రభుత్వం చక్కెరను తక్కువ ధరకు దిగుమతి చేసుకొని, తన మిత్రదేశాలకు తిరిగి సరఫరా చేస్తుంది. అంటే అమెరికాలోనే చక్కెర ధరలు విదేశాలలో ధరలకంటె తక్కువగా ఉన్నప్పుడు, ఎగుమతులను నిలిపివేస్తుంది.

ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు రష్యన్ విమానాల కొనుగోలుపై పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 3: ఇండియన్ ఎయిర్‌లైన్స్ సంస్థకు సోవియట్ యూనియన్ —154 విమానాలను కొనుగోలు చేసే విషయం ప్రస్తుతం వివిధ స్థాయిలలో పరిశీలనలో వున్నట్లు పౌరవిమానయాన విషయాల మంత్రి శ్రీ రాజబహదూర్ నిన్న లోక్‌సభలో ప్రకటించారు.

శ్రీ భగవత్‌ఝా ఆజాద్ అడిగిన ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానమిస్తూ ఇండియన్ ఎయిర్‌లైన్స్ విమానాల సంఖ్యను పెంచేముందు ప్రభుత్వం అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించగలదని కూడా ఆయన హామీ యిచ్చారు. ఐదవ ప్రణాళికాకాలంలో ఇండియన్ ఎయిర్‌లైన్సుకు 29 బోయింగ్ —707 విమానాలతో సమానం కాగల విమానాలు అదనంగా సేకరించవలసి వుంటుందని శ్రీ రాజబహదూర్ వివరించారు.

ఇంతకుముందు బోయింగ్ విమానాలు కొనుగోలు చేసినప్పుడు ఒక మంత్రికి రు. 50 లక్షలు కమిషన్ లభించిందనీ, ఇందులో కొంత మొత్తం ప్రధాన మంత్రికి కూడా లభించిందని శ్రీ హెచ్.సి. కచ్వాయ్ చేసిన ఆరోపణ పూర్తిగా నిరాధారమైనదని శ్రీ రాజబహదూర్ స్పష్టం చేశారు.

శ్రీ నరేంద్రసింగ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ 'ఇండియన్ ఎయిర్‌లైన్స్' మూడు బోయింగ్—737 విమానాలను కొనుగోలు చేసే నిమిత్తం అమెరికా 'ఎగుమతి—దిగుమతి' విషయాల బ్యాంకు నుంచి 86.4 లక్షల డాలర్ల ఋణం స్వీకరించిందని ఆయన చెప్పారు

పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుపై శ్రీ అద్వానీ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 3: పెట్రోలు, కిరసిన్, వంటకు వాడే గ్యాస్, ఇతర పెట్రోలియం ఉత్పత్తుల ధరలను పెంచడానికి ప్రభుత్వ నిర్ణయాన్ని జనసంఘ అధ్యక్షుడు శ్రీ యల్. కె. అద్వానీ నేడు ఖండించారు.

నాలుగు నెలల క్రితమే పెట్రోలియం ఉత్పత్తుల ధరలను విపరీతంగా పెంచి, మళ్ళీ ఇంతలోనే పెంచడం న్యాయం కాదని, ఈ నిర్ణయం దారుణమైనదని ఆయన అన్నారు

శ్రీ అద్వానీ ఒక ప్రకటనలో పార్లమెంట్ సమావేశాలు జరుగుతుండగా ఇట్టి నిర్ణయాన్ని పార్లమెంట్‌లో ప్రకటించడం ఆచారం కాగా, పెట్రోలియం మంత్రి పార్లమెంట్ బయట ఈ నిర్ణయాన్ని ప్రకటించి సభను ధిక్కరించారని విమర్శించారు.

అల్లు రామలింగయ్యకు కళాప్రపూర్ణ బిరుదు ప్రదానం

హైదరాబాద్, మార్చి 3: సినీహాస్యనటుడు శ్రీ అల్లు రామలింగయ్య 200 చిత్రాలు పూర్తిచేసిన సందర్భాన్ని పురస్కరించుకొని నిన్న రాత్రి యిక్కడ ఆంధ్ర భారతిలో వివిధ సంస్థలు ఆయనను సన్మానించి, కళా ప్రపూర్ణ బిరుదం యిచ్చారు.

శ్రీ వాస్ల వెంకటేశ్వరరావు యీ సభకు అధ్యక్షత వహించారు. ప్రధాన అతిథిగా పాల్గొన్న ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి శ్రీ రామలింగయ్యకు కుంకుమ పత్రాన్ని అందించి విగ్రహాన్ని, కళాప్రపూర్ణ బిరుద పత్రాన్ని బహూకరించారు.

శ్రీ జాబువాడా సన్మాన పత్రం చదివారు. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు శ్రీ రామలింగయ్య నటనా వైదుష్యం గురించి ప్రశంసిస్తూ ప్రసంగించారు. జస్టిస్ పి. వి. రెడ్డి యీ సందర్భంగా ప్రకటించిన పాప సీరీస్‌ను విడుదల చేశారు.

సినీ హాస్య నటుడు శ్రీ రాజబాబు రామలింగయ్యకు శాలువ, ఒక మొమెంటో బహూకరించారు. అన్నపూర్ణ అధినేత శ్రీ దుక్కిపాటి మధుసూదనరావు, ప్రముఖ నటుడు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు దంపతులు, యీ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు. శ్రీ [illegible] అల్లు రామలింగయ్యను కీర్తిస్తూ కవితాగానం చేశారు.

శ్రీ టి. ఎ. వి. శాండిల్య, నృత్య భారతి నికేతన్ కార్యదర్శి శ్రీ జె. చంద్రయ్య యీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కుమారి ఉమా భారతి కూచిపూడి నృత్య ప్రదర్శన జరిగింది.

2 సంవత్సరాల్లో హరిజన కుటుంబాలకు ఇండ్లస్థలాలు

సాంఘిక సంక్షేమమంత్రి ప్రకటన

విజయనగరం, మార్చి 3: ఏప్రియల్ 1 నుండి 2 సంవత్సరాల కాలంలో ప్రతి హరిజన కుటుంబానికి ఇండ్లస్థలాలు కేటాయించడం జరుగుతుందని అంకప్పయ్య హరిజనుల సమావేశంలో ప్రకటించారు.

పట్టణ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. కె. జగన్నాథరావు అధ్యక్షత వహించారు. సాంఘిక సంక్షేమ శాఖామంత్రి [illegible] హరిజనుల, వెనుకబడిన వర్గాల సంఘాలు సెలకొల్పి సహకార సొసైటీల ద్వారా పరపతి సమీకరించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీయుతులు చింతపల్లి నారాయణ ధావిరెడ్డి సూర్యనారాయణ, సువ్వాడ సత్యం, ప్రకాశరావు ప్రభృతులు ప్రసంగించారు. మంత్రి వాణిజ్యమండలి, రేటుపేయర్ల సంఘం, మిల్లర్ల సమావేశాలలో ప్రసంగించారు. శ్రీ జి. రామలింగం అధ్యక్షత వహించారు. శ్రీ ఎ.సూర్యారావు, శ్రీ ఎస్.శ్రీనివాసరావు విజ్ఞప్తులు సమర్పించారు.

మంత్రి ప్రెస్‌క్లబ్‌ను సందర్శించారు

రు. 175 కోట్ల మేరకు నూలు వస్త్రాల ఎగుమతి

న్యూఢిల్లీ, మార్చి 3: 1973—74లో మన దేశం నుంచి రు. 175.77 కోట్ల విలువైన నూలువస్త్రాలు ఎగుమతిఅయ్యాయి. అంతకు ముందు సంవత్సరం రు.158.34 కోట్ల మేరకు నూలు వస్త్రాలు ఎగుమతి అయ్యాయి.

వాణిజ్య శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ.సి. జార్జి నిన్న లోక్‌సభలో ఈ విషయం ప్రకటిస్తూ, నైలాన్ వంటి సింథటిక్ దారాల తయారీకి అవసరమైన పెట్రోకెమికల్ ముడిపదార్థాల దిగుమతిపై ఆంక్షలేవీ లేవని కూడా చెప్పారు.

న్యూస్‌ప్రింట్ దిగుమతికి తీవ్రంగా కృషి

న్యూఢిల్లీ, మార్చి 2: విదేశాల నుంచి త్వరితగతిన న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకొనే నిమిత్తం నౌకలను ఏర్పాటు చేయడానికై ప్రభుత్వం తీవ్రంగాకృషి చేస్తున్నదని వాణిజ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎ.సి.జార్జి నిన్న లోకసభలో ప్రకటించారు

వ్రాతపూర్వకంగా ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, తగినంతగా నౌకలు అందుబాటులో లేకపోవడం వల్ల స్కాండినేవియా దేశాల నుంచి కెనడానుంచి న్యూస్‌ప్రింట్ దిగుమతి చేసుకోడంలో కొంత ఆలస్యం జరుగుతున్నదని శ్రీ జార్జి అంగీకరించారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ ఏకాదశి

1974 మార్చి 4. సోమవారం
శుద్ధ ఏకాదశి రా. 12-44
పునర్వసు రా. 2-21 వరకు
వర్జ్యం: ము. 3-12నుంచి 4-41వరకు

లేఖలు:

పరిశ్రమల పెట్టుబడికి శ్రీ వేంకటేశ్వరస్వామి నిధులు

అయ్యా,

ఇటీవల ఆంధ్రప్రభ సంపాదకీయంలో వెలిబుచ్చిన అభిప్రాయం ప్రజల్లో ఆందోళన కలిగిస్తున్నది. విశ్వ కల్యాణవేదికయైన పుణ్యక్షేత్రం 'తిరుమల' యాత్రా స్థలంగా, ధర్మకర్తృత్వాగారంగా మారటం ప్రభుత్వ పరిపాలనా లోపాన్ని తెలియజేస్తున్నది. ధర్మకర్తలూ, ప్రభుత్వాధికారులూ, తక్షణం దేవాదాయ ధన దుర్వినియోగాన్ని ఆపి పరిశ్రమల నిర్మాణానికి: విద్యాలయాల పోషణకు, ధనాన్ని ఖర్చుచేయడం నిలిపివేయాలి. పాడుబడు దేవాలయాలను, సంగీత విద్వాంసులను, రాష్ట్ర సంస్కృతిని ఎంతో అభివృద్ధి పరచింది. అవన్నీ దేవాలయ నిధులేనా ? ఇది ప్రభుత్వానికి విన్నపు పరీక్ష. కనీసం శాసన సభ్యులైనా బాధ్యత గుర్తించాలి.

కె. విజయకుమార్,
అఖిల భారతీయ విద్యార్థి పరిషత్,
విజయవాడ.

* * *

అయ్యా,

మనది పారిశ్రామికంగా చాలా వెనుకబడిన రాష్ట్రం. ఇంతవరకు ప్రభుత్వ అశ్రద్ధవల్ల, నిధుల కొరతవల్ల అనేక యితర కారణాలవల్ల పరిశ్రమలు స్థాపించ బడలేదు. ఇట్టి సమయంలో దేవస్థాన పాలకవర్గంవారి నిర్ణయం సముచితం, అభినందనీయం. పరిశ్రమలు పెరిగి దారిద్ర్యం తొలగి ప్రజలు శుభశాంతులతో వర్ధిల్లడాన్ని దైవం వ్యతిరేకిస్తే దనటం అత్యంత హాస్యాస్పదం.

తిర్లుక సుబ్బారావు, తెనాలి.

* * *

అయ్యా,

పరిశ్రమల పెట్టుబడికి స్వామివారి నిధుల దుర్వినియోగం జరుగుతున్న తరుణంలో మీరు వ్రాసిన సంపాదకీయం చాలా బాగుంది. ఈనాడు దేశంలో పరిశ్రమలు సమ్మెలతో, లాకవుట్లతో, అవినీతితో ఎన్నో కారణాలవల్ల మూతపడటం నిత్యం చూస్తూనే ఉన్నాం. ఇట్టి తరుణంలో స్వామివారి నిధులు పరిశ్రమలలో ఉంచి దుర్వినియోగం చేయాలన్న ఆలోచన చాలా విచారకరమైనది. నేడు తిరుపతిలో స్వామిని దర్శించే సామాన్య ప్రయాణికుడు ఎన్నో యాతనలకు గురవుతున్నాడు. కొండపైకి వెళ్ళడానికి సరైన బస్సులు ఉండక చక్కని వసతులు లేక ఎన్నో అసౌకర్యాలతో బాధపడుతున్నారు. దేవస్థానం నిధులు వీటికై ఖర్చు చేయ్యాలి. దేశంలో ఎంతో మంది వ్యాధిగ్రస్తులు, వికలాంగులు, దిక్కులేక సడరోడ్లపై నిలిచి బిచ్చమెత్తుతున్నారు. వీరి కోసం సేవాకేంద్రాలు స్థాపించాలి. స్వామివారిని పెట్టుబడిదారుగా, వ్యాపారవేత్తగా మార్చే ప్రయత్నం ఎవరూ హర్షించరు, సహించరు కూడా.

లగడపాటి వెంకటేశ్వర్లు, ఖమ్మం.

* * *

అయ్యా,

తిరుపతి దేవస్థానం నిధులు 2 కోట్లవరకు ప్రతి సంవత్సరం పరిశ్రమలలో పెట్టనున్నారన్న సంగతి విని చాల ఆందోళన చెందాను. మీ సంపాదకీయంలో వ్రాసినట్లుగా దేవుని నిధులలో యాత్రికులకు ఎన్నో సౌకర్యములు కలుగ చేయవలసి యుండగా, పరిశ్రమల వైపు నిధులను మళ్లించడం చాలా అన్యాయం. తిరుమలను అందంగా, ఆకర్షణీయంగా తయారు చేసే ప్రయత్నం చేయాలి. ఒక మినీ జ్యూను ఏర్పాటు చేయ్యాలి.

జి. దయాకరరెడ్డి: తిరుపతి.

* * *

అయ్యా,

శ్రీ స్వామివారి నిధులను పరిశ్రమలకు పెట్టుబడి పెట్టడం అభ్యుదయనిరోధక శక్తులకు కంటకప్రాయంగా వుంది. ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ప్రజల ధనమైన దేవుని నిధులను ప్రజలకు ఉపయుక్తమైన పరిశ్రమలకు వెచ్చించడం తప్పుకాదు. స్వామివారి ఆదాయంలో రెండుకోట్ల పెట్టుబడితో పరిశ్రమలు నెలకొల్పి కొంతమంది నిరుద్యోగులకు ఉద్యోగులుగా మార్చడం అభినందనీయమేకదా. స్వామివారి ఆలయంలో రెండు హుండీలను పెట్టడం సముచితమా ?

మండలపు కమలు,
ఆండలవారి శ్రీనివాసరావు,
అవ్వారు పూర్ణచంద్రరావు,
ఎస్. రామబ్రహ్మం,
విజయవాడ.

మూసీ ప్రాజెక్టు వినియోగం

అయ్యా,

నల్లగొండ జిల్లాలో దాదాపు 3 కోట్ల రూపాయల వ్యయముతో 15 సంవత్సరముల క్రితము నిర్మించబడినది మూసీ ప్రాజెక్టు. దీని క్రింద 40 వేల ఎకరముల భూమి సాగు చేయుటకై సిద్ధము చేయబడినది. కాని ఈ ప్రాజెక్టు క్రింద అంత భూమి ఏ సంవత్సరము కూడా సాగుకాలేదు.

ఈ ప్రాజెక్టు ఒకసారి నిండినచో పంట కాలము మొత్తం నీరు సరిపోదు.

దీని నీటి ఒరవ సరిపోవటంలేదు.

ప్రాజెక్టు కెపాసిటీ కన్న దీని ఆయకట్టు అధికముగా నున్నది. అందువల్ల కాలువల చివరి గ్రామాలలోని కొంత ఆయకట్టును తీసి వేయడం కూడా జరిగినది.

ఈ ప్రాజెక్టులోకి నీరు వచ్చే మూసీనది, బిక్కేరు మరియు వసంత వాగులపై పలు చోట్ల అనికట్టలు నిర్మింపబడియున్నందున భారీ వర్షాలు తప్ప మామూలు వర్షాలకు ఈ ప్రాజెక్టునకు నీరురాదు.

దీనిని ప్రాజెక్టు అనటంకాని దీని పరిస్థితి మామూలు కుంటలు,చెరువులకన్న అధ్వాన్నము. సాధారణముగా కుంటలు, చెరువులు ఒకసారి నిండినచో ఆ కారు పంట పండి రెండవ కారుకు నీరు మిగిలియుండును. కాని ఈ ప్రాజెక్టులోకి నీరు ఏ కారుకూ సరిపోనందున, దీని క్రింది రైతులు నానా బాధలు పడుచున్నారు. ఈ ప్రాజెక్టు యొక్క దుస్థితిని గమనించి ప్రభుత్వము ఈ మధ్య దీనిని ఐ. డి. క్రాప్ ప్రాజెక్టుగా నిర్ణయించి కేవలము జొన్న, సజ్జ, గోధుమ, ఆముదము, వేరుసెనగ, పెసర వగైరాలు మాత్రమే పండించుకొనవలెనే కాని వరిమాత్రము సాగు చేయరాదు అని ప్రకటించినది. రైతులు ఎన్నో కష్టనష్టాలకు లోనై వ్యయ ప్రయాసలతో బీడు భూములను అచ్చుకట్టి వరి సాగుకై 40 వేల ఎకరాలు తయారు చేసిరి. కాని దుస్థితి వల్ల ఇది అంతయు వృధా అయినది.

దీనికి ఆశాజ్యోతిగా ఒకే ఒక మార్గము కనబడుచున్నది. పోచంపాడు నీరు వరంగలు వరకు వచ్చుచున్నది. వసంతవాగు వరంగలు నుండి 10, 12 మైళ్ళ దూరములో నున్నది. అట్టి పోచంపాడు నీరును వసంత వాగులో వదిలిన ఎడల మూసీ ప్రాజెక్టు 365 రోజులు నిండియుండే అవకాశము కలదు. దీనితో ఆయ్యారుగా ఉన్న 40 వేల ఎకరములలో వరి, చెరకు వగైరాలు సాగు చేయవచ్చును. ఇట్టి కార్యక్రమమును కార్య దీక్షాదక్షులైన శ్రీ వెంగళరావు ప్రభుత్వము సత్వరముగా చేపట్టి బీద రైతులకు సహాయపడగలరని మనవి.

దామిడి ప్రభాకర్‌రెడ్డి,
సూర్యాపేట.

సబ్‌ఇన్‌స్పెక్టర్ ఉద్యోగాల అడ్వర్టైజ్‌మెంటు

శ్రీ విశ్వనాథం విమర్శ

విశాఖపట్నం, మార్చి 1: ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సబ్ ఇన్‌స్పెక్టర్ల కోసం ప్రచురించిన ఒక ప్రకటనను ప్రస్తావించిన పై ఆంధ్ర ఫోరం అధ్యక్షవర్గం సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం రాష్ట్ర అంతరంగిక శాఖ కార్యదర్శికి ఒక లేఖ వ్రాశారు. ఆ ప్రకటనలో ఆంధ్రప్రాంతానికి 60 మంది, తెలంగాణాకు 90 మంది కావాలని పేర్కొన్నారని ఈ ప్రకటన జనాభానుబట్టిగాని, విస్తీర్ణమునుబట్టిగాని చూస్తే న్యాయసమ్మతంగా లేదనీ తెలంగాణాకు అనుకూలంగా అసమానపు ప్రాముఖ్యత ఇచ్చారని శ్రీ విశ్వనాథం ఆ లేఖలో పేర్కొన్నారు.

మరొక ప్రభుత్వ ప్రకటనలో మొత్తం ఖాళీలు 150 నుండి 123 కి తగ్గించి అందులో ఆంధ్రకు 43, తెలంగాణాకు 80 మంది కావాలని అన్నారు.

ఆంధ్రప్రాంతంలో ఎక్కువ నిష్పత్తిని తగ్గించారని శ్రీ విశ్వనాథం అన్నారు. తరుచుగా ఆంధ్రా, తెలంగాణా ప్రాంతాలలో ఆఫీసర్ల నియామకం 2:1 నిష్పత్తి ప్రకారం వుంటుందని అంటూ వుంటారనీ ఏ పద్ధతి ఈ ఉద్యోగాల కేటాయింపు జరిగిందో తాను తెలుసుకొన గోరుతున్నానని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ బి. బి. రామకృష్ణారావు ఒక ప్రకటనలో రాష్ట్రప్రభుత్వం ఇటీవల 2.06 జనాభాగల వరంగల్‌లోని సిబ్బందికి ఎక్కువ ఇంటి అద్దె అలవెన్సు ప్రకటించి 3.17 లక్షల జనాభాగల విజయవాడను 2.69 లక్షల జనాభాగల గుంటూరును విస్మరించినదని అన్నారు.

హైదరాబాద్, విశాఖపట్నం, వరంగల్‌లో రాష్ట్ర ప్రభుత్వ సిబ్బందికి 15 శాతంఇంటి అద్దె అలవెన్సురాగా విజయవాడ, గుంటూరు వంటి పట్టణాలకు 7.5 శాతం వస్తున్నది.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్ ఆర్చి గుడ్విన్

బ్రిటన్‌లో రాజకీయ అనిశ్చిత పరిస్థితి

లిబరల్స్ తోడ్పాటుతో అధికారంలో కొనసాగడానికి ప్రధాని హీత్ ప్రయత్నాలు

లండన్, మార్చి 3: జనరల్ ఎన్నికలలో ఏపార్టీకి మెజారిటీ రాకపోవడంతో బ్రిటన్ రాజకీయంగా అనిశ్చిత పరిస్థితిని ఎదుర్కొంటున్నది.

ఆయితే కన్సర్వేటివ్‌లు అధికారంలో కొనసాగే లక్ష్యంతో లిబరల్ పార్టీ మద్దతుకోసం ప్రయత్నాలను ప్రారంభించారు. రాజకీయ పరిస్థితి గురించి చర్చించే నిమిత్తం తనను కలుసుకొనవలసిందిగా లిబరల్ పార్టీ నాయకుడు జెరెమీ తోర్పేను ప్రధాని ఎడ్వర్డ్ హీత్ నిన్న ఆహ్వానించారు.

శ్రీ హీత్‌ను కలుసుకొనడానికి శ్రీ తోర్పే అంగీకరించినట్లు శ్రీ హీత్ కార్యాలయం ప్రకటించింది.

మొత్తం 635మంది సభ్యులుకల కామన్స్ సభలో మెజారిటీకి అవసరమైన 318 సీట్లు ఏ ఒక్కపార్టీకి రాలేదు. అందువల్ల అసాధ్యమైతే మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటుకు లేదా మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి ప్రస్తుతం తీవ్రంగా కృషి జరుగుతున్నది.

ప్రతిపక్షమైన లేబర్ పార్టీకి ఎన్నికలలో 301 సీట్లు వచ్చాయి. అంటే మెజారిటీ రావాలంటే 17 సీట్లు మాత్రమే తక్కువ.

శ్రీ హీత్ నాయకత్వంలో కన్సర్వేటివ్‌లకు 296 సీట్లు మాత్రమే వచ్చాయి. శ్రీ తోర్పే నాయకత్వంలోని లిబరల్‌కు 14 స్థానాలు, మిక్కిన చిల్లర మల్లర పార్టీలకు 24స్థానాలు వచ్చాయి.

కేవలం లిబరల్ తోడ్పాటుతో మెజారిటీ మిశ్రమ ప్రభుత్వాన్ని కన్సర్వేటివ్‌లుగాని లిబరల్‌గాని ఏర్పాటు చేయడం సాధ్యంకాదని వివిధ పార్టీల బలాబలాలు విదితం చేస్తున్నా స్కాటిష్, వేల్స్ జాతీయవాదులు, ఉత్తర ఐర్లండ్ అల్‌స్టర్‌వాదులతో సహా చిల్లర మల్లర ఇండిపెండెంట్ పార్టీల సహాయాన్ని కూడా మెజారిటీ ప్రభుత్వం ఏర్పాటుకు స్వీకరించడం చాలా అవసరం.

ప్రధాని ఎడ్వర్డ్‌హీత్ మొన్నసాయంత్రం ఎలిజబెత్ రాణిని కలుసుకుని, ప్రస్తుతానికి తాను ప్రధానమంత్రి పదవిలో కొనసాగుతూ, పార్లమెంట్‌లో వర్కింగ్ మెజారిటీ కోసం ప్రయత్నించగలనని చెప్పినట్లు తెలుస్తున్నది.



స్వయం ఉపాధికల్పనా పథకం క్రింద కర్నూలులో నెలకొల్పుతున్న ఇండస్ట్రియల్ ఎస్టేటుకు పరిశ్రమలమంత్రి శ్రీ పి.బసిరెడ్డి ఫిబ్రవరి 26న శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ప్రభృతులనుకూడా చిత్రంలో చూడవచ్చును

రాజమండ్రిలో వర్తకునికి కత్తిపోట్లు

రాజమండ్రి, మార్చి 3: రాజమండ్రి వాణిజ్యమండలి ఉపాధ్యక్షుడు, రాజమండ్రి చింతపండు వర్తకుల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ ఆసిన వెంకట అప్పారావు నిన్న రాత్రి ప్రకాశం నగర్‌లోని తన ఇంటికి నాలుగువేల రూపాయల నగదుతో రిక్షాలో వస్తుండగా కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఆయనను కత్తితో పొడిచి, నగదును తీసుకుని పరారీ అయ్యారు.

శ్రీ అప్పారావు తన కొట్టును మూసి, రిక్షాలో ఇంటికి తిరిగివస్తున్నారని, ఆరుగురు వ్యక్తులు మూడు సైకిళ్ళపై వచ్చి రిక్షాను అడ్డగించారని తెలుస్తున్నది.

ఆరుగురు గుర్తుతెలియని వ్యక్తులు రిక్షా డ్రైవర్ కళ్ళలో కారం జల్లి, శ్రీ అప్పారావును కత్తితో పొడిచి ఆయనవద్దవున్న డబ్బు సంచిని తీసుకుని పరారీ అయినట్లు తెలుస్తున్నది.

కత్తిపోటు తగిలిన శ్రీ అప్పారావును ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఆయనకు ప్రమాద పరిస్థితి తప్పినట్లు తెలుస్తున్నది.

రు. 20 వేలు విలువచేసే బియ్యం అక్రమ రవాణా

ఆకివీడువద్ద లారీ స్వాధీనం

ఆకివీడు, మార్చి 3: పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమీపానగల కల్లిపూడి గ్రామం వద్ద రాత్రి 4 గంటలకు గణపవరం నుండి అక్రమంగా రవాణా అవుతున్న బియ్యం లారీని ఏలూరు సివిల్ సప్లయి అధికారులు పట్టుకున్నారు. వాటి విలువ రు. 20 వేలు పైన వుంటుందని అంచనా. ఈ దాడిని శ్రీ కె. అప్పలస్వామి, శ్రీ ఎస్. వి. రెడ్డి, శ్రీ బి. రాధయ్య మొదలగువారు జరిపారు. సివిల్ సప్లయి ఇన్‌స్పెక్టర్ శ్రీ పి. ఇజ్రేల్‌రాజు 'ఆంధ్రప్రభ' విలేఖరితో మాట్లాడుతూ అక్రమ రవాణాను అరికట్టుటకు మా సిబ్బంది చాలా కృషి చేస్తున్నదని, దానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

గ్రహబలం

5-3-74 మంగళవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ శుద్ధ ద్వాదశి రాత్రి 9-47కు, పుష్యమి రాత్రి 12-10, ప్రయాణానికి ద్వాదశి. ఈరోజు ప్రయాణాది కార్యములు విడుచుట మంచిది.

మేషం : సహచరులతో అభిప్రాయభేదాలకు లోనవుతారు. వృత్తి ఉద్యోగాలలో పొరపాట్లు దొర్లనీయకండి. ప్రతి పనికి భయ సందేహాలుంటాయి.

వృషభం : కుటుంబ - ఆర్థిక - ఆరోగ్య సమస్యలున్నా మీ ప్రయత్నాలకు ఆటంకం లేదు. ప్రత్యక్షమయిన హాని వుండదు. వృత్తిలో సాధారణ స్థితి కొనసాగుతుంది.

మిథునం : ఆరోగ్యం నిలకడగా వుండదు. వృత్తి ఉద్యోగాలలో శ్రమకు గురవుతారు. బాధ్యతగల కార్యక్రమాలు క్రమంగా అనుకూలిస్తాయి. ఆరుద్ర వారికి మెలకువ మంచిది.

కర్కాటకం : వ్యయ ప్రయాసలుగల వ్యవహారాలుంటాయి. ప్రయాణాలకు ఆటంకాలెదురు కావచ్చు. వృత్తిలో శ్రమానంతరం స్వల్ప ఫలితం సంభవం.

సింహం : ప్రయాణ తొందరలుంటాయి. ఆలోచనలు నిలకడగా వుండవు. కార్యక్రమాలకు ఆటంకాలుంటాయి. ఓర్పు మంచిది.

కన్య : వృత్తి ఉద్యోగాల్లో పొరపాట్లు దొర్లనీయకండి. శ్రమానంతరం కొంత ఫలితం వుంటుంది. ప్రయాస వున్నా, కార్యక్రమాలు క్రమంగా అనుకూలిస్తాయి.

తుల : ఓర్పు చూపుతే మీ ఆలోచనలు ఫలిస్తాయి. బంధు మిత్రులతో అభిప్రాయ భేదాలు సమస్యలు ఎదురయినా హానివుండదు.

వృశ్చికం : త్రిప్పట శ్రమగల కార్యక్రమాలతో - స్థిరాస్తి వ్యవహారాలతో సతమతమవుతారు. వృత్తి ఉద్యోగాలు చిరాకు కలిగించినా గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది.

ధనుస్సు : కళత్రారోగ్యం బాగుండదు. కుటుంబ సమస్యలు ఆర్థిక సమస్యలు వేధిస్తాయి. సహచరులతో మెలకువ మంచిది.

మకరం : విఘ్నాలున్నా కార్యక్రమాలు ఫలిస్తాయి. శ్రమాధిక్యత వున్నా వృత్తిలో లాభం వుంటుంది. వ్యవహారాలున్నా విజయవంతంగా వుంటాయి.

కుంభం : మీ ఆలోచనలు పలువిధాలుగా సాగుతాయి. ఆర్థిక విషయాలకు ప్రాధాన్యత ఇస్తారు. వృత్తిలో ఆదాయం వుంటుంది. ఆధ్యాత్మిక ఆసక్తి ఎక్కువ.

మీనం : బంధు మిత్రులతో అభిప్రాయ భేదాలుంటాయి. సుఖశాంతులు తక్కువ. వృత్తిలో సాధారణస్థితి సంభవం.

పౌష్టికాహార పథకం అమలుకు సలహా సంస్థ

కేంద్ర స్థాయిలో ఏర్పాటు చేయాలని ఢిల్లీ సదస్సు సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 3: సమగ్రపౌష్టికాహార పథకాన్ని రూపొందించి, అమలు జరిపే నిమిత్తం సలహాలు ఇవ్వడానికి కేంద్ర స్థాయిలో ఉన్నతాధికార సంస్థ నొకదాన్ని ఏర్పాటు చేయవలసిన అవసరమున్నదని "బలవర్ధకాహార విధానం ఆసియా దూర ప్రాచ్యదేశాలలో ప్రణాళికలు, అనే అంశంపై ఇక్కడ 21 రోజులపాటు జరిగిన ఒక సదస్సు సూచించింది.

ఇండియా, ఇండోనేసియా మలేసియా, బాంగ్లాదేశ్, బర్మావంటి పెక్కు ఆసియా దేశాలతో బాటు ప్రపంచ ఆరోగ్య సంస్థ శిశు సంక్షేమ కేంద్రం సంస్థవంటి సంస్థల ప్రతినిధులు యీసదస్సులో పాల్గొంటున్నారు.

పౌష్టికాహార పథకాలను విజయవంతంగా నిర్వహించడానికి నిపుణులకు ఆర్థిక ప్రణాళికలు పంపిస్తే ప్రణాళికలలో శిక్షణనుయివ్వాలని పంపిస్తే శాస్త్ర నిపుణులు పౌష్టికాహారలోపాల నిర్ధారణకు దోహదంచేయగల పదార్థాలగురించి పరిశీలనలు జరపాలని యీ సదస్సు సిఫారసు చేసింది.

అయితే వర్ధమాన దేశాల స్థితి గతులను బట్టి నిపుణుల శిక్షణ ఆధారపడి వుంటుంది. అంతేకాక అంతర్జాతీయ సంస్థల ద్వారా వనరులను సాంకేతిక విధానాలను పరస్పరం ఎరువు పరుచుకొనడం అవసరం.

ఇందు నిమిత్తం వివిధదేశాల ఆహార బలవర్ధకాహార పథకాలను గురించి సమాచారాన్ని సేకరించి వర్ధమాన దేశాలకు అందించే నిమిత్తం ఒక సమాచార బ్యాంక్ ఏర్పాటు చెయ్యాలి- అని యీ సదస్సు పేర్కొన్నది.

పౌష్టికాహార ప్రణాళికలను సమర్థవంతంగా నిర్వహించడానికై ఆహార ధాన్యాల నిలవచేసే విధానాలను మార్కెటింగ్ పద్ధతులను మెరుగు పరచాలని వివిధదేశాలలో యీరంగంలో చేసిన పరిశోధనలను సాంకేతిక విధానాలను పరస్పరం మార్పిడి చేసుకోవాలని యీ సదస్సు సూచించింది.

ఒరిస్సాలో నేడే నూతన ప్రభుత్వం ఏర్పాటు

శ్రీమతి శతపథి మంత్రివర్గంలో కమ్యూనిస్టులకు స్థానం లభించే సూచన

భువనేశ్వర్, మార్చి 3: ఒరిస్సాలో కాంగ్రెస్-సి.పి.ఐ.లతో కూడిన మిశ్రమ మంత్రివర్గం రేపు ఏర్పడవచ్చునని భావిస్తున్నారు. గవర్నరు శ్రీ బి. డి.జట్టి ఈ కొత్త మంత్రిమండలిచేత ప్రమాణ స్వీకారం చేయిస్తారు.

గవర్నరు కొత్తమంత్రివర్గాన్ని ఏర్పాటు చెయ్యవలసిందిగా శ్రీమతి నందినీ శతపథిని కోరారు.

కొత్త మంత్రివర్గంలో ఎంతమంది సభ్యులు వుంటారనే విషయమై శ్రీమతి శతపథినుంచి ఎట్టి సమాచారం అందలేదు కాని కొత్త మంత్రి మండలిలో సి.పి.ఐ.కి చెందిన ఒక సభ్యుడు వుండవచ్చునని విశ్వసనీయంగా తెలుస్తున్నది.

పేరాశతో విజయాన్ని కాలదన్నుకున్నఅభ్యర్థి

భువనేశ్వర్, మార్చి 2: ఒరిస్సా అసెంబ్లీకి జరిగిన మధ్యంతర ఎన్నికలలో కొద్ది ఓట్ల మెజారిటీతో గెలిచిన ప్రగతి పార్టీ అభ్యర్థి ఒకరు తానింకా ఎక్కువఓట్లతో గెలవ గలనన్న పేరాశకుపోయి తిరిగి ఓట్లు లెక్కింపును కోరిన ఫలితంగా ఆయన ఓడిపోయారు.

నీల్గిరి నియోజక వర్గంనుంచి శ్రీ రాజేంద్ర చంద్ర మర్దరాజ హరిచందన్ తన సమీప అభ్యర్థి అయిన శ్రీ వనమాలిదాస్ (మార్క్సిస్టు) పై మొదట 200 ఓట్ల మెజారిటీతో గెలిచారు. కాని ఆ మెజారిటీ నచ్చక ఇంకా ఎక్కువ ఓట్లు రాగలవనే ఆశతో రెండవ సారి ఓట్లు లెక్కింపును కోరారు..

అయితే రెండవసారి లెక్కింపులో మొదట లెక్కింపులో ఓడిపోయిన శ్రీ వనమాలిదాస్ 49 ఓట్ల మెజారిటీతో గెలిచారు.

రాష్ట్రబార్ కౌన్సిల్ ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 2: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఛైర్మన్ శ్రీ పి. రామచంద్రారెడ్డి, కౌన్సిల్‌కు ఈ క్రింది 20 మంది సభ్యులపేర్లను ప్రకటించారు.

శ్రీయుతులు ఏ. అనంతరెడ్డి, ఎస్. హరిశేషరెడ్డి, మీర్జామునావర్ అలీబేగ్, ఇ. ఎల్లారెడ్డి, జి. నారాయణరావు, కె. రాఘవరావు, ఏ. సీతారామ్‌రెడ్డి, కె. రాజారెడ్డి, పి. రాజారావు, సి.వి. శేషయ్య (హైదరాబాద్), శ్రీ ఎం. నీరభద్రరావు (సికిందరాబాద్), శ్రీ వై. ఎస్. ప్రకాశరావు (శ్రీకాకుళం), శ్రీ టి. వెంకటేశ్వర్ (అనంతపూర్), శ్రీ ఎస్.వి.ఎల్. నరసింహారావు (గుంటూరు), శ్రీ వె.వి.బి. గోపాలరావు (తెనాలి), శ్రీ దె.వి. ఎస్. ఎన్. ప్రసాదరావు (విజయవాడ), శ్రీ పి. హెచ్.వి. సోమయాజులు (ఏలూరు), శ్రీ ఎం. నాగభూషణరావు (రాజమండ్రి), శ్రీ డి. ఎస్. అప్పారావు (కాకినాడ), శ్రీ ఎం.డి.ఎస్. రామమూర్తి (కర్నూలు).

ప్రజలలో అవగాహన, సమైక్యత అభివృద్ధికి దేశభాషల తోడ్పాటు

సంకుచిత ప్రాంతీయ ధోరణులను సృష్టించరాదని ప్రధాని ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 3: దేశ భాషలన్నీ ప్రజలలో సమైక్యతను, సదవగాహనను పెంపొందింప చేయాలని, సంకుచితమైన ప్రాంతీయ ధోరణుల్ని సృష్టించరాదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిన్న ఇక్కడ ఉద్ఘాటించారు.

దేశంలో ప్రస్తుతం వస్తున్న మార్పును భాషలు గుర్తించాలని, భాషా సమస్యపై ప్రజలలో వైమనస్యం, విద్వేషం, తరతమ భేదాలు ఉండడానికి అవకాశం లేదని ఆమె అన్నారు.

దేశాన్ని ఎదుర్కొంటున్న సమస్యలను ప్రజలు అవగాహన చేసుకోడానికి భాషలు దోహదం చేయడమే గాక, వాటిని పరిష్కరించడానికి కృషి చేయాలని ప్రధాని అన్నారు.

ప్రత్యేకంగా జరిగిన స్నాతకోత్సవంలో శ్రీమతి గాంధీ మాట్లాడుతూ పైవిధంగా అన్నారు. ఉర్దూ భాషకు ప్రధాని చేసిన సేవకు గుర్తుగా అలీఘర్‌లోని జామియా ఉర్దూ చాన్సలర్ శ్రీ రఫిక్ జకారియా ప్రధానికి గౌరవ డాక్టరేట్ పట్టాను ప్రదానం చేశారు. జామియా ఉర్దూనుండి ఈ గౌరవపట్టాను స్వీకరించిన తొలి వ్యక్తి ఆమే.

భారతీయ భాషలలో ఉర్దూ ఒకటి అని, భాషల గొలుసులో ఇది ఒక సంధాన భాష అని ప్రధాని అన్నారు. ఉర్దూ భాష ముస్లిందని అని అన్నవారు, ఆ భాషకు, ఆ భాషను తెలిసినవారికి అన్యాయం చేస్తున్నారని, అది సెక్యులరిజం భాష అని, ఉర్దూ అందమైన భాషేగాక, చాలా శక్తివంతమైన భాష అని, స్వాతంత్ర్య ఉద్యమంలో ఈ భాష కీలకమైన పాత్ర వహించిందని ఆమె అన్నారు.

మరొక భాషనుండి కొత్త పదాలు తీసుకొనడంలో వెనుకాడడం పనికిరాదని ఆమె అన్నారు. ఒక భాష సముచిత స్థానాన్ని పొందడంలో ప్రభుత్వ ఉత్తర్వులు కాని, శాసనాలుగానీ తోడ్పడజాలవని, ఇందుకు ప్రజల సమైక్య కృషి అవసరం అని ఆమె అన్నారు.

ఉర్దూ భాష అభివృద్ధికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శాయశక్తులా కృషి చేస్తున్నాయని, కాని ఎక్కువ బాధ్యత ప్రజలపైన, విద్యాసంస్థలపైన గలదని శ్రీమతి గాంధి అన్నారు.

దేశంలో ప్రస్తుతం వస్తున్న విప్లవం వెల్లువలో విద్యాభివృద్ధి ఎలా సాధించాలా అని, ఏవిధంగా విద్య వుండాలా అని ప్రభుత్వం చాలా ఆందోళన పడుతున్నది. అభిలషణీయ ఫలితాలు సాధించడానికి కొన్ని చర్యలు తీసుకొంటున్నట్లు ప్రధాని అన్నారు.

ప్రధానితో చర్చలకు గుజరాత్ 'ఉద్యమ' నాయకుల సమ్మతి

అహ్మదాబాద్, మార్చి3: గుజరాత్‌లో అసెంబ్లీ రద్దుకై ప్రస్తుతం ఆందోళన సాగిస్తున్న "నవనిర్మాణ సమితి" నాయకులు, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోను, ఇతర కేంద్ర నాయకులతోను చర్చలు జరపడానికి అంగీకరించారు.

ధరల పెరుగుదల, ప్రభుత్వంలో అవినీతి మున్నగువాటితోసహా వివిధ సమస్యల గురించి చర్చించడంకోసం "నవనిర్మాణ సమితి" ఒక అధికార ప్రతినిధివర్గాన్ని 48 గంటలలోగా ఢిల్లీకి పంపుతున్నది. సమితి ప్రెసిడెంట్ శ్రీ మానిషిజాని, కొందరు కార్యవర్గ సభ్యులు ఈ ప్రతినిధివర్గంలో వుండవచ్చు.

డిప్యూటీ విప్ రాజీనామా

గుజరాత్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ డిప్యూటీ విప్ శ్రీ యువరాజ ప్రవీణ్‌చంద్ర నిన్న తన శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు.

తాడేపల్లిగూడెంలో ఫుడ్‌కార్పొరేషన్ సిబ్బంది ఆందోళన

తాడేపల్లిగూడెం, మార్చి 3: తమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర కుమార్‌ను ఢిల్లీలో అరెస్టు చేసినందుకు నిరసనగా స్థానిక ఫుడ్ కార్పొరేషన్ సిబ్బంది నల్లబాడ్జీలతో ప్రదర్శనలు జరిపి నిరసన తెలియజేశారు.

బడ్జెట్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా జనసంఘ ఉద్యమం

న్యూఢిల్లీ, మార్చి 3: 1974-75 సంవత్సర కేంద్రబడ్జెట్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ఆందోళన ప్రారంభించాలని జనసంఘం వర్కింగ్ కమిటీ నేడు నిర్ణయించింది.

ఆందోళన కార్యక్రమాన్ని రూపొందించడంకోసం శ్రీయుతులు నానాజీ దేశ్‌ముఖ్, వి.కె. మల్హోత్రా, కుషాభాయ్ థాకరేలతో త్రిసభ్య ఉపసంఘాన్ని ఈ సమావేశంలో ఏర్పాటు చేశారు.

ఉపసంఘంచేసిన సిఫారసులను వర్కింగ్ కమిటీ పరిశీలించిన పిమ్మట, ఆందోళన ఏరూపంలో వుండాలన్న విషయమై తన నిర్ణయాన్ని రేపు ప్రకటిస్తుంది.

జనసంఘం ఉపాధ్యక్షుడు డాక్టర్ భాయ్ మహావీర్ నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ఈ విషయాలను తెలియజేశారు.

గుజరాత్ ఆందోళనలో మృతులసంఖ్య 69

అహమ్మదాబాద్, మార్చి 3: అహమ్మదాబాద్‌లో నిన్న జరిగిన కాల్పులలో ఇద్దరు మరణించడంతో గుజరాత్‌లో 7 వారాలుగా జరుగుతున్న ఆందోళనలో మొత్తం మరణించిన వారి సంఖ్య 69 కి పెరిగింది.

ఈ ఆందోళనలో గుర్తుతెలియని వ్యక్తులు కాల్పులు జరుపడం వల్ల ఒక సబిన్స్పెక్టర్‌తో పాటు ఇద్దరు పోలీసులు మరణించడం, అహమ్మదాబాద్‌లో రాళ్ల వర్షానికి గురై గాయపడిన పోలీసుకానిస్టేబుల్ మరణించడం, జాంనగర్‌లో లాటిచార్జివల్ల గాయాలు తగిలిన ఒక బాలుడు మరణించడం జరిగింది. ఒక్క అహమ్మదాబాద నగరంలోనే 25 మందికి పైగా మరణించారు.

ఇజ్రేలీ ప్రతిపాదనకు సిరియా తిరస్కృతి

డమాస్కస్, మార్చి 3: గోలాన్ పర్వత ప్రాంతంనుంచి సేనల ఉపసంహరణకు సంబంధించి ఇజ్రేల్ చేసిన సూచనలను సిరియా నిన్నరాత్రి తిరస్కరించిందని అధికార వర్గాల వారు చెప్పారు.

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీకిసింగర్, సిరియా అధ్యక్షుడు అసాద్‌ను కలుసుకుని ఈ విషయాన్ని గురించి చర్చించిన సందర్భంలో సిరియా తన వైఖరి స్పష్టం చేసింది. అంతేకాక, సిరియా అధ్యక్షుడు కొన్ని ప్రతిపాదనలు చేస్తూ, వాటిని ఇజ్రేలీ నాయకులకు తెలియచేయవలసిందిగా కూడా కిసింగర్‌ను కోరారు.

డాక్టర్ కిసింగర్, ఇజ్రేలీ-సిరియా వివాదాన్ని పరిష్కరించడానికై పశ్చిమాసియా దేశాలలో పర్యటిస్తూ, నిన్న మధ్యాహ్నం కైరోనుంచి డమాస్కస్ వచ్చారు.

ఇది యిలావుండగా గోలాన్ పర్వత ప్రాంతంల సమితి సేనల పర్యవేక్షణలో సిరియా సైనిక మండలాన్ని ఏర్పాటు చేయాలని ఇజ్రేల్ ప్రతిపాదించినట్లు ఈజిప్షియన్ వార్తాపత్రికలు నేడు ప్రకటించాయి. అంతేకాక, అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింగర్ మొన్న కైరో వచ్చినప్పుడు ప్రెసిడెంట్ నిక్సన్ పశ్చిమాసియా పర్యటన గురించి కూడా చర్చించి ప్రాథమికమైన ఏర్పాట్లు పూర్తిచేశారని కూడా "అకర్ ఎల్ యోమ్" పత్రిక పేర్కొన్నది. ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్‌సాదత్ అమెరికా వెళ్లనున్నట్లు కూడా ఈ పత్రిక వివరించింది.

ఈజిప్టుపై ఇరాక్ విమర్శ

బీరూట్, మార్చి 3: పశ్చిమాసియా సమస్య పరిష్కారానికై డాక్టర్ హెన్రీకిసింగర్ చేస్తున్న ప్రయత్నాలను గురించి ఈజిప్టు సోవియెట్ యూనియన్‌కు తెలియచేయకుండా వ్యవహరిస్తున్నదని ఇరాక్ విమర్శించింది.

బాగ్దాద్ నుండి వెలువడే అధికార పత్రిక ఎల్‌తావ్రా ఈజిప్టును పరోక్షంగా విమర్శిస్తూ, కొన్ని అరబ్ దేశాలకు చెందిన అధికార పక్షాలు, ఏదోవిధంగా సోవియెట్ యూనియన్ ప్రాముఖ్యాన్ని తగ్గించడానికి యత్నిస్తున్నాయని వ్యాఖ్యానించింది.

సాదత్‌తో గ్రోమికో సమావేశం

కైరో, మార్చి 3: సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆంద్రీగ్రోమికో నిన్న ఇక్కడ ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్‌సాదత్‌ను కలుసుకున్నట్లు అధికారరీత్యా ప్రకటించారు. అయితే ఈ సమావేశం వివరాలు తెలియలేదు.

శ్రీ గ్రోమికో, శ్రీ సాదత్‌ను కలుసుకోవడానికి ముందు ఈజిప్టు విదేశాంగమంత్రి శ్రీ ఇస్మాయిల్ ఫాహిమిని కలుసుకుని రెండువదఫా చర్చలు కొనసాగించారు.

ద్రవ్యోల్బణ పరిస్థితి తొలగింపుకు పారిశ్రామికవేత్తల తోడ్పాటు

కేంద్రమంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ విజ్ఞప్తి

బహదూర్‌ఘర్, మార్చి 3: దేశంలోపల, వెలుపల కూడా సంఘ వ్యతిరేకశక్తులు పన్నుతున్న కుట్రలను ప్రజలు శ్రద్ధగాగమనించాలని కేంద్ర రేడియో, సమాచారశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నిన్న హెచ్చరించారు. ఈ కుట్రలు ప్రజాస్వామ్యానికే ఒక సవాలుగా పరిణమించాయని ఆయన అన్నారు.

బహదూర్‌ఘర్ పారిశ్రామిక, వాణిజ్య మండలి వార్షిక సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ, వివిధ వస్తువుల కొరతలు, ఇతర కారణాలవల్ల ఏర్పడిన అసంతృప్తిని ఆసరాగా తీసుకొని ఈ శక్తులు పని చేయాలని చూస్తున్నాయని హెచ్చరించారు.

పారిశ్రామిక వేత్తలు ఈ సవాలును స్వీకరించి, ద్రవ్యోల్బణాన్ని ఎదుర్కొనడంలోనూ, పోటిగా నిలిచివున్న ఆర్థిక వ్యవస్థను నిర్మూలించడంలోను ప్రభుత్వానికి చేయూత నివ్వాలని శ్రీ గుజ్రాల్ విజ్ఞప్తి చేశారు. పెద్దధనాన్ని సంపాదించినందువల్ల కలిగే ఫలితాలు తీవ్రంగా వుంటాయని, అటువంటి కార్యకలాపాలను నిర్వహించేవారికి కష్టాలు తప్పవని ఆయన అన్నారు.

గుజరాత్‌లోని పరిస్థితిని గురించి ఆయన ప్రస్తావించి, కొన్ని శక్తులు కొన్ని కోర్కెలు కోరుతున్నాయని, వాటిని ఆమోదించినట్లయితే, ప్రజాస్వామ్యానికి ఇక అర్థం అంటూ వుండదని అన్నారు.

5 ఏళ్ళల్లో కేంద్ర శాసనాల అనువాదం

శ్రీ గోఖలే ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 3. కేంద్ర శాసనాలను రానున్న ఐదారు సంవత్సరాలలోను అన్ని రాష్ట్రాల అధికార భాషలలోకి అనువదించి, అంద జేయడం జరుగుతుందని న్యాయ శాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలే నిన్న ఇక్కడ సూచన ప్రాయంగా ప్రకటించారు.

అధికార భాషల రెండవ సమావేశాన్ని ఆయన ప్రారంభించారు.

వివిధ రాష్ట్రాలు తమ తమ ప్రాంతీయ భాషలలో పాలనావ్యవహారాలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర శాసనాలు ఆయా భాషలలో లభ్యం కానందువల్ల వాటిని సక్రమంగా అమలు జరపలేక పోతున్నాయని, 5, 6 ఏళ్ళలో ఈ ప్రతిబంధకం తొలగిపోగలదని ఆయన వివరించారు.

మారినర్-10 ఈ నెల 29న బుధగ్రహాన్ని సమీపించే సూచన

లాస్‌ఏంజెల్స్, మార్చి 3: అమెరికా ప్రయోగించిన మారినర్-10 వ్యోమనౌక అనంత రోదసిలో పయనిస్తూ, ఈ నెల 29న బుధగ్రహాన్ని సమీపిస్తుందని నిన్న అమెరికన్ రోదసి శాస్త్రవేత్తలు ప్రకటించారు.

ప్రస్తుతం మారినర్‌నౌక, సూర్య గ్రహానికి 8.88 కోట్ల కిలోమీటర్ల దూరంలో ఉంటూ, సూర్యగోళం వచ్చే వార్తలకు సంబంధించిన శాస్త్రీయ సమాచారాన్ని భూమిమీదికి పంపిస్తున్నది.

బుధగ్రహాన్ని గురించి వీలైనంత ఎక్కువ సమాచారాన్ని సేకరించడం మారినర్ ప్రధాన లక్ష్యం. దీనికి అవసరమైన శక్తివంతమైన రెండు టెలివిజన్-కెమెరాలు టెలిస్కోపులు, ఇతర శాస్త్రీయ పరికరాలు మారినర్‌లో ఉన్నాయి

రైల్వేటెలిగ్రాఫ్‌సిబ్బంది మెమోరాండం

న్యూఢిల్లీ, మార్చి 3: తమ కోర్కెలను అన్నింటిని ఆమోదించే వరకు రైల్ భవన్ ఎదుట తమ 'ధర్నా' కొనసాగగలదని అఖిలభారత రైల్వే టెలిగ్రాఫ్ సిబ్బందిమండలి ప్రతినిధులు గత రాత్రి రైల్వేశాఖ మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు ఒక "రిమైండర్ మెమోరాండాన్ని" అందచేశారు.

ప్రఖ్యాత న్యాయవాది శ్రీ చల్లా కామేశ్వరరావు మృతి

కాకినాడ, మార్చి 3: ప్రఖ్యాత కాకినాడ న్యాయవాది శ్రీ చల్లా కామేశ్వరరావు (93) దీర్ఘకాలం నుండిఅస్వస్థులుగావుంటూ యిక్కడ వారి స్వగృహంలో మృతి చెందారు.

ఆయన మద్రాసు, ఆంధ్ర, కలకత్తా విశ్వవిద్యాలయ ఎగ్జామినర్‌గా పని చేశారు.

న్యాయశాస్త్ర సంబంధమైన అనేక గ్రంథాలు రచించి, ఆయన భారత న్యాయవాద వర్గాలలో విశేష ఖ్యాతిని పొందారు.

ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఐదుగురు కుమారులు వున్నారు. కుమారులు శ్రీ రామారావు విశాఖపట్నంలో 'హిందూ' కరస్పాండెంటుగానూ, శ్రీ సుబ్బారావు న్యూఢిల్లీలోని టైమ్సు ఆఫ్ ఇండియాలో చీఫ్ సబ్ ఎడిటర్‌గానూ శ్రీ పి. బి. రావు ఐ. ఏ. ఎస్. న్యూఢిల్లీ లోనూ వున్నారు.

ఆయన గౌరవ స్మారక సూచకంగా టవున్ హాలు నిన్న మూసివేశారు.

స్థానిక బార్ అసోసియేషన్ నిన్న సమావేశమై శ్రీ కామేశ్వరరావు మృతిపట్లగాఢ సంతాపాన్ని వెల్లడిస్తూ తీర్మానించారు.

ఉద్యోగాన్ని బలితీసుకొన్న వర్ణాంతర వివాహం

చండీఘర్, మార్చి 3: వర్ణాంతర వివాహం చేసుకున్న నేరానికి పంజాబ్‌లో యిద్దరు యువతీ యువకులు తమ ఉద్యోగాలు కోల్పోయారు.

ఈ అంశంపై సోషలిస్టు పార్టీ నాయకుడు శ్రీ మధులిమాయే నిన్నలోక్‌సభలో ప్రస్తావించగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కలుగ జేసుకొని "వారిని తిరిగి ఉద్యోగాలలో చేర్చుకునే విషయమై తాను తగు చర్యలు గైకొనగలనని హామీనిచ్చారు.

జాట్ కుటుంబానికి చెందిన కుమారి దార్వీందర్‌కౌర్ హరిజనుడైన అజీత్‌సింగ్‌ను వివాహం చేసుకొనడంతో శ్రీ గురుగోవింద్ సింగ్ ఖల్సా కాలేజీలో వీరిని ఉద్యోగాల నుండి తీసివేశారు.

పంజాబ్ విధాన సభలోయీఅంశంపై ప్రస్తావనకు రాగా ప్రభుత్వం వారికి తగు న్యాయం చెయ్యగలదని ప్రకటించడం జరిగింది.

"ఏమైనా మేము మా హక్కులకోసం పోరాడుతాం - అని యీ దంపతులు యు. ఎస్. ఐ. విలేఖరికి తెలిపారు.

వినోబాతో రాష్ట్రపతి శ్రీ గిరి సమావేశం

వార్ధా, మార్చి 3: రాష్ట్ర పతి శ్రీ వి. వి. గిరి నిన్నఇక్కడకు 8 కి.మీ. దూరంలో గల పౌనార్ ఆశ్రమంలో సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబా భావేను కలుసుకున్నారు.

రాష్ట్రపతి, వినోబాతో 20 నిముషాల పాటు జరిపిన సమావేశంలో దేశాన్ని ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి చర్చించారు.

పిమ్మట శ్రీ గిరి ఆశ్రమవాసుల నుద్దేశించి ప్రసంగిస్తూ, సర్వోదయ కార్యకర్తలు ప్రతి గ్రామానికి వెళ్లి ఆహారధాన్యాల సేకరణలో ప్రభుత్వానికి సహకరించ వలసిందిగా రైతాంగానికి నచ్చచెప్పాలని కోరారు.

అందుకు వినోబాజీ సమాధానమిస్తూ భూమిశిస్తును ధాన్యం రూపంలో వసూలు చెయ్యాలన్న తన ప్రతిపాదనను ప్రభుత్వం ఆమోదిస్తే సర్వోదయ కార్యకర్తలు శ్రీ గిరి సూచనను ఆమోదించ గలరని తెలిపారు.

రాయ్‌బరేలీ నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగెలుపు

లక్నో, మార్చి 3: రాయ్‌బరేలీ నియోజక వర్గంనుంచి ఉత్తరప్రదేశ్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికలలో కాంగ్రెస్‌అభ్యర్థిని శ్రీమతి సునీతా చౌహాన్ తమ సమీప అభ్యర్థి అయిన శ్రీశివశంకర్ యాదవ్ (బి. కె. డి.) ని 32 ఓట్ల మెజారిటీతో ఓడించినట్లు నేటి ఉదయం ప్రకటించారు. ఈ నియోజకవర్గంలో మొత్తం 14మంది అభ్యర్థులు పోటీ చేశారు. ఈ నియోజకవర్గంలో మొత్తం మూడు సార్లు ఓట్లు లెక్కింపు జరిగింది.

చండీఘర్‌కు చొక్కారావు ప్రయాణం

హైదరాబాద్, మార్చి 3: రాష్ట్రరవాణా శాఖమంత్రి శ్రీ చొక్కారావు రేపు ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నారు. అక్కడ నుంచి ఆయన చండీఘర్ వెడతారు. పంజాబ, హర్యానాలలో రవాణా కార్పొరేషన్ల పని తీరుతెన్నుల గురించి అక్కడ చొక్కారావు చర్చలు జరుపుతారు

ప్రధానితో చెన్నారెడ్డి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 3: తెలంగాణా నాయకుడు డాక్టర్ ఎం. చెన్నారెడ్డి నేడు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొని చర్చలు జరిపారు.

షట్సూత్రపథకం అమలుకు సంబంధించి ఆంధ్రప్రదేశ్‌లో పరిస్థితి గురించి శ్రీ చెన్నారెడ్డి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధికి నివేదించినట్లు తెలుస్తున్నది.

హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాళ్ శర్మలతో కూడా డాక్టర్ చెన్నారెడ్డి చర్చలు జరిపారు

కోడిపెట తగాదాలో ఐదుగురి అరెస్టు

శ్రీనగర్, మార్చి 3: గాయపడిన ఒక కోడిపెట్ట కారణంగా నలుగురు గాయపడి, మరి ఐదుగురు పోలీసుల చేతుల్లో చిక్కిన సంఘటన ఒకటి తెలియవచ్చింది.

శ్రీనగర్‌లో మొన్న ఇద్దరు ఇరుగుపొరుగు కుటుంబాల వారు ఎవరో విసిరిన రాయితగిలి గాయపడిన ఒక కోడిపెట్ట గురించి సంఘర్షణకు దిగారు. ఈ సంఘర్షణలో నలుగురు గాయపడ్డారు.

ఈసందర్భంగా పోలీసులు 8 మందిపై కేసు పెట్టారు. కాని ముగ్గురు పరారీ అయ్యారు.

అలవాటు ఆచారాలనుబట్టి అందరికీ తెలిసిందే అయినా మనస్సులో గుర్తుపెట్టుకోవడం మంచిది.

ఎల్.జి ఇంగువ

తరతరాలుగా ఆహారం రుచికి సువాసనకు అత్యుత్తమమయినదని ప్రస్తుతించబడుతున్నది

లాల్‌జీ గోధూ అండ్ కో., సౌకార్‌పేట, మద్రాసు 600001.

దరఖాస్తులు కోరబడుచున్న

కావలెను

ఇట్టి ప్రకటనలు చదివి, దరఖాస్తులు పెట్టి ఇంటర్వ్యూలకు క్యూలో నిలబడి, చివరకు ఫలితం దక్కక విసిగి వేసారటమెందుకు?

మీరు బాగా మామూలు విద్యయైనా, వృత్తి విద్యఅయినా చదువుకొని వుంటే మీకు మీరే స్వంతంగా మీకు నచ్చిన వృత్తి వ్యాపారం చేపట్టవచ్చు. మీకు మీరే యజమానియై, హెచ్చుకోదగిన పనిచేసుకోవడంకంటె ఎక్కువ తృప్తి నిచ్చే విషయం మరొకటి లేదుగదా! మా స్వయం ఉపాధికల్పన స్కీము క్రింద చిన్న వ్యాపారం గాని, సర్వీసు గాని, పరిశ్రమగాని, ప్రారంభించి జయప్రదంగా నిర్వహించగలనని విశ్వసిస్తూ, తగిన పెట్టుబడి లేక బాధపడుతుంటే అటువంటి వారికి స్వంత వృత్తి వ్యాపార పరిశ్రమలు ప్రారంభించడానికి తగిన ఆర్థిక సహాయం చెయ్యబడగలదు.

సిండికేట్ బ్యాంక్-

మీకు సహాయం చేసే బ్యాంకు -

మీకు మీరే సహాయంచేసుకోండి

హెడ్ ఆఫీస్ : మణిపాల్ (కర్ణాటక రాష్ట్రం).

కె. కె. పాయ్ మేనేజింగ్ డైరెక్టర్.

తిరుమల తిరుపతి దేవస్థానములు

టెండరు మరియు వేలం నోటీసు

టిటిడి కల్యాణకట్టకు చెందిన క్రింది తరహాల మనుష్యుల తలవెంట్రుకలు దిగువ వివరించబడిన స్పెసిఫికేషన్ల షరతుల ప్రకారం విక్రయించబడును.

ష ర తు లు

16—3—1974 తేదీ ఉదయం 11 గంటలకు టిటిడి హుజూరు ఆఫీసు వద్ద 1—4—1974 నుండి 31—3—'75 వరకు సేకరించబడు మనుష్యుల తలవెంట్రుకల అమ్మకానికి బహిరంగ వేలం నిర్వహించబడును.

1 పొడుగు వెంట్రుకలు	16" ఆపైన
2 కురుచ వెంట్రుకలు	8 ఆపైన మరియు 16" లోపు.
3 తుక్కు.	8 లోపువి

2. బహిరంగ వేలంలో పాల్గొన గోరేవారు వేలం తేదీకి కనీసం ఒక రోజు ముందుగా రు. 1,000 — సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను. టెండరుదారు ఎర్నెస్టుమనీ క్రింద కూడా- రు. 1,000 — డిపాజిట్ చెయ్యవలెను.

3. కొనదలచిన వారు వేర్వేరు తరహాల తల వెంట్రుకలకు పైన చెప్పిన వ్యవధికి—రేట్లు సీలు వేసిన కవరులో శ్రీ టి. వెంకటేశ్వర్లు, ఎం. ఏ., డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ టిటిడి., తిరుపతి, చిత్తూరు జిల్లా వారికి 13—3—1974 తేదీ సాయంత్రం, 5—00 గంటల లోపుగా గాని ఇంకా అంతకు ముందుగాని పంపవలెను.

4. పైన తెలుపబడిన తేదీ 16—3—1974 న టిటిడి. హుజూరు ఆఫీసు, తిరుపతి వద్ద బహిరంగ వేలం నిర్వహించబడును. సీలువేసిన టెండర్లు కూడా తెరువబడును.

5. వేలాన్ని టెండరుదారు పేరగాని లేదా హెచ్చు పాటదారు పేరగాని పాట మొత్తం లేదా టెండరు మొత్తం ఏది హెచ్చు అయితే అది ఆధారంగా ఖాయంచేసే అధికారం ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకు కలదు.

6. టెండరు పెట్టేవారికి బహిరంగ వేలంలో పాల్గొనడానికి అనుమతి యివ్వబడును. ఇందుకోసం వారు ఏ అదనపు సెక్యూరిటీ డిపాజిట్టు చెల్లించనగత్యంలేదు.

7. పాటదారు లేదా టెండరుదారు 1974—75 (అంటే 1—4—1974 నుండి 31—3—1975 వరకు) 3 రకాల తల వెంట్రుకలు కొనడానికి సిద్ధపడి వుండవలెను. వారువారి రేట్లు ప్రతి రకానికీ కిలోగ్రాముకింత అని తెలుపవలెను. మూడింటిలో ఏరకానికి రేటు తెలుపక పోయినా టెండరు తిరస్కరించబడును.

8. 1974—75 సం. దానికి లభించగల మనుష్యుల తలవెంట్రుకల పరిమితి సుమారుగా [illegible] (1) పొడుపైన వెంట్రుకలు 5 నుంచి 7 టన్నులు, (2) కురుచ వెంట్రుకలు. [illegible] నుంచి 20 టన్నులు. (3) తుక్కువ వెంట్రుకలు 25 నుంచి 30 టన్నులు.

9. [illegible] టెండరు షరతులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టిటిడి. తిరుపతి, చిత్తూరు జిల్లా వారి వద్ద పొందవచ్చును.

తిరుపతి,
16—2—'74.

[సం] ఎస్. వి. సుబ్రమణియన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు

అభ్యుదయ పథంలో ఆదర్శ గ్రామం పరకాల్వ

తిరుపతి, మార్చి 2: తిరుపతికి 25 కిలోమీటర్ల దూరంలో వున్న పరకాల్వ గ్రామంలోని యువకులు ప్రభుత్వం నుంచి గానీ, పంచాయతీ సమితి నుంచి గానీ, గ్రామపంచాయతి నుంచి గానీ ఎటువంటి సహాయ సంపత్తులు లేకుండా తమ గ్రామంలో వున్న మొత్తం 25 గృహాలకు పరిరక్షిత మంచినీటి సరఫరాతో పాటు, పంపులను కూడా ఏర్పాటు చేశారు. అంతేకాకుండా, తమ గ్రామంలోని అందరినీ వారు అక్షరాస్యులుగా చేశారు. ఆ యువకులు తమ గ్రామాన్ని శుభ్రంగానూ, నిర్మలంగానూ వుంచుకున్నారు. మంచి నీరు యివ్వటానికి తమ ఇండ్లలోకి వస్తున్నందుకు ఆ గ్రామంలోని మహిళలు ఎంతో సంతోషించారు. ఇంతకుముందు ఆ గ్రామ మహిళలు మంచినీటి కోసం దూరం పోయేవారు. ఇతర అవసరాలకు కూడా వారు ఎంతో దూరం వెళ్ళి నీళ్ళు తెచ్చుకుంటూ వుండేవారు.

ఆ యువకులు గ్రామ సౌభాగ్యమే గాక, భగవంతుని విషయం కూడా ఆలోచించి, ప్రార్థనా మందిరాన్ని మరమ్మతు చేశారు. ప్రతినెల చందాలు, వేలం పాటలతో సొమ్ము వసూలు చేశారు. దానితో వారు ప్రార్థనా మందిరాన్ని నిర్వహిస్తున్నారు. ఆ యువకులు తమ గ్రామంలో ఒక పాఠశాల భవనాన్ని కూడా నిర్మించుకున్నారు. అయితే వారికి ఇరిగేషన్ గురించి ఒక సమస్య ఏర్పడింది. గ్రామమంతా పొరవంతంగా వున్న భూములతో వున్నదే గానీ, దానిని సాగుచేయడానికి తగిన నీరు కొరతగా ఏర్పడింది. ఈ గ్రామం యావత్తూ వేరుశెనగ ఉత్పత్తి మీద ఆధారపడి వుంది.

ఈ గ్రామానికి ప్రక్కనే వున్న మరొక గ్రామంలో కమ్యూనిస్టులు కొన్ని సంవత్సరాలుగా వుంటే, వారిని ఈ యువకులు తమ బోధలతో మార్చివేశారు. ఇప్పుడు వారు ఓటింగులో కూడా పాల్గొనడం మానివేశారు. స్వయం సహకారంతో పరకాల్వ గ్రామంలోని రైతులందరూ అభివృద్ధి పథంలో వున్నారు.

ఈ యువకులందరూ ఒక సంఘంగా ఏర్పడి, ఆ సంఘానికి ఆంధ్రకేసరి ప్రకాశం పేరుపెట్టుకుని, అయినవే ఆదర్శంగా వుంచుకున్నారు.

పరకాల్వ గ్రామ మంచినీటి సరఫరా పథకానికి సర్పంచ్ శ్రీ భక్తవత్సలం నాయుడు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వి. రామలింగారెడ్డి, శ్రీ యం. చంద్రశేఖరయ్య, శ్రీ వి.ఎల్.ఎన్. రెడ్డి, డాక్టర్ వెంకటశేషయ్య ప్రభృతులు హాజరైనారు. (ప. వి)

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్. సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6 వ అంతస్తు, శాస్త్రిభవన్,
మద్రాసు—6.

Tender Notice No. CED|CNE| 140|73-74, Dt.25-2-74.

శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద క్రింది పనిచేయుటకు యిటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవంవున్న కాంట్రాక్టరులనుంచి భారత రాష్ట్రపతి తరుపున సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వరుస నెం.	వివరము.	సుమారుగా ఖరీదు. రు.	ఎర్నెస్టుమనీ ధరావతు రు.	టెండరు ఫారాల ఖరీదు రు.
1.	శ్రీహరికోటలో (స్ప్రో — (SPROB) ఏరియాలో గల హెచ్. టి. పవర్ డిస్ట్రిబ్యూషన్ మరియు సబ్ స్టేషనులు.	32,00,000 —	20,000 —	20 + అమ్మకంపన్ను

షరతులు మరియు టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసునుంచి, ఆఫీస్ పనిచేసే ఏ రోజున అయినా ఉదయం 10—00 గంటల నుండి సాయంత్రం 4—00 గంటల లోపుగా 5—3—74 నుండి 12—4—74 వరకు పైనపేర్కొన్న నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చు. టెండర్లు పెట్టదలచిన వారు యిటువంటి భారీపనుల నిర్వహణకు, సాంకేతికంగానేమి, సిబ్బందిపరంగా నేమి తమకు తగు స్తోమత కలదని నిరూపించే దాఖలాను టెండరు డాక్యుమెంట్లు కోరే దరఖాస్తుతోనే పంపవలెను. వారు సాల్వెన్సీ సర్టిఫికేట్ కూడా అందచేయవలెను. టెండర్లు జారీచేసే అధికారికి టెండరు డాక్యుమెంట్లు కోరే ఏదరఖాస్తునైనా ఎట్టి కారణములు తెలుపకనే తిరస్కరించే అధికారం కలదు.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, 6 వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హాడోస్‌రోడ్, మద్రాసు—6 వారిచే 15.4.74 తేదీ మధ్యాహ్నం 2—30 గంటల వరకు స్వీకరించబడి ఆయనచే తన ఆఫీసులో ఆదేరోజున మధ్యాహ్నం 3—00 గంటలనుంచి ఆ సమయానికి హాజరుకాగోరిన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

ఎర్నెస్టుమనీ ధరావతు, టెండరు డాక్యుమెంట్లలో సూచించినవిధంగా టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్.

చిరుము | ఉచితము |

తెల్లపచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు ఆయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.

PREM TRADING CO. (S.N.),
P.O. Katri Sarai (GAYA).

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్.

గవర్నమెంటు టెక్నికల్ పరీక్షలు ఏప్రిల్ / మే 1974

ప్రింటింగ్ గ్రూప్ సబ్జక్టులలో పరీక్షలు

నోటిఫికేషన్

ప్రింటింగ్ గ్రూపు సబ్జక్టులలో లోయర్, హయ్యర్ గ్రేడ్‌లలో గవర్నమెంట్ టెక్నికల్ పరీక్షలలో అడ్మిషన్ దరఖాస్తులు స్వీకరించ డానికి ఆఖరి తేదీ 12-3-1974.

1. కంపోజిటర్ పని.
2. ప్రూఫురీడర్ పని (ఇంగ్లీషు).
3. ప్రెస్ వర్క్స్.
4. మెషిన్ వర్క్స్.
5. ప్రింటర్స్ వేర్‌హవుస్ వర్క్స్.
6. బుక్ బైండింగ్.
7. ప్లేటు వాషింగ్.
8. స్టీరియో - టైపింగ్.
9. ఎలక్ట్రో - టైపింగ్.

లిఖిత (వ్రాత) పూర్వకమైన పరీక్షలు (1) గవర్నమెంట్ ప్రెస్, కర్నూలు: (2) గవర్నమెంట్ పాలిటెక్నిక్, హైదరాబాద్‌లో - 1974 ఏప్రిల్/మే నెలలలో జరుగును. ప్రాక్టికల్ పరీక్షల సరిగా ఏతేదీని నిర్వహించబడేదీ వ్రాత పరీక్షలు జరిగే సమయంలో ప్రకటించబడును. ఇతర వివరాలకు అభ్యర్థులు ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో త్వరలో జారీచేయు నోటిఫికేషను చూడవచ్చు.

దరఖాస్తు ఫారాలు ప్రతి దరఖాస్తు ఫారానికి రు. 0-20 పైసల వంతున స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌లో గాని, రాష్ట్రంలోని ఏప్రభుత్వ ట్రెజరీలోనైనా గాని లేదా సబ్ ట్రెజరీలోగాని క్రింద పద్దుకు జమకట్టి తీసుకున్న ట్రెజరీ చలానుతో దరఖాస్తు ఫారానికి జతపరచి పంపి, ఈ ఆఫీసునుంచి పొందవచ్చును.

"XXII. Education — E. Technical — (a) Fees and other receipts - Government Technical Examinations— Fees for supply of application forms, Govt. Technical Examinations (Printing subjects), April/May, 1974."

సెక్రటరీ,
స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్ (ఏపి.)
హైదరాబాద్.

ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మన్: సిటీ ఇంప్రువ్‌మెంట్ ట్రస్టుబోర్డు - బెంగుళూరు

Notification No. CITB|TA|ACS|45|73-74
Dated. 16-2-1974.

దిగువ వివరించబడిన డోమ్లూరు ఫస్టు స్టేజిలోని షాపు స్థలాలు (షాప్ సైట్స్) [illegible]—3—1974 తేదీ ఉదయం 9—00 గంటల నుండి డోమ్లూరు ఫస్టు స్టేజిలోని 13 నెంబర్ సైట్ వద్ద బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని యిందుమూలంగా అందరికీ తెలియజేయడమైనది.

వేలం అమ్మకం 1972 సం.రపు సిటీ ఆఫ్ బెంగుళూరు ఇంప్రూవ్‌మెంట్ (డిస్పోజల్ ఆఫ్ కార్నర్ సైట్ అండ్ కమ్మర్షియల్ సైట్స్) రూల్సుకు అనుగుణంగాను, వాటికిలోబడి జరుగును. పాట మొత్తంలో 25 శాతం ఆ క్షణంలోనే హెచ్చు పాటదారుడు రొక్కం క్రింద చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

ఏ పాటనైనా ఏ కారణాలు తెలుపకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డుకు అధికారం కలదు. బోర్డు ఖాయం చెయ్యడానికి లోబడే వేలం అమ్మకం నిర్వహించబడును. షాప్ సైట్ (స్థలాల) వేలం అమ్మకం షరతులను ఇంజనీర్ ఆఫీసర్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు వారి ఆఫీసు నుంచి ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా, ఆఫీసు వేళలలో ఉదయం 11—00 గంటల నుంచి సాయంత్రం 5—00 గంటల లోపుగా పొందవచ్చును.

స్థలాలు "ఉన్నది వున్నట్టిపద్ధతిని" వేలం వేయబడును. వేలంలో పాల్గొనగోరే వారు వేలం అమ్మకం సమయముకు బాగా ముందుగా స్థలాలను చూసి, పైన సూచించబడిన వేలం చోటుకు సమయముకు హాజరు కావలసినదిగా కోరబడుతున్నారు.

వ.నెం.	సైట్ నెం.	సుమారుగా కొలత అడుగులలో	ఏరియా చ.గ.లలో	సుమారుగా కొలత మీటర్లలో	సైట్ ఏరియా చ.మీటర్లలో
1.	13	31×20	68.89	9.45×6.10	57.64
2.	14	31×20	68.89	9.45×6.10	57.64
3.	15	31×20	68.89	9.45×6.10	57.64
4.	16	31×20	68.89	9.45×6.10	57.64
5.	17	$\frac{31+30}{2} \times 2$	67.78	9.30×6.10	56.73
6.	18	30×20	66 67	9.15×6.10	55.81
7.	19	30×20	66 67	9.15×6.10	55.81
8.	20	30×20	66 67	9.15×6.10	55.81
9.	21	30×20	66 67	9.15×6.10	55.81
10.	22	30×20	66 67	9.15×6.10	55.81
11.	23	30×20	66 67	9.15×6.10	55.81
12.	24	$30\times\frac{40+20}{2}$	100.00	9.15×9.25	84.63

[సం] బి. టి. సోమన్న,
ఛైర్మన్
సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డు
బెంగుళూరు.

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

తెలుగు— ఆంగ్ల భాషా బోధిని

3 నెలలలో ఇంగ్లీషు స్వయముగ చదవనూ, వ్రాయనూ, మాట్లాడనూ అతిసులభంగా నేర్పు కొనవచ్చును. పెద్దపుస్తకము వెల రు.6-50, 200 వర్తక రహస్యములు, సెంట్లు, సోపు, హేర్‌ఆయిల్, సిరా, పౌడరు, అగరువత్తులు, పాండ్రాణి, నైలాను వత్తులు, స్నో, పండ్లపొడి, ఫినాయిల్ వగైరా చేయు విధానము రు.5.00.

Kasturi Agency,
34, P.K. G.St., Ist Lane, Madras-1.

వేలం నోటీసు

పులివెందుల గ్రామ పంచాయతీ

1974—75 సంవత్సరమునకు కడపజిల్లా పులివెందుల గ్రామపంచాయతికి సంబంధించిన యీ దిగువ కనబరచిన మార్కెట్లు మరియు బస్సు స్టాండులలో ఫీజు వసూలుచేసుకొను హక్కు, 6—3—74 వ తేదీ బుధవారము సాయంత్రము 3 గంటలనుండి బహిరంగముగా కార్యనిర్వాహక అధికారిచేగాని లేక వారి అనుమతి పొందినవారిచేగాని వేలంవేయబడును. వేలం షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

వేలం నిబంధనలు:

1 వారపు సంతమార్కెట్టులో ఫీజు వసూలు చేసుకొనుట, కసుపు తోలుకొనుటహక్కు. చెల్లించవలసిన డిపాజిటు రు. 3,000

2. బస్సుస్టాండులో ఫీజు వసూలుచేసుకొను హక్కు.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 1,000
గ్రామ పంచాయతీ ఆఫీసు,
23—2—74. (సం.) పి. లక్ష్మీనారాయణ
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
పులివెందుల.

టెండరు నోటీసు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సూపర్ వైజింగ్ స్టాఫ్ కోఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్ నెం. బి. 1426, స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం వారిచే విశాఖపట్నం అల్లిపురం ఎక్స్‌టెన్షన్ వార్డులో 16 బిల్డింగులు నిర్మాణముచేసే నిమిత్తము పేరొందిన కంట్రాక్టర్ల నుండి సీలువేయబడిన టెండర్లు తే 25.3.74 ది మధ్యాహ్నం 3—00గం. వరకు కోరబడుచున్నవి. అంచనా కట్టబడినవిలువ రూ 4,27,000 ఎర్నెస్ట్‌మనీ డిపోజిటు రూ 10,700

టెండరు డాక్యుమెంట్లు నిమిత్తం ఫీజు రూ 100— క్రాసుచేయబడిన డ్రాఫ్ట్‌లో సహా తే 16.3.74 ది మధ్యాహ్నం 3.00 గం లోగా సెక్రెటరీకి 2 కాపీలు అప్లికేషన్లు పంపవలెను. తే 19—3—74 నుండి 22 ౨ 74 తేదీ వరకు పగలు 10—00 గం నుండి మధ్యాహ్నం 3—00 గం. వరకు సెక్రెటరీ ఆఫీసులో టెండరు డాక్యుమెంట్లు జారీచేయబడును. దరఖాస్తుదార్లు స్వయముగావచ్చి టెండరు డాక్యుమెంట్లు తీసుకొనవలెను, డాక్యుమెంట్లు పోస్టులో పంపబడవు.

ఏ కారణము తెలియ జేయకనే టెండర్లు స్వీకరించుటకుగాని, తిరస్కరించుటకు గాని సెక్రెటరీకి హక్కుగలదు.

సెక్రటరీ

పి. నెం. 98/74 బి.

కలెక్టర్స్ ఆఫీసు

విశాఖపట్నం.

వేలం నోటీసు

విశాఖపట్నం స్టీలు ప్రాజెక్టు కొరకు సేకరించబడిన స్థలాలలోని క్రింది చెట్లు తేదీ. 30—3—1974 ఉదయం 11—00 గంటలకు, బాలచెర్వు, విశాఖపట్నం తాలూకా, జిల్లా వద్ద డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్, బాలచెర్వు వారి ఆఫీసులో బహిరంగ వేలంద్వారా అమ్మబడును. పాటను ఒక కమిటీ నిర్వహిస్తుంది. పాటలో పాల్గొనదలచిన వారు కమిటీవద్ద ఎర్నెస్టుమనీ క్రింద రు. 100— డిపాజిట్ చెయ్యవలెను. హెచ్చిన పాటదారు వేలానికి పిమ్మట పాట మొత్తంలో 25% కలెక్టరు, విశాఖపట్నం పేర డిమాండు డ్రాఫ్టుద్వారా డిపాజిట్ చెయ్యవలెను. మిగిలిన 75% అమ్మకం జిల్లా రివెన్యూ ఆఫీసర్, విశాఖపట్నం వారిచే ధ్రువపరచబడిన పిదప అక్కడ చెట్లు కొట్టే తొలగించవచ్చు.

కొబ్బరిచెట్లు	187
తాటిచెట్లు.	27517
ఈత చెట్లు	635
ఇతర వృక్షాలు	878
కాజరినా తోపు.	య. 120.57

కలెక్టర్,
విశాఖపట్నం.

ఆదాయపు పన్ను శాఖ

టాక్సు రికవరీ ఆఫీసు విజయవాడ.

వేలం ప్రకటన

మచిలీపట్నం వాస్తవ్యులు, శ్రీమతి టి. వి. యస్. మహాలక్ష్మమ్మ గారి నుంచి రావలసిన ఆదాయపుపన్ను, సంపద పన్ను బకాయిల వసూలు నిమిత్తం వార్కి చెందిన ఈదిగువ పేర్కొనబడిన స్థిరాస్తి ది. 5—3—74 మధ్యాహ్నం 2—00 గంటలకు, మచిలీపట్నం ఇన్‌కమ్‌టాక్సు ఆఫీసు ఆవరణలో, ఇనస్పెక్టర్ టాక్సు రికవరిస్క్వాడ్, విజయవాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

ఆస్తి షెడ్యూలు.

మచిలీపట్నం బట్టల మార్కెట్ వద్ద 1150 చ.గ. లేదా 961. 54950. చ. మీ. స్థలములోవున్నబక ఇంటిలో (అన్ సెయిర్)తో సహా సగభాగము. (పాత నెం. 11/400, క—11/401, కొత్త నెం. 11/470, 11/471 అండ్11/472) సరిహద్దులు:

(1) తూర్పు: రాజవీధి.
(2) పడమర: జాయింటు సందు.
(3) ఉత్తరం: శ్రీసి.వి.ఆచార్యులు గారి మేడ.
(4) దక్షిణం: శ్రీ కూరాళ్ళ బ్రహ్మయ్య గారి మేడ.

వేలం షరతులు వలయువారు, టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ వారిని సంప్రదించవచ్చును.

(సం) ఎ. సుబ్బారావు;
విజయవాడ—2, టాక్సు రికవరి ఆఫీసరు,
ది. 30.1.74. విజయవాడ.

జూనియర్ డాక్టర్లకు సివిల్ అసిస్టెంటు సర్జన్ల సానుభూతి

కాకినాడ, మార్చి 3: జూనియర్ డాక్టర్ల న్యాయమైన కోర్కెల పరిష్కారం పట్ల ప్రభుత్వం చూపుతున్న ఉదాసీన వైఖరిని సివిల్ అసిస్టెంటు సర్జన్ల సంఘం ప్రధాన కార్యదర్శి డాక్టర్ సి. కృష్ణారావు ఒక ప్రకటనలో తమ సానుభూతిని వ్యక్తం చేశారు. జూనియర్ డాక్టర్లపట్ల తమసంఘం సభ్యులు అంతా సానుభూతితో ఉన్నారని ఆయన తెలియజేశారు.

ఇన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటు

టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ

వేలం నోటీసు

మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఫైరికంపెనీ, రాజమండ్రివారి నుండి రావలసిన ఇన్‌కమ్ టాక్సు బకాయి వసూలు నిమిత్తము, శ్రీ తేతలి రామిరెడ్డి, అనపర్తి (పార్టనరు: మెస్సర్స్ శ్రీ వెంకటేశ్వర ఫైరి కంపెనీ) వారికిచెందిన ఈదిగువ పేర్కొనబడిన షెడ్యూలు స్థిరాస్తులు 12—3—1974, మధ్యాహ్నం3 గం:కు కాకినాడ, గాంధీనగరంలో టాక్సు రికవరి స్క్వాడు ఆఫీసువద్ద ఇన్‌కంటాక్సు ఇన్‌స్పెక్టర్, టాక్సు రికవరీ స్క్వాడ్, కాకినాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

తూర్పు గోదావరిజిల్లా రాయవరము పంచాయితీ సమితిలో చేర్చియున్న ఆస్తులు:

1. రైలుపేట క్రరి దొరయ్య రెడ్డిగారి సిధిలో 5—171డోర్ నెం. (అసెస్‌మెంటు నెం. 1023) గల పెంకుటిల్లు (మొత్తము విస్తీర్ణము 127చ.గ. అనగా 106.30 చ. మీ.)

తూర్పు. రాజవీధి.
పడమర శ్రీ తేతలి రామారెడ్డి పగయురాల జాగరీ బడ్డీలు.
ఉత్తరం: రాజవీధి.
దక్షిణం: శ్రీ కొవ్వూరి గంగిరెడ్డి ఇల్లు వగైరాలు.

2. మార్కండేయపురం (అనపర్తి రైల్వే స్టేషన్‌వద్ద) లో ఆర్.ఎస్. నెం. 207/2 లో 720 చ.గ. (అనగా 602. 64చ.మీ) ఖాళి స్థలములో 1/4వ అవిర్భక్త భాగము.

హద్దులు
తూర్పు: రాజవీధి
ఉత్తరం శ్రీ తేతలి ఆదిరెడ్డి వగైరాల ఖాళి స్థలము.
పడమర: శ్రీ సత్తి హనుమంతరెడ్డి వగైరాల ఖాళి స్థలము.
దక్షిణము: రైల్వే స్థలము.

వేలం షరతులు వలయుగోరువారు ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టర్ టాక్సు రికవరి స్క్వాడ్, కాకినాడ టాక్సు రికవరి ఆఫీసర్, విజయవాడవారి వద్దనుండి పొందవచ్చును.

(సం) ఎ. సుబ్బారావు.
విజయవాడ— 2 టాక్సు రికవరి ఆఫీసరు,
తేదీ 23.1.74. విజయవాడ

ROC NO 1632/73 A-1 పిఠాపురం మునిసిపాలిటి, 16 2 1974

పిఠాపురం మునిసిపాలిటీ ప్రకటన

1965 ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83వ సెక్షను క్రింద నోటీసు

తే 16—2—74 ది గల పిఠాపురం మునిసిపల్ కౌన్సిలు-వారి తీర్మానము 289 రు.

ఇందుమూలముగ యావన్మందికి తెలియజేయున దేమనగా 1965 వ సం.రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 83 వ సెక్షనుననుసరించి, పిఠాపురం మునిసిపల్ కౌన్సిల్ వారుతమ తే 31—12—73 గల నెం. 249 తీర్మానముతో తే 1.4.74 నుండి పిఠాపురం పరిహద్దులలో ఉన్నటువంటి భవనములు (ఇండ్లు) మరియు భవనములచే ఆక్రమింపబడిన, ఆనుకొనియున్నస్థలములపైనవాటిసాలుసరిఅద్దె (Annual rental value) పైన ప్రస్తుతమున్న ఆస్తిపన్ను (ఇంటిపన్ను) 1965సం. రం ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీలచట్టములోని 81 మరియు 85 సెక్షన్ల ప్రకారం అర్ధసం.రమునకు 9½% బదులుగా అర్ధ సం.రమునకు 12% కు హెచ్చుచేసి విధించుటకు ప్రతిపాదించుచూ తీర్మానము చేసియున్నారు. సదరు చట్టములోని 81 (2) శెక్షను ననుసరించి, తే 10—1—74 దిన తూర్పు గోదావరిజిల్లా ఎక్స్‌ట్రార్డినరీ గెజెటునందును, ఆంధ్రప్రభ దిన పత్రికలోను మునిసిపల్ ఆఫీసులోను, స్థానిక పబ్లిక్ ఆఫీసులలోను, దండోరా మూలముగాను ప్రకటింపబడెను. సదరు పన్ను హెచ్చింపుపై, ప్రకటన తేదీనుండి 30 దినముల లోపల అభ్యంతరములున్న యెడల తెలియపర్చ వలసినదిగా ప్రకటింపబడెను. సదరు పన్నువిధింపుపై చేరిన అభ్యంతరములు పరిగణనలోనికి తీసుకొనడమైనది.

సదరు ఆక్షేపణలు, ప్రస్తుతము సిబ్బందియొక్క జీతభత్యములు పెరుగుదలవల్లను, కరెంటు (ఎలక్ట్రిసిటీ) చార్జీలు, యితర అత్యవసర వస్తుసామగ్రి ధరలపెరుగుదల కారణమున యీ మునిసిపాలిటి మంచినీటి పథకము నిర్మాణము చేబట్టిన కారణమున యీ మునిసిపాలిటీ వ్యయములు పెంచుట తప్పనిసరియైన కారణమున త్రోసిపుచ్చుచూ కౌన్సిలువారు తే 31—12—73 ది గల నెం. 249 రు తీర్మానములో ప్రతిపాదించిన ఆస్తిపన్నురేట్లను ఖాయపర్చుచూ సదరురేట్లను తే 1—4—1974 నుండి విధించి వసూలుచేయుటకు తే 16—2—74 గల నెం. 289 రు తీర్మానములో తీర్మానించి యున్నారు. కాబట్టి పిఠాపురం మునిసిపల్ పరిహద్దులలో యున్నటువంటి (ఇండ్లు,భవనములు) పైన ఇండ్లచే ఆక్రమింపబడిన, ఆనుకొనియున్న స్థలములపైన సాలీనా అద్దెవింపుపై అర్ధ సం. రమునకు యీ దిగువ రేట్లు ప్రకారము తే 1—4—1974 ది నుండి విధించి వసూలుచేయుదురని తెలియజేయడమైనది.

ఆస్తిపన్ను యీ దిగువ కనపరచిన భాగములతోను వాటి ఎదుట కనపరచిన రేట్లు తోను కలిగియుండును.

ఇండ్లు మరియు వాటిచే ఆక్రమింపబడి మరియు ఆనుకొనియున్న స్థలములపై సాలుసరి అద్దెవిలువపై తే 1—4—1974 ది నుండి 1965సం. రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టములోని 85 వ శెక్షను ననుసరించి విధించి వసూలుచేయుబడ పన్నురేట్లు యీ క్రింది విధముగా నుండును.

పన్నువివరము.	సాలుసరి అద్దెవింపుపై విధింపబడు ఆస్తిపన్ను (భవనములపై) అర్ధ సం.రమునకు ప్రస్తుతము విధింపబడుచున్నపన్ను శాతము.	అర్ధ సం.రమునకు తే1—4—74 ది నుండివిధింపబడుపన్నుశాతము
1. సాధారణపన్ను (general purpose)	4%	4%
2. [illegible]	1%	1%
	2½%	3½%
3. దీపపన్ను (Lighting tax)	1½%	3%
4. నీటిపన్ను (water tax) మరియు మురుగునీటి పారుదల పన్ను (Drainage tax)	½%	½%
	9½%	12%

వి వహింపు: ప్రస్తుతము అమలులో నున్న ప్రకారము సాలుసరి అద్దెవిలువ రు 18 — లు మించని ఆస్తులపైన అట్టి ఆస్తుల స్వంతదార్లకు మరియేయితరయిల్లు లేక భూమి లేనియెడలనూ, వారిపై వృత్తిపన్ను, ఆదాయపుపన్ను లేనియెడలనూ అట్టి ఆస్తులపై (ఇండ్లునానుకొని యుండుస్థలములు) ఆస్తిపన్ను మినహాయించబడును.

యీ మునిసిపాలిటీలో ప్రస్తుతము అమలు నందున్న ఖాళీస్థలములపైన మరియు వ్యవసాయ భూములపైన విధించి వసూలుచేయబడుచున్న ఆస్తిపన్ను రేట్లయందు ఎట్టి మార్పు లేదని తెలియజేయడమైనది.

1 ప్రస్తుతము అమలులో నున్న ఆస్తిపన్నుపై నూటికి అర్ధసం.రమునకు 12½% చొ. న వసూలుచేయుబడు విద్యాపన్నుపందు మార్పులేదు.

(2) ప్రస్తుతము అమలులోనున్న ప్రకారము ఆస్తిపన్నులో ప్రతినిందురూపాయిమీద అర్ధ సం.రమునకు రూ. 0—04 పై. లు చొ. వ లైబ్రరీపన్నునూ,

3) 1958 సం. రమునకు సర్‌చార్జ్ ఆన్ ప్రాపర్టీటాక్సు ఆక్టు ప్రకారము సర్‌చార్జ్ యున్నూ విధించబడును.

(సం) పి. సుబ్రహ్మణ్యం,
పిఠాపురం, కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు,
తే 16—2—74. పిఠాపురం మునిసిపాలిటీ.

లోకసత్త చదవండి

అనన్య సామాన్యమైన ప్రచారంకల మరాఠీ దిన పత్రిక

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనులశాఖ [నీటి పారుదల విభాగము]

టెండరు నోటీసు నం. 352/ఎం తే. 21-2-74 ది

ఈ దిగువ పుదహరించినపనికి సీలువేసిన టెండర్లు గవర్నమెంటు ఆర్డరు నెం. యమ్. యస్. 1077 తే 10—7—67 ది ప్రకారము రిజిష్టరు కాబడిన క్లాసు 1 మరియు ఆపై కంట్రాక్టర్లు, మరియు గుర్తింపబడిన సంస్థలనుండి ఈ కార్యాలయము నుండి పొందిన నిర్ణీత ఫారములలో కోరబడుచున్నవి.

సీలువేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు పి.డబ్ల్యు.డి వాల్తేరు సర్కిలు విశాఖపట్నం—6 వారి కార్యాలయమునకు తే. 9—4—74 ది సాయంకాలము గం. 3—00 లలోగా అందునట్లుగా పంపవలయును. టెండర్లు ఆదేరోజున సాయంకాలము గం. 4.00 నిలు హాజరైన టెండరుదార్లు లేక వారి ఏజంట్ల సమక్షమున తెరువబడును.

టెండరు పత్రముల ఖరీదు డిమాండు డ్రాఫ్టు రూపములోగాని ప్రభుత్వ ఖజానాలో పి. డబ్ల్యు. డి. 3 అదర్ రెమిటెన్స్ హెడ్డులో తాండవ రిజర్వాయరు డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, తాండవ జలాశయరు డామ్‌సైట్ (పి.ఒ. నరశీపట్నం తాలూకా విశాఖపట్నం జిల్లా వారి ఖాతాకు జమపడునట్లుగా గాని చెల్లించి సదరు డిమాండు డ్రాఫ్టు లేక చలాను టెండరు పత్రము కొరకైన దరఖాస్తునకు తప్పనిసరిగా జతపర్చవలయును. టెండరు పత్రముల కొరకు దరఖాస్తులు తే. 23—3—74 ది దాటి చేరినచో సాధారణముగా అంగీకరించబడవు.

టెండరు పత్రము ఖరీదు ఒకసారి చెల్లించినచో ఎట్టి పరిస్థితులలోను వాపసు ఇవ్వబడదు. టెండరు పత్రములు పోస్టుద్వారా పంపబడవు. టెండరుదార్లు స్వయముగా మా కార్యాలయమునుండి అందుకొనుటకు తగు ఏర్పాటులు చేసుకొనవలయును.

క్లాసు 3 మరియు ఆపైన కంట్రాక్టర్లుగా నమోదు అయినట్లుగా బుజావు పత్రమును టెండరు పత్రముల కొరకు పెట్టు దరఖాస్తునకు తప్పనిసరిగా జతపర్చవలయును లేదా కనీసము టెండరు పత్రములుపొందు కాలమునకైనను హాజరుపర్చవలయును. లేనిఎడల టెండరు పత్రములు యివ్వబడవు. దిగువ పుదహరించిన తేదీ దాటిన తరువాత టెండరు పత్రములు యివ్వబడవు.

3 వ కాలములో చూపిన ధరావత్తు సొమ్ము డిమాండ్ డ్రాఫ్టు రూపములోగాని లేక ట్రెజరీ చలాను రూపములోగాని తప్పనిసరిగా పురదపలయును. ధరావత్తు సొమ్ము చలానా రివెన్యూ డిపాజిట్ హెడ్డులో తాండవ రిజర్వాయరు పి. డబ్ల్యు.డి. ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు తాండవ డామ్‌సైట్ పోస్టు నరశీపట్నం తాలూకా, విశాఖపట్నం జిల్లా వారి ఖాతాకు జమపడునట్లుగా చెల్లించవలయును. ధరావత్తు సొమ్మునకు చలాను లేక డిమాండు డ్రాఫ్టు జతపర్చని టెండర్లు తిరస్కరించబడును.

ఏ ఒక్క టెండరునుగాని, అన్ని టెండర్లను గాని ఏఒక్క కారణము తెలియపర్చకుండగనే తిరస్కరించుటకు సూపరింటెండింగ్ ఇంజనీరు, పి. డబ్ల్యు. డి., వాల్తేరు సర్కిలు, విశాఖపట్నం—2 వారికి సర్వ హక్కులు గలవు.

నెం	పనిపేరు.	టెండరుతో జతపర్చవలసిన ధరావత్తు సొమ్ము.	అగ్రిమెంట్ సమయమున హాజరు పర్చవలసిన బ్యాంకు గ్యారంటీసొమ్ము.	కంట్రాక్టు ఫారము.	పని స్వాధీనపరచిన తేదీనుండి పూర్తి చేయుటకు గడువు.	టెండరు ఫారముల ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	టెండరు ఫారముల కొరకు దరఖాస్తులు అందుకొనుటకు ఆఖరుతేదీ	టెండరు ఫారములు ఇవ్వబడు తేదీలు.
(1)	(2)	(3)	(4)	(5)	(6)	(7)	(8)	(9)
		రు.	రు.			రు.		
1.	విశాఖపట్నంజిల్లా నరశీపట్నం తాలూకా తాండవ రిజర్వాయర్ స్కీము. ఎడమ కాలువ కి.మీ. 17.67 (మై 11—0—223) వద్ద ఆక్విడక్టు నిర్మించుట గురించి.	2450	1650	అంసం.	6 నెలలు	10.30	23.3.74	2.4.74 నుండి 5.4.74 వరకు

షరా:— 4 వ కాలములో తెలిపిన సొమ్ము 3 వ కాలములో తెలిపిన ధరావతు సొమ్మునకు అదనము.

20—2—74.

[సం] పి. వి. రావు,
Superintending Engineer PWD
Waltair circle, Visakhapatnam-2.

మంచినీటి సరఫరా పథకాల అమలుకు ఆర్థిక సహాయం

హైదరాబాద్, మార్చి 3: రాష్ట్రంలో 1/5 పంచాయతీలకు మంచినీటి సరఫరా చేసే పథకానికి ప్రభుత్వం, జీవిత బీమాసంస్థ ఆర్థిక సహాయాన్ని అందజేస్తున్నాయి.

జీవితబీమాసంస్థ రు. 6 కోట్లు, రాష్ట్ర ప్రభుత్వం రు. 3 కోట్లు కేటాయించినట్లు తెలుస్తున్నది. ఈ పథకాన్ని వచ్చే సంవత్సరం పూర్తి చేయాలనుకుంటున్నారు.

1973-74 లో ఎగుమతుల పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 3. 1943—74లో మొత్తం రు. 2072 కోట్లు విలువగల సరుకులను విదేశాలకు ఎగుమతి చేయాలని లక్ష్యం నిర్దేశించు కొనగా, సంవత్సరంలో మొదటి 9 మాసాలలోనే రు.1691.31 కోట్ల మేరకు ఎగుమతులు జరిగినాయి.

శ్రేష్ఠమైన రైస్‌హల్లర్లు, పిండిమరలు, డికెంటిగేటర్లు, కాఫీగ్రైండర్లు మరియు రోస్టర్లు, రోటరీ మరియు సెంట్ ఆయిలు మిల్లులు, మెకానికల్ పోర్జింగ్ హామర్లు, డికార్టికేటర్లు మరియు డికార్టికేటర్ షీట్లు సేమా మరియు శిక్షణ యంత్రములు, కాస్ట్ ఐరన్ అండ్ రాట్ ఐరన్ పుల్లీలు, కౌంటర్‌షాఫ్టింగ్ బాల్ బేరింగ్స్ మరియు బ్లాకులు రింగ్ ఆయిల్ బేరింగులు మరియు బ్లాకులు, 8' x 3' x 22 G P S. షీట్లు, రబ్బరు, కాటన్ మరియు స్పాన్ బ్రాండ్ 100% శుద్ధమైన హెయిర్ బెల్టింగులు వగైరా, వగైరాలకు దయచేసి వ్రాయండి.

నవీన్ చంద్ర అండ్ కం.,
18, లింగిచెట్టి వీధి,
మద్రాసు - 1.
(ఫోను : 24595)

విజయవాడ వస్త్ర వ్యాపారస్తులచే స్వంత మార్కెట్ నిర్మాణం

మంత్రి శ్రీ వెంకటావుచే వస్త్రలత సందర్శన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 3: విజయవాడ మున్సిపాలిటీ వారు, క్లాత్‌మర్చంట్స్ అసోసియేషన్‌వారు వస్త్రలతలో షాపుల అద్దెపెంపుదల విషయమై కోర్టులకు వెళ్ళకుండా సద్భావంతో రావలసినదిగా రోడ్ల భవనాల శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు ఫిబ్రవరి28న ఉదయం విజ్ఞప్తి చేశారు.

వస్త్రలతలో షాపుల, అద్దెలను 500 శాతం పెంచాలని కోరుతూ విజయవాడ మునిసిపాలిటీ స్పెషల్ ఆఫీసర్ వర్తకులకు నోటీసులు జారీ చేశారు. 100 శాతం వరకు తాముఅద్దెలు పెంచడానికి సిద్ధంగా ఉన్నామని వర్తకులు స్పెషల్ ఆఫీసర్‌కు తెలియజేశారు అయితే ఈ విషయమై రెండు వర్గాల మధ్య ఎటువంటిరాజీ కుదరలేదు.

క్లాత్ మర్చంట్ అసోసియేషన్ పెద్దలు శ్రీ పచ్చిపులుసు వెంకట సుబ్బారావు, అధ్యక్షులు శ్రీ గుండ ధర్మారావు మాట్లాడుతూ వస్త్రలత నిర్మాణానికి 1962 లో విజయవాడ మున్సిపాలిటీకి ఏభైఐదున్నర లక్షల రూపాయలు కట్టామనీ, 1967 లో రు. 3 లక్షలు కట్టామనీ, ఆ మొత్తం 1974 ఆఖరువరకు అద్దెల రూపంలో సర్దుబాటు కాగలవని అన్నారు. 500 శాతం అద్దెలు పెంచమనడం సబబుకాదని వాదించారు. వస్త్రలతలో మొత్తం 196 షాపులు ఉన్నాయి. ఏటా రు. 2 లక్షలవరకు అద్దెల రూపంలో వస్త్రలత వారు మునిసిపాలిటీకి చెల్లిస్తున్నారు.

మున్సిపల్ భవనాలలో ఉండటంవల్ల మున్సిపల్ ఎన్నికలలో పాల్గొనేహక్కు కోల్పోయామని, దాదాపు ఆరుసంవత్సరాలుగా వస్త్రలతలో సరైన సదుపాయాలులేక, అనేక సిబ్బందులు పడ్డామని వారు తెలియజేశారు.

వస్త్రలతలో కొందరు వర్తకులు అతిమ దుకాణాలను ఇతరులకు విక్రయించడం, అద్దెకు యివ్వడం జరిగిందనీ దీనివల్ల మున్సిపాలిటీ ఏటా ఎంతో నష్టపోతున్నదనీ కనుక, అద్దె పెంపుదల సమంజసమేనని మున్సిపల్ అధికారులు తెలిపారు.

ఈ విషయమై మున్సిపల్ శాఖ మంత్రితో తాను చర్చించగలనని మంత్రివెంకటావుచెప్పగా వస్త్రలతను మంత్రి సందర్శించారు.

ఇది ఇలా ఉండగా నిన్న జరిగిన సర్వసభ్య సమావేశంలో సంఘం తరుపున అయిదుఎకరాల స్థలాన్ని సేకరించి అందులో సువిశాలమైన భవనాలు నిర్మించుకుని వస్త్రాల మార్కెట్ ఏర్పాటు చేసుకోవాలని వర్తకులు నిర్ణయించుకున్నారు ఇందు నిమిత్తం 15 మందితో మార్కెట్ స్థల సేకరణకమిటిని ఏర్పాటుచేశారు.

బడ్జెట్‌కు వ్యతిరేకంగా సమైక్య పోరాటం

రాష్ట్ర కమ్యూనిస్టు పార్టీ పిలుపు

హైదరాబాద్, మార్చి 3 కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ప్రతిపాదనలకు వ్యతిరేకంగా ప్రజలు, ముఖ్యంగా పామరులు, ప్రజాస్వామిక శక్తులు సమైక్యంగా పోరాడాలని మితవాద కమ్యూనిస్టుపార్టీ ఆంధ్రప్రదేశ్ కౌన్సిల్ కోరింది.

పార్టీ రాష్ట్ర విభాగం కార్యదర్శి శ్రీ టి. సత్యనారాయణ నిన్న ఒక ప్రకటనచేస్తూ, సాధారణ బడ్జెట్, రైల్వే బడ్జెట్ — రెండూ కూడా సామాన్య మానవునికి వెన్నుపోటు అని అభివర్ణించారు. బడ్జెట్ ప్రతిపాదనలు ఎన్నికలలో ప్రజలకు చేసిన వాగ్దానాలకు పూర్తి భిన్నంగా ఉన్నవని, సామాన్య ప్రజలు వాడే ప్రతి వస్తువుపైన పన్ను విధించడం జరిగినదని ఆయన అన్నారు.

ఈ బడ్జెట్ ప్రతిపాదనలకు అగ్రశ్రేణి వ్యాపారస్థులు, పారిశ్రామిక సంస్థలవారు స్వాగతమేసంతోషిస్తున్నారని, ఈప్రతిపాదనలలో సోషలిజం అనేది పరిమళమాత్రమైనా లేదని ఆయన తెలియజేశారు.

సరిహద్దు వివాదపరిష్కారంపై శ్రీ దేవరాజ్ అర్స్ ప్రకటన

బెంగుళూరు, మార్చి 3 మహారాష్ట్ర— కర్నాటక సరిహద్దు వివాదానికి, మహాజన్ కమిషన్ నివేదికను అమలు జరపడం లేక యధాతథ పరిస్థితిని కొనసాగించడం తప్ప వేరే ఏపరిష్కార మార్గానికి రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించదని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ డి.దేవరాజఅర్స్ రాష్ట్ర శాసనసభలో నేడు స్పష్టీకరించారు.

యామిని కృష్ణమూర్తికి ప్రియమైన కాఫీ:

"నృత్య కార్యక్రమంతో అలసట చెందినప్పుడు, నా కాఫీకోసం నేను ఎదురుచూస్తాను అవును- తప్పకుండా అది నెస్‌కాఫే-దానితో ఎంతో ఉత్తేజం కలుగుతుంది."

ఆమెకు తెలుసు కాఫీకి అలవడినవారికి తెలిసినట్టు ఇతర ఇన్‌స్టంట్ కాఫీలన్నిటికన్న నెస్‌కాఫే విశిష్టమని దానిని ప్రత్యేకం తనవంటి కాఫీ కాముకులకోసం తయారు చేశారని అత్యుత్తమమయి 100% పరిశుద్ధమయిన దక్షిణాది కాఫీ గింజలతో

నెస్‌కాఫే

నెస్‌కాఫే మిక్కిలి ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది

ACIL 392 253 TEL

ఫార్మయికా* లామినేట్‌లు అందంగా దీర్ఘకాలం నిలిచేందుకు 16 లేబరేటరీ పరీక్షలు చేయబడి ధృవపరుపబడగలవు.



ఫార్మయికా లామినేట్‌లు అందంగా కనిపిస్తాయి నిజమే ఇంతేకాదు ఫార్మయికా లామినేట్‌లు అందంగా వీలని మనగలవు సంవత్సరాలుగా కాలము మరియు వాడకపు తరుగుదలల వలన దెబ్బ తినకుండా ఇక్కడే అత్యుత్తమ లామినేట్ అయిన ఫార్మయికా వంటివి వాటి గొప్పతనం నిరూపిస్తాయి 16 లేబరీ పరీక్షల వలన హామీ చేయబడిన గొప్పతనపు తరహా

ఫార్మయికా వారు నాణ్యతకు సంబంధించినంత వరకు ఎంతో పట్టుదలతో ఉంటారు ముడి సరకు పరీక్షలు, ఉత్పత్తి మధ్య దశ పరీక్షలు మరియు తయారైన లామినేట్ పరీక్షల వలన ఫార్మయికా లామినేట్‌లు భారతదేశపు మరియు అంతర్జాతీయ గరిష్ఠ ప్రమాణాలననుసరించునట్లు ధృవపరుపబడుతుంది

ఫార్మయికా లామినేట్ ప్రతి షీట్ గ్రేడ్ 1ను చెందుకుంది ఏ లామినేట్ అయినా ఏ ఒక్క పరీక్షలో తప్పినా, ఆ బ్యాచ్ అంతా రద్దు చేయబడుతుంది—ఫార్మయికాలో సెకండ్లు లేకపోవుటకు ఇదే కారణం

ఫార్మయికా లామినేట్‌లు 4 తయారీలలో లభిస్తాయి— గ్లాస్, మ్యాట్, సూపర్ మ్యాట్ మరియు టెక్చర్డ్ అనేక రకాల వుడ్‌గ్రెయిన్, మార్బుల్స్ పాటర్న్స్ మరియు సాదా రంగులలో—అన్నీ ఫార్మయికా అంత అంతర్జాతీయమైనవి

మీకు లామినేట్‌లు అవసరం అయినప్పుడు, అత్యుత్తమమైన వానినే కొనండి—ఫార్మయికా లామినేట్‌లు కొనండి. మీ గృహ సౌందర్యానికి అంతకు తక్కువని తగవు

ఫార్మయికా లామినేట్‌లను గూర్చిన ఉచితపు పూర్తి వర్ణాత్మక కరపత్రం కోసం వ్రాయండి

డిపార్ట్‌మెంట్ నం 38/LT
ఫార్మయికా ఇండియా లిమిటెడ్
పో బాక్స్ 84, పూనా-1.

FORMICA REGD

* ఫార్మయికా—ఫార్మయికా ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్. ఫార్మయికా ఇండియా లిమిటెడ్ భారతదేశంలో వారి రైసెన్సు పొందిన వినియోగదార్లు

'ఇండియాలోను తదితర 127 దేశాలలో దొరకు డెకొరేటివ్ లామినేట్ యొక్క ఒకే ఒక బ్రాండ్—ఫార్మయికా!

ఆధికారము పొందిన డీలర్లు షేక్ గ్లాస్ మార్ట్, 5—3—945, జవహర్‌లాల్ నెహ్రూ స్ట్రీట్, హైదరాబాద్—2, శ్రీరామా కార్పొరేషన్, ఏలూరు రోడ్డు, పి ఒ బాక్సు నెం 303, విజయవాడ—2, శ్రీరామా కార్పొరేషన్, డోరు నం 613/4 వాల్తేరు, మెయిన్‌రోడ్, విశాఖపట్నం—2, గిఫ్ట్ కార్నర్, జిన్నాటవరు దగ్గర, గుంటూరు, కంద్ర సుబ్రహ్మణ్యం, 60, రథం వీధి, తిరుపతి

OBM 1186 Tel

విశాఖలో రు. 3 63 కోట్లతో నౌకాశాస్త్ర లేబొరేటరీలు

కేంద్ర రక్షణ మంత్రిత్వశాఖ శాస్త్రసలహాదారు డాక్టర్ నాగ్ చౌధురి శంకుస్థాపన

విశాఖపట్నం, మార్చి 3. రు. 3.63 కోట్ల వ్యయంతో నిర్మించే నౌకా నిర్మాణ శాస్త్ర, టెక్నాలజికల్ లేబొరేటరీస్‌కు నిన్న సాయంత్రం కేంద్ర రక్షణశాఖ మంత్రి శాస్త్రీయ సలహాదారు, రీసెర్చి, అభివృద్ధి సంస్థల డైరెక్టర్ జనరల్ డాక్టర్ బి. డి. నాగ్‌చౌధురి శంకుస్థాపన చేశారు. ఈ లేబొరేటరీస్ దేశంలో మొట్టమొదటి సారిగా పెద్ద ఎత్తున నిర్మించ బడుతున్నాయి. ఈ లేబొరేటరీస్ 71 ఎకరాల విస్తీర్ణంలో జాతీయరహదారిమీద, పారిశ్రామిక-ఎస్టేట్‌కు వెనుక నిర్మించబడుతుంది. ప్రాజెక్టు మొదటి దశ నిర్మాణ వ్యయం రు. 2.4 కోట్లకు అంచనా వేయబడింది. రెండవ దశ నిర్మాణ వ్యయం రు. 1.23 కోట్లకు అంచనా వేయబడింది.

ఈ సందర్భంగా డాక్టర్ నాగ్ చౌధురి మాట్లాడుతూ ఈ లేబొరేటరీస్‌లో ఆయుధాలు, సబ్‌మెరీన్లు మున్నగునవి కూడా నౌకా నిర్మాణంతోపాటు తయారు చేయబడుతాయని, భారతదేశంలో యింత పెద్ద ఎత్తున నిర్మించే ప్రాజెక్టు యిదే మొదటిదని అన్నారు. ఈ లేబొరేటరీస్ చేసే కృషివల్ల, దీని అభివృద్ధివల్ల దేశంలో నౌకాబలం మరింత పటిష్టవం కాగలదని ఆయన అన్నారు. ఆయన అడ్మిరల్ రావునాద్, డాక్టర్ ఎస్. భగవంతంల సేవలకు కృతజ్ఞతలు తెలియచేశారు.

కమాండర్ లెఫ్టినెంట్ కల్నల్ హెచ్. సుందర్ శివ్ స్వాగతం చెప్పారు. కెప్టెన్ పి. ఆర్. సేన్ (లేబొరేటరీస్ డైరెక్టర్) కూడా ప్రసంగించారు. (మ. వి.)

ఉంగరాలకు అభ్యంతరం!

బులాందశహర్, మార్చి 2: ఇక్కడ వోట్లు లెక్కింపు జరుపడానికి వచ్చిన అధికారులను వోట్లు లెక్కింపు ప్రారంభించడానికి ముందుగానే చేతివ్రేళ్ళకుగల ఉంగరాలను తీయవలసిందిగా ఆదేశించడం జరిగింది. ప్రతిపక్షాలకు చెందిన కొంతమంది అభ్యర్థులకు వచ్చిన వోట్లను చెల్లనివిగా చేయడానికి ఈ ఉంగరాలతో బ్యాలట్ కాగితాలపై కొన్ని ముద్రలు వేయడానికి అవకాశంవున్నట్లు కొన్ని రాజకీయ పక్షాలు ఆరోపించినదృష్ట్యా ఈచర్య గైకొన్నట్లు జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ ఎ. కె. దాస్ విలేఖరులకు తెలియ చేశారు.

అయితే కొంతమంది అధికారులు మాత్రం తమ వ్రేళ్ళకుగల ఉంగరాలు వివాహం సందర్భంగా ధరించినవనో, లేక సాధువులు ఇచ్చినవనో పేర్కొన్న వాటిని వ్రేళ్ళనుంచి తొలగించడానికి తిరస్కరించినట్లు తెలుస్తున్నది.

కేరళ స్టేట్ లాటరీ ద్వారా

అదృష్టం, సౌఖ్యం, సౌభాగ్యం.

★ 56 వ లాటరీ యిచ్చు ఆకర్షణీయమైన నూతన బహుమతి విధానం ★

మొదటి బహుమతి రు. 1.00,000 (ఒక లక్ష)
(అన్ని సీరిస్‌కు ఉమ్మడి)

రెండవ బహుమతి రు. 50 000 (యాభైవేలు)
[అన్ని సీరిస్‌కు ఉమ్మడి]

మూడవ బహుమతి రు. 25,000 (ప్రతి సీరిస్‌లో ఒకటి)	నాలుగవ బహుమతి రు. 10,000 (ప్రతి సీరిస్‌లోను ఒకటి)
అయిదవ బహుమతి రు. 5,000 (ప్రతి సీరిస్‌లో ఒకటి)	ఆరవ బహుమతి రు. 1,000 (ప్రతి సీరిస్‌లోను అయిదు)
ఏడవ బహుమతి రు. 500 (ప్రతి సీరిస్‌లోను ఏది)	లక్కీ బహుమతి రు. 100 (ప్రతి వెయ్యి టిక్కెట్లలోను ఒకటి)

మొత్తం బహుమతులు ఆరు లక్షలు

ఉజ్జ్వలమైన రేపటికి నేడే ఒక కేరళ స్టేట్
లాటరీ టిక్కెట్టు కొనండి
దాని ఖరీదు ఒక్క రూపాయి మాత్రం

డ్రా 23-3-1974

జారీ చేసినది:
డైరెక్టర్, కేరళ స్టేట్ లాటరీస్, త్రివేండ్రం-695001

ప్రత్తి పండించే రైతులకు హెచ్చరిక!

మెటాసిస్టాక్స్‌ను పాడి సారాన్ని పీల్చే పురుగుల నుండి మీ పంటను కాపాడుకోండి

ఫోలిథియాన్ కొరికి తినే పమిలే అన్ని చీడపురుగులను గొప్పగా నివారిస్తుంది.

మెటాసిడ్ కాంబి (పొడి లేక ద్రవము) ప్రతి కాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టుతుంది.

మెటాసిస్టాక్స్, ఫోలిథియాన్, మెటాసిడ్ కాంబిలను వాటి ప్రతి ప్యాక్‌లో వుండే కరపత్రాన్ని చదివి అట్లే వాడండి చీడపురుగుల వలన ప్రత్తి పంటకు వచ్చే నష్టాన్ని పూర్తిగా అపుటకు తప్పక వాడండి

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

25% ఉగాదివరకు మాత్రమే!

80/20 టెరీకాట్ షర్టింగ్ బిట్ రు. 24 18
100% పాలిస్టర్ సూటింగ్ బిట్ ,, 40 30
100% గ్వాలియర్ టెరీకాట్ బిట్ 55 45
644 జపాన్ జార్జెట్ చీర ,, 75 55
సెంథటిక్ ఎంబ్రాయిడరీ చీర ,, 130 110

శ్రీకృష్ణాషోరూమ్

విజయవాడ

నేడే ప్రారంభం! ఫోన్ నెం. 74543

నేషనల్ షూ కంపెనీ
(హెడ్డాఫీసు)
హనుమాన్ పేట,
విజయవాడ-3.

మీ ఆదరాభిమానములతో
మా పదమూడవ రిటైల్ షో రూంను నంద్యాలలో
ది 4—3—74వ తేదీన ఉదయం 9 గం. ల కు ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు సంతసిస్తున్నాము.
ఈ యెన్నికలో సాటిలేనివి, మన్నికలో మేటియైనవి
'నేషనల్' పాదరక్షలు

త్వరలో — గుంతకల్

పట్టణవారీగా డీలర్లు కావలెను.

"ఐవరీ" (IVORY) బ్రాండ్

హార్డ్ క్రోమ్ లైనర్ - పిస్టన్

★ మిక్కిలి ప్రశస్తమైనది ★ సరసమైన ధరలు
డీలర్‌షిప్‌కు సంప్రదించండి

ఉత్పత్తిదారులు: మూన్‌లైట్ ఎలెక్ట్రో ప్లేటర్స్.
16, విజయ్‌ప్లాట్, రాజకోట—2 (గుజరాత్)

ఉగాది శుభాకాంక్షలు!
కొత్త సంవత్సరాన్ని
కొత్త చీరెలతో ఆరంభించండి

అవును, ఉగాది శోభను ఉద్దీపింప జేసే అందమైన చీరెలు: వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, ధర్మవరం, సిద్దిపేట, గుంటూరు వగైరా వివిధ కేంద్రాలనుండి వచ్చియున్నాయి.
హాండ్‌లూమ్ హౌస్ మాత్రమే వీట న్నిటిని కలిగియుంది.
విశిష్టమైన డిజైన్లలో మీకోసం.

మద్రాసులో ఒకే ఒక
హాండ్‌లూమ్ హౌస్
9, రత్తన్‌బజారు నంద్ము

రేడియో

శక 1895 ఫాల్గుణ 14
మంగళవారం మార్చి 5

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 పద్మాస్వామినాథన్, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—46 చిత్రసీమ, 8—20 విజయవాడ వలె, మధ్యాహ్నం: 11—46 ఉన్నత పాఠశాలంకు, 12—05 సంగీత సుధ, ఎం. డి. రామనాథన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ 1—30 వనితావాణి, సాయంత్రం: 5—30 పద్మా స్వామినాథన్, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు 8—00 నాటిక, (విజయవాడ నుండి రిలే) 8—30 షేక్ చిన్నమౌలా సాహెబు: నాద స్వరం, 9—15 భ్రమరవిన్యాసం శ్యామ శంకరశాస్త్రి కృతులు 9—45 ఫిల్మీ టున్స్, 10—00 విజయవాడ వలె, 11—00 ప్రసార సమాప్తి

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—06 భక్తిరంజని, 7—15 ఉస్తాద్ అమీర్‌ఖాన్ 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 కె. రామకృష్ణయ్య వయొలిన్, మధ్యాహ్నం 11-45 ఉన్నత పాఠశాలకు 12—05 కె రామకృష్ణయ్య వయొలిన్, 12—40 కార్మికుల కార్యక్రమము, 12—20 చిత్రతరంగిణి, 1—30 వనితావాణి, సాయంత్రం 5—30 హైదరాబాద్ వలె, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలిత సంగీతం, 6—30 పురాణకాలక్షేపం, 6—45 కిసాన్లు, 7—45 యువవాణి, 8—00 (ప్రేమించి పెళ్ళి చేసుకో నాటక రచన మురళి, 10—00 జలిజెపల్లి రామకృష్ణ శాస్త్రి అన్నవరపు రామస్వామి: వయొలిన్ దండమూడి రామమోహనరావు: మృదంగం 11—00 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—35 సంగీతామృతం: ఆర్. పిచ్చుమణి: వీణ, 7—25 మెల్లిసై, 7.45 కె.వి. కృష్ణన్: గాత్రం, 9—04 చిత్రగానం, మధ్యాహ్నం: 12—04 విజయలక్ష్మి నటరాజన్, 12.50 సంగీతమంజరి, ఎస్. జి. కిట్టప్ప, 2.10 వాద్యగోష్ఠి, 2—30 లలితా శివకామన్ 3—0 విజయలక్ష్మి నటరాజన్, సాయంత్రం 5—04 ఆర్. జయలక్ష్మి: వీణ, 7—00 చిత్రగానం, 8—04 రాగం, తానం పల్లవి: తురయూర్ ఆర్. రాజగోపాలశర్మ, 10.30 హిందూస్థానీ సంగీతం భీమ్‌సేన్ జోషి: గాత్రం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు ... 2 1 3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం మంగళధ్వని, 7—05 తె. వా., 7—15 మద్రాసు ఎ వలె, మధ్యాహ్నం: 12—30 తె. వా., సాయంత్రం 4—13 కార్యక్రమ వివరణ, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె.వా., 9—45 వయొలిన్: నీలయ విద్యాంసులు, 11—00 ప్రసార సమాప్తి.

కొటాబాద్‌లో ఆరోగ్యకేంద ఉద్యోగుల భవనానికి ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 2: మెహబూబ్ నగర్ పంచాయతీ సమితిలోని కొట్కాబాదిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన స్టాఫ్ క్వార్టర్సుకు రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

సమాచారశాఖ మంత్రి శ్రీ ఇబ్రహీం ఆలీ అన్సారి ఆపరేషన్ థియేటర్‌కు ప్రారంభోత్సవం చేశారు.

కలెక్టరు శ్రీ సయద్ హైదర్ రజా, సమితి అధ్యక్షుడు శ్రీ రామ కృష్ణారెడ్డి కూడా మాట్లాడారు

పడుపు వృత్తిని ప్రోత్సహించిన లండన్ యువతికి శిక్ష

లండన్, మార్చి 3: కెబరాస్పత్రాలు జరిగే సందర్భాలలకి పాటలుపాడే జైనీజోన్స్ వ్యభిచార గృహాలను నిర్వహిస్తున్నదన్న నేరానికి నిన్న శిక్షవిధించారు. కుమారి జైనీకి అనేకమంది పలుకుబడిగల మిత్రులుకూడా వున్నారు. కుమారి జైనీజోన్స్ పై నేరారోపణ విచారణకు కోర్టులో 52 రోజులు పట్టింది. పత్రికలన్నీ ఈ విచారణను ప్రముఖంగా ప్రచురించి లరి దృష్టిని ఆకర్షించాయి.

కుమారి జోన్స్ తన గృహాన్నే వ్యభిచార గృహంగా మార్చివేసిందని, ఆ గృహంలోగల అనేక పడక గదులలో జరిగే కామక్రీడలను వెలుపలినుంచి స్పష్టంగా చూడడానికి వీలుగా పెద్దపెద్ద నిలువుటద్దాలను అమర్చిందని ఆరోపించడం జరిగింది.

తన గృహంలో పడుపువృత్తి సాగిస్తున్న యువతులకు కుమారి జోన్స్ అసే ఒక్కొక్కరికి రు 90ల నుంచి రు. 200 ల వరకు చెల్లించేదిట. ఇంకేకక వారికి కంఠముత్తం గా వేగా కూడా చెల్లించిందని ప్రాసిక్యూషన్‌లో పేర్కొన్నారు

తప్పక విచ్చేయండి
సింగర్ కంపెనీ వారి
మెరిట్ - కుట్టుమిషనులు
ర్యాలి- ఫాను, మిక్సర్లు,
ప్రెషర్ కుకరు
పంచాయతీ సమితి
బిల్డింగ్‌లో గల మా ఆఫీసు వద్ద
ది 6 3 74 (బుధవారం) ఉ 9 00 నుండి సా 7 00 గం వరకు ప్రదర్శించబడును
రు 50/లు ముందు చెల్లించి, నాయుడువద్ద తొప్పై మెరిట్ కుట్టుమెషిన్ ఇవ్వబడును
రాయల్ గ్యాస్ కంపెని
మంగళగిరి (ఫోను, నెం. 233)

సంస్మరణ



మరణం 27—2—74

విఘబొట్ల శ్రీకృష్ణమూర్తి
(మేనేజరు స్పెన్సర్ అండ్ కో, విజయవాడ బ్రాంచి)

కర్మ 8-3-74 న కృష్ణలంకలోని మా స్వగృహమందు జరుగును.

ఇట్లు,
కుటుంబ సభ్యులు.

మీ కుటుంబం ఉండవలసినంత ఆరోగ్యంగా ఉంటోందా?

మీ పిల్లలు చదువులకు ఆటలకు తగినంత శక్తి కలిగిఉన్నారా?
మీ భర్త ఆఫీసు పని తరువాత కుటుంబంతో కాలక్షేపం చేయలేనంత అలసిపోయారా?
మీరు ఈ మధ్య ఇంట్లో పనితో సతమతమవుతున్నట్లు అనుకుంటున్నారా?
మీరు మీ కుటుంబానికి అవసరమైన ప్రత్యేక పోషకత్వం చేకూరుస్తున్నారా?



వారికి వివా ఇవ్వండి! అది ఎంతో మేలైనది

వివా ఆధునిక ఆహార సాంకేతిక శాస్త్రపు ఉత్పత్తి, అది స్వచ్ఛమైన నిండు మీగడ పాలు, బార్లీ మాల్ట్‌తో తయారైంది—మిగతా ఆరోగ్యకరమైన ఆహార పానీయాల వలెనే. కాని గోధుమ మాల్ట్ ఒక్క వివాలో మాత్రమే ఉన్నది.

గోధుమ మాల్ట్ ఎందుకు?

ఎందువలనంటే అది కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లు, విటమిన్లు మరియు ఖనిజములను అతి తేలికగా జీర్ణమయ్యే రూపంలో సమృద్ధిగా సమకూరుస్తుంది

గోధుమ మాల్ట్ వివాను అధిక పోషకకారిగా చేస్తుంది, దానికి ప్రియతమమైన రుచిని కల్పిస్తుంది. చక్కని బంగారు రంగు చేకూర్చి తక్షణం కరిగిపోయేట్లు చేస్తుంది.

అందువలననే, రోజువారీ ఆహారంలో పాలను భర్తీచేయుట విషయంలో సక్రమమైన పోషక పదార్థం కావాలంటే, వివావలె పనిచేయగలగి వేరే లేదు.

ఎన్నికకు ఎన్నో, అత్యుత్తమమైనది ఎన్నుకోండి
ఎన్నుకోండి—వివా!

భారతదేశంలో తయారుచేయువారు
జగజిత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

వివా
వివా-ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచే రోజువారీ పానీయం.



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి ఒక నాణ్యమైన ఉత్పత్తి

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3 Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

ఎల్లప్పుడు ఇల్లు మరియు ఆఫీసులకు
"అరిష్టా"
మన్నికగల కాంతివంతమైన
బల్బులనే వాడండి.
తయారుచేయువారు అరిష్టా ఎలక్ట్రిక్ లాంప్ వర్క్సు హైదరాబాద్-37
డిస్ట్రిబ్యూటర్సు ఆక్మీ ట్రేడ్ ఏజన్సీస్ విజయవాడ-1

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు ఫోను 171

సంపుటి : 39 సంచిక : 62 విజయవాడ 5-3-1974 మంగళవారం 6 పేజీలు 20 పైసలు

గులాబీల కథ

న్యూఢిల్లీ, మార్చి 4: పరిమళంతో ముచ్చటపడ, గర్వంగా కొనుక్కొనే గులాబీలలో ఏ ఒక్కటి దేశవాళీ రకం కాదట. ప్రపంచ ప్రసిద్ధి చెందిన రాష్ట్రపతి భవన్‌లోని గులాబీ తోటలో సైతం విదేశీ సాంకర్యంగల అంట్లే వున్నాయి. ఈ అంట్లు సైతం చైనా, పర్షియా దేశాలతో సాంకర్యం చేసినవి. పోతే చాలాకాలం నుండి దేశవాళీ రకాలుగా చెలామణి అవుతున్న గులాబీలు సైతం యూరోపు నుండి దిగుమతి అయినవి. మొత్తంమీద దేశ, విదేశీ అంట్లకు సాంకర్యం చేసి వ్యవసాయ పరిశోధన సంస్థ 242 రకాల గులాబీలను సృష్టించింది. వీటిలో 'మోహిని' అనేరకం ఒక్కటే దేశవాళీ అంటు. దీనిని అమెరికా వారెంతో మోజుపడి పెంచుకుంటున్నారు.

పెట్రోలు, కిరసిన్ ధరలను హెచ్చిస్తూ ప్రభుత్వం చేసిన ప్రకటన తీరు అనుచితం'

స్పీకర్ మందలింపు: మార్చి 1న ప్రకటనపట్ల పార్లమెంట్‌లో సభ్యుల ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ, మార్చి 4: పెట్రోల్, కిరోసిన్, తదితర పెట్రోలియం పదార్థాల ధరలను హెచ్చిస్తూ మార్చి ఒకటవ తేదీ అర్ధరాత్రి చేసిన ప్రకటనపట్ల, పార్లమెంటు ఉభయ సభలలోను సభ్యులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేయడంతో పాటు, ప్రభుత్వం లోక్‌సభలో స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ మందలింపును కూడా స్వీకరించవలసి వచ్చింది.

పెట్రోలియం పదార్థాలధరలను హెచ్చిస్తూ ప్రభుత్వం ఆ ప్రకటనచేయడం 'అసమంజసం' అని శ్రీ ధిల్లాన్ స్పష్టంచేశారు.

పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో ప్రభుత్వం ఈ విధంగా ప్రకటన చెయడాన్ని లోక్‌సభలోను, రాజ్యసభలోను కూడా పలువురు ప్రతిపక్షసభ్యులు తీవ్రంగా విమర్శించారు. ఇది సభాహక్కుల ఉల్లంఘనే కాగలదని కూడా వారు అన్నారు.

పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి.కె. బరువా మాట్లాడుతూ, ప్రభుత్వం 'నోటిఫికేషన్' విడుదలచేసిన అనంతరం వరుసగా రెండు రోజులు పార్లమెంటుకు సెలవు రోజులు కావడంవల్ల తాను పార్లమెంటులో ప్రకటన చేయలేక పోయానని సంజాయిషీ చెప్పారు.

ఈ విషయంపై హక్కుల తీర్మానాన్ని కాని, వాయిదాతీర్మానాన్నికాని అనుమతించబోనని స్పీకర్ స్పష్టంచేశారు. అయితే, ఈ అంశంపై తాను లోగడ ఇచ్చిన రూలింగును ప్రభుత్వం నిర్లక్ష్యంచేసి, సభ్యులకు మనస్తాపం కలిగించిందని శ్రీ ధిల్లాన్ అన్నప్పుడు ప్రతిపక్ష సభ్యులు హర్షధ్వానాలు చేశారు.

పార్లమెంటు సమావేశాలు జరుగుతున్న సమయంలో, ప్రభుత్వం, ముందు పార్లమెంటుకు తెలియచేయకుండా అటువంటి ప్రకటన విడుదలచేయడం అసమంజసమని కూడా ఆయన స్పష్టంచేశారు. ప్రభుత్వం తిరిగి ఇటువంటి పనికి పాల్పడరాదని కూడా ఆయన హెచ్చరించారు.

అయితే రాజ్యసభలో ఛైర్మన్ శ్రీ జి. ఎస్. పాఠక్ ప్రభుత్వాన్ని సమర్థించి, ప్రభుత్వం నిర్ణయం గైకొన్న వెంటనే పెట్రోలియం మంత్రి నుంచి తనకు లేఖ వచ్చిందని తెలియచేశారు.

లోక్‌సభలో ప్రభుత్వ ప్రకటనపై సభ్యులు మొదట తీవ్రంగా ఆగ్రహావేశాలు వ్యక్తం చేసిన తరువాత స్పీకర్ తన అభిప్రాయాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వాన్ని మందలించారు.

ఇది ప్రభుత్వం అప్పటికప్పుడు గైకొన్న నిర్ణయం కాదనిస్పష్టమవుతున్నదని ప్రభుత్వ పెట్రోలియం పదార్థాల ధరలను హెచ్చించడానికి అంతకుముందే నిర్ణయం తీసుకొని ఉండవచ్చుననీ అంతేకాక మార్చి ఒకటవతేదీన సాయంత్రం ఆరుగంటలవరకు లోక్‌సభ సమావేశం కొనసాగిందనీ, అందుచేత మంత్రికి సభవారికి ప్రభుత్వ నిర్ణయాన్ని తెలియచేయడానికి తగినంత వ్యవధి ఉన్నప్పటికీ, ఆవిధంగా చేయలేకపోయారనీ కూడా శ్రీ ధిల్లాన్ అన్నారు.

ఇటువంటి ప్రకటనలు చేయరాదని తాను లోగడ ఇచ్చిన రూలింగును గురించి ప్రస్తావించి, తన రూలింగ్‌ను నిర్లక్ష్యం చేసినందుకు ప్రభుత్వాన్ని ఆయన మందలించారు. "ఇటువంటి చర్య ఎందుకు తీసుకుంటారో నాకు అర్థంకాదు" అని కూడా శ్రీ ధిల్లాన్ అన్నారు.

మార్చి రెండవ తేదీ మూడవ తేదీ లోక్‌సభకు సెలవురోజులు కావడంవల్ల, నాల్గవ తేదీన సభలో ప్రకటన చేయగలనని తెలియచేస్తూ పెట్రోలియం రసాయనాల మంత్రి తనకు మార్చి 2వ తేదీన లేఖ వ్రాశారని దీనిపై మార్చి ఒకటవ తేది అని వ్రాయబడి ఉన్నదని స్పీకర్ చెప్పారు.

అయితే శ్రీ ఎ. బి. వాజపాయి (జనసంఘ), శ్రీ మధులిమాయే (సోషలిస్టు పార్టీ) అపటికే హక్కుల తీర్మానాలు పంపారనీ వాటిని తాను మంత్రికి పంపించాననీ కూడా ఆయన చెప్పారు.

శ్రీ ఎస్. ఎమ్. బెనర్జీ సి. పి. ఐ. శ్రీ వాజపాయీ, శ్రీ లిమాయే, శ్రీ ఎ. కె. గోపాలన్ (మార్క్సిస్టు) తదితరులు, ప్రశ్నల సమయంపూర్తయిన వెంటనే ఈ విషయాన్ని సభలో ప్రస్తావించారు.

లోగడ 1973 నవంబర్‌లో ప్రభుత్వం ఇదేవిధంగా ఒక నోటిఫికేషన్ ద్వారా పెట్రోలియం పదార్థాల ధరలను హెచ్చించినప్పుడు స్పీకర్ చేసిన ప్రకటనను ఈ సందర్భంలో ఉటంకించి, శ్రీ బెనర్జీ, ప్రభుత్వం మార్చి 1వ తేదీన తిరిగి అదేవిధంగా నోటిఫికేషన్ విడుదల చేయడం సభా హక్కులను భగ్నం చేయడమేనని ఉద్ఘాటించారు.

శ్రీ వాజపాయీ మాట్లాడుతూ, మంత్రి ఎక్సైజు డ్యూటీపై లేవీ విధించలేదని చెప్పి తప్పించుకోలేదని అన్నారు. అయితేకాక ఈ విషయాన్ని సభా హక్కుల కమిటీకి నివేదించాలని కూడా ఆయన అన్నారు. ప్రభుత్వం బుద్ధిపూర్వకంగానే సభవారిని వంచించిందని శ్రీ

(మిగతా 2వ పేజీలో)

రాజ్యసభలో విమర్శలు

పెట్రోలియం శాఖ మంత్రి శ్రీ డి. కె. బరువా రాజ్యసభలో ఇదే ప్రకటన చేసినప్పుడు సభ్యులు ఆయన ప్రకటనపై తీవ్ర ఆగ్రహావేశాలను వ్యక్తం చేశారు.

మంత్రి ప్రకటన చెయడానికి పూర్వమే శ్రీ ఎల్. కె. అద్వానీ జనసంఘం. లేచి ముఖ్యమైన విధాన ప్రకటనను ముందుగా పార్లమెంటు సమావేశంలో ప్రకటించకుండా బయట ప్రకటన చేయడం పట్ల తమ అసమ్మతిని వ్యక్తం చేశారు.

వెంటనే సభాధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పాఠక్ జోక్యం చేసుకుని పెట్రోలియం ఉత్పత్తుల ధరల పెంపుదల విషయంపై ప్రభుత్వం గైకొన్న నిర్ణయాన్ని ముందుగానే తెలియజేస్తూ శ్రీ బరువా తమకు లేఖ వ్రాశారని చెప్పారు.

నిజానికి సభలోనే ప్రకటన చేయాలని శ్రీ బరువా అభిలషించారని అయితే మార్చి 2, 3 తేదీలు సెలవురోజులైనందున మార్చి 4వ తేదీన సభలో ప్రకటన చేయడానికి సభాధ్యక్షుని అనుమతిని శ్రీ బరువా కోరారని తాను అందుకు అనుమతించిన దృష్ట్యా మంత్రి సభాహక్కులను ఎంతమాత్రమూ ఉల్లంఘించడం జరగలేదని శ్రీ పాఠక్ స్పష్టం చేశారు.

తర్వాత సభ్యుల ప్రశ్నలకు శ్రీ బరువా సమాధానమిస్తూ పెట్రోలియం ఉత్పత్తుల ధరలను హెచ్చించాలన్న నిర్ణయాన్ని మార్చి 1వ తేదీ రాత్రి ఏడుగంటలకు ప్రభుత్వం తీసుకున్నదని అన్నారు.

చండీఘర్, మార్చి 4: చండీఘర్ నవ వ్యవస్థపై చర్చలు జరిపి తమ తమ అభిప్రాయాలను ప్రకటించడానికి ఒక అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయడానికి అకాలీదళ్ నిర్ణయించింది.

శ్రీ టి. టి. కె. ఆరోగ్య పరిస్థితి ఆందోళనకరం

టెలిఫోనులో ప్రధాని పరామర్శ

మద్రాసు, మార్చి 4: ఆర్థికశాఖ మాజీ మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి ఆరోగ్య పరిస్థితి నేటి ఉదయంనుండి ఆందోళన కలిగిస్తున్నదని, ఆయన ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తున్నదని, కృష్ణమాచారి కుటుంబ సభ్యులొకరు తెలిపారు.

మూత్రపిండ సంబంధమైన రుగ్మతతో ఆయన బాధపడుతున్నారు. అయితే శనివారం రాత్రినుండి ఆయన ఆరోగ్యం మరీ విషమించింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ న్యూఢిల్లీ నుండి టెలిఫోన్‌లో శ్రీ కృష్ణమాచారి కుమారుడు శ్రీనివాసుతో మాట్లాడి ఆయన ఆరోగ్య పరిస్థితిగురించి వాకబుచేశారు.

తమిళనాడు గవర్నరు శ్రీ షా, పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ ఆయనను పరామర్శించి వచ్చారు.

నిన్న శ్రీ కామరాజ శ్రీ కృష్ణమాచారిని పరామర్శించినప్పుడు, "మీరు మనదేశం గురించి తగు శ్రద్ధ తీసుకోవాలి" అని ఆయన హితవు చెప్పగా ఆ సమయంలో శ్రీ కామరాజ అశ్రుపూర్ణ వదనాలతో మారుపలకలేకపోయారు.

బాధ తెలియకుండా ఇచ్చే మత్తుమందును శ్రీ కృష్ణమాచారి తిరస్కరిస్తున్నారు.

రాజ్యసభకు అభ్యర్థుల నిర్ణయం సమస్య

అధిష్ఠానవర్గంతో చర్చలకై ముఖ్యమంత్రి ఢిల్లీపయనం

హైదరాబాద్, మార్చి 4: ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ నుండి ఢిల్లీకి వెళ్లారు. ఆయన అక్కడ ప్రధానిని, కాంగ్రెస్ అధ్యక్షుని, హోంశాఖా మంత్రిని కలుసుకుంటారు. ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యుల నుద్దేశించి ఆయన అక్కడ ప్రసంగిస్తారు.

రాజ్యసభ ఉపఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల జాబితాకు ఆయన అక్కడ తుదిరూపం ఇస్తారు. కాంగ్రెసు పార్టీ ఆరు స్థానాలకు ఆరుగురు అభ్యర్థులను నిలబెడుతుంది. ముఖ్యమంత్రి 7వ తేదీన తిరిగి వస్తారు.

రాష్ట్ర అసెంబ్లీ నియోజకవర్గం నుండి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల జాబితా గురించి అధిష్ఠాన వర్గంతో శ్రీ వెంగళరావు చర్చలు జరుపుతారు.

ప్రస్తుతం రాజ్యసభ సభ్యులుగా వున్న కేంద్ర కార్మికమంత్రి శ్రీ రఘునాథరెడ్డి సభ్యత్వం ఈనెలాఖరుతో పూర్తవుతుంది. ఆయనతోబాటు, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి కూడా ఆరుగురు కాంగ్రెస్ అభ్యర్థులలో వున్నారు.

ఇది ఇలా వుండగా రాజ్యసభ ఎన్నికలకు నామినేషన్లు 12వ తేదీలోగా దాఖలు చెయాలి. పోలింగ్ 21వ తేదీన జరుగుతుంది.

అసెంబ్లీ ఓట్ ఆన్ ఎకౌంట్ బడ్జెట్ సమావేశం 18వ తేదీన జరగవలసివుంది.

కాంగ్రెస్ అధ్యక్షునితో శ్రీ వెంగళరావు చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 4: ఆంధ్రప్రదేశ్‌నుంచి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు అభ్యర్థులను నిర్ణయించే విషయంపై కాంగ్రెస్ అధిష్ఠానవర్గంతో చర్చలకై రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడకు వచ్చారు.

నేటి సాయంత్రం పార్లమెంట్‌లోని పార్టీ సభ్యులను కలుసుకున్నారు. ఆయన రేపు ప్రధానిని అధిష్ఠాన వర్గంలోని ఇతర సభ్యులను కలుసుకుంటారు.

ఆయన నేటిరాత్రి కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శంకర్ దయాళ్‌శర్మతో చర్చలు జరిపారు.

త్రివేండ్రం, మార్చి 4: రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరా కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయడానికి సూత్రప్రాయంగా అంగీకరించిందని, దీనికోసం కేంద్రం సహాయాన్ని కోరిందని కేరళ ముఖ్యమంత్రి శ్రీ అచ్యుత మీనన్ నేడు అసెంబ్లీకి తెలియజేశారు. ఈ కార్పొరేషన్ద్వారా పప్పుధాన్యాలు, వంటనూనెలు, ముతక వస్త్రాలు, ఇతర అత్యవసర వస్తువులను పంపిణీ చేయాలని సంకల్పించారు.

మార్చి 21 రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలు

12 రాష్ట్రాలనుంచి పోలింగు: ఎన్నికల కమిషన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4: రాజ్యసభ 12 రాష్ట్రాల నుంచి 46 స్థానాలను భర్తీ చేయడానికి ద్వైవార్షిక ఎన్నికలకు మార్చి 21న పోలింగ్ జరుగుతుందని ఎన్నికల కమిషన్ నేడొక ప్రకటనలో తెలిపింది.

మిగిలిన రాష్ట్రాలనుంచి ఖాళీల భర్తీకి ఎన్నికల కార్యక్రమాన్ని మార్చి 11న ప్రకటిస్తారు. జమ్ము-కాశ్మీర్ ఢిల్లీలకు పోలింగ్ మార్చి 27న ఉత్తర ప్రదేశ్, పంజాబ్, ఒరిస్సాలకు మార్చి 28న జరుగుతుంది.

నేటి ప్రకటన ఆంధ్రప్రదేశ్‌లో 6, అస్సాంలో 2, బీహార్‌లో 7, హిమాచల్ ప్రదేశ్‌లో 1, కర్నాటకలో 4, కేరళలో 3, మధ్యప్రదేశ్‌లో 5, మహారాష్ట్రలో 6, నాగాలాండ్‌లో 1, రాజస్థాన్‌లో 4, తమిళనాడులో 6, త్రిపురలో 1 స్థానాల భర్తీకి వర్తిస్తుంది.

ఈ ఖాళీలకు నామినేషన్ల దాఖలుకు ఆఖరు తేదీ మార్చి 11. వాటిని 12న పరిశీలిస్తారు. ఉపసంహరణకు గడువు మార్చి 14. పోలింగ్ మార్చి 21న జరుగుతుంది.

మణిపూర్‌లో పీపుల్స్ పార్టీ, హిల్స్ యూనియన్‌ల పొత్తు

యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా మాజీ ముఖ్యమంత్రి ఎన్నిక

ఇంఫాల్, మార్చి 4: మణిపూర్ అసెంబ్లీలో మణిపూర్ పీపుల్స్ పార్టీ, మణిపూర్ హిల్స్ యూనియన్‌లు కలిసి ఏర్పాటు చేసిన యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీ నాయకునిగా పీపుల్స్ పార్టీకి చెందిన శ్రీ మహమ్మద్ అలీముద్దీన్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నేడు ప్రకటించారు. శ్రీ మహమ్మద్ అలీముద్దీన్ లోగడ ముఖ్యమంత్రిగా పనిచేశారు.

పార్టీ నాయకుని ఎన్నిక గతరాత్రి జరిగినట్లు తెలియవచ్చింది. క్రొత్తగా ఏర్పడిన యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీ యు.ఎల్.పి. నాయకులు గవర్నరు శ్రీ ఎల్.పి. సింగ్‌ను కలుసుకొని మంత్రివర్గం ఏర్పాటుకు అనుమతించవలసిందిగా కోరనున్నారు.

60 స్థానాలు కల సభలో యు. ఎల్. పి. కి మొత్తం 35 స్థానాలు వున్నాయి.



ఈనెల 3న హైదరాబాద్ జూబిలీహాలులో జిల్లాకలెక్టర్లు, జిల్లాపరిషత్ అధ్యక్షుల సంయుక్త సమావేశాన్ని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభించి నప్పటి చిత్రం

పొరుగు దేశాలతో సత్సంబంధాలకై చర్యలు

ఇండియా కృషికి బల్గేరియా ప్రధాని ప్రశంస

న్యూఢిల్లీ, మార్చి 4: యూరోపులో ఉద్రిక్తతల సడలింపుకై జరుగుతున్న కృషి పట్ల బల్గేరియా ప్రధాన మంత్రి సొంకో టోడోరోవ్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ నేడు గౌరవం వెలిబుచ్చారు. అయితే శాంతి సాధన కృషి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు విస్తరింపజేయకుండా చేయడానికి కొన్ని శక్తులు ప్రయత్నాలు చేస్తున్నట్లు వారు భయ సందేహాలను వ్యక్తం చేశారు.

బల్గేరియా ప్రధాన మంత్రి గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో రెండుదేశాల నాయకులు తమ తమ అభిప్రాయాలను ప్రకటించారు.

ఉపఖండంలో వివాదాలు... పరిస్థితి పునరుద్ధరణకై ఈ ప్రాంతంలోని దేశాలన్నీ తమ తమ విభేదాలను విస్మరించడంతోపాటు తమ మధ్యగల అన్నివివాదాలను శాంతియుతంగా అన్యుల ప్రమేయం లేకుండా పరిష్కరించుకోవడం అవసరమని ఇండియా బల్గేరియా ప్రధానులు ఉద్ఘాటించారు.

ఇరుగు పొరుగు దేశాలతో సత్సంబంధాలకై ఇండియా చేస్తున్న కృషిని శ్రీ సొంకో పూర్తిగా సమర్థించారు. ఉపఖండంలో ప్రశాంత పరిస్థితులు పునరుద్ధరణకై ఇండియా గైకొన్న చర్యలపట్ల ఆయన సంతృప్తిని వ్యక్తపరచారు.

ఉపఖండంలోని ప్రస్తుత పరిస్థితి గురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ప్రస్తావించి "మా పొరుగు దేశాలతో సత్సంబంధాలకు, సహకారానికి మేము కృతనిశ్చయంతో మా ప్రయత్నాలను సాగిస్తున్నాము. ఆగ్నేయాసియా, పశ్చిమాసియా ప్రజల న్యాయమైన కోర్కెలను ఇండియా పూర్తి మద్దతును ఇస్తున్నది" అని అన్నారు.

ఈ సందర్భంగా వివిధ దేశాల మధ్య ముఖ్యంగా శాంతికి అంకితమైన ప్రజల మధ్య సహకారం పెంపొందించుకోవలసిన ఆవశ్యకతనుగురించి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ ఉద్ఘాటించారు.

శ్రీ టోడోరోవ్ ఇండియా సందర్శనకు ప్రాముఖ్య మున్నదని, ఈ పర్యటనవల్ల బల్గేరియా, ఇండియాల మధ్య ఆర్థిక, వాణిజ్య, సాంకేతిక, సాంస్కృతిక రంగాలలో మరింతగా సహకారం పెంపొందగలదని తాము ప్రగాఢంగా విశ్వసిస్తున్నామని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ పేర్కొన్నారు.

ఇండియా, బల్గేరియాల మధ్య స్నేహ సంబంధాలు అత్యంత సుహృద్భావ పద్ధతిలో పెంపొందించినవని, రెండుదేశాల మధ్య ద్వైపాక్షిక సమస్యలు లేనేలేవని శ్రీమతి ఇందిరా గాంధీ అన్నారు.

ఆహారం, మందుల కల్తీ నివారణకు ప్రత్యేక డైరెక్టరేట్

హైదరాబాద్, మార్చి 4: ఆహార ఔషధాల వాణిజ్యం వ్యవహారాలను ప్రత్యేకంగా చూసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక డైరెక్టరేట్‌ను నెలకొల్పనున్నట్లు నేడిక్కడ తెలియవచ్చింది. ఆహార పదార్థాలు, ఔషధాల కల్తీ వ్యాపారాన్ని నిరోధించేందుకు ఈ డైరెక్టరేట్ పెద్ద ఎత్తున పోరాటం సాగిస్తుంది.

ప్రస్తుత యంత్రాంగంలో కొద్దిమంది ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు ఆహార కల్తీ బెడదను నివారించలేకపోతున్నారు. బహుశా ఈ కారణంగా ఒక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం జరిగి వుండవచ్చును.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్లు సేకరించిన ఆహారనమూనాలనుసైతం పరిశోధన సంస్థ పరిశీలించలేకపోతున్నది. ఇటీవల మునిసిపల్ కార్పొరేషన్ 300 నమూనాలను ఈ సంస్థకు పంపింది కాని వాటిలో చాలావరకు యింకా పరిశీలించవలసి యున్నది. కొన్నివారాల క్రితం నలుగురు శాశ్వత ఫుడ్ ఇన్‌స్పెక్టర్లకు సహాయం చెయ్యడానికై కల్తీ పదార్థాలను నిరోధించే పనిని 8 మంది మునిసిపల్ కార్పొరేషన్ శానిటరీ ఇన్‌స్పెక్టర్లకు అప్పగించారు. వారికి ఈరంగంలో మరింత నైపుణ్యం ఇచ్చేందుకు, 40 మందికి శిక్షణ ఇవ్వడానికి కార్పొరేషన్ సంకల్పించింది.

బరోడా, మార్చి 4: నగరంలోని రెండు ప్రాంతాలలో కొంత మంది పంచిపెట్టిన 'ప్రసాదం' తిన్న తర్వాత, విషాహారం తిన్నందువల్ల కలిగే వికారం కలగడంతో 50 మందిని నిన్న ప్రభుత్వ ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో పెక్కుమంది బాలురు, బాలికలు వున్నారు.

గుజరాత్‌లో కాల్పులపై లోక్‌సభలో ఆందోళన

అసెంబ్లీ రద్దుచేయాలని ప్రతిపక్షాల అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 4: గుజరాత్‌లో ప్రతిరోజు జరుగుతున్న పోలీసు కాల్పులపట్ల ఆందోళన వెలిబుచ్చుతూ ఈ అంశంపై చర్చ జరగాలని, ప్రతిపక్ష సభ్యులందరూ నేడు లోక్‌సభలో డిమాండ్ చేశారు.

అక్కడ ఇంత సంక్షోభం జరగడానికి కారణమైన గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయాలని వీరు కోరారు.

రాష్ట్రంలో యువజనులను నిర్దాక్షిణ్యంగా హత్యచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని పోలీసులు మంట గలిపారని, వీరు ఆరోపించారు.

గుజరాత్ అసెంబ్లీ సభ్యులు రాజీనామా చెయడం గురించి శ్రీ మధులిమాయే ఒక పాయింట్ లేవనెత్తినప్పుడు సభ్యులు ఈ డిమాండ్ చేశారు. సుమారు 70 మంది ఎం. ఎల్. ఏ. లు రాజీనామా చేశారని, ఇది రాజ్యాంగ విహితమేనని, అయన వాదించారు.

ఈ పరిస్థితులలో 'స్వీయ ప్రతిష్టకు' సంబంధించిన అంశంగా దీనిని పరిగణించక వెంటనే అసెంబ్లీని రద్దుచేయాలని, శ్రీ ఎస్. ఎం. బెనర్జీ ప్రభృతులు కోరారు.

ఇది ఇలావుండగా గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన గురించి సభ ఆమోదానికి యింకా రావలసి వుందని స్పీకర్ శ్రీ ధిల్లాన్ పేర్కొన్నారు.

...ర్యంగా వేడిక్కడ ప్రదర్శకులు హింసాకాండకు దిగడంతో పోలీసులు 7 రవుండ్లు బాష్పవాయువు ప్రయోగించారు. వీరు ఇష్టం వచ్చినట్లు రాళ్ళు రువ్వడంతో ఒకరు పత్రికా విలేఖరితో బాటు పెక్కుమంది తీవ్రంగా గాయపడ్డారు.

గుజరాత్‌లో మరి 4 గురు శాసన సభ్యుల రాజీనామా ఆమోదం

అహమ్మదాబాద్, మార్చి 4: గుజరాత్ అసెంబ్లీనుండి రాజీనామా చేసిన మరి నలుగురు కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. ల రాజీనామాలను స్పీకర్ నేడు ఆమోదించారు.

వీరితోకలుపుకొని ఇంతవరకు 54 మంది ఎం. ఎల్. ఏ. రాజీనామాలను, స్పీకర్ ఆమోదించడం జరిగింది.

అలహాబాద్ వద్ద రైలు మార్గంపై బైఠాయింపు సమ్మె

పోలీసు బలప్రయోగంలో ఇద్దరి మృతి

అలహాబాద్, మార్చి 4: అలహాబాద్-కాన్పూర్ మెయిలు రైలుమార్గంపై సిరాతు స్టేషన్‌వద్ద బైఠాయించిన సుమారు 1,000 మందిని చెదరగొట్టడానికి పోలీసులు బలప్రయోగంచేసిన ఫలితంగా ఇద్దరు వ్యక్తులు మరణించారు. సిరాతుస్టేషన్ ఇక్కడికి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో రైలుప్రయాణికులచార్జీల హెచ్చింపుకు నిరసనగా సోషలిస్టుపార్టీ నాయకుడు శ్రీ చోటేలాల్ నాయకత్వాన ఈ బైఠాయింపు ప్రదర్శన జరిగింది.

లాటీచార్జిలో ఒకవ్యక్తి, తూటాలవల్ల గాయాల తగిలి మరొక వ్యక్తి మరణించినట్లు అలహాబాద్ జిల్లా మేజిస్ట్రేటు గత రాత్రి తెలిపారు.

అహమ్మదాబాద్‌లో కాల్పులు: ఇద్దరి మృతి

అహమ్మదాబాద్, మార్చి 4: అహమ్మదాబాద్ నగరంలో గస్తీయిస్తున్నపోలీసులు నేటి ఉదయం జరిపిన కాల్పులలో ఇద్దరు బాలురు మరణించారు. అయిదుగురు గాయపడ్డారు. దరియాపూర్‌లో సైతం అల్లరి మూకలపై కాల్పులు జరపగా నలుగురు గాయపడ్డారు. నగరంలోని వివిధ ప్రాంతాలలో విధ్వంస కాండకు దిగిన మూకలపై పోలీసులు మొత్తం 14 రవుండ్లు బాష్పవాయువు ప్రయోగించారు.

అంకలేశ్వర్‌లో బాష్పవాయు ప్రయోగం

సూరత్: మార్చి 4: బ్రోచ్ జిల్లా అంకలేశ్వర్‌లో నిన్న జరిగిన కాల్పులలో మరణించిన ఆపరలేరు ఇద్దరి అంతిమ యాత్ర ఎంత

విద్యార్థులపై ఉప ముఖ్యమంత్రి ఆరోపణ ఖండన

హైదరాబాద్, మార్చి 4: విద్యార్థులు తిరిగి తరగతులకు హాజరై, ఎస్.జి.వో.లు తమ డ్యూటీలకు తిరిగొచ్చి ప్రత్యేక ఆంధ్ర ఉద్యమానికి తిలోదకాలు వదిలారని ఫిబ్రవరి 8న కర్నూలులో బహిరంగసభలో ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి ఆరోపించడం యదార్థవిషయాలకు భిన్నంగా వుంటూ, యదార్థాంశాలను సరిగా చిత్రించలేదని ఎం.ఎల్.ఎ. శ్రీ ఎ. శ్రీరాములు: రాష్ట్ర ఎస్.జి.వో.ల అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ యం.వి. శాస్త్రి నేడు అన్నారు. మంత్రివర్గం నుండి రాజీనామా చేయడానికి విద్యార్థులు, ఎస్.జి.వో.లు మంత్రులపై వత్తిడి తెచ్చారని ఆయన అనడం వట్టి 'అభూతకల్పన'గా వుందని వారు అన్నారు. ఇటువంటి విషయాలపై ఉప ముఖ్యమంత్రితో వివాదం పెట్టుకోవడం అంతమంచిదికాదు. కాని సక్రమంగాని, యదార్థంగాని ఆరోపణలుచేస్తూ శ్రీ బి.వి. సుబ్బారెడ్డి అవిధమైన వివాదాలను రెచ్చగొట్ట చూసారని వారు అన్నారు.

ఎక్కడో ఉన్నత భవనంలో వున్నవారు రాళ్ళు విసర కూడదని శ్రీరాములు అన్నారు.

1956 నుండి ఆంధ్రప్రజలకు ఆంధ్ర ప్రాంతానికి జరుగుతున్న అన్యాయాలను ఎస్.జి.వో.లే బహిర్గతం చేశారని 1972 అక్టోబర్ నుండి 1973 మార్చివరకు జరిగిన సంఘటనలను నిష్పక్షపాతంతో పరిశీలించిన వారికైనా తెలుస్తుంది.

ఆంధ్రఉద్యమాన్ని నడిపినవారు విద్యార్థులే! ఎస్.జి.వో.లు. 109 రోజులపాటు జరిపిన పోరాటం ఎస్.జి.వో.ల నిస్వార్థ త్యాగానికి చిహ్నంగాని వారు అన్నారు.

హర్యానా ప్రభుత్వోద్యోగులకు అదనపు కరువు భత్యం

చండీఘర్ మార్చి 4: హర్యానాలో నెలకు రు 900లకంటే తక్కువ జీతాలున్న ఉద్యోగులకు అదనపు కరువు భత్యం ఇవ్వడానికి నిర్ణయించింది.

సి. పి. ఐ. కి అన్నా డి. యం. కె. ఆహ్వానం

పుదుచ్చేరి మంత్రివర్గంలో చేరవలసిందిగా

పాండిచ్చేరి, మార్చి 4: పుదుచ్చేరిలో ఏర్పాటు చేయబోయే మంత్రివర్గంలో చేరవలసిందిగా అన్నా డి. ఎం. కె., భారత కమ్యూనిస్టు పార్టీని ఆహ్వానించినట్లు పుదుచ్చేరి అసెంబ్లీలోని అన్నా డి. ఎం. కె. పార్టీ నాయకుడు శ్రీ ఎస్. రామస్వామి నేడు యు. ఎన్. ఐ. విలేఖరికి తెలియజేశారు.

శ్రీ రామస్వామి నేడు మూడవ రోజున కూడా గవర్నరును కలుసుకొని తన పార్టీని బలపరుస్తున్న మరొక ఇద్దరు అసెంబ్లీ సభ్యుల పేర్లను గురించి ఆయనకు తెలియజేశారు. కాంగ్రెసేతర మంత్రివర్గాన్ని తాను సమర్థించ గలనని అసెంబ్లీలోని ఏకైక మార్క్సిస్టుపార్టీ సభ్యుడు అధికారపూర్వకంగా తనకు తెలియచేసినట్లు శ్రీ రామస్వామి తెలిపారు.

లెఫ్టినెంటు గవర్నరు శ్రీ చెడ్డీలాల్ విలేఖరులతో మాట్లాడుతూ, పుదుచ్చేరిలో సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయగలనని శ్రీ రామస్వామి తనకు హామీ ఇచ్చారని, ఈరోజునే కేంద్రానికి తాను పుదుచ్చేరి పరిస్థితిపై నివేదిక లందించ గలనని తెలిపారు.

జాబితా సమర్పణ

పుదుచ్చేరి, మార్చి 4: పుదుచ్చేరి అసెంబ్లీలో 12 మంది సభ్యులుగల అన్నా డి.ఎం.కె. పార్టీ నాయకుడు శ్రీ ఎస్. రామస్వామి నేడు లెఫ్టినెంటు గవర్నరును కలుసుకొని 16 మంది శాసన సభ్యుల పేర్ల జాబితాను సమర్పించారు.

ఏప్రిల్ మొదటి వారంలో త్రైపాక్షిక సమావేశం

ఢిల్లీలో ఏర్పాటుకు యత్నం

న్యూఢిల్లీ, మార్చి 4: బంగ్లాదేశ్ విచారణ జరపాలని నిర్ణయించిన 195 మంది పాకిస్తానీ యుద్ధఖైదీల భవితవ్యాన్ని నిర్ణయించే నిమిత్తం ఇండియా, పాకిస్తాన్ బాంగ్లాదేశ్ విదేశాంగ మంత్రులు ఏప్రిల్ మొదటివారంలో ఢిల్లీలో సమావేశం కానున్నట్లు పేర్కొంటూ ఇస్లామాబాద్‌లో అధికార ప్రకటన వెలువడినట్లు పాక్ రేడియో ప్రకటించింది.

వీళ్ళ సంవత్సరాలలో మూడు దేశాల మధ్య సంప్రదింపులు ప్రారంభించడానికి తేదీ నిర్ణయిస్తారని కూడా పాక్ రేడియో వివరించింది.

తమిళనాడు బడ్జెట్‌లో రు 10 కోట్ల మేరకు కొత్త పన్నులు

మద్రాసు, మార్చి 4: తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి 1974—75 సంవత్సరానికి రాష్ట్ర అసెంబ్లీకి సమర్పించిన బడ్జెట్‌లో రు. 10 కోట్ల మేరకు అదనంగా ఆదాయాన్ని పెంచడానికి పన్నుల విధింపునకు సంబంధించిన ప్రతిపాదనలు చేశారు.

ఈచర్య వల్ల మొత్తంలోటు రు.22.42 కోట్లనుంచి రు. 12.42 కోట్లకు తగ్గిపోగలదని అన్నారు.

శ్రీకరుణానిధి ఈబడ్జెట్ ప్రతిపాదనలు చేస్తూండగా సభలో అన్నా డి. ఎం. కె. కు చెందిన సభ్యులు నిరసన తెలిపారు. ఈ కొత్త పన్ను ప్రతిపాదనలవల్ల మత్తుపానీయాలు, వంటచెరకు పశుగ్రాసం, గాజుల ఖరీదు పెరుగుతుంది. మోటారు వాహనాల పన్ను వాణిజ్య పరమైన పన్నుల చట్టాన్ని మార్పుచేసి, ఆదాయంపెంచాలనితలపెట్టారు.

ప్రధాని నివాసం నిర్వహణకు 5 నెలల్లో రు 70 వేలు ఖర్చు

న్యూఢిల్లీ, మార్చి 4: ఇక్కడ ప్రధాని నివాస నిర్వాహకులు గత ఏడాది ఆగస్టు నుంచి 5 నెలలపాటు రు. 70,001 వ్యయమైంది. అంతకుముందు సంవత్సరంలో ఇదే కాలంలో ప్రధాని నివాసం నిర్వహణ వ్యయం రు. 81,331 లు గా వున్నదని కేంద్ర హౌసింగ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఓం మెహతా నేడు లోక్‌సభలో వెల్లడించారు. గత ఆగస్టులో పొదుపు చర్యలు ప్రారంభమైన తర్వాత ఈ వ్యయం తగ్గింది.

ఆంధ్రప్రదేశ్ భూముల పరిమితి చట్టం: లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 4: ఆంధ్రప్రదేశ్ భూముల పరిమితి చట్టాన్ని ఇంకా సవరించవలసి ఉన్నదనీ, కొన్ని సవరణలలో ఒక బిల్లును ఇటీవల రాష్ట్ర శాసనసభకు సమర్పించడం జరిగిందనీ కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. షిండే నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ బిల్లును రాష్ట్ర శాసనసభ ఆమోదించిన తరువాత దీనిని రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూలులో చేర్చడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందనికూడా ఆయన చెప్పారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర
ఫాల్గుణ శుద్ధ ద్వాదశి
1974 మార్చి 5, మంగళవారం
శుద్ధ ద్వాదశి రా. 10-19
పుష్యమి రా. 12-42 వరకు
వర్జ్యం: ఉ.9-47నుంచి11-17వరకు

నవోదయావకాశము

ఒక నవోదయావకాశము మానవుని ఎట్టయెదుట కన్పట్టుచున్నది. సునిశితమైన ఒక ఉన్నతభూమికలోనికి 'అతనారో' హింపవచ్చును. ఆ భూమికయందు అతనిని పొంగో పొంగముగ రూపాంతరము నొందించుటకై అతనిలోని కవరోహింపవచ్చును. అతనిని ముక్తాత్మునిగనూ శక్తిపూర్ణునిగనూ జేయుగల తేజోమయమైన విపులచేతనాసిద్ధి నతడు పొందుట కవకాశ మున్నది. ఆసిద్ధిప్రాప్తిని దాటి విస్తరించినచో సాక్షాత్తుగ నొక దివ్యమానవ జాతియే ఈ లోకమున ప్రాదుర్భావము నందవచ్చును.

—శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1974 మార్చి 5, మంగళవారం

యు. పి., ఒరిస్సాలలో మంత్రివర్గాలు

ఉత్తర ప్రదేశ్ లో మంత్రివర్గాన్ని ఏర్పాటుచేయడానికి కావలసిన సంఖ్యాబలాన్ని మాత్రమే క్రొత్త కాంగ్రెసు పక్షం సంపాదించ కలిగింది. పాతకాంగ్రెసు దాదాపు నామరూపాలు లేకుండా పోయింది. ముస్లింలీగు ప్రముఖ రాజకీయ పక్షం అవతరిస్తుందని కాంగ్రెసు నాయకులు ఆందోళన చెందితే ఫలితాలు ముస్లింలీగుకే ఆశ్చర్యం కల్గించింది. అలీఘర్ ముస్లిం విశ్వవిద్యాలయం విషయం లోనే గాక, ఇతర ముస్లిం శాసనాల సవరణ విషయంలో కూడా న్యాయంగానూ, ధర్మసమ్మతంగానూ అవసరమైన చర్యలను తీసుకునేందుకు ప్రభుత్వానికి ఉత్తరప్రదేశ్ ఎన్నికలు అధికారాన్నిచ్చినవి. క్రిందటివారం ఉత్తర ప్రదేశ్ లో జరిగిన ఎన్నికలలో వోటర్లు ఒక్క విషయాన్ని ఖచ్చితంగా వెల్లడించారు. అవకాశవాద రాజకీయాలు, అవసర ఏర్పాట్లలో ప్రజలకు నమ్మకంలేదని, తాత్కాలిక లాభాలకొరకు సిద్ధాంతాలకు వ్యస్తిచెప్పడాన్ని ప్రజలు వహించరనీ క్రిందటివారం రాష్ట్ర శాసనసభలకు జరిగిన ఎన్నికలు స్పష్టంచేసినవి. ప్రజల వైఖరిలో వస్తున్న ఈ మార్పును గ్రహించే భారతీయ కమ్యూనిస్టుపార్టీ నాయకులు ఉత్తరప్రదేశ్ లో కొన్ని స్థానాల విషయంలో రాజీ కుదుర్చుకున్నా మరికొన్ని స్థానాల్లో స్వతంత్రంగా పోటీ చేయడం జరిగింది. అన్ని రాష్ట్రాలలోనూ కాంగ్రెసుతో గాక, పాండిచేరిలో అన్నా డి యం. కె. తో, కోయంబత్తూరు పార్లమెంటు ఎన్నికలోనూ ఇతర పక్షాలతో వేటితో పొత్తు పెట్టుకొనక స్వతంత్రంగా వ్యవహరించింది. ఈ ఏర్పాటవల్లనే కమ్యూనిస్టుపార్టీ కాంగ్రెసు ఎంతోకాలం వెనుకటి పద్ధతులను కొనసాగింపజాలదని స్పష్టమైంది. ఈ పరిస్థితులలో ఒరిస్సాలో కాంగ్రెసుకు ఎంత కాలం కమ్యూనిస్టుపార్టీ మద్దతు లభిస్తుందో, కేరళలో వెనుకటి ఏర్పాటు కొనసాగగలదో ఎవరూ చెప్పలేరు.

ఉత్తరప్రదేశ్ లో కాంగ్రెసు స్వతంత్రంగా మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయవచ్చును. కాని ఆ మంత్రివర్గం కమ్యూనిస్టుపార్టీ సహకారం లేనిదే స్థిరంగా వుండే అవకాశం లేదు. మొన్నటి ఎన్నికలలో కాంగ్రెసుతో కుదుర్చుకున్న ఒప్పందాలవల్లనైతేనేమి, స్వతంత్రంగా వ్యవహరించిన విధానాలవల్లనైతేనేమి ఉత్తరప్రదేశ్ లో కమ్యూనిస్టుపార్టీ పరిస్థితి ఎంతో మెరుగైంది. ఇక ఆ స్థితిని అభివృద్ధి చేసుకునేందుకే కమ్యూనిస్టుపార్టీ ప్రయత్నిస్తూ వుంటుంది. ఈ ప్రయత్నాలు ఎప్పుడూ క్రొత్త కాంగ్రెసు మంత్రివర్గానికి అనుకూలంగా వుండకపోవచ్చును. ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, ఎన్నికల విషయంలో క్రొత్త కాంగ్రెసు నాయకత్వం అంగీకరింపవలసి వుంటుంది. ఫలితాలు తృప్తికరంగానే వున్నట్లు పైకి ఎన్ని ప్రకటనలు చేసినా, చేసిన ప్రయత్నాలకు, పెట్టుకున్న ఆశలకు తగ్గట్టుగా మాత్రం లేవు. ముఖ్యంగా ఉత్తరప్రదేశ్ ఎన్నికలు ప్రధాని మంత్రికీ, రాష్ట్ర ముఖ్యమంత్రికి కూడా తీరని ఆశాభంగాన్ని గాకపోయినా తీవ్ర ఆశాభంగాన్ని కల్పించినవనే విషయంలో సందేహం లేదు. మున్ముందు అటు ఒరిస్సాలోనూ, ఇటు ఉత్తర ప్రదేశ్ లోనూ కమ్యూనిస్టుపార్టీ అనుసరించే విధానాలు కూడా కాంగ్రెసు నాయకత్వానికి అంత సంతృప్తికరంగానూ, అంత సమ్మతంగానూ వుండకపోవచ్చును.

కాంగ్రెసు కేంద్ర నాయకత్వం, ముఖ్యంగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి ప్రజలు వీరి విధానాలను పూర్తిగా అంగీకరించడం లేదనీ, వీరి వ్యూహాలను హర్షించడం లేదనీ తెలుసుకోవలసిన సమయం వచ్చింది. శ్రీమతి ఇందిరాగాంధి వాగ్దానాలు ప్రజలను ఆకర్షింపగల స్థితి, దశ దాటిపోయినవి. మూడు సంవత్సరాలలో అమలుజరిగిన వాగ్దానాలవల్ల ప్రజల ఆర్థిక పరిస్థితులలో వచ్చిన మార్పు శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంలో ప్రజల విశ్వాసాన్ని ఇనుమడింప చేయలేదు.

పాండుచేరి మొదలు మణిపూర్ నాగాలాండ్ వరకూ జరిగిన ఎన్నికలు పాత సమస్యలకు పరిష్కారాన్ని సాధింపలేకపోగా క్రొత్త సమస్యలను సృష్టించినవి. కాంగ్రెసు దేశ రాజకీయాలలో స్వతంత్ర రాజకీయపక్షంగా వ్యవహరింపగల ప్రతిష్ఠను, బలాన్ని కోల్పోయినది. ఏదో ఒక రాజకీయపక్షంతో ఎన్నికల ఒప్పందాన్ని కుదుర్చుకోవడం అవసరమవుతున్నది. అయినా అందువల్ల ప్రయోజనం లేకుండా వుంది. ఏ రాష్ట్రాలలో కాంగ్రెసు కమ్యూనిస్టు పార్టీపై ఆధారపడి వుంటున్నదో ఆ రాష్ట్రాలలో త్వరలోనే అనిశ్చిత పరిస్థితులు ఏర్పడే ప్రమాదం వుందని గ్రహించి కేంద్ర నాయకత్వం వ్యవహరించకపోతే పరిస్థితులు పూర్తిగా ప్రమాదింపవచ్చును.

ఉత్తరప్రదేశ్ లో పాతకాంగ్రెసు పూర్తిగా తుడిచిపెట్టుకుపోతే, భారతీయ క్రాంతిదళ్, జనసంఘ్ల పరిస్థితి కొంత మెరుగైంది. ప్రతిపక్షాలు ఎన్నికల ఒప్పందాన్ని కుదుర్చుకోకలిగి వుంటే పరిస్థితి మరో విధంగా వుండేది.

ఒరిస్సాలో కమ్యూనిస్టుపార్టీ మద్దత్తుతో గాని కాంగ్రెసు మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయలేదు. ఈవిధంగా ఏర్పడే మంత్రివర్గాలు ఎంతకాలం స్థిరంగా వుండి ప్రయోజనకరమైన విధానాలను అమలు జరపగలవో, కమ్యూనిస్టుపార్టీ ఈ పరిస్థితుల నుపయోగించి ఇతర రాష్ట్రాలలో ఏ ప్రయోజనాలను పొందడానికి ప్రయత్నిస్తుందో చూడాల్సి వుంది.

భద్రాచలంలో 300 గదుల నిర్మాణం

దేవస్థానం నిర్ణయం

భద్రాచలం, మార్చి 4: భద్రాచల శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ధర్మకర్తల సంఘం శ్రీ అల్లూరి మూర్తిరాజా అధ్యక్షతన సమావేశమై దేవాలయ నిధులతో 300ల గదుల ఇండ్లు నిర్మించాలని నిర్ణయించింది. ముఖ్యమంత్రి ఈ గదులకు శంకుస్థాపన చేస్తారు. రు. 8లక్షలు ఖర్చు అవుతుంది. ముఖ్యమంత్రి, కల్యాణమండపం చుట్టుప్రక్కలయందుకూడాశంకుస్థాపనచేస్తారు. ఇందుకు రు. 15 లక్షలు ఖర్చు అవుతుంది. మార్చి 5నుండిప్రక్కశాల దేవస్థానంలో—భద్రాచలం రామాలయంలో జరిగే ఉత్సవాలు,సేవలు జరపటానికికూడా తీర్మానించింది.

మార్చి 5 న యు. పి. కాంగ్రెస్ శాసనసభా పార్టీ నాయకుని ఎన్నిక

లక్నో, మార్చి 4: ఉత్తరప్రదేశ్ కాంగ్రెసు శాసనసభాపార్టీ తమ నూతన నాయకుని ఎన్నికకై మార్చి 5న ఇక్కడ సమావేశం అవుతుందని నిన్నిక్కడ ప్రకటనలో తెలిపింది.

ఇటీవల జరిగిన అసెంబ్లీ జనరల్ ఎన్నికలలో మొత్తం 425 స్థానాలలో 215 స్థానాలు గెలుచుకున్న కాంగ్రెస్ శాసనసభాపార్టీ మొదటి సమావేశం ఇదే.

ఈ సమావేశం ముఖ్యమంత్రి శ్రీ హెచ్. యన్. బహుగుణను పార్టీ నాయకునిగా తిరిగి ఎన్నుకోవచ్చు. అనంతరం కొత్తమంత్రివర్గాన్ని కూడా ఏర్పాటుచేస్తారు.

నిక్సన్ మాజీ సలహా దారులపై గ్రాండ్ జూరీ ఆరోపణ

వాషింగ్టన్, మార్చి 4: ప్రెసిడెంట్ నిక్సన్ కు మాజీసలహాదారులైన జాన్ ఎర్లిక్మన్, హాల్డ్మన్, మాజీ అటార్నీ జనరల్ జాన్ మిచెల్, వాటర్ గేట్ లోని డెమొక్రటిక్ పార్టీ కార్యాలయంలో దొంగతనాలు జరిపించి వాటిని కప్పిపుచ్చటానికి ప్రయత్నించారని గ్రాండ్ జూరీ ఇటీవల ఆరోపించింది. ఈ ఆరోపణల వివరాలను గ్రాండ్ జూరీ, వాటర్ గేట్ వ్యవహారంపై విచారణ జరుపుతున్న న్యాయమూర్తి సిరికాకు సమర్పించింది.

ప్రధానితో కాశ్మీర్ ముఖ్యమంత్రి సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 4: జమ్ము, కాశ్మీర్ ముఖ్యమంత్రి మీర్ ఖాసిమ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో నిన్నసమావేశం జరిపారు.

జమ్ము, కాశ్మీర్ లో పరిస్థితిని గూర్చి మీర్ ఖాసిమ్ ప్రధానికి తెలియచేశారు.

'ఏమాత్రం ప్రయోజనం లేని రైల్వేబోర్డు'

కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గ సమావేశంలో సభ్యుల నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 4: రైల్వే బడ్జెట్ పై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ వర్కింగ్ కమిటి సమావేశంలో నేడు చర్చ జరిగినప్పుడు పలువురు సభ్యులు రైల్వేబోర్డు పనిచేస్తున్న తీరు తెన్నులపట్ల అతి తీవ్రమైన విమర్శలు చేశారు.

రైల్వేబోర్డు నిష్ప్రయోజనకరంగా తయారైనదని, రైల్వేలను మెరుగు పరచడానికి ఆ బోర్డును పూర్తి పునర్వ్యవస్థీకరించాలని, ప్రస్తుత బోర్డును రద్దుచేయాలని కూడా అనేకమంది అనేక సూచనలు చేశారు.

రైల్వే నిధులను ఏవిధంగా సక్రమంగా నిర్వహించాలో రైల్వే బోర్డుకు తెలియనే తెలియదని పలుపురు సభ్యులు అతి తీవ్రంగా విమర్శించారు. ఈ బోర్డు నిధులను సక్రమంగా వినియోగించుకొనలేక, ప్రతి ఏటా ప్రయాణీకుల చార్జీలను, సరుకు రవాణా రేట్లను పెంచేస్తూ ప్రతిపాదనలు చేస్తున్నది. రైల్వే నిధులను మెరుగు పరచడానికి అనేక మార్గాలున్నాయని శ్రీ దాస్ చౌధురి అన్నారు. ఉదాహరణకు వాగన్ కెపాసిటీని ఉపయోగించుకొనవచ్చు. రైల్వే ఆస్తుల దొంగతనాన్ని అరికట్టడద్వారా నష్టాన్ని నివారించవచ్చు. పాలనా యంత్రాంగాన్ని పటిష్ఠవంతం చేయకుండా ప్రజలవద్దనుంచి ఎక్కువ సొమ్మును రైల్వే బోర్డు వసూలు చేయకూడదు. వ్యాగన్ల వాడకంపై శ్రీ లాల్ నాయకత్వాన నియమించిన ఏకసభ్యసంఘం సమర్పించిన నివేదికను వర్కింగ్ కమిటీకి అందచేయాలని ఆయన కోరారు.

రైల్వేబోర్డు అస్వస్థత చెందిన పెద్ద అకార్యంవలె నిరుపయోగంగావున్నదని శ్రీ ఉన్ని కృష్ణన్ అన్నారు. రైల్వేబోర్డును కూలంకషంగా పరిశీలించి దానిని పూర్తిగా పునర్వ్యవస్థీకరిస్తే తప్ప, లేనిపక్షంలో రైల్వేలు సరిగా పనిచేయజాలవు—అని ఆయన అన్నారు.

రైల్వేబోర్డులో అవినీతి తాండవిస్తున్నదని శ్రీ శశిభూషణ్ కపూర్ నిశితంగా విమర్శించారు. రైల్వేబోర్డు పూర్తిగా విఫలమైనదని శ్రీ హెచ్. డి. మాలవ్యా అన్నారు.

ఎన్నికల ఫలితాలపట్ల సంతృప్తి

ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలపట్ల కాంగ్రెస్ కార్యవర్గం సంతృప్తి వ్యక్తపరిచింది. ప్రజలు పార్టీ విధానాలను, కార్యక్రమాలను స్పష్టంగా ఆమోదించారని పలువురు సభ్యులు అన్నారు. ఈ సమావేశానికి ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి కొద్దిసేపు హాజరైనారు.

రైల్వే సంప్రతింపుల కార్పొరేషన్ ఏర్పాటుకు ఆలోచన

న్యూఢిల్లీ, మార్చి 4: అభివృద్ధి చెందుతున్న దేశాలకు తోడ్పడే నిమిత్తం రైల్వే సంప్రతింపుల కార్పొరేషన్ కు ఏర్పాటుచేయాలని కేంద్రం సంకల్పించిందని రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ మొహమ్మద్ షఫీ ఖురేషి రాజ్యసభలో అన్నారు. భారతీయ రైల్వేలు, లోగడ ఇరాన్, ఇరాక్, తదితర దేశాలకు రైల్వే ఇంజనీరింగు వగైరా విషయాలలో తోడ్పడి వున్నాయని ఆయన తెలియచేశారు.

స్పీకర్ మందలింపు

(1 వ పేజీ తరువాయి)

లిమాయే అన్నారు. శ్రీ మధు దండావతే, ప్రభుత్వం అర్ధరాత్రి ఉత్తర్వు జారిచేయడాన్ని ఖండించారు.

సభనుంచి నిష్క్రమణకు స్పీకర్ సంసిద్ధత

ఇది ఇలా ఉండగా, పాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. ఎన్. మిశ్రా సభాపతి స్థానంపట్ల చేసిన కొన్ని వ్యాఖ్యలపట్ల నిరసన తెలియచెస్తూ, శ్రీ ధిల్లాన్ తాను సభనుంచి నిష్క్రమించగలనని ప్రకటించడంతో సభలో లోగడ ఎప్పుడూ లేని విచిత్ర పరిస్థితి ఏర్పడింది.

శ్రీ మిశ్రా తాను అన్న మాటలను ఉపసంహరించుకోవడానికి అంగీకరించకపోవడంతో, స్పీకర్, తాను సభ్యుని సభనుంచి పంపించివేయడానికి బదులు తానే నిరసన సూచకంగా అధ్యక్ష స్థానంనుంచి వైదొలగగలనని ప్రకటించారు.

దాదాపు 15 నిమిషాల సేపు సభా కార్యక్రమాలు నిలిచిపోయాయి. ఈలోగా పలువురు సీనియర్ ప్రతిపక్ష నాయకులు, కాంగ్రెస్ సభ్యులు, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ రఘురామయ్య, శ్రీ మిశ్రాను స్పీకర్ కు క్షమాపణ చెప్పవలసిందిగా ఒప్పించడానికి శాయశక్తులా ప్రయత్నించారు. ఎట్టకేలకు శ్రీ మిశ్రా విశ్వనాథ, సభాపతి స్థానంపట్ల తనకు గౌరవం లేకపోలేదని అంటే మంత్రి పదవినుంచి సమాచారం కోరే హక్కు తనకు ఉన్నదనీ అన్నారు.

మార్చి ఒకటవ తేదీ అర్ధరాత్రి ప్రభుత్వం ప్రకటన చెయ్యడం అనుచితమైన చర్యేనని స్పీకర్ స్పష్టంచేసినప్పుడు శ్రీ మిశ్రా సభలో లేరు.

సభా నిబంధనల ప్రకారం, ఆ సమయంలో సభ్యులు ప్రశ్నలు అడగరాదని, తరువాత చర్చకు అనుమతించగలనని స్పీకర్ అన్నారు. అంతటితో శ్రీ మిశ్రా తృప్తిపడలేదు. మంత్రి సమాధానం ఇచ్చితీరాలని పట్టుబట్టారు. తరువాత జరిగిన వాగ్వాదంలో ప్రభుత్వం తప్పు చేసినట్లు తెలిసి కూడా స్పీకర్ ప్రభుత్వాన్ని సమర్థిస్తున్నారని ఆరోపించారు. అంతేకాక స్పీకర్, సభాపతి స్థానం గౌరవ ప్రతిష్ఠలను భగ్నం చేస్తున్నారని కూడా శ్రీ మిశ్రా అన్నారు.

శ్రీ ధిల్లాన్ ఈ వ్యాఖ్యల పట్ల అభ్యంతరం తెలుపుతూ, శ్రీ మిశ్రా వంటి సీనియర్ సభ్యులు, అధ్యక్ష స్థానంపై ఇటువంటి విమర్శలు చేయడం తగదని అన్నారు. చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవలసిందిగా కూడా ఆయన శ్రీ మిశ్రాను కోరారు.

పెట్రోలియం రసాయనాల మంత్రి శ్రీ బారువా మాట్లాడుతూ, నోటిఫికేషన్ విడుదల చేయడానికి దారితీసిన పరిస్థితులను వివరించారు. క్రూడ్ ఆయిల్ ధరలు క్షణ క్షణానికీ పెరుగుతున్న దృష్ట్యా, ఇక ఎంత మాత్రం జాప్యం చేసినా అది దేశానికి శ్రేయస్కరం కాదని భావించి ప్రభుత్వం ఆ చర్య తీసుకున్నది కూడా ఆయన అన్నారు.

కేంద్ర మంత్రివర్గం మార్చి ఒకటవ తేదీ సాయంత్రం ఆ నిర్ణయం తీసుకొని దానిని అమలు జరిపి ఉండకపోతే, ఎంతో నష్టం వాటిల్లి ఉండేదని కూడా ఆయన అన్నారు.

సభపట్ల కాని, గౌరవనీయులైన సభ్యుల పట్ల కాని గౌరవం లోపించలేదని, కేవలం పరిస్థితుల ప్రాబల్యం వల్లనే ఆవిధంగా చెయ్యవలసి వచ్చిందనీ ఆయన స్పష్టం చేశారు.

తెలుగునాడుకు తీరని అన్యాయం చేసిన బచావత్ కమిటీ తీర్పు

కృష్ణానదీ జలాలలో న్యాయమైన వాటాకు ప్రజలు, ప్రభుత్వం పోరాడాలని విజ్ఞప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4: కృష్ణానది జలాల సమస్యపై బచావత్ కమిటీ యిచ్చిన తీర్పు 1951 నాటి ఒప్పందాన్ని ఉల్లంఘించినదనీ; ఈ తీర్పువల్ల ఆంధ్రులకు కృష్ణానదీ జలాలలో న్యాయమైన కోటా లభించలేదనీ, దీనివలన కృష్ణా డెల్టాకంతటికి తీరని అన్యాయం జరిగిందని హైదరాబాద్ కు చెందిన ప్రముఖ హైకోర్టు న్యాయవాది శ్రీ పి. ఎ. చౌదరి నిన్న ఉదయం ఇక్కడ అన్నారు.

మైసూర్, మహారాష్ట్రలు 1,200 శతకోటి ఘనపుటడుగుల నీటిని పంచుకొనగా, మిగిలి ఉండేనీరు ఆంధ్రులకు లభిస్తుందనీ, అందులో 800 శతకోటి ఘనపుటడుగులు మాత్రమే ఆంధ్రులు తీసుకోవాలని ఈ తీర్పువల్ల వెల్లడయినట్లు ఆయనస్పష్టీకరించారు 1951 లో మనకు 57 శాతం నీరు లభించగా, ఈ తీర్పువల్ల లభించే నీరు మొత్తంలో 37 శాతానికి తగ్గిపోయిన దన్నారు.

తరతరాలనుండి కృష్ణానదీ జలాలపై ఆధారపడి, వ్యవసాయము ముఖ్యవృత్తిగా చేసుకుని జీవిస్తున్న ఆంధ్ర రైతాంగానికి కృష్ణానదీ జలాలలో ఖచ్చితమైన వాటా ఉందని ఈ విషయమై బచావత్ కమిటీ యిచ్చిన తీర్పును ఆయన తీవ్రంగాఖండించారు. ఈ తీర్పు వలన కలిగే నష్టాన్ని గూర్చి హెచ్చరించారు. ఈ తీర్పును అమలు జరిపితే తెలుగునాడు యావత్తు బీడువారుతుందని, ఈ విషయమై ఆంధ్ర ప్రజానీకంగుర్తించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ తీర్పురద్దునకు కావలసిన చర్యలను రాష్ట్ర ప్రభుత్వం, ఆంధ్ర ప్రజానీకం గైకొనాలని కోరారు.

కృష్ణాలో లభించే నీరు 2060 శతకోటి ఘనపుటడుగులుండగా ఆంధ్రుల వాటాను 44.5 శాతం నుండి 38.9 శాతానికి బచావత్ కమిటీ తగ్గించి ఆ మొత్తాన్ని కర్నాటక, మహారాష్ట్రలకు అప్పగించింది. కర్నాటకకు కృష్ణా జలాలలో వాటా 33.3 శాతం నుండి 33.7 శాతానికి పెరుగగా, మహారాష్ట్రకు 22.2 శాతం నుండి 27.4 శాతానికి వృద్ధికాగా, ఆంధ్రులు మాత్రం 17.4 శాతం నీటిని కోల్పోయారు.

ఈ తీర్పుననుసరించి ఆంధ్రులకు యివ్వబడిన 800 శతకోటి ఘనపుటడుగుల నీటిలో 750 శతకోటి ఘనపుటడుగుల నీరు ఈ నాటికే వాడబడుతూ ఉంది. యిక మిగిలిన 50 శతకోటి ఘనపుటడుగుల నీటితోనే కృష్ణాతీర ఆంధ్రులు వారి సమస్త నీటి అవసరాలు తీర్చుకోవలసి ఉంటుంది. శ్రీశైలం ప్రాజెక్టు కట్టినా, హైదరాబాద్ కు నీరు తరలించినా ఈ 50 శతకోటి ఘనపుటడుగుల నీటితోనే మనం సరిపెట్టుకోవాలి ఈ తీర్పు తర్వాత కృష్ణావేణి నది తెలుగువారికి స్వంత తల్లికాక సవతితల్లి అయిపోయిందనవచ్చు.

ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వ న్యాయ విభాగం కూలంకషంగా పరిశీలించి కేంద్రం నుండి సరైన స్పష్టీకరణను కోరి ఆంధ్ర ప్రజలకు న్యాయం జరిగేటట్లు చూడాలి అని ఆయన కోరారు.

దీనిపై మొన్నజరిగిన సదస్సు నిరసనతెలియచేసింది. సమావేశ కర్త శ్రీ తూమాటి బాలకోటేశ్వరరావు స్వాగతం పలికారు. శ్రీ నరసింహారావుసభను ప్రారంభించారు. శ్రీ పి ఎ. చౌదరి, శ్రీ తుమ్మల చౌదరి, శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావు, శ్రీ కాకాని పూర్ణచంద్రరావు, శ్రీ తుమ్మూరి శివరామకృష్ణ, శ్రీ ఎం. వి. రామమూర్తి, శ్రీ జి. మురళీమోహన్, శ్రీ బి. వెంకటేశ్వరరెడ్డి ప్రభృతులు ఆంధ్రులకు జరిగిన అన్యాయాన్ని గూర్చి వివరించారు.

మరి ఇదరు గుజరాత్ కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.ల రాజీనామా

అహమ్మదాబాద్, మార్చి 4: అహమ్మదాబాద్ జిల్లాలోని దస్క్రయ్ నియోజకవర్గానికి చెందిన రమణ్ భాయ్ బహదూర్ భాయ్ పటేల్ మాజీ మంత్రి శ్రీ వాసుదేవ్ త్రిపాఠీ— ఈ ఇరువురు కాంగ్రెసు సభ్యులు గుజరాత్ అసెంబ్లీనుండి నిన్న రాజీనామా చేశారు. వారి రాజీనామాలను స్పీకర్ ఆమోదించారు.

ఇంతవరకు మొత్తం కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. లు 29 మంది, ప్రతిపక్షాల వారు 21 మంది రాజీనామాలు సమర్పించారు. గుజరాత్ లో అసెంబ్లీని రద్దుచేయాలన్న ఆందోళన సందర్భంగా సామూహికంగా రాజీనామా చెయడం ప్రారంభమైంది

రు. 20 వేలు విలువచేసే బియ్యం అక్రమ రవాణా

ఆకివీడువద్ద లారీ స్వాధీనం

ఆకివీడు, మార్చి 4: పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు సమీపానగల కళ్ళపూడి గ్రామం వద్ద రాత్రి 4 గంటలకు గణపవరం నుండి అక్రమంగా రవాణా అవుతున్న బియ్యం లారీని ఏలూరు సివిల్ సప్లయి అధికారులు పట్టుకున్నారు. వాటి విలువ రు. 20 వేలు పైన వుంటుందని అంచనా ఈ దాడిని శ్రీ కె. అప్పలస్వామి, శ్రీ ఎన్. వి. రెడ్డి, శ్రీ బి. రాధయ్య మొదలగువారు జరిపారు. సివిల్ సప్లయిస్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. ఇ. జేల్ రాజు 'ఆంధ్రప్రభ' విలేకరితో మాట్లాడుతూ అక్రమ రవాణాను అరికట్టుటకు మా సిబ్బంది చాలా కృషి చేస్తున్నదని, దానికి ప్రజలు కూడా సహకరించాలని కోరారు.

గ్రహబలం

6-3-74 బుధవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ శుద్ధ త్రయోదశి రాత్రి 7—20 ఆశ్లేష రాత్రి 10.24కు. ఈరోజు వర్జ్య దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము వ్యాపారారంభము జేయవచ్చు.

మేషం: వృత్తి వ్యాపారాలలో పోటీవున్నా ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. బంధుమిత్రులతో, సాహిత్య కళారంగాలలో ఆసక్తి చూపుతారు.

వృషభం: కుటుంబంలో సమస్యలువా పలుకుబడితో కార్యాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. సంఘ గౌరవం, విలాస జీవనం సంభవం.

మిథునం: ఆరోగ్యం లోపిస్తుంది. కుటుంబ సమస్యలు — వృత్తిలో శ్రమవున్నా గుప్తమార్గాల ధనాదాయం వుంటుంది ప్రయాణ సూచనలున్నాయి.

కర్కాటకం: ఆడంబరాలకు — విందులకు, విలాసాలకు అధిక వ్యయం చేస్తారు. వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి.

సింహం: వృత్తిలో శ్రమకు గురవుతారు. కుటుంబ ఆరోగ్య — ఆర్థిక సమస్యలు అధిక వ్యయం — ప్రయాణ సూచనలు సంభవం.

కన్య: యోగవంతమయిన రోజు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. ప్రయత్నాలు నెరవేరుతాయి. ఆలోచనలు కలిసివస్తాయి.

తుల: అనుకూలమయిన రోజు. బంధుమిత్రులతో సాహిత్య కళారంగాలలో ఆసక్తి చూపుతారు. వృత్తి వ్యాపారాలు విజయవంతంగా వుంటాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలుంటాయి.

వృశ్చికం: విలాసాలకు— నూతన వస్తువులకు అధిక వ్యయం చేస్తారు. వృత్తి వ్యాపారాలలో బరువు బాధ్యతలున్నా ఆర్థిక ప్రోత్సాహం సంభవం. కుటుంబ సౌఖ్యం వుంటుంది.

ధనుస్సు: కుటుంబ సమస్యలుంటాయి. వాగ్వాదాలకు చోటు యివ్వకూడదు. బరువు బాధ్యతగల కార్యక్రమాలు ఎక్కువ. అకాలంలో అధిక ఆహార విహారాలు విషమించు.

మకరం: ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం. కాని వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. సంఘంలో పలుకుబడివల్ల కార్యసాధన. విలాసాల విందులు సంభవం.

కుంభం: ప్రయాణ తొందరలుంటాయి. వైద్యోపచారాలకు — ఆడంబరాలకు అధిక వ్యయం చేస్తారు. ఆదాయం సాధారణం. శ్రమానంతరం కొన్ని ప్రయత్నాలు నెరవేరుతాయి.

మీనం: తలచిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. శుభవార్తలు వింటారు.

తెలుగునాడు

అనంతపురం

కొన్ని నాటకసమాజాలు కోరినందున 1974 ఏప్రిల్ 18 వ తేదీనుండి విజయవాడ ఆంధ్ర సాంస్కృతిక మహాసభల సందర్భంగా నిర్వహింపబడుతున్న నాటక, నాటిక పోటీలకారణంగా, అనంతపురం లలిత కళా పరిషత్ చే 1974 ఏప్రిల్ 16 నుండి నిర్వహింపదలచిన శ్రీ రాఘవ స్మారకనాటక, నాటిక పోటీలు 1974 మే 1 వ తేదీకి వాయిదా వేయడం జరిగింది. అనేక సమాజాలు రెండు పోటీలలో పాల్గొనేటందుకు వీలుగా ఈ నిర్ణయం తీసుకోబడింది. మా పరిషత్ పోటీలలో పాల్గొన దలచిన సమాజాలవారు దరఖాస్తులు పంపుకొనుటకు ఆఖరు తేదీ 1974 మార్చి 10 వ తేదీ వరకు పొడిగింప బడిందని అనంతపురం లలితకళా పరిషత్ కార్యదర్శి శ్రీ ఎం. పి. రంగనాయకులు తెలియచేస్తున్నారు.

గూడూరు

గూడూరుమహిళామండలి ఆవరణలో జిల్లా కుటుంబ నియంత్రణ శాఖవారి ఆధ్వర్యాన గతనెల 28 న జరిగిన కవి సమ్మేళనంలో పట్టణ ప్రముఖ కవులు, రచయితలు శ్రీయుతులు ఎం. సి. హెచ్. సీతారామయ్య, దీవాల, పిచ్చయ్యశాస్త్రి, ముదిగొండి కొండమాచార్యులు, బండినాగరాజు,ఇ.రుక్మాంగదాచార్యులు కుటుంబ నియంత్రణ ఆవశ్యకతను గురించి పద్యాలు చదివారు. శ్రీ పి. రామశర్మ అధ్యక్షత వహించారు. శ్రీ కె. సూర్యనారాయణ స్వాగతం చెప్పారు. మహిళామండలి కార్యదర్శి శ్రీమతి లక్ష్మీమదన్ మోహన్ కవులను సత్కరించారు. శ్రీ డి. నాగప్ప వందన సమర్పణచేశారు.

గుడివాడ

కృష్ణాజిల్లా వైద్య, ఆరోగ్య సంస్థ ఆధ్వర్యాన గుడివాడ పంచాయితీ సమితిలోని ఎలిమెంటరీ స్కూళ్ల ప్రధానోపాధ్యాయులకు కుటుంబ నియంత్రణపై శిక్షణ తరగతులు స్థానిక ఎస్. పి. ఎస్. మున్సిపల్ హైస్కూలులో మార్చి 1 వ జరిగింది. శ్రీ పి. అనంతశాస్త్రి అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. బాలకృష్ణారెడ్డి, డాక్టర్ జి. వెంకటేశ్వరరావు శ్రీ కె. సత్యనారాయణ, శ్రీ కె. జి. అప్పారావు శ్రీ షేక్ బడేసాహెబ్ ప్రభృతులు మాట్లాడారు. శ్రీ సిహెచ్. వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

నూనెపల్లి

రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఫిబ్రవరి 26 న కర్నూలు జిల్లా పర్యటనలో కర్నూలుజిల్లా నూనెపల్లి గ్రామంలోని ఆదివాసుల సంఘం అధ్యక్షుడు శ్రీ కాలంగిరి లక్ష్మయ్య, శ్రీ కె. చిన్న బుగ్గన్న, శ్రీ కుంబేసు చిన్న సుబ్బన్న ప్రభృతులు ప్రభుత్వ అతిథి గృహంలో ముఖ్యమంత్రిని కలుసుకుని గిరిజనుల అభివృద్ధి విషయాలు మాట్లాడారు. ముఖ్యమంత్రి వారి విన్నపాలు సావధానంగా విని సర్దుబాటు చేయగలమని హామీ యిచ్చారు.

బందరు

కృష్ణాజిల్లా అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఆర్. సుకుమార మహబూబ్ నగర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ గా నియమితులైన సందర్భంగా స్థానిక జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది ఇటీవల వీడ్కోలు సభ జరిపారు. మేనేజరు శ్రీ ఎ. సి. పున్నయ్య శ్రీ సుకుమార గుణగణాలను సేవలను కొనియాడారు. శ్రీ సుకుమార కృతజ్ఞతలు తెలిపారు. సభకు శ్రీ మీర్జా బషీర్ బేగ్ (డి. ఎస్. పి.), శ్రీ కె. రామభద్రరావు, ప్రభృతులు వచ్చారు.

రాజమండ్రి

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు 27 న యిక్కడ పట్టణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యాన జరిగిన సభలో ప్రసంగించారు. శ్రీ పెంజర్ల వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. ఎస్. చారి స్వాగతం చెప్పారు. కొన్ని తీర్మానాలు చేశారు.

శ్రీగోదావరిబోర్డు పరిశ్రమలోపనిచేస్తున్న కార్మికులు ఫిబ్రవరి 19 వ తేదీ నుండి కొనసాగిస్తున్న నిరవధిక సమ్మెను 24 న విరమించారు. జిల్లా లేబర్ ఆఫీసర్ శ్రీ కె. పురుషోత్తమరావు సమక్షంలో కార్మికులకు, యజమానులకు ఒప్పందం కుదిరిన దృష్ట్యా ఈ సమ్మె విరమించబడింది. శ్రీ ఎం. వి. రామమూర్తిని తిరిగి పనిలోకి తీసుకొనుటకు, మిగిలిన సమస్యల పరిష్కారానికి యజమానులు అంగీకరించారని తెలుస్తున్నది.

ప్రభుత్వ సామిల్లు నేషనల్ వర్కర్సు యూనియన్ కార్యాలయానికి ఇటీవల రాజమండ్రిలో కార్మిక మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు శంకుస్థాపన చేశారు. శ్రీ వాక అప్పలస్వామి అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. వి. చౌదరి స్వాగతం పలికారు. శ్రీయుతులు సైనాల గణేశ్వరరావు, వేదుల సత్యనారాయణ మాట్లాడారు. అంతకుముందు అంబేత్కర్ నగర్ లో గాంధిజీ యువజన సమితి సమావేశంలో కూడా మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రసంగించారు.

రాజమండ్రిలో సమాచార కేంద్రాన్ని వెంటనే ప్రారంభించవలసినదిగా ప్రభుత్వాన్ని కోరుతూ ఇటీవల శ్రీ గంధం సీతారామాంజనేయులు అధ్యక్షతన జరిగిన ప్రెస్ క్లబ్ సమావేశం తీర్మానించింది.

రాష్ట్ర కార్మికశాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు తూర్పుగోదావరి జిల్లా మోటారు ట్రాన్స్ పోర్టు వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యాన బ్రాంచి కార్యాలయ ఆవరణలో జరిగిన కార్మికుల సభలో ప్రసంగించారు. శ్రీ జి. ఎస్. బాలాజీదాసు అధ్యక్షత వహించారు.

దేవరకొండ

దేవరకొండ తాలూకా స్వతంత్ర్యయోధుల కోర్కెల దినం సందర్భంగా ఫిబ్రవరి 25 న పూర్తి గింపు జరిగింది. తహశీల్ దారుకు విజ్ఞప్తి పత్రం సమర్పించారు. శ్రీ సి. వి. చారి అధ్యక్షతన బహిరంగసభ జరిగింది. శ్రీయుతులు బి. రామశర్మ (ఎం. ఎల్. ఎ), టి. దామోదర్ రెడ్డి, ఎస్. సోమన్న, వెంకటాచారి, పూటాల్లా దారు. శ్రీ ఎం. నారాయణ వందన సమర్పణ చేశారు.

మిర్యాలగూడెం

మిర్యాలగూడెంలో ఇటీవల వర్తక సంఘం నూతన భవనంలో శ్రీ టి. గంగాధర్ కన్వీనర్ గా ఏర్పడిన యువజన సమితి ఆధ్వర్యంలో పెంచిన 'ప్రేమ — ప్రతీకారం', 'గాయత్రి' నవలల ఆవిష్కరణోత్సవం జరిగింది. రచయిత శ్రీభీకోలాహలం లక్ష్మణదాజుకు 'నవలాకళానిధి' బిరుదును ప్రదానంచేశారు. ఈ సారస్వత సమావేశానికి నాగార్జున సాగర్ ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ విటల్ రావు అధ్యక్షత వహించారు. నల్లగొండజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జి. గురువాదరావు గ్రంథాన్ని ఆవిష్కరించారు. శ్రీయుతులు తుర్లపాటి కుటుంబరావు, ఆచార్య చక్రపాణి, చిట్టిప్రోలు కృష్ణమూర్తి, భిక్షపతి, ఉప్పలవాటి సత్యనారాయణ ప్రభృతులు శ్రీ రాజు రచనాకుశలతల్ని గురించి మాట్లాడారు. స్థానిక యువజన సమితి వారు శ్రీ రాజుకు బిరుదు ప్రదానం చేశారు. ఆహ్వాన సంఘం పక్షాన రచయితకు, యితర కవులు కళాకారులకు నూతన వస్త్రాలు బహూకరించారు. సన్మానితులు కృతజ్ఞతలు వెల్లడించారు. శ్రీ చిట్టిప్రోలు కృష్ణమూర్తికి శ్రీ టి. గంగాధర్ నూతన వస్త్రములు, రు. 116 లు యిచ్చి సత్కరించారు. శ్రీ టి. గంగాధర్ వందన సమర్పణ చేశారు.

సముగిరి

సముగిరి సంఘం సభ్యుల సమావేశం 21న శ్రీ మందొని వెంకటనర్సయ్య అధ్యక్షతన జరిగింది. ఈ దిగువ కార్యవర్గం ఎన్నికైంది. శ్రీ దొంతులనర్సయ్య: అధ్యక్షుడు, శ్రీ చంద్రగిరి రామయ్య: ప్రధాన కార్యదర్శి, శ్రీ చంద్రగిరి ఎర్రయ్య కోశాధికారి, శ్రీ చంద్రగిరి శ్రీ కాకు అర్తి నరసయ్య, శ్రీ చంద్ర లక్ష్మయ్య, శ్రీ పల్లమల్లేశం, సభ్యులు.

పాలకొల్లు

పాలకొల్లు వాణిజ్య మండలి 22 వ వార్షిక సమావేశం శ్రీ రేపాక వాగేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. ఈ క్రింది వారు నూతన కార్యవర్గానికి ఎన్నికయ్యారు. శ్రీ రేపాక వాగేశ్వరరావు: అధ్యక్షుడు, శ్రీ అద్దేపల్లి వాగేశ్వరరావు, శ్రీ కందుల కృష్ణమూర్తి, శ్రీ బంగారు శరభంద్రరాజు: ఉపాధ్యక్షులు, శ్రీ మామిడి వాగేశ్వరరావు: కార్యదర్శి, శ్రీ అద్దేపల్లి సూర్యరామచంద్రరావు, శ్రీ తాళ్ళూరి రామమూర్తిశర్మ: సహాయ కార్యదర్శి శ్రీ బంగారు రఘుపేంద్రరావు: కోశాధికారి. శ్రీ బోండాడ వెంకటరాజగోపాల్ ఎఫ్.ఎఫ్ దరి కృషిని కొనియాడారు.

1973-74 లో చేనేత వస్త్రాల ఎగుమతుల తగ్గుదల

మద్రాసు, మార్చి 4: 1973—74లో చేనేతవస్త్రాల ఎగుమతి ఆదాయం అంతకుముందుసంవత్సరంకంటె సుమారు 20 లక్షలు తగ్గింది.

గతసంవత్సరం ఏప్రిల్ — డిసెంబర్ల మధ్య రు. 34,18,61,000 మేరకును అంతకుముందు రు. 34,38,33,000 మేరకును చేనేతవస్త్రాల ఎగుమతి జరిగింది.

ప్రతి చేనేతవస్త్రాల ఎగుమతి ఆదాయం రు. 11.78 కోట్లనుండి రు. 14.33 కోట్లకు పెరిగింది. రెడిమేడ్ దుస్తుల ఎగుమతిపై వచ్చే ఆదాయం రు. 11.48 కోట్ల, నుండి రు. 6.98 కోట్లకు తగ్గింది.

సిల్కు వస్త్రాలపై 1973—74 లో రు. 9.04 కోట్లు, ఉన్నిపై రు.13.67 లక్షలు ఆదాయం వచ్చింది.

పరిశ్రమలకు బొగ్గుసరఫరాపై శ్రీ పి. వి. సీతారామస్వామి వివరణ

హైదరాబాద్, మార్చి 4: ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పరిశ్రమ చాంబర్ల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ పి. వి. సీతారామస్వామి పదవీ విరమణచేస్తూ, స్థానిక పరిశ్రమలకు కావలసిన బొగ్గు సరఫర చేయబడుతున్నదని, బొగ్గు సరఫరా పరిస్థితిని అభివృద్ధి చేయడానికి చర్యలు తీసుకున్నప్పటికీ,వ్యాగన్ల కొరత కారణంగా కొంత కొరత ఏర్పడిందని చెప్పారు.

విద్యుల్ సరఫరా పరిస్థితి కూడా కొంత వరకు అసంతృప్తికరంగా ఉన్నదని, రద్దీ వేళలో విద్యుచ్ఛక్తి సరఫరాలో అంతరాయం కలుగుతున్నందున వ్యాపారస్తులకు నష్టం కలుగుతున్నదని శ్రీ సీతారామస్వామి అన్నారు.

తరువాత సమాఖ్య 56 వ వార్షిక నివేదికను సభలో సమర్పించారు.

కర్నూలు సభలో సుబ్బారెడ్డి ప్రసంగానికి అంతరాయం

కర్నూలు, మార్చి 4: సుమారు 20 వేలమంది హాజరయిన ఒక బహిరంగ సభలో ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రసంగాన్ని భగ్నం చేయాలని కొందరు నిన్న యిక్కడ గందరగోళం చేశారు. వీరిలో ఎక్కువమంది ఎన్. జి. ఒ. లు, విద్యార్థులు వున్నట్లు తెలుస్తున్నది. వీరు వేదికపైకి రాళ్లు రువ్వగా ఒకరికి గాయాలు తగిలాయి. అయితే ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉపన్యాసం ప్రారంభించేసరికి సర్దుమణిగింది.

తాడేపల్లిగూడెంలో ఫుడ్ కార్పొరేషన్ సిబ్బంది ఆందోళన

తాడేపల్లిగూడెం, మార్చి 4: తమ సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపేంద్ర కుమార్ను ఢిల్లీలో అరెస్టు చేసినందుకు నిరసనగా స్థానిక ఫుడ్ కార్పొరేషన్ సిబ్బంది నల్లటి బాడ్జీలతో ప్రదర్శనలు జరిపి నిరసన తెలియజేశారు.

దశాబ్దంపాటు నామావశిష్టంగా ఉన్న అకాడమీల 'శుద్ధి'

పరిశీలనా సంఘం సూచనలు

విశాఖపట్నం, మార్చి 4: దశాబ్దం క్రిందట ఏర్పాటయినప్పటికీ ప్రజల జీవితాన్ని ఏమాత్రం ప్రభావితం చేయలేని మూడు అకాడమీలు పనిచేసే తీరుతెన్నుల్ని పూర్తిగా క్షాళనచేస్తూ, అకాడమీల నిర్వహణలో ఎట్టి లోపాలు రాకుండా క్రమబద్ధం చేయాలని అకాడమీల నిర్వహణకై పరిశీలన జరపడానికి ఏర్పాటయిన కమిటీ నిన్నసూచించింది.

ఈ పరిశీలన సంఘం ఎదుట సాక్ష్యం ఇచ్చిన పెక్కుమంది ప్రజలు ఈ అకాడమీలను తీవ్రంగా విమర్శ చేయడందృష్ట్యా కమిటీ ఈ సూచన చేసింది. ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, సంగీత నాటక అకాడమీ, లలితకళా అకాడమీలు పనిచేసే తీరు తెన్నుల పరిశీలనకు నరసింహారావు మంత్రి వర్గం ఏర్పాటుచేసిన ఈ కమిటీతన నివేదికను ఇటీవల సమర్పించింది. ఈ కమిటీకి శ్రీ శంకరగిరి అధ్యక్షత వహించారు. కమిటి నివేదికను సమర్పించడానికి ముందురోజున సాహిత్య అకాడమీ జనరల్ కౌన్సిల్ ఎన్నికల్ని వాయిదా వేయాలని ప్రభుత్వం లిఖితపూర్వకంగా అకాడమీకి విజ్ఞప్తి చేసినప్పటికీ అకాడమీ తొందరపాటుతో ఎన్నికలు నిర్వహించినందుకు కమిటి అధ్యక్షుడు, సభ్యులు విచారం వెలిబుచ్చారు.

ఒక దశాబ్దంగా ఈ అకాడమీలు ఉంటున్నప్పటికీ, వాటివల్ల ప్రజలలో ఎటువంటి ప్రభావం కలుగలేదని ఒక విశాలప్రాయం ప్రజలలో కల్గించిన వాటికి నిర్దేశించినలక్ష్యాలను అవి సాధించలేకపోయాయని, కమిటి అన్నది.

దశాబ్దం క్రితం వున్న సాహిత్య అకాడమీ అధ్యక్షుడు, కార్యదర్శి ఇప్పుడు కూడా అవే పదవులలో వున్నారు.

అకాడమీ సమావేశాలలో ప్రాతికూల్యం విమర్శలు సహించలేకపోవడం జరుగుతూ వచ్చింది. ప్రచురణ విభాగం తీరుతెన్నులపై చాలా విమర్శలు వచ్చాయి. సంపాదకీయం పదవిని ఎవరో కొద్దిమందికే ఇస్తున్నారు. పుస్తకాల యోగ్యతనుబట్టి గాకుండా రచయితల పేరు ప్రతిష్ఠలను దృష్టిలో పెట్టుకుని అకాడమీ బహుమతులు ఇస్తున్నారు.

పరిశీలనా సంఘం యింకా అనేక సూచనలు చేసింది. సాంస్కృతిక కార్యకలాపాలకు రాష్ట్ర విద్యా బడ్జెట్ లోనుండి 1 శాతం ప్రత్యేకించాలని, లేదా వినోదపు పన్నులో కొంతశాతం అందుకొరకు ప్రత్యేకించాలని, లేదా సాంస్కృతిక సుంకాన్ని విధించాలని, ఇందుకు ప్రత్యేక శాఖను సృష్టించడంద్వారా సాంస్కృతిక విభాగాన్ని పటిష్ఠం చేయాలని సంఘం కోరింది.

మూడు అకాడమీల కార్యకలాపాల సమీక్ష నిరంతరంగా సాగాలని సంఘం సూచించింది. అర్హతగల సంస్థలనే అకాడమీలు గుర్తించాలి. కౌన్సిల్ పదవీకాలం మూడు సంవత్సరాలు ఉండాలని, ఏసభ్యుడు గాని, కార్యవర్గ సభ్యుడుగానీ వరుసగా రెండు పదవీకాలాలకు మించి పనిచేయరాదని సంఘం సూచించింది.

జిల్లా కలెక్టర్, జిల్లా పరిషత్ ఛైర్మన్, మునిసిపల్ ఛైర్మన్, జిల్లా విద్యాశాఖ అధికారులు,జిల్లాపబ్లిక్ రిలేషన్స్ఆఫీసర్లు (సాంస్కృతికశాఖ) జిల్లా సమాచార సంక్షేమ అధికారి, యువజన కోఆర్డినేటర్లు సభ్యులుగా ఈ అకాడమీలకు జిల్లా కౌన్సిళ్లను ఏర్పాటుచేయాలని సంఘం సూచించింది.

హీత్‌కు లిబరల్ పార్టీ మద్దతు తిరస్కృతి

విల్సన్ నాయకత్వంలో లేబర్‌పార్టీ ప్రభుత్వం ఏర్పాటయ్యే సూచన

లండన్, మార్చి 4: బ్రిటిష్ ప్రధాని లిబరల్‌పార్టీ నాయకుడు శ్రీ జెరెమీ తోర్ప్ శ్రీ ఎడ్వర్డ్‌హీత్ అధికారంలో కొనసాగడానికి తిరస్కరించారు.

ఏ రంగా లిబరల్ పార్టీనుంచి తగినంత మద్దతు పొందలేకపోయారనీ, అందుచేత ఆయన రాజీనామా చేయక తప్పదని కన్సర్వేటివ్ పార్టీకి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు ఒకరు నిన్నరాత్రి చెప్పారు.

శ్రీ హీత్ కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితిలో లేని దృష్ట్యా, ఎలిజబెత్ రాణి, లేబర్‌పార్టీ నాయకుడు హెరాల్డ్ విల్సన్‌ను ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించ వచ్చునని కూడా ఈ నాయకుడు చెప్పారు.

శ్రీ విల్సన్ నిన్నరాత్రే లండన్ తిరిగి వచ్చారు. గురువారంనాడు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఆయన నాయకత్వంలోగల లేబర్ పార్టీ ఎక్కువస్థానాలు కైవసం చేసుకున్న ప్పటికీ, ప్రభుత్వం ఏర్పాటుచేయడానికి అవసరమైన సంఖ్యను చేరుకోలేకపోయింది.

లత్ఫలితంగా ఇటు కన్సర్వేటివ్‌పార్టీ కాని, అటు లేబర్‌పార్టీకాని ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి లిబరల్‌పార్టీ మద్దత్తు అవసరు మైంది. మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుక్కు సంబంధించి శ్రీ హీత్ చేసిన ప్రతిపాదనను

పాలస్తీనా గెరిల్లాలచే బ్రిటిష్ విమానం దారి మళ్ళింపు

బీరూట్, మార్చి 4 : బొంబాయినుంచి లండన్‌కు వెళుతున్న బ్రిటిష్ ఎయిర్‌వేస్‌కు చెందిన ఒక జెట్ విమానం నిన్నఇక్కడ నుంచి బయలుదేరిన వెంటనే కొందరు సాయుధ ఎక్కులు దానిని బలవంతంగా దారి మళ్ళించి నట్లు ఇక్కడ విమానాశ్రయాధికారులు తెలిపారు.

ఈ సాయుధులు పాలస్తీనా గెరిల్లాలని అనుమానిస్తున్నారు. వీరు విమానాన్ని ఏథెన్స్‌కు దారి మళ్ళించినట్లు తెలిసింది. అయితే చివరకు అది ఆమ్‌స్టర్‌డామ్ విమానాశ్రయంలో దిగినట్లు తెలిసింది.

బొంబాయినుంచి లండన్ వెళుతున్న ఈ వి. సి. 10 విమానం బీరూట్‌లో మామూలుగా ఆగిన పిమ్మట భారత కాలమానం ప్రకారం సాయంత్రం 6—15 గంటలకు తిరిగి బయలుదేరింది.

విమానం బయలుదేరిన వెంటనే పైలట్ బీరూట్ విమానాశ్రయం కంట్రోల్‌రూమ్‌కు నలుగురు సాయుధులు తమ విమానాన్ని దారి మళ్ళించినట్లు తెలిపారు.

జైలులో వున్న ముగ్గురు పాలస్తీనా గెరిల్లాల విడుదలను కోరడానికై విమానాన్ని ఏథెన్స్‌కు మళ్ళించవలసిందిగా ఆదేశించారు.

విమానందగ్ధం: గెరిల్లాల స్వాధీనం

విమానం నిన్నరాత్రి ఆమ్‌స్టర్ డామ్‌లో దిగగానే, గెరిల్లాలు దానికి నిప్పు పెట్టినట్లు తెలిసింది. అయితే ప్రయాణికులంతా సురక్షితంగా బయటపడినట్లు ఆమ్‌స్టర్‌డామ్‌నుంచి అందిన వార్తలు తెలుపు తున్నవి.

దర్శాత విమానం అంతా అగ్నిజ్వాలలతో నిండి పోయింది. లోపల ప్రేలుడు వస్తువు లుండవచ్చునన్న భయంతో అధికారులు అక్కడకు వెళ్ళలేక పోయారు.

విమానానికి నిప్పుపెట్టి పారిపోవ యత్నించిన నలుగురు గెరిల్లాలను విమానాశ్రయంలో పోలీసు భద్రతా సిబ్బంది పట్టుకున్నారు.

ఈ విమానం నిన్న ఉదయం 9—30 గంటలకు బొంబాయిలో బయలుదేరినపుడు అక్కడ 62 మంది ఎక్కారు. ప్రయాణికుల జాబితాలో 20 మంది బ్రిటిష్‌వారు 19 మంది భారతీయులు, ఆరుగురు అమెరికన్‌లతో సహా మొత్తం 92 మంది వున్నారు. విమానం సిబ్బంది 10 మంది వున్నారు.

పద్మనాడు మంది ప్రముఖ రచయితలకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డులను ఆనాడమీ అధ్యక్షుడు శ్రీ సునీల్‌కుమార్ చటర్జీ అందజేసినప్పటి చిత్రం

సరసమైన ధరపై ఆయిల్ సరఫరాకు ఇరాన్ అంగీకారం

రాజ్యసభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 4: ఇరాన్, సరసమైన ధరపై మన దేశానికి ఆయిల్ సరఫరా చేయడానికి సమ్మతించిందని పెట్రోలియం, రసాయనాల మంత్రి శ్రీ డి. కె. బారువా నేడు రాజ్యసభలో ప్రకటించారు.

మనదేశానికి క్రూడ్‌ఆయిల్ సరఫరాపై ఇటీవల రెండుదేశాల మధ్య కుదిరిన ఒప్పందాన్ని పురస్కరించుకుని వివరాలపై చర్చలు జరిపేనిమిత్తం అధికారులబృందం ఒకటి టెహరాన్‌కు వెళ్ళిందని కూడా ఆయన తెలియచేశారు.

పార్లమెంటు సభ్యులకు అదనపు సౌకర్యాలపై పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి4: పార్లమెంటు సభ్యులకు అదనంగా కొన్నిసౌకర్యాలు కల్పించడానికి సంబంధించి, పార్లమెంటు సభ్యుల వేతనాల అలవెన్సుల జాయింట్ కమిటీ చేసిన సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు లోక్ సభలో వ్రాతపూర్వకంగా తెలియ జేశారు.

రాష్ట్రపతితో ప్రధాని చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 4: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరితో నేడిక్కడ కొంతిసేపు చర్చలు జరిపారు.

గుజరాత్‌లో పరిస్థితి, ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, నాగాలాండ్, మణిపూర్, పుదుచ్చేరి లలో ఇటీవలి ఎన్నికల అనంతర పరిణామాల గురించి ఆమె రాష్ట్రపతికి వివరించారు.

రాజీనామాకు ఇజ్రేల్ ప్రధాని గోల్డామేర్ నిర్ణయం

జెరూసలెం, మార్చి 4: ఇజ్రేల్ ప్రధాని శ్రీమతి గోల్డామేర్ తాను ప్రధాన మంత్రి పదవి నుంచి వైదొలగుతున్నట్లు నిన్న ప్రకటించారు.

ఇటీవల తిరిగి తలయెత్తిన పశ్చిమాసియా యుద్ధం తాత్కాలికంగానైనా నిలిచి వెంటనే వచ్చిన ఎన్నికల అనంతరం గత రెండు మాసాలుగా క్రొత్త మంత్రివర్గం ఏర్పాటుకై విశ్రాంతి లేకుండా కృషి చేస్తూ వచ్చిన శ్రీమతి గోల్డామేర్, నిన్న లేబర్ పార్టీ నాయకుల ప్రత్యేక సమావేశంలో అందరికీ దిగ్భ్రాంతి కలిగించే ఈ ప్రకటన చేశారని ఇజ్రేల్ రవాణా మంత్రి శ్రీ షిమాన్‌పెరెజ్ ప్రకటించారు.

శ్రీమతి మేర్ వయస్సు 75సంవత్సరాలు.

గోలాన్ పర్వత ప్రాంతం నుంచి సేనల ఉపసంహరణపై సిరియాతో ఒప్పందం కుదుర్చుకోడానికి సంబంధించి అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీకిసింగర్‌తో రోస్ట్ర చర్చలు కొనసాగించిన 48 గంటల అనంతరం శ్రీమతి మేర్, తాను అధికారం నుంచి వైదొలగడానికి నిర్ణయించుకున్నట్లు ప్రకటించారు.

రక్షణ మంత్రిగా వుంటున్న శ్రీ మోషేదయాన్ కొత్త మంత్రివర్గంలో చేరడానికి అంగీకరించక పోవడంతో మంత్రివర్గం ఏర్పాటు క్లిష్ట దశలో పడింది.

కొత్త ప్రభుత్వం ఏర్పాటయ్యే వరకు ఆమె పదవిలో కొనసాగుతారు.

మందుల కంపెనీలకు ధరల విధానంపై కమిటీ ఏర్పాటు

రాజ్యసభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 4: దేశంలో యిప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతున్న మందుల కంపెనీలకు వర్తించే ధరల విధానాన్ని" రూపొందించడానికి శ్రీ జై సుకోలాల్‌హాతీ నేతృత్వంలో ఒక కమిటీని నియమించాలని ప్రభుత్వం నిశ్చయించినట్లు పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ డి.కె.బారువా నేడు రాజ్యసభలో తెలిపారు. ఈ కమిటీలో పార్లమెంటు సభ్యులు, నిపుణులు ప్రతినిధులుగా వుంటారు.

ఇది యిలా వుండగా ఇండియన్ డ్రగ్ ఫార్మాస్యూటికల్ లిమిటెడ్ సంస్థ ఉత్పత్తుల పెంపు చేయడానికి తగు చర్యలు గైకొన్నట్లు ఆయన తెలిపారు.

విమాన ప్రమాదంలో విషాద దృశ్యాలు...

మార్ట్‌ఫాంటైన్ (ఫ్రాన్స్) మార్చి 4: పారిస్ మహానగరానికి ఉత్తర దిశలో ఒక అడవి మధ్యలో నిన్న సాయంత్రం జరిగిన అత్యంత విషాద భరితమైన టర్కీ విమాన ప్రమాదం తాలూకు అవశేషాలు ప్రేక్షకుల హృదయాలను ద్రవింపజేస్తున్నాయి. పౌర విమాన యాన చరిత్రలో ప్రపథమము, అత్యంత దురదృష్టకరము అనదగిన యీ ప్రమాదంలో విమాన సిబ్బంది తో సహా 344 మంది ప్రయాణికులు గుర్తు తెలియకుండా మాడి మసి అయి పోయినట్లు వార్తలు అందాయి.

ఈ ప్రాంతమంతటా నిన్న రాత్రి కొంతసేపు ఎర్రటి మంటలు లేచాయి.

ప్రస్తుతం యిక్కడ యెటుచూచినా నిన్నటి విషాద సంఘటన తాలూకు అవశేషాలే ప్రత్యక్షమవుతున్నాయి.

కొన్ని చెట్ల కొమ్మలకు శవాలు రగులు కొని వ్రేలాడుతున్నాయి. మరి కొన్ని కొమ్మలకు దుస్తులు వేలాడు తున్నాయి. పరిసరాలలో విమానం తాలూకు రంగు రంగుల అవశేషాలు తునాతునకలుగా పడి వున్నాయి.

సర్వే సర్వత్రా శ్మశాన ప్రశాంతత అలముకొని, ప్రేక్షకులను కంట తడి పెట్టించడమేకాక భయం కంపింతులను చేస్తున్న విషాద సన్నివేశమిది.

విమానం జ్వాలలకు తగులబడిపోయిన మొండి మొక్కలు కొన్ని దీనంగా విలపిస్తున్నాయి.

ఫ్రెంచి కాబినెట్ మంత్రి ఒకరు యీ ప్రమాదస్థలాన్నిసందర్శించి, కను చూపుమేరలో అంతా విధ్వంసమే కానవస్తోంది అంటూ విషణ్ణవదనంతో వాపోయారు.

ఎంతో దూరాలనుండి ఎన్నో ఆశలతో వెళ్తున్న ఎందరో మృత్యుముఖంలోనికి నెట్టిపోయినాక మేం అక్కడ వారిని వెదకి వెదికి తీయడం ఎంతటి దారుణమో? అని యీ ప్రాంతంలోవిమాన ప్రమాద వివరాల సేకరణకు వచ్చిన ఒక పోలీసు అధికారి కంట తడిపెట్టారు.

ఈ దుర్ఘటన వాటిల్లిన పిదప యీ యాత్రికులు కొనప్రాణాలతో తమ కనుల ముందు జరుగుతున్న భీతావహం ఎలా చూసి వుంటారో? ఇప్పుడు అంతకన్న భయంకరమైన దీపరిశిలనా కార్యక్రమం

ఈ అటవీ ప్రాంతమంతా అంతులేని విషాదంతో, అనంత చైతన్యం స్తంభించినట్లు నిశ్శబ్దంగా కానవస్తున్నది.కొందరి శరీరాలు ఏ విధంగానూ గుర్తించడానికి వీలులేనంతగా మాడిపోయాయి.

ఆ కారు నలుపు శరీరాలమీద అక్కడక్కడ ఎర్రటి నెర్తుటి మరకలు.... ఏదో చెప్పాలనుకుంటున్నట్లు ధ్వనించాయి.

పారిస్ హెలికాప్టర్లు కొన్ని యీ టర్కీ విమానం శిథిలాలను పరిశీలించాయి. సర్వత్రా విమానం తాలూకు ఎరుపు— తెలుపు విడిభాగాల ముక్కలు చెట్లకు వేలాడు తుండడం కన్పించింది.

యు. జి.సి. సిఫార్సుల మేరకు వేతనాల విధానంలో మార్పులు

తెలంగాణా అధ్యాపకుల విజ్ఞప్తి

హైదరాబాద్ మార్చి 4: యూనివర్సిటి మరియు వివిధ కళాశాలల అధ్యాపకుల వేతనాల విధానాన్ని యు.జి.సి. సిఫార్సుల మేరకు సవరించాలని కేంద్రాన్నికోరుతూ తెలంగాణాప్రాంత ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల సంఘం నిన్న యిక్కడ తీర్మానించింది.

ఈ సంఘం సెక్రటరీ మండలి నిన్న సమావేశమై యీమేరకు ఒక వినతిపత్రాన్ని సమర్పించింది.

అధ్యాపకుల సమస్యలపరిష్కారంలోజాప్యం జరిగినట్లయితే అవి అసంతృప్తికి కారణమై ఎలాంటి విష పరిణామాలకయినా దారి తీయగలవని యీపత్రంలో హెచ్చరించారు.

జూనియర్ డాక్టర్ల పికెటింగ్ కొనసాగింపు

హైదరాబాద్ మార్చి 4 : జంట నగరాలలోని ఆస్పత్రుల వద్ద జూనియర్ డాక్టర్లు రెండవరోజున నేడు కూడా పికెటింగ్ చేశారు. జూనియర్ డాక్టర్లు నేడు సరోజినీదేవి కంటి ఆస్పత్రి ప్రభుత్వ ప్రసూతి ఆస్పత్రులవద్ద పికెటింగ్ జరిపారు.

కర్నూలు గుంటూరు ఆస్పత్రుల వద్ద కూడా నేడు పికెటింగ్ జరిగినట్లు రాష్ట్రంలో సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లకు చెందిన ప్రతినిధి ఒకరు ఇక్కడ తెలియ జేశారు.

నగర జూనియర్ డాక్టర్ల సర్వసభ్య సమావేశం రేపు ఉదయం ఇక్కడ జరపడానికి నిర్ణయించినట్లు తెలుస్తున్నది.

ఏలూరులో పుష్పగిరి పీఠాధిపతి సమక్షంలో ఘనాపాఠీలకు సత్కారం

ఏలూరు, మార్చి 4: గతనెల రోజుల నుంచి ఇక్కడ వేదసభనం జరుపుతున్న ఏడుగురు సుప్రసిద్ధ ఘనాపాఠీలకు, ఒక్కొక్కరికి రు. 1,116లు వంతున ఇచ్చి సత్కరించారు.

ఈ సత్కారసభ శ్రీనివాస భక్త మండలి ఆధ్వర్యాన జరిగింది.

పుష్పగిరి పీఠాధిపతి శ్రీ విద్యా నృసింహ భారతీస్వామి వారు అధ్యక్షత వహించారు.

దేవాదాయశాఖ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరాం సభను ప్రారంభిస్తూ గత పది సంవత్సరాలనుంచి విజయవంతంగా భక్త మండలి సత్కారాలు నిర్వహిస్తున్నందుకు సంతృప్తి వెల్లడించారు.

వేదాలను సంరక్షించుకోవలసిన ఆవశ్యకతను, ప్రచారంచేయవలసిన ఆవశ్యకతను గూర్చి పేర్కొన్నారు.

శ్రీ విద్యా నృసింహభారతీస్వామి తమ అధ్యక్షోపన్యాసంలో, భారతదేశంలో వేద పండితుల సంఖ్య తగ్గిపోతున్నదని, ఇప్పుడు కేవలం ఐదారువందలమందిమాత్రమే వున్నారని బౌద్ధమతంవంటి మతాలు భారతదేశానికి చెందినవే అయినా, వేదాలప్రాతిపదికపై అవి ఉద్భవించ నందున భారతదేశంలో అవి మనజాలక పోయిన వన్నారు. వేదపండితులలో పరిష్కర్తలు ఏర్పాలన్నారు.

శృంగేరి, నామకోటి పీఠాధిపతులు ఆశీర్వచనాలు, ప్రసాదం పంపారు.

శ్రీ కప్పగంతుల సుబ్రహ్మణ్యశాస్త్రి, శ్రీ రుద్ర శివరామవైరాగిశాస్త్రి, డాక్టర్ శంకర రావులు కూడా ప్రసంగించారు. శ్రీ భాగవతులశర్మ స్వాగతం చెప్పారు.

మైసూరు, మార్చి 4: వచ్చే మే నెల మొదటి తేదీనుంచి మైసూరు నగరంలో రేషనింగ్‌ను ప్రవేశ పెట్టడం జరుగుతుందని కర్ణాటక ఆహారశాఖ మంత్రి శ్రీ కె. హెచ్. పాటిల్ నిన్న ఇక్కడ తెలిపారు.

ఇండియా, ఆస్ట్రేలియా ద్వైపాక్షిక సంబంధాల అభివృద్ధికి కృషి

అధికారుల స్థాయి చర్చలలో అంగీకారం

న్యూఢిల్లీ మార్చి 4: ఇండియా, ఆస్ట్రేలియాలమధ్య ద్వైపాక్షిక సంబంధాలను విస్తృతపరుచుకోడానికి ఇతోధికంగా కృషి జరగాలని ఫిబ్రవరి 27 నుంచి ఈ నెల 1వ తేదీవరకు కాన్‌బెర్రాలో జరిగిన అధికారుల స్థాయి సంభాషణలలో రెండు దేశాల అధికారులు భావించారు.

సంభాషణలుపూర్తయిన సందర్భంగా నిన్న విడుదల అయిన ఒక పత్రికా ప్రకటనలో, రెండుదేశాల మధ్య ఆర్థిక వాణిజ్య సంబంధాలను పెంపొందించడానికి తీవ్రంగా కృషిచేయవలసిన అవసరం ఉన్నదని ఉభయపక్షాల అంగీకరించినట్లు పేర్కొన్నారు.

అనేక అంతర్జాతీయ సమస్యలపైన కూడా సుహృద్భావ వాతావరణంలో చర్చలు కొనసాగించడం జరిగిందనీ, అంతర్జాతీయ సమస్యలపై రెండుదేశాలమధ్య అభిప్రాయ సామ్యం ఎంతో కనిపించిందని కూడా ఈ ప్రకటనలో తెలియచేశారు.

ఈ సంభాషణలలో పాల్గొన్నభారత ప్రతినిధి వర్గానికి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్, ఆస్ట్రేలియా ప్రతినిధివర్గానికి విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ ఎ. పి. రెనోఫ్ నాయకత్వం వహించారు.

హిందూమహాసముద్ర ప్రాంతాన్ని శాంతి మండలంగా రూపొందించవలసిన అవసరాన్ని గురించి కూడా ఇండియా, ఆస్ట్రేలియా అధికారులు చర్చించారు.

అంతర్జాతీయ ద్రవ్య వ్యవస్థను మెరుగు పరచవలసిన అవసరాన్ని ఇరుపక్షాలు గుర్తించాయి. ఇంధనం సంక్షోభం ప్రభావం ముఖ్యంగా వర్ధమాన దేశాలపై ఏవిధంగా ఉన్నదనే అంశాన్ని గురించి కూడా రెండు దేశాల అధికారులు చర్చించారు.

ఈసంభాషణలను పురస్కరించుకుని, ఉన్ని వస్త్రాల పరిశ్రమ రంగంలో రెండు దేశాల మధ్య సహకారానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం ఆస్ట్రేలియా నిపుణుల ప్రతినిధివర్గం ఒకటి త్వరలోనే ఇండియా వస్తుంది.

ఉభయదేశాల మధ్య అధికారుల స్థాయి చర్చలు ఈసంవత్సరం న్యూఢిల్లీలో జరుగుతాయి.

మణిపూర్‌లో రాష్ట్రపతిపాలన రద్దు

న్యూఢిల్లీ,మార్చి 4: మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దు చేశారు. మణిపూర్‌లో రాష్ట్రపతి పాలనను రద్దుచేస్తూ రాష్ట్రపతి చేసిన ఉత్తర్వును దేశీయాంగ మంత్రి ఎస్. హెచ్. మోహిన్ నేటి సాయంత్రం లోక్ సభ ముందుంచారు.

న్యూఢిల్లీ, మార్చి 4: రాజ్యసభ నేడు 1974 రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికల సవరణ బిల్లును ఆమోదించింది. ఈబిల్లును లోక్‌సభ ఇదివరకే ఆమోదించింది.

ఆహార కల్తీనిరోధానికి ముందుగా తగు చర్యలు

లోక్‌సభలో శ్రీ షిండే వివరణ

న్యూఢిల్లీ, మార్చి 4: చౌక దుకాణాల ద్వారా కల్తీఅయిన ఆహార ధాన్యాలు అమ్మకం జరగకుండా తగు ముందు జాగ్రత్త చర్యలు గైకొంటున్నారని, యిూ నేరానికి పాల్పడిన వారికి సెనాల్టి విధించడం వంటి కటిన చర్యలు గైకొనడంలో ప్రభుత్వం వెనుకాడబోదని,వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే లోక్‌సభలో నేడు విస్పష్టంగా ప్రకటించారు.

ఈ అంశంపై సభలో తామరతంపరగా వచ్చిన పలు ప్రశ్నలకు ఆయన జవాబు చెప్పారు.

భారత ఆహార సంస్థ అధికారులలో యెవరైనాకల్తీవంటి అవినీతికి పాల్పడినచో చట్టబద్దమైన చర్యలు గైకొనడం తథ్యమని, అయితే చౌక దుకాణాలలోనే కల్తీ జరుగుతున్నట్లు పెక్కు సందర్భాలలో తేటతెల్లము యుందని, యిందువలన భారత ఆహార సంస్థ సరఫరా చేసిన ఆహార పదార్థాల నమూనాలను టిని వుంచవలసిందిగా కోరడం జరిగిందని ఆహార ధాన్యాల నాణ్యం అనుమానాస్పదంగా వున్నట్లయితే తగు దర్యాప్తు జరిపి, వాటి బదులు మరల ఆహార ధాన్యాల నిలుపుదలను అందజేయడం జరుగుతుందని, ఆయన వివరించారు.

అంతేకాక కల్తీనేరాలకు పాల్పడిన వ్యాపారుల లైసెన్సులు రద్దు చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించడం జరిగిందని శ్రీ షిండే తెలిపారు.

బల్గేరియా ప్రధానికి ఘనస్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 4: బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకోటోడోరోవ్ ఆయన సతీమణి శ్రీమతి సొయాటోడోరోవ్‌లకు నేడిక్కడ ఘనంగా స్వాగతం యిచ్చారు.

వారం రోజుల పాటు వారిక్కడ అధికార పర్యటన జరుపుతారు. ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, ఆమె మంత్రివర్గ సహచరులు, దౌత్య ప్రతినిధులు ఢిల్లీ విమానాశ్రయంలో శ్రీ టాడోరోవ్‌కు స్వాగతం యిచ్చారు.

బల్గేరియా—ఇండియా దేశాల మధ్య ఆర్థిక సహకార విషయం, అంతర్జాతీయ పరిస్థితులపై ఉభయ దేశాల ప్రధానులు క్షుణ్ణంగా చర్చలు జరుపుతారు.

రాష్ట్ర జనసంఘం సభలు వాయిదా

హైదరాబాద్, మార్చి 4: మార్చి 16, 17 తేదీలలో యిక్కడ జరగవలసిన జనసంఘంరాష్ట్ర సభలను ఏప్రిల్ 13, 14వ తేదీలకు వాయిదా వేసినట్లు, పార్టీ ప్రతినిధి ఒకరు తెలిపారు.

జనసంఘ నాయకులు శ్రీ ఎల్. కె. అద్వానీ, శ్రీ జగన్నాథరావుజోషి: శ్రీమతి విజయరాజేసింధె ప్రభృతులు యీ సభలలో పాల్గొంటారు.

జంటనగరాల తరపున రు. 1 లక్ష 50 వేల పర్సును శ్రీమతి సింధెకు యీ సందర్భంగా బహూకరిస్తారు.

ముఖ్యమంత్రుల సభలో ధాన్య సేకరణపై సమీక్షించే సూచన

న్యూఢిల్లీ, మార్చి 4: ఈ నెలలో ఇక్కడ జరుగనున్న ముఖ్యమంత్రుల సమావేశంలో ఆహారధాన్య సేకరణ కార్యక్రమంలో సాధించిన ప్రగతి గురించి పరిశీలించడానికి అవకాశం వున్నట్లు కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ షిండే నేడు లోక్‌సభకు తెలియచేశారు.

నిర్ణయించుకొన్నలక్ష్యాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు గైకొంటున్నట్లు ఆయన తెలిపారు. ప్రస్తుతం వున్న ఆహార మండలాలను రద్దుపరచే ప్రతిపాదనేదీ లేదని మరొక ప్రశ్నకు జవాబుగా ఆయన తెలియచేశారు.

తమతమ ప్రాంతాలలో మిగులుధాన్యాల రవాణాపై గల ఆంక్షలను తొలగించవచ్చునని కేంద్రం యిటీవల రాష్ట్ర ప్రభుత్వాలకు సలహా యిచ్చిందని ఆయన అన్నారు.

అగ్నిప్రమాదంలో ఇరువురి మృతి

400 ఇళ్ళు భస్మీపటలం

హైదరాబాద్: మార్చి 4 : శ్రీకాకుళం జిల్లాలోని కట్టక్కి గ్రామంలో నిన్న అగ్ని ప్రమాదం సంభవించి 400 ఇళ్ళు భస్మీపటలం అయినవి. ఇరువురు వ్యక్తులు మృతి చెందారు.

పశ్చిమ గోదావరి జిల్లా రాజేపల్లిగూడెంలో గత బుధవారం నాటి అగ్నిప్రమాదంలో 100 ఇళ్ళు భస్మీపటలమైనవి. మొత్తం రు. 2 లక్షల విలువగల ఆస్తినష్టం సంభవించి నట్లు అంచనా.

801 మంది యుద్ధఖైదీల తరలింపు

జలంధర్, మార్చి 4: ఇండియా 801 మంది పాక్ యుద్ధ ఖైదీలను, పౌర నిర్బంధితులను వాఘా గేట్ కేంద్రం వద్ద పాకిస్థాన్‌కు అప్పగించింది.







ప్రత్యేక కాఫీ విప్లవం విస్తరిస్తూంది

దక్షిణ దేశంలో కాఫీ త్రాగే వారందరూ రికరి ప్రత్యేక రుచిని ఆస్వాదించడం మొదలుపెట్టారు, సమృద్ధిగా సంతృప్తినిచ్చే రికరి. ఈ రోజే విశిష్టమైన కాఫీ రుచిని చూడండి. మీరూ ఎంతో ఇష్టపడతారు.



రికరి ఇన్‌స్టెంట్

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

ACIL-RIC-73-4-Tel.

ఆలిండియా పాప్యులారిటీ పోటీ

పోటీయూనికి నమూనా మొత్తం 70 ఎంట్రీ పీ లేదు. మీరు బహుమతి గెలుపొందగలరు.

19	20	17	14
16	15	18	21
10	13	24	23
25	22	11	12

మొదటిబహుమతి: ఒక వెస్పా స్కూటరు లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్ లేదా టెలివిజన్ సెట్టు. 2 వ బహుమతి టేపు రికార్డర్ లేదా ఆటోమేటిక్ కెమేరా.

మూడవ బహుమతి: సగం ధరకు 100 టోయో జపాన్ మోడల్ 3బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టరు ఖరీదు రు.275. ప్రతికుటుంబానికి యావజ్జీవితం కానుక. 11 (పదకొండు) నుంచి 26 (ఇరవై ఆరు) వరకుగల అంకెలను నిలువుగా అడ్డముగా అంచు మూలగావిటుకూడినా మొత్తం 74 (డెబ్బై నాలుగు) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించిపై ఖాళీ గడులను పూరింపవలయును. ఎంట్రీలకు సాదాకాగితాన్నే వాడాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ 6—4—74. ఫలితం తేదీ : 8—4—74

పోటీ నిబంధనలు : 1. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీవిషయంలో ఒక ముఖ్యమైన షరతు. 2. ఎంట్రీలు రైటు మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో పరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. ఏ బహుమతికి రొక్కం యివ్వబడదు. 4. మొదటి బహుమతి 1 అఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. 5. రెండవ బహుమతి 1 పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమంగావున్నదానికి ఇవ్వబడును. 6. మూడవ బహుమతి (100) మా అఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, ఏ అంకెతోనైనా సమంగా వున్నదానికి ఇవ్వబడును. 7. గెలుపొందినవారు సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్ లైసెన్సు ఫీజు చెల్లించవలయును 8. ఎక్స్‌ప్రెస్‌డెలివరీలో అఫీషియల్‌రిజల్టు పొందుటకు 45పైసల పోస్టేజీస్టాంపులు పంపాలి. 9. కటింగ్ లేక నిబంధనలకాపీ భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి.

Director-Contest Department
JAPAN ENTERPRISES (AIPV-74) P.O. Box No. 1094, DELHI-6

సహకార పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం

విజయవాడలో మంత్రి శ్రీలక్ష్మణదాసు ప్రకటన: ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్ఛేంజిలలో మార్పులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 4: సామ్యవాద సమాజ స్థాపనకు దేశంలో వేడు కృషి జరుగుతున్న తరుణంలో పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యాన్ని కల్పించడం ఎంతో అవసరమనీ, ఈ లక్ష్యసాధనకు ప్రారంభ చర్యగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సహకార పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యం కల్పించాలని నిర్ణయించినట్లు కార్మిక, ఉపాధిశాఖ మంత్రి శ్రీ బులుసు లక్ష్మణదాసు సెటి ఉదయం తెలియజేశారు.

ఇక్కడ గాంధీనగరం సహకార సంఘం ఆవరణలో ఐ. ఎన్. టి. యు. సి. కార్యకర్తల నుద్దేశించి మంత్రి లక్ష్మణదాసు మాట్లాడుతూ, రాష్ట్రంలో గల ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజిలలో జరుగుతున్న అవకతవకలను సరిదిద్దడానికి ఏప్రిల్ నాటికి 'విప్లవాత్మక మైన' మార్పులను ఆశాఖలో తీసుకురానున్నట్లు ఆయన ప్రకటించారు.

దేశ భవిష్యత్తు యావత్తు కార్మికులపై ఆధారపడి ఉన్నదనీ, ఉత్పత్తి పెంపుదలకు, దేశ ప్రగతికి కార్మికులు దోహదం చెయాలని మంత్రి అన్నారు. ఐ. ఎన్. టి. యు. సి. కి కాంగ్రెస్ సంస్థ పూర్తి సహకారం యివ్వడం అవసరమన్నారు. అందువల్లనే తాను పరిశ్రమలలో సమ్మెలు, లాకౌట్‌లు ఉండరాదని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు. అవిధంగానే కార్మికుడకి అన్యాయం జరిగితే యజమానిపై కఠిన చర్యలు తీసుకుంటామనీ అవసరమైతే దేశరక్షణ నిబంధనలను క్రూడా వర్తింపజేస్తామని అయన హెచ్చరించారు.

కార్మికుల రేషన్ షాపులు

కార్మికులకు కంట్రోల్ ధరలకు నిత్యావసర వస్తువులను ముఖ్యంగా ఆహార ధాన్యాలను అందజేసే విషయంపై వివిధ పరిశ్రమల పాలకవర్గాలతో చర్చలు జరుపుతున్నామనీ, రాష్ట్రంలో ధాన్య సేకరణ కార్యక్రమం పూర్తయిన వెంటనే ఈవిషయంపై నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని మంత్రి చెప్పారు. సమ్మెలపై, లాకౌట్‌లపై 'మారటోరియం' ప్రకటించాల్సిన సమయం ఆసన్నమయిందన్నారు. రేపు మార్చి 10న ఆంధ్ర యూనివర్సిటీ చర్చ జరగనున్నది. కనీసవేతనాల అమలు విషయాన్ని పరిశీలిస్తున్నామనీ, షాపులు దుకాణాల చట్టాన్ని కర్మాగారాలు, క్వారీశాలలను అమలుపరచాలని అయన చెప్పారు. ప్రభుత్వ పరిశ్రమలలో స్థానికులకు ప్రాధాన్య మివ్వటం జరుగుతుందన్నారు.

శ్రీ కొడవటిగంటి రాముశరావు జిల్లా అధ్యక్షుడు) అధ్యక్షత వహించారు. శ్రీయుతులు దద్మాలపాటి రామారావు (ఎం. ఎల్. ఎ.), సుంకర కనకరావు, వి. నాగభూషణరావు (కార్యదర్శి), కలగల వెంకటస్వామి, మరుపిళ్ల బాబ్జీ, సిరిపురపు కోటేశ్వరరావు ప్రభృతులు ఐ. ఎన్. టి. యు. సి. కి కాంగ్రెస్ సంస్థ గుర్తించాలనీ, కార్మికులకు చౌక డిపోలు ఏర్పరచాలనీ, ఏ ఇంక్రిమెంటులు మంజూరు చెయ్యాలని ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజిలను సరిదిద్దాలని కోరారు.

ఎక్కువభాషలు నేర్వని రాష్ట్రపతి

జనాల్,(వార్త)మార్చి 3: తనకు ఎక్కువ భాషలు తెలియవని రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి నేడు తెలియ చేశారు.

హిందీ నేర్చుకో వలసిందిగా వినోబాభావే తనకు సలహా ఇచ్చారు, తన భార్య, పిల్లలు 8 భాషలు నేర్చుకోగా తను వాటిని నేర్చుకోలేక పోయానని శ్రీ గిరి అన్నారు. కాని మంచి భాషా వ్యాఖ్యాతలు తనకు దొరకడం తన అదృష్టం అని ఆయన అన్నారు.

యుగోస్లావియాఅధ్యక్షుడు,ఇథియోపియా చక్రవర్తి తప్ప మిగతా అందరిలో తాను ప్రపంచంలోకెల్లా వృద్ధుడైన రాజ్యాధినేత అని శ్రీ గిరి హాస్యోక్తిగా అన్నారు. ఈ యిరువురిని మినహా ఎవరిపైనైనా తాను ఆశీర్వదించవచ్చునని ఇటీవల శ్రీ గిరి మార్షల్ టిటోతో అన్నారు నావయస్సు 80 సంవత్సరాలు నేను మిమ్మల్ని కూడా ఆశీర్వదించ వచ్చును అని శ్రీ గిరి వినోబాభావేతో అనారు.

(శ్రీ గిరికన్నా వినోబాభావే 2 ఏళ్ళుచిన్న)

కొళ్లాయి ధరించి ప్రదర్శకుల సత్యాగ్రహం వస్త్రాల ధరల పెరుగుదలకు నిరసనగా

కోజికోడ్, మార్చి 3: వస్త్రాలు, ఇతర నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా సి. పి. ఐ. వాలంటీర్లు, ఎ. ఐ. టి. యు. సి., యువజన, విద్యార్థి వలంటీర్లు నేడు కొల్లాయి గుడ్డలు ధరించి ఇన్‌కమ్‌టాక్స్ ఆఫీసు ఎదుట సత్యాగ్రహం జరిపారు. తొలుత వారు వూరేగింపు జరిపారు

తెల్లమచ్చలు

మేము గొప్పగా చెప్పుకోనడములేదు.మా ఆయుర్వేదమందు "శ్వేత మోచన్" 3 రోజులలో రంగునుమార్చి కొద్ది రోజులలో తెల్ల మచ్చలను తొలగించును. వేలాది మంది ప్రశంసించారు. ప్రచారానికి ఒక బుడ్డ మందు ఉచితముగా పంపుతాము.

ELEGANT TREATMENT CENTRE, P.O. Katrisarai, (GAYA).

టెండర్లు జామ్

జామ్ సప్లయిచెయ్యడానికి23.3.1974 మధ్యాహ్నం 12 గంటలలోపుగా సీలు వేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. ఏదాదికి సుమారు 2500 కేజీలు కావలసివుంటుంది. టెండర్లు 23—3—74 తేదీ సాయంత్రం 4 గంటలకు తెరువబడును. వివరాలకు టెండరు ఫారాలకు మనియార్డరు ద్వారా రు. 2 — ప్రిన్సిపాల్, సైనిక్ స్కూల్. కోరుకొండ —531214—విశాఖపట్నం జిల్లా (ఏ. పి) కి పంపవలెను.

హైబ్రిడ్-4 ప్రత్తి విత్తనాలు

COFED SEEDS

కిలోగ్రాముకు రేటు

రు. 50 లకు తగింపు

సర్టిఫై చెయ్యబడిన హైబ్రిడ్—4 ప్రత్తి విత్తనాలు పరిమితంగా లభించును. మీకు కావలసిన వాటిని తక్షణమే కొనండి.

★ హైబ్రిడ్—4 ప్రత్తి కాపాలు క్వింటాల్‌కు రు. 525 నుంచి క్వింటాల్‌కు రు. 600 రాబట్టినవి. యకరానికి 15—18 క్వింటాల్స్. మొత్తం మీద లాబిడిలో వరలక్ష్మికి తరువాత అత్యంత ప్రశస్తమైనది.

గమనిక: వరలక్ష్మి ప్రత్తి విత్తనాలు అమ్మివేయబడినవి. అతి పరిమితంగా 1974 మే—జూన్‌లోనే తాజాగా లభించగలవు.

మీకు వలయు విత్తనాలు కొనండి :

ది కర్ణాటక సీడ్స్ మార్కెటింగ్ కో ఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్
నెం. 10, 4వ బ్లాకు, కుమార పార్క్ వెస్ట్, బెంగుళూరు—560020.
(ఇండియాలో అతి పెద్దదైన విత్తనాల సహకార సంస్థ)
తంతి: 'SEEDFED' ఫోన్లు: 28469 అండ్ 70686.

సిండికేట్ బ్యాంక్

హెడ్ ఆఫీసు: మణిపాల్ కర్నాటక రాష్ట్రం.

తమ 94 వ బ్రాంచిని ఆంధ్రప్రదేశ్‌లో

ముద్దనూరు

(కడప జిల్లా, ఆంధ్రప్రదేశ్) వద్ద

5—3—74 మంగళవారం నాడు

ప్రారంభిస్తున్నారని ప్రకటించడానికి సంతసిస్తున్నారు.

పై కొత్త బ్రాంచిని దర్శించవలసినదిగా మిమ్ము ఆహ్వానిస్తున్నాము. మీకు సంతోషంగా సేవచెయ్యడానికి నిరీక్షిస్తున్నాము.

అతి త్వరలో ఆంధ్రప్రదేశ్‌లోని క్రింది కేంద్రాలలో దిగువ పేర్కొన్న బ్రాంచీలను ప్రారంభిస్తున్నామని కూడా సంతోషంతో ప్రకటిస్తున్నాము.

1. లింగంపల్లి — హైదరాబాద్
2. ఖైరతాబాద్ — హైదరాబాద్
3. యప్‌జాల్ — హకింపేట ఎయిర్‌ఫోర్స్ స్టేషన్
4. కరీంనగర్. 5. మిర్యాలగూడ
6. అమ్మనబ్రోలు 7. కురిచేడు 8. దోర్నాల (ప్రకాశం జిల్లా)
9. యల్లూరు 10. నందవరం 11. వెల్గోడు (కర్నూలు జిల్లా)
12. అనంతపురం — అనంతపూర్ జిల్లా
13. ఘంటసాల్ల — నెల్లూరుజిల్లా

బ్రాంచిలు: 64కి పైగా — కె. కె. పాయ్, ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టరు.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకం

ఏలూరు మెయిన్ బజారులో 225 చ.గ. స్థలములో 15 హెచ్.పి. మోటారుతో గల పిండిమర బిల్డింగుతో సహా అమ్మబడును. వివరములకు: బాక్సు.నెం. 3268 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—.

ప్రకటన

ఆదవాని మునిసిపాలిటి
ఆర్. ఒ. సి. నెం. 1174—ఎ5/74.
తేదీ: 24—2—74.

1965 వ సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీ చట్టములోని సెక్షను 81(2) లో ప్రొవిజను క్రింద చేయబడిన ప్రకటన. ఇందుమూలముగా యావన్మంది ఆదోని ప్రజలకు తెలియడమేమనగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వపు ఉత్తర్వుపు జి. ఒ. నెం. 860 ఎం. ఏ. తా. 10—11—71 మేరకు ఆదవాని మున్సిపల్ కౌన్సిల్‌వారు 24.3.71వ తేదీగల 322 తీర్మానమునందు బాడుగ ప్రతి సైకిల్ రిక్షా ఒకటికి సంవత్సరమునకు రు. 22 ప్రకారము వసూలు చేయునట్లు తీర్మానించియున్నారు. కాని సదరు విధింపు ఎక్కువగావున్నదని అభ్యంతరములు వచ్చినందు వలన కౌన్సిలువారి తీర్మానము నెం. 569 తా. 19.2.74నందు సంవత్సరమునకు1.4.74 నుండి రు. 12 ప్రకారము వసూలుచేయ దలచడమైనది. సదరు విధింపుపై ఏలాటి ఆక్షేపణలున్నయెడల ఈ ప్రకటన తేదీనుండి 30 రోజులలోపుగా మునిసిపల్ కమీషనరు గారికి వ్రాతపూర్వకముగా దాఖలు చేసుకొనవచ్చును సకాలములో రాని ఆక్షేపణలు పరిశీలించబడవు. 10.2.72 తేదీన ఆంధ్ర పత్రికనందు ప్రకటించబడిన యితర వాహనములపైగాని, జంతువులపైగాని ప్రస్తుతము విధించబడుచున్న పన్నులలో మార్పులులేవు

ఆదవాని, (సం) యం. భాస్కరరావు,
తా.24—2—74. కమీషనరు
ఆదవాని మునిసిపాలిటీ.
ఆదవాని.

నోటిఫికేషన్

కర్నూలు మ్యునిసిపాలిటి

1920 సం.రపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) టవున్ ప్లానింగ్ రూల్స్ లోని 28 వ నిబంధన క్రింద.

1. దిగువ షెడ్యూలులో వివరించబడిన ఏరియాలకు కర్నూలు మ్యునిసిపల్ కౌన్సిల్ తయారు చేసిన జనరల్ టవున్ ప్లానింగ్ స్కీము 1920 సం. రపు ఆంధ్రప్రదేశ్ (ఆంధ్ర ఏరియా) టవున్ ప్లానింగ్ చట్టం 27 వ నిబంధన ప్రకారం మ్యునిసిపల్ ఆఫీసు నోటీసు బోర్డులో ప్రచురించబడింది.

2. ఈ స్కీమును పూర్తిగా 3 వ నెంబరు షెడ్యూలును మ్యునిసిపలు ఆఫీసునద్ద ఆఫీసు వేళలలో తనిఖీ చేసుకోవచ్చును.

3. ఈస్కీముపట్ల ఆసక్తి కలవారెవరైనా 8-5-1974 లోపుగా మ్యునిసిపాలిటి ఎగ్జిక్యూటివ్ అధికారికి దీనికి సంబంధించిన ఆక్షేపణలనుగాని సలహాలను గాని లిఖిత పూర్వకంగా అందజేయువచ్చును.

షెడ్యూలు.

కర్నూలు మ్యునిసిపాలిటి హద్దులు దాని పరిసరాలలోని ఏరియా - క్రింది రెవిన్యూ గ్రామాలకు చెందిన భూములకు వర్తించును.

1. జోహరాపురం 2 కల్లూరు 3. మామిడాలపాడు	గ్రామాలలో మిగిలిన భాగం ప్రస్తుత మ్యునిసిపలి హద్దుల వెలుపల వుంది.
4. మునగాలపాడు. 5. పెద్దపాడు.	మొత్తం రెవిన్యూ గ్రామాలు.

మ్యునిసిపల్‌ఆఫీసు (సం) జి. శేషేంద్రశర్మ, కర్నూలు ఎగ్జిక్యూటివ్ అధికారి ఆఫ్ ది 23.2.74. మ్యునిసిపాలిటి కర్నూలు.

తునిసబ్ జైలు టెండరు నోటీసు

1974- 75 వ సంవత్సరమునకు సబ్ జైలు ఖైదీలకు ఆహారదేవసులు సప్లై చేయుటకు సీల్డు టెండర్లు 16.3.1974 వ తేదీ సాయంత్రం 3 గంటల వరకు సూపరింటెండెంటు వారిచేత స్వీకరింపబడును. రు. 250—లు టెండరు ఎర్నెస్టుమనీ డిపాజిట్టు క్రిందచెల్లించి, చలాను జతపర్చ వలయును. చలానులేని టెండర్లు స్వీకరింపబడవు. పూర్తి వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోవచ్చు.

ఎం. కామేశ్వరరావు.
సబ్‌జైలు సూపరింటెండెంటు. తుని.
తూ. గో. జిల్లా.

ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్

(ఒరిస్సా ప్రభుత్వ సంస్థ)

టెండరు నోటీసు

ఖరియార్ సబ్ డివిజన్‌లోని కాంతాబంజి సెంట్రల్ గోడవున్‌లో నిల్వచెయ్యబడివున్న యూనిట్ నెం. 57 - సి కి చెందిన సుమారు 600 క్వింటాల్స్ కెండి ఆకుల ఫల్ బాగ్స్ సుమారు 400 క్వింటాల్స్ ప్రాసెస్ చెయ్యబడిన ఉస్తాలు అమ్మకానికి సాదా కాగితాలలో సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి. టెండర్లు 15-3-1974 తేదీ మధ్యాహ్నం 3-00 గంటలవరకు స్వీకరించబడి అదేరోజున మధ్యాహ్నం 3-30 గంటలకు టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును. టెండరు పెట్టదలచిన వారు రు. 1 000.00 (వెయ్యిరూపాయలు) రొక్కం బ్యాంకుడ్రాఫ్ట్ లేదా డిపాజిట్ నిట్‌కాల్‌గా ఎర్నెస్టుమనీ ధరవత్తు చెయ్యవలెను. ఎర్నెస్ట్ మనీ ధరావత్తు లేకుండా పంపే టెండరు పరిశీలించబడదు. అట్టి టెండరు తిరస్కరించబడగలదు.

ఇతర వివరాలకు దిగువ సంతకందారుకు లేదా సబ డివిజనల మేనేజర్ ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్. కెండూ లీవ్స్ సబ్‌డివిజన్ కాంతాబంజి వారిని సంప్రదించవచ్చు.

ఫర్ ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్

పి. కె. దాస్,
డివిజనల్ మేనేజరు
కెండూ లీవ్స్ డివిజన్
భవానిపట్నం కలహండి జిల్లా.

సి. నెం. 98/74 బి.

కలెక్టర్స్ ఆఫీసు

విశాఖపట్నం..

వేలం నోటీసు

విశాఖపట్నం స్టీల్ ప్రాజెక్టు కొరకు సేకరించబడిన స్థలాలలోని క్రింది చెట్లు తేదీ. 30—3—1974 ఉదయం 11—00 గంటలకు, బాలచెర్వు, విశాఖపట్నం తాలూకా, జిల్లా వద్ద డిప్యూటి సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్, బాలచెర్వు వారి ఆఫీసులో బహిరంగ వేలంద్వారా అమ్మబడును. పాటను ఒక కమిటి నిర్వహిస్తుంది. పాటలో పాల్గొనదలచిన వారు కమిటీవద్ద ఎర్నెస్టుమనీ క్రింద రు. 100— డిపాజిట్ చెయ్యవలెను. నెగ్గిన పాటదారు వేలానికి పిమ్మట పాట మొత్తంలో 25% కలెక్టరు, విశాఖపట్నం పేర డిమాండు డ్రాఫ్టుద్వారా డిపాజిట్ చెయ్యవలెను. మిగిలిన 75% అమ్మకం జిల్లా రివెన్యూ ఆఫీసర్, విశాఖపట్నం, వారిచేద్రువపరచబడిన పిదప అక్కడ చెట్లు కొట్టి తొలగించవచ్చు.

కొబ్బరిచెట్లు	187
తాటిచెట్లు	27517
ఈత చెట్లు	635
ఇతర రకాలు	878
జాజిబా తోపు.	రు. 120.57

కలెక్టర్,
విశాఖపట్నం.

రామచంద్రపురం ఆసామిని మోసగించి 20 వేలు అపహరణ

ఏలూరులో ఇరువురి అరెస్టు

ఏలూరు, మార్చి 4: తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురానికి చెందిన భూపతి పూడి సత్యనారాయణను రు. 20 వేల వరకు మోసగించినేరారోపణపై పోలీసులు ఇరువురు వ్యక్తులను అరెస్టు చేశారు. పోలీసులు రు20వేలలో ముద్దాయిలవద్దనుండి 7,100 లు స్వాధీనం చేసుకున్నారు. అసలు మొత్తానికి ఒకటిన్నర రెట్లు ఇస్తామని ఆ ముద్దాయిలు శ్రీ సత్యనారాయణకు చెప్పి మోసం చేశారు. ఆరోపించబడింది.

పాడి పరిశ్రమకార్పొరేషను మేనేజింగు డైరెక్టరుకు సన్మానం

హైదరాబాద్, మార్చి 4: ఆంధ్రప్రదేశ్ పాడిపరిశ్రమ అభివృద్ధి కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్‌గా నియమించబడిన శ్రీ ఎం. గోపాలకృష్ణన్‌కు పాలప్రాజెక్టు సిబ్బంది కార్మికులు విన్ను సన్మానంచేశారు.

కేంద్ర పాడి పరిశ్రమ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. పూర్ణచంద్రరావు, రాష్ట్ర ఐ.ఎన్ టి.యు.సి. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి, కార్యదర్శి శ్రీ ఎం. ఎ. రషీద్ ప్రసంగించారు.

విద్యార్థి ఫెడరేషన్ విశాఖ యూనిట్ ఏర్పాటు

విశాఖపట్నం, మార్చి 4: అఖిలభారత విద్యార్థి ఫెడరేషన్ విశాఖపట్నం పట్టణ యూనిట్‌ను మార్చి 3న యిక్కడ జరిగిన స్థానిక కళాశాలల విద్యార్థుల సమావేశంలో ఏర్పాటు చేశారు. శ్రీ కె.జె.ఎం. వర్మ కన్వీనర్‌గా వ్యవహరిస్తారు. శ్రీ ఎ.నాగేశ్వరరావు, శ్రీ ఎస్.రామారావులు మాట్లాడారు.

సంగ్రహ ప్రకటనలు

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్, వాహనములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, స్వాంతే షన్ల వగైరాపీద అభివృద్ధినిమిత్తము ఇరువై య్యె దువేల రూపాయలనుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు.

వివరములకు: SHAH & COMPANY
107, C. P. Tank Road, Bombay-4

ఢిల్లీ జూనియర్ డాక్టర్ల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 4: డిసెంబర్ 31నాటి పరిస్థితిని పునరుద్ధరించేవరకు, తమసమ్మెను విరమించే ప్రసక్తేలేదని ఢిల్లీ జూనియర్ డాక్టర్ల ఫెడరేషన్ నేడు స్పష్టం చేసింది.

ఫెడరేషన్ ప్రతినిధి ఒకరు నేడు పత్రికల వారితో మాట్లాడుతూ, తమ క్వార్టర్ల నుంచి బలవంతంగా ఖాళీ చేయించడం జరుగు గలదని కొంతమంది జూనియర్ డాక్టర్లకు నోటీసులు జారీచేయడం జరిగిందని, ఇటువంటి చర్యలవల్ల పరిస్థితి మరింతసంక్లిష్టం కాగలదని, వాటి పరిణామాలకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందని హెచ్చరించారు.

బస్సు క్రిందపడి యువకుని దుర్మరణం

హైదరాబాద, మార్చి 4: సైదాబాద్ కాలనీలో నిన్న ఆర్.టి.సి. బస్సు వెనుక చక్రాలక్రింద ప్రమాదవశాత్తు ఒక యువకుడు పడి మరణించారు. యువకుడు బస్సు కదులుతుండగా ఎక్కడానికి ప్రయత్నించగా ఈ దుర్ఘటనజరిగింది. బస్సులోని ప్రయాణికులు ఎంతకేకలువేసినా డ్రైవర్ బస్సును ఆపలేదు.కాని చివరకు బస్సును ఆపాడు.

ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ శ్రీ పి.వి. కృష్ణరాజు కేసును దర్యాప్తు చేస్తున్నారు.

అగ్ని ప్రమాదంలో ఇద్దరి మృతి

హైదరాబాద్, మార్చి 3: విశాఖజిల్లా రాజాం గ్రామంలో ఒదివారం జరిగిన అగ్ని ప్రమాదంలో ఇరువురు వ్యక్తులు మరణించారు. 500 ఇళ్ళు భస్మీపటలం అయినవి. మొత్తం ఆస్తి నష్టం లక్ష రూపాయలవరకు వుంటుందని అంచనా వేశారు

ఖమ్మంజిల్లాలో కొత్తపురం గ్రామంలో శుక్రవారం జరిగిన మరొక అగ్ని ప్రమాదం, 173 పూరిళ్లు భస్మీపటలం అయినవి. ఆస్తి నష్టం రు. లక్ష వుంటుందని పోలీసులు చెప్పారు.

ట్రేడ్ మార్క్ హెచ్చరిక నోటీసు

FIELD MARSHAL — Fieldmarshal

రిజిస్టర్డ్ టి. ఎం. 252071 రిజిస్టర్డ్ టి. ఎం. 252070

పైన సూచించబడిన ట్రేడ్ మార్కులు, 'ఫీల్డ్‌మార్షల్'' కు 1958 సం. ట్రేడ్ అండ్ మర్కండైజ్ మార్క్‌చట్టంవిబంధనక్రింద నెం. 224879, 252070, 2502071 నెంబర్లతో — 7 వ క్లాసులో డీసెల్‌ఆయిల్ ఇంజనులు పార్ట్స్ విషయంలో నా క్లయింట్లు మెసర్స్ పటేల్ మాన్యుఫాక్చరర్స్ ఆఫ్ అజీ ఇండస్ట్రియల్ ఎస్టేట్, పోస్టు బాక్సు నెం. 510, రాజకోట-3 వారు యజమానులు రిజిస్టర్డు ప్రొప్రయిటర్సు ఆయివున్నారు.

కొందరు నీతినిరూరులైన వ్యక్తులు/పరంలు మా ట్రేడ్‌మార్కులనుపోలినవి/అదేనని నమ్మించడానికి తగునవైనవి "డీసెల్ ఆయిల్ ఇంజన్ల వగైరా" నా క్లయింట్ల హక్కులకు భంగకరంగా ఉత్పత్తిచేసి, నా క్లయింట్ల నాణ్యమైన సరుకుగా చెలామణి చేస్తున్నట్లు తెలియవచ్చింది.

పైన పేర్కొనబడిన నా క్లయింట్ల ట్రేడ్ మార్కులనుగాని, అటువంటిదే అని నమ్మించి మోసం చేయుగల విధంగా ఇతర మార్కులు వేటినైనాగాని తయారుచేసి అనధికారంగా వుపయోగించడం, చట్టరీత్యా నా క్లయింట్లకు పై పేరులోగల హక్కులకు భంగకరమైన చర్యకాగలదని, అలాచేసినవారిపై సివిల్/క్రిమినల్ చర్యలు తీసుకొని, ఖర్చులు సహా నష్టపరిహారం వసూలుచేయ బడగలదని యిందు మూలంగా హెచ్చరించడమైనది.

57, స్నేహసదన్, ఎం. పి. మీర్‌చందని బి.ఏ. ఎల్.ఎల్.బి.
కొలాబా పోస్టు ఆఫీసు ఎదుట, అడ్వకేట్, హైకోర్టు అండ్ రిజిస్టర్డ్
బొంబాయి—5, టెలిఫోన్: 213935. ట్రేడ్‌మార్క్ ఏజంటు.

దక్షిణ రైల్వే

గుంతకల్ డివిజన్

టెండరు నోటీసు నం. 68 ఆఫ్ 28-2-1974

దిగువతెల్పిన పనికి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 30—3—74 సా. 3—00 గం. ల వరకు తీసికొనబడి అదేరోజు సా. 3—30 గం. లకు తెరువబడును.

పనిపేరు: పీస్‌వర్క్ కంట్రాక్టు.

గుంతకల్ డివిజన్ యొక్క దిగువ జోన్‌లలో 1—7—1974 నుంచి ఒక సంవత్సరము రెండు సంవత్సరములు పనులుజరుపుట మరియు సరుకులు సరఫరా చేయుట.

వ. సం.	జోన్.	పర్మనెంట్ వే సెక్షన్	మేర	ధరావత్తు సొమ్ము రు.
1.	'ఏ'	తిరుత్తణి	ఆర్కోణం (మినహా) నుంచి పుత్తూరు (సహా) వరకు (అప్ మరియు డవున్ రెండులైన్లు)	1000
2.	'ఎఫ్'	గుంటకల్ బిజి.	నక్కనదొడ్డి (మినహా) నుంచి ఆదోని (సహా)	
3.	ఎల్	మాలనపల్లి మరియు కకిరి.	నల్లచెరువు (మినహా) నుంచి పాకాల (మినహా) వరకు.	

టెండరు ఫారముల ఖరీదు (వాపసుచేయబడదు) ఒక్కొక్కటి రు. 7 — (ఏడు మాత్రమే (ఫారములు స్వయంగా తీసికొనిన రు. 5 — లు) డివిజనల్ క్యాషియర్ దక్షిణరైల్వే, గుంటకల్‌కుగాని, దక్షిణ రైల్వేలోని ఏ స్టేషన్ మాస్టరుకుగాని చెల్లించి ఆ రసీదును టెండరు ఫారము సరఫరాకు పంపు అర్జీతో జతచేర్చి పంపవలెను.

టెండరు ఫారములు 29—3—74 మ. 12—00 గం. ల వరకు మాత్రం జారీచేయబడును. ధరావతు సొమ్ము అదేరోజు సా. 3—00 గం. ల లోపల చెల్లించవలెను.

డివిజనల్ సూపరింటెండెంటు (వర్క్స్)
గుంటకల్.

పిఠాపురం మునిసిపాలిటీ టెండరు నోటీసు

ఈ దిగువ సుదహరించబడిన సామానులు 1974—75 సంవత్సరమునకు పిఠాపురం మునిసిపాలిటీకి సప్లయిచేయుట కొరకు ది. 21—3—1974 సాయంకాలము గం. 4—00 ని ల వరకు టెండర్లు కోరడమయినది. టెండర్లు ఆ రోజు సాయంకాలము గం. 5—00 తెరువబడును.

సి. నెం.	సామాను వివరము	చెల్లించవలసిన ధరావతు రు. పైసలు
1.	స్టేషనరీ మరియు ప్రింటింగు సామానులు.	100—00
2.	డూప్లికేటింగు సామానులు(స్టెన్సిల్ కాగితాలు).	50—00
3.	ఇంజనీరింగు మరియు టవున్ ప్లానింగు సామానులు.	50—
4.	పశువుల మేత సామానులు.	800—00
5.	కన్సర్వెన్సీ సామానులు.	100—000
6.	టీకాల సామానులు.	50—00
7.	కొబ్బరినూనె మరియు SOI ఆఫ్ బారు సబ్బులు.	200—00
8.	ట్రాక్టరుకు కావలసిన ఆయిల్సు.	75—00
9.	ఎద్దులకు నాడాలు కట్టుట.	5—00
10.	గుర్రపుగుగ్గ.	25—00
11.	వీధి దీపములకు కిరోసిన్ ఆయిలు.	50—00
12.	కిరోసిన్ దీపములకు సామానులు.	25—00
13.	సిబ్బంది నిర్మాణములకు ఫినిష్ లేక ట్రాక్షన్ గుడ్డలు మరియు టర్కీలు కుట్టుట.	100—00
14.	ప్రింటింగు మరియు బైండింగు పనులు చేయుట.	25—00
15.	జంతువాహనములకు లైసెన్సు బిళ్లలు.	5—00

నోటు:ఒక్కొక్క టెండరుకు షెడ్యూలు ఫారం ఖరీదు ఒక రూపాయి మునిసిపల్ ఆఫీసులో చెల్లించి ది. 18—3—74 వ తేదీ వరకు పొందవచ్చును. ధరావత్తు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి టెండరు దాఖలు చేయవలెను. అన్ని టెండర్లకు వర్తించు షరతులు ఈ టెండరులకు కూడ వర్తించు యితర విషయములు ఆఫీసువనిచేయు వేళయందు తెలుసుకొనవచ్చును.

(సం) పి. సుబ్రహ్మణ్యం,
పిఠాపురం, కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు,
తే 1—3—74. పిఠాపురం మునిసిపాలిటీ.

ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మన్: సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు - బెంగుళూరు

Notification No. CITB|TA|ACS|46|73-74.
Dated. 16-2-1974.

దిగువ వివరించబడిన డోమ్లూరు ఫస్టుస్టేజీలోని షాపు స్థలాలు (షాప్ సైట్స్) 6—3—1974 తేదీ ఉదయం 9—00 గంటల నుండి డోమ్లూరు ఫస్టు స్టేజిలోని 25 నెంబర్ సైట్ వద్ద బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని యిందుమూలముగా అందరికి తెలియజేయడమైనది.

వేలం అమ్మకం 1972 సం.రపు సిటి ఆఫ్ బెంగుళూరు ఇంప్రూవ్‌మెంట్ (డిస్పోజల్ ఆఫ్ కార్నర్ సైట్ అండ్‌కమ్మర్షియల్ సైట్స్)రూల్సుకు అనుగుణంగాను, వాటికిలోబడి జరుగును. పాట మొత్తంలో 25 శాతం ఆ క్షణంలోనే హెచ్చు పాటదారుడు రొక్కం క్రింద చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

ఏ పాటనైనా ఏ కారణాలు తెలుపకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డుకు అధికారం కలదు. బోర్డు ఖాయం చెయ్యడానికి లోబడే వేలం అమ్మకం నిర్వహించబడును. షాప్ సైట్స్ (స్థలాల) వేలం అమ్మకం షరతులను ఇంజనీర్ ఆఫీసర్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు వారి ఆఫీసు నుంచి ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా, ఆఫీసు వేళలలో ఉదయం 11—00 గంటల నుంచి సాయంత్రం 5—00 గంటల లోపుగా పొందవచ్చును.

స్థలాలు ''ఉన్నది వున్నస్థితిపట్టుతిని'' వేలం వేయబడును. వేలంలో పాల్గొనగోరే వారు వేలం అమ్మకం కు ముందు బాగా ముందుగా స్థలాలను చూసి, పైన సూచించబడిన వేలం చోటుకు సమయముకు హాజరు కావలసినదిగా కోరబడుతున్నారు.

వ.నెం.	సైట్ నెం.	సుమారుగా కొలత అడుగులలో	ఏరియా చ.గ.లలో	సుమారుగా కొలత మీటర్లలో	సైట్ఏరియా చ.మీటర్లలో
1.	25	30×20	66.67	9.15×6.10	55.81
2.	26	30×20	66.67	9.15×6.10	55.81
3.	27	30×20	66.67	9.15×6.10	55.81
4.	28	30×20	66.67	9.15×6.10	55.81
5.	29	30×20	66.67	9.15×6.10	55.81
6.	30	30×20	66.67	9.15×6.10	55.81
7.	31	$\frac{30+30.5}{2}\times 20$	67.22	9.22×6.10	56.24
8.	32	30.5×20	66.68	9.30×6.10	56.73
9.	33	30.5×20	66.68	9.30×6.10	56.73
10.	34	$\frac{30.5+31}{2}\times 20$	68.33	9.37×6.10	57.15
11.	35	31×20	68.89	9.45×6.10	57.64
12.	36	31×20	68.89	9.45×6.10	57.64

[సం] బి. టి. సోమన్న,
ఛైర్మన్.
సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డు
బెంగుళూరు.

ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మన్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు

బెంగుళూరు, తేది. 14–2–1974.

No. CITB|EC|DB|D2–650|73-74

సంక్షిప్త ప్రకటన

ఈ క్రింది పనులకు ఛైర్మన్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు, బెంగుళూరు వారిచే క్లాసు 3, ఆపై తరగతులకు చెందిన రిజిష్టర్డ్ కాంట్రాక్టరుల నుండి కెక్నికల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసర్‌వారిచే సీలువేయబడిన వర్సెంటేజి టెండర్లు 7–3–74 తేది మధ్యాహ్నం 3–00 గంటల వరకు స్వీకరించబడును.

వరుస నెం.	పని వివరము	సుమారుగా ఖరీదు	ఇ. ఎం. డి 2 1/2%	ఎస్. డి. 5%	పని కాలం పూర్తి గడువు	టెండరు ఫారం ఖరీదు	కంట్రాక్టరు క్లాసు
1.	హెచ్‌బిసిఎల్ 2 స్టేజి లేఅవుట్‌లో కళ్యాణమంటపం నిర్మాణం.	236000 —	5900 —	11800 —	పన్నెండు	పెట్టుకు రు25 —	క్లాసు 3 ఆపైన
2.	జయనగర్ ఫస్ట్ బ్లాక్ ఈస్ట్ వద్ద స్విమ్మింగ్ — పూల్‌కు 3, 5, 7, 10 మీటర్ల ఎత్తు డైవింగ్ ప్లాట్‌ఫారంతో స్విమింగ్ స్టేజి నిర్మాణం.	62000 —	1300	2600 —	మూడు నెలలు	పెట్టుకు రు 20 —	క్లాసు 3 ఆపైన

వివరాలకు, ఎంటియస్ సిటి ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు, బెంగుళూరు— 20వారి నోటీసు బోర్డులోని నోటిఫికేషన్ చూడవలెను.

ఛైర్మన్,
సి. ఐ. టి. బి. బెంగుళూరు.

షార్ట్ సేల్ నోటీసు

ఆళ్ళపల్లి డివిజన్, ఆళ్ళపల్లికి చెందిన డిపో లాట్లు (కొత్తవి ఏర్పాటు) బహిరంగ వేలంద్వారా 1974 మార్చి 12 నుండి 15 వరకు, మరియు అవసరమైతే ఆతర్వాత క్రింద యివ్వబడిన వివరాల ప్రకారం విక్రయించబడగలవని ప్రజలకు తెలుపడమైనది.

డివిజన్ పేరు	తేదీ	సమయము	వేలంపాటు	రేంజి	సుమారు పరిమాణం ఎం 3 లో కలప	అడ్డుదూలాలు	గడలు
1	2	3	4	5.	6	7	8
ఆళ్ళపల్లి	12.3.74 మరియు 13.3.74	ఉదయం 11.00 గంటల నుంచి	ఆళ్ళపల్లి సెంట్రల్ డిపో (అక్కడి కక్కడే)	సెంట్రల్ డిపో ఆళ్ళపల్లి	1500 ఎం3	500 ఎం3	7000
,,	13.3.74	సెంట్రల్ డిపో వేలంపాట	రేంజి ఆఫీసు, ఆళ్ళపల్లి	[illegible] రేంజి	800 ఎం3	100 ఎం3	—
,,	14.3.74	ఉదయం 11.00 గం.	వేరంపల్లిఅక్కడి కక్కడే	వేరంపల్లి రేంజి	300 ఎం3	—	—
,,	15.3.74	,,	మార్కొండ (అక్కడి కక్కడే)	మార్కొండ రేంజి	150 ఎం3	—	1000

ఇంకా వివరాలు ఆయా రేంజి ఫారెస్టు ఆఫీసులనుంచి, లేదా డివిజనల్ ఫారెస్టు ఆఫీసునుంచి పనిచేసే రోజుల యందు పొంద వచ్చును.

వి. కె. స్వామి,
ఆళ్ళపల్లి డివిజన్, ఆళ్ళపల్లి.

DI/5-67/74



స్వంత యిల్లు

ఈ మాట అక్షరాలా నిజం! మీరు, మీ ఇల్లాలు, పిల్లలు ఎంత మంచివారైనాకూడా, అద్దె కొంపలో మనశ్శాంతి శూన్యం. మీ జీవితాన్ని స్వర్గసీమగా మార్చగలది స్వంతయిల్లు. "అంత సొమ్ము ఒక్కసారిగా నావల్ల కాదు" అంటారా? జీవిత బీమా సంస్థ వారి "మీకో స్వంత యిల్లు" పథకం మీ కోర్కెను తీరుస్తుంది. మీలాంటి వారెందరో స్వంత యిల్లు కట్టుకుని సుఖంగా ఉన్నారు. జీవిత బీమా సంస్థ ఆర్థిక సహాయంతో!

ఈ పథకం విశేషాలు తెలుసా మీకు? వెంటనే దాని వివరాలు తెలుసుకొని, మీ ఆశయం నెరవేర్చుకోండి.

జీవిత భీమాకు ప్రతి మరొకటిలేదు

EP LIC 10 73

శాస్త్రీయ పద్ధతిలో ఖనిజ సంపద వినియోగం

మంత్రి శ్రీరామచంద్రారెడ్డి ఉద్బోధ

హైదరాబాద్, మార్చి 1: రాష్ట్ర త్వరితగతిన అభివృద్ధి చేయడానికి రాష్ట్రంలో ఖనిజ సంపదలను శాస్త్రీయ పద్ధతిలో వినియోగించుకోవాలని ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ ఎన్. రామ చంద్రారెడ్డి ఉద్బోధించారు.

భారత ఖనిజ ఇంజనీర్ల సంస్థ ఆరవ వార్షిక సాంకేతిక సదస్సుకు వేదికను ప్రారంభోత్సవం చేస్తూ, బొగ్గు ఉత్పత్తి మినహా యించి మిగిన ఖనిజాల ఉత్పత్తి ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉన్నదని ఆయన చెప్పారు.

దేశంలోని నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ, బ్యూరో ఆఫ్ మైన్స్, ప్రాంతీయ పరిశోధన ప్రయోగశాల, బాబా అణుశక్తి పరిశోధన కేంద్రం వంటి సంస్థలు, రాష్ట్రంలో ఖనిజ సంపదను అభివృద్ధి చేయడానికి సాంకేతికంగా సహాయం చేయాలని శ్రీ రామచంద్రారెడ్డి కోరారు.

ఆంధ్రప్రదేశ్‌లో మున్నూరురాయి, బొగ్గు, దక్షిణాదిలో ఇనుము ఖనిజ నిక్షేపాలుగా అభి వృద్ధి చెందాలని, రాష్ట్రంలో స్పాంజి ఇనుము కర్మాగారాలను నెలకొల్పడానికి అవకాశాలున్నాయని ఆయన చెప్పారు.

దేశ ప్రజల సాంఘిక, ఆర్థిక సంక్షేమానికి వృద్ధి ఖనిజ ఇంజనీర్లు ముఖ్య పాత్ర వహించవలసి ఉంటుందని నేషనల్ మెటలర్జికల్ లాబొరేటరీ డైరెక్టరు, ప్రొఫెసర్ వి. ఏ. ఆల్తేకర్ వక్కాణించారు.

ఖనిజాల పరిశోధనకు, వాటిని పరీక్షించడానికి కావలసిన పొర్టబుల్ ప్రయోగశాలలను ఏర్పాటు చేయాలని జాతీయ ఖనిజ అభివృద్ధి సంస్థ డైరెక్టరు శ్రీ ఆర్. పి. కపూర్ విజ్ఞప్తి చేశారు.

దేశ ఆహార పరిస్థితి అత్యంత విషమం

యుద్ధ ప్రాతిపదికపై చర్యలు తీసుకోవాలని శ్రీ గిరి సూచన

సేవాగ్రామ్, మార్చి 3: ప్రస్తుత ఆహార సమస్యకు ప్రజలంతా సమిష్టిగా యుద్ధ ప్రాతిపదికపై పరిష్కరించకపోతే దేశంలో ఎక్కువ మంది ప్రజలు ఆహారం లేకుండా పస్తులు ఉండవలసిన పరిస్థితి ఏర్పడుతుందని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు హెచ్చరించారు.

మహాత్మాగాంధీఆశ్రమ వాసులనుఉద్దేశించి మాట్లాడుతూ శ్రీ గిరి చరిత్రలో అత్యంత క్లిష్ట పరిస్థితిని దేశం ఇప్పుడు ఎదుర్కొంటున్నదని, ప్రజలు దబ్బుపెట్టి కొందామని అనుకున్నా నిత్యజీవితావసరాలు లభించని స్థితి ఏర్పడిందని శ్రీ గిరి అన్నారు.

శ్రీ గిరి సేవాగ్రామ్ ఆశ్రమానికి రావడం ఇదే తొలిసారి.

అక్రమ నిల్వలవల్ల ప్రభుత్వ ఆహార సేకరణ కార్యక్రమం దెబ్బతిన్నదని, ఈ ఉద్యమానికి సహాయం చేయడానికైనా తుల ఆహార ధాన్యాల ఉత్పత్తి వివరాల రికార్డులను గ్రామ పంచాయితీలు రూపొందించాలని ఆయన అన్నారు. శ్రీ గిరికి మహాత్మాగాంధీ కోరిన్లు శ్రీమతి నిర్మల బేగ్ గాంధీ స్వాగతం ఇచ్చారు.

జిల్లా గెజిటర్ల సంకలనం పూర్తి

హైదరాబాద్, మార్చి 4 : రాష్ట్ర ప్రభుత్వము రాష్ట్రంలో అన్ని జిల్లా గెజిటర్ల సంకలనాన్ని పూర్తి చేసి 1975 చివరికి గెజిటర్ల ప్రచురణ పూర్తి అవుతుంది.

840 లీటర్ల దొంగసారా స్వాధీనం: ముగ్గురి అరెస్టు

హైదరాబాద్, మార్చి 3: చార్మినార్ డివిజన్ స్పెషల్ పోలీసు బృందం నేడు మలక్‌పేటవద్ద హైదరాబాద్ — నల్గొండ రోడ్డుపై ఒక అంబాసిడర్ కారును తనిఖీచేసి అందులో 840 లీటర్ల దొంగసారాను స్వాధీనం చేసుకున్నారు. కారులోని ముగ్గురు వ్యక్తుల్ని అరెస్టు చేసి, కారును స్వాధీనం చేసుకున్నారు.

రేడియో

శక 1895 ఫాల్గుణ 15
బుధవారం మార్చి 6

హైదరాబాద్ 3 1 4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తి రంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—30 సంగీత సుధ, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 లలిత సంగీతం, 8—30వి. ప్రసారం. మధ్యాహ్నం: 12—05 ని. ప్రసారం, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 మహిళా సమాజం. సాయంత్రం: 5—30 విజయవాడ వలె. 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 7—15 ఇల్లాలు—ముచ్చటలు, 8—00 ని. ప్రసారం, 8—30 మీరుకోరిన పాటలు 9—15 లలిత సంగీతం, 9—30 రఘు చరిత్ర హరికథ, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 లయవిన్యాసం, 7—40 ప్రాంతీయ వార్తలు, 9—20 హైదరాబాద్ వలె. మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 రుద్రరాజు సుబ్బరాజు, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 మహిళా సమాజం, 2—10 కల్పలత. సాయంత్రం: 5—30 రుద్రరాజు సుబ్బరాజు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—45 కబుర్లు, 7—45 వార్తావాహిని, 8—00 యువవాణి, 9—15 చర్చ, 9—30 హరికథ (హైదరాబాద్‌నుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 5—55 వందేమాతరం మంగళధ్వని, 6—35 సంగీతామృతం అయ్యంగార్ కృష్ణన్, 7—25 సెల్లస్పె 7—45 వి. రామచంద్రన్: గాత్రం 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—04 తిరువళ్లూర్ వి. పార్థసారథి: వయొలిను, 12—50 సంగీత మంజరి, 1—30 వసంతా గోపాలకృష్ణన్, 2—10 వాద్యగోష్ఠి, 3—04 తిరువళ్లూర్ వి. పార్థసారథి: వయొలిన్. సాయంత్రం: 5—04 జయలక్ష్మి శేషాద్రి: వీణ, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—30 జయలక్ష్మి శేషాద్రి: వీణ, 9—45 ఇన్నిశై: రాజేశ్వరి పద్మనాభన్: వీణ, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు - బి 211 3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—15 మద్రాస్ ఎ వలె. మధ్యాహ్నం: 12—30 తె. వా. సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 వంతెన నాటిక, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 8—15 హిందూస్థానీ సంగీతం, రాధికా మోహన్ మైత్రా: సరోద, కళ్యాణిరాయ్ సితార్, 11—00 ప్రసార సమాప్తి.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా
విరేచనమంతో చికిత్సను పొందండి. శస్త్రచికిత్స అవసరముండదు!

సహించలేని బాధ ఉందా? తీవ్రంగా దురద వుందా? మంటతో నెత్తురు వచ్చుతుందా? ఆమోఘమైన చికిత్స, ఎంత మాత్రము కాలయాపన చేయవద్దు! ఉపేక్షిస్తే తీవ్రమైన పరిస్థితులకు దారి తీసి—శస్త్రచికిత్స తప్పనిసరి అవుతుంది. సకాలంలో హెడెన్‌సాతో ఉపశమనాన్ని పొందండి. ఇది నమ్మకమైన ఐర్మను మూలశంక నివారణము. 108 దేశాలలో వైద్యులందరూ సిఫారసు చేస్తున్నారు. హెడెన్‌సా శీఘ్రంగా గుదాన్ని బాధను దురదను శమింపజేస్తుంది—విరేచనము ఎంతమాత్రము కష్టమనిపించదు. హెడెన్‌సాలో ఉండే అమోఘమైన మందులు సామర్థ్యంగా గుదాన్ని కలిగించి రక్త శంకలను ముకుళింపజేసి ఆరోగ్యకరమైన టిష్యూ రంధ్రాల ప్రవృద్ధికి సహకరిస్తుంది. గమనించండి. మూలశంకలకు సకాలంలో హెడెన్‌సా చికిత్స చేసుకుంటే ముమ్ముందు శస్త్రచికిత్స అవసర ముండదు!

హెడెన్‌సాలో మత్తును కల్గించే మందులు ఏమియు లేవు.

నేడే ప్రారంభం మెస్సర్స్ శ్రీ లక్ష్మీ
మెయిన్‌రోడ్, కొత్తగూడెం (ఏ.పి.)



మీ కొరకై ప్రత్యేకంగా అలంకరించబడిన మా సరిక్రొత్త షోరూమ్‌కు దయచేయండి.

ముప్పుటి గొలిపే సూటింగ్, అత్యద్భుతం మరియు అపురూపం
గ్వాలియర్ సూటింగ్
గ్వాలియర్ షర్టింగ్
ది గ్వాలియర్ రేయాన్ సిల్క్ మాన్యుఫాక్చరింగ్ (వీవింగ్) కంపెనీ లిమిటెడ్, బిర్లానగర్, గ్వాలియర్ ఎమ్.పి.

నేటి నుండి ఒక వారం రోజుల వరకు 5% డిస్కౌంటు

సులభంగా పనిచేయుటకు తయారుచేయబడినవి
IS:6595
కిర్లోస్కర్ ఎన్‌డబ్ల్యు ఇంజను కపుల్డ్ పంపులు

65 మి మీ. x 50 మి మీ. నుండి 125 మి.మీ. x 125 మి.మీ. సైజులలో లభించును మరియు అవి 3 హా. వ. నుండి 24 హా.వ. ఇంజనుకు సరిపోవును. బరువులో చాల తేలికగా యుండుటవలన అవి సులభముగా ఎత్తైన ప్రదేశములలోను, ఒడుదుడుకుల ప్రదేశాలలోను అనగా ఎచ్చట విద్యుచ్ఛక్తి సరఫరా లభించదో అచ్చట కూడ ఉపయోగింపవచ్చును.

కిర్లోస్కర్
కిర్లోస్కర్ బ్రదర్స్ లి., దేవాస్: (మధ్య ప్రదేశ్)
రిజిస్టర్డ్ ఆఫీసు: ఉద్యోగ భవన్, తిలక్ రోడ్డు, పూనా-2.



PRATIBHA 203 4 TEL

డెట్ ఉతికే బిళ్ల
సబ్బు కంటె 1½ రెట్లు ఎక్కువ శక్తివంతమైనది ఉప్పు నీళ్లలో కూడ.

డెట్ ఉతికే పొడరు
ఎంచుకొందుకు వీలుగా ఎన్నో సైజుల ప్యాకెట్లు. మీరు చేయవలసినదంతా బట్టలను తడిపి జాడించడమేను. మీ చేతులను మృదువుగా కూడ ఉంచుతుంది.



ఇదివరకు ఎన్నడూలేనంత తెల్లదనము—డెట్ ఉత్తమ తయారులతో

Shilpi HPMA 46/73 tel

ప్రకటన

(పార్ట్నర్‌షిప్ ఆక్టు సెక్షన్ 32 ప్రకారం)

మెసర్స్ వెరైటీ పిక్చర్స్, విజయవాడ సంస్థ నుండి

1. శ్రీ వి. మధుసూదనరావు, 2. శ్రీవి.జగన్మోహనరావు, 3. శ్రీవి.సుభాష్‌చంద్రబోసు, 4. శ్రీ వి. బాబురావు, 5. శ్రీ పి. రామమోహనరావు, 6. శ్రీమతి టి. కృష్ణకుమారి, 7. శ్రీమతి పి. సీతారత్నంలు 27—2—74 నుండి రిటైరయ్యారని, దీనితో సంబంధంకలవారందరకు ఇందుమూలముగా తెలియజేయబడుచున్నది. పోగా మిగిలిన పార్ట్నర్లమైన మేమే వెరైటీ పిక్చర్సు పేరుతో వ్యాపారము కొనసాగించుచు అందరి, అప్పులను అనుభవించ టకు హక్కుదార్లమైన మేమే అందు ఇవ్వవలసిన బాకీలు తీర్మానము చేయుటకు బాధ్యులమై ఉండగలము. ఇట్లు,

S. K. SHARMA
B. N. SHARMA

మద్రాసుకు దగ్గరలోని ఇంజనీరింగ్ కాస్ట్ ఐరన్ ఫౌండ్రీకి కావలెను

మెకానిక్స్/ఫిట్టర్లు

ఒక ఇంజనీరింగ్ పరిశ్రమలో 10 సం. రాల అనుభవంతో ఐ. టి. ఐ. సర్టిఫికెట్ హోల్డర్లు, లేదా 15 సం. రాల అనుభవంతో మెకానిక్కులు, ఫిట్టర్లు, అత్యధిక నైపుణ్యం కలిగివుండాలి. స్వతంత్రంగా పనిచేయాలి. హెచ్చు యంత్రపరికరాలు (ప్రెషర్ టెస్టింగ్, గ్రైండింగ్ మరియు పైపు స్పిన్నింగ్ మెషిన్సు మెయింటినెన్సు) తెలిసివుండాలి.

ఈ ప్రకటన తేదీనుంచి 10 రోజులలోగా పూర్తి వివరాలు ప్రస్తుతం తీసుకొంటున్న జీతం, కోరుకుంటున్న జీతంతో బాక్సు నెం. 3267, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3 కు వ్రాయండి.

హైదరాబాద్ గెల్చే పరిస్థితి

హైదరాబాద్, మార్చి 4: రెండవ ఇన్నింగ్సులో మహారాష్ట్ర 1 వికెటు నష్టానికి 179 పరుగులు చేసినా, హైదరాబాద్ మొదటి ఇన్నింగ్సు ఆధిక్యంతో రంజీ క్రికెట్ ట్రోఫీ సెమీ ఫైనలు చేరుట ఖాయం.

హైదరాబాదు మొదటి ఇన్నింగ్సులో జయసింహా (117), యం. వి. నరసింహారావు (127), సెంచరీలతోబాటు అబ్బాస్ అలి బేగ్ (59), అబ్దుల్ హై (51), అబిద్ అలి (46) బాగా బాట్ చేశారు.

స్కోరు: మహారాష్ట్ర—254 (కనిత్కర్ సెంచరీ).

హైదరాబాద్: 493.

ఇతర రంజీ క్రికెట్ పోటీలు

విజయవాడ, మార్చి 4: బెంగుళూరులో జరుగుతున్న రంజీ క్రికెట్ క్వార్టరు ఫైనల్సులో, చంద్రశేఖర్ 7 వికెట్లు తీసుకోగా, కర్నాటక, మొదటి ఇన్నింగ్సు ఢిల్లీపై 132 పరుగులు ఆధిక్యం సాధించి, 2వ ఇన్నింగ్సులో 265 పరుగులు చేసింది. నేటి లంచ్ వేళకు ఢిల్లీ 4 వికెట్ల నష్టానికి 130 పరుగులు చేసి ఓటమి ప్రమాదంలో పడింది.

జంషెడ్‌పూర్‌లో, 13 సార్లు వరుస చాంపియన్సైన బొంబాయి మొదటి ఇన్నింగ్సు పేర బీహార్‌పై 102 పరుగులు వెనుకబడి 2 వ ఇన్నింగ్సులో 283 పరుగులు చేసి కోలుకొంది. తర్వాత, బీహార్, 2 వ ఇన్నింగ్సులో 72 పరుగులకే 6 వికెట్లు చేపట్టి విజయం సాధించి అనుకూల పరిస్థితి కల్పించుకొంది.

ఇతర వార్తలు

జబ్బల్‌పూర్‌లో జరిగిన భారతనెంబిట్ లిస్టింగ్ పోటీలలో, ఆంధ్రప్రదేశ్ ఆఖరు స్థానం పొందింది.

ట్రినిడాడ్ టవున్‌లో క్రికెట్ పోటీలో యం. సి. సి. (ఇంగ్లీష్) జట్టు, బార్బడోస్‌పై 10 వికెట్ల తేడాతో వోడింది. 1959—60 పర్యటనలో ఇట్లే జరిగింది. ఈసారి స్థానిక రాష్ట్ర జట్టులో సోబర్సు, బాయిస్, ఆడలేదు.

తప్పక చూడండి! నవరసాలనిలయం యాదోంకి బారాత్ కలర్ రాజమండ్రి ఊర్వశి A/C లో దిగ్విజయంగా నడుస్తుంది!

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పంపిణీలకు జాతీయ గ్రిడ్

అఖిలభారత విద్యుత్ సిబ్బంది సమాఖ్య కార్యదర్శి సూచన

హైదరాబాద్, మార్చి 4: విద్యుచ్ఛక్తి ఉత్పత్తి, పంపిణీకి ఒక జాతీయ గ్రిడ్‌ను ఒక కేంద్ర విద్యుచ్ఛక్తి అథారిటీని ఏర్పాటు చేయుడం ఎంతయినా అవసరం అని అఖిల భారత ఉద్యోగుల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. బి. బర్ధాన్ నిన్నరాత్రి అన్నారు.

విద్యుత్ సౌధంలో విద్యుచ్ఛక్తి ఉద్యోగుల సమావేశంలో శ్రీ బర్ధాన్ ప్రసంగిస్తూ, కనీస వేతనాలు నిర్ణయిస్తున్నప్పుడు, విద్యుచ్ఛక్తి ప్రాధాన్యతను కేంద్రం గుర్తించనందుకు తీవ్రంగా విమర్శించారు. ఉక్కు, సిమెంట్ ఫ్యాక్టరీలలోని కార్మికుల కనీస వేతనాలకన్నా విద్యుత్ కార్మికుల వేతనాలు బాగా తక్కువ అని ఆయన అన్నారు. దేశం అంతటా గల ఉక్కు, సిమెంట్ కార్మికులతో సమానంగా విద్యుత్ కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వాలని ఆయన కోరారు.

న్యూఢిల్లీలో మార్చి 17 న జరుగనున్న సమావేశంలో ఈ సమస్యను కేంద్ర విరేతశిక మంత్రాల కమిటీ పరిష్కరించాలని ఆయన కోరారు. విద్యుచ్ఛక్తి ఉద్యోగుల యూనియన్ కార్యదర్శి శ్రీ రామచంద్రమూర్తి అధ్యక్షత వహించారు.

మాచినపేటలో 90 ఇండ్లు భస్మం

కొత్తగూడెం, మార్చి 4: కొత్తగూడెం తాలూకా మాచినపేట గ్రామంలో గత శుక్రవారంనాడు 90 ఇండ్లు దగ్ధం అయినాయి. అధికారులు అగ్నిబాధితులకు ధాన్యం, వస్త్రాలు సేకరించి పంచిపెట్టారు. ప్రతివ్యక్తికి రు. 100 లు ఇచ్చారు.

నేడే చూడండి!
విజయవంతమైన 5 వ రోజు
గీత్ (ఏ.సి) - వైజాగ్



శ్రీ వెంకటరమణ రిలీజ్.

ఇప్పుడే సరికొత్త స్టాకు వచ్చియున్నది
మీ వివాహాది శుభకార్యాలకు కావలసిన డిజైనులలో, రంగులలో నేడే ఖరీదు చేయండి!

ధన్‌రూప్స్
గొప్పతగ్గింపుధరల అమ్మకం
చీరలు, షర్టింగులు మరియుసూటింగులు
SAVE 25% AND MORE
జిన్నా టవరు వద్ద
స్టేషన్ రోడ్డు, గుంటూరు
ఫోన్: 22550

SUVARNA

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

గొప్ప సరికొత్త జాడీలో మోడరన్ పీనట్ బట్టర్

ఎంత రుచిగా వుంటుందో అంత గొప్పగా కన్పిస్తుంది.
సరిగ్గా మోడరన్ బ్రెడ్ మోస్తరుగా సమృద్ధిగా మాంసకృత్తులు. విందుగా విటమిన్లు కల్గివుంటుంది.
మోడరన్ పీనట్ బట్టర్‌లో కొవ్వుపదార్థం తక్కువ కూడా.
బ్రెడ్‌తో, బిస్కట్లతో......యింకామించి దేంతోనైనా సరే అమోఘంగా వుంటుంది.
100 గ్రాముల మరియు 350 గ్రాముల సీసాల్లో లభ్యమవుతోంది.

ఎక్కువమంది ప్రజలకు యింకా ఎక్కువ పోషణ సమకూర్చేందుకు అంకితమైవున్న
మోడరన్ బేకరీస్ (ఇండియా) లిమిటెడ్ (భారత ప్రభుత్వ వ్యవస్థ)

ఒక చిన్నవింత!

వైసీ ఒక చిన్న వింత! దానిని మీరు బల్లమీద మీకు సరిపడే విధంగా పెట్టుకొనవచ్చును, లేక గోడకు అమర్చవచ్చును. దానిని మీరు నీళ్ళ గదిలో కాని వంట గదిలో కానీ ఎక్స్‌హాస్ట్ ఫ్యాన్‌గా కూడా వాడవచ్చును. అది మీ దారికి దేనికీ అడ్డురానంత చిన్నదీ మరియు మీరు ఎల్లప్పుడూ చల్లదనము నివ్వగల్గినంత పెద్దదీ.

ఇంకొక విశేషమేమనగా, ఇది పెద్ద పెద్ద ఫ్యాన్లు చేయబడే విధంగా, శక్తివంతమైన మోటార్‌తో సమకూర్చబడి, సరియైన ఇంజనీరింగ్ పద్ధతులతో కంటికింపైన విధంగా, హొందికగా తయారు చేయబడుచున్నది. మీరు ఈ వేళే మీకొకటిని కొనండి.





2-సంవత్సరముల గ్యారంటీ కొన్న తర్వాత సర్వీస్ ఏమీ సమస్య కాదు.
అన్ని ప్రముఖ ఎలక్ట్రికల్ స్టోర్సు వద్ద లభించును

ఆల్మోనార్డ్
సాటిలేని శ్రేష్ఠత

REGD TRADE MARK
ఆల్మోనార్డ్ ప్రయివేట్ లిమిటెడ్
ఆఫీసు: సాకి-విహార్ రోడ్, సాకి-నాకా, బొంబాయి-72
టెలిఫోన్: 581650-584603 టెలిగ్రాం: స్లిక్

ఇప్పుడు 2 టానిక్కులను కొనండి

స్త్రీల కోసం **ఫోస్‌ఫోమిన్ ఐరన్**

కుటుంబము అంతటికి **ఫోస్‌ఫోమిన్ విటమిన్ టానిక్**

ఇది స్త్రీల కోసం ప్రత్యేకమైన ఫార్ములాతో చేయబడిన ఏకైక టానిక్. మీ శరీరము నుండి ప్రతి నెల ఐరన్ తగ్గిపోతుంది. చూలింతరాళ్ళకు మరియు బాలింతరాళ్ళకు ఐరన్ యొక్క ఆవశ్యకత ఎక్కువగా ఉంటుంది. ఫోస్‌ఫోమిన్ ఐరన్ మీ శరీరములోని ఐరన్ లోటును పూర్తి చేస్తుంది. దీనిలో విటమిన్లు మరియు ఖనిజ పదార్థములు ఉన్నాయి. అవి మిమ్మల్ని చురుకుగా, ఉత్సాహముగా ఉంచుతాయి.
నేడే వాడుట ప్రారంభించండి



ఇది కుటుంబము అంతటికీ ప్రత్యేకమైన ఫార్ములాతో చేయబడిన టానిక్.
మీరు ఆరోగ్యముగా మరియు చురుకుగా ఉండుటకు విటమిన్లు మరియు గ్లిసరోఫాస్ఫేట్లు కావాలి. ఫోస్‌ఫోమిన్ విటమిన్ టానిక్‌లో విటమిన్లు మరియు వివిధ గ్లిసరోఫాస్ఫేట్లు ఉన్నాయి. ఆకు పచ్చని పండ్ల రుచిగల యీ టానిక్ దేహములో రోగనిరోధక శక్తిని కలిగిస్తుంది మరియు ఆకలిని అధికము చేస్తుంది.
నేడే వాడుట ప్రారంభించండి.



స్త్రీల కోసం ప్రత్యేకమైన ఫార్ములాతో చేయబడిన ప్రథమ టానిక్ ఫోస్‌ఫోమిన్ ఐరన్

కుటుంబము అంతటి ఆరోగ్యమునకు ఫోస్‌ఫోమిన్ విటమిన్ టానిక్

SQUIBB
SARABHAI CHEMICALS PVT LTD

Shilpi HPMA 57/73 tel



బొంబాయిలోని హెక్స్ట్ సెంటర్ ఫర్ బేసిక్ రిసెర్చ్ వద్ద మా శాస్త్రజ్ఞులు అభివృద్ధి సాధనకు నిర్విరామ పరిశోధన చేస్తున్నారు.

పరిశోధనాత్మకంగా రూపొందించబడిన మందులు మన ఆరోగ్యాన్ని కాపాడతాయి. అందుకు సహాయం చేసేందుకే హెక్స్ట్.

భారతదేశంలో 570 మిలియన్ల ప్రజలు నివాసం చేస్తున్నారు. వారి ఆరోగ్యాన్ని రక్షించడమే మా ధ్యేయం. మన దేశానికి అత్యవసరంగా ఆవశ్యకమైన మందులను మేము తయారుచేస్తాము. అంతేగాకుండా, బొంబాయిలోగల మా క్రొత్త రిసెర్చ్ సెంటర్‌లో మన మధ్య సాధారణంగా వ్యాపించే రోగాలను ఎదుర్కొనేందుకు అత్యధిక ప్రతిభావంతమైన సరిక్రొత్త మందుల తయారీకి మేము కృషి చేస్తున్నాము.

హెక్స్ట్‌లో మేము భారతదేశంలోని ఆరోగ్య మరియు ఆరోగ్యశాస్త్ర ప్రమాణాల అభివృద్ధి కొరకు సహాయం చేస్తున్నాము. ప్రత్యేకతను సాధించిన మా ప్రతినిధులు మందుల గురించి వారికిగల విజ్ఞానాన్నంతా మీ భాషలో విశదం చేసి మీ ముందుంచుతారు. మేము తయారు చేసి భారతదేశమంతటా విక్రయం చేస్తున్న మందులతో మన సోదర ప్రజలందరికీ రక్షణ సమకూర్చబడుతోంది.

మన దేశానికి ఎంతో ముఖ్యంగా కావలసిన ప్రపంచ విస్తృత హెక్స్ట్ గ్రూప్ వారి పరిశోధనా పురోగమనం, అపూర్వమైన సేవ, ప్రపంచంలో ఎన్నికగన్న కెమికల్ మరియు ఫార్మస్యూటికల్ కంపెనీ యొక్క పరిపూర్ణ నైపుణ్యాలను క్షుణ్ణంగా ఉపయోగించగల అవకాశం హెక్స్ట్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్ వారికి గలదు.

బొంబాయిలోని హెక్స్ట్ సెంటర్ ఫర్ బేసిక్ రిసెర్చ్ కొరకు ఇప్పటివరకు సుమారు రూ. 1.5 కోట్లు ఖర్చుచేశాము. పరిశోధన మరియు అభివృద్ధి సాధనలకు సాలీనా హెక్స్ట్‌కు అయే ఖర్చు 75 లక్షల వరకూ ఉంటుంది. గత అయిదు సంవత్సరాలలో పరిశోధన మరియు అభివృద్ధి నిమిత్తం చేసిన ఖర్చు మొత్తం సుమారు రూ. 2.6 కోట్లు.

తాము సాధించిన విశేష ప్రగతికి 1969-70లో అపూర్వమైన కెమెక్సిల్ ఎక్స్‌పోర్ట్ షీల్డ్ హెక్స్ట్‌కు లభించింది. 1969 నుండి సుమారు రూ. 2.5 కోట్ల విలువగల వైద్యశాస్త్ర ప్రయోగానికి అవసరమైన ముడి పదార్థాలను, మిశ్రమాలను 18 దేశాలకు మేము ఎగుమతి చేసాము.

హెక్స్ట్ భారతదేశానికి ఈదిగువ రంగాలలో సేవ చేస్తోంది:

- అత్యంత ప్రతిభావంతమైన ఔషధములను తయారుచేసి ఆరోగ్య మరియు ఆరోగ్య విజ్ఞాన రంగంలో.
- ఎరువులు, చీడ నాశకములు, దాణాకు కలిపే పదార్థాలతో వ్యవసాయ రంగంలో.
- పశు వైద్యశాస్త్ర రంగంలో.

హెక్స్ట్ భారతదేశ భవిష్యత్తులోనూ, భారతీయుల ఆరోగ్యం కొరకు పెట్టుబడి పెట్టాలన్న ధ్యేయం గలది.

హెక్స్ట్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్
రమన్ హౌస్
బ్యాక్‌బే రిక్లమేషన్
బొంబాయి 400 020

Hoechst

హెక్స్ట్ ముందు ఆలోచన చేస్తుంది

TL
ADs88

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
★★
Regd. No. H/VJ-36

SPUTNIK
BRASS HOLDERS & SWITCH GEARS
ఏజంట్స్: సబితా ఏజన్సీస్, విజయవాడ-4.
స్టాకిస్ట్స్: శ్రీ సీతారామ ఎలక్ట్రికల్ & హార్డ్‌వేర్ స్టోర్స్, విజయవాడ-1

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 63 విజయవాడ 6-3-1974 బుధవారం 6 పేజీలు 20 పైసలు

అసెంబ్లీలో గరుడపురాణ పఠనం

జైపూర్, మార్చి 5: రాజస్థాన్ అసెంబ్లీలో జనసంఘం సభ్యుడు ఒకరు నిన్న సభలోనే 'గరుడపురాణం' పఠించడం గుబులు పెట్టారు. కాంగ్రెస్ 'ఆత్మ' మరణించినదని పేర్కొంటూ ఆయన ఎర్రటిగుడ్డతో చుట్టి తెచ్చిన 'గరుడపురాణం' బయటకితీసి చదవసాగారు. (మరణించిన వారికోసం గరుడపురాణం చదవడం హిందువుల ఆచారం)

ఈ సభ్యుని పేరు శ్రీ గిరిధర్‌లాల్ భార్గవ. ప్రశ్నోత్తరాల సమయంలో ఆయన ఈ పని చేస్తుండగా స్పీకర్ ఆయన్ను పదేపదే హెచ్చరిస్తూ మందలించారు. సభ్యుడు తన ప్రవర్తనకు విచారం వ్యక్తం చేయాలని స్పీకర్ అన్నారు. ప్రజలకు ఆహారపదార్థాలు సరఫరా చెయ్యాలని ప్రభుత్వ వైఖరిని గూర్చి, తన తీవ్ర నిరసన వ్యక్తం చేయడంకోసమే తాను ఈ పని చేశానని శ్రీ భార్గవ అన్నారు. ఏమైనా ఆయన ఇంతకు విచారం వెలిబుచ్చారు.

మణిపూర్ మంత్రివర్గానికి ఆదిలోనే విఘాతం; అధికార పక్షానికి హిల్ యూనియన్ మద్దతు ఉపసంహరణ

ఇంఫాల్, మార్చి 5: **మణిపూర్‌లో అలిముద్దీన్ నాయకత్వాన కొత్త మంత్రివర్గం పదవీ స్వీకారం చేసిన కొలదిగంటలలోనే, యునైటెడ్ లెజిస్లేచర్‌పార్టీనుండి ఉపసంహరించుకోవాలని తాము నిర్ణయించుకున్నట్లు మణిపూర్ హిల్ యూనియన్ నేడు ప్రకటించడంతో, అనూహ్యమైన రాజకీయ పరిణామాలు ఉత్పన్నమైనవి.**

మణిపూర్ హిల్ యూనియన్ నాయకుడు శ్రీ యాంగ్‌మాసో షైయిజా, నేటి మధ్యాహ్నం ఇక్కడ విలేఖరుల గోష్ఠిలో ప్రసంగిస్తూ, ముఖ్యమంత్రి పదవినుంచి శ్రీ అలిముద్దీన్ తక్షణం రాజీనామా చేయాలని గట్టిగా కోరారు.

కొత్త అసెంబ్లీలో మణిపూర్ హిల్ యూనియన్ సభ్యులు 13 మంది, యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీనుంచి ఉపసంహరించుకుని కాంగ్రెస్, సి. పి. ఐ. తో కలిసి పని చేయాలని నిర్ణయించుకున్నట్లు శ్రీ షైయిజా తెలియజేశారు.

శ్రీ అలిముద్దీన్ నాయకత్వాన నిన్నరాత్రి కొత్త మంత్రివర్గం పదవీ ప్రమాణ స్వీకారం చేసినప్పుడు శ్రీ షైయిజా హాజరుకాలేదు. మణిపూర్ హిల్ యూనియన్ డిప్యూటీ నాయకుడు శ్రీ గో ఆగిన్ కూడా నిన్న కేబినెట్ మంత్రిగా పదవీ ప్రమాణ స్వీకారంచేయడం జరిగింది.

యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీనుండి ఉపసంహరించుకోవాలన్న తమ నిర్ణయాన్ని తాను గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్‌కు తెలియజేసినట్లు కూడా శ్రీ షైయిజా చెప్పారు.

నిన్నరాత్రి హిల్ యూనియన్ సభ్యులు అయిదుగురు మంత్రివర్గ పదవీ ప్రమాణ స్వీకారోత్సవానికి హాజరైనారని, మణిపూర్ పీపుల్స్ పార్టీ ఒత్తిడివల్లనే వారు అలా చేయవలసి వచ్చినదని, బయటికి రాకుండా నిర్బంధంలో ఉంచబడిన ఆ అయిదుగురుసభ్యులను తిరిగి తమలోకి రాబట్టుకోడానికి ప్రయత్నాలు జరుగుతున్నవని శ్రీ షైయిజా వివరించారు.

60 మంది సభ్యులుగల మణిపూర్ అసెంబ్లీలో తాజాగా పార్టీల బలాబలాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి:

కాంగ్రెస్ 14 (ఒక ఇండిపెండెంట్‌తో సహా), సి. పి. ఐ. 6, మణిపూర్ హిల్ యూనియన్ 13 (ఒక ఇండిపెండెంట్‌తో సహా), మణిపూర్ పీపుల్స్ పార్టీ 23 (ముగ్గురు ఇండిపెండెంట్లతో సహా) సోషలిస్టు పార్టీ 2, కుకీ నేషనల్ అసెంబ్లీ 2.

ఇద్దరు సభ్యులతో మంత్రివర్గం

ఇంఫాల్, మార్చి 5: శ్రీ అలీముద్దీన్ మంత్రివర్గం గతరాత్రి ఇక్కడ ప్రమాణ స్వీకారం చేసింది. గవర్నరు శ్రీ ఎల్. పి. సింగ్ ముఖ్యమంత్రి శ్రీ అలీముద్దీన్ చేత, కాబినెట్ మంత్రి శ్రీ గో ఆగిన్ చేత ప్రమాణ స్వీకారం చేయించారు. శ్రీ అలీముద్దీన్ మణిపూర్ పీపుల్స్ పార్టీ నాయకుడు. శ్రీ గో ఆగిన్ మణిపూర్ హిల్స్ యూనియన్ ఉప నాయకుడు. త్వరలోనే మంత్రివర్గ విస్తరణ జరుగవచ్చునని తెలుస్తున్నది.

విశాఖపోర్టులో మామూలు పరిస్థితి

విశాఖపట్నం, మార్చి 5: కార్మికుల ఆందోళనలను విరమించడంతో పోర్టులో మామూలు పరిస్థితులు నెలకొన్నవి.

అనంతపురంజిల్లాలో 9 కారట్లవజ్రం లభ్యం

అనంతపురం, మార్చి 5: ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన వజ్రాలకు పుట్టినిల్లయిన అనంతపురం జిల్లాలో యిటీవల డ్రిల్లింగ్ జరుపుతుండగా తొమ్మిది కారెట్ల వజ్రం తారసిల్లినట్లు జియలాజికల్ సర్వే సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ కరుణాకరణ్ నిన్న యిక్కడ ప్రకటించారు.

సెస్సి అకాడమీ నిర్వహిస్తున్న వైజ్ఞానిక వారోత్సవంలో ఆయన ప్రసంగించారు.

ఎన్నో అమూల్య వజ్రాలు, బంగారు నిక్షేపాలు ఈ జిల్లాలో యింకా లభ్యం కావచ్చునని ఆయన అన్నారు.

అనంతపురం జిల్లాలో లభిస్తున్న 'బెరైట్' ను ఆయిల్ ఎగుమతి దేశాలకు విరివిగా ఎగుమతి చేసి, అక్కడ నుండి మన అవసరాలకు చాలినంతగా క్రూడాయిల్ దిగుమతి చేసుకొనుటకు అనువైన చర్యలు తీసుకోవలసినదిగా ఆయన కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

బనగానపల్లి బ్యాంకి దోపిడీ కేసులో ముగ్గురి అరెస్టు

రు. 4 లక్షలవిలువగల ఆభరణాలు స్వాధీనం: మిగిలిన నేరస్థులకై పోలీసుల గాలింపు

హైదరాబాద్, మార్చి 5: కర్నూలు జిల్లా బనగానపల్లి సిండికేట్ బ్యాంకు నుండి గత మాసం రు. 11 లక్షల విలువగల ఆస్తి దోపిడి కేసులో ముగ్గురు వ్యక్తుల్ని పోలీసులు అరెస్టు చేశారు. వారివద్దనుండి మొత్తం రు. 4 లక్షలు విలువచేసే ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు.

రు. 3 లక్షలు విలువచేసే బంగారు ఆభరణాలను నేడు స్వాధీనం చేసుకొన్నారు. నిన్న లక్ష రూపాయల విలువ చేసే నగల్ని స్వాధీనం చేసుకొన్నారు. నేడు తెనాలిలో అరెస్టు అయిన ఇద్దరు వ్యక్తులు — గుడ్డ జయరావు, బచ్చు ప్రభాకరరావు స్టువర్టుపురంసెటిల్‌మెంట్‌కుచెందిన వారని బాపట్లలో ఈ దొంగతనంపై దర్యాప్తు జరుపుతున్న సి. ఐ. డి. క్రైమ్ విభాగం సూపరింటెండెంట్ శ్రీ ఎం. రంగయ్య నాయుడు చెప్పారు.

బ్యాంకు దోపిడిలో ఉపయోగించిన కారు డ్రైవర్ అమ్మయ్యను అరెస్టు చేసిన పిమ్మట, అమ్మయ్య యిచ్చిన ఆచూకీనిబట్టి పై ఇద్దర్ని అరెస్టు చేశారు.

కారుడ్రైవర్ అరెస్టు

కర్నూలుజిల్లా బనగానపల్లి సిండికేట్‌బ్యాంకు నుండి ఫిబ్రవరి 15, 16తేదీ అర్ధరాత్రి రు. 11 లక్షల విలువగల ఆస్తి అపహరణ కేసులో సంబంధంగల కారు డ్రైవరును మంగళగిరిలో నిన్న అరెస్టు చేశారని, యీ దొంగతనానికి పాల్పడినతొమ్మిదిమంది దొంగల వివరాలు తెలియగలిగాయని, పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ అబ్దుల్ సలాం ఖాన్ నేడిక్కడ ప్రకటించారు.

ఈ బ్యాంకునుండి రు. 14 లక్షలు విలువగల ఆభరణాలు దొంగిలించినట్లు తొలుత అంచనా వేశారు. కాని తరువాత లెక్కల ప్రకారం మొత్తం రు. 11 లక్షలుగల ఆభరణాలు మాత్రమే అపహరించినట్లు బ్యాంకి అధికారులు తెలిపారు. వీటిలో రు. 1 లక్ష విలువగల ఆభరణాలను చెక్కు చెదరకుండా స్వాధీనం చేసుకొన్నారు.

అరెస్టు జరిగిన తీరు

శ్రీ సలాం ఖాన్ యీ దొంగతనంలో ఉపయోగించిన కారు వివరాల నాధారం చేసుకొని దొంగలఆచూకీని పట్టుకొన్నవివరాలు తెలిపారు.

ఈ దొంగతనంలో ఎ. పి. జె. 5116 అనే నంబరుగల అంబాసిడర్ కారు ఉపయోగించబడింది. ఈకారు డ్రైవరును మంగళగిరిలో నిన్న గుంటూరు పోలీసులు అరెస్టు చేశారు.

అంతక్రితం రోజున మంగళగిరికి కొందరు కొత్త వ్యక్తులు లేతనీలందరంగు అంబాసిడర్ కారులోవచ్చి విచ్చలవిడిగా, ఎంతో విలాసవంతంగా డబ్బు ఖర్చు పెట్టారు. ఈ విషయాన్ని గ్రహించిన పోలీసులు కడుచాకచక్యంతో ఆకారు డ్రైవరు అమ్మయ్యను అరెస్టు చేసి, అతనివద్ద గల రు. 1 లక్ష విలువగల ఆభరణాలను స్వాధీనం చేసుకున్నారు. డ్రైవరునుండి ఆరాతీసి మిగిలినఎనిమిది మందికోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఈదొంగతనంలోస్టూవర్టుపురానికిచెందిన పాత నేరస్థులకు సంబంధం ఉంటుందన్న అనుమానం యిప్పుడు బలపడింది. మిగిలిన దొంగలందరూస్టూవర్టుపురానికిచెందినవారేనని డ్రైవరు చెప్పిన వివరాలనుబట్టి తెలుస్తున్నది.

నేరపరిశోధక విభాగం డి. ఐ. జి. శ్రీ రంగయ్యనాయుడుపోలీసు సూపరింటెండెంట్ శ్రీ శ్రీకాంతరెడ్డి, గుంటూరుజిల్లా ఎస్. పి. శ్రీ ప్రభాకరరావుల నాయకత్వంలో యీ

(మిగతా 3 వ పేజీలో)

గుజరాత్‌లో పెక్కుచోట్ల కాల్పులు: నలుగురిమృతి

అహమ్మదాబాద్, మార్చి 5: గుజరాత్‌లో అహమ్మదాబాద్, ఆనంద్, జల్సార్, షాంకోస్పూర్ పట్టణాలలో నేడు విధ్వంసకాండకు దిగిన అల్లరి మూకల్ని అణచివేయడానికి గాను పోలీసులు కాల్పులు జరిపినప్పుడు నలుగురు మరణించారు. కనీసం ముగ్గురు గాయపడ్డారు.

జల్సార్ పట్టణంలో నేటి మధ్యాహ్నం లాఠీలు, రాళ్లతో ఒక అల్లరి గుంపు పోలీసులపై దాడిచేయగా, పోలీసులు వారిని చెదరగొట్టడానికి జరిపిన కాల్పులలో ఇరువురు మృతి చెందారు. ఇరువురు గాయపడ్డారు. గుంపు దాడిలో 7 గురు పోలీసులు గాయపడ్డారు.

53 రోజులుగా గుజరాత్‌లో ధరలు వ్యతిరేకంగా సాగిన ఆందోళన యిప్పుడు అసెంబ్లీని రద్దుచేయాలని ఆందోళనకారులు కోరడంతో రెండవ మలుపు తిరిగింది. అహమ్మదాబాద్, జల్సార్, షాంకోస్పూర్‌లలో కర్ఫ్యూ విధించారు.

అహమ్మదాబాద్‌లో కోపోద్రిక్తులైన జన సమూహం గస్తీ తిరుగుతున్న పోలీసులపై రాళ్లు రువ్వారు. దీప స్తంభాలకు, టెలిఫోన్ స్తంభాల్ని ధ్వంసం చేశారు. పిమ్మట ఒక బ్యాంకు ఆఫీసుపై వారు దాడిచేశారు. వారు ఒక పాఠశాలలోని ఫర్నిచర్‌ను ధ్వంసం చేశారు. ఆహారధాన్యాల షాపులను లూటీ చేశారు. నగల షాపులను తెరవడానికి విఫలయత్నం చేశారు. ఒకఆసిడ్ బల్బును ఆందోళనకారులు పోలీసులపై విసిరారు. కాలుపూర్‌లో పోలీసులు బాష్ప వాయువు ప్రయోగించారు.

రెండురోజుల క్రితం అంకాలేశ్వర్‌లో జరిగిన ఘర్షణలో పోలీసుల కాల్పులకు నిరసనగా జల్సార్‌లో హర్తాళ్ జరిపారు. ఇందులో ప్రదర్శకులు పుస్తకాలకు నిప్పు పెట్టి పోలీసులపై దాడి చేశారు. పోలీసులు జరిపిన కాల్పులలో ఇరువురు మరణించారు. మరి ఇరువురు గాయపడ్డారు. షాంకోస్పూర్‌లో దుకాణాల్ని పూర్తిగా మూసివేయగా, వారిపై పోలీసులు కాల్పులు జరిపినప్పుడు ఒక బాలుడు మృతిచెందాడు.

ఇంటర్ విద్యార్థులకు స్కాలర్ షిప్పులు

హైదరాబాద్, మార్చి 5: 1973 ఆగస్టులో జరిగిన ఇంటర్మీడియట్ పరీక్షలలో ఆంధ్ర యూనివర్శిటీ ప్రాంతంలో 524, అంతకన్నా ఎక్కువ మార్కులు సంపాదించిన వారు, శ్రీ వెంకటేశ్వరా యూనివర్శిటీ ప్రాంతంలో 508, అంతకన్నా ఎక్కువ మార్కులు సంపాదించిన అభ్యర్థుల్ని రాష్ట్ర యోగ్యతా స్కాలర్‌షిప్పుల స్కీము క్రింద స్కాలర్‌షిప్పులకు తాత్కాలికంగా సెలక్టు చేశారు.

1972-73 సంవత్సరంలో అభ్యర్థులు ఇంటర్మీడియట్ చదివిన 6కాలేజీలకు సెలక్టు అయిన అభ్యర్థులు పూర్తిచేసి పంపవలసిన ఖాళీ దరఖాస్తు ఫారాలు పంపబడ్డాయి. వాటిని పూర్తిచేసి అభ్యర్థులు త్వరగా పంపించాలని నేడు విడుదలైన ఒకప్రకటనలో కోరారు.

'జూ'లో పుట్టిన మొదటి జిరాఫీ పిల్ల

హైదరాబాద్, మార్చి 5: హైదరాబాద్ నెహ్రూ జూలాజికల్ పార్కులోని మేనక అనే జిరాఫీ ఆరు అడుగుల పొడవు, 58 కె. జి. ల బరువుగల పిల్లను కన్నది. మనదేశంలోని జంతు ప్రదర్శన శాలలో ఒక జిరాఫీకి పిల్ల పుట్టడం యిదే ప్రథమం అనవచ్చును. ఇంతకు ముందు కర్నాటక జూలో ఒక జిరాఫీ పిల్ల పుట్టింది కాని అది స్వల్పకాలంలోనే మరణించింది. ఆఫ్రికానుండి యిక్కడకు తీసుకు వచ్చిన మేనక వయస్సు 7 సంవత్సరాలు. ఈ జిరాఫీ పిల్లకు మంచి పేరును సూచించవలసిందిగా అధికారులు జంతు ప్రేమికులను అడుగుతున్నారు.

యు. పి. లో బహుగుణ మంత్రివర్గం పదవీస్వీకారం

లక్నో, మార్చి 5: ఉత్తర ప్రదేశ్‌లో శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నాయకత్వాన 11 మంది సభ్యులుగల నూతన మంత్రివర్గం నేటి సాయంత్రం పదవీ ప్రమాణ స్వీకారం చేసింది.

గవర్నర్ శ్రీ అక్బర్ అలీఖాన్, మంత్రివర్గ సభ్యులచేత పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ ఉత్సవానికి హాజరైన వారిలో స్పీకర్, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వైద్యనాథ్ కురీల్, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్, కేంద్ర మంత్రులు శ్రీ కేదార్‌నాథ్‌సింగ్, శ్రీ బి. పి. మౌర్య మున్నగు వారున్నారు.

నాయకుడుగా శ్రీ బహుగుణ ఎన్నిక

లక్నో, మార్చి 5: ఉత్తర ప్రదేశ్ కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ నాయకుడుగా శ్రీ హెచ్. ఎన్. బహుగుణ నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నిక అయినారు.

శ్రీ బహుగుణ పేరు శ్రీ బలదేవసింగ్ ఆర్య ప్రతిపాదించగా, శ్రీ త్రివేణీరాయ్ బలపరిచారు.

కొత్తగా ఎన్నిక అయిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశానికి యు.పి. కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శ్రీ వైద్యనాథ్‌కురీల్ ఎం.పి. అధ్యక్షత వహించారు. ఎ.ఐ.సి.సి. పరిశీలకురాలి హోదాలో శ్రీమతి చంద్రశేఖర్ హాజరైనారు. ఎ.ఐ.సి.సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్, కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి.పి. మౌర్య, కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల డిప్యూటీ మంత్రి శ్రీ కేదార్‌నాథ్‌సింగ్ కూడా సమావేశానికి హాజరైనారు.

ఎన్నిక జరిగిన వెంటనే కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ నాయకుడు శ్రీ బహుగుణ, కారులో రాజభవన్‌కు వెళ్లి గవర్నర్ శ్రీ అక్బర్‌అలీఖాన్‌ను కలుసుకున్నారు. ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యవలసినదిగా గవర్నర్ శ్రీ ఖాన్, శ్రీ బహుగుణను ఆహ్వానించారు కూడా.

పదిమందితో కూడిన తన మంత్రివర్గ సభ్యుల జాబితాను శ్రీ బహుగుణ గవర్నర్ శ్రీ ఖాన్‌కు అందజేశారు.

1952 తరువాత యిది చాలా చిన్న మంత్రివర్గం అని శ్రీ బహుగుణ అన్నారు.

ఇబ్రహీంపట్నంవద్ద థర్మల్ కేంద్రం

ప్లానింగు కమిషన్ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 5: విజయవాడకు సుమారు 10 కిలోమీటర్లలో ఇబ్రహీంపట్నం, కొండపల్లి మధ్య థర్మల్ విద్యుత్ కేంద్రం స్థాపించే ప్రతిపాదనను ప్లానింగ్ కమిషన్ ఆమోదించింది.

ఈ కేంద్రంలో 200 మెగావాట్ల ఉత్పాదకశక్తిగల రెండుయూనిట్లు ఉంటాయి.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సిద్దేశ్వరప్రసాద్ నేడు లోక్‌సభలో వ్రాతపూర్వకంగా సమాధానమిస్తూ ఈ విషయం తెలియజేశారు.

వివిధప్రాంతాలలో బొగ్గు లభ్యమయ్యే చోట్ల పెద్ద థర్మల్ కేంద్రాలు నెలకొల్పడానికిగాను స్థలాలను ఎన్నిక చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసిందని, త్వరలోనే ఈ కమిటీ నివేదిక అందజేయగలదని ఆయన వెల్లడించారు.

న్యూఢిల్లీ మార్చి 5: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మార్చి 9 న ఆచార్యవినోబా భావేను కలుసుకుంటారు.

శ్రీభావే ఇప్పుడు వార్దా వద్దగల పవనార్‌లో ఉంటున్నారు. శ్రీమతి గాంధి శాంతినికేతన్ నుంచి వార్దా వెడతారు.

ఇండియా, బల్గేరియాల మధ్య దీర్ఘకాలిక సహకారం

ఉభయదేశాల ప్రధానుల అంగీకారం: ఆర్థిక, వాణిజ్య ఒప్పందంపై ఢిల్లీలో నేడే సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 5 ఇండియా— బల్గేరియా దేశాల మధ్య విస్తృత స్థాయిలో ఆర్థిక సహకారం, దీర్ఘకాలిక వాణిజ్య పథకాలకు సంబంధించిన ఒక ఒప్పందంపై రేపు యిక్కడ సంతకాలు జరుగుతాయి.

ఉభయ దేశాల ప్రధానులు శ్రీమతి ఇందిరాగాంధి, శ్రీ స్టాంకోటోడోరోవ్ నేడిక్కడ తొలిదఫా సమావేశంపై 105 నిమిషాలసేపు చర్చలు జరిపిన అనంతరం పై ఒప్పందం కుదరడానికి ప్రాతిపదిక ఏర్పడింది. ఈ మేరకు వీరిద్దరు ఒక అంగీకారానికి వచ్చారు.

ఈ సమావేశానంతరం బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకోటాడోరోవ్ విలేఖరులతో ముచ్చటిస్తూ, దీర్ఘకాలిక వ్యాపార ఒప్పందంపై ఉభయ దేశాల వాణిజ్య శాఖ మంత్రులు రేపు సంతకాలు చేస్తారని, భవిష్యత్తులో ఉభయ దేశాల ఆర్థిక, వాణిజ్య సహకార విధానాలను గురించినమరియొక ఒప్పందంపై ఉభయ దేశాల ప్రణాళికా సంఘాల అధ్యక్షులు సంతకాలు చేయగలరని'' తెలిపారు.

చర్చలు సుహృద్భావ పూర్ణమైన మైత్రి వాతావరణంలో జరిగాయని, ఉభయ దేశాల మధ్య అన్ని రంగాలలో పరస్పర సహకారం పెంపొందించు కోవాలనే ఆకాంక్షతో చర్చలు జరిగినాయని తెలిపారు.

నేడు జరిగిన చర్చలలో తొలి 20 నిమిషాలు శ్రీమతి గాంధి, శ్రీ స్టాంకో పాల్గొనగా, తరువాత ఉభయ దేశాలకు చెందిన వివిధ శాఖల మంత్రులు వీరితోబాటు చర్చలలో పాల్గొన్నారు. భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ ధార్ ప్రభృతులు యీ చర్చలలో శ్రీమతి గాంధికి సహకరించారు. బల్గేరియా మెషిన్ బిల్డింగ్ శాఖ మంత్రి శ్రీ టొంకోచకొరోవ్, విదేశ వాణిజ్యమంత్రి శ్రీ ఇవాన్‌నెడెవ్, విదేశాంగ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ నెంకోచెండోవ్ ప్రభృతులు శ్రీ స్టాంకోకు సహకరించారు.

ఉభయ దేశాలకు సంబంధించిన అంశాల గురించి, అంతర్జాతీయ వ్యవహారాల గురించి శ్రీ స్టాంకో, శ్రీమతి గాంధి రేపు రెండవ దఫా చర్చలలో ప్రస్తావిస్తారు.

ఇండియా బల్గేరియా సాంకేతికసహకార ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 5 ఉభయ దేశాల మధ్య శాస్త్రీయ, సాంకేతిక శాస్త్ర విజ్ఞాన సమాచారం మార్పిడి, శాస్త్ర వేత్తల మార్పిడి ఉమ్మడి గా పరిశోధనల నిర్వహణకు సంబంధించిన ఒక ఒప్పందంపై ఇండియా బల్గేరియా దేశాలు నేడిక్కడ సంతకాలు చేశాయి.

శాస్త్రీయ, పారిశ్రామిక పరిశోధనామండలి డైరెక్టర్ జనరల్ డాక్టర్ వై. నాయుడమ్మ భారత దేశం తరపున, బల్గేరియా శాస్త్రీయ సాంకేతికాభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షుడు శ్రీ రోసెన్ పోపోవ్ ఆదేశం తరపున యీ ఒప్పందంపై సంతకాలు చేశారు.

ఈ ఒప్పందంలో 1974-75 లో ఉభయదేశాలు అనుసరించవలసిన సంయుక్త పథకాలు గురించి వివరణలు వున్నాయి. ముఖ్యంగా ట్రాక్టర్లు, పంపుసెట్లు, వైద్యోపయోగానికి సంబంధించిన కర్మాగారాల ఆయిల్ బేరింగ్ ప్రాజెక్టులు, చిన్నరకం ట్రాక్టర్లు, చర్మపరిశ్రమ, ఆహార, రంగంలో సాంకేతిక పరిజ్ఞానం మార్పిడి మొదలైన అంశాలు యీ ఒప్పందం క్రిందకు వస్తాయి.

ఈ ఒప్పందంకుదిరే దానికి ఒక వారం రోజులముందు నుండి ఉభయ దేశాల ప్రతినిధుల మధ్య సుదీర్ఘమైన చర్చలు జరిగాయి.

గత సంవత్సరంలో బల్గేరియాశాస్త్రీయ సాంకేతికరంగానికి సంబంధించిన ప్రదర్శనను ఢిల్లీలో ఏర్పాటు చేసినట్లు, అలాంటి ప్రదర్శనను సోఫియాలో 1975 మేలో ఇండియా నిర్వహిస్తుంది.

కిసింగర్ హత్యకు విఫలయత్నం

వాషింగ్టన్, మార్చి 5 అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెన్రీ కిసింగర్ గతవారం సిరియాకు వెళ్ళినప్పుడు ఆయనను హత్య చేయడానికి ప్రయత్నం జరిగినట్లు తెలియవచ్చింది. సిరియా అధ్యక్షుడు శ్రీఅసాద్‌తో శ్రీ హెన్రీ కిసింగర్ ముందుగా నిర్ణయించిన దానికన్న చాలా ఎక్కువసేపు చర్చలు జరపడంతో ఆయన హంతకుల బారినుండి తప్పించుకొనగలిగినట్లు అమెరికన్ అధికారులు గతరాత్రి తెలియచేశారు.

శ్రీ అసాద్‌తో చర్చజరిపిన తర్వాత శ్రీ కిసింగర్ చరిత్రాత్మకమైన ఒమాయాద్ మసీదును సందర్శించవలసివుంది. శ్రీ కిసింగర్ మసీదు సందర్శనకువెళ్ళిన సందర్భంలో ఆయనను హత్యచేయడానికి పాలస్తీనా టెర్రరిస్టులు కుట్ర పన్నినట్లు తెలియ వచ్చింది.

శ్రీ అసాద్‌తో సుదీర్ఘ చర్చలు జరిపిన తర్వాత, శ్రీ కిసింగర్ జెరూసలెంకు వెళ్ళారు. శనివారం ఉదయం ఆయన ఆ మసీదును సందర్శించాలనుకొన్నారుగాని, ఈ కుట్ర గురించి ఆయనకు అధికారులు తెలియ చేయడంతో ఆయన ఆ ప్రయత్నాన్ని విరమించు కున్నారు.

చమురు సప్లైలపై ఆంక్షలరద్దు: కిసింగర్ ఆశాభావం

వాషింగ్టన్, మార్చి5 మధ్య ప్రాచ్యంలో పర్యటించిన తర్వాత అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెన్రీ కిసింగర్ గత రాత్రి ఇక్కడికి తిరిగి వచ్చారు. అమెరికా, నెదర్లాండ్స్‌లకు చమురు సరఫరా చేయడంపై విధించిన ఆంక్షలు త్వరలో రద్దుకాగలవన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తపరిచారు.

చమురు సరఫరాపై విధించిన ఆంక్షల తొలగింపు గురించి చర్చించే నిమిత్తం త్వరలో మరొక పర్యాయం సమావేశం జరగాలని ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ సాదత్ అమెరికన్ అధికారులకు తెలియ జేశారు.

మిశ్రమ ప్రభుత్వ స్థాపనకు ఇజ్రేల్ ప్రధాని కృషి కొనసాగింపు

జెరూసలెం, మార్చి 5 ఇజ్రేల్ ప్రధాని శ్రీమతి గోల్డామేయర్ తన పదవికి రాజీనామా చేసే విషయంపై తుది నిర్ణయం తీసుకొనడానికి మరొక రెండు రోజులు వేచివుండేందుకు అంగీకరించారు. ఈలోగా ఆమె తన లేబరు పార్టీలోని నాయకులతో చర్చలు జరుపుతారు. లేబర్‌పార్టీ నాయకులు శ్రీమతి మేర్ ప్రధానిగా కొనసాగాలని పట్టుబడుతున్నారు.

బుధవారం అర్ధరాత్రి వరకు క్రొత్త ప్రభుత్వ స్థాపనకు కృషి చేయడానికి శ్రీమతి మేర్అంగీకరించారని ఇజ్రేల్ ప్రెసిడెంట్ శ్రీ ఇఫ్రేమ్ కట్జిర్ ఆమెతో చర్చలు జరిపిన అనంతరం ప్రకటించారు.

5వ ప్రణాళికలో తగినంతగా అంతర్జాతీయ సహాయం

న్యూఢిల్లీ, మార్చి 5: అయిదవ ప్రణాళిక కాలంలో అంతర్జాతీయ అభివృద్ధి సంస్థనుండి తగినంతగా సహాయం లభిస్తుందని ఇండియా ఆశిస్తున్నట్లు ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

గతంలో మనం అనుకున్న రీతిలోనే ప్రపంచ బ్యాంకు సంస్థలు సహాయం అందజేస్తామని వాగ్దానం చెయ్యడం జరిగినదని ఆయన చెప్పారు.

అవినీతికి, అసమర్థతకు ఆలవాలమైన రైల్వేశాఖ

పార్లమెంటు ఉభయసభలలో ఆరోపణలు; చార్జీల పెంపు ప్రతిపాదనపై విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 5 రైల్వే బడ్జెటులో మూడవ తరగతి చార్జీల హెచ్చింపు, ప్లాట్‌ఫారం చార్జీల హెచ్చింపు ప్రతిపాదనలను నేడు పార్లమెంటు ఉభయ సభలలో కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు కూడా నిశితంగా విమర్శించారు.

రైల్వే బడ్జెట్ 'ప్రజా వ్యతిరేక బడ్జెట్'' అని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు. ధరల పెరుగుదల వలన ఇప్పటికే యిబ్బందుల నెదుర్కొంటున్న పేద ప్రజలు రైల్వే రవాణా, ప్రయాణం చార్జీల ఫలితంగా మరింత యిబ్బందులపాలు కాగలరని పలువురు సభ్యులు అన్నారు.

రైల్వే శాఖలో అసమర్థత, అవినీతి, వృధా వ్యయం, నానాటికీ పెరిగిపోతున్నాయని సభ్యులు విమర్శించారు.

లోకో సిబ్బందికి రైల్వేమంత్రి స్వయంగా ఇచ్చిన హామీలనే అమలు జరుపకుండా జాప్యం చేస్తుంటే ఉద్యోగులలో అశాంతి పెరిగిపోగలదని లోక్‌సభలో కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ మహమ్మద్ ఇస్మాయిల్ హెచ్చరించారు.

ప్రయాణీకుల సౌకర్యాలను పెంపొందించడంద్వారా రైల్వేసర్వీసులకు అంతరాయం కలిగిస్తున్నారని శ్రీ ఎ. పి. శర్మ (కాంగ్రెసు) విమర్శించారు. రైల్వే ఉద్యోగులకు బోనస్ చెల్లించాలని ఆయన కోరారు.

రైల్వే సిబ్బంది సమస్యలను సక్రమంగా పరిష్కరించాలని ఈ సందర్భంలో వివిధ వర్గాలకు ప్రాతినిధ్యం వహిస్తున్న పర్మనెంటు సంఘాలతో సంప్రదింపులు జరపాలని శ్రీ రామావతారశాస్త్రి (కమ్యూనిస్టు) సూచించారు.

రైల్వే బడ్జెటుపై నేడు రాజ్యసభ చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు ప్రయాణం చార్జీలు, రవాణా చార్జీల హెచ్చింపు ప్రతిపాదనను విమర్శించారు. ఈ ప్రతిపాదనలను ఉపసంహరించుకోవాలని శ్రీ ఎం. ఎస్. కృష్ణన్ (కాంగ్రెసు) శ్రీ ఎస్. సకలేచా (జనసంఘం) కోరారు. రైల్వే శాఖలో అవినీతి, అసమర్థత పెచ్చుమీరి పోతున్నాయని శ్రీ కె. ఎస్. ఆల్వా (పాత కాంగ్రెసు) విమర్శించారు.

బ్రిటన్‌లో తిరిగి లేబర్ ప్రభుత్వం

హీత్ రాజీనామా అనంతరం మంత్రివర్గం ఏర్పాటుకై విల్సన్‌కు ఎలిజబెత్‌రాణి ఆహ్వానం

లండన్, మార్చి 5: లేబర్‌పార్టీ నాయకుడు శ్రీ హెరాల్డ్ విల్సన్ గతరాత్రి బ్రిటిష్ ప్రధాని పదవిని తిరిగి అలంకరించారు.

శ్రీ ఎడ్వర్డ్ హీత్ రాజీనామా అందచేసిన వెంటనే బ్రిటిష్ రాణి ఎలిజబెత్ క్రొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయవలసిందిగా శ్రీ విల్సన్‌ను ఆహ్వానించారు. శ్రీ విల్సన్ ఈ ఆహ్వానాన్ని అంగీకరించారు.

కన్సర్వేటివ్ లతో కలిసి మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి లిబరల్‌పార్టీ అంగీకరించక పోవడంతో బ్రిటిష్ ప్రధాని పదవికి శ్రీ ఎడ్వర్డ్ హీత్ బకింగ్‌హామ్ ప్రాసాదానికి వెళ్లి రాణి ఎలిజబెత్‌కు తన రాజీనామానిచ్చారు. ఆ తర్వాత శ్రీ విల్సన్ సతీసమేతంగా భవనానికి కారులో వెళ్లారు.

కామన్స్ సభలో గల మొత్తం 635 స్థానాలలో లేబర్‌పార్టీకి 301 స్థానాలు మాత్రమే లభించడంతో ఇప్పుడు ఆ పార్టీ ఏర్పాటుచేసే ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వంగా మాత్రమే వుంటుంది. 1929 తర్వాత బ్రిటన్‌లో తిరిగి మైనారిటీ ప్రభుత్వం ఏర్పాటుకావడం ఇదే ప్రథమం. క్రొత్త ప్రభుత్వం తీసుకొనే చర్యలలో దేశశ్రేయస్సుకు అనుకూలంగా వున్నదని తాను భావించే ప్రతిదాన్నీ తాను సమర్థిస్తానని శ్రీ హీత్ గతరాత్రి ప్రకటించారు.

విల్సన్ ప్రభుత్వంలో కొత్త మంత్రుల నియామకం

లండన్, మార్చి 5 బ్రిటన్‌లో ఏర్పాటైన క్రొత్త ప్రభుత్వంలో ఆర్థికమంత్రిగా శ్రీ డెనిస్ హీలీని ప్రధాని శ్రీ హెరాల్డ్ విల్సన్ నేడు నియమించారు. శ్రీ జేమ్సు కల్లాఘన్ విదేశాంగ మంత్రి పదవిని స్వీకరించారు.

లేబర్ పార్టీలో యూరప్ ఉమ్మడి మార్కెట్‌ను గట్టిగా సమర్థించిన శ్రీ రాయ్ జెంకిన్స్ దేశ వ్యవహారాల శాఖను చేపట్టారు.

శ్రీ మైకేల్ ఫుట్ ఉపాధి కల్పనశాఖ స్టేట్ మంత్రి అయినారు.

బస్సు - ట్రాక్టర్ ఢీకొనగా ఇద్దరి మృతి: పదిమందికి గాయాలు

విశాఖపట్నం, మార్చి 5 విమానాశ్రయం ప్రాంతంలో గతరాత్రి ఒక బస్సు, ఉక్కు రేకులు తీసుకువెడుతున్న ఒక ట్రాక్టర్‌తో ఢీకొనగా బస్సులోని ఇద్దరు ప్రయాణీకులు మరణించారు. మరో పదిమంది గాయపడ్డారు.

మరణించిన వారిద్దరూ భారత హెవీ ప్లేట్సు, వెసెల్స్ ఫ్యాక్టరీలో పనివారు.

త్రైపాక్షిక చర్చలకు పాక్ అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 5: ఢిల్లీ ఒప్పందం క్రింద విదేశాంగ మంత్రుల స్థాయిలో వచ్చే నెల మొదటి వారంలో ఢిల్లీలో త్రైపాక్షిక సమావేశం జరపాలన్న బాంగ్లాదేశ్ సూచనను పాకిస్తాన్ ఆమోదించినట్లు భారతదేశానికి సమాచారం అందిందని అధికార వర్గాలు తెలియచేశాయి.

పాకిస్తాన్ రక్షణ, విదేశ వ్యవహారాల శాఖల స్టేట్ మంత్రి శ్రీ అజీజ అహమ్మద్ నుంచి ఈ మేరకు గతరాత్రి విదేశాంగ మంత్రికి ఒక సందేశం అందినట్లు ఆవర్గాలు తెలిపాయి.

'ఎస్సో' కంపెనీ స్వాధీనం బిల్లుకు లోక్‌సభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 5: లోక్‌సభ నేడు ఎస్సో (ఇండియా సంస్థల స్వాధీనం) బిల్లును 85-25 ఓట్ల తేడాతో ఆమోదించింది.

బిల్లును తీవ్రంగా ప్రతిఘటించిన సి. పి. ఐ. గ్రూపు నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్త మాట్లాడుతూ, ఎస్సో స్వాధీనం విషయంలో తాము హర్షం చెందుతున్నప్పటికీ, స్వాధీనం చేసుకొంటున్న తీరు, అవలంభిస్తున్న పద్ధతి మాత్రం తమకు నచ్చలేదని అన్నారు. నష్టపరిహారం చెల్లించడానికి సంబంధించి రాజ్యాంగం 25 సవరణ బిల్లు లక్ష్యాన్ని విస్మరించడం జరిగిందని ఆయన అన్నారు.

రు. 2.59 కోట్ల పరిహారం చాలా పెద్ద మొత్తమని, దీనిని ఏ ప్రాతిపదికగా నిర్ణయించారో వివరించాలని మంత్రికి ఆయన విజ్ఞప్తి చేశారు.

1969, 1971 సంవత్సరాల మధ్య ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎస్సోకు ఋణంగా ఇచ్చిన రు. 3.13కోట్ల విలువగల ఆయిల్‌ను ఇంతవరకు తిరిగి ఇవ్వలేదని, కంపెనీ కంట్రోలర్ ఆడిట్ నివేదిక తెలుపుతున్నదని శ్రీ ఇంద్రజిత్ గుప్త అన్నారు. ఆడిట్ నివేదిక ప్రతిని కూడా ఆయన సభకు సమర్పించారు.

పుదుచ్చేరిలో 7వతేదీలోగా మంత్రివర్గం ఏర్పాటు

శ్రీ ఎం. జి. ఆర్. ప్రకటన

మద్రాసు, మార్చి 5 పుదుచ్చేరిలో ఈ నెల ఏడవతేదీ లోగా ఐదుగురు సభ్యులు గల మంత్రివర్గాన్ని అన్నా డి. ఎం. కె. ఏర్పాటు చేయగలదని పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడిక్కడ సూచనప్రాయంగా తెలియజేశారు.

పత్రికా గోష్ఠిలో ఆయన మాట్లాడుతూ కేంద్రపాలిత ప్రాంతంలో అధికార బాధ్యతలను తమ పార్టీ తరఫునే స్వీకరించగలదని తెలియజేశారు. ''ఏర్పాటు చేయబోయే మంత్రివర్గంలో ఐదుగురుకంటే మంత్రులు వుండబోరు. అన్నా డి.ఎం.కె, సి.పి.ఐ.ల మిశ్రమ మంత్రివర్గం ఏర్పడేదీ, లేనిదీ ఇంకా సి. పి. ఐ. తో సంప్రతించి, నిర్ణయించవలసి వుంది'' అని ఆయన అన్నారు.

ఏర్పాటు చేయబోయే ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వం కాదా ? అని ప్రశ్నించగా, మెజారిటీ, మైనారిటీల సమస్య అసెంబ్లీలో నిర్ణయం కాగలదని ఆయన అన్నారు.

బ్యాంకులనుండి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఋణాలు

న్యూఢిల్లీ, మార్చి 5: 1972-73లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బ్యాంకుల నుండి మొత్తం రు. 1308కోట్లు మేరకు ఋణాలు సేకరించగా: 1973-74 లో రు. 1055 కోట్లు మాత్రమే సేకరించినాయని ఆర్థిక మంత్రి శ్రీ చవన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

రాష్ట్ర ప్రభుత్వాలకు రిజర్వు బ్యాంక్ నిర్ణయించిన మంజూరు చేసిన ఋణాల మొత్తం రు. 43 కోట్లని ఆర్థిక మంత్రి తెలియ జేశారు.

సమ్మె కొనసాగింపునకు జూనియర్ డాక్టర్ల నిర్ణయం

హైదరాబాద్, మార్చి5: తమ సమస్యల పరిష్కారానికై సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు 'గురువారం నాడు వృత్తిరీత్యా సంక్షోభ దినాన్ని పాటించాలని నేడిక్కడ నిర్ణయించారు. ఈదినోత్సవంలో సివిల్‌ఆసిస్టెంట్ సివిల్ సర్జన్లు, యితర డాక్టర్లు, వైద్య విద్యార్థులు పాల్గొంటారు.

జూనియర్ డాక్టర్లు తమ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం అవలంభిస్తున్న వైఖరికి నిరసనగా ఆరోగ్య, వైద్య సర్వీసులశాఖ డైరెక్టరేట్ వద్దకు ప్రదర్శనగా వెళ్లారు.

శ్రీ ప్రమాదీచనామ సం॥రం ఫాల్గుణ శుద్ధ త్రయోదశి
1974 మార్చి 6, బుధవారం
శుద్ధ త్రయోదశి రా. 8-00
ఆశ్లేష రా. 11-06 వరకు
వర్జ్యం: మ.12-39నుంచి 2-90వరకు

సంపూర్ణ పరివర్తనము

దివ్య చేతనలోనికి వికాసము పొందుట యనెడి నవోదయమును గాంచుటయే పూర్ణ యోగసాధన లక్ష్యమూ, పరమార్థమూ నై యున్నది. ఇందు దివ్యత్వములోనికి పూర్ణ పరివర్తనము నొందునది మన ఆత్మ ఒక్కటే కాదు. సాంగోపాంగముగ మన ప్రకృతి అంతయూ నిందు సంపూర్ణముగ పరివర్తనము నందవలసి యున్నది.

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1974 మార్చి 6, బుధవారం

గుజరాత్‌లో అరాచకానికి హద్దు లేదా ?

గుజరాత్‌లో మూడు మాసాల క్రితం ప్రారంభమైన దౌర్జన్య చర్యలకు, విధ్వంసకార్యక్రమాలకు ముగింపు అనేది వున్నట్టు కన్పించదు. రాష్ట్రంలో ఏదో ఒక పట్టణంలో అల్లర్లు జరగడం, అల్లర్లు పోలీసు కాల్పులకు దారి తీయడం, ఆ కాల్పులకు నిరసనగా బంద్‌లను జరపడం నిత్య వ్యవహారమై పోయింది.

అహమ్మదాబాద్‌లో పోలీసులు జరిపిన అత్యాచారాలపట్ల నిరసన తెలియచేయడానికి నవనిర్మాణ యువక సమితి క్రిందటి శనివారం మార్చి 2వ తేదీ బంద్ జరపవలసిందిగా ఇచ్చిన పిలుపును పురస్కరించుకుని నగరంలో జరిగిన బంద్ సందర్భంలో ప్రజ రెచ్చిన అలరులను అదుపుచేయడానికి జరిపిన పోలీసుకాల్పులలో ఇద్దరు మరణించడం, ముగ్గురు గాయపడ్డం జరిగింది. ఈ ప్రాణనష్టాన్ని నివారించడం సాధ్యమై వుండేదికానీ, అందుకు ప్రయత్నాలు జరగడం లేదు. ప్రాణనష్టాన్ని నివారించాలన్న ఆలోచనగలవా రున్నట్టు కూడా కన్పించదు.

పోలీసు అత్యాచారాలను బంద్‌లద్వారా, ప్రదర్శనలద్వారా అరికట్టడం సాధ్యంగాదని ఈ పిలుపులను ఇస్తున్నవారికి తెలియని విషయం గాదు. కాబట్టి ఆ పట్ల అసమ్మతి ప్రదర్శనలు తిరిగి కాల్పులకు మాత్రమే దారితీస్తూ ఇదొక విషవలయంగా తయారవుతూ వుంది. ఇటు ప్రదర్శకులూ, అటు అధికారులూ ఈ విషవలయంలో చిక్కుకుపోవడం వల్ల ఏదో ఒక ఘటనలపై ప్రారంభమైన కాల్పులు నిరంతరం సాగుతూ వుంటున్నవి.

గుజరాత్ రాష్ట్రంలో ప్రారంభమైన అరాచకం రాష్ట్ర శాసనసభను రద్దుచేయడంతో కూడా ఆగే సూచనలు కన్పించడంలేదు. ప్రాచీన శిల్పానికి ప్రసిద్ధిచెందిన, చరిత్రాత్మకమైన భావనగర్ రాజుల భవనం పూర్తిగా శిథిలమైపోయిందంటే ఇక ఆ రాష్ట్రంలో ఏది సురక్షితంగా వుంటుంది? భావనగర్ భవనం శిథిలమైపోవడానికి కారణాలపై విచారణ జరుగుతుంది. కారణాలతో పాటు కారకులు ఎవరో కూడా తెలియవచ్చును. అందువల్ల జరిగిన నష్టాన్ని భర్తీచేయడం సాధ్యం గాదు.

గుజరాత్ రాష్ట్రపతిపాలన క్రిందికి వచ్చిన తరువాత పరిస్థితులు మెరుగుకాగలవని ఆశించినవారందరికీ తీవ్ర ఆశాభంగం కలిగింది. కొన్ని వర్గాల వొత్తిడికి లొంగి రాష్ట్ర శాసనసభను రద్దుచేసినా పరిస్థితులు మెరుగయ్యే అవకాశాలు అంతగా కన్పించడం లేదు. రాష్ట్ర శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకుడు, మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ రాష్ట్రాన్ని ఈ స్థితికి తీసుకురావడంతో తృప్తి చెందినట్లు కన్పించదు. అధిష్ఠానవర్గం ప్రారంభంలో ఆయనతో సహాయ నిరాకరణ చేయడంవల్లనే పరిస్థితులు పూర్తిగా విషమించి వుండవచ్చును. ఆ కారణంగా వారు అధిష్ఠానవర్గం సలహాను ధిక్కరించి పార్టీనాయకత్వానికి రాజీనామా ఇవ్వనిరాకరించడం సమర్థనీయమూ గాదు; క్షంతవ్యమూ గాదు.

రాష్ట్రపతిపాలన ఏర్పడిన తరువాత మూడు నాలుగు వారాలు గడిచినా శాంతిభద్రతల పరిస్థితుల్లో మార్పేమీ రాలేదు. గుజరాత్ రాష్ట్ర సమస్యను శాంతిభద్రతల సమస్యగా మాత్రమే పరిగణించి పరిష్కరించేందుకు పూనుకుంటే సమస్య ఎన్నటికీ పరిష్కారం కాదు. అసలు రాష్ట్రపతి పాలనను నిర్వహిస్తున్నవారు గుజరాత్ సమస్యను అర్థం చేసుకున్నట్టు కన్పించదు. ఇంకా ప్రజల కోరికలను సాధించేందుకు బంద్‌లు ఒక్కటే మార్గమన్న అభిప్రాయం ఆందోళనకారులలో ఇంకా ప్రబలంగా వుండటం ఆశ్చర్యంగా వుంది.

రాష్ట్రంలో జరిగిన పోలీసు అత్యాచారాలన్నిటిపైన సమగ్రమైన విచారణను జరిపించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించి న్యాయవిచారణాధికారిని నియమించి వుంటే ఈ అత్యాచారాల పట్ల నిరసనకై తిరిగి తిరిగి బంద్‌లను జరిపించే అవసరం వుండదు. పరిస్థితులను అదుపులో వుంచేందుకు ఇదొక్కటే మార్గంగా కనిపిస్తున్నది. ఆ మార్గాన్ని అనుసరించడానికి రాష్ట్రగవర్నరు గాని, గవర్నరు సలహాదారుడు గాని సిద్ధంగా లేరు. వీరి వైఖరిలో మార్పు రానంతవరకూ ఈ అరాచకాన్ని అరికట్టడానికి మార్గంలేదు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రపతి పాలనను విధించినతరువాత గుజరాత్ వ్యవహారాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించకపోవడ వల్లనే పరిస్థితులు ఈవిధంగా విషమించుతూ వున్నవి. బంద్‌లను నిషేధించి ప్రయోజనంలేదని స్పష్టమైనప్పుడు నివారించేందుకు చర్యలు తీసుకోవలసి వుండెను. ప్రస్తుతం గుజరాత్ రాష్ట్రాన్ని ఎవరు పాలిస్తున్నారన్న సందేహం కూడా కలుగుతూ వుంది. అల్లరులు, అరాచకచర్యలు రాష్ట్రంలో కొన్ని ప్రాంతాలకు, కొన్ని పట్టణాలకు మాత్రమే పరిమితమై లేవు. అన్ని పట్టణాల్లోనూ నవనిర్మాణ యువకసమితి కలాపాలను ఎదుర్కొనగల ప్రభుత్వ యంత్రాంగమే వున్నట్లు కన్పించదు. కేంద్ర ప్రభుత్వం వెంటనే అవసరమైన చర్యలు తీసుకుని శీఘ్రంగా శాంతిభద్రతలను నెలకొల్పకపోతే గుజరాత్‌లో ప్రభుత్వ నిర్వహణ సాధ్యంగాని పరిస్థితులు ఏర్పడతవి. ఈ పరిస్థితులు గుజరాత్‌కే పరిమితమై వుండకపోవచ్చును కూడా. కేంద్రప్రభుత్వం అప్రమత్తతతో వ్యవహరించవలసి వుంది

మైనారిటీలపై శివసేన అత్యాచారాలు అరికట్టడానికి తీవ్ర చర్యలు

లోక్‌సభలో హోంమంత్రి శ్రీ దీక్షిత్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 5: బొంబాయిలో భాషారీత్యా మైనారిటి వర్గాలుగా ఉంటున్న వారిపై శివసేన జరుపుతున్న అత్యాచారాలను నిరోధించి, వారి ధన, మాన ప్రాణాలను పరిరక్షించడానికి, వారు ఎట్టి భయ సంకోచాలు లేకుండా యథావిధిగా తమ జీవయాత్ర సాగించుకోడానికి అవసరమగు గట్టి చర్యలు తీసుకోడానికి కేంద్ర ప్రభుత్వము, మహారాష్ట్ర ప్రభుత్వము కృత నిశ్చయంతో ఉన్నవని కేంద్ర హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు లోక్‌సభలో హామీ ఇచ్చారు.

మహారాష్ట్రలో పరిస్థితి చెయ్యి దాటిపోవడానికి ఎంతమాత్రం అనుమతించబోమని కూడా ఆయన స్పష్టం చేశారు. అయితే, శివసేనను నిషేధించాలన్న సూచనను ఆయన తిరస్కరించారు.

భాషరీత్యా మహారాష్ట్రలో మైనారిటీగా ఉంటున్న ప్రజలపట్ల శివసేన జరుపుతున్న అత్యాచారాలను గురించి తీవ్రమైన ఆందోళనను వ్యక్తంచేస్తూ శ్రీ ఎ. కె. గోపాలన్, మరి ఇతరులు ఒక సావధాన తీర్మానం ప్రవేశపెట్టిన సందర్భంలో హోంమంత్రి సమాధానమిచ్చారు. ఈ సమస్యను పరిష్కరించడంలో మహారాష్ట్ర ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకుంటున్నదని ఆయన తెలియజేశారు.

బొంబాయిలో శివసేన ఇటీవల సాగించిన కొన్ని కార్యకలాపాలపట్ల ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందినట్లు హోంమంత్రి తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వం పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నది కనుక, అక్కడ భాషా మైనారిటీవారు ఎలాంటి భయ సందేహాలు లేకుండా తమ వ్యాపారాలు జీవితం గడపడానికి వీలవుతుందన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. మైనారిటీ వర్గాల రక్షణకు గాను రాష్ట్ర ప్రభుత్వం గైకొంటున్న చర్యలను మహారాష్ట్ర ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నారని కూడా శ్రీ దీక్షిత్ తెలియజేశారు.

ఈ తీర్మానం చర్చకు వచ్చినప్పుడు మహారాష్ట్ర, కొన్ని దక్షిణాది రాష్ట్రాలకు చెందిన పలువురు సభ్యులు ఒకేసారి మాట్లాడడానికి ప్రయత్నించడంలో చర్చకు అంతరాయం కలిగింది.

ఈ చర్యవల్ల మహారాష్ట్రలో మైనారిటీలకు మరింత రక్షణ ఉండని పరిస్థితి ఏర్పడవచ్చు: నని సంయుక్త విదర్భ సమితి కార్యకుడు శ్రీ దోతే తెలిపిన అభ్యంతరాన్ని స్పీకర్ త్రోసిపుచ్చారు.

మైనారిటీ హక్కులను పరిరక్షించే బాధ్యత కేంద్రంపైన ఉన్నదని శ్రీ ఇంద్రజిత్ గుప్త (సి పి ఐ) అన్నారు.

హోంమంత్రి ఒక ప్రకటన చేస్తూ, బొంబాయిలోనూ, మహారాష్ట్రలోని ఇతర ప్రాంతాలలోనూ ఇటీవల శివసేన సాగించిన కొన్ని కార్యకలాపాలను గురించి ప్రభుత్వం ఎంతగానో ఆందోళన చెందినదని, ప్రధాన మంత్రి, తానుకూడా ఎప్పటికప్పుడు ముఖ్యమంత్రితో మాట్లాడుతూ సంగతిసందర్భాలు తెలుసుకుంటూ వచ్చామని అన్నారు. రక్షణ లేని ప్రాంతాలలో ప్రత్యేక పోలీసుదళాలను ఏర్పాటుచేశారని, స్థానిక రైళ్లలోకూడా పోలీసు బందోబస్తు పటిష్ఠం చేశారని ఆయన చెప్పారు. మైనారిటీలనుంచి వచ్చే ఫిర్యాదులను తక్షణం విచారించడానికి గ్రేటర్ బొంబాయి క్రైంశాఖలో ప్రత్యేక విభాగం ఏర్పాటుచేయ్యబడినదని తెలియజేశారు.

ఫిబ్రవరి 8 న మైనారిటీల ప్రతినిధులతో సమావేశం జరిపినప్పుడు వారికి పూర్తి రక్షణ కల్పిస్తామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారని, అలాగే ఫిబ్రవరి 21 న రాష్ట్ర అసెంబ్లీలో కూడా శివసేనపట్ల తన వైఖరిని గూర్చి రాష్ట్ర ప్రభుత్వం ఒక విస్పష్ట ప్రకటన చేసినదని శ్రీ దీక్షిత్ వివరించారు.

మైనారిటీలకు అన్యాయం జరిగినప్పుడు మహారాష్ట్ర ముఖ్యమంత్రిని సభకు పిలిచి ప్రశ్నించాలని శ్రీ దోతే సూచించారు. సభ్యులు గనుక రాష్ట్ర ప్రభుత్వాన్ని విమర్శించడం మొదలుపెడితే, పరిస్థితి మరీ క్షీణించవచ్చునని శ్రీ రాజా కులకర్ణి (కాంగ్రెస్) అన్నారు. హోంమంత్రి సమాధానం ఇచ్చిన తరవాత కూడా ఈవిషయమై సభ్యులు మరి పట్టుబట్టడం మంచిది కాదని మరో మహారాష్ట్ర కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎస్. ఎ. కాదర్ అన్నారు.

మైనారిటీలకు జరుగుతున్న అన్యాయాల విషయంలో సభ్యులందరూ కలిసి పోరాడకపోతే, ఇండియా ఒక్కటేనని మనం ఎలా చెప్పగలుగుతామని శ్రీ గోపాలన్ ప్రశ్నించారు. ఒక ప్రాంతం, ఒక ప్రాంతానికి మధ్య పోరాటం సాగుతుంటే సమైక్య భారత భవిష్యత్తు గంగలో కలుస్తుందని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వము, పోలీసులు కూడా తమకు రక్షణ కల్పించడంలేదన్న భావం మైనారిటీలలో ప్రబలంగా ఉన్నదని ఆయన తెలియజేశారు.

ఎలాంటి ప్రత్యేకతలు, అధికారాలు లేకుండా మైనారిటీలకు రాష్ట్ర ప్రభుత్వం రక్షణ కల్పిస్తుందని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలను అంగీకరించాలని హోంమంత్రి శ్రీ దీక్షిత్ సభవారిని కోరారు. శ్రీ నాయక్ నేటి ఉదయం కూడా తనను కలుసుకుని ఈ హామీలను పునరుద్ఘాటించినట్లు ఆయన చెప్పారు.

శివసేన కొంతకాలంగా వ్రేళ్లు పాతుకున్నదని, దాన్ని అణచడానికై తీసుకున్న చర్యల వల్ల ఒక్కనాటితో అది నశించిపోజాలదని ఆయన అన్నారు. శివసేనవంటి సంస్థలు బీహార్, తమిళనాడులలో కూడా ఏర్పడినవని, ఇవన్నీ ప్రాంతీయ, సంకుచిత తత్వాలతో ఏర్పడినవేనని ఆయన అభివర్ణించారు.

క్రిందితరగతి ఉద్యోగాలు స్థానికులకే ఇవ్వవచ్చునన్న వాదంతో శ్రీ దీక్షిత్ అంగీకరించలేదు. అయితే స్థానికులకు, స్థానిక భాష మాట్లాడేవారికి ప్రాముఖ్యత ఇవ్వాలని జాతీయ సమైక్యతామండలి భావించినదని ఆయన అన్నారు.

దక్షిణాదివారిని రాష్ట్ర ప్రభుత్వం పరిరక్షిస్తుందనడం పట్ల తనకు సంతృప్తి కలగడం లేదని శ్రీ సి.కె. చంద్రప్పన్ (సి. పి. ఐ.) అన్నారు. హిందీ మాట్లాడేవారు కూడా బొంబాయిలో సురక్షితంగా లేరని, శివసేన వల్ల మహారాష్ట్రీయులే భయపడుతున్నారని ఆయన చెప్పారు. ప్రజాస్వామిక, కార్మిక తరగతి ప్రజల ఉద్యమాలకు వ్యతిరేకంగా కావాలని ఏర్పాటు చేయబడిన అభ్యుదయ నిరోధక సంస్థ శివసేన అని ఆయన ఆరోపించారు. ఇలాంటి విషసంస్థలను మన జాతీయ జీవనంనుండి తొలగించాలని కోరారు.

80 శాతం ఉద్యోగాలు స్థానికులకు, మహారాష్ట్ర భాష మాట్లాడేవారికి మాత్రమే ఇవ్వాలని శివసేన నాయకుడు శ్రీ బాల్ థాకరే ఇచ్చిన ఆదేశాలను రాష్ట్ర ప్రభుత్వం అనుసరించిందని కూడా శ్రీ చంద్రప్పన్ అన్నారు. అఖిలపక్ష పార్లమెంటరీ కమిటి బొంబాయిలో పరిస్థితిని గూర్చి పరిశీలించాలని ఆయన కోరారు.

రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వు మహారాష్ట్రీయులు కానివారికి, ఉద్యోగాలను నిషేధించడం లేదని, స్థానిక వాసులకు సదా స్థానిక భాష మాట్లాడేవారికి ప్రాధాన్యం మాత్రమే ఇవ్వడం జరుగుతుందని హోంమంత్రి శ్రీ దీక్షిత్ స్పష్టం చేశారు. శ్రీ డి. సి. గోస్వామి శివసేనను నిషేధించాలని కోరారు.

ప్రభుత్వం ఈ విషయం ఆలోచించిందని అయితే ఇలాంటి సంస్థలను నిషేధిస్తే, అజ్ఞాత కార్యకలాపాలు జరుగుతున్నవనే అభిప్రాయం కలిగి పూరుకున్నామని హోం మంత్రి తెలియజేశారు.

25 శాతం మేరకు దేశంలో న్యూస్‌ప్రింట్ కొరత

న్యూఢిల్లీ, మార్చి 5: దేశంలో న్యూస్‌ప్రింటు కొరత 20 నుండి 25 శాతం వరకు వుందని, సాలీనా మనకు 2లక్షల 45వేల టన్నుల న్యూస్‌ప్రింటు అవసరం కాగా, ప్రస్తుతం 1లక్ష 88వేల టన్నులు లభ్యమవుతున్నదని వాణిజ్య శాఖ సహాయ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి నేడు రాజ్యసభలో ప్రకటించారు.

మనకు లభిస్తున్న మొత్తం న్యూస్‌ప్రింటులో 40వేల టన్నులు దేశంలో ఉత్పత్తి అవుతున్నది. ఇది యిలావుండగా నేపా మిల్లులో ఈ సంవత్సరాంతానికి 50 వేల టన్నుల న్యూస్‌ప్రింటు ఉత్పత్తి కాగలదు.

శ్రీ లోక్‌నాథ్ మిశ్రా ప్రభృతులు అడిగిన ప్రశ్నలకు శ్రీ జార్జి పైవిధంగా జవాబు యిచ్చారు.

న్యూస్‌ప్రింట్ సంక్షోభాన్ని అధిగమించే నిమిత్తం నాలుగు న్యూస్‌ప్రింటు కర్మాగారాలను నెలకొల్పాలని కేంద్రం యోచిస్తున్నట్లు ఆయన చెప్పారు.

ఫస్ట్‌క్లాస్ పెట్టెలో ప్రయాణం చేస్తున్న దంపతులపై దాడి

మద్రాసు: మార్చి 5: డాక్టర్ గంగూలి, ఆయన భార్య శ్రీమతి శ్రీదేవి గంగూలి నిన్నరాత్రి బెంగుళూరు-మద్రాసు మెయిలులో మొదటితరగతిపెట్టెలో మద్రాసుకు ప్రయాణం చేస్తూండగా అజ్ఞాతవ్యక్తులు వారిపైబడి దాడిచేశారు.

మెయిలు కాట్పాడి చేరేటప్పటికి వారిరువురూ రక్తం కారుతూ గాయాలతో వున్నారు. వారిని దగ్గరలో ఉన్న వెల్లూరు ఆస్పత్రిలో చేర్చారు.

వారు ప్రయాణంచేసిన పెట్టెను కాట్పాడ వద్ద తొలగించారు. రైలు మద్రాసుకు 100 నిమిషాలు ఆలస్యంగా చేరింది.

రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. డాక్టరు గంగూలీవద్ద ఉన్న రు 3 వేలు కాజేయలేదు. అందువల్ల దోపిడి చేసేతలంపుతో కాక ప్రతీకారంతోనే దుండగులు ఈ దాడిచేసి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

అదేపెట్టెలో ఇరువురువ్యక్తులు ప్రయాణం చేయడం జరిగింది. వారు అప్పర్ బెర్త్‌లు పేటాడుకున్నారు. బెంగుళూరు నుంచి ఆర్కోణంకు వారు ఆ బెర్త్‌లు రిజర్వు చేయించుకున్నారు.

ఈ ఇద్దరు వ్యక్తులకోసం పోలీసుల గాలిస్తున్నారు.

ఒరిస్సాలో మంత్రివర్గ ప్రమాణ స్వీకారం బుధవారానికి వాయిదా

మంత్రి పదవుల పంపిణీలో చిక్కులు

భువనేశ్వర్, మార్చి 5: శ్రీమతి నందినీ శతపథి మంత్రివర్గ ప్రమాణ స్వీకారోత్సవం బుధవారం నాటికి వాయిదా పడింది.

ముఖ్యమంత్రిగా ఎన్నికైన శ్రీమతి నందినీ శతపథి తమ మంత్రివర్గ స్వరూప, స్వభావాల గురించి ఇంకా తుది నిర్ణయం గైకొనందున, ప్రమాణ స్వీకారోత్సవం వాయిదా పడినట్లు తెలుస్తున్నది.

మంత్రి పదవులకై పోటీలో వున్న 40 మందిని సంప్రతించి, తుది నిర్ణయానికి గైకొనడానికి వీలుగా ప్రమాణ స్వీకారోత్సవాన్ని శ్రీమతి శతపథి నేడు ఆకస్మికంగా వాయిదా వేశారు.

మంత్రివర్గ నిర్మాణం విషయమై తమ సహచరులతో శ్రీమతి నందినీ శతపథి సుదీర్ఘంగా సంప్రతింపులు జరుపుతున్నప్పటికీ, ఇంకా ఏకాభిప్రాయం కుదరలేదని తెలుస్తున్నది.

పూర్వపు మంత్రివర్గంలో మంత్రులుగా వున్నవారితోపాటు, పలువురు జిల్లా నాయకులు, యువజన కాంగ్రెసు నాయకులు, ఆదివాసి, హరిజన గ్రూపులు తమకు మంత్రి పదవులు కావాలని పట్టుబట్టడంతో శ్రీమతి నందినీ శతపథి చిక్కులి ఇరకాట పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు కానవస్తున్నది.

నూతన మంత్రివర్గంలో క్యాబినెట్ మంత్రులు, డిప్యూటీ మంత్రులు, సహాయ మంత్రులు వుంటారు. వారిలో 10 మంది క్యాబినెట్ మంత్రులు, ఆరుగురు సహాయ మంత్రులు కాగా, ఐదుగురు డిప్యూటీ మంత్రులుండగలరని తెలుస్తున్నది. అయితే మొత్తం మంత్రివర్గం బుధవారంనాడు ప్రమాణ స్వీకారం చేయనున్నదీ, లేనిదీ ఇంకా నిర్ధారణ కాలేదు.

మంత్రివర్గంలో చేరరాదని సి. పి. ఐ. నిర్ణయం

భారత కమ్యూనిస్టు పార్టీ ఉత్కళ రాష్ట్ర కౌన్సిల్ నిన్న ఇక్కడ సమావేశమై, ఒరిస్సాలో కాంగ్రెసు ఏర్పాటు చేయబోతున్న మంత్రివర్గంలో చేరరాదని నిర్ణయించింది.

మొత్తం 147మంది సభ్యులుగల రాష్ట్ర అసెంబ్లీలో ఏడుగురు సభ్యులుగల సి. పి. ఐ., మంత్రివర్గంలో చేరకుండా బయటనుంచే మంత్రివర్గాన్ని బలపరచాలని నిర్ణయించింది.

మరి తొమ్మిదిమంది గుజరాత్ ఎం.ఎల్.ఏ.ల రాజీనామా

అహమ్మదాబాద్, మార్చి 5: గుజరాత్ అసెంబ్లీని రద్దు చేయాలన్న కోర్కెకు మద్దతుగా మరి తొమ్మిదిమంది ఎమ్. ఎల్. ఏ.లలో ఏడుగురు కాంగ్రెసుసభ్యులుకాగా, ఇద్దరు ఇండిపెండెంట్లు—నిన్న తమశాసనసభ్యత్వాలకు రాజీనామా చేశారు.

ఈ ఎమ్. ఎల్. ఏలు నిన్న స్వయంగా స్పీకర్ శ్రీ కుందన్‌లాల్ ధోలకియాను కలుసుకుని, తమ రాజీనామాలను అందజేశారు. వారి రాజీనామాలను స్పీకర్ అంగీకరించారు.

తుని మంచినీటి సరఫరా ప్రాజెక్టు పూర్తికై విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 5: తునిలో అసంపూర్తిగా వదిలివేసిన 'రక్షిత మంచినీటి సరఫరా'' పథకాన్ని సత్వరం పూర్తిచేయాలని కోరుతూ తుని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎస్.ఆర్.వి.వి.నరసింహరాజు, కార్యదర్శి శ్రీ సుందరరాజు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావుకు ఒక వినతిపత్రం సమర్పించారు.

తాండవనదిలో గొట్టపు బావులు ఏర్పరచిన అనంతరం ఈ పథకం పనిని ఆపుచేశారు. అయితే దీనిని పూర్తిచేయడానికి ప్రభుత్వానికి క్లబ్ తరఫున నిధులు సమకూర్చడంలో సాయపడగలమని వీరు తెలిపారు.

ఈ విన్నపత్రం ప్రతినొకదానిని మున్సిపల్ పాలనా శాఖ మంత్రి శ్రీ సుబ్బారాయుడుకు కూడా వీరు పంపారు.

ఆయిల్ ఉత్పత్తి హెచ్చింపునకు బృహత్ పథకం

న్యూఢిల్లీ, మార్చి 5: ఐదవ ప్రణాళిక అంతమయేనాటికి సాలీనా 84 లక్షల 20 వేల టన్నుల ఆయిల్‌ను ఉత్పత్తిచేయడానికి అనువైన బృహత్‌పథకాన్ని చమురు—సహజవాయువుల కమీషన్ రూపొందించినదని, పెట్రోలియం, రసాయనాల శాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ నిన్న రాజ్యసభలో తెలిపారు.

శ్రీ జె. పి. యాదవ్ అడిగిన ప్రశ్నకు బదులుచెప్తూ ఆయన ప్రస్తుత ఆయిల్ సంక్షోభం దృష్ట్యా అత్యవసర అవసరాలకై ఆయిల్ ఇండియా లిమిటెడ్ (1973—79) ఏడేండ్ల పథకాన్ని రూపొందించినట్లు తెలిపారు.

ఈ పథకం క్రింద చమురు అన్వేషణకై అస్సాంలోని డిగ్‌బాయ్ ప్రాంతం, అరుణాచల్ ప్రదేశ్‌లోని నింగ్రూ ప్రాంతాలలో 58 వేల 712 మీటర్లలోతువరకు 16 బావులను త్రవ్వుతుంది.

శ్రీ ఖుదూస్ మృతి

విజయవాడ మాజీ మున్సిపల్ ఛైర్మన్

విజయవాడ, మార్చి 5: విజయవాడ మున్సిపల్ కౌన్సిల్ మాజీ ఛైర్మన్ జనాబ్ ఎస్. ఎం. ఎ. ఖుద్దూస్ 51) నిన్న రాత్రి గుంటూరు జనరల్ ఆస్పత్రిలో గుండెపోటు వల్ల మరణించారు. ఆయన చాలాకాలంగా ఇక్కడ ఆటోమొబైల్ వ్యాపారం చేస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, నలుగురు కుమార్తెలు కలరు.

ఆయన మృతికి సంతాపంగా విజయవాడలోని సినిమాహాలులలో మధ్యాహ్నం ఆటలు నిలిపివేశారు.

జనాభా ప్రాతిపదికగా శాసనసభలలో ప్రాతినిధ్యం

ఆంధ్రప్రదేశ్ క్రైస్తవ సంక్షేమ కాంగ్రెస్ తీర్మానం

విజయవాడ, మార్చి 5: కృష్ణా జిల్లా క్రైస్తవుల సమావేశం ఇటీవల పోనో విజన్ హాలులో జరిగింది. రైటు రెవరెండు డాక్టర్ సి.హెచ్. పుష్పనాథం (బిషప్ ఆఫ్ విజయవాడ) అధ్యక్షత వహించారు. శ్రీ టి జీవరత్నం సంక్షేమ కాంగ్రెసు ప్రధానోద్దేశాలు, భవిష్యత్ కార్యక్రమం వివరించారు.

శ్రీయుతులు గడ్డం జోనాథాన్, జి. సుదర్శనరావు, ఎం. శిఖామణి, ఎన్. ఎస్. విల్సన్, ఎన్. శామ్యూల్, పి. భూషణం ప్రభృతులు ప్రసంగించారు.

తర్వాత జరిగిన ఎన్నికలలో శ్రీ టి. జీవరత్నం అధ్యక్షులుగా, శ్రీ గడ్డం జోనాథన్ కార్యదర్శిగా, శ్రీ డి. ఎలియా కోశాధికారిగా ఎన్నికైనారు. శ్రీ కె. సుదర్శనరావు స్వేటు ఆర్గనైజరుగా ఎన్నికైనారు. చీఫ్ పాట్రన్‌గా రైట్ రెవరెండ్ సి.హెచ్. పుష్పనాథం ఎన్నికైనారు.

ఆంధ్రప్రదేశ్‌లో సుమారు 45 లక్షల క్రైస్తవులు వున్నారనీ, జనాభా ప్రాతిపదికగా శాసనసభలలోను, పార్లమెంటులోనూ, ప్రాతినిధ్యం కావాలని తీర్మానించారు.

శ్రీ కె. జకరయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.

ఫిల్ము భక్తి పాటల పోటీ

విజయవాడ, మార్చి 5: విజయవాడ రోటరీ చిల్డ్రన్స్ ఆడిటోరియంలో మార్చి 10 న ఉదయం గం. 10-30 కు ఫిల్ము భక్తిపాటల పోటీలు 25 సంవత్సరాలలోపు వయసుగలవారి నిర్వహిస్తున్నట్లు రోటరీ క్లబ్ అధ్యక్షుడు శ్రీ శ్రీరాం వెంకట సుబ్బారావు వ్రాస్తున్నారు. ఈ పోటీలు మొదటి గ్రూపు 15 సంవత్సరాల లోపువారికి, రెండో గ్రూపు 16 నుండి 25 సంవత్సరాల లోపున వారికి జరుగును. ఇందులో పాల్గొనదలచిన వారు రోటరీక్లబ్ అధ్యక్షునిగాని, కార్యదర్శి శ్రీ పి. చిన్నసుబ్బారావుగాని సంప్రదించాలి.

నందిగామలో మార్చి10 న విద్యార్థిపరిషత్ జిల్లా మహాసభలు

నందిగామ, మార్చి 5: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కృష్ణాజిల్లా మహాసభలు నందిగామలో మార్చి 10న ఆదివారం వివేకానంద విద్యానికేతన్‌లో జరుగుతాయి. జిల్లా నలుమూలల నుంచి, కళాశాలల కేంద్రముల నుంచి సుమారు 300 మంది కార్యకర్తలు పాల్గొననున్న ఈ మహాసభలకు ప్రాంత సంఘటనా కార్యదర్శి శ్రీ పిరాట్ల వెంకటేశ్వర్లు ప్రారంభోత్సవం చేస్తారు. ఆంధ్ర విశ్వ విద్యాలయ ఆర్ట్స్ కామర్స్ స్టూడెంట్స్ ఛైర్మన్ శ్రీ ఎం. వెంకయ్యనాయుడు, శ్రీ సుధిగొండ శివప్రసాద్ ఈ మహాసభలలో పాల్గొంటారు.

వివాహం

భీమవరం, మార్చి 5: పండిత చిరంజీవి వేంకట సూర్యనారాయణరాజు ద్వితీయ పుత్రిక చి. సౌ. సీతాదేవికి, రజోలు తాలూకా వాకలపాలెం వాస్తవ్యులు స్వర్గీయ శ్రీ అల్లూరి భట్టు తాతరాజు కుమారుడు లక్ష్మీనరసింహ రాజునకు మార్చి 3 వ తేదీరాత్రి స్యాచిహైస్ మర్చెంట్సు అసోసియేషన్ భవనములో వివాహము జరిగింది. మ. వి)

విజయవాడ-మద్రాసు రైల్వే విద్యుదీకరణకు రు 5 కోట్లు

కేంద్రంచే మంజూరు: ఆరునెలలలో పనిప్రారంభం

విజయవాడ, మార్చి 5: విజయవాడ—మద్రాసు రైల్వే విద్యుదీకరణ కార్యక్రమానికి 1974-75 సంవత్సరానికి ఐదు కోట్లరూపాయలను ప్రభుత్వం మంజూరుచేసినట్లు ఆప్రాజెక్టు చీఫ్ ఎలెక్ట్రిఫికేషన్ ఇంజనీర్ శ్రీ ఎం.టి.కోశీపల్ నిన్న సాయంత్రం ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

ఈ ప్రాజెక్టును విజయవాడ-ఒంగోలు, ఒంగోలు-గూడూరు, గూడూరు—మద్రాసు అని మూడు సెక్షనులుగావిభజించారు. మూడు సెక్షనుల పనిని ముగ్గురు కంట్రాక్టర్లకు అప్పగించారు. ఒక్కొక్క కాంట్రాక్టు విలువ రు 3 కోట్లు. కాంట్రాక్టులనిపాద నిన్న ఇక్కడ సంతకాలు జరిగాయి. విజయవాడ—ఒంగోలుసెక్షనును ఎస్. ఎ. కలకత్తా, సంస్థకు, ఒంగోలు—గూడూరు సెక్షనును క్రాంప్టన్ మద్రాసు, సంస్థకు, గూడూరుమద్రాసు పనిని ఎలెక్ట్రికల్ కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ కంపెనీకి అప్పగించారు.

రైల్వే విద్యుదీకరణ కార్యక్రమంలో వీరంతా 15 సంవత్సరాల అనుభవం గడించారు. 1974-75 సంవత్సరానికి దక్షిణ మధ్య రైల్వేలోని రెండు సెక్షనులకు రెండున్నర కోట్ల రూపాయలు చొప్పునకేటాయించారు.

అనుకున్న దానిప్రకారం అన్ని పనులు జరిగితే రు 40 కోట్ల వ్యయమయే ఈ ప్రాజెక్టు 1977 నాటికి పూర్తికావచ్చు.

మొత్తందూరం 434 కిలోమీటరు ఈ పథకాన్ని 1972 లో రైల్వే బోర్డు మంజూరు చేయగా దీనిపై మార్చిలోగా మొత్తం రు 2 కోట్లు ఖర్చు చేయడం జరుగుతుంది. దక్షిణమధ్యరైల్వే గూడూరువరకు దక్షిణ రైల్వే మద్రాసు వరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నవి. మొత్తం రూటు యావత్తు రంగుల సిగ్నలింగ్‌ను ఏర్పాటు చేస్తారు.

ఎలెక్ట్రిక్‌రైల్వే ఇంజనులను చిత్తరంజన్ కర్మాగారం తయారు చేస్తుంది. వీటి మెయింటెనెన్సుకు విజయవాడలో లోకో షెడ్‌ను నిర్మిస్తున్నారు. దీనికి సంబంధించిన మట్టిపని రు.18లక్షలతో పూర్తయింది. ఈప్రాజెక్టుకు అవసరమైన సిబ్బంది మొదలగువారి ఉద్యోగాలు చేయువలసినదిగా స్థానికులను ఉపాధికల్పనశాఖవారిని కోరడమయింది. ఈ ప్రాజెక్టు కార్యాలయం సిబ్బంది గృహాలు, స్టోర్ నిర్మించారు. దీనికి అవసరమైన ఉక్కు, సిమెంట్, రాగి మొదలగునవి సేకరిస్తున్నారు.

రైలుమార్గం పొడవున ఎలెక్ట్రిక్ స్తంభాలను నిర్మించే కార్యక్రమం డిజైనింగ్ పూర్తయింది. ఆఫీసొర్డు ఆమోదం పొందగానే సెప్టెంబరులో పని ప్రారంభిస్తారు. ప్రస్తుతం 400 మంది ఉద్యోగులు 400 మంది కార్మికులు ఇందులో పనిచేస్తున్నారు. పని వృద్ధి కావడంతో ఉపాధి పెరుగుతుంది.

ఈ రైలు మార్గం తయారైతే తక్కువ ఖర్చులో ఎక్కువ వేగంతో ఎక్కువ రైళ్లలో మద్రాసు, విజయవాడ చేరుకోవీలవుతుంది.

తెలుగునాడు

అమలాపురం

అమలాపురంలో ఫిబ్రవరి 16 వ తేదీ దర్జీపనిలో నిపుణులైన శ్రీ గండుఅప్పారావుకు సన్మానం జరిగింది. మధ్యాహ్నం శ్రీ డి. సత్య అధ్యక్షతన 500 మంది టైలరింగు కళాకారుల సమావేశం ఏర్పాటు చేయబడింది. శ్రీ కె. పి. దాసు, శ్రీ వి. పుల్లారావు హాజరయ్యారు. శ్రీ గండు అప్పారావుకు, శ్రీ ఎస్. అల్లాపుద్దీన్‌కు, శ్రీ ఎస్. వి. రమణలకుపూలమాలలువేసి వూరేగింపు జరిపారు. సాయంత్రం సెంట్రల్ బ్యాంకు హాలులో శ్రీ రంగు కుక్కుటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో శ్రీ అప్పారావుకు 'వస్త్రరూప కళానిధి' అనే బిరుదును శ్రీ కల్వూరి చిన వెంకటరత్నం ప్రదానం చేశారు. అమలాపురం, కాకినాడ, రాజమండ్రి, మండపేట, అనపర్తి, విశాఖపట్నం, రాజోలు, అంబాజీపేట మొదలైన పట్టణాలనుండి వచ్చిన ప్రముఖులు శాలువలను, సన్మాన పత్రాలను శ్రీ అప్పారావుకు బహూకరించి సత్కరించారు. శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (ఎం. ఎల్. ఎ.), శ్రీ పళ్లా వెంకట్రావు (ఎం. ఎల్. ఎ.) అభినందనలు, తెలిపారు. శ్రీయుతులు శాస్త్రి పేరిశాస్త్రి రమణం రామచంద్రరావు, పి. ఎస్. రావు, ఉయ్యూరి సుబ్బారావు, ఎం. ఎస్. చలం, వక్కలంక లక్ష్మీపతిరావు, జి. వీరభద్రరావు మాట్లాడారు. శ్రీ ఉయ్యూరి సుబ్బారావు వందన సమర్పణ చేశారు.

ఏలూరు

రోటరీ క్లబ్ సమావేశంలో మాజీ జిల్లా గవర్నరు శ్రీ సి. హనుమంతరావు ప్రసంగిస్తూ — ప్రపంచంలో రోటరీ సంస్థ అభివృద్ధిని వివరించారు. అంతకుముందు రోటరీ క్లబ్ నిర్మించిన పాల కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. శ్రీ కె. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. సంస్కృత పాఠశాల విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇచ్చారు.

పశ్చిమ గోదావరి వాణిజ్య మండలి పోలీసు డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. ధావన్‌కు సన్మానం చేసింది. శ్రీ నేరెళ్ల రాజా అధ్యక్షత వహించారు.

ఆముదాలవలస

ఆముదాలవలసలో ప్రైవేటు ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లో నిర్మించిన బస్ ఫ్యాక్టరీకి జిల్లాకలెక్టరు శ్రీ టి. ముని వెంకటప్ప ప్రారంభోత్సవం చేశారు. స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా ఈ ఫ్యాక్టరీకి సగం పెట్టుబడిని ఋణంగా ఇచ్చింది.

శ్రీటి.జె.నాయుడు అధ్యక్షత వహించారు సమితి అధ్యక్షుడు శ్రీ బి. నరసింగరావు పరిశ్రమల శాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ కె. బంగారురాజు ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ రామారావు స్వాగతం చెప్పారు.

మాచర్ల

అఖిలభారత స్వర్ణకారులసంఘం ఆదేశానుసారంగా గురజాల తాలూకా - స్వర్ణకారుల సంఘం వారు సుమారు వెయ్యిమంది 25న మాచర్లలో బంద్, వూరేగింపు జరిపారు మాచర్ల డిప్యూటీ తహశీల్దారుకు వారు ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు. తరువాత శ్రీ మోలా బ్రహ్మయాచారి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ జిల్లేపల్లి నారాయణాచారి శ్రీ కూరెళ్లసత్యనారాయణాచారి, శ్రీ ఉప్పలపల్లి సదాశివరావు, శ్రీ ఎం. డి. హుసేన్ సాహెబ్, శ్రీ షేక్ నవులాలి మాట్లాడారు. శ్రీ తగెళ్లపల్లి కిష్టయాచారి వందన సమర్పణ చేశారు.

ఒంగోలు

స్థానిక సి. ఎస్. ఆర్. కళాశాల స్నాతకోత్సవాన్ని ఫిబ్రవరి 23 వ తేదీన, జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. నారాయణన్. చేశారు. ప్రిన్సిపాల్ శ్రీ వి. రామచంద్రరావు విద్యార్థులకు డిగ్రీలు పట్టా ప్రదానం జరిపారు. ప్రతిభకు సి. ఎస్. ఆర్. శర్మ మెమోరియల్ బంగారు పతకం ఒక బి. ఎస్. సి. పట్టం పొందిన శ్రీ బి. దత్తాత్రేయులకు, లెక్కలలో ప్రతిభకు సి. ఎస్. రావు మెమోరియల్ బంగారు పతకం శ్రీ ఎస్. కృష్ణమూర్తికి లభించాయి.

హైదరాబాద్, బొంబాయిల నుంచి ఇటీవల ప్రకాశం జిల్లా సందర్శించిన ఇద్దరు పారిశ్రామిక వేత్తలు ఒంగోలులో రు. 50 లక్షల పెట్టుబడితో నికోటిన్ ఫ్యాక్టరీ నెలకొల్పడానికి అవకాశం కలదన్నారు. రద్దుపోయిన పొగాకు నుంచి భారీగా నికోటిన్ ఉత్పత్తి చేయవచ్చునన్నారు.

శివరామపురం

ప్రకాశం జిల్లా, దర్శితాలూకా, శివరామపురం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం సంభవించి, సుమారు 25 ఇండ్లు; ధాన్యంతో ఉన్న గడ్డివాములు దగ్ధమైనాయి. ఆస్తి నష్టం రు. 50 వేల వరకు ఉండవచ్చునని అంచనా వేయబడింది.

తెనాలి

తెనాలి శ్రీ అరవింద సొసైటీ ఆధ్వర్యాన శ్రీమాత 96 వ జన్మదినోత్సవం ఇటీవల మహిళామండలి భవనంలో జరిగింది. శ్రీ ఉప్పల అప్పల త్యాగరాజు భక్తి గీతాలను గానం చేశారు. శ్రీ పి. ఆర్. కోటేశ్వరరావు అతిథులను పరిచయం చేశారు. సభకు డాక్టర్ ఎన్. జి. భానుమూర్తి అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ జి. సత్యనారాయణ, శ్రీ బి. ఎస్. శివానందరావు, డాక్టర్ సి. జాన్సీరాణి, శ్రీ దీవి రంగనాథాచార్యులు, శ్రీ కె. వి. రమణ, డాక్టర్ ఎల్. వి. గోపాలరావు మాట్లాడారు.

సూళ్ళూరుపేట

సూళ్ళూరుపేటలోని జిల్లా మునిసిఫ్ మేజిస్ట్రేట్ శ్రీ ఆర్. ధనుంజయరావు (46) మార్చి 3 వ తేదీన గుండెపోటు వల్ల గూడూరులో మృతి చెందారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. ఆయన టెన్నిస్ ఆటగాడు, నటుడు కూడా.

కావలి

నెల్లూరు జిల్లా భారతీయ జనసంఘం కార్యవర్గ సమావేశం ఇటీవల కావలిలోని నరేంద్ర భారతిలో ప్రాంత ప్రధాన కార్యదర్శి శ్రీ కొలివర్ల వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగింది. తిరుపతి దేవస్థాన నిధులు ప్రజలు వెంకటేశ్వరస్వామి యందుగల భక్తి విశ్వాసాలవల్ల దైవకార్యాలనిమిత్తం అర్పణ భావంతో యివ్వబడినవేగానీ, ప్రభుత్వం తమకు తోచిన విధంగా తోచిన వారికి పంపిణీ చేయడానికి యివ్వబడినవి కావని, ఈ కమిటీవారు భావిస్తున్నారని, అట్టి నిధులు హరిజన, గిరిజన వాడలలో ఉచిత విద్య, వైద్య, వృత్తి సౌకర్యాలకును, ధర్మ ప్రచారానికి, సాంస్కృతిక అభివృద్ధికి, యాత్రికులకు మరి కొన్ని సౌకర్యాలను కలిగించుటకు మాత్రమే వినియోగించాలని తీర్మానించారు. కావలి, ఉదయగిరి తాలూకాలలో విద్యుదీకరణ పథకాలను తక్షణమే అమలు పర్చవలసిందిగా ఈ సమావేశం తీర్మానించింది. బుచ్చిరెడ్డి పాలెంలోని లోకల్ ఫండ్ ఆస్పత్రిని ప్రభుత్వ ఆస్పత్రిగా ప్రభుత్వం తీసుకోవాలని, ఉన్న పడకలను ఎక్కువ చేయాలనీ, ప్రసూతి వార్డుకు లేడీ డాక్టర్‌ను నియమించాలని కూడా తీర్మానించారు.

పిఠాపురం

పిఠాపురం సమీపంలో ఉన్న గొల్లప్రోలు గ్రామంలో శ్రీ రెడ్డి నాగూరయ్య ఇంట్లో తొలిచూలు ఆవు ఈని రెండు గిత్తలను, 1 పెయ్యను మొత్తంమూడు దూడలను పెట్టింది. ఆవు, మూడు దూడలు ఆరోగ్యంగా ఉన్నాయి.

శ్రీకాకుళం

శ్రీకాకుళంలో నాటు సారా తయారు చేసే కీలక కేంద్రాలను ఎక్సైజ్‌శాఖ వారు కనుగొని, వాటిని విధ్వంసించారు. ఈ సందర్భంగ 11 మంది అరెస్టు చేయబడ్డారు.

రామచంద్రపురం

తూర్పుగోదావరి జిల్లా రామచంద్రపురంలోని వి.ఎస్.ఎం. కళాశాలవిద్యార్థి కార్యాచరణ కమిటీ ఆధ్వర్యాన తిలక్ టవున్ హాలులో మార్చి 10 వ తేదీ ఉదయం గం. 9-00 లకు విద్యార్థి సమావేశం జరుగుతుంది.

గ్రహబలం

7-3-74 గురువారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ శుద్ధ చతుర్దశి రాత్రి 5-02 పుబ్బ రాత్రి 8-52 కామదహనం — హోళీ, ఈరోజు ప్రయాణాది కార్యములు విడుచుట మంచిది.

మేషం: అనుకూలమయిన రోజు. బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సాహస కార్యాలు విజయవంతంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలు గౌరవ ప్రదంగానూ—ప్రోత్సాహకరంగానూ సాగుతాయి.

వృషభం: కుటుంబ సమస్యలున్నా ఆర్థిక విషయాలలో కొంత సంతృప్తి లభిస్తుంది. వృత్తి, ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ప్రయత్నాలు క్రమానంతరం అనుకూలిస్తాయి.

మిథునం: ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపండి. ఆధ్యాత్మిక విషయాసక్తి — శుభకార్యాలోచనలు వుంటాయి. బాధ్యత బరువుగల కార్యక్రమాలు పట్టుదలతో నిర్వహిస్తారు.

కర్కాటకం: వ్యయ ప్రయాసలుగల కార్యక్రమాలు — వ్యవహారాలు వుంటాయి. ఆర్థికసంబంధమయిన లావాదేవీలుంటాయి. ముఖ్యమయిన సమస్యలు వాయిదా వేయండి.

సింహం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. శుభ వార్తలు వింటారు. ప్రయత్నాలు ఫలిస్తాయి.

కన్య: వృత్తి వ్యాపార రంగాల్లో పోటీవున్నా పోటీ వుండదు. చేసిన ప్రయత్నాలు నిదానంగానైనా దైవబలంవల్ల నెరవేరుతాయి. సంఘ కార్యాలలో శ్రద్ధ చూపుతారు.

తుల: అనుకూలమయిన రోజు. శుభ—పుణ్య కార్యాలోచనలు సాగిస్తారు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. చేసిన ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి.

వృశ్చికం: ఆరోగ్యం విషయంలో శ్రద్ధ అవసరం. శ్రమాధిక్యతగల వృత్తి ఉద్యోగాలు నిర్వహించినా ఆదాయం వుంటుంది. ప్రయత్నాలు క్రమంగా కొన్ని ఫలిస్తాయి.

ధనుస్సు: పట్టుదలతో కార్యసాధనకు పూనుకుంటారు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది.

మకరం: వ్యయ ప్రయాసలున్నా కార్యక్రమాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారాలలో శ్రమకు గురయినా తగిన ఫలితం ఉంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

కుంభం: మీ ఆలోచనలు క్రమానంతరం ఫలిస్తాయి. దైవబలంవల్ల తలచిన పనులు నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో ప్రయాసవున్నా ప్రోత్సాహం సంభవం.

మీనం: బంధు మిత్రుల సమస్యలుంటాయి. సుఖ—శాంతులకై తాపత్రయ పడతారు. వృత్తిలో శ్రమకు గురయినా గౌరవం వుంటుంది.

ఆంధ్ర సేన రాష్ట్ర కార్యవర్గ సమావేశం

భీమవరం, మార్చి 5: ఆంధ్రసేన రాష్ట్ర కార్యవర్గ సమావేశం పశ్చిమగోదావరిజిల్లా భీమవరం సమీపాన గల పెదపుల్లేరు గ్రామంలో మార్చి 12 వ తేదీని జరుగుతుందని ఆ జిల్లా విభాగం అధ్యక్షులు శ్రీ కలిదిండి రామకృష్ణంరాజు, రాష్ట్ర కార్య వర్గసభ్యులు శ్రీ కలిదిండి చిన అప్పలరాజు వేడొక ప్రకటనలో తెలియజేశారు. కేంద్ర కార్యవర్గ సభ్యులందరిని హాజరు కావలసినదిగా వారుకోరారు. ప్రత్యేక ఆంధ్ర ఉద్యమంపై సమీక్ష, ధరలపెరుగుదల' సంస్థ పటిష్టత, ఉప ఎన్నికలంకి పోటీ మొదలగు విషయాలపై చర్చిస్తారు. ఆంధ్రసేన ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. ఎల్. నరసింహారావు ప్రభృతులు పాల్గొంటారు.

శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరీ ఆర్ట్స్, సైన్స్ అండ్ కామర్సు కాలేజి కమిటి

మార్కాపురం (ప్రకాశం జిల్లా)

కళాశాల నూతన భవనమునకు శంకుస్థాపనోత్సవము తే 10—3—74 ఆదివారము ఉ. 9—15 ని. లకు జరుగును. కావున తామెల్లరు విచ్చేసి, కార్యక్రమమును జయప్రదమొనర్చ ప్రార్థన.

ప్రారంభకులు:

గౌరవనీయులైన విద్యాశాఖా మంత్రి

శ్రీ మండలి వెంకటకృష్ణారావుగారు

అధ్యక్షులు:

శ్రీ కందుల ఓబులరెడ్డిగారు

ఎం. ఎల్. ఏ (మాజీమంత్రి).

యక్కలి బాలరత్నం, ప్రెసిడెంటు.

ఇమ్మడిశెట్టి సోమశేఖరశెట్టి, అడ్వకేటు, సెక్రటరీ అండ్ కరస్పాండెంటు.

వినికిడి సమస్యా



మీ చెవుడుకు తగిన తాజా ఆర్పి—ఓటికన్ ట్రాన్సిస్టర్ జాడ్ వినికిడి సాధనం ఉచిత ప్రదర్శనకు, ఉచిత సలహాకు మా వినికిడి సాధనాల పంపిణీదారుమ సంప్రదించండి.

వేర్వేరు రకాల వినికిడి సాధనాలు కలవు. మీకు కావలసినవాటికి ఆయన ద్వారా ఆర్డరు బుక్‌చెయ్యవచ్చు.

సంప్రదింపు వేళలు: ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 1 గం. మధ్యాహ్నం 2 గం. నుంచి సాయంత్రం 6 గం.

చివరి రోజు ప్రతిచోటా మధ్యాహ్నం 1 గంటవరకు మాత్రమే.

గుంటూరు	ఉడిపి శ్రీకృష్ణ భవన్, రైల్ రోడ్	మార్చి 8, 9, 10
విజయవాడ	వెల్ కం హోటల్, గాంధీనగర్	మార్చి 11, 12
మచిలీపట్నం	ఇంద్రభవన్, బస్‌స్టాండ్ ఎదుట.	మార్చి 13 (సా. 6 గం. వరకు)
భీమవరం	శంకర్ కేఫ్, తాలూకా ఆఫీసు ఎదుట.	మార్చి 14, 15
రాజమండ్రి	శాంతినివాస్, మెయిన్ రోడ్.	మార్చి 16, 17
కాకినాడ	ద్వారకా లంచ్‌హోమ్, రాజారామ్ మోహనరాయ్ రోడ్.	మార్చి 18, 19
విశాఖపట్నం	లాడ్జి బృందావన్, డాబాగార్డెన్	

HEARING AID CENTRE

Post Box No. 9122, BOMBAY-400025.

Brranch : 13/5, Sivagnanam Road, Pondy Bazaar. T. Nagar, MADRAS-600017.

CHARI

ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మన్: సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు - బెంగుళూరు

Notification No. CITB|TA|ACS|47|73-74.
Dated. 16-2-1974.

దిగువ వివరించబడిన డోమ్మ్లూరు ఫస్టు స్టేజీలోని షాపు స్థలాలు (షాప్ సైట్స్) 7—3—1974 తేదీ ఉదయం 9—00 గంటల నుండి డోమ్మ్లూరు ఫస్టు స్టేజీలోని 37 నెంబర్ సైట్ వద్ద బహిరంగ వేలం ద్వారా అమ్మబడునని యిందుమూలంగా అందరికి తెలియజేయడ మైనది.

వేలం అమ్మకం 1972 సం.రపు సిటీ ఆఫ్ బెంగుళూరు ఇంప్రూవ్‌మెంట్ (డిస్పోజల్ ఆఫ్ కార్నర్ సైట్ అండ్ కమ్మర్షియల్ సైట్స్) రూల్సుకు అనుగుణంగాను, వాటికిలోబడి జరుగును. పాట మొత్తంలో 25 శాతం ఆ క్షణంలోనే హెచ్చు పాటదారుడు రొఖ్ఖం క్రింద చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు.

ఏ పాటనైనా ఏ కారణాలు తెలుపకనే అంగీకరించుటకు లేదా తిరస్కరించుటకు సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డుకు అధికారం కలదు. బోర్డు ఖాయం చెయ్యడానికి లోబడే వేలం అమ్మకం నిర్వహించబడును. షాప్ సైట్ (స్థలాల) వేలం అమ్మకం షరతులు ఇంజనీర్ ఆఫీసర్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు వారి ఆఫీసు నుంచి ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా, ఆఫీసు వేళలలో ఉదయం 11—00 గంటల నుంచి సాయంత్రం 5—00 గంటల లోపుగా పొందవచ్చును.

స్థలాలు "ఉన్నది వున్నస్థితిపద్ధతిని" వేలం వేయబడును. వేలంలో పాల్గొనగోరే వారి వేలం అమ్మకం ప్రైముకు బాగా ముందుగా స్థలాలను చూసి, పైన సూచించబడిన వేలం చోటుకు ప్రైముకు హాజరు కావలసినదిగా కోరబడుతున్నారు.

వ.నెం.	సైట్ నెం.	సుమారుగా కొలత అడుగులలో		ఏరియా చ.గ.లలో	సుమారుగా కొలత మీటర్లలో	సైట్‌ఏరియా చ.మీటర్లలో
1.	37	31×20		68.89	9.45×6.10	57.64
2.	38	31×20		68.89	9.45×6.10	57.64
3.	39	31×20		68.89	9.45×6.10	57.64
4.	40	31×20		68.89	9.45×6.10	57.64
5.	41	31×20		68.89	9.45×6.10	57.64
6.	42	31×20		68.89	9.45×6.10	57.64
7.	43	31×20		68.89	9.45×6.10	57.64
8.	44	31×20		68.89	9.45×6.10	57.64
9.	45	31×20		68.89	9.45×6.10	57.64
10.	46	$31 \times \frac{24+26.5}{2}$		86.97	9.45×7.70	72.76

[సం] బి. టి. సోమన్న,
ఛైర్మన్.
సిటీ ఇంప్రూవ్‌మెంటు ట్రస్టుబోర్డు
బెంగుళూరు.

ప్రైవేటు రేడియో కేంద్రాల ఏర్పాటుపై ఢిల్లీ కోర్టులో రిట్

పౌరులకు కేంద్రం లైసెన్సు తిరస్కరించడం ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా వున్నదని వాదన

న్యూఢిల్లీ, మార్చి 5: స్వతంత్రంగా రేడియో కేంద్రాన్ని నిర్వహించడానికి పౌరునికి గల హక్కును గురించి నిర్ధారించే నిమిత్తం శ్రీ పి.ఎల్.లఖన్‌పాల్ పెట్టుకొన్న ఒక రిట్ దరఖాస్తును ఢిల్లీ హైకోర్టు నేడు విచారణకు స్వీకరించింది.

రేడియో ద్వారా స్వంతంగా ప్రసారాలు చేయడం భావప్రకటన స్వాతంత్ర్యానికి సంబంధించి తనకుగల ప్రాథమిక హక్కులో ఒక భాగమని, ఈ హక్కుకు రాజ్యాంగం హామీ యిచ్చి వున్నదని పిటిషనర్ వాదించారు.

వాక్స్వాతంత్ర్యం, రేడియో ప్రసారాలు టెలివిజన్, న్యూస్‌రీల్స్ చిత్రాలకు కూడా వర్తిస్తుందని అమెరికా సుప్రీంకోర్టు యిచ్చిన తీర్పును పిటిషనర్ తరపు న్యాయవాది శ్రీ పి.ఎన్.లేఖి పేర్కొన్నారు.

అయితే ఈ వాదనను కేంద్ర ప్రభుత్వ సొలిసిటర్ జనరల్ శ్రీ లాల్‌నారాయిన్ సిన్హా త్రోసిపుచ్చారు.

ఈ దరఖాస్తును న్యాయమూర్తులు శ్రీ ఎస్.ఎన్.శంకర్, శ్రీ హెచ్.ఎల్.ఆనంద్ విచారణకు స్వీకరించారు.

స్వంతంగా ఒక రేడియో కేంద్రాన్ని నిర్వహించు కునేటందుకు ఈ రిట్ ద్వారా లైసెన్సు పొందాలని పిటిషనర్ కోరుతున్నారు. కేంద్రం పిటిషనర్‌కు లైసెన్సు యివ్వలేదు.

రేడియో ప్రసార కేంద్రాల ఏర్పాటు, నిర్వహణ, వాటిచే పనిచేయించడం కేంద్ర ప్రభుత్వానికి గల ప్రత్యేక సౌకర్యం అని, పిటిషనర్‌కు లైసెన్సును తిరస్కరించడంలో పిటిషనర్ భావస్వాతంత్ర్యాన్ని తిరస్కరించినట్లు కాదని కేంద్రం పేర్కొన్నది. రేడియో కేంద్రాన్ని ఏర్పాటు చేసే హక్కు పిటిషనర్‌కు లేదని సొలిసిటర్ జనరల్ అన్నారు.

రేడియో కేంద్రాన్ని ఏర్పాటు చేసుకొనే నిమిత్తం లైసెన్సుకై పిటిషనర్ పెట్టుకున్న దరఖాస్తును త్రోసిపుచ్చడంలో కేంద్రం చట్టవిరుద్ధంగానూ, రాజ్యాంగానికివ్యతిరేకంగానూ ప్రవర్తించిందనిపిటిషనర్‌న్యాయవాదివాదించారు.

జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంపై అలీన దేశాల సమాలోచనలు

న్యూయార్క్, మార్చి 5: ఏప్రిల్ 9 వ తేదీనుంచి ప్రారంభంకానున్న ఐక్యరాజ్యసమితి జనరల్‌అసెంబ్లీ సమావేశంలోచర్చనీయాంశాలపై పరస్పరం అభిప్రాయాలు తెలుసుకోడానికై, సమితిలోని అలీనరాజ్యాలు 1 న సమావేశమయ్యాయి.

అంతర్జాతీయ ఆర్థిక సహకారంపైన వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యల పరిష్కారానికి గైకొనవలసిన చర్యలను గురించి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో చర్చించాలని అల్జీరియా తన ప్రతిపాదనలో పేర్కొన్నది. అయితే, జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం చర్చించే అంశాలలో ఆయిల్ సమస్యను తప్పకచేర్చాలని ఇండియా, శ్రీలంకతో సహా అనేక దేశాలు వాదిస్తున్నాయి.

'గార్షియా దీవిలో అమెరికా ప్రయోజనాలే ముఖ్యం'

రాయబారి శ్రీ మొయినహాన్ స్పష్టీకరణ

మద్రాసు, మార్చి 5: హిందూమహాసముద్రంలో వున్న డిగోగార్షియా దీవిలో నౌకాస్థావరం ఏర్పాటుకై అమెరికా గైకొన్న నిర్ణయంపై ఇండియా అంతగా ఆందోళన చెందవలసిన అవసరం లేదనీ, వాస్తవానికి అమెరికా ప్రయోజనాల దృష్ట్యా ఈ దీవులు ఇండియా కంటె అమెరికాకే ప్రధానమైనవని అమెరికా రాయబారి శ్రీ డేనియల్ పి మొయినిహాన్ నిన్న యిక్కడ స్పష్టం చేశారు.

మద్రాసు ప్రెస్‌క్లబ్ వద్ద విలేఖరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, హిందూమహాసముద్రంలో ఒక స్థావరం ఏర్పాటుకు అమెరికా సంకల్పించడం పట్ల ఇండియా ప్రదర్శిస్తున్న వైఖరి సమంజసంగానే వున్నదని శ్రీ మొయినిహాన్ అన్నారు. భారత ప్రభుత్వ వైఖరి సహజంగాను, సమంజసంగాను వున్నదనీ, ఇండియా తన అభిప్రాయాలను "వ్యాపార దోరణి"లో వ్యక్తంచేసిందనీ కూడా ఆయన అన్నారు.

అయితే గార్షియా దీవి ఇండియాకు 1600 కిలోమీటర్ల దూరంలకి వున్నదనీ, అంగుచేత అక్కడ ఏదైనా స్థావరాలు ఏర్పాటైతే వాటివల్ల ఇండియా అంతగా ఆందోళన చెందవలసిన అగత్యం లేదని అమెరికా రాయబారి స్పష్టం చేశారు.

"అది హిందూమహాసముద్రమే అని ఎందుకు అనుకోవాలి?... దానిని 'పాశ్చాత్యసముద్రం' అని కూడా వ్యవహరించవచ్చు?" అని కూడా ఆయన అన్నారు.

ప్రస్తుతం అమెరికా, ఇండియాల మధ్య సంబంధాలు బాగానేవున్నాయనీ, రెండు దేశాలు ప్రస్తుత ప్రాతిపదిక పైన ఇచ్చె వది, పదిహేను సంవత్సరాల పాటు రెండు దేశాల మధ్య సత్సంబంధాలు మరింత పటిష్టం కాగల అవకాశాలు వున్నాయని ఆయన చెప్పారు.

ఈనెలలోనే ఇండియాకు కిసింగర్ రాక

అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ కిసింగర్ ఈ నెలలోనే ఇండియా రానున్నారని చెబుతూ, ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీతో జరిపే సంభాషణలు సఫలం కాగలవనే ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

అమెరికాలో భారతీయులు చాలా ఎక్కువ సంఖ్యలో వున్నారనీ, యిది ఈ శతాబ్దం పూర్తయేనాటికి 10 లక్షలు దాటవచ్చుననీ, అమెరికాలో వుంటున్న భారతీయుల సగటు తలసరి ఆదాయం ఏడాదికి లక్ష రూపాయలు వుంటుందని కూడా ఆయన చెప్పారు.

పేరుభొట్లపాలెం కాల్వ వ్యవహారంపై కమిషన్ విచారణ

హైదరాబాద్, మార్చి 5: నాగార్జునసాగర్ కుడికాలువ పేరుభొట్లపాలెం డీప్ కట్ కంట్రాక్టు కుంభకోణంపై దర్యాప్తు జరపడానికి జస్టిస్ అల్లాడి కుప్పుస్వామితో ప్రభుత్వం నియమించిన ఏకసభ్య కమిషన్ ప్రాథమిక విచారణను హైకోర్టు ఆవరణలో నిన్న ప్రారంభించింది.

దర్యాప్తు జరపడానికి అనుసరించవలసిన విధానం గురించి యీ కమిషన్ ఒక నిర్ణయానికి వచ్చింది. ఆ ప్రకారం యీ కుంభకోణాన్ని అసెంబ్లీ దృష్టికి, తద్వారా ప్రజల దృష్టికి తెచ్చిన పబ్లిక్‌వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ బి. పి. గంగోపాధ్యాయను మార్చి 12 న విచారించడానికి కమిషన్ నిశ్చయించింది.

డీప్‌కట్ కంట్రాక్టు పొందిన సుప్రీమ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీ తరపు న్యాయవాది శ్రీ బాలముకుందరెడ్డి యీ విచారణకుహాజరై "యీ కమిషన్ ఆ కాలువ ప్రాంతాన్ని సందర్శించాలని" కోరారు.

అంతకుముందే యీ కమిషన్‌కు నాగార్జునసాగర్ ప్రాజెక్టుప్రాంతంలో పునరావాసం ప్రజల అభివృద్ధి కమిటీ పక్షాన శ్రీ వి. లక్ష్మీనారాయణ, పై కంపెనీ తరపున శ్రీ రెడ్డి రెండు 'అఫిడవిట్లు' అందజేశారు.

'అదనపు వనరుల సేకరణ: రాష్ట్రాలకు చవన్ హెచ్చరిక'

న్యూఢిల్లీ, మార్చి 5 రాష్ట్రాలకు, ప్రణాళికా సంఘానికిమధ్య కుదిర్చిన అవగాహన ప్రకారం రాష్ట్రాలు అదనపు వనరులను సమీకరించని పక్షంలో ఆయా రాష్ట్రాల ప్రణాళికా కార్యక్రమాలకే దెబ్బ తగులగలదని కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై.బి. చవన్ నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు.

రాష్ట్రాలు సమర్పిస్తున్న లోటుబడ్జెట్ల గురించి శ్రీయుతులు ఎ.జి. కులకర్ణి, కృష్ణకాంత్‌లు ఆర్థిక మంత్రి దృష్టికి తీసుకువచ్చి, ఈ లోటు భారమంతా చివరకు కేంద్రంపై పడగలదా అని ప్రశ్నించారు.

రాష్ట్రాల పట్ల తాను "ప్రధానోపాధ్యాయుని" వలె వ్యవహరించబోనని, అవి ఆత్మపరంగా క్రమశిక్షణతో వ్యవహరించాలని మనం అభిలషిస్తున్నామని ఈ విషయాన్ని పరిశీలించవలసిందిగా తాను రాష్ట్రాలను కోరుతున్నానని శ్రీ చవన్ అన్నారు.

రాష్ట్రాలు వాటికి గల వనరుల పరిధులలోనే నడుచుకోవాలి. అదనపు వనరుల సమీకరణకు సంబంధించి రాష్ట్రాలు తాను యిచ్చిన మాటకు కట్టుబడి వుండగలవని తాను ఆశిస్తున్నట్లు శ్రీ చవన్ తెలిపారు.

జాతీయమైన బ్యాంకుల్లో సామర్థ్యం తగ్గుదల

దేశవ్యాప్తంగా జాతీయమైన బ్యాంకులలో సామర్థ్యం తగ్గిపోయిందని శ్రీ చవన్ అంగీకరించారు.

ఈ బ్యాంకులలో ఖాతాదార్లకు అందచేసే సేవలో నాణ్యత, సామర్థ్యం గత కొంది సంవత్సరాలలో యిబ్బందికరంగా తగ్గిపోయిందని శ్రీ కులకర్ణి ప్రశ్నకు సమాధానంగా శ్రీ చవన్ తెలియచేశారు.

సామర్థ్యాన్ని పెంపొందించే ఉద్దేశంతో మేనేజిమెంటు, ఉద్యోగుల మధ్య సంబంధాలను మెరుగుపరచడానికి కృషి జరుగుతున్నది. జాతీయమైన బ్యాంకుల మేనేజిమెంట్లు, ట్రేడ్ యూనియన్లతో చర్చలు ప్రారంభించాయి.

ఇంతవరకు ఉపేక్షించిన రంగాలకు యిచ్చిన అడ్వాన్సుల మొత్తం 1969లో రు. 353 కోట్లు వుండగా 1973లో రు. 830 కోట్లకు పెరిగిందని శ్రీ చవన్ తెలిపారు.

మరింతగా క్రూడాయిల్ దిగుమతికి సౌదీ అరేబియాతో చర్చలు

లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 5 భారత్‌కు 1974—75లో క్రూడ్ ఆయిల్‌ను మరింత ఎక్కువగా సరఫరా చేసే విషయమై సౌదీ అరేబియాతో చర్చలు జరపాలని సంకల్పించినట్లు నేడు లోక్‌సభలో వెల్లడయింది.

ద్వైపాక్షికమైన ఏర్పాట్ల ద్వారా ఇరాన్ నుంచి క్రూడ్‌ను దిగుమతి చేసుకోవాలని తలపెట్టినట్లుగా కూడా సభలో వెల్లడైంది. అయితే ప్రజాశ్రేయస్సు దృష్ట్యా దీనికి సంబంధించిన వివరాలనుబహిర్గతంచేయలేదు.

ప్రపంచంలో ప్రస్తుతం క్రూడ్‌ఆయిల్ సరఫరాకు సంబంధించి ఏర్పడివున్న పరిస్థితి దృష్ట్యా చమురు ఉత్పత్తి చేసే దేశాలలో కాని, ఇండియాలో కాని ఆయా దేశాల సహకారంతో చమురుశుద్ధి కర్మాగారాలను నెలకొల్పడానికి గల అవకాశాల గురించి పరిశీలన జరుపుతున్నట్లుగా కూడా లోక్‌సభకు తెలియచేశారు.

తిరిగి కరువుభత్యం హెచ్చింపునకు

ఎన్. జి. ఓల విజప్తి

హైదరాబాద్, మార్చి 5: కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా రాష్ట్ర ఉద్యోగుల కరువుభత్యాన్ని తిరిగి పెంపు చేయాలని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఓ. ల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ యం. వి. ఎస్. శాస్త్రి నేడిక్కడ విజప్తి చేశారు.

జీవన వ్యయ సూచిక 1960 లో 100 పాయింట్లు ఉండగా 1974 జనవరికి 232 కు పెరిగినదని, యిందువల్ల 1974 జనవరినుండి అమలు జరిగేవిధంగా డి. ఎ. ను పెంపుచేయాలని ఆయన స్పష్టం చేశారు.

ఇది యిలా వుండగా ఎన్. జి. ఓ. ల నాయకుడు శ్రీ రామకృష్ణారావును తిరిగి ఉద్యోగంలో నియమించారులని, కొత్తగ కరువుభత్యం విధానాన్ని రూపొందించాలని కోర్తూ అసెంబ్లీ వద్దకు ప్రదర్శన జరిపే విషయమై సమగ్ర చర్చ చేసే నిమిత్తం ఎన్. జి. ఓ. ల సంఘం కార్యవర్గం మార్చి 9, 10తేదీలలో గుంటూరులో సమావేశమై ఒక నిర్ణయం గైకొంటుందని, శ్రీ శాస్త్రి తెలియ జేశారు.

కాశ్మీర్ కౌన్సిల్‌కు పోటీ లేకుండా కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

జమ్ము, మార్చి 5: జమ్ము - కాశ్మీర్ అసెంబ్లీ నియోజకవర్గంనుంచి లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు మొత్తం 8 మంది కాంగ్రెస్ అభ్యర్థులు పోటీ లేకుండా ఎన్నిక అయినట్లు ప్రకటించారు.

నక్సలైట్ కేసుల పరిష్కారంలో జాప్యం

హైకోర్ట్ డివిజన్ బెంచి విమర్శ

హైదరాబాద్, మార్చి 5 సెషన్సు కోర్టులలో విచారణజరుగుతున్న కాలంలో నిందితులను నిర్బంధంలో ఉంచడం సక్రమమేనని హైకోర్టు డివిజన్ బెంచి నేడు స్పష్టం చేసింది. శ్రీకాకుళం, విశాఖపట్నం, జిల్లాలలో నక్సలైట్ కేసులలో 36 మంది నిందితులు దాఖలు చేసిన హెబియస్ కార్పస్ రిట్ పిటిషన్‌లను డివిజన్‌బెంచి త్రోసిపుచ్చుతూ క్రిమినల్ ప్రొసీజర్‌కోడ్‌లోని 344 వ సెక్షన్ సెషన్సు కోర్టులలో విచారణకు వర్తించదని తీర్పు చెప్పింది.

అయితే, ఈ నక్సలైట్ కేసుల విచారణలో జరుగుతున్న జాప్యంపట్ల డివిజన్‌బెంచి న్యాయమూర్తులు ఆందోళన వెల్లడిస్తూ ఈ కేసులను సాధ్యమైనంత శీఘ్రంగా పరిష్కరించడానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలని సూచించారు.

బనగానపల్లి బ్యాంకు దోపిడీ

(1 వ పేజీ తరువాయి)

డ్రైవరును అరెస్టు చేశారు.

స్వామిపురానికిచెందిన మిగిలిన నేరస్థులకై కర్నూలు, గుంటూరు జిల్లా పోలీసులు అహోరాత్రులు భేదం లేకుండా గాలిస్తున్నారు.

ఈ కారు డ్రైవరు, ఆపుల నరసింహారావు కుమారుడు అయిన అమ్మయ్య యీ దొంగతనం గురించి పోలీసులముందు కొన్ని వివరాలు ప్రకటించారు.

తాను, స్వామిపురానికి చెందిన మరి ఆరుగురితో కలిపి మొత్తం ఎనిమిదిమందితో అనుకున్న పథకం ప్రకారం మంగళగిరి నుండి యీ దొంగతనం చేయడానికి ఒక కారులో వెళ్ళామని అతడు ఒప్పుకున్నాడు.

ఇది యిలా ఉండగా స్వామిపురానికి చెందిన ఎరుకలకులంపేరు ప్రాజెక్టు క్రింద 200 ఎకరాల భూమిని గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ చంద్రయ్య కేటాయించి, వారిలో మానసిక పరివర్తన తేవడానికి కృషి చేసిన సంగతి పాఠకులకు తెలుసును. అంతేకాక యిక్కడ గిరిజన సహకార స్టోర్సును తెరిచి కంట్రోలు ధరలకు నిత్యావసర వస్తువులను అందజేయడం జరుగుతున్నది.

అయితే స్వామిపురానికి వాస్తవ్యులకు అన్ని విధాలుగాను సౌకర్యాలు కలిగిస్తున్నప్పటికి ఏరిలో చేర ప్రవృత్తి మాత్రం సమసిపోక వారు బనగానపల్లి బ్యాంకి దోపిడీ, స్వామిపురంలో గూడ్సు దోపిడి, తూర్పు గోదావరి జిల్లాలో మరొక నేరం వంటివి ఎన్నో నేరాలకు పాల్పడుతూనే వున్నారు.

స్వర్ణ ఫైనాన్స్ కార్పొరేషన్

(రిజిష్టర్డు) ప్రొద్దుటూరు

22 వ "డ్రా" ఫలితములు

ఒక్కొక్క బహుమతి రు. 300—లు

నెం. 139, 646, 893, 692, 193

ప్రొద్దుటూరు, 20.2.74.

బి. రామచంద్రయ్య, మేనేజింగ్ పార్ట్‌నర్.

దోమలు జీవితాన్ని దుర్భరం చేస్తాయి

మీకు కావాలి ఓడోమాస్

మచ్చర్ కా దుష్మన్



లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది పసిపాపలకు కూడా నిరపాయకరమైనది

బల్సారా

CHAITRA-BLS-5-Tel



అతుల్యనీయమైన మన్నికైన నిర్భరయోగ్యమైన రంగు

దీర్ఘకాలం మెరుస్తూ ఉండేది

సిమోపా పెయింట్ వర్క్సు

17-బి సీతలత లేన్, కలకత్తా-11

ఫోన్: 35-7542

కార్ఖానా: బారూ రోడ్, పి. ఒ. కదంబగాచి బారాసాత్, 24 పరగణా, ఫోన్ :61.433

Progressive/SPW-3/72

ఒకే వ్యక్తిచే కాదు, అనేకులచే ప్రశంసించబడుచున్నది

మిలెక్స్ పి.వి.సి. వైర్స్ మరియు కేబుల్స్

ఎందుకనగా

మిలెక్స్ వైరులు తయారు చేయుటలో శ్రేష్టమైన నాణ్యత గల కాపర్ అల్యూమినియం యొక్క కరెక్ట్ గేజ్, పర్‌ఫెక్ట్ ఇన్సులేషన్, శ్రేష్టమైన పి.వి.సి గాని ఉపయోగించబడలేదు ఒక తీగలో అనేక తీగలు చుట్టబడి (ట్విస్టింగ్) లేక బంచింగ్‌లలో లభించుచున్నవి. ఆధునిక వైర్ మరియు కేబుల్‌ను తగిన శక్తిగలిగి పంపుటకు వీలుంచును. మేము వీటిని తయారు చేయుటలో అత్యంత శ్రద్ధ చూపితిమి. అందువలన ప్రజలు మిలెక్స్ నే ఉపయోగించు చున్నారు. కారణం మీరు పెట్టిన ఖర్చుకు తగిన ఫలితం ఇస్తుంది.

మిలెక్స్ కేబుల్ ఇండస్ట్రీస్

రఖియాల్ స్టేషన్, డి. అహమ్మదాబాద్ ఫోన్: 60 రఖియాల్ (R.S.)

గ్రామ్: మిలెక్స్

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజినీరింగ్ డివిజన్

TENDER NOTICE No. CED|CNE|141 OF 73-74,
Dt. 27-2-74

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌వద్ద క్రింది పనులు చేయుటకు యిటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవం కల కాంట్రాక్టరుల నుంచి భారత రాష్ట్రపతి తరపున సీలువేయుబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వ. నెం	పనివివరము.	సుమారుగా ఖరీదు రు.	ఎర్నెస్టుమనీ ధరావతు రు.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు. రు.
1.	కీపకంవద్ద టెంపరరీ హౌసింగ్ కాలనీపేజి 3కు ఇంటర్నల్ సర్వీస్ రోడ్లు (డబ్ల్యుబిఎం) మరియు గ్రావెల్ కాలిబాటలు వేయుట.	85000—	2125—	5+అమ్మకం పన్ను

షరతులు, టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసు నుంచి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నుంచి 6—3—74 నుండి 23—3—74 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఉదయం 10—00 గంటల నుండి సాయంత్రం 4—00 గంటల వరకు పైన సూచించబడిన ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు పెట్టదలచినవారు తమకు యిటువంటి భారీపనుల నిర్వహణకు సాంకేతికంగాను, ఆర్థిక పరంగానేమి తగు సామర్థ్యతకలదని నిరూపించే దాఖలాను టెండర్ల కోసం పెట్టుకొనే దరఖాస్తుతో పాటు పంపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్ సి.ఇ.డి. డి.ఒ.ఎస్. 6 వ అంతస్తు, [illegible] 35, హాడోస్‌రోడ్, మద్రాసు— 600006 వారికి 25—3—74 తేదీ [illegible] 2—30 గంటలవరకు స్వీకరించబడి, అదేరోజున మధ్యాహ్నం 3—00 గంటల [illegible] ఆ ఆఫీసులో టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ఎర్నెస్టుమనీ టెండరు డాక్యుమెంట్లలో సూచించబడిన విధంగా టెండర్లతోపాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరింపబడగలవు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్

JAISONS-2248-TE

డిస్ట్రిబ్యూటర్:

మెస్సర్సు సెవన్ స్టార్ లిక్కర్సు, మెయినురోడ్, విజయవాడ-1.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్

ముషీరాబాద్ : : హైదరాబాద్

టెండరు నోటీసు

1—4—1974 నుంచి 31—3—1976 వరకు దిగువ వివరించిన ప్రకారం ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్‌కు చెందిన క్రిందిచోట్ల పండ్ల విక్రయశాలలు, కిళ్ళీ సోడా స్టాల్సు, బుక్‌స్టాల్స్, సైకిల్‌స్టాండ్సు వగైరా నడుపుటకు నిర్ణీతఫారంలో అనుభవజ్ఞులైన, పేరు పొందిన కంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

డివిజను పేరు.	స్టాల్ తరహా.	చోటు.	ఎర్నెస్ట్ మనీ ధరావత్తు రు.
సిటీ డివిజన్			
	బుక్ స్టాల్	రెసిడెన్సీ టెర్మినస్.	100 —
	పాన్ షాపు (కిళ్ళీదుకాణం)	రెసిడెన్సీ టెర్మినస్.	125 —
హైదరాబాద్ డివిజన్.			
	టీస్టాల్	సిటీ బస్ స్టేషన్ (ప్రయాణీకులు దిగే బస్ స్టాండ్.	150 —
	సైకిల్ స్టాండ్.	సిటీ బస్ స్టేషన్. (ప్రయాణీకులు దిగే బస్ స్టాండ్	100 —
	ఫ్రూట్ స్టాల్.	మహబూబ్ నగర్.	150 —
	ఫని గుడ్సు వెండర్.	మహబూబ్‌నగర్.	100 —
	బుక్‌స్టాల్	సిటీబస్ స్టేషన్.	100 —
		మహబూబ్‌నగర్.	100 —
	పాన్ షాపు	మహబూబ్‌నగర్.	125 —
	మిరపకాయ బజ్జీ వెండర్	మహబూబ్‌నగర్.	100 —
	ట్రాలీలో సోడా వాటర్ అమ్మకం దారు.	వనపర్తి	100 —
కరీంనగర్ డివిజన్			
	ఫ్రూట్‌స్టాల్	జగిత్యాల్	150 —
		నిజాంసాగర్.	150 —
		కరీంనగర్	150 —
		సిద్దిపేట	150 —
		మెదక్ (పాత బసు స్టాండు)	150 —
		మెదక్ (కొత్త బస్‌స్టాండు)	150 —
	పాన్ షాపు	కరీంనగర్.	125 —
		సిద్దిపేట.	125 —
		మంథాని	125
		జోగిపేట.	125 —
	ఫ్యాన్సీ స్టాల్	సిద్దిపేట.	100 —
	పూల అంగడి.	సిద్దిపేట.	150 —
	సోడాస్టాల్	కరీంనగర్	150 —
	సోడాహాకింగ్	కరీంనగర్	100 —
	బుక్‌స్టాల్	కరీంనగర్	100 —
		సిద్దిపేట.	100 —
		మెదక్ (కొత్త బస్‌స్టాండ్)	100 —
	హాకింగ్ న్యూస్ పేపర్ ఏజన్సీ.	జగిత్యాల్ (కొత్త బస్‌స్టాండ్)	100 —
	స్టీల్ రూమ్.	కరీంనగర్	100 —
వరంగల్ డివిజన్			
	బుక్‌స్టాల్	నరసంపేట	100
		దేవరకొండ	100
		హనుమకొండ (సబ్‌బస్‌స్టాండ్)	10
		హనుమకొండ (జిల్లా బస్‌స్టాండ్)	100
		భద్రాచలం	100 —
		ఖమ్మం	100 —
		నల్గొండ	100 —
	ఫ్రూట్‌స్టాల్	హనుమకొండ (సబ్‌బస్‌స్టాండ్)	150 —
		నరసంపేట	150 —
		దేవరకొండ	150 —
		హనుమకొండ (జిల్లా బస్‌స్టాండ్)	150 —
		ములుగు	150 —
		భద్రాచలం	150 —
		నార్కెట్‌పల్లి	150 —
		ఖమ్మం	150 —
		నల్గొండ	150 —
	పాన్‌షాపు	దేవరకొండ	125 —
		నరసంపేట	125 —
		హనుమకొండ (సబ్‌బస్‌స్టాండ్)	125 —
		హనుమకొండ (జిల్లా బస్‌స్టాండ్)	125 —
		ములుగు	125 —
		భద్రాచలం	125 —
		నల్గొండ	125 —
		నార్కెట్‌పల్లి	125 —
	సోడాస్టాల్	హనుమకొండ (సబ్‌బస్‌స్టాండ్)	150 —
		ములుగు	150 —
		నరసంపేట	150 —
		భద్రాచలం	150 —
		దేవరకొండ	150 —
		హనుమకొండ(జిల్లా బస్‌స్టాండ్)	150 —
		నార్కెట్‌పల్లి	150 —
		ఖమ్మం	150 —
		నల్గొండ	150 —
డివిజన్			
	పాన్‌షాపు	మచిలీపట్నం	125 —
		గుడివాడ	125 —
		విజయవాడ	125 —
		తిరువూరు	125 —
		జగ్గయ్యపేట	125 —
	బుక్‌స్టాల్	విజయవాడ	100 —
		కోదాడ	100 —
		జగ్గయ్యపేట	100 —
		మచిలీపట్నం	100 —
	ఫ్రూట్‌స్టాల్	నూజివీడు	150 —
		విజయవాడ	150 —
		గుడివాడ	150 —
		జగ్గయ్యపేట	150 —
		మచిలీపట్నం	150 —
	సైకిల్‌స్టాండ్	మచిలీపట్నం	100 —
		గుడివాడ	100 —
		విజయవాడ	100 —
	కూల్ (డ్రింక్‌షాపు)	మచిలీపట్నం	150 —
		గుడివాడ	150 —
	సోడాస్టాల్	తిరువూరు	150 —
		జగ్గయ్యపేట	150 —
		మచిలీపట్నం	150 —
	ఫ్లవర్‌స్టాల్ (పూలఅంగడి)	విజయవాడ	150 —
		గుడివాడ	150 —
		కోదాడ	150 —
	మిఠాయిదుకాణం	మచిలీపట్నం	150 —
		విజయవాడ	150 —
		కోదాడ	150 —
	ఫ్యాన్సీస్టాల్	విజయవాడ	150 —
పశ్చిమగోదావరి డివిజన్			
	బుక్‌స్టాల్	తాడేపల్లిగూడెం	100 —
		ఏలూరు	100 —
		హనుమాన్‌జంక్షన్	100 —
	పాన్‌షాపు	తాడేపల్లిగూడెం	125 —
		భీమవరం	125 —
		ఏలూరు	125 —
		నరసాపూర్	125 —
		కొవ్వూరు	125 —
	ఫ్రూట్‌స్టాల్	నరసాపూర్	150 —
		నిడదవోలు	150 —
		తాడేపల్లిగూడెం	150 —
		హనుమాన్‌జంక్షన్	150 —
	సైకిల్‌స్టాండు	ఏలూరు	100 —
	ఫ్యాన్సీషాపు	హనుమాన్‌జంక్షన్	150 —
	మిల్క్ షేక్స్ అమ్మకం	హనుమాన్‌జంక్షన్ (ఒక హాకరు)	100 —
		ఏలూరు— ఇద్దరు హాకర్సు)	100 —
		భీమవరం (ఒక హాకరు)	100 —
		నరసాపూర్ (ఒక హాకరు)	100 —
		పాలకొల్లు ఒక హాకరు)	100 —
		కొవ్వూరు (ఒక హాకరు)	100 —
	—	నిడదవోలు (ఒక హాకరు)	100 —
గుంటూరు డివిజన్			
	పాన్‌షా	వినుకొండ	125 —
		గుంటూరు	125 —
		మంగళగిరి	125 —
		మాచెర్ల	125 —
		రేపల్లె	125 —
		గుంటూరు (ఇన్‌కమింగ్‌ప్లేట్‌ఫారం)	125 —
	సోడాస్టాల్	వినుకొండ	150 —
		మంగళగిరి	150 —
		మాచెర్ల	150 —
		రేపల్లె	150 —
	ఫ్రూట్‌స్టాల్	పొన్నూరు	150 —
		వినుకొండ	150 —
		మంగళగిరి	150 —
		నరసారావుపేట	150 —
		మాచెర్ల	150 —
		రేపల్లె	150 —
	ఫ్లవర్‌స్టాల్ (పూలఅంగడి)	నరసారావుపేట	150 —
		గుంటూరు	150 —
	బుక్‌స్టాల్	నరసారావుపేట	100 —
		గుంటూరు	100 —
		మంగళగిరి	100 —
	ఫ్యాన్సీస్టాల్	గుంటూరు	150 —
	మిఠాయిదుకాణం (స్వీట్‌మీట్‌స్టాల్)	గుంటూరు	150 —
ఒంగోలు డివిజన్			
	పాన్‌షాపు	ఒంగోలు	125 —
	సోడాస్టాల్	ఒంగోలు	150 —
	ఫ్రూట్‌స్టాల్	ఒంగోలు	150 —
కర్నూలు డివిజన్			
	పాన్‌షాపు	నంద్యాల	125 —
		యమ్మిగనూరు	125 —
		ఆళ్లగడ్డ	125 —
	సోడాస్టాల్	నంద్యాల	150 —
		యమ్మిగనూరు	150 —
		ఆళ్లగడ్డ	150 —
	ఫ్రూట్‌స్టాల్	నంద్యాల	150 —
		యమ్మిగనూరు	150 —
	బుక్‌స్టాల్	నంద్యాల	100 —
		యమ్మిగనూరు	100 —
	పూలఅంగడి	నంద్యాల	150 —
		యమ్మిగనూరు	150 —
	మిఠాయిదుకాణం ఫోర్‌వీల్‌ప్లేట్ అండ్ ఖారా	నంద్యాల	150 —

టెండరు ఫారాలు ఆయా డివిజనల్ మేనేజర్లనుండి ఒక్కొకదానికి రు. 3—చెల్లించి పొందవచ్చును. పూర్తిచెయ్యబడిన టెండరు ఫారాలు దిగువ వివరించిన తేదీలలో ఆయా డివిజనల్ మేనేజర్లకు ఆ తేదీలలో మధ్యాహ్నం 12—00 గంటల లోపుగా చేరవలెను. అవి అదేరోజున టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో మధ్యాహ్నం 2—00 గంటలకు తెరువబడును.

1.	సిటీ డివిజన్, హైదర్‌గూడ, హైదరాబాద్	20—3—1974
2.	హైదరాబాద్ డివిజన్, సి.బి.ఎస్., హైదరాబాద్	20—3—1974
3.	వరంగల్ డివిజన్, హనుమకొండ	21—3—1974
4.	కరీంనగర్ డివిజన్, కరీంనగర్.	22—3—1974
5.	కృష్ణాడివిజన్, విజయవాడ	20—3—1974
6.	పశ్చిమగోదావరి డివిజన్, ఏలూరు.	21—3—1974
7.	గుంటూరు డివిజన్, గుంటూరు	22—8—1974
8.	ఒంగోలు డివిజన్, ఒంగోలు	23—3—1974
9.	కర్నూలు డివిజన్,	25—3—1974

అజిత్ సింగ్
జనరల్ మేనేజర్.

దేశంలో 35.25లక్షల విద్యాధిక నిరుద్యోగులు

న్యూఢిల్లీ, మార్చి 5: దేశంలో విద్యాధిక నిరుద్యోగుల సంఖ్య 1971 జూన్‌లో 20.53 లక్షలు ఉండగా, 1973 జూన్‌లో అది 35.25 లక్షలకు పెరిగిందని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ కె. రఘురామిరెడ్డి రాజ్యసభలో తెలియజేశారు.

విద్యాధిక నిరుద్యోగుల స్వయం ఉపాధి పథకాలకు సంబంధించిన విధులను దుర్వినియోగం చేయడం లేదని శ్రీ రెడ్డి, డాక్టర్ కురియన్‌కు చెప్పారు.

దక్షిణమధ్య రైల్వేలో విద్యుదీకరణ ఆవశ్యకత

హైదరాబాద్, మార్చి 5: దక్షిణ మధ్య రైల్వేలో రైలుమార్గాన్ని విద్యుదీకరణం చేయవలసిన అవసరం ఎంతయినా వుందని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక మండలుల అధ్యక్షుడు శ్రీ సి. వి. సీతారామస్వామి కేంద్ర రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు వ్రాసిన లేఖలో రాష్ట్రంలో దక్షిణ మధ్య రైల్వేలో చాలాభాగం ఇంకా విద్యుదీకరణ చేయ్యలేదని, దీనివలన గూడ్సు, ప్యాసెంజర్లు నెమ్మదిగా నడుస్తున్నాయని తెలిపారు.

గీతా ఫైనాన్స్ కార్పొరేషన్

(రిజిస్టర్డు) జమ్మలమడుగు

26వ "డ్రా" ఫలితము

మొదటి బహుమతి నెం. 1038 (రు 750—లు), రెండవ బహుమతి నెం. 1355 (రు.500—లు), మూడవ బహుమతి నెం. 386 (రు. 400—)

జమ్మలమడుగు, డా. ఎం. పి. మునిరెడ్డి, 26.2.1974 కె. తిరుమలకొండయ్య,

అప్పు లభించును

రు. 10,000కు తక్కువగాని బుణాలు, ఇంకా అంతకు మించిన ఏ పెద్ద మొత్తాలైనా స్థిరాస్తులు, వర్తి, భూములు, విలువైన సెక్యూరిటీలపై పరనమైన వడ్డీ, దీర్ఘ కాలిక సులభ వాయిదాలపై తిరిగి చెల్లింపు పద్ధతిని ఏర్పాటు చెయ్యబడును. విద్యార విద్యాలయాలు, శీఘ్ర పరిష్కారాలు. మీ ప్రతిపాదిత వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్
శాంతినివాస్, సెకండ్ ఫ్లోర్ ప్రార్థనసమాజ్
292/302, వి. పి. రోడ్డు,
బొంబాయి-4. టెలిఫోన్: 381131.

సంగ్రహ ప్రకటనలు

బహిరంగ వేలము

గ్రామ పంచాయతీ కార్యాలయము,
చిన గంజాము.
ఆర్. ఒ. సి. నెం. 28/74, ది. 2.3.74.

1974—75 సంవత్సరమునకు చిన గంజాము గ్రామ పంచాయతీకి సంబంధించిన మార్కెట్టు, బండ్ల స్థానములో రోజువారి రుసుములు వసూలు చేసుకొనుటకు ది. 20—3—74 వ తేదీ బుధవారము సాయంత్రము గం. 4—00 లకు చిన గంజాము గ్రామ పంచాయతీ కార్యాలయములో బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొనదలచిన వారు రు. 200.00లు డిపాజిట్ చెల్లించి పాట పాడవలయును. ఆస్తి విలువ సర్టిఫికెట్ మునసబు గారి వద్ద నుండి తీసుకొని పాటలో పాల్గొనవలయును. రేట్లు వివరము, ఇంకనూ మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

(సం.) కె. గురవయ్య,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

శ్రీశైల దేవస్థానము

శ్రీశైలదేవస్థానము ట్రాన్స్‌పోర్టునకు సంబంధించిన ట్యూర్లు సైజులు (1)900×20 (2) 8.25.20 (3) 5.90.15 గల వాటిని రీట్రేడింగు మరియు రిక్యాపింగు చేయగల కంపెనీ వార్లు సదరు దేవస్థానము ఆఫీసునకు తమ రేట్లు వివరములు సీలువేసిన టెండర్లను పంపవలయును. టెండరు కాలపరిమితి 1—4—74 రెండు సంవత్సరములు టెండర్లు చేరవలసిన ఆఖరు తేదీ 18—3—74వ తేదీ మధ్యాహ్నం 1—00 గం. టెండర్లు 18—3—74 వ తేదీ మధ్యాహ్నం 3—00 గం.లకు తెరువబడును. డిపాజిటు రు. 2,500—. వివరములు కావలసిన దేవస్థానము ఆఫీసు నుండి తెలుసుకొనవచ్చును.

(సం) కె. శేషారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
శ్రీశైలదేవస్థానము, శ్రీశైలము.

వేలం నోటీసు

గ్రామ పంచాయతీ కార్యాలయము, గోపాల

విజయవాడ తాలూకా గోపాల గ్రామ పంచాయతీ ఏరియాలో పి. డబ్ల్యు. డి. కాల్వ కట్టపైగల వారపు పశువుల సంతలో ఈ క్రింద చూపబడిన వాటి అనుభవపు హక్కు వేలము 1974-75వ సంవత్సరమునకు) గోపాల గ్రామ పంచాయతీ కార్యాలయములో ది. 15-3-74 వ తేదీ శుక్రవారము మధ్యాహ్నము 2-00 గంటలనుండి గోపాల గ్రామ పంచాయతీ కార్యనిర్వాహకాధికారిగారిచే గాని లేక వారిచే అనుమతింపబడిన మరెవ్వరిచే నైననుగాని బహిరంగవేలము జరుపబడును. పాట షరతులు, మిగతా వివరములు తెలుసుకొనగోరు వారు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

వివరములు

1. వారపు పశువుల సంతలో ఫీజులు వసూలు వరచుకొను హక్కు.
   చెల్లించవలసిన ధరావత్తు రు. 500.
2. వారపు పశువుల సంతలో కాఫీ హోటలు పెట్టుకొని అమ్ముకొనుటకు.
   చెల్లించవలసిన ధరావత్తు రు. 50.00
3. వారపు పశువుల సంతలో సోడాబడ్డీ పెట్టుకుని అమ్ముకొనుటకు.
   చెల్లించవలసిన ధరావత్తు రూ 2500
4. వారపు పశువుల సంతలో త్రాళ్లు అమ్ముకొనుటకు.
   చెల్లించవలసిన ధరావత్తు రూ. 10.00

బి. లక్ష్మీపతిరావు,
ఎగ్జిక్యూటివు ఆఫీసర్,
గ్రామ పంచాయతీ, గోపాల.

నోటీసు - వారపు పశువుల సంతలో ఫీజులు వసూలు చేసుకొను హక్కు వేలముపాటకు ముందు రెవిన్యూ అధికారులనుండి రూ. 10,000 ల ఆస్తి సర్టిఫికెట్ ధృవపరచవలెను.

ఔషధములు

విన్‌కాఫ్ (VINKAF) టాబ్లెట్లు

దీర్ఘకాలముగా బాధించు దగ్గు, ఆయాసము, ఉబ్బసము, పిల్లఉబ్బసము, కోరింతదగ్గు మొ. వాటిని పొగొట్టి శ్వాసకోశమునకు బలమును రక్తవృద్ధిని కల్గించును. ఇది 'ఎడ్రిప్స్' (ADRIP'S) వారి పరిశోధిత మూలికా అనుపథవను 15 రోజులకు 60టాబ్లెట్లు రు. 12—లు.

విజయవాడ 'విజయకృష్ణ సూపర్ బజార్' నందును, అన్ని మందుల షాపుల యందును దొరకును. తయారుచేయువారు

ఆనంద ఆయుర్వేదిక్ డ్రగ్ రిసెర్చి ఇన్‌స్టిట్యూట్ అండ్ ఫార్మసీ,
బీసెంటురోడ్డు, గాంధీనగరం, విజయవాడ.3.

ప్రకటన

శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ.

బి. ఏ., బి. యస్. సి., బి. కామ్., డిగ్రీ విద్యార్థులపాలిటి కల్పతరువు. 1974—75, 75—76 తెలుగు గైడ్.

టానిక్ రైటర్సు మార్కాపురం వారిచే త్వరలో ప్రచురింపబడి వెలువడుచున్నది.

దాదాపు ఇరవై సంవత్సరములనుండి రచనలో గొప్ప అనుభవమును గడించిన 'లలిత కవితా కళానిధి' శ్రీ వెంకటగిరిరాజ (వి. ఎల్. కళాశాల) ఆంధ్రభాషోపన్యాసకులు, (నెల్లూరు) శ్రీ జడి గురువారెడ్డిగారిచే రచింపబడినది. వీరి తెలుగు గైడు విద్యార్థులపాలిటి కల్పతరువుగా పరిగణింపబడి లక్షలాది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో కృతార్థులగుటకు దోహదమైనది.

టెండరు నోటీసు

గ్రామపంచాయతీ కార్యాలయము, మునగపాక.
ఆర్. ఒ. సి. నెం. 52/74.
తే. 28—2—74,

విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి తాలూకా మునగపాక గ్రామపంచాయతీకి యీదిగువ సదరు హరించిన వస్తుసామగ్రి సప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు తే. 12.3.74 ఉదయం గం. 11.00 ల వరకు తీసుకొనబడి అదేరోజు గం. 11—15లకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

1.) 1974—75 సం. నకు పంచాయతీ కన్సర్వెన్సీ ఎద్దులనకు ఎండుగడ్డి సప్లయి చేయుట.
2.(1974—75 సం. నకు కన్సర్వెన్సీ ఎద్దులనకు మేత సామగ్రి సప్లయిచేయుట.
3.) 1974—75 సం. నకు స్టేషనరీ సామానులు సప్లయి చేయుట.

వేలం నోటీసు.

1974—75 సం. నకు రోజువారి మరియు వారపు సంత, కార్టు స్టాండులలో ఫీజు వసూలుచేసుకునే హక్కునకు తేదీ. 12—3—74 సాయంత్రం గం. — 3—00 ల నుండి పంచాయతీ కార్యాలయం వద్ద బహిరంగ వేలం వేయబడును.

చెల్లించవలసిన డిపాజిట్టు, వేలం షరతుల యితర వివరములు, ఆఫీసు పనిచేయు వేళల యందు వచ్చి తెలుసుకొనవచ్చును.

సం. జి. సీతారామేశ్వరరావు,
కార్యనిర్వాహకాధికారి.

వేలం ప్రకటన

కర్నూలు జిల్లా ఆత్మకూరు గ్రామ పంచాయతీకి చెందిన ఈ క్రింద ఉదహరించిన గుత్తలను 1974—75 సం. మునకు 14—3—74 తేదీ గురువారం ఉ. 11 గంటలనుండి పంచాయతీ ఆఫీసు దగ్గర సదరు పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచే గాని బహిరంగ వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచిన వారు సరియైన ఆస్తి సాల్వెన్సి సర్టిఫికెట్ తహశీలుదారు గారి నుండి పొంది హాజరు పరిచి, నిర్ణయించిన ధరావత్తు సొమ్మును చెల్లించి వేలములో పాల్గొనవలయును. ఇందుకు సంబంధించిన యితర వివరములు ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

గుత్తల వివరములు:

1. వారపు సంత మార్కెటు ధరావత్తు రు. 1000 —
2. దిన కూరగాయల మార్కెట్టు. ధరావత్తు రు. 100 —
3. బస్సు స్టాండు. ధరావత్తు రు. 100 —
4. బండ్ల పేట్ట. ధరావత్తు రు. 100 —
5. కమేలాలు (ఒకటికి) ధరావత్తు రు. 100 —
6. మాంసపు అంగళ్ళు. ధరావత్తు రు. 50 —
7. ఒక్కొక్క పంచాయతీ స్టాలు. ధరావత్తు రు. 25 —
8. పంది సెంట ఎత్తుకొను హక్కు. ధరావత్తు రు. 50 —
9. బస్సు స్టాండులో కాఫీ హోటలు స్థలము ధరావత్తు రు. 200 —

ఆత్మకూరు, ఒ. శ్రీరాములు,
1—3—74. కార్యనిర్వాహకాధికారి.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు,

శ్రీ పుప్పాలఆగయ్య, అడితిమర్చంట్, శ్రీకృష్ణ కాలనీ, స్టేషన్‌రోడ్, వరంగల్‌వారి జీవితంపై మాచే జారీ చెయ్యబడిన 38090285 నెంబరు పాలసీ పోయినట్లు తెలియజేయుబడినందున, యీతేదీ నుండి మాకు ఒక నెలలోగా ఎట్టి ఆక్షేపణలు అందని పక్షంలో డూప్లికేట్ పాలసీజారీచెయ్యబడును.

హైదరాబాద్, కె. వి. వై. శాస్త్రి,
6—3—74. డివిజనల్ మేనేజర్.

టెండరు నోటీసు

ప్రకాశంజిల్లా శింగరాయకొండ లోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిడ్డంగి సంస్థ వారి గోదాములకు శింగరాయకొండ రైల్వేస్టేషన్ నుండి రసాయనికపు ఎరువులను చేరవేయుటకు గోదాములలో పెట్టుకొట్టుటకు, మరల అవసరం కల్గినపుడు తీయుటకు ఈ క్రింది సంతకం చేసిన వారిచే టెండర్లు కోరబడుచున్నవి. ఆఫీసు పనిచేయు వేళల్లో ఆఫీసు నుండి రు. 10 - లు చెల్లించి టెండరు ఫారం పొందవచ్చును.

సీలువేసిన టెండరులు ది. 20.3.74 సాయంకాలం 5 - 30 లోపుగా రు. 250 లు ఎర్నెస్టుమనీ డిపాజిట్టుతో ఈ క్రింద సంతకం చేసినవారికి స్వాధీనం చేయవలయును ఆదే రోజు సాయంకాలం గం 5 - 45 లకు టెండరుదారుల సమక్షములో సీలువేసిన టెండర్లు తెరువబడి, తక్కువ రేటుతో టెండరు దాఖలు చేసిన వారి వరంగా కంట్రాక్టు నిర్ణయింపబడును. పూర్తి వివరములు ఆఫీసు పని చేయు వేళల్లో తెలుసుకోవచ్చును.

ఇట్లు:
బి. తిరుపతిరెడ్డి.
వేర్ హౌస్ మేనేజరు,
శింగరాయకొండ.

ఇన్‌కమ్‌టాక్సు డిపార్టుమెంటు

టాక్సు రికవరీ ఆఫీసు. విజయవాడ

వేలం నోటీసు

లేటు శ్రీ పామర్తి శ్రీరంగనాయకులు, ఏలూరు ఎల్/ఆర్. శ్రీమతి పామర్తి అంజమ్మ) వారినుండి ఇన్‌కమ్‌టాక్సు బకాయి రాబట్టుటకు గాను ఈదిగువ పేర్కొనబడిన షెడ్యూలు స్థిరాస్తులలో సదరు ఆసామీకు చెందిన అవిభక్తపు అర్ధభాగము 19.3.74 మధ్యాహ్నం 3 గం. లకు ఏలూరుతాలూకా కైకరం గ్రామములోని పంచాయితీ ఆఫీసువద్ద ఇన్‌కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్, టాక్స్ రికవరీ స్క్వాడు, కాకినాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

ఏలూరు తాలూకా కైకరం గ్రామంలోగల స్థిరాస్తులు:

1. ఆర్ ఎస్ నెం959/2పూరా ఎ.1.26సెం (.504 హెక్టార్లు)
   ఆర్ ఎస్ నెం959/3పూరా0 - 64 సెం. (.256 హెక్టారులు)
   మొ 1 - 90 సెం., (.76 హెక్టార్లు)

సరిహద్దులు:
తూర్పు: మెట్టుపల్లి చంద్రమ్మ గారి భూమి
దక్షిణం: తోట కొండయ్య గారి భూమి
పడమర: పామర్తి రాములు గారు వగైరా భూమి.
ఉత్తరం. గవర్నమెంట్ సంత

2) 5 - 87 సెంబరుగల పెంకుటిల్లు.
సరిహద్దులు:
తూర్పు: శానం వీరయ్య గారి సందు.
దక్షిణం: దానయ్యగారి చెరువు వీధి
పడమర: శ్రీ పామర్తి వెంకన్న, శానం నారాయణ మూర్తి వగైరాల ఉమ్మడ స్థలం.
ఉత్తరం: శ్రీ పామర్తి వెంకన్న పామర్తి రాము, శానం రామకృష్ణ గార్లయిళ్ళు.

గమనిక:

ఈ పైచెప్పబడిన ఆస్తిలో, లేటు శ్రీ పామర్తి సూర్యనారాయణ గారి భార్య (కైకరం) శ్రీమతి పామర్తి మహాలక్ష్మమ్మగారికి ఏవిధమైనటువంటి హక్కుయున్నను లేదని టాక్సు రికవరీ ఆఫీసరు విజయవాడవారు 24.5.72న తీర్పు యిచ్చియున్నారు. మరియు పుష్పల మోహన వెంకటరామయ్య, ముక్కి వాసమ్మద్ పురం గారికి సదరు ఆస్తులపై ఏవిధమైనటువంటి తనఖాయున్ను లేదని ఇన్‌కమ్ టాక్స్ ఆఫీసరు, ఏలూరు వారు కనుగొనియున్నారు. ఇందుకుగాను వారు మోహన వెంకట రామయ్యగార్ని 25 - 7 - 73 న సమన్‌చేసి ఆయున వద్దనుండి వ్రాత పూర్వకముగా పైచెప్పబడిన ఆస్తులపై ఏవిధమైనటువంటి తనఖాలేదని స్టేట్‌మెంట్ తీసికొనియున్నారు.

కావున పాటదారులు నిర్భయముగా వేలం పాటలో పాల్గొనవచ్చును. వేలం వివరములు, మరియు షరతులు టాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సు రికవరీ స్క్వాడ్, కాకినాడ ట్యాక్స్ రికవరీ ఆఫీసరు, విజయవాడ వారిని సంప్రదించవచ్చును.

(సం) ఎ. సుబ్బారావు.
విజయవాడ— 2 టాక్సు రికవరీ ఆఫీసరు,
తేది 27.1.74. విజయవాడ

జ్యోతిష్యము

5 సం.లలో మీ అదృష్టము: తెలుసుకొనే వారు, పండుపేరు, సుమారువయస్సు, కార్డు వ్రాసే టైం, పూర్తిపేరు, అడ్రసు: వ్రాస్తే కేరళజ్యోతిషశాస్త్రరీత్యావివరములతోజాతకం రూ. 3.50, వి.పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతిగాంచిన పండిట్ ఖాన్ జ్యోతిషాలయం, బాలాజీనగర్ తెనాలి—2 (ఏ.పి.)

అమ్మకం

మావద్ద సన్‌మైకా పీసెస్, స్క్రాపుడ్‌పీసెస్, సన్ మైకా స్విచ్ బోర్డులు సన్ మైకా ఫర్నిచర్ హోల్‌సేల్ అండ్ రిటైలు తగ్గింపు రేట్లతో అమ్మబడును. 15 చ.అ. సన్ మైకాతో అమర్చబడిన మంచము రు. 175 లకు, 15 చ. అ. డైనింగు టేబులు రు. 125 —లకు స్విచ్ బోర్డులు 12'×15' రు. 7—50, 12'×10' రు. 5—50, 12'×8'రు.4.50, 10'×8'రు.4.00 లు. ఇంకా ఎన్నోరకములు సన్‌మైకాతోఅమర్చబడిన ఫర్నిచరు తగ్గింపురేట్లతో అమ్మబడును.

నవరంగ్ ఇండస్ట్రీస్, గోపాలరెడ్డి రోడ్డు, నవరంగ్ టాకీస్ వద్ద, విజయవాడ—2.

ఏజంట్లు కావలెను

మా సిల్కు, కాటన్ జమ్‌కాణములు, దుప్పట్లకు మంచి కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. చక్కటి బోనస్ కూడా కలదు.

SRI YUVARAJ CARPET WORKS,
Dhalavaipet P.O.
Bhavani Tq. (Via) Erode.

ప్రకటన

భూగర్భజల—స్థలం లేకభూమిస్కెచ్ పంపిన డివైనింగ్ పద్ధతిన జల ఎక్కడ పడేది తెలియచేయబడును. బావులు, బోర్‌వెల్ త్రవ్వించి,మీ పంటలు పెంపొందించుకొనండి. ఇంగ్లీషులో స్కెలుతో వ్రాయండి.

J. B. R. RAO,
Agro-well Consultant,
JAGALUR, (Karnataka State).

పుస్తకములు

భారత చరిత్ర భాస్కర, పండిత. కీ.శే. కోట వెంకటాచలం గారి "ఆర్య విజ్ఞానగ్రంథములు" యదార్థ భారతదేశ చరిత్రను తెలుసుకొనగోరు ప్రతివారు, విద్యార్థులు, అధ్యాపకులు, పండితులు, పరిశోధకులు తప్పకచదువ తగినవి. వివరములకు

'ఎడ్రిప్స్ ఆర్షవాణి పబ్లికేషన్స్'',
బీసెంట్‌రోడ్డు, గాంధీనగరం, విజయవాడ.3

శ్రీ వల్లూరి సూర్యనారాయణ రావు పంతులు గారి గ్రంథనిధి ప్రచురితములు.

1. మన స్వాతంత్ర్యము 4 భాగములు.
   శ్రీవల్లూరిసూర్యనారాయణరావు 2—00
2. సూర్యనారాయణీయ ము
   శ్రీ వల్లూరి సూర్యనారాయణరావు 0—75
3. రాజ్యాంగ వివేకము.
   శ్రీ రెబ్బాప్రగడమందేశ్వరశర్మ 1—00
4. దక్షిణాఫ్రికా సత్యాగ్రహము 2భాగములు
   శ్రీ గొల్లపూడి సీతారామశాస్త్రి 2—00
5. శాస్త్రము — యుద్ధము
   శ్రీ పింగళి వెంట్రామయ్య గారు, ఎం. యస్.సి., 0—75
6. సృష్టి విచారము.
   శ్రీ దేశభక్త కొండావెంకటప్పయ్య 1—00
7. నక్షత్రములు.
   శ్రీ గొబ్బూరి వెంకటానందరాఘవరావు, బి.ఎ., బి. ఎల్. 2—50.
8. భవుతికాధ్యాత్మిక విజ్ఞానాలు.
   శ్రీవసంతరావువెంకట్రావు, ఎం.ఎస్‌సి2—50
9. దాయా గ్రహము.
   శ్రీ వాడ్రేవు బాపిరాజు బి.ఎ.బి.ఎల్. 5—00
10. రామరాజ్యము — కుశలవులు.
    శ్రీ కాళూరి వ్యాసమూర్తి. 2—50
11. బిజిన్స్ సాపేక్షతా వాదము. డాక్టరు శ్రీపాదగోపాలకృష్ణమూర్తి. 1—00
12. చుక్కల సుద్ది
    శ్రీ గొబ్బూరి వెంకటానంద రాఘవరావు. 1—00
13. మన భూమి, ఆకాశము
    డాక్టరు శ్రీపాదగోపాలకృష్ణమూర్తి2—00
14. విద్యా విధానము.
    శ్రీమానికొండ సత్యనారాయణశాస్త్రి2—50
15. అరవింద దర్శనము.
    శ్రీ కాకుమాను తారానాథ్. 2—00

పై గ్రంథములు కావలసిన వారు యీ క్రింది చిరునామాకు వ్రాసిన వి. పి. పి. గా పంపబడును.

మానాప్రగడ శ్రీరాములు,
కరస్పాండెంట్,
వి. యస్. ఆర్. ట్రస్టు, ఆంధ్ర గీర్వాణ విద్యాలయ సంఘం(అనే)ఆంధ్రగీర్వాణ విద్యాపీఠము—కొవ్వూరు. ప. గో.జిల్లా.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక







పర్ణశాలలో శ్రీ రామచంద్రస్వామి ఆలయంలో కుంభాభిషేకం

భద్రాచలం, మార్చి 5: ఇక్కడకు 35 కిలోమీటర్ల దూరంలోగల పర్ణశాలలో కొత్తగా నిర్మించిన శ్రీ రామచంద్రస్వామి దేవాలయంలో నిన్న ఉదయం దేవతా ప్రతిష్ఠ, కుంభాభిషేకంలు జరిగాయి. చెంగల్పట్ జిల్లా శ్రీ పెరంబుదూరుకు చెందిన శ్రీ శ్రీ శ్రీ శఠగోప రామానుజ జీయ్యర్ ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ ఉత్సవానికి 20 వేలమందికి పైగా ప్రజలు హాజరైనారు. సరిగా గం. 9—46 నిమిషాలకు మూలవరుల ప్రతిష్ఠ జరిగినప్పటి పంచరాత్ర ఆగమశాస్త్రప్రకారం గర్భాలయంలోను, గర్భమంటపమునకును, ముఖమంటపమునకును అంటేయ ఆలయమునకును సంప్రోక్షన జరిగింది.

ఈ దేవాలయం 1969 లో సంభవించిన భూకంపంలో దెబ్బతిన్నది. దేవాలయం ధర్మకర్తలబోర్డు చైర్మన్ శ్రీ అల్లూరి మూర్తి రాజు, ఇతర సభ్యులు పర్యవేక్షణ జరిపారు.

వేలాది ప్రజలకు అన్నదానం జరిగింది. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ పి. నాగిరెడ్డి ఉత్సవానికి తగిన ఏర్పాట్లు నిర్వహించారు. హరికథాకాలక్షేపాలను కోట సత్యనారాయణ మూర్తి, శ్రీమతి కనకరత్నమ్మ [illegible] వారు నిర్వహించారు. గోనపేట షేక్ హుస్సేన్ నాదస్వరం వాయించారు.

విశాఖ సూపర్ బజారుకు రు. 77,000 లాభం

విశాఖపట్టణం, మార్చి 1: విశాఖ సూపర్‌బజార్ 1972 73 సహకార సంవత్సరంలో రూ. 77,000 ల నికరలాభం సంపాదించినట్లు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. శ్రీనివాసులు, తెలియజేశారు.

మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి సిబ్బంది యూనియన్ సమావేశంలో ప్రసంగిస్తూ, [illegible] ప్రభుత్వాన్ని కోరాలని శ్రీ శ్రీనివాసులు అన్నారు.

మంత్రి సూపర్‌బజార్ పనిని చూసి సంతృప్తి వ్యక్తంచేశారు.

శ్రీ ఏ. రాజారావు కూడా ప్రసంగించారు.

రేడియో

శక 18[illegible] ఫాల్గుణ 16
గురువారం మార్చి 7

హైదరాబాద్-ఎ 405.4 మీ.

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వ్యవసాయ[illegible], 7—04 కార్యక్రమ వివరణ, 7—10 సంస్కృత పరిచయం, 7—20 లలిత సంగీతం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 విజయవాడ ఏ.ఆర్. వార్తలు; 7—30 లలితసంగీతం 7—40 ప్రాంతీయ వార్తలు 8 20 విజయవాడ ఏ.ఆర్. మధ్యాహ్నం: 12—05 ఎస్. బి. [illegible] 12 40 [illegible] కార్యక్రమము 1—10 చిత్రగీతం 1—30 [illegible] సాయంత్రం [illegible] 6—25 6—0[illegible] ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రగీతం, స్థానిక ప్రకటనలు, 8—15 లలిత సంగీతం, 8-45 జానపద గేయాలు, 9-30 అఖిలభారత జానపద లలిత సంగీతం, 10-30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ.

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 సంస్కృత పరిచయం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 పి. వెంకటేశ్వర్లు: వాద్యస్వరం. మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 శేమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—30 పి. వెంకటేశ్వర్లు: వాద్యస్వరం, 2—10 చిత్రతరంగిణి. సాయంత్రం: 5-30 హైదరాబాద్ నుండి 6—05 ప్రాంతీయ వార్తలు 6-15 స్థానిక ప్రకటనలు 6 20 చిత్రతరంగిణి: 6—30 గ్రామ [illegible] 6—45 కబుర్లు 7-4[illegible] యువవాణి 8—00 ఉభయకుశలోపరి 9—30 అఖిలభారత ప్రాంతీయ సంగీతం (ఒరిస్సా) 10-30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ.

ఉదయం: 6—55 వందేమాతరం మంగళధ్వని 6—30 సంగీతామృతం 7-20 [illegible] 7-45 లలితా సేతీత్ర గాత్రం 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12-04 రుక్మిణి రమణి, 12-50 సంగీతానుబంధం, 1-04 చిత్రగానం, 1-30 జి. వి. శంకర్, 2—10 వాద్య గోష్ఠి, 2—30 రుక్మిణి రమణి. సాయంత్రం: [illegible]—04 మైథిలీ శ్రీనివాసన్, 6—0[illegible] చిత్రగానం, 6—15 వాద్య గోష్ఠి, 7—00 చిత్రగానం, 8—04 ఆర్. ఎమ్. సుందరం, 9—30 అఖిలభారత జానపద, లలిత సంగీతం (ఢిల్లీనుండి రిలే) 10—30 [illegible] అరుణాచలం: 11-04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 2[illegible]1 3 మీ.

ఉదయం: 6-55 వందేమాతరం మంగళధ్వని: 7—05 తె. వా., 7—15 మద్రాస్ ఏ ఐ ఆర్: 7-45 భక్తి గేయాలు మధ్యాహ్నం: 12—30 తె.వా. సాయంత్రం 4—13 కార్యక్రమ వివరణ, 6—30 మహిళామండలి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 8—2[illegible] అంజలి 11—00 ప్రసార సమాప్తి.

తమిళనాడుతో సమానంగా సౌకర్యాలు

గ్రామోద్యోగుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 4: తమిళనాడులో గ్రామోద్యోగులకు లభిస్తున్నట్లుగా తమకు కూడా వేతనాలు పెంపుచేయాలని కోరుతూ 40 వేలమంది గ్రామోద్యోగుల తరపున [illegible] సంఘం నాయకులు శ్రీ [illegible] నాగేశ్వరరావు, శ్రీ [illegible] సత్యనారాయణ ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించారు.

రాష్ట్రంలో భూమి సర్వేలను పూర్తిగా తయారుచేసి [illegible] ప్రభుత్వానికి [illegible] ఉన్నారని [illegible].

ఆంధ్రప్రదేశ్‌లో రు. 15 కోట్ల వేతనం జీతాలు [illegible] రు. 3.79 లక్షలు [illegible] ఆంధ్ర తెలంగాణలో రు. 6 కోట్లు [illegible] రు. 3.86 లక్షలు [illegible].

[illegible] 5 వేల [illegible] 2.75 [illegible] విజ్ఞప్తిలో [illegible].

[illegible] గుంటూరు జిల్లా గ్రామోద్యోగుల [illegible] రు. 80 వేల [illegible].

[illegible] ఏకీభవించారు [illegible] వారితో వివరించారు.

ఉద్యోగుల పిల్లల పెళ్ళిళ్ళకు ఋణాలు

చండీఘర్, మార్చి 5: హర్యానా ప్రభుత్వోద్యోగులు తమపిల్లలు ఇద్దరివరకు పెళ్ళిళ్ళు చేయడానికి ప్రభుత్వంనుంచి ఋణం లభిస్తుంది.

నాల్గవతరగతి, మూడు, రెండు తరగతుల ఉద్యోగులకు ఈ సౌకర్యం లభిస్తుందని హర్యానా ప్రభుత్వం నేడొక ప్రకటనలో పేర్కొన్నది.

ఈ పథకం క్రింద రు. 3 వేలవరకు ఋణం తీసుకోవచ్చు. కనీస మొత్తం రు. 1500 లు.





నూజివీడు హత్య కేసులో ఒకని అరెస్టు

నూజివీడు, మార్చి 5: శ్రీ వడ్లమాని నరసింహారావు హత్యకేసులో పొట్లూరి సత్యనారాయణ అనుమతిని మార్చి 2 వ తేదీన పోలీసులు అరెస్టు చేశారు. మిగిలిన వారికోసం అన్వేషిస్తున్నారు. ఈ కేసు దర్యాప్తు సి. బి. సి. ఐ. డి. ఇన్‌స్పెక్టరు శ్రీ టి. వి. రాఘవరావు పర్యవేక్షణలో జరుగుతున్నది.



రేపే విడుదల!

ఉదయం ఆటతో
ఈ దిగువ కేంద్రములలో

శ్రీకాకుళం	సీతారామా టాకీస్
విజయనగరం	న్యూపూర్ణా థియేటర్
విశాఖపట్టణం	పసపల్లా చిత్రాలయ
విశాఖపట్టణం	జ్యోతి టాకీస్
అనకాపల్లి	సత్యనారాయణపిక్చర్‌ప్యాలెస్
కాకినాడ	సుమా మెజస్టిక్ లిమిటెడ్
కాకినాడ	క్రౌన్ టాకీస్
రాజమండ్రి	అప్సరా థియేటర్
రాజమండ్రి	అశోక్ థియేటర్
అమలాపురం	శ్రీనివాసమహల్
భీమవరం	మారుతీ టాకీస్
ఏలూరు	పాండురంగపిక్చర్‌ప్యాలెస్
గుడివాడ	గౌరీశంకర్ టాకీస్
మచిలీపట్టణం	శ్రీ లక్ష్మి టాకీస్
విజయవాడ	ఊర్వశి 70 ఎంఎం ఏ.సి.
విజయవాడ	శేష్‌మహల్ ఏ.సి.
గుంటూరు	శేష్‌మహల్
గుంటూరు	అలంకార్ థియేటర్
తెనాలి	గైటీ థియేటర్
చీరాల	ప్రసాద్ థియేటర్
ఒంగోలు	శ్రీనివాస డీలక్స్
ఒంగోలు	శ్రీదేవి ఏ.సి. థియేటర్
నెల్లూరు	విజయామహల్
తణుకు	రాయల్ టాకీస్
నిడదవోలు	వీరభద్ర టాకీస్
పార్వతీపురం	వెంకటేశ్వరకళామందిర్
ఉయ్యూరు	వెంకటేశ్వర టాకీస్
హైద్రాబాద్	సంగం (ఏ. సి.)
హైద్రాబాద్	మీరా (ఎయిర్‌కూల్డు)
సికింద్రాబాద్	అంజలీ సినిమా
వరంగల్	లక్ష్మి టాకీస్
ఖమ్మంమెట్	శ్రీనివాసమహల్
నిజామాబాద్	రమేష్ థియేటర్
తిరుపతి	రామ్‌రాజ్ టాకీస్
కర్నూలు	శ్రీరామ్ 70 ఎం.ఎం
అనంతపూర్	శాంతి థియేటర్
కడప	అప్సర టాకీస్
చిత్తూరు	శ్రీనివాసమహల్

లోకసత్త చదవండి
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

నేడే చూడండి!
రాజమండ్రి ఊర్వశి Air
యాదోం కీ బారాత్ ఈస్ట్‌మన్ కలర్

శ్రీరాం ఫైనాన్స్ కార్పొరేషన్
రిజిస్టర్డు ప్రొద్దుటూరు
22 వ "డ్రా" ఫలితములు

మొదటి బహుమతి నెం.152 (రు.500 లు), రెండవ బహుమతి నెం.1444 (రు. 350—లు), కన్సొలేషన్ బహుమతులు:151, 153, 1443, 1445.

ప్రొద్దుటూరు, 28.2.1974 — బి. వరసింహులు, మేనేజింగ్ పార్ట్నర్



శ్రీమతి యద్దనపూడి సులోచనారాణిచే రచింపబడి, ఆంధ్రజ్యోతి వారపత్రికలో సీరియల్‌గా ప్రచురింపబడిన 'ఈతరం కథ' నవలను అన్ని భారతీయ భాషలలోను చిత్రీకరించేందుకు సర్వహక్కులను మేము పొంది యున్నాము. ఈ నవలలోని సంఘటనలను పూర్తిగా గాని, కొంతగాని యెవరైన యేభాషలోనైనా చిత్రీకరించుటకు ప్రయత్నించే యెడల, మేము తీసుకునే చర్యకు బాధ్యులు కాగలరని యిందుమూలముగా తెలియ చేయడమైనది.

ఇట్లు,
శ్రీ సారథీ స్టూడియోస్ ప్రైవేట్ లిమిటెడ్

ది. 5—3—1974 — హైదరాబాద్.

కావలెను

ఆంధ్రప్రదేశ్‌లోని ఒక డిస్ట్రిబ్యూటింగ్ హౌస్‌కు, మైక్రోన్యూట్రెంట్ అండ్ లిక్విడ్ ఫెర్టిలైజర్ (ఎస్. పి. కె) మార్కెట్ చేయుటకు సేల్స్‌రిప్రజెంటేటివ్‌లు కావలెను. అర్హతానుభవాలు వగైరా పూర్తి వివరాలు ఒక పాస్ పోర్టు సైజు ఫొటోతో దరఖాస్తు చెయ్యండి. ఈ లైనులో అనుభవం కలవారికి ప్రాధాన్యం.

ది మేనేజర్,
మెసర్స్ బాంబే అగ్రో కెమికల్స్
పోస్టుబాక్సు నెం. 423. విజయవాడ-520002.

చీరాల ప్రాంతంలోని డయాబిటిస్ [చక్కెరవ్యాధి] రోగులకు మహదవకాశం! అన్నం, పంచదార నిషేధంలేదు.

హైద్రాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎం. ఖాద్రి 6 మార్చి ఉ. 9 గం. నుండి 8 మార్చి సా. 7.00 గం.ల వరకు చీరాల శ్రీశ్రీనివాస లాడ్జి (ముంతావారి సెంటరు)లో క్యాంపు చేస్తారు. వంశపారంపర్యా వస్తున్న మహత్తర విధానములో రోగగ్రస్తులు నూతన జీవితమును పొందండి. చీరాల తరువాత ప్రోగ్రాము.

బాపట్ల: 9 నుండి 11 వరకు శ్రీ గణేష్ భవన్, కార్ స్ట్రీట్,
గుంటూరు: 12 నుండి రవాలాడ్జి, మెయిన్‌రోడ్
ఆదివారంతోసహా సంప్రదించుచేళలు: ఉ.9నుండి 1గం. వరకు సా.4నుండి7గం.వరకు.

ఎం. ఎస్. పాషా, మేనేజరు,

ఆనందకరం
పనామా కోమలత్వం
ఆనందకరం పనామా
మృదుత్వం



పనామా
గోల్డెన్ టొబాకో హోం ఉత్పత్తి

GT (P)-710-TEL

చల్లటి కేలమైన్‌తో నిండిన లాక్టో-కేలమైన్ లగ్జరీ టాల్క్—యొక్క సుగంధిత మధుర స్పర్శతో శరీరమును చల్లబరుచుకోండి. కుసుమ కోమల పరిమళముతో మనస్సుని ఆహ్లాదపరచండి. ఇది రోజంతా మృదువైన పరిమళముతో అతి తాజాగా నుంచుతుంది.

SISTA'S-DIL-312 tel

డుఫార్-ఇంటర్‌ఫ్రాన్ లిమిటెడ్, బొంబాయి 400 018

మీ ఖర్చుకు 30% ఎక్కువ లాభం!

A TATA DEAL

అధిక ధర గల డిటర్జెంట్ పౌడర్లకు బదులుగా టాటాస్ తేజ్ వాడండి. ప్రతిసారీ ఆదా చేసుకోండి.



ఎందుకనగా టాటాస్ తేజ్ కాంపేక్ట్ పౌడర్. ధరను పెంచే పనికిరాని వస్తువులను తీసివేశాం. కనుక అధిక ధర అక్కర్లేదు ఫాస్ఫేట్స్ లేవు—కాబట్టి వాతావరణం కలుషితమయే వల్ల వచ్చే చిక్కులు లేవు.

ఇంకా టాటాస్ తేజ్ మీ బట్టలన్నింటిని అతి తెల్లగాను కాంతివంతంగాను ఉతుకుతుంది. అర బాల్చీడు నీళ్లలో ఒక్క పెద్ద చెంచాడు మాత్రము చాలు.

భారతదేశపు మొట్టమొదటి కాంపేక్ట్ డిటర్జెంట్ పౌడర్ మీ కష్టార్జితపు సొమ్మును ఆదా చేస్తుంది.

GMTT-2251 TEL

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-2. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 64 విజయవాడ 7-3-1974 గురువారం 6 పేజీలు 20 పైసలు

మనిషి నుండి విద్యుత్తు

న్యూఢిల్లీ, మార్చి 6: మనిషి నుండి విద్యుత్తును ఉత్పత్తి చేసే సరికొత్త సాధనాన్ని ఒక దానిని న్యూహాంప్‌షైర్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు రూపొందించారు. ఈ సాధనంలో ఆరు అయస్కాంతాలు, విద్యుద్వాహక వలయం, సీసం ఉంటాయి.

మూత్రాకారంలో వుండే యీసాధనాన్ని మనిషికి తగిలిస్తే అతడు నడిచేటప్పుడు ఆ కదలికకు, అయస్కాంతాలమధ్య ఘర్షణఏర్పడి విద్యుత్తు ఏర్పడుతుంది. ఈ సాధనాన్ని ప్రాథమికంగా పరిశీలించగా 7.5 వాట్ల శక్తిగల విద్యుత్తు ఉత్పత్తి అయింది. ఈవిధంగా పాదచారుల నుండి కూడా విద్యుత్తును సాధించి ప్రస్తుత సంక్షోభాన్ని కొంతవరకు అధిగమించ వచ్చునట.

హిందూ మహాసముద్రం పేరు మార్చే హక్కు ఎవరికీ లేదు: మొయినిహాన్ ప్రకటనపై శ్రీ స్వరణ్ సింగ్ వ్యాఖ్య

న్యూఢిల్లీ, మార్చి 6 — హిందూ మహాసముద్రం పేరు మార్చి, దానికి "మెడగాస్కర్ సముద్రం" అని పేరుపెట్టాలని భారతదేశంలోని అమెరికా రాయబారి శ్రీ డేనియల్ మొయినిహాన్ చేసిన సూచనకు లోక్‌సభలో నేడు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ అభ్యంతరం వెలిబుచ్చారు

"భౌగోళిక పరిస్థితి ప్రాతిపదికగా వచ్చినపేరును మార్పు చేయడానికి ఆయన ఎవరు? హిందూ మహాసముద్రం అమెరికా ప్రభుత్వం కాని, రాయబారి కాని ఇచ్చిన కానుక ఏమీకాదు అని శ్రీ సింగ్ అన్నారు."

డీగో గార్సియా దీవి అమెరికాకు అతి ముఖ్యమైనట్టిదని శ్రీ మొయినిహాన్ ఇటీవల మద్రాసులో చేసిన ప్రకటన ఎంతమాత్రం సహేతుకమైనది కాదని, గార్సియా దీవి అమెరికాకు 7 వేల కిలోమీటర్ల దూరంలో ఉందని, భారతదేశానికి అది ఎంతో చేరువలో ఉన్నదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

అమెరికా రాయబారి చేసిన ప్రకటనను మనకు వ్యతిరేకంగా వున్నట్లుగా పరిగణించి, శ్రీ మొయినిహాన్‌ను దేశంవిడిచి వెళ్ళవలసిందిగా ఆదేశించాలని శ్రీ భోగేంద్ర ఝా (సి.పి.ఐ) కోరిన సందర్భంలో శ్రీ స్వరణ్ సింగ్ పై విధంగా వ్యాఖ్యానించారు.

అయితే, శ్రీ మొయినిహాన్ చేసిన ప్రకటనను యథాతథంగా అన్నట్లుగా మాత్రమే పరిగణించాలని సభ్యులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

భారతదేశంలో ఉన్నది స్వేచ్ఛా సమాజం. భారత ప్రభుత్వానికి ఆమోదకరంకాకపోయినప్పటికీ, అమెరికాలోని మన రాయబారి మన ప్రభుత్వ వైఖరిని స్వేచ్ఛగా ప్రకటించడానికి అవకాశం ఉన్నట్లుగా అమెరికా రాయబారి కూడా తన ప్రభుత్వ వైఖరిని స్వేచ్ఛగా ఇక్కడ ప్రకటించవచ్చునని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

అమెరికా రాయబారిపై చర్య తీసుకోవాలని శ్రీ ఝా కోరుతూ, భారత ప్రభుత్వం ప్రకటించిన నిరసన మామూలుగానే వున్నదని, అమెరికా ప్రభుత్వం డీగో గార్సియా దీవిలో యుద్ధ స్థావర నిర్మాణానికి ఉపక్రమించినదని శ్రీ మొయినిహాన్ చేసిన వ్యాఖ్యలను గురించి ప్రస్తావించారు.

శ్రీ మొయినిహాన్ చేసిన ఈ వ్యాఖ్యలో భారత ప్రభుత్వం బహిరంగంగా చేస్తున్న ప్రకటనలు కాక, మరొక విధంగా తనకు ఈ విషయాన్ని గురించి తెలియచేసిందన్న అర్థం ఇమిడి వున్నదని శ్రీ ఝా అన్నారు.

అయితే ఈ అర్థాన్ని శ్రీ స్వర్ణసింగ్ త్రోసిపుచ్చుతూ, హిందూ మహాసముద్రం శాంతి నిలయంగా వుండాలని అన్నారు. భారతదేశం తన అభిప్రాయాలను అమెరికాకు, బ్రిటన్‌కు కూడా తెలియచేసింది.

హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలన్న విషయాన్ని ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లతోసహా ఇతర పరిసర ప్రాంతంలోని దేశాలు నొక్కి చెబుతున్నాయి. కనుక ఆ దీవిలో సైనిక స్థావరాల ఏర్పాటును భారత్‌తోసహా ఈ దేశాలన్నీ వ్యతిరేకిస్తున్నాయి. అయితే ఇంత నిరసన వ్యక్తమౌతున్నప్పటికీ, అమెరికా, బ్రిటన్‌లు అక్కడ సైనిక స్థావరంనిర్మించాలనే నిశ్చయించాయి. వాస్తవానికి ఆ కార్యక్రమానికి ఉపక్రమించాయి కూడా అని శ్రీ సింగ్ అన్నారు.

అమెరికన్ కాంగ్రెస్ వ్యవసాయ విషయాల కమిటీ అధ్యక్షుడు భారతీయ విదేశాంగ విధానంపై చేసినట్లుగా చెప్పబడుతున్న వ్యాఖ్యానాన్ని గురించి కూడా శ్రీ స్వర్ణసింగ్ ప్రస్తావించారు. ఈ వ్యాఖ్యానంపై కూడా శ్రీ మొయినిహాన్ తన అభిప్రాయం వ్యక్తపరచటం జరిగింది. శ్రీ మొయినిహాన్ వాస్తవానికి అమెరికన్ కాంగ్రెస్ వ్యవసాయ విషయాల కమిటీ అధ్యక్షుని అభిప్రాయంతో ఏకీభవించినట్లుగా కన్పించడం లేదని శ్రీ సింగు అన్నారు.

వియత్నాంలో భారతదేశం అమెరికా విదేశాంగ విధానాన్ని వ్యతిరేకించినందువల్ల ఆ దేశం (భారత్) అమెరికాకు చేసే చక్కెర ఎగుమతి కోటాను హెచ్చించడం జరుగదని భారతీయ చక్కెర మిల్లుల అసోసియేషన్ ప్రతినిధి ఒకరితో అమెరికన్ కాంగ్రెస్ వ్యవసాయ విషయాల కమిటీ అధ్యక్షుడు అన్నారు.

షరతులతో కూడిన ఆర్థిక సహాయాన్ని భారతదేశం ఎన్నడూ అంగీకరించలేదని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

"పరిణామాలు ఏవిధంగా వున్నప్పటికీ, ప్రధాన విషయాలలో భారతదేశం తన విధానాలను మార్చుకొనే ప్రసక్తి లేనేలేదు. చక్కెర కోటా వున్నా, లేకపోయినా, భారతదేశ విధానం స్పష్టంగానూ, సూటిగానూ వున్నది. దానిపై వ్యాఖ్యానించే హక్కు ఎవరికీ లేదు అని శ్రీ స్వరణసింగు అన్నారు.

రాజ్యసభకు ఆంధ్రనుండి అభ్యర్థులు

పార్లమెంటరీ బోర్డు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 6 : ఆంధ్రప్రదేశ్ నుండి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెసుఅభ్యర్థులుగా కమ్యూనికేషన్లమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి గార్లను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది. వీరితోపాటు శ్రీ ఎం. ఆనందం, శ్రీ ఎ. ఎస్. కేశవరావు, శ్రీమతి రోడామిస్త్రీ, శ్రీ నరసింహారెడ్డి పేర్లను కూడా ఖాయం చేశారు.

వెనుకటి సభ్యులయిన శ్రీ ఎస్. నారాయణప్ప, శ్రీ ఎం. శ్రీనివాసరెడ్డి, శ్రీ ఎ. జోసెఫ్‌లకు తిరిగి పోటీ చేయడానికి అవకాశం కల్పించలేదు.

దేశంలో ముతకధాన్యాల రవాణాపై ఆంక్షలు రద్దు

ప్రస్తుత ఆహార పరిస్థితిదృష్ట్యా ప్రభుత్వం నిర్ణయించినట్లు లోక్‌సభలో ఫకురుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 : దేశంలో ముతక ధాన్యాల రవాణాపై గల అన్ని ఆంక్షలను వెంటనే రద్దు చేస్తున్నట్లు వ్యవసాయ మంత్రి శ్రీ ఫకురుద్దీన్ అలీ అహ్మద్ నేటి మధ్యాహ్నం లోక్‌సభలో ప్రకటించారు. ఆంక్షల సడలింపు నేటినుంచే అమలులోకి వచ్చినట్లు ఆయన తెలియజేశారు.

దేశంలోని ఆహార పరిస్థితిని సమీక్షించిన అనంతరం, దేశ వ్యాప్తంగా ముతక ధాన్యాల రవాణాను ఏవిధమైన ఆంక్షలు లేకుండా అనుమతించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు శ్రీ ఫకురుద్దీన్ అలీ అహ్మద్ తెలియజేశారు.

శ్రీ ఫకురుద్దీన్ ఈ ప్రకటన చేసినప్పుడు "ఆలస్యంగానైనా సముచిత నిర్ణయం తీసుకున్నారు'' అని కొందరు ప్రతిపక్ష సభ్యులు వ్యాఖ్యానం చేశారు.

ముతక ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్‌ను, అవి అభిన్నున్నవా, లేవా? అనే విషయాన్ని ప్రభుత్వం జాగరూకతతో పరిశీలించిన పిమ్మట, ఈ ఏడాది జనవరి నెలాఖరులో ముతక ధాన్యాలు రవాణాపై ఆంక్షలను తొలగించినట్లు శ్రీ అహ్మద్ వివరించారు.

అంతేకాకుండా, రాష్ట్రాలలో ముతక ధాన్యాల రవాణాపై గల ఆంక్షలను తొలగించవలసిందిగా అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను కూడా కేంద్రం సలహా ఇచ్చినట్లు ఆయన చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వాలచే నిర్ణయించబడిన ఏజంట్లు, అట్టి ముతక ధాన్యాలను ఇతర రాష్ట్రాలనుంచి కొనుగోలుచేసి, రవాణా చేయడానికి వీలు కల్పిస్తూ, అంతర్ రాష్ట్రీయ రవాణాపై గల ఆంక్షలను కూడా సడలించాలని రాష్ట్రాలకు కేంద్రం ఆదేశించినట్లు ఆయన వివరించారు.

వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. పి. సిందే ఇదేవిధమైన ప్రకటనను తర్వాత రాజ్యసభలో చేశారు.

ప్రస్తుత ఖరీఫ్ సీజన్‌కు ముతక ధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యం 16.5 లక్షల టన్నులుగా నిర్ణయించారు. అయితే గత నవంబర్ నుంచి ఇంతవరకు మూడు లక్షల టన్నులు మాత్రమే ప్రొక్యూర్‌మెంట్ జరిగింది.

ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల పదవుల రద్దు

హైదరాబాద్, మార్చి 6 : ఆస్పత్రులలో ప్రస్తుతం అమలులో ఉన్న ఆనరరీ మెడికల్ ఆఫీసర్స్' నియామకం పద్ధతిని రద్దుచేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2 వ తేదీన ఒక ఉత్తర్వు జారీ చేసింది.

ఈ పద్ధతిక్రింద మెడికల్ ఆఫీసర్లుగా నియమితులైన వృద్ధ డాక్టర్లు పేద ప్రజలకు సహకరించకపోగా, ఈ పదవిని స్వప్రయోజనాలకు వినియోగించుకుంటున్నారనే అంశం విశదమైనందున దీనిని రద్దుచేస్తున్నట్లు యీ ఉత్తర్వులో పేర్కొన్నారు.

ఆస్పత్రులలోఅవసరమైనప్పుడు వీరినుంచి సహకారాలు లేకపోగా, యువకులై, ఉత్సాహవంతులై, తమ నైపుణ్యాన్ని ప్రదర్శించాలనుకునే యువడాక్టర్లకు అవకాశాలు కూడా లేకుండా పోయినందున యీ 'ఆనరరీ మెడికల్ ఆఫీసర్స్ పద్ధతికి స్వస్తి వాచకం పలుకుతున్నట్లు కూడా యీ ఉత్తర్వు పేర్కొన్నది.

శ్రీ కృష్ణమాచారి పరిస్థితి ఆందోళనకరం

మద్రాసు, మార్చి 6 మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి పరిస్థితి నేటి సాయంత్రం మరింత విషమించింది. ఉదయం నుండే ఆయన పరిస్థితి రానురాను అధ్వాన్నం అవుతున్నట్లు వారి కుటుంబ సభ్యులు తెలియజేశారు.

గత శనివారం నుండి శ్రీ టి. టి. కృష్ణమాచారి మూత్రకోశ వ్యాధివల్ల తీవ్ర అస్వస్థతకు గురి అయ్యారు.

చలే-చలే



ధరలపెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన చేయమని ఆయన సవినయంగా కోరుతున్నాడు. గుజరాత్ సంఘటనల తర్వాత విద్యార్థుల శక్తిసామర్థ్యాల ప్రభావం ఆయనమీదకూడా బాగా పనిచేసి ఉంటాది

ఒరిస్సాలో 18 మందితో శతపథి కొత్త మంత్రివర్గం పదవీ స్వీకారం

భువనేశ్వర్, మార్చి 6: ఒరిస్సాలో శ్రీమతి నందినీ శతపథి నాయకత్వాన 18 మంది సభ్యులుగల కాంగ్రెస్ నూతన మంత్రివర్గం నేటి ఉదయం 11-15 గంటలకు పదవీ ప్రమాణస్వీకారం చేసింది.

రాజభవనలో ప్రత్యేకంగా జరిగిన ఉత్సవంలో గవర్నర్ శ్రీ బి. డి. జెట్టి మొదట శ్రీమతి శతపథిచేత, ఆతర్వాత కేబినెట్ మంత్రులు, స్టేట్‌మంత్రులు, డిప్యూటీ మంత్రులచేత పదవీస్వీకార ప్రమాణాలు చేయించారు.

శ్రీమతి శతపథి

శ్రీమతి శతపథి సరిగ్గా సంవత్సరం 5 రోజుల తర్వాత నేడు ప్రమాణ స్వీకారంచేశారు. పార్టీనుంచి భారీఎత్తున ఫిరాయింపులమూలంగా 1973 మార్చి 1 న శ్రీమతి శతపథి మంత్రివర్గం రాజీనామా చేసింది.

అసెంబ్లీకి ఎన్నికైన అనేకమంది నూతన సభ్యులు, సివిల్, మిలిటరీ అధికారులు, పార్లమెంట్ సభ్యులు ఈ ఉత్సవానికిహాజరయ్యారు.

నేటి మంత్రివర్గంలో ఆరుగురు కేబినెట్ మంత్రులు, 9 మంది స్టేట్ మంత్రులు, ముగ్గురు డిప్యూటీ మంత్రులు వున్నారు. డిప్యూటీ మంత్రులలో ఒకరైన ఉత్కళ ప్రదేశ్ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ జగన్నాథ పట్నాయక్ నేడు ప్రమాణస్వీకారం చేయలేదు. ఆయన తర్వాత పదవీస్వీకారం చేయవచ్చు.

నేడు పదవీస్వీకార ప్రమాణం చేసిన మంత్రులు వీరు :

కేబినెట్ మంత్రులు : శ్రీ వినాయక్ ఆచార్య, శ్రీ బంకబిహారీదాస్, శ్రీ ఆదువాడ్ దశరథపాత్ర, శ్రీ శ్రీవల్లభ పాణిగ్రాహి, శ్రీ లక్ష్మణ్ మల్లిక్.

స్టేట్ మంత్రులు: శ్రీయుతులు మోహన్ నాయక్, హబీబుల్ రెడ్, రామచంద్ర ఉలాకా, బ్రహ్మానంద బిశ్వాల్, దేవలోచన్ శేఖర్‌దేవ్, డాక్టర్ కృపాసింధు భోయ్, వేసంత్ బలియార్‌సింగ్, కసూర జరణ్ లెంకా, భాగీరథి గోమాంగో.

డిప్యూటీ మంత్రులు : శ్రీయుతులు షేక్ ముత్లూబ్ అలీ, కోరియా మాఝి.

ఈ కొత్త మంత్రివర్గంలో కేబినెట్ మంత్రులైన శ్రీ వినాయక్ ఆచార్య, శ్రీ బంకబిహారీదాస్, శ్రీ వల్లభ పాణిగ్రాహి, శ్రీ లక్ష్మణ్ మల్లిక్‌లు 1973 మార్చి 1 న రాజీనామాచేసిన శ్రీమతి శతపథి పాత మంత్రివర్గ సభ్యులే. స్టేట్‌మంత్రులలో ముగ్గురు పాతవారు,ఆరుగురుకొత్తవారువున్నారు. ముగ్గురు డిప్యూటీ మంత్రులు కూడా కొత్తవారే.

అసెంబ్లీ ప్రస్తుత స్పీకర్ శ్రీ నందకిషోర్ మిశ్రా, కొత్త స్పీకర్‌గా ఎన్నుకోబడనున్న శ్రీ బి.యం. మహంతి (మాజీమంత్రి) కూడా ఈ ఉత్సవానికి రాలేదు.

శ్రీమతి శతపథి, ఆమె మంత్రివర్గ సభ్యులు ప్రమాణ స్వీకారోత్సవానంతరం రాజభవన్ బయటకు రాగానే అశేష ప్రజానీకం వారిని ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపు రాజభవననుంచి శ్రీమతి శతపథి నివాసంవరకు సాగింది.

పుదుచ్చేరిలో అన్నా డి.ఎం.కె. మంత్రివర్గం

శ్రీ రామస్వామితో ముగ్గురు మంత్రుల ప్రమాణస్వీకారం

పుదుచ్చేరి, మార్చి 6 : పుదుచ్చేరిలో శ్రీ యస్. రామస్వామి నాయకత్వాన గల నలుగురు సభ్యుల అన్నా డి. యం. కె. తొలి మంత్రివర్గం నేడిక్కడ రాజనివాస్‌లో ప్రమాణ స్వీకారం చేసింది.

అన్నా డి. యం. కె. అవతరించిన సంవత్సరములోగానే ప్రప్రథమంగా ఏర్పడిన ఈ మంత్రివర్గంలో శ్రీ రామస్వామి గాక, శ్రీ డి. రామచంద్రన్, శ్రీ వి. యం. సి. వరదపిళ్ళై శ్రీ యస్. వెంకటస్వామి వున్నారు.

నేటి మంత్రివర్గ పదవీ స్వీకారంతో, జనవరి 3 న పుదుచ్చేరిలో ప్రవేశపెట్టిన రాష్ట్రపతి పాలనను కూడా రద్దుచేశారు.

రాజ నివాస్‌లో సాయంత్రం 3-30 గంటలకు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ చెడ్డీలాల్ ఈ నలుగురిచేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ ఉత్సవానికి కాంగ్రెస్, డి. యం. కె. సభ్యులు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కామిచెట్టి హాజరు కాలేదు.

పుదుచ్చేరిలో ఐదవ మంత్రివర్గమైన శ్రీ రామస్వామి మంత్రివర్గం అన్నాడి.యం.కె. తొలి మంత్రివర్గమేగాక, మొట్టమొదటి మైనారిటీ ప్రభుత్వం కూడా.

ముఖ్యమంత్రి నియామకం

ఫిబ్రవరి 24 న జరిగిన ఎన్నికల తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ చెడ్డీలాల్

మిగతా 6వ పేజీలో

రైలు ఇంజన్‌తో ట్రక్కు ఢీకొని 9 మంది మృతి

రాజగిరి, మార్చి 6: కార్మికులను తీసుకు వెళుతున్న ట్రక్కుఒకటి గతరాత్రి ఇక్కడికి సమీపంలోని పండిట్‌పూర్ గ్రామంవద్ద రైల్వే లెవల్ క్రాసింగ్‌వద్ద ఒక రైలింజన్‌తో ఢీకొను ఫలితంగా 9 మంది మరణించారు. 26 మంది గాయపడ్డారు.

కార్మికులు బిహార్‌షరీఫ్ నుంచి గయకు వెళుతుండగా ఈ ప్రమాదం వాటిల్లింది. ట్రక్కుబాగా దెబ్బతిన్నది. గాయపడినవారిని రాజగిర్ ఆస్పత్రిలో చేర్చారు.

న్యూఢిల్లీ, మార్చి 6: ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంటు వయస్సును 58 సంవత్సరాలనుండి 60 సంవత్సరాలకు పెంపుచేయాలనే ప్రతిపాదన ఏదీలేదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ లోక్‌సభలో నేడు ప్రకటించారు.

'పారిశ్రామిక విధానంలో మార్పుచేసే ప్రసక్తిలేదు'

ప్రపంచబ్యాంకుబృందంఅభిప్రాయంతో మనకు సంబంధంలేదని శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 6 ప్రపంచ బ్యాంకు పరిశీలన బృందం వ్యక్తంచేసిన అభిప్రాయాలకు అనుగుణంగా, మన ప్రభుత్వపారిశ్రామిక విధానంలో మార్పులుచేసే ప్రసక్తి లేదని పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో స్పష్టంచేశారు.

శ్రీ వి. నాయక్ అడిగిన ప్రశ్నకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, 'మన విధానాలను గురించి విమర్శించే హక్కు ఇతరులకు ఎంతమాత్రమూ లేదు. దేశఆర్థిక ప్రయోజనాలకు అనుగుణంగా, మన అభిప్రాయాల ప్రకారం మనం విధాన నిర్ణయాలు తీసుకొంటాము. ఎవరో కొందరికి అవి ఇష్టంలేకపోతే పోవచ్చు వారితో మనకెట్టి సంబంధంలేదు. అయితే నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఎవరినుంచి వచ్చినా పరిశీలించడానికి మనం ఎల్లప్పుడూ సిద్ధమే'' అని అన్నారు.

లైసెన్సింగ్ విధానాలను సరళం గావించే నిమిత్తం, గత నవంబర్‌లో ప్రవేశపెట్టిన పద్ధతి ఫలితంగా, అపరిష్కృతంగా పేరుకొనిపోయిన 3848 దరఖాస్తులలో 1453 దరఖాస్తులను పరిశీలించి, తగు చర్యలు తీసుకొనడం జరిగింది. అపరిష్కృతంగా వున్న దరఖాస్తుల సంఖ్య ఫిబ్రవరి 1 వ తేదీ నాటికి 2395. వాటిని కూడా కొద్ది నెలల్లోనే పరిష్కరించడం సాధ్యమని ప్రభుత్వం భావిస్తున్నది'' అని శ్రీ పి. నరసింహారెడ్డికి పారిశ్రామికాభివృద్ధి మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం ఎంతమాత్రమూ 'సరళం'' గావించలేదని ఈ సందర్భంగా ఆయన పునరుద్ఘాటించారు.

అయితే ఏ దరఖాస్తునైనా సరే, అది చేరిన లగాయితు 90 రోజులలోనే పరిశీలించి, మంజూరుచేసే విధంగా పారిశ్రామిక విధానాన్ని మెరుగు పరచడం జరిగిందని శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడించారు.

రైలు ప్రయాణపు చార్జీలు, రవాణా రేట్ల హెచ్చింపు సమంజసమే

రాజ్యసభలో డిప్యూటీమంత్రి ఖురేషీ సమర్థన

న్యూఢిల్లీ, మార్చి 6 : రైలు ప్రయాణపు చార్జీలు, రవాణా రేట్లను హెచ్చించడం సమంజసమేనని, ఈ హెచ్చింపువల్ల సామాన్య మానవునికి భారం ఎంతమాత్రం లేదని, రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషి నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు.

రైల్వే బడ్జెట్టుపై మూడు రోజులపాటు జరిగిన చర్చకు సమాధానమిస్తూ, రైల్వేలలో లోటును కూడా సామాన్యుల బడ్జెట్‌లోనే చెల్లించడంచే దేశంలో ద్రవ్యోల్బణం మరింత పెరిగి ఉండేదని కూడా ఆయన అన్నారు.

బడ్జెట్‌లో ఉప్పు రవాణా రేటు హెచ్చింపును పునః పరిశీలించవలసిందిగా శ్రీ హెచ్. డి. మాలవీయా (కాం) చేసిన సూచనను పరిశీలించగలమని శ్రీ ఖురేషి హామీయిచ్చారు.

ప్రతి రైల్వే మండలానికి ఒక రైల్వే కమిషన్ ఏర్పాటుకు రైల్వే మంత్రిత్వశాఖ నిర్ణయించుకున్నట్లు కూడాఆయన ప్రకటించారు.

బొగ్గు రవాణాపై వచ్చిన ఫిర్యాదులను గురించి ప్రస్తావించి, వివిధ మంత్రిత్వ శాఖల మధ్య యిప్పుడు సమన్వయం ఉన్నదని శ్రీ ఖురేషి చెప్పారు.

దుండగులచే రైల్వే స్టేషన్ లూటీ

అలహాబాద్, మార్చి 6: రైలుచార్జీల హెచ్చింపుకు నిరసనగా ఇటీవల హింసాత్మక సంఘటనలు జరిగిన సిరాతు స్టేషన్ ప్రక్కనేవున్న అకూరాయ్ అసిస్టెంట్ స్టేషన్ మాస్టర్‌ను 40 మంది నిన్న కట్టివేసి, స్టేషన్‌నుంచి రు 260లను దోచుకుపోయారు.

భద్రాచలం వద్ద న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీ

వనరులగురించి కేంద్రం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 6: ఆంధ్రప్రదేశ్‌లోని భద్రాచలంలో పబ్లిక్‌రంగంలో ఒక న్యూస్ ప్రింటు ఫ్యాక్టరీని నెలకొల్పే ప్రతిపాదన కేంద్రానికి అందినదని, పారిశ్రామికాభివృద్ధి శాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎం. బి. రాణా లోక్‌సభలో నేడు లిఖితపూర్వకంగా తెలిపారు.

రోజుకు 250 టన్నుల న్యూస్ ప్రింట ఉత్పత్తి చేయడానికి రు. 60 కోట్లతో యీ ఫ్యాక్టరీని నెలకొల్పాలని ప్రతిపాదించడం జరిగింది. అయితే భద్రాచలంలో లభించే ముడి పదార్థాలు, వనరులు గురించి అంచనాలు సేకరించడానికి కేంద్రం చర్యలు తీసుకొంటున్నది— అని శ్రీ రాణా స్పష్టంచేశారు.

పాఠ్యపుస్తకాల ప్రచురణకు చౌకగా ప్రింటింగ్ పేపరు

ప్రింటింగ్ పేపర్ కొరత, అధిక ధరలవల్ల లోక్‌సభలో పలువురు సభ్యులు ఆందోళన వెలిబుచ్చారు. ఇందువల్ల పాఠ్యపుస్తకాలప్రచురణ విభాగం బాగా దెబ్బతిన్నదని సభ్యులు తెలిపారు.

అప్పుడు పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం బదులు చెప్తూ, ప్రభుత్వం ముద్రించే పాఠ్యపుస్తకాలకు ప్రింటింగ్ పేపరుకు టన్ను రు. 3500 ల నుండి రు. 2750లకు తగ్గించి విక్రయించవలసినదిగా కోరినట్లు తెలిపారు.

అంతేకాక యీకాగితం ఉత్పత్తివ్యయాన్ని ధరలగురించి పరిశీలన జరపవలసినదిగా పారిశ్రామిక ధరలు—వ్యయాల వ్యవహారాల బ్యూరోను కోరారు. దీనితోపాటు ప్రైవేటు రంగంలోని పేపరు మిల్లులకు తమ ఫ్యాక్టరీల ఉత్పత్తి శక్తిని పెంపుచేసుకొందుకు లైసెన్సులు యిచ్చినట్లు శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పారు.

10-3-74 వ తేదీ సాయంత్రం 5 గం. లకు విజయవాడ, మొగల్రాజపురంలోని మధు గార్డెన్స్ నందు 'ఘంటసాల అంత్యాక్షరీ పాటల పోటీలు' జరుగును. రాగజ్ఞానము, స్వరజ్ఞానం వున్నవారు మాత్రమే పాల్గొనవలెను. ఈ నెల 8, 9 తేదీలలో ఎన్నిక చేయబడిన వారు మాత్రమే యీ పోటీకి అర్హులు. ఆహ్వానితులకు మాత్రమే ప్రవేశం.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ చతుర్దశి

1974 మార్చి 7, గురువారం
శుద్ధ చతుర్దశి పా. 5-55
మఖ రా. 9-51 వరకు
వర్జ్యం: ఉ.10-23లకు తె.5-17లకు

కామ బహిష్కరణము

బహిర్ముఖమైన మన సంకుచితాహంకారమును పారద్రోలి, దాని స్థానమున, మన ప్రకృతికి అధినేతగా పరమేశ్వరుని ప్రతిష్ఠింప జేయుటయే పూర్ణయోగాశయము. ఇందుకు మొట్టమొదటగా, కామమును బహిష్కరించుట అత్యవసరము. కామోపభోగమే మన ముఖ్యాశయముగ పరిగణించుట మానివేయవలెను. ఆధ్యాత్మిక జీవనమునకు పరిపుష్టి గూర్చునది కామముకాదు. పరమాత్మ యందలి స్వార్థరహిత విశుద్ధానందముచే అయ్యది పోషింప బడుచుండును.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 7, గురువారం

సమగ్ర విద్యాశాసనం ఆవశ్యకత

సక్రమంగా నడవని విద్యాసంస్థలను స్వాధీనం చేసుకోవాలన ఆలోచన రాష్ట్రప్రభుత్వానికి క్రొత్తగా కలగలేదు. విద్యార్థుల నుంచి విరాళాలు తీసుకుని ప్రవేశమిచ్చే విద్యాసంస్థలపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్న ఆలోచన కూడా రాష్ట్రప్రభుత్వానికి చాలా కాలంగా వుంది. రాష్ట్ర ముఖ్యమంత్రులు, విద్యామంత్రులు అనేక పర్యాయములు విరాళాలనుగురించి విద్యార్థులకు, నిధులు దుర్వినియోగం చేస్తున్న కళాశాలలను గురించి అధ్యాపకులకు ఎన్నో హామీలు ఇచ్చివున్నారు. ఈ హామీలలో ఏ ఒక్క హామీ అమలుజరిగినా పరిస్థితులు చాలా వరకు మెరుగై వుండేవి. తిరిగి అవే హామీలను ఇప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇవ్వవలసిన అవసరం వుండేది గాదు. లోగడ ముఖ్యమంత్రులు, విద్యామంత్రులు ఇచ్చిన హామీల వలెగాక శ్రీ వెంగళరావు ఇటీవల హైదరాబాద్‌లో విలేఖరుల గోష్ఠిలో ఇచ్చిన హామీలు కార్యరూపం దాల్చగలవని ఆశించేందుకు ఆధారాలు ఎక్కువగా కన్పిస్తున్నవి. సమగ్రమైన విద్యాశాసనాన్ని రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశంలో ప్రతిపాదింపనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. వెనుకటి మంత్రివర్గం కూడా ఈవిధమైన సమగ్ర విద్యాశాసనం గురించి ఆలోచన చేసి వున్నందున కొంత ప్రాథమిక కృషి పూర్తి అయింది. శాసనం కావడానికి ఎట్టి అవరోధాలు వుండవని ఆశింపవచ్చును. విద్యాసంస్థలను వ్యాపారసంస్థలుగా నిర్వహిస్తున్నవారి ఒత్తిడికి ముఖ్యమంత్రి గాని, విద్యామంత్రి గాని లొంగడం జరగదని కూడా ఆశింపవచ్చును. ఈ శాసనం గురించి విద్యామంత్రి ఏమీ వెల్లడించకపోయినా వారుకూడా విద్యారంగంలో సమగ్రమైన సంస్కరణలను ప్రవేశపెట్టి విద్యార్థుల సమస్యలకు శాశ్వత పరిష్కారాన్ని సాధించాలని పట్టుదలగా వున్నందున విద్యారంగాన్ని ఆవహించిన చిక్కులన్నీ శీఘ్రంగా తొలగిపోగలవని విశ్వసింపవచ్చును.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రయివేటు విద్యాసంస్థలు సక్రమంగా నడవని సందర్భాల్లో ప్రభుత్వమే స్వాధీనం చేసుకుని నిర్వహించేందుకు ఈ క్రొత్త శాసనంలో అవకాశం వుంటుందని వెల్లడించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఈరకం కళాశాలలు ఎన్నో వున్నవి. నెలలకొద్ది వేతనాలు ఇవ్వని పాఠశాలలు ప్రయివేటు యాజమాన్యం క్రిందనే గాక పురపాలక సంఘాల యాజమాన్యంలోనూ, సమితి పరిషత్ యాజమాన్యంలోనూ వుంటున్నవి. ఈ పాఠశాలల విషయంలో అధ్యాపకులు, ఉపాధ్యాయులు ఎన్ని విజ్ఞాపనలు చేసుకున్నా ప్రయోజనం లేకుండా వుంటున్నవి. ప్రయివేటు కళాశాలలను, పాఠశాలలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని సక్రమంగా నడపవచ్చును గాని పంచాయతీ సమితి, పరిషత్తు, పురపాలక సంఘాల పరంగా వున్న పాఠశాలల నిర్వహణను ప్రభుత్వం స్వీకరించడం సాధ్యం గాదు. విద్య విషయంలో అటు కేంద్రప్రభుత్వం నుంచి ఇటు పంచాయతీ సమితి వరకూ అన్ని సంస్థలకూ అధికారం వుంటున్నందువలనే పరిస్థితులు ఇంత అధ్వాన్నంగా తయారైనవి. విద్యపై అధికారాన్ని కేంద్రానికి దఖలు చేయడానికి రాష్ట్రప్రభుత్వాలు అంగీకరించవట్లే, విద్యాసంస్థలపై అధికారాన్ని రాష్ట్రప్రభుత్వానికి దఖలుపరచడానికి పంచాయతీ సమితులు జిల్లాపరిషత్‌లు, పురపాలక సంఘాలు సిద్ధంగాలేవు. వాస్తవానికి కొన్ని స్థానిక సంస్థల పాఠశాలల పరిస్థితులు ప్రయివేటు యాజమాన్యం క్రిందవున్న విద్యాసంస్థలకన్నా అధ్వాన్నంగా వుంటున్నవి. ఈ సమస్యాపరిష్కారానికి విద్యాబిల్లులో ఏ నిబంధనలను ముఖ్యమంత్రి చేర్చనున్నారో చూడవలసి వుంది.

ముఖ్యమంత్రి వెల్లడించిన వివరాలను బట్టి సమగ్ర విద్యాశాసనం కేవలం విద్యాసంస్థల నిర్వహణలోని లోపాలను సర్దుబాటు చెయ్యడానికి మాత్రమే ఉపయోగపడుతుంది. అందువల్ల విద్యాప్రమాణాలను పెంచేందుకు అవసరమైన పరిస్థితులు ఏర్పడే అవకాశం వున్నా అందుకు వేరే చర్యలను తీసుకోవలసి వుంటుంది. విద్యార్థుల కోరికలను మన్నించడంలో ఆంధ్రప్రదేశ్ విద్యామంత్రి చూపుతున్న చొరవ ప్రశంసనీయం. ఇంటర్మీడియట్ తరగతులకు సాధారణ బయాలజీ, సాధారణ గణితం వుండరాదని విద్యార్థులు ఆందోళన సాగించగా వెంటనే ఆ రెండు పాఠ్యాంశాలను తొలగిస్తూ విద్యామంత్రి ఉత్తరువులిచ్చి విద్యార్థులు సమ్మెకు దిగవలసిన అవసరం లేకుండా చేశారు. అందుకు విద్యామంత్రి శ్రీ యం. వి. కృష్ణారావును అభినందింపవలసి వుంది. ఈవిధంగా విద్యార్థుల కోరికలను పురస్కరించుకుని పాఠ్యాంశాలను బోధనా విషయాలను తగ్గించివేయడం వల్ల విద్యాస్థాయి పడిపోయే ప్రమాదం వుందనే వాదంతో ఏకీభవించేవారు కొద్దిమంది వుండవచ్చును. విద్యావిధానంలో మార్పులు తీసుకురావడానికిది సరియైన పద్ధతికాదని విద్యార్థుల కోరికలపట్ల అపారమైన సానుభూతిగల విద్యామంత్రికూడా అంగీకరింపవలసి వుంటుంది. సమగ్రమైన విద్యాశాసనాన్ని రూపొందించడంతో పాటు సమగ్రమైన విద్యావిధానాన్ని రూపొందించేందుకు కూడా ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు చర్యలు తీసుకోవలసి వుంటుంది. ఇప్పటికే నిరుపయోగమైన అనేక మార్పులను విద్యావిధానంలో చేయడం జరిగింది. సంస్కరణలను ఎక్కడ ప్రారంభించారో తిరిగి అక్కడికి వచ్చి సంస్కరణలను ఆపివేయడం జరిగింది. విద్యార్థులలో అసంతృప్తి ఏర్పడ్డానికి ఈ సంస్కరణలు కొంతవరకు కారణం కూడా. విద్యాస్థాయిని పెంచేందుకు సంకల్పించిన సంస్కరణలు అన్నీ ప్రమాణాలు పడిపోవడానికే దారి చేస్తున్నవి. విద్యావిధానంలో పేరుకున్నన్ని లోపాలు మరెందులోనూ లేవని చెప్పవచ్చును. ముందు విద్యాసంస్థల నిర్వహణ లోపరహితంగా ఆదర్శవంతంగా జరిగితే విద్యావిధానం కూడా ఈ మార్పులచే ప్రభావితమై క్రమంగా మెరుగు కావచ్చును. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అవసరాల దృష్ట్యా, ఆంధ్రప్రదేశ్‌లోగల ఉద్యోగ అవకాశాల దృష్ట్యా విద్యావిధానంలో మార్పులను తీసుకురావడం గురించి కూడా ఈ సమయంలోనే సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకుంటే ఎక్కువ ప్రయోజనం వుండవచ్చును. రాష్ట్రాలు స్వతంత్రంగా విద్యావిధానంలో మార్పులుచేస్తూనే వున్నందున ఆంధ్రప్రదేశ్ ముందడుగు వేయడానికి ఎట్టి ప్రతిబంధకమూ వుండరాదు. ఉన్నా పాటింపరాదు.

మాస్కో, మార్చి 6: సిరియా ఆయిల్ పరిశ్రమాభివృద్ధికై సోవియెట్ సహకారానికి సంబంధించిన ఒక దీర్ఘకాలిక ఒప్పందంపై సిరియా, సోవియెట్ యూనియన్‌లు ఒక ఒప్పందంపై సంతకాలు చేశాయని టాస్ న్యూస్ ప్రకటించింది.

జంటనగరాలలో వడ్డీ వ్యాపారులపై ఛార్జిషీటు

హైదరాబాద్, మార్చి 6. అధిక వడ్డీలను వసూలు చేస్తూ, మునిసిపల్ కార్పొరేషన్ ఉద్యోగులను బాధిస్తున్న ఆరోపణలపై చార్మినార్ డివిజన్ పోలీసులు నిన్న 13 మంది వడ్డీ వ్యాపారులపై చార్జిషీటు దాఖలు చేశారు.

దీనితో మార్చి 1-నుంచి చార్మినార్ డివిజన్ పోలీసులు చార్జిషీటు దాఖలుచేసిన వడ్డీ వ్యాపారుల సంఖ్య 30 కి పెరిగింది. వీరిలో ఎక్కువమంది పటాన్‌లని పోలీసు వర్గాలద్వారా తెలిసింది.

ఈ వడ్డీ వ్యాపారులను పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ బాబ్జీ నాయకత్వానగల బృందం మార్చి 4 న అరెస్టు చేసింది.

వీరిని విచారించగా వడ్డీ వ్యాపారంలో వీరు సాగిస్తున్న అనేక విషయాలు బయటపడ్డాయి. కొందరు వడ్డీ వ్యాపారులు ఋణంగా ఇచ్చిన అసలు మొత్తం రావివిరాద వచ్చే వడ్డీ వసూలుపట్ల ఆసక్తి చూపుతున్నారట. ఎందుకంటే ఈ వడ్డీ సంవత్సరానికి 60 శాతం వుంటుందట.

కొన్ని సందర్భాలలో వీరు డబ్బివ్వకుండా కొందరు ఏజంట్లద్వారా నిత్యావసర వస్తువులను ఇచ్చి, వాటిపై అధిక మొత్తాల వసూలు చేస్తుంటారని పోలీసులు తెలిపారు.

హైదరాబాద్, మార్చి 6: కర్నాటక రాష్ట్రంలోవలె ఆంధ్రప్రదేశ్‌లోని ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్ల ప్రతిపత్తిని లెక్చరర్లతో సమానస్థాయికి మార్చాలని శాసన మండలిసభ్యుడు శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

యు. పి. ఎన్నికలలో పార్టీ ఫిరాయింపుదార్లకు పరాజయం

4 రాష్ట్రాలలో 660 అసెంబ్లీ స్థానాలలో 304 మాత్రమే కాంగ్రెస్ కైవసం

న్యూఢిల్లీ, మార్చి 6: ఇటీవల నాలుగు రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలలో మొత్తం 660 అసెంబ్లీ స్థానాలలోనూ (క్రొత్త) కాంగ్రెస్ 304 స్థానాలను గెల్చుకొన్నది.

నాగాలాండ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మాత్రం ఆ రాష్ట్రంలోని పార్టీలే రంగంలోకి దిగాయికాని కాంగ్రెస్ అక్కడ పోటీచేయలేదు.

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీలోని 424 స్థానాలకు జరిగిన ఎన్నికలలో 215 స్థానాలు, ఒరిస్సాలోని 146 స్థానాలలో 69 స్థానాలు, మణిపూర్‌లోని 60 స్థానాలలో 13 స్థానాలు, పుదుచ్చేరిలోని 30 స్థానాలలో 7 స్థానాలు కాంగ్రెస్‌కు లభించాయి. మణిపూర్‌లో కాంగ్రెస్ పార్టీని ఒక ఇండిపెండెంటు సభ్యుడు బలపరుస్తున్నట్లుగా కూడా ఈ పార్టీ పేర్కొంటున్నది.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సా రాష్ట్రాలలో ఇంకా ఒక్కొక్క స్థానానికి ఎన్నికలు జరగవలసి వున్నది.

ఈ ఎన్నికలకు సంబంధించి మిగిలిన అఖిల భారత స్థాయిలోని పార్టీలు సాధించిన ఫలితాలు ఇవి:

1) జనసంఘంపార్టీ ఒక్క ఉత్తరప్రదేశ్‌లో మాత్రమే పోటీచేసి 61 స్థానాలు గెల్చుకొన్నది.

2) సి. పి. ఐ. మొత్తం 31 స్థానాలను గెల్చుకున్నది. (యు. పి. లో 16, ఒరిస్సాలో 7, మణిపూర్‌లో 6, పుదుచ్చేరిలో 2)

3) మార్క్సిస్టుపార్టీ 6 స్థానాలను సంపాదించుకొన్నది. (యు. పి. లో 2, ఒరిస్సాలో 3, పుదుచ్చేరిలో 1.

(4 పాత కాంగ్రెస్ 15 స్థానాలు గెల్చుకొన్నది (యు. పి. లో 10, పుదుచ్చేరిలో 5.

(5 సోషలిస్టుపార్టీ 9 స్థానాలను గెల్చుకొన్నది. (యు. పి. లో 5, ఒరిస్సాలో 2, మణిపూర్‌లో 2.

(6) స్వతంత్రపార్టీ 22 స్థానాలను గెల్చుకొన్నది. (ఒరిస్సాలో 22, యు. పి. లో 1).

(7) ముస్లింలీగ్‌కు ఉత్తరప్రదేశ్‌లో ఒక్కస్థానం మాత్రం లభించింది.

రాష్ట్రస్థాయిలోని పార్టీలలో బి. కె. డి (యు. పి. కి 106 స్థానాలు, ఉత్కళ కాంగ్రెస్ (ఒరిస్సా) కు 99 స్థానాలు, అన్నా డి. ఎం. కె. (పుదుచ్చేరి) కు 12 స్థానాలు, మణిపూర్ పీపుల్స్‌పార్టీకి 20 స్థానాలు, మణిపూర్ హిల్స్‌యూనియన్‌కు 13 స్థానాలు లభించాయి.

నాగాలాండ్‌లో యు. డి. ఎఫ్. కు 25 స్థానాలు, ఎన్. ఎన్. ఒ. కు 23 స్థానాలు పుదుచ్చేరిలో డి. ఎం. కె. కు 2 స్థానాలు లభించాయి.

ఇతర పార్టీలు, ఇండిపెండెంట్లుకలిసి మిగిలిన 35 సీట్లను గెల్చుకోవడం జరిగింది.

పార్టీ మార్పిడి దారులకు స్వస్తి

ఉత్తరప్రదేశ్ అసెంబ్లీఎన్నికలలో ఓటర్లు "ఆయారాం, గయారాం" అను ఎక్కువమందిని ఓడించారు.

ఈ రాష్ట్రంలో పార్టీల ఫిరాయింపుల వల్ల గత 7 సంవత్సరాలుగా సుస్థిరమైన రాజకీయ వాతావరణమే లేకుండా పోయింది.

మొత్తం 91 మంది పార్టీ మార్పిడిదారులు పోటీచేయగా వారిలో కేవలం 19 మంది మాత్రమే గెలుపొందారు. వీరిలో 17 మంది కాంగ్రెస్ టిక్కెట్లుపై పోటీ చేసినవారే. వీరిలో ఆర్గురు బి. కె. డి. నుంచి, ఆర్గురు జనసంఘంనుంచి, నలుగురు ఎస్. ఎస్. పి. నుంచి వచ్చినవారుకాగా మరొకవ్యక్తి కాంగ్రెస్ నుంచి మారి ఇండిపెండెంటు అయినాడు. మిగిలిన ఇద్దరిలో ఒకరు ఎస్. ఎస్. పి. నుంచి నిష్క్రమించిన వ్యక్తికాగా, మరొకరు కాంగ్రెస్‌ను విడనాడి, బి. కె. డి. లో చేరారు. అయిదేళ్లలో మూడుపర్యాయాలు పార్టీలు మార్చి పార్టీల ఫిరాయింపులో ఖ్యాతిని గడించిన శ్రీ జగదీష్ గాంధి ఈ ఎన్నికలలో పరాజితులైనారు.

యు. పి. లో మరొక మంత్రి పదవీ స్వీకారం

లక్నో, మార్చి 6: ఉత్తరప్రదేశ్‌లో శ్రీ బహుగుణ మంత్రివర్గంలో 12 వ సభ్యునిగా శ్రీ శాలిగ్రాం జైస్వాల్ నేటి ఉదయం పదవీ ప్రమాణ స్వీకారం చేశారు.

శ్రీ జైస్వాల్ పాత మంత్రివర్గంలోని ఆరోగ్యశాఖనే ఇపుడు నిర్వహిస్తారు. నిన్న పదవీస్వీకారం చేసిన కొత్తమంత్రుల జాబితాలకి శ్రీ జైస్వాల్ ఒక్కరే.

మారిషస్ రిపబ్లిక్ ఉత్సవాలకు శ్రీ యం. జి. ఆర్

మద్రాసు, మార్చి 6: అన్నా డి.యం.కె. ప్రధానకార్యదర్శి శ్రీ యం. జి. రామచంద్రన్ మార్చి 12 వ మారిషస్‌లో జరిగే రిపబ్లిక్ దినోత్సవాలలో పాల్గొంటారు.

మారిషస్ ప్రధాని ఆహ్వానంపై తానక్కడికి మార్చి 9 న బయలుదేరి వెళుతున్నట్లు శ్రీ రామచంద్రన్ నిన్న ఇక్కడ విలేకరులకు తెలిపారు.

కేంద్రంలో భూస్వాములు!

న్యూఢిల్లీ, మార్చి 6 : కేంద్రంలో భూస్వాములైన మంత్రులందరిలోనూ ఆరోగ్య, కుటుంబ నియంత్రణల శాఖ మంత్రి డాక్టర్ కరణసింగ్ అగ్రస్థానం అలంకరిస్తున్నారు.

డాక్టర్ కరణసింగ్‌కు మొత్తం 3613 కానాల (దాదాపు 451 ఎకరాలు) పొలం వున్నది.

కేంద్ర వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే, నేడు రాజ్యసభకు కేంద్ర మంత్రుల ఆస్తి వివరాలను తెలియ చేశారు.

రక్షణశాఖ మంత్రి శ్రీ జగ్జీవనరామ్ డాక్టర్ కరణసింగ్ తర్వాత స్థానాన్ని ఆక్రమిస్తున్నారు. ఆయనకు 357.35 ఎకరాలు వున్నది. కేంద్ర ఆహారశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీఅహ్మద్‌కు 50 బిఘాల పొలం వున్నది. సర్దార్ స్వరణసింగ్‌కు సుమారు 23 ఎకరాలు (184 కానాల) శ్రీ కె. రఘురామయ్యకు 20.56 ఎకరాలు, శ్రీ వై. బి. చవాన్‌కు 9 ఎకరాల 39 కుంటలు, శ్రీమతి ఇందిరా గాంధికి 4.71 ఎకరాల మేరకు వ్యవసాయ క్షేత్రాలు వున్నాయి.

సభలో వెల్లడైన వివరాల ప్రకారం శ్రీయుతులు టి. ఎ. పాయ్, రాజబహదూర్, భోలాపాశ్వాన్ శాస్త్రి, డి. కె. బారువాలకు వ్యవసాయ భూములు లేవని తేలింది. న్యాయశాఖ మంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలేకుకూడా వ్యవసాయభూములు లేవు. ఉన్నది ఆస్తి కూడా ఆయనకు లేదు.

కేంద్రంలోని స్టేట్ మంత్రులలో శ్రీ షానవాజఖాన్‌కు 48 ఎకరాల పొలం, 45 ఎకరాల పళ్ళతోటలు వున్నాయి.

శ్రీ ఓం మెహతాకు 5 ఎకరాలు, శ్రీ అన్నాసాహెబ్ షిండేకు 10 ఎకరాలు, ప్రొఫెసర్ షేర్‌సింగు 20 ఎకరాలు, శ్రీ ఆర్. కె. ఖాడిల్కర్‌కు 4 ఎకరాలు, వ్యవసాయ భూములు వున్నాయి. శ్రీయుతులు డి. పి. చటోపాధ్యాయ, నీతిరాజ్ సింగ్, మోహన్ ధారియా, కె. ఆర్. గణేశ్, శ్రీ ఐ.కె.గుజ్రాల్, డాక్టర్ సరోజినీ మహిషిలకు స్వంత ఆస్తి లేదని ఈ ప్రకటన ప్రకారం తేలింది.

శ్రీమతి గోల్డామేర్ ప్రభుత్వంలో చేరడానికి మోషేడయాన్ సమ్మతి

జెరూసలేం, మార్చి 6: ఇజ్రేల్ ప్రధాని శ్రీమతి గోల్డామేర్ ఏర్పాటుచేయబోయే నూతన మైనారిటీ ప్రభుత్వంలో చేరడానికి జనరల్ మోషేడయాన్ ఇష్టుడై అంగీకరించినట్లు ఇక్కడ అధికారికంగా ప్రకటించారు.

శ్రీమతి మేర్ నేడు అధ్యక్షుడు శ్రీ ఇ. కట్జిర్‌కు సమర్పించే మంత్రివర్గం జాబితాలో శ్రీ డాయన్ పేరును చేర్చినట్లు తెలుస్తున్నది.

జనరల్ మోషే డాయన్ ఇజ్రేల్ రక్షణ మంత్రిగా ఖ్యాతి గాంచిన విషయం పాఠకులకు విదితమే.

జెరూసలెంలో గతరాత్రి పొద్దుపోయిన తర్వాత జరిగిన సీనియర్ మంత్రుల సమావేశానంతరం శ్రీ డాయన్ క్రొత్త మంత్రివర్గంలో చేరడానికి నిర్ణయించుకున్నారు.

కోయంబత్తూర్, మార్చి 6 తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయంలో సేద్యసంబంధమైన రిఫ్రెషర్ కోర్సులు ప్రారంభించారు. ఇందువల్ల అక్షరాస్యులైన కర్షకులకు ఆధునాతన వ్యవసాయపద్ధతుల గురించి కొంత శిక్షణ లభిస్తుంది.

పొగాకుమార్కెట్‌లో సంక్షోభం: రైతాంగం ఇక్కట్లు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

గుంటూరు, మార్చి 6: పొగాకు కొనుగోలు ప్రారంభించిన పదిహేను రోజుల్లోనే మార్కెట్లలో తీవ్ర సంక్షోభం ఏర్పడి, ధరలు బాగా తగ్గిపోయినవి.

ప్రతి సంవత్సరం పొగాకు 3.5 లక్షల ఎకరాలలో 105 మిలియన్ కిలోలు పండింపగా ఈ సంవత్సరం పొగాకు 3 లక్షల ఎకరాలలో వేయగా పంట 85 మిలియన్‌లుమాత్రం వచ్చినది. అయినప్పటికీ ధరలు తగ్గిపోవడం చాల ఆశ్చర్యకరంగా యున్నది.

అనేకమంది రైతులు 50,000 ఎకరాలలో పత్తి పంటవేశారు. దీనికిముఖ్యకారణం ప్రత్తిమీద రైతుకు సంవత్సరానికిరు.2,000 లు ఆదాయంరాగా పొగాకు మీద రు 500లు వస్తుందనే నమ్మకం లేకుండా పోయింది.

ధరలు తగ్గడానికి కారణం గుత్త సంస్థలైన ఐ. ఎల్. టి. డి., నవభారత్ పొగాకు కంపెనీలు మార్కెట్‌ను వారికి అనుకూలంగా నడుపుతుండటమని రైతులు ఆరోపించారు. ఇంతవరకు సుమారు 40 మిలియన్ల కిలోల పొగాకు అమ్ముడయిందని అంచనా వేయబడినది. ఇదిగాక గత సంవత్సరం పొగాకు 7 మిలియన్ కిలోలు వ్యాపారస్తులదగ్గర యున్నది.

సుమారు 50,000 రైతులు ఆంధ్ర దేశంలో పొగాకు పండించుచున్నారు. ఈవ్యాపారంమీద సుమారు 30 లక్షల మంది ఆడ, మొగ కార్మికులు జీవనోపాధి చెందుతుంటారు.

పండే పంటలలో సగంపైగా దేశంలోని సిగరెట్టు ఉత్పత్తిదారులు వినియోగించుకొంటుండగా, మిగతాది ఇంగ్లండు, రష్యా, జపాన్ దిగుమతి చేసుకొంటాయి.

రష్యా 10 మిలియను కిలోల కొంటామని వాగ్దానం చేసి, 8 మిలియను కిలోల పొగాకు మాత్రమే ఫిబ్రవరి మొదటివారంలో నవభారత పొగాకు కంపెనీ, గుండలగు వారితో ఒప్పందం చేసుకొన్నది.

ప్రయివేటువ్యాపారస్తులతో ఒప్పందం చేసుకోవడంవల్ల రైతులకు నష్టం వస్తుందని, అందువల్లఎస్టేట్ ట్రేడింగ్‌కార్పొరేషన్‌లాంటి ప్రభుత్వ సంస్థలు ఒప్పందం చేసుకుని రైతుల వద్దనుంచి సరాసరి కొనే ఏర్పాటు చేయాలని అఖిలభారత పొగాకు రైతుల సంఘం కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది.

పొగాకు వ్యాపారస్తులు రైతులను కీలుబొమ్మలు చేసి, వారి యిష్టంవచ్చిన రేట్లకు కొంటున్నారని, డబ్బు యివ్వడం ఆలస్యం చేస్తున్నారని, ఐ. ఎల్. టి. డి. లాంటి సంస్థలు కారణం లేకుండా వారి కంపెనీకి తెచ్చిన పొగాకును 60 శాతం తిరగగొడుతున్నారని రైతులు ఆరోపించారు.

అదిగాక ఒకటవరకం గ్రేడు పొగాకు ఫిబ్రవరి 1 న క్వింటాల్ రు. 700 లు అమ్మగా, ఫిబ్రవరి 15 నాటికి క్వింటాలుకు రు. 200 నుంచి రు. 250 కి తగ్గిపోయింది. దీనికి కారణం నవభారత్ కంపెనీ కారణమని రైతులు ఆరోపించారు.

గత సంవత్సరం కంటే పొగాకు రైతులకు ధరలు బాగానే ఇస్తున్నామని, నష్టం రావడానికి అవకాశం లేదని పెద్ద పొగాకు వ్యాపార సంస్థలు అధికారులు తెలియజేశారు. అదీకాక, బ్యాంకులుఋణసౌకర్యం యివ్వడం ఈసంవత్సరం రిజర్వుబ్యాంకు ఆదేశానుసారం తగ్గించాలని అందువల్ల తాము అనేక ఆర్థిక ఇబ్బందులకు గురి అయినామని వ్యాపారస్తులు తెలియజేశారు.

బ్యాంకులలో డిపాజిట్లసుబటి, వ్యాపారస్తులకు ఋణసౌకర్యం కల్పిస్తున్నామని బ్యాంకు అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితులలో కేంద్రం ఈ ఆఖరి క్షణంలోనైనా జోక్యం చేసుకుని, స్టేట్ ట్రేడింగ్ కార్పొరేషను పొగాకు కొనుగోలు రైతులనుంచి సరాసరికొనేఏర్పాటు చేయాలని పొగాకు అభివృద్ధి మండలి అధ్యక్షుడు శ్రీ బి. వి. శివయ్య కేంద్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. శ్రీ శివయ్య నాయకత్వాన రైతుల ప్రతినిధివర్గం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వద్దకు వెళ్లి పరిస్థితులు తెలియజేయడానికి ఈవారంలో వెళ్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం పొగాకు రైతుల యిబ్బందులు తీర్చడానికి సుముఖంగా వున్నదని శ్రీ శివయ్య తెలియజేశారు.

మార్చి 10 నుండి రైల్వే గార్డుల ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 6 భారత రైల్వేలలో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది గార్డులు మార్చి 10 వ తేదీనుండి 'నిబంధన మేరకుపని'' చేసే ఉద్యమాన్ని ప్రారంభిస్తారు.

ఈ గార్డుల వేతనాల సమస్యను పరిష్కరించ గలవని రైల్వేమంత్రి హామీని యిచ్చిన దృష్ట్యా ''నిబంధన మేరకుపని'' ఆందోళన చేయాలన్న ప్రతిపాదనను వీరు గత సంవత్సరం జూన్ 9 వ తేదీన తిరస్కరించారు.

అయితే ఆ హామీని రైల్వేలలో అమలు జరప నందున యీ ఉద్యమంచేయక తప్పని సరి అవుతున్నదని, గార్డుల వేతనాల సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, యీ ఆలిండియా గార్డ్సు కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి శ్రీ సి. ఎల్. ఉపాధ్యాయ నిన్న యిక్కడ తెలిపారు.

బొంబాయిలో రెసిడెంట్ డాక్టర్ల సమ్మె విరమణ

బొంబాయి, మార్చి 6 తమకోర్కెల సాధనకై గత 16 రోజులుగా గవర్నమెంటు రెసిడెంటు డాక్టర్లు మునిసిపల్ డాక్టర్లు చేస్తున్న సమ్మెను నేడిక్కడ విరమించి విధులకు హాజరయ్యారు.

మహారాష్ట్ర ఆరోగ్య శాఖమంత్రి—డెంటు డాక్టర్ల సంఘం ప్రతినిధులు సుదీర్ఘ చర్చలు జరిపిన అనంతరం నిన్నరాత్రి సమ్మె విరమణకు నిర్ణయం గైకొన్నారు.

ఢిల్లీ జూనియర్ డాక్టర్ల సమ్మెకు సానుభూతిగా వీరి సమ్మెచేస్తున్న విషయం పాఠకులకు తెలుసును.

శ్రీ గోరంట్ల వెంకన్న శతజయంతి కార్యక్రమం మార్చి 7, 8, 9 తేదీలలో

చీరాల, మార్చి 6 మహాదాత స్వర్గీయ గోరంట్ల వెంకన్న శతజయంతి మార్చి 7,8, తేదీలలో తిస్సునముద్రంలోని సంస్కృత విద్యాపీఠంలో జరుగును. ఈ సందర్భంలో జరిగే సాంస్కృతిక సారస్వత కార్యక్రమాలతో పలువురు రాజకీయ, సాహిత్యనేతలు, పండితులు పాల్గొంటారు 7వ తేదీ ఉదయం పూర్ణాహుతితో ఈ ఉత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం గం 3—30కు భక్తకవి సమ్మేళనం జరుగుతుంది. శ్రీ కల్లూరి చంద్రశేఖర్ అధ్యక్షత వహిస్తారు. ధర్మాదాయశాఖ డిప్యూటీ కమీషనర్ శ్రీ కె.వి. నరసింహ పంతులు సభను ప్రారంభిస్తారు.

శుక్రవారం ఉదయం గం 9 లకు అన్నప్రదానం జరుగుతుంది. శ్రీ ఎన్. చెంచు రామానాయుడు అధ్యక్షత వహిస్తారు. శ్రీ కొప్పరపు సీతారామ వరప్రసాదరావు అవధానం చేస్తారు. సాయంత్రం శ్రీ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షతన పండిత సదస్సు జరుగును. 9 తేదీ సాయంత్రం గం 6 లకు రాష్ట్ర మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు అధ్యక్షతన సన్మానాలు జరుగుతాయి. తర్వాత శ్రీ వెంకన్న శిలావిగ్రహాన్ని కేంద్రమంత్రి శ్రీ కె. రఘురామయ్య ఆవిష్కరిస్తారు. ఒరియంటల్ కాలేజీ గ్రంథాలయానికి రాష్ట్రమంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు ప్రారంభోత్సవం చేస్తారు.

శ్రీ వగడ కోటయ్య ప్రభృతులు ప్రసంగిస్తారు.

ఇద్దరు ఆంధ్రులకు 'జీవనరక్షా' పతకాలు

హైదరాబాద్, మార్చి 6: ప్రాణాలకు సైతం తెగించి, యితరుల ప్రాణాలు రక్షించడంలో ధైర్య సాహసాలు ప్రదర్శించిన ఇద్దరు ఆంధ్రులకు రాష్ట్రపతి ''ఉత్తమజీవన రక్షా పతకాలు'' బహూకరించారు.

వీరిలో ఒకరు పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన స్వర్గీయ కె. కోటేశ్వరరావు రెండవ వారు సింగరేణి కాలరీస్‌లో గని కార్మికుడు శ్రీ బి. రాజరెడ్డి.

ఏనుగుదుర్రు డ్రైయిన్‌లో దూకి ఆత్మహత్య చేసుకోవాలని 1972 ఆగస్టు 4వ తేదీ ప్రయత్నించిన ఒక స్త్రీని కాపాడబోయి, ఆమెతోబాటు మునిగిపోయి ప్రాణాలు కోల్పోయిన కోటేశ్వరరావుకు యీ బహుమతి మరణానంతరం లభించింది.

సింగరేణి బొగ్గుగనిలో ఒక ప్రమాదంలో యిరుక్కున్న తోటి కార్మికుని రక్షించినందుకు శ్రీ రాజరెడ్డి యీ బహుమతి లభించింది. ఈ గనిలో యీ ప్రమాదం 1973 జనవరి 6 న జరిగింది.

ఇటీవలి ఎన్నికలపై సి. పి. ఐ. కేంద్ర కార్యవర్గం సమీక్ష

న్యూఢిల్లీ, మార్చి 6 భారత కమ్యూనిస్టు పార్టీ కేంద్ర కార్యవర్గ సమావేశాలు నేడిక్కడ ప్రారంభమయ్యాయి. నేటి సమావేశంలో, ఇటీవల కొన్ని రాష్ట్రాలలో జరిగిన ఎన్నికలను గురించి సమీక్షించారు.

నాలుగురోజులపాటు జరిగే ఈ సమావేశాలలో ఇంకా, యు. పి. ఒరిస్సా, మణిపూర్‌లలో కాంగ్రెస్‌తో కుదుర్చుకున్న ఎన్నికల సర్దుబాట్లను గురించి, పుదుచ్చేరిలో రెండు కాంగ్రెస్‌ల మధ్య ఒప్పందం ప్రభావాన్ని గురించి కూడా సమగ్రంగా చర్చిస్తారు.

ఇంకా పార్టీ కేంద్ర కార్యవర్గం చర్చించనున్న అంశాలలో గుజరాత్ పరిస్థితి, పార్టీ మహాసభ సన్నాహాలు మొదలైనవి ఉన్నాయి.

తెలుగునాడు

తెనాలి

గుంటూరు జిల్లా రైసు మిల్లర్ల సంఘం సమావేశంలో ఇన్‌కంటాక్సు కమిషనర్ శ్రీ కె. రామారావు ప్రసంగిస్తూ ఈ ఏడాది కేంద్ర బడ్జెట్‌లో ఆస్తిపరులకు ఇచ్చిన సదుపాయాలు మినహాయింపులుగూర్చి వివరించారు. ఆదాయంపన్నుచెల్లించవలసినవారు బీదవారి సంక్షేమానికి ఇచ్చే విరాళంగా భావించాలి అన్నారు.

శాసన మండలి సభ్యుడు శ్రీ కె. రోశయ్య అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ ఎన్. జె. కృష్ణమూర్తి, అధ్యక్షుడు శ్రీ కె. ప్రకాశరావు ప్రభృతులు ప్రసంగించారు. ఇన్‌స్పెక్టింగ్ అసిస్టెంటు కమీషనర్ శ్రీ ఎన్. సుబ్రహ్మణ్యం కూడా ఈ సభలో పాల్గొన్నారు.

• • •

ఆదాయం పన్ను శాఖ కమిషనర్ శ్రీ కె. రామారావు శ్యామశాస్త్రి త్యాగబ్రహ్మజయంతి ఉత్సవాలు ప్రారంభించారు. శ్రీ సీతారామ గానసభ ఉత్సవాలు జరుపుతున్నది.

శ్రీ వారణాసి సుబ్బారావు స్వాగతం చెప్పారు. తర్వాత శ్రీ పురాణం పురుషోత్తమశాస్త్రి గాత్ర కచేరీ జరిగింది. శ్రీ ఎన్.సి.హెచ్. కృష్ణమాచార్యులు వయొలిన్, శ్రీ కొవ్విడి సీతారాం మృదంగం వాయించారు.

విశాఖపట్నం

కన్యాకుమారికి పాదయాత్ర చేస్తున్న పలుగురు బెంగాలీ యువకులు ప్రదీప్ కుమార్ చౌదరి (నాయకుడు) నందకుమార్, మాలె కుమార్‌దాస్, దినేష్‌చంద్రపాల్ ఇక్కడకు వచ్చారు. వారు డమ్‌డమ్ ఆనామిక్లబ్ సభ్యులు.

శ్రీకాకుళంలో శాసన సభ్యురాలు శ్రీమతి బి. సరోజనమ్మ, విశాఖపట్నంలో శాసన సభ్యుడు డాక్టర్ ఎం. ఆర్. డిన్ ఇంకా అనేక మంది యువకులు తమకు సహాయ పడ్డారని వారు చెప్పారు.

కాకినాడ

కాకినాడ సారస్వత సంఘానికి శ్రీ లంకా వెంకటేశ్వరరావు, డాక్టర్ పి. వి. వి. సత్యనారాయణమూర్తి, అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

• • •

శ్రీ డి. శేష అప్పారావు ఇటీవల కాకినాడ న్యాయవాద సంఘంలో చేరి, సభ్యుడుగా ఎన్నికయ్యారు.

తుని

మార్చి 1 వ తేదీన తుని పట్టణ, తాలూకా సోషలిస్టు పార్టీ కార్యకర్తలు జిల్లా సోషలిస్టు పార్టీ సభ్యుడు శ్రీ పిట్టల అప్పారావు అధ్యక్షతనయిక్కడ సమావేశమై నిత్యావసర వస్తువుల ధరలను తగ్గించడానికి తగిన కృషి చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. శ్రీ ఎన్. సి. బాబు వందన సమర్పణ చేశారు.

మార్కాపురం

మార్కాపురం మార్కెట్‌లో గత అయిదు రోజులుగా నూనెలు లభించడంలేదు. ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. పట్టణంలో సిమెంట్ కొరత కూడా ఏర్పడింది.

• • •

బౌద్ధస్థూపాలువెలువడిన సింగరికొండకు మూడు మైళ్ళ దూరాన ఈ తాలూకాకు చెందిన గొల్లపల్లి గ్రామానికి రెండు మైళ్లలో ప్రతాపరుద్రుడు నిర్మించిన ఒక శివాలయం బయలుపడింది. ఈ శివాలయం శిథిలమై, పూడ్చుకుని పోయింది. శివరాత్రి రోజులల్లో ఇచ్చట శిథిలాలనుగమనించి త్రవ్వడంలో ఒకటిన్నర అడుగుల సాలగ్రామలింగం, భగ్నమైన పానవట్టంయినుకపై ఏ దేవాలయ నిర్మాణం జరిగినట్లు ఉంది. ప్రతాపరుద్రుని శిలాశాసనం బయల్పడింది. ఇది సుమారు 1400—1500 సంవత్సరాల నాటిదని చెబుతున్నారు. అచ్చటి నాగార్జున సాగర్ కాలవల సిబ్బంది, సమీప గ్రామస్థులు కలిసి ఈ శిథిలాలయ ఉద్ధరణకువర్యలు గైకొని సుమారు రు. 5 వేలు విరాళాలను వేయించారు.

గన్నవరం

గన్నవరంతాలూకా ఆంధ్రప్రదేశ్ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్‌కు శ్రీ ఎ.శివశంకరరావు అధ్యక్షులుగా, శ్రీ ఎం. టి. దాస్ కార్యదర్శిగా, శ్రీ ఎం. కోటేశ్వరరావు కోశాధికారిగా ఎన్నికయారు.

వరంగల్

మహాత్మ శ్రీ అనసూయాదేవి, జిల్లెళ్లమూడి అమ్మ తెలంగాణా జిల్లాలలో ఈ నెల 9 నుండి 20 వరకు పర్యటిస్తారని శ్రీ విశ్వజననీ పరిషత్తు కార్యదర్శి శ్రీ కొండముది రామకృష్ణ తెలియజేస్తున్నారు. అమ్మ జిల్లెళ్లమూడిలో మార్చి 9 న బయలుదేరి రాత్రికి డోర్నకల్ చేరుతారు. వాటర్ ట్యాంకు గ్రౌండ్సులో 10 తేదీ ఉదయం ఆమె ప్రజలకు దర్శనం ఇస్తారు. 11 న వరంగల్ చేరుతారు. అజాం జాహిమిల్లు ఆవరణలో ఆరోజు సాయంత్రం ప్రజలకు దర్శనమిస్తారు. తిమ్మాపూర్‌లో 13ఉదయం ఘనపూర్‌లో 13 సాయంత్రం - 14 సాయంత్రం పరకాల, 15 సాయంత్రం జమ్మికుంట 16 సాయంత్రం కరీంనగర్, 19 మహబూబాబాద్, 20 కారేపల్లి గ్రామాలలో ఆమె పర్యటిస్తారు. అక్కడి నుండి పల్నాడు తాలూకాలోని పిడిరికి 21 న వెడతారు. 24 తెనాలి వెడతారు. 26 న జిల్లెళ్లమూడికి చేరుకుంటారు.

జంషెడ్పూరు

బీహారు రాష్ట్రంలోని జంషెడ్పూరులో కళాశాల సంచయం వ్యాకోత్సవ అంశ్యంగా ప్రవాసాంధ్ర స్థాయిలో నాటికల పోటీ నిర్వహించారు. ఈ సంస్థ ఆంధ్రప్రదేశ్ నాట్య సంఘానికి అనుబంధ సంస్థగా వుంది.

మొదటిరోజున టెల్కో కార్మాగారం సీనియర్ వెల్ఫేర్ మేనేజరు శ్రీ హెచ్. ఎస్. వర్మ ప్రారంభోత్సవం చేశారు. స్థానిక ఆంధ్రసమితి (ఈస్ట్‌జోన్) అధ్యక్షుడు శ్రీ సి. వి. రమణ సావనీర్ విడుదల చేశారు.

రెండవ రోజున డాక్టర్ కె. వి. రమణ అధ్యక్షత వహించారు. స్థానిక ఆంధ్ర మహిళా సమితి (ఈస్ట్‌జోన్) అధ్యక్షురాలు శ్రీమతి డి. సుధ రామసరసు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ కె. రామచంద్రమూర్తి న్యాయనిర్ణేతగా వ్యవహరించారు.

ఆంధ్రమహిళా సమితి (ఈస్ట్‌జోన్) వారి సౌజన్యంతో బాలబాలికల నృత్యం పేటకార్యక్రమం జరిగింది.

ఉత్తమ ప్రదర్శనగా కళా భారతి బిలాస్‌పూర్‌వారి వాలను స్తంభాల ఆట, ద్వితీయ ఉత్తమ ప్రదర్శనగా ఆంధ్రభక్తజ్ఞ గ్రంమ్మరి జంషెడ్‌పూర్ వారి ఆగండి. కొంచెం ఆలోచించండి.

తృతీయ ప్రదర్శనగా యంగ్‌మెన్సు అసోసియేషన్ ఖిలాయ్‌వారి వ్యార ఫలితాలకు బహుమతులు ఇచ్చారు. ఉత్తమ రచనగా ఆంధ్ర కళాసమితి టాటానగర్‌వారి 'త్రివేణి' కి బహుమతి లభించింది. రచయిత శ్రీ గణేశ్ పాత్రో. ఉత్తమ నటుడుగా శ్రీ పి. వి. సుబ్బారావు, ఉత్తమ నటిగా కుమారి రూప, ఉత్తమ దర్శకుడుగా శ్రీ పి. వి. సుబ్బారావులకు బహుమతులు లభించాయి.

గుంటూరు

గుంటూరు స్పెషల్ మునిసిపల్ డబ్ల్యుఎల్‌సి సి.పి.ఎం. ఎలిమెంటరీ స్కూలు జూనియర్ రెడ్‌క్రాస్ ట్రూపునకు డిప్యూటీ ఇన్‌స్పెక్టరు శ్రీ సాగర్ రావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వి. వెంకటేశ్వర్లు (హెడ్మాస్టరు) శ్రీమతి బి. సునీతి కంటకుమారి శ్రీమతి కె. జయలక్ష్మి ప్రసంగించారు.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం ఫ్లాట్ మర్చంట్సు అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ తెలి అప్పారావు ఎన్నికైనారు. కార్యదర్శిగా శ్రీ మామిడి వెంకటేశ్వరరావు, కోశాధికారిగా శ్రీ కర్రి వెంకోరావు ఎన్నికైనారు.

గ్రహబలం

8-3-74 శుక్రవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి పగలు 3-4 కు, పుబ్బ రాత్రి 7-40 కు (తిథిద్వయం — పౌర్ణమి— బహుళ పాడ్యమి) ఈరోజు పగలు 3—4 తరువాత వర్జ్యమును గమనించి ప్రయాణములు, నూతన వస్త్ర స్వీకారము ఆడ్డ ఇండ్లు మారుట చేయవచ్చును.

మేషం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలలో ప్రత్యర్థుల పోటీవున్నా మీకు గౌరవం — ప్రోత్సాహం లభిస్తుంది. సంఘంలో పలుకుబడిసభ్యుల కార్యసాధన చేస్తారు.

వృషభం : అనుకూలమయినరోజు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. తలచిన పనులు గౌరవప్రదంగా సాగుతాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠల వృద్ధి విలాస జీవనం సంభవం.

మిథునం : ఆరోగ్యం లోపిస్తుంది కుటుంబ సమస్యలు — బంధు మిత్రుల సమస్యల చికాకు కలిగిస్తాయి. ప్రయాణాలలో శ్రమాధిక్యత. వ్యాగిరం వారికి ఆర్థిక మంచిది.

కర్కాటకం : కుటుంబ సమస్యలు వున్నా అధిక వ్యయం వున్నా వినోదాలు— విలాసాలు అనుభవిస్తారు. సంఘంలో పలుకుబడి, కార్యసాధన వృత్తిలో ప్రోత్సాహం సంభవం.

సింహం : కుటుంబఆర్థిక సమస్యలుంటాయి. స్త్రీలతో జాగ్రత్త మంచిది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా లేకపోయినా విరామమాత్రం వుండదు.

కన్య : ప్రయాణాలు ప్రయోజనాలు నెరవేరతాయి. ఆలోచనలు కలసి వస్తాయి. బంధు మిత్రులతో వినోదాలు — విలాసాలు అనుభవిస్తారు. కుటుంబ సౌఖ్యం వుంటుంది.

తుల : బంధు మిత్రుల బాధ్యతలు — కుటుంబ సమస్యలు అధిక వ్యయానికి దారితీసినా వృత్తి వ్యాపార రంగాలలో తగిన ప్రోత్సాహం లభిస్తుంది. సాహిత్య కళారంగాలలో ఆసక్తి చూపుతారు.

వృశ్చికం : ఆదాయాన్ని మించిన ఖర్చు లుంటాయి. మీ ఉదార గుణాలు [illegible] ప్రశంసాపాత్రమవుతాయి. వృత్తిలో ప్రోత్సాహం కార్యసాధన సంభవం.

ధనుస్సు : సరస ప్రసంగాలు వివాదంగా మారనీయకండి. కుటుంబ సమస్యల ప్రభావం కొంతవున్నా [illegible]

మకరం : ఉత్సాహంతో శ్రమను లెక్కచేయకుండా కృషిచేసి కార్యాలు సాధిస్తారు. వృత్తిలో పోటీ ఎదురైనా ఫలితం పొందుతారు. ప్రయాణాలు — విలాస జీవనం సంభవం.

కుంభం : సుఖంకోసం తాపత్రయం ఎక్కువవుతుంది. ఖర్చులు అదుపు చేయవలెను. ప్రయాణాలు కొన్నిటికి అనుకూలిస్తాయి. ధనిష్ఠ వారికి శ్రమాధిక్యత.

మీనం : శుభవార్తలు వింటారు. తలచిన పనులు నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో తగిన ప్రోత్సాహం సంభవం.

ఢిల్లీ వెళుతున్న గుజరాత్ విద్యార్థి నాయకుల ఘెరావ్

నవనిర్మాణ సమితిలో చీలికలు: ప్రతిపక్షాలు ఉద్యమాన్ని పెడత్రోవ పట్టిస్తున్నట్లు విమర్శ

అహమ్మదాబాద్, మార్చి 6: రాష్ట్ర అసెంబ్లీని రద్దుపరచే విషయమై కేంద్ర నాయకులతో చర్చలు జరుపడాన్ని వ్యతిరేకిస్తున్న కొంతమంది విద్యార్థులు నిన్న ఢిల్లీకి వెళ్లే నిమిత్తం ఇక్కడి విమానాశ్రయానికి వచ్చిన గుజరాత్ విద్యార్థి నాయకులను చుట్టుముట్టారు.

ఆరుగురు విద్యార్థి నాయకులు విమానాశ్రయానికి వచ్చారని, అయితే వారిలో ఒక్కరు మాత్రమే జనసమూహాన్ని తప్పించుకుని విమానంలోకి వెళ్లగలిగారని, మిగిలినవారు తమ ప్రయాణాన్ని రద్దుచేసుకొన్నారని తెలియవచ్చింది.

ఈ సంఘటనపై కేంద్ర నవనిర్మాణ సమితి అధ్యక్షుడు శ్రీ మనీషీజాని నిన్నరాత్రి ఒక ప్రకటనచేస్తూ, విమానాశ్రయం వద్ద ప్రదర్శన జరిపినవారు విద్యార్థులు కారని, ఆ ప్రదర్శకులకు ఒక ప్రతిపక్ష నాయకుడు నాయకత్వంవహించారని తెలియచేశారు. అయితే ఆయన ఆ ప్రతిపక్ష నాయకుని పేరును వెల్లడించలేదు.

రాష్ట్రంలో "పోలీసు అత్యాచారాల" గురించి రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరికి నిరసన తెలుపుతూ ఒక మెమొరాండాన్ని సమర్పించే నిమిత్తం సమితి ప్రతినిధివర్గం ఒకటి ఢిల్లీకి వెళ్లినట్లు శ్రీ జానీ పేర్కొన్నారు. రాష్ట్ర అసెంబ్లీ రద్దు విషయాన్ని గురించి కేంద్ర నాయకులు లెవరితోనూ చర్చించేటందుకు వారు ఢిల్లీకి వెళ్లలేదని ఆయన స్పష్టంచేశారు. రాష్ట్ర అసెంబ్లీని రద్దుపరచే వరకు కేంద్ర నాయకులతో చర్చలు జరిపే ప్రసక్తే లేదని కూడా ఆయన అన్నారు.

సమితి "ఢిల్లీచలో" పథకం ఒక పెద్ద వివాదాన్ని సృష్టించింది. అసలు సమితి భవిష్యత్తుకే ఇది విఘాతం కలుగజేయగలదా అనే సందేహాలు కూడా పొడసూపాయి. రాష్ట్ర అసెంబ్లీకన్న ముందుగా ఈ సమితే రద్దు కాగలదని అక్కడక్కడ వినవస్తోంది.

అహమ్మదాబాద్ నాయకులపై బరోడా సమితి విమర్శలు

ఇది ఇలా వుండగా అహమ్మదాబాద్ నాయకులపై బరోడా సమితి నాయకులు తీవ్రంగా విమర్శలు చేయడం ప్రారంభించారు.

కేంద్ర సమితి ధరల పెరుగుదల మాటను విస్మరించి, రాజకీయపరమైన విషయాలలో పడి కొట్టుకుపోతున్నదని బరోడా సమితి అధ్యక్షుడు శ్రీ నరేంద్ర తివారి, తదితరులు ఒక ప్రకటనలో ఆరోపించారు.

కర్నాటక బడ్జెట్‌లో రు. 19 కోట్ల మేరకు అదనపు పన్నులు

బెంగుళూరు, మార్చి 6: కర్నాటక ప్రభుత్వం తన 1974–75 వార్షిక బడ్జెటులో మొత్తం రు. 19 కోట్లమేరకు అదనపు పన్నులు విధించింది. బడ్జెట్లో మొత్తంమీద రు. 28.28 కోట్ల లోటు వున్నది.

ఆర్థిక మంత్రి శ్రీ ఎమ్. వై. ఘోర్పాడే నేడు రాష్ట్ర అసెంబ్లీలో బడ్జెటును సమర్పిస్తూ, ఉద్యోగులకు అదనపు కరవు భత్యంవిని మంజూరు చేయడం, పించను దారులకు వర్తింపు సౌకర్యాలు కల్పించడం వల్ల, బడ్జెటులోవి లోటు రు. 34.28 కోట్ల మేరకు హెచ్చగలదని అన్నారు.

కేంద్రం ఇప్పటికే పన్నులు విధించిన అనేక వస్తువులపై కర్నాటక రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అదనపు పన్నులు విధించింది. ప్రప్రథమంగా పట్టణ భూములపై పన్నును ప్రవేశపెట్టడం జరిగింది.

సిబ్బందికి డి ఏ. హెచ్చింపు

కర్నాటక రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు గత 1973 అక్టోబర్ 1వ తేదీనుంచి కరవు భత్యాన్ని రు. 7ల నుంచి రు. 10ల వరకు హెచ్చించినట్లు ఆర్థికమంత్రి ప్రకటించారు. నేడు అసెంబ్లీకి సమర్పించిన వార్షిక బడ్జెటులో ఈ విషయం పొందుపరచబడి వుంది.

శాసన సభ్యుల సంతాపం

హైదరాబాద్, మార్చి 6: విజయవాడ మునిసిపల్ కౌన్సిల్ మాజీ చైర్మన్ శ్రీ ఎన్. ఎం. ఎ. ఖుద్దూస్ మృతికి శాసనసభ్యులు శ్రీ ఆసిఫ్‌పాషా, శ్రీ డి. రామారావు సంతాపాన్ని తెలుపుతూ ఒక సందేశాన్ని పంపారు.

తమిళనాడు అసెంబ్లీలో తీవ్ర గందరగోళం

అన్నా డి. యం. కె. సభ్యుని వ్యాఖ్యపై 45 నిమిషాలపాటు సభలో వాగ్యుద్ధం

మద్రాసు, మార్చి 6: తమిళనాడు బడ్జెట్‌పై నేడు అసెంబ్లీలో చర్చ సందర్భంగా పలువురు సభ్యులు తీవ్ర వాగ్యుద్ధానికి దిగడంతో సభలో 45 నిముషాలసేపు గందరగోళం ఏర్పడింది. అన్నా డి. యం. కె. సభ్యుడు డాక్టర్ హెచ్. వి. హండే ప్రసంగిస్తూ చేసిన ఒక వ్యాఖ్యతో డి. యం. కె. సభ్యులు ఆగ్రహంతో లేచి పరస్పరం కేకలు వేసుకోవడంతో ఈ గందరగోళం తల ఎత్తింది.

ఆఖరుకు ఒక దశలో ఆరోగ్య మంత్రి శ్రీ కె. అంబజగన్, శ్రీ హండే గనుక తన వ్యాఖ్యను ఉపసంహరించుకోకపోతే ఆయనను ఒక నెలపాటు సభనుంచి సస్పెండ్ చేయాలని కోరుతూ ఒక తీర్మానం ప్రవేశపెట్టారు.

శ్రీ హండే సభా గౌరవాన్ని ఉల్లంఘించి, స్పీకర్‌ను కించపరిచే వ్యాఖ్యలు చేశారని మంత్రి అన్నారు. అయితే, కమ్యూనిస్టు నాయకుడు శ్రీ కె. టి. కె. తంగమణి లేచి ముందు ఇట్టి అనవసరపు తీర్మానాన్ని ప్రవేశపెట్టినందుకు మంత్రిని ఒక నెలపాటు సస్పెండ్ చేయాలని అన్నారు.

చివరకు శ్రీ హండే తన మాటలకు సభాధ్యక్షునిపై గౌరవంతో విచారం వెలిబుచ్చారు.

అంతకుముందు వాగ్యుద్ధం జరిగినపుడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి సభలో లేరు. ఆయన చివరకు వచ్చి ఆ విషయం గురించి పట్టుబట్టవద్దని కోరిన పిమ్మట సభలో మామూలు చర్చ సాగింది.

మొదట డాక్టర్ హండే మాట్లాడుతూ అన్నా డి. యం. కె., డి. యం. కె.ల మధ్య విలీనం ప్రసక్తే లేదని అన్నారు. అయితే అధికార పక్షానికి చెందిన సభ్యులు బడ్జెట్‌తో సంబంధంలేని ఈ ప్రస్తావనకు అభ్యంతరం తెలుపగా వాగ్యుద్ధం మొదలైంది.

తర్వాత ఆ సభ్యుడు అన్నా డి. యం. కె. లోకి డి. యం. కె. సభ్యులందర్నీ చేర్చుకోవడం జరిగిందని, వారిని చేర్చుకోడానికి ముందు పరిశీలన జరుగుతుందని, ప్రధాని కూడా కాంగ్రెస్, పాత కాంగ్రెస్‌ల మధ్య విలీనీకరణ సమస్య లేదని అంటూనే తగు పరిశీలన అనంతరం పాత కాంగ్రెస్‌లో వారిని కాంగ్రెస్‌లోకి చేర్చుకోవడం జరుగుతుందని చెప్పారని అన్నారు.

మహారాష్ట్రలో స్థానికులకు ఉద్యోగాలు

న్యూఢిల్లీ, మార్చి 6: ప్రభుత్వ రంగంలోని పరిశ్రమలలో ఉద్యోగాలు ఇవ్వడంలో స్థానికులకు ప్రాధాన్యం ఇవ్వాలని అయిదు సంవత్సరాలకు రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రంలోని పరిశ్రమలలో 80 శాతం వరకు ఉద్యోగాలు స్థానికులకు కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. ఇటీవలనే శ్రీ వి. పి. నాయక్ ప్రభుత్వం వివిధ పరిశ్రమలకు జారీ చేసిన సర్క్యులర్‌లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని కోరింది.

తమ ఉత్తర్వు విచక్షణలతో కూడింది కాదని మహారాష్ట్ర ప్రభుత్వ వర్గాలవారు తెలియజేశారు. 500 రూపాయల లోపు వేతనాలు గల ఉద్యోగాలన్నింటినీ స్థానిక ఎంప్లాయిమెంటు ఎక్స్చేంజి ద్వారా భర్తీ చేయాలని మహారాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఈ విషయమై న్యాయవాదుల సలహాలను కూడా రాష్ట్ర ప్రభుత్వం స్వీకరించింది.



అన్నా డి. ఎం. కె. మంత్రి వర్గం

(1వ పేజీ తరువాయి)

నివేదికను పరిశీలించిన రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు అన్నా డి. యం. కె. నాయకుడు శ్రీ యస్. రామస్వామిని పుదుచ్చేరి ముఖ్యమంత్రిగా నియమించారు.

శ్రీ రామస్వామి సలహాపై రాష్ట్రపతి శ్రీ గిరి మరి ముగ్గురు మంత్రులుగా శ్రీ డి. రామచంద్రన్, శ్రీ యం. పి. వరదపిళ్ళ (మాజీమంత్రులు), శ్రీ యస్. వెంకటస్వామి లను నియమించారు.

శ్రీ రామస్వామి లోగడ శ్రీ ఫరూక్ డి. యం. కె. మంత్రివర్గంలో హోంమంత్రిగా వున్నారు.

శ్రీ చెడ్డీలాల్ ఈ ఉదయం విలేఖరులతో మాట్లాడుతూ అసెంబ్లీలో అన్నాడి .ఎం.కె. కు ఇద్దరు కమ్యూనిస్టుల మద్దతువున్నందున మంత్రివర్గం ఏర్పాటుకు 12 మంది సభ్యులున్న ఆ పార్టీని సిఫార్సు చేసినట్లు చెప్పారు.

అన్నా డి. యం. కె. సుస్థిరప్రభుత్వాన్ని ఏర్పాటుచేస్తుందా? అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ ప్రస్తుతానికి సంతృప్తి చెందాను. ఈ విషయాన్ని మరికొద్ది రోజులలో జరుగనున్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశం ఋజువు చేస్తుంది" అన్నారు.

ఈ నలుగురు మంత్రులు గాక మరొక మంత్రి కూడా నియమించ బడగలరని శ్రీ చెడ్డీలాల్ చెప్పారు.

కమ్యూనిస్టులకు ఆహ్వానం

ముఖ్యమంత్రి కానున్న శ్రీ రామస్వామి ఈ ఉదయం శ్రీ చెడ్డీలాల్‌ను కలుసుకున్న విలేఖరులతో మాట్లాడుతూ కొత్త ప్రభుత్వంలో చేరడానికి కమ్యూనిస్టుపార్టీ తమ ఇద్దరు సభ్యులలో ఒకరిని నామినేట్ చేయగలదని ఆశాభావం వ్యక్తంచేశారు.

మంత్రివర్గంలో చేరవలసిందిగా కమ్యూనిస్టుపార్టీని ఆహ్వానించినట్లు ఆయన చెప్పారు.

తమ ప్రభుత్వం సుస్థిరంగా వుండగలదని అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ఈ నెల మూడవ వారంలో ప్రారంభం కాగలవని శ్రీ రామస్వామి తెలిపారు.

30 మంది సభ్యులున్న అసెంబ్లీలో అన్నా డి. యం. కె. కు 12, కమ్యూనిస్టులకు 2 కాంగ్రెస్‌కు 7, పాత కాంగ్రెస్‌కు 5, డి. యం. కె. కు 2, మార్క్సిస్టులు, ఇండిపెండెంట్లకు చెరొక స్థానంవున్నాయి.

సహకార రంగంలో నాలుగు నూలుమిల్లులు

లైసెన్సులు మంజూరు

హైదరాబాద్, మార్చి 6: సహకార రంగంలో నాలుగు నూలుమిల్లులు నెలకొల్పడానికి కోఆపరేటివ్ స్పిన్నింగ్ మిల్స్ రాష్ట్ర సమాఖ్యను కేంద్రం లైసెన్సులు మంజూరు చేసినట్లు నిన్న ఇక్కడ అధికారపూర్వకంగా ప్రకటించారు.

చిత్తూరు, నంద్యాల, ఆముదాలవలస, అదిలాబాద్‌లలో ఈ నూలుమిల్లులు ఏర్పాటు చేస్తారు.

ఇది ఇలా వుండగా అదిలాబాద్ జిల్లాలో పబ్లిక్ రంగంలో రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి సంస్థ నెలకొల్ప దలచిన నూలుమిల్లుల సముదాయానికి లైసెన్స్ మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి విజ్ఞప్తి చేసింది.

అమృతాంజనం

తలనొప్పి, జలుబు, ఇతర బాధలను నిరపాయంగా చప్పున పోగొడుతుంది

జలుబులు, వళ్లునొప్పి, కండరాల నొప్పి, బెణుకులు, తలనొప్పి—చప్పున తగ్గాలంటే అమృతాంజనం వాడండి. బాధగా వున్నచోట అమృతాంజనం రాయండి. తక్షణం బాధ మాయమవుతుంది. అమృతాంజనం చిన్న సీసాలలోనూ, అదాచేసే పెద్ద సీసాలలోనూ, తక్కువ ధరకు లభించే చిన్న డబ్బాలలోనూకూడా దొరుకుతోంది.

అమృతాంజనం 10 ఔషధాలు కలిసినది. అమృతాంజన్ లిమిటెడ్

తామర, గజ్జి, తదితర చర్మవ్యాధులను శక్తివంతముగా నివారించును
రింగోజోన్
ఆయింట్‌మెంట్ లేక లోషను


జోన్ కెమికల్ కంపెనీ, బొంబాయి-25.

అగ్రో కెమికల్స్‌కు ఆంధ్రలో స్టాకిస్టులు, డీలర్లు కావలెను

...జాట్ —మలాథియన్
...ర్క్‌ఫెడ్ —డి.డి.టి.బి.హెచ్.సి.,
...తృప్తులక్ష —ఎండ్రిన్ అండ్ సోహనగర్
—మరియు గ్రాన్యులేటెడ్
ఎన్.పి.కె. ఫర్టిలైజర్లు

డిస్ట్రిబ్యూటర్లు:
ధనుక ప్రైవేట్ లిమిటెడ్
259, కల్బాదేవిరోడ్, 3వ అంతస్తు, బొంబాయి-2.

'ఆహార సమస్య దృష్ట్యా కృష్ణా జలాల అవార్డు మార్పు అవసరం'

కేంద్రంపై ఒత్తిడి తీసుకురావలసిందిగా ముఖ్యమంత్రికి శ్రీ తెన్నేటి లేఖ

విశాఖపట్నం, మార్చి 6: ఆంధ్రశ్రేయస్సు దృష్ట్యా మాత్రమే కాక, జాతీయ ఆహార సమస్య పరిష్కారాన్ని దృష్టిలో పెట్టుకుని కూడా కృష్ణానదీజలాలపై ట్రిబ్యునల్ తీర్పులో ఐదు మార్పులకై ఒత్తిడి చేయాలని నేడు జై ఆంధ్ర ఫ్రంటు అధ్యక్ష వర్గం సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ముఖ్యమంత్రికి ఒక లేఖ వ్రాశారు.

నేడు ప్రపంచంలో బియ్యం కొరత ఏర్పడింది. భారతదేశం తనకు కావలసిన బియ్యాన్ని తానే ఉత్పత్తి చేసుకోవాల్సి వుంది. ఈ ఉత్పత్తి విస్తృతంగాను, త్వరగాను జరగాలి. లేకపోతే అది దేశ నాశనానికి దారి తీస్తుందని కూడా శ్రీ విశ్వనాథం హెచ్చరించారు. ఆంధ్రలో చౌకగాను, త్వరగాను, ఇతర ప్రాంతాలకన్నా ఆహారోత్పత్తి సాధ్యం అనే విషయాన్ని కర్నాటక లేక మహారాష్ట్రకు గాని ట్రిబ్యునల్‌కు గాని తమ వితండవాదంలో మనస్సుకు తట్టలేదని శ్రీ విశ్వనాథం పేర్కొన్నారు.

మార్పులు

ఆంధ్రకు కేటాయించిన 800 ల టి. ఎం. సి. లకు వాస్తవమైన లాభం చేకూరాలంటే ప్రతి ఎగువ రాష్ట్రం తన నిల్వలలో 13 టి. ఎం. సి. ల నీటినుండి నదిలోకి 8 టి. ఎం. సి. ల నీరు వదలాలి. లేకపోతే మొత్తం నీటిసరఫరాతగ్గే సమయంలో ఆంధ్రకి దుర్భర పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది" అని ఆయన సూచించిన మార్పుల్లో వివరించారు. గతేడాది 1,278 టి. ఎం. సి. ల నీరు మొత్తం సరఫరా అయింది అని కూడా ఆయన అన్నారు.

కోయినా ప్రాజెక్టుకు ఉపయోగించే నీటిని మళ్లించడంతో ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆయన సూచించారు. పశ్చిమదిక్కునకు గాక నదిలోకి మళ్లించాలని ఆయన కోరారు.

ట్రిబ్యునల్ అవార్డులోని 14 వ క్లాజును తీసివేయాలనికూడా శ్రీ విశ్వనాథం సూచించారు. ట్రిబ్యునల్ అవార్డులోని 14 వ క్లాజు గోదావరి నదీ జలాలను కృష్ణలోకి మళ్లించాలి అనే విప్రయోజనమైన తరచు చెప్పబడుతూవుండే వాదాన్ని తొలగించాలని, ఇది కేవలం బ్రిటిష్‌వారు సృష్టించిన కాశ్మీర్ తగాదా వలే వుంటుందని ఆయన అన్నారు.

డాక్టర్‌పై కేసు కొట్టివేత

ఏలూరు, మార్చి 6: ఏలూరు కేంద్ర కార్యాలయం ఆసుపత్రి మాజీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పి. వి. సుబ్బారావుపై వచ్చిన అవినీతి ఆరోపణలను హైదరాబాద్ అవినీతి నిరోధక సంస్థ స్పెషల్ జడ్జి ఫిబ్రవరి 28న కొట్టివేశారు.

"బ్రూ మంచి కాఫీ తెలివైనది నా భార్య"

దాదాపు రు. 3.25కి 30 కప్పుల కంటే ఎక్కువ స్ట్రాంగ్ కాఫీ వస్తుందని అంటుంది నా భార్య పద్మ. బ్రూ అత్యంత శ్రేష్ఠమైనది. ప్రతి కప్పులో దాని రుచి ఎంతో బాగుంటుంది.

మామూలు కాఫీ కంటే కప్పుకి కప్పు బ్రూ ధర ఎక్కువేమీ కాదు

నాకు తెలిసి నప్పటినుంచీ కాఫీ పొడినే వాడుతున్నాను.

ఇప్పుడు నేను త్రాగే ఇన్‌స్టెంట్ కాఫీ బ్రూ మాత్రమే. ఎందుకంటే బ్రూ రుచి మంచి కాఫీ రుచి. బ్రూ స్ట్రాంగ్ అయినది, చిక్కనయినది, కమ్మని రుచి గలది.

త్వరగా మీకు ఒక కప్పు కాఫీ కావాలన్నా, అనుకోని అతిథులు వచ్చినా బ్రూ ఎంతో సౌకర్యం అయినది.

బ్రూ తయారీ ఎంతో తేలికైనది.

బ్రూ రుచే మంచి కాఫీ రుచి

OBM 3301A/1

విచిత్రమైన పద్ధతులలో ఎన్నో బ్యాంకులను వంచించిన దొంగల ముఠా అరెస్టు

బెంగుళూరు, మార్చి 6: దేశంలోని పెద్ద పెద్ద బ్యాంకులను చాలాకాలంగా మోసంచేస్తున్న అంతర్రాష్ట్ర దొంగలముఠా నొకదానిని మంగళవారంనాడు ఇక్కడ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ముఠాలో ఆరుగురు సభ్యులు ఉన్నారు. వీరిని కనక నిన్న అరెస్టు చేసి వుండకపోయినట్లయితే, బెంగుళూరులోని ఎన్నో బ్యాంకులనుండి కొన్ని లక్షల రూపాయల మేరకు మోసం జరిగి వుండేదని పోలీసు కమీషనర్ శ్రీ ఎం. ఎల్. చంద్రశేఖర్ నేడిక్కడ విలేఖరులకు తెలిపారు.

పేరెన్నికగన్న ఈ ముఠాలోని సభ్యులందరికీ జమ్ము— కాశ్మీర్, ఢిల్లీ, లక్నో, హైదరాబాద్, అహమ్మదాబాద్, పాట్నావంటి నగరాలలోనే కాక, యు. పి., మధ్యప్రదేశ్ రాష్ట్రాలలోని పెక్కు పెద్ద పట్టణాలలోని వివిధ బ్యాంకులలో ఎకౌంట్లు వున్నాయి. ఈ ముఠా నాయకుడు ఢిల్లీకి చెందినవాడట. ఇతడు తనకు, తన అనుచరులకు మారు పేర్లతో 'బోగస్' ఎకౌంట్లు ఏర్పాటు చేశాడు. వీరందరూ ఆ యా బ్యాంకులలో కొంతకాలంపాటు వ్యాపారంచేసి, బ్యాంకు ఎకౌంటుదారులుగా విశ్వాసం సంపాదిస్తారు. చిన్న చిన్న మొత్తాలకు బ్యాంకు డ్రాఫ్టులు తీసుకోవడం ఈ చర్యలో ఒక భాగం. ఇలా ఒకటి రెండు సార్లు చేసి, వీరు నమ్మకస్తులుగా చలామణి అయ్యేవారు. తదుపరి ఈ ముఠాలో ఒక వ్యక్తి పెద్ద మొత్తంలో బోగస్ బ్యాంకు డ్రాఫ్టు డిపాజిట్టు చేసి, దీనితోపాటు ఆ బ్యాంకు ఉన్నతాధికారుల సంతకాలు గల 'ఎక్ఛేంజి మెమోలు' దఖలు పరుస్తాడు. ఈ ముఠావద్ద బోగస్ మెమోలు ఉన్నట్లు వెల్లడైంది. ఈ డ్రాఫ్టుపై ఈ ముఠాకు చెందిన మరొక సభ్యుడు డబ్బు తీసుకునేవాడు. ఇలా వీరు ఎన్నో సందర్భాలలో బ్యాంకులను మోసం చేశారు.

ముఠానాయకుని చరిత

ఈ అంతర్రాష్ట్రీయ ముఠా నాయకుని కథ మరీ విచిత్రంగా ఉంది. ఇతడు ఢిల్లీకి చెందినవాడు. అక్కడ యడ్వర్టైజింగ్ సంస్థ ఒకదానికి తాను ప్రతినిధినని యితడు బెంగుళూరులోని సుబ్రహ్మణ్యనగర్‌లో ఒక అద్దె యింటిలో వుంటున్నాడు. ఇతడు ఒక బోగస్ సిలురా కార్పొరేషన్‌ను యిక్కడ ప్రారంభించి, మల్లేశ్వరంలోని ఒక పెద్ద కంపెనీ యజమాని ప్రాపకం సంపాదించి, ఆ కంపెనీతో సంబంధాలు పెంచుకున్నాడు. నగరంలోని పెద్ద బట్టల వ్యాపారులలో ఒకరైన ఆ కంపెనీ యజమాని యితడిని మల్లేశ్వరంలోని బ్యాంక్ ఆఫ్ ఇండియాకు పరిచయం చేశారు. ఈ బ్యాంకులో యితడు కొంతకాలం ఎకౌంటు పెట్టాడు.

అంతేకాక, యితడు తన విశ్వాస పాత్రతను రుజువు చేసుకునే నిమిత్తం కొన్ని విజిటింగ్ కార్డులను, లెటర్‌హెడ్‌లను ముద్రించి దగ్గర వుంచుకునేవాడు. ఎప్పుడూ కొత్త డిజైనులు గల శిల్కుచీరలు గల 'బ్రీఫ్‌కేస్' చేతపట్టుకొని యితడు తరచు బ్యాంకులకు వస్తుండేవాడు.

యీవిధంగా యితడు పెద్ద శిల్కు వ్యాపారి అని రూఢి చేసుకున్నాడు.

అడ్డం తిరిగిన కథ

ఇది యిలా వుండగా, యితడు ఈ బ్యాంకులో రు.41వేలకు ఒక డ్రాఫ్టు జమచేశాడు. అనంతరం అందులో రు. 10 వేలు తీసుకున్నాడు. ఇంతవరకు యే అనుమానం లేకుండా బ్యాంకిని మోసం చేసిన యితడు తన అనుచరుడొకడు చేసిన మోసాన్నిగుర్తించలేకపోయాడు.

ఇతడు రు. 10 వేలు తీసుకువెళ్ళిపోయిన పిదప, మంగళవారంనాడు యితడివద్ద పని చేస్తున్న బీహారీ వంటవాడు, అనుచరుడు ఒకడు బ్యాంకివచ్చి తన నాయకుడు చేస్తున్న మోసం వివరాలు, అతని ప్రస్తుతనివాసం వివరాలు బయటపెట్టి వెళ్లిపోయాడు.

ఆ తరువాత ముఠా నాయకుడు తాను అంతకు ముందు వేసిన రు. 41 వేలలో మిగిలిన రు. 31 వేలు తీసుకుందుకు బ్యాంకుకు రాగా, అధికారులు అతనిని సాదరంగా ఆహ్వానించి కూర్చోబెట్టి, అతి రహస్యంగా ఈ విషయాన్ని పోలీసులకు తెలిపారు. ముఠా నాయకునితో బ్యాంకు అధికారులు మాట్లాడుతుండగా పోలీసులు అక్కడికి వచ్చి అతనిని అక్కడికక్కడే అరెస్టు చేశారు.

అంతేకాక, ఆ రాత్రంతా విశేష శ్రమచేసి పోలీసులు ముఠాలోని మిగిలిన సభ్యులను కూడా అరెస్టు చేశారు. ఈ దర్యాప్తులో పోలీసులు రు. 10 వేలు నగదు, ఎన్నో విజిటింగ్ కార్డులు, సిల్కు చీరలు, లెటర్‌హెడ్స్, పాస్ బుక్కులు, చెక్కు పుస్తకాలు, డ్రాఫ్టులు స్వాధీనంచేసుకున్నారు.

ఈ ముఠాలోని ఒక్క బీహారీ తప్ప మిగిలినవారందరూ ఢిల్లీకిచెందినవారే. ఈ వివరాలు తెలిపిన పోలీసు కమీషనర్ ఈ కేసు దర్యాప్తులో సహకరించిన మల్లేశ్వరం డివిజన్ పోలీసు అసిస్టెంటు కమీషనర్ శ్రీ ఎస్. ఎస్. హస్సే, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శ్రీ జి. ఆర్. పరమేశ్వరప్ప, సబిన్‌స్పెక్టర్లు శ్రీయుతులు బి. కె. నాయక్, హెచ్. వీరయ్యల సమయస్ఫూర్తిని, ధైర్య సాహసాలను ప్రశంసించారు.

ఈ ముఠాకు బ్యాంకులలో ఎంతవరకు మోసం చేసినదీ వివరాలను మల్లేశ్వరం పోలీసులు సేకరిస్తున్నారు.

శ్రేష్ఠంగా పనిచెయ్యటంలో ప్రథమస్థానం పొందినవి


పంపులు-మోటార్లు -మోనోబ్లాక్కు
బాలసుబ్రమణ్యా ఫౌండ్రి
కోయంబత్తూర్
PHONE: 24313 GRAMS: RUNWELL

నెల్కో
2 బ్యాండ్ల బడ్జెట్‌లో కొనండి 3 బ్యాండ్ల రేడియో
రూ. 234/- స్థానిక పన్నులు అదనం

3 బ్యాండ్ల నెల్కో
—అవంతి—
టాటావారి ఉత్పత్తి
CU-860-Tel

రాజ్‌కో ఎలక్ట్రానిక్సు, మెయిన్‌రోడ్, కాకినాడ.
వెంకటేశ్వర ఎలక్ట్రానిక్సు, బస్‌స్టాండుదగ్గర, కొత్త పేట.
రాజ్‌కో ఎలక్ట్రానిక్సు, మెయిన్‌రోడ్, పెద్దమసీదు దగ్గర, రాజమండ్రి.
రాయల్ వాచ్ కంపెనీ, జిన్నా టవర్స్, గుంటూరు.
లక్ష్మీ ట్రేడ్ కార్పొరేషన్, 29—1—19/1, ఏలూరురోడ్, విజయవాడ—520002.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

కుట్టుపనియందు అనుభవముగల టైలర్లు పీస్ రేటులో పనిచేయుటకు(పురుషులు మాత్రం)వెంటనే కావలెను. అనుభవం కలవారికి ప్రాధాన్యత.

ఫిదేష్ గార్మెంట్

విస్సన్నపేటవారి వీధి,విజయవాడ—1

కావలెను

మంచి ఉద్యోగావకాశాలున్న టెలిగ్రాఫ్ సిగ్నలర్స్, టెలిఫోన్ ఆపరేటర్స్, వైర్‌లెస్ ఆపరేటర్లు, రేడియో మెకానిక్స్ కోర్సులకు రాజమండ్రి, వైజాగ్ సెంటర్లలో వెంటనే చేరండి. వివరాలకు 35పై. స్టాంపుపంపుము.

I.T. Technology (Recognised)

లీలామహల్ వద్ద, మాధవధార, వైజాగ్ 4.

పుస్తకములు

200 వర్తక రహస్యములు, పెంటు, సోపు హేర్‌ఆయిల్, సిరా, పౌడరు, అగరువత్తులు సాంబ్రాణి మైనపువత్తులు, స్నో, సంధ్యపొడి తయారు చేయు విధానము రు. 5—00. (ప్రాచీన కొక్కోకము(బొమ్మలతో) రు.3.25 కుట్టుపని స్వబోధిని(పటములతో) రు. 5.00

KASTURI AGENCY, No. 34, P.K.G. Street, 1st Lane, Madras-1.

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్, వాహనములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, స్థాంటేషన్ల వగైరామీద అభివృద్ధినిమిత్తము ఇరువైయైదువేల రూపాయలనుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు.

వివరములకు: SHAH & COMPANY, 107, C. P. Tank Road, Bombay-4.

ప్రకటనలు

హోటేపరీక్షలు

శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానము, పొన్నూరు వారిచే ధర్మాభిరుచి ప్రవర్తక పోటీ పరీక్షలు 6 సం.రల నుండి 40 సం. లోపు వారికి ది. 4-4-74 నుండి 7-4-74 వరకు జరుపబడును. గెలుపొందినవారికి ఆకర్షణీయములగు బహుమతులొసగ్గబడును. ప్రవేశరుసుము లేదు. వివరములకు పై చిరునామా వారితో సంప్రదించవచ్చును.

వంశపారంపర ధర్మకర్త.

అమ్మకం

మా వద్ద సన్‌మైకా పీసెస్, ప్లైవుడ్‌పీసెస్, సన్ మైకా స్విచ్ బోర్డులు సన్ మైకా ఫర్నిచర్ హోల్‌సేల్ అండ్ రిటైలు తగ్గింపు రేట్లతో అమ్మబడును. 15 చ.అ. సన్ మైకాతో అమర్చబడిన మంచము రు. 175 ఒకు, 15 చ. అ. డైనింగు టేబులు రు. 125 —ఒకు స్విచ్ బోర్డులు 12'×15' రు. 7—50, 12'×10' రు. 5—50, 12'×8'రు.4.50, 10'×8'రు.4.00 లు. ఇంకా ఎన్నోరకములు సన్‌మైకాతోఅమర్చబడిన ఫర్నిచరు తగ్గింపురేట్లతో అమ్మబడును.

నవరంగ్ ఇండస్ట్రీస్, గోపాలరెడ్డి రోడ్డు, నవరంగ్ టాకీస్ వద్ద, విజయవాడ—2.

సంతాపం

మా బావగారైన శ్రీ కోనేరు వెంకట కృష్ణారావుగారు మమ్మందరను దుఃఖ సాగరమునవదిలి 26—2—74 న స్వర్గస్థులైనారు. వారి ఆత్మకు శాంతిని చేకూర్చవలసినదిగా మా కుటుంబసభ్యు లందరి తరపున భగవంతుని ప్రార్థించుచున్నాను.

నూజివీడు. కాజ సత్యనారాయణరావు.

కోరు నోటీసు

ప. గో. జి. శ్రీ తిరుపతి ప్రిన్సిపల్ డిస్ట్రిక్టు మున్సిఫ్ వారి కోర్టులో ఓ. యస్. 142/ఆఫ్ 1973

తిరుపతి మునిసిపాలిటీ రిప్రజెంటెడ్ బై ఇట్స్ కమీషనరు. వాది

సి. ఆది శేషయ్య ప్రతి వాది

వాది మీపై అస్లీ వమ్మను రాబట్టుటకు గాను వేసియుండు పై దావాను 2.4.'74వ తేదికి వాయిదా వేసియున్నారు. ఆదేదినమున 10-30 గం.లకు కోర్టులోహాజరై ఆక్షేపణలున్న యెడల తెలుపుకొనవలెను. లేనియెడల మిమ్ములను దావాలో ఎక్స్‌పార్టీగా చేసి, మీ పరోక్షమున తీర్మానించెదరు.

శ్రీ పి. శ్రీనివాసులు బి. ఎ., బి. ఎల్., వాది అడ్వకేట్.

నా క్లయింటు అయిన బాచిమంచి శ్రీరామమూర్తి గారి కుమారుడు ఆంజనేయ శాస్త్రి గారి యిన్‌స్ట్రక్షన్సు ప్రకారము తెలియజేయునది.

నా క్లయింటు 13—3—1973 వ తేదీన తెనాలి కాపురస్థు లయిన కొత్తగడ్డ రత్తమ్మ, సంపూర్ణమ్మ, భవానీ ప్రసాద్, గోపాలరావు,అశోక్‌కుమార్, శ్రీనివాసులుగార్ల వద్దనుండి వారికి సర్వహక్కులు గల తెనాలి గ్రామం తాలూకు డి. నెం. 461/2 దాఖలాయ 4—00లు డి. నెం. 460/1 దాఖలా 0.22 సెంట్ల మాగాణి భూమిని, యకరం 1 కి 11,600—00 ల చొ. న విక్రయం చుకొనుటకు యేర్పాటు చేసుకుని క్రమముగ స్టాంపునీద విక్రయ అగ్రిమెంటును వ్రాయించుకుని యుండెను. నా క్లయింటు కాంట్రాక్టు షరతుల ప్రకారము వ్యవహరించుటకు సంసిద్ధముగా యున్నప్పటికీని కొత్తగడ్డ సంపూర్ణమ్మ వగైరాలు కలసికొని, నా క్లయింటును నష్టపరచవలయున్న దురుద్దేశ్యముతో పై విక్రయ-కాంట్రాక్టు షరతులకు భిన్నముగా విక్రయాస్తిని లాలాపీనా యితరులకు సెక్యూరిటీ వగైరా అన్యాక్రాంతములు వాస్తవమును మభ్యపరచి చేయుప్రయత్నము లలో నున్నట్లు నా క్లయింటునకు తెలియ వచ్చినది. పై కొత్తగడ్డ సంపూర్ణమ్మ వగైరాల వద్దనుండి యేలాంటి అన్యాక్రాంతములు పొందినప్పటికిని నా క్లయింటు హక్కునుభంగ పరచజాలవని యును, నా క్లయింటుజరుపు చర్యలకు అట్టివారుబాధ్యులగుదురని సర్వులకు తెలియజేయుడ మైనది.

తెనాలి మాధవపెద్ది నాగభూషణం,
5—3—74 అడ్వకేటు

ఇందు మూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా—

మా తండ్రిగారున్నూ, ఒంగ లు తాలూకా మైనంపాడు గ్రామ కాపురస్థుడున్ను అయిన అళ్ళ రవణయ్య కుమారుడు శీలామంతు రాలి సదరు గ్రామ కాపురస్థులు 1)మక్కెన గంగయ్య, అళ్ళ వెంకటేశ్వర్లు కుమారులు 2.) సుబ్బారావు, 3.) ఆంజనేయులు వరఫ్ అంజయ్య అనువారలు వారల అనుచరులతో మరికొందరి సహాయముతో టీ.డి. 15-2-1974 శుక్రవారం మధ్యాహ్నం విర్బంధించి, బలవంతముగా కొన్నికాగితములపైన, కొన్నిస్టాంపులపైనా బలాత్కరించిగాని చేతవ్రేలిముద్రలు వేయించుకొని యుండిరి, దానిని గురించి పై వారలపైన ఆదేరోజు కొండపి పోలీసు స్టేషనులో రిపోర్టు కూడా యిచ్చియున్నాము. మాకుటుంబము పైవారలలో మక్కెన గంగయ్యకు ఒంగోలుడిస్ట్రిక్టు మునసబు కోర్టు ఓ. యస్. నెం. 877/72 రు డిక్రీ బాకీతప్ప యితరులెవ్వరికి ఎలాటి బాకీ లున్ను లేదు. మా ఆస్తులను గురించియితర వ్యవహారములను గురించి ఎవ్వరికి ఎలాంటి పత్రములుగాని, మాకుటుంబమునకు రావలసిన బాకీలను గురించి ఎట్టి రశీదులు గాని వ్రాయించి యిచ్చియుండలేదు. గనుక పైవారు గాని, వారి యిలాకావారుగాని మాపేరిట ఏలాంటి దస్తావేజులుగాని, ఇతర విధములైన పత్రములు గాని సదరు వ్రేలి ముద్రలను ఆదరం చేసుకుని సృష్టించినచో అవి మమ్ము లను, మాకుటుంబ సభ్యులను బద్ధపర్చవని యుండుటవల్ల తెలియజేయడమైనది.

అళ్ళ రవణయ్య, అడ్వొకేట్
కొత్తపేట — ఒంగోలు

పుస్తకములు

భారతీయ ప్రతిభ
రచయిత: "అర్ష విద్యాలంకార"
శ్రీ కల్యాణి చంద్రమౌళి.

ప్రాచీన భారతీయ ఔన్నత్యము భారతీయుల నిత్య జీవితవిధానము, స్వదేశ ప్రతిభ లలిత కళలు: భారతీయ సంస్కృతి, స్త్రీ స్వాతంత్ర్యము: భారతదేశపు సందేశము మున్నగు విషయములు యిందు విపులముగా చర్చించబడినవి. ప్రతి ఒక్కరు తప్పక చదువవలసిన గ్రంథము. వెల రూ. 5 — దేవస్థాన ఇతర ప్రచురణలు — శ్రీ శంకరాచార్య (ఇంగ్లీష్) వెల రూ. 3-50,

రచయిత: శ్రీ ఎస్. రమేశన్ఐ.ఎ.యస్.,

ప్రాప్తిస్థానము: శ్రీ భావనారాయణ స్వామి దేవస్థానము, పొన్నూరు: గుంటూరుజిల్లా.

టెండరు నోటీసు

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా, పొన్నూరు గ్రామములో వేంచేసియున్న శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి వారి తాలూకు యీ దిగువ సూచించిన గుడికట్టుబడి పనిచేయుటకు . 25-3-1974 తేదీ సాయంకాలము గం. 4-00 వరకు సీలువేసిన టెండర్లు కార్యనిర్వహణాధికారిచే స్వీకరించబడి ఆదే రోజు సాయంకాలము గం. 5-00 లకు హాజరైన టెండరదారుల సమక్షమున తెరువబడును టెండరు షెడ్యూలు రు. 2-00 లు చెల్లించి పొందవచ్చును. మిగతా వివరములు ఆఫీసు పనివేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

పని: — శ్రీ విశాలాక్షి అమ్మవారి దేవాలయ నిర్మాణము.

ఎస్టిమేటు మొత్తం రు. 26,160.00
ధరావత్తు మొత్తం రు. 500.00

ఎల్. వి. ఎస్. భాను భూపాల్,
. 1.3.74. వంశపారంపర ధర్మకర్త.

పడమర విప్పర్రు గ్రామ పంచాయితీ

పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లిగూడెం తాలూకా, పడమర విప్పర్రు గ్రామ పంచాయితీ యేరియాలో రు. 13,950 — లు విలువగల రోడ్ల పనులు చేయుటకుగాను పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే గాని, వారి అనుమతి పొందిన వారిచేగాని ది. 20.3.74 తేదీ బుధవారంరోజు సాయంత్రం గం.4.00 ల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం గం. 4—30 లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో తెరువబడును టెండర్లు దాఖలు చేయువారు 5% ధరావత్తు చెల్లించి టెండరు దాఖలు చేయవలయును. యితర విషయములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం) టి. వెంకటనారాయణ
కార్యనిర్వహణాధికారి.

శ్రీ శ్రీనివాసాచారి సస్పెన్షన్‌పై స్టే ఉత్తరువు రద్దు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 6 : శ్రీ వి. శ్రీనివాసాచారి సస్పెన్షన్ ఉత్తర్వులు అమలు జరుపరాదని ఆదేశిస్తూ ఫిబ్రవరి 27 వ తేదీన హైకోర్టు న్యాయమూర్తి శ్రీ కొండయ్య జారీ చేసిన ఉత్తర్వును హైకోర్టు డివిజన్ బెంచి నిన్న రద్దు చేసింది.

హైదరాబాద్, మార్చి 6 : కడప జిల్లాలోని మాసాపేట గ్రామంలో సోమవారంనాడు జరిగిన పేలుడు ప్రమాదంలో ఇద్దరు గాయపడ్డారు.

హుస్సేన్‌సాగర్‌లో యువకుని ఆత్మహత్య

హైదరాబాద్, మార్చి 6 : ఇక్కడి హుస్సేన్ సాగర్ చెరువులో ఒక యువకుని మృతదేహాన్ని పోలీసులు నిన్న ఉదయం కనుగొన్నారు.

మరణించిన వ్యక్తి శ్రీ అన్నె వీరభద్రరావు అని అతను సికింద్రాబాద్ ప్రాంతానికి చెందినవాడని పోలీసులు చెప్పారు.

శ్రీ వీరభద్రరావు మార్చి 1 నుండి కనబడటం లేదని, అతను అవివాహితుడు ఆత్మహత్య చేసుకుని ఉండవచ్చునని పోలీసులు తెలిపారు.

సైఫాబాద్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అవెల్ ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నారు.

భారత ప్రభుత్వం
డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్. సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6 వ అంతస్తు, శాస్త్రి భవన్,
మద్రాసు—6.

Tender Notice No. CED|CNE| 140|73-74, Dt.25-2-74.

శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద క్రింది పనిచేయుటకు యిటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవంవున్న కాంట్రాక్టరులనుంచి భారత రాష్ట్రపతి తరుపున సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వరుస నెం.	వివరము.	సుమారుగా ఖరీదు. రు.	ఎర్నెస్టుమనీ ధరావతు రు.	టెండరు ఫారాల ఖరీదు రు.
1.	శ్రీహరికోటలో స్ప్రో—(SPROB) ఏరియాలో గల హెచ్. టి. పవర్ డిస్ట్రిబ్యూషన్ మరియు సబ్ స్టేషనులు.	32,00,000 —	20,000 —	20 + అమ్మకంపన్ను

షరతులు మరియు టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసునుంచి, ఆఫీస్ పనిచేసే ఏ రోజున అయినా ఉదయం 10—00 గంటల నుండి సాయంత్రం 4—00 గంటలలోపుగా 5—3—74 నుండి 12—4—74 వరకు పైనపేర్కొన్న నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చు. టెండర్లు పెట్టదలచిన వారు యిటువంటి భారీపనుల నిర్వహణకు, సాంకేతికంగానేమి, సిబ్బందిపరంగా నేమి తమకు తగు స్తోమత కలదని నిరూపించే దాఖలాను టెండరు డాక్యుమెంట్లు కోరే దరఖాస్తుతోనే పంపవలెను. వారు సాల్వెన్సీ సర్టిఫికెట్ కూడా అందచేయవలెను. టెండర్లు జారీచేసే అధికారికి టెండరు డాక్యుమెంట్లు కోరే ఏదరఖాస్తునైనా ఎట్టి కారణములు తెలుపకనే తిరస్కరించే అధికారం కలదు.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, 6వ అంతస్తు, శాస్త్రి భవన్, 35 హాడోస్‌రోడ్, మద్రాసు—6 వారిచే 15.4.74 తేదీ మధ్యాహ్నం 2—30 గంటల వరకు స్వీకరించబడి ఆయనచే ఆ ఆఫీసులో ఆదేరోజున మధ్యాహ్నం 3—00 గంటలనుంచి ఆ సమయానికి హాజరుకాగోరిన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

ఎర్నెస్టుమనీ ధరావతు, టెండరు డాక్యుమెంట్లలో సూచించినవిధంగా టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్.

విశాఖపట్నం మ్యునిసిపాలిటీ
విశాఖపట్నం
టెండరు నోటీసు

1974—75 సం. రానికి విశాఖపట్నం మ్యునిసిపాలిటీ పబ్లిక్ హెల్తు శాఖకు క్రింద పేర్కొన్న వస్తు సామగ్రి సప్లయికి నిర్ణీత ఫారంలో విడివిడి టెండర్లు విశాఖపట్నం మునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్‌గారిచే స్వీకరించబడును.

2. అవి అదేరోజున కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరుచే సాయంత్రం 4 గంటలకు టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో తెరువబడును.

3. టెండరు డిపాజిట్ 21—3—1974 తేదీ మధ్యాహ్నము 3 గంటల లోపుగా గాని, ఇంకా అంతకుముందు గాని మ్యునిసిపల్ ట్రెజరీలో చెల్లించవలెను. చెక్కులు అంగీకరించబడవు. బ్యాంకు డ్రాఫ్టులు లేదా రొక్కం మాత్రమే అంగీకరించబడును. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు పరిశీలించబడవు.

4. టెండరు షెడ్యూలు ప్రతీ షెడ్యూల్సు ఒకటంకు రు. 5— వంతున విశాఖపట్నం మ్యునిసిపల్ ట్రెజరీలో చెల్లించి, మ్యునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్ నుంచి 21—3—74 మధ్యాహ్నం 3 గంటల వరకు పొందవచ్చును. టెండరు షరతులు, ఇతర వివరాలు మ్యునిసిపల్ కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్, విశాఖపట్నం వారి నుంచి వర్కింగ్ లలో ఆఫీసు పనివేళలలో పొందవచ్చును.

వరుస నెం. 1.	వస్తు సామగ్రి వివరాలు. 2.		టెండరు డిపాజిట్ 3.
1.	గడ్డి.		.. రు. 3,000 —
2.	బియ్యం తవుడు.		.. రు. 3,000 —
3.	ఉలవలు.		.. రు. 2,000 —
4.	వేరుశనగ పిండి (గ్రౌండ్‌నట్ ఆయిల్ కేక్)		.. రు. 3,000 —
5.	సూపర్ మిక్చర్ (పశువుల మినరల్ మిక్చర్.)		.. రు. 500 —
6.	వంటచెరకు (ఎండిన అడవి పుల్లలు)		.. రు. 500 —
7.	నైట్ సాయిల్ బిన్సు.		.. రు. 2,000 —
8.	చిల్లర మల్లర వస్తువులు :—		
	(ఏ) ఇనుము వగైరాలతో తయారైనవి	షెడ్యూలులో	.. రు. 2,000 —
	(బి) ఇనుముతో తయారు కానివి—	వివరించిన విధంగా..	రు. 1,500 —
9.	చీపుర్లు, బుట్టలు, విన్నోస్, మలారంలు (షెడ్యూల్సులో సూచించబడిన విధంగా.)		.. రు. 2,000 —
10.	ఎడ్లకు నాడాలు.		.. రు. 100 —
11.	ట్యూబ్సు, టైర్ల వల్కనైజింగ్.		.. రు. 250 —
12.	ఉడికించిన గుల్ల సున్నం.		.. రు. 2,000 —
13.	నవన్ (ఫ్లై కంట్రోల్ మందు సీజా ఉత్పత్తి)		.. రు. 100 —
14.	ఉప్పు.		.. రు. 100 —
15.	రంపపు పొట్టు.		.. రు. 100 —
16.	మందులు డిసిన్ ఫెక్టన్సు(షెడ్యూల్సు ప్రకారం)		.. రు. 1,500 —
17.	కొబ్బరిపూస.		.. రు. 2,000 —
18	501 హాపు బార్ సబ్బులు.		.. రు. 500 —
19.	ఏ.డి. వి. టైర్లు మరియు ట్యూబులు 500—19		.. రు. 200 —

(సం) ఎం. ఎన్ చెన్నారెడ్డి,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్.,
విశాఖపట్నం మ్యునిసిపాలిటీ.

విశాఖపట్నం,
ది. 1—3—1974.



చిలుము! ... ఉదిరెను!

తెల్లపచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజాలలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.

PREM TRADING CO. (S.N.),
P.O. Katri Sarai (GAYA).

SINDOL
POWDERS TABLETS BALM

తలనొప్పి, పంటినొప్పి, బెణుకు, వెన్నునొప్పి, జలుబులు, ఫ్లూ వగైరా క్రిమి నివారణకు
సిండోల్
బాదర్లు, బిళ్లలు, అంజనము.

ASEPTICUS CO.
G.P.O. BOX 560 BOMBAY.

ఎం. వి. 'రంగత్'

ప్యాసింజర్ నౌక విశాఖపట్నం/పోర్టు బ్లెయర్

ఈ ప్యాసింజర్ నౌక విశాఖపట్నానికి 10—3—1974 న రాగలదని కొంటున్నాము. ఆ నవుక రేవులో ఆగిన వెంటనే ప్రయాణీకులు దిగడం ప్రారంభమవుతుంది.

నౌక విశాఖపట్నం నుంచి పోర్టు బ్లెయర్‌కు 11 వ తేదీ మధ్యాహ్నం బయలుదేరుతుంది. ప్రయాణీకులు టిక్కెట్లకోసం త్వరగా ఏజెంట్లను సంప్రదించవలసినదిగా కోరబడుతున్నారు.

మెసర్స్ ఎ. వి. భానోజీరావు గరుగా పట్టాభిరామయ్య అండ్ కో.

ఏజంట్లు:
(మెసర్స్ ది షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్)
పోస్టు బాక్సు నెం. 17 విశాఖపట్నం-1.

టెలిఫోన్ : 5584 2621 5597 తంతి : 'SHIPINDIA'

టెలెక్స్: 049—210.



దీపము యొక్క ముఖ్య భాగమే నిజమైన కారణము—అధిక ప్రకాశమునకు, అధిక మన్నికకు. దీపము నుంచి మీరపేక్షించునదదియే—మజ్దా దీన్ని మీకిచ్చును. కాని దీని ముఖ్య భాగమును వృథ పరిచేదేది? మొదటికి పేర్కొనుటకు, ఆ 3 లీడ్—ఇన్ వైర్ పరిచ్ఛేదములు సరియైన వాల్టేజ్ రేటింగ్‌ను ప్రసరింప చేయుటకు సరినముంగా తప్పక ఏర్చి తీర్చ బడవలెను. ఎక్కువలేదు, తక్కువలేదు.

తరువాత దీపము వెలుగుటకు మూలాధారమైన ఫిలమెంట్ వైర్, మిశ్రము చేసి నింపబడిన వాయువులు, మరియు అన్ని గాజు భాగములు ఉన్నాయి. ప్రతి భాగము ఒకే విధమైన మజ్దా ఉత్కృష్టతా పరిశీలనను పొందును.

అందుకనే మీరు మజ్దా లాంప్‌ను వెలిగించినప్పుడు మీరు నమ్మదగినవి ఒక్కొక్క దీపపు తయారీలో చూపబడిన అనంత జాగ్రత్త మరియు ఖరా ఉన్నాయి. అత్యాధునిక పద్ధతి మరియు క్రమముతో, వృత్తిని అంత సులభంగా తీసుకొనని వీరి కోరి నియమించిన దీపాలంకరణ నిపుణుల పర్యవేక్షణ క్రింద.

మజ్దా లాంపులకు ప్రబలమైన ముఖ్య భాగమున్నదనుటలో విచిత్రమేమి లేదు—అధిక ప్రకాశమునకు, అధిక మన్నికకు.

జనరల్ సర్వీస్ లైటింగ్ బల్బులు | మెర్క్యురీ వేపర్ లాంప్స్ | ఫ్లోరసెంట్ ట్యూబులు | డెకరేటివ్ లాంప్స్ | మినియేచర్ లాంప్స్

అది **mazda** అనే తెలుసుకోనండి

మజ్దా లాంపు కంపెనీ లిమిటెడ్

Registered trade mark mazda

సహభాగ వాస్తు: ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ఎంతో ఆకర్షణీయమైన



బహుమతి.

పంజాబ్ నేషనల్ బేంకులో ఒక కొత్త అకౌంటు తెరవండి.

10 వేలరూపాయలు గానీ యింకా యెక్కువ గానీ పెట్టుబడి పెట్టండి.

—ఓల్డ్ ఏజ్ ప్రొవిజన్ డిపాజిట్ ఎకౌంటులో గాని

—12 నెలల ఫిక్సెడ్ డిపాజిట్ అకౌంటులో గాని 1974 మార్చి 1వ తేదినుంచి 15వ తేదీలోగా ఒక అకౌంటు ప్రారంభిస్తే, ఒక ఆకర్షణీయమైన బహుమతిని మీకు పంపుతాము.

ప్రస్తుతం యీ పథకం, ఆంధ్ర ప్రదేశ్, అస్సాం, బీహార్, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, మధ్య ప్రదేశ్, రాజస్థాన్, ఒరిస్సా, తమిళనాడు, పశ్చిమ బెంగాల్‌లలో అమలులో వుంది.

ఇతర వివరాలకు మీ సమీపంలోని పి. యన్. బి. బ్రాంచిని సంప్రదించండి.

పంజాబ్ నేషనల్ బ్యాంక్

మీ పరపతి ఎక్కువ ఉన్న బ్యాంక్

ULKA-PNB.12 Tel

కృష్ణాజిల్లాలో ఉపఎన్నికలు

జనసంఘ కార్యవర్గం విజ్ఞప్తి

విజయవాడ: మార్చి 6: "ఉయ్యూరు జగ్గయ్యపేటలలో ఏప్రియల్‌లో జరుగు ఉప ఎన్నికలలో జై ఆంధ్ర ఫ్రంట్ అభ్యర్థులను గెలిపించి ఆంధ్రప్రజలు ప్రత్యేక రాష్ట్రమునకు మాత్రమే కోరుతున్నారని నిరూపించాలి" అని కృష్ణాజిల్లా జనసంఘ కార్యవర్గం ఇటీవల జిల్లా జనసంఘ అధ్యక్షులు శ్రీ కొమ్మగిరి కృష్ణమోహనరావు అధ్యక్షతన సమావేశమై తీర్మానించింది.

మరొక తీర్మానంలో కేంద్రప్రభుత్వం ఇటీవల ప్రతిపాదించిన బడ్జెటు సామాన్య మధ్య తరగతి ప్రజల ఆర్థిక పరిస్థితి తారుమారు చేసేట్లు ప్రమాదం వున్నది. పోస్టల్, రైల్వే రేట్లు పెంచడం కూడా శోచనీయమని పేర్కొన్నారు.

ఈ సమావేశంలో శ్రీయుతులు వేడి శీన్ని వరదరాజారావు, కట్రాడ్డ నాంచారయ్య, తుమ్మలపల్లి సదాశివరావు, శ్యామ్ భరతశాస్త్రి, రామారావు వ ప్రెయిక్ ప్రభృతులు పాల్గొన్నారు.

రేడియో

శక 1895 ఫాల్గుణ 17

శుక్రవారం మార్చి 8

హైదరాబాద్—ఎ 405 4 మీ

ఉదయం 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—25 చిత్రగీతం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 వి. అంజయ్య. మధ్యాహ్నం. 12—05 వి. అంజయ్య, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 ఎస్. బాలచందర్ వీణ, 1—30 తరుణి మండలి. సాయంత్రం 5—30 విజయవాడ వలె, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 7—45 చిత్రగీతం, 8—30 లలిత సంగీతం 8—45 మధుర స్మృతులు రచన ఆర్. భరద్వాజ, 9—15 సంగీత రూపకాల నుండి గేయాలు, 9—45 రాగం, తానం, పల్లవి. సుందా బలరామకృష్ణ: వేణువు, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం. శుభోదయం, 6—05 భక్తిరంజని, 7—15 సుజద్ద సంగీత్, 4—40 ప్రాంతీయ వార్తలు, 8—20 హైదరాబాదు ప్రాంత. మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 మహమ్మద్ ఖాశిం సాహెబ్: క్లారినెట్; 12—40 కార్మికుల కార్యక్రమము, 1—30 తరుణమండలి, 2—10 చిత్రతరంగిణి. సాయంత్రం: 5—30 మహమ్మద్ ఖాశిం సాహెబ్: క్లారినెట్, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—45 కబుర్లు, 7—45 యువవాణి, 8—15 పురవేదిక, 9—15 చిత్రతరంగిణి, 9—45 రాగం, తానం, పల్లవి (హైదరాబాద్‌నుండి రిలే), 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళగానం, 7—25 మెల్లిశై, 7—45 టి. ఎమ్. సౌందరరాజన్, 8—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—04 టి. నాగలక్ష్మి వెంకట్రామన్, 12—50 సంగీత మంజరి, 1—30 పి. జి. కదిర్‌వేలు: నాదస్వరం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 టి. జి. బదినారాయణ, 3—04 టి. నాగలక్ష్మి వెంకట్రామన్. సాయంత్రం: 5—04 పి. జి. కదిర్‌వేలు: నాదస్వరం; 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—55 మెల్లిశై: రాధికా, సుందరేశన్, 9—15 ఇన్నిశై, పి. సరోజ, ఎ. లలిత, 10—30 హిందూస్థానీ సంగీతం 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 213 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 4—05 తె. వా., 4—15 మద్రాస్ ఎ వలె, 7—45 గోపాల వింశతి నుంచి కృష్ణస్వామి. మధ్యాహ్నం: 12—30 తె. వా., సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 పద్యపఠనం, 7—04 కార్యక్రమ వివరణ, 4—05 తె. వా., 8—15 టి. జి. బదినారాయణ, 11—00 ప్రసార సమాప్తి.

వసతైన వసతి గృహము

అస్టోరియా హోటల్

చర్చిగేట్, బొంబాయి 20.

అందుబాటులో అత్యున్నతమయిన ఆధునిక సౌకర్యములతో, అందమయిన రూములు, స్నానవసతితో, టెలిఫోను, బారు, బ్యాండు మరియు కాబరాటు డాన్సులతో, స్నేహపూర్వక గమనింపు నిచ్చునది.

సింగిల్—Rs. 56—69

డబుల్—Rs. 82—95

తంతి: CASABLANCA టెలి.290171

TEL

కంప్లి కో-ఆపరేటివ్ సుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్, కంప్లి.

చక్కెర డీలర్లకు నోటీసు

చక్కెర డీలర్లకు, సహకార సంఘములకు, ఎల్లరకు తెలియపరచడమేమనగా ప్రకటించుచున్నది ఏమనగా, బళ్ళారి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సు లిమిటెడ్ బళ్ళారి వారితో ఇదివరకు కంప్లి సుగర్‌ఫ్యాక్టరీతో వారు 1—7—71 తేదీకి పూర్వము (28—6—71 తేదీన) బళ్ళారి సెంట్రల్ కో-ఆపరేటివ్ స్టోర్సు నిర్వహించబడిన దానియొక్క సుగర్‌ఫ్యాక్టరీ ("కంప్లి కో-ఆపరేటివ్ సుగర్‌ఫ్యాక్టరీ లిమిటెడ్ అని ఉచ్చరించబడేది) వారి యందలి లావాదేవీలన్నియు ఈ ప్రకటనలో నిలిపియుండును ఏవేని బాకీలున్నను కంప్లి కో-ఆపరేటివ్ సుగర్‌ఫ్యాక్టరీ లిమిటెడ్, కంప్లికి, అట్టి బాకీలను తక్షణమునే తరుముగను స్టేట్మెంట్ ఆఫ్ ఎకౌంటును చేర్చినచో "రిజిస్టర్డు పోస్టు ఎక్నాలెడ్జిమెంట్ డ్యూ" ద్వారా ఈ నోటీసు ప్రకటించబడిన నాటి నుండి ముప్పది దినములలోపల తెలియజేయవలెను. వీల్లేనట్లయితే ఎట్టి క్లెయిములు స్వీకరించబడవని, గమనింపబడవనియు డీలర్లు తదుపరి తెలియజేయనగును.

(సం) ఆర్. బి. నాయక్,
మానేజింగ్ డైరెక్టర్,
కంప్లి కో-ఆపరేటివ్ సుగర్‌ఫ్యాక్టరీ లిమిటెడ్,
తేది: 28.2.74. కంప్లి.

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
చదవండి.

ANOTHER EXPORT ACHIEVEMENT



HOECHST PHARMACEUTICALS LIMITED have recently exported to Russia medicines worth over Rs. 25 lakhs, the largest single export order of injectables from India to Russia.

It is also the largest single Hoechst export consignment of pharmaceuticals.
Since 1969 Hoechst have exported pharmaceutical raw materials and formulations of the value of almost Rs 2 1/2 crores to 18 countries throughout the world.
For its outstanding export performance Hoechst were awarded the coveted Chemexcil Export Shield for the year 1969-1970.

HOECHST PHARMACEUTICALS LIMITED

AHMEDABAD • BOMBAY • CALCUTTA • NEW DELHI • MADRAS • KATHMANDU

Hoechst thinks ahead

హెక్స్ట్ ఫార్మస్యూటికల్స్ లిమిటెడ్

అహమ్మదాబాద్, బొంబాయి, కలకత్తా, న్యూఢిల్లీ, మద్రాసు, ఖట్మాండు.

పశ్చిమ జర్మనీ, యు.కె. మరియు ఆస్ట్రేలియా పరిశ్రమలు [illegible]?

రోలాన్ పారిశ్రామిక చెయినులు

ROLON



పశ్చిమ జర్మనీ, యుకె, మరియు ఆస్ట్రేలియా ఇంకా అనేక ఇతర దేశాలలో రోలాన్ పారిశ్రామిక చెయినులు ఉపయోగిస్తున్నారని మీకు తెలుస్తుంది. భారత దేశమందలి పరిశ్రమలవలెనే సాంకేతికముగా ప్రగతిని పొందిన ఇతర దేశములు రోలాన్ చెయినుల వలన పెద్ద పెద్ద లాభాలను పొందుచున్నారు.

* రోలాన్‌కు అరుగుదల తక్కువ
* మన్నిక అత్యధికము
* అతి ఖచ్చితమైన పిచ్
* రోలాన్ అతి సులువుగా తెగిపోదు.

యల్. జి. బాలక్రిష్నన్ & బ్రదర్స్
ప్రైవేట్ లిమిటెడ్
కోయంబత్తూరు 641018

LGB

SAA/LGB/1038 TEL

బ్రాంచీలు: 31, 32, 3వ అంతస్థు, టార్డియో ఎ సి మార్కెట్, బొంబాయి— 400034, 30, చిత్తరంజన్ ఎవెన్యూ, కలకత్తా— 700012. తమిళనాడు, ఆంధ్ర, మైసూరు, కేరళలకు డిస్ట్రిబ్యూటర్లు: నీతి రోలర్ చెయిన్ స్టోర్స్, 304, లింగిచెట్టి వీధి, మద్రాసు— 600001.



1983 లో
కూడా మీ ర్యాలిఫాన్ రెగ్యులేటర్ అదే విధంగా ఏమాత్రం పేచీ లేకుండా పనిచేస్తుంది



రోజుకు సుమారు 8 సార్లు నడిపించి అవుపేసినప్పటికీ, ర్యాలిఫాన్ "ట్రయిస్టార్" రెగ్యులేటర్* పదేళ్ళతరబడి అదే విధంగా ఏమాత్రం పేచీ లేకుండా పనిచేస్తుంది. మాకెలా తెలుసునంటారు? ఎందుకంటే, మేము యీ విషయంలో పూర్తి శ్రద్ధ తీసుకున్నాము. మా కార్ఖానాలోనుంచి బయటకు పంపేముందు, ర్యాలిఫాన్ కనీసం 40,000 ఆన్-ఆఫ్‌లకు నిలబడటం కోసం అనువుగా తయారుచేయబడేలాగ చూస్తాం గనక. ఒక ప్రత్యేకమైన తనిఖీ చేసే యంత్రం, రెగ్యులేటర్ నాబ్‌ని నిర్విరామంగా 8 రోజుల పాటు ప్రతినిమిషానికి 8 సార్ల చొప్పున తిప్పుతూవుంటుంది. మిగతా రెగ్యులేటర్లు ఎంతో దబ్బున పనికి రాకుండా పోతాయి.

ఇంక నాబ్ ఎలావుందో చూడండి. ఎంతో అనువుగా ఉందికదూ? లోపలి భాగాల్లాగే అది కూడా ఉత్కృష్టమైనదీ, మేలైన క్వాలిటీ కలదీను. మరి రెగ్యులేటరే యింత బాగా పనిచేయగలిగినప్పుడు యింక ర్యాలిఫాన్ "ట్రయిస్టార్" కూడా ఉత్కృష్టమైనది కావటం ఎంతో స్వాభావికం కదూ?

* రెసిస్టెన్స్ మినహాయించి—ఏ రెగ్యులేటర్‌లోనైనా దీనిని మళ్ళా వెయ్యవచ్చును.

ర్యాలిఫాన్ ట్రయిస్టార్

అందరికి యిష్టమైన టేబుల్ ఫాన్‌లను తయారుచేసేవారు మీకు కొత్తగా యిచ్చేది

ULKA-RT-4(R)-TEL

వెల్డ్ ఎంటర్‌ప్రైజెస్, 141. దురాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

ఫోలిథియాన్ కాంబి



ప్రత్తిపై వచ్చే అన్ని చీడ పురుగులను ముఖ్యంగా ప్రత్తి కాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టే, తక్కువ విషప్రమాణం గల కీటకనాశని.

* మనుష్యులకు తక్కువ విషప్రమాణం గల కీటకనాశిని.
* ప్రత్తికాయను తొలిచే పురుగులను, ప్రత్తిపై వచ్చే ఇతర చీడ పురుగులను వెంటనే అరికట్టుటయే కాక, ఎక్కువ కాలం నిలిచి పనిచేస్తుంది.
* ఎర్రతెగులును రానీయదు.

ఫోలిథియాన్ కాంబిలో ప్రత్తిపై వాడే రెండు శక్తివంతమైన క్రిమినాశక మందులు—

ఫోలిథియాన్ (ఫెనిట్రాథియాన్), డి.డి.టిలు కలవు. అందుచేతనే 'కాంబి'(పోరట్టం)కు వుండే విశిష్టగుణములన్నీ దీనికి వున్నాయి.

BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

THE MOST ECONOMICAL INTERNATIONALLY RENOWNED
SWAN INK
with ISI Mark
SWAN (INDIA) PRIVATE LIMITED
BOMBAY - NEW DELHI
heros' SI-138

బంగారు నగలు
అమూల్యములైన రత్నాలు
చక్కని వెండి సామగ్రి
ఇవి సదా ఆనందకరం.
మావద్ద కొనండి. మాది పూచీ.
వికంసి జ్యూయలర్సు 1893 నుండి
112. నేతాజీ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31406

ఆంధ్ర రైతులకు మేలిరకం ప్రత్తి విత్తనాలు

శ్రీ ప్రగడ కోటయ్య విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 6 — ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య ఒక ప్రకటనలో యిలా తెలియజేస్తున్నారు.

ఇటీవల కొన్ని సంవత్సరాలుగా ముఖ్యంగా కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాలలో ప్రత్తి సంటను విశేషంగా పండిస్తున్నారు. ఈ కారణంగా దేశంలో ప్రత్తి ఏర్పడిన కొరతను చాలవరకు నివారించగలిగారు. అయినప్పటికీ పొడుగుపింజ ప్రత్తిని ఈజిప్టు సూడాన్ నుండి హెచ్చుగా దిగుమతిచేసుకోక తప్పడం లేదు. అందుకై కోట్ల రూపాయల విదేశీమారక ద్రవ్యము హెచ్చించవలసి వస్తున్నది. ఈ సందర్భంలో పొడుగు పింజల ప్రత్తిని ఉత్పత్తి చేయుటకై కొత్త విత్తనాన్ని కర్ణాటక ప్రభుత్వము కనిపెట్టి అమలులో పెట్టింది. ఆ విత్తనానికి వరలక్ష్మి అని పేరు పెట్టారు.

కర్ణాటక ప్రభుత్వము ప్రత్యేక ఫారములో "వరలక్ష్మి" ప్రత్తి విత్తనాలను సేకరించి న్యాయమైన ధరలకు వారి రైతులకు విక్రయిస్తున్నారు. ఇరుగు పొరుగు రాష్ట్రాలకు ముఖ్యంగా ఆంధ్ర రైతులకు విక్రయించాలన్న ఆలోచన కూడా వుంది. కావున మన ప్రభుత్వము కర్ణాటక ప్రభుత్వమును కోరి కనీసం 5,000 ఎకరాలకు సరిపడే వరలక్ష్మి విత్తనాలను కొనుగోలుచేసి లాభంతో నిమిత్తం లేకుండ కొన్ని ధరలకు మన రైతులకు విక్రయించడానికి పూనుకోవాలి. ఈ విషయమై కృష్ణా, గుంటూరు, ప్రకాశం జిల్లాల కలెక్టర్లు కూడా శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను.



అనగనగా ఒక ఊరంట - ఆ ఊళ్ళో ఒకటా...... లాయంచినాట్ట
టా...... లాడుట్టుందట - పెళ్ళిపెడాకులు లేవట - అందుకని
ఒకరోజు యిలాగ పడుకొని ఇప్పమని చెప్పి పోయాట్ట
పెళ్ళాం బిడ్డలు ఉంటేగా
శవాన్ని పలకరించడానికి
ఛ నోర్మూయ్ ముందు
కాళ్ళుపిసుకు

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
సంసారం - సాగరం
నిర్మాత కె.రాఘవ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం దాసరి నారాయణరావు
సంగీతం: రమేష్ నాయుడు
ఆంధ్ర: తారకరామ సీడెడ్: నవభారత్ నైజాం: శ్రీ తారకరామ
విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు హక్కుదారులు: శ్రీ లక్ష్మీనరసింహా పిక్చర్స్, కొత్తవలస [తారకరామ ద్వారా] తూర్పు గోదావరి జిల్లాకు: శ్రీ లక్ష్మీ గణపతి పిక్చర్స్, కాకినాడ [తారకరామ ద్వారా]

ఇప్పుడే సరికొత్త స్టాకు వచ్చియున్నది.
మీ వివాహాది శుభకార్యాలకు కావలసిన డిజైనులలో, రంగులలో నేడే ఖరీదు చేయండి!
ధనరాజ్స్
SAVE 25% AND MORE
జిన్నా టవరు వద్ద
మెయిన్ రోడ్డు, గుంటూరు
ఫోన్: 22550
SUVARNA

కాంతారావు సమర్పించు
సంజీవిని ఫిలింస్....
A



రేపు ఉదయం
ఈ దిగువ కేంద్రాలలో కలుసుకోండి!

విజయవాడ....వినోదా
విజయవాడ....వెంకటేశ్వర (A.C)
గుంటూరు....లిటిల్ కృష్ణా
గుంటూరు....హరిహరమహల్
వైజాగ్......రాజేశ్వరి కళామందిర్
వైజాగ్......నవరంగ్
రాజమండ్రి....జయశ్రీ టాకీస్
రాజమండ్రి....విజయ టాకీస్
కాకినాడ......లక్ష్మీ టాకీస్
కాకినాడ......వెంకటేశ్వర
నెల్లూరు......శ్రీనివాస
నెల్లూరు......వెంకటేశ్వర
తెనాలి......వీనస్
మచిలీపట్నం..నవకళ
మచిలీపట్నం....కృష్ణకిశోర్,
భీమవరం....శ్రీనివాస
గుడివాడ....భాస్కర్
అనకాపల్లి....పరమేశ్వరి
అమలాపురం..వెంకటేశ్వర
తణుకు......వెంకట్రామయ్య
ఒంగోలు....రామకృష్ణా DE-LUXE
కర్నూలు....రవిపిక్చర్ ప్యాలెస్
కర్నూలు....నేతాజీ థియేటర్
కడప......రహత్ టాకీస్
కడప......రత్నశ్రీయటాకీస్
తిరుపతి....T.S.మహల్
హాస్పేట: బాలాపిక్చర్‌పేలెస్ (మయిర్‌కూల్డ్)
ఆదోని......నిర్మలా టాకీస్
హైదరాబాద్...సుదర్శన్ (మయిర్‌కూల్డ్)
హైదరాబాద్...రాగవ్ టాకీస్
హైదరాబాద్...కమల్ టాకీస్
సికింద్రాబాద్..ప్యారడైజ్ (మయిర్‌కూల్డ్)
వరంగల్....కాకతీయ
కాజీపేట......భవానిపిక్చర్ ప్యాలెస్

గుండెలు తీసిన మొనగాడు
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: సత్యం దర్శకత్వం: చక్రవర్తి
ఆంధ్ర: కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు: శ్రీ బాలాజీ రిలీజ్, శ్రీకాకుళం, వైజాగ్, తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాలు: కిరణ్ పిక్చర్స్ రిలీజ్
రాయలసీమ: నటేష్ ఫిలిం ఎక్స్‌ఛేంజ్ రిలీజ్; నైజాం: అలైడ్ ఫిలింస్ రిలీజ్; మైసూరు: అజంతా మూవీస్ రిలీజ్
నెగిటివ్ రైట్స్ కంట్రోలర్స్: వి.ఎన్. బజాజ్ అండ్ కంపెనీ 10-బి రామానుజ అయ్యర్ స్ట్రీట్ మద్రాసు
SUVARNA

నేడే విడుదల!
ఉదయం ఆటలో

భరణి కంబైన్స్
అమ్మాయి పెళ్ళి
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ
సంగీతం: భానుమతీ రామకృష్ణ, సత్యం
మాటలు: డి.వి.నరసరాజు ఫొటోగ్రఫీ: లక్ష్మణ గోరే స్టూడియో: భరణి

పూర్ణా రిలీజ్
veekay

Printed and Published by B. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

సంపూర్ణ ఆరోగ్యం పొందండి
నరముల బలహీనతకు శీఘ్ర స్ఖలనమునకు, శీఘ్రస్ఖలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
డా. రాయ్
గుప్తరోగముల నివారణ నిపుణులు.
అలంకార్ టాకీసు ఎదుట,
గాంధినగరం, విజయవాడ—3.
సంప్రదించు వేళలు. ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 80S174

సంపుటి : 39 సంచిక : 65 విజయవాడ 8-3-1974 శుక్రవారం 6 పేజీలు 20 పైసలు

చక్కగా వ్రాయుటకు
న్యూరిట్ ఇంక్
7 రంగులలో లభించును

ధరల అదుపునకు అతి త్వరలోనే కేంద్రం నిర్దిష్ట చర్యలు: ప్రణాళిక వాయిదా ప్రసక్తి లేదని శ్రీ ధార్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7 — ధరల అదుపునకు కృషి చేయటానికి వీలుగా కేంద్ర ప్రభుత్వం త్వరలో కొన్ని నిర్దిష్ట చర్యలు గైకొనగలదని ప్రణాళికామంత్రి శ్రీ డి. పి. ధార్ నేడు రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. ఐదవ ప్రణాళికను రూపొందించడానికి ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాలలో ధరల స్థిరీకరణ మొదటి లక్ష్యమని ఆయన పేర్కొన్నారు.

శ్రీ ఎన్ జి గోరే ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ పై విధంగా అన్నారు.

ప్రణాళికను కొంతకాలం పాటు వాయిదా వేయాలన్న సూచనను ప్రణాళికా మంత్రి తిరస్కరించారు. శ్రీ ఎన్. ఆర్. చౌధురి ప్రశ్నకు శ్రీ ధార్ సమాధానమిస్తూ, "మనం ప్రణాళికను వాయిదా వేయబోవడంలేదు. ఎన్ని ఇబ్బందులెదురైనా మనం ఆ ప్రణాళికను సాగిస్తాము" అన్నారు.

అంతకు ముందు వివిధ పార్టీలకు చెందిన 22 మంది సభ్యులు ఆయిల్ సంక్షోభం దృష్ట్యా ప్రణాళిక ముసాయిదాను పునరాలోచిస్తారా అన్న ప్రశ్నకు ప్రణాళిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ డి. పి. ధార్ సమాధానం ఇస్తూ ఆయిల్ సంక్షోభం, ధరల పెరుగుదల 1973—74 లో ఆర్థిక స్థితితో సహా పెక్కు ఇతర విషయాలను దృష్టిలో వుంచుకొని ప్రణాళిక ముసాయిదాపై తుది నిర్ణయం గైకొనబడుతుందని చెప్పారు.

శ్రీ సర్దార్ అమ్జద్ అలీ ప్రశ్నకు శ్రీ ధార్ సమాధానం ఇస్తూ వ్యవసాయ, పారిశ్రామిక ఉత్పత్తులను పెంచడం ప్రణాళిక ముఖ్యాశయమని, తెలిపారు.

ప్రణాళిక లక్ష్యాలలో కొన్ని సర్దుబాట్లు జరిగినా, విద్యుచ్ఛక్తి వంటి కీలక రంగాలకు ప్రాముఖ్యత ఇవ్వడం జరుగుతుందని శ్రీ ధార్ చెప్పారు.

ధరల ప్రభావం ప్రణాళికపై వుంటుందని ఇందువల్ల తలఎత్తిన పరిస్థితిని ప్లానింగ్ కమిషన్ సమీక్షిస్తున్నదని ప్రణాళిక మంత్రి చెప్పారు.

ఆయిల్ సంక్షోభం దృష్ట్యా ప్రత్యామ్నాయ వనరుల సూచనకు ప్రణాళికా సంఘం 25 బృందాలను నియమించిందని ఆయన అన్నారు.

దేశంలో ఆయిల్ వాడకం ఇటీవలతగినంతగా తగ్గిందని, పెట్రోలు వినియోగం 25—27 శాతం తగ్గిందని శ్రీ ధార్ అన్నారు.

ఐదవ ప్రణాళికలో సిమెంట్, చక్కెర ఉత్పత్తిని అధికం చేయనున్నట్లు విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని కూడా పెంచనున్నట్లు శ్రీ ధార్, శ్రీ ఆర్. కె. చక్రవర్తికి తెలిపారు.

శ్రీ వి. బి. రాజు ప్రశ్నకు ప్రణాళిక మంత్రి సమాధానం ఇస్తూ దేశ ఆర్థిక, సాంఘిక జీవితంపై ఆయిల్ సంక్షోభం ప్రభావం పరిశీలనకు వెంటనే ఒక బోర్డును ఏర్పాటు చెయ్యాలన్న ఆవశ్యకత ఉన్నట్లు అభిప్రాయం అవసరం జరుగుతుందని చెప్పారు.

దేశంలోని అన్ని బ్యాంకులకు బెంగుళూరు పోలీసుశాఖ హెచ్చరిక

బెంగుళూరు, మార్చి 7. బెంగుళూరు బ్యాంకుల నుండి వచ్చే అన్నిరకాల 'డిమాండు డ్రాఫ్ట్' లను 'జాగ్రత్తగా' పరిశీలించిన పిదపనే డబ్బును చెల్లించడానికి తగు సూచనలు చేయవలసినదిగా కర్నాటక పోలీసుశాఖ వివిధ రాష్ట్రాల ఇన్‌స్పెక్టర్ జనరల్స్‌కు హెచ్చరిక చేసింది.

బ్యాంకులను వంచించిన దొంగలముఠాను అరెస్టు చేసిన పిదప బెంగుళూరు పోలీసులు యీ హెచ్చరిక చేశారు.

ఇది యిలా ఉండగా ఆ దొంగల ముఠాలో నాయకుడితోసహా ఐదుగురు ఢిల్లీకి చెందినవారు కావడంచేత వారి వివరాలను సేకరించడానికై కర్నాటక పోలీసు అధికారులు ఢిల్లీకి వెళ్లారు.

ఈ దొంగలముఠా నాయకుడు, అతని అనుచరులు వద్దనుండి 5 లక్షల 30 వేల విలువగల దొంగ డిమాండు డ్రాఫ్టులు పోలీసులకు లభించాయి అని పోలీసులు తెలిపారు.

విజయవాడ-మద్రాసు కోయాక్సియల్ లైన్ పూర్తి

హైదరాబాద్‌లో శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 7: విజయవాడ—మద్రాసు మధ్య కో-యాక్సియల్ టెలిఫోన్ లైన్ (450 కి. మీ.) అనుకొన్న ప్రకారం పూర్తి అయినదని, యిలాంటి పద్ధతి విజయవాడ—హైదరాబాదు మధ్య యిప్పటికే పని చేస్తున్నదని, కమ్యూనికేషన్లమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి నేడిక్కడ విలేఖరులగోష్ఠిలో ప్రకటించారు.

ఈ కేబుల్ నిర్మాణాన్ని అనుకొన్న తేదీ కన్న ముందుగా పూర్తి చేసిన అధికారులను, సిబ్బందిని ఆయన అభినందించారు.

ఇది యిలా వుండగా వివిధ టెలిఫోన్ ఎక్స్చేంజీలలో క్రాస్‌బార్ పద్ధతిని అప్‌గ్రేడ్ చేసేపని 18 శాతంపూర్తి అయినదని, 50 శాతంపని పూర్తి అయేసరికి టెలిఫోన్ సర్వీసులు యిప్పటికన్న మెరుగుపడతాయని, ఆయన అన్నారు.

ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల అమలుకు లోక్‌సభలో 3 బిల్లులు

న్యూఢిల్లీ, మార్చి 7 : రాష్ట్రాలకు ఎక్కువ నిధులను కేటాయించాలని సూచించిన 6 వ ఆర్థిక కమిషన్ సిఫార్సులను అమలు చేయడానికి దోహదంచేసే మూడు బిల్లులను నేడు లోక్‌సభలో ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సుశీలా రోహ్తగీ ప్రవేశపెట్టారు. 1974—75, 75—76 సంవత్సరాలలో అన్ని వస్తువులపై విధించే ఎక్సైజుడ్యూటీలపై వచ్చే ఆదాయంలో 20 శాతాన్ని రాష్ట్రాలలో పంపిణీ చేస్తారు.

యూనియన్ ఎక్సైజు డ్యూటీల బిలు క్రింద ఈ అవకాశాన్ని కలుగజేశారు. 1976—77, 1977—78, 78—79 సంవత్సరాలలో కేంద్రం విధించే అనుబంధ ఎక్సైజు డ్యూటీలవల్ల వచ్చేనికరాదాయంకూడా రాష్ట్రాలకు లభిస్తుంది. యింతే కాకుండా ఆ సంవత్సరంలో యూనియన్ ఎక్సైజుడ్యూటీలవల్ల రాబడిలో 20 శాతం రాష్ట్రాలకు లభిస్తుంది.

చెక్కెర, ప్రత్తి, వస్త్రాలు, రేయాన్, పొగాకు మున్నగు వస్తువులపై విధించిన అదనపు ఎక్సైజు డ్యూటీలవల్ల వచ్చే ఆదాయాన్ని వసూలుచేసి, రాష్ట్రాలకు పంపిణీ చేయడానికి అదనపు ఎక్సైజు డ్యూటీల బిల్లు దోహదం చేస్తుంది. అయితే కేంద్ర పాలిత ప్రాంతాలకు లభించే ఆదాయాన్ని మాత్రం తీసివేసి మిగతాది పంచుతారు.

ఎస్టేట్ డ్యూటీ సవరణబిల్లు క్రింద ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు చేసిన నిర్ణీత కార్యక్రమం ప్రకారం రాష్ట్రాలకు ఎస్టేట్‌డ్యూటీ ఆదాయంలో వాటా లభిస్తుంది.

కల్తీనేరానికి తీవ్రశిక్ష విధిస్తూ బిల్లు

మంత్రి శ్రీరాజమల్లు ప్రకటన

మహబూబ్‌నగర్, మార్చి 7: కల్తీ నేరానికి తీవ్రంగా శిక్షించేందుకు గాను వచ్చే శాసనసభ సమావేశంలో ఒక బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖామంత్రి శ్రీ కె. రాజమల్లు, ఇక్కడకు సమీపంలోని జడ్చర్లలో కుటుంబనియంత్రణ శిబిరాన్ని ప్రారంభిస్తూ అన్నారు.

నగరాలలోని ఆసుపత్రులకు రద్దీ తగ్గించేందుకుగాను జిల్లా, తాలూకా ఆసుపత్రులకు అన్ని సౌకర్యాలు విస్తరింపజేయనున్నట్లు కూడా ఆయన అన్నారు. సంచార ఆసుపత్రులు ప్రారంభించడం మాత్రమే గాక గ్రామీణ ప్రాంతాలకు అధికంగా వైద్య సౌకర్యాలు కలిగించే విషయంపై కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదన్నారు.

త్రివేండ్రం, మార్చి 7: ఇడిక్కి జల విద్యుత్ కేంద్రానికి చెందిన 'చేరుతోనిడామ్' 'చిన్నబిట' తీసినట్లు గుర్తించారని, కేరళ పరిశ్రమలశాఖమంత్రి శ్రీ టి. వి. థామస్ అసెంబ్లీలో నేడు ప్రకటించారు.

బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకో టొడొరోవ్‌కు ఢిల్లీ విమానాశ్రయంలో మార్చి 4 వ తేదీన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి స్వాగతం ఇచ్చినప్పటిచిత్రం

గుజరాత్ వ్యవహారంలో కామరాజ్ జోక్యం?

ఏ క్షణంలోనైనా శాసనసభ రద్దయ్యే సూచన

న్యూఢిల్లీ, మార్చి 7: ఏది ఏమైనప్పటికీ ఏక్షణంలోనైనా గుజరాత్ శాసనసభరద్దయే అవకాశాలు వున్నట్లు తాజా పరిణామాలను బట్టి తెలుస్తున్నది.

ఇందుకు రెండు బలీయమైన కారణాలు కలవు. నాటికీ మహోగ్రంగా వున్నటువంటి గుజరాత్ విద్యార్థుల ఆందోళన ఒకకారణం. వారు ఈ ఆందోళనను ఢిల్లీ వరకు తీసుకొనివెళ్లారు. వారు రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరిని, న్యాయ శాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలేను కలుసుకొన్నారు. అసెంబ్లీని రద్దు చేసే వరకు వారు విసుగుపోలువనే సూచన కనిపించడంలేదు కాని ఇది ప్రధానకారణంగాదు. ప్రధానమైనకారణం వేరేవుంది. అది నైతిక చర్య గైకొన గలనని పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీదేశాయ్ తీసుకొన్న నిర్ణయమే. ఇది రెండు రకాలలో ఏదోఒక దానిని అనుసరిస్తానని ఆయనఅన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన జరపడం ఒకటి కాని ఈ ఆందోళన మహాత్ముడు ప్రబోధించిన విధితోపూర్తిగా అహింసాయుతంగా వుంటుంది.

శ్రీ మురార్జీదేశాయ్ నైతిక ఉద్యమం

గుజరాత్‌లోని ప్రస్తుత వాతావరణంలో ఇది సాధ్యపడకపోతే, మార్చి 10 నుండి తాను నిరవధిక నిరాహారదీక్ష జరపగలనని ఆయన అన్నారు.

శ్రీ దేశాయ్ ఢిల్లీ నుండి బొంబాయి వెళ్ళి అక్కడనుండి మార్చి 10 నాటికి అహమ్మదాబాద్ చేరుకొంటారు. గత కొద్ది వారాలలో గుజరాత్‌లో సరి ణామాలు, అనేక మంది అమాయకులు బలికావడం ఆయన హృదయాన్ని కలచివేశాయి. గుజరాత్‌లో శాంతి పునరుద్ధరింపబడాలని అసెంబ్లీ రద్దు కావాలని ఆయన వాంచిస్తున్నారు.

ఆలసమయినా అసెంబ్లీని రద్దుచేసే ఘనత తను తాను దక్కించుకోవాలని కేంద్రం చూస్తున్నది. ఏదిఏమైనప్పటికీ శ్రీ దేశాయ్ మార్చి 10న నిరాహారదీక్ష ప్రారంభించిన పిమ్మట రద్దుచేయాలని మాత్రం కేంద్రం అనుకోవడంలేదు.

ఇలా వుండగా, శ్రీకామరాజ్ ప్రధానికి రెండు లేఖలు వ్రాసినట్లు వచ్చిన వార్తలు యదార్థంకాదని తెలిసింది. మున్నితమైన విషయాలపై ఉత్తర ప్రత్యుత్తరాలు జరపడంలోతమిళనాడు నాయకునికి నమ్మకంలేదని ఆయనకు సన్నిహిత వర్గాలవారిద్వారా తెలిసింది. గుజరాత్ సంక్షోభాన్ని పరిష్కరించడానికి శ్రీకామరాజ్ తమ పలుకుబడిని వినియోగించే అవకాశం వున్నట్లు వార్తలు వెలువడుతున్నాయి.

లోటుపాట్లు, లోపాలు బాగా తెలిసిన రంగంలోకి ప్రవేశించడం శ్రీకామరాజ్ నుపుష్టంచేసినట్లు ఆవర్గాలు తెలిపాయి.

రాష్ట్రపతి ప్రసంగంపై చర్చలో ప్రధాని సమాధానంఇస్తూ కనబరచిన రాజీధోరణులే ఈవార్తలకు కారణంగా కనిపిస్తున్నవి. అప్పుడు ఆమె శ్రీ మురార్జీదేశాయ్ జన్మదినం (ఫిబ్రవరి 29) గూర్చి ప్రస్తావించారు.

దేశభద్రతకు ముప్పు గురించి ఎప్పటికప్పుడు పరిశీలన

రాజ్యసభలో ప్రధాని హామీ

న్యూఢిల్లీ, మార్చి 7 దేశ భద్రతకు విదేశాలనుంచి వాటిల్లే ముప్పు, విదేశాలలో మారుతున్నపరిస్థితి గురించి సంయుక్త రహస్య సమాచార సంఘం ఎప్పటికప్పుడు కూలంకషంగా పరిశీలిస్తూ, పరిస్థితిని జాగ్రత్తగా గమనిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు రాజ్యసభలకి హామీ ఇచ్చారు.

ఈ కమిటీ సామర్థ్యాన్ని పెంచడానికి ఇది పనిచేసే తీరును ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నట్లు కూడా ప్రధాని, శ్రీ కృష్ణకాంత్‌కు తెలిపారు.

శ్రీ వీరేన్ ఘోష్ ప్రశ్నకు శ్రీమతి గాంధి సమాధానమిస్తూ రీసెర్చి అండ్ ఎనాలసిస్ విభాగానికి దేశంలో రాజకీయ పార్టీలతోగాని అంతర్జాతీయ విషయాలతోగాని ఎట్టి సంబంధం లేదని స్పష్టం చేశారు.

ఇంతకుముందు హోంశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మొహిసిన్ శ్రీ కాళి ముఖర్జీ ప్రశ్నకు సమాధానం ఇస్తూ ఈ కమిటీ దేశ భద్రతకు సంబంధించిన అన్ని విషయాలను సమన్వయం చేస్తున్నదని చెప్పారు.

గుజరాత్ సమస్యపై రాజ్యసభలో వాదోపవాదాలు

శాంతి నెలకొన్న పిదపనే, అన్ని విషయాలు పరిశీలించగలమని డిప్యూటీ హోంమంత్రి హామీ

న్యూఢిల్లీ, మార్చి 7 . గుజరాత్‌లో మొదట మామూలు పరిస్థితులు పునరుద్ధరించబడాలో, లేక ముందు అసెంబ్లీ రద్దు చేయాలా అన్న విషయమై నేడు రాజ్యసభలో కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులమధ్య తీవ్ర వాదోపవాదాలు చెలరేగినవి.

రాష్ట్రంలో మామూలు పరిస్థితి ఏర్పడిన తరువాతనే అసెంబ్లీ రద్దు విషయం ఆలోచించడానికి వీలవుతుందని కాంగ్రెసు సభ్యులు అన్నారు. అయితే, ప్రతిపక్ష సభ్యులు ముందు అసెంబ్లీని రద్దు చేస్తే తప్ప మామూలు పరిస్థితులు నెలకొల్పడానికి అవకాశం లేదని వాదించారు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఆమోదానికై డిప్యూటీ హోం మంత్రి శ్రీ మోహిసిన్ ప్రవేశపెట్టిన తీర్మానంపై చర్చ సందర్భంగా ఈ వాదోపవాదాలు జరిగినవి.

రాష్ట్రపతి పాలనను రద్దు చేయాలని జనసంఘం కోరిన తీర్మానాన్ని శ్రీ జె. పి. మాథుర్ కోరారు.

మంత్రి తీర్మానం ప్రవేశపెడుతూ గుజరాత్‌లో ఇప్పుడు మామూలు పరిస్థితులు నెలకొనే సూచనలు కనిపిస్తున్నవని, అన్నారు. అసెంబ్లీ రద్దుచేయడ మనేది ప్రభుత్వం ఒక ప్రతిష్ఠాకరమైన విషయంగాగాని, సిద్ధాంత విషయంగాగాని, భావించడం లేదని, రాష్ట్రములో యథాపూర్వ పరిస్థితి ఏర్పడటం ప్రధానమని, అది ఏర్పడిన తరువాత అసెంబ్లీ రద్దు సమస్యతో సహా అన్ని విషయాలనాకూలంకషంగా పరిశీలించడానికి వీలవుతుందని మంత్రి స్పష్టీకరించారు.

శ్రీ ఎన్. జి. గోరే, శ్రీ ఉమాశంకర్ జోషి, ప్రతిపక్ష సభ్యుల తరఫున తీవ్రంగా వాదించారు. సామాన్య ప్రజలలో కలిగిన అభిప్రాయాల వల్లనే గుజరాత్‌లో సంఘటనలు జరిగినవని, ఈ అభిప్రాయాలను రాజకీయపార్టీలవన్ని మిషతో త్రోసిపుచ్చడానికి వీలులేదని వీరు వాదించారు. ప్రతిష్ఠకోసం ప్రాకులాడక, రాష్ట్ర శ్రేయస్సుకు జాతి శ్రేయస్సుకు అసెంబ్లీని రద్దు చేయాలని వీరు సూచించారు.

కాంగ్రెసు స్థానాలనుంచి శ్రీ చంద్రశేఖర్ శ్రీ బిపిన్‌పాల్ దాస్, మాట్లాడుతూ, ప్రతిపక్ష వాదనను ఖండించారు. గుజరాత్‌లో సంఘటనలు ప్రజాభిమతం ప్రతిబింబించేవి కావనీ, రాజకీయ పార్టీల ప్రోద్బలంతో అవి జరిగినవని వారు ఆరోపించారు. ఒత్తిడులకు లొంగి ప్రభుత్వం అసెంబ్లీని రద్దు చేయజాలదని, దానివల్ల ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పు వాటిల్లుతుందని వారు అన్నారు.

నాలుగున్నర గంటలపాటు ఈ విషయంపై

(మిగతా 3వ పేజీలో)

ఏప్రిల్ 5న ఢిల్లీలో త్రైపాక్షిక సమావేశం: శ్రీ స్వరణ్‌సింగ్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7— 195 మంది పాక్‌యుద్ధ నేరస్థుల విచారణ సమస్యపై ఇండియా, పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ల మధ్య త్రైపాక్షిక చర్చలు ఏప్రిల్ 5న న్యూఢిల్లీలో జరుగనున్నవి.

ఈ విషయమై నేడు లోక్‌సభలో శ్రీ బి. ఎస్. భౌరా అడిగినప్రశ్నకు విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ, ఢిల్లీ ఒప్పందం ప్రకారం 195 మంది యుద్ధ నేరస్థుల విచారణ సమస్యను బంగ్లాదేశ్, ఇండియా, పాకిస్తాన్‌ల త్రైపాక్షిక సమావేశంలో చర్చించి పరిష్కరించవలసి వుందని అన్నారు.

పాకిస్తాన్ ఇటీవలబాంగ్లాదేశ్‌ను గుర్తించిన దృష్ట్యా ఇపుడు త్రైపాక్షిక సమావేశానికి అవకాశం ఏర్పడిందనికూడా విదేశాంగమంత్రి చెప్పారు.

బాంగ్లాదేశ్, పాకిస్తాన్ ప్రభుత్వాలతో సంప్రదించిన మీదట ఈ త్రైపాక్షిక సమావేశం వచ్చే ఏప్రిల్ 5న న్యూఢిల్లీలో జరగాలని నిర్ణయించినట్లు శ్రీ స్వరణ్‌సింగ్ తెలిపారు.

సైనికాధికారుల రిటైర్‌మెంటు వయస్సు

శ్రీ జగజీవన్‌రాం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 7: త్రివిధ సైనిక దళాల ప్రధానాధికారు రిటైర్‌మెంటు వయోపరిమితిని మార్పుచేయాలనుకోవడం లేదని, రక్షణ మంత్రి శ్రీ జగ్జీవన్‌రామ్, లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో నేడు ప్రకటించారు.

ప్రస్తుత నిబంధనల ప్రకారం త్రివిధ సైనికదళాల ప్రధానాధికారుల పదవీకాలం 3 సంవత్సరాలు. వీరి ఉద్యోగ విరమణ వయస్సు 58 సంవత్సరాలు. ఈ నిబంధనలే కనసాగుతాయి.

న్యూఢిల్లీ, మార్చి 7: టెలిఫోన్ ఎక్స్చేంజీలలో ఉపయోగించే పరికరాలను తయారుచేసే ఫ్యాక్టరీ నొకదానిని పల్లక్కాడ్ వద్ద నెలకొల్పాలని కేంద్రం నిర్ణయించింది.

ఢిల్లీలో టాక్సీ, ఆటోల చార్జీల హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 7 : రాష్ట్ర రవాణా అధారిటీ రాజధానిలో టాక్సీ, ఆటో రిక్షాల చార్జీలను హెచ్చించారు.

టాక్సీ చార్జీలు ఇప్పుడు మొదటి 1.6 కిలోమీటర్లకు రు. 1—30, ఆ తరువాత ప్రతి కిలోమీటరుకు రూపాయి చొప్పున, వెయిటింగ్ చార్జీలు ప్రతి మూడు నిముషాలకు 10 పైసలు చొప్పున వసూలు చేస్తారు. లగేజీ విషయంలో ప్రతి ప్యాకెట్టుకు లోగడ వలె 15 పైసలు వసూలు చేస్తారు.

చలే-చలే



నేను ఎన్నో వ్యాపారాలు చేశాను. నిజానికి నాకు లాభసాటిగా ఉన్న వ్యాపారం ఇదే—పునాది రాళ్లు తయారుచేయించటం!

శ్రీ కృష్ణమాచారి చివరిమాటలు

మద్రాసు, మార్చి 7 : 'ఈ దేశాన్ని మీరే కాపాడాలి ...'

ఇవి శ్రీ టి. టి. కృష్ణమాచారి పాత కాంగ్రెసు వృద్ధ నాయకుడు శ్రీ కామరాజుతో అన్న చివరి మాటలు.

రెండు రోజుల క్రితం శ్రీ టి. టి. కె. స్పృహ కోల్పోవడానికి ముందు కలుసుకున్నప్పుడు ఆయన అన్న ఈ మాటలకు శ్రీ కామరాజు కంట తడిపెట్టారు.

అసమాన దీక్షా, మునిశిత పరిశీలనా దృష్టి గల వ్యక్తి అని ప్రపంచ బ్యాంక్ మాజీ అధ్యక్షుడు శ్రీ యూజీన్ బ్లాక్ మన్ననలు పొందిన శ్రీ టి. టి. కె. కన్నుమూసే వరకూ జాతీయ వ్యవహారాలపట్ల ఎంతో శ్రద్ధ చూపిస్తూ వచ్చారు.

మాజీ ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కె. కాలధర్మం

ప్రధాని ప్రభృతుల జోహార్లు

మద్రాసు, మార్చి 7: ప్రముఖ రాజ నీతిజ్ఞుడు, అసమాన ప్రజ్ఞానిధియైన ఆర్థికవేత్త, మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి కొద్దిరోజులపాటు అస్వస్థులుగా వున్న పిమ్మట నేటి ఉదయం ఇక్కడ మరణించారు. ఆయన వయసు 74 సంవత్సరాలు. గత శనివారంనుండి శ్రీకృష్ణమాచారి మూత్రకోశ వ్యాధివల్ల తీవ్ర అస్వస్థతకు గురి అయినారు. గత ఏడాది మే నెలలో గుండెపోటు వచ్చినప్పటినుండి ఆయన ఆరోగ్యం సరిగా లేదు.

గత శనివారంనుండి ఆయన పరిస్థితి ఆందోళన కరంగా వుంది. గతరాత్రి ఆయన నిదురపోలేదు. రక్తపుపోటు బాగా తగ్గిపోయింది, ఆయన ఆరోగ్యం బాగాక్షీణించి, చివరకు నేటి పుదయం 12 గంటల 55 నిముషాలకు కన్నుమూశారు. చివరిక్షణంలో బంధువుల్లు మిత్రులు, ఇద్దరుకుమారులు ఆయన వద్ద వున్నారు.

గత ఆరు రోజులుగా జీవన్మరణాలమధ్య శ్రీ కృష్ణమాచారి హోరాహోరీ పోరాటం సాగించారు. వైద్యులు ఎంత ప్రయత్నించినా ఆయన ప్రాణాన్ని రక్షించలేకపోయారు. మూత్ర పిండాలు పూర్తిగా దెబ్బతిన్నాయని అందువల్ల మరణం సంభవించిందని వైద్యులు తెలిపారు.

ఆసుపత్రులలో చేరడానికి శ్రీ కృష్ణమాచారి తిరస్కరించారు.

తన కుమారుడు టి. టి. నరసింహం యింట ప్రశాంతంగా మరణించాలని ఆయన పట్టుపట్టారు.

తన బాధను తగ్గించడానికి కృత్రిమమయిన పరికరాలను కూడా తిరస్కరించారు.

తన మరణం 6 తేదీన సంభవిస్తుందో శ్రీ కృష్ణమాచారి ముందే జోస్యంచెప్పారు. కాని ఒక్కరోజు అటుయిటుగా మరణం సంభవించింది.

జ్యోతిషంలో ఆసక్తి వున్న శ్రీ కృష్ణమాచారి మార్చి4,6 తేదీలమధ్య అనకు మరణం సంభవిస్తుందని ముందుగా జోస్యం చెప్పారని ఆయన సన్నిహిత అనుయాయుడు ఒకరు చెప్పారు.

జీవిత విశేషాలు

రెండుసార్లు కేంద్ర ఆర్థికమంత్రిగా పనిచేసిన శ్రీ తిరువళ్లూరు తట్టాయ్ కృష్ణమాచారి పన్నుచెల్లింపుదారులపాలిట భయంకర స్వప్నంగా వ్యవహరించారు.

అన్నింటిపైన పన్నులు విధించిన ఘనత ఆయన దక్కించుకొన్నారు. సంపద పన్ను వ్యయంపన్ను అనే రెండుపరస్పర విరుద్ధమైన పన్నులను ఆయన ప్రవేశపెట్టారు.

1962 లో చైనీయుల దురాక్రమణ పిమ్మట, ఈ పన్నులను ఆయన ప్రవేశపెట్టారు. ఈ పన్నుల ప్రభావం ప్రజలలో ప్రతి వర్గంపైన పడింది.

శ్రీ కృష్ణమాచారి 1957 లో మొదటిసారిగా ఆర్థికమంత్రి అయ్యారు. జీవిత భీమాసంస్థ పెట్టుబడులపై వచ్చిన వివాదం కారణంగా 1958 లో రాజీనామా చేశారు.

అనంతరం 1965 లో లాల్‌బహదూర్ శాస్త్రి ప్రభుత్వంలో పనిచేస్తూ పార్లమెంటు సభ్యులు తనపై తెచ్చిన ఆరోపణలపై న్యాయ నిపుణులఅభిప్రాయం తీసుకోవాలన్న శాస్త్రీజీ నిర్ణయంపట్ల నిరసనగా రాజీనామా చేశారు.

ఇంతకుముందు ప్రధాన మంత్రుల వలెనే శ్రీమతి ఇందిరాగాంధికి కూడా శ్రీ టి. టి. కె. పట్ల అపారమైన గౌరవాభిమానాలు వున్నాయి. 1969 లో పార్టీ చీలిపోయిన పిమ్మట ఢిల్లీలో



చివరిరోజులలో శ్రీ టి. టి. కె. అమిత ఆందోళన చెందారు. ఈ విషయాలపై ఆయన ఎన్నో లేఖలను ప్రధానికి వ్రాశారు.

ఆర్థిక వ్యవస్థను సరిచేయడానికి ఇటీవల ప్రభుత్వం తీసుకొన్న చర్యలు శ్రీ టి. టి. కె. సూచించినవే.

కాంగ్రెస్ చీలిపోయిన పిమ్మట తన మిత్రుడు శ్రీ కె. కామరాజు ప్రధాని పక్షాన కాకుండా, శ్రీ మురార్జీదేశాయ్, పాటిల్ పక్షాన చేరడం ఆయనకు చాలా మనస్తాపం కల్గించింది.

గత ఏడాది శ్రీ కామరాజ్, శ్రీమతి గాంధిల మధ్య సమావేశాన్ని ఏర్పాటుచేసింది ఆయనే. రెండుపార్టీలు సమైక్య మవ్వాలనే ఆయన కాంక్షించారు.

మంచి అలవాట్లు, గుణాలు గల శ్రీ కృష్ణమాచారి సమర్థుడైన పార్లమెంటేరియన్ పేరుగాంచారు.

1899 నవంబర్ 26 న మధ్యతరగతి కుటుంబంలో జన్మించిన శ్రీ టి. టి. కె. 1921 లో వ్యాపారం ప్రారంభించారు.

1938 లో మద్రాసు అసెంబ్లీలో ప్రవేశించేవరకు ఆయనకు జకీయాలలో ఆసక్తి కలుగలేదు.

అప్పుడు ఆయనకు రాజాజీతో పరిచయం అయింది. ఆయన ప్రోత్సాహంతో శ్రీ టి. టి. కె. కాంగ్రెస్‌లో చేరారు. అయితే అనంతరం ఆయన రాజాజీకి వ్యతిరేకించి, కామరాజ్‌తో చేతులు కలిపారు.

మొదటి జనరల్ ఎన్నికలపిమ్మట ఆయనకు వాణిజ్యం, పరిశ్రమల మంత్రిగా నియమించారు. అనంతరం ఇనుము, ఉక్కు మంత్రి అయ్యారు.

1957 ఎన్నికల పిమ్మట ఆయనఆర్థిక మంత్రిగా నియమితులయ్యారు. ఢిల్లీను తిరిగివచ్చాక, రాజకీయాలలో ఆయన ఎక్కువ ఆసక్తి ప్రదర్శించలేదు. అనారోగ్య కారణాల వల్ల ఆయన ప్రజల దృష్టికి దూరంగా వున్నారు.

ప్రధాని సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 7: మాజీఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి మృతిపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

బహుగుణ ప్రజ్ఞాశాలి అయిన శ్రీ టి. టి. కె. మరణవార్త విని పోతనున్నామని మునిగిపోయాము' అని ఆమె ఒక సంతాప సందేశంలో అన్నారు. ఆయన మేధా సంపత్తికి హద్దులు లేవు. ఆర్థిక విషయాలు, ప్రభుత్వం సవ్యమార్గమే ఆయన ఆసక్తి పరిమితం కాలేదు. ఆయనకు గ్రంథపఠనం కన్నా, సంగీతాన్నదన అన్ని లలిత కళాస్వాదనం. కొత్త ఆలోచనలు, భావాలపై ఆయన నిత్యం గవేషించేవారు. ఉదాసీనత అంటే ఆయనకు గిట్టదు. అయినప్పటికీ ఆయనకు స్నేహితులంటే ఎక్కువ ఇష్టం. అని ఆమె తన సందేశంలో అన్నారు.

ప్రభుత్వంపై శ్రీ కృష్ణమాచారి వ్యక్తిత్వ ప్రభావం అపారమైనట్టిది. కేంద్ర మంత్రి ఆయన పారిశ్రామికపురోగతికి, స్వావలంబనకు, ఆయన గైకొన్న చర్యలకు ఆయనకుచిరకాలంగుర్తుపెట్టుకోవడం జరుగు

మిగతా 2వ పేజీలో

ఎప్పటికప్పుడు ఆసుపత్రులు, వైద్య సంస్థల తనిఖీ

అధికారులకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 7: ఆంధ్రప్రదేశ్‌లోని ఆస్పత్రులను, ఇతర వైద్య సంస్థలను నిర్దిష్ట కాలవ్యవధిలో ఎప్పటికప్పుడు తనిఖీ చేయవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఉత్తర్వు జారీచేశారు.

వెనుకబడిన ప్రాంతాలకు ప్రభుత్వము మంజూరు చేసిన వైద్యసదుపాయాలను పట్టణ ప్రాంతాలలో సంపన్నులైన వైద్యులు ఉపయోగించుకుంటున్నారని ముఖ్యమంత్రి చెప్పారు. కుటుంబ నియంత్రణకు ఒక్కొక్క సదకకు యిచ్చిన జబ్బీపనిని గుంటూరు జిల్లా వైద్యులు ఉపయోగించుకున్నారని ముఖ్యమంత్రి ఒక ఉదాహరణ యిచ్చారు.

ఆస్పత్రులలో అన్ని అనవరీ పోస్టులను రద్దుచేయాలన్నది ముఖ్యమంత్రి మరొక నిర్ణయం.

ఆస్పత్రులకు యిచ్చిన ఆధునిక పరికరాలు ఖరీదైన మందులు, అనుభవం వున్న సిబ్బంది వంటి సౌకర్యాలను స్వంతానికి ఉపయోగించుకొంటున్నారని ముఖ్యమంత్రి అన్నారు. ఆస్పత్రులలో యిస్తున్న తక్కువ ప్రమాణం గల ఆహారం పట్ల ముఖ్యమంత్రి ఆందోళన వెలిబుచ్చారు. ఆస్పత్రుల సిబ్బంది, స్వాయరుల్లాలాచీ పడుతున్నట్లు తనకు అనేక ఫిర్యాదుల్లు అందాయని ఆయన అన్నారు.

హటాత్తుగా ఆస్పత్రులను సందర్శించి తనిఖీచేయవలసిందిగా ఆయన ఆరోగ్యమంత్రిని కోరారు. జిల్లా ఆస్పత్రులలో మందుల కొరత గూర్చి కూడా తనకు ఫిర్యాదులు అందాయని ఆయన అన్నారు.

న్యూఢిల్లీ, మార్చి 7: విదేశాలకు వెళ్లే ప్రయాణికులకు వీసాలు యిచ్చే రీజనల్ పాస్‌పోర్టు ఆఫీసును కేరళలో ఏర్పాటు చేయడానికి కేంద్రం నిర్ణయించినదని, విదేశ వ్యవహారాల స్టేట్ మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు లోక్‌సభలో తెలిపారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి

1974 మార్చి 8, శుక్రవారం
శుద్ధ పౌర్ణమి మ. 3-53
పుబ్బ రా. 8-29 వరకు
వర్జ్యం: ఉ. 6-47 లకు రా. 8-25 లకు

మనఃప్రవృత్తి పరివర్తనము

పూర్ణయోగమున, కామమున్ముద్రితమైన మన ప్రాణమయ ప్రవృత్తియొకరు,—మన మనోమయప్రవృత్తి సైతమూ నవోదయము గాంచి రూపాంతరము చెందవలసియున్నది. పరిచ్ఛిన్నమూ, పరిమితమూ, అహంకార భూయిష్టమూ అజ్ఞానయుతమూ నైన మన బుద్ధివృత్తి యంతరించవలెను. దాని స్థానములో, సామరస్య విశిష్టమై, నిర్దుష్టమై, కలనమున నర్తించు విరంజన దివ్యజ్ఞాన జ్యోతిపూరము మనలోనికి ప్రవహించవలెను.

—శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1974 మార్చి 8, శుక్రవారం

మంత్రి సుబ్బారాయుడు ఆలోచనలు

పురపాలక శాఖామంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు విశాఖపట్నం మంచినీటి సప్లయి పరిస్థితిని మెరుగుపరచడానికి వెంటనే చర్యలు తీసుకోదలచినందుకు ప్రత్యేకంగా అభినందనీయులు. విశాఖపట్నం విస్తీర్ణంలోనూ, జనాభాలోనూ విపరీతంగా పెరిగిపోతూ వున్నా పౌరులకు కనీస సౌకర్యాలను కల్పించేందుకు పురపాలక సంఘం గాని, రాష్ట్ర ప్రభుత్వంగాని ప్రయోజనకరమైన చర్యలు ఏవీ తీసుకోలేదు. ప్రజల కనీసావసరాలకు సరిపడు మంచినీరు సప్లయికి అనేక పథకాలను రూపొందించడం, పరిశీలించడం, అంచనాలను తయారు చేయించడం జరుగుతూ వుండేగాని ఏ ఒక్క పథకమూ మునాయిదా దశను దాటలేదు. ఈలోగా పథకాలలోనే మార్పులు జరగడం, పాత పథకాలను నృష్టి చెపడం, క్రొత్త పథకాలను గురించి ఆలోచనలు ప్రారంభం కావడంతో విశాఖపట్టణం మంచినీటి సరఫరా పది సంవత్సరాలకుపైగా అందరి ఆలోచనలలో అందరూ ప్రత్యేక ఆసక్తితోవున్నా పథకాల దశను దాటలేదు. కనుకనే ఈమధ్య మధ్యతరహా నీటి పారుదలశాఖ మంత్రి శ్రీ వాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు విశాఖ పట్టణానికి, ముఖ్యంగా ఉక్కుఫాక్టరీ అవసరాల దృష్ట్యా గోదావరీ జలాలను తరలించే ప్రతిపాదన స్థానే ఏంశధారా నీరును విశాఖకు తరలించే క్రొత్త పథకం తక్కువ వ్యయంతో ఎక్కువ ప్రయోజనకరంగా వుంటుందిగనుక, ఆ ప్రాజెక్టును ప్రారంభింప దలచినట్లు వెల్లడించారు.

నీటి పారుదల శాఖా మంత్రి అధికారంతో, హోదాలో శ్రీవాసిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు ప్రతిపాదనను పరిశీలించడం అయినా ప్రారంభం కాక పూర్వమే ముఖ్యమంత్రి, భారీ నీటిపారుదల ప్రాజెక్టులపై అధికారం వహిస్తున్న శ్రీ జలగం వెంగళరావు విశాఖపట్టణానికి గోదావరి నదీజలాలను తరలించే ప్రాజెక్టును విరమించి వంశధార నుంచి విశాఖపట్టణం అవసరాలకు నీళ్ల మళ్ళించే ప్రశ్నలేదని ఖండితంగా చెప్పారు. ఏస్థాయిలోనూ విచారణ లేకనే, మంత్రివర్గంలో చర్చకు రాకనే నీటిపారుదల శాఖామంత్రి శ్రీ కృష్ణమూర్తి నాయుడు శ్రీకాకుళం జిల్లా అవసరాలు పూర్తిగా తీరిన తరువాత విశాఖపట్టణం మంచినీరు అవసరాలను తీర్చగల్గినంత జలాలు వంశధారలో వుండగలవని ఎలా అంచనావేసినారో తెలియదు. మంత్రి బహిరంగంగా చేసిన ప్రకటనను ముఖ్యమంత్రి బహిరంగంగానే ఖండించినప్పుడు మంత్రుల ప్రకటనలకు విలువ, మంత్రులకు గౌరవం లేకుండా పోవడం జరుగుతూ వుంది. ఈ వివాదంలో పురపాలక సంఘాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు ఇటీవల విశాఖపట్టణ సమస్యలను గురించి, ప్రత్యేకాధికారుల పరిపాలనలో వున్న పురపాలక సంఘాలకు అనధికార సలహా సంఘాలను నియమించడం గురించి వెలిబుచ్చిన అభిప్రాయాలు ఆచరణ యోగ్యంగానూ, వాస్తవ పరిస్థితులకు అత్యంత సన్నిహితంగానూ వుంటున్నవి.

గోస్తని ప్రాజెక్టుద్వారా తాటిపూడి రిజర్వాయరుకు రోజుకు 40 లక్షల గాలన్ల నీటి సప్లయి కావలసి వుండగా పూడికపడి, మెట్టవేసి రోజుకు 15 లక్షల గాలన్ల నీరు మాత్రం సప్లయి అవుతూ వుండగా పరిస్థితిని మెరుగుపర్చడానికి తగిన ప్రయత్నాలు జరక్క పోవడం పురపాలకసంఘం అసమర్థతకు, రాష్ట్ర ప్రభుత్వం అశ్రద్ధకు మాత్రమే నిదర్శనం. మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు విశాఖపట్టణం మంచినీటి సరఫరా విశాఖపట్టణం పరిశ్రమలకు నీరు సప్లయికి సంబంధించి దీర్ఘకాలిక, సమగ్ర పథకాలు అమలు జరగక తప్పదు గనుక ఈలోగా ఆరు లక్షల రూపాయల ఖర్చుతో మేట తీయించి గోస్తనీ ప్రాజెక్టు క్రింద దానున్న కొద్ది మాసాల్లో రోజుకు కనీసం 35 లక్షల గాలన్ల నీరు సప్లయి చేయించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నందుకు అవసర సమస్యల సత్వర పరిష్కారంలో ప్రత్యేక శ్రద్ధావశ్తులను చూపుతున్నందుకు ప్రశంసింపవలసివుంది.

మంత్రి శ్రీ సుబ్బారాయుడు ఆలోచనలో వున్న సలహా సంఘాల వల్ల పురపాలక సంఘాల పరిపాలన సమర్థవంతంగా సాగడానికి ప్రత్యేకాధికారులు నిరంకుశంగా వ్యవహరించేందుకు అవకాశం లేకుండా చేయడానికి ఈ సంఘాలలో నీతి నిజాయితీ గల అనుభవజ్ఞులను నియమింపవలసి వుంటుంది. ఈ సంఘాలు కేవలం రదు అయిన పురపాలక సంఘాలకు ప్రత్యామ్నాయంగా తయారైతే వాటిని రదు చేయడంవల్ల కలగవలసిన ప్రయోజనం కలగదు. ఆశించిన మార్పులురావు. ఈ సలహా సంఘాల సభ్యత్వం పార్టీల దృష్ట్యా నిర్ణయం కారాదు. నియామకాల్లో రాజకీయ కారణాలకు ప్రాధాన్యం ఇవ్వరాదు. ఎన్నికైన పురపాలక సంఘాలున్నప్పటికిని ఆల్డర్‌మన్‌ల నియామకం ద్వారా అనుభవజ్ఞులకు పురపాలక సంఘాల్లో స్థానం కల్పించినట్లు పట్టణాభి వృద్ధిపై నిష్పాక్షికంగా ప్రతిపాదనలు చేసేందుకు. సలహాలు ఇచ్చేందుకు నిపుణులతో అనధికార సలహా సంఘాలను ఏర్పాటు చేయవచ్చును. ఏమైనా పాత పద్ధతులలోగాక క్రొత్త దృక్పథంతో ఆధునికావసరాలను గమనించి పురపాలక సంఘాల నిర్వహణలో తదనుగుణమైన మార్పులను ప్రవేశపెట్టి పురపాలక సంఘాల పేరు సార్థకం అయ్యేటట్లు చేసేందుకు మంత్రి శ్రీ సుబ్బారాయుడు కృషి ఫలప్రదం కాగలదని ఆశించుచున్నాము.

శ్రీ టి. టి. కె. పుస్తక ప్రియత్వం

మద్రాసు, మార్చి 7: పుస్తక పఠనం అన్నా, కర్నాటక సంగీతం అన్నా శ్రీ టి. టి. కృష్ణమాచారికి అపారమైన ఆసక్తికలదు. పెక్కురకాల విషయాలపై శ్రీ టి. టి. కె. గంటలకొద్దీ మాట్లాడగలరు. డాలర్ సంక్షోభంనుండి సంగీతంలో రాగాలాపనలవరకు ఆయన మాట్లాడగలరు.

అస్వస్థులు కావడానికి ముందు సంగీత అకాడమీలో సంగీత సభలన్నింటికీ ఆయన హాజరైనారు. ఆయన వద్ద చాలా గ్రంథాలు వున్నాయి. వాటిని వివేకానంద కళాశాలకు విరాళంగా ఇచ్చారు.

లోక్‌సభలో కాంగ్రెస్ బలం 358 కి పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 7: 518మందిసభ్యుల గల లోక్‌సభలో కాంగ్రెస్‌పార్టీ బలం 358కు పెరిగింది. గత జనరల్ ఎన్నికలలో కాంగ్రెస్‌కు లభించిన అఖండ విజయంతో కాంగ్రెస్ బలం 350 కి పెరిగింది.

లోక్‌సభలో సభ్యుల సంఖ్యాబలం పెరుగుతున్న పార్టీలు మరిరెండు వున్నాయి—అవి సి. పి. ఐ., సి. పి. ఎం. తమిళనాడు రాజకీయ పథంలో పెరిగిన నటతన నక్షత్రం అన్నా డి. ఎం. కె. బలం 5.

లోక్‌సభ ప్రస్తుతబలం 518. మరి 5 స్థానాలను భర్తీచేయవలసియున్నది.

ఎం. హెచ్. గౌడ మృతికి లోక్‌సభ సంతాపం

న్యూఢిల్లీ, మార్చి 7: కర్నాటకకు చెందిన మాజీ పార్లమెంటుసభ్యుడు శ్రీ ఎం. హెచ్. గౌడ (74) మార్చి 1వ తేదీన మృతిచెందారు. ఆయనకు శ్రద్ధాంజలిఘటిస్తూ లోక్‌సభ నేడు రెండు నిముషాల మౌనంపాటించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ, స్పీకర్ శ్రీ ధిల్లాన్ ఆయనకు జోహారు అర్పించారు.

అహమ్మదాబాద్, మార్చి 7: గుజరాతీ అసెంబ్లీ రద్దు కోరుతూ, 'ఆత్మాహుతి' చేసుకొన గలనని బెదిరించిన ఒక 20 ఏళ్ల యువకునిపోలీసులుపెమున్న విర్బంధంలోకి తీసుకొన్నారు.

శ్రీ టి.టి.కె. కాలధర్మం

(1వ పేజీ తరువాయి)

తుంది. అంతర్జాతీయ సమావేశాలలో భారతదేశపు దృక్పథాలను ప్రతిబింబించడంలో ఆయన ప్రదర్శించిన విశ్లేషణాత్మక ప్రతిభ ఆయనకు, దేశానికి, గౌరవ ప్రతిష్ఠలు సంపాదించి పెట్టింది. అని ప్రధాని అన్నారు.

ఆయన కుటుంబానికి నా సానుభూతి సంతాపాలు అందజేస్తున్నాను అని ప్రధాని అన్నారు.

శ్రీ జగజీవన్‌రామ్ విచారం

రక్షణమంత్రి శ్రీ జగ్‌జీవన్‌రాం తమ సంతాప సందేశంలో శ్రీ టి. టి. కె. మరణంతో దేశం ఒక గొప్ప నాయకుని కోల్పోయిందని అన్నారు.

శ్రీ టి. టి. కె. పరిపాలనా దక్షుడు, రాజకీయ నీతిజ్ఞుడు. ఆర్థికమంత్రి ఆయన తన మంత్రిత్వ శాఖను అత్యంత సమర్థవంతంగా నిర్వహించి పేరుగాంచారు. అని ఆయన అన్నారు.

శ్రీ వెంగళరావు ప్రభృతుల సంతాపం

శ్రీ టి. టి. కె. మరణం పట్ల హైదరాబాదులో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, అసెంబ్లీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి ఇంకా యితర రాష్ట్ర నాయకులు నేడు తీవ్ర సంతాపం తెలియజేశారు.

శ్రీ టి. టి. కె. సుప్రసిద్ధ కాంగ్రెసువాది అని, అంతిమక్షణం వరకు దేశానికి ఎనలేని సేవ చేశారని, శ్రీ వెంగళరావు అన్నారు.

అవిభాజ్య మద్రాసు రాష్ట్రంలో వ్యక్తిగతంగా పరిచయం ఉన్న శ్రీ పి. రంగారెడ్డి శ్రీ టి. టి. కె. ఒక వ్యవస్థ అని అన్నారు.

కామరాజ్ సంతాపం

దేశ ఆర్థికాభివృద్ధికి శ్రీ టి. టి. కె. అనేక చర్యలు గైకొన్నారు. ప్రత్యేకంగా ఉక్కు కర్మాగారాలు, నైవెల్లి లిగ్నైట్ ఫ్యాక్టరీ, స్థాపించడానికి చిన్న పారిశ్రామిక వేత్తలకు బలహీన వర్గాలవారికి ఉపయోగపడే అనేక పథకాలను ప్రారంభించడానికి ఆయన అవిరళ కృషి చేశారు. అని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ ఒక సంతాప సందేశంలో తెలిపారు.

వ్యక్తిగతంగా శ్రీ టి. టి. కె. నాకు గొప్ప మిత్రుడు. ముఖ్యమైన సమస్యలపై సలహాకోసం ఆయన వద్దకు వెళుతుండేవాడిని నేను ఇప్పుడు ఏకాకిని అయినట్లు భావిస్తున్నాను. దేశం ఒక గొప్ప మేధావిని, అద్వితీయ ప్రతినిధిని కోల్పోయింది. నేను ఒక గొప్ప మిత్రుని కోల్పోయాను. అని శ్రీ కామరాజ అన్నారు.

రాష్ట్రపతి సంతాపం

శ్రీ టి.టి. కృష్ణమాచారి మృతి పట్ల రాష్ట్రపతి శ్రీ వి.వి.గిరి సంతాపం వెలిబుచ్చుతూ, నేను టి.టి.కె.ను గత నాలుగు దశాబ్దాలుగా ఎరుగుదును. ఆయన గొప్ప సామర్థ్యం, జ్ఞానసంపత్తిగల వ్యక్తి. ఆర్థిక విషయాలన్నింటిని సమగ్రంగా అర్థం చేసుకుని అందులో ఆరితేరిన వ్యక్తి ఆయన. భారత రాజ్యాంగాన్ని రచన చేయడంలో ఆయన ప్రముఖపాత్ర నిర్వర్తించారు అనిఅన్నారు.

భారత ప్రభుత్వంలో ఆర్థిక మంత్రిగా వుంటూ కొన్ని ముఖ్యమైన సాంఘిక మార్పులు చేయడానికి పుద్దేశించిన విప్లవాత్మక చర్యలను ఆయన ప్రవేశపెట్టారు. ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల కొరకు ఆయన అనేక సాంఘిక భద్రతా చర్యలను ప్రవేశపెటారు అని రాష్ట్రపతి అన్నారు.

రాష్ట్రంలో రోడ్ల అభివృద్ధికి రు. 75 లక్షల గ్రాంట్లు

కేంద్రం అంగీకారం: హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 7: రాష్ట్రంలోని రోడ్ల అభివృద్ధికి రు. 75 లక్షలు గ్రాంటు మంజూరు చేయడానికి కేంద్రం అంగీకరించినదని, రవాణా, నౌకా నిర్మాణం వ్యవహారాల మంత్రి శ్రీ కమలాపతి త్రిపాటితో తానివేరకు చర్చలు జరిపానని, ఆయన యీ నిధులను విడుదల చేయగలనని హామీని యిచ్చారని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడిక్కడ విలేఖరులతో చెప్పారు. ఢిల్లీలోని కాంగ్రెస్ అధిష్ఠాన వర్గంలోను, కేంద్ర నాయకులతోను చర్చలు జరిపిన అనంతరం ఆయన నేడు యిక్కడకు తిరిగివచ్చారు.

అంతేకాక ఐదవ ప్రణాళికలో కాకినాడలో ఎరువుల కర్మాగారం పని ప్రారంభించే సరికి యిక్కడి రేవు అభివృద్ధి అవసరమవుతుందని. యీ దృష్ట్యా తగునిధులను కేటాయించడానికి శ్రీ త్రిపాటి హామీని యిచ్చారని, శ్రీ వెంగళరావు తెలియజేశారు.

ఎరువుల సమస్య

ఢిల్లీలో శ్రీ వెంగళరావు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్‌ను కలుసుకొని రాష్ట్రానికి ఎరువుల సరఫరా తక్కువగా ఉన్నదని, యీ కోటాను పెంపు చేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆయన ఢిల్లీలో ప్రణాళికా శాఖ మంత్రి శ్రీ డి. పి. ధార్‌ను, పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యాన్ని, ఇరిగేషన్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. సి. పంత్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులకు శ్రీ వెంగళరావు కృష్ణాజలాల వివాదంపై ఎవార్డు గురించి విశదంచేశారు.

పార్లమెంటు సభ్యుల, యితర సంస్థల సమావేశాలలో పాల్గొన్న శ్రీ వెంగళరావును ఢిల్లీలోని పెక్కు ఆంధ్ర సాంస్కృతిక సంస్థలు సన్మానించాయి. ఈ కార్యక్రమాలలో కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి కూడా పాల్గొన్నారు.

ఏక గ్రీవంగా రాజ్యసభకు ఎన్నికలు

ముఖ్యమంత్రి ఆశాభావం

హైదరాబాద్, మార్చి 7: రాష్ట్ర అసెంబ్లీ నుండి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలు ఏకగ్రీవంగా జరగగలవని తాను భావిస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ అన్నారు.

ఈ అంశంపై ఢిల్లీలో చర్చలు జరిపి ఆయన తిరిగి వచ్చినపిదప విలేఖరులతో ముచ్చటించారు.

కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికూడా నేడు యిక్కడకు వచ్చారు.

తను నామినేషన్ దాఖలు చేయడానికై యిక్కడకు వచ్చానని, యీ ఎన్నికలు ఏకగ్రీవంగాజరగాలనితాను ఆశిస్తున్నానని, ఆయన కూడా పేర్కొన్నారు.

స్వయం సహాయ ప్రాతిపదికపై 30 పారిశ్రామిక ఎస్టేట్లు

రాష్ట్రంలో 2 ఏండ్లలో ప్రారంభించనున్నట్లు మేనేజింగ్ డైరెక్టరు ప్రకటన

విశాఖపట్నం, మార్చి 7: వచ్చే 2 సంవత్సరాలలోనూ స్వయం సహాయ పథకం క్రింద రాష్ట్రంలో 30 పారిశ్రామిక ఎస్టేట్లు నెలకొల్పనున్నట్లు ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టరు శ్రీ వి.పి. రామారావు ఇక్కడ చెప్పారు. రానున్న సంవత్సరంలో పరిశ్రమలను నెలకొల్పే వారి ఆకర్షించడానికి అనువుగా పథకాన్ని తమ సంస్థ చేపట్టనున్నదని ఆయన అన్నారు.

పారిశ్రామిక ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ చేపట్టనున్నదని ఆ సంస్థ మేనేజింగు డైరెక్టరు శ్రీ వి. పి. రామారావు నిన్న ఇక్కడ చెప్పారు. ఈ సంస్థ జనవరి నెలనుండి పని ప్రారంభించింది.

శ్రీ రామారావు రేపు రేవు సమీపానగల విశాలమైన ప్రాంతాన్ని పారిశ్రామికఎస్టేట్‌ను సందర్శించారు. రేవు అధికారులతోనూ, జిల్లా కలెక్టరుతోనూ, చర్చజరిపారు. ఆయనవెంట కార్పొరేషన్ డెవలప్‌మెంటుఅధికారి శ్రీ ఎన్. నాగేశ్వరరావు కూడా వున్నారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చే15శాతంసబ్సిడిని కార్పొరేషన్ పూర్తిగా వినియోగించుకుంటుందనీ — హైదరాబాద్‌వద్ద పటాన్‌చెరు తిరుపతివద్దగల రేణిగుంట, శ్రీకాకుళంవంటి వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమలను అభివృద్ధి చేస్తుందనీ ఆయన విలేఖరులతో అన్నారు. ప్రతిచోట రు. 1 లక్షలు వంతున ఖర్చుచేసి స్థలం సేకరించి నీరు, విద్యుచ్ఛక్తి, రోడ్లు సమకూర్చి పరిశ్రమలను ప్రారంభించడానికి సిద్ధంగా వుండే 'ప్లాట్లు' తయారు చేస్తుందని కూడా అన్నారు.

స్వేచ్ఛావ్యాపారమండలం, శింటు కర్మాగారం భారత్ హెవీప్లేట్స్ కర్మాగారంమధ్య300, లేక 400 ఎకరాల భూమికోసం కార్పొరేషన్ రేవు అధికారులతో సంప్రతింపులు జరుపుతున్నదని ఆయన అన్నారు. ఆ ప్రాంతాన్ని స్వేచ్ఛా వ్యాపార మండలంగా ప్రకటించాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరుతున్నది. అపుడు అక్కడ ఉత్పత్తి అయిన సరుకులకు 'కస్టమ్స్' సుంకం వుండదు.

అరకు లోయలో ప్రభుత్వ భూమి అభివృద్ధిచేసి సంకల్పం కూడా కార్పొరేషన్‌కు వుంది.

వాణిజ్య వాడలు

విజయవాడ, విశాఖపట్నం, హైదరాబాద్, నిజామాబాద్‌లలో ప్రతిచోట 20 దుకాణాలతో 'వాణిజ్య వాడలు' నెలకొల్పడానికి విద్యావంతులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడానికి నిర్ణయించారు.

హైదరాబాద్, కాకినాడ, ఒంగోలు, కర్నూలు నగరాలలో స్వయం ఉపాధి ఎస్టేట్లు ఏర్పాటు చేస్తారు.

కల్తీ నిరోధానికి ప్రత్యేక డైరెక్టరేట్

శ్రీ రాజమలు ప్రకటన

హైదరాబాద్, మార్చి 7: ఆహార పదార్థాలు, మందులలో కల్తీ జరగకుండా నిరోధించేటందుకై ఒక ప్రత్యేక డైరెక్టరేట్‌ను త్వరలో ఏర్పాటు చేయనున్నారని, దీనికై రు. 10 లక్షలు మంజూరుచేశారనీఆరోగ్యశాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు నేడిక్కడ విలేఖరులతో చెప్పారు.

అంతేకాక మందుల, ఆహార దినుసుల శాంపిళ్లను పరిశీలించె లాబరేటరీలను పటిష్ఠవంతం చెయడం, పంచార లేబరేటరీలను ఏర్పాటు చేయడంవంటి చర్యలను ప్రభుత్వం చెపట్టనున్నదని, ఆయన వివరించారు.

కల్తీ నేరానికి పాల్పడిన వారికి మరింత కటిన శిక్షలువేయడానికి అనువుగా మందుల, ఆహార పదార్థాల కల్తీ చట్టాన్నిసవచ్చే శాసన సభ సమావేశాలలో సవరిస్తారని, ఆయన చెప్పారు.

'నేరస్థులను పట్టి అప్పగిస్తాము'

మంత్రికి స్టూవర్టుపురం కాలనీవాసుల హామీ

విజయవాడ, మార్చి 7: ఇటీవల జరిగిన బ్యాంకు దోపిడి కేసులో ముద్దాయిలయిన వారిని పట్టి పోలీసులకు అప్పచెప్పగలమనిస్టూవర్టుపురంవాసులు విద్యాశాఖమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు నిన్న ఆ కాలనీని సందర్శించినప్పుడు హామీ యిచ్చారు. ఈ దోపిడీ కేసులో చాలామంది మాజీ నేరస్థులైన సెటిల్‌మెంటువాసులు ఉన్నారు పోలీసు దర్యాప్తుద్వారా వెల్లడయింది. కర్నూలుజిల్లా బనగానపల్లి సిండికేటు బ్యాంకులో ఫిబ్రవరి 15న లూటీ జరిగింది.

నేరస్థులలో హృదయ పరివర్తన తేసుకు రావడానికి అప్పటి పోలీసు సూపరింటెండెంట్ శ్రీ భావనన్నారాయణ ప్రయత్నించిన విషయం పాటకులకు విదితమే. నేరస్థులకు ఉచితంగా భూములు, సేద్యపు సదుపాయాలు మొదలగునవి సమకూర్చడం జరిగింది. నేరస్థులలో పరివర్తన రాగలదని ఆశతో ఎదురుచూస్తున్న ప్రభుత్వానికి ఇటీవల బ్యాంకు దోపిడి సంఘటనతో నిరాశకలిగినదని మంత్రి అన్నారు.

సెటిలర్ల సంఘం అధ్యక్షుడు శ్రీదాగాం జాన్ స్థానిక ఐ. ఎల్. టి. డి. కంపెనీలో పక్కరు మాట్లాడుతూ కొంతమంది యువకులు సరైన సహాలేక దోపిడీలవృత్తిలో చేరి పోయారనీ వారు కాలనీకితిరిగిరాగానేపట్టించి యువ్వగలమని తెలిపారు. అంతకుముందు కాలనీకి తిరిగివచ్చిన యిద్దరిని పోలీసులకు అప్పగించడం జరిగింది. నిరుద్యోగులైన వారికి ఉపాధి కల్పించడానికి శ్రీసుగతిని చర్యలు గైకొనాలని శ్రీ కె. ఏసుపాదం కోరారు.

బరోడాలో సంతాప సూచకంగా నల్ల గాలిపటాలు

బరోడా, మార్చి 7: గుజరాత్‌లో యిటీవల జరిగిన పోలీసు కాల్పులలో మరణించిన వారికి సంతాపం ప్రకటిస్తూ బరోడాలో నల్లటి గాలిపటాలు ఎగురవేశారు. అంతేకాక ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ మంత్రివర్గానికి అధికారపుడియులు సమీపించాయని సూచిస్తూ నేడిక్కడ చరఘుంటారావం' చేశారు.

ఇదిలావుండగా బరోడా విశ్వవిద్యాలయం సిబ్బంది గుజరాత్‌అసెంబ్లీని రద్దుచేయాలని కోరూ నేడిక్కడ ప్రదర్శన జరిపారు.

విద్యార్థినులు నగరంలోని కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. శ్రీమతి పార్వతీ బెన్‌రాణా నివాసం ముందు బైఠాయింపుసమ్మె చేసి ఆమె రాజీనామాచేయాలని నినాదాలు యిచ్చారు.

అవినీతి ఆరోపణపై తాసిల్దారు బర్తరఫ్

హైదరాబాద్, మార్చి 7: అవినీతికి పాలు పడ్డారన్న ఆరోపణపై హైదరాబాద్ జిల్లా తాసిల్దార్ శ్రీ వి. వెంకటచలాన్ని జనవరి 31వ తేదీ సర్వీసునుండి తొలగించారు.

ఆయన బి. ప్రతాపరెడ్డి అనే వ్యక్తి నుండి రు. 500లను 1967 ఫిబ్రవరి 3వ తేదీన లంచంగా తీసుకొంటుండగా అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు.

ఖమ్మంజిల్లా నక్సలైటు నాయకుని లొంగుబాటు

హైదరాబాద్, మార్చి 7: ఖమ్మం జిల్లా నక్సలైటు దళం నాయకుడు పుల్లెల వెంకట నరసయ్య అనే గిరిజుడు బుధవారం నాడు పోలీసులకు లొంగిపోయినట్లు పోలీసు ప్రధాన కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

గిరి 1970 నుండి నక్సలైటుగా యీ ప్రాంతాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాడు. 1973 డిసెంబరులో బూర్గంపహాడ్ తాలూకాలో జరిగిన ఒకహత్యకేసులో యితడికికూడా సంబంధం వుంది.

ప్రతినిధుల సభ కమిటీ విచారణకు ప్రెసిడెంట్ నిక్సన్ సంసిద్ధత

వాటర్‌గేట్ వ్యవహారంపై ఏ సమాచారమైనా అందజేయగలనని వివరణ

వాషింగ్టన్, మార్చి 7: వాటర్‌గేట్ వ్యవహారంలో సంబంధం గల ముద్దాయిలు వాస్తవ విషయాలు వెల్లడించకుండా వారికి డబ్బు ముట్టచెప్పి, వారి నోరు మూయించవలసిందిగా తానెన్నడూ ఆదేశించలేదని, అటువంటి పని తప్పు అని కూడా తాను సంవత్సరం క్రిందటే ఇద్దరు సహాయకులకు కూడా చెప్పానని ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న వెల్లడించారు.

ఆయన నిన్న దేశ వ్యాప్తంగా ప్రసారమైన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ వాటర్‌గేట్ ప్రత్యేక ప్రాసిక్యూటర్‌కు, గ్రాండ్ జ్యూరీకి అందజేసిన సమాచారాన్నంతటినీ ప్రతినిధుల సభ జ్యుడిషియరీ కమిటీకి కూడా సమర్పించడానికి సిద్ధంగా వున్నట్లు తెలిపారు.

తనపై అభిశంసనకు జరిగే విచారణలో ఉన్నతాధికార సంఘ సభ్యులను కలుసుకోడానికి, వారి ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి కూడా తాను సిద్ధంగా వున్నట్లు నిక్సన్ స్పష్టం చేశారు.

ప్రతినిధుల సభ జుడిషియరీ కమిటి నిర్ణయించే ఏ వ్యక్తికైనా సమాచారం అంతటినీ అందజేస్తే విచారణ జాగు కాగలదని ఆయన అన్నారు.

గ్రాండ్ జ్యూరీ రహస్య విచారణ సందర్భంగా నిక్సన్ న్యాయవాది శ్రీ జేమ్స్ సెంట్ లేర్ నిన్న కోర్టులో సాక్ష్యమిస్తూ వాటర్‌గేట్ ఉదంతంలో ప్రతినిధుల సభ జుడిషియరీ కమిటి సభ్యుల మొవులిక, విధిత ప్రశ్నలన్నిటికీ సమాధానాలివ్వడానికి నిక్సన్ సిద్ధంగా వున్నట్లు తెలిపారు.

రిపబ్లికన్ పార్టీకి మరొక గొడ్డలిపెట్టు

సిన్సినాటో (ఒహియో), మార్చి 7: రిపబ్లికన్ పార్టీకి కంచుకోట అయిన ఈ నియోజక వర్గంనుంచి అమెరికన్ కాంగ్రెసుకు జరిగిన ఉప ఎన్నికలో డెమోక్రటిక్ అభ్యర్థి శ్రీ థామస్ లుకెన్ గతరాత్రి గెలుపొందడంతో వాటర్ గేట్ సంక్షోభంలో ప్రెసిడెంట్ నిక్సన్ మరొకసారి పరాజయం పొందారు.

ఈ నియోజకవర్గంలో డెమోక్రటిక్‌లు ఈ శతాబ్దిలో మూడుసార్లు మాత్రమే గెలిచారు. శ్రీ లుకెన్ 52 శాతం ఓట్లలో గెలిచారు.

బ్రిటన్‌లో బొగ్గుగని కార్మికుల సమ్మె పరిష్కారం

లండన్, మార్చి 7: బ్రిటన్‌లో 2,80,000 మంది బొగ్గుగనుల కార్మికులకు ప్రాతినిధ్యం వహించే నాయకులు గతరాత్రి ఒక వేతనాల ప్యాకేజి పథకాన్ని ఆమోదించడంతో, బ్రిటన్‌లో ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన తీవ్ర పారిశ్రామిక సంక్షోభం తొలగిపోయింది.

ఈ పథకం క్రింద బొగ్గుగని కార్మికులకు సంవత్సరంపాటు 10 కోట్ల పౌండ్ల వేతనాలు లభిస్తాయి.

ప్రభుత్వ యాజమాన్యాన గల బొగ్గు విషయాల బోర్డుతో 12 గంటలపాటు సుదీర్ఘ చర్చల పిమ్మట గని కార్మికుల యూనియన్ కార్యవర్గంలోని 27 మందిలో 25 మంది ఈ పథకాన్ని ఆమోదించగా, ఇద్దరుమాత్రం వ్యతిరేకించారు.

ప్రధాని శ్రీ హెరాల్డ్‌విల్సన్ నాయకత్వంలో ఏర్పడిన లేబర్‌పార్టీ నూతన ప్రభుత్వం అధికారానికి వచ్చిన వెంటనే కార్మికుల కోర్కెలు గురించి చర్చలు జరిపింది.

ఈ కార్మికులు గతనెల రోజులుగా సమ్మె చేయడం, అంతకుముందు వారికి పది వారాలపాటు ఓవర్‌టైం వేతనాలు చెల్లించడానికి శ్రీ హిత్ ప్రభుత్వం నిరాకరించిన సంగతి తెలిసిందే.

అపుడు ఇంధనాన్ని పొదుపు చేయడానికి వారానికి మూడు రోజుల పని పద్ధతిని అమలు జరపడంలో ఉత్పత్తి తగ్గి, నిరుద్యోగం ప్రబలింది.

లాటరీల వల్ల తమిళనాడుకు రు 18 కోట్లు ఆదాయం

మద్రాసు, మార్చి 7: తమిళనాడులో 1968లో రాఫిల్‌లాటరీ ప్రారంభించినప్పటి నుండి యింతవరకు రాష్ట్ర ప్రభుత్వానికిరు. 18.85 కోట్లు లాభం వచ్చినట్లు, ముఖ్యమంత్రి శ్రీ ఎం. కరుణానిధి నేడు అసెంబ్లీలో తెలిపారు.

ఈ మొత్తంలో రు. 2 కోట్లను జాతీయ రక్షణనిధికి, రు. 43 లక్షలనునిక్కులకునహా నిధికి రు. 5 కోట్లను ప్రత్యేక సంక్షేమనిధికి విరాళంగా యిచ్చారు.

అయితే లాటరీ ప్రైజు ధనంపై లెవీ టాక్స్ విధించినందువల్ల గత సంవత్సరంలో లాటరీ టికెట్ల అమ్మకం తగ్గిపోయినదని, శ్రీ కరుణానిధి చెప్పారు.

తెలుగునాడు

రాజమండి

శ్రీరామనవమి సందర్భంగా రాజమండ్రి మునిసిపల్ స్టేడియంలో మార్చి 17 నుండి ఏప్రిల్ 18 వరకు శ్రీరామనవమి వ్యవసాయ పారిశ్రామిక ప్రదర్శనను నిర్వహిస్తారని ప్రదర్శనకమిటి ఉపాధ్యక్షుడు శ్రీ ఎస్.వి. చౌదరి తెలియజేశారు.

• • •

ప్రఖ్యాత చిత్రకారుడు స్వర్గీయ దామెర్ల రామారావు 49వ వర్ధంతి సభ విశాఖపట్నం పోర్టుట్రస్టు చైర్మన్ శ్రీ బి.కె. రావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా 9వ అఖిల భారత చిత్రకళా ప్రదర్శనను ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు కార్యదర్శి శ్రీ రామకృష్ణమహేశ్వరి ప్రారంభోత్సవం చేశారు. స్వర్గీయ శ్రీ రామారావు కళాప్రతిభను కొనియాడారు.

ఈ ప్రదర్శనలో ఉత్తమచిత్రాన్ని తమ సంస్థతీసుకుని ఈఆర్టు గ్యాలరీవంటి సంస్థలను ప్రోత్సహించాలని అన్నారు. ఉత్తమ చిత్రంగా శ్రీ ఆర్. ఎస్. ధార్ (కాశీ) చిత్రించిన ది రెయిన్ ఇన్ నైట్ ఎన్నికైనది. శ్రీమతి గీతామహేశ్వరి బహుమతులు పంచారు.

తెనాలి

తెనాలి బ్యాంక్ ఎంప్లాయీస్ కో ఆర్డినేషన్ యూనిట్ క్రొత్తపేట మహిళా మండలి భవనంలో మార్చి 9 నుండి 11 వరకుబాపు ఆర్టు ప్రదర్శనను నిర్వహిస్తున్నది.

రేపల్లె

వెల్లటూరు ప్రాజెక్టు కాల్వ ఏరియా దాళవా రైతుకూలీలసభ ధూళిపూడి గ్రామంలో రేపల్లెసమితి ఉపాధ్యక్షుడు శ్రీ జి.వి. నారాయణరావు అధ్యక్షతన జరిగింది. దాళ్వా పంటకు ఏప్రియల్ 15వరకు నీరు ఇవ్వించాలనీ ఎరువులు ఎకరాకు 37కిలోలు ఇవ్వాలనీ, చౌక డిపోలు పెట్టించాలనీ కోరుతూ తీర్మానాలు చేశారు. శ్రీయుతులు తోటపల్లి సర్పంచి శ్రీ కేసాని వెంకటేశ్వర్లు, శ్రీ మేకా కోటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

మైలవరం

మైలవరంజిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం కృష్ణాజిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు శ్రీ కోపూరు సుబ్బారావు అధ్యక్షతన జరిగింది.

ఆంధ్రప్రభుత్వ రహదారులు, భవనాల శాఖమంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. బాలికలకు ఆటల పోటీలు జరిగాయి. మైలవరం సమితి అధ్యక్షుడు శ్రీ కోనేటి భాస్కరరావు బహుమతులు పంచారు. విద్యా విషయాలలో బహుమతులను డాక్టర్ రామచంద్రరావు పంచారు.

ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. హెచ్. కృష్ణమూర్తి, స్వాగతంచెప్పారు. శాసనమండలి సభ్యుడు శ్రీ కొట్టూరు కోటేశ్వరరావు, సంస్థాకాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎస్. వి. ఆర్. జి. ఏడుకొండలరావు, డాక్టర్ హనిమిరెడ్డి, శ్రీ పిళ్లా వెంకటేశ్వరరావు ప్రసంగించారు. వినోద కార్యక్రమాలు జరిగాయి.

పామూరు

పామూరు లయన్సుక్లబ్ ఆధ్వర్యాన ఇటీవల ఉచిత నేత్ర చికిత్సా శిబిరాన్ని నిర్వహించింది. కర్నూలుకు చెందిన డాక్టర్ కె. బాల కృష్ణమూర్తి 281 శస్త్రచికిత్సలు చేశారు.

పామూరు లయన్సు క్లబ్‌కు చార్టరును జిల్లా డిప్యూటీ గవర్నరు డాక్టర్ పి. సుధాసూదనశాస్త్రి బహూకరించారు.

ఏలూరు

ఏలూరులో పవర్ పేట రైల్వే స్టేషన్ సమీపంలో పశ్చిమ గోదావరి రెడ్‌క్రాస్ శాఖ వారు రు. 6 వేలతో నిర్మించిన రిక్షా స్టాండ్‌కు రిక్షా డ్రైవర్ శ్రీ సూరపురెడ్డి అప్పన్నమార్చి 3న ప్రారంభోత్సవం చేశారు. మునిసిపల్ కమిషనర్ శ్రీ కె. వి. సుబ్రహ్మణ్యం సభకు అధ్యక్షత వహించారు. శ్రీ మాతే వెంకటనారాయణ, శ్రీ పూడ అప్పలస్వామి, శ్రీ హనుమాన్ సెట్టి రామారావు మాట్లాడారు. శ్రీ జంధ్యాల లక్ష్మీపతి స్వాగతం చెప్పారు. డాక్టర్ జి. వీరభద్రరావు వందన సమర్పణ చేశారు.

కొవ్వూరు

కొవ్వూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల చతుర్థ వార్షికోత్సవం శ్రీ కె. వి. ఎస్. ఆర్. కె. టి. వి. ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ ఎం.వి. ఈరణరావు, ప్రభుత్వం, కళాశాల అదనపు భవనాల నిర్మాణం పూర్తి చేసేందుకు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. సభ జడ్జి శ్రీ కె. తారానాథ్ ప్రభృతులు ప్రసంగించారు. విద్యార్థి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. గోపాలచంద్రమూర్తి హైస్కూలు ప్యూపిల్స్ లీడరు శ్రీ పి. వీరరాజు ఆటస్థలం, మంచినీటి సౌకర్యాలు కలుగ చేయాలని కోరారు.

చీపురుపల్లి

శ్రీకాకుళం జిల్లా చీపురుపల్లిలో జాతీయ గ్రంథాలయ ఉత్సవాలు రెండు రోజులపాటు జరిగాయి. శ్రీ ఎల్. చిట్టిబాబు స్వాగతం పలికారు. జిల్లా మున్సిఫ్ శ్రీ ఎం. డి. ఖాశిం అధ్యక్షతన సభ జరిగింది. పోలీసుఇన్‌స్పెక్టర్ శ్రీ కె. రామారావు డాక్టర్ బి. జనార్దనరావు వచ్చారు. శ్రీ ఆర్. చైతన్యరావు మాట్లాడారు వినోదప్రదర్శనలు వాక్‌కల లలిత సంగీతం కచ్చేరిలు నిర్వహించబడ్డాయి. శ్రీ ఎం. ఎస్. ఎన్. రాజు (ఛాయావాద్) జనహా మతులిచ్చారు. శ్రీ ఎల్. చిట్టిబాబు వందన సమర్పణ చేశారు.

పాలకొల్లు

రాష్ట్ర తూర్పుశాఖ విద్య విజ్ఞాన అభివృద్ధి మహాసభ పాలకొల్లులో మార్చి 3న జరిగింది. రెండు వేలమంది ప్రతినిధులు హాజరయ్యారు. రాష్ట్ర కార్మికశాఖమంత్రి

శ్రీ ఎల్. లక్ష్మణదాసు కూడా సభలో పాల్గొన్నారు. సభకు శ్రీ అముదాల అప్పలస్వామి అధ్యక్షత వహించారు. తూర్పుకాపులకు శ్రీకాకుళం, విశాఖపట్నం జిల్లాలకు వర్తించు సౌకర్యాలు ఇతర జిల్లాలలో నివసించేవారికి కూడా వర్తించాలని తీర్మానం చేశారు.

• •

ఈ సన్మాన సభలో మంత్రి శ్రీ లక్ష్మణదాసుకు పాలకొల్లు మునిసిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎ. సుబ్బారావు సన్మానపత్రం సమర్పించారు. శ్రీ కె. రామనరసింహులు సభకు

నెల్లూరు

నెల్లూరు భారతీయ ఆహార సంస్థ రిక్రియేషన్‌క్లబ్, ద్వితీయ వార్షికోత్సవం. ఆహార సంస్థ జిల్లా కార్యాలయంలో జరిగింది. సభకు జిల్లా మేనేజరు శ్రీ కె.సి.జి. రాధాకృష్ణన్ అధ్యక్షత వహించారు. శ్రీ ఎస్. శివ మానస్ (ఆఫీసర్, ఇండియన్ బ్యాంక్) ముఖ్య అతిథిగా వచ్చేశారు. శ్రీ వి. వెంకటాచలయ్య, కార్యవర్గ ఆహూతులకు స్వాగతం పలికారు. శ్రీ వి. వెంకటాచలయ్యరచించి సమర్పించినదికా, ర్మంతో కూడిన రూపకం 'కన్నీటి కెరటాలు!'' సభికులకువినిపించబడింది. శ్రీ కె.వి. యస్.రాజా వందన సమర్పణతో సభ ముగిసింది.

అధ్యక్షత వహించారు. శ్రీ వాకాడ తాతయ్య సన్మానపత్రాన్ని సమర్పించారు. శ్రీ కలిసెట్టి రామన్న నూతన వస్త్రాలు బహూకరించారు. శ్రీ యిజ్జాడ రామారావు స్వాగతం పలికారు. శ్రీ సుంకర కనకారావు సభను ప్రారంభించారు. మంత్రి శ్రీ లక్ష్మణదాసు కృతజ్ఞతలు చెప్పారు. శ్రీ యిర్రాపు వీరభద్రరావు వందన సమర్పణ చేశారు. పూరేగింపు జరిగింది.

మొత్తక్కి

శ్రీకాకుళం జిల్లా సోంపేట పంచాయతీ సమితిలోని మొత్తక్కి గ్రామంలో మార్చి 3వ తేదీన అగ్నిప్రమాదం సంభవించి 170 యిళ్లు దగ్ధమైపోయాయి. ఈ అగ్ని ప్రమాదంలో 20 సంవత్సరాలు, 55 సంవత్సరాలున్న ఇద్దరు మహిళలు దుర్మరణం పాలయ్యారు. యిద్దరు వ్యక్తులు తీవ్రంగా గాయపడ్డారు. మొత్తం రు. 85 వేల విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనాగా తెలుస్తున్నది. శ్రీకాకుళం జిల్లా కలెక్టర్ అంతరంగిక కార్యదర్శి శ్రీ కె. సూర్యారావు అగ్నిప్రమాద ప్రాంతాన్ని దర్శించారు. అగ్నిబాధితులకు గ్రామ సర్పంచ్, లఫారీదారు యితర ప్రభుత్వ సిబ్బంది సహాయచర్యలు గైకొన్నారు.

మంగళగిరి

ఆంధ్రప్రదేశ్‌లోని 500 మగ్గపు బట్టీలకు ఏర్పడిన బొగ్గు కొరత కారణంగా, బట్టీలలో పనిచేసే కార్మికులకు, వాటిమీద ఆధారపడిన యితరులకు చాలా యిబ్బందులు కలుగుటయేగాక, వారి వృత్తికే తీరని అపాయాలు కలుగుతున్నాయని, రైల్వే వ్యాగన్ల ద్వారా కంటే, లారీలద్వారా రవాణా అయ్యే బొగ్గు ధర విపరీతంగా అనగా రు. 30 నుండి రు. 80 ల వరకు పెరిగినదని, దీనిని ఎదుర్కొనడం సున్నపుబట్టీల యజమానులకు కష్టతరంగా ఉన్నదని గుంటూరుజిల్లా సున్నపుబట్టీల యజమానుల సంఘం కార్యదర్శి శ్రీ బైరబోయిన బాలకోటయ్య తెలియ చేస్తున్నారు. సున్నం ధర పెరగడంవల్ల గృహ నిర్మాణ కార్యక్రమాలు కుంటుపడ్డాయని, తద్వారా ఈ నిర్మాణంపై జీవించే వివిధ వృత్తులవారికి జీవనోపాధి యిబ్బంది అయితదని ఆయన వివరించారు. ఈ పరిస్థితులలో రాష్ట్ర ముఖ్యమంత్రి, సౌత్‌సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు, సింగరేణి కాలరీస్ మేనేజింగు డైరెక్టర్‌లు ఈ పరిశ్రమల వస్తు ఉత్పత్తిదార్ల నష్టాలను, యిబ్బందులను వెంటనే గమనించి, రైల్వే వ్యాగన్ల ద్వారా బొగ్గు సప్లయి చేయించడానికి తగినచర్యలు గైకొనాలని శ్రీ బాలకోటయ్య విజ్ఞప్తి చేస్తున్నారు.

జగ్గయ్యపేట

జగ్గయ్యపేటలోని శ్రీమతి గెంటేల శకుంతలమ్మ కళాశాల విద్యార్థి యూనియన్ సమావేశంలో ప్రముఖ సినీనటుడు శ్రీ శోభన్ బాబు తాను సినీకళాకారుడు ఎలా కాగలిగింది వివరించారు. విద్యార్థులలో లలిత కళాభిరుచి పెంపొందాలని అన్నారు. ప్రముఖ సినీ నిర్మాత శ్రీ డి. రామానాయుడు కూడా ప్రసంగించారు. విద్యార్థి యూనియన్ అధ్యక్షుడు శ్రీ యస్. ఉదయభాను, కార్యదర్శి శ్రీ కె. రమేష్ ప్రసంగించారు. శ్రీ గెంటేల రంగారావు అధ్యక్షత వహించారు.

నిడమర్రు

మంగళగిరి సమితిలోని నిడమర్రులో హరిజన దినోత్సవం జరిగింది. శిశుప్రదర్శన పోటీలు నిర్వహించారు. బి. డి. ఒ. శ్రీ జొన్నదుల కోటేశ్వరరావు మాట్లాడుతూ హరిజనోద్ధరణకు కేటాయించిన నిధులను వారి అభివృద్ధి కార్యక్రమాలకు ఖర్చుచేస్తామని అన్నారు. పి. ఆర్. ఒ. శ్రీ ముసాలరావు పర్యవేక్షణ సమితిలో జరుగుతున్న హరిజన అభ్యుదయ పథకాలు వివరించారు. మహిళా సంక్షేమశాఖ అధికారిణి శ్రీమతి టి. ఆర్. శకుంతల పోటీలు నిర్వహించారు. బి. డి. - బహుమతులు పంచారు.

బందరు

ఆంధ్ర బ్రాహ్మణ మహాసభ మచిలీపట్నం శాఖ కన్వీనరుగా శ్రీ తురగా వెంకట రామారావు ఎన్నికైనారు.

• • •

1973–74 సంవత్సరాలకు కాంగ్రెసు ప్రాథమిక, క్రియాశీల సభ్యులను చేర్చేందుకు మార్చి 31 వరకు పొడిగించినట్లు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ కలపాలమార్య ప్రకాశ రావు ప్రకటించారు.

ప్రైవేట్ కళాశాలల వ్యవహారాలపై 'నిఘా'

ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయదలచినట్లు తెనాలిలో విద్యామంత్రి శ్రీ కృష్ణారావు వెల్లడి

తెనాలి, మార్చి 7: స్వతంత్రంగా నిర్వహించబడుతున్న ప్రైవేటు కళాశాలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం చేసుకోదని ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు ప్రైవేటు కళాశాల మేనేజిమెంట్లకు హామీ ఇచ్చారు.

ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు చెందిన ప్రభుత్వేతర కళాశాలల మేనేజిమెంట్ల సంఘం సమావేశానికి ఇక్కడ ప్రారంభోత్సవం చేస్తూ, ప్రైవేటు కళాశాలలను స్వాధీనం చేసుకోవడానికి గాని వాటిలో జోక్యం కలిగించుకోవడానికిగాని ప్రభుత్వం ఆలోచించడం లేదని ఆయన చెప్పారు.

ప్రైవేటు కళాశాలలకు ప్రభుత్వం నూరు శాతం గ్రాంట్లను ఇస్తున్నప్పుడు, నిధుల దుర్వినియోగం జరిగినప్పుడు గాని మేనేజిమెంట్లలో లోపం ఉన్నప్పుడు గాని వాటిని స్వాధీనం చేసుకోక తప్పదని శ్రీ కృష్ణారావు అన్నారు.

విద్యార్థులకు, ఉద్యోగులకు సంబంధించిన సమస్యలు ఏమైనా ఉంటే వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకురాకుండానే అక్కడికక్కడే పరిష్కరించడానికి ప్రయత్నించాలని ఆయన అన్నారు.

ప్రైవేటు కళాశాలలలో అవకతవకలను పరిశీలించడానికి విద్యాశాఖలో ఒక విభాగాన్ని ప్రారంభించాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని శ్రీ కృష్ణారావు తెలిపారు. విద్యావిధానంలోని అన్ని సమస్యలను పరిశీలించడానికి ప్రభుత్వం త్వరలోనే ఒక సమగ్ర విద్యా బిల్లును ప్రవేశ పెడుతుందని మంత్రి తెలియ జేశారు.

శివవరం డి. ఎన్. ఆర్. కళాశాల సంఘం అధ్యక్షుడు శ్రీ జి. జగన్నాధరాజు సమావేశానికి ప్రారంభోత్సవం చేశారు.

ప్రభుత్వం సహాయం చేస్తున్న కొన్ని ప్రైవేటు కళాశాలలకు గ్రాంట్లు లభించడంలేదని, పది సంవత్సరాల క్రితం ప్రభుత్వం ఆమోదించిన డి. ఎస్. రెడ్డి కమిటీ సిఫారసులను పూర్తిగా అమలుపరచలేదని శాసనసభ్యుడు శ్రీ నన్నపనేని వెంకటరావు చెప్పారు.

ప్రైవేటు కళాశాలలను ప్రభుత్వ కళాశాలతో సమానంగా చూడాలని సంఘం కార్యదర్శి శ్రీ కె. శివరామప్రసాద్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ సిండికేట్ సభ్యుడు శ్రీ కె. వీరయ్య, ప్రైవేటు కళాశాల మేనేజిమెంట్ల సమస్యలను వివరించారు.

ఎ. ఎస్. ఆర్. కళాశాల నాన్- టీచింగ్ ఉద్యోగుల సంఘం తరపున శ్రీ జి. జోసెఫ్, శ్రీ కె. ఉమామహేశ్వరరావు ఒక వినతిపత్రాన్ని విద్యామంత్రికి సమర్పించారు.

1964 నవంబర్ 3 తారీఖుకు ముందు రిటైరైన వారికి నెలకు రు. 50 పెంచాలని కోరుతూ ఆంధ్ర ప్రభుత్వేతర రిటైర్డ్ అధ్యాపకుల సంఘం తరపున శ్రీ లక్కరాజు ముక్తేశ్వరరావు ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

మునిసిపల్ పాఠశాలలకు 100 శాతం గ్రాంట్లను మంజూరు చేయాలని తెనాలి పట్టణ ప్రాథమిక పాఠశాలల సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ ఎం. ప్రసాదరావు విజ్ఞప్తి చేశారు.

జనసంఘ్ ఆరోపణలకు రాజ్యసభలో ప్రధాని సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 7: ఉత్తరప్రదేశ్ అభివృద్ధిపై ప్రభుత్వం శీతకన్ను వేసిందని ఇంతవరకు తనపై అభాండాలు గుమ్మరించి, ఇప్పుడు అక్కడ తాను ఎన్నో ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేసేందుకు దుష్ప్రచారం చేస్తున్న జనసంఘ్ సభ్యుల ఆరోపణలకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నేడు రాజ్యసభలో తిరుగుప్రశ్నలతో చక్కటి సమాధానం చెప్పారు.

యు. పి. లో ఎన్నికలు జరుగనున్న దృష్ట్యా అక్కడి ప్రజలను ఆకట్టుకొందుకు యీ శంకుస్థాపనలు చేశారా? అని శ్రీ బి. పి. త్యాగి ప్రశ్నించారు.

యు. పి. లో పోలింగ్‌కు ముందే శంకుస్థాపనలు జరిగాయని, ఎన్నికలలో అవేం జరగలేదని, ప్రధాని సమాధానం చెప్పారు.

అప్పుడు జనసంఘం నాయకుడు శ్రీ పీతాంబరదాస్ కలుగజేసుకొని యు. పి. లో ఎక్కువ ప్రణాళికలు అమలు జరపాలని జనసంఘం చేసిన విజ్ఞప్తినిపాటించిన ప్రధానికి కృతజ్ఞతలు తెలిపారు.

అయితే ఆయా అధికారుల ఆమోదం లేకుండా ఎన్ని ప్రాజెక్టులకు ప్రారంభోత్సవాలు చేశారు మీరు అని తిరుగుప్రశ్న వేశారు.

సైంటిస్టులను బలిగొన్న గృహ సమస్య

బొంబాయి దుర్ఘటన వివరాలు

బొంబాయి, మార్చి 7: బాబా అణు పరిశోధన సంస్థలో పనిచేస్తున్న ఇద్దరు యువశాస్త్రవేత్తల హత్య, ఆత్మహత్య వెనకగల రహస్యాన్ని బొంబాయి పోలీసులు కనుగొన్నారు.

అద్దెయింటి తగాదా, వివాదంగా పరిణమించి, ఘర్షణ పెరిగి ఏది దారుణానికి ఒడికట్టారట.

వీరిలో ఒకరైన వి. ఎం. బాబు, స్నేహితుడైన జి. బాబును హత్యచేసి తాను ఉరిపోసుకొని ఆదివారంనాడు మరణించిన సంగతి పాఠకులకు తెలుసును.

అసలు కథ చాలాఆసక్తికరంగాఉన్నట్లు పోలీసులు చెప్పారు.

ఉత్తర బొంబాయిలోని చెంబూరులోని ఒక యింటిలో జి. బాబు వుంటున్నాడు. అయితే గత జూన్‌నెలలో తను ప్రేమించిన మాయ అనే యువతిని వివాహం చేసుకున్న శ్రీ వి. ఎం. బాబు ఆ యింటిని తనకోసం ఖాళీచేయవలసినదిగా కోరాడు. అయితే జి. బాబుఅందుకునిరాకరించాడు. తానుత్వరలో వివాహం చేసుకోబోతున్నానని, అందువల్ల ఖాళీచేయననీ, అతడు చెప్పాడు. అయితే యీ విషయంపై యిద్దరిమధ్య ఘర్షణ జరిగింది.

ఉక్రోషం పట్టలేక జి.బాబుదగ్గరలో దొరికిన తిరగటి రాతితో వి. ఎం. బాబును బలంగా కొట్టి, అతను ఆత్మహత్య చేసుకున్నట్లు—పోలీసులు చెప్పారు. ఈ అద్దె యింటివద్ద రక్తం మరకకలు గల తిరగటిరాయి పోలీసులకు దొరికింది. ఈ ఆధారాలను బట్టి పోలీసులు పై నిర్ణయానికి వచ్చారు.

వచ్చే సంవత్సరం రు. 3 కోట్లతో పోలీసు ఉద్యోగులకు 5 వేల ఇళ్ళు

విశాఖలో భవనాలను ప్రారంభిస్తూ పోలీసు ఐ. జి. శ్రీ అబ్దుస్ సలామ్ ఖాన్ ప్రకటన

విశాఖపట్నం, మార్చి 7: వచ్చే ఆర్థిక సంవత్సరంలోరాష్ట్రమంతటా పోలీసు ఉద్యోగులకు రు. 3 కోట్ల వ్యయంతో ఐదువేల గృహాలు నిర్మింపబడతాయని పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుల్ సలామ్ ఖాన్ నేడు ఇక్కడ అన్నారు.

ఆయన రు. 10.41 లక్షల వ్యయంతో పోలీసుఉద్యోగులు 60 మందికి నిర్మింపబడిన భవనాలకు ప్రారంభోత్సవం జరిపారు.

రాష్ట్ర పోలీసు శాఖలోని ప్రతి పోలీసు ఆఫీసరుకు, ప్రతి పోలీసుమన్‌కు ఏడు సంవత్సరాలలో గృహవసతి కల్పించాలని లక్ష్యంతో తమ శాఖ వున్నదని ఆయన అన్నారు. చదరపు అడుగుకు రు. 18 నుంచి రు. 20 లోపు చౌక వ్యయంతోఆంధ్రప్రదేశ్ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ గృహాలు నిర్మించగలుగుతున్నందున ఇది సాధ్యమవుతున్నదన్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి అధ్యక్షత వహించారు.

జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. సత్యనారాయణరెడ్డి స్వాగతం చెప్పారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ వి. వి. రత్నం పోలీసు ఇన్‌స్పెక్టర్ శ్రీ వెంకటరావులు ప్రసంగించారు.

వాణిజ్య ఒప్పందంపై ఇండియా, బల్గేరియాల సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 7: బల్గేరియా ప్రధానమంత్రి స్టాంకో టోడొరోవ్ ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీల మధ్య రెండురోజుల పాటు చర్చలు జరిగిన అనంతరం విదేశ వాణిజ్య ఒప్పందంపై ఇండియా, బల్గేరియాలు నిన్న సంతకాలు చేశాయి.

రాజమండ్రి ఊర్వశి A/c లో
క్రిక్కిరిసిన ప్రేక్షకులతో నడుస్తున్నది
యాదోం కీ బారాత్ ఈస్ట్‌మన్ కలర్
ఏలూరు వేదరాజ్ కడప శ్రీనివాస్

అహ్మదాబాద్‌లో హర్తాళ్: టెక్స్‌టైల్ మిల్లులమూసివేత

అహమ్మదాబాద్, మార్చి 7: అసెంబ్లీని రద్దు చేయాలని గుజరాత్‌లో జరుగుతున్న ఆందోళనకు మద్దతుగా అహమ్మదాబాద్‌లోని బట్టల మిల్లుల కార్మికులు నేడు సమ్మెచేశారు. అందువల్లనగరంలోని వస్త్రాల మిల్లులలో పనిస్తంభించింది. అంతేకాక బట్టల టోకు వ్యాపారులు, చిల్లర వ్యాపారులు కూడా నేడు హర్తాళ్ జరిపారు.

నేడే చూడండి
విశాఖపట్నం - లీలామహల్‌లో
ఉదయం ఆటతో ప్రారంభం
ఆదివారం 4 ఆటలు
డబ్బీ ఫిలిమ్స్
"ఫాగున్" [కలర్]
ధర్మేంద్ర, జయబాదురి
ఆంధ్ర: శ్రీ పద్మావతి. సీడెడ్: రత్న.

దేశం మొత్తాన్నే ఉర్రూతలూగిస్తున్న హిట్ కవాలి వినండి.
స్టేజి మీదకు డబ్బులు విసరవద్దని ప్రేక్షకులకు మనవి.
విజయవాడ-మేనక (ఏ.సి) వైజాగ్-మనోరమ (డీలక్స్)
గుంటూరు-శ్రీ విజయలక్ష్మీ ఏలూరు - వేదరాజ్



ప్రాణ్ రేఖా
హాలీవుడ్ చిత్రం
ధర్మా A
2 వ వారం
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: సోనిక్ ఓమి

'షరతులతో కూడిన విదేశీ సహాయాన్ని ఆమోదించబోము'

అమెరికా రాయబారి వ్యాఖ్యలపై రాజ్యసభలో శ్రీ స్వరణ్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 8. ఇండియా విదేశాంగ విధానానికి భంగం కలిగించే ఎట్టి విదేశీ ఆర్థిక సహాయాన్ని ఇండియా ఆపేక్షించబోదని విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు.

అంక్షలతో కూడిన విదేశీ సహాయం మనకు ఏమాత్రం ఆమోదం కాదని ఆయన పేర్కొన్నారు.

అమెరికా రాయబారి శ్రీ డేనియల్ మొయినిహాన్ ఇటీవల మద్రాసు విలేకరుల సమావేశంలోడియాగో గార్సియాపై చేసిన వ్యాఖ్యలకు ఆయనపై తీవ్రచర్య గైకొనాలని శ్రీ భూపేష్‌గుప్తా అన్నారు. అమెరికా రాయబారి వ్యాఖ్యలు భారతప్రజల మనోభావాలకు వ్యతిరేకమని కూడా శ్రీ గుప్తా అన్నారు.

అందుకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ హిందుమహాసముద్రం విషయంలో ఇండియావైఖరి అక్కడ ఎట్టి స్థావరాలైనా నెలకొల్పే విషయంలో ఇండియా వ్యతిరేకత అందరికీ తెలిసిందేనని అన్నారు.

మన విధానాన్ని స్పష్టంగా ప్రకటించినా అమెరికా, బ్రిటన్‌లు అక్కడ సైనిక స్థావరం ఏర్పాటుకు సన్నాహాలు సాగిస్తూనే వున్నాయని విదేశాంగ మంత్రి అన్నారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి అమెరికా రాయబారి చేసినవ్యాఖ్యంకు, అమెరికాకు చెక్కెర ఎగుమతులను రెట్టింపు చేయాలన్న భారతీయ చక్కెరమిల్లుల సంఘం అభ్యర్థనకు సంబంధం కలదా అని ప్రశ్నించారు.

అందుకు శ్రీ స్వరణ్‌సింగ్ సమాధానమిస్తూ అంతర్జాతీయ వ్యవహారాలలకి ఇండియట విధానాలతోజోక్యం కలిగించుకునే ఎట్టి విదేశీ సహాయాన్ని ఇండియా ఎన్నటికీ ఆమోదించదని అన్నారు.

ఇండియా విధానాలు, అమెరికా వైఖరి తెలిసిందే గనుక ఆ రాయబారి ఏమి అన్నా అప్రస్తుతమని శ్రీ సింగ్ పేర్కొన్నారు.

డియాగోగార్సియాలో సైనిక స్థావరం ఏర్పాటుకు వ్యతిరేకంగా ఈ ప్రాంతంలో దేశాల అభిప్రాయాన్ని సమీకరించడానికికృషి జరుగుతున్నదని, ఈదేశాలవత్తిడి ఎక్కువైతే తుదకు ప్రతిపాదనను విరమించడం జరగగలదనే ఆశాభావాన్ని శ్రీ స్వరణ్‌సింగ్ వ్యక్తంచేశారు.

శ్రీ వీరేన్ ఘోష్ ప్రశ్నకుకూడా ఆయన సమాధానమిస్తూ ఐక్యరాజ్యసమితిలో ఒక వర్గంఈసమస్య గురించి ఆలోచిస్తున్నదని చెప్పారు.

శ్రీ భూపేష్‌గుప్తా అమెరికా రాయబారి తన దౌత్య హక్కులను దుర్వినియోగం చేశాడని, అందువల్ల ఒక అనధికారతీర్మానం ద్వారా ఈ సమస్యపై చర్చకు కొంతసమయం ప్రత్యేకించాలని కోరారు.

మరి ముగ్గురుగుజరాత్ శాసనసభ్యుల రాజీనామా

అహమ్మదాబాద్, మార్చి7: గుజరాత్‌లో మరి ముగ్గురు శాసనసభ్యుల రాజీనామాలను స్పీకర్ ఆర్.టి.లూనా ఆమోదించారు. రాజీనామాలు అందజేసిన వారిలో డిప్యూటీ స్పీకర్ శ్రీ గనేశ్‌చంద్రపార్మర్ కూడా వున్నారు.

మొత్తం రాజీనామాలు అందజేసిన వారి సంఖ్య 63కు చేరుకున్నది.

38 మంది కాంగ్రెసు శాసనసభ్యులు, 16 మంది పాతకాంగ్రెసు వారు, ముగ్గురు జనసంఘం సభ్యులు, ఒక సి.పి.ఐ. సభ్యుడు, ఆయిదుగురు ఇండిపెండెంటు సభ్యులు రాజీనామాలు చేసిన వారిలో వున్నారు.

న్యూఢిల్లీ, మార్చి 7 బాంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ కమాల్‌హుస్సేన్ శనివారం నాడు [illegible]. ఆయన [illegible] సంప్రదిస్తారు.

గుజరాత్ సమస్యపై రాజ్యసభలో చర్చ

(1వ పేజీ తరువాయి)

చర్చ, తీవ్రవాదోపవాదాలు జరిగాయి.

అసెంబ్లీని రద్దు చేయాలని శ్రీ భూపేష్ గుప్తా (సి. పి. ఐ.) కూడా కోరారు. సైన్యం పిలవడం, అంతరంగిక భద్రతాచట్టం క్రింద అరెస్టులు చేయడం లాంటి అణచివేత చర్యలు తక్షణం ఉపసంహరించుకోవాలని ఆయన అన్నారు. పోలీసు కాల్పులపైన,మంత్రులపై అవినీతి ఆరోపణలపైన విచారణ జరిపించాలని కోరారు.

గుజరాత్ సంఘటనలపై విచారణకు అఖిల పక్ష పార్లమెంటు కమిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం కలదని శ్రీ వీరేన్‌ఘోష్ (సి. పి. ఎం.) అన్నారు.

మంత్రి శ్రీ మోహసిన్ సమాధానం చెపుతూ రాష్ట్రంలో శాంతిపునరుద్ధరించ బడిన పిదపనేగుజరాత్ ప్రజల కోర్కెలను గురించి ఆలోచించి, అత్యవసర చర్యలు తీసుకుంటామని హామీ యిచ్చారు.

గుజరాత్ పరిస్థితిపై కేంద్ర మంత్రివర్గంచర్చలు

న్యూఢిల్లీ, మార్చి 7: పార్లమెంటు రాజకీయ వ్యవహారాల సంఘం, కేంద్రమంత్రివర్గం నేడిక్కడ జరిపిన సుదీర్ఘ సమావేశాలలో గుజరాత్ పరిస్థితి గురించి కులంకషంగా చర్చించారు.

ఆ రాష్ట్రంలో మామూలు పరిస్థితులు ఏర్పడేవరకు గుజరాత్ అసెంబ్లీని రద్దు చేయడానికి కేంద్రం సుముఖంగా లేనట్లు యీసమావేశాలలోస్పష్టమయినట్లు అభిజ్ఞవర్గాలద్వారా తెలియ వచ్చింది.

ప్రస్తుత ఆందోళన కర పరిస్థితులలో అసెంబ్లీని రద్దు చేయడం 'హింసాకాండకు' లొంగిపోవడమే అవుతుందని కేంద్ర మంత్రివర్గం, రాజకీయ వ్యవహారాలకమిటీ కూడా అభిప్రాయ పడినట్లు తెలుస్తున్నది.

న్యూఢిల్లీ, మార్చి 7: ప్రైవేటు పరిశ్రమలలో ఎంప్లాయ్‌మెంటు ఎక్స్చేంజిలద్వారా తప్పనిసరిగా ఉద్యోగావకాశాలు కల్పించాలన్న అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కార్మికశాఖ సహాయ మంత్రి శ్రీ బాలగోవిందవర్మ నేడు లోక్‌సభలో తెలిపారు.

విద్యుచ్ఛక్తిబోర్డు ఋణాల నిబంధన లఘు పరిశ్రమలకు మినహాయింపు

కాకినాడలో మంత్రి శ్రీ బసిరెడ్డి హామీ

కాకినాడ, మార్చి 7: చాలా పరిశ్రమలు కాగితాలమీద మాత్రమే వుంటున్నాయనీ, తమకు వచ్చే కోటాలను అమ్ముకుంటున్నాయనీ, పరిశ్రమల అభివృద్ధికి అది దోహదం చేయకపోగా ఆ యా సంస్థల గౌరవ ప్రతిష్ఠలకు మంచిది కాదనీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నిన్న రాత్రి కాకినాడ లఘుపరిశ్రమల సంఘంసమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వం అట్టి సంస్థలను మూసివేయాలని నిర్ణయించినదని ఆయన అన్నారు. అట్టి సంస్థల ఉనికిని ప్రభుత్వ దృష్టికి తేవాలని ఆయన పారిశ్రామికులకు విజ్ఞప్తి చేశారు. కొత్త పరిశ్రమలకు అనుమతి నిచ్చే ముందు దరఖాస్తుల పరిశీలనకు జిల్లాసంఘాల ఏర్పాటు చెయ్యనున్నట్లు ఆయన చెప్పారు. ముడి సరుకుల పంపిణీ సక్రమంగా జరిపించడానికి తగిన చర్యలు గైకొంటామని ఆయన అన్నారు.

స్వయం ఉపాధి పథకం క్రింద ప్రారంభించే పరిశ్రమలను స్వచ్ఛందంగా వసూలుచేసే రుణాలనుంచి మినహాయించడానికి అంగీకరించినదని కూడా మంత్రి అన్నారు. దానిని లఘు పరిశ్రమలకు కూడా త్వరలో అనువర్తింపచేయగలమని మంత్రి అన్నారు.

శ్రీ బి. గోపాలకృష్ణ అధ్యక్షత వహించారు. కాకినాడకు టెలిఫోన్, టెలిగ్రాఫ్ సౌకర్యాలు సరిగా లేనందువల్ల పరిశ్రమలను నెలకొల్పేవారిని ఈ పట్టణం ఆకర్షించడం లేదని ఆయన అన్నారు.

శ్రీ కోడె పరశురాం, సభ్యులు ప్రసంగించారు. శ్రీ టి. శ్రీనివాసరావు మంత్రికి విజ్ఞప్తిని సమర్పించారు.

పరిశ్రమల శాఖ డైరెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్ త్వరలోనే జిల్లాస్థాయి సంఘం నిర్మాణం జరుగుతుందని అన్నారు.

మదురై, మార్చి 7 మదురై కస్టమ్స్ అధికారులు తిరుచ్చి — పుదుక్కోట్టై రోడ్డుపై సోదాచేసి రు. 3 లక్షల విలువ గల విదేశీ బంగారాన్ని వెండిని స్వాధీనం చేసుకొన్నారు.

మద్రాసులో టాక్సీల, ఆటోరిక్షాలడ్రైవర్ల సమ్మె

మద్రాసు, మార్చి 7: టాక్సీ, ఆటోరిక్షా యజమానులు, డ్రైవర్లు తమ వాహనాల చార్జీలను పెంపు చేయాలని కోర్తూ నేడిక్కడ సమ్మె చేయడంతో నగరంలోపేటి రాకపోకలు నిలిచిపోయాయి.

రాష్ట్ర ప్రభుత్వం నిన్న సాయంత్రం యీ వాహనాల చార్జీలను పెంపు చేస్తూ ఒక ప్రకటన చేసినప్పటికీవీరుసంతృప్తిచెందలేదు.

ప్రస్తుత అధికధరల స్థితిగతులలో టాక్సీల, మోటార్‌చార్జీని కిలోమీటరుకు రు. 2 లకు,ఆటోరిక్షాల మీటర్ చార్జీని కి. మీ. రు. 1—50 లకు పెంపు చేయాలని వీరు కోరుతున్నారు.

గ్రహబలం

9-3-74 శనివారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ పాడ్యమి పగలు 1-28కు,ఉత్తర రాత్రి 6-51కు, వసంతోత్సవము. విదియ తిథి, ఈ రోజు వర్జ్యదుర్ముహూర్తములను గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, అద్దె ఇండ్లు మారుట చేయవచ్చును.

మేషం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగాను - గౌరవ ప్రదంగాను ఉంటాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి అధికారుల ఆదరణ లభిస్తుంది శుభ వార్తలు వింటారు

వృషభం : వృత్తి ఉద్యోగాలలో ఆదనపుభారం వున్నా ఆదాయం గౌరవం వుంటాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలుంటాయి. కార్యక్రమాలు చురుకుగా సాగుతాయి.

మిధునం : శుభ - పుణ్య కార్యాలోచనలు చేస్తారు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. సాహస కార్యాలు విజయవంతంగా వుంటాయి. ఉద్యోగవృత్తులు ప్రోత్సాహకరంగా వుంటాయి

కర్కాటకం : వృత్తి ఉద్యోగాలలో శ్రమకు గురయినా గుప్తవ్యవహారాల ధనాదాయం వుంటుంది స్థానచలన సూచనలుంటాయి. వ్యయ ప్రయాసలు గల వ్యవహారాలుంటాయి.

సింహం : వికీర్తి, ప్రతిష్ఠలు వల్ల కొన్ని కొన్ని కార్యాలు సాధిస్తారు వృత్తి ఉద్యోగాల అభివృద్ధి దాయకంగా వుంటాయి. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి చూపుతారు.

కన్య : స్థిరాస్తి విషయాలలో చికులున్నా వ్యవహారాలలో హాని వుండదు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి.

తుల : శత్రురోగ ఋణాలను గూర్చిన ఆలోచనలు కన్పిస్తున్నా ఆధ్యాత్మిక విషయాసక్తి, శుభ - వార్తాశ్రవణం ప్రయత్న లాభం సంభవం ప్రయాణ సూచనలున్నాయి.

వృశ్చికం : బంధుమిత్రుల విషయాలలో ఆసక్తి చూపుతారు విద్యా వైజ్ఞానిక రంగాలలో కృషి వుంటుంది. వృత్తిలో గౌరవం ఆదాయంసంభవం

ధనుస్సు : సాహస కార్యాలు విజయవంతంగా వుంటాయి వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి సబంధుమిత్రులతో కాలం గడుపుతారు

మకరం : అతి ప్రసంగాల వల్ల కార్యహాని సంభవించవచ్చు అందుకై మౌనంగా కాలం గడపడం మంచిది ప్రయాణ సూచనలుంటాయి.

కుంభం : ప్రయాణాలద్వారా కార్య సాధన చేస్తారు. వృత్తి ఉద్యోగాలు శ్రమకరంగా వున్నా ఆర్థిక ప్రోత్సాహం వుంటుంది. కుటుంబ సౌఖ్యం వుంటుంది.

మీనం : వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలున్నాయి శత్రు, రోగ ఋణ ప్రభావం అంతరంగికంగావున్నా ప్రయత్నమయిన హాని వుండదు.

వస్తోంది! బొంబాయిలో సిల్వర్ జూబ్లీకై, మద్రాసులో వందరోజులకై, పరుగెడుతూ -
ఆంధ్రులలో కూడా విజయయాత్రకై వస్తున్న గొప్ప చిత్రం!
ఎ.కె.మూవీస్
ఆగలే లగ్‌జా
శత్రుఘ్నసిన్హా షషికపూర్ షర్మిలాఠాగూర్ ఓంప్రకాష్ మున్నర్..టిటూ
సంగీతం R. D. బర్మన్ ఈస్ట్‌మన్ కలర్
శ్రీ వెంకటరమణా రిలీజ్.



నేడే విడుదల! ఉదయం ఆటతో
విజయవాడ: అలంకార్
వైజాగ్: సంగీత్ (A.C)
ఆరోప్
వినోద్‌ఖన్నా సైరాబాను వినోద్ మెహ్రా రెహమాన్ బిందు జానీవాకర్
దర్శక నిర్మాత: ఆత్మారామ్.
సంగీతం: భూపేన్‌హజారిక



కౌముదీ పిక్చర్స్
కోడెనాగు
ఈస్ట్‌మన్ కలర్
నిర్మాత: యం.యస్.రెడ్డి
దర్శకత్వం: కే.యస్.ప్రకాశరావు

దేవుడు మానవుణ్ణి ప్రేమనూ ఒకేసారి సృష్టించాడు. అలా సృష్టించడంలో ఆయన ఉద్దేశాలు రెండు. ఒకటి-మానవుణ్ణి ప్రేమ స్వరూపుణ్ణి చెయ్యాలని, రెండు-ప్రేమ విశ్వజనీనం కావాలని.

ఆదిలో అలాగే జరిగింది. మానవుడు విశ్వకళ్యాణమే ధ్యేయంగా పెట్టుకున్నాడు. ప్రేమారాధనకు తన్నుతాను అంకితం చేసుకున్నాడు. అది చూసి దేవుడు తన ఆశయం నెరవేరిందని సంతోషించాడు. ఆనందం పట్టలేక మానవుణ్ణి అభినందించాడు.

అంతే..!మానవుడు తానేం చేస్తే అది ఘనకార్యం అనుకున్నాడు. తన్నుతాను మరచి పొయ్యాడు. ఆ మతి మరుపులో తనకు జన్మనిచ్చిన దేవుణ్ణి కూడా మరచి పొయ్యాడు. దైవదత్తమైన ప్రేమకు తన ఇష్టం వచ్చిన నిర్వచనాలు కల్పించుకొని తానే సర్వాధికారి ననుకున్నాడు. పూజనీయమైన వసుధైక ప్రేమను ముక్కలు ముక్కలు చేసి జాతి,మతం,కులం,గోత్రం అనే నాలుగు గోడలమధ్య తన్నుతానే బంధించుకున్నాడు. ప్రేమను భూస్థాపితం చేశాడు.

ఆ దారుణాన్ని తుదముట్టించి సమాజాన్ని ప్రేమమయం చెయ్యడం కోసం ఎందరో మహానుభావులు ఉద్భవించారు.

ఆకోవకు చెందినవాడే "నాగరాజు"

వయసులో చిన్నవాడైనా లక్ష్యసాధన కోసం చాలమంది పెద్దలను ఎదుర్కొన్నాడు. ఎన్నిగొంతులు కాదన్నా తన ఒక్క గొంతుతో ప్రేమలోని పరమార్థాన్ని దిక్కులు పిక్కటిల్లేలా - కొండలు దద్దరిల్లేలా చాటాడు. సర్వజనీనమైన ప్రేమకుహద్దులు నిర్మించే హక్కు సంఘానికి లేదని నిరూపించాడు.

ఎలానిరూపించాడన్న ప్రశ్నకు సమాధానమే కౌముదీ వారి వర్ణచిత్రం "కోడెనాగు"

కోడెనాగు చిత్రం ప్రేమికుల కథ కాదు. కాని...పరమ పవిత్రమైన ఉదాత్త ప్రేమకథ. ఈనాటి విద్యార్థి లోకం కథ. నేటి యువతరం కథ. రేపటి నవతరం కథ. చైతన్య విలసితమైన సరికొత్తసమాజానికి స్వాగతం చెప్పేకథ.

అందుకే కోడెనాగు అసాధారణ చిత్రం అని భారత రాష్ట్రపతి ప్రశంసించారు. అనేకమంది విదేశీప్రముఖులు'గ్రేట్ మూవీ' అని కొనియాడారు.

విడుదలకు ముందే బహుముఖ ప్రశంసలందుకున్న ఈమహత్తర చిత్రం రసజ్ఞులైన ప్రేక్షక మహాశయుల హర్షామోదాలను అందుకునేందుకు విశాలాంధ్ర అంతటా ముప్పైఅయిదు కేంద్రాలలో 15-3-74 విడుదలవుతుంది.

సంగ్రహ ప్రకటనలు

సవరణ

విస్సగనారు మునిసిపాలిటి. ఫిబ్రవరి 16వతేదీ ఆంధ్రప్రభలో ప్రచురితమైన పై మునిసిపాలిటీ ప్రకటనలో 1. సాధారణ పన్ను ప్రస్తుత విభజనకు ఎదురుగా 3% బదులు 35% అని పాఠకులు చదువుకోవలెను.

నోటిఫికేషన్

అనకాపల్లి మున్సిపల్ కౌన్సిల్ వారు తే. 14.12.73దీ 456నెం. తీర్మానములో 1.4.74 నుండి అనకాపల్లి మున్సిపల్ సరిహద్దులలో ఖాళీ స్థలములకు, వ్యవసాయ భూములకు ప్రస్తుతము అద్దె సంవత్సరమునకు వున్న ఆస్తిపన్నులో 8వ వంతు మొత్తము ప్రాథమిక విద్యాపన్నుగా విధింపబడు రేటును అద్దె విలువలపై అర్ధసంవత్సరమునకు 2.50శాతంపెంచుటకు వుద్దేశించుచూ 1965 సం. ఆంధ్రప్రదేశ్ మున్సిపాల్టీల చట్టము 81/2/సెక్షను ప్రకారం అభ్యంతరములు పిలిచిన గడువు కాలములో సదరు ప్రకటనపై ఎట్టి అభ్యంతరము లేనందున వారు తీర్మానము నెం. 513 తే. 14.2.74లో సదరు ఖాళీ జాగా పన్ను, వ్యవసాయ భూమి పన్ను ఐటములకు కూడ ఖాయము చేసినారు. ఈ సందర్భములో ఎలిమెంటరీ ఎడ్యుకేషను చట్టములోని 35వ సెక్షను/1/బి లోని ప్రొవిజో ననుసరించి పై ప్రతిపాదనను ఈ క్రింది విధముగా మార్చి అమలుపరచుటకు ఉద్దేశించినారు.

వ్యవసాయ భూములపై ప్రస్తుతమున్న విద్యాపన్ను వసూలు చేయుటకు గాను ఖాళీ జాగాలపై ఈ క్రింది ప్రస్తుతము అమలులో వున్న ఎగ్రిగేటు ఆస్తి విలువపై 8 వ వంతుగా విధింపబడుచున్న విద్యాపన్ను రేటును మార్చి సదరు ఖాళీ స్థలముల మూలధనము విలువపై సంవత్సరమునకు 1/4% చొప్పున విద్యాపన్ను విధించుటకుతే. 28.2.74 తీర్మానములో వుద్దేశించినారు. సదరు ప్రతిపాదన కేమైన ఆక్షేపణలు వున్న ప్రచురణ చేసిన 30 దినములలోగా మున్సిపల్ ఆఫీసులో దాఖలు చేసికొనవచ్చును. గడువులోపల దాఖలు కాని ఆక్షేపణలు లెఖ్ఖలోనికి తీసుకోబడవు.

(సం) ఎస్. జె. సుందర్రావు,
కమీషనరు.

ప్రకటన

శ్రీశ్రీ శృంగేరి జగద్గురు మహాసంస్థానమ్ము శారదాపీఠము. అడ్మినిస్ట్రేటరు శ్రీ శృంగేరి మఠము మరి వారి ఆస్తులు శృంగేరి, చిక్కమంగళూరు జిల్లా, కర్నాటక రాష్ట్రము.

శ్రీ శృంగేరి మఠము అడ్మినిస్ట్రేటరుగారు ఇందుమూలకముగా తెలియజేయుడేమనగా, ఆంధ్రప్రదేశ్ అనంతపురం జిల్లా, అనంతపురం గ్రామము పాత వూరులో వుండు శ్రీ దత్తాత్రేయస్వామి గిరి యందు నివసించు శ్రీ కె. వెంకోబశాస్త్రి గారు అనుసతను పై శ్రీమఠము ప్రతినిధిగా చెప్పుకొనుచు, పై మఠము పేరుతో గల కాగితములను, లెటర్ హెడ్ రశీదులను వాడుచున్నాడనియు, భక్తుల నుండి శ్రీమఠము పేరు చెప్పి డబ్బు వసూలు చేయుచున్నాడనియు మాకు తెలియుచున్నది. కాన పై తెలుపబడిన శ్రీ వెంకోబ శాస్త్రిగారికి, మా మఠమునకు ఏవిధమైన సంబంధము లేదు. మరి ఇతనికి ఏవిధమైన అధికారమును శ్రీ మఠము వారు ఇంతవరకు ఇవ్వలేదు. అటుపై ఇతని ద్వార జరుప బడు వ్యవహారములకు శ్రీమఠమునకు ఎట్టి బాధ్యత లేదు అని సర్వులకు తెలుపడమైనది.

బి. శంకరరావ్,
అడ్మినిస్ట్రేటరు,
శ్రీ శృంగేరి మఠము మరి వాటి ఆస్తులు: శృంగేరి.

టెండరు నోటీసు

పంచాయతీసమితి, అడ్డతీగల
తూర్పుగోదావరిజిల్లా

ఎల్లవరంతాలూకా అడ్డతీగల పంచాయితీ సమితికి 9 నుండి 12 నెలలు వయస్సులో గల నెల్లూరుజాతి గొర్రెలను ఆడవి 75, మగవి 15 మొత్తము 90 గొర్రెలు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుఫారము రు 5 — (అయిదు రూపాయలు) చలాను అడ్డతీగల పంచాయితీ సమితి సాధారణ విధులకు జమకట్టి మరియు 15 పైసలు సేల్సుటాక్సు ఖాతాకు జమకట్టిన చలాను దాఖలుచేసిన, సమితి ఆఫీసు నుండి 15—3—74 సాయంకాలము 2 గం.ల లోపున పొందవచ్చును. టెండర్లు అడ్డతీగల పంచాయితీసమితి కార్యాలయములో 18—3—74 తేది సాయంకాలము 2 గం.ల లోపున బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసరు వారి కార్యాలయములో దాఖలుచేయవలెను. సదరు సీల్డు టెండరులు 18—3—74 తేది సాయంకాలము 4 గం.లకు బ్లాకుడెవలప్‌మెంట ఆఫీసరువారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని ఆ సమయమున హాజరు అయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరుఫారము అమ్ముటకు ఆఖరుతేది 15—3—74. టెండరు దాఖలుచేయు ఆసాములు రు. 500 — లు డిపాజిటు సమితి ఆఫీసులోకట్టి, రశీదు టెండరుకు జతపరచవలెను.

Block Development Officer,
Panchayat Samithi
Addateegala

టెండరు నోటీసు

ఆర్.ఒ.సి.నెం. 147/73 తే.4.3.74
గ్రామ పంచాయతీ, అమరావతి

గుంటూరు జిల్లా, అమరావతి గ్రామ పంచాయతీ ఏరియాలో ఈ దిగువ పనిచేయుటకు ది. 18.3.74 తేదీ సాయంత్రం 4గం.కు గ్రామపంచాయతీ ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే గాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసికొనబడును. అదేరోజు సాయంత్రం 4—30 ని.లకు హాజరైన టెండరుదార్ల సమక్షములో సీల్డు టెండర్లు తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు, సకాలములో రాని టెండర్లు స్వీకరింపబడవు. టెండరు షరతులు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

పనిపేరు:
పులిపాటి వెంకటనర్సయ్య హోటలు దగ్గర నుండి బర్ల రామకృష్ణమ్మ రైస్‌మిల్లు వరకు గల రోడ్డుకు రిపేర్లు.

ఎస్టిమేటు రు. 1900
డిపాజిట్టు రు. 95—

(సం) కె. రామిరెడ్డి,

పంచాయతీసమితి అడ్డతీగల
తూర్పుగోదావరిజిల్లా.

ఎల్లవరంతాలూకా అడ్డతీగల పంచాయితీ సమితికి 9 నుండి 12 నెలల వయస్సు గల మేకలను ఆడవి 80, మగవి 15 మొత్తం 95 మేకలు సరఫరా చేయుటకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండరుఫారము రు. 5 — (అయిదు రూపాయిలు) చెలాన్ అడ్డతీగల పంచాయితీ సమితి సాధారణ విధులకు జమకట్టి, మరియు 0—15 పైసలు సేల్సుటాక్సు ఖాతాకు జమకట్టిన చెలాన్ దాఖలుచేసిన, సమితి ఆఫీసునుండి 15—3—74 సాయంకాలము 2 గంటలలోపున పొందవచ్చును. టెండర్లు అడ్డతీగల పంచాయితీసమితి కార్యాలయములో 18—3—74 తేదీసాయంకాలము 2 గంటల లోపున బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారి కార్యాలయములో దాఖలు చేయవలెను. సదరు సిల్డు టెండర్లు 18—3—74 వ తేదీ సాయంకాలము 4 గంటలకు బ్లాకుడెవలప్‌మెంటు ఆఫీసరువారిచేగాని వారి అనుమతి పొందిన వారిచేగాని ఆ సమయమున హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. టెండరుఫారము అమ్ముటకు ఆఖరుతేదీ 15—3—74. టెండరు దాఖలుచేయు ఆసామీలు రు. 500 — అయిదు వందల రూపాయలు డిపాజిటు సమితి ఆఫీసులోకట్టి రసీదు టెండరుకు జత పరచవలెను.

Block Development Officer,
Panchayat samitni
Addateegala

ఆర్‌ఒసి.నెం. 20/72 తే. 4.3.74
మల్కిపురం గ్రామ పంచాయతీ

ది. 19.3.1974 మంగళవారం మధ్యాహ్నం 2 గంటల వరకు ఈ దిగువ సుదహరించిన పనులు చేయుటకు ఈ పంచాయతీ కార్యనిర్వహణాధికారి వారిచే గాని వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని సీలువేసిన టెండర్లు అందుకొనబడును. అదే రోజు మధ్యాహ్నం 2.30 గంటలకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. టెండరు షరతులు యితర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

1. ఆర్. సూర్యనారాయణరాజు గారి ఇంటి వద్ద నుండి గన్నవరం కాల్వ వరకు. మెటల్ రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 8000—
   ధరావతు రు. 400—
2. సి.హెచ్. సూరయ్య గారి ఇంటి వద్ద నుండి చొప్పల వెంకన్నగారి ఇంటివరకు గ్రావెల్ రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 1800—
   ధరావతు రు. 90—
3. గేటు నుండి కత్తిమండ డ్రైనుకు పోవు రోడ్డు రిపేర్సు.
   ఎస్టిమేటు మొత్తం రు. 2000—
   ధరావతు రు. 100
4. పెద్దిసహదేవుడు గారి యింటివద్ద కొత్త వంతెన ప్రక్క పాంచాలు కట్టుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 900—
   ధరావతు రు. 45—
5. జోగిరాజు గారి దాబా వద్ద నుండి వేప చెట్టు డ్రైన్ వరకు మెటల్ రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 2600—
   ధరావతు రు. 130—
6. జోగిరాజు గారి దాబా వద్ద నుండి ఆర్. సూర్యనారాయణరాజు గారి ఇంటివరకు గల గ్రావెల్ మెటల్ రోడ్డు రిపేర్సు
   ఎస్టిమేటు మొత్తం రు. 5000—
   ధరావతు రు. 250—
7. వెలంకాయుల కాల్వగట్టుపై అంతర్వేది పాలెం లిఫ్ట్స్ వరకు ప్రస్తుతమున్న రోడ్డు నుండి మెటల్ రోడ్డు వేయుట.
   ఎస్టిమేటు మొత్తం రు. 5000—
   ధరావతు రు. 250—
8. మేపచెట్టు డ్రైన్ పై 4/7—8పై గల కర్రబల్ల వంతెన రిపేర్సు.
   ఎస్టిమేటు మొత్తం రు. 10,000—
   ధరావతు రు. 500—

కె. లక్ష్మీపతిరాజు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

ఆయిల్‌కు ప్రత్యామ్నాయ ఇంధనంపై పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 7 : దేశీయ వనరులన్న ఉపయోగించి, ఇంధనాన్ని తయారుచేసి, దానిని ఆయిల్‌కు ప్రత్యామ్నాయంగా ఉపయోగించే అవకాశాల గురించికూలంకషమైన పరిశీలనలు జరిపే నిమిత్తం 25 బృందాలను ప్రభుత్వం నియమించినదని ప్రణాళికా శాఖ సహాయ మంత్రి శ్రీ మోహన్ ధారియా నేడు లోక్‌సభలో ప్రకటించారు.

ఈ బృందాలు తమ నివేదికలను 3 లేదా 4 వారాలలో ప్రభుత్వానికి అందజేయగలవనుకుంటున్నారు.

వివిధ పరిశ్రమలలో ఆయిల్‌కు బదులు వేరే ఇంధనాన్ని ఉపయోగించడానికి గైకొనవలసిన చర్యలు, ఆ యా పరిశ్రమలలో చేయవలసిన మార్పులుగురించికూడా యీబృందాలు సూచనలు చేస్తారు.

ఉచితం! ఉచితం! ఉచితం!

తెల్ల మచ్చలు

ఏ రకం తెల్లమచ్చలైనా సరే వాని రంగు మరియు యెర్రమచ్చలరంగు, మా ప్రఖ్యాత ఔషధం డాగ్‌వినాశక్ వాడిన యెడల మూడుదినములలో మారును. ఆటు పైన మామూలు చర్మంవలె నుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసామందు ఉచితంగా పంపెదము వెంటనే వ్రాయండి.

ROUND BHAWAN (DS)
P.O. Katrisarai (Gaya)

దక్షిణ మధ్య రైల్వే

వేలం అమ్మకము

స్క్రాపు రెయిల్సు 2100 మెట్రిక్ టన్నులు, 100 హేస్సు, 1700 ఎం.టి గర్డర్లు, వెల్డింగ్ (స్క్రాపుసీల్, అక్సెల్సు, స్ప్రింగ్సు, కటింగులు, బీటర్లు 5,500లు సిమెంట్ సంచులు, షెడ్ ఫైర్ బాక్సులతో ఆరు బాయిలర్లు. 20. ఎం. టి. ఫర్నేస్ శ్లాగ్. 4000 ఖాళీ పీపాలు (బారెల్సు) 40 ఎం. టి వేస్టుపేపరు, రూపినరీ సర్వీస్ మెటీరియలు, చిల్లర మల్లర (స్క్రాపు, జనరల స్టోర్స్ హుబ్లి, (స్క్రాపు డిపో, లాలగుడవద్దను మరియు హైదరాబాద్‌లో వున్నవి. 1974 మార్చి 14, 15 తేదీలలోను జనరల్ స్టోర్స్ హుబ్లివద్దను స్క్రాపు డిపో లాలగూడా వద్ద మార్చి 20, 21 తేదీలలోను ఉదయం 10 గంటలకు మెసర్స్ మూసా అండ్‌కో, 4-1-862, అబిద్‌రోడ్డు, హైదరాబద్ వారిచే వేలంలో అమ్మబడును. కేటలాగుకు వ్రాయండి.

(ARTEX)

టెండర్లకు పిలుపు

నోటీసు

దిగువ పేర్కొన్న పనులకు భారత రాష్ట్రపతి తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ డివిజన్(పిఅండ్‌టి)హెచ్.నెం.3—4—847 బర్కత్‌పుర, హైదరాబాద్—500027 వారిచే సెంట్రల్ పి.డబ్ల్యు.డి.కి చెందిన అర్హతగల అప్రూవుడు కాంట్రాక్టరులనుంచి రాష్ట్ర పి.డబ్ల్యు.డి., ఎం.ఇ.ఎస్. రైల్వే ఆకుచెందిన తగు జాబితాలోని కంట్రాక్టరుల నుంచి 15.3.74 తేదీ మధ్యాహ్నం 3.00 గంటల వరకు సీలువేయబడిన ఐటం రేటు టెండర్లు కోరబడుతున్నవి.

భీమవరం వద్ద హెడ్‌పోస్ట్ ఆఫీసు బిల్డింగు నిర్మాణం. ఇంటర్నల్ మరియు ఎక్స్‌టర్నల్ సర్వీసెస్ సహా.

టెండరుకు అంచనా వేయబడిన మొత్తము: రు. 4,24,785 —

ఎర్నెస్టుమనీ: రు. 10,620—

టెండరు ఖరీదు (వాపసు యివ్వబడదు): రు. 15+3¼% (అమ్మకం పన్ను)

గడువు: 16 (పదహారు) నెలలు

టెండర్లు ఆదేరోజున మధ్యాహ్నం 3.30 గంటలకు తెరువబడును. ఎర్నెసు మనీ రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గ్యారంటీ గల ఏ షెడ్యూల్డు బ్యాంకిలోనైనా డిపాజిట్ చేసి తీసుకొన్న డిమాండు డ్రాఫ్టుగాని, డిపాజిట్ ఎట్ కాల్‌రిసీట్ గాని టెండరుతో పాటు సీలువేసిన కవరులో పంప వలెను. షరతులు, టెండరు ఫారాలు ఈ ఆఫీసు నుంచి ఆఫీసు పనిచేసే అన్ని రోజులలోను సెట్టు 1కి రు. 15+3¼% చొప్పున ప్రతి సెట్టుకు చెల్లించి, 13.3.74 లోపుగా ఒరిజినల్ కరెంట్ ఇన్‌కంటాక్సు సర్టిఫికెట్, కంట్రాక్టరుగా రిజిస్ట్రేషన్ దాఖలాలతో పాటు పంపవలెను.

పైన చెప్పిన విధంగా ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్,
సివిల్ డివిజన్ (పిఅండ్‌టి)
హైదరాబాద్— 500027

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

L.L.B.M.A.; M.Com; B.A. B. Com; ప్రైవేటుగా ప్యాసకండి. జయం తథ్యం. ప్రాస్పెక్టస్ రు. 2 (యం. ఒ.)

SHANTHI TUTORIALS
Hanumanpet, Vijayawada-520003.

బుక్ సెల్లర్సు గమనించ కోరిక

త్రీవుకు కావలసిన మ్యాప్స్, చార్ట్సులు, గ్లోబులు మరియు ఇతర విద్యాపరికరములకు మమ్ము సంప్రతించండి.

CLIFTON & Co. (P) Ltd., 63/1.
Pan Bazaar, Secunderabad-500003

కేరళ మిశ్రమ ప్రభుత్వం కూడా పతనం కానున్నదా?

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

త్రివేండ్రం, మార్చి 7 ''కేరళ మిశ్రమ మంత్రివర్గం పతనం కానున్నదా?''. . .

ఈ ప్రశ్నకు రాష్ట్ర రాజకీయాలతో సన్నిహిత సంబంధం గల అభిజ్ఞవర్గాల సమాధానం మవునమే అయినా పరిస్థితి ''తీవ్రంగానే'' వున్నదని కాంగ్రెసు అగ్ర నాయకుడు ఒకరు అంగీకరించారు. అయితే అంతకుమించి ఒక్క మాట కూడా చెప్ప లేనని అన్నారు.

రాష్ట్ర వార్షిక బడ్జెట్‌ను ఈ నెల 15వ తేదీన అసెంబ్లీలో ప్రవేశపెట్ట వలసి వుంది. అంతే ప్రస్తుత ప్రభుత్వం అంతవరకూ అధికారంలో వుంటుందా అనేది కొందరు రాజకీయ పరిశీలకులకు ఎదురవుతున్న అనుమానం.

ఇది యిలా వుండగా కేరళ ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ సమావేశం ఈ నెల 11వ తేదీన ఏర్పాటు చేయడానికి నిర్ణయించారు. కాగా, ఇప్పుడు అందరి కళ్లు ముస్లింలీగ్ ప్రధాన కార్యాలయం గల కాలికట్ పైనే. పి.సి.సి. సమావేశం జరిగే కాలికట్‌లోనే కాక, త్రివేండ్రం నుంచి, కన్ననూర్ వరకు అంతటా రాజకీయ వర్గాలలో సంచలనం ఉధృతంగానే కనిపిస్తున్నది. కాలికట్ నుంచి వస్తున్న వార్తలు ఆందోళనకరంగానే వున్నాయి.

కాంగ్రెసుతో సంబంధాలు త్రెంచుకోడానికి, ముస్లింలీగ్‌లోని ఒక వర్గం కృషి చేస్తుండగా, మరొక వర్గం యింకా బాహాటంగా అటువంటి ప్రయత్నాలకు దిగడం లేదు.

ముస్లిమ్‌లీగ్‌లో రాజకీయమైన కారణాల వల్ల కాక, కేవలం వ్యక్తుల మధ్య స్పర్ధలవల్లనే చీలిక తలయెత్తింది.

శ్రీ సి.హెచ్. మొహమ్మద్ కోయా స్థానే, మంత్రిగా శ్రీ చక్కీల అహమ్మద్ కుట్టిని, ముస్లింలీగ్ అధ్యక్షుడు నిర్ణయించడంతో ముస్లింలీగ్‌లో విభేదాలు తలయెత్తాయి. ఉమర్‌బఫాకీయా వర్గం దీనిని వ్యతిరేకించింది. తరువాత వచ్చిన పరిణామాలు కూడా క్రమంగా ఈ విబేధాలు మరింత విస్తృతం కావడానికే దోహదం చేశాయి.

శ్రీ సిహెచ్. మహమ్మద్ కోయా, ఆయన వర్గం కూడా యిప్పుడు ప్రభుత్వంలో కాంగ్రెసుతో భాగస్వామ్యాన్ని సమర్థించడం లేదు. ఇది కాంగ్రెసు వర్గాలకు బాగా ఆందోళన కలిగిస్తున్నది. ప్రస్తుతం బఫాకీ వర్గం ఆధిపత్యంలో వున్న లీగ్ దినపత్రిక ''చంద్రిక'' ప్రధాన సంపాదక పదవిని సైతం శ్రీ కోయా తిరస్కరించారు.

శ్రీ కోయా నిన్న త్రివేండ్రంలో ముఖ్యమంత్రి శ్రీ అచ్యుతమీనన్‌ను కలుసుకోడంతో వూహాగానాలు మరింత ఎక్కువ అయ్యాయి. లీగ్ నాయకత్వం పట్ల తాను, తన అనుచరులు తీవ్రమైన వ్యతిరేక వైఖరి ప్రదర్శించే పక్షంలో తనకు కలిగే ప్రయోజనాలపై ఇతమిత్థంగా హామీలు యివ్వాలని శ్రీ కోయా, శ్రీ మీనన్‌ను కోరినట్లు అర్థమవుతున్నది. ముస్లింలీగ్ రాష్ట్ర కౌన్సిల్ సమావేశం కూడా ఈ వారాంతంలోనే జరుగనున్నది.

గర్భ నిరోధమాత్ర 25 వ వార్షికోత్సవం

జెనీవా, మార్చి 7: గర్భనిరోధ మాత్ర కనుగొని 25 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రప్రథమంగా యిక్కడ ఒక అంతర్జాతీయ సదస్సు జరిగింది. ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన 600 మంది వైద్యనిపుణులు, శాస్త్రవేత్తలు ''యీమాత్ర నిరపాయకరమైనదేనని'' యీ సదస్సులో స్పష్టం చేశారు.

మహిళలు యీ మాత్ర వేసుకొనడంవల్ల గర్భాశయ సంబంధమైన పుళ్ళు, కంతులు బయలు దేరుతున్నాయని యింతవరకు చాలా దేశాలలో ఒక విశ్వాసం ప్రబలివుంది. అయితే అలాంటి భయ సందేహాలు అనవసరమనీ, దీని వాడకంవల్ల ఎట్టిదోషాలు తల ఎత్తవని యీ నిపుణులు ప్రకటించారు.

ఇదియిలావుండగా హాలెండ్, న్యూజిలాండ్ దేశాలలోని మహిళలు ఎక్కువగా యీమాత్ర వాడుతున్నారు. మిగిలిన దేశాలలో దీనివాడ స్త్రీలు అంత అభిరుచి కనపరచడం లేదు.

కుటుంబనియంత్రణపై వ్యాసరచన పోటీ

హైదరాబాద్, మార్చి 7 భారత కుటుంబ నియంత్రణ సంఘం రాష్ట్ర విభాగం వచ్చే మంగళవారం వ్యాసరచన పోటీని నిర్వహిస్తున్నది. ఇంగ్లీషు, తెలుగు భాషలలో నిర్వహించనున్న ఈ పోటీలో 13—17 సంవత్సరాల వయస్సుగల పాటశాలల విద్యార్థులు పాల్గొనవచ్చును.

ఈ పోటీ అలియా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బాలురకు, మెహబూబియా ఉన్నత పాటశాలలో బాలికలకు ఏర్పాటు చేశారు.

ఏప్రిల్ 27న ఉస్మానియా యూనివర్శిటీస్నాతకోత్సవం

హైదరాబాద్, మార్చి 7 — ఉస్మానియా యూనివర్సిటీ వార్షిక స్నాతకోత్సవం ఏప్రిల్ 84 న శనివారం సాయంత్రం 5 గంటలకు జరుగుతుంది. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షుడు శ్రీ జార్జి జాకోబ్ స్నాతకోపన్యాసం ఇస్తారు.

జలమార్గాల ద్వారా బొగ్గు రవాణా: కేంద్రం యోచన

న్యూఢిల్లీ, మార్చి 7 : దేశంలోని వివిధ ప్రాంతాలకు బొగ్గును సత్వరం రవాణా చేసే నిమిత్తం రోడ్డు, రైలు మార్గాలతోపాటు జల మార్గాలద్వారా రవాణా చేయడానికి గల అవకాశాలు గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని రవాణాశాఖ సహాయమంత్రి శ్రీ పి. కె. ముఖర్జీ నిన్న రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

రైల్వే ద్వారా యీ సరుకు రవాణా చవక అయినప్పటికీ అవసరాల దృష్ట్యా యితర మార్గాలద్వారా రవాణా తప్పనిసరి అయినదని ఆయన స్పష్టం చేశారు.

ఐదవ ప్రణాళికా కాలంలో గంగానది ద్వారా బొగ్గు రవాణాచేసే పథకం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, శ్రీ ముఖర్జీ తెలియజేశారు.

దేశంలో ఆయిల్ వినియోగం తగుదల

న్యూఢిల్లీ: మార్చి 7 : పెట్రోలియం, తత్సంబంధమైన ఉత్పత్తుల వినియోగంపై ప్రభుత్వం విధించిన ఆంక్షల వల్ల జనవరి నెలలో వీటి వినియోగం 23.5 శాతానికి తగ్గినదని, పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ డి. కె. బారువా లోక్‌సభలో నిన్న తెలియజేశారు.

అయితే, ఏ రాష్ట్రంలో ఎంత మేరకు యీ వినియోగం తగ్గినదీ వివరాలు తెలియ చెయలేను. ఇది ఇలావుండగా, డీసెల్, సర్వీస్ ఆయిల్ వినియోగాన్ని ఎంతమేరకు తగ్గించగలమో పరిశీలించడానికి ప్రణాళికాసంఘం ఒక్క కమిటీని నియమించినట్లు ఆయన తెలిపారు.

వేరుశనగనూనె టాంకర నిలిపివేత

గుజరాత్ విద్యార్థుల చర్య

సురేంద్రనగర్, మార్చి 7: ఢిల్లీ, గౌహతీలకు వేరుశనగనూనె రవాణా చేస్తున్న ఆరు టాంకర్లు, 18 వ్యాగన్లను ఇటివల ఇక్కడ గూడ్సు రైలు నుంచి నవ నిర్మాణ యువక సమితి'' సభ్యులు వేరుచేశారు. రాష్ట్రంలో ఖాద్యతైలాలకు కొరత ఏర్పడిన దృష్ట్యా, గుజరాత్‌నుంచివేరుశనగనూనె ఎగుమతికి తాము ఎంతమాత్రమూ అనుమతించబోమని నవ నిర్మాణయువక సమితి' సభ్యులు స్పష్టం చేశారు.

హైదరాబాద్‌లో 700లీటర్ల సారా స్వాధీనం

హైదరాబాద్, మార్చి 7 : ఇక్కడి దిల్ సుఖ్‌నగర్ బస్సుడిపోవద్ద ఒక అంబాసిడర్‌కారులో 700 లీటర్ల సారాయిని ప్రత్యేక పోలీసు బృందం ఇటీవల స్వాధీనం చేసుకున్నది. కారు డ్రైవరుతోసహా ముగ్గురిని అరెస్టు చేశారు.

అదే రోజు రాత్రి మరొక కారులో సారా యిని తీసుకువెడుతున్న ముగ్గురిని నిర్బంధించి సారాయిని స్వాధీనం చేసుకున్నారు.

పత్రికల యాజమాన్యం వికేంద్రీకరణకై త్వరలోనే బిల్లు

లోక్‌సభలో గుజ్రాల్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 7: పెద్ద పారిశ్రామిక వేత్తల ఆధీనం నుంచి పత్రికల యాజమాన్యాన్ని వికేంద్రీకరించే నిమిత్తం ఒక బిల్లును రూపొందించడానికి అంతర్—మంత్రిత్వ శాఖల కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ ఐ.కె.గుజ్రాల్ నేడు లోక్‌సభలో తెలియజేశారు.

వార్తాపత్రికల యాజమాన్యం వికేంద్రీకరణపై శ్రీ సి.కె.చంద్రప్పన్ (సి.పి.ఐ) అడిగిన ప్రశ్నపై అరగం పాటు జరిగిన చర్చకు శ్రీ గుజ్రాల్ సమాధానమిస్తూ, పత్రికా స్వాతంత్ర్యానికి భంగం కలిగించడం ప్రభుత్వం అభిమతం ఎంతమాత్రమూ కాదు. అందువల్ల ఈ బిల్లును ప్రతిపాదించే విషయంలో ప్రభుత్వం తొందరపాటుతో వ్యవహరించదలచుకోలేదని బిల్లును ఎప్పుడు సభకు సమర్పించడం జరుగగలదో నిర్దిష్టంగా చెప్పలేము. అయితే దానిని ఈ సంవత్సరంలోనే పార్లమెంటుకు సమర్పించాలని మేము గట్టిగా ప్రయత్నిస్తున్నాము'' అని వివరించారు.

వార్తాపత్రికల యాజమాన్యాన్ని వికేంద్రీకరించే విషయమై జాప్యం జరుగుతున్నట్లు సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయంతో తాను ఏకీభవిస్తున్నానని, అయితే కోర్టుల్లో కొట్టివేయడానికి వీలులేని విధంగా బిల్లును రూపొందించడం కోసం ప్రయత్నాలు జరుగుతున్నందున జాప్యం జరగడం సహజమేనని శ్రీ గుజ్రాల్ అన్నారు.

కోర్టులలో పరీక్షలను తట్టుకుని నిలబడగలిగే విధంగా ఈ బిల్లును రూపొందించడానికి కృషి జరుగుతున్నదని ఆయన హామీ యిచ్చారు.

ఆత్యయిక పరిస్థితి రద్దుపై పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 7 : 1971 లో పాకిస్థాన్‌తో యుద్ధం సమయంలో దేశంలో ప్రకటించిన ఆత్యయిక పరిస్థితిని రద్దుచేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

హోంశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మొహిసిన్ నిన్న లోక్‌సభలో లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ ఈ విషయం తెలిపారు.

కాకినాడలో శీఘ్రగతిని నాగార్జున ఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణం

హైదరాబాద్, మార్చి 7 కాకినాడలో నాగార్జునఎరువుల ఫ్యాక్టరీ నిర్మాణాన్ని త్వరిత గతిని చేపట్టవలసి యున్నదని షావాలెస్ కంపెనీ చైర్మన్ శ్రీ ఎ. డబ్ల్యు. సి. హెవర్డ్ చెప్పారు. ఈ ఫ్యాక్టరీని షావాలెస్ కంపెనీ నిర్మిస్తున్నది. కేంద్రం నుండి అనుమతి పత్రాలు పొందిన పిమ్మట కంపెనీ నిర్మాణం పనులను ముమ్మరం చేసింది.

ఈ ఫ్యాక్టరీకి పెట్టుబడి మొత్తం రు. 130 కోట్ల మేరకు పెంగవచ్చును.

ఈ ఫ్యాక్టరీ రోజుకు 1300 టన్నుల అమ్మోనియా, యూరియట, 1300 టన్నుల కాంప్లెక్స్ (ఎన్. పి. కె.) ఎరువులను ఉత్పత్తి చేస్తుంది. ఇందులో 70 శాతం పంపిణచేస్తారు. ఈ ఫ్యాక్టరీ 1978 మధ్య కాలంనాటికి ఉత్పత్తి ప్రారంభిస్తుంది. కంపెనీఇక్కడ బంజారా హిల్స్‌లో ఒకఆఫీసును నెలకొల్పింది.

మరణము

నాభార్య శ్రీమతి మోటుపల్లిరాజ్యలక్ష్మి ది. 1—3—74 న స్వర్గస్థురాలైనది. ది 11.3.74 న పెద్దకర్మ 12వ వార్డులో నా పెద్దకుమారుని గృహమందు జరుగును.

మోటుపల్లి శ్రీరాములు (భర్త)
లక్ష్మీమోహనరావు, రాఘవరావు, కుమారులు. జయలక్ష్మి, కాంతమ్మ, అనసూయమ్మ, కోడళ్ళు తలుపుల పుల్లయ్యగారు, పైడిపాటి రంగారావు, గొల్లపూడి గోపాలకృష్ణ అల్లుళ్ళు. తలుపుల రంగనాయకమ్మ, పైడిపాటి ధనలక్ష్మి, గొల్లపూడి మాణిక్యం కుమార్తెలు. అర్జా మస్తానరావు, అర్జా వెంకటేశ్వరరావు సోదరులు.

ఆంధ్రలో కావలెను
పంజాబ్ మార్క్‌ఫెడ్ సోహనా ఆహారోత్పత్తులు

డిహైడ్రేటెడ్ కూరగాయలు
★ బంగాళా దుంపలు, బఠాణీలు.
★ ఉల్లిపాయలు, కాబేజీ.
★ బెండకాయలు వగైరా

స్క్వాషెస్ పండ్లరసాలు
జామ్స్ జెల్లీస్
ఫ్రూట్ స్లయిసెస్
★ అనాస
★ మామిడి
★ నిమ్మ
★ నారింజ
★ గ్వావా
★ పీచ్
★ టొమాటోలు
★ మసాలా దినుసులు.
★ టొమాటో కెచప్స్ వగైరా.

హోటల్ యజమానులు రెస్టారెంట్ల యజమాన్లు, తమ సప్లయిలకు వ్రాయవచ్చు

డిస్ట్రిబ్యూటర్లు:
మెసర్స్ ధనుకా ప్రైవేట్ లిమిటెడ్
259, కల్బాదేవి రోడ్డు, 3 వ అంతస్తు, బొంబాయి-2.

అందమైన ఉంగరాలు
స్వచ్ఛమైన వజ్రాలతో
బాపాలాల్ & కంపెనీ
నగలు చేయువారు, రతన్ బజారు, మద్రాస్-3.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఆపరేషన్ సర్కిల్, కడప

వేలం నోటీసు గడువు తేదీ పొడిగింపు

అనివార్య పరిస్థితులవల్ల 7—3—1974 న జరుపదానికి ఉద్దేశింప బడిన వేస్ట్‌స్క్రాప్ మెటీరియల్స్ వేలం అమ్మకం తే 15—3—1974 కు వాయిదా వేయబడింది.

కె. రామకృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్: కడప.

కడప,
26—2—1974.

ఎస్. ఎస్. సి. ప్రభుత్వ పరీక్షలు 1974

విద్యార్థి డైమండ్ పాకెట్ గైడ్లు

ఎస్. ఎస్. సి. 10 వ తరగతి ప్రభుత్వ పరీక్షలకు ఇంగ్లీషు, తెలుగు, హిందీ, సామాన్యశాస్త్రము, జీవశాస్త్రము, సాంఘికశాస్త్రము, జనరల్ లెక్కలు మరియు కాంపొజిట్ లెక్కలకు పరీక్షలలో వచ్చు ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఇవ్వబడినవి. ఈ పుస్తకములు చదివిన వారు తప్పకుండా ప్యాసుకాగలరు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని పుస్తకముల షాపులలో లభించును. లేదా మొత్తం రు 20—50 వెంటనే క్రింది విలాసమునకుపంపి పోస్టులో తెప్పించుకొనగలరు.

విద్యార్థి పబ్లికేషన్స్
పుస్తక విక్రేతలు
2 లాల్ బహద్దూర్ స్టేడియం, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు ఆపరేషన్ సర్కిల్, కడప

టెండరు నోటీసు గడువు పొడిగింపు

(1) మెటీరియల్సు సప్లయికి, (2) కాపర్ కండక్టర్ స్క్రాప్ అమ్మకానికి కోరిన టెండర్లు స్వీకరించే గడువుతేదీ 11—3—1974 వరకు యిందుమూలంగా పొడిగించ బడింది. అవి 12—3—1974 తేదీ మధ్యాహ్నం 2—00 గంటలకు తెరువబడును.

కె రామకృష్ణారావు,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
ఆపరేషన్, కడప.

కడప,
26—2—1974.

ఆర్. సి. నెం. 48/74బి తే. 25—2—74

అగ్రికల్చరల్ మార్కెటు కమిటీ, అనకాపల్లి

ప్రకటన

మార్కెటుకమిటీలైసెన్సులు ప్రతి సంవత్సరము ఏప్రిల్ నెలతో ప్రారంభమై మార్చి నెలతో అంతమయ్యే ఆర్థిక సంవత్సరమునకు జారీచేయబడును. లైసెన్సు రెన్యూవలు చేయగోరువారు మార్చినెల ఆఖరులోగా లైసెన్సు ఫీజు చెల్లించి లైసెన్సు పొందవలెను. అటుల చెల్లించని వారు ఏప్రిల్ 15వ తేదీ వరకు లైసెన్సు ఫీజు మీద రూపాయకు 0—10పై.చొ. ఏప్రిల్ 15వ తేదీ నుంచి ఆ నెలాఖరు వరకు రూపాయకు 0.25పై.చొప్పునను పెనాలిటీ చెల్లించవలసియున్నది. పై ప్రకారము సం.1974—75 సం.రమునకు లైసెన్సులను పునరుద్ధరించుకొనని వ్యాపారస్తులు 500 — రూపాయల వరకు జరిమానాతో శిక్షించబడగలరని యిందుమూలముగా తెలియజేయడమైనది.

(సం. కె సూర్యచంద్రరావు,
పర్సన్—ఇన్‌చార్జి

(సం) యస్. తాతారావు,
కార్యదర్శి,

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6వ అంతస్తు, శాస్త్రిభవన్,
35, హాడోస్ రోడ్,
మద్రాసు - 6.

TENDER NOTICE NO. CED|CNE|142 OF 73-74,
Dt. 28-2-74

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్‌వద్ద క్రింది పనులు చేయుటకు యిటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవం కల కాంట్రాక్టరుల నుంచి భారత రాష్ట్రపతి తరఫున సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వ. నెం	పనివివరము.	మమూలుగా ఖరీదు రు.	ఎర్నెస్టుమనీ ధరావతు రు.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు. రు.
1.	స్టెక్స్ (STEX) కు సెక్యూరిటీపోస్టు నిర్మాణం.			
	పార్టు ఏ— మెయిన్ సెక్యూరిటీ పోస్టు (సివిల్ అండ్ ఇంటర్నల్ పి.హెచ్)	27,600—	690—	5+అమ్మకంపన్ను
	పార్టు బి— సెక్యూరిటీ పోస్టు	15,600—	390—	

గమనిక:— టెండరుదార్లు ఏఒక భాగానికైనా లేక అన్ని భాగాలకు తమ యిష్టాన్ని బట్టి రేట్లు తెలుపవచ్చు. ప్రతి భాగం పనికి వేర్వేరు టెండరుదారులకు లేదా అన్ని భాగాలు ఒకే టెండరుదారుకు యిచ్చే అధికారం డిపార్టుమెంటుకు కలదు.

షరతులు, టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసు నుంచి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నుంచి 11—3—74 నుండి 29—3—74 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఉదయం 10—00 గంటల నుండి సాయంత్రం 4—00 గంటల వరకు పైన సూచించబడిన ఖరీదు చెల్లించి పొందవచ్చును. టెండరు పెట్టదలచినవారు తమకు యిటువంటి భారీపనుల నిర్వహణకు సాంకేతికంగానేమి, సిబ్బంది పరంగానేమి తగు స్తోమతకలదని నిరూపించే దాఖలాను టెండర్లకోసం పెట్టుకునే దరఖాస్తుతో పాటే పంపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్ సి.ఇ.డి. డి.ఒ.ఎస్. 6 వ అంతస్తు, శాస్త్రిభవన్ 35, హాడోస్‌రోడ్, మద్రాసు— 600006 వారిచే 30—3—74 తేదీ మధ్యాహ్నం 2—30 గంటలవరకు స్వీకరించబడి, అదేరోజున మధ్యాహ్నం 3—00 గంటల నుంచిఆయనచే తనఆఫీసులో టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

ఎర్నెస్టుమనీ టెండరు డాక్యుమెంట్లలో సూచించబడిన విధంగా టెండర్లతోపాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్

మరణం — కనపడుటలేదు

ఇమంది సింహాచలం — ఇమంది బాబూరావు

బాబూరావూ !

నీ సోదరుడు సింహాచలం 27-2-74 న స్వర్గస్తుడైనాడు. నీ తల్లి, నీ భార్య పిల్లలు, బెంగతో పలవరిస్తూ యున్నారు. 10-3-74 న పెద్ద కర్మ కాబట్టి ఈ ప్రకటన చూచిన వెంటనే ఇల్లు చేరవలెను.

పై ఫోటోలో నున్న బాబూరావు యొక్క సరియైన ఆచూకీ తెలిపిన వారికి రూ. 116.లు బహుమానము యివ్వబడును.

ఇమంది రామమూర్తి (తండ్రి)
టర్నల్, లక్ష్మీటాకీసు జంక్షను, విశాఖపట్నం-1.

కావేరీ బ్రాండ్

స్టేబుల్ బ్లీచింగ్ పౌడర్

నీటిలో కాలుష్య నిర్మూలనకూ,
బట్టలు తెలుపుచేయటానికి
పరిసరాల పారిశుద్ధ్యానికి

Criterion MCIC 2998 TE

ది మెట్టూర్ కెమికల్ & ఇండస్ట్రియల్ కార్పొరేషన్ లిమిటెడ్, మెట్టూర్ డామ్-636402, సేలం జిల్లా.

రేడియో

శక 1815 ఫాల్గుణ 18
శనివారం మార్చి 9

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం. 6-00 వందేమాతరం, 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6-10 భక్తిరంజని, 6-45 వాద్య గోష్ఠి, 7-04 కార్యక్రమ వివరణ, 7-15 ద్వారం రమణకుమారి, 4-40 ప్రాంతీయ వార్తలు, 4-45 చిత్రసీమ, 8-20 విజయవాడ వలె. మధ్యాహ్నం. 12-40 కార్మికుల కార్యక్రమము, 1-10 చిత్రసీమ, 1-30 ద్వారం రమణ కుమారి, 2-10 చిత్రసీమ, 2-3 బాలానందం. సాయంత్రం 5-30 లలిత సంగీతం, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-25 స్థానిక ప్రకటనలు, 8-00 మీరు కోరిన పాటలు, 9-15 సుభాంతం, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము, 11-04 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6-00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6-05 భక్తిరంజని, 6-55 వాద్యబృందం, 7-15 పాలవెల్లి, 7-40 ప్రాంతీయ వార్తలు, 7-45 సంగీత శిక్షణ, 8-20 పి. సుబ్రహ్మణ్యశాస్త్రి వీణ. మధ్యాహ్నం 11-45 చిత్రతరంగిణి, 1-20 చిత్రతరంగిణి, 2-10 పి. సుబ్రహ్మణ్యశాస్త్రి వీణ. సాయంత్రం 5-30 లలిత సంగీతం, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 స్థానిక ప్రకటనలు, 6-20 లలిత సంగీతం, 7-15 పంటసీమలు, 7-45 వార్తావాహిని, 8-00 యువవాణి, 8-30 లలిత సంగీతం, 9-15 నాటిక, 9-30 అఖిలభారత సంగీత కార్యక్రమము భీష్మదేవ్ వేది హార్మోనియం, 11-04 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 5-55 వందేమాతరం, మంగళధ్వని, 6-35 సంగీతాస్వాదం శేమ్మంగుడి శ్రీనివాస అయ్యర్, 4-25 మెల్లిశై, 4-45 టి. రుక్మిణి వయొలిన్, 9-04 చిత్రగానం. మధ్యాహ్నం. 12-04 సీతా రామస్వామి వీణ, 12-50 సంగీత మంజరి, 1-04 టి. పి. శివశంకరన్, వేణువు, 2-10 వాద్యగోష్ఠి, 2-30 రంగనాథన్ రాజన్: నాదస్వరం, 3-04 సీతా రామస్వామి: వీణ, 4-45 టి. పి. శివశంకరన్: వేణువు. సాయంత్రం: 5-04 కె. జి. జయన్, కె. జి. విజయన్, 6-05 చిత్రగానం, 6-15 వాద్యగోష్ఠి, 7-00 చిత్రగానం, 8-40 సన్నాయి: డి. కె. పట్టమ్మాళ్, 9-30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11-04 ప్రసార సమాప్తి.

విశాఖజిల్లా సన్నకారు రైతులకు రు. 89.71 లక్షల ఋణాలు

ఇంతవరకు వివిధ బాంకులు మంజూరు చేసినట్లు ప్రాజెక్టు ఆఫీసర్ ప్రకటన

విశాఖపట్టణం, మార్చి 7: వివిధ పథకాల క్రింద వాణిజ్య బ్యాంకులు, విజయనగరం కేంద్ర సహకార బ్యాంకు ఇంతవరకు రు. 89.71 లక్షలు, ఋణాలను 10,882 మంది సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులకు మంజూరు చేశాయి.

1971 లో విశాఖజిల్లా సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికుల అభివృద్ధి సంస్థ పథకం క్రింద పై పథకాలు రూపొందించబడినవని ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ ఎం. కోటయ్య తెలియజేశారు.

వివిధ పథకాల క్రింద ఋణాలకు అర్హులైన సన్నకారు రైతులు 22,903 మంది వున్నట్లు ఇంతవరకు గుర్తించబడిన దన్నారు.

ఈ పథకాలు పెందుర్తి, భీమునిపట్నం, భోగాపురం, సబ్బవరం, కశింకోట పంచాయతీ సమితులలో అమలు జరుపబడుతున్నవనీ, నక్కపల్లి, యలమంచిలి సమితులలో మత్స్య పరిశ్రమ, కొబ్బరితోట్ల పెంపకం పథకాలు మాత్రమే అమలు జరుపబడుతున్నవనీ ఆయన అన్నారు.

కూరగాయల తోటలు, వ్యవసాయం, పాడిపరిశ్రమ, కోళ్లపెంపకం, గొర్రెల పెంపకం, మత్స్య పరిశ్రమ, గ్రామీణ చేతివృత్తులు మున్నగువాటికి సంబంధించి ఈ సంస్థ పథకాలు రూపొందించింది. కేవలం ఒక్క కూరగాయలు సేద్యం చేయడానికే రు. 25 లక్షలు ఋణాలు ఇవ్వబడిన వన్నారు. వ్యవసాయ కార్మికులకు రు. 15 లక్షలతో అనాసతోటల పెంపకం పథకం రూపొందింపబడింది.

రెండువేల ఎకరాలలో రు. 5.19 లక్షల పెట్టుబడితో కొబ్బరితోటల అభివృద్ధికి 1,60,000 మొక్కలు ఇవ్వబడతాయనీ, ఈ ప్రాజెక్టు కాలపరిమితైన 1975-76 వరకు రు. 1.43 లక్షలు ఈసంస్థ సబ్సిడి ఇస్తుందనీ అన్నారు.

శ్రీకాకుళం జిల్లా సన్నకారు రైతులు, వ్యవసాయ కార్మికులు అభివృద్ధి సంస్థ చే రు. 1 11.61 లక్షల విధులు సమకూర్చబడిన రు. 63 లక్షల అదనపు సాగు ప్రాజెక్టుకు న్యూఢిల్లీలోని జాతీయ సహకార అభివృద్ధి కార్పొరేషన్ రు. 36 లక్షల ఋణం మంజూరు చేసింది. ఈ ప్రాజెక్టు 1975 మార్చి నుంచి పనిచేయడం ప్రారంభమవుతుంది.

కర్నూలు, మార్చి 7: సుమారు 350 మంది జూనియర్ డాక్టర్లు, హౌస్ సర్జన్లు ఒక ప్రదర్శన జరిపారు.

తమ కోర్కెలను సత్వరం సఫలీకృతం చేయాలని కోరుతూ వారు కలెక్టరుకు ఒక విన్నపత్రం సమర్పించారు.

శ్రీ కె. రఘురామయ్య పర్యటన కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 7: కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాలశాఖమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మార్చి 8 న ఇక్కడనుండి బయలుదేరి హైదరాబాద్ వెడతారు. అక్కడి నుండి నరసరావుపేట వెడతారు. మార్చి 9న తిమ్మసముద్రం వెడతారు. అక్కడనుంచి ఒంగోలు వెళ్ళి — 10 వ తేదీ మద్రాసు చేరుతారు. తిరిగి బొంబాయి మీదుగా అదే రోజున ఇక్కడకు వస్తారు.

బొగ్గుకొరత వల్ల సిరిపూర్ మిల్లులో పని స్తంభన

హైదరాబాద్, మార్చి 7: బొగ్గు కొరత కారణంగా సిర్పూర్ కాగజ్‌నగర్ పేపర్ మిల్లులో మార్చి 4 నుండి ఒకరోజు పాటు పని పూర్తిగా స్తంభించింది. దీనివల్ల 110 టన్నుల కాగితం ఉత్పత్తి కాలేదు.

డీసెల్ కొరత కారణంగా ఫ్యాక్టరీకి బొగ్గు రవాణా జరగనందున ఇలా పని స్తంభించింది.

మిల్లులో మొన్నటినుండి తిరిగి ఉత్పత్తి ప్రారంభమయింది.

వాల్తేర్‌లో విజ్ఞాన అకాడమీ వార్షిక సమావేశం ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 7: ఆంధ్రప్రదేశ్ విజ్ఞాన అకాడమి వార్షిక సమావేశం మార్చి 9 న వాల్తేర్‌లో జరుగుతుంది.

ఆంధ్ర విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య అధ్యక్షత వహిస్తారు. 'ఆంధ్రప్రదేశ్‌లో పంటల అభివృద్ధి' అనే అంశంపై జరిగే సదస్సుకు అకాడమీ అధ్యక్షుడు ప్రొఫెసర్ ఎస్. వి. సుబ్బారావు ప్రారంభోత్సవం చేస్తారు.

సైనికుల రిక్రూటుమెంటు కార్యక్రమం

గుంటూరు, మార్చి 7: సైనిక సేవా దళాలలో సిపాయిలను చేర్చుకోవటానికి బ్రాంచి రిక్రూటింగ్ ఆఫీసరు మార్చి నెలలో ఈవిధంగా పర్యటిస్తారు. అర్హులైన అభ్యర్థులు స్వయంగా ఒరిజినల్ సర్టిఫికెట్లతో ఆయనను కలుసుకోవచ్చును. గుంటూరు బ్రాంచి రిక్రూటింగ్ ఆఫీసు మార్చి 11 నుండి 30 వరకు, తెనాలి మార్చి 13, పొన్నూరు మార్చి 14, 15, యాలమంచిలి మార్చి 20, శృంగవరపుకోట మార్చి 22, పి. డబ్ల్యు. బంగళాలలో అభ్యర్థులు కలుసుకో వచ్చును.



ది రాయలసీమ ఏజన్సీస్, సుభాష్‌రోడ్, అనంతపూర్. వెంకటేశ్వర ఏజన్సీస్, సినిమా సెంటర్, ఎమ్మిగనూరు. శ్రీనివాస హార్డ్‌వేర్ మార్ట్, హైరోడ్, చిత్తూరు. భవాని ఏజన్సీస్, మెయిన్‌బజార్, మదనపల్లి, చిత్తూరు జిల్లా. శ్రీ వారం రాజారావు, రాజమండ్రి. శేఖర్ అండ్ రావ్, కాన్వెంట్‌వీధి, విజయవాడ. సుందరరాజులు అండ్ కో, గాంధీనగర్, నెల్లూరు. జనతా ఇంజనీరింగ్ కో, నెల్లూరు. గోవర్ధన్ (ట్రేడర్స్), హైరోడ్, చిత్తూరు. ది యునైటెడ్ ఏజన్సీస్, మెయిన్‌బజార్, మదనపల్లి. రవి అగ్రికల్చరల్ (ట్రేడర్స్), స్టేషన్‌రోడ్, కడప. శ్రీ రామా మోటార్స్ అండ్ జనరల్ స్టోర్సు గాంధీబజార్, అనంతపూర్. జ్యోత్స్న ఎలక్ట్రికల్స్ అండ్ కో, మెయిన్‌రోడ్, కదిరి. వెంకటస్వామి కార్పొరేషన్, కళ్యాణ్‌దుర్గ్, అనంతపూర్ జిల్లా. డి. ఏ. సత్యనారాయణ అండ్ బ్రదర్స్, హిందూపూర్. నవభారత్ ఏజన్సీస్, హిందూపూర్. మహేశ్ ఇంజనీరింగ్, ఆదోని. మల్లికార్జున ఏజన్సీస్, ఎమ్మిగనూరు. శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కో, ఆర్.పి.రోడ్, సికింద్రాబాద్.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక చదవండి

ప్రతి సంవత్సరము దీని ప్రసిద్ధి పురోగమనము పొందుతున్నది

లిప్టన్ రూబీ డస్ట్

లిప్టన్ రూబీ డస్ట్ యింత త్వరితంగా ప్రసిద్ధి పొందుటకు కారణమేమి? ప్రతి ఒక్క ప్యాకెట్టుకు అధిక కప్పులు టీని కోరే మీవంటి ప్రజాబాహుళ్యమే కారకులు. దీని కమ్మని రుచి, యింపైన సువాసనతో కూడిన చిక్కని డికాక్షన్ తప్పనిసరిగా తృప్తి నిచ్చుచున్నది.

ప్యాకెట్టులోవున్న టీ మాత్రమే తాజాతనమును, సువాసన నిలిచివుండును.

ఒక్కొక్క ప్యాకెట్టుకు అనేకమైన కప్పులు హెచ్చుగా ఇవ్వడమువలననే మా అదరాభిమానాలు పొందగలిగినది

లిప్టన్స్ అంటే మంచి టీ

LRD-61731

ఇప్పుడు మీ కోసం భారతదేశపు మొట్టమొదటి జిడ్డులేని హెయిర్ క్రీమ్

క్రొత్త గోద్రెజ్ హెయిర్ క్రీమ్



ఇది పురుషత్వాన్ని ఉద్దీపింపజేసే సువాసనలను చిమ్ముతుంది! (మీ 'ఆఫ్టర్ షేవ్' సువాసనకన్నా ఎక్కువగా) జిడ్డులేని క్రీమ్; నిగనిగ మెరవదు, అంటుకోదు! అయినా జుట్టును చక్కగా పోషిస్తుంది.

3 సైజులలో లభిస్తున్నది

మీకు కావలసిన విధంగా మీరు కనిపించేటట్లు చేస్తుంది

గోద్రెజ్ ఉత్పాదన

CMGS-53-254 TL



ఆంధ్ర, కృష్ణా, గుంటూరు, నెలూరు జిల్లాలకు: శ్రీ బాలాజీ రిలీజ్, శ్రీకాకుళం, వైజాగ్, తూర్పు, పశ్చిమ గోదావరి జిలాలు: కిరణ్ పిక్చర్స్ రిలీజ్
రాయలసీమ: నటేష్ ఫిలిం ఎక్స్ఛేంజ్ రిలీజ్, నైజాం: అలైడ్ ఫిలింస్ రిలీజ్, మైసూరు: అజంతా మూవీస్ రిలీజ్.
నెగిటివ్ రైట్స్ కంట్రోల్ బై ఎస్. ఎన్. బజాజ్ అండ్ కంపెనీ, 10-బి, రామానుజఅయ్యర్‌స్ట్రీట్, మద్రాస్-1.

Printed and Published by K. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H/VJ-36

"ఇమిరాన్" సువర్ణముక్తాది గుటిక

సువర్ణము, ముత్యము, అధికపాళ్లలోగల రాజౌషధము. క్షయ, ఉబ్బసం లోపముపలన కలుగు బాధలను పోగొట్టును. జీర్ణశక్తిని, బలమును కలిగించును. అన్నివయస్సులవారు, స్త్రీలు, బాలురు వాడవచ్చును.

40 మాత్రలు సీసా రు.26-00

ఇండియన్ మెడిసిన్ ఇండస్ట్రీస్
లక్ష్మీటాకీసుకు పడమరగా, విజయవాడ-2.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 66 విజయవాడ 9-3-1974 శనివారం 6 పేజీలు 20 పైసలు

ప్రకటన

ఔషధములయందు చేరు అన్నిరకముల దినుసుల ధరలు, ఖర్చులు విపరీతముగా హెచ్చినందున మా ఔషధముల ధరలు గూడా కొంచెం సవరించవలసి వచ్చినది. క్రొత్త ధరలు ఈ నెలతే 15 వ నుండి అమలు లోకిరాగలవు. సహృదయులైన అభిమానులు గమనించ ప్రార్థితులు. కోరినవారికి క్రొత్త క్యాటలాగు పంపగలము.

వి. శి. ఏ. అండ్ కో.,
పెరిదేపి, ప్రకాశం జిల్లా

యూనివర్సిటీ, అనుబంధ కళాశాలల పాలకసంస్థలలో విద్యార్థుల ప్రాతినిధ్యం

విద్యాశాఖ డైరెక్టర్, వైస్‌ఛాన్సలర్ ప్రభృతుల సుముఖ వైఖరి

విశాఖపట్టణం, మార్చి 8: యూనివర్సిటీ పాలక సంస్థలలోను, యూనివర్సిటీ కాలేజీలలోనే గాక అనుబంధ కళాశాలల పాలకయంత్రాంగంలో కూడా విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడం మిక్కిలి ఆవశ్యకమని విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ నేడు ఇక్కడ యూనివర్సిటీ అనుబంధ కళాశాలల పాలకయంత్రాంగంలో విద్యార్థులకు ప్రాతినిధ్యంపై జరిగిన సదస్సును ప్రారంభిస్తూ అన్నారు.

ఈ సదస్సును ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్సు, కామర్సు, ల విద్యార్థుల యూనియన్ ఏర్పాటు చేసింది.

యూనివర్సిటీలలో కంటె, అనుబంధ కళాశాలలలో పాలక వర్గాలకు, విద్యార్థులకు మధ్య సంబంధంలో లోపం ఎక్కువగా వున్నదన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ ప్రాంతంలోని కళాశాలల విద్యార్థిసంఘాల అధ్యక్షకార్యదర్శులు ఈ సదస్సులో పాల్గొన్నారు.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే విద్యార్థులకు బాధ్యత నిచ్చి వారిలో విశ్వాసం పెంచవలసినదని శ్రీ రామచంద్రన్ అన్నారు. ఆంధ్ర యూనివర్సిటీలో 'బోర్డు ఆఫ్ స్టడీస్' లో వారికి ప్రాతినిధ్యం కల్పించడం, వారి వాదనను వినవలసి వున్నదన్నారు. అనుబంధ కళాశాలల పాలక సంఘాలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడం అనేక సమస్యలు పరిష్కరించడానికి తోడ్పడగలదన్నారు. విద్యార్థుల ప్రాతినిధ్యం ఏ విధంగా ఎంత వుండాలో పరిశీలించవలసిందిగా సదస్సుకు హాజరవుతున్న విద్యార్థి నాయకులను ఆయన కోరారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్-ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య, ఈ సదస్సుకు అధ్యక్షత వహిస్తూ, యూనివర్సిటీకి చెందిన అన్ని పాలక సంస్థలలోను, అనుబంధ కళాశాలల పాలక వర్గాలలోను విద్యార్థుల ప్రాతినిధ్య కోరికను పూర్తిగా బలపరచారు. బోర్డు ఆఫ్ స్టడీస్ లో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడం వలన, విద్యార్థులు బాగుగా వ్యవహరించగలరని సూచించారు. ప్రాతినిధ్యంతో మాత్రం సంతృప్తి చెందక బాధ్యతలను వహించడానికి సంసిద్ధంకావాలని ఆయన విద్యార్థులకు విజ్ఞప్తిచేశారు. బోర్డు ఆఫ్ స్టడీస్‌లో ప్రాతినిధ్యం కల్పించడం యూనివర్సిటీకి సాధ్యమైనది కనుక చేయగలిగామనీ, యూనివర్సిటీకిచెందిన మిగతా పాలక సంస్థలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడానికి యూనివర్సిటీ చట్టంసవరించవలసివుంటుంది. గనుక అది ప్రభుత్వానికి సంబంధించినదని అన్నారు. వారికి యూనివర్సిటీకి సంబంధించిన ఏ సంఘం ప్రాతినిధ్యం కల్పించడానికి లన కెలాంటి అభ్యంతరం లేదన్నారు. యూనివర్సిటీసంఘాలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించడానికి యూనివర్సిటీ చట్టాన్ని సవరించవలసిందిగా ప్రభుత్వానికి సూచించామన్నారు. ప్రప్రథమంగా విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించిన కేరళ యూనివర్సిటీని ఆయన అభినందించారు.

ఆంధ్ర యూనివర్సిటీ ఆర్ట్సు, కామర్సు, లా విద్యార్థుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ ఎం. వెంకయ్యనాయుడు ప్రసంగిస్తూ సెనేట్, అకడమిక్ కౌన్సిల్‌లతోపాటు సిండికేట్‌లోను, అనుబంధ కళాశాలల పాలక యంత్రాంగంలోను విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. దీనివలన జాప్యాన్ని నివారించబడి విద్యార్థులు అధ్యాపకులు, పాలక వర్గాల మధ్య సమన్వయంఏర్పడుతుందన్నారు. విద్యార్థుల కోరిక ననుసరించి యూనివర్సిటీ చట్టాలుసవరింపబడగలవని ఆయన ఆశించారు.

ప్రొఫెసర్ ఆర్. వి. ఆర్. చంద్రశేఖరరావు, కరెస్పాండెన్సు కోర్సుల విద్యార్థులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

శ్రీ బలరామిరెడ్డి స్వాగతం చెప్పారు. శ్రీ మన్మథరావు కూడా ప్రసంగించారు.

కల్తీ నేరానికి నాలుగేళ్ళ శిక్ష

మచిలీపట్టణం, మార్చి 8: కల్తీ మెదిల్ ఆల్కహాల్ విక్రయించి 27 మంది మరణానికి బాధ్యులైనారనే నేరారోపణపై ముత్తినేని సత్యనారాయణ (చిల్లకల్లు), బొలిని నరసింహారావు (జగ్గయ్యపేట), మోరం విశ్వనాథం (నందిగామ) లకు ఒక్కొక్కరికినాలుగు సంవత్సరాలు కఠినశిక్ష, రు. 1500 లు జరిమానా విధిస్తూ కృష్ణాజిల్లా సెషన్సు జడ్జి శ్రీ ఇలాహి ఖాన్ నిన్న తీర్పు చెప్పారు. వెంపటి మస్తాన్ రావు అను మరొకనిని విడుదల చేశారు.

విశ్వనాథం 260 లీటర్ల మెదిల్ ఆల్కహాల్ సేకరించి దానిని కల్తీచేసి వర్తకులైన సత్యనారాయణ, నరసింహారావులకు విక్రయించగా, వారు దానిని డిపోలద్వారా చిల్లకల్లు, భీమవరం, కాకరవాయిలలో సంక్రాంతి రోజులలో విక్రయించడంవలన 27 మంది మరణానికి బాధ్యులైనారని ప్రాసెక్యూషన్ కేసులో పేర్కొనబడింది. ప్రాసెక్యూషన్ తరఫున 112 మంది సాక్షులు విచారించబడ్డారు.

డిల్లీ డాక్టర్ల సమ్మె పరిష్కారం అయ్యేఅవకాశం

న్యూఢిల్లీ, మార్చి 8: కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్, ఢిల్లీ జూనియర్ డాక్టర్ల సమాఖ్య ప్రతినిధులు రెండు రోజులు చర్చలు జరిపిన పిమ్మట ఒప్పందం కుదిరే అవకాశాలు కనిపిస్తున్నవి.

అనేక సమస్యల పరిష్కారానికివీలుగా చర్చలు జరిగినప్పటికీ వారు ఒప్పందానికి రావలసిఉన్నది.

డాక్టర్ కరణ్‌సింగ్ నిన్నరాత్రి జమ్ము వెడుతున్నందున సోమవారం తిరిగి చర్చలను ప్రారంభిస్తారు.

ఇండియా, బల్గేరియాల మధ్య 'వీసా'పద్ధతి రద్దు

న్యూఢిల్లీ, మార్చి 8: ఇండియా, బల్గేరియాల మధ్య వీసా పద్ధతి రద్దయింది. ఇప్పుడు రెండుదేశాల పౌరులు వీసా అవసరం లేకుండానే ఒక దేశంనుండి మరొక దేశానికి వెళ్లి 90 రోజుల వరకు ఉండవచ్చు.

భారత విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ వి సి త్రివేది బల్గేరియా విదేశాంగ డిప్యూటీమంత్రి శ్రీ వెంకో చెండి దేనికి సంబంధించిన ఒక ఒప్పందం మొన్న సంతకాలు చేశారు.

వాణిజ్య సంబంధాలకు సంబంధించిన ఒప్పందాన్నైన అర్థిక, సాంకేతిక, శాస్త్రవిజ్ఞాన సహకార ఒప్పందంపైన కూడా రెండు దేశాలు సంతకాలు చేశాయి.

ఢిల్లీ మేయర్ శ్రీ కె.ఎస్. సాహ్ని మంగళవారంనాడు ఎర్రకోట వద్ద జరిగినసభలో బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకో టోడోరోవ్‌కు పౌర సన్మాన పత్రాన్ని సమర్పిస్తున్నప్పటి చిత్రం

పారిశ్రామిక పరిశోధన, అభివృద్ధికి నిర్బంధ లెవీ

ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

కోయంబత్తూరు, మార్చి 8: పారిశ్రామిక పరిశోధనలు, అభివృద్ధికి దోహదం చేసేందుకై పరిశ్రమలపై 'నిర్బంధ లెవీ' ని విధించాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని నేడు యిక్కడ కేంద్ర పరిశ్రమల అభివృద్ధి మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

దక్షిణభారత టెక్స్‌టైల్ రీసెర్చి అసోసియేషన్ ఆధ్వర్యాన ఏర్పాటయిన 12వ సాంకేతిక నిపుణుల సమావేశాన్ని నేటి ఉదయం ప్రారంభిస్తూ, శ్రీ సుబ్రహ్మణ్యం ఈ సమస్యను పరిశీలించడానికి సైన్సు, టెక్నాలజీ వ్యవహారాల జాతీయ కమిటీ లోగడే డాక్టర్ నాయుడమ్మ నాయకత్వాన ఒక ఉపసంఘాన్ని నియమించిందని, ఈ కమిటీ నివేదిక త్వరలోనే అందగలదని చెప్పారు. పరిశ్రమలలో పరిశోధనలు, అభివృద్ధికి స్వైకొనే కృషిని పరిశ్రమలు ఐచ్ఛికంగా బలపరచకపోతే నిర్బంధం చేయవలసి వస్తుందని ఆయన హెచ్చరించారు.

పారిశ్రామిక పరిశోధన ప్రాముఖ్యతను గూర్చి వివరిస్తూ ఆర్థికంగా ఇబ్బందులకు గురి అయిన యూనిట్లలో 100 మిల్లుల కన్నా ఎక్కువ మనకు ఎందుకు వుండాలి అని ప్రశ్నించారు.

ఇందుకు ప్రధానమైన కారణం ఇప్పుడున్న ఉత్పాదక విధానం, పరిశోధన, అభివృద్ధి మధ్యగల అంతరమే నని ఆయన అన్నారు. పారిశ్రామిక పరిశోధనకు టెక్స్‌టైల్స్, సిమెంటు విషయంలో వలె ఉత్పాదక యూనిట్లపై అంత ప్రభావం లేదనిఆయన అన్నారు. ప్రపంచంలో పెద్ద మార్పులు వస్తున్నాయని, ఈ సవాళ్లను ఎదుర్కొనకపోతే అవి పూర్తిగా దెబ్బతింటాయని శ్రీ సుబ్రహ్మణ్యం అన్నారు. విదేశీ ప్రత్తి దిగుమతిపై ఆంక్షలను గూర్చి ప్రస్తావిస్తూ, ఇది చాలా హర్షనీయమైన చర్య అని, అటువంటి రకపు ప్రత్తిని దేశంలో ఉత్పత్తి చేయడానికి ప్లీలు కల్పించిందని, ఆయన అన్నారు. పురమగా సర్వీస్ కేంద్రాలను ప్రారంభించడానికి దక్షిణభారత మిల్లుల యజమానుల సంఘం బహూకరించిన రు. 7.5 లక్షల చెక్కును శ్రీ సుబ్రహ్మణ్యం టెక్స్‌టైల్ పరిశోధన అసోసియేషన్‌కు అందజేశారు. దక్షిణాది మిల్లు యజమానుల సంఘం చేర్మన్ శ్రీ కె. వెంకటేశ్వర్లు టెక్స్‌టైల్స్ పరిశోధన అసోసియేషన్ డైరెక్టర్ శ్రీ కె. శ్రీనివాసన్ మాట్లాడారు. అసోసియేషన్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ వి. దొరై స్వామి అధ్యక్షత వహించారు.

సంస్కృతంలో డాక్టరేట్‌కు రు 200 ఉద్యోగం!

విశాఖపట్నం, మార్చి 8: సంస్కృతంలో పి.హెచ్.డి. పొందిన ఒక పట్టభద్రునికి ఒరియంటల్ కాలేజీలో ఉద్యోగం లభించలేదని, ఆయనకు రు. 200ల చిన్న ఉద్యోగ మిచ్చినట్లు, ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎల్.బుల్లయ్య నేడు వెల్లడించారు.

ప్రిన్సిపాల్స్ సమావేశంలో మాట్లాడుతూ ఆ కాలేజీలో సంస్కృతం ఎం.ఏ.ల కన్నా భాషా ప్రవీణ, విద్యాప్రవీణ పరీక్షలు ప్యాసైనవారికిప్రాధాన్యమిస్తున్నారని శ్రీ బుల్లయ్య చెప్పారు. యూనివర్సిటీలో సంస్కృతం శాఖలోనలుగురువిద్యార్థులు, 6గురు టీచర్లు వున్నారని ఆయన చెప్పారు.

డియా గార్షియాలో సైనిక స్థావరంపై 'ప్రావ్దా' విమర్శ

మాస్కో, మార్చి 8 డియోగార్షియా దీవిలో సైనిక స్థావరనిర్మాణానికి సదవకాశం పట్టి చూస్తే, ఆ ప్రాంతంలో ఉద్రిక్తతను కొనసాగించడమే అమెరికా సైనిక పరిగణన ధ్యేయంగా, కనిపిస్తున్నదని ప్రావ్దా అన్నది. టాసు నేడి విషయం తెలుపుతూ ఈ విదానాన్ని ప్రస్తుత పెకింగు పాలకులు సానుభూతితో పరిశీలించి బలపరుస్తున్నారని అన్నది.

ఆసియాలో పరిస్థితి దృష్ట్యా అక్కడ శాంతియుత సహకారంతో అభివృద్ధి, అన్ని దేశాలకు భద్రత అవసరంగాని సైనిక స్థావరాలను నిర్మించి, ఉద్రిక్తతను కొనసాగించడం వాంఛనీయం కాదని ప్రావ్దా అన్నది.

పుకుషిమా (జపాన్), మార్చి 8: గురువారంనాడు ఇక్కడ ఒక జాతీయ రహదారిపై ఒక మైక్రోబస్‌పై కొండచరియ విరిగిపడి 8 మంది ప్రయాణికులు మరణించారు. ఇద్దరు గాయపడ్డారు.

కిరోసిన్ పంపిణీలో లోపాల నివారణకు గట్టి చర్యలు

జంటనగరాలలో పరిస్థితి త్వరలో మెరుగు కాగలదని సివిల్ సప్లయిస్ డైరెక్టర్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 8: హైదరాబాద్, సికింద్రాబాద్ జంటనగరాలలోకిరోసిన్‌సప్లై పరిస్థితి త్వరలోనేమెరుగు కాగలదని ఆశిస్తున్నట్లు సివిల్‌సప్లయిస్ డైరెక్టర్ శ్రీ ఎమ్. ఎస్. రాజాజీ తెలియ జేశారు.

రిఫైనరీల నుంచి సప్లయిలు రావడంలో జాప్యం జరుగుతున్న కారణంగా, జంటన గరాలకు రోజుకు 90కిలోలీటర్లు ఆవసరంకాగా, 60 కిలోలీటర్లు మాత్రమే సప్లయి అవుతున్నట్లు ఆయన వివరించారు.

కొన్ని స్వార్థపర వర్గాలు ప్రచారంచేస్తున్నట్లుగా, అసలు కిరోసిన్ పంపిణీకి పర్మిట్ పద్ధతి లేనేలేదని శ్రీ రాజాజీ స్పష్టంచేశారు. ఎవరైనా సరే చిల్లర అమ్మకందార్ల వద్ద ఐదు లీటర్లు, టోకు వ్యాపారి వద్ద 18.5 లీటర్ల వంతున కిరోసిన్‌ను తెచ్చుకొనవచ్చునని, కిరోసిన్‌కు ఎట్టి పర్మిట్లను జారీ చేయడం లేదని ఆయన అన్నారు.

సివిల్‌సప్లయిస్ శాఖలోని కొన్నివర్గాలపై కిరోసిన్ హోల్‌సేల్‌డీలర్ల అసోసియేషన్ చేసిన ఆరోపణలను ఆయన ఖండించారు.

కిరోసిన్ హోల్‌సేల్ డీలర్లకు, స్వేచ్ఛా వాణిజ్యానికి ఇచ్చే కోటాను సివిల్ సప్లయిస్ పదిశాతం మేరకు తగ్గించినదని, అంతకు పూర్వం ఆయిల్ కంపెనీల నుంచి వచ్చే కిరోసిన్ విల్వలలో 20 శాతాన్ని స్వేచ్ఛావిపణిలో విక్రయానికి అనుమతించడం జరిగిందని ఆయన తెలియ జేశారు.

కొంతమంది టోకు వ్యాపారులు తమవద్ద వున్న కిరోసిన్ నిల్వలను "దుర్వినియోగం" చేస్తున్న కారణంగా, స్వేచ్ఛావిపణిలో విక్రయించే కిరోసిన్ కోటాను తగ్గించవలసి వచ్చిందని శ్రీ రాజాజీ చెప్పారు. వారి అక్రమాల్లో కొన్ని అవకతవకలున్నట్లు కనుగొనడం జరిగింది. కిరోసిన్ సక్రమంగా పంపిణీజరిగేట్లు చర్యలు తీసుకొనడానికి చెకింగ్ ఇన్‌స్పెక్టర్‌లను ప్రభుత్వం నియమించింది" అని శ్రీ రాజాజీ వివరించారు.

కిరోసిన్ పంపిణీపై గట్టి నిఘా వేసి వుంచడం కోసం, తొమ్మిదిమంది అసిస్టెంట్ సప్లయి ఆఫీసర్లు, 60 మంది చెకింగ్ ఇన్‌స్పెక్టర్లు, 45 మంది ఎంక్వయిరీ ఇన్‌స్పెక్టర్లను, వారితోపాటు రెండు నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు కూడా ఆయన చెప్పారు.

డిజెల్, కిరోసిన్ ధరలు ఇప్పుడు దాదాపు సమస్థాయిలో వుస్తుందున, లారీలకు కిరోసిన్ వాడకం తగ్గిపోయినదని, ఫలితంగా కిరోసిన్ సప్లయి పరిస్థితి మెరుగైనదని సివిల్ సప్లయిస్ డైరెక్టర్ చెప్పారు.

రాజ్యసభ ఉప ఎన్నికలకు 29 మంది అభ్యర్థులు

న్యూఢిల్లీ, మార్చి 8: రాజ్యసభ ఉప ఎన్నికలకు కాంగ్రెసు పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు 29 మంది కాంగ్రెసు అభ్యర్థులను నిర్ణయించింది.

వారిలో కేంద్రమంత్రులు శ్రీ రాంనివాస్ మిర్ధా, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, శ్రీ బ్రహ్మానందరెడ్డి కూడా ఉన్నారు.

పార్లమెంటరీ బోర్డు రెండవ రోజున ఇక్కడ సమావేశమై ఆంధ్రప్రదేశ్, అస్సాం, బీహార్, కర్నాటక, కేరళ, మధ్యప్రదేశ్ ఇతర రాష్ట్రాలనుండి అభ్యర్థులను ఎన్నుకున్నది.

ఆంధ్రప్రదేశ్ నుండి ఎన్నుకోబడిన అయిదుగురిలో శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, కేంద్ర మాజీ ఉపమంత్రి శ్రీ యూనుసు ఉన్నారు.

ఇరాన్ విమాన దళానికి భారీనష్టం: ఇరాక్ ప్రకటన

బాగ్దాద్, మార్చి 8: నేడు ఇరాన్ గగనతలంలో ఇరాక్‌సేనలు విపరీతంగా నష్టం కల్గించినట్లు ఇరాక్ వార్తాసంస్థ ప్రకటించింది.

ఇరాక్ సేనలు ఇరాన్ వైమానిక దళాన్ని సగానికి పైగా తుడిచిపెట్టాయని ఇరాక్ ఒక సైనిక ప్రకటనలో పేర్కొన్నట్లు నేడు ఈ వార్తాసంస్థ వివరించింది.

ఇరాక్ సరిహద్దు రాష్ట్రమైన ఖాకిస్తాన్ సరిహద్దులలో నిన్న జరిగిన పోరాటంలో తొమ్మిది మంది ఇరాక్ సైనికులు గాయపడినట్లు బాగ్దాద్ రేడియో ప్రకటించింది.

గోలాన్ పర్వతప్రాంతం పొడవునా పోరాటం

సిరియా తిరిగి పెద్దఎత్తున యుద్ధం ప్రారంభించడానికిసన్నద్ధమౌతున్నట్లువార్తలు

టెల్‌అవివ్, మార్చి 8: గోలాన్ పర్వత ప్రాంతం పొడవునా నేడు ఇజ్రేల్, సిరియా సేనల మధ్య తీవ్రంగా పోరాటం చెలరేగింది. ఇది ఇలా ఉండగా, సిరియా తిరిగి యుద్ధం ప్రారంభించడానికిసన్నద్ధమవుతున్నట్లు డమాస్కస్ నుంచి వార్తలువస్తున్నాయి.

గోలాన్ పర్వత ప్రాంతంలోని టెల్ మారాయ్ రంగంలో సిరియన్ సేనలు భారత కాలమానం ప్రకారం నేటి మధ్యాహ్నం సుమారు గం. 2-45 లకు ఒక ఇజ్రేల్ గస్తీ కేంద్రంపై టాంకు విధ్వంసక రాకెట్లను ప్రయోగించాయని,ఇజ్రేలీసేనలు ఈ రాకెట్లు లనుతిప్పి కొట్టాయని ఇజ్రేల్ ప్రధాన సైనిక కార్యాలయం ప్రకటించింది.

ఉత్తర రంగంలో, సిరియా యుద్ధాన్ని తిరిగి ప్రారంభించనున్నట్లు వాషింగ్టన్, ఇజ్రేల్‌ను హెచ్చరించిందని 'మారివ్' పత్రిక నేడు ప్రకటించింది.

సిరియా సేనలు యుద్ధం తిరిగి ప్రారంభించడానికై సరాద్, ఫ్రాగ్ రాకెట్లకంటె ఆధునికఆయుధాలతో సర్వసన్నద్ధమై వున్నాయని కూడా ఈ పత్రిక వివరించింది.

ఉత్తర రంగంలో తిరిగి యుద్ధం ప్రారంభంకాగల పరిస్థితులు ఏర్పడడంతో, ఇజ్రేల్‌లో గత ఐదు వారాలుగా ఉన్న రాజకీయ సంక్షోభం సమసిపోయే అవకాశాలు ఏర్పడుతున్నాయి.

ఈ రాజకీయ సంక్షోభం వల్లనే శ్రీమతి గోల్డామేర్ ఇంతవరకు నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయలేక పోయారు. అయితే ఇప్పటివరకు క్రొత్త మంత్రివర్గంలో చేరడానికి అంగీకరించని రక్షణ మంత్రి శ్రీ మోషే డయాన్ కూడా ఇప్పుడు తన వైఖరి మార్చుకుని, ఉత్తర రంగంలోయుద్ధపరిస్థితిదృష్ట్యా తిరిగి రక్షణ మంత్రిత్వశాఖను స్వీకరించడానికి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఇదే విధంగా, మితవాద ప్రభుత్వంలో చేరడానికి అంగీకరించని నేషనల్ రెలిజియస్ పార్టీ వైఖరిలో కూడా ఇప్పుడు మార్పువచ్చింది. గోలాన్ పర్వత ప్రాంతంలో నేడు సిరియా ఇజ్రేలీ సేనల మధ్య రెండు పోర్లు పోరాటం జరిగినట్లు డమాస్కస్‌లో విడుదలయిన ఒక సైనిక ప్రకటనలో పేర్కొన్నారు. సుమారు 90 నిమిషాలసేపు ఈ పోరాటం జరిగిందని కూడా ఈ ప్రకటనలో వివరించారు.

హోలీ వేడుకలలో ప్రధాని

న్యూఢిల్లీ, మార్చి 8: రాజధానిలో నేడు హోలీ వేడుకలు ఆనందోత్సాహాలలో వున్న జనం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కూడా వదలలేదు.

నేటి ఉత్సవం సందర్భంగా ప్రజలు వూరేగింపుగా బయలుదేరి డప్పులు, షెహనాయ్ వంటి వాద్యనాదాలకు అనుగుణంగా నృత్యం చేస్తూ, గంతులు, ఈలలు వేస్తూ ఆకస్మాత్తుగా ప్రధాని శ్రీమతి గాంధీ నివాసంలోని వచ్చిక బయళ్లపై వచ్చిపడ్డారు.

జనం ఆనందోత్సాహాలను గమనించిన శ్రీమతి గాంధీ తెల్లని ఖద్దరు చీర ధరించి బయటకు రాగానే వారు "ఇందిరాగాంధీకి జై" అంటూ ఎలుగెత్తి నినాదాలు చేశారు.

శ్రీమతి గాంధీ ముకుళిత హస్తాలతో వారికి సత్యభివాదం చేసి, ఆ వెంటనే తాను కూడా ఆ జనసందోహంలో కలిసి పోయారు. ప్రధాని నివాసానికి వచ్చిన వారిలో ఎక్కువమంది బాలబాలికలున్నారు. శ్రీమతి గాంధీ వారందరి నుదుళ్ల మీద తిలకం దిద్ది, స్వీట్స్ పంచిపెట్టారు.

శ్రీమతి గాంధీకి హోలీ శుభాకాంక్షలు తెలుపడానికి మధ్యాహ్నం వరకూ జనం వస్తూనే వున్నారు. వీరిలో కేంద్ర మంత్రివర్గ సభ్యులు, పార్లమెంటుసభ్యులు, వివిధ జీవితరంగాలకు చెందిన ప్రముఖులు వున్నారు.

గోవాలో

పనాజి, మార్చి 8 గోవాలో నేడు హోలీ వేడుకలను మహోత్సాహంతో జరుపుకున్నారు. ప్రభుత్వం ఈ సందర్భంగా సర్వకుల బృందాల పూరేగింపులను ఏర్పాటు చేసింది.

(మిగతా 6వ పేజీలో)

సాంఘిక సేవకుని పేరుతో వంచిస్తున్న యువకుని అరెస్టు

హైదరాబాద్, మార్చి 8: సాంఘిక సేవకుడ్ని అని చెప్పుకుంటూ, ఒక మంత్రి పేరు చెప్పి వాణిజ్య సంస్థల నుంచి ఏదులు వసూలు చేస్తున్న ఆరోపణపై పోలీసులు నిన్న యిక్కడ ఒక వ్యక్తిని అరెస్టు చేశారు.

రుకునుద్దీన్ అనే ఈ 22 ఏళ్ల యువకుడు లెటర్‌హెడ్స్, రసీదు పుస్తకాలు కూడా తయారుచేసి ఒక ఉత్సవాశయం కోసం తను చేపట్టిన పనిని ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె.రాజమల్లు కూడా ఆశీర్వదించారని చెప్పుకుంటూ కొందరి వద్ద నుంచి తగినంత మొత్తాలను విరాళాలుగా వసూలు చేసినట్లు తెలిసింది.

రుకునుద్దీన్ యిలాగే ఒక రెస్టారెంట్ యజమాని వద్దకు విరాళం కోసం వెళ్లారు. అయితే ఆ యజమానికి అనుమానం వచ్చి వెంటనే మంత్రి పర్సనల్ అసిస్టెంటుకు ఫోన్ చేయగా అటి వ్యక్తి సంగతేమీ తెలియదని ఆయన చెప్పారు.

వెంటనే హోటల్ యజమాని పోలీసులకు ఈ విషయం తెలుపగా వారు వచ్చి రుకునుద్దీన్ నిర్బంధంలోకి తీసుకున్నారు.

హైదరాబాద్ విద్యార్థినికి నెహ్రూ అవార్డు

హైదరాబాద్, మార్చి 8: గోల్కొండ సెంట్రల్‌స్కూలు విద్యార్థిని కుమారి పద్మారెడ్డికి అత్యుత్తమచిత్రం వేసినందుకు మార్చి 6 వ జరిగిన సభలకి నెహ్రూ అవార్డు బహూకరించారు. సోవియెట్ కాన్సల్‌ఆఫీసు సమాచార విభాగంఅధిపతి శ్రీ ఎల్.వి. శిరోవ్ ఈఅవార్డును అందచేశారు.

74-75 లో తెలంగాణా గ్రామీణ విద్యుచ్ఛక్తిసరఫరాకు 50 లక్షలు

మంత్రి శ్రీ రాజారాం ప్రకటన

వరంగల్, మార్చి 8 1974-75లో తెలంగాణాలో గ్రామీణ విద్యుచ్ఛక్తి సరఫరాకు రు.50 లక్షలు వ్యయం చేయ బడుతుందని రాష్ట్ర విద్యుచ్ఛక్తి శాఖామంత్రి శ్రీ జి. రాజారాం గతబుధవారంనాడు జనగాంలో, తాలూకా విద్యుచ్ఛక్తి వినియోగదారుల సమావేశంలో తెలియజేశారు.

వరంగల్ జిల్లాకురు.7 లక్షలు లభిస్తుందనీ, ఒక సంవత్సరంలోపునజనగాంతాలూకాలోని గ్రామాలన్నిటికీ విద్యుచ్ఛక్తి సరఫరా లభిస్తుందని మంత్రిఅన్నారు.

సక్రమంగా విద్యుచ్ఛక్తి సంణీకి గాను డివిజనల్‌స్థాయి సలహా సంఘాలుఏర్పాటు చేయాలనే ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు. విద్యుచ్ఛక్తి సరఫరాలో ప్రాధాన్యం ఇరిగేషన్ బావులకు ఇవ్వాలని ఆయన అన్నారు.

పంచాయతీరాజుశాఖాధ్యక్షుడు సమితి శ్రీ ఎన్. ఎతిరాజారావు అధ్యక్షత వహించారు.

ఆ తరువాత మంత్రి శ్రీరాజారాం జనగామ బడిసపర్గాల కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ, సమైక్యతతో హక్కులు సాధించు కోవాలన్నారు.

ముత్తారంగ్రామంలో విద్యుచ్ఛక్తి సరఫరాకు మంత్రి ప్రారంభోత్సవం జరిపారు.

జిల్లాకలెక్టరు శ్రీ మాధవరావు ప్రసంగించారు.

డిల్లీకి మాల్దీవుల ప్రధాని ఆగమనం

శ్రీమతి గాంధీ ప్రభృతుల ఘనస్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 8: మాల్దీవుల ప్రధాని శ్రీ అహమ్మద్ జకి నేడిక్కడకు వచ్చిన సందర్భంగా ఆయనకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమ్మద్, ఢిల్లీ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ బి జేశ్వర్ ప్రసాద, దౌత్య ప్రతినిధులు ఘన స్వాగతం చెప్పారు.

శ్రీ జకి ఇండియాకే గాక, ఒక విదేశానికి రావడం ఇదే ప్రథమం. ఆయనకు ఢిల్లీ మేయర్ శ్రీ కేదార్ సాహ్ని పూలదండవేసి స్వాగతం చెప్పారు.

ఈ సందర్భంగా శ్రీ జకి మాట్లాడుతూ ఇండియా మాల్దీవుల మధ్య గల సన్నిహిత స్నేహ సంబంధాలు ఎన్నటికీ చెక్కు చెదరవని ఎక్కొంటించారు.

కోపెన్‌హెగెన్, మార్చి 8: ఇక్కడి ఒక పత్రిక ఎడిటర్‌కు, హత్య కావించబడిన 22 ఏళ్ల యువతి నగ్న చిత్రాన్ని ప్రచురించినందుకు రెండు వారాల జైలుశిక్ష విధించారు.

రాజ్యసభకు ఆరవ అభ్యర్థి నిర్ణయంపై ముఖ్యమంత్రి సంప్రతింపులు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 8: రాష్ట్ర శాసనసభ నియోజకవర్గం నుంచి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థిగా పోటీకి నిలబెట్టవలసిన ఆరవ వ్యక్తిని నిర్ణయించడం కోసమై ముఖ్యమంత్రి, కాంగ్రెసు అధ్యక్షుడు డాక్టర్ శంకర్‌దయాల్ శర్మతో సంప్రదింపులు జరుపుతున్నారు.

ఇంతవరకు నిర్ణయించిన ఐదుగురు పేర్ల జాబితాలోను కేంద్ర మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ యూనస్ సలీమ్ పేరు ఉండటం కొంత ఆశ్చర్యం కలిగించింది. రాష్ట్ర మాజీమంత్రి శ్రీమతి రోడామిస్త్రీని ఒక అభ్యర్థిగా నిర్ణయించినట్లుఇంతకు ముందే వార్తలు వచ్చాయి.

శ్రీ సలీం అడ్వొకేట్, జాతీయవాది. ఆయనను అభ్యర్థిగా నిర్ణయించడాన్ని రాజకీయ వర్గాలవారు హర్షిస్తున్నారు.

ఇప్పుడు ఆరవ అభ్యర్థిగా శ్రీమతి రోడా మిస్త్రీని కాని, శ్రీ ఆర్. నరసింహారెడ్డినికాని నిర్ణయించవలసి ఉంది.

హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలు జూన్‌లో జరిగే సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్. మార్చి 8: రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాద మునిసిపల్ కార్పొరేషన్‌కు ఎన్నికలు ఈఏడాది జూన్‌లో నిర్వహించడానికి సంకల్పించినట్లు తెలుస్తున్నది.

అంతేకాక, ప్రస్తుతం ఉన్న నియోజకవర్గాల సంఖ్యను 103 కు హెచ్చించే సూచనలు కూడా ఉన్నాయి.

మీ జుట్టు ఎందుకు నెరుస్తుంది?

మీ శిరోజాలను సహజమైన రంగుకు మార్చండి

"నమ్మిన తర్వాతనే డబ్బు యివ్వండి"

వాడిన అనేకమంది మాట వమ్ముకాదుగదా!

స్త్రీలకు, పురుషులకు: మీశిరోజాలు నెరిసిపోయి, మీ వయస్సు పండిపోయిందని యిక ఒక్కరోజు కూడా బాధపడవద్దు. ఈనాడు కావలసిందేమి? ఉన్న వయస్సు కంటె చాలా చిన్నగాకనిపించడం. దానికి ఒక్కటే సాధనం— ఎన్‌సోలా కాంసెంట్రేట్ సంపూర్ణ వరప్రసాదమని అన్ని రంగాలకు చెందిన ప్రజలూ అభివర్ణిస్తున్నారు. దీనిని తలకు పట్టించడానికి రబ్బరు తొడుగులు అక్కరలేదు. బ్రష్ కూడా అవసరంలేదు. అది పూసుకొంటూంటే చేతికి మరకకాదు. జిడ్డుగా వుండదు. మంచి పరిమళంకూడాయిస్తుంది. తిరిగి మీజుట్టు మరెన్నడు నెరిసిపోదు. ఒకసారి మీశిరోజాలకుమామూలు రంగువేస్తే, యావనోత్సాహపూరితంగా కనిపిస్తూ వుండడానికి అప్పుడప్పుడు ఎన్‌సోలాను వాడుతూ వుంటేచాలు.

అపూర్వమయిన సూచన: ఒక్క పెద్ద సైజు ఎన్‌సోలా కాన్‌సెన్‌ట్రేట్‌కు ఆర్డరివ్వండి. దీనితోపాటు 8 రోజులకు సరిపడే శాంపిల్‌కూడా మీకు అందుతుంది. ముందు శాంపిల్‌నువాడి, మీరు దాని గుణంచూశాక పెద్దసైజు సీసా వాడండి. మీకుతృప్తి కలగకపోతే పెట్టె తెరవకుండానే మాకు తిరిగి పంపివేస్తే మీకు రు 12— వాపసు యిస్తాం. మీ ఆర్డర్లు యీ చిరునామాకుపంపండి: మెసర్స్ బెలిరామ్ చిమన్‌లాల్ అండ్ కో, డిపార్ట్‌మెంట్, 308, ప్రిన్సెస్ స్ట్రీట్, పోస్టు బాక్సు నెం 2190, బొంబాయి-2. ఫ్రీ శాంపిల్‌తో ఎన్‌సోలా మీకు రు. 12— లకు మెసర్స్ బెలిరామ్ చిమన్‌లాల్ అండ్ కో వారిఆఫీసు కౌంటరువద్ద లభించును. ఇండియాలో ఏభాగానికైనా రు 16— లకు వి. పి. ద్వారా పంపబడుతుంది. పెద్ద సైజు బాక్సుకు ఆర్డరిస్తేనే ఫ్రీ శాంపిల్ సప్లయిచెయ్యబడుతుంది.

స్థానిక స్టాకిస్టులు: హైదరాబాద్: కథియావార్ స్టోర్స్ అబిద్‌రోడ్, అనిల్ షాపింగ్ సెంటర్ సుల్తాన్‌బజార్, భారత్‌స్టోర్స్, హిమాయత్‌నగర్, స్వస్తిక్ మెడికల్‌హాల్, నారాయణగుడ, ఖదీర్ మెడికల్‌హాల్, చిక్కడ్‌పల్లి, ఎంబీఆర్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్, బషీర్‌బాగ్, సొసైటీ స్టోర్స్ బ్యాంకు స్ట్రీట్, శారదా బజార్, కోటీ బస్‌స్టాండ్, సికింద్రాబాద్: శారదా స్టోర్స్, ఆర్. పి. రోడ్, గంగా మెడికల్‌హాల్ మార్కెట్‌స్ట్రీట్, కథియావార్‌స్టోర్స్ ఎం.జి. రోడ్, ఏ. ఎల్. డి. సోబా అండ్ సన్స్, 75 సరోజినీదేవిరోడ్, కాకినాడ. శ్రీ రామదాస్ మెడికల్‌హాల్, మెయిన్ రోడ్, మసీదుదగ్గర, కరీంనగర్, శ్రీనివాస్ జనరల్ స్టోర్స్, గాంధీరోడ్, విశాఖపట్నం, ఏ. నాగరాజు అండ్ బ్రదర్స్, ప్రభాత్‌టాకీస్ ఎదుట, మెయిన్‌రోడ్, ఆరిపి షాప్, మెయిన్‌రోడ్.

ఉత్తర ప్రత్యుత్తరాలు ఇంగ్లీషులోనే జరపవలెను.

చలే-చలే



నేను పూనే కార్పొరేషన్‌లో పని చేస్తున్నాను. మా ధాన్యసేకరణ విధానంలో వారం తప్పు కోటాలను రేషన్ షాపులనుంచి పొందే ఏర్పాట్లు చేశాము.

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
ఫాల్గుణ బహుళ పాడ్యమి
1974 మార్చి 9, శనివారం
బహుళ పాడ్యమి ప 2-12
ఉత్తర రా. 7-24 వరకు
వర్జ్యం: రా. 3-48 ను 5-32 లకు

ఇచ్ఛావృత్తి పరివర్తనము

అహంకార ప్రేరితమై, సంకుచిత లక్ష్యప్రేరితమై, కలవరపాటులతో గందరగోళపడుచూ ప్రవర్తిల్లు మన ఇచ్ఛా క్రియా ప్రవృత్తులు కూడ పూర్ణయోగ సాధనయందు ఆగిపోవలెను. వాటికి మారుగ, తీవ్రబల సమన్వితమైన దివ్యశక్తి మనయందు పూర్ణముగ విజృంభించుటకు అవకాశ మేర్పడవలెను. ఈశ్వరేచ్ఛతో అనాయాసముగ మేళనము పొంది, ఎట్టి పొరపాటులూ తడబాటులూ లేకుండ పనిచేయు అపార శ్రేయమైన మహాశక్తి నీయెడ మన సకల కర్మలకూ మూలకందము గావలెను.

శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 9 శనివారం

ముతక ధాన్యం రవాణాపై నిర్బంధాలు రద్దు

ముతకధాన్యం రవాణాపైగల నిర్బంధాలను తొలగించడంవల్ల ఆహార ధాన్యం సరఫరా పరిస్థితి మెరుగు కాకపోవచ్చును గాని, కేంద్ర ప్రభుత్వం బాధ్యతలు మాత్రం చాలావరకు తగ్గిపోగలవు. గుజరాత్ రాష్ట్రంలో పొందిన అనుభవంపై కేంద్ర ప్రభుత్వం మరొక విధానాన్ని అనుసరించ జాలదు. ముతక ధాన్యం సేకరణ కూడా అంత విజయవంతం కాలేదు. ఖరీఫ్ పంటలో 16 లక్షల టన్నులకు పైగా ముతకధాన్యాన్ని సేకరింపవలసి వుండగా క్రిందటి సంవత్సరం ఫిబ్రవరి 1వ తేదీ నుంచి ఇంత వరకు 3లక్షల టన్నుల ధాన్యాన్ని [illegible] సేకరింపలేకపోవడంబట్టి [illegible]ద్ర ప్రభుత్వం రాష్ట్రాలకు ఆహార ధాన్యం సప్లయి విషయంలో వహించిన బాధ్యతలను నిర్వర్తింపజాలదని స్పష్టమౌతుంది.

కేంద్ర ప్రభుత్వం గాని, రాష్ట్ర ప్రభుత్వాలు గాని విధించిన నిర్బంధాలను సక్రమంగా అమలుజరపలేనప్పుడు ఆ నిర్బంధాలవల్ల పరిస్థితులు మరింత విషమించడం మాత్రమే జరుగుతుంది. ఆ నిర్బంధాలు అవినీతికి, అక్రమవ్యాపారానికి, దొంగనిల్వలకు మాత్రమే దోహదం చేస్తున్నవి. కేంద్ర ప్రభుత్వ ఆహార వ్యవసాయశాఖా మంత్రి శ్రీ ఫక్రుదీన్ అలీఅహమ్మద్ ప్రథమంగా యథార్థ పరిస్థితులను గ్రహించి, అందుకు తగ్గ విధానాన్ని అనుసరింప కలిగారు. రెండవ పంట రాకపూర్వమే ముతక ధాన్యం విషయంలో నిర్ణయం తీసుకోవడంవల్ల ధరలు ఒక ప్రమాణంలో స్థిరపడి ధాన్యం రవాణాకు అంతరాయాలు లేనందున కృత్రిమ కొరత ఏర్పడే అవకాశం లేకుండా పోతుంది. అయితే చౌకధాన్యం డిపోలద్వారా ప్రజల కనీసావసరాలకు చాలినంత ధాన్యాన్ని సేకరించి అవసర పరిస్థితులు ఏర్పడినప్పుడు విక్రయించేందుకు ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వం రవాణా నిర్బంధాలను తొలగించివేయడంవల ఆశించిన ఫలితాలు సిద్ధింపకపోవచ్చును.

దేశంలో ముతక ధాన్యం ఉత్పత్తి పరిస్థితిని, సేకరణను, దేశంలో ముతక ధాన్యం మార్కెటులో లభిస్తున్న పరిస్థితిని గమనించిన తరువాత జనవరి ఆఖరువారంలో ముతకధాన్యం రవాణాపై గల నిర్బంధాలను కొంతవరకు సడలించడం జరిగిందని, రాష్ట్రాలకు కూడా రాష్ట్రాల్లో ముతకధాన్యం రవాణాపైగల నిర్బంధాలను తొలగించాలని రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించినట్లు లోక్‌సభలో శ్రీ ఫక్రుదీన్ అలీ అహమ్మద్ ప్రకటించారు. ఈ నిర్ణయాలు గుజరాత్ అవాంతరాన్ని నివారింపలేకపోయినవి. ఇతర రాష్ట్రాల్లో నూ పరిస్థితులు విషమించే ప్రమాదం కన్పిస్తున్నందున కేంద్ర ప్రభుత్వం బాధ్యతలను పూర్తిగా వదులుకోవడం జరిగింది.

పార్లమెంటులో కేంద్ర మంత్రి ధాన్యం రవాణా నిర్బంధాలను తొలగించినట్లు ప్రకటించగానే ధరలు క్వింటాల్‌కు 10రూపాయిలనుంచి 15 రూపాయిల వరకు తగ్గినట్లు, కొన్ని రకాల ముతక ధాన్యానికి కొనుగోలుదారులే లేనట్లు తెలుస్తున్నది. ఈ పరిస్థితి స్థిరంగా వుంటుందని ప్రభుత్వం భావించినా, కొనుగోలుదారులు భావించినా, వారు పొరబడుతున్నారని చెప్పవలసి వుంటుంది. ఈ తగ్గుదల తాత్కాలికమైనదే. సరుకు తరుగు ప్రాంతాల నుంచి మిగులు ప్రాంతాలకు రవాణా అయిన తరువాత మార్కెటు పరిస్థితి ఎలా వుంటుందో గమనింపవలసి వుంటుది. మిగులు ప్రాంతాలుగా వున్న చోటే తాత్కాలికంగా కొరత ఏర్పడి ధరలు పెరిగే ప్రమాదం వుంది. అట్లాగే తరుగు ప్రాంతాలలో ధాన్యం కొరతను దొంగ నిల్వల ద్వారా కల్పించి ధరలను పెంచే ప్రమాదంకూడా వుంది. ఈ పరిణామాలను నివారించేందుకు కేంద్ర ప్రభుత్వం ఆపద్ధర్మంగా ముతక ధాన్యాన్ని చౌకడిపోల ద్వారా విక్రయించేందుకు నిల్వ చేసి వుంచడం అవసరమవుతుంది.

కేంద్రప్రభుత్వ ధాన్య సేకరణ విధానం పూర్తిగా విఫలమైనట్లు కేంద్ర ఆహార వ్యవసాయశాఖా మంత్రి అంగీకరించిన తరువాత ఇప్పుడు సేకరించడం అంత సులభంకాదు. అయినా ప్రభుత్వ పరంగా ధాన్యం నిల్వలున్నవనీ, ధరలు పెరిగే సందర్భంలో ప్రభుత్వం సరుకు విడుదల చేయగలదనీ విక్రయదారులు గ్రహించినప్పుడు ధరలను అదుపులో వుంచడం కొంతవరకు సాధ్యమవుతుంది. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ప్రతిపక్షాలు హర్షించడం సహజం. ప్రభుత్వం నిర్బంధాలను సడలించిన తరువాత ధాన్యంరవాణా, ధరల పెరుగుదల, తరుగుదల పరిస్థితులను కొంత కాలం శ్రద్ధగా గమనింపవలసి వుంటుంది. అంతర్రాష్ట్ర రవాణాపై కూడా నిర్బంధాలు తొలగినంత మాత్రాన ధరలు తగ్గవు. అవసరాలను బట్టి నిర్ణయం కాగలదని ఆశించేందుకు వీలులేదు. ముతక ధాన్యాన్ని వినియోగించేవారు తక్కువ ఆదాయంగలవారైనందున, వారు ధరలను నిర్ణయింపగల స్థితిలో వుండరు. కంట్రోలు ధరలకు ఈ పద్ధతికి ధాన్యం సప్లయి కావడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమైన ఏర్పాటు చేయడానికి సంసిద్ధంగా వుండాలి. ఆవిధంగా సిద్ధంగా లేనిపక్షంలో ముతక ధాన్యం ధరలు పెరిగిపోవడమే గాక అసలు మార్కెటులో లభింపని పరిస్థితి కూడా ఏర్పడవచ్చును. ఖరీఫ్ పంటలో మూడులక్షల టన్నులైనా సేకరింపకలిగితే రబీలో ఆమాత్రం కూడా లభింపకపోవచ్చును. ఈ ప్రమాదాలను ప్రభుత్వం గుర్తించి వ్యవహరించాలి.

కేంద్ర ప్రభుత్వం ముతక ధాన్యం విషయంలో ప్రకటించిన క్రొత్త విధానంవల్ల ఒక్క విషయం స్పష్టమైంది. ఆహారధాన్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకోవాలన్న ఆలోచనకు దాదాపు స్వస్తి చెప్పినట్లు స్పష్టమౌతున్నది. ఈ మార్పులను అమలుజరపడంలో కేంద్ర ప్రభుత్వం పంట పరిస్థితి, సేకరణ అవకాశాలు, ధరలు— అన్నీ గమనించవలసి వుంటుంది. లేకపోతే ఆహారరంగంలో తీవ్ర సంక్షోభం తప్పదు.

మూడు వారాలలో ఈజిప్టులో నూతన ప్రభుత్వం ఏర్పాటు

కయిరో, మార్చి 8: ఈజిప్టు ప్రెసిడెంటు అన్వర్‌సాదత్ మూడు వారాలలో నూతన ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయనున్నట్లు అల్ అహ్రామ్ పత్రిక ఎడిటర్ శ్రీ అలీ అమీన్ నేడు తెలిపారు.

ఈ నూతన ప్రభుత్వంలో మంత్రుల సంఖ్య ఇప్పటి 30 నుంచి 20 కి తగ్గగలదని సామర్థ్యాన్ని పెంపొందించడానికి ఈ చర్య గైకొనబడుతుందని ఆయన తెలిపారు.

ప్రెసిడెంట్ సాదత్ నాయకత్వాన గల ప్రస్తుత మంత్రివర్గం గత మార్చిలో ఏర్పాటైంది.

బొంబాయి, నవంబరు 8: ఇక్కడకు 6745 కి.మీ. దూరంలో బాండా సముద్ర ప్రాంతంలో ఒకమాదిరి భూకంపం వాటిల్లినట్లు కొలాబా ప్రయోగశాలలోగత అర్ధరాత్రి 1—9 గంటలకు రికార్డు అయింది.

బెంగాల్ కాంగ్రెస్‌లో ముఠా కలహాలు

హైకమాండ్ జోక్యానికై అసమ్మతివర్గీయుల ప్రతినిధివర్గం త్వరలోనే ఢిల్లీ వెళ్ళే సూచన

కలకత్తా, మార్చి 8: పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రిపై, నాటి డిప్యూటి ముఖ్యమంత్రి శ్రీ బిజయ్‌సింగ్‌నహార్ విశేషంగా విమర్శిస్తూ వ్యాఖ్యానాలు చేసినందుకు ఆయనపై తగు చర్య గైకొనాలని 30 మంది శాసనసభ్యులు చేసిన విజ్ఞప్తిని పరిశీలించడానికై నిన్న ఏర్పాటైన కాంగ్రెసు అసెంబ్లీ పార్టీ సమావేశం శాసనసభ్యులు తమ సాధకబాధకాలు తెలిపేందుకు వారానికి మూడుసార్లు సమావేశం అవ్వాలని నిర్ణయం గైకొన్నది.

కాని ఆనంతరం వాటిల్లిన పరిణామాలను బట్టి చూస్తే, పార్టీలో ముఠాతగాదాలు పార్టీలో బలాబలాలు తేల్చుకొనే పరిస్థితికి దారితీయగలవని స్పష్టం అయినది. ఈ తగాదా ప్రత్యర్థి వర్గాలకు, వారి నాయకులకు మాత్రమే పరిమితం కాలేదు. ముఖ్యమంత్రి శ్రీ ఎస్.ఎస్.రే, పి.సి.సి. అధ్యక్షుడు శ్రీ అరుణ్ మైత్రలను కూడా ఈ తగాదాలోకి లాగారు.

సమావేశానంతరం అసమ్మతివర్గీయులు సంతకాల ఉద్యమం ప్రారంభించారు. పి.సి.సి. సమావేశం జరపడానికి రిక్విజిషన్ ఇవ్వడానికి, మంత్రులు, ఎం.ఎల్.ఏ.లతో బాటు 12 మంది వ్యక్తులకు వ్యతిరేకంగా ముఖ్యమంత్రికి మెమొరాండం సమర్పించడానికి పి.సి.సి.లో తమకు మెజారిటి కలదని వారు అంటున్నారు. మంత్రులు, ఎం.ఎల్.ఏ.లపై అవినీతి ఆరోపణలను దర్యాప్తు చేయడానికి వారు వినతి పత్రం సమర్పించాలని సంకల్పించారు. ఏ నాయకునికి అనుకూలంగాగాని, వ్యతిరేకంగా గాని సంతకాల ఉద్యమం ప్రారంభించలేదని ముఖ్యమంత్రి సలహా యిచ్చారు. ముఠా రాజకీయాలు, అధికార దుర్వినియోగం, రాజకీయ కార్యక్రమాల కొరత, నిష్క్రియత్వం ఈ నాలుగు అంశాల ప్రాతిపదికగా పి.సి.సి సమావేశం జరపాలని అసమ్మతి వర్గీయులు కోరుతున్నారు.

పి.సి.సి. అధ్యక్షుని తొలగించడమే ఈ చర్యల వెనుక అంతర్యం. ఇందుకు ఆగ్రహావేశాలతో పార్టీ వ్యతిరేక కార్యకలాపాలు సాగిస్తున్న ముగ్గురు ఎం.ఎల్.ఏ.ల పైన సంజాయిషి నోటీసు యిచ్చారు. ఈ నోటీసు వెనుక దురుద్దేశం కలదని అసమ్మతి వర్గీయులు అభిప్రాయపడుతున్నారు.

శ్రీ నాహర్ వ్యాఖ్యానాలు చాలామంది ఎం.ఎల్.ఏ.లకు నచ్చకపోయినా ఆయనపై సంతకాల ఉద్యమం ప్రారంభించడం సభ్యులలో చాలామందికి కోపం తెప్పించింది.

ముఖ్యమంత్రి శ్రీ రే శ్రీ నాహర్ పేరును ప్రస్తావించలేదు. కాని ఎవరైనా వివాదాత్మక విషయాన్ని లేవనెత్తాలంటే ఆయన మొదట పార్టీ నుండి రాజీనామా చేయాలని అన్నారు.

గవర్నర్ ప్రసంగంపై అసెంబ్లీలో ప్రసంగిస్తూ శ్రీ నాహర్ (శ్రీ పి.సి. సేన్ మంత్రివర్గంలో మంత్రి) శ్రీ పి.సి.సేన్ దొంగ అని అంటూ ఎవరూ కూడా విజాయితీపరుడు కాలేడు. శ్రీ సేన్‌కు ప్రమేయం వున్న ఏ సంఘటననైనా ఉదాహరణగా యివ్వండి'' అని అన్నారు.

1969లో పార్టీలో చీలిక వచ్చినంతవరకు, శ్రీ రే, శ్రీ అతుల్యఘోష్, శ్రీ పి.సి. సేన్ నాయకత్వం క్రింద పనిచేశారు అని శ్రీ నాహర్ అన్నారు. శ్రీ ఘోష్ కొరకు బ్రిటన్ నుండి శ్రీ రే కానుకలు కూడా తెచ్చేవారు అని ఆయన అన్నారు.

పార్టీ అంతఃకలహాలలో జోక్యం లేని నాయకులు లేరు. ఇరువర్గాల వారికి ఆమోదయోగ్యమైన నాయకుడు అసలే లేరు.

ఈ వ్యవహారంలో హైకమాండ్ జోక్యం కల్పించుకోవాలని అర్థించడానికి అసమ్మతి వర్గీయుల బృందం త్వరలో ఢిల్లీ వెళ్లనున్నది.

ఆదిలాబాదులో ఎర్రవాగుకు ఆనకట్టలు

పాక్ కాందిశీకుల పునరావాస ప్రాజెక్టు

హైదరాబాద్, మార్చి 8: ఆదిలాబాద్ జిల్లాలో ఎర్రవాగుమీద ఎగువ, దిగువ ఆనకట్టలకు కేంద్ర ప్రభుత్వ పర్యాప్తశాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, రాష్ట్ర ప్రభుత్వకార్మికశాఖమంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసులు శంకుస్థాపనలు జరిపారు.

తూర్పు పాకిస్తాన్ నుండి వలసవచ్చిన వారి పునరావాసానికి ఏర్పాటుచేసిన ఇసుగావ్ ప్రాజెక్టులో ఈఆనకట్టల నిర్మాణం ఒకభాగం. మొదటి పంటకు 120 హెక్టారుల భూమికి సేద్యపునీటి సౌకర్యం రెండవ పంటకు 400 హెక్టారుల సేద్యపు నీటిని సరఫరాచేసే ఈ ప్రాజెక్టు నిర్మాణానికి రు. 30 లక్షలు వ్యయం అవుతుంది. ఇసుగావ్ ప్రాజెక్టు 1965 లో 600 కుటుంబాల పునరావాసానికి ప్రారంభించారు. తర్వాత మరికొందరు కాందిశీకులు వచ్చారు. ప్రస్తుతం 1285 కుటుంబాలు వున్నాయి.

లిఫ్టు ఇరిగేషన్ మళ్లింపు పథకాలకు రు. 3 కోట్లు

ప్రభుత్వానికి సాగర్ కుడికాలువ ఆయకట్టుదార్ల విజ్ఞప్తి

నరసరావుపేట, మార్చి 8: లిఫ్టు ఇరిగేషన్ పథకంలో వృథా ఆయే మురుగు నీటిని మళ్లించేందుకు అవసరమైన నిర్మాణ కార్యక్రమాలను వెంటనే చేపట్టడానికి ప్రభుత్వం రు. 3కోట్లు మంజూరు చేయాలని నాగార్జునసాగర్ కుడికాల్వ ఆయకట్టుదార్ల సంఘం నేడు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

50 వేల ఎకరాలలో మాగాణి పంటలు పండించడానికి ఈ నీరు వినియోగిస్తారు.

శ్రీ పి. దశరథరామయ్య అధ్యక్షత వహించారు. కార్యదర్శి శ్రీ ఎం. వి. చౌదరి నివేదిక సమర్పించారు. తీర్మానాలను ఆయనే ప్రవేశపెట్టారు. ప్రధాన కార్య పనులు పూర్తి చేసేందుకు రైతుల కోర్కెలను పరిశీలించి ఆపనులు జరపడానికి ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని ఈ సభ కోరింది.

12, 13, 14, 15 బ్లాకులలో పనులు కూడా 1973 ముందుగా పూర్తి అయి నీరు సరఫరా చేయాలని ఈ సమావేశం కోరింది.

వ్యవసాయ, వాణిజ్య ఉత్పత్తులను నిర్బంధాలు లేకుండా రైతులు ఎక్కడపడితే అక్కడ విక్రయించుకొనేందుకు అనుమతి ఇవ్వాలని ఈ సభ కోరింది.

శ్రీయుతులు వై. వెంకటరావు (ఎం.ఎల్.ఏ.) విజయరాఘవానుజం (ఎం.ఎల్.ఏ.) పి. కోటయ్య (పి.సి.సి. కార్యదర్శి) శ్రీ వై. ఇన్నయ్య, బి. వెంకటరామిరెడ్డి ప్రభృతులు పెనాల్టీలు రద్దుచేయవలసిందిగా కోరారు.

చేనేత కార్మికులకు నూలు పంపిణీలో ప్రభుత్వ వైఫల్యం

లోక్‌సభలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 8: సకాలంలో, కావలసినంతగా నూలు పంపిణీ చేయడంలో ప్రభుత్వం విఫలమైనందున దేశంలో వేలాది నేతపనివారి పరిస్థితి కడుదయనీయంగా పరిణమించి, జీవనోపాధికై వారి స్వస్థలాలను విడిచిపోవలసిన గడ్డుస్థితి ఏర్పడినదని, కాంగ్రెస్‌తోబాటు పలువురు ప్రతిపక్షాల సభ్యులు లోక్‌సభలో నేడు ప్రభుత్వాన్ని తీవ్రంగా విమర్శించారు.

సభలో యీ అంశంపై ఒక సావధాన తీర్మానంపై చర్చ జరిగింది.

సభ్యుల ప్రశ్నలకు వాణిజ్యశాఖ మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ బదులు చెప్పారు.

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ సమస్యల గురించి సమగ్రమైన పరిశీలనజరిపే నిమిత్తం శ్రీ శివరామన్ నాయకత్వంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారని, చేనేత కార్మికుల పూర్తి వివరాలు తెలియకుండా ప్రభుత్వం వారి సంక్షేమానికి చర్యలు గైకొనడం కష్టసాధ్యమని, అందు చేత చేనేత కార్మికులజనాభా లెక్కల సేకరణకు కొంత మొత్తాన్ని కేటాయించారని, శ్రీ చటోపాధ్యాయ తెలిపారు.

ఈ వివరాల సేకరణను బట్టి ప్రభుత్వం అసలు సమస్యను అంచనావేసి, తగు సత్వర చర్యలు గైకొనగలదని, ఆయన అన్నారు.

ఇది యిలా వుండగా ఉత్పత్తిదారులకు ప్రోత్సాహకరమైన రీతిలో ధరలు నిర్ణయించడానికై నూలు ధరలను పెంపు చేసే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, అయితే అనవసరపు ధరల పెరుగుదలను మాత్రం అరికట్టడం జరుగుతుందని'', ఆయన స్పష్టం చేశారు.

'నేత కార్మికుల స్థితిగతులను మెరుగు పరచడంలో ప్రభుత్వం తగు శ్రద్ధలో వ్యవహరించాలని పలువురు సభ్యులు కోరారు.

ఇది యిలా వుండగా బొంబాయిలోని నూలుమిల్లులయజమానుల నుండి రు. 65 లక్షల మేరకు కాంగ్రెస్ నిధులు సేకరించినదంటూ శ్రీ మధులిమాయే చేసిన ఆరోపణ సత్యదూరమని, శ్రీ చటోపాధ్యాయ స్పష్టం చేశారు.

గుజరాత్ అసెంబ్లీ రద్దుకై ఆత్మహత్యకు సి. పి. ఐ. నాయకుని విఫలయత్నం

భావనగర్, మార్చి 8: గుజరాత్‌అసెంబ్లీని రద్దుచేయాలన్న కోర్కెకు మద్దతుగా, నెడు పల్లెలవెంబడి ఆత్మహత్య చేసుకోడానికి ప్రయత్నించిన గరియధార్ తాలూకా, సి. పి.ఐ. కార్యదర్శి శ్రీ హబీబ్‌భాయ్ దురాజాను పోలీసులు అరెస్టు చేశారు.

అరెస్టుచేసిన పిమ్మట, శ్రీ దురాజాను చికిత్స నిమిత్తం పోలీసులు ఆసుపత్రిలో చేర్చారు.

దక్షిణ ఆహారమండలం ఏర్పాటుకు కేరళ షరతులు

బియ్యం సప్లయికి కేంద్రం హామీ ఇస్తేనే తప్ప, తాము సమ్మతించేది లేదని ముఖ్యమంత్రి ప్రకటన

త్రివేండ్రం, మార్చి 8: ప్రభుత్వ పంపిణీ వ్యవస్థకు సరిపోయినంత స్థాయిలో రాష్ట్రానికి ఆహారధాన్యాలను సమృద్ధిగా సమకూర్చడానికి కేంద్ర ప్రభుత్వం సంసిద్ధమైనప్పుడు మాత్రమే దక్షిణ ఆహారమండలం ఏర్పాటుకు కేరళ ప్రభుత్వం అంగీకరించగలదని కేరళ ముఖ్యమంత్రి శ్రీ సి.అచ్యుతమీనన్ నేడు రాష్ట్ర అసెంబ్లీలో స్పష్టం చేశారు.

రేషనింగ్ పద్ధతిని నిర్వహించడానికి సమృద్ధిగా బియ్యం నిల్వలు సప్లయి చేయగలమని కేంద్రం హామీ యివ్వకుండా, ఆహార మండలాన్ని పునరుద్ధరించడం రాష్ట్రానికి మిక్కిలి ''హానికరం'' కాగలదని శ్రీ అచ్యుతమీనన్ హెచ్చరించారు.

శ్రీ కె.ఎం.జార్జి (కె.సి) అడిగిన ప్రశ్నకు శ్రీ మీనన్ సమాధానమిస్తూ, దక్షిణ ఆహార మండలం ఏర్పాటుకు కేంద్రానికి ఎట్టి అభ్యంతరం లేదని కేంద్ర ఆహార శాఖ సహాయ మంత్రి శ్రీ ఏ.పి.సిండే చేసిన ప్రకటన తమ దృష్టికి వచ్చినదని అన్నారు. అయితే ఈ ప్రతిపాదనలోని అంశాలను, చిక్కులను తీవ్రంగా పరిశీలించవలసి వున్నదని ఆయన అన్నారు.

దక్షిణ ఆహారమండలం ఏర్పాటు చేయడమంటే, కేంద్ర ప్రభుత్వ బాధ్యత మరి యింకేమాత్రం వుండబోదన్నదే భావమైతే, దానివల్ల రాష్ట్రానికి నష్టం ఎక్కువగా వుండగలదని ఆయన హెచ్చరించారు.

అయితే ఇందుకు సంబంధించి యింకా తుది నిర్ణయం గైకొనలేదని శ్రీ అచ్యుతమీనన్ చెప్పారు.

కేరళకు 15వేల టన్నుల బియ్యం సప్లయి చేయగలమని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి చేసిన ప్రకటన కొత్త ఏమీకాదని నిజానికి ప్రతి సంవత్సరం 15 వేల టన్నులకు తమిళనాడు సప్లయి చేస్తున్నదని ఆయన అన్నారు.

కేంద్రానికి యివ్వవలసిన మొత్తంలో ఆహారధాన్యాలను తమిళనాడు పూర్తిగా యిచ్చివేసి, తర్వాత ఇతర రాష్ట్రాలకు అదనంగా సప్లయి చేస్తే అందుకు అభ్యంతరం వుండబోదని కేంద్రం చెబుతున్నదని శ్రీ జోసెఫ్‌కు శ్రీ అచ్యుతమీనన్ వివరించారు.

మరొక ప్రశ్నకు హోంమంత్రి శ్రీ కె. కరుణాకరన్ సమాధానమిస్తూ, మార్చి రెండవ తేదీనాటికి కేరళలో ఫుడ్‌కార్పొరేషన్ గిడ్డంగులలో 111800 టన్నుల బియ్యం వున్నట్లు తెలియజేశారు.

'వజ్రోదరి'

బొంబాయి, మార్చి 8: ఇక్కడి ఒక ఆస్పత్రిలో డాక్టర్లు, పోలీసులు రు. 20 వేల విలువచేసే వజ్రాలను కడుపులో దాచుకున్న 20 ఏళ్ల యువతిని వేయి కళ్లతో కనిపెట్టి వున్నారు.

ఈ యువతి కొంతకాలం క్రిందట వజ్రాలను పరీక్షించే నెపంతో ఇక్కడి ఒక వజ్రాల షాప్‌కు వెళ్లి రు. 42 వేల విలువ చేసే వజ్రాలను మింగివేసిందట. పిటిలో ఒక వజ్రం విలువ రు. 20 వేలు. ఆ వజ్రం ఆమె పొట్టలో నుంచి మామూలుగా బయటకు వచ్చేశాయి. కాని మిగతావి మాత్రం ఎక్కడున్నాయో తెలియలేదు.

ఆమె ఎక్స్‌రే పరీక్ష చేసిన ఆ వజ్రాలు ఆమె పొట్టలో ఎక్కడున్నాయో తెలియ లేదని ఆస్పత్రి అధికారులు తెలిపారు.

ప్రముఖ సినీనటుడు శ్రీ చంద్రబాబు మృతి

మద్రాసు, మార్చి 8: ప్రముఖ తమిళ హాస్యనటుడు, గాయకుడు శ్రీజె.పి.చంద్రబాబు (42) కొద్దికాలం అస్వస్థత పిమ్మట నేటి ఉదయం యిక్కడి తమ నివాసంలో మరణించారు.

ధన అమరావతి చిత్రంతో తమిళ సినీరంగంలో ప్రవేశించిన శ్రీ చంద్రబాబు వందకు పైగా చిత్రాలలో నటించారు. ఆజాద్ మీనా, పుదయల్, మరగతం వంటి చిత్రాలలో నటనతో శ్రీ చంద్రబాబు పేరు గాంచారు.

శ్రీచంద్రబాబు తూత్తుకుడి స్వాతంత్ర్య యోధుడైన శ్రీజె.పి. రోడ్రిగ్స్ కుమారుడు.

శ్రీ చంద్రబాబు కుటుంబానికి మిత్రుడైన పాతకాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ ఆయన నివాసానికి వెళ్లి శ్రద్ధాంజలి ఘటించారు.

శ్రీ చంద్రబాబు మృతికి సంతాప సూచనగా నేడు మద్రాసులోని అన్ని స్టూడియోలను మూసివేశారు.

విషంకలిసిన కల్లు త్రాగి 7 గురి మృతి

గయ, మార్చి 8: బుద్ధగయ బ్లాక్‌లోని బాధువా గ్రామంలో నిన్న విషపూరిత కల్లు తీసుకొన్న 7 గురు వ్యక్తులు మరణించారు. మరి 12 మంది స్పృహ కోల్పోయారు.

హోలీ పండుగకు ముందు వేడుకలు జరుపుకొంటున్న 50 మంది హరిజనులు కల్లు త్రాగగా, విషమువలలో కొంతమంది అపస్మారకం వచ్చి పడిపోయారు. వారిలో 7 గురు మృతిచెందారు.

శ్రీ టి. టి. కృష్ణమాచారికి తమిళనాడు అసెంబ్లీ శ్రద్ధాంజలి

మద్రాసు, మార్చి 8: నిన్న ఉదయం మరణించిన మాజీఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారికి తమిళనాడు శాసనసభ నేడు జోహార్లు అర్పించింది. ప్రశ్నోత్తరాలకాలాన్ని రద్దు చేస్తూ ఆయనపట్ల గౌరవప్రపత్తులతో సభను 40 నిముషాలపాటు వాయిదా వేశారు.

సభ నాయకుడు శ్రీ వి. ఆర్. నెడుం చెళియన్ ప్రతిపాదించిన సంతాపతీర్మానాన్ని సభవారు ఆమోదించారు. శ్రీ టి. టి. కె. పట్ల గౌరవసూచకంగా సభవారు ఒక నిమిషం మౌనం పాటించారు.

1937—39 మధ్య శ్రీ టి. టి. కె. దక్షిణ భారత వాణిజ్య మండలి ప్రతినిధిగా శాసన సభ్యునిగా ఉన్నారు.

శ్రీ టి. టి. కె. బహుముఖ ప్రతిభాశాలి అని, ఆర్థిక వ్యవహారాలలో ఆరితేరిన నిపుణుడని ప్రతిపక్షాల నాయకులు ప్రశంసించారు.

రాజకీయ వ్యవహారాలలో బాగా పండిపోయిన రాజనీతిజ్ఞుడని, గొప్ప ఆర్థిక ప్రవీణుడని శ్రీ నెడుం చెళియన్ అభివర్ణించారు. తమిళనాడు అసెంబ్లీ, పార్లమెంటు, రాజ్యాంగ పరిషత్, కేంద్ర మంత్రివర్గంలోను శ్రీ టి. టి. కె. నిర్వహించిన పాత్రను గూర్చి ప్రస్తావిస్తూ ఆయన మరణం వల్ల ప్రత్యేకించి తమిళనాడుకు తీరని లోటు అని శ్రీ నెడుం చెళియన్ అన్నారు.

భారత రాజకీయరంగంలో శ్రీ టి. టి. కె. చెరగని ముద్ర వేశారని స్వతంత్ర భారత దేశపు ఆర్థిక వ్యవస్థకు రూపు రేఖలు తీర్చిదిద్దిన అగ్రశ్రేణి రాజకీయవేత్త అని పాత కాంగ్రెస్‌వర్గం నాయకుడు శ్రీ ఆర్. పొన్నప్ప నాడార్ అన్నారు. అయన గొప్ప ఆర్థిక వేత్త, మంచి పరిపాలనా దక్షుడు. ప్రజాస్వామ్యవాది సోషలిజం విజేత. శ్రీ టి. టి. కె. వంటి ప్రతిభాశాలులను దేశం కోల్పోవడం దురదృష్టకరం. ఆయన ఆదర్శాన్ని రాజకీయవేత్తలు అనుసరించాలని శ్రీ నాడార్ అన్నారు.

ఆర్థిక శాస్త్రంలో శ్రీ కృష్ణమాచారి ప్రతిభా వ్యుత్పత్తులను బాగా అభివృద్ధి చెందిన పాశ్చాత్య దేశాలలోని ఆర్థిక నిపుణులు కూడా ప్రశంసించారని, అయనలో పారిశ్రామికవేత్త, రాజకీయవేత్త ప్రతిభల్ని సంతరించుకొన్నారని, ప్రగతిశీలక భావాలు గల శ్రీ టి. టి. కె. మరణం వల్ల రాజకీయ రంగంలో తీరని వెలితి ఏర్పడిందని శ్రీ హెచ్.వి.హాండే (అన్నా డి. ఎం. కె.) అన్నారు.

చైనానుంచి జపాన్‌కు సప్లయిచేసే ఆయిల్ ధర హెచ్చింపు

టోక్యో, మార్చి 8 చైనాకూడా తన ఆయిల్ ధరలను పెంచేసింది. అరబ్‌ఉత్పత్తిదారులతోపాటు, జపాన్‌కు తాము సప్లయి చేస్తున్న ఆయిల్‌ధరను చైనా దాదాపు నాలుగురెట్లు పెంచింది.

ఫలితంగా చైనా ఆయిల్ పట్ల జపాన్‌కు ఆసక్తి తగ్గింది.

పీపాఆయిల్‌ధర గత సంవత్సరంలో 3.94 డాలర్లు వుండగా, చైనా ఇప్పుడు దానిని 14.80 డాలర్లకు హెచ్చించినట్లు, చైనానుంచి ఆయిల్‌ను దిగుమతి చేసుకునే సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు.

వెనుకబడిన వర్గాల విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు

కలెక్టర్ ప్రకటన

వరంగల్, మార్చి 8: మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులైన 102మంది షెడ్యూలు కులాల విద్యార్థులకు రు. 48,950 లు కేంద్ర ప్రభుత్వ స్కాలర్‌షిప్ పథకం క్రింద మంజూరు చేయబడినట్లు జిల్లా కలెక్టరు శ్రీ మాధవరావు తెలియజేశారు. అలాంటి 123 మంది వెనుకబడినవర్గాల విద్యార్థులకు స్టేట్ నాన్ రెసిడెన్షియల్ స్కాలర్‌షిప్‌ల క్రింద రు. 16,937 లు మంజూరు చేయబడినవి. అలాంటి 134 మంది ఆర్థికంగా వెనుక బడిన వర్గాల విద్యార్థులకు రు. 19,974 లు పంపిణీ చేయబడినవి. ఏడుగురు హరిజన క్రిస్టియన్ విద్యార్థులకు 958 లు ఇవ్వబడినవి. స్కాలర్ షిప్‌ల వికేంద్రీకరణపథకం క్రింద వరంగల్ జిల్లా కలెక్టరు వీటినిమంజూరు చేశారు.

తెలుగునాడు

విజయనగరం

స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ శాసనసభ్యుడు శ్రీ జి. వి. అప్పలస్వామి షష్టిపూర్తి ఉత్సవం యిటీవల విజయనగరంలో వైభవంగా జరిగింది. రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమాలలో రాష్ట్రంలోని వివిధ రాజకీయ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, అధికారులు, అనధికారులు, శాసనసభ్యులు పాల్గొన్నారు. రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, మధ్యతరహా నీటిపారుదలశాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు: కార్మికశాఖ మంత్రి శ్రీ ఎల్. లక్ష్మణదాసు శ్రీ అప్పారావుతో తనకుగల చిరకాల అనుభవాలను వెల్లడించారు. శ్రీ అప్పారావు విశాఖజిల్లాకు విశేషించి శృంగవరపుకోట తాలూకాకు చేసిన సేవలను వారు శ్లాఘించారు. శ్రీ తెన్నేటి విశ్వనాథం శ్రీ గౌతు లచ్చన్న శ్రీ ఎస్. వైడితల్లి నాయుడు శ్రీ అప్పారావును ప్రజల మనిషిగా ప్రస్తుతించారు. ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొని పలుమార్లు జైలుశిక్షలు అనుభవించారనీ వెనుకబడినవారికై కృషిచేస్తున్న నాయకుడని వారు కొనియాడారు. శ్రీయుతులు బుచ్చినాయుడు సింహాద్రి నాయుడు ధర్మారావు పాలవెల్లి అప్పడు దొర. చలపతిరావులు శ్రీ అప్పారావు ఆపద్దాన్ని గురించి దానధర్మాలు గురించి మాట్లాడారు. తొలుత శ్రీ అప్పారావును 60 జతల ఎడ్ల రథంపై వూరేగించారు. శ్రీ అప్పారావుకు రాష్ట్రపతిశ్రీ వి. వి. గిరి ప్రధానమంత్రిశ్రీమతి ఇందిరాగాంధీ గవర్నర్ శ్రీ ఖండూభాయి దేశాయి, శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి శ్రీ ఎన్. జి. రంగా ప్రభృతులు శుభాకాంక్ష లందజేశారు.

తాడేపల్లిగూడెం

ది తాడేపల్లిగూడెం క్లాత్ మర్చెంట్స్ అసోసియేషన్ అధ్యక్షుడుగా శ్రీ జీలి అప్పారావు ఎన్నిక అయ్యారు. యింకా శ్రీ ఆళ్ల రాములు ఉపాధ్యక్షుడుగా, శ్రీ మావిడి వెంకటేశ్వరరావు కార్యదర్శిగా శ్రీ వెలగల చంద్రశేఖరరెడ్డి సహాయ కార్యదర్శిగా శ్రీ కరి వెంకట్రావు కోశాధికారిగా ఎన్నిక య్యారు. మరి 10 మంది సభ్యులుకూడా.

మల్కిపురం

మల్కిపురం కళాశాలకు నూతనంగా రు. 30 వేలతో నిర్మించబడిన లెక్చరర్ బ్లాక్‌కి మార్చి 4 వ తేదీన శ్రీ రుద్రరాజు రామలింగరాజు ప్రవేశోత్సవం జరిపారు. కమిటి అధ్యక్షుడుగా శ్రీ రామలింగరాజు అధ్యక్షతవహించిన సమావేశానికి పలువురు ప్రముఖులు వచ్చారు. శ్రీ మంగెన సత్యనారాయణ మూర్తి, శ్రీ రుద్రరాజు భీమరాజు, శ్రీ మంగెన వేణుగోపాలం, శ్రీ కామరాజు శ్రీరామారావు, కాలేజీ అభివృద్ధి గురించి సూచనలు చేశారు. ప్రిన్సిపల్ మేజర్ ఎ. ఎస్. ఎన్. మూర్తి కృతజ్ఞతలు తెలియ చేశారు.

నవినేటిపల్లి

నవినేటిపల్లి లూథరన్ హైస్కూలు రజతోత్సవం మార్చి 1 న జరిగింది. శ్రీ ఎ. ఎస్. గోపాల్ అధ్యక్షత వహించారు. రెవరెండ్ ఎస్. డబ్ల్యు. స్మిత్‌నర్ శిలాపత్ర నిక్షేపణం చేశారు. శ్రీ పి. చార్లెస్‌బీ రుమమ పెట్టడానికి అనుమతి కోరుతూ తీర్మానాన్ని ప్రధానోపాధ్యాయుడు చేశారు. శ్రీయుతులు గోపరాజు సుందరరావు, అల్లూరు కృష్ణంరాజు పలువురు మాట్లాడారు. ఆటలపోటీల విజేతలకు శ్రీ స్మిత్‌నర్ బహుమతులు అందచేశారు.

డోర్నకల్

జిల్లెళ్లమూడి అమ్మ, మాతృశ్రీ అనసూయాదేవి మార్చి 10 వ తేదీ సాయంత్రం డోర్నకల్‌లో భక్తకోటికి దర్శన మిస్తారు. మార్చి 9 వ తేదీ రాత్రి గం. 9—00 లకు పూర్ణకుంభంతో, వేదపారాయణతో అమ్మకు స్వాగతం యిస్తారు. మార్చి 10 వ తేదీ సా. గం. 5—00 లకు వూరేగింపు, గం. 7—00 లకు శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి ఉపన్యాసం గం. 7—30 లకు వాటర్‌టాంక్ గ్రౌండ్ సందు అమ్మదర్శనం, గం. 8—30 లకు శ్రీ ముదిపాక అప్పలాచారి హరికథ కాలక్షేపం, సంకీర్తన జరుగుతాయి.

మురిపాలెం

కృష్ణాజిల్లా, దివి తాలూకా మురిపాలెం గ్రామంలో మార్చి 13 వ తేదీనుండి 18 వ తేదీ వరకు శ్రీ రాధాసమేత శ్రీకృష్ణస్వామి వారి ప్రతిష్ఠా కార్యక్రమం శ్రీ రామశరణ్ గారి ఆధ్వర్యాన జరుపబడుతుంది.

పొన్నమండ

పాతోన్నవరం సమితికి చెందిన పొన్నమండ గ్రామ పంచాయతీ మొదటివార్డు ఉప ఎన్నికలో శ్రీ తెల్లాకుల రామమూర్తి గెలిచారు.

రాజోలు

మల్కిపురం మందిరం వద్ద శ్రీ అవతార్ మెహర్‌బాబా 80 వ జయంతి జరిగింది. శ్రీ పి. భావరాజు పతాకోత్సవం చేశారు. శ్రీ మంగెన సత్యనారాయణమూర్తి అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ స్వామి రామానంద, శ్రీ స్వామి రాజేశ్వరానంద: శ్రీ స్వామి జన్మానంద, మాతాజీ ప్రసంగించారు. హరికథ, భజనలు జరిగాయి.

మోరి

మోరి మహాలక్ష్మమ్మ ఆలయంలో స్వర్గీయ శ్రీ ముప్పర్తి మహాలస్వామి చిత్రపటాన్ని 4 న ఆవిష్కరించారు. సర్పంచ్ శ్రీ ముప్పర్తి సీతాస్వామి ప్రభృతులు పాల్గొన్నారు. శ్రీ మహాలస్వామి కుమారుడు శ్రీ సత్యనారాయణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

సత్తుపల్లి

సత్తుపల్లి గ్రామ పంచాయతీకి శాశ్వత మంచినీటి పథకం అమ్మంజల్లా అధికారి మంజూరు చేశారు. మొత్తంగా రు. 30 వేల గ్రామ పంచాయతీ విరాళం చెల్లించవలసిందిగా సర్పంచ్‌కు తెలిపారు.

అయ్యగారిపేట

సత్యపలి తాలూకా అయ్యగారిపేటలో ఇటీవల అగ్నిప్రమాదం సంభవించి శ్రీమతి సుగ్గుల సీతమ్మ ఇల్లు దగ్ధమైంది.

మార్కాపురం

మార్కాపురం కిరాణా వర్తకులం టటవర్తి వెంకటరత్నం, వారిచెర్ల చిన వెంకటసుబ్బయ్య, వారిచెర్ల వెంకట సుబ్బరత్నం అనువారు రంగు కలిపిన కందిపప్పు అమ్మినారనే ఆరోపణపై మునిసిపల్ ఫుడ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ వి. రాయుడు కేసు దాఖలుచేయగా మార్కాపురం ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ వృషేశ్వరరావు ముద్దాయిలకు ఒక్కొక్కరికి 6 మాసాలు జైలు వెయ్యి రూపాయిలు జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. స్థానిక వర్తకులు మార్చి 5న హర్తాల్ జరిపారు. ఇక్కడ నూనె దుకాణాలు మూసివేశారు.

తిరుమలాయపాలెం

ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ మినిస్టీరియల్ సిబ్బంది సంఘం తిరుమలాయపాలెం సమితిశాఖాధ్యక్షుడుగా శ్రీ బి. వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా శ్రీ డి. చంద్రశేఖరరావు, కోశాధికారిగా శ్రీ జి. కోటేశ్వరరావు ఎన్నికైనారు.

విజయపురి

విజయపురి పట్టణ అభివృద్ధి సంఘం శాసనసభ్యుడు శ్రీ ఎన రాములు అధ్యక్షతన సమావేశమై శ్రీ కె. ఆర్. కృష్ణను అధ్యక్షుడుగా, శ్రీ ఎన్. శంకరయ్య కార్యదర్శిగా శ్రీ ఎస్. సోహనలాల్‌ను కోశాధికారిగా ఎన్నుకున్నది. ఈప్రాంతంలో పరిశ్రమలను నెలకొల్పడానికి వెంటనే చర్యలు గైకొన వలసినదిగా పరిశ్రమల మంత్రికి విజ్ఞప్తి చేసింది.

తెనాలి

శ్రీ దుత్తులూరి సాంబశివరావు కటెవరం పంచాయితీ సర్పంచ్‌గా ఎన్నికైనారు.

• • •

భాగవత విజ్ఞాన సమితి తెనాలిశాఖ అధ్యక్షుడుగా శ్రీ గుంటూరు రాజేశ్వరరావు: కార్యదర్శి, కోశాధికారిగా శ్రీ వేదాంతం లక్ష్మీపతి శాస్త్రి ఎన్నికైనారు.

చాగల్లు

ప్రముఖ పారిశ్రామికవేత్త స్వర్గీయ శ్రీ వెలగపూడి రామకృష్ణ 78 వ జయంతి వి. వి. యస్. మెమోరియల్ రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ అధ్వర్యాన జరిగింది. శ్రీ పి. హెచ్. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ వై. శివరావు స్వాగతం చెప్పారు. శ్రీ పెన్మెత్స సత్యనారాయణరాజు, ప్రభృతులు ప్రసంగించారు.

గ్రహబలం

10-3-74 ఆదివారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ విదియ పగలు12—17, హస్తసాయంకాలం6.27కు, చాతుర్మాస్య ద్వితీయ అదియు తిథి, ఈరోజు వర్జ్య —దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, అద్దె ఇండ్లు మారుట, రుతుశాంతి, వ్యాపారారంభము చేయవచ్చును.

మేషం : అనుకూలమయిన రోజు. చేసిన ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. బంధు మిత్రుల సమస్యల విషయమై శ్రద్ధ చూపుతారు.

వృషభం : అనుకూలమయిన రోజు. మీ ఆలోచనలు కలిసి వస్తాయి. పాపాల కార్యాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. సహచరులు సహకారం లభిస్తుంది.

మిథునం : కుటుంబ సమస్యలు — బంధు మిత్రుల సమస్యలుఉన్నా సౌఖ్యం వుంటుంది. మాట వలుకుబడితో కార్య సాధన, వృత్తిలో లాభం సంభవం.

కర్కాటకం : అననుకూలమయిన రోజు. తలచిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి వృత్తిలో ప్రోత్సాహం లభిస్తుంది. సంఘంలో పలుకుబడి వుంటుంది.

సింహం : తొందరపాటు మాటలవల్ల కార్య హాని జరుగకుండా చూచుకోండి. ఖర్చు కూడబెట్టే ప్రణాళికలుంటాయి.

కన్య : మీ ఆలోచనలు కలిసి వస్తాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి.

తుల : ప్రయాణ సూచనలున్నాయి. ధన వ్యయం ఆడంబరాలకు అధికంగా చేసినా వృత్తిలో ప్రోత్సాహం శ్రమానంతరం కలుగుతుంది.

వృశ్చికం : అనుకూలమయిన రోజు. ఆర్థిక ప్రయోజనం కోసం ఎదురుచూచే వారికి కొంతయినా ఫలితం వుంటుంది. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి

ధనుస్సు : బాధ్యతగల కార్యక్రమాలు నిర్వహించినా, బాధ్యతగల వృత్తి ఉద్యోగాలు సాగించిన సంఘంలో గౌరవం నిలుస్తుంది.

మకరం : కుటుంబ సౌఖ్యం అనుభవిస్తారు. సంఘంలో పలుకుబడి వల్ల కార్యసాధన చేస్తారు. వృత్తిలో సాధారణ స్థితికనసాగుతుంది.

కుంభం : ప్రయాణ సూచనలుంటాయి. అంతరంగికంగా శత్రువులగ్గ బుణబాధలు ప్రభావం వుంటుంది. వృత్తిలో శ్రమాధిక్యత ముఖ్యకార్యాలు వాయిదావేయండి.

మీనం : పలుకుబడితో సాధించలేదని విగ్రహిస్తారు. వృత్తి ఉద్యోగాల గౌరవ ప్రదంగా సాగుతాయి. కుటుంబ సౌఖ్యం లభిస్తుంది.

చక్కెర పరిశ్రమ అభివృద్ధికి మార్కెటింగ్ బోర్డు అవసరం

దక్షిణరాష్ట్రాల ఫాక్టరీల సాంకేతిక నిపుణుల విజప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 8 పంచదార పరిశ్రమ అభివృద్ధికి ధరల స్థిరీకరణ నిమిత్తం పంచదార మార్కెటింగ్ బోర్డును ఏర్పాటు చేయడం అవసరమని నేటి ఉదయం ఇక్కడ దక్షిణభారతదేశం చెరకు, చక్కెర ఫ్యాక్టరీల టెక్నాలజిస్టుల సంఘ సమావేశం విజ్ఞప్తి చేసింది.

హోటల్ నటరాజ్‌లో జరిగిన ఈ సమావేశాన్ని తమిళనాడులోని శక్తిషుగర్స్ చైర్మన్ శ్రీ ఎన్. మహాలింగం ప్రారంభిస్తూ చక్కెరకు స్వేచ్ఛావిఫణిపర, లెవీధరలంటూ వ్యత్యాసం లేకుండా ఒకేవిధమైన నిలకడధర ఉండటానికి చక్కెర పరిశ్రమ మార్కెటింగ్, ఎగుమతుల విషయాలు చూడటానికి ఒక మార్కెటింగ్ బోర్డును ఇప్పటికైనా ఏర్పాటుచేయడం అవసరమన్నారు. టీ,కాఫీ, పొగాకు,కొబ్బరి పీచు, చేతి పరిశ్రమలు, చేనేత పరిశ్రమలకు వివిధ మార్కెటింగ్ బోర్డులు ఏర్పడిన విషయాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

తక్కువ ఖర్చులో ఎక్కువ పంచదారను చెరకునుండి తీయడానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం ఈ సభ జరిగింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ, కర్నాటక ఒరిస్సా రాష్ట్రాలనుండి 100 మంది ప్రతినిధులు హాజరయారు. ధరలనిర్ణయం విషయంలో ప్రభుత్వం శాస్త్రీయ పద్ధతిని అవలంభించాలని శ్రీ మహాలింగం కోరారు. సేద్యం చేయకుండాఉన్న భూములకు నీటి వదుపాయం కల్పించి చెరకును పండించినట్లయితే ఇతర దేశాలకు చక్కెరను ఎగుమతి చేయవచ్చునన్నారు.

గోదావరి జలాల వినియోగం

ఎంపాదసాగర్‌వంటి ప్రాజెక్టుల ద్వారా గోదావరి మిగులునీటిని సముద్రంలోకి వృధాగాపోనివ్వకుండా సేద్యానికి ఉపయోగించినట్లయితే చెరకును ఉత్పత్తి చేయడానికి ఎంతో అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం చక్కెర పరిశ్రమను జాతీయం చేసినట్లయితే ఈనాడు బొగ్గుకు కొరత ఏర్పడినట్లుగానే, చక్కెరకు కూడా కొరత ఏర్పడుతుందని చక్కెర ఫ్యాక్టరీల నిర్వహణలోసామర్థ్యం తగ్గగలదని ఆయనన్నారు. నీటి వనరులు ఎక్కువగాగల ఆంధ్రప్రదేశ్‌లో ఎక్కువ పంచదారఫ్యాక్టరీలస్థాపనకుఅవకాశం కలదని ప్రభుత్వం ఈ విషయంలో ఉదారంగా లైసెన్సులు మంజూరు చేయాలని ఆయన సూచించారు. రు 1000 కోట్లు ఖర్చుచేసి గోదావరి మిగులు నీటిని సద్వినియోగ పరుకోవడానికి తమిళనాడు, కర్నాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు సంయుక్తంగా కృషి జరపాలన్నారు.

ఆధునిక మిల్లింగ్ పద్ధతులపై గోష్ఠిని సహకార చక్కెర ఫ్యాక్టరీల జాతీయ సమాఖ్య చీఫ్ ఇంజనీర్ శ్రీ ఏ.ఎల్.భాటియా నిర్వహించారు. చెరకునుండి ఎక్కువ పంచదార దిగుబడికి అవసరమైన చర్యలను ఈగోష్ఠి రూపొందించగలదని ఆయన ఆశాభావం ప్రకటించారు.

తొలుత శ్రీ వి. ఎం. రావు సంఘం అధ్యక్షులు, కె. సి. లిమిటెడ్ అధినేత స్వాగతం పలుకుతూ తక్కువ వ్యయంతో ఎక్కువ దిగుబడికి అవసరమైన విధానాలను ఈ సదస్సు సూచించాలని కోరారు. శ్రీ కోట రామస్వామి(కార్యదర్శి) సందేశాలు చదివారు. శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్ (ఆంధ్రషుగర్స్ తణుకు) ప్రభృతులు ఈసదస్సులో పాల్గొన్నారు.

ఖమ్మంజిల్లా నక్సలైటు నాయకునిలొంగుబాటు

హైదరాబాద్, మార్చి 8: ఖమ్మం జిల్లా నక్సలైటు దళం నాయకుడు మల్లెల వెంకట నరసయ్య అనే గిరి బుధవారంనాడు పోలీసులకు లొంగిపోయినట్లు పోలీసు ప్రధాన కార్యాలయం నేడిక్కడ ప్రకటించింది.

గిరి 1970 నుండి నక్సలైటుగా ఆయా ప్రాంతాలలో ప్రముఖ పాత్ర వహిస్తున్నాడు. 1973 డిసెంబరులో బూర్గంపహాడ్ తాలూకాలో జరిగిన ఒకహత్యకేసులో యితడికికూడా సంబంధం వుంది.

విశాఖలో బియ్యం కోటా హెచ్చింపు

విశాఖపట్నం, మార్చి 8 : పి కార్డులు వున్నవారికి ఇదివరకు నెలకు ఇచ్చే 15 కిలోల బియ్యం కోటాను 20కిలోలకు పెంచారు.



సాంఘిక సంక్షేమశాఖా మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి ఇటీవల అనకాపల్లిలో కాంగ్రెసు వలంటీర్ల సమావేశంలో ప్రసంగించినప్పటి చిత్రం

కాలేజీ బోధనా పద్ధతులలో మార్పు ఆవశ్యకత

విశాఖపట్టణం, మార్చి 8 : కళాశాలలలో బోధనా పద్ధతులంలోని లోపాలు, కేవలం తరగతి గదులలో లెక్చర్ల పద్ధతి మాత్రమే గాక లెక్చర్లు, వాటితోపాటు ట్యూటోరియల్ పద్ధతిలో చర్చలు ప్రవేశపెట్టవలసిన తక్షణ ఆవశ్యకతను గూర్చి నేడు ఇక్కడ జరిగిన ఆంధ్ర యూనివర్శిటీ కాలేజీల ప్రిన్సిపాల్స్ మహాసభలో వక్తలు అన్నారు.

మూడురోజులపాటు జరుగనున్న ఈ మహాసభను ప్రారంభిస్తూ వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య, తరగతి గదులలో విద్యార్థులకు విషయంపూర్తిగా అవగాహన అయేందుకు గాను విద్యార్థులలో చర్చించవలసిన అవసరం ఎంతైనా వున్నదన్నారు. తన అనుభవం దృష్ట్యా ఏఅధ్యాపకుడు విజ్ఞానం యావత్తు తెలిసినవాడు కాదన్నారు. ప్రతిరోజు అనంతంగా విజ్ఞానం పెరుగుతున్నదని, అధ్యాపకుడు మార్పులను, కొత్త పద్ధతులను పూర్తిగా అవగాహన చేసుకొని శక్తిని పెంచుకోవాలన్నారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, అధ్యాపకులకు పునశ్చరణకు కొన్ని సంస్థలు వుండవలసిన అవసరాన్ని గుర్తించి, అందుకు కొన్ని సంస్థలను ప్రోత్సహిస్తున్నదన్నారు.

ఐదవ ప్రణాళిక రూపొందింపబడుతున్న సమయంలో విద్యాశాఖ ఈ మహాసభ ఏర్పాటుచేసినందుకు ఆయన అభినందించారు.

డాక్టర్ రాధాకృష్ణన్, డాక్టర్ ముదలియార్, డాక్టర్ కోఠారి ముస్సగు వారల నాయకత్వంతో ఏర్పాటు చేయబడిన వివిధ కమిషన్‌లు,విద్యాసంఘాలుమంచి సిఫార్సులు చేసినప్పటికీ, వాటిని అమలు జరపడం అంతగా జరగలేదన్నారు. ఆంధ్ర యూనివర్శిటీలో నూతనంగా ప్రారంభింపబడిన విద్యాశాఖ తరచు అన్ని విషయాలకు సంబంధించిన అధ్యాపకులతోను తక్షణ అవసరాలను గూర్చి చర్చించేందుకు సమావేశాలు ఏర్పాటు చేయగలదని ఆశించారు.

విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ మహాసభకు అధ్యక్షత వహిస్తూ నిర్ణయాలు రూపొందించడంలో విద్యార్థులు, అధ్యాపకులకు కూడా బాధ్యత వుండాలన్నారు. ఉన్న ఆర్థిక వనరులతోనే తాను సంస్థలను నిర్వహించటంలో వ్యాయం కలిగింగాలని ప్రిన్సిపాల్స్‌ను ఆయన కోరారు.

పుదుచ్చేరి గవర్నర్‌కు ప్రతిపక్ష నాయకుల మెమోరాండం

పుదుచ్చేరి, మార్చి 8: పుదుచ్చేరి కాంగ్రెస్ శాసన సభాపార్టీ నాయకుడు శ్రీ ధనకాంత్ రాజ్, డి. యం. కె. శాసన సభాపార్టీ నాయకుడు శ్రీ ఫరూక్ మారికర్, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కామిచెట్టి వేడిక్కడ లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ చెడ్డిలాల్‌ను కలుసుకుని రాష్ట్ర అసెంబ్లీ సమావేశాన్ని మూడు రోజులలోగా ఏర్పాటు చేయాలని కోరారు.

ఈ ముగ్గురు ప్రతినిధులు గవర్నర్‌ను కలుసుకొని ప్రస్తుత ప్రభుత్వం వెంటనే తన బలాన్ని తెలుసుకోకుండా అధికారంలో కొనసాగే నైతిక, చట్టబద్ధమైన హక్కుదానికి లేదని అన్నారు.

అసెంబ్లీ సమావేశాలను వాయిదా వేయడం ద్వారా ప్రభుత్వం ఏదో ప్రయోజనం కోసం ప్రాకులాడుతున్నదని, మైనారిటీ ప్రభుత్వం రాష్ట్రంలో వుండంటే అది ఆత్యయిక పరిస్థితి క్రిందకు వస్తుందని వారు గవర్నర్‌కు విన్నవించారు.

ప్రస్తుతం అధికారంలో గల మైనారిటీ పార్టీ అధికారంలోకి రాగానే తమ బలాన్ని పటిష్టం చేసుకోడానికి ప్రభుత్వాధికారాన్ని దుర్వినియోగం చేస్తూ, అన్ని అనుచితచర్యలను అవలంభిస్తున్నదని, మొత్తం 30నియోజక వర్గాలలోను మిగతా ఇతర ప్రతిపక్షాల సానుభూతి పరులను, కార్యకర్తలను హింసిస్తున్నారని ఈ ముగ్గురు విన్నవించారు.

ఈ పరిస్థితులలో వెంటనే జోక్యం కల్పించుకొని, అసెంబ్లీ సమావేశాన్ని ఏర్పాటు చేయాలని వారు గవర్నర్‌ను కోరారు.

ఈ ముగ్గురు గవర్నర్‌ను కలుసుకొని విడివిడిగా తమ విజ్ఞప్తులందజేశారు. అంతకు ముందు వారు ముగ్గురు గంటసేపు సమాలోచనలు జరిపారు.

ఫైనాన్స్ కమిషన్ సిఫార్సుల అమలుకు లోక్‌సభలో 3 బిల్లులు

న్యూఢిల్లీ, మార్చి 8 : రాష్ట్రాలకు ఎక్కువ నిధులను కేటాయించాలని సూచించిన 6 వ ఆర్థిక కమిషన్ సిఫార్సులను అమలు చేయడానికి దోహదంచేసే మూడు బిల్లులను నిన్న లోక్‌సభలో ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ సుశీలా రోహత్గీ ప్రవేశపెట్టారు. 1974—75, 75—76 సంవత్సరాలలో అన్ని వస్తువులపై విధించే ఎక్సయిజ్ డ్యూటీంపై వచ్చే ఆదాయంలో 20 శాతాన్ని రాష్ట్రాలలో పంపిణీ చేస్తారు.

యూనియన్ ఎక్సయిజ్ డ్యూటీం బిల్లు క్రింద ఈ అవకాశాన్ని కలుగజేశారు. 1976—77, 1977—78, 78—79 సంవత్సరాలలో కేంద్రంవిధించే అనుబంధ ఎక్సయిజ్ డ్యూటీలవల్లవచ్చేనికరాదాయంకూడా రాష్ట్రాలకు లభిస్తుంది. యింతే కాకుండా ఆ సంవత్సరంలోయూనియన్ ఎక్సయిజ్ డ్యూటీలవల్ల రాబడిలో 20 శాతం రాష్ట్రాలకు లభిస్తుంది.

చక్కెర, ప్రత్తి, వస్త్రాలు, రేయాన్ పొగాకు మున్నగు వస్తువులపై విధించిన అదనపు ఎక్సయిజ్ డ్యూటీలవల్ల వచ్చే ఆదాయాన్ని వసూలుచేసి, రాష్ట్రాలకు పంపిణీ చేయడానికి ఆదనపు ఎక్సయిజ్ డ్యూటీల బిల్లు దోహదం చేస్తుంది. అయితే కేంద్ర పాలిత ప్రాంతాలకు లభించే ఆదాయాన్ని మాత్రం తీసివేశే మిగతాది పంచుతారు.

ఎస్టేట్ డ్యూటీ సవరణబిల్లు క్రింద ఫైనాన్స్ కమిషన్ సిఫార్సు చేసిన నిర్ణీత కార్యక్రమం ప్రకారం రాష్ట్రాలకు ఎస్టేట్‌డ్యూటీ ఆదాయంలో వాటా లభిస్తుంది.

ఢిల్లీలో టాక్సీ, ఆటోల చార్జీల హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 8 : రాష్ట్ర రవాణా అధారిటీ రాజధానిలోని టాక్సీ, ఆటో రిక్షాల చార్జీలను హెచ్చించారు.

టాక్సీ చార్జీలు ఇప్పుడు మొదటి 16 కిలోమీటర్లకు రు. 1—30, ఆ తరువాత ప్రతి కిలోమీటరుకు రూపాయి చొప్పున. వెయిటింగ్ చార్జీలు ప్రతి మూడు నిముషాలకు 10 పైసలు చొప్పున వసూలు చేస్తారు. లగేజీ విషయంలో ప్రతి ప్యాకెట్టుకు లోగడ వలె 15 పైసలు వసూలు చేస్తారు.

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా హైదరాబాద్ ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో మార్చి 4వ తేదీనబాలల, మహిళల ఆరోగ్య కేంద్రానికి శ్రీమతి దేవకీరాజమ్మ ప్రారంభోత్సవం జరుపుతున్న దృశ్యం

ప్రత్యేక ట్రిబ్యునల్స్ వలన న్యాయనిర్వహణలో జాప్యం

హైదరాబాద్ సదస్సులో శ్రీ నారిమన్ వివరణ

హైదరాబాద్, మార్చి 8: ఉన్నత న్యాయస్థానాలతో సంబంధంలేకుండా పూర్తిగా స్వతంత్రంగా వ్యవహరించే "ఎడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్" అను వాన దేశంలో ఏర్పాటు చేయుటం ప్రస్తుతానికి సాధ్యం కాదని అదనపు సొలిసిటర్ జనరల్ శ్రీ నారిమన్ నేడు అన్నారు. దేశంలో ఇటీవల కాలంలో వివిధ రకాల శాసనాలు అమలులోకి రావటం, వాటికి సంబంధించిన వివాదాల పరిష్కారం కొరకు ప్రత్యేకంగా ట్రిబ్యునల్‌లను ఏర్పాటు చేయటం జరిగిందని, ఈ అసంఖ్యాకమైన ట్రిబ్యునల్‌ల వలన వివాదాల పరిష్కారంలో మరింత జాప్యం జరుగుతున్నదని శ్రీ నారిమన్ నేడు హైదరాబాద్‌లో "ఎడ్మినిస్ట్రేటివ్‌లా" అన్న అంశంపై సదస్సుకు అధ్యక్షత వహిస్తూ వివరించారు.

సదస్సును మాజీ ప్రధాన న్యాయమూర్తి శ్రీ హిదయతుల్లా ప్రారంభించారు.

భారత దేశంలో ప్రస్తుతం దాదాపు రెండు వేల ట్రిబ్యునల్‌లు పని చేస్తున్నాయని, మొత్తం మీద ఇవి పని చేసే తీరు సంతృప్తికరంగానే ఉన్నదని శ్రీ హిదయతుల్లా అన్నారు. ఈ ట్రిబ్యునల్‌లు మరింత పటిష్టంగా తమవిధులను నిర్వహించటానికై వాటికి మరికొంత "స్వాతంత్ర్యం" అవసరమని ఆయన సూచించారు.

అయితే ప్రత్యేక ట్రిబ్యునల్‌లకు బదులుగా హైకోర్టులలోనే ప్రత్యేక విభాగాలను ఏర్పాటు చేయటం మంచిదని శ్రీ నారిమన్ తన అధ్యక్షోపన్యాసంలో సూచించారు.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావుఎక్బోటే ప్రసంగిస్తూ ప్రభుత్వం విరంకుశాధికారాలను వినియోగించకుండా, పౌరుల ప్రాథమిక హక్కులకు రక్షణ అవసరమని అన్నారు.

ప్రభుత్వ చర్యలు, శాసనాలు, రాజ్యాంగానికి అనుగుణంగా ఉన్నాయా, లేదా? అని పరిశీలించే అధికారాన్ని బాధ్యతను రాజ్యాంగమే న్యాయస్థానాలకు ఇచ్చిందని స్పష్టం చేశారు.

ఉస్మానియా లాకాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ టి. ఎస్. అనంత నారాయణ కూడా ప్రసంగించారు.

1974-75 సీజన్‌లో గోధుమ సేకరణ ధర హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 8: 1974—75 మార్కెటింగ్ సీజన్‌లో గోధుమలకు దేశమంతటా ఒకే విధమైన ప్రొక్యూర్‌మెంట్ ధరను వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సు చేసింది. క్వింటాల్ రు. 10 ల చొప్పున ప్రొక్యూర్‌మెంట్ ధరను హెచ్చించింది. పంపిణీ విధానాన్ని మరింత పటిష్టంగాను, క్రమ శిక్షణతోను నిర్వహించాలని రాష్ట్రాలను కోరింది.

కమిషన్ సిఫార్సుచేసిన ధరలు ఈక్రింది విధంగా ఉన్నాయి.

దేశంలో ఉత్పత్తి అయ్యే ఎర్రగోధుమల ధర క్వింటాలు ఒక్కొంటికి రు. 90 లు. దేశంలో ఉత్పత్తి అయ్యే తెల్ల గోధుమల ధర: మెక్సికన్ రకాల గోధుమల ధర క్వింటాల్ రు. 95 లు. ఇంకా మేలికరం గోధుమల ధర క్వింటాల్ రు. 100 లు.

ప్రస్తుత పంపిణీ పద్ధతిని పునర్వ్యవస్థీకరించాలని కూడా కమిషన్ సిఫార్సు చేసింది. మిగులు రాష్ట్రాలు, తరుగు రాష్ట్రాలకు కూడా ఒక క్రమ శిక్షణకు కట్టుబడి వ్యవహరించాలని పేర్కొన్నారు.

కమిషన్ అందజేసే నివేదికను ఈ నెలాఖరులో ముఖ్యమంత్రుల సమావేశం పరిశీలిస్తుంది.

వారుపోకీసీజన్‌కు ముందు ప్రకటించిన ధరలపై ఈ హెచ్చింపు సూచించబడినట్లు కమిషన్ పేర్కొన్నది.

దేశంలో ప్రొక్యూర్‌మెంట్‌ధర నిర్ణయించేటప్పుడు ప్రస్తుతం ప్రపంచ మార్కెట్‌లో గల గోధుమ ధరలను ప్రాతిపదికగా తీసుకోవాలన్న సూచనను వ్యవసాయ ఉత్పత్తుల ధరల కమిషన్ త్రోసిపుచ్చింది. 1972 లో సగం గడచేవరకూ, ప్రపంచ మార్కెట్ ధరలు దేశంలో ప్రొక్యూర్‌మెంట్ ధరల కన్నా చాలా తక్కువగా ఉన్నవని కమిషన్ తననివేదికలో తెలియ జేసింది.

1973—74 ఖరీఫ్, రబీ పంటల కాలంలోఆహార ఉత్పత్తిని గురించి ప్రస్తావిస్తూ కమిషన్, ఈ ఖరీఫ్ సీజన్‌లో గత సీజన్‌లో కంటె 10 మిలియన్‌టన్నుల మేరకు అధికంగా ఆహారోత్పత్తి జరగగలదని ఆశిస్తున్నది.

హోలీ వేడుకలలో ప్రధాని

(1వ పేజీ తరువాయి)

తర్వాత జనం అంతా మునిసిపల్ గార్డెన్సులో చేరి ఒకరిపై ఒకరు రంగు, రంగుల నీటిని ఖుక్కాయిను చల్లుకున్నారు.

అహమ్మదాబాదులో సంతాపదినం

అహమ్మదాబాద్, మార్చి 8 నేడు హోలీ సందర్భంగా గుజరాత్‌లో పూర్వపు ఆనందోత్సాహాలు కనుపించలేదు.

అహమ్మదాబాద్ సోషలిస్టు పార్టీ నేటి హోలీని సంతాపదినంగా పాటించి, ఇటీవల రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలో మరణించిన వారికి శ్రోహాన్ని ఘటించింది. కొందరు పార్టీ కార్యకర్తలు,సేవాదళ్ దుస్తులు కూడా ధరించారు.

మణిపూర్ మంత్రివర్గం విస్తరణ

కొత్తగా 10 మందికి స్థానం

ఇంఫాల్, మార్చి 8 మణిపూర్‌లో ఇద్దరుసభ్యులుగల అలీముద్దీన్ మంత్రివర్గాన్ని నేడు విస్తరించడం జరిగింది. కొత్తగా — ఆరుగురు క్యాబినెట్ మంత్రులు, ముగ్గురు సహాయ మంత్రులు, ఒక డిప్యూటీమంత్రితో సహా మొత్తం పదిమంది మంత్రులను శ్రీ అలీముద్దీన్ తమ మంత్రివర్గంలోనికితీసుకొన్నారు.

రాజభవన్ వద్ద నిరాడంబరంగా జరిగిన ఉత్సవంలో పదిమంది కొత్త మంత్రులచేత గవర్నర్ శ్రీ ఎల్. పి. సింగ్ పదవీప్రమాణ స్వీకారాలు చేయించారు.

పదిమంది కొత్త మంత్రులలో ఐదుగురు మణిపూర్ పీపుల్స్ పార్టీ వారు కాగా, ముగ్గురు మణిపూర్ హిల్ యూనియన్‌కు చెందినవారు. తక్కిన ఇద్దరిలో ఒకరు సోషలిస్టు పార్టీవారు కాగా, మరొకరు కుకీ నేషనల్ అసెంబ్లీ పార్టీకి చెందినవారు.

పాడిరూపంలో ప్రొటీన్

హాంబర్గ్, మార్చి 8: పశ్చిమ జర్మనీ సైంటిస్టుల బృందం మాంస కృత్తులను చౌకగా లభించే చెల్లని పాడిరూపంలో తయారు చేసింది. ఆహారంలేక కృశించే లక్షలాది ప్రజల ప్రాణాలను ఈపొడి కాపాడడంలో సహాయపడగలదు. 100 గ్రాముల పొడి 1400 గ్రాముల రొట్టెతో సమానం. దీనికి రుచి ఏమీ ఉండదు. దీనిని మాంస కృత్తులు తక్కువగా ఉన్న ఆహారంతోగాని, కాఫీవంటి పానీయంలో గాని కలుపుకొని తీసుకోవచ్చును.

హిందుస్థాన్ షిప్‌యార్డు అధికారి బర్తరఫ్

హైదరాబాద్, మార్చి 8. విశాఖపట్నంలో వున్న హిందూస్థాన్ నౌకా నిర్మాణకేంద్రం స్టోర్స్ సూపరింటెండెంట్ శ్రీ వి. సి. కృష్ణమూర్తి లంచంతీసుకుని మేలురకాల ఉక్కును తక్కువరకం ఉక్కుగా విక్రయించారనే ఆరోపణపై ఆయనను సర్వీసునుంచి బర్తరఫ్ చేసినట్లు నిన్నిక్కడ విడుదలచేసిన ఒకపత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

హైదరాబాద్ ప్రత్యేక పోలీసు విభాగం ఈ వ్యవహారంపై దర్యాప్తు చేసి, ముగ్గురివి సంబంధం ఉన్నదనీ, వారు తమ అధికారాన్ని దుర్వినియోగంచేసి రు. 2 వేలు లంచం తీసుకున్నారనీ కనుగొన్నది.

హిందూస్థాన్ షిపుయార్డు మేనేజిమెంటు శ్రీకృష్ణమూర్తిని, 1973 నవంబరు 26వ తేదీని బర్తరఫు చేస్తూ, కాస్ట్ అక్కౌంట్స్ సెక్షన్‌కు చెందిన అసిస్టెంటు శ్రీ చిరంజీవిని ఓస్టేబల్ సెక్షన్‌కు చెందిన అసిస్టెంటు శ్రీ జె. ఎస్. వి. సీతారామయ్యను ఉద్యోగంలోంచి సస్పెండు చేసింది

రాష్ట్రంలో మహిళల విద్యావకాశాలకు ప్రభుత్వ కృషి

హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 8. రాష్ట్రంలో మహిళలకు విద్యావకాశాలను మరింత విస్తృతం చేయడానికి ప్రభుత్వం తీవ్రంగా కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఇక్కడ తెలియజేశారు.

మాడపాటి హనుమంతరావు బాలికల ఉన్నత పాఠశాల 6 వ వార్షికోత్సవ కార్యక్రమాలలో ప్రసంగిస్తూ, ఆయన ఈ విషయాన్ని తెలిపారు.

విశ్వవిద్యాలయ ఆవరణలలో ఇటీవల జరిగిన కొన్ని సంఘటనలు గురించి ప్రస్తావిస్తూ పరీక్షలలో కాపీ కొట్టడం అనుమతించాలని విద్యార్థులు, ప్రొఫెసర్లను బెదిరించడం మామూలు అయిపోయిందని విద్యామంత్రి చెప్పారు.

పరీక్షలలో కాపీకొట్టి సర్టిఫికెట్లను పొందే విద్యార్థులు దేశానికి ఏ విధంగా సహాయ పడతారో అని ఆయన ఆశ్చర్యం ప్రకటించారు.

పాఠశాల మేనేజిమెంటు గౌరవ కార్యదర్శి శ్రీ పి. నరసింహారెడ్డి స్వాగతం పలికారు.

ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి జె. పుంగాయమ్మ బహుమతులు పంపిణీ చేశారు.

పాఠశాల హెడ్ మిస్ట్రెస్ శ్రీమతి డి. కస్తూరి ప్రసాద్ వార్షిక నివేదికను చదివారు.

అక్రమంగా నెలకొల్పిన రైసు మిల్లులపై ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 8. గత సంవత్సరం డిసెంబరు 31 కు ముందు అనుమతి లేకుండా నెలకొల్పిన రైసుమిల్లులన్నింటినీ క్రమబద్ధం చేయడానికిరాష్ట్రప్రభుత్వం నిర్ణయించిందని నిన్నటిక అధికార ప్రకటన వెలువడింది. పర్మిట్లను జారీ చేయడం ద్వారా మిల్లులను క్రమబద్ధం చేస్తారు.

జిల్లా కలెక్టర్ల ద్వారా సివిల్ సప్లయి కమిషన్ రైసుమిల్లులకు పర్మిట్లను జారీచేస్తారు. భవిష్యత్తులో మాత్రం లైసెన్సులు, పర్మిట్లు లేకుండా రైసుమిల్లుల ఏర్పాట్లకు అనుమతించరు.

రాజ్యసభకు శ్రీ రఘునాధరెడ్డి పోటీ

హైదరాబాద్, మార్చి 8 : రాష్ట్ర శాసన సభ నియోజకవర్గం నుంచి రాజ్యసభకు జరిగే ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులుగా పోటీచేస్తూ, కేంద్ర కార్మిక, పునరావాస విషయాలశాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. వి. రఘునాధరెడ్డి, మాజీ శాసనసభ్యుడు శ్రీ వి. పి. కేశవరావు, నేడు నామినేషన్లు దాఖలు చేశారు.

కాంగ్రెసు ఈ నెలాఖరుకు ఖాళీ అయ్యే మొత్తం ఆరు స్థానాలకు పోటీ చేస్తున్నది.

లండన్, మార్చి 8: బ్రిటన్‌లో డిసెంబర్ 31 నుంచి అమలు జరిపిన వారానికి మూడు రోజుల పని పద్ధతి వల్ల ఉత్పత్తిరంగంలో దేశానికి 200 కోట్ల పౌండ్ల నష్టంవాటిల్లినట్లు కొత్త లేబర్ ప్రభుత్వంలో ఇంధనం శాఖ మంత్రి శ్రీ ఎరిక్ వార్లే నిన్న కామన్స్ సభలో తెలిపారు.

ఆయిల్ సంక్షోభంపై అరబ్బులతో చర్చలకుయూరప్ దేశాలయత్నాలు

అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ నిశితవిమర్శ

వాషింగ్టన్, మార్చి 8: ఆయిల్ సమస్యలు సమస్య విషయమై అరబ్బులతో చర్చలు జరపాలని యూరపు దేశాలు చేసుకొన్న నిర్ణయాన్ని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కిసింగర్ తీవ్రంగా విమర్శించారు.

అరబ్ ఆయిల్ ఉత్పత్తిదారులతో సంప్రతింపులకై సమిష్టి ఒడంబడికలనుకుదుర్చుకొనడానికి సంబంధించి తాను స్వయంగా సాగిస్తున్న కృషికి యూరపు దేశాల నిర్ణయం తీవ్రవిఘాతం వంటిదని డాక్టర్ కిసింగర్ అభివర్ణించారు.

సెనేట్ ఫైనాన్స్ కమిటీ సమావేశంలో మిక్కిలి ఉద్రేకంతో డాక్టర్ కిసింగర్ ప్రసంగిస్తూ, ఆ విధంగా అమెరికా—యూరోపియన్ ఒడంబడికలు సాధ్యంకాదని నిరూపితమైనప్పుడు మాత్రమే, మనం స్వయంగా ఏర్పాట్లు చేసుకోవాలి. అందుకు మనలోని, స్వామితల గురించి మనంభయం చెందబోము" అని అన్నారు.

యూరపు—అరబ్ చర్చల ప్రతిపాదన గురించి వారు మాకు ఎన్నడూ చెప్పలేదు" అని కిసింగర్ అన్నారు.

యూరపు దేశాల వైఖరి ఏ విధంగాపున్నప్పటికీ, బహుముఖ ఏర్పాట్లపై యూరపు దేశాలతో సంప్రతింపులకు అమెరికా సంసిద్ధంగానే వున్నదని డాక్టర్ కిసింగర్ స్పష్టం చేశారు.

అంతర్జాతీయ వాణిజ్య వ్యవస్థకు, ఈ ఇంధనం సంక్షోభం అత్యంత తీవ్రమైనసవాల్. ఇంధన సంక్షోభం ఫలితంగా తమ సమస్యను ఏకపక్షంగా పరిష్కరించుకొని, ద్వైపాక్షిక ఒప్పందాలను చేసుకోడానికి వివిధ దేశాలు ప్రయత్నాలు చేసుకొనవలసిన పరిస్థితి ఏర్పడింది. కాని ఇది మన నిర్దిష్ట మార్గం కాదు. కమ్యూనిస్టేతర ప్రపంచంలో బలసంపన్నమైన దేశంగా, బాధ్యతాయుతమైన నాయకత్వాన్ని నిర్వహించవలసిన విధుక్తధర్మం ఆనేరికాపై వున్నది. సమిష్టి ప్రయోజనంకోసం అన్ని వాణిజ్య సంపన్న దేశాలు సంఘటిత చర్యగైకొనడమే మా లక్ష్యం" అని ఆయనచెప్పారు.

సోవియెట్ యూనియన్‌కు అత్యంత ప్రాధాన్యమైన వాణిజ్యదేశ ప్రతిపత్తిని మంజూరు చేయించే లక్ష్యంతోనే డాక్టర్ కిసింగర్‌ఫైనాన్స్ కమిటీ ముందు ఈ విధంగా ప్రసంగం చేసివుండవచ్చునని పరిశీలకులు భావిస్తున్నారు.

ఏప్రిల్ 1 నుంచి జూన్30వరకు ఆయిల్ ధరలను ఈ సమావేశంలో నిర్ణయించే అవకాశమున్నదని సంస్థ ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

పెట్రోలియం ఎగుమతి దేశాల సంస్థ సమావేశం

వియెన్నా, మార్చి 8: మొత్తం 13 దేశాలు సభ్యులుగా గల పెట్రోలియం ఎగుమతి దేశాల జాతీయ సంస్థకు చెందిన ఆయిల్ కంట్రోలు రానున్న మూడు నెలలకు ఆయిల్ ధరలను నిర్ణయించే నిమిత్తం మార్చి 16వ తేదీన ఇక్కడ సమావేశం కానున్నారు.

ఢాకాకు అల్జీరియా ప్రెసిడెంట్ రాక

ఢాకా, మార్చి 8 బాంగ్లాదేశ్‌లో పర్యటనకై అల్జీరియా ప్రెసిడెంట్ బవుమెడియన్ నేటి మధ్యాహ్నం హనాయ్‌నుంచి ఇక్కడకు వచ్చారు.

బాంగ్లాదేశ్‌కుపాకిస్తాన్‌గుర్తింపుమంజూరు చేయడంలో శ్రీ బవుమెడియెన్ ప్రముఖ పాత్ర వహించారు.

విమానాశ్రయం వద్ద ఆయనకు ప్రెసిడెంట్ మహ్మదుల్లా, ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రెహ్మాన్, క్యాబినెట్ మంత్రులు, ఇతర దవుత్య సిబ్బంది ఘనంగ స్వాగతం చెప్పారు.

ఒరిస్సా మంత్రుల పోర్టుఫోలియోలు

భువనేశ్వర్, మార్చి 8 : ఒరిస్సా నూతన మంత్రుల పోర్టుఫోలియోలను నేడు ప్రకటించారు.

ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శతపధి, హోం, రాజకీయ వ్యవహారాలు, సర్వీసులు, పరిశ్రమలు, ప్లానింగు శాఖలను నిర్వహిస్తారు.

శ్రీ బినాయక్ ఆచార్య ఆర్థిక, ఎక్సైజు శాఖలు నిర్వహిస్తారు. శ్రీ ఆచార్య ఇదివరకటి మంత్రివర్గంలో వ్యవసాయమంత్రి.

క్రిందటిమంత్రిమండలిలో ఆర్థికమంత్రిగా ఉన్న శ్రీ బంకబీహారీదాసుకు ఇప్పుడు రెవిన్యూ గ్రామీణ అభివృద్ధి శాఖలు లభించాయి.

తక్కిన మంత్రుల పోర్టుఫోలియోలుఇవి శ్రీ యదునాథ్‌దాస్ మహాపాత్రా విద్య, సాంస్కృతిక వ్యవహారాలు, శ్రీ బల్లవ పాటి గృహ వాణిజ్యం, శ్రీ లక్ష్మణ్‌మల్లిక్ వ్యవసాయం, సహకారం, వర్క్స్, రవాణా.

శ్రీ మోహన్‌నాయక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్, పంచాయితీరాజ్, శ్రీ సోమనాథ్ రథ్ : ఆరోగ్యం, పట్టణాభివృద్ధి, శ్రీ కాజు చంద్రోఅల్కా : గిరిజన, గ్రామీణ సంక్షేమం శ్రీ బ్రహ్మానంద బిస్వాల్ : వ్యాయామశాఖ, అడవులు, పశుగణాభివృద్ధి శాఖలు, శ్రీ ... శేఖర్‌దేవ్ . ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి, శ్రీ కృపాసింధుభాయ్ . సప్లయిస్, ... డాక్టర్ బేణుధర్ ... ఉద్యోగ శాఖలు.

షేక్ మతలబ్అలీ, శ్రీ ... డిప్యూటీ మంత్రులు.

"నీ స్కూలు ఫీజును గురించి ఇహ చింతలేదు చిట్టీ, నేను ఇండియన్ బ్యాంకు యొక్క నెలసరి వడ్డీ స్కీములో చేరాను"

ఇండియన్ బ్యాంకు నుంచి డబ్బుసరైన సమయానికి వస్తుంది. కనకనే నేను ఇండియన్ బ్యాంకు యొక్క నెలసరి వడ్డీ స్కీములో చేరాను. అది ఎంతో అనుకూలమైనది.

నేను స్కూలు ఫీజును పచారు దుకాణం వాడికి, ఇంటి వాడికి, ఎలక్ట్రిసిటీకి, ఒకచేమిటి దేనికైనా చెల్లించగలను. అయినా నా మూలధనం భద్రంగా ఉంటుంది.

నా శ్రేయస్సును గూర్చి శ్రద్ధ తీసికొనే బ్యాంకు ఇది

ఇండియన్ బ్యాంక్

(పూర్తిగా భారత ప్రభుత్వ స్వంత సంస్థ)

హె. ఆ. 17, నార్త్‌బీచ్‌రోడ్డు, మద్రాసు—600001



ఇండియాలో 435 బ్రాంచీలు :

ఆంధ్రప్రదేశ్‌లో బ్రాంచీలు : 1. ఆదోని, 2. ఆలమూరు 3. అనకాపల్లి, 4. అనంతపూర్, 5. అవనిగడ్డ, 6. బైరెడ్డిపల్లి, 7. భీమవరం 8. బ్రాహ్మణ కొట్కూర్, 9. బాపట్ల. 10. బూరుగాయలకోట, 11. చల్లపల్లి, 12. చింతలపూడిపేట, 13. చిన్నతిప్ప సముద్రం, 14. చింతపల్లి, 15. చిత్తూరు, 16. దెందులూరు, 17 దొడ్డిపట్ల 18. ఏకాంబరకుప్పం, 19. ఏలూరు, 20. గజపతినగరం, 21. గాండీవనగరం, 22. గవర్నర్‌పేట, 23. గుడివాడ, 24. గుంటూరు. 25. హిమాయత్‌నగర్, 26. హైదరాబాద్, 27. కాకినాడ, 28. కల్వారు 29. కార్వేటినగర్, 30. ఖమ్మం, 31. వి. కొత్తకోట, 32. కర్నూలు, 33. కురబలకోట, 34. మదనపల్లి 35. మేదరమెట్ల, 36. మాదుగుల, 37. మహారాణిపేట, 38. మచిలీపట్నం, 39. మొవ్వ, 40. ముషీరా బాద్, 41. ముంకంచెర్ల, 42. నారాయణగూడ, 43. నరసారావుపేట, 44. నెల్లూరు, 45. నిడదవోలు 46. నిమ్మనపల్లి, 47. ఒంగోలు, 48. పాలకొల్లు, 49. పలమనేరు, 50. పెద్దపాడు, 51. పొదిలి, 52. పొన్నూరు, 53. పోలవరం, 54. రాజమండ్రి, 55. రేపల్లె, 56. సికింద్రాబాద్, 57. తాడేపల్లిగూడెం, 58. తంబళ్ళపల్లె, 59. తెనాలి, 60. తణుకు, 61. తిరుపతి 62. వాయల్పాడు, 63. వీరవాసరం, 64. విజయవాడ, 65. విశాఖపట్నం, 66. విజయనగరం, 67. వరంగల్.

సంగ్రహ ప్రకటనలు

అమ్మకం

పెర్కిన్స్ 4డీజిల్‌ఆయిల్ ఇంజనుఅమ్మబడును. ఇటీవలనే ఓవర్ ఆయిల్ చేయబడ మంచి వర్కింగ్ కండిషన్‌లో ఉన్న పెర్కిన్స్ 4 డీజిల్ ఆయిల్ ఇంజను అమ్మబడును. వివరములకు ఎస్. పుత్రయ్య, ట్రాక్టర్ మెకానిక్, గొయ్యేరోడ్డు, తాటిపాక, రాజోలు తాలూకా, తూ.గో. జిల్లా.

కావలెను

మంచి ఉద్యోగావకాశాలున్న టెలిగ్రాఫ్ సిగ్నలర్స్, టెలిఫోన్ ఆపరేటర్స్, వైర్‌లెస్ ఆపరేటర్లు, రేడియో మెకానిక్స్ కోర్సులకు రాజమండ్రి, వైజాగ్ సెంటర్లలో వెంటనే చేరండి. వివరాలకు 35పై. స్టాంపుపంపుము.
I.T Technology (Recognised)
శిలావుహాల్ వద్ద, మాధవరోడ్, వైజాగ్ 4.

స్థలం అమ్మకం

గుంటూరు బ్రాడీపేట 4 వ లైను అడ్డరోడ్డులో సుమారు 500 గజముల ప్లాటు అమ్మబడుచున్నది కొనగోరువారు ధర తెలుపుతూ వెంటనే
B. V. Gandhi, 1-1-230|13|3,
Vivekanagar, Hyderabad-20
వ్రాయవలసినది.

డీలరు కావలెను

"ఉత్తమ రకపు అప్పడములు, సాంబారు వగైరా పొడులు వక్కపొడి అమ్ముటకు ప్రతి ముఖ్య పట్టణములో డీలర్లు, స్టాకిస్టులు కావలెను. సాధారణ పెట్టుబడి. వెంటనే వివరములతో వ్రాయండ.
Diamond Business Corporation,
HYDERABAD-20.

టెండరు నోటీసు

విస్సాకోడేరు సమితి

సమితి ఏరియాలోని రైతులకు ప్రకృతి సిద్ధమగు వనరుల నుండ ఎరువుల వినియోగమునకు తోడ్పడుటకు అమ్మకముదారుల నుండి మేలురకపుజీలుగు, పిల్లిపెసర టి(9) వినుముల విత్తనములు సమితికి అర్జంటుగా సప్లయి చేయుటకు దివి. 12.3.74మధ్యాహ్నం 3గం.లకు సీల్డుకొటేషనులు పిలువబడుచున్నది. అదేరోజున సీల్డుకొటేషనులు 4గం.లకు తెరువబడును. ఇతర వివరములు సమితి ఆఫీసులో తెలుసుకొనవచ్చును.
కె. నరసింహారావు,
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్.

గ్రామ పంచాయతీ కార్యాలయము, అద్దంకి.
ఆర్.ఓ.సి.నెం. 22/74 తే. 4—3—74

ఒంగోలు జిల్లా, అద్దంకి గ్రామ పంచాయతీ ఈ దిగువ తెలిపిన సామానులు సప్లయి చేయుటకు, పనిని చేయుటకు గాను సీలునేసిన టెండర్లుది. 16.3.74 వతేదిసాయంకాలం 3గంటల వరకు స్వీకరించబడి అదేరోజు సాయంత్రము 3.30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. డిపాజిట్టును దిగువ తెలిపిన విధముగా చెల్లించి టెండరుకు జతపరుచవలయును. అట్లు చెల్లించని టెండర్లు సకాలములో అంద చేయబడని టెండర్లు స్వీకరించబడవు. ఇంకా యితర విషయములు తెలుసుకొనగోరువారు ఆఫీసు పనిచేయు వేళలందు తెలిసికొనేది.

1. 1974—75 సంవత్సరము కరెంటు పిధిలైట్లకు కావలసిన సామానులు సప్లయి చేయుట.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 100—
2. గ్రామములో ఆరు రోడ్లకు పడిన గుంటలు పూడ్చుంచుట.
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 65—

ఎన్‌బి బల్బులు ఫిలిప్సు లేక బెంగాల్ లేక మాజడ కంపెనీలవైయుండ వలయును.

బి. సుబ్బారావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
గ్రామపంచాయతీ, అద్దంకి.

వేలం నోటీసు

గ్రామ పంచాయితీ, పరవాడ, విశాఖ జిల్లా.

విశాఖపట్నం జిల్లా, అనకాపల్లి తాలూకా సబ్బవరం పంచాయితీ సమితిలోగల పరవాడ గ్రామ పంచాయితీ మంగళవారపు సంతలో 1974—1975 సం. అనగా తే 1—4—1974దినుండి 31—3—75 వరకు ఆశీళ్ళు, మరియు కమేళా రుసుములు వసూలు చేసుకొనే హక్కును పరవాడ గ్రామ పంచాయితీ ఆఫీసులో తే 16—3—74 ది పగం 11గంటలకు బహిరంగముగా శ్రీ పరవాడ గ్రామ పంచాయితీ సర్పంచ్ గారిచే గాని లేక వారివలన అధికారము పొందినవారిచేగాని వేలము వేయబడును.

కావున పాటలో పాల్గొని పాడదలచిన వారు గ్రామ పంచాయితీచే నిర్ణయింపబడిన షరతులకు లోబడి యీ దిగువ నుదహరింపబడిన విధముగా డిపాజిట్టు సొమ్ము చెల్లించి పాటలో పాల్గొన వలెను మరియు సదరు పాటకాలమునకు ముందుగా వేలమువేయు అధికారి సంతృప్తి చెందువిధముగా సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలుచేయవలెను. ఇతరవిషయములు సదరు ఆఫీసు పనిచేయు అన్ని వేళలలోను తెలుసుకొనవచ్చును.

చెల్లించవలసిన ధరావత్తు రు. 500—00లు.

పయిల అప్పలనాయుడు
సర్పంచ్,
గ్రామ పంచాయితీ పరవాడ.

ప్రకటన

రాజమండ్రి మున్సిపల్ కౌన్సిలు వారు ది. 24.12.73 తేదీగల వెం. 450రు తీర్మానములో 1.4.1972 నుండి మున్సిపల్ పరిహద్దులలో 1965 సం.ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టములోని81/ఖ/2/114 సు.సెక్షనుల క్రింద ప్రకటనలపై పన్ను విధించుటకు తీర్మానించియున్నారు. సదరు తీర్మానమును, శాలుకు చెల్లించవలసిన పన్ను రేట్ల వివరములను ది. 6.1.1974 తేదీగల ఆంధ్ర పత్రి దినపత్రికలో ప్రజలకు తెలియుట కొరకు ప్రకటించియున్నారు సదరు తీర్మానము మీద వచ్చిన ఆక్షేపణలను సవివరముగా పరిశీలించి, ది. 24.12.73 తేదీగల నెం. 450 తీర్మానములో విర్ణయించిన రేట్లును, ఖాయపరుస్తూ ది. 6.2.74 తేదీ గల నెం. 556లో కౌన్సిలు వారు తీర్మానించి యున్నారు.

ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు వారు ది. 26.2.74 తేదీగల జి.ఓ.ఎం.ఎస్. నెం.57 యం.ఏ.గల ఉత్తర్వులలో సదరు 6.2.74 తేదీ గల నెం. 533లో కౌన్సిలు వారు తీర్మానించినట్లు ది. 1.4.1972 నుండి ప్రకటనలపై పన్ను విధించుటకు అనుమతించి యున్నారని యిందు మూలముగా తెలియజేయుడమైనది.

(సం) పి.జి. శ్రీరాములు,
2.3.74
కమిషనరు మరియు స్పెషలఆఫీసర్,
రాజమండ్రి మున్సిపాలిటి.

వేలము మరియు టెండరు

ప్రకాశం జిల్లా, చీరాల తాలూకా, వేటపాలెం గ్రామపంచాయతీలో 1974—75 ఆఫీషియల్ సంవత్సరమునకు కూరగాయల మార్కెట్టు, చేపలు మాంసపు మార్కెట్టు, కార్టుస్టాండు, జంతువధశాల మరియు ఆదివారపు సంతలలో రోజువారి రుసుములు వసూలు చేసుకొను హక్కును ది. 15.3.74 సాయంత్రము 3గంటలకు పంచాయితీ కార్యాలయములో బహిరంగ వేలము వేయబడును. మరియు 1974—75 సంవత్సరమునకు వూడ్పు చెత్త బండ్లకు ఎద్దులు డ్రైవర్లతో సప్లయి చేయుటకు, మరియు ప్రజారోగ్య సిబ్బందికి 1973—74 సం.నకు యూనిఫారము డ్రస్ మరియు చెప్పులు సప్లయి చేయుటకు సీల్డు టెండర్లు ది 15.3.74 సాయంత్రము 3 గంటల వరకు ఈ క్రింద సంతకము పొందిన వారిచె స్వీకరించబడ అదేరోజు సాయంత్రం 3గం. 10ని. లకు తెరువబడును. వేలము మరియు టెండర్లకు సంబంధించిన షరతులు యితర వివరములుఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును

వివరములు

1. కూరగాయల మార్కెట్టులో రుసుములు వసూలు హక్కు.
   ధరావత్తు రు. 300—
2. చేపలు మాంసపు మార్కెట్టులో రుసుములు వసూలు హక్కు.
   ధరావత్తు రు. 200—
3. కార్టుస్టాండులో రోజువారి రుసుములు వసూలు హక్కు.
   ధరావత్తు రు. 100—
4. జంతువధశాల రోజువారి రుసుములు వసూలు హక్కు.
   ధరావత్తు రు 100—
5. ఆదివారపు సంత ఒక్కరోజు వసూలు హక్కు.
   ధరావత్తు రు. 100—
6. వూడ్పు చెత్త బండ్లకు ఎద్దులు (డ్రైవర్లతో) సప్లయి చేయుట
   ధరావత్తు రు. 100—
7. ప్రజారోగ్య సిబ్బందికియూనిఫారములు సప్లయి చేయుట.
   ధరావత్తు రు. 50—
8. ప్రజారోగ్య సిబ్బందికి చెప్పులు సప్లయి చేయుట.
   ధరావత్తు రు. 25—

స్థలము వేటపాలెం (సం) కె. నరసింహారావు,
తేది: 4.3.74 ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

కర్నూలు జిల్లా ఆళ్ళగడ్డ సబ్‌జైలు

టెండరు నోటీసు

కర్నూలు జిల్లా, ఆళ్ళగడ్డ సబ్‌జైలుకు 1974—75వ సంవత్సరమునకు ఆహార పదార్థములు సప్లయి చేయుటకుగాను సీల్డు టెండర్లు 28—3—74వ తేది మధ్యాహ్నం 2 గంటల వరకు దిగువ సంతకము దారుచే కోరబడ్డాయి. కంట్రాక్టు 1—4—74 నుంచి 31—3—75 వరకు అమలులో వుంటుంది. ప్రతి టెండరుతో పాటు రు. 200 ప్రథమ డిపాజిట్టు (Earnest Deposit) గా ట్రెజరీలో చెల్లించిన చలానాను మరియు 1—1—1974వ తారీఖు తర్వాత జారీచేయబడిన రు. 5000లకు తక్కువకాని తాసిల్‌దారు వారిచే పొందిన సాల్వెన్సీ సర్టిఫికెట్టును జతపర్చవలెను. టెండరు షెడ్యూలు కాపీలు, సప్లయి షరతులు, చెల్లించవలసిన ధరావత్తు సొమ్ము, రోజుకు ఒక్కొక్క ఖైదీకి సప్లయి చేయవలసిన ఆహార పదార్థము మొత్తం ఆఫీసు వేళలలో ఆళ్ళగడ్డ సబ్‌జైలు సూపరింటెండెంట్ వారి ఆఫీసు నుంచి పొందవచ్చును టెండర్లు అదేరోజున మధ్యాహ్నము 2—00 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారము పొందిన ప్రతినిధుల సమక్షములో తెరువబడును.

(సం) టి. చంద్రశేఖరరెడ్డి,
(సబ్ జైలు సూపరింటెండెంట్)
ఆళ్ళగడ్డ, కర్నూలు జిల్లా.

Grams: "COMARK"
Phone: PMBX: 41746

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్

5—2—68, జామ్‌బాగ్: హైద్రాబాద్.
రిఫరెన్స్.ఆర్‌పి.నెం. తేది: 4.3.1974

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ వద్ద ఈ క్రిందివి సప్లయి చేసి, అమర్చి పనిచేయించ డానికి గాను నిర్ణీత ఫారంలో దిగువ సంతకం దారుచే 16.4.1974 మధ్యాహ్నం 3గంటల లోపుగా సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

1. ఆయిల్ మిల్లింగ్ ప్లాంట్ రోజుకు 50 టన్నులు నేరుశనగ గింజలు.
2. సాల్వెంట్‌ఎక్స్‌ట్రాక్షన్‌ప్లాంటు రోజుకు 30 టన్నులు ఆయిల్ కేక్
3. వనస్పతి ప్లాంటు యూనిట్ రోజుకు 25 టన్నులు.

తెలిపిన మొత్తం మీద 1½% ఎర్నెస్టుమనీ క్రింద చెల్లించవలెను.

టెండర్లు 16.4.1974 తేదిని సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన నామినీల సమక్షంలో తెరువబడును. సైవాటిలో అనుభవం కల ఫరంలు మాత్రమే దరఖాస్తు చెయ్యాలి. నిర్ణయించబడిన విధంగా ఎర్నెస్టుమనీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ పేర హైద్రాబాద్‌లోని ఏ షెడ్యూల్డు బ్యాంకుపైనైనా బ్యాంకు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను. టెండరు షెడ్యూలు దిగువ సంతకందారుకు షెడ్యూలు 1టికి ఒక్కొక్క దానికు రు. 50.90చొప్పున చెల్లించి 1.4.1974 నుండి 10.4.1974 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా, ఆఫీసు వేళలలో పొందవచ్చును.

గమనిక:— బ్లాక్‌లిస్టు చెయ్యబడిన ఫరంలు, లేదా నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చే ప్రతిష్ఠను గురించి సందేహించబడిన ఫరంలకు టెండరు పెట్టే అర్హత లేదు.

(సం) ముస్తాఫా హుస్సేన్,
జనరల్ మేనేజర్.

విశాఖపట్నం పోర్టు ట్రస్టు

టెండరు నోటీసు

"రు. 69,096 — అంచనా వేయబడిన ఖర్చుపై మల్కాపురం వద్ద 1, 2వ బ్లాకుల మీద రెండు యూనిట్లు పైన 3 క్వార్టర్సుతో రెండవ అంతస్తు నిర్మాణం పనికి" నిర్ణీత ఫారంలో సీలువేయబడిన టెండర్లు అనుభవం కల కాంట్రాక్టర్ల నుండి కోరబడుతున్నవి. అవి చీఫ్ ఇంజనీర్, విశాఖపట్నం పోర్టుట్రస్టు వారిచే 27.3.1974 తేది మధ్యాహ్నం 3గంటల వరకు స్వీకరించబడి, అదేరోజున టెండరు కమిటీచే మధ్యాహ్నం 3.05 గంటలకు పిమ్మట హాజరుకాదగు టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

2. టెండరు ఫారములు, స్పెసిఫికేషనులు పొందుటకు టెండరు ఫారముల సెట్టు 1 రు. రు. 10— (పదిరూపాయలు మాత్రం) ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అక్కౌంట్సు ఆఫీసర్, విశాఖపట్నం, విశాఖపట్నం పోర్టుట్రస్టు (రెవిన్యూ ఎర్నింగ్ సెక్షన్)కు ఆఫీసు పనిచేసే ఏరోజునపైనా చెల్లించి అలా ఫైనాన్షియల్ అడ్వయిజర్ అండ్ చీఫ్ అక్కౌంట్సు ఆఫీసరుకు నగదు చెల్లించి తీసుకొన్న రసీదును టెండరు ఫారములు పట్టైరా కొరకు చీఫ్ ఇంజనీర్ విశాఖపట్నం పోర్టుట్రస్టుకు పంపే దరఖాస్తుకు జతపరచవలెను. దరఖాస్తులో (1) ఏ పనికోసం సొమ్ముడిపాజిట్ చెయ్యబడనిది (2) టెండరు పెట్టదలచిన కంట్రాక్టరు పేరు (3) అతని చిరునామా స్పష్టంగా వ్రాయవచ్చును.

3. టెండరు ఫారాల ఖరీదు మనియార్డర్లు ద్వారా పంపే పక్షంలో దేనికోసం టెండరు ఫారాలు కావలసినది మనియార్డర్లు కూపనులో స్పష్టంగా వ్రాయవలెను. వివరాలు స్పష్టంగా తెలపక పోవడం వల్ల టెండరు ఫారాలు జారీ చెయ్యబడక పోవచ్చు. దానికి పోర్టుట్రస్టు బాధ్యత వహించజాలదు.

4. టెండర్లు తెరచు తేదీని టెండరు ఫారాలు జారీచెయ్యబడవు.

5. టెండర్లు పెట్టదలచిన వారు గత ఎనిమిది సంవత్సరాలలోను సుమారు రు 70,000 కు తక్కువ ఖర్చు కాని యిటువంటి పనులు చేసి వున్న దాఖలా చూపవలెను. ఈ వివరాలు టెండరు ఫారం కోసం పెట్టు కొనే దరఖాస్తుతో పాటే పంపాలి. లేని పక్షంలో టెండరు పత్రాలు జారీ చెయ్యబడవు. చెల్లించిన సొమ్ము వాపసు యివ్వబడదు.

6. పై విషయాలు అలా వుండగా ఏ పార్టీకైనా ఏ కారణాలు తెలుపకనే టెండరు పత్రాలు జారీచెయ్యకుండా వుండే అధికారం చీఫ్ ఇంజనీర్‌కు కలదు.

చీఫ్ ఇంజనీర్.

ఆంధ్రప్రభ సచిత్ర వార పత్రిక చదవండి.



U.P. STATE LOTTERY

4—3—1974న లక్నోలో జరిగిన 55వ డ్రాకు చెందిన మొదటి మిని డ్రా ఫలితం: 28—2—1974 వరకు అమ్మిన టిక్కెట్లు ప్రసిద్ధిపడినగా

మొదటి బహుమతి: రు. 10,000 —
జడ్—066669

రెండవ బహుమతి: రు. 1,000—
డబ్ల్యు—233600 ఎక్స్: 253757
వై—206948, జడ్: 067458

మూడవ బహుమతి: రు. 500—
డబ్ల్యు:128716, ఎక్స్: 117329
వై: 093793 జడ్— 151139,

నాలుగవ బహుమతి: రు. 50
Series 'W' 023697 043697 053697 063697 083697 103697 123697 133697 143697 163697 173697 183697 193697 203697 213697 223697 233697 273697 283697 293697 023879 043879 053879 063879 083879 123879 133879 143879 173879 183879 193879 203879 213879 223879 233879 273879 283879 293879 006045 026045 086045 166045 176045 186045 196045 216045 236045 246045 266045 296045
Series 'X' 033316 043316 053316 073316 083316 113316 123316 133316 143316 153316 213316 243316 253316 096426 136426 146426 156426 186426 206426 216426 226426 236426 256426 266426 276426 296426 078636 088636 148636 158636 178636 188636 218636 228636 238636 248636 268636 278636
Series 'Y' 012086 052086 062086 092086 102086 122086 152086 162086 172086 182086 192086 202086 212086 232086 242086 252086 262086 272086 282086 292086 064502 074502 084502 094502 104502 114502 124502 134502 154502 184502 194502 214502 224502 234502 244502 264502 015244 025244 035244 055244 075244 135244 175244 195244 205244 215244 235244 255244 265244 275244 285244 295244
Series 'Z' 151144 171144 201144 211144 221144 241144 251144 261144 093442 163442 263442 293442 034638 074638 084638 154638 174638 184638 194638 214638 224638 284638 213442

స్పెషల్ బహుమతి: రు. 500—
జడ్ 066668 జడ్—066670.

గమనిక: విజేతలు తమ నెంబర్లను ఆఫీషియల్ గెజెట్‌తో సరిచూసుకోవలసి నదిగా సలహా యివ్వబడుతున్నారు.

డైరెక్టరు,
స్టేట్ లాటరీ, యు. పి.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటనలు

నాచే వ్రాయబడిన "రాధా మాధవీయం" అనే సినిమాకు యోగ్యమైన నవల వ్రాతప్రతి పోస్టల్‌ట్రాన్సిట్ లోపున ఆయినట్లు రూఢి అయింది అది ఎవరికైనా లభించినచో నా అడ్రసుకు అందచేసిన తగు బహుమతి యివ్వబడును. అట్లుగాక ఎవరైనా అందులోని మాటలనుగాని పాటలనుగాని, కథనుగాని,సంభాషణలనుగాని, అనుసరించినా, అనుకరించినా, నాచే లీసికొనబడుసివిల్, క్రిమినల్ చర్యలకు బాధ్యులగుదురని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

ఇట్లు,
రచయిత
"ప్రేతాత్మ"
(ఎస్. ఎస్. ఎ. ఎస్.శర్మ)

FINANCIAL

భూములు, కట్టడము, షాపులు, థియేటర్, వాహనములు, మిల్లులు, ఫ్యాక్టరీలు, స్లాంపేషన్లు వగైరాలమీద అభివృద్ధినిమిత్తము ఇరువైయైదువేల రూపాయలనుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు.
వివరములకు: SHAH & COMPANY,
107, C. P. Tank Road, Bombay-4

EDUCATIONAL

POSTAL TUITION IN
(General Mathematics in English)

రైల్వే సర్వీసు కమీషన్, నేషనలైజ్డు బ్యాంకులు, లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ పోస్టుఅండ్ టెలిఫోను వగైరా డిపార్టుమెంటువారు జరుపు పోటీ పరీక్షలలో బాగుగా మార్కులు వచ్చుటకుగాను పోస్టుద్వారా శిక్షణ యివ్వబడును.

ప్రతి అధ్యాయములోను అనేక మాదిరి లెక్కలు క్లాసులో ఉపాధ్యాయులు బోర్డు మీద చేసి బోధించువిధముగా చేయబడినవి. స్వయముగా చేసుకొనుటకు మాదిరి లెక్కలు కూడ యివ్వబడినవి.

ఈ పటవాఠమును ఉపయోగించుకొని లెక్కల పేపర్లలో మంచి మార్కులను సంపాదించండి.

ట్యూషనుఫీజు పోస్టేజీ ఖర్చుతో సహా రు. 20—లు. గమనిక: (1) రు. 10—లు అడ్వాన్సుగా మనీఆర్డరు ద్వారా పంపవలెను. 2) నాలుగు తడవలుగా అధ్యాయములు పంపబడును. రెండవది చేరగానేమిగతా పది రూపాయలు మనీఆర్డరుగా పంపవలెను.

మెట్రిక్, 10 క్లాసులకు కూడా మిక్కిలి ఉపయోగబడును.

ఏలూరు, యన్. టి. ప్రసాదరావు,బి.ఎ., ప.గో. జిల్లా. రిటైర్డు తహసిల్‌దారు.

కొత్త పన్నుల పిమ్మట ధరలు విపరీతంగా పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 8 : కొత్త పన్నులు ప్రకటించిన తరువాత దేశమంతటా వినిమయ వస్తువుల ధరలు విచక్షణా రహితంగా పెరిగి పోయినట్లు భారత వినిమయదారుల మండలి బడ్జెట్ అనంతరం దేశవ్యాప్తంగాజరిపిన సర్వేలో వెల్లడి అయింది.

అనేక సందర్భాలలో ధరల పెరుగుదల కేంద్ర బడ్జెట్‌లో కొత్త పన్నుల రేటుతో సంబంధం లేకుండా ఉన్నదనికూడా ఈ సర్వే పేర్కొన్నది.

సిగరెట్లు, అగ్గిపెట్టెలు, టూత్‌పేస్టులు, బట్టల సబ్బులు, టాయిలెట్ సబ్బులు, ఇతర కాస్మెటిక్స్ అన్నీ 20 శాతం మొదలు 60 శాతం వరకు పెరిగాయి. ఒకనా టూత్‌పేస్టు ధరే 50 శాతం మొదలు 60 శాతం వరకు పెరిగిపోయాయి. అల్యూమినియం పాత్రలు 20 మొదలు 30 శాతం వరకు హెచ్చాయి.

సవరించిన ఉంటి—ఆపాల రేట్లు ఇంకా అమలులోకి రావలసి ఉన్నప్పటికి నగరాలలో, గ్రామాలలో విడిగా కార్డులు, కవర్లు అమ్మే వారు దుకాణదారులు, ఉత్తరాలు వ్రాయడం వృత్తిగా పెట్టుకున్న వారిపై ఆధారపడే నిరక్షరాస్యులనుండ పోస్టు కార్డులకు, ఇన్లాండు కవర్లకు హెచ్చు సొమ్ము వసూలు చేస్తున్నారు.

వంటనూనెలు, వనస్పతి ధరలు అన్ని రాష్ట్రాలలోనూ బహిరంగమార్కెట్‌లోనే 40 నుండి 55 శాతానికి పెరిగినవి. వనస్పతి పంపిణీ లోపభూయిష్ఠంగా ఉంది. కేరళలో వనస్పతి మిగులు ఉండగా, పొరుగున ఉన్న తమిళనాడులో కొరత. దీనివల్ల దొంగ రవాణాకు అవకాశం కలుగుతున్నది.

అన్ని పెద్ద పట్టణాలలోను మూడుచక్రాల బండ్లపై ప్రయాణం చెయడంచే టాక్సీలో ప్రయాణం అంత వ్యయంగా పరిణమించింది.

హెచ్చుధరలు చెల్లిస్తే కూడా అన్ని కల్తీ సరుకులు, నకిలీ సరుకులే కాక, శుద్ధమైన వస్తువు ఒక్కటి దొరకడం లేదు. అధికారులు ఈ విషయంలో తగు చర్యలు తీసుకోక అశ్రద్ధ వహిస్తున్నట్లు కనిపిస్తున్నదని సర్వే పేర్కొన్నది.

మలేరియా దోమల నిర్మూలనకు తీవ్ర చర్యలు

న్యూఢిల్లీ,మార్చి 8 పూర్తిగా నిర్మూలించబడినట్లు భావించిన 'మలేరియా దోమ' తనుపుసంహరించే రసాయనాలకు తట్టుకొనే శక్తిని సంపాదించుకొని, తిరిగి విజృంభిస్తున్నదని, ఆరోగ్య శాఖమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్ లోక్‌సభలో నేడు తెలిపారు.

మలేరియా యిటీవల తిరిగి వ్యాప్తి చెందడంపై సభలో పలువురుసభ్యులు వేసిన ప్రశ్నలకు ఆయన సమాధానంచెప్పారు.

'రసాయన విరోధశక్తి' గల యీ మలేరియా దోమ సంతతిని నాశనం చేయుడానికై తగుచర్యలు తైకొంటున్నారని, మలేరియా నిర్మూలనకు పంచవర్షప్రణాళికలకి రు.158.31 కోట్లు వ్యయంచేయుగలరని, శ్రీ కరణ్‌సింగ్ స్పష్టంచేశారు.

మండూకాల కొరతవల్ల దోమల బెడద

కొచ్చిన్, మార్చి 8 కొచిన్‌నగరం, పరిసరాలలో విపరీతంగా దోమల సంఖ్యపెరిగి ప్రజలను వేధిస్తున్నాయి. వేసవికాలం రానున్న సమయంలో ఈ దోమల బెడదవల్ల జీవితం నరకప్రాయం అయినదని, చాలా రోజులవరకు విడుదట్టడం లేదని గ్రాముస్థులు తెలిపారు.

దోమలగ్రుడ్లు తినేకప్పలకు కొరత ఏర్పడడంవల్ల ఈ దోమల జనాభా విపరీతంగా పెరిగిందని వారుఅన్నారు. అందుచేత,కప్పల్ని విదేశాలకు ఎగుమతి చేయడానికై వాటిని పట్టు కోవడానికి వచ్చే వారిని విరోధించడానికి వారు నిర్ణయించారు.

1972—73 సంవత్సరంలో రు. 2.28 కోట్లు విలువచేసే 2,180 టన్నుల బరువుగల కప్ప కాళ్లను ఇండియా ఎగుమతి చేసింది.

తెల్లమచ్చలు

మేము గొప్పగా చెప్పుకొనడములేదు.మా ఆయుర్వేదమందు "శ్వేత మోచన్" 3 రోజులలో రంగునుమార్చి కొద్ది రోజులలో తెల్ల మచ్చలను తొలగించును. వేలాది మంది ప్రశంసించారు. ప్రచారానికి ఒక బుడ్డిమందు ఉచితముగా పంపుతాము.

ELEGANT TREATMENT CENTRE,
P.O. Katrisarai, (GAYA).

టి. టి. దేవస్థానములు, తిరుపతి

ప్రకటన

మెడిసిన్సు, డ్రగ్స్ సప్లయి

టిటిడి ఆసుపత్రులలో ప్రత్యేకంగా ఉపయోగించుకొనడానికి వేర్వేరు కంపెనీల నుంచి సోల్ ఏజంట్ల నుంచి /డిస్ట్రిబ్యూటర్ల నుంచి మెడిసిన్సు, డ్రగ్సు, సర్జికల్ ఇన్‌స్ట్రుమెంట్సు సప్లయి చెయ్యడానికి టెండర్లు కోరబడుతున్నవి. షరతులు, నిబంధనలతో టెండరు షెడ్యూలు సర్వేజి ఆఫీసర్, టి. టి. దేవస్థానములు, తిరుపతి వారినుంచి18.3.74 న గాని అంతకుముందుగాని ప్రీపెయిడ్ పోస్టల్ కవరును పంపి పొందవచ్చును. టెండరు ఈఆఫీసుకు 28—3—1974నగానిఅంతకు ముందుగాని చేరవలెను.

(సం) ఎస్. వి. సుబ్రమణియన్
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్.

శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్ట్స్, సైన్సు అండ్ కామర్స్ కళాశాల, మార్కాపురం

10—3—1974 తేదీ ఆదివారము సాయంత్రము గం. 6—10 ని. లకు రెండవ పట్టప్రదానోత్సవము కళాశాల ఆవరణలో జరుగును.

ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులగు గౌ. శ్రీ పి. శ్రీరాములు,బి.ఎస్.సి., బి.ఎల్., గారు పట్టప్రదానమునకు దయతో అంగీకరించిరి.

శ్రీ సి. సౌన్‌రాజ లాల్, ఎం.కాం.,బి.యల్. గారు (ప్రిన్సిపాల్, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కామర్స్, హైదరాబాద్) పట్టప్రదానోత్సవమునకు అధ్యక్షత వహించుటకు దయతో అంగీకరించిరి. కాన తామెల్లరు ఈ పట్ట ప్రదానోత్సవమునకు విచ్చేయ ప్రార్థన.

డి సుబ్రమణ్యం, ఎం.ఏ.,బి.కాం. (ఆనర్స్), ప్రిన్సిపాల్.

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

(మార్కెటింగ్ డివిజన్)
150-ఏ. మౌంట్‌రోడ్డు, మద్రాసు 600002.

దిగువ డిపోలవద్ద టాంకు ట్రక్కులలో పెట్రోలియం సరుకులు పెద్ద మొత్తాల రవాణాకు టెండరు నంబరు, తెరువబడు తేది పైన వ్రాయబడిన సీలు వేయబడిన టెండర్లు పై అడ్రసు వద్ద 4—4—1974 సా. 3గం.ల వరకు తీసికొనబడి అదేరోజు సా. 3గం.లకు హాజరైయుండు టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

	టెండరు రిఫరెన్సు నం.
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్, వరంగల్ డిపో గుడ్సు షెడ్ రోడ్డుదగ్గర, వరంగల్.	ఒపి:35:టిటి.డబ్ల్యు.ఎల్: 1:74—75
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్‌లిమిటెడ్, విశాఖ ఇన్‌స్టలేషన్ మల్కాపురం పో.ఆ., విశాఖపట్నం.	ఒపి:35:టిటి:విజడ్‌జి:2—74—75

టెండరుకు ధరావత్తు సొమ్ము డిపాజిటు ఒక్కొక్క స్థానానికి రు. 500 — టెండరు ఫారములు నగదుగాని మనియార్డరు ద్వారా గాని రు. 5/—లు చెల్లించి (వాపసు చేయబడదు) పై డిపోల వద్ద నుంచి 11—3—1974 నుంచి పనివేళలలో పొందవచ్చును.

ఆలస్యముగ చేరిన, లేక టెండరు డాక్యుమెంట్లలో నిర్ణీతమైన అంశములను మరియు నిబంధనలను అనుసరించియుండని, లేదా కావలసిన ధరావతు సొమ్ము డిపాజిటు చేర్చింపబడని టెండరు ఏదిగాని నిరాకరించబడును. ధరావతు సొమ్ము డిపాజిట్ క్రింద చెల్లింపబడవలసియున్న బిల్లులను సర్దుబాటు చేయవలసినదిగచేయు అభ్యర్థనలు గమనించబడవు.

కనీస మొత్తపు టెండరును అంగీకరించవలసిన విధి కార్పొరేషన్‌కు లేదు. మరియు ఎట్టి కారణములు తెల్పకుండ ఏ టెండరును గాని, ప్రతి టెండరును గాని నిరాకరించుటకు లేదా టెండరుదార్లతో తాము తగునని పరిగణించు విధమున సంప్రతింపులు జరుపుటకు హక్కును కార్పొరేషను రిజర్వుచేసికొనియున్నది.

బ్రాంచి ఆపరేషన్స్ మానేజర్

బహ్మాండమైన ఉగాది అమ్మకం

ఎంబ్రాయిడరీ, నైలాన్, నైలెక్స్, చిప్సన్, మరియు ఇతర రకాల చీరలు, షర్టింగులు, డ్రస్ మెటీరియల్ రెడిమేడ్స్, తెలుగు నూతన సంవత్సరానికి ప్రత్యేకంగా తెప్పించబడినవి.

BOMBAY Bazaar బాంబే బజార్
53, రత్తన్ బజార్, మద్రాసు-600003.



భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

TENDER NOTICE No. CED|CNE|143, 144, Dt. 1.3.74

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట (వయా) సుళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వద్ద క్రింది పనులుచేయుటకు ఇటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవంకల కంట్రాక్టరులనుండి భారత రాష్ట్రపతి తరపున సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

వరుస	వివరము.	సుమారుగా రు.	ఎర్నెస్టు మనీ రు.	టెండరు డాక్యు రు.
1.	శ్రీహరికోట వద్ద హౌసింగ్ కాలనీ ఫేజ 2 నిర్మాణము. పార్టు 1. అడవికొట్టే శుభ్రపరచుట.	44,000 —	1,100 —	10 +
	పార్టు 2 ఇంటర్నల్ సర్వీస్ రోడ్లకు రింగ్ మెయిన్ రోడ్డుకు గ్రావెల్ సోలింగ్.	1,34,000 —	3,350 —	అమ్మకం పన్ను
2.	శ్రీహరికోట వద్ద హౌసింగ్ — కాలనీ ఫేజ 2 నిర్మాణం క్వార్టర్సుకు ప్రీకన్‌స్ట్రక్షన్ యాంటీటెర్మయిట్ ట్రీట్‌మెంట్.	1,62000 —	4,050 —	10 + అమ్మకం పన్ను

గమనిక:— టెండరుదారులు తమ యిష్టాన్నిబట్టి పనిలోని ఏఒక భాగానికైనా లేదా అన్ని భాగాలకు రేటు తెలుపవచ్చును. ప్రతీ భాగాన్ని వేర్వేరు టెండరుదారులకు లేదా ఒకే టెండరుదారుకు అన్ని భాగాలను యిచ్చే అధికారం డిపార్టుమెంట్‌కు కలదు.

షరతులు, టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసునుంచి, మరిన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుండి ఆఫీసు పనిచేసేఏరోజున అయినా ఉదయం 10—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటలలోపుగా 11—3—74 నుంచి 30—3—74 వరకు పైన పేర్కొన్న నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచినవారు యిటువంటి భారీపనుల నిర్వహణకు సాంకేతికంగానేమి, సిబ్బందిపరంగానేమి తగు స్తోమత కలదని నిరూపించే దాఖలాను టెండరుకోసం పెట్టుకునే దరఖాస్తుతోపాటే సమకూర్చవలెను.

టెండరు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్,సి.ఇ.డి.,డి.ఒ. ఎస్. 6వ అంతస్తు, శాస్త్రీభవన్, 35, హాడోస్‌రోడ్ మద్రాసు—6 నుంచి 2—4—74 తేది మధ్యాహ్నం 2—30 గం. వరకు స్వీకరించబడి, ఆయనచే అదేరోజున తన ఆఫీసులో మధ్యాహ్నం 3—00 గంటల నుండి టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లలో సూచించబడిన విధంగా ఎర్నెస్టుమనీధరావతు టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్.

ఉగాది శుభాకాంక్షలు!
కొత్త సంవత్సరాన్ని
కొత్త చీరెలతో ఆరంభించండి

అవును, ఉగాది శోభను ఉద్దీపింప జేసే అందమైన చీరెలు: వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, ధర్మవరం, సిద్దిపేట, గుంటూరు వగైరా వివిధ కేంద్రాలనుండి వచ్చియున్నాయి. హేండ్‌లూమ్ హౌస్ మాత్రమే వీటి న్నిటిని కలిగియుంది. విశిష్టమైన డిజైన్లలో మీకోసం.

PBS HH 2026 TG

మద్రాసులో ఒకే ఒక
హేండ్‌లూమ్ హౌస్
9, కత్తన్‌బజారు వద్ద.

రేడియో

శక 1895 ఫాల్గుణ 19
ఆదివారం మార్చి 10

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వార్తలు, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 అమరవాణి, 7—30 స్తుతులు, 7—04 ప్రాం. వా., 7—45 చిత్రగీతము, 8—20 లలితసంగీతం, 8—30 మాలతి పద్మనాభరావు, 9—45 లలితసంగీతం మధ్యాహ్నం: 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రగీతము, 1—30 రంగవల్లి, 2—10 భావవినోదం, 3—05 నాటిక. సాయంత్రం: 5—30 గోవిందరావుదంతాలే, 6—05 ప్రాం. వా., 6—25 స్థానిక ప్రకటనలు, 7—50 చిత్రగీతము, 8—00 చిట్టిబాబు: వీణ, 8—45 లలితసంగీతం, 9—15 అయవిన్యాసం, 9—30 జానపదగేయాలు, 9—45 చిట్టిబాబు: వీణ, 10—15 చిత్రగీతము, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 అమరవాణి, 7—30 'చెరుకులు' రేడియో కార్టూన్, 7—40 ప్రాం. వా., 8—20 బొమ్మరిల్లు. మధ్యాహ్నము: 11—45 కల్పలత, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి, 1—30 రంగవల్లి. సాయంత్రము: 6—05 ప్రాం. వా., 6—15 స్థానిక ప్రకటనలు 6—20 బుర్రకథ, 7—15 పంట సీమలు, 7—45 యువవాణి, 8—30 సరసవినోదిని—సమస్యా పూరణం, 9—30 జానపదగేయాలు, 9—45 సంగీతం, 10—30 ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—10 తుదిప్పాడల్‌గల్, 6—35 సంగీతామృతం: శూలమంగళంజయలక్ష్మి, రాజలక్ష్మి, 7—25 పల్లిక్లి: ఎ.ఎల్. రాఘవన్—బృంద గానం, 7—45 అతుర్ శ్రీనివాసఅయ్యర్ లాల్గుడి జి.జయరామన్: వయొలిన్, పాల్ఘాట్ టి. ఎస్. మణి అయ్యర్: మృదంగం, 9—30 పి. జి. వి. రమణన్, 10—04 మయూరం ఎస్. సెల్వి. మధ్యాహ్నం: 12—50 సంగీత మంజరి, ఎస్. సి. వసంత కోకిలం. సాయంత్రము: 5—04 శారదాతాతాచంద్రన్, 6—05 చిత్రగానం, 7—00 చిత్రగానం, 8—04 శారదారామచంద్రన్, 8—30 ఇన్నిశై: ఎం. పి. ఎన్. సేతురామన్, పొన్నుస్వామి: నాదస్వరం, 9—15 ఆర్. పిచ్చుమణి: వీణ, 10—30 హిందూస్థానీ సంగీతం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు - బి 211 3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—45 సంగీత మంజరి బెంగుళూరు రమణిఅమ్మాళ్, 8—20 ఆట విడుపు, మధ్యాహ్నం: 12—30 తె. వా., 1—30 గులాబీపువ్వులు: నాటిక. సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30 పి. జి. వి. రమణన్, 7—05 తె. వా., 7—15 ఇళయ భారతం, 11—00 ప్రసారసమాప్తి.

బెంగుళూరు, మార్చి 8: కెనరా బ్యాంక్ జనరల్ మేనేజరుగా శ్రీ యు. కె. కిని మార్చి 1 న నియమితులైనారు. శ్రీ కిని 1933 లో బ్యాంకులో చేరారు. ఇటీవల వరకు డిప్యూటీ జనరల్ మేనేజరుగా వున్నారు.



6 వ తేదీన తెనాలిలో ప్రైవేట్ కళాశాలల మేనేజ్‌మెంట్ల అసోసియేషన్ సభ జరిగినప్పటి చిత్రం. విద్యామంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావుతోపాటు శ్రీయుతులు వస్పవనేని వెంకట్రావు, గాదిరాజు జగన్నాధరావు, కె.వి.వి. సుబ్బారాయగర్లను చిత్రంలో చూడవచ్చు.

ఆంధ్ర అంతటికీ కేంద్రమైన విజయవాడ జూదగృహాలపై దాడి

ఒకే రాత్రి రు. 10,000 లు స్వాధీనం
21 మంది నిర్వాహకుల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, మార్చి 8: విజయవాడ గాంధీనగరం, కృష్ణలంక, పాతబస్తీలోని కాటన్ మార్కెట్, జూద గృహాలపై పోలీసులు భారీ ఎత్తున దాడి జరిపి రు. 10,000 నగదును, జూద పరికరాలను గతరాత్రి స్వాధీనపరుచుకున్నారు. కృష్ణాజిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ హెచ్. జె. దొర రెండు రోజుల పాటు పెట్టిన రుస్తుంలో ఈ జూదగృహాలపై దర్యాప్తు జరిపి, తన ఉద్యోగులను ఏరోగా పంపిచారు. రెంటుచేసి ఈ దాడులు జయప్రదంగా నిర్వహించి, ఈ జూద గృహాలను నిర్వహిస్తున్న ప్రముఖులు అయిదుగురిని అరెస్టు చేశారు. అరెస్టు అయినవారు మేకల ఆంజనేయులు, బి.గంగాధరరావు, టి.సత్యనారాయణ(బాబయ్య) సిహెచ్. రామానుజరావు, తంగెల రామారావు, వారి క్రింద పనిచేస్తున్న 22 మందిదిస్సరులను, గుమాస్తాలను కూడా అరెస్టు చేశారు.

పోలీసులు స్వాధీనం పర్చుకున్న డబ్బులో వందరూపాయల కరెన్సీనోట్లతోపాటు రాసులుగా పోసిన రు 1000లు చిల్లర నాణెములు కూడా ఉన్నవి. వాటిని, జూదపరికరాలను విలేఖరులకు నేటి ఉదయం ఎస్.పి. శ్రీ దొర చూపించారు.

కోస్తా ఆంధ్రలోని పట్టణాలలో వస్తేలలో వేలాది కార్మికులు నిత్యం తాము కష్టపడి సంపాదించుకునేడబ్బులో కొంత ఈ జూదంపై పణంగా పెట్టి ఎంతో నష్టపోతున్నారని శ్రీ దొర తెలిపారు. పదిపైసల నుండి పందెం వేయవచ్చు. వాటిలో గెలిస్తే 80, 90 రెట్ల వరకు డబ్బు వస్తుంది.

మూడు కార్డులలో ఆడే జూదాన్ని కొత్త ముక్క అని అంటారు. ఆ విధంగా కోడి పందెముల జూదం కూడా ఉంది. కాటన్ మార్కెట్ జూదం ఇటీవల బహుళ ప్రచారం పొందింది. దానినే వర్లి గేమ్ అని, మట్కా అని, జాకెట్ అని పిలుస్తారు. కిళ్ళీ కొట్టులలో అనుకున్న నెంబరు చెప్పి దానిపై పందెం కాస్తారు. వాటికి చీటీపై వ్రాయిస్తారు. రా 9.10 గం.లకు ఓపెనింగ్ నెంబరు, అర్ధరాత్రి 12, 10 గం.లకు క్లోజింగ్ నెంబరు తీసి మర్నాడు ఉదయం చెబుతారు. కోస్తాలోని 12 జిల్లాలకు విజయవాడ కేంద్రం. ఇక్కడ నుండి నిమిషాలలో రాష్ట్రంఅంతటా జూదం సమాచారం అందిపోతుంది. ఫోనుల ద్వారా రూపాయి పందెం బుక్‌చేస్తే అంగులో కెళ్ళినవ్యక్తికి 13 పైసలు కమిషన్‌వస్తుంది. నిర్ణీతకాలంలో మూడు కార్డులు తీసి ఆ ప్రకారం వచ్చిన నెంబరు తెలియ జేస్తారు. వానిని బట్టి గెలుపుఓటములు ఉంటవి. ఇటువంటి జూదములలో పందెములు కాచి మోసపోవద్దని పోలీసుసూపరింటెండెంట్ ప్రజలకు హెచ్చరిక చేశారు.

ఇన్‌స్పెక్టర్లు శ్రీయుతులు ఎన్. సత్యనారాయణ, పి. వీరభద్రరావు, ఎస్. రామమూర్తి, ఎ. వెంకటేశ్వర్లు, కె.రామమూర్తి, రాఘవ్వస్వామి, 12 మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లు, డి. ఎస్. పి. శ్రీ ఎ. ఆర్. మురళీధర్, ఎస్.పి. శ్రీ హెచ్. జె. దొర పర్యవేక్షణలో దాడులు జరిపా.

నరసరావుపేటలో రు. 24 వేల ధాన్యం, బియ్యం స్వాధీనం

హైదరాబాద్, మార్చి 8: విజిలెన్స్ విభాగం సిబ్బంది ఈ నెల 6న గుంటూరు జిల్లా నరసరావుపేటలో ఒక బియ్యం, బట్ట ధాన్యాల మిల్లుపై దాడిచేసి రు. 24 వేల విలువచేసే 177 బస్తాల ధాన్యాన్ని, 61 క్వింటాల్స్ బియ్యాన్ని, 11 క్వింటాలు నూకలను స్వాధీనం చేసుకున్నారు.

అధికారులు ఆ మిల్లును సోదా చేస్తూ, వివిధ నిబంధనలను ఉల్లంఘించడాన్ని కను గొని వీటిని స్వాధీనం చేసుకున్నారు. తదనంతరంగా ఇద రు మిల్లు యజమానులను అరెస్టు చేసి, వారిపై కేసు రిజిస్టర్ చేశారు.

ఉచితం ఉచితం ఉచితం
తెల్లమచ్చలు
ఏరకం తెల్లమచ్చలైనా సరే వాని రంగు మరియు ఎర్రమచ్చలరంగు, మా ప్రఖ్యాత అనుభవ 'డాగ్‌వినాశక్' వాడిన యెడల మూడుదినములలో మారును. అటుపైన మామూలు చర్మం నలెనుండిపోవును. ప్రచారం కొరకు 1 సీసా ముందు ఉచితంగా పంపెదము. వెంటనే వ్రాయండి.
RUPANTAR BHAVAN (U C)
P O Katrasarai (Gaya)

స్టాకిష్టు కావలెను
మా కంపెనీలో తయారుచేయబడిన ప్రసిద్ధిగాంచిన కొబ్బరికోరు (LOTUS COCO' BRAND DESICCATED COCONUT) యుండ్లయందు: హోటల్సు, రెస్టారెంట్సు, బిస్కట్సు, చాక్లెట్సులోను మరియు కిర్లీలో వుప యోగార్థం పంపిణీ చేయుటకు ఆంధ్రప్రదేశ్ లోని పట్టణములనుండి వ్యాపారానుభవము, దక్షత కలిగిన స్టాకిష్టు/ఏజంట్లు కావలెను.
అధిక వివరములకు ఈ క్రింది ఎడ్రసుతో సంప్రదించ ప్రార్థితులు.
యుంటిగ్రేటెడ్ కోకోనట్ యిండస్ట్రీస్ [ప్రై]లిమిటెడ్
యిండస్ట్రియల్ ఎస్టేటు — పాలకొల్లు,
(పోస్టు) భగ్గేశ్వరం, ప. గో. జిల్లా.

వసంత ఋతుంకాలపు జోళ్లు
ఆరోగ్యకరమైన వసంత కాలమునకై ఆనందాన్నిచ్చెడి జోళ్లు. ప్రకాశవంతమైన రంగుల్లో లభిస్తాయి, చక్కనగ పూర్తిగా నమ్మకమైన ప్రసిద్ధి వహించిన బాటావారి పాదరక్షలే అవి.
2 నుండి 7 వరకు సైజులు లభిస్తాయి.



"నాకు తలనొప్పి వచ్చినప్పుడు అనాసిన్ నాకు ఎంతో సహాయపడుతుంది. ఎల్లప్పుడూ అనాసిన్ దగ్గర ఉంచుకుంటాను". అని అంటున్నారు తీరిక అంటూ ఉండని గృహిణి శ్రీమతి కె. జి. గణపతి.

బలీయమైనది: అనాసిన్‌లో ప్రపంచమంతటా ఎక్కువ మంది డాక్టర్లు సిఫారసు చేసే బాధా నివారక పదార్థాలు బాగా ఉన్నాయి. అనాసిన్ నొప్పి నుండి సత్వర నివారణ కల్గిస్తుంది.

విశ్వసనీయమైనది: శ్రీమతి కె. జి. గణపతి లాంటి లక్షలాది ప్రజలు అనాసిన్‌నే నమ్ముతున్నారు. అది డాక్టరు ఇచ్చే మందుల మిశ్రమం వలె ఎంతో విశ్వసనీయమైనది.

జలుబులు మరియు ఫ్లూల వల్ల కలుగు నొప్పులకు, తలనొప్పి, నడుం నొప్పి, కండరాల నొప్పులకు మరియు పంటి నొప్పికి బాగా పని చేస్తుంది.

బలీయమైన మరియు విశ్వసనీయమైన
అనాసిన్
భారతదేశపు ఎక్కువ జనప్రియమైన నొప్పి నివారిణి



Regd. User of TM: Geoffrey Manners & Co. Ltd.

పేరు గొప్పది పని గొప్పది



మీ గ్యారంటీ

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలకత్తా. భువనేశ్వర్. పాట్నా. కాన్పూరు. న్యూ ఢిల్లీ. జైపూరు. చండిఘర్. మద్రాసు. బెంగుళూరు. కోయంబత్తూరు. సికింద్రాబాద్. ఎర్నాకులం. బొంబాయి. అహ్మదాబాద్. నాగపూరు. జబల్‌పూరు.

TRADE MARKS GEC PERMITTED USER—THE GENERAL ELECTRIC COMPANY OF INDIA LIMITED

GEC-18A/74 TM

కూసుమహరనాధ్ ఇంజినీరింగ్ కం., మెయిన్‌రోడ్, శ్రీకాకుళం, ది సన్ ఇంజినీరింగ్ కో., ట్రంక్‌రోడ్డు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా, ఎం. జి. రోడ్, దాబా గార్డెన్స్, విజయనగరం, శ్రీ దాదా పాదలీశ్వరరావు, జగ్గంపేట, వయా పెద్దాపురం, జగ్గంపేట(పెద్దాపురం), చౌదరి అగ్రికల్చరల్ ఏజన్సీ, మెయిన్ రోడ్, రాజమండ్రి, వేణుగోపాల్ ఇంజనీరింగ్ కో మెయిన్‌రోడ్, నిడదవోలు, పి. శివరామయ్య అండ్ సన్స్, కాన్వెంట్ వీధి, విజయవాడ యునైటెడ్ ఎలెక్ట్రిక్ కో, ఆంధ్రరత్న రోడ్, చీరాల, పద్మజా ఏజన్సీస్, నేతాజీ రోడ్, తిరుపతి, శ్రీకాన్ ఎంటర్ ప్రైజెస్, కోనేటి వీధి, ప్రొద్దుటూరు, వెంకటశివ ఎలెక్ట్రికల్ సంగం బిల్డింగ్స్, మద్రాసు రోడ్డు, కడప, లక్ష్మి ట్రేడింగ్ కార్పొరేషన్, మునిసిపల్ బిల్డింగ్, న్యూటవున్, అనంతపూర్, ది రాయలసీమ ఏజన్సీస్, సుభాష్‌రోడ్, అనంతపూర్, శ్రీ వెంకటేశ్వర ఎలెక్ట్రికల్ స్టోర్స్, బస్‌స్టాండ్, గుంతకల్లు, శ్రీహెచ్. ఏ. సుభాన్, ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్, ఫస్ట్ స్ట్రీట్, అనంతపూర్, మునాది సుబ్రహ్మణ్యం సెట్టి, పత్తికొండ శ్రీ సత్యనారాయణస్వామి ఎలెక్ట్రికల్ అండ్ ఇంజినీరింగ్ కో, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్, బిదర్స్ కార్పొరేషన్, జహీరాబాద్, మెదక్‌జిల్లా, ప్రీమియర్ ఎలెక్ట్రికల్స్, జె. పి. ఎన్. రోడ్, వరంగల్, వెంకటేశ్వర స్టోర్ కో., నిజామాబాద్, నలుమచ్చు కొండయ్య అండ్ ఉస్మాన్‌గంజి, కరీంనగర్, వెంకటరమణా ఇంజినీరింగ్ కో., కామారెడ్డి నిజామాబాద్‌జిల్లా, వని సెట్టి ఇంజినీరింగ్ కో., మెయిన్‌రోడ్, మెదక్, సరస్వతి ఫర్టిలైజర్స్ అండ్ పుడ్ గ్రెయిన్ డీలర్సు, జనగాం, వరంగల్ జిల్లా.



భారతదేశపు అడవులకు గర్వకారణము, కీర్తిదాయకము వీటిని ఆడంబరమునకై,

అత్యాశతో,
స్వంత లాభానికి
చంపుతూన్నారు!

కొవలనూ 30 సంవత్సరాలకు పూర్వం మన అడవులలోనూ, అరణ్యాలలోనూ 30,000 పెద్దపులులు దేదీప్యమానంగా జీవించేవి. ఈనాడు ఒక్క 2000 మాత్రమే మిగిలి వున్నాయి! ఈ సంఖ్య కూడా వేగంగా తగ్గిపోతూంది. కావాలని అడవీ దొంగలూ, లైసెన్సు పొందని వేటగాళ్ళూ అక్రమ లాభాలు పొందడానికి అసంఖ్యాకముగా వీటిని చంపుతూన్నారు. త్వరలో పెద్దపులి నామరూపాలు లేకుండాపోయే ప్రమాదం వుంది.

భారతదేశపు వన్యజీవాలను ఒక ప్రత్యేకతగా పేర్కొనవచ్చును. అపురూపమైన అనేక రకాల పక్షులు, జంతువులు అనేక ఆకర్షణలలో ఒకటి. వీటి సంరక్షణా కేంద్రాలకు అనేక వేల మందిని ఇవి ఆకర్షించుతాయి విదేశీ మారక ద్రవ్యాన్ని సంపాదించుతాయి. మారుమూల గ్రామాలలో కూడా సంపదనీ, ఉద్యోగావకాశాలనూ కలిగించుతాయి

అద్భుతమైన మన ప్రకృతి సంపదను వహించుటగా వారసులై మన మన వన్యజీవాలు. ఈ ప్రకృతి సంపదను రక్షించుటలో మనలో ప్రతి ఒక్కరూ శక్తివంచనలేకుండా కృషి చేయాలి. వన్యమృగాలను చంపుట, అపురూపమైన జంతువుల చర్మాలను విక్రయించుట, ఎగుమతి చేయుట చట్టరీత్యా నిషిద్ధమనే విషయాన్ని మనం జ్ఞాపకం వుంచుకోవాలి. ప్రకృతి యెడల ప్రేమ, గౌరవము మన యువతరమువారిలో పెంపొందునట్లు చూడాలి. మన పురాతన సంప్రదాయములో భాగమైన ప్రాణులయెడ గౌరవభావము వృద్ధియగునట్లు చూడాలి. ప్రకృతి సంపదను పరిరక్షించుకొని ఆనందించుదాము, ఒక్కసారి నాశనముచేస్తే తిరిగి దానిని పొందలేము కదా.

మనకు అందమైన వారసత్వము వుంది
మనం దీనిని పరిరక్షించుకోవాలి.
ఇండియా టూరిజం డెవలప్‌మెంట్
కార్పొరేషన్ వారిచే

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టూరిజం ... ప్రభుత్వమువారిచే విడుదల చేయబడినది

DAVP 73/377 TEL

2 వ వారం
రాజమండ్రి ఊర్వశి A/c
ఏలూరు వేదరాజ్
భీమవరం శ్రీనివాస్
కడప శ్రీనివాస్
నజీర్‌హుసేన్ సమర్పించు
యాదోంకీ బారాత్ కలర్
నాటికి, నేటికి అత్యధిక కలెక్షన్లతో నడుస్తున్న గొప్ప మ్యూజికల్ హిట్ చిత్రం!......
దర్శకత్వం: నజీర్‌హుసేన్
సంగీతం: R.D. బర్మన్
రామకృష్ణా ఫిలింస్

డాషింగ్ హీరో వినోద్‌ఖన్నా
రొమాంటిక్ హీరో వినోద్ మెహ్రా
అందాల సైరాబాను
అపూర్వంగా నటించిన చిత్రం
ఆరోప్
ఆత్మారామ్
శ్రీవిజయలక్ష్మి ఫిలింస్
సెన్సేషనల్ హిట్! ఇప్పుడే చూడుడు

ఉచితము! ఉచితము!
తెల్లపచ్చలు
అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగుమ మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.
PREM TRADING CO. (S.N.),
P.O. Katri Sarai (GAYA).

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

బాపట్ల ప్రాంతములోని డయాబిటిస్ [చక్కెరవ్యాధి]
రోగులకు మహదవకాశం - అన్నం, పంచదార నిషేధం లేదు.

హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎం. ఖాద్రి 9 మార్చి ఉ. 9 గంటల నుండి మార్చి 11 సా. 7 గంటల వరకు బాపట్ల శ్రీ గణేష్ భవన్, (కార్‌స్ట్రీట్) లో క్యాంపు చేస్తారు. వంశపారంపర్యా వస్తున్న మహత్తర విధానములో రోగగ్రస్తులు నూతన జీవితమును పొందండి. బాపట్ల తరువాత ప్రోగ్రాము.

గుంటూరు 12 నుండి రామా లాడ్జి, మెయిన్ రోడ్.

ఆదివారంతో మా సంప్రదించు వేళలు: ఉ. 9 నుండి మ. 1 గంట వరకు, సా. 4 నుండి 7 వరకు. **ఎం. ఎస్. పాషా, మేనేజర్.**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సూపర్‌వైజింగ్ ఆఫీషియల్స్ అసోసియేషన్ (హైదరాబాద్ సర్కిల్)
వార్షిక జనరల్ బాడీ సమావేశం
ఆహ్వానం
అసోసియేషన్ 8వ వార్షిక సర్వసభ్య (జనరల్ బాడి) సమావేశం 10—3—1974 ఆదివారం ఉదయం 10 గంటలకు గుంటూరు హిందూకాలేజి హాల్ (ఏకా దండయ్య పంతులు హాలు) లో జరుగుతుంది. అసోసియేషన్ సభ్యులందరు రావలసినదిగా కోరబడుతున్నారు.
వి. మాధవరావు, జనరల్ సెక్రెటరి. పి. కోటయ్య, ప్రెసిడెంట్.

లోకసత్త చదవండి
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

నన్ను ఉత్సాహపర్చిన ప్రిన్సిపాల్సుకు, అడిగినంతనే సహకరిస్తున్న ప్రియతమ ఎగ్జిబిటర్సుకు, సినీప్రేక్షకులకు, సహపంపిణీదారులకు, స్నేహితులకు, శ్రేయోభిలాషులకు, ముఖ్యముగా నన్నింతవాడినిగా చేసిన చలనచిత్ర పరిశ్రమ అనే దైవానికి నూతన సంస్థ ప్రారంభ సందర్భమున నా నమస్కృతులు....

చలసాని వెంకటేశ్వరరావు
జగపతి
ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్
గాంధీనగరం * విజయవాడ
ఫోన్: 72313

నేడే మ్యాట్నీతో ప్రారంభం!
విశాఖపట్నం: పూర్ణా
బాపట్ల: మారుతి రామ
టక్కరి దొంగ చక్కని చుక్క

రేపే మ్యాట్నీతో ప్రారంభం!!
విజయవాడ: శ్రీవిజయ
నేడే చూడండి!
ఒంగోలు: శ్యామ్‌ప్రసాద్
చిలకలూరిపేట: కళామందిర్
సిద్దిపురం: సోమరాజు
ఆలీబాబా 40 దొంగలు

తప్పక చూడండి!
చెంచులక్ష్మి... గూడూరు: సరస్వతి
సుమంగళి.... చెరుకుపల్లి: జైహింద్
జమీందార్.... తాడేపల్లి: వెంకటేశ్వర
మరియు: పర్చూరు: భాస్కర్, ముండూరు: హేమ
నరసాపూర్: వైజయంతి

మరియు నిర్దోషి... శ్రీసత్యనారాయణ మహాత్మ్యం... పుణ్యవతి... శ్రీకనకదుర్గ పూజామహిమ... మాస్టర్ కిలాడి... జంబో (కలర్)







SIEMENS

అపాయము లేని ఈ మోటారులో కాలే బాధే లేదు
సీమెన్స్ స్టార్టర్ అమర్చుకుంటే రక్షణకు కొదువేలేదు



సీమెన్స్ స్టార్టర్ ఉంటే నిజంగా మీ మోటారుకు ఏ అపాయము ఉండదు. ఎందుకంటే, సీమెన్స్ స్టార్టర్ సింగిల్ ఫేజింగ్, ఓవర్ లోడింగ్ మరియు రోటర్ జామ్ వంటి అసాధారణ పరిస్థితులలో మోటార్ కాలకుండా రక్షిస్తుంది. సీమెన్స్ స్టార్టర్ ప్రఖ్యాతి గాంచిన జర్మన్ డిజైన్ అనుసరించి ఇక్కడ తయారుచేయబడుతోంది. అందుకే ఇది సంవత్సరాల తరబడి నిరాటంకంగా పనిచేస్తుంది. సీమెన్స్ స్టార్టర్‌తో పాటే కలిపి పనిచేసేందుకు అనువైనది సీమెన్స్ స్విచ్ ఫ్యూజ్ యూనిట్. మోటార్ షార్ట్ సర్క్యూట్ కాకుండా రక్షించడంలో దీనిని మించినది మరొకటి లేదు.

సీమెన్స్ ఇండియా లి. బొంబాయి . కలకత్తా . మద్రాసు . న్యూఢిల్లీ అహ్మదాబాద్ . బెంగుళూరు . హైదరాబాద్ . లక్నో

అధికారం పొందిన డీలర్లు: అగ్రిఎయిడ్స్, సికిందరాబాద్. అశోక్ ఆటోమొబైల్స్, నిజామాబాద్. బిజిలీ మహల్, హైదరాబాద్. దక్కన్ ఎలెక్ట్రిక్ స్టోర్సు, హైదరాబాద్. దేవపూర్ బ్రదర్స్ నిజామాబాద్. ఇంజనీరింగ్ సేల్స్ అండ్ సర్వీసెస్ కార్పొరేషన్, సికిందరాబాద్. గౌరిసెట్టి సుధాకర్ అండ్ కో, కరీంనగర్. హిందూస్తాన్ డీలర్స్, హైదరాబాద్. జమీల్ ఎలెక్ట్రికల్స్ ఆదోని. కిరణ్ ఏజన్సీస్, మదనపల్లి. కె.ఎల్.ఎన్. ప్రసాద్ ఏజన్సీస్, విజయవాడ. పట్నీ అండ్ కో., సికిందరాబాద్. ప్రీమియర్ అగ్రికల్చరల్ ఇంజనీరింగ్ కార్పొరేషన్, సికిందరాబాద్. రాధా ఇంజనీరింగ్ కో., వరంగల్. రవీంద్ర అండ్ రవీంద్ర, భువనగిరి. శైలజ ఇంజనీరింగ్ వర్క్స్, మోర్తాడ్. శ్రీ విజయభాస్కర ఎలెక్ట్రికల్స్, అనంతపూర్. శ్రీ గురుదత్త ఎలెక్ట్రికల్స్, విజయవాడ. శ్రీ శాంతి ట్రేడింగ్ కో., కర్నూలు. శ్రీవీరభద్ర ఇంజనీరింగ్ కో., వరంగల్. శ్రీధర్ ఏజన్సీస్, ప్రొద్దుటూరు. శ్రీ వెంకటేశ్వర ఏజన్సీస్, పెద్దకూరపాడు/తాలూకా. స్వామి ఏజన్సీస్, హిందూపూర్. సెకో ట్రేడ్స్, విజయవాడ. వాసు రేడియో అండ్ ఎలెక్ట్రికల్స్, పలమనేరు. వెనిసెట్టి ఇంజనీరింగ్ కో., కామారెడ్డి. వేణుగోపాల్ ఇంజనీరింగ్ కో., నిడదవోలు. వేణుగోపాల్ ఇంజనీరింగ్ కం., జంగారెడ్డిగూడెం. విశ్వప్స్ ఎంటర్ ప్రైజెస్, విశాఖపట్నం.

ఉబ్బసవ్యాధికి అత్యుత్తమ చికిత్స
డాక్టర్ సుంకు బలరామ్ [మదనపల్లె డాక్టర్]
ఒంగోల్ ఫోన్: 468

మా క్యాంపులు ప్రతి నెలా క్రింద తెలుపబడిన తేదీలలో జరుగును.

1 వ తేదీన — గుంటూరు — ఉ. 8 గం. నుండి మ. 2 గం. వరకు కన్యకాపరమేశ్వరీ ఆలయమునందు
1 వ తేదీన — గుడివాడ — రాత్రి 8 గం. నుండి 10 గం. వరకు జిల్లాపరిషత్ బంగళానందు
14 వ తేదీన — హిందూపురం — ఉ. 12 గం. నుండి సా. 6 గం. వరకు శ్రీ పురుషోత్తము, చిన్నగుండయ్య సన్స్ వారి కళ్యాణమంటపము నందు.
15 వ తేదీన — బెంగుళూరు — ఉ. 8 గం. నుండి మ. 2 గం. వరకు మాత్రమే. మోతీమహల్ గాంధినగర్, బెంగుళూరు—9.
15 వ తేదీన — పలమనేరు. సా6 గం.నుండి ట్రావెలర్స్ బంగళానందు.
10 వ తేదీ మరియు 25వ తేదీలలో చిలుకలూరిపేట—మున్సుబుట్టి వారి వీధి,
నర్సరావుపేట— డా. కె.సుబ్బారావు, కేరాఫ్ పద్మాక్లినిక్, వినుకొండ రైల్వేగేటు వద్ద,

కృతజ్ఞతలు
హిందూపురములో జరుగు మా క్యాంపులను జయప్రదముగా జరుపుతున్న లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ మరియు మెంబర్లకు, శ్రీ పురుషోత్తం చిన్న గుండయ్య సన్స్ వారికి, శ్రీ ఎన్. సి. సుబ్బన్న శ్రేష్ఠి అండ్ సన్స్ వారికి, శ్రీ ఎస్. ఆదినారాయణయ్య శ్రేష్ఠి అండ్ సన్స్ వారికి, శ్రీ సంబూరి జయచంద్ర గుప్త గార్లకు మా హృదయపూర్వక కృతజ్ఞతలు.

బెంగుళూరులోని మా క్యాంపులను జయప్రదముగా జరుపుతున్న శ్రీ ఎస్. అక్కులప్ప శ్రేష్ఠి (సుదర్శన్ జువెలరీ మార్ట్) వారికి మా ధన్యవాదములు.

పలమనేరులో మా క్యాంపులను విజయవంతముగా జరుపుతున్న శ్రీ కె. రామయ్య [ఇండియన్ ఆయిల్ డీలర్] గారికి మరియు శ్రీ జి. వి. లక్ష్మీనారాయణ శ్రేష్ఠి [రామలక్ష్మణా టాకీస్] గార్లకు మా ధన్యవాదములు. పలమనేరులో జరుగుతున్న మా క్యాంపులలో రోగులను మేము కంట్రోల్ చేయలేకపోతున్నాము. పోలీస్ సహాయమును పొందమని చాలమంది మాకు చెప్పినను, మాకు రోగులపైగల సదభిప్రాయముతో పోలీస్ సహాయము కోరలేదు. కనుక వ్యాధిగ్రస్తులు వరుసక్రమముగా చికిత్స పొందవలెనని మరీ మరీ ప్రార్థించుచున్నాము.

ఒక ప్రముఖ ఆంగ్లేయ వైద్యుని అభిప్రాయము
డాక్టర్ హెచ్. యం. నహోర్, ఎం.బి.బి.ఎస్. ఎం.ఎస్. స్పెషలిస్టు, ప్లాస్టిక్ సర్జరీ, బెంగుళూరు.

నేను గత 14 సం.నుండి ఆస్మాతో బాధపడుతున్నాను. అనేకమందులు వాడినను ప్రయోజనము లేకపోయినది. బెంగుళూరికి చెందిన ప్రముఖ జ్యోతిష్కులు శ్రీ సేట్‌జెయిన్‌సాహెబ్‌గారి ద్వారా డాక్టర్. సుంకు బలరామ్ గారి ఆస్మా నివారణగురించి తెలుసుకొన్నాను. గత 15 రోజుల నుండి వారి మందు సేవించిన తర్వాత అప్పుడప్పుడు కొద్దిగా దగ్గువచ్చుట మినహా, నాకు ఎంతో ఉపశమనం కల్గినది. వారు చెప్పిన గడువు మేర వారి మందులు సేవించిపూర్తి నివారణ పొందగలనే విశ్వాసం నాకు కల్గినది. ఇతరులకు కూడా యిట్లే మేలు చేకూరగలదని ఆశిస్తున్నారు. ఇంతవరకు ఎంతో గడ్డుజాడ్యంగా భావించబడే ఆస్మాకు డాక్టర్ మహాశయులుగారి అమోఘమైన మందు నివారణకు మార్గదర్శకంగా వుండగలదని భావిస్తున్నాను. వారికి భగవంతుని ఆశీస్సులు కల్గుగాక.

ఎన్. బి: డాక్టరు సుంకు బలరామ్‌గారు "ఆకుపంక్చరింగ్" వైద్యమునకు శిక్షణ పొందుతున్నను పై తెలుపబడిన మా అన్నిక్యాంపులకు డాక్టరు గారు తప్పక హాజరవుతారు.

అఖిలాంధ్ర ప్రజలకు అత్యంత సంతోషకరమైన వార్త

డా॥ ఎస్. బలరాం, డా॥ విజయకుమార్ బాసు

ఈ మధ్య అమెరికా అంతర్జాతీయ విధానంవల్ల వెలుగులోకి వచ్చి సర్వ ప్రపంచ దృష్టినీ ఆకర్షించి ఆధునిక వైద్యపద్ధతులకు చెందిన డాక్టర్లనందరినీ సంభ్రమాశ్చర్యాంలో ముంచెత్తిన చైనా వైద్య పద్ధతి "ఆకు పంక్చరింగ్" (విజికల్ తెరపి).

ఈ వైద్య విధానము వలన ఏలాంటి ఔషధంగాని, శస్త్ర చికిత్సగాని లేకుండా గుండె జబ్బులు, జీరకోశ వ్యాధులు, క్షయ, పురాతన కీళ్ళ జబ్బులు, పక్షవాతం, అపెండిసైటిస్, రక్తపోటు, ఉబ్బసం మరియు మూగ, చెవుడు, ఒకటేమిటి సర్వ వ్యాధులను సులభంగా నివారించవచ్చునని వైద్య విద్యా పరిశోధకుల విశ్వాసం. ఒక్క మాటలో "ఆకు పంక్చరింగ్" ప్రపంచ వైద్య విధానంలో ఒక విప్లవం.

రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో భారతదేశమునుండి చైనా వెళ్ళిన డాక్టర్ కోట్నీస్ బృందములో ప్రముఖ వైద్యులైన డాక్టర్ విజయకుమార్ బాసు (కలకత్తా) గారు ఒకరు. వీరు 5 సం॥ నవచైనాలో వుండి "ఆకు పంక్చరింగ్" పద్ధతిని నేర్చుకొనినారు. ఇటీవల నవచైనాలో జరిగిన సాంస్కృతిక విప్లవంలో ఈ పద్ధతిని అనేక రెట్లు అభివృద్ధిచేసినారు. నవచైనా అధ్యక్షులు శ్రీ మావ్‌సేటుంగుగారు వీరిని తిరిగి చైనాకు వచ్చి యీ పద్ధతిని మరొక పర్యాయము చూడవలసినదిగా కోరినారు. భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిగారి సహకారముతో వీరు తిరిగి నవచైనాకు వెళ్ళి యీ "ఆకు పంక్చరింగ్" పద్ధతిని మరీ కూలంకషముగా నేర్చుకొని యిటీవలనే భారత దేశము వచ్చినారు. ఈ ప్రముఖ వైద్యులు మన డాక్టర్ సుంకు బలరామ్‌గారికి యీ "ఆకు పంక్చరింగ్" పద్ధతిలో శిక్షణ యిచ్చుటకు అత్యంత సంతోషముతో ఆహ్వానించినారు. ఈ సదవకాశమును మన డాక్టరుగారు సద్వినియోగపరచుకొని ఈ సంవత్సరాంతములో ఆంధ్రదేశములోని ఒక ముఖ్యపట్టణములో "ఆకు పంక్చరింగ్" పద్ధతిలో వ్యాధిగ్రస్తులకు చికిత్స చేయుటకు సన్నాహములు జరుగుతున్నవని తెలుపుటకు ఎంతయో సంతోషించుచున్నాము.

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★ ★ Regd. No. H/VJ-36

ఆరోగ్యమే మహాభాగ్యము
అట్టిదానిని ఆయుర్వేదౌషధములు సేవించుటవలన పొందవచ్చును.
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ.
వేంకటేశ్వర ఆయుర్వేద నిలయము.
చింతలూరు. అలమూరు పోస్టు. తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు [illegible]
సంపుటి : 39 సంచిక : 67 విజయవాడ 10-3-1974 ఆదివారం 8 పేజీలు 25 పైసలు


డా. పి. వి. కె. రావ్, బి. ఎ.
వైద్యాచార్య—(సెక్సుస్పెషలిస్టు)
దురభ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, నపుంసకత్వము, శీఘ్ర స్ఖలనము, సుఖవ్యాధులకు, మానసిక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స. విద్యుచ్ఛక్తితో చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.
రామన్ క్లినిక్
టి. బి. రోడ్ — తెనాలి

పాక్ యుద్ధనేరస్థుల భవిష్యత్తుపై త్రైపాక్షిక సమావేశంలో నిర్ణయానికి అవకాశాలు: హుస్సేన్ ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 9 : యుద్ధ నేరాలకు బాంగ్లాదేశ్ విచారణ జరుపదలచుకున్న 195 మంది పాకిస్తానీ యుద్ధఖైదీల భవిష్యత్తు గురించి వచ్చేనెల 5న న్యూఢిల్లీలో భారత, బాంగ్లా, పాక్‌ల మధ్య జరిగే త్రైపాక్షిక సమావేశంలో చర్చించడం జరుగగలదని బాంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్ నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

ఆ సమావేశంలో ఈ సమస్యకు ఒక పరిష్కారం లభించగలదన్న ఆశాభావాన్ని కూడా ఆయన వ్యక్తపరిచారు.

కువాయిట్‌లో అధికార పర్యటనకై బయలుదేరి వెడుతూ డాక్టర్ హుస్సేన్ మార్గమధ్యంలో ఇక్కడ కొద్దిసేపు ఆగినప్పుడు విమానాశ్రయంలో విలేఖరులతో మాట్లాడారు.

భారత, బాంగ్లా, పాక్‌ల మధ్య త్రైపాక్షిక సమావేశం జరుగడం ఇదే ప్రథమం కనుక, ఉపఖండంలోని పరిస్థితిని చక్కబరచడంలో ముందంజ వేయడం జరుగగలదన్న ఆశాభావాన్ని కూడా ఆయన వ్యక్తపరిచారు.

ఢిల్లీ ఒప్పందం క్రింద ఇటువంటి సమావేశం జరుగాలని ఎన్నడో నిర్ణయించడం జరిగింది కాని ఇంతకాలం పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ను గుర్తించకపోవడంతో ఈ సమావేశం జరుగలేదు. ఇప్పుడు పాకిస్తాన్ బంగ్లాను గుర్తించింది. కనుక ఈ సమావేశం జరుగడానికి వీలు కలిగింది అని ఆయన అన్నారు.

త్రైపాక్షిక సమావేశం జరుగడానికి ముందుగా తాను ఇక్కడికి వస్తానని, ఈ నెలాఖరుకు బాంగ్లాదేశ్ ప్రధాని షేక్ ముజీబుతో పాటు తాను వస్తానని డాక్టర్ హుసేన్ తెలియచేశారు.

పాకిస్తాన్ 1971 లో జరిపిన సామూహిక హత్యలకు భగవంతుని పేరిట క్షమాపణ చెప్పుకోవాలని' గతంలో జరిగిన దానిని క్షమించి విస్మరించడం ఎలాగో బెంగాలీలకు తెలుసునని షేక్ ముజీబ్ ఇటీవల చేసిన ప్రకటనను వివరించ నవసరం లేదని ఆయన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

అంతకు ముందు విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ డాక్టర్‌హుసేన్‌కు స్వాగతమిస్తూ అన్ని విషయాలపై భారత బాంగ్లాలు పరస్పరం సంప్రదింపులు జరుపుకునే సంప్రదాయాన్ని ఏర్పాటు చేసుకున్నాయని అన్నారు. షేక్ ముజీబ్ రాకకై భారతదేశం ఎదురు చూస్తున్నదని ఆయన అన్నారు.

కువాయిట్‌కు బయలుదేరి వెళ్ళేముందు డాక్టర్ హుసేన్ శ్రీ స్వరణ్‌సింగ్‌తో ఇష్టాగోష్టిగా చర్చలు జరిపారు.

త్రైపాక్షిక సమావేశం తరువాత వివిధ విషయాలపై ద్వైపాక్షిక సంప్రదింపులకు అవకాశముంటుందని డాక్టర్‌కమాల్‌హుస్సేన్‌అన్నారు.

షేక్ ముజీబ్ ఇటీవల లాహోర్‌కు వెళ్ళినప్పుడు దౌత్య సంబంధాలకు ఏర్పాటు చేసుకునే విషయమై పాక్ నాయకులతో చర్చించారా అని ప్రశ్నించగా, డాక్టర్ హుస్సేన్ 'లేదు'' అని సమాధాన మిచ్చారు.

సమితిలో బాంగ్లాకు స్థానం: బౌమిదియె చైనా పర్యటన ఫలప్రదమైన సూచన

డాకా, మార్చి 9 : ఐక్యరాజ్య సమితిలో బాంగ్లాదేశ్‌కు ప్రవేశం కల్పించే విషయంలో అల్జీరియా అధ్యక్షుడు శ్రీ హౌరీబౌమిదియన్ చైనాపర్యటన ఫలప్రదమైనట్లు అభిజ్ఞవర్గాల ద్వారా నేడు తెలియవచ్చింది.

పెకింగ్ నుంచి స్వదేశానికి తిరిగివెళ్తు శ్రీ బౌమిదియెన్ నిన్న యిక్కడికి వచ్చారు., ఆయన షేక్ ముజీబ్, డాక్టర్ హుస్సేన్‌లతో జరిపిన చర్చలలో ఐక్యరాజ్య సమితిలో బాంగ్లాదేశ్ ప్రవేశానికి సంబంధించి బాంగ్లాదేశ్‌ను గుర్తించే విషయాన్ని గురించి పెకింగ్ వైఖరిని స్పష్టంగా తెలియజేశారు.

వచ్చే నెలలో భారత బాంగ్లా, పాక్‌ల మధ్య జరిగే త్రైపాక్షిక సమావేశం భద్రతా మండలి సమావేశానికి ముందుగా జరుగుతున్నందున, 195 మంది యుద్ధ నేరస్థుల భవిష్యత్తును అది నిర్ణయించనున్నందున ఆ సమావేశానికి ఎంతో ప్రాముఖ్యం వున్నదని కూడా ఈవర్గాలు తెలిపాయి. ఉపఖండంలో మామూలు పరిస్థితులు నెలకొనడానికి ఈయుద్ధ నేరస్థుల సమస్యఒక్కటేయిప్పుడు ఆటంకంగా వున్నది.

విదేశాలకు వలస వెళ్ళకుండా బాంగ్లా వైద్యులపై నిషేధం

ఢాకా, మార్చి 9 : బంగ్లాదేశ్ వైద్యులు విదేశాలలో ప్రాక్టీసు చేయడాన్ని కాని, అక్కడనే స్థిరనివాసం ఏర్పరచుకొనడాన్ని కాని అనుమతించడం జరుగదని ప్రధాని షేక్ ముజిబుర్ రెహ్మాన్ నేడు ప్రకటించారు. మేధావులు విదేశాలకు వలస వెళ్లకుండా నివారించే నిమిత్తం ఈ చర్య గైకొంటున్నట్లు ఆయన అన్నారు.

మాస్కోలోని ఇథియోపియా రాయబార కార్యాలయంపై విద్యార్థుల దాడి

మాస్కో, మార్చి 9 : దాదాపు 100 మంది ఇథియోపియా విద్యార్థులు నేడిక్కడ తమదేశ రాయబార కార్యాలయంపై దాడిజరిపి, ఆ కార్యాలయాన్ని హస్తగతం చేసుకున్నారు. ఇథియోపియా చక్రవర్తి హైలీ సెలాసీ సింహాసనం నుంచి వైదొలగాలని, ఆయన క్రొత్తగా ఏర్పాటు చేసిన ప్రభుత్వం అధికారంనుంచి తప్పుకోవాలని వారు కోరారు.

తమ కోర్కెలను ఆడిస్, అబాబాకు తెలియపరిచేవరకూ తాము రాయభారి శ్రీ యొహానేస్ సెఫెను, మరొక ఇద్దరు దౌత్యోద్యోగులను తమ అదీనంలో ఉంచుకొనగలమని కూడా ఆ విద్యార్థులు ప్రకటించారు.

త్రిపుర పి.సి.సి. రద్దు

అగర్తలా, మార్చి 9: త్రిపుర పి.సి.సి.ని రద్దుచేసినట్లు పార్టీవర్గాల ద్వారా తెలియ వచ్చింది.

ఈవిషయాన్ని నేడిక్కడ కాంగ్రెస్‌భవన్‌లో జరిగిన రాష్ట్ర లెజిస్లేటర్ల పి.సి.సి.సభ్యుల సమావేశం ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి ముఖర్జీ ప్రకటించి, త్రిపుర వ్యవసాయశాఖ డిప్యూటీమంత్రి శ్రీ మన్సూర్ అలీని ఏకసభ్య అడ్‌హాక్ కమిటీ కన్వీనరుగా పేర్కొన్నట్లు తెలుస్తున్నది.

ముందుగా తెలియపరచకుండా పార్టీ అధిష్టానవర్గం తీసుకొన్న ఈచర్యపట్ల అసమ్మతి వర్గం వారు అసంతృప్తి వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

త్రిపురనుంచి రాజ్యసభకు జరిగే ఎన్నికలో ఒక 'బయటి' వ్యక్తిని పార్టీ అభ్యర్థిగా ఎంపిక చేయడంపట్ల కూడా వారు అసమ్మతి వ్యక్తంచేశారు.

'గుజరాత్ ఉద్యమం తక్కిన దేశానికే మార్గదర్శకం'

శ్రీ మురార్జీ ప్రకటన; అసెంబ్లీ రద్దుకై తాను త్వరలో ఒక కార్యక్రమం ప్రకటించనున్నట్లు వెల్లడి

బొంబాయి, మార్చి 9 : అవినీతికి వ్యతిరేకంగా గుజరాత్‌లో తలయెత్తిన తిరుగుబాటు దోరణిని తక్కిన దేశమంతటా కూడా అనుసరించాలనీ, ఎందుచేతనంటే నీతి — నిజాయితీలు గలవాడెవడూ జీవించలేని స్థితి దేశంలో వచ్చినదని పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ నేడు ఉద్ఘాటించారు.

ధైర్య సాహసాలు అడుగంటిపోయిన ఈ దేశంలో గుజరాత్ విద్యార్థులు అత్యంత ధైర్య సాహసాలు ప్రదర్శించినందుకు వారిని ఆయన అభినందించారు. గుజరాత్‌లో జరిగినది ప్రతిచోటా జరగాలని ఆయన అన్నారు.

ఇక్కడ మరాఠీ పత్రకార్ సంఘం ఏర్పాటు చేసిన విలేఖరుల గోష్ఠిలో శ్రీ మురార్జీ ప్రసంగించారు.

గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయాలని, శాంతిని పునరుద్ధరించాలనీ కోరుతూ తాను తలపెట్టిన 'నైతికచర్య కార్యక్రమం' రెండు రోజులలో ఖరారు అవుతుందని ఆయన తెలియజేశారు.

18 మాసాలలో ఇందిరాగాంధీ ప్రభుత్వం పతనం అవుతుందని తాను చెప్పిన జోస్యం అసత్యం కాదని, కాకపోతే 1, 2, మాసాలు ఆలస్యం కావచ్చునని ఆయన అన్నారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం అసమర్థకరమైనదని, అది తొలగాలని, లేక ఈ ప్రభుత్వమే కొనసాగితే దేశం ఇంకా ఇంకా సంక్షోభంలో మునిగిపోతుందని శ్రీ మురార్జీ అన్నారు.

శ్రీమతి గాంధి అధికారంలోకి వచ్చినది లగాయితూ దేశ పరిస్థితులు మున్నెన్నడూ లేనంత అధ్వాన్నమైనవని, పెన్కోంటూ, ధరల పెరుగుదల, లోటు ఆర్థిక విధానం, పన్నుల హెచ్చింపు వీటిని గురించి శ్రీ మురార్జీ వివరాలు, లెక్కలు అందజేశారు. ప్రస్తుత పరిపాలనలో అవినీతి పెచ్చుమీరినదని ఆరోపించారు.

ప్రభుత్వంపై అవినీతి ఆరోపణలుగురించి దర్యాప్తు జరిపితేతప్ప ఉభయ కాంగ్రెసులు ఏకమయ్యే సమస్య లేదని ఆయన స్పష్టం చేశారు.

యు. పి. లోని కొన్ని నియోజకవర్గాలలో ఎన్నికలు సక్రమంగా, న్యాయంగా జరుగలేదనీ, ఒక బ్యాలెట్ పెట్టెలో కుప్పగా బ్యాలెట్‌పత్రాలున్నట్లు, మరొక పెట్టెలో బ్యాలెట్‌పత్రాల పుస్తకం యథాతథంగా ఉన్నట్లు ఫోటోగ్రాపుల ద్వారా స్పష్టమవుతున్నదని ఆయన వెల్లడించారు.

గుజరాత్‌లో ఆందోళన నక్సలైట్ల ఆందోళన కాదనీ, హింసాత్మక చర్యలు తప్ప తక్కిన విషయాలలో వారి ఆందోళనను తాను బలపరుస్తున్నానని ఆయన తెలియజేశారు.

చలే-చలే


లేదండీ! ఈయన లంచగొండికాదు. ఈయన పోగుచేశాడని చెప్తున్న ఆ డబ్బంతా మధ్యంతరఎన్నికల నిధికోసం సేకరించిందే!

మరొక నలుగురు గుజరాత్ శాసనసభ్యుల రాజీనామా

అహమ్మదాబాద్, మార్చి 9: గుజరాత్‌లో నేడు మరొక నలుగురు కాంగ్రెస్ శాసనసభ్యులు రాజీనామా చేయడంతో 168మంది సభ్యులు ఉండే అసెంబ్లీలో సభ్యుల సంఖ్య 95 కి తగ్గిపోయింది.

ఇంతవరకు రాజీనామా చేసిన 73 మంది లోను 46 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు.

ఇంటిఅలవెన్సుకై తెలంగాణా ఎయిడెడు కళాశాల అధ్యాపకుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 9: తెలంగాణా అనుబంధ కళాశాలల అధ్యాపకుల సంఘానికి చెందిన ఒక ప్రతినిధివర్గం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావును కలుసుకొని ప్రైవేటు ఎయిడెడ్ కళాశాల అధ్యాపకులకు ఇంటి అద్దె అలవెన్సును వెంటనే మంజూరు చేయాలని కోరుతూ ఒక పత్రాన్ని సమర్పించారు.

ప్రైవేటు ఎయిడెడ్ కళాశాలలో పనిచేసే అధ్యాపకులకు మాత్రం ఈ సౌకర్యం లేదని వారు ఈ వినతి పత్రంలో పేర్కొన్నారు.

ప్రతినిధి వర్గంలో శ్రీమతి ఎన్. రీగో శ్రీ ఎన్. ఫయాజుద్దీన్ శ్రీ సి. ఎ. చారి, శ్రీ కె. కుప్పుస్వామి ఉన్నారు.

రాజకీయ లక్ష్యాల సాధనకు హింసాపద్ధతులు తగవు'

విశ్వభారతి విశ్వవిద్యాలయ స్నాతకోత్సవ సభలో ప్రధాని ఉద్బోధ

శాంతినికేతన్, మార్చి 9 : రాజకీయ పరమైన కార్యకలాపాలలో ఆగ్రహావేశాలు, దవుర్జన్య పూరితమైన పద్ధతులకు స్వస్తిచెప్పవలసిందిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాజకీయ లక్ష్యాలపై ఏకాభిప్రాయం సాధించడం అసాధ్యమని, కాని, ప్రజలంతా ఆమోదించే సూత్రాలు వుండాలని, అటువంటి సూత్రాలను ఆమోదించడంవల్ల మనం ఎదుర్కొనే సవాళ్ళను, జాతీయ, అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి వీలు కలుగుతుందని శ్రీమతి గాంధి అన్నారు.

నేటి ఉదయం అమర్‌మంజిలోని విశ్వభారతి యూనివర్శిటీ స్నాతకోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ, ప్రధాని సర్వ మానవాళి పరస్పరం సామరస్యంతో, స్నేహభావాలతో జీవించాలన్నదే గురుదేవ్ ఠాగూర్ లక్ష్యంగా పెట్టుకున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికి ఒక్కొక్క రాజకీయ సిద్ధాంతాలు, దృక్పథాలు వుండవచ్చును. అయితే, ప్రజలలో తమ విశ్వాసాలు కాకుండాఉద్రేకాలు,ఆగ్రహావేశాలను తమ లక్ష్య సాధనకు ప్రాతిపదికగా పెట్టుకుని, సంఘానికి హాని చేయడానికి కూడా వెనుదీయనివారు వున్నారని ఆమె అన్నారు.

పెక్కు శతాబ్దాలకు ఒక్కసారి మానవ నాగరకత పెద్ద మలుపు తిరిగే పరిస్థితికి చేరుకుంటుంది. అటువంటి పరిస్థితే యిప్పుడు వచ్చింది. సంక్లిష్టమైన, అలజడితో కూడిన పరిస్థితి, నిర్ణయాలు గైకొనడానికి అత్యవసరమైన తరుణం యిప్పుడు వచ్చింది అని ప్రధాని అన్నారు.

తోడి ప్రజలతో, ఇతర జీవులతో, ప్రకృతితో సామరస్యంతో జీవించడమే గురుదేవుల జీవిత లక్ష్యం. ప్రకృతి సౌందర్య సంపదను ప్రశంసించేవారిని శాంతినికేతన్ ప్రోత్సాహ మిచ్చితీరుతుంది. ప్రపంచ సంక్షోభం నుండి శాంతి అన్వేషణకు నిలయంగాశాంతినికేతన్ గురుదేవులు ఏర్పాటు చేశారు. కాని, ఈలోగా చాలా మార్పులు వచ్చాయి.

శాంతినికేతన్‌లోకూడా మార్పులువచ్చాయి. శాంతినికేతన్ తిరోగమించడం లేదు. అది ముందుకే సాగుతున్నది అనిఆమె అన్నారు.

గురుదేవులు కలలుకన్నట్లు, మానవాళి అంతా ఒకే గూటిలో జీవించే కలను వారు సాధించాలని ప్రధాని అన్నారు. శాంతినికేతన్‌లో మార్పులు వచ్చినా, ఇతర విశ్వవిద్యాలయాలతో పోల్చిచూస్తే ఇక్కడ బయటి సంక్షుభిత ప్రపంచంలో దొరకని శాంతి, సౌందర్యం, ఇక్కడ లభిస్తాయని ప్రధాని అన్నారు.

ముఖ్య అతిథిగా వచ్చిన ప్రముఖ విద్యావేత్త శ్రీ నిహార్ రంజన్‌రేయ్, వైస్ చాన్సలర్ శ్రీ ప్రతుల్‌గుప్తా ప్రసంగించారు.

శ్రీ భోలాపశ్వాన్‌శాస్త్రి మారిషస్ పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 9 : కేంద్ర హవుసింగ్ శాఖా మంత్రి శ్రీ భోలాపశ్వాన్‌శాస్త్రి మారిషస్‌లో ఐదు రోజులపాటు పర్యటించడానికై నేడు పోర్టు లూయీకి బయలుదేరి వెళ్ళారు. ఆర్థిక, పారిశ్రామిక రంగాలలో ఉభయదేశాలు మరింత సన్నిహిత సహకారం నెలకొల్పుకునే విషయమై ఆయన మారిషస్ నాయకులతో చర్చలు జరుపుతారు. ముఖ్యంగా మారిషస్‌లో అభివృద్ధి పథకాలు, గృహనిర్మాణ కార్యక్రమాలలో భారతదేశం సహకరించే విషయమై శ్రీ శాస్త్రి చర్చలు జరుపుతారని తెలుస్తున్నది.

ట్రిబ్యునల్స్‌లో జడ్జిల నియామకం: శ్రీచంద్రచూడ్‌సూచన

హైదరాబాద్, మార్చి 9: ట్రిబ్యునల్స్‌లో న్యాయమూర్తులను నియమించే ముందు ప్రభుత్వం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సంప్రదింపులు జరిపి, ఆయన ఆమోదించినవారిని నియమించాలని సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ వై. వి. చంద్రచూడ్ నేడు సూచించారు.

సామాజిక న్యాయ నిర్వహణలో ట్రిబ్యునల్స్ అతి ముఖ్యమైన పాత్రను నిర్వహిస్తున్నాయని, ఈ ట్రిబ్యునల్స్ నిర్వహణలో దేశమంతటికీ ఒకే విధానం రూపొందించడం అవసరమని శ్రీచంద్రచూడ్ నేడు హైదరాబాద్‌లో ఎడ్మినిస్ట్రేటివ్ లాపై రెండవ రోజు సదస్సులో ప్రసంగిస్తూ అన్నారు.

న్యాయశాస్త్ర విద్యార్థులు తమ కళాశాలకు మాత్రమే కాక, కోర్టులకు కూడాహాజరై తగిన పరిజ్ఞానం, అనుభవం సంపాదించాలని శ్రీ చంద్రచూడ్ సూచించారు.

టాక్సీచార్జీలు పెంచాలని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 9 : పెట్రోలు మోటారు ఆయిల్‌ల ధరలు తిరిగి పెరిగిన కారణంగా టాక్సీల చార్జీలను రెండవసారి హెచ్చించాలని రాష్ట్ర మోటారు టాక్సీ ఉద్యోగుల యూనియన్ నేడు విజ్ఞప్తి చేసింది.

మొదటి కిలోమీటరుకు రు. 1—60 లను, ఆ తరువాత ప్రతి కిలోమీటరుకు 90 పైసలు చొప్పున చార్జీలను నిర్ణయించాలని యూనియన్ కార్యవర్గ సభ్యుడు శ్రీ స్వామి తెలియజేశారు.

ఆహారధాన్యాల ధరలు తగ్గే అవకాశం

మంత్రి చల్లా సుబ్బారాయుడు ఆశాభావం

హైదరాబాద్, మార్చి 9 : ఇదివరకు ఎన్నడూ లేనంతగా 51.02 లక్షల టన్నుల బియ్యం ఉత్పత్తి జరిగినప్పటికీ యీ ఆహార ధాన్యాలతో బాటు నిత్యావసర వస్తువుల ధరలు సైతం నానాటికీ పెరిగిపోతుండడం మన రాష్ట్రంలోనే కాక, దేశ వ్యాప్తంగా ఉన్న అంశమేనని, ఎగుమతి — దిగుమతులలో వ్యత్యాసాలు, దుర్భిక్షం వంటి కారణాల వల్ల అధికధరల బెడద మరీ పెరిగినదని, అయితే ప్రభుత్వంగైకొన్న వివిధ చర్యలవల్ల యీ ధరలు తగ్గే అవకాశం ఉన్నదని, మునిసిపల్ శాఖ మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు అభిప్రాయం ప్రకటించారు.

రాష్ట్రం బయటకు ఆహార ధాన్యాల రవాణాపై విధించిన ఆంక్షలు, సేకరణ కార్యక్రమాలను ముమ్మరం చేయడం, అక్రమ రవాణాలను అరికట్టడంవంటి చర్యలు వలన ధరలు తగ్గగలవని, ఆయన ఆశాభావం ప్రకటించారు.

ఇది యిలా ఉండగా 1972—73 లో ధాన్యం సేకరణ ధర రు. 53 లు ఉండగా ఆ ధరను యిప్పుడు రు. 70 లకు నిర్ణయించారు. ఇంతకు మించి బహిరంగ మార్కెట్‌లో యీ ధర పెరిగే అవకాశాలు లేవు.

అంతేకాక పొట్టిరకం ధాన్యం సేకరణ ధర గత ఏడాది రు. 51లు ఉండగా యీ ఏడాది రు. 67 కు, పొడుగురకం ధాన్యం ర. 53 నుండి రు. 70 కు, మధ్యరకం సన్నాలు రు. 62 నుండి రు. 77 కు అలాగే పొట్టి రకం సన్నాలు ధర రు. 73 నుండి రు. 85 కునిర్ణయించడం జరిగింది.

పోతే బియ్యం ధరలను తగ్గించడానికి వీటి రవాణాపై ఆంక్షలు విధించబడినవి. అంతేకాక సేకరణ సౌలభ్యం దృష్ట్యా రాష్ట్రాన్ని 8 బ్లాకులుగావిభజించి, యీ ధాన్యంరవాణాను బ్లాకులమధ్య పరిమితం చేయడం జరిగింది.

అయితే కొన్ని ఆంక్షలవల న కొన్ని చోట్ల బియ్యం, ధాన్యం ఎక్కువగా నిలువ వుండిపోయే పరిస్థితి ఏర్పడి నందున, యీ ఆంక్షలను కూడా రద్దు చేయాలని ప్రభుత్వం నిశ్చయించినదని, శ్రీ సుబ్బారాయుడుతెలిపారు.

ఆంక్షలు తొలగించిన అనంతరం విశాఖ హైదరాబాద్‌లలో బియ్యం ధర క్వింటాలుకు రు. 15 నుండి రు. 20 వరకు తగ్గినదని ఆయన అన్నారు.

ఇది యిలాఉండగా రాష్ట్రంలో గోధుమ ఉత్పత్తి చాల తక్కువ కావడంవల్ల కేంద్రం సహకారంపై ఆధారపడక తప్పదని, నెలకు రాష్ట్రానికి 35 వేల టన్నుల గోధుమలు అవసరంకాగా 10 వేల టన్నులు మాత్రమే కేంద్రం నుండి లభిస్తున్నాయని, శ్రీసుబ్బారాయుడు పేర్కొన్నారు.

శ్రీ కామరాజ్‌తో సుబ్రహ్మణ్యం చర్చలు

మద్రాసు, మార్చి 9 : పారిశ్రామికాభివృద్ధి వ్యవహారాల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజును కలుసుకుని దాదాపు 45 నిముషాలసేపు ఆయనతో చర్చలు జరిపారు.

పుదుచ్చేరి, కోయంబత్తూరులలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలను వీరిరువురు సమీక్షించినట్లు తెలుస్తున్నది.

రాజ్యసభకుత్వరలో జరుగనున్న ఎన్నికలలో తమిళనాడు నుండి రెండు కాంగ్రెసుపార్టీలు కలిసి, సంయుక్తంగా ఒకే అభ్యర్థిని నిలబెట్టే అవకాశంపై కూడా చర్చలు జరిపారు.

శ్రీ కామరాజు రేపు ఢిల్లీకి బయలుదేరి వెడుతున్నారు. ఢిల్లీలో ఆయన పది రోజులు ఉంటారు. ఢిల్లీలో ఆయన ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొనగలరని తెలుస్తున్నది.

తమిళనాడు అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రాజీనామా

పార్టీమార్చినకారణంగా శ్రీ శ్రీనివాసన్‌పై డి. ఎం. కె. కక్షబూనినట్లు ప్రతిపక్షాల విమర్శ

మద్రాసు, మార్చి 9: తమిళనాడుఅసెంబ్లీ డిప్యూటీ స్పీకరు శ్రీ పి. శ్రీనివాసన్ నేడు తమ పదవికి రాజీనామా ఇచ్చారు.

డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి శ్రీ శ్రీనివాసన్‌ను తొలగించాలని కోరుతూ అధికారపక్షమైన డి. ఎం. కె. ప్రతిపాదించిన ఒక తీర్మానంపై అంతకు ముందు సభలో మూడు గంటలకు పైగా చర్చ జరిగింది. ఈ చర్చకు సమాధానమిస్తూ శ్రీ శ్రీనివాసన్ తన పదవికి రాజీనామా ఇస్తున్నట్లు ప్రకటించారు. తమ ప్రసంగం పూర్తయిన తర్వాత ఆయన తన రాజీనామా పత్రాన్ని స్పీకర్‌కు అందజేశారు.

ఆ తర్వాత తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ ఎస్. కందప్పన్ (డి. ఎం. కె.) తన తీర్మానాన్ని ఉపసంహరించుకొన్నారు. శ్రీ శ్రీనివాసన్ రాజీనామాను అంగీకరించినట్లు స్పీకర్ శ్రీ కె. గోవిందన్ ప్రకటించారు.

శ్రీ శ్రీనివాసన్ ఇటీవల డి. ఎం. కె.నుంచి అన్నా డి. ఎం. కె. లోకి ప్రవేశించారు.

శ్రీ శ్రీనివాసన్ తన ప్రసంగంలో, సభలో చికాకు కలిగించే పరిస్థితిని'' తాను ఏర్పాటు చేయ దలచలేదని, మెజారిటీ సభ్యుల మద్దతు లేదని తెలుసుకొన్న తర్వాత పదవికి అంటిపెట్టుకుని వుండాలన్న ఆకాంక్ష తనకులేదని, పార్టీ మారిన వెంటనేతాను రాజీనామా ఇవ్వాలని అనుకొన్నాననీ, అయితే అధికారపక్షమే తనను పదవి నుంచి తొలగించాలని పత్రికలలో వార్తలు వెలువడడంతో, సభలో చర్చ సందర్భంగా తాను చెప్పదలచుకొన్నది సభలో చెప్పాలని అనుకొన్నానని తెలిపారు.

ప్రజాస్వామ్యం ''హత్య'' ప్రతిపక్షాల ఆరోపణ

తీర్మానానికి వ్యతిరేకంగా సభలో ప్రసంగించిన ప్రతిపక్ష సభ్యులు, అధికార పక్షం పార్లమెంటరీ సంప్రదాయాలను గాలికి విడిపెట్టి, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ''చేయడానికి ప్రయత్నిస్తున్నదని ఆరోపించారు. శ్రీ శ్రీనివాసన్ అధికార పక్షాన్ని విడిచిపెట్టారనే సాకుతో అధికార పక్షం ఈ తీర్మానాన్నితీసుకు వచ్చిందని వారు అన్నారు.

చర్చ జరిగిన సందర్భంలో సభలోపలువురు డిప్యూటీ స్పీకర్‌గా శ్రీ శ్రీనివాసన్ వ్యవహరించిన తీరుపట్ల హర్షం వెలిబుచ్చారు. తీర్మానాన్ని ప్రతిపాదించిన శ్రీ కందప్పన్ కూడా ''మెజారిటీకి సంబంధించిన విషయంగా'' మారింది గనుక తాని తీర్మానాన్ని ప్రతిపాదించానని మాత్రమే అన్నారు. శ్రీ శ్రీనివాసన్ డిప్యూటీ స్పీకర్‌గా సభ నిర్వహించిన తీరు గురించి తానేమీ చెప్పదలచుకొన లేదని శ్రీ కందప్పన్ అన్నారు.

సి. పి. ఐ. సభ్యుడు శ్రీ కె. టి. కె.తంగమణి మాట్లాడుతూ, డిప్యూటీ స్పీకర్ పదవి నుంచి శ్రీ శ్రీనివాసన్‌ను తొలగించాలని కోరుతూ ప్రవేశ పెట్టినతీర్మానంలో, అందుకు కావలసిన కారణాలను చూపలేదు కనుక ఈ తీర్మానం సవ్యంగా లేదు'' అని అన్నారు. శ్రీమతి టి. ఎన్. ఆనందనాయకి (కాం) కూడా ఈ విధంగానేవాదించారు. శ్రీజి. ఆర్. ఎడ్మండ్ (ఎ. డి. ఎం. కె.), శ్రీ ఎం. ఎ. లతీఫు (లీగ్) ప్రసంగించారు.

ప్రేక్షకుల గ్యాలరీలలోకి మంత్రులు సిఫార్సులు వున్నవారికి ''ప్యాస్''లు ఇవ్వడం జరిగిందని ఆరోపిస్తూ అనేక మంది ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరాలు తెలియ జేయడంవల్ల తీర్మానం ప్రతిపాదన 15 నిముషాలు ఆలస్యమైంది.

గుజరాత్ మృతవీరుల చితాభస్మం నర్మదలో నిమజ్జనం

బ్రోచ్,మార్చి 9 : గుజరాత్‌ఆందోళనలో పోలీసు కాల్పులలో మృతిచెందిన వీరుల చితాభస్మంగల పాత్రలను నేడు నర్మదా నదీజలాలలో వేదమంత్రాలుపఠిస్తుండగా నిమజ్జనంచేశారు.

తొలుత నగరంలో ప్రధాన వీధులనుంచి చితాభస్మాన్ని [illegible] ఊరేగించారు.

గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయాలన్న కోర్కెకు మద్దత్తుగా వేరే పాత్రలో చితాభస్మాన్ని నర్మదానదిలో నిమజ్జనం చేశారు.

ఈ వూరేగింపును బ్రోచ్‌జిల్లా జనసంఘం నిర్వహించింది. వీధులలో అశ్రుపూరిత నయనాలతో వేలాది ప్రజలు కదలివెళ్ళి మృతవీరులకు శ్రద్ధాంజలి ఘటించి, చితాభస్మపు పాత్రలపై పుష్పగుచ్ఛాలు వుంచారు.

ఈ వూరేగింపునకు ముందుగా చేతిలో వెలుగుతున దివ్వెతో ఒక స్త్రీ కదిలింది.

స్మశాన సిబ్బంది సమ్మె

డెట్రాయట్, మార్చి 9 డెట్రాయట్‌లో సమాధులు త్రవ్వే పనివారు 12 వారాల నుండి జరుపుతున్న సమ్మె ఫలితంగా 300 శవాలను తాత్కాలికంగా వేరేచోట నిల్వ చేయవలసిన పరిస్థితి ఏర్పడింది.

గనులవద్ద పేరుకుపోతున్న బొగ్గు నిల్వలు

వ్యాగన్ల కొరత కారణంగా

ధన్‌బాద్, మార్చి 9: భారత్ కోకింగ్ కోల్ లిమిటెడ్ తాలూకు గనుల వద్ద బొగ్గు నిల్వలు భారీఎత్తున పేరుకొని పోయివున్నాయని, వాటిని తరలించేందుకు వ్యాగన్లు లేవని యు. ఎన్. ఐ. విలేఖరి తెలియజేస్తున్నారు.

రాష్ట్రంలోని కొన్ని బొగ్గు గనులను యు. ఎన్. ఐ. విలేఖరి సందర్శించారు. ఈ గనులన్నింటివద్ద బొగ్గు నిల్వలు చాలాఎక్కువగా వున్నాయని, అక్కడ ఇంకా బొగ్గును నిల్వ చేయడానికి స్థలం లేదని ఆ విలేఖరి తెలియచేశారు.

లోద్నా బొగ్గు గనుల వద్ద దాదాపు 40 వేల టన్నుల బొగ్గు నిల్వలు పేరుకొనిపోయి వున్నాయి. వీటిని త్వరగా తొలగించనిపక్షంలో అదంతా నిప్పంటుకొని రు. 12 లక్షల విలువ చేసే మొత్తం 89 వేల టన్నుల బొగ్గునిల్వలు బూడిదపాలు కావచ్చునని తెలియవచ్చింది.

కొన్ని కొన్ని గనుల వద్ద పేరుకుపోయిన బొగ్గు నిల్వలు చిన్న పర్వతాలవలె కన్పిస్తున్నాయి. ఈ ''పర్వతాలు'' 20 మీటర్ల ఎత్తు వరకు వున్నాయి. మరికొన్ని చోట్ల ఈ నిల్వలు రైలు మార్గాన్ని కప్పివేస్తూ, వ్యాగన్ల రాకపోకలకు అంతరాయంగా కూడా వున్నాయి.

ఈ నిల్వలన్నింటిని తొలగిస్తే తప్ప, లేనిపక్షంలో కొత్తగా గనుల నుంచి బొగ్గును వెలికి తీయడానికి వీలుండదని ఒక ప్రతినిధి అన్నారు.

రాష్ట్రరాజధానులనుండి ఢిల్లీకి ట్రంక్ డయలింగ్ సౌకర్యాలు

శ్రీ బ్రహ్మానందరెడ్డి ప్రకటన

హైదరాబాద్,మార్చి 9: 5 వ ప్రణాళికలో అన్ని రాష్ట్రాల రాజధానులనుండి ఢిల్లీకి సబ్‌స్క్రైబర్ ట్రంక్ డయలింగ్ సదుపాయాలను సమకూర్చడానికి, బృహత్ పథకాలను కేంద్రం పరిశీలిస్తున్నదని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేడు చెప్పారు.

ఇక్కడ ప్రెస్‌క్లబ్ వద్ద పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ 5 వ ప్రణాళికలో తంతి—తపాలాశాఖకు రు. 108 కోట్లు కేటాయించినట్లు శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు. ఇందులో 80 శాతాన్ని టెలికమ్యూనికేషన్లనుండి సేకరిస్తారు. యంత్ర పరికరాల విషయంలో అవసరాలను తీర్చడానికై, దేశంలో వివిధ ప్రాంతాలలో పెక్కు ప్రాజెక్టులను తంతి—తపాలా శాఖ. ప్రారంభిస్తున్నది.

టెలిఫోన్ సర్వీసును మెరుగుపరచడానికి, ఎకల చర్యలు గైకొంటారని, నిపుణుల సంఘం నివేదిక ప్రాతిపదికగా క్రాస్‌బార్ సిస్టమ్ లోటుపాట్లను సవరిస్తున్నదని శ్రీ బ్రహ్మానందరెడ్డి చెప్పారు.

పోస్టుకార్డు ధర పెరిగినతర్వాత బాడ, పోస్టల్ సర్వీసులవల్ల తపాలా శాఖకు నష్టమే కలుగుతుందని దేశంలోని పలుమూలలందు ప్రజలలో సాంఘిక సేవాదోరణిలో తపాలా సర్వీసు జరుగుతున్నదని ఆయన అన్నారు. ప్రతిసంవత్సరం 100 కోట్ల పోస్టుకార్డులు వ్రాస్తున్నారని ఆయన అన్నారు.

శ్రీ వెంగళరావుతో శ్రీ బ్రహ్మానందరెడ్డి సమావేశం

హైదరాబాద్, మార్చి 9: కేంద్రకమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి నేటి ఉదయం గ్రీన్‌లాండ్స్‌లో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావును కలుసుకొన్నారు. వారు 20 నిముషాలపాటు సంభాషణ జరిపారు.

మార్చి18న రాష్ట్ర లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశం

హైదరాబాద్, మార్చి 9: ఆంధ్రప్రదేశ్ లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ మార్చి 18న సాయంత్రం నాలుగు గంటలకు సమావేశం అవుతుందని పార్టీ చీఫ్‌విప్ శ్రీ ఎ.వీరప్ప నేడు ప్రకటించారు.

హరిజన సంక్షేమానికి పంచాయతీరాజ్ సంస్థలనుండి బకాయిల వసూలుకు చర్యలు

రు.3కోట్లమేరకు నిధులు రావలసివున్నదని మంత్రి భాట్టం శ్రీరామమూర్తి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 9: చాలా సంవత్సరాలుగా జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు తమ కు వచ్చే సాధారణ నిధులలో హరిజన సంక్షేమానికి 15 శాతం ఖర్చు చేయవలసి ఉండగా ఆ మొత్తాలను ఖర్చు చేయలేదనీ, ఆవిధంగా ఖర్చుకాని మొత్తం రు. 3 కోట్ల వరకు ఉన్నట్లు ఒక అంచనానుబట్టి తెలుస్తున్నదనీ, ఈ నిధుల సద్వినియోగానికి, సత్వర చర్యలు గైకొనడం జరుగుతుందని సాంఘిక సంక్షేమశాఖమంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేటి ఉదయం ఇక్కడ హరిజన, గిరిజన, క్రైస్తవ కాంగ్రెస్ మహాసభలో తెలియజేశారు.

బకాయిలు పడినట్లయితే పరిషత్తులు, సమితులు, నుండి వాటిని తప్పనిసరిగా వసూలు చేయడానికి ప్రభుత్వం దృఢ విశ్వయంతో ఉందన్నారు.

విజయవాడలో 50 సంవత్సరాలుగా ఉంటున్న హరిజన, గిరిజన క్రైస్తవులకు త్వరలో పట్టాలు యిప్పించడానికి తాను చర్యలు తీసుకుంటానని మంత్రి శ్రీ శ్రీరామమూర్తి హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. ప్రభుత్వ భూములు, మునిసిపాలిటీ భూములను హరిజనులు ఆక్రమించుకుని వాటిలో చాలా కాలంగా నివాస మేర్పరచుకొని ఉన్నట్లయితే వారికి పట్టాలు యిచ్చే విషయంలో ఎట్టి ఇబ్బంది ఉండరాదన్నారు. హరిజనవాడలలో త్రాగడానికి మంచినీరు, పాఠశాల, రోడ్లు వంటి కనీస సదుపాయాలు కల్పించి పరిశుభ్రంగా ఉండేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంమీద ఉందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజాసేవకులు కూడ తోడ్పడగలరని ఆయన ఆశాభావం వెలిబుచ్చారు. హరిజనులకు, ఇతర బలహీన వర్గాలకు ఆర్థిక, సాంఘిక న్యాయం కలుగజేయడానికి తమ శాఖ నిర్విరామంగా పనిచేయగల దన్నారు.

షెడ్యూల్డ్ తరగతుల ఆర్థిక సంస్థ

రాష్ట్రంలో 60 లక్షల మంది అనగా 12 లక్షల హరిజన కుటుంబాలు ఉన్నవనీ, కొందరికి వ్యవసాయం, మరికొందరికి వృత్తుల ఉపాధిపథకాలు ఈవిధంగా దశలవారీగా అందరికి పని కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. షెడ్యూల్డ్ తరగతుల ఆర్థిక సహాయ సంస్థకు అయిదవ ప్రణాళికలో రు. 1 కోటి షేరుధనంగా ప్రభుత్వం మంజూరు చేసినట్లయితే అయిదు కోట్లమేరకు నిధులు సమకూర గలవని ఆమొత్తంతో బలహీన వర్గాలవారికి ఆర్థిక సహాయం అందజేయడానికి వీలవుతుందని మంత్రి అన్నారు.

సభకు శ్రీ అసిఫ్ పాషా (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షత వహించారు. శ్రీయుతులు టి. జీవరత్నం, శామ్యూల్, సిహెచ్. ప్రకాశరావు, పూసుకూరి నరసింహారావు, జోనాతన్, వామనదాసు ప్రసంగించారు. ఇండ్ల స్థలాలకు పట్టాలు యివ్వాలనీ, బోర్డింగ్ గ్రాంటులు, స్కాలర్‌షిప్‌లు పెంచాలనీ, సోషల్ వెల్‌ఫేర్ ఋణాల మంజూరు చేయాలని పట్టణ కాంగ్రెస్‌లో హరిజనులకు ప్రాతినిధ్యం యివ్వాలని కోరారు. వందలాది మహిళలు ఈ సదస్సులో పాల్గొనడం విశేషం.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ విదియ
1974 మార్చి 10, ఆదివారం
బహుళ విదియ ప. 12-43
హస్త సా. 6-53 వరకు
వర్జ్యం: రా. 2-49 ను 4-23 లకు

గుప్తహృదయ ప్రకటనము

అహంకారికములై, అసంస్కృతకరములై, బాహ్యతలములు యందు వ్యాప్తమై సంచరించు దుర్బల భావావేశములకు మనహృదయం నుండి ఉద్యానము చెప్పుటయు పూర్ణయోగ సాధన యందు జరగవలసి యున్నది. వాటికి వెనుక, స్వీయావిష్కరణము కొరకు వేచియున్న అంతర్హృదయము—అగాధమూ అపారమూ నైన గుప్త హృదయము ప్రకటితము గావలెను.

శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 10 ఆదివారం

చేనేత పరిశ్రమకు ముఖ్యమంత్రి హామీ

క్రిందటి ఆదివారం హైదరాబాదు చేనేత పారిశ్రామికుల సహకార సంఘం రజతోత్సవ సభలో పరిశ్రమ ఎదుర్కొంటున్న వివిధ సమస్యలను ప్రస్తావించిన మీదట ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాష్ట్రప్రభుత్వం చేనేత సహకార సంఘాలకు రిబేటు క్రింద ఇవ్వతేలిన కోటి రూపాయిలను మార్చి ఆఖరులోగా చెల్లించి వేయగలదని ప్రకటించడం, ఇకముందు ఎప్పటి రిబేటు మొత్తాలను అప్పుడే చెల్లించేందుకు ఏర్పాట్లు చేయగలమని హామీ ఇవ్వడంతో రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి గాక పోయినా క్షీణించిపోకుండా కనీస చర్యలు తీసుకునేందుకు అవసరమైన నిధులు లభింపగలవన్న ఆశ కలుగుతూ వుంది. రాష్ట్రప్రభుత్వ పరంగా వున్న రిబేటు చెల్లింపు సక్రమంగా, సవ్యంగా, సకాలంలో జరిగివుంటే చేనేతవస్త్ర పరిశ్రమకు ఈనాడు ఇన్ని చిక్కులను ఎదుర్కోవలసి వచ్చేదిగాదు. ఇంతవరకు చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలకు గాని, సరుకు విక్రయ సమస్యలకు గాని, చేనేత పారిశ్రామికులకు పెట్టుబడి లభింపచేసే సమస్యలకు గాని, శాశ్వత పరిష్కారం సాధించేందుకు ఏస్థాయిలోనూ గట్టి ప్రయత్నాలు జరిగి వుండలేదు. ఏదో ఒక అసాధారణ పరిస్థితి ఏర్పడినప్పుడు, ఏదో ఒక క్లిష్టసమస్య ఎదురైనప్పుడు, వాటికి పరిష్కారంగా నిపుణుల సంఘాలను నియమించడం రాష్ట్ర ప్రభుత్వాల, కేంద్ర ప్రభుత విధానమైపోయింది. పరిష్కార మార్గాన్వేషణకు ఏర్పాటైన సంఘాలే పరిష్కారంగా ప్రభుత్వాలు భావించడంవల్ల సమస్యలు పేరుకుపోవడం, క్లిష్టంకావడం. నీటి భారం క్రింద పారిశ్రామికులు చితికిపోవడం జరుగుతూవుంది.

సమస్యలపరిష్కారానికి చర్యలు తీసుకోవడం విషయంలోనూ, నిధులను కేటాయించే విషయంలోనూ ముఖ్యమంత్రి అందరికీ అగ్రగామిగా వున్న శ్రీ జలగం వెంగళరావు ఇంతవరకూ చేనేత పరిశ్రమకు సంబంధించి ఏర్పాటైన వివిధ సంఘాల ప్రతిపాదనలను పరిశీలించేందుకు మరొక కమిటీని నియమింపనున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడించారు. ఇందువల్ల చేనేత పరిశ్రమకు ఎంత ప్రయోజనం వుంటుందో చెప్పడం కష్టం. కేంద్ర ప్రభుత్వానికి గాని, రాష్ట్ర ప్రభుత్వాలకు గాని అవగాహన గాని చేనేత పరిశ్రమ సమస్యలు లేవని అధికారులు సహితం అంగీకరింపవలసి వుంటుంది. ప్రత్యేకంగా వ్యవసాయానికి "పునఃపెట్టుబడి" సంస్థను ఏర్పాటు చేసినట్లు చేనేత పరిశ్రమ అవసరాలకై ప్రత్యేక పెట్టుబడిసంస్థను స్థాపించాలని చేనేత పారిశ్రామికులు ఎంతకాలంగానో ఆందోళన చేస్తున్నా ప్రయోజనం లేకుండా వుంది. ఈవిధంగానే చేనేత పరిశ్రమకు కొన్ని రకాల వస్త్రాలను ప్రత్యేకంగా కేటాయించాలన్న ప్రతిపాదన ద్వితీయ ప్రపంచ సంగ్రామకాలం నుంచీ పరిశీలనలో వున్నా, కేంద్ర ప్రభుత్వం ఇందుకు సంబంధించి రాష్ట్రాలకు సిఫారసులు చేసినా, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత పరిశ్రమకు రక్షణ కల్పించేందుకు ఇంతవరకూ ఎట్టి చర్యలూ తీసుకోలేదు. కొన్ని రాష్ట్రాలు అనుసరిస్తున్న అననుకూల విధానాన్ని మార్చు చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఏమీ చేయలేని నిస్సహాయస్థితిలో పడిపోవడం ఆశ్చర్యంగా వుంది.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నియమింప నున్న "సమీక్షా సంఘం" ఈ ప్రతిపాదనలను పునఃపరిశీలించి వివిధ ప్రతిపాదనలను అమలు జరపడానికి చర్యలను సూచించడంతో ఈ పరిశ్రమను ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు పరిష్కారం లభింపదు. యథార్థానికి ప్రస్తుతావసరం పరిష్కార పథకాల పునఃపరిశీలనగాదు. వివిధ ప్రతిపాదనలను క్రోడీకరించి శాసనం చేస్తేగాని ఆ పథకాల వల్ల ప్రయోజనం వుండదు పరిశ్రమల అభివృద్ధి శాసనంవలె, లోగడ చక్కెర, నూలువస్త్రాల పరిశ్రమ మొదలైన వాటికి ప్రోత్సాహం కల్పించేందుకు టారిఫ్ కమిషన్ ప్రతిపాదనల మేరకు చర్యలు తీసుకున్నట్లు చేనేత పరిశ్రమ అభివృద్ధికి చట్టబద్ధమైన చర్యలను తీసుకోవలసి వుంటుంది. ఏ ఒక్క రాష్ట్రప్రభుత్వం పూనుకున్నప్పటికీ కేంద్రం ఇతర రాష్ట్రాలను ఆయాచర్యలకు అంగీకరింపచేయ కలుగుతుంది. టారిఫ్ కమిషన్ వ్యవహారం కేంద్ర ప్రభుత్వానికి సంబంధించింది గనుక, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రతిపాదనలను పరిశీలించి కేంద్ర ప్రభుత్వం ఎట్టి కాలహరణ లేక వెంటనే చర్యలు తీసుకునేందుకు తగిన ఒత్తిడి తీసుకురావలసి వుంటుంది.

ఇతరవిషయాలలో ముఖ్యంగా చేనేత పారిశ్రామికులకు నూలు సప్లయి విషయంలో ముఖ్యమంత్రి ప్రతిపాదనలు పూర్తిగా అమలు జరిగితే ఎట్టి సమస్యలూ వుండవు. సహకార నూలుమిల్లులలో ఉత్పత్తి అయ్యే మొత్తం నూలును, ప్రయివేటు మిల్లులలో తయారయ్యే నూలులో కొంత భాగాన్ని చేనేత పరిశ్రమకు కేటాయించితే నూలు సప్లయి సమస్య పరిష్కారమై, తయారైన వస్త్రం విడుదల ఒక తీవ్రసమస్యగా తయారుకావచ్చును. ఈ సమస్యలను సమగ్ర దృక్పథంతో గమనించి సమగ్రమైన పరిష్కారాన్ని సాధింపవలసి వుంటుంది చేనేత పారిశ్రామికులు వారి పరిశ్రమకు, వారికి పూర్తి రక్షణను పొందడానికి గాని, వారి సమస్యల పరిష్కారానికి గాని ఆందోళన చేయవలసిన అవసరం లేకుండా చేయగలమని ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని పూర్తిగా నెరవేర్చినట్లయితే, అదేవిధంగా ఇతరరంగాలకు వారిస్తున్న వాగ్దానాలను చెల్లించినట్లయితే రాష్ట్ర స్వరూపం స్వభావం కూడా పూర్తిగా మార్పుచెంది గత అయిదు సంవత్సరాల ఆందోళన వల్ల కలిగిన నష్టలను భర్తీ చేసుకుని ఇతర రాష్ట్రాల వలెనే పారిశ్రామికంగా అభివృద్ధిచెంది ప్రముఖ స్థానాన్ని సంపాదింపగలదు. ఆ కృషిలో వారు అన్ని వర్గాల సహకారాన్ని పొందకలుగుతారని విశ్వసిస్తున్నాము.

వర్ధమానదేశాలతో వాణిజ్యం అభివృద్ధికి అమెరికా కృషి

విదేశాంగ మంత్రి కిసింగర్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 8: వాణిజ్యం విషయంలో కొన్ని సౌకర్యాలు కల్పించే విధానాన్ని వర్ధమాన దేశాలకు కూడా వర్తింపచేయాలని అమెరికా ప్రభుత్వం సంకల్పించినదని, అంతేచట్టరీత్యా అందుకు తగిన అధికారం ప్రభుత్వానికి లేకపోవటం ఈ విషయంలో ప్రధానమైన అవరోధంగా ఉన్నదని, అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింగర్ విన్న తెలియజేశారు.

వాణిజ్యం విషయంలో వర్ధమాన దేశాలకు కూడా సౌకర్యాలు కల్పింపచూ శాసనం స్పష్టమైన అధికారాలను ప్రభుత్వానికి ఇవ్వటం అత్యవసరమని డాక్టర్ కిసింగర్ విన్న సెనెట్ ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో ప్రసంగిస్తూ స్పష్టం చేశారు.

వాణిజ్య సంస్కరణల చట్టం ముసాయిదా ప్రస్తుతం సెనెట్ ఆర్థిక వ్యవహారాల ఉపసంఘం పరిశీలనలో ఉన్నది.

పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన దేశాలు ముడి పదార్థాల కొరకు వర్ధమాన దేశాలపై ఆధారపడి ఉన్నాయని, వర్ధమాన దేశాలు కటడా ఈ ముడి పదార్థాల ఎగుమతులపైనే అధికంగాఆధారపడి ఉన్నాయని డాక్టర్ కిసింగర్ అన్నారు. ఈ విధంగా పరస్పరం ఆధారపడిఉన్న పరిస్థితిని అమెరికా గుర్తించినందుననే, వర్ధమాన దేశాలతో వాణిజ్యం పెంపొందించుకొనే కార్యక్రమానికిప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఆయన వివరించారు.

గుజరాత్‌లో ఇంతవరకు 69 మంది శాసనసభ్యుల రాజీనామా

అహమ్మదాబాద్, మార్చి 9: గుజరాత్ శాసనసభ స్పీకర్ నేడు మరి ఇద్దరు కాంగ్రెస్ శాసనసభ్యుల రాజీనామాను ఆమోదించడంతో మొత్తం 168 మంది ఉండే గుజరాత్ అసెంబ్లీలో ఇప్పుడు 98 మంది కాంగ్రెస్ సభ్యులు ఒక ఇండిపెండెంట్ సభ్యుడు మాత్రమే ఉన్నారు.

ఇంతవరకు రాజీనామా చేసిన 69 మంది లోను 42మంది కాంగ్రెస్ సభ్యులు. 16 మంది పాత కాంగ్రెస్ సభ్యులు. ముగ్గురు జనసంఘంసభ్యులు, ఒకరుసి. పి. ఐ. సభ్యుడు ఏడుగురు ఇండిపెండెంట్లు.

కరీంనగర్ జిల్లాలో పంటలకు చాలినంత విద్యుచ్ఛక్తి సప్లయి

శాసనసభ్యుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 9: కరీంనగర్ జిల్లాకు చెందిన నలుగురు శాసనసభ్యులు వేములవాడ, సిరిసిల్లా పంచాయితీ సమితుల అధ్యక్షులు నిన్న ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావును కలుసుకొని విద్యుచ్ఛక్తి సప్లయిలో వచ్చిన తీవ్ర సంక్షోభం గూర్చి తెలియచేసి, దీనిఫలితంగా వేలాది ఎకరాలలో పంట ఎండి పోతున్నదని వారు అన్నారు.

ఫిబ్రవరి 23 నుండి కరీంనగర్ సబ్ స్టేషన్‌కు విద్యుచ్ఛక్తి సప్లయిలో తీవ్రమైన కోత విధించారు. మార్చి 4 నుండి మరింత తీవ్రమైన కోతలు విధించారని, ఈ స్టేషన్‌కు 24 మెగావాట్ల విద్యుత్తు అవసరం అని వారు అన్నారు. అంతరాయం లేకుండా సప్లయి అయ్యే 18 మెగావాట్ల విద్యుచ్ఛక్తి కూడా సరిపోగలదని అంటే అది కూడా లభించడంలేదని వారు అన్నారు.

విద్యుత్ కొరతవల్ల గత 10 రోజులలో 30 శాతం పంటలకు తీవ్ర నష్టం ఏర్పడింది. ఏప్రిల్ 15 వరకు కరీంనగర్‌కు, 18 మెగావాట్లు విద్యుత్తును సప్లయి చేయాలని, ఇందులో సిరిసిల్లా, యెల్లారెడ్డిపేటలకు 6 మెగావాట్లు సప్లయిఅయ్యేటట్లు చూడాలని వారు విజ్ఞప్తి చేశారు.

వారి విజ్ఞప్తిని పరిశీలించి తగు సహాయం చేయగలనని ముఖ్యమంత్రి అన్నారు.

విమానప్రమాదంలో 15 మంది అల్జీరియన్ జర్నలిస్టుల మృతి

అల్జీర్స్, మార్చి 9: అల్జీరియా అధ్యక్షుడు శ్రీ హవురీబౌమిదియెన్ దూరప్రాచ్య దేశాలలో పర్యటిస్తున్న సందర్భంగా ఆయన పర్యటన విశేషాలను గురించి వార్తలు పంపడానికి వెళ్ళిన 15 మంది అల్జీరియా పత్రికా విలేఖరులు, రేడియో విలేఖరులు ఒక విమాన ప్రమాదంలో మరణించారు.

విలేఖరులు ప్రయాణిస్తున్న ప్రత్యేక విమానం హనోయ్ సైనిక విమానాశ్రయములో దిగుతూండగా కూలిపోయినట్లు అల్జీరియా వార్తాసంస్థ గతరాత్రి ఇక్కడ వెల్లడించింది.

మరణించిన విలేఖరులలో 9 మంది రేడియో, టెలివిజన్‌లకు చెందిన వారు కాగ, ఏరోక ఇద్దరు ఇతర వార్తాసంస్థలకు చెందిన వారని తెలియ వచ్చింది.

ఢాకాకు బయలుదేరి వెళ్ళున్న శ్రీ బౌమిదియెన్ ఈ సమాచారం తెలుసుకొన్న వెంటనే ప్రమాద స్థలికి వెళ్ళి మృతులకు జోహార్లర్పించారు.

ఈ ప్రమాదం జరగడానికి గల కారణాలు వెంటనే తెలియరాలేదు.

16 సంవత్సరాలుగా ప్రమోషన్లులేని సహకార సిబ్బంది

మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావుకు విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 9: సహకారశాఖను కూడా వ్యవసాయం, పశుపోషణ శాఖలవలె సాంకేతిక శాఖగా పరిగణించాలని సహకార శాఖలో చిరకాలంగా ఉన్న ఈ ఉద్యోగుల్యకు ప్రమోషన్ అవకాశాలను అధికంచేసి, డైరెక్టు రిక్రూట్‌మెంట్‌ను నిలిపివేయాలని రాష్ట్ర సహకారశాఖ నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీ వై. వి. నాగిరెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ డి. వి. భద్రం నిన్నరాత్రి ఇక్కడ సహకారశాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావుకు విజ్ఞప్తి చేశారు.

సీనియర్ ఇన్‌స్పెక్టర్ల తరగతి వరకు పని చేస్తున్న ఉద్యోగులు గత 16 సంవత్సరాలుగ ప్రమోషన్‌లు లేక నిరాశా నిస్పృహలలోవున్నారని వారు తెలియచేశారు. సహకారశాఖలోనికి నేరు ఉద్యోగులను ఎన్నిక చేయడం, ఇతర శాఖలనుండి బదిలీ చేయడంవంటి చర్యలకు స్వస్తిచెప్పి ప్రస్తుతం ఉన్న ఉద్యోగులకు ప్రమోషన్ అవకాశాలను అధికం చేయాలని వారు కోరారు.

సహకార సిబ్బంది జీతాల స్కేళ్ళు సవరించాలనీ, డిపార్టుమెంట్‌ను పునర్వ్యవస్థీకరించాలనీ, ఆడిట్ విభాగంలో ఉద్యోగులసంఖ్య పెంచాలని కూడా వారు అభ్యర్థించారు. ప్రాంతీయ భేదాలతో సంబంధంలేకుండా 1970 నుండి అపరిష్కృతంగా ఉన్న డిప్యూటీ రిజిస్ట్రారు పదవికి ప్రమోషనుల సమస్యను సీనియారిటీ జాబితాను దృష్టిలో ఉంచుకుని పరిష్కరించాలని వారు కోరారు. ఈ కోర్కెల సాధనకు అవలంబించే కార్యక్రమాలు గూర్చి చర్చించే నిమిత్తం రాష్ట్రకార్యవర్గం ఏప్రిల్లో సమావేశమవుతుంది.

హైదరాబాద్, మార్చి 9 ప్రముఖ తెలుగు రచయిత, కవి శ్రీ ఒలేటి వెంకటసుబ్బారావు (శశాంక గతరాత్రి ఇక్కడ గుండెపోటువచ్చి మరణించారు. ఆయన వయస్సు 45సంవత్సరాలు. ఆయనకు భార్యా, ఇద్దరు కుమారులు ఒక కుమార్తె కలరు.

విద్యుత్‌సిబ్బంది సమస్యలపై 19 న త్రైపాక్షిక చర్చలు

హైదరాబాద్, మార్చి 9: విద్యుచ్ఛక్తి ఉద్యోగుల అభ్యర్థనలను పరిశీలించడానికై మార్చి 19 న రాష్ట్రవిద్యుచ్ఛక్తి బోర్డు, విద్యుచ్ఛక్తి ఉద్యోగుల యూనియన్ల ప్రతినిధుల త్రైపాక్షిక సమావేశాన్ని విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జి. రాజారామ్ ఏర్పాటుచేశారు. ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలోని 30 వేల మంది ఉద్యోగులు సమ్మెనోటీసును బోర్డుకు అందచేశారు. దరిమిలా రాజీ సంప్రదింపులు ప్రారంభమైనవి. వచ్చే సోమవారంనాడు రాజీ చర్చలు జరుగుతాయి.

శాసన సభ్యుడు శ్రీ జి. ఈశ్వర్ నాయకత్వాన ఉభయ ప్రాంతాల విద్యుచ్ఛక్తి ఉద్యోగుల ప్రతినిధులు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్‌ను కలుసుకొని తమఅభ్యర్థనలపై ఒక మెమోరాండంసమర్పించారు. ఈప్రతినిధివర్గంలో ఆంధ్ర ప్రొవిన్షియల్ విద్యుత్ ఉద్యోగుల యూనియన్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. వెంకటేశం, కార్యదర్శి శ్రీ సయ్యద్ హబీబుల్లా, విద్యుచ్ఛక్తిబోర్డు వర్కర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ అబ్దుల్ రసూల్, తదితరులు వున్నారు. తమ అభ్యర్థనలు న్యాయమైనవేనని నేటి సమావేశంలో శ్రీ రాజారామ్ అంగీకరించారని, శ్రీ ఈశ్వర్, శ్రీ హబీబుల్లా అన్నారు. కార్మికులు, ప్రధాన కేడర్ల వేతనాలలోగల వ్యత్యాసాలను తొలగించాలని రు. 30 తాత్కాలిక సహాయం మంజూరు చేయాలని, విద్యుచ్ఛక్తిబోర్డు వర్కర్ల యూనియన్‌లతో లోగడ కుదుర్చుకున్న ఒప్పందాలను అమలుజరపాలని విద్యుచ్ఛక్తి ఉద్యోగులు అభ్యర్థిస్తున్నారు.

పుదుచ్చేరి ప్రభుత్వానికి ప్రగతిశీలక పక్షాల మద్దతు

ప్రధానితో చర్చలఅనంతరం శ్రీ రామచంద్రన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 9 పుదుచ్చేరి కొత్త అసెంబ్లీ సమావేశ మయినప్పుడు ఎటువంటి పరిణామాలనైనా సరే ఎదుర్కోనడానికి తమ పార్టీ సిద్ధంగానే ఉన్నదని అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎం. జి. రామచంద్రన్ నేడిక్కడ స్పష్టం చేశారు.

ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకుని సుమారు 30 నిముషాలసేపు చర్చలు జరిపిన అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ పుదుచ్చేరిలో అన్నా డి. ఎం. కె. చేపట్టనున్న సోషలిస్టు చర్యలను ప్రగతిశీలక దృక్పథం గల రాజకీయ పక్షాలన్నీ సమర్థించగలవని చెప్పారు.

అంతేకాక, ప్రజాసేవయేపరమార్థంగాపెట్టుకున్నమాపార్టీ లక్ష్యాలను భగ్నంచేసేలక్ష్యంతో ఏదైనా ఒక పార్టీ విద్రోహ చర్యకు పాల్పడితే ఆటువంటి పార్టీల నిజస్వరూపాలను ప్రజల ముందుంచడం తథ్యం అని కూడా శ్రీ రామచంద్రన్ అన్నారు.

పుదుచ్చేరిలోనేకాక, ఇతరరాష్ట్రాలలో కూడా నిరాయితీ, చిత్తశుద్ధితోకూడిన ప్రభుత్వాలను ఏర్పరచాలని ప్రధానమంత్రి అభిప్రాయ పడుతున్నట్లు తాను అమెతో జరిపిన చర్చలలో గ్రహించానని శ్రీ రామచంద్రన్ చెప్పారు.

ఉత్తరప్రదేశ్ ఎన్నికలలో కాంగ్రెసు అఖండ విజయం సాధించినందుకు తాను ప్రధానమంత్రిని అభినందించానని కూడా ఆయన చెప్పారు.

పుదుచ్చేరి, తమిళనాడులలో ప్రధానిపట్ల ప్రజల ఆదరాభిమానాలు హెచ్చినవనీ, పుదుచ్చేరి సార్వత్రిక ఎన్నికలు, కోయంబత్తూర్ ఉప యెన్నిక, శ్రీ కామరాజుకు రాజకీయంగా బలం లేదని రుజువు చేశాయని శ్రీ రామచంద్రన్ అన్నారు. అంతేకాక, పుదుచ్చేరిలో కాంగ్రెస్ ఏ యితర పక్షంతోను సంబంధం లేకుండా పోటీచేస్తే ఇంకా ఎక్కువ స్థానాలు సాధించి ఉండేవని కూడా ఆయన స్పష్టం చేశారు.

డి. ఎం. కె. పార్టీని గురించి చెబుతూ, పుదుచ్చేరికి సంబంధించి నంతవరకు ఆ పార్టీ గతించినట్లే ఇక డి. ఎం. కె. పార్టీని త్వరలోనే శాశ్వతంగా సమాధి చేయడం జరుగుతుంది అని ఆయన ప్రకటించారు.

అన్నా డి. ఎం. కె. తో చేతులు కలిపిన కమ్యూనిస్టు పార్టీకి పుదుచ్చేరి మంత్రివర్గంలో ఎందుకు స్థానం కల్పించలేదని ప్రశ్నించగా, కేబినెట్‌లో ఒక స్థానాన్ని ఆ పార్టీకి కేటాయించడం జరిగిందని, సి. పి. ఐ. ఈ విషయమై ఈ నెల 12 వ తేదీన నిర్ణయించు కుంటుందని శ్రీ రామచంద్రన్ చెప్పారు.

శ్రీ రామచంద్రన్ మారిషస్ ప్రధాని ఆహ్వానంపై మార్చి12న జరిగే మారిషస్ స్వాతంత్ర్య దినోత్సవాలలో పాల్గొనడానికై మారిషస్ వెళ్తున్నారు. అక్కడనుండి ఆయన తాను నిర్మించబోయే "రాజా ఇన్ ఆఫ్రికా" చిత్రంపై కిన్యా కంపెనీతో ఒప్పందం కుదుర్చుకోవడానికై నైరోబీ వెళ్తారు.

10 న నైరోబీకి శ్రీ సి. సుబ్రహ్మణ్యంపయనం

న్యూఢిల్లీ, మార్చి 9: కేంద్ర పారిశ్రామిక మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం మార్చి 10 న నైరోబీ వెళ్తనున్నారు. వాతావరణ కాలుష్య నివారణ పై ఐక్యరాజ్య సమితి జనరల్ కౌన్సిల్ జరిపే సమావేశానికి ఆయన హాజరవుతారు. సైంకిచేలుగిని భారతీయుల్ని కూడా ఆయన కలుసుకొంటారు. కిన్యా నాయకుల్ని, మంత్రుల్ని కూడా ఆయన కలుసుకొంటారు.

తెలుగునాడు

చినపాలెం

చినపాలెంలో శ్రీమతి వాసిరెడ్డి నాగమ్మ రు. 15 వేల వ్యయంతో నిర్మించిన బస్సు ప్రయాణికుల షెడ్డునకు మార్చి 6 వ తేదీన గుంటూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ఈ సమితి సమితి అధ్యక్షుడు శ్రీపుతుంబాక శ్రీరాములు అధ్యక్షతవహించారు. కలెక్టరు శ్రీ కె. చంద్రయ్య, శ్రీ వి. భానుమూర్తి, శ్రీబి.గోపాలకృష్ణయ్యప్రసంగించారు. అంతకు ముందు కలెక్టరు చినపాలెంలో మరమ్మత్తు చేసిన చెరువును సందర్శించారు. ఈ చెరువును శ్రీమతి వాసిరెడ్డి సీతమ్మ రు. 24 వేల వ్యయంతో పునరుద్ధరించి, గ్రామ పంచాయితీ నిర్వహణకు అప్పగించారు. పొన్నూరు నుండి చినపాలెంకు బస్సు సర్వీసును ఆర్. టి. సి. డివిజనల్ మేనేజర్ శ్రీ బి. గోపాలకృష్ణయ్య ప్రారంభించారు. గ్రామ సర్పంచి శ్రీవాసిరెడ్డిలీలాప్రసాద్‌వందనసమర్పణచేశారు

మహబూబ్‌నగర్

మహబూబ్‌నగర్ యువజన సేవాసంఘం పాత పాలమూరు కె. శి. పద్మ శ్రీ ముంటసాల సంతోషసభ జరిపెసంగీత సమ్మేళనం కూడా నిర్వహించారు. డాక్టర్ డి. బెనెట్ వర ప్రసాదం అధ్యక్షత వహించారు. శ్రీ ఎం. వెంకటగోపాలం ఉపన్యసించారు. శ్రీ భరత సింగ్ టాకూర్ స్వాగతం పలికారు. శ్రీ జి. వెంకటేశ్వర్లు, శ్రీ వెంకటగోపాలం పాటలు పాడారు. శ్రీ ఎస్. హనుమారెడ్డి ఉత్తమ గాయకులకు బహుమతు లందజేశారు. శ్రీ వినాయకరావు వందన సమర్పణ చేశారు.

రేపల్లె

రేపల్లెలో శ్రీ పర్వారి బలరామయ్య స్మారక యూత్ కల్చరల్ క్లబ్‌కు మార్చి 5 న షటిల్ బాడ్మింటన్ కోర్టుకు, డాక్టర్ వేజర్ల ప్రకాశరావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ బలరామయ్య చిత్రాన్ని శ్రీ ఎం. వి. చౌదరి ఆవిష్కరించారు ముఖ్య అతిథిగా సాక్షర్ పి. రవీంద్ర పాల్గొన్నారు. శ్రీ కామరాజుగడ్డ వెంకట శేషగిరిరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కె. ఎస్. ప్రకాశరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. వి. రావు, చాకరీ పై వేని శంకరరావులక్షల్లో ఫలకాన్ని ఇండోర్ గేమ్సు, గ్రంథాలయాన్ని ప్రారంభించారు. శ్రీ జి. పుటుంబరావు వందనా లర్పించారు.

మంతెనవారిపాలెం

మంతెనవారి పాలెంలో ఇటీవల కన్వీనర్ శ్రీ ఎం. వి. ఆర్. కృష్ణంరాజు అధ్యక్షతను పలువురు సమావేశమై గుంటూరు జిల్లా స్వాతంత్ర్య సమర యోధుల ప్రథమ మహాసభలు 1974 ఏప్రిల్ 12 వ తేదీన మంతెనవారి పాలెంలో జరుపడానికి నిర్ణయించి, ఈ క్రింది ఆహ్వాన సంఘాన్ని ఏర్పాటు చేశారు. ఏప్రిల్ 12 వ తేదీ కీ. శే. మంతెన వెంకటరాజు 6 వ వర్ధంతి జరుగుతుంది. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ జనాబ్ గపూర్‌బేగ్ సాహెబ, ఉపాధ్యక్షులు శ్రీయుతులు బొడ్డుపల్లి వెంకటసుబ్బయ్య, వేగేశ్న తమ్మరాజు మంతెన సూర్యనారాయణరాజు, వెలటూరుపల్లి బాబూరావు, పెనుమత్స సుబ్బారావు, చావలి సూర్యనారాయణ, పెనుమత్స సుబ్బరాజు, ప్రధాన కార్యదర్శులు, శ్రీ ఎ. ఎల్. సుందరరావు, శ్రీ ఎం. వి. ఆర్. కృష్ణంరాజు సహాయ కార్యదర్శులు శ్రీ ఉప్పల చినపయ్య, శ్రీ జి. వి. సుబ్బారావు ఈ సభలకు పలువురు ప్రముఖులను ఆహ్వానించడానికినిర్ణయించారు.

ఏలూరు

ఏలూరులో పంజాబు నేషనల్ బ్యాంకు డిపాజిట్లు సేకరణ పక్షోత్సవం జరిపారు. పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎం. వి. భాస్కరన్ అధ్యక్షత వహించారు. శ్రీ పి. వి. కృష్ణయ్య శ్రీ అల్లూరి బాపిరాజు మాట్లాడారు. శ్రీ హెచ్. బి. కె. శాస్త్రి స్వాగతం చెప్పారు.

వరంగల్

వరంగల్ సివిల్ వర్కర్ల యూనియన్ వారు తమ జీతాలు, వసతుల్ని, ఇతర ఆటల బత్యాలు పెంచాలని, కరువు భత్యాన్ని అనులు పర్చాలని నినాదాలు చేస్తూ మార్చి 5 న పూరేగింపు జరిపారు. కలెక్టర్ కార్యాలయంలో వారు అధిక ధరలవల్ల వర్కర్లు పడుతున్న యిబ్బందులను తెలియచేస్తూ ఒక విజ్ఞప్తి పత్రాన్ని సమర్పించారు. సమస్యను సానుభూతితో పరిష్కరించ గలమని కలెక్టర్ హామీ యిచ్చారు. పూరేగింపునకు యూనియన్ అధ్యక్షుడు శ్రీ యం. యాదగిరి నాయకత్వం వహించారు. శ్రీయుతులు సుందర్‌రాజు నాయుడు, ఎస్. నరసింహారావు, ఎ. కొమురయ్య, బండి నారాయణ, కె. ప్రభాకర్ పాల్గొన్నారు.

పంజాబ్, హర్యానాలకు రాష్ట్రం నుండి ప్రత్యేక టూరిస్టు బస్సులు

న్యూఢిల్లీ, మార్చి 9 పంజాబు, హర్యానా, ఆంధ్రప్రదేశ్‌లలో గల టూరిస్టు ప్రాంతాలకు ఏ సమస్యలు లేకుండా ఎటువంటి జాప్యం లేకుండా త్వరలో టూరిస్టు బస్సులు ప్రయాణించేయగలవని ఆంధ్రప్రదేశ్ రవాణా మంత్రి శ్రీ జె. చొక్కారావు నేడు చెప్పారు. ఈ వార్తలు బస్సులకు పన్నులు పర్మిట్లను సడలించడానికి సూత్రరీత్యా పంజాబు, హర్యానా ప్రభుత్వాలు అంగీకరించాయని, అంతర్రాష్ట్ర లారీ సర్వీసులకు కూడా ఇది వర్తించ గలదని శ్రీ చొక్కారావు చెప్పారు.

పంజాబు, హర్యానా రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధులతో చర్చలు జరిపి, తిరిగివచ్చిన శ్రీ చొక్కారావు ఆ రాష్ట్రాలలో పిక్నిక్ ప్రదేశాలలో హోటళ్ళు, యితర ఏర్పాట్లు చేయడాన్ని ప్రశంసించారు. రాష్ట్రానికి లారీ చాసిస్‌లు, టైర్లు, డిపెల్ ఆయిల్ సప్లయి చేయడం గూర్చి ఢిల్లీలో శ్రీ చొక్కారావు భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పై, పరిశ్రమల మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం, పెట్రోలియం మంత్రి శ్రీ డి. కె. బారువా, లతో చర్చలు జరిపారు. రాష్ట్రంలో రవాణా సమస్యలను గూర్చి ఆయన కేంద్ర రవాణా మంత్రి శ్రీ కమలాపతి త్రిపాఠికి తెలియ చేశారు.

'ప్రాంతీయ సహకారంద్వారా ఆసియాలో శాంతిసాధన'

మాల్దీవుల ప్రధాని శ్రీ అహమ్మద్‌జాకీ, భారత ప్రధాని శ్రీమతి గాంధిల ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 9: ప్రాంతీయ సహకారంద్వారా ఆసియాలో శాంతియుత సహజీవన విధానాన్ని పెంపొందించి, పరిరక్షించాల' ని మాల్దీవుల ప్రధాన మంత్రి శ్రీ అహమ్మద్ జాకీ, భారత ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నిన్నరాత్రి ఇక్కడ నొక్కి చెప్పారు.

శ్రీ అహమ్మద్ జాకీ గౌరవార్థం చేసిన విందు సందర్భంగా శ్రీమతి గాంధి ప్రసంగిస్తూ, నేటిప్రపంచంలో అలీనవిధానం అన్ని రాజ్యాల సార్వభౌమాధిపత్యాన్ని గౌరవించడం, ప్రాంతీయ సమగ్రతకు ప్రత్యేక ప్రాముఖ్యత వున్నదని, అయితే దురదృష్టవశాత్తు, ఎన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఉద్రిక్తతలు కొనసాగుతూనే వున్నాయని అన్నారు.

మన ఉపఖండంలో విశ్వాసం, స్నేహ సహకారాలకు అనుగుణమైన వాతావరణాన్ని ఏర్పాటు చేయటమే మన లక్ష్యం అని ఆమె అన్నారు.

శ్రీ అహమ్మద్ జాకీ తమ ప్రసంగంలో ఉభయ దేశాలు అనుసరిస్తున్న విదేశాంగ విధానాలలో కల భేదాల గురించి ప్రస్తావించారు.

శ్రీమతి గాంధి ఇచ్చిన స్వాగతానికి ఆయన జవాబిస్తూ, ఉభయ దేశాల మధ్య భౌగోళికంగానూ, పరిసర పరిస్థితులలోనూ చాలా తేడాలు కలవని, తత్ఫలితంగా కొంతకాలం వరకే అయినప్పటికి ఉభయ దేశాల విదేశాంగ విధానాలలోను భేదాలు వున్నాయని అన్నారు. అయితే ఆసియాలో శాంతి, ప్రాంతీయ సహకారం, ఇతర ప్రధాన విషయాలకు సంబంధించి ఉభయ దేశాలు మద్దతు ఇవ్వగలవని ఆయన అన్నారు.

శ్రీమతి గాంధి మాట్లాడుతూ, "మా ప్రాంతంలోగల అన్ని దేశాలతోనూ మనం సన్నిహిత స్నేహసంబంధాలనే వాంఛిస్తున్నాం

ఇరుగు పొరుగు దేశాలుగా మనం సఖ్యతతో, పరస్పర విశ్వాసంతో ముందుగడ సాగించడం మన ధర్మం అన్నారు.

శ్రీ జాకీ తమ ప్రసంగంలో ముస్లింలుగా ప్రపంచంలోని అన్ని దేశాలతోనూ మేము శాంతి, స్నేహాలనే వాంఛిస్తున్నాము. మేము ఇక్కడ మీ ఎదుట వుండడమే మీ సుహృద్భావానికి మేమెంత విలువ నిస్తున్నామో బుజువు చేస్తున్నది అని ఆయన అన్నారు

భారత, మాల్దీవులు ఇప్పుడు పరస్పరం కమ్యూనికేషన్ సంబంధాలను ఏర్పాటు చేసుకొని, విద్య, సాంకేతిక రంగాలలో సహకరించుకుంటూండడంపట్ల శ్రీమతిగాంధి సంతృప్తి వ్యక్తపరిచారు.

పూర్వకాలంనుంచి ఉభయ దేశాల మధ్యగల సాంస్కృతిక, వాణిజ్యపరమైన సంబంధాలు ఉభయదేశాల మధ్యగల స్నేహ సంబంధాలను మరింత పటిష్టవంతం చేయగలవని ఆమె అన్నారు.

మాల్దీవులప్రధాని శ్రీఅహమ్మద్ జాకీ నిన్న సాయంత్రం ప్రధాని శ్రీమతి గాంధితో ఆమె నివాసంవద్ద చర్చలు జరిపారు. ఉభయ దేశాలకు సంబంధించిన విషయాల గురించి అంతర్జాతీయ పరిస్థితిని గురించి వీరు చర్చించారు. ఈ చర్చలు 'స్నేహపూర్వకంగా' వున్నట్లు శ్రీమతి గాంధి తర్వాత తెలిపారు. హిందూ మహాసముద్రాన్ని గురించి చర్చించారా అని విలేఖరులు ప్రశ్నించగా, శ్రీమతి గాంధి వెంటనే 'లేదు' అని జవాబిచ్చారు. శ్రీ జాకీ చిరునవ్వు నవ్వుతూ నేడు ఆ విషయాన్ని గూర్చి చర్చించలేదని ఉత్పాత ఈ విషయం ప్రస్తావనకు రాగలదని అన్నారు.

గోల్కొండ వద్ద స్త్రీ హత్య?

హైదరాబాద్, మార్చి 8: గోల్కొండవద్ద ఉన్న ఆదిల్ షాహి ఘోరీల సమీపంలో గుర్తు తెలియని ఒక స్త్రీ మృతదేహాన్ని క్రైమ్ విభాగం పోలీసులు మార్చి 6 న కనుగొన్నారు.

అతిదారుణంగా హత్యచేయబడిన ఆ స్త్రీ శవం దగ్గర ఒక కత్తిని, రక్తపుమరకలతో ఉన్న ఒక రాయిని కూడా పోలీసులు కనుగొన్నారు.

స్త్రీ దేహాన్ని కత్తితో తీవ్రంగా గాయపరచిన తరువాత రాయితోకొట్టి చంపిఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.

మరణించిన స్త్రీ వయసు 25—30 సంవత్సరాల మధ్య ఉంటుందని, నుదుటిపైన తిలకం ఉండడంవల్ల ఆమె హిందూ స్త్రీ అయిఉండవచ్చునని, కాని శవంపై ముస్లింస్త్రీలు ధరించే బుర్ఖా ఉండటంవల్ల కొన్ని అనుమానాలకు దారి తీస్తున్నదని క్రైం విభాగం ఇన్‌స్పెక్టర్ శ్రీ ఇనాయతుల్లాఖాన్ చెప్పారు.

చనిపోయిన స్త్రీని గుర్తించడానికి నేర పరిశోధక పరికరాల సహాయంతో పోలీసు డిప్యూటి కమిషనర్ శ్రీ పి. జనార్దన్ పోలీసు అసిస్టెంట్ కమిషనర్ శ్రీ కె. నరసింహం దర్యాప్తు ప్రారంభించారు.

టాక్సర్ల దిగుమతి తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 9. ట్రాక్టర్ల దిగుమతి 1973 లో బాగా తగ్గిందని భారీ పరిశ్రమల శాఖ డిప్యూటి మంత్రి శ్రీ దల్‌బీర్ సింగ్ నిన్న లోక్‌సభలో చెప్పారు. 1972 లో 5048 ట్రాక్టర్లు దిగుమతి చేసుకోగా, 1973 లో వాటి సంఖ్య 1300 కు తగ్గిందని ఆయన చెప్పారు.

వారంవారం ఆకాశవాణి

[ఫిబ్రవరి 24వతేదీఆదివారంనుంచి మార్చి 2వతేదీవరకు]

ఈ వారపు కార్యక్రమాలను సమీక్షించే ముందర "వాణిపత్రికలోకనిపిస్తూ ఉన్న అచ్చుదోషాలను గురించి కొంచెం ముచ్చటించక తప్పదు. రానురాను ఈ ముద్రణా దోషాల సంఖ్య ఎక్కువవుతూ ఉన్నందువల్ల, అక్కడ యాజమాన్యం వహించే అధికారి తెలుగు రానివారా అనే అనుమానం కలుగుతోంది. అక్కడ వచ్చే అచ్చు తప్పులు ఎంత జాగ్రత్త తీసుకున్నా, (అసలు తీసుకుంటే), ఒకటి రెండు ఉండడం సహజం. అయితే శబ్దదోషాలమాటేమిటి? వివిధకేంద్రాలు తమతమ కార్యక్రమ వివరాలను తమ భాషలో కాక ఆంగ్లభాషలో పంపడంవల్ల వచ్చే చిక్కు యిది. యిదివరలో ఒకసారి యీవిషయాన్ని గురించి ముచ్చటించి, యీ వివరాలను తెలుగులోనే పంపితే బాగుంటుందని కూడా సూచించాను. అప్పుడు నేను మనసులో ఉంచుకొన్నది మనుష్యుల పేర్లను మాత్రమే. ఈ మధ్య దొర్లుతూ ఉన్న తప్పులను చూస్తే అన్ని కార్యక్రమ వివరాలూ తెలుగులోనే పంపితే బాగుంటుందేమో అనిపిస్తోంది. ఉదాహరణకి సంకర శబ్దాన్ని శంకర"గా ముద్రించారు. ఈ రెండు శబ్దాలకూ) ఉన్న అర్థభేదం ఈ అధికారికి తెలియదనుకోవాలా లేక వారి ఉచ్చారణలో 'స' 'శ' లకు భేదంలేదా? యింకొక చిత్ర ప్రయోగం. శంకర పాల ఉత్పత్తి సంఘాలు" అంటే యీ శంకర విశేషణం (అది సంకర"పదం) పాలకి చెందుతుందా ఉత్పత్తికి చెందుతుందా? లేక సంఘాలకు చెందుతుందా? యీ విచిత్ర ప్రయోగానికి బాధ్యత ముద్రణాధికారులదా? లేక రేడియో కేంద్ర కార్యక్రమ నిర్వాహకులదా? యిటువంటి అచ్చుతప్పులు అన్ని కార్యక్రమాలలోనూ కనిపిస్తున్నాయి. ఉదాహరణకి: "అవేకి పసంద్" బదులు అప్కీ", ఫుజ్లే కి బదులు 'ఫుజ్లీస్', "ఖతోంకే జవాబ్ కి బదులు "ఖతన్‌కే" యిత్యాది.

సరి యిక కార్యక్రమాలలోకి వద్దాం. సోమవారంనాడు రెండు కార్యక్రమాలు విన్నాను రాత్రి 9—15 నిముషాలకు ప్రసారమయిన చర్చ విద్యారంగం ద్వారా జాతీయ సమైక్యం" పాల్గొన్నవారు ముగ్గురూ చాలా అనుభవజ్ఞులయిన విద్యావేత్తలే. అయితే వారు చెప్పినదానిలో ప్రముఖమయిన సూచన లేమీ కనిపించలేదు. చెప్పినవిషయాలు బాగులేవని అననుకాని చర్చ అంతా విన్నతర్వాత శ్రోతలకు స్ఫుటంగా, స్పష్టంగా వారు సూచించిన సూచనలు మనసులలో మిగలాలి. మిగిలేటట్లుగా చర్చ ముగిసినతర్వాత వారు నిర్వచించాలి. అప్పుడే చర్చయొక్క సారాంశము మన మనస్సులలో హత్తుకుంటుంది. చర్చ నిర్వహించిన వారు మనసులో ఉంచుకొని తిరిగి చెప్పించాలి. యిది యిట్టి చర్చల విషయంలో చాలా అవసరం.

ఆతరువాత నేను విన్న కార్యక్రమం 9—30 కు ప్రసారమయిన సాహిత్య సంచికా కార్యక్రమం కళాతపస్వి అడవి బాపిరాజు గారిని గురించి. చాలా చక్కని కార్యక్రమం, మాధవశర్మగారి సంపాదకీయం, శశాంక, వీరభద్రశాస్త్రి, శేషగిరిరావుగార్ల ప్రసంగాలూ చాలా హృద్యంగా, బాపిరాజుగారి బహుముఖ ప్రజ్ఞా పాటవాలను సమీక్షిస్తూ, బాపిరాజుగారిని వ్యక్తిగతంగా సన్నిహితంగా ఎరిగి ఉన్న నావంటి వారిని కదిలించేశాయి. కార్యక్రమం చాలా ఆర్ద్రమయిన అభివానంలో కూడి ఉంది.

ఆ మరునాడు ప్రసారమయిన నాటిక "రాంప" యిది వరకొకసారి విన్న జ్ఞాపకం. చక్కని రచన. నిర్వహణకూడా బాగానే ఉంది. కొంతవరకు "విప్రనారాయణ" ను గుర్తుకు తెచ్చే సంఘటన. సంయమనంపై చక్కని సమీక్ష.

శనివారం ప్రసారమయిన నాటిక, "ఎర్రై వింగు టువహాం" ఒక హాస్యరస ప్రధానమయిన నాటిక. అయితే దీని శీర్షిక యింగ్లీషులో ఉండవలసిన అవసరం అంత కనిపించలేదు. ఒకవేళ మన తంతి సమాచారాలు యింకా యింగ్లీషు భాషలో ఉండడంవల్ల యిది తప్పనిసరి అయి ఉండవచ్చు. చేసినవారందరూ బాగానే చేశారు. 15 నిముషాల మనసుకు ఆహ్లాదం కలిగించడానికి సరిపడిన నాటికే, ప్రత్యేకత ఏమీ లేకపోయినా.

"కౌండిన్య"

గ్రహబలం

11-3-74 సోమవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ తదియ పగలు 11—36 కు, చిత్త రాత్రి 6—31 సంకట గణేశవ్రతం చతుర్థి తిథి, ఈ రోజు పగలు 11—36 లోపుగ వర్జ్యమును గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, పువ్వులు ముడుచుట, నూతన ఆభరణధారణము చేయవచ్చును.

మేషం : కుటుంబ సమస్యలతో సతమతమవుతారు. మాటలలోకాటిన్యంవల్ల కార్యహాని సంభవించకుండా జాగ్రత్త పడండి. ప్రయాణాలలో మెలకువ చూపండి.

వృషభం : ఆరోగ్యం బాగుండదు. పైత్య సంబంధమయిన బాధలుంటాయి. పట్టుదలలు, కోపతాపాలు కార్య విఘ్నాలకుదారితీస్తాయి. విషాగ్ని శస్త్ర చోరాది బాధల నుండి జాగ్రత్త పొందడం మంచిది.

మిథునం : వ్యవహార సంబంధమయిన త్రిప్పట, శ్రమవుంటాయి. అయినాశత్రురోగబుణా ప్రభావం అదుపులో వుంటుంది. వృత్తిలో సంతృప్తి వుండదు. వ్యాగి శిర వారికి జాగ్రత్త సూచన.

కర్కాటకం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలలో క్షణం తీరిక లేకపోయినా ప్రోత్సాహం, గౌరవం వుంటాయి. పలుకుబడిలో కార్యాలు సాధిస్తారు.

సింహం : పట్టుదలతో కార్యాలు సాధిస్తారు. వృత్తి వ్యాపారాలలో తొందరలున్నా ఆదాయం వుంటుంది. స్థిరాస్తి విషయాలు తృప్తికరంగా వుంటాయి.

కన్య : కలసిరాని వృత్తి వ్యాపారాలు నిర్వహిస్తారు. శ్రమాధిక్యతగల కార్యాలను పట్టుదలతో సాగించి కొంత ప్రయోజనం పొందుతారు.

తుల : ప్రయాణాలలో జాగ్రత్త వహించండి. త్రిప్పట, శ్రమగల వ్యవహారాలుంటాయి. కుటుంబ సమస్యలు వేధిస్తాయి. మాటలలో పొరపాట్లు దొర్లనీయకండి. చిత్త వారికి మెలకువ అవసరం.

వృశ్చికం : చర్మ సంబంధమయిన వ్యాధులు, తలనొప్పి, విషాగ్ని శస్త్ర చోరాదులవల్ల బాధలు మాచన ప్రాయంగా వున్నాయి. కొంత దైవ ప్రార్థన, గ్రహశాంతి అవసరం. కళత్ర మూలక సమస్యలు చికాకు కలిగిస్తాయి.

ధనుస్సు : పట్టుదలతో కార్యాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. వ్యవహారాలున్నా అపజయం సంభవించదు.

మకరం : పట్టుదలతో కార్యసాధనకు పూనుకుంటారు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. కోప తాపాలు తగ్గించి ఒర్పు చూపండి.

కుంభం : గృహ సమస్యలు, బంధుమిత్రుల సమస్యలు, సుఖ—శాంతులకై తాపత్రయం, వృత్తిలో శ్రమాధిక్యత వుంటాయి. ధనిష్ట వారికి జాగ్రత్త సూచన.

మీనం : ప్రయత్నాలు శ్రమానంతరం నెరవేరుతాయి. బాధ్యతలు అధికంగా వున్నా వృత్తిలో ప్రోత్సాహం వుంటుంది. ప్రయాణ సూచనలున్నాయి.

శ్రీ మోహన్ లకీ పాకెట్ టెస్టు పేపర్సు
7 త, 10 త కి అన్ని సబ్జక్టులకు గలవు
శ్రీ మోహన్ మినీ పాకెట్ గైడ్స్
10 త కి, ఇంటర్మీడియట్‌కు గలవు
శ్రీ మోహన్స్ లకీ పాస్‌కీలు
3, 4, 5, 6, 7, 8, 9, 10 త, ఇంటర్మీడియట్‌కు గలవు.
శ్రీ మోహన్ వ్యాకరణ మందారము వెల: రు 2—00
శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ [ఇం—తె] వెల రు. 3—00
ఫోన్స్. షాప్. 61403 : ఇల్లు 61204.
శ్రీ మోహన్ బుక్ డిపో, విజయవాడ – 1
SUVARNA

ఆంధ్రప్రదేశ్ ప్రత్తి పండించు రైతులకు
మంచి అవకాశము
మీ ప్రత్తిపంటను తెగుళ్లనుండి కాపాడుకొనుటకు సస్యరక్షణపరికరములు



ఆస్పీటోలో మిస్ట్ బ్లోయరు కమ్ డస్టర్లు హోరిజంటల్ హాండ్ రోటరీ డస్టర్లు
మరియు అన్నిరకముల సస్యరక్షణ మందులు
(పొడి—ద్రవముల రూపములో)
ఈ తరుణంలో మీరు వీటిని విక్రయించుకొనుట మంచిది. సీజను ప్రారంభమైన తర్వాత యివి దొరుకుట కష్టతరమని రైతు సోదరులందరికి అనుభవైక వేద్యమే గదా? గనుక త్వరపడి సంప్రతించండి.
శ్రీ రామా కార్పొరేషన్
పి. బి. నెం.303, ఫోన్ 74428—29, ఏలూరురోడ్డు, విజయవాడ—2.
స్టాల్ నెం. 11 లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్. ఫోన్ 38189.
40/30, పార్కు రోడ్డు, కర్నూలు, ఫోన్: 765.

ఆక్రమిత ప్రాంతాలను విముక్తం చేసేవరకు ఇజ్రేల్‌తో పోరాటం

సిరియా అధ్యక్షుని ప్రకటన: ఇతరుల నిర్ణయాలను ఆమోదించేది లేదని స్పష్టీకరణ

డెమాస్కస్, మార్చి 9: ఆక్రమిత అరబ్ ప్రాంతాల విమోచన జరిగి, పాలస్తీనావారి పూర్తి హక్కులు పునరుద్ధరింపబడేవరకు సిరియా ఇజ్రేల్‌తో పోరాటం సాగిస్తూనే వుంటుందని సిరియా అధ్యక్షుడు శ్రీ హఫీజ్ అల్—అస్సాద్ గతరాత్రి ప్రకటించారు.

జెనీవా శాంతి సమావేశంలో పాల్గొనడాన్ని సిరియా యిప్పటికీ తిరస్కరిస్తూనే వుంది. డెమాస్కస్ యూనివర్సిటీలో శ్రీ అస్సాద్ చేసిన ప్రసంగంలో ఈ వైఖరిలో ఎటువంటి మార్పు సూచింపబడలేదు. సిరియా ప్రభుత్వము ఎవరో చేసిన నిర్ణయాలను ఆమోదించదని ఆయన అన్నారు.

సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రొమికో వెళ్ళిన మరునటి రోజున ప్రెసిడెంట్ అస్సాద్ ఈ ప్రసంగం చేశారు. జెనీవా సమావేశానికి హాజరు కావలసిందిగా శ్రీ గ్రొమికో సిరియా నాయకులపై వత్తిడి తీసుకువచ్చినట్లు బాగా ప్రచారం వుంది.

సిరియాపై గోల్డామేర్ ఆరోపణలు

జెరూసలెం, మార్చి 9: గోలన్‌హైట్స్ సరిహద్దు ప్రాంతాన్ని హస్తగతం చేసుకొన్న దానికి సిరియా ఈ వారం ప్రారంభంలో దాడి జరపాలని తలపెట్టిందని ఇజ్రేల్ ప్రధాని శ్రీమతి గోల్డామేర్ నిన్న వెల్లడించారు.

గోలన్‌హైట్స్ ప్రాంతంలో మూడు చోట్ల కాల్పులు జరిగి, టాంకులపై రాకెట్లు ప్రయోగించబడిన తరువాత శ్రీమతి మేర్ ఈ ప్రకటన చేశారు.

సిరియా యుద్ధానికి దిగుతున్నట్లు హెచ్చరికలు అమెరికా నుంచి వచ్చాయని ఇజ్రేల్ పత్రికలు వ్రాశాయి. ఇజ్రేల్ మంత్రి ఒకరు అమెరికా నుంచి హెచ్చరిక సంకేతాలు అందినట్లు తెలిపారు. అయితే శ్రీమతి మేర్ ప్రభుత్వం అమెరికా నుంచి హెచ్చరికలు అందాయని తెలియ పరచ లేదు. సిరియా రంగంలోని ఉద్రిక్త పరిస్థితి కారణంగానే శ్రీమతి గోల్డామేర్ ప్రధాని పదవికి రాజీనామా ఇవ్వలేదు. ఆ పరిస్థితి కారణంగానే రక్షణ మంత్రి శ్రీ దయాన్ మంత్రివర్గంలో వుండడానికి నిర్ణయించుకొన్నారు. రాజకీయ పరమైన లోసుగులను తొలగించి, క్రొత్త మంత్రివర్గాన్ని శ్రీమతి మేర్ ఏర్పాటు చేయడానికి వీలుగా సిరియా రంగంలోని పరిస్థితిని గోరంతలు కొండంతలు చేస్తున్నట్లు పెక్కుమంది ఇజ్రేలీలు, కొన్ని పత్రికలు కూడా ఇజ్రేల్ ప్రభుత్వాన్ని విమర్శించాయి. అయితే ఇది అంతా కట్టుకథ కాదని శ్రీమతి మేర్ గట్టిగా చెప్పారు.

అమెరికా ఉపాధ్యక్షుడు ఇండియా సందర్శించే అవకాశం

వాషింగ్టన్, మార్చి 9: భారతదేశాన్ని సందర్శించడానికి అమెరికా ఉపాధ్యక్షుడు శ్రీ గెరాల్డ్ ఫోర్డు సూత్రప్రాయంగా అంగీకరించారు కాని, ఆయన పర్యటనకు ఇంకా తేదీలను నిర్ణయించలేదని భారతీయ దౌత్యవర్గాలు నిన్న తెలియచేశాయి. భారత రాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న శ్రీ ఫోర్డును కలుసుకున్నప్పుడు భారతదేశాన్ని సందర్శించవలసిందిగా ఆహ్వానించారు.

హిందూమహా సముద్రంలోని డిగో గార్సియా దీవిలో నౌకాస్థావరాన్ని నిర్మించే విషయంలో శ్రీ కౌల్ శ్రీ ఫోర్డుకు నిరసన తెలియజేశారని వెలువడిన వార్తలను ఈవర్గాలు ఖండించాయి. హిందూమహా సముద్ర ప్రాంతంలో సైనిక స్థావరాల ఏర్పాటు విషయంలో భారతదేశ వైఖరిని వివరించడం జరిగినప్పటికీ శ్రీ ఫోర్డుతో జరిగిన చర్చలు స్నేహపూర్వకంగా వున్నాయని, వాణిజ్య సంబంధం గురించి, పశ్చిమాసియా పరిస్థితి గురించి, చమురు సరఫరాపై గల ఆంక్షలు, వగైరాల గురించి కూడా శ్రీ కౌల్ చర్చించారని ఆవర్గాలు తెలియచేశాయి.

అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెన్రీ కిసింగర్ త్వరలో మాస్కో సందర్శించిన తర్వాత న్యూఢిల్లీకి రావచ్చునని భావిస్తున్నారు. అయితే ఈ సమాచారం ఇంకా నిర్ధారణ కాలేదు.

జమ్మూలో ఇరువర్గాల ఘర్షణ

జమ్మూ, మార్చి 9: జమ్మూలో గతరాత్రి ఇరువర్గాలమధ్య జరిగిన ఘర్షణలో తుపాకి కాల్పులకు ముగ్గురు గాయపడ్డారు. పోలీసులు 9 మందిని అరెస్టుచేశారు. దేవాలయంపై తగాదావల్ల ఈ ఘర్షణ జరిగినట్లు తెలుస్తున్నది.

బస్సు ప్రమాదంలో ఒకని మృతి: ఆరుగురికి గాయాలు

విశాఖపట్నం, మార్చి 9 సింహాచలం బస్‌స్టాండు సమీపంలో నేడు, రెండు బస్సులు డీకొనగా, ఒక ప్రయాణీకుడు అక్కడికక్కడే మరణించాడు. మరో ఆరుగురు గాయపడ్డారు.

ఇజ్రేల్‌తో వాణిజ్యంపై మలేసియా నిషేధం

కౌలాలంపూర్, మార్చి 9 ఇజ్రేల్‌తో వాణిజ్యం జరుపడాన్ని మలేసియా పూర్తిగా నిషేధించింది. ప్రధాని టున్‌అబ్దుల్ రజాక్ ఇటీవల సౌదీఅరేబియా సందర్శించి, ఆతర్వాత లాహోర్‌లో జరిగిన ఇస్లామిక్ దేశాల శిఖరాగ్రసభలో పాల్గొన్నతర్వాత ఈ నిర్ణయం గైకొన్నారు.

మూడవ దేశంద్వారా ఇజ్రేల్ వస్తువులను దిగుమతి చేసుకొనడాన్ని కూడా నిషేధించడం జరిగింది. టెల్ అవీవ్‌తో దౌత్య సంబంధాలు లేకపోయినప్పటికీ, కౌలాలంపూర్ అక్కడి నుంచి తాజాపళ్ళు, ఎరువులను దిగుమతి చేసుకొని రబ్బరును ఎగుమతి చేస్తుండేది.

అమెరికాకు ఆయిల్ సరఫరాపై ఆంక్షల రద్దుకు నేడే నిర్ణయం

ఈజిప్టు పత్రిక వెల్లడి

కైరో, మార్చి 9 రేపు కైరోలో జరుగనున్న అరబ్‌దేశాల పెట్రోలియం మంత్రుల సమావేశంలో అమెరికాకు చమురు సరఫరాపై విధించిన ఆంక్షలను తొలగించడం జరుగగలదని ఈజిప్టు వార్తాపత్రిక అల్ అహ్రాం తెలియచేసింది. అమెరికాకు నూనె సరఫరా చేయరాదని 5 నెలల క్రితం ఆంక్షలు విధించడం జరిగింది.

గతనెలలో అల్జీర్స్‌లో జరిగిన అరబ్ దేశాల శిఖరాగ్ర సమావేశం చేసిన తీర్మానం అమలు జరిపే నిమిత్తం ఈ నిర్ణయం గైకొనున్నట్లు ఆ పత్రిక వ్రాసింది. అరబ్ దేశాల పెట్రోలియం మంత్రుల సభ ట్రిపోలిలో జరపాలని మొదట్లో నిర్ణయించారు. కాని, సౌదీఅరేబియా, ఈజిప్టు ప్రభుత్వాలు ఇతర చమురు ఉత్పత్తి చేసే దేశాలు కలిపి ఈ సమావేశాన్ని రేపు కైరోలో జరపాలని నిర్ణయించినట్లు ఆపత్రిక వ్రాసింది.

సురాజ్‌మల్స్
నాణ్యమైన వజ్రాలు
గ్యారంటీయైన
22 క్యారట్
బంగారు నగలు
313, నేతాజీ రోడ్, మద్రాసు-1.

చర్మ వ్యాధులకు
డాక్టర్లచే సిఫారసుచేయబడినది

మెడిమిక్స్
ఔషధసబ్బు
- మంగలిగజ్జి
- చాకలిగజ్జి (తొడలయందు దురద)
- తామర
- [illegible]
- చెమటకాయలు
- మొటిమలు
- తెల్లపొడ
- నల్లపొడ
- చుండ్రు

SUBHODAYA
Agents for Andhra State : Prabhakar Agencies Brahmin St., Vijayawada-1.
CHOLAYIL PHARMACEUTICALS 1, Palayakara St., Madras 600023

ఉచితం! బహుమతి
ఫిలిప్స్ ట్రాన్సిస్టర్
(బహదూర్ డీలక్స్ II)
బహుమతి స్కీము
మెడిమిక్స్ ఔషధ సబ్బు
తయారుచేయువారినుండి.
వివరములకు మా డీలర్స్ ద్వారా విచారింపుడు.
CHOLAYIL PHARMACEUTICALS
1, Palayakata St, Madras-600 023.

మీ ట్రాక్టరు స్పేర్ పార్టులు లేక నిరుపయోగంగా వుందా?



అసలైన స్పేర్‌పార్ట్‌లు నమ్మకమైనవి, నాణ్యమైనవి—సరసమైన ధరలు.
మీ ట్రాక్టరు సమస్య ఎటువంటిదైనా, మావద్ద ఎల్లప్పుడు స్టాకులో రెడీగా క్రింది ట్రాక్టర్లకు స్పేర్ పార్టులు లభించగలవు.
★ మాసీ ఫెర్గూసన్, ★ ఇంటర్నేషనల్ బి—275, ★ హిందూస్తాన్ ★ రష్యన్, ★ జెటార్ ఎస్కార్ట్స్, ★ రుమేనియన్ యు—500.
భాగ్యనగర్ ఆటో - ట్రాక్టర్ సర్వీస్
15—2—364, సిద్దియంబర్ బజార్, (రెడ్డి ఆటోమొబైల్స్ ప్రక్క) హైదరాబాద్—500012. ఫోన్: 57095.

అన్నాపథంలో కష్టించి కృషి చెయ్యండి
ఆకర్షణీయమైన రంగులు, నవీనమైన డిజైన్లలో
కాంచీపురం సిల్కు చీరలు, సాదా ముక్కలకు
దయచేసి వ్రాయండి:
అరిజ్ఞర్ అన్నా సిల్కు హాండ్‌లూం వీవర్స్ కో-ఆపరేటివ్
ప్రొడక్షన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్ కె. హెచ్. ఐ.
498-499, గాంధీ రోడ్డు, కాంచీపురం-631501.
[షోరూం ఎయిర్ కండిషన్ చేయబడినది]
తంతి: ANNASILK ఫోన్: 2248
పి. ఆర్. కాశీనాథన్, బి. ఎ., హాండ్‌లూం ఆఫీసర్-సెక్రెటరీ.
యస్. తిరువేంగడం, ప్రెసిడెంట్.

ఎక్కడైన చల్లగా వుండండి

CSPM 8E2

జనాభా పెరుగుదలదృష్ట్యా రానున్న మహా విపత్తు

జెనీవా, మార్చి 9: ప్రపంచం అంతటా జననాల రేటును బాగా తగ్గించి, ఇప్పుడు లభిస్తున్నవనరులన్నింటినీ పూర్తిగా వినియోగించడానికి త్వరిత చర్యలు గైకొనకపోతే, వచ్చే శతాబ్దంలో లక్షలాది ప్రజలకు సరిపడే ఆహారం వుండదని అంతర్జాతీయ కార్మికసంస్థ నేడు హెచ్చరించింది. ప్రతి రోజూ 350,000 మంది శిశువులు జన్మిస్తున్నారు. 135000 మంది ప్రజలు మరణిస్తున్నారు. అంటే ప్రతిరోజూ 215000 మంది చొప్పున జనాభా పెరుగుతున్నది. కార్మికసంస్థ జరిపిన సర్వేలో ఈ వివరాలు ఇచ్చారు. జననాల రేటును సగానికి తగ్గించినా ప్రమాదం తగ్గదని ఒక ప్రతినిధి చెప్పారు.

భూమి 15000 మిలియన్ ప్రజలకు ఆహారం ఇవ్వగలదని సిద్ధాంతరీత్యా నిర్ధారించబడింది. ప్రస్తుతం భూమిపై నివసిస్తున్న మనుష్యుల సంఖ్య 4000 మిలియన్లు.

ఇప్పుడు లభించే వనరులన్నింటినీ పూర్తిగా వినియోగించుకోవడానికి వెంటనే చర్యలు అనుసరించకపోతే, ప్రపంచానికి విపత్కర పరిస్థితి ఏర్పడగలదని ఆ ప్రతినిధి చెప్పారు.

ఈ శతాబ్దపు చివరినాటికి జనాభా 1500 మిలియన్ సంఖ్యకు చేరుకొంటుంది.

ప్రతి ఏడాది పుట్టే లక్షలాదిమందికి ఆహారం, విద్యాబోధన, గృహవసతి వంటి సమస్యలను పరిష్కరించడం ప్రస్తుత మానవుడు నిర్వర్తించవలసిన ప్రధాన కర్తవ్యం.

జనాభా పెరుగుదల రేటులో పోల్చి చూస్తే, ఇప్పుడున్న వనరులు సరిపోనందున, ఇప్పుడున్న కాలవ్యవధి చాలనందున ఇందుకు సత్వరమే చర్యలు గైకొనాలని కార్మిక సంస్థ అన్నది.

లక్షలాదిమంది ప్రజలు ఇప్పటికే పుష్టికరమైన ఆహారంలేక సరియైన పోషణ లేకుండా బాధపడుతున్నారు.

ఒకమూల నిరుద్యోగం పెరుగుతున్నది. మరొకవైపు చాలా ప్రాంతాలలో ప్రజలు నివసించేందుకు నీడ ఇవ్వడం బృహత్ సమస్యగా పరిణమిస్తున్నది. [illegible] నిరక్షరాస్యుల సంఖ్య పెరుగుతున్నది. ప్రతి ఏడాది చదువను, వ్రాయను తెలియనివారు 40 లక్షలమంది చొప్పున వృద్ధిచెందుతున్నారు. సంపద, ఆదాయాన్ని సమానంగా, న్యాయంగా పంచుకోవడానికి దోహదం చేసే అంతర్జాతీయ పథకాలను రూపొందించి, సంపన్న, బీదదేశాల మధ్య అంతరాన్ని తొలగించాలని, ఇదొక్కటే ఇందుకు మార్గోపాయం అని కార్మిక సంస్థ తెలిపింది.

ప్రపంచవ్యాప్తంగా జీవన ప్రమాణాన్ని పెంచినట్లయితే ఒక మోస్తరు ఆదాయం వచ్చే దంపతులు చిన్న కుటుంబాలుగా జీవించడానికి నిశ్చయించే అవకాశం వున్నందున జననాల రేటు కూడా తగ్గిపోతుంది. జీవన ప్రమాణాలు పెరిగినకొలదీ, ప్రజలు వైద్య సదుపాయాలు, సంతాన నిరోధ పద్ధతులు అనుసరించడానికి ఎక్కువ అవకాశం వుంటుంది.

రు. 47 లక్షలమేరకు పాఠశాలల గ్రాంట్లు దుర్వినియోగం

10 మంది అధికారులపై మైసూరు ప్రభుత్వం చర్య

బెంగుళూరు, మార్చి 9: పాఠశాలల్లో బాలురకు మధ్యాహ్న భోజనాలకై మంజూరు చేసిన గ్రాంట్లను దుర్వినియోగం చేసినందుకు 10 మంది అధికారులపై క్రమశిక్షణ చర్య గైకొన్నట్లు ప్రాథమిక, సెకండరీ విద్య స్టేట్‌మంత్రి శ్రీమతి ఇ. ఇ. వాజ చెప్పారు.

గ్రాంట్లను సక్రమంగా వినియోగించడానికి శాసనసభ్యులు, స్థానిక ప్రజల సహకారం ఇవ్వాలని శ్రీమతి వాజ రాష్ట్ర అసెంబ్లీలో చెప్పారు.

మధ్యాహ్న భోజన పథకం క్రింద 11 లక్షలమంది పిల్లలకు స్కూలులో జరుగుతున్నదని, ఇందుకు ప్రభుత్వం రు. 47 లక్షలు మంజూరు చేసిందని ఆమె అన్నారు.

జకార్తా, మార్చి 9: ప్రభుత్వ ఉద్యోగులు, సైనికులు రాత్రివేళల క్లబ్బులు, నర్తనశాలలు, వదితర విలాసగృహాలను సందర్శించరాదని ఇండోనేసియా అధ్యక్షుడు శ్రీ సుహార్తో ఉత్తర్వులు జారీచేశారు.

అదృష్టాన్ని
మీవైపు
మొగ్గనివ్వండి

కరగం — తమిళనాడులో సుప్రసిద్ధమైన ఒక జానపద నృత్యం.

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి
మొదటి బహుమతి
Rs. 1,00,000
(ఒక్కొక్క సీరీసుకు)
మొదటి బహుమతి, రెండవ బహుమతులకు గెలుపొందిన టిక్కెట్ల నంబరు, వెనుక టిక్కెట్లకు కన్సొలేషన్ బహుమతులు, మరియు ఆకర్షణీయమైన అనేక ఇతర బహుమతులు;
64 వ డ్రా తేదీ:
28—3—74
టిక్కెట్టు ఖరీదు రు. 1/- మాత్రమే.
డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, తమిళనాడు ప్రభుత్వం, మద్రాసు— 600009చే జారీచేయబడినది.
ఉత్తర ప్రత్యుత్తరములన్నీ డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ (రాఫిల్), మద్రాసు— 600002 తోనే జరుపవలెను.
ఒక రూపాయి పెట్టుబడి పెట్టండి



లక్ష రూపాయలు గెలవండి.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

గొల్లపూడిలోని వరుస షాపులో పని చేయుటకు అనుభవముగల టన్నర్లు, వెల్డర్లు కావలెను. యోగ్యతను బట్టి జీతము ఇవ్వబడును. దరఖాస్తులు బాక్సు నెం. 3270 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడకు పంపవలెను.

మెషినరీ

మంచి కండిషనులోయున్న 12"×18" సైజు జర్మనీ తయారు MARS (గుమ్ము క్లిప్పి) సైజు (ప్రింటింగ్ 28" సైజు జర్మన్ కటింగు మిషన్లు సరసమయిన ధరలకు అమ్మకమునకు గలవు. కావలసినవారు పోస్టు బాక్సు నెం. 170 విజయవాడ — 1 కు సంప్రదించండి.

ప్రకటన

రేడియో, టెలివిజన్, వైండింగ్ అండ్ వాచ్ నాన్ కోర్సులకై, "లారెల్ రేడియో కాలేజి" చిక్కడపల్లి (బిడ్స్), హైదరాబాద్ యందు ప్రవేశమివ్వబడుచున్నది.

ఏజంట్లు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు సేకరించు ఏజంట్లు కావలెను. మంచి కమీషను గలదు. వివరములకు: ఎం. ఎస్. రబ్బరు స్టాంపు వర్క్సు, విజయవాడ—1.

వేలము మరియు టెండరు

పోలవరం గ్రామ పంచాయతీ.

పశ్చిమ గోదావరి జిల్లా పోలవరం తాలూకా పోలవరం పంచాయతీకి చెందిన ఈ క్రింద వ్రాయబడిన గుత్తలను 1974..75 సం. నకు 19—3—74 సం. తేదీ మధ్యాహ్నం గం. 2—00 లనుండి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శ్రీ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే గాని వారి అనుమతి పొందినవారిచేగానిబహిరంగముగా వేలము వేయబడును. వేలమునందు పాల్గొనదలచిన వారు సరియైన ఆస్తి సాల్వెన్సీ సర్టిఫికేట్ హాజరుపరచి, నిర్ణయించిన ధరావత్తు సొమ్ము చెల్లించి వేలములో పాల్గొనవలయును. మరియు నిర్ణయించబడిన ధరావత్తుతో సీలు వేయబడినటెండర్లుసాయంత్రం 4—00 లు వరకూ అందుకొనబడి అదేరోజున గం. 4—30 లకు తెరువబడును. వేలం మరియు టెండరు షరతులు ఆఫీసు పనివేళలలో చూచి తెలుసుకొనవచ్చును.

వివరములు.

1. రోజువారీ మార్కెటు ధరావత్తు రు. 50.00
2. వారపు సంత. ధరావత్తు రు. 50.00
3. కార్లు స్టాండు. ధరావత్తు రు. 95.00
4. లారీ స్టాండు. ధరావత్తు రు. 25.00
5. పంచాయతీ ఏరియాలో పండిపెంట పోగు చేసుకొనుట. ధరావత్తు రు. 25.00
6. కంపోస్టు. ధరావత్తు రు. 10.00
7. మున్సుగుంట చెరువులో చేపలు పట్టుకొనుటకు. ధరావత్తు రు. 25.00
8. 1972—73 సం. తాలూకు పాత పేపర్లు వేలం వేయుటకు. ధరావత్తు రు. 10.00
9. పాడయి పోయిన బల్లలు, దూములు వగైరా సిధి లాంతర్లు సామానులు, ట్యూబులతో సహా. ధరావత్తు రు. 10—00

టెండర్లు

10. 1974—75 సం. కు స్టేషనరీ సామానులు సప్లయి చేయుటకు. ధరావత్తు రు. 10.00
11. 1974—75 సం. కొబ్బరి చీపుళ్ళు, తట్టలు వగైరా సప్లయి చేయుటకు. ధరావత్తు రు. 10.00
12. పంచాయతీ చెత్తలు ఎత్తుటకు 2 ఎద్దుల బండ్లబండి (కొలతలువివరములు టెండరుతో తెల్పవలెను). ధరావత్తు రు. 100.00
13. 1974—75 సం. బ్లీచింగు పౌడరు, 40 వాట్సుబల్బులు, ట్యూబులు, పోర్సలీను స్టార్టర్లు (రేట్లు విడిగా తెల్పవలెను.) ధరావత్తు రు. 25.00
14. 1974—75 సం. నకు వీధి దీపములు కిరసనాయిలు సప్లయిచేయుటకు, లీటరు 1 కి రేటు తెలుపవలెను. ధరావత్తు రు. 20.00
15. 1974—75 సం. లైటింగ్ సామానులు సప్లయి చేయుటకు. ధరావత్తు రు. 20.00
16. 1—4—74 నుండి 31—8—75 వరకు రెండు ఎడ్లబండి రోజువారీ రేటుపై సప్లయి చేయుట. ధరావత్తు రు. 20.00

ఎం. రత్నాజేయ శర్మ,
కార్యనిర్వాహణాధికారి,
గ్రామ పంచాయతీ, పోలవరం,
ప. గో. జిల్లా.

ప్రకటన

ఆఫ్సెట్‌ప్రింటింగ్ ప్లేట్స్ కొటేషన్లు ఏగైరా సకాలములో తయారు చేయబడును. మిషిన్లకు నాణ్యతకు మా ప్రత్యేకత.

శ్రీ రాఘవ ఎంటర్ ప్రైజెస్ (ఫోన్:75220)
కస్తూరిబాయిపేట, ప్రకాశం రోడ్డు,
విజయవాడ—10

వివాహ ప్రకటన

ఆర్యవైశ్య వరుడు కావలెను. తన భాగము నకు పది లక్షలు ఆస్తి కల్గిన వధువు, బి.ఎ. ఎం.ఎ. మంచి ఆస్తి కల్గిన 18 సంవత్సరముల వధువునకు కావలెను. వివరములకు: బాక్సునెంబరు: 3269, కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3కు వ్రాయుండి.

ఏజంటు కావలెను

బొంబాయి లాంటి నగరాల వాషింగ్ పౌడర్లు, పెన్నులు వగైరా వాటికి అన్నిపట్టణాలు, జిల్లాలలో ఏజంట్లు/స్టాకిస్టులు కావలెను. ఇంగ్లీషులో బాక్సు నెం. 3264, ఆంధ్రప్రభ, విజయవాడ - 3.

వరాటర్ ప్రూఫ్ టార్పాలిన్‌లకు ధారాళమైన కమిషన్ పద్ధతిని ఆర్డర్లు బుక్ చేయుటకు ఏజంట్లు కావలెను. వివరాలకు వ్రాయండి. ఎవరెస్ట్ వాటర్‌ప్రూఫ్ వర్క్సు, బొంబాయి. ఎగ్జిక్యూటివ్ ఆఫీసు—పోస్ట్‌బాక్సునెం.28 దావణగెరె—577001.

పుస్తకములు

సూక్తిముక్తావళి —2100 శ్లోకములను తెలుగు తాత్పర్యంతో రు. 14లు ఎం.ఓ. చేసిన రిజిష్టర్డు పోస్టుచేరును. కాలచక్రం, ప్రచురణలు, సత్తారామేశ్వరము (ప. గో.)

ఎడ్యుకేషనల్

పోస్టు ద్వారా హోమియోపతి నేర్చబడి ఆత్యున్నతమైన M.D.H. డిప్లొమా ఇవ్వబడును. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి.

Premier Homoeopathic College
184, Sector 19A, Chandigarh.

వైద్యము

నత్తియుందా? డా. మారత్కర్ "అంటి స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి. ఆనేకులు లాభపడ్డారు RAMAKANT Brs. 480 Shanwarapeth Poona-30 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Grams: "COMARK"
Phone: PMBX: 41746

ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్

5—2—68, జామ్‌బాగ్: హైదరాబాద్.
రెఫరెన్స్.ఆర్‌పి.నెం. తేదీ: 4.3.1974

టెండరు నోటీసు

ఆంధ్రప్రదేశ్‌లో కరీంనగర్ వద్ద ఈ క్రిందివి సప్లయి చేసి, అమర్చి పనిచేయించుటానికి గాను నిర్ణీత ఫారంలో దిగువ సంతకందారుచే 16.4.1974 మధ్యాహ్నం 3గంటల లోపుగా సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

1. ఆయిల్ మిల్లింగ్ ప్లాంటు రోజుకు 50 టన్నులు వేరుశనగ గింజలు.
2. సాల్వెంట్‌ఎక్స్‌ట్రాక్షన్‌ప్లాంటు రోజుకు 30 టన్నులు ఆయిల్ కేక్
3. వనస్పతి ఫీ యూనిట్ రోజుకు 25 టన్నులు.

తెరిపిన మొత్తం మీద 1½% ఎర్నెస్టుమనీ క్రింద చెల్లించవలెను.

టెండర్లు 16.4.1974 తేదీని సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదారులు లేదా వారి అధికారం పొందిన నామినీల సమక్షంలో తెరువబడును. పై వాటిలో అనుభవం కల ఫరంలు మాత్రమే దరఖాస్తు చేయ్యాలి. నిర్ణయించబడిన విధంగా ఎర్నెస్టుమనీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ పేర హైదరాబాద్‌లోని ఏ షెడ్యూల్డు బ్యాంకుపైనైనా బ్యాంకు డ్రాఫ్టు రూపంలో చెల్లించవలెను. టెండరు షెడ్యూలు దిగువ సంతకందారుకు షెడ్యూలు 1టికి ఒక్కొక్క దానికు రు. 50.90 చొప్పున చెల్లించి 1.4.1974 నుండి 10.4.1974 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా, ఆఫీసు వేళలలో పొందవచ్చును.

గమనిక:—

బ్లాక్‌లిస్టు చెయ్యబడిన ఫరంలు, లేదా నేషనల్ కోఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌చే ప్రతిష్ఠను గురించి సందేహించబడిన ఫరంలకు టెండరు పెట్టే అర్హత లేదు.

(సం) ముస్తాఫా హుస్సేన్,
జనరల్ మేనేజర్.

పుస్తకములు

కొద్ది కాపీలుమాత్రమే కలవు.
7 వ తరగతి కామన్ పరీక్ష తెలుగు టెస్టు పేపర్లు వెల. రు.1—20.
అమ్మకమునకు సిద్ధంగా కలవు. డీలర్లకు మంచి కమీషను ఇవ్వబడును. ప్రతులకు
శ్రీ రాఘవస్వామి బుక్ షాపు,
జగ్గయ్య పేట, కృష్ణా జిల్లా (ఎ. పి.)

ఏజంట్లు కావలెను

తమ తమ ప్రాంతాలలో పుల్‌టైమ్ పద్ధతిగాని, పార్ట్‌టైమ్ పద్ధతిగాని ఏజెంట్ కమ్ — గుమాస్తాగా జీతం / కమీషన్‌పై పనిచేయుటకు స్త్రీలకు, పురుషులకు తొందరపడు వారు లేదా అంతకు మించిన వారికి ఉజ్వల భావి నిరీక్షిస్తున్నది. అర్హులైనవారికి పని గ్యారంటీ.

Apply Box 3271 Andhra Prabha, Viyawada.

టెండరు నోటీసు

పంచాయితీ సమితి తాడికొండ, తాడికొండ పంచాయితీ సమితి కార్యాలయమునకు 9 ఉషా కుట్టు మిషనులు (క్లైఅల్ మోడల్) సప్లై చేయుటకుగాను సీలువేసిన టెండర్లు ది. 15—3—1974 లోపల కోరబడుచున్నవి.

12—3—1974 వ తారీకు లోపల సమితి సామాన్య నిధులకు రూ. 50 —లు డిపాజిట్ చెల్లించి టెండర్లకు జతపరచి, సమితి ఆఫీసు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరు గారికి గాని, వారి అనుమతి పొందిన వారికిగాని, టెండరునమర్పించవలెను. ది.15.3.1974 సాయంత్రం 4—00 గంటలకు టెండర్లు తెరువబడును.

(Sd.) S. Kesavachary,
Block Development Officer,
TAdikonda

బహిరంగ ప్రకటన

శ్రీ జె. వి. శివరావు, 9 నాగోజీ వీధి, ట్రిప్లికేన్, మద్రాసుకు చెందిన రాజమండ్రి దానవాయిపేటలోని మ్యున్సిపల్ డోర్ నెం. 24/364, కొత్త నెంబరు 46.17.10 ఆంధ్రబ్యాంక్ ప్రక్కనకలఇల్లు,స్థలం కొనదలచినవారు ఆయన రిజిస్టర్డ్ జనరల్ పవర్ ఆఫ్ అటార్నీ హోల్డరు, మరియు నాక్లయింట్ అయిన జె. వి. లక్ష్మణరావు, సబ్—ఎడిటర్, ఇండియన్ ఎక్స్‌ప్రెస్, విజయవాడ, నివాసం నెం. జి—4 సెకండ్ స్టేట్ బ్యాంక్ కాలనీ, లబ్బీపేట పోస్టు, విజయవాడ—10 ని సంప్రదించవలెను. తద్విరుద్ధంగా లావాదేవీలు జరిపితే దానికి కొనుగోలు దారులే బాధ్యత కాగలరు.

విజయవాడ, నేరెళ్ళ లక్ష్మణరావు,
8.3.1974. అడ్వకేట్, విజయవాడ.11

నా క్లయింట్ శ్రీ బి. జనార్దనగుప్త మెస్సర్స్ బి. జనార్దన గుప్త అండ్ బ్రదర్ సంస్థలో శ్రీ బి. పద్మనాభ గుప్త హిందూపూర్‌తో పాటు భాగస్వామిగా వున్నారు.

భాగస్వామి శ్రీ బి. పద్మనాభగుప్త నా క్లయింటుతో సంప్రదించకుండా పార్టనర్‌షిప్ ఆస్తులను విక్రయించడానికి ప్రయత్ని స్తున్నట్లు తెలుస్తున్నది. ఎవరైనా సదరు ఆస్తుల విషయంలో ఎట్టి లావాదేవీ జరిపినప్పటికీ అటువంటి అమ్మకానికి నాక్లయింట్ అంగీకరించనందున తమ స్వంతబాధ్యతపైనే చేసుకొన్న వారు కాగలరు.

బెంగుళూరు, కె. ఎం. త్యాగరాజ,
5.3.1974. బి. జనార్దన గుప్త తరఫు అడ్వొకేట్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

చిత్తూరు జిల్లా, చంద్రగిరి తాలూకా లోని కల్యాణ్‌వద్ద నిర్మించదలచుకొన్న 33/11 కె.వి. సబ్‌స్టేషన్ వద్ద కంట్రోల్ రూమ్ నిర్మాణానికి సీలువేయబడిన టెండర్లు 30—3—'74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరునట్లు పంపవలసినదిగా కోరబడుతున్నవి. అవి అదేరోజున సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును. పనివిలువ సుమారుగా రు. 20000. చెల్లించవలసిన ఎర్నెస్టుమనీ రు. 500 —

సవివరమైన స్పెసిఫికేషన్‌లు టెండరు షరతులు సెట్టు 1—కి రు. 5—15 వంతున స్వయంగాగాని పనియార్డరుద్వారా గాని డిప్యూటీ చీఫ్ అక్కౌంటెంట్, ఆఫీస్ ఆఫ్ ది డివిజనల్ ఎలెక్ట్రికల్ ఇంజినీర్, (ఆపరేషన్) చిత్తూరు వారికి చెల్లించి ది 11—3—'74 నుండి 29—3—'74 వరకు ఆఫీసు వేళలలో పొందవచ్చును.

(సం) ఎం. ఎస్. రెడ్డి,
ఫోన్: నెం. 550, డివిజనల్ ఎలెక్ట్రికల్
నాయుడు బిల్డింగ్స్, ఇంజినీర్ (ఆపరేషన్),
చిత్తూరు. చిత్తూరు.
1—3—'74.

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

నిర్యాణము

నా తండ్రిగారు శ్రీ కొత్తపల్లి సత్యనారాయణ, బి.ఇ., యమ్.ఇ., (పి.డబ్ల్యు.డి.) రిటైర్డు యగ్జిక్యూటివ్ ఇంజినీర్ గారు ది. 1—3—1974 శుక్రవారము ఉదయము 4 గం. 40 ని. కు మధ్యాహ్నము అంతరిస్ రుశిత సాగిరములో స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతించుచున్నాను. కుమారుడు కొత్తపల్లి మురళీకృష్ణ, కాంత, ఎం. పై. (సబ్‌రావు), రాణి, ఓ. ఆర్. కె. సాయిబాబా, సరోజ.

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టుబోర్డు బెంగుళూరు

"రెవిన్యూ స్థలాలు" అని మీకు అపోహ కలిగి చడానికి తప్పగా చెప బడే రెవిన్యూ భూములు కొనద్దు

అలా కొంటే యీ క్రింది చట్టాలను ఉల్లంఘించినట్లయి చిక్కులలో పడగలరు.

1.) ది సిటీ ఆఫ్ బెంగుళూరు ఇంప్రూవ్‌మెంట్ యాక్టు 1945
2.) ది కర్నాటక లాండ్ రిఫారమ్స్‌యాక్టు 1961
3.) ది కర్నాటక టవున్ అండ్ కంట్రీ ప్లానింగ్ యాక్టు 1961.
4.) ది కర్నాటక లాండ్ రెవిన్యూ యాక్టు 1964.
5.) ది కర్నాటక ప్రివెన్షన్ ఆఫ్ ఫ్రాగ్మెంటేషన్ ఆఫ్ లాండ్ కన్సాలిడేషన్ ఆఫ్ హోల్డింగ్ యాక్టు 1960.

(సం) బి. టి. సోమన్న,
ఛైర్మన్,
సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు,
బెంగుళూరు.

ఆగ్నేయ రైల్వే

ఎంప్లాయ్‌మెంట్ నోటీసు నెం. ఇ/2—/74/204—54.

రు. 70—1—80—ఇబి.—1 —85 స్కేలులోగాలున్నప్రకారం అనుమతించబడే వాయిపాలు అలవెన్సులుతోరైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్‌లో రక్షకులుగా నియామకానికి యోగ్యులైన అభ్యర్థుల ఎన్నికకు రిక్రూట్‌మెంట్ 15—3—1974 తేదీ ఉదయం 8.00 గంటలకు అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్, ఆగ్నేయరైల్వే వాల్తేరు వారి ఆఫీసులో జరుగును. ఏడు ఉద్యోగాలు షెడ్యూల్డు కులాలకు, ఆరు షెడ్యూల్డు జాతులకు పది మాజీ సైనిక సిబ్బందికి రిజర్వు చెయ్యబడినవి.

ఈ ఉద్యోగాలకు నియామకానికి కావలసిన అర్హతలు,దేహదార్ఢ్య ప్రమాణాలు యిని:

1) అభ్యర్థులు 8 వ స్టాండర్డుప్యాసైవుండాలి. వయస్సు 18—25 సం. రాల మధ్య వుండాలి. మాజీ సైనిక సిబ్బంది విషయంలో గరిష్ట వయః పరిమితి 40సంవత్సరాలు — షెడ్యూల్డు కులాలు/షెడ్యూల్డు జాతుల అభ్యర్థుల విషయంలో 5 సంవత్సరాల మేరకు సడలించబడగలదు. షెడ్యూల్డు జాతి అభ్యర్థుల విషయంలో ఎత్తు 5'—3" (1 మీ. 59 సెం.మీ.) మిగిలిన అభ్యర్థులకు 5'—6" (1 మీ. 68 సెం. మీ). షెడ్యూల్డు జాతి అభ్యర్థుల విషయంలో కనీసపు చెస్టు కొలత —బరువు—పరుసగా 30' (76.2సెం. మీ.) మరియు 49 కేజీలుండవలెను. పై వారుగాక మిగిలినవారికి వరుసగా 32" (81.3 సెం.మీ.) 54 కేజీలు వుండవలెను.

పై షరతులు నెరవేర్చగల అభ్యర్థులు తమ విద్యార్హతలు, కులం, వయస్సు, పూర్వపు ఉద్యోగం ఏదైనా చేసివుంటే దాని వివరాలు బలపరిచే ఒరిజినల్ సర్టిఫికెట్లతో పైన పేర్కొనబడిన చోట, సదరు తేదీన హాజరుకావచ్చు. షెడ్యూల్డు కులాలు షెడ్యూల్డు జాతుల అభ్యర్థులు తమతోపాటు దరఖాస్తుదారు పేరు, తండ్రిపేరు, పుట్టిన చోటు, తేదీ, కులము, అభ్యర్థి లేదా అతని కుటుంబ నివాసస్థానం, మరియుషెడ్యూల్డు కులాల/షెడ్యూల్డుజాతుల వారికిచెందినవారా సూచించే వివరాలు కల అధికార పూర్వకమైన సర్టిఫికెట్లు, ఒరిజినలు కానీ,కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ గెజెటెడ్ ఆఫీసర్/జిల్లా మాజిస్ట్రేట్, డిప్యూటీ కమీషనర్ లేదా సబ్‌డివిజనల్ ఆఫీసరులచే ధ్రువపరచబడిన నకళ్ళు గాని గొనిరావలెను.

ఎన్నికైన అభ్యర్థులు అవసరమైన వైద్య పరీక్ష చేయించుకోవలెను. మెడికల్‌గా తగు దార్ఢ్యం కలవారని ప్రకటించబడి, సదరు పూర్వోత్తరాలపై సంతృప్తికరమైన నివేదిక వచ్చినవారు మాత్రమే నియమించుట విషయమై ఆలోచించబడగలరు.

అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసరు,
వాల్తేరు.

రేడియో

శక 1895 ఫాల్గుణ 20
సోమవారం మార్చి 11

హైదరాబాద్—ఎ 405.4 మీ

ఉదయం:6—00వందేమాతరం6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ. 6—10 భక్తిరంజని, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయం, 7—30 సంగీతసుధ, 7—40 ప్రాం. వా., 7—15 చిత్రగీతం, 8—25 వార్తలు కేశవరావు: పరియోజన. మధ్యాహ్నం:11—45 ఉన్నత పాఠశాలలకు, 12—05 సంగీత సుధ, 12—40కార్మికుంకార్యక్రమము, 1—10 చిత్రగీతం, 1—30 పాల్ఘాట్ కె. వి. నారాయణస్వామి. సాయంత్రం:5—30 విజయవాడ వతి, 6—05 ప్రాం. వా., 6—25 స్థానిక ప్రకటనలు, 7—45 మీరు కోరిన పాటలు, 8—15 వార్తలు కేశవరావు:పరియోజన్, 9—45 రసమయి (విజయవాడ నుండి రిలే), 10—00పాల్ఘాట్ కె. వి. నారాయణస్వామి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1మీ

ఉదయం:6—00వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 సంస్కృత పరిచయం 7—40 ప్రాం. వా., 7—45 సంగీతశిక్షణ 8—20 హైదరాబాద్ వతి. మధ్యాహ్నం, 11—45 ఉన్నత పాఠశాలలకు, 12.40 వార్మికుల కార్యక్రమం 1—20 చిత్ర తరంగిణి, 1—30 సంగీతం, సాయంత్రం: 5—30 సంగీతం, 6—05ప్రాం. వా., 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్ర తరంగిణి, 6—30 బాలవిహార్, 6—45 కబుర్లు, 7—15 పంట సీమలు, 7—45 యువవాణి, 8—25 యువవాణి 9—15 ప్రసంగం, 9—45 రసమయి, 10—00 సంగీతం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ 416.7 మీ

ఉదయం: 5—55వందేమాతరం, మంగళగానం, 6—35 సంగీతామృతం:టి. ఆర్. మహాలింగం:వేణువు,7—25మల్లిక్ 7—45 కె. ఆర్. లక్ష్మి, 9—04 చిత్రగానం.మధ్యాహ్నం: 12—50 సంగీత మంజరి, 1.04 పావూర్లై:టి. చౌడయ్య:వయొలిన్,1—30 కె. ఎస్. సుశీల, 2—10 వాద్యగోష్ఠి, 2—30ఎస్. ఎస్. వైద్యనాథన్, 3—04 కె. ఎస్. సుశీల. సాయంత్రం:5—04 ఎస్. ఎస్. వైద్యనాథన్, 6—05 చిత్రగానం, 9—15 ఎన్. రమణి:వేణువు, 10—30 చిత్రగానం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు — బి 211 3 మీ

ఉదయం: 6—55వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—15 మద్రాస్ ఎ వతి, మధ్యాహ్నం: 12—10 తె. వా. 1—00కార్యక్రమ వివరణ. సాయంత్రం; 4—13 కార్యక్రమ వివరణ, 6—30 ఎవరికి పెట్టి? కథానిక, 7—04 కార్యక్రమ వివరణ 7—05 తె. వా., 8—25గీ అపూర్విక, 11—00 ప్రసారసమాప్తి.

కారు అమ్మకము

1968 మోడల్ హిందుస్థాన్ అంబాసడర్ మార్కు 2 కారు ఎక్స్‌లెంట్ రన్నింగ్ కండిషన్‌లో వున్నది. 'ఉన్నది వున్న స్థితి సద్దతిని' అమ్మకానికి కలదు. కారును వైజాగ్‌లో తనిఖీ చేసుకోవచ్చును. పాట పాడదలచినవారు తమఆసర్లను సీలువేసిన కవర్లలో 'అంబాసడర్ కారుకు కొటేషన్' అని కవరుపైవ్రాసి రిజిస్టర్డు అక్నాలెడ్జిమెంటుద్వారాపోస్టులో డిప్యూటీ రీజినల్ మేనేజర్, నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, థాంప్సన్‌పేట, విశాఖపట్నంకు 20.3.1974 లోపున పంపవలసినదిగా కోరబడుతున్నారు. ఆఫర్లతో పాటు డి.డి.రూపంలో రు 200 ఎర్నెస్టుమనీ క్రింద ఏ జాతీయం చెయ్యబడిన బ్యాంకుపైనైనా నేషనల్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్, విశాఖపట్నం పేర పంపవలెను. బిడ్సు 25.3.1974న ఉదయం 11 గంటలకు పాటదారుల సమక్షంలో తెరువబడును. అన్ని టెండర్లు లేదా ఏ బిడ్‌నైనా తిరస్కరించే అధికారం కార్పొరేషన్‌కు కలదు. వెగ్గిన పాటదారు పూర్తి విలువను డిపాజిట్ చేసి, ఆఫర్ అంగీకరించబడినది మొదలు 15 రోజుల లోపుగా కారు డెలివరీ తీసుకోవలెను.

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధ వైద్యము



హస్త ప్రయోగం, ఎర ములబలహీనతచే శుక్ల నష్టమునపుంసకత్వము, ఉబ్బసము,దమ్ము,బొల్లి చర్మవ్యాధులకు, కడుపునొప్పి, చెవుడు పోవుటద్వారా మూల విలువ చేయబడును.

శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర ట్రావెలర్స్ బంగళారోడ్, ఫోన్:551 తెనాలి. బ్రాంచి: 9.డి, శివాజీ స్ట్రీట్, మద్రాస్.17.





మా బ్రాంచీలలో దొరకును

1. విజయనగరం
మహాత్మాగాంధి రోడ్
2. వరంగల్
వెంకటరమణ మెడికల్ స్టోర్సు
3. భీమవరం
మార్వెల్వారి వీధి
4. నర్సీపట్నం
మెయిన్ రోడ్
బస్‌స్టాండ్ వద్ద
5. తుని
బెల్లపు వీధి
6. చోడవరం
పెద్ద బజార్
7. తెనాలి
గవర్నమెంటు హాస్పిటల్ దగ్గర
8. పార్వతీపురం
మెయిన్ రోడ్
9. అప్పవరం
మెయిన్ రోడ్

Swastik







కావలెను

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: (గ్రాడ్యుయేట్ ఆఫీసు మేనేజిమెంటు, అకౌంట్లు), కంపెనీ మరియు లేబర్ లా వగైరాలలో విశేషపరిజ్ఞానము (రు. 600)
అకౌంట్సు అసిస్టెంట్/గోడౌన్ కీపర్స్. 2—3 సం.రాలఅనుభవం. (రు .200)
సేల్సు అసిస్టెంట్: (గ్రాడ్యుయేటు, వినియోగ ఉత్పత్తులలో అనుభవంతో. డిస్ట్రిబ్యూటర్‌స్థాయిలో వ్యాపార లావాదేవీలు, ఇంగ్లీషు భాషలో మంచి నైపుణ్యం, హిందీ, గుజరాతీ తెలిసివుండవలెను. (రు. 400 —)
స్టెనోగ్రాఫర్: తెలిసినటువంటి (గ్రాడ్యుయేటు — ఇంగ్లీషులో విశేషపరిజ్ఞానం. ఆఫీసు వ్యవహారాలలో అనుభవం (రు. 300 —)
గుమాస్తాలు: సిబ్బంది, లేబర్ లైసెన్సింగ్, సెంట్రల్ ఎక్సైజులలో అనుభవం కలవారికి ప్రాధాన్యం (రు. 200 —)
వాచ్‌మన్: మాజీ సైనికులు లేదా మాజీ పోలీసులకు ప్రాధాన్యం. (రు 100 — నుంచి రు 150 —)
కెమికల్ అసిస్టెంట్: కెమిస్ట్రీ (గ్రాడ్యుయేట్లు, కానింగ్, మరియు పనివారిపై అజమాయిషీ, అనుభవం, అభిరుచి (రు. 300—) ఈ లైనులో విశేషానుభవం, సమర్థతలు కలవారికి పెద్ద హోదా, హెచ్చు ప్రారంభ జీతం ఆలోచించబడును.
ఇంజనీరింగ్ అసిస్టెంట్: ఎల్. ఎం. ఇ., లేదా ఐ. టి. ఐ. మెషినరీ (కానింగ్) మెయింటెనెన్సు, పనివారిపై అజమాయిషీ, సహా తయ్యుడంలో అభిరుచి కలిగివుండాలి. (రు. 300/—200/—)
ఎలెక్ట్రీషియనులు / కార్పెంటర్లు / బాయిలర్ అటెండెంట్లు: ఐ. టి. ఐ. అనుభవానికి ప్రాధాన్యం (రు. 200—125).
పూర్తి వివరాలు, కోరుకొనే జీతం తెలుపుతూ
శ్రీవేంకటేశ్వరాఫుడ్ ప్రాసెసింగ్(ప్రై)లి., నిడదవోలు —534301, పశ్చిమ గోదావరిజిల్లా—ఎ. పి. కి దరఖాస్తు పంపుతూ కవరుపై ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేసినదీ వ్రాయవలెను.

ట్రేడ్ మార్క్ హెచ్చరిక

మెసర్స్ టైమ్ ఎయిడ్స్ (ఇండియా) లిమిటెడ్
37 ఎల్. మౌంట్ రోడ్డు, మద్రాసు—600 032

దిగువ వివరించబడిన ట్రేడ్‌మార్కుల రిజిస్టర్డ్ హక్కుదారులు, ఈ సంస్థ రిజిస్టర్డు ప్రొప్రయిటర్లు: మెసర్స్ జనరల్ టైమ్ కార్పొరేషన్, సిటీ ఆఫ్ న్యూయార్క్, యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా అని యిందుమూలంగా దీనికి సంబంధించిన వారికందరికీ తెలియజేయబడుతున్నది.

వ.నెం.	ట్రేడ్ మార్కు	రిజిస్టర్డు నెం.	క్లాసు	సరుకు
1.	వెస్ట్‌క్లాక్సు	438	14	హారోలాజికల్ ఇన్‌స్ట్రుమెంట్లు ముఖ్యంగా క్లాక్స్,వాచీలు వాటి భాగాలు.
2.	బెన్	449	14	డిటో
3.	బిగ్‌బెన్	450	14	డిటో
4.	వెస్టర్	197720	14	క్లాక్స్, వాచీలు వాటి భాగాలు 14వ క్లాసులో చేర్చబడినవి.
5.	స్టర్	197721	14	డిటో

పైన పేర్కొనబడిన రిజిస్టర్డు మార్కులను గాని లేదా పైన పేర్కొనబడినవే అని మోసపూరితంగా తోచేట్లుండే ఇతర ట్రేడ్‌మార్కులు గాని మొత్తం ఇండియన్ యూనియన్‌లో ఇతరులు ఎక్కడ ఉపయోగించినప్పటికీ అది 1958 సం.రపు ట్రేడ్ అండ్ మర్కండైజ్ మార్క్సు చట్టం 28వ సెక్షన్‌తో కలిపి 29వ సెక్షన్ అర్థానికిలోబడి సదరు రిజిస్టర్డ్ ట్రేడ్‌మార్కులను ఉల్లంఘించడమే కాగలదనీ, అటువంటి వారిపై ఆ చట్టం నిబంధనల ప్రకారం క్రిమినల్ గాను, సివిల్‌గాను చర్యలు తీసుకోనబడగలరని హెచ్చరించబడుతున్నారు.

KAMATH & KAMATH
PATENT & TRADE MARK ATTORNEYS
106, ARMENIAN STREET, MADRAS 600 001.

No. CITB EO DB/DI-640/73-74

ఆఫీస్ ఆఫ్ ది ఛైర్మన్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ బోర్డు, బెంగుళూరు, తేదీ 4-3-1974

సంక్షిప్త ప్రకటన

ఈ క్రింది పనులకు పని ఎదుట సూచించబడిన తేదీని మధ్యాహ్నం 3—00 గంటల వరకు క్లాసు 3 ఆపై తరగతులకు చెందిన రిజిస్టర్డ్ కంట్రాక్టర్లనుంచి ఛైర్మన్, సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు తరపున టెక్నికల్ అసిస్టెంట్ టు ది ఇంజనీర్ ఆఫీసరుచే మాస్టి రేటుతో సీలువేయబడిన కొటేషన్లు స్వీకరించబడును.

వరుస నెం.	పని వివరము.	సుమారుగా పని విలువ	కొటేషన్లు స్వీకరించుటకు తుది తేదీ.
		రు.	
1.	బెంగుళూరులోని వైసూర్ ఇన్‌కంటాక్స్ డిపార్టుమెంట్ కో—ఆపరేటివ్ సొసైటీ లిమిటెడ్ కొరకు జెన్నిగర హళ్ళి సర్వే నెం. 6/2 లో ప్రైవేట్ లేఅవుట్ వేయుట.	33,000 —	21—3—1974
2.	బెంగుళూరులో సరస్సు లేఅవుట్ — ఫేజు 3 బ్లాకు నెం. 1 లో మిగులుపని చేయుటకు నిర్మాణాలు.	1,63,000 —	28—3—1974
3.	బెంగుళూరులో ఉల్సూర్ రోడ్డు నెం. 1/4, ఆవరణలో ప్రైవేట్ లేఅవుట్ రోడ్లకు సీ—హిక్ కార్పెటింగ్ పనులకు.	7,800 —	21—3—1974

ఇతర షరతులు ఆఫీసు పనిచేయు రోజులలో ఆఫీసు వేళలలో ఆఫీసు నుంచి తెలుసుకోవచ్చును.

ఛైర్మన్,
సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు,
బెంగుళూరు.

ఆంధ్రప్రభ

కళాసాహిత్య విజ్ఞాన వేదిక

సాహిత్యంలో 73 నం. నోబెల్ బహుమానగ్రహీత:-

పాట్రిక్ వైట్

నోబెల్ బహుమానం రావడం ఒక రచయిత శక్తిసామర్థ్యాలకూ, ప్రతిభకూ నికషోపలం కాదు. టాల్‌స్టాయ్, డి.హెచ్. లారెన్స్, సోమర్‌సెట్ మాం వంటివారు నోబెల్ బహుమానాలు అందుకోక పోయినా వారి రచనలు చిరకాలం జీవిస్తాయి. అనునిత్యమూ కోట్లాది పాఠకులు వారి రచనలను చదువుతున్నారు. ఇకముందు చదువుతారు కూడా. మరికొందరు రచయితలు నోబెల్ బహుమానా లందుకున్నా వారిని, వారి రచనల్నీ ప్రపంచం త్వరగా మరిచిపోయిందని చెప్పాలి — ఏ కొద్దిగానో తప్ప.

1973 అక్టోబరులో పాట్రిక్ వైట్ అనే ఆస్ట్రేలియన్ రచయితకు సాహిత్యంలో నోబెల్ బహుమానం ప్రకటించబడింది. ఈవార్త సాహిత్య ప్రపంచంలో ఏవిధమయిన సంచలనాన్నీ కలిగించలేదు.

పాట్రిక్ వైట్ పూర్వం సుప్రసిద్ధుడు కాదు. ఆస్ట్రేలియాలో ప్రసిద్ధుడు. ప్రపంచంలోని మరి కొద్దిమంది పాఠకులకూ విమర్శకులకూ మాత్రం పరిచితుడు. పూర్వం సరిగా హెర్మన్ హెస్సెకు 1934లో ఈ బహుమానం వచ్చినప్పటి పరిస్థితి ఇదే. హెస్సె ఉన్నట్లుండి బహు ప్రసిద్ధుడయి పోయాడు. అతని సిద్ధార్థ అనే నవల దాదాపు ప్రపంచ భాష లన్నిటిలో అనువాదం పొందింది. వైట్‌కు నోబెల్ బహుమానం రావడం — గత పదకొండేళ్ళుగా ఇంగ్లండులో రాసే రచయితకు యీ బహుమానం రాలేదు — ఇప్పట్ల ముదావహమైన విషయం. జనామతి విస్మేతలు — "వైట్ ఒక ఇంగ్లీషు సాహిత్య ప్రపంచానికి పరిచయం చేసిన మహారచయిత అని పేర్కొన్నారు. ఆస్ట్రేలియా ప్రజల గురించీ, వారి జీవితవిధానం గురించీ, స్వరూప స్వభావాల గురించి రాశాడు. తీసుకున్న ఇతివృత్తాలు బహు సాధారణమయినవే అయినా — కాల్పనికమైనవే అయినా — వైట్ చేతిలో ఒక అసాధారణత్వాన్ని సంతరించుకున్నాయి.

జీవిత విశేషాలు

లండన్‌లోని ఒక ఆస్ట్రేలియన్ దంపతుల యింట — 1912 మే 28 న పుట్టాడు పాట్రిక్ వైట్. ఆరేళ్ళ ప్రాయంలో తల్లిదండ్రులు అతన్ని ఆస్ట్రేలియా తీసుకు వచ్చారు. 13 ఏళ్ళ వయసు వచ్చేవరకూ సిడ్నీలో చదువుకున్నాడు. అప్పుడు ఇంగ్లండ్ లోని చెల్టన్‌హామ్ కళాశాలకు వెళ్ళాడు చదువుకుందుకు. అక్కణ్ణించి తిరిగి ఆస్ట్రేలియా వచ్చి రెండేళ్ళపాటు గొర్రెల పెంపక కేంద్రంలో పనిచేశాడు. (గొర్రెల పెంపకాన్ని ఆస్ట్రేలియాలో జాకరూనింగ్ అంటారు. మళ్ళీ ఇంగ్లండ్ వెళ్ళాడు చదువు కోసం. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయంలో కింగ్స్ కాలేజిలో ఆధునిక యూరోపియన్ భాషలు అధ్యయనం చేసి 1935 లో బి.ఏ. డిగ్రీ పుచ్చుకున్నాడు. ఆ తరువాత దాదాపు 14 ఏళ్ళపాటు యూరోపులోనూ, అమెరికాలోనూ పర్యటన చేశాడు. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో అయిదేళ్ళపాటు రాయల్ ఎయిర్‌ఫోర్స్ లోని ఇంటెలిజెన్స్ డిపార్ట్‌మెంట్‌లో పనిచేశాడ.

ఇతని మొదటి నవల హాపీవాలీ (1939) తరువాతి రచన ది లివింగ్ అండ్ ది డెడ్ (1941). 1945 లో సిడ్నీకి దూరంగా ఒక వ్యవసాయ క్షేత్రం కొనుక్కొని పూలు పండిస్తూ, కూరగాయలు పండిస్తూ, చక్కని కుక్క పిల్లల్ని మేకపిల్లల్నీ పెంచుతూ కాలం గడప నారంభించాడు. 1948 లో ది ఆంట్స్ స్టోరీ అనే నవల ప్రకటించాడు. ది ట్రీ ఆఫ్ మాన్ అనే నవల అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో 1955 లోనూ, ఇంగ్లండులో 1956 లోనూ అచ్చయి. అతనికి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది. తరువాత వాస్ (1957) రైడర్స్ ఇన్ ది చారియట్ (1961), ది సాలిడ్ మండలా (1966), ది వివిసెక్టర్ (1970) అనే నవలలు వరుసగా ప్రకటించాడు. అతని తాజా నవల ది ఐ ఆఫ్ ది స్టారమ్ 1973 లో ప్రచురింపబడింది.

ఇతరాలు

వైట్ ప్రధానంగా నవలారచయిత అయినా — ఇతర ప్రక్రియలు కూడా ప్రతిభావంతంగా సాధించాడు. 1935 లో ది ప్లౌమన్ అండ్ అదర్ పొయెమ్స్ అనే కవితాసంకలనం వెలువరించాడు. యూరోపులో వివిధ ప్రాంతాలు పర్యటిస్తూ అప్పుడప్పుడు వ్రాసిన కవితా సంకలనం యిది. నాటక రచయితగా కూడా వైట్ మంచి పేరు తెచ్చుకున్నాడు. ది హామ్ ఫ్యునరల్ (1960) సీజన్ ఎట్ సర్‌సపరిల్లా (1962), వైట్ ఆన్ బాల్డ్ మౌంటెన్ (1964) అనే నాటకాలు అడిలైడ్ విశ్వవిద్యాలయంలోని — రంగస్థలం పై ప్రదర్శింపబడి — ప్రేక్షకుల, విమర్శకుల ప్రశంసలు పొందాయి. ది బరన్ట్ వన్స్ అనే పేర 11 కథల సంకలనం ఒకటి వెలువరించాడు వైట్. అందులో లెటర్స్ అన్న కథ చెప్పుకోదగింది.

పసిద్ధనవలలు: పరిశీలన

హాపీ వాలీ — అనే ప్రథమ నవలలో తరువాత్తరువాత వెలువడ నున్న అనేక రచనలఛాయలు కనపడతాయి. న్యూ సౌత్‌వేల్స్‌లోని ఒక చల్లని ప్రదేశంలో కథ జరుగుతుంది. కథానాయకుడు డాక్టర్ ఆలివర్ హాలిడే — వైద్యం చేస్తూ వుంటాడు. జీవితంతో విసుగెత్తిపోతాడు. అతని వైవాహిక జీవితం తీవ్రమయిన అసంతృప్తికి దారితీస్తుంది. సంగీత పాఠాలు చెప్పే ఎలైస్ బ్రౌన్ అనే ఆమెతో పరిచయం ఏర్పడుతుంది. ప్రతి రీత్యా తనకున్న పనులు కొన్ని ప్రతిబంధకంగా వుండటం వల్ల ఆమెతో పరిచయం సఫలం కాదు. చాలా త్వరలోనే ఉత్తరాది ప్రాంతానికి మకాం మార్చేస్తాడు — భార్య హిల్డాతో సహా. జీవితంలో ఆనందం వున్నా — బాధ ఎక్కువభాగం వుంది. ఆ బాధను ఎవరూ తప్పించుకోలేరు. అందరూ అనుభవించవలసిందే— అన్నది ఈ నవలలో కనపడే ప్రధాన సందేశం. వైట్ మీద జేమ్స్ జాయిస్ ప్రభావం వుంది. ఈ నవలలో శైలి కొన్నిచోట్ల 'చైతన్యస్రవంతి' దోరణిలో నడుస్తుంది.

ఈ చైతన్య స్రవంతీ దోరణి ది లివింగ్ అండ్ ది డెడ్‌లోకూడా కనపడుతుంది. 1930 నాటి బ్లూమ్స్‌బెరీ కథ జరిగిన ప్రదేశం. ప్రధాన పాత్ర ఎల్యట్ స్టాండిష్. తను అల్లుకున్న గూళ్ళచుట్టూ — ప్రపంచం చుట్టూ బ్రతకడంకోసం తానేం చెయ్యలేకపోయానని — జీవితాన్నంతటినీ సింహావలోకనం చేసుకుని తెలుసుకుంటాడు.

ది ఆంట్స్ స్టోరీ అనే నవలను వైట్ తొలివిడత నవలల్లో ఉత్తమ మయినదిగా అనేకులు భావిస్తున్నారు. థియొడోర్ గుడ్‌మన్ అనే ఒక అవివాహిత స్త్రీ — తల్లి అండన బ్రతుకుతూ ఉంటుంది. చిన్నతనం నుంచీ ఒక ఆస్ట్రేలియా పల్లె ప్రాంతంలోనే పెరుగుతుంది. తండ్రి మరణానంతరం తల్లితోపాటు సిడ్నీ వస్తుంది. తల్లి యొక్క అధికారపూర్వకమైన వ్యక్తిత్వం ఆమెపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుంది. కొన్నికొన్ని సమయాల్లో తల్లి చూపే ప్రేమను తెలుసుకుని ఆకొంటెం అంటావా ప్రేమ లేకపోతే ఈ ప్రపంచమే అంధకార పూరితం గనక — అంతా సహిస్తుంది. నవల చివరికి పాపం ఆమె దాదాపు పిచ్చిదై పోతుంది.

పేరుతెచ్చిన నవల

ది ట్రీ ఆఫ్ మాన్ అనే నవల 1955లో మొదటిసారి వెలువడింది. ఈనవల వైట్‌కు చాలా పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టింది. వైట్ రచన లన్నిటిలో ఎన్నికగన్న నవల. ఈ నవలలో నాయకుడు స్టాన్ పార్కర్. అతని భార్య అమీ. పిడ్డల్లేరూ సంసారంలో జీవితంలో ఇలదొక్కుకుందుకు చేసిన ప్రయత్నాలు, విస్తారమైన జీవితంలో వారు అనుభవించిన వివిధ కష్టసుఖాలు, వరదలు, అగ్నిప్రమాదాలు, కరువులు మొదలైన ప్రాకృతిక విపరీతాలెదుర్కొందుకు వారు పడిన బాధలివా — అత్యద్భుతమైనంత వాస్తవంగా చిత్రిస్తాడు రచయిత. భార్య దగ్గిర వుంటూనే ఇగా స్టాన్‌కు గుండె నొప్పి వస్తుంది. ఒకసారి తీవ్రమయిన తుఫాను వచ్చి ఆ బీభత్సం స్టాన్ మనస్సునూ, వ్యక్తిత్వాన్ని సంచలపాన్ని కలగజేస్తుంది. ఈ రెండు దృశ్యాలూ రచయిత చాలా ప్రతిభావంతంగా — బిగువైన శైలితో — పఠితృ హృదయంలో చెరగని ముద్ర వేసేటంత గాఢంగా — మలుస్తాడు. కథానాయకుడి గొప్పదనాన్ని రచయిత వర్ణించాడు — ఎన్నెన్నో దుష్పరిణామాలలో అతని అచంచలత్వం — బలిష్టమైన వ్యక్తిత్వం వాస్తవంగా చిత్రించి కళ్ళ ఎదుట రూపుకట్టిస్తాడు.

వాస్ (1957) అనే మరో నవలలో వాసపుడు కష్టాల ననుభవించడం ద్వారా, ఆత్మ క్లేశం ద్వారా గొప్ప మానసిక పరిపక్వతను సాధించి భగవంతవిలో పవకానుడుగా కూడా పాలారవచ్చునవే సందేశం కనపడుతుంది. ఇది విషాదాంతమైన నవల. ఈ నవలను వైట్ రచనల్లో ప్రముఖమైనదిగా అధిక సంఖ్యాకులు — నోబెల్ బహుమాన నిర్ణేతలు సహా — భావిస్తున్నారు.

రైడర్స్ ఇన్ ది చారియట్ అనే నవలలో ఒక యువ కార్మికుడు జీవితంలోని దారుణమైన వైరుధ్యాలతో పోరాడటం — ఆస్ట్రేలియాలోని విదేశ కాందిశీకుల పట్ల — నాజీలపై అంతులేని ద్వేషం — వాస్తవంగా చిత్రించబడ్డాయి.

సాలిడ్ మండలా అనే నవల భారతీయుల మనస్తత్వానికి, ఆలోచనా విధానానికి దగ్గరగా వస్తుంది. ఈ నవల పేర్లోకలోని 'మండల' అనే 'ప్రతాకారముగా నున్న' అనే అర్థానికి సంకేతం. ఈ నవలలో రచయిత తాత్త్విక దృక్పథం కనపరుస్తాడు.

దృక్పథం

వైట్ రచన కొక ప్రత్యేకత వున్నదిలే ఇతని వచనశైలి — చాలా నిగవుగా — ఆహ్లాదంగా వుంటుంది. జీవిస్తుంది ...

మిగతా 6 వ పేజీలో

కరగిపోయిన గంధర్వ తార

చలనచిత్ర శ్రీ విశాల ఫాలమ్ముపై
తళతళ మెరయు గంధర్వతార
ఆపాతమధురమవు ఆజ్ఞాసంభవు రణి
స్వస్వమ్ము గ్రోలిన ధన్యజీవి
సంగీత సాహిత్య సంబంధ మెరిగిన
సరసార్ద్ర గాయక చక్రవర్తి
యువకంఠముల నవనవ కళల్ పలికించి
వరవళ్ళు దిద్దిన గురువుగారు
ఆంధ్ర కర్నాట తమిళ సింహళములందు
వేలకొలది గీతమ్ముల నాలపించి
ఖ్యాతిగన్నాడు చాల! సంగీతలక్ష్మి
కంఠకల్హారమాల''! హా ఘంటసాల!

ఆ భావభంగిలో అందాలబాలలై''
నవరసంబులు వచ్చి నాట్యమాడె
ఆ రసస్ఫూర్తిలో అనురాగమాలలై''
రాగాలు పూలతోరణము గట్టె
ఆ రాగలహరిలో ఆనందడోలలై''
సప్తస్వరాలు సాక్షాత్కరించె
ఆ సరసస్వరములో అనుబంధమాలలై''
పులకరించిన కళల్ పలుకరించె
అతడు ప్రసన్న మధుర భావార్ద్రమూర్తి
సరస సంగీత సాహితీ చక్రవర్తి
లలిత గాంధర్వదేవత కొలువుదీరు
కలికి పమల్యాణాలం''! హా ఘంటసాల!

సంగీత మాధుర్య శృంగార సౌందర్య
గంగాతరంగాలు పొంగి పొరలినలీల
చల్లచల్లని పాలవెల్లి పెల్లలికి జా
బిల్లి వెన్నెల పూలజల్లు చల్లినలీల
మందార మకరందకుందార విందము
రందవిష్యందాలు చిందిపోయిన లీల
సొగసున్నలరాణి రాగరంజితపాణి
మేళవానికి వీణ మేళవించినలీల
నీకంఠరవము విండించె రసభావాలు
నీరాగరక్తి పండించె పద్మశీలు
నీపాట క్రొవ్వలపు విందు పువ్వులబాట
నీబాణి పన్నెచిన్నెల పంచకల్యాణి!

కలువలు పూచినట్లు! చిరుగాలులు చల్లకే
వీచినట్లు! తీ
వలు తలలూచినట్లు! పసిపాపలు చేతులు
చాచినట్లు! క్రొ
వ్వలపులు లేచినట్లు! చెలువల్ చెలువారగ
చూచినట్లు! నీ
జిలిబిలి పాటలో పరవశించిన ఈ రసిక
ప్రపంచముల్!!

''పదివేల'' పాటలు తీయుచి
''పెదవులు కదిలించి అలపించితి,పదియో
''పదివేలు'' పహాకు, అందరి
పదమొక్కటే చాలు! చేయు పదివేల్
పరహోరే!!

కరుణశ్రీ

భాస్కర రామాయణము- మండోదరి

(గత ఆదివారం సంచిక తరవాయి) శ్రీ శివలెంక ప్రకాశరావు

తరువాత రావణు డందరను జయించి విజయోత్సాహముతో మండోదరి నూరడింపవేగెను. ఎట్లుయినను హానరుడు హాహామము పకు విప్పుమాచరించిరి. అవ్యథ తోడనే రావణుడు చిట్టచివరి సారిగా యుద్ధభూమికేగుచు భార్యతో సాంత్వనపూర్వకముగా నివిధముగా పంత దగునా? రామలక్ష్మణులను కీశాదిపులను నా బాహుబలమున గూల్తును. నేడు వేసురామువిరణమున జంపుదును. లేక అతని బాణములచే చనిపోవుదును. ఇది నిజము. నన్ను రాముడు చంపినచో సీతను విడుచంచి పంతమమున వనల్రపేశ మొనర్పుము అని పలికినాడు. అది విన్న మండోదరి రావణుని నిపుభూమిలో గెలువరాకుంటతథ్యము ఆతడను దూరుడు. కడింది వీరుడు. ప్రభావాద్యుడు. పూజ్యుడు లోక మహాప్రస్తుకమ వేది. పునర్ప్రాభవ దూరితాసురవధా బోహాను భావుడు. పూర్జిత భవ్య విక్రమ మహాప్రతుడు, ఆయతబాహు వైభవోపార్జిత వీరలబ్ధుడు. అనపాయబలుడు. రఘూద్వహుడు అని యనేక విశేషములతో శ్రీరాముని బొగడి ఆతని గెల్చుటకు దుర్లభమైనను పకున్న దనితేర్చి చెప్పెనది. రాముని యందుగల తీతనిర్ణయాభిప్రాయము ప్రకటించినది. ఆది నారాయణుని మానవ మూర్తునిగా తలంచి తిఈయని యతని తెలివి తక్కువదనమునకు జుగుప్సను వారియొత్తిన యవతార విశేషము గూర్చి తెలిపె.

దశకంఠ నిన్ను జయింపగ, దశ దశ
ముఖరక్షసై కె తల్పరమతియై
దశరథ సుతుడై పుట్టెను. దశశత
కర దిప్తి సాంతత్యము సహితా
అని ఖండితముగా చెప్పెనది. బాల్యముననే తాటకి జంపి, విశ్వామిత్రునివలన దివ్యాస్త్రములు గాంచుట, ధనుర్భంగమొనర్చి, జానకిని పరిణయమాడుట, భార్గవుని జయించుట, జనకునియోగంబున వనమున కేతెంచుట, విరాధుని ద్రుండుట, వాలిని గూల్చుట, ఖరదూషణుల జంపుట ఇత్యాది విషయముల గుర్తుచేసి రాముని మహత్త్వము చెప్పెనది. చివరకు వాలి బొలియించి కిష్కింధ పానరేంద్రు గరుణ సుగ్రీవు బట్టంబు గట్టినట్లు, నిన్ను బొలియించి యీలంక నీతిశాలియగు విభీషణునకు నిచ్చు నవ్విభుండు అని రాముడు చేయునదిని ముందుగనే మండోదరి ముఖమున గొట్టినట్లు చెప్పె తన శోకజ్ఞానము, దూరదృష్టిని వ్యక్త మొనర్చినది. ఇంకను మొండిపట్టు విడువ పేరవేమని వచ్చునని వివారించి

కలభ గతిన్ రఘూద్వహుని పాయక
పావక హేతిరాశిలో
పల బడి కాలనేమిటికి? భాసుర రాజ్యము
తోడ సీత వి
మ్ముం దగనిచ్చి పంసరణ మోహము
భోగము లెల్ల మావి కా
వలమునివృత్తి మండుదము నాకిది దోచిన
చొప్పు వల్లభా,
అప తానేది మున్నువదని చెప్పెనదో ఆదే మునివృత్తిని బూనుదమని పలుకుచున్నది.

(మిగతా 6వ పేజీలో)

రామతీర్థము

ప్రకాశంజిల్లా ఒంగోలు తాలూకాలో రామతీర్థము ఒక ముఖ్యమైన శైవక్షేత్రము. ఈ క్షేత్రము ఒంగోలుకు సుమారు 16 మైళ్ల దూరములో ఒంగోలు కర్నూలు రోడ్డు రహదారిమీద చీమకుర్తికి 3 మైళ్ల దూరములో గలదు. పేరమ్మ సత్రము నుండి 1 మైలు దూరములో చుట్టూ చీమకుర్తి, బూదవాడ, పులికొండ, చిలంకూరు కొండలు సరిహద్దులతో సుమారు 2 మైళ్ల విస్తీర్ణములో గలదు.

ఒంగోలు తాలూకాలోని అన్ని గ్రామముల నుండి శివరాత్రివాడు ఈ క్షేత్రమునకు సరకలతో, స్కూటర్లతో, బండ్లమీద, బస్సుల మీద యాత్రికులు శ్రీరాముడివాడిచే ప్రతిష్ఠించబడిన శ్రీ మోక్ష రామలింగేశ్వరస్వామి వారిని దర్శించి జన్మ సాఫల్యము పొందుటకు తండోప తండములుగా శ్రమకోర్చి వచ్చు చుందురు. ఇచ్చట మర్రి, జువ్వి, రాగి, అత్తి మొదలగు వృక్షములు వాటిచెంతనే వున్న కోనేరు యాత్రికులకు చల్లనినీడ, నీటివసతి కల్పించుచున్నవి.

శ్రీ మోక్షరామలింగేశ్వరస్వామివారిని దర్శించుటకు భక్తులకు కావలసిన కొబ్బరికాయలు, పూలు మొదలగు పూజా ద్రవ్యములు వ్యాపారులు ఒంగోలు, చీమకుర్తి మొదలగు ప్రాంతములనుండి తెచ్చియుంచెదరు. భక్తులు శ్రీ మోక్షరామలింగేశ్వరస్వామిని అభిషేకములతో సేవించెదరు. స్వామికి ఎదురుగా వున్న నంది యాత్రికులను చాలా బాగా ఆకర్షించును. నందిమీద చెక్కబడిన గంట, దండలు, బంగారు నగలు పనితనమును చూచి వేనోళ్ల కొనియాడుదురు. స్వామి సన్నిధిలో భక్తులు వ్రతములు చేయించుచుందురు.

ఇచ్చటకు వచ్చు యాత్రికులకు కాఫీ హోటల్సు, మిఠాయి దుకాణములు మొదలగు సౌకర్యములు గలవు. యాత్రికులకు 3 అన్న సత్రములు గలవు. బ్రాహ్మణులకు చిన్నపల్లెపాడు గ్రామకాపురస్తుడు తాళ్ళూరి రామక్రిష్ణయ్యగారి కుమారులు వెంకటేశ్వరరావు ఒక సత్రమును నడుపుచున్నాడు. కాని ఈ సత్రమునకు సరియైన భవనం లేనందువల్ల కొంతయిబ్బందిగా వుంటున్నది. కావున ఉదారులైన ధార్మికులు తగునిధులను ఇచ్చి యీ భవన నిర్మాణమునకు సత్రమును జరుగుటకు తగుసహాయముచేసినచో యీ సత్రము చక్కగా నడువగలదు.

ఆర్యవైశ్యులకు 1938 సంవత్సరములో సత్రముగా మంచి వసతులతో చక్కని భవనమును నిర్మించినారు. వైశ్య సంఘమువారు భోజన వసతులు బాగుగా చేయుచున్నారు. గీతాప్రసంగములు, హరికథలు యిచ్చట చెప్ప బడుచున్నవి. విశ్వ బ్రాహ్మణులకు వీర బ్రహ్మేంద్ర స్వామివారి దేవాలయమును రుద్రవరం గ్రామకాపురస్తుడు యేలూరి కోటయ్యగారు నిర్మించినారు. యిచ్చట పూజలు సక్రమముగా జరుగుచున్నవి. విశ్వ బ్రాహ్మణులకు అన్న సత్రముగా గలదు. చెంగురవాచార్యుల ఆశ్రమముగలదు.

ఇతరులకు గుడి దేవి సుబ్రహ్మణ్యముగారు ఒక అన్న సత్రమును నిర్వహించుచున్నారు. ఈ శివరాత్రినాడు 2 వేలమంది భోజనము చేయుదురు. కాని ఈ అన్నదాత బీదవాడై యుండుటచే నను శ్రమకోర్చి అనేక ప్రాంతములనుండి విరాళములు సేకరించి వచ్చుయాత్రికులకు అన్న సౌకర్యము గల్పించుట క్లిష్టమైనవని యుండును. యిటువంటి మంచికార్యమునకు చక్కని భవన నిర్మాణము వున్నచో చాలా బాగుండును.

ఈ స్థలము శైవ క్షేత్రమని పేరుగాంచి యిప్పటికి యిచ్చట పరమభక్తుడుగు ఎనికపాడు గ్రామకాపురస్తుడు గోనుగుంట పెదకొండరు ఈ వ్యాపారము జీవనోపాధిగా పెట్టుకొనుచున్నారు. కొంతమంది శిల్ప వ్యాపారము, కట్టెల వ్యాపారముచే జీవనోపాధి గడుపుచున్నారు.

ఇంకా ఉదారులైన ధనవంతులు అన్న సత్రములు, కట్టించి, యాత్రికులకు తగు వసతులు చేసినచో యీ క్షేత్రమునకు యాత్రికులు విరివిగా వచ్చెదరు. ప్రభుత్వము వారు కూడా తగుప్రోత్సాహముచేసి యీ క్షేత్రాభివృద్ధి కొరకుతగువసతులు కల్పించ వలసి ఉన్నది.

శ్రీ మంచికలపాటి వెంకటేశ్వరరావు

ఋల్లమంద కొమారుడు రామకోటి నరసింహదాసు గుమ్మళంపాడులో వున్న సీతా రామ లక్ష్మణుల విగ్రహములను తెచ్చి భక్తి విరాళముతో దేవాలయమును నిర్మించి అనంత కోదండ సీతారామలక్ష్మణుల పాదుకల్ స్వాములవారిని ప్రతిష్ఠించిచేసి స్వామి వారికి నిత్య నైవేద్య యేర్పాట్లు చేయించి తన జన్మమును సాఫల్యము చేసుకొన్నాడు.

ఇచ్చట శ్రీ గుడిదేవి సుబ్రహ్మణ్యం 101 లింగాలు ప్రతిష్ఠించుటకు ఆలయమును నిర్మించుచున్నాడు.

భక్తుల విశ్రాంతి కొరకు దివి తాలూకా యార్లగడ్డ కాపురస్తులు రాముకవవం వెంకట క్రిష్ణయ్యగారు ధర్మశాలను నిర్మించినారు.

ఇది కొండ ప్రాంతమైనందున సారరో కలేవండ్లు విరివిగా లభించు చున్నందున

భక్తులు రామలింగేశ్వరుని పూజించే దృశ్యం



వీరబ్రహ్మేంద్ర స్వామివారి దేవాలయం



మోక్ష రామలింగేశ్వర స్వామివారి దేవాలయం



అనంత కోదండ రామస్వామివారు

నేటి రైతాంగం

విన్నారా? పూరీ కబురు?

శ్రీ గుమ్మలూరు సత్యనారాయణ

ఈనాడు పచ్చి ఎరువుల వినుంటువులన తిరగవేస్తున్నారు. పశువుల ఎరువు పరువతే శ్రేష్ఠమంటున్నారు. కంపోస్టు ఎరువులు కనక సమానమన్నారు. సేంద్రియపు ఎరువులు శరణ్యమన్నారు.

పురపాలక సంఘాలు, కంపోస్టులను తయారు చేసే కార్యక్రమాన్ని ఇతోధికంగా ప్రోత్సాహ పరచడానికి, నగరవీధుల మురికినీరు మల మూత్ర సమ్మిళితమైన మురుగు గుల్లల్ని దొడ్ల మురికి నీరు, శుద్ధిచేసి ఎరువు రూపంలో పంటల కుపయోగించే పథకాల సనులు పరచడానికి ప్రభుత్వం సిద్ధపడింది. శాస్త్రవేత్తలు సమావేశములు సేంద్రియపు ఎరువులు ఉత్పత్తి వినియోగము, ప్రయోజనము మున్నగు విషయాలను చర్చించడానికి సదస్సులు ఏర్పరుస్తున్నారు. తిరిగి ఒక ఎన్నికల సంరంభమంత హడావిడి తయారవుతూంది.

ఇంతటి వేడి కలగడానికి ఈ నాటి వ్యవసాయానికి చాలినంతగా రసాయనపు ఎరువులు రైతాంగానికి దొరకకపోవడమే ముఖ్యకారణము. అంతమాత్రాన ఆందని ద్రాక్షలు పులుపు అని ఎవరూ అనలేదు. ఇది రసాయనపు ఎరువులపై ఏ విధంగానూ ఒక దుష్ప్రచారం చర్య కాదు. సేంద్రియపు ఎరువుల ప్రయోజనాలను, రసాయనపు ఎరువుల సద్వినియోగాన్ని, పునరుక్తి చేసి, వాటి సమిళితో ప్రయోజనాన్ని విశేష ప్రచారములోనికి తెచ్చి, పాడి పంటలవు వస్తుత, గుణత: మెరుగుపరచే ప్రయత్నము మాత్రమే!

ఈ సేంద్రియపు ఎరువుల విషయములో పచ్చిఎరువుల కొక ప్రత్యేకత ఉంది. తక్కువ ఖర్చులో ఎక్కువ మొత్తములో ఉత్పత్తి చేయగల అవకాశంతో ప్రత్యేకంగా మాగాణి సేద్యములో సత్వర ఫలితాల నందడానికి పచ్చి ఎరువులకే అగ్రతాంబూలం. పచ్చి ఎరువులు భాస్వరపు ఎరువులు కలిపి వరిచేలకు వేస్తే ఫలితం ఎంతైనా ఉన్నదని — ఈనాడు కాదు. 40 ఏళ్లకు పూర్వము నుంచి ప్రచారములో ఉంది. 20 సం. వెనుకటి ఒక నివేదికలో ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ వరిచేలకు ఎరువులు వేసే అలవాట్ల సమీక్షిస్తూ, పచ్చి ఎరువులతో మాపరు ఫాస్ఫేటు కలిపి వేస్తే నాటికి పదివంతున ఎక్కువ పండిందని ప్రాసింది. ఇంకొక చమత్కారం ఏమంటే, క్రీస్తుపూర్వము 4వ శతాబ్దిలో అంటే నేటికి 2,300 సం. పూర్వమే— గ్రీక్ చరిత్రకారుడైన "క్సెనోఫెన్ అనుకుడు "నేలపై కలబడిన ప్రతికలుపుమొక్కని, పడగొట్టి దున్నినట్లయితే, పేడ వేసినంత సత్తువ నేలలకు చేరుతుంది" అని వ్రాశాడు. కనుక ఇటువంటి అనుభవాలు విశ్వసత్యాలే. వాటిని విస్మరిస్తే ఆత్మవంచన చేసుకున్నట్లు అవుతుంది.

కాలవాహినిలో కొత్త విజ్ఞానం వుంది. సేంద్రియపు ఎరువులతో రసాయనపు ఎరువులను కలిపి వేస్తే పుష్టిగల పంటలూటు తృప్తిగా పండుతాయి అని అన్నారు. ఇది కూడ సత్యవిషయమే. ఈ పాత, కొత్తల కలయికను తోసిరాజని కేవలము రసాయనపు ఎరువుల పైనే ఆధారపడితే మనమునిలబడిన కొమ్మనే మనము నరుకుకున్నట్లు అవుతుంది. ఈ పరిస్థితి ప్రస్తుతము అనుభవములో ఉన్నది. గనుక వేరే వ్యాఖ్యానం అక్కరలేదు.

వెట్టసాగయినా, మాగాణి సేద్యమయినా పచ్చి ఎరువులను వేసే పద్ధతులు పాటికను కూలించె పైర్లు కావలసినన్ని ఉన్నాయి. విచిత్త పాత్రమయిన పచ్చి ఎరువుల భావన అవేది ఒకటి పస్తే రకరకాల పచ్చి ఎరువుపైర్లు ప్రత్యక్షమవుతాయి. మన స్వయం పరవులో ఉన్నది.

40 సంవత్సరాల వెనుక సేంద్రియపు ఎరువుల ప్రాశస్త్యాన్ని బుజువు చేసిన డా. ధాగవతుల విశ్వనాథము, 20 సం. వెనుక గ్లిరిసీడియా సెప్పేరియా పచ్చి ఎరువుల వాడుకను ఒక ఉద్యమ రూపంలో, తను వ్యవసాయ శాఖాధికారిగా నుంచి నిర్వహించిన శ్రీ ఎం. ఎస్. శివరామన్, ఆ మధ్య కాలములో 15 ఏళ్ల గ్రామాల చెత్త చదారముతో వాణ్యమైన కంపోస్టు ఎరువుల తయారీని పరిశోధించి ప్రచారకుల కెందిచ్చిన శాస్త్రకారుడు డా. సి. ఎన్. ఆచార్య వంటి మహనీయులు ఎందరో ఉన్నారు. చెప్పినవి, చేసి చూపించినవి అయిన పద్ధతులు ఎన్నో ఉన్నాయి. కావలసినదంతా ఒక్కటే — పాత పుటలను వెనుకటి అనుభవాలను ఒక్కసారి తిరగతోడి చూడడమే.

అదే ఈనాడు ఎవరు చెప్పినా, ఏది విన్నా, యోగ్యమైన కబురు!

"సాహితీసంతతో నా ఇంటర్వ్యూ"

శ్రీమతి జె. వరలక్ష్మి

తెలుగు నవలా సాహిత్యంలో సుస్థిరమైన స్థానం శ్రీమతి తెన్నేటి హేమలతది. ఒకనాడు అంటే యిప్పటికి పది, పదిహేను సంవత్సరాల క్రితం "అరే! ఒక స్త్రీ ఇలా రాయగలిగిందా!" అని అందరూ ముక్కుమీద వేలేసుకునే విధంగా, లత నవలలు రాయగలిగింది. చూస్తూ, చూస్తూండగానే ఆమె ఎంతగా ఎదిగిపోయింది. "రాగ జలధి", "జీవన స్రవంతి" వంటి నవలలు రాసిన కాలం నేనెరుగుదును. ఒక స్త్రీ నోటివెంట కొన్ని విషయాలు వినటం వినోదంగానూ, ఆశ్చర్యంగానూ వుంటుంది. ముఖ్యంగా "సెక్సు" విశృంఖలత్వాన్ని అందరూ ఏవగించుకున్నా, చదివి ఆనందిస్తారు. అప్పటికి స్త్రీ లెవరూ యింతగా నవలలు రాయటం లేదు. "చివరకు మిగిలేది" రాసిన లతను చూద్దామని వచ్చినట్లు వెళ్లినవాళ్లలో నేనొకర్తాన్ని. టాల్‌స్టాయ్, శరత్ వంటి మహారచయితలు, "స్త్రీ" త్వాన్ని వివిధ కోణాలలో నుంచి చూసి, విశ్వజనీనమైన సాహిత్యాన్ని సృష్టించారు. ఎవరు చెప్పినా, ఏకథ చెప్పినా, ఏ కాలంలో చెప్పినా చెరిగిపోని సత్యం ఒకటే. దగాపడిన స్త్రీలు అర్థం చేసుకోలేని లోకం, అబలను అధోగతికి కూలద్రోసి, పెద్దమనుష్యులుగా చెలామణి అయ్యే మగధీరులు — అంతా పాతకథే. తరతరాల నాటి కథే. కథను చెప్పటంలోనూ, పాత్రలను మలచటంలోనే రచయిత ప్రతిభ. చెప్పదలుచుకున్న విషయాన్ని హృదయంగమముగా, ఆసక్తికరంగా చెప్పటమే లతలోని శక్తి, నేర్పూ. ఆ ప్రవాహవేగంలో మనమూ కొట్టుకుపోతాం భావావేశంతో. ఎన్నో వివాదాలకు ఉట్టుకున్న లత వివాదాలకు కంగా మాట్లాడితే విన్నుపోదు. నవ్వుతుంది. తాను గట్టిగా మాట్లాడబోతుంది. కాని అద్దంలాంటి ఆమె మనస్సు మనకు తేటతెల్లంగా కనపడుతూనే వుంటుంది. ఆమె అత్యంత స్నేహశీలి. కపటం తెలియని చూపు. ఒకనాడు విజయవాడ వీధుల్లో ఆమెతో కలసి నడవాలంటే నిజంగా భయంగానే వుండేది. ఇటీవల ఒకరోజు ఆ "లత"ను చూడాలని వెళ్లాను. సాదరంగా ఆహ్వానించింది. కుశల ప్రశ్నలు వేసింది. "ఎన్నాళ్లకెన్నాళ్లకు కనిపించావు" అంటూ పాత స్మృతులు నెమరువేసింది. నేను వచ్చిన విషయం ప్రస్తావన చేశాను. "సెక్సు" అనే మాటను, మీ నవలల్లో ఉపయోగించారా అన్న ప్రశ్నకు "నాకా మాటకు అర్థం తెలియదు. నేనీపదాన్ని ఎక్కువగా వాడుకోలేదు. అది రంగూ, వాసనాలేని ఒక పదార్థం అంటాను. హిందూశాస్త్రం, యీ సెక్సు అనే పదానికి విలువ అంతగా యివ్వదు. నేను యివ్వలేదు" అన్నది.

"మీరు వివాహ వ్యవస్థకు విలువయిస్తారా" అన్నది నా రెండో ప్రశ్న. "ఆ" అవును అన్నట్లు తల వూపింది. ముఖ్యంగా స్త్రీత్వానికి ఎక్కువ విలువ యిస్తాను అన్నది. ఇలా అంటూంటే నా బిడ్డలు జ్ఞాపకం వస్తున్నారు అనుకున్నది నవ్వుతూ. "నేటి నవలా రచయితలు ఎక్కువమంది స్త్రీలు. పురుషులు కూడా రాస్తున్నారు. వారి వీటిపట్ల మీ అభిప్రాయం ఏమిటి?" అన్నాను. "వాళ్లు రాస్తున్నారు. జనం చదువుతున్నారు. అంతే" అన్నది. "కొందరు ఉబుసుపోకకు రాస్తున్నారు. కొందరు పేరు ప్రఖ్యాతికోసం రాస్తున్నారు. కొందరు సినిమా కథలు రాస్తుంటే మరి కొందరు మార్ఫియా ఇంజక్షను వంటి నవలలు రాస్తున్నారు" అంది. ముఖ్యంగా ఆధునిక కాలములో వున "లైటరీ మణులు" రాసే ఎక్కువ నవలలు, యస్. యస్. యల్. సి. ప్యాసై, పెళ్లికోసం ఎదురు చూస్తున్న అమ్మాయిలు, ఉద్యోగంలేని అబ్బాయిలు కాలక్షేపానికి చదువుతున్నారు. అసలు వారినుద్దేశించే రాసేవారు రాస్తున్నారేమో, అంత కంటే స్థాయి పెరగటంలేదు అంటాను. మీరు నాతో ఏకీభవిస్తారా అన్న నా ప్రశ్నకు "అందుకు సందేహమా, అక్షరాలా నిజం" అన్నట్లు నావైపు చూసింది. "అయితే నవల అనిపించుకొనదగిన రచనలు, ఆధునిక కాలంలో తెలుగులో రావటంలేదంటారా?" అన్నాను. "రాకేం, వచ్చాయి. కీ. శే. శారద రాసిన "మంచి — చెడూ", "అపస్వరాలు" ఆ కోవకు చెందినవే. దాశరథి రంగాచార్యగారి "చిల్లర దేవుళ్లు" అచ్చమైన నవల. నా దృష్టిలో రంగాచార్యగారొక్కరే నవల అనే ప్రక్రియను సాహితీ ప్రయోజనానికి పూర్తిగా వాడుకున్నారు. సర్వలక్షణ సంపన్నంగా నవలను తీర్చిదిద్దారు" అన్నది. ఆ వాక్యాన్ని యిస్తారో మీరే చెప్పండి అంది. పది మరో ప్రశ్న. "చలంగారికి, మీకూ భావనలోగానీ, భాషలోగానీ తేడా వున్నదా? ఆయననుంచి, ఆయన రచనల నుంచి మీరు భావావేశం పొందారా" అన్నాను. "పూర్తిగా లభం అని చెప్పలేను. నేను ఆయనతో అన్నివిషయాల్లో పూర్తిగా ఏకీభవించలేను" అన్నది. "మహాప్రస్థానం అంతగా పాఠకులోకానికి పరిచయమైన "అతి "కాలము కరచిన కడపట మహావాలు వవి ష్టపోయింది."

"ఏమన్నా రాస్తున్నారా?" అన్నాను. రాయకేం, 'రామాయణం' రాశాను అంటూ ఇటీవలనే అచ్చయిన పుస్తకం తెప్పించి యిచ్చింది. "నాకు చాలా ఇచ్చిన పాత్రలు "తారా 'మండోదరి' అంటూ ఆ పుస్తకంలోని కొన్ని భాగాలు చదివి విన్పించింది. "ఇంక ఏదో రాయాలనే వుంది. నా బొందిలో ప్రాణం వున్నంతవరకూ రచనలు చేస్తాను. కాని నాకు 'నెంటి' యిలా కావాలి." అన్నని పోలొచ్చనగా. "సోదరీమణులు అనేక మంది రచనలు చేస్తున్నారు గదా, ఏకోవకు చెందినదైనా కనిండ, నాటిలో, ఉన్నంతలో మీకు నచ్చిన నవల ఏది" అన్నాను. "పాటిరచయిత్రులకు అన్యాయం చేయలేను. విన్యాసంగా పాటంగా చెప్పలేను" అన్నది తన అభిప్రాయాన్ని లోలోపే దాచుకుంటూ. "రచనలను బట్టి రచయితను గ్రహించుకోగల యీ రోజుల్లో," అన్న నా ప్రశ్నకు గుక్క తిప్పుకోకుండా నో రచయిత జీవితం పూస గుచ్చినట్లు వో పెద్దకథ చెప్పింది. "ఇప్పుడు చెప్పా ఇలాంటివాటిని బట్టి అంచనాకట్టలేం. గాబట్టకు నాకు "మహాంది ఆనే ఏలా వుంటుందో చూపి రాయాలని వుంది. కాని ఒక గాడు యీ 'మెహంటీ'కి హైదరాబాదులో వున్న కళాప్రాధాన్యత యివ్వడు లేదు. దొరా రామణీయకత అంతా పోయి చౌకబారుగా తయారయింది. ఇలాగే, ఎంతమందో, ఎన్నో గ్రహించే రాస్తున్నారని అనుకోవాలి" అన్నది. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబంలో పుట్టి, యూనివర్సిటీ డిగ్రీలదాక చదువుకోని లత, "సోవియట్ సెటిల్ ఆఫ్ టాల్‌స్టాయ్ వంటి వారి భావాలను సంతరించుకొనగలిగింది. జంకూ, గొంకూ లేకుండా ఉన్నదున్నట్లు చెప్పటమే ఆమె సొత్తు అన్పించింది. "వో హెన్రీ, మోపాసా కథలు చదివారా" అన్నాను. "నేను కథానికలు అంతగా రాయలేదు. కథానికలే కాదు. నేను కవిత్వం జోలికి పోలేదు" అన్నది. "అయితే, సామాజిక విలువలతో సాహిత్య సృష్టి చేయాలంటారు" అన్న నా మాట సగంలోనే తుంచేసి "అసలు నేటి సమాజానికి ఏ విలువలు వున్నవి, మనం ప్రస్తుతం తిరగానికి వెళ్ళే ప్రజలమధ్య నడుస్తున్నట్లు ఉక్కిరిబిక్కిరై పోతున్నాం. కొత్త విలువలు పుట్టి పెరగాలి" అన్నది లత. "అగాధ జలనిధిలోన ఆణిముత్య మున్నదిలే" అన్నట్లు, మనిషి అంతర్యానికి, లోకానికి కనిపించె వ్యక్తికీ ఎక్కడా పొంతనా, సంగ్రహం లేదు. తరచి చూస్తేనేగాని లోతులు తెలియవు అని అన్పించింది. లోకం ఎంత విచిత్రమైంది. రచయిత కొవ్వొత్తి లాంటి వాడు, తాను కరిగిపోతూ, లోకానికి వెలుగు విస్తాడమే ధ్యేయం అనుకుంటూ ఆమె నుంచి సెలవు తీసుకున్నాను.

పాట్రిక్ వైట్

[5వ పేజీ తరువాయి]

ఆహ్లాదంగా వుంటుం. జేమ్స్ జాయిస్ ప్రభావితో ఇలాంటి వచనశైలి పరిఠంత పరిపుష్టతను సంతరించుకున్నది. జాయిస్ యొక్క 'చైతన్య స్రవంతి' పద్ధతి లక్షణ ది ట్రీ ఆఫ్ మాన్ అన్న నవలలో ఎక్కువగా కనిపిస్తుంది. ఈనాటి మానవ జీవితంలోని దుస్తరం — వైరుధ్యాలతో — ఏకాకిగానైనా మానవుడు పోరాడాలి అని—ఎన్ని కష్టాలు ఉన్న లొంగినా ఆత్మవిశ్వాసంతో — నిలబడాలి అన్నదే పాట్రిక్ వైట్ ప్రకృతం.

ప్రపంచంలోనే పాట్రిక్ వైట్‌కు అంత ప్రసిద్ధి, ప్రచారం లేకపోగా భరతదేశం గురించి వేరే చెప్పనవసరం లేదు. ఇతని సాహిత్యం లోతైన చదివినవారు బహుకొద్దిమంది వుంటారు. ఇక ఇప్పుడు నోబెల్ బహుమానం వచ్చి — అంతా అతని రచనలకోసం ఎగబడటం సహజం. ప్రచురణకర్తలు ముఖపత్రాలమీద '73 సంవత్సరపు నోబెల్ బహుమాన గ్రహీత అని పెద్దపెద్ద అక్షరాలతో రాసి ఇతని గొప్పదనాన్ని ప్రచారం చేస్తారు. నోబెల్ బహుమతి రాకముందు పెంగ్విన్ వంటి సంస్థలు కొన్ని ఇతని రచనలు తక్కువ ధరలకు అదిస్తున్నవి. మనదేశంలో కూడా వైట్‌కు పాఠకులూ అభిమానులూ పెరుగుతారని ఆశించవచ్చు. నోబెల్ బహుమానం వచ్చింది కాక — సాహిత్యాభిమానులు తప్పకచదవదగిన రచనలు కష్టంయిగా చేశాడు గనుక — వైట్ రచనలు చదివి తీరాలి.

—శ్రీ మానేపల్లి

స్వీకారం

పాఠశాల విద్యావికాసం

పుటలు 43, వెల రు. 2—50, మేలు ప్రతి. 3—50, రచయిత: బి. ఎస్. మూర్తి, ప్రతులకు: శ్రీ యస్. సుబ్బారావు, సెక్రటరీ, స్కూల్ ఎడ్యుకేషన్ సొసైటి, విశాఖపట్నం.

శాతవాహన సంభవం

పుటలు: 65, వెల: రు. 1—50, రచయిత: పజ్జల కాళిదాసు, ప్రతులకు: జి. యు. యం. శర్మ, సెక్రటరీ, ఆంధ్ర విజ్ఞాన సమితి, కేరాఫ్. యం. సి. ఎ. డిపార్ట్‌మెంట్, సి. ఏ. వర్క్స్ టిస్కో, జంషెడ్‌పూర్—1. (బీహార్).

తెల్లజెండా

(పక్ష పత్రిక)

ఎడిటర్: మానేపల్లి తారకలింగం, సాలు చందా: రు. 5—, చిరునామా: మేనేజర్, "తెల్లజెండా", నర్సాపురం.

గాంధీ మార్గం

(జాతీయ మాస పత్రిక)

పుటలు: 34, విడిప్రతి వెల: రు. 1—, సం. చందా: రు. 12—, సంపాదకులు పి. సీతారామయ్య, ప్రతులకు: గాంధీమార్గం పొతగుంటూరు, గుంటూరు—1.

మాధవీయ శంకర విజయ పీఠిక

పుటలు: 106, వెల: రు. 1—, పోస్టేజి అదనము) రచయిత: బ్రహ్మశ్రీ ముదిగొండ వెంకట్రామ శాస్త్రులవారు, ప్రకాశకులు: ఆది శంకర సేవాసమితి శివరాపుపేట, సత్యనారాయణపురం, విజయవాడ—11.

భాస్కర రామాయణము

(5వ పేజీ తరువాయి)

సరస మనోరథాధిగమ శాలి విభీషణుభార్యయైన యా
పరమయు రాముపత్నియగు జానకియుం దగజెప్పు కృత్యమున్
వరుసడి జేయగావలయు బన్నుగ నోవ నసంగరాదు కిం
కరిగతి నుండ (పాయయితి గర్మ ఫలంబులు దప్పిపోవునే)

అని తాను కోడికోడలు సరమకు శత్రువైన రాముని పత్నియగు సీతకు సేవకురాలిగా నుండజాలనని తన యాభిజాత్యమును ప్రకటించినది. పట్టమహిషియైన మండోదరి—యూడిగము సేయుటకు సమ్మతించునా? స్త్రీ స్వభావ సహజత్వ మిందు ప్రస్ఫుటముగా గనవచ్చుచున్నది.

అదివిన్న రావణుడు సీరయువాడు. కాని అట్టి బ్రతుకు బ్రతికిన వీరుడైన రావణుడు నీచస్థితికి దిగజారగలడా! అందులకే ఒక నరుని శరణుజొచ్చి సప్పుకపాలు కాజాలనని ఖండితముగ చెప్పినాడు. తనకు రాముని చేతిలో మరణము కలుగునని తెలిసియే ముక్తి గాంచ నెంచి యుట్లు చేసితినని పలికి సమ్మచెప్పినాడు. తన తోడు బాసి పుణ్యముంగలి చేష్టిత స్ఫురణ దక్కి యుచిత సౌభాగ్య హీనయై యుండునని యశుభమాడి మండోదరి పలుకులు రూఢి గావించినాడు. యుద్ధసన్నద్ధుడై రణమున కేగినాడు రావణుడు. అదియే చిట్ట చివరిసారి. రాముని చేతిలో నిహతుడైనాడు ఆవార్త యంతఃపుర స్త్రీలకు పిడుగు పాటైనది. మండోదరి అందరితో పాటు రణభూమి కేతెంచి మూడు లోకములను జయించి వేల్పు లందర నోడించి చివరకొక మర్త్యునిచేత కూలితివా? దిక్పతుల కోరిక ఫలించినది. రాముని కరుణచే నింక విభీషణుడు రాజ్యమేలును. వానరులంబుధికి వారధి గట్టిన నాటినుండి రాముడు మానవుడు గాడని నా మనసులో భయము పుట్టసాగెను. ఆనాడే విన్ను తెగ టార్చగా మానవుని రూపము ధరించి విష్ణుట్లు జేసెను గాని అన్యులకు సాధ్యమా? ఖరాదుల రాముడు జంపుట, ఒక్క కపి లంకగాల్చుట కుంభకర్ణాదులను రణమున గూల్చుట — ద్రోణాద్రి దెచ్చికుట — ఇత్యాదుల మానుషములు, దుష్కరములు చూసు మానిపితను రాముని కిమ్మని చెప్పిన మాటలు నీచెవిని చేరలేదుకదా! అయినను పతివ్రతయైన సీతను దెచ్చిన పాపమునసుభవింపక తీరునా? అని బిట్టుగా విలపించినది. శుభ చరిత్రుడు శుభము నొందును కాన గుణవంతుడు విభీషణుడు బ్రతికెను. పాపశీలుడు పాపము నొందును కానకలుష లోలత నీవిట్లు పాలయితివని దుఃఖించి తాను భర్తతో గూడి దివ్య విమానమున తిరిగిన విధమును గూర్చి తలచి వాపోయినది. భర్త మరణించుటచే వైధవ్య మొందగి నలిపెచ్చి నందులకు బాధపడెను.

జనకుడు దాను మయుండని మనభుజాదు దశాననుండు గొంతుండనియుం దనయుండు శక్రజిత్తని మనమున గర్వించు నట్టి మానవము పొరిసెనే అని మండోదరి తన యభిమానము మంటగలిసెనని దురపిల్లినది. తండ్రి ఇచ్చిన వరము తపకేవాడు శాపమయ్యెనని రోదించినది. ఇప్పుట్లనను మండోదరి అడుగడుగునను తన యాభిజాత్యమును సతీత్వమును, దుర్భరస్థితిని వ్యక్తమొనర్చినది. దుఃఖభారముచే మూర్ఛిల్లి తెలివి నొందిన మండోదరిని విభీషణు డోదార్ప ప్రయత్నించెను కాని మండోదరి యాతని జూచి సోపాలంభముగా చాలా చాలు వగవ గాలంబు గాదిది, లంకచేరె, రాజ్యలక్ష్మిగేరె గౌరత తీరె నెల్ల కోర్కులు సమకూరెకు దుఃఖపాటు నికదొసగు లేదు. అఖిల బంధు రహితమైన రాజ్యము సీతకంటె నరసి చూడగలదె మేలు యెడరు నేవ చెరుచునేవకాడగు వానికంటె మేలు మూనె కాలయముడు! దనుజాధిపు జంపించితి తని సితివే? సంతసంబు దలపయ్యె నయో! మన జేశ మిత్ర సేకుటుంగని యస్ దశకంటు డేమి కీడొనరించెర్ అని తన మనమందు విభీషణుని మాటగల క్రోధమును వెళ్ళగక్కి స్త్రీ స్వభావమును ప్రకటించుకొనినది. అను సరయించ వచ్చిన వానిని దుర్మోతి పోపెనది ఇట్లే మండోదరి సహధర్మ చారిణియై వీరపత్నియై, వీరమాతయై, దేలమై యుబరు నని నిరూపించు కొనినది.

గ్రహస్థితి

కుజుడు వృషభంలో; కేతుశనులు మిథునంలో, రాహువు ధనుస్సులో, శుక్రుడు మకరంలో బుధ,గురులు వారం మధ్య వరకు రవి, కుంభంలో చంద్రుడు, కన్యతులా వృశ్చిక, ధనుశ్శాపులలో.

ఈ వారము వేరుశనగపప్పు: పసాపెసరలు హెచ్చుగా వుంటవి.

తారాబలం-చంద్రబలం

[మార్చి 10వ తేదీ మొదలు, మార్చి 16వ తేదీ వరకు]

మేషం

(అశ్విని, భరణి, కృత్తిక 1పా)

ఈ వారము గురు,రవి, బుధ, శని, కేతువులు అనుకూలురు. ఈ వారము డబ్బు విషయంలో ఏవిధమైన యిబ్బందులు పడటం అంటూ వుండదు. సమయానికి ఏదోరూపంలో చేతికంది అవసరములు గడుస్తూ వుంటవి. కుటుంబంలో ఆరోగ్యాలు కూడా తృప్తికరంగానే వుంటవి. శుభకార్యాలు చేసే కాలము. విందువినోదాలతో హాయిగా కాలక్షేపం చేయగలరు. వ్యాపార ఉద్యోగుల ఆదాయాలు బాగానే వుంటవి. నూతన వృత్తులు చేపడతారు. పెట్టుబడి పెట్టినా ముందుముందు లాభించగలదు. ఉద్యోగులు అధికార వర్గం వల్ల సహాయాలు పొందగలరు. సంఘంలో గౌరవ ప్రపత్తులు బాగా పెరుగుతవి. రాజకీయ రంగాల్లో విజయాలు సాధించటానికి మంచి అవకాశముంది. కోర్టు వ్యవహారాలు రాజీమార్గానికి దోహదిస్తవి. లాభప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృషభం

(కృత్తిక 234పా, రోహిణి,మృగశిర 1, 2పా)

ఈ వారము రవి, బుధ, శుక్రులు అనుకూలురు. ఈ వారము డబ్బు రాబడి బాగా సంతృప్తిదాయకంగానే వుంటుంది. కాని ఖర్చు కూడా తగ్గట్టు పెరుగుతుంది. మీ శాశ్వత వ్యవహారాల వలన అనుకున్న పనులు లోలోగా తృప్తికరంగా కొనసాగించగలుగుతారు. అయిన వారితో మాత్రం జాగ్రత్తగా వుంటూ వుండాలి. ఆరోగ్యాల పట్ల నిర్లక్ష్యం పనికి రాదు. వృత్తి, వ్యాపార ఉద్యోగాలలో ఆదాయాలతో పాటు గౌరవ మర్యాదలు, పేరు ప్రతిష్టను బాగా సంపాదించుకొనగలుగుతారు. రాజకీయ, సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

మిథునం

(మృగశిర, 3,4పా, ఆర్ద్ర, పునర్వసు 1,2,3పా)

ఈ వారము గురు,శుక్రులు వారం మధ్య నుండి రవిన్నీ అనుకూలురు. ఈ వారము మీ వృత్తి, వ్యాపార ఉద్యోగాదుల్లో ఏ విషయంలోనైనా పెద్ద మార్పులు కనుపించవు. కోర్టు వ్యవహారాల్లో జయం లభించె కాలము. వ్యాపారస్తులు అతి మెళకువతో వ్యాపారాలు సాగించుకుంటూపోతే లాభించగలదు. ఖర్చు బాగా పెరుగుతుంది. ఉద్యోగంలో మాట పలుకుబడి పెరుగుతుంది. స్వశక్తితో వ్యాపార ఉద్యోగాదులు అభివృద్ధికి దారి ఏర్పరచుకుంటారు. సంఘంలో గౌరవ మర్యాదలు కొంచెం కొంచెంగా పెరుగుతవి. బంధుమిత్రుల రాకపోకలతో ఖర్చు బాగా పెరుగుతుంది. సంఘ కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబంలో ఆరోగ్యాలు మధ్యమధ్య అంతగా తృప్తినివ్వవు. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

కర్కాటకం

(పునర్వసు 4పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ వారము బుధ, కుజ, రాహువులు అనుకూలురు. ఈ వారం మీరు ఎవరితోనైనా జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. మీ అప్పులలోని వారు కూడా మీకు ఎదురుగా నిలుస్తారు. జాగ్రత్తగా వ్యవహరించాలి. వ్యాపారాలలో తాత్కాలికంగా కొన్ని సమస్యలు ఎదురవుతవి. ఆదాయాలు కూడా అంత తృప్తినివ్వవు. ఖర్చు బాగా పెరుగుతుంది. మీ శాశ్వత వ్యవహారాలలో గాని, కోర్టు వ్యవహారాల్లో గాని చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. ఇతరుల మొగమాటానికి ఏమాత్రం లొంగినా డబ్బు విషయంలో గాని: పేరు ప్రతిష్టల విషయంలో గాని గట్టి దెబ్బ తగులుతుంది. కుటుంబంలో మధ్యమధ్య అశాంతి సంఘటనలు తటస్థపడే అవకాశాలున్నాయి. వృత్తి ఉద్యోగ, వ్యాపారాల్లో అనుకున్నది అనుకున్నట్లు జరుగదు. అధికార వర్గంను ఒక కంట కని పెడుతూ వుండాలి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

సింహం

(మఘ, పుబ్బ, ఉత్తర 1పా)

ఈ వారము గురు, శని, కేతువులు అనుకూలురు. ఈ వారము ఉద్యోగ ప్రయత్నాలు చేస్తున్న వారికి ఉద్యోగాలు లభించగల అవకాశాలున్నాయి. స్వతంత్ర జీవనం వ్యాపారాల కొరకు ప్రయత్నం చేస్తున్న వారు సంతృప్తికరంగా వ్యాపారాలు ప్రారంభించగలుగుతారు. మీరు భాగస్వాములైన ఆధారపడరాదు. స్వశక్తి మీద ఆధారపడితే లాభించగలదు. కోర్టు వ్యవహారాలు పరిష్కారానికి వచ్చే సూచనలున్నాయి. ఆదాయాలు బాగానే వుంటవి. రాజకీయ రంగాల్లో మీరు పేరు ప్రఖ్యాతి బాగా పెరుగుతుంది. అనుకున్న పనులు సంతృప్తికరంగానే సాగిపోతూ వుంటవి. శుభకార్యప్రసక్తులు, విందు వినోదాలతో సుఖంగా కాలక్షేపం చేస్తారు. ప్రయాణాల లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కన్య

(ఉత్తర 234పా, హస్త, చిత్త 1,2పా)

ఈ వారము బుధ, శుక్ర, శనులు వారం చివర వరకు రవిన్నీ అనుకూలురు. ఈ వారము కోర్టు వ్యవహారాల విషయాల్లో చాలా జాగ్రత్తగా వుండాలి. ముఖ్యంగా రాజీమార్గమే మంచిది. మీరు స్థలాభం కోసం ఏవిధమైన పోరాటాల్లో చెయరాదు. పరోపకారభావంతో ఎవరికిన్నీ మీరు ఖరోసాగా వ్యవహరించరాదు. రాజకీయాల్లోకి తలదూర్చకుండా వుంటం ఎంతైనా మంచిది. వృత్తి, వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు ఎంత వచ్చినా ఖర్చులు తట్టుకోటానికి కష్ట మనిపిస్తుంది. కుటుంబంలోని సమస్యలు మధ్యమధ్య అశాంతికి దారి తీస్తవి. ఓర్పుతో కాలం గడపాలి. సంఘం పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలి. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ వుండాలి. ప్రయాణాలు ఎక్కువగా లాభించగలవు. స్పెక్యులేషన్ లాభించదు.

తుల

(చిత్త 3,4పా, స్వాతి, విశాఖ 1,2 3పా

ఈ వారము గురు శుక్ర రాహువులు వారం మధ్య నుండి రవిన్నీ అనుకూలం. ఈ వారము మీకు అన్నివిధాలా బాగానే వుంటుంది. అనుకున్న పనులు లోలోగా సంతృప్తికరంగా పూర్తిచేయగలుగుతారు. కోర్టు సంబంధించి వ్యవహారాలు అనుకూల మార్గానికి వస్తాయి. సంఘంలో గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. చేసే వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో ఆదాయాలు బాగానే అందిస్తాయి. బాగా సంతృప్తి ఏరపడుతుంది. సాంఘిక, రాజకీయ కార్యక్రమాల్లో పాల్గొనవలసి వస్తుంది. నూతన స్నేహితులను కల్పుకుంటారు. కోరిన సహాయాలు కూడా పొందగలరు ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృశ్చికం

విశాఖ4పా అనూరాధ, జ్యేష్ఠ.

ఈ వారము బుధ, శుక్రులు మాత్రం అనుకూలురు. వారం కుటుంబ సమస్యల వల్ల కొంత ఆందోళనలుండి మధ్యమధ్య అశాంతి కలవ్వొన సంఘటనలు జరిగే సూచనలున్నాయి. అందువల్ల మానసికంగా ఎక్కువ ఉత్సాహం చూపలేకపోతారు. మనస్సులో ఎన్నో కోరికలుంటూ వుంటాయి. అవి అందినట్టు కనపడతాయి గాని చేతికొచ్చేటప్పటికి ఏమీ జరుగదు. వృత్తి, వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు కూడా అంతగా తృప్తినివ్వవు. ఆదాయం మించిన ఖర్చులు ఉపయోగించని ప్రయాణాలు, త్రిప్పట, శ్రమ హెచ్చుగా వుంటుంది. రాజకీయ రంగాల్లోకి తలదూర్చకండి. అంతగా వుపయోగముండదు. కుటుంబంలో ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యము పనికిరాదు. స్పెక్యులేషన్ లాభించదు.

ధనుస్సు

(మూల, పూర్వాషాడ, ఉత్తరాషాడ 1పా)

ఈ వారము శుక్ర, కుజులు వారం మధ్య వరకు రవిన్నీ అనుకూలురు. ఈ వారము కొంతవరకు మీ పనులు కొంత శ్రమ ఖర్చుతో పూర్తిచేయగలుగుతారు. అధిక శ్రమ, త్రిప్పట నిద్రాభంగం, వేళకు భోజనం సరిగా లేకుండుట మొదలగునవి వుండి మనస్సు కొంచెం అశాంతిగా వుంటుంది. వృత్తి, వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు సామాన్యంగానే వుంటవి. శుభకార్యాలోచనలలో సంగ్రహస్థితి ఏర్పడుతుంది. విసుగుదల ప్రయాణాలున్నవి ఎక్కువగా లాభించవు. వ్యాపారాల్లో గాని, ఉద్యోగాల్లో గాని వున్న వారు అధికారవర్గంతో జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. ఆదాయం మించిన ఖర్చు వల్ల మనస్సుసరిగా వుండదు. స్పెక్యులేషన్ లాభించదు.

మకరం

(ఉత్తరాషాడ 234పా, శ్రవణం, ధనిష్ఠ 1,2పా)

ఈ వారము గురు, బుధ, శుక్రులు, శని కేతువులు వారం మధ్య నుండి రవిన్నీ అనుకూలురు. ఈవారం ప్రత్యేకంగా నిరుద్యోగులు నూతన వృత్తులు చేపడే కాలం. వ్యాపారస్తులు నూతన వ్యాపారాలు కూడా ప్రారంభించే కాలం. పెట్టుబడి పెట్టే వ్యాపారాలు సాగిస్తే ముందుముందు బాగా లాభించగలదు. అనుకున్న పనులు గెలిక్కగా, తృప్తికరంగా కొనసాగించగలరు. కోర్టుకు సంబంధించిన వ్యవహారాలు విజయవంతమవుతవి. రాజకీయ, సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పేరు ప్రతిష్టలు, దగౌరవమున్ననలు బాగా సంపాదిస్తారు. దూరప్రయాణాలు చేసి లాభం పొందగలరు. క్షేత్ర సందర్శనలుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ 3,4పా, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3పా)

ఈ వారము శుక్ర, రాహువులు మాత్రం అనుకూలురు. ఈవారము డబ్బు సంబంధించిన విషయంలో చాలా మందగొడిగా వుంటూ వుంటుంది. కుటుంబ సమస్యలు నిత్యలు బాగా వేధిస్తూ వుంటవి. ప్రశాంతత ఎంతమాత్రం చిక్కదు. ఆరోగ్యాలు అంత తృప్తినివ్వవు. ఆదాయం మించిన ఖర్చు ఎక్కువగా వుండి మనస్సుకు అశాంతి ఇచ్చుగా వుంటుంది. కోర్టు సంబంధించిన వ్యవహార విషయాల్లో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలి. మీరు మీ స్వలాభం కోసం ఏవిధమైన పోరాటాల్లో చెయకండి. పరులను అతి నమ్మి ఏ కార్యమైనా తలపెట్టకండి. ప్రమాదాలున్నవి. వృత్తి, వ్యాపారాల్లో ఆదాయాలు మందస్థితిలో వుంటవి. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరించాలి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

మీనం

(పూర్వాభాద్ర 4పా, ఉత్తరాభాద్ర రేవతి)

ఈ వారము శుక్ర, కుజులు అనుకూలురు. ఈ వారము మీ అప్తులు మీ స్నేహితులు కాని మీకు సహాయం చేస్తూ వున్నట్లు పైకి కనపడతారు. కాని మిమ్ముల్ని మోసంచేయటానికి ప్రయత్నిస్తారు. జాగ్రత్తగా వుంటూ వుండాలి. వ్యాపారాల్లో మాంద్యస్థితి హెచ్చుగా వుంటుంది. ఆదాయం మించిన ఖర్చు ఒక్కొక్కప్పుడు మనస్సుకు క్రుంగదీస్తుంది. ఉద్యోగులు అధికారవర్గంతో మంచిగా వుంటూ పోవాలి. సంఘ వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనకండి. కష్టాలు పెరుగుతాయి. సహనంతో కాలక్షేపం చేయాల్సిన కాలం. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

—శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి

SISTA'S-NIMA-472 TL



మనమిద్దరమే ఈగదిలో నీమా చల్లని పవనములో!



మీరు నీమా ఫ్యాన్లలో ఎక్కువ గాలిని, పొదుపును, కష్టరహితమైన సేవను పొందగలరు. ఆకర్షణీయమైన డిజైన్లలో, అందమైన రంగులలో మీ గృహమునకు సరిపోయే విధంగా దొరుకుతాయి. నీమా యొక్క వివిధ రూపాలు—టేబిల్, పెడెస్టల్, సీలింగు, మరియు ఎగ్జాస్ట్ ఫ్యాను!

నీమా ఫ్యాన్లతో వేసవి వేడిని తరిమి వేయండి

నీమా ప్రైవేట్ లిమిటెడ్, బరోడా-5

మైక్రోఫైన్డ్ ఆస్ప్రో

త్వరగా కరుగుతుంది,
త్వరగా ఇముడుతుంది
కనుకనే మామూలు బిళ్ళల కన్నా
రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది



మామూలు బిళ్ళల వలెగాక, ఆస్ప్రో అతి సూక్ష్మమైన అణువులు త్వరగా ఇముడుతాయి. నొప్పిని కలిగించే చోటుకు శీఘ్రగతిని చేరి సత్వర నివారణ కలిగిస్తాయి..

మైక్రోఫైన్డ్ ఆస్ప్రోను: తలనొప్పి • ఒళ్ళు నొప్పి • జలుబు • ఫ్లూ • కీళ్ళ నొప్పులు • గొంతు నొప్పి • పంటి నొప్పులకు వాడండి.

మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు, అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహా ప్రకారం వేసుకోవాలి.

నొప్పిని అతి శీఘ్రంగా తొలగించడానికి ఆస్ప్రో మాత్రమే మైక్రోఫైన్డ్ చేయబడినది

నికొలస్ (N) తయారు A.G.57 TL

'గాలిపటాలు'లో విజయనిర్మల

రూపవాణి

కుందన్

ఒక బందిపోటు దొంగలకథ ఇది. రంగుల్లో నిర్మించినచిత్రం. బందిపోటు పాత్రలో శత్రుఘ్న సిన్హా ఎన్నెన్నో సాహసకృత్యాలతో ప్రేక్షకు లను ఆకర్షిస్తాడు.

చిత్రంలో ఇంకా రంజిత్, అందాల తారలు లక్ష్మీఛాయ, జయశ్రీ—టి, దక్షిణాది బ్యూటి విజయశ్రీ మున్నగువారున్నారు. గణేశ్ సంగీతం చిత్రానికి తగినస్థాయిలోఉంది. గుడ్విన్ ఏజన్సీస్‌వారు విడుదలచేశారు.

ఆరోప్

ఇది సుభాష్ (వినోద ఖన్నా) అనే మసాలా పత్రికా సంపాదకుడు—రవి—(వినోద మెహ్రా) అనే లాయరు, అరుణ (సైరాబాను) అనే బడి పంతులమ్మకథ. జూదం, త్రాగుడు దుర్వ్యసనాల సెంటర్ నడిపే సింగ్ (రెహమాన్) పై వీరు సాగించిన 'పోరాటం' — ఎన్ని అనర్థాలు తెచ్చినదీ, చివరకు ఎవరు నిలబడ గలిగిందీ చూపేతీరవలసిన గురుదత్ ఫిలింసు కంబైన్స్ వారి ఈస్ట్‌మన్ కలర్ హిందీ చిత్రం ఆరోప్.

బిందు, భరత్‌భూషణ్, కెస్టో, ప్రైంతాల్ గుల్షాన్ అరోరా, లిల్లీచక్రవర్తి, రాజేష్ బెహల్, మోహన్‌భాటి మున్నగువారుకూడా నటించిన యీ చిత్రానికి కథ స్క్రీన్‌ప్లే, దర్శకత్వం ఆత్మారామ్. సంగీతం: భూపేన్ హజారికా. ఆంధ్రలో విడుదల శ్రీ విజయలక్ష్మి ఫిలింస్ ద్వారా.

'ఆరోప్'లో బిందు

మదోష్

ఎంతడబ్బు ఖర్చయినా లెక్కచెయ్యక భోగలాలసత్వాన్ని తీర్చుకోవే యువక్ వర్గానికీ, తోటివారి పుంసేవకు జీవితాం కితం చెయ్యగోరే యువవర్గానికి మధ్యరేగే తీవ్రసంఘర్షణకు ప్రతిబింబం 'మదోష్'.

తనకంటె చాలాపెద్దదైన ఆయా మూలంగా అనవసర్గంలోపడి స్త్రీ పురుషుని ఆనందంకోసమే పుట్టిందని నమ్మే రాజకుమార్ స్త్రీ పురుష సమత్వాన్నివాటి, మిత్రుని తప్పు సూచించగోరే గోర్ది — రాజకుమార్‌కు తగు గుణపాఠంచేర్చి పెళ్ళిచేసుకొన్న నిషాల్, రాజకుమార్‌చే వంచించ బడిన మోనాల కథ యిది.

కారవాన్, అనామిక వంటి మ్యూజికల్ హిట్స్ అందించిన తాహిర్‌హుసేన్ ఈస్ట్‌మన్ కలర్‌లో మహేంద్రశాంధు, అందాలబాల రీనారాయ్, వీణ, శ్యాము, జయశ్రీ టి., హెలెన్, రాకేష్‌రోషన్ మున్నగువారితో నిర్మించిన యీ పూర్తి వినోదాత్మక చిత్రానికి దర్శకుడు దేవ్‌గౌతమ్, సంగీతం: స్వరసామ్రాట్ ఆర్.డి. బర్మన్ ఆంధ్రలో రామకృష్ణా ఫిలింస్ ద్వారా. త్వరలోనే విడుదలకానున్న గొప్ప నృత్య సంగీత ప్రధానమైన చిత్రం.

కోడెనాగు

దేవుడు మానవుణ్ణి ప్రేమనూ ఒకేసారి సృష్టించాడు. అలా సృష్టించడంలో ఆయన ఉద్దేశాలు రెండు. ఒకటి—మానవుణ్ణి ప్రేమ స్వరూపుణ్ణి చెయ్యాలని, రెండు— ప్రేమ విశ్వజనీనం కావాలని.

ఆదిలో అలాగే జరిగింది. మానవుడు విశ్వకళ్యాణమే ధ్యేయంగా పెట్టుకున్నాడు. ప్రేమారాధనకు తన్నుతాను అంకితం చేసుకున్నాడు. అది చూసి దేవుడు తన ఆశయం నెరవేరిందని సంతోషించాడు. ఆనందం పట్టలేక మానవుణ్ణి అభినందించాడు.

అంతే.... మానవుడు తానేం చేస్తే అది ఘనకార్యం అనుకున్నాడు. తన్ను తాను మరిచిపొయ్యాడు. ఆ మతిమరుపులో తనకు జన్మనిచ్చిన దేవుణ్ణి కూడా మరిచిపొయ్యాడు. దైవదత్తమైన ప్రేమకు తన ఇష్టంవచ్చిన నిర్వచనాలు కల్పించుకొని తానే సర్వాధికారి ననుకున్నాడు. పూజనీయమైన విశ్వైక ప్రేమను ముక్కలు ముక్కలు చేసి జాతి, మతం, కులం, గోత్రం అనే నాలుగు గోడల మధ్య తన్ను తానే బంధించుకున్నాడు. ప్రేమను భూస్థాపితం చేశాడు.

ఆ దారుణాన్ని తుడిచిపెట్టింది సమాజాన్ని ప్రేమమయం చెయ్యడం కోసం ఎందరో మహానుభావులు ఉద్భవించారు.

ఆ కోవకు చెందిన వాడే ''నాగరాజు''

వయసులో చిన్నవాడైనా లక్ష్యసాధన కోసం చాలమంది పెద్దలను ఎదుర్కొన్నాడు. సర్వజనీనమైన ప్రేమకు హద్దులు నిర్మించే హక్కు సంఘానికి లేదని నిరూపించాడు. ఎలా నిరూపించాడను ప్రశ్నకు సమాధానమే కౌముదీ వారి భారీ వర్ణచిత్రం కోడెనాగు'.

అందుకే కోడెనాగు ''అసాధారణ చిత్రం'' అని భారత రాష్ట్రపతి ప్రశంసించారు. అనేకమంది విదేశీ రాయబారులు 'గ్రేట్‌మూవీ' అని కొనియాడారు.

విడుదలకు ముందే ఇంతమంది ప్రముఖుల అభినందనలందుకున్న ఈ చిత్రం ఆనందాన్ని ప్రేక్షకులు ఎలా పొందుతారో చూడాలని అంతటా ఎదురుచూస్తున్న విశాలాంధ్ర కేంద్రాలలో 15—3—74 విడుదలవుతుంది. నిర్మాత యం.యస్.రెడ్డి. దర్శకత్వం కె.యస్. ప్రకాశరావు.

సురేష్ మూవీస్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'చక్రవాకం'

సురేష్ సంస్థ అధిపతి రామానాయుడు కోడూరి కౌసల్యాదేవి రచించిన 'చక్రవాకం'' నవలను, వి. మధుసూధనరావు దర్శకత్వంలో సెల్యులాయిడ్ మీదికి ఎక్కించ పూనుకున్నారు.

ఈ చిత్రం షూటింగ్ 16-2-74 వాహినీ స్టూడియోలో కథానాయకుడి యింటి సెట్లో ప్రారంభం అయింది. రామానాయుడు చిరంజీవి — సురేష్ కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా — విజయ సంస్థ అధిపతి నాగిరెడ్డి క్లాప్ కొట్టారు.

ఈస్ట్‌మన్ కలర్లో నిర్మించబడుతున్న యీ చిత్రంలో శోభన్‌బాబు, వాణిశ్రీ నాయికా — నాయక పాత్రలు పోషిస్తున్నారు. మిగిలిన ముఖ్యపాత్రలను ఎస్వీ రంగారావు నాగభూషణం, పద్మనాభం, అల్లురామలింగయ్య శ్రీధర్, కె. వి. చలం, చంద్రకళ, జి. వరలక్ష్మి, అంజలీదేవి, కృష్ణకుమారి, రాజసులోచన ... నిర్వహిస్తున్నారు.

మాటలు: ఆచార్య ఆత్రేయ, సంగీతం: మహదేవన్, ఛాయాగ్రహణం: మార్కస్ బార్ట్లే, కళ: కృష్ణారావు, ఎడిటింగ్: నారాయణ్ డి.

నవయుగ విడుదల.

ముత్యాలవద్ద షూటింగ్

'చక్రవాకం' రంగుల చిత్రం అవుట్ డోర్ దృశ్యాల చిత్రీకరణ ముత్యాల వద్ద జరిగింది. నిర్మాత డి. రామానాయుడు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ, చిత్రంలో కథానాయిక రాణి తన భవనంలో వీణవాయిద పాటపాడుతూ ఉండగా 'కథానాయకుడు కిరణ్ బస్సులోంచి తిరిగివస్తూ ఆ పాట విని ఆగిపోవడం, వారిద్దరిమధ్య అనురాగం వృద్ధి చెందే సన్నివేశాలను చిత్రీకరించడం జరిగింది' అన్నారు.

కథానాయకుడుగా శోభన్‌బాబు, నాయికగా కుమారి వాణిశ్రీ నటించారు. కృష్ణానది సమీపాన పెద్ద పంపులు తిరుగుతూ కొండలు, కోనలు, ఇసుక తెప్పలతో అందమైన ఎంతో సుందరమైన వాతావరణం మధ్య ప్రవహిస్తూ ఉన్నది. అక్కడి రాజప్రసాదం ఈ చిత్ర సన్నివేశాల చిత్రీకరణకు ఎంతో సన్నిహితంగా వచ్చింది. నాయికా నాయకులు నదిలో పడవపై విహరించే దృశ్యాలను యుగళగీతాన్ని ఇక్కడ చిత్రీకరించారు.


'ఉత్తమ ఇల్లాలు'లో రాజబాబు, విజయభాను

పల్లవి ప్రొడక్షన్స్ 'అందరూ దొంగలే'

చంటిబాబుని, బుజ్జిబాబుని జైలునుంచి విడుదల చేస్తూ —

ఆల్రైట్: ముందు మీ వస్తువులు తీసుకోండి'' అన్నాడు.

ఇచ్చేవయ్యా: కానిస్టేబులుకి ఆర్డర్ వేశాడు.

ఇదిగో మీ బట్టలు ...'' అంటూ యిచ్చాడు.

''నా గడియారం బాబూ ..?''

''నా ఉంగరం నాయనా ...''

అని అడిగిన చంటికి బుజ్జికి అన్నీ యిచ్చి—

''సరిపోయిందా?'' అడిగాడు పోలీస్— ఏమోనండి నప్పుడు సన్నగావున్నాం ఇప్పుడీ చొక్కాలు పడతాయో లేదో అన్నాడు చంటి. వేసుకో చూద్దాం రా ...అన్నాడు బుజ్జి.

పల్లవి ప్రొడక్షన్స్ వారు వి. బి. రాజేంద్ర ప్రసాద్ దర్శకత్వంలో నిర్మిస్తున్న ''అందరూ దొంగలే'' చిత్రంలో ఒక సన్నివేశం యిది యీ చిత్రంలో శోభన్‌బాబు, యస్వీ. రంగారావు, నాగభూషణం, రాజబాబు, సత్యనారాయణ, ప్రభాకరరెడ్డి మొదలగువారు నటించారు.

యీ చిత్రానికి మాటలు: ఆత్రేయ, [illegible] ఉపాటి, కెమెరా: వెంకటరత్నం, సంగీతం మహాదేవన్ ఆర్ట్: కృష్ణారావ్, ఎడిటింగ్ సంజీవి.

నిర్మాత: అక్కినేని ఆనందరావు.

అన్నపూర్ణా విడుదల

చిత్రసమీక్ష:

గాలిపటాలు

గాలిపటాన్నిబట్టి ఎగురుతూ ఎప్పుడో ఏ చెట్టుకొమ్మలోనో చిక్కుచిరిగిపోయేది గాలిపటం. విధినడిపించినట్లు నడుస్తూ ఏ కష్టాల కడలిలోనో మునిగిపోయేది మానవ జీవితం. ఈ సూత్రంపై అల్లినకథ ఇది.

చెల్లెలికోసం అన్నపడినకష్టాలు, అతని త్యాగాలు ఇందులో చూస్తాము.

దర్శక,నిర్మాత తాతినేని ప్రకాశరావురూపొందించిన ఈచిత్రంలో కృష్ణ, విజయనిర్మల, ఎస్.వి. రంగారావు, గుమ్మడి, పద్మనాభం, సావిత్రి, శ్రీవిద్య, జగ్గయ్య, అల్లు రామలింగయ్య, మున్నగువారు ప్రధాన పాత్రలు ధరించారు. అందరూ చక్కనినటనప్రదర్శించారు. కృష్ణ, విజయనిర్మల వైవిధ్యంగల పాత్రలు పోషించగా, సావిత్రి,గుమ్మడి, ఎస్.వి.రంగారావు పాత్రలుమరింతగా ప్రేక్షకులఆకర్షిస్తాయి. రంగారావుద్విపాత్రాభినయంవిశిష్టంగా ఉంది. భమిడిపాటి సంభాషణలు, టి. చలపతిరావు సంగీతం, అశోక్‌కుమార్ ఛాయాగ్రహణం తగిన స్థాయిలో ఉన్నాయి.

అన్న—చెల్లెలు కథలు ఇదివరకు వచ్చినా కొత్తరకంగా ఈచిత్రాన్నిరూపొందించారు తాతినేని ప్రకాశరావు. చంబల్‌లోయ బందిపోట్ల కథలు హిందీలో కొల్లలుగా వచ్చాయి.

అయినా హృదయాల్ని కదిల్చే, కొన్ని సన్నివేశాలు, టచస్‌దర్శకుని ప్రతిభకుతార్కాణాలు. ...దావు... నధాన పాత్రలన్నీ విషాదాంతంకావడం విశేషం.

ఈచిత్రాన్ని తారకరామవారు విడుదల చేశారు.

— రెంటాల

డాక్యుమెంటరీకి అవార్డు

భారత ఫిలింస్ డివిజన్ విభాగం వారు నిర్మించిన డాక్యుమెంటరీచిత్రం'మణిపూర్'కు యీమధ్య టెహరాన్‌లో జరిగిన 10వ అంతర్జాతీయ ఎడ్యుకేషనల్ ఫిలిం ఉత్సవాలలో యోగ్యతాపత్రం అవార్డు పొందింది.

'మన్‌జిల్'లో లీనాచందావార్కర్, సంజీవకుమార్

విజ్ఞానవీధి

ఇసుకలో నీరు

కావలసినవి:

ఒక పాత్రలో తడి ఇసుక, ఒక పాత్రలో పొడి ఇసుక.

చేయవలసిన పని:

తడి ఇసుక ఉన్న పాత్రలోను, పొడి ఇసుక ఉన్న పాత్రలోను కొంచెం నీరు పొయ్యండి. తడి ఇసుకలో నీరు త్వరగా ఇంకిపోతుంది పొడి ఇసుకలో నీరు ఆలస్యంగా ఇంకుతుంది.

ఎందుచేత?

గట్టి ఉపరితలంపైన ఉడిన నీటిబొట్టు కాంటాక్టు ఆంగిల్ గా రూపొందుతుంది. అంటే 'జీరో', ఈ సందర్భంలోనేను, ల ఘన పదార్థాన్ని నీళ్ళు తడిగా చెయ్యలేరు. 'కాంటాక్టు ఆంగిల్' సుమారు 180 డిగ్రీలు ఉంటే, తగిన్నాం. ఘన పదార్థాన్ని బాగా తడుపుతుంది. ఘనపదార్థపు ఉపరితలం ... (తడి పదార్థపు 'కాంటాక్టు ఆంగిల్' ను గూర్చి ఆలోచించవలసి ఉంటుంది.

పొడి ఇసుకలో నీరు, ఇసుక రేణువుల లో చిన్నచిన్న అర్ధోలుగా నీర్పడి త్వరగా ఇంకిపోలేదు. తడి ఇసుకలో పోసిన నీరు అలాకాక, నిరాటంకంగా ఇంకిపోతుంది.

—బాబ్ బ్రౌన్


Copr. '72 Gen'l Features Corp. Reg. U.S. Pat. Off.
11-11



ప్రకృతికి అతి సన్నిహితంగా ఉండే అద్భుతమైన బట్ట

హిమ తటాకపు శీతల సుఖమో...ప్రొద్దు పొడిచే వేళ మలయ మారుతపు మార్దవమో... మీ వొంటికి సముద్ర వీచికల సుఖస్పర్శో... అదే లక్ష్మీ వారి సమ్మర్ స్టార్ ప్రకృతికి అతి సన్నిహితంగా ఉండే అద్భుతమైన బట్ట. 100% ప్రత్తితో తయారైన పాప్లిన్ షర్టింగుకు గల విశిష్టమైన నేత, గాలిని లోపలికు ప్రసరింపజేసి వేడిని పోగొట్టును. ప్రత్యేకంగా మీకు రకరకాల వర్ణాత్మకమైన ఛాయలు మరియు తెలుపు. లక్ష్మీ చల్లని ప్రత్తి బట్టలతో మృదువైన పాప్లిన్‌లతో ప్రజ్వలమైన టెరీన్ మేళ వింపులతో మిమ్ములను మోహింప జేస్తుంది.

లక్ష్మి మిల్స్ కంపెనీ లిమిటెడ్, కోయంబత్తూరు 641 018, తమిళనాడు

Lovable Lakshmi

SAA/LM/1229 TEL

బొగ్గు ఉత్పత్తి అవుతున్నప్పటికి పరిశ్రమకు అందనిస్థితి

వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుని విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 8 : రాష్ట్రంలోని సింగరేణి బొగ్గుగనులలో బొగ్గు బాగా ఉత్పత్తి అవుతున్నప్పటికీ పరిశ్రమలకు బొగ్గు సరఫరా చాలినంతగా లేదని రాష్ట్ర వాణిజ్య పరిశ్రమ మండలుల సమాఖ్య అధ్యక్షుడు, శ్రీ సి. వి. సీతారామస్వామి పేర్కొన్నారు. శ్రీ సీతారామస్వామి ఈ విషయాన్ని గురించి కేంద్ర ఉక్కు, గనులశాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవ్యాకు, రైల్వేల మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రాకు ఒక లేఖ వ్రాశారు.

కొంతకాలంపాటు సింగరేణి బొగ్గు గనులలో ఉత్పత్తిచేసిన స్టీమ్ బొగ్గు నంతటిని రైల్వేలు, విద్యుదుత్పాదక కేంద్రాలే తీసుకొన్నాయి. కొంతకాలంపాటు రైల్వేలో స్థానిక పరిశ్రమలకు బొగ్గును సరఫరా చేశాయి. అయితే ఇప్పుడుమాత్రం పరిశ్రమలకు బొగ్గు సరిగా లభించటంలేదు అనిఆయన తమ లేఖలో వివరించారు.

బొగ్గు వినిమయం విషయంలో పరిశ్రమలతో ఎప్పటికప్పుడు పోటీపడేకంటే, బొగ్గును బాగా వినియోగించే రైల్వేలు తమకు అనుకూలమైన ప్రాంతాలలో "బొగ్గు నిల్వల కేంద్రాల"ను ఏర్పాటు చేసు కోవాలని శ్రీ సీతారామస్వామి సూచించారు ఈ విధంగానే విద్యుదుత్పాదక కేంద్రాలు కూడా బొగ్గు నిల్వలను ఏర్పాటు చేసుకొన. వచు. బొగ్గు నిల్వలు కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలన్న ప్రతిపాదనను కేంద్ర ఉక్కు, గనులశాఖ సూత్రప్రాయంగా అంగీకరించింది. ఉత్తరాదినిగల బొగ్గుగనులలో కావలసినంతగా బొగ్గు నిల్వలు వున్నందున ఇప్పుడు ఈ కేంద్రాలను ఏర్పాటు చేసుకొనవచ్చు. "స్టీమ్" బొగ్గు ఇప్పుడు సింగరేణి గనులవద్ద కూడా లభిస్తున్నది. అయితే దానిని రవాణా చేయడంలోనే ఇబ్బందులు వున్నాయి. పరిశ్రమలకు బొగ్గును సరఫరా చేయడానికి ఎక్కువగా వాగన్లను కేటాయించాలని శ్రీ సీతారామస్వామి విజ్ఞప్తి చేశారు.

సంపూర్ణఆరోగ్యం పొందండి

నరముల బలహీనతకు, పక్షవాతమునకు, శీఘ్ర స్ఖలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు, చికిత్స చేయబడును.

డా. రాయ్

గుప్తరోగముల నివారణ నిపుణులు.

అలంకార్ టాకీసు ఎదుట, గాంధీనగరం : ; విజయవాడ-3.

(సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు)

కాశీ, గయ, ప్రయాగ, బదరి, కేదారనాథ్, కాశ్మీర్, నేపాల్, జైపూర్, ఆజ్మీరు, సౌరాష్ట్రంలో ద్వారకలు, నాంగల్‌డాం, కలకత్తా, ఢిల్లీ, బొంబాయి మొ.

13.5.74 వతేదీ విజయవాడ నుండి బయలుదేరును.

65 రో॥ సంపూర్ణ ఉత్తర దేశ యాత్రలు

2పూ. భోజనము కాఫీ, టిఫన్‌లతో 1వ తరగతి 1975 — రూ. 3వ తరగతి స్లీపర్ 1275— రు, 3వ తరగతి టూరిస్టు 975 —రూ. అడ్వాన్సు 100 రు.

పూర్తి వివరములకు :

వి. సి. రామయ్య, 77450 భైరెడ్డి రామన్న నందు గవర్నరుపేట పెద్ద పోష్టుఆఫీసు ప్రక్క నందు, విజయవాడ - 2.

రండి ! వినండి !! రక్షణ పొందండి !!!

తృతీయ వార్షిక

పెంతెకోస్తు క్రైస్తవ మహాసభలు

అమలాపురం

(తూర్పు గోదావరి జిల్లా)

1974 మార్చి 11 నుండి

17 వ తేదీ వరకు

★ ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన స్వదేశ విదేశ భక్తులు దేవుని వర్తమానముల నందింతురు.

★ ఆంధ్రప్రదేశ్ టూరిజం శాఖామాత్యులు

గౌ॥ డా. సి హెచ్. దేవానందరావుగారు

16, 17 తేదీలలో దేవుని వాక్యము నందింతురు. మరియు పెమెనరీ మ్యాలు బిల్డింగుకు ప్రతిష్ఠ చేయుదురు.

రోగుల కొరకు స్వస్థతా ప్రార్థనలు చేయబడును.

వివరములకు :

డా॥ ఎర్నెష్టు పి. కొమానపల్లి.

ఎల్లరకు సుస్వాగతము — ఫోన్ నెం : 173.

సిలియోం పిల్లల ఆశ్రమం, అమలాపురం.

కొత్త ముఖాలు కావలెను

వర్ణ చిత్రములకు పేరు పొందిన ఒక పెద్ద ఫిలిం నిర్మాణ సంస్థకు తన చిత్రాలకు హీరో, హీరోయిన్, విలన్, కమేడియన్ కారక్టర్, జూనియర్ ఆర్టిస్టులు మరియు వివిధమైన ఇతర పాత్రలకు ఉచితవివరములకు 25 పైసల పోస్టేజి స్టాంపులు పంపుచు నేడే వ్రాయండి.

Bombay Film Productons Shah Abdul Kher Delhi-6

మా ఆఫీసు ప్రారంభోత్సవ సందర్భంగా మా చిత్రములు ప్రదర్శించుచున్న ఈ క్రింది ఎగ్జిబిటర్లకు అభినందనలు!

1. విజయలక్ష్మి టాకీస్– నెల్లూరు.
2. కనకమహల్ – నెల్లూరు.
3. తిరుమలా పిక్చర్ ప్యాలెస్– నాయుడుపేట.
4. లోకమహల్ – కొవ్వూరు.
5. రామరాజ టాకీస్ – కోట.
6. విజయమహల్ — అల్లూరు.
4. ఎన్. ప్రసాద్ టాకీస్ —కొడవలూరు
8. శ్రీనివాస టూరింగ్ టాకీస్— వాకాడు
9. పంచరత్నటూరింగ్‌టాకీస్— చెన్నూరు
10. బాలాజీ టాకీస్ —ఎుత్తుకూరు.
11. వర్షినియాటూరింగ్ టాకీస్— సర్వేపల్లి
12. విజయా టూరింగ్ టాకీస్— మహేందాపురం

అపర పిక్చర్స్

రామచంద్రారెడ్డి హాస్పటల్ రోడ్డు బృందావనం — నెల్లూరు— 1. హెచ్. ఒ. విజయవాడ— 3.

Phones: Office- 77170, Res. 77180





నేడు 4 ఆటలు

విజయవాడ - అలంకార్

వైజాగ్ - సంగీత్ (ఏ. సి)



ఇప్పుడే సరికొత్త స్టాకు వచ్చియున్నది

మీ వివాహాది శుభకార్యాలకు కావలసిన డిజైనులలో రంగులలో నేడే ఖరీదు చేయండి !

ధన్‌రాజ్స్

గొప్పతగ్గింపుధరల అమ్మకం

చీరలు, షర్టింగులు మరియుసూటింగులు

SAVE 25% AND MORE

జిన్నా టవరు వద్ద

స్టేషన్ రోడ్డు, గుంటూరు

ఫోన్ : 22550





ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక చదవండి





Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor ; PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★

Regd. No. H/VJ-36

బిహెచ్‌సి 10% డిడిటి
మలాథియన్ ఎండ్రిన్ మరియు కార్బరిల్‌కు
సంప్రదించండి
హక్ బ్రదర్స్
సుందరి మాన్సన్, బెంజి కంపెనీ సెంటర్,
పటమట, విజయవాడ.
స్టాకిస్టు: పయోనీ ఇండియన్ పెస్టిసైడ్స్, హైదరాబాద్.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 68 విజయవాడ 11-3-1974 సోమవారం 4 పేజీలు 20 పైసలు

విద్యార్థులు నిర్మించిన ఉపగ్రహం

కేంబ్రిడ్జి, మార్చి 10: మెస్సాచుసెట్స్ సాంకేతిక సంస్థలో విద్యార్థులు నమూనాచేసి, నిర్మించిన ఒక భూమండల ఉపగ్రహాన్ని వచ్చే ఏడాది కక్ష్యలోకి ప్రవేశపెట్ట మన్నారు. 6 గురు ఫిజిక్స్ అండర్ గ్రాడ్యుయేట్లు ఎలక్ట్రికల్ ఇంజనీర్ విద్యార్థులు నిర్మించిన పౌరవసౌరపవీన ప్రయోగపరికరాన్ని 1975 లో సోలార్—11 ఉపగ్రహంనుండి ప్రయోగిస్తారు. గ్రహాలమధ్య పౌరపవనాన్ని కొలవడం, భూమిపై ఈపవనం ప్రభావం తెలుసుకొనడం ఈ ప్రయోగ లక్ష్యం.

కాంగ్రెస్ వైఖరి మారకపోతే మిశ్రమ ప్రభుత్వంనుంచి వైదొలగడానికి కేరళ ముస్లింలీగ్ నిర్ణయం

కోజికోడ్, మార్చి 10: ముస్లింలీగ్ పట్ల కాంగ్రెసు తన వైఖరి మార్చుకొనని పక్షంలో రాష్ట్రంలోని మిశ్రమ ప్రభుత్వం నుంచి వైదొలగగలమని కేరళ రాష్ట్ర ముస్లింలీగ్ నేడు హెచ్చరించింది.

ముస్లింలీగ్ రాష్ట్ర కౌన్సిల్ నేడిక్కడ సమావేశమై మిశ్రమ ప్రభుత్వంలోని ఇతర భాగస్వాములను సంప్రతించి, కాంగ్రెసు వైఖరిని మార్చడానికి "తగు చర్యలు" గైకొనడానికి పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ థంగాల్‌కు అధికారమిస్తూ తీర్మానించింది.

ఈ ప్రయత్నాలు ఫలించని పక్షంలో పార్టీ ప్రయోజనాలను, పరిరక్షించే నిమిత్తం మంత్రివర్గం నుంచి ఉపసంహరించుకొనడంతోపాటు ఎటువంటి చర్యనైనా తీసుకొన వలసిందిగా కౌన్సిల్ అధ్యక్షుని ఆదేశించింది. ఈ సందర్భంగా యితర పార్టీలతో చర్చలు జరిపే నిమిత్తం నలుగురు సభ్యులతోకూడిన ఒక కమిటీనికూడా కౌన్సిల్ నియమించింది. ఈ కమిటీలోని సభ్యుల పేర్లివి: శ్రీయుతులు ఇబ్రహీం సులేమాన్ సేట్, (ఇండియన్ యూనియన్ ముస్లింలీగ్ అధ్యక్షుడు) సి. హెచ్. మహమ్మద్ కోయా (ప్రధాన కార్యదర్శి) సయ్యిద్ ఉమర్ బఫాకిథంగాల్ (లీగ్ లెజిస్లేచర్ పార్టీ చీఫ్ విప్) సి. కె. పి. చెరియమమ్మూకోయా.

ముస్లింలీగ్ పట్ల కాంగ్రెసు చూపుతున్న "ఉదాసీన వైఖరికి ఈ తీర్మానం నిరసన తెలియజేసింది. ముస్లింలీగ్ పైన, ఆపార్టీలోని అగ్రశ్రేణి నాయకులపైన కాంగ్రెసు సాగిస్తున్న ప్రచారాన్ని కూడా ఆ తీర్మానం ఖండించింది. లీగ్ పైన, ముస్లింలపైన, కాంగ్రెసు "దుష్ప్రచారం జరుపుతున్నట్లుగా కూడా ఆ తీర్మానం ఆరోపించింది.

కౌన్సిల్‌లో గలభా

నేటి కౌన్సిల్ సమావేశంలో ముస్లింలీగ్‌లోని విభేదాలు మాత్రం పరిష్కారం కాలేదు. గందరగోళం చెలరేగడంతో సమావేశం మధ్యలోనే ముగిసింది.

రాజ్యసభ స్థానానికి పార్టీ అభ్యర్థిని నిర్ణయించే విషయమై పార్టీ నాయకులలో ఘర్షణ చెలరేగింది. అభ్యర్థిని నిర్ణయించే విషయంలో అధ్యక్షునికి అధికారమిస్తూ వర్కింగ్ కమిటీ చేసిన నిర్ణయాన్ని కౌన్సిల్ ఆమోదించినప్పటికీ సమావేశంలో గందరగోళం చెలరేగింది. శ్రీ అబ్దుల్లా కోయాను పార్టీ అభ్యర్థిగా నిర్ణయిస్తే తాను ఓటు వేయబోనని కేరళ అసెంబ్లీలోని ఆరుగురు ముస్లింలీగ్ సభ్యులు అధ్యక్షునికి ఒక లేఖ వ్రాశారని లేఖ వెల్లడి పర్చాలని కొంతమంది సభ్యులు కోరారు. శ్రీ థంగల్ ఈ విషయాన్ని తప్పించాలని ప్రయత్నించడంతో సభలో అల్లరి చెలరేగింది. శ్రీ అబ్దుల్లా కోయా మద్దత్తుదారులు అటువంటి లేఖ వ్రాసినపక్షంలో ఆ వ్రాసిన ఎం. ఎల్. ఏ. లు కౌన్సిల్ ఎదుట బహిరంగంగా క్షమాపణ చెప్పాలని పట్టుపట్టారు. సభలో కేకలు చాలాసేపు వినిపించాయి. తన అభ్యర్థిత్వం విషయంలో పార్టీ నాయకులు ఎటువంటి నిర్ణయం గైకొన్నప్పటికీ తాను దానికి బద్ధుడనై ఉంటానని శ్రీ కోయా ప్రకటించారు. అయినప్పటికీ సభలో అల్లరి తగ్గలేదు. ఈ సమయంలో అధ్యక్షుడు సభను రద్దుచేశారు.

సభ మధ్యలోనే రద్దు కావడంతో కోజికోడ్ మునిసిపల్ కార్పోరేషన్ కౌన్సిల్‌లోని ప్రజాస్వామిక ఫ్రంట్ నుంచి లీగ్ వెలుపలికి వచ్చివేసిన విషయాన్ని గురించి చర్చించడానికి వీలు కలుగ లేదు.

మరొక తీర్మానంలో రాష్ట్రంలో ఆహార కొరత గురించి, అధిక ధరల గురించి కౌన్సిల్ తీవ్ర ఆందోళన వ్యక్తపరిచింది.

ఏప్రిల్ 10నుంచి రైల్వే సిబ్బందినిరవధికసమ్మె

శ్రీ కచ్వాయ్ ప్రకటన

ఉజ్జయిని, మార్చి 10: వచ్చేనెల 1వ తేదిలోగా ఉద్యోగుల కోర్కెలను ఆమోదించని పక్షంలో దేశవ్యాప్తంగా 1 లక్షల మందికి పైగా రైల్వే ఉద్యోగులు ఆ రోజునుంచి నిరవధిక సమ్మెను ప్రారంభించగలరని అఖిల భారత రైల్వే ఉద్యోగులయూనియన్ అధ్యక్షుడు శ్రీ హెచ్. సి. కచ్వాయ్ (ఎం. పి.) తెలియజేశారు. సమ్మె ప్రారంభమైన తర్వాత (ఏప్రిల్ 1 వ నుంచి) దేశంలో రైళ్ల రాకపోకలు వుండవని ఆయన అన్నారు.

ఒక్క ఐ. ఎన్. టి. యు. సి. తప్ప మిగిలిన రైల్వే ఉద్యోగుల యూనియన్లు అన్నీ ఈ సమ్మెను సమర్థిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఆందోళనను అణచివేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తే ఫలితాలు "చక్కగా" వుండవని ఆయన హెచ్చరించారు.

వస్తురూపంలో భూమిశిస్తు వసూలు : వినోబా ప్రతిపాదన సాధ్యాసాధ్యాలపై ప్రధాని సందేహం

పౌనార్ (వార్ధా), మార్చి 10. భూమిశిస్తును నగదు రూపేణాకాక, వస్తురూపములో వసూలు చేయాలని ఆచార్య వినోబా భావే చేసిన సూచనను అధికారులు పరిశీలిస్తున్నారని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధి, నిన్న ఇక్కడ తెలియ జేశారు.

నిన్న మధ్యాహ్నం ఇక్కడ జరిగిన అఖిల భారత సర్వోదయ మహిళల సమావేశంలో ప్రధానమంత్రి ప్రసంగిస్తూ, "ఇదిఎంతవరకు ఆచరణసాధ్యమో నేను చెప్పలేను" అని అన్నారు.

ప్రభుత్వోద్యోగులకు చెల్లించే వేతనాలలో కొంతభాగంవస్తురూపేణాచెల్లించాలని శ్రీ భావే చేసిన రెండవ సూచనవల్లబాధ్యత ఎక్కువ కాగలదని ప్రధాని అన్నారు. ఈ ఆలోచన బాగానే వున్నదికాని, ఈ విషయములో ప్రభుత్వం ఎంతో బరువు బాధ్యతలను స్వీకరించవలసి వుంటుందని ఆమె అన్నారు.

క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతనే ప్రయోగాత్మకంగానైనా భూమిశిస్తును వస్తురూపంలో వసూలు చేయడానికి వీలుపడేదీ చెప్పడానికి వీలవుతుంది. "నేను దానిని పరిశీలిస్తున్నాను." అని శ్రీమతి గాంధి అన్నారు.

ఇక్కడికి రావడానికి ముందు ఆచార్య భావే చేసిన సూచన గురించి తాను రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరితో చర్చించానని ప్రధాని తెలిపారు. ఈ విషయాన్ని గురించే ఆచార్య భావే గతశనివారం తనను కలుసుకొనడానికి వచ్చిన రాష్ట్రపతితో చర్చించడం జరిగింది.

నిన్న జరిగిన సర్వోదయ మహిళల సమావేశానికి శ్రీ వినోబాభావే హాజరైనారు.

భూమిశిస్తును తిరిగి మదింపువేసి, వచ్చే పదేళ్ళవరకైనా వస్తురూపేణా మాత్రమే శిస్తు వసూలు జరుగగలదని ప్రకటించాలని శ్రీ భావే అన్నారు.

ఇప్పుడు దేశంలో రైతులకు తమ పంటలు విక్రయించి, నగదురూపంలో శిస్తును చెల్లించవలసిందిగా కోరడం జరుగుతున్నది. "వస్తురూపంలో శిస్తు వసూలు చేయడానికి కనీసం పవిత్ర ప్రాయంగానైనా ప్రభుత్వం అంగీకరించాలి. వస్తురూపేణా శిస్తును చెల్లించవలసిందిగా ప్రజలకు విజ్ఞప్తి చేయడానికి గ్రామీణప్రాంతాలకు సర్వోదయకార్యకర్తలను పంపేటందుకు నేను సిద్ధంగా వున్నాను" అని ఆయన అన్నారు.

హింసాకాండ ప్రతిఘటనకు ప్రధాని విజ్ఞప్తి

దేశంలో పెచ్చుమీరుతున్న దుర్మార్గ్య కాండను ప్రతిఘటించేటందుకు మహిళలు సమైక్యంకావాలని ప్రధాని శ్రీమతిగాంధి మహిళలను ఉద్బోధించారు.

దుర్మార్గ్యానికిదిగినందువల్ల, లూటీలు జరిపినందువల్లలేక మంత్రివర్గాలనుమార్చినందువల్ల ప్రధాన సమస్యలు పరిష్కారం కాజాలవని ఆమె అన్నారు.

ప్రభుత్వ పొరపాట్లు చేసినట్లయితే, దానిని విమర్శించే హక్కు స్త్రీలకుగలదని, అయితే ప్రభుత్వం అనుసరించే సక్రమమైన విధానాలను వారు సమర్థించాలని ఆమె అన్నారు. స్త్రీని శృంగారమూర్తిగా చిత్రించే చలన చిత్రాలను నిషేధించాలని వచ్చిన సూచనను గురించి శ్రీమతిగాంధి ప్రస్తావించి, ఈ విషయంలో ప్రభుత్వం చేయ గలిగింది చాలా స్వల్పమని ఆమె అభిప్రాయ పడ్డారు. ప్రజలే తమకుఏది మంచో, ఏది చెడో నిర్ణయించాలని ఆమె అన్నారు. ఈ సమావేశానికి సుమారు 500నుంచి మహిళా ప్రతినిధులు హాజరవుతున్నారు.

వినోబాతో ప్రధాని చర్చలు

ఆచార్య వినోబా భావేతో ప్రధాని శ్రీమతి గాంధి నిన్న 30 నిముషాలపాటు చర్చలు జరిపారు. గుజరాత్‌లో ఇటీవల జరిగిన దుర్మార్గ్య సంఘటనలపట్ల ఆమె ఆందోళన వ్యక్తపరిచినట్లు తెలుస్తున్నది.

ఆయిల్ ఇండియా సంస్థ స్వాధీనానికి పథకం

ప్రభుత్వం త్వరలో రూపొందించే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 10: ఆయిల్ ఇండియా సంస్థలో 74 శాతం వాటాలను స్వాధీనం చేసుకుని సంస్థపై పూర్తి ఆధిపత్యం సంపాదించాలని భారత ప్రభుత్వం నిశ్చయించినట్లు తెలుస్తున్నది.

ప్రస్తుతం ఆయిల్ ఇండియా సంస్థలో సగం వాటాలు ప్రభుత్వానికి, సగం వాటాలు బర్మా ఆయిల్ కంపెనీకి ఉన్నాయి.

ఆయిల్ ఇండియా సంస్థలో 76 శాతం వాటాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకునే విషయమై బర్మా ఆయిల్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టరుమెక్లాలంఇటీవలనే పెట్రోలియం శాఖా మంత్రి శ్రీ డి. కె. బారువాతోను, ఇతర సీనియర్ అధికారులతోను చర్చలు జరిపారు. ఆర్థిక శాఖతో చర్చలు అనంతరం ఈ సంస్థ స్వాధీనం పథకానికి తుదిరూపం ఇస్తారు.

ఆయిల్ ఇండియాసంస్థకు మొత్తం ఆమోదించిన పెట్టుబడి రు. 50 కోట్లు కాగా, ప్రస్తుతం ఉన్న పెట్టుబడి రు. 28 కోట్లు మాత్రమే. ప్రస్తుతంపెట్రోలియం అన్వేషణ కార్యక్రమానికై సంస్థలో అదనంగా మరి రు. 20 కోట్ల మేరకు పెట్టుబడిని హెచ్చించాలని నిశ్చయించారు.

ఈ అదనపు పెట్టుబడిని ప్రభుత్వమే సమకూరుస్తుంది. అంటే ఆ మేరకు సంస్థలోని వాటాలలో అత్యధిక భాగంప్రభుత్వ ఆధీనంలో ఉంటాయి.

ఆయిల్ ఇండియా సంస్థలకి ప్రస్తుతం, బర్మా ఆయిల్ కంపెనీకి ఉన్న 50 శాతం వాటాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొనడం లేదు. కనుక బర్మా ఆయిల్ కంపెనీకి పరిహారం చెల్లించ వలసిన పని లేదు.

మిజోరమ్: గవర్నర్‌పై కాల్పులు

ఐజాల్, మార్చి 10: ఇక్కడకు 26 కిలో మీటర్ల దూరంలో ఐజాల్ సిల్చార్ రోడ్డుపై నేటి ఉదయం ఎవరో గుర్తుతెలియని సాయుధులు మిజోరం లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ ఎస్.పి.ముఖర్జీ ప్రయాణం చేస్తున్న కారుపై కాల్పులు సాగించగా, శ్రీ ముఖర్జీ, ఆయన అంగరక్షకుడు గాయపడ్డారు.

శ్రీ ముఖర్జీ కాలిపై గాయం అయింది. ఆయనను సైనిక ఆస్పత్రిలో ప్రవేశపెట్టారు. ఆయనకు ప్రమాదం లేదని, ఆస్పత్రి అధికారులు ప్రకటించారు. అంగరక్షకుడు కూడా కోలుకుంటున్నాడు.

రక్షణబలాలు వచ్చేలోగానే సాయుధులు పారిపోయారు. వారు మిజో విద్రోహులు కావచ్చునని అనుమానిస్తున్నారు. వారికోసం తీవ్రముగా గాలిస్తున్నారు.

ఈకాల్పులలో కారులో తక్కినవా డ్రైవరికీ గాయాలు తగులలేదు.

అగర్తలా, మార్చి 10: త్రిపుర శాసన సభ బడ్జెట్ సమావేశాలు రేపు ప్రారంభంఅవుతాయి. గవర్నర్ శ్రీ ఎల్.పి. సింగ్ రేపుఉభయ శాసన సభల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తారు.

మహారాష్ట్ర కాంగ్రెస్‌లో కూడా తీవ్ర విభేదాలు

లెజిస్లేచర్‌పార్టీ ప్రత్యేక సమావేశం యేర్పాటుకై ముఖ్యమంత్రికి 136మంది సంతకాలతో మెమొరాండం

బొంబాయి, మార్చి 10: ఇంతవరకు పూర్తి ఐకమత్యంతో, పటిష్టంగా ఉన్నట్లు భావించిన మహారాష్ట్ర కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీలో కూడా చీలికలు తలెత్తాయి.

1969 లో కాంగ్రెసు రెండుపార్టీలుగా విడిపోయిన సంక్షోభ పరిస్థితులలో కూడా ఒక్కటిగా నిలిచిన మహారాష్ట్ర కాంగ్రెసులో ఇప్పుడు అనేక సమస్యలపై విభేదాలు తలెత్తాయి. కొందరు సభ్యులు నాయకత్వాన్ని బాహాటంగానే విమర్శిస్తున్నారు.

పాలక యంత్రాంగంలో అవినీతి, భూస్వాములపట్ల అనుకూల దోరణి, ఆహార ధాన్యాల సేకరణలో పెద్ద రైతులపట్ల పక్షపాతం, వంటి విషయాలపై చర్చించడానికి వెంటనే లెజిస్లేచర్‌పార్టీ ప్రత్యేకసమావేశంఏర్పాటుచేయవలసిందిగా కోరుతూ 136 మంది కాంగ్రెసు సభ్యులు ముఖ్యమంత్రి శ్రీ వి. పి. నాయక్‌కు ఒక మెమోరాండం సమర్పించారు. దీనికి కొంతమంది మంత్రుల మద్దత్తు ఉన్నదని, మెమొరాండంపై సంతకాలు చేసిన ప్రముఖులలో కొందరు చెప్పారు. ఇంతమంది కాంగ్రెసు సభ్యులు ఒక మెమోరాండంపై సంతకాలు చేయడం మహారాష్ట్ర కాంగ్రెసు చరిత్రలోనే అపూర్వమైన విషయమని కూడా వీరు అంటున్నారు.

అంతేకాక, రాష్ట్రంలో ఉత్పన్న మవుతున్న పరిణామాలు ప్రధానమంత్రికి కూడా తెలుసునని వారు చెబుతున్నారు.

మరాఠీ మాట్లాడే కాంగ్రెసువాదులే ఈ పరిణామాలకు కారణమని ప్రచారం చేస్తున్నారనీ, అయితే, అటువంటి ప్రచారాలను విశ్వసించవద్దనీ, వాస్తవాలను గ్రహించమనీ, ఢిల్లీకి విజ్ఞప్తి చేయడం జరిగిందని ఈ సభ్యులు విన్నవించారు.

మెమోరాండంపై సంతకాలు చేసిన వారిలో విదర్భలోనేకాక మహారాష్ట్రంలో అన్ని ప్రాంతాల వారు ఉన్నారు.

ఇది యిలా ఉండగా, మహారాష్ట్ర పి. సి. సి. కి చెందిన ఒక కార్యవర్గ సభ్యులతో సహా ముగ్గురు కాంగ్రెసు శాసనసభ్యులు ముఖ్యమంత్రికి సంయుక్తంగా ఒక లేఖ వ్రాస్తూ లెజిస్లేచర్ పార్టీ కార్యవర్గాన్ని ముఖ్యమంత్రి నామినేట్ చేయడానికి బదులు ఎన్నికలు జరుపాలని కోరారు.

గుజరాత్ పట్టణంలో కాల్పులు

శాసనసభ్యునిపై ప్రదర్శకుల దౌర్జన్యం

అహమ్మదాబాద్, మార్చి 10: దక్షిణ గుజరాత్ లోని 'నవ్‌సారి' వద్ద నేడు దౌర్జన్యానికి దిగిన అవినీతి వ్యతిరేక ప్రదర్శకులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపారు. ఈ కాల్పులలో ఎవరూ గాయపడలేదు. రాష్ట్ర శాసనసభను రద్దుచేయడానికి వీలుగా ఇంత వరకూ రాజీనామా చేయడానికి సమ్మతించని స్థానిక శాసనసభ్యుడు శ్రీ దినకర్ దేశాయ్ నేడు 'నవ్‌సారి' కి రావడంతో గందరగోళం ప్రారంభమైంది.

ఆయన తన మిత్రుని నివాసంలో ఉండగా, ఆగ్రహావేశులైన ప్రదర్శకులు నివాసంలో ప్రవేశించి, శ్రీ దేశాయ్‌ని బయటకు బలవంతంగా తీసుకువచ్చి, శిరోముండనం కావించి గాడిదపై వూరేగించడానికి ప్రయత్నించారు. ఈ దశలో పోలీసులు రంగంలో ప్రవేశించి లాటిచార్జీ జరిపి గాడిదపై వూరేగింపు ప్రయత్నాన్ని భగ్నం చేశారు.

అయితే, ప్రదర్శకులు మరొక ప్రాంతంలో చేరి నీరా కేంద్రాలకు నిప్పుపెట్టి మూడు ఆహారధాన్యాల దుకాణాలను లూటి చేశారు. లాటిచార్జీ, బాష్పవాయు ప్రయోగంవల్ల కూడా ప్రయోజనం లేకపోవడంతో పోలీసులు కాల్పులు జరిపారు. కాల్పుల అనంతరం 'నవ్‌సారి' పట్టణంలో అంతటా మధ్యాహ్నం ఒంటిగంటనుంచి 62 గంటలపాటు కర్ఫ్యూ విధించారు. ప్రదర్శకులు కొన్నిచోట్ల టెలిఫోన్, విద్యుత్ స్తంభాలను పెకలించివేశారు. కైరాజిల్లా బోర్సాద్‌లో రెండు వర్గాలమధ్య తీవ్రంగా ఘర్షణ జరుగడంతోఅక్కడ కూడా కర్ఫ్యూ విధించారు.

అహమ్మదాబాద్‌లో రాత్రివేళ కర్ఫ్యూ కొనసాగుతున్నది.

ఇది ఇలా ఉండగా, శ్రీమతి ప్రతిమాబెన్ రాణా అనే మరొక కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. నేడుశాసనసభ్యత్వానికి రాజీనామాచేశారు. స్పీకర్ ఆమె రాజీనామాను ఆమోదించారు. దీనితో ఇంతవరకు రాజీనామా చేసినవారి సంఖ్య 76 కు పెరిగింది.

చలే-చలే



వాళ్ళు మిమ్మల్ని దించివేశారు ... దేశంలో అవినీతిని తొలగించేందుకు ముందుకు రమ్మని మీరే వాళ్ళను సవాల్ చేశారు. అదే మీరు కోరినట్లున్నారు.

హిందూ మహాసముద్రంలో పరిణామాల దృష్ట్యా నౌకాదళం పటిష్ఠతకు చర్యలు

అడ్మిరల్ ఎస్. ఎన్. కోహ్లీ ఉద్ఘాటన

బొంబాయి, మార్చి 10: భారత నౌకాదళాన్ని ఎటువంటి పరిస్థితులలోనైనా ఎదుర్కొనగల సమర్థమైన ఆధునిక నౌకాదళంగా తీర్చి దిద్దవలసిన అవసరం ఎంతైనా వుందని నౌకాదళం ప్రధానాధికారి అడ్మిరల్ ఎస్. ఎన్. కోహ్లీ నిన్న ఉద్ఘాటించారు. అంతేకాక, తన చుట్టూవున్న సముద్రజలాలలో ఇటీవల కానవస్తున్న పరిణామాలను ఇండియా జాగ్రత్తగా గమనిస్తూవుండవలసినఅవసరంకూడా ఉన్నదని ఆయన అన్నారు.

నిన్న ఉదయం ఇక్కడ నౌకాదళం కోసం రూపొందించిన వాటిలో యుద్ధనౌక జలప్రవేశం సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో అడ్మిరల్ కోహ్లీ ప్రసంగించారు. కేంద్ర రక్షణ ఉత్పత్తి విషయాలశాఖ స్టేట్ మంత్రి శ్రీ వి. సి. శుక్లా సతీమణి శ్రీమతి శారదా శుక్లా ఈ నౌకను జలప్రవేశం చేశారు.

ఇంతవరకు ప్రశాంతంగా ఉంటూవచ్చిన హిందూ మహాసముద్రంఈనాడు అగ్రరాజ్యాలకు, ఇంకా మరికొన్ని అన్య దేశాలకు చెందిన యుద్ధ నౌకల సంచారంతో క్రమంగా ఉద్రిక్త పూరిత మవుతున్నదని అడ్మిరల్ కోహ్లీ అన్నారు.

హిందూమహాసముద్రంలో విదేశీ యుద్ధ నౌకల సంచలనంతో పాటు, ఈ ప్రాంతంలో వున్న దేశంలో అత్యాధునాతనమైన ఆయుధ సంపత్తితో తమ నౌకాబలాలను పటిష్టం చేసుకోవడం కూడా గమనార్హమని ఆయన అన్నారు.

ఈ సందర్భంలో ఆయన ఇటీవలి కాలంలో హిందూమహాసముద్రంలో తలఎత్తిన రెండు పరిణామాలను ఆయన పేర్కొన్నారు.

వీటిలో ఒకటి అత్యంత ఆధునిక పద్ధతిలో తయారయిన సబ్‌మెరైన్ల వినియోగం. రెండవది రాకెట్లు అమర్చిన నౌకల వినియోగం. 1971 యుద్ధంలో ఒక ఆధునికమైన సబ్ మెరైన్ మన నౌకాదళానికి చెందిన 'ఖుక్రీ' అనే యుద్ధనౌకను ముంచివేసిన విషయాన్ని ఆయన ఈ సందర్భంలో ప్రత్యేకించి ప్రస్తావించారు.

"హిందూమహాసముద్ర ప్రాంతంలో గల నాలుగు దేశాలు ఆధునిక జలాంతర్గాములను రూపొందించుకున్న విషయాన్ని ఇంకా మరొక ఏడు తీరప్రాంత దేశాలు ఆధునిక రాకెట్లు అమర్చిన యుద్ధ నౌకలను సేకరించిన విషయాన్ని మనం విస్మరించలేం. అంతేకాక, హిందూమహాసముద్రంలో విదేశీ నౌకాస్థావరాలు కూడా ఏర్పాటవుతున్న విషయం అందరికీ తెలిసినదే" అని అడ్మిరల్ కోహ్లీ అన్నారు.

ఇటువంటి పరిస్థితులలోయుద్ధం అంటూ వస్తే భారతదేశంయొక్క ప్రాదేశిక సమగ్రత సార్వభౌమాధిపత్యం భారత నౌకాదళం శక్తిసామర్థ్యాలపైనే ఆధారపడిఉంటాయనీ, అందుచేత ఆధునిక యుద్ధనౌకలు, సబ్ మెరీన్లు, సబ్‌మెరీన్ విధ్వంసక విమానాలను వీలైనంతగా సమకూర్చుకుంటూ, మన నౌకాదళాన్ని అత్యంత అధునాతనమైన పద్ధతులలో శక్తివంతమైన నౌకాదళంగా తీర్చిదిద్దుకోవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని అడ్మిరల్ కోహ్లీ అన్నారు.

వాషింగ్టన్, మార్చి10. లాస్ ఏంజిలిస్‌లో ఒక విదేశీ కాన్సల్ జనరల్‌ను అపహరించడానికి కుట్ర పన్నిన ఆరోపణపై ఒకరిని అరెస్టుచేశారు.

మేధావులవలస నిరోధానికి చర్యలు: వాల్డ్‌హీమ్ సూచన

ఐక్యరాజ్యసమితి, మార్చి 10. అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి డాక్టర్లు, నర్సులు రానిపక్షంలో అమెరికా, బ్రిటన్‌లలోని ఆస్పత్రులు చాలవరకు మూతపడిపోగలవని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి శ్రీ కర్ట్ వాల్డ్‌హీమ్ అన్నారు.

"మేధావులవలస వెళ్ళడంపై" తయారుచేసిన క్రొత్త నివేదికలో, అమెరికా, బ్రిటన్, కెనడాలకు ప్రతి ఏటా కోట్లాది డాలర్ల విలువగల "జ్ఞానసంపద అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి అందుతున్నదని" ఆయన పేర్కొన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలనుంచి డాక్టర్లు ఎక్కువగా అమెరికా, బ్రిటన్, కెనడాలకే వలస పోతున్నారు.

ఈ వలసవచ్చిన డాక్టర్లకు "అతి క్లిష్టమైన, ముఖ్యమైన వైద్య సర్వీసుల నిర్వహణ"కు శిక్షణ ఇవ్వడం మాత్రమే జరుగుతున్నది. ఈ దేశాలు ఈ డాక్టర్లను తయారు చేయడానికి ఏమాత్రం వెచ్చించవలసిన అవసరంలేకుండా జరిగిపోతున్నది. ఎందుకంటే ఈ డాక్టర్లు తమ మాతృదేశంలోనే వైద్య విద్య నేర్చుకొని రావడం జరుగుతున్నది.

అమెరికాలో ఒక డాక్టరుని తయారు చేయడానికి దాదాపు 50 వేల డాలర్లు ఖర్చు అవుతుంది. 1972 లో దాదాపు 7 వేలమంది విదేశీ వైద్యులు అమెరికాకు వెళ్లారు—అని శ్రీ వాల్డ్‌హీమ్ తమ నివేదికలో పేర్కొన్నారు. 7 వేలమంది అమెరికన్‌లను డాక్టర్లుగా చేయడానికి 350 మిలియన్ డాలర్లు ఖర్చయి వుండేది అని ఆయన తమ నివేదికలో తెలియ చేశారు.

మేధావులు విదేశాలకు వలస వెళ్ళకుండా నిరోధించడానికి శ్రీ కర్ట్ వాల్డ్‌హీమ్ కొన్ని మార్గదర్శక సూత్రాలను సూచించారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలు మేధావులు వలస వెళ్ళడాన్ని నిరోధించాలి. ఆ దేశాలు ప్రభుత్వ వ్యయంతో చదువు నేర్చిన తర్వాత విదేశాలలోనే స్థిరపడాలని పట్టుపట్టేవారిపై పన్నులు విధించాలి.

వలసవెళ్ళిన మేధావులకు బదులుగా అభివృద్ధి చెందిన దేశాలు శిక్షణ పొందిన సిబ్బందిని వర్ధమాన దేశాలకు పరిహారంగా పంపాలి.

జనరల్ అసెంబ్లీ విజ్ఞప్తి మేరకు నిపుణుల బృందం తోడ్పాటుతో తయారైన శ్రీ వాల్డ్‌హీమ్ నివేదిక సమితి వైజ్ఞానిక, సాంకేతిక, అభివృద్ధి కమిటీలో చర్చకు వస్తుంది. ఈ కమిటీ సమావేశాలు రేపటినుంచి ఇక్కడ ప్రారంభమవుతాయి.

న్యూ ఢిల్లీ, మార్చి 10: అమెరికా రాయబారి శ్రీ డేనియల్ మొయినిహాన్ సింగపూర్ ప్రధాని ఆహ్వానంపై నిన్న ఇక్కడనుంచి సింగపూర్ పర్యటనకు వెళ్ళారు.

రైల్వేగార్డులఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 10: సేవావేళ్ళను సవరించాలనికోరుతూ రైల్వే గార్డులు, "నిబంధనల మేరకు పని" చేయడమనే ఉద్యమాన్ని నేడు ప్రారంభించారు. దీనితో ఎన్నో ప్యాసింజరు, గూడ్సురైళ్ల రాకపోకలు కొంతసేపు ఆలస్య మయ్యాయి అని అఖిలభారత గార్డుల సంఘం కార్యదర్శి శ్రీ సి. ఎల్. ఉపాధ్యాయ తెలిపారు.

భువనగిరి సమితి ఉపాధ్యాయుల ధర్నా కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 10: చాలా కాలంగా అపరిష్కృతంగావున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భువనగిరి సమితి ఉపాధ్యాయులు మార్చి 12, 13, 14తేదీలలో బి. డి. ఒ. కార్యాలయంవద్ద ధర్నా జరపాలని నిర్ణయించారు.

ప్రతి సంవత్సరం యివ్వవలసిన ఇంక్రిమెంట్లు, సెలవు మంజూరు, సర్వీసు రిజిష్టర్ల పూర్తివంటి సమస్యలను సత్వరం పరిష్కరించాలని వీరు కోరుతున్నారు.

బల్గేరియా పర్యటనకు శ్రీమతి గాంధి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 10: ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి బల్గేరియాలో పర్యటించవలసిందన్న ప్రధాని శ్రీ స్టాంకో టోడొరోవ్ ఆహ్వానాన్ని ఆమోదించినట్లు నేడు వెలువడిన సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ఉభయ దేశాల ప్రధానులకు వీలైన తేదీలలో శ్రీమతి గాంధి బల్గేరియాలో పర్యటిస్తారు.

స్వదేశానికి బల్గేరియా ప్రధాని పయనం

బొంబాయి, మార్చి 10: బల్గేరియా ప్రధాని సాంకో తొడొరోవ్ భారత దేశంలో మూడు రోజుల పర్యటన ముగించుకొని నేడు స్వదేశానికి బయలుదేరి వెళ్లారు.

గార్షియా దీవిలో నౌకాస్థావరం: అమెరికన్ ప్రజల విమర్శ

వాషింగ్టన్, మార్చి 10: హిందూ మహాసముద్రంలోని డీగో గార్షియా దీవిలో సైనిక స్థావరాన్ని విస్తరింపచేయాలని అమెరికా రక్షణ శాఖ కార్యాలయం నిర్ణయించడాన్ని అమెరికన్ ప్రజలు విమర్శిస్తున్నారు.

ఈ ప్రతిపాదనను నిరసిస్తూ అమెరికన్ పత్రికలలో లేఖలు వెలువడుతున్నాయి. దక్షిణాసియాలో అమెరికన్ సైనిక కార్యకలాపాలను తగ్గించడం జరుగుతుందని అధికార పూర్వకంగా వెలువడుతున్న ప్రకటనలకు, గార్షియా దీవిలో సైనిక స్థావరాన్ని విస్తరింపచేయాలని నిర్ణయించడానికి పొత్తు కుదరడంలేదని, ఈ రెండూ పరస్పర విరుద్ధంగావున్నాయని అమెరికన్ పౌరులు తమ లేఖలలో విమర్శిస్తున్నారు.

వాషింగ్టన్ పోస్ట్ లో అమెరికన్ యూనివర్సిటీ ప్రొఫెసర్ శ్రీ పి. హెచ్. హిస్మత్ వ్రాసిన లేఖను 'టామ్' ఉటంకించింది. శ్రీ హిస్మత్ గార్షియా దీవికి సంబంధించి అమెరికా చేసిన నిర్ణయాన్ని తీవ్రంగా ఖండించారు. సోవియెట్ యూనియన్‌తో చర్చలు జరిపి, ఉద్రిక్తతలు సడలించడం జరుగుతున్నప్పటికీ, ఈ నిర్ణయం "ఆయుధాల పోటీని కొనసాగించినట్లుగానే" వున్నదని ఆయన వ్రాశారు.

ఐక్యరాజ్యసమితిలో బాంగ్లాకు వెంటనే సభ్యత్వం

సంయుక్త ప్రకటనలో ఇండియా, బల్గేరియాల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 10: ఐక్యరాజ్యసమితిలో బాంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇవ్వడాన్ని నిరోధించడానికి ఇప్పుడెట్టి కారణాలు లేనందున, సమితిలో బాంగ్లాదేశ్‌కు వెంటనే సభ్యత్వంఇవ్వాలని ఇండియా, బల్గేరియాలు నేడువిజ్ఞప్తిచేశాయి.

బల్గేరియా ప్రధాని శ్రీ స్టాంకో టోడొరోవ్ ఇండియాలో ఏడురోజులపాటు పర్యటించిన పిమ్మట వెలువడిన సంయుక్త ప్రకటనలో ఉభయదేశాల ప్రధానులు పై విజ్ఞప్తి చేశారు.

ఉపఖండంలో సుస్థిర శాంతిసాధనకు, సుహృద్భావ సాధనకు సిమ్లా, ఢిల్లీ ఒప్పందాలు ప్రధానమైనవనే విశ్వాసాన్ని ఈ ఇరువురు ప్రధానులు వ్యక్తం చేశారు.

ఇండియా, బల్గేరియాలమధ్య పరస్పర లాభదాయకమైన స్నేహసంబంధాలపట్ల కూడా వీరుభయులు సంతృప్తి వ్యక్తంచేస్తూ, ఈ సంబంధాలు ముస్ముందు అన్ని రంగాలలో మరింతగా బలపడగలవని వీరుభయులు అభిప్రాయపడ్డారు.

ఉపఖండంలో మామూలు పరిస్థితుల పునరుద్ధరణకు ఇండియా గైకొన్న చర్యలపట్ల బల్గేరియా ప్రధాని సంతృప్తి వెలిబుచ్చారు.

పశ్చిమాసియా విషయంలో పోరాటాన్ని వెంటనే నిలిపివేయాలనీ అంటే ఇజ్రేల్, గ్రీక్, అరబ్ ఆక్రమిత ప్రాంతాలను తమ అధీనంలో వుంచుకొనరాదని వారు కోరారు.

ఈ ప్రాంతంలో సుస్థిర శాంతికై ఐక్యరాజ్యసమితి తీర్మానాలను అమలు జరపాలని వీరు కోరుతూ జెనీవా సమావేశం ఏర్పాటుపట్ల, ఆక్రమిత అరబ్ ప్రాంతాలనుంచి ఇజ్రేల్ సేనల ఉపసంహరణపట్ల వారుభయులు ఈ సంయుక్త ప్రకటనలో హర్షం వ్యక్తంచేశారు.

ఆగ్నేయాసియాలో సుస్థిర శాంతి, భద్రతలను నెలకొల్పే ఉద్దేశంతో పారిస్ ఒప్పందంపై సంతకం చేసిన అన్ని దేశాలు, వియత్నాంలో సుస్థిర శాంతికి ఆ ఒప్పందం నిబంధనలను అమలు జరపాలని శ్రీమతి గాంధి శ్రీ టోడొరోవ్‌లు కోరారు.

నిరాయుధీకరణ విషయంలో ఈ రెండు దేశాలు ప్రపంచ నిరాయుధీకరణ సమావేశం ఏర్పాటు ప్రతిపాదనకు బలపరిచారు. అన్ని దేశాలు ఈ సమావేశంలో పాల్గొనాలని సంపూర్ణ సార్వత్రిక నిరాయుధీకరణకు ముఖ్యంగా అణ్వస్త్ర నిరాయుధీకరణను సాధించాలని అంతర్జాతీయ పర్యవేక్షణలో ఈ నిరాయుధీకరణ జరగాలని ఇండియా, బల్గేరియాల ప్రధానులు తమ సంయుక్త ప్రకటనలో స్పష్టంచేశారు.

నేడే మ. గం. 3 నుంచి ప్రారంభం
ఎయ్యమైన సరకులను కొనండి!! ప్రతిరోజు అదృష్ట బహుమానంగా ట్రాన్సిస్టర్ గెలువండి!!!
46 గంటలు బ్రహ్మాండమైన అమ్మకం
అసలు సిల్కు చీరలు
20%
మరియు చిట్టలు రెడీమేడ్ దుస్తులు
ఉగాది పండుగకోసం తక్కువ ఇవ్వబడును
వై. హెచ్. వెంకటరమణప్పాస్ కళ్యాణమందిర
(మహారాణి కాలేజి సమీపంలో) ప్యాలెస్ రోడ్, బెంగుళూరు-9.
కాలం కూడబెట్టండి నేడు మధ్యాహ్నం 3గం. నుంచి 9 గం. వరకు లక్కీ డ్రా రాత్రి 9గం. లకు. రేపటినుంచి: 12 నుండి 23 తేదీవరకు, రోజూ ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 2 గం. వరకు, సాయంత్రం 4 గం. నుంచి రాత్రి 8 గం. వరకు.

షాపు గుమాస్తాలందరికీ గ్రాట్యుటీ సదుపాయం

ఆంధ్రప్రదేశ్ దుకాణాల ఉద్యోగుల మహాసభ విజప్తి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఉత్తర్వుద్వారా కనీసం ఆరు నెలలు పనిచేసిన గుమాస్తాలకు 15 రోజులు వేతనం జీతం గ్రాట్యుటీగా చెల్లించే సదుపాయం కల్పించాలని నేటి ఉదయం ఇక్కడ వస్త్రలతలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ఆల్‌షాపు ఎంప్లాయీస్ ఫెడరేషన్ మహాసభ విజ్ఞప్తి చేసింది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గ్రాట్యుటీ విషయమై చట్టం తయారుచేసినప్పటికీ, ఆ చట్టానికి సరైన సవరణ జరగనందున గుమాస్తాలు, ఇతర షాపు ఉద్యోగులు ఆ సదుపాయాన్ని పొందలేక పోతున్నారని సభ పేర్కొన్నది.

ప్రభుత్వం ఈ విషయం గుర్తించేటట్లు చేసి షాపు ఉద్యోగులకోర్కెలుతీర్చడానికి సమైక్యంగా పోరాటం జరపవలసిన సమయం ఆసన్నమయినదని మహాసభలో పాల్గొనే నాయకులు అభిప్రాయ పడ్డారు.

షాపులు, ఎస్టాబ్లిష్‌మెంట్ నిబంధనలను ఉల్లంఘించే యజమానులకు పెద్దమొత్తాలు జరిమానా విధించి మూడు నెలలు జైలుశిక్ష విధించడానికి అవకాశమున్నందున అది అమలు జరపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఫెడరేషన్ అధ్యక్షులు శ్రీ పి. వాసుదేవ్ అధ్యక్షత వహించారు. నవంబరు 1 సెలవు స్థానంలో మే ఒకటవ తేదీ జీతంతోకూడిన సెలవుగా పరిగణించాలని అన్ని జిల్లా, తాలూకాలలో గుమాస్తాలు గృహములు నిర్మించుకోవడానికి ప్రభుత్వం తోడ్పడాలని కార్మిక సలహా సంఘంలో ఫెడరేషన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలని నిత్యావసరవస్తువులను గుమాస్తాలకు సరఫరా చేయాలని గుమాస్తాలకు విధిగా 8 గంటల పని నిబంధనను అమలు జరపాలని, యింతని సంఖ్య లేకుండా ప్రతీ షాపు గుమాస్తాకు ప్రావిడెంట్ ఫండ్, బోనస్ సౌకర్యాలుకల్పించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలుగైకొనాలని కార్మికుల కేసుల శీఘ్రతర పరిష్కారానికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ప్రత్యేకన్యాయస్థానం ఏర్పాటుచేయాలని కోరారు.

శ్రీయుతులు ఎం.ఎస్.కపర్ధి, అబ్బరాజు హనుమంతరావు, కంకర్ల వెంటయ్య, కే. సోమయ్య, (విజయవాడ హోల్‌సేల్ క్లాత్ షాపు ఎంప్లాయీస్ యూనియన్) ఎం. కోమరెడ్డి, గడ్డంసత్యనారాయణ, గుడివాడ రామారావు, పి. నాకరాజు, ఎమిగల భద్రయ్య, ప్రభృతులు ఉద్యోగుల సమస్యలపై మాట్లాడారు.

తమిళనాడులో రెండు కాంగ్రెసుల మధ్య మరింత ఏకీభావం

ఇండిపెండెంటు అభ్యర్థికి ఉభయపార్టీల మద్దతు

మద్రాసు, మార్చి 10: తమిళనాడు అసెంబ్లీలోని రెండు కాంగ్రెస్ పార్టీలు రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు ఇండిపెండెంట్‌గా పోటీచేయనున్న మాజీ ఆడిటర్ జనరల్ శ్రీ యస్. రంగనాథన్ (ఐ. సి. యస్.) ను బలపరుస్తాయి.

అసెంబ్లీ ఈ రెండు పార్టీలకు, చెందినవారు 19 మంది (పాత కాంగ్రెస్—13, కాంగ్రెస్) వున్నారు. మొదటి లెక్కింపులోనే కనీసం 34 ఓట్లు రావాలి.

శ్రీ రంగనాథన్‌కు మిగతా పార్టీల మద్దతు కోసం కూడా పాత కాంగ్రెస్ ప్రయత్నిస్తున్నదని, ఆయన విజయంపట్ల తమకు విశ్వాసం గలదని తమిళనాడు పాత కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రామచంద్రన్ చెప్పారు.

పార్టీ కార్యవర్గ సమావేశానంతరం ఆయన ఈ విషయం చెప్పారు.

ఇటీవల పుదుచ్చేరి, కోయంబత్తూరు ఎన్నికలలో రెండు కాంగ్రెస్ పార్టీల విజయాల పట్ల నేటి ఈ సమావేశం సంతృప్తి వ్యక్తం చేసినట్లు పార్టీ అధ్యక్షుడు శ్రీ రామచంద్రన్ చెప్పారు.

ఎన్నికలలో ఉభయ కాంగ్రెస్‌ల కార్యకర్తలు సన్నిహిత సహకారంతో పనిచేశారని, భవిష్యత్తులో ఆశాజనకమైన పరిస్థితిని ఈ ఎన్నికలు కల్పించాయని ఆయన చెప్పారు.

ఎన్నికలలో పోటీచేయడానికి కాంగ్రెస్, అన్నా డి. ఎం.కె. పక్షాలురెండూ రంగంలో ప్రవేశించడంతో ప్రతిపక్షాలన్నీ కలిసి ఒకే అభ్యర్థిని నిలబెట్టే అవకాశం పోయింది.

ముస్లింలీగ్ కూడా నేడు తన అభ్యర్థిని శ్రీ ఖాజా మొహిద్దీన్ పేరుతో ప్రకటించింది.

కేరళ నుంచి మార్క్సిస్టు, ముస్లింలీగ్ అభ్యర్థులనిర్ణయం

త్రివేండ్రం, మార్చి 10: కేరళనుంచి అభ్యర్థిగా పోటీ చేయడానికి పార్లమెంటు మాజీ సభ్యుడు శ్రీ వి. విశ్వనాథ్‌మీనన్ ను నిర్ణయించారు.

శ్రీ మీనన్ 1967 లోకసభ ఎన్నికలలో ఎర్నాకులంనియోజకవర్గంనుంచి ఎన్నికైనారు. అయితే, 1971 లో అదే నియోజకవర్గంలో శ్రీ మీనన్‌ను డాక్టర్ హెన్రీ ఆస్టిన్ ఓడించారు.

కేరళనుంచి ప్రస్తుతం మూడు రాజ్యసభ స్థానాలకు పోటీ జరుగుతున్నది.

ఇదేవిధంగాముస్లింలీగ్ అభ్యర్థిగా శ్రీ బి. వి అబ్దుల్లా కోయా వచ్చే రాజ్యసభ ఎన్నికలలో పోటీ చేయనున్నట్లు కూడా ప్రకటించారు.

హరిజన స్త్రీపై అత్యాచారం

ఘర్షణలో ముగ్గురి మృతి

న్యూ ఢిల్లీ, మార్చి 9: ఒక హరిజన స్త్రీపై అత్యాచారానికి పాల్పడిన ముగ్గురు హరిజన యువకులను అడ్డగించబోయిన సందర్భంగా జరిగిన సంఘర్షణలో కత్తిపోటుకు గురియై మొన్నరాత్రి ఇక్కడ ముగ్గురు వ్యక్తులు అక్కడికక్కడే మరణించారు. గాయాలు తగిలిన మరొకరిని ఆస్పత్రిలో చేర్చారు.

ఈ స్త్రీపై సాటి కులస్థులే అత్యాచారం చేయడం సహించలేక పేరేకులస్థులు అడ్డుకొనగా యీ ఘర్షణ జరిగింది. ఇంతవరకు 35 మందిని అరెస్టు చేశారు. ఈ ఘర్షణలో హత చేయబడినవారి కుటుంబాలకు రు. 5 వేలు చొప్పున ఆర్థిక సహాయం చేసినట్లు పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ వి. కె. కపూర్ ప్రకటించారు.

విద్యుత్ ఉద్యోగుల ప్రత్యక్ష చర్య

తాత్కాలిక సహాయం ఇవ్వనిపక్షంలో

విజయవాడ, మార్చి 10: వేతనాల సవరణ కేంద్ర కమిటి నిర్ణయానుసారం 1973 అక్టోబరు 1 నుండి ఎలెక్ట్రిసిటీ ఉద్యోగులకు రు. 30 లు తాత్కాలిక సహాయం అందజేయడానికి అంగీకరిస్తూ ఆంధ్రప్రదేశ్ ఎలెక్ట్రిసిటి బోర్డు అధికారులు వెంటనే ప్రకటన చేయాలని, లేనిచో ఉద్యోగులు ప్రత్యక్ష చరకు దిగగలరని బకిర్నుక్ నోటీసు యిచ్చినట్లు విద్యుత్ ఎంప్లాయీస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. అవతారం నేడొక ప్రకటనలో తెలిపారు.

34 షిల్లింగులకు ఒక ఆఫ్రికన్

బెర్లిన్, మార్చి 10: గతంలో వలెనే, ఇప్పుడుకూడా ఆఫ్రికా ఖండంలో బానిసవ్యాపారం ఇంకా కొనసాగుతూనే ఉన్నది.

పోర్చుగల్ నేటికీ ప్రతిఏటా దాదాపు లక్షమంది ఆఫ్రికన్లను దక్షిణాఫ్రికా గనుల యజమానులకు విక్రయిస్తున్నదట. లిస్బన్, ప్రిటోరియాల మధ్య కుదిరినఒక ఒప్పందంక్రింద పోర్చుగల్ మొజాంబిక్ నుంచి ఈ వ్యాపారాన్ని నిర్వహిస్తున్నట్టు అధికారవార్తలు తెలియజేస్తున్నవి.

దక్షిణాఫ్రికా గనుల యజమానులు ప్రతి బానిస''కు 34షిల్లింగుల చొప్పున మొజాంబిక్ వలన అధికారులకు చెల్లిస్తున్నట్లు సిడెక్ వార్తాసంస్థ వెల్లడించినది.

చెమటోడ్చి కాయకష్టంచేసే ఈ "బానిస లకు చివరకు సగం జీతం మాత్రమే దక్కుతున్నది. మిగిలిన సగం వేతనంమొజాంబి వలన అధికారులకు చెల్లిస్తున్నారు.

పూనాలో అల్లరిమూకపై పోలీసుల కాల్పులు

పూనా, మార్చి 10: గతరాత్రి ఇక్కడ కంటోన్మెంట్ ప్రాంతంలోని చింపురా,బాబాలన్ రోడ్డులో రాళ్ళు రువ్వ సాగిన జనాన్ని చెదరగొట్టడానికై పోలీసులు మొదట బాష్పవాయువు ప్రయోగించి, కనీసం ఆరు తుపాకి తూటాలు పేల్చారు.

జనం ఒక పోలీస్ వాన్‌పై దాడిచేసి, దాని అద్దాలను పగలగొట్టిన పిమ్మట పోలీసులు రాత్రి 10—15 గంటలకు ఈకాల్పు జరిపారు. అంతకుముందు జనం ఒక ఆటో రిక్షాను రోడ్డుపై తల్లకిందులుచేసి, ఇష్టం వచ్చినట్లు రాళ్ళు, సోడా సీసాలు విసిరారు.

టాంజానియా అర్జెంటీనాల మధ్య దౌత్య సంబంధాలు

దార్ ఎస్ సలాం, మార్చి 10: టాంజానియా అర్జెంటీనాలు తమ రెండుదేశాలమధ్య సంబంధాలను పటిష్ఠం చేసుకోడానికి దవుత్య సంబంధాలను నెలకొల్పుకోడానికి అంగీకరించినట్లు 'టాస్' ప్రకటించింది.

సాగర్ ఆయకట్టుదారుల సమస్యలపై ఉన్నతాధికారసంఘం

ఏర్పాటుకు కృషిచేయగలనని నరసారావుపేట సభలో శ్రీ రఘురామయ్య హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

నరసారావుపేట, మార్చి 10: నాగార్జున సాగర్ ఆయకట్టుదారులను చాలా కాలంగా వేధిస్తున్న సమస్యలను పరిష్కరించడానికి ఉన్నతాధికార సంఘాన్ని నియమించే అంశంపై తాను ముఖ్యమంత్రితో సంప్రదించగలనని, పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్న యిక్కడ సాగర్ ఆయకట్టుదారులకు హామీని యిచ్చారు.

నరసరావుపేటలో జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు.

ఆహారసమస్య పరిష్కారంకానిదే దేశాభివృద్ధి కార్యక్రమాలు సుగమంగా కొనసాగవని ఆయన పేర్కొన్నారు.

అయితే ప్రపంచ వ్యాప్తంగా ఏర్పడిన ఎరువులకొరత సమస్య మన ఆహారరంగాన్ని మరింతగా ప్రభావితం చేసినదని ఆయన అన్నారు.

ప్రజలు నిత్యజీవితం గడుపక వాహా యిబ్బందులు పడ్తుంటే కొందరు రాజకీయ నాయకులు మంత్రి పదవులకై ప్రాకులాడడం విచారకరమని, ఆయన ఆందోళనవెలిబుచ్చారు.

అంతేకాక దేశ ఆర్థిక ప్రగతిదృష్ట్యా పరిశ్రమలలో, నిత్యజీవితరంగంలో 5 ఏళ్ళ పాటు సమ్మెలు, లాకౌట్లపై మారటోరియం ప్రకటించాలని, ఆయన హితవు చెప్పారు.

పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ యీ బహిరంగసభకు అధ్యక్షత వహించారు.

ఆయన ప్రసంగిస్తూ సామాన్య ప్రజల శ్రేయస్సుకై కాంగ్రెస్ కృషి చేస్తున్నదని అభిభాషించారు.

మాజీమంత్రి శ్రీమతి బి. జయప్రద ప్రసంగిస్తూ సాగర్ నీటిని వినుకొండ వరకు సరఫరా చేయాలని" కోరారు.

మాజీ ఎం. ఎల్. ఎ. శ్రీ సిహెచ్. హనుమయ్య యీ సందర్భంగా ప్రసంగిస్తూ ఎరువులకొరత ఎంతతీవ్రంగా వున్నదీ వివరిస్తూ స్వీయ అనుభవాన్ని ఉటంకించారు.

తన పలుకుబడిని ప్రయోగించి బస్తా రు. 220 లు వంతున 250 బస్తాల ఎరువులు కొనగలిగాననని, యీ దుస్థితిలో రైతులు ఎన్ని యిబ్బందులకుగురి అవుతారో భగవంతునికి ఎరుక—అని ఆయన అన్నారు.

శ్రీయుతులు వై. వెంకటరావు (ఎం. ఎల్. ఎ), కె. బుచ్చయ్య, ఎం. వి. చౌదరి ప్రభృతులు ప్రసంగించారు.

ఈ బహిరంగసభ జరిగేస్థలాన్ని శ్రీ రఘురామయ్యను దీపాలంకరణ చేసిన కారులో వూరేగింపుగా తీసుకువచ్చారు.

మాచర్ల,నారసంపూడి, బెప్పిచర్లలలో కూడా **ఆయనకు ఘనంగా స్వాగతం చెప్పారు.**

భారత అధికారికి న్యూయార్క్ యూనివర్శిటీ డాక్టరేట్

న్యూ ఢిల్లీ, మార్చి 10: 'సెక్యూరిటీ కౌన్సిల్‌లో ఏకాభిప్రాయ సాధన— శాంతి సాధన కృషిలో ఒక పరిశీలన అను అంశంపై 600 పుటల థీసిస్ ను వ్రాసినందుకు విదేశాంగ మంత్రిత్వశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ ఇస్కరన్ సింగ్‌తేజాకు న్యూయార్క్ యూనివర్శిటీ డాక్టరేట్ ఆఫ్ ఫిలాసఫీ డిగ్రీ ప్రదానంచేసి, గౌరవించింది.

యూనివర్శిటీలో చదవకుండా సర్వీసులో వుంటూ ఆటువంటి పరిగణన పొందిన ప్రథమ భారతీయ అధికారి శ్రీ తేజా. శ్రీ తేజా న్యూయార్క్‌లోని మిత్రరాజ్య సమితి కార్యాలయంలో భారతదేశ శాశ్వతప్రతినిధివర్గంలో వున్నప్పుడు (8ఏళ్ల క్రితం) పెద్ద ప్రపంచ సంఘర్షణలనుపరిష్కరించడంలో భద్రతకుగల స్థానంపై సమగ్రంగా పరిశీలన జరపాలన్న ఆలోచన వచ్చింది.

రాజ్యసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ ఆర్. నరసింహారెడ్డి

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 10: రాష్ట్రం నుంచి రాజ్యసభలో ఆరు స్థానాలకు జరుగనున్న ద్వైవార్షికఎన్నికలలో ఆరవ అభ్యర్థిగా శ్రీ ఆర్. నరసింహారెడ్డి పోటీచేయబోతున్నారు.

శ్రీ రెడ్డి అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ అధ్యక్షుడు ఆమోదించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావునేడిక్కడవిలేఖరులకుతెలియజేశారు.

కాంగ్రెస్‌పార్టీ ఈ ఆరుస్థానాలకు పోటీ చేస్తున్నది. కేంద్రకమ్యూనికేషన్లశాఖమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ ఎం. ఆనందం, శ్రీ వి. సి. కేశవరావు నేడు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. శ్రీ కె. వి. రఘునాథరెడ్డితో సహా నలుగురు అభ్యర్థులు ఇంతవరకు తమ నామినేషన్లను దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థులు శ్రీ యూనస్ సలీం, శ్రీ ఆర్. నరసింహారెడ్డి సోమవారం తమ నామినేషన్లను దాఖలు చేస్తారు.

మే 10న యూనివర్శిటీ సిబ్బంది కోర్కెలదినం

న్యూఢిల్లీ,మార్చి 10: తమ అభ్యర్థనలను ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు మే10న అభ్యర్థనల దినంగా పరిగణించాలని అఖిలభారత యూనివర్శిటీ ఉద్యోగుల సమాఖ్య జాతీయ కార్యవర్గం దేశం అంతటా గల యూనివర్శిటీల, కాలేజీల నాన్ టీచింగ్ సిబ్బందికి నిన్న విజ్ఞప్తి చేసింది.

సూయజ్ పునర్నిర్మాణానికి ఈజిప్టు బృహత్‌పథకం

కయిరో, మార్చి 10: యుద్ధ బీభత్సం వల్ల దెబ్బతిన్న సూయజు కాల్వ ప్రాంత నగరాలను, సినాయ్ ద్వీపకల్పాన్ని పునర్నిర్మించడానికి ఈజిప్టు 900 కోట్ల డాలర్ల వ్యయమయ్యే ఒక పంచవర్ష ప్రణాళికను సిద్ధం చేసింది.

ఈజిప్టు పునర్నిర్మాణ శాఖ మంత్రి శ్రీ ఎ. ఉస్మాన్ నిన్న సూయజు కాల్వ ప్రాంతం ఆర్థికాభివృద్ధికి ప్రభుత్వ బృహత్ పథకాల గురించి వివరిస్తూ, ఈజిప్టుకు గల అపారమైన పారిశ్రామిక, వ్యవసాయ వనరులపై తగిన పెట్టుబడి పెడితే దేశంలో సదేళ్ళలో సంక్షేమ రాజ్యంగా మారగలదని అన్నారు.

గత అక్టోబర్‌లో మంత్రి అయిన శ్రీ ఉస్మాన్ నిన్న ప్రప్రథమంగా విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ఈ పునర్నిర్మాణ పథకానికి అయ్యే వ్యయం మూడింట ఒకవంతును రక్షణ బడ్జెట్‌ను తగ్గించడం ద్వారా సమకూర్చడం జరుగుతుందని, మిగతా నిధులు అమెరికా, యూరప్, జపాన్, సంపన్నమైన ఆయిల్ దేశాల నుంచి లభించగలవని వివరించారు.

ఈ బృహత్ పథకంలో విదేశీ మారకద్రవ్యాన్ని ఆర్జించే పెద్ద టూరిస్టు నగరాలను నిర్మించాలని, సినాయ్‌లో ఎరువులు సిమెంట్ ఫ్యాక్టరీలను నిర్మించాలని తలపెట్టారు.

వచ్చే రెండేళ్ళలో సినాయ్ కాల్వక్రింద సినాయ్‌వరకు ఐదు భూగర్భ సొరంగాలను కార్లు, రైళ్ళ రాకపోకలకు నిర్మించడం జరుగుతుందని, 25 కోట్ల డాలర్లు వ్యయమయ్యే ఈ సొరంగాలద్వారా సినాయ్‌లో కొత్త నగరాలకు నైల్‌నది నీటిని సరఫరా చేస్తారని ఆయన చెప్పారు.

1967, 70, 73 లలో ఇజ్రాయిల్‌తో యుద్ధాలవల్ల స్వస్థలాలనుంచి శరణార్థులుగా వెళ్ళిపోయిన 10 లక్షలమంది మూడేళ్ళలో తిరిగి రాగలరని శ్రీ ఉస్మాన్ అన్నారు.

పోర్ట్ సయ్యద్‌ను విదేశీ వాణిజ్య, పరిశ్రమలను ఆకర్షించడానికి స్వేచ్ఛా మండలంగా ప్రకటించగలమని కూడా ఆయన చెప్పారు.

ఇస్మాయిలియా, పోర్ట్‌సయ్యద్, సూయజు నగరాల పునర్నిర్మాణం, సినాయ్‌లో కొత్త నగరాల పునర్నిర్మాణానికి, సినాయ్ కాల్వను విస్తృతం చేసే ఈజిప్టు బృహత్ పథకంతో సంబంధం వుండదని శ్రీ ఉస్మాన్ చెప్పారు.

ప్రభుత్వ డ్రైవర్లకు కరువు భత్యం హెచ్చింపునకై విజ్ఞప్తి

హైదరాబాద్,మార్చి 10: ఉగాదినాటికి కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులతో సరిసమానంగా ప్రభుత్వ డ్రైవర్లకు సిటీ అలవెన్సు, కరువుభత్యాన్ని ఇవ్వవలసిందిగా రాష్ట్రప్రభుత్వ డ్రైవర్ల సెంట్రల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ కె. ఎం. రసూల్ ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రైల్వే ప్రదర్శన

ముఖ్యమంత్రిప్రారంభోత్సవం

హైదరాబాద్,మార్చి 10 సికిందరాబాదులోని రైలు నిలయంలో మూడవ వార్షిక రైలు ప్రదర్శనకు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ప్రారంభోత్సవం చేశారు.

దక్షిణమధ్య రైల్వే జనరల్ మేనేజర్ శ్రీ పి. ఎస్.శివలే ముఖ్యమంత్రికి ప్రదర్శనలో ఏర్పాటుచేయబడిన స్టాల్‌లను చూపించారు. ప్రదర్శనలోవిజయవాడ, హైదరాబాదు సోలాపూర్ డివిజన్ల స్టాల్‌లను కూడా ఏర్పాటుచేశారు.

రైల్వే పనివారలకు వారి కుటుంబ సభ్యులకు సహాయం చేసే నిమిత్తం సాంఘిక సంక్షేమ పథకాలకై నిధులను వసూలు చేయడానికి దక్షిణ మధ్య రైల్వే మహిళాసంస్థవారు ప్రతిఏటా ఈ ప్రదర్శనను ఏర్పాటు చేస్తున్నారు.

సెంట్రల్ రైల్వేలో రైలు ప్రమాదం

ఐదుగురి మృతి

గ్వాలియర్, మార్చి 10 సెంట్రల్ రైల్వేలోని సిర్సిపూర్ బీర్వార్ స్టేషన్‌ల మధ్య నిన్న గ్వాలియర్ వెళ్ళే రైలుకు చెందిన రెండు బోగీలు పట్టాలు తప్పిన కారణంగా అప్పటి కప్పుడే ఐదుగురు మరణించారు. 44 మంది గాయపడ్డారు.

ఈ ప్రమాదంలో గ్వాలియర్‌కు 140 కి. మీ దూరంలకి జరిగింది. గాయపడినవారిలో పలువురిని మెరినా ఆస్పత్రిలో చేర్చారు. పట్టాలుతప్పిన రెండు బోగీలు బాగా దెబ్బ తిన్నవి.

గాయపడినవారిలో నలుగురి పరిస్థితి ప్రమాదకరంగావుంది. అంతేగాక రైలుకు కాపలాగావున్న మధ్యప్రదేశ్ ప్రత్యేకసాయుధ సిబ్బందిలో ఐదుగురు కానిస్టేబుల్స్‌కూడా గాయపడ్డారు.

ప్రముఖ కవి శ్రీ శశాంక మృతి

హైదరాబాద్, మార్చి 10: ప్రముఖకవి రచయిత శ్రీ శశాంక (శ్రీ ఒగేటి వెంకట సుబ్బారావు)మొన్నరాత్రి ఇక్కడగుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 45 సంవత్సరాలు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీ శశాంక వెంకటపార్వతీశ్వర కవులలో ఒకరైన ఒలేటి పార్వతీశంగారి రెండవ కుమారుడు శ్రీ శశాంకరచనలలో నయా జమానా" స్వరలహరి" ముఖ్యమైనట్టివి.

విజయవాడ ఆకాశవాణి కేంద్రం డైరెక్టరు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు శ్రీ శశాంక ఆకస్మిక మృతికి సంతాపం వెలిబుచ్చారు.

ఆల్కహాలుతో నడిచేపంపుసెట్లు

తమిళనాడులో ప్రవేశ పెట్టడానికి యోచన

న్యూఢిల్లీ, మార్చి 10: వ్యవసాయ కార్యక్రమాలకు ఉపయోగించే పంపుసెట్లను తిప్పడానికి యికనుండి పెట్రోలు లేదా డీసెల్ ఆయిల్‌కు బదులు ఆల్కహాల్ వాడవచ్చునట. దీనివల్లచాలా డబ్బు ఆదా అవుతుంది. అంతేకాక, పెట్రోల్, డీసెల్ ఆయిల్ సంక్షోభం వల్ల పంపుసెట్లను మూసివేయ వలసిన అవసరముండదు.

అయితే, ఈ పంపుసెట్ల నిర్మాణంలో కొంత మార్పు చేయవలసి ఉంటుంది. డీసెల్ ఆయిల్ ఇంధనాన్ని దహించడానికి అనువుగా వున్న యీ సెట్లను ఆల్కహాల్‌ను దహించడానికి అనువుగా మార్పు చేయవలసి ఉంటుందన్నమాట. ఈ రకం మార్పులను ఢిల్లీలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ సంస్థ ఇంజనీర్లు చేస్తున్నారు. వారే పెట్రోలుకు బదులు ఆల్కహాల్‌ను ప్రత్యామ్నాయంగా ఇంధనంగా సూచించారు.

వివిధ పరిశ్రమలకి అనుబంధ వస్తువుగా వుత్పత్తి అయ్యే ఆల్కహాల్‌లో యిథిడైల్ ఆల్కహాల్ 95 శాతం, నీరు 5 శాతం వుంటాయి. ఈ నీరు వున్నప్పటికీ దీనిని ఇంధనంగా వాడవచ్చునట. ఇందుకు అనువుగా పంపుసెట్ల నిర్మాణంలో ఒక మార్పును డాక్టర్ హెచ్. బి. మాథుర్ చేశారు.

ఇది యిలా ఉండగా, ఒక్క తమిళనాడులో పంచదార పరిశ్రమనుండి ఏటా80 లక్షల లీటర్ల ఆల్కహాలు ఉత్పత్తి అవుతుంది. అందుచేత దీనిని ఉపయోగించి పంపుసెట్లను నడపడానికై యీ ప్రభుత్వం ఆలకిస్తున్నది. ఢిల్లీలకిని ఐ. టి. ఐ. సంస్థకు వెళ్ళి తమిళనాడు అధికారుల ఆల్కహాలుతోనడిచే పంపుసెట్లనుచూసి వచ్చారు. వచ్చేనెల నాటికి యీ కొత్త పంపుసెట్లుసిద్ధమై తమిళనాడులోనీటిని ఉపయోగిస్తాయి.

పోతే ఆల్కహాలు లీటరు 50 పైసలకు కిడుతుంది. పెట్రోలు ధరలో యిది అరవ వంతు.

కృష్ణాజిల్లాలో సహకార చక్కెర ఫ్యాక్టరీ

విజయవాడ,మార్చి 10: కృష్ణాజిల్లా సేరి వరసన్నపాలెంసద్ద హనుమాన్ సహకార చక్కెర ఫ్యాక్టరీనిఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు జిల్లా సహకార అధికారి శ్రీ ఎల్. నారాయణ రెడ్డి తెలిపారు. షేరుధనం విలువ రు. 500 నిర్ణయించినట్లు కూడా ఆయన చెప్పారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ బహుళ తదియ

1974 మార్చి 11, సోమవారం

బహుళ తదియ వ. 11-51

చిత్త సా. 6-48 వరకు

వర్జ్యం: రా. 12-28 మొ 2-04లకు

లేఖలు:

తిరుపతి దేవస్థానం నిధులతో అన్ని హంగులుగల ఆసుపత్రి

ఆర్యా, తిరుమల—తిరుపతి దేవస్థానం నిధులతో విజయవాడ వంటి ప్రాంతంలో అన్ని సదుపాయాలు గల చక్కని ఆసుపత్రిని రు 2 కోట్లతో నిర్మించడం అవసరం. ఈ విషయంలో తమిళనాడు రాష్ట్రంలోని రాయవెల్లూరులోని క్రిస్టియన్ మిషన్ కాలేజి ఆసుపత్రిని ఆదర్శంగానూ నమూనాగానూ తీసుకోవచ్చు.

తిరుపతి దేవస్థానం నిధులను పరిశ్రమలలో పెట్టుబడిగా పెట్టడం సమంజసమా? కాదా? అనువిషయంపై ఆంధ్రప్రభ దినపత్రికలో పలువురు అభిప్రాయాలు వెలిబుచ్చారు. పరిశ్రమలపై నిధులు మదింపు చేయడం తప్పని ఎవరూ అనరు.

అయితే భక్తులు దేవునికి సమర్పించినవిధులనుతిరిగి ఎక్కువమంది ప్రజలకు ప్రయోజనం కలిగించేవిధంగా ఖర్చుచేయడం అవసరమని అందరూ ఒప్పుకుంటారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఇంతవరకు అన్ని సదుపాయాలు కలిగిన సమగ్రమైన ఆసుపత్రి ఒక్కటికూడా లేదు. విజయవాడలో జనరల్ ఆసుపత్రి నిర్మించడానికి లోగడ 80ఎకరాల స్థలాన్ని సేకరించిఉంచారు. ఇప్పటికీ అస్థలం ఆలాగువేయున్నది. జనరల్ ఆసుపత్రిని ప్రభుత్వ నిధులతో నిర్మించాలంటే ఆర్థిక క్లిష్ట పరిస్థితుల నెదుర్కొంటున్న ఈరోజులలో రాష్ట్ర ప్రభుత్వానికి సాధ్యంకాని పని. అందువలన తిరుమల—తిరుపతి దేవస్థానానికి ఏటా భక్తులు సమర్పిస్తున్న నిధులు రు. 10 కోట్ల నుండి ఒక ఏడాది రు 2 కోట్లు తీసి ఆసుపత్రిని నెలకొల్పడం సముచితంగా ఉంటుంది.

మిగిలిన రు 8 కోట్లతో భక్తులకు సదుపాయాలు సమకూర్చవచ్చును.

ఈ ఆసుపత్రిలో పనిచేయడానికిరాష్ట్రంలోను, రాష్ట్రేతర ప్రాంతాలలో ఉద్యోగం చేసి పదవీవిరమణ చేసినప్రముఖ ప్రొఫెసర్లు, లెక్చరర్లు, డాక్టర్లు, సర్జనులు నిపుణులు మొదలగువారిని తీసుకుని సలహా సంప్రతింపులను పొందవచ్చు. పేదవారికి ఉచితంగాను డబ్బున్నవారి నుండి వారి ఆర్థిక పరిస్థితి ననుగుణంగా ఫీజులను వసూలుచేసి ఆసుపత్రిని నిర్వహించవచ్చు. ఆవిధంగా పేదలకు ఉచిత వైద్య సహాయం అందజేయడానికి వీలవుతుంది.ధనికులకు ఉత్తమవైద్య సహాయం లభిస్తుంది. దేవస్థానం అవిధుల వినియోగం వల్ల హిందూమత ప్రచారానికి ఈఆరోపణంగా వీలుకలుగుతుంది. ఈ విషయాన్ని పెద్దలు, ప్రభుత్వం, దేవస్థానం పాలనాధికారులు సానుభూతితో పరిశీలించగలరని ఆశిస్తున్నాను.

డాక్టర్ జంధ్యాల శంకర్,
విజయవాడ—2.

ఆర్యా, పరిశ్రమలపెట్టుబడికి స్వామి నిధులు దుర్వినియోగం జరుగబోయే తరుణంలో విమాలు వ్రాసిన సంపాదకీయం చాలా చక్కగా ఉన్నది. నేడు తిరుపతిని దర్శించే యాత్రికులు ఎక్కువమంది సామాన్య స్థితిలోనివారు ఎన్నో యాతనలకు గురి అవుతున్నారు. దేవస్థానం నిధులు తిరుపతి యాత్రికుల సౌకర్యంకోరకు, రాష్ట్రంలో జీర్ణావస్థలో యుండి విధులు తక్కువగల దేవాలయాల లభివృద్ధికి వినియోగించుట సమంజసము. స్వామివారి నిధులు పరిశ్రమలకు వినియోగించు టాదిని కేటలక్సీగా చేయుట విచారకరం.

మాచిభోట్ల వెంకటేశ్వర్లు,
రాజమండ్రి.

ఆర్యా, దేశంలో అనాథ బాలురు, బాలికలు ఉన్నారు. వికలాంగులు ఉన్నారు. "మానవ సేవయే మాధవ సేవ"గా భవించి స్వామివారి నిధులు వారికోసం సద్వినియోగము చేయాలి. పైగా నిధులకు మూల కారకులైన యాత్రికులకు ఎన్నో సౌకర్యాలు కలిగించవలసివున్నది. యాత్రికుల సంఖ్యతో పోల్చినపుడు ప్రస్తుతమున్న సౌకర్యములు అసంపూర్ణములనతప్పదు. పరిశ్రమలు లాభసాటిగా ఉన్నప్పుడు పెట్టుబడి పెట్టువారు ముందుకు ఎప్పుడూ వస్తారు. ధర్మకార్యములకు ఖర్చు పెట్టువారు తక్కువ శాతం కనుక స్వామివారి నిధులు పరిశ్రమలలో పెట్టుట సమంజసం కానేరదు.

.వి. రమణారావు
విజయవాడ—11

ఆర్యా, ఆంధ్రుల ఇలవేలుపు శ్రీ వేంకటేశ్వరుని పారిశ్రామిక వేత్తగా మారుస్తున్నారని నేను చాలాబాధ పడ్డాను. యాత్రికులకు సౌకర్యాలు కలిగించిధర్మకర్తల సంఘం క్షేత్రాభివృద్ధిచేయాలి. ఈ నిధులతో పండితపోషణ పురాణములు, వేదములు కాపాడుట, హరిదాసుల సత్కరించుట, వేదపాఠశాలలను నెలకొల్పుట,శిథిల దేవాలయాల పునరుద్ధరణ చేయవలసిన కర్తవ్యం ధర్మకర్తలమీద ఉంది.

బి. గణేశ్వరరావు
విశాఖపట్నం—2

ఆర్యా, బహుళ ప్రజానీకానికి సంబంధించిన ఒక ముఖ్యాంశంపై, మీ సంపాదకీయం గణనీయమైన, ఆసక్తి దాయకమైన చర్చనే రేపింది.

శ్రీస్వామి నిధులను ప్రజోపయోగ నిరంతరం గానూ, ఆముష్మిక చింతకుల సౌకర్యాల కల్పనకు, దైవ సంబంధములైన కార్యక్రమాలకు దోహద కరంగానూ పథకాలు రూపొందించవచ్చు.

సంస్కృతాది విజ్ఞాన సర్వస్వాల్ని, సాహిత్య సర్వస్వాన్ని, తాళపత్రాది గ్రంథాల నుండి ఉద్ధరించి ముద్రణకు నోచుకునే వెరపు కల్పించవచ్చు.

తాత్కాలికములూ, పాంచభౌతికములూ అయిన శరీరాలకు వలసిన అవసరాలను తీర్చే పరిశ్రమలతోబాటు శాశ్వతములూ, పారమార్థికములై, ఆలవుకిక జ్ఞాన సంపత్తిని పరిరక్షించే సర్వోత్తమ ప్రణాళికలుకూడా ఈ విధంగా రూపొందించవచ్చు.

"రమణ"
విజయవాడ

ఆర్యా, తిరుపతి దేవుడు రాష్ట్రమునకు కాక ముతేక యావత్ భారత ప్రజలకు నమ్మికను కల్గించిన దైవము స్వామివారి నిధులను పరిశ్రమలకు పెట్టుబడి పెట్టేకంటే బీద వారికి, వికలాంగులకు, అంగ విహీనులకు సేవా కేంద్రాలు, శరణాలయాలు స్థాపించు వారికోసం వినియోగించటం, యాత్రికుల సదుపాయాలకు, ఆధ్యాత్మిక ప్రచారానికి, సంస్కృత భాషాభివృద్ధికి తిరుమలను ఆకర్షణీయంగా చేసేందుకు వినియోగించటం అత్యవసరం, శ్రేయస్కరం.

శ్రీమతి ఎ. అరుంధతీబాయి, ఏలూరు.

ఆర్యా, ప్రభుత్వంవారికిపారిశ్రామికీకరణంగావాల్సి పెట్టుబడులకోసం స్వామినిధులు కావలసివచ్చినవా? మద్యనిషేధ చట్టాన్ని తీసివేశారు, లాటరీలు నడిపారు, ఇప్పుడు ప్రజల వద్దనుండి వసూలుచేసే పన్నులు చాలకస్వామివారి నిధులను వినియోగించాలని ఆలోచిస్తున్నారు. భక్తుల విశ్వాసంతో భక్తితో, ముడుపులు, కానుకలు ఎలాంటి వత్తిడులు లేకుండా స్వచ్ఛందంగా సమర్పించుకుంటున్నారే! అటువంటి నిధులను భక్తులకు సౌకర్యాలకోసం వినియోగించవచ్చు. మహాక్షేత్రమైన తిరుపతిలో ఎండకు ఎండి, వానకు తడిసే అనేకమంది దరిద్రనారాయణులకు రక్షణ, వసతి సౌకర్యములు కల్పించాలి. అనాథబాల బాలికల పెంపకానికి యీ ధనాన్ని వ్యయం చేయవచ్చు. మానవకళ్యాణానికిముఖ్యమైన ఆధ్యాత్మికప్రచారానికి అధిక ప్రాధాన్యం యివ్వాలి. అందులకు స్వామివారి నిధులు వ్యయం చేయాలి.

పొన్నెకంటి పట్టాభి రామారావు,
పొన్నెకల్లు.

ఆర్యా, మన రాష్ట్రం అన్ని రాష్ట్రాలకన్నా అన్ని విషయాలలోనూ వెనుకనే ఉన్నది. చదువుకున్నవారికి తగిన ఉద్యోగ సదుపాయం లేదు. ప్రజల జీవనోపాధిని దృష్టిలో పెట్టుకుని పరిశ్రమలను స్వామివారి నిధులతో రాష్ట్రమంతటా పెట్టుట మంచి పని అని భావిస్తున్నాను.

అడుసుమిల్లి ప్రకాష్‌నాయుడు, లింగవరప్పాడు.

గ్రహబలం

12-3-74 మంగళవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ చవితి పగలు 11—25 కు, స్వాతి రాత్రి 7—08 ఈరోజు పగలు 11—35 తరువాత వర్జ్యమును గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము చేయవచ్చును.

మేషం: శ్రమగల కార్యాలు అధికంగా వున్నా ఓర్పు చూపుతే కొంత ఫలితంవుంటుంది. అయితే నిరంతరాలోచనలు — నిద్రాభంగం సంభవం కావచ్చు.

వృషభం: ప్రయాణాలలో అన్నివిధాల మెలకువ చూపండి. విషజ్వర శ్రమ బాధ లుండవచ్చు. ముఖ్య కార్యాలు వాయిదా వేయండి. వృత్తిలో అధిక మయిన శ్రమ — కుటుంబ సమస్యలు సంభవం.

మిథునం: కళత్రారోగ్యం బాగుండదు. బరువు బాధ్యతలుగల కార్యక్రమాలు అధికంగా వుంటాయి. వృత్తిలో శ్రమానంతర ఫలితం వుంటుంది.

కర్కాటకం: శత్రు రోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. చేసిన ప్రయత్నాలు నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి.

సింహం: ఒకవైపు శత్రు రోగ ఋణాల ప్రభావం మీ ఆలోచనలు పాడుచేసినా మరొకవైపు వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

కన్య: సుఖ — శాంతులకై పరితపిస్తారు. వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యత. వ్యాపార రంగంలో తీవ్రమయిన పోటీ సంభవం.

తుల: అనుకూల మయిన రోజు. సాహసంతో సాగించిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి వ్యాపార రంగాలలో మీ కృషి రాణిస్తుంది.

వృశ్చికం: కుటుంబ ఆర్థిక సమస్యలతో సతమత మవుతారు. వృత్తి వ్యాపారాలు చికాకు కలిగిస్తాయి. పెట మాటలలో చొరబడటం విడచి మౌనంగా కార్యాలు సాధించండి. ప్రయాణ సూచన లుంటాయి.

ధనుస్సు: ఏదో ఆవేశం మిమ్మల్ని వెంటాడి పట్టుదలలకు కోపతాపాలకు దారితీయవచ్చు. పాపకార్యాలపై ఆసక్తి చూపవచ్చు. ఓర్పు అవసరం.

మకరం: వ్యయ ప్రయాసలు గల కార్యక్రమాలు అధికంగా వుంటాయి. ప్రయాణాలలో మెలకువ చూపండి. వృత్తిలో భారం అధికం ఫలితం స్వల్పం.

కుంభం: వృత్తిలో శ్రమకోర్చి కృషి చేసి ఫలితం పొందుతారు. ఏ పనిచేసినా పట్టుదలతో పూర్తి చేయగలరు — శతభిషం వారికి చికాకు అధికం.

మీనం: వ్యయ ప్రయాసలుగల కార్యాలుంటాయి. వృత్తి వ్యాపారాలలో మీ శ్రమకు తగిన ఫలితం వుండదు. ప్రయాణ సూచన లున్నాయి

మీ సందేహాలకు ... సమాధానాలు

శ్రీ గిరి

[హస్త సాముద్రిక శాస్త్రవేత్త]

శ్రీ బి. సిహెచ్. కె. (నల్గొండ):
మీరు ఉద్యోగంలో రాణించరు కనుక వ్యవసాయంమీద ఆధారపడక తప్పదు. పైగా మీరు 'పరిషి' యితరవ్యాపారంలోను విజయం పొందలేరు.

శ్రీ వి. ఆర్. (పెద్దాపురం):
మీరు ప్రస్తుత వ్యాపారంలో కొనసాగరు. 1975 తొలి మాసాలనుండి మీరు కాంట్రాక్టు వ్యాపారం ప్రారంభిస్తారు. ఏదైవీలకు సంబంధించిన అన్నిరకాల వ్యాపారాలకు మీరు విజయం పొందుతారు.

శ్రీ యం. యస్. యం. (నరసరావుపేట):
1975 మార్చి వరకు మీరు ఎన్నో కష్టాలను ఎదుర్కోవాలి. ఆతర్వాత మీ పథకాలన్నీ విజయవంతంగా అమలు జరపగలరు. గతంలో పొందిన నష్టాలను భర్తీ చేసుకుంటారు.

శ్రీ టి. కె. యం. (దివిలి):
ప్రస్తుతం ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత మీకు కొరవడ్డాయి. వీటిని పుంజుకుని ముందడుగు వేయండి. మీకు విజయం సిద్ధిస్తుంది. 1975 జూలై, ఆగస్టు మాసాలలో మీరు ఉన్నతస్థానంలో నియమించ బడతారు.

శ్రీ వి ఏ. ఆర్. (టిక్కవోలు):
భాగస్తులతో మీకు విజయం లభించదు. వారు మిమ్మల్ని బాగా వినియోగించుకుంటారు. వచ్చే రెండు మాసాలు మీకు కష్టం కలిగించే కనుక జాగ్రత్తగ ఉండండి. 1976 జూన్ నుండి స్వతంత్రంగా వ్యాపారం ప్రారంభించి అఖండ విజయాన్ని పొందుతారు.

శ్రీ యస్. బి. ఆర్. (పొందూరు):
మీ గృహస్థ జీవితం మరొక ఆరుమాసాలపాటు ఒడుదుడుకులతో నడుస్తుంది. మీరు విడిపోవటం జరగదు. సుఖప్రదమైన వైవాహిక జీవితం గడుపుతారు.

శ్రీ బి. ఆర్. కె. ఆర్. (కందుకూరు):
ప్రస్తుతం మీ ఆలోచనా ధోరణి సక్రమ మార్గంలో సాగటంలేదు. ప్రస్తుతం కాలం అనుకూలంగా లేదు. కనుక మీరు కొత్తగా వ్యాపారాన్ని ప్రారంభించే ప్రయత్నం చేయవద్దు. వచ్చే సంవత్సరం అక్టోబర్‌నుండి మీ ఆర్థిక సమస్యలు కొంచెం వెసులుబాటు చూపుతారు.

శ్రీ డి. యస్. యం. (గోకివాడ):
మీ వయసుతోబాటు జీవితంలో అభివృద్ధి కూడా పెంపొందగలదు. మీకిష్టమైనా కాకపోయినా మీగురించి ఎక్కువ ప్రచారం జరుగుతుంది. మీరు ఓపికతో కష్టించి పనిచేసి డబ్బు కూడబెట్టగలరు. మీరు చేయగోరిన పనులన్నీ నెరవేరుతాయి.

శ్రీ కె. వి. ఆర్. యస్. (గుంటూరు):
మీరు సరైన ఉద్యోగంలో చేరారు. దానిలో తప్పక విజయం లభిస్తుంది. 1975 తొలి మాసాల్లో మీకు ఉద్యోగంలో స్థిరత్వం వస్తుంది.

శ్రీ ఏ. ఏ. (అరిసేపల్లి):
కోర్టు వ్యవహారంలో మీరు గెలుస్తారు. తీర్పు మీకు అనుకూల మవుతుంది. పూర్తి కాలం పనిచేస్తారు.

కుమారి యస్. (కోరు ండ):
మరొక మూడు మాసాల్లో మీ వివాహం జరుగుతుంది. ప్రస్తుత ప్రేమ వ్యవహారం ఫలిస్తుంది.

శ్రీ వి. ఆర్. కె. (నెల్లూరు):
మీ ప్రస్తుత వ్యాపారాన్ని మార్చబోరు రోజులు గడుస్తున్నకొద్దీ మీ కోరికలు నెరవేరుతాయి. పెద్ద మార్పేమీ కనబడటంలేదు.

శ్రీ పి. యస్. ఆర్. (పాలూరు):
మీ జీవిత ద్వితీయార్థంలో గణనీయమైన మార్పు వస్తుంది. మీ జీవితంలోని అన్ని రంగాల్లో స్థిరత్వం ఏర్పడి సంతోషం అనుభవిస్తారు.

శ్రీ యస్. యం. యస్. (తర్లుపాడు):
మీరు ఉద్యోగంలో ఉండరు. ఉద్యోగం చేయాలని మీ కాంక్ష వికాసివిధంగానూ ఉపయోగించదు. స్వంత వ్యాపారం ద్వారా మీరు అభివృద్ధిలోకి వస్తారు.

కుమారి డి. బి. (తుని):
మీ జీవిత భాగస్వామిగా బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి లభిస్తాడు. అతడు ఉన్నత విద్యా సంస్కారాలుగల వ్యక్తి అని కూడా చెప్పవచ్చు. మీరు ఎక్కువకాలం ఉద్యోగం చేస్తారు. మీకు యింకా పై చదువులు సూచించబడలేదు.

శ్రీ బి. వి. ఆర్. (కాజీపేట):
డబ్బు వచ్చే సూచనలు లేవు. 1975 తొలి మాసాల్లో మీ ఆరోగ్య పరిస్థితి కొంత ఆందోళన కలిగిస్తుంది.

శ్రీ ఏ. వి. ఆర్. (నర్సీపట్నం):
మీ ఆశయం ఫలించదు. మీరు ఉద్యోగానికి రాజీనామా యిచ్చి సినిమారంగంలో చేరటం జరగదు. వ్యాపారంలో కూడా మీరు విజయం పొందలేరు.

శ్రీ పి. వి. (పెనికేరు):
కేవలం అదృష్టం వల్లనే ఆర్థికలాభాలు వచ్చే అవకాశం లేదు. లాటరీలద్వారా గాని జూదం ద్వారాగాని ఆకస్మాత్తుగా డబ్బువచ్చే సూచనలేవీ లేవు. కష్టపడి పనిచేసి, శక్తితోనే మీరుడబ్బుసంపాదించుకోవాలి.

శ్రీ బి. బి. యం. (నర్సాపురం):
మీ జీర్ణకోశం దెబ్బతిన్నందువల్ల అనారోగ్యం ఏర్పడి ఉండవచ్చు. ఆహారంలో మార్పులుచేస్తే యీ వ్యాధిని బాపుకోవచ్చు. ఈ సంవత్సరం డిసెంబర్‌నుండి మీ ఆరోగ్య పరిస్థితి క్రమంగా బాగుపడుతుంది.

శ్రీ యస్. యస్. (మంగళూరు):
1975 అక్టోబరు ప్రాంతాల్లో మీరు స్వతంత్రంగా వ్యాపారం ప్రారంభిస్తారు. అంతవరకు ఉద్యోగంలోనే ఉంటారు.

శ్రీ వై. యస్. ఆర్. (రాజమండ్రి):
ఈ వయసులో తీవ్రమైన జబ్బుతో బాధపడే అవకాశం రాదు. వచ్చే సంవత్సరం మార్చి నెలనాటికి ప్రస్తుత అనారోగ్యం నుంచి బయటపడతారు. మీరు మంచి సర్జనును సంప్రదించండి.

శ్రీమతి కె. యస్. (మండపేట):
పిల్లలు కలిగే సూచనలు లేవు. 1975 ద్వితీయార్థంలో మీరు ఒకరిని దత్తత తీసుకుంటారు.

శ్రీ బి. వి. ఆర్. (విశాఖపట్నం):
ఆర్థికరీత్యా మీ గ్రహస్థితి అనుకూలంగా ఉంది. వచ్చే సంవత్సరం ఫిబ్రవరినుండి ధనసంపాదన అధికమవుతుంది. డబ్బురాబడికి మరొక మార్గం దొరుకుతుంది.

శ్రీ వి. కె. ఆర్. (విశాఖపట్నం):
న్యాయవాద వృత్తి మీకు లాభసాటికాదు. మీ జీవితంలో అధికభాగం ఉద్యోగంలో ఉంటారు. మీ న్యాయశాస్త్ర పరిచయం ఉద్యోగంలో ఉపయోగిస్తుంది.

శ్రీ వై. వి. యస్. (గుడ్లవల్లేరు):
మీ వైవాహిక జీవితం సుఖప్రదంగా గడుస్తుంది. రాబోయే రెండుమాసాల్లో మీరు కొన్ని యిబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. 1974 తొలిమాసాలలో మీ భార్య మిమ్మల్ని కలుసుకుంటుంది.

ది ఆంధ్ర బ్యాంకు లిమిటెడ్

సెంట్రల్ ఆఫీసు : హైదరాబాద్.

అడ్రసు మార్పు

మా ఖాతాదారుల సౌకర్యానికిగాను కృష్ణాజిల్లాలోని

ఉయ్యూరు

లోని మా బ్రాంచి మరింత విశాలమైన చోటుకు మార్చబడి, క్రొత్తచోట క్రింది చిరునామా వద్ద నేటి నుంచి పనిచేస్తున్నది.

మెయిన్ రోడ్

[మెసర్సు ఉయ్యూరు కో-ఆపరేటివ్ లాండ్ మార్టిగేజి బ్యాంకు భవనం, ఉయ్యూరు]

ఎం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజర్ — కె. కె. నారాయణ్, చైర్మన్

సంగ్రహ ప్రకటనలు

జోతిష్యము

ఏవైనా మూడు ప్రశ్నలున్నా మీ పేరు, తండ్రి పేరు, షుమారు వయస్సు, కార్డు వ్రాసే టైము వ్రాసి పంపండి. రాబోవు 12నెలలలో జరుగు మీజీవిత విషయములు, ప్రశ్నలకు జవాబులు వ్రాసి వి.పి. ద్వారా పంపగలము. చార్జి రు. 2—00 లు. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి గాంచిన ఎస్. ఏ. షరీఫ్, జ్యోతిష్కులు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్ వ్యాపారము, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ వగైరాలమీద అభివృద్ధి నిమిత్తము ఇరువది అయిదువేల రూపాయల నుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY, 101, C. P. Tank Road, Ist Floor, Bombay-4

వేలం అమ్మకము

(1) ఎంబాసిడర్ కారు, ఆల్ ఇండియా రేడియో కడప వద్ద, 18—3—74 సా. 4—30 గం. లకు, (2) జీప్ —అసిస్టెంట్ కలెక్టర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సయిజు ఆఫీసు, కర్నూలువద్ద 19—3—74 ఉ. 10.30 గం. లకు (3) డేరాలు — జియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా, బైటులీసలాం, హైదరాబాదు వద్ద 20—3—74 ఉ. 10—30 గం. లకు (4) ఎక్కౌంటింగ్ ఆడింగ్ మెషిన్లు ఏ. జి. (ట్రెయినింగ్) ఆఫీసు, కందస్వామినందు హైదరాబాద్—33 వద్ద 20—3—74 మ. 12—30 గం. లకు (5) జీపు 5 నం. లు అసిస్టెంట్ ఇంజనీర్ ఆఫీసు, సి. డబ్ల్యుయు. అండ్ పి. సి. డైరెక్టరేట్ మాంటిల్, పి. సి. గార్డ్స్, హైదరాబాద్ వద్ద, 21—3—74 ఉ. 10—30 గం.లకు, (6) 71,000 గోనె సంచులు వగైరా— ఆంధ్ర రోలర్ ఫ్లోర్ మిల్స్, హైదరాబాద్ —8 వద్ద, 21—3—74 మ. 2—30 గం. లకు మద్రాసు మద్రాసు—600001.

వేలం నోటీసు

తిరుపతి మునిసిపాలిటి

తిరుపతి పురపాలక సంఘమునకు చెందిన గాంధీసిటీలోని మూడు అంగళ్లకు, 5 సంవత్సరముల కాలము కౌలుకు తీసుకొనే హక్కును 30—3—74వతేదీ శనివారము సాయంత్రం 3 గంటలకు, మునిసిపల్ ఆఫీసులో, కమీషనరు వారిచేగాని వారి అనుమతి పొందిన అధికారిచేగాని వేలము వేయబడును. వేలములో పాల్గొనువారు రు. 500— లు ధరావత్తు మొత్తమును ముందుగా మునిసిపల్ ఖజానాలో చెల్లించవలయును. మరియు రక్షక ధరావత్తుతోపాటు, ఆర్థిక స్తోమతను గురించి సర్టిఫికేటు తహశీలుదారువద్దనుండి తెచ్చి దాఖలు చేయవలయును. తదితర మిగిలిన విషయములు యుండు గురించి ఆఫీసు పనిచేయు వేళలందు కనుగొనవచ్చును.

తిరుపతి, 5—3—74. (సం) వై. వి. సుబ్బారావు, కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు, తిరుపతి మునిసిపాలిటి.

రోజువారీ మార్కెట్టు వేలం పాట నోటీసు

తూర్పు గోదావరిజిల్లా, ఎల్లవరం తాలూకా బొడ్డగండి గ్రామ పంచాయితీ, డొంకిరాయి చెందిన రోజువారీ మార్కెట్టులో 1974—75 సంవత్సరంనకు సీజులు వసూలు చేసుకొనుహక్కును పొందుటకుగాను కార్యనిర్వాహక అధికారిచేగాని లేదా వారి అనుమతి పొందిన మరియొకరిచేగాని గురువారం ఉదయం 11 గంటలకు డొంకరాయి పంచాయితీ సమితి ఎదురుగా పాఠశాలవద్ద ది. 21—3—74 న తేదీన బహిరంగముగా వేలం వేయబడును. పాట కాలమందు ముందుగా రు. 100—00 లు ఒక వందరూపాయలు మాత్రము డిపాజిట్టు కట్టి పాటలో పాల్గొనవలయును. గావున పాటలో పాల్గొనదలచిన వారు గ్రామ పంచాయితీ కార్యాలయము పని చేయు వేళలందులో వచ్చి, షరతులు తెలిసికొని, పాటకై సిద్ధపడి పాటలో పాల్గొనవలసినదిగా ఇందు మూలముగా తెలియజేయడమైనది.

SARPANCH, Boddagandi Gram Panchayat DONKARAYI (E. G. Dt.)

టెండరు నోటీసు

కవులూరు గ్రామ పంచాయితీ

విజయవాడ తాలూకా కవులూరు గ్రామ పంచాయితీకి ఈ దిగువ పుదాహరించిన రోడ్డు పనులు నిర్వహించు నిమిత్తం ది. 20.3.74 తేదీ సాయంత్రం 3 గం. ల వరకు పంచాయితీ కార్యాలయములో, పంచాయితీ సర్పంచ్ గారిచే సీలు వేయబడిన టెండర్లు స్వీకరించబడును. ఆదే రోజు సాయంత్రం 4 గం. లకు టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును. 5% డిపాజిట్టు చెల్లించిన టెండర్లు మాత్రమే స్వీకరించ బడును. టెండరు షరతులు, యితర వివరములు ఆఫీసు పని చేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

పనుల వివరములు:

1. హరిజనవాడలో మెయిన్ బజారుకు గ్రావెలురోడ్డు పోయుట. ఎస్టిమేటు విలువ రు. 2800—00 చెల్లించవలసిన డిపాజిట్టు. రు. 140—00
2. కలాలీల మూడు బజార్లకు రిటైనింగ్ వాల్సు నిర్మించి గ్రావెలు రోడ్డు పోయుట. రు. 13200.00 చెల్లించవలసిన డిపాజిట్టు. రు. 660.00
3. ముస్లింల రెండు బజార్లకు రిటైనింగ్ వాల్సు నిర్మించి గ్రావెలు రోడ్డు పోయుట. ఎస్టిమేటు విలువ రు. 9800.00 చెల్లించవలసిన డిపాజిట్టు. రు. 490.00
4. వడ్లవారి బజారుకు గ్రావెలు రోడ్డు పోయుట. ఎస్టిమేటు విలువ. రు. 4500.00 చెల్లించవలసిన డిపాజిట్టు. రు. 225.00
5. లైబ్రరీ సెంటరు రోడ్డుకు మెటలు రోడ్డు పోయుట. ఎస్టిమేటు విలువ. రు. 1800.00 చెల్లించవలసిన డిపాజిట్టు. రు. 90.00

(సం) గరిమెళ్ళ వెంకట నరసింహారావు, సర్పంచ్, కవులూరు, 7—3—74. గ్రామపంచాయితీ కవులూరు.

టెండరు ప్రకటన

గ్రామ పంచాయితీ కార్యాలయం, గంపలగూడెం ఆర్.ఓ.సి. నెం. 38/74 ది. 7—3—74.

తిరువూరు తాలూకా గంపలగూడెం గ్రామ పంచాయతీకి ఈ క్రింద పుదాహరించిన సామానులు సప్లయిచేయుటకున్నూ మరియు పనులుచేయుటకున్నూ సదరు పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని ది 25—3—74 తేదీ సాయంత్రం 4 గంటల వరకు సీల్డు టెండర్లు స్వీకరించబడి అదే రోజు సాయంత్రం 4—30 గంటలకు హాజరైన టెండర్ల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసులో తెలుసుకోవచ్చును.

1. 40 Volts. Screw Type Philips-Crompton-G.E. బల్బు 1 కి రేటు
2. 40 Volts Philips-4 feet tubelight బల్బు 1 కి రేటు
3. 20 " " 2 feet " " బల్బు 1 కి రేటు
4. 40, 20 Volts Starters 1 కి రేటు — డిపాజిట్టు 250—00
5. స్టేషనరీ సామానులు డిపాజిట్టు 150—00
6. పబ్లిక్ హెల్తు సామానులు డిపాజిట్టు 50—00

పనులు: పంచాయితీ రిజిస్టర్డు కంట్రాక్టరులవద్దనుండి మాత్రమే టెండర్లు స్వీకరించబడును

2 బావులకు పూడిక తీయుట — ఎస్టిమేటు రు. 2400.— డిపాజిట్టు 120—00

(సం) యం. ధనంజయరావు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

రాష్ట్ర ప్రభుత్వ అధికారులతో జూనియర్ డాక్టర్ల చర్చలు

హైదరాబాద్, మార్చి 10. సమ్మెచేస్తున్న జూనియర్ డాక్టర్లు నేడు రాష్ట్ర ప్రభుత్వ సీనియర్ అధికారులతో డాక్టర్ల వివిధ అభ్యర్థనలపై చర్చలు జరిపారు. సమావేశం అసమగ్రంగా జరిగింది. తిరిగి మంగళవారంనాడు మరొక సమావేశం జరుగుతుంది.

సమ్మెను విరమింపచేయుట విషే ప్రభుత్వం తరపున గట్టి ప్రతిపాదనలేవీ చేయలేదని జూనియర్ డాక్టర్ల ప్రతినిధి ఒకరు చెప్పారు. అందుచేత దీపంతుగా సమ్మెను విరమించే ప్రసక్తి లేదని ఆయన అన్నారు.

ముఖ్యమంత్రి నియమించిన అధికారుల కమిటితో డాక్టర్లు ఈ చర్చలు జరుపుతున్నారు. ఈ కమిటిలో ముఖ్యమంత్రి కార్యదర్శి శ్రీ కృష్ణస్వామిరావు సాహెబ్, ప్లానింగ్ కార్యదర్శి శ్రీ బి. పి. ఆర్. విఠల్, వైద్య ఆరోగ్యశాఖ సంయుక్త కార్యదర్శి శ్రీ గురుదాస్, కార్యదర్శి శ్రీ వి. కె. రావు ఉన్నారు.

తను సమ్మెను కొనసాగించడానికి జూనియర్ డాక్టర్లు నిర్ణయించారు అని ఆ ప్రతినిధి తెలిపారు.

అజ్ఞాత నాగాలచే గ్రామస్థుల అపహరణ

కోహిమా, మార్చి10: గత మంగళవారం ఇక్కడికి 96 కి.మీ. దూరంలోని ఉత్తర అంగామీ జిల్లాలోని ఫెక్కెరిమా గ్రామం నుంచి ఏడుగురు గ్రామస్థులను, అజ్ఞాత నాగాల ముఠా అపహరించుకుపోయింది.

గత సోమవారం ఇక్కడకు 25 కి. మీ. దూరంలోని జఖామా గ్రామంనుండి కూడా ఇద్దరు పోలీసు సిబ్బందిని అజ్ఞాత నాగాలు అపహరించుకు పోయారు.

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

చెంగల్పట్టు సబార్డినేట్ జడ్జివారి కోర్టులో 1973 సం. పు. ఒ. ఎస్. నం. 127

మెసర్సు జోతి ఆస్బెస్టాస్ సిమెంట్ —ప్రాడక్ట్సు వాది

మెసర్సు శ్రీ మురళీకృష్ణా పెయింట్ అండ్ హార్డ్‌వేర్ స్టోర్సు. ప్రతివాది పట్నంబజార్, గుంటూరు—3, ఆంధ్ర ప్రదేశ్‌నందు వ్యాపారము చేస్తున్న ప్రతివాదికి నోటీసు ఇచ్చునదేమన—

సరఫరా చేయబడిన సరుకుల బాపతు రు. 5467—70 వడ్డీ మరియు ఖర్చులతో రాబట్టుకొనుటకు వాది దాఖలుచేసిన దావా 22—3—74 కు వాయిదా వేయబడి యున్నది. 22—3—74 తేదీన మీరు స్వయముగాగాని, అడ్వకేట్ ద్వారాగాని హాజరు కానియెడల దావా మీపరోక్షమున డిక్రీ ఇవ్వ బడును.

కె. సుబ్రహ్మణ్య అయ్యర్, బి. ఎ., బి. ఎల్., వాదితరపు కౌన్సెల్. చెంగల్పట్టు ది. 6—3—'74.

వేలం ప్రకటన

ధర్మారావు వాన్ కమ్‌గర్ సహకార సొసైటీ లిమిటెడ్, అహెరీ తాలూకా, సిరోంచా జిల్లా, చంద్రపూర్ (మహారాష్ట్ర రాష్ట్రం) కు చెందిన ప్రణాళిత ఫెల్లింగ్ సీరీస్ నెం. 18 వ కూపులోని క్రింది కలప సెంట్రల్ డిపో, అల్లపల్లి డివిజన్, అల్లపల్లి వద్ద తేదీ 13—3—1974 బుధవారం మధ్యాహ్నం 2—00 గంటలనుంచి, డివిజనల్ ఫారెస్టు ఆఫీసర్, అల్లపల్లి డివిజన్, వారిచేగాని, ఆయన ప్రతినిధిచే గాని బహిరంగంగా వేలం వేయబడగలదని గమనించవలసినదని ఫారెస్టు కాంట్రాక్టర్లు అందరు కోరబడుతున్నారు.

వరుస నెం.	కలప వివరాలు.	సంఖ్య	ఘన మీటర్లు
1.	టేకు అప్పర్ క్లాస్.	250	60.000
2.	టేకు విల్ క్లాస్.	800	120.000
3.	టేకు జంగిల్ క్లాస్.	800	40.000
4.	అన్ని రకాలు.	80	30.000
	మొత్తం.	2030	25.0000

ప్రతి లాటు యొక్క సరియైన కొలతల జాబితా పాటదారులకు వేలం సమయంలో సప్లయి చెయ్యబడును.

వేలాన్ని రద్దుచేసే అధికారం అడ్మినిస్ట్రేటర్‌కు కలదు.

వేలం షరతులు వేలం సమయంలో చదవబడును. ఇతర వివరాలు సెక్రటరీ, ధర్మారావు వాన్ కామ్‌గర్ సహకార సొసైటీ లిమిటెడ్ అహెరీపోస్టు, సిరోంచాతాలూకా, చంద్రపూర్ జిల్లా వద్ద ఆఫీసు వేళలలో సెక్రటరీనిగాని, అడ్మినిస్ట్రేటర్, చందాజిల్లా ఫారెస్టు లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, చంద్రపూర్, అశోకభవన్, ఫోన్‌నెం. 626 తోగాని సంప్రదించవచ్చు.

యూసఫ్ ఆలీ, సెక్రటరీ, ధర్మారావ్ వాన్ కామ్‌గర్ సహకార సొసైటీ లిమిటెడ్ అహెరి చంద్రపూర్ జిల్లా, మహారాష్ట్ర.

ఎం. వి. నాయక్, అడ్మినిస్ట్రేటర్, చందా డిస్ట్రిక్ట్ ఫారెస్టు లేబర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, చంద్రపూర్.

శ్రేష్ఠతా-ప్రియులైన గృహిణులకు

ఇదిగో తీసుకోండి ఇప్పుడు గోద్రెజ్ వారి చాల బాగుగా ఉతికే కీంకం. గోద్రెజ్ వారి క్రొత్త చావిబార్ సబ్బు ఎక్కువ బట్టలను ఉతుకుతుంది. కారణం, అది ఎక్కువ నురుగునిస్తుంది, చాలా కాలం ఉపయోగపడుతుంది. నేడే అనుకూలమైన పాప్-బార్ ప్యాక్ తీసుకోండి.

గోద్రెజ్ చావి బార్ సబ్బు చాలా బాగుగాను, ఎక్కువ బట్టలను ఉతుకుతుంది.

CMGS-47-253 TL



ఆనాటి అజ్ఞానియైన రైతు- నేడు చక్కని విద్యావంతుడు. ఈ మార్పునకు గుర్తు- జ్యోతి మోటారు

గెలుపొందిన జోడి



నిపుణులైన భారతీయ ఇంజనీర్లచే ప్రతి దశయందు సూక్ష్మ పరిశీలన జరిపిన తరువాత, భారతీయ డిజైను గల జ్యోతి మోటారు 3750 కి.వా. (5000 హా.ప.) వరకూ లభిస్తుంది. ఏవిధమైన ఇబ్బంది కలుగజేయక, మరామతుకు రాక సంవత్సరాల తరబడి పనిచేస్తుంది. జ్యోతి మోటారు మీద మీరు వెచ్చించిన సొమ్ముకు రెట్టింపు ప్రతిఫలం మీకు గిట్టుబాటవుతుంది.

జ్యోతి మోటారు అంటే నిరాటంకమైన పనితనమని అర్థం

జ్యోతి లిమిటెడ్ బరోడా 390 003

quality is our creed

everest/558/JY/tl

బ్రాంచి : టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదురుగ, 69-సి, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-3. ఫోన్ : 74605.

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6 వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హాడోస్‌రోడ్, మద్రాసు- 6.

TENDER NOTICE No. CED|CNE|145 Dt. 1.3.74

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద ఈ క్రింది పనులు చేయుటకు తగినంత భారీపనుల నిర్వహణలో అనుభవంకల కాంట్రాక్టరులనుంచి భారత రాష్ట్రపతి తరపున సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వరుస నెం.	వివరములు.	సుమారుగా ఖరీదు రు.	ఎర్నెస్టుమనీ ధరావతు రు.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు.	పూర్తి చేయు గడువు
1.	శ్రీహరికోటవద్ద హౌసింగ్‌కాలనీ ఫేజ్ 2 నిర్మాణం: సివిల్ అండ్ ఇంటర్నల్ పి. హెచ్. వర్క్సు.				
	గ్రూప్ ఏ. (క్వార్టరు అరహాలు 2, 3 4, 7, 8 మరియు గారేజీలు. మొత్తం 272 క్వార్టర్సు).	65.00 లక్షలు	20,000	100+ అమ్మకం పన్ను	21 నెలలు
	గ్రూప్ బి. (క్వార్టర్సు అరహాలు 3, 4 7, 8 మరియు గారేజీలు మొత్తం 267 క్వార్టర్సు)	75.00 లక్షలు	20,000	100+ అమ్మకం పన్ను	21 నెలలు
	గ్రూప్ సి. (క్వార్టర్సు అరహా 7, 8 మొత్తం 450 క్వార్టర్సు)	70.00 లక్షలు	20,000	100+ అమ్మకంపన్ను	21 నెలలు

గమనిక: టెండరుదారు ఏ ఒక గ్రూపు పనికైనా లేక అన్ని గ్రూపుల పనికి అయినా యిష్టానుసారంగా తెలుపవచ్చు. ప్రతి గ్రూపును వేర్వేరు టెండరుదారులకు, లేదా అన్ని గ్రూపులను ఒకే టెండరుదారుకుయిచ్చే అధికారం డిపార్టుమెంటుకు కలదు.

షరతులు, టెండరు డక్యుమెంట్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంటు ఆఫ్ స్పేస్, 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హాడోస్‌రోడ్, మద్రాసు—6 వారి ఆఫీసునుంచి 15—3—74 నుండి 16—4—74 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఉదయం 10—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటలలోపు పైన పేర్కొన్న నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచిన వారు తమకుయుటువంటి భారీపనుల నిర్వహణకు సాంకేతికంగానేమి, ఎట్టిది పరంగానేమి తగుస్తోమత కలదని నిరూపించే దాఖలాను టెండరుకోరకు పెట్టుకొనే దరఖాస్తుతోపాటు పంపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సి. ఇ. డి. డి. ఒ. ఎస్. 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35, హాడోస్‌రోడ్డు, మద్రాసు— 6 వారిచే 20—4—74 తేదీ మధ్యాహ్నం 2—30 గంటలవరకు స్వీకరించబడి, ఆయనచే అదేరోజున తన ఆఫీసులో హాజరుకాగోరిన టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో మధ్యాహ్నం 3—00 గంటలనుండి తెరువబడును.

ఎర్నెస్టుమనీ ధరావతు టెండరు డాక్యుమెంట్లలో సూచించబడిన విధంగా టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడును. ఏ టెండరునైనా ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు డిపార్టుమెంటుకు అధికారం కలదు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6 వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హాడోస్‌రోడ్, మద్రాసు- 6.

TENDER NOTICE No. CED|CNE|146, 147, 148, 149. 150 and 151|73-74 Dt. 4th March 1974.

శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వద్ద క్రింది పనులు చేయుటకు తగుటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవముగల కంట్రాక్టరులనుండి భారత రాష్ట్రపతి తరపున సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుచున్నవి.

వరుస	పని వివరములు.	సుమారుగా ఖరీదు. రు. పై.	ఎర్నెస్టుమనీ ధరావతు రు. పై.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. పై.
1.	శ్రీహరికోటలో ప్రోపెల్లెంట్ కాంప్లెక్స్ వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ప్యాకేజి టైపు ఎయిర్‌కండిషనింగ్ సిస్టంకు ఎక్విప్‌మెంటు సప్లయిచేసి, అమర్చి పని చేయించుట.	1,56,000—	3,900—	15+ అమ్మకం పన్ను
2.	లాంచ్ కాంప్లెక్స్ వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ప్యాకేజి టైపు ఎయిర్ కండిషనింగ్ సిస్టమ్‌కు ఎక్విప్‌మెంటు సప్లయిచేసి, అమర్చి పని చేయించుట.	1,56,000—	3,900—	15+ అమ్మకం పన్ను
3.	టెక్నికల్ సెంటర్ వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజికి సెంట్రల్ ఎయిర్‌కండిషనింగ్ సిస్టమ్‌కు ఎక్విపమెంటు సప్లయిచేసి అమర్చి పని చేయించుట.	2,48,000—	6,200—	20+ అమ్మకం పన్ను
4.	టెక్నికల్ సెంటర్ దగ్గర టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ఇంటర్నల్ ఎలెక్ట్రిఫికేషన్ మరియు ఎక్స్‌టర్నల్ ఎలెక్ట్రిఫికేషన్ వర్క్సు	1,14,000—	2,850—	15+ అమ్మకం పన్ను
5.	లాంచి కాంప్లెక్స్ వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ఇంటర్నల్ ఎలెక్ట్రిఫికేషన్ మరియు ఎక్స్‌టర్నల్ ఎలెక్ట్రిక్ వర్క్సు.	44,000—	1,100—	5+ అమ్మకం పన్ను
6.	ప్రోపెల్లెంట్ కాంప్లెక్స్ వద్ద టెలిఫోన్ ఎక్స్ఛేంజికి ఇంటర్నల్ ఎలెక్ట్రిఫికేషన్ మరియు ఎక్స్‌టర్నల్ ఎలెక్ట్రికల్ వర్క్సు.	97,000—	2,425—	5+ అమ్మకం పన్ను

షరతులు, టెండరు డాక్యుమెంట్లు దిగువ పంతకందారు ఆఫీసునుంచి, మరిన్ని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసునుండి ఆఫీసు పనిచేసేఏరోజున అయినా ఉదయం 10—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటలలోపుగ 12—3—74 నుంచి 6—4—74 వరకు పైన పేర్కొన్న నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచినవారు యిటువంటి భారీపనుల నిర్వహణకు సాంకేతికంగానేమి, పెట్టుబడిపరంగానేమి తగుస్తోమత కలదని నిరూపించే దాఖలాను టెండరుకోసం పెట్టుకొనే దరఖాస్తుతోపాటు సమకూర్చవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సి.ఇ.డి., డి.ఒ. ఎస్. 6వఅంతస్తు, శాస్త్రిభవన్, 35, హాడోస్‌రోడ్ మద్రాసు—6 నుంచి 8—4—74 తేదీ మధ్యాహ్నం 2—30 గం. వరకు స్వీకరించబడి, ఆయనచే అదేరోజున తన ఆఫీసులో మధ్యాహ్నం 3—00 గంటల నుండి టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లలో సూచించబడిన విధంగా ఎర్నెస్టుమనీ ధరావతు టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడగలవు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్,



"మా ఉషా ఎలక్ట్రిక్ పంప్ నాకు చాల సంతృప్తికరంగా పనిచేస్తోంది."



ఉషా ఎలక్ట్రిక్ పంప్ సెట్

■ ఐ.ఎస్.ఐ (IS-325/1970) ఆమోదించిన మోటారు
■ అమ్మకాల తర్వాత సర్వీసు అత్యుత్తమము.

ప్రత్యేకాంశాలు:
■ 5 గంటకు 1,00,000 లీటర్ల (22,000 గాలన్లు) నీరు తోడుతుంది.
■ ఎక్కువ గమనించే అవసరం లేకనే మోటారు ఎన్నో గంటలు పని చేస్తుంది.
■ 380-440 ఓల్టుల రేంజిలో 'ఒడుదుడుకులు' లేకుండా, వేడెక్కి పోకుండా మోటారు పనిచేయగలదు.
■ 'ఇ' క్లాస్ ఇన్సులేషన్.
■ రెండు నమూనాల్లో లభిస్తుంది-3 ఇంకా 5 హార్స్‌పవర్
■ ఒక సంవత్సరం గ్యారంటీ

'ఉషా' ఎలెక్ట్రిక్ పంప్ సెట్ల తయారీదార్లు 'ఉషా' మేలిరకం డీసెల్ పంప్ సెట్లు కూడా తయారు చేస్తారు.

SHRIRAM US-5012 TL

ఉషా ఎలెక్ట్రిక్ పంప్ సెట్ పెట్టుకోండి— బంగారు పంటలు పండించుకోండి

మైసూర్ సేల్స్ కార్పొరేషన్
జాస్మిన్ బిల్డింగ్, 19, గుణాచారణపాత రోడ్,
బెంగుళూరు-560002. టెలిఫోన్ 24181

విలువైన! ఉచితము!

తెల్లపచ్చలు

అద్భుతమైన మహత్తును, ఎరుపురంగును గల ప్రఖ్యాత "SOMRAJI" నందు అందరు రోగాలలో వాడబడును. త్వరలోనే చర్మము నానావిధాల రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసాకుండు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.

PREM TRADING CO. (S.N.), P.O. Katri Sarai (GAYA).

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు: హైదరాబాద్—500040

No. E. 25 (18)/4 Cont Dated 28.2.1974

టెండరు నోటీసు

17—4—1974 నుంచి గాని లేదా ఆతర్వాత నిర్ణయించబడు తేదీనుంచి గాని రెండు సంవత్సరాలపాటు తెలంగాణా ప్రాంతంలోని క్రింది సెంట్రల్ వేర్‌హౌస్‌ల నుంచి, ఆహారధాన్యాల రోడ్డుమీదుగా రవాణాకు కంట్రాక్టరులను నియమించడానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున సీనియర్ రీజినల్ మేనేజర్, హైదరాబాద్ వారిచే సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

1) మెదక్, 2) సిద్దిపేట, 3) సూర్యాపేట.

టెండర్లు (ట్రాన్స్‌ఫర్‌కు వీలులేదు) రు. 15—60 (పదిహేను రూపాయల అరవై పైసలు (వాపసు చెయ్యబడదు) చెల్లించి పొందదగు నిర్ణీత ఫారంతో సీనియర్ రీజినల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా హైదరాబాద్ వారిచే 27—3—1974 తేది మధ్యాహ్నం 3—00 గంటల లోపుగా చేరవలెను. టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3—30 గంటలకు రీజినల్ ఆఫీసు, హైదరాబాద్ వద్ద తెరవబడును. టెండర్లతోపాటు రు. 3,000 —లకు (మూడువేల రూపాయలు) సీనియర్ రీజినల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారిపేర ఏ షెడ్యూల్డు/జాతీయం చెయ్యబడిన బ్యాంకు నుంచయినా డిమాండు డ్రాఫ్టు రూపంలో జతపరచి పంపవలెను. ఎర్నెస్టుమనీ జతపరచబడని టెండర్లు కండిషనల్ టెండర్లు తిరస్కరించ బడగలవు. టెండరు ఫారాలు 1974 మార్చి 11 నుంచి 26 వ తేదీవరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఉదయం 10—00 గంటలనుంచి సాయంత్రం 4—00 గంటల లోపుగా సీనియర్ రీజినల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషను ఆఫ్ ఇండియా హైదరాబాద్‌వద్ద అమ్మకానికి లభించగలవు.

టెండరుకోసం 26—3—1974 తేదీ సాయంత్రం 4—00 గంటలకు తరువాత అందిన టెండర్లు అంగీకరించబడవు. టెండర్లు పెట్టదలచినవారు బాగా ముందుగా టెండరు ఫారంకొని కాంట్రాక్టు షరతులు నిబంధనలతో పరిచయం కలిగించుకో వలసి నదిగా సలహా యివ్వబడుతున్నారు.

ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక చదవండి.

STANES AMALGAMATED ESTATES LTD.
8/23-24 Race Course Road, COIMBATORE-18

నీలగిరిస్‌లోని మా ఎస్టేట్స్‌లో వున్న 12 రోజ్ వుడ్ వృక్షాల కొనుగోలుకు టెండర్లు కోరబడుతున్నవి. నెగ్గిన టెండరుదారు సెక్యూరిటీ డిపాజిట్‌గా తగినంత సొమ్ము డిపాజిట్ చెయ్యవలసి వుంటుంది. చెట్ల తనిఖీకి, ఇతర వివరాలకు సంప్రదించండి. ది మేనేజర్, కోటాడ ఎస్టేట్, కోటాడ ఎస్టేట్స్ పోస్ట్, నీలగిరిస్. పూర్తి వివరాలు గల టెండర్లు కంపెనీకి 15—4—1974 మధ్యాహ్నం 2—00 గంటల లోపుగా చేరాలి.

విజయ పైనాన్స్ కార్పొరేషన్
(రిజిస్టర్డు) ప్రొద్దుటూరు

27 వ "డ్రా" ఫలితములు
(ఒక్కొక్కరికి రు. 300 లు)

నెం 177 (వై. రామచంద్రశర్మ, రాజంపేట), 802 (కె. రాజగోపాల్, వేంపల్లి), 1247 (వై. దాదేసాహెబ్, ప్రొద్దుటూరు), 527 (బి. రామసుబ్బయ్య, బంగారుపల్లి), 1166 (తల్లం రామమోహన్, మద్రాసు)

ప్రొద్దుటూరు, 1—3—74. సి. ఎస్. ఆర్. గుప్త, మేనేజింగ్ పార్ట్‌నర్.

అంకయ్యా!

నీకొరకు నీ అమ్మ మంచంపట్టియున్నది. మహానందిలో 10—3—1974 న నరో జమ్మ పెండ్లి. ఈ లోగా వచ్చి మమ్ముల సంతోషపెట్టవలసినది.

పల్లవోలు. మీ తండ్రి, డి. సి. అంకయ్య.

మార్చి 15 విడుదల!
బొంబాయిలో సిల్వర్ జూబ్లీ. మద్రాసులో వందరోజులకై పరుగెడుతూ ఆంధ్రలో విజయయాత్రకై వస్తున్న గొప్పచిత్రం!
ఆ గలే లగ్‌జా
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం R.D. బర్మన్
శశికపూర్, షర్మిలాటాగూర్, ఓం ప్రకాష్

శ్రీ వెంకటరమణ రిలీజ్.





VVD కొబ్బరి నూనె

రుచికరమైన, పుష్టికరమైన ఆహారమును తయారు చేయుటకు అనువైనది. జుట్టు ఒత్తుగా, మెత్తగా ఎదుగుటకు తోడ్పడును. శుద్ధమైనది. ఆరోగ్యకరమైనది, అనేక సంవత్సరములుగ పేరుపొందినది. వివిధమైన ప్యాకింగులలో లభిస్తున్నది.

తయారుచేసినవారు: V.V. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్ తూత్తుకుడి.1

M.P. CO. PVT. LTD.

శంభు మార్కు లుంగీలు చేతి రుమాళ్ళు

REGD. TRADE MARK



నేటి కాలం బాలికలు & యువకులు మా లుంగీలనే ధరించుటకు యిష్టపడెదరు.

ఉత్పత్తిదారులు: మద్రాస్ పళయకాట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
31, ఆర్మీనియన్ వీధి, మద్రాస్-600001
57, రవీంద్ర సారణి, కలకత్తా-700001

chari

ఎన్సార్ సమర్పించు

ఎన్సార్ సోర్డ్ షార్ప్ సిల్వర్ క్రోమ్ అంచు గల ఈ బ్లేడు ఉత్తమ నిర్వహణగలది.



ప్రప్రథమంగా క్రొత్త అనుపమ కార్ట్రిడ్జ్ డిస్పెన్సర్ లో

ఎన్సార్ అంచు కలిగి యున్నది!

ESC.

కుటుంబము అంతటికీ

ఫోస్ఫోమిన్ వల్ల ఆరోగ్యము కలుగును

ఫోస్‌ఫోమిన్
బి కాంప్లెక్స్ విటమిన్లు మరియు మినరల్ గ్లిసరోఫాస్ఫేట్లు గలది
● శక్తిని పెంపొందించును
● ఆకలిని అధికము చేయును
● సహన శక్తిని హెచ్చించును
● శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును.

ఫోస్‌ఫోమిన్... అందరికీ నచ్చిన సంపూర్ణ రుచిగల విటమిన్ టానిక్

SQUIBB SARABHAI CHEMICALS

Shilpi HPMA 17/72 Tel



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయారీ

WP 7649

MADHYA PRADESH STATE LOTTERIES

ఫలితం

8—3—1974 జబల్పూర్, మధ్యప్రదేశ్‌లో జరిగిన మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీస్ 55 వ డ్రా ఫలితాలు క్రింద ప్రచురించబడినవి.

మొదటి బహుమతి (ఒకటి
రు. 1,00,000 రొక్కం లేదా భోపాల్ ఆరెరాకాలనీలో నిర్మించబడిన 3 గదుల ఇల్లు, మరియు ఒక అంబాసిడర్ కారు.
జి. 0215573

కన్సొలేషన్ బహుమతులు (5
ఒక్కొక్కటి రు. 1,000
ఇ—0215573 ఎఫ్—0215573
జి—0215572 జి—0215574
హెచ్—0215573

రెండవ బహుమతి (ఒకటి)
రు. 25,000 రొక్కం లేదా ఒక అంబాసిడర్ కారు. హెచ్. 0159162

కన్సొలేషన్ బహుమతులు (5)
ఒక్కొక్కటి రు. 500
ఇ—0159162 ఎఫ్—0159162
జి—0159162 హెచ్—0159161
హెచ్—0159163

మూడవ బహుమతి (ఒకటి)
రు. 5,000 రొక్కం లేదా ఒక రాజ్‌దూత్ స్కూటరు. జి. 0114442

నాలుగవ బహుమతి (నాలుగు)
ఒక్కొక్కటి రు. 1000 – రొక్కం.
ఇ—0168296 జి—0196802
ఎఫ్—0298526 హెచ్ 0141156

ఐదవ బహుమతి (80)
ఒక్కొక్కటి రు. 100 –
(చివరి నాలుగంకెలు (క్రిందగల ఇ. ఎఫ్. జి. హెచ్. సీరీస్‌లలోని అన్ని టిక్కెట్లు)
ఇ—2629 ఎఫ్—4331 జి—2805
హెచ్—6366

ఆరవ బహుమతులు (2 400)
ఒక్కొక్కటి రు. 50 –
ఇ. ఎఫ్., జి., హెచ్. సీరీస్‌లో చివరి మూడు అంకెలు క్రిందివిగల అన్ని టిక్కెట్లు.
ఇ—392, ఇ—443, ఇ—739
ఎఫ్—025, ఎఫ్—525, ఎఫ్—931
జి—129, జి—658, జి—880
హెచ్ 268, హెచ్ 472, హెచ్ 940

14—2—1974 న జరిగిన 55 వ డ్రాకు చెందిన మొదటి మిడ్ డ్రా ఫలితం

మొదటి బహుమతి— నాలుగు ఒక్కొక్కటి 5,000 ఇ—0227232, ఎఫ్—0189137 జి—0185422 హెచ్—0145687
రెండవ బహుమతి నాలుగు ఒక్కొక్కటి రు 1,000 ఇ—0225848, ఎఫ్ 0221647, జి 0260920 హెచ్ 0135388
మూడవ బహుమతి ఎనిమిది ఒక్కొక్కటి రు 500 ఇ—0173943, ఎఫ్—0140942, జి—0135522 ఇ—0234560, ఎఫ్—0268637, జి—0119760 హెచ్—0229753, హెచ్—0169374.

23—2—1974 న జరిగిన 55 వ డ్రాకు చెందిన రెండవ మిడ్ డ్రా ఫలితం

మొదటి బహుమతి నాలుగు ఒక్కొక్కటి రు. 5000 ఇ—0173567, ఎఫ్—0214190, జి—0120668 హెచ్ 0253670
రెండవ బహుమతి నాలుగు ఒక్కొక్కటి రు 1000 ఇ—0218974, ఎఫ్—0246946, జి—0168272 హెచ్—0119057
మూడవ బహుమతి ఎనిమిది ఒక్కొక్కటి రు 500 ఇ—0225359, ఎఫ్—0196166, జి—0274987 ఇ—0200687 ఎఫ్—0121799, జి—0153915 హెచ్—0110711, హెచ్—0215257

మధ్యప్రదేశ్ గెజెట్‌లో ప్రచురించబడనవే డ్రా అధికార ప్రకటనగా భావించవలెను

కె. యస్. వర్మ,
డైరెక్టర్, ఎం పి స్టేట్ లాటరీస్,

ఎం. పి. స్టేట్ లాటరీస్ 55 వ డ్రాలో అత్యధిక సంఖ్యలో టిక్కెట్లు కొన్న ఏజంట్ల జాబితా

1. మెస్సర్స్ ఎం పి లాటరీ ఎంటర్ ప్రైజెస్, జవహర్ గంజి, జబల్పూరు ఒక అంబాసిడరు కారు లేదా 30,000 టిక్కెట్లు
2. మెస్సర్స్ ఐ క్యు ఇంటర్నేషనల్, 3 ఖుర్షిద్ మార్కెట్, ఢిల్లీ. 1,500 టిక్కెట్లు 3. మెస్సర్స్ కల్యాణ్ ఏజన్సీస్, కంగ్రపట్టీవీధి, కలకత్తా. 200 టిక్కెట్లు 4. ఏ. కర్మకర్, ఆర్మీనియన్ స్ట్రీట్, కలకత్తా. 200 టిక్కెట్లు

Introducing NEW ATTRACTIONS FOR THE NEXT DRAW

మొదటి బహుమతి రు. 1,00,000 రెండవ బహుమతి రు. 25,000 లేదా ఒక అంబాసిడర్‌కారు మూడవ బహుమతి రు. 5,000 లేదా ఒక రాజ్‌దూత్ స్కూటర్. మిడ్ డ్రాలు రెండు. మొదటి బహుమతి (4) ఒక్కొక్కటి రు. 5000 ఇంకా వేలాదిగా అనేక ఇతర బహుమతులు. ప్రతినెయ్యిటిక్కెట్లకు మూడు బహుమతులు గ్యారంటి. 56వ డ్రా 7—4—74. మిడ్ డ్రా—15—3—74న, 26—3—74

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAG...

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 69 విజయవాడ 12-3-1974 మంగళవారం 4 పేజీలు 20 పైసలు

ఎల్లప్పుడు ఇల్లు మరియు ఆఫీసులకు "అరిషా" మన్నికగల కాంతివంతమైన బల్బులనే వాడండి
తయారుచేయువారు అరిషా ఎలక్ట్రిక్ లాంప్ వర్క్స్ హైదరాబాద్-37.
డిస్ట్రిబ్యూటర్స్ ఆక్మీ ట్రేడ్ ఏజన్సీస్ విజయవాడ-1

ఆరోగ్యకరము పుష్టికరము అయిన నరములకు సాధన శుక్రసంజీవన్
టానిక్ & ఆహారము
సాధన ఔషధాలయం

గుజరాత్‌లో ప్రశాంత పరిస్థితి నెలకొన్న పిమ్మటే అసెంబ్లీ రద్దు సమస్య పరిశీలన: శ్రీ దీక్షిత్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11: గుజరాత్ అసెంబ్లీని వెంటనే రద్దుచేసే అవకాశం లేదని, అయితే రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి నెలకొన్న పిమ్మట అసెంబ్లీ రద్దు సమస్యను పరిశీలించ వచ్చునని హోం శాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు రాజ్యసభలో స్పష్టం చేశారు.

గుజరాత్‌లో ఫిబ్రవరి 9 న రాష్ట్రపతి పాలన విధింపు సమస్యపై రాజ్యసభలో జరిగిన చర్చకు శ్రీ దీక్షిత్ సమాధానమిస్తూ ''అసెంబ్లీని రద్దు చేయరాదని ప్రభుత్వ నిర్ణయం కాదు''ని, అయితే అట్టి చర్య తీసుకోడానికి ముందు ప్రస్తుత పరిస్థితి సమసిపోవాలని ప్రభుత్వం వాంఛిస్తున్నదని అన్నారు.

చట్టబద్ధంగా ఏర్పడిన ప్రజాస్వామ్య సంస్థను శాసనసభ్యులను బలవంతంగా రాజీనామా చేయించిన ఒత్తిడివల్ల రద్దు చేశారన్న అపఖ్యాతి రాకూడదని ప్రభుత్వం వాంఛిస్తున్నదని ఆయన పేర్కొన్నారు.

శ్రీ దీక్షిత్ సమాధానం పిమ్మట గుజరాత్‌లో రాష్ట్రపతి పాలనను రాజ్యసభ ఆమోదించింది. రాష్ట్రపతి పాలనను రద్దు చేయాలన్న జనసంఘ తీర్మానాన్ని సభ తిరస్కరించింది.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌పై వచ్చిన అవినీతి ఆరోపణలగురించి శ్రీ దీక్షిత్ ప్రస్తావించి బాధ్యతగల వ్యక్తి అయినా నిర్దిష్టమైన ఆరోపణలు చేస్తే వాటిపై చట్టప్రకారం దర్యాప్తు చేయించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదని చెప్పారు.

అవినీతికి పాల్పడిన నిర్దిష్టమైన ఆరోపణ లుంటే విచారణ చట్టం క్రింద సక్రమంగా విచారణ జరపవచ్చునని, కాని గుజరాత్‌లో ఏ రాజకీయ నాయకులపైన ఆరోపణలు చేస్తూ ఎవరూ ఎట్టి మెమోరాండం సమర్పించలేదని శ్రీ దీక్షిత్ చెప్పారు.

గుజరాత్‌లో ఇప్పటి పరిణామాల వెనుక గల పూర్వగాథను శ్రీ దీక్షిత్ వివరిస్తూ జనసంఘ్, ఇతర ప్రతిపక్షాలు రాష్ట్రంలో పరిస్థితిని స్వప్రయోజనాలకు వినియోగించుకోవడం పట్ల విచారం వెలిబుచ్చారు.

ప్రజల సమస్యలను పరిష్కరించడానికి వీలుగా ప్రశాంత పరిస్థితిని నెలకొల్పడంలో అధికారులకు తోడ్పడ వలసిందని శ్రీ దీక్షిత్ గుజరాత్ ప్రముఖులకు, అన్ని రాజకీయ పార్టీల నాయకులకు విజ్ఞప్తి చేశారు.

గుజరాత్‌లో సవాళ్లను ఎదుర్కొనడంలో నూతన పద్ధతులను అవలంబించిన విద్యార్థులను అభినందిస్తూ సోషలిస్టు నాయకుడు శ్రీ యన్. జి. గోరే, శ్రీ ఉమాశంకర్ జోషిలు ప్రసంగించడం పట్ల శ్రీ దీక్షిత్ విచారం వ్యక్తంచేశారు.

దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి భంగం కలిగించే ప్రసంగాలు చేయరాదని శ్రీ దీక్షిత్ అంటూ గుజరాత్‌లో పరిస్థితిని అదుపులో వుంచే విషయంలో అక్కడ అధికార పక్షం ఆదిలోనే కొన్ని పొరపాట్లు చేసినట్లు అంగీకరించారు.

ఆ సంగతి తెలియగానే కేంద్రం ముఖ్యమంత్రిని రాజీనామా చేయమని కోరిందని శ్రీ దీక్షిత్ అంటూ ఇందుకైనా సభ్యులు ఒక్కరు కూడా ప్రశంసించలేదని, కేంద్రం ఎప్పుడూ మొదట రాష్ట్ర శ్రేయస్సుకు ప్రాముఖ్యత ఇచ్చిన పిమ్మటే పార్టీకి ప్రాముఖ్యత ఇస్తున్నదని చెప్పారు.

రాష్ట్రంలో శాంతియుత, సుహృద్భావ వాతావరణం నెలకొంటే అసెంబ్లీ రద్దు సమస్య గురించే గాక, మిగతా అన్ని ఇతర సమస్యల పరిశీలనకు కూడా కేంద్రం సిద్ధంగా వున్నదని, అందువల్ల విద్యార్థులు, రాజకీయ వాదులు, రాష్ట్ర ప్రముఖులు అట్టి ప్రశాంత పరిస్థితి ఏర్పడడానికి సహకరించాలని శ్రీ దీక్షిత్ కోరారు.

రాష్ట్రపతి పాలన విధింపునకు ఆమోదం

ఒత్తిడివల్ల రాష్ట్ర శాసన సభను రద్దు చేయడం ప్రజాస్వామ్యానికి ఎంతమాత్రం శ్రేయస్కరం కాదని శ్రీ దీక్షిత్ లోక్‌సభలో కూడా స్పష్టం చేశారు. అనంతరం దీనికి సంబంధించిన తీర్మానాన్ని లోక్‌సభ ఆమోదించింది.

అంతకుముందు తీర్మానంపై వోటింగు జరిగినప్పుడు, ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ పి. జి. మావలంకార్‌తో సహా ప్రతిపక్ష సభ్యులందరూ సభనుండి వాకౌట్ చేశారు.

తీర్మానంపై జరిగిన చర్చకు సమాధానమిస్తూ, రాష్ట్రంలో తిరిగి మామూలు ప్రశాంత పరిస్థితులు ఏర్పడిన తరువాతనే అన్ని సమస్యలపైన నిర్ణయాలు గైకొనే వీలుంటుందని కూడా ఆయన స్పష్టంచేశారు.

విద్యార్థుల ఉద్యమం అవినీతిపాల్పిన స్వర్గధామం చేయడానికై వచ్చిన మహోద్యమమని అభివర్ణించిన ప్రతిపక్ష సభ్యుల వైఖరిని గర్హిస్తూ, విద్యార్థులు ఆదర్శవాదులనీ, వారిని కొందరు స్వార్థపరులు తప్పుదారి పట్టిస్తున్నారని శ్రీ దీక్షిత్ అన్నారు.

ఢిల్లీలో 214 మంది విద్యార్థుల అరెస్టు

పార్లమెంటు భవనం సమీపంలో నేడు నిషేధాజ్ఞలను ధిక్కరించిన గుజరాత్ నవనిర్మాణ సమితికి చెందిన 214 మంది విద్యార్థులను పోలీసులు అరెస్టు చేశారు.

రాష్ట్ర శాసనసభను వెంటనే రద్దుచేయాలని కోరుతూ వీరు ప్రదర్శనలు జరిపారు.

ఈ విద్యార్థులను ఒక మేజిస్ట్రేట్ కోర్టులో హాజరుపరచగా, వారికి ఒకరోజు నిర్బంధంలో ఉంచవలసినదిగా ఆదేశించారు.

రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 11: గుజరాత్‌లో పరిస్థితిని సమీక్షించే నిమిత్తం కేంద్ర మంత్రి వర్గం రాజకీయ వ్యవహారాల కమిటీ నేటి ఉదయం సమావేశమైంది. అసెంబ్లీని రద్దు చేసే విషయమై ప్రభుత్వం ఒత్తిడికి లొంగరాదని ఈ సమావేశంలో అందరూ అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

గుజరాత్ విద్యార్థి నాయకులతో సంప్రదింపులు జరుపుతున్న న్యాయ శాఖమంత్రి శ్రీ హెచ్. ఆర్. గోఖలేకూడా యీ సమావేశానికి హాజరయ్యారు.

శ్రీ యాదవ్‌కు మెమోరాండం

అహమ్మదాబాద్, మార్చి 11: మాజీ ఉపముఖ్యమంత్రి శ్రీ కాంతిలాల్ ఘియాతోసహా 14 మంది కాంగ్రెస్ శాసన సభ్యులు నేడు గాంధీనగర్‌వద్ద, ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్‌ను కలుసుకుని శాసన సభ్యత్వాలకు తమ రాజీనామాలను ఆయనకు అందజేశారు.

వీరందరూ సంయుక్తంగా శ్రీ యాదవ్‌కు ఒక మెమోరాండం సమర్పిస్తూ, రాష్ట్ర శాసన సభనుండి రద్దు చేయడానికి సంబంధించి వీలైనంత త్వరలో ఒక ప్రకటన వెలువడక పోతే తాము తమ రాజీనామాలనునేరుగా స్పీకర్‌కే అందచేయగలమని కూడా హెచ్చరించారు.

ఈ మెమోరాండంపై సంతకాలు చేసిన వారిలో శ్రీఘియాట కాక, శ్రీ చిమన్‌భాయ్ పటేల్ మంత్రివర్గంలో పనిచేసిన ఐదుగురు మంత్రులు కూడా ఉన్నారు.

శ్రీ యాదవ్ గుజరాత్‌లో పరిస్థితిని గురించి స్వయంగా తెలుసుకోడానికై నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

శ్రీ యాదవ్, మాజీ రవాణామంత్రి శ్రీ గంగారామ్ రావల్ నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశానికి సుమారు 25మంది మాత్రమే శాసనసభ్యులు హాజరయ్యారు. ఇది ఇలావుండగా గుజరాత్ ప్రభుత్వం నేడు అహమ్మదాబాద్ సూరత మునిసిపల్ కార్పొరేషన్లను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది.

అహమ్మదాబాద్ కార్పొరేషన్‌కు చెందిన కౌన్సిలర్లు అందరూ రాజీనామా చేశారు. ఇదే విధంగా రాష్ట్ర శాసన సభను రద్దు చేయాలని జరుగుతున్న ఉద్యమాన్ని బలపరుస్తూ సూరత్ కార్పొరేషన్ కౌన్సిలర్లలో ఇద్దరు మినహా తక్కినవారందరూ కూడా రాజీనామా చేశారు.

గుజరాత్ పరిస్థితిపై లోక్‌సభలో గందరగోళం

శాంతి పునరుద్ధరణ పిమ్మటే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ ఆర్. ఎస్. మిర్ధా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11 లోక్‌సభలో నేడు ప్రశ్నోత్తరకాల అనంతరం ఆవేశ పూరితమైన కేకల మధ్య గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన విధింపుకు ఆమోదిస్తూ హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధా ఒక తీర్మానాన్ని ప్రతిపాదించారు.

గుజరాత్‌లో రాష్ట్రపతి పాలనపై చర్చను ప్రారంభిస్తూ చేసిన ప్రకటన వినపడకుండా ప్రతిపక్ష సభ్యులు గందరగోళం సృష్టించారు.

రాష్ట్రంలో శాంతి, మామూలు పరిస్థితుల పునరుద్ధరణ తన ప్రధాన కర్తవ్యంగా ప్రభుత్వం భావిస్తున్నదని సాధారణ పరిస్థితులు ఏర్పడిన పిమ్మట రాష్ట్ర అసెంబ్లీని రద్దు చేయడం, ఇతర అంశాలను ప్రభుత్వం పరిశీలిస్తుందని శ్రీ మిర్ధా చెప్పారు.

ఆహార ధాన్యాల కొరత, పెరిగిపోతున్న ధరలు ఎదుర్కొంటున్నారని, గుజరాత్ ఇంకా ఈ పరిస్థితిని తమ లాభానికి ఉపయోగించు కొంటున్నారని, ఆర్థిక ఇబ్బందులతోబాటు సంఘ విద్రోహ శక్తులు బలపడటం ఒకటి ఎక్కువైనదని మంత్రి అనడంతోనే సభ 'తుపానుతో' గందరగోళం జరిగింది.

మంత్రి ప్రకటన పూర్తిగా అబద్ధమని, సత్యానికి సుదూరంగావుంటని శ్రీ దినేష్ భట్టాచార్య (సి.పి. ఎం) అన్నారు.

శ్రీ మిర్ధా ప్రకటనను వినపడకుండా చేస్తూ శ్రీ జ్యోతిర్మయిబాసు క్రోధావేశంతో 'మీరు విద్యార్థులను నరుకుతున్నారు. యువకులను, యువతులను కాల్చి చంపుతున్నారు' అని అన్నారు.

ఇందుకు కొంతమంది కాంగ్రెస్‌సభ్యులు నిరసనగా పెద్దకేకలు వేశారు.

'ప్రశాంతియుతులకు, సంకేతముల కొరకు మేము ఇక్కడ పనిచేస్తున్నాము. ప్రతిరోజు ఐదుగురు లేక ఆరుగురు చొప్పున కాల్చి చంపడాన్ని అనుమతించము' అని శ్రీ బాసు అన్నారు.

దురదృష్టవశాత్తు కొంతమంది చనిపోయారని శ్రీ మిర్ధాఅన్నప్పుడు 'ఎంతమంది'అని శ్రీ బాసు ఇతర ప్రతిపక్ష సభ్యులు అడిగారు.

సభ్యులు పదేపదేఅడిగిన మంత్రి అందుకు సమాధానం ఇవ్వలేదు.

రాష్ట్రంలో రాష్ట్రపతి పాలనను ఆమోదిస్తూ ప్రతిపాదించిన ప్రభుత్వ తీర్మానానికి సవరణపై ఆలింగన్ను తిరిగి ఇవ్వడానికి స్పీకర్ నిర్మలించారు.



ప్రజల్లో వచ్చిన మార్పుకు అనుగుణంగానే ఆయన ఉపన్యాసానికి ఈ ప్రత్యేక ఏర్పాట్లు చేశాము.

లోక్‌సభలో ఇద్దరు కొత్తసభ్యుల ప్రమాణ స్వీకారం

న్యూఢిల్లీ, మార్చి 11: కవార్, పుదుచ్చేరి నియోజకవర్గాలనుంచి కొత్తగా ఎన్నికయిన శ్రీ పరిమళ్‌హెడా (కవాల్), శ్రీ అరవింద బాల పజనోర్ (అ.యం.క.)లు నేడు లోక్‌సభలో ప్రమాణ స్వీకారం చేశారు.

వారిద్దరు ఇంగ్లీషు, తమిళ భాషలలో ప్రమాణ స్వీకారం చేయగానే స్పీకర్ వారికి సభ్యుల హర్షధ్వానాలమధ్య స్వాగతం చెప్పారు.



బుధవారంనాడు రాష్ట్రపతి వి. వి. గిరికి ఢిల్లీలో విజ్ఞప్తి పత్రాన్ని అందజేసి, రాష్ట్రపతి నిలయంనుండి బయటికి వస్తున్న గుజరాత్ విద్యార్థినాయకులు

శ్రీ మొరార్జీ దేశాయ్ నిరవధిక నిరాహారదీక్ష

గుజరాత్ అసెంబ్లీనిరద్దుచేయాలని రాష్ట్రపతికి టెలిగ్రాం

అహమ్మదాబాద్, మార్చి 11: పాతకాంగ్రెస్ వృద్ధ నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్, గుజరాత్ శాసనసభను రద్దు చేయాలని కోరుతూ నేడు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించారు.

శ్రీ దేశాయ్, ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి ఒక టెలిగ్రాం పంపుతూ, గుజరాత్‌లో పరిస్థితి విస్ఫోటనంలోనైనా పేలిపోయే అగ్నిపర్వతంలా ఉన్నదని, రాష్ట్ర శాసన సభను రద్దుచేయాలనే ప్రజల న్యాయసమ్మతమైన అభిమతాన్ని కేంద్రం గుర్తించని దృష్ట్యా, హింసాకాండ, ప్రాణనష్టం నివారిస్తూ ప్రజల వీరోచిత పోరాటాన్ని బలపరచడానికై తాను నిరవధికంగా నిరాహారదీక్ష ప్రారంభించక తప్పలేదని తెలియ చేశారు.

నేటి సాయంత్రం శ్రీ దేశాయ్ తన నిర్ణయాన్ని విలేకరుల గోష్ఠిలో ప్రకటిస్తూ, ప్రజా ఉద్యమాన్ని మరింత బలపరచడానికే తాను నిరాహార దీక్ష ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఇంతవరకు ఉద్యమాన్ని నడిపించిన విద్యార్థులను అభినందిస్తూ, విద్యార్థుల ఉద్యమాన్ని అణచివేసే, వారి ఉత్సాహాన్ని భగ్నం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నట్లు తనకు రూఢి కావడంతో ఈ చర్యకు దిగానని ఆయన వివరించారు.

తన దీక్ష ప్రజల శక్తిని పటిష్టంచేసి, 60 రోజులుగా అవినీతికి వ్యతిరేకంగా ప్రజలు కొనసాగిస్తున్న ఉద్యమంసఫలం కావడానికి దోహదం చేయగలదనీ ఆశాభావాన్ని కూడా ఆయన వ్యక్తంచేశారు.

శ్రీ దేశాయ్ ఒక సుదీర్ఘమైన పత్రికా ప్రకటనచేస్తూ, అవినీతి, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా, విద్యార్థులు గతంలో కనీవినీ ఎరుగని నంతటి మహోధృతంగా ఉద్యమం ప్రారంభించారనీ, దీనికి అందరి సహాయ సహకారాలు లభించాయనీ పేర్కొన్నారు.

శ్రీ దేశాయ్ నేటి సాయంత్రం ఆరుగంటలకు, తాను చాన్సలర్‌గా ఉంటున్న గుజరాత్ విద్యాపీఠ ఆవరణలో నిరాహారదీక్ష ప్రారంభించారు.

జాతీయ చిహ్నంగా పూరీ జగన్నాథ దేవాలయం

న్యూఢిల్లీ, మార్చి 11 పూరీలోని జగన్నాథ దేవాలయాన్ని జాతీయ ప్రాముఖ్యత గల చిహ్నంగా ప్రకటించడానికి ప్రభుత్వం నిర్ణయించిందని విద్యామంత్రి శ్రీ నూరుల్ హాసన్ నేడు లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలిపారు. ఈసందర్భంగా అవసరమైన సమాచారాన్ని రాష్ట్ర ప్రభుత్వంనుంచి సేకరిస్తున్నట్లు ఆయన చెప్పారు.

జాతీయ నీటివసరుల కౌన్సిల్ ఏర్పాటుకు యోచన

రాజ్యసభలో మంత్రి శ్రీ కె. సి. పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11: జాతీయ నీటివసరుల విధానాన్ని రూపొందించి, అంతర్రాష్ట్ర నదీజలాల తగాదాలను పరిష్కరించడానికి, జాతీయ నీటివసరుల కౌన్సిల్‌ను ఏర్పాటు చేసే విషయమై రాష్ట్రప్రభుత్వాలు వెలిబుచ్చిన అభిప్రాయాలను దృష్టిలో పెట్టుకొని మరింత తీవ్రంగా కేంద్రం పరిశీలన జరుపుతున్నట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు రాజ్యసభలో చెప్పారు.

ఇరిగేషన్ కమిషన్ సిఫార్సులపైన ప్రభుత్వం తీసుకున్న చర్యలపైన ఒక ప్రకటనచేస్తూ కొన్ని నదీజలాల కమిషన్లను పరిపాలనా వ్యవహారాల సంస్థలుగా నెలకొల్పడానికి ప్రతిపాదనను రూపొందిస్తున్నట్లు శ్రీ పంత్ చెప్పారు.

ఈ నదీ జలాల కమిషన్లు జాతీయ నీటివసరుల కౌన్సిల్‌కు తోడ్పడతాయని కమిషన్ తన సిఫార్సులలో తెలియచేసింది.

కౌన్సిల్‌ను ఏర్పాటుచేయడానికి రాజ్యాంగంలో చేయవలసిన సవరణలను రాష్ట్రాల దృష్టికి కేంద్రం తెచ్చిందని శ్రీ పంత్ అన్నారు.

వివిధ రాష్ట్రాలలో ఇప్పుడున్న శాసనాన్ని సమగ్రంగా పరిశీలించి, ఇండియన్ లా ఇన్‌స్టిట్యూట్ ఒక నమూనాశాసనాన్ని రూపొందించిందని, దీనికి తుదిరూపం ఇవ్వడానికి కేంద్ర రాష్ట్రప్రభుత్వాలనిపుణులబృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

ఇరిగేషన్ రేట్లు, విద్యుచ్ఛక్తి టారిఫ్‌ను తగురీతిని సవరించాలని రాష్ట్రాలకు అనేక పర్యాయాలు కేంద్రం విజ్ఞప్తి చేసిందని ఆయన చెప్పారు.

హైడ్రాలజీకి ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటుచేయాలన్న కమిషన్ సూచనను ప్రభుత్వం తిరస్కరించింది.

భవిష్యత్తుకు తగిన టెలిఫోన్ ఎక్స్ఛేంజి

భవిష్యత్తులో దేశంలో అనుసరించతగు టెలిఫోన్ ఎక్స్ఛేంజి సిస్టమ్‌ను గూర్చి సిఫార్సు చేయడానికి ప్రభుత్వం త్వరలో ఒక కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు రాజ్యసభలో కమ్యూనికేషన్ల స్టేట్‌మంత్రి శ్రీ షేర్‌సింగ్ చెప్పారు.

క్రాస్‌బార్ సిస్టమ్ సరిగా పనిచేయడం లేదని ఆయన ఒప్పుకుంటూ ఈ సిస్టమ్‌ను మెరుగుపర్చడానికి చర్యలు తీసుకొంటున్నట్లు కొద్దినెలల్లో ఇవి మెరుగుపడగలవని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగంలో 5 ఎరువుల ఫ్యాక్టరీలు

ప్రభుత్వ రంగంలో అయిదు ఎరువుల ఫ్యాక్టరీలను నెలకొల్పడానికి నిర్దిష్టకార్యక్రమాన్ని రూపొందించినట్లు రాజ్యసభలో నేడు తెలియచేశారు. ఈ ప్రాజెక్టులకు 36 నెలల నిర్దిష్ట కాలవ్యవధిగల కార్యక్రమాన్ని రూపొందించారు. ఇందుకు జపాన్ రు. 98.7 కోట్ల ఋణ సహాయం చేయనున్నది. ఫ్రాన్సు 300 మిలియన్ ఫ్రాంకులు ఇవ్వడానికి, ఇటలీ,ఆస్ట్రియా 32 మిలియన్ డాలర్లు ఇవ్వడానికి సంసిద్ధత వ్యక్తంచేశాయి.

5 వ ప్రణాళికలో 62 లక్షల హెక్టార్లకు ఇరిగేషన్

5 వ ప్రణాళికలో 62 లక్షల హెక్టార్లకు అదనంగా ఇరిగేషన్ సదుపాయాలు కల్పించనున్నట్లు నేడు రాజ్యసభలో డిప్యూటీ ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్దేశ్వర ప్రసాద్ చెప్పారు. 5 వ ప్రణాళిక చివరికి 2 కోట్ల 36 లక్షల హెక్టార్లలో ఇరిగేషన్ సదుపాయాలు లభిస్తాయని ఆయన చెప్పారు.

2.95 కోట్ల హెక్టార్లలో మైనర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించబడగలవు అని ఆయన చెప్పారు.

అవినీతి నిరోధానికి ప్రజా సహకారం

హైదరాబాద్, మార్చి 11: అవినీతిని లంచగొండి తనాన్ని నిర్మూలించడంలో ప్రజలు ప్రభుత్వానికి అన్నివిధాలా సహకరించాలని, అవినీతి నిరోధకశాఖ డైరెక్టర్ శ్రీ కె. రామచంద్రారెడ్డి నిన్న యిక్కడ ఉద్బోధించారు.

'స్టేట్ బుక్‌క్లబ్' ఏర్పాటు చేసిన, ''లంచగొండితనం నిర్మూలించగలమా?'' అనే సదస్సులో ఆయన ప్రసంగించారు.

లంచం యిచ్చిన వారు ముందు ఫిర్యాదు చేసి, తరువాత ఆ అధికారులతోనే లాలూచీ పడుతున్నారని, లేదాఅసలు ఫిర్యాదుచేయడం లేదని ఆయన పేర్కొన్నారు.

ధనరూపంలోయిచ్చే లంచంకన్న వస్తురూపంలో, బహుమానాల రూపంలోయిస్తున్న లంచం ప్రమాదకరమైనదని యీ దోరణిని ప్రజలు విడనాడాలని ఆయనఅన్నారు.

వనస్పతి ఉత్పత్తి స్వాధీనం యోచనలేదు: లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11. వనస్పతి బ్లాక్ మార్కెటింగ్ నిరోధానికి తగు చర్యలు గైకొనాలని పలువురు సభ్యులు నేడు లోక్‌సభలో కోరగా, వనస్పతి పంపిణీ విషయంలో ప్రభుత్వం తన నిస్సహాయతను వ్యక్తంచేసింది.

వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. పి. మవుర్య 'మేము ధరలను నిర్ణయించగలమే గాని, పంపిణీ విషయంలో ఏదీ చేయలేము' అన్నారు. వనస్పతి ఉత్పత్తిని స్వాధీనం చేసుకునే ప్రతిపాదన ఏదీ కూడా పరిశీలనలో లేదని శ్రీ మవుర్య చెప్పారు.

వనస్పతి యూనిట్ల ఉత్పత్తి శక్తిని పెంచే ఉద్దేశంకూడా లేదని, ఇప్పటి ఉత్పత్తి శక్తి దేశావసరాలకంటే ఎక్కువగా వున్నదని శ్రీ మవుర్య చెప్పారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో సోవియట్ యూనియన్ పదివేల టన్నుల ప్రొద్దుతిరుగుడు పువ్వుల నూనె సరఫరాకు సంసిద్ధత వ్యక్తంచేసిందని చెప్పారు.

వాణిజ్య ప్రాతిపదికపై సరఫరాచేసే ఈ నూనె ధరను రష్యాలోని సరఫరాదారులతో సంప్రతించవలసి వుందని శ్రీమవుర్యచెప్పారు.

శ్రీ సమర్ సహా ప్రశ్నకు శ్రీ మవుర్య సమాధానం ఇస్తూ వంట నూనెలకోసం స్టేట్ ట్రేడింగ్‌కార్పొరేషన్ ప్రాచ్యపాశ్చాత్య దేశాలలోని మార్కెట్లతో సంప్రదిస్తూనే వున్నదని చెప్పారు.

శ్రీ కృష్ణమాచారికి లోక్‌సభ జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 11 : మద్రాసులో గత గురువారం మరణించిన కేంద్ర మాజీ ఆర్థిక మంత్రి, లోక్‌సభ మాజీ సభ్యుడైన శ్రీ టి. టి. కృష్ణమాచారికి లోక్‌సభ నేడు జోహార్లు అర్పిస్తూ ఆయన అమూల్య ప్రతిభాశాలి అని ప్రశంసించింది.

స్పీకర్ శ్రీ జి. ఎస్. ధిల్లాన్ శ్రీ టి.టి.కె. సంస్కృతి, పాండిత్యం మేళవించిన వ్యక్తి అని, ఆయన మాటలు మెత్తవైనా నిర్ణయాలు కటినమైనవని, ఆయన మృతితో దేశం ఒక నిజమైన దేశభక్తుని కోల్పోయిందని అభివర్ణించారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి మాట్లాడుతూ శ్రీ కృష్ణమాచారి మరణవార్త తన కెంతో దుఃఖాన్ని కలిగించిందని, ఆయన తన మేధా సంపత్తి, పరిపాలనాదక్షత, విజ్ఞతలతో అందరిగౌరవానికి పాత్రులయ్యారని, వాణిజ్య, పరిశ్రమలలోని కిటుకులు కొద్దిమందికి మాత్రమే తెలుసునని, ఇండియాలో భారీ పరిశ్రమల స్థాపనకు ఆయన ఎనలేని సేవ చేశారని పక్కాణించారు.

శ్రీ కృష్ణమాచారి మృతికి సంతాపం వ్యక్తంచేస్తూ శ్రీయుతులు సమర్ ముఖర్జీ (మార్క్సిస్టు), ఎరా సెజియన్ (డి. యం. కె.), పి. యం. దేవ్ (స్వ.), మధుదండావతే ప్రభృతులు కూడా స్పీకర్, ప్రధాని అభిప్రాయాలతో ఏకీభవించారు. పిమ్మట సభ్యులంతా ఒక నిముషం పాటు మౌనంగా నిల్చున్నారు.

దేశవ్యాప్తంగా రైళ్ళ రాకపోకలకు ఆటంకం

గార్డుల ఆందోళన ఫలితం

న్యూఢిల్లీ, మార్చి 11: రైల్వే గార్డులు నిన్నటినుంచి ప్రారంభించిన 'రూలు ప్రకారం పని' ఉద్యమం కారణంగా దేశం అంతటా ప్యాసింజర్, గూడ్సురైళ్ల సర్వీసులు తీవ్రంగా దెబ్బతిన్నాయని నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

దేశంలో వివిధ ప్రాంతాల నుంచి ఆహార ధాన్యాల రవాణాకు, ముఖ్యంగా విశాఖపట్నం, మద్రాసు రేవులనుంచి ఆహారధాన్యాల రవాణా బాగా దెబ్బతిన్నదనీ, ప్యాసింజర్ రైళ్ళు చాలా ఆలస్యంగా నడుస్తున్నాయనీ రైల్వేమంత్రిత్వ శాఖ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నది.

వేతనాల స్కేళ్లను సవరించాలని కోరుతూ జరుపుతున్న ఆందోళనలో భాగంగా గార్డులు రూలుప్రకారం పని ప్రారంభించారు.

ఇది ఇలా ఉండగా, అఖిలభారత గార్డుల మండలి ప్రధాన కార్యదర్శి శ్రీ పి. ఎల్. ఉపాధ్యాయ విలేఖరులతో మాట్లాడుతూ, రైల్వే మంత్రిత్వ శాఖ, శిక్షణ పొందని సిబ్బందిని వినియోగించుకుని గూడ్సురైళ్లను నడపడానికి యత్నిస్తున్నదనీ, అయితే అర్హతలు గల గార్డులు లేనిదేరైళ్లను నడపబోమని డ్రైవర్లు స్పష్టం చేశారనీ చెప్పారు.

గార్డుల ఆందోళన నిరవధికంగా కొనసాగగలదని కూడా ఆయన ప్రకటించారు. రైల్వేశాఖ అణచివేయాలనే ధోరణిలో వ్యవహరిస్తే గార్డులు పని పూర్తిగా బహిష్కరించగలరని కూడ శ్రీ ఉపాధ్యాయ హెచ్చరించారు.

4 నాటుబాంబులు స్వాధీనం

హైదరాబాద్, మార్చి 11: కర్నూలు జిల్లా నాయునపల్లి గ్రామస్థుడు బోయ ఆవుందాల దొడుముడు వద్ద నాలుగు నాటు బాంబులను కోయిలకుంటలో స్వాధీనం చేసుకున్నారు. ఈ గిరిజనుణ్ణి ఆదివారం అరెస్టు చేశారు.

గుంటూరు-మాచెర్ల ప్యాసింజర్‌లో హత్య

హైదరాబాద్, మార్చి 11: శనివారం నాడు గుంటూరు — మాచెర్ల ప్యాసింజర్‌లో ప్రవేశించి స్త్రీలనగలు దోచుకోడానికి యత్నించిన ఇద్దరు దుండగులను ప్రతిఘటించిన ఒక వ్యక్తిని దుండగులు పొడిచి చంపివేశారు.

దుండగులు ఇద్దరు సీతారామపురం రైల్వే స్టేషన్‌వద్ద రైలులో ప్రవేశించారని కత్తి చూపించి స్త్రీలను బెదిరించి నగలు దోచుకుంటూండగా, చెన్నమరాజు సీతారామయ్య అనే వ్యక్తి వారిని ప్రతిఘటించి, దుండగులలో ఒకరి తలపై కొట్టారనీ, అయితే దుండగులు ఆయనను హత్యచేసి, నగలు దోచుకు పారిపోయారనీ పోలీసులు చెప్పారు.

విద్యుదీకరణ ప్రాజెక్టులకు రు. 16 లక్షల ఋణం

గ్రామీణ కార్పొరేషన్ మంజూరు

హైదరాబాద్, మార్చి 11: ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ విద్యుదీకరణకు మరిరెండు ప్రాజెక్టులకై రు. 16 లక్షలపైగా ఋణాన్ని గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ మంజూరు చేసింది.

ఒక ప్రాజెక్టును కరీంనగర్ జిల్లాలోని పెద్దపల్లి తాలూకాలో నెలకొల్పారు. పంపిణీ విధానాన్ని ఇది మెరుగుపరుస్తుంది. విద్యుచ్ఛక్తి నష్టాలను తగ్గించి, విద్యుత్‌ను విస్తరింపచేస్తుంది. ప్రాజెక్టుల్లో ఇది పూర్తి అయిన పిమ్మట నష్టాన్ని 32.9 శాతం నుండి 12.8 శాతానికి తగ్గిస్తుంది. మరొకటి మిని ప్రాజెక్టును కరీంనగర్ జిల్లాలోనే మహదేవ్‌పూర్ బ్లాకులో నెలకొల్పుతారు. గారేపలి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం అభివృద్ధికి ఇది తోడ్పడుతుంది.

రెండేళ్ళలో ఇది పూర్తి అవుతుంది. 170 వ్యవసాయ పంపుసెట్లుకు, 12 వాణిజ్య సంస్థలకు, 100 వీధి దీపాలకు విద్యుత్తును సప్లయి చేస్తుంది. ఈ కార్పొరేషన్ ఇంతవరకు 50 ప్రాజెక్టులకు రు. 23.8 కోట్ల ఋణాలు మంజూరు చేసింది.

ఈప్రాజెక్టులన్నీ పూర్తి అయితే, 4300 పంపుసెట్లకు, 3200 చిన్న పరిశ్రమలకు విద్యుత్తును సప్లయి చేస్తాయి. ప్రాజెక్టు ప్రారంభంలో ఇళ్లకు, వాణిజ్య సంస్థలకు, వీధి దీపాలకు విద్యుత్తును సప్లయి చేస్తారు.

'గోలాన్ హైట్స్ ప్రాంతం సిరియాకు అప్పగించాలి'

''టైమ్'' పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో శ్రీ అస్సాద్ స్పష్టీకరణ

న్యూయార్క్, మార్చి 11 : 1967 నాటి సమరంలో కలుపుకొని గోలాన్ హైట్స్ ప్రాంతాన్ని సిరియాకు అప్పగించాలని సిరియా అధ్యక్షుడు శ్రీ హాఫీజ్ అస్సాద్ టైమ్స్ పత్రికకు ఇచ్చిన ఇంటర్వ్యూలో స్పష్టం చేశారు. ఆవిధంగా చేయకుండా గోలాన్ హైట్స్ ప్రాంతాన్ని నిస్సైనిక మండలంగా రూపొందించినప్పటికి అది చర్చనీయాంశమే కాగలదని కూడా శ్రీ అస్సాద్ విపులీకరించారు.

ఇజ్రేల్ ముందుకు చొచ్చుకొని వస్తున్నదని, ఇజ్రేల్ ప్రధాని శ్రీమతి గోల్డామేర్ మొండితనంగా వ్యవహరిస్తున్నారని శ్రీ అస్సాద్ ఆరోపించి, పరిస్థితులు ఈవిధంగా వున్నప్పటికి, పశ్చిమాసియాలో మొత్తం మీద శాంతికిగల అవకాశాల విషయంలో తను నిరాశచెందడంలేదని అన్నారు.

పశ్చిమాసియాలోని అమెరికన్ రాజకీయ విధానం పెద్దతోపపట్టిపున్నదని, అయితే, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ కిసింగర్ జరుపుతున్న చర్చలు ''ఫలప్రదంగా వున్నా'' యని శ్రీ అస్సాద్ అన్నారు.

మహబూబ్‌నగర్, మార్చి 10 హైదరాబాద్, మహబూబ్‌నగర్ రోడ్‌పై బాలానగర్ వద్ద నిన్న ఒక ఆర్. టి.సి. బస్సుతో మోటారు సైకిల్ ఢీకొన్న ఫలితంగా, మోటార్‌సైకిల్‌పై పయనిస్తున్నసికిందర్, అఫ్జర్ అనేవారు మరణించారు.వీరిద్దరు సోదరులని తెలుస్తున్నది.

ఇజ్రేల్‌లో శ్రీమతిగోల్డామైర్ నూతనమంత్రివర్గ ప్రమాణ స్వీకారం

జెరుసలెం, మార్చి 11: ప్రధాని శ్రీమతి గోల్డా మైర్ నూతన మంత్రివర్గం నిన్న కొద్దిఓట్ల తేడాతో మాత్రం ఇజ్రేలీ పార్లమెంట్ విశ్వాసం పొంది, తిరిగి పదవిస్వీకారం చేసింది.

శ్రీమతి మైర్ లేబర్‌పార్టీ, ఇండిపెండెంట్ లిబరల్, నేషనల్ రిలిజియస్ పార్టీలతో మిశ్రమ ప్రభుత్వం ఏర్పాటుకు సంబంధించిన తీర్మానాన్ని 120 మంది సభ్యులున్న పార్లమెంట్ 62—46ఓట్లతో ఆమోదించింది. 9 మంది సభ్యులు గైర్ హాజరయారు.

పది గంటల సుదీర్ఘ చర్చకు ముందు శ్రీమతి మైర్ తన మంత్రివర్గ సభ్యులను పరిచయం చేస్తూ సైనికంగా అప్రమత్తంగా వుంటూ, శాంతిసాధనకు వీలైన పూర్వపు విధానాలనే అవలంబించగలమని హామీయిచ్చారు.

చర్చలో పలువురు సభ్యులు గత అక్టోబర్ యుద్ధంలో ఇజ్రేల్ పరాజయాలు గురించి తీవ్రంగా చర్చించారు.

కువైట్, మార్చి 11: బాంగ్లాదేశ్ విదేశ వ్యవహారాలమంత్రి శ్రీ కమాల్ హుస్సేన్ నేడు కువైట్ చేరుకున్నారు. కువైట్‌లో ఆయన మూడు రోజులు పర్యటిస్తారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ చవితి
1974 మార్చి 12. మంగళవారం
బహుళ చవితి ప. 11-25
స్వాతి రా. 7-08 వరకు
వర్జ్యం రా. 12-57 ము 2-37లకు

అతీతమానవావిష్కారము

ఈశ్వర నివాస స్థానమైన అంతర్హృదయము, — గుప్త హృదయము ప్రకటితమైనప్పుడు తత్ప్రభావమున, మన భావము లన్నియును దివ్య ప్రేమతోపాటు జ్ఞానానందమును వెలార్చుకొను యుగళ భావావేశపు ప్రశాంత ప్రగాఢ ప్రవృత్తులుగా మారిపోవును. ఇట్టి అతీత మానసపు అనిషేకముతోనే పూర్ణయోగసాధన, దివ్యత్వములోనికి రూపాంతరము చెందని మానవ బుద్ధియూ, మానవ చేష్టయూ ఎంత అతిశయముగా వృద్ధి పొందినను అవి అతీత మానసపు చేయు జాలవు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 12 మంగళవారం

అరబ్ రాజ్యాల మధ్య అభిప్రాయభేదాలు

అమెరికాకు చమురు విక్రయంపై విధించిన నిషేధాన్ని తొలగించేందుకు ఈజిప్టు పూనుకోవడంతో అరబ్ రాజ్యాలమధ్య విభేదాలు ఏర్పడి రెండువర్గాలుగా చీలిపోయే ప్రమాదం ప్రస్తుతం అంతగా వున్నటు కన్పించదు. ఆదివారం కైరోలో ప్రారంభంకావలసిన సమావేశానికి ప్రతిగా వచ్చేవారం ట్రిపోలీలో జరిగే సమావేశంలో పాల్గొనే రాజ్యాల నిర్ణయాలకు పశ్చిమాసియా రాజకీయాలపై ఏ విధమైన ప్రభావమూ వుండదని చెప్పవచ్చును.

అమెరికాకు చమురు విక్రయంపై ఆంక్షలను తొలగించకపోవడంవల్ల నష్టపడేది అరబ్ రాజ్యాలేననీ, ఆంక్షలను రద్దుపరచడంలో జరిగే కాలహరణంవల్ల పశ్చిమాసియా సమస్యపరిష్కారం నివార్యమైన విలంబనం జరుగుతూవుందని కైరో నాయకులు గ్రహించారు. అందువల్లనే ఈ సమస్యకు సత్వర పరిష్కారాన్ని సాధించేందుకు అరబ్ రాజ్యాలలో మూనెఉగ్రముతులను నిషేధించిన దేశాల మంత్రుల సమావేశాన్ని ఏర్పాటుచేసి శీఘ్రంగా అన్ని సమస్యలకు సమగ్రపరిష్కారాన్ని పొందడానికి గట్టి ప్రయత్నాలు చేస్తున్నారు, కొన్నిరాజ్యాలు సహకరించడానికి అంత సుముఖంగా లేకపోయినా.

కైరో సమావేశానికి ప్రతిగా వచ్చేవారం ట్రిపోలీలో సమావేశమయ్యే నాలుగురాజ్యాల నిర్ణయాలవల్ల ఇతర అరబ్ రాజ్యాల వైఖరిలో మార్పు రాగల అవకాశాలు అంతగా కన్పించవు. ఇరాన్ మొదటినుంచీ అమెరికాకు చమురు ఎగుమతుల నిషేధంలో పాల్గొనలేదు. సిరియా పశ్చిమాసియాలో కాల్పుల ఒప్పందాల విషయంలో ఈజిప్టుకలిసి వ్యవహరించడంలేదు. కాగా క్రిందటివారం గోలన్ శిఖరాల ప్రాంతంలో పోరాటం తీవ్రస్థాయిలో జరిగింది. ఇజ్రేల్ అరబ్ ప్రాంతాలనుంచి పూర్తిగా వైదొలగనంతవరకూ, పాలస్తీనా అరబ్‌ల పూర్తి హక్కులు ప్రాప్తించేవరకూ సిరియా ఇజ్రేల్‌తో యుద్ధంసాగిస్తున్నదేనని సిరియా అధ్యక్షుడు హాఫీజుఅల్-అస్సాద్ ప్రకటించడంతో డమాస్కస్ ప్రభుత్వవైఖరిలో ఎట్టి మార్పూలేదని స్పష్టమైంది.

అమెరికావిషయంలో తీవ్రమైన విధానాన్ని అనుసరిస్తున్న సిరియా, లిబియా, కువాయత్‌లతో ఇరాక్ చేరినా అరబ్ రాజ్యాలలో హెచ్చు దేశాలు కైరో విధానాలను సమర్థించే అవకాశాలే ఎక్కువగా కన్పిస్తున్నవి. ఆఖరుక్షణంలో కైరో సమావేశం వాయిదా పడినా, అందుకుకారణం అల్జీరియా మంత్రి కైరో సమావేశానికి హాజరుకాకపోవడం కారణంగా సౌదీ అరేబియా ప్రతినిధి ప్రకటించినా, వచ్చేవారం ట్రిపోలీలో జరిగే సమావేశంలో ఇతర అరబ్ రాజ్యాలు పాల్గొనే అవకాశాలు అంతగాకన్పించడంలేదు. క్రిందటి సంవత్సరం అక్టోబరు యుద్ధంలో అరబ్ రాజ్యాల మధ్య పెంపొందిన ఐకమత్యం క్రమంగా తగ్గిపోయి విభేదాలు ఏర్పడుతూ వున్నవి. అతిస్వల్ప విషయాల్లపై విభేదాల్ను పెంచుకొన్న దంవల్ల తిరిగి పశ్చిమాసియా సమస్యలు క్లిష్టమౌతూవున్నవి. ఈ పరిస్థితి ఇజ్రేల్‌కు ఎక్కువ అనుకూలంగా వుండటం సహజం.

జినీవాలో ప్రారంభమైన శాంతి సమావేశంలో దాదాపు ప్రతిష్టంభనం ఏర్పడింది. సిరియా మొదటి నుంచీ ఈ సమావేశాన్ని దాదాపు బహిష్కరిస్తూనే వచ్చింది. ఆ కారణంగా ఇజ్రేల్ ఇప్పుడు ఇరుగుపొరుగు దేశాలతో విడివిడిగా నిరాయుధీకరణ, శాంతి ఒప్పందాలను కుదుర్చుకునేందుకు ప్రయత్నిస్తున్నది. 1967వ సంవత్సరం జూన్ యుద్ధం తరువాత కూడా ఈ విధంగానే ప్రయత్నించింది ఇజ్రేల్. ట్రాన్స్‌జోర్డాన్ తప్ప ఇతర రాజ్యాలు ఏవీ సహకరించనందున ప్రయోజనం లేకపోయింది. ఏడు సంవత్సరాలక్రితం విఫలమైన విధానం ఇప్పుడుసఫలం కాగల అవకాశాలు లేకపోయినా, అరబ్ రాజ్యాలు ఇకమీదట స్వంతంగా స్వతంత్రంగా వ్యవహరించే సూచనలు ఎక్కువగా కన్పిస్తున్నవి. అమెరికాకు చమురు ఎగుమతులపై ఆంక్షలనుతొలగించడాన్ని విచారించే సమావేశంమీదనే ఏకాభిప్రాయానికి రాజాలక పోయిన రాజ్యాలు అంతకంటే ముఖ్యమైన సమస్యలపై అంగీకారానికి రావడం అంత సులభంగాదు. కైరో సమావేశం వాయిదా పడింది. ట్రిపోలీ సమావేశం వచ్చేవారం ఎలా జరుగుతుందో. ఇతర అరబ్ రాజ్యాలు ఎన్ని ఈ సమావేశాలకు హాజరవుతవో తెలియనిస్థితిలో నేవున్నవి.

ఈ పరిణామాలనుపరిశీలించితే ఆంక్షలను తొలగించే విషయంలో అరబ్ రాజ్యాలు స్వతంత్రంగావ్యవహరించే అవకాశాలు ఎక్కువగా కన్పిస్తున్నవి. జోర్డాన్ రాజు హుస్సేన్ అమెరికా అధ్యక్షునితో స్వయంగా సంప్రతింపులు జరుపుతున్నారు. అమెరికా కూడా నిరవధికంగా పశ్చిమాసియా ప్రతిష్టంభనను కొనసాగనివ్వజాలదు. పశ్చిమాసియాలో ఇంతవరకూ సాధించిన కాల్పుల విరమణ ఒప్పందం భగ్నమైతే ఇక పశ్చిమాసియా సమస్యలకు శాంతియుత పరిష్కారంలేదని అమెరికా గ్రహించింది. సోవియట్ యూనియన్ విధానం శాంతియుతపరిష్కారానికి దోహదం చేయడంలేదు. అరబ్ దేశాల్లోని తీవ్రవాదవర్గాలను క్రెమ్లిన్ ప్రోత్సహించడంవల్లనూ పాలస్తీనా విమోచన సంస్థను ప్రత్యేక ప్రభుత్వంగా పరిగణించడంవల్లనూ పరిస్థితులు పూర్తిగా క్లిష్టమైనవి. పశ్చిమాసియాలో శీఘ్రంగా శాంతి ఏర్పడి, సూయజుద్వారా రాకపోకలు ప్రారంభంకావాలని కైరో అభిలషిస్తున్నది. ఈజిప్టు స్వతంత్రంగా వ్యవహరించకలగడానికిది అత్యంతావశ్యకము. అమెరికా, ఇతర రాజ్యాలు ఈ విషయంలో ఈజిప్టును సమర్థింపవలసి వుంటుంది. ఈజిప్టు వైఖరిమీదనే పశ్చిమాసియా భవిష్యత్తు ఆధారపడివున్నది.

నౌకాశ్రయాలవద్ద అనుబంధ పరిశ్రమలకు ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, మార్చి 11: నౌకాశ్రయాలవద్ద అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడానికి కేంద్రం పూర్తి సహాయం అందజేస్తున్నదని షిప్పింగ్, రవాణాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ప్రణవకుమార్ ముఖర్జీ నేడు లోక్‌సభలో తెలిపారు.

ఆయన శ్రీ ఎ. కె. యం. ఇషాక్ ప్రశ్నకు సమాధానం ఇస్తూ విదేశీ మారక ద్రవ్యాన్ని పొదుపు చేయడానికై నౌకలకు కావలసిన దేశీయ పరికరాల ఉత్పత్తికి ఈ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం ఈ పథకం ధ్యేయమని అన్నారు.

భారత-బల్గేరియా మైత్రి సంఘం

హైదరాబాద్, మార్చి 11: జంటనగరాలకు చెందిన భారత, బల్గేరియా మైత్రి సంఘానికిసోఫియాలోని మైత్రి, సాంస్కృతిక సంబంధాల సంఘం కౌన్సిలర్ శ్రీటోడోర్ నోజిహెరోవ్ నిన్న సాయంత్రం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

సికిందరాబాద్‌లోని హోటల్ శ్రీనిధిలో జరిగిన ఈ సమావేశంలో సమాచార పౌరసంబంధాలశాఖ డైరెక్టర్ శ్రీ వామన్‌రావు ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. 36 మంది బల్గేరియన్ ప్రతినిధులు ఈ సభకు హాజరైనారు.

సంఘం అధ్యక్షుడు శ్రీ ఎమ్. రాజేశ్వరరావు అధ్యక్షతవహించారు. కార్యదర్శి శ్రీ పి. డి. మోహనరావు సభ్యులను పరిచయం చేశారు.

ఉజ్జయిని, మార్చి 11: మధ్యప్రదేశ్ ప్రభుత్వం మూడేళ్ళపాటు జంతువులవేటను నిషేధించి, 1976 వరకు వేటకు ఎట్టి లైసెన్సులు జారీచేయరాదని నిర్ణయించింది.

ఆహారోత్పత్తి పెంపుదలకు కొత్త పద్ధతులు

సైన్సు అకాడమీ గోష్ఠిలో ప్రముఖుల సూచనలు

విశాఖపట్నం, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ సైన్సు అకాడమీ ఆధ్వర్యాన, ఆంధ్రప్రదేశ్‌లో పంటల అభివృద్ధిపై ఏర్పాటు చేసిన గోష్ఠిలో ఉత్పత్తి అభివృద్ధి పరచడానికి నూతన పద్ధతులు అవలంబించాలనీ, జనాభా పెరుగుదలను అరికట్టి రానున్న క్లిష్టపరిస్థితిని నివారించాలనీ వక్తలు అన్నారు.

ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య గోష్ఠిని ప్రారంభిస్తూ ఆంధ్రప్రదేశ్ ధాన్యాగారమని చెప్పబడుతున్నా, ప్రజలు అనావృష్టి సమయంలో బియ్యం కొరత అనుభవిస్తున్నారని అన్నారు. భారీయెత్తున సొమ్ము వ్యయమైనా జనాభా పెరుగుదల అరికట్టజాలకపోయినందున, దానికి ప్రత్యామ్నాయంగా ఉత్పత్తిని పెంచాలన్నారు.

శ్రీ వెంకటేశ్వర యూనివర్సిటీకి చెందిన అకాడమీ ఉపాధ్యక్షుడు ప్రొఫెసర్ వి. ఎస్. రావు దాను అధ్యక్షత వహిస్తూ, ఆంధ్రప్రదేశ్ ఆహార ధాన్యాల ఉత్పత్తిలో మిగులు రాష్ట్రమే అయినప్పటికీ, సరాసరి ఎకరాలుబడి చాలా తక్కువ అని అన్నారు. ఉత్పత్తిని పెంపొందించడానికి నూతన పద్ధతులు అవలంబించాలన్నారు.

ప్రొఫెసర్ జి. వెంకటేశ్వర్లు తాను జరిపిన పరిశోధనలను పేర్కొని, అధికోత్పత్తి సాధక వంగడాలను వినియోగించాలన్నారు.

చెరుకు పరిశోధకులు శ్రీ ఎం. లక్ష్మీకాంతం, అనకాపల్లి చెరుకు పరిశోధనా కేంద్రంలో చెరుకు ఉత్పత్తి పెంచుటకు జరిగిన పరిశోధనను వివరించారు.

రాజమండ్రి పొగాకు పరిశోధనా కేంద్రం డైరెక్టరు డాక్టర్ ఎన్. సి. గోపాలాచారి, వల్ల రేగడి నేలలను పూర్తిగా వినియోగించుకోవాలన్నారు.

డాక్టర్ జి. నరసింహారావు, శ్రీ పి. అప్పారావు, శ్రీఎం. రాఘవేంద్రరావులు ఆహారోత్పత్తి పెంచవలసిన ఆవశ్యకతను పేర్కొన్నారు.

అకాడమీ కార్యదర్శి డాక్టర్ ఎస్. బాలకృష్ణ స్వాగతం చెప్పారు.

రాష్ట్ర నలుమూలలనుంచి ప్రతినిధులు ఈ గోష్ఠిలో పాల్గొన్నారు.

నంబూరు గ్రామస్థుల సాహసం

హైదరాబాద్, మార్చి 11: గుంటూరు జిల్లా నంబూరు గ్రామస్థులు ఆదివారంనాడు ఎంతో శౌర్య సాహసాల ప్రదర్శించి, ఒక బందిపోటు ముఠాను తరిమి కొట్టారు.

ఎనిమిది మంది బందిపోట్లు జంగా సుబ్బయ్య అనే ఆమె ఇంటిపై దాడి చేయడానికి వచ్చారనీ, ఇది గ్రహించిన స్త్రీలు కొందరు ఈ విషయాన్ని వూరి వారికి తెలియ చేయగా గ్రామస్థులందరూ కలిసి, బందిపోట్ల ముఠాకు ఎదురు నిలిచారనీ పోలీసులు నేడిక్కడ చెప్పారు. బందిపోట్లు పేలుడు సామగ్రి ప్రయోగించినప్పటికీ గ్రామస్థులు ఎంతమాత్రం బెదిరిపోకుండా వారిని తరిమికొట్టి ఒకరిని పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తి తాడికొండ గ్రామానికి చెందినవారని తెలుస్తున్నది.

"విద్యార్థుల ప్రాతినిధ్యానికై యూనివర్సిటీ చట్టం సవరించాలి"

విశాఖ సమావేశం విజ్ఞప్తి

విశాఖపట్టణం, మార్చి 11. యూనివర్సిటీ పాలక సంస్థలన్నింటిలోను, విద్యార్థి ప్రతినిధులకు ప్రాతినిధ్యం కల్పిస్తూ వచ్చే శాసనసభల సమావేశంలో యూనివర్సిటీ చట్టాన్ని సవరించి, వెంటనే దానిని అమలు పరచవలసిందిగా మొన్న ఇక్కడ ఆంధ్రయూనివర్సిటీలో జరిగిన విద్యార్థినాయకుల సదస్సు ప్రభుత్వాన్ని కోరింది.

సెనేట్‌లో 25 శాతం ప్రాతినిధ్యం విద్యార్థులకు వుండాలనీ, పోస్టు గ్రాడ్యుయేట్, నియోజకవర్గాల నుంచి అనుబంధ కళాశాలల ప్రాంతీయ నియోజకవర్గాల నుంచి విద్యార్థులు ఎన్నుకోబడాలని పేర్కొన్నారు. విద్యార్థి సెనెటర్ల పదవీకాలం రెండుసంవత్సరాలు వుండాలన్నారు. విద్యార్థి సెనెటర్లు సిండికేట్‌కు ఎన్నుకోబడాలన్నారు.

అనుబంధ కళాశాలలు, తదితర విద్యాసంస్థల పాలకసంఘాలలో కూడా విద్యార్థులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు.

ఈ సమావేశానంతరం రిజిస్ట్రారును కలుసుకొన్న విద్యార్థినాయకులకు, ఆయన, సైన్సు మార్కుల పద్ధతి విరమింపబడునట్లు తెలియ జేశారు.

హత్యా నేరారోపణపై పోలీసు ఇన్‌స్పెక్టర్ అరెస్టు

హైదరాబాద్, మార్చి 11: హత్యానేరానికి పాల్పడ్డారన్న ఆరోపణపై జహీరాబాద్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం. ఎస్. సి. చారి శుక్రవారం నాడు యిక్కడ అరెస్టు చేశారు.

ఈయన యిక్కడ మలక్‌పేట కాలనీలో మకాం చేసినచోట సీతాలక్ష్మి అనే స్త్రీని తనతో జహీరాబాద్‌కు రావలసినదిగా కోరారట. అందుకు ఆమె తిరస్కరించగా ఘర్షణ జరిగింది. ఆయన ఆమె వంటిపై కిరసనాయిలు పోసి నిప్పంటించారు.

అనంతరం ఆమెను ఉస్మానియా ఆస్పత్రిలో చేర్చారు. ఇన్‌స్పెక్టరుకు కూడా గాయాలు తగిలాయి. హైదరాబాద్ పోలీసులు యీ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

సాహిత్య అకాడమీ 20 సంవత్సరాల చరిత్ర

ఇరవై సంవత్సరాలక్రితం— 1954 మార్చి 12వ తేదీనాడు నాటి విద్యాశాఖామంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ అధ్యక్షతన డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ సాహిత్య అకాడమీకి ప్రారంభోత్సవం చేశారు. భారత దేశంలో ప్రధాన భాషలలోని సారస్వతాన్ని అభివృద్ధి చేసేందుకు, సమన్వయ పరచేందుకు అకాడమీ కృషి ప్రారంభించింది. భారతీయ సారస్వతం వివిధ భాషలల్లో వ్రాయబడినా అంతస్సూత్రం ఒకటే. వివిధ భాషలలో వ్రాయబడిన పుస్తకాలను పాఠకధరలకు లభించే కృషి అకాడమీ చేపట్టింది. వివిధ భాషల్లో వెలువడే ఉత్తమ గ్రంథాలను అన్ని ప్రాంతాలవారు చదువుకునే అవకాశంకల్పించ బడింది. తద్వారా ఒక ఉర్దూ పాఠకుడు తమిళకావ్యం 'తిరుక్కుర'ను ఉర్దూభాషలో చదువుకునే అవకాశం, టాగోర్ రచనలు తెలుగులో చదువుకునే అవకాశం ఒక తెలుగు పాఠకునికి కలిగింది.

ఈవిధంగా భారతీయభాషల అనువాదం రచనతోబాటు అకాడమీ వివిధ సారస్వత చరిత్రలను, పద్య సంపుటాలను, జానపద గీతాలను, చిన్నకథలను, నాటికలను, వ్యాసాలను ప్రచురించటానికి పూనుకుంది. శ్రీయుతులుముగలే, పరమేశ్వరన్‌నాయర్, వరదరాజన్, జి.వి.సీతాపతి ప్రభృతుల రచనలను ప్రచురించింది. సమకాలీన భారత సారస్వతం, స్వాతంత్ర్యానంతర భారతీయ సారస్వతం సంస్కృత సాహిత్యచరిత్ర, భారత రచయితల పరిచయం మొదలైన బృహద్గ్రంథాలను ప్రచురించిది కూడా. 'మేకర్స్ ఆఫ్ ఇండియన్ లిటరేచర్' శీర్షిక క్రింద అకాడమీ కొన్నిఉన్నత శ్రేణిగ్రంథాలను వెలువరిస్తున్నది. 'ఇండియన్ లిటరేచర్', 'సంస్కృతప్రతిభ' అనే పత్రికలను ప్రచురిస్తున్నది.

అకాడమీ రవీంద్రుని శత జయంతి సందర్భంగా వారి రచనలను భారతీయ భాషలలోకి అనువదించి ప్రచురించే ప్రయత్నంచేయటం గమనార్హం. అలాగే స్వామి వివేకానంద, షేక్స్పియర్, గురునానక్, మహాత్మాగాంధి, లెనిన్, అరవిందుల రచనలనుకూడా ప్రచురించేప్రయత్నం జరుగుతున్నది. విదేశ భాషలకు చెందిన అనేక ఉత్తమ రచనలు అనువదించబడి యునెస్కో సహకారంతో ప్రచురించబడుతున్నాయి.

భారతీయ భాషల్లో ఉత్తమ రచనలను ప్రోత్సహించటానికి అకాడమీ 5000 రూపాయలసగదు బహుమతి యిస్తున్నది. మూడేళ్ళలో ప్రచురణ అయిన ఉత్తమ గ్రంథాలకు ఒక్కొక్కదానికి ఐదువేలయిస్తారు. ఈవిధంగా యింతవరకు 20 భాషల్లోని గ్రంథాలకు (ఇంగ్లీషుతోసహా)220 బహుమతులు యిచ్చారు. అకాడమీ ప్రణాళికను అనుసరించి అద్వితీయ ప్రతిభా సంపన్నులైన సారస్వతేయులకు ఫెలోషిప్ యిస్తారు.. డాక్టర్ రాధాకృష్ణన్, రాజాజీ, బెంద్రే, విశ్వనాథసత్యనారాయణ, మహమ్మద్‌బషీర్ యీగౌరవాన్ని పొందారు.

అకాడమీకి ఢిల్లీలో ప్రధాన కార్యాలయంతోపాటు కలకత్తా, బొంబాయి, మద్రాసుల్లో ప్రాంతీయ కార్యాలయాలున్నాయి. ప్రస్తుతం డాక్టర్ సునీతకుమార్ చటర్జీ అధ్యక్షులుగా, ప్రొఫెసర్ శ్రీనివాసఅయ్యంగార్ ఉపాధ్యక్షులుగాఉన్నారు.

దేశంలోని సారస్వత ప్రియులు అకాడమీ కార్యకలాపాలను శ్రద్ధాసక్తులతో గమనిస్తున్నారు.

ఆసియాదేశాలమధ్య పరస్పర సహకారం అవసరం

మాల్దీవుల ప్రధాని ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 11: హిందూ మహా సముద్ర ప్రాంతాన్ని 'శాంతి మండలంగా' పరిరక్షించుకొనడానికై ఈప్రాంతంలోని దేశాలన్నీ సమైక్యంగా కృషి చేయాలని మాల్దీవుల ప్రధాని శ్రీ అహమ్మద్ జాకీ నిన్న విజ్ఞప్తి చేశారు. ఈ విషయంలో ఆసియా దేశాలన్నీ సమైక్యంగా, కృతనిశ్చయంతో వ్యవహరించినట్లయితే తప్పక విజయం సాధించ గలవని అహమ్మద్ జాకీ నిన్న ఢిల్లీలో ఒక టెలివిజన్ గోష్ఠిలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

ఆసియాలో విదేశీయుల జోక్యం ప్రాబల్యం నివారించడానికై ఈ ప్రాంతంలోని దేశాలన్నీ పరస్పర సహకారంతో వ్యవహరించడం అవసరమని మాల్దీవుల ప్రధాని అన్నారు.

భారతదేశం అనుసరిస్తున్న శాంతియుత సహజీవన విధానాన్ని మాల్దీవుల ప్రజలు పూర్తిగ అవగాహన చేసుకుని ప్రశంసిస్తున్నారని అహమద్ జాకీ అన్నారు.

మాల్దీవులకు వలసవెళ్లి స్థిరనివాసం ఏర్పరచుకున్నవారిలో ఉత్తర భారతదేశానికి చెందిన ఆర్యులు మొదటివారని, అందువలననే ఆసియా దేశాల ప్రజలపట్ల మాల్దీవుల ప్రజలకు సంప్రదాయకంగా అత్యంత సౌహార్ద్రభావం ఉన్నదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో ఐదవ ప్రణాళిక తొలి సం. కార్యక్రమానికి అవసర ఏర్పాట్లు

ప్లానింగ్ కమిషన్ సలహాదారు శ్రీ కరియప్ప పరిశీలన

విశాఖపట్నం, మార్చి 11: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయం, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, తదితర రంగాలలో సాధించిన అభివృద్ధిని ప్లానింగ్ కమీషన్ సలహాదారు శ్రీ ఎం. పి. కరియప్ప పరిశీలిస్తూ ప్రస్తుతం పర్యటిస్తున్నారు.

ఆయన తన పర్యటనలో ఐదవ ప్రణాళిక 1974—75 మొదటి సంవత్సరం కార్యక్రమం అమలు జరుపడానికి ముందుగా చేయవలసిన ఏర్పాట్లను గూర్చి రాష్ట్రప్రభుత్వ ఆఫీసర్లతో చర్చిస్తున్నట్లు తెలియజేశారు.

శ్రీ కరియప్ప ధవళేశ్వరం, కాఫీతోటలు సీలేరు ప్రాజెక్టు మున్నగునవి సందర్శించారు.

శ్రీ కరియప్ప ఆంధ్రప్రదేశ్‌లో అడవుల చీఫ్ కన్సర్వేటర్‌గా ఇదివరలో వున్నప్పుడు అటవీశాఖ ఆధ్వర్యాన జరిగిన కాఫీతోటల పెంపకంతో సన్నిహిత సంబంధం కలిగివున్నారు.

జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారతరెడ్డి తదితర అధికారులు శ్రీ కరియప్పతో చర్చలు జరిపారు.

పోలండ్ విదేశాంగ మంత్రి ఢిల్లీ రాక

న్యూఢిల్లీ, మార్చి 11 పోలండ్ విదేశాంగ మంత్రి శ్రీ స్టీఫెన్ ఓల్స్‌జోవ్‌స్కీ మనదేశంలో అయిదు రోజులపాటు పర్యటించే నిమిత్తం నేటి ఉదయం ఇక్కడికి వచ్చారు.

శ్రీ ఓల్స్ జోవ్‌స్కీ ఆసియా ఖండంలోని దేశాలలో పర్యటించడం ఇదే ప్రథమం. ఆయనకు విమానాశ్రయంలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ స్వాగతమిచ్చారు. శ్రీ ఓల్స్‌జోవ్‌స్కీ దంపతులకు స్వాగతం యిచ్చే నిమిత్తం సోషలిస్టు దేశాలకు చెందిన రాయబారులు, ఉత్తరకొరియా, ఉత్తర వియత్నాం దౌత్య కార్యాలయాలలోని చార్జిడి అఫైర్స్ అధికారులు విమానాశ్రయానికి వచ్చారు.

ఆర్థిక, రాజకీయ విషయాలపై చర్చలు జరిపేనిమిత్తం శ్రీ ఓల్స్‌జోవ్‌స్కీ 10 మంది సభ్యులుగల ఒక ఉన్నతాధికార ప్రతినిధి వర్గానికి నాయకునిగా మనదేశం వచ్చారు.

భారతీయ నాయకులతో తాను జరిపే చర్చలవల్ల ఉభయ దేశాల మధ్యగల సహకారం మరింత పటిష్టమంతం కాగలదన్న ఆశాభావాన్ని శ్రీ ఓల్స్‌జోవ్‌స్కీ వ్యక్త పరిచారు.

భారత, పోలండ్ దేశాల ఉమ్మడి ఆర్థిక కమిషన్ పరిధిలో శ్రీ ఓల్స్‌జోవ్‌స్కీ ప్రధాని శ్రీమతిగాంధితోనూ, శ్రీ స్వరణ్‌సింగ్‌తోనూ, ప్రణాళికా భారీ పరిశ్రమల శాఖల మంత్రులతోనూ చర్చలు జరుపుతారు.

భారత, పోలండ్‌ల మధ్య వాణిజ్యం1971 72లో 70 కోట్లుగా వుండగా, 1972 43లో అది రు 140 కోట్లకు పెరిగింది. ఈఏడాది అది రు.200 కోట్లకు పెరిగినట్లు లెక్కలు తెలుపుతున్నాయి.

శ్రీ ఓల్స్‌జోవ్‌స్కీ విలేఖరులతో మాట్లాడుతూ, భారత, పోలండ్‌ల మధ్య చిరకాలం నుంచి స్నేహ సంబంధాలు ఉన్నాయనిమహాత్మాగాంధి, జవహర్‌లాల్ నెహ్రూ, శ్రీమతిగాంధీల పేర్లు అంతర్జాతీయ శాంతి, సహకారాలకు భారతదేశం చేసిన కృషికి సజీవచిహ్నాలుగా వున్నాయని అన్నారు.

భారత విదేశాంగ మంత్రి శ్రీస్వరణ్‌సింగ్ శ్రీ ఓల్స్‌జోవ్‌స్కీకి స్వాగత మిస్తూ, పోలండ్ భారత దేశాలకు మిత్రదేశం. ఈ స్నేహానికి కాలం ఎన్నో పరీక్షలు పెట్టింది. అయితే ఈ స్నేహం అనేకఅన్నింటిలోను నెగ్గి ప్రతిరోజూ ఎటువంటి మవుతున్నది'' అన్నారు.

'భారత ఉపఖండంలో బాంగ్లాదేశ్ సంక్షోభం తలెత్తిన సమయంలో పోలండ్ చూపిన అవగాహన, చేసినసహాయాన్నిమేము ఎప్పటికీ గుర్తుంచుకొంటాము'' అని శ్రీ స్వరణ్‌సింగ్ అన్నారు.

సంస్కృత విశ్వవిద్యాలయానికి శ్రీ పి.వి.జి.రాజు విరాళం

హైదరాబాదు, మార్చి 10: విజయనగరంలో సంస్కృత విశ్వ విద్యాలయం నెలకొల్పినట్లయితే, తన భవనాలను 140 హెక్టార్ల విస్తీర్ణంగల ఆవరణతో సహా విశ్వవిద్యాలయానికి విరాళంగా అందచేయగలనని శ్రీ పి. వి. జి. రాజు నిన్న ప్రకటించారు.

అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో గ్రామీణ ప్రాధాన్యంగల కోర్సులు

ప్రభుత్వం సుముఖంగా ఉన్నట్లు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీ నురుల్ హసన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 11. యూనివర్సిటీ స్థాయిలో ఒకేవిధంగా విద్యాప్రణాళిక ఉండేటట్లు, అండర్ గ్రాడ్యుయేట్ స్థాయిలో కోర్సులలో మార్పులు చేర్పులు తెసుకుని రావడానికై యూనివర్సిటీ గ్రాంట్స్‌కమిషన్ ఒక నిపుణుల సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు నేడు లోక్‌సభలో విద్యామంత్రి శ్రీ నురుల్ హసన్ చెప్పారు.

గ్రామీణ ప్రాంతాల ప్రజల అవసరాలకు తగినట్లుగా కోర్సులను ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం సుముఖంగా వున్నట్లు ఆయన చెప్పారు. మామూలు పాఠ్యాంశాలతోపాటు గ్రామీణ ప్రాముఖ్యంగల అంశాలను కూడా అండర్ గ్రాడ్యుయేట్ల స్థాయిలో ప్రవేశపెట్టవచ్చునని సిఫార్సుచేస్తూ విద్యాశాఖ నియమించిన సంప్రతింపుల బృందం ఒక పత్రాన్ని తయారుచేసింది.

ఈపత్రాన్ని పరిశీలించిన యు. జి. సి. తరువాత నిపుణుల సంఘాన్ని నియమించింది.

మహారాష్ట్ర వ్యవసాయ భూముల బిల్లు

మహారాష్ట్ర వ్యవసాయ భూముల సవరణ బిల్లుపై కేంద్రం, మహారాష్ట్ర ప్రభుత్వానికి వచ్చిన భిన్నాభిప్రాయాలను పరిష్కరించినట్లు, ఈబిల్లును అంగీకరించి సూచించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ బి. డి. మౌర్య చెప్పారు.

అస్సాంలో క్రూడాయిల్ కర్మాగారం

అస్సాంలోని మొరాక్ వద్ద రు. 3.5 కోట్లతో క్రూడ్ ఆయిల్ కండెన్సింగ్ కర్మాగారాన్ని ఏర్పాటుచేస్తున్నట్లు పెట్రోలియం, రసాయనికాల స్టేట్‌మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నేడు రాజ్యసభలో చెప్పారు.

గిరిజనప్రాంతాలకు ప్రత్యేక ఎక్సైజ్ విధానం

రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, గిరిజన ప్రజలు సారా విక్రేతలవల్ల నష్టపోకుండా, గిరిజన ప్రాంతాలకు ప్రత్యేక ఎక్సైజు విధానాన్ని రూపొందిస్తున్నట్లు డిప్యూటీ విద్యామంత్రి శ్రీ అరవింద్ గొతమ్‌చెప్పారు.

జమ్ము-కాశ్మీరు బడ్జెటులో రు. 6.76 కోట్ల లోటు

జమ్మూ, మార్చి 11: 1973—74 సంవత్సరానికి జమ్మూ—కాశ్మీర్ బడ్జెట్‌ను నేడు రాష్ట్ర శాసన సభకు సమర్పించారు. ఈ బడ్జెట్‌లో రు. 6.76 కోట్ల లోటు తేలింది.

బొగ్గునుంచి ఆయిల్ ఉత్పత్తిచేసే ఫ్యాక్టరీ స్థాపనకై పరిశీలకబృందం

న్యూఢిల్లీ, మార్చి 11: ప్రణాళికా సంఘం సైన్స్ టెక్నాలజీల జాతీయ కమిటీ చేసిన పరిశోధన ప్రాతిపదికగాబొగ్గునుంచి ఆయిల్‌ను ఉత్పత్తి చేయుడానికి ఒకఫ్యాక్టరీ స్థాపనావకాశాల పరిశీలనకు ఒక పరిశీలకబృందాన్ని నియమించాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పెట్రోలియం, కెమికల్స్ స్టేట్ మంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్ నేడు రాజ్యసభలో తెలిపారు.

సూనె సహజవాయువుల కమిషన్, అస్సాంలో ఉత్పత్తి అయ్యే సహజ వాయువును రసాయనిక పదార్థాల ఉత్పత్తికి వినియోగించడానికి గల అవకాశాలను పరిశీలిస్తున్నదని ఒక ప్రశ్నకు శ్రీ షానవాజ్‌ఖాన్ అన్నారు.

రైల్వేల డిప్యూటీమంత్రి శ్రీమహమ్మద్‌షఫీ ఖురేషి ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ 1977—78లో ప్రయోగాత్మకంగా రైల్వేలలో రెండంతస్తుల కోచ్ ఒకదానిని ప్రవేశపెట్టనున్నట్లు చెప్పారు.

ఒరిస్సా పి.సి.సి. అధ్యక్షుడుగా శ్రీ మహంతి ఎన్నికకాగల సూచన

భువనేశ్వర్, మార్చి 10: ఉత్కళ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుని విషయమై పార్టీ అధిష్ఠానవర్గ ఇంకా ఒక నిర్ణయం తీసుకోలేదని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శతపథి నేడు తెలియ జేశారు.

శ్రీమతి శతపథి ఢిల్లీలో ప్రధాని తోనూ కాంగ్రెసు అధ్యక్షునితోనూ చర్చలు ముగించుకొని నేడే భువనేశ్వర్‌కు తిరిగి వచ్చారు.

శ్రీ బ్రజమోహన మహంతి పి. సి. సి. అధ్యక్ష పదవిని స్వీకరించే అవకాశం ఉన్నదని భువనేశ్వర్‌లో అభిజ్ఞ వర్గాల వారిద్వారా తెలుస్తున్నది.

ప్రకాశంజిల్లాలో సంస్కృత విశ్వవిద్యాలయం స్థాపన

తిమ్మసముద్రంలో శ్రీ గోరంట్ల వెంకన్న విగ్రహం ఆవిష్కరిస్తూ కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్య హామీ

చీరాల, మార్చి 11: కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, ప్రకాశం జిల్లాలో సంస్కృత విశ్వవిద్యాలయం నెలకొల్పబడగలదని హామీ ఇచ్చారు.

సంస్కృత కళాశాలకు మూడు వందల ఏబది ఎకరాల భూమిని, భవనాన్ని విరాళంగా ఇచ్చిన శ్రీ గోరంట్ల వెంకన్న పాలరాతి విగ్రహాన్ని, మూడు రోజుల పాటు జరిగిన ఆయన శతజయంత్యుత్సవాలసందర్భంలో తిమ్మసముద్రంలో ఆవిష్కరిస్తూ, శ్రీ రఘురామయ్య తుది రోజు సమావేశంలో ప్రసంగించారు.

రాష్ట్ర రోడ్లు, భవనాలశాఖా మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు, గ్రంథాలయానికి ప్రారంభోత్సవం జరుపుతూ, వేటపాలెం—తిమ్మసముద్రంమధ్య రోడ్డు నిర్మిస్తామని హామీ యిచ్చారు. రెండు సంవత్సరాలలో హరిజనులకు నివేశస్థలాలు సమకూర్చడానికి ప్రభుత్వం నిర్ణయించి, ఆ మేరకు కలెక్టర్లకు ఉత్తర్వులు జారీచేసిందని కూడా ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సంఘం కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తమ ప్రారంభోపన్యాసంలో, శ్రీ వెంకన్న ట్రస్టు రాష్ట్రమంతటిలో మిక్కిలి పెద్దదనీ, తన సర్వస్వాన్నీ సంస్కృతం ప్రోత్సాహానికి వినియోగించిన మహాదాత శ్రీ వెంకన్న అనీ, పండితులు పరిశోధనలు జరపాలనీ అన్నారు. సంతానంలేని వారు శ్రీ వెంకన్నఆదర్శం పాటించాలని హితవు చెప్పారు.

ట్రస్టు సభ్యుడు శ్రీ అచ్యుతుని మల్లికార్జునరావు స్వాగతం చెప్పారు.

ట్రస్టు అధ్యక్షుడు శ్రీ గోరంట్ల హనుమంతరావు, మోటుపల్లిలోగాని లేక వాడరేవు తీరప్రాంత గ్రామాలలోగాని సంస్కృత విశ్వవిద్యాలయం నెలకొల్పే యెడల, ఈ ట్రస్టు యాజమాన్యం స్వాధీనం చేయగలమని వాగ్దానం చేస్తూ వినతిపత్రం సమర్పించారు.

చీరాలలో రోడ్డు సౌకర్యం కోరుతూ గ్రామపంచాయతీబోర్డు వినతిపత్రం సమర్పించింది.

అంతకు ముందు మాజీ మంత్రి శ్రీ ఎస్. వెంకటరామయ్య అధ్యక్షతను పండితసదస్సు జరిగింది.

శ్రీ కల్లూరి చంద్రమౌళి అధ్యక్షతను భిక్షకవి సమ్మేళనం, శతజయంత్యుత్సవాల మొదటి రోజున జరిగింది.

ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ అధ్యక్షుడు శ్రీ బి. గోపాలరెడ్డి అధ్యక్షతను రెండవరోజున సాహిత్య సదస్సు జరిగింది.

శ్రీ జమ్మలమడక మాధవరామశర్మ రచించి, శ్రీ వెంకన్నకు అంకితం చేసిన ఏకావళి అను గ్రంథాన్ని ట్రస్టుబోర్డు అధ్యక్షుడు శ్రీ హనుమంతరావు స్వీకరించారు.

శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్య, శ్రీదివాకర్ల వెంకటావధాని, శ్రీ పి. జి. లాల్ ప్రభృతి సంస్కృత తెలుగు పండితులు నూతనవస్త్రాలతోను, ఒక్కొక్కరికి నూటపదహారురూపాయలతోను సత్కరింప బడ్డారు. (స. ని.)

అమ్మాన్, మార్చి 11: జోర్డాన్ రాజు హుస్సేన్, ప్రధాని రీద్ రిఫై నేడు అమ్మాన్ నుండి వాషింగ్టన్‌కు బయలుదేరి వెళ్ళారు. ఇజ్రేల్, అరబ్ దేశాలమధ్య వివాదం పరిష్కారం విషయమై వీరు ప్రెసిడెంట్ నిక్సన్‌తో చర్చలు జరుపుతారు.

రైల్వేలలో అవినీతి, అసమర్థతలపై రాజ్యసభలో తీవ్ర విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 11: భారతరైల్వేలలో అవినీతి, అసమర్థత పెచ్చుమీరినవని నేడు రాజ్యసభలో సభ్యులు విమర్శించారు.

బొగ్గురవాణాకు సంబంధించిన ప్రశ్నలకు రైల్వే డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషి సమాధానాలతో అసంతృప్తులైన సభ్యులు, పై విధంగా విమర్శించారు.

1973 నవంబరు, 1974 ఫిబ్రవరి మధ్యలో బొగ్గు కొరత మూలంగా 461 పాసింజరురైళ్ళను రద్దుచేసినట్లు శ్రీ ఖురేషి చెప్పారు. అయితే ఆయన ఇతర ప్రశ్నలకు సమాధానమిస్తూ 1973 లో బొగ్గుఉత్పత్తి పెరిగిందని, రైల్వేలు రవాణాకు సిద్ధంగావున్న బొగ్గును చేరవేయగల స్థితిలో వున్నాయని కూడా చెప్పారు.

ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ కళ్యాణరాయ్ బొగ్గు రవాణానుగుణంగా జరగడానికి వీలుగా రైల్వేలలో అవినీతి నిర్మూలించగలరా లేదా అని ప్రశ్నించారు. అందుకు ఖురేషి ఈ విషయంలో రైల్వేలకు, గనుల శాఖకు మధ్య తగిన సమన్వయం వుందని చెప్పగా, శ్రీ రాజ్ అసలు మంత్రి అవినీతి ఆరోపణల విషయంలో నిర్దిష్టంగా వ్యవహరిస్తారా లేదా అని ప్రశ్నించారు.

శ్రీ ఎ. జి. కులకర్ణి(కాం) అప్పుడు రైల్వేలు అవినీతి, అసమర్థతకు పేరు గాంచినవని అన్నారు.

శ్రీ బిరేన్ ఘోష్ (మార్క్సి) రైల్వేవ్యవస్థ అంతా గందరగోళంగా వుందని అన్నారు.

అప్పుడు శ్రీ ఖురేషి నిర్దిష్టమైన ఆరోపణలుంటే తాను వాటిని గురించి విచారించగలనన్నారు. బొగ్గు రవాణాలో ఇబ్బందులకు కారణం రైల్వే సిబ్బందిలో కొందరు అకస్మిక సమ్మెలు చేయడం, పనిని నెమ్మదిగా చేయడమని మంత్రి అనగా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్‌గుప్తా ముఖ్యంగా అవినీతి ఆరోపణల విషయం గురించి చెప్పవలసిందిగా మంత్రిని ఆదేశించవలసిందని స్పీకరును కోరారు.

శ్రీమతి సవిత బెహెన్‌కు ఆయన సమాధానం ఇస్తూ రైల్వేలకు వారం రోజులకు చాలినంత బొగ్గు నిల్వలు సమకూరాగానే రద్దుచేసిన పాసింజర్ రైళ్ళ పునరుద్ధరణకు ప్రయత్నించగలమని చెప్పారు.

లక్షపైగా బాంగ్లా జాతీయుల తరలింపు

కరాచీ, మార్చి 11: మార్చి నాటికి పాకిస్తాన్ నుండి 110,421 మంది బాంగ్లాదేశ్ జాతీయుల్ని బాంగ్లాదేశ్‌నుండి 58,426 మంది పాకిస్తానీయులను తరలించినట్లు నేడిక్కడ అధికార పూర్వకంగా ప్రకటించారు.

న్యూఢిల్లీ ఒప్పందం క్రింద సమితి విదేశీ వ్యవహారాల హైకమిషనర్ ఈ తరలింపును జరిపించారు.

విమానంలో తరలింపు సెప్టెంబరు 19న ప్రారంభమయినది. మార్చి 25 నాటికికరాచీ నుండి ఢాకావరకు విమానంలో తరలింపు ముగుస్తుందని, ఆ కాలం నాటికి మొత్తం బాంగ్లాజాతీయుల్నందర్ని పాకిస్తాన్ నుండి తరలిస్తారు.

కేరళ అసెంబ్లీ ఓటింగ్‌లో మీనన్ ప్రభుత్వానికి విజయం

త్రివేండ్రం, మార్చి 11. పోలీసుశాఖకు సంబంధించిన అనుబంధ పద్దులపై నేడు కేరళ అసెంబ్లీలో వోటింగ్ జరిగినప్పుడు అచ్యుతమీనన్ ప్రభుత్వం 10ఓట్ల మెజారిటీతో నెగ్గింది. మిశ్రమ ప్రభుత్వంలోని భాగస్వామి అయిన ముస్లింలీగ్ లోని అసమ్మతివర్గం సభకు హాజరుకాలేదు.

మార్క్సిస్టు పార్టీ కోరినమీదట జరిగిన ఈఓటింగ్‌లో ప్రభుత్వానికి అనుకూలంగా 64వోట్లు, వ్యతిరేకంగా54వోట్లు వచ్చాయి.

గమనిక

'ఆంధ్రప్రభ' మార్చి 11 వ తేదీసంచికలో "షాపు ఉద్యోగులందరికీ గ్రాట్యుటీ" అనుశీర్షికలో వడివార్తలో షాపులు, ఎస్టాబ్లిష్‌మెంటుల చట్టంలోని నిబంధనలు అమలు జరుపని వర్తకులకు మూడు నెలలు శిక్ష విధించాలన్న తీర్మానానికి సర్వసభ్య సమావేశం ఆమోదం లభించలేదనీ షాపు ఉద్యోగుల ఫెడరేషన్ వారు తెలియ జేశారు.

— ఎడిటర్.

గ్రహబలం

13-3-74 బుధవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళపంచమి పగలు 11—42కు, విశాఖ రాత్రి 8—11కు, ఈరోజు పగలు 11—42 లోపల వర్జ్య దుర్ముహూర్తములను గమనించి ప్రయాణములు, నూతనవృత్తి స్వీకారములిద్దెండ్లు మారుట బావుల త్రవ్వకము మొదలగునవి చేయవచ్చును.

మేషం ముఖ్య కార్యక్రమాలు ఈరోజు ఉదయం ముగించండి. అనుకూలిస్తాయి. శుభవార్తలు వింటారు. అధికారుల ఆదరణ లభిస్తుంది. వృత్తిలో ప్రోత్సాహం వుంటుంది.

వృషభం అనుకూలమయినరోజు. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి. ధర్మకార్యాసక్తి కలుగుతుంది. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి.

మిథునం సాహస కార్యాలు లాభసాటిగా వుంటాయి. శుభపుణ్యకార్యాలోచనలు సాగిస్తారు. వృత్తిలో అధికారుల ఆదరణ వుంటుంది. సహచరుల సహకారం లభిస్తుంది.

కర్కాటకం వృత్తిఉద్యోగాలలో స్థానచలన సూచనలుంటాయి. త్రిపుట—శ్రమగల వ్యవహారాలెక్కువ. ముఖ్యకార్యక్రమాలు నేడురేపు పనికిరావు.

సింహం అనుకూలమయిన రోజు. కుటుంబంలో సుఖ శాంతులలభిస్తాయి. వృత్తి ఉద్యోగాలలో తగిన ప్రోత్సాహం వుంటుంది. ఆధ్యాత్మిక విషయాలపైఆసక్తి చూపుతారు.

కన్య గృహసమస్యలు బంధుమిత్రుల సమస్యలు చికాకు కలిగిస్తాయి. ఆర్థిక విషయాలతో చికాకు లుంటాయి. వృత్తిలో శ్రమకు గురవుతారు.

తుల శత్రు రోగబాధలలో కొన్నింటిని గూర్చిన ఆలోచనలున్నా ఆధ్యాత్మిక వ్యాసంగం, శుభవార్త శ్రవణం, కార్యసాధన సంభవం.

వృశ్చికం బంధుమిత్రుల బాధ్యతలుకుటుంబ సంబంధమయిన చికాకులు, ప్రయాణ తొందరలు ఉన్నా ఆర్థిక విషయాలలో కొంత సంతృప్తి వుంటుంది. విశాఖ వారికి శ్రమాధిక్యత.

ధనుస్సు ముఖ్యకార్యాలు ఉదయం పూర్తి చేయండి. కొంత ప్రయోజనం వుంటుంది. వృత్తి వ్యాపార రంగాలలో మిశ్రమ రాణిస్తుంది. ఆ తరువాత ప్రయాణాలలో మెలకువ చూపండి.

మకరం డబ్బు ఆదాచేసే మార్గాలు వెదుకుతారు. కుటుంబంలో సుఖశాంతులుంటాయి. వృత్తి ఉద్యోగ రంగాలలో తగిన ప్రోత్సాహం కార్యసిద్ధి సంభవం.

కుంభం ఆధ్యాత్మిక విషయాసక్తి అధికంగా వుంటుంది. వృత్తిలో శ్రమవున్నా ఆదాయం లభిస్తుంది. ప్రయత్నాలు మధ్యాహ్నం చేయడం మంచిది.

మీనం ఆరోగ్యం లోపిస్తుంది. ఆశలు నిరాశలు కావచ్చు. వృత్తిలో శ్రమాధిక్యతకు లోనవుతారు. త్రిప్పటగల కార్యాధికం.

గిరిజన ప్రాంతాలలో లఘు పరిశ్రమల అభివృద్ధికి తోడ్పాటు

మంత్రి శ్రీ బసిరెడ్డి హామీ

రాజమండ్రి, మార్చి 11: ఏదో ఒక ఆందోళన కారణంగా ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక ప్రగతి కుంటుపడినదని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి ఇక్కడకు 35 మైళ్ళ దూరంలో గల రంపచోడవరంలో ప్లై ఉడ్, బ్లాక్ ఉడ్, ఫ్లష్‌డోర్ ఉత్పత్తి సంస్థకు శంకుస్థాపన చేస్తూ అన్నారు.

సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు అధ్యక్షత వహించారు.

ధనవంతులు, పరిశ్రమలలో పెట్టుబడి పెట్టి నిరుద్యోగులైన విద్యావంతులకు, విద్యావిహీనులకు కూడా పని కల్పించడం ద్వారా పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

గిరిజన ప్రాంతాలలో లఘుపరిశ్రమలు, పాడి పరిశ్రమలు, సహకార కోళ్ల పరిశ్రమలు నెలకొల్పాలని ప్రభుత్వం సంకల్పించినదని శ్రీ సుబ్బారావు అన్నారు. గోదావరి ప్లై ఉడ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ ఎస్. వెంకయ్య స్వాగతం చెప్పారు. ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టరు శ్రీఎం. వెంకటరత్నం, అటవీశాఖ అధికారి శ్రీ పి. ఎస్. రావు, పరిశ్రమలశాఖ డైరెక్టరు శ్రీ పి. ఎస్. కృష్ణన్, జిల్లాకలెక్టరు శ్రీ సి. ఎస్. రంగాచారి, ప్రాజెక్టు ఆఫీసరు శ్రీ వై. సుధాకరరావు ప్రభృతులు ప్రసంగించారు.

హిందూ మహాసముద్రంలో శాంతి పరిరక్షణకు సమైక్య కృషి

భారత్, మాల్దీవుల నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 11: హిందూ మహాసముద్రం శాంతికి నెలవుగా వుండేటట్లు చూడడానికి, ఆ ప్రాంతంలో సైనిక పరమైన పోటీలు జరుగకుండా నివారించడానికి సంయుక్తంగా కృషి" చేసేటందుకు భారతదేశం, మాల్దీవులు అంగీకరించినట్లు మాల్దీవుల ప్రధాని శ్రీ అహమ్మద్ జాకి నేడిక్కడ విలేఖరులకు తెలియ చేశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిలో దాదాపు ఒక గంటపాటు చర్చలు జరిపిన తర్వాత శ్రీ జాకీ మాట్లాడుతూ తాము సమీక్షించిన విషయాలన్నింటిలోనూ ఉభయదేశాల మధ్య ఏకాభిప్రాయం వున్నట్లు పేర్కొన్నారు.

ఏయే విషయాల గురించి చర్చించారని ప్రశ్నించగా శ్రీ జాకీ చిరునవ్వునవ్వుతూ 'మీమనస్సులో ఏముందో నాకు తెలుసు. హిందూ మహాసముద్రాన్ని గురించి చర్చించినప్పుడు డీగోగార్సియాదీవి గురించి, అక్కడా అమెరికన్ నౌకా, వైమానికస్థావరాలగురించి ప్రస్తావన కూడా వచ్చిందని" తెలియచేశారు.

మనకు, ఇతర ఆసియాదేశాలకు డీగో గార్సియా సమస్య చాలా ప్రధాన మైనట్టిదని మేము అంగీకరించాము. ఈ సందర్భంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో శాంతి నెలకొని వుండేటట్లుగా చూడడానికి సమిష్టంగా కృషి చేయాలని భారతదేశం, మాల్దీవులు నిశ్చయించాము అని ఆయన అన్నారు.

తాము నిష్కపటంగానూ, స్నేహపూర్వకంగానూ చర్చలు జరిపినట్లు శ్రీ జాకి, శ్రీమతిగాంధి తెలిపారు.

నేడు జరిగిన చర్చలలో ఉభయదేశాల నాయకులు విద్యా, మత్స్య పరిశ్రమ రంగాలలో మాల్దీవులకు భారత సహాయాన్ని గురించి చర్చించినట్లు తెలుస్తున్నది. భారత దేశం ఇప్పటికే అనేకమంది మాల్దీవుల ఉపాధ్యాయులకు, శిక్షణ ఇచ్చింది. క్రొత్త కార్యక్రమం క్రింద ఆధునిక పరికరాల సహాయంతో సైన్సును బోధించే మార్గాలను ఉపాధ్యాయులకు, శిక్షణ ఇవ్వటం జరుగుతుంది. మత్స్య పరిశ్రమ రంగంలో కూడా భారతదేశం కొంతమందికి శిక్షణ ఇచ్చే అవకాశం వున్నది.

నేటి చర్చలలో శ్రీమతి గాంధికి విదేశాంగ మంత్రి శ్రీ స్వరన్ సింగ్, ఆర్థిక విభాగం కార్యదర్శి శ్రీ బి.కె. సన్యాల్ శ్రీ ఎం. ఎ. రెహ్మాన్‌లు తోడ్పడ్డారు. శ్రీ జాకీ రేపు బొంబాయికి బయలుదేరి వెళ్తున్నారు ఆయన ఈ నెల 14న స్వదేశానికి బయలుదేరి వెళ్తారు.

విశాఖలో బియ్యం ధర పెరుగుదల

విశాఖపట్నం, మార్చి 11 గత కొద్ది రోజులనుండి విశాఖపట్నంలో బియ్యంధర క్వింటాల్ ఒక్కింటికి రు. 5లు నుండి రు.10లు వరకు పెరిగింది. బహిరంగమార్కెట్ లో మంచిబియ్యం కిలో ఒక్కింటికి రు1.90 పైసలనుండి రు. 2—00లు ధర వరకు లభిస్తున్నాయి. మరికొన్ని మంచి రకాలకు చెందిన బియ్యం కూడా కిలో ఒక్కింటికి రు.2—20 పైసలకు దొరుకుతున్నాయి.

తెల్ల మచ్చలు

మేము గొప్పగ చెప్పుకొనడములేదు. మా ఆయుర్వేదమందు "శ్వేత మోచన్" 3 రోజులలో రంగుమార్చి కొద్ది రోజులలో తెల్ల మచ్చలన తొలగించును. వేలాది మంది ప్రశంసించారు. ప్రచారానికి ఒక బుడ్డ మందు ఉచితముగా పంపుతాము.

ELEGANT TREATMENT CENTRE.
P.O. Katrisarai, (GAYA).

మరణము



పూజ్యులగు మావాన్నగారైన చవ్వా లక్ష్మిరెడ్డిగారు తమ 58 వ ఏట (శివదుర్గ ప్రసాద లాడ్జి ప్రొప్రయిటరు) ది. 3.3.74 సాయంకాలం 6.7ని.లకు స్వర్గస్థులైరని తెల్పుటకు చింతిస్తున్నాము. పెద్దకర్మ. ది 17—3—74 ఆదివారం, రాజాగారితోట గుంటూరులో నా స్వగృహమునందు జరుపబడును.

చవ్వా శివదుర్గ ప్రసాదిరెడ్డి (కుమారుడు)
చవ్వా వెంకాయమ్మ (భార్య).



మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు
రొగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమినాశని* మీ ప్రత్తి, మిరప, కూరగాయలు మరియు వేరుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు—దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.

పూర్తి వివరాలకు వ్రాయండి.
రాలీస్ ఇండియా లిమిటెడ్
ఫర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
81 కేవలిక్ స్ట్రీట్, బొంబాయి 400 001
మద్రాసు, కలకత్తా, ఢిల్లీ నగరాలలో గూడా.
TATA FISON RALLIS

* మనుష్యులకు మరియు జంతువులకు నిరపాయకరం.

టాటా ఫైసన్ ఉత్పత్తులు

OBM/1051 TL

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

పొనమాలి అనే విశ్వనాథపల్లి నారాయణరావు నా క్లయింటు పొనమాలి కోటేశ్వర్లు యింట్లో ఉంటూ 25—9—73 న నా క్లయింటు తాలూకు రికార్డు ప్రోనోట్లు వగైరాలు ఎత్తుకుని పోయినాడు. సదరు రికార్డు, ప్రోనోట్లు గాని దుర్వినియోగము చేసే ఎడల అట్టివారు నా క్లయింటుకు బాధ్యులు కాగలరు.

A. B. G. SOMAYAJULU.
Advocate. Vijayawada-2.
11—3—74

కావలెను

ఆకర్షణీయమైన రంగులు, డిజైన్లు గల భవానీ జంపకానాలు, బెడ్‌షీట్లకు ఆర్డర్లు సేకరించుటకు కమిషన్ ఏజంట్లు కావలెను. వ్రాయండి. JAI SHREE TEXTILES, Bhavani Post, Via Erode, Tamilnadu

హిందుస్తాన్ కాపర్ లిమిటెడ్

(భారత ప్రభుత్వ సంస్థ)

అగ్నిగుండాల కాపర్‌లెడ్ ప్రాజెక్టు: బండ్లమొట్టు పోస్టు, వినుకొండ తాలూకా, గుంటూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్.

కావలెను

ఎలెక్ట్రీషియన్స్ 'సి' (ఒక ఉద్యోగం షెడ్యూల్డు కులాల అభ్యర్థికి రిజర్వు చెయ్యబడినది)

జీతంస్కేలు: (రోజురేటు) రు. 5—00—0.25—6.25.

అర్హతలు, అనుభవం: ఎలెక్ట్రీషియన్ ట్రేడ్‌లో ఐటిఐ సర్టిఫికేట్— రెండేళ్ల అనుభవంతో ఏ పరిశ్రమలోనైనా అప్రెంటిస్ షిప్.

వయస్సు: 24—3—74 తేదీనాటికి 30 సంవత్సరాలు. (షెడ్యూల్డు కులాల/షెడ్యూల్డు జాతుల అభ్యర్థుల విషయంలో 5 సం రాలమేరకు సడలించ బడవచ్చు)

గరిష్ఠ వయః పరిమితి, అనుభవం, వగైరాలు వంటి అర్హతల, అనుభవం కల అభ్యర్థుల విషయంలో సడలించబడవచ్చు. రిజర్వు చెయ్యబడిన ఉద్యోగాలకు తగిన అభ్యర్థులు లభించని పక్షంలో అవి అన్ రిజర్వుడుగానే పరిగణించబడగలవు.

క్రింది వివరాలతో దరఖాస్తులు (1) పేరు, (2) తండ్రిపేరు, (3) ప్రస్తుత చిరునామా, (4) శాశ్వతచిరునామా, (5) పుట్టినతేదీ, (6) అర్హతలు, (7) షెడ్యూల్డు కులం/షెడ్యూల్డు జాతికి చెందినవారా, (8) అనుభవం (ఏ) ఉద్యోగకాలం, (బి) యజమాని పేరు, (సి) హోదా (డి) తీసుకొన్న జీతం — సర్టిఫికెట్ల ధ్రువీకరించబడిన కాపీలు రు. 3—00 కు (వాపసుచెయ్యబడదు) క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు మెసర్స్ హిందుస్తాన్ కాపర్‌లిమిటెడ్, అగ్నిగుండాల కాపర్‌లెడ్ ప్రాజెక్టు, బండ్లమొట్టు పేర తీసుకొన్నది జతపరచి పై చిరునామాకు 24—3—1974 తేదీ లోపుగా పెర్సనల్/ఇండస్ట్రియల్‌రిలేషన్స్ ఆఫీసర్‌కు చేరవలెను.

ప్రభుత్వశాఖలలోగాని, ప్రభుత్వరంగంలోని సంస్థలలోగాని, క్వాసీ గవర్నమెంటు సంస్థలలోగాని పనిచేస్తున్నవారు డిపార్టుమెంటు ద్వారానే పంపవలెను. అయితే యిటువంటి సందర్భాలలో అడ్వాన్సు కాపీలు పంపవచ్చు. ఇంటర్వ్యూకు పిలిపించబడిన అభ్యర్థులకు కంపెనీ రూల్సు ప్రకారం రైలులో మూడవతరగతి రాకపోకలచార్జీ ఇవ్వబడును.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు: హైదరాబాద్—500004
No. E. 25 (35 & 62)/73 Cont.
తేదీ: 1-3-1974

టెండరు నోటీసు

1974 ఏప్రిల్ 10 వ తేదీనుంచి లేదా ఆతర్వాత వీలైనయింతదగు తేదీనుంచి రెండు సంవత్సరాలపాటు మోదరన్ రైస్‌మిల్సు గోడవునలు మిర్యాలగూడ (నల్గొండ జిల్లా) మరియు సత్తెనపల్లి, గుంటూరుజిల్లాలవద్ద ఆహారధాన్యాల లోడింగ్, అన్‌లోడింగ్, రవాణా పనులకు కంట్రాక్టర్లను నియమించడం నిమిత్తం ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొరకు, దాని తరఫున సీనియర్ రీజనల్ మేనేజర్ హైదరాబాద్ వారు సీలువేయబడిన టెండర్లను ఆహ్వానిస్తున్నారు.

టెండర్లు (ట్రాన్స్‌ఫర్‌కు వీలులేదు) రు. 15—60 (పదిహేను రూపాయల అరవై పైసలు మాత్రం (వాపసు యివ్వబడదు) చెల్లించి పొందదగు నిర్ణీతఫారంలో సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ వారికి 29—3—1974 తేదీ మధ్యాహ్నం 3—00గంటలలోపుగా చేరవలెను. టెండర్లు ఆరోజు మధ్యాహ్నం 3—30 గంటలకు తెరవబడును. పైన పేర్కొన బడిన రెండు రైస్‌మిల్లులకు ఒక్కొక్క దానికి విడివిడిగా టెండర్లు దాఖలు చెయ్యవలెను. రెండు కాంట్రాక్టులకు టెండర్లతో పాటు ఒక్కొక్క మిల్లుకు రు. 2,000 — (రెండువేల రూపాయలు మాత్రం) చొ.న సీనియర్ రీజినల్ మేనేజర్ ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ పేర ఏ షెడ్యూల్డు/జాతీయం చెయ్యబడిన బ్యాంకు నుంచయినా తీసుకున్న డిమాండుడ్రాఫ్టుల రూపంలో (చెక్కులు అంగీకరించబడవు) జతపరచి పంపవలెను. ఎర్నెస్టుమనీ జతపరచబడని టెండర్లు, కండిషనల్ టెండర్లు తిరస్కరించబడును.

నెగ్గిన టెండరుదారుకు రు.10,000 (పదివేల రూపాయలు మాత్రం) వంతున ఒక్కొక్క మిల్లుకీ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించవలెను. సెక్యూరిటీ డిపాజిట్‌లో 50% టెండరు అంగీకరించిన తేదీనుంచి ఒక వారం లోపుగా చెల్లించి, మిగిలినదికాంట్రాక్టుకు సంబంధించి అంగీకరించ బడిన ప్రతి బిల్లునుండిగి %మినహాయింపుల ద్వారా వసూలు చేసుకొనే సౌకర్యం సమకూర్చబడును.

టెండర్లు పెట్టదలచినవారు, మిల్లులను, గోడనులను చూసి లోడింగ్ అన్‌లోడింగ్ స్థానాలతోను, ఇతర కేంద్రాలు వగైరాలతో పరిచయం కలిగించుకొనడం వారికే శ్రేయస్కరం కాగలదని సలహా యివ్వబడుతున్నది.

టెండరుఫారాలు సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ ఎర్రమను, మిర్యాలగూడ, గుంటూరులలోని ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా మేనేజర్ల ఆఫీసు 12—3—1974 నుంచి 28—3—1974 వరకు ఆఫీసు పనిచేసే అన్నిరోజులలోను ఉదయం 10.00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటల వరకు అమ్మకానికి లభించగలవు.

టెండరుఫారాలకోసం 28—3—'74కు పిమ్మట అదే దరఖాస్తులు అంగీకరించబడవు.

చాలా ముందుగానే టెండరు ఫారాలు కొని కాంట్రాక్టు షరతులతో పరిచయం కావించుకోవలసినదిగా టెండరు దారులకు సలహా యివ్వబడుతున్నది.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

తవుడునుండి అధిక ప్రమాణంలో వంటనూనె ఉత్పత్తి

ఖాద్యతైలాల కొరవ నివారణకు

న్యూఢిల్లీ, మార్చి 11: ధాన్య మిల్లులకు ఉపయోగిస్తున్న ఆధునిక శాస్త్రీయ పద్ధతులను అనుసరించి తవుడునుండి వంట నూనెను ఉత్పత్తి చేసే విధానాన్ని భారత ప్రభుత్వం కనుగొనడంలో కృషిసాగిస్తున్నది.

ఈవిధానాన్ని కనుగొనడం జరిగితే దేశంలో ఇప్పుడు వున్న నూనెకొరత తగ్గవచ్చును.

15 శాతం వంటనూనెను ఉత్పత్తి చేయగల 30 లక్షల టన్నుల తవుడు దేశంలో ఇప్పుడు లభిస్తున్నట్లు అంచనావేశారు.

అంటే వనస్పతి తయారీలో ఉపయోగించడానికి, 4,50 000 టన్నుల నూనెను ఉత్పత్తి చేయవచ్చును. ప్రస్తుతం తవుడు నూనె 25000 టన్నులు మాత్రమేవస్తున్నది.

సాంప్రదాయ ధాన్యమిల్లులస్థానే రబ్బర్ రోల్సుగల ఆధునిక మిల్లులను స్థాపిస్తే, తవుడు లభించడమేగాకుండా మామూలు మిల్లులలో నష్టపోతున్న 10 లక్షల టన్నుల బియ్యాన్ని పొదుపుచేయవచ్చునని తెలియచేయడానికే భారత ప్రభుత్వము తన ప్రచారాన్ని ఉధృతం చేసింది.

ఎరువుల వ్యాపారులపై అధికారుల బెదిరింపులు

ప్రభుత్వ జోక్యానికై విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 11: ఎరువుల వ్యాపారులపై ప్రభుత్వ అధికారుల బెదిరింపులను అరికట్టి, యీ వ్యాపారం సరిగా సాగడానికి, రైతులకు సక్రమంగా ఎరువులు అందడానికి అనువైన పరిస్థితులను కల్పించ వలసినదని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఎరువుల, క్రిమిసంహారక రసాయనాల వ్యాపారులసమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. మురహరిరావు ముఖ్యమంత్రికి ఒక వినతిపత్రం సమర్పించారు.

పార్లమెంటుసభ్యుడు శ్రీ పి. వెంకటసుబ్బయ్యకూడా యీవినతిపత్రంపై సంతకం చేశారు.

నిర్వహణ సంబంధమైన స్వల్పలోపాలను చూపి ఎరువుల నిల్వలను ప్రభుత్వాధికారులు స్వాధీనం చేసుకున్న ఉదంతాలను వినతిపత్రంలో ఉటంకించారు.

ఈ ఫిర్యాదులపై తగుచర్యలు గైకొనగలనని, ఎరువుల పంపిణీ విధానాన్ని ఒక వారంలో ప్రకటించ గలనని ముఖ్యమంత్రి వారికి హామీని యిచ్చారు.

నగర అభివృద్ధి పథకాల పరిశీలనకై ఢిల్లీకి ఆంధ్ర ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, మార్చి 11: ఢిల్లీలో నగర అభివృద్ధిపథకాలను స్వయంగా పరిశీలించి తెలుసుకునే నిమిత్తం ఆంధ్రప్రదేశ్ శాసన సభకు చెందిన సెలెక్టు కమిటీ నేడిక్కడకు వచ్చింది. ఈ ప్రతినిధివర్గంలో 20 మంది ఉన్నారు.

వీరు ఢిల్లీ అభివృద్ధిసంస్థతోను, న్యూఢిల్లీ మునిసిపల్ కమిటీతోను, హౌసింగ్, అభివృద్ధి కార్పొరేషనుతోను గృహనిర్మాణ పథకాలపైన మురికివాడల నిర్మూలన కార్యక్రమంపైన చర్చలు జరుపుతారు.

మృతి

వణుకూరు, మార్చి 11. స్థానిక ప్రముఖ భూస్వామి శ్రీ వల్లభనేని నాగేశ్వరరావు (59) ఈనెల 8 వ తేదీనఇక్కడి తనగృహంలో అకస్మాత్తుగా మరణించారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, అశేషబంధువర్గము వున్నారు. పలువురు గ్రామ పెద్దలు ప్రజలు కడసారిగా ఆయన భౌతిక కాయాన్ని సందర్శించిన పిమ్మట 9న ఉదయం అంత్యక్రియలు జరిగాయి.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
— శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

మీ ఖాతాదారులను
చల్లగా
వుంచుకోండి...

అజిత్ AJIT
సోడా బుడ్లు వాడండి



అజిత్ గ్లాస్ వర్క్సు
ప్రైవేట్ లి. బొంబాయి-60

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

స్పెసిఫికేషన్ నెంబర్లు సిఇబిటి/78/74 అండ్ 759/74

ఈ క్రింద మెటీరియల్సు సప్లయికి దిగువ పేర్కొనబడిన దిగువ సూచించబడిన తేదీలలోను, వేళలకు సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును. దిగువ సూచించబడిన తేదీలలోను, వేళలలోను టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	స్పెసిఫికేషన్ నంబరు	మెటీరియల్ పేరు	టెండర్ల స్వీకారం ముగించు తేదీ సమయం	టెండర్లు తెరుచు తేదీ సమయం
1.	సిఇబిటి 758/74	3 ఫేజు ఇండక్షన్ మోటార్స్ (స్క్వాష్ ఆర్మ్స్)	16.4.74 మధ్యాహ్నం 3 గం. వరకు	17.4.74 ఉదయం 11.00 గం. వరకు
2.	సిఇబిటి 759/74	ఎం. ఎస్. ప్లేటెన్లు	16.4.74 మధ్యాహ్నం 3 గం. వరకు	17.4.74 మధ్యాహ్నం 3.00 గం. వరకు

టెండరు స్పెసిఫికేషన్ల కాపీలు పొందడానికి టెండరుదారులు ప్రతీ స్పెసిఫికేషనుకు, రు. 5—15 వంతున "సి అకౌంట్స్ ఆఫీసర్" ఏ. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—500049 పేర డిమాండు డ్రాఫ్టులు తీసుకొని క్రింద పేర్కొన బడిన ఆఫీసుకు తాముకోరుకొనే స్పెసిఫికేషన్ పేరు నెంబరు పేర్కొంటూ ఒక ఉత్తరంతో జతపరిచి పంపవలెను.

ఒక స్పెసిఫికేషనుకు ఒక్క డిమాండు డ్రాఫ్టునే పంపాలి. వేర్వేరు స్పెసిఫికేషన్ల ఖరీదును ఒకే డిమాండు డ్రాఫ్టుగా పంపరాదు.

స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ము వాపసుయివ్వబడదు. స్పెసిఫికేషన్లు కొన్న టెండరుదారులు మాత్రమే టెండరు వెయ్యవలెను.

పూర్తి ఎర్నెస్టుమనీ క్రింద డిమాండు డ్రాఫ్టులు జతపరచబడని టెండర్లు, కనుక ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడిన, బోర్డు పేమెంటు షరతులు అంగీకరించబడనివని వ్రాయబడని కవర్లు తెరువకుండానే త్రిప్పి పంపివేయబడును. ఈ విషయంలో ఉత్తర ప్రత్యుత్తరాలేవీ జరుపబడవు.

తంతి. పర్చేజస్,
ఫోన్: 32089,
4 వ అంతస్తు, విద్యుత్‌సౌధ,
హైదరాబాద్—500049,
ఆంధ్రప్రదేశ్.

జి. సూర్యనారాయణ,
సూపరింటెండింగ్ ఇంజనీర్,
స్టోర్స్ అండ్ పర్చేజస్.

ఇండియన్ ఆయిల్ డీలర్ షిప్ కొరకు నోటీసు

1. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (మార్కెటింగ్ డివిజన్) ఖమ్మంజిల్లా ఖమ్మం వద్ద 'ఏ' సైట్ ప్రపోజల్‌కు రిటైల్ అవుట్‌లెట్ డీలర్‌ను నియమించ తలపెట్టి యున్నారు.
2. అర్హత : దిగువ అర్హతలుగల దరఖాస్తుదారులనుంచి సెలెక్షను జరుపబడును:
   1. ఇంజనీరింగ్ పట్టభద్రులు / డిప్లమా హోల్డర్లు
   2. నిరుద్యోగులు
   3. 1. ఖమ్మం, 2. నల్గొండ, 3. మహబూబ్‌నగర్ మరియు 4. హైదరాబాద్ సివిల్ జిల్లాలకు చెందినవారు.
   4. దరఖాస్తులు తీసికొనుటకు దిగువ తెల్పిన కడపటి తేదీనాడు 30 సంవత్సరములలోపు వయస్సు కలిగినవారు.
   5. ఆర్థికంగా వెనుకబడినవారు.

   ఇర్హతలతో కూడిన భాగస్వాములకు ప్రాధాన్యతయివ్వబడును. మరియు పైన్కొన్న అర్హతలు కలిగియున్న సమాజసైనిక ఉద్యోగులకు షెడ్యూల్డు కులముల / తెగలకు చెందినవారికి యెంగ్గు ప్రాధాన్యత ఇవ్వబడును.
3. ఈ ప్రపోజల్ మొదటి సంవత్సరమున బొటాబొటి లాభస్థితి చూపగలదు.
4. దరఖాస్తు ఫారములు ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్‌కు రు. 3 లకు చెల్లించబడునట్లు తీయబడి క్రాస్ చేయబడిన పోస్టల్ ఆర్డరు పంపుచు దిగువ తెల్పిన చిరునామాకు వ్రాసి పొందవచ్చును.

డిస్ట్రిక్ట్ మానేజర్,
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్,
(మార్కెటింగ్ డివిజన్),
126, సరోజినీదేవి రోడ్డు
సికింద్రాబాద్.

సక్రమముగ పూర్తి చేయబడిన దరఖాస్తులు పైఆఫీసుకు 11—4—1974 నాటికి చేరవలెను. ఈ తేదీ తరువాత చేరు దరఖాస్తులు గమనించబడవు.

GEC తుఫాన్ సీలింగ్ ఫ్యాన్
ఈ రోజే వేయించండి —
జీవిత పర్యంతం హాయిగా సుఖించండి!
6 సాంకేతిక కాంశములు గొప్ప మన్నికనూ ఎక్కువ గాలినీ కలుగ జేయును

1 సమర్థంగా రూపొందించబడిన మోటారు మితవ్యయంతో కూడిన అధిక మన్నికను కలుగ జేయును.
2 శాస్త్రీయంగా కోణింపబడి సరిసమాన తూకం కల రెక్కలు విస్తారమైన గాలిని చాలా మేరవిచేలా చేసి, తూలు, అదురు లాంటి వాటిని పూర్తిగా తొలగించును. దృఢమైన నిర్మాణం వల్ల రెక్కలు సరియైన కోణాన్ని చాలా కాలం కలిగిఉంటాయి.
3 కండెన్సర్ సరిగా మోటారుపైనే ఎక్కించ బడుటవల్ల సులభ అమరికకు పోషణకు వీలగును.
4 ఒక బాల్, ఒక బుష్‌లకు బదులుగా రెండు బాల్ బేరింగ్‌ల నిర్మాణము వల చాలా కాలం శబ్దం, చికాకు లేని పనితనాన్ని ఫలింపచేయును.
5 ఆ రూపొందించబడిన రెగ్యులేటరు ఉపరితల వైరింగ్‌కు, కనపడకుండా ఉండేటి వైరింగ్‌కు తగినది—అదనంగా సరియైన తాకిడి మరియు సరిసమమైన వేగక్రమము
6 ఆ ప్రఖ్యాతిమైన మృదువైన శైలి ఆధునిక గృహములు మరియు కార్యాలయముల అలంకారములకు ఆదర్శవంతమైనది.



GEC
GEC రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు అనుమతింపబడిన ఉపయోగదారు:- ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

GEC-14 TEL

ఓరియంట్



ధృఢమైంది
చవ్వాతపడు
నమ్మకంగా పని చేస్తుంది

ఆకర్షవంతమైన యీ ఓరియంట్ పంకాల డిజైన్ అధునాతన ఆఫీసులకు, తదితర సంస్థలకు, నూత్న శోభను చేకూర్చేలా చేయబడ్డాయి. వాటిలో రకరకాలున్నాయి- సీలింగ్, టేబిల్, డెస్క్, స్టాండ్, ఆల్ వర్పస్ మరియు ఎగ్జాస్ట్ పంకాలు— మీ ప్రత్యేక అవసరాలకు తగిన వున్నాయి.
భారత దేశంలో ఎంతో అనుభవజ్ఞులగు పంకాల వుత్పత్తి దార్లు తీర్చి దిద్ది తయారు చేసిన యీ ఓరియంట్ పంకాలు నాణ్యతలో సాటిలేనివని దేశ విదేశాలలో కూడా పేరు పొందాయి
పంకాలన్నింటికి గ్యారంటీ 2 సంవత్సరాలు.
బ్రహ్మాండంగా అమ్మబడుతూ పేరు తెచ్చిన రకాలు

డెస్క్ పంకా
సూపర్ డీలక్స్ టేబిల్ పంకా
డీలక్స్ టేబిల్ పంకా
ఆల్ వర్పస్ పంకా
స్టాండ్ పంకా

ఓరియంట్ పంకా
ప్రపంచ ప్రఖ్యాతి గడించినవి

ఓరియంట్ పంకా
ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 6, ఫేర్ లీ ప్లేస్, కలకత్తా-54
ఫ్యాక్టరీలు: కలకత్తా & పరిదాబాద్

CC-O-4/73

ఆంధ్రప్రదేశ్ కు డిస్ట్రిబ్యూటర్లు: హిందూస్థాన్ డీలర్స్ లిమిటెడ్, 4—3—33ఎ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్—500001 ఫోన్: 43458. విజయవాడ బ్రాంచి: రామగోపాల్ వీధి, విజయవాడ—520001, ఫోన్: 75691

కేంద్రంతో సమానంగా రాష్ట్ర ఉద్యోగుల డి.ఎ.

తెలంగాణా ఎన్. జి. ఓ.ల యూనియన్ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 11: కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు కరువుభత్యం, పి.టి.ఏల నివ్వాలని తెలంగాణా ఎన్. జి. ఓ. ల యూనియన్ అభ్యర్థించింది. భారత ప్రభుత్వ ఉద్యోగులకు అలవెన్సులు పెంచుతూ ప్రకటన చేసిన వెంటనే ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఉద్యోగులకు కరువుభత్యాన్ని పెంచాయని యూనియను అధ్యక్షుడు శ్రీ మజీదాద సిద్ధికి అన్నారు.

విజయవంతమైన 12 వ రోజు
విజయవాడ - మేనక (ఎ.సి.)
వైజాగ్ - మనోరమ (డీలక్స్)
గుంటూరు - శ్రీ విజయలక్ష్మి
ఏలూరు - వేదరాజ్

ధర్మా

Built to last!
CLIMATIZER



the climate creator for the great indoors
1 hp and 1.5 hp capacities
BLUE STAR Bombay • Calcutta • New Delhi • Madras Secunderabad • Jamshedpur • Ahmedabad Kanpur • Cochin • Bangalore
క్లైమెటైసర

క్లబ్ యజమానులకు గమనిక!
మీకు కావలసిన అన్ని రకాల
PLAYING CARDS
సంప్రదించండి:
తేజ్ బంధాస్ మనోహర లాల్
21, మంగళదాస్ రోడ్డు, ప్రిన్సెస్ స్ట్రీట్.
బొంబాయి—2 ఫోన్: 315531. తంతి: PLAYCARDS
ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో మాత్రమే.

గుంటూరు ప్రాంతములోని డయాబిటీస్ [చక్కెరవ్యాధి] రోగులకు మహదవకాశం - అన్నం, పంచదార నిషేధం లేదు.

హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎం. ఖాద్రి మార్చి 12 ఉ. 9 గంటల నుండి గుంటూరు తాజాలాడ్జి (మెయిన్‌రోడ్) లో కొద్దిరోజులు మాత్రమే మకాంచేస్తారు. వారి శంకపారంపర్యాముస్న మహత్తర విధానముతో రోగగ్రస్తులు నూతన జీవితము పొందే అవకాశమును సద్వినియోగపరుచుకొండి. ఆదివారముతో సహా సంప్రదించు వేళలు. ఉ. 9 నుండి మ. 1 గం. వరకు సా. 4 నుండి రా. 7 గం. వరకు.

ఎం. ఎస్. పాషా, మేనేజర్.

VOLTAS
పుష్కలమైన శక్తి
పుష్కలమైన పంటలు
వోల్టా
ఎలెక్ట్రిక్ పంప్‌సెట్‌తో

- బాగుగా, ఎన్నో గంటల కాలము పనిచేసేలా తయారుచేయబడినది.
- దిట్టముగా ఉంటుంది, ధక్కాముక్కీలకి తట్టుకొంటుంది, మరియు కొదు పైనది.
- నిమిషమునకు 451 నుంచి 3825 లీటర్ల నీటిని సరఫరాచేయగలదు.

వాల్టాస్—పుష్కలమైన, నాణ్యమైన పంటలు పండించుకొనుటలో వ్యవసాయదారులకు సహాయపడుతోంది.



వాల్టాస్ వారి మరియు వారి డీలరులంతటా వ్యాపించిన గల డీలర్ల నమ్మకమైన అమ్మకము తరువాత సర్వీసు లభిస్తుంది.
తయారీదారులు, ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్లు:
వాల్టాస్ లిమిటెడ్
అగ్రో-ఇండస్ట్రియల్ ప్రొడక్ట్స్ డివిజన్
87/డి రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

డీలర్లు:
ఆటో డీసెల్ వర్క్స్ తాడేపల్లిగూడెం — శ్రీ గోపాల్ ఆటో సర్వీసెస్, ... వీధి, కాకినాడ—1 — గారపాటి గరాజ్ (1959), గాంధీనగర్, విజయవాడ—3 బాలాజీ ఏజన్సీస్ అండ్ ఇండస్ట్రీస్, స్టేషన్ హౌస్‌పేట, నెల్లూరు—2, - ... మోటార్స్, ఏ—1—59/60 బషీర్‌బాగ్, హైదరాబాద్—1.

సుదర్శన్
రు. 25,000 విలువ చీటి
మొదటి వేలం 1974 మార్చి 13 ఉ॥ 11-30 గం॥ లకు జరుగునని ప్రకటించుచున్నారు:-
దిగువ గ్రూపులకు కూడ సభ్యులు చేర్చుకొనబడుచున్నారు.

చీటి విలువ	చందా	నెలలు	సభ్యులు
రు. 10,000	రు. 200	50	50
రు. 5,000	రు. 100	50	50
రు. 2,500	రు. 50	50	50
రు. 1,500	రు. 30	50	50

సభ్యత్వమునకు దరఖాస్తు వ్రాయుండి/విచ్చేయండి.
సుదర్శన్ చిట్స్ [ఇం.] లిమిటెడ్
లక్ష్మీనారాయణ క్లాత్‌స్టోర్స్ బిల్డింగ్, హనుమాన్‌బజార్, బర్హంపూర్—2, (గంజాంజిల్లా) ఒరిస్సా, ఫోన్: 364.

ఎంతో విశిష్టమైన ఫిల్టర్‌తో సంపూర్ణమైన రుచినిస్తుంది



తాజా పొగాకు కమ్మని సువాసనలను పూర్తిగా ఇవ్వ...
విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్
... అత్యధికంగా అమ్ముడవుతూ ఫిల్టర్
ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయారీ.

తంతి. 'RADIANT' టెలిఫోన్. 75700

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆంధ్రప్రదేశ్

రిజిస్టర్డ్ నెం. 1990
హెడ్ ఆఫీసు:
పెద్దిభొట్లవారి వీధి
విజయవాడ—520002
28—2—1974

సభ్యులందరికి

జనరల్ బాడీకి నోటీసు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ ఆంధ్రప్రదేశ్ జనరల్ బాడి సమావేశం విజయవాడలో 1974 ఏప్రిల్ 1 నుంచి 3 వ తేదీవరకు క్రింది కార్యక్రమం నిర్వహణకు సమావేశం కాగలదని వర్కింగ్ కమిటిచే నోటీసు యివ్వబడినది.

1. నివేదికను, అక్కౌంట్స్ స్టేట్‌మెంటును ఆమోదించుట.
2. వర్కింగ్ కమిటిచే బైలాస్‌కు, రూల్సుకు సవరణలు, ఇతర ప్రతిపాదనలు ఏమైనావుంటే పరిశీలించుట.
3. ఆఫీస్ బేరర్లను ఎన్నుకొనుట.
4. ప్రెసిడెంట్ అనుమతితో ఇతర విషయాలు ఏమైనా.

పి. వి. రాజు,
జనరల్ సెక్రెటరి,
వర్కింగ్ కమిటి కొరకు, తరపున.

1972-73
వ్యవసాయ సహకార సంఘాలు
మునుపంజ వేసే సంవత్సరం



మార్కెటింగ్‌లో పురోభివృద్ధికి శాస్త్రీయ నిల్వ పద్ధతులు

- ★ సహకార సంఘాలు దేశం మొత్తం వాడకంలో 60% రు. 410 కోట్ల విలువ కల ఉత్పత్తి సాధనాలు (farm in-puts) పంచి పెట్టాయి.
- ★ సహకార సంఘాలు రు. 900 కోట్ల విలువగల పంటలను మార్కెట్ చేశాయి.
- ★ 1762 సహకార ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటైనాయి.

అది పంటలు లేదా ఉత్పత్తి సాధనాలు (ఫారం ఇన్ పుట్స్) మార్కెటింగ్ అయినా, ప్రాసెసింగ్ యూనిట్లు సంస్థాపనయైనా, సహకార సంఘాలకు గోడవున్స్ అవసరం. అక్కడనే ఎన్ సి డి సి అవసరమౌతున్నది.
ఎన్.సి.డి.సి. మార్కెటింగ్, ప్రాసెసింగ్, వ్యవసాయోత్పత్తుల స్టోరేజి, రైతులకు ఎరువులసాధనాలు (ఫారమ్ ఇన్ పుట్) సరఫరాలను ప్లానువేసి ఏర్పాటుచేసి, సహకార కార్యక్రమాలకు ఆర్థికంగా తోడ్పడుతుంది. గత దశాబ్దంలో అది సహకార సంఘాల — స్టోరేజి కెపాసిటీని 1962—63 లో 11 లక్షల టన్నుల నుంచి 1972—73 లో 40.58 లక్షల టన్నులకు హెచ్చడానికి తోడ్పడింది.

నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్
(భారత ప్రభుత్వ సంస్థ)
హెడ్ ఆఫీసు: సి. 56, సౌత్ ఎక్స్‌టెన్షన్ [11] న్యూఢిల్లీ-110049.
రీజనల్ ఆఫీసులు: బెంగుళూరు ★ భోపాల్ కలకత్తా ★ చండీఘర్ ★ గౌహతి ★ పాట్నా ★ పూనా

GAYWAYS 501 NCDC

ఫోలిథియాన్ కాంబి

ప్రత్తిపై పచ్చ-అన్ని చీడ పురుగులను ముఖ్యంగా ప్రత్తికాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టే, తక్కువ విషప్రమాణం గల కీటకనాశని.

- మిస్టు బ్లోయర్లతో చల్లుటకు వీలైనది.
- ప్రత్తికాయను తొలిచే పురుగులను, ప్రత్తిపై ఆశ్రయించే చీడ పురుగులను చెంపనే అరికట్టుటయే కాక, ఎక్కువ కాలం నిలిచి పనిచేస్తుంది.
- ఎర్రనెగులును రానీయదు.

ఫోలిథియాన్ కాంబిలో ప్రత్తిపై వాలే రెండు శక్తివంతమైన క్రిమినాశక మందులు—
ఫోలిథియాన్ (ఫెనిట్రొథియాన్), డి.డి.టి.లు కలవు.
అందుచేతనే 'కాంబి ప్రోరక్షు'కు వుండే విశిష్టగుణము లన్నీ దీనికి వున్నాయి.



BAYER నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H/VJ-36

SPUTNIK
BRASS HOLDERS & SWITCH GEARS
ఏజంట్సు: సవితా ఏజన్సీస్, విజయవాడ-4.
స్టాకిస్టు: శ్రీవిజయా ట్రేడర్స్, విజయవాడ-1

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 805179
సంపుటి: 39 సంచిక: 70 విజయవాడ 13-3-1974 బుధవారం 8 పేజీలు 20 పైసలు

కవిరాజ్ యన్. యన్. సేన్ కంపెనీ
వసంతకుసుమాకరం

"హిందూసముద్రంలో అమెరికా యుద్ధ నౌకలు దీర్ఘకాలం కొనసాగే ప్రమాదం"

లోక్‌సభలో అన్ని పక్షాల సభ్యుల ఆందోళన: ఉద్రిక్తత నివారణకై ఒప్పందంకోసం అగ్రరాజ్యాల మధ్య చర్చలు జరగాలని స్వరణ్‌సింగ్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 12: హిందూమహాసముద్ర ప్రాంతంలో అమెరికన్ యుద్ధనౌకల ఉనికి దీర్ఘకాలం కొనసాగే అవకాశంపట్ల ఇండియా నేడు తీవ్రంగా ఆందోళన వ్యక్తం చేసింది.

ఈ పరిణామంలోని సాధక బాధకాలపట్ల సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలతో విదేశ వ్యవహారాల మంత్రి శ్రీ స్వరణసింగ్ నేడు లోక్‌సభలో పూర్తిగా ఏకీభవిస్తూ "హిందూ మహాసముద్రంతో సంబంధమున్న దేశాల మధ్య, అగ్రరాజ్యాల మధ్య కూడా ఈ విషయమై చర్చ జరగాలన్న సూచనకు అనుకూలతను వ్యక్తం చేశారు.

పరస్పరం నిగ్రహంతో వ్యవహరిస్తున్న విషయమై ఏదోఒక ఒప్పందంకుదరడానికి వైవిధంగా చర్చ జరగడం అత్యంత ఆవశ్యకమని శ్రీ స్వరణ సింగ్ అన్నారు.

శ్రీ జ్యోతిర్మయిబాసు, (మార్క్సిస్టు) శ్రీ సి. కె. చంద్రప్పన్ (సి. పి. ఐ.), రావు బీరేంద్రసింగు (ఇండి)లు హిందూ మహాసముద్రంలోకి అమెరికా అణ్వస్త్ర విమానవాహక యుద్ధ నౌక 'కిటీహాక్' ను తరలించినట్లు చెప్పబడుతున్నవిషయమై ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి శ్రీ స్వరణసింగ్ సమాధానమిస్తూ హిందూ మహాసముద్రంలో సైనిక స్థావరాల ఏర్పాటుకు అమెరికన్ యుద్ధనౌకల ప్రవేశానికి తీవ్ర అభ్యంతరం తెలియజేశారు.

హిందూమహాసముద్రంలో దాదాపు శాశ్వత ప్రాతిపదికపై సైనిక స్థావరాలను నెలకొల్పడం యుద్ధ నౌకలను ప్రవేశపెట్టడం, ఈ ప్రాంతంలో ఉద్రిక్తతకు దారితీస్తున్నది. ఏ అగ్రరాజ్య నౌకలు హిందూమహాసముద్రంలో ఉన్నప్పటికీ తక్కిన అగ్రరాజ్యాలు కూడా పోటీపడి తమ నౌకలను కూడా తరలించడం తథ్యం ఆ విధమైన పోటీవల్ల శాంతికి విఘాతం వాటిల్లడంతోపాటు, హిందూమహాసముద్రాన్ని శాంతిమండలంగా వుంచాలన్న కోర్కెకు కూడా భంగం వాటిల్లడం తథ్యం అని శ్రీ స్వరణ్ సింగ్ హెచ్చరించారు.

హిందూ మహాసముద్రంలోకి సైనిక స్థావరాల ఏర్పాటుకు తన పూర్తి ప్రాతికూల్యాన్ని వ్యక్తం చేయడం ఇండియా కొనసాగించగలదనీ, అంతేకాకుండా హిందూ మహాసముద్రాన్ని శాంతి మండలంగా వుంచాలన్న సమితి అసెంబ్లీ తీర్మానాన్ని అమలు చేయడానికి ఇండియా తీవ్రంగా కృషి చేయగలదని విదేశాంగమంత్రి చెప్పారు.

డీగో గార్సియాను సైనిక స్థావరంగా అభివృద్ధి చేయడానికి అమెరికాతో బ్రిటన్ కూడా ఒప్పందానికి వచ్చిన కారణంగా కామన్వెల్త్ నుండి ఇండియా వైదొలగాలని సి. పి. ఐ. సభ్యుడు శ్రీ సి. కె. చంద్రప్పన్ చేసిన సూచనను శ్రీ స్వరణసింగ్ త్రోసిపుచ్చారు.

శ్రీ మొరార్జీ దేశాయ్ నిరాహారదీక్ష: ప్రధాని విచారం

న్యూ ఢిల్లీ, మార్చి 12: గుజరాత్ విషయమై శ్రీ మొరార్జీ దేశాయ్ నిరాహార దీక్షవంటి తీవ్రమైన చర్య తీసుకొనడంపట్ల ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు విచారం వెలిబుచ్చారు. నిన్న మొరార్జీ దేశాయ్ పంపిన టెలిగ్రామ్‌కు సమాధానం యిస్తూ ప్రధాని రాష్ట్రంలో ప్రశాంత వాతావరణాన్ని పునరుద్ధరించవలసిన అవసరం ఎంతయినా వున్నదని, హింసాకాండను ఆపడానికి, శాంతిని పునరుద్ధరించడానికి ప్రతి ఒక్కరూ సమైక్యం కావాలని అన్నారు.

శాంతిని పునరుద్ధరించడానికి తమ నైతిక శక్తిని ఉపయోగించాలని శ్రీమతి గాంధి కోరుతూ, అసెంబ్లీని తిరిగి పనిచేయించే వుద్దేశం ప్రభుత్వానికి లేదని పదేపదే స్పష్టంచేశారని ఆమె అన్నారు.

హైదరాబాదు, మార్చి12: వరవుస్తూ కార్మికులు కనీస వేతనాలను నిర్ణయించే నిమిత్తం ఒక కమిటీని నియమించాలని, తెలంగాణా ... కార్మికులసమాఖ్య ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసింది.

షెడ్యూల్డు కులాలకు ఫైనాన్సు కార్పొరేషన్

12 లక్షల హరిజన కుటుంబాల పునరావాసం చేపట్టనున్నట్లు మంత్రి శ్రీ భాట్టం ప్రకటన

హైదరాబాద్, మార్చి 12: రు. 38 లక్షల వాటా పెట్టుబడి ధనంతో త్వరలో ఏర్పాటు కానున్న షెడ్యూల్డు కులాల ఫైనాన్సు కార్పొరేషన్ ఐదేళ్ల దశలవారీకార్యక్రమం క్రింద 12 లక్షల హరిజనకుటుంబాల పునరావాస కార్యక్రమాన్ని చేపట్టగలదని సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడు పత్రికా విలేఖరులతో చెప్పారు.

వ్యవసాయం, పశుసంవర్ధక, స్వయం ఉపాధి మున్నగు కార్యక్రమాలతో పాటు దశల వారీ పద్ధతిలో 60 లక్షల మంది షెడ్యూల్డు కులాల వారి పునరావాసానికి పెద్ద ఎత్తున ఉద్యమం ప్రారంభించకపోతే అసలు సమస్యను కొద్దిగా కూడా ప్రస్తుత హరిజనసహాయ పథకం పరిష్కరించలేదని మంత్రి అన్నారు.

5గురు సభ్యులున్న ప్రతి హరిజనకుటుంబానికి రు 3 నుండి రు 5 వేలు అవసరం.

కార్పొరేషన్‌ను గూర్చి వివరిస్తూ మంత్రి వాటా పెట్టుబడిని కోటి రూపాయలకు పెంచుతారని, వాటా పెట్టుబడికి నాలుగు రెట్లు రాగలదని అన్నారు. అధికంగా ఈ కార్పొరేషన్‌కు రు. 3 కోట్లు లభిస్తుంది. పంచాయతీరాజు విధుల నుండి కార్పొరేషన్‌కు ఈ మొత్తాన్ని ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించింది.

హరిజన గృహ నిర్మాణ కార్యక్రమం ప్రగతిలో మందకొడితనంపట్ల మంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఎల్. ఐ. సి. ఇచ్చిన రు. 10 కోట్లు పెట్టుబడితో నిర్మించవలసిన 44వేల ఇళ్లలో 34 వేలు ఇళ్లు మాత్రమే పూర్తి అయినవి.

ఈ ఋణంలో ప్రభుత్వం రు. 100 లక్షలు తిరిగి చెల్లించి వేసింది. త్వరలోనే మరో రు. 87 లక్షలు చెల్లిస్తుంది.

హరిజన సంక్షేమ కార్యక్రమంలో హరిజన సేవక్ సంఘాన్ని కూడా వినియోగించాలన్న సూచనకు మంత్రి అంగీకరించారు.

వెనుకబడిన తరగతులకు వేరే కార్పొరేషన్

వెనుక బడిన తరగతులకు వేరే ఫైనాన్సు కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ రామమూర్తి ప్రకటించారు. ఇందుకు వాటా పెట్టుబడి ధనం రు. కోటి వరకు వుండగలదని, దానిని యింకా నిర్ధారించవలసివుందని మంత్రి చెప్పారు.

నోటిఫై చేసిన వెనుక బడిన వర్గాలు 92 వరకు ఉన్నాయని, బాగా వెనుక బడినవారికి ప్రాధాన్యత ఇస్తారని మంత్రి చెప్పారు.

స్కాలర్‌షిప్‌లు

ఈ నెలాఖరులోగా వెనుక బడిన తరగతుల విద్యార్థులకు, షెడ్యూల్డు కులాల విద్యార్థులకు స్కాలర్‌షిప్పులను విడుదల చేయడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

విధులను వెంటనే విడుదల చేయాలని కలెక్టర్లకు ఆదేశాలు పంపారు.

స్వర్ణపురం కాలనీవాసుల దృక్పథంలో క్రమంగా మార్పు వస్తున్నదని, సాంఘిక సేవా కార్యకర్త సహాయంతో వారి పాత అలవాట్లను ప్రభుత్వం మార్పు చేయగలదని మంత్రి అన్నారు.

కేరళ అసెంబ్లీనుండి మార్క్సిస్టుసభ్యుల వాకౌట్

త్రివేండ్రం, మార్చి 12: త్రిచూర్ జిల్లాలోని ఎరామడలో ఇటీవల జరిగిన ఒక హత్యతో సంబంధం ఉన్న వారి అరెస్టులపై హోంశాఖ మంత్రి ఇచ్చిన వివరాలు సరియైన యదార్థంకాదనిపేర్కొంటు అందుకు నిరసనగా రాష్ట్ర శాసనసభలో మొత్తం సి. పి. ఎమ్ ప్రతిపక్ష సభ్యులు నేడు సభనుండి వాకౌట్ చేశారు.

అరెస్టయిన వారిని లాకప్‌లోనే పోలీసులు కొట్టడం ఒక వ్యక్తి ప్రమాద పరిస్థితిలో త్రిచూర్ జిల్లా ఆస్పత్రిలో ఉన్నారని వారు ఆరోపించారు.

ఈ ఆరోపణను హోంశాఖ మంత్రి శ్రీ కరుణాకరన్ ఖండించారు. అరెస్టయిన వారిని జుడిషియల్ నిర్బంధంలో ఉంచారని ఏవైనా ఫిర్యాదులుంటే కోర్టులో పిటిషన్ దాఖలు చేయాలని ఆయన చెప్పారు.

హత్యతో సంబంధం ఉన్న వ్యక్తిని పోలీసులు హత్యజరిగిన ప్రదేశానికి తీసుకు వెళ్ళినప్పుడు అతను పారిపోవడానికి ప్రయత్నించగా ఒక గుంటలో పడి గాయపడ్డాడని ఆయన సభ్యులకు తెలిపారు.

రైల్వే రక్షకదళం రద్దుకు తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 12 రైల్వే రక్షకదళాన్ని రద్దుచేయాలన్న సూచనను డిప్యూటీ రైల్వే మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ ఖురేషి నేడు లోక్‌సభలో తిరస్కరించారు.

ప్రశ్నోత్తరాల సమయంలో ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, నిజానికి రైల్వే రక్షక దళాన్ని విస్తరింపచేసి, పటిష్టం చేయాలని ప్రభుత్వం అభిలషిస్తున్నట్లు తెలియజేశారు.

లండన్, మార్చి 12: బ్రిటిష్ క్రైస్తవ చర్చి నాయకుడుగా ఉంటున్న కాంటర్‌బరీ ఆర్చిబిషప్ నవంబరు 15 నుండి తన పదవికి రాజీనామాయిస్తున్నట్లు ప్రకటించారు.

రాజ్యసభకు నామినేషన్ల పరిశీలన ముగింపు

హైదరాబాద్, మార్చి 12: ఆంధ్రప్రదేశ్ శాసన సభ నుండి ఆరు రాజ్యసభ స్థానాలకు జరిగే ఎన్నికలలో పోటీచేస్తున్న తొమ్మిదిమంది నామినేషన్ పత్రాలు సక్రమంగా ఉన్నట్లు ప్రకటించారు. యూసఫ్ సలీమ్, అలీ సిద్దికీ నామినేషన్ల విషయంలో వచ్చిన కొన్ని అభ్యంతరాలను త్రోసిపుచ్చినట్లు శాసనసభ సెక్రటేరియట్ కార్యదర్శి శ్రీ శంకరరెడ్డి తెలియజేశారు.

నామినేషన్లు దాఖలు చేసిన తొమ్మిది మందిలో ఆరుగురు కాంగ్రెస్ అభ్యర్థులు కాగా ముగ్గురు ఇండిపెండెంటు అభ్యర్థులు లున్నారు. వారి పేర్లు:

శ్రీయుతులు కె. బ్రహ్మానందరెడ్డి, కె. వి. రఘునాథరెడ్డి, ఎం. ఆనందం, యూసఫ్ సలీం, వి. పి. కేశవరావు, ఆర్. నరసింహారెడ్డి (వీరంతా కాంగ్రెస్ అభ్యర్థులు) ఇండిపెండెంట్లు శ్రీయుతులు డి. వెంకటేశం, షఫీ ఉర్ రెహమాన్, అలీసిద్దికి.

కృష్ణా జలాల ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు

కర్నాటక రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం

బెంగుళూరు, మార్చి 12: కృష్ణా జలాల వివాదంపై ట్రిబ్యునల్ తీర్పుపై సుప్రీం కోర్టుకు అప్పీలు చేయాలని కర్నాటక ప్రభుత్వం నిశ్చయించింది. రాష్ట్ర పబ్లిక్ వర్క్సు శాఖ మంత్రి శ్రీ చెన్నబసప్ప నేడు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో ఈ విషయం తెలియజేసినట్లు పార్టీకార్యదర్శి శ్రీ ఎం. వి. వెంకటప్ప వెల్లడించారు.

కృష్ణా జలాలపై ట్రిబ్యునల్ తన అవార్డును డిసెంబరు 24 వ తేదీన ప్రకటించింది. ఆ తేదీ నుండిమూడు మాసాలలోపుగా, అంటే మార్చి 24 లోగా సుప్రీంకోర్టుకు అప్పీలు చేయవలసి ఉంటుంది.

కృష్ణానదీ జలాల విషయంలో కర్నాటక రాష్ట్ర ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా పరిరక్షించగలదని, ఈ విషయంలో సభ్యులు ఆందోళన చెందవలసినపనిలేదని, శ్రీచెన్నబసప్ప లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో హామీ ఇచ్చారు.

అవార్డులోని కొన్ని అంశాలను పునఃపరిశీలించవలసిందిగా ట్రిబ్యునల్‌నే కర్నాటక ప్రభుత్వం కోరగలదని శ్రీ చెన్నబసప్ప తెలియజేశారు.

ట్రిబ్యునల్ అవార్డు కర్నాటక రాష్ట్ర ప్రయోజనాలకు భంగకరంగా ఉన్నదని నేడు పార్టీ సమావేశంలో పలువురు సభ్యులు ఆందోళన వెల్లడించినట్లు శ్రీవెంకటప్పతెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ అరసు ఢిల్లీలో ఉన్నందున నేడు లెజిస్లేచర్ కాంగ్రెస్ పార్టీ సమావేశానికి హాజరు కాలేదు. ఆయన గురువారం నాడు బెంగుళూరుకు తిరిగి వచ్చిన అనంతరం కృష్ణా జలాల వివాదం, ట్రిబ్యునల్ అవార్డుపై సమగ్ర ప్రకటన జారీ చేయగలరని తెలుస్తున్నది.

కొమిల్లావద్ద రైలుప్రమాదం: 8 మంది మృతి

ఢాకా, మార్చి 12: కొమిల్లాకు 10 కిలోమీటర్ల దూరంలో నేటి ఉదయం సంభవించిన ఒక రైలుప్రమాదంలో 8 మంది మరణించారు. 66 మంది గాయపడ్డారు.

కుప్పుస్వామి కమిషన్ విచారణ కొనసాగింపు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 12: నాగార్జునసాగర్ పేరిబొట్లపాలెం కాల్వ త్రవ్వకం అవకతవకలపై రాష్ట్ర ప్రభుత్వం ... శ్రీ ఆళ్వాడి కుప్పుస్వామితో నియమించిన ఏక సభ్య కమిషన్ విచారణ నేడు కొనసాగింది. హైకోర్టులో జరిగిన విచారణలో పబ్లిక్ వర్క్సు శాఖ కార్యదర్శి శ్రీ గంగోపాధ్యాయ సాక్ష్యమిచ్చారు.

శ్రీ గంగోపాధ్యాయ సాక్ష్యాన్ని రికార్డు చేసిన అనంతరం 18వ తేదీ వాటికి విచారణను కమిషన్ వాయిదా వేసింది. ఇరిగేషన్ శాఖ మాజీ జాయింట్ కార్యదర్శులలో ఒకరయిన శ్రీ జి. జి. ఖురేషి ఆలస్యంగా కమిషన్ కోరిన అధికార పత్రాలను అందజేయలేకపోయారు. ఆలస్యం అయినప్పటికి శుక్రవారం నాడు పత్రాలను సమర్పించాలని కమిషన్ ఆదేశించింది.

1972 సెప్టెంబరులో శాసనసభలో జరిగిన ప్రశ్నోత్తరాల సందర్భంగా ప్రస్తావనకు వచ్చిన పేరిబొట్లపాలెం కల్వకు సంబంధించిన వివరాలను శ్రీ గంగోపాధ్యాయ వివరించారు. 1967 నుండి పి. డబ్ల్యు. డి. కార్యదర్శిగా ఉంటున్నట్లు శ్రీ గంగోపాధ్యాయ అంగీకరించారు. తనముందు శ్రీ కృష్ణస్వామి పి. డబ్ల్యు. డి. కార్యదర్శిగా పనిచేశారని తెలియజేశారు.

అంతకుముందు విచారణను ఏపద్ధతిలో కొనసాగించనున్నది కమిషన్ న్యాయవాది వివరించారు.

వ్యవసాయ, పారిశ్రామిక రంగాలకు విద్యుచ్ఛక్తి సరఫరాలో కోత

మార్చి 16నుండి అమలులోకిరానున్నట్లు రాష్ట్ర విద్యుచ్ఛక్తిసంస్థప్రకటన

హైదరాబాద్, మార్చి 12; మార్చి 16వ తేదీ నుండి రాష్ట్రంలో విద్యుచ్ఛక్తి వినియోగంపై కోత విధించాలని విద్యుచ్ఛక్తి సంస్థ నిశ్చయించింది. సంస్థ అధ్యక్షుడు శ్రీ బి. సి. గంగోపాధ్యాయ నేడు ఈవిషయం ప్రకటించారు.

వ్యవసాయ రంగానికి ఏప్రిల్ నెల అతి ముఖ్యమైనది కనుక, వచ్చే నెలలో పంటలకు తగినంతగా నీరు సరఫరా చేయవలసిన ఆవశ్యకత దృష్ట్యా విద్యుచ్ఛక్తి వినియోగంలో కోత విధించవలసి వచ్చినట్లు శ్రీ గంగోపాధ్యాయ తెలియజేశారు.

జాలాపుట్ రిజర్వాయర్‌లో నీరు తగినంతగా లేనందున మాచ్‌ఖండ్ పవర్‌హౌస్‌లో విద్యుచ్ఛక్తి ఉత్పత్తిని తగ్గించవలసి వచ్చిందని ఉన్న నీటినే వర్షాకాలం వరకు పొదుపుగా వినియోగించుకొని తక్కువ విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేయాలని విద్యుచ్ఛక్తి సంస్థ నిశ్చయించిందని శ్రీ గంగోపాధ్యాయ వివరించారు.

ఇదికాక మాచ్‌ఖండ్ నుండి తమకు అదనపు విద్యుచ్ఛక్తి కావాలని ఒరిస్సా ప్రభుత్వం కోరుతున్నది. ఎగువ సీలేరు ప్రాజెక్టులో కూడా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గిపోయింది. వీటికి తోడు వ్యవసాయ రంగంలో విద్యుచ్ఛక్తి వినియోగం అధికం అయింది. ఈ పరిస్థితుల దృష్ట్యా విద్యుచ్ఛక్తి వినియోగాన్ని క్రమబద్ధం చేయటం తప్పనిసరి అయిందని శ్రీ గంగోపాధ్యాయ వివరించారు.

పరిశ్రమలకు, వ్యవసాయ రంగానికి, మిల్లులకు, విద్యుచ్ఛక్తి వినియోగంలో కోత ఉంటుంది. గృహాలలో వాడకాలు వినియోగానికి మాత్రం ఈ కోత వర్తించదు. అయితే ప్రతి పట్టణంలో కూడా విద్యుచ్ఛక్తిని కొన్ని నియమిత వేళలలో సరఫరాను పూర్తిగా ఆపివేస్తారు.

బహిరంగ ప్రదేశాలలో అలంకరణకు పబ్లిసిటి కార్యక్రమాలకు విద్యుచ్ఛక్తి వినియోగాన్ని అనుమతించరు.

అహ్మదాబాద్‌లో కాల్పులు: ఒకరి మృతి

అహమ్మదాబాద్, మార్చి 12: నవ నిర్మాణ్ సమితి ఇచ్చిన పిలుపు ననుసరించి నేడు యిక్కడ జరిగిన అహమ్మదాబాద్ బంద్ సందర్భంగా పడియాడ్‌లో హింసాత్మకుదిగిన మూకలను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించారు. ఏడుగురు గాయపడ్డారు.

కైరాజిల్లా ఉమ్‌రెట్ వద్ద పోలీసులు రెండు రవుండ్లు కాల్పులు జరిపారు. ఇక్కడ 24 గంటల కర్ఫ్యూను విధించారు.

వేయిమంది విద్యార్థుల ప్రదర్శన

సుమారు వేయిమంది పిల్లలయున్న అయిన విద్యార్థులు ఎ. ఐ. సి. సి. ప్రధాన కార్యదర్శి మకాంచేసిన రాజభవన్‌వద్దకు ప్రదర్శనగా వెళ్లి "గుజరాత్‌లో అవినీతికి వ్యతిరేకంగా తలఎత్తిన ప్రజా ఉద్యమం హటాత్తుగా వచ్చినది కాదు" వినాదాలు చేశారు. రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేయాలని కోరుతూ పెద్ద పెట్టున గోలచేసిన వీరినందరిని అరెస్టు చేశారు.

యిది యిలా వుండగా గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయాలని కోరుతూ మాజీ డిప్యూటీ ప్రధానమంత్రి, పాతకాంగ్రెస్సు నాయకుడు శ్రీ మొరార్జీ దేశాయ్ ప్రారంభించిన నిరవధిక నిరాహారదీక్ష నేడు రెండవ రోజులో ప్రవేశించింది. శ్రీ మొరార్జీ నేడు చాలా ఉల్లాసంగా కన్పించారు.

అనేకమంది పాతకాంగ్రెసు కార్యకర్తలు, శ్రేయోభిలాషులు శ్రీ మొరార్జీని కలుసుకోడానికి తండోపతండాలుగా వస్తున్నారు.

హాస్టలు విద్యార్థులకు బోర్డింగ్ ఛార్జీలు

హెచ్చిస్తూ రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 12: షెడ్యూల్డు కులాల, తెగల, వెనక బడిన వర్గాలకు చెందిన విద్యార్థులకు ప్రభుత్వ హాస్టల్సులో భోజన వసతి చార్జీలను పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ ఉత్తర్వుల ప్రకారం పై తరగతుల విద్యార్థులకు ... బోర్డింగ్ ఫీజును రు.50లకు పెంచారు. ఈ హెచ్చింపు చార్జీలు 1974 జనవరి 1 నుండి అమలులోకి వస్తాయి. ఇంతకుముందు విద్యార్థికి రు. 40లు బోర్డింగ్ ఫీజుయిచ్చేవారు. అయితే అధిక ధరల దృష్ట్యా యీచార్జీని పెంపుచేశారు.

ఇది యిలా వుండగా ఎక్కువమంది విద్యార్థులకు భోజన వసతి కల్పించే నిమిత్తం హాస్టల్సులో విద్యార్థుల సంఖ్యను పెంపుచేయడానికి కూడా ప్రభుత్వం అనుమతినియిచ్చింది.

ఈ నిబంధనల ప్రకారం రు. 60 అంతకు తక్కువ వుపకారవేతనాలు పొందుతున్న విద్యార్థులు నెలకు భోజనానికి రు. 40లు చెల్లించవలసి వుంటుంది. మిగిలిన చార్జీలలో విద్యార్థికి రు. 10 లు వంతున ప్రభుత్వం సబ్సిడీ రూపంలో యిస్తారు.

ఇదేవిధంగా రు. 60 లు పైగా ఉపకార వేతనాలు వస్తున్నవిద్యార్థులు మూడవ వంతు సొమ్మును బోర్డింగ్ చార్జీగా కట్టవలసి వుంటుంది. మిగిలిన సొమ్ము విద్యార్థికి రు. 50 లు వంతున ప్రభుత్వం సబ్సిడీగా యిస్తుంది.

ప్రభుత్వం నిర్వహిస్తున్న అనాథశరణాలయాలలో వుంటున్నవారి సంరక్షణకై యిస్తున్న నగదును రు. 25 నుండిరు.30 లకు పెంచింది. హెచ్చింపు 1973అక్టోబరు 1 నుండి అమలులోకి వస్తుంది.

బనగానపల్లి బ్యాంకి దోపిడీ కేసులో మరొకరి అరెస్టు

హైదరాబాద్, మార్చి 12: కర్నూలు జిల్లా బనగానపల్లి బ్యాంకి దోపిడి కేసుతో సంబంధంగల వి. ఇసాక్ అనే వ్యక్తిని సూర్యాపురంలో శుక్రవారంనాడు అరెస్టు చేశారు.

రు. 1.22 లక్షలు విలువగల ఆస్తి కూడా పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దీనితో యీ దొంగలలో నలుగురిని అరెస్టు చేసినట్లయింది. అంతేకాక అపహరించబడిన రు. 11 లక్షల విలువగల ఆస్తిలోను రు. 5.22 లక్షలు స్వాధీనమయింది.

మూడవ పే కమిషన్ సిఫార్సుల ఆమోదానికి కేంద్రం నిర్ణయం

లోక్‌సభలో డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీకురేషి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12: రైల్వే ఉద్యోగులతో పాటు, 2, 3, 4 తరగతుల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల వేతనాలకు సంబంధించి తృతీయ పే కమిషన్ చేసిన సిఫార్సులను ఆమోదించడానికి ప్రభుత్వం నిర్ణయించినట్లు నేడు లోక్‌సభలో డిప్యూటీ రైల్వేమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషి చెప్పారు.

ఈ నిర్ణయం ప్రాతిపదికగా రైల్వేగార్డుల క్రొత్త జీతాలను నోటిఫై చేశారు. ఇతర శాఖలతో సమానంగా, ఆదేశాలలోని ఇతర ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలన్న ప్రాతిపదికపై సిఫార్సు చేయబడిన స్కేళ్లకు భిన్నంగా యిస్తే ఇది విస్తృతమైన అవకతవకలకు, విపరిణామాలకు దారితీయగలవని మంత్రి అన్నారు.

వజ్రాల ఎగుమతి

ఈ ఏడాది రు 85 కోట్ల నుండి రు.80 కోట్ల వరకు వజ్రాలను ఎగుమతి చేయాలన్న లక్ష్యాన్ని ప్రభుత్వం సాధించగలదని నేడు రాజ్యసభలో డిప్యూటీ వాణిజ్య మంత్రి శ్రీ ఎ. సి. జార్జి చెప్పారు.

1972—73 రు. 58 కోట్ల విలువగల వజ్రాలను ఇండియా ఎగుమతి చేసిందని శ్రీ జార్జి శ్రీ శ్యామ్‌లాల్‌గుప్తాతోచెప్పారు.

1973 అక్టోబర్ వరకు వజ్రాల ఎగుమతి రేటు కొంచెం తగ్గిందని మంత్రి ఒప్పుకొన్నారు.

విద్యుత్ సాధనాల ఎగుమతి తగ్గుదల

గత ఏడాది విద్యుచ్ఛక్తి పరికరాలు, ట్రాన్సిస్టర్లు ఎగుమతి తగ్గిందని రాజ్యసభకు వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ చెప్పారు. విద్యుత్ పరికరాల ఎగుమతి 1970—71లో రు. 21.29 కోట్ల మేరకు, 1971—72లో రు. 24.70 కోట్లమేరకు ఉండగా, 1972—73లో రు. 21.25కోట్లకు పడిపోయిందని మంత్రి చెప్పారు.

ఇండియాలో తయారైన ట్రాన్సిస్టర్ల ఎగుమతి 1971—72లో రు. 2.22కోట్ల మేరకు వుండగా 1972—73లోరు. 1.94 కోట్లకు పడిపోయిందని మంత్రి చెప్పారు.

గుత్తవ్యాపారం పరిమితి వాణిజ్య పద్ధతుల చట్టం సవరణ

పెద్ద గుత్త సంస్థల ప్రాబల్యం నుండి చిన్న పరిశ్రమలను వేరు చేసే సమస్యనుపరిశీలించడానికి నియమించిన అధికార బృందం 1969, గుత్తవ్యాపారం, పరిమిత వ్యాపారం రీతుల చట్టం సవరించడానికి శాసనంతయారు చేయాలని సూచించినట్లు డిప్యూటీ కంపెనీ వ్యవహారాల మంత్రి వేదవ్రత్ బారువా లోక్‌సభలో చెప్పారు.

తమిళనాడు మంత్రి శ్రీ ఎస్. రామచంద్రన్ రాజీనామా

మద్రాసు, మార్చి 12: రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు తమిళనాడు నుండి పార్టీ అభ్యర్థులను ఎన్నుకోడంలో ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధితో భేదాభిప్రాయాలు ఉన్న కారణంగా రాష్ట్ర రవాణాశాఖ మంత్రి శ్రీ ఎస్. రామచంద్రన్ రాజీనామా చేసినట్లు తెలుస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి, మంత్రి శ్రీ రామచంద్రన్ నేడు శాసనసభకు హాజరు కాలేదు.

అయితే శ్రీ రామచంద్రన్ రాజీనామా చేశారన్న వార్తలను ముఖ్యమంత్రి శ్రీకరుణానిధి ఖండించారు. శ్రీ రామచంద్రన్ నుండి రాజీనామా లేఖేదీ తనకు అందలేదని శ్రీ కరుణానిధి నేడుపత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ తెలియజేశారు.

ఇండియాకు పోలెండ్‌నుంచి మరింతగా ఎరువుల సరఫరా

విదేశాంగ మంత్రుల చర్చలలో ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 12: ఎరువులు, చేపలుపట్టే ట్రాలర్ల సప్లయితో సహా ఆర్థికరంగంలో సహకారానికి సంబంధించిన వివిధ అంశాలపై ఇండియా, పోలెండ్‌లు ఒక అంగీకారానికి వచ్చాయి. చేపలుపట్టే ట్రాలర్లను తర్వాత ఇండియాలోనే ఉత్పత్తి చేయటం జరుగుతుంది.

దీనికి ప్రతిఫలంగా ఇండియా నుంచి సంప్రదాయ సిద్ధమైన వస్తువుల దిగుమతులను పెంచాలని పోలెండ్ నిర్ణయించింది.

పోలెండ్ విదేశాంగమంత్రి శ్రీ స్టెఫెన్ ఓల్జోవిస్కీ భారత విదేశాంగమంత్రి స్వరణ్ సింగ్‌ల మధ్య నేడు రెండవ విడత చర్చలు జరిగిన తర్వాత ఈ నిర్ణయాలు వెలువడ్డాయి.

ఆసియాలోను, భారత ఉపఖండంలోను ప్రస్తుతం వున్న సాధారణ పరిస్థితి గురించి ఉభయులు చర్చించారు. హిందూ మహా సముద్రాన్ని శాంతిమండలంగా పరిరక్షించడానికి తీసుకొనవలసిన చర్యల గురించి కూడా వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

అంతర్జాతీయ సమస్యలపై ఇండియా, పోలెండ్ల అభిప్రాయాలలో ఏకీభావం వ్యక్తమయింది.

కొద్ది సంవత్సరాల క్రితం ఏర్పాటుచేసిన ఇండో — పోలిష్ జాయింట్ కమిషన్ రెండు దేశాలమధ్య ఆర్థిక సహకారం విస్తృతం గావడానికి తగిన యంత్రాంగాన్ని సమకూర్చినదన్న అభిప్రాయాన్ని నాయకులిద్దరు వ్యక్తం చేశారు.

ఇండియాకు కొన్ని నౌకలను సప్లయి చేయ్యడానికి పోలెండ్ అంగీకరించింది.

రెండు దేశాలమధ్య శాస్త్రీయ, సాంకేతిక సహకారానికి సంబంధించిన ఒడంబడికపై మార్చి 15 వ తేదీన సంతకాలు జరుగుతాయి.

ఈ ఒప్పందంపై సంతకాలు చేయడానికి పూర్వం, రెండు దేశాల విదేశాంగ మంత్రుల మధ్య తృతీయ, ఆఖరి విడత చర్చలు జరుగుతాయి.

1974 సంవత్సరంలో 2 లక్షల టన్నుల యూరియా, 34 వేల టన్నుల ఫాస్ఫేట్ ఎరువులు, 160 వేల టన్నుల ఇంధనాన్ని పోలెండ్ ఇండియాకు సరఫరా చేస్తుంది.

ఇండియానుంచి ముడి ఇనుము, చర్మపు వస్తువులు, రెడీమేడ్ దుస్తులు, వస్త్రాలు, ఎలక్ట్రికల్ సామానులు, ప్లాస్టిక్ సామాగ్రి పోలెండ్ దిగుమతి చేసుకొంటుంది.

రైల్వేలలో మూడవ తరగతి ఛార్జీల హెచ్చింపు అక్రమం

లోక్‌సభలో పలువురు సభ్యుల విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 12: రైల్వేలలో ముఖ్యంగా మూడవ తరగతి ప్రయాణీకులకు మరికొన్ని సౌకర్యాలు కల్పించాలని, దేశంలో నూతన రైలు మార్గాలనునిర్మించాలని, రైల్వేలకు ఆదాయపు వనరులను అభివృద్ధి చేసే మార్గాలను అన్వేషించాలని నేడు లోక్‌సభలో రైల్వే బడ్జెట్‌పై చర్చ సందర్భంలో పలువురు సభ్యులు సూచించారు.

ప్రయాణీకులపై అదనపు భారం వేసే ముందురైల్వేలలోవృధా వ్యయాలను, దొంగతనాలను అరికట్టాలని సభ్యులు సూచించారు.

మూడవ తరగతిలో ప్రతి ఒక్క ప్రయాణీకునికి కూడా కూర్చొనటానికి సీట్లు ఉండాలని, దూర ప్రయాణీకులందరికీ స్లీపింగ్ బెర్తు సౌకర్యంఉండాలని శ్రీ అటల్ బిహారీ వాజిపేయి అన్నారు.

కొన్ని పెద్ద వాణిజ్య సంస్థల నుండి రైల్వేలకు కొన్ని లక్షల రూపాయిలు బకాయిలు ఉన్నాయని, ప్రయాణపు చార్జీలు హెచ్చించే బదులు ఈ బకాయిలను వసూలు చేయటానికి చర్యలు తీసుకోవాలని, శ్రీ ఇంద్రజిత్ గుప్త సూచించారు.

మూడవ తరగతి ప్రయాణీకుల చార్జీల హెచ్చింపు ప్రతిపాదనలను పలువురు సభ్యులు విమర్శించారు.

చర్చకు రైల్వే మంత్రి రేపు సమాధానమిస్తారు.

లోక్‌సభకు సప్లిమెంటరీ పద్దుల సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 12: 1973—74 సంవత్సరానికి ప్రభుత్వ వ్యయం నిమిత్తం అవసరమైన 865.63 కోట్ల మేరకు సప్లిమెంటరీ పద్దులను ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ లోక్ సభకు నేడు సమర్పించారు. ఇందులో రెవెన్యూ ఖాతాక్రింద ఖర్చు 386 కోట్లు.

'ఓవర్‌టైమ్ అలవెన్సు నిలిపివేత అసాధ్యం'

రాజ్యసభలో శ్రీ గణేష్ స్పష్టీకరణ: కేంద్ర ప్రభుత్వోద్యోగులపైవచ్చిన ఆరోపణల ఖండన

న్యూఢిల్లీ, మార్చి 12: కేంద్ర ప్రభుత్వోద్యోగులకు పెద్దమొత్తాలను ఓవర్‌టైంగా వివక్షతారహితంగా చెల్లించడాన్ని నిలుపుదల చేయాలని నేడు పలువురు సభ్యులు రాజ్యసభలో గట్టిగా కోరారు. ఐతే వారి కోర్కెను ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ తిరస్కరించారు.

శ్రీ ఏ. జి. కులకర్ణి, ప్రభృతులు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ సమాధానమిస్తూ, అత్యవసరమైనకేసులలోమాత్రం ఓవర్‌టైమ్ అలవెన్స్ చెల్లించడానికి వీలుగా, ఓవర్‌టైమ్ చెల్లింపును కట్టుదిట్టంగా తనిఖీచేయాలన్న సభ్యుల అభిప్రాయంతో ఆయన ఏకీభవించారు.

ఉద్యోగులతో ఒక అంగీకారానికి రావిదే, ఓవర్‌టైమ్ అలవెన్సు చెల్లింపును పూర్తిగా నిలిపివేయడం ప్రభుత్వానికి సాధ్యం కాదని శ్రీ గణేష్ స్పష్టం చేశారు.

ప్రభుత్వోద్యోగులు తమమామూలు పనివేళలలో సోమరితనంగా కాలం వెళ్లబుచ్చి, ఓవర్‌టైమ్‌లో పనిచేస్తున్నారని, అందుకు ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందనీ పలువురు సభ్యులు విశితంగా విమర్శించారు.

మంత్రి శ్రీ గణేష్ సమాధానమిస్తూ, ప్రభుత్వోద్యోగులలో కొన్ని కేటగిరీలవారు మాత్రమే ఓవర్‌టైమ్ అలవెన్సుకు అర్హులు. 1972—43లో ఓవర్‌టైమ్ అలవెన్సుగా రు.51.13కోట్లను ప్రభుత్వం చెల్లించింది.

ఓవర్‌టైమ్‌గా చెల్లించిన డబ్బు, కేంద్ర ప్రభుత్వోద్యోగుల మొత్తం జీతం బిల్లులో 3నుంచి 6 శాతం వరకు వుంటుంది" అని అన్నారు.

"ఓవర్‌టైమ్ చెల్లింపు పెద్ద కుంభకోణం మాదిరిగా తయారయినదని" శ్రీ కులకర్ణి చేసిన ఆరోపణను శ్రీ గణేష్ ఖండించారు.

ప్రస్తుతానికి ఓవర్‌టైమ్ చెల్లింపును ప్రభుత్వం కొనసాగించితీరవలసిందేనని ఆయన స్పష్టం చేశారు.

మామూలు పనివేళలలో ప్రభుత్వోద్యోగులు పనిచేయకుండా బాతాఖానీ కొడుతూ

(మిగతా 2వ పేజీలో)

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ బహుళ పంచమి
1974 మార్చి 13, బుధవారం
బహుళ పంచమి వ. 11-49
విశాఖ రా. 8-20 వరకు
వర్జ్యం: రా. 12-34 ను 2-26లకు

బాహ్యాభ్యంతర జీవనములు

సామాన్య మానవ జీవితము, ముఖ్యాంతిక మువాడు పాళ్ళు,—అంతకంటె ఎక్కుడుగనే కూడ,—బాహ్యప్రవృత్తి ప్రధానమై నడచు చుండును. ఋషి, మనీషి, కవి, శిల్పి,—ఇత్యాదులగు బహు స్వల్ప సంఖ్యాకులు మాత్రమే విశేషముగ అంతర్ముఖ జీవనము నడుప గలుగు చుందురు. బాహ్య చేష్టలయందుకంటె అంతరంగిక యోచనలనా, భావనలనా—నీటి యుండే ప్రధానముగ వీరి సంస్కారము గోచర మగు చుండును. —శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 13 బుధవారం

శ్రీ మొరార్జీ నిర్ణయం

గుజరాత్ శాసనసభను రద్దు చేయాలన్న ఆందోళన రోజు రోజుకూ తీవ్రమౌతూ వుంటే కేంద్ర ప్రభుత్వంగాని, కాంగ్రెసు అధిష్ఠాన వర్గంగాని ఇంతవరకూ ఒక నిర్ణయానికి రాజాలకపోవడం ఆశ్చర్యంగా వుంది. శ్రీ చిమన్‌భాయ్ పటేల్ ప్రభుత్వం రాజీనామాకై ప్రారంభమైన ఆందోళన ఆ లక్ష్యం సిద్ధించడంతో ఆగలేదు. చిమన్‌భాయ్‌పటేల్ రాజీనామా ఇచ్చిన తరువాత రాష్ట్ర పరిస్థితిలో మార్పేమీ రాలేదు. కాంగ్రెసు పక్ష నాయకత్వానికి కూడా రాజీనామా ఇవ్వవలసిందని ప్రధాన మంత్రి సలహా ఇచ్చినా మాజీ ముఖ్యమంత్రి పాటించలేదు. రాజీనామా ఇవ్వకపోగా కాంగ్రెసులో స్వంత వర్గాన్ని సంఘటితపర్చుకునేందుకు అనేకవిధాల ప్రయత్నం చేస్తూ వచ్చారు. మాజీ ముఖ్యమంత్రి శ్రీ చిమన్‌భాయ్ పటేల్ వైఖరివల్ల ఏర్పడిన సమస్యల పరిష్కారానికి కూడా శాసనసభను రద్దుచేయడం తప్ప మార్గంలేదని స్పష్టమైన తరువాత కూడా అధిష్ఠానవర్గం ఒక నిర్ణయానికి రాలేకపోవడానికి ప్రధానకారణం ప్రతిష్ఠే నని స్పష్టమవుతున్నది. పార్లమెంటులో సోమవారం కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చెసిన ప్రకటన ఈ విషయాన్నే వెల్లడించింది.

పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మొరార్జీదేశాయ్ రాష్ట్ర శాసనసభ రద్దును సాధించేందుకు సోమవారం సాయంత్రం నిరవధిక నిరాహార దీక్షను ప్రారంభించారు. శ్రీ మొరార్జీదేశాయ్ ఈ విధంగా ఒక రాజకీయ విజయాన్ని సాధించవలదలచలేదు. గుజరాత్‌లో శాంతి ఏర్పడానికి అసెంబ్లీని రద్దుచేయడం ఒక్కటే మార్గమని గత రెండు మూసాల సంఘటనలను పరిశీలించితే స్పష్టమవుతుంది. ప్రతిపక్షాలకు చెందిన శాసనసభ సభ్యులే గాక క్రొత్త కాంగ్రెసు పక్షానికి చెందిన సభ్యులుకూడా అసెంబ్లీ రద్దును కోరుతూ వారి శాసనసభ సభ్యత్వాలకు రాజీనామా ఇవ్వడానికి 17 మంది నిశ్చయించుకున్నారు. ఇందువల్ల ప్రజాభిప్రాయం శాసనసభ రద్దు విషయంలో ఎంత బలంగా వుందో స్పష్టమవుతున్నది. అయినా కాంగ్రెసు కేంద్ర నాయకత్వ వైఖరిలో మార్పు రాలేదు. ఒత్తిడికి లొంగి నిర్ణయాలు తీసుకోవడం జరగదన్న ప్రకటనలనే అగ్రనాయకులు పునరుద్ఘాటిస్తున్నారు.

గుజరాత్‌లో కాంగ్రెసు అధిష్ఠానవర్గం ప్రారంభంనుంచీ తప్పు అడుగులే వేస్తూవుంది. ఘ్యాన్‌శ్యామ్ ఓజా మంత్రివర్గం పడిపోయి చిమన్‌భాయ్‌పటేల్ మంత్రివర్గం ఏర్పడినా ఈ మంత్రివర్గాన్ని కాంగ్రెసు మంత్రివర్గంగా పరిగణించలేదు. ఈ మంత్రివర్గాన్ని అప్రతిష్ఠపాలు చేయడానికి జరిగిన ప్రయత్నాలకు అగ్రనాయకులు పరోక్షంగా, ప్రచ్ఛన్నంగా ప్రోత్సహిస్తూ వచ్చారు. చివరికి శ్రీ చిమన్‌భాయ్ పటేల్‌ను కాంగ్రెసునుంచి బహిష్కరించడం కూడా జరిగింది. గుజరాత్ కాంగ్రెసు ముక్కలైపోయింది. మాజీ ముఖ్యమంత్రి వారి అనుయాయులు కొందరు అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా ఇచ్చారు. ఈ విధంగా అసెంబ్లీ సభ్యులే వారి సభ్యత్వాలకు రాజీనామా ఇస్తుంటే అధిష్ఠాన వర్గం అసెంబ్లీరద్దుగురించి నిర్ణయం తీసుకునేందుకు ప్రతిష్ఠపై నిలబడ్డం ఆశ్చర్యంగా వుంది. శ్రీ మొరార్జీ దేశాయ్ నిరవధిక పాయోపవేశాన్ని ప్రారంభించిన తరువాత కూడా అధిష్ఠానవర్గం నిర్ణయానికి రాలేకపోతే పరిస్థితులు పూర్తిగా విషమించక తప్పదు.

రాష్ట్ర శాసనసభను ఈ విధమైన ఆందోళనకు లొంగి రద్దుచేయడం సత్సంప్రదాయం కాకపోవచ్చును. శాసనసభకు సభ్యులను ఎన్నుకున్న తరువాత వారిని ఉపసంహరించే అధికారం వోటర్లకు లేనప్పుడు అసెంబ్లీని రద్దుచేయించేందుకు ప్రజలకు మరొక మార్గం లేదు. దౌర్జన్య చర్యలను నివారించేందుకు ప్రజల న్యాయమైన కోరికలను సాధించేందుకు శ్రీ మొరార్జీ నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారుగాని సంతానికిగాని, వ్యవస్థానికిగాని రాజకీయ ప్రయోజనాలను పొందడానికి ప్రారంభించలేదు.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం కూడా పాత ధోరణిలోనే వుంది. బెదిరింపులకు లొంగరాదన్న తీర్మానాలను ఆమోదించినందువల్ల పరిస్థితులలో మార్పు రాదు. శ్రీ మొరార్జీ ప్రాయోపవేశం కాంగ్రెసు అధిష్ఠాన వర్గానికి, కేంద్ర నాయకత్వానికి ఆఖరు హెచ్చరిక. ఈ హెచ్చరికను నిర్లక్ష్యం చేసే గుజరాత్ కల్లోలం దేశమంతా వ్యాపించే ప్రమాదం వుంది.

ఇప్పటికైనా అధిష్ఠానవర్గం ప్రజాభిప్రాయాన్ని పాటించి వెంటనే అసెంబ్లీని రద్దుచేస్తే కాంగ్రెసు పతిష్ఠ నిలుస్తుంది. గుజరాత్‌లో శాంతి ఏర్పడే అవకాశాలు ఎక్కువ కాగలవు.

విద్యాప్రమాణాల పెంపుదలకు సిఫార్సు

విశాఖపట్టణం, మార్చి 12: యువకులైన లెక్చరర్లకు ప్రత్యేక కోర్సులు, అనుభవజ్ఞులైన అధ్యాపకులకు పునశ్చరణ కోర్సు ప్రవేశ పెట్టాలని గత మూడు రోజులుగా ఇక్కడ జరుగుతూ విన్నటితో ముగిసిన—రాష్ట్రంలోని, మూడు యూనివర్సిటీలకు చెందిన కళాశాలల ప్రముఖ ప్రిన్సిపాల్స్ మహాసభ సిఫారసు చేసింది.

అనుభవజ్ఞులైన లెక్చరర్లు కాలేజీలలో బోధనను పర్యవేక్షించాలని కూడా సిఫార్సు చేశారు. ప్రిన్సిపాల్ పరిపాలనలో విద్యార్థులు సైతానే సందర్భంగా ప్రజాస్వామ్య పద్ధతినను సరించి, తమ సహచరులను, విద్యార్థులను కూడా అవిర్ణయాలకు బాధ్యులను చేయాలన్నారు. కాలేజీలలో రద్దీ తగ్గించేందుకు వృత్తి విద్యాకోర్సుల వైపు విద్యార్థుల దృష్టి మళ్ళించాలన్నారు. అవి ఉపాధి సాధకంగా వుండాలన్నారు. సెమినార్లు, ట్యుటోరియల్స్ విర్వహించాలని ప్రిన్సిపాల్స్ సూచించారు.

పాఠ్య ప్రణాళిక స్పష్టంగా వుండాలనీ, దానిని ముందుగా అధ్యాపక సిబ్బందికి అందజేయాలన్నారు. మూడు యూనివర్సిటీలలోనూ ఒకేవిధమైన పాఠ్య ప్రణాళికను ప్రవేశ పెట్టాలన్నారు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ సిఫార్సుచేసిన పరీక్షల సంస్కరణలను ప్రిన్సిపాల్స్ ఆమోదించారు. సమాధాన పత్రాలు రీవాల్యుయేషన్‌కు అవకాశముండాలన్నారు.

విద్యార్థి సంక్షేమంపట్ల, విద్యార్థి సేవపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని మహాసభ అభిప్రాయపడింది. ప్రధానమైన అన్ని సంఘాల లోనూ విద్యార్థులకు ప్రాతినిధ్యం కల్పించాలి.

వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య, కొన్ని అమలుజరిపే ప్రతి కార్యక్రమాన్ని బలపరుస్తున్నామన్నారు. విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ వి. రామచంద్రన్, కౌన్సిల్ కాలేజీ విభాగం అధిపతి శ్రీ బి. వి. చలపతి రావు, కొలంబియా యూనివర్సిటీ ప్రొఫెసర్ డాక్టర్ వార్నర్, పరిపాలనా సిబ్బంది కళాశాలకు చెందిన డాక్టర్ విన్సెంట్ సి. రాజ్, పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్, యూనివర్సిటీ ప్రొఫెసర్లు కూడా ఈమహాసభలో పాల్గొన్నారు.

ఓవర్‌టైమ్ అలవెన్సు నిలిపివేత అసాధ్యం

(1వ పేజీ తరువాయి)

కాలక్షేపం చేస్తున్నారని శ్రీ కృష్ణకాంత చేసిన ఆరోపణను శ్రీ గణేష్ ఖండించారు.

కేంద్ర ప్రభుత్వ సిబ్బందికి చెల్లించిన రు. 51 కోట్ల ఓవర్‌టైమ్ అలవెన్సులో, రు. 22 కోట్లు రక్షణ సంస్థల సిబ్బందికి వెళ్ళాయని, రు. 8.6 కోట్లు రైల్వే ఉద్యోగులకు, రు. 12 కోట్లు తంతితపాలాశాఖ ఉద్యోగులకు చెల్లించడం జరిగిందని శ్రీ గణేష్ వివరించారు.

వివిధమంత్రిత్వశాఖలలోని పారిశ్రామిక సిబ్బందికి మాత్రమే ఓవర్‌టైమ్ అలవెన్సును చెల్లించడం జరిగిందని ఆయన అన్నారు.

ఎస్సో కంపెనీ స్వాధీనం బిల్లు
రాజ్యసభలో విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 12. ఎస్సో కంపెనీ స్వాధీనం బిల్లులో ప్రతిపాదించిన అంశాలపట్ల కాంగ్రెసుతోపాటు ప్రతిపక్షాల సభ్యులుకూడ రాజ్యసభలో నిన్న అసంతృప్తి వ్యక్తం చేశారు.

ఎస్సో కంపెనీతో ప్రభుత్వం జరిపిన చర్చల వివరాలను సభముందుంచాలని సభ్యులు కోరారు. ఈ బిల్లులో ఇంకా కొన్ని మార్పులు అవసరమని మరి కొందరు సూచించారు.

అంతేకాక, విదేశీ చమురు సంస్థలనుపూర్తిగా స్వాధీనం చేసుకోవలసిన అవసరం ఉందని మరి కొందరు అభిప్రాయపడ్డారు.

తొలుత సభలో ఈబిల్లును ప్రవేశపెడుతూ పెట్రోలియం, రసాయనాల శాఖ ఉప మంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ "ఎస్సో సంస్థలో 44 శాతం ఈక్విటీ షేర్లను ప్రభుత్వం తొలుత తీసుకుంటుందని మిగిలిన 26 శాతంషేర్లను 1981 నాటికి తీసుకుంటుందని తెలిపారు.

ఇలా దశలవారీగా కాకుండా ఒకసారి మొత్తం కంపెనీని స్వాధీనం చేసుకోవాలని, అంతేకాక యీ కంపెనీకి నష్టపరిహారం చెల్లించడానికి అవకాశం కల్పించడం వల్ల మిగిలిన విదేశీ కంపెనీలు సైతం నష్టపరిహారాన్ని చెల్లించమంటాయని శ్రీ భూపేష్ గుప్తా యీ బిల్లును వ్యతిరేకిస్తూ వాదించారు.

ధన్‌బాద్‌వద్ద రైల్వే ఉద్యోగులపై కాల్పులు
ముగ్గురి మృతి

ధన్‌బాద్, మార్చి 12: తనపై దాడి చేసిన వారినుండి ఆత్మరక్షణార్థం గామోవ్‌లో ఒక వ్యాపారి తన యింటిలోనుండి కాల్పులు జరుపగా, 7 ఏండ్ల బాలునితోపాటు ముగ్గురు ఉద్యోగులు నిన్న మరణించారు.

రైల్వే ఉద్యోగుల నాయకుడు శ్రీ సదానంద భాను నలుగురు వ్యక్తులు హత్య చేసిన వార్త విని, యీ ఉద్యోగులు హంతకులలో ఒకరైన యీ వ్యాపారి ఇంటిపై దాడి చేశారు. వ్యాపారి ఆత్మరక్షణార్థం కాల్పులు జరుపగా బయట ఆడుకుంటున్న బాలునితోపాటు ముగ్గురు ఉద్యోగులు మరణించారు.

గామోవ్ పట్టణంలో నేడు 144 వ సెక్షను విధించారు. ఇంతవరకు అరెస్టు లేం జరుగ లేదు.

ఆహారధాన్యాల పంపిణీ పెంచడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విముఖత

న్యూఢిల్లీ, మార్చి 12 ప్రభుత్వ అజమాయిషీలో ఆహార ధాన్యాల పంపిణీ వ్యవస్థను మరింత విస్తృతం చేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సుముఖంగా లేనట్లు తెలియ వచ్చింది. సమాజంలో పేదలకు, బలహీన వర్గాలకు చౌక డిపోల ద్వారా నిర్దిష్ట ప్రమాణంలో ఆహార ధాన్యాలసువిరంతరంసరఫరాచేయడం చాలా క్లిష్టతరమైన బాధ్యతగా ప్రభుత్వం గుర్తించింది. అంటే రేషన్ దుకాణాలద్వారా నిచ్చితంగా ఆహార ధాన్యాలు సరఫరా అయ్యే పక్షంలో ధర కొంత తక్కువ చెల్లించడానికి వినియోగదారులు సంసిద్ధంగానే ఉన్నారు.

ఏమైనా తగినంత మేరకు ఆహార ధాన్యాలను సరఫరా చేయగలమన్న విశ్వాసం ఉన్నప్పుడే ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాగలదు. రాష్ట్రాలకు చాలినన్ని ఆహార ధాన్యాలను కేంద్రం ఎన్నడూ సరఫరా చేయలేదు. 1973–74 లో రాష్ట్రాలకు 94 లక్షల టన్నుల ఆహార ధాన్యాలను కేంద్రం సరఫరా చేయగలిగింది. కాని, రాష్ట్ర ప్రభుత్వాలు 172 లక్షల టన్నుల ఆహార ధాన్యాలు అవసరమని కోరినవి.

1974–75 లో రాష్ట్రాలకు కేంద్రం ఒక కోటి టన్నుల ఆహార ధాన్యాలను సరఫరా చేయగలదు. 1972–73 లో కూడా కేంద్రం ఈ మేరకు ఆహార ధాన్యాలను సరఫరా చేయగలిగింది. వాస్తవానికి వెనుకటి రెండు సంవత్సరాలలో కేంద్రం ఎక్కువగా ఆహార ధాన్యాలను సరఫరా చేయగలిగింది.

ఆహార ధాన్యాల నిల్వలు బాగా పడిపోవడం వల్ల దిగుమతుల అవకాశాలు తగ్గిపోవడం వల్లనే దేశంలో సేకరించిన మేరకుఆహార ధాన్యాలను కేంద్రం సరఫరా చేస్తున్నది. పరిస్థితి అంత ప్రోత్సాహకరంగా లేదని ఆహార ధాన్యం ధరల కమిషన్ హెచ్చరించింది. 1974–75 లో కేంద్రం సరఫరా చేయనున్న కోటి టన్నుల ఆహార ధాన్యాలలోను 80 లక్షల టన్నుల వరకు గోధుమలు, మిగిలినవి బియ్యం, ముతక ధాన్యాలు సోవియట్ యూనియన్ నుండి దిగుమతి చేసుకునే 15 లక్షల టన్నుల గోధుమలతో పాటు మొత్తం 18 లక్షల టన్నుల వరకు దిగుమతి చేసుకునే గోధుమలను కూడా కేంద్రం రాష్ట్రాలకు సరఫరా చేస్తుంది.

అర్చకుల స్థితిగతుల మెరుగుదలకు తోడ్పాటు
దేవాదాయ కమిషనర్ హామీ

విజయవాడ, మార్చి 12: దేవాలయ అర్చకుల స్థితిగతులను మెరుగు పర్చడానికి త్వరలో చర్యలు గైకొనగలమని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరావ్ 27 వ తేదీని ఇక్కడ శ్రీ బోధానంద బుష్యాశ్రమంలో జరిగిన ఆంధ్రరాష్ట్ర అదిశైవ సంఘ శైవాగమ పండితుల మహాసభలను ప్రారంభిస్తూ అన్నారు.

శ్రీ గూడూరి నమశ్శివాయ అధ్యక్షత వహించారు. శ్రీ నందివెలుగు వెంకటేశ్వరశర్మ శ్రీ అల్లవరపు కామేశ్వరశాస్త్రి ప్రార్థనచేశారు శ్రీ కొండవీటి చంద్రమౌళి స్వాగతం పలికారు. దేవాదాయశాఖ డిప్యూటీ కమిషనర్ శ్రీ కె. వి. నరసింహారావు, అసిస్టెంట్ కమిషనర్ శ్రీ వి. కె. సంపత్కుమార్ ఆచార్యులు పాల్గొన్నారు. శ్రీ కంట బోధానందఋషి జయంతి సందర్భంగా శ్రీ శివరావ్ వేదాగమ గ్రంథాలయాన్ని ప్రారంభించారు. దేవాలయోద్ధరణఅర్చకుల జీవన భృతి పెంపుదల మొదలగు కార్యక్రమాలను శ్రీ శివరావ్ విజయవంతంగా చేపట్టగలరని అధ్యక్షులు ఆశించారు. సంయుక్త కార్యదర్శి శ్రీ రుద్రపాక సుబ్బారావు ఆంధ్రప్రదేశ్‌లో 10 లక్షలకు పైగా అర్చక కుటుంబాలు దేవాలయాలలో అర్చక వృత్తిగా చేసుకుని ఈమాములను దేవాలయాలను కాపాడారనీ, వారి స్థితి గతులు మెరుగుపరచాలని కోరారు. ప్రధాన కార్యదర్శి శ్రీ పూజ్యం వీరభద్రశర్మ ఆగమ గ్రంథాల ఆవశ్యకతను వివరించారు.

శ్రీయుతులు ఎస్. వి. శేషాచలపతి, ఎస్. కె. ఆచార్య మల్లెల శ్రీరామమూర్తి శ్రీపండిత అల్లవరపు కామేశ్వరరావుశాస్త్రి ప్రభృతులు ప్రసంగించారు. శ్రీయుతులు అయిలూరి విశ్వేశ్వరరావు, పాలపర్తి సీతారామ దీక్షితులు, అయిలూరి సుబ్రహ్మణ్యం, అల్లవరపు కామేశ్వరశాస్త్రిలకు శ్రీ శివరావ్ శాలువలు బహూకరించారు.

కంట్రోలు ధరపై రైతులకు ఎరువుల సరఫరా
ప్రభుత్వం చేయగలదని మంత్రి శ్రీ రఘురామయ్య వెల్లడి

గుంటూరు, మార్చి 12 రాష్ట్ర ప్రభుత్వం ఎరువుల బ్లాక్‌మార్కెట్ అరికట్టడానికి సత్వర చర్యలు తీసుకుని రైతులకు ఎరువులను కంట్రోలుధరలకుఅందేటట్లుచేస్తుందనికేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య మొన్న అన్నారు. చిలకలూరిపేటలోని ప్రాంత ప్రత్తి ఉత్పత్తిదారుల సభను ప్రారంభిస్తూ ఆంధ్ర ప్రాంతం రైతులు మేలురకం ప్రత్తిని ఉత్పత్తి చేస్తున్నందుకు వారిని అభినందించారు.

సభకు ఆంధ్రప్రదేశ కాంగ్రెసు కమిటీ అధ్యక్షులు శ్రీ వీరమాచనేని వెంకట నారాయుడు అధ్యక్షతవహిస్తూ ప్రజలు దేశశ్రేయస్సు దృష్ట్యా కాంగ్రెసు పార్టీని బలపరచాలని కోరారు. శ్రీయుతులు ఎస్. సాంబయ్య, తోట భరతుడు, జె. వెంకటరాయుడు, ఎం. లక్ష్మీనారాయణ, మంత్రికివిజ్ఞాపన పత్రం సమర్పిస్తూ ప్రత్తి రైతులకు ప్రత్యేకంగాఎరువులు కేటాయించాలని, మార్కెటు యార్డులలో ప్రత్తివిక్రయంచేయాలని ప్రభుత్వం వత్తిడి చేసిన యెడల రైతులు గుత్తవ్యాపారుల చేతిలో నలిగిపోతారని, అందువల్ల ఆ పద్ధతి రద్దు చేయాలని, పసుమర్రు, తుర్లపాడు గ్రామాలకు సాగర్ నీరు సప్లై చేటట్లు పథకాన్ని అమలు జరుపాలని కోరారు.

రైతుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తెస్తానని మాజీ మంత్రి శ్రీమతి భవనం జయప్రద హామీ యిచ్చారు. అంతకు ముందు శ్రీ రఘురామయ్య నరసరావుపేటలోని అంజుమాన్ వారు ఏర్పాటు చేసిన సభలో ప్రసంగిస్తూ ప్రజలు అనేక ఇబ్బందులకు లోనైనా ఉత్తర ప్రదేశ్‌లో కాంగ్రెసును గెలిపించినందుకుఅభినందించారు. ముస్లిం దేశాలవారి పరస్పర విభేదాలు వున్నప్పటికీ భారత దేశానికి సహాయ సంపదలు అందజేస్తున్నందుకు ఆయన అభినందించారు. సభకు శ్రీ వెంకట నారాయణ అధ్యక్షత వహించారు.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య, చేబ్రోలు హనుమయ్య, భవనం జయప్రద, తదితరులు ప్రసంగించారు.

శ్రీ మొహిద్దీన్ సభకు అధ్యక్షత వహించారు. (ప. వి.

పొలిటికల్ థాట్స్ అండ్ ఇజమ్ గ్రంథావిష్కరణ

హైదరాబాదు, మార్చి 12: శ్రీ డి. పి. మైత్రా వ్రాసిన "పొలిటికల్ థాట్స్ అండ్ ఇజమ్స్" అనే గ్రంథాన్ని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం నేడిక్కడ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ఉర్దూ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ హుస్సేన్ షహీర్ అధ్యక్షత వహించారు.

జబల్‌పూర్, మార్చి 11: మధ్యప్రదేశ్‌కు చెందిన సుమారు 3500 మంది కాలేజీ అధ్యాపకులు యూనివర్సిటీ పరీక్షలను బహిష్కరించాలన్న తమ నిర్ణయాన్ని విరమించుకున్నారు. రాష్ట్ర విద్యామంత్రి వీరి కోర్కెలను సానుభూతితో పరిష్కరించగలనని లిఖిత పూర్వకంగా హామీని యిచ్చినందువల్ల వీరు ఆందోళన విరమించారు.

నూనె నిక్షేపాల అన్వేషణ శీఘ్రతరం చేయడానికి చర్యలు
లోక్‌సభలో మంత్రి శ్రీ బారువా హామీ

న్యూఢిల్లీ, మార్చి 12: బొంబాయితీర ప్రాంతంలో నూనె నిక్షేపాలకై అన్వేషణ సాగించే నిమిత్తం 'సాగర్‌సామ్రాట్' కాకుండా, రెండవ ప్లాట్‌ఫారంను కొనుగోలు చేసే విషయమై నూనె, సహజ వాయువు కమిషన్ యోచిస్తున్నదని నేడు లోక్‌సభలో పెట్రోలియం మంత్రి శ్రీ డి. కె. బారువా తెలియ చేశారు.

ఆటోమేటిక్‌గా పనిచేసే ఒక సంపాదార ప్లాట్‌ఫారంను దేశంలో నిర్మించడం సాధ్యపడదని, విదేశాల నుండి కొనుగోలైనా చేయాలని లేదా అద్దెకు తీసుకోవాలని శ్రీ బారువా శ్రీ ఇంద్రజిత గుప్తాతో చెప్పారు. కొద్దిసంవత్సరాలలోనే చమురును ఉత్పత్తి చేయడానికి ఆధునిక సాంకేతిక శాస్త్రాన్ని వినియోగించడానికి వీలుగా బొంబాయి తీర ప్రాంతంలో డ్రిల్లింగ్‌పనిని శీఘ్రతరం చేయడం జరుగుతుందని మంత్రి సభకు హామీ యిచ్చారు.

చమురు అన్వేషణకై విదేశీకంపెనీలతో జరుపుతున్న సంప్రతింపుల వివరాలను జరుపు మంత్రి ఇవ్వడానికి తిరస్కరిస్తూ, బొంబాయి తీరప్రాంతం నూనె, సహజవాయువుకమిషన్ అన్వేషణకు ప్రత్యేకించబడిందని ధృవపరిచారు.

బొంబాయి సమీపంలో వాణిజ్యస్థాయిలో వినియోగించే నిక్షేపాలను అంచనావేసే ముందు, ఆరు లేక ఏడు చమురుబావులను త్రవ్వవలసి వున్నదని మంత్రి సభ్యులతో అన్నారు. డ్రిల్లింగ్ పని జరుగుతున్నవేళ అక్కడ గుర్లసున్నపురాయి పడిందని మంత్రి చెప్పారు. ఈ ప్రాంతంలో ఇంకా డ్రిల్లింగ్ పనులు కొనసాగుతున్నవని మంత్రి అన్నారు.

ఇరాను నుండి 5.2 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్

ఈ ఏడాది ఇరాన్ నుండి 5.2 లక్షల టన్నుల క్రూడ్‌ఆయిల్‌ను దిగుమతి చేసుకోవడం జరుగుతుంటిని, ఇండియాలో దీనిని శుద్ధి చేస్తారని నేడు లోక్‌సభకు తెలియజేశారు.

అస్సాంలోని మొరాన్ వద్ద రు. 3.5 కోట్లతో క్రూడ్‌ఆయిల్ కర్మాగారాన్ని నెలకొల్పుతారని, సంవత్సరానికి 12.5 లక్షలటన్నుల సామర్థ్యం వుండే విధంగా ఈ ఫ్యాక్టరీనిరూపొందిస్తున్నారని. 1906 నాటికి ఇది సిద్ధం కాగలదని మరొక సమాధానంలో సభకుతెలియ చేశారు.

విశాఖలో రష్యానౌకా స్థావరం వార్తలు పూర్తిగా నిరాధారం

న్యూఢిల్లీ, మార్చి 12. విశాఖపట్నం తదితర సముద్రతీర ప్రాంతాలలో నౌకా స్థావరాల నిర్మాణానికి ఇండియా సోవియట్ యూనియన్‌కుఅనుమతించిందన్నకొన్ని విదేశీపత్రికల వార్తలు పూర్తిగా నిరాధారమని విదేశీ వ్యవహారాల స్టేట్‌మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ లోక్‌సభలో స్పష్టం చేశారు. ఇండియా అట్టి సౌకర్యాలు కల్పించలేదని గాఢా ఆయన అన్నారు.

క్రమశిక్షణతో విద్యా బోధన జరగాలి
మంత్రి శ్రీ మండలి హితవు

గుంటూరు, మార్చి 18, విద్యార్థులక క్రమ శిక్షణ, నిజాయితీ, పనియందు శ్రద్ధ కలిగే రకంగా విద్యాబోధన చేయాలని దానివల్ల దేశానికి శ్రేయస్కరమని రాష్ట్ర విద్యాశాఖా మంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు మొన్న ఉపాధ్యాయులను కోరారు.

జిల్లా ఎఫిలియేటెడ్ కళాశాలల ఉపాధ్యాయుల సభను ప్రారంభిస్తూ ఉపాధ్యాయులే విద్యార్థులను సమ్మెచేసేటట్లు ప్రోత్సహిస్తున్నారనీ, ఉపాధ్యాయుల మధ్య తగాదాలలో స్వప్రయోజనాలకు సంబంధించిన విద్యార్థులను కీలుబొమ్మలుగాఉపయోగించుకుంటున్నారని ఆయన ఆరోపించారు.

సభకు హిందూ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. గోపాలకృష్ణమూర్తి అధ్యక్షత వహించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ మన్నవ గిరిధరరావు ఒక విజ్ఞాపనపత్రం సమర్పిస్తూ ఎఫిలియేటెడ్ కళాశాలలో పనిచేసే వారికి పెన్షను యివ్వాలని కోరారు.

అంతకు ముందు రాష్ట్ర ఆర్ట్స్, సైన్స్ ఉపాధ్యాయుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, ఈ సంఘాలు వారి కోర్కెలను అడిగేటప్పుడు ఉపాధ్యాయులు వారి విధులు సక్రమంగా నిర్వహించేటట్లు చూడాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వంవిద్యమీద ప్రతిసంవత్సరంవెచ్చించుచున్న రు. 75 కోట్లు సద్వినియోగం అయి, సరియైన ఫలితాలు వచ్చేటట్లు చూడాలని కోరారు. సంఘ అధ్యక్షుడు శ్రీ ఆర్. రామయ్య అధ్యక్షత వహించారు.

కార్యదర్శి శ్రీ వి.మస్తానయ్య విజ్ఞాపన పత్రం సమర్పిస్తూ ఈ ఉపాధ్యాయుల పరిస్థితి మెరుగు పరచాలని కోరారు.

శ్రీయుతులు ప్రగడ కోటయ్య, అక్కల కోటయ్య, మన్నవ గిరిధరరావు తదితరులు ప్రసంగించారు.

కోళ్ళపెంపకంలో శిక్షణ

హైదరాబాద్, మార్చి 12: కోళ్ళ పెంపకం, పాడిపరిశ్రమ, కూరగాయల తోటల పెంపకంలో అనాధులకు శిక్షణ యిచ్చే రెండులోజుల కార్యక్రమానికి గుంటూరు జిల్లా పరిషత్తు చైర్మన్ శ్రీ కె. వెంగళరెడ్డి ఇందిరా సేవా సదన్‌లో 5 న ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాద్ జిల్లాపరిషత్తు చైర్మన్ శ్రీ నిం. భోజిరెడ్డి అధ్యక్షత వహించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన హైదరాబాద్ జిల్లా విద్యా విస్తరణ పర్యవేక్షకులు ఈ శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

హైదరాబాద్‌లో బల్గేరియా కళాకారుల నృత్య ప్రదర్శనలు

హైదరాబాద్, మార్చి 12. బల్గేరియా కళాకారులు రవీంద్రభారతిలో నిన్న జానపద నృత్య ప్రదర్శనలు ఇచ్చారు. మాజీ ఆర్థికమంత్రి శ్రీ సి. డి. దేశముఖ్ యీ కార్యక్రమాలను ప్రారంభించారు. సమాచార శాఖ డైరెక్టర్ శ్రీ పి. వామనరావు తొలుత స్వాగతం చెప్పారు.

ఈ నృత్య కళాకారులు మనదేశంలోయింకా కొన్ని ప్రధాన నగరాలలో ఈ ప్రదర్శనలు యిస్తారు.

శ్రీ దేశముఖ్ ప్రసంగిస్తూ, ఉభయదేశాల మధ్య సరవగాహన, స్నేహం వృద్ధి కావడానికి యింటాంటి కార్యక్రమాలుఅవసరమని పేర్కొన్నారు.

ఈ బృందం డైరెక్టర్ శ్రీ ఎం. ఎస్. కోటేవ్ ఉభయదేశాల సాంస్కృతిక సంబంధాల సారూప్య తగురించి వివరించారు.

నిన్నటి కార్యక్రమంలో 120 నిముషాలసేపు బల్గేరియా జానపదనృత్య విశేషాలను ప్రదర్శించారు.

బల్గేరియా పీపుల్స్ ఆర్మీకి చెందిన యీ బృందంలో 36 గురు సభ్యులు ఉన్నారు. వీరిక్కడ నిన్న మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావును కలుసు కున్నారు.

శ్రీ వెంగళరావు వీరికి ఒక కాంస్య దీప స్తంభాన్ని కానుకగా యిచ్చారు.

విద్యేతర కార్యక్రమాలలో విద్యార్థులు పాల్గొనాలి
గిల్డు సమావేశంలో మంత్రి శ్రీ మండలి సూచన

విజయవాడ, మార్చి 12: విద్యార్థులకు చదువు చెప్పడం మాత్రమే కాకుండా, ఆటలు సాంఘిక కార్యక్రమాలు, సాంఘిక సేవ, ఎన్. సి.సి. వంటి విద్యేతర కార్యక్రమాలలో వారికి ఆసక్తి కలిగి భాగస్వాములు అయ్యేటట్లు చేయడానికి ఉపాధ్యాయులు శ్రద్ధ తీసుకోవాలని, అప్పుడే ఆ విద్యార్థి పరిపూర్ణమైన వ్యక్తిగా రూపొందగలడని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నిన్న సాయంత్రం ఇక్కడ కృష్ణా టీచర్స్ గిల్డు సమావేశంలో సూచించారు.

ఉపాధ్యాయుల ప్రధాన సమస్యలైన సవిలిబర లైజ్‌డ్ సెక్షన్ సమ్మెకాలం జీతం మొదలగు వాటిని పరిష్కరించడానికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తున్నదన్నారు. ఒకేసారి ఇరవై మూడు సమస్యలను ఏకరువు పెట్టేకన్న ఉపాధ్యాయులు ఒకసమస్యతర్వాత మరోసమస్య పరిష్కారానికి కోరడం సమంజసంగా ఉంటుందన్నారు. దేశ భవిష్యత్తు యువతను ఉపాధ్యాయులపై వున్నదని ఉపాధ్యాయులు తమ తమ కోర్కెలు విన్నవించడంతోపాటు బాధ్యతలను కూడా సక్రమంగా నిర్వహించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

విద్యకు సంబంధించిన సమస్యలనుచర్చించడానికి మార్చి 15, 16, 17 తేదీలలో హైదరాబాద్‌లో సదస్సును నిర్వహిస్తున్నామనీ ఈ సదస్సుకు ఉపాధ్యాయులను విద్యార్థి నాయకులను మేనేజిమెంటువారిని ఆహ్వానించడం జరిగిందని మంత్రి చెప్పారు.

శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు (పరిషత్ అధ్యక్షులు)అధ్యక్షత వహించారు. శ్రీయుతులు కొల్లూరి కోటేశ్వరరావు (ఎం. ఎల్. సి.) యార్లగడ్డ రాజగోపాలరావు, ఎ. వి. సుబ్బారావు, వి. ప్రభాకరరావు, పిల్లా వెంకటేశ్వరరావు, కంభంపాటి మంగళగిరిశాస్త్రి, పి.లక్ష్మణస్వామి, ఉపాధ్యాయుల సమస్యలపై ప్రసంగించారు. మంత్రికి గిల్డువారు వినతి పత్రం సమర్పించారు.

పాలసీదార్ల సేవాకేంద్రం నవమ వార్షికోత్సవం

విజయవాడ, మార్చి 12: జాతీయ భీమా సంస్థ పాలసీదార్ల అభిప్రాయాలు కూడా దృష్టిలోకి తీసుకుని సేవా దృక్పథంతో పని చేయాలని శ్రీ కొత్త మాధవరావు స్థాపించిన పాలసీదార్ల సేవాకేంద్రం నవమ వార్షికోత్సవ సందర్భంలో డాక్టర్ టి. వి. యస్. చలపతి రావు హితవుచెప్పారు. ఎల్. ఐ. సి. జోనల్ ఎడ్వైజరీకమిటీసభ్యుడు శ్రీ జి. యస్. రాజు సభాధ్యక్షత వహించారు.

రెండుకోట్ల రూపాయలకుపైగా వ్యాపారం చేసిన శ్రీ మాధవరావును శ్లాఘిస్తూ శ్రీరాజు బీమాసంస్థ సేవలను వివరించారు. బొంబాయి ఎల్. ఐ. సి. డెవలప్‌మెంట్ చీఫ్ శ్రీ ఓజా మచిలీపట్నం సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీ ఎన్. టి. రాజు ప్రభృతులు ప్రసంగించారు.

ఈ సందర్భంలో శ్రీ మాధవరావు హనుమంతరావు గ్రంథాలయం, ప్రెస్‌క్లబ్, సూపర్ పురం సెటిల్మెంట్ మొదలైన వాటినివిరాళాలు ప్రకటించారు.

శాతవాహన కళాశాల విద్యార్థుల సాంఘిక సేవ

విజయవాడ, మార్చి 11: స్థానిక శాతవాహన కళాశాల విద్యార్థుల సాంఘిక సేవాదళం 1 వ టవునులోని వించిపేట మురికివాడల విరమ్మాలన కార్యక్రమాన్ని చేపట్టింది. దళం ఉపాధ్యాయులు శ్రీ కె. వి. నరసింహమూర్తి సేవాదళ శిబిరాన్ని ఎంతో సమర్థవంతంగా నిర్వహించారు. సుమారు పందొమ్మిది దళ వాలంటీర్లు, 50 మంది మునిసిపల్ పనివారలు వించిపేటలోని రోడ్లను శుభ్రపరచి క్రిమిసంహారక మందులను చల్లారు. తర్వాత కాలనీలో పేరుకుపోయిన రాళ్ళ గుట్టల్ని కొంతవరకు అక్కడినుండి తరలించి, సమీపాన రోడ్లను మరమ్మత్తు చేశారు.

మునిసిపల్ సర్వర్లు కాలనీకి దళం తరపున శ్రీ డి. పి. సోమయాజి ఒక సామాజిక రేడియో సెట్టును బహూకరించారు.

కార్యదర్శి శ్రీ కె. వి. యస్. వి. ప్రసాదం కృతజ్ఞతలు తెలియజేశారు.

తెలుగునాడు

జువ్వలపాలెం

పారిశ్రామికమునకు కొనుక్కునే నిమిత్తంగా పశ్చిమగోదావరిజిల్లా జువ్వలపాలెం గ్రామ రైతులకు ఇటీవల రు. 24 వేలను పంచి పెట్టారు. ఈ సందర్భంగా ఒక్కొక్క రైతుకు వెయ్యిరూపాయలు ముట్టాయి. బ్యాంకు ఆఫ్ ఇండియా స్థానికశాఖ ఏజెంటు శ్రీ చలమయ్య శ్రీ యెలిసెట్టి నారాయణమూర్తి ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. భీమవరం ప్రభుత్వసాలకేంద్రానికి బ్యాంకుఆఫ్ ఇండియావారురు.40వేలు మంజూరు చేశారు.

రాజమండి

చైతన్య ప్రపంచ కార్యదర్శి డాక్టర్ కాటా నారాయణరావు శ్రీమతి డాక్టర్ యలమంచిలి ఉత్సవలక్ష్మి కలసినెలకొల్పిన తులసి నర్సింగ్, హోంకు తుమ్మలపల్లిలో డాక్టర్ కె. శ్రీహరి రావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ జి. ఎస్. కృష్ణ అధ్యక్షత వహించారు.

బ్రాహ్మణగూడెం

కొవ్వూరు తాలూకా బ్రాహ్మణగూడెం గ్రామంలో నేతాజీ యువజన సంఘం వారిచే నిర్మించబడిన బస్‌షెల్టర్‌కు శ్రీ ముళ్ళపూడి కృష్ణారావు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ డి. ఇమాం వచ్చారు. శ్రీ కరుటూరి రామచంద్రమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ గారపాటి గణపతి వందన సమర్పణ చేశారు.

పురుషోత్తపల్లి

కొవ్వూరు తాలూకా పురుసోత్తపల్లి గ్రామంలోని శ్రీ సోమేశ్వరస్వామి ఆలయంలో నూతనంగా నిర్మించిన ముఖ మండపానికి జిల్లా దేవాదాయ కమిషనర్ శ్రీ ఎస్. కోటేశ్వరరావు ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ ముళ్ళపూడి కృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ కాసారి భోజరాజు స్వాగతం చెప్పారు. గోపవరంలోని శ్రీ వేణుగోపాలస్వామి వారి ఆలయ ముఖమండపానికి కూడా జిల్లా అసిస్టెంట్ కమిషనర్ ప్రారంభోత్సవంచేశారు.

నిడదవోలు

నిడదవోలులో ఇటీవల స్వర్ణకారులు ఒక రోజు హర్తాల్ జరిపారు. తరువాత బహిరంగ సభ జరిగింది. శ్రీ పిట్ల సాంబశివరావు, శ్రీ జోసెఫ్ల సత్యనారాయణ పాల్గొన్నారు.

• • •

శ్రీ ఘంటసాల వెంకటేశ్వరరావు మృతికి పశ్చిమ గోదావరి జిల్లా అర్చక సంఘం అధ్యక్షుడు శ్రీ శ్రీకాకోళపు వెంకటరత్నయ్య శాస్త్రి సంతాపం వెలిబుచ్చారు.

నిడదవోలు బ్రాహ్మణ యువజన సంఘం ఆధ్వర్యాన మార్చి 6 వ తేదీ ఉదయం సామూహిక ఉపనయనాలు జరిగాయి. 8 మంది యువకులకు శాస్త్రవిధిగా ఉపనయనాలు చేశారు. వటువు లందరికీ శ్రీ అభినవోద్దండ నరసింహభారతీ మహాస్వామి (పుష్పగిరిపీఠం) ఆశీస్సు లందించారు. శ్రీ ఎం. బి. ఆర్. శాస్త్రి అధ్యక్షతన యువజనసంఘ వార్షికోత్సవ సభ జరిగింది. శ్రీ కొత్తా లలితామనోహరం, శ్రీ వి. సుబ్రహ్మణ్యం, శ్రీ బొడ్డపాటి సత్యనారాయణ, మాట్లాడారు. శ్రీ పుష్పగిరి పీఠాధిపతులు కూడా గాయత్రివి గురించి, సంధ్యావందనం గురించి చెప్పారు. శ్రీ ధూళిపాళ గౌరీ సోమయాజులకు శ్రీ పి. నారాయణరావు శాలువ బహూకరించి సన్మానించారు. శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం స్వాగతం, వందన సమర్పణ చేశారు.

నిడదవోలు నుండి నర్సాపురానికి మూడు తాలూకాలలోవిముఖ్యమైన గ్రామాలమీదుగా వెళ్లే క్రొత్త బస్సురూట్లకు మార్చి 7 న ఆర్. టి. సి. డిప్యూటీ జనరల్ మేనేజరు శ్రీ ఎం. ఆర్. బాజి ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ టి. వి. సుబ్బారావు అధ్యక్షత వహించారు. శ్రీ యల్లాజోస్యుల వెంకట శాస్త్రి, శ్రీ ఆర్. సుబ్బారావు మాట్లాడారు. శ్రీ ఎ. బి. రామారావు వందన సమర్పణ చేశారు.

తెనాలి

ప్రముఖ సంగీత కళాకారుడు శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రి మృతికి శ్రీ సీతారామ గాన సభ కార్యదర్శి శ్రీ వారుమంచి సుబ్బారావు సంతాపం తెల్పియజేశారు.

లయన్సుక్లబ్ చార్టరుసైట్ శ్రీ బి తాతయ్య చౌదరి ముఖ్య అతిథిగా విచ్చేశారు. శ్రీ ఉయ్యూరు రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు.

విశాఖపట్నం

విశాఖపట్నం రైల్వే కాలనీలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా ఆగ్నేయ రైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ శ్రీ ఎ. కె. చక్రవర్తి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో పాటు చదువు మీద కూడా శ్రద్ధ చూపాలని హితవు పలికారు. శ్రీ ఆర్. దయాళు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ పి. ఎల్. నారాయణ నివేదిక సమర్పించారు. శ్రీ ఎస్. ఎస్. ఎస్. రెడ్డి, శ్రీ జి. మెహ్తా మాట్లాడారు. శ్రీమతి నాగరత్నమ్మ వెంకటరెడ్డి బహుమతులు అందచేశారు.

• • •

విశాఖపట్నం చెంగల్రావు పేటలోని క్రైస్తవ చర్చివారు కృతజ్ఞతా పర్వం 9 న జరిపారు. రెవ డి. వి. సామ్యూల్ సందేశమిచ్చారు. శ్రీ ఎ. జి. ఇజ్రాయిల్ బైబిల్ చదివారు. రెవ. ఎల్. ప్రకాశం ఆశీస్సు లందించారు.

• • •

మినరల్స్, మెటల్స్ ట్రేడింగు కార్పొరేషన్ ఎంప్లాయీస్ యూనియన్, విశాఖపట్నం శాఖకు శ్రీ కె. ఎం. ఎం. రావు గుప్త, శ్రీ సి. సాంబరావు, శ్రీ జి. ఎస్. ప్రకాశరావులు అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారులుగా ఎన్నికయ్యారు.

• • •

ఆంధ్ర యూనివర్సిటీ లా సొసైటీ విద్యార్థి సంఘానికి శ్రీ ఎం. ఇ. ఎస్. ప్రసాదు శ్రీ సత్యనారాయణ ప్రసాద్‌లు అధ్యక్ష, కార్యదర్శులుగా ఎన్నికయ్యారు.

భీమవరం

ఎ.పి.ఎస్.ఆర్.టి.సి. భీమవరం డిపోవారు కొల్లేటి పెద్దింట్లమ్మవారి జాతర ఉత్సవాల సందర్భంలో దుంపగడప గ్రామమువద్ద ప్రత్యేకముగా నిర్మించిన బస్‌స్టాండుకు జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ అల్లూరి బాపినీడు నిన్న ప్రారంభోత్సవంచేశారు. 17 రోజులజరుగు ఈ ఉత్సవాలకు దూరపు జిల్లాలనుంచి కూడా వేలాది సంఖ్యలో భక్తులు ప్రతిరోజ అమ్మవారి దర్శనానికి వస్తారు. ఈ యాత్రికులకు అనుకూలముగా ఆర్. టి. సి. బస్ సర్వీసు వారు భీమవరం, దొడ్డిపట్ల, సిద్ధాంతం, కోతిరు, తణుకు, కలిదిండి కైకలూరు, నుంచి ప్రత్యేక బస్‌లను కొల్లేటికోట వెళ్ళటకు ఏర్పాటు చేశారు. ఈ బస్‌లు యిచ్చుటకు చేరుటకు ఒకమ్మెలు మట్టిరోడ్డు మీదుగా పోవలసి వుంది. శ్రీ బాపినీడు, ఆర్. టి. సి. వారు ప్రయాణీకులకు కలుగజేస్తున్న సౌకర్యాలకు అభినందించారు. మేనేజరు శ్రీ షేక్ జహీరుద్దీన్ స్వాగతం చెప్పారు. ఆకివీడు సమితి అధ్యక్షుడు శ్రీ పి. వి. ఎల్. తిమ్మరాజు సభకు అధ్యక్షత వహించారు. డివిజనల్ కంట్రోలరు శ్రీ టి. వి. సుబ్బారావు మాట్లాడారు.

• • •

డాక్టర్ బి. స్వరాజ్యలక్ష్మిచే ప్రారంభించిన శ్రీ లక్ష్మీ నర్సింగ్‌హోం (తాలూకా పోలీసు స్టేషన్ సమీపమునకు ఇటీవల నరసాపురం, జి. డి. ఎం. హాస్పిటల్ మెడికల్ సూపరింటెండెంటు డాక్టర్ దొరతిమేరీమున్ని ప్రారంభోత్సవం చేశారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ వి. బాపినీడు సభకు అధ్యక్షత వహించారు. శ్రీయుతులు డాక్టర్ బి.కృష్ణారావు,సిహెచ్. వి. సుబ్బారావు తదితరులు డాక్టర్ స్వరాజ్యలక్ష్మి కృషిని ప్రశంసించారు.

• • •

సుప్రసిద్ధ సంగీత విద్వాంసులు శ్రీ మహావాది వెంకటప్పయ్య శాస్త్రి మృతికి భీమవరం త్యాగరాజ భక్తసభవారు ఇటీవల ఆర్య వైశ్యవర్తకసంఘం భవనములో శ్రీ గవర శ్రీమన్నారాయణ అధ్యక్షతను సంతాపసభ ఏర్పాటు చేశారు. శ్రీ శాస్త్రి జీవిత విశేషాలు, సంగీతములో వారి ప్రావీణ్యత గురించి శ్రీయుతులు గన్నాబత్తుల నారాయణమూర్తి, చిరంజీవి వెంకట సూర్యనారాయణరాజు, చెరుకుపాడ వెంకటసుబ్బారావు మాట్లాడారు. కార్యదర్శి శ్రీ కారుమూరు. వెంకటేశ్వరరావు సంతాప తీర్మానం చదివి శ్రద్ధాంజలి ఘటించారు.

• • •

భీమవరం పట్టణములోనూ, సమీప గ్రామాలలోనూ కొంత మంది పంచదార వినియోగదార్లకు ఫిబ్రవరి నెలకోటా పంచదారా యింతవరకూ యివ్వనందున చాలా అలజడిగావున్నది. పంచదార డీలర్లకు తమ కోటా సరుకును తెచ్చుకొనుటకు గత నెలలో పర్మిట్లు యివ్వబడినవి. కాని యిచ్చుట పుడ్‌కార్పొరేషన్ గొడవున్లలోస్టాకు లేనందువలనవారు పంచదారను తెచ్చి పంపిణీ చేయుట జరుగలేదని తెలుస్తుంది. పంచదార ఇక్కడ కిలో రు. 4–00 లు వరకూ అమ్ముతున్నారు.

కొల్లూరు

గుంటూరు జిల్లా కొల్లూరు జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం మార్చి 6 వ తేదీన శ్రీ నల్లంపాటి మధుసూదన్ ప్రసాద్ అధ్యక్షతన జరిగింది. శ్రీ తల్లపనేని వెంకటేశ్వరరావు జాతీయ పతాకను ఆవిష్కరించారు. శ్రీ అత్తోట ఆదినారాయణరావు నివేదిక సమర్పించారు. శ్రీ పోలూరి ఆంజనేయ ప్రసాద్ విద్యార్థి విధులను గురించి చెప్పారు. తరువాత ఆయన తన రచనలను వినిపించారు. శ్రీయుతులు ఎం.మధుసూదన్ ప్రసాద్, కొడాలి పరశురామయ్య మాట్లాడారు. సారస్వత సంఘ పోటీలలో గెల్చిన వారికిడాక్టర్ ఎం.వకాలతి, ఆటల పోటీలలో గెల్చిన వారికి డాక్టర్ ఎం. కె. వి. ప్రసాద్‌లు బహుమతులు అందచేశారు. శ్రీ కాట్రగడ్డ వెంకటేశ్వరరావు వందన సమర్పణ చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

కొయ్యలగూడెం

కొయ్యలగూడెం జావియర్ కళాశాల పంచమ వార్షికోత్సవం మార్చి 6 వ తేదీన శ్రీ జె. బి. రాజేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ నండూరి సుబ్బారావు సభను ప్రారంభించారు. శ్రీ నీలపాటి అనంతరామయ్య విద్యార్థుల మంచి అలవాట్లను గురించి చెప్పారు. శ్రీ కె. వి. ఆర్. నరసింహమూర్తి స్వాగతం చెప్పారు. శ్రీ టి. విశ్వనాధం నివేదిక సమర్పించారు. శ్రీ బులుసు రామమూర్తి శాస్త్రి అష్టావధానం చేశారు. కళాశాల విద్యార్థులు వినోద ప్రదర్శనలు జరిపారు.

మహబూబాబాద్

షిరిడి సాయిబాబా భక్తులు శ్రీ సాయి కన్నప్ప స్వామిజీ ఇక్కడ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరీ భవనంలో నుకాంచేశారు. మార్చి 11 న సాయీ యజ్ఞం జరుపుటకు ఏర్పాట్లు చేస్తున్నారు. శ్రీ సోమనాథ విశ్వనాథం, శ్రీ కె. శ్రీహరిరావు, శ్రీ బి. వి. గుప్త, శ్రీ బొడ లింగయ్య, శ్రీ మంగిలాల్, శ్రీరంగంబుచ్చయ్య ఏర్పాట్లు చేస్తున్నారు.

భద్రాచలం

భద్రాచలం దేవస్థాన శ్రీనివాసరావు సదనం ఆవరణలో ఉండి శ్రీరామ భక్తకోటి సమాజం వారిచే శ్రీరామనామ సప్తాహ, శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేక మహోత్సవాలు మార్చి 4 నుండి శ్రీ అకోడూరి అప్పల నరసింహం ఆధ్వర్యాన పుత్ర కామేష్టి యాగంతో ప్రారంభమైనాయి. ప్రత్యహం ఉదయం సీతాకళ్యాణం, సాయంత్రం 500 మంది స్త్రీలచే శ్రీ ఆంజనేయ స్వామివారి సహస్ర నామార్చనలు జరిగాయి. నిత్యం అన్నదానం జరుగుతున్నది. భగవద్గీత, బుర్ర కథ గానాలు, పప్పులింపు, ప్రభాత సేవలు జరుగుతున్నాయి.

ఎగుమతుల హెచ్చింపుకై ముమ్మర కార్యక్రమం

ప్రభుత్వం రూపొందిస్తున్నట్లు రాజ్యసభలో డిప్యూటీ మంత్రి శ్రీ ఎ. సి. జార్జి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12: పెరిగే ధరలు, చమురు సంక్షోభం, నాన్‌ఫెర్రస్ లోహాల ధరల పెరుగుదల ఫలితంగా దిగుమతులు ఎక్కువగా చేసుకోవలసి వస్తున్నదని అందు కయ్యే ఖర్చులను ఎదుర్కొనడానికి ఎగుమతులు చేయడానికి ఒక ముమ్మర పథకాన్ని ప్రభుత్వం తయారు చేస్తున్నదని రాజ్యసభలో డిప్యూటీ వాణిజ్యమంత్రి శ్రీ ఎ. సి. జార్జి నేడు చెప్పారు.

శ్రీ చంద్రశేఖర్, తదితరులకు లిఖితపూర్వకంగా జవాబు ఇస్తూ నూనె ఎగుమతి చేసే దేశాలతోపాటు అన్ని ప్రాంతాలకు ఎగుమతులను చేయడం జరుగుతుందని శ్రీ జార్జి చెప్పారు. కొత్త దిగుమతి విధానాన్ని రూపొందించేటప్పుడు ఆర్థిక వ్యవస్థకు అవసరమయిన ప్రధాన ఉత్పత్తి సాధనాల ధరల పెరుగుదలకు ప్రాధాన్యత ఇవ్వబడుతుందని ఆయన చెప్పారు. ఈ నెలాఖరులో కొత్త దిగుమతి విధానాన్ని ప్రకటించవచ్చును.

విద్యుత్కేంద్రాలకు బొగ్గు సప్లయి

దేశంలోని వివిధ విద్యుత్కేంద్రాలు పూర్తి ఉత్పత్తి సాధించడానికి అవసరమైన రీతిలో బొగ్గు సప్లయి చేయడానికి శాయశక్తులా కృషి జరుగుతున్నదని, ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ లోక్‌సభలో చెప్పారు.

ఏవో కొన్నికేంద్రాలవద్ద బొగ్గు నిల్వలు బాగా తగ్గిపోయే ప్రమాదం ఏర్పడిందని, అయితే, బొగ్గు కొరతవల్ల కేంద్రాలను మూసివేసే పరిస్థితి గాని, ఉత్పత్తిపై ఆంక్ష విధించే పరిస్థితి గాని రాదని మంత్రిచెప్పారు.

నదీజలాల వ్యవహారాల మండలి ఏర్పాటుకు మద్దతు

నదీజలాల వ్యవహారాల మండలి ఏర్పాటుకు ఈమండలిద్వారా నదీజలాల తగాదాలను పరిష్కరించడానికి రాష్ట్రాలనుండి మద్దతు లభించిందని శ్రీ పంత్ చెప్పారు.

కేంద్రం సూచించిన రాజ్యాంగం సవరణలకు కొన్ని రాష్ట్రాలు ప్రాతికూల్యం వ్యక్తం చేయగా, సవరణలను అంతర్రాష్ట్ర నదీజలాల తగాదాలకు మాత్రమే పరిమితం చేయాలని, జలాల వినియోగం, అజ్మాయిషీకి ఇప్పుడు ఉన్న అధికారాలు కొనసాగాలని చాలా రాష్ట్రాలు అభిప్రాయం వ్యక్తం చేశాయని శ్రీ పంత్ అన్నారు.

బొగ్గు రవాణాకు అవసరమైన వ్యాగన్లు

పరిస్థితులు మామూలుగా వున్న పక్షంలో, వివిధ వాడకందారులకు బొగ్గు రవాణా డిమాండ్‌ను రైల్వేలు తీర్చగ స్థితిలో వున్నాయని లోక్‌సభలో డిప్యూటీ రైల్వేమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషీ హామీ ఇచ్చారు. బొగ్గు రవాణాకు వ్యాగన్ల కొరత ఎప్పుడూ ఏర్పడలేదని, విద్యుచ్ఛక్తి కోత, సిబ్బంది ఆందోళనలు, సమ్మెలు, బందులు మూలంగా రైలు రవాణా దెబ్బతిన్నదని మంత్రిచెప్పారు. దీని ఫలితంగా ఈ ఏడాది బొగ్గు రవాణాకు 500 వ్యాగన్ల వినియోగాన్ని తగ్గించ వలసి వచ్చినదని మంత్రి చెప్పారు.

మిజోరమ్‌లో దౌర్జన్య సంఘటనలు

మిజోరమ్‌లో ఇటీవల దౌర్జన్య సంఘటనలు పెచ్చుపెరిగాయని రాజ్య సభలో హోం శాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మీర్ధా చెప్పారు.

మిజోరమ్‌లో కొంతమంది విద్రోహులు చెదురుమదురు కార్యకలాపాలు జరుపుతూ అరాచకం సృష్టిస్తున్నారు అని ఆయన అన్నారు. ఈ పరిస్థితిపట్ల ప్రభుత్వం పూర్తిగా అప్రమత్తంగా వుందని శ్రీ మీర్ధా హామీ ఇచ్చారు.

సర్పంచ్ దారుణ హత్య

శ్రీకాళహస్తి, మార్చి 12: నీరుపాకకోట సర్పంచ్ ఎ. రమణారెడ్డి ఫిబ్రవరి 25 నుండి కనిపించడంలేదని పల్లమల పోలీసులకు సమాచారం అందగా వారు మార్చి 3 న కేసు రిజిస్టరు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. నీరుపాకకోట దగ్గర వాగులో తలపై గాయంతో గోనె సంచికి చుట్టి, పాతిపెట్టిన రమణారెడ్డి మృతదేహాన్నికనుగొన్నారు. పోలీసులు, వెంకయ్య, చిన్న వెంకటేశు అనే వారిని అరెస్టు చేశారు. పోలీసు వర్గాలు అందచేసిన సమాచారాన్ని బట్టి, అరెస్టు అయిన ఇరువురు ముద్దాయిలు మరొక ముద్దాయి రహంతుల్లాగాడు రమణారెడ్డిని చిన్న గడ్డ పలుగుతో ఫిబ్రవరి 25 రాత్రి నీరుపాకకోట పొలాలవద్ద తలపై కొట్టారు. ఆతను వెంట చనిపోయాడు. మార్చి 6 న శవాన్ని తాలూకా మేజిస్ట్రేటు పి. వి. సుబ్బారావు ఎదుట వెలికితీయగా ఆయన పంచాయితీ జరిపారు. తిరుపతి డి. ఎస్. పి. శ్రీ ఎస్. సత్యనారాయణ, సర్కిల్ ఇన్‌స్పెక్టరు ఇన్‌చార్జి శ్రీ డి. నారాయణ రెడ్డి ఎస్. ఐ. రామమూర్తి దర్యాప్తు చేస్తున్నారు.

ఎలక్ట్రానిక్స్ రంగం అభివృద్ధికి రు. 202 కోట్ల పథకం

న్యూఢిల్లీ, మార్చి 11: ఐదవ ప్రణాళికలో అమలు జరుప దలచిన ఎలక్ట్రానిక్స్ పథకం వివరాల గురించి ఎలక్ట్రానిక్ రంగానికి సలహానిచ్చే జాతీయ కమిటీ నేడు యిక్కడ చర్చిస్తుంది.

ప్రస్తుతం మన దేశం నుంచి సాలీనా రు. 7 కోట్ల విలువచేసే ఎలక్ట్రానిక్ పరికరాలను ఎగుమతి చేస్తున్నారు. ఈ ఎగుమతి విలువను 5 వ ప్రణాళికాంతానికి రు. 23 కోట్లకు పెంచే అవకాశాల గురించి యిందుకుగాను నిపుణుల శిక్షణ అంశాల గురించి కూడా ఈ సమావేశంలో చర్చిస్తారు.

ఐదవ ప్రణాళికలో యీ పథకాల అమలుకు రు. 20.2 కోట్ల పెట్టుబడిగా పెడతారు.

'హైకమాండ్ అనుమతి లేనిదే రాజీనామా చేయడం తగదు'

గుజరాత్‌లో పార్టీసభ్యులకు శ్రీ యాదవ్ హెచ్చరిక: ప్రశాంతి పునరుద్ధరణ ముఖ్యావసరమని స్పష్టీకరణ

అహ్మదాబాదు, మార్చి 12: గుజరాత్‌లో ప్రశాంత పరిస్థితులు పునరుద్ధరింపబడితేనే తప్ప, అసెంబ్లీని రద్దు చేసే ప్రసక్తి లేదని ఏ. ఐ. సి. సి. ప్రధానకార్యదర్శి శ్రీ చంద్రజిత్‌యాదవ్ స్పష్టం చేశారు.

గుజరాత్‌లో లాజారాజకీయ పరిస్థితిని గురించి పరిశీలించే నిమిత్తం అహ్మదాబాదు వచ్చిన శ్రీ యాదవ్‌కు నిన్న దాదాపు 15 మంది ఎమ్. ఎల్. ఏ.లు గాంధీనగర్‌లో కలుసుకోగా, ఆయన వారితో పై విధంగా చెప్పారు.

అధిష్ఠానవర్గం అనుమతి లేకుండా, రాజీనామా చేయరాదని ఆయన వారికి సలహా ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఆందోళనకారులు తమపై గట్టిగా వత్తిడి తెస్తున్న దృష్ట్యా, శాసనసభ్యత్వాలకు రాజీనామా చేయడం మినహా, తమకు గత్యంతరం లేదని వారు శ్రీ యాదవ్‌కు నివేదించారు.

గుజరాత్‌లో ప్రస్తుత ఆందోళనకు జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. లే కారణమని ఆయన ఆరోపించారు.

కడచిన అయిదు రోజులుగా పరిస్థితి ప్రశాంతంగా వున్న విషయాన్ని వారు శ్రీ చంద్రజిత్‌యాదవ్ దృష్టికి తేగా, ఈ అంశాన్ని పరిగణనలోనికి తీసుకొనడం జరుగుతుంది. పార్లమెంటులో సమాధానం ఇచ్చేటప్పుడు, అప్పటి పరిస్థితిని ఆధారంగా తీసుకోవడంజరిగింది ప్రశాంతపరిస్థితికొనసాగకపోతే ప్రభుత్వం తన నిర్ణయాన్ని సవరించుకోవచ్చు అని ఆయన సమాధానమిచ్చారు.

గుజరాత్‌లో ప్రస్తుత ఆందోళన ప్రజావెల్లువ ఎంతమాత్రమూకానేకాదని ఆయన స్పష్టం చేశారు.

అసెంబ్లీ సభ్యత్వాలకు ఇప్పటికే 74మంది సభ్యులు రాజీనామా చేసిన దృష్ట్యా, ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే ప్రసక్తి లేదని శ్రీ చంద్రజిత్‌యాదవ్ తెలియజేశారు. ప్రత్యామ్నాయ ప్రభుత్వం ఏర్పాటు చేయబోవడం లేదు కనుక, ప్రభుత్వానికి ఈ సమస్య ఎంతమాత్రమూ ప్రతిష్ఠకు సంబంధించినది కాదని ఆయన అన్నారు.

'అయితే అసెంబ్లీని రద్దు చేసిన తర్వాత పర్యవసానం ఏమిటి? మళ్ళీ ఎన్నికలలో బ్లాక్ మార్కెట్‌దార్లు, అక్రమ రవాణాదారులు గెలుపొందరని గ్యారంటీ ఏమిటి?' అని ఆయన సూటిగా ప్రశ్నించారు.

రాజీనామా చేయవలసిందిగా సభ్యులపై వస్తున్న వత్తిడుల గురించి ఆయన ప్రస్తావించి, అధిష్ఠానవర్గం అనుమతి ఇచ్చేంతవరకు, ఎట్టి పరిస్థితులలోను రాజీనామా చేయవద్దని పార్టీ సభ్యులను ఆదేశించినట్లు శ్రీ చంద్రజిత్‌యాదవ్ వెల్లడించారు.

48 గంటలలోగా సమస్యకు పరిష్కారం కుదరని పక్షంలో, శాసన సభ్యత్వాలకు రాజీనామా చేయగలమని మాజీఉపముఖ్యమంత్రి శ్రీ కాంతిలాల్‌ఘియా నాయకత్వంలోనివర్గం వారు శ్రీ చంద్రజిత్‌యాదవ్‌ను హెచ్చరించినట్లు తెలుస్తున్నది.

అయితే శ్రీ చంద్రజిత్ యాదవ్ వారిని అతికష్టంమీద రాజీనామా చేయకుండా నివారించినట్లు తెలుస్తున్నది.

శ్రీ మురార్జీ దేశాయ్ ప్రారంభించిన నిరాహార దీక్ష విషయమై శ్రీ చంద్రజిత్ యాదవ్ ప్రస్తావించి, ఆందోళన సాగించడానికి నిరాహారదీక్ష శాంతియుత విధానమైనప్పటికీ, దానివల్ల పరిస్థితి ఎంతమాత్రమూ మెరుగుపడబోదని అన్నారు.

కాంగ్రెస్ కార్యకర్తలకు విజ్ఞప్తి

అహమ్మదాబాద్, మార్చి 12: గుజరాత్‌లో ప్రస్తుత ఆందోళన వెనుకగల కొన్ని శక్తుల 'నదురుద్దేశాలను' బయటపెట్టడానికై కాంగ్రెస్‌కార్యకర్తలు పటిష్ఠమైన ప్రచార కార్యక్రమం ప్రారంభించాలని పార్టీ కార్యదర్శి శ్రీ చంద్రజిత యాదవ్ నేడు విజ్ఞప్తిచేశారు.

గుజరాత్‌లోని పరిస్థితిని స్వయంగాపరిశీలించటానికై అహమ్మదాబాదుకు వచ్చిన శ్రీ యాదవ్ నేడు ఢిల్లీకి తిరిగి వెళ్లారు. రాష్ట్రంలోని పరిస్థితిని తాను ప్రధానికీ, కాంగ్రెస్ అధ్యక్షునికి తెలియ జేయగలనని ఆయన అన్నారు.

హైదరాబాద్, మార్చి 12: ఇరుగు పొరుగు రాష్ట్రాలమధ్య టాక్సీ రవాణాలో ఖాళీలను భర్తీ చేయడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది. ఈ పథకం క్రింద ఒక చోట టాక్సీ వేసే పద్ధతిపై రాష్ట్రాంతర్రాష్ట్ర టాక్సీల రవాణాకు పర్మిట్లు ఇస్తారు.

ఐదవ ప్రణాళికలో 50 వేల గోబర్‌గ్యాస్ బట్టీలు

ఇంధనం ఎరువులకొరత తీర్చడానికై

గౌహతి, మార్చి 12: ఎరువుల ఉత్పత్తిని పెంచడానికి, ఇంధనాని పొదుపు చేయడానికి 5 వ ప్రణాళికలో ఆవుపేడనుండి గాసును ఉత్పత్తి చేసే గోబర్ గ్యాస్ బట్టీలు మొత్తం 50 వేల వరకు నెలకొల్పడానికి కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ యోచిస్తున్నట్లు ఎరువుల కమిషనర్ శ్రీ ఎస్. ఆర్. బారువా నిన్న చెప్పారు.

దేశంలో ఎరువులు, ఇంధనం కొరతల దృష్ట్యా ఈ బట్టీలు మరింత ప్రాధాన్యత సంతరించుకొన్నాయి. పొలాలకు మంచి ఎరువులు ఇవ్వడమేగాక ఈ బట్టీలు రోజుకు లీటర్ కిరోసిన్‌తో సమానం కాగల ఇంధనాన్ని సప్లయి చేస్తాయి. ఈ ఫ్యాక్టరీలను నెలకొల్పడంలో ఖాదీ, గ్రామీణ పరిశ్రమల కమిషన్ రైతులకు సహాయం చేయగలదని ఆయన చెప్పారు.

ప్రభుత్వ సంస్థలలో ఉన్నతోద్యోగుల ఎన్నికకు బోర్డు

న్యూఢిల్లీ, మార్చి 12: ప్రభుత్వరంగ సంస్థలలోని ఉన్నతస్థాయిపదవులకు అభ్యర్థులను ఎన్నిక చేయడంకోసం ఒక ఉన్నతస్థాయి బోర్డును ఏర్పాటు చేయాలని కేంద్రం సంకల్పించినట్లు ఆర్థికశాఖ సహాయమంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఉన్నతస్థాయి బోర్డుకు ఒక చైర్మన్, ఆయనకు సహాయకులుగా ప్రభుత్వ ప్రయివేట్ రంగాలకు చెందిన ఇద్దరు ఉన్నతాధికారులు వుండగలరని, ప్రభుత్వరంగ సంస్థల బ్యాంక్ డైరక్టర్ జనరల్ సభ్యునిగా వ్యవహరించగలరని మంత్రి వివరించారు.

హైదరాబాద్-తిరుపతి ఎక్స్‌ప్రెస్ బస్సుకు ప్రమాదం

యాత్రికులందరూ స్వల్ప గాయాలతో సురక్షితంగా వున్నట్లు వార్త

తిరుపతి, మార్చి 12: హైదరాబాద్ నుండి తిరుపతికి వస్తున్న ఆర్. టి. సి. ఎక్స్‌ప్రెస్‌బస్సుకునిన్నఉదయంరాయచోటి—కడప ఘాట్‌రోడ్డుపై సంభవించిన ప్రమాదంలో అందులోని దాదాపు 45 మంది యాత్రికులు స్వల్ప గాయాలతో తప్పించుకున్నారు. ఆ రోడ్డుపై బస్సు ఒక మలుపు తిరుగుతూ వుండగా, డ్రైవరు శ్రీ మునుస్వామి బ్రేకులు పడనందున ఇక చేయగలిగింది లేక కేకలు వేయగా, ప్రయాణికు లందరూ గగ్గోలు పెట్టారు. డ్రైవరు బస్సును సురక్షితంగా వుండేవైపు త్రిప్పగలిగాడు. అప్పుడు బస్సు క్రిందకుదొర్లిపోయి నిలిచిపోయింది. ప్రయాణికులందరూమూటకట్టబడినట్లు కాగామిక్కిలి కష్టంమీద అందరూ బయటకు రాగలిగారు. స్వల్ప గాయాలతో సురక్షితంగా వుండగలిగినందుకు ప్రయాణికు లందరూ భగవంతునికి కృతజ్ఞతలు చెప్పుకున్నారు. ఆర్. టి. సి. వారు పంపిన మరో బస్సులో ఆ ప్రయాణికులు నిన్న మధ్యాహ్నానికి ఇక్కడకు చేరుకున్నారు.

ఈ వారంలో తిరుపతి ఘాట్‌రోడ్డుపైన మూడు ప్రమాదాలు జరిగాయి. భగవంతుని కృప వలన ఆ శకటాలలోనివా రందరూ స్వల్ప గాయాలతో ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. ఒక లారీ, ఒక పార్సిల్ వ్యాను, ఢీకొనగా, ఒక కారు పిట్టగోడకు ఢీకొన్నది. రెండు దేవస్థానం బస్సులు ఢీకొనగా అనేక మంది యాత్రికులు గాయపడిన సంఘటన ఇదివరలో పాఠకులకు తెలిసినదే. (స. ప)

1973లో 36.78 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి

న్యూఢిల్లీ, మార్చి 12 1973లో 36.78 లక్షల టన్నుల చక్కెర ఉత్పత్తి అయింది. ఈ మొత్తంలో 1.95 లక్షల టన్నుల చక్కెర ఎగుమతి చేయబడింది.

ఈ సంవత్సరం ఉత్పత్తిలో సుమారు 8 లక్షల టన్నులు ఎగుమతి చేయవచ్చునని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి.పి. మౌర్య లోక్‌సభలో నేడు వ్రాత పూర్వకంగా సమాధానం చెప్పారు.

తెనాలిలో శ్రీ బత్తిన సుబ్బారావు కార్యక్రమం

హైదరాబాద్, మార్చి 12: సహకార మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు తెనాలిలో మార్చి 14 న మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ జగ్‌జీవనరాం విగ్రహాన్ని ఆవిష్కరిస్తారు. అంతకు ముందు ఉదయం 11 గంటలకు గుంటూరు జిల్లా సహకార శాఖ అధికారులతోను, ఇతర అనధికారులతోను శ్రీ సుబ్బారావు చర్చలు జరుపుతారు.

కచ్చాతీవు దీవిని శ్రీలంకకు 'అప్పగించరాదు'

కేంద్రానికి శ్రీ త్యాగి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 11: కచ్చాతీవు దీవిని శ్రీలంకకు అప్పగించడం జరగబోదని స్పష్టంగా ప్రకటించ వలసిందిగా శ్రీ ఒ. పి. త్యాగి (జ. సం.) నేడు ప్రభుత్వాన్ని కోరారు.

ఈ దీవిని శ్రీలంకకు ఇచ్చివేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు వచ్చిన వార్తను ఆయన ఉదహరించి, కచ్చాతీవు రామనాథ జమీందారికి చెందిన ప్రాంతమని, ఆతర్వాత అది తమిళనాడులో ఒక భాగమైనదని అన్నారు. 1949 లో శ్రీలంక ప్రభుత్వం దీనివిషయమై వివాదాన్ని లేవదీసింది కాని ప్రభుత్వం ఏచర్యా గైకొనలేదు.

కేంద్రం గైకొన్న నిర్ణయం పట్ల తమిళనాడు ప్రభుత్వం నిరసన తెలిపినట్లు తనకు సమాచారం అందిందని శ్రీ త్యాగి తెలియజేశారు.

శ్రీలంక ప్రభుత్వం ఈ దీవిలో తైల నిక్షేపాలకై పరిశోధన జరిపి, అక్కడ చమురు లభించడానికి అవకాశాలు వున్నట్లు కనుగొన్నదని ఆయన ఆరోపించారు.

ఒకే వ్యక్తిచే కాదు,అనేకులచే ప్రశంసించ బడుచున్నది
మిటెక్స్® పి.వి.సి.వైర్స్ మరియు కేబుల్స్
ఎందుకనగా
మిటెక్స్ వైరులు తయారు చేయుటలో తప్పని నాణ్యత గల కాపర్ అల్యూమినియం యొక్క కరెక్ట్ గేజ్, పర్‌ఫెక్ట్ ఇన్సులేషన్, రీప్రాసెస్ పి.వి.సి గాని ఉపయోగించ బడలేదు. ఒక తీగెలో అనేక తీగలు చుట్టబడి (ట్విస్టింగ్) లేక బండింగ్‌లలో లభించుచున్నవి. అతుమపరి షెర్ పరిపూర్ణ కేబుల్‌నకు తగిన శక్తిగలిగి వంచుటకు వీలుపడు. మేము వీటిని తయారు చేయుటలో అత్యంత శ్రద్ధ చూపితిమి. అందువలన ప్రజలు మిటెక్స్‌నే ఉపయోగించు చున్నారు కారణం మీరు ఎట్టిన ఖర్చుకు తగిన ఫలితం ఇస్తుంది.
మిటెక్స్ కేబుల్ ఇండస్ట్రీస్ గ్రామ్: మిటెక్స్
రఖియాల్ స్టేషన్, డి. అహమ్మదాబాద్ ఫోన్: 60 రఖియాల్ (R.S)

గుజరాత్ విద్యార్థుల విడుదలకు ప్రతిపక్షాల అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 12: ఢిల్లీలో బోట్ క్లబ్ ఆవరణలో నిన్న నిషేధ ఉత్తర్వులు ఉల్లంఘించినందుకు అరెస్టు అయిన 200 మంది గుజరాత్ విద్యార్థులను బేషరతుగా వెంటనే విడుదల చేయాలని లోక్‌సభలో నేడు ప్రతిపక్ష సభ్యులు గట్టిగా అభ్యర్థించారు.

ఈ అంశంపై చర్చ జరపాలని ప్రతిపక్షాలు నిర్ణయించి, ఇందుకు నోటీసులు పంపినట్లు తెలిపాయి.

ఈ అంశంపై ప్రతిపక్షాలకు, కాంగ్రెస్ వారికి మధ్య తీవ్ర వాగ్వివాదాలు జరిగాయి. ప్రశాంతంగా వుండాలని డిప్యూటీ స్పీకర్ శ్రీ జి. జి. స్వెల్ అనేకసార్లు అరవవలసి వచ్చింది. అధ్యక్షుని అనుమతి లేకుండా మాట్లాడుతునందున సి. పి. ఎం. సభ్యుల వ్యాఖ్యానాలు రికార్డు చేయరాదని డిప్యూటీ స్పీకర్ అన్నప్పుడు ప్రతిపక్షాలవారు నిరసన తెలియచేయగా అందుకు కాంగ్రెస్ వారు ప్రతి నిరసన తెలిపారు.

విద్యార్థులపట్ల ప్రవర్తించిన తీరుపట్ల శ్రీ మధులిమాయే, శ్రీ హెచ్. ఎం. పటేల్, శ్రీ పి. జి. మావ్లంకర్, శ్రీ వాజపాయ్, శ్రీ ఎస్. ఎం.బెనర్జీ, శ్రీ జ్యోతిర్మయిబోసు, శ్రీ పీలూమోడి తీవ్ర నిరసన తెలిపారు. అరెస్టు అయిన విద్యార్థులకు 'సి' క్లాస్ జైలు ఇచ్చారని వారు ఆరోపించారు.

తమ సాధక బాధకాలు తెలుపడానికి, శాంతంగా నిరసన తెలుపడానికి వచ్చిన విద్యార్థులను రాజకీయ ఖయిదీలుగా పరిగణించాలని లేకపోతే విద్యార్థులు దీనిని సవాలుగా తీసుకొంటారని, గుజరాత్ యువకులను ఈవిధంగా మళ్లీ కవ్వించరాదనివారు అన్నారు.

ఈ అంశంపై హోంమంత్రి ప్రకటన చేయాలని ప్రతిపక్షాలవారు కోరారు. ఈ అంశంపై హోం మంత్రి వాగ్దానం చేసియున్నారని వారు అన్నారు. జీరో అవర్ సమయంలో ఈ అంశాన్ని లేవనెత్తారు.

హోంమంత్రి ప్రసంగం సమయంలో డిప్యూటీ స్పీకర్ వున్నందున, ఆయన రికార్డును తనిఖీ చేస్తారని, ప్రతిపక్షాల అభిప్రాయాన్ని పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి వారు లేవనెత్తిన అంశాలకు జవాబు ఇవ్వవలసిన మంత్రికి తెలియచేస్తారని అధ్యక్షస్థానంలో వున్న డిప్యూటీ స్పీకర్ చెప్పారు.

138 మంది ఒరిస్సా శాసన సభ్యుల ప్రమాణ స్వీకారం

భువనేశ్వర్, మార్చి 12: 147 మంది సభ్యుల ఒరిస్సా శాసన సభకు కొత్తగా ఎన్నికైన 138 మంది సభ్యులు శాసన సభ్యులుగా నిన్న ప్రమాణ స్వీకారం చేశారు.

ఈ కార్యక్రమానికి రాష్ట్ర గవర్నర్—ప్రత్యేకంగా నియమించిన శాసన సభ్యుడు శ్రీ గంగాధర్ మహాపాత్ర సభ్యులచే ప్రమాణ స్వీకారం చేయించారు.

ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి ముందు ప్రమాణ స్వీకారం చేశారు. తరువాత స్వతంత్ర సభ్యుడు శ్రీ గోవిందముండ, సి. పి. ఐ. నాయకుడు శ్రీ హరిహరదాస్ ప్రమాణ స్వీకారం చేశారు.

ప్రమాణ స్వీకారం చేసిన ఇతర సభ్యులలో ఇద్దరు మాజీ మంత్రులు డాక్టర్ హరికృష్ణ మహతాబ్, శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్ కూడా ఉన్నారు.

ప్రతిపక్ష నాయకులైన శ్రీ బిజు పట్నాయక్, శ్రీ సదానంద మహంతితో సహా ఏడుగురు కొత్త సభ్యులు ప్రమాణ స్వీకారం చేయలేక పోయారు.

ఆర్థికమంత్రి శ్రీ చవన్ 61వ జన్మదినోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 12 కేంద్ర ఆర్థిక మంత్రి శ్రీ వై.బి.చవన్‌కు నేడు ఆయన61వ జన్మదినోత్సవం సందర్భంగా రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీలు శుభాకాంక్షలు సందేశాలు పంపించారు.

అనేకమంది మిత్రులు, శ్రేయోభిలాషులు శ్రీ చవన్ నివాసానికి వచ్చి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు అందజేశారు.

కుటుంబనియంత్రణ లక్ష్య సాధనలో వైఫల్యం

ఆర్థిక ప్రోత్సాహం తగ్గించిన కారణంగా

విశాఖపట్నం, మార్చి 12: అధికారులు, కుటుంబ నియంత్రణశస్త్ర చికిత్సలు చేయించుకునే వారికి ప్రోత్సాహంగా ఇచ్చే సొమ్మును సగానికి సగం తగ్గించడం వల్ల ఫిబ్రవరి 15న ప్రారంభించిన 45 రోజులకుటుంబ నియంత్రణ కార్యక్రమం తన లక్ష్యాన్ని ఏ మాత్రం పూర్తిగా సాధించలేక పోతున్నది.

జిల్లాలోని ఆస్పత్రుల అధికారులుఆయా ఆస్పత్రులను దర్శించిన పత్రికా విలేఖరుల బృందానికి చెప్పిన సంగతులను బట్టి పై విషయం అవగతమైంది.

జిల్లాకు కేటాయించిన లక్ష్యం 29,200 స్టెరిలైజేషన్లు కాగా జనవరి ఆఖరుకు నాలుగు వేలు మాత్రమే సాధించ గలిగారు.

కుటుంబ నియంత్రణ సాధనాలు ఉచిత పంపిణీకి లక్ష్యం 20.9 లక్షలు కాగా 1.03 లక్షలు సాధించారు.

నీళ్లులేని పెందుర్తి ఆస్పత్రి

విశాఖపట్నం, మార్చి 12: 1954లో ప్రారంభించిన పెందుర్తిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇంతవరకు మంచినీటి సదుపాయం కలుగ చేయ లేదు. విజయనగరంలోని ఘోషాసుపత్రిలో స్త్రీల ఆస్పత్రిలో వుప్పునీటి పట్ కుళాయిలో నీరు ఒక గంట సేపువస్తుంది. అక్కడ 50 పడకలు వున్నాయి.

పత్రికా విలేఖరులు వైద్యులను ఇంటర్వ్యూ చేయగా ఆస్పత్రులలో నీరు కొరతనుగూర్చి చెప్పారు.

అస్సాంలో రు 3 కోట్ల వ్యయంతో నూనెశుద్ధి కర్మాగారం ఏర్పాటు

రాజ్యసభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 11: అస్సాంలోని హోరాని వద్ద రు. 3.5 కోట్ల వ్యయంతో క్రూడ్ ఆయిలును శుద్ధిచేసే కర్మాగారాన్ని ఏర్పాటుచేయడం జరుగుతున్నదని ఈ కర్మాగారంలో నూనె, సహజవాయువుల కమిషన్‌కు చెందిన క్రూడ్‌ను శుద్ధిచేయడం జరుగుతుందని కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ స్టేట్‌మంత్రి శ్రీ షాజనవాజ్‌ఖాన్ నేడు రాజ్యసభకు తెలియచేశారు.

ఈ ప్రాజెక్టు నిర్మాణం 1976 నాటికి పూర్తికాగలదని అంచనా.

గ్రహబలం

14-3-74 గురువారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ షష్ఠి పగలు 12—31, అనూరాధ రాత్రి 9.43 లకు, సూర్యుని మీనరాశి ప్రవేశం పగలు 3—44 కు, సప్తమి తిథి, ఈరోజు పగలు 12—31 తరువాత వర్జ్యం, దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము చేయవచ్చును.

మేషం: ఇంటా—బయటా సమస్యలధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో చికాకులు ప్రాపంచిక సూచనలు, త్రిప్పట గల వ్యవహారం — అకాల భోజనం, ఆరోగ్యం భంగం సంభవం. ప్రయాణాలలో మెలకువ మంచిది.

వృషభం: కుటుంబ సమస్యలు అధికంగా వుంటాయి. ఉష్ణప్రకోపం వల్ల ఆరోగ్యం లోపిస్తుంది. కళ్ళ విషయంలో శ్రద్ధను చూపండి. వృత్తిలో తొందరలధికం.

మిథునం: మీరు తలచిన పనులకు ఆటంకాలు ఎదురవుతాయి. వృత్తి ఉద్యోగ రంగాలలో అధికమయిన బాధ్యతల వల్ల విసుగు కలుగుతుంది. స్థిరాస్తి వ్యవహారాల చికాకు అంటాయి.

కర్కాటకం: వ్యయ ప్రయాసలు గల కార్యాలు క్షణం తీరికలేని వృత్తి వ్యవహారాలు—నిరంతరాలోచనలు నిద్రాభంగం సంభవం. వ్యవ్యమివారికి ఒర్పు అవసరం.

సింహం: తలచిన పనులు ఆశగా కనిపించి నిరాశకు లోనుచేయవచ్చు. శత్రు రోగ ఋణాల ప్రభావం విశ్రాంతిని తగ్గిస్తుంది. ముఖ్య వ్యవహారాలు వాయిదా వేయండి.

కన్య: వృత్తి వ్యాపార రంగాలలో పోటీ వుంటుంది. తొందరగల కార్యక్రమాలు అధికంగా వుంటాయి. ఆటంకాల వల్ల చికాకులు సంభవిస్తాయి.

తుల: కుటుంబ సమస్యలు—బంధుమిత్రుల నష్టాలు పెరిగిపోతాయి. ఆలోచనలు లిసి రావు. ఆదాయాన్ని మించిన ఖర్చులుంటాయి. ముఖ్య కార్యాలు వాయిదా వేయండి.

వృశ్చికం: ఆవేశాలకు లోనై సాధించేదేమీ ఉండదు. అన్ని విషయాలలో మీ ఒర్పే మీకు రక్ష! ఆరోగ్యం జాగ్రత్త! ప్రయాణాలు మానండి!

ధనుస్సు: ప్రయాణాలలో సౌలభ్యకరమైనవి. వృత్తి ఉద్యోగాలలో శ్రమకు తగినఫలితం వుండదు. ఏపని చేయాలన్నా విఘ్నాలెదురవుతాయి.

మకరం: అనుకూలమయిన రోజు శత్రువులున్నాలొంగి వుంటారు. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. కార్యసాధన. వృత్తిలో ఆదాయం సంభవం.

కుంభం: మీ ఆలోచనలు నిలకడగా వుండవు. ఆరోగ్యం బాగుండదు. ఖర్చులు అధికమవుతాయి. ఆదాయం మారడం శూన్యం.

మీనం: బంధు మిత్రులతో అభిప్రాయ భేదాలకు లోనవుతారు. సుఖ — శాంతుల లోపిస్తాయి. ఆశలు —నిరాశలు మారుతాయి. ఒర్పు మంచిది.



దోమలు జీవితాన్ని దుర్భరం చేస్తాయి
మీకు కావాలి ఓడోమాస్



లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది ● పసిపాపలకు కూడా నిరపాయకరమైనది
బల్సారా —సౌఖ్యమైన జీవనానికి ఆధునాతన సాధనాలు
BALSARA
CHAITRA BLS.Z Tel.

వేలం నోటీసు

దిగువ పేర్కొనబడిన ఐటమ్సు తేదీ 10—4—'74 వ ఉదయం 9 గంటలకు స్కూలు ఆవరణలో వేలం వేయబడును.

1. కౌలుకు వ్యవసాయిక భూమి.
2. టి. ఎం. బి. ట్రక్కు 7 టన్నులది చాలా మంచి కండిషన్‌లో వున్నది.
3. వాడిన గుడ్డలు, అగ్రికల్చరల్ మరియు డెయిరీ ఉపకరణాలు ఎలెక్ట్రికల్ సామానులు, చిల్లర పుల్లర స్టోర్సు, గోనెసంచులు టిన్నులు, మెటల్ స్క్రాపు.

ఆసక్తి కలవారు ఐటమ్సులను 1974 ఏప్రిల్ 1 నుండి 9వ తేదీవరకు వర్కింగ్ రోజున అయినా ఉదయం 9 గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలలోపుగా తనిఖీ చేయవచ్చును. వివరాలకు ప్రిన్సిపాల్, సైనిక్‌స్కూల్ కోరుకొండ—531214, విశాఖపట్నం జిల్లా (ఏ. పి.) కి వ్రాయవలెను.

హిందూమహాసముద్రంలో అమెరికా విమాన వాహక నౌక

వాషింగ్టన్, మార్చి 12 : హిందూ మహాసముద్ర ప్రాంతానికి 'కట్టీహాక్' విమాన వాహక నౌకను పంపినమాట నిజమేనని అమెరికా సైనిక ప్రధాన కార్యాలయం ప్రకటించింది. 'కట్టీహాక్' విమాన వాహక నౌకలో 80 విమానాలు, అయిదువేలమంది సైనికులు ఉంటారు.

విమానవాహక నౌక వెంట మరొక డెస్ట్రాయర్ నౌకలు, ఒక నూనె టాంకర్ ఉన్నట్టు అమెరికా కార్యాలయం తెలియ జేసింది.

హైదరాబాద్, మార్చి 12: వెండితెర పాటకుల పోరన్‌కు ప్రముఖ నటి మిస్ వహీదా రెహ్మాన్ నిన్న ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

వెండితెర ఎడిటర్ శ్రీ వి. వి. శాండిల్య, స్వాగతంచెప్పారు. ప్రముఖ జర్నలిస్టు శ్రీ బి. నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి సమగ్ర విధానం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఉద్ఘాటన

హైదరాబాద్, మార్చి 12: రాష్ట్రంలో ఆంధ్ర, రాయలసీమ, తెలంగాణా ప్రాంతాలు మూడింటిలోను వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధికి ఒకసమగ్రమైన విధానాన్ని రూపొందించ వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఉద్ఘాటించారు.

రాయలసీమ, తెలంగాణా, కోస్తా ప్రాంతాలకు చెందిన ప్లానింగ్, అభివృద్ధి కమిటీల సంయుక్త సమావేశంలో ప్రసంగిస్తూ, మిగిలిపోయిన నిర్మాణ కార్యక్రమాలకు అత్యధిక ప్రాధాన్యం ఇచ్చి, వాటిని సత్వరం పూర్తి చేయాలని కూడా ఆయన అన్నారు.

రాష్ట్ర ఐదవ ప్రణాళిక తుదిస్వరూపం ఇంకా వెల్లడవని దృష్ట్యా, ఏయేరంగాలకు ఎంతెంత కేటాయింపులు ఉండేదీ ఇప్పుడే ఖచ్చితంగా చెప్పజాలమని శ్రీ వెంగళరావు అన్నారు.

అయితే, షట్సూత్ర పథకానికి రూపొందించిన సందర్భంలో ప్రధాని హామీ ఇచ్చినట్లుగానే, కేంద్రం, ప్రణాళికా కేటాయింపులతో నిమిత్తం లేకుండా రాష్ట్రానికి ప్రత్యేక సహాయం అందజేయగలదని పేర్కొంటూ, ఈ సహాయం ఎంతమేరకు ఉండేదీ ఇంకా తెలియక పోయినా, లభించగలదని ఆశిస్తున్నానని ముఖ్యమంత్రి చెప్పారు.

అభివృద్ధి కమిటీలకు సహాయపడే నిమిత్తం త్వరలోనే కొందరు నిపుణులను నియమించడం జరుగుతుందని కూడా ముఖ్యమంత్రి ఈ సందర్భంలో ప్రకటించారు.

5వ ప్రణాళికలో అదనంగా లక్ష రైలు వ్యాగన్ల ఉత్పత్తి

కలకత్తా, మార్చి 12 5వ ప్రణాళికా కాలంలో గూడ్సు, ప్రయాణీకుల అవసరాలు తీర్చడానికై ఇండియన్ రైల్వేస్ 1300 అదనపు ఇంజన్లు, 100,000 అదనపు వ్యాగన్లు సంపాదించ నున్నవని రైల్వే ప్రతినిధి ఒకరు చెప్పారు.

వచ్చే ప్రణాళికాకాలంలో దవాణా స్టాక్‌ను పెంచడానికి 7,500 కోచ్‌లు, 1050 ఎలక్ట్రిక్ యూనిట్లు, 50 రైల్‌కార్లు రైల్వేస్‌కు లభించనున్నాయి.

గత 2 దశాబ్దాలలో 6,500 లోకోమోటివ్‌లు, 26000 కోచ్‌లు, 350,000 వ్యాగన్లు ఉత్పత్తిచేశారు. గూడ్సు ట్రాఫిక్ 1951 లో 98 మిలియన్ టన్నుల నుండి, 1972లో 200 మిలియన్ టన్నులకు పెరిగింది.

రైల్వే పరిశోధనా నమూనాలు, ప్రమాణాల సంస్థ 8 రకాల ఇంజన్ల నమూనాలను ప్రమాణీకరించింది. 3 రకాల ఆధునిక ఇంజన్లను రూపొందించింది.

విదేశీ మారకాన్ని పొదుపు చేయడానికై రాగితీగ బదులు అల్యూమినియం తీగను ఉపయోగించడానికి రైల్వేస్ మరొక కార్యక్రమం చేపట్టింది. ఈ చర్యవల్ల 5వ ప్రణాళికలో రు. 8 కోట్లు మేరకు విదేశీ మారకం పొదుపుఅవుతుంది.



ఆంధ్ర ప్రదేశ్‌కే యిది పరిమితం.
డిస్ట్రిబ్యూటర్లు : వెల్లై ఎంటర్‌ప్రైసెస్, 141, దుర్గా భవన్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (ఆ.ప్ర.) ఫోన్ నం. 76516

ICAR JOURNALS

ICAR

ENQUIRIES : **THE BUSINESS MANAGER**
INDIAN COUNCIL OF AGRICULTURAL RESEARCH
KRISHI BHAVAN NEW DELHI-1

INDIAN FARMING (Monthly)

Conveys tested and proved research results of great practical value in a popular style. Contributions from top scientists and senior research workers highlight the latest advances in agriculture and animal sciences. Its well-planned Special Numbers, crop and discipline-wise, constitute source material of immense value to all connected with the disciplines and to the farmers who are taking energetically to the new practices.

Single Copy Re. 1.00 Annual Rs 11.00

KHETI (Monthly)

An illustrated Hindi journal, catering to the needs of progressive farmers, research workers, students, etc., disseminating scientific agricultural information in a popular style. Incorporates articles relating to animal husbandry subjects. Its Special Numbers focus attention on disciplines/subjects through planned articles from eminent experts.

Single Copy 60 P. Annual Rs. 7.00

INDIAN HORTICULTURE (Quarterly)

A popular and illustrated journal in English on fruits, vegetables, and ornamental gardening. With contributions from specialists, the journal is a practical guide to orchardists, vegetable-growers and city-dwellers who want to raise their own small gardens.

Single Copy Re. 1.25 Annual Rs. 5.00

THE INDIAN JOURNAL OF AGRICULTURAL SCIENCES (Monthly)

Meant primarily for agricultural scientists and research workers the journal carries articles on original researches conducted in India on agriculture and its allied fields.

Single Copy Rs. 4.00 Annual Rs. 48.00

THE INDIAN JOURNAL OF ANIMAL SCIENCES (Monthly)

Presents articles reporting the original research work on diseases of animals, their husbandry and related subjects conducted primarily in this country and in other countries.

Single Copy Rs. 4.00 Annual Rs. 48.00

Prices are inclusive of postage. Place your orders with remittance.

davp 764 (29) 72

సంగ్రహ ప్రకటనలు

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్ వ్యాపారము, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ వగైరాలపై అభివృద్ధి నిమిత్తము ఇరువది అయిదుదుండే రూపాయల మంచి వడ్డీలక్షలు రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: **SHAH & COMPANY, 101, C P Tank Road, 1st Floor, Bombay-4**

అమ్మకము

హైదరాబాద్ "సరూర్‌నగర్" లో 4 ఎకరముల ఫలసాయమిస్తున్న ద్రాక్షతోట అందు గల బావి, పంపుసెట్లు, ఇల్లుతో సహా అమ్మకమునకు గలవు.

వివరములకు: ఫోన్ 74527, ఎ. జగన్మోహనరావు, తారకరామ ఫిలింస్, గాంధీనగర్, విజయవాడ—520003.

వేలం నోటీసు

భీమునిపట్నం మున్సిపాలిటీ

ఈ దిగువ సుదహరించిన మున్సిపల్ ఆశీలు రుసుము వసూలుచేసుకొనే హక్కును మున్సిపల్ ఆస్తులు అనుభవించే హక్కును 1974- 75 సం. మునకు అనుభవించే ఆస్తుల కొన్ని, మరియును 1974- 75 నుండి 1976- 77 ఆఖరు వరకు అనుభవించే ఆస్తులు కొన్ని మున్సిపల్ ఆఫీసువద్ద 18- 3- 1974 మధ్యాహ్నము 3- 00 గం. లకు, అవసరమగుచో దరిమిలా దినము లందును కమీషనరుగారిచే శక వారి అనుమతి పొందినవారిచేగాని బహిరంగముగా వేలమువేయబడును.

సదరు పాటలో పాల్గొనదలచిన వారు ఆయా ఐటమ్సులకు ఎదురుగా వివరించిన ప్రకారము ధరావత్తు పాటకాలమందు చెల్లించి పాటలో పాల్గొనవచ్చును.

1. కబేళాలు.
   ధరావత్తు సొమ్ము రు. 50.00
2. బస్సుస్టాండులో బంకులు (4 నెంబర్లు) అనుభవించుటకు.
   ధరావత్తు సొమ్ము రు. 20.00 (బంకు 1- కి)
3. గొడ్డుమాంసము అమ్ముకొనే షెడ్డు.
   ధరావత్తు సొమ్ము. రు. 10.00
4. మున్సిపల్ మార్కెట్టు.
   ధరావత్తు సొమ్ము. రు. 200.00
5. రోడ్డు మార్జినులో ఫీజు వసూలుచేసు కొనే హక్కు.
   ధరావత్తు సొమ్ము. రు. 100.00
6. టాంకుబండు గార్డెను.
   ధరావత్తు సొమ్ము. రు. 200.00
7. టి. యస్. నెం. 6 గల టేంకుబండ్ గార్డెనులో గల చిట్టు.
   ధరావత్తు సొమ్ము. రు. 20.00
8. బోటు విరేజి గార్డెను.
   ధరావత్తు సొమ్ము. రు. 50.00
9. ఖారవేషను గార్డెను.
   ధరావత్తు సొమ్ము రు. 100.00

భీమునిపట్టణము, సం. డి. జయరాజ్‌సెట్టి, తేది. 5.3.1974. కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

అమ్మకం

శ్రీరామా మార్బుల్ ఇంజనీరింగ్‌వర్క్సు నిడదవోలు, పశ్చిమగోదావరిజిల్లా.

1. హారిజాంటల్, వర్టికల్ షుగర్ కేన్ క్రషర్లు, వాటి విడిభాగములు (5 హెచ్. పి. నుండి 10 హెచ్. పి) వరకు ఎలక్ట్రికల్ మోటార్లకు, ఆయిలు ఇంజనులకు సరిపడునవి.
2. కాస్టు అయిరన్ పైపులు, సి. ఐ. స్పెషల్స్, 2 నుండి 12 అంగుళముల వరకు వ్యాసముగల న్యూయిన్ వాల్వులు (ఐ.ఎస్. ఐ. స్పెసిఫికేషన్ ప్రకారము).
3. టుబాకో క్యూరింగు ఫర్నేసులు,
4. ఖండసారి షుగర్ ఫ్యాక్టరీ గేర్‌వీల్సు, సి. ఐ. రోలర్లు, కప్లింగులు మొదలైనవి తయారు చేయబడుచున్నవి. కావలసినవారు వివరములకు పై చిరునామాకు వ్రాయండి.

టెండరు ప్రకటన

రాణిగారితోట, విజయవాడలో, ఆంధ్ర క్రిస్టియన్ కన్వెన్షన్‌కు పెండాల్ నిర్మాణమునకు కంట్రాక్టరులనుండి టెండర్లు కోరబడుచున్నవి. పనివిలువ సుమారు రు. 13,000 వివరములకు ది. 20—3—74 లోగా క్రింది వార్ని సంప్రదించండి.

రెవరెండ్ జె. ఆర్. ముత్యాలు, డయోసెసన్ ఆఫీసు, పోస్టుబాక్సు నెం. 360, విజయవాడ—2.

ROC No: 175/73AI Dt. 5-3-1974

గ్రామ పంచాయితీ కార్యాలయము యేడిద

తూర్పు గోదావరిజిల్లా, ఆలమూరు తాలూకా యేడిద గ్రామ పంచాయితీ తాలూకా ఈ దిగువ సుదహరించిన రోడ్ పనులు చేయుటకుది. 18—3—1974 తేదీ మధ్యాహ్నం గం. 2—00 లకు గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వారిచేగాని వారిఅనుమతి పొందిన వారిచేగాని సీల్డు టెండర్లు తీసుకొనబడి ఆ రోజున టెండరుదారుల సమక్షమందు గం. 2—30 లకు తెరువ బడును. ధరావత్తు కట్టని టెండరు నిరాకరించబడును. యితర షరతులు పనివేళలో ఆఫీసు పని చేయు కాలమందు తెలుసుకొన వచ్చును.

గ్రావెలు, మెటలు మరియు గ్రావెల్ మెటల్ రోడ్డు 16 రిపేరు చేయుట.
ఎస్టిమేట్లు మొత్తం రు. 15,450— కట్టవలసిన ధరావత్తు. రు. 775—

(సం) ఎస్. పార్వతీశం, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, గ్రామ పంచాయితీ, యేడిద.

వేలం నోటీసు

పంచాయితీ కార్యాలయం, నక్కపల్లి

నక్కపల్లి పంచాయితీ యాజమాన్యము నగల నక్కపల్లి వారపుసంతలో 1974—75 సం.నకు ఆశీళ్ళు వసూలు చేసుకొనేహక్కు నక్కపల్లి పంచాయితీ సమితి కార్యాలయములో తే. 22—3—74 ది మధ్యాహ్నం 2—00 గంటలకు బహిరంగముగా వేలము వేయబడును.

పాటలో పాల్గొన దలచినవారు ముందుగా రూ. 300— లు ధరావత్తు చెల్లించవలెను. పాట షరతులు మొదలగు వివరములు పంచాయితీసమితి కార్యాలయము పనిచేయు వేళలలో తెలుసుకొనవచ్చును.

(సం) టి. జోగిరాజు, బ్లాక్ డెవలప్‌మెంటు ఆఫీసరు నక్కపల్లి

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

అటవీ శాఖ

స్టేట్ ట్రేడింగ్ సర్కిల్, హైదరాబాద్.

(ఆర్‌సి. నెం. 1439/74— ఎస్‌టిసి (యు) 3, తేది 4—3—1974.

నోటీసు

1974 సీజనుకు ఆప్టన్ ఆకులు గల క్రింది యూనిట్లు సంప్రతింపు — వేలం ద్వారా 15—3—1974 తేదీ శుక్రవారం మధ్యాహ్నం 3—00 గంటలకు కన్సర్వేటర్, ఆఫ్ ఫారెస్ట్స్, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్ హైదరాబాద్—500004 (ఏ. పి) వారి ఆఫీసులో విక్రయించబడును.

యూనిట్ నెంబర్లు: 43, 66, 71, 72, 73, 75, 77,79,80, 90,92, 98, 103, 113, 210,216, 277 (17 యూనిట్లు)

ఆసక్తి కలవారు ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ ఫారెస్టు ప్రొడ్యూస్ (రెగ్యులేషన్ ఆఫ్ ట్రేడ్) యాక్ట్, 1971 ననుసరించి రిజిష్టరైన వారు పై తేదీని పై వేళకు కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్, స్టేట్ ట్రేడింగ్ సర్కిల్, హైదరాబాద్—500004 — ఏ. పి. వారి ఆఫీసుకు హాజరు కావలసినదిగా కోరబడుతున్నారు.

(సం) కె. వి. ఎస్. బాబు, హైదరాబాద్, కన్సర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్స్ స్టేట్ ట్రేడింగు సర్కిల్ 4—3—1974. హైదరాబాద్.

ట్యూటరు, డిమాన్‌స్ట్రేటర్లను లెక్చరర్లుగా నియమించాలి

చీరాలలో మంత్రి శ్రీ వెంకటరావుకు విజ్ఞప్తి

చీరాల, మార్చి 12: ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాల ప్రాంత కళాశాల ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్ల తరపున రాష్ట్ర మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు స్థానిక వి. ఎస్. ఆర్. అండ్ వై. ఆర్. ఎస్. కాలేజి గత శనివారం సందర్శించిన సందర్భంలో ఒక మెమొరాండం సమర్పించారు. ట్యూటర్ల డిమాన్‌స్ట్రేటర్ల వ్యవస్థను రద్దుచేయడానికి ప్రభుత్వం గైకొన్న నిర్ణయాలవలన 12 మంది ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్లు క్లిష్ట పరిస్థితికి లోనుకాగలరని, కాగా వారు విద్యార్థి సమాజానికి చేసిన సేవను గుర్తించి, వారిని లెక్చరర్లుగా ప్రమోట్ చేయాలనివారు ఈ మెమోరాండంలో ప్రభుత్వాన్ని కోరారు. ప్రిన్సిపాల్ శ్రీ పి. జగదీశ్వరరావు మంత్రికి స్వాగతం చెప్పారు.

అత్యవసర కేసులకు మాత్రమే హాజరు

కాకినాడ సివిల్ అసిస్టెంట్ సర్జన సంఘం నిర్ణయం

కాకినాడ, మార్చి 12: జూనియర్ డాక్టర్ల సమ్మె మూలంగా పని పెరిగిపోయినందున, వారి సమ్మెను బలపరుస్తూ, కేవలం అత్యవసర కేసులకు మాత్రమే హాజరు కావడానికి ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల అసోసియేషన్ కాకినాడ శాఖ నిన్న సమావేశమై నిర్ణయించింది.

ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను, సివిల్ సర్జన్లను తమతో సహకరించవలసిందిగా కోరుతూ మరో తీర్మానం చేశారు.

సివిల్ అసిస్టెంట్ సర్జన్లకు కృతజ్ఞత వెల్లడిస్తూ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ కె.రమేష్‌చంద్రప్రసాద్ ఒక ప్రకటన చేశారు. తమ న్యాయమైన కోరికలను ఆమోదించవలసిందిగా ఆయన ప్రభుత్వాన్ని కోరారు. మార్చి 10వ తేదీన జూనియర్ డాక్టర్ల సంఘం సర్వసభ సమావేశం కాకినాడ జనరల్ ఆస్పత్రిలో జరుగుతుందని తెలియజేశారు.

జూనియర్ డాక్టర్ల సమ్మెను వెంటనే పరిష్కరించాలి

అసిస్టెంట్ సర్జన సంఘ కార్యదర్శి విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 12: హౌస్‌సర్జన్లు మెడికల్ కాలేజి పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థుల సమ్మె మూలంగా కె. జీ. ఆసుపత్రిలో పని బాగా దెబ్బతిన్నది.

ఆంధ్ర సివిల్ అసిస్టెంట్ సర్జన్ల అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ పి. మధుసూదనరావు ఒక ప్రకటనచేస్తూ, వెంటనే సంప్రతింపులు ప్రారంభించి, సమ్మెను పరిష్కరించవలసిందిగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ప్రతిష్ఠకోసం చూడకుండా ప్రజారోగ్యం దృష్ట్యా సాధ్యమైనంతవరకు చేయాలని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ మెడికల్ రిప్రజెంటేటివ్‌ల అసోసియేషన్ జూనియర్ డాక్టర్ల సమ్మెను బలపరుస్తూ ప్రకటించింది.

ప్రభుత్వ నర్సుల సర్వసభ్య సమావేశం జూనియర్ డాక్టర్ల సమ్మెను బలపరుస్తూ తీర్మానించింది.

పుదుచ్చేరి, మార్చి 11: కేంద్ర ఆరోగ్య సర్వీసుల మాజీ డైరెక్టరుజనరలు డాక్టరు పి. కె. దొరైస్వామి గుండెపోటుతో నేటి సాయంత్రం యిక్కడ మరణించారు. ఆయన యిక్కడ చికిత్స పొందుతున్న తన అల్లుని చూడడానికై 6 వ తేదీన వచ్చారు.

బీహార్ శాసనసభ సమావేశం బహిష్కరణకు ప్రతిపక్షాల నిర్ణయం

పాట్నా, మార్చి 12 : ఈనెల 18వ తేదీ నుంచి ప్రారంభం కానున్న బీహార్ శాసనసభ బడ్జెట్ సమావేశాన్ని దాదాపు అన్ని ప్రతిపక్షాలు బహిష్కరించేసూచనలు కనిపిస్తున్నవి

సమావేశాన్ని బహిష్కరించ దలచినట్లు సి. పి. ఐ., జనసంఘాలు ఇంతకు ముందే తమ నిర్ణయాన్ని ప్రకటించగా పాతకాంగ్రెస్, సోషలిస్టుపార్టీలు దీనికి మద్దత్తుగా మొన్న రాత్రి తమ నిర్ణయాన్ని వెల్లడించాయి. సంయుక్త సోషలిస్టు పార్టీకూడా వీరితో చేతులు కలపవచ్చు.

రాష్ట్రంలో నానాటికిపెరిగిపోతున్న ధరలు, నిరుద్యోగం, అవినీతి, శాంతిభద్రతల క్షీణత— వీటికి నిరసనగా ప్రతిపక్షాలు ఈ చర్యను తలపెట్టాయి.

మార్చి 18 న శాసనసభ సభ్యులను గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారేను ఘెరావ్ చేయాలని బీహార్ విద్యార్థి కార్యాచరణ సమితి కూడా నిర్ణయించినది.

నెల్లూరు శ్రీ రంగనాథ స్వామి రథోత్సవం

నెల్లూరు, మార్చి 12 నెల్లూరు శ్రీ రంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు మార్చి 10 వ తేదీన యిక్కడ ఆలయంలో ముగిశాయి. రథోత్సవంనాడు అశేష ప్రజానీకం హాజరై శ్రీ స్వామివారిని సందర్శించారు.

గోపురం వీధిలో మార్చి 10వ తేదీ ఉదయం రథం సాగుతుండగా, దానిని లాగడానికి ఉన్న రెండు ఇనుపగొలుసుల్లో ఒకటి మొదట తెగిపోయి, రథంగుమ్మానికి అంతరాయం ఏర్పడిందిగానీ, ప్రమాదంవల్లతం జరగలేదు. దాదాపు ఒక గంట తరువాత ఈ గొలుసును బాగుచేసి రథాన్ని కదిలించారు.

రథం మళ్ళీకొద్దిదూరంవెళ్ళేసరికి, రథంమీద బంగారు పూతపూసినకలశంఉన్నకొయ్య విరిగిపోవడంతో, ఆకలశం ఒక ప్రక్కగాపడిపోయింది. దానిని మరమ్మత్తు చేయడానికి మళ్ళీ రథాన్ని కొంతసేపు ఆపుచేయవలసి వచ్చింది. ఈరెండు సంఘటనలు యిలా జరగడం శ్రీ రంగనాథస్వామి ఆలయ చరిత్రలో యిదే మొదటిసారి.

ఈరెండు సంఘటనలను చూసినభక్తులు చాలా ఆశ్చర్యపడ్డారు. లైసెన్సు నిబంధనల క్రింద రథాన్ని నడపడానికి పబ్లిక్‌వర్క్సు శాఖ అధికారి ఏవిధంగాఅర్హతపత్రాన్ని యిచ్చారో అని కూడా ప్రజలు ఆశ్చర్యాన్ని వెలిబుచ్చారు. రథం బయలుదేరిన చోటునుండి 200 గజాల మేరలో రథానికి ఏర్పడిన అనర్థాలవల్ల భక్తులు విస్మయాన్ని, భయాన్ని వ్యక్తం చేశారు.

ప్రొఫెసర్ జె వెంకటేశ్వర్లు షష్టిపూర్తి

విశాఖపట్నం, మార్చి12. ఆంధ్ర యూనివర్శిటీ బోటనీసెమినార్ హాలులో నిన్న జరిగిన ప్రొఫెసర్ జె. వెంకటేశ్వర్లు షష్టిపూర్తి ఉత్సవంలో పలువురు ప్రముఖులు ఆయన బోటనీ శాఖకు చేసిన సేవలను ప్రస్తుతిస్తూ ప్రసంగించారు. వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య శ్రీ వెంకటేశ్వర్లు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. ప్రొఫెసర్ బి. సుందరరామారావు అధ్యక్షతన సభ జరిగింది. శ్రీ వెంకటేశ్వర్లు విద్యార్థి సర్వోన్నత సంపాదకత్వాన్ని, బి. ఆర్. వి ప్రసాదరావు వారి... పొందారని వక్తలు చెప్పారు. డాక్టర్ వి. శేషాచలం సన్మాన పత్రంసమర్పించారు. డాక్టర్ కె. వి. ఎస్. రావు మెమెంటో బహూకరించారు. ప్రొఫెసర్లు టి. శివరామయ్య, బి. పర్వేశ్వరరావు, ఎం. గోపాల కృష్ణారెడ్డి, వి. ఎస్. రామదాసు, బి.రామచంద్రరావు, వి. ఎస్. రావు, వి. ఎస్. గణపతి, ఎం. లక్ష్మీకాంతం, కె. వి. ఉమ్మయ్య, వి. వి.బైరెడ్డి, సూర్యనారాయణ, పానుగంటి నరసింహారావు సాహిత్యా.... (ఎం. వి.)

ఆఫీస్ ఆఫ్ ది సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్లుయు. డి. టి బి. పి. హెచ్. ఎల్. సి. సర్కిల్, అనంతపూర్

సవరణ నెం. 909 ఎం. తేది 2-3-1974

విషయం: చిట్ టెండరు నోటీసుకు సవరణ.
రిఫరెన్సు: 274 ఎం నెంబరు గల 23—1—1974 తేదీనాటి యీ ఆఫీసు చిట్ టెండరు నోటీసుకు

సవరణ

పైన పేర్కొనబడిన చిట్ టెండరు నోటీసు నెంబరుకు క్రింది సవరణ జారీ చెయ్యబడినది.

పనిపేరు: వాటర్‌బవుండ్ మెకాడమ్ రోడ్లు వేయుట.

వరుస నెం.	ఐటం.	ప్రచురించ బడినది	ఇప్పుడు చదువవలసినది
1.	టెండరుషెడ్యూలు కొరకు దరఖాస్తులు స్వీకరించు తుదితేదీ.	21.2.74	26.3.74
2.	ఏతేదీనుంచి టెండరుషెడ్యూలు వప్పుడు చెయు బడేదీ.	1.3.74 నుంచి 4.3.74 వరకు	2.4.74 మరియు 3.4.74
3.	టెండర్లు తెరుచుతేదీ	7.3.74	8.4.74

ఇతర వివరాలలో మార్పులేదు.

(సం) ఎ. నబీసాహెబ్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్లుయు. డి. టిబిపి. హెచ్‌ఎల్‌సి. సర్కిల్, అనంతపూర్.

ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటు టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ

వేలం నోటీసు

గోకవరం వాస్తవ్యులు శ్రీ అరిగెల వెంకటప్పగారి నుంచి రావలసిన ఆదాయపు పన్ను బకాయి వసూలు నిమిత్తం వారికి చెందిన ఈ దిగువ స్థిరాస్తి ది.15—3—74, మధ్యాహ్నం 2—00. గంటలకు, రాజమండ్రి, ఇన్‌కమ్ టాక్సు ఆఫీసువద్ద, ఇన్‌కమ్‌టాక్సుఇన్‌స్పెక్టర్, టాక్సు రికవరీ ఆఫీసు, విశాఖపట్నంవారిచే బహిరంగముగా వేలం వేయబడును

ఆస్తి షెడ్యూలు

గోకవరం గ్రామములోని ఈ దిగువ వ్యవసాయ భూములు

సర్వే నెం.	విస్తీర్ణము
277/2	2 ఎ. 37 సెం. (లేదా 95908 హెక్టారులు)
286/2	2 ఎ. 99 సెం. (లేదా 1.10999 హెక్టారులు) లో 2ఎ. 49 సెం. (లేదా 1.00765 హెక్టారులు)
287	7 ఎ. 23 సెం. (లేదా 2.92563 హెక్టారులు) లో 5 ఎ. 73 సెం. (లేదా 2.31882 హెక్టారులు)
మొత్తము:	12. ఎ. 59 సెం. (లేదా 5.09492 హెక్టారులు) లో 10.ఎ. 59 సెం. (లేదా 4.28556 హెక్టారులు).

సదరు నెంబర్లు పూర్తి నెంబర్లు అయివున్నవి.

గమనిక: పై భూములు శ్రీ కంచర్ల నారాయణరావు గారి తనఖాకు లోబడి వేలము వేయబడును.
తనఖా అసలు వడ్డీలు రు14,141—50 పైసలు

వేలం షరతులు: పన్నులు: వారు టాక్సురికవరీ ఆఫీసరు, విశాఖపట్నం టాక్సురికవరీ ఆఫీసు, విజయవాడ వారిని సంప్రదించవచ్చును.

(సం) ఎ. సుబ్బారావు, టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ

విజయవాడ—2, తేది 7—2—1974.

దక్షిణ మధ్య రైల్వే

వేలం అమ్మకం నోటీసు

లాస్ట్ ప్రాపర్టీ ఆఫీసువద్ద పడివున్న వస్తువులు, స్టేషనులవద్ద డెలివరీ యివ్వబడని కన్‌సైన్‌మెంట్ల వేలం అమ్మకం—ప్రతిస్టేషను ఎదుట సూచించబడిన తేదీలలో జరుపబడును. అన్ని వేలంలు ఉదయం 10—00 గంటలకు ప్రారంభ మగును.

విజయవాడ పార్శిల్ ఆఫీసు	25.3.74 మరియు	26.3.74
విజయవాడ/గుడ్సుషెడ్/తారాపేట ,, ఎం. ఎ. సైడింగ్ బోగ్గు	27.3.74 మరియు	28.3.74
రాజమండ్రి పార్శెల్ ఆఫీసు మరియు గుడ్సుషెడ్	29.3.74	
గిద్దలూరు—వంటచెరకు	30.3.74	

షరతులకు, నిబంధనలకు స్టేషన్ సూపరింటెండెంట్ విజయవాడను, ఆయా స్టేషన్‌మాస్టర్లను సంప్రదించవచ్చును.

డివిజనల్ సూపరింటెండెంట్, విజయవాడ.

ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్‌వర్క్సు డిపార్ట్‌మెంట్, ప్రాజెక్టు విభాగము పోచంపాడు-ప్రాజెక్టు

TENDER NOTICE No. 16|GVC.iv|73-74

క్రింది పనులకు ఇటువంటి భారీపనుల నిర్వహణలో తగు అనుభవంకల క్లాసు 1, 2 లకు చెందిన రిజిష్టర్డు కంట్రాక్టరులనుండి తగు అనుభవంకల పేరుపొందినఫరంల నుంచి సీలువేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

వరుస నెం.	పనివివరము.	సుమారుగా పనివిలువ రూపాయలలో	1⅓%వంతున ఎర్నెస్టుమనీ ధరావతు రూపాయలలో	వావను యివ్వబడని టెండరు ఖరీదు (అమ్మకం పన్నుసహా)	పూర్తి చేయు గడువు
1.	2.	3.	4.	5.	6
కంట్రాక్టు 1 :					
1.	జిఎన్ మెయిన్ కెనాల్ పోచంపాడు ప్రాజెక్టు డి/83 బ్రాంచి కెనాల్‌కు చెందిన డి/83—బి డిస్ట్రిబ్యూటరీకి మట్టి త్రవ్వకంపని, గట్టు వేయుట కిమీ 0.0 నుంచి 6.40 (మై 0/0 నుంచి 4/0 వరకు)	5,73,140	8,598	70.04	12 నెలలు
2.	జిఎన్ మెయిన్‌కెనాల్ పోచంపాడు ప్రాజెక్టు డి/83 బ్రాంచి కెనాల్‌కు చెందిన డి 83—బి డిస్ట్రిబ్యూటరీకి మట్టి త్రవ్వకంపని, గట్టు వేయుట కిమీ. 6.40 నుంచి 16.00 (మై 4/0 నుంచి 10/0 వరకు)	5,26,500	7,898	70.04	12 నెలలు

2 పై పనికి కాంట్రాక్టు లంపుసమ్ అంప్సన్.

3 ఏ) టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసులో 1—4—1974 నుంచి ఆఫీసు పనిచేసే అన్ని రోజులలోను చూడవచ్చును. ఈ డాక్యుమెంట్లు 9.4.1974 నుండి 11—4—1974 వరకు అమ్మకానికి లభించగలవు. టెండరు డాక్యుమెంట్లు కొనం వాటి ఖరీదును పే అండ్ అక్కౌంట్స్ ఆఫీసర్, ఎల్‌ఎండి, కాలనీపేర తీసుకొన్న డిమాండు డ్రాఫ్టుతో జతపరచి దరఖాస్తులు 4—4—1974 వరకు స్వీకరించబడును. టెండరు డాక్యుమెంట్లు ధర జతపరచ బడని దరఖాస్తులు, 4—4—1974 కు పిమ్మట అందిన దరఖాస్తులు తిరస్కరించ బడగలవు. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఏస్థితిలోను వాపసు యివ్వబడదు.

టెండరు షెడ్యూల్సు 11—4—1974 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు సప్లయి చెయ్యబడును.

4 టెండర్లు 16—4—1974 తేదీన మధ్యాహ్నం 3 గంటలవరకు దిగువ సంతకందారుచే స్వీకరించబడి అవి అదేరోజున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

5 ఏ) ఎర్నెస్టుమనీ ధరావతు (ఇ. ఎం. డి) పైన సూచించబడిన విధంగా పే అండ్ అక్కౌంట్స్ ఆఫీసర్ ఎల్‌ఎండి కాలనీ, కరీంనగర్ జిల్లా ఏ. పి. పేర రెవెన్యూ డిపాజిట్సు పద్దుకు జమకట్టవలెను.

బి) చీఫ్ ఇంజనీర్, పిడబ్లుయుడి పోచంపాడు ప్రాజెక్టు, హైదరాబాద్ వద్ద రు. 50 000 (యాభై వేల రూపాయలు మాత్రం) రొఖంగాని, లేదా బ్యాంకు, గ్యారంటీ గాని డిపాజిట్ చేసే టెండరుదారులు పైనచెప్పినట్లు 1⅓ గాక 1% చొప్పున గరిష్ఠంగా రు 75,000—కు లోబడి ఎర్నెస్టుమనీ చెల్లించే కన్సెషన్ యివ్వబడుతుంది.

6 ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను పాక్షికంగా గాని పూర్తిగాగాని ఏ కారణాలు తెలుపకనే తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకుకలదు.

(సం) ఎ. సత్తార్ ఖాన్, సూపరింటెండింగ్ ఇంజనీర్ పి. డబ్లుయు. డి., జిసి. 4 ఎల్ ఎం. డి. కాలనీ, కరీంనగర్‌జిల్లా, ఏ. పి.

ఎల్ ఎం‌డి కోలనీ, కరీంనగర్, 7—3—1974.

ఇద్దరు ఇసిఇ పైనే ఆధారపడతారు

ఇసిఇ మోటార్లు పరిశ్రమకు, వ్యవసాయానికీ ఉపకరిస్తాయి

ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ అండ్ ఎక్విప్‌మెంట్ కో., లిమిటెడ్.

18, కానాన్ స్మిత్ రోడ్, గోపాలపురం, మద్రాసు-6.

43 వ డ్రా
రాజస్థాన్ స్టేట్ లాటరీస్

డ్రా తేది 26-4-74

మొదటి బహుమతి (1)

రు. 2,50,000 (అన్ని సీరీస్‌కు ఉమ్మడి)

రెండవ బహుమతి (5) ఒక్కొక్కటి రు. 100,000 (ప్రతి సీరీస్‌లోను ఒకటి)

మూడవ బహుమతి (5) ఒక్కొక్కటి రు. 10,000 (ప్రతి సీరీస్‌లోను ఒకటి)

నాలుగవ బహుమతి (15) ఒక్కొక్కటి రు. 1,000 (ప్రతి సీరీస్‌లోను మూడు)

కన్సొలేషన్ బహుమతులు (12000) వెయ్యికిమూడు ఒక్కొక్కటి రు 50—

30 రోజులు డెయిలీ డ్రాలు

ప్రతిరోజూ 5 బహుమతులు ఒక్కొకటి రు. 500 —

రోజూ 20 కన్సొలేషన్ బహుమతులు ఒక్కొకటి రు. 50 —

20 ఆదివారపు బహుమతులు: ప్రతి ఆదివారం 5. ఒక్కొక్కటి రు. 1,000

స్పెషల్ బహుమతులు (5) ఒక్కొకటి రు. 10,000 —

డెయిలీ డ్రా బహుమతులు ఆధారంగా.

మొత్తం బహుమతులు 12801 టిక్కెటు 1కి రు. 1/-

జారీచేసినది:

డైరెక్టర్ స్మాల్ సేవింగ్స్ అండ్ స్టేట్ లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

ఉక్కును పొదుపుచేస్తే ఏడాదికి ఒక కర్మాగారం

శ్రీనివాసన్ కమిటీ సూచన

న్యూఢిల్లీ, మార్చి 12 దేశంలో ఉక్కు వినియోగంలో పెద్ద ఎత్తున పొదుపు చేసినట్లయితే, ఉక్కు దిగుమతిని నిలిపి వేయడమేగాక, ప్రతిఏడాది ఉక్కు ఫ్యాక్టరీని ఏర్పాటు చేసుకో వచ్చునని, కేంద్ర ఉక్కు, గనులమంత్రిత్వశాఖ ఏర్పాటు చేసిన శ్రీనివాసన్ కమిటీ అభిప్రాయం వెలిబుచ్చింది.

ఉక్కును మరింత సక్రమంగా సమర్థవంతంగా వినియోగించుకోడానికి చర్యలు సూచించడానికై ఈ కమిటీని ఏర్పాటుచేశారు. ఇటీవలనే ఈ కమిటీ తన నివేదికను ఉక్కు శాఖ మంత్రికి సమర్పించింది.

ఈ కమిటీ తన నివేదికలో స్వల్ప కాలిక, దీర్ఘకాలిక చర్యలను సూచించింది. ఉక్కుకు ప్రత్యామ్నాయంగ సిమెంటు, కలప, పాలిథిన్‌ను విస్తృతంగా ఉపయోగించాలని, ఉక్కు ఉత్పత్తుల ఉత్పత్తి విధానాన్ని సవరించాలని కమిటీ సూచించింది. కమిటీ నివేదికను ఉక్కు మంత్రిత్వశాఖ పరిశీలిస్తున్నది. ఈ చర్యల్ని గనుక అమలు జరిపినచ్చే 5 సంవత్సరాలలో 75లక్షలటన్నుల ఉక్కును పొదుపు చేసుకోవచ్చును. రెండు మూడేళ్లలో 50 లక్షల టన్నులఉక్కు పొదుపు చేసుకోవచ్చును. ఉక్కు వినియోగంలో వ్యయకర్తనం వల్ల సంవత్సరానికి రు 300 కోట్లు పొదుపు చేసుకోవచ్చును.

తిరుపతిలో జిల్లా ప్రణాళికపై సదస్సు

తిరుపతి, మార్చి 12: అన్ని దశలలో జరిగే అభివృద్ధి కార్యక్రమాలలో ప్రజలు పాల్గొనాలని, పరకాల్వ గ్రామంలోని యువకులు సాధించిన అభివృద్ధిని యితర ప్రాంతాలలో సాధించడానికి అవకాశాలు గలవని, జిల్లా గనక ఈ ప్రణాళికా నిర్వహణను గుర్తించినట్లయితే జిల్లాపరిషత్ దీని అభివృద్ధికి తగినచర్యలు తీసుకోవాలని, అందుకు తగిన వస్తు సామగ్రి సరఫరాకూడా చేయాలని తిరుపతిలో శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సెలర్ డాక్టర్ జగన్నాథరెడ్డి 6 వ తేదీన సెనేట్ హాలులో జిల్లా ప్రణాళికపై మూడురోజుల పాటు జరిగిన సదస్సుకు అధ్యక్షతవహిస్తూ చెప్పారు. గ్రామీణ ప్రాంతాలలో జరగవలసిన అభివృద్ధి కార్యక్రమాలు నిర్మాణాత్మకంగా జరగాలని ఆయన విజ్ఞప్తి చేశారు అనావృష్టి, ధరల పెరుగుదల, జనాభా పెరుగుదల మున్నగు విషయాలలో నిరోధక చర్యలు గైకొనాలనిఆయనఅన్నారు. ప్రొఫెసర్ పి. ఆర్. పథక్ సదస్సుకు ప్రారంభోత్సవం చేశారు. అయిదవ ప్రణాళికలో వ్యవసాయ రంగం అభివృద్ధికి తగిన కృషి జరగాలని ఆయన చెప్పారు. శ్రీ పి. సత్యనారాయణ వందన సమర్పణ చేశారు. (ప్ర. వి.)

న్యూఢిల్లీ, మార్చి 12 విద్యుత్కేంద్రాలకు అవసరమైన బొంయిలర్ల విషయంలో ఇండియాలోని ప్రవాణాలకు, అంతరాతీయ ప్రవటణాలకు పొంతన కుదిర్చే విషయాన్ని పరిశీలించడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించినట్లు విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె.సి. పంత్ నేడు రాజ్యసభలో తెలిపారు.

రైల్వే ఉద్యోగులందరినీ పారిశ్రామిక వర్కర్లుగా పరిగణించాలి

బోనస్ చెల్లించాలని, కరవు భత్యం పెంచాలని పిలుపు
భద్రాచలం-కొవ్వూరు రైలుమార్గం వేయాలని సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయువాడ, మార్చి 12: రైల్వే ఉద్యోగుల నందరినీ పారిశ్రామిక వర్కర్లుగా పరిగణించి వారికి పూర్తి ట్రేడ్‌యూనియన్ హక్కుల నివ్వాలనీ, రోజుకు వారి పనిగంటలు 8 గంటలు మించరాదనీ, శాస్త్రీయ పద్ధతిలో ప్రతి ఉద్యోగి విధులు సృష్టీకరించాలనీ, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన హెచ్. ఎం. టి. మొదలగు సంస్థల వర్కర్లతో సమానంగా కనీసవేతనం యివ్వాలనీ, జీవనవ్యయ సూచికతో కరవుభత్యం కలిపి ప్రతి ఆరునెలలకు ఒకసారి నాలుగు పాయింట్లు పెరిగినపుడల్లా కరువు భత్యం పెంచాలనీ, 1971—1972 లకు ఒకనెలజీతం చొప్పున బోనస్‌గా ప్రకటించాలనీ, క్యాజుయల్ రైల్వే ఉద్యోగులను ఖాయం చేయాలని, తగినంతగా సబ్సిడి ధరలపై ఆహారధాన్యాలు సప్లయి చేయాలని, అణచివేత చర్యలు ఉపసంహరించాలని కోరుతూ వివిధ రైల్వే ఉద్యోగుల యూనియనుల ప్రతినిధులతో ఏర్పడిన సమన్వయ సంఘం ఏప్రిల్ 10 నుండి సమ్మె చేయాలని పిలుపు నిచ్చింది.

దక్షిణ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య ఈవిషయాన్ని నేడిక్కడ తెల్పుతూ సమ్మెకు ముందు ఏప్రిల్ 2 నుండి 8 వరకు వారం రోజులు కోర్కెలవారం పాటించగలమన్నారు. ఆరోజులలో వూరేగింపులు, ప్రదర్శనలు, సమావేశాలు జరుగుతవి. ఏప్రిల్ 8 న జోనల్, డివిజనల్ కార్యాలయాల వద్ద ప్రదర్శనలు జరుగుతాయి.

మజ్దూర్ యూనియన్ లోగడ విజయువాడ మద్రాసు రైల్వే విద్యుద్దీకరణ, విజయువాడ వ్యాగన్ రిపేరు వర్కుషాపు, నడికూడి—బీబీ నగర్ రైలుమార్గం, గుంటూరు —మాచర్ల మార్గం బ్రాడ్‌గేజిగా మార్పు మొదలగు వాటికోసం పోరాడి విజయం సాధించినదనీ శ్రీ చైతన్య తెలిపారు.

వివిధ రైల్వే ప్రాజెకులకు నిధుల కేటాయింపు

నడికుడి—బీబీనగర్ రైలుమార్గం నిర్మాణానికి రు. 13.47 కోట్లు ఖర్చవుతుందనీ, ప్రస్తుత సంవత్సరానికి రు. 15 లక్షలను ప్రారంభ పనులకై మంత్రిత్వ శాఖ కేటాయించినదని తెలిపారు. గుంటూరు—మాచర్ల మార్గం బ్రాడ్‌గేజుగామార్చునకురు. 8.2 కోట్లు ఖర్చవగలదనీ, ఇందునిమిత్తం 1974—75 సంవత్సరానికి రు. 23 లకలు కేటాయించారనీ, విజయవాడ వ్యాగన్ రిపేరు వర్కుషాపునకు రు. 18 కోట్లు ఖర్చవుతుందనీ, అందులో రు. 1.20 కోట్లునుంజూరయినవని ఆయన వెల్లడించారు.

భద్రాచలం — కొవ్వూరు రైలు మార్గం నిర్మించాలని తమ యూనియన్ కేంద్రంపై ఒత్తిడి తీసుకురాగలదని ఆయన చెప్పారు. ఈమార్గం వడితేవిశాఖ—హైదరాబాదునగరాల మధ్య దూరం తగ్గి విశాఖ ఉక్కు కర్మాగారం, భద్రాచలం, ఏజెన్సీప్రాంతం, కొత్తగూడెం, కాకినాడ ఎరువుల ఫ్యాక్టరీ—మొదలగునవి అభివృద్ధి చెందడానికి అవకాశం కలుగగల దన్నారు.

గుంటూరు నుండి గుంతకల్లుకు బ్రాడ్‌గేజి మార్గం నిర్మించాలని కూడ తాము ఈఏడాది కోరనున్నట్లు శ్రీ చైతన్య తెలిపారు.

ఫిలిమ్స్ డివిజనులో 'న్యూస్‌రీల్' నిర్మాణం నిలిపివేసే సూచన

హైదరాబాద్, మార్చి 12: రానున్న పది సంవత్సరాలలోను టి. వి. అభివృద్ధిచెంది దైనందిన వార్తలపై చిత్రాల ప్రదర్శన జరుగనున్న దృష్ట్యా ఫిల్మ్స్ డివిజన్‌లో "న్యూస్‌రీల్" నిర్మాణాన్ని నిలుపుచేయవలసి వస్తుందని,ంటు డివిజన్ కంట్రోలర్ శ్రీ కె. ఎల్. ఖండ్‌పూర్ నేడిక్కడ సూచనప్రాయంగా తెలియ జేశారు.

రాష్ట్ర ఫిల్మ్స్ వాణిజ్య మండలి సమావేశంలో ఆయన ప్రసంగించారు.

అయితే డాక్యుమెంటరీల నిర్మాణంమాత్రం కొనసాగుతుందని ఆయన అన్నారు.

24 న తెలుగు ప్రజల సమైక్యతా దినం

హైదరాబాద్, మార్చి 12: సమత రచయితల సంఘం మార్చి 24 న తెలుగు ప్రజల సమైక్యతా దినం జరపాలని నిర్ణయించింది. ఈ సందర్భంగా తెలుగు మాట్లాడే ప్రజల సమైక్యత' అనే అంశంపై వియ వాస్యరచన పోటీలను నిర్వహించనున్నది. విజేతలకు ఉగాదిరోజున సమత బహుమతులను గేందజేస్తారు. బహుమతులు పొందిన వ్యాసాలను, వీరేశలింగం పంతులు 127 వ జన్మదినోత్సవ సందర్భంగా వెలువడనున్న సావనీర్‌లో ప్రచురిస్తారు.

హైదరాబాద్‌లో వృద్ధ స్త్రీ దారుణ హత్య

హైదరాబాద్, మార్చి 12: సోమాజీగూడాలో తన యింటిలో నిద్రిస్తున్న 65 వృద్ధ స్త్రీని నిన్నరాత్రి ఎవరో పొడిచి దారుణంగా హత్య చేశారు.

రామక్కఅనే యీ ముదుసలి యింటిపై దాడిచేసి, దొంగతనం చేయబూనిన దుండగులుఎవరో యీ హత్యచేసి వుంటారని పోలీసులు వూహిస్తున్నారు. పోలీసులు దర్యాప్తు జరుపుతున్నారు

హైదరాబాద్ - తిరుపతి రైలు సర్వీసుకై విజప్తి

హైదరాబాద్, మార్చి 12: హైదరాబాద్ నుండి తిరుపతికి ఒక డైరక్టు రైలు సర్వీసును ప్రారంభించాలని లేదా తిరుపతి వెళ్ళడానికి గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌కు డైరెక్టు బోగి అను కలపాలని శాసన సభ్యుడు, తిరుపతి—తిరుమల దేవస్థానంబోర్డు సభ్యుడు శ్రీ ఎల్. నారాయణ కేంద్ర రైల్వే మంత్రికి విజ్ఞప్తి చేశారు.

ఈ విషయంపై కేంద్ర రైలే మంత్రి శ్రీ నారాయణకు హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

రైల్వే యూనియన సమాఖ్య ఏర్పాటుకు అవకాశం

హైదరాబాద్, మార్చి 12: ఢిల్లీలో మార్చి 14, 15 తేదీలలో జరుగనున్న రైల్వే ఉద్యోగుల యూనియన్‌ల ప్రప్రథమ సదస్సులో అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ అధ్వర్యంలో రైల్వే యూనియన్ సమాఖ్య ఏర్పాటు అయ్యే సూచన కనిపిస్తుంది.

ఫిబ్రవరిలో జరిగిన రైల్వే ఉద్యోగుల జాతీయ సదస్సులో నిర్ణయించిన కార్యాచరణ కార్యక్రమాన్ని గూర్చి ఢిల్లీ సదస్సు చర్చించి దానిని ఆమోదించగలదని దక్షిణ మధ్య రైల్వే కార్మికుల సంఘం కార్యదర్శి శ్రీ వి. సత్యనారాయణ చెప్పారు.

ఖమ్మంలో సిటీబస్సు రూట్ల ప్రారంభోత్సవం

ఖమ్మం, మార్చి 12: ఖమ్మంలో నాలుగు రూట్లలో సిటీబస్సు సర్వీసులకు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారధి ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పి. నాగేంద్రరావు అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్తు అధ్యక్షుడు శ్రీ ఆర్. భువనసుందరరెడ్డి; శ్రీ రజాబఅలీ, శ్రీ కత్తుల శాంతయ్య, శ్రీ కె. కృష్ణారెడ్డిలు ప్రసంగించారు. శ్రీ పి. కేశవులు వందన సమర్పణ చేశారు.

ఈ నాలుగు రూట్లలో 8 బస్సులుతిరుగుతాయి. గత నాలుగు సంవత్సరాలుగా ఖమ్మం ప్రజలు చేస్తున్న ఆందోళన ఇప్పటికి ఫలించినందుకు వారు అభినందించారు.

స్టాంపు వర్తకుని అరెస్టు

హైదరాబాద్, మార్చి 12: వాడిన స్టాంపులను క్రొత్తగా మార్చి వాటిని తిరిగి విక్రయిస్తున్న ఒక స్టాంపు వ్యాపారిని పోలీసులు మొన్న నిర్బంధించారు.

సాదుర్ రెహ్మాన్ అనే స్టాంపు వర్తకుడు నగరంలో వివిధ కార్యాలయాలలోని పాత రికార్డులనుండి స్టాంపులను పోగుచేసి, వాటిపై ఉన్న సంతకాలను చెరిపివేసి, వాటిని తిరిగి విక్రయిస్తున్నట్లు తెలుస్తున్నది.

నగర క్రైం విభాగం అధికారులు రెహ్మాన్ దుకాణం నుండి రు. 2,000 ఖరీదు చేసే స్టాంపులను స్వాధీనం చేసుకున్నారు.

డివిజనల్ డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎ. రఘునాథరెడ్డి; డిటెక్టివ్ సబుఇన్‌స్పెక్టర్ శ్రీ ఎం.ఎ. రసూలి ఈ కేసును దర్యాప్తుచేశారు.

బంగారు నెక్లెసు అపహరణ

హైదరాబాద్, మార్చి 12: కడప జిల్లాలో కోడూరు గ్రామంలోగురువారంనాడు కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ఒక స్త్రీని కొట్టి ఆమె మెడలోని బంగారు నెక్లెస్‌ను అపహరించారు. దొంగలు జయమ్మ అను ఆమె మెడలోని 205 తులాల బరువుగల బంగారు గొలుసును లాక్కొని వెళ్ళినట్లు తెలిసింది. ఆమె కేకలు వేయగా దొంగలు ఆమెను కొట్టారు. ఆమె భర్త, కొడుకు అక్కడకు రాగా వారిని కూడా కొట్టి దుండగులు పారిపోయారు.

వృద్ధాప్యంలో విద్యాభిలాష

తిరుపతి, మార్చి 12: సెంట్రల్ బోర్డు ఆఫ్ రెవెన్యూ ఛైర్మన్ పదవినుండి విరమించిన శ్రీ ఇ. ఎస్. కృష్ణమూర్తి — శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయం సంస్కృతం ఎం. ఎ. ప్రీవియస్ పరీక్షకు చదివి ఉత్తీర్ణులైనారు. ఆయన ఇప్పుడు ఫైనల్ పరీక్షకు చదువుతున్నారు. ఆయన వయస్సు 70. శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం వీనయసువార్లైనాసరె ప్రైవేటుగా పరీక్షలకు హాజరు కావడానికి అనుమతించడం వల్ల ఈ అవకాశం ఆయనకు కలిగింది. ఆయన పి. హెచ్. డి. కి తనపేరు రిజిస్టరు చేయించుకోవాలని ఆభిలషిస్తున్నారు.

విశాఖ సిటీబస్సు రేట్లు పెంపుదలకై విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 12: బస్సుల విడిభాగాలు, పెట్రోలు తదితర ఆయిల్ ధరల పెరుగుదల, మోటారు వాహనాలపై పన్ను పెరుగుదల, మొదలగు కారణాల వలన సిటీబస్ చార్జీలు పెంచాలని ప్రభుత్వాన్ని కోరుతూ సిటీబస్సు యజమానుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఒక ప్రకటనచేశారు. బస్సుచార్జీలు పెంచనియెడల త్వరలో బస్సు యజమానులు నష్టాలు సహించడం విరమించుకోవచ్చునని వారన్నారు.

కేంద్రంసహాయ పడకపోతే ఫ్లైయింగ్ క్లబ్ మూసివేత

హైదరాబాద్‌లో శ్రీ జె. డి. ఇటాలియా వెల్లడి

హైదరాబాద్, మార్చి 12: విమాన ఇంధనం ధర పెరగడంవల్ల ఆంధ్రప్రదేశ్ ఫ్లైయింగ్ క్లబ్ ఆర్థికంగా అనేక ఇబ్బందులకు గురి అవుతున్నదని కేంద్ర ప్రభుత్వం ఈ నెలాఖరులోగా తగిన సహాయం చేయకపోతే క్లబ్‌ను మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడుతుందని క్లబ్ గౌరవ కార్యదర్శి స్క్వాడ్రను లీడర్ (రిటైర్డ్) జె. డి. ఇటాలియా నేడిక్కడ తెలియజేశారు.

ఫ్లైయింగ్ క్లబ్‌కు గతసంవత్సరం రు 1 లక్ష నష్టం వచ్చిందని ఇంధనంధర పెరిగిన పిమ్మట క్లబ్‌కు అదనంగా రు. 80 వేలు ఖర్చు అవుతుందని ఆయన చెప్పారు. గత నవంబర్‌లో ఇంధనంధర పెరిగిన పిమ్మట ఒక గంట ఫ్లైయింగ్‌కు రు. 25 పెంచారని ఇటీవల ఇంధనం ధర తిరిగి పెరిగిన కారణంగా మరో రు. 7 పెంచవలసి ఉంటుందని శ్రీ ఇటాలియా అన్నారు.

పౌరవిమానయాన డైరక్టర్ జనరల్ గంటకు రు. 121—50 చొప్పున నిర్ణయించిందని, ఫ్లైయింగ్‌క్లబ్‌లకు రు. 160 ఖర్చు అవుతున్నందున కేంద్ర ప్రభుత్వం గంటకు రు. 175 చొప్పున ఈ రేటును నిర్ణయించాలని శ్రీ ఇటాలియా చెప్పారు.

వసంతపూర్‌లో ఇరిగేషన్ బావులకువిద్యుత్ మోటార్లు

హైదరాబాద్, మార్చి 12 హనుమకొండ పంచాయతీ సమితిలో వసంతపూర్ గ్రామంలో ఇరిగేషన్ బావులకు ఎలక్ట్రిక్ మోటార్లకు గత సోమవారంనాడు తెలంగాణా ప్రజా సమితి శాసనసభుడు శ్రీ టి. పురుషోత్తమరావు ప్రారంభోత్సవం చేశారు.

ఈ సందర్భంగా శ్రీ పురుషోత్తమరావు మాట్లాడుతూ వర్ధన్నపేట నియోజకవర్గంలో 6 గ్రామాలు తప్ప మిగతా అన్ని గ్రామాలను విద్యుదీకరణం చేయడం జరిగిందని, ఆ గ్రామాలకు కూడా విద్యుత్ సప్లయికి కృషి జరుగుతున్నదని అన్నారు.

ఇరిగేషన్ బావులక్రింద ఎక్కువవాణిజ్య పంటలను పండించ వలసిందిగా హనుమకొండ పంచాయతీసమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. సత్యనారాయణ రైతులకు సలహా ఇచ్చారు. రైతు శ్రీ ఇ. ఈశ్వరయ్య వందన సమర్పణ చేశారు.

8 మంది అక్రమ వ్యాపారుల అరెస్టు

హైదరాబాద్, మార్చి 12: నిత్యావసర వస్తువుల సరఫరా, సర్వీసు నిబంధనలకు అతిక్రమించి వ్యాపారం చేశారన్న ఆరోపణపై ఖమ్మం జిల్లాలో ఆరుగురు వర్తకులను అరెస్టు చేశారు. వీరిలో అయిదుగురిని శనివారంనాడు, ఆరవ వ్యక్తి, ఎరువుల వ్యాపారిని నిన్న అరెస్టు చేశారు.

ఇదే విధంగా మహారాష్ట్రకు అక్రమంగా పెద్దయెత్తున ఆహార ధాన్యాలను రవాణా చేస్తున్నారన్నఆరోపణపై నిజామాబాద్ జిల్లా సాతబ్బూరులో ఇద్దరిని గురువారంనాడు అరెస్టు చేశారు.

చిన్నరాంపల్లి గ్రామంవద్ద నాలుగు లారీలను ఆటకాయించినఫుడ్ భాగం అధికారులు రు. 89.325 విలువ చేసే బియ్యం బస్తాలను స్వాధీనం చేసుకున్నారు.

Electra

జనరేటింగ్ సెట్లు

1 కిలోవాట్ల నుండి 50 కిలోవాట్ల కెపాసిటి

అధికృత విక్రయదారులు: BATLIBOI బాట్లీబాయ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు: ఫోర్బ్స్ స్ట్రీట్, బొంబాయి-400 001

ఇండియా అన్ని ప్రాంతాలలోను బ్రాంచీలు, అసోసియేట్, ఏజెన్సీలు గలవు.

స్వే

చన్నీళ్లలో అతి తెల్లని ...

బొరాక్స్ ...

మృదువుగా ...

/Shilpi HPMA 54-3/73 tel

మదురా బట్టలతో తయారు చేయబడిన దుస్తులను ధరించేవారు నూటికి ఒక్కరే.

కొన్ని, అందరిగా ఎన్నిక చేసేవారే కాదుగా!

గొందరు ఫలానాదే కావాలంటారు. ముఖ్యంగా తమరు ధరించే బట్టల విషయంలో. కొంత, అటువంటి ప్రత్యేకతను నవమతార్పణంలో మదురా బట్టలదే అగ్రస్థానం. అద్భుతమైన నాణ్యతగల 'టెరిన్' మిశ్రిత నూలుబట్టలను 260 రకాల ఛాయలలో మదురా మిల్స్ సమర్పిస్తోంది. అంతేకాదు, ఎన్నో రకాల 'టెరిన్' మిశ్రిత షర్టింగులను కూడా. అన్నీ ఉత్తేజాన్ని కలిగించేవే. అన్నీ విలక్షణమైనవే. అన్నీ ప్రత్యేకతను చిందించేవే.

మదురా బట్టలు

మదురా మిల్స్ మదురై. దక్షిణ ఇండియా.

డిస్ట్రిబ్యూటర్స్: మదుర సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, బెంగుళూరు—9.

రిటెయిల్ షోరూమ్: చెట్టినాడ్ ఏజెన్సీ సి. 7, యూనిటీ బిల్డింగ్, జె. సి. రోడ్ బెంగుళూరు.

మధుర సౌత్ ఇండియా కార్పొరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ.

6-TEL

విశ్వవిద్యాలయాలు నడపడంలో 19 మరియు 20 ఏళ్ళ పసి పిల్లలకు* భాగం ఉండాలా?

*'పసిపిల్లవాడు' అన్న మాటను వాడినందుకు మీకు ఏమైనా అభ్యంతరం ఉంటే క్షమాపణలతోపాటు అందుకోండి మా అభినందలను కూడా. ఎందుకంటే. జీవితంలో పెరిగి మీరు మనిషిగా మారే క్షణం ఖచ్చితంగా అదే మరి, స్విష్ ప్లాటినమ్ ప్లస్‌తో గెడ్డం గీసుకునేందుకు హక్కును సాధించిన క్షణం కూడా అదే మరి.



ప్లాటినమ్ మరియు క్రోమియమ్ పొరలువల్లనీ, రెండు సార్లు సానపెట్టబడిన స్టెయిన్‌లెస్ స్టీల్ అంచు బ్లేడ్ చర్మాన్ని తెగనివ్వకుండా, చెక్కేయకుండా గెడ్డాలను సులభంగా తీసేస్తుంది.

స్విష్ ప్లాటినమ్ ప్లస్

గెడ్డాలు? ఎంతటి బిరుసైనవైనా సరే సులభంగా తీసివేయబడతాయి.

MCM/90/C/TEL

విటమిన్లు మరియు ఖనిజములు మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము

వారికి తగినన్ని లభిస్తున్నాయా?

విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబపు ఆరోగ్యము పాడవవచ్చును. అలసట, జలుబు, ఆకలి లేకపోవడము, నిరుత్సాహము, చర్మము మరియు పళ్ల బాధలు మొదలైనవన్నీ అవసరమైన విటమిన్లు మరియు ఖనిజముల లోపమువల్ల మామూలుగా కలుగుతాయి.

విటమిన్లు మరియు ఖనిజములతో సమృద్ధియైన ఆహారము లో కూడ ఉండవచ్చును. కనుక మీ కుటుంబములో ప్రతి ఒక్కరికి నిత్యమూ యీ అవసరమైన పోషక పదార్థములు లభించిన పరిమాణములో అందించుటకు, వారికి రోజూ ఒక విమ్‌గ్రాన్ బిళ్ల యివ్వండి.

విమ్‌గ్రాన్‌లో ముఖ్యమైన 11 విటమిన్లు మరియు 8 ఖనిజ పదార్థములు ఉన్నాయి. ఇనుము—రక్త వృద్ధికి, మెరుగుదనమును యిచ్చుటకు, కేల్షియమ్—ఎముకలను మరియు పళ్లను బలిష్టముగా చేయుటకు, విటమిన్ సి—జలుబు రాకుండా అడ్డుటకు, విటమిన్ ఎ—తేటయైన కళ్లు మరియు ఆరోగ్యమైన చర్మమునకు, విటమిన్ బి₁₂—ఆకలిని అధికము చేయుటకు మరియు శరీర ఆరోగ్యమునకు. ఇంకా యితర ముఖ్యమైన పోషక పదార్థములు ఉన్నాయి.

విమ్‌గ్రాన్®

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు



SQUIBB®
SARABHAI CHEMICALS PVT. LTD.
® ఇ.ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కుకు చిహ్నం. దీని లైసెన్సుదు ఉపయోగదారులు ఎస్‌సిపిఎల్.

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Shilpi HPMA 2/74 Tel

ముస్లిమ్‌లకు నష్టం కలిగించే షేక్ అబ్దుల్లా విధానాలు

ఢిల్లీ ముస్లిమ్ మజ్లిస్ సమావేశంలో ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 12: షేక్ అబ్దుల్లా ప్రభుత్వానికి వంతపాడుతున్నారని, భారత దేశంలో ముస్లిం సమాజాన్ని వంచిస్తున్నారని, నేడు ప్రారంభమయిన అఖిలభారత ముస్లిమ్ మజ్లిస్ ముషావరత్ కొంతమంది ప్రతినిధులు ఆరోపించారు. రెండు రోజుల పాటు జరిగే ఈ సభకు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు. ముషావరత్ నాయకులు ఎన్నికల సమయంలో ప్రాంతీయశక్తులతో చేతులు కలిపారని ఈ వర్గం ప్రతినిధులు విమర్శించారు.

సభలో కొంతసేపు గందరగోళం జరిగింది. షేక్ అబ్దుల్లా మద్దతుదారులు, వ్యతిరేకులు పరస్పరం నిందారోపణలు చేసుకున్నారు. తనపై వచ్చిన ఆరోపణలను శ్రీ అబ్దుల్లా ఖండిస్తూ, ముస్లిమ్‌లకు ఈ ప్రగతి విరోధకులు (ఒకవర్గం వారు) కూడా పోషిచేశారని తాను ఆరోపించగలనని' కాని ప్రగతిశీలదృక్పథంతో, సర్దుబాటు చేసుకొని, ముస్లిమ్‌ల ఆర్థిక అభ్యున్నతికై కృషిచేయాలని అన్నారు.

ఆర్థిక, విద్యా రంగాలలో అభివృద్ధికి ముస్లిమ్‌ల 5వ ప్రణాళికలో ఇచ్చే ప్రోత్సాహక చర్యల వల్ల ప్రయోజనం పొందాలని సభలో వక్తలు అభిప్రాయం వెలిబుచ్చారు.

యు. పి. ఎన్నికల విషయంలో ముషావరత్ ప్రతినిధులకు భేదాభిప్రాయాలు రావడం విచారకరమని శ్రీ షేక్ అబ్దుల్లా అన్నారు.

డాక్టర్ యూసఫ్ నజ్మొద్దీన్, శ్రీ బద్రుద్దీన్ త్యాబ్జీ, డాక్టర్ సజాదుల్లా అదితర నాయకులు మాట్లాడారు.

బొంబాయి ప్రొవిన్షియల్ కాంగ్రెస్ కమిటీ పూర్వ అధ్యక్షుడు శ్రీ ఎ. కె. హాఫిజ్కా జస్టిస్ ఖలీల్ అహ్మద్ సభకు హాజరైనారు.

అదనంగా విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి బృహత్ కార్యక్రమం

న్యూఢిల్లీ, మార్చి 12: ఐదవ ప్రణాళికలో నిర్దేశించిన 16.55 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యాన్ని సవరించనున్నట్లు ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ కె.సి. పంత నేడు రాజ్యసభలో తెలిపారు.

దేశంలో సూపర్ విద్యుచ్ఛక్తి ప్రాజెక్టుల స్థాపనకు అనువైన ప్రాంతాల సూచనకు ఒక కమిటీని ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు.

విద్యుచ్ఛక్తి కొరతను ఎదుర్కొనే నిమిత్తం వచ్చే ఐదేళ్లలో అదనంగా 16.55 మిలియన్ కిలోవాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ఒక బృహత్పథకం రూపొందించ బడిందని, శ్రీ పంత్ తెలిపారు.

సి. పి. ఐ. మద్దతువల్లనే యు పి. లో కాంగ్రెస్‌కు మెజారిటీ సీట్లు

శ్రీ డాంగే ప్రకటన

పూనా, మార్చి 12 యు.పి.లో కమ్యూనిస్టులతో పొత్తు కుదుర్చుకొన్నందువల్లనే, అక్కడ అసెంబ్లీ ఎన్నికలలో ఇటీవల కాంగ్రెస్ అధిక మెజారిటీలో సీట్లు సంపాదించగల్గిందని సి. పి. ఐ. ఛైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే విన్న అన్నారు.

సి.పి. ఐ. మద్దతు లేకపోతే, యు.పి.లో కాంగ్రెస్ 80 సీట్లు కోల్పోయేదని, ఆయన పత్రికా విలేఖరులతో అన్నారు.

యు.పి.లో మితవాద ప్రగతి విరోధక శక్తులను ఓడించడానికై సి.పి.ఐ. కాంగ్రెస్‌కు మద్దత్తు ఇచ్చిందని ఆయన అన్నారు.

నైనిటాల్‌లో జర్నలిస్టులకు ఉచిత హాస్టలు ఏర్పాటు

నైనిటాల్, మార్చి 12: ఇకనిమీదట ఇక్కడికి వచ్చే పత్రికా రచయితలు, ప్రచార విభాగానికి చెందిన ఇతర సిబ్బంది ఉచితంగా హాస్టలులో బసచేయవచ్చు.

దేశంలో పర్వత ప్రాంతాలలో గల విశ్రాంతి కేంద్రాలలో ఇంతవరకు జర్నలిస్టులకు ప్రత్యేకించి ఇటువంటి హాస్టలు ఏర్పాటు కావడం ఇదే ప్రథమం. స్థానిక జర్నలిస్టు ఒకరు ప్రచారానికి చెందిన సిబ్బంది సంక్షేమ పథకం క్రింద ఈ హాస్టలును నెలకొల్పారు.

వేసవికాలంలోనూ, ఆకురాలు కాలంలోనూ జర్నలిస్టులు ఈ హాస్టలులో పదిరోజులపాటు వుండవచ్చు. మిగిలిన కాలంలో 30 రోజుల పాటు వుండవచ్చు.

తూర్పుజర్మనీనుంచి ట్రాక్టర్ల దిగుమతి నిలిపివేత

శ్రీ ఫకృద్దీన్‌అహ్మద్ వెల్లడి

న్యూ ఢిల్లీ, మార్చి 12: తూర్పు జర్మనీ నుంచి దిగుమతి అయిన ట్రాక్టర్ల విషయంలో ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా అక్కడి నుంచి కొన్నిరకాల ట్రాక్టర్ల దిగుమతిని రద్దు చేసినట్లు వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ నేడు లోక్ సభలో తెలిపారు.

ఒక ప్రశ్నకు శ్రీ అహమ్మద్ సమాధానమిస్తూ ఈ ట్రాక్టర్లను వ్యవసాయ పారిశ్రామిక కార్పొరేషన్‌లు 1969—70 లో పంపిణీ చేశాయని, వాటి గురించి ఫిర్యాదులు రావడంతో వాటి పంపిణీని నిలిపివేసినట్లు చెప్పారు.

1971, 72 లో కుదిరిన ఒప్పందాల ప్రకారం ఈ ట్రాక్టర్లను విదేశీ సరఫరాదార్లకు తిప్పి పంపినట్లు చెప్పారు.

శ్రీ రాణాబహదూర్‌సింగ్ ప్రశ్నకు శ్రీ అహమ్మద్ సమాధానం ఇస్తూ ఈ ట్రాక్టర్ల వల్ల నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించే ప్రతిపాదన ఏదీ లేదని అయితే వీరికి మిగతారకాల విదేశీ ట్రాక్టర్లను పంపిణీచేసేటపుడు ప్రాముఖ్యత ఇవ్వబడుతుందని వివరించారు.

హరిజనులను హింసించే వారిపై గట్టి చర్యలు

ప్రభుత్వం ఆదేశించినట్లు మంత్రి శ్రీమతి లక్ష్మీదేవి వెల్లడి

కడప, మార్చి 12: హరిజనులను, వెనుకబడిన తరగతుల వారిని హింసించే వారిపై తగిన చర్యలను వెనువెంటనే తీసుకోవాలని ప్రభుత్వం జిల్లా అధికారులకు ఆదేశాలు యిచ్చినదని రాష్ట్ర మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి 9 వ తేదీన కడపలో పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారు. హరిజనులకు అవసరమైన రక్షణను కల్పించవలసిందిగా కూడా తాను జిల్లా అధికారులకు చెప్పానని ఆమె అన్నారు. నిరుద్యోగులైన మహిళలకు సహాయంగా కొన్ని జిల్లాలలో చిన్నతరహా పరిశ్రమలను నెలకొల్పాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నట్లు ఆమె చెప్పారు.

ఇప్పటికి 2.5 లక్షల మంది విద్యావంతులకు ఉపాధి కల్పన

న్యూఢిల్లీ, మార్చి 12: గత సంవత్సరం ప్రారంభించిన విద్యాధికులయిన నిరుద్యోగులం '5 లక్షల ఉద్యోగాల పథకం' క్రింద ఇంతవరకు 2.5 లక్షల మందికి పైగా ఉద్యోగాలను కల్పించారు.

ఈ పథకం క్రింద రాష్ట్రాలలో 25,315 మందికి, కేంద్ర పాలిత ప్రాంతాలలకి 4058 మందికి వుద్యోగాలు లభించినట్లు ప్లానింగ్ కమిషన్‌కు అందిన సమాచారం బట్టి తెలుస్తున్నది. ఇంతేకాక, కేంద్ర మంత్రిత్వశాఖల క్రింద 1,100 వ్యక్తులకు, ఉద్యోగాలు లభించాయి. మొత్తంమీద 258,314 మందికి ఉపాధి లభించింది. ఉత్తరప్రదేశులో ఎక్కువకి మందికి ఈ పథకంవల్ల ప్రయోజనం పొందారు ఆ రాష్ట్రంలో 42,466 మంది వుద్యోగాలు పన్నాయి. పశ్చిమ బెంగాల్‌కు ద్వితీయస్థానం ఆ రాష్ట్రంలో 33600 మందికి ఉద్యోగాలు, వచాయి. ఆంధ్రప్రదేశ్‌లో 15399 మందికి తమిళనాడులో 14640 మందికి, మధ్య ప్రదేశ్‌లో 10000 మందికి వుద్యోగాలు లభించాయి.

ఈ కార్యక్రమానికి రాష్ట్రాలకు కేటాయించిన మొత్తం రు. 81.61 కోట్లలో ఇంతవరకు రు. 20 కోట్లు మాత్రమే ఖర్చు చేశారు.

ఈ కార్యక్రమం క్రిందనేకాకుండా గ్రామీణులకు ముమ్మర పథకాలు, ప్రయోగాత్మక గ్రామీణ ఉపాధి ప్రాజెక్టులు, అనావృష్టి పీడిత ప్రాంతాలలో పథకాలు మున్నగు స్కీముల క్రింద కూడా ఉపాధి కల్పించారు. 81 మిలియన్ పని దినాలకు 197000 మందికి అదనంగా ఉపాధి కల్పించారు. ఇంతేకాక, చిన్న రైతుల అభివృద్ధి, వ్యవసాయ కూలీల స్కీములకూడా 13లక్షల మందికి ప్రయోజనాలు చేకూర్చాయి.

1973—74 లో అన్ని ఉపాధి స్కీములకు మొత్తం 230.82 కోట్లు కేటాయించారు. ఇంతవరకు ఇందులో, రు. 105.58 కోట్లను ఖర్చు చేశారు.

గుజరాత్‌లో ధరలు తగ్గుదల

లోక్‌సభలో శ్రీ ఫక్రుద్దీన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 12: గుజరాత్‌లో ఆహార ధాన్యాల సప్లయి బాగా పెరిగిందని, ధరలు కూడా బాగా తగ్గాయని నేడు లోక్‌సభలో వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ చెప్పారు. గుజరాత్‌లో చౌకడిపోలో ఆహారధాన్యాల కొరత ఏర్పడిందా? అని, పంటలు బాగా పున్నప్పుడు ధాన్యసేకరణ ఎందుకు విఫలమైనదని, పంపిణీ విధానం అసమర్థతతో, అవినీతితో పనిచేస్తున్నదా అని శ్రీ డి. పి. దేశాయ్, తదితరులు ప్రశ్నించారు. ధాన్యసేకరణ సరిగా జరిగిన సన్నంలో, గుజరాత్‌కు ఎక్కువ ఆహార ధాన్యాలు సప్లయి చేయాలని కేంద్రంపై వత్తిడి వుందని శ్రీ అహ్మద్ అన్నారు.

కేరళకు తమిళనాడు నుండి బియ్యం ఎగుమతి

శ్రీ ఫక్రుద్దీన్ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 12: కేరళకు తమిళనాడు ప్రభుత్వం బియ్యం ఎగుమతి చేయడానికి ఆహార, వ్యవసాయశాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ తిరస్కరిస్తూ, ఆ రాష్ట్ర ప్రభుత్వానికి మిగులు బియ్యం గనుక వుండి కేంద్రం నిల్వలకు పంపగలిగితే ఆ విషయమై తప్పక పరిశీలించగలమని లోక్‌సభలో తెలియచేశారు.

బియ్యం అంతర్రాష్ట్ర రవాణాపై ఆంక్షలు వున్నాయని ఆయన శ్రీమతి రోజా దేశ్‌పాండేతో, శ్రీ చంద్రప్పన్‌తో చెప్పారు. మార్చిలో కేరళకు బియ్యం, ఇతర ఆహార ధాన్యాల కేటాయింపులో కోత ఏదీలేదని ఆయన చెప్పారు. ఫిబ్రవరిలో వలెనే మార్చిలో కూడా కేరళకు 78 వేల టన్నులు కేటాయించారు. రాష్ట్రాలకు బియ్యంకేటాయింపులు అందాయని ఈ విషయంలో ఎట్టి ఫిర్యాదులు లేవని ఆయన అన్నారు.

ఫుడ్ కార్పొరేషన్ ఓవర్ హెడ్ చార్జీలను తగ్గించే విషయమై పరిశీలనకు ఏర్పాటయిన కమిటీ తన నివేదికను త్వరలో ప్రభుత్వానికి సమర్పిస్తుందని శ్రీ ఆలీ అహ్మద్ శ్రీ నావల్ కిషోర్‌కు తెలిపారు.

ధన్‌బాద్‌లో ఆదివాసి బాలునిపై భూస్వామి కాల్పుల సంఘటన

హోంమంత్రి ప్రకటనకై స్పీకర్ ఆదేశం

న్యూఢిల్లీ, మార్చి 12: ఇటీవల ధన్‌బాద్‌లో ఒక భూస్వామి ఒక ఆదివాసి బాలుని ఒక భూమిలేని కార్మికుని కాల్చి చంపిన సంఘటనపై ఒక ప్రకటన చేయాలని లోక్‌సభలో స్పీకర్ నేడు హోం మంత్రిని ఆదేశించారు.

సోషలిస్టు సభ్యుడు శ్రీ మధు దండావతే ఈ విషయాన్ని సభలో ప్రస్తావిస్తూ షెడ్యూల్డు కులాలు, జాతుల వారి భద్రత బాధ్యత కేంద్రానిదిగనుక, ఈ సమస్య కేంద్రం అధికార పరిధి క్రిందకే వస్తుందని అన్నారు.

బీహార్‌లో భూస్వాములు ఆదివాసులపైన భూమిలేని కార్మికులపైన కాల్పులు జరపడం ఇదే మొదటిసారి కాదని కూడా ఆయనఅన్నారు.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ఇట్టి సంఘటనలు జరిగినపుడెల్లా ప్రభుత్వం వాటిని ఖండిస్తూ ప్రకటనలన చేయాలని కోరారు

హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎఫ్. ఎచ్. మొహసిన్ తానీసంఘటన వివరాలను రాష్ట్ర ప్రభుత్వం నుంచి సేకరించి ఒక ప్రకటన చేయగలనని చెప్పారు.

ఎస్. ఎస్. సి. ప్రభుత్వ పరీక్షలు 1974

విద్యార్థి డైమండ్ పాకెట్ గైడ్లు

ఎస్. ఎస్. సి. 10 వ తరగతి ప్రభుత్వ పరీక్షలకు ఇంగ్లీషు, తెలుగు, హిందీ, సామాన్యశాస్త్రము, జీవశాస్త్రము, పౌరశాస్త్రము, జనరల్ లెక్కలు మరియు కాంపోజిట్ లెక్కలకు పరీక్షలలో వచ్చు ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఇవ్వబడినవి. ఈ పుస్తకములు చదివిన వారు తప్పకుండా ప్యాసుకాగలరు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని పుస్తకముల షాపులలో లభించును. లేదా మొత్తం రు 20—50 వెంటనే క్రింది విలాసమునకుపంపి పోస్టులో తెప్పించుకొనగలరు.

విద్యార్థి పబ్లికేషన్స్
పుస్తక విక్రేతలు
2 లాల్ బహద్దూర్ స్టేడియం. హైదరాబాద్.

కర్ణాటక రాష్ట్రంలో పారిశ్రామికంగా ముందంజ!



కె.ఎస్.ఎఫ్.సి. వారి అదనపు సహాయముతో

కర్ణాటక రాష్ట్రంలో విశేషంగా ప్రకృతిసిద్ధమైన సౌకర్య సంపత్తి. విద్యుచ్ఛక్తి. నీరు, అంగబలం వీటి ఖర్చు స్వల్పం. పరిశ్రమలకు పనికివచ్చే స్థలాలు నిర్దుష్టంగా పనిచేసే రైల్వే సౌకర్యాలు, రోడ్లు. టెలి-కమ్యూనికేషన్లు. విమానాశ్రయాలు, సముద్రపు రేవులు వున్నవి. యంత్ర సామగ్రికోసం, కట్టడాలకోసం, ముడిపదార్థాలకోసం పెట్టిన తొలి పెట్టుబడిమీద అమ్మకం పన్ను అయిదు సంవత్సరాలపాటు రొక్క రూపంలో వాపసు ఇవ్వబడుతుంది. విద్యుచ్ఛక్తి పన్ను ప్రారంభంలో ఉండనే ఉండదు. ప్రభుత్వం కొనుగోలులో 33⅓% చిన్న పరిశ్రమల నిమిత్తం కేటాయించబడింది.

కర్ణాటక రాష్ట్రంలో మీరు చిన్న ఎత్తు లేదా మధ్య తరగతి పరిశ్రమను స్థాపించాలనుకుంటే, ఇంతకన్నా మీరు కోరగలదేమున్నది? ఎమ్‌ఎస్‌ఎఫ్‌సి మంచి మీకు విస్తృతమైన ఆర్థిక సహాయం—లోగడకన్నా ఎక్కువగా ఇప్పుడు మీకు సర్వవిధ సహాయం చేస్తుంది కెఎస్‌ఎఫ్‌సి

ఎక్కువగా ఆర్థిక సహాయం....

పబ్లిక్ మరియు ప్రయివేట్ లిమిటెడ్ కంపెనీలకు, సహకార సంస్థలకు ఇచ్చే ఋణముల గరిష్ఠ మొత్తం రు. 30 లక్షలకు పెంచబడింది. ప్రొప్రయిటరీ భాగస్వామ్య, తదితర సంస్థలకిచ్చే ఋణ సౌకర్యం రు. 15 లక్షలకు పెంచబడింది.

విదేశీయ మార్పిడీ ఋణాలు కలిసివచ్చేటట్లుగా విస్తృతం చేయబడిన ఆర్థిక సహాయం....

రూపాయి ఋణాలు. డిఫర్డ్ పేమెంట్ గ్యారంటీ, కాపిటల్ ఇష్యూ అండర్ రైటింగ్, మరియు విదేశీయ ధనరూపంలో ఋణాలు (అంతర్జాతీయ అభివృద్ధి సంస్థద్వారా—ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ద్వారా)

పారిశ్రామిక రంగంలో ఎక్కువ శాఖలకు ఉపయోగంగా....

ఈ వివిధ రకముల పరిశ్రమలకు ఆర్థిక సహాయం ఏర్పాటు చేయబడుతుంది—సరుకులను తయారుచేసే వాటికి, శుద్ధపరిచేవాటికి. నిలవ వుంచేవాటికి; హోటళ్లు. కోల్డ్ స్టోరేజీ, రవాణా; విద్యుచ్ఛక్తి తయారీ. పంపిణీ; యంత్ర సామగ్రిని కాపాడుతూ, మరమ్మతుచేస్తూ, పరీక్షిస్తూ, సర్వీసింగ్ చేసేవాటికి, వాహనాలకు ఒడలు. వస్తువులను అమర్చి, మరమ్మతుచేసి, పేకింగ్ చేసేవాటికి. చేప పరిశ్రమలకు లేదా చేపల నిమిత్తం ఒడ్డున సౌకర్యాలకోసం పారిశ్రామికాభివృద్ధిని పెంపొందింప చేయడం నిమిత్తం.

వెనుకబడి ఉన్న జిల్లాల అభివృద్ధికి ప్రత్యేక సదుపాయాలు

పారిశ్రామికంగా అభివృద్ధికి బాగా అనువుగా ఉండికూడా, వృద్ధి, ఉపయోగం లేకుండా వృధాగా పడివున్న ప్రాంతాలు, ఇక్కడి పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వంనుంచి అత్యధికంగా గ్రాంటులు. ఇతర సౌకర్యాలు లభిస్తవి. ఏ ప్రణాళికకైనా పెట్టుబడి ఖర్చులో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 15% వంతు, కెఎస్‌ఎఫ్‌సి చేసేటటువంటి ఆర్థిక సహాయ సౌకర్యాలతో కలిసి వుంటుంది.

పారిశ్రామికాభివృద్ధికి కర్ణాటకంలో అనుకూలవాతావరణం. కెఎస్‌ఎఫ్‌సివారి ఆర్థిక సహాయంలో ఈ సర్వతోముఖమైన పెంపుదలవల్ల అత్యంతము అనుకూలం.

ఇంకా వివరాలు కోరేవారు ఈ చిరునామాకు వ్రాయండి:

కర్ణాటక స్టేట్ ఫైనాన్షియల్ కార్పొరేషన్

1/1, 2 మైన్ రోడ్డు, మల్లేశ్వరం, బెంగుళూరు-560003.

లేదా ఈ క్రింది ఏ బ్రాంచికైనా వ్రాయండి: రామగణేష్ బిల్డింగ్, II ఫ్లోర్, 1534, మారుతి గల్లి, బెల్గాం-590052. చర్చ్ బిల్డింగ్, II బ్లాక్, కొడియాల్‌బైల్, మంగుళూరు-2. II ఫ్లోర్, విశ్వేశ్వరయ్య భవన్, కె. ఆర్. సర్కిల్, మైసూరు. స్టేషన్ రోడ్డు, రాయచూరు.

ASP-KSFC-101 Tel

ప్రేషణాభివృద్ధి,

ఒక చదరపు సెంటీమీటరుకు 350కి.గ్రా వరకు ఒత్తిడిని లభింపజేస్తాము

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హైదరాబాదు వారి సెంట్రీ ఫ్యూగల్ కంప్రెసర్ల శ్రేణి బహు విస్తృతంగా ఎరువులు మరియు రసాయనిక రంగము, ఉక్కు మరియు ప్రాణవాయువును ఉత్పత్తి చేయు ప్లాంటులుకేగాక ఇంకా ఎన్నో ఫ్యాక్టరీలకు అనువర్తింప బడుతున్నాయి.

పారిశ్రామికాను వర్తనకు ప్రేషణ లేక ఒత్తిడిని కలిగింపచేయడం ఒక ఎయిరోసాల్ బటన్‌ను నొక్కేటంత సులభం కాదు.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హైదరాబాదు, అమ్మోనియా ప్రోసెస్సింగుకు, సైన్ గాస్, నత్రజని, ప్రాణవాయువు, రా-గ్యాస్ వగైరాలకు, రసాయనిక, ఎరువుల ఫ్యాక్టరీలకు అతి విస్తృత శ్రేణిలో సెంట్రీ ఫ్యూగల్ పంపులను తయారు చేయుచున్నది. ఈ కంప్రెసర్లు, రెఫ్రిజిరేషన్, కెటాలిటిక్, క్రాకింగ్ ప్లాంటులకు, పారిశ్రామిక గ్యాస్ బూస్టింగులకు, ఉక్కు ఫ్యాక్టరీలకు, సోడా అష్ ఫ్యాక్టరీలకు ప్రాణవాయువు ఉత్పాదక యంత్రములకు ఇంకా ఎన్నిటికో ఉపయోగపడుతున్నాయి.

ఇప్పటికిప్పుడే తాల్‌చెర్‌లోగల ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా యూనిట్ కు 3 కంప్రెసరు ట్రెయినులు, రామగుండంలో ఉన్న యూనిట్‌కు 3 కంప్రెసర్ ట్రెయినులు గుజరాత్-కాలాల్‌లోగల ఇండియన్ ఫార్మర్స్ ఫర్టిలైజర్స్ కో ఆపరేటివ్ లిమిటెడ్ వారికి ఒక కార్బన్‌డైఆక్సైడ్ కంప్రెసరుకు ఆర్డరులు చేతిలో ఉన్నాయి.

ఇంకా ఇతర ఆర్డర్ల విషయం చూస్తే మంగళూరులో ఉన్న మంగళూరు కెమికల్స్ మరియు ఫర్టిలైజర్స్‌కు 3 కంప్రెసర్ ట్రెయినులు, హాల్దియాలోగల ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సైన్‌గాస్, రెఫ్రిజిరేషనుకు రెండు కంప్రెసర్లు, ఇండియా నంగల్ అభివృద్ధి పథకానికై ఏర్పాటైన ఫర్టిలైజర్ కార్పొరేషనుకు ఒక కంప్రెసరుకు ఆర్డరులు ఉన్నాయి.

ఈ కంప్రెసర్ల మొత్తము విలువ 600 మిలియన రూపాయలకు పైబడి ఉంది.

అన్ని డ్రైవింగ్ టర్బైనులు కూడా భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వారి కంప్రెసర్లలో అందజేయబడును.

ఏది ఎల్లా ఉన్నా, భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హైదరాబాదు వారి ముఖ్య ఆశయము, పరమధర్మము 110 MW మరియు 6 MW టర్బోసెట్లను తయారు చేయుటయే. ఈ విద్యుజ్జనక యంత్రములు అప్పుడే ఎన్నూరు, కొత్తగూడెము, ఇంద్రప్రస్థ, గురునానక్ మరియు హార్డ్ ఆగంజ్ థెర్మల్ స్టేషనులకు సరఫరా చేయబడ్డాయి.

తిరిగి వెంటనే ఇప్పుడు బరౌనీ, పానిపట్, ఫరీదాబాద్, పట్రాతు మరియు పంకి థెర్మల్ స్టేషనులకు సరఫరా చేయుటకు ఎక్కువగా టర్బోసెట్లు నిర్మింపబడుతూన్నాయి.

ఇంకా భారత్ హెవీ ఎలక్ట్రికల్స్, హైదరాబాదు పారిశ్రామిక టర్బోసెట్లు, ఖారీ తరహా పేపరు మిల్లులకు, ఉక్కు కర్మాగారములకు, పంచదార మిల్లులకు వారి వారి ప్రక్రియావసరములను తీరుస్తూ ఎంతో పనిచేస్తున్నాయి.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ హైదరాబాదు, కొన్ని క్రొత్త విషయాలను వెల్లడి జేస్తూంది.

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హైదరాబాదు పారిశ్రామిక రంగంలో వహిస్తూన్న పాత్ర టర్బోసెట్ల తయారీతో పూర్తి కాలేదు. 25 KV నుండి వోల్టేజీలకు ఎయిర్ బ్లాస్ట్ సర్క్యూటు బ్రేకర్స్, 132 KV నుండి వోల్టేజీలకు ఎయిర్ బ్లాస్ట్ సర్క్యూటుబ్రేకర్స్, బాయిలర్ ఫీడ్ పంపులను కూడా తయారుచేస్తూంది.

మరియు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హైదరాబాదు 8,000 పైగా వ్యక్తులకు ఉద్యోగములను కల్పించుచున్నది. వీరు వివిధ రంగాలలో ఆయా వ్యాపారములందు మంచి నిపుణులు నిగ్రహము గలవారు. వీరంతా ప్రవృద్ధి పొందుతూన్న భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ వారి కుటుంబమునకు చెందినవారే.

నేడు భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్, హైదరాబాదు వారికి సంవత్సరమునకు 9,00,000 KW విద్యుజ్జనక సరంజామును తయారుచేసే శక్తి ఉంది.



దేశ సౌభాగ్యానికి శక్తి

భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్,
(భారతీయ ప్రభుత్వము చేపట్టిన సంస్థ)
హెవీ పవర్ ఎక్విప్‌మెంట్ ప్లాంటు
రామచంద్రపురము
హైదరాబాదు 500 032
రిజిస్టర్డ్ ఆఫీసు:
18-20 కస్తూర్బా గాంధీ మార్గ్
న్యూఢిల్లీ 110 001

SAA/BHEL/1266 TEL

ఆలిండియా పాప్యులారిటీ పోటీ

సహాయానికి నమూనా మొత్తం 54 ఎంట్రీ ఫీ లేదు. మీరు బహుమతి గెలుపొందగలరు.

10	13	16	15
17	14	11	12
19	20	9	6
8	7	18	21

మొదటి బహుమతి: ఒక వెస్టో మ్యాక్టరు లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్ లేదా టెలివిజన్ సెట్టు. 2వ బహుమతి టేపు రికార్డర్ లేదా ఆటోమేటిక్ కెమేరా.

మూడవ బహుమతి: సగం ధరకు 100 టోయో జపాన్ మోడల్ 3బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు ఖరీదు రు. 275. ప్రతికుటుంబానికి యావజ్జీవితపు కానుక. 7(ఏడు) మొంచి 22 (ఇరవై రెండు) వరకుగల అంకెలను నిలువుగా అడ్డముగా అంచు మూలంగాఎటుకూడినా మొత్తం 58 (యాభై ఎనిమిది) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించి పై ఖాళీ గడులను పూరించవలయును. ఎంట్రీలకు సొదాకాగితాన్నే వాడాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ 14—4—74. ఫలితం తేదీ : 16—4—74

పోటీ నిబంధనలు : 1. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీవిషయంలో ఒక ముఖ్యమైన షరతు: 2. ఎంట్రీల కైటు: మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. ఏ బహుమతికి రొక్కం ఇవ్వబడదు. 4. మొదటి బహుమతి 1 అఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. 5. రెండవ బహుమతి 1 పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమంగావున్నదానికి ఇవ్వబడును. 6. మూడవ బహుమతి (100) మా అఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసతోనైనా, ఏ అంకెతోనైనా సమంగా వున్నదానికి ఇవ్వబడును. 7. గెలుపొందినవారు సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్-శైలెన్సు ఫీజు చెల్లించవలయును 8. ఎక్స్‌ప్రెస్ డెలివరీతో అఫీషియల్ రిజల్టు పొందుటకు 45పైసల పోస్టేజిస్టాంపులు పంపాలి. 9. కటింగ్ లేక నిబంధనలకాపీ భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి.

Director-Contest Department
GLOBAL AGENCIES (APV-58) P.O. BOX No. 1109, DELHI-6

పోస్టుకార్డు ధర పెంచినా, తపాలా శాఖకు రు. 24 కోట్లు నష్టం

న్యూఢిల్లీ, మార్చి 12: వాణిజ్య,వ్యాపార సంస్థలు ప్రకటనలకు, ఆహ్వానాలకు, ఇతర ప్రయోజనాలకు పోస్టుకార్డులను ఉపయోగించడం బాగా అధికమైనదని తంతి, తాపాలాశాఖ జరిపిన నమూనా సర్వేను బట్టి తెలుస్తున్నది.

వాణిజ్య సంస్థలు తమ ప్రకటనలను పోస్టు కార్డులను విరివిగా ఉపయోగిస్తు టని సర్వేలో వెల్లడయింది. 1968 లో పోస్టుకార్డు ధర 10 పైసలుగా నిర్ణయించినందున తపాలాశాఖకు ఏడాదికి రు 7.36 కోట్లు నష్టం వస్తున్నది. ఈధరను 15 పైసలకు పెంచడంవల్ల అది సంగా రు 4.9 కోట్లు వస్తుంది. కావి అప్పటికే పోస్టుకార్డు సర్వీస్ ఎలన రు. 2.43 కోట్లు నష్టంవస్తుంది. సిబ్బంది వేతనాను సవరించడంవల్ల, కరువుభత్యం పెంచడంవలన తపాలాశాఖకు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రు 32.55 కోట్లు నష్టం సంభవిస్తుందని అంచనా వేశారు.

ఢిల్లీలో వికలాంగుల వారోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 12: మార్చి 17 న ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో వారంరోజులపాటు వికలాంగుల వారోత్సవాలు జరుపుతారు. అత్యంత సమర్థవంతమైన వికలాంగ ఉద్యోగులకు, వికలాంగులను ఉద్యోగాలలో చేర్చుకొన్న యజమానులకు రాష్ట్రపతి ఆరోజన జాతీయ అవార్డులు బహూకరిస్తారు.

నేపాల్‌లో పశుపతినాథ్ ఆలయం నిధుల దుర్వినియోగం

ఖాట్మండూ, మార్చి 12: నేపాల్‌లోని ప్రసిద్ధ పశుపతినాథ్ ఆలయం నిధులను ఆ ఆలయం ధర్మకర్తృత్వ సంఘం దుర్వినియోగం చేసిందన్న ఆరోపణలపై నేపాల్ ప్రభుత్వం దర్యాప్తు ప్రారంభించింది. దేశం నలుమూలలనుండి అసంఖ్యాక యాత్రికులను ఆకర్షించే ఈ ఆలయం అధికారులు పద్దులు లేవని, ఖర్చుచేసిననిధులపై ఎటువంటి జమా ఖర్చులు లేవని వేడు నయసందేశ అనే పత్రిక వ్రాసింది. గత 15 ఏళ్లుగా ఈ ఆలయానికి ఎట్టి అక్కౌంట్లు లేవు.

విదేశీ వస్తువులు స్వాధీనం

బొంబాయి, మార్చి 12: మెరిన్ ప్రివెంటివ్ డివిజన్ అధికారులు, కస్టమ్స్ అధికారులు నగరంలోని వివిధ ప్రాంతాలలో దాడిజరిపి రు. 30 లక్షలు విలువజేసే విదేశీ వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

వివాహాలు

విజయవాడ న్యాయవాది శ్రీ డి. రాధాకృష్ణమూర్తి కుమార్తె చి. సౌ. శశికళకు, వర్తక ప్రముఖులు శ్రీ మేడూరి కృష్ణమూర్తి కుమారుడు చి. వెంకటరావుకు మార్చి 9 వ తేదీ ఉదయం విజయవాడ సూర్యారావుపేటలో వివాహం జరిగింది.

* * *

విజయవాడ వాస్తవ్యులు శ్రీ గొల్లపూడి వెంకటేశ్వరరావు జ్యేష్ఠపుత్రుడు నరసింహారావుకు బొంబాయి ఖాదీ కమిషన్ డిప్యూటీ డైరెక్టర్ శ్రీ చిల్లర రామకోటేశ్వరరావు పుత్రిక చి. సౌ. కృష్ణకుమారికి మార్చి 9 వ తేదీని గుంటూరులో వివాహం జరిగింది.

* * *

పసుపూడి వాస్తవ్యులు శ్రీ యండమూరి సత్యనారాయణ జ్యేష్ఠకుమార్తె చి. సౌ. ప్రభావతికి, కాకినాడ వాస్తవ్యులు శ్రీ వై. సూర్యనారాయణ జ్యేష్ఠకుమారుడు చి. సత్యాదేవరావుకు పసుపూడిలో మార్చి 9 వ తేదీని వివాహం జరిగింది.

* * *

విజయవాడ, మార్చి 11: ఏలూరు వాస్తవ్యులు, శ్రీ కోనేరు వెలమయ్యగారి జ్యేష్ఠపుత్రుడు, చి. వెంకట శేషగిరిరావుకు, రాజమండ్రి వాస్తవ్యులు, శ్రీ గారపాటి సీతారామ సత్యనారాయణ కుమార్తె, చి. సౌ. విశాలాక్షికి రాజమండ్రిలో మార్చి 9 ఉదయం వివాహం జరిగింది.

* * *

స్థానిక ఏరియా ట్రాన్‌పోర్టు ఆఫీసర్ శ్రీ వి. వి. శ్రీనివాసయ్య కుమార్తె, చి. సౌ., రమాదేవి (రమ) కి, బెంగుళూరు వాస్తవ్యులు. శ్రీ ఎ. టి. పి. శశిచంద్ర కుమారుడు, చి. సత్యనారాయణకు, లక్ష్మీపేటలోని శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో మార్చి 10 ఉదయం వివాహం జరిగింది.

* * *

విజయవాడ వాస్తవ్యులు శ్రీ వి. వి. ఎస్. ఎస్. మూర్తి (సినిడిస్ట్రిబ్యూటర్) రెండో కుమారుడు ... ద్వితీయ పుత్రిక చి. సౌ. సుభద్రకు, రాజమండ్రి వాస్తవ్యులు శ్రీ ... కృష్ణమూర్తి కుమారుడు చి. వెంకటేశ్వర లక్ష్మీప్రసాదుకు, మార్చి 10 న విజయవాడలోని ఆంధ్ర ఛేంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో వైభవంగా వివాహం జరిగింది.

* * *

కావూరం వాస్తవ్యులు శ్రీ రెంటాలసూర్యనారాయణమూర్తి పుత్రిక చి.సౌ. ...కి, రాజోలు తాలూకా మోరిగ్రామ కాపురస్థులు శ్రీ చెట్టుపల్లి సత్యనారాయణ నరసింహం కుమారుడు చి. సత్యనారాయణకు కావరంలో మార్చి 10న వైభవంగా వివాహం జరిగింది.

రేడియో

శక 1895 ఫాల్గుణ 22
బుధవారం మార్చి 13

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 7—04 సంస్కృత కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయం, 7—30 లలిత సంగీతం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 విజయవాడ వలె, మధ్యాహ్నము 12—05 సంగీత సుధ, 12—30 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ. 1—30 అరుణా మవుళి, సాయంత్రము 5—30 అరుణా మవుళ, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 6—30 బాలవిహార్, 7—45 చిత్రసీమ, 8—00 పుస్తక పరిచయం, 8—15 లలిత సంగీతం, 8—45 జానపద గేయాలు, 9—15 తానవాద్య కచేరి, 9—30 రస మంజరి, 10—00 అఖిల భారత రూపకం, 10—30 వాతావరణసూచన, ప్రసారసమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 సంస్కృత పరిచయం, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీత శిక్షణ, 8—20 సంగీతం, మధ్యాహ్నం 12—05 సంగీతం, 12—40 కార్మికుల కార్యక్రమం, 1—20 చిత్రతరంగిణీ, 1—30 సంగీతం, 2—10 చిత్రతరంగిణీ, సాయంత్రము 5—30 హైదరాబాం వలె, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణీ 6—30 గ్రామలక్ష్మి, 6—45 కబుర్లు, 7—45 యువవాణి, 8—00 ఉభయకుశలోపరి, 8—30 బెతుకులు, 9—30 రస మంజరి (హైదరాబాం నుండి రిలే), 10.00 అఖిలభారత రూపకం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 5—55 వందేమాతరం, మంగళగానం, 6—10 తుడిప్పాడల్ గల్, 6—35 సంగీతాస్వాదం, కె. బి. సుంద రాంబాల్, 7—25 మెరిక్ష, 7—45 బేబీ గాయత్రి వీణ, 9—04 చిత్రగానం, మధ్యాహ్నము 12—04 రాజలక్ష్మి భరతనాట్యం, 12—50 సంగీత మంజరి, ఎన్. కేఫీ. వేణువు, 1—04 చిత్రగానం, 1—30 మధురై వి. ఎ. రామమూర్తి, 2—10 వార్త గోష్ఠి, 2—30 రాజలక్ష్మి నరసింహన్, 3—04 మధురై వి. ఎ. రామమూర్తి, సాయంత్రము 5—04 రంగనుణి విజయలక్ష్మి, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—04 సంగీతం, 10—00 చిత్రగానం, 10—30 ఇన్నిసై టి. కె. రామమూర్తి బృందం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 211.3 మీ

ఉదయం 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—15 మద్రాసు ఎ వలె, మధ్యాహ్నము 12—30 తె. వా., సాయంత్రము 4—13 కార్యక్రమ వివరణ, 6—30 మహిళా మండలి, 7—05 తె. వా., 11—00 ప్రసార సమాప్తి.

బంగారు నగల విషయంలో మా పేరు మీకు శ్రీరామరక్ష

వీకంసీ జ్యూయలర్స్ 1893 నుండి
112, నేతాజీ రోడ్డు, మద్రాసు-1
ఫోన్: 31406

అప్పు లభించును

రు. 10,000కు తక్కువగాని ఋణాలు, ఇంకా అంతకు మించిన పెద్ద మొత్తాలైనా స్థిరాస్తులు, పరిశ్రమలు, విలువైన సెక్యూరిటీలపై వరవమైన వడ్డీ, దీర్ఘకాలిక సులభ వాయిదాలపై తిరిగి చెల్లింపు పద్ధతిని ఏర్పాటు చెయ్యబడును. సత్వర నిర్ణయాలు, శీఘ్ర పరిష్కారాలు. మీ ప్రతిపాదన వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్
శాంతినివాస్, సెకండ్ ఫ్లోర్ ప్రార్థనసమాజ్
292/302, వి. పి. రోడ్డు,
బొంబాయి-4. టెలిఫోన్: 381131.

వ్యవసాయదారులకు గమనిక!

కొందరు నీతినియమ విదూరులైన పెస్టిసైడ్సు డీలర్లు మా కంటెయినర్లు సంపాదించి, అందులో కల్తీ పెస్టిసైడ్సు (చీడపీడల నివారిణులు) నించి, వాట్నిమైన ఉత్పత్తులకు సూచనయైన మా బ్రాండ్ పేరును ఉపయోగించి అమ్ముతున్నట్లు తెలుస్తున్నది. మా రైతు ఖాతాదారులను — మా సరుకు ఉపయోగించగానే, కంటెయినర్లను, పోలిసంచులు వగైరాను ధ్వంసం చెయ్యడం ద్వారా, సంఘవ్యతిరేకులచే తాము వంచించబడి, సమ్ము మోసగించే అవకాశం లేకుండా చెయ్యవలసినదిగా కోరుతున్నాము. మా కంటెయినరుపై స్పష్టంగా ముద్రించబడిన మా మోనోగ్రాంతో సరిగా వున్నదీ లేనిదీ కూడా చూడవలసినదిగా కోరుతున్నాము.

కోరమాండెల్ ఇండాగ్ ప్రోడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్
12, పోలీస్ కమీషనర్ ఆఫీస్‌రోడ్,
ఎగ్మూరు, మద్రాసు-600008.
ఫోన్: 22000. తంతి: FORMATES

వ్యవసాయము మరియు పారిశ్రామికమునకు ఓరియంట్ మోటార్లు విరివిగా పని చేయుచున్నవి



నమ్మదగినవి. నాణ్యమైనవి. కావలిసిన రకాలో ఓరియంట్ మోటార్లు ఈ రోజు కావలిసిన విధముగా మెషీన్ పరికరములకు. టెక్స్‌టైల్ ఇండస్ట్రీ, కంప్రెసర్లు కన్వేయర్లు. బ్లవర్లు వ్యవసాయము మరియు అనేక ముఖ్య ఉపయోగ పడుచున్నవి.

నాణ్యమైన దృఢముగా తయారు చేయబడుటయేకాకా ఉన్నతమైన ఇన్సులేషన్‌తో ఓరియంట్ మోటార్లు చక్కగా నడుచుచున్నవి లోలోన మార్పుగల ఇంటర్నేషనల్ ఫ్రేమ్ సైజులు మోటార్లు.

ఓరియంట్ జనరల్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ 111/1, బి. టి. రోడ్, కలకత్తా-35

CC-O 2/3/73

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: హిందూస్థాన్ డీలర్స్ లిమిటెడ్, 4 3-33ఎ, సుల్తాన్‌బజారు, హైదరాబాద్—500001 ఫోన్: 43458. విజయవాడ బ్రాంచి: రామగోపాలపేట, విజయవాడ—520001 ఫోన్: 75691,

తెల్లని బట్టలు నీరకాయ పట్టుతున్నయ్యా?

నీరకాయ రంగును అలా ఒలిచేసే పొడరు కొత్త రిన్సో

సబ్బు వాడుతూ వుండటం వల్ల మీ తెల్లని బట్టలు నీరకాయరంగు కావటం గమనించారా? అలాటి వాటిని తొలగించేదే రిన్సో: డిటర్జంట్—ఉతుకు—విధానంలో రిన్సో ప్రతిభావంతమైన ప్రగతి సాధనం. అక్షరాలా మిరుమిట్లు గొలిపేలా తెల్లగా చేస్తుంది అది. అతి సరసమైన ధరకు అమూల్యమైన నాణ్యత.

మిరు మిట్లు గొలిపే తెల్లని ఉతుకు కోసం రిన్సో

హిందుస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి. లింటాస్-RINSO.1-140 TL

మంచి నమ్మకమైన గట్టి పట్టు

రీట్రెడింగ్ 24 గంటలలో చేయబడును. ప్రత్యేకంగా టివియస్ వారు తయారుచేసిన 'కామెల్ బ్యాక్' రబ్బరుతో రీట్రెడింగ్ అతి క్లిష్టమైన ఎత్తు పల్లాల రోడ్లమీద కూడా వాస్తవికమైన మంచి పట్టుకు హామీని ఇస్తుంది మీకు. కారు, బస్, లారీలకు, రెండు చక్రాల బండ్లకు మరియు ట్రాక్టర్లకు

మీరు టివియస్‌ను విశ్వసించవచ్చు

భద్రతకు, పొదుపుకు గట్టిపట్టు పట్టండి
మీ పాత అరిగిపోయిన టైరులను టివియస్ వారిచే రీట్రెడ్ చేయించండి.

TVS

సుందరమ్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
బెంగళూరు, కోయంబత్తూరు, కలమాస్సెరీ, మద్రాసు, మధురై, మంగళూరు, పుదుక్కోట్టై, సేలమ్, సికింద్రాబాదు, తిరునల్వేలి, విజయవాడ, విశాఖపట్టణము.

SAA/SI/1234 TEL

నేడే ఉదయం ఆటతో ప్రారంభం!
విజయవాడ- శ్రీ లీలామహల్
రోజూ 3 ఆటలు — ఆదివారం 4 ఆటలు
జేమ్స్ బాండ్ 007
థండర్ బాల్
(కలర్)

మార్చి 15 విడుదల!
ఉదయం ఆటతో
విజయవాడ: శ్రీకనకదుర్గ A/c
వైజాగ్: గీత్ థియేటర్ A/c
బొంబాయిలో సిల్వర్ జుబ్లీ.
మద్రాసులో 100 రోజులకై
పరుగెడుతూ ఆంధ్రాలో విజయ-
యాత్రకై వస్తున్న గొప్ప చిత్రం!
ఎ.కె. మూవీస్
ఆగే లగ్ జా
సంగీతం: R. D. బర్మన్ ఈస్ట్‌మన్‌కలర్
శత్రుఘ్నసిన్హా, శశికపూర్, షర్మిలాఠాగూర్.



శ్రీ వెంకట రమణా రిలీజ్.

క్రీడాలోకం:

శంకర్‌నగర్ గెలుపు

నూజివీడు, మార్చి 12: ఇక్కడ నిర్వహించబడిన శ్రీ రాజా యం. వి. కె. అప్పారావు బహదూర్ మెమోరియల్ బాల్‌బాడ్మింటన్ టోర్నమెంటులో, అన్నిటిలో, గెల్చి శంకర్ నగర్ జట్టు సూపర్ లీగ్‌లో ప్రథమస్థానం, కరీం జట్టు (మద్రాసు) రెండవ స్థానం సాధించాయి.

అంతకు ముందు నిర్వహించ బడినరెగ్యులర్ (ట్రోఫీ)టోర్నమెంటులో, అనువిహామెమోరియల్ 'ఎ' బాలకృష్ణ జట్టు మొదటి రెండు బహుమతులు సాధించినవి. ఈ పోటీలలో 30 జట్టులు పాల్గొన్నవి.

కృష్ణా సూపరింటెండెంట్ శ్రీ హెచ్. జె. దొర పోటీలు6న తేదీన ప్రారంభించారు. 10వ తేదీన స్థానిక శాసన సభ్యుడు శ్రీ యం. ఆర్. అప్పారావు యం. ఎ. అధ్యక్షతన జరిగిన సభలో,ఆంధ్రజట్టు ప్రముఖ క్రికెటర్ శ్రీ రాజాయాచేంద్రబహదూర్ (వెంకటగిరి) బహుమతీ ప్రదానం చేశారు.

బ్రిడ్జి టౌన్ టెస్టు డ్రా

బ్రిడ్జి టౌన్, మార్చి 12: రెండవ క్రికెట్ టెస్టులో ఎమిస్ (262 నాటౌట్)తో అసాధారణ పరిస్థితుల నుండి ఒటమితప్పించు కొన్నట్లే, ఇంగ్లండ్ విన్న మూగోడవ క్రికెట్ టెస్టు డ్రా చేసింది.

ఈ సారి ఫ్లెచర్ (129 నాటౌట్) మొదట్లో గ్రేగ్ (29), తర్వాత వర్షం (45 నిముషాలు), ఆ పైననాట్ (67)తోడ్పాటుతో ఇంగ్లండ్ ఆఖరివరకు బట్ చేసి 7వికెట్లకు 277 పరుగులు చేసింది.

స్కోరు:

ఇంగ్లండ్:395 (గ్రేగ్ సెంచరి), 277 (7వి).

వెస్టిండీస్:595 (7వికెట్లకు, రూవె 302, కల్లిచరన్ 112, గ్రేగ్ 164—6వికెట్లు—మరొక్క సా)

ఈ పోటీలో రూవె ట్రిపిల్ సెంచరీచేసి లోగడ 19మందిఘనుల పట్టిలోచేరాడు. ఇతడు, కల్లిచరన్ బాటింగ్ పైసంచూపారు లను ఎంతో ఉత్తేజ పర్చింది.

ఇతర వార్తలు

కలకత్తాలో జరిగిన మొదటి టెస్టులో దక్షిణ కొరియా, ఇండియాను 5—0తో చిత్తుగా ఓడించింది.

విడుదలైన ప్రతి సెంటర్ లోనూ అత్యధిక కలక్షన్లే!
రాజమండ్రి ఊర్వశి A/c
నసీర్‌హుసేన్ సమర్పించు
యాదోంకీ బారాత్ కలర్
రేపే ఉదయం ఆటతో విడుదల
ఏలూరు వేదరాజ్
రామకృష్ణా ఫిలింస్
విడదల: శ్రీ బాలాజీ పిక్చర్స్

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిచే ప్రారంభోత్సవం
పోచంపాడ్
పెస్టిసైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఇండస్ట్రియల్ ఎస్టేట్,
కరీంనగర్ వద్ద
నేడే 13-3-1974 తేదీ మధ్యాహ్నం
12-30 గంటలకు

పోచంపాడు పెస్టిసైడ్స్ వ్యవసాయం ప్రాతిపదికగా కరీంనగర్ జిల్లాలోని 45 మంది వ్యవసాయదారులు జాయింటు సెక్టర్‌లో నెలకొల్పిన పరిశ్రమ. కరీంనగర్ వద్ద నిర్మించబడిన ఫ్యాక్టరీకి అధికారరీత్యా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు మార్చి 13 న ప్రారంభోత్సవం జరిపి, ఉత్పత్తుల మొదటి బ్యాచ్ అమ్మకానికి విడుదల చేయడంతో ఉత్పత్తిని ప్రారంభిస్తుంది.

అతి ప్రశస్తమైన వేర్వేరు రకాల పెస్టిసైడ్స్ (చీడపీడగుల్ల వినాశినులు) తయారుచేయడానికి దేశంలో నెలకొనివున్న కొలది పెద్ద సైజు యూనిట్లలో ఈ ఫ్యాక్టరీ ఒకటి. పారిశ్రామికంగా వెనుకబడివున్న ప్రాంతంలో, తెలంగాణాలో భారీ ఇరిగేషన్ ప్రాజెక్టు అయిన పోచంపాడు ప్రాజెక్టు ప్రాంతానికి ముఖ్యమైన కేంద్రంలో 14 లక్షల రూపాయలు ఖర్చుపై యిది స్థాపించబడింది.

జాయింట్ రంగం ప్రాజెక్టు:

పోచంపాడు పెస్టిసైడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ రు. 6 లక్షలు చెల్లించబడిన మూలధనంతో ఏర్పాటైంది. దీనిలో 50% షేర్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థయైన ఆంధ్రప్రదేశ్ స్మాల్ స్కేల్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌వి మిగిలిన షేర్లు ఈ ఉత్పత్తి వాడకందారులు, ఈ ప్రాంతంలోని వ్యవసాయదారులవి. ప్రభుత్వ సహాయంతోను, ఇతర ఆర్థిక సంస్థల తోడ్పాటుతోను గ్రామసీమలో కొన్ని రైతుకుటుంబాలు దాచుకొన్న సొమ్మును సవినియోగించి చేసిన అపూర్వమైన ప్రయోగ మిది.

విస్తృత తరహాలలో ఉత్పత్తి:

ఫ్యాక్టరీ బి. హెచ్. సి., డి. డి. టి., ఎండ్రిన్, మలాథియన్, కాపర్ ఆక్సీ-క్లోరైడ్, ఎండోసల్ఫన్, కార్బరిల్ వగైరా ప్రాతిపదికగా విస్తృతమైన తరహా ఫార్ములేషన్ల రేంజిలో ఉత్పత్తికి రేమాండ్ మిల్‌తోను ఇతర యంత్రపరికరాలతోనూఏర్పాటు చెయ్యబడింది. 4000 మెట్రిక్ టన్నుల డస్టింగ్ పౌడర్లు, 500 మెట్రిక్ టన్నుల వెట్టబుల్ పౌడర్లు గాక 2 లక్షల లీటర్ల లిక్విడ్ (ద్రవ) ఫార్ములేషన్స్ ఉత్పత్తికి తగు కెపాసిటీకలదు.

విశిష్టమైన ప్రత్యామ్నాయ ఉత్పత్తులు:

ఆరోగ్యానికి భంగకరమైన ఎండ్రిన్ ఫార్ములేషన్స్‌స్థానేతతర్వాత అంత శక్తివంతమైన ఎండోసల్ఫాన్ ఫార్ములేషన్స్ ఉత్పత్తి చేసి ప్రజాదరణ పొందడానికి ఫ్యాక్టరీ ఉద్దేశిస్తున్నది. సన్నని సల్ఫర్ పొడి చేయడానికేగాక ఈ ఫ్యాక్టరీతోపాటే పారాథియన లిక్విడ్ మరియు డస్టింగ్ ఫార్ములేషన్స్ ఉత్పత్తికి ఫ్యాక్టరీలు నెలకొల్పడానికి కంపెనీయోచిస్తున్నది. క్వాలిటీ కంట్రోల్ కొరకు, ఇంకా రీసెర్చి, డెవలప్‌మెంటుల కొరకు ఒక సుసంపన్నమైన లేబరేటరీకూడా నెలకొలు బడినది.

బ్రాండ్ల పేర్లు:

'పోచంబెక్స్ 810' ఆఫ్ 10 బి. హెచ్. సి., 'పోచం-డెట్' ఆఫ్ 50% డిడిటి, వెట్టబుల్ పౌడర్, మరియు 'పోచండ్రిన్' ఆఫ్ 20% ఇ. సి. ఎండ్రిన్ వగైరా బ్రాండ్ల పేర్లలో కంపెనీ తమ ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశ పెడుతున్నది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమాన భాగస్వామిగా, షేరు హోల్డరులైన రైతులు తమతోటి వ్యవసాయదారులకు ఉన్నతప్రమాణాలు కల అత్యుత్తమమైన చీడపీడల నివారిణులు సప్లయిచేసి తమ క్షేత్రాలనుంచి మంచి హెచ్చు పంటలు రాబట్టుటకు తోడ్పడ గోరుతున్నారు.

జె. గౌతమ్‌రావు
వైస్ చైర్మన్

జి. వి. మాధవరావు
మేనేజింగ్ డైరెక్టర్

టి. శ్రీరామ్‌రెడ్డి
జా॥ మేనేజింగ్ డైరెక్టర్

ది వజీర్ సుల్తాన్ టొబాకో కం.,
లిమిటెడ్, హైదరాబాద్.

యూనియన్ బడ్జెట్ ఫలితంగా పొగత్రాగు వారికి ఈ బ్రాండ్ల సిగరెట్లకు సూచించబడిన గరిష్టధరలు క్రింద వివరించబడినవి.

బ్రాండు		గరిష్ట చిల్లర ధర 10కి రు. పై.
వజీర్ ఫిల్టర్సు	..	0-80
విజయ్	..	0-68
చార్మినార్ స్పెషల్	..	0-58
షా-ఇ-దక్కన్	..	0-48

గమనిక: స్థానికంగా పన్నులు అవులున్న ఉన్నచోట్ల వాటికి లోబడి.

మీకు నచ్చే డిజైనులలో
రంగులలో
నేడే ఖరీదు చేయండి!
ధనయూప్స్
గొప్పతగ్గింపుధరల అమ్మకం
చీరలు, షర్టింగులు
మరియు సూటింగులు
SAVE 25% AND MORE
జిన్నా టవరు వద్ద
స్టేషన్ రోడ్డు, గుంటూరు
ఫోన్: 22550

మీ ఖర్చుకు
30% ఎక్కువ లాభం!
A TATA DEAL

అధిక ధర గల
డిటర్జెంట్ పౌడర్లకు
బదులుగ
టాటాస్ తేజ్ వాడండి.
ప్రతిసారీ ఆదా
చేసుకోండి.



ఎందుకనగా టాటాస్ తేజ్ కాంపేక్ట్ పౌడర్. ధరను పెంచే పనికిరాని వస్తువులను తీసివేశాం. కనుక అధిక ధర అక్కర్లేదు ఫాస్ఫేట్స్ లేవు— కాబట్టి వాతావరణం కలుషితమయే వల్ల వచ్చే చిక్కులు లేవు.
ఇంకా టాటాస్ తేజ్ మీ బట్టలన్నింటిని అతి తెల్లగాను కాంతివంతంగాను ఉతుకుతుంది. అర బాల్చీడు నీళ్లలో ఒక్క పెద్ద చెంచాడు మాత్రము చాలు.

భారతదేశపు మొట్టమొదటి కాంపేక్ట్ డిటర్జెంట్ పౌడర్ మీ కష్టార్జితపు సొమ్మును ఆదా చేస్తుంది.

CMTT-2-254 Tel



ముఖ్యమైనది వయస్సు కాదు. సాధించిన విజయం. గడచిన పదకొండు సంవత్సరాల మనుగడలోను సాధించిన అభివృద్ధిని ఒకసారి గమనిస్తే భారతదేశ గ్రామీణ ప్రజల పురోభివృద్ధి సాధనలో వ్యవసాయ సహకార సంఘాలతో తనకుగల సాహచర్యానికి ఎన్‌సిడిసి గర్విస్తుంది.

ఈ అంకెలే దానిని రుజువు చేస్తాయి ....

	1962-63	1973-74
1. సహకార సంఘాలు మార్కెట్ చేసిన వ్యవసాయోత్పత్తుల విలువ.	రు 160 కోట్లు	రు 1100 కోట్లు
2. సహకార సంఘాలు పంపిణీచేసిన ఎరువులు, ఇతర వ్యవసాయోత్పత్తి సాధనాల విలువ	రు. 54 కోట్లు	రు. 450 కోట్లు
3. సహకార సంఘాలు అమ్మిన వినియోగ వస్తువుల విలువ	రు. 68 కోట్లు	రు. 600 కోట్లు
4. నెలకొల్పబడిన సహకార ప్రాసెసింగ్ యూనిట్ల సంఖ్య.	686	1860
5. సహకార సంఘాల స్టోరేజీ కెపాసిటీ	11 లక్షలటన్నులు	41 లక్షల టన్నులు
6. సహకార బ్యాంకులు రైతులకిచ్చిన మొత్తం ఋణాలు.	రు. 283 కోట్లు	రు. 1100 కోట్లు

వ్యవసాయ సహకార సంఘాల మిత్రమైన ఎన్‌సిడిసి వ్యవసాయోత్పత్తుల (పంటల) మార్కెటింగ్, ప్రాసెసింగ్, స్టోరేజీ కార్యక్రమాలు రూపొందించి, అమలుజరిపి పెట్టుబడి తోడ్పాటునిస్తూ రైతులకు వ్యవసాయోత్పత్తి సాధనాలు సప్లయి చేస్తున్నది.

ఎన్‌సిడిసి ఇప్పటికి సహకారాభివృద్ధికి రు. 123 కోట్లు పెట్టుబడి పెట్టింది.

నేషనల్ కో-ఆపరేటివ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్

హెడ్ ఆఫీసు: సి. 56, సౌత్ఎక్స్‌టెన్షన్ పార్ట్11 న్యూఢిల్లీ-110049

రీజినల్ ఆఫీసులు: బెంగుళూరు ★ భోపాల్ ★ కలకత్తా ★ చండీఘర్ ★ గౌహతి ★ పాట్నా ★ పూనా

GAYWAYS/B/NCDC/50E

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

ప్రఖ్యాత చర్మవైద్య నిపుణులు
Dr. C. పుహళేంది M.A.B.T., R.I.M.P.
14-3-74 నుండి 17-3-74 వరకు
విజయవాడ - శ్రీదుర్గాభవన్‌లో
బస చేయుచున్నారు.
తమ సంపూర్ణారోగ్యము కొరకు సంప్రదించండి
అనేక ఇతర వ్యాధులను నయముచేయగలరు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు
సంపుటి : 39 సంచిక : 71 విజయవాడ 14-3-1974 గురువారం 6 పేజీలు 20 పైసలు

ధాతువృద్ధి (మాత్రలు)
పురుషులకు అత్యుత్తమ ఆరోగ్య సదాయిని. పురుషులు తమశక్తి యుక్తులు నిర్భయముగాను, నిశ్చయముగాను వినియోగించుటకు యీ మాత్రలు సర్వదా మీకు తోడ్పడును.
ఇది MAN PHARMA
P.B. No. 353 VIJAYAWADA-2 వారిచే నమ్మకమైన తయారీ
40 మాత్రలు రు. 5—25. పోస్టేజి 2—25. ఒకేసారి 3 సీసాలు తెప్పించుకొనువారికి పోస్టేజి ఉచితము. అడ్వాన్సుగా రు. 5— ఎం. ఒ ద్వారా పంపండి.

రైల్వేల ఆర్థిక పరిస్థితి దృష్ట్యా చార్జీల హెచ్చింపు అత్యవసరం

లోక్‌సభలో మంత్రి శ్రీ మిశ్రా స్పష్టీకరణ: మూడేళ్ళవరకు సమ్మె తగదని సిబ్బందికి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 13: రైల్వే రవాణా, ప్రయాణీకుల చార్జీల హెచ్చింపు ప్రతిపాదనలను ఉపసంహరించటం సాధ్యం కాదని రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు. రైల్వేల ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సంతృప్తికరంగా లేదని, వచ్చే ఆర్థిక సంవత్సరంలో రైల్వేలకు రు. 189.17 కోట్లు లోటు ఏర్పడే అవకాశం దృష్ట్యా, చార్జీల హెచ్చింపు తప్ప మార్గాంతరం లేదని శ్రీ మిశ్రా అన్నారు.

రైల్వేల ఆదాయం తగ్గిపోవటం విదేశీ మారకపు విధుల కొరత సిబ్బందిలో క్రమశిక్షణా రాహిత్యం మొదలైన వివిధ కారణాలవల్ల రైల్వేల ఆర్థిక పరిస్థితి ఆందోళనకరంగా ఉన్నదని ఈ పరిస్థితిలో రవాణా, ప్రయాణీకుల చార్జీల హెచ్చింపు అనివార్యమనీ, రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్‌సభలో రైల్వే బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ వివరించారు.

లోక్‌సభలో ఇటీవల ప్రతిపాదించిన రైల్వే బడ్జెట్, "ప్రభుత్వం అనుసరిస్తున్న సోషలిస్టు, ప్రగతిశీలక విధానాలను అమలు జరపటంలో సాహసోపేతమైన చర్య" అని శ్రీ మిశ్రా అన్నారు. రైల్వే బడ్జెట్ ప్రతిపాదనలు రూపొందించటంలో బలహీనవర్గాల వారిపై ఎక్కువ భారం పడకుండా జాగ్రత్తపడినట్లు శ్రీ మిశ్రా తెలియజేశారు. ఆహారధాన్యాల రవాణా చార్జీలను హెచ్చించలేదని, అదేవిధంగా సీజన్ టికెట్ల చార్జీలను కూడా హెచ్చించలేదని, పాలు, పండ్లు, కూరగాయలు మొదలైన వాటి రవాణాపై సర్‌చార్జి వుండదని, ఆయన వివరించారు. బొగ్గు రవాణా చార్జీల హెచ్చింపు వలన బొగ్గు ధరలు పెద్దగా పెరగబోవని శ్రీ మిశ్రా హామీ ఇచ్చారు.

వచ్చే నెలలో సమ్మె చేయాలని రైల్వే ఉద్యోగుల సంఘాల సమాఖ్య తీసుకొన్న నిర్ణయం గురించి శ్రీ మిశ్రా ప్రస్తావిస్తూ "ప్రస్తుత పరిస్థితిలో రైల్వేలో ఏ సమ్మె అయినా రవాణాకు అంతరాయం కలిగించి ధరల పెరుగుదలకు కారణం అవుతుందని, ప్రజల ఇబ్బందులు మరింతగా పెరిగిపోగలవని హెచ్చరించారు. ప్రస్తుతం దేశం ఎటువంటి సమ్మెలనూ భరించే స్థితిలో లేదని ఆయన అన్నారు.

సమ్మె నిర్ణయాన్ని పునః పరిశీలించుకోవలసినదిగా ఉద్యోగులకు శ్రీ మిశ్రా విజ్ఞప్తి చేశారు. ఉద్యోగుల సమస్యలపై చర్చలు జరిపి, పరిష్కారం కొరకు కృషి చేయుటకు తాను సిద్ధంగా ఉన్నానని మంత్రి హామీ ఇస్తూ, కనీసం మూడు సంవత్సరాలపాటు సమ్మెలు జరపకుండా చూడాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుతం గార్డులు ప్రారంభించిన "నిబంధనల మేరకు పని" ఉద్యమాన్ని కూడా విరమించాలని శ్రీ మిశ్రా విజ్ఞప్తి చేస్తూ, గార్డుల వేతనాల స్కేళ్ళలోని అవకతవకలను, కమిషన్ సిఫారసుల పరిధిలో చక్కదిద్దడానికి తాను సిద్ధంగా ఉన్నానని హామీ ఇచ్చారు.

'ఒక పరిశ్రమలో ఒకే యూనియన్' అన్న సూత్రాన్ని రైల్వేలలో అమలు జరపడానికి తాను చర్యలు తీసుకొనగలనని శ్రీ మిశ్రా తెలియజేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు రైల్వే రవాణా సౌకర్యాలను కల్పించడానికి తాను చర్యలు తీసుకొనగలనని శ్రీ మిశ్రా హామీ ఇచ్చారు. 1974-75 లో నూతన రైలుమార్గాల నిర్మాణానికి రు. 12 కోట్లు కేటాయించినట్లు ఆయన వెల్లడించారు. ఈ మొత్తంలో వెనుకబడిన ప్రాంతాలలో రైలుమార్గాల కొరకు రు. 2 కోట్లు కేటాయించినట్లు ఆయన తెలియజేశారు.

సికిందరాబాద్‌లో రైల్వే సర్వీస్ కమిషన్

ఒక రైల్వే మండలానికి ఒక సర్వీసు కమిషన్‌ను ఏర్పాటు చేయాలన్న విధానాన్ని అనుసరించి సికిందరాబాద్‌లో సౌత్ సెంట్రల్ రైల్వే మండలం కొరకు ఒక సర్వీసు కమిషన్‌ను ఏర్పాటు చేయనున్నట్లు శ్రీ మిశ్రా తెలియజేశారు.

శివసేన దౌర్జన్యాలను అరికట్టటానికి పటిష్టమైన చర్యలు

రాజ్యసభలో హోంమంత్రి శ్రీ దీక్షిత్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 13: బొంబాయిలో అల్ప సంఖ్యాక వర్గాలపై శివసేన కార్యకర్తలు జరుపుతున్న దుష్కృత్యాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం, మహారాష్ట్ర ప్రభుత్వం కూడా పటిష్టమైన చర్యలు తీసుకొంటున్నాయని హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ నేడు రాజ్యసభలో హామీ ఇచ్చారు.

శివసేన దుష్కృత్య చర్యలు త్వరలోనే అణచివేయగలవని శ్రీ దీక్షిత్ నేడు రాజ్యసభలో కొందరు సభ్యులు నోటీసు ఇచ్చిన సావధాన తీర్మానంపై ప్రసంగిస్తూ ప్రకటించారు.

శివసేన కార్యకర్తల దుష్కృత్య చర్యలను అరికట్టడానికి మహారాష్ట్ర ప్రభుత్వం తీసుకొన్న వివిధ చర్యలను ఆయన వివరించారు.

పాకిస్తాన్‌కు 800 మంది తరలింపు

జలంధర్, మార్చి 13: భారతదేశం 800 మంది పాకిస్తానీ యుద్ధ ఖైదీలను, పౌర ఇంటర్నీలను అటారీవద్ద వాఘా సరిహద్దు వద్ద నేడు స్వదేశానికి తరలించింది.

బొంబాయి, మార్చి 13: మాల్దీవుల ప్రధాని అహ్మద్ జాకీ బొంబాయి నుండి కొచ్చిన్‌కు విమానంలో నేడు బయలుదేరి వెళ్ళారు. విమానాశ్రయంలో మహారాష్ట్ర గవర్నర్ ఆయనకు వీడ్కోలు చెప్పారు.

గోధుమ వాణిజ్యంలో ప్రైవేట్ డీలర్లకు కూడా స్థానం అవసరం

ఆహార విషయాల జాతీయ సలహామండలి సమావేశంలో సభ్యుల సూచన

న్యూఢిల్లీ, మార్చి 13: గోధుమ టోకు వాణిజ్యాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకోవాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని రద్దు చేసుకోవాలని లేనట్లయితే కనీసం గోధుమ వాణిజ్యంలో ప్రభుత్వ సంస్థలతో బాటు ప్రైవేటురంగంలోని హోల్‌సేల్ డీలర్లనుకూడా అనుమతించాలని నిన్న ఆహార విషయాల జాతీయమండలి సమావేశంలో కొందరు సభ్యులు సూచించినట్లు తెలుస్తున్నది.

1974—75 సీజన్‌లో గోధుమ సేకరణ ధరను వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ సిఫార్సు చేసిన ధరల కంటే పదిశాతం హెచ్చించాలని వ్యవసాయ దారుల ప్రతినిధులు ఈ సమావేశంలో సూచించినట్లు తెలుస్తున్నది. అయితే ఇందువలన ధరలు మరింతగా పెరిగిపోయే ప్రమాదం దృష్ట్యా ఈ సూచనను మండలిలోని ఇతరసభ్యులు ఆమోదించలేదని తెలుస్తున్నది.

మొత్తం 19మంది సభ్యులు గల ఈ ఆహారవిషయాల సలహా మండలి ప్రభుత్వం 1972లో ఏర్పాటు చేసింది. ఈమండలికి కేంద్ర వ్యవసాయ మంత్రి అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. ఆర్థిక ప్లానింగ్ శాఖలలో సహాయ మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, వ్యవసాయదారుల ప్రతినిధులు, వాణిజ్యవేత్తల ప్రతినిధులు ఈ మండలిలో సభ్యులుగా ఉన్నారు.

గోధుమ సేకరణ విధానం పట్ల కూడా నిన్న సలహా మండలి సమావేశంలో సభ్యులు భిన్నాభిప్రాయాలు వెల్లడించినట్లు తెలుస్తున్నది.

ఈసమావేశంలో సభ్యులు వెల్లడించిన అభిప్రాయాలను, సూచనలను మార్చి 16న జరిగే ముఖ్యమంత్రుల సమావేశం ముందు ఉంచగలనని వ్యవసాయ మంత్రి శ్రీఫక్రుద్దీన్ ఆలీ అహ్మద్ హామీ ఇచ్చారు.

డీసెల్ రేషనింగ్‌కు పంజాబ్ ప్రభుత్వనిర్ణయం

చండీఘర్ మార్చి 13: రాష్ట్రంలో డీసెల్ ఆయిల్ రేషనింగ్‌ను ప్రవేశ పెట్టాలని పంజాబ్ ప్రభుత్వం నిర్ణయించినట్లు ఆర్థిక శాఖ మంత్రి శ్రీ అన్స్‌రాజ శర్మ రాష్ట్ర విధాన సభలో నేడు ప్రకటించారు.

రాష్ట్రంలో డీసెల్ సరఫరాకు ఏర్పాట్లు చేయబడినట్లు కూడా ఆయన తెలియజేశారు.

నౌకాబలం పటిష్టతకోసమే డీగో గార్సియా స్థావరం అభివృద్ధి

హిందూమహాసముద్రంలో రష్యానౌకలు తమకంటే నాలుగురెట్లు అధికంగా ఉన్నట్లు అమెరికా ప్రకటన

వాషింగ్టన్, మార్చి 13: హిందూమహాసముద్రంలోకి విమానవాహక అణ్వస్త్ర యుద్ధనౌక "కిట్టీహాక్"ను తరలించడంపై ఇండియా వ్యక్తం చేసిన తీవ్రవ్యతిరేకతను అమెరికా విదేశాంగశాఖ నేడు పరిగణనలోనికి తీసుకొన్నది. అయితే సూటిగా ఎట్టి సమాధానం ఇవ్వడానికి అమెరికా విదేశాంగశాఖ నిరాకరించింది.

డీగోగార్షియా దీవివద్ద నౌకాస్థావరాన్ని అమెరికా ఎందుకు అభివృద్ధిచేస్తున్నదీ, ఆ ప్రాంతంలో అమెరికన్ యుద్ధ నౌకలు ఎందుకు విహరిస్తున్నదీ భారత ప్రభుత్వానికి తాము ఇదివరకే వివరించినట్లు అమెరికన్ అధికారులు చెప్పారు.

ప్రపంచ యుద్ధంలో విముగ్నం కావడం కంటే, ఇండియాతో స్నేహసంబంధాలను పునరుద్ధరించుకొనాలన్న అభిలాషను అమెరికా విదేశాంగశాఖ వ్యక్తం చేసింది.

సోవియెట్ యూనియన్ నౌకాబలం హిందూ మహాసముద్రంలో అమెరికన్ నౌకాబలంకంటే దాదాపు నాలుగు రెట్లు ఎక్కువగా వున్న కారణంగా, అమెరికన్ నౌకాబలాన్ని కూడా హెచ్చించవలసిన ఆవశ్యకత ఏర్పడినదని అమెరికా తెలియ జేసింది.

హిందూ మహాసముద్రంలో రష్యాతో పోటీగా అమెరికా తన నౌకాబలాన్ని పటిష్టం చేయకపోయిన పక్షంలో, అమెరికా ప్రయోజనాలతోపాటు హిందూమహాసముద్ర తీరదేశాలన్నింటికీ కూడా తీరని నష్టం వాటిల్లగలదన్న వైఖరిని అమెరికా వ్యక్తం చేసింది.

హిందూ మహా సముద్రంలో నౌకాబలాన్ని పెంపొందించాలని అమెరికా తీసుకొన్న నిర్ణయం ఫలితంగా, అగ్రరాజ్యాలమధ్య పోటీ ఏర్పడడం తథ్యమని ఇక్కడ వున్న భారత దౌత్యవేత్తలు భయాందోళనలను వ్యక్తం చేస్తున్నారు.

"హిందూ మహాసముద్రంలో ఏ అగ్రరాజ్యం నౌకలైనా అధిక సంఖ్యలో ఉంటే, తప్పకుండా ఇతర అగ్ర రాజ్యాలు కూడా పోటీకిరావడం తప్పదు" అని విదేశాంగమంత్రి శ్రీ స్వర్ణసింగు చేసిన ప్రకటనను భారతదౌత్యవేత్తలు ఈ సందర్భంగా ఉదహరించారు.

అమెరికా ప్రతిపాదనపై ఉత్తర యెమెన్ నిరసన

న్యూఢిల్లీ, మార్చి 13: హిందూమహాసముద్రంలోని డిగో గార్షియా దీవిలో అమెరికా నౌకా, వైమానిక స్థావరం నిర్మాణంపట్ల ఉత్తర యెమెన్ విదేశాంగమంత్రి మహ్మద్ షావే తీవ్ర నిరసన తెలియ జేశారు.

ఇండియాలో వారం రోజుల పర్యటనపై నేడిక్కడకు వచ్చిన వెంటనే, పత్రికలవారితో ఆయన మాట్లాడుతూ, ఇండియా, యెమెన్‌లు—రెండూ కూడా హిందూమహాసముద్ర తీరంలో వున్నాయని, అగ్రరాజ్యాల నౌకాదళ ఆధిపత్యం నుంచి హిందూమహాసముద్రాన్ని బహుదూరంగా వుంచడానికి రెండు దేశాలు ప్రయత్నిస్తున్నాయని అన్నారు.

హిందూ మహాసముద్రంలో ఉద్రిక్తత సృష్టించడానికి ప్రయత్నిస్తున్న శక్తులను తమ రెండుదేశాలు నిరంతరం ప్రతిఘటించగలవని ఆయన అన్నారు.

జూనియర్ డాక్టర్లసమ్మెపై చర్చలు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 13: కేంద్రఆరోగ్య మంత్రి డాక్టర్ కరణసింగ్ స్వల్పంగా అస్వస్థులు కావడం వల్ల ఆయనకు, సమ్మెచేస్తున్నఢిల్లీ జూనియర్‌డాక్టర్లకు మధ్య నేడు జరగవలసిన చర్చలను రేపటికివాయిదా వేశారు.

డాక్టర్ కరణసింగ్ ప్రత్యేక కార్యదర్శి, ఢిల్లీ జూనియర్‌డాక్టర్ల సమాఖ్యకు ఒక లేఖ వ్రాస్తూ, మంత్రి అస్వస్థులుగా ఉన్నట్లు తెలియచేశారు.

పంచదార పరిశ్రమ జాతీయకరణ సమస్య

కమిషన్ తుదినివేదిక అనంతరం ప్రభుత్వం పరిశీలించగలదని వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 13: పంచదార పరిశ్రమ వ్యవహారాల కమిషన్‌తుది నివేదిక అందిన పిమ్మట, అన్ని సమస్యలను కూలంకషంగా దేశం మొత్తం ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని పంచదార పరిశ్రమ జాతీయం చేసే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని వ్యవసాయశాఖ సహాయమంత్రి శ్రీ బి. పి. మౌర్యరాజ్యసభలో ప్రశ్నోత్తరాల సందర్భంగా తెలియజేశారు.

అయిదవ ప్రణాళిక నాటికి అదనంగా 80 వేల హెక్టేర్ల భూమిలో జనుముపంటపండించడానికి పథకాలు అమలు జరుగుతున్నవని శ్రీ ఎ. పి. షిండే ప్రకటించారు. దీనివల్ల అదనంగా 6లక్షల టన్నుల అదనంగా జనుము లభించగలదని అన్నారు.

లోక్‌సభలో సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ 1974 డిసెంబరు నాటికి భారత దేశం స్వయంగా ఉపగ్రహాన్ని ప్రయోగించగల స్థితిలో ఉండగలదని ప్రధాని ఇందిరాగాంధి తెలియ జేశారు. శక్తివంతమైన రాకెట్లను, ఉపగ్రహాలను ప్రయోగించడానికి, పెద్దరాకెట్లను పరిశీలించడానికి అనువైన స్థావరాన్ని శ్రీ హరికోటలో ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

1973 ఏప్రిల్ నుండి 1974మార్చి 6వరకు ఏడు రాకెట్లను ప్రయోగించినట్లు మరొక ప్రశ్నకు సమాధానంగా ప్రధానితెలియజేశారు.

తూర్పుప్రాంతంలో అణువిద్యుత్ కేంద్రాలను నెలకొల్పడం లాభసాటికాదని, బొగ్గు కొరతఉన్న ప్రాంతాలలో అణువిద్యుచ్ఛక్తి కేంద్రాల స్థాపనకు ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని శ్రీమతి గాంధి అన్నారు. మద్రాసు అణువిద్యుత్ కేంద్రానికి అవసరమైన పరికరాలను విడిభాగాలను సరఫరా చేయడానికి అనేక విదేశాలు ముందుకు వచ్చినవని ప్రధాని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

అశోక్ మెహతాతో శ్రీ కామరాజ్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 13: పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ నిన్న తమ పార్టీ అధ్యక్షుడైన శ్రీ అశోక్‌మెహతాను కలుసుకొన్నారు.

పార్టీ వర్కింగ్ కమిటీ సమావేశం కొరకు ఢిల్లీ వచ్చిన శ్రీ కామరాజ త్వరలోనే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకొనగలరని తెలుస్తున్నది.

పాత కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ నిన్న సమావేశమై గుజరాత్ రాష్ట్ర శాసనసభ రద్దు కొరకు శ్రీ మురార్జీదేశాయ్ ప్రారంభించిన నిరాహారదీక్షను సమర్థిస్తూ ఒక తీర్మానం ఆమోదించింది.

కాలనాళిక వ్యవహారంపై రాజ్యసభలో ప్రశ్నలవర్షం: మంత్రి వైఖరిపట్ల సభ్యుల తీవ్ర ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ, మార్చి 13: 'రెడ్‌ఫోర్ట్' ఎదుట భూగర్భంలో నిక్షిప్తం చేసిన కాలనాళికలోని పత్రాలను, ఇతర అంశాలను ప్రధానమంత్రికాని, తానుకాని చూడ లేదని విద్యామంత్రి ప్రొఫెసర్ నురుల్ హాసన్ ప్రకటించడంతోనేడురాజ్యసభలో సభ్యులుఆగ్రహావేశాలు వ్యక్తం చేశారు.

కాలనాళికలోని అంశాలేమిటో ప్రకటించాలనీ, సభ్యులు అడిగిన ప్రశ్నలకు సూటిగా సమాధానాలు ఇవ్వాలని ప్రతిపక్ష సభ్యులు, కాంగ్రెస్‌సభ్యులు కూడా ఉద్ఘాటించారు.

శ్రీ ఎస్. ఎస్. మేరిస్వామి (డి. ఎమ్. కె.) ఒక పాయింట్ ఆఫ్ ఆర్డర్ తీసుకువస్తూ, శ్రీ హసన్ కాలనాళికలోని అంశాలేవో తనకు తెలియదని చెబుతున్నప్పుడు, కొందరు సభ్యులు, కాలనాళికలోని అంశాలకు సంబంధించి సభవారి ముందుంచిన పత్రం సరియైనది కాదనే హక్కు ఆయనకు ఎక్కడ ఉన్నదని ప్రశ్నించారు.

పలువురు ప్రతిపక్ష సభ్యులు ఒకేసారి నిలబడి, మంత్రి తాను చేసిన ప్రకటనపై సంజాయిషీ చెప్పాలని కేకలు వేశారు. చివరకు సభ్యులు గందరగోళం చేస్తుండగానే, శ్రీ హసన్, తాను కాలనాళికలో ఉంచిన పత్రాన్ని, కాలనాళికను రెడ్‌ఫోర్టు ఎదుట నిక్షిప్తం చేసిన తరువాత చాలాకాలానికి చూశానని అంగీకరిస్తున్నట్లు ప్రకటించారు.

పత్రంలోని లోపాలను సరిదిద్దలేనప్పుడు మంత్రి దానిని చూసిమాత్రం ప్రయోజనం ఏమిటని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. డి. పురి ప్రశ్నించారు.

కాలనాళికలో ఉంచిన పత్రంలో గాంధిజీ హత్యోదంతం ఉన్నదోలేదో మంత్రిఇతమిత్థంగా చెప్పాలని కాంగ్రెస్ సభ్యులు శ్రీకృష్ణకాంత్, శ్రీ ఎ. జి. కులకర్ణి, శ్రీమతి సుమిత్రాకులకర్ణి కోరారు. ఆ పత్రంలో గాంధిజీ హత్యోదంతం లేనేలేదని మద్రాసుకు చెందిన కొందరు ప్రొఫెసర్లు చెప్పారని కూడా వీరులన్నారు.

1947 ఆగస్టు 15వ తేదీ నుంచి1972 ఆగస్టు 15వరకు గల భారత చరిత్రను భారత చారిత్రక పరిశోధనా విషయాలమండలికి చెందిన ప్రముఖులైన చారిత్రికుల బృందం రూపొందించారని ప్రొఫెసర్ హసన్ చెప్పారు. తరువాత ఈ పత్రాన్ని కాలనాళికలో ఉంచి భూగర్భంలో నిక్షిప్తం చేయడం జరిగిందనీ పత్రాన్ని ఏవిధంగా రూపొందించాలో తెలియచేసే మార్గదర్శక సూత్రాలను మాత్రమే తాను వారికి పంపానని కూడా ఆయన వివరించారు.

అయితే సభ్యులు ఎంతగా ప్రయత్నించినా గాంధిజీహత్యోదంతం ఆ పత్రంలో ఉన్నదీ లేనిదీ ప్రొఫెసర్ హసన్ చెప్పలేదు.

చారిత్రక విషయాల పరిశోధనామండలి వంటి మేధావులసంస్థ రూపొందించినపత్రంలో తప్పులు పట్టే, ఉద్దేశ్యం ప్రభుత్వానికిలేదనీ, కాని అందులో పేర్కొన్న సంఘటనలపై అభిప్రాయ వైరుధ్యాలు ఉండవచ్చునని, ఏది సరియైనదో తేల్చుకోవలసినది భావితరం వారేనని కూడా విద్యామంత్రి అన్నారు.

ప్రస్తుతం సజీవంగా ఉన్న వ్యక్తులతో ముడిపడివున్న కొన్ని సంఘటనలను అందులో పొందుపరచిన దృష్ట్యా, వాటిని ప్రకటించడం సమంజసం కాదనీ, తరువాత తగిన సమయం వచ్చినప్పుడు నిర్మాణాత్మక దృష్టితో పరిశీలించుకోవచ్చునని ప్రొఫెసర్ హసన్ అన్నారు.

(మిగతా 2వ పేజీలో)

చలే-చత్తే



మనం తలపెట్టిన చమురు అన్వేషణ ఫలితాలనుగురించి ప్రజలో పెద్దగా ఆశలు రేకెత్తవద్దని నేను ముందే చెప్పాను.

హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో మార్చి 10 వ తేదీన జరిగిన బల్గేరియన్ నృత్య ప్రదర్శనలో ఒక ఘట్టం

భారతదేశం అవసరాలపై ప్రపంచబ్యాంక్ నివేదిక

వివరాలను వెల్లడించటానికి లోక్‌సభలో ఆర్థికమంత్రి శ్రీ చవన్ తిరస్కృతి

న్యూఢిల్లీ మార్చి 13: భారత సహాయక బృందం దేశాలకు ప్రపంచ బ్యాంక్ సమర్పించిన నివేదిక "రహస్యమైనది" గా ప్రభుత్వం పరిగణిస్తున్నదని, ఈ నివేదికలోని వివరాలను ప్రభుత్వం వెల్లడించజాలదని, ఆర్థికమంత్రి శ్రీ వై.బి. చవన్ నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు.

భారతదేశంలో అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన సహాయం మొత్తాన్ని నిర్ణయించడానికై భారత సహాయక బృందం దేశాల కోరికపై ప్రపంచ బ్యాంక్ ఈనివేదికను మూడు సంవత్సరాల క్రితం తయారు చేసింది.

ఈ నివేదికలోని అంశాలు పత్రికలకు వెల్లడి అయిన మాట వాస్తవమేనని శ్రీచవన్ నేడు లోక్‌సభలో శ్రీ మధులిమాయే ప్రభృతులు ప్రతిపాదించిన ఒక సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ అంగీకరించారు. ఈ నివేదిక ప్రతి ఒకటి భారత ప్రభుత్వం వద్ద ఉన్నదని శ్రీ చవన్ అంగీకరించారు.

నివేదికలోని అంశాలు పత్రికలకు ఏవిధంగా వెల్లడి అయినాయన్న అంశంపై ప్రపంచ బ్యాంక్ అధికారులు ప్రస్తుతం దర్యాప్తు జరుపుతున్నారని శ్రీచవన్ తెలియ చేశారు.

ఈ నివేదిక రహస్యమైనది కనుక దీనిలోని అంశాలను గూర్చి తాను చర్చించజాలనని శ్రీ చవన్ స్పష్టంచేశారు. శ్రీ చవన్‌వాదనను స్పీకర్ శ్రీ ధిల్లాను కూడా సమర్థిస్తూ ఒక పత్రం రహస్యమైనదిగా ప్రభుత్వం పరిగణిస్తే అందులోని అంశాలను వెల్లడించవలసినదిగా తాను ఆదేశించజాలనని అన్నారు.

ఈ నివేదికలోని అంశాలను ప్రపంచ బ్యాంక్ అధ్యక్షునికార్యాలయంనుండి పత్రికలకు చేరినాయన్న ఆరోపణ సత్యదూరమైనదని, బ్యాంక్ అధికారులు హామీ ఇచ్చినట్లు శ్రీ చవన్ తెలియచేశారు.

పుదుచ్చేరి మంత్రివర్గంలో సి. పి. ఐ. చేరిక

పుదుచ్చేరి, మార్చి 13: పుదుచ్చేరి అన్నా డి. ఎం. కె. మంత్రివర్గంలో భారత కమ్యూనిస్టు పార్టీ చేరనున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. రామస్వామి నేడిక్కడ విలేఖరులకు తెలియజేశారు.

ఈ మేరకు భారత కమ్యూనిస్టు పార్టీ పుదుచ్చేరి విభాగం ప్రధాన కార్యదర్శినుండిఒక అధికారపత్రం అందినట్లుఆయన చెప్పారు.

రెడ్డియార్ పాలెం నుండి శాసనసభకు ఎన్నికైన శ్రీ వి. సుబ్బయ్య సి.పి.ఐ. నామినీగా మంత్రివర్గంలో ఉంటారని ముఖ్యమంత్రి చెప్పారు.

శాసనసభ ఉదయం సమావేశంలో స్పీకర్‌ను ఎన్నుకుంటారని కూడా ఆయన తెలిపారు. బడ్జెట్ సమావేశం మార్చి 27న ప్రారంభమవుతుంది.

గుంటూరుజిల్లా గ్రామంలో అగ్నిప్రమాదం: పసిబిడ్డ మృతి

హైదరాబాద్, మార్చి 12: గుంటూరు జిల్లాకన్నపాడులోమొన్నసంభవించినఅగ్నిప్రమాదంలో ఒక పసిబిడ్డమరణించింది. 64ఇళ్ళు 598 బస్తాల ధాన్యం, 21 గడ్డివాములు దగ్ధమయినాయి. ఈ అగ్నిప్రమాదం ప్రమాదవశాత్తు జరిగినదని పోలీసులు ప్రకటించారు.

రేడియో లైసెన్సు ఫీజు రద్దుకై సలహా సంఘం సూచన

న్యూఢిల్లీ, మార్చి 13: రేడియోలైసెన్సు ఫీజును రద్దు చేయాలని, దేశంలో ఎలక్ట్రానిక్ పరికరాలకు గిరాకీ వచ్చేటట్లు చేయడానికి వీలుగా రేడియోలో ప్రసారంచేసే కార్యక్రమాలను మెరుగుపరచాలని కొత్తగాఏర్పాటు చేయబడిన జాతీయ ఎలక్ట్రానిక్ సలహా మండలి కోరింది.

గత రెండురోజులుగా ఇక్కడ తన తొలి సమావేశం జరిపిన సలహామండలి, ఎలక్ట్రానిక్ పరిశ్రమాభివృద్ధికి సంబంధించిన ఎన్నో అంశాలను గురించి చర్చించింది.

పూర్తిగా ఉత్పత్తిచేయబడినవాటిపై విధిస్తున్న దిగుమతి సుంకాలు, ముడిసామాగ్రిపై విధించే సుంకంకంటే ఎక్కువగా వుంటున్న దృష్ట్యా, పరిశ్రమ దిగుమతి చేసుకొంటున్న ముడి సామాగ్రిపై కొన్ని ఆర్థిక పరమైన రాయితీలను ప్రకటించాలని కూడా సలహామండలి సూచించింది.

కృష్ణాజలాల ట్రిబ్యునల్ తీర్పుపై అప్పీలు

కర్నాటక ప్రభుత్వం ఎట్టి నిర్ణయం గైకొనలేదని చెన్నబసప్ప ప్రకటన

బెంగుళూరు, మార్చి 13: కృష్ణానది జలాల వివాదంపై ట్రిబ్యునల్ ఇచ్చిన తీర్పును సుప్రీంకోర్టులో అప్పీలు చేయడానికి కర్నాటక ప్రభుత్వం నిర్ణయించినట్లు కొన్ని పత్రికలలో వచ్చిన వార్తలను కర్నాటక పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి శ్రీ హెచ్. ఎమ్. చెన్నబసప్ప నేడు రాష్ట్ర శాసనసభలో ఖండించారు.

అయితే, అవార్డు తీర్పుపై ప్రభుత్వ పరిశీలనలో ఉన్న చర్యలలో, సుప్రీంకోర్టుకు వెళ్ళడం ఒకటని కూడా ఆయన వివరించారు.

శాసనసభ సమావేశాలు జరుగుతూండగా, శాసనసభలో కాక, ఇతరత్రా ఇంతటి ముఖ్యమైన నిర్ణయాన్ని ప్రకటించడంపై శ్రీ ఎస్. బంగారప్ప ప్రవేశపెట్టిన హక్కుల తీర్మానానికి సమాధానమిస్తూ శ్రీ చెన్నబసప్ప ఈవిధంగా చెప్పారు.

ప్రభుత్వం, నిపుణుల సహాయంతో, అవార్డులోని అన్ని సాంకేతిక విషయాలను, న్యాయశాస్త్ర సంబంధమైన విషయాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నదని, రాష్ట్ర శ్రేయస్సును దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం తగువిధంగా వ్యవహరిస్తుందని కూడా ఆయన వివరించారు.

మునిసిపల్ స్కూళ్ళకు నూరుశాతం టీచింగ్ గ్రాంటులు

ప్రభుత్వం మంజూరుచేసే అవకాశం: మంత్రి శ్రీ మండలి కృష్ణారావు వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 13: రాష్ట్రంలో నున్న మునిసిపల్ పాఠశాలలకు నూటికి నూరు శాతం టీచింగ్ గ్రాంటులు మంజూరు చేసే విషయమై రాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నదనీ, ఈవిషయమై ప్రభుత్వం విజయం సాధించే అవకాశం ఉన్నదని విద్యాశాఖ మంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు నేటి సాయంత్రం ఇక్కడ మెడికల్ అసోసియేషన్‌లో జరిగిన ఆంధ్రప్రదేశ్ మునిసిపల్ ఉపాధ్యాయుల ప్రత్యేక మహాసభలో వెల్లడించారు.

ప్రభుత్వం మునిసిపల్ పాఠశాలల నిర్వహణ బాధ్యతను స్వీకరించాలా అను విషయమై కూడ పరిశీలన జరుగుతున్నదనీ, త్వరలో దీనిపై నిర్ణయం వెలువడ గలదని మంత్రి పేర్కొన్నారు.

మునిసిపల్ టీచరుల పరిస్థితి కంటే పాఠశాలల పరిస్థితులు మరీ అధ్వాన్నంగా ఉన్నాయనీ, కొన్నిచోట్ల తరగతులను ఇసుకలో, మరికొన్నిచోట్ల మరుగుదొడ్ల వద్ద నిర్వహించడం తాను స్వయంగా చూచానని మంత్రి శ్రీ కృష్ణారావు తెలిపారు. పిల్లలకు సరైన వాతావరణం లేకపోతే వారికి చదువెలా వస్తుందని మంత్రి ప్రశ్నించారు. ఇప్పటినుండి నూటికి నూరుశాతం గ్రాంటులు మంజూరు చేసినా లోగడ మునిసిపల్ స్కూళ్ళు చెల్లించవలసిన బకాయిల సంగతిని ఎలా పరిష్కరించాలా అని ప్రభుత్వం యోచిస్తున్నదన్నారు.

విద్యాసంస్థలకు - స్వతంత్ర ప్రతిపత్తి

ప్రాథమిక విద్యపై కోట్లాది రూపాయలు వెచ్చించినా 70 శాతం విద్యార్థులు పాఠశాలలకు హాజరు కాకుండా విడిపోవడం శోచనీయమైన విషయం అన్నారు. నిర్బంధ విద్యా కార్యక్రమం సక్రమంగా అమలు కాక పోతే విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు అందరూ బాధ్యత వహించాల్సి వుంటుంది అన్నారు. ప్రాథమిక విద్యా ప్రణాళిక సక్రమంగా అమలుకాని పక్షంలో విద్యాసాధనం మూలపడుతుందని ఆయన హెచ్చరించారు.

రాజకీయాలతో నిమిత్తం లేకుండా విద్యాసంస్థలు స్వతంత్ర ప్రతిపత్తితో నిర్వహించాల్సిన అవసరం కూడా ఎంతైనా ఉందని మంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ప్రవేశపెట్టనున్న సమగ్ర విద్యాబిల్లులో చేర్చవలసిన వివిధ అంశాలపై సూచనలు పంపవలసినదిగా అన్ని సంఘాలకు మంత్రి విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లో ఈనెల 15, 16, 17 తేదీలలో జరిగే సదస్సు ఈవిషయాలపై చర్చించ గలదన్నారు. విద్యాసంస్థలను కేవలం వ్యాపార సంస్థలుగా కొందరు నిర్వహిస్తున్నారని మంత్రి ప్రస్తావించి అటువంటి అక్రమ చర్యలకు స్వస్తిచెప్పే వాటిపై కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని హెచ్చరించారు. విద్య ఉపయుక్తమైనది కావాలి కేవలం గుమాస్తాలను తయారుచేసేందుకు మాత్రమే తోడ్పడరాదన్నారు.

యూనియన్ అధ్యక్షులు శ్రీ అబీబా అధ్యక్షతవహించి మునిసిపల్ ఉపాధ్యాయుల వేతనాల సమస్యలు పాఠశాలల పరిస్థితులు పెరుగుదలపై నివేదికను సమర్పించారు. శ్రీ శంకర కృష్ణమూర్తి (ఎమ్మెల్సీ) స్వాగతం పలికారు. శ్రీయుతులు పి. రామకృష్ణ, డి. సుబ్రహ్మణ్యం, కోలా ఆదిశేషయ్య, ఎ. వి. హనుమంతరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ షష్ఠి
1974 మార్చి 14, గురువారం
బహుళ షష్ఠి ప. 12-20
అనూరాధ రా. 9-43 వరకు
వర్జ్యం: తె. 3-45 మొ 5-28 లకు

సమగ్ర జీవనావశ్యకత

బాహ్యాభ్యంతర జీవనములలో ఏది లోపించినను ఆయ్యది సమగ్రజీవనము కానేరదు. ఉభయ జీవనములూ ఒక్కటిగా సామరస్యము నంది, సంపూర్ణతగాంచి, తమ కతీతమైన దివ్య శక్తికి ఆటపట్టులుగ మారినప్పుడే, సమగ్రజీవనము సాధ్యమగును. కావున పూర్ణయోగమున కర్మయోగమునకు గల ప్రాముఖ్యము వర్ణనాతీతము. దానిని లోపింపచేయుట కెంతమాత్రము వీలులేదు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 14 గురువారం

బాంగ్లాదేశ్ అనుకూల వైఖరి

వచ్చేనెల మొదటి వారంలో న్యూఢిల్లీలో జరుగనున్న భారత, బాంగ్లాదేశ్, పాకిస్తాన్ మంత్రుల సమావేశం అపరిష్కృతంగావున్న ఉపఖండ సమస్యల పరిష్కారానికి దోహదం చేయగలదన్న ఆశాభావాన్ని బాంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుస్సేన్ వెల్లడించడంతో పాకిస్తాన్ యుద్ధ ఖైదీల సమస్య కూడా సంతృప్తికరంగా పరిష్కారం కాగలదన్న అభిప్రాయం ఏర్పడుతున్నది. బాంగ్లాదేశ్‌కి సంబంధించినంత వరకు 195 మంది యుద్ధనేరస్తుల విచారణ విషయంలో ఔదార్యంతో వ్యవహరించేందుకు ఎప్పుడూ సిద్ధంగానే వుంది. పాకిస్తాన్ మాత్రమే బాంగ్లాదేశ్ గుర్తింపు విషయంలోనూ, సమితి సభ్యత్వం విషయంలోనూ సంకుచిత విధానాలను అనుసరిస్తూవుంది. క్రిందటి నెల లాహోరులో జరిగిన ఇస్లామ్ రాజ్యాల శిఖరాగ్ర సమావేశం సందర్భంలో పాకిస్తాన్ ప్రధాన మంత్రి బాంగ్లాదేశ్‌ని స్వతంత్ర రాజ్యంగా గుర్తించినా, బాంగ్లాదేశ్ పట్ల వారి వైఖరిలో ఎట్టి మార్పూ వచ్చినట్లు లేదు.

యుద్ధనేరస్తులు 195 మందినీ నిర్నిబంధంగా విడుదల చేయడానికి బాంగ్లాదేశ్ అంగీకరించినంత వరకూ పాకిస్తాన్ ప్రభుత్వం బాంగ్లాదేశ్‌కి సమితి సభ్యత్వంపట్ల అనుకూల విధానాన్ని అనుసరించే అవకాశం లేదని ఇస్లామాబాద్ విదేశాంగ సహాయమంత్రి అజీజు అహమ్మద్ స్పష్టం చేశారు. ఇంత వరకు బాంగ్లాదేశ్ ప్రభుత్వం యుద్ధనేరస్తుల విషయంలో ఏ విధానాన్ని అనుసరించనున్నదో స్పష్టం చేయలేదు. బాంగ్లాదేశ్‌లో చేసిన అత్యాచారాలకు పాకిస్తాన్ క్షమార్పణ చెప్పకోవలసి వుంటుందని మాత్రమే ప్రధానమంత్రి షేక్ ముజిబుర్ రహ్మాన్ ప్రకటించారు. చివరికి యుద్ధనేరస్తుల విచారణను బాంగ్లాదేశ్ ప్రభుత్వం విరమించే అవకాశం లేకపోలేదు. ఈ విచారణను సాగించినందువల్ల పొందే ప్రయోజనంకంటే, ఈ విచారణను విరమించడంవల్ల లభించే ఐక్యరాజ్యసమితి సభ్యత్వంవల్ల బాంగ్లాదేశ్ ఎక్కువ ప్రయోజనాన్ని పొందగలదు. కనుక సమితి సభ్యత్వం పొందడానికి ప్రతిబంధకంగా వుంటున్న యుద్ధనేరస్తుల విచారణ విషయంలో ఢాకా విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుసేన్ ఈ వారం న్యూఢిల్లీలో ప్రకటించినట్లు బాంగ్లాదేశ్ ప్రభుత్వం సమాధాన వైఖరిని అవలంబింపగలదు.

అల్జీరియా అధ్యక్షుడు బౌమిడిన్నీ ఇటీవల పికింగ్‌ను సందర్శించి ఈ వ్యవహారాలను చర్చించినప్పుడు చైనా నాయకుల వైఖరి అంత అనుకూలంగా లేనందువనే ఆయన యుద్ధనేరస్తుల విచారణను విరమించాలని బాంగ్లాదేశ్ నాయకులకు విజ్ఞప్తి చేశారు. బాంగ్లాదేశ్ నాయకులు ఎంత ఔదార్యంగా ప్రవర్తించినా పాకిస్తాన్ నాయకుల వైఖరిలో మార్పు మాత్రం కన్పించడంలేదు. వారు ఇంకా బాంగ్లాదేశ్‌పట్ల మిత్రభావాన్ని ప్రకటింపలేకపోతున్నారు. ఇందుకు కారణం బాంగ్లాదేశ్‌ని స్వతంత్ర రాజ్యంగా ఇస్లామాబాద్ పరిగణించినా ముస్లిం రాజ్యాలలో బాంగ్లాదేశ్ పొందనున్న ప్రతిపత్తితో పాకిస్తాన్ నాయకులు సమాధానపడలేకుండా వున్నారు. అందుకే బాంగ్లాదేశ్‌ని అప్రతిష్ఠపాలు చేయడానికి యుద్ధనేరస్తుల సమస్యకు విశేష ప్రాధాన్యమివ్వడం జరుగుతూ వుంది.

పాకిస్తాన్ నాయకుల వ్యూహాన్ని గ్రహించిన బాంగ్లాదేశ్ నాయకులు ఢిల్లీ సమావేశంలో అన్ని సమస్యల పరిష్కారానికి దోహదం చేయగల విధానాన్ని అనుసరింప నిశ్చయించారు. బాంగ్లాదేశ్‌కి సమితి సభ్యత్వం లభించడంతో, ఉపఖండం ఎదుర్కొనే అన్ని సమస్యలకు మూలభంగా పరిష్కారం లభింపవచ్చును. న్యూఢిల్లీలో క్రిందటివారం భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌తో చర్చలు జరిపిన అనంతరం బాంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమాల్ హుసేన్ వచ్చేనెల జరిగే విదేశాంగ మంత్రుల సమావేశం ఉపఖండంలో మామూలు పరిస్థితులు ఏర్పడేందుకు తోడ్పడగలదని ప్రకటించారు. బాంగ్లాదేశ్‌ని పాకిస్తాన్ గుర్తించినందున రెండు దేశాల మంత్రులు ముఖాముఖి చర్చలు జరిపే అవకాశం గలదని శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడించారు. మొత్తంపై ఏప్రిల్‌లో ప్రారంభం కానున్న మొదటి త్రైపక్ష విదేశాంగ మంత్రుల సమావేశం ఉపఖండంలో క్రొత్త శకాన్ని ప్రారంభించేందుకు తోడ్పడగలదన్న విశ్వాసం భారత, బాంగ్లాదేశ్ విదేశాంగమంత్రుల ప్రకటనల పరిశీలనవల్ల కలుగుతూ వుంది. పాకిస్తాన్ పూర్తిగా ఈ కృషిలో సహకరించాల్సి వుంటుంది.

కాలనాళికపై వాదోపవాదాలు

(1వ పేజీ తరువాయి)

జనసంఘ సభ్యుడు శ్రీ సీతాంబరదాస్ అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, కాలనాళికను నిక్షిప్తం చేయడానికి ముందు, అందులోని పత్రాని, ప్రధానమంత్రికాని, కేంద్ర మంత్రులుకాని చూడలేదని ప్రొఫెసర్ హసన్ చెప్పారు.

ఈ దశలో శ్రీ ఎన్. ఎస్. మేరిస్వామి(డి. ఎమ్. కె.) నిలబడి, మంత్రి అసలు పత్రాన్ని చూడ లేదంటున్నప్పుడు, ఇప్పుడు కొందరు సభ్యులు లోక్‌సభముందుంచిన పత్రం సరియైనది కాదని ఎలా అనగలుగుతున్నారని ప్రశ్నించారు.

శ్రీ మేరిస్వామి ప్రశ్నతో సభలో గందరగోళం పతాకస్థాయిని చేరుకున్నది. పలువురు కాంగ్రెస్ సభ్యులు, కాలనాళికలోని అంశాలను వెల్లడించాలని పట్టుపట్టారు.

మంత్రి ఆ పత్రాన్ని పార్లమెంటుముందు ఉంచ డానికి ఎందుకు అంగీకరించడంలేదో అర్థంకావడం లేదని శ్రీ ఎస్. జి. గోరే(ఎస్. పి.) అన్నారు. కొన్ని పత్రాలను 30 ఏళ్ళ వరకు ప్రకటించక పోవడం చారిత్రకపత్రాల సంస్థ అనుసరిస్తున్న సంప్రదాయమని ప్రొఫెసర్ హసన్ చెప్పారు.

సభ వారిని మంత్రి తప్పు దోవపట్టిస్తున్నారని మార్క్సిస్టు సభ్యుడు డాక్టర్ మాథ్యూ కురియన్ అన్నారు. మంత్రి కాలనాళికనిక్షిప్తం కావడానికి ముందే పత్రాన్ని చూశారనీ, కాని ఆ విషయాన్ని ఒప్పుకోవడం లేదనీ కూడా ఆయన అన్నారు. దేశంలో క్షామం అనేది శాశ్వతంగా రూపుమాసిపోయిందని కాలనాళికలో వ్రాత పూర్వకంగా పేర్కొన్నట్లు మద్రాసుకు చెందిన ఒక ప్రొఫెసర్ చెప్పారని డాక్టర్ కురియన్ వివరించారు.

ఒక దశలో, గాంధీజీ హత్యోదంతం ఆ పత్రంలో ఉన్నదోలేదో తేల్చి చెప్పడానికిమంత్రి తిరస్కరించడంతో జనసంఘ సభ్యుడు శ్రీ ఎల్. కె. అద్వానీ నిలబడి, ఆ సంఘటన పత్రంలో లేదని మంత్రి వైఖరినిబట్టే ప్రజలు గ్రహించగలరని పెద్దగా కేకలువేస్తూ అన్నారు.

కాలనాళికలోని అంశాలన్నింటిలోను చారిత్రికు లందరూ ఏకీభవించారా అని శ్రీ ఎ. జి. జైన్ (కాం) ప్రశ్నించగా, మంత్రి అవునని సమాధాన మిచ్చారు.

శ్రీ భూపేష్‌గుప్తా (సి. పి. ఐ.) అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, ముఖ్యమైన ఏ సంఘటననూ వదిలివేయ లేదని మంత్రి చెప్పారు.

ప్రశ్నల సమయం ముగిసినప్పటికీ, మంత్రి సభ్యుల ప్రశ్నలకు న్యాయం చేకూర్చలేకపోయారని సభ్యులు అధ్యక్షునికి ఫిర్యాదు చేశారు.

దీనిపై చర్చకు అనుమతించేవిషయాన్ని తాను పరిశీలించగలనని అధ్యక్షుడు శ్రీ జి. ఎస్. పాఠక్ హామీ యిచ్చారు.

తాడేపల్లిగూడెంలో బియ్యం ధర పెరుగుదల

తాడేపల్లిగూడెం, మార్చి 13: తాడేపల్లిగూడెంలో బియ్యంధరలు పెరిగినందుకు వినియోగదారుల మండలి శ్రీ వింజమూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన సమావేశమై ఆందోళన ప్రకటించిరి. ప్రస్తుతం ఇక్కడ కిలో రు. 1-60 నుండి రు. 2 వరకు వుంది.

ప్లాట్‌ఫారం టిక్కెట్టుధరను పెంచినందుకు తాడేపల్లిగూడెం రైలు, బస్సు ప్రయాణీకుల సంఘం నిరసన తెలిపింది. శ్రీ జాపూడి పురుషోత్తంఅధ్యక్షతవహించారు.

వార్తాసంస్థల కార్పొరేషన్ ప్రతిపాదనకు ప్రాతికూల్యం

ప్రభుత్వవైఖరిపై శ్రీ గుజ్రాల్ ప్రకటన : న్యూస్‌ప్రింట్ కొరత నివారణకు చర్యలు గైకొంటున్నట్లు వివరణ

న్యూఢిల్లీ, మార్చి 13: వార్తా సంస్థలను ప్రభుత్వరంగ సంస్థలుగామార్చాలన్న ప్రతిపాదననురేడియో సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోక్‌సభలో తీవ్ర వ్యతిరేకతలను వ్యక్తం చేశారు.

ప్రెస్ ట్రస్ట్ ఆఫ్ ఇండియాను, ఇతర వార్తాసంస్థలను ప్రభుత్వరంగకార్పొరేషన్లుగా మార్చవేసే విషయమై శ్రీ ఎస్. ఎం. బెనర్జీ అడిగినప్రశ్నకు శ్రీగుజ్రాల్‌సమాధానమిస్తూ ఆలిండియారేడియో చెల్లించే ఫీజును హెచ్చించాలనితమవార్తాసంస్థల కోరినదృష్ట్యా వార్తాసంస్థల ఆర్థికస్థితి గతులను గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అన్నారు.

శ్రీ విక్రమ మహాజన్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఏ వార్తా సంస్థను కూడా ప్రభుత్వం నడిపించబోదు. అయితే, వార్తా సంస్థలకుడబ్బు ఎక్కువమొత్తం చెల్లిస్తున్నది ప్రభుత్వం మాత్రమే. అందువల్ల ఏజెన్సీల నుండి సరియైన వార్తలు అందేటట్లు, వార్తా సంస్థలుసమర్ధవంతంగాపనిచేసేటట్లుచర్యలు గైకొనవలసిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నది వార్తాసంస్థలు వార్తలను వక్రంగా చిత్రించి పంపుతున్నట్లయితే ప్రభుత్వమే ఎక్కువ విచారించవలసివస్తుంది అనిశ్రీగుజ్రాల్‌స్పష్టం చేశారు.

మరికొన్ని ప్రశ్నలకు శ్రీ గుజ్రాల్ సమాధానమిస్తూ మేనేజర్లు స్వంతదారులతో క్రిక్కిరిసిన డైరెక్టర్ల బోర్డు చేతకంటే ట్రస్టీల బోర్డుద్వారావార్తాసంస్థలునిర్వహింప బడటం నిశ్చయం గా అన్ని విధాలా మంచిదని అన్నారు.

వార్తా సంస్థలను ప్రభుత్వరంగ కంపెనీలుగా మార్చే ప్రసక్తి లేదని శ్రీ గుజ్రాల్ పునరుద్ఘాటించారు.

న్యూస్‌ప్రింట్ కొరత నివారణకు చర్యలు

న్యూస్‌ప్రింట్ కొరతను అధిగమించే నిమిత్తం న్యూస్‌ప్రింట్ దిగుమతులను హెచ్చించడంతోపాటు స్వదేశంలో కూడా న్యూస్‌ప్రింట్ ఉత్పత్తిని ఇతోధికం గావించడానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు లోక్‌సభలో లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

శ్రీ హెచ్. ఎం. పటేల్ అడిగిన ప్రశ్నకు ఆయనసమాధానమిస్తూ, నేపానగర్ ప్రింటు ఫ్యాక్టరీ ఉత్పత్తి పరిమాణాన్ని విస్తరించడం జరిగిందని రానున్న రెండేండ్లలో దాని ఉత్పత్తి రెట్టింపు కాగలదని అన్నారు.

మధ్యప్రదేశ్‌లోని సిఫా మిల్స్ ఉత్పత్తి పరిమాణం 60 వేల టన్నులుకాగా, దానిని 75 వేల టన్నులకు విస్తరించడం జరిగిందని ఆయన తెలియజేశారు.

శ్రీ పి. కె. చంద్రప్పన్ అడిగిన ప్రశ్నకు రేడియో, సమాచారశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ధరంబీర్ సిన్హా లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ న్యూస్‌ప్రింట్‌కొరత కారణంగా అనేక వార్తా పత్రికలకు న్యూస్‌ప్రింట్ కోటాను పూర్తిగా ప్రభుత్వం సప్లయి చేయలేక పోతున్నట్లు చెప్పారు.

1973—74 లో న్యూస్‌ప్రింట్ దిగుమతులపై 30 శాతం కోత విధించిన దృష్ట్యా న్యూస్‌ప్రింట్ కోటాను పూర్తిగా సప్లయి చేయ లేక పోతున్నట్లు ఆయన వివరించారు.

ప్రపంచ వ్యాప్తంగా న్యూస్‌ప్రింట్ కొరత ఏర్పడినందున, న్యూస్‌ప్రింట్ ధరకూడా విపరీతంగా హెచ్చినదనిఆయన తెలియచేశారు.

కాంట్రాక్టు ప్రకారం త్వరిత గతిని న్యూస్‌ప్రింట్‌ను నౌకలలో ఎగుమతి చేయవలసిందిగా విదేశీ న్యూస్‌ప్రింట్ సప్లయి దారులకు విజ్ఞప్తి చేసినట్లు శ్రీ ధరంబీర్‌సిన్హా తెలియజేశారు.

యూరప్ దేశాలతో అమెరికా విభేదాలు

డాక్టర్ కిసింగర్ ప్రకటన

వాషింగ్టన్, మార్చి 13 : అమెరికాకు, యూరప్‌దేశాలకుమధ్యప్రస్తుతం తీవ్రమైన భేదాభిప్రాయాలు ఉన్నాయని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింగర్ నిన్న అంగీకరించారు. అయితే, ఈ భేదాభిప్రాయాలను సుహృద్భావంతో పరిష్కరించుకొనడానికె ఓర్పుతో కృషి చేయడానికే అమెరికా కృతనిశ్చయంతో ఉన్నదని డాక్టర్ కిసింగర్ నిన్న ఒక ప్రకటనలో ఉద్ఘాటించారు.

పశ్చిమ దేశాల సమైక్యతను కాపాడటమే అమెరికా ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన అన్నారు.

ఎక్సైజు అధికారికి కారాగార శిక్ష

హైదరాబాద్, మార్చి 13: ఆంధ్రప్రదేశ్ అవినీతి నిరోధక చట్టంక్రింద ఎక్సైజుశాఖకు చెందినఒకసబ్—ఇన్‌స్పెక్టర్‌కు ఒకసంవత్సరం కఠిన కారాగార శిక్ష విధించి, రు. 1000 జరిమానా వేశారు.

ఒక ఫారెస్టు గార్డును సర్వీసునుండి తొలగించినట్లు ఒక అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఆఫీసర్ ఫారెస్టర్‌కి ఇంక్రిమెంట్లు నిలిపివేసినట్లు ఒక అధికార వార్తా ప్రకటనలో తెలియజేశారు.

లంచం తీసుకున్నారన్న ఆరోపణపై ఒక ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌ని అవినీతి నిరోధక శాఖ అధికారులు పట్టుకున్నారు.

ఒక పంచాయతీ సమితి మేనేజర్‌ను, ఒక అసిస్టెంట్ ఇన్‌స్పెక్టర్‌ని (లేబర్), ఒక ఎక్సైజు సబ్—ఇన్‌స్పెక్టర్‌ని ఇద్దరు పోలీసు కానిస్టేబుళ్ళను, ఒక ఎక్సైజు కానిస్టేబుల్‌ని కూడా పట్టుకున్నట్లు ప్రకటనలో తెలిపారు.

బాంగ్లాతో శీఘ్రంగా స్నేహ సంబంధాలు: భుట్టో ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 13: బాంగ్లాదేశ్‌తో విభేదాలను పరిష్కరించుకొనడం కోసం ప్రస్తుతం పాకిస్తాన్ ప్రభుత్వం తన కృషిని కేంద్రీకరిస్తున్నదని పాకిస్తాన్ ప్రధానమంత్రి శ్రీ జుల్ఫికర్‌అలీభుట్టో చెప్పారు.

బాంగ్లాదేశ్‌తో పాకిస్తాన్ సంబంధాలు త్వరితంగా మెరుగు పడగలవని భుట్టో ఉద్ఘాటించినట్లు పాకిస్తాన్ రేడియో తెలియచేసింది.

బాంగ్లాదేశ్‌ను గుర్తించాలని గైకొన్న నిర్ణయం సవ్యమైనదే. ఎందుకంటే బాంగ్లాదేశ్ ప్రజలతో స్నేహ, సామరస్యాలనునెలకొల్పుకొనడానికి ఇదొక్కటే మార్గం అని భుట్టో అన్నారు.

న్యూఢిల్లీలో ఏప్రిల్ ఐదవ తేదీన జరుగనున్న విదేశాంగమంత్రుల స్థాయీత్రైపాక్షిక సమావేశం ఉపఖండంలో శాంతికి దోహదం చేయగలదన్న ఆశాభావాన్ని భుట్టో వ్యక్తం చేశారు.

శ్రీకాకుళం జిల్లాలో తుపాకులు స్వాధీనం

నక్సలైట్ అరెస్టు

హైదరాబాద్, మార్చి 13: శ్రీకాకుళం జిల్లా సంతోషపురం కొండలలో ఒక నక్సలైటు వద్ద లైసెన్సులేని తుపాకిని, కొంత మందు గుండు సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

పత్తిక గంగన్న అనే యీ నక్సలైటును అరెస్టు చేశారు.

ఇదే అరణ్య ప్రాంతంలోని పోడి గ్రామంలో జరిపిన దాడిలో లైసెన్సులేని ఆరు తుపాకులు స్వాధీనం చేసుకున్నారు. నక్సలైట్ల సానుభూతిపరులైన ఆరుగురిని యీ సందర్భంగా అరెస్టుచేశారు.

విమానసంస్థల డైరెక్టర్ల బోర్డులు పునర్నిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 12: ఇండియన్ ఎయిర్‌లైన్స్, ఎయిర్ ఇండియా సంస్థల డైరెక్టర్ల బోర్డులను తిరిగి ఏర్పాటు చేశారు. కొత్త బోర్డులు ఫిబ్రవరి 1 వ తేదీన పదవిలోకి వచ్చాయి.

ఎయిర్ చీఫ్ మార్షల్ పి.సి.లాల్ ఇండియన్ ఏర్‌లైన్స్ డైరెక్టర్ల బోర్డుకు, శ్రీజె. ఆర్. డి. టాటా ఎయిర్ ఇండియా డైరెక్టర్ల బోర్డుకు అధ్యక్షులుగా కొనసాగుతున్నారు.

ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు ఆవశ్యకత

ప్రజాసమితి పునరుద్ఘాటన

హైదరాబాద్, మార్చి 12: ఆంధ్రప్రదేశ్‌ను విభజించి, ప్రత్యేక తెలంగాణాను ఏర్పాటు చేయాలంటూ తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం తన వైఖరిని నేడిక్కడ పునః విస్పష్టం చేసింది. సమితి అధ్యక్షుడు శ్రీ బి. సత్యనారాయణరెడ్డి విలేఖరులతో ముచ్చటిస్తూ, "షట్సూత్ర పథకం ప్రాతిపదికగా శ్రీ వెంగళరావు నాయకత్వంలో రాష్ట్ర మంత్రివర్గ పునర్నిర్మాణానంతర పరిణామాల గురించి సమితి కార్యవర్గం ఆదివారం చర్చించినదని, యీ ప్రభుత్వం తప్పుడు వాగ్దానాలు చేయడం తప్ప ప్రజల కేమీ చేయలేదని'' విమర్శించారు.

కేవలం సలహాల విచ్చడానికి మాత్రమే పరిమితమైన తెలంగాణా ప్రణాళికా, అభివృద్ధి కమిటి ఏర్పాటునవల్ల ప్రయోజనమేమీ లేదని, ఆయన స్పష్టం చేశారు.

ఎం.ఎల్.ఎ. బహిష్కరణ

ఇది యిలా వుండగా ఆంధ్రప్రదేశ్ శాసన సభలో తెలంగాణా ప్రజాసమితికి చెందిన ఏకైక ఎం. ఎల్. ఎ. శ్రీ టి. పురుషోత్తమరావు తెలంగాణా వ్యతిరేక కార్యకలాపాలు చేస్తున్నారని ఆరోపణపై ఆయనను సమితి నుండి బహిష్కరించారు. ఈమేరకు తెలంగాణా ప్రజాసమితి కార్యవర్గం ఒక నిర్ణయం గైకొంది.

పాట్నా, మార్చి 13 తమపై వచ్చిన అవినీతి ఆరోపణలకు బుజువు చేసేపక్షంలో మంత్రి పదవులకు రాజీనామా యిస్తామని యిద్దరు బీహార్ మంత్రులు ప్రకటించారు.

ఉస్మానియా విద్యార్థుల 'ధర్నా' కార్యక్రమం ఉపసంహరణ

హైదరాబాద్, మార్చి 13: ఆంధ్రప్రదేశ్ సచివాలయం వద్ద రేపు జరుపదలచిన ధర్నా కార్యక్రమాన్ని ఉస్మానియా విద్యార్థులు ఉపసంహరించుకొన్నారు.

కొంతకాలం క్రితం యూనివర్సిటీ ఆవరణలో ప్రత్యర్థివర్గాల విద్యార్థుల సంఘర్షణలో కొందరిని సస్పెండ్ చేయడాన్ని నిరసిస్తూ వీరు ధర్నాచేయాలని తలపెట్టారు. అయితే యూనివర్సిటీ వైస్—ఛాన్సలర్ సస్పెండ్ చేసిన విద్యార్థులను తిరిగి చేర్చుకొనే విషయమై పునః పరిశీలించగలనని హామీని యివ్వడంతో వీరు పైనిర్ణయానికి వచ్చారు.

సింహాచలం అభివృద్ధికి బృహత్ పథకం

దేవస్థానం ధర్మకర్తల ఆమోదం

విశాఖపట్నం, మార్చి 13 : సింహాచలం దేవస్థానం ధర్మకర్తలు వచ్చే 10, 15 సంవత్సరాలలో సింహాచలం కొండను అభివృద్ధి చేసేందుకు టవున్ ప్లానింగ్ డైరెక్టరు తయారు చేసిన బృహత్ పథకాన్ని ఆమోదించారనీ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు శ్రీ టి. ఎస్. ఎస్. నారాయణరాజు ఒక పత్రికా ప్రకటనలో తెలియజేశారు. 1974 ఏప్రిల్ నుండి 8 వరకు జరిగే కల్యాణోత్సవాలకు విస్తృతంగా ఏర్పాట్లు చేయాలని ధర్మకర్తల సంఘం నిర్ణయించింది. దేవస్థానం గుమాస్తాలకు ప్రభుత్వ సిబ్బందితో సమానంగా 1974 ఏప్రిల్ నుండి జీతాలు ఇవ్వాలని కూడా సిఫారసు చేసింది.

ఈ ఏడాది జనవరి వరకు దేవస్థానం ఆదాయం రు. 24 లక్షలు వచ్చింది. గత ఏడాదిరు. 17 లక్షలు ఆదాయంవచ్చింది.

సింహాచలం కొండపైకి మరొక బస్సును వేశారు.

ధర్మకర్తల సంఘం సమావేశానికి శ్రీ పి. వి. జి. రాజు (ఎం. పి.) అధ్యక్షత వహించారు.

తిరుపతిలో శ్రీమత్ అండవాన్ స్వామి

తిరుపతి, మార్చి 13: శ్రీమద్ ఆండవాన్ స్వామి ఇక్కడకు వచ్చిన సందర్భంగా తిరుమలలో దేవాలయ మర్యాదలతో సంప్రదాయ సిద్ధంగా స్వాగతం ఇవ్వబడింది. ఆయన శ్రీ వేంకటేశ్వర స్వామిని సేవించి మూల విరాట్‌కు నూతన వస్త్రాలు సమర్పించారు. పెదియజియ్యర్‌స్వామి దేవాలయం తరపున శ్రీ వేంకటేశ్వరస్వామి శేషవస్త్రం బహూకరించారు. తర్వాత ఆండవాన్‌స్వామి వరాహస్వామికి అర్చనలు జరిపారు. అక్కడ దేవాదాయ శాఖ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరామ్ శేషవస్త్రం బహూకరించారు.

శ్రీ ఎం. అనంతశయనం అయ్యంగార్ అధ్యక్షతన జరిగిన సభలో వేదాంతదేశిక సంప్రదాయ సుదాస్వామిని సభవారు నమ్మాళ్వార్ దేవాలయంలో సన్మానం చేశారు.

గిరివిడి ఫ్యాక్టరీలకు తిరిగి విద్యుచ్ఛక్తి, ముడిపదార్థాల కొరత

ఈ సమస్యలు తీరకపోతే వాటిని మూసివేయక గత్యంతరం లేదని అధికారి ప్రకటన

విశాఖపట్టణం, మార్చి 13: శ్రీకాకుళం జిల్లా గరివిడిలో గల ఫెర్రో మాంగనీస్, ఫెర్రోక్రోమ్ ఫ్యాక్టరీలు విద్యుచ్ఛక్తి కొరత వ్యాగన్లు లేనందున ముడిపదార్థం కొరత మూలంగా తిరిగి చిక్కులకు లోనవుతున్నవి.

ప్రారంభంలో ఈ ఫ్యాక్టరీ విద్యుచ్ఛక్తి కొరత మూలంగా మూసివేయవలసి కూడా వచ్చింది. విదేశీ ద్రవ్య మారకం సంపాదించె దాని ఉత్పత్తుల ప్రాధాన్యంపై ప్రభుత్వం 40 మెగావాట్ల విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి అంగీకరించి కోత నుంచి వాటిని మినహాయించింది. ఈ మినహాయింపు తిరిగి ఫిబ్రవరి 7 నుంచి తొలగింపబడి 28 మెగావాట్లుమాత్రమే సరఫరా చెయబడుతున్నదని ఫెర్రోఅల్లాయిడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీ ఆర్.కె. రావు తెలియచేశారు. విద్యుచ్ఛక్తి కోత 20 శాతం విధించినా 32మెగావాట్లు సరఫరా జరగగలదన్నారు.

నాగపూర్, ఒరిస్సా రంగాలనుంచి మాంగనీసు ఖనిజం లభిస్తున్నదనీ తమకు నెలకు 10,000 టన్నులఅవసరమనీ అన్నారు. వ్యాగన్లకొరతి మూలంగా వారం రోజుల క్రితం4000 టన్నులు మాత్రమే పొందగలిగామనీ అది పదిరోజులకు మాత్రమే సరిపోతుందనీ. తమ నిల్వలన్ని అప్పుడే వినియోగాన్నై పోయినవనీ అన్నారు. విద్యుచ్ఛక్తికొరతముడి పదార్ధాల కొరతసమస్యలు పరిష్కారం కాకపోతే ఈ ఫ్యాక్టరీలు మూసివేయడంతప్ప వేరేగత్యంతరం వుండదన్నారు.

భద్రాచలంలో రామదాసు, నరసింహదాసు జయంతి

భద్రాచలం, మార్చి 13 : తెనాలి సీతారామ గానసభ భద్రాచలం శాఖచే మార్చి 14 నుండి 18 వరకు భద్రాచలంలో భక్త రామదాసు, శ్రీ తూము నరసింహదాసుల జయంతి ఉత్సవాలు జరుపబడతాయి. దేవాదాయ కమిషనర్ శ్రీ పి. ఎల్. శివరాం సభను ప్రారంభిస్తారు. శ్రీమతి విశాలాక్షి శివరాం గాత్రకచ్చేరీ చేస్తారు. శ్రీయుతులు ఎన్. వి. శేషయ్య, ఎం. సూర్యనారాయణ, పి. నారాయణరావులు ప్రసంగిస్తారు. శ్రీయుతులు కుప్పా వీరరాఘవశాస్త్రి, రాజశేఖరుని లక్ష్మీపతిరావు, ఎన్. సిహెచ్. కృష్ణమాచార్యులు, ములుకుట్ల సదాశివశాస్త్రి, నేదూరి విశ్వనాథశాస్త్రి హరికథా కాలక్షేపాలు చేస్తారు., ఈ ఉత్సవాలు రామదాసు ధ్యానమందిరంలో జరుగుతాయి.

శాంటియాగో, మార్చి 13 అజెండి ప్రభుత్వం జాతీయం అమెరికా రాగి గనుల కంపెనీకి 418 లక్షల డాలర్లు పరిహారం యివ్వడానికి చిలీ సైనిక ప్రభుత్వం సమ్మతించింది.

నూరు కొత్త గెలాక్సీలు

మాస్కో, మార్చి 13 : సోవియెట్ శాస్త్రవేత్తలు అత్యంత శక్తివంతమైన టెలిస్కోపు ఉపయోగించి, 100 కొత్త గెలాక్సీ(నక్షత్ర గ్రహ సముదాయం)లను కనుగొన్నారు.

ఇంతవరకు కనిపించిన గెలాక్సీలు పసుపు పచ్చరంగులో ఉన్నాయి. అయితే ఇప్పుడు సోవియెట్ శాస్త్రవేత్తలు కనుగొన్న గెలాక్సీలు నీలిరంగులో ఉన్నాయి.

ఆర్మేనియాలోని బ్యూరాకన్ అబ్జర్వేటరీకి చెందిన శాస్త్రవేత్తలు వీటిని కనుగొన్నారు. ఈ గెలాక్సీలకు, ఆ అబ్జర్వేటరీలో పనిచేసిన ప్రముఖ శాస్త్రవేత్త బెనియామిన్ మార్కరాయన్ పేరుపెట్టారు కూడా.

భారత-బెల్జియం జాయింట్ కమిషన్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 13: భారత బెల్జియం దేశాలమధ్య సాంస్కృతిక ఒప్పందం క్రింద ఏర్పాటు చేయబడిన భారత—బెల్జియం జాయింట్ కమిషన్ తొలి సమావేశం నేడిక్కడ ప్రారంభమయింది.

మార్చి 15న ఈ సమావేశం ముగిసిన తర్వాత ఉభయ దేశాలమధ్య ఒక సాంస్కృతిక మార్పిడి కార్యక్రమంపై జాయింట్ కమిషన్ సంతకం చేయనున్నట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశంలో పాల్గొన్న భారత ప్రతినిధివర్గానికి కేంద్రవిద్యాశాఖలోని సాంస్కృతిక విభాగం అడిషనల్ సెక్రటరీ మోహిత్ ముఖర్జీ నాయకత్వం వహించారు.

జాతీయసాంఘిక విజ్ఞాన వేత్తల అకాడమీ ఏర్పాటుకు సిఫారసు

న్యూఢిల్లీ, మార్చి 13: భారత సాంఘిక విజ్ఞానాల పరిశోధనా మండలిచే నియమింపబడిన పరిశీలనా సంఘం డాక్టర్ మాల్కొమ్ ఆదిశేషయ్యను ఛైర్మన్‌గా ఒక జాతీయసాంఘిక విజ్ఞాన వేత్తల అకాడమీని నెలకొల్పాలని సిఫార్సు చేసినట్లు విద్యాశాఖ మంత్రి నూరుల్ హసన్ రాజ్యసభలో నేడు తెలియ చేశారు.

ఈవిషయాన్ని పరిశీలిస్తున్న పరిశోధనా మండలి తన అభిప్రాయాలను ప్రకటించిన పిమ్మట ప్రభుత్వం ఒకనిర్ణయం తీసుకుంటుందని ఆయన శ్రీ ఎం. ఎస్. అబ్దుల్‌కు తెలిపారు.

రీసెర్చి ఫెలోషిప్పుల సంఖ్యలను రెట్టింపు చేయాలని ఫెలోషిప్పుమొత్తాన్ని పెంచాలనీ పరిశోధనా సంఘం సూచించింది.

వివాహం

హైదరాబాదు, మార్చి 13: విజయవాడ వాస్తవ్యులు శ్రీ అంబటి వెంకట రంగారావు కుమారుడు వి. ఆంజనేయులు (ఇండియన్ ఎక్స్‌ప్రెస్)కు సికింద్రాబాదుకు చెందిన శ్రీ కావటి రంగయ్య గారి కుమార్తె చి. సౌ విమలకు ఈ నెల 10 వ తేదీన సికింద్రాబాదు లేడీబార్టన్ రిక్రియేషన క్లబ్‌లో వివాహం జరిగింది. జంటనగరాలకు చెందిన జర్నలిస్టులు, పలువురు ప్రముఖులు వివాహానికి హాజరై, వధూవరులను ఆశీర్వదించారు.

తెలుగునాడు

విశాఖపట్నం

విశాఖపట్నంలోని మాధవధారలో గల మున్సిపల్ స్కూలు నూతన భవనాన్ని మార్చి 6న మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ ఎం. ఎస్. చెన్నారెడ్డి ప్రారంభించారు. శ్రీ ఎస్. సూర్యనారాయణ సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ నారాయణరావు, శ్రీ కె. దశరథరామ నాయుడు శ్రీ ఎ. నరసింగరావు, శ్రీ ఎస్. రాము మాట్లాడారు. శ్రీ కె. సీతారామయ్య స్వాగతం చెప్పారు.

• • •

విశాఖలోని యూనియన్ కార్బైడ్ అండ్ హిందూస్థాన్ - పాలిమార్ ఫ్యాక్టరీస్‌లో జాతీయ పొదుపుదినం జరిగింది. శ్రీ ఎం. కృష్ణస్వామి మాట్లాడారు. చిన్నతరహా పొదుపు ప్రదర్శన పాలిమార్ ఫ్యాక్టరీలో ఏర్పాటు చేయబడింది. శ్రీ ఆర్. కె. రస్తోగి అధ్యక్షత వహించారు.

• • •

పెదబాయలు సమితిలోని సీకాయిలో ఆశ్రమ పాఠశాలకు శ్రీ డి. ఆర్. ప్రతాప్ ప్రారంభోత్సవం చేశారు. డాక్టర్ బోస్ అధ్యక్షత వహించారు. శ్రీ కె. సింహాచలం స్వాగతం చెప్పారు.

• • •

విశాఖపట్నం జిల్లా మహిళా, శిశు సంక్షేమ విస్తరణశాఖాధికారుల సంఘానికి శ్రీమతి కె. పుష్పవల్లి అధ్యక్షురాలుగానూ, శ్రీమతి పి. వి. సుబ్బమ్మ, శ్రీమతి సిహెచ్. రాజరత్నంలు లైజాన్ ఆఫీసర్‌గానూ, కోశాధికారిణిగానూ ఎన్నికయ్యారు.

ఏలూరు

ఏలూరులోని గాంధీ ఆంధ్ర జాతీయ మహావిద్యాలయం వార్షికోత్సవం మార్చి 9 న జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ ఆర్. కృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. క్రమశిక్షణావశ్యకతను గురించి ఆయన చెప్పారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ బి. హెచ్. ఎస్. ప్రకాశరావు వార్షిక నివేదిక సమర్పించారు. శ్రీమతి మంజుల కృష్ణమూర్తి బహుమతులు అందచేశారు. శ్రీ శివగోపాల్‌బసావి పతాక ఆవిష్కరణ జరిపారు. వైజ్ఞానిక ప్రదర్శనలు, విచిత్ర వేష ప్రదర్శనలు జరిగాయి.

కైకలూరు

కైకలూరులో నూతనంగా స్థాపించిన కృష్ణా కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంకు బ్రాంచి కార్యాలయానికి సహకారశాఖ మంత్రి శ్రీ ఇల్లిన సుబ్బారావు ప్రారంభోత్సవం చేశారు. సభకు జిల్లాపరిషత్ ఛైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. శ్రీ డి. జె. సుధాకరరావు స్వాగతం చెప్పారు. శ్రీ ఘంటా కృష్ణమూర్తి (ఎం. ఎల్. సి.), శ్రీ కామినేని వెంకయ్య బ్యాంకులో కొన్ని విభాగాలకు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ వై. ప్రహ్లాదుడు మేనేజర్‌గా నియమించబడ్డారు. శ్రీమతి కమ్మిలి మంగతాయారమ్మ (ఎం. ఎల్. ఎ.), శ్రీ ఘంటా కృష్ణమూర్తి, శ్రీ కమ్మిలి అప్పారావులు మాట్లాడారు. శ్రీ వక్కపట్ల బాబూరావు, యింకా యితర సంఘాలవారు మంత్రికి వినతిపత్రాలు సమర్పించారు. ఋణాలు వసూలు చేసిన నాలుగు డివిజన్లలోని సిబ్బందికి ప్రశంసా పత్రాలు, నగదు రూపాయలు బహూకరించారు. శ్రీ కె. విశ్వనాథం వందన సమర్పణ చేశారు.

బందరు

బందరు లేడీ ఆంప్‌థిల్ ప్రభుత్వ జూనియర్ మహిళా కళాశాల దినం సందర్భంగా విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రసంగించారు. విద్యార్థుల క్రమశిక్షణలో తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు శ్రద్ధ వహించాలని ఆయన చెప్పారు. శ్రీ ఎస్. వి. గోపాలరావు మాట్లాడారు. శ్రీ ఆర్. జనార్దనరావు నివేదిక సమర్పించారు. శ్రీ డి. బసవయ్య తను రచించిన 'వీరశక' పుస్తకాన్ని మంత్రికి అంకితం చేశారు. శ్రీ బి. కుటుంబరావు ఆ పుస్తకాన్ని ఆవిష్కరించారు. శ్రీ డి. లలితా సుబ్బారావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ కె. కోటేశ్వరరావు (ఎం. ఎల్. సి.), కూడా మాట్లాడారు.

(స. వి.)

గోపాలపురం

కైకలూరు తాలూకా మండవల్లి సమితిలోని రుద్రపాక గ్రామశివారు గోపాలపురంలో నూతనంగా నెలకొల్పిన ప్రాథమిక పాఠశాలకు గ్రామస్థులు మార్చి 9 వ తేదీ ఉదయం ప్రారంభోత్సవం చేశారు. రుద్రపాక సర్పంచ్ శ్రీ పిన్నమనేని భూపతిరాయుడు ఈ పాఠశాల భవన నిర్మాణానికి రు. 2,500 విరాళం యిచ్చారు.

కాశీబుగ్గ

రామకృష్ణ పోలీసు ఎంప్లాయీస్ కో-ఆపరేటివ్ బిల్డింగ్ సొసైటీకి పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుల్ సలాంఖాన్ ప్రారంభోత్సవం చేశారు.

డి. ఐ. జి. శ్రీ ఎం. వి. భానుస్ అధ్యక్షత వహించారు.

ఉయ్యూరు

కృష్ణాజిల్లా ఉయ్యూరు నియోజకవర్గం ఉప ఎన్నిక అభ్యర్థిని నిర్ణయించేటందుకు గాను మార్చి 3 వ తేదీ రాత్రి మాకొండ గ్రామంలో దళితవర్గాల కార్యకర్తల సమావేశం శ్రీ ఎం. హెచ్. మోసెస్ అధ్యక్షతన జరిగింది. శ్రీ నిమ్మగడ్డ శామ్యూల్‌ను దళిత వర్గాల అభ్యర్థిగా నిర్ణయిస్తూ ఏకగ్రీవంగా తీర్మానించారు. దళితవర్గాల అభ్యర్థిని నిలబెట్ట వలసిన ఆవశ్యకతను గురించి పలువురు మాట్లాడారు. శ్రీ రాయపూడి ఆంధ్రయ వందన సమర్పణ చేశారు.

జమీదగ్గుమల్లి

గుడివాడ తాలూకా జమీ దగ్గుమిల్లి గ్రామంలో మార్చి 2 వ తేదీన జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల సప్తమవార్షికోత్సవం శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయులు శ్రీ గొట్టిపాటి సత్యనారాయణ నివేదిక సమర్పించారు. అవనిగడ్డ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ ఎం. వి. కృష్ణారావు మొవ్వ హైస్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ ఎం. వి. కృష్ణారావు, మోటూరు హైస్కూలుప్రధానోపాధ్యాయులు శ్రీ సిహెచ్. పాండురంగారావు, పాఠశాల కమిటి కార్యదర్శి శ్రీ శీతాల సాంబశివరావు మాట్లాడారు. దాత శ్రీ కాకర్ల చంద్ర నారాయణ బాల బాలికలకు బహుమతులు ప్రదానం చేశారు. శ్రీ ఎస్. టి. జి. రంగమన్నారాచార్యులు వందన సమర్పణ చేశారు. వైజ్ఞానిక ప్రదర్శనలు జరిగాయి.

గృహబలం

15-3-74 శుక్రవారం

శ్రీ ప్రమాదీచనామ సం॥ ఫాల్గుణ బహుళ సప్తమి పగలు 1—38 జ్యేష్ఠ రాత్రి 11—31కు, త్యాజ్యతిథి, ఈరోజు పగలు 1—38 లోపల పెళ్ళ దురాగాకార్యాలను గమనించి ప్రయాణాలు వృత్తి స్వీకారము ఆలోచించు సహకారాల వ్యవహారాలు...

మేషం—ప్రయాణాలలో అప్రమత్తంగా తూచండి. వృత్తి వ్యాపారాలలో శ్రమానంతర ఫలితం వుంటుంది. ప్రయత్నాలు ప్రయాసపూర్వకంగా నెరవేరుతాయి.

వృషభం: క్షణం తీరిక లేని కార్యక్రమాలతో సతమత మవుతారు. వృత్తి ఉద్యోగాలలో బరువుబాధ్యతలధికంగా వున్నా ఆదాయం వుంటుంది. విందులు విలాసాలు సంభవం. ముఖ్య వ్యవహారాలు ఈరోజు పూర్తి చేయడం మంచిది.

మిథునం: ఆరోగ్యం లోపిస్తుంది. కుటుంబ ఆర్థిక సమస్యలు —బంధుమిత్రులవల్ల అధిక వ్యయం వృత్తిలో శ్రమాధిక్యత, శ్రమానంతరం కొన్ని కార్యాలు నెరవేరుతాయి.

కర్కాటకం: మీ ఆలోచనలు కలిసి వస్తాయి. ఆవేశంవిడిచి యుక్తిగా ప్రవర్తిస్తారు. విందులు విలాసాలు అనుభవిస్తారు. వృత్తి వ్యాపారాలలో ప్రోత్సాహం వుంటుంది.

సింహం: కుటుంబ సమస్యలు వేధిస్తాయి. స్త్రీలతో మెలకువ మంచిది. వృత్తి ఉద్యోగాలలో శ్రమానంతరంగుర్తుమార్గాన ధనాదాయం లభిస్తుంది.

కన్య: చాణక్య యుగంధరులవలె మీ యుక్తి పనిచేస్తుంది. ఆలోచనలు కలిసి వస్తాయి. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా సాగుతాయి. ముఖ్య వ్యవహారాలు ఈరోజు పూర్తి చేయండి.

తుల: బంధు మిత్రుల భారం— కుటుంబ సమస్యలున్నాకొంతప్రోత్సాహంలభిస్తుంది వృత్తి ఉద్యోగాలలో శ్రమానంతరం కొంత ప్రోత్సాహం లభిస్తుంది. సాహిత్య కళా రంగాలలో మీ కృషి రాణిస్తుంది.

వృశ్చికం: ఉష్ణ ప్రకోపంవల్ల ఆరోగ్యం లోపిస్తుంది. వైద్యావసరాలకు, ఆడంబరాలకు, ధారాళంగా ఖర్చు చేస్తారు. వృత్తిలో సాధారణ స్థితి సంభవం.

ధనుసు: ప్రయాణాలలో మెలకువ చూపండి. ప్రసంగాలలో జాగ్రత్తగా వుండండి... కుటుంబ సమస్యలున్నా వృత్తిలో శ్రమానంతరం ఫలితం స్వల్పంగానైనా వుంటుంది.

మకరం: యుక్తి ప్రయుక్తులతో కార్యాలు సాధిస్తారు. విందులు విలాసాలు అనుభవిస్తారు. వృత్తి వ్యాపార రంగాలలో శత్రువులనెదుర్కొని అభివృద్ధి సాధిస్తారు.

కుంభం: నూతన వస్తువులకు, ఆడంబరాలకు వైద్యావసరాలకు, ధన వ్యయంవుంటుంది. ప్రయాణాలోచన లుంటాయి. వృత్తిలో సాధారణ స్థితి సంభవం.

మీనం: అనుకూలమయిన రోజు. తలచిన పనులు పూర్తవుతాయి. వృత్తి వుద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. శుభ వార్తలు వింటారు.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్ ఆర్చి గుడ్విన్

వ్యవసాయరంగంలో అభివృద్ధికి ప్రాధాన్యం

లక్ష్యాన్ని పెంచేచే ప్రతిపాదనను ప్రణాళికా సంఘం పరిశీలిస్తున్నట్లు శ్రీ ధార్ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 13: ఐదవ ప్రణాళికలో వ్యవసాయరంగంలో అభివృద్ధి రేటును, ప్రణాళిక ముసాయిదాలో నిర్ణయించిన 4.7 శాతంకంటె మరికొంత పెంచేచే ప్రతిపాదనను ప్రణాళికా సంఘం పరిశీలిస్తున్నదని ప్లానింగ్ మంత్రి శ్రీ డి.పి. ధార్ నేడు లోక్ సభలో తెలియజేశారు.

శ్రీ డి. పి. దేశాయ్ అడిగిన ఒక ప్రశ్నకు శ్రీ ధార్ సమాధానమిస్తూ, ఐదవ ప్రణాళిక ముసాయిదాలో వ్యవసాయరంగానికి తగినంత ప్రాధాన్యం ఇవ్వలేదన్న ఆరోపణ వాస్తవం కాదని స్పష్టంచేశారు. వ్యవసాయరంగంలో 4.7 శాతం అభివృద్ధి సాధించాలని ప్రణాళిక ముసాయిదాలో నిర్ణయించుకున్న లక్ష్యం ప్రస్తుత పరిస్థితులకు తగినట్లుగానే ఉన్నదని ఆయన అన్నారు.

వ్యవసాయాభివృద్ధి విధానంలో సోవియట్ రష్యా విధాన ప్రభావం హెచ్చుగా కనిపిస్తున్నదని ప్రణాళికా సంఘం మాజీ సభ్యుడు డాక్టర్ మిన్హాస్ చేసిన ఆరోపణను శ్రీధార్ ఖండించారు. ప్రణాళికాసంఘానికి డాక్టర్ మిన్హాస్ సమర్పించిన పత్రంలో ఈ ఆరోపణ లేనేలేదని శ్రీ ధార్ అన్నారు.

శ్రీ వాజపేయి అడిగిన మరొక ప్రశ్నకు శ్రీ ధార్ సమాధానమిస్తూ, ఆర్థిక శాస్త్రవేత్తగా డాక్టర్ మిన్హాస్ పట్ల తనకు గౌరవభావం ఉన్నదని, అంతమాత్రాన ఆయన వెల్లడించే ప్రతి అభిప్రాయం తోనూ తాను ఏకీభవించవలసిన పనిలేదని, అన్నారు.

"వామపక్ష శక్తుల విచ్ఛిత్తికి బాధ్యత కమ్యూనిస్టుపార్టీదే'

మార్క్సిస్టు పార్టీ పొలిట్ బ్యూరో విమర్శ

కలకత్తా, మార్చి 13: దేశంలో వామపక్ష ప్రజాస్వామిక ప్రంటును విచ్ఛిన్నంచేసింది కమ్యూనిస్టు పార్టీయేనని కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న "ప్రతిపక్ష, విధ్వంసం-కమ్యూనిస్టు పార్టీ సమర్థిస్తున్నదని మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో విమర్శించింది.

కమ్యూనిస్టు పార్టీ నాయకులు వారి అంతర్జాతీయ నాయకులు కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను సిగ్గులేకుండా సమర్థిస్తున్నారని, కాని కాంగ్రెస్ విధానాలను సమర్థించటం ద్వారా దేశంలోని ప్రతిపక్షశక్తుల ప్రవాదాన్ని అరికట్టటం సాధ్యం కాదని మార్క్సిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో హెచ్చరించింది.

భారతదేశానికి ఎరువుల కొరత ప్రమాదం

రోమ్, మార్చి 13: భారతదేశానికి ఈ సంవత్సరం 5 లక్షల టన్నుల ఎరువులు తక్కువ సరఫరా కావచ్చునని ప్రపంచ ఆహార, వ్యవసాయ సంస్థ డైరెక్టర్—జనరల్ డాక్టర్ అడ్డెకే బొయర్మా నేడు తెలియజేశారు.

ఆయిల్ ధరలు పెరగడంవల్ల ఎరువుల ఉత్పత్తికి కలుగుతున్న ఇబ్బందులను వివరిస్తూ 5 లక్షల టన్నుల ఎరువులు తగ్గడంతో ఆహార ధాన్యాల ఉత్పత్తిలో 50 లక్షల టన్నులు తగ్గిపోవచ్చునని ఆయన తెలిపారు.

ఎయిర్‌లైన్స్‌కు అదనంగా రు. 20 కోట్లు వ్యయం

ఇంధనం ధర పెరిగిన కారణంగా

న్యూఢిల్లీ, మార్చి 13. ఇటీవల రెండు సార్లు విమాన ఇంధనం ధర పెరగడంవల్ల ఇండియన్ ఎయిర్‌లైన్స్‌కు అదనంగా రు. 20 కోట్లు ఖర్చు అవుతుంది.

విమాన ఇంధనంపై ఎయిర్ లైన్స్ కార్పొరేషన్‌కి గత సంవత్సరం కంటె రెండింతలు అధికంగాఖర్చు అవుతుంది. నిరుడు రు. 15.15కోట్లు మాత్రమేఖర్చు కాగా ఇప్పుడు రు. 35కోట్లు ఖర్చు కానున్నట్లు ఎయిర్‌లైన్స్ అధికారులు తెలియజేశారు.

కార్పొరేషన్‌కు వేతనాల బిల్లుకంటె ఇంధనంబిల్లు ఎక్కువకానున్నట్లు తెలుస్తున్నది. 1972—73 లో వేతనాల బిల్లు రు. 20.87ఉండినట్లు పేర్కొనబడినది.

మందులకొరతపై రాజ్యసభలో ప్రస్తావన

న్యూఢిల్లీ, మార్చి 13: నూనెధర పెరిగిన తరువాత దేశంలో మందుల కొరత ఏర్పడుతున్నదని రాజ్యసభలో ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ బాబూభాయ్‌చినాయ్ ప్రస్తావించారు.

కాల్ అటెన్షన్ తీర్మానంపై చర్చ అనంతరం మందుల తయారీకి అవసరమైన ముడి సరుకుల ధర బాగాపెరిగిందని, ఈ పరిస్థితుల పెట్రోలియం రసాయనిక పరిశ్రమల మంత్రిత్వశాఖ సమస్యను పరిష్కరించడానికి ఏమి చేయదలచిందని శ్రీ బాబూభాయ్ చినాయ్ ప్రశ్నించారు.

గిరిజనులకు వివాహాది కార్యాలకు ఋణాలు

గిరిజన కార్పొరేషన్ నిర్ణయం

విశాఖపట్నం, మార్చి 13. గిరిజనులకు వివాహానికీ, ఇతర సాంఘిక కార్యాలకు ఒక్కొక్కనికి రు. 250ల వంతున వ్యవసాయేతర ఋణాలు ఇవ్వడానికి గిరిజన సహకారకార్పొరేషన్ నిర్ణయించింది.

ఇలాంటి కార్యాలకు గిరిజనులు తమ వస్తువులవిక్రయించుకోకుండాను, అప్పులిచ్చే వారివద్దకు వెళ్ళవసరం లేకుండా ఆదుకునేందుకు కార్పొరేషన్ ఈవిధంగా ఋణాలు విస్తరింప జేయడానికి కార్పొరేషన్ నిర్ణయించినదని, కాంక్రేషరి మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ పి.వి. రావు అన్నారు.

కార్పొరేషన్ ఇంతవరకు స్వల్పకాలిక, మధ్యకాలిక ఋణాలు మొత్తం ఒక కోటి రూపాయలవరకు వ్యవసాయ ఋణాలక్రింద ఇచ్చిందన్నారు.

నిత్యావసర వస్తువులు విక్రయించేడిపోలు 25, స్వయం ఉపాధి పథకం క్రిందలను భవజ్ఞులైన గిరిజన సేల్సుమెన్‌కు ఇవ్వడానికి కూడా కార్పొరేషన్ నిర్ణయించిందన్నారు.

1973 లో ప్రధానమంత్రి రక్షణకు రు. 3.88 లక్షలు వ్యయం

న్యూఢిల్లీ, మార్చి 13: ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి భద్రతా రక్షణకై గత సంవత్సరం రు. 3.88లక్షలు ఖర్చు అయినట్లు హోం శాఖ డిప్యూటి మంత్రి శ్రీ ఎఫ్. హెచ్. మొహసిన్ లోక్‌సభలో నేడు తెలియజేశారు.

1971లో 3.6 లక్షలు, 1972లో 3.69 లక్షలు ఖర్చు అయినట్లు ఆయన శ్రీ ఏ. బి. వాజపేయికి వ్రాతపూర్వకంగా సమాధానం చెప్పారు.

1973 లో హోం శాఖ మంత్రికి రు. 72,000, ఆర్థిక మంత్రికి రు. 75,000, ఇతర మంత్రులకు రు. 24,000చొప్పున ఖర్చు అయినట్లు కూడా ఆయన తెలిపారు.

ఏప్రిల్ 15 నుండి మీనియేచర్ స్టాంపుల విక్రయం

న్యూఢిల్లీ, మార్చి 12: ఉత్సవాలలో మన దేశంలో పెక్కుచోట్ల ఉపయోగించే రకరకాల 'ముసుగు' (మాస్క్)లతో, ముద్రించిన 'మీనియేచర్' స్టాంపులు ఏప్రిల్15 నుండి విక్రయిస్తారు. ఒక్కొక్క షీటు వెల రు. 3—70.

ప్రతిషీటులోను రంగురంగులతోముద్రించిన సూర్యుడు, చంద్రుడు, నరసింహస్వామి, రావణుడు వంటివారి 'మాస్క్' స్టాంపులు నాలుగు ఉంటాయి.

కరెన్సీనోట్లు, నాణాలపై 'సత్యమేవ జయతే' సూక్తి ముద్రణ

లోక్‌సభలో ప్రశ్నలవర్షం

న్యూఢిల్లీ, మార్చి 13: కరెన్సీనోట్లు, నాణాలు, పోస్టల్‌స్టాంపులపైన సత్యమేవ జయతే అనే సూక్తిని ముద్రించడంలో ప్రభుత్వం మార్పులను సమ్మతించడాన్నినేడు లోక్‌సభలో పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు. సభ్యులు పదేపదే ప్రశ్నించగా, హోంమంత్రి శ్రీ ఉమాశంకర్‌దీక్షిత్ సమాధానమిస్తూ, కరెన్సీనోట్లపై ఈ సూక్తిని ముద్రించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలించగలదని హామీ ఇచ్చారు.

జాతీయచిహ్నంలో భాగమైన ఈసూక్తిని కొన్ని సాంకేతికమైన ఇబ్బందుల వల్ల కరెన్సీ నోట్లపైన, నాణాలపైన ముద్రించడం వీలుకావడంలేదని కూడా ఆయన వివరించారు. అయితే సభ్యులు, శ్రీ దీక్షిత్ సమాధానంతో తృప్తిపడలేదు. కనీసం ముద్రించడానికి ఎక్కువవస్తుంది ఉండే కరెన్సీ నోట్లపై ఈ సూక్తిని ఎందుకు ముద్రించరాదని కూడా సభ్యులు ప్రశ్నించారు.

రూపాయి మారకం విలువ పడిపోయినదృష్ట్యా ప్రభుత్వం ఈ సూక్తిని కరెన్సీ నోట్లపై ముద్రించడానికి వెనుకాడుతున్నదని శ్రీ మధుదండవతేచేసినవ్యాఖ్యకు శ్రీ దీక్షిత్ అభ్యంతరం తెలియ చేస్తూ, శ్రీ దండవతే హాస్యోక్తి చాలా పాతదేనని అన్నారు.

సత్యమే జయిస్తుంది అనే సూక్తిలో కాంగ్రెస్‌కు ఎప్పుడూ ప్రగాఢ విశ్వాసం ఉంటుందని శ్రీ దీక్షిత్ అన్నప్పుడు జనసంఘ్ సభ్యుడు శ్రీ జె.ఆర్.జోషి అభ్యంతరం చెబుతూ ఇది పార్టీవ్యవహారం ఎంతమాత్రం కాదని, ఇది యావద్భారత జాతికి సంబంధించిన విషయమని అన్నారు.

సత్యమేవజయతే సూక్తినిముద్రించడానికి సంబంధించి మంత్రి నిర్దుష్టమైన హామీ ఇవ్వక పోవడంతో, కాంగ్రెస్‌సభ్యుడు శ్రీ శంకర్ దయాళ్‌సింగ్ కూడా ప్రభుత్వ వైఖరిని విమర్శించారు. ఈ సూక్తిలేని నోట్లన్నింటినీ ఉపసంహరించుకోవాలని, ఇది పరోక్షంగా పెద్దనోట్లను రద్దు చేయడమే కావడంవల్ల, దేశంలో ద్రవ్యోల్బణం అంతరించడానికి అవకాశం ఉంటుందని కూడా ఆయన అన్నారు.

డిప్యూటీ హోంమంత్రి శ్రీ ఎఫ్. హెచ్. మొహిసిన్ మాట్లాడుతూ, అన్ని అక్షరాలను కరెన్సీ నోట్లపైన, నాణాలపైన ముద్రించడం సాంకేతిక కారణాలదృష్ట్యా సాధ్యం కాదని ఆర్థిక మంత్రిత్వశాఖ అభిప్రాయపడుతున్నదని చెప్పారు.

రు. 250 కోట్లతో దేశంలోని ప్రధాన నగరాల అభివృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 13: ఐదవ ప్రణాళికా కాలంలో ముఖ్యమైన నగరాల అభివృద్ధి కోసం అభివృద్ధి అధికారులకు రు. 250 కోట్లను సమకూర్చాలని కేంద్రం సంకల్పించింది.

వర్క్సుశాఖ సహాయ మంత్రి శ్రీ ఓం మెహతా నేడు ఈ విషయాన్ని ఆంధ్రప్రదేశ్ పట్టణ ప్రాంతాల (అభివృద్ధి బిల్లు)పై ఏర్పాటైన జాయింటు సెలక్టు కమిటి సభ్యులకు తెలియజేశారు.

గృహనిర్మాణం, పట్టణప్రాంతాల అభివృద్ధి కార్పొరేషన్ ఇప్పటినుంచి గృహనిర్మాణానికి విరివిగి రుణాలు మంజూరు చేయగలదని ఆయన చెప్పారు.

అంతకుముందుగా 16మంది ఆంధ్ర ఎం.ఎల్.ఏ.ల బృందం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కె. రఘురామయ్యను కలుసుకున్నారు.

బర్మాషెల్‌లో మెజారిటీ షేర్ల స్వాధీనం సమస్య

ప్రభుత్వ ప్రతిపాదనకు అంగీకారం

న్యూఢిల్లీ, మార్చి 13: దేశంలోకెల్లా పెద్ద విదేశీ ఆయిల్ కంపెనీ అయిన బర్మాషెల్ సంస్థలోని అధికభాగం వాటాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకోడానికి ఆ కంపెనీ స్వాత్రప్రాయంగా అంగీకరించింది.

ఈ ప్రతిపాదనకు అంగీకరిస్తూ దీనిపై చర్చలకు సంసిద్ధత తెలుపుతూ ఆ కంపెనీ నుంచి నేడే పెట్రోలియం రసాయనాల మంత్రిత్వశాఖకు ఒక లేఖ వచ్చినట్లు తెలుస్తున్నది.

ఎస్సో కంపెనీతో మాదిరిగానే బర్మాషెల్ రిఫైనరీ, మార్కెటింగ్, నిల్వలు, పంపిణీ సంస్థలలో మెజారిటీషేర్లను సంపాదించడానికి ప్రభుత్వం త్వరలోనే ఆ కంపెనీతో చర్చలు ప్రారంభిస్తుంది.

మెజారిటీ షేర్లను స్వాధీనం చేసుకునే విషయమై ప్రభుత్వం నెల క్రిందట వ్రాసిన లేఖకు సమాధానంగా ఆ బ్రిటిష్ కంపెనీ నుంచి నేడీలేఖ వచ్చింది.

ఎస్సో కంపెనీతో ఒప్పందం కుదిరినదృష్ట్యా ఈవిషయంలో చర్చలు అట్టేకాలం సాగవు. బర్మాషెల్‌తో ఏ ఒప్పందం కుదిరినా అది ఎస్సో తో కుదిరిన ఒప్పందం మాదిరిగానే వుంటుంది.

న్యూఢిల్లీ, మార్చి 13 ఇరాన్ షాచక్రవర్తి పాకిస్థాన్ సందర్శనకు రేపు రానున్నట్లు లాహోర్ పత్రిక 'ఇమ్రోజ్' ప్రకటించింది.

గత ఏడాదికంటె ఎక్కువ ఎరువుల సరఫరా

రాజ్యసభలో శ్రీ ఎ. పి. షిండే ఆశాభావం

న్యూఢిల్లీ, మార్చి 13 గత సంవత్సరంతో పోల్చినప్పుడు ఈఏడాది ఎరువుల కొరత అంత తీవ్రంగా ఉండదని, క్రిందటేడుకంటె ఎరువుల సరఫరా ఎక్కువగా ఉండగలదని వ్యవసాయ శాఖ సహాయమంత్రి శ్రీ ఎ.పి. షిండే రాజ్యసభలో తెలియజేశారు.

అయితే దేశంలో ఎరువుల ఫ్యాక్టరీలలో అనుకున్న మేరకు ఉత్పత్తులు కొనసాగడమే కాక,విదేశాలనుండి ఒప్పందంమేరకు దిగుమతులు కొనసాగినప్పుడే ఎరువుల సరఫరా నిర్ణీతలక్ష్యం మేరకు ఉండగలదని అన్నారు.

పంటలభీమా పథకం క్రింద ఇతర పైర్లలోపాటు, వరి, గోధుమలను కూడా చేర్చాలన్న శ్రీ కే.పి. యాదవ్ సూచనను జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ దృష్టికి తీసికొనిరాగలనని శ్రీ ఎ.పి. షిండే అన్నారు.

వివిధరాష్ట్రాలలో సెట్టపైర్లకుమాత్రమే పంటలభీమా పథకం వర్తింపచేస్తూ, వరి, గోధుమ పైర్లకు ఎందుకు వదలి వేశారని ప్రశ్నించగా, నిపుణుల కమిటి ఈ సమస్యను పరిశీలించి, దీనికి వ్యతిరేకత తెలియ జేసిందని న్నారు. వరి, గోధుమ పైర్లకు భీమా పథకం వర్తింప చేయాలన్న ప్రతిపాదన చాల ఖర్చుతో కూడినదని శ్రీ షిండేఅన్నారు

కొన్ని రాష్ట్రాలలో కొన్ని పరిమిత ప్రాంతాలలో ప్రయోగాత్మకంగా పంటల భీమా పథకం అమలు జరిపే విషయాన్ని జనరల్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ పరిశీలిస్తున్నదని శ్రీ ఎం. ఆర్. చౌదరి ప్రశ్నకు సమాధానంగా మంత్రి తెలియ జేశారు. ఈ ప్రయోగాత్మక భీమా పథకాలను ఎన్నిక పద్ధతిపై అమలు జరప నున్నటు వివరించారు.

కంప్యూటర్ల ఉత్పత్తి కేంద్రం

అయితే ప్రణాళికాకాలంలో ప్రభుత్వ రంగంలో చిన్నతరహా కంప్యూటర్లను తయారు చేయడానికి మరొక పరిశ్రమను స్థాపించాలన్న ఆలోచన గలదని లోక్ సభలో ప్రధాని తెలియ జేశారు. ఎలక్ట్రానిక్స్‌శాఖ నియమించిన నిపుణులకమిటీ ఈ విషయమై సమర్పించిన నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

చిన్నతరహా కంప్యూటర్ల తయారుచేయడానికి కొన్ని ప్రైవేట్ సంస్థలు ముందుకు వచ్చినవని అన్నారు.

మొఘల్‌సరాయ్ వద్ద రైలుప్రమాదం: 20 మందికి గాయాలు

వారణాసి, మార్చి 13: మొఘల్ సరాయ్ వద్ద నిన్న సాయంత్రం ఒక ఎలక్ట్రిక్ రైలు ఇంజన్, మొఘల్ సరాయ్—లక్నో ప్యాసింజరు రైలును ఢీకొన్న ఫలితంగా సుమారు20మంది గాయపడినట్లు ఇక్కడకు అందిన వార్తలను బట్టితెలుస్తున్నది. ప్యాసింజరు రైలుకుచెందిన మూడు బోగీలు బాగా దెబ్బ తిన్నాయి.

17 వ అఖిల భారతీయ విశ్వకర్మ మహాసభ

హైదరాబాద్,మార్చి 12: అఖిలభారత విశ్వకర్మమహాసభ తృతీయ ప్రాంతీయసమావేశం 17వ తేదీన హైదరాబాద్‌లో జరుగుతుంది

రెండు ఉత్తమ గ్రంథాలకు సాహిత్య అకాడమీ బహుమతులు

హైదరాబాదు, మార్చి 13: అరవిందుని కవిత గ్రంథానికిగాను శ్రీ జి. వి. ఆర్. కృష్ణారావుకు, క్షేత్రయ్య పదసాహిత్యం గ్రంథానికిగాను డాక్టర్ జి. గంగప్పకు ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రు. 3500 ల బహుమతి ప్రకటించింది.

ఖాదీగ్రామీణపరిశ్రమల ఉద్యోగుల నిరాహార దీక్ష

హైదరాబాద్, మార్చి 13: తమకోర్కెలను సత్వరం పరిష్కరించాలని కోరుతూ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఉద్యోగులు పలుగురు నిన్న ఇక్కడ రిలేనిరాహారదీక్ష ప్రారంభించారు.

రాష్ట్రప్రభుత్వోద్యోగులతో సమానంగా వేతనాలను సవరించాలని, కరువు భత్యాన్ని పెంపుచేయాలని వీరు కోరుతున్నారు. శ్రీయుతులు కె. నారాయణరెడ్డి, ఎ. ఆర్. అప్పారావు, ఎస్. ఎస్. కరీం, షేక్ మెహబూబ్ నిన్న నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

ఆలూరుతాలూకాలో భూమిశిస్తు వసూళ్ళ నిలిపివేతకు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 13: అనావృష్టికి గురియైన ఆలూరు తాలూకాలో భూమిశిస్తు వసూలు చేయడం నిలిపివేయడానికి కర్నూలు జిల్లా అధికారులకు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరుతూ శాసన సభ్యుడు శ్రీ పి. రాజరత్నరావు ముఖ్యమంత్రికి నిన్న ఒక వినతిపత్రాన్ని సమర్పించారు.

శ్రీ శశాంకకు జోహార్లు

హైదరాబాద్, మార్చి 13 "నయాగారా" రచనలో అభ్యుదయకవిగా గణుతికెక్కిన ప్రఖ్యాత సాహితీవేత్త శ్రీ శశాంక హఠాన్మరణానికి అఖిలభారత తెలుగు రచయితల మహాసభ ప్రధాన కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు నేడిక్కడ ప్రగాఢ సంతాపం ప్రకటించారు.

శ్రీ శశాంక ఆధునిక కవితా రంగంలో చేసిన కృషిని శ్లాఘిస్తూ శ్రీ సాంబశివరావు ఆయనకు జోహారులర్పించారు.

హనుమకొండలో బస్సు డిపో: నేడే ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 13 ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు హనుమకొండలో 'బస్సు డిపో'కు రేపుప్రారంభోత్సవం చేస్తారు.

విజయవాడ, మార్చి12: ప్రముఖ అభ్యుదయ కవి శ్రీ శశాంక మృతికి చైతన్య భారతి అధ్యక్షుడు శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య తన గాఢ సంతాపం వెలిబుచ్చారు.

నిక్సన్ సోదరునికి కంట్రాక్టర్ ఋణం: ఆండర్సన్ వెల్లడి

వాషింగ్టన్, మార్చి 13: కాలిఫోర్నియాకు చెందిన పెద్దకాంట్రాక్టర్ ఒకరు, 1971లో ప్రభుత్వ భవనాల నిర్మాణానికి కాంట్రాక్టు సంపాదించడానికై, ప్రెసిడెంట్ నిక్సన్ సోదరుడైన శ్రీ డొనాల్డ్ నిక్సన్‌కు లక్ష డాలర్లు అప్పుగా ఇచ్చారని, పెంటగన్ రహస్యవ్యవహారాలను బయటపెట్టిన ప్రఖ్యాత అమెరికన్ పత్రికా రచయిత శ్రీ జాక్ ఆండర్సన్ ప్రకటించారు.

తరువాత ఆ కంట్రాక్టర్‌కు 18 వైమానిక స్థావరాలవద్ద సిబ్బందికి గృహనిర్మాణంకై 40 లక్షల డాలర్ల మేరకు కంట్రాక్టు లభించిందని, అయితే ఆ కాంట్రాక్టర్‌కు చెందిన కంపెనీ, శ్రీ డొనాల్డ్ నిక్సన్‌కు తమకు ఏమీ సంబంధం లేదని కూడా శ్రీ జాన్సన్ తెలియచేశారు.

అంతేకాక, 1956 లో రక్షణ శాఖ కాంట్రాక్టు పొందిన హోవార్డ్ హ్యూస్ అనే కోటీశ్వరుడు శ్రీ నిక్సన్‌కు 2.05 లక్షల డాలర్లు అప్పు ఇచ్చారని శ్రీ జాన్సన్ నిన్న ఒక పత్రికలో ప్రచురింపబడిన వ్యాసంలో బయట పెట్టారు.

"అమెరికాకు ఆయిల్ రవాణాపై ఆంక్షలు రద్దుచేయరాదు"

అరబ్ దేశాలకు మాస్కో హెచ్చరిక

లండన్, మార్చి 13 అమెరికా ఒత్తిడికి లొంగిపోయి,ఆయిల్ సరఫరాలపై ఆంక్షలను తొలగించరాదని అరబ్ దేశాలకు సోవియెట్ రష్యా నిన్న విజ్ఞప్తిచేసింది.

అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ కిసింగర్ ఇటీవల అరబ్‌దేశాల నాయకులతో జరిపినచర్చలు ఫలించటం సోవియెట్ రష్యాకు అసంతృప్తిని కలిగించినట్లు నిన్న మాస్కో రేడియో అరబిక్ భాషలో చేసిన ప్రసార కార్యక్రమాలవలన తేలుతున్నది.

అమెరికాకు ఆయిల్ సరఫరాపై ఆంక్షలను ఏ అరబ్ దేశమైనా రద్దు చేసినట్లయితే, మిగిలిన అరబ్‌దేశాలమైత్రిని, ప్రగతి శీలకశక్తుల మైత్రిని కోల్పోవలసి వస్తుందని మాస్కో రేడియో హెచ్చరించింది.

సమ్మెకు ఇథియోపియా మతగురువుల సంసిద్ధత

అడిస్అబాబా,మార్చి 13: ఇథియోపియాలోని సుమారు రెండు లక్షలమంది క్రైస్తవ మత గురువులు, తమకు ప్రస్తుతం లభిస్తున్న వేతనాలను హెచ్చించకపోతే సమ్మె ప్రారంభించ గలమని బెదరించారు. వారు సమ్మె ప్రారంభిస్తే, అది యావత్ప్రపంచ క్రైస్తవ మత చరిత్రలోనే చారిత్రాత్మక మైన సంఘటన కాగలదు.

ఖాదీబోర్డు చైర్మన్‌గా శ్రీ కె. కె. రెడ్డి

హైదరాబాద్, మార్చి 13: మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డిని ఆంధ్రప్రదేశ్ ఖాదీ బోర్డు అధ్యక్షులుగా నియమించినట్లు తెలుస్తున్నది.

చెవుడు

దయచేసి మా స్పెషలిస్టును సంప్రదించి ఉచితప్రదర్శనపొంది మీచెవుడికి సరిపడేవినికిడి సాధనకై సలహాపొందండి. వారు ఆడియోమీటరుతో మీచెవులను పరీక్షించి మా దగ్గరగల DANAVOX—DENMARK శ్రవణయంత్రములలోకల అనేకరకములలో మీకు తగినదినిర్ణయిస్తారు. ఇతరులకు కనిపించకుండ ధరించ గల శ్రవణ యంత్రములుకూడా మా వద్ద కలవు. మీరు దానిని కొనవచ్చు లేదా ఆర్డరు ఈయవచ్చును. మీ వినికిడి సాధనాలకు మరమ్మత్తు చేసి వెంటనే యివ్వగలము. పాత వినికిడి సాధనాలను కొత్త వాటితో మార్చుకో వచ్చును ఈ క్రింది చోట్ల వారిని కలవండి.

1. విశాఖపట్నం, జూపిటర్ లాడ్జి, డాబాగార్డెన్ .ఫోన్ 3118 16—3—74
2. రాజమండ్రి హోటల్ పంచవటి, ఫోన్ : 734 గోదావరి రైల్వేస్టేషన్ దగ్గర 17—3—74
3. ఏలూరు ... హోటల్ మధులత, పవర్‌పేట ఫోన్: 678 18—3—74
4. విజయవాడ వెల్‌కం హోటల్, గాంధినగర్. ఫోన్: 73287 19—3—74
5.గుంటూరు ఉడిపి శ్రీకృష్ణ భవన్, రైలుఁరోడ్డు ఫోన్:20212 20—3—74

దీనినే ఇంటిమేషన్‌గా భావించి మీ అవసరాల నిమిత్తం మమ్మును సంప్రదించగోర్తాము. సంప్రతింపు వేళలు: ఉదయ. 8.00నుండి సా.7.00గం.లు.అన్నిస్థలములలో ప్రతిరోజు

నియో మోడరన్ రేడియో అండ్ఎలెక్ట్రానిక్స్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే ఆమోదించబడింది.

లక్ష్మీనరసుమాన్షను, 95, పార్క్ లేన్, సికింద్రాబాద్-3

ఫోన్: 76700. Gram : 'HEARINGAID.'

మీరు నమ్మకమైన విక్రేత నుంచి మీ వాచ్ కొంటే మీకు శ్రేయస్కరం అనిపిస్తుందికదూ!

టైమ్‌స్టార్ విక్రేతనుంచే

OBM/1711 Tel

ఇండో-ఫ్రెంచ్ టైమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

TIMESTAR టైమ్‌స్టార్ భారతదేశపు వాచ్‌లు

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: పి.జె. షెట్ ఏజన్సీ, 2, బందర్ స్ట్రీట్, మద్రాసు—1 డీలర్లు : నాగరాజు బ్రదర్స్, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం, వాచ్ హవుస్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం,షేక్ మీరా అండ్ సన్స్, పార్క్‌రోడ్, విజయవాడ. కంజానీ రేడియో హవుస్, ఆదోని, హైదరాబాదు బెస్ట్ ఇండ్ వాచ్ కో, మెయిన్‌రోడ్, కాకినాడ, సాంబశివ వాచ్ కో, మెయిన్‌రోడ్ కాకినాడ,ఆషా వాచ్ కంపెనీ, అబిడ్‌రోడ్, హైదరాబాదు, దావూద్ వాచ్ కో, గుల్జార్‌హవుస్,హైదరాబాదు, నోబెల్ వాచ్‌కో, అబిడ్‌రోడ్, హైదరాబాదు, రాయల్ వాచ్ కో, అబిడ్‌రోడ్, హైదరాబాద్.

త్వరపడండి ! కొద్ది స్టాళ్ళు మాత్రమే వున్నవి ! !

శ్రీరామనవమి అగ్రికల్చరల్ అండ్ ఇన్‌డస్ట్రియల్ ఎగ్జిబిషన్

17-3-74 నుండి 18-4-74 వరకు

మునిసిపల్ స్టేడియం గ్రౌండ్స్, రాజమండ్రి

ఫోను నెం : 2119

To day may be your lucky day

BUY A TICKET OF

మధ్యప్రదేశ్ స్టేట్ లాటరీ

మీరు ప్రథమ బహుమతి గెలిచే అదృష్టవంతులు కావచ్చు.

1వ బహుమతి : రు. 1,00 000 | 2వ బహుమతి : రు. 25 000

ఇంకా అనేక ఇతర బహుమతులు రెండు మిడ్ డ్రాలు

మొదటి బహుమతి (4) ఒక్కొక్కటి రు. 5,000/—

2 వ బహుమతి (4) ఒక్కొక్కటి రు. 1,000/—

3 వ బహుమతి (8) ఒక్కొక్కటి రు. 500 —

ప్రతి 1000 టిక్కెట్లకు 3 బహుమతులు గ్యారంటీ.



MCC-8 TEL

సంగ్రహ ప్రకటనలు

పుస్తకములు

వెల్డింగ్ గైడ్ — 6 రు, ఎలెక్ట్రికల్ గైడ్ రు. 8, స్టీమ్ఇంజన్ డ్రైవింగ్—6 రు. ఆయిల్ ఇంజన్ డ్రైవింగ్ రు. 6, మెకానిక్స్ గైడ్—6 రు, తెలుగు పుస్తకములు

కోట కృష్ణమూర్తి—చింతగుంటపాలెం, మచిలీపట్నం (పి.ఒ.) కృష్ణాజిల్లా ఎ. పి.

"ఆధునాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన కుటీర పరిశ్రమలు వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతి నెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 640 పుటలు గలవు. వెల రు. 23. చేతిపనులు 464 పుటలు వెల రు. 18. తపాలా ఖర్చు 3.00

Cottage Industry (WP-17) P.B. No 1362, Anguri Bagh Market, Delhi-6

ప్రకటన

కేశనకుర్రు గ్రామ పంచాయితీ

తూర్పు గోదావరి జిల్లా కేశనకుర్రు గ్రామ పంచాయితీ ఆఫీసువద్ద ది. 19-3-74 తేదీ పగలు 2-00 గం. లు నుండి 74-75 సం. నకు లక్ష్మీవారపు సంతలో రుసుములు వసూలుచేసుకొనుహక్కు మరియు లైటింగు సామాన్లు వేలంవేయబడును. ఇతర వివరములు ఆఫీసులో తెలుసుకొనవచ్చును. ది. 7-3-74. కార్యనిర్వాహకాధికారి,

అమ్మకము

కాటన్ వేస్టు అమ్మకం

వెంకటేశ్వర్స్ నటరాజ స్పిన్నింగ్ అండ్ వీవింగ్ మిల్సు లిమిటెడ్.

Invite tenders for the cotton waste Torn Bardana and Iron Hoops

టెండర్లు రు. 500 - ధరావతుతో రొక్కంగాగాని, డిమాండు డ్రాఫ్టుద్వారాగాని మిల్సు రిజిష్టర్డ్ ఆఫీసు 6.3.609/149 ఆనందనగర్‌కాలనీ, ఖైరతాబాద్, హైదరాబాద్- 500004 వద్ద మధ్యాహ్నం 2-30 గంటలకు 25 వ తేదీలోగా అందవలెను. అంతకుముందుగాని చేరవలెను.

టెండరు ఫారాలుగాని, ఏ ఇతరవివరాలైనా గాని పై చిరునామా వద్ద పొందవచ్చును. అన్ని టెండర్లకు సీలువేసే పైన వేస్ట్ టెండర్లు అని వ్రాయవలెను.

టెండరు నోటీసు

ఖాజీపేట గ్రామ పంచాయితీ

కడప తాలూకా ఖాజీపేట గ్రామ పంచాయితీ ఈ దిగువ వివరించిన పనులుచేయుటకు గాను పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే 19-3-74 వ తేదీ సాయంత్రం 4గంటల వరకు పంచాయితీఆఫీసులో సీల్డు టెండర్లు తీసుకోబడును. అదేరోజు సాయంత్రం 5 గం.లకు హాజరైన టెండరుదార్ల సమక్షంలో టెండర్లుపరిశీలింపబడును. టెండరుదారులు పంచాయితీ ఆర్. ఒ. సి. నెం. 45/74 తేది 6-3-74 గల టెండరు నోటీసు యందలి షరతులకు లోబడి టెండర్లు దాఖల్‌చేయవచ్చును. ఇతర వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకోవచ్చును.

వ. నెం. పనిపేరు

1. సుంకేసుల గ్రామములో స్త్రీల పాయిఖానాను నిర్మించుట.
 ఎస్టిమేటు మొత్తం రు. 5000
 చెల్లించవలసిన డిపాజిట్టురు 250.00

ఖాజీపేట, 6-3-74. (Sd.) S. KESAVACHARY, Executive Panchayat Khajipet St., Cuddapah.

పంచాయితీ బోర్డు, గోసవీడు.

ఈ దిగువ వివరించిన పనిని చేయుటకు సీలువేయబడిన టెండర్లు ది. 28-3-74 వ తేదీ మధ్యాహ్నం 3 గం.ల వరకు గోసవీడు పంచాయితీ కార్యాలయములో సర్పంచ్‌గారిచే తీసుకొనబడి అదేరోజు మధ్యాహ్నం 3-30 గం.లకు హాజరయిన టెండరుదార్ల సమక్షములో తెరువబడును. షరతుల వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. బందలదొడ్డి నిర్మాణము
 ఎస్టిమేటు మొత్తం రు. 4500—
 డిపాజిట్టు రు 225—

యస్. రామకోటారెడ్డి, సర్పంచ్.

కృష్ణాజిల్లా, విజయవాడ తాలూకా నున్న గ్రామ పంచాయితీకి ఈ దిగువ లైటింగు సామానులు సప్లయి చేయుటకుగాను ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే సీలు వేసిన టెండర్లు ది. 23-3-74 తేదీ శనివారం సా. 4-00 గం. వరకు తీసుకొన బడును. సదరు టెండర్లు 4-30 గం. లకు తెరువబడును. షరతులు, ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలమున పొందవచ్చును.

వివరములు ·

250 వా—40 డబుల్) ట్యూబ్ (ట్యూబులైట్లు) సప్లయి చేయుట(ఫిలిప్స్ లేక జి. ఇ. సి) మాత్రమే రేటు ఉదహరించవలెను.

నెంబర్లు 300

డిపాజిటు రూ. 40.

నున్న (సం)కె. వి. సుబ్బారావు బి. ఏ

7-3-74 ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

గ్రామ పంచాయితీ ఆఫీసు ముమ్మిడివరం

Roc No. 437/73 Dt. 7-3-74

తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని వారి అనుమతి పొందినవారిచేగాని నూతుల మరామత్తు రు. 3200—, పుట్టిరోడ్డు రు. 5600— లు గ్రావెలు రోడ్డుకు రు. 9000— లు, ఆర్. సి. సి. స్లాబులు రు. 4400— లు ఆర్. సి. సి. పైపులకు రు. 2200— లు సిమెంటు డ్రయినురు.5000 లు మెటలు రోడ్డుకు రు. 3050— లు చేయుటకు సీలువేయబడిన టెండర్లు పంచాయితీ రిజిష్టరు కంట్రాక్టర్ల నుండి ది. 19-3-74 తేదీ మంగళవారం 3 గంటలకు తీసుకొనబడి అదే రోజు 3-30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు అంగీకరించబడవు. ఆఫీసు పనిచేయు కాలములో మిగతా వివరములు తెలుసుకొనవచ్చును.

(సం) నల్లం రామచంద్రరావు. బి.ఎ.

కొమరగిరి గ్రామ పంచాయితీ

పిఠాపురం తాలూకా

ఆర్. ఒ. సి. నెం. 37/74 తేది6.3.74

1974-75 సంవత్సరమునకు కొమరగిరి గ్రామ పంచాయితీ వీధి కిరోసిన్ లైట్లుకు 1025 లీటర్లు తెల్ల కిరసనాయిలు సప్లయిచేయుటకు లీటరు ఏ రెటునకు సప్లయి చేయునది తెలుపు సీల్డు టెండర్లు ది. 25-3-74 వ తేదీ సోమవారం మధ్యాహ్నం 4-00 గంటల వరకుకొమరగిరి గ్రామ పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే కొమరగిరి గ్రామ పంచాయితీ ఆఫీసు వద్ద తీసుకొనబడి అదే రోజున మధ్యాహ్నం 4-30 గంటలకుతెరువబడును. డిపాజిట్టు రు. 50-00 లు పంచాయితీకి జమకట్టి రశీదు టెండరు దరఖాస్తులకు జతపరచి పంపవలెను. తప్ప టెండర్లు అంగీకరింపబడవు. షరతులు ఆఫీసు పనిచేయుకాలమందు తెలుసుకొనవచ్చును.

(సం) పి. వీర్రాజు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,

మాడుగుల పంచాయితీ

తే 25-3-74 ది సోమవారం మధ్యాహ్నం 3 గంటలవరకు యీ దిగువ సంతకం దారుచే వారి ఆఫీసువద్ద యీ దిగువ సప్లయిలకు టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు దాని కెదురుగా చూపిన ధరావత్తుతో దాఖలు చేయవలెను. సదరు టెండర్లు అదే రోజున సాయంత్రం 4 గంటలకు హాజరుగా యున్న టెండరుదార్ల సమక్షమున తెరువబడును. యితరవివరములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకోవలెను.

1. 74-75 సం. ముకు రెండు ఎద్దులకు డాక్టరుకోటా ప్రకారం నెలకు దాణా సామానులు సప్లయి చేయుట. 10—
2. 74-75 సం. ము స్టేషనరీ సామానులుసప్లై ప్రకారంసప్లయిచేయుట5— మరియు

తే. 15-3-74 ది శుక్రవారం ఉదయం 9 గం. ల నుండి మాడుగుల పంచాయితీ ఆసీసులో ఆర్. పి. సి. 37/74 ది. 5.3.74లోనినోటీసులోనిఏడు సంవత్సరాల వారీ పబ్లిక్కు వేలం పాటలు ఆఫీసువసూల్కు వగైరా వేలంవేయ బడును. డిప్యూటీ తహసీల్దారు పాల్గొన్పితోను ధరావత్తులోను మాత్రమే పాటలో పాల్గొనవలెను.

(సం) ఎ. ఎస్. వి. శర్మ, కార్యనిర్వాహక అధికారి, గ్రామ పంచాయితీ మాడుగుల

Roc. No. 83/74 A1 Dt. 7-3-74

పరుచూరు గ్రామ పంచాయితీ.

చీరాల తాలూకా పరుచూరు గ్రామ పంచాయితీలోని ఈ క్రింద కనబరచిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు ఈ క్రింద సంతకముచేయబడిన వారిచేగాని, లేక వారి అనుమతి పొందినవారిచేగాని ది. 25-3-74 సాయంత్రం 4 గంటలవరకుపంచాయితీ కార్యాలయములో తీసికొనబడును.అదేరోజు సాయంత్రం 4-30 గంటలకు హాజరైన టెండరు ధారుల సమక్షమున తెరువబడును. మిగతా వివరములు ఆఫీసు పనిచేయు కాలమునందు తెలిసికొనవచ్చును.

1. పంచాయితీ ఆఫీసువద్ద సిస్టిక్‌ట్యాంకు లెట్రిన్ కట్టించుట.
 ఎస్టిమేటు రు. 2000 —
 డిపాజిట్టు రు. 100 —
2. మార్కెటు ఏరియాలో గ్రావెలురోడ్డు వేయుట.
 ఎస్టిమేటు. రు. 1600 —
 డిపాజిట్టు రు. 80 —
3. స్లాటర్ హౌసుషెడ్డు వేయుట
 ఎస్టిమేటు రు. 1200 —
 డిపాజిట్టు రు. 60 —
4. ఆఫీసు చుటూ కాంపౌండువాలుకట్టుట
 ఎస్టిమేటు రు. 5000 —
 డిపాజిట్టు రు. 250 —
5. ఆఫీసు రిపేరు చేయుట
 ఎస్టిమేటు రు. 2700 —
 డిపాజిట్టు. రు. 135 —

EXECUTIVE OFFICER, Grama Panchayat, Parchur.

పరుచూరు, ది. 7-3-74.

వేలం ప్రకటన

గుంటూరు జిల్లా తాడేపల్లి గ్రామ పంచాయితీ పబ్లిక్ మార్కెట్టు మరియు వధశాలలో రోజువారివసూళ్ళుచేసుకునేహక్కును 1974, 75 సంవత్సరమునకు ది. 18-3-1974 పుదయము 11 గంటలకు తాడేపల్లి గ్రామ పంచాయితీ కార్యాలయము వద్ద బహిరంగ వేలము వేయబడును. వేలంపాటలో పాల్గొన దలచినవారు యీ దిగువ తెల్పిన ధరావతు చెల్లించి పాల్గొనవచ్చును. ఇతర విషయములు ఆఫీసు పనిచేయు వేళలయందు తెలుసుకొనవచ్చును.

1. తాడేపల్లి గ్రామ పంచాయతిపబ్లిక్ మార్కెట్టులోరోజువారి వసూళ్ళు 1974-75 సంవత్సరమునకు
 చెల్లించవలసిన ధరావత్తు :రు. 250.00
2. తాడేపల్లి గ్రామ పంచాయితీ మార్కెట్టులోని వధశాలలో రోజువారి వసూళ్ళు 1974-75 సంవత్సరమునకు
 చెల్లించవలసినధరావత్తు :రు. 100.00
3. తాడేపల్లి గ్రామ పంచాయితీ లైబ్రరీ 1973-74 సం. తాలూకు పాత వార్తాపత్రికలు
 చెల్లించవలసిన ధరావత్తు : రు. 10.00
4. పంచాయితీ రబ్బిషు కార్టుకు దున్నపోతును సప్లయి చేయుట 1974-75 సం.
 చెల్లించవలసిన ధరావత్తు : రు. 20.00
5. సాధారణ వీధిదీపములకు కిరసనాయిలు సప్లయిచేయుట1974 — 75సం.నకు
 చెల్లించవలసిన ధరావత్తు : రు. 20.00

(సం) వి. కోటేశ్వరరావు. EXECUTIVE OFFICER, Gram Panchayat, Tadepalli, Guntur Dist.

టెండరు నోటీసు

టెండరు నోటీసు నెం. 84/74

ఆఫీసు ఆఫ్ ది పంచాయితీ సమితి

అశ్వారావుపేట 6-3-1974

ఇండస్ట్రియల్ యూనిట్స్‌కు ముడి వస్తువులు సరఫరా చేసే నిమిత్తం దిగువ సంతకందారు చే సీలు వేయగడిన టెండర్లుకోరబడుతున్నవి.

1. కలప పైజాలు ప్లాంకులు టేకుయుబంద్రి తక్కువ పరిమితులలో
 అంచనావేయబడినఖరీదు: రు.20000
 చెల్లించవలసిన డిపాజిట్టు రు. 500.00
 టెండరుషెడ్యూలు ఖరీదు : రు. 5-00
2. హార్డ్‌వేర్
 అంచనా వేయబడిన ఖరీదు రు. 5,000
 చెల్లించవలసినడిపాజిట్టు:రు. 125.00
 టెండరుషెడ్యూలు ఖరీదు : రు. 5
3. ఖాళీ స్క్రాప్ సీసాలు మూతలతో 24 అవున్సులవి జార్స్ (జాడీలు) ప్లాస్టిక్ మూతలలో (పాసువి)
 అంచనా వేయబడిన ఖరీదు రు. 3,000
 చెల్లించవలసిన డిపాజిట్టు : రు. 100
 టెండరుషెడ్యూలు ఖరీదు రు .5-00

టెండరు షెడ్యూల్సు, ఇతర భోగట్టా ఈ ఆఫీసు నుండి ఖరీదు చెల్లించి 19-3-74 తేదీ మధ్యాహ్నం 12 గంటల లోగా పొందవచ్చును. సీలు వేయబడిన కవర్లు స్వీకరించబడి, రూల్సు ప్రకారము తెరువబడును. టెండర్లను కారణాలు తెలిపిగాని, తెలుపకుండా గాని తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు కలదు.

(సం) డి. కృష్ణమూర్తి బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

పశువుల వేలము

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వ విద్యాలయము

ది 26-3-1974 వ ఉదయము 9 గంటలకు నెల్లూరుజిల్లా, కావలిలోని గొర్రెలఫారము ఆవరణలో ఆల్ ఇండియా కో ఆర్డినేటెడ్ రీసర్చి ప్రాజెక్టుకు చెందిన ఒంగోలు జాతి ఆవులు 10, పెయ్యదూడలు 96, కోడెదూడలు 4 సుమారు 6 నెలల నుండి ఒక సంవత్సరము వయస్సుని వేలము వేయబడును.

ఈ వేలములో పాల్గొనదలచిన వారు ముందుగ వంద రూపాయలు ధరావత్తు చెల్లించి పాటలో పాల్గొనవలయును. ధరావత్తు సొమ్ము వేలము అయిన తరువాత వేలములో నెగ్గిన వారికి వాపసుఇవ్వబడును. వేలములో నెగ్గినవారు సదరువేలముసొమ్మును పూర్తిగ చెల్లించి మరుసటి రోజులోపున పశువులను తీసుకొని వెళ్లవలయును. వేలమునకు సంబంధించిన తదితర నిబంధనలు ఖాయపరచుటయందు యూనివర్సిటీ అధికారులదే తుదినిర్ణయము. మిగతా వివరములు ఆఫీసు సమయములో పశువులఫారము, లాం, గుంటూరు—2 లో గాని, చింతలదీవి పశువుల ఫారములోగాని, తెలుసుకొనవచ్చును.

ఇట్లు, కె. నరసయ్యనాయుడు, సైంటిస్టు ఇన్‌చార్జి.

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధమైన

ఫిలిం వార పత్రిక

రష్యాకు రు. 5 కోట్లు మైకా సరఫరా

న్యూఢిల్లీ, మార్చి 13 రష్యాకు రు. 5 కోట్లు విలువచేసే మైకాను సరఫరా చేసే ఒక కాంట్రాక్టుపై డిక్కడ సంతకాలు చేశారు. రష్యాలోని రాజ్నో ఎక్స్‌పోర్టు తరపున రష్యా వాణిజ్య ప్రతినిధివర్గానికి చెందిన శ్రీ ఎస్. వై. పోర్నినోవ్ భారతదేశంలోని ఎం. ఎం. టి. సి. తరపున ఎగుమతుల డైరెక్టరు శ్రీ సి. ఆర్. దార్ ఈ కాంట్రాక్టుపై సంతకాలు చేశారు.

ఈ కాంట్రాక్టుక్రింద వచ్చే ఏప్రిల్ నుండి రష్యాకు మైకా సరఫరా చేయబడుతుంది. అక్టోబరు నాటికి సరఫరా పూర్తి అవుతుంది.

కరుణానిధి, రామచంద్రన్ విభేదాలు పరిష్కారం

మద్రాసు మార్చి 13: డి.ఎం.కె.పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి శ్రీ ఎం.కరుణానిధి, మంత్రి శ్రీ రామచంద్రన్‌ల మధ్య జరిగిన సమావేశంలో రాజ్యసభ ఎన్నికలకు పార్టీఅభ్యర్థుల ఎన్నికవిషయంలో డి.ఎం.కె. నాయకత్వం, శ్రీరామచంద్రన్‌ల మధ్యఉన్న భేదాభిప్రాయాలు పరిష్కరమైనవి.

రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలకు అయిదవ అధికారఅభ్యర్థిగా శ్రీ రామచంద్రన్ ప్రతిపాదించిన అభ్యర్థి శ్రీ గణపతి రామసుబ్బయ్య పోటీచేస్తారని శ్రీ కరుణానిధి విలేఖరులకు తెలియచేశారు.

ఫుడ్ కార్పొరేషన్‌గిడ్డంగులో చెడిపోయిన బియ్యం

న్యూఢిల్లీ, మార్చి13 : దేశంలోని వివిధ ప్రాంతాలలో గల ఫుడ్ కార్పొరేషన్ గిడ్డంగులలో 1972-73 సంవత్సర కాలంలో 407 టన్నుల బియ్యం, 630 కిలోల చక్కెర ధ్వంసమైనట్లు వ్యవసాయశాఖసహాయమంత్రి శ్రీ ఏ. పి. షిండే నేడు రాజ్యసభలో తెలియజేశారు.

వర్షంనీరుకారడం వల్ల భూమినుంచి చెమ్మ ఉబకడం వలన ఈ నష్టం సంభవించినట్లు ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

ఆఫీస్ ఆఫ్ ది హౌసింగ్ ఇంజనీర్ 'గృహకల్ప'

ఎం. జె. రోడ్, — హైదరాబాద్.

Tender Notice No. 2/HE/74 Dt. 2-3-'74

కంట్రాక్టు తరహా కె-1 (లంప్సమ్)

ఈ క్రింది విడివిడి పనులకు సీలువేయబడిన టెండర్లు తగుక్లాసు గల ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డుకుచెంది, యిటువంటి భారీపనులలో తగినంత అనుభవంకల రిజిస్టర్డు కాంట్రాక్టరులనుంచి పేరుపొందిన ఫారంలనుంచి దిగువ సంతకందారుచే 18.4.74 తేదీ మధ్యాహ్నం 3-00 గంటల వరకు స్వీకరించబడి అదేరోజున సాయంత్రం 4-00 గంటలకు ఆసమయంలో హాజరుకాదగు కాంట్రాక్టరుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	పనివివరము	కంట్రాక్టు మొత్తము మహారుగా రూపాయలలో	ఐఎండి సొమ్ము రూపాయలలో	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు (వాపసుఇవ్వబడదు)	పూర్తిచేయు గడువు
1.	2.	3.	4.	5.	6.
	ఐటములు వరుస నెం. 1 నుంచి 10 వరకు ఇంటర్నల్ వాటర్ సప్లయి మరియు శానిటరీ ఫిట్టింగ్స్ సమకూర్చుట.				
1.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెంబర్ 1 క్రింద 29 'ఏ' టైపు ఇళ్ళు	62,800	1570	21—20	3 నెలలు
2.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 2 క్రింద 34 'ఏ' టైపు ఇళ్ళు.	73,000	1840	21—20	డిటో
3.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 7 క్రింద 31 'ఏ' టైపు ఇళ్ళు.	67,100	1678	21—20	డిటో
4.	యూసఫ్‌గూడ వద్ద గ్రేడ్ నెం 3 క్రింద 42 'బి' టైపు ఇళ్ళు.	64,000	1600	21—20	డిటో
5.	యూసఫ్‌గూడ వద్ద గ్రేడ్ నెం 4 క్రింద 31 'బి' టైపు ఇళ్ళు.	47,300	1183	21—20	డిటో
6.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 8 క్రింద 64 'బి' టైపు ఇళ్ళు.	97,500	-2438	21—20	డిటో
7.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 5 6 క్రింద 105 'సి' టైపు ఇళ్ళు.	67,700	1693	21—20	డిటో
8.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 9 క్రింద 88 'సి' టైపు ఇళ్ళు.	56,800	1420	21—20	డిటో
9.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 10 క్రింద 103 ఎల్‌ఐసిహెచ్.	55,600	1390	21—20	డిటో
10.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 10 క్రింద 94 ఎల్‌ఐసిహెచ్	50,800	1270	21—20	డిటో
11.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 1, 2, 7 క్రింద 94 'ఏ' టైపు ఇళ్లకు ఇంటర్నల్ ఎలెక్ట్రిక్ ఫిట్టింగ్స్ సమకూర్చుట.	53,500	1340	21—20	డిటో
12.	యూసఫ్‌గూడా వద్ద గ్రేడ్ నెం. 3, 4, 8 క్రింద 137 బి టైపు ఇళ్లకు ఇంటర్నల్ ఎలెక్ట్రిక్ ఫిట్టింగ్సు సమకూర్చుట.	52,100	1303	21—20	డిటో
13.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 5, 6, 9 క్రింద ఇంటర్నల్ ఎలెక్ట్రిక్ ఫిట్టింగ్స్ 193 'సి' టైపు ఇళ్లకు సమకూర్చుట.	40,500	1013	21—20	డిటో
14.	యూసఫ్‌గూడావద్ద గ్రేడ్ నెం. 10,11 క్రింద 197 ఎల్‌ఐసిహెచ్ కి ఇంటర్నల్ ఎలెక్ట్రిక్ ఫిటింగ్స్ అమర్చుట.	35,500	888	21—20	3 నెలలు
15.	పిఎస్ నగరవద్ద 1 నెం.3 ఆర్‌టి 4 నెంబర్లు 'బి' టైపు 1నెం.ఎల్ 2. 4 నెంబర్లు 'సి' టైపు ఇళ్ల నిర్మాణం.	1,26,000	3150	21—20	9 నెలలు

1. టెండరు డాక్యుమెంట్లకు దరఖాస్తులు వాటి ఖరీదు రొఖంగాని మనియార్డరు ద్వారాగాని చెల్లించిన రసీదు జతపరచినవి 25-3-74 తేదీవరకు స్వీకరించబడును. కంట్రాక్టరులకోరి పోస్టల్ చార్జిల క్రింద టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతోపాటు రు. 5.00 చెల్లించే పక్షంలో టెండరు డాక్యుమెంట్లు పోస్టులో పంపబడును.

2. టెండరు డాక్యుమెంట్లకోసం పెట్టుకొనే దరఖాస్తులోపాటు యీ క్రింది వివరాలు తెలుపవలెను.

1. ఏ. పి. హౌసింగ్ బోర్డులో తగుక్లాసులో రిజిస్ట్రేషన్ పొందిన కాపీ.
2. గత మూడేళ్లలోను చేసిన పనుల జాపితా — ఆ పనుల ఇన్—చార్జి ఇంజనీర్ చేసర్టిఫై చెయ్యబడినది.

3. టెండరుషెడ్యూల్సు 8-4-74 నుండి 16-4-74 వరకు దిగువ సంతకందారు ఆఫీసులో ఆఫీసు వేళలలో పొందవచ్చును. ఏ ఇతర సమాచారమైనా అన్ని వర్కింగ్ రోజులలోను, ఆఫీసు వేళలలో దిగువ సంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చు.

4. ఇ. ఎం. డి. కాల్ డిపాజిట్ రసీదురూపంలోగాని, డిమాండుడ్రాఫ్టునాగాని, రీజినల్ హౌసింగ్ ఇంజనీర్, నెం. 2. ఏ. పి. హౌసింగ్ బోర్డు, హైదరాబాద్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్‌కు చెందిన ఏ బ్రాంచి నుంచయినాగాని లేదా షెడ్యూల్డు బ్యాంకు నుంచయినాగానీ తీసుకొన్నది డిపాజిట్ చెయ్యవలెను.

5. తగు ఇన్‌కంటాక్సు అధికారులనుంచి ఇన్‌కంటాక్సు క్లియరెన్స్ సర్టిఫికేట్.

6. ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను ఏకారణము తెలుపకనే తిరస్కరించే అధికారం బోర్డుకు కలదు.

ఆర్. ఎస్. మార్తాండం, హౌసింగ్ ఇంజనీర్, ఆంధ్రప్రదేశ్ హౌసింగ్‌బోర్డు, హైదరాబాద్.



మా తండ్రిగారు శ్రీ సూరిసెట్టి సత్యనారాయణ నాయుడుగారు (ప్రొప్రయిటరు : శ్రీరామ మెడికల్ హాల్) 2-3-74 తేదీఉదయం గం. 3-50 ని. లకు మమ్ములను దుఃఖసముద్రములో ముంచి స్వర్గస్థులైనారు. పెద్దఖర్మ 16.3.74 తేదీ అనగా శనివారం కాకినాడలో మా స్వగృహములో జరుపబడును.

ఇట్లు కుమారులు :

ఎస్. సీతారామాంజనేయులు, ఎస్. ప్రకాష్, ఎస్. వి. కిషోర్, ఎస్. ఎస్. మూర్తి.

ఉచితము! ఉచితము!

తెల్లమచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయుండి.

PREM TRADING CO. (S.N.), P.O. Katri Sarai (GAYA).



ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనుల శాఖ (రహదార్లు మరియు భవనములు)

చిట్ టెండరు నోటీసు నం. 11/73-74

సీలువేసిన టెండర్లు "లంపసం" కంట్రాక్టు పద్ధతిపై నెల్లూరు రహదార్లు — భవనములశాఖ — జాతీయ రహదారి సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీరు వారిచే ఈ దిగువ నుదహరించిన పనులకు వాటి కెదురుగా సూచించిన ప్రకారము రిజిష్టరైన కంట్రాక్టర్లనుండి 26-3-74 మధ్యాహ్నము 3-00 గంటలకు నెల్లూరులోని వారి ఆఫీసువద్ద తీసికొనబడును. అదే రోజున 3-30 గంటలకు తెరువబడును.

టెండరుషెడ్యూలు కోరువారు తాము సివిల్ పనులకు సరియగు తరగతిలో కంట్రాక్టరుగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ప్రజాపనులశాఖలో రిజిష్టరైన దాఖలా చూపవలెను. కంపెనీ కంట్రాక్టరుకుగల ఘనతను ఈ దిగువ పనులలో అనుభవమును ధ్రువపరుచుచు సూపరింటెండింగ్ యింజనీరువారికి తృప్తికరమైన దాఖలా చూపవలెను.

వరుస నెం.	పనిపేరు.	పనికి సంబంధించిన జాతీయ రహదారి డివిజను ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపుపన్నుతో సహా	ధరావత్తు సొమ్ము	పనిపూర్తి చేయు కాలము	టెండరు పెట్టుటకు అర్హతకల్గిన కంట్రాక్టర్లు
			రు—పై	రు—పై		
1.	మద్రాసు—కలకత్తా రోడ్డు జాతీయ రహదారి నెం. 5 మైలు 85/8 (కిమీ. 137.8) వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణము.	గూడూరు	63.00	5,000	6 నెలలు	మూడు ఆపై తరగతులు
2.	మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి నంబరు 5 మైలు 137/3 (కిమీ. 221.8) వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణము.	కావలి	63.00	3,000	6 నెలలు	—డిటో—
3.	మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి నెం. 5 మైలు 172/6—7 (కిమీ. 280) వద్ద రోడ్డు కర్వును అభివృద్ధి చేయుట.	ఒంగోలు	63.00	5,200	6 నెలలు	—డిటో—
4.	మద్రాసు—కలకత్తా జాతీయ రహదారి నం. 5 మైలు 175/6 (కిమీ 284.26 వరకు) రోడ్డు కర్వు అభివృద్ధి చేయుట.	ఒంగోలు	63.00	1,900	6 నెలలు	—డిటో—
5.	మద్రాసు—కలకత్తా జాతీయరహదారి నం. 5 మైలు 178/6 వద్ద బ్రిడ్జి పునర్నిర్మాణము.	ఒంగోలు	63.00	2,800	6 నెలలు	—డిటో—

టెండరుషెడ్యూలు కొరకు దరఖాస్తు 1973-74 తేది సాయంత్రం 5 గంటలలోగా సూపరింటెండింగ్ యింజనీరు, జాతీయరహదారుల సర్కిలు (రహదార్లు భవనములశాఖ) నెల్లూరువారికి చేరవలెను. టెండరు షెడ్యూలు ఖరీదు 4 వ కాలములో సూచించిన విధముగా ఎగ్జిక్యూటివ్ యింజనీరు (రహదార్లు భవనములు) జాతీయ రహదారి డివిజను వారి ఖాతాకు "3 ఆదర్ రెమిటెన్సస్" పద్దునకు జమచేసిన చలాను మాత్రము జతపరచవలెను. షెడ్యూలు ఖరీదు ఏపరిస్థితిలోను వాపసు యివ్వబడదు.

టెండరుషెడ్యూలు పై సుదహరించిన సూపరింటెండింగ్ ఇంజనీరువారి కార్యాలయములో 20-3-74 నుండి 23-3-74 వరకు కార్యాలయము పనిచేయు వేళలలో పొందవలెను. పోస్టుద్వారా పంపబడవు.

(సం) పి. వెంకన్న, సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) ఎస్. హెచ్. సర్కిల్, నెల్లూరు.

వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

వంశపారంపర్య సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి. ఇండి) ఎస్. ఎం. పి. క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహవ్రణము, సవాయి, ఆస్త్మా, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించు వేళలు: ఉ 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు
సంప్రదింపునకు ఫీజు రు 3—00

ప్రతినెల :	బసచేసే ప్రదేశములు.
16	కడప హోటల్ ద్వారక, కలెక్టరాఫీసు ఎదురుగ.
17, 18	హైద్రాబాద్ తాజమహల్ హోటల్, అబిడ్ రోడ్.
19	వరంగల్ హోటల్ నటరాజా, స్టేషన్ రోడ్.
20	ఖమ్మం: శేష్‌మహల్ లాడ్జి, (మైసూర్‌కేఫ్) బస్‌స్టాండ్‌దగ్గర
21	రాజమండ్రి: శాంతినివాస్, మెయిన్‌రోడ్డు.
22	తాడేపల్లిగూడెం, శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ: మోడరన్-కేఫ్, (సావారంగం చౌకు)
24	గుంటూరు ఉడిపి శ్రీకృష్ణభవన్, స్టేషన్ రోడ్
25	చిలకలూరిపేట ఉడిపి లాడ్జి, ఆంధ్రబ్యాంక్ ఎదుట.
26	ఒంగోలు : హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్డు
27	నెల్లూరు : శ్రీకోమలా లాడ్జి, జె. జె. స్ట్రీట్
28	తిరుపతి : హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు : ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
Palani-624601, Tamil Nadu

క్రీడా లోకం:

ఆస్ట్రేలియాపై న్యూజీలాండ్ గెలుపు

(క్రైస్ట్‌చర్చ్, మార్చి 13 ఇక్కడ జరిగిన రెండవ క్రికెట్ టెస్టులో, న్యూజీలాండ్, ఆస్ట్రేలియాను 5 వికెట్ల తేడాతో ఓడించింది. ఇది వారి క్రికెట్ ఇతిహాసంలో సాధించిన మేటి విజయం.

ఓపెనర్ గ్లెన్ టర్నర్ మొదటి టెస్టులో వలె ఈసారి కూడా సెంచరీచేశాడు. ఇతడు ఫారంలోవుంటే, న్యూజీలాండ్ బాటింగ్ పటిష్టమైనదని చెప్పవచ్చు. ప్రపంచ అగ్రశ్రేణి ఓపెనర్లలో ఒకడు.

ఆస్ట్రేలియా 223., 259(వాల్టర్సు 65., హాడ్లీ సోదరులు చెరొక 4 వికెట్లు న్యూజీలాండ్స్ 255, 230) 5 వికెట్లకు, టర్నర్ 111 నాట్ అవుట్

పొన్నూరులో బాల్ బాడ్మింటన్ పోటీలు

బాపట్ల, మార్చి 13 బాపట్ల తాలూకా పొన్నూరులో బాల్ బాడ్మింటన్ పోటీలు (డబుల్, ట్రిపుల్స్) పోటీలు ఏప్రియల్ 4 నుండి 7 వరకు నిర్వహించబడును.

ఈపోటీలు ఆంధ్ర సంఘంనకు అనుబంధించబడినవి. ఒక్కొక్క జట్టులో ఒక్క రాష్ట్ర క్రీడాకారుడు మాత్రమే పాల్గొనవచ్చు.

ఎంట్రీలు కార్యదర్శి శ్రీ కె. చంద్రమౌళి, యూత్ ఎసోసియేషన్, పేరిట 26మార్చి వరకు చేయవచ్చు.

ఇతర వార్తలు

సిటీ క్లబ్, విజయనగరం, వార్షిక టెన్నిస్ టోర్నమెంటు మార్చి18 నుండి 20వరకు నిర్వహిస్తున్నారు. కృష్ణన్‌లాల్, ముఖర్జీతో బాటు పలువురు ప్రముఖ యువ ఆటగాళ్లు పాల్గొనుచున్నారు.

పంటలపోటీ విజేతలకు అవార్డులు

శ్రీ పి. జి. చంద్రశేఖర్ కు వరిపంటలో బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 13: గోధుమ, వరి పంటలలో అత్యధిక రాలుబడిని సాధించినందుకు 1972—73 లో జరిగిన అఖిల భారత పంటల పోటీలకి 6 గురు విజేతలకు కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద నేడు అవార్డులు ప్రదానం చేశారు. ఒక్కొక్క పంటకు మూడు బహుమతులు యిచ్చారు. ప్రథమ బహుమతి విజేతలకు 'కృషి పండిట్ సర్టిఫికెట్లు కూడా యిచ్చారు. వరిపంటలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన శ్రీ పి. జి. చంద్రశేఖర్‌కు బహుమతి లభించింది.

పాక్, ఇండియాల మధ్య విమాన సర్వీసులు

కరాచీ, మార్చి 13: పాకిస్తాన్, ఇండియాల మధ్య విమాన సర్వీసులు త్వరలోనే పునరుద్ధరింప బడగలవని పాకిస్తాన్ ఇంటర్నేషనల్ ఎయిర్‌లైన్స్ చైర్మన్ ఎయిర్ మార్షల్ నూర్‌ఖాన్ నిన్న రాత్రి ఇక్కడ పత్రికా గోష్టిలో చెప్పారు.

కరాచీ — బొంబాయి, కరాచీ — ఢిల్లీ విమాన సర్వీసులను తిరిగి ప్రారంభించడానికి తాము సన్నాహాలుచేస్తున్నట్లు ఆయనచెప్పారు.

కరాచీ — ఢాకాల మధ్య విమాన సర్వీసును కూడా త్వరలో ప్రారంభించ నున్నట్లు ఎయిర్ మార్షల్ నూర్‌ఖాన్ వివరించారు.

రవాణా వ్యవస్థను మెరుగు పరచవలసిన ఆవశ్యకత

మంత్రి శ్రీ పాయ్ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి 13: ఉత్పత్తి హెచ్చింపు ఆర్థిక ప్రగతికి సహాయోపాయంగా దేశ రవాణా వ్యవస్థను మెరుగు పరచడానికి అగ్రప్రాధాన్యం ఇవ్వవలసిన ఆగత్యం ఎంతయినా వున్నదని, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఏ. పాయ్ చెప్పారు.

జాతీయ డిఫెన్స్ కళాశాల వద్ద మాట్లాడుతూ శ్రీ పాయ్‌రాజధాని నగరాలు విపరీతంగా అభివృద్ధి చెందాయని, పెరుగుతున్న జనాభా ఇంధనం సంక్షోభం తెచ్చిపెడుతున్న సవాళ్లను ఎదుర్కొనడానికి రవాణావిభాగానికి ప్రత్యామ్నాయ మార్గాన్ని ఆలోచించాలని శ్రీ పాయ్ అన్నారు.

దేశంలో రోడ్డు రవాణా ప్రగతి పట్ల అసంతృప్తి ప్రకటిస్తూ శ్రీ పాయ్ ఈ విషయంలోచాలా సంక్లిష్ట పరిస్థితి ఏర్పడిందని, రోడ్డు రవాణా అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం వాణిజ్య శకటాలను ఉత్పత్తి చేయవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.

చర్చలకై రైల్వే గార్డుల నాయకులను ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 12: దేశంలో ఎన్నో గూడ్సు, పాసింజర్ రైళ్ళ రాక పోకలకు తీవ్ర అంతరాయం కలిగించి, గత మూడు రోజులుగా చేస్తున్న గార్డుల విజంధనల మేరకు వని'' ఉద్యమాన్ని విరమింప జేయడానికై తగు చర్యలు జరపగలమని, రైల్వేబోర్డు అఖిల భారత రైల్వే గార్డుల కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ ఆర్. పి. యాదవ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఉపాధ్యాయను నేడు ఆహ్వానించింది.

గార్డులు చేస్తున్న ఆందోళనకు నిర్లక్ష్యం చేసి, అనుభవంలేని కొత్త సిబ్బందితో గూడ్సు, ప్యాసింజరు రైళ్ళను నడుపుతున్నప్రభుత్వ వైఖరిని యీ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది

ఇట్టి చర్యలు విలువుచేయని పకంలో తీవ్ర పరిణామాలు ఎదుర్కొనవలసి వుంటుందని యీ కౌన్సిల్ హెచ్చరించింది.

హైదరాబాద్, మార్చి 12: సింథటిక్ (డగ్స్) సంస్థ ఉద్యోగులకు హెచ్చు బోనస్ యివ్వాలని, సర్వీసు నుండి తొలగించిన యూనియన్‌నాయకులు ఏడుగురిని తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరుతూ ఇండియన్ నేషనల్ కెమికల్‌వర్కర్స్ సమాఖ్య అధ్యక్షుడు శ్రీ కె. ఎం. ఖాన్ నిన్నఇక్కడ ఒక విజ్ఞప్తి చేశారు.

రేడియో

శక 1895 ఫాల్గుణ 24
శుక్రవారం మార్చి 15

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం:6—00వందేమాతరం, 6.04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 7—04 కార్యక్రమవివరణ, 8—20 కె.రాజలక్ష్మి, మధ్యాహ్నం:11.45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు, 12—05 కె. రాజలక్ష్మి, 12—40కార్మికుల కార్యక్రమము, 1—10 సంగీత సుధ, 1—30 తరుణి మండలి. సాయంత్రం:5—30విజయవాడ వలె, 6—05 ప్రాం. వా., 6—25 స్థానిక ప్రకటనలు, 7—15 గ్రామసుల రేడియో గోష్ఠి, 7—45 చిత్రపీను, 8.30 లలితసంగీతం, 8—45 పాకెట్ మణి నాటిక, రచన, అభిమన్యు, 9—15 సంగీత సాహిత్య సౌరభం, 9—45 రాగం, తానం, పల్లవి (విజయవాడ నుండి రిలే), 10—0 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1మీ

ఉదయం:6—00వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—25 సుబ్బ సంశీల్, 7—40 ప్రాం. వా., 7—45 సంగీత శిక్షణ, 8—20 హైదరాబా వలె, మధ్యాహ్నం 11—45 ఉన్నతర ప్రాథమిక పాఠశాలలకు, 12—05 సంగీతం, 12—40 కార్మికుల కార్యక్రమం, 1—20 చిత్రతరంగిణి, 1—30 తరుణి మండలి, సాయంత్రం 5—30 సంగీతం, 6—05 ప్రాం. వా., 6—15స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 పర్యటనం, 6—45 కబురు, 7—45 యువవాణి, 8—15 పురవేదిక, 9—15 చిత్రతరంగిణి, 9—45 రాగం, తానం,పల్లవి, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం.5—55వందేమాతరం, మంగళధ్వని, 7—25 మెల్లిశ్రీ ఎ. నిత్యకళ, బృందగానం మెధిలీశేషాద్రి, 7—45 సావనాళ్యం ఎస్. విజయలక్ష్మి, 9—04 త్యాగరాజ మధ్యాహ్నము: 12—04 వైదేహి రావ, చంద్రన్, 12—50 సంగీత మంజరి, సీతామణి శ్రీనివాసన్, 1—30 వి. గంగాధరం పిళ్లై:నాదస్వరం, 2—10 వాద గోష్ఠి, 2—30డి. కృష్ణమూర్తి, 3— 04వైదే. రామచంద్రన్. సాయంత్రం: 5—04 వి గంగాధరంపిళ్లై:నాదస్వరం, 6—05 చిత్రగానం, 7—00 చిత్రగానం, 8—55 మెల్లిశ్రీ:ఎన్. మారియప్పన్, 9—15ఇన్నిశ్రీ: ఎస్. గోపాలరత్నం, 10—30 హిందూస్తానీ సంగీతం, రాధికా మో ర్వ్యైత్రా:సంకీర్, 11—04ప్రసార సమాప్తి.

మద్రాసు-బి 213 మీ

ఉదయం:6—55వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—15సంగీత మంజరి, ధర్మపురం స్వామినాదన. మధ్యాహ్నము: 12—30 తె. వా., సాయంత్రం: 4—13 కార్యక్రమ వివరణ, 6—30గానం హరి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 కార్యక్రమ,వివరణ —05 తె. వా., 8.30 ఇన్నిశ్రీ, 11—00 ప్రసార సమాప్తి.



ఇపుడు దేశంలోకంతటికీ ఎక్కువ ఎగుమతి చేయబడుతున్న ఎన్‌జిఇఎఫ్ మోటార్లు మీకు సులభంగా దొరుకుతున్నాయ్!

రైతు దేశానికి వెన్నెముక. అతను దేశానికే అన్నదాత. అతనికి అధిక ఆహారోత్పత్తికి అంతర్జాతీయ నాణ్యతతో విదేశాలలోకూడా వాడబడుతూ ప్రశంసలనందుకున్న ఎన్‌జిఇఎఫ్ మోటార్లు కావాలి. ఎగుమతి చేయబడు ఎన్‌జిఇఎఫ్ మోటార్లకు దేశంలో సరఫరా చేయబడుతున్న ఎన్‌జిఇఎఫ్ మోటార్లకు వీసమంతైనా నాణ్యతలో భేదంలేదు. ఎన్‌జిఇఎఫ్ మోటార్లు నిర్విరామంగా నిరాఘాటంగా చిరకాలం పని చేస్తాయ్. ఇవి పంపులకు శ్రేష్ఠమైనవి. అందుకే ఎన్‌జిఇఎఫ్ మోటారు రైతుకు అప్తమిత్రుడు.

NGEF LTD LICENSEES AND AGENTS OF AEG West Germany
ఎన్‌జిఇఎఫ్ లైసెన్సీ ఎఇజి పశ్చిమ జర్మనీ

హెడ్ ఆఫీసు: పోస్టుబాక్సు 3876, బెంగుళూరు-560 038
ఫ్యాక్టరీ: బైయ్యప్పనహళ్ళి బెంగుళూరు-560 038
ఎక్స్‌పోర్టు డిపార్టుమెంట్: పోస్టుబాక్సు 6794, బెంగుళూరు-560 002
ప్రాజెక్టు డిపార్టుమెంట్: పోస్టుబాక్సు 3876, బెంగుళూరు-560 038
సేల్స్ ఆఫీసులు: పోస్టుబాక్సు 6832, బెంగుళూరు-560 002 ■ పోస్టుబాక్సు 6279, బొంబాయి-400 011 ■ పోస్టుబాక్సు 762, మద్రాసు-600 008 ■ పోస్టుబాక్సు 633, న్యూ ఢిల్లీ-110 001 ■ పోస్టుబాక్సు 9122, కలకత్తా-700 016.

ఆంధ్రప్రదేశ్‌లో అధికారంపొందిన డీలర్లు: యునైటెడ్ అగ్రో ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 147, రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్ (ఆదిలాబాద్, కరీంనగర్, నిజామాబాదు, మెదక్, వరంగల్, హైదరాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ, మరియు ఖమ్మం జిల్లాలకు) ఇ. కృష్ణారావు అండ్ బ్రదర్స్, అల్లూరి సీతారామరాజు రోడ్, సూర్యబాగ్, విశాఖపట్నం — 4, (విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు), శ్రీ పి. ఎస్. రెడ్డి, 40/441/ఓ. రైల్వేస్టేషన్ రోడ్, కర్నూలు (అనంతపూర్, కర్నూలు, మరియు కడప జిల్లాలకు).

AIYARS-NGEF-703 REV.11 TEL

జీవిత భీమా పట్లా లేకపోతేనే మీ రిది చదవండి

పోషించవలసిన సంసారం మీకు ఉన్నప్పుడు, జీవిత భీమా విషయంగా, 'ఎందుకు' 'కాని' అనే సందేహాలు లేనేలేవు. జీవిత భీమా ఉండి తీరాలి. ప్రేమియములు కట్టలేమని విచారపడక్కు. కాని,మీ బిడ్డకు సుస్తీ చేసిందనుకోండి. మందులు కొనలేమని అనగలరా? మీ పిల్లలను బడికి పంపించలేమని అనగలరా ?

అదేవిధంగా, జీవిత భీమా కూడా ముఖ్యావసరం. కొంచెం కష్టమైనా, చిరునవ్వుతో భరించాలి — మీ సంసారం భవిష్యత్తును భద్రపరిచి తీరాలి. మీ రనుకునే దానికన్నా, తాలాతేలిక సుమా! కొంచెం వ్యవధి చూసుకుని, మా ఏజంట్లలో ఎవరినైనా కలుసుకుని, ఇష్టాగోష్ఠి జరపండి. లేదా, మీకు సమీపంలోగల మా కార్యాలయానికి దయచేయండి. మీకు నమ్మకం కలుగుతుంది. ఇప్పుడే నిర్ణయించుకోండి.

మీకు జీవిత భీమా ఉంటే, దానిని కొనసాగించండి. అయితే, అది చాలునా అన్న విషయం రవాడి చేసుకోండి. మీ ఆదాయ వ్యయాలనుకొంచెం సర్దుబాటు చేసుకుంటే, అదనంగా భీమా రక్షణ మీకు లభించ వచ్చు.

దురదృష్టవశాత్తు మీ పట్టాకు కాలదోషం పట్టివుంటే, నేడే దానిని తిరిగి అమలులోకి తెచ్చుకోండి. మీ అప్పులకోసం, మీరు ఆ పని చేసితీరాలి.

జీవిత భీమాకు ప్రతి వేరొకటి లేదు

లైఫ్ ఇన్ష్యూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

భారత దేశపు మొదటి పౌడరు సంపూర్ణమైన ఉతుకునిచ్చి మరకలను నిర్మూలించే ఎన్‌జైమ్స్ కలది

ఎన్-డెట్

ఎలాటి మరకలనైనా తొలగించే ఉతుకుకోసం

టీ,కాఫీ మరకలు
నెత్తురు మరకలు
చెమట మరకలు
పసుపు, మసాలా మరకలు
మరిఉండవు

ఎన్-డెట్ మురికిని, మరకలను తొలగించి, మీ బట్టలను పరిశుభ్రపరచి పాటిని పువ్వుల వలె చేస్తుంది. ఎన్.డెట్‌లోని రంగు నటులు గుణకరమైన ఎన్‌జైమ్స్ కలవి. ఎంత కఠినమైన మరకలయినా పూర్తిగా మాయమవును. మీ బట్టలకే మ్మాత్రం హాని కలగదు; రంగుపోదు. వాడటం చాలా తేలిక. ఎన్-డెట్ — గుణకరమైనది, హాని చెయ్యదు ఎన్-డెట్ కలిపిన నీళ్లలో మీ బట్టలను రెండు గంటలు నానబెట్టండి. లేక రాత్రి అంతా వుంచండి. ఉతకండి. తర్వాత చూడండి. మరకలన్నీ ఎలా మటు మాయమవుతాయో చూడండి. మీ బట్టలకు దివ్యమైన, శుభ్రమైన ఉతుకు!

Shilpi HPMA-20 8/73 Tel

ఎక్కువ ధర ఎందుకివ్వాలి? కొనుక్కోండి ఓ హిందుస్థాన్ 7·5 టన్నర్ ట్రక్కు కంపెనీ లిస్ట్ ధరకే లభిస్తుంది



ముడి సరుకును, సామాన్లను చేర వేయుటలో అనేక సాధక బాధకాలున్నాయి. వీటిని ఎదుర్కొనుటకు రోడ్డు రవాణా ఒక్కటే మార్గం. నేడే ఓ హిందుస్థాన్ 7,5 టన్నర్ ట్రక్కును కొని నడపండి. పుష్కలంగా లాభాలు ఆర్జించుకోండి.

హిందుస్థాన్ ఛాసిస్ నమ్మకంగా పని చేస్తుంది. వాడుకొందుకయ్యే ఖర్చు చాలా తక్కువ కాబట్టి దాన్ని భరించడం అంత కష్టంగాదు, అమ్మకం అనంతరం సర్వీస్ సౌకర్యం దేశమంతటా లభిస్తుంది.

వెంటనే లభిస్తాయి

* మీకు దగ్గర్లోవున్న డీలర్ని కలుసుకుని బ్యాంకుల ద్వారా లభించే సులభ వాయిదా బాడుగ కొనుగోలు పద్ధతిని తెల్సుకోండి.

హిందుస్థాన్ ట్రక్కు

CC-HM-1/74 TEL

హిందుస్థాన్ మోటార్స్ లిమిటెడ్, కలకత్తా

నాగురించి రెండు మాటలు...

నేను...ఒక విద్యార్థిని.
అంటే...ఆదర్శ విద్యార్థి ననుకుంటారేమో కాదు. నాది ఒట్టి మట్టి బుర్ర. ఎంత చదివినా తలకెక్కదు....

విద్యార్థులందరికీ సరైన నాలెడ్జి వచ్చేదాకా పరీక్షలు పెట్టకూడదన్న బుద్ధి మనవాళ్ళకెక్కడేడ్చింది? ఎవరేమయిపోయినాసరే వాళ్ళనుకున్నది జరగాల్సిందే అలాంటప్పుడు నాకోసం ఆగుతారా? ఒక్క సబ్జక్టు కూడా ఒంటపట్టక ముందే పరీక్షలు పెట్టారు.

అన్నీ నాకు తెలియని ప్రశ్నలే! మా అమ్మా నాన్న గంపెడాశ పెట్టుకున్నారు. తల్లిదండ్రుల మనసు నొప్పించకూడదని ఈ చదువులే నాకు నేర్పాయి. ఇంకేంచెయ్యాలి? కాపీ కొట్టడమొక్కటే మార్గమనిపించింది. కొట్టాను.

నాకు తెలియదు కాపీ కొట్టడంలో కూడా తెలివుండాలని. అందుకే దొరికిపొయ్యాను. దొరకని వాళ్ళను ఒదిలెయ్యడం. దొరికిన వాళ్ళను సాధించడం ఈ ప్రిన్సిపాల్సుకు మామూలేగా!..మా ప్రిన్సిపాలూ అదే చేశాడు. చేసేదిలేక... తప్పేనని ఒప్పుకున్నాను. అయినా వినిపించుకోలేదు. క్లాసులో నలుగురిముందు నన్నవమానించాడు. దాంతో... నా ఒళ్ళు మండి పోయింది. పగసాధించాలనుకున్నాను. ప్రిన్సిపాలుకు తగిన గుణపాఠం చెప్పాను.

అప్పటి నుండి ఊరంతా నాకు "కోడెనాగు" అని పేరుపెట్టారు. వచ్చినపేరు పొమ్మన్నాపోదని ఒప్పేసుకున్నాను...

కోడెనాగు గా
నాగురించి రెండు మాటలు.....

నాగుపాము పగ పన్నెండేళ్ళు
నాలో రగిలే పగ నూరేళ్ళు
*
విషం లేదు నా హృదయంలో
భయంలేదు ఏ విషయంలో
*
స్నేహంచేస్తే ప్రాణం ఇస్తాను...
ద్రోహానికి వస్తే ప్రాణంతీస్తాను
*
ధర్మం వైపే ఉంటాను...అందుకు
దైవాన్నైనా ఎదిరిస్తాను

ఈ నాకథనే కౌముదీ పిక్చర్సు వారు రంగుల్లో "కోడెనాగు" చిత్రంగా రూపొందించారు. ఆ సంచలన సాంఘిక చిత్రం ఆంధ్రప్రదేశ్‌లోని అన్నిముఖ్య కేంద్రాలలో

రేపే విడుదల

మీ "కోడెనాగు"

రు. 22 కోట్లమేరకు విదేశీమారకం పొదుపు

న్యూఢిల్లీ, మార్చి 13: 1972—73 లో ప్రభుత్వరంగం పరిశ్రమలు రు. 22 కోట్ల మేరకు విదేశీమారకాన్ని పొదుపుచేసినట్లు తెలియవచ్చింది. దిగుమతి చేసుకోవలసిన సరుకులను దేశంలోనే తయారు చేసుకొనడం ద్వారా విదేశీమారకాన్ని ఆ పరిశ్రమలు పొదుపు చేశాయి.

భారత హెవీ ఎలక్ట్రికల్స్ రు. 304 లక్షలు, హిందుస్తాన్ ఉక్కు కంపెనీ రు. 303 లక్షలను పొదుపు చేశాయి.

హిందుస్తాన్ ఏంటిబయాటిక్స్ రు. 100 లక్షలు, నూనె, సహజవాయువు కమిషన్ రు. 181 లక్షలు, మైనింగ్, అలైడ్ మెషినరీ కార్పొరేషన్ రు. 296 లక్షలు, మద్రాసు ఫెర్టిలైజర్ కంపెనీ రు. 237 లక్షలు పొదుపుచేశాయి.

వజీర్ సుల్తాన్ టుబాకో కం. లి; కొత్త ధరలు

ది 13-3-74 "ఆంధ్రప్రభ" 8వ పేజీలోని పై ప్రకటనలో ఛార్మినార్ స్పెషల్ ధర 10 కి 58 పై. లకు బదులుగా 53 పై. గా చదువుకొనవలెను.

అంత్యాక్షరీ పాటల పోటీలు

ప్రవేశం స్త్రీలకు మాత్రమే. ఆహ్వానితులు మాత్రమే పాల్గొనాలి.

ఈ పాటల పోటీకి స్త్రీలు మాత్రమే పాల్గొనాలి.

శృతి, తాళం, లయ, స్వరం— పరిశీలనకు తీసుకొనబడును.

సుశీల, జానకి, యల్.ఆర్.ఈశ్వరి, లీల, జిక్కి, జమునారాణి— వీరు పాడినసినిమా పాటలు (ప్రైవేట్ సాంగ్స్ పాడవచ్చు.

ఒకసారి పాడిన పాట తిరిగి పాడకూడదు.

పోటీలో పాల్గొన దలిచినవారు వారి పేరు 31—3—74వ తేదీలోపల మెసర్స్ కమర్షియల్ ఎడ్వర్టయిజింగ్ ఏజన్సీస్, పున్నమ్మతోట, విజయవాడ—10 (ఫోన్‌నెం. 72442) చిరునామాకు దరఖాస్తు పంపి పేరు నమోదు చేయించుకొనవలెను.

ప్రవేశ పరీక్షలో నెగ్గినవారు మాత్రమే ఫైనల్ పోటీకి అర్హులు. ప్రవేశ పరీక్షలు జరిగే తేదీ మరియు ఫైనల్ తేదీ తరువాత తెలియచేయబడును.

31—3—74 తరువాత చేరిన దరఖాస్తులు స్వీకరించబడవు.

నిర్వాహకుల నిబంధనలకు కట్టుబడివుండాలి. న్యాయనిర్ణేతలదే తుది నిర్ణయం.

ముఖ్య గమనిక:— విజయవాడలో జరిగే పోటీకి విజయవాడ పరిసర ప్రాంతీయులు విజయవాడలోనివారు మాత్రమే పాల్గొనాలి.

నేడే ... విజయవాడ ...
షకీలా పిక్చర్స్‌వారి
మోస గరీబ్ నవాజ్
గొప్పముస్లిం యాత్రా కలర్ చిత్రం!
ఈస్ట్‌మన్‌కలర్

నేడే ... విడుదల!
ఏలూరు వేదరాజ్
మొదటి 4 రోజులు
రోజూ 4 ఆటలు
యాదోం కీ బారాత్ ఈస్ట్‌మన్ కలర్
3 వ.వారం రాజమండ్రి ఊర్వశి A/c

నేడే విడుదల
కడప - శ్రీనివాస్

రేపే విడుదల!
విజయవాడ: శ్రీకనకదుర్గ A/c
వైజాగ్ : గీత్ థియేటర్ A/c
ఎ.కె. మూవీస్
ఆ(గే లగ్ జా
ఈస్ట్‌మన్‌కలర్
సంగీతం: R. D. బర్మన్
శ్రీమతి ...శశికపూర్, షర్మిలాఠాగూర్


ముఖ్య ప్రకటన
కృష్ణా మినీ పోకెట్ గైడ్సు
10 వ క్లాసు అన్ని సబ్జెక్టులకు కలవు.
7వ క్లాసు కామన్ ఎగ్జామినేషను పెన్సు పేపర్సు సబ్జెక్టులకు కలవు.
అన్ని బుక్ షాపులలోను దొరకును, లేదా నేరుగా మాకు ఆర్డరు పంపండి.
పోస్టు ఛార్జీలు ఉచితము.
విద్యార్థులకు ఇది కల్పతరువు.
కృష్ణా బుక్ డిపో,
రాజమండ్రి—533102.



నిర్యాణము

మా తండ్రిగారు వీరమాచనేని వెంకట సుబ్బారావుగారు, ది.7—3—74న స్వర్గస్థులైనారు. పెద్దకర్మ ది16—3—74 శనివారం ప్రజాశక్తినగర్‌లో మా స్వగృహమందు జరుపబడును గాన తెలియ పరచడమైనది. ఇట్లు

భార్య :— వీరమాచనేని గంగారత్నం
కుమారులు:— వీరమాచనేనిరంగప్రసాద్, వీరమాచనేని సతీష్‌చంద్ర
కుమార్తెలు:— బుద్దే సావిత్రదేవి, పాట్నూరి కనకదుర్గ, అల్లుళ్ళు బుద్దే చంద్రశేఖరరావు, పాట్నూరి దుర్గానాగేశ్వరరావు కోడలు: వీరమాచనేని వెంకటరమణకుమారి

ప్రజాశక్తినగర్, విజయవాడ 13—3—74.

ఉయ్యాలవేస్తున్నారా ఉరిత్రాడు కడుతున్నారా చూడడానికి వీధిలో కెక్కనక్కరలేదండి ఇల్లుంది. అద్దె ఇవ్వాలా ఆ పనేదో ఇంట్లోనే చేసుకోవచ్చు అన్నపూర్ణ
ఎంత ధైర్యమండీ మీకు కాదు పిరికితనం
పిరికివాళ్ళు చావలేరండీ.

ప్రతాప్ ఆర్ట్ ప్రొడక్షన్స్
సంసారం సాగరం
నిర్మాత కె. రాఘవ
కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం దాసరినారాయణరావు
సంగీతం: రమేష్ నాయుడు
ఆంధ్ర: తారకరామ సీడెడ్: నవభారత్ నైజాం: శ్రీతారకరామ



గుంటూరు ప్రాంతంలోని డయాబిటిస్ [చక్కెరవ్యాధి] రోగులకు సదవకాశం! అన్నం, పంచదార నిషేధంలేదు.

హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎస్. ఎం. ఖాద్రి మార్చి 14 నుండి 19 సా. 7 గం. వరకు గుంటూరు అజంతా లాడ్జి (స్టేషన్ రోడ్, ఫోన్. 21185)లో మకాం చేస్తున్నారు. చక్కెర వ్యాధి నయంచేయుటలో వారి వంశపారంపర్య వస్తున్న మహత్తర విధానములో రోగగ్రస్తులు నూతన జీవితమును పొందండి.

గుంటూరు తర్వాత టూరు ప్రోగ్రాము చిలకలూరిపేట 20 నుండి 22 వరకు.

నర్సారావుపేట	23 నుండి 25 వరకు	శ్రీనివాస లాడ్జి, అరండల్‌పేట, ఫోన్. 199
సత్తెనపల్లి	26 నుండి 28 వరకు	న్యూదుర్గాభవన్, క్లాక్ టవర్‌వద్ద
తెనాలి	29 నుండి 31 వరకు	రత్నం లాడ్జి, శ్రీ వేణుగోపాలస్వామి గుడి వీధి.

ఆదివారంతోసహా సంప్రదించు వేళలు
ఉ. 9 నుండి మ. 1 గం., సా. 4 నుండి 7 గం. వరకు.

ఎం. ఎస్. పాషా, మేనేజరు,
హెడ్.ఓ. యాకుత్‌పురా, హైదరాబాద్— 500023.

నెల్కో
టాటావారి ఉత్పత్తి


3 బ్యాండ్ల నెల్కో ఎలెక్ట్రా
CU-867-Tel.

లక్ష్మీ ట్రేడ్ కార్పొరేషన్
ఏలూరు రోడ్డు, విజయవాడ—2
రామా ఏజన్సీస్
గాంధీనగర్, పి.బి. నెం. 526
విజయవాడ—3.
మారుతి రేడియో సేల్స్ అండ్ సర్వీస్
బస్‌స్టాండ్ దగ్గర, ఆదోని.
బాలాజీ ఏజన్సీస్
వెంకటాచలపతి షరాబుబజార్, కర్నూలు.
చిన్నలపట్టి శ్రీలక్ష్మి సైకిల్ మార్టు
16/10, ఉయ్యాలవెంప్పవీధి, నెల్లూరు.

ఇద్దరు పద్మశ్రీలు
శ్రీమతి-శ్రీవారుగా నటించిన
మేటి సాంఘిక చిత్రం!
భరణి కంబైన్స్
అమ్మాయిపెళ్ళి
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ
సంగీతం: భానుమతీ రామకృష్ణ, సత్యం
పూర్ణా రిలీజ్

2 వ వారం
ఆహ్వానము!
ఇది పెళ్ళిళ్ళ కాలం...!
పెళ్ళి చేసుకుంటున్నవారు...
చేసుకోవాలనుకుంటున్నవారు...
చేసుకున్న వారు...
పెళ్ళి చేస్తున్న పెద్దలు....
చేసుకోబోయే పిల్లలు....
ప్రతివారూ పెళ్ళిగురించి...
భార్యాభర్తల
పవిత్ర బంధం గురించి
తప్పక తెలుసుకోవాలిమరి!
అందుకే మీరందరూ
మా
అమ్మాయిపెళ్ళికి
రావలసిందిగా
ఆహ్వానిస్తున్నాం....!
లాయర్ రఘురామ్
డాక్టర్ లలితారఘురామ్
Veekay

Printed and Published by E. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALO...

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు శింకాశి

సంపుటి : 39 సంచిక : 72 విజయవాడ 15-3-1974 శుక్రవారం 6 పేజీలు 20 పైసలు

గర్భస్థ శిశువుకు టీకాలు

వాషింగ్టన్, మార్చి 14: వ్యాధి నిరోధక శాస్త్రం నానాటికీ అభివృద్ధి చెందుతున్నది. బిడ్డ పుట్టకముందే ఆ బిడ్డకు టీకాలు వేయించవచ్చునని మిషిగన్ స్టేట్ యూనివర్సిటీ శాస్త్రజ్ఞులు చెబుతున్నారు. గర్భంలోని పిండాన్ని ఆవరించివుండే యామ్నియాటిక్ రసికలోకి టీకా మందును ఇంజక్షన్‌ద్వారా ఎక్కించవచ్చునని ప్రొఫెసర్ గెబెల్ హెచ్. కానర్ చెప్పారు. పిండం ఈ రసికను ఎల్లప్పుడూ తింటూ ఉంటుంది కనుక దానితోపాటు ఈ టీకామందు కూడా లోపలికి పోతుంది. ఈ టీకామందు వేసిన శిశువు జన్మించిన తరువాత కొన్ని వారాలకు రోగాలకు తట్టుకోగలదు. బిడ్డ పుట్టిన కొంది వారాలలోగానే ఆ బిడ్డ అనేక రోగాలకు గురయ్యే ప్రమాదం ఉన్నది: డాక్టర్ కానర్ బృందం, పశువులపై ఈ ప్రయోగం చేసి చూచారు.

అవసరమైతే గార్డులు లేకుండానే రైల్వే గూడ్సు సర్వీసుల నిర్వహణ

ఆందోళన విరమించాలని మంత్రి కురేషీ హెచ్చరిక; వేతనాల స్కేళ్లలో వ్యత్యాసాలు పరిశీలించగలమని హామీ

న్యూఢిల్లీ, మార్చి 14:

రైల్వే గార్డులలో ఒకవర్గం అనుసరిస్తున్న ఒత్తిడులకు, బలవంతపు పద్ధతులకు ప్రభుత్వం తలవొగ్గబోదని, అవసరమైతే వారు లేకుండానే గుడ్సు సర్వీసులు నడపగలమని రైల్వే డిప్యూటీమంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషీ నేడు రాజ్యసభలో హెచ్చరించారు.

పేకమిషన్ సిఫార్సుల పరిధికి లోబడి, గార్డుల వేతనాల స్కేళ్ళలోగల వ్యత్యాసాలన్నింటిని పరిశీలించడానికి రైల్వే మంత్రిత్వ శాఖ సిద్ధంగా ఉన్నదని, కనుక ఆందోళన విరమించవలసినదని గార్డులకు ఆయన విజ్ఞప్తి చేశారు.

సావధాన తీర్మానంపై జరిగిన చర్చ సందర్భంగా మంత్రి శ్రీ కురేషి మాట్లాడుతూ, గార్డులు ఇంకా ఆందోళన కొనసాగించి, గుడ్సు సర్వీసులకు ఇలాగే అంతరాయం కలిగిస్తూ ఉన్నట్లయితే, బ్రేక్స్‌మన్‌ను గార్డులుగా ప్రమోట్‌చేసి, సర్వీసులను నడపగలమని తెలియ జేశారు.

'రైళ్ళు, ఆటోమేటిక్ బ్రేక్ సిస్టంతో అమర్చబడి ఉన్నవి. కనుక రూల్సు ప్రకారం గార్డులు లేకుండానే రైళ్ళను నడపవచ్చు" అని మంత్రి స్పష్టం చేశారు.

'కేటగిరీవారి యూనియన్‌ల గుర్తింపు అసాధ్యం'

వేతనాల స్కేళ్ళను సవరించాలని కోరుతూ గార్డులు ఆందోళన ప్రారంభించినప్పటికీ తమ యూనియన్‌ను గుర్తించి, సంప్రదింపుల సౌకర్యాలు కలిగించాలని ప్రధానంగా వారు కోరుతున్నట్లు కనిపిస్తున్నదని మంత్రి శ్రీ కురేషి అన్నారు. అయితే ఉద్యోగుల కేటగిరీలు 700 కు పైగా ఉన్నవని, కేటగిరీవారీ యూనియన్‌ను గుర్తించడం ప్రభుత్వానికి సాధ్యంకాదని ఆయన స్పష్టం చేశారు.

మొత్తం 180,00 మంది రైల్వే గార్డులలో ఇప్పుడు మార్చి 10 నుంచి 1000 మంది మాత్రమే నిబంధనల ప్రకారం పని' ఆందోళన కొనసాగిస్తున్నారని మంత్రి వెల్లడించారు.

మొదట రెండురోజులూ రైలు సర్వీసులకు అంతరాయం కలిగినప్పటికీ, తరువాత పరిస్థితిబాగామెరుగైందనిచెప్పారు. ఆగ్నేయ రైల్వేలో మహాడోల్ సెక్షన్‌లో పరిస్థితి తృప్తికరంగా లేదని అన్నారు.

బొగ్గుకొరత కారణంగా అల్లీపూర్‌లోని హర్దా గంజ వద్ద విద్యుత్ కేంద్రం మూతపడకుండా ఉండే నిమిత్తం అక్కడికి 36 వ్యాగన్ల బొగ్గు పంపించామని తెలియజేశారు.

రైల్వేలలో కార్మిక సమస్యల పరిశీలనకు పార్లమెంటు సభ్యులతో ఒక కమిటీ ఏర్పాటు చేయాలని ఒక సభ్యుడు చేసిన సూచనను శ్రీ కురేషి తిరస్కరించారు.

శ్రీ ఒ. పి. త్యాగి (జనసంఘ) మరి ముగ్గురు ప్రవేశపెట్టిన ఈ తీర్మానంపై సభ్యులు ప్రసంగించారు. ప్రస్తుత ఆర్థిక క్లిష్ట పరిస్థితిలో రైల్వేగార్డులు ఆందోళన దిగడంపట్ల శ్రీ త్యాగి విచారాన్ని వ్యక్తం చేశారు. వారి వేతనాల స్కేళ్ళను మెరుగు పరచవలసినదిగా ఆయన కోరారు.

లోకో సిబ్బందికి ఏర్పాటు చేసినట్లు తమ కష్ట నిష్ఠూరాల విచారణకు ఒక స్థాయీ సంఘాన్ని ఏర్పాటు చేయాలన్న గార్డుల కోర్కెకు సమ్మతించాలని శ్రీ ఎస్. డి. మిశ్రా (పాత కాంగ్రెస్) కోరారు.

గార్డులు లేకుండానే రైళ్ళను నడుపుతామని మంత్రి ప్రకటించడాన్ని డాక్టర్ కురీన్ విమర్శించారు. దీనివల్ల సమస్య మరింత క్లిష్టమవుతుందని ఆయన అన్నారు.

ఉద్యోగుల కష్ట నిష్ఠూరాలను పరిష్కరించడంలో రైల్వేబోర్డు కార్మిక వ్యతిరేక విధానం అనుసరిస్తున్నదని ఆయన ఆరోపించారు.

కుజునిపై మార్స్ 6 నౌక అవతరణ

మాస్కో, మార్చి 14: సోవియట్ రష్యా ప్రయోగించిన అంతరిక్షనౌక 'మార్స్—6' అంగారకగ్రహం ఉపరితలంపై అవతరించినట్లు సోవియట్ వార్తాసంస్థ 'టాస్' నేడు ప్రకటించింది. ఉపరితలంపైన దిగుతున్న సమయంలో నౌకతో భూమికి రేడియో సంబంధాలు విఫలమైనట్లు 'టాస్' వెల్లడించింది.

అనంతరం ఆ అంతరిక్షనౌక మొట్టమొదటిసారిగా అంగారకగ్రహ వాతావరణంగూర్చి అత్యంత ప్రధానమైన శాస్త్రీయ సమాచారాన్ని భూమికి ప్రసారం చేసింది.

మంగళవారంనాడు ఈ 'మార్స్—6 నౌకను' అంతర్భింపై దిగినట్లు టాస్ తెలిపింది. గత ఆగస్టు మాసం 5 వ తేదీన మార్స్—6 నౌకను ప్రయోగించారు. 5 కోట్ల 50 లక్షల మైళ్ళు ప్రయాణంచేసి ఈనౌక అంగారకగ్రహం చేరుకొంది.

భూమికి అతిచేరువలోనున్న కుజగ్రహంపై జీవం ఉన్నదీ లేదీ నిర్ధారించడానికి సోవియట్ రష్యా జరిపే కృషిలో ఇది తాజా ప్రయోగం అని రష్యన్ సైంటిస్టులు అన్నారు.

మాల్దీవుల ప్రధాని అహమ్మద్ జాకీ మార్చి 8వ తేదీన ఢిల్లీకి వచ్చినప్పుడు విమానాశ్రయంలో ప్రధాని ఇందిరాగాంధీ, స్వాగతం చెప్పినప్పటి దృశ్యం

రాజ్యసభ ఎన్నికలలో 8 మంది పోటీ

హైదరాబాద్, మార్చి 14: రాజ్యసభకు జరిగే ఎన్నికలలో పోటీచేస్తున్నవారి నామినేషన్ల ఉపసంహరణ గడువు నేటితో ముగిసింది. పోటీచేస్తున్న 9 మందిలో ఒక ఇండిపెండెంట్ సభ్యుడు శ్రీ డి. వెంకటేశమ్ తన నామినేషన్ పత్రాన్ని ఉపసంహరించుకున్నారు. ఆరు సీట్లకు కాంగ్రెస్ పార్టీ పోటీ చేస్తున్నది.

పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థులు: శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, శ్రీ ఎమ్. ఆనందం, శ్రీ వి. సి. కేశవరావు, శ్రీ ఆర్. నరసింహారెడ్డి, శ్రీ మహమ్మద్ యూనస్ సలీమ్.

వీరుకాక ఇండిపెండెంట్ సభ్యులు షఫీ ఉర్ రెహమాన్, అలీ సిద్దికీ పోటీ చేస్తున్నారు. 21 వ తేదీన పోలింగ్ జరగనున్నది.

అమెరికాకు ఆయిల్ సప్లైపై ఆంక్షలు రద్దు?

ట్రిపోలీ సమావేశంలో తొమ్మిది అరబ్ దేశాల మంత్రుల నిర్ణయం

ట్రిపోలీ, మార్చి 14: అమెరికాకు ఆయిల్ సరఫరాపై ఆంక్షలను రద్దు చేయాలని తొమ్మిది అరబ్ దేశాల మంత్రులు నిన్న ట్రిపోలీ సమావేశంలో నిశ్చయించినట్లు అభిజ్ఞవర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ మంత్రులు తమ తమ ప్రభుత్వాలతో సంప్రదింపులు జరపటానికి వీలుగా వియన్నా సమావేశాన్ని వచ్చే ఆదివారం వరకు వాయిదా వేశారు.

హాలెండుకు సరఫరాపై ఆంక్షలు కొనసాగింపు

అమెరికాకు ఆయిల్ సరఫరాపై ఆంక్షలని అరబ్ దేశాలు, రద్దుచేసినప్పటికీ, హాలెండ్‌కు సరఫరాపై ఆంక్షలు కొనసాగుతాయని సౌదీ అరేబియా ఆయిల్ వ్యవహారాల మంత్రి షేక్ అహమద్ జకీయమాని నిన్న స్పష్టం చేశారు.

అరబ్ దేశాలపట్ల అమెరికా వైఖరిలో మార్పు వచ్చిందని, కాని హాలెండ్ విధానంలో మాత్రం మార్పులేదని, అందువలననే హాలెండ్ పట్ల అరబ్ దేశాల విధానంలో కూడా మార్పు ఉండదని షేక్ యమాని నిన్న అల్ అక్బార్ ప్రచురించిన ఒక గోష్ఠిలో వివరించారు.

అల్జీరియా, లిబియా, పర్షియన్ సింధుశాఖ దేశాలు ఉత్పత్తి చేస్తున్న ఆయిల్‌కు కొత్త ధరలను నిర్ణయించటానికై పెట్రోలియం ఎగుమతి దేశాల మండలి సమావేశం వచ్చే శనివారం నాడు వియన్నాలో జరుగుతుంది.

కేరళ వ్యవసాయకూలీలకు ప్రావిడెంట్‌ఫండ్ సౌకర్యం

బిల్లుకు రాష్ట్ర శాసనసభ ఆమోదం

త్రివేండ్రం, మార్చి 14 కేరళలోని ఏడు లక్షల మంది వ్యవసాయ కార్మికులకు ఉద్యోగ భద్రత, ప్రావిడెంట్‌ఫండ్ సౌకర్యాలు కల్పించే బిల్లును కేరళ శాసనసభ ఆమోదించింది దేశమంతటిలోను ఇలాంటి ఆదర్శప్రాయమైన బిల్లును ఆమోదించడం ఇదే మొదటిసారి.

వ్యవసాయ కార్మికులు మామూలు ట్రేడ్ యూనియన్ల క్రింద సంఘటితం కావడానికి అవకాశం లేకపోయినప్పటికీ కేరళ ప్రభుత్వం మొదటిసారిగా వారికి రక్షణ కల్పించడానికి ప్రయత్నించింది, కొంతవరకు సఫలమయింది.

శాసనసభలో బిల్లును కమ్యూనిస్టులు, కాంగ్రెసు సభ్యులు ప్రశంసించారు. వ్యవసాయ రంగంలో దీనివల్ల అశాంతి బయలుదేరగలదని కొందరు సభ్యులు విమర్శించారు. ప్రశాంతంగా ఉన్న గ్రామీణ జీవితం దీనివల్ల చిన్నాభిన్నం కాగలదని కొందరు హెచ్చరిక చేశారు.

బిల్లుపై 12 రోజులపాటు సుదీర్ఘమైన చర్చ కొనసాగింది. 66 సవరణలు వచ్చాయి. మొత్తం 42 గంటలవరకు చర్చ జరిగింది. ఉద్యోగ భద్రత, ప్రావిడెంట్‌ఫండ్‌తో పాటు పనిగంటలూ కనీస వేతనాలను ఈ బిల్లు నిర్ణయిస్తున్నది. మామూలు పారిశ్రామిక కార్మికులవలెనే అన్ని నిబంధనలు వీరికి వర్తిస్తాయి.

సమాజంలోని బలహీన వర్గాలవారికి తాము ప్రభుత్వం నిర్దిష్టమైన రక్షణలు కల్పిస్తున్నందుకు తాము గర్విస్తున్నామని చర్చకు సమాధానమిస్తూ కేరళ వ్యవసాయ మంత్రి శ్రీ రక్కమం పురుసోత్తమన్ ప్రకటించారు. ఒకటిన్నర సంవత్సరంలోగా రాష్ట్రవ్యాప్తంగా బిల్లును అమలు జరుప గలమని హామీ యిచ్చారు.

బిల్లును ఆమోదిస్తున్న సందర్భంగా లక్షమంది వ్యవసాయ కార్మికుల తరపున ఇండిపెండెంట్ సభ్యురాలు శ్రీమతి పున్నమ్మ జాకబ్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. దేశ చరిత్రలోనే ఇది సువర్ణాక్షరాలతో లిఖించదగినదినమని కేరళ ప్రదేశ్‌కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ ఎ. కె. ఆంటోని ప్రశంసించారు. ఎన్నికల సమయంలో ప్రజలకు కాంగ్రెసు యిచ్చిన వాగ్దానాన్ని బిల్లు ద్వారా నెరవేర్చ గలుగుతున్నదని ఆయన వ్యాఖ్యానించారు.

ఆహారకల్తీని అరికట్టడానికి సవరణ బిల్లు

న్యూఢిల్లీ, మార్చి 14: ఆహార పదార్థాలలో కల్తీని అరికట్టడానికి ప్రస్తుత పార్లమెంటు సమావేశంలో ఒక సవరణ బిల్లును ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని ఆరోగ్యశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఎ. కె. కిస్కు లోకసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఏప్రిల్ 27 న 8 అసెంబ్లీ స్థానాలకు ఉపఎన్నికలు

శ్రీ రత్నసభాపతి కాంగ్రెస్‌లో చేరే అవకాశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 14: ఆంధ్రప్రదేశ్ లెజిస్లేటివ్ అసెంబ్లీ 8 స్థానాలకు ఉప ఎన్నికలు ఏప్రిల్ 27 న జరుగుతాయని చీఫ్ ఎలెక్టొరల్ ఆఫీసర్‌నుండి అందిన సమాచారాన్నిబట్టి తెలుస్తున్నది.

నామినేషన్లు దాఖలు చేయడానికి ఆఖరు తేదీ మార్చి 27. ఉప ఎన్నికలు జరిగే నియోజకవర్గాలు ఇవి:

1. లక్సెట్టిపేట (ఆదిలాబాద్ జిల్లా), 2. ఆలంపూర్ (మహబూబ్‌నగర్ జిల్లా), 3. రామన్నపేట (రిజర్వుడు) (నల్గొండ జిల్లా), 4. కాళహస్తి, 5. చిత్తూరు (చిత్తూరు జిల్లా), 6. రాజంపేట (కడపజిల్లా), 7. ఉయ్యూరు, 8. జగ్గయ్యపేట (కృష్ణా జిల్లా).

కాంగ్రెస్ పార్టీచే అభ్యర్థులను నిర్ణయించబడే విషయంలో కాంగ్రెస్ సభ్యుల అభిప్రాయాలను తెలుసుకొనే నిమిత్తం కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సోమశేఖర్ ఇటీవల ఈ నియోజక వర్గాలలో పర్యటించారు.

లక్సెట్టిపేటకు శ్రీ కిషన్‌రావు అభ్యర్థిత్వానికి అనుకూలత కనిపించినదని శ్రీ సోమశేఖర్ అన్నారు. ఆలంపూర్ స్థానానికి స్వర్గీయ శ్రీ చంద్రశేఖరరెడ్డి సోదరుడు శ్రీ రాజశేఖర రెడ్డిని ఎన్నిక చేయాలని అభిప్రాయం ఉన్నది.

కాళహస్తికి, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పంచాయతీసమితి స్వర్గీయ శ్రీ కె. బలరామ రెడ్డి కుమారుని నిలబెట్టాలనిభావిస్తున్నారు.

చిత్తూరు స్థానానికి ఇద్దరున్నారు. శ్రీ సిద్ధయ్యనాయుడు, శ్రీ శ్రీనివాసులునాయుడు. నిర్ణయం ముఖ్యమంత్రికి విడిచిపెట్టబడింది.

ఉయ్యూరు, జగ్గయ్యపేటలకు అభ్యర్థులను ఇంకా పరిశీలిస్తున్నారు. ఉయ్యూరుకు స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం కుమారుడు శ్రీ రామమోహనరావు పేరు ప్రముఖంగా పేర్కొనబడుతున్నది.

అలాగే జగ్గయ్యపేటకు, పంచాయతీ సమితి అధ్యక్షుడు శ్రీ వెంకటేశ్వరరావు పేరు వినవస్తున్నది.

ఇక రాజంపేటకు, కాంగ్రెస్ అభ్యర్థిగా శ్రీ బి. రత్నసభాపతి పేరు వినవస్తున్నది. ఈయన మాజీ ఇండిపెండెంట్ సభ్యుడు ఆందోళన ముమ్మరంగా ఉన్న సమయంలో ఈయన రాజీనామా చేశారు.

సభాపతి ఈ స్థానంకోసం ముఖ్యమంత్రిని కలుసుకున్నారని, కాంగ్రెస్‌పార్టీ సభ్యత్వానికై దరఖాస్తు కూడా పెట్టుకున్నారని తెలుస్తున్నది.

పరిపాలనాయంత్రాంగం పటిష్ఠతకు రిక్రూట్‌మెంట్ పద్ధతుల సవరణ

కేంద్రం చర్యలపై శ్రీ మిర్ధా వివరణ

న్యూఢిల్లీ, మార్చి 14: పరిపాలనను మరింత పటిష్ఠం చేయడానికిగాను రిక్రూట్‌మెంట్ పద్ధతులను సవరించాలని కేంద్రం సంకల్పించుకున్నది.

హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ రామ్‌నివాస్ మిర్ధా నేడు రాజ్యసభలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం తెలియజేశారు.

ఈ విషయంలో తగుచర్యలు సూచించడానికిగాను కేంద్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ ఒక ఉన్నతాధికార సంఘాన్ని నెలకొల్పింది కూడా.

ట్రైనింగ్‌లో ఉన్నప్పుడే ఆఫీసర్లకు శిక్షణలో తగుమార్పులుచేసి, అవిధంగా ఆశించిన ఫలితాలు సత్వరం సాధించడానికిగాను, కొత్త ప్రణాళికలలో ఏర్పాట్లు జరిగినవని శ్రీ మిర్ధా చెప్పారు.

పరిపాలనా పటిష్టతకు ఏర్పడిన మంత్రి వర్గ ఉపసంఘం, వ్యవసాయ, ఆర్థిక శాఖలపై నివేదికలను ఖరారుచేసినదని కూడా శ్రీ మిర్ధా అన్నారు.

రాష్ట్రాలు ఋణాలు తీసుకోడాన్ని నిరోధించే నిమిత్తం శాసనమేమీ అక్కర్లేదని, స్టేట్ బ్యాంకు ఈ వ్యవహారంపై కచ్చితమగు కంట్రోల్ కలిగి ఉన్నదని ఆయన చెప్పారు.

లోక్‌సభలో ఒక సావధాన తీర్మానానికి జవాబు చెప్తూ శ్రీ మిర్ధా, నాగాలాండ్‌లో కొత్తగా ఎన్నిక అయిన యు. డి. ఎఫ్. ప్రభుత్వం అక్కడ అజ్ఞాతశక్తుల అరాజకత్వాన్ని రూపుమాపగలదన్న విశ్వాసం వ్యక్తంచేశారు.

రక్షణచర్యలలోపాటు, అజ్ఞాతశక్తులు బయటికివచ్చి, మామూలు ప్రజా జీవితంలో భాగస్వాములు కావాలన్నదే ప్రభుత్వ విధానమని ఆయన స్పష్టంచేశారు. ఇటీవల మిజోరంలో లెఫ్టినెంట్ గవర్నర్‌పై దాడి జరగడాన్ని గురించి కూడా ఆయన ప్రస్తావించారు.

అహ్మదాబాద్, మార్చి 14: నగరంలోని జమాల్‌పూర్ ప్రాంతంలో పోలీసులపై రాళ్ళు విసిరిన అల్లరి మూకను చెదరగొట్టడానికి పోలీసులు నేడు ఉదయం జరిపిన కాల్పులలో ఇద్దరు గాయపడినట్లు తెలుస్తున్నది.

బస్సును దారిమళ్ళించ యత్నించిన 8 మంది దుండగుల మృతి

గంటసేపు పోలీసులతో సంఘర్షణ ఫలితం; హర్యానాలో సంఘటన

చండీఘర్, మార్చి 14: హర్యానాలోని జజ్జర్ వద్ద గల ఖరా గ్రామం వద్ద నిన్న హర్యానారోడ్‌వేస్‌కు చెందిన ఒక బస్సును బలవంతంగా దారి మళ్లించ యత్నించిన 8 మంది, పోలీసులతో గంటసేపు జరిగిన సాయుధ సంఘర్షణలో మరణించినట్లు నేడిక్కడి పోలీసు కేంద్ర కార్యాలయానికి అందిన అధికార వార్తలు తెలుపుతున్నవి.

మరణించిన వారిలో గుర్గావ్ నుంచి జజ్జర్‌కు పోలీసులు తీసుకువెళుతున్న కొందరు నిందితులు కూడా వున్నారు.

ఈ సంఘర్షణలో ఐదుగురు అప్పటికప్పుడే మరణించగా, ముగ్గురు తర్వాత మరణించారు. ఒక హెడ్‌కానిస్టేబిల్‌తో సహా పలువురు పోలీసు సిబ్బంది కూడా గాయపడ్డారు.

పోలీసు నిర్బంధంలో బస్సులో వెళుతున్న కొందరు నిందితులు పారిపోవ యత్నించిన సందర్భంగా ఈ సంఘటన జరిగినట్లు తెలిసింది.

దారి మధ్యలో బస్సు ఎక్కిన కొందరు సహచరుల సహాయంతో ఈ నిందితులు ఒక కానిస్టేబిల్ చేతులోని రైఫిల్‌ను లాక్కొని, మిగతా కానిస్టేబిల్స్‌ను గాయపరిచారు. పిమ్మట హెడ్‌కానిస్టేబిల్ వద్దగల చేతిబేడీల తాళాలను పిస్టల్ చూపి బెదిరించి తీసుకున్నారు.

హైదరాబాద్‌లో సంఘటన

కండక్టర్‌పై విద్యార్థుల అఘాయిత్యం

హైదరాబాద్, మార్చి 14: హైదరాబాద్‌లోని గవర్నమెంటు పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు కొందరు ఒక ఆర్. టి. సి. బస్సు కండక్టర్‌పై అఘాయిత్యం జరిపినందుకు నిరసనగా నగరంలో నేటి ఉదయం మూడు గంటలసేపు బస్సు రాకపోకలు నిలిచిపోయాయి.

అసెంబ్లీ స్టాపువద్ద యీ బస్సులోనికి ఎక్కిన కొందరు విద్యార్థులు ఒక మహిళ క్రిందకు దిగుతుండగానే బెల్లుకొట్టారు. కండక్టరు వారికి యీ పని చేయవద్దని నిరోధించాడు. బస్సు పాలిటెక్నిక్ వద్దకురాగానే విద్యార్థులు కండక్టరును బయటకులాగి కొట్టారు.

ఇందుకు నిరసనగా నేటి ఉదయం గం. 10—30 నుండి సాహిబ్‌ఖానా డిపో బస్సులను నిలుపుచేశారు.

కాంగ్రెస్ సభ్యత్వ సేకరణ గడువు పొడిగింపునకు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 14: కాంగ్రెస్ సభ్యులను చేర్చుకొనడానికి నిర్ణయించిన గడువును మరొక ఆరు మాసాలపాటు పొడిగించవలసిన దని, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ కాంగ్రెస్ అధ్యక్షునికి నేడు విజ్ఞప్తి చేశారు.

లోగడ ప్రకటించిన ప్రకారం యీ గడువు 31 మార్చి 1974 తో ముగుస్తుంది.

మద్రాసు సెంట్రల్‌లో రైళ్ల రాకపోకల పునరుద్ధరణ

మద్రాసు, మార్చి 14 నిన్న గ్యాంగ్‌మెన్ ఆందోళన ఫలితంగా సర్వీసులకు తీవ్ర అంతరాయం కలిగిన తరువాత మద్రాసు సెంట్రల్ ఎగ్మూర్ స్టేషన్లనుండి రైళ్ళ రాకపోకలు యథాప్రకారం పునరుద్ధరించ బడినవని దక్షిణ రైల్వే ప్రతినిధి ఒకరు నేడు తెలియజేశారు.

సుమారు 250 మంది గ్యాంగ్‌మెన్ నిన్న రైలు పట్టాలపై బైఠాయించి, వేర్వేరు దిశలలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కల్పించారు. వేతనాల బకాయిలు తక్షణం చెల్లించాలని వీరు కోరుతున్నారు.

రైల్వే అధికారులు హామీ ఇచ్చిన పిమ్మట వీరు ఆందోళన విరమించారు.

చలే-చల్తే



అధిక పన్నుల గురించి వివరించ బోయే ముందు నేనీ బడ్జెట్ ప్రభుత్వం తరఫున ప్రవేశ పెడుతున్నానని, వ్యక్తిగతంగా దీనిలో నాకేమీ సంబంధంలేదని స్పష్టం చేస్తున్నాను



శ్రీ ప్రమాదీచనామ సం॥ర ఫాల్గుణ బహుళ సప్తమి
1974 మార్చి 15 శుక్రవారం
బహుళ సప్తమి ను. 1-37
జ్యేష్ఠ రా. 11-33 వరకు
వర్జ్యం లేదు.

సిదికి అంగవైకల్యము

భక్తిజ్ఞానముల ద్వారముననే కాక, ఇచ్ఛా క్రియల ద్వారమున గూడ ఈశ్వరునితో మన ఐక్యమును సాధింపవలసి యున్నది. మన బుద్ధి, మన హృదయమూ పరివర్తనము చెందుటతో పాటు, మన కార్యకలాపములు బహిరంతరములు గూడ పరివర్తనము చెందని యెడల, మనము సాధించిన సిద్ధి అంగవైకల్యము కలిగినదగును.
— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 15 శుక్రవారం

ప్రకాశంజిల్లాలో సంస్కృత విశ్వవిద్యాలయం

కేంద్ర ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల శాఖామంత్రి శ్రీ కొత్త రఘురామయ్య వెంకన్న శతజయంతి ఉత్సవాల ముగింపు సమావేశంలో మాటాడుతూ సంస్కృత విశ్వవిద్యాలయాన్ని ప్రకాశం జిల్లాలో ఏర్పాటు చేయించేందుకు సర్వవిధాలా కృషిచేయగలమని హామీ ఇచ్చారు. ప్రకాశం జిల్లా రాష్ట్రంలో వెనుకపడిన ప్రాంతాలలో వెనుకపడిన ప్రాంతం. నెల్లూరు, గుంటూరు, కర్నూలు జిల్లాల్లోని వెనుకపడిన తాలూకాలతో ఏర్పాటైన ఈ వెనుకపడిన జిల్లా అభివృద్ధి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ ప్రత్యేక శ్రద్ధ వహించియుండలేదు.

కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య హామీ మేరకు తిమ్మసముద్రంలో సంస్కృత విశ్వవిద్యాలయం ఏర్పడితే ప్రకాశం జిల్లా విద్యావిషయకంగా అభివృద్ధి చెందడానికి అవసరమైన ప్రాతిపదిక ఏర్పాటవుతుంది. సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపన విషయంలో రాష్ట్రప్రభుత్వం ఇదివరకే ఒక నిర్ణయానికి వచ్చివుంది. స్థలం విషయంలో ఏకాభిప్రాయం లేనందున స్థాపన విషయంలో రాష్ట్ర ప్రభుత్వం ఇంతవరకూ ఎటి చర్యలూ తీసుకొలేదు. కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య స్పష్టం చేసినట్లు తిమ్మసముద్రంలో విశ్వవిద్యాలయ స్థాపనకు అన్ని పరిస్థితులు అత్యంత అనుకూలంగా సున్నవి. వెంకన్న ధర్మసంస్థ సంస్కృత కళాశాలకు ఏర్పరచిన నిధులు, ఇతర స్థిరాస్తి విశ్వవిద్యాలయ స్థాపనకు కూడా ఉపయోగపడగలవు. కేంద్ర ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వంగాని విశ్వవిద్యాలయ స్థాపనకై ప్రత్యేక నిధులను కేటాయించే అవసరంలేదు. ఇతర విశ్వవిద్యాలయాల నిర్వహణకు నిధులను మంజూరుచేసినట్లే ఈ విశ్వవిద్యాలయానికి నిర్వహణ ఖర్చులకై నిధులు మంజూరుచేసిన చాలును. ఈ విషయంలో శ్రీ రఘురామయ్య వారి పలుకుబడిని, ప్రాబల్యాన్ని వినియోగించితే విశ్వవిద్యాలయ స్థాపన కష్టం కాదు. నిర్వహణకు అవరోధాలు ఉండవు.

వెంకన్న తిమ్మసముద్రంలో సంస్కృత కళాశాలను నెలకొల్పి, కళాశాల నిర్వహణకు 350 ఎకరాల సుక్షేత్రమైన భూమిని సమర్పించినవాడే విశ్వవిద్యాలయానికి పునాదులు ఏర్పడినవని చెప్పవచ్చును. కాని ఇంతవరకూ ఆ విషయంలో గట్టి ప్రయత్నం జరగలేదు. అక్కడ విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలన్న ఆలోచన రాష్ట్ర ప్రభుత్వానికే కలిగి వుండలేదు. ఈ విశ్వవిద్యాలయం కేవలం సంస్కృత విశ్వవిద్యాలయంగానే వుండిపోవడం జరగదు. లోగడ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన సదస్సులో ప్రాచ్య, ప్రాచీన విజ్ఞానాభివృద్ధికి దోహదం చేసే వివిధ శాస్త్రాల బోధనకు, అధ్యయనానికి అవకాశం వుండాలని సూచించడం జరిగింది. ఈ సమగ్ర విశ్వవిద్యాలయం ప్రకాశంజిల్లాలో ఏర్పాటు కావడం అన్నివిధాలా సమంజసంగా వుంటుంది. ఈ కృషికి పూనుకుంటున్నందుకు కేంద్రమంత్రి శ్రీ రఘురామయ్యను అభినందింపవలసి వుంది.

అయితే కేవలం హామీ ఇచ్చినందున, కేంద్రమంత్రి పట్టుదల చూపినందున విశ్వవిద్యాలయం ఏర్పాటుకాగలదని ఆశించేందుకు అవకాశంలేదు. సంస్కృత విశ్వవిద్యాలయ స్థాపన విషయంలో గతంలో ఇంతకంటే గట్టి ప్రయత్నాలే జరిగినవి. కార్యక్రమాల నిర్వహణకు ప్రత్యేక కార్యాచరణ సంఘాలను ఏర్పాటుచేయడం కూడా జరిగింది. అయినా విశ్వవిద్యాలయం అదే స్థితిలో వుండిపోయింది. కేంద్ర ప్రభుత్వం ఆమోదం లభించి, విశ్వవిద్యాలయాల నిధుల మంజూరు సంస్థ అంగీకరించితే అవరోధాలన్నీ తొలగిపోయినట్లు భావించవచ్చును. స్థల పరిశీలనకు, వివిధ అవకాశాల విచారణకు ప్రాతిపదిక కమిషన్ ఏర్పడేవరకూ విశ్వవిద్యాలయ స్థాపన విషయంలో ప్రాథమిక చర్యలు తీసుకోలేదనే చెప్పవలసి వుంటుంది. కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ప్రభుత్వం అయినా ప్రాథమిక చర్యలను తీసుకోవలసి వుంటుంది.

సంస్కృత విశ్వవిద్యాలయం అవసరం గురించిగాని, అట్టి విశ్వవిద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్‌లోనే స్థాపించాలన్న విషయం గురించిగాని అభిప్రాయభేదాలు లేవు. అందులో ఏ సంస్థను స్థాపించవలసి వచ్చినా స్థలం విషయంలో వచ్చే అభిప్రాయభేదాలు కారణంగా ఆ సంస్థ ఏర్పడకుండా పోవడం జరుగుతూ వుంది. సంస్కృత విశ్వవిద్యాలయంకూడా అట్టి పరిస్థితినే ఎదుర్కొనే ప్రమాదం లేకపోలేదు. కాలహరణం వల్ల ప్రమాదం తీవ్రమౌతుంది. కనుక కేంద్ర మంత్రి వెంటనే ప్రాథమిక, ప్రాతిపదిక చర్యలకు అవసరమైన ఏర్పాట్లు చేయవలసి వుంటుంది. అప్పుడే వారి హామీలలో, వారి వాగ్దానంలో నమ్మకం ఏర్పడుతుంది. ఆంధ్రకు సంస్కృత విశ్వవిద్యాలయం లభిస్తుంది.

రాజకీయ ఖైదీలుగా గుజరాత్ విద్యార్థుల పరిగణన

న్యూఢిల్లీ, మార్చి 14 పార్లమెంటు భవనంవద్ద నిషేధాజ్ఞలు ఉల్లంఘించి సోమవారంనాడు ప్రదర్శనలు జరిపి అరెస్టయిన 209 మంది గుజరాతీ విద్యార్థులను ఢిల్లీ పాలకవర్గం రాజకీయ ఖైదీలుగా పరిగణించి, వారికి సదుపాయాలు కలగజేసిందని, హోంశాఖ ఉపమంత్రి శ్రీ రాంనివాస్ మిర్ధా లోక్‌సభలో నేడు తెలియజేశారు.

ఈ ప్రదర్శనల సందర్భంగా 210 మందిని అరెస్టు చేశారు. అయితే 'బాల నేరవు చట్టం' నిర్దేశిస్తున్న మేరకు ప్రభుత్వ తప్పిదంగా భావించి ఒక విద్యార్థిని విడుదల చేశారు. మిగిలిన 209 మంది ఏడురోజుల పాటు 'బి' తరగతి జైలులో నిర్బంధంలో వుంటారు-అని శ్రీ మిర్ధా వివరించారు.

ఖైరాజిల్లాలో కాల్పులు: ఒకని మృతి

అహమ్మదాబాద్, మార్చి 14. ఖైరా జిల్లా నడియాడ్‌లో అల్లరిమూకలను చెదరగొట్టడానికి పోలీసులు నేడు జరిపిన కాల్పులలో ఒకరు మరణించారు. మరి ఒకరికి గాయాలు తగిలాయి.

విమాన ప్రమాదంలో 36 మంది దుర్మరణం

బిషప్ (కాలిఫోర్నియా) మార్చి 14: కాలిఫోర్నియా రాష్ట్రంలోని ఇనో పర్వత ప్రాంతంలో విమాన ప్రమాదం సంభవించగా 36 మంది ప్రయాణికులు మరణించారు. ప్రమాదంలో బ్రతికి బయటపడిన వారు ఎవరూ లేరని అధికారులు ప్రకటించారు.

ఒక సినిమా కంపెనీకి చెందినవారు విమానంలో ప్రయాణం చేస్తున్నట్లు తెలియవచ్చింది. వాతావరణం బాగా ఉన్నప్పుడు పర్వతంమీద ప్రమాదం సంభవించింది.

గిరిజన సంక్షేమానికి సంప్రతింపుల సంఘం ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 14: గిరిజన సంక్షేమానికి గిరిజన సంక్షేమశాఖ మంత్రిని ఛైర్మన్‌గా కొంతమంది లెజిస్లేటర్లతో రాష్ట్ర ప్రభుత్వం ఒక సంప్రతింపుల సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ఈ సంఘంలో శాసనసభ్యులు శ్రీయుతులు టి. చిట్టినాయుడు, ఎం. రామచంద్రయ్య, జె. ముత్యాలు, కుమారి టి. రత్నాబాయి, శాసనమండలి సభ్యులు శ్రీయుతులు జూపూడి యజ్ఞనారాయణ, గాలేటి వెంకటేశ్వర్లు, కొప్పుల వెంకటేశ్వరరావు, ఇ. సత్యనారాయణ మరికొందరు సభ్యులుగా ఉంటారు.

గిరిజనసంక్షేమశాఖ డైరెక్టర్ ఈసంఘానికి ఎక్స్ అఫిషియో కార్యదర్శిగా వ్యవహరిస్తారు.

గుజరాత్ సంక్షోభంపై చంద్రజిత్ యాదవ్ నివేదిక

జనసంఘంపై ఆరోపణ

న్యూఢిల్లీ, మార్చి 14: అహమ్మదాబాద్‌లో మూడు రోజులపాటు మకాంచేసి గుజరాతులో పరిస్థితి గురించి పరిశీలించి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్ నేడిక్కడకు తిరిగివచ్చిన అనంతరం ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, కాంగ్రెస్ అధ్యక్షుడు డాక్టర్ శంకరదయాళ్ శర్మను కలుసుకొని, గుజరాతు సంక్షోభంపై తన అంచనాలను గురించి వివరించారు.

గుజరాత్‌లో అధికధరలకు, అవినీతికి వ్యతిరేకంగా విద్యార్థులు ప్రారంభించిన ఆందోళనను జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. లు స్వప్రయోజనాలకు వాడుకున్నాయని, రాష్ట్రంలోని హింసాకాండకు యీ రెండువర్గాలే కారణమని, శ్రీ యాదవ్ అభిప్రాయపడ్డారు.

ఆయన విలేఖరులతో కూడా కొంతసేపు ముచ్చటించారు.

రాజకీయ స్వార్థప్రయోజనాలకై జనసంఘం, ఆర్. ఎస్. ఎస్. లు ప్రస్తుతం యిక్కడ నడుపుతున్న ఆందోళనలో ఫాసిస్టు, హింసావిధానం ముఖ్యంగా పేర్కొన దగినదని ఆయన అన్నారు. ఈ వర్గాలు శాసన సభ్యులను బలవంతంచేసి పదవులకు, పార్టీకి రాజీనామాలు యిప్పిస్తున్నారని ఆయన ఆరోపించారు.

న్యూఢిల్లీలోని జనసంఘ విద్యార్థి విభాగం ప్రధాని ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని కూలదోయడానికి జాతీయస్థాయిలో తలపెట్టిన కుట్రలో గుజరాత్ ఆందోళన ఒక భాగమని, శ్రీ యాదవ్ ఖండితంగా ప్రకటించారు.

క్షణక్షణం భయభ్రాంతం చేస్తున్న యీ వర్గాలపట్ల ప్రజలు విసుగెత్తారని, వీరిని తగువిధంగా అణచివేయడానికి చర్యలు గైకొనాలని కోరుతున్నారని, ఆయన అన్నారు.

ఈ వర్గాల వాలంటీర్లు కాంగ్రెస్ ఎం. ఎల్. ఏ. లను నానారకాలుగా బెదిరించి, అమానుషంగా చిత్రహింసలుపెట్టి పదవులకు రాజీనామా యిప్పిస్తున్నారని, ఒక కాంగ్రెసు ఎం. ఎల్. ఏ. చేత బలవంతంగా స్వంత మూత్రం త్రాగించడం యిందుకు ఒక ఉదాహరణయని, శ్రీ యాదవ్ వివరించారు.

ప్రస్తుతకల్లోలంలో విసుగెత్తిన ప్రజలు శాంతి భద్రతల పరిరక్షణకై కోరినట్లయితే అసెంబ్లీ రద్దుకు తగుచర్యలు గైకొనాలని, అదితప్ప గత్యంతరంలేదని, శ్రీ యాదవ్ స్పష్టంచేశారు.

మిజో విద్రోహుల చర్యలపై బాంగ్లా, బర్మాలతో సంప్రతింపులు

పూర్తి సహకారం లభిస్తున్నట్లు రాజ్యసభలో శ్రీ ఆర్. ఎన్. మీర్ధా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 14: బర్మా, బాంగ్లా దేశ్‌లలోని రహస్య స్థావరాలలో వుంటూ మిజో విద్రోహులు మిజోరంలో తమ దుర్మార్గ్య కార్యకలాపాలను సాగిస్తున్నారని, ఆ రెండు దేశాలనుండి ఇండియా మిజో విద్రోహులపై పూర్తి సహకారాన్ని సేకరిస్తున్నారని, ఈ రెండు దేశాలు ఈవిషయంలో సంపూర్ణ సహకారం ఇస్తున్నాయని నిన్న రాజ్యసభలో హోంశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఆర్. ఎన్. మిర్ధా చెప్పారు. మిజోరమ్ గవర్నర్‌పై ఇటీవల జరిగిన అఘాయిత్యం పై ప్రవేశపెట్టిన సావధాన తీర్మానాన్ని చర్చిస్తున్న సమయంలో ప్రశ్నలకు జవాబులు యిస్తూ శ్రీ మిర్ధా మిజో విద్రోహుల దుర్మార్గ్య చర్యలు పెచ్చుపెరిగినట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందని చెప్పారు.

1972 లో అటువంటి సంఘటనల సంఖ్య 8. 1973 లో ఈసంఖ్య 13 కు పెరిగింది. ఈ ఏడాది ఇప్పటి వరకు 6 సంఘటనలు జరిగాయి. 1972 లో 97 మందిని అరెస్టు కాగా, ఈ ఏడాది131 మంది వరకు అరెస్టు అయ్యారు.

ఆ ప్రాంతానికి అదనపు పోలీసు దళాలను పంపుతున్నారని,ఎక్కువగాపోలీసుఅవుట్‌చెప్పారు పోస్టులు ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

అపమార్గం పట్టిన ఈ మిజోలు రహస్య స్థావరాలనుండి బయటపడి మామూలుజీవనం గడపాలని ప్రభుత్వం కోరుతున్నదని మంత్రి చెప్పారు.

అందరికీ క్షమాభిక్షపై మిజోలకు, మిజోరమ్ ప్రభుత్వానికి జరిగిన చర్చలు కేంద్రానికి తెలుసునా అని ఒక కాంగ్రెస్ సభ్యుడు అడిగారు. క్షమాభిక్ష గనకప్రకటిస్తే మిజోలు లొంగిపోతారని ఒక పత్రికా వార్త వెలువడి నట్లు ఆయన ప్రస్తావించారు.

అందరికీ క్షమాభిక్ష ప్రసక్తి లేదని, సాధారణ పరిస్థితి ఏర్పడడానికి ఇటువంటి చర్చలు దోహదం చేస్తాయి గనుక ప్రభుత్వం అందుకు ప్రోత్సాహం ఇస్తున్నట్లు మంత్రి చెప్పారు.

విదేశీవిజేనీలు జోక్యం చేసుకొని, కుట్రలు పన్నడం వల్ల ఇటీవల హింసాకాండ ప్రజ్వరిల్లినట్లు ప్రభుత్వానికి ఎట్టి సమాచారం అందలేదని శ్రీ భూపేష్ గుప్తాకు శ్రీ మిర్ధా

మిజోరమ్ ప్రభుత్వం పోలీసు శాఖను పటిష్టంచేసి మిజోవిద్రోహుల దుర్మార్గ్యకాండ జరుగకుండా గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు.

ఆయిల్ సంక్షోభంపై విస్తృత సమావేశం

మూడుమాసాలలో ఏర్పాటుకు ఇంధన విషయాల సమన్వయ సంఘం నిర్ణయం

బ్రసెల్స్, మార్చి 14: ఆయిల్‌ను ఉత్పత్తి చేసే దేశాలు, వర్ధమాన దేశాలు, వినియోగ దేశాలతో మూడుమాసాల లోగా ఒక సమావేశం ఏర్పాటు చేయాలని, 12 దేశాలకు చెందిన ఆయిల్ వ్యవహారాల విధులు నిన్న స్థూలంగా ఒక ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలుస్తున్నది. నిన్న బ్రసెల్స్‌లో జరిగిన ఇంధన విషయాల సమన్వయ సంఘం సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారు. అమెరికా, కెనడా, జపాన్, నార్వేల ప్రతినిధులు, ఒక్క ఫ్రాన్స్ తప్ప యూరపు ఉమ్మడి మార్కెట్‌లోని మిగిలిన సభ్య దేశాల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరైనారు. ఆయిల్ సంక్షోభంపై ఫిబ్రవరిలో వాషింగ్టన్‌లో జరిగిన సమావేశంలో ఈ సమన్వయ సంఘాన్ని నియమించారు.

ఆయిల్‌ను ఉత్పత్తి చేసే దేశాలు, వర్ధమాన దేశాలు, వినియోగ దేశాలతో కలిసి మూడు మాసాలలోగా ఒక సమావేశం ఏర్పాటు చేయాలన్న నిర్ణయం జరిగిందని, అభిజ్ఞ వర్గాల ద్వారా తెలుస్తున్నది. ఈ సమావేశం బహుశా మంత్రుల స్థాయిలో జరిగే అవకాశం ఉన్నదని ఈ వర్గాలవారు తెలియ జేస్తున్నారు

వర్ధమాన దేశాలకు ఆర్థిక సహాయం

ఆయిల్ ధరలు నానాటికీ పెరిగిపోతున్న ఫలితంగా వర్ధమాన దేశాల ఆర్థిక వ్యవస్థ అతి సంక్షోభ పరిస్థితి నెదుర్కొనవలసి వస్తున్నదని, కనుక ఈ దేశాలకు తక్షణమే ఆర్థిక సహాయం అత్యవసరమని, అంతర్జాతీయ స్థాయిలోని ఐదు ఆర్థిక సహాయ సంస్థలు హెచ్చరించినాయి.

ప్రపంచ బ్యాంక్, అంతర్జాతీయ ద్రవ్య నిధి సంస్థ, అమెరికన్ అభివృద్ధి బ్యాంక్, ఆసియా అభివృద్ధి బ్యాంక్, ఆఫ్రికా అభివృద్ధి బ్యాంక్‌ల అధ్యక్షులు నిన్న వాషింగ్టన్‌లో సమావేశమై ఆయిల్ సంక్షోభంపై చర్చలు జరిపారు. సమావేశం అనంతరం వీరొక ప్రకటన జారీచేస్తూ, ఆయిల్‌ను దిగుమతి చేసే దేశాలు వెనుకబడిన దేశాలకు సత్వరమే ఆర్థిక సహాయం అందజేయడానికి ప్రత్యేకంగా కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత సంక్షోభాన్ని అధిగమించ గలిగే వర్ధమాన దేశాలకు తక్షణమే విదేశాల నుండి ఆర్థిక సహాయం అవసరమని వీరు అన్నారు. అభివృద్ధి చెందిన దేశాలు, ఆయిల్ ఉత్పత్తి దేశాలు కూడా వర్ధమాన దేశాలకు ఉదారమైన షరతులపై ఆర్థిక సహాయం అందజేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

రాజ్యసభ్యుని వాకౌట్

న్యూఢిల్లీ, మార్చి 14: రాజ్యసభలో డి. ఎమ్. కె. సభ్యుడు జి. ఎ. అప్పన్ తనపట్ల అధ్యక్షుడు వివక్షత చూపారన్న కారణంగా సభనుండి వాకౌట్ చేశారు. కాల్ అటెన్షన్ తీర్మానంపై చర్చ ముగియగానే చర్చలో పాల్గొనడానికి అనుమతి యివ్వవలసిందిగా ఆయన పట్టుగా అధ్యక్షుడు గుర్తించలేదు.

శ్రీ భూపేష్ గుప్త ప్రసంగించ వలసింది గా అధ్యక్షస్థానంలో ఉన్న శ్రీ జి. మురహరి కోరారు.

శ్రీ మురార్జీ ఆరోగ్యస్థితి

అహమ్మదాబాద్, మార్చి 14 నిరవధిక నిరాహారదీక సాగిస్తున్న పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ బలహీనంగా వున్నారని, మూడు కిలోగ్రాముల బరువు తగ్గిపోయారని నేడు ఆయనను పరీక్ష చేసిన డాక్టర్లు తెలియజేశారు.

అయితే, ఈ దశలో ఆయన ఆరోగ్యాన్ని గురించి ఆందోళన చెందవలసిన పనిలేదని వారు అన్నారు.

గుజరాత్ అసెంబ్లీని రద్దుచేయాలని కోరుతూ శ్రీ మురార్జీ నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి నాల్గవ రోజు. గుజరాత్ విద్యాపీఠంలో ఆయన ఈ దీక్ష సాగిస్తున్నారు.

పాత కాంగ్రెసు నాయకులు శ్రీ నిజలింగప్ప, శ్రీ కామరాజులు టెలిఫోను ద్వారా శ్రీ మురార్జీ ఆరోగ్య పరిస్థితిని గురించి తెలుసుకున్నారు.

దేశం నలుమూలలనుండి ఆయన ఆరోగ్యాన్ని గురించి విచారిస్తూ టెలిగ్రాంలు ధారావాహికంగా వచ్చిపడుతున్నాయి. ఈవృద్ధాప్యంలో నిరాహారదీక వలదని కొందరు ఆయనకు విజ్ఞప్తి చేశారు కూడా.

మార్చి 16 న జూనియర్ డాక్టర కార్యాచరణ సంఘం సమావేశం

విశాఖపట్నం, మార్చి 14: సమ్మెచేస్తున్న జూనియర్ డాక్టర్ల కార్యాచరణ సంఘం మార్చి 16 న ఉదయం 11 గంటలకు ఇక్కడ సమావేశమై సమ్మెపరిస్థితిని సింహావలోకనం చేస్తుంది.

• • •

విశాఖపట్నం న్యాయవాది శ్రీ జి. రామారావు (34) ఢిల్లీలో మరణించారు. ఆయనకు భార్య, ఒక కుమార్తు, ఒక కుమార్తె కలరు. ఆయన మృతికి సంతాప సూచనగా నేడు కోర్టులలో పనిని అరగంటసేపు వాయిదా వేశారు.

పెదయెడగాడి వంతెన నిర్మాణం డిసెంబరునాటికి పూర్తి

పబ్లిక్‌వర్క్సు శాఖ మంత్రి ప్రకటన

ఏలూరు, మార్చి 14: కొల్లేరుపై పెదయెడ్లగాడివద్ద రు. 50 లక్షల వ్యయంతో నిర్మిస్తున్న వంతెన డిసెంబరు నాటికి పూర్తి కాగలదని పబ్లిక్ వర్క్సుశాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు ఇక్కడ చెప్పారు. ఈ వంతెన పూర్తి అయితే కైకలూరు, ఏలూరుల మధ్య దూరం 32 మైళ్ళు తగ్గుతుంది.

గోదావరిపై రైలు రోడ్డు వంతెన నిర్మాణం జులై నెల నాటికి పూర్తి అవుతుందని — రాజమండ్రి కొవ్వూరుల మధ్య రాకపోకల సౌకర్యం ఏర్పడగలదని కూడా ఆయన తెలియజేశారు.

డెల్టాప్రాంతంలో డ్రైనేజి మార్గాల అభివృద్ధి ఆవశ్యకతను ఆయన నొక్కి వక్కాణించారు. మంత్రి పెదయెడ్లగాడి వెళ్లి వంతెన అప్రోచ్ రోడ్డు తనిఖీ చేశారు.

మంత్రివెంట జిల్లా కలెక్టరు శ్రీ జి. కుమారస్వామిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు శ్రీ జి. సూర్యనారాయణ ప్రభృతులు వున్నారు.

పూండ్లలో బాల్‌బాడ్మింటను పోటీలు

బాపట్ల, మార్చి 14: గుంటూరుజిల్లా బాపట్ల తాలూకాలోని పూండ్లలో ఏప్రిల్ 4 వ తేదీనుండి బాల్‌బాడ్మింటన్ టోర్నమెంట్ను నిర్వహణకు సన్నాహాలు సాగుతున్నాయి. ఏప్రిల్ 7 వ తేదీ నాటికి పోటీలు ముగుస్తాయి. మార్చి 26 నాటికి పోటీలలో పాల్గొనేవారు ఎంట్రీలు పంపవలసి ఉన్నది. పూండ్ల యూత్ అసోసియేషన్ కార్యదర్శి బాపట్ల, అడ్రసుకు ప్రవేశ పత్రాలను పంపవలసి ఉన్నది.

పోటీలలో గెలిచిన వారికి మంచి బహుమతులు యివ్వాలని యూత్ అసోసియేషన్ నిర్ణయించింది.

పరిశ్రమల మేనేజ్‌మెంట్‌లో కార్మికులకు భాగస్వామ్యం

న్యూఢిల్లీ, మార్చి 14: ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల మేనేజిమెంట్‌లో కార్మికులకు భాగస్వామ్యం కల్పించే పథకం ఒక సంవత్సరం క్రిందటనే ప్రారంభం అయినప్పటికీ, ఈ పథకాన్ని అమలు జరపటంలో చెప్పుకోదగిన అభివృద్ధి కనిపించటంలేదని కార్మికశాఖ ఉప మంత్రి శ్రీ బాల గోవిందవర్మ నేడు లోక్‌సభలో తెలియ జేశారు.

ఈ పథకాన్ని అమలు జరపవలసిన ఆవశ్యకత గురించి ప్రభుత్వ రంగంలోని వివిధ పరిశ్రమలకు కార్మికశాఖ పదేపదే గుర్తుచేస్తూ వచ్చిందని, అయితే ఈ పథకం అమలులో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయని పరిశ్రమల మేనేజిమెంట్ వారు తెలియజేస్తున్నారని, శ్రీ వర్మ అన్నారు. ఏమైనప్పటికీ ఈ పథకాన్ని అమలు జరిపించటానికి కార్మిక శాఖ చిత్తశుద్ధితో కృషి చేస్తున్నదని ఆయన హామీ ఇచ్చారు.

లఘుపరిశ్రమలకు లైసెన్సులు

లఘుపరిశ్రమలకు అవసరమైన యంత్ర పరికరాలు మొదలైనవి దిగుమతి చేసుకొనటానికి లైసెన్సులు మంజూరు చేయుటంలో జాప్యం జరుగుతున్నదని రాజ్యసభలో నేడు పారిశ్రామిక అభివృద్ధి శాఖ ఉపమంత్రి శ్రీ అన్సారీ అంగీకరించారు. లఘు పారిశ్రామిక సంస్థల సమగ్రమైన జాబితా ప్రస్తుతం తయారవుతున్నదని, ఇది పూర్తి అయిన తర్వాత ఇక ఈ సంస్థల మధ్య వివక్షతగాని, లైసెన్సుల మంజూరులో జాప్యంగాని జరగదని, శ్రీ అన్సారీ తెలియ జేశారు.

సమ్మెలు, లాకౌట్‌లు ప్రస్తుత స్థితిలో దేశానికి క్షేమకరం కాదు

విశాఖ సదస్సుకు రాష్ట్రపతి, ప్రధాని పంపిన సందేశాలలో విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 14: అధికోత్పత్తి చేయడం మన ప్రధాన కర్తవ్యమైవున్న ఈ సమయంలో — సమ్మెలు, పని ఆపివేయడంలు దేశానికి మిక్కిలి కీడు కలిగిస్తాయని ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి "సమ్మెలు, లాకౌట్‌లకు ప్రత్యామ్నాయాలు" అనే విషయంపై ఆంధ్ర యూనివర్సిటీలో మార్చి 16 నుంచి రెండు రోజులపాటు జరుగనున్న సదస్సుకు పంపిన ఒక సందేశంలో అన్నారు.

అధికోత్పత్తి ద్వారానే ప్రజల ఆర్థిక చిక్కులు తొలగించగలమని ఆమె అన్నారు. దేశం ఉత్పత్తి స్తోమతను పెంచడం ద్వారానే తాము తమ సంపాదనను వృద్ధి చేసుకోగలమని, సమాజాని కష్టనష్టాలకు గురిచేసి కాదని, ప్రధానంగా పారిశ్రామిక కార్మికులు గ్రహించాలని ఆమె అన్నారు.

రాష్ట్రపతి సందేశం

వ్యవసాయ క్షేత్రాలలో రైతులు, ఫ్యాక్టరీలలో కార్మికులు ఉన్నతస్థాయిని ఉత్పత్తి జరిపితేనే శీఘ్రగతిని ఆర్థికాభివృద్ధి సాధ్యం కాగలదని రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి, పంపిన సందేశంలో అన్నారు. యజమానులు కూడా ప్రముఖమైన పాత్ర నిర్వహించవలసి వున్నదని అన్నారు. పరిశ్రమలో ప్రతిఫలంలో సహభాగస్వాములైన కార్మికుల పాత్రను సరిగా గుర్తించి పారిశ్రామిక సత్సంబంధాలకుతగిన వాతావరణాన్ని వారు కల్పించాలన్నారు.

సమ్మె కార్మికులచేతుల్లో అని తాను ఎల్లప్పుడు భావిస్తున్నాననీ, అయితే, వివాద పరిష్కారానికి ఇతర మార్గాలన్నీ విఫలమైనప్పుడు మాత్రమే ఇది ఆఖరుకు ఉపయోగించవలసినఆయుధమని ఆయనఅన్నారు. ప్రస్తుత ఆర్థిక పరిస్థితి దృష్ట్యా సమ్మెలు, లాకౌట్‌లు కొంతకాలంపాటు వాయిదావేసి, సమ్మెలు, లాకౌట్‌లు లేకుండా కార్మికులు యజమానులు పరస్పరచర్చల ద్వారా తమలోని విభేదాలు పరిష్కరించుకోవాలని అన్నారు.

షెడ్యూల్డుకులాల సలహా సంఘం పునర్నిర్మాణం

హైదరాబాద్, మార్చి 14 షెడ్యూల్డు కులాల సాంఘిక సంక్షేమ సలహాసంఘాన్ని వెనుకబడిన వర్గాల సలహా సంఘాన్ని రాష్ట్ర ప్రభుత్వం పునర్నిర్మించింది. ఈ రెండు సభ్యుల పదవీ కాలం రెండు సంవత్సరాలు. ఈ రెండు సంఘాలకు సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అధ్యక్షుడుగాను, ఈ శాఖ డైరెక్టరు ఎక్స్ అఫిషియో సెక్రటరీగాను, ఉంటారు. ఈ కమిటీలు రెండూ కూడా నెంబరు తరగతికి చెందినవి. వీటిలోని నాన్ అఫీషియల్ మెంబర్లకు కూడా దినభత్యం ప్రయాణపు భత్యం సౌకర్యాలు ఉంటాయి. కాగ, షెడ్యూల్డు కులాల సంక్షేమ సలహాసంఘంలో 22 మంది వెనుకబడిన వర్గాల సలహాసంఘం లో 20 మంది సభ్యులు ఉంటారు.

షెడ్యూల్డు కులాల సలహాసంఘం సభ్యుల పేర్లు శ్రీయుతులు ఎ. కోటయ్య, సి. నరసయ్య, జి. సూర్యనారాయణ, ఎస్. సత్తిరాజు, ఎస్. వెంకటరావు, కె. సోమేశ్వరరావు, ఎం. నానాదాస్, వి. మునిస్వామప్ప, జి. శ్రీరాములు, ఎం. ఎల్లప్ప, పి. రాజాపతి రావు, ఎస్. వి. జగన్నాథం, బి. సైదయ్య, బి. భూపతి, ఆర్. నరసింహరామయ్య, వై. గోసయ్య, బాపనయ్య, జియార్జ్, కె. ఎంకటేశ్వరరావు, జి. అప్పలస్వామి, శ్రీమతి జె. ఈశ్వరీబాయి, శ్రీమతి వి. సుంకమ్మ.

వెనుకబడిన వర్గాల సలహాసంఘం సభ్యుల పేర్లు శ్రీయుతులు బి. కృష్ణనాయుడు, కె. ప్రభాకరరావు, డి. పేరయ్య, డి. ప్రకాశం పి. చెంచురామయ్య, డి. వెంకటేశం, ఎం. సేషన్న, ఎన్. నరసప్ప, వై. సత్యనారాయణ, కె. నారాయణ, వి. సుబ్బారావు, పి. వెంకట అప్పలనాయుడు, వి. పోశయ్య, ఎ. అప్పారావు, బి. వెంకటరావు, వె. ఎల్. నాయుడు, సి హెచ్. అప్పల నాయుడు, శ్రీమతి ఎలిజబత సరోజిని ఆనంబాయి, విజయ రామానుజం, శ్రీమతి ఓ. కనకరత్నమ్మ.

విశాఖ ప్రాంతంలో విద్యుచ్ఛక్తి, మంచినీళ్లకు తీవ్ర కొరత

విశాఖపట్టణం మార్చి 14: మంచినీటి కొరత తోపాటు విశాఖపట్టణం ప్రజలు గత నెలలో విద్యుచ్ఛక్తి బోర్డు ఈ ప్రాంతానికి 120 మెగావాట్లనుండి 75 మెగావాట్లకు విద్యుచ్ఛక్తి సరఫరానుతగ్గించడంవల్ల విద్యుచ్ఛక్తి కొరతను కూడా అనుభవిస్తున్నారు.

ఈ ప్రాంతంలో గ్రిడ్ ఫెర్రోఅల్లాయిస్ 28గంగా వా.(కొండవాండలి స్మాక్టరీ19 గం.వా. సూదర్లవ పరిశ్రమలు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తి చేస్తాయి. వీటికికూడా ఈ కోత నష్టం కల్గించింది.

ప్రస్తుతం అమలులో వున్న 20 శాతం విద్యుచ్ఛక్తి కోత మార్చి 15నుండి 25శాతానికి పెరగ వచ్చును. ఐతే గృహవాడుకందార్లకు ఈకోత వర్తించదు. వ్యవసాయదారులకు ఇది వర్తిస్తుంది. గతరాత్రి కసింకోటమరికొన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా లేదు.

మంచినీటి సరఫరా

220 గ్రామాలు ఈ జిల్లాలో మంచినీటి కొరతకు గురైనాయి. విజయనగరం పట్టణంలో కూడా మంచినీటి కటకటగా వుంది. విశాఖపట్టణంలో ముఖ్యంగా ఎగువ ప్రాంతంలోని వారికి గత మూడు రోజులుగా మంచినీటిలేదు.

తాటిపూడి రిజర్వాయర్‌నుండి విశాఖపట్నం పంపింగ్ ద్వారా కృష్ణాపురంవాటర్ వర్క్సునుండి నీరు తోడుతున్నారు. విద్యుచ్ఛక్తి కోతవల్ల ఇందుకు అంతరాయం ఏర్పడింది. కృష్ణాపురంలో విద్యుచ్ఛక్తి ఉన్నప్పుడు పట్టణంలోని వర్నీసు రిజర్వాయర్‌వద్ద విద్యుచ్ఛక్తి లేదు. ఈకారణంగా సోమవారం, మంగళవారం మంచినీరులేదు. ఇప్పుడుఉన్నవాటికిగాక జిల్లాకు మరికొన్ని రిగ్గులు వాటి పంచాయితీరాజ్, ఆగ్రోఇండస్ట్రీస్ కార్పొరేషన్‌లకు, జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లలో నిరుద్యోగులు

న్యూఢిల్లీ మార్చి 14: 1971 ఏప్రిల్ నాటికే దేశంలో 1,59,183 మంది శాస్త్రజ్ఞులు, ఇంజనీర్లు, డాక్టర్లు నిరుద్యోగులుగా ఉన్నట్లు తేలిందని రాజ్యసభలో పారిశ్రామికాభివృద్ధి సహాయమంత్రి శ్రీ ఎమ్. బి. రాణా ప్రకటించారు. నిరుద్యోగ విద్యావంతులకు ఉపాధికల్పన నిమిత్తం 1973—74 లో 48.26 కోట్ల రూపాయలను ప్లానింగ్ కమిషన్ కేటాయించిందని, దీనితోపాటు, విద్యావంతులైన నిరుద్యోగుల నిమిత్తం 100 కోట్ల రూపాయలను 1973—74 కేంద్ర బడ్జెట్‌లో కేటాయించడం జరిగిందని ఆయన అన్నారు.

ఇది కాక రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు ప్రత్యేక స్వయం ఉపాధికల్పన పథకాల నిమిత్తం23కోట్లను కేటాయించారని దీనితో సమానంగా రాష్ట్ర ప్రభుత్వాలు ఖర్చుపెట్టవలసిందని శ్రీ రాణా అన్నారు.

వారానికి 5 రోజుల పని: ప్రొడక్టివిటీ కౌన్సిల్ సిఫార్సు

న్యూఢిల్లీ, మార్చి14: ప్రస్తుతం ఉన్న వారానికి 6 రోజుల పనిదినాలు వారానికి 5 రోజుల పనిగా మార్చి, రోజు పనిగంటలు పెంచాలని జాతీయ ప్రొడక్టివిటి కౌన్సిల్ సిఫార్సు చేసింది.

దేశంలో ఇంధనం వాడకాన్ని పొదుపుచేసే నిమిత్తం కౌన్సిల్ ఈ చర్య సూచించింది.

ఇంధనం వాడకంపై ఈకౌన్సిల్ పరిశీలన జరిపింది.

జీపులు మున్నగు నాలుగు చక్రాల శకటాలు హెచ్చుగా పెట్రోల్‌ను ఖర్చు చేస్తాయి కనుక, వీటిని నగర పరిధుల్లలో నిషేధించాలని, వీటి స్పీడ్ పరిమితిని కూడా 10 మైళ్లకు తగ్గించాలని కౌన్సిల్ సిఫార్సు చేసింది.

ఖాదీ గ్రామీణపరిశ్రమల ఉద్యోగుల నిరాహార దీక్ష

హైదరాబాద్, మార్చి 14: తమకోర్కెలను సత్వరం పరిష్కరించాలని కోరుతూ ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు ఉద్యోగులు నలుగురు నిన్న ఇక్కడ రిలేనిరాహారదీక్ష ప్రారంభం

గుజరాత్ ఆందోళనలో 83 మంది మృతి

అహ్మదాబాద, మార్చి 14: నగరంలోని రిలీఫ్‌రోడ్‌లో నిన్నరాత్రి పోలీసు కాల్పులలో ఒక వ్యక్తి చనిపోవడంతో గుజరాత్ ఆందోళనలో ఇంతవరకు మరణించిన వారి సంఖ్య 83 కు పెరిగింది.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగాను, గుజరాత్ శాసనసభ రద్దుచేయాలని జరుగుతున్న ఆందోళనలో 63 వ రోజున నేడు నగరంలోని అనేక ప్రాంతాలలో అల్లరిమూకలు బస్సులు, పోలీసువాహనాలపై రాళ్ళువిసిరినట్లు వార్త అందినది.

కాలుపూర్ ప్రాంతంలో మూడుచోట్ల పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు.

ఆందోళనకారులు అనేక ప్రాంతాలలో రోడ్లపై అవరోధాలను కల్పించడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.

వాషింగ్టన్, మార్చి 14 'సిఫిలిస్' సుఖరోగాలకు ప్రపంచ మంతటిలోను వాషింగ్టన్ నగరం కేంద్రం. గత ఏడాదితో పోల్చితే అమెరికా పట్టణాలు అన్నింటిలోను సుఖరోగుల సంఖ్య పెరిగింది.

గ్రహబలం

16-3-74 శనివారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ అష్టమి పగలు 3-10, మూల రాత్రి 1-41 కు అమృతసంధి, శుభకర్మలువిడువవలెను. అష్టమి తిథి. ఈ రోజు ప్రయాణాది కార్యములు నడుపుట మంచిది.

మేషం బంధుమిత్రుల సహకారం లభించి మీ కార్యక్రమాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. సంఘ కార్యాలలో శ్రద్ధ చూపుతారు.

వృషభం కుటుంబ, ఆర్థిక, ఆరోగ్య సమస్యల ప్రభావం మీ మనసుకు చికాకు కలిగించవచ్చు. వృత్తి వుద్యోగాలలో బరువు బాధ్యత అధికంగా ఉంటాయి. ప్రయాణాలలో అన్ని విధాల జాగ్రత్త చూపండి.

మిథునం పట్టుదలతో మీ కార్యక్రమాలు సాధించి ఫలితంపొందుతారు. వృత్తి వ్యాపారాలలో బాధ్యతలతోపాటుగా ఆర్థిక లాభాలుంటాయి. ఆధ్యాత్మిక జిజ్ఞాస ఏర్పడుతుంది.

కర్కాటకం త్రిప్పట, శ్రమగల కార్యక్రమాలున్నా ప్రయాణ తొందర లున్నా, వృత్తిలో చికాకు లేర్పడినా గుప్తమార్గాల ధన ఆదాయం సంభవం.

సింహం అనుకూలమయిన రోజు. వృత్తి వుద్యోగాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. ప్రయత్నాలు నిదానంగా సాగినా ఫలితం వుంటుంది. శత్రు, రోగ, ఋణబాధలు అదుపులో వుంటాయి.

కన్య వృత్తి, వ్యాపార రంగాలలకి పోటీవున్నా ఆర్థికలాభా లుంటాయి. తలచిన పనులు శ్రమానంతరం నెరవేరుతాయి. శుభ, పుణ్య కార్యాలలో పాల్గొంటారు.

తుల అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపార రంగాలలో ప్రోత్సాహం లభిస్తుంది. ఆలోచనలు కలిసివస్తాయి. శుభవార్త శ్రవణం ఆధ్యాత్మిక వ్యాసంగం సంభవం.

వృశ్చికం ఆరోగ్యం లోపించవచ్చు. తలచిన పనులు శ్రమను కలిగించవచ్చు. వృత్తిలో తొందర అధికం కావచ్చు. కాని, ఆర్థిక విషయాలలో సంతృప్తి సంభవం.

ధనస్సు కళత్ర మూలకమయిన సమస్యలు భారంగా ఉంటాయి. కుటుంబంలో బంధుమిత్రుల మధ్య బాధ్యతలు పెరుగుతాయి. అయితే, దైవబలంవల్ల ఏ హానీ వుండదు.

మకరం ప్రయాణాలు, ప్రయత్నాలు అధిక వ్యయం కలిగించినా ఫలితం ఉంటుంది. వృత్తిలో సాధారణ స్థితికి లోపం రాదు.

కుంభం శత్రు, రోగ, ఋణాల ప్రభావం మీ ఆలోచనలలో వుంటుంది. కుటుంబ విషయాలు చికాకు కలిగిస్తుంటాయి. అయితే, వృత్తిలో ప్రోత్సాహంవుంటుంది.

మీనం బంధు మిత్రులను గూర్చి శుభ, పుణ్య కార్యాలకు అధిక వ్యయం చేస్తారు. వృత్తిలో కొంత అనుకూలత సంభవం.

గూఢచారి కారిగిన్

విలియమ్సన్ అర్చి గుడ్విన్



ఇండో-సోవియట్ మైత్రిపై చైనా దుష్ప్రచారం

పూర్తిగా వాస్తవవిరుద్ధమని లోక్‌సభలో శ్రీ సురేంద్రపాల్‌సింగ్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 14 : సోవియట్ రష్యా — భారతదేశాల మైత్రీ ఒప్పందంపట్ల భారత ప్రజలలో తీవ్రమైన ఆందోళన ఏర్పడుతున్నదని నవచైనా వార్తాసంస్థ ప్రకటించిన వార్తలు కేవలం "దుష్ప్రచారం" మని విదేశ వ్యవహారాల శాఖ సహాయ మంత్రి శ్రీ సురేంద్రపాల్‌సింగ్ నేడు లోక్‌సభలో ఒక ప్రశ్నకు వ్రాతపూర్వకమైన సమాధానం ఇస్తూ స్పష్టం చేశారు.

ఇండియా — రష్యాల మైత్రీ ఒప్పందం ఇండియా కంటె రష్యాకే ఎక్కువ ప్రయోజనకరమైనదని నవచైనా వార్తాసంస్థ దుష్ప్రచారం చేస్తున్నదని, కాని వాస్తవానికి ఈ మైత్రి ఉభయ దేశాల సమానత్వం, పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికపై ఏర్పడిందని, శ్రీ సింగ్ వివరించారు. ఈ మైత్రిపట్ల భారత ప్రజలు ఆందోళన చెందుతున్నారన్న దుష్ప్రచారం పూర్తిగా వాస్తవ విరుద్ధమని ఆయన ఉద్ఘాటించారు.

భూటాన్‌కు సహాయం

భూటాన్‌లో అభివృద్ధి పథకాలకు భారత ప్రభుత్వం 1973 మార్చి నాటికి మొత్తం రు. 45 కోట్లు అందజేసిందని మరొక ప్రశ్నకు లిఖితపూర్వకమైన సమాధానంలో మంత్రి వెల్లడించారు.

భూటాన్‌లో ఒక సిమెంటు ఫ్యాక్టరీ నెలకొల్పటానికి ఆర్థిక సహాయం అందజేయటానికి భారత ప్రభుత్వం అంగీకరించిందని, ఒక విద్యుచ్ఛక్తి ప్రాజెక్టు నిర్మాణంలో తోడ్పడే విషయం పరిశీలనలో ఉన్నదని, ఆయన తెలియజేశారు.

రేషన్ షాపులలో కల్తీ ఆహారధాన్యాలు

రేషన్‌షాపులలో లభించే ఆహార ధాన్యాలలో కూడా భారీ ఎత్తున కల్తీలు జరగటం పట్ల నేడు లోక్‌సభలో పలువురు సభ్యులు ఆందోళన వెల్లడించారు.

అయితే రేషన్ షాపులలో ఈ విధంగా కల్తీలు జరిగిన సందర్భం ఏదీ ప్రభుత్వ దృష్టికి రాలేదని ఆరోగ్య శాఖ ఉపమంత్రి శ్రీ కిస్కూ చెప్పగా, అందుకు సభ్యులు నిరసన తెలియజేశారు.

ఆగ్నేయాసియా దేశాలలో విద్యుచ్ఛక్తి పథకాలు, సిమెంటు ఫ్యాక్టరీలు, మొదలైన వాటి నిర్మాణంలో సహకారంపై చర్చలు జరపటానికై భారతీయ నిపుణుల బృందం ఒకటి త్వరలోనే ఈ దేశాలలో పర్యటించే అవకాశం ఉన్నదని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ లోక్‌సభలో తెలియజేశారు.

విమానాలు ఎగుమతి

హిందూస్తాన్ విమాన నిర్మాణ సంస్థ ఉత్పత్తి చేస్తున్న కొన్ని విమానాలను ఎగుమతి చేయటానికి ఈ సంస్థ యోచిస్తున్నదని రక్షణ పరికరాల ఉత్పత్తి వ్యవహారాల మంత్రి శ్రీ వి. సి. శుక్లా తెలియజేశారు.

రష్యానుండి ఉక్కు దిగుమతి

1974 లో సోవియట్ రష్యానుండి 50 వేల టన్నుల ఉకుపోను దిగుమతి చేసుకోనున్నట్లు ఉక్కుశాఖ ఉప మంత్రి శ్రీ సుబోధ్ హన్స్‌దా తెలియజేశారు.

మద్రాసు కార్పొరేషన్ బడ్జెట్‌లో మిగులు

మద్రాసు, మార్చి 14 : 1974—75 సంవత్సరానికి సమర్పించిన మద్రాసు కార్పొరేషన్ బడ్జెట్టులో 36 లక్షల రూపాయలు మిగులు ఉండగలదని అంచనా వేశారు. ఆదాయం 16.74 కోట్లు, ఖర్చు 16.38 కోట్లు ఉండగలదని అంచనా. కొత్త పన్నుల ఏమీ లేకపోవడం బడ్జెట్ ప్రత్యేకత.

తిరుపతి లడ్డు ధర హెచ్చింపు

తిరుపతి, మార్చి 14: తిరుపతి—తిరుమల దేవస్థానం ధర్మకర్తల సంఘం నేడు — లడ్డు, వడల ధరను రు. 3 కు హెచ్చించాలని తీర్మానించింది. ఈ ధరలు రేపటినుండి అమలులోకి వస్తాయి. దేవస్థానానికి లడ్డు, వడలపై రు. 50 లక్షలు ఏడాదికి నష్టం వస్తున్నదట. ఇతే ధర పెరిగినా ఈ ప్రసాదాలు — సైజులో సహా తం వహార్పు వుండదు. మంత్రులకు, ఇతరగౌరవాతిథులకు ఉచితంగా లడ్డూలు ఇవ్వకూడదని కూడా ధర్మకర్తలు నిర్ణయించారు.

ఋణ సహాయానికై పాక్. శ్రీలంకల ఒప్పందం

కొలంబో, మార్చి 14 : శ్రీలంక, పాకిస్తాన్‌లు పరస్పర రుణ సహాయానికి సంబంధించిన ఏర్పాట్లు చేసుకున్నవి. ఈ రుణం ఏర్పాటు మొత్తం 40 లక్షల డాలర్ల మేరకు ఉన్నట్లు విత్త యిక్కడ వాణిజ్య మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలియ జేసింది.

ఈ ఒప్పందంపై పాకిస్తాన్‌లోని శ్రీలంక కేంద్ర బ్యాంకుఅధికారులు సంతకాలు చేశారు.

కృష్ణాజలాలపై అవార్డు వివాదంలో మహారాష్ట్ర జోక్యం కలిగించుకోదు'

రాష్ట్ర అసెంబ్లీలో ఇరిగేషన్ మంత్రి ప్రకటన

బొంబాయి, మార్చి 14 : కృష్ణా నదీ జలాలపై ట్రిబ్యునల్ తీర్పు విషయంలో చెలరేగిన దుమారంలో మహారాష్ట్ర జోక్యం కలిగించుకోబోదని రాష్ట్ర ఇరిగేషన్ మంత్రి శ్రీ వసంతరావు పాటిల్ నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ బడ్జెట్ పద్దులపై చర్చకు ఆయన సమాధానమిస్తూ ఈ తీర్పులో రాష్ట్రానికి 565 శత కోటి ఘనపుటడుగుల నీరు లభించిందని, ఇందువల్ల రాష్ట్రానికి న్యాయం చేకూరిందని అన్నారు.

ఈ తీర్పుపై సుప్రీం కోర్టులో అప్పీలు చేయాలన్న మాజీ మంత్రి శ్రీ ఆర్. ఎ. పాటిల్ సూచనను ప్రస్తావించి ఆయన పై విధంగా అన్నారు. తీర్పువల్ల మహారాష్ట్రకు అన్యాయం జరిగిందని, అందువల్ల తీర్పును సవరించాలని మాజీ మంత్రి అన్నారు.

జడ్జీల నియామకంపై రిట్ పిటిషన్‌లు

హైదరాబాద్, మార్చి 14 జిల్లా జడ్జీల నియామకాలను సవాలు చేస్తూ కొందరు న్యాయవాదులు దాఖలు చేసిన రిట్ పిటిషన్‌లను ఏడుగురు న్యాయమూర్తులు గల బెంచికి నివేదించాలని కోరుతూ శ్రీ ఏ. వి. కోటేశ్వరరావు విన్న హైకోర్టు డివిజన్ బెంచి ముందు ఒక పిటిషన్ దాఖలు చేశారు.

జిల్లా జడ్జీల సెలక్షన్ కమిటీలో ఐదుగురు హైకోర్టు న్యాయమూర్తులు ఉన్నారని, వారి నిర్ణయాలపై ఇద్దరు న్యాయమూర్తులు గల బెంచి కాక, ఏడుగురు న్యాయమూర్తులు గల బెంచి విచారణ జరపటం సమంజసంగా ఉంటుందని శ్రీ కోటేశ్వరరావు తన పిటిషన్‌లో వాదించారు.

మధ్యప్రదేశ్ గవర్నర్ ప్రసంగం బహిష్కరణ

భోపాల్, మార్చి14 మధ్యప్రదేశ్ విధాన సభ బడ్జెట్ సమావేశం నేడు ప్రారంభమయిన సందర్భంలో గవర్నరు శ్రీ ఎస్. ఎన్. సిన్హా ప్రసంగిస్తూండగా, ప్రతిపక్షాలు ఒక ఇండిపెండెంట్ సభ్యుడుఉపన్యాసాన్ని బాయికాట్‌చేశారు.

ఐదవ ప్రణాళిక అంతానికి రాష్ట్రంలో అన్ని బస్సు రూట్ల జాతీయకరణ

హనుమకొండలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 14: ప్రైవేటు బస్సు యజమానులు కాని, ఇతర స్వార్థపరవర్గాలు కాని ఎన్ని అవాంతరాలు కల్పించినప్పటికి ఐదవ ప్రణాళిక అంతానికి రాష్ట్రంలోని మిగిలిన అన్ని బస్సు రూట్లను జాతీయం చేయడం జరుగుతుందని, ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు స్పష్టంగా ప్రకటించారు.

హనుమకొండలో రు.26 లక్షల వ్యయంతో ప్రప్రథమంగా నిర్మించిన ఆధునాతన బస్ కాంప్లెక్స్ స్టేషన్ అండ్ డిపోను ఆయన నేటి మధ్యాహ్నం ప్రారంభోత్సవం చేశారు. ఇలాంటి డిపోయే వేరే మన రాష్ట్రంలో ఆంధ్రప్రదేశ్ డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ వంటి వెన్నో తొలుత ఏర్పాటు చేశారు. ప్రయాణీకుల సౌకర్యార్థం ఆర్.టి.సి. కాంటిన్, పోస్టాఫీస్, బ్యాంక్ వంటి సదుపాయాలెన్నో కల్పించారు.

ఈ సందర్భంగా రవాణామంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రసంగిస్తూ 'ఐదుమైళ్లలోపు దూరంలో ప్రతి గ్రామానికి రవాణా సదుపాయం ఉండేటట్లు బస్సురూట్లను ఏర్పాటుచేసే బృహత్తర కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టినదని, ఉత్తరాది రాష్ట్రాల నుండి హైదరాబాద్‌కు రోడ్లు నిర్మించే విషయమై చర్చలు రగాలని, ఆర్. టి. సి. సూచించనదని అన్నారు.

ఈ కార్యక్రమానికి ముందు ముఖ్యమంత్రి హైదరాబాద్ — హనుమకొండ, గుంటూరు — హనుమకొండ బస్సులకు ప్రారంభోత్సవం చేశారు.

ఆర్. టి. సి. జనరల్ మేనేజర్ శ్రీ అజిత్ సింగ్ ఈ సందర్భంగా ప్రసంగిస్తూ ఐదవ ప్రణాళిక నాటికి రు. 58 కోట్లతో 4 వేలు బస్సులు కొంటారని అన్నారు.

ఆర్. టి. సి. చైర్మన్ శ్రీ మహ్మద్ కమాలుద్దీన్ అహ్మద్ ప్రసంగిస్తూ 'ఆర్. టి. సి. కి కావలసిన విడిభాగాలను ఉత్పత్తి చేసేవారికి యీ సంస్థ ప్రోత్సాహం యిస్తుంది'' అని తెలిపారు.

ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి, విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు, పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ, స్థానిక శాసనసభ్యులు, వరంగల్లు జిల్లా కలెక్టర్ శ్రీ బాలరాజు యీ కార్యక్రమానికి హాజరయ్యారు.

ఆనరరీ డాక్టర్లపై కొత్త ఉత్తర్వు

ప్రభుత్వం జారీచేసిన రెండు జి. వో. ల వివరాలు

హైదరాబాద్, మార్చి 14: ప్రభుత్వ ఆస్పత్రులలో ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల నియామకం పద్ధతి నిరద్దు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మార్చి 2 వ తేదీన ఒక ఉత్తర్వును జారీచేసింది. అయితే అందులో కొన్ని అంశాల పట్ల రాష్ట్రంలోని మెడికల్ ఆఫీసర్లు తీవ్ర నిరసన తెలిపినందున, ఉత్తర్వును రద్దుచేస్తూ మార్చి 11 వ తేదీన మరొక ఉత్తర్వును జారీచేసింది.

11 వ తేదీన జారీచేసిన ఉత్తర్వు అంతకు ముందు 2 వ తేదీని జారీచేసిన ఉత్తర్వును పూర్తిగా రద్దు చేస్తున్నది.

మార్చి 2 వ తేదీన విడుదలఅయిన ఉత్తర్వు వివరాలు :

జి. ఒ. ఎం. ఎస్. 224 తేది 2 మార్చి 1974.

ప్రభుత్వ ఆస్పత్రులలో వైద్యుల ప్రైవేటు ప్రాక్టీసును నిషేధించినప్పుడే ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల పద్ధతిని రద్దు చేయడం జరిగింది. అయితే తరువాత కాలంలో ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల నియామకాన్ని తిరిగి పునరుద్ధరించడం జరిగింది. ఇది యిలా వుండగా ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల రిక్రూట్‌మెంటు నిబంధనలను రూపొందించి, తుది నిర్ణయం గైకొనే వరకు తాత్కాలిక ప్రాతిపదికపై ఎందరో ఆనరరీ డాక్టర్లను నియమించడం జరిగింది. అనంతరం ప్రభుత్వం రెండు ఉత్తర్వులు జారీచేసి ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల నియామకానికై ఒక సెలక్షన్ కమిటీని నియమించింది.

అయితే తదుపరి ప్రభుత్వం యీ మెడికల్ ఆఫీసర్ల వ్యవహారాన్ని పూర్తి శ్రద్ధతో కొత్తగా పరిశీలించింది. ఆనరరీ మెడికల్ ఆఫీసరు తమ రంగాలలో నిపుణులు, సీనియర్లు అయినప్పటికీ సేవ స్వతకంగా రోగులను పరీక్షించక హాజరవటంలేదని, తమ స్వప్రయోజనాలకే యీ అవకాశాలను ఉపయోగించుకొంటున్నారని ప్రభుత్వం గుర్తించింది. ఈ పద్ధతివల్ల తమ వైద్య ప్రావీణ్యం ప్రదర్శించి, పనిచేయాలనే ఉత్సాహం ఉన్న యువ డాక్టర్లు సంతృప్తి చెందటంలేదు. పరికదా ఆస్పత్రులకు వచ్చే పేద ప్రజలకు యీ ఆనరరీ డాక్టర్లవల్ల ఎలాంటి వైద్య సదుపాయం లభించడంలేదు. ఇట్టి డాక్టర్లను ఆనరరీ హోదాలో వుంచటంవల్ల యువ డాక్టర్లకు తగు అవకాశాలు లావడంలేదు.

అందుచేత ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల పద్ధతిని యికనుండి రద్దు చేయాలని ప్రభుత్వం ఉత్తర్వు చేస్తున్నది.

అయితే యీ ఉత్తర్వులలోని కొన్ని ఆరోపణలపై వైద్య ప్రముఖులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసిన దృష్ట్యా రాష్ట్ర ప్రభుత్వం మార్చి 11 న మరొక ఉత్తర్వును జారీచేసింది. ఆ ఉత్తర్వు వివరాలు :

జి. ఒ. ఎం. ఎస్. నం. 254 తేది 11 మార్చి 1974.

ప్రభుత్వ ఆస్పత్రులలో పనిచేస్తున్న డాక్టర్ల ప్రైవేటు ప్రాక్టీసును నిషేధించినప్పుడే ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల నియామకం పద్ధతిని రద్దుచేశారు. అయితే తదుపరి ప్రైవేటు ప్రాక్టీసుపై నిషేధం తొలగింపడం, ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల పద్ధతిని పునరుద్ధరించడం జరిగింది. ఈ ఆఫీసర్ల రిక్రూట్‌మెంటు నిబంధనల కు తుదిరూపం యివ్వడం లో జాప్యం జరిగినందున తాత్కాలిక ప్రాతిపదికపై ఎందరో ఆనరరీ డాక్టర్లను నియమించడం జరిగింది. అనంతరం యీ ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల నియామకానికై సెలక్షన్ కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు యిచ్చింది.

అయితే యీ పద్ధతి గురించి ప్రభుత్వం తిరిగి కొత్తగా, పూర్తిగా పరిశీలించి, అన్ని కోణాలలోను యీ పద్ధతి గురించి సమగ్ర అధ్యయనం చేసిన పిదప ఆనరరీ మెడికల్ ఆఫీసర్ల నియామకం పద్ధతిని రద్దుచేయాలని నిర్ణయించింది.

మార్చి 11 వ తేదీన విడుదల చేసిన యీ ఉత్తర్వు మార్చి 2 వ తేదీన జారీచేసిన ఉత్తర్వును పూర్తిగా పరిహరిస్తున్నది.

మెడికల్ అసోసియేషన్ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 14 : ప్రభుత్వ ఆసుపత్రులలో గౌరవ వైద్యులుగాను, సహాయకులుగా ఉన్న డాక్టరుల పదవులను రద్దు చేయడంపట్ల విజయవాడ ఇండియన్ మెడికల్ అసోసియేషన్, బెజవాడ మెడికల్ అసోసియేషన్ సభ్యులు తీవ్ర నిరసన తెలిపారు. ఈ ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని వారు కోరారు. ప్రతి జిల్లాలోని, తాలూకాలోని బోధనా ఆసుపత్రులలో గౌరవ వైద్యులను నియమించాలని కోరారు. ప్రభుత్వ వైద్యులకు సదుపాయం యిచ్చినట్లుగానే, ప్రైవేటు ప్రాక్టీషనర్లకు కూడా ఎటువంటి వివక్షత లేకుండా సదుపాయాలు కొనసాగించాలని కోరారు.

ఎరువుల పంపిణీ స్వాధీనంపై 16 న నిర్ణయం

హైదరాబాద్, మార్చి 14: రాష్ట్రంలో ఎరువుల పంపిణీ స్వాధీనం సమస్యపై 16 వ తేదీన మంత్రివర్గం ఒక నిర్ణయం గైకొంటుందని, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వరంగల్‌లో బల్లాపరిషత్ సమావేశంలో నేడు ప్రకటించారు.

వరంగల్లు నగరానికి తగినంత మంచినీటిని సమకూర్చే మంచెరు పథకాన్ని వచ్చే సంవత్సరం ప్రారంభిస్తామని ఆయన తెలియజేశారు.

వరంగల్లు, గుంటూరులలోని పోస్టుగ్రాడ్యుయేట్ కేంద్రాలను సమగ్రమైన విశ్వవిద్యాలయాలుగా రూపొందించడానికై అన్నివిధాల సహకారాన్ని ప్రభుత్వం అందజేయగలదని శ్రీ వెంగళరావు వరంగల్లు పి. జి. సెంటరులో ప్రకటించారు.

బలూచిస్తాన్ డిప్యూటీ స్పీకర్ హత్య

కరాచి, మార్చి 14 : బలూచిస్తాన్ రాష్ట్ర అసెంబ్లి డిప్యూటీ స్పీకర్ శ్రీ షహ్సురీ షంషుద్దీన్ విస్సు హత్య చేయబడినట్లు పోలీసులు తెలియజేశారు.

బలూచిస్తాన్ రాజధాని క్వెట్టాకు ఉత్తరంగా సుమారు 190 కిలో మీటర్లలో ఒకచోట తన కారులో ఆయన శవం పడివుండగా పోలీసులు కనుగొన్నారు. ఆయన శవంపై నాలుగు పోర్లు తుపాకితో కాల్చిన గుర్తులు ఉన్నాయి.

ఆయన ప్రతిపక్ష జమియత్ ఉలేమా ఇ—ఇస్లాం సభ్యుడు. గత పదిహేడు నెలలలో బలూచిస్తాన్ అసెంబ్లీలోని పుష్టూ మాట్లాడే సభ్యులలో హత్య చేయబడిన మూడవ వ్యక్తి ఈయన. వీరంతా ప్రత్యేక పుష్తూనిస్తాన్ కావాలని కోరుతున్నారు.

రాజీనామా చేయని శాసన సభ్యుల సాంఘిక బహిష్కరణ

గుజరాత్ నవనిర్మాణ సమితి నిర్ణయం: నిరాహారదీక్ష విరమణకై శ్రీ మురార్జీకి 22 మంది యం. పి. ల విజ్ఞప్తి

అహమ్మదాబాద్, మార్చి 14 : అసెంబ్లీ సభ్యత్వానికి రాజీనామా చేస్తూ మార్చి 15 లోగా స్వయంగా స్పీకర్‌కు లేఖలను అందజేయని శాసనసభ్యులను సాంఘికంగా బహిష్కరించవలసిందని విజ్ఞప్తి చేయడానికి నవనిర్మాణ సమితి నిర్ణయించింది.

సమితినాయకులు శ్రీరాజ్‌కుమార్‌గుప్తా, శ్రీ అశోక్ ధబువాలా నేడిక్కడ విలేఖరుల సమావేశంలో ఈ విషయం తెలుపుతూ ఈ సాంఘిక బహిష్కరణ అట్టి శాసనసభ్యుల కుటుంబ సభ్యులకు కూడా వర్తిస్తుందని, వారు మునిసిపల్, రాష్ట్ర ప్రభుత్వ బస్సులలోగాని, రైళ్ళలో గాని ప్రయాణించడానికి వీలుండదని చెప్పారు.

సమితి విద్యార్థులను ఢిల్లీలో అరెస్టు చేయడం పట్ల వారు నిరసన తెలుపుతూ గుజరాత్‌లో ప్రజా ఉద్యమం ఇంకా తీవ్రతరం కాగలదని చెప్పారు.

రాష్ట్రంలోని 8 విశ్వవిద్యాలయాల వైస్ చాన్సలర్లను విద్యార్థులకు అండగా వుండవలసిందిగా వారు కోరారు.

కేంద్ర ప్రభుత్వం గుజరాత్ అసెంబ్లీ రద్దుకు జాప్యం చేస్తున్నందున విద్యార్థులు తమ ఆందోళనను ఉధృతం చేసి, పార్లమెంట్ సభ్యులను కూడా ఘెరావ్ చేయగలరని సమితి నాయకులు చెప్పారు.

విద్యార్థులు రేపు అన్నిప్రార్థనా కేంద్రాలలో ప్రార్థనలు జరుపుతారని, అన్ని బస్ స్టాపులు, బస్ డిపోలవద్ద నినాదాలు చేస్తారని, మార్చి 15 న రైళ్ళు, బస్సులు, విమానాలలో వెళ్ళవద్దని ప్రయాణీకులను కోరతామని వీరు వివరించారు.

మురార్జీకి 22 మంది యం. పి. ల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 13 : గుజరాత్‌లో హింసాకాండకు, రక్తపాతానికి స్వస్తి చెప్పడానికై పిలుగా మహాత్మా గాంధి అనుచరునిగా శ్రీ మురార్జీ దేశాయ్ తన నిరాహార దీక్షను విరమించాలని 22 మంది పార్లమెంట్ సభ్యులు నేడొక సంయుక్త ప్రకటనలో ఆయనకు విజ్ఞప్తి చేశారు.

శ్రీ శశాంక్ కపూర్ (కాం. ప్రభృతులు సంతకాలు చేసిన ఈ ప్రకటనలో శ్రీ దేశాయ్ ఎట్టి సదుద్దేశంతో ఈ దీక్ష ప్రారంభించినా, ఆయన చర్య రాష్ట్రంలో ప్రస్తుత పరిస్థితిని క్షీణింపచేసి అగ్నికి ఆజ్యం పోసినట్లుకాగలదని అన్నారు.

ప్రస్తుత పరిస్థితులలో శ్రీ మురార్జీ దేశాయ్ దీక్ష రాజకీయోద్దేశాలతో కూడినదేగాని, అది గుజరాత్ శ్రేయస్సుకుగాని, దేశ శ్రేయస్సుకుగాని తోడ్పడదని వారు అన్నారు.

శ్రీ దేశాయ్ విజ్ఞతతో వ్యవహరించి తన దీక్షను విరమించాలని వారు కోరారు. గుజరాత్ పరిస్థితిని కేంద్రం పూర్తిగా గ్రహించిందని, గుజరాత్‌కు కేంద్రం న్యాయం చేకూర్చగలదని ఈ విషయాన్ని విద్యార్థులు, యువకులు గ్రహించాలని కూడా వారు విజ్ఞప్తి చేశారు. అయితే శాంతియుత వాతావరణంలో మాత్రమే తగు చర్య గైకొనే వీలుంటుందని వారు అన్నారు.

ఈ విజ్ఞప్తిపై సంతకాలు చేసిన వారిలో శ్రీయుతులు కె. పి. ఉన్నికృష్ణన్, నావల్ కిషోర్ శర్మ, వి. పి. సాఠే, మైలార్ రవి, కె. డి. మాలవియ, అమర్‌నాథ్ విద్యాలంకార్, కె. రామచంద్రన్ ప్రభృతులున్నారు.

శ్రీ దేశాయ్ పరిస్థితి

అహమ్మదాబాద్, మార్చి13 : గుజరాత్ అసెంబ్లి రద్దుకై కేంద్ర ప్రభుత్వంపై నైతికంగా ఒత్తిడి తెచ్చేందుకు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించిన పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ 78 ఏళ్ళ మూడవరోజును ఉల్లాసంగా వున్నారు.

విజయవాడ - మేనక (ఏ.సి) వైజాగ్ - మనోరమ (డీలక్స్)
గుంటూరు - శ్రీ విజయలక్ష్మి

'' నేను ఎన్నోరకాల పాత్రలు ధరించాను. కాని ''ధర్మా'' పాత్ర చాలా కష్టమైనది. నాకు ఇష్టమైనది. నా నటనాశక్తినంతా ధారపోసి ఈ పాత్రలో నటించాను. ఇందులో నా నటనకు అంతులేని పేరు, ప్రశంసలు వచ్చాయి. మళ్లీ ఇప్పట్లో నేను ఇంత బాగా నటించలేనేమోనని నాకే అనిపిస్తోంది!' — ప్రాణ్



తప్పక చూడండి!
హమ్‌దోంకీ బారాత్
రాజమండ్రి ఊర్వశి A/c
ఏలూరు వేదరాజ్
కడప శ్రీనివాస్

నేడే మ్యాట్నీతో ప్రారంభం!
నెల్లూరు-శ్రీ లీలామహల్ లో
అట్లాంటా గోల్డ్ మెడల్ పొందిన చిత్రం!
ది రైట్ & ది రాంగ్
THE RIGHT AND THE WRONG
త్వరలో : కాకినాడ - క్రౌన్
నిర్మలా రిలీజ్.

SUVARNA



దంతవైద్యులు అంటున్నారు

నియమానుసారం పళ్లను ఇగుళ్లను రోజూ తోముకుంటే ఇగుళ్లబాధలను, దంతక్షయాన్ని అరికట్టుతుంది.

ఫోర్‌హాన్స్ టూత్ పేస్టును సక్రమంగా రోజూ వాడుచుండే వారు అయాచితంగా అంటున్నారు.

'నాకు ఇగుళ్ల బాధవుంది, మరి.... ఆయుర్వేదీయ హోమోపతి మరియు అలోపతి మందులు తాత్కాలిక శమనం కలిగించాయి. తుదకు ఒక దంతవైద్యుని శిఫారసు ప్రకారం నేను ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును ఉపయోగించాను. నాకు గొప్ప నివారణ కలిగి ఆశ్చర్యకరంగా నాపళ్ళు ఇగుళ్ళు ఇప్పుడు చాలా బాగుగాను గట్టిగాను వున్నాయి.'
సంతకం_గోపాల్ సింగ్ కోట.

'...పళ్లబాధలుపడుతున్న నాభార్య ఫోర్‌హాన్స్‌ను ఉపయోగించింది. దాని గుణం ఎంత ప్రయోజనకారి యనగా, ఇగుళ్ల బాధలుపడుతున్న ఇతరులు ఆమె సలహాల దానినే వాడి నిజమైన నివారిణి అనేవమ్మారు ఇంగ్లండుకు వెళిన నా తమ్ముడు కూడ భారతదేశంనుండి 6 ఫోర్‌హాన్స్ ట్యూబులను పంపమని ఆత్రంగా వ్రాశాడు.'
సంతకం_టి. జె.ఎమ్. డి'సూజా బొంబాయి

'...రాజమండ్రి నివాసియగు ఒక దంతవైద్యుడు...పళ్లకు, ఇగుళ్లకు ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును ఉపయోగించమని నాకు సలహానిచ్చారు. తత్క్షణం ఆయన సలహాను నేను సరించాను. కొలదికాలంలోనే నా ఊపిరిదుర్వాసనపోయి, ఇగుళ్లుయధాస్థితికి వచ్చాయి. నాకుటుంబంలో తిందరం (మేము 8 మందిమి!) ఫోర్‌హాన్స్‌నే ఉపయోగించుచున్నాము మరియు ఈ అలవాటును నమ్మకమున్ను తరతరాలుగా నిలిచియుండునని దృఢిగా నానమ్మకం.
సంతకం_వి. జె. లాజర్ చీరాల, ఆంధ్రప్రదేశ్

(జాఫ్రీ మేనర్స్ అండ్ కం. లి. వారి ఏ ఆఫీసులోనైనా ఈ ప్రశంసా పత్రాలను చూడవచ్చును).



సక్రమ దంతసంరక్షణకోసం ఫోర్‌హాన్స్ టూత్‌పేస్టును ఫోర్‌హాన్స్ డబుల్-ఏక్షన్ టూత్ బ్రష్‌ను రాత్రి, పుదయం ఉపయోగించండి... మరియు నియమానుసారంగా మీ దంతవైద్యునిదగ్గరకు వెళ్లండి !

ఉచితం! "దంతములు ఇగుళ్ల గురించి తీసుకోవలసిన శ్రద్ధ" అనే వివరణాత్మకమైన రంగుల చిన్న పుస్తకము

* మీ ప్రతికోసం 25 పైసల తపాలా బిళ్లలను (తపాలా ఖర్చులకై) మేనర్స్ డెంటల్ అడ్వయిజరీ బ్యూరో, పోస్టు బ్యాగ్ నం. 10031, బొంబాయి 1, ఈ కూపన్ తో పాటు పంపండి.

పేరు ______ వయస్సు ______ "Z—4"

చిరునామా ______

* ఇంగ్లీషు, హిందీ, మరాఠీ, ఉరుదు, బెంగాలీ, అస్సామీస్, తమిళం, తెలుగు, మలయాళం మరియు కన్నడం వీటిలో మీకు కావలసిన భాష క్రింద గిర గీయండి.

ఫోర్‌హాన్స్ దంతవైద్యునిచే సృష్టింపబడిన టూత్‌పేస్టు

129F-203 Te

మీ ఫిల్టర్ సిగరెట్-భారతదేశమంతటా జనప్రియం

ఎందుకు? ఎందుకంటే ఫిల్టరు, పొగాకు సరిగ్గా మేళవింపబడ్డాయి. విల్స్ ఫిల్టర్ ఒక చివర ఫిల్టర్‌తో ఏదోవొక మంచి సిగరెట్ కాదు—అది ఎంతో మంచి ఫిల్టర్ సిగరెట్. మరోలా అయితే లక్షలాది ప్రజలు దాన్ని నచ్చేవారు కారు.

పరస్పరార్థము సృష్టింపబడిన బ్లెండ్, ఫిల్టర్ సాంప్రదాయాన్ని ఏర్పరస్తూంది

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్‌వారి శ్రేష్ఠమైన తయారీ.

WF 7686-3 P

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

రాశుల 12 నెలల అదృష్టం

కోర్కులపై వివాహము, తండ్రి పేరు, సంతు పేరు, పదవులు వచ్చునా, మీ లగ్నము, పంపితే, వంశతరతరాలుగా వస్తున్న కేరళజ్యోతిష్యముతో వ్యాపారం, వృత్తి, ఉద్యోగ, ఆరోగ్యం, లాటరీ, ధన అదృష్టం వగైరాలు నెలవారీగా వ్రాసి వి. పి. చేయబడును. రు. 2.40 (ప్రపంచ విఖ్యాత ఎం. ఖాశిం, (బి.ఏ.), జ్యోతిష పండితులు, పాతూరు పేట, గుంటూరు—1. ఎ. పి.

పుస్తకములు

“అధునాతన కుటీర పరిశ్రమలు” తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన కుటీర పరిశ్రమలు వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతి నెలా వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 640 పుటలు గలవు. వెల రు. 23. చేతిపనులు 464 పుటలు వెల రు. 18. తపాలా ఖర్చు 3.00

Cottage Industry (WP-18) P.B. No 1262, Anguri Bagh Market, Delhi-6

ప్రకటన

జగ్గయ్యపేట తాలూకా తిరుమలగిరిలో వేంచేసియున్న శ్రీ వేంకటేశ్వర స్వామివార్లకు భక్తులనుండి వచ్చు జుత్తును ప్రోగుచేసికొను హక్కును ది. 25—3—74 న 1 గంటకు బహిరంగ వేలము పెట్టబడును. పాటలో పాల్గొనువారు ముందుగా రు. 500— డిపాజిట్టు కట్టవలెను. పాట అనంతరము హెచ్చు పాటదారు పాటలో మూడవవంతు సొమ్ము వెంటనే కట్టవలెను. పాటకాలము 1.4.74 నుండి 31—3—75 ఈ పాట దేవాదాయ ధర్మాదాయముల డిపార్టుమెంటువారి ఆమోదమునకు లోబడి నడుపబడుచున్నది. మిగతా పాట షరతులు దేవస్థానము ఆఫీసునుండి తెలిసికొనవలెను. పై బహిరంగవేలము తిరుమల గిరిలో శ్రీ స్వామివారి సన్నిధానవద్ద నడుపబడును.

జొన్నల చినవెంకటేశ్వర్లు
కార్యనిర్వహణాధికారి.
తిరుమలగిరి, 11—3—74

టెండరు నోటీసు

Roc No. 14/74 Dt. 10-3-74
పెంచిలి గ్రామ పంచాయితీ

తణుకు తాలూకా పెంచిలి గ్రామ పంచాయితీకి ఈ దిగువ వుదహరించిన పనులు నిర్వహించుటకు గాను ది. 25—3—74 తేదీ సాయంత్రం 3 గంటల వరకు పంచాయితీ ఎక్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడును. అదేరోజు సాయంత్రం 4 గంటలకు టెండరుదార్ల సమక్షమున టెండర్లు తెరువబడును.

5% డిపాజిట్టు చెల్లించిన టెండర్లు మాత్రమే స్వీకరించబడును. టెండరు షరతులు, యితర వివరములు ఆఫీసు పనివేళలందు తెలుసుకొనవచ్చును.

1. రైల్వేగేటునుండి చిన్నబడి అంద్రపల్లి వరకు మెటలు రోడ్డు పోయుట.
   ఎస్టిమేటు రు. 7200—
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 360—
2. స్మశానపు (కొత్త చెరువు) త్రవ్వుట.
   ఎస్టిమేటు రు. 3500—
   చెల్లించవలసిన డిపాజిట్టు రు 175—
3. నెం.2 పశువులచెరువుకు ఫెన్సింగువేయుట
   ఎస్టిమేటు రు. 2200—
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 110—
3. కేసమ్ముద్రపు రోడ్ల 3/3 వద్ద సుట్ హౌస్ (బ్రిడ్జి) కట్టుట.
   ఎస్టిమేటు రు. 1600—
   చెల్లించవలసిన డిపాజిట్టు రు. 80—

(సం.) మహమ్మదు గౌస్
ఎగ్జిక్యూటివు ఆఫీసరు.

ది కవిటం కోఆపరేటివ్ రూరల్ బ్యాంకు లిమిటెడ్ నెం. డబ్ల్యు. 2957, కవిటం. నర్సాపురం తాలూకా, పశ్చిమగోదావరి జిల్లా

ఈ బ్యాంకునకు సంబంధించిన, సర్వోత్తరం విడదవోలు రోడ్డుపై కవిటం వంతెన వద్దగల శ్రీ వేంకటేశ్వర కోఆపరేటివ్ రైసు మిల్లు (గంటకు ఒకటిన్నర టన్నుల కెపాసిటీ గల) రా—రైసుమిల్లు మరియు గోడాముతో సహా ఒక సంవత్సర కాలమునకు అద్దెకు ఇవ్వబడును. సదరు మిల్లు అద్దెకుతీసుకొనదలచిన వారి నిద్దనుండి ది 20—3—1974 వ తేదీ బుధవారము ఉదయం గం. 11—00 లోగా, బ్యాంకు కార్యదర్శిగారికి స్వయముగా గాని లేక రిజిష్టరుపోస్టులో గాని చేరునట్లు సీల్డు టెండరులు కోరబడుచున్నవి. హెచ్చుటెండరు శ్రీ సహకార సంఘముల రిజిష్ట్రారువారి అనుమతితో ఖాయపరచబడును. మరియు ఇతరవివరములకు ఆఫీసు పనిచేయు వేళలలో బ్యాంకు కార్యదర్శిగారిని సంప్రదించ వలయును.

స్థలము: కవిటం, దాట్ల బలరామరాజు,
తేది: 12.3.1974. ప్రెసిడెంటు.

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
చదవండి.

వేలం నోటీసు

గ్రామ పంచాయతి కార్యాలయం కొరివి.

వరంగల్ జిల్లా, మహబూబాబాద్ తాలూకా కొరివి గ్రామ పంచాయతి ఆధీనములో వున్న సోమవారపు పశువుల సంతలో 1974—75 సంవత్సరమునకు పశువుల విక్రయ ఫీజు వసూలు చేసుకొను హక్కును 21—3—74 తేది ఉదయం 11గంటలకు గ్రామ పంచాయతి ఆఫీసులో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని లేక వారి అనుమతి పొందిన వారిచేగాని బహిరంగముగా వేలం వేయబడును. పాట షరతులు — ఇతర వివరములు ఆఫీసు వేళలలో తెలుసుకొనవచ్చును.

ఎ. పార్థసారథి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామ పంచాయతి, కొరివి.

గ్రామపంచాయతి, పాతమల్లంపేట,
నర్సీపట్నంతాలూకు.

విశాఖపట్నంజిల్లా నర్సీపట్నం పంచాయితీ సమితిలో గల పాతమల్లంపేట గ్రామ పంచాయితీ లక్ష్మివారం సంతలో 1974—75 సం. అనగా తే 1—4—74 దీనుండి 31—3—75 వరకూ ఆశీళ్ళు మరియూ కమీషా రుసుములు వసూలుచేసుకొనేహక్కు పాతమల్లంపేట పంచాయితీ సంత ఏరియా వద్దగల బంగళాలో తే 25—3—74 సోమవారం పగలు 11 గం. నుండి బహిరంగముగా పాతమల్లంపేట గ్రామసర్పంచ్ గారిచేగాని, వారి వలన అనుమతి పొందిన వారిచేగాని వేలం వేయబడును.

సదరు వేలంపాటలో పాల్గొనువారు గ్రామ పంచాయితీచే నిర్ణయించబడిన షరతులకు లోబడిన్నీ, యీ దిగువ డిపాజిట్ పైకం చెల్లించి పాటలో పాల్గొనవచ్చును. మరియూ సదరు పాట కాలమునకు ముందుగా వేలం వేయు అధికారి సంతృప్తి చెందువిధముగా సాల్వెన్సీ సర్టిఫికేటు దాఖలు చేయవలెను. పాటషరతులువగైరా వివరములు సదరు గ్రామ పంచాయితీ ఆఫీసు పనిచేయు అన్నివేళలలోనూ తెలుసుకొనవచ్చును.

చెల్లించ వలసిన డిపాజిట్ మొత్తం రు. 500—00.

(సం) దాసు రామయ్య,
సర్పంచ్, పాతమల్లంపేట గ్రామపంచాయితీ.

టెండరు నోటీసు

అరకు పంచాయితి సమితి వారు వారి సమితిలో వున్న ఆశ్రమపాఠశాలల విద్యార్థులు విజ్ఞానయాత్ర నిమిత్తము సింహాచలం విశాఖపట్నంలలో యీ దిగువ వుదహరించిన స్థలములు చూపించుటకు సదరు పర్యటన రెండు రోజులలో పూర్తిగా చూపించి మరల అరకు పంచాయితీసమితి ఆఫీసువద్ద విద్యార్థులను విడిచిపెట్టుటకు టెండరు కోరడమైనది.

1) విద్యార్థుల మొత్తముసంఖ్య—250 నుండి 300 వరకు.
2) బయలుదేరుస్థలము అరకు పంచాయితీసమితి కార్యాలయము.
3) బయలుదేరుతేది 20—3—74.
4) చూపించ వలసిన స్థలములు
   1) సింహాచలములో దేవాలయము.
   2) విశాఖపట్నంలో: హార్బరు, ఆంధ్ర యూనివర్శిటీ, సింధియా, కాల్ టెక్సు, కోరమండల్, కె. జి. హెచ్. (కింగ్ జార్జి హాస్పిటల్), లైట్‌హవుస్, విమానాశ్రయము భారత హెవీప్లేట్సు ఫ్యాక్టరీ—జూ (ZOO) మొదలైనవి.

షరా: 1) బయలుదేరిన తేది లగాయతు తిరిగివచ్చు తేదివరకు విద్యార్థులకు ఉదయము అల్పాహారము (విద్యార్థి 1 కి రు. 1—00 మించకుండ) మధ్యాహ్నము భోజనము (వెజిటేరియన్) రాత్రి భోజనము (వెజిటేరియను) ఈ విధముగనే (రెండు) 2 దినములకు — విశ్రాంతి పొందుటకు స్థలము టెండరుదారే భరించ వలయును.

2) టెండరు షెడ్యూలు అరకుపంచాయితీ కార్యాలయము లో 18—3—74 టెండరు షెడ్యూలు 1 కి రు. 5—00 చొ. చెల్లించి తీసికొన వలయును.

3) టెండరుదారు అరకు పంచాయితీ విధులకు రు. 500 — ధరావత్తు చెల్లించి రసీదు తీసికొన వలయును.

4) టెండరు 18.3.74 మధ్యాహ్నము 3 గం. లకు సమితి ఆఫీసులో శ్రీ బి. డి. ఓ. గారికి గాని లేక వారిచే అనుమతి పొందిన వ్యక్తికిగాని సమితి ఆఫీసులో సమర్పించ వలెను.

5) టెండరు 18.3.74 సాయంత్రము 4 గం. లకు శ్రీ బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరువారిచే గాని లేక వారిచే నియమించబడిన వారిచేగాని హాజరైన ఏజెంటుల ఎదుట పంచాయితీ సమితి కార్యాలయములో తెరవబడును.

6) ఒక్కొక్క టెండరుగాని లేక అన్ని టెండరులుగాని ఏ కారణము తెలుపకయే రద్దుపరచు అధికారము శ్రీ బ్లాకుడెవలప్‌మెంటు అధికారికి గలదు.

(సం) సి. కామశాస్త్రి
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు, అరకు.

ఎడ్యుకేషనల్

L.L.B.M.A.; M.Com; B.A. B. Com; ప్రైవేటుగా ప్యాసవండి. జయం తథ్యం. ప్రాస్పెక్టస్ రు. 2 (యం. ఒ.)
SHANTHI TUTORIALS
Hanumanpet, Vijayawada-520003.

ఆల్లోపతి D.A.M.P. డిప్లొమా అండ్ మోడరన్ మెడిసిన్, ప్రాక్టికల్ ట్రెయినింగ్ 11.5.74 నుండి 26.5.74 ప్రాస్పెక్టసుకు రూ. 2 ఎం. ఒ. పంపవలెను.
GANDHI MEDICAL INSTITUTE
Kalammagudi St., Tirupati.

బుక్ సెల్లర్సు గమనించ కోరిక
శ్రీవకు కావలసిన మాప్స్, చార్ట్సులు, గ్లోబులు మరియు ఇతర విద్యాపరికరములకు మమ్ము సంప్రతించండి.
CLIFTON & Co. (P) Ltd., 63/1. Pan Bazaar. Secunderabad-500003

కావలెను

అనుభవంకల వాచీ మెకానిక్ వారు లేదా అనుభవంకల కూర్కాలు పవా మిల్లులో వాచ్ మన్ లుగా పనిచేయుటకు కావలెను.

రామకృష్ణా స్యుగర్ మిల్స్,
నిడమానూరు (విజయవాడ తాలూకా)

పేరు మార్పు

చింతపల్లి అచ్చయ్య కుమారుడ నైన (35) తూ. గో. జిల్లా రాజోలు తాలూకా, రాజోలు గ్రామంలో టెలిఫోను టెక్నీషియన్‌గా పనిచేయుచున్న నా పేరు చంద్రశేఖరుడ కు బదులు ''చంద్రశేఖర్''గా మార్చుకుంటున్నానని ప్రజలకు తెలుపుచున్నాను.

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్ వ్యాపారము, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ వగైరాల అభివృద్ధి నిమిత్తము ఇరువది అయిదువేల రూపాయల నుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY, 101, C. P. Tank Road, 1st Floor, Bombay-4

మారుజాతి కలప కోత రద్దు వేలము

స్థలము :— జిల్లా ఫారెస్టు ఆఫీసు, సామిల్లు డివిజన్, రాజమండ్రి.
తేదీ, సమయము:— 19—3—1974. గం. 11 లు.
పరిమాణము:— సుమారు 113.280 ఘ. మీ. (4,000 ఘ. అ. లేక 114 మె. టన్నులు).

ఇతర వివరములు జిల్లా ఫారెస్టు ఆఫీసరు, సామిల్లు డివిజన్, రాజమండ్రి—2, నుండి పొందవచ్చును.

(సం) కె. సుబ్బారావు,
జిల్లా అటవీశాఖాధికారి,
సామిల్లు డివిజన్, రాజమండ్రి.

దక్షిణ రైల్వే
గుంటకల్ డివిజను
6—3—74 తేదీ
టెండరు నోటీసు నెం. 69

దిగువతెలిపిన పనికి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 16—4—74 సా. 3—00 గం. ల వరకు తీసికొనబడి అదేరోజు సా. 3—30 గం. లకు తెరువబడును.

పనిపేరు: తూర్పు తిరుపతి: బ్రాడ్‌గేజి మరియు మీటర్‌గేజి బండ్ల విషయమున స్థానిక సౌకర్యముల సక్రమపరచుట (Rationlisation of reception facilities) (ప్లాట్‌ఫారము పొడిగింపు, ఫార్మేషన్‌లో మట్టిపని, తూముల పొడిగింపు దొడ్లువేయుట మరియు రాయి మరియు ఇసుక బాలస్టు సరఫరా వగైరా).

సుమారు విలువ రు. 3,13,000 —
ధరావత్తు సొమ్ము రు. 7,825 —

టెండరు ఫారముల ఖరీదు (వాపసు చేయబడదు) మొత్తము రు. 10 — (పది మాత్రమే) మరియు ఫారములు పోస్టులో పంపవలసిన యెడల రు. 12 — డివిజనల్ కాషియర్, దక్షిణ రైల్వే, గుంటకల్‌కు గాని, దక్షిణ రైల్వేలో ఏస్టేషన్‌మాస్టరుకు గాని చెల్లించిన రసీదును టెండరు ఫారముల కొరకువంపు అభ్యర్థనతో చేర్చి పంపవలెను.

టెండరు ఫారములు 15—4—74 మ. 12—00 గం. ల వరకు మాత్రమే జారీచేయబడును. ధరావతుసొమ్ము అదేరోజు సా. 3—00 గం. ల లోపున చెల్లించవలెను.

డివిజనల్ సూపరింటెండెంట్
(వర్క్సు) గుంటకల్.

రేడియో

శక 1895 ఫాల్గుణ 25
శుక్రవారం మార్చి 14

హైదరాబాద్—ఎ 405.4 మీ

ఉదయం 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, 6—10 భక్తిరంజని (శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, 6—45 సూక్తి ముక్తావళి, ఎ.కళ్యాణసింగ్, 6—45 వాద్యగోష్ఠి, 6—55 పాడి—పంట, 7.04 కార్యక్రమవివరణ 7—15 కె. పద్మ, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రగీతం, మధ్యాహ్నము 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రగీతం, 1—30 కె. పద్మ, 1—59 వాతావరణ వార్త, 2—10 చిత్రగీతం 2—30 బాలానందం సాయంత్రము 5—30 సెకండరీ స్కూళ్లు ఉపాధ్యాయులకు, 5—45 లలిత సంగీతం, 6—5 ప్రాంతీయ వార్తలు, 6—55 సేద్యసమాచారం, 7—00 మాటా మంతి, 7—15 ఇల్లూ వాకిలి, 7—45 వార్తావాహిని, 8—00 మీరు కోరిన పాటలు, 8—45 వాద్యబృందం, 9—15 నాటిక, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమం పి. ఎస్. బార్వే గాత్రం (ఢిల్లీ నుండి రిలే) 11—04 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం 6—00 వందేమాతరం, శుభోదయం, 6—05 భక్తిరంజని, 6.40 సూక్తి ముక్తావళి, 6—45 పొలం పనులు, 6—55 వాద్యబృందం, 7—15 … , 7—40 ప్రాంతీయ వార్తలు, మధ్యాహ్నము 11—45 చిత్రతరంగిణి, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడిపంట, 1—20 చిత్రతరంగిణి, 1—30 ధర్మసందేహాలు, సాయంత్రము 5—30 హైదరాబాద్ నుండి 2—20 లలిత సంగీతం, 6.45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 సమాచారం, 7—15 చిత్రగీతములు 7—45 వార్తావాహిని, 8—00 యువవాణి, 8—30 లలిత సంగీతం, 9—15 పిచ్చివాడి తాజమహల్ నాటిక, రచన పి. ఎస్. ఆచార్య, 9—30 అఖిల భారత సంగీత కార్యక్రమం, 11—04 ప్రసార సమాప్తి.

కనుపించుటలేదు

నా కుమారుడు చి. పెంటకోట సూర్య నారాయణ'' మవవారు 20 దినముల నుండి కనబడుటలేదు. ఆచూకీ తెలిసిన వారు దయచేసి తెలియపర్చిన వారికి రూ. 116 —లు బహుమతి యివ్వబడును.

బాబూ! నీవులేందరగా రావలయును మీ అమ్మ, రూప, పిల్లలు మంచము పట్టినారు. నీవు ఏవిషయంలోనూ అనుమానించక వెంటనే తిర్గిరావలయును.

పెంటకోట వీరునాయుడు.
ఫోన్ నం: 356,
తిమ్మరాజుపేట, అనకాపల్లి.

సవరణ

సహకార స్పిన్నింగ్ మిల్స్ లిమిటెడ్
గుంతకల్లు — 2.

ది. 19—2—74 న 6వ పేజీలో వేసిన ప్రకటనలో ''బేరుల్సు'' బదులు సగ్గాలు అని పొరపాటున ప్రకటించబడింది. సవరించి, ప్రతి వారంలో ''25,440 బేరుల్సు కల్గి, ఇంకా 5088 కొత్త వాటితో విస్తరించు కొంటున్నదని'' గమనించ ప్రార్థన.

మరణం

శ్రీమతి లక్కిరెడ్డి లక్ష్మి

మా కోడలు
లక్కిరెడి లక్ష్మి
(డా. హనిమిరెడ్డి భార్య)
10—3—74 న స్వర్గస్థురాలైనది. ది 21—3—74న పెద్దకర్మ పెద్దపులిదం గ్రామములో జరుగునున్నాదని తెలియ జేయుటమైనది.

లక్కిరెడ్డి లక్ష్మి రెడ్డి.

సపట్ లోషన్
తామర, గజ్జి, చిడుములకు నమ్మకమైన మరియు పేరుగాంచిన మందు.
SAPAT & CO., BOMBAY 2.

ఏజంటు : ది ట్రేడ్ ప్రమోటింగ్ కార్పోరేషన్, బకింగ్‌హాంపేట, విజయవాడ-2.

జపాన్ దేశపు నేషనల్ వారి అధునాతన సాంకేతిక విజ్ఞానంతో తయారుచేయబడినవి.



National
నిప్పో బ్యాటరీలు
అద్భుతంగా సీల్ చేయబడిన సాటిలేని శక్తి



హై-టాప్— కొద్ది అదనపు ఖర్చుతో ఎంతో ఎక్కువ మన్నిక

everest/804r/INL-8

మీరు నమ్మకమైన విక్రేత నుంచి మీ వాచ్ కొంటే మీకు శ్రేయస్కరం అనిపిస్తుందికదూ!
టైమ్‌స్టార్ విక్రేతనుంచే



OBM(1744 Tel)

ఇండో-ఫ్రెంచ్ టైమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్
12 ఉద్యోగ నగర్, ఎస్. వి. రోడ్, గోరేగావ్(వెస్ట్), బొంబాయి—400 062
TIMESTAR టైమ్‌స్టార్ భారతదేశపు వాచ్‌లు

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు: సి.జె. షెత్ ఏజన్సీ, 2, బందర్ స్ట్రీట్, మద్రాసు—1
డీలర్లు: నాగరాజు బ్రదర్స్, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం, వాచ్ హవుస్, మెయిన్‌రోడ్, విశాఖపట్నం, షేక్ మీరా అండ్ సన్స్, పార్క్‌రోడ్, విజయవాడ. కంజానీ రేడియో హవుస్, ఆదోని, హైదరాబాదు బెస్ట్ ఇండ్ వాచ్ కో, మెయిన్‌రోడ్, కాకినాడ, సాంబశివ వాచ్ కో, మెయిన్‌రోడ్ కాకినాడ, ఆషా వాచ్ కంపెనీ, అబిడ్‌రోడ్, హైదరాబాదు, రాస్పూడ్ వాచ్ కో, గుల్జార్‌హవుస్, హైదరాబాదు, నోబుల్ వాచ్‌కో, అబిడ్‌రోడ్, హైదరాబాదు, రాయల్ వాచ్ కో, అబిడ్‌రోడ్, హైదరాబాద్.

ఇన్‌ఫాంటోన్
చంటిపిల్లల గ్రైప్ వాటర్‌కు నమ్మదగ్గ పేరు
వారికి జీర్ణశక్తి నిచ్చి ఉల్లాసంగా ఉంచుతుంది.
కెమిస్టు స్టోర్సు అన్నిట లభించును.
ఉత్పత్తిదారులు:
హైదరాబాద్ కెమికల్ అండ్ ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్
అజామాబాద్-ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

ఇండియన్ పోస్ట్సు అండ్ టెలిగ్రాఫ్సు డిపార్టుమెంటు
పత్రికా ప్రకటన

విజయవాడ టెలిఫోన్ ఎక్సేంజికి చెందిన యీ క్రింది నెంబర్లు సాంకేతిక కారణాంతర్లు 15—3—74 తేదీ సాయంత్రం 5—00 గంటలనుంచి మార్చబడునని యిందుమూలంగా విజయవాడలోని టెలిఫోన్ వాడకందారులందరికీ తెలియజేయబడినది. కొత్తగా కేటాయించబడిన నెంబర్లు కూడా వెంటనే రిఫరెన్సుకోసం సూచించబడినవి.

పాత నం.	క్రొత్త నం.	పాత నం.	క్రొత్త నం.	పాత నం.	క్రొత్త నం.
72325	61425	72363	61663	75349	61349
72326	61126	72364	61664	75350	61350
72327	61327	72365	61665	75397	61397
72328	61328	72366	61766	75398	61398
72329	61129	72367	61667	77772	61772
72330	61130	72368	61668	76057	61157
72331	61131	72369	61669	77778	61778
72332	61632	72370	61670	76348	61348
72333	61633	72371	61671	76560	61160
72334	61634	72372	61672	73241	61241
72335	61635	72373	61673	74599	61499
72336	61626	72374	61674	73378	61378
72337	61637	72375	61675	74524	61624
72338	61638	72376	61676	73301	61471
72339	61639	72377	61377	73112	61472
72340	61640	72378	61678	73252	61752
72341	61641	72379	61679	73254	61754
72343	61643	72380	61680	73296	61296
72344	61644	72381	61681	73297	61297
72345	61645	72382	61682	73302	61402
72346	61646	72383	61683	73436	61536
72347	61647	72384	61684	76366	61476
72348	61648	72385	61685	73682	61133
72349	61649	72386	61686	77108	61308
72350	61150	72387	61687	73385	61385
72351	61651	72388	61688	73384	61384
72352	61652	72389	61689	77751	61751
72353	61653	72391	61691	77771	61371
72354	61654	72392	61692	72240	61240
72355	61755	72393	61693	77782	61782
72356	61656	72394	61694	77774	61774
72357	61657	72406	61806	77775	61775
72358	61658	72396	61696	74420	61220
72359	61659	72397	61697	73977	61877
72360	61660	72398	61698	76419	61319
72361	61661	72399	61549	77453	61453
72362	61662			77543	61543
77095	61095	74576	61576	72434	61534
77035	61135	74584	61584	77797	61797
74580	61580	74526	61586	73320	61470
74583	61583	74587	61887	73380	61480
74589	61589	74863	61863	73383	61483
73647	61147	7452?	61529	73387	61487
73144	61244	77776	61786	73397	61497
74585	61585	77783	61783	72408	61608
77781	61781	77785	61785	74510	61610
				74573	61573
73366	6186?	77791	61791	77099	61539
72433	61473	77745	61745	74530	61830
73630	61630	75943	61843	72561	61561
74958	61478	74687	61187	75202	61351
				PMBX 5 Jns.	PMBX 5 Jns.
73145	6114?	74410	61410	73201	61251
				PMBX 10 Jns.	PMBX 10 Jns.
77300	61491	74421	61821		
74574	61574	72552	61552		
77780	61780	77794	61794		
77799	61799	77950	61050		

మొత్తం 161.

డివిజనల్ ఇంజనీర్,
టెలిఫోన్స్, విజయవాడ.

ప్రతీ ఆధునిక వ్యవసాయ, రవాణా, అటవీ అవసరం తీర్చడానికి
యూనివర్సల్ ట్రాక్టర్లు
మోడల్ యు-650 ఎం-65 హెచ్ పి.
ఎక్కువ పొదుపునకు, మన్నికకు
హైడ్రాలిక్ - సెర్వో - స్టీరింగ్ కలదు.



★ పెట్టుబడి విషయంలో కారుచౌక
★ తేలికైన, సుఖప్రదమైన నడకనిచ్చే హైడ్రాలిక్—సెర్వో—స్టీరింగ్
★ 1800 ఆర్‌పిఎం. రేటున డైరెక్టు ఇన్‌జక్షన్ సిస్టం, ఓవర్‌హెడ్ వాల్వులతో 65 హెచ్. పి.
★ వాటర్ మరియు ఆయిల్ రేడియేటర్లతో అతిచిక్కమైన కూలింగ్ ఏర్పాటు
★ తక్కువ ఇంధన వినియోగమువల్ల ఖర్చు—చిక్కులు లేని దీర్ఘకాలపు మన్నిక.
★ స్పీడ్స్: 10 ఫార్వర్డ్ మరియు 2 రివర్స్—గరిష్ఠ వేగం గంటకు 27 కి మీ
★ హై గ్రౌండ్ క్లియరెన్సు
★ స్మాల్ టర్నింగ్ రేడియస్
★ డిఫరెన్షియల్ ఇంటర్‌లాక్
★ ఎయిర్ కంప్రెస్సర్ అమర్చబడినది.—పెయింటు స్ప్రేతో టూల్సుసెట్టు, స్పేర్‌పార్ట్సు బాక్సులతో.

సత్వరమైన డెలివరీ



అమ్మకానికి పిమ్మట సర్వీస్,
ఆపరేటర్లకు శిక్షణ,
సమృద్ధిగా స్పేర్ పార్టులు.

రుమేనియా సహకారంతో ఇండియాలో ఉత్పత్తిదారులు
యునైటెడ్ ఆటో ట్రాక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్
ఫ్యాక్టరీ: నాచారం ఇండస్ట్రియల్ ఎస్టేట్, హైదరాబాద్ (ఏ. పి.)
ఫోన్: 71312 తంతి: UNIAUTO టెలెక్స్: 015—485.
కమర్షియల్ ఆఫీసు: డి—432, డిఫెన్సు కాలనీ, న్యూఢిల్లీ—110024.
టెలిఫోన్: 623177—625873 తంతి: UNIAUTO టెలెక్స్: 031—3221 PREMGRI





‘గుత్తాధిపతులకు తప్ప సామాన్య ప్రజలకు ఉపకరించని బడ్జెట్’

పార్లమెంట్ ఉభయసభలలో ప్రతిపక్షాల విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 14: 1974—75 సంవత్సరం కేంద్ర బడ్జెట్ ప్రతిపాదనలను నేడు పార్లమెంట్ ఉభయ సభలలో ప్రతిపక్షాలవారు తీవ్రంగా విమర్శించారు.

లోక్‌సభలో చర్చ ప్రారంభించిన శ్రీ సమర్ ముఖర్జీ మార్క్సిస్టు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ ఇంద్రజిత్ గుప్తా ఈ బడ్జెట్: గుత్త పెట్టుబడిదారీ సంస్థలకు అనుకూలమైంది సామాన్య మానవునికి వ్యతిరేకమైనదని విమర్శించారు. ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీ లోగడ ప్రవచించిన సోషలిస్టు సిద్ధాంతాలకు తిలోదకం ఇచ్చి పెద్ద వాణిజ్యసంస్థలు, గ్రామీణ ప్రాంతాల భూస్వాముల ఒత్తిడికి తల ఒగ్గిందని వారు అన్నారు.

ఉభయ సభలలో అసంపూర్తిగా జరిగిన ఈ చర్చలో పోస్టు కార్డులు, కాగితంపై లెవీని రద్దు చేయాలని కోరారు.

ఉభయ పక్షాల సభ్యులు పెరుగుతున్న ధరల పట్ల తీవ్రాందోళన వెలిబుచ్చుతూ, ప్రస్తుత ఆర్థికక్లిష్ట పరిస్థితికి వ్యవసాయ, పారిశ్రామి కోత్పత్తులను అధికం చేయడమే ఏకైక పరిష్కార మార్గమని అభిప్రాయపడ్డారు.

ప్రభుత్వం గనుక ప్రస్తుత విధానాలనే కొనసాగిస్తే దేశ ప్రజలు మూక ఉమ్మడిగా విప్లవం ప్రారంభించ గలరని శ్రీ ముఖర్జీ హెచ్చరించారు.

శ్రీ ఇంద్రజిత్ గుప్తా వినియోగ వస్తువుల పరిశ్రమలను స్వాధీనం చేసుకోవాలని, విదేశీ ఋణాల చెల్లింపుపై మారిటోరియం ప్రకటించాలని, వ్యవసాయ సంపదపై పన్ను విధించాలని సూచించారు. ఇన్‌కంటాక్స్ లాభాలపై సర్‌టాక్స్‌ల సవర పెద్ద గుత్త పెట్టుబడి దారీ సంస్థలకే లాభించగలదని, ఈ బడ్జెట్‌వల్ల ధరలు పెరిగి సామాన్య మానవుని పరిస్థితి దుర్భరం కాగలదని కూడా ఆయన అన్నారు.

అయితే కాంగ్రెస్ సభ్యుడు శ్రీ యస్. కె. పి. సాల్వే కొత్త ప్రత్యక్ష పన్నులను సమర్థించారు. శ్రీ ఆర్. కృష్ణన్ (డి. యం. కె.) బంగారం కంట్రోలు చట్టాన్ని రద్దుచేయాలని, గుప్తధనం విరోధానికి తీవ్రచర్యలు గైకొనాలని సూచించారు.

ఇక రాజ్యసభలో బడ్జెట్‌పై పునః ప్రారంభమైన చర్చలో ఉభయపక్షాల సభ్యులు ప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితి కొనసాగితే ఆర్థిక పరిస్థితి అదుపు తప్పిపోవచ్చునని భయం వ్యక్తం చేస్తూ పంపిణీ విధానాన్ని క్రమబద్ధం చేయడం ద్వారా నిత్యావసర వస్తువుల ధరల తగ్గింపునకు వెంటనే చర్యలు గైకొనాలని ప్రభుత్వాన్ని కోరారు.

డాక్టర్ మాథ్యూ కురియన్ (మార్క్సిస్టు) ప్రభుత్వం బడ్జెట్‌లో ప్రతిపాదించిన రు. 125 కోట్ల మేరకు లోటు బడ్జెట్‌ను పరిమితం చేయజాలదన్నారు.

శ్రీ యస్. యస్. మారిస్వామి (డి. యం. కె.) అనుబంధ బడ్జెట్‌ల ద్వారా మరికొన్ని కొత్త పన్నులు విధించబడగలవనే భయాన్ని వ్యక్తం చేశారు.

శ్రీ బి. సి. భగవతి (కాం) మైనర్ ఇరిగేషన్‌కు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. డాక్టర్ ఆర్. కె. చక్రవర్తి (కాం) ఈ బడ్జెట్ ప్రతిపాదనలవల్ల ద్రవ్యోల్బణ ధోరణులు తగ్గవన్నారు.

ఈ చర్చలో పాల్గొనడానికి పేర్లిచ్చిన రాజ్యసభ సభ్యులు అనేకమంది సమయానికి లేనందున సభను మామూలుకంటె గంట ముందుగానే వాయిదా వేశారు.

నెలాఖరున షేక్ ముజిబ్ ఇండియా పర్యటన

న్యూ ఢిల్లీ, మార్చి 14: 195 మంది పాక్ యుద్ధ ఖైదీల సమస్యపై వచ్చే నెలలో జరగనున్న త్రైపాక్షిక సమావేశం గురించి ఇండియా, బంగ్లాదేశ్‌ల ప్రతినిధులు నేడిక్కడ చర్చలు ప్రారంభించినట్లు తెలుస్తున్నది.

ఈవిషయంలో ఈ రెండుదేశాల వైఖరి బంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్ రెహమాన్ ఈ నెలాఖరున ఇక్కడకు వచ్చి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చలు జరిపిన పిమ్మట తేలగలదు.

నేడిక్కడ వచ్చిన బంగ్లాదేశ్ విదేశాంగశాఖ తాత్కాలిక కార్యదర్శి శ్రీ ఫక్రుద్దీన్ అహమ్మద్ ఇండియా విదేశాంగశాఖ కార్యదర్శి శ్రీ కేవల్‌సింగ్‌ను కలుసుకొని మార్చి 28 నుంచి ప్రారంభం కానున్న షేక్ ముజిబ్ ఇండియా పర్యటన వివరాల గురించి చర్చించారు.

శ్రీ అహమ్మద్ వెంట బంగ్లా విదేశాంగశాఖ సీనియర్ అధికారులు కూడా వచ్చారు.

‘ద్రవ్యోల్బణం అరికట్టటానికి పటిష్టమైన చర్యలు అవసరం’

బడ్జెట్ పై రాజ్యసభ చర్చలో సభ్యుల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 14: దేశంలో అత్యవసర సరుకుల ధరలు విపరీతంగా పెరిగిపోవటంవల్ల, నేడు రాజ్యసభలో పలువురుసభ్యులు ఆందోళన వెల్లడిస్తూ, ద్రవ్యోల్బణాన్ని అరికట్టటానికి ప్రభుత్వం తీవ్ర చర్యలు గైకొనాలని విజ్ఞప్తి చేశారు.

కొత్త బడ్జెట్‌లో పన్నులు హెచ్చించని వస్తువుల ధరలు కూడా గత కొలది రోజులలో పెరిగి పోయినట్లు రాజ్యసభలో బడ్జెట్‌పై చర్చను ప్రారంభిస్తూ పాత కాంగ్రెస్ సభ్యుడు శ్రీ రామ్‌సహాయ్ విమర్శించారు. జాతీయం అయిన బ్యాంకులలో ఉద్యోగులు తమ విధుల పట్ల పూర్వం చూపినంత శ్రద్ధ చూపటం లేదని ఆయన అన్నారు.

ఈ ఆర్థిక సంవత్సరంలో బడ్జెట్‌లోని లోటు మొత్తం రు.125 కోట్లకు మించకుండా చూడాలని శ్రీమనూభాయిషా (కాంగ్రెస్) హెచ్చరించారు. ఆర్థికమంత్రి శ్రీ చవన్ ఒకవైపున ద్రవ్యోల్బణం తీవ్రతరం కాకుండాను మరొకవైపున అభివృద్ధి కార్యక్రమాలు కుంటుపడకుండాను, కూడాలగిన చర్యలు గైకొంటున్నారని శ్రీ షా ప్రశంసించారు.

వచ్చే కొద్ది మాసాలలో ప్రభుత్వం పటిష్టమైన చర్యలు గైకొనక పోయినట్లయితే, ఆర్థిక రంగంలో పరిస్థితి చేయి దాటిపోయే ప్రమాదం ఉన్నదని కమ్యూనిస్టుసభ్యుడు శ్రీ ఎన్.జి. సర్దేశాయ్ హెచ్చరించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న లోపభూయిష్టమైన ఆర్థిక విధానాల ఫలితంగానే ధరల పెరుగుదల ఏర్పడుతున్నదని ఆయన అన్నారు.

బడ్జెట్ ప్రతిపాదనలు వాస్తవికదృక్పథంతో లేవని, డి.యు.కె. సభ్యుడు శ్రీ జి.అప్పన్ విమర్శించారు. బంజరు భూములన్నిటినీ సాగులోనికి తెచ్చి వ్యవసాయోత్పత్తిని అధికం చేయటానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలని ఆయన సూచించారు.

గుజరాత్ ప్రజలకు మద్దతుగా ప్రతిపక్షాల బహిరంగ సభ

న్యూఢిల్లీలో 15 వ తేదీన

న్యూఢిల్లీ, మార్చి 14: రాష్ట్ర శాసనసభను రద్దుచేయాలని గుజరాత్ ప్రజలు చేస్తున్న ఆందోళనకు మద్దతు ప్రకటిస్తూ 15 వ తేదీన న్యూఢిల్లీలో బహిరంగసభ జరపాలని స్వతంత్ర, సోషలిస్టుపార్టీ, భారతీయ క్రాంతిదళ్, పాత కాంగ్రెస్ పార్టీల నాయకులు నేడిక్కడ నిర్ణయించారు.

ఆచార్య జె. బి. కృపలానీ యీ బహిరంగ సభకు అధ్యక్షత వహిస్తారు. పై రాజకీయ పక్షాల నాయకులు శ్రీ పీలూమోడీ, శ్యాంలాల్ యాదవ్, బి. ఎన్. మండల్, సుహోసేర్ త్యాగి, శ్రీమతి సుచేతా కృపలానీ, శ్రీ సికిందర్ భక్త నేడిక్కడ సమావేశమై పై నిర్ణయం గైకొన్నారు.

తిరుపతివద్ద బస్సు ప్రమాదంలో స్త్రీ మృతి

టూరిస్టు బస్సు బోల్తాపడి 20 మందికి గాయాలు

తిరుపతి, మార్చి 14. తిరుపతి వద్ద నేడు తెల్లవారు జామున సంభవించిన మరొక బస్సు ప్రమాదంలో ఒక స్త్రీ మరణించింది, 20 మంది యాత్రికులు గాయపడ్డారు.

తిరుపతినుంచి విజయవాడకు వెళుతున్న ఒక టూరిస్టు బస్సు తిరుపతి — రేణిగుంట రోడ్డుపై ఈ ప్రమాదానికి లోనైంది. వేగంగా వెళుతున్న ఈబస్సు తల్లక్రిందులైన ఫలితంగా నల్గొండ జిల్లా హుజూర్ నగర్‌కు చెందిన గురవమ్మ అనే 65 ఏళ్ళ స్త్రీ వెంటనే మరణించింది. 20 మంది గాయపడ్డారు. వారిలో కొందరికి బలమైన గాయాలు తగిలాయి.

బస్సు డ్రైవర్ పారిపోగా, క్లీనర్ పోలీసులకు లొంగిపోయాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

తిరుపతివద్ద ఇటీవలికాలంలో జరిగిన బస్సు ప్రమాదాలలో ఇది వాల్గవది.

కర్నాటక అసెంబ్లీ నుండి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

బెంగుళూరు, మార్చి 13 మైసూరులో ఇటీవల జరిగిన ఒక సంఘటనపై శ్రీ చెన్న బసప్ప అసంతృప్తి కరమైన ప్రకటన చేసినందుకు ముగ్గురు ఇండిపెండెంట్ సభ్యులు తప్ప ప్రతిపక్షాలకు చెందిన మిగిలిన సభ్యులందరు నేడు కర్నాటక శాసనసభ నుండి వాకౌట్ చేశారు.

మార్చి 2 న జరిగిన కాంగ్రెసు బహిరంగ సభలో ప్రదర్శన జరిపిన విద్యార్థులను పోలీసులు కొట్టారని ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

శ్రీ చెన్నబసప్ప ఒక ప్రకటనలో ఈ ఆరోపణను ఖండించారు. అరెస్టయిన ప్రదర్శకులు పోలీసులపై ఎటువంటి ఫిర్యాదును తెలుపలేదని కూడా ఆయన తెలిపారు.



తక్కువ ఇంధనాన్ని వినియోగించుకోడానికి ఎక్కువ మార్గాలను పొందండి. లూకాస్-టివియస్ డిస్ట్రిబ్యూటర్‌ను అమర్చండి

అనుకూలవంతమైన కంబస్టన్, అతి ఖచ్చితమైన ఇగ్నిషన్ టైమింగ్ మరియు అత్యధికమైన శక్తివలన ఎంతో ఇంధనపు పొదుపు — ఇదే లూకాస్-టివియస్ మీకు ప్రసాదించేది ... అనేక విధాల ఒకే విధంగా కాదు.

రోటార్ ఆర్మ్ మరియు కవరు స్పార్క్ శక్తిని వృధా పోనీయకుండా సరి సమానమైన స్పార్కింగ్‌ను కలిగిస్తుంది. ఇవి ఇంధనపు శక్తి ఎంత మాత్రము వృధా పోనీయకుండా నిరంతరమైన అధిక వోల్టేజీలను తట్టుకోడానికి ప్రత్యేకముగా డిజైను కావింపబడి విశిష్టకరమైన లోహములతో తయారు చేయబడినవి. కాంటాక్ట్ బ్రేకర్ మరియు కండెన్సరు విధానము ప్రతి నిమిషము 5,000 పైగా శక్తివంతమైన స్పార్క్‌లను తప్పదే జనింప చేయడంవల్ల ఇంధనము వృధాగాపోదు.



విధానాన్ని అభివృద్ధి చేయడానికి ప్రత్యేకంగా అంతే నాంకేతికంగా జనింప చేయబడింది. దీని ఫలితంగా ప్రతీ ఇతర విభాగము అంత బాగానూ పని చేస్తుంది. అందుచేతనే లూకాస్-టివియస్ డిస్ట్రిబ్యూటర్ యొక్క ముఖ్యమైన విడి భాగాల సక్రమ నిర్వహణ అత్యంత ప్రాముఖ్యమైనది. వీటిలో ఏ ఒక్కటైనా ఫిరాయించవలసి వస్తే మాత్రము, ఎప్పుడూ అసలైన లూకాస్-టివియస్ విడి భాగాలనే ప్రత్యేకించి అడగండి. ప్రతీ విడి భాగమూ కూడా తయారీలో ఏవైన ఏర్పడే లోపాలకు విస్తృతమైన 6 మాసాల గ్యారంటీతో ఉంటుంది.

అనేక విధాలుగా ఇంధనాన్ని పొదుపుచేయండి—లూకాస్-టివియస్ డిస్ట్రిబ్యూటర్‌తో

లూకాస్-టివియస్ డిస్ట్రిబ్యూటరు పూర్తి ఇగ్నిషన్

లూకాస్-టివియస్ లిమిటెడ్ పాడి, మద్రాసు 600050

అమ్మకము మరియు సర్వీసు:

లూకాస్ ఇండియన్ సర్వీస్ లిమిటెడ్
మద్రాసు-బొంబాయి-కలకత్తా-న్యూఢిల్లీ-బెంగళూరు.

టివి సుందరం అయ్యంగారు అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్, మదురై మరియు వారి ఇతర బ్రాంచిలు.

సుందరం మోటార్స్ వారి ఇతర బ్రాంచీలు.

మద్రాసు ఆటో సర్వీసు, వారి ఇతర బ్రాంచీలు.

మీరి అనుమతి పొందిన డీలర్లు.

LUCAS-TVS
లూకాస్-టివియస్

ఆటో ఎలక్ట్రికల్ ప్రొడక్టులు. అభివృద్ధి పరచబడిన పనితనం మీ బండికి. అధిక పరచబడిన పొదుపు ఏవాకం.

ఏవాకం ఉచితము!

లాభదాయకంగా మీ బండ్లను నిర్వహించుకొనే విధానాన్ని వివరించే చిన్న పుస్తకము.

నేడే వీరికి వ్రాయండి:

లూకాస్ ఇండియన్ సర్వీసు లిమిటెడ్,
9 పటుల్లా రోడ్డు,
మద్రాసు 600002



SAA/LTVS/1297 TEL

మీకు కనుమరుగయ్యే
కొన్ని మలుపులు

మీకు కార్టన్, కార్డు బోర్డుతో చేసిన ఒక డబ్బా మాత్రమే. కాని మాకు మాత్రం యీ డబ్బాని చేసే ముందున్న దాని యొక్క స్థితి చాలా మహత్తరమైనది. వేర్వేరు ఉపయోగాలకోసం దీనిలో ఉండవలసిన వీలు, ఎప్పుడూ మారని సమానత, గట్టిదనం, యీ గుణాలు. వీట్లవలన దీనిపై ప్రచురింపబడే సమాచారం స్పష్టంగా ఉంటుంది. ఉదాహరణకు మా క్రాఫ్ట్ బోర్డు.

వెస్ట్‌కోస్ట్ పేపర్
పేరెన్నికగన్న శ్రేష్టతకోసం

ULKA-WCP-4 TEL

బొంబాయి ఆఫీసు: శ్రీనివాస్ హవుస్, హెచ్. సోమానీ మార్గ్, బొంబాయి—400001 మిల్లులు: దాండేలి, ఉత్తర కెనరాజిల్లా (కర్నాటక)

డిస్ట్రిబ్యూటర్లు: ఆర్. సి. అండ్ కో "ఏజన్సీ" 107, ఎన్.ఎస్.సి. బోసురోడ్, మద్రాసు-600001; ది సెంట్రల్ ఇండియా పేపర్ సప్లయింగ్ కో, 4-6-478, ఎనమియాబజార్, హైదరాబాద్-500027.







Printed and Published by K. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Publishers at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ No. H/VJ-36

సంపూర్ణ ఆరోగ్యం పొందండి
నరముల బలహీనతకు శుక్ల నష్ట మునకు, శీఘ్రస్ఖలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
డా. రాయ్
గుహ్యరోగముల నివారణ నిపుణులు.
అలంకార్ టాకీసు ఎదుట,
గాంధినగరం, విజయవాడ—3.
సంప్రదించు వేళలు. ఉ. 8 మండి రాత్రి 9—30 వరకు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు కింకర

సంపుటి : 39 సంచిక : 73 విజయవాడ 16-3-1974 శనివారం 4 పేజీలు 20 పైసలు

68 సం॥ గా దేశఖ్యాతిగాంచిన నారసింహలేహ్యము
సాలామిస్త్రీ, సఫేదామిస్త్రీ, రజితము, కుంకుమపువ్వు, మొ. ఆనేక వస్తుసముదాయము. అన్ని విధములైన బలహీనతలను పోగొట్టి పుష్టి, పటుత్వము, మిక్కిలి బలము కలిగించుటలో అత్యుత్తమ మైనది. 220 గ్రా. డబ్బా రు. 6.25. పోస్టేజి అదనము.
పి. శి. ఏ. అండ్ కో., పెరిదేపి, ప్రకాశంజిల్లా
పెద్ద క్యాటలాగు, వైద్య సలహా ఉచితము. విజ్ఞప్తిలు యివ్వబడును.

విద్యుచ్ఛక్తి వినియోగంపై ఆంక్షలు ఏప్రిల్ 15 వరకుమాత్రమే అమలు

ముఖ్యమంత్రి ప్రకటన: ఎరువుల పంపిణీ స్వాధీనం పథకానికి నేడే మంత్రివర్గం తుదిరూపం

హైదరాబాద్, మార్చి 15: విద్యుచ్ఛక్తి వినియోగంపై ప్రస్తుతం విధించిన కోత తాత్కాలికమైనదనని వచ్చే ఏప్రిల్ 15వ తేదీవరకు మాత్రమే కోత అమలులో వుండగలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ప్రకటించారు.

ఎరువుల వాణిజ్యం, పంపిణీల స్వాధీనానికి సంబంధించిన యంత్రాంగం గురించి, ఇతర వివరాల గురించి తుదిరూప మివ్వడానికి రాష్ట్ర మంత్రివర్గం రేపు సమావేశమవుతున్నట్లు కూడా ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు.

శాసనసభ సమావేశం మార్చి 18 నకలలో పోటీ చేసే కాంగ్రెసు అభ్యర్థులను తాను ప్రారంభం కాగలదని, మార్చి నెలాఖరు వరకు పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వేంకట నారాయణ సమావేశం కొనసాగుతుందని, ముఖ్యమంత్రి కలిసి త్వరలోనే నిర్ణయించ గలమని ముఖ్య తెలియజేశారు. బడ్జెట్‌కు బదులుగా "ఓట్ మంత్రి చెప్పారు. శ్రీ రత్నసభాపతి కాంగ్రె ఆన్ అక్కౌంట్" ను ఈ సమావేశంలో ప్రతి సులో చేరుతున్నారా ? పార్టీ టిక్కెట్ కొరకు పాదించనున్నట్లు ఆయన చెప్పారు. దరఖాస్తు చేసినమాట వాస్తవమేనా అని ప్రశ్నించగా, "చూద్దాం" అని మాత్రమే ముఖ్యమంత్రి అన్నారు.

ఇప్పటివరకు ప్రత్యేక రాష్ట్రవాదులైన కొందరు శాసనసభ్యులు కాంగ్రెసులో చేరడానికి నిర్ణయించుకొనడం పట్ల ముఖ్యమంత్రి హర్షం వెల్లడించారు. పూర్వం ప్రత్యేక రాష్ట్రవాదులైన ఎన్. జి. ఓ. లు, విద్యార్థులు, లాయర్లు, వాణిజ్య వేత్తలు కూడా రాష్ట్ర సమైక్యత కొరకు కృషిచేయగలమని వాగ్దానం చేసినట్లు శ్రీ వెంగళరావు వెల్లడించారు.

ఆంధ్ర ప్రాంతంలోని వేర్పాటు వాదుల విషయం ఏమిటని ఒక విలేఖరి ప్రశ్నించగా, "ఆంధ్ర ప్రాంతంలో వేర్పాటువాదు లంటూ వున్నారా ?" అని ముఖ్యమంత్రి అన్నారు.

శాసనసభకు వచ్చేనెలలో జరుగనున్న ఉప ఎన్నిశాసనసభలో 48 మంది ఇండిపెండెంట్ సభ్యులు శాసనమండలిలో ఐదుగురు సభ్యులు కాంగ్రెసులోచేరడానికి అనుమతి కోరుతున్నారని ముఖ్యమంత్రి వెల్లడించారు. శాసనసభ సమావేశం ముగిసిన అనంతరం వారి దరఖాస్తులను పరిశీలించి, కాంగ్రెసు పార్టీలో చేర్చుకుంటామని ఆయన తెలియజేశారు.

తెలంగాణా అభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా నియమితులైన శ్రీ ఎన్. జగన్నాథరావు, డిప్యూటీ స్పీకర్ పదవికి త్వరలోనే రాజీనామా సమర్పించ గలరని, ఆ తర్వాత కొత్త డిప్యూటీ స్పీకర్ ఎన్నిక జరుగుతుందని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ప్రధాని ఆంధ్రప్రదేశ పర్యటనకు తేదీ ఇంకా నిర్ణయం కాలేదని ముఖ్యమంత్రి అన్నారు.

ఏప్రిల్ 15 వరకుమాత్రమే విద్యుచ్ఛక్తిలో కోత

విద్యుచ్ఛక్తి వినియోగంలో విధించిన కోత తాత్కాలికమైనదేనని, ఏప్రిల్ 15 వరకు మాత్రమే అమలులో ఉంటుందని ముఖ్యమంత్రి అన్నారు. తరచుగా విద్యుచ్ఛక్తి సరఫరాకు అంతరాయం వలన పంపుసెట్ల ద్వారా నీటి సరఫరా ఆగిపోయి పంటలు దెబ్బతింటున్నాయని రైతులు ఫిర్యాదు చేస్తున్నారని, ఈ ఇబ్బంది లేకుండా పంటలకు నీటి సరఫరా కొనసాగడం కోసమే విద్యుచ్ఛక్తి వినియోగంలో కోత విధించి క్రమబద్ధం చేయడం జరుగుతున్నదని ముఖ్యమంత్రి వివరించారు.

ఈ నెలాఖరు నాటికి కొత్తగూడెం థర్మల్ స్టేషన్ నుండి మరి 110 మెగావాట్లు విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆస్తుల అమ్మకంలో ఇబ్బందులు తొలగింపు

పట్టణ ప్రాంతాలలో గృహనిర్మాణం, ఆస్తుల అమ్మకం, మొదలైన వాటిలో ప్రోషధాల వలన ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందుల తొలగింపునకు ప్రభుత్వం చర్యలు గైకొనగలదని ముఖ్యమంత్రి హామీ యిచ్చారు. పెట్రోలు కొరత నివారణకు కూడా ప్రభుత్వం చర్యలు గైకొన్నదని ఆయన తెలియజేశారు.

మంత్రివర్గ విస్తరణకు తేదీ ఏమీ నిర్ణయించ లేదని, పరిస్థితులను బట్టి జరుగుతూ ఉంటుందని, శ్రీ వెంగళరావు అన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి జిల్లాస్థాయి సంఘాలు

రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధికి ఎదురవుతున్న అవరోధాలను పరిష్కరించడానికై ప్రభుత్వం జిల్లా స్థాయి సంఘాలను నియమించినట్లు, ముఖ్యమంత్రి తెలియజేశారు. ఈ సంఘాలు ఆయా జిల్లాలలోని పారిశ్రామికులకు తోడ్పడతాయని ఆయన అన్నారు.

ఈ సంఘాలకు జిల్లా కలెక్టర్లు అధ్యక్షులుగా వ్యవహరిస్తారు. ఇతర అధికారులతో బాటు జిల్లా కేంద్ర పట్టణం మునిసిపల్ కమిషనర్, టవున్ ప్లానింగ్ ఆఫీసర్‌లు కూడా ఈ సంఘాలలో సభ్యులుగ ఉంటారు. కృష్ణా జిల్లాలో మాత్రం మచిలీపట్నానికి మారు, విజయవాడ మునిసిపల్ కమిషనర్ టవున్ ప్లానింగ్ ఆఫీసరులు ఈ సంఘంలో సభ్యులుగా ఉంటారు.

ఢాకాలో అవామిలీగ్ నాయకుని హత్య

ఢాకా, మార్చి 15 ఇక్కడికి ఎనిమిది కిలోమీటర్ల దూరంలోని మిల్‌పూర్ పోలీసు స్టేషనువద్ద నిన్నరాత్రి కొంతమందిసాయుధ దుండగులు అధికార అవామీలీగ్ నాయకుడు శ్రీ అబ్దుల్ మన్నన్‌ను కాల్చిచంపి మరో ఇద్దరిని గాయపరచినట్లు ఇక్కడికి సమాచారం అందినది కావుర్ఘాహ్ గ్రామంలో కొంతమంది దుండగులు శామర్ఘాహ యూనియన్ ఛైర్మన్ శ్రీ నూరుల్ ఇస్లామ్‌ను మార్చి 13 న కాల్చిచంపినట్లు కూడా వార్తలు అందినవి.

తాజా వార్త:

గుజరాత్ అసెంబ్లీ రద్దు

అహమ్మదాబాద్, మార్చి 15: గుజరాత్ శాసనసభను నేటి రాత్రి రద్దు చేశారు.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నేటి సాయంత్రం ఢిల్లీలో సమావేశమై గుజరాత్ పరిస్థితిని సమీక్షించినపిమ్మట ఈ నిర్ణయం గైకొన్నట్లు తెలిసింది.

శ్రీ మురార్జీదేశాయి బరువు తగ్గుదల

అహమదాబాద్, మార్చి 15: గుజరాత్ రాష్ట్ర శాసనసభను రద్దు చేయాలని కోరుతూ గత ఐదురోజులుగా నిరాహార దీక్షజరుపుతున్న శ్రీ మురార్జీదేశాయి నేడు ఏడున్నరపౌన్లు బరువుతగ్గారు. శ్రీ దేశాయి కొంత బలహీనంగా కనిపిస్తున్నప్పటికీ ఉల్లాసంగానే ఉన్నారు.

సహకారసంస్థలద్వారా మరింతగా నిత్యావసర వస్తువుల పంపిణీ

ప్రభుత్వ విధానంపై శ్రీ ఫక్రుద్దీను ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 15 : ఆహార ధాన్యాల సేకరణ, పంపిణీ, మొదలైన కార్యక్రమాలలో సహకారసంస్థలకు ప్రముఖ స్థానం ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ ఆలీ అహమద్ నేడు తెలియ జేశారు. వర్షాభావం మొదలైన కారణాలవలన పంటలు దెబ్బతిని కొరత ఏర్పడినప్పుడల్లా ఆహార ధాన్యాల ధరలను విపరీతంగా హెచ్చిస్తున్నారని శ్రీ ఫక్రుద్దీన్ నేడు సహకార సంస్థల ద్వారా వినిమయదారులకు సౌకర్యాల"పై చర్చలకై జాతీయ సహకార సంఘం ఏర్పాటు చేసిన సమావేశాన్ని ప్రారంభిస్తూ ఉపన్యసించారు.

"రవాణా సౌకర్యాలకు అంతరాయం కలిగినప్పుడు కూడా ఆహార ధాన్యాల ధరలను హెచ్చిస్తున్నారు. కనుక అత్యవసర సరుకుల పంపిణికై సామాజిక శ్రేయోసాధన లక్ష్యంతో పనిచేసే పంపిణీ యంత్రాంగం అవసరం. ఈ కార్యక్రమం నిర్వహించటానికి సహకార సంఘాలే తగిన సంస్థలు" అని వ్యవసాయ మంత్రి అన్నారు.

ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సహకార సంస్థలు పటిష్టం కావటం అవసరమని శ్రీ ఫక్రుద్దీన్ ఉద్ఘాటించారు. ఈ సంస్థలక్కు ప్రారంభదశలో ప్రభుత్వం తోడ్పడినప్పటికీ, క్రమంగా ఇవి ఆర్థికంగా పటిష్టం అయి స్వావలంబన సాధించుకోవాలనిఆయనఅన్నారు.

ఐదవ ప్రణాళికాకాలం ముగిసేనాటికి సహకార సంస్థలు దేశం మొత్తం మీద దాదాపు రు. 600 కోట్ల మేరకు వాణిజ్యం నిర్వహించవలసి ఉంటుందని శ్రీ ఫక్రుద్దీన్ అన్నారు.

ముందు ముందు దేశ ఆర్థిక వ్యవస్థలో సహకార సంస్థలు అత్యంత కీలకమైన పాత్రను నిర్వహించవలసి ఉంటుందని జాతీయ సహకార సంఘం సంయుక్త కార్యదర్శి శ్రీ వి. పి. సింగ్ అన్నారు.

చలే-చల్తే



అయ్యా! మీ పుస్తకంచూస్తే మిమ్మల్ని దేశబహిష్కారం చేయదగిన అంశం ఏదీ కనబడలేదు, కనుక మిమ్మల్ని పశ్చిమ జర్మనీ పంపలేకపోతున్నాము.



విజయవాడలో పి. డబ్ల్యు. డి. మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు తృతీయ ఆంధ్రరాష్ట్ర ఎడ్ల పందాలను ప్రారంభించినప్పటి చిత్రం

కేంద్రఉద్యోగుల డి. ఏ. పెరిగే సూచన

న్యూఢిల్లీ, మార్చి 15 కేంద్రప్రభుత్వోద్యోగుల కరువు భత్యాన్ని ప్రభుత్వం త్వరలోనే తిరిగి హెచ్చించవచ్చు. లోగడ నెలకు 900 వరకు జీతం లభించే ఉద్యోగులందరికీ జనవరి ఒకటినుండి నుర్కిత ఇరువు భత్యం హెచ్చించడం జరిగింది.

జీవనవ్యయ సూచిక పాయింట్లు ఇంకా పెరిగిన దృష్ట్యా కేంద్ర సిబ్బందికి కరువు భత్యాన్ని మరికొంత హెచ్చించే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ఆర్థికశాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ నేడు లోక్‌సభలో వ్రాతపూర్వకంగా తెలియజేశారు.

రాష్ట్రశాసనసభ ఉపఎన్నికలలో జనసంఘ్ పోటీ

హైదరాబాద్, మార్చి 15 రాష్ట్ర శాసనసభకు ఏప్రిల్‌లో జరుగనున్న ఉప ఎన్నికలలో రెండుసీట్లకు భారతీయ జనసంఘ్(ఆంధ్రప్రదేశ్, ఆంధ్ర, తెలంగాణా లనుండి పోటీ చేయాలని నిర్ణయించినది.

పార్లమెంటరీబోర్డు సభ్యులు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శాసనసభ్యులు నిన్న ఇక్కడ సమావేశమై మార్చి22లోగా అభ్యర్థులను ఎన్నుకోడానికిఒకఉపసంఘాన్ని ఏర్పాటుచేశారు.

సర్కార్ జిల్లాలనుండి రాష్ట్ర శాసన మండలికి జరిగే ఎన్నికలకు మూడు పట్టభద్ర నియోజకవర్గాలనుండి కూడాజనసంఘ్ పోటీ చేస్తుందని ఈ సమావేశంలో నిర్ణయించారు.

థర్మల్ కేంద్రాలకు బొగ్గు సరఫరాకు చర్యలు

లోక్‌సభలో శ్రీ మాలవీయ హామీ

న్యూఢిల్లీ, మార్చి 15: దేశంలోని థర్మల్ కేంద్రాలు బొగ్గు కొరత ఫలితంగా మూతపడే ప్రమాదం లేదని ఉక్కు, గనుల వ్యవహారాల మంత్రి శ్రీ కె. డి. మాలవీయ నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు. థర్మల్ విద్యుత్కేంద్రాలకు బొగ్గును రవాణా చేయటానికి ప్రభుత్వం సాధ్యమైనన్ని చర్యలు గైకొంటున్నదని శ్రీ మాలవీయ నేడు ఒక సావధాన తీర్మానానికి సమాధానం మిస్తూ హామీ ఇచ్చారు.

బొగ్గు నుపోడలలోసముద్రమార్గం ద్వారా రవాణా చేసే విషయాన్ని కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ మాలవీయ వెల్లడించారు.

1973—74లో గనుల నుండి బొగ్గు ఉత్పత్తి పెరిగినప్పటికీ సరఫరా పరిస్థితి మాత్రం ఏమంత సంతృప్తికరంగా లేదని శ్రీ మాలవీయ అంగీకరించారు. వివిధ ప్రాంతాలకు బొగ్గును నిరంతరాయంగా సాధ్యమైనంత ఎక్కువగా రవాణా చేయుటానికి రైల్వేశాఖ కృషిచేస్తున్నదని, కాని, రైల్వేలలో సిబ్బంది తరచుగా ఆందోళనలు, సమ్మెలు మొదలైనవి జరుపుతున్న ఫలితంగా రవాణాకు అంతరాయం కలుగుతున్నదని శ్రీ మాలవీయ వివరించారు.

శ్రీ మాలవీయ రైల్వేమంత్రిని, రైల్వే మంత్రి శ్రీ మాలవీయను, ప్రశంసించుకుంటున్నారని, కాని మధ్యలో దేశ ప్రజలు ఇబ్బందుల పాలవుతున్నారని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ వసంత్‌సాదే అన్నారు. ప్రతి మంత్రికూడా, తన్ను లోపిరికమైనా కార్మికులుచే వాద్యకారణాల్లింతడం పట్ల శ్రీ సాదే విచారం తెలియ జేశారు.

జాతీయం అయిన బొగ్గుగనుల నిర్వహణ లోపభూయిష్టంగా ఉన్నదని పాతకాంగ్రెస్ సభ్యుడు శ్రీ ప్రసన్న మెహతా విమర్శించారు.

బొగ్గుసరఫరాల అవకతవకలపై పార్లమెంటరీ కమిటీ ఒకటి దర్యాప్తు జరపాలని శ్రీ ఎస్. ఎం. బెనర్జీ చేసిన సూచననుమంత్రి తిరస్కరించారు.

అటోల్ దీవిలో మరొక అమెరికన్ స్థావరం

రక్షణశాఖ మాజీ అధికారుల వెల్లడి

వాషింగ్టన్, మార్చి 5 సోవియట్ రష్యాలో పోటీకై హిందూమహాసముద్రంలోని అటోల్ దీవిలో బ్రహ్మాండమైన నౌకా, వైమానిక స్థావరం నెలకొల్పడానికి అమెరికా ప్రభుత్వం నిశ్చయించిందని ఇద్దరు మాజీసైనికాధికారులు నిన్న వెల్లడించారు. ఈ స్థావరంలో అత్యంత శక్తివంతమైన నౌకలు, విమానాలు, జలాంతర్గాములు ఉంచుటమే అమెరికా లక్ష్యమని వీరు ప్రకటించారు.

అటోల్ స్థావరం పోలారిస్ సబ్‌మెరైన్‌లకు, అత్యంత శక్తివంతమైన రాకెట్‌లను ప్రయోగించగల ట్రైడెంట్ జలాంతర్గాములకు స్థావరంగా ఏర్పాటుచేయాలని అమెరికా ప్రభుత్వం సంకల్పించిందనడం సుస్పష్టమే, అని పూర్వంమధ్యధరాసముద్రంలో అమెరికన్ ఆరవ నౌకాదళానికి అధిపతిగా పనిచేసిన రియర్ అడ్మిరల్ లారోక్ అన్నారు.

ఆటోల్‌దీవులోసబ్‌మెరైన్‌లకు, నౌకలక్కు కూడా ఒక పెద్ద స్థావరం ఏర్పాటుచేయాలని అమెరికాసైన్యాధిపతులసంయుక్తమండలి భావిస్తున్నట్లు పూర్వం రక్షణశాఖలో నిపుణుడుగా పని చేసిన డాక్టర్ ఎరల్ రావనాల్ తెలియజేశారు.

ప్రతినిధుల సభ దక్షిణాసియా వ్యవహారాల ఉపసంఘం ముందు నిన్న సాక్ష్యమిస్తూ వీరు ఈ విషయాలను వెల్లడించారు.

డిగోగార్షియా ద్వీపంలో స్థావరానికి తోడుగా అటోల్‌లో మరొక స్థావరం ఏర్పాటు చేయటమే అమెరికా రక్షణశాఖ లక్ష్యమని సుస్పష్టం అవుతున్నదని అడ్మిరల్ లారోక్ అన్నారు.

డిగో గార్షియాను కూడా క్రమంగా అతి కీలకమైన స్థావరంగా చేయవలసి వస్తుందని ఆయన అన్నారు.

రు. 50 నోటు ప్రవేశపెట్టడానికి ప్రభుత్వ యోచన

న్యూఢిల్లీ, మార్చి 15: ప్రభుత్వం 50 రూపాయల కరెన్సీ నోటును ప్రవేశపెట్టాలని యోచిస్తున్నట్లు ఆర్థిక శాఖ స్టేట్‌మంత్రి శ్రీ కె. ఆర్. గణేష్ లోక్‌సభలో నేడు తెలియజేశారు.

అయితే ఈ నోటుని ఈ సంవత్సరం ప్రవేశపెట్టబడుతుందా అనే విషయం చెప్పడం కష్టమని ఆయన అన్నారు.

వృత్తికి ప్రాధాన్యమిచ్చే జాతీయ విద్యావిధానం

వివిధ విద్యాస్థాయిలలో పూర్తి సమన్వయం అవసరమని హైదరాబాద్‌సదస్సులో గవర్నర్ సూచన

హైదరాబాద్, మార్చి 15: విద్యకు సంబంధించి వివిన్న దశల మధ్య సంపూర్ణ సమన్వయం అత్యంత అవసరమని, వృత్తికిప్రాధాన్య మిచ్చే జాతీయ విద్యావిధానాన్ని రూపొందించాలని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడు సూచన చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఏర్పాటయిన మూడు రోజుల విద్యా విషయక సదస్సుకు గవర్నరు ప్రారంభిస్తూ శ్రీ దేశాయ్ భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించిన అప్పటినుండి ఎన్నిప్రయోగాలుజరిపినప్పటికీ, దేశానికి తగిన విద్యా విధానాన్ని రూపొందించలేక పోయామని విచారం వెలి బుచ్చారు. ప్రాథమిక, ఉన్నతర విద్యా దశల మధ్య పూర్తి సమన్వయం ఉండాలని, విద్యాసంస్థలలో బోధించే విద్య అవిచ్ఛిన్నంగా ఉండాలని దేశాయ్ ఉద్ఘాటించారు. జాతీయ విద్యావిధానాన్ని రూపొందించడానికిప్రభుత్వం అనేక కమిషన్లను ఏర్పాటు చేసింది. కాని తనకు అనువుగా వుంటేసిఫార్సులను మాత్రమే ఆ నిర్దిష్టకాలంలో ప్రభుత్వము అమలు జరుపుతూ వచ్చిందని, కమిషన్ల సిఫార్సులను సమగ్ర పథకంగా తీసుకోవాలని, దీర్ఘకాలంపాటు, సమగ్రంగా పరిశీలనలు జరిపిన కొఠారి కమిషన్ సిఫార్సులను ఆమోదించాలని గవర్నర్ అన్నారు.

యూనివర్శిటీ స్థాయిలో నిర్ణీతమైన అడ్మిషన్లు మాత్రమే ప్రవేశ పెట్టాలని సూచిస్తూ, విద్యా బోధన ప్రాంతీయభాషలో జరగాలని, హిందీ, ఇంగ్లీషులను అనుసంధాన భాషలుగా అభివృద్ధి చేయాలని గవర్నర్ అన్నారు. ప్రీప్రైమరీ నుండి యూనివర్శిటీ విద్య వరకు వివిధ స్థాయిలలో సమన్వయ మహకారాలను వృద్ధి చేసుకోవలసిన ఆవశ్యకత ఎంతయినావున్నదని గవర్నర్‌అన్నారు. వర్తమాన విద్యావ్యవస్థలో ఎక్కడో ఏదో లోపం ఉంది. పదేపదే జరిపే ప్రయోగాల ఆధారంగా నిర్మించిన ఈ వ్యవస్థలో సమన్వయంలో లోపించింది అని అన్నారు.

సమగ్ర విద్యాబిల్లు: విద్యామంత్రి వెల్లడి

సమగ్రమైన విద్యా విషయక బిల్లు ప్రతిపాదన స్థాయిలో వున్నదని, సదస్సులో చేసిన సూచనలు ఈ బిల్లు మెరుగైనదిగా రూపొందించడంలో దోహదం చేయగలవని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చెప్పారు.

పాఠశాల, కాలేజి విద్యాస్థాయిలలో కుటుంబ నియంత్రణను సార్వత్రికంగా చేయాలని ఆయన సూచించారు.

ప్రభుత్వము, ప్రైవేటు యాజమాన్యాల ఆజ్మాయిషీలోని విద్యాసంస్థలలో అవకతవకలు రాకుండా చూడడానికి ఒక జాయింట్ డైరెక్టరు ఆధ్వర్యాన అదనపు సిబ్బందిని ఏర్పాటు చేసే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది. విద్యా సంస్థలు అనుసరించడానికి నిర్దేశిత సూత్రాల కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు ఆయన చెప్పారు.

విద్యాసంస్థలకు యిస్తున్న గ్రాంట్లను సద్వినియోగం చేయాలని విద్యాసంస్థలలో సాంస్కృతిక తదితర కార్యక్రమాలకు ప్రాధాన్యము యివ్వాలని శ్రీ కృష్ణారావు అన్నారు.

విద్యాశాఖ డైరెక్టరు శ్రీ వి. రామచంద్రన్ మాట్లాడారు.

టెహరాన్ వద్ద విమానప్రమాదం

37 మంది మృతి

టెహరాన్, మార్చి 15: న్యూఢిల్లీనుంచి కోపెన్ హాగన్ వెళుతున్న డేనిష్‌విమానం ఒకటి నేడిక్కడ ఇంధనం నింపుకొని బయలుదేర బోతుండగా అకస్మాత్తుగా పేలిపోయి, అందులోని 96 మందిలో 37 మంది మరణించినట్లు ఇరాన్‌వార్తాసంస్థ ప్రకటించింది.

ఈ ప్రమాదంలో 42 మంది గాయపడ్డారు.

ఈ విమానంలో 94 మంది ప్రయాణికులు, నలుగురు సిబ్బంది వున్నారని, మృతుల సంఖ్య ఇంకా అధికార పూర్వకంగా తెలియలేదని విమానాశ్రయాధికారులు తెలిపారు.

"డబ్బుకోసమా మీ చింత?"
"నాకు లేదు సుమండి



డబ్బుకోసమేనా మీ చింత ?
మార్గదర్శి ఉన్నది మీ చెంత !

మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
సెంట్రల్ ఆఫీసు: అబిడ్ సెంటర్, హైదరాబాద్
బ్రాంచీలు: హైదరాబాద్, సికింద్రాబాద్, వరంగల్, విజయవాడ, గుంటూరు, కర్నూలు, నెల్లూరు రాజమండ్రి, కాకినాడ, విశాఖపట్నం

మార్గదర్శి సభ్యులకు డబ్బుగురించి చింత వుండదు. మీరుకూడా వారిలాగానే నిశ్చింతగా ఉండవచ్చు. మీ వీలునుబట్టి, నిర్ణీత కాలపరిమితులలో, తెలివిగా పొదుపు చేయండి. అత్యవసర సమయంలో కోరిన వెంటనే కావలసిన మొత్తం పొందండి. ఏ పద్ధతిలో అయినా, మార్గదర్శిలో మీరు పొందే డివిడెండ్ల మూలంగా, మీకులాభం చేకూరుతుంది. ఎంతో మంచి పద్ధతి. ఏమంటారు? కాబట్టి, మీరు మార్గదర్శి సభ్యులై, డబ్బుచింతలకు శాశ్వతంగా దూరమై ఉండటానికి ఇదే మంచి తరుణమని మీరు భావించడంలేదా? ఇంకా ఎక్కువ వివరాలు తెలుసుకోడానికి, మీ దగ్గర్లో ఉన్న మార్గదర్శి కార్యస్థానానికి దయచేయండి.

కొత్త కేటలు

50000 రు.1000 నెలకి 50 నెలలు
20000 రు. 400 నెలకి 50 నెలలు • 5000 రు. 100 నెలకి 50 నెలలు
10000 రు. 200 నెలకి 50 నెలలు • 2500 రు. 100 నెలకి 25 నెలలు
5000 రు. 200 నెలకి 25 నెలలు • 2500 రు. 50 నెలకి

ఆంధ్రప్రభ ప్రైవేట్ లిమిటెడ్
గాంధినగరం — విజయవాడ-3.
టెలిఫోన్ నంబర్ల మార్పు
నిన్నటి వరకు గల మా పి. యం. బి. ఎక్స్ టెలిఫోన్ నంబర్లు 75202 (5 లైన్లు)
నేటి నుండి
61351 (5 లైన్లు)గా మార్చబడినవి.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర
ఫాల్గుణ బహుళ అష్టమి
1974 మార్చి 16, శనివారం
బహుళ అష్టమి మ. 3-09
మూల రా. 1-47 వరకు
వర్జ్యం: ఉ 8-17 ము 10-02 కు

సర్వసమర్పణము

సమగ్ర పరివర్తనము సిద్ధించుటకు, మన బుద్ధి, మన హృదయము వలెనే మన కర్మలూ బాహ్య చేష్టలు సైతమూ ఈశ్వరునకు నివేదితములు గావలెను. మన క్రియాశక్తులను మన వెనుకనున్న మహత్తరశక్తికి క్రమముగా అధీనమొనర్చుచూ రావలెను. మనము కర్తలమనెడి భావము నశించవలెను. ఈ బాహ్య రూపములవెనుక దాగియుండు ఈశ్వరేచ్ఛకు సాక్షాదుపకరణమగునట్లుగా సమస్తమూ సమర్పితమై పోవలెను. ఏలయన, ఈశ్వరేచ్ఛ అనుమతించిననేగదా మన మే కర్మనైననూ చేయగల్గునది. —శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 16, శనివారం

దేశ ఆర్థిక అవసరాలు

రానున్న అయిదు సంవత్సరాలలోనూ భారతదేశం 1200 కోట్ల డాలర్ల మేరకు విదేశీ ద్రవ్య సహాయాన్నీ, 100 లక్షల టన్నుల ఆహారధాన్యాన్నీ పొందలేకపోతే పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా వుండగలవని ప్రపంచ బ్యాంకు నిపుణుల అంచనా, భారత ప్రణాళికా సంఘం అంచనాలకు భిన్నంగా వున్నా, సహేతుకంగానే కన్పిస్తున్నది. భారత దేశానికి సహాయం చేస్తున్న దేశాలు సహాయాన్ని నాటికి కనీసం 6 వంతులైనా పెంచవలసి వుంటుంది. ఈ సహాయం పొందడానికి, ఈ ఋణం తిరిగి చెల్లించడానికి షరతులు భారతదేశానికి అత్యంత అనుకూలంగా వుండాలని, కమ్యూనిస్టు రాజ్యాలనుంచి ఎక్కువ సహాయం పొందడానికి భారతదేశం ప్రయత్నించవలసి వుంటుందని ప్రపంచ బ్యాంకు బృందం సూచించింది.

ప్రణాళికాసంఘం అంచనాల మేరకు రానున్న అయిదు సంవత్సరాల్లోనూ 500 కోట్ల డాలర్ల విదేశీ సహాయం అవసరమౌతున్నది. కాని ఈ మొత్తంతో భారతదేశ అవసరాలు పూర్తిగా తీరే అవకాశాలు అంతగా కన్పించడంలేదు. ప్రపంచబ్యాంకు అంచనాల ప్రకారం విదేశీ ద్రవ్యసహాయం లభించే అవకాశాలు కూడా అంతగా వున్నట్లు కన్పించదు. రానున్న అయిదు సంవత్సరాలలో ఒక్క భారతదేశానికి మాత్రం 100 లక్షల టన్నుల ఆహారధాన్యం లభించడం ప్రస్తుత ప్రపంచ అవసరాల దృష్ట్యా, పంట పరిస్థితుల దృష్ట్యా సాధ్యం గాకపోవచ్చును. భారతదేశంలో అతివృష్టి, అనావృష్టి పరిస్థితులు కారణంగా వ్యవసాయోత్పత్తులు తగ్గిపోవడం కారణంగా నిత్య అవసరాలకు సంవత్సరానికి 10 లక్షల టన్నుల ఆహారధాన్యం అవసరమౌతుందనీ, ఆపద్ధర్మంక్రింద నిల్వలకై మరొక పదిలక్షల టన్నులు కావలసి వుంటుందన్న ప్రపంచ బ్యాంకు అంచనా సవ్యంగానే వున్నదని అంగీకరింపక తప్పదు.

రానున్న అయిదు సంవత్సరాలలోనే గాక ఆ తర్వాతకూడా భారతదేశానికి పెద్దఎత్తున విదేశీ ద్రవ్యసహాయం అవసరమవుతున్నదనీ ఈ 1200 కోట్ల డాలర్లలో చమురు ఉత్పత్తి దేశాలు 500 కోట్ల డాలర్లమేరకు సహాయం చేయవలసి వుంటుందని ప్రపంచ బ్యాంకు నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఏ పరిస్థితులలో కూడా భారతదేశం ఎరువుల దిగుమతులను తగ్గించుకునే అవకాశం వుండదనీ, 1974వ సంవత్సరంలో వర్షాలుపడక, అనావృష్టి ఏర్పడితే దుర్భర క్షామాన్ని ఎదుర్కోవలసి వుంటుందని కూడా ఈ నివేదిక హెచ్చరిస్తున్నది. ప్రపంచబ్యాంకు నిపుణులు దేశ ఆర్థిక అవసరాలనేగాక, ఆహారధాన్యం, ఎరువులు మొదలైన ఇతర అత్యవసర సరుకులకు సంబంధించిన అంచనాలను కూడా వివరంగా తయారుచేయడంవల్ల ప్రణాళికాసంఘం అంచనాలను సవరించుకోవడం తప్పదని స్పష్టమౌతున్నది.

తూర్పుయూరప్ దేశాలతో వ్యాపార పద్ధతులను మార్చుకోనవలసిన అవసరాన్నికూడా ప్రపంచ బ్యాంకు నివేదిక స్పష్టంచేస్తున్నది. ఇదివరలో తూర్పు యూరప్ రాజ్యాల వ్యాపారం భారత దేశానికి ఎంతో అనుకూలంగా వుంటే ఇటీవల ఇతరదేశాలకు చెల్లించినట్లే సులభంగా లభ్యంగాని విదేశీ ద్రవ్యాన్ని చెల్లించి అవసరమైన ఎరువులు, ఖనిజాలు, కాగితం దిగుమతి చేసుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. ఈ విధానంవల్ల భారత దేశం కమ్యూనిస్టు రాజ్యాలకు ఎగుమతులను ఎక్కువ చేసుకున్నా రూపాయి నిధులు మాత్రమే లభిస్తున్నందున ఎక్కువ ప్రయోజనం వుండదు.

భారతదేశం ఎగుమతులను పెంచుకుని దిగుమతులను తగ్గించుకునే వరకూ ఈ పరిస్థితి మెరుగయ్యే అవకాశం అంతగా లేదు. వచ్చే అయిదు సంవత్సరాలలో భారతదేశానికి సహాయం చేస్తున్న 13 రాజ్యాలు ఉదారంగా వ్యవహరించిగాని ఆర్థిక రంగంలో ఏర్పడే ప్రమాదాలను ఎదుర్కోవడం సాధ్యంగాదు. ఈ 13 రాజ్యాలతోపాటు కమ్యూనిస్టు దేశాలూ, చమురు ఉత్పత్తి రాజ్యాలుకూడా ఎక్కువ ప్రమాణంలో సహాయం చేయవలసి వుంటుంది భారతదేశం అంచనాలు తక్కువ చేసుకుంటే ఇది సాధ్యం గాకపోవచ్చును.

మహిళలకు ఉద్యోగాలు
మంత్రిణి వివరణ

విజయవాడ, మార్చి 15 వివిధ ప్రభుత్వ శాఖలలోనూ, పరిశ్రమలలోనూ, పురుషులతోబాటు మహిళలకుకూడా ఉద్యోగాలు, ఉపాధి సౌకర్యాలు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదనీ, ఈ వారంలో తాను కడప, చిత్తూరు, ప్రకాశం, గుంటూరు జిల్లాలలో పర్యటించినప్పుడు ఇందుకుగాను అధికారులు ఇతోధికంగా సహకరించడం గమనించాననీ మహిళా, శిశు సంక్షేమశాఖమంత్రిణి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి నేటి సాయంత్రం కెనాల్‌గెస్టుహౌస్‌లో ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియజేశారు. మహిళలకు కుట్టుపని నేర్పే కేంద్రాలు ఏర్పాటుచేసి ఉపకారవేతనం ఇస్తున్నామనీ, పాడిగేదెలను ఇస్తున్నామనీ, ఆమె వివరించారు. నెల్లూరు జిల్లాలో 10 మంది హరిజనస్త్రీలకు సహకార పద్ధతిన ఒక్కొక్కరికి రు 125లు పంపిణీచేస్తారు.

ఆమె కడప, తిరుపతి, చిత్తూరు, కాళహస్తి, నాయుడుపేట, బాపట్ల, వల్లభరావుపాలెం మొదలగు ప్రాంతాలలో కార్యకర్తలను, అధికారులను కలుసుకొని మరికొపేటల్ని సందర్శించారు.

రేటూరులో అగ్నిబాధితులగు 106 మందికి ఒక్కొక్కరికి రు 100లు ఇచ్చే ఏర్పాట్లు చేశారు.

శ్రీకాకుళంలో ఘోర అగ్నిప్రమాదం
400 ఇండ్లు దగ్ధం

శ్రీకాకుళం, మార్చి 14 శ్రీకాకుళం పట్టణంలోనిహయతి నగరంలో మార్చి13న సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో 400 లకు పైగా తాటాకు ఇండ్లుభస్మం అయ్యాయి. 2 వేలమంది కార్మికులు నిరాశ్రయులైనారు. ధాన్యపు రాసులు, గడ్డివాములు బూడిదపాలైనాయి. జిల్లా కలెక్టరు, ఇతర అధికారులు వచ్చి అగ్ని బాధితులకు తాత్కాలిక సహాయం చేశారు.

శాసనసభ్యుడు శ్రీ చల్లా లక్ష్మీనారాయణ ప్రభుత్వం వెంటనే అగ్నిబాధితులకు సహాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

విశాఖనుంచి అధికంగా విమానసర్వీసులకై విజపి ఎయిర్‌లైన్స్ అధ్యక్షునికి వాణిజ్యమండలి లేఖ

విశాఖపట్నం, మార్చి 14: విశాఖ పట్టణం నుంచి విమాన సర్వీసులు తగినంతగా లేనందున ఇక్కడనుంచి విజయవాడ, తిరుపతిల మీదుగా మద్రాసుకు విమాన సర్వీసు ఏర్పాటు చేయాలని కోరుతూ విశాఖపట్నం వాణిజ్య మండలి ఇండియన్ ఎయిర్‌లైన్సు అధ్యక్షునికి వ్రాసిన ఒక లేఖలో కోరింది. హైదరాబాదుకు కాని, కలకత్తాకు కాని, యిక్కడ నుండి ప్రయాణీకులకు సులభంగా విమానాలలో సీట్లు లభించడం లేదనీ, విజయవాడతో విమాన సంబంధం గత నవంబరు 23 నుండి నిలిపివేయబడిందనీ, కాగా, అభివృద్ధి చెందుతున్న పారిశ్రామిక నగరం ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులకు గురిఅవుతున్నారని, మండలి కార్యదర్శి శ్రీ రామమోహనరావు అన్నారు. విశాఖ ప్రయాణీకులకు కలకత్తా, బొంబాయి హైదరాబాదు, మద్రాసులకు వెళ్ళడానికి విమాన సౌకర్యం కలిగించాలని-ఆయన కోరారు.

అమెరికా ఆర్థిక మంత్రి రాజీనామా

వాషింగ్టన్, మార్చి 15:అమెరికా ఆర్థిక మంత్రి శ్రీ జార్జ్ షుల్ట్జ్ ప్రెసిడెంట్ నిక్సన్ మంత్రివర్గంలో ఐదేళ్ళు పని చేసిన పిమ్మట వచ్చే మే నెలలో రాజీనామా చేయగలరని వైట్‌హౌస్ నేడు ప్రకటించింది.

ఆధ్యాత్మిక వ్యాసం:

సాయిబాబా సేవకు జీవితాన్ని అంకితం చేసిన శ్రీ స్వామి కేశవయ్యజీ

స్వామి బాలకేశవయ, సాయి భక్త కేశవయ్యజీగా ప్రసిద్ధికెక్కినప్పటినుంచిదేశంలోని సాయిబాబా భక్తులు అందరికీ అనేక విధముల సహాయపడుతూ వచ్చారు. దేశంలో లక్షలాదిగావున్న భక్తులు ప్రతి విషయంలోను శ్రీ స్వామిజీ సలహాను పొందనిదే, స్వామిజీ ఆశీస్సులు లభించనిదే ఏ పనీ చేయరు. ప్రతి గురువారం షినాయ్ నగర్‌లో జరిగే బాబా పూజలకు స్వయంగా హాజరు కాజాలని వారు స్వామిజీకి జాబులు వ్రాసి సందేహాలను నివృత్తి చేసుకుంటూ ఉంటారు. స్వామిజీ బాబా పేరుమీద తప్ప స్వయంగా ఏ పనీ చేయరు. అంతా బాబా దయ'' అంటూ ఆయన ఏమి చేసినా చేస్తారు. బాబాను నమ్ముకుని ఉండండి' అని హితవు చెప్తూ వుంటారు. బాబాకు కావలసింది ఏమీ లేదు. మీ పవిత్ర హృదయం మాత్రమే. ప్రతిరోజూ దినచర్య పూర్తి అయిన తరువాత పడుకోబోయేముందు బాబా నామస్మరణ చేస్తే చాలు అని సాయినాధుని కృపా కటాక్షాన్ని పొందడానికి దగ్గరదారి చూపుతూ వుంటారు.

గత మూడున్నర దశాబ్దాలుగా ఎందరో శ్రీస్వామి కేశవయ్యజీ పరంగా బాబా కృపకు, బాబా కటాక్షానికీ పాత్రులవుతూ వచ్చారు. వ్యాధులనుంచి విముక్తులైనారు. ఆర్థిక చిక్కులనుంచి బయటపడినారు. అయితే, బాబా ముందు కష్టాలు కల్పించి, భక్తులను పరీక్షించి ఆ తర్వాత సహాయంచేస్తారన్న భావం ఒకటి ప్రబలంగా ఉంది. ఈ భావం అంత సహేతుకంగా లేకపోయినా పలువురి అనుభవం అది కావడంవల్ల ఆ అభిప్రాయం బాగా ప్రబలింది.యదార్థానికిబాబాకష్టాలను కలిగించరు. జన్మ జన్మలుగా పేరుకువచ్చిన కర్మను తొలగించేందుకు భక్తులు ముందు కష్టాలను ఎదుర్కొని కర్మను అనుభవించితే ఆ తర్వాత భక్తులను బంధవిముక్తులను చేయడం సులభమవుతుందని బాబా ముందు ఈ కర్మను కడిగివేస్తారు. స్వామీ కేశవయ్యజీ కూడా ముందు సులభంగానే బాబా కృపకు పాత్రులైనారు గాని, ఆ తరువాత విషవ్యాధితో బహుకాలం బాధపడి కర్మవిముక్తులైనారు. తనసేవచేయడానికి, తన భక్తులకు సేవ చేయడానికి శ్రీ సాయిబాబా శ్రీ స్వామీ కేశవయ్యను ఎన్నిక చేసేముందు ఈ పరీక్షలకు గురి చేసినారని చెప్పడం సబబుగా కన్పించదు.

స్వామిజీ అర్హతలనుగురించి వారు అంతకు పూర్వమే పరిశీలించుతూ వచ్చి పెనుగొండలో సబ్ రిజిస్ట్రారుగా వుంటున్న కాలంలోనే సాక్షాత్కరించి ఎన్నిక చేశారు. వారి నిజాయితీ సేవా తత్పరత, సత్యసంధత, రుజువర్తన, నిరాడంబరత అన్నీ బాబాను ఆకర్షించినవి. వెంటనే బాబాకు తగినభక్తుడు లభించాడన్న భావం కలిగింది. పొమ్మల్లో, బాబా చిత్రపటం ద్వారా శ్రీ స్వామీ కేశవయ్యజీకి సాక్షాత్కరమైనారు. నాటినుంచి నేటివరకూ ఆ చిత్రపటం అనేక మహత్కార్యాలను సాధించింది. ఇప్పటికీ శ్రీ స్వామిజీ బాబాకు విగ్రహాలు గాక, చిత్రపటాలనే ఆవిష్కరించాలని అంటారు. అపును కొందరికి విగ్రహారాధనలో నమ్మకం ఉండదు. కొన్ని మతాలకు విగ్రహారాధన సమ్మతం కాదు. ఆ కారణంగానే బాబా సమాధి అవుతూ తన విగ్రహాలను ప్రతిష్ఠించవద్దని సూచించారు. షిర్డీలో కొందరు భక్తులు అధికోత్సాహంతో విగ్రహాన్ని తయారు చేయించి, ప్రతిష్టకు పూనుకునే సమయానికి బాబా అవతారం చాలించారు. బాబాకు తిరిగి అవతార మెత్తవలసిన అవసరం వుంటుందని గాని, ఎత్తడం అనివార్యం అనిగాని భావించియుండలేదు. కనుకనే నా సమాధి నుంచే నేను నా భక్తుల కోరికలను తీరుస్తాను. అభీష్టాలను నెరవేరుస్తాను అని వాగ్దానం చేసి, ఆ వాగ్దాన్ని అక్షరాలా పాటిస్తూ వున్నారు.

శ్రీ స్వామి కేశవయ్యజీ అవకాశం లభించినప్పుడు, ఆరోగ్యంగా వున్నప్పుడు ఆంధ్ర, కర్నాటక ప్రాంతాలలో విరివిగా పర్యటనచేసి సాయి సూక్తులను, సిద్ధాంతాన్ని ప్రచారం చేస్తూ వచ్చారు. ఆ పర్యటన సందర్భంలో కూడా పూజలు జరిపి బాబా భక్తులకు అనేక విధాల సహాయంచేస్తూ వచ్చారు. ఇప్పటికీ చేస్తూనే ఉన్నారు. ఈ రోజు వారు గూడూరు దివ్యజ్ఞాన సమాజం వారి ఆహ్వానాన్ని పురస్కరించుకుని గూడూరు సందర్శించుచున్నారు. శ్రీ స్వామిజీ ఆధ్యాత్మిక ప్రసంగాలను పండితులకు, పామరులకు, కూడా ఆకర్షవంతంగా వుండి, నిగూఢమైన ఆధ్యాత్మిక విషయాలను సులభంగా బోధపరుస్తూ వుంటవి. వారి అనుభవాలనుంచి వారు బాబా లీలను వివరిస్తు వుంటే ప్రజలు ఉత్తేజితులై ఆధ్యాత్మిక మార్గానువర్తులవుతూ వున్నారు. ముందు ప్రజలను బాధా విముక్తులను చేయాలని, ఆకలి గొన్నవారికి అన్నంపెట్టి క్షుద్బాధ తొలగించి, ఆ తరువాత భక్తిమార్గం చూపాలని బాబా చెప్పిన మాటలను స్వామిజీ అక్షరాలా పాటిస్తారు.

నిత్య జీవితంలో అనుసరించ వలసిన విషయాలను శ్రీస్వామిజీ ధర్మపన్నాలుగా, సూక్తులుగా సుబోధకమైన సులభ భాషలో భావాలతో వివరిస్తూ ఉంటారు. శక్తికి లోబడి దానం, ధర్మం చేయమంటారు. పదిమందికి తెలియాలని ధర్మంచేసి లాభంలేదంటారు. యాచకులను, పేదలను కసిరికొట్టి పంపడం మహా పాపం అంటారు. ఇవ్వలేకపోతే మంచి మాటలతో చెప్పి పంపమంటారు. భగవంతుడు సర్వాంతర్యామి. ఎప్పుడు ఏ రూపంలో ఎక్కడ సాక్షాత్కార మవుతారో ఎవరు చెప్పగలరు ? కనుకనే అన్ని భూతాలయెడల దయకలిగి ప్రవర్తించాలని శ్రీ స్వామిజీ చెప్తూ వుంటారు. బాబా ఆ విధంగానే భక్తులను పరీక్ష చేస్తూ వుంటారనీ, అందువల్ల సాయి భక్తులు ఎల్లప్పుడూ అందరినీ సమంగా, సోదరంగా, చూస్తూ వుండాలనీ, శ్రీ స్వామిజీ అంటారు. స్వామిజీ సేవ, స్వామిజీ ప్రబోధం బాబా సిద్ధాంతాల ప్రచారానికి అమితంగా తోడ్పడుతూ వున్నవి.

—నాగేశ్వరరావు

ద్రవ్యనిధి సంస్థనుండి ప్రత్యేక ఋణపత్రాల సేకరణ
ప్రభుత్వ వైఖరిపై శ్రీ చవన్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 15: వచ్చే గొర్డ్ని మాసాలలో విదేశీమారకపు నిధుల నిల్వలను అధికం చేసుకొనటానికై ప్రభుత్వంఅవసరమైతే అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి ప్రత్యేక రుణపత్రాలను సేకరించగలదని ఆర్థికమంత్రి శ్రీ చవన్ నేడు లోక్‌సభలో తెలియ జేశారు. అయితే ప్రస్తుతానికి మాత్రం ఈ ప్రత్యేక రుణపత్రాలను సేకరించే ప్రతిపాదన లేదని శ్రీ చవన్ నేడు శ్రీ పీలూమోడీ, శ్రీ కాకోదక్కర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ స్పష్టం చేశారు.

గత మాసంలోనే భారత ప్రభుత్వం అంతర్జాతీయ ద్రవ్యనిధి సంస్థ నుండి వివిధ దేశాల కరెన్సీల రూపంలో మొత్తం రు. 60 కోట్ల మేరకు ప్రత్యేక రుణ పత్రాలను సేకరించిందని శ్రీ చవన్ తెలియ జేశారు.

క్రూడాయిల్, పెట్రోలియం ధరల పెరుగుదల ఫలితంగా మన విదేశీ మారకపు నిధులు అధికంగా వ్యయంకాగల అవకాశం ఉన్నదని శ్రీ చవన్ అంగీకరించారు.

విదేశీ మారకపు నిధుల నిల్వల పరిస్థితి క్లిష్టంగా ఉన్న సమయంలో ద్రవ్యనిధి సంస్థ నుండి ప్రత్యేక రుణ పత్రాల సేకరణకు ప్రభుత్వం వెనుకాడబోదని, అయితే తరచుగా రుణాలను సేకరించకుండా ఉండటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, శ్రీ చవన్ వివరించారు.

భోపాల్, మార్చి 15: మధ్యప్రదేశ్‌లోని షాడోల్ జిల్లాలో సోమవారం నాడు జరిగిన ఒక గని ప్రమాదంలో ఆరుగురు గని కార్మికులు మరణించినట్లు నిన్నరాత్రి ఇక్కడి పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందినది.

ఆంధ్ర యూనివర్సిటీలో కరస్పాండెన్సు కోర్సులు
ఎం.ఏ., ఎం.కాం.,లలో ప్రవేశపెట్టనున్నట్లు వైస్‌ఛాన్సలర్ శ్రీ బుల్లయ్య ప్రకటన

విశాఖపట్నం, మార్చి 15 ఆంధ్ర యూనివర్సిటి ఎం. ఏ., ఎం. కాం. కరెస్పాండెన్సు కోర్సులనుకూడా ప్రవేశపెట్టనున్నట్లు వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య నేడు యిక్కడ తెలియజేశారు. బి. ఏ., బి. కాం., పి. యు.సి., కరస్పాండెన్సు కోర్సులు గత సంవత్సరం ప్రవేశపెట్టబడినవి.

కరస్పాండెన్సు కోర్సు పాఠశాలలో అధ్యాపకులతో విద్యార్థుల సమావేశ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ వైస్ చాన్సలర్ ప్రతికోర్సులకును అవసరాన్ని బట్టి సబ్జక్టులు పెంచబడగలవన్నారు. ఈ సమావేశం రెండు రోజులు జరుగుతుంది. కొత్తకోర్సులను పరిశీలించేందుకు వచ్చే నెలలో యూనివర్సిటి (గ్రాంట్సు) కమిషన్ బృందం యిక్కడకు వస్తుంది.

స్కూలు డైరెక్టరు ప్రొఫెసర్ కె. వి. శివయ్య అధ్యక్షత వహించారు. కరస్పాండెన్సు కోర్సులలో విద్యార్థుల సంఖ్య గత సంవత్సరం గల 300 నుండి ఈ సంవత్సరం 1300 కు పెరిగిందన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు మధ్య సంబంధం లేకపోవడనే ఈ కోర్సులలో ఒకలోపమన్నారు. వారిమధ్య సంబంధం కల్పించడంలకి ఆ లోపం అధిగమించవచ్చని ఆయన అన్నారు.

అసిస్టెంటు డైరెక్టరు శ్రీ కృష్ణకుమార రావు స్వాగతం చెప్పారు. మరో అసిస్టెంటు డైరెక్టర్ శ్రీ పాండురంగారావు ఈ కోర్సులను గూర్చి వివరించారు.

రాజమండ్రి పేపరు మిల్లులో ఉత్పత్తినిలిపివేత

రాజమండ్రి, మార్చి 15: బొగ్గులేవి కారణంగా ఇక్కడ ఆంధ్రప్రదేశ్ పేపరుమిల్లు నిన్నటినుంచి ఉత్పత్తిని నిలిపివేసింది.

బొగ్గు కొరతమూలంగా గత పది రోజులనుంచీ మిల్లు పాక్షికంగా మాత్రమే పని చేసిందని మిల్లు పాలక వర్గం ఒక పత్రికా ప్రకటనలో తెలియ జేసింది.

తెనాలికిసహకారమంత్రిరాక

తెనాలి, మార్చి 15: సహకారశాఖ మంత్రి శ్రీ ఐత్తిన సుబ్బారావు నిన్న ఇక్కడకు వచ్చారు. జిల్లా కలెక్టరుతోసహా తెనాలి, గుంటూరు, నరసరావుపేట డివిజనులలోని సహకార శాఖ అధికారులతోనూ, జిల్లాలోని సహకార సభలు పనిచేసే తీరును గూర్చి చర్చలు జరిపారు.

ఈమని పంచాయితీ సమితి అధ్యక్షుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు కూడా మంత్రి వెంటున్నారు.

విశాఖవద్ద రష్యన్ నౌకలకు సౌకర్యాలు
వార్తలకు రాజ్యసభలో మంత్రి ఖండన

న్యూఢిల్లీ, మార్చి 15: విశాఖపట్నం నౌకా స్థావరంలో సోవియట్ నౌకలకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు వచ్చిన వార్తలను రక్షణ ఉత్పత్తి విషయాలశాఖ మంత్రి శ్రీ వి.సి.శుక్లా నేడు రాజ్యసభలో ఖండించారు.

దీనికి సంబంధించిన శ్రీ హెచ్. డి. మాలవీయ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ శుక్లా, ఈ వార్తలు పూర్తిగా నిరాధారమైనవని స్పష్టం చేశారు.

శ్రీ భూపేష్‌గుప్తా శ్రీ సి. డి. పాండే ఇంకా మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ భారత దేశం నౌకా రక్షణ ప్రణాళికలను రూపొందించే సందర్భంలో, గోగార్షియా వ్యవహారంలో సహా హిందూ మహాసముద్రంలో తలఎత్తిన ఇటీవలి పరిణామాలన్నింటినీ సమగ్రంగా పరిశీలిస్తున్నదని శ్రీ శుక్లా చెప్పారు.

నౌకాదళాన్ని దేశరక్షణకు అవసరమైనట్లుగా, నిర్దిష్టకాలవ్యవధిలోపల పటిష్ఠంగారూపొందించడమే భారత ప్రభుత్వలక్ష్యమని, మనకు అందుబాటులోఉన్న నిధులకు అనుగుణంగా నౌకాదళం విస్తరణకు సంబంధించిన పథకాలను అమలు జరపడం జరుగుతుందనీ కూడా శ్రీ శుక్లా వివరించారు.

డిగోగార్షియా పరిణామాల వల్ల, విశాఖపట్నంలో నావల్ డాక్‌యార్డ్ నిర్మాణానికి అంతరాయం కలుగబోదని ఆయన ఈ సందర్భంలో స్పష్టం చేశారు. ఈ నిర్మాణానికి రు. 95.90 కోట్లు ఖర్చు కాగలదని అంచనావేశారు. ఇందులో ఒక భాగమైన, నౌకల మరమ్మత్తులకు సంబంధించిన నిర్మాణం 1978—79 నాటికి పూర్తి కాగలదనికూడా శ్రీ శుక్లా చెప్పారు.

గంగలకుర్రులో నగల దొంగతనం: ఒకరి అరెస్టు

అమలాపురం, మార్చి 15: గంగలకుర్రుకు చెందిన గరిమెళ్ల సూర్యనారాయణను పోలీసులు అరెస్టు చేశారు. ఆ గ్రామంలోని వి. సీతమ్మ అనే ఆమె యింట్లో పోయిన బంగారు నగలు, సూర్యనారాయణవద్ద పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ నగల విలువ రు. 17 వేలు వుంటుంది. ఒక పెండ్లిపార్టీకి చెందిన సూట్‌కేసు బద్దలకొట్టి వాటిని దొంగిలించినట్లు ఆరోపించబడింది.

డి. ఎస్. పి. శ్రీ ఎ. ఎస్. ప్రబోధనరావు దర్యాప్తు చేస్తున్నారు.

నడివీధిలో నగ్నంగా పరుగులు
అమెరికాలో సరికొత్త వింత

న్యూయార్క్, మార్చి 15: అమెరికాలో ఇటీవల యువతి యువకులు నిర్వస్త్రులై వీధులలో పరుగెత్తడం ప్రపంచాన్నే ఆశ్చర్యంలో ముంచెత్తుతున్నది. ఈ కొత్త నిరసన నగ్న ప్రదర్శనలు అమెరికా అంతటా విశృంఖలంగా, జరుగుతున్నవి. దీన్ని స్ట్రీకింగ్ అని అంటున్నారు.

గత రాత్రి మేరీలాండ్‌లోని హాగర్స్ టవున్‌లో 5 గురు విద్యార్థులు నగ్నంగా విద్యార్థుల యూనియన్ కాఫీ షాపుగుండా పరుగెత్తుకొని వెళ్ళారు.

జూనియర్ కాలేజీ విద్యార్థులు ఇలా చేసినందుకై ముందుగా నిర్ణయించినట్లు వారు 5 గురికి 40 డాలర్లు సేకరించి యిచ్చారు.

చిలీలో సాంటియాగోలో ఒక నగ్న యువకుడు రోడ్డుపై పరిగెత్తి అక్కడ నిల్చున్నవారిని దిగ్భ్రాంతితో ముంచెత్తారు. ఆ దేశానికి మొదటి దిగంబర ప్రదర్శకుని'గా అతడు పేరుగాంచాడు.

కనెక్టికట్‌లోని న్యూ హెవెన్‌లో 11 మంది పురుషులు నగ్నంగా యేల్ లా స్కూలు లైబ్రరీగుండా గత రాత్రి పరిగెత్తుకుంటూ వెళ్ళి అదృశ్యమైనారు. అలాస్కా, హాంగ్‌కాంగ్, కోస్టారికాలలో కూడా ఇటువంటి దిగంబర ప్రదర్శనలు జరుగుతున్నట్లు వార్తలు అందుతున్నవి

గత శనివారంనాడు జార్జియాలోని ఏథెన్స్ వద్ద స్టేట్ యూనివర్సిటీ ఆవరణ గుండా 1500మంది విద్యార్థిని విద్యార్థులు కూడా ఇటువంటి దిగంబర ప్రదర్శనలలో పాల్గొన్నారు. కొన్ని ప్రాంతాలలో వాటర్ గేట్ గూర్చి నగ్న సత్యం వెల్లడించాలి అని నినాదాలు చేస్తూ ఇటువంటి ప్రదర్శనలు జరిగాయి.

అహ్మదాబాద్‌లో జనతా కర్ఫ్యూ: పోలీసులు, ప్రజల సంఘర్షణలు
కాల్పులలో ముగ్గురి మృతి

అహమ్మదాబాద్, మార్చి 15: గుజరాత్ అసెంబ్లీని రద్దు చేయాలని కోరుతూ, నవనిర్మాణ సమితి చేస్తున్న ఆందోళనలో రెండవ దశ కార్యక్రమం క్రింద నిన్నఇక్కడ జనతా కర్ఫ్యూను అమలు జరిపారు. ఈ సందర్భంగా హింసా కాండకు పాల్పడినమూకలను చెదరగొట్టడానికిపోలీసులుజరిపినకాల్పులలో ముగ్గురు మరణించారు. మరి ముగ్గురు గాయపడ్డారు.

నవనిర్మాణ సమితి వాలంటీర్లు గం. 10. నుండి 12గం. లవరకు నగరంలో జనతా కర్ఫ్యూను అమలు జరుపుతూ మోటారు వాహనాల రాకపోకలను నిలుపు చేస్తుండగా, మరికొందరు పోలీసులతో తలపడి, వారి పై రాళ్ళవర్షం కురిపించారు.

ఇదేవిధంగాకైరాజిల్లా ఆనంద్ పట్టణంలో సైతం మూకలు దుర్వృత్యానికి దిగడంతో జరిపిన కాల్పులలో ముగ్గురు గాయపడ్డారు. ఆందోళనకారులు రాళ్ళు రువ్వడంతో నలుగురు పోలీసులు కూడా గాయపడ్డారు.

అహమ్మదాబాద్‌లో ఒక మునిసిపల్ బస్సును,ఖాదీభాండార్‌తాలూకా ఫర్నిచర్‌ను దగ్ధం చేశారు. దీనితో పరిస్థితి పూర్తిగా అదుపు తప్పడంతో పోలీసులు నగరంలో పలుప్రాంతాలలో తొలిచర్యగా50రవుండ్లు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు.

కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. ఘెరావ్

ఢిల్లీనుండి అహమ్మదాబాద్‌కు తిరిగివచ్చిన కాంగ్రెస్ ఎం. ఎల్. ఎ. శ్రీ ఘనశ్యామ పండిట్‌ను సమితి వాలంటీర్లు ఘెరావ్ చేసి రాజీనామా చేయవలసినదిగా డిమాండ్ చేసి ఆయనపై అఘాయిత్యం జరపబోయారు. ఇంతలో పోలీసులు రంగంలోకిప్రవేశించడంతో వారు పారిపోయారు.

మొత్తంమీద పరిస్థితి ఉద్రిక్తంగా ఉండటంతో అహమ్మదాబాద్‌లో 8గం. కర్ఫ్యూ విధించారు.

84 మంది మృతి

గుజరాత్‌లో ఆందోళన ప్రారంభమైన పిదప నిన్న జరిపిన కాల్పులతో ముగ్గురు గుజరాత్‌లో మరణించడంతో ఇంతవరకు ఈ 63 రోజులలోనూ మొత్తం 84మంది మరణించారు.

86 మంది ఎం. ఎల్. ఏ. ల. రాజీనామా

ఈ ఆందోళన సందర్భంగా ఇంతవరకు 86 మంది శాసన సభ్యులు రాజీనామా యిచ్చారు. వీరిలో ముగ్గురు మంత్రులు కూడా వున్నారు. గుజరాత్ అసెంబ్లీస్థానాలు 168.ఇప్పుడు ఈ సంఖ్య 82కు తగ్గిపోయింది. నేడు అయిదుగురు ఎం. ఎల్. ఎ. లు రాజీనామా చేశారు.

ఇది యిలా ఉండగా మాజీమంత్రి శ్రీ మనసుక్‌లాల్ జోషి రాజీనామాను స్పీకర్ అంగీకరించారు. దీనితో రాజీనామాలు ఆమోదించిన వారి సంఖ్య 80కు పెరిగింది.

వీరిలో 53మంది కాంగ్రెస్‌శాసన సభ్యులు. 16మంది పాతకాంగ్రెస్ సభ్యులు, 3గ్గురు జనసంఘ్‌సభ్యులు, సి.పి.ఐ సభ్యులులొకరు. ఏడుగురు ఇండిపెండెంట్లు ఉన్నారు.

న్యూస్‌ప్రింట్ కొరతకు ప్రభుత్వ విధానాలే కారణం
లోక్‌సభలో ప్రతిపక్షసభ్యుల నిశితవిమర్శ

న్యూఢిల్లీ, మార్చి 15 అంతర్జాతీయ మార్కెట్‌లో న్యూస్‌ప్రింట్ ధర పెరుగుతున్నప్పటికీ ఒక విదేశీ కంపెనీ నుండి కాంట్రాక్టు పద్ధతి క్రింద తీసుకోవలసిన 20 వేల టన్నుల న్యూస్‌ప్రింట్‌ను దిగుమతి చేసుకోనడంలో ప్రభుత్వం విఫలమైన కారణంగానే ప్రస్తుతం దేశంలో న్యూస్‌ప్రింటు కొరత ఏర్పడిందని నేడు లోక్‌సభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

కాంట్రాక్టు క్రింది మరో 10 వేల టన్నుల న్యూస్‌ప్రింట్‌ను వాడుకవడంలో కూడా ప్రభుత్వం విఫలమైనదని వారు ఆరోపించారు.

వాణిజ్యశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఏ. సి. జార్జి ఆరోపణలను ఖండిస్తూ అంతర్జాతీయ విపణిలో ధరలకంటే ఈ న్యూస్ ప్రింట్ ధర ఎక్కువగా ఉండటం వల్ల కాంట్రాక్టు కోటాను తీసుకోలేదనీ, ప్రస్తుతం 1.46 లక్షల టన్నుల న్యూస్‌ప్రింట్‌ని దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వం వివిధ దేశాలతో ఒప్పందం కుదుర్చుకున్నదని చెప్పారు.

ఈ ఏడాది ఈ కాంట్రాక్టుల క్రింద న్యూస్ ప్రింట్ దిగుమతి అవుతుందని కూడా శ్రీ జార్జి అన్నారు.

నేపా మిల్లులనుండి మరో 40 వేల టన్నుల న్యూస్ ప్రింట్ లభ్యంకావడంతో ఈ సంవత్సరం న్యూస్‌ప్రింట్ కొరత 20 లేక 25 శాతం వరకు ఉండవచ్చునని ఆయన తెలియజేశారు.

న్యూస్‌ప్రింట్ ధరలు రోజు రోజుకూ పెరుగుతున్నవనీ, న్యూస్‌ప్రింట్ కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం రేడియో, సమాచారశాఖతో, ఇండియన్‌ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సొసైటీతోను, ఎప్పటికప్పుడు సంప్రదిస్తున్నదని, శ్రీ జార్జి వివరించారు.

నేపా మిల్లులలో ఈ సంవత్సరం న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి 40 వేల టన్నుల నుండి 50 వేల టన్నులకు పెరుగుతుందని చెప్పారు.

ప్రభుత్వ వాణిజ్య సంస్థ కెనడాలో ఒక కంట్రాక్టు కుదుర్చుకున్నదని, దీనిక్రింద ప్రతి సంవత్సరం 35 వేల టన్నుల న్యూస్‌ప్రింటు సరఫరా అవుతుందని ఈ కాంట్రాక్టు అయిదు సంవత్సరాల వరకు అమలులో వుంటుందని శ్రీ జార్జి అన్నారు.

ఆంధ్రయూనివర్సిటీలో పరీక్షా సంస్కరణలకు రు. 60 లక్షలు వ్యయం
శ్రీ బుల్లయ్య ప్రకటన

విశాఖపట్టణం, మార్చి 15 : దేశంలో పరీక్షా సంస్కరణలు ప్రవేశపెట్టే 'సంస్థ డెండు' యూనివర్సిటీలలోను ఆంధ్ర యూనివర్సిటి ఒకటి. ఈ సంస్కరణలు అమలు పరచడానికి రు. 60 లక్షలు వ్యయమయ్యే పథకాన్ని ఒకదానిని, ఆంధ్ర యూనివర్సిటి, యూనివర్సిటి (గ్రాంట్స్) కమిషన్‌కు పంపింది.

ఈ సందర్భంలో ఆంధ్ర యూనివర్సిటి అధ్యాపకుల అసోసియేషన్ ఏర్పాటుచేసిన సదస్సును ప్రారంభిస్తూ, నిన్న, వైస్‌చాన్స్‌లర్ శ్రీ ఎల్. బుల్లయ్య, అదనపు సిబ్బందికి, అదనపు స్టేషనరీకి, శిక్షణ కార్యక్రమాలకు అదనపు వ్యయం అవుతున్నదన్నారు.

వచ్చే సంవత్సరంనాటికి ప్రతిశాఖలోను ఈ పరీక్షా సంస్కరణలు ప్రవేశపెట్టబడతాయన్నారు. ఇంతవరకు యూనివర్సిటీ ఆవరణలో మూడు శాఖలలో తప్ప, మిగతా శాఖలలో ఈ సంస్కరణలు ప్రవేశపెట్టబడినాయనీ, వచ్చే సంవత్సరం నుంచి ఆ శాఖలు కూడా ఈ సంస్కరణలు ప్రవేశపెట్టడానికి అంగీకరించాయనీ ఆయన అన్నారు. గుంటూరు పి. జి. కేంద్రంలో సైన్సు సబ్జక్టులలోనూ కొన్ని శాఖలలో ఈ సంస్కరణలు అమలు జరుపబడుతున్నవి. ప్రతి శాఖకు పరీక్షా సంస్కరణల పథకాన్ని రూపొందించమని కోరామనీ, వాటి ప్రతులు అందరు అధ్యాపకులకు, విద్యార్థులకు అందజేయబడతాయనీ అన్నారు. శాఖా సంఘం, మదింపు సంఘం, పరీక్షా సంఘం వుంటాయన్నారు.

ప్రొఫెసర్ బి. సుందరరామారావు అధ్యక్షత వహించారు. అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ రామమూర్తి స్వాగతం చెప్పారు. కార్యదర్శి డాక్టర్ వి. శేషగిరిరావు సదస్సు సాక్ష్యాలు వివరించారు.

ఆతరువాత నిర్దిష్ట అంశాల పరిశీలనకు సారధ్య బృందాలు ఏర్పడినవి.

శ్రీనగర్, మార్చి 15 నగరం నడిబొడ్డులోవున్న నాయ్‌సరాన్ ప్రాంతంలో నేటిఉదయం సంభవించిన దారుణ అగ్నిప్రమాదంలో ఇద్దరుస్త్రీలు, మూడువారాల పసికందుతో సహా మొత్తం అయిదుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు.

గ్రహబలం

17-3-74 ఆదివారం

శ్రీ ప్రమాదీచ, ఫాల్గుణ బహుళ నవమి సాయంకాలం 4—53,పూర్వాషాఢ తెల్లవారు జామున 4—00 కు, నవమి తిథి, ఈ రోజు సాయంకాలం 5—30 తరువాత వర్జ్యము గమనించి ప్రయాణములు చేయవచ్చును.

మేషం నిరంతర ఆలోచనలు, ఆందోళన, కొంత చికాకుపుట్టించినా వృత్తి వ్యవహారాలలో ఆనుకూలతఏర్పడుతుంది. ముఖ్య కార్యాలు ఈ రోజు పూర్తి చేయండి.

వృషభం ప్రయాణాలు చేయడం మానండి. ప్రమాదాలకు లోనుకాకుండా జాగ్రత్త పడండి. వృత్తి వ్యాపారాలలో పోటీవున్నా ఆర్థిక ప్రోత్సాహం సంభవం. విందులు విలాసాలు అనుభవిస్తారు.

మిథునం బంధు మిత్రుల నిమిత్తం అధిక వ్యయం శ్రమ చేస్తారు. మీ ఆరోగ్యం లోపిస్తుంది. స్థిరాస్తి విషయాలలో మెలకువ మంచిది.

కర్కాటకం విందులకు, విలాసాలకు కుటుంబ సమస్యలకు అధిక వ్యయం చేస్తారు. వృత్తి వుద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ప్రయత్నాలు ఫలిస్తాయి.

సింహం వృత్తి వుద్యోగాలలో శ్రమకు గురి అయినా, గుప్తమార్గాల ధనాదాయం లభిస్తుంది. స్త్రీల సమస్యల విషయంలో జాగ్రత్త మంచిది.

కన్య అనుకూల మయిన రోజు. వృత్తి వ్యాపారాలలో అధికమైన ప్రోత్సాహం లభిస్తుంది ప్రయత్నాలు నెరవేరుతాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలువృద్ధిపొందుతాయి. విలాసవినోదం గడుపుతారు.

తుల సాహిత్య కళారంగాలలో ఆసక్తి చూపుతారు. బంధు మిత్రులతో కాలం గడుపుతారు. ఖర్చులున్నా వృత్తి వ్యాపారాలలో బాధ్యతలున్నా ఆదాయం ఉంటుంది.

వృశ్చికం ఖర్చులు వెంటఆదాయం,ఆదాయం వెంట ఖర్చులు పెనవేసుకుని వెలుగు చీకట్లవలె ఉంటాయి. వృత్తి వుద్యోగాలలో అదనపు బాధ్యత లుంటాయి.

ధనస్సు సరసప్రసంగాలు విరసంగా మారనీయకండి. వృత్తి వుద్యోగాలు పోటీవున్నా ప్రోత్సాహకరంగా ఉంటాయి. కుటుంబ సమస్య లున్నా భోజనాది సౌఖ్యం లభిస్తుంది.

మకరం అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా ఉంటాయి. సంఘంలో పలుకుబడివల్ల కార్యాలు సాధిస్తారు విందులు, విలాసాలు అనుభవిస్తారు.

కుంభం శుభ, పుణ్య కార్యాలకై ధనవ్యయం చేస్తారు. వృత్తిలో గుప్తమార్గాల ధనాదాయం లభిస్తుంది ప్రయత్నాలు నెరవేరుతాయి. ప్రయాణావసరం సంభవం.

మీనం శుభవార్తలు వింటారు. బంధు మిత్రుల రాకపోక లుంటాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్ ఆర్చి గుడ్విన్



సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

ఫ్రిజిడేర్ అమ్మకము

హొటళ్ళకు, కూల్ డ్రింకు షాపులకు మంచి అవకాశము.

1. ఫ్రిజిడేర్ కంపెని మోడలు ఆరు ఖానాలు గల బాటిల్ కూలర్, ఇనుపతొట్టి, చెక్క ఫ్రేము కంప్రెసర్‌తో సహా—
2. సెకండ్ హాండ్ ఐసుబర్ కండిషన్లు.
3. హొటళ్ళకు, లాడ్జింగులకు పనికివచ్చు తేలిక పొయ్యిలో వేడినీరు తయారుచేయు ఇనుప బాయిలరు.

వివరములకు : మోడరన్ కేఫ్, విజయవాడ—2.

కావలెను

మెకానిక్ కావలెను

రిఫ్రిజిరేషన్‌లో అనుభవముగల నిపుణుడైన మెకానిక్ కావలెను.

వివరములకు : దాస్ ప్రకాష్ ఐస్ క్రీమ్స్, కేరాఫ్ మోడరన్ కేఫ్, విజయవాడ—2.

10 వ తరగతి వరకు చదివిన అభ్యర్థుల నుండి ప్యాకర్లుగా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. బాక్సు నెం. 3272, కేరాఫ్, ఆంధ్రప్రభ, విజయవాడ—3.

పాలసీ పోయినది

లైఫ్ ఇనూర్యెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

మచిలీపట్నం డివిజనల్ ఆఫీసు

చవటపల్లి వెంకటేశ్వరరావు జీవితంపై ఎల్.ఐ.సి. ఆఫ్ ఇండియాచే జారీచేయబడిన 1283079, 36344288, 3636—0182, 36507414 నెంబర్ల పాలసీలు పోయినట్లు నోటీసుయివ్వబడినందున మాకు ఈతేదీనుంచిఒకనెలలోపుగావిట్టిఆక్షేపణఅందని పక్షంలో సరెడరు వాల్యూ చెల్లించబడును.

మచిలీపట్నం, (సం.) ఎన్. టి. రాజా, 16.3.74. సీనియర్ డివిజనల్ మేనేజర్.

పుస్తకములు

"అధునాతన కుటీర పరిశ్రమలు" తెలుగు పుస్తకము. అనేక లాభదాయకమైన కుటీర పరిశ్రమల వివరములు వ్రాసినారు. దీనివలన చాలామంది ప్రతి నెల వేలకు వేలు సంపాదించుచున్నారు. దీనియందు 640 పుటలు గలవు. వెల రు. 23. చేతివనులు 464 పుటలు వెల రు. 18. తపాలా ఖర్చు 3.00

Cottage Industry (WP-19) P.B No 1262, Anguri Bagh Market, Delhi-6

ప్రకటన

రు. 500— నెలకు సంపాదించండి. పెట్టుబడిఅక్కర్లేదు. వివరములకువ్రాయుండి

PREET TEXTILES, LUDHIANA

జింకు రేకులు వేలం పాట.

రేపల్లె శ్రీకృష్ణా టాకీస్ తాలూకు షువారు 290 పాత జింకురేకులు 25—3—74 సోమవారం, శ్రీకృష్ణా టాకీస్ ఆవరణలో వేలం పాట పెట్టబడును. వేలం పాటలో పాల్గొను వారు రు. 1000.00 లు వేయి రూపాయలు ధరావతు కట్టవలయును.

రేపల్లె, మేనేజింగ్ పార్ట్నర్, ది. 12.3.74. (సం.) వేపూరి పట్టాభి రామారావు.

మోడిని సంప్రదించండి. ప్రశస్తమైన చౌకగా లభించే వర్క్‌షాపు పరికరాలు, డ్రిల్లింగులు, వెల్డింగ్ ట్రాన్ ఫార్మర్లు, గ్రైండర్లు, షేపరు, ప్లే—(పెడ్స్) ప్రింటింగ్ ప్రెస్సులు, సామిల్లు మెషిన్లు దక్షిణాదిగా వేలాదిగా మెషిన్లు పని చేస్తున్నవి. 28/బి/పోస్ట్ఆఫీసువీధి, మద్రాసు1వద్దవున్న షోరూమ్‌ను దర్శించండి. మా అంతవిమారు తృప్తి చెందండి. వాయిదాపద్ధతి కొనుగోలు సౌకర్యంకూడా వెన్వెంటనే లభించగలదు.

గ్రామ పంచాయతీ కార్యాలయము, కందుకూరు.

1. తే. 19—3—1974 దిసాయం త్రము గం 4—00 ల నుండి కందుకూరు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే 1974—75 వ సంవత్సరమునకు పంచాయతీ బస్‌స్టాండు, బండ్లదొడ్డి, కూరగాయల మార్కెట్టు, జంతువధశాల, మరియు గడ్డి మార్కెట్టుల రుసుము వసూలు చేసికొను హక్కు గ్రామ పంచాయతీ కార్యాలయమువద్ద బహిరంగ వేలమునందు విక్రయించబడును.

2. 1974—75 వ సంవత్సరమునకు పంచాయతీ పశువులకు ఎండుగడ్డి, ఉలవలు, తవుడు, మినరల్ మిక్చరు సప్లయి చేయు నిమిత్తమున్నూ, మరియు ఎద్దు పోకదానిని పంచాయతీ కొనుగోలు చేయు నిమిత్తమున్నూ, ది. 20—3—'74 తేదీ మధ్యాహ్నము గం. 2—00 ల వకు సదరు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచే సీలు వేసిన టెండర్లు తీసుకొనబడి, అదేరోజు మధ్యాహ్నం గం. 2—30 లకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును.

నోటు :- పైన తెలుపబడిన ఒకటవ అయిటమలు వేలముపాట ధరావతు తదితర షరతుల వివరములున్నూ, రెండవ అయిటము నందు తెలుపబడిన టెండరు డిపాజిట్ తదితర వివరములాన్న, పంచాయతీ పనిచేయు వేళలందు తెలుసుకోనవచ్చును.

కందుకూరు, (సం.) దేవన కాశీ విశ్వనాథరావు ది. 9.3.'74. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

టెండరు నోటీసు

పెందుర్తి పంచాయతీ సమితి ప్రాథమిక పాఠశాలలకు కావలసిన ఈ దిగువ ఫర్నిచర్ సప్లై చెయ్యుటకై 20—3—74 మధ్యాహ్నము 3—00 గంటలలోపల సీలు వేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు 21—3—74 సాయంకాలం 4 గం.టలకు తెరవబడును. టెండరు షెడ్యూలు ఫారములు ఈ ఆఫీసు పనిచేయు వేళలందు ఈ ఆఫీసు కార్యాలయములో పొందవచ్చును.

వివరములు.

1. టేకువుడ్ చేతి కుర్చీలు 3'—0"×3'×1½ సైజు— 200 నెంబర్లు
2. టేకువుడ్ రికార్డు పెట్టెలు 1½×1½×2½ సైజు 100"
3. నల్లబల్లలు (కంబ) 4'—0×3'—00×1" 14"
4. టేకువుడ్ నేలబెంచీలు 4'×1—6" 200"

ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలందు పొందవచ్చును.

(Sd.) T. SURYANARAYANA, Block Development Officer, Panchayat Samithi, PENDURTHI

నోటీసు

నా కక్షిదారునియగు అనంతపురం జిల్లా కదిరి మునిసిపాలిటీలో చేరిన సొదాపురం గ్రామం మజరా యర్రగుంట పల్లెలోవుండే జంపాల ఆదిమూర్తి భార్య అంకమ్మ తరుపున యావన్మందికి తెలియచేయడము ఏమనగా—

నా కక్షిదారుని భర్త జంపాల ఆదిమూర్తి ఇప్పటికి సుమారు సంవత్సరముగా ఇంటివద్ద సరిగా పనులుచూచుకొనక, కుటుంబ వ్యవహారములు సక్రమముగా నెరవేర్చక త్రాగుడుకు అలవాటుపడి, దుర్వ్యసనములకులోనయి తిరుగుచున్నాడు. కుటుంబ గృహకృత్యము లున్నూ పోషణయున్నూ చేయనిదానివలన అతడు కుటుంబమునకు ఎలాంటి బాకీలు చేయు అవసరము లేదు. నా కక్షిదారుని భర్తను లోబరచుకొని నాకక్షిదారుని కుటుంబమునకు కాని వారు అతనితో ప్రాంసరీలుకాని విక్రయాలు కాని వ్రాయించుకొని వుండిన అవి చెల్లవు. నాకక్షిదారునిభర్త పరిస్థితి సంవత్సరముగా యావన్మందికితెలియును. ఇట్లుండిన నాకక్షిదారుని భర్త ఆదిమూర్తితో నాకక్షిదారునికి అనగా అంకమ్మకు తెలియకుండా ప్రాంసరీలు గాని, విక్రయాలుగాని అయకవ్రాలు గాని అగ్రిమెంట్లుగాని వ్రాయించుకొన్నయెడల అవి చెల్లవని ఇందుమూలముగాతెల్పడమైనది.

C. VEMA REDDY, Advocate, Kadiri.

హెచ్చరిక

నా కక్షిదారులైన బుడ్డాయపల్లి కీ.శే. కందుల కొండారెడ్డి భార్య శివమ్మ సూచన అనుసరించి తెలియజేయునదేమనగా:

నా క్లయింటు భర్త విన్నటిదినం క్యాన్సరు వ్యాధితో డా. త్యాగరాజరెడ్డి "నర్సింగ్‌హోం" నందు గతించినారు. అతను ఏలాంటి అప్పులు చేయవలసిన అగత్యము వుండినదిలేదు. అతనే లోకులకు పరపతి యిస్తూ వుండినారు. కీ. శే. కొండారెడ్డి మేనకోడలు గురవమ్మ భర్త వున్నె లక్కిరెడ్డి మోసవిధముగా సదరు కొండారెడ్డి బొటనవ్రేలు గుర్తులు వేసుకొని పోయినాడు. సదరు వున్నె లక్కిరెడ్డిగాని, అతనివలనఖావారుగాని, అటువంటి గుర్తులుగల కాగితములను ఏవిధముగా వుపయోగించుకున్న యెడల చెల్లవని, అవి నాకక్షిదారుని ఏ విధముగను బాధింపజాలవని తెలియజేయడమైనది.

ప్రొద్దుటూరు, ఎ. సుబ్బారెడ్డి, 7.3.74. అడ్వకేట్.

కోరు నోటీసు

కర్నూలు జిల్లా జడ్జి గారి కోర్టులో ఒ. పి. నెం. 23/73

1. కొల్లి ఆచ్చయ్య, 2. కొల్లి పార్వతీదేవి, 3. కొల్లి సుశీలాదేవి) (Died by L.R.) 4. కొల్లి సాంబశివరావు, 5. కొల్లి శైల,, 6. కొల్లి ప్రసాద్ — పిటిషనర్లు.

1. వేముల కూర్మయ్య
2. లింగము 3. విమ్మగడ్డ సుబ్బారావు.
4. ,, ,, సంపూర్ణాదేవి. 5. కన్నెగంటి వెంకట లక్ష్మీనరసమ్మ. 6. వేముల శ్యామలాదేవి. 7. ,, వెంగళరావు. 8. ,, రాంబాబు. 9. ,, సాయిబాబ 10. ,, చిట్టిబాబు (Minor by Guardian Mother R 6 11. ,, అచ్చమాంబ by Guardian R 6 12. ,, రాధి 13. సి. రంగమ్మ 14. రాజలక్ష్మి.

పై దావా విచారించుటకు గాను 29—3—74 వ తేదీ కోర్టువారు నిర్ణయించినారు. కావున ఆతేదీన 6 నుండి 14 రెస్పాండెంట్లు ఖుద్దునగాని, లేక ప్లీడరు ద్వారా గాని హాజరై సరైన సమాధానము చెప్పుకొని యెడల కోర్టువారు పరోక్షముగా తీర్మానము చేయగలరని ఖండితముగా యిందు మూలమున తెలియజేయడమైనది.

ఎన్. రామచంద్ర, ఎం.ఎ. ఎల్.ఎల్.బి. కర్నూలు. పెటిషనర్ల అడ్వకేటు.

విజయవాడలో రు. 50 వేల విలువైన విదేశీ వస్తువుల స్వాధీనం

పాతబస్తీలో ఒక వర్తకుని అరెస్టు

విజయవాడ, మార్చి 15: గుంటూరు సెంట్రల్ ఎక్సయిజు, కస్టమ్స్ అధికారులు గతరాత్రి విజయవాడ పాత బస్తీలోని ఒకవ్యక్తి ఇంటిపై దాడిచేసిరు. 50,000లు విలువైన సరుకులు స్వాధీన పర్చుకున్నారు. ఇవి విదేశాల నుండి అక్రమంగా రవాణాచేయబడినట్లు ఆరోపించబడినది. వాటిలో బిస్కుపాటిలు, వస్త్రాలు, మత్తుపానీయాలు, ట్రాన్సిస్టర్ రేడియోలు, అలంకర సామాగ్రి మొదలగునవి ఉన్నవి. ఈ సందర్భంగా ఒక వ్యక్తిని అధికారులు నిర్బంధంలోకి తీసుకున్నారు. అరెస్టు అయిన వ్యక్తి పేరు వంకాయల వెంకటేశ్వర వరప్రసాదరావు. విజయవాడలో అతనిని అరెస్టు చేశారు.

ఈ దాడి జరిగినప్పుడు పెద్ద సంఖ్యలో జనం పోగై, రాళ్ళు, సోడాబాటిల్స్‌ను సాయుధ రక్షణ దళాలపై విసిరి, కస్టమ్స్‌శాఖకు చెందిన జీపునకు నష్టంకలిగించినట్టు తెలియవచ్చింది. కస్టమ్స్ కలెక్టరు శ్రీ ఎ. ఎస్. ఐ. జాఫర్, పర్యవేక్షణలో సూపరింటెండెంట్ శ్రీ సి. ఎస్. చౌదరి నాయకత్వానగల సిబ్బంది ఈ దాడి జరిపారు. దర్యాప్తు జరుగుతున్నది.

'కాలం మారింది' చిత్రానికి 2 అవార్డులు

మొత్తం 14 చిత్రాలకు రాష్ట్ర ప్రభుత్వ బహుమతులు

హైదరాబాద్, మార్చి 15 రాష్ట్ర ప్రభుత్వం 1970,71, 72లో తెలుగులో ఉత్తమ చిత్రాలుగా కాలంమారింది, చెల్లెలి కాపురం, కథానాయికమొల్ల చిత్రాలకు అవార్డులను నేడు ప్రకటించింది.

రాష్ట్ర ప్రభుత్వ ఫిలింఅవార్డుల కమిటీ నిర్ణయించిన ప్రకారం ద్వితీయ, తృతీయ బహుమతులను కోడలు దిద్దినకాపురం, బాలరాజకథ 1970, శ్రీ కృష్ణసత్య, అమాయకురాలు (1971) తాత—మనవడు, ప్రజానాయకుడు(1972) చిత్రాలకు లభిస్తాయి.

ఉత్తమ కథలుగా ప్రథమ ద్వితీయ బహుమతులకు తల్లి దండ్రులు, మరో ప్రపంచం (1970) తాసీల్దారుగారమ్మాయి, మట్టిలో మాణిక్యం (1971), పండంటి కాపురం, కాలంమారింది (1972) చిత్రాలను నిర్ణయించారు.

ఈసంవత్సరాలలో బాలల చిత్రాలేవీ రాలేదు. ఈ కమిటీలో అసెంబ్లీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి, శ్రీ శంకరగిరి (యం.పి.), డాక్టర్ శ్రీమతి పి. శ్రీదేవి, శ్రీ పి. వామనరావు (సమాచార శాఖ డైరెక్టర్) వున్నారు.

ఖాదీ గ్రామీణ పరిశ్రమల బోర్డు సిబ్బంది ఆందోళన

హైదరాబాద్, మార్చి 14 : వేతనాల స్కేళ్లను సవరించాలని, సర్వీసుకు భద్రత కల్పించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు సమ్మెకు సన్నద్ధం అవుతున్నది. ప్రభుత్వ ఉద్యోగులతో సమాన హోదాను, సమాన ప్రయోజనాలను కోరుతూ ఖాదీ, గ్రామీణ పరిశ్రమ బోర్డు ఉద్యోగులు 8 ఏళ్లుగా ఆందోళన జరుపుతున్నారు.

ఇతర రాష్ట్రాలలోని ఉద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగులతోసమానంగా అలవెన్సులు, వేతనాలు అనుభవిస్తున్నారు.

1967 నుండి రాష్ట్రంలోని ఉద్యోగులకు వేతనాల పెంపుదలకు ప్రభుత్వం అంగీకరించలేదు.

ప్రభుత్వ ఉద్యోగులతో సమానంగా జీతాలు ఇవ్వాలని, తరుచూ వారికి అలవెన్సులు పెంచుతూ చేసే ప్రకటనలు వారికి కూడా వర్తింప చేయాలని వారు ప్రధానంగా కోర్తున్నారు. బోర్డుకు సంవత్సరానికి యిచ్చే గ్రాంటు (రు. 8.24 లక్షలు) దేశంలోకెల్లా అతి తక్కువ అని, బోర్డుకు అదనంగా ఎక్కువ గ్రాంట్లు ఇవ్వాలని, లేదా పరిశ్రమల శాఖతో విలీనం చేయాలని బోర్డు ఉద్యోగుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ కె. నారాయణ రెడ్డి చెప్పారు.

మార్చి 12 వ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు. ఇవి మార్చి 31 వరకు కొనసాగుతాయి.

ఉపఎన్నికలలో జై ఆంధ్ర ఫ్రంట్ పోటీ

మార్చి 21 న విజయవాడలో అభ్యర్థుల ఎన్నిక

విశాఖపట్నం, మార్చి 15 : రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో ఏప్రిల్ నెలలో జరిగే ఉప ఎన్నికలలో జై ఆంధ్ర ఫ్రంట్ పోటీచేస్తున్నదని అధ్యక్షవర్గం సభ్యుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం ఇక్కడ ప్రకటించారు. ఉప ఎన్నికలలో పోటీచేసే అభ్యర్థులను నిర్ణయించడానికి మార్చి 19 న గాక 21న విజయవాడలో ఫ్రంట్ సమావేశం కాగలదని ఆయన అన్నారు.

అనకాపల్లినుంచి బెల్లం నిల్వల రవాణాకు చర్యలు

రెల్వేశాఖ సమాధానంకోసం రాష్ట్రప్రభుత్వం నిరీక్షణ

హైదరాబాద్, మార్చి 15:అనకాపల్లి వద్ద గత మూడుమాసాలుగా పేరుకుపోయి ఉన్న బెల్లం నిల్వలను తరలించడానికై తగిన నన్ని రైల్వే వ్యాగన్లు పంపే విషయమై, రాష్ట్ర ప్రభుత్వం, కేంద్రరైల్వేమంత్రిత్వ శాఖ సమాధానంకోసం నిరీక్షిస్తున్నది.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ విషయంపై రైల్వేమంత్రి శ్రీ ఎల్.ఎన్. మిశ్రా ఫిబ్రవరి 25నే లేఖవ్రాసినప్పటికీ ఇంత వరకు ఎటువంటి సమాధానం రాలేదనిఉన్నత అధికారవర్గాలవారు చెబుతున్నారు.

అనకాపల్లిలో రు 5.5 కోట్లు విలువైన బెల్లం వ్యాగన్లకొరత కారణంగా పేరుకు పోయి ఉన్నదనీ దీనినిరవాణా చేయడానికై ఏప్రిల్‌నెలవరకు రోజుకు 80 వ్యాగన్ల వంతున, తరువాత రోజుకు 50 వ్యాగన్ల వంతున అందుబాటులో ఉంచ వలసినదిగా రాష్ట్రప్రభుత్వం కేంద్రాన్నికోరిందని కూడా ఈ వర్గాలవారు చెప్పారు.

అనకాపల్లినుంచి బెల్లం రాష్ట్రంలో అన్నిప్రాంతాలకు సరఫరా కావడంతోపాటు, ఇరుగుపొరుగు రాష్ట్రాలైన మహారాష్ట్ర, మధ్యప్రదేశలకుకూడా ఎగుమతి అవుతుంది.

అనకాపల్లిలో పరిస్థితిని స్వయంగా పరిశీలించి, విజయవాడ రైల్వే అధికారులతో సంప్రతించడానికై రాష్ట్ర వ్యవసాయ శాఖకు చెందిన ఉన్నతాధికారులు త్వరలోనే అనకాపల్లికి బయల్దేరి వెళ్ళనున్నారు.

తాండూరు మునిసిపల్ చైర్మన్ విడుదలకు హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 14 : హైదరాబాద్ జిల్లాలోని తాండూరు మునిసిపాలిటి మాజీ చైర్మన్ శ్రీ ఎస్. చంద్రశేఖర్‌ను వెంటనే విడుదల చేయాలని నేడు హైకోర్టు డివిజన్ బెంచి జస్టిస్ శ్రీ ఎ. సాంబశివరావు, జస్టిస్ శ్రీ కె. ఎ. ముక్తదర్ నేడు ఆదేశించారు.

ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద శ్రీ చంద్రశేఖర్‌ను ఫిబ్రవరి 13 న అరెస్టు చేశారు. ఆయన దాఖలుచేసిన హెబియస్ కార్పస్ పిటిషన్‌ను కోర్టు అనుమతించింది.

తృతీయ ఆంధ్రరాష్ట్ర ఎడ్ల పందాలు

మంత్రి శ్రీ వెంకటావుచే విజయవాడలో ప్రారంభం

విజయవాడ, మార్చి 15: శ్రీ చిగురుపాటి పిచ్చయ్య మెమోరియల్ తృతీయ ఆంధ్ర రాష్ట్ర ఎడ్ల పందేములు, పశుప్రదర్శనములకు నేటి ఉదయం ఇక్కడ మున్సిపల్ స్టేడియం గ్రౌండ్సులో రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ చనుమోలు వెంకటావు ప్రారంభోత్సవంచేశారు. రిబ్బన్ కత్తిరించిన అనంతరం శ్రీ అడుసుమిల్లి జగన్మోహనరావు (కోలవెన్ను) కు చెందిన ఎడ్ల జతను అమర్చిన బండిని మంత్రి శ్రీ వెంకటావు కొంతసేపు ఇసుకలో నడిపించి ప్రదర్శనల పోటీలు ప్రారంభమైనట్లు ప్రకటించారు.

ఈ పోటీలలో ఇసుకలో లాగుట, ఒంటెద్దు, జతలు, చక్రముల పట్టు, బండలాగుట, బొరుస్వాలి, జా పాట్ మైసూరు జాతి ఎడ్లను ప్రత్యేకంగా ఇసుకలో లాగుట, అందాల పోటీ, పాలపోటీ మొదలగునవి ఉంటవి. రేపు ఉదయం 11 గంటలనుండి పోటీలు నిర్వహిస్తారు.

ప్రదర్శనలు, పోటీలు తిలకించడానికి రు. 30,000 ల వ్యయంతో నిర్వాహకులు తాటాకుపెడ్లు, గ్యాలరీలు నిర్మించారు. ఆహ్వాన సంఘం అధ్యక్షుడు శ్రీ చిగురుపాటి దశరథరామారావు నిర్వాహకులు శ్రీ లింగం చంద్రశేఖరరావు, శ్రీ దోనేపూడి బ్రహ్మేశ్వరరావు, కార్యదర్శి శ్రీ చిగురుపాటి కృష్ణమూర్తి ప్రభృతులు మంత్రికి పూలమాలలు వేసి స్వాగతం పలికి ప్రదర్శన పోటీల వివరాలు తెలియ జేశారు.

ఎడ్లబండి మీద 100 కిలోల ఇసుకతో నింపిన బస్తాలను 11 నుండి 14 వరకు వేస్తారు. ఆ బరువును ఎడ్లు ఇసుకలో లాగ వలసిఉంటుంది. ఇటువంటి పోటీలు జరగడం విజయవాడలో ఇదే ప్రథమం. ప్రదర్శనవేళలు ఉదయం 9 గంటల నుండి సా. 5 గంటల వరకు.

నిజము! ఉచితము!

తెల్లపచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.

PREM TRADING CO. (S.N.), P.O. Katri Sarai (GAYA).

భద్రాచల క్షేత్రం

శ్రీరామనవమి, శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణోత్సవములు

ది 24-3-1974 నుండి ది 6-4-1974 వరకు వైభవముగా జరుగును.

ది 1-4-74 సోమవారము పగలు 10-30 గం. నుండి 12-30 గం. ల వరకు

శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణము. విజయవాడ ఆల్ ఇండియా రేడియోవారి సౌజన్యమున కళ్యాణ మంత్రములతో ప్రత్యేక వ్యాఖ్యానము రిలే గావించబడును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

సూచన :— రూ. 616—లకు కళ్యాణం టిక్కెట్టు కొన్న భక్తులకు వుచిత వసతి సౌకర్యములు, కళ్యాణం తిలకించుటకు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడును. మూలవరుల దర్శనమునకుకూడ ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడును.

(సం) అల్లూరి మూర్తిరాజు, చైర్మెన్ అండ్ ట్రస్టు బోర్డు మెంబర్లు

(సం) పి. నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అండ్ అసిస్టెంటు కమీషనర్.

హెచ్. టి. సి. డీసిల్ పంప్ సెట్

మెదాయాసంగా పుష్కలమైన నీరు— అధికదిగుబడి, అధిక లాభాలు



హెచ్.టి.సి. డీసిల్ ఇంజిన్స్ ప్రై. లి. 37/38, వరీప్‌లాప్ మాస్టర్ రోడ్, బొంబాయి 400 023

తక్కావీ ఋణములో మంజూరు— వ్యాపార బ్యాంకుల ప్రణాళికలననుసరించి వాయిదాల పద్ధతిలో లభింప చేసుకోవచ్చు.

మీకు దగ్గరలోనుండే విక్రేతల వద్ద నేడే ఆర్డర్ చేయండి.

టూరిస్ట్ బస్ ఆపరేటర్లకు విజ్ఞప్తి

17—3—74 ఆదివారం ఉదయం 11—30 గం.లకు విజయవాడ ప్రెస్ క్లబ్ బిల్డింగులో (దుర్గాకళామందిరం వద్ద) ఆంధ్రప్రాంత టూరిస్టు బస్ ఆపరేటర్ల మహాసభ జరుగును.

సభాధ్యక్షులు : శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు బి. ఎ., (కృష్ణా జిల్లా పరిషత్ అధ్యక్షులు)

ప్రారంభకులు : గౌ. మంత్రి శ్రీ జె. చొక్కారావు, (రవాణాశాఖామాత్యులు)

ఉపన్యాసకులు : గౌ. మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు (పి. డబ్ల్యు. డి. శాఖామాత్యులు) శ్రీ ఆర్. ఎస్. మూర్తి. (స్టేట్ ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంట్ కౌన్సిల్ సభ్యులు)

కావున యావదాంధ్ర టూరిస్టు బస్ ఆపరేటర్లు యీ సభలో పాల్గొని సభను జయప్రద మొనర్ప కోరుచున్నాము. ఇట్లు, విజయవాడ. ఎస్. సత్యనారాయణ, కార్యదర్శి. ఆంధ్ర టూరిస్ట్ బస్ ఆపరేటర్స్ అసోసియేషన్, విజయవాడ.

లోకసత్త చదవండి

అనన్య సామాన్యమైన ప్రచారంకల మరాఠి దిన పత్రిక

వైద్య నిపుణుల రాక!



చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు(ఆర్. ఎం. పి. ఇండి) ఎస్. ఎం. పి. క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, మధుమేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్మునొప్పి, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించు వేళలు : ఉ 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు సంప్రదింపునకు ఫీజు రు 3—00

ప్రతినెల :		బసచేసే ప్రదేశములు.
16	కడప	హోటల్ ద్వారక, కలెక్టరాఫీసు ఎదురుగ.
17, 18	హైదరాబాద్	రాజమహల్ హోటల్, అబిడ్ రోడ్.
19	వరంగల్	హోటల్ నటరాజ, స్టేషన్ రోడ్.
20	ఖమ్మం:	శేష్‌మహల్ లాడ్జి, (న్యూ నూర్ కేఫ్) బస్‌స్టాండ్‌దగ్గర
21	రాజమండ్రి:	శాంతినివాస్, మెయిన్‌రోడ్డు.
22	తాడేపల్లిగూడెం,	శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ:	మోడరన్ కేఫ్, (సామారంగం చౌకు)
24	గుంటూరు	ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్
25	చిలకలూరిపేట	ఉడిపి లాడ్జి, ఆంధ్రబ్యాంక్ ఎదుట.
26	ఒంగోలు :	హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్డు
27	నెల్లూరు :	శ్రీ కోమల లాడ్జి, జె. జి. స్ట్రీట్
28	తిరుపతి :	హోటల్ టిమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు :	ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI, Palani-624601, Tamil Nadu



మీకు కావలసిన సీలింగ్ ఫాన్ చూడటానికి అందంగా ఉండేదీ, ఏ మాత్రం పేచీలేకుండా చప్పుడు చేయకుండా, అదురు లేకుండా ఏళ్ళతరబడి పనిచేసేదీను. అందుకే మీ కోసం మా "ట్రయ్‌స్టార్". ఇవి మా ప్రత్యేకతలు : □ బ్లేడ్ల బరువులో తేడా (0.5 గ్రాముల వరకు ఎక్కువగాని తక్కువగాని) ఉండటంవలన మోటారుపైన భారం సమంగాపడుతుంది గనక మోటారు చాలా కాలం అదురులేకుండా నడుస్తుంది □ ప్రత్యేకంగా డిజైను చేయబడ్డ 'బ్లేడ్ కాంటూర్' వల్ల గాలి నాలుగువైపులా ప్రసరిస్తుంది. దీనివలన గాలి ఎంత అధికంగా వీస్తుందంటే, గది అంతా పూర్తిగా చల్లబరుతుంది □ సమగ్రమైన శక్తి నింపబడ్డ మోటారువలన, ఖర్చయ్యే విద్యుత్తు యొక్క ప్రతి వాట్‌కి ఎంతో అధికంగా గాలి వీస్తుంది □ పూర్తిగా విశ్వసించగలగటానికి సంపూర్ణంగా తనిఖీ చేయబడ్డ రెగ్యులేటర్. ఇదిగాక అందమైన, దర్జాఅయిన డిజైను, ఆకర్షణీయమైన పనివాడితనం. దీనిలోని ఉత్కృష్టత యొక్క రహస్యం యిదే. ఈ ఉత్కృష్టతే మీ దృష్టిలోనూ, మీ మనసులోనూ పూర్తిగా నిండుతుంది.



ర్యాలిఫాన్ ట్రయ్‌స్టార్

అందరికీ ఇష్టమైన టేబుల్ ఫాన్‌లను తయారుచేసేవారు మీకు కొత్తగా ఇచ్చేది.

బెల్లె ఎంటర్‌ప్రైజెస్, 141, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

కనపడుటలేదు

చి॥ భావన శివశంకరబాబు

14 సం. లు. ఎరుపు, 4'—6" ఎత్తు. పలిచాంచ్యాలులో మార్చి 6 న వడ్లమూడి నుండి పరారి. ఆచూకీ తెల్పినవారికి రు. 116 — బహుమతి.

భావన సూర్యనారాయణ,
పెదనన్నపూడి, (గుంటూరు జిల్లా)

నేడే చూడండి!
ఉదయం ఆటతో ప్రారంభం!
రంగమహల్ - గుంటూరు



A పెద్దలకు మాత్రమే
శ్రీ వెంకటరమణ రిలీజు.

మైనస్ మార్కులు పద్ధతి అమలులో లేదు

రిజిస్ట్రార్ స్పష్టీకరణ

విశాఖపట్నం, మార్చి 15 అనేక అనుబంధ కళాశాలల విద్యార్థులు విరసిస్తున్న "మైనస్ మార్కుల పద్ధతి" అసలు అమలులోనే లేదని విపులదుర్దాటిస్తూ, ఆంధ్ర యూనివర్సిటీ రిజిస్ట్రారు శ్రీ ఎం. గోపాలకృష్ణ రెడ్డి నేడు ఇక్కడ ఒక పత్రికా ప్రకటన చేశారు. సరైన సమాధానాలు సమాధాన పత్రంలో ఇచ్చిన ఏ విద్యార్థికీ మార్కులు తగ్గించడం అనేది వుండదనీ, పరిమితి మించి సమాధానాలు వ్రాసినప్పటికీ ప్రశ్నకు వుండవలసిన సరైన సమాధానం అందులో వుండే యెడల పూర్తి మార్కులు వేయవలసినదని 'ఎగ్జామినర్లను' ఆదేశించామని, చిత్తు వ్రాయనందుకు మార్కులు తగ్గించరనీ, ఆయన అన్నారు.

విద్యార్థి నాయకులు శ్రీయుతులు ఎ. నాగేశ్వరరావు, ఎం. వెంకయ్య నాయుడు, శ్రీధర్ ప్రభృతులు రిజిస్ట్రారుతో చర్చించిన పర్యవసానంగా పై వివరణతో ఆయన నేడు ప్రకటన చేయడం జరిగింది.

కొవ్వూరులో దొంగతనాలు

కొవ్వూరు, మార్చి 15 కొవ్వూరులోని బాపూజీ నగర్ కాలనీలో గత 20 రోజులుగా చిల్లర దొంగతనాలు రోజూ జరుగుతున్నాయి.

ఇక్కడ బియ్యం ధరలు విపరీతంగా పెరిగాయి.

విజయవాడ -
శ్రీవెంకటేశ్వర (ఏ.సి) లో
రాజారాణాలను నేడే కలుసు కొండి!



3 వ వారం HOUSE FULL
రాజమండ్రి ఊర్వశి A/c
నసీర్‌హుసేన్ సమర్పించు
యాదోంకి బారాత్ కలర్
దిగ్విజయంగా నడుస్తున్న కేంద్రాలు......
ఏలూరు వేదరాజ్
కడప శ్రీనివాస్
రామకృష్ణా ఫిలింస్

ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్

(ఒరిస్సా ప్రభుత్వ సంస్థ)

దిగువ పేర్కొనబడిన వేర్వేరు గోడవున్స్‌లో నిల్వచేయబడివున్న వేర్వేరు యూనిట్లకు చెందిన సుమారు 600 బస్తాల కెండూ ఆకులు అమ్మకానికి సాదా కాగితంపై సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి.

టెండర్లు 26—3—74 తేదీ మధ్యాహ్నము 3—00 గంటలవరకు స్వీకరించబడి అదేరోజున 3—30 గంటలవరకు టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో దిగువ సంతకందారు ఆఫీసులో తెరువబడును.

ఇతర వివరాలకు దిగువ సంతకందారును లేదా సబ్‌డివిజనల్ మేనేజర్, ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్., కెండూలీవ్స్ సబ్—డివిజన్, భవానీపట్నను సంప్రదించవచ్చు.

ఫర్ ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్

(సం) పి. కె దాస్,
డివిజనల్ మేనేజరు,
ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్
కెండూ లీవ్స్ డివిజన్,
భవానీపట్న.

యూనిట్ నెం.	గోడవున్.	కెండూ ఆకుల పరిమితి.
66—ఎ	భవానీపట్న	200 బస్తాలు
64	కెసింగా	200 బస్తాలు
54—బి	గుడ్వేల టిహిసాల్	సుమారు 200 బస్తాలు

తెల్లమచ్చలు

మేము గొప్పగా చెప్పుకోవడములేదు. మా ఆయుర్వేదమందు "శ్వేత మోచన్" 3 రోజులలో రంగుమార్చి కొద్ది రోజులలో తెల్ల మచ్చలను తొలగించుచున్నాము. వేలాది మంది ప్రశంసించారు. ప్రచారానికి ఒక బుడ్డి మందు ఉచితముగా పంపుతాము.

ELEGANT TREATMENT CENTRE,
P.O. Katrisarai, (GAYA).

ఉగాది శుభాకాంక్షలు!
కొత్త సంవత్సరాన్ని
కొత్త చీరెలతో ఆరంభించండి

అవును, ఉగాది శోభను ఉద్దీపింపజేసే అందమైన చీరెలు: వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, ధర్మవరం, సిద్దిపేట, గుంటూరు వగైరా వివిధ కేంద్రాలనుండి వచ్చియున్నాయి. హాండ్‌లూమ్ హౌస్ మాత్రమే వీటన్నిటిని కలిగియుంది. విశిష్టమైన డిజైన్లలో మీకోసం.

FDS HH 2026 TE

మద్రాసులో ఒకే ఒక
హాండ్‌లూమ్ హౌస్
7, రత్తన్‌బజారు-నందు.



Printed and Published by E. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H/VJ-36

ఆరోగ్యమే మహాభాగ్యము
అట్టిదానిని ఆయుర్వేదౌషధములు సేవించుటవలన పొందవచ్చును.
ఆయుర్వేదౌషధములు
శాస్త్రీయముగా తయారుచేయు సంస్థ
వెంకటేశ్వర ఆయుర్వేద నిలయము
అంగలూరు — అలమూరు పోస్టు, తూర్పుగోదావరిజిల్లా.
ఆంధ్రదేశమందంతటను బ్రాంచీలు, ఏజన్సీలు కలవు.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 8ంక 183
సంపుటి : 39 సంచిక : 74 విజయవాడ 17-3-1974 ఆదివారం 10 పేజీలు 25 పైసలు



సౌఖ్యతకు, మన్నికకు
JANCHE WICK STOVE
తయారుచేయువారు:
JANCHE INDUSTRIES, MADURAI
వివరములకు :
ది స్టేట్ ప్రొమోటింగ్ కార్పొరేషన్, విజయవాడ—10.

రాష్ట్రంలో అధికారభాషా సంఘం నియామకం: విద్యామంత్రి ప్రకటన

ఉగాదినుండి ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగువినియోగం ప్రారంభం

హైదరాబాద్, మార్చి 16: ప్రభుత్వ కార్యాలయాలలో అధికార భాషగా తెలుగును ఉపయోగించాలన్న ప్రభుత్వ విధానం అమలుజరుగుతున్న తీరును సమీక్షిస్తూ, ప్రభుత్వానికి తగిన సూచనలు చేయటానికై ప్రభుత్వం శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షుడుగా "అధికారభాషా సంఘాన్ని" నియమించింది. విద్యామంత్రి శ్రీ కృష్ణారావు నేడు ఈ విషయం ప్రకటించారు.

ఉగాది (మార్చి 24) నుండి తాలూకా స్థాయి వరకు ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు భాషనే వినియోగించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ప్రభుత్వ కార్యాలయాలలో అధికార భాషగా తెలుగును ప్రవేశ పెట్టాలని ప్రభుత్వం గైకొన్న నిర్ణయం అమలు జరుగుతున్న తీరును పరిశీలించటానికై ప్రభుత్వం అధికార భాషా సమీక్షా సంఘాన్ని నియమించినట్లు శ్రీ కృష్ణారావు ప్రకటించారు. తెలుగును అధికార భాషగా అమలు జరపటానికి ఈ సంఘం తగిన సూచనలు చేస్తుంది.

ఈ సంఘానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షుడుగా వ్యవహరిస్తారు. శ్రీ వి. పి. రాఘవాచారి (ఎం. ఎల్. సి.) శ్రీ ఎన్. శివరామిరెడ్డి (ఎం. ఎల్. ఎ.) శ్రీమతి అనసూయమ్మ (ఎం. ఎల్. ఎ.) శ్రీ టి. నాగేశ్వరరావులను ఈ సంఘంలో సభ్యులుగా నియమించినట్లు శ్రీ కృష్ణారావు ప్రకటించారు.

1966లో రాష్ట్ర శాసనసభ "అధికార భాషా శాసనం" చేసింది. ఈ శాసనంలోని 5 వ సెక్షన్ ప్రకారం, శాసనాన్ని ఆమోదించిన ఐదు సంవత్సరాల లోగా ప్రభుత్వం అధికార భాషా సంఘాన్ని నియమించవలసి ఉన్నది. 1971 లోనే ఈ సంఘాన్ని నియమించ వలసి ఉన్నప్పటికీ, రాష్ట్రంలో ఆందోళనలు, మొదలైన వివిధ కారణాల వలన సంఘం నియామకంలో జాప్యం జరిగింది.

అఖిలభారతస్థాయిలో సాంస్కృతికోత్సవాలు

ప్రభుత్వ కార్యాలయాలలో ఉగాది నుండి అధికార భాషగా తెలుగును ఉపయోగించుట ప్రారంభం అవుతున్న "చరిత్రాత్మకమైన ఘట్టం" దృష్ట్యా, తెలుగు సంస్కృతి ప్రాభవాలను ప్రదర్శిస్తూ అఖిల భారత స్థాయిలో సాంస్కృతికోత్సవాలను నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం సంకల్పించిందని విద్యామంత్రి వెల్లడించారు.

ఈ ఉత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు మార్చి 24 వ తేదీ ఉదయం 8—30 గంటలకు ప్రారంభిస్తారు. శాసనమండలి అధ్యక్షుడు శ్రీ తోట రామస్వామి అధ్యక్షత వహిస్తారు. ఈ సందర్భంలో ఏర్పాటుచేసే షష్పుక, చిత్రకళా ప్రదర్శనను హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఏక్బోటే ప్రారంభిస్తారు. మద్రాసు, పూనా, గోవా, ఢిల్లీ మొదలైన వివిధ ప్రాంతాల నుండి సాంస్కృతిక బృందాలు ఈ ఉత్సవాలలో పాల్గొంటున్నాయి.

అదేరోజున ఉదయం 9—30 గంటలకు శ్రీ దివాకర్ల వెంకటావధాని అష్టావధాన కార్యక్రమాన్ని ఆకాశవాణి ప్రసారంచేస్తుంది. ఆ సాయంత్రం 6—30 గంటలకు కవి సమ్మేళనం జరుగుతుంది. ఈ సాంస్కృతి కోత్సవాలు వరుసగా కొన్నిరోజులపాటు జరుగుతాయి.

పోలీసు సిబ్బంది కోర్కెలపై త్వరలో నిర్ణయం

హైదరాబాద్, మార్చి 16: పోలీసు నాన్ గెజిటెడ్ ఉద్యోగుల వేతనాల స్కేళ్ళ సవరణతో సహా వారి కోర్కెలన్నింటిపైన రాష్ట్ర ప్రభుత్వం వచ్చే నెల నాటికి తుది నిర్ణయం గైకొనవచ్చు.

పోలీసు నాన్ గెజిటెడ్ సిబ్బంది స్థితిగతులన్నీ ప్రభుత్వ దృష్టికి వచ్చాయనీ, ప్రభుత్వం వచ్చే నెలలోగా తుది నిర్ణయం గైకొంటుందనీ, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు విన్నతనను కలుసుకున్న పోలీసు ఎన్. జి. ఓ. ల సంఘం ప్రతినిధి వర్గానికి హామీ ఇచ్చినట్లు తెలుస్తున్నది.

ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ కె. భుజంగ రెడ్డి ఒక ప్రకటనచేస్తూ, వేతనాల స్కేళ్ల సవరణతో పాటు కన్వేయన్సు అలవెన్సు, స్పెషల్ క్రైం బ్రాంచిలో ఉన్నవారికి ప్రత్యేక వేతనం ఇవ్వాలని పోలీసు ఎన్. జి. ఓ. లు కోరుతున్నారని తెలియ జేశారు.

డీగో గార్షియా ఒప్పందంపై బ్రిటన్ పునః పరిశీలన

లోవెన్మార్, మార్చి 16 డీగోగార్షియాలో అమెరికా సైనిక స్థావరం ఏర్పాటు చేయటానికి అనుమతిస్తున్న ఒప్పందంపై బ్రిటిష్ ప్రభుత్వం పునః పరిశీలన జరుపుతున్నట్లు అధికార వర్గాలద్వారా తెలుస్తున్నది.

డీగో గార్షియా దీవిలో ప్రస్తుతం ఉన్న కొన్ని సౌకర్యాలను పెంపొందించుకొనడానికి అమెరికా ప్రభుత్వానికి అవకాశం కల్పిస్తూ, ఫిబ్రవరిలో అప్పటి కన్సర్వేటివ్ ప్రభుత్వానికి అమెరికా ప్రభుత్వానికి ఒక ఒప్పందం కుదిరింది. ఇటీవల ఎన్నికల అనంతరం లేబర్ పార్టీ అధికారంలోకి వచ్చినతరువాత ఈ ఒప్పందంపై విల్సన్ ప్రభుత్వం పునః పరిశీలన జరుపుతున్నది.

ఈ ఒప్పందాన్ని అమెరికా, బ్రిటిష్ ప్రభుత్వాలు యింకా ఖరారు చేయవలసి ఉంది.

అసలు డీగోగార్షియా దీవిలో అమెరికాకు మొదటిసారిగా సైనిక పరమైన సౌకర్యాలు 1965 లో బ్రిటిష్ ప్రభుత్వం కల్పించిన ప్రధాని విల్సన్ నాయకత్వాన గల లేబర్ పార్టీయే అధికారంలో ఉన్నది. అయితే అప్పట్లో ఈ స్థావరం చైనాకు వ్యతిరేకంగా ఉపయోగపడగలదని ఉద్దేశించారు.

చైనా ఆమోదంలోనే స్థావరం ఏర్పాటు

డీగో గార్షియా ద్వీపంలో అమెరికాస్థావరం ఏర్పాటు చేయడానికి నిర్ణయించుకునే ముందుగా చైనా ఆమోదాన్ని పొందిన దని సోవియట్ రష్యాకు చెందిన నొవోస్తి ప్రెస్ ఏజన్సీ ఆరోపించింది. ఆసియాలో శాంతి బదులు ఉద్రిక్తత, యుద్ధాలు పెంపొందాలని పెకింగ్ కోరుతున్నట్లు ఈ కుట్ర నిరూపిస్తున్నదని నొవోస్తి వార్తాసంస్థ వ్యాఖ్యానించింది.

మొజాంబిక్‌లో స్థావరం?

మొజాంబిక్‌లో ఒక అమెరికన్ స్థావరం ఏర్పాటుకు పోర్చుగల్ అనుమతించినట్లు "వాషింగ్టన్ స్టార్ న్యూస్" ప్రకటించిన వార్తపై అమెరికా నుంచి వివరాలను సేకరించాలని భారత ప్రతినిధి చేసిన సూచనను ఐక్యరాజ్యసమితి వలస దేశాల వ్యవహారాల సంఘం నిన్న ఆమోదించింది.

ఏప్రిల్ నెలకు 3 లక్షల టన్నుల చక్కెర విడుదల

న్యూఢిల్లీ, మార్చి 16: ఏప్రిల్ నెల కోటాగా 3,05,000 లక్షలటన్నుల చక్కెరను విడుదల చేయవలసినదిగా కేంద్ర ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది.

ఇందులో 2 లక్షల టన్నులు లెవీగానూ, 105,000 టన్నులు స్వేచ్ఛావిపణిలో విక్రయిస్తారు.

మాస్కో, మార్చి 16: ఇరాక్ అధ్యక్షుని ఆహ్వానాన్ని పురస్కరించుకొని సోవియెట్ విదేశాంగ మంత్రి మార్షల్ ఆండ్రీ గ్రేచ్కో మార్చి 23 నుండి 27 వరకు ఇరాక్‌లో పర్యటిస్తారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

అహమ్మదాబాద్‌లో తిరిగి ఉద్రిక్త పరిస్థితి: పెక్కుచోట్ల కర్ఫ్యూ

విజయోత్సవ సంరంభంలో విధ్వంసకాండ ఫలితం

అహమ్మదాబాద్, మార్చి 16: గుజరాత్ శాసన సభను రద్దు చేయడంతో నేడు అహమ్మదాబాద్‌లో జనం ఆనందోత్సాహాలకు పట్టపగ్గాలు లేక ఉద్రిక్త పరిస్థితి ఏర్పడడంతో నగరంలో పెక్కు చోట్ల కర్ఫ్యూ విధించారు.

లక్షలాది ప్రజలు నేటి తెల్లవారు జామున నుంచి 'ప్రజా విజయోత్సవం' సందర్భంగా బాణసంచా కాల్చుతూ, గులాం చల్లుకొనసాగారు.

ఈ ఆనందోత్సాహాలతో ప్రజలు తామేం చేస్తున్నది కూడా విస్మరించారు. వారు ఈ విజయోత్సవం సందర్భంగా నగరంలో తిరిగే డాబికి సిటీ బస్సులను బలవంతంగా దారి మళ్ళించ సాగడంతో బస్సు సర్వీసులను రద్దు చేశారు.

వీధులలో విచ్చల విడిగా తిరుగుతున్న జనం రోడ్లపై కనుపించిన ప్రతి ట్రక్కును, కారును బలవంతంగా ఆధీనం చేసుకున్నారు. జనం వీధులలో తిరుగుతూ అల్లి షాపులను మూసివేయించి ఉద్రిక్తత పెంచడంతో ప్రభుత్వ కార్యాలయాలను కూడా మూసివేశారు.

నగరంలో కొన్ని ప్రాంతాలలో రాళ్ళు విసిరిన సంఘటనలు కూడా జరిగాయి. అయినా పోలీసులు జనాన్ని అదుపుచేయకుండా వారి ఇష్టానికి వదిలేసి, నిస్సహాయంగా నిల్చుండిపోయారు. ఆఖరుకు జనం వార్తాపత్రికల ఆఫీసులను కూడా మూసివేయించారు.

ఈ సంఘటనలతో నగరంలో ఉద్రిక్తత ఏర్పడడంతో కలు పూర్ పోలీస్‌స్టేషన్ ప్రాంతములో నేటి సాయంత్రం 5 గంటల నుంచి 12 గంటల వరకు కర్ఫ్యూను విధించారు. ఈ ప్రాంతంలో అనేక షాపులను జనం దోచేశారు.

అంతేగాక కంటోన్మెంట్ ప్రాంతం మినహా మిగతా నగరం అంతటా నేటిరాత్రి 8 గంటల నుంచి 10 గంటల కర్ఫ్యూను [illegible]

ఎదురుమదురు సంఘటనలు

అహమ్మదాబాద్, మార్చి 16 గుజరాత్ అసెంబ్లీని రద్దుచేసిన అనంతరం విద్యార్థులు నేడిక్కడ ఆనందంగా విజయోత్సవాలను జరుపుకున్నారు. వీరు బస్సులలో నగర మంతటా యదేచ్ఛగా విహారం చేశారు. అయితే, పోలీసులు కనబడటంతో విద్యార్థులు వారిపై రాళ్ళు రువ్వారు.

కొన్నిచోట్ల వీరు మున్సిపల్ బస్సులను దారి మళ్ళించటం, కొన్ని బస్సులను స్వాధీనం చేసుకొనడం వంటి చర్యలు నేడు కూడా కొనసాగించారు. ఆలింఖాన్ వద్ద ఒక పోలీసువ్యాన్‌పై విద్యార్థులు యాసిడ్ బల్బులు విసిరారు. షహలం ప్రాంతంలో ఒక భవనంపై దాడిచేసి ఫర్నిచర్‌కు నిప్పు పెట్టడంతో మూకలను చెదరగొట్టడానికి పోలీసులు రెండు బాష్పవాయు గోళాలు ప్రయోగించారు. ఆర్. టి. సి. బస్సు నొకదానిని, 10 ప్రైవేటుట్రక్కులను వీరు దారి మళ్లించారు. ఈ సంఘటనల దృష్ట్యా బస్సులను రద్దుచేశారు.

ఇది యిలా వుండగా, తాము విజయోత్సవాలు జరుపుకొందుకై విద్యార్థులు యీ బస్సులను రవుడీతనంగా స్వాధీనంచేసుకుంటున్నారని' వారి ఆనందాన్ని అణచివేయడం యిష్టంలేని పోలీసులు జోక్యం చేసుకొనడం లేదని పోలీసు కమీషనర్ తెలిపారు.

విద్యార్థులు మోటారుబస్సులను ట్రక్కులను మాత్రమే కాక, ఆటో రిక్షాలను సైతం స్వాధీనం చేసుకుంటున్నారు.

కొన్నిచోట్ల వీరు తమ ఆనందోద్వేగాలను ప్రదర్శిస్తూ, ముక్కా చల్లుకున్నారు.

పాట్నాలో బాష్పవాయు ప్రయోగం

విద్యామంత్రిపై విద్యార్థుల దౌర్జన్యం

పాట్నా, మార్చి 16: బీహార్ విద్యామంత్రి శ్రీ విద్యాకర్ కవిపై ఇటుకలు రువ్వి, దవుర్జన్యానికి పాల్పడిన విద్యార్థి మూకలను చెదరగొట్టడానికి నేడిక్కడ పోలీసులు పలు మారులు బాష్పవాయువు ప్రయోగించవలసి వచ్చింది.

పన్నెండు అంశాల తమ విజ్ఞప్తిని విపిస్తించి, వాటిని నెరవేర్చ వలసినదిగా కోరుతూ యీ విద్యార్థులు తొలుత యిక్కడ ప్రదర్శన జరిపారు. వీరు విద్యామంత్రి నివాసంవద్దకు చేరి రాళ్లు రువ్వి, నినాదాలు చేశారు. ఈ విద్యార్థులను శాంతింప జేయడానికై శ్రీ కవి బయటకు రాగా వారు, ఆయన బట్టలు చింపివేశారు.

మురార్జీ దీక్ష విరమణ

అహమదాబాద్, మార్చి 16: పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ నేటి ఉదయం తమనిరాహారదీక్షను విరమించారు. గుజరాత్ శాసన సభను రద్దుచేసినట్లు రాష్ట్ర గవర్నర్ నిన్నరాత్రి ప్రకటించిన ఫలితంగా శ్రీ దేశాయి తమదీక్షను విరమించారు.

సర్వోదయ నాయకుడు శ్రీ రవిశంకర్ మహారాజ్ నేటిఉదయం తేనె కలిపిననిమ్మరసం అందించగా శ్రీ దేశాయి స్వీకరించారు.

రాష్ట్ర శాసనసభను రద్దుచేయడం ప్రజల పోరాటానికి విజయమని శ్రీ మురార్జీ దేశాయి అన్నారు.

విద్యార్థులు తాము తలపెట్టిన "పునర్నిర్మాణ" కృషిని వివిధమైన దవుర్జన్యచర్యలు, ఎవరిపట్లను ద్వేషభావం లేకుండా, ధైర్యంతో ఓర్పుతో కొనసాగించాలని శ్రీ దేశాయి ఉద్బోధించారు.

దవుర్జన్యచర్యలను, విధ్వంసకాండను, శ్రీ దేశాయి ఖండిస్తూ, నిన్నరాత్రి శాసన సభను రద్దుచేసినట్లు ప్రకటన జారీ అయిన అనంతరం కూడా విచ్ఛిన్నకరశక్తులు దవుర్జన్య చర్యలు కొనసాగించారని విమర్శించారు. తాన నిరాహారదీక్ష జరుపుతున్న విద్యాపీఠం ఆవరణలో కూడా విధ్వంసచర్యలు జరిగినాయని, ఎవరో కొందరు తనటోపీని, చొక్కాను కూడా తస్కరించారని, ఆయన అన్నారు. అన్నిటికంటె "దవుర్జన్యచర్యలు మరింత అవినీతికరమైనవి" అని ఆయన హెచ్చరించారు.

వార్తాపత్రికల బంద్

కొందరు విద్యార్థుల అభ్యర్థన మేరకు అహమ్మదాబాద్ నుండి వెలువడే ది సందేశ్, ది గుజరాత్ సమాచార్, ది ప్రభాత్ వార్తాపత్రికలు నేడు బంద్ జరిపాయి. అసెంబ్లీ రద్దు విజయోత్సవం లో భాగంగా యీ దిన పత్రికలను నేడు మూసివేశారు.

ఇది ఇలా ఉండగా, గుజరాత్ అసెంబ్లీని రద్దు చేయడంతో సగం విజయం సాధించిన నవ నిర్మాణ యువక సమితి దేశంలో ప్రజాస్వామ్యం మనుగడకై దీర్ఘకాలిక పోరాటం జరుప వలసినదిగా పిలుపు నిచ్చింది.

బోతాడ్ టౌన్‌లో కర్ఫ్యూ

భావ్‌నగర్, మార్చి 16: భావ్‌నగర్‌జిల్లాలోని బోతాడ్ టవున్‌లో నిన్న రాత్రి నుంచి దవుర్జన్య సంఘటనలు జరుగుతున్న కారణంగా నేటి మధ్యాహ్నం పన్నెండు గంటల్ల నుంచి 18 గంటలపాటు కర్ఫ్యూ విధించారు.

ఒకపోలీస్‌స్టేషన్‌ని చుట్టుముట్టి రాళ్లతో దాడి జరిపిన కొన్ని సందర్భాలలో చెదర గొట్టడానికి పోలీసులు లాఠీచార్జి చేశారని జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎస్. ఎస్. సిన్హా తెలియజేశారు.

దశలవారీగా సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల కోర్కెల పరిష్కారం

ఆర్థిక పరిస్థితి మెరుగుకాగానే ప్రయత్నించగలమని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హామీ

హైదరాబాద్, మార్చి 16: రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైతే ప్రభుత్వం సివిల్ అసిస్టెంట్—సర్జన్ల సమస్యలను దశలవారీగా పరిష్కరించడానికి ప్రయత్నించ గలదని ఆర్థిక మంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి నేడిక్కడ హామీ ఇచ్చారు.

సికింద్రాబాద్ గాంధీ ఆస్పత్రిలో గాంధీ మెడికల్ కాలేజీ, గాంధీ ఆస్పత్రి, తదనుబంధ సంస్థల సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల అసోసియేషన్‌ను ఆయన ప్రారంభిస్తూ, నిస్సహాయ స్థితిలో సామూహికానికి, వియుక్తతకు గల తేడాను గుర్తింప వలసిందిగా సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లకు విజ్ఞప్తి చేశారు.

వీరికోర్కెలను అంగీకరించడానికి ప్రభుత్వం విముఖంగా లేదని, అయితే రాష్ట్రంలో వరుసగా అనావృష్టి, ఆర్థిక ఇబ్బందులు ఏర్పడడంతో ఏర్పడిన పరిస్థితి దృష్ట్యా వేతనాల పెంపు అభ్యర్థనలు, తదనుబంధ సమస్యల విషయంలో ప్రభుత్వం నిస్సహాయంగా వుండక తప్పలేదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

తను ఉద్యోగులకు ఏదో విధంగా సహాయం చేయడానికి ప్రభుత్వం ఎంతగా అల్లాల పడుతున్నదో ఆయన వివరిస్తూ, ప్రభుత్వం ఇటీవల ఉద్యోగులకు కరువుభత్యాన్ని హెచ్చించిందని, ఇందువల్ల ప్రభుత్వానికి రు. 18 కోట్లు అదనంగా వ్యయం అవుతున్నదని, గ్రామీణ ప్రాంతాల ప్రజలు, ఉద్యోగులకు జీవనోపాధిగా ఇచ్చితంగా కొంత లభిస్తున్నదని, కాని గ్రామీణ ప్రాంతాల ప్రజలకు సాపులు తిండికూడా దొరకడంలేదని వివరిస్తున్నా ప్రభుత్వం కరువుభత్యం పెంచిందని చెప్పారు.

అసిస్టెంట్ సర్జన్‌ల కోర్కెలను ఆయన మెచ్చుకుంటూ, నేటి సర్జన్లు రాజకీయ ఆందోళనలకు దిగడంవల్ల సమస్యలు క్లిష్టం కాగలవని, అందువల్ల సమ్మెలు, లాకౌట్లు వంటివి తగవని అన్నారు.

ఆరోగ్య, వైద్య సర్వీసుల డైరెక్టర్ డాక్టర్ యస్. ఆర్. వి. స్వామి మాట్లాడుతూ వేతనాల సవరణ, నాన్—ప్రాక్టీస్ అలవెన్స్, ఐ. ఎ. ఎస్., ఐ. పి. యస్. ఉద్యోగులలో తేడా

మిగతా 3వ పేజీలో

జూనియర్ డాక్టర నిరవధికనిరాహారదీక్ష

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16: ఆంధ్రప్రదేశ్‌లో వివిధ వైద్య సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న 12 మంది జూనియర్ డాక్టర్లు ఈ నెల 17వ తేదీన ఉస్మానియా మెడికల్ కాలేజి ఎదుట నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభిస్తారని నేటి సాయంత్రం ఇక్కడ ప్రకటించారు. ఈ 12 మంది డాక్టర్లు రాష్ట్ర జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ కార్యవర్గ సభ్యులే.

అసోసియేషన్ ప్రతినిధులకు, ముఖ్యమంత్రి, ఆరోగ్యమంత్రికి మధ్య నేడు జరిగిన చర్చలు విఫలమైన కారణంగా వీరీనిర్ణయం గైకొన్నట్లు తెలుస్తున్నది.

మంత్రులతో జరిగిన చర్చలు ఇంతవరకు ఎట్టి సత్ఫలితాల నివ్వలేదని జూనియర్ డాక్టర్ల ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

అసోసియేషన్ సాధారణ సమావేశం రేపు మధ్యాహ్నం జంటనగరాలలో జరుగనున్నది.

ఎరువుల వాణిజ్యం రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనం

కార్డుల ద్వారా పంపిణీకై ఏర్పాట్లు: మంత్రివర్గ నిర్ణయంపై ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 16: రాష్ట్రంలో ఎరువుల పంపిణీని అన్ని స్థాయిలలోను ప్రభుత్వం నేటినుంచి స్వాధీనం చేసుకొన్నది.

మంత్రివర్గ సమావేశం ముగిసిన వెంటనే నేటి సాయంత్రం ఈ నిర్ణయాన్ని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

ఎరువుల వ్యాపారాన్ని నిర్వహిస్తున్న ప్రయివేట్ డిస్ట్రిబ్యూటర్లు, మార్కెటింగ్ సొసైటీలు మాత్రమే స్టాకిస్టులుగా వ్యవహరించగలరని, రాష్ట్ర, జిల్లా, సమితి, పంచాయితీ స్థాయిలలో ప్రభుత్వం నియమించే కమిటీలు జారీచేసే కార్డుల ప్రాతిపదికగా రైతులకు ఎరువులను ఈ స్టాకిస్టులు విక్రయించగలరని ముఖ్యమంత్రి తెలియజేశారు.

ఆహార పంటలకు 75 శాతం, వాణిజ్య పంటలకు 25 శాతం ఎరువులను పంపిణీ చేయడం జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రకటించారు.

రాష్ట్ర స్థాయి కమిటీలో వ్యవసాయ మంత్రితో పాటు, మరి ఇద్దరు మంత్రులు సభ్యులుగా వుంటారు.

జిల్లా కమిటీకు కలెక్టర్ ఛైర్మన్‌గా వుంటారు. జిల్లాపరిషత్ ఛైర్మన్, ఒక ఎమ్. ఎల్. ఏ., వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టర్ సభ్యులుగా వుంటారు.

సమితి స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా పంచాయితీ సమితి ప్రెసిడెంట్ వ్యవహరిస్తారు. తక్కిన సభ్యులు వీరు: తహసిల్దార్, బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసర్, వ్యవసాయశాఖ అసిస్టెంట్ డైరెక్టర్, అగ్రికల్చరల్ అసిస్టెంట్ శాసనసభ్యులు.

పంచాయతీ స్థాయి కమిటీకి ఛైర్మన్‌గా పంచాయితీ ప్రెసిడెంట్ వుంటారు. సభ్యులు: డెవలప్‌మెంట్ ఆఫీసర్, గ్రామ కరణం, తహసిల్దార్ చేత నామినేట్ చేయబడే ఇద్దరు సన్నకారు రైతులు సభ్యులుగా వుంటారు.

వ్యవసాయదారులు పెట్టించే లెవీలో, కార్డులను జారీచేయడం ఆరంభం చేస్తారు. ఎరువుల పంపిణీపై కంట్రోలు వెంటనే అమలులోనికి వస్తుంది.

మద్రాసు, సికిందరాబాద్, విజయవాడల మధ్య ట్రంక్ డయలింగ్

ఈ నెలాఖరులోగా ప్రారంభం

మద్రాసు, మార్చి 16: ఈ నెలాఖరులోగా మద్రాసు, సికిందరాబాద్, విజయవాడల మధ్య సబ్‌స్క్రైబర్ ట్రంక్ డయలింగ్‌ను ప్రారంభిస్తున్నట్లు మద్రాసు టెలిఫోన్స్ జనరల్ మేనేజర్ శ్రీ బి. కె. అనంతరామన్ నేడు చెప్పారు.

ఇక్కడ పత్రికావిలేఖరుల గోష్ఠిలో మాట్లాడుతూ శ్రీ అనంతరామన్ వచ్చే ఏడాదికి మద్రాసు నుండి న్యూఢిల్లీ, నెల్లూరు, ఎర్నాకుళంలకు ట్రంక్ డయలింగ్ కనెక్షన్లు ఇవ్వబడతాయని చెప్పారు.

అదే సమయంలో ట్రంక్ డయలింగ్ సదుపాయాలు పెరుగు దలతోపాటు, ట్రంక్ డయలింగ్ బారింగ్‌కు కూడా డిమాండ్ పెరుగుతున్నదని, ఇంతవరకు 240 సబ్‌స్క్రైబర్లకు అటువంటి సదుపాయం సమకూర్చినట్లు ఆయన చెప్పారు.

ట్రంక్ డయలింగ్‌లో జాప్యం కలుగకుండా ప్రవేశపెట్టిన సర్వీసును మార్చి 25 నుండి కలకత్తా, నెల్లూరులకు విస్తరింపచేస్తారని, ప్రస్తుతం ఈ సౌకర్యం మద్రాసు, న్యూఢిల్లీల మధ్య గలదని శ్రీ అనంతరామన్ చెప్పారు. మద్రాసు నుండి విదేశాలకు ట్రంక్ డయలింగ్‌కు బాగా ప్రచారం వచ్చిందని, అమెరికాలో ఆస్ట్రేలియా, యూరోపులోని పెద్దనగరాలకు సుమారు 60 కాల్సు బుక్ అవుతున్నాయని ఆయన చెప్పారు.

ఈ ప్రణాళిక ద్వారా 10 లేక 15 నిముషాలలో విదేశాల కాల్స్ సంసిద్ధం అవుతున్నాయని ఆయన చెప్పారు.

అడయార్‌లోని 1000 లైన్ల ప్రమాణం గల కొత్త టెలిఫోన్ ఎక్స్‌చేంజిని శ్రీ అనంతరామన్ ప్రారంభించారు.

టెలిఫోన్ నంబర్ల మార్పు
ఆంధ్రప్రభ
ఇండియన్ ఎక్స్‌ప్రెస్
గాంధినగరం — విజయవాడ-3.
మా పి. యం. బి. ఎక్స్ టెలిఫోన్
నంబర్లు 75202 (5 లైన్లు)
ఇపుడు
61351 (5 లైన్లు)గా మార్చబడినవి.

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
ఫాల్గుణ బహుళ నవమి
1974 మార్చి 17, ఆదివారం
బహుళ నవమి సా. 5-03
పూర్వాషాఢ తె. 4-17 వరకు
వర్జ్యం: ప. 12-23 ము 2-09 వ

వికృత జీవనకర్మల పరివర్తనము

మన అంతరమున దాగియున్న దివ్య శక్తి స్వరూపుడగు ఈశ్వరుడే మనకర్మలకు విజమైన అధినేత, అధ్యక్షుడు. అహంకార జీవితమైన మన అజ్ఞాన ప్రవృత్తులయూ, వికార చేష్టలయూ, వక్రగతులయూ పరమార్థము —చరమలక్ష్యము— అతనికే ఎరుక. ఏ మహత్తరమైనదివ్య జీవనము, దివ్యేచ్ఛ —దివ్య శక్తి, — ప్రచ్ఛన్నముగ మన కిప్పుడు ఆధారమై యున్నదో, అదే ప్రత్యక్షముగ మనలో నికి ప్రవహించునట్లుగా, అహంకార భూయిష్ఠమైన మన వికృత జీవన కర్మలను పూర్ణ పరివర్తనము నొందించును.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 17, ఆదివారం

గుజరాత్ అసెంబ్లీరద్దు

గుజరాత్ అసెంబ్లీని కేంద్ర ప్రభుత్వం రద్దుచేసినందుకు అభినందింపవలసివుంది. ఈ నిర్ణయం తీసుకునేందుకు ఇంత కాలహరణం అవసరంలేదు. దాదాపు 90 మంది ప్రాణాలు అర్పింపవలసిన అవసరం లేదు. గుజరాత్‌లో ఆందోళన ప్రారంభమైనప్పటినుంచి ఇప్పటివరకూ పోలీసు కాల్పులలో 81 మందికి పైగా మరణించారు. కేంద్ర ప్రభుత్వం అసెంబ్లీని రద్దుచేయాలన్న నిర్ణయానికి వచ్చిన తర్వాత, ఆ నిర్ణయాన్ని ప్రకటించేలోగానే వరుసగా కాల్పులు జరగడం, విధ్వంస చర్యలు సాగడం, అందువల్ల పరిస్థితులు మరింతగా విషమించడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఇంతకాలం ప్రతిష్ఠకై ప్రాకులాడి యుండవలసిందిగాదు. రాష్ట్రపతిపాలనను విధించినప్పుడే అసెంబ్లీని రద్దుచేసి యుండవచ్చును. గుజరాత్‌లో రాష్ట్రపతి పాలన పూర్తిగా విఫలమైనట్లు స్పష్టంకాగా అసెంబ్లీని రద్దుచేయక పోవడం అర్థంలేని విధానంగా కన్పిస్తుంది. రద్దు అయిన అసెంబ్లీ రాష్ట్ర పరిపాలనా బాధ్యతలను నిర్వహింపగల స్థితిలో లేదు. రాష్ట్రపతిపాలనను ఒక సంవత్సరం పర్యంతం సాగించినా ప్రస్తుత అసెంబ్లీ సభ్యులతో మంత్రివర్గం నిర్మాణం కాదని, కాంగ్రెసుపక్షం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయిందని స్పష్టమైన తరువాత కాంగ్రెసు మంత్రివర్గం ఏర్పడజాలదని విశదమైన తరువాత అసెంబ్లీని రద్దుచేయక తప్పదు.

శ్రీ మురార్జీదేశాయ్ ప్రాయోపవేశంవల్ల ప్రయోజనం వుండదనీ, అట్టి బెదిరింపులకు లొంగి కేంద్ర ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోజాలదని ప్రకటనలు చేసిన అధిష్ఠానవర్గ నాయకులు ఆఖరు క్షణంలో అయినా వాస్తవ విషయాలను గ్రహించి సముచిత నిర్ణయానికి రాకలిగినందుకు అభినందింపవలసి వున్నది. అయితే ఇక రాష్ట్రంలో కాంగ్రెసు మంత్రి వర్గాలకు వ్యతిరేకంగా ప్రారంభమైన ఆందోళనలలో ఏర్పడిన వివిధ సంస్థలు, సంఘాలు వెంటనే విధ్వంసచర్యలను, దౌర్జన్య కార్యక్రమాలను విరమించని పక్షంలో ప్రభుత్వ నిర్ణయంవల్ల ఆశించిన ఫలితాలు లభింపకపోవచ్చును. అంతేగాదు; శ్రీ మురార్జీదేశాయ్ నిరవధిక నిరాహారదీక్షవల్ల కూడా గుజరాత్ సమస్య పరిష్కారం కాలేదని చెప్పవలసి వుంటుంది. మూడుమాసాల ఆందోళనలో గుజరాత్ రాష్ట్రానికి కలిగిన నష్టం ఎన్ని కోట్ల రూపాయిలో అంచనా వేయడం ప్రస్తుతం సాధ్యం గాకపోవచ్చును. కాని ఆ రాష్ట్రం పూర్వస్థితికి రావడానికి రానున్న మూడు సంవత్సరాల కాలం చాల దన్న భావం కలుగుతూ వుంది.

రాష్ట్రంలో శ్రీ చిమన్‌భాయ్ పటేల్ మంత్రివర్గ పతనం తర్వాత, అసెంబ్లీ రద్దును కూడా సాధించిన నవనిర్మాణ సమితి, నవయువక సమితి, స్థానిక స్వరాజ్య సంఘం మొదలైన సంస్థలు వెంటనే ఎన్నికలు జరిపి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయాలన్న ఆందోళనను ప్రారంభించితే పరిస్థితులు పూర్తిగా విషమించక తప్పదు. రాష్ట్రంలోని అన్ని రాజకీయపక్షాలు ఏకమై వసుప్తిగా ఈ ఆందోళనను ఎదుర్కోవలసి వుంటుంది. ఈ విధంగా ఈ ఆందోళనను ప్రతిఘటింపజాలని పక్షంలో గుజరాత్‌లో రాజ్యాంగబద్ధమైన ప్రజాస్వామిక ప్రభుత్వాన్ని ఏర్పాటుచేయడానికి ఎన్నటికీ అవకాశాలుండవు.

కేంద్ర ప్రభుత్వం శ్రీ మురార్జీ నిరాహారదీక్ష కారణంగా గుజరాత్ అసెంబ్లీ రద్దునకు నిర్ణయం తీసుకుని వుండకపోయినా, అసెంబ్లీని రద్దుచేయనంతమాత్రాన ప్రయోజనం లేదని గ్రహించే ఆ నిర్ణయం తీసుకున్నా, ఇకమీదట అయినా శ్రీ మురార్జీదేశాయ్ రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితులు ఏర్పడేందుకు ప్రభుత్వంతో సహకరింపవలసి వుంటుంది. ప్రభుత్వం కూడా రాష్ట్రంలోని అన్ని వర్గాల సహకారాన్ని పొందడానికి ప్రయత్నింపవలసి వుంటుంది. అసెంబ్లీ రద్దుతో అన్ని సమస్యలూ పరిష్కారం కాలేదని గ్రహించడం అవసరం.

కేరళ బడ్జెట్‌లో రు 7.45 కోట్ల మేరకు కొత్త పన్నులు

త్రివేండ్రం, మార్చి 16 కేరళ అసెంబ్లీకి నిన్న ఆర్థికమంత్రి శ్రీ కె. డి.అడియోడి సమర్పించిన 1974—75 వార్షిక బడ్జెట్టులో రు. 7.45 కోట్ల రెవిన్యూ సాధనకై కొత్తపన్నులు విధించాలని ప్రతిపాదించారు.

కొత్తగా పన్నులు విధింపువల్ల వచ్చిన మొత్తం ఆదాయంలో రు.1.99 కోట్లు బడ్జెట్టులోవున్న లోటును భర్తీ చేయడానికి వెళుతుంది. రు. 70 లక్షలనురాష్ట్ర విద్యుచ్ఛక్తిబోర్డుకు మళ్లిస్తారు. అందువల్ల కేరళ వార్షికబడ్జెట్టు రు. 4.76 కోట్ల మేరకు మిగులు చూపుతున్నది.

బ్రిటిష్‌ప్రభుత్వం పతనం అయితే తిరిగి ఎన్నికలు

ప్రతిపక్షాలకు ప్రధానివిల్సన్ హెచ్చరిక

లండన్, మార్చి 16: కామన్స్ సభలో ప్రతిపక్షాలన్నీ ఏకమై ప్రభుత్వాన్ని ఓడించినట్లయితే, సభను రద్దు చేసి తిరిగి ఎన్నికలు జరిపించవలసిందిగా తాను రాణికి సిఫారసు చేయగలనని బ్రిటిష్ ప్రధాని హెరాల్డ్ విల్సన్ నిన్న హెచ్చరించారు.

విల్సన్ ప్రభుత్వానికి ప్రస్తుతం కామన్స్ సభలో మెజారిటీలేదు. సోమవారం నాడు కామన్స్ సభలో తమ పార్టీల సభ్యులు ఏకమై ప్రభుత్వానికి వ్యతిరేకంగావోటుచేయనున్నట్లు కన్సర్వేటివ్, లిబరల్ పార్టీల నాయకులు ప్రకటించారు. ఈ రెండు పార్టీల సభ్యులు కలిసి నట్లయితే విల్సన్ ప్రభుత్వం ఓడిపోకతప్పదు.

అయితే కన్సర్వేటివ్ పార్టీ నాయకుడు ఎడ్వర్డ్‌హీత్ ప్రస్తుత పరిస్థితిలో విల్సన్ ప్రభుత్వాన్ని ఓడించడానికి ప్రయత్నించబోరని రాజకీయ పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

ఓటింగ్ వయస్సు తగ్గింపుపై ప్రభుత్వ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 16: 18 సంవత్సరాల వయసు గలవారికి వోటింగుహక్కునుకల్పించే విషయమై ప్రభుత్వం చురుకుగా పరిశీలిస్తున్నదని నిన్న లోక్‌సభలో న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ నితిరాజ సింగ్ చౌదరి చెప్పారు.

శ్రీ సి.కె.చంద్రప్పన్ లేవనెత్తిన ఈచర్చకు సమాధానమిస్తూ, యిందుకు కొన్ని ఇబ్బందులు వున్నాయని వాటిని అధిగమించగానే, ఒక నిర్ణయం గైకొంటారని శ్రీ చౌదరి అన్నారు.

ఆ ఇబ్బందు లేమిటో ఆయన వివరించలేదు. బ్రిటన్‌లో, బాంగ్లాదేశ్, శ్రీలంకలో వలె వోటింగ్ వయస్సును 18 సంవత్సరాలకు తగ్గించే ప్రతిపాదనకు వ్యక్తిగతంగా తాను సుముఖుడ్నని ఆయన అన్నారు.

ఈ విషయంలో ఒక నిర్ణయం గైకొనవుడు ఇప్పుడు జరుగుతున్న నియోజకవర్గాల పునర్విభజన కార్యక్రమం కొత్త వోటర్లకు చేర్చుకోవడానికి అవరోధం కల్పించదని మంత్రి హామీ యిచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన కారణంగా యువ వోటర్లపేర్లు 1976వోటర్ల జాబితాలలో వుండవేమోనని శ్రీ చంద్రప్పన్ సందేహించెలిబుచ్చగా మంత్రి పై విధంగా హామీ యిచ్చారు.

వరంగల్‌లో పోతన స్మారక మందిరానికి శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 15 పోతన స్మారక మందిరనిర్మాణానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న ఇక్కడ శంకుస్థాపనచేశారు.

రు 4 లక్షల వ్యయంతో నిర్మించే ఈ స్మారక మందిరానికి కావలసిన స్థలాన్ని వరంగల్ పురపాలక సంఘం విరాళంగా ఇచ్చింది. ఈ శంకుస్థాపనోత్సవానికి ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు.

ప్రపంచ వికలాంగుల దినోత్సవం నేడే:

మనరాష్ట్రంలో బధిర పాఠశాలలు

'ఉపాధ్యాయ'

వికలాంగులనగానే కుంటి, గ్రుడ్డి వారి పైననే మన దృష్టి మళ్ళుతుంది. అంతేకాదు వారిపై అపారమైన సానుభూతి కల్గుతుంది. సహజంగా మనదృష్టికి వీరి అంగవైకల్యం కొట్టవచ్చినట్లు కానరావడమే కారణం. కాని చెవిటి మూగ వారిలోని అంతర్నిహితమైన సంక్లిష్టలోపం దానివలన నోరులేని పశువులాగ అన్ని విధాలుగా దిగజారిపోయే దుస్థితి, మన సమాజం యొక్క సానుభూతినిగాని, సంక్షేమ ప్రభుత్వం యొక్క సంపూర్ణ సహకార సానుభూతులను కాని ఏ మాత్రం పొందలేక పోతున్నది.

ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పడి పాతిక సంవత్సరాలు దాటినా నాల్గు పంచవర్షప్రణాళికలు పూర్తి చేసికొని ఐదవ పంచవర్షప్రణాళిక అమలు జరుప బోతున్నా బధిరుల విషయంలో ఏ మాత్రం శ్రద్ధాశక్తులను కనబరచ లేక పోయిందంటే, ముఖ్యంగా మానవతా దృక్పథం లోపించడమే. మానవతాదృక్పథమే వుంటే, సానుభూతి ఏర్పడుతుంది. తృణమో పణమోనిధులుకూడా సమకూరుతవి.

సువిశాలపు మన దేశపు జనాభా 54.7 కోట్లు. కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ అంచనా ప్రకారం మన జనాభాలోపాఠశాలలకు వెళ్లేబాలబాలికల సంఖ్య 8,96,02,000. వీరిలో 5 సంవత్సరాల నుండి 14 సంవత్సరాలలోపు వయస్సుగల బాలబాలికలు శ్రవణేంద్రియ లోపముల వలన బాధలను అనుభవిస్తున్నారు. 14,580,000 మంది. అంటే పాఠశాల ప్రవేశార్హతగల బాలబాలికల సంఖ్యలో 16 మొదలు 18 శాతం వరకు వినికిడి లేక నోట మాట రాక క్రుంగుచున్నారన్న మాట. అభివృద్ధి చెందిన ఇతర దేశాలతో పోల్చిచూస్తే ఈలాంటి బాలుర శాతం మన దేశంలోనే ఎక్కువగా ఉన్నది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో ఐదు శాతం, నార్వేలో మూడుశాతం ఇంగ్లాండులో ఐదు శాతం నుండి ఎనిమిది శాతం వరకు, కాని మన దేశంలో మాత్రం పద్దెనిమిది శాతం వరకు ఉన్నారు.

బధిరులకు మన దేశంలో మొత్తం 85 పాఠశాలలు మాత్రమే ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థల ద్వారా నిర్వహించబడుతున్నవి. వీనిలో నాలుగువేలమందికి మాత్రమే విద్యాసౌకర్యముకల్పించబడింది. కాని1,85,80,000 ఒక కోటి ఎనుబది ఐదు లక్షల ఎనుబదివేల మంది పిల్లలు శ్రవణేంద్రియముల లోపము వలన వినికిడి లేక మాటరాక మూగ బోయిన నోరు పెకలలేక, ఇటు ప్రభుత్వాన్ని గాని, అటు స్వచ్ఛంద సేవా ప్రజాసంస్థలను కాని అర్థించలేక బాధపడుతున్న బాలబాలికల గతి, బ్రతుకు ఏమిగాను?

రాష్ట్రాల వారీగా పాఠశాలల సంఖ్యను చూస్తే, మహారాష్ట్రంలో 14, మధ్యప్రదేశ్‌లో 7, మైసూర్‌లో 13, బెంగాలులో పది, గుజరాత్‌లో తొమ్మిది, కేరళలో నాలుగు, ఆంధ్రప్రదేశ్‌లో రెండు మాత్రమే.

ఈ రెండింటిలో ఒకటి 1924లో నిజాం సంస్థానాధీశులు దయాధర్మంతో నెలకొల్పిన పాఠశాల. మరొకటి ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో కాకినాడలో నెలకొల్పిన పాఠశాల. యాభై సంవత్సరాల క్రితం నెలకొల్పిన పాఠశాల ఏమాత్రం ఎదుగు బదుగు లేకుండా అంతంత మాత్రంగానే నడుస్తున్నది.

హైదరాబాదు పాఠశాలలో 225మంది కాకినాడలో 80 మంది వున్నారు. ఎన్నోఅష్టకష్టాలకోర్చి పిల్లల తల్లితండ్రులు, దూరాభారమనక వచ్చి వడిగాపులు పడి హాస్టలులో కాని, పాఠశాలలో కేవలం విద్యార్జన కొరకు మాత్రమే ప్రవేశము దొరకక నిరాశ నిస్పృహలతో తిరిగి వెళ్లేవారు ఎంతో వుంది.

బధిరత్వాన్ని పరీక్షించి సరియైన నిర్ధారణ చేసి వినికిడి శక్తి ఎంతవున్నదో, ఎంతలోపము వున్నదో తెల్పి సక్రమముగా వర్గీకరణ చేయుటకు ఆడియో మీటర్ ఒక్క బడికి కూడా లేదు. ప్రతిపిల్లవానిలో కొంతలో కొంత ఇసుమంతైనా వినికిడి శక్తి వుండి తీరుతుందని ప్రత్యేక వైద్యుల అభిప్రాయము. కావున తప్పని సరిగా హియరింగ్ ఏడ్స్ ఉపయోగించవలెనని సిద్ధాంతము. అట్టి హియరింగ్ ఏడ్స్ ఉపయోగించబడుట లేదు. ఏపదిమందికో సౌకర్యము కల్పించబడిన గ్రూప్‌హియరింగ్ ఏడ్స్ అయినా చెడిపోయి మూలబడి ఉన్నవి. మన పొరుగు రాష్ట్రములలో ఇట్టి ప్రత్యేక విద్యావిషయము ఎట్టి అభివృద్ధిని సాధిస్తూ వున్నదో, ఎట్టి పద్ధతుల నవలంభిస్తూ వున్నారో చూసి తెలిసికొనవలసిన అవసరం ఎంతైనా వున్నది.

మరి ఒక విశేష మేమి అంటే కేంద్ర ప్రభుత్వము 1969లో జాతీయ పోక్షిక బధిర పాఠశాలను హైదరాబాద్‌లో నెలకొల్పింది. కాని చెవిటి, మూగ పిల్లలకు బోధించే ప్రత్యేక బోధనా పద్ధతుల్లో శిక్షణ పొందిన ఉపాధ్యాయులు దొరకక పోవడం, ది స్కూల్ ఫర్ పార్షియల్లీ డెఫ్ చిల్డ్రన్ పాఠశాలలోడెబ్బది మంది ఉన్న బాలుర సంఖ్యలో యాభై మంది మన తెలుగు పిల్లలే. మిగిలిన వారు ఇతర రాష్ట్రాల నుండి వచ్చినవారు. వారికి హిందీ బోధనాభాష. తెలుగు పిల్లలకు తెలుగు బోధనా భాష. శిక్షణ పొందిన ఉపాధ్యాయులు దొరకక పోవడముచేత, రాష్ట్ర ప్రభుత్వము డిప్యుటేషన్‌పై ముగ్గురు ఉపాధ్యాయులను ఈ పాఠశాలలో పని చేయుటకు అనుమతించినది. 1973—74 ప్రవేశానికి అప్లికేషనులు నలభై వరకు వచ్చినా ఉపాధ్యాయుల కొరత వలన అడ్మిషనులు నిలుపుదల చేయడమైంది. అంటే దీనివలన ప్రత్యేక బోధనా పద్ధతుల్లో శిక్షణ నివ్వవలసిన ఆవశ్యకతఎంతగానోఉన్నదని తెలుస్తున్నది' రాష్ట్ర ప్రభుత్వం సత్వర చర్యలు గైకొంటే తెలుగు బధిర విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుంది.

అంతేకాదు కేంద్ర ప్రభుత్వము 1961—62 నుండి బధిర వయోజనులకు'ట్రెయినింగ్‌సెంటర్‌ఫర్ ఎడల్ట్స్‌డెఫ్ శిక్షణకేంద్రం నెలకొల్పింది. రెండు సంవత్సరముల కొక పర్యాయం 80 మంది విద్యార్థులకు వడ్రంగి పనిలోను, కుట్టుపనిలోను, షీట్‌మెటల్ వర్క్‌లోను, వెల్డింగ్ గాగల వృత్తి పనులలో శిక్షణ ఇచ్చి, వారికి తగిన ఉపాధి సౌకర్యాలను కల్పించ తలపెట్టింది. దానికి జాతీయ స్థాయిలో ది నేషనల్ సెంటర్ ఫర్ ది డెఫ్‌ను హైదరాబాదులో నెలకొల్ప నిర్ణయించినది. పై రెండు కేంద్ర సంస్థలు నేషనల్ సెంటర్ ఫర్ దిడెఫ్ లోని విభాగములే. క్రొత్తగా ప్రారంభించ తలపెట్టిన ప్రాజెక్టుకుగాను 20లక్షల రూపాయలను ఐదవ పంచవర్ష ప్రణాళికలో కేటాయించింది. ఈ రెంటిలోను తెలుగు పిల్లలే అధికసౌకర్యాలను పొందగల్గు చున్నారు. ఈ ప్రాజెక్టు త్వరితగతి నములు పరచుటకు గాను మన రాష్ట్ర ప్రభుత్వము తగిన భూవసతి చూపవలసి వున్నది. కావున ఇప్పటికైనా మన రాష్ట్ర ప్రభుత్వము బధిర విద్యార్థుల విషయములో శ్రద్ధవహించి సత్వర చర్యలు గైకొంటుందనే ఆశించుదాము.

త్వరలో బొగ్గుధర హెచ్చింపు

న్యూఢిల్లీ, మార్చి 16: బొగ్గుధరను టన్నుకు రు. 12 హెచ్చించాలని ఉక్కు గనుల వ్యవహారాలశాఖ నిశ్చయించింది. ఈ విషయమై బహుశా వారంరోజుల లోపుగనే ప్రభుత్వం ఒక ప్రకటన జారీ యగలదని తెలుస్తున్నది.

బొగ్గుధర హెచ్చింపు ఫలితంగా ఉక్కు, ధరలు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి వ్యయం, రైల్వేల నిర్వహణ వ్యయం మరింతగా పెరిగిపోయే అవకాశం ఉంది.

ఫ్యాషన్‌గా మారిన సదస్సులు, గోష్ఠులు

గవర్నరు విమర్శ

హైదరాబాద్, మార్చి15: గోష్ఠికార్యక్రమాలు, సదస్సులు నేటి కాలంలో ఫ్యాషన్లుగా మారాయని గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ వ్యాఖ్యానం చేశారు.

జూబిలీహాలులో రాష్ట్రస్థాయి విద్యా సదస్సును నేడు గవర్నరు ప్రారంభిస్తూ తరుచూ ఈ సదస్సులు జరుగుతున్నాయని కాని వాటి వల్ల వాస్తవంగా ప్రయోజనకరమైన సలితాలు ఏమీపొరావడం లేదని అన్నారు.

కొంతమంది సహావేశమై చర్చలు జరిపి, వెళ్లిపోవడం ఫ్యాషన్‌గా మారింది. కాని విద్యా మంత్రి శ్రీ ఎం.వి. కృష్ణారావు ఏర్పాటు చేసిన ఈ సదస్సు మాత్రం న్యాయం చేకూర్చి, విద్యాభివృద్ధికి ముఖ్యమైన ఆచరణ యోగ్యమయిన సూచనలు చేయగలవని శ్రీ గవర్నర్ ఆశించారు.

20 న దేశవ్యాప్తంగా కేంద్ర ఉద్యోగుల నిరసన దినం

న్యూఢిల్లీ, మార్చి 16: కేంద్ర ఉద్యోగులసర్వీస్ అసోసియేషన్ల హక్కులవిషయంలో యిటీవల తలఎత్తిన అణచివేత ధోరణికి నిరసనగామ మార్చి 20వ తేదీన నిరసనదినం' పాటించాలని, ఆలిండియా సెంట్రల్ గవర్నమెంటుఆఫీసర్స్ సంఘాల సమాఖ్య నిర్ణయించింది.

ఈ నిర్ణయ ప్రకారం యీ ఉద్యోగులు 20 వ తేదీన బాడ్జీలు ధరించి, బహిరంగ సభలు జరుపుతారని, యీ సమాఖ్య ఉన్నత కార్యదర్శి శ్రీ కె. జి. రామకృష్ణన్ నేడిక్కడ తెలిపారు.

నక్సలైట్ నాయకుడు అప్పలసూరి అరెస్టుపై సివిల్ లిబర్టీస్ కమిటీ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 16 గతవారం ఖర్గపూర్‌లో అరెస్టు చేసిన నక్సలైట్ నాయకుడు నూనెడి అప్పలసూరిని కోర్టులో హాజరు పరచాలని రాష్ట్ర సివిల్ లిబర్టీస్ కమిటీ విజ్ఞప్తి చేసింది.

శ్రీ అప్పల సూరిని ఈ నెల 10న ఖర్గపూర్‌లో అరెస్టు చేశారని, అయితే, ఆయనను ఇంతవరకు కోర్టు యెదుట హాజరు పరుచలేదని కమిటీ ప్రధాన కార్యదర్శి శ్రీ పి. వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

వైజ్ఞానిక రంగంలో ఇండియా, పోలెండ్ సహకారం

ఢిల్లీలో ఒప్పందంపై సంతకాలు

న్యూఢిల్లీ, మార్చి 16: సాంకేతిక, వైజ్ఞానిక రంగంలో పరస్పరసహకారంపై 5సంవత్సరాల పాటు కుదుర్చుకొన్న ఒక ఒప్పందంపై ఇండియా, పోలెండ్‌లు15న సంతకాలుచేశాయి.

ఉభయ పక్షాల సమక్షంలో ఈ ఒప్పందంపై భారత విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్, పోలెండ్ విదేశాంగమంత్రి శ్రీ ఓల్జెవిస్కీ సంతకాలు చేశారు.

గరివిడి ఫ్యాక్టరీ బకాయిల వ్యవహారం

హైదరాబాద్, మార్చి 16: గరివిడిలోని ఫెర్రో ఎలాయిస్ కంపెనీ ఫెర్రోసిలికాన్ కంపెనీ చెల్లించవలసిన విద్యుచ్ఛక్తి బకాయిలకు సంబంధించిన వ్యవహారాల దర్యాప్తుకు శ్రీ సి. నరసారెడ్డి ఛైర్మన్‌గా గత అసెంబ్లీ సమావేశకాలంలో ఏర్పాటు చేయ బడిన బదు గురు సభ్యులు గల కమిటీ యిక్కడ సమావేశమయింది.

తిరిగి ఏప్రిల్ రెండవ వారానికి సమావేశం వాయిదా పడింది.

కొత్తపన్నులకు నిరసనగా రాష్ట్ర జనసంఘ ఉద్యమం

హైదరాబాద్, మార్చి 16: కేంద్ర బడ్జెట్‌లో విధించిన పన్నులకు వ్యతిరేకంగా ఆదివారంనుండి ఒక వారంపాటు వ్యతిరేక ఉద్యమం నిర్వహించడానికిఆంధ్రప్రదేశ్ జనసంఘం నిర్ణయించింది.

ఈ వారోత్సవాలలో భాగంగా పార్టీ వాలంటీర్లు పోస్టాఫీసులవద్ద, రైల్వే స్టేషన్ల వద్ద పికెటింగ్ జరుపుతారు.

నిరుద్యోగ సమస్య పరిష్కారంలో అన్ని వర్గాల సహకారం

వరంగల్ బహిరంగసభలో ముఖ్యమంత్రి విజ్ఞప్తి

వరంగల్, మార్చి 16:భారతదేశంలో—ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలకు సాధారణంగా ఎన్నో సమస్యలు ఉన్నాయని, దేశంలోగానీ, మన రాష్ట్రంలోగానీ అసంఖ్యాకమైన ప్రజలు ఉండటానికి గృహవసతి, తిండి, ఇతర కనీస సౌకర్యాలు కూడా లేకుండా బాధలు పడుతున్నారని మార్చి 14 వ తేదీన యిక్కడ అజాంజాహి మిల్స్ మైదానంలో జరిగిన బహిరంగసభలో ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు మాట్లాడుతూ అన్నారు.

కొందరు తమకు మరిన్ని సౌకర్యాలు కల్పించాలని కోరడంలో న్యాయం లేదని కూడా ముఖ్యమంత్రి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా క్లిష్ట పరిస్థితులలో నడుస్తున్నదని, దీనిని అధిగమించడానికి అనేక వనరుల, ద్వారా, యత్నాలు జరుపుతున్నదని, అల్ప సంఖ్యాకవర్గాల ప్రజలు, బలహీనవర్గాల ప్రజల ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచడానికి లక్ష్యంగా అభివృద్ధి కార్యక్రమాలను అమలు పర్చడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు చెప్పారు. ఏ క్షణంలో ఏది అవసరమో గుర్తించి సంఘంలో ఉన్న అన్ని వర్గాలవారు అనగా వర్తకులు, పారిశ్రామికులు ప్రభుత్వ ఉద్యోగులు ప్రభుత్వ విధానాలతోసహకరించి, నిరుద్యోగసమస్య పరిష్కారానికి, ప్రస్తుత సమస్యల పరిష్కారానికి తోడ్పడాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పారిశ్రామికీకరణం ద్వారా రాష్ట్రాన్ని పటిష్టవంతంగా చేయడానికి తాను కృషిచేయగలనని ఆయన హామీ యిచ్చారు. తన పరిపాలనా విధానాలతో ఆర్థిక పరిస్థితిని మెరుగుపర్చగలమని కూడా ఆయన చెప్పారు.

ఈ బహిరంగసభకు రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ పి. ఉమారెడ్డి (ఎం. ఎల్.ఏ.) ముఖ్యమంత్రికి, యితర మంత్రులయిన శ్రీయుతులు జె. చొక్కారావు, ఎం. వి. కృష్ణారావు, కాంగ్రెస్‌కమిటీఅధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణలకు స్వాగతం చెప్పారు.

ఇంతకు ముందు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఒకియొంటెడ్ రీసెర్చిలేబొరేటరీస్ (పలక్లానిక్) భవనానికి, వరంగల్ పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం శాశ్విత భవనానికి శంకుస్థాపనలు చేశారు. కె. ఎం.సి ఆవరణలో మూడంతస్థుల భవనానికి ఆయన ప్రారంభోత్సవం చేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తరువాత వరంగల్‌జిల్లాపరిషత్ సభ్యుల సమావేశంలోనూ, కాంగ్రెస్‌కార్యకర్తల సమావేశంలోనూ, మహిళా కాంగ్రెస్‌కార్యకర్తల సమావేశంలోనూ ప్రసంగించారు.

పోతన స్మారక మందిరానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన జరిపారు.

మెడికల్ హెల్త్ శాఖ ఉద్యోగులసంఘం, జూనియర్ డాక్టర్లు, ఎన్. జి. ఒలు మున్నగు సంఘాలవారు ముఖ్యమంత్రిని విజ్ఞప్తిపత్రాలు సమర్పించారు. శ్రీపి. ఉమారెడ్డి ముఖ్యమంత్రి గౌరవార్థం విందు ఏర్పాటు చేశారు. (మ. వి.)

25 న దేశవ్యాప్తంగా రక్షణ ఉద్యోగుల సమ్మె

పూనా, మార్చి 16: రక్షణ మంత్రిత్వ శాఖ 'వర్గీకరణ సంఘం' విషయంపై రక్షణ ఉద్యోగుల సమాఖ్యతో చర్చలు జరపడానికి అంగీకరించిన కారణంగా, అఖిల భారత రక్షణ ఉద్యోగుల సమాఖ్య మార్చి 18 న ప్రారంభించదలచిన ఒక రోజు మూకఉమ్మడి సమ్మెను మార్చి 25 కు వాయిదా వేసింది.

సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం. మాత్యు ఈ విషయాన్ని నేడు యిక్కడ ప్రకటించారు.

ఈ విషయంపై ఎటువంటి ఒప్పందం కుదరకపోతే తిరిగి నోటీసు ఇవ్వకుండా మార్చి 25న సమ్మె ప్రారంభిస్తామని ఆయన అన్నారు.

శ్రీ మాత్యు మంత్రిత్వ శాఖతో చర్చలు జరిపే నిమిత్తం ఢిల్లీకి వెళ్ళారు.

బోధనా ప్రమాణాలు సరిలేని వైద్యకళాశాలల మూసివేత

మెడికల్ కౌన్సిల్ అధ్యక్షుని సూచన

న్యూఢిల్లీ, మార్చి 16 వైద్య విద్యా రంగం పటిష్టతకు గైకొనే చర్యలలో భాగంగా తక్కువ స్టాండర్డు కల కళాశాలలు ఏర్పాటు చేయకుండా నిరోధించడానికి, దేశంలోని యితర వైద్య కళాశాలల స్థాయికి సమానంగా పెంపు చేయడానికి అనువుగా శాసనబద్ధమైన చర్యలు గైకొనడానికై కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ యోచిస్తున్నదని, వైద్య వ్యవహారాల భారతీయ మండలి అధ్యక్షుడు డాక్టర్ శాంతిలాల్ డి. సేఠీ యీ మండలి వార్షిక సమావేశంలో నేడిక్కడ ప్రకటించారు.

వైద్య విద్యాబోధన— సామాన్య ప్రజలకు ఆరోగ్య సదుపాయాలు మధ్య సమన్వయం సాధించడానికై గైకొనవలసిన చర్యల గురించి తగు సూచనలు చేయడానికై ఒక బృందాన్ని నియమించారని, యీ బృందం త్వరలో తన నివేదికను సమర్పించగలదని ఆయన తెలిపారు.

ప్రభుత్వ వైద్య కళాశాలలు గత కొన్ని సంవత్సరాలుగా యెట్టి ప్రగతి సాధించ బడలేదని స్టాండర్డు బాగా దెబ్బతిన్నాయనీ, వైద్య వ్యవహారాల మండలి పదే పదే తనిఖీలు చేసినప్పటికీ వీటి స్థితిగతులు మెరుగవ లేదని ఆయన అన్నారు.

ఎంతో తీవ్రంగా ఆలోచించ వలసినది ఈ వ్యవహారమని, విద్యాబోధనస్థాయి దిగజారిపోయిన కళాశాలలను మూసివేయడం మంచిదని, కాని పక్షంలో వైద్య విద్యాప్రమాణాలు, మరింతగా క్షీణించిపోయే ప్రమాదం ఉందని, ఆయన హెచ్చరించారు.

ఈ కళాశాలలలో స్వార్థపర వర్గాలు క్షణం క్షణం అడ్డుతగులు తున్నందువల్ల వైద్య విద్యా బోధన ప్రమాణాలను పెంపుచేయడం దుస్సాధ్యమవుతున్నదని ఆయన విశదంచేశారు.

ప్రైవేటు కళాశాలలలో డొనేషన్ల పద్ధతి పట్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

మిజోరంలో క్రమంగా ఉధృత మౌతున్న విద్రోహులకార్యకలాపాలు

ముఖ్యమంత్రి ప్రకటన

కలకత్తా, మార్చి16 మిజోవిద్రోహులు ఎక్కువ సంఖ్యలో అనేక గ్రామాలలోను, రాష్ట్రంలోని నాలుగు ముఖ్యపట్టణాలలోను ప్రవేశించడంతో మిజోరంలో పరిస్థితి క్షీణిస్తున్నదని మిజోరంముఖ్యమంత్రి శ్రీ సిహెచ్. చుంగా నిన్న యిక్కడ ప్రకటించారు.

పరిస్థితిని ఎదుర్కొనడానికై తగు చర్యలు గైకొనే విషయమై కేంద్ర ప్రభుత్వంతో చర్చలు జరిపే నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. కె. అగర్వాల్, ఢిల్లీకి బయలుదేరి వెళ్లారని, మిజో విద్రోహులవద్ద ఆయుధాలు కూడా ఉండడంతో పరిస్థితి మరింత విషమించకముందే ప్రభుత్వం తీవ్రమైన చర్యలు గైకొన వలసిన అవసరం ఎంతైనా ఉన్నదనీ కూడా ఆయన వివరించారు.

ప్రస్తుతం పాకిస్తాన్‌లో ఉంటున్న ప్రభుత్వం నిషేధించిన మిజోనేషనల్ ఫ్రంటు నాయకుడు అయిన లాల్‌డెంగాతో మిజో విద్రోహులకు రహస్య సంబంధాలు ఉన్నాయని, మిజోలు అరాకన్ కొండలలో ఒక ప్రధాన స్థావరం ఏర్పాటు చేసుకుని విద్రోహ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని శ్రీ చుంగా వివరించారు.

లక్నోలో ప్రశాంతత

లక్నో, మార్చి 16: నిన్న దుర్ఘటన్య కాండతో అట్టుడికిన లక్నో నగరంలో యీరోజు కొంత ప్రశాంతత ఏర్పడింది. ముందు జాగ్రత్త చర్యలకై విన్నరాత్రి విధించిన కర్ఫ్యూను ఉదయం సడలించి తిరిగి గం. 11 లకు విధించారు.

ఇంతవరకు 100 మందిని అరెస్టు చేశారు. ఇది ఇలావుండగా నిన్నటి దుర్ఘటనలో గాయపడిన వారి కుటుంబాలకు ఆర్థిక సహాయం చేయువలసిందిగా యు. పి. ముఖ్యమంత్రి శ్రీ బహుగుణ ఉత్తర్వు జారీ చేశారు.

పాట్నా, మార్చి 16: బీహార్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డుకు చెందిన సుమారు 35 వేలమంది ఉద్యోగులకు రు. 19—50 అదనపు కరువుభత్యం లభిస్తుంది. 1973 అక్టోబర్‌నుండి అదనపు కరువుభత్యం వారికి లభిస్తుంది.

లేఖలు:

డిగోగార్షియాలో అమెరికా స్థావరం ఆసియా, ఆఫ్రికాదేశాలకు ప్రమాదకరం

ఆర్యా,

డిగో గార్షియా ద్వీపంలో నౌకా స్థావరం ఏర్పాటు చేసుకోవాలని అమెరికా గైకొన్న నిర్ణయం ఆసియా, ఆఫ్రికాదేశా లన్నింటికీ ఆందోళన కలిగించక మానదు.

హిందూమహాసముద్ర ప్రాంతాన్ని అగ్రరాజ్యాల ప్రచ్ఛన్న యుద్ధానికి ఆయుధాల పోటీలకు దూరంగా ఉంచాలని ఈ సముద్ర తీరంలోని దేశాలన్నీ పదే పదే విజ్ఞప్తి చేస్తూ వచ్చినాయి. హిందూమహాసముద్ర ప్రాంతాన్ని ''శాంతియుత మండలం''గా గుర్తించాలని ఉద్రిక్తతలను పెంచే ఏ చర్యలనూ అగ్రరాజ్యాలు ఈ సముద్ర జలాలలో తలపెట్టరాదనీ, కోరుతూ ఐక్యరాజ్య సమితి తీర్మానం ఉన్నది.

ఈ డిగో గార్షియా ద్వీపం హిందూ మహాసముద్రంలో అత్యంత కీలకమైన ప్రదేశంలో వుంది. ఆఫ్రికా, ఆసియాలలోని దేశాలు, ఆస్ట్రేలియా కూడా ఈ ద్వీపానికి రెండువేల మైళ్ల పరిధిలో ఉంటాయి. కాబట్టి ద్వీపం నుండి ఆసియా, ఆఫ్రికాలలో ఏదేశం మీదకైనా గురిపెట్టి రాకెట్లు ప్రయోగించవచ్చు. ఈ స్థావరాన్ని కేంద్రంగా చేసుకుని అమెరికన్ అణ్వస్త్ర నౌకలు జలాంతర్గాములు, విమాన వాహక నౌకలు, హిందూమహాసముద్ర ఎంతటా— యథేచ్ఛగా స్వైర విహారం చేయవచ్చు. తమ బలం చూపి ఏ దేశాన్నైనా భయపెట్టవచ్చు.

ప్రపంచ వాణిజ్య, పారిశ్రామిక రంగాలలో అతి ముఖ్యమైన అనేక ముడిపదార్థాలు ఈ ప్రాంతంలోని దేశాలలోనే విరివిగా లభిస్తాయనేది ముఖ్యంగా గుర్తు ఉంచుకొనవలసిన విషయం. మొత్తం ప్రపంచంలో ఉత్పత్తి అయ్యే రబ్బర్, తేయాకు, జనపనార, టిన్, మొదలైన వాటిలో 90 శాతం ఈ దేశాలలోనే ఉత్పత్తి అవుతున్నవి. కోబా, క్రోమ్, టంగ్‌స్టన్, వెండి, మాంగనీసు, గంధకం, బొగ్గు, ఉప్పు, మొదలైనవి యిక్కడ విస్తారంగా ఉన్నాయి. ప్రపంచం మొత్తంలో లభించే పెట్రోలియంలో 60 శాతం ఈ ప్రాంతంలోని దేశాలలోనే లభిస్తుంది. ఇక యురేనియంలో 60 శాతం, వజ్రాలలో 98 శాతం, బంగారంలో 40 శాతం ఈ దేశాలలోనే ఉత్పత్తి అవుతాయి. విదేశాలలో బ్రిటన్‌వారి పెట్టుబడులలో దాదాపు 60 శాతం ఈ దేశాలలోని పరిశ్రమలలోనే ఉన్నాయి. అమెరికావారి పెట్టుబడులు కూడా తక్కువేమీ కాదు కనుక, తమ రాజకీయ ఆర్థిక ప్రయోజనాలకోసం ఈ హిందూమహాసముద్ర తీరదేశాలను భయపెట్టి లొంగదీసుకోడానికై డిగోగార్షియా స్థావరం అవసరమైంది. బ్రిటన్‌కు కూడా చాలా ఉపయోగంగా ఉంటుంది. అవసరమైతే విదేయులుగా వుండే దేశాలకు భారీయెత్తున ఆయుధాలు ఇస్తూ, తమకు వంతపాడని దేశాలను బల ప్రదర్శనతో బెదిరించి, లొంగదీసుకోవడమే అమెరికా వ్యూహమని స్పష్టం అవుతున్నది.

అలీన విధానం అనుసరిస్తూ సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటిస్తూ, పొరుగుదేశాలతో ఆర్థిక రంగంలో స్వావలంబనకోసం స్వతంత్ర విదేశాంగవిధానంకోసం కృషిచేస్తున్న భారత దేశానికి ఈ డిగోగార్షియాలో అమెరికా స్థావరం ఎంత ప్రమాదకరంగా పరిణమిస్తుందో తేలికగానే వూహించుకోవచ్చు.

భారతదేశ స్వాతంత్ర్య రక్షణకోసం హిందూమహా సముద్ర తీరంలోని అన్నిదేశాల ప్రాంతం ఐక్యంకోసం సమైక్యంగా నిలిచి అమెరికా, బ్రిటన్, సామ్రాజ్యవాదుల ప్రయత్నాలను ప్రతిఘటించడం మన కర్తవ్యం.

వావిలాల గోపాలకృష్ణయ్య, సత్తెనపల్లి.

బురు వెలాఖరుకు కూడ నీరు అందుబాటుగావేపోవు చున్నది.

పెద్ద రైతులు అయిలు యింజనులతో తంటాలు పడిన నూ, సన్నకారు రైతులు నానా అవస్థలకు గురియగు చున్నారు. ఈ కాలువకు సత్వరమే మరమ్మతుపనులుచేయించి సకాలములో నీరు అందునట్లు చేయించవలెను ఎన్ని విజ్ఞప్తులను సమర్పించినను పని జరుగుట లేదు.

కావున వెంటనే జొన్నాడ కాలువను త్రవ్వించి, మరమ్మతు పనులుచేయించిరైతులకు సకాలములో నీరు అందులాగున చేయ చేయువలసినదని యిందుకు సంబంధించిన అధికారులను కోరుచున్నాను.

చింతలూరి వెంకట రామమోహనరావు, వెదురుపాకు.

పరిశ్రమల పెట్టుబడికి శ్రీవేంకటేశ్వరస్వామినిధులు

ఆర్యా !

మీ సంపాదకీయం ఆంధ్రప్రజలకుకనువిప్పు కాగలదు. భక్తకోటి సమర్పించిన కానుకలు, ముడుపులు వ్యాపారంలో పెట్టుబడి పెట్టాలనే నిర్ణయం విచారకరం. తిరుమలలో భక్తులకు చేసిన సౌకర్యాలు చాలవు. అక్కడ దర్శనం, ప్రసాదం, కాటేజీలు ఏవీ సులభంగా దొరకవు. స్వామిదర్శనమే కష్టమైపోతున్నది. భక్తులు అనేక మంది కుటుంబ సమేతంగా వచ్చి హోటళ్లలో డబ్బుపెట్టు లేక వంట చేసుకుంటుంటారు. వారికి అక్కడ కట్టెలు దగ్గర నుంచి నిత్యావసరవస్తువులన్నీ అధిక ధరలకు కాని లభించవు. దేవస్థానం తరఫున ఒక స్టోరంటూ లేదు. నిజానికి ఇటువంటివి ఎన్నైనా సదుపాయాలు కల్పించవచ్చు. స్వామి మహాత్మ్యము ప్రచారము చేసేందుకు. వేసవి కాలంలో కొంతమంది ఉపాధ్యాయులకు నెలరోజులపాటు పాఠశాల ఏర్పాటు చేసి శిక్షణ యిస్తున్నారు. కాని ఈ శిక్షకులు తగిన ప్రోత్సాహము, సహాయసహకారాలు లేక శిక్షణ ముగిసిన తర్వాత ఏమి చేయలేక పోతున్నారు. విద్యార్థుల్లో దైవభక్తి కలిగించి నైతిక విలువలను పెంచవలసిన ఆవశ్యకతను గుర్తించాలి. నిజానికి మీరు ఆంధ్ర ప్రజల ఆవేదనను ప్రతిబింబించారు. స్వామివారి నిధులు సక్రమ మార్గంలో వినియోగపడాలి ఉంది.

నారి సాంబమూర్తి, సాంబారు.

తపాలా రేటు పెంపుదల— పేద ప్రజానీకం ఇబ్బందులు

ఆర్యా! ఈ సంవత్సరం లోక్‌సభకు సమర్పించిన క్రొత్త బడ్జెట్‌లో ఎప్పటివలెనే సామాన్యమానవునిపై మోయలేని భారాన్ని వేశారు. నిత్యావసరవస్తువులపై పన్నులు పెంచటమనేది మన బడ్జెట్‌లో కనపడే సామాన్యాంశం. కాని ఈ సంవత్సరపు ప్రత్యేకత తపాలారేట్లు పెంపుదల. సామాన్యమానవునికి అందుబాటులోనున్న కార్డును సయితం ఒకే సారి ఐదుపైసలకు పెంచటం నవసమాజ స్థాపనానికి గట్టిపునాది కాబోలు! బాంగ్లాకు శరణార్థి సుంకం విధించినప్పుడు పయితం కార్డుకు మినహాయింపు యిచ్చారు. ఈసారి అటువంటి మినహాయింపులేకపోగా అన్నింటిపై భారాన్ని పెంచారు. మనదేశంలో నగటుమానవుని యోగక్షేమాలు తెలుపుకునేందుకు అందుబాటులోనున్న ఏకైక సాధనమైన తపాలా సంస్థలో సయితం రేట్లను ఈరీతిని పెంచి నందువలన సామాన్య మానవుని పరిస్థితి యింకా దిగజారి పోగలదు. పెరుగుతున్న ధరలతో పెరగలేక చాలీచాలని జీతాలతో ఆకాశాన్నందలేక చావు బ్రతుకులమధ్యనున్న మధ్య తరగతికి, పేదప్రజానీకానికి తపాలారేట్ల పెంపుదలగొడ్డలిపెట్టువంటిది.కాబట్టి ప్రభుత్వము వారీవిషయాన్ని గమనించి తపాలారేట్ల పెంపుదలను మినహాయించవలెనని కోరుతున్నాను.

వెల్లాల్రి సత్యనారాయణ
ఆర్థికశాస్త్ర విభాగం,
ఆంధ్ర విశ్వవిద్యాలయం,
వాల్తేరు.

నిడదవోలు బస్సు ప్రయాణీకుల యిక్కట్లు

ఆర్యా, దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 25 సంవత్సరాలు దాటినా, బస్సుస్టాండులలోను, రైలు స్టేషన్లలలోను ప్రజల యిక్కట్లు సమసిపోలేదు.

నిడదవోలు ఆర్.టి.సి. బస్సుస్టాండులో ప్రయాణీకుల బాధలు వర్ణనాతీతం.

బస్సులు నిర్ణీత సమయానికి బయలుదేరవలసిన సమయం. 9 గంటలు అంటే 8—45 కు ఆ బస్సు 10 గంటలకు బయలుదేరుతుందని ప్రకటిస్తారు. అలా మారుతూ ఉంటాయి వేళలు.

తీరా ప్రకటించిన సమయం అయిన్న పైతే, ఆ ఒక్క బస్సు బయలుదేరదు. దానితో బాటు కనీసం యింకా రెండైనా బయలు దేరతాయి. సచ్చే బస్సుల తీరూ అంతే.

పోనీ ప్రయాణం సుఖంగా ఉంటుందా అంటె అదీ నమ్మకంలేదు. సాధారణంగా యీ డిపో నుండి వెళ్లే బస్సులు సరియైన 'కండిషన్ లో ఉండవు. మధ్యలో చెడిపోతే ప్రయాణీకుల పాట్లు భగవంతుడికే ఎరుక

ఈ యిబ్బందులను అధికారుల దృష్టికి తెచ్చినా ఫలితం లేకుండాఉంది. ప్రభుత్వం ఈ యిబ్బందులను తొలగించాలని మనవి.

పులకంటి వెంకట కృష్ణారెడ్డి
త్యాజంపూడి, (ప.గో. జిల్లా)

జొన్నాడ కాలువ మరమ్మతు

ఆర్యా, జొన్నాడకాలువ ఆయకట్టుక్రింద చింతలూరు, పెదపళ్ల, సంధిపూడ, పినపళ్ల, వెదురుపాకు, అంగర గ్రామములకు చెందిన సుమారు 2000 యకరముల భూమి వుండును. గతపది సంవత్సరములుగా, యీపంటకాలువకు ఎట్టి మరమ్మతు పనులు చేయకపోవుటతో, సకాలములో నీరు అందక రైతులు నానా అగచాట్లకు గురియగు చున్నారు. అంతేగాక, ఈ కాలువలో అడుగడుగునా చేపల బుట్టలు(ఎలలు) పెట్టుటతో పట్టి మేట వేసినందున, ఈ కాలువకు దిగువనగల వెదురుపాకు, అంగర గ్రామములకు చెందిన భూములకున వం

రైల్వేలకు గతకొద్ది సంవత్సరాలుగా విపరీత నష్టాలు

న్యూఢిల్లీ, మార్చి 16: భారత రైల్వేలకుగత కొద్ది సంవత్సరాలలో తీరని నష్టం సంభవించినట్లు భారత ఆడిటర్, జనరల్, కంట్రోలర్ (1972—73) పార్లమెంటుకు నిన్న సమర్పించిన నివేదికలో పేర్కొన్నారు.

విదేశీ సహకార ఒప్పందాలు సంతృప్తికరంగా లేకపోవడం వల్లను, విద్యుచ్ఛక్తి ఇంజన్లు, కాంక్రీటు స్లీపర్ల ఉత్పత్తిలో లోపాలు ఉండటం వల్లను ఈ నష్టం వాటిల్లినట్లు నివేదికలో తెలియ జేశారు.

గూడ్సు రైళ్ళ సర్వీసులను నిలిపివేత వెదురుబొంగులు, కలప చౌకధరవాణా వంటి ఇతర కారణాలవల్ల కూడారైల్వేలకు కొంత నష్టం కలిగినట్లు అందులో వివరించారు.

రైలు ఇంజన్లు తయారుచేసే రెండు కర్మాగారాలవల్ల కలుగుతున్న ఇబ్బందులను కూడా నివేదికలో పేర్కొన్నారు. 1963—64 నుండి 1971—72 వరకు 941 బ్రాడ్‌గేజిఇంజన్లు ఉత్పత్తి కావలసి ఉండగా 427 బ్రాడ్‌గేజి ఇంజన్లు, 80 మీటరు గేజి ఇంజన్లు మాత్రమే ఉత్పత్తి అయినట్లు కూడా నివేదికలో తెలియ జేశారు.

న్యూఢిల్లీ, మార్చి 16: సైనికాధికారులు తప్పనిసరిగా రిటైరు కావలసిన వయఃపరిమితి 58 ఏళ్లనుంచి 60 ఏళ్ళకు పెంచే ప్రతిపాదనేదీ ప్రభుత్వ పరిశీలనలో లేదని రక్షణశాఖ మంత్రి శ్రీ జగ్జీవనరామ్ నేడు రాజ్యసభకు తెలియ చేశారు

గుజరాత్ అసెంబ్లీ రద్దు: కేంద్రం నిర్ణయం

తరగతులకు హాజరుకావాలని విద్యార్థులకు గవర్నర్ విజ్ఞప్తి

అహమ్మదాబాద్, మార్చి 16;

గుజరాత్ అసెంబ్లీని ఎట్టకేలకు రద్దుచేశారు. కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల సంఘం నిన్న సాయంత్రం ఢిల్లీలో అత్యవసర సమావేశం జరిపి, నానాటికీ క్షీణిస్తున్న గుజరాత్ శాంతి భద్రతల పరిస్థితిని సమీక్షించి ఈ మేరకు నిర్ణయం గైకొన్నది. ఫిబ్రవరి 9వ తేదీ నుంచి సస్పెన్షన్‌లో వుంచిన గుజరాత్ అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు నేటి రాత్రి అహ్మదాబాద్‌లో అధికారరీత్యా ప్రకటించారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ కె. కె. విశ్వనాథన్ నిన్న రాత్రి 11 గంటలకు హడావుడిగా ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో ఈ నిర్ణయాన్ని ప్రకటించారు.

నిత్యావసర వస్తువుల కొరత, ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా గత64 రోజులుగా సాగుతున్న మహోద్యమం ఫలితంగా, శ్రీచిమన్ భాయ్ పటేల్ నాయకత్వంలోని కాంగ్రెసు మంత్రివర్గం రాజీనామా చేయడంతో ప్రజలకు తొలి విజయం లభించింది. ద్వితీయ ఘట్టం పోరాటం ఫలితంగా ఇప్పుడు అసెంబ్లీని కూడా 'రద్దు' చేయడంతో గుజరాత్‌లో ప్రజా ఉద్యమానికి అంతిమ విజయంలభించింది.

ఇంత సుదీర్ఘకాలం జరిగిన ఉద్యమం ఫలితంగా మొత్తం 168 మంది సభ్యులుగల అసెంబ్లీలో, 73 మంది మినహా మిగతాసభ్యులంతా తమ శాసన సభ్యత్వాలకు రాజీనామా చేయడంతోఅసెంబ్లీని రద్దు చేయడం తప్పనిసరిఅయింది. మొత్తం140 మందికాంగ్రెసు ఎమ్. ఎల్. ఏ. లలో 68 మంది రాజీనామా చేయడం ఈ ఉద్యమంలో ముఖ్య విశేషం.

ఉద్యమం సందర్భంగా 89 మంది మరణించగా, ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులకు విశేషంగా నష్టం వాటిల్లింది.

గవర్నర్ శ్రీ విశ్వనాథన్‌నేటిరాత్రి రాజభవన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో అసెంబ్లీ రద్దు నిర్ణయాన్ని ప్రకటిస్తూ, మొదట అధికథరలకు, తర్వాత మంత్రివర్గం రాజీనామాకు, ఆ పిమ్మట అసెంబ్లీ రద్దుకు ఉద్యమాన్ని ప్రారంభించిన విద్యార్థుల కోర్కె సఫలీకృతమైనందున, తిరిగి తరగతులకు హాజరుకావలసిందిగా విద్యార్థులకు విజ్ఞప్తి చేశారు.

పత్రికలవారు అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద అరెస్టు చేసినవారిని విడుదల చేసే సమస్య , అసెంబ్లీకి కొత్తగా ఎన్నికలు జరిపించే సమస్యలను తర్వాత పరిశీలించడం జరుగగలదని తెలియ జేశారు.

రాజ్యాంగంలోని 172(2)వ ఆర్టికల్ క్రింద తాను అసెంబ్లీని రద్దు చేస్తున్నట్లు ఆయన ప్రకటించారు.

ఇప్పటికైనా రాష్ట్రంలో ప్రశాంత పరిస్థితి నెలకొనగలదని, విద్యార్థులు తరగతులకు హాజరుకాగలరనే ఆశాభావాన్ని గవర్నర్ వ్యక్తం చేశారు.

ప్రజా విజయం

గుజరాత్‌లో ఈ ఉద్యమాన్ని నిర్వహించిన 'నవనిర్మాణసమితి' నాయకులు శ్రీ ముకేష్ పటేల్, శ్రీ అసోక్‌ధావూవాలాలు అసెంబ్లీ రద్దు పట్ల తమ హర్షామోదాలు వ్యక్తం చేస్తూ, ఇది ప్రజల విజయం'' అని పోలీసు కాల్పులలో ప్రాణాలర్పించిన అమరవీరుల త్యాగాలు వృధాకాలేదని వ్యాఖ్యానించారు.

ప్రజల విజయోత్సవం

అహమ్మదాబాద్, మార్చి 16: గుజరాత్ అసెంబ్లీని నేటిరాత్రి రద్దు చేయడంతో రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు ఆనందోత్సాహాలతో విజయోత్సవం జరుపుకొసాగారు.

రాష్ట్రంలో 64రోజులుగా జరుగుతున్న ప్రజాఉద్యమంలో భారీఎత్తున రక్తపాతం జరిగి, తీవ్రప్రాణ నష్టం సంభవించిన పిమ్మట ప్రజలు తమ రెండవసుట్టం పోరాటంలో ఈ ఘనవిజయం సాధించారు.

రాష్ట్ర గవర్నర్ శ్రీ విశ్వనాథన్ నేటి రాత్రి ఆకస్మికంగా ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ప్రకటించిన అసెంబ్లీ రద్దువార్త రాష్ట్ర నలుమూలలకు వ్యాపించగానే ప్రజలు ముఖ్యంగా విద్యార్థులు విజయోత్సవ సూచనగా వూరేగింపులు ప్రారంభించి స్వీట్ పంచిపెట్టి, బాణసంచా కాల్చసాగారు.

అహమ్మదాబాద్‌లో వేలాది విద్యార్థులు నగరంలోని కొన్ని ప్రాంతాలలో అమలులో వున్న కర్ఫ్యూను కూడాధిక్కరించి వీధులలోకి వచ్చి 'నవనిర్మాణ సమితికి జై' అనిదిక్కులు ప్రతిధ్వనించే విధంగా నినాదాలు చేశారు.

రాష్ట్రంలో 4,84,749 మంది నిరుద్యోగులు

హైదరాబాద్, మార్చి 16 ఆంధ్రప్రదేశ్‌లో 1974 జనవరిలో 26,203 మంది ఉద్యోగాలకోసం ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలలో తమ పేర్లను రిజిష్టరుచేశారు. ఆ నెలలో 2,261 మందికిఉద్యోగాలులభించాయి. జనవరిఆఖరుకు వివిధ ఎక్స్ఛేంజీలలో పేర్లను రిజిష్టరు చేసినవారి సంఖ్య 4,84,749 అని తెలిసింది.

ప్రభుత్వ,ప్రైవేటు రంగాలలోని 470 సంస్థలలో2,547 ఉద్యోగాలు ఖాళీ ఉన్నట్లు ఎక్స్ఛేంజికి తెలియజేశారు. ఈ ఉద్యోగాల కోసం ఎక్స్ఛేంజి 14,270 మంది అభ్యర్థులను ఎన్నుకున్నది.

జనవరిలో 249 మంది స్త్రీలకు, 252 మంది షెడ్యూల్డుకులాల అభ్యర్థులకు 55 మంది షెడ్యూల్డు తెగల అభ్యర్థులకు ఉద్యోగాలు కల్పించింది.

1974 జనవరి ఆఖరునాటికి ఎక్స్ఛేంజి రిజిస్టర్లలో ఉన్న సంఖ్యలో33,897 మంది షెడ్యూల్డు కులాలవారు, 2,563 మంది షెడ్యూల్డు తెగలవారు, 49,074 మందిమహిళలు ఉన్నారు.

11,982 మంది ఇంజనీర్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు, డాక్టర్లు 29,0641మంది పట్టభద్రులు, 1,72,034 మంది మెట్రిక్ పరీక్షలో ఉత్తీర్ణులైనవారు కూడా ఎక్స్ఛేంజిలలో తమ పేర్లను రిజిస్టరు చేశారు.

సవరణ

ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరిగే ఉపఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల నిర్ణయం గురించి పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ జి. సోమశేఖర్ చెప్పినట్లుగా 15 వ తేదీ ఆంధ్రప్రభలో ఒకవార్త ప్రచురింపబడం జరిగింది. అయితే అది శ్రీ సోమశేఖర్ చెప్పినదికాదు. ఈ పొరపాటు దొర్లినందుకు చింతిస్తున్నాం. —ఎడిటర్

గ్రహబలం

18-3-74 సోమవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ దశమి రాత్రి 6—45 ఉత్తరాషాడ పూర్తి, ఈ రోజువర్జ్య —దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారము, అద్దె ఇండ్లు మారుట, పువ్వులు ముడుచుట చేయవచ్చును.

మేషం: వృత్తి ఉద్యోగాలలో స్థానచలన సూచనలుంటాయి. సంతాన వర్గం వారి సమస్యలువేధిస్తాయి. అయితే శ్రీ వేరుతామాధికృతపున్నా తలచిన పనులు నెరవేరుతాయి. కృత్తికవారికి మేలకువ మంచిది.

వృషభం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు యోగదాయకంగా వుంటాయి. ప్రయత్నాలు విరరాటంపంగా కొనసాగుతాయి. అధికారుల ఆదరణ —స్థిరాస్తి విషయాలలో ప్రోత్సాహం సంభవం.

మిథునం : వ్యయ ప్రయాసలున్నా మీ కార్యక్రమాలు విజయవంత మవుతాయి. సంఘంలో కీర్తి ప్రతిష్ట లుంటాయి. వృత్తిలో అనుకూలత వుంటుంది. ప్రయాణావసరం కలుగుతుంది.

కర్కాటకం: అనుకూలమయిన రోజు. పనులు పలుకుబడితోకార్యాలుసాధిస్తారు. కుటుంబ సమస్యలు — వృత్తి ఉద్యోగాలలో అదనపు భారంవున్నాఆదాయం, సౌఖ్యం వుంటాయి

సింహం : త్రిప్పట — శ్రమగల కార్యాలు వ్యయ ప్రయాసలుగల వ్యవహారాలు — ఆరోగ్య భంగం సంభవం. ఉత్తరవారికి జాగ్రత్త సూచన.

కన్య : కళత్ర మూలకమయిన ఆరోగ్యఆర్థిక సమస్యలు వేధిస్తాయి. ఖర్చులు అధికంగా వుంటాయి. అయితేవిలాసజీవనం సంభవం.

తుల : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. తలచిన పనులు ఫలప్రదమవుతాయి.

వృశ్చికం : తీవ్రమయిన ఆలోచనలతో — నిద్రాభంగం ఏర్పడవచ్చు. ప్రశాంత జీవనంపైన్న మీ దృష్టి మళ్ళించి కృషి చేయండి. వృత్తి విషయాలు — స్థిరాస్తి వ్యవహారాలు అనుకూలంగా వుంటాయి.

ధనుస్సు : సుఖ— శాంతులకై తాపత్రయం అధికంగా వుంటుంది. బంధుమిత్రుల సమస్యలు భారంగా వుంటాయి. వృత్తిలో శ్రమానంతర ఫలితం సంభవం.

మకరం : అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగావుంటాయి.ప్రయత్నాలుశీఘ్రంగా నెరవేరుతాయి. శత్రువులోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి.

కుంభం . కుటుంబ సమస్యలు — ఆర్థిక సమస్యలు, చికాకు, కలిగిస్తాయి. ప్రయాణావసరలుంటాయి.. ప్రయత్నాలు శ్రమక గురిచేస్తాయి. ఆలస్యంగా ఫలిస్తాయి. [illegible] మంచిది

మీనం : ఆరోగ్యం బాగుండదు. ఉష్ణవాత ప్రకోపసంబంధమయిన బాధలుంటాయి.. ప్రయత్నాలు విరమించండి. వృత్తిలో సాధారణ స్థితి సంభవం.

వెల్లూరులో పట్టపగలు బాలిక అపహరణ

వెల్లూరు, మార్చి 16 : స్థానిక మున్సిపల్ పాఠశాలలో 8 వతరగతి చదువుతున్న మదన అనే 15 ఏళ్ల బాలికను నిన్న మధ్యాహ్నం కొంతమంది దుండగులు బలవంతంగా ఎత్తుకుని పోయినట్టు తెలియవచ్చింది.

కుమారి మదన నిన్న మధ్యాహ్నం పాఠశాలకు వెళ్తూండగా, పాఠశాల దగ్గరలోనే కొంతమంది దుండగులు ఒక టాక్సీలో కాచుకుని ఉండి, ఆమె దగ్గరకు రాగానే బలవంతంగా ఆమెను టాక్సీలో తీసుకు పోయారని తెలుస్తున్నది.

సమీపంలోనేగల విద్యార్థులు, ఉపాధ్యాయులు ఈ దృశ్యం చూసి దిగ్భ్రాంతి చెంది సహాయం కోసం కేకలువేశారుగాని, ప్రయోజనంలేకపోయింది. అయితే,వారుఆ టాక్సీ నంబరు గుర్తుపెట్టుకుని ఉన్నందువల్ల వెంటనే పోలీసులకు ఈ విషయాన్ని గురించి తెలియజేశారు. పోలీసులు కేసు రిజిష్టరు చేసుకుని, ఆ టాక్సీ కోసం గాలించ వలసిందిగా పోలీసు స్టేషన్లన్నింటినీ హెచ్చరించారు.

మొన్నకూడా స్థానిక హయ్యర్ ఎలిమెంటరీ పాఠశాలలో చదువుతున్న 11 సంవత్సరాలబాలిక కన్పించకుండాపోయింది. కాని గ్రామ మునసబు ఒకరు నిన్నఆ బాలికను ఒకచోట కనుగొని పోలీసులకు అప్పగించారు. ఆ బాలిక ఒక రోడ్డువద్ద విలపిస్తూ ఉండగా గ్రామ మునసబుకు కనిపించింది.

ఇక్కడ బాలికలు అపహరించబడుతూ వుండడంతో పాఠశాలలకు వెళ్ళే బాలికల వారితల్లిదండ్రులు భయభ్రాంతులైనారు.

కాంగ్రెస్‌లోచేరే ప్రతిపక్షసభ్యులకు సి. వి. కె.రావు హెచ్చరిక

హైదరాబాదు, మార్చి 16 : పార్టీ ఫిరాయింపులను ప్రోత్సహించి, బలం సంపాదించుకొంటున్న రాష్ట్ర ప్రభుత్వం, కాంగ్రెస్ పార్టీలో చేరనున్న 48 మంది ప్రతిపక్ష సభ్యులు గుజరాత్‌లో యిటీవల జరిగిన పరిణామాలనుండి గుణపాఠాలు నేర్చుకొని వ్యవహరించాలని, ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు ఒక ప్రకటనలో నేడిక్కడ హెచ్చరించారు.

పార్టీ ఫిరాయింపుల ద్వారా అత్యధిక మెజారిటీ సాధిస్తున్న కాంగ్రెస్ పతనంకాక తప్పదని,ఆయన పేర్కొన్నారు.

తమపైన ప్రజలుపుంచిన విశ్వాసాన్ని వమ్ముచేసి కాంగ్రెస్‌లో చేరాలను కుంటున్న శాసనసభ్యులు తొలుత పదవులకు రాజీనామా చేసి, కాంగ్రెస్ టిక్కెట్టుపై తిరిగి పోటీ చేయాలని సవాలు చేశారు.

శ్రీ బహుగుణకు అస్వస్థత

న్యూఢిల్లీ, మార్చి 16: ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ హెచ్. ఎన్. బహుగుణ అస్వస్థతగా ఉండటంచేత, కొద్ది రోజులపాటు విశ్రాంతి తీసుకోవాలని డాక్టర్లు సలహా ఇచ్చారు.

అంతకుముందు ఆయన విల్లింగ్‌డన్ నర్సింగ్‌హోమ్‌లో వైద్య పరీక్షచేయించుకున్నారు.

ఇంధనం పొదుపునకు పరిశోధనలకై రు. 1 లక్ష బహుమతి

తమిళనాడు ప్రభుత్వంచే పోటీ నిర్వహణ

మద్రాసు, మార్చి 16: 'ఇంధనం పొదుపు'నకు మార్గాలు సూచించే శాస్త్రవేత్తకుగాని, సంస్థకుగాని రు. 1 లక్ష రూపాయల బహుమతిని యిచ్చే జాతీయస్థాయి పోటీని తమిళనాడు ప్రభుత్వం నిర్వహించ నున్నది.

బస్సులలో ఇంధనం పొదుపునకు అనువుగా తగుసాంకేతిక మార్గాలు సూచించే వారికి యీ బహుమతి లభిస్తుంది.—అని తమిళనాడు రవాణా మంత్రి శ్రీ రామచంద్రన్‌అసెంబ్లీలో నిన్న ప్రకటించారు.

డీసెల్ ఆయిల్‌కు ప్రత్యామ్నాయ ఇంధనాన్ని కనుగొనడం, లేదా ఇంధనం పొదుపునకు అనువుగా మోటారు ఇంజన్ల డిజైన్‌లో మార్పులు సూచించడం, లేదా నవకరకం ఇంధనాన్ని డీసెల్ ఆయిల్‌తో కలపడం ద్వారా ఇంధనం పొదుపుచేయడం వంటి అంశాలపై పరిశోధనలు చేసి, విజయవంతమైన వారికి యీ బహుమతి వస్తుంది.

కొత్తగా నలుగురికిసాహిత్య అకాడమీ ఫెలోషిప్‌లు

న్యూఢిల్లీ, మార్చి 16 సాహిత్యఅకాడమీ జనరల్ కౌన్సిల్ ఈ దిగువ పేర్కొన్న నలుగురికి ''ఫెలోషిప్'' ఇచ్చింది.

1. ప్రొఫెసర్ వి. వి. మిరాశి, (సంస్కృత పండితుడు), 2. ప్రొఫెసర్ వి. ఆర్. త్రివేది (సాహిత్య విమర్శకుడు) 3. డాక్టర్ సుకుమార్ సేన్ (రచయిత) 4. డాక్టర్ మస్తి వెంకటేశ్వర అయ్యంగార్ (రచయిత)

గతంలో ఫెలోషిప్పుకు ఎన్నిక చేసిన ప్రముఖుల పేర్లివి: డాక్టర్ ఎస్. రాధాకృష్ణన్, స్వర్గీయ సి. రాజగోపాలాచారి, స్వర్గీయ తారాశంకర బెనర్జీ, శ్రీ సుమిత్రానందన పంత్, శ్రీ రఘుపతి సహాయ్, ''ఫిరాక్ గోరఖ్‌పురి, శ్రీ కాకాసాహెబ్ కలేల్కర్, శ్రీ కాళింది చరణ్ పాణిగ్రహి, ప్రొఫెసర్ ఎం. యు. మల్కాని.

సమ్మెలు. లాకౌట్లకు ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ బాధ్యత

ఆంధ్ర యూనివర్శిటీ సదస్సును ప్రారంభిస్తూ మంత్రి లక్ష్మణదాసు ఉద్ఘాటన

విశాఖపట్నం, మార్చి 16 : ''సమ్మెలు, లాకౌట్లకు ప్రత్యామ్నాయాలు రూపొందించవలసిన సమష్టి బాధ్యత ప్రభుత్వం, ట్రేడ్ యూనియన్‌లు, యజమానులపై వున్నది'' అని రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాసు 'సమ్మెలు, లాకౌట్లకు ప్రత్యామ్నాయాలు' పై ఆంధ్ర యూనివర్శిటీ వాణిజ్య, వ్యాపార నిర్వహణశాఖ రెండు రోజుల పాటు ఏర్పాటు చేసిన సదస్సును నేడు ఇక్కడ ప్రారంభిస్తూ అన్నారు.

ప్రభుత్వం, పారిశ్రామిక రంగం, ట్రేడ్ యూనియన్‌లు, విద్యాసంస్థలకుచెందిన ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో ప్రసంగిస్తూ మంత్రి,ప్రస్తుతక్లిష్ట స్థితిలో పారిశ్రామిక శాంతికై జరుగుతున్న ఈసదస్సుకు ప్రాధాన్యం కలదని అన్నారు. దేశం ఆర్థికంగా క్లిష్టస్థితిని ఎదుర్కొంటున్న సమయంలో పారిశ్రామిక సంబంధాలు ప్రోత్సాహకరంగా లేవని ఆయన అన్నారు. ఇదే పరిస్థితి కొనసాగేయెడల ఆర్థికాభివృద్ధి దెబ్బతింటుం దన్నారు.

పారిశ్రామికాభివృద్ధికి,ఆర్థికాభ్యుదయానికి పారిశ్రామిక శాంతిఆవశ్యకమని అందరూ అంగీకరించినదే నని ఆయన పునరుద్ఘాటించారు. ఈ సదస్సు ఫలప్రదమైన చర్చలు జరిపి ప్రయోజన కరమైన సూచనలు చేయగలదని మంత్రి ఆశించారు. సమ్మెలు, లాకౌట్‌లు, ఆఖరుకు ఉపయోగించే ఆయుధాలుగా గాక, ఏ మాత్రం ఉపయోగింపని ఆయుధాలక్రింద పరిగణించాలన్నారు. ఆహార ధాన్యాలు, తదితర నిత్యావసరసరుకుల ధరల పెరుగుదల మూలంగా కార్మికులలో అశాంతి కలిగినవిషయం వాస్తవమేనని ఆయనఅన్నారు. ఫాక్టరీలలోగల పనివారు 50 లక్షలుమాత్రమే కాగా,547 మిలియన్‌ల దేశజనాభాలో 40 శాతం ప్రజలు కటికపేదరికంలో వున్నారన్నారు. కావున ధరలు పెరుగుదల పారిశ్రామిక కార్మికులను మాత్రమేగాక సమాజంలోని వెనుకబడిన వర్గాలపై మరింత దెబ్బ తీస్తున్నదన్నారు.

1971లో 2478 సమ్మెలు , 274 లాకౌట్లుకాగా, 1972లో 2530సమ్మెలు, 382 లాకౌట్‌లు జరిగినవని మంత్రి అన్నారు. 1973లో సమ్మెల మూలంగా కార్మికుల 70 మిలియన్‌ల పనిరోజులు నష్టమైనట్లు పేర్కొన్నారు.

రాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధిలు చేసిన విజ్ఞప్తిననుసరించి క్రమశిక్షణను, సాంఘిక బాధ్యతను పాటించవలసిన ఆవశ్యకతను గూర్చి మంత్రి సదసు దృష్టికి తీసుకు వచ్చారు.

ఆంధ్రా యూనివర్శిటీ వైస్ చాన్సలర్ శ్రీ ఎల్. బుల్లయ్య అధ్యక్షత వహిస్తూ, సమ్మెలు, లాకౌట్లను ప్రత్యామ్నాయాలు దేశ ఆర్థికాభివృద్ధి దృష్ట్యా రూపొందించాలనీ, ఇందుకు విజయంగాంచేది ప్రతి ఒక్కరు దేశ శ్రేయస్సుకై కష్టపడి పని చేయాలని కార్మికులు, యజమానులు గుర్తించడం వలననేనని అన్నారు.

ఈ సదస్సు, సమస్యలు బాగుగా అవగాహన చేసుకొని పథకం రూపొందించగలదని ఆయన ఆశించారు.

అంతకుముందు కామర్సుశాఖ అధిపతి ప్రొఫెసర్ కె. వి. శివయ్య, స్వాగతంచెప్పి భారతరాష్ట్రపతి, ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులు శ్రీ టి.ఏ. పాయ్, శ్రీ కె.డి. మాలవియా, శ్రీ ఐ.కె. గుజ్రాల్,రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రభృతులు పంపిన సందేశాలుచదివారు.శ్రీ సి. ఎస్. వెంకటరత్నం వందనసమర్పణ చేశారు.

విజయవాడలో క్లబ్ భవనం నిర్మూలన

జిల్లా అధికారుల చర్య

విజయవాడ, మార్చి16: ఇక్కడ బందరు రోడ్డులో 1939 సంవత్సరం నుండి పనిచేస్తున్న సౌత్ఇండియా అసోసియేషన్‌క్లబ్ లీజు ఈ నెల 1వ తేదీతో పూర్తి అయిన సందర్భంలో ఆ లీజు మళ్లీ పొడిగించే అవకాశం లేనందున కృష్ణాజిల్లా రెవిన్యూ అధికారుల ఆదేశాలపై స్థానిక పోలీసులు, సి. ఆర్. పి., రిజర్వు దళాల సహాయంతోనేటిరాత్రి 6 గంటలకు క్లబ్ భవనాన్ని పూర్తిగా విధ్వంసం చేశారు. ఈ భవనం విలువ సుమారు రు. 70 వేలు ఉంటుందని అంచనా.

పి. డబ్ల్యు. డి. కి చెందిన కాలువగట్టుపై 1000 గజాల స్థలంలో ఈ క్లబ్ పనిచేస్తున్నది. ఇటీవల ఈ క్లబ్‌పై భారీఎత్తున దాడి జరిగి, పెద్ద మొత్తంలో నగదు, జూద పరికరాలు స్వాధీనం చేసుకొన్నారు. విజయవాడ చరిత్రలో ఇంతటి సాహసమైన చర్యగైకొన్నందుకు రెవిన్యూ అధికారులను, పోలీసు అధికారులను పలువురు అభినందించారు.

అసిస్టెంట్ సర్జన్ల కోర్కెలు

(1వ పేజీ తరువాయి

మున్నగు సమస్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని తెలిపారు. జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్న తరుణంలోసివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల పాత్రను ఆయన కొనియాడారు.

ఆరోగ్య శాఖ కార్యదర్శి శ్రీ యం. కె. బాబా మాట్లాడుతూ ఆరోగ్య,వైద్య పాలకవ్యవస్థలో ఇప్పటి లోపాల , వ్యత్యాసాలన సవరించడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని, దేశంలో తక్కువగా వున్న డాక్టర్ల జీతాలను ఐదవ ప్రణాళికలో పెంచాలని అన కుంటున్నట్లు చెప్పారు.

పోస్ట్ గ్రాడ్యుయేట్లు, తదితర వైద్య విద్యార్థుల కోర్కెల గురించి ఆయన ప్రస్తావించి ''వారసలు ప్రభుత్వోద్యోగులు కానందున వారిని గుర్తించడం లేదు'' అన్నారు.

గాంధి ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శాంతి నారాయణ బహదూర్ ఆస్పత్రి వసతి సౌకర్యం, చాలినంత సిబ్బంది, పరికరాలు లేనందున, ఈ కారణంగా ఈ ఆస్పత్రి మూడు షిఫ్టులుగా పనిచేస్తున్నదని ఫిర్యాదుచేశారు.

ఆరంభంలో అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బి. సుందరరావు సివిల్ అసిస్టెంట్ సర్జన్ల పని నిబంధనలపట్ల విచారం వెలిబుచ్చుతూ, వారి సమస్యలను శీఘ్రంగా పరిష్కరించాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ లెదర్ కార్పొరేషన్ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 15: 'ఆంధ్రప్రదేశ్ లెదర్ కార్పొరేషన్'ను కోటి రూపాయల పెట్టుబడితో ఇక్కడ నెలకొల్పారు ఇందుకు వాటాధనంగా ప్రభుత్వం రు 25 లక్షలు ఇచ్చింది. మిగతా మొత్తాన్ని ఆర్థిక సహాయ సంస్థల నుంచి సేకరిస్తారు.

ఈ కార్పొరేషన్ సంప్రదాయకంగా చర్మ వస్తువులను తయారు చేసే వారికి తోడ్పడుతూ చర్మ పరిశ్రమలను శాస్త్రీయ వాణిజ్య పద్ధతులలో అభివృద్ధి చేస్తుంది.

ఈ కార్పొరేషన్ హైదరాబాద్ టానరీస్' సంస్థను పునరుద్ధరణకై రు 15 లక్షలతో స్వాధీనం చేసుకుంది. ఈ కొత్త సంస్థ ప్రతిఏటా, రు 50 కోట్ల వ్యాపారంచేస్తుంది.

ఈ కార్పొరేషన్‌కు ఛైర్మన్‌గా రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎ. కృష్ణస్వామి, మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ వి.మాధవ్రావు ఐ. ఎ. ఎస్. నియమితు లయ్యారు. చర్మ పరిశ్రమ సలహాబోర్డు ఛైర్మన్‌అయిన శ్రీ నోబుల్ వందనం ఈకార్పొరేషన్ డైరెక్టర్.

హైదరాబాద్, మార్చి 16: ప్రస్తుతం ఇండియాలోపర్యటిస్తున్న కాబూల్ యూనివర్శిటీ ప్రొఫెసర్ మహమ్మద్ అజీజ నయీమ్ నిన్న ఉదయం ఉస్మానియా యూనివర్శిటీ ఆర్ట్సు, కామర్సు కళాశాలను సందర్శించారు.

ఇండియాపై పొరుగు దేశాలదాడి ప్రమాదం: షేక్ అబుల్లా హెచ్చరిక

ఉజ్జయిని, మార్చి 16: పాకిస్తాన్‌కాని, ఇతర పొరుగుదేశాలు కాని దాడి జరపగల అవకాశం కలదేమోనని ''అపార్సిశలు అప్రమత్తతతో'' వుండవలసిందిగా షేక్ అబ్దుల్లా నేడు హెచ్చరించారు.

షేక్ అబ్దుల్లా నిన్న ఇక్కడ విలేఖరుల సమావేశంలోమాట్లాడుతూ భారత, బాంగ్లా, పాక్‌ల మధ్య జరుపవలసిన ఉన్నతస్థాయి సంభాషణలను హర్షించి, దీనివల్ల ఉపఖండంలో సుస్థిరశాంతి ఏర్పడగలదని అన్నారు.

ప్రధాని శ్రీమతి గాంధి తానుచేసిన వాగ్దానాలను అమలు పరచడానికి వీలుగా ఆమెను సమర్థించాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

సహకార కేంద్రభూమి తనఖాబ్యాంకు మేనేజింగు డైరెక్టర్‌పై ఘెరావ్

హైదరాబాద్,మార్చి 16: ఇంటి అద్దె అలవెన్సు, సిటీ అలవెన్సును చెల్లించడం అకస్మాత్తుగా నిలిపివేసినందుకు నిరసనగా సహకార కేంద్ర భూమి తనఖా బ్యాంకుకు చెందిన 200 మందికి పైగా ఉద్యోగులు నేడిక్కడ మేనేజింగు డైరెక్టరును''ఘెరావ్'' చేశారు.

ఈ ఘెరావ్‌లోపాల్గొన్నవారిలో బ్యాంకుకు రాష్ట్ర వ్యాప్తంగాగల వివిధ శాఖలకు చెందిన 60 మంది ప్రతినిధులు కూడా వున్నారు.

ఈనెల 20 వ తేదీ లోగా తమ కోర్కెలను తీర్చని పక్షంలో తాము నిరవధిక సమ్మెకు దిగగలమని ఉద్యోగులు నోటీసు ఇచ్చారు.

విశాఖ మురికివాడల నిర్మూలనపై ఆంధ్ర యూనివర్శిటి నివేదిక

విశాఖపట్నం, మార్చి 16: విశాఖపట్నంలో మురికివాడల నిర్మూలనకై తాను ఒకప్రత్యేక నివేదికను తయారుచేసినట్లు ఆంధ్ర యూనివర్శిటి సోషల్‌వర్క్స్ రీడరు డాక్టర్ కె. వి. రమణ ఇక్కడ కొబ్బరితోట ప్రాంతపౌరుల సమావేశానికి అధ్యక్షతవహిస్తూ తెలియజేశారు. కొబ్బరితోటవాస్తవ్యుల పునరావాసానికి తమశాఖ విద్యార్థులుకృషి చేస్తున్నారన్నారు. ఈ మురికివాడలో వయోజన విద్యా కార్యక్రమంకూడా అమలు జరుపబడుతున్నదని ఆయన అన్నారు.

ఫీల్డు పబ్లిసిటీ ఆఫీసరు శ్రీ ఎం. వెంకటేశ్వర్లు, ఈ ప్రాంతంలో సుఖరోగాల చికిత్సా కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ మురికివాడలోని వారికి ప్రతిమంగళవారం ఉచిత సలహా, చికిత్స లభించ గలదని కె. జి. ఆసుపత్రిక చెందిన డాక్టర్ ఎం. సూర్యారావు అన్నారు.

శీలాన్ని శంకించి భార్య హత్య

విశాఖపట్నం, మార్చి 16: ఇటీవల వివాహమైన ఆగ్నేయ రైల్వేలో కళాసీగా పని చేస్తున్న ఒకయువకుడు శ్రీ రావుసూర్యనారాయణరాజు (22) అక్కయ్యపాలెంలో నివసిస్తూ ఆతని భార్య శ్రీమతి కమల (18) శీలాన్ని శంకించి ఆమెను మార్చి 13 న కత్తితో పొడిచినట్లు ఆమె ఆ తరువాత కె. జి. ఆసుపత్రిలో మరణించినట్లు తెలియజేయబడింది.

నేరస్తుడు దొండపర్తి పోలీసు స్టేషనుకు స్వయంగా స్వాధీన మైనట్లు కూడా పోలీసులుతెలియజేశారు. పోలీసులు కత్తిని స్వాధీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు జరుగుతున్నది.

మృతి

బొబ్బిలి, మార్చి 16: అనేక జాతీయోద్యమాలలో పాల్గొన్న రైతుపెద్ద శ్రీ సాలా వెంకట సీతారామస్వామి (92 మార్చి 13 న కాలధర్మం చెందారు. ఆయనకు , భార్య, కుమారుడు కలరు.

దేశీయ విధానాలద్వారా వైద్యరంగం సమస్యల పరిష్కారం

ఢిల్లీ సభలో రాష్ట్రపతి శ్రీ గిరి హితవు

న్యూ ఢిల్లీ, మార్చి 16: ఈనాడు దేశాన్ని వేధిస్తున్నసమస్యలలో గ్రామీణప్రాంతాలలో వైద్య సౌకర్యాలలేమి ప్రధానమయినదని యీసమస్యనుఅధిగమించే నిమిత్తం గ్రామీణ, ప్రాంతాలకు వెళ్ళే యువ వైద్యులకు తగు సదుపాయాలు కలుగ జేయవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉందని రాష్ట్రపతి శ్రీ వి. వి.గిరి నిన్న యిక్కడ ఉద్ఘాటించారు.

డాక్టర్ బి. సి. రే అవార్డును ఆలిండియా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ [illegible] బహుమతినిఆయన ప్రదానంచేశారు.

వైద్య విద్యార్థులు సంపాదించిన ప్రావీణ్యాన్ని సాధ్యమైనంత ఎక్కువగా వుపయోగించుకునేనిమిత్తంవారికితగువసతి,సదుపాయాలు కల్పించాలని ఆయన అన్నారు.

వృత్తిరీత్యానో, వున్నత విద్యకనో పెక్కుమంది యువ డాక్టర్లు ప్రతి సంవత్సరం విదేశాలకు వెళుతున్నారని, అయితే,యీ వలసను నివారించి వీరిని దేశంలోనే ఉంచి, పనిచేసేటట్లు చూడవలసిన అవసరం వున్నదని ఆయన అన్నారు.

ఈనాడు దేశం ఎదుర్కొంటున్న వైద్య, ఆరోగ్య సమస్యలనుపరిష్కరించడానికి పరిశోధనలు జరుగాలని ఆయన సూచించారు.

దేశీయ విజ్ఞానం అభివృది కావాలని సూచిస్తూ, ఆయన ''ఎన్నో అమూల్య వనౌషధులకు రసాయనాలకు, నిలయమైన మనదేశంలోనే ఆధునాతన పద్ధతులపై వాటిని ఉపయోగించుకునే కృషి జరుగాలని'' అన్నారు.

అయితే, యీ రంగంలో సైతం వైదేశిక, సాంకేతిక పద్ధతులపై కాక, దేశీయ విధానాలను మెరుగు పరచుకుని, కృషి చేయాలని ఆయన హితవు చెప్పారు. మన దేశపు వైద్య ఆరోగ్య సమస్యలను మనమే పరిష్కరించుకోవాలనే ధ్యేయంతో కృషి చేయాలని ఆయన, వైద్య ప్రపంచానికి విజ్ఞప్తి చేశారు.

ఆలిండియా మెడికల్ సైన్సెస్ ఇన్‌స్టిట్యూట్ సంస్థ డైరెక్టరుగా శ్రీ వి. రామలింగస్వామికి శ్రీ గిరి రజతోత్సవ రిసెర్చి బహుమతిని అందజేశారు.

విద్యామంత్రికి ట్యూటర్లు డిమాన్‌స్ట్రేటర్ల విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 16: ఆంధ్ర, శ్రీ వేంకటేశ్వర యూనివర్శిటీల అనుబంధ కళాశాలల్లో పని చేస్తున్న ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్లు యు. జి. సి., కేంద్ర ప్రభుత్వం అనుబంధ కళాశాలల్లో ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్ల క్యాడర్లను రద్దుచేస్తూ తీసుకున్న నిర్ణయానికి హర్షం వెలిబుచ్చారు. హైదరాబాద్‌లో జరుగుతున్న విద్యా సదస్సు సందర్భంగా విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు చిరకాలంగా కాలేజీలలోపని చేస్తున్న ట్యూటర్లు, డిమాన్‌స్ట్రేటర్లను ప్రమోట్ చేయాలని, వారిలో చాలామంది బోధనలోఅనుభవం గడించినవారేనని ప్రభుత్వానికి దీనివల్ల అదనపు ఖర్చుభారం ఏమీ ఉండదని, ఇప్పుడున్న కొద్దిమందిని లెక్చరర్లుగా ప్రమోట్‌చేసి వారిని ఆదుకోవలసినదిగా విజ్ఞప్తి చేశారు. ఇతర విషయాలతోపాటు ఈ సమస్యను కూడా ప్రభుత్వం సహృదయంతో పరిశీలించి, న్యాయం చేకూర్చగలరని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రొఫెసర్ జి. సుందరరెడ్డికి బనారస్ హిందూ యూనివర్శిటీ తామ్రపత్రం

విశాఖపట్నం, మార్చి 16 : ఆంధ్ర యూనివర్శిటిలో హిందీశాఖ అధిపతి ప్రొఫెసర్ జి. సుందరరెడ్డి, హిందీ సాహిత్యానికి చేసిన సేవను గుర్తిస్తూ, బనారస్ హిందూ యూనివర్శిటీ, ఆయనకు 'తామ్రపత్రం బహూకరించింది.

దేశమంతటినుంచి ఆరుగురుహిందీవిద్వాంసులను, వారు హిందీకి చేసిన సేవకు బనారస్ హిందూ యూనివర్శిటీ సన్మానించింది.

ప్రొఫెసర్ జి. సుందరరెడ్డి ఎనిమిది గ్రంథాలు, తెలుగు, హిందీ, ఇంగ్లీషులలో వందలాది వ్యాసాలు రచించారు. ఆయన పది మంది డాక్టరేట్లను తయారు చేశారు.

'ఐక్యరాజ్యసమితిలో బాంగ్లాకు సభ్యత్వంపై జాప్యం తగదు'

ఇండియా, పోలెండ్‌ల సంయుక్త ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 16: ఐక్యరాజ్య సమితిలో బాంగ్లాదేశ్‌కు సభ్యత్వం ఇచ్చేవిషయంలో జాప్యం చేయ తగదని, అట్టి జాగుకుఇపుడెట్టి కారణాలు లేవని ఇండియా, పోలెండ్‌లు నిన్న ప్రకటించాయి.

పోలెండ్ విదేశాంగమంత్రి శ్రీ స్టీఫెన్‌ఆల్జావిస్కీ దేశంలో ఐదు రోజులపర్యటనకు వచ్చి విదేశాంగమంత్రి శ్రీ స్వరణసింగ్‌తో చర్చల పిమ్మట వెలువడిన సంయుక్త ప్రకటనలో ఈ విషయం తెలిపారు.

పోలెండ్ విదేశాంగమంత్రి నిన్న ఢాకాకు వెళ్లారు.

ఉభయ దేశాల విదేశాంగమంత్రులుజరిపిన చర్చలలో ఉపఖండంలో ప్రశాంతపరిస్థితుల పునరుద్ధరణకు ఇండియా గైకొన్న చర్యల పట్ల పోలెండ్ సంతృప్తి వ్యక్తం చేసింది. సమితిలో బంగ్లాదేశ్‌కు వెంటనే సభ్యత్వం ఇవ్వాలని, ఇక ఈ విషయంలో ఎట్టి జాప్యంతగదని ఉభయ దేశాలు ఈ ప్రకటనలో అభిప్రాయ పడ్డాయి.

పశ్చిమాసియాలో పరిస్థితిపట్ల ఉభయ దేశాలు ఆందోళన వ్యక్తం చేశాయి. అక్కడ సమితి శాంతిదళంలో పోలెండ్ దళం వుండడాన్ని ఇండియా ప్రశంసించింది.

ఈ విదేశాంగమంత్రుల నాయకత్వంలో ఉభయ దేశాల ప్రతినిధివర్గాలు ఇండియా పోలెండ్‌ల సంబంధాల అభివృద్ధి పట్ల సంతృప్తిని వెలిబుచ్చాయి.

ఉభయ దేశాల మధ్య వాణిజ్య సంబంధాలు, టూరిస్టుల రాకపోకలు పెరుగుతున్నందున రెండు దేశాల మధ్య విమానాల సర్వీసుకు సాధ్యమైనంత త్వరలో ఒక ఒప్పందం కుదుర్చుకోవాలని అంగీకరించారు.

పెక్కు అంతర్జాతీయ సమస్యలపై ఉభయ పక్షాలకు సాన్నిహిత్యం, సారూప్యం వున్నట్లు ఈ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధిని, విదేశాంగ మంత్రి శ్రీ స్వరణసింగ్‌ను తమదేశం సందర్శించవలసిందిగా పోలెండ్ మంత్రి ఆహ్వానించినట్లు అందుకు వారు అంగీకరించినట్లు కూడా ఈ సంయుక్త ప్రకటనలో తెలిపారు.

నంబూరు దొంగతనం కేసులో మరి 7 గురి అరెస్టు

హైదరాబాద్, మార్చి 16: గత ఆదివారంనాడు నంబూరులో జరిగిన దొంగతనం కేసు సందర్భంగా గుంటూరుజిల్లాలోని తాడికొండ గ్రామంకుచెందిన మరి 7గుర్ని పోలీసులు నేడు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో ఇద్దరి వద్ద నుండి పోలీసులు 9నాటు బాంబుల్ని, మూడవ వ్యక్తి నుండి ప్రేలుడు పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు.

ఒక స్త్రీ ఇంటిలో దొంగతనం చేయడానికి ప్రయత్నించిన దొంగలనుమేము గ్రామస్తులు తరిమికొట్టిన విషయం పాఠకులకు గుర్తుండే వుంటుంది.

శ్రీనగర్, మార్చి 16 నగరం నడిబొడ్డులోవున్న నాయ్‌సరాన్ ప్రాంతంలో నేటిఉదయం సంభవించిన దారుణ అగ్నిప్రమాదంలో ఇద్దరుస్త్రీలు, మూడువారాల పసికందుతో సహా మొత్తం అయిదుగురు వ్యక్తులు దుర్మరణం చెందారు.

''ఆత్మా పరమాత్మల ఐక్యతకు తోడ్పడే యాత్రలు''
మితవ్యయం, అధికసుఖం, పెక్కు యాత్రలు, ఆదర—మర్యాదలతో 27 సం. అనుభవం, సురక్షితము, తృప్తిగా 5 వేలమందికె యాత్రలు చేయించి, 50 పర్యాయం, ఉత్తమభోజనం, సుఖనిద్ర, వైద్య సేవలతో ది: 26—4—74 న వాల్తేరు — రాజమండ్రి నుండి ఫస్టు, టు క్లైర్, టూరిస్టు 3 వ క్లాసు బయలుదేరు చున్నవి.
శ్రీ రామా యాత్రా సర్వీసు
మనకు ఈశ్వరత్వమిచ్చి, జీవితమును సౌందర్యవంత మొనర్చు నేపాల్, ఉత్తరకాశి, గంగోత్తరి, కేదార్, బదరీ, కాశ్మీర్, ద్వారకలతో.
వివరములకు: పి. వెం. సుబ్బరాజు (ఎస్.వి.) పోడూరు ప. గో. జిల్లా.

హాయిని గొల్పే మేలైన కోమల మృదుత్వం
పనామా
సిగరెట్టు



గోల్డెన్ టొబాకో వారి ఉత్పత్తి
GT (P)-7II-74

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

ప్రాక్టికల్ తరగతులు మే 1974 లో మరియు Integrated Medicines Laboratory Technician సిద్ధమూలికల ప్రదర్శనములు జరుగును. Prospectus ఉచితము Allopathic Centre, Madras-21.

హోమియోపతి పోస్టు ద్వారా నేర్చి అత్యున్నతమైన M.D.H. డిప్లొమా ఇవ్వబడును. ఉచిత ప్రాస్పెక్టసుకు వ్రాయండి. Premier Homoeopathic College 184, Sector 19A, Chandigarh.

కావలెను

డ్రాయింగ్ చేతయినఅభ్యర్థులుకావలెను. వివరాలకు స్వంత చిరునామాకల 20 పైసల కవరుతో 20 రోజులలోగా సి.హెచ్. భాస్కరరావు, మోరి రాజోలు తాలూకాకువ్రాయండి.

స్థానిక వివాహములైన రిప్రజెంటేటివ్లు కావలెను. "బోరింగ్ బావి త్రవ్వకమునకు" ఆర్డర్లు సేకరించుటకుపలుకుబడి సామర్థ్యత కలిగి వ్యవసాయిక ప్రదేశాలతో మంచి పరిచయం కలిగినవారు కావలెను. గోప్యమైన అగ్రిమెంటు కొరకు వ్రాయండి.
బాక్సు నెం. 3273
కేరాఫ్ ఆంధ్రప్రభ,
విజయ వాడ—3.

ఏజంటు కావలెను

రబ్బరుస్టాంపు ఆర్డర్లు సేకరింప ఏజంట్లు కావలెను.మంచి కమీషను గలదు. వివరములకు: ఎం. ఎస్. రబ్బరు స్టాంపు వర్క్సు, విజయవాడ—1.

తమ తమ ప్రాంతాలలో ఫుల్‌టైమ్ పద్ధతినిగాని, పార్ట్‌టైమ్ పద్ధతిని గాని ఏజెంట్లుగా — గుమాస్తాగా జీతం / కమీషన్‌పై పనిచేయుటకు స్త్రీలకు, పురుషులకు తొంభై ముగ్గురు లేదా అంతకు మించిన వారికిఉజ్జ్వల భావి నిరీక్షిస్తున్నది. అర్హులైనవారికి పని గ్యారంటీ.
Apply Box 3271 Andhra Prabha, Viyawada.

బొగా అమ్మకంగల వాషింగ్ పౌడర్లు,పినైల్సు కన్నా వాటికి అన్నిపట్టణాలు,జిల్లాలలో ఏజెంట్లు/స్టాకిస్టులు కావలెను. ఇంగ్లీషులో.బాక్సు నెం. 3264,ఆంధ్రప్రభ, విజయవాడ —3

పుస్తకములు

సూక్తిముక్తావళి' —2100శ్లోకములు తెలుగు తాత్పర్యంతో రు. 14లు ఎం.ఒ.చేసిన రిజిస్టర్డు పోస్టుచేరును. కాలచక్రం, ప్రచురణలు, సత్యారావేశ్వరము (ప. గో.)

"కలియుగమందు కృతయుగ మానవుడు భగవాన్ శ్రీ బాల యోగీశ్వరుని గురించి అద్భుత విషయములు తెలియగలవు. రూ. 1—50ఎం.ఒ.చేసిన పుస్తకము పంపగలము. శ్రీ బాలయోగి పబ్లికేషన్స్, రాజమండ్రి—2.

వైద్యము

ఓరుబిజము, పిచ్చకాయ వాపు, బుడ్డ,వాత రోగములు ప్రత్యేకంగా లోపలిమందులతోను పైపూతలతోను నయమగును. రు. 13.50
Kaviraj R. N. Chakravorthy 24. Debendra Ghosh Road, Calcutta-25

నత్తియుందా? డా. నూరతేకర్ "ఆంటి స్టామర్ సెట్టు" వాడి చక్కగా మాట్లాడండి అనేకులు లాభపడ్డారు KAMAKANT Brs., 480 Shanwarapeth Poona-30 ఉత్తరాలు ఇంగ్లీషులో వ్రాయవలెను.

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్ వ్యాపారము, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ వగైరాదిల అభివృద్ధి నిమిత్తము ఇరువది అయిదువేల రూపాయల మంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY, 101, C P. Tank Road, 1st Flour, Bombay-4

టెండరు నోటీసు

ప్రొద్దుటూరు మునిసిపాలిటీ.

1974—75 సం.నకు స్టేషనరీ వస్తువుల సప్లయి చేయుటకు సీల్డు కవర్లలో టెండర్లు 25—3—74 సాయంత్రం 4 గంటలలోపల ప్రొద్దుటూరు మున్సిపల్ కమీషనర్ వారిచే తీసుకొనబడును. ధరావత్తు రు. 500—00 మున్సిపల్ ఖజానాలో చెల్లించవలెను. సదరు రసీదు టెండరుతో దాఖలు చేయవలెను.

టెండరు షెడ్యూలు మున్సిపల్ ట్రెజరీలో రు. 5— చెల్లించి 23.3.74 తేదీలోపల ఆఫీసు పనిచేయు కాలములో పొందవచ్చును. డిపాజిట్టులేని టెండర్లు నిరాకరించబడును.

(సం.) బి. యు. భాస్కరరావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్,
తేదీ. 5—3—74.

ప్రకటన

నా భర్తగారైన చల్లపల్లి రాజేశ్వరరావు గారు చనిపోయినందున ఆయనగారి యావదాస్థికి నేను సర్వహక్కులూ కలిగి యుండగా కొంతమంది నా తాలూకుసత్యనారాయణపురం కొప్పుల్లవారి వీధిలో నా భర్తగారి వారసులకు ధాఖలైనటువంటిన్నీ, నా భర్తగారి పేరుతో నేటివరకు మునిసిపల్ లెక్కలలో వున్నటువంటి 1150 చ. గ. స్థలమును అక్రమముగాను, దుష్పర్తన్యముగాను ప్రవేశించిఅన్యాక్రాంతములు చేయుదలచినట్లు నాకు యిప్పుడే తెలియ వచ్చినది. అట్టి అన్యాక్రాంతములు లో ప్రకారము నాపైన బైండ్ కానేరవు. నా లిఖిత పర్మిషన్ లేనిదే ఎవరున్నూ కొనకూడదు. సదరు ఆస్తియందు నాకుతప్ప మరెవ్వరికి గాని ఏ విధమైన హక్కు భుక్తములు లేవని యిందు మూలముగా తెలియజేయడమైనది. ఇట్లు

చల్లపల్లి సుందరమ్మ, పురుషోత్తం వీధి,
సత్యనారాయణపురం, విజయవాడ.

అమ్మకము

స్వంతంగా నడుపుకొంటున్న 1969 మోడలు అంబాసిడర్‌కారు, మంచి రన్నింగు కండిషన్‌లో కంపెనీ కాంట్రాక్టులోతిరుగుచున్న 1963 మోడలు "డాడ్జి" టాంకు (8కెవిల్) లారీలు రెండు.

విస్సుగడ్డ వెంకట కృష్ణారావు అండ్ సన్సు, ఏలూరురోడ్, విజయవాడ—2, (ఫోన్ నెం. 73191) వారిఆఫీసులో సంప్రదించండి.

కోర్టు నోటీసు

చీరాల సబార్డినేట్ జడ్జివారి కోర్టులో
ఒ. యస్. 82/72
యార్లగడ్డ నాయుడమ్మ — వాది
కడియాల వెంకటేశ్వరరావు వగైరా — ప్రతివాదులు

సూరెడ్డి ప్రమీలాదేవి (డబ్ల్యు/ఒ బుచ్చిబాబు మూవికొండ కు

ప్లెయింటు పరిహారములు కోరుచు వాది నీపై దావా దాఖలు చేసినందున నీవు స్వయముగా గాని వకీలుద్వారా గాని కోర్టువారి యెదుట హాజరయి సమాధానము చెప్పుకొనుటకు వాయిదా 21—3—74. నీవు హాజరు కానియెడల నీ పరోక్షములో తీర్మానించ బడును. ధారా వెంకట కృష్ణమూర్తి, వాది తరపు అడ్వకేటు, చీరాల.

నోటీసు

తెనాలి మునిసిపాలిటి

తెనాలి మునిసిపల్ పరిహద్దులలో నుండు వీధులలో తిరుగు పిచ్చి కుక్కలు, పూర కుక్కలు మొ. అన్ని రకములుగల కుక్కలను పట్టుకొని చంపుటకు విపులత గల్గిన వారినుండి ది 19—3—74 మంగళవారము సాయంత్రము 4 గం. వరకు అప్లికేషనులు కోరబడుచున్నవి.

తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో మునిసిపల్ హెల్తు ఆఫీసరు గారితో సంప్రదించుకొన వచ్చును.

(సం) జి. రామమూర్తి,
కమీషనరు మరియు స్పెషల్‌ఆఫీసర్
తెనాలి మున్సిపాలిటి.
తెనాలి, ది 27—2—74.

ప్రకటన

శ్రీశైల మహాక్షేత్రమున
ది 24.3.74 (21.3.74 నుండి 29.3.74 వరకు)
ఉగాదినాడు
శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామివారలను దర్శించి కృతార్థులు గండు
"శ్రీశైల సమం క్షేత్రం న భూతో న భవిష్యతి"
శ్రీశైల క్షేత్ర మహిమ

"శ్రీశైల శిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే" ద్వాదశ జ్యోతిర్లింగములలో రెండవదిగా నుతి కెక్కిన శ్రీ మల్లికార్జున జ్యోతిర్లింగము అష్టాదశ మహా శక్తులలో నొకటిగా విరాజిల్లు సర్వమంగళ స్వరూపిణి యగు శ్రీ భ్రమరాంబా దేవికి నిలయమైన శ్రీ పర్వత మహిమ వేన్నుగా ఆదిశేషుని కైనయు తరముగాదు. ఈ మహా క్షేత్రమున పావన కృష్ణవేణీ (స్రవంతి, జహ్నగిరి, విష్ణుగిరి, రుద్రగిరి, అను గిరిత్రయ మధ్యమున పుత్తరవాహినియై పాతాళ గంగ నామమున ప్రసిద్ధికెక్కి ప్రవహించుచు భక్తుల పాపములు పోగొట్టి వారిని పునీతుల జేయుచున్నది. ఈ క్షేత్రమున నందు యుగ యుగముల నుండి ప్రసిద్ధి గాంచిన బ్రహ్మర్షులు, రాజర్షులు, మహర్షులు, ముప్పది మూడుకోట్ల దేవతలు సర్వదా శ్రీ భ్రమరాంబా మల్లికార్జున స్వామివార్లను సేవించుచుందురని ప్రతీతి. కలియుగమున శ్రీ ఆది శంకర, సిద్ధ నాగార్జున, ప్రభు సిద్ధ, హేమారెడ్డి మల్లమ్మ, అను వంటి మహానుభావులు ఈ స్వామిని సేవించి కృతార్థులైరన్న విషయము విశ్వవిదితము. ఇంతయేల? ఒక్కసారి శ్రీశైలమునకు విచ్చేసిన మీకే తెలియగలదు. ఇంతటి ప్రశాంత వాతావరణము మరే క్షేత్రమున గన్పట్టదన్న నతిశయోక్తి కాదు. ఈ ఉగాది పండుగ సందర్భమున విచ్చేసి సర్వులును పునర్జన్మ రాహిత్యము పొందుదురు గాకయని యాశించుచున్నాము.

సమస్త సన్మంగళాని భవంతు

ఇట్లు,
కార్య నిర్వహణాధికారి.
శ్రీశైలం.

ప్రకటన

శ్రీ వెంకటేశ్వరా యూనివర్సిటీ. బి. ఏ., బి. యస్. సి., బి. కామ్., డిగ్రీ విద్యార్థులపాలిటి కల్పతరువు. 1974—75 75—76 తెలుగు గైడ్.

టానిక్ రైటర్సు పూర్ణాపురం వారిచే త్వరలో ప్రచురింపబడి వెలువడనున్నది.

దాదాపు ఇరవై సంవత్సరములనుండి రచనలో గొప్ప అనుభవమును గడించిన 'లలిత కవితా కళానిధి' శ్రీ వెంకటగిరిరాజ (వి. ఆర్. కళాశాల) ఆంధ్ర భాషోపన్యాసకులు (నెల్లూరు) శ్రీ బడి గురువారెడ్డిగారిచేరచింపబడినది. వీరి తెలుగు గైడు విద్యార్థులపాలిటి కల్పతరువుగా పరిగణించబడి లక్షలాది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో కృతార్థులగుటకు దోహదమైనది.

టెండరు నోటీసు

1974—75 సంవత్సరమునకు భీమునిపట్నం మున్సిపాలిటీ ఏరియాలోని రోడ్లయందలి చెత్తలు వగైరాలు కంపోస్టుయార్డునకు తోలుటకు గాను ఐదు రెండెడ్లబండ్లు డ్రైవరుతో సహా అద్దెకు యిచ్చుటకున్నూ కాన్సర్వెన్సీవస్తువులు మరియు ఎల్. ఆర్. పూరు హవుస్ సత్రమునకు కావలసిన చోళ్లు వంటచెరకు వగైరాలు మరియు ఆఫీసుకు కావలసిన ప్రింటింగు మరియు స్టేషనరీ సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు నిర్ణీత ఫారములో తే. 25—3—74 ది సాయంత్రం గం. 4—00 ల వరకు ఈ మున్సిపాలిటీ కమిషనరు మరియు స్పెషల్ ఆఫీసరుగారిచే గాని వారిచే అనుమతి పొందిన వారిచేగాని తీసుకొనబడును. అదే రోజున గం. 4—30 లకు హాజరయిన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు ఒక్కొక్కటి రు. 1 — మున్సిపల్ ట్రెజరీలో చెల్లించి ఆఫీసు పనిచేయు వేళలో పొందవలయును.

ఇతర వివరములు ఆఫీసు పనిచేయు వేళలో తెలుసుకొనవచ్చును.

భీమునిపట్నం, (సం)డి. జయరామ శెట్టి,
తే. 7.3.74. కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు,
భీమునిపట్నం మున్సిపాలిటీ.

పంచాయతీ సమితి కార్యాలయము,
బుట్టాయగూడెం, (ప. గో. జిల్లా).

బుట్టాయగూడెం పంచాయతీ సమితికి ఈ క్రింది స్పెసిఫికేషన్లు గల హేండ్ కంప్రెషను స్ప్రేయర్లు సప్లయి చేయుటకు సీలు వేయబడిన టెండర్లు ది. 25.3.74 లోగా చేరునట్లు కోరడమైనది.

వివరములు:

పనిచేసిన స్ప్రేయరుల సంఖ్య సుమారు 12 కా స్ప్రేయరు కెపాసిటీ 14 లీటర్లు మేలురకపు ఇత్తడితో తయారు చేయబడిన టేంకు మరియు మేలురకపు ఇతర విడిభాగములు.

ధరావత్తు సొమ్ము రు. 200—లు టెండరు దరఖాస్తు ఫారములు రూ. 1—లు చెల్లించి ఆఫీసు పనిచేయు వేళలలో ఆఫీసుమండి పొందవచ్చును.

టెండరులో పాల్గొనువారు రూ. 200 లు ధరావత్తు మొత్తము బుట్టాయగూడెం పంచాయతీ సమితి సాధారణ నిధులకు జమకట్టి సదరు రశీదుతో సహా టెండరు దాఖలు చేయవలయును.

టెండరు సీల్డు కవరులో వుంచి కవరుపై హేండ్ కంప్రెషన్ స్ప్రేయర్లకు సంబంధించిన టెండరు అని వుదహరించి పంచాయతీ బుట్టాయగూడెం చిరునామాకు బ్లాక్ డెవలప్‌మెంట్ ఆఫీసరుగారికి ది. 25—3—74 సాయంకాలము 3 గంటల లోపు చేరునట్లు పంపవలయును. సదరు సీల్డు కవరును హాజరైన టెండరుదారులు సమక్షములో అదేరోజున సాయంకాలము 4 గంటలకు తెరువబడును.

టెండరును ఆమోదించుటకు గాని, నిరాకరించుటకు గాని, బ్లాక్ అభివృద్ధి అధికారి గారికి సర్వహక్కులు గలవు. ఆమోదింపబడిన టెండరుదారు స్ప్రేయరులను తేదీ — 31—3—74 లోగా సప్లయి చేయవలయును.

సం. ఎ. మోహనరావు,
బి. డి. ఒ.

వేలం నోటీసు

తిరుమల తిరుపతి దేవస్థానం కో—ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్.,

ఖాళీ టిన్నులు, అన్నిరకాల గోనెసంచులు వాడిన మోటారు టైర్లు, ఇతర చిల్లర మల్లర వస్తుసామగ్రి, దిగువ సంతకందారుచే 26—3—1974 (మంగళవారం)ఉదయం 10—30 గంటలకు తిరుమల తిరుపతి, దేవస్థానం కో— ఆపరేటివ్ స్టోర్స్ లిమిటెడ్, తిరుపతి వారి ఆవరణవద్ద బహిరంగ వేలంలో అమ్మబడును. ప్రతిఐటం కుఏర్నెస్ట్ మనీ ధరావతు రు. 1000 ఎంతున టిన్నులకు, గోనె సంచులకు, వాడిన మోటారు టైర్లకు విడివిడిగా చెల్లించవలెను. ఇతర షరతులు, నిబంధనలు మామూలే. వేలం షరతుల నిబంధనల కాపీ స్వయముగా స్టోర్ ఆఫీసువద్ద ఆఫీసు పని వేళలలో పొంద వచ్చును.

వేలంలో అమ్మబడు ఐటముల పరిమితులు
1. ఖాళీ టిన్నులు నెం. 1. 5000 నెంబర్లు
2. ఖాళీ టిన్నులు నెం.2. 2500 నెంబర్లు
3. ఖాళీ గోనెసంచులు (అన్ని రకాలు) 6000 నెంబర్లు
4. వాడిన మోటారు — టైర్లు 16 నెంబర్లు

సెక్రటరీ.

U.P. STATE LOTTERY

4—3—1974 వరకు అమ్మబడిన టిక్కెట్లు ప్రాతిపదిక లక్కీలో — 12—3—1974న జరిగిన 35వ డ్రాకు చెందిన 2 వ మినీ డ్రా ఫలితం యిది.

First Prize: Rs. 10,000/- X 252159
Second Prize: Rs. 1,000/- W 034090
X 156189 Y 224790 Z 258820
Third Prize: Rs. 500/- W 166970
X 042071 Y 062219 Z 150972
Fourth Prize: Rs. 50/-
Series 'W' 000398 020398 050398
070398 090398 130398 160398 170398
180398 190398 260398 270398 290398
000636 020636 050636 070636 090636
130636 160636 170636 180636 190636
260636 270636 280636 290636 005813
015813 025813 035813 045813 065813
095813 105813 135813 155813 175813
205813 235813 245813 255813 265813
275813 285813 295813.
Series 'X' 011857 021857 051857
061857 071857 091857 111857 121857
191857 211857 221857 241857 251857
271857 291857 012899 022899 042899
062899 072899 082899 132899 142899
192899 212899 222899 242899 252899
262899 272899 056094 076094 086094
096094 136094 146094 156094 186094
196094 206094 216094 226094 236094
266094 276094 296094.
Series 'Y' 002041 012041 052041
062041 082041 092041 102041 122041
132041 142041 152041 162041 172041
182041 192041 202041 212041 232041
242041 252041 262041 272041 282041
292041 005521 015521 035521 055521
075521 065521 135521 175521 195521
205521 235521 255521 265521 275521
285521 295521 017070 027070 057070
077070 087070 097070 117070 147070
157070 167070 177070 197070 217070
247070 257070 267070 277070 287070
297070
Series 'Z' 151920 171920 201920
221920 241920 251920 261920 007089
027089 037089 047089 067089 077089
097089 117089 127089 137089 147089
157089 167089 197089 207089 217089
237089 247089 267089 277089 007596
027596 037596 047596 067596 077596
117596 127596 137596 147596 157596
167596 187596 197596 247596 267596
277596.
Special Prize: Rs. 500/-
X 252158 X 252160

గమనిక: విజేతలు తమ నెంబర్లను అఫీషియల్ గెజెట్ తో సరిచూసుకోవలసినదిగా సలహా యివ్వబడుచున్నారు.

డైరెక్టర్,
స్టేట్ లాటరీ, యు. పి.

కేంద్రీయ సంస్కృత విద్యాపీఠం, తిరుపతి

(భారత ప్రభుత్వ విద్యాసంఘసంక్షేమ మంత్రిత్వశాఖచే స్థాపించబడినది)

ఈ క్రింది ఉద్యోగాలకు పూర్తి విద్యార్హతలు, సాంకేతికార్హతలు, వయస్సు పూర్వానుభవం వగైరాలతోదరఖాస్తులు ప్రిన్సిపాల్‌కు 5—4—1974 తేదీవిగాని అంతకుముందుగాని చేరునట్లు పంపవలెను.

1. లైబ్రరీ అసిస్టెంట్:
అర్హతలు: ముఖ్యంగా కావలసినవి.
ఎ) కనీసం మెట్రిక్యులేషన్.
బి.) లైబ్రరీ సైన్సులో ఒకసం.రం సర్టిఫికెట్.
సి) సంస్కృత భాషా పరిజ్ఞానం.
2) అభిలషణీయం:
లైబ్రరీ పనిలో అనుభవం.
వయస్సు: 30 సం. రాల లోపు.
జీతం, స్కేలు రు. 150—10—320

2. స్టెనోగ్రాఫర్ (జూనియర్)
అర్హతలు: ముఖ్యంగా కావలసినవి.
కనీసం హైయ్యర్ సెకండరీ —హిందీ షార్టు హాండ్‌లో కనీసం నిమిషానికి 100 మాటలు, హిందీ టైపు రైటింగ్‌లో కనీసం నిమిషానికి 40 మాటలు స్పీడు.
అభిలషణీయం:
ఇంగ్లీషులో టైపు రైటింగ్.
వయస్సు —25 సం.రం లోపు.
జీతం, స్కేలు: రు.130—5—160—8—256—8—280.

3. శిల్పి:
అర్హతలు: ముఖ్యంగా కావలసినవి.
1. మద్రాసు ప్రభుత్వం నిర్వహించే సర్టిఫికెట్ కోర్సు లేదా తత్సమానమైన అర్హత.
2. వంశానుగతంగా ఈ రంగంలో శిక్షణ మరియు డయాగ్రముల డ్రాయింగ్, విగ్రహాలు, వివాహం వగైరాలు చెక్కటలో అనుభవం.
3. చిత్రాలు, డయాగ్రంలు గీయడంలోను విగ్రహాలు చెక్కడంలోఆగమంలో చెప్పబడిన విధంగా సమర్థత కలిగివుండాలి.
4. సంస్కృత భాషా పరిజ్ఞానం, ఆగమాలలో విగ్రహాలను గురించిన వర్ణనలను అనుసరించగలిగి వుండడం అభిలషణీయం.
వయస్సు: 40 సం. రాల లోపు.
జీతం స్కేలు రు. 280.10.350

4. పంపు ఆపరేటర్:
ఐ. టి. ఐ. (ఎలెక్ట్రీషియన్ ట్రేడ్)
అనుభవం: 5 సం. రాలకు తక్కువకాకుండా ప్లంబర్ పనిలో అనుభవం.
వయస్సు: 25 సం. రాలలోపు.
జీతం, స్కేలు: రు. 70—1—85.

షరా: అన్ని ఉద్యోగాలకు స్కేల్సు త్వరలోనే సవరణ చెయ్యబడవచ్చు. వయస్సు, విద్యార్హతలు అసాధారణమైన సందర్భాలలో సడలించబడవచ్చు.

స్క్రీన్ చదవండి
మ ప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

లండన్ పత్రికలో 59 మంది జర్నలిస్టుల తొలగింపు

లండన్, మార్చి 16: వేతనాల హెచ్చింపు విషయమై రెండు రోజులపాటు యూనియన్ తో చర్చలు జరిగినతర్వాత పెద్ద సర్క్యులేషన్ గల "సన్‌డే మిర్రర్" వార్తా పత్రికలోని జర్నలిస్టులను అందరిని నిన్న ఉద్యోగాలనుంచి తొలగించారు. ఈ పత్రికలో మొత్తం 59 మంది జర్నలిస్టు లు వున్నారు.

బుధవారం నుంచి పని చేయడానికి జర్నలిస్టులు తిరస్కరించడంతో వారి కంట్రాక్టులు రద్దుయినట్లుగా పరిగణించినట్లు ఈ పత్రికను ప్రచురించే ఇంటర్నేషనల్ పబ్లిషింగ్ కార్పొరేషన్ తెలియ జేసింది. ఈ జర్నలిస్టులు ఏడాదికి 450 స్టెర్లింగ్‌లు ఇతర హెచ్చింపులను కోరగా, వారికి 350 స్టెర్లింగులను యాజమాన్యం ఇవ్వజూపింది.

అమెరికా పట్ల యూరప్ దేశాల వైఖరి: నిక్సన్ విమర్శ

షికాగో, మార్చి 16 అమెరికాకు వ్యతిరేకంగా యూరపు దేశాలన్నీ ఒక ముఠాగా వ్యవహరిస్తున్నాయని ప్రెసిడెంట్ నిక్సన్ నిన్న ఆంగీకరించారు.

అమెరికాతో ఆర్థిక, రాజకీయ సంబంధాల పట్ల యూరపు దేశాల వైఖరిని ప్రెసిడెంట్ నిక్సన్ నిశితంగా విమర్శిస్తూ, యూరప్ దేశాలు ఇదే వైఖరిని కొనసాగిస్తే వచ్చే నెలలో జరుపవలసి యున్న తన యూరపు పర్యటనను రద్దు చేసు నగలనని హెచ్చరించారు. ప్రస్తుతపరిస్థితులకి యూరపు దేశాలనాయకులతో చర్చలో వలన ప్రయోజనముండబోదని ఆయనఅన్నారు.

యూరపు దేశాలు ఒకవైపున తమ రక్షణ కొరకు అమెరికాపై ఆధారపడుతూ, మరొకవైపునఆర్థిక, రాజకీయ రంగాలలోఅమెరికాతో. శత్రుత్వం తెచ్చిపెట్టుకొనడం తగదని ప్రెసిడెంట్ నిక్సన్ హెచ్చరించారు.

ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్

ఒరిస్సా ప్రభుత్వ సంస్థ

దిగువ పేర్కొనబడిన వేర్వేరు గోడవున్స్‌లో నిల్వచేయబడివున్న వేర్వేరు యూనిట్లకు చెందిన సుమారు 600 బస్తాల కెండూ ఆకులు అమ్మకానికి సాదా కాగితంపై సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్లు 26—3—74 తేదీ మధ్యాహ్నము 3—00 గంటలవరకు స్వీకరించబడి ఆదేరోజున 3—30 గంటలవరకు టెండరుదారుల లేదా వారి అధికారం పొందినప్రతినిధుల సమక్షంలో దిగువ సంతకందారు ఆఫీసులో తెరువబడును.

ఇతర వివరాలకు దిగువ సంతకందారును లేదా సబ్‌డివిజనల్ మేనేజర్, ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్., కెండూలీవ్స్,సబ్—డివిజన్, భవానీపట్నను సంప్రదించవచ్చు.

ఫర్ ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్
(సం) పి. కె. దాస్,
డివిజనల్ మేనేజరు,
ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్
కెండూ లీవ్స్ డివిజన్,
భవానీపట్న.

యూనిట్ నెం.	గోడవున్.	కెండూ ఆకుల పరిమితి.
66—ఎ	భవానీపట్న	200 బస్తాలు
64	కెసింగా	200 బస్తాలు
54—బి	గుడ్వేల దహిమాల్	సుమారు 200 బస్తాలు

వేలము మరియు టెండరు

దువ్వ గ్రామ పంచాయతీ.
ROC. No. 41/74 Dt. 10-3-1974

పశ్చిమ గోదావరి జిల్లా తణుకు తాలూకా దువ్వ గ్రామపంచాయతీలో 1974—75 సం. నకు 1. రోజువారీ సంత, 2. వారపుసంత, 3. బండ్లగేటు, 4. పశువధ శాలలలో ఫీజులు వసూలుచేసుకొనుటకున్నూ, 5. పాత న్యూస్ పేపర్లు, 6. వీధులలో తుడిచిన చెత్త మరియు 7. యీ పంచాయతీలకి తీసివేయబడిన కిరోసిన్ దీపముల ఆర్టికల్స్, (డూములు, బర్నర్లు సిమ్మెంటు పోల్సు వగైరా) ది. 25.3.74 వ సం. రం తేదీని మధ్యాహ్నము గం. 2—00 లనుండి పంచాయతీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు గారిచేగాని లేదా వారిచే అనుమతిపొందిన మరియొకరిచేగాని, సదరు గ్రామ పంచాయతీ ఆఫీసువద్ద బహిరంగ వేలము వేయబడును. పాటలో పాల్గొనువారు సాల్వెన్సీ సర్టిఫికెట్లు దాఖలుచేయువలెను. మరియు 1974—75 సం. నకు చెత్తబండి లాగుటకు ఎద్దును సప్లయి చేయుటకు ఆదేరోజు సా. గం 4—00 వరకు టెండర్లు స్వీకరించి పిమ్మట హాజరైన టెండరుదార్ల సమక్షములో గం 4—30 లకు టెండర్లు తెరువబడును కట్టవలసిన ధరావతు ఆదితర వివరముల ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొవచ్చును.

(సం.) జి. యస్. రామారావు,
కార్యనిర్వహణాధికారి,
దువ్వ గ్రామ పంచాయతీ.

దాల్మియా సిమెంట్ (భారత్) లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీసు : దాల్మియాపురం
తిరుచిరాపల్లి జిల్లా తమిళనాడు.

కంపెనీ వాటాదారుల 22 వ వార్షిక జనరల్ సమావేశం 26—4—1974 శుక్రవారం ఉదయం 10—15 గంటలకు దాల్మియాపురంలో ఆడిటోరియంలో వార్షిక జనరల్ సమావేశం సాధారణ కార్యక్రమ నిర్వహణకు మరియు 1974 సంవత్సరానికి (1) 1956 సం. రపు కంపెనీలచట్టం 233—బి. సెక్షన్ క్రింద కాస్ట్ ఆడిటర్ నియామకానికి, (2)దాల్మియాపురంవద్దవున్న స్టెడ్ ఇండస్ట్రీస్ అంటే రిఫ్రాక్టరీ, స్టోన్‌వేర్‌పైపు మరియుటైల్. సి.సి.పైప్ యూనిట్లు ఆస్తుల ట్రాన్స్‌ఫర్ విషయంలో కంపెనీకి, దాని సంపూర్ణ యాజమాన్యంలోని సబ్సిడియరీ దాల్మియా సిరామిక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్‌కు మధ్యజరిగిన సవరణ చేసిన ఏర్పాటును గురించి,(3) మెసర్స్ ఇటిఎస్. పౌగెట్ అండ్‌సీ (M/S ETS. Pouget & cie) 59 రూనోర్లెట్,75017, పారిస్(ఫ్రాన్సు)ను కంపెనీ యొక్క సెల్లింగ్ ఏజంట్లుగా (1) ఫ్రాన్సులో ఎక్స్‌క్లూజివ్ పద్ధతిని ఇతర యూరోపియన దేశాలలో నాన్ ఎక్స్‌క్లూజివ్ పద్ధతిని కాఫీ అమ్మడానికి, (2) స్విట్జర్లెండు తప్ప అన్ని పశ్చిమ యూరోపియన్ దేశాలలోనూ, పశ్చిమ జర్మనీ, హాలెండ్‌లలోను జీడిపప్పు అమ్మకానికి 4 /మెసర్సు లూయాగీ హెర్ట్ అండ్ కో, నియాన్ ఎస్. ప్రొవిన్సినీ 105, లుగానో స్విట్జర్లెండ్ వారిని ఎక్స్‌క్లూజివ్‌గా స్విట్జర్లెండ్‌లోను, నాన్ ఎక్స్‌క్లూజివ్‌గా పశ్చిమజర్మనీ, హాలెండ్‌లు తప్ప ఇతర యూరోపియన్ దేశాలలోను జీడిపప్పు అమ్మకానికి ఫ్రాన్సుతప్ప నాన్—ఎక్స్‌క్లూజివ్ పద్ధతిని అన్ని యూరోపియన్ దేశాలలోను కాఫీ అమ్మకానికి నియామకం పొడిగింపును గురించి చర్చించబడుతుంది.

ఎజెండా నిర్ణయించి సమావేశం జరిపించుటకు అవసరమైన వివరణ ప్రకటనతో నోటీసులు వాటాదార్లకు పోస్టుద్వారా పంపబడుతున్నాయి. కంపెనీ మెంబర్ల రిజిస్టర్ 25—3—1974 నుంచి 22—4—74 వరకు రెండురోజులసహా మూసివేయబడగలదు. 1973 కు డివిడెండు ప్రకటించబడినపుడు 22—4—1974తేదీనిమెంబర్ల రిజిస్టర్‌లో ఏ వాటాదారులపేర్లు వుంటాయో వారికి చెల్లించబడగలదు.

బోర్డు ఉత్తర్వుపై
ఎస్. ఎస్. మిట్టల్,
న్యూఢిల్లీ, సెక్రటరీ.
7—3—1974.

ఆల్ ఇండియా రేడియో: బెంగుళూరు

టెలివిజన్ బేస్ ప్రొడక్షన్ సెంటర్, ఆల్ ఇండియా రేడియో హైదరాబాద్‌లో కాంట్రాక్టు స్టాఫ్‌లో క్రింది ఖాళీలు భర్తీ చెయ్యడానికిస్టేషన్ డైరెక్టర్,ఆల్ ఇండియా రేడియో బెంగుళూరువారిచే దరఖాస్తులు కోరబడుతునువి.

ఫ్లోర్‌మేనేజర్:

అర్హతలు: ముఖ్యంగా కావలసినవి: (1) హైయ్యర్‌సెకండరీ/మెట్రిక్యులేషన్—రికగ్నయిజుడ్‌సంస్థనుంచిస్టేజిక్రాఫ్ట్‌లోడిప్లొమాతో లేదా టివి/ఫిలిం/స్టేజిలో ఫ్లోర్ మేనేజిమెంటులో 3 సం. రాల అనుభవం 2) కనుడ భాష, ఇంగ్లీషు హిందీలలో ప్రావీణ్యము.అభిలషణీయం: 1) రికగ్నైజుడ్ యూనివర్సిటీనుంచి డిగ్రీ 2) స్టేజి/ఫిలిం/టివి సెట్ల నిర్మాణం, అమర్చుటలో అనుభవం. 3)స్టేజి/ఫిలిం/ప్రొడక్షన్‌లలో సహాయ పడుటలో అనుభవం. 4) తెలుగులో కూడ ప్రావీణ్యం కల అభ్యర్థులకు ప్రాధాన్యం. ఫీస్ లు: రు. 215—10—245—15—380—20 — 480 పైన కాంట్రాక్టు స్టాఫ్‌కు సమయానుగుణంగా అనుమతించబడే మామూలు అలవెన్సులు.

స్క్రిప్టు రైటరు:

అర్హతలు (ముఖ్యంగా కావలసినవి) 1) రికగ్నైజుడు యూనివర్సిటీనుంచి డిగ్రీ లేదా క్రియేటివ్ రైటింగ్‌లో రికగ్నైజుడు సంస్థనుంచి డిప్లొమా, (2)ఒకఖాళీకి ఇంగ్లీష్ హిందీ తెలిసివుండి తెలుగులో ప్రావీణ్యం. రెండవఖాళీకి ఇంగ్లీషు, హిందీ తెలిసివుండి కన్నడభాషలో ప్రావీణ్యం. తెలుగు, కన్నడ భాషలు రెంటిలోను ప్రావీణ్యంకల అభ్యర్థికి ప్రాధాన్యం 3) ఫిల్ములు టివి/రేడియోలకు రచన/స్క్రిప్టులలో కనీసం 3 సం. రాల నిర్ధారితమైన అనుభవం. అభిలషణీయం. 1) అగ్రికల్చరల్ ఎక్స్‌టెన్షన్‌లో డిగ్రీ, 2) ఫిల్మ్‌తీయుట, ఫిల్మ్ ఎడిటింగ్, ఫిలిం మెటీరియల్ సేకరణలో అనుభవం, 3) శ్రావ్యమైనకంఠం, కెమెరాకుతగ్గ చక్కని ఆకృతి ఫీస్కేలు: రు. 235—15—340—20—480 పైన కాంట్రాక్టుస్టాఫ్‌కు సమయానుగుణంగా అనుమతించబడే అలవెన్సులు.

ప్రొడక్షన్ అసిస్టెంట్లు:

అర్హతలు: (ముఖ్యంగా కావలసినవి): రికగ్నైజుడు యూనివర్సిటీనుంచి డిగ్రీ—రేడియో/టివి/ఫిలిం/థియేటర్ లేదా ఏఇతర కమ్యూనికేషన్‌విధానంలో పైనా కార్యక్రమాల రూపొందించి, సమర్పించుటకు సహాయం చెయ్యడంలో అనుభవం, లేదా టి.వి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా / నేషనల్ స్కూల్ ఆఫ్ డ్రామాలనుంచి డిప్లొమా అభిలషణీయం.

1) ప్రస్తుతవ్యవహారాల అవగాహన కలిగివుండుట, 2) ఒక ఖాళీకి ఇంగ్లీషు హిందీ తెలిసివుండి కన్నడంలో ప్రావీణ్యం, 2 వ ఖాళీకి తెలుగు లేదా కన్నడంలో ప్రావీణ్యం. ఇంగ్లీషు హిందీ తెలిసివుండుట. తెలుగు, కన్నడ భాషల రెంటిలోనూ ప్రావీణ్యం కలవారి ప్రాధాన్యము. అభ్యర్థులు తమస్వంతఖర్చుపై ఇంటర్వ్యూకు బెంగుళూరురావలసి వుంటుంది అన్ని ఉద్యోగాలకు వయస్సు 1—1—74 నాటికి 30 సం. రాలు. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల కమ్యూనికేషన్ యూనిట్లలో పని చేస్తున్నవారికి వర్తించదు) ఫీస్ లు: రు. 235—15—340—20—480.

పైన కాంట్రాక్టు స్టాఫ్‌కు సమయానుగుణంగా అనుమతించబడే అలవెన్సులు.

జనరల్: ప్రభుత్వోద్యోగులు డిపార్టుమెంట్ ద్వారానే దరఖాస్తు చెయ్యాలి. ఎన్నికైన అభ్యర్థులు ఆలిండియా రేడియోకు చెందిన ఏ సెంటరుకైనా ట్రాన్స్‌ఫరు చెయ్యబడవచ్చు.

దరఖాస్తులు సాదా కాగితంపై పూర్తి పేరు, చిరునామా, పుట్టినతేదీ, అనుభవం ప్రస్తుత ఉద్యోగం వగైరా వివరాలతోను ఆ వివరాలను బలపరచే డాక్యుమెంట్ల (ధృవీకరించబడిన కాపీలు మాత్రమే పంపాలి) ఇంతకుముందు ఆలిండియా రేడియో /టివి సెంటర్‌లలో ఏ ఉద్యోగానికైనా దరఖాస్తు చేసి వుంటే ఆవైనం, ఏ. ఐ. ఆర్. ను, సమాచార బ్రాడ్‌కాస్టింగ్ మంత్రిత్వశాఖలోను దాని మీడియా యూనిట్లలో బంధువు లెవరైనా పని చేస్తుంటే ఆ వివరాలు స్టేషన్ డైరెక్టర్ ఆల్ ఇండియా రేడియో, బెంగుళూరుకు 25—3—1974 తేదీలోపుగా చేరునట్లు పంపాలి.

టెస్ట్ / ఇంటర్వ్యూలకు అభ్యర్థులను పిలిపించ బడుతున్నప్పుడు మరింత ఉన్నత అర్హతలు, విశేషానుభవం కల అభ్యర్థులకు ప్రాధాన్య మీయబడును.

davp 690 (347) 73

సంగ్రహ ప్రకటనలు

వివాహ ప్రకటన

30 సంవత్సరములవయస్సు, సంపన్న కుటుంబమునకు చెందిన వైశ్యయువకునకు 27 సం. లలోపువధువు కావలెను. హిందూ స్త్రీ అయి, రెండవ వివాహ మయినను పరవాలేదు. వివరములకు బాక్సు నం. 3274 ఆంధ్రప్రభ, విజయవాడ—3 కి వ్రాయండి.

అమ్మకం

3 సం. లలో ఫలసాయమిచ్చు వేలజాతి కొబ్బరి మొక్కలు దొరకును.
Asian Agri-Hortic Traders,
P. Box No. 4956. MADRAS-17.
మాఏజంటు: మెసర్స్ శ్రీనివాసా అగ్రికల్చరల్ ఏజన్సీస్, రామచంద్రపురం, తూ. గో. జిల్లా.

టెండరు నోటీసు

ఆర్.సి.ఎఫ్1 11200/72 15.3.74

హైర్‌పద్ధతిని ఆయిల్‌తో లారీసప్లయి చేయుటకు సీలువేయబడిన టెండర్లు నిర్ణీత ఫారంలో కమీషనర్ అండ్ స్పెషల్‌ఆఫీసర్‌కు 3—4—1974 తేదీమధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరునట్లు కోరబడుచున్నవి. టెండరు ఫారాలురు5—మ్యున్సిపల్ ట్రెజరీలో చెల్లించి 2—4—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలవరకు పొందవచ్చును.

సప్లయివివరాలు:
హైర్‌పద్ధతిని ఆయిల్‌తోసహా లారి సప్లయి.

టెండరు ఎస్టిమేటు	రు. 33,000
టెండరు డిపాజిట్	రు. 825
అదుపరి డిపాజిట్	రు. 825
టెండరు ఫారంఖరీదు	రు. 5

మ్యున్సిపల్ ఆఫీసు, జి. పి. రావు,
విజయవాడ. కమిషనర్ అండ్ స్పెషల్
14—3—44. ఆఫీసర్.

TELEVISION COURSE

35 సంవత్సరముల అనుభవము కలిగి దక్షిణ ఇండియాలో ప్రధానమైన ఈ సంస్థచే పటువైన ప్రాక్టికల్ ట్రెయినింగ్‌తో-కోర్సు మెటీరియల్ ప్రతి విద్యార్థికి ఇవ్వబడును - ప్రాస్పెక్టస్ కొరకు రు. 2/- లు ఎం. ఓ. చెయ్యండి :

V. S. RAJAGOPALAN'S TECHNICAL INSTITUTE
(Established 1938) Smith Lane Madras-2
(Near TVS — Opp Indian Overseas Bank)
Phone: 86113.

సూపర్ పాప్యులారిటీ పోటీలో రు. 2,000 నగదు
ఇతర బహుమతులు గెలపొందండి
ఎంట్రీ ఫీజు లేదు – మీరు బహుమతిని గెలుపొందగలరు.

12	5	10
7	9	11
8	13	6

మొదటి బహుమతి: రు 2,000/—నగదు. 2 వ బహుమతి: (200 లేక ఆపైన) నేషనల్ డీలక్సు—3బ్యాండ్ ఆల్ వరల్డ్ హై-ఫై జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ ధర: రు. 270 నగం 27 మొత్తంగల నమూనా. ధరకు. 3వ బహుమతి : (300 లేక ఆపైన) 3 బ్యాండ్ ఆల్‌వరల్డు నేషనల్ ట్రాన్సిస్టర్ ధర. రు. 265/—వగం ధరకు 4వ బహుమతి: (10) అలారం గడియారాలు.

మీరు చేయవలసినది.?

6 (ఆరు) నుంచి 14 (పధ్నాలుగు) వరకు గల అంకెలను, నిలువుగా అడ్డముగా అయిమూలల ఎటుకూడినమొత్తం 30 (ముప్పది) వచ్చునట్లు ఒక అంకెను ఒకే సారి వాడి పై గడులను పూరించవలెను.

ఆఖరి పోస్టింగ్ తేదీ: 27-3-74. ఫలితం తేదీ: 1-4-74

1 ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియూ చట్టబద్ధముగా న్యాయమైనది ఈ పోటీ విషయములో ఇది ఒక ముఖ్యమైనషరతు. 2 ఎంట్రీలయొక్కసక్రమం మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. మూడవ మరియు రెండవ బహుమతులు నగదుగా ఇవ్వబడవు. 3 మొదటి బహుమతి :(1) ఒకటి అఫీషియల్ సొల్యూషన్ (ఎ) తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడిన ఎంట్రీకివ్వబడును. (4) రెండవ బహుమతి 200 లేక ఆపైన ఆఫీషియల్ సొల్యూషన్ (బి) తో సమానముగా వున్నదానికి ఇవ్వబడును. (5)షరతులు నిబంధనలు పోటీదారులకు రిజల్టులో పంపబడును. ఎక్స్‌ప్రెస్ డెలివరీలో రిజల్టుకు50పైసల పోస్టల్ స్టాంపులు పంపండి.

WIMCHO ENTERPRISES (wo) Basti Harphool Singh Delhi-6.

ఆదాయపు పన్ను శాఖ
టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ.
వేలం నోటీసు

శ్రీ ఉప్పలపాటి కృష్ణాజీరావు, విజయవాడ—ప్రస్తుతం మద్రాసు వారినుండి రావలసిన ఆదాయపు పన్ను బకాయి వసూలు నిమిత్తము వారికి చెందిన ఈదిగువ స్థిరాస్తులు, వాటి కెదురుగా పేర్కొనబడిన తేదీలలో, మ. 2—00 గంటలకు ఇనకమ్‌టాక్సు ఇన్‌స్పెక్టర్ టాక్సు రికవరీస్సాఫ్వారు. విజయవాడవారిచే విజయవాడ ఇన్‌కంటాక్సు ఆఫీసు ఆవరణలో బహిరంగంగా వేలం వేయబడును.

ఆస్తి వివరము.						వేలం వేయుతేదీ
1 విజయవాడ సమీపములోనున్న ప్రసాదంపాడు లోని సిత్తడిగువభూములు.						
R.S.No. 57/7:	AC. 0-67	లేదా	0.27113	హెక్టారులు		
R.S.No. 55/1:	AC. 1-92	,,	0.77698	,,		26.3.74
R.S.No. 57/7:	AC. 0-03	,,	0.01214	,,		
R.S.No. 55/5:	AC. 0-15	,,	0.06069	,,		
R.S.No. 55/8:	AC. 0-91	,,	0.36825	,,		
	3-68	,,	1-48919	,,		
2. విజయవాడ సూర్యారావుపేట, ప్రకాశం రోడ్డులో, 1,500 చ.గ. లేదా 1,254.20 చ. మీ. లలో, నిర్మాణములో వున్న ఒక అంతస్తు భవనము.						22.3.74

గమనిక:ఈ పై పేర్కొనబడిన 2 వ అంశము స్థిరాస్తి అనగా, పూర్తిగా నిర్మాణము కానిఒక అంతస్తు భవనము తనదేననీ, శ్రీ ఉప్పలపాటి కృష్ణాజీ రావు గారి భార్య శ్రీమతి ఉప్పలపాటి లీలాలక్ష్మీ కుమారి గారు పెట్టుకున్న క్లెయిము పిటిషను, విజయవాడ టాక్సు రికవరీ ఆఫీసరు వారిచే ది. 16—8—73 న జారీచేయబడిన ఉత్తర్వులో కొట్టివేయబడినది. మరియు ఆస్తి శ్రీ ఉప్పలపాటి కృష్ణాజీ రావుదేననీ, తాను బినామీ హోల్డరు' నని శ్రీమతి ఒ. లీలాలక్ష్మీ కుమారి, ఇన్‌కంటాక్సు ఆఫీసర్, సెంట్రల్ సర్కిల్, హైదరాబాద్ వారివద్ద అఫిడవిటు దాఖలుచేసినారని తెలియవచ్చినది. కావున పాటదార్లు నిస్సంకోచముగా పాటలో పాల్గొనవచ్చునని తెలియచేయడమయినది.

వేలం షరతులు తెలియువారు టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ వారిని సంప్రదించవచ్చును.

(సం.) ఎ. సుబ్బారావు.
విజయవాడ—2, టాక్సు రికవరీ ఆఫీసరు,
తేది. 16—2—'7? విజయవాడ.

ఆంధ్రప్రభ

కళాసాహిత్య విజ్ఞాన వేదిక



"మార్స్-" ఆటోమేటిక్ కేంద్రంలోని పరికరాలు

మన పొరుగున ఉన్న అంగారక గ్రహం

శ్రీ ఎ. ఎర్మోలిన్

అంగారకుని పీడికిపోయేటటు వంపిన మార్స్—4, 5, 6, 7 ల ప్రయాణం 6 నెలలు పైగా వుంటుంది. అంగారక గ్రహ పరిశోధనతోపాటు ప్రయాణమార్గం 500 మిలియన్ల కిలోమీటర్లు పొడుగునా అనేక తరహాల పరిశీలనలనూ, పరిశోధనలనూ యివి జరుపుతాయి.

ఇంకొకటిన్నర మాసాలలో భూమి, అంగారకుడు, సూర్యుడూ ఒకే వరస పంక్తిలోకి వస్తారు. అప్పుడు భూమి, అంగారకులమధ్య దూరం 66 మిలియన్ల కిలోమీటర్లకు తగ్గుతుంది. ఒక్క అంతరిక్ష నౌకలద్వారానేగాక, అనుకూల స్థితిలో భూమిమీద వేధశాలలూ రేడియో, టెలిస్కోపులు ద్వారా కూడా ఆ గ్రహాన్ని పరిశీలించేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. భూమిమీద నుంచి జరిపే యీ పరిశోధన కృషి అక్టోబరు చివరి భాగంలో చాలా ఉధృతంగా వుంటుంది. ఇంతవరకూ అంగారక గ్రహం గురించి అర్థంకాకుండావున్న విషయాలు బహుశా మరి వుండకపోవచ్చు.

పరిశోధనల యీనూతనదశ ప్రారంభంకాక ముందు అంగారకగ్రహం గురించి మనకుతెలిసిన విషయాలనోమారు మననం చేసుకొందాం.

అంగారకుడు ధృవాలవద్ద వున్న గోళాకార గ్రహం. దాని వ్యాసం భూమి దాంట్లో రమారమి సగం. భూమధ్యరేఖ వద్ద దానివ్యాసం ధృవాలవద్ద కన్న 50 కిలోమీటర్లుతక్కువ. (6780) కిలోమీటర్లు భూమిమీద దానికన్న అంగారకునిమీద ద్రవ్యరాశి 90 శాతంవరకు తక్కువ. సూర్యునిచుట్టూ అది పరిభ్రమించే కక్ష్య భూకక్ష్యకన్న ఒకటిన్నర రెట్లు దూరంలో వుంది. అదిపూర్తిగా అండాకారకక్ష్య. అది సూర్యునికి తక్కువలో తక్కువ 208 మిలియన్ల కిలోమీటర్లు. ఎక్కువలో ఎక్కువ 249 మిలియన్ల కిలోమీటర్ల దూరంలోకి వస్తుంది.

అంగారక ధృవం మీద తెల్లని డిప్పటోపీలు మామూలు దూరదర్శినిలోంచే చూడవచ్చు. శీతాకాలంలో దక్షిణార్థగోళంలోమధ్యఅక్షాంశ రేఖలవరకు యీతెల్లని వరపు వ్యాపిస్తుంది. కాని, వేసవిలో త్వరగా కరిగి పూర్తిగా అదృశ్యమవుతుంది. ఉత్తరధృవంలోని టోపీ కొన్నైతే చిన్నసైజుదే. అయినా వేసవి కూడా చల్లనిదే కావడంచేత పూర్తిగా కరిగేందుకు వ్యవధి వుండదు. అందుచేతనే అక్కడ శీతోష్ణాలు సమంగా వుంటాయి.

మొదట యీతెల్లని దిబ్బల్ని మంచు దిబ్బలనుకున్నారు. ధృవ మండలాలలో శీతోష్ణాలు చాలా తక్కువగా వుంటుందని ధృవ పద్దాక నిపుణులు వానిని గడ్డ కట్టిన కార్బనిక్ ఆమ్లపు దిబ్బలని అనుకొంటున్నారు. అక్కడ భూమిమీదకన్నా ఎక్కువ చల్లన. భూమికి లభించే సూర్యోష్ణంలో సగమేదానికి లభిస్తుంది. ఉదాహరణకి భూమధ్యరేఖామండలంలో పగటిపూట శూన్య స్థాయికి పైన 30 సెంటిగ్రేడ్ డిగ్రీలూ, రాత్రిపూట 70 సెంటిగ్రేడ్ డిగ్రీలు తక్కువా వుంటుంది. ధృవప్రాంతాలలో 120 సెంటిగ్రేడ్ డిగ్రీలు వరకూ తక్కువగా వుంటుంది. అప్పుడే కార్బనికామ్లంగడ్డకట్టి ధృవములమీద తెల్లని టోపీలు కనబడతాయి.

ఎరుపు నారింజ రంగులో ప్రకాశమానంగా కనిపించే ఆగోళంలో ఖగోళ శాస్త్రవేత్తకి ఏం కనిపిస్తుంది? విశాలమైన భూభాగాలు, పీడలు రంగు మార్పులు లేకుండా ఒకేవిధంగా వుంటాయి యివి. వీనిని శాస్త్రవేత్తలు ఖండాలని ఎడారులనీ పేరెట్టేరు. గోళంలో అధికభాగం .రమారమి మూడింట రెండువంతులు మేర యివే కనిపిస్తాయి. నల్లని మండలాలు—యివే సముద్రాలు—గోళంలో మూడోవంతు మేరలోవున్నాయి. ఎడారులుసముద్రాలునిజానికి వట్టి సంకేతాలు తప్ప ఏమీకాదు. చంద్రుని మీది నల్లని భాగాలను సముద్రాలేనట్లే, అంగారకునిమీద వున్న శీతోష్ణ పరిస్థితులూ వాయు పీడన పరిస్థితులలో (భూమిమీద కన్న 100—నుంచి 200 రెట్లు తక్కువ). నీరా ద్రవరూపంలో వుండలేదు. ఆవిరిగానో మంచుగానో మాత్రమే వుంటుంది. భూమి తలానికి 30 కిలోమీటర్ల ఎత్తున మాత్రమే అటువంటి వాయుపీడనవుంటుంది. నూరేళ్ళ క్రితం అంగారకునిమీది నల్లని తిన్నని గీతలు చూచి, వానిని కాలువ లన్నారు.

కృత్రిమ నిర్మాణాలు ఏవో వున్నాయనే వూహ. రుతువులలో సముద్రములను కొన్ని వానిరంగు మారడం, యీశతాబ్దారంభంలో గ్రహంమీదకారణం వూహించలేని పెద్ద పెద్ద మంటలు కనబడ్డం — వీటన్నింటినీ పట్టి అక్కడ అంగారక గ్రహవాసులున్నారనే అభిప్రాయంపుట్టింది. నేటి వరకూ ఆ గ్రహం మీద ఈ జీవివున్నదాయనే ప్రశ్న వేస్తూనే వున్నారు.

అంగారక గ్రహం పక్కనుంచే ప్రయాణం చేస్తూ అంతరిక్ష నౌకలు తీసిన ఫోటోల్ని పట్టి అక్కడ కాలువ లేవని స్పష్టమయింది.

అంగారక గ్రహతలం చంద్రోపరితలంలాగే వుంది. గుండ్రని పర్వత బిలాలతో నిండివుంది. అయితే చదునుగా ఎత్తుపల్లాలేవీ కనిపించని విశాలమైన మైదానాలూ. నానా తరహాల రాళ్ళూ రప్పలూ, పోగుపడివున్న విశాల ప్రదేశాలో కూడా అంగారకగ్రహం మీద వున్నాయి.

అంగారక గ్రహంయొక్క ఉపగ్రహాల చిత్రువులు తీసుకోవడం ఇటీవల చేసిన మహత్కార్యాలలో ఒకటి. ఈ ఉపగ్రహాల వునికిని కనిపెట్టినప్పుడు వానిమీద అనేక వూహాలూ, చర్చలూ సాగాయి. ఇక్కడని అంచులు విరిగి నిగుడు దిగుడులుగావున్న పెద్ద బండరాళ్ళలా కనిపిస్తున్నాయి. దూరంనుంచి చూస్తే పెద్దపెద్ద పుర్రగడ్డలలా వున్నాయి. తాకిడికి పగిలిపోయిన పెద్దపెద్ద అస్టెరాయిడులు అంగారక ఉపగ్రహాలుగా తయారయాయని తోస్తుంది.

ఎన్నో శతాబ్దాలుగా భూమిమీద నుంచి సాగించిన పరిశోధనలూ గత దశాబ్దకాలంలో అంతరిక్షనౌకల ద్వారా జరిపిన పరిశోధనలు కూడా గ్రహాలెలా పుట్టాయో తెలుసు కొనేందుకే. సూర్యుని కుటుంబంలో అనేక తరహాల గ్రహాలున్నాయి. మంటలు మండుతుంటే బుధగ్రహం నుంచి అతి చల్లని ప్లూటోవరకూ, చిన్న భూమి మాదిరి గోళంనుంచి మహాకాయములైన శని, గురు గ్రహాల వరకూ అనేకం వున్నాయి. సౌర కుటుంబంలో అనేక చిన్నచిన్న గోళాలు అస్టెరాయిడ్లూ తోకచుక్కలూ వున్నాయి. ఇన్ని తరహాలవి ఎల్లా వచ్చేయి? వీని పూర్వ చరిత్ర ఏమిటి? భవిష్యత్తులో ఎలా వుంటాయి. ఈప్రశ్నలు వేనికీ యింతవరకు స్పష్టమైన సమాధానాలు లేవు. మన గోళం భవిష్యత్తు తెలుసుకోవేటందుకైనా ఆ సమాధానాలు తెలుసుకోవడం అవసరం.

ప్రాణి ఎల్లా పుట్టిందనేది మరో సమస్య. ఇంతవరకు భూమిమీద ప్రాణిపుట్టుకగురించే పరిశోధనలు జరుగు తున్నాయి. అంగారకుని మీద ఏమన్నా జీవ పదార్థం లభిస్తే పోలికలు చూసి అనుశీలనలు జరిపి స్వాతీకరించడం సాధ్యమవుతుంది. విశ్వంలో వేరేవంతమైన ప్రాణుల వ్యాప్తిగురించి, వానిని కలుసుకోగల అవకాశాలు గురించి వూహాలు సాగించవచ్చు. మానవజాతి జీవితంలో అత్యంతాసక్తిదాయకములయిన సమస్యలలో యిదొకటిఅని చెప్పగలం.

సోవియెట్ అంతరిక్ష నౌకలు అంగారక గ్రహంవేపు ప్రయాణిస్తున్నాయి. ఆరు నెలల నాటికి ఆగ్రహంగురించి యింతవరకూ అవగతం కాకుండావున్న చాలా విషయాలు విజ్ఞాన శాస్త్రానికి తెలుస్తాయి.



"మార్స్-" ఆటోమేటిక్ కేంద్రం

గోపురం మీది పావురం

అసందర్భంగా పెరుగుతున్న
నాగరికతారణ్యాల మధ్య
అడ్డదిడ్డంగా ఎదిగిన సౌధాలమధ్య
స్కైస్క్రేపర్ మహాకోట్ల విషదంష్ట్రల
మధ్య
మలమూత్రసంభరిత మహోత్సవాలమధ్య
నిర్మలా!
నువ్వెలా కనిపిస్తావు నా వెర్రిగావి?

* * *

కడపటి సూర్య కిరణం
పండుటాకులా ఒడిలి రాలిపడినపు
నీలినీలి మసగ వెలుతురులు
వీధుల్లో గుమిగూడి, స్మృతుల్ని
చింపి పోగులు పెడుతున్నప్పుడు
నిర్మలా! —
నువ్వెలా కనిపిస్తావు నా వెర్రిగావి?

* * *

ఆకాశతలాల హంస పావురాలు
ఆఖరి పల్లటీలు ముగించి
దిగ్భిత్తికలపై వాలి
వారసత్వాల్ని అనుశీలిస్తున్నప్పుడు
సౌరవిశ్వంలో పరవళ్ళ త్రొక్కుతూ
విన్నటి ఇసుకపొరల్లో పసుపిన వేలాదిఏళ్ళ
రాగల చినశక్తితో రాగాలాపనలు చేస్తూ
వరద లెత్తినపుడు —
నిర్మలా! —
నువ్వెక్కడ లభిస్తావు నా వెర్రిగావి?

* * *

వెర్రిగాలికి చిరిగి తూట్లు పడిన
పర్ణ కుటీరంవంటి వర్తమానలోకంలో
కాలం వృద్ధ యోష —
తోడూ నీడా లేని దిక్కూ మొక్కూలేని
ఏకాంత జీవనం సాగిస్తున్న
విస్పహాయ దయనీయ సమయంలో
నిర్మలా!
నువ్వెలా ఎదురవులావు నా వెర్రిగావి?

* * *

ఇంత చికటి ఎలాగో గడిచాక
కాంతిపుంజాలు విరుస్తుం దనుకొన్న
ఉదయం —
తుంటరి తుఫాను గాలులు
మంచు ముక్కలతో కొట్టి గాయపరచగా
గుడ్డిద్దై తడుసుకుంటూ
కుంటుతూ నడుస్తున్న వేళ— నిర్మలా!
నువ్వెందుకు దర్శనమిస్తావు నావెర్రిగావి?

శ్రీ సోమసుందర్

నాగాల ఆచార వ్యవహారములు

శ్రీ ఎస్. రంగయ్య

దట్టమైన అడవులతో అలుముకొన్న దుర్గమ పర్వతమయ ప్రదేశం నాగాలాండ్. నాగాల జీవితం పర్వతాలలా కఠోరంగా, అడవుల్లా ఆకుపచ్చగా వుంటుంది. నాగాలు కష్టజీవులు. సుందరమూర్తులు. గోధుమవర్ణులు. ప్రసన్న వదనులు. రెచ్చ గొడితేనుండిపడతారు. అర్ధనగ్నులు. స్త్రీలు శంఖాగంగవ్వలు, ముత్యాలు, పత్తగుల్లలు మొదలైన ఆభరణాలతో అలంకరించివుంటుంది. నాగాలలలితలు ఆది నుండే సౌందర్యవతులుగా ప్రసిద్ధి చెందారు. కావున ఈ ప్రదేశాన్ని 'కామరూపం' అనికూడ అంటారు. నాగాలు 'సోమ్' (సారాయి) అతిథులకందించి, పందిలేక కోడిమాంసం భోజనంపెట్టి నృత్యగానాలతో వాళ్ళని ఆనందపరుస్తారు. మహాభారతంలోని ఆదిపర్వంలో నాగ ప్రదేశం పేర్కొన బడింది. అస్సాం, నాగాలాండ్‌సీమ పైగల 'దీమాపురం' భీముని భార్య హిడింబా పేరనిర్మించిన, హిడింబాపురం యొక్క వికృత రూపమే. హిడింబా అపభ్రంశరూపందిమ్మా- రమును 'డిమ్మాసా'నాగాలు చెప్పుకొంటారు.

వృత్తి, ఆహారము

నాగాల ముఖ్య వృత్తి వ్యవసాయం. చుట్టుప్రక్కల నున్న అడవినరికి, కాల్చి, భూమిని సిద్ధంచేసి, వానలు పడగానే ..., జొన్న పండిస్తారు. తర్వాత దానిని క్ష్యారంగా ... 'జుం'అనిఅంటారు. కొందరు జబ్బలు నేస్తారు. బియ్యం, జొన్న, మొక్కజొన్న, మాంసం వాళ్ళ ముఖ్యఆహారం. పులి, తోడేలు తప్ప మిగతా అన్ని మృగాల మాంసం తింటారు. ఎలుక, పిల్లి, పాము మాంసమంటే వాళ్ళకెంతో యిష్టం. బియ్యంతో తయారైన బీరు తాగుతారు.

గృహాలు

అన్యజాతీయులపైనే, తమ జాతికి చెందిన ఇతర తెగలపై కూడా విశ్వాసంలేని నాగాలు, శత్రువులనుండి క్రూరమృగాలబారినుండి తప్పించుకొనేందుకు పర్వతశిఖరాలపై తమతమ ఇళ్లని నిర్మించుకొంటారు. ప్రవేశ ద్వారం తప్ప కిటికీలు లేని వాళ్ళ ఇళ్ళులోన ఎంతో విశాలంగా ఉన్నా పైకిమాత్రం ఏమీ కనబడదు. కొన్ని యిళ్ళు ప్రవేశద్వారాలువుంచె లులాగా వుంటాయి. గ్రామంలో ప్రతిష్ఠిత వ్యక్తి ఇంటి ముందర కప్పుతోపాటు, కర్రతో తయారు చేసిన గొప్ప కళ్ళెర వుంటుంది. అది ఆయన ప్రతిష్ఠకు ప్రతీక.

జాతులు

నాగాలలో సెమారింగ్, అంగామో, మోజో, బోర్హ్, తంగ్ఖుర్, కంబ్రు ఈ, ఆవో, ల్హోతా, రేంగమా, కుకీ, సీమా మొదలగు జాతులు వున్నాయి. వాళ్ళ వేషభూషలు వేరు. వాళ్ళ భాషలు వేరు. లిపిలేదు. కట్టు కథలుకొల్లలు. ఎవరికివాళ్ళే తాము గొప్పవాళ్ళమని భావిస్తారు. సేమి జాతివాళ్ళు కాస్త కురుచగా ఉన్నా, వాళ్ళ తళతళలాడుతున్న గోధుమవర్ణం, గోళాకారముఖాలు, దృఢమైన దేహాలు, పొడవైన నల్లని శిరోజాలు ఎంతో అందంగా, ఆకర్షణీయంగా వుంటాయి. ఉత్తర కచార్‌లో కుకిజాతివాళ్ళుంటారు. గౌరవర్ణం, చురుకుదనం గలిగి పొడగరులైన అంగామీ నాగాలు కోహిమా ప్రాంతంలో వుంటారు. వాళ్ళ భుజాలు, ఛాతి, తొడలు, పిక్కలుకూస్త ఎత్తుగా అందంగా వుంటాయి. క్రైస్తవమతం స్వీకరించనివాళ్ళు ఇప్పటికీ గోచిపాతధరిస్తారు. ఆవో జాతి నాగాల గ్రామాలలో ప్రజాస్వామ్య పద్ధతిలో పాలనకొనసాగుతూంది. గ్రామంలో ఎన్నుకో బడినపెద్దలతో కూడిన 'తాతర్' అను సమితి వుంటుంది. పంచాయితీల పరిష్కారంవాళ్లే చేస్తుంటారు. ఈ పంచాయితీలలో పురుషులు మాత్రమే వుంటారు.

మోరంగ్

అవివాహిత యువతీ యువకుల క్లబ్బులను 'మోరంగ్' అంటారు. బాలబాలికలుయవ్వన దశ రాగానే గ్రామాలలోని మోరంగ్‌లలో విధిగా చేరిపోతారు. విశాలకాయమైన్వంచేస మహాతిలా వున్న 'మోరంగ్' గృహంముందరి భాగం చాలాఎత్తుగా, గోళాకారంగా వుంటుంది. దానిముందు ఒక పెద్ద వసారా వుంటుంది. స్తంభాలపై, ద్వారబంధాలపై రెండువైపుల ఏనుగులు, కొండచిలువలు, మానవాకృతి గల చిత్రాలెన్నో చూడ ముచ్చటగా వుంటాయి.

కొన్నింటి ముందర మోరంగ్ ఆకారంలో పుర్రెలు కట్టబడి వుంటాయి. ఎన్నో కిలోమీటర్ల వరకు అడవుల్లో వాటిమోత ప్రతిధ్వనిస్తుంటుంది. యువకులకు యువతులకు 'మోరంగ్'లు వేర్వేరుగా వుంటాయి. వ్యవసాయంలో నైపుణ్యం, యుద్ధ కళలో నేర్పరి మొదలైన ప్రతిభ సంపత్తి గలవాడే నాయకుడుగా ఎన్నుకో బడతాడు. నృత్య గానాలు మొదలగు వాటిలో కడు నేర్పరితనం కలిగి వుంటుంది నాయకురాలు. మోరంగులలోని యువతీ యువకులు, నాయకురాలు లేదా నాయకునిఆజ్ఞలలోనడుస్తుంటారు. వ్యవసాయం, ఉత్సవాల ఏర్పాట్లు, యువకుల్ని శత్రువులపై దండెత్తుటకుపంపు ఏర్పాట్లు మొదలగు గురుతర బాధ్యతలు నిర్వహిస్తుంటాడు నాయకుడు. వంటచేయడం, గుడ్డలు నేయడం, శృంగారించడం, విత్తనాలు నాటడం, పంట కోయడం మొదలగు పనులు యువతులకు నేర్పుతుంటుంది నాయకురాలు. గుల్లలల్లటం, వెదురు, కర్ర మొదలైన వాటితో గృహోపయోగ వస్తువులుతయారుచేయడం మొదలైన ట్రెయినింగ్ ఈ సంస్థల ద్వారానే యిస్తారు. భోజనానికిమాత్రం యువతీ యువకులు తమతమ ఇళ్ళకి పోతారు. మిగతా సమయంలో మోరంగ్‌లలో లేదా వసారాలలో కూర్చొని ఆటపాటలతో ఆనందంగా కాలం గడుపుతారు.

జీవితజంటలు

'మోరంగ్' ఏమైనా జీవితం ఒకటి పద్ధాననే మొదలవుతుంది. మధ్యభాగంలో అగ్ని రగులుస్తారు. లేదా పందికొవ్వుదీపాలను వెలిగిస్తారు. దాని చుట్టూ కూర్చొని మోరంగ్‌లలో యువకులు కార్యకలాపాలను గూర్చి తమలో తాము చర్చిస్తారు. కాస్త రాత్రి కాగానే అందరిపోయి మెల్లమెల్లగాకూనిరాగాలలో పాటలు మొదలెడతారు. క్రమంగా గొంతెత్తి బిగ్గరగా పాడుతారు. అటు యువతుల మోరంగ్‌లలో గూడ అలాగే కూనిరాగాలు మొదలు పాటల్లోకి దిగుతారు. యువకులవైపు నుంచి పాటలు వినరాగానే, వాళ్ళ ప్రేమ గీతాలకు, యువతులు గూడ పాటల ద్వారానే సమాధానాలుయిస్తుంటారు. ఈ కార్యక్రమం రాత్రి చాలా పొద్దుపోయేదాకా కొనసాగుతుంది. నిద్రాదేవికి వశులైన వాళ్ళు అక్కడికక్కడే ఆవలింతలతో పడిపోతారు. యువతులు కూడాఆవలింతలతోపాటు నిద్రాదేవి శరణు చొస్తారు. నిద్రపట్టని యువకుడు మెల్లగా లేచి బయటపడగానే అలాగే తన ప్రేయురాలు కూడ నిద్రపట్టనందున బయట కువచ్చి తనప్రియునిరాకకై ఎదురు చూస్తుంటుంది. ఈ మోరంగ్‌లలోని యువతీ యువకులు తమతమ జీవిత ... అను ఎన్నుకొంటారు. నాగాజాతిలోయువకులు పరస్పరం కలవడం తప్పు... అయితే ఒకే కుటుంబానికి చెందిన యువతీ యువకులు కలవడం మాత్రం నిషేధం. యువతి యువకుణ్ణి ప్రేమించనంతకాలం తన శిరోజాలను చిన్నగా కత్తిరిస్తుంది. యువతి తన శిరోజాలను పెంచడం మొదలిడితే, ఆపిడ తన ప్రియుణ్ణి ఎన్నుకొన్నదని అర్థం. ఈలాగే ప్రేయురాలు చిక్కగానే ప్రియుడు గూడ చిహ్నంగా తన నడుముకు మూడు గవ్వల మాలను ధరిస్తాడు.

వేడుకలు

పంటకోత మొదలగు ఉత్సవాలలోజూలో యువతులు వరుసగా ఒకే పంక్తిలో కూచొని కేశాలంకరణ చేసుకొంటారు. పొడుగ్గా శిరోజాలు లేనివాళ్ళు తమ వెంట్రుకల్ని ఒకవెదురుకర్రకి చుట్టి, రెండో కొనకి మేకతోకల్ని కట్టి తగిలిస్తారు. కేశాలంకరణ తర్వాత గుంపు కోసం ప్రత్యేకంగా మెరుగుదిద్దిన అల్లికలల్లికొన్న నడుము పట్కా ధరిస్తారు. చాలామంది నాగాస్త్రీలకి నడుముకు ధరించే ఈ జానెడు గుడ్డయేఏకమాత్రవస్త్రం. మెడలో మువ్వల పసుపు పచ్చ పూసల సరాలు, రాగిముద్దలతో చేసిన చిన్న చిన్న కొడవళ్ళు, చెవులకి రాగి, ఏనుగు దంతంలేదా కొమ్ములతో చేసిన ఆభరణాలు, తలకి పచ్చి ఆకుల పుట్టీలు ధరిస్తారు. ప్రియుని ఎన్నుకొన్న వాళ్ళు మాత్రం చేతులకి పచ్చబొట్లు పొడిపించుకొంటారు.

యువకులు తలకి బిగించిన ఆకులకిరీటంలలో హార్న్‌బిల్ పక్షిఈకలపించాలు, అడవి

మిగతా 6 వ పేజీలో

చరిత్రగర్భంలో కలసిపోయిన జాతిరత్నం :

కోపల్లె హనుమంతరావు

శ్రీ కంచి వాసుదేవరావు

అడవి బాపిరాజుగారికి శశికళలా ముట్నూరి వారికి నిశిలరసప్పుత్రమూర్తి లా, కోపల్లె హనుమంతరావుగారికి జాతీయ విద్యా భారతి ఒక ఆరాధ్యదైవము. బందరుముట్నూరి త్రయములోఒకరుగా ఆంధ్ర జాతీయ కళాశాలా వ్యవస్థాపకులుగా కోపల్లె వారిగురించి తెలిసినవారే చాలా కొద్దిమందయితే ఆయన వ్యక్తిత్వం గురించి తెలిసిన వారు మరీ తక్కువ.

1898లో బి.ఎ.ప్యాసయ్యారు. మద్రాసు విశ్వవిద్యాలయం నుండి ఎం.ఎ. డిగ్రీపొంది ఉదకమండలములో మద్రాసు ప్రభుత్వ వ్యవసాయ శాఖలో పెద్ద ఉద్యోగంచేస్తూ యింకా ఎంతో పైకి పోయే అవకాశం ఉండికూడా ప్రభుత్వోద్యోగాన్ని త్యజించిన స్వాతంత్ర్యజీవి హనుమంతరావుగారు.

ఆ తర్వాత న్యాయవాద పరీక్షలో ఉత్తీర్ణులయి—బందరులో ప్రాక్టీసు పెట్టదలచి 1905 వంగ విభజన ఫలితముగా దేశములో చెలరేగిన వందేమాతరం ఉద్యమం సందర్భముగా తన డిగ్రీని చింపి బందరుకాలవలో పారేసిన జాతీయాభిమానిగా హనుమంతరావుగార్ని గురించి ఎందరకు తెలుసు.

గాంధిగారు హరిజనోద్యమాన్ని ప్రారంభించడానికి ఎన్నో సంవత్సరాలకుముందే హరిజనులకు తన కళాశాలలోనే ఎక్కువ మందికి అవకాశమిచ్చి వారికి ఉచితవిద్యాసౌకర్యావకాశాలు కల్పించి ఆర్థిక సహాయంకూడా కలిగించగల క్రియాశీలి అయిన. సంస్కర్త అని కూడా చాలామందికి తెలియదు.

ఒకప్పుళ్ళురుంపినా, ఒకరెమ్మ విరిచినా, గిలగిల్లాడిపోతవా'' చెప్పుకోవడానికి నోరులేదు కాని వాటికి ప్రాణంవుంది. సుఖదుఃఖాలు వున్నాయి. అవి ఎంత బాధపడుతున్నాయో''—అని చెట్లు చేమల మూగ బాధ కూడా తన బాధగా అనుభవించే కారుణ్యమూర్తులున్నారని మనము వూహించగలమా?

బందరులో మామిడి పండ్ల దుకాణానికి వెళ్ళినప్పుడు హిమాం పసందు పళ్ళు డజను ఎంత అని అడిగినప్పుడు రూపాయి అని దుకాణదారు చెప్పగ "వాటివిలువ తగ్గించకు" అని రెండు రూపాయలు ఇవ్వగలిగిన వస్తువు విలువ తెలిసిన "సహృదయులు వున్నారని మనకు తెలియదు.

మంచి పవిత్రతను చూపించిన చర్మకారుడు కుట్టిన చెప్పులను రెండురూపాయలకు అమ్ముతుంటే "ఇంత చక్కని పనితనానికి యింత తక్కువ పుచ్చుకుంటే ఎల్లా గడుపు వెందుతుం''దని, ఆవేదిన చెంది పదిహారురూపాయలు చెల్లించడమేకాక, సంపన్నులయిన తన స్నేహితులందరినీ, ఆతనిచేత చెప్పులు కుట్టించిన "పవిత్రతనం విలువ" తెలిసిన కళా హృదయుడు కోపల్లివారని బహుశ: ఈ తరం వారిలో చాల మందికి తెలియకపోవచ్చు.

హనుమంతరావుగారిది, కవి హృదయం, కళాహృదయం, రసార్ద్ర హృదయం, ఆయన విదేశీ విద్యావిధానం వలన భారతీయ యువకులకు మోక్షంలేదని గుర్తించారు. ఒక జాతీయ విద్యాలయం స్థాపించాలని ఆయన ఆరాటం, గుమాస్తాలను తయారు చేసే విద్యకాదు — నిరుద్యోగులను దేశం మీదకి వదిలే విద్యకాదు — అక్షరజ్ఞానముండే చాలు చదువుకున్న వాడి కింత లెక్క అని ఆయన భావించలేదు. ఇండస్ట్రియల్ స్కూలు పెట్టి యంత్రాలు నడపడంలో శిక్షణ, చేతి పనులలో శిక్షణ, స్వశక్తిమీద నిలబడేందుకు తన కళాశాలలో అవకాశమిచ్చి 'విద్యను స్వీకార చేకూర్చాలని' ఆయన ఆశించారు. సైన్సుకు కూడా ఆయన తన కళాశాలలో ఉచిత స్థానమిచ్చారు.

ఇక సంస్కారం, జాతీయ చరిత్ర — సాహిత్యం, చిత్రలేఖనం మత సిద్ధాంతాల తులనాత్మక పరిశీలన — ఈవిధముగా వైవిధ్యముతో కూడిన విద్యను ఆయన విద్యార్థులకు చేర్చారు.— అది గురుకుల విద్యాలయం— దాని ప్రధానాధ్యాపకుడిని కులపతి అనేవారు— ఆంధ్ర జాతీయ కళాశాల వాతావరణం నిజముగా — గురుకుల సే— విశాలమైన ఆవరణ— చెట్లు— కుటీరాలను తలపించే — ఇళ్ళు —

ప్రమోద కుమార చటర్జీ — చిత్రలేఖన ప్రధానాచార్యుడు — ఆయన ఆచార్యత్వంలో చిత్రలేఖనం నేర్చుకున్న ఆంధ్ర చిత్రకారులు — ఆంధ్ర వంగ చిత్రకారోతులను మేళవించి — ఆంధ్ర జాతీయ కళాశాల సైలి' — ఆధునిక ఆంధ్ర చిత్రకళలో ప్రవేశపెట్టారు.

ఇక విశ్వనాథ సత్యనారాయణ — అడవి బాపిరాజు, కోటవెన్ను రామకోటేశ్వరరావు — కాటూరి వెంకటేశ్వరరావు వంటి అధ్యాపకులు బెజవాడ గోపాలరెడ్డి, రెంటాల శంభుప్రసాద్ వంటి విద్యార్థులు — నిజముగా అదొక స్వర్ణ యుగము—

ఆంధ్ర జాతీయ కళాశాలను ఆయన తన సర్వస్వాన్ని ధారపోసాడు — దాని పోషణకై నిరంతర శ్రమ చేశారు — సకాలం నిద్రాహారాలను విస్మరించారు — ఫలితం అకాల మృత్యువు— నలభై రెండవ సంవత్సరములో 2—2—1922 ఆయన దివంగతుడయినాడు — అప్పటికి కాలేజీ అవతరించి 11 సంవత్సరాలే అయింది. ముట్నూరి కృష్ణారావుగారు భావుకుడే తప్ప పత్రికను ముందుకు నడిపించగల లక్షణాలు ఆయనకు లేవు. పైగా ఆయనకు కృష్ణాపత్రిక వుండనే వుంది — కోపల్లి హనుమంతరావుగారినే కాదు — డాక్టరు పట్టాభి ముట్నూరి కృష్ణారావు గార్లకు తలలోనాలుకలా వుండి— చేదోడు వాదోడుగా వుండగల కౌతా శ్రీరామశాస్త్రిగారు స్వయముగా కళాశాలను నిర్వహించగలిగిన స్థోమతు గలవారు కారు — సమర్థులైన వారసులు లేక ఆ కళాశాల కొన్నాళ్ళు మూతపడి— చివరకు 1949 నుండి మామూలు కళాశాలగా— నడుపబడుతోంది — ఆయన — కలలు మధ్యలోనే అంతరించిపోయాయి.

కళాశాలను నడపడానికి ఆయనకు ఎంతో డబ్బు అవసరం ముండేది — కాని అధర్మ పద్ధతులలో ఆయన డబ్బు సంపాదించడానికి యిష్టపడేవారుకారు — 1912 కాలేజి స్థాపించిన రెండవ సంవత్సరం — ఆదాయం కొరకు తాటిచెట్లు కల్లుగీతకు యివ్వాలని కళాశాల పాలకవర్గం ఆలోచిస్తున్నప్పుడు — దానిని ప్రతిఘటించిన విశ్వాసపరుడు —

ఆయనఆస్తికుడు — విగ్రహారాధన తప్పు అని ఆయన భావించేవారు కారు — ఆంధ్ర జాతీయ కళాశాల స్థాపన సమయంలో ప్రాస్పెక్టసు వ్రాసి — హనుమంతరావుగారి ఆలోచనలను ఒక రూపుదిద్దిన వారిలో పేసుకార్ని రామకృష్ణారావుగారొకరు — శ్రీ రామకృష్ణారావుగారి ఆధ్వర్యంలో కళాశాల చరిత్ర ప్రారంభమయివుంటే — అది యింకా ఎంత గానో రాణించివుండేది— ఇతే రామకృష్ణారావుగారు — ఆదర్శవాది — వారి విషయంలో రాజీపడడమంటూ ఆయనవిరుగరు — బ్రహ్మ సమాజికుడు— విగ్రహారాధనను పెరస్సేరు లోనూ సహించడు — కళాశాల ప్రారంభోత్సవ సమయంలో— వినాయక పూజ'' వంటి విగ్రహారాధనకు సంబంధించిన పూజా క్రతువులను యిష్టపడక — ఆయన వెళ్ళిపోయారు —

ఇందువలన ఇద్దరి వ్యక్తిత్వం యినుమడింపిందే కాని తగ్గలేదు.— ఒకరిపట్ల ఒకరి అంత విప్పుగా పాటించడము ఈ యిరువురికీ చెల్లింది.

తన జీవితకాలంలో కళాశాల సంపాదించవలసిన కీర్తి ప్రతిష్టలను మహాలకారకులు కౌతా శ్రీరామశాస్త్రిగారని గుర్తించి, తనకు తీర్చవలసిన అప్పులుండి కూడా శాస్త్రిగారికి వంశ పారంపర్యంగా అనుభవించడానికి నాలుగు ఎకరాల సారవంతమైన భూమిని యిచ్చిన వివరణ శీలి శ్రీ హనుమంతరావుగారు.

హనుమంతరావుగారు చిన్నతనంలో కవిత్వం వ్రాసేవారుట. దానిని కొనసాగించివుంటే ఆయన రవీంద్రునికన్నా గొప్ప కవి అయి వుండేవారని కృష్ణారావుగారి అభిప్రాయము కృష్ణారావుగారే చెప్పారంటే అది నిజమయి వుండాలి. ఆయనది కవి హృదయం

ఆయన ఉదాత్త వ్యక్తిత్వానికి సంబంధించి మరో ఉదంతంతో ఈ వ్యాసము ముగిస్తాను.

హనుమంతరావుగారికి భార్యా వియోగం కలిగినప్పుడు — స్త్రీ సహాయం లేకపోతే తన జీవిత రథము సాగదని — అందుకని పునర్వివాహం చేసుకునే ఉద్దేశాన్ని వ్యక్తపరిచారు. ఆయన కావాలనుకుంటే ఆయన శాఖలోనే కన్నెపిల్లలు దొరికేవారు కాని ఆయన సంస్కార హృదయం అందుకని అంగీకరించలేదు. — వితంతు వివాహం చేసుకుంటానని చెప్పారు.

ఒక బాల వితంతు సంబంధం వచ్చింది. అమ్మాయి పెళ్లి చూపులకు హనుమంతరావుగారు వస్తున్నారు అలంకరించుకుని అందంగా కనిపించు అని శ్రేయోభిలాషులు సలహా యిచ్చారు. అందుకు ఆమె అంగీకరించలేదు. నేను వితంతువును — ఆవిషయం ఆయనకు తెలుసు. వితంతువులు అలంకరించుకోవడ మేమిటి?... నన్ను ఆయన వివాహమాడితే అప్పుడు అలంకరించుకుంటా'' నంది ఆమె గొప్ప సౌందర్యవతి

బాహ్య సౌందర్యముకన్నా మిన్న అయిన ఆమె హృదయ సౌందర్యం హనుమంతరావుగారిని చకితుల్ని చేసింది. ఇంతటి ఉదాత్త హృదయకు తను తగనని అనుకున్నారు. ఆమెను పెళ్ళిచేసుకోలేదు. ఇందుకు ఎంత మనో నిగ్రహం వుండాలి ?

హనుమంతరావుగారు 1922 లో మరణించారు. అప్పటికి యింకా గాంధీజీ నిర్మాణ కార్యక్రమాలు ప్రచారంలోకి రాలేదు.

కాని ఆయన అప్పటికే పదేళ్లకు పూర్వమే అస్పృశ్యతా నివారణకు మద్యపాన దురాచార నిర్మూలనకూ వృత్తి ప్రాతిపదిక జాతీయ విద్యకు పూనుకున్న ద్రష్ట విజయమైన వైతాళికుడాయన ప్రచారంలోకి రాకుండా మరుగున పడ్డ జాతిరత్నం శ్రీ హనుమంతరావుగారు.

(శ్రీ గొర్రెపాటి వెంకట సుబ్బయ్యగారి రచనలన్నీ ముట్నూరి కృష్ణారావు లనే పుస్తకంలో సంకలనంచేయబడ్డ వ్యాసాలు ఆధారంగా)

నేటి రైతాంగం

వరిపంట అగ్గితెగులు- నిరోధించే పద్ధతి

వరివారుమళ్లకు మట్టిద్వారా సోకే అగ్గితెగులువలన నాటికి 50 వంతుల పంట నాశనమవుతుంది. ఒక్కొక్కప్పుడు ఇంత కంటె ఎక్కువ నష్టముకూడా సంభవించవచ్చును.

విత్తనములనుండి మొలకలు బయులు దేరే సమయములోను వారు పెరిగే సమయము లోను ఈ తెగులు బాగా వ్యాపించుతుంది. వారు పెరిగే సమయములో ఆకులపై ఈ తెగులు లక్షణములు బాగా కనిపించినా అంతకుముందు మొలకలు విత్తనమునుండి బయటికి రాకమునుపే పైకి తెలియకుండా ఎక్కువ నష్టము సంభవించవచ్చును.

కటక్‌లోని కేంద్ర పరిశోధనా సంస్థలో మొట్టమొదటిసారిగా 1964లో ఈతెగుల గురించి కనుగొనబడింది. 1967ు జనవరి — ఫిబ్రవరి నెలలలో వారాకు మళ్లలో ఈ తెగులు విస్తారముగా వ్యాపించి వరిపంటకు ఎక్కువ నష్టము కలిగించింది. 1970 లో హైదరాబాద్‌లోను, తమిళనాడులోని పైదాపేటలోను వరిపంటకు ఈ తెగులు ఎక్కువగా వ్యాపించింది. అంతే కాక, ఇది అప్పుడప్పుడు అనేక ప్రాంతములలో కనిపించుతూనే వుంది.

వరివారుమడిలో వారు ఎక్కువ పల్చగా వుండుట, మొలకలు కుళ్లిపోవుట, వారు పెరిగే సమయములో వరి ఆకులపై తెల్లని చారలు ఏర్పడుట అవి తెల్లగాకాని, పసుపు పచ్చగాకాని మారుట మొదలైన లక్షణముల ద్వారా ఈ తెగులు వున్నట్లు కనుగొనవచ్చును. తగిన చర్య తీసుకొనకపోయినట్లయితే క్రమముగా ఈ వారు మొక్కలు చచ్చి పోతాయి.

వరుసగా నాటిన, లేక విత్తనములను వరుసగా గ్రుచ్చిన వారుమళ్లలో ఈ తెగులు వరుసవెంట వ్యాపించుతుంది. ఇసుకతో కూడిన బీగురు నేలలలో సేంద్రీయ పదార్థము ఎక్కువగా వుండి లేదా తక్కువగా వుండే పరిస్థితులలో ఈ తెగులు విశేషముగా వ్యాపించుతుంది. అదివిధముగా కాక తగిన నీటి పారుదల వుండి మంచిపోషకములు దగ్గరగా వుండే నేలలలో ఈ తెగులు వ్యాపించే అవకాశము తక్కువగా వుంటుంది.

ప్రస్తుతము పండించే వరిరకములలో జగన్నాథ్ వరిరకము తప్ప తక్కిన రకములకు అగ్గితెగులు ఎక్కువగా సోకే ప్రమాదమువుంది.

[illegible] విధానము—

విత్తనములు మొలకెత్తకుండా గింజల్ని కుళ్లిపోయే ప్రమాదము నుండి రక్షించుటకు సెరిసాన్‌వంటి కీలంధ్రనాశక అవుషధములను, అగ్రోసాన్, జి. ఎన్. పెరినాన్‌వంటి రసనంబంధమైన అవుషధములను ఉపయోగించి విత్తనములను శుద్ధిచేయుట ద్వారా ఈ తెగులును అరికట్టవచ్చును. కీలంధ్రనాశక అవుషధమును ఉపయోగించునప్పుడు 400 భాగముల విత్తనములకు ఒక భాగము అవుషధమును ఉపయోగించాలి.

వారుమడిలోని మట్టిని బ్రాసికాల్ 75 శాతము వెట్టబుల్ పౌడర్‌వంటి మందుతో మట్టిని శుద్ధిచేయుటద్వారా ఈ తెగులును అరికట్టవచ్చును. కీలంధ్రనాశక అవుషధమును పొడి రూపములో ఉపయోగించినట్లయితే నేల పైభాగపు 2 సెం. మీ. నేలలో ఈ మందు బాగా కలియునట్లు చేయాలి. దీనికి ప్రతి చ. మీ. స్థలమునకు 4 గ్రా. మందును ఉపయోగించాలి. వారివిత్తనములను చల్లుటకు ముందు నేలను ఈవిధముగా శుద్ధిచేసి విత్తనములను చల్లాలి. ఈ మందును ఒక లీటరు నీటికి 4 గ్రా. వంతున నీటిలో కలిపి మడి అంతా కలియునట్లు నీరు పెట్టాలి.

ఈ తెగులును విత్తనములు మొలకెత్తిన తరువాత రైతులు కనిపెట్టినట్లయితే ఒక లీటరు నీటిలో 4 గ్రాముల కీలంధ్రనాశక అవుషధమును కలిపి మడిని తడపాలి. లేక ఒక చదరపు మీటరు నేలకు 4 గ్రాముల అవుపంతున షధపు పొడిని వరి మొలకల మొదళ్లలో కొట్టాలి.

అనంతపురం, హైదరాబాద్ ప్రాంతములలో జొన్నపంటకు బదులు సజపంటను పండించి రైతులు ఎక్కువ లాభము పొందవచ్చును. అదేవిధముగా అనంతపురం ప్రాంతములో వేరుసెనగ పంటకంటె ప్రొద్దుతిరుగుడు పంట లాభదాయకమైనది. దక్షిణ ప్రాంతములో మినుము, పెసర పంటలకు బదులుగా బొబ్బెర పంటను పండించుట ఎక్కువ లాభదాయకము.

బెంగుళూరు, అనంతపురం, హైదరాబాద్, బళ్లారి ప్రాంతములలో నేలకు భాస్వరపు ఎరువును వేసినప్పుడు అత్యధికమైన పంటలు పండాయి. ఖరీఫు పంటలకు హెక్టారుకు 80 కి. గ్రా. వరకు, రబీపంటలకు హెక్టారుకు 40 కి. గ్రా. వరకు నత్రజని నిచ్చే ఎరువులను వేయుట అత్యధికముగా లాభదాయకము.

అఖిలభారత సమన్వయాకృత వృత్తి అభివృద్ధి పథము క్రింద ఈనాడు వివిధ ప్రాంతములలో పండించుటకు అనువైన మేలైన ప్రత్తి రకములు రైతులకు లభించుచున్నాయి. వాటిలో సుజాత, కృష్ణ, బండ్యా, భారతి, మహాలక్ష్మి, సుజయ, వరలక్ష్మి మొదలైనవి ముఖ్యమైనవి.

1948 సంవత్సరములో ఉత్పత్తి అయిన 21.6 లక్షల బేళ్ల ప్రత్తికి బదులుగా 1972 నాటికి 65.3 లక్షల బేళ్ల ప్రత్తిని పండించగలిగాము. అనగా గడచిన 25 సంవత్సరములలో ప్రత్తి ఉత్పత్తి 3 రెట్లకు పెరిగిందన్నమాట! దీనికి ముఖ్యముగా అఖిలభారత సమన్వయాకృత ప్రత్తి అభివృద్ధి పథకము ద్వారా ప్రవేశపెట్టబడిన క్రొత్త ప్రత్తి రకములే కారణము.

హెక్టారుకు 200 కి. గ్రా. వరకు నత్రజనినిచ్చే ఎరువులను వేసినప్పుడు ఎక్కువగా పండే వరిరకములు దేశవ్యాప్తముగా మంచి పంటల నిచ్చినట్లు కనుగొనబడింది. నత్రజని ఎరువులను మూడు మోతాదులుగా విడదీసి మొదటిభాగమును వరివారును పూడ్చే సమయములోను, 1/4 వంతు వారును పూడ్చిన ఒక మాసము తరువాత, మిగిలిన 1/4 వంతు మరియొక మాసము తరువాత వరిమొక్కలపై చల్లినప్పుడు మంచి ఫలితములు లభించినట్లు కనుగొనబడింది.

ఎర్రభూములలో గోధుమ, మొక్కజొన్న పంటలు పండించే ప్రాంతములలో సంతులితమైన మోతాదులో ఎరువులను ఉపయోగించి నట్లయితే ఈ పంటలు ఎక్కువ దిగుబడి ఇస్తాయని తేలింది.

మొక్కజొన్న, గోధుమ పంటలకు హెక్టారుకు 50 కి. గ్రా. నత్రజని, 25 కి. గ్రా. భాస్వరము, 25 కి. గ్రా. పొటాష్ చొప్పున ఎరువులనువేసినప్పుడు వరుసగా రు.507.50 మరియు రు. 486.70 నికర లాభము లభించగలదని అంచనా వేయబడింది.

హెక్టారుకు 10 టన్నులు పండే ద్రాక్ష పంట నేలనుండి 60 నుండి 80 కి. గ్రా. నత్రజనిని, 15 నుండి 20 కి. గ్రా. భాస్వరమును మరియు 70 నుండి 90 కి. గ్రా. పొటాష్‌ను గ్రహిస్తుందని అంచనా వేయబడింది.

మిశ్రమ పద్ధతి చేపల పెంపకము

ఈపద్ధతిని మొట్టమొదట ప్రారంభించినది చైనీయులు. ఇప్పుడు ఆసియాలోని దాదాపు అన్నిదేశములు, దూరప్రాచ్యములోని దేశములు మిశ్రమ పద్ధతిని అవలంబించి చేపలను పెంచడం ప్రారంభించాయి.

తిండి అలవాట్లలో పోటీపడని చేపల రకములను పరిమితి విస్తీర్ణము కలిగిన జలాశయములలో కలిపి పెంచుట అర్థికముగా లాభదాయకమైనది. మనదేశములో ఈవిధమైన మిశ్రమ పద్ధతిలో పెంచుటకు ప్రధానమైన గండుమీనురకములు, కాట్లా, రోహు, మృగాల్ రకముల చేపలు అనువైనవి ఇవికాక, మామూలు గండుమీను రకములు, తెల్లగండుమీను రకములు, గడ్డిమీనులు కూడా ఈవిధముగా పెంచుటకు తగినవని నిర్ణయించబడింది.

మిశ్రమ పద్ధతిని చేపలను పెంచే విషయములో సెంట్రల్ ఇనలాండ్ ఫిషరీస్ రిసెర్చ్ సంస్థలోని దొరువుల విభాగములో గడచిన 24 సంవత్సరములనుండి పరిశోధనలు కొనసాగుతున్నాయి. ఈ దొరువులలో చైనా గండుమీనులు, మామూలు గండుమీనులే కాక ఇతర విదేశీరకములను కూడా స్థానిక రకములతో కలిపి చేపలను పెంచే పద్ధతి ప్రవేశపెట్టబడింది. ఏడాదికి 2,000 కి. గ్రా. నుండి 4,210 కి. గ్రా. చేపలు ఉత్పత్తి చేయబడినాయి. ఈ దొరువులలో అపుసేడ, అమోనియం సల్ఫేట్, సూపర్ ఫాస్ఫేట్ మరియు కాల్షియం అమోనియం నైట్రేట్‌లను ఒక క్రమపద్ధతిని వేయడం జరిగింది. చేపలకు బియ్యపు తవుడు, నూనె తీసిన ఆవాల పిండి కలుపు మొక్కలు ఆహారముగా ఉపయోగించారు. పరిశీలనల ననుసరించి చేపల ఉత్పత్తిని హెక్టారుకు ఏడాదికి 600 కి. గ్రా. నుండి 3,000 కి. గ్రా. వరకు పెంచవచ్చునని తేలింది.

మిశ్రమ పద్ధతిని చేపల పెంపకముద్వారా హెక్టారు నీటికి రూ. 7,000 నుండి రూ. 12,000 వరకు ఆదాయం వుంటుంది. బంగాళా దుంపలను, జరాట్ పండును, వరిని కలిపి పండించినప్పుడు హెక్టారుకు ఏడాదికి రూ. 4,000 నుండి రూ. 9,000 వరకు ఆదాయము రాగా, మిశ్రమ పద్ధతిని చేపల పెంపకము ద్వారా పైవిధముగా 7 వేల రూపాయలనుండి 9 వేల రూపాయలవరకు ఆదాయము వుంటుంది.

భారత వ్యవసాయ పరిశోధనా పరిషత్తు సెంట్రల్ ఇనలాండ్ ఫిషరీస్ రిసెర్చ్ ఇనస్టిట్యూట్‌చేత సాగింపబడిన పరిశోధన ఆధారముగా వివిధ ప్రాంతములలో ఆయా భూసార పరిస్థితులకు, పరిసర పరిస్థితులకు అనువుగా దేశీరకపు చేపలను, విదేశీరకపు చేపలను కలిపి పెంచే పద్ధతిని వ్యాప్తికి కొనివస్తుంది. ఆంధ్రప్రదేశ్, హరియానా, మహారాష్ట్ర, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ లలో ఈవిధముగా మిశ్రమ పద్ధతిని చేపలు పెంచే 6 కేంద్రములు ప్రారంభించబడినాయి.

వీటిలో ప్రవేశపెట్టబడిన అన్నిరకముల చేపలూ పెరుగుతున్నా, అన్నిటికంటె గడ్డి మీను రకం చేపలు మంచి ఫలితముల నిచ్చినట్లు కనుగొనబడింది. (ఐ.సి.ఎ.ఆర్.)

స్వీకారం

తిరుప్పావై
పుటలు, 16, వెల రు. 0—30పై., శ్రీ ఆండాల్ కృతి, ప్రతులకు, బాల సరస్వతీ బుక్ డిపో, నెం. 6, సుకురామ శెట్టివీధి మద్రాసు—1.

ప్రజలు - రాజ్యాంగము
పుటలు 107, వెల రు. 2—50, రచన ఆవుల సాంబశివరావు, ప్రచురణ: జయంతి పబ్లికేషన్స్, గోపాలరెడ్డి రోడ్, విజయవాడ—2.

తిలింగ - పత్రిక (మాసపత్రిక)
పుటలు 64, వెల రు. 75 పై., సాలు చందా 8 రూ., సంపాదకమండలి ప్రభాకర్‌జీ, కోదాటి నారాయణరావు, సిహెచ్. వి. పి. మూర్తిరాజు, విద్యాదేవి ఓంప్రకాశ్, ఎ. జయసింహాచారి, వూట్ల కొండయ్య, ప్రతులకు 4—2—159, మోతీసింగ్ గల్లీ, సుల్తాన్ బజార్, హైదరాబాద్.

మేలుబంతి
(చాటు ప్రబంధము)
పుటలు. 248, వెల రు. 12—, రచన శ్రీ ఆదిభట్ల నారాయణదాసు, సంపాదకుడు ఆచార్య యస్వీ జోగారావు, ప్రాప్తిస్థానము క్రరా ఈశ్వరరావు, ఆఫీసర్, ఐ. యల్. టి. డి. కంపెనీ, గుంటూరు—4.

మనాచీ శ్లోకములు
పుటలు 102, వెల రు. 1—, మూలం శ్రీ సమర్థ రామదాసస్వామి సంకలనకర్త శ్రీ రాగం వెంకటేశ్వర్లు, ప్రతులకు శ్రీ రామ నామక్షేత్రము, గుంటూరు—4.

ఉపనిషన్వాణి
పుటలు 350, వెల రు. 6—, రచయిత పురాణపండ రాధాకృష్ణమూర్తి, ప్రతులకు అధ్యాత్మ ప్రచారక సంఘం, రాజమండ్రి.

ఆవాహన
పుటలు 94, వెల రు. 4—, రచయిత వాదిరాజు రంగారావు, ప్రతులకు. రసధుని పి. జి. సెంటర్, క్వార్టర్స్ నెం. 14, విద్యారణ్యపురి, వరంగల్లు—1.

ది సుప్రీమ్ మాస్టర్ శ్రీ అక్కల్ కోట మహారాజ్
పుటలు. 95, వెల. రు. 2—45, రచయిత. ఇ. భరద్వాజ, ప్రతులకు. ఇ. భరద్వాజ, యం. ఎ.' విద్యానగర్, గూడూరు తాలూకా, నెల్లూరు జిల్లా.

యువకవిత
పుటలు 152, వెల రు. 5—, సంకలనకర్తలు అనిసెట్టి, సోమసుందర్, ప్రతులకు ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

నాగాల ఆచార వ్యవహారములు

[5వ పేజీ తరువాయి]

పంది పళ్ళు, అరటాకులు, చెవులకి ఎరుపు నారింజరంగు పూలు ధరిస్తారు. పురుషులు కూడ స్త్రీలలాగే చేతులకి, మెడకి, పిక్కలకి ఎర్రబెత్తం, గవ్వలు, పత్తిగుల్లలు ధరిస్తారు. నృత్యారంభంలో యువకులు తమ చేతుల్లో బల్లాలు ధరించి మైదానంలో దూకుతారు. డోలువాగుతుంది. నృత్యం ఉధృతంలామొదలై సముద్రం లాంటి గంభీరత్వాన్ని పుంజుకొంటుంది. యువకులు అలలలా కదులుతూ మండలాకారంలో తిరుగుతూ ఊగిసలాడుతుంటారు. అప్పుడు యువతులు వేదికప్పైకి వస్తారు. వాళ్ళని చూడ గానే యువకులు రకరకాల ధ్వనులు చేస్తారు. యువతులు నవ్వుతూ తుళ్ళుతూ నాట్యమారంభిస్తారు. వాద్యధారులైన యువతీయువకుల్లో పోటీ నడుస్తుంది. పగలు మూడు గంటలకి మొదలైన నృత్యగానం ఒక్కొక్కప్పుడు అర్ధరాత్రి దాకా నడుస్తుంటుంది.

ఓఈనివుపర్వం

పంటను నాగాలు 'ఈనివు' అంటారు. సెప్టెంబరులో పంటపక్వానికి రాగానే పూర్ణిమ చంద్రుణ్ణి చూచి ఒఈనివు దేవతకి కృతజ్ఞత తెలుపుకొంటారు. గ్రామసంప్రదాయ కుటుంబ నాయకుడు ఏడు రకాల ధాన్యం కండెల్ని తెచ్చి తన గుమ్మం ముందు వేలాడ కట్టడంతో ఒఈనివు ఉత్సవం మొదలవుతుంది. నాగాల ఈ ప్రముఖ పర్వం పశుబలితో ఆరంభమవుతుంది. సూర్యోదయానికి పూర్వం గ్రామ కూడలిలో ఒక పందిని కడతారు. దాని అరుపులు విని గ్రామవాసులంతా అక్కడ ఏకమవుతారు. గ్రామంలోని గౌరవనీయుడైన పెద్ద మనిషి, వయోవృద్ధుడు దబ్బనం పంది గుండెల్లో గుచ్చి దానిని దేవికి బలి యిస్తాడు. శుభ సమయాలలో ఇనుప కత్తులను వాడడం వాళ్ళు అపవిత్రంగా భావిస్తారు. ఈ పండుగ రోజుల్లో వియ్యంకులు పరస్పరం ఇచ్చి పుచ్చుకొను కానుకలు ఎంతో ముచ్చటగా వుంటాయి. యువతులు స్వయంగా జొన్నలు కొట్టి, దంచి, ఆ పిండితో రొట్టెలు చేసి తమ ప్రియులకు నజ్రానాగ ప్రేమగా అందిస్తారు. యువకులు నృత్యగానాలు చేస్తూ తమ గువ్వాల ముందుకి రాగానే యువతులు తమతమ ప్రియులకు ప్రేమతో రొట్టెలు అందిస్తూంటే వాళ్లెంతో ఆనందగర్వంతో నృత్యం చేస్తుంటారు. ఈలా సగంలంతా యువతీ యువకులు నృత్యగానాలతో పూర్తిగా మునిగి మరునాడు కొత్త ఆరంభం కావున రాత్రంతా కంటిమీండా నిద్ర పోతారు.

నాగాల విద్యా విహీనతను, అనాగరికతను అవకాశంగా తీసుకొని అనుచితలాభం కల్పాన్ని అనుభవిస్తూ వాళ్ళని క్రైస్తవులుగా మార్చ జమేదార భారతావనిలో వేరుగా ఉండటం ఉచితమని ఉగ్గుపాలతో వాళ్ళకినూరిపోసేవారు ఆ నాటి పాలకులు. అయినా ఆ వికట సమస్యను భారత ప్రభుత్వం అతిచాకచక్యంతో పరిష్కరించి అదుపులోకి తెచ్చింది. 1963లో భారత రాజ్యాంగ 16వ రాష్ట్రంగా రూపొందింది నాగాలాండ్. సముద్ర మట్టానికి 5 వేల అడుగుల ఎత్తున కొండపర్వతాల పై అందాలసగరంగా విలసిల్లుతున్న 'కోహిమా' యీ నాగాలాండ్ రాజధాని. నేడు భారత ప్రభుత్వం నాగాల సుఖసంపదల సమృద్ధి కోసం విస్తారమం గాకృషిచేస్తున్నందువలనగారు నవనాగరికతకు అలవాటుపడి పోతున్నారు.

ప్రత్తి పండించే రైతులకు హెచ్చరిక

మెటాసిస్టాక్స్‌ను వాడి పొలాన్ని పేనుబంక పురుగుల నుండి మీ పంటను కాపాడుకోండి.
ఫోలిథియాన్ తక్కువ విషప్రమాణం.గల) కీటకనాశని, కారికితినే నమిలే చీడపురుగులను వెంటనే అరికడుతుంది.
ప్రత్తి కాయను తొలిచే పురుగులపై ఫోలిథియాన్ కాంబి ద్రవమును స్ప్రే చేయండి లేక
మెటాసిడ్ కాంబి పొడిని చల్లండి.
మెటాసిస్టాక్స్, ఫోలిథియాన్, ఫోలిథియాన్ కాంబిలను స్ప్రే చేయుటకు లేక మెటాసిడ్ కాంబి పొడిని చల్లుటకు వాటితో వుండే కరపత్రాలను చదివి ఆప్తే వాడండి.
చీడపురుగుల వలన ప్రత్తి పంట్లకు వచ్చే నష్టాన్ని పూర్తిగా ఆపుటకు తప్పక వాడండి.
నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు
BAYER
4/152B (753)



ఆల్విన్ ప్రిన్స్
సరిసమానమైన కుటుంబానికి సరియైన ఫ్రిజ్
క్రొత్త-ఆల్విన్ శ్రేణికి తగిన రెఫ్రిజిరేటరు : తిరిగి డిజైను చేయబడింది పునర్నిర్మితమైంది.
ఆల్విన్ ప్రిన్స్ ఇప్పటి — ఆల్విన్ శ్రేణి మొత్తం కలిగియున్న ప్రత్యేక లక్షణాలతో బాటు కొన్ని అపూర్వ లక్షణాలు స్వయంగా కలిగియున్నది !



- అధికంగా గడ్డకట్టు ఆహారపు నిలువకోసం చిల్ ట్రే లోతు పెంచబడింది. పానీయముల సీసాలు కూడా నిలవ చేయవచ్చును.
- మధ్య అర మొక్క ఎత్తును సర్దుబాటు చేయుటకు అదనపు "గార్నెట్"తో లైనర్.
- అధిక ప్రదేశాన్ని చల్ల పరచుటకు ఎక్కువ విడివి గల కూలింగ్ కాయిల్స్‌తో ఎవేపరేటరు.
- లోపలి తలుపు పేనల్ మెరుగైన ఆకారం, అధిక నిలువ సదుపాయం మరియు సులువుగా వాడకానికి అనుకూలంగా రిడిజైను చేయబడింది.
- ఎత్తు పెంపకం వలన ఫ్రిజ్ సన్నగా, సుందరంగా కన్పిస్తుంది.
- క్రొత్తగా డిజైను చేయబడిన పేరుప్లేటు దాని సర్వాంగ సౌందర్యాన్ని పెంపొందిస్తుంది.

కెపాసిటీ: 160 లీటర్లు
టేబిల్ టాప్‌తోసహా సరఫరా

నేటి- ఆల్విన్
మెరుగైన ఆల్విన్
ASP-HAM-741

తారాబలం-చంద్రబలం

[మార్చి 17వ తేదీ మొదలు, మార్చి 23వ తేదీ వరకు]

గ్రహస్థితి

గ్రహస్థితి:కుజుడు—వృషభంలో, శని కేతువులు—మిథునంలో, రాహువు— ధనుసులో, శుక్రుడు—మకరంలో, గురు, బుధులు—కుంభంలో, రవి—మీనంలో, చంద్రుడు—ధనుర్మకర కుంభ రాసులలో.

ఈ వారము వేరుశనగపప్పు నూనెధరలు హెచ్చుగా వుంటవి.

మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పా)

ఈ వారము గురు, బుధ, శని, కేతువులు అనుకూలురు. ఈ వారము మీ వృత్తి వుద్యోగాల్లో ఆదనపు బాధ్యతలు ఎక్కువగా వున్నా మంచి ప్రోత్సాహకరంగానే వుంటుంది. మీ పలుకుబడితో అనుకున్న పనులు తేలికగా సాధించుకొన గలుగుతారు. సంఘంలో పేరు ప్రఖ్యాతులు బాగానేవుంటవి. రాజకీయ సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. గౌరవమర్యాదలు బాగా లభిస్తవి. వ్యాపారాల్లో కూడా ఆదాయాలు బాగానే వుంటవి. శుభ కార్యాలు కలిసివస్తాయి. ఆధ్యాత్మిక సత్సంగం సహచరుల సహకారం బాగా వుంటుంది. ప్రయాణాలు లాభిస్తవి.స్పెకులేషన్ లాభిస్తుంది.

వృషభం
(కృత్తిక 2 3 4పా రోహిణి మృగశిర 1,2పా)

ఈ వారము రవి బుధ శుక్రులు అనుకూలురు. ఈ వారము మీఆలోచనలన్నీ కొంత శ్రమపడ్డ మీదట కలిసివస్తాయి. మాట పలుకుబడితోఅనుకున్నపనులుసాధించుకొనగలుగుతారు. కొంతవరకు సుఖశాంతులు తక్కువయినా చేసే వృత్తులలో ఫలితంబాగానే వుంటుంది. కుటుంబ సంబంధించిన సమస్యలు ఎన్ని వున్నా మనోనిబ్బరంతో మీరు తేలికగా చక్కబెట్టు కొనగలరు. ఉద్యోగ వ్యాపారాల్లో వుండు వారికి ఆదాయాలు బాగానేవుంటవి. మధ్యమధ్య వూపిరి సలుపని కార్యక్రమాలు ఎక్కువగా వుంటవి. సహచరుల సహాయాలు బాగా అందుకుంటారు. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

మిథునం
(మృగశిర34 పాఆర్ద్రపునర్వసు 1,2,3 పా)

ఈ వారము గురు రవి శుక్రులు అనుకూలురు. ఈ వారము శ్రమకు తగ్గ ఫలితం మిత్రుల సాయం పొందగలుగుతారు. మధ్య మధ్య ఏదో తెలియని నిరుత్సాహం ఆవహిస్తూ వుంటుంది. వృత్తి కార్యక్రమాలపట్ల ఎక్కువ ఆసక్తి చూపలేక పోతారు. దైవాన్ని గ్రహం వల్ల కష్టనష్టాలేపోవు. వృత్తిలో మీరు చూడని విధంగా గౌరవాలు లాభాలు చేకూరుతవి. వ్యాపార ఉద్యోగాల్లో కూడా ఆదాయాలు బాగా అందివస్తవి. తగ్గట్టుగా ఖర్చు బాగా పెరుగుతుంది. నిరుత్సాహ పడనవసరం లేదు. కోర్టు వ్యవహారాలు రాజీమార్గానికి వస్తాయి. సంఘంలో గౌరవ ప్రపత్తులు బాగానే వుంటవి. అనుకున్న పనులు నెమ్మది నెమ్మదిగా పూర్తి చేయ గలుగుతారు. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కర్కాటకం
(పునర్వసు 4 పా పుష్యమి ఆశ్లేష)

ఈ వారము బుధ కుజ రాహువులు అనుకూలురు. ఈ వారం అందనిఆశలు విపరీతంగా కల్పించుకుని శ్రమపడటంకన్న ఉన్నంతలోసర్దుబాటు చేసుకుంటూ సంతృప్తి పడటం చాలా మంచిది. పట్టుదలలకు పంతాలకు ఇది సమయం కాదు. లభించిన అవకాశాలు వినియోగించుకొని ముందడుగు వేయడము మంచిది. మధ్య మధ్యలో వచ్చేఆటంకాలు ఎదుటివారి బెదిరింపులకు లెక్కచెయ్యకండి. చేసేపనులలో శ్రమ బాగా తోచినా కొంతవరకు లాభిస్తుంది. స్వంత పనులకన్నా సహాయ కార్యక్రమాలు ఎక్కువగావుంటాయి. కుటుంబ సంబంధించిన సమస్యలు ఒక ప్రక్క వేధిస్తున్నా ఏదో విధంగా సర్దుబాటుచేసుకొనగలరు. సంఘంలో గౌరవమర్యాదలు బాగానే వుంటవి. ఆదాయాలు సామాన్యం. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

సింహం
(మఖ పుబ ఉత్తర 1 పా)

ఈ వారము గురు శని కేతువులు అనుకూలురు. ఈ వారము మీరు ఎక్కువగా బుద్ధి బలం బాగా ఉపయోగించి అనుకున్న పనులు సాధించగలరు. క్రొత్తవారిస్నేహాలు కోరినన సాయాలు తేలికగా సంపాదించగలరు. వృత్తి వుద్యోగ వ్యాపారాల్లో ఆదాయాలుబాగానే వుంటవి. కుటుంబ విషయాల్లో ఓర్పు చాలా అవసరం. మధ్య మధ్య కుటుంబంలోనివారికి అనారోగ్యాలుంటవి. సంఘంలో పేరు ప్రతిష్టలు గౌరవమర్యాదలు బాగానేవుంటవి. లాభ ప్రయాణాలు చేస్తారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కన్య
(ఉత్తర 2 3 4పా హస్త చిత్త 1, 2పా)

ఈవారము శుక్ర బుధులు మాత్రం అనుకూలురు. ఈ వారము మీరు చేయు వృత్తివ్యాపారాల్లో ఒకదానికొకటి సంబంధించకుండా కార్యభారం బాగా పెరుగుతుంది. అనవసరమైన చర్చలు పరులతో చేసినందువల్లకొంత అశాంతి ఏర్పడవచ్చు. జాగ్రత్తగా వ్యవహరించాలి వుంటుంది. శ్రమ పడిన విషయాల్లో ఫలితం సామాన్యంగానే వుంటుంది. అయితే నిరుత్సాహ పడవలసిన పనిలేదు. సంఘవ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనకండి. లభించిన అవకాశాలు మంచిగా వినియోగించుకొని తృప్తి పడటం ప్రస్తుతానికి మంచిది. ఉద్యోగులు జాగ్రత్తగా నడుచుకోవాలి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

తుల
(చిత్త 3,4పా స్వాతి విశాఖ 1,2,3పా)

ఈ వారము గురు శుక్ర రాహువులు అనుకూలురు. ఈ వారము మీరు చాలా యుక్తిగా పనులను సాధించుకొనగలుగుతారు. ఏది సంకల్పించినా ఎక్కడకు వెళ్ళినా గౌరవప్రదంగానే పనులు నెరవేరుతూ వుంటాయి. స్వాపరాధం వలన కల్గిన లోపాలను సర్దుబాటు చెసుకొని స్థిరత్వం పొందగలుగుతారు. వ్యాపార ఉదారగాల్లో, ఆదాయాలు బాగా అంది వస్తాయి. కోర్టు వ్యవహారాలు అనుకూల మార్గానికి వస్తాయి. అవసరములను బట్టి కర్యరంగంలోకి దిగుతారు. శ్రమకుతగ్గ ప్రయోజనం కలుగుతుంది. శుభకార్యప్రస్తావన లుంటాయి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృశ్చికం
(విశాఖ 4 పా అనురాధ జ్యేష్ఠ)

ఈ వారము శుక్ర, బుధులు మాత్రం అనుకూలురు. ఈ వారం మీ ఆశక్తి సామర్థ్యాలు చేయు ప్రయత్నాలు మధ్యమధ్య ఎందుకు కొంచెం పెరగా వుంటవి. ధన సంబంధించిన విషయాల్లో ఆసామీలతో కాని, కొంతవారితో కాని భేదాభిప్రాయాలురానీయకుండ. ఏ పని చేయాలన్నా ఉత్సాహం ముందుకు రాదు. మనస్సు పరిపరివిధాలగా పోతావుంటుంది. ఆర్థిక మాంద్యం కూడా కొంత బాధించం అవుతుంది. చేయు వృత్తి వుద్యోగాల్లో వ్యాపారాలక్లి ఆదాయాలు అంత తృప్తినివ్వవు. ఖర్చు కూడా బాగా పెరుగుతుంది. అనుకున్న పనులు జరగటం చాలా కష్టం. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

ధనుస్సు
(మూల పూర్వాషాఢ, ఉత్తరాషాఢ, పా)

ఈ వారము శుక్ర, కుజలు మాత్రం అనుకూలురు. ఈ వారములఆరాల్లో ఆహారవిహారాల వలన ఆరోగ్యం బాగా లోపిస్తుంది. వృత్తివ్యాపారాల్లో పోటీ అధికంగా వుంటుంది. క్రిందివారితో జాగ్రత్తగా వుంటం చాలా మంచిది. అనుకున్న పనులు శ్రమతో నిదానంగా పూర్తి కావచ్చు. మీ ఆవేశాలను బాగా అణచుకుంటూ అనుకున్న పనులను మీరు నెమ్మదిగా సాగించుకుంటూ వెళ్లండి. తగాదావ్యవహారాల్లోకి తల దూర్చకండి. ఉద్యోగులు శ్రమ శిక్షణతోమెలగవలసి వుంటుంది. ప్రయాణాలు ఎక్కువ లాభించవు స్పెక్యులేషన్ లాభించదు.

మకరం
(ఉత్తరాషాఢ2, 4 పా శ్రవణం ధనిష్ఠ 1,2పా)

ఈ వారము గురు, బుధ, శుక్ర రవి, శని కేతువులు అనుకూలురు. ఈ వారం అన్ని రంగాల్లోనూ వుండువారికి అనుకున్న పనులు తేలికగా ఎక్కువ శ్రమ లేకనే పూర్తిచేయ గలుగుతారు. ఉత్సాహం ధైర్యం బాగా వుంటుంది. కుటుంబ సంబంధించిన బాధ్యతలు వృత్తి ఉద్యోగాల్లో అధికభారం ఎద్య ఎద్య వున్నా ఆర్థిక ప్రోత్సాహం బాగా వుంటుంది. సంఘ కార్యక్రమాల్లో శ్రద్ధ బాగా చూపి గౌరవం పలుకుబడి సంపాదిస్తారు. బంధుమిత్రుల సహకారం కూడా బాగా వుంటుంది. సాహసకార్యాలు విజయవంతంగా పూర్తి చెయ గలుగుతారు. రాజకీయరంగాల్లోవుండు వారికి అధికార, ఆదివార హోదాలు వస్తాయి. విద్యార్థులకు ఉద్యోగాలొస్తాయి. సంఘకార్యక్రమాల్లో పాల్గొంటారు. పేరు ప్రఖ్యాతి బాగానే వుంటుంది. ప్రయాణాల లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కుంభం
(ధనిష్ఠ 3,4పా, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3పా)

ఈ వారము శుక్ర రాహువులు అనుకూలురు, ఈ వారము అతిగా నిరాశ నిస్పృహలను దరికి చేరనీయకండి. వ్యయ ప్రయాసలుగల కార్యక్రమాలు కోర్టువ్యవహారాలు ఎక్కువ విసుగుకలిగిస్తాయి కుటుంబ సమస్యలు ఎక్కువగా వేధిస్తూ ఏ పని ముందుకు సాగా చెయ్య నియ్యవు. కొంత అశాంతి అవలంబించుకొని వుంటుంది కుటుంబ సభ్యులతో అనవసర వాగ్వివాదాలు చేయకండి. సహనంతో కాలక్షేపం చేయాలి. చేయు వృత్తి వుద్యోగ వ్యాపారాల్లో అనిశ్చిత పరిస్థితి వుండ ఆదాయాల అంతతృప్తి నివ్వవు.ఖర్చు కూడా బాగా పెరుగుతుంది. శుభ కార్యప్రస్తావనలు వుంటవి.ఆరోగ్యాలు అంతగా తృప్తినివ్వవు. ప్రయాణాలులాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

మీనం
(పూర్వాభాద్ర4పా, ఉత్తరాభాద్ర, రేవతి)

ఈ వారము శుక్ర కుజులు మాత్రం అనుకూలురు. ఈ వారము నయా ప్రయాసలుగల కార్యక్రమాలు ఎక్కువగా వుండ విసిగెత్తిపోతూ వుంటారు. వ్యవహార సంబంధించిన గొడవలు ఎక్కువగా వుంటవి. ఆశలు ఫలించటం చాలా కష్టం. వివాహాలోచనలు ఆలోచించడవ్వాటం చాలా సం. బంధు మిత్రులతో తగాదాలకు దిగకండి. ఆరోగ్యాలు కూడా జాగ్రత్తగా చూసుకోవాలి. వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలువిరివిగా బాగుండవు. మధ్య మధ్య బురాలు చెయు వలసి వస్తుంది. ఖర్చు బాగా తగ్గించుకుంటే సుఖపడతారు. ఉద్యోగులు అధికారవర్గంతో కిచులాటలు లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

—శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి

రూపవాణి

ప్రసన్నలక్ష్మీ పిక్చర్స్ వారి కొత్తకాపురం

పి. చంద్రశేఖరరెడ్డి దర్శకత్వంలో ప్రసన్నలక్ష్మీ పిక్చర్స్ పతాకం క్రింద జి. వెంకటరత్నం నిర్మిస్తున్న కుటుంబ గాథా చిత్రం ఇది.

ఇంతవరకు ఏడు రీళ్లు పూర్తయిన ఈ చిత్రంలో "కొత్త కాపురం" లో నవదంపతులు అనుభవించే ఆనందానుభూతులను అమాయకత్వంలోకి పొందే సాధక బాధకాలను కళ్లకు కట్టినట్లు చిత్రీకరించారు.

కృష్ణ, భారతి, నాయకా నాయకులు.... వీరుగాక — ఎస్వీ రంగారావు, చంద్రమోహన్, పద్మనాభం, అల్లు రామలింగయ్య, రాజనాల, జగ్గారావు, రమాప్రభ, కృష్ణకుమారి, సూర్యకాంతం, అనిత, హేమలత మొదలైనవారు ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

సంభాషణలు : బొల్లిముంత శివరామకృష్ణయ్య, పాటలు డా. సి. నారాయణరెడ్డి, మోదుకూరి జాన్సన్, కొసరాజు, దాశరథి, సంగీతం: కె. వి. మహదేవన్ — పూర్ణ విడుదలం.

'మనుషులు-మట్టిబొమ్మలు'లో జమున

ఆ గలే లగ్‌జా

పేదయువకుడు ప్రేమ్‌ను ప్రేమించిన సంపన్నయువతి ప్రీతి. ప్రీతి తండ్రి వారి ప్రేమను ఆమోదించక, ఆమెకు పుట్టిన రాహుల్‌ను పెంచే బాధ్యత ప్రేమ్‌కు అప్పగిస్తాడు. రాహుల్‌కు పోలియోవ్యాధికి చికిత్స చేసిన డాక్టర్ అమర్ ప్రీతిని వివాహమాడిన తర్వాత — రాహుల్ జన్మరహస్యం తెలిసి ఏం చేశాడన్నదే. ఏ.కె. మూవీస్‌వారు ఈస్ట్‌మన్ కలర్‌లో శర్మిలాటాగూర్, శశికపూర్, శత్రుఘ్నసిన్హా, శాంతానూ జాగీర్దార్, ఓంప్రకాష్, జగ్‌దీప్, శుభాఖోటే మున్నగువారితో ఈస్ట్‌మన్‌కలర్‌లో నిర్మించిన హిందీ చిత్రం 'ఆ గలే లగ్‌జా' ఇతివృత్తం.

మన్‌మోహన్‌దేశాయ్ దర్శకుడు. కె.బి.పఠక్ మాటలు, సహిర్ పాటలు, ఆర్. డి. బర్మన్ సంగీతం నిర్వహించిన యీచిత్రాన్ని ఆంధ్ర శ్రీ వెంకటరమణా పిక్చర్స్ విడుదల చేస్తున్నారు.

'జీవనతరంగాలు' చిత్రానికి ఫిలింఫేర్ అవార్డులు

సురేష్ మూవీస్ వారు నిర్మించిన జీవనతరంగాలు చిత్రానికి ఈ సంవత్సరంలో ఉత్తమ చిత్రంగాను ఉత్తమ నిర్మాతకు, ఉత్తమ నటి వాణిశ్రీకి, మొత్తం మూడు 'ఫిలింఫేర్' అవార్డులు లభించినవి. చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. డి. రామానాయుడు నిర్మాత. ఈ చిత్రం 1973 లో 200 రోజులు పైగా ప్రదర్శింపబడినది.

'బంగారు కలలు'

యద్దనపూడి సులోచనా రాణి కథ ఆధారంగా అన్నపూర్ణా పిక్చర్స్ వారు ఈస్ట్‌మన్ కలర్లో నిర్మిస్తున్న తాజాచిత్రం.... "బంగారు కలలు" యింతవరకు పన్నెండు రీళ్లు తయారైంది.

చిత్రంలో వున్న మొత్తం తొమ్మిది పాటలలో ఆరుపాటలు చిత్రీకరించబడ్డాయి. మిగిలిన మూడు పాటలు మార్చి ఒకటి నుంచి జరిగే షెడ్యూల్‌తో చిత్రీకరించబడటంతో పూర్తి షూటింగ్‌కార్యక్రమంపూర్తవుతుంది.

పద్మశ్రీ — అక్కినేని నాగేశ్వరరావు, లక్ష్మి — నాయికా నాయకులుగా గల యీ చిత్రానికి ఎస్. రాజేశ్వరరావు సంగీతం.

'పూర్వశ్రీ' పద్మశ్రీ వహిదా రెహమాన్ ఒక ఉదాత్తమైన పాత్రకి జీవం పొయ్యడమే గాక, ఆమె చేసిన రెండు నృత్యాలు ఒక ప్రత్యేక ఆకర్షణ.

ఇంకా.... ఎస్వీ రంగారావు, రాజబాబు, కాంతారావు, గిరిబాబు, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య — మమత మొదలైనవారు ముఖ్య పాత్రలు పోషిస్తున్నారు. సూర్యకాంతం : గెస్ట్.

మాటలు : మోదుకూరి జాన్సన్, పాటలు: దాశరథి, కొసరాజు, ఆచార్య ఆత్రేయ, ఛాయ: పి. యస్. సెల్వరాజు, కళ: జి. వి. సుబ్బారావు, కూర్పు: ఎం. ఎస్. మణి. దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు, నిర్మాత: డి. మధుసూధనరావు, విడుదల : నవయుగ.

గుండెలు తీసిన మొనగాడు యూనిట్‌తో గోష్ఠి

గుండెలుతీసిన మొనగాడు కలర్ చిత్రం విడుదల సందర్భంగా శ్రీ బాలాజీ పిక్చర్స్, కిరణ్‌పిక్చర్స్‌వారు, అయూనిట్‌తో గోష్ఠి ఏర్పాటు చేశారు. 11 సాయంత్రం విజయవాడ నటరాజ హోటల్‌లో జరిగిన ఈ సభలో నటుడు, నిర్మాత శ్రీ కాంతారావు, దర్శకుడు చక్రవర్తి, ఛాయాగ్రహణదర్శకుడు శేకన్న, చిరంజీవి సతావు పాల్గొన్నారు.. లక్ష్మిసినిమా మేనేజర్ శ్రీ సీతారామయ్య అధ్యక్షత వహించారు.

చిత్రం విశిష్టతను గురించి శ్రీరంగా గోపాలకృష్ణ, శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రసంగించారు. శ్రీ కాంతారావును అభినందించారు. చిత్రపరిశ్రమలో తాను ప్రవేశించిన నాటినుండి మిత్రుల, పెద్దల అభిమానంతో తాను ఎలా పైకివచ్చిందీ, నిర్మాతగా ఎంత కష్ట నష్టాలు ఎదుర్కొన్నదీ, ఈ చిత్ర నిర్మాణంలో తాను అడుగడుగునా ఎలాంటి ఇబ్బందులు అనుభవించ వలసివచ్చినదీ శ్రీ కాంతారావు హృదయావేదనతో వివరించారు. చిత్రవిజయానికి తోడ్పడినవారికి కృతజ్ఞతలు తెలిపారు.

సువర్ణఏజన్సీస్ శ్రీ రాజామోహన్ వందన సమర్పణ కావించారు.

'జల్తే బదన్'లో కుంకుం

జల్తే బదన్

ఒక దశాబ్దంగా రజితోత్సవ చిత్రాలను నిర్మిస్తూ వచ్చిన దర్శక నిర్మాత రచయిత రామానంద్‌సాగర్ యిప్పుడు నేటి సమాజం ప్రతిబింబించే తగ్గ చిత్రాన్ని ఈస్ట్‌మన్ కలర్‌లో నిర్మించారు. అదే జల్తేబదన్. ఒక పోలిస్ ఉదార్తత, అన్న త్యాగం, తల్లి నిస్సహాయతలను నిరూపించే యీ చిత్రంలో కుంకుమ్, కిరణ్ కుమార్, సీమా, పద్మాఖన్నా ప్రదీప్‌కుమార్, మనమోహన్, రజామురాద్, అల్కా, సుజిత్‌కుమార్‌లు నటించారు. లక్ష్మీకాంత్ ప్యారేలాల్ సంగీత దర్శకులు. ఆంధ్రలో శ్రీ విజయలక్ష్మీ ఫిలింస్ ద్వారా త్వరలో విడుదలం.

మార్చి 17న ఫిలింబాలట్

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తుర్లపాటి కుటుంబరావు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

ఆంధ్రప్రదేశ్ ఫిలిం ఫాన్స్ అసోసియేషన్ శాఖలున్నచోట ప్రతి సంవత్సరం వలె ఈ యేడాదికూడా మార్చి 17 న నేషనల్ ఫిలిం బ్యాలట్ జరుగుతుంది. అసోసియేషన్ ఆయా పట్టణాలలో రెండు థియేటర్లలో ప్యాలెట్‌కి, మొదటి ఆటకు బ్యాలటు పేపర్లు యివ్వబడతాయి. పోస్టలు బ్యాలటు కూడా అవకాశం కల్పించబడింది. బ్యాలటు పేపర్లు కావలసిన వారు "ఆంధ్ర ప్రదేశ్ ఫిలింఫాన్స్ అసోసియేషన్, లబ్బీపేట, విజయవాడ-10 కి తమ చిరునామా వ్రాసిన కవరు పంపాలి".

గంధర్వగాయకుడు ఘంటసాల

—దాసరి శారద

బాణోచ్ఛిష్టమిదం జగత్ అన్నట్లుగా నవ ఘంటసాల మృదు మధుర కంఠంలోంచి రాని తెనుగు పదం అంటూ లేదేమో. ఆయన ఇప్పటికి పదివేల పాటలు తన అమృతస్వరంతో దక్షిణావని—కాదు యావద్భారతావనిలో వయోభేదం లేకుండా సర్వులనూ రంజింప జేసిన గాయక చక్రవర్తి ఆయన.

శిశుర్వేత్తి, పశుర్వేత్తి, వేత్తి గాన రసం ఫణిః :— శిశువులనూ, పశువులనూ, పాములనూ రంజింప జేసే శక్తి ఒక్క సంగీతానికే ఉంది అని సంగీతదర్పణకారుడు చెప్పుకున్నాడు. పిల్లలకీ, యువజనులకీ, వయోజనులకీ ఎవరి పద్యాలు, భక్తి గీతాలు పాడి ఆనందడోలికలలో ఉయ్యాలలూగించిన మానవుడే మహనీయుడు!

గాయకుడు అటు సంగీతానికీ ఇటు సాహిత్యానికీ మధ్య వారధి లాంటివాడు. ముఖ్యంగా ఘంటసాల విషయంలో అది వర్తిస్తుంది. సాహిత్యం ఎక్కడా దెబ్బతినకుండా పద్యాన్ని ఎక్కడికి నిరిచి పాడాలో, ఏ విధమైన స్వరాగంలో ఆ రచనను మలచుకొంటే బావుంటుందో క్షుణ్ణంగా తెలిసికొన్న మహాశిల్పి ఘంటసాల వెంకటేశ్వరరావు. అప్పుడే ఘంటసాల బాణీ అంటూ ప్రచారంలోకి వచ్చింది. 1948 ప్రాంతంలో అనుకొంటాను—కరుణశ్రీగారి పద్యాలు కుంతీ కుమారి, పుష్పవిలాపం ఇంకా ఇతర పద్యాలు ఆ విధమైన బాణీతో ఆయన మధుర గళంలోంచి వెలువడి అటు కవికీ ఇటు గాయకునికీ అజరామరమైన కీర్తిని చేకూర్చిపెట్టాయి. తెలుగుమాట ఆ పద్యాలు వినని వారు, రానివారు బహుశః లేనేలేరేమో. పద్యం పాడితే కరిగిపోత పోసినట్లుంటుంది. కపిలవాయి రామనాథశాస్త్రిగారి ప్రభావం ఘంటసాల మీద ఉండటమే కారణం. శాస్త్రిగారు చదివినట్లుగా 'అచ్చు గుద్ది' నట్లుంటుంది— ఘంటసాల బాణీ.

కృష్ణాతీరాన జననమంది, బాల్యంలో బహు ఇడుములుపడి, విజయనగరంలో ఫిడేలు నాయుడుగారివద్ద శుశ్రూషచేసి విద్వాన్ పట్టా పొంది, ఆదిభట్ల నారాయణదాసు మొదలైనవారి ఆశీర్వాదాలు అందుకొన్నాడు. 1945 వ సంవత్సరం ఆయన జీవితంలో ఒకమలుపు తిప్పింది. అప్పుడేఆయన వివాహం పెదపులివర్రులో సముద్రాల రామానుజాచార్యులు గారితో పరిచయం, మద్రాసులో నాగయ్యగారి ఆదరణ, రజని గారి ప్రోత్సాహంతో రేడియో ప్రోగ్రాంలలో పాల్గొనడం— ఇత్యాది సోపానాలు ఎక్కి పుష్పగిరి పీఠాధిపతులచే 'గాయక సార్వభౌమ' బిరుదు సందిన ఘంటసాల ఇప్పుడు బహాదూరన్న బాటసారి—మనకందని దూరం వెళ్లిపోయాడు. అందుకే తను కమ్మగా పాడు కొన్నాడు ఒకప్పుడు— 'జగమేమాయా, బ్రతుకే మాయా,' అని

1973 పోతూపోతూ కారెక్టర్ యాక్టర్లు నాగయ్యగార్ని తీసికొనిపోతే, 74 వచ్చీరావడంతోటే గాయకుడు ఘంటసాలను కొంది. తనలో ఐక్యం చేసికొంది. కాలధర్మం అంతేగా మరి. ఆయన భౌతిక కాయం పంచభూతాల్లో కలిసిపోయినా ఆయన గాత్రం తరతరాలకూ వినిపిస్తూనే ఉంటుంది. తనకు ఇష్టదైవం అయినఆ 'ఏడు కొండల స్వామి'ని ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుతూ నేను చంద్రునికో నూలుపోగన్నట్లు వారికి ఒక గీతం నివేదించు కొంటున్నాను.

ముప్పదేడులు మను ముప్పొద్దులానంద
పెట్టి అసురలోక పెట్టె తీపి
సురలకు వినిపింప సురలోకమేగితే
గానరత్నమయ్య ఘంటసాల.

పట్టిగాజులు ఈస్ట్‌మన్ కలర్

కృష్ణ, ఆదుర్తి సుబ్బారావు దర్శకత్వంలో రవికళామందిర్ నిర్మిస్తున్న ఈస్ట్‌మన్‌కలర్ చిత్రం "పట్టిగాజులు"లో ,"గాజులవాడు" బత్తుడు గా ఆంధ్ర ప్రేక్షకుల ముందు ప్రత్యక్షం కాబోతున్నాడు.

"పట్టిగాజులు" చిత్రం మార్చి నాలుగవ తేదీన విజయట గార్డెన్స్‌లో పి.సుశీల. ఎస్పీ. బాలసుబ్రహ్మణ్యం పాడిన యుగళ గీతాన్ని రికార్డింగ్ చేసి మార్చి పదకొండు నుండి మసనదాను పరిసర ప్రాంతాలలో జరిగే ఔట్‌డోర్ షూటింగ్‌లో కథానాయికా నాయకుల మీద ఈ గీతాన్ని చిత్రీకరించటంతో ఆరంభమవుతుంది.

కృష్ణ, అంజలీదేవి, రాజబాబు, కాంతారావు, సాక్షిరంగారావు, సూర్యకాంతం, పుష్పకుమారి మొదలగు వారు ప్రధాన పాత్రలు ధరిస్తున్న ఈ చిత్రంలో 'జరీనా' అనే సరికొత్త తారను నాయిక పాత్రలో పరిచయం చేస్తున్నారు.

మాటలు సత్యానంద్, పాటలు ఆత్రేయ, కెమెరా రామకృష్ణారావ్, సంగీతం కె.వి. మహదేవన్, ఆర్ట్. తోట, ఎడిటింగ్. ఆదుర్తి హరనాద్.

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు, నిర్మాతలు: ఆదుర్తి భాస్కరరావు, ఎల్.ఎస్. ప్రసాద్, విడుదల: శ్రీఫిలింస్.



కాల్గేట్ టూత్ పౌడర్‌తో మీ చిగుళ్ళను, పళ్ళను కాపాడుకోండి. చెడుశ్వాసను కూడా అరికట్టండి

మీ కుటుంబంకొరకు ఎకానమీ సైజ్ కాల్గేట్ టూత్ పౌడర్ నేడే కొనండి. ఒక డబ్బా నెలల తరబడివస్తుంది. దాని చల్లని, ఉల్లాసకరమైన రుచిని మీరెంతో మెచ్చుకుంటారు!

TP.G.22 T7

కొబ్బరి నూనె

రుచికరమైన, పుష్టికరమైన ఆహారమును తయారు చేయుటకు అనువైనది. జుట్టు ఒత్తుగా, మెత్తగా ఎదుగుటకు తోడ్పడును. శుద్ధమైనది. ఆరోగ్యకరమైనది. అనేక సంవత్సరములుగా పేరుపొందినది. వివిధమైన ప్యాకింగులలో లభిస్తున్నది.

తయారుచేసినవారు: V.V. ధనుష్కోడి నాడార్ అండ్ సన్స్ తూత్తుకుడి-1

చిత్రసమీక్ష

'గుండెలుతీసిన మొనగాడు'లో కాంతారావు, జ్యోతిలక్ష్మి

గుండెలుతీసిన మొనగాడు

చాలాకాలానికి నటుడు కాంతారావు ఈస్ట్‌మన్ కలర్‌లో భారీ ఎత్తున సమర్పించిన చిత్రం ఇది.

ఇందులో విషయం పటమటలు క్రైం, స్టంట్ చిత్రాల కోవకు చెందినదే అయినా వరసహాల్పుతమైన కన్నప్ప ఫోటోగ్రఫీ, సహోజ్జ్వలమైన లొకేషన్స్, అగ్రశ్రేణి నటీనటుల ప్రతిభ — చక్కటి ఆకర్షణీయమైన చిత్రంగా రూపొందడానికి కారణమైనాయి.

హీరో కాంతారావు నటనా వైదుష్యాన్ని జ్యోతిలక్ష్మి అందచందాలను, ఫైటింగ్స్‌ను చిత్రంలో మరొకసారి చూస్తాము. నాగభూషణం, సత్యనారాయణ, పద్మనాభం, ప్రభాకరరెడ్డి, చంద్రమోహన్, త్యాగరాజు, జయకుమారి— రావికొండలరావు, రాజసులోచన అందరూకూడా చాలాబాగా నటించారు.

చివరవరకూ ఏం జరుగుతుందో అన్న ఉత్కంఠం కలిగడంలోనూ, మంచి టెంపోతో చిత్రం నడుస్తుంది. ఇంగ్లీషు చిత్రం చూస్తున్నట్టనిపిస్తుంది. వేటూరి మాటలు, సత్యం సంగీతం చక్రవర్తి దర్శకత్వంలో తయారైన ఈ చిత్రం క్రైం చిత్రాభిమానులకు ఎంతగానో నచ్చుతుంది. పైటింగు హత్యలు, థ్రిల్లింగ్ సన్నివేశాలు — అన్నీ ఉన్నాయి. 'ఎ' సర్టిఫికెట్ పొందిన చిత్రం. భారీ వ్యయ ప్రయాసలతో నిర్మించబడిన ఈ ఆకర్షణీయమైన చిత్రాన్ని శ్రీ బాలాజీ వారు విడుదల చేశారు.

'ఆరోప్'లో సైరాబాను

అమ్మాయి పెళ్లి

భర్త లాయరు, భార్యడాక్టరు. ఇద్దరూ సంపాదిస్తున్నారు. అన్యోన్యంగా ఉండే దంపతులు. చదువుకునే పిల్లలున్నారు. వారిలో పెళ్లికెదిగొచ్చిన పిల్లకూడాఉంది. పిల్ల పెళ్లి విషయంలో భార్యాభర్తలమధ్య అభిప్రాయ భేదాలువచ్చాయి. ఒకరిపై ఒకరు పంతంతో వ్యవహారం చాలాదూరంవెళ్లింది. చివరకు విడాకుల దాకావచ్చింది. తల్లిదండ్రుల అవివేకం వల్ల పిల్లలు నలిగిపోయారు.కాని ఆ పిల్లలేఒక చిన్న'మెలో డ్రామా' ఆడి,తల్లిదండ్రులు ఏకం అయ్యేటట్లుచేశారు.

పద్మశ్రీ భానుమతిచిత్రంఇది. అనే, పద్మశ్రీ ఎన్.టి. రామారావు చాలాకాలానికి మళ్లీ కలిసినటించిన చిత్రం. సహజంగానే భానుమతి సంగీతం, మాటల విరుపులు,చెణుకులు, అన్నీ ఈచిత్రంలోనూ ఉన్నాయి. హాస్యం, వ్యంగ్యంఎక్కువే. హాస్యగా ఉండే ఫామిలీడ్రామా. చిత్రంలోఇంకా లత,చంద్రమోహన్, పద్మనాభం, ఛాయాదేవి, గుమ్మడి, నవతరం నటుడు శ్రీకాంత రావికొండలరావు, రాధాకుమారిమున్నగువారున్నారు. పూర్ణావారు విడుదల చేసిన చిత్రంఇది.

— రెంటాల

'అమ్మాయి పెళ్ళి'లో ఎన్. టి. రామారావు, భానుమతి

ఆరోప్

వారపత్రిక సంపాదకుడు సుభాష్, లాయరు కవి రవి స్కూల్ టీచరు అరుణ — ఈ ముగ్గురూ స్నేహితులు, రవి అరుణను ప్రేమిస్తే, అరుణ సుభాష్‌ను ప్రేమించింది.

అక్రమాలు సాగించే గిరిధర్‌లాల్ వీరు [illegible] పాలవుతారు. తారకి ఒక హత్యానేరం సుభాష్‌పై పడింది. అతను నిర్దోషి అని రుజువు చేయడం, రవి తన ప్రాణాలు అర్పించి, అరుణను సుభాష్‌ను కాపాడడం పతాక సన్నివేశం.

వినోద్‌ఖన్నా, వినోద్ మెహ్రా, సైరాబాను రెహమాన్, బిందు భరతభూషణ్, పెయింటాల్ కేష్టోముఖర్జీ జానీవాకర్ ప్రధానపాత్రలు పోషించారు. క్లైమాక్స్‌లో చిత్రం కొంత గ్రిప్పింగ్‌గా ఉంది. దర్శక, నిర్మాత ఆత్మారామ్ సమర్పించిన రంగుల చిత్రం ఇది. శ్రీ విజయలక్ష్మీ ఫిలింస్‌వారు విడుదల చేశారు.



విజ్ఞానవీధి

ఇండికేటర్

కావలసినవి:

బీట్ రూట్‌ముక్కలు, నీరు, పెనము, ఉష్ణము, మంచినీళ్లగ్లాసు.

చేయవలసిన పని:

పెనంలో లేదా గిన్నెలో సగంగ్లాసెడు నీళ్లుపొయ్యండి. అందులో మూడు, నాలుగు బీట్‌రూట్‌ముక్కలు వెయ్యండి. అయిదు నిమిషాలసేపు వాటిని పొయ్యిమీదపెట్టి వేడి చెయ్యండి. ఎర్రటి ద్రవపదార్థం చల్లారిన తరవాత, ఆదికొంచెంగ్లాసులో పొయ్యండి. దాంతో వివిధ పదార్థాలను, అవి ఆమ్లములో లేక క్షారములో పరీక్షించండి.

క్షారమును కలిపినట్లయితే ద్రవపదార్థపురంగు పసుపుపచ్చ, ఆకుపచ్చకలిసినరంగులోకి కాని, నీరు కావిరంగులోకిగాని మారుతుంది నిమ్మరసంలాంటి ఆమ్లములు కలిపినట్టయితే ద్రవపదార్థపురంగు మరింత ఎరుపు రంగులోకి మారిపోతుంది.

ఎందుచేత?

ఇండికేటర్లు మొక్కలనుంచి వచ్చిన సహజవర్ణములు గలవి ఆమ్లములు లేదా క్షారములవల్ల వీటిరంగు మారుతూ ఉంటుంది.

లేబరేటరీలో మామూలుగా వాడే ఇండికేటరు లిట్మస్. ఎర్రటి కేబేజీరసంతో కూడా ఇండికేటర్‌ను తయారు చేయవచ్చు.

—బాబ్ బ్రౌన్

అదృష్టాన్ని మీవైపు మొగ్గనివ్వండి

కరగం — తమిళనాడులో సుప్రసిద్ధమైన ఒక జానపద నృత్యం.

తమిళనాడు రాఫిల్ టిక్కెట్లు కొనండి

మొదటి బహుమతి

Rs. 1,00,000 (ఒక్కొక్క సిరీస్‌కు)

మొదటి బహుమతి, రెండవ బహుమతులకు గెలుపొందిన టిక్కెట్ల ముందు, వెనుక టిక్కెట్లకు కన్సోలేషన్ బహుమతులు, మరియు ఆకర్షణీయమైన అనేక ఇతర బహుమతులు!

ఒక రూపాయి పెట్టుబడి పెట్టండి

64 వ డ్రా తేదీ:

28—3—74

టిక్కెట్టు ఖరీదు రు. 1/- మాత్రమే.



డైరెక్టర్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ పబ్లిక్ రిలేషన్స్, తమిళనాడు ప్రభుత్వం, మద్రాసు— 600009 చే జారీచేయబడినది.

ఉత్తర ప్రత్యుత్తరములన్నీ డైరెక్టర్ ఆఫ్ స్మాల్ సేవింగ్స్ (రాఫిల్), మద్రాసు— 600002 తోనే జరుపవలెను.

లక్ష రూపాయలు గెలవండి.

ఉగాది వరకు మాత్రమే!

	మామూలుధర	తగ్గింపుధర
టెరికాట్ షర్టింగ్ బిట్ (10 వర్లకు)	రు. 24/-	రు. 18/-
100% పాలిస్టర్ పాంట్ బిట్ (12 వర్లకు)	రు. 40/-	రు. 30/-
100% గౌలియర్ టెరీన్ పాంట్ బిట్ (12 వర్లకు)	రు. 55/-	రు. 45/-
ఇంపోర్టెడ్ జార్జెట్ చీర (16 వర్లకు)	రు. 75/-	రు. 55/-
నైలాన్ ఎంబ్రాయిడరీ చీర	రు. 130/-	రు. 110/-

25% SAVE

శ్రీ కృష్ణాషోరూమ్ ఫోన్: 74476

వస్త్రలత ఎదుట, స్టేట్‌బ్యాంక్ ప్రక్కన, విజయవాడ-1

ఆంధ్రప్రదేశ్ ప్రత్తి పండించు రైతులకు

మంచి అవకాశము

మీ ప్రత్తిపంటను తెగుళ్లనుండి కాపాడుకొనుటకు సస్యరక్షణ పరికరములు



ఆస్పీ బోలో మిస్ట్ బ్లోయరు కమ్ డస్టర్లు   హోరియంట్ హాండ్ రోటరీ డస్టర్లు

మరియు అన్నిరకముల సస్యరక్షణ మందులు

(పొడి—ద్రవముల రూపములో)

ఈ తరుణంలో మీరు వీటిని నిల్వచేసికొనుట మంచిది. సీజను ప్రారంభమైన తర్వాత యివి దొరుకుట కష్టతరమని రైతు సోదరులందరికి అనుభవైకవేద్యమే గదా? గనుక త్వరపడి సంప్రతించండి.

శ్రీ రామా కార్పొరేషన్

పి. బి. నెం.303, ఫోన్ 74428—29, ఏలూరురోడ్డు, విజయవాడ—2.

స్టాల్ నెం. 11 లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్. ఫోన్ 38189.

40/30, పార్కు రోడ్డు, కర్నూలు, ఫోన్: 765.

రొఖ్ఖం, ఇతర బహుమతులు

ఆలిండియా పాప్యులారిటీ పోటీలో గెలవండి

మొదటి బహుమతి రు. 2000 రొఖ్ఖం.

4	9	8
11	7	3
6	5	10

2వ బహుమతి (200 లేదా అంతకు మించి) డీలక్సు 3 బ్యాండ్ ఆల్ వరల్డు హై-పి జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్ రు. 270 3వ బహుమతి (300 లేదా అంతకు మించి) 3 బ్యాండ్ ఆల్ వరల్డ్ నేషనల్ ట్రాన్సిస్టర్ ధర రు. 250.

మాదిరి మొత్తం 21

ఎంట్రీ ఫీ లేదు! మీరు బహుమతి గెలిచితీరాలి

మీరు చెయ్యవలసినది

4 (నాల్గు) నుంచి 12 (పన్నెండు) వరకు గల అంకెలను పై ఖాళీ గడులలో నిలువు, అడ్డం, మూలల ఎటుకూడినా 24 (ఇరవై నాలుగు) వచ్చునట్లు ఒక అంకె ఒకేసారి వాడుతూ వెయ్యాలి.

ఆఖరు పోస్టింగ్ తేదీ: 6—4—74.   ఫలితం తేదీ: 8—4—74.

(1) దిదుబాట్లు తుడుపులు అంగీకరించబడవు. (2) ప్రమోటర్ల నిర్ణయమే తుది నిర్ణయము. అదే ఖాయమైనది. చట్టబద్ధమైనది. పోటీకి ముఖ్యమైన షరతు (3) రైటు అఫీషియల్లు సొల్యూషన్‌నుబట్టే నిర్ణయించబడును. మూడవ, రెండవ బహుమతులకు రొక్కం ఇవ్వబడదు. (4) మొదటి బహుమతి (1) అఫీషియల్లు సీల్డు సొల్యూషన్ (ఏ) తో సమానంగా వున్నదానికివ్వబడును. (5) రెండవ బహుమ (200 లేదా అంతకు పైన సీల్డు సొల్యూషన్ బి తో సమంగా వున్నదానికివ్వబడును. మూడవ బహుమతి 3 వందలు అఫీషియల్ రిజల్టు (ఏ) మరియు (బి) లో ఏ దానితోనైనా ఏ అంకెతోనైనా ఎక్కడైనా సమంగా వుంటే ఇవ్వబడును. (7) విజేతలు తాము గెలుచుకొన్న బహుమతులకు పోస్టేజి ప్యాకింగ్ రైల్వే ఖర్చులు చెల్లించవలెను. (8) 2,3 బహుమతులు గెలుచుకొన్న వారు ట్రాన్సిస్టర్ ఖరీదులో సగం చెల్లించవలెను. (9) ఫలితం ఎక్స్‌ప్రెస్ డెలివరీ పొందుటకు 40 పైసల పోస్టల్ స్టాంపులు పంపవలెను. (10) ముద్రించిన రిఫరెన్సు కటింగ్ లేదా రూలు కాపీ అచ్చు వెయ్యకూడదు. (11) రైటు జవాబులు (1వ బహుమతి) ఒకటి మించి ఎక్కువవున్నాయంటే బహుమతి సొమ్ము సమంగా పంచబడును.

DIRECTOR CONTEST

35-B, Krishna Cloth Market, Chandini Chowk, Delhi-6.



సిల్వర్ ప్రిన్స్

చేసిన వాగ్దానాలను నిలబెట్టుకొనే బ్లేడ్...

నున్నని, శుభ్రమైన క్షౌరాలను సమకూర్చే బ్లేడ్

సిల్వర్ ప్రిన్స్-క్షౌరం చేసుకొన్నప్రతిసారి ఆనందానుభూతినిచ్చేందుకు

సిల్వర్‌ప్రిన్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్లేడ్‌తో శుభ్రమైన, నున్నని క్షౌరాలు వీలవుతాయి. ప్రతి సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్ పురోగమించిన భారత దేశ సాంకేతిక విజ్ఞానంతో, దిగుమతి చేయబడిన స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడుతుంది. ఈ కారణాలవల్ల క్షౌరం చేసుకొనేటప్పుడు మీకు అపూర్వమైన ఆనందానుభూతి కలుగుతుంది. సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్‌తో క్షౌరం గొప్పహాయినిస్తుంది

SILVER PRINCE

రెట్టింపు మేరకు కంట్రోలు వస్త్రాల ఉత్పత్తికి చర్యలు

నూతనవిధానంపై త్వరలోనే ప్రకటన: లోక్‌సభలో వాణిజ్యమంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 16: త్వరలో ప్రకటించనున్న నూతన సమగ్ర టెక్స్‌టైల్ విధానం క్రింద కంట్రోలు వస్త్రాల ఉత్పత్తిని నూటికి నూరుశాతం హెచ్చించాలని నిర్దేశించినట్లు వాణిజ్య మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ నేడు లోక్‌సభలో వెల్లడించారు.

పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వశాఖతో ప్రస్తుతం వాణిజ్య మంత్రిత్వ శాఖ చర్చలు జరుపుతున్నట్లు ఈ నూతన విధానంలోని ముఖ్యాంశాలను గురించి శ్రీ చటోపాధ్యాయ వివరించారు.

శ్రీ డి. డి. దేశాయ్ అడిగిన ప్రశ్నకు వాణిజ్యమంత్రి శ్రీ చటోపాధ్యాయ సమాధానమిస్తూ, నూతనవిధానం క్రింద, నిర్ణీత లక్ష్యంమేరకు ఉత్పత్తిని సాధించాలని నియమాన్ని ఉల్లంఘించిన వారికి విధించే జరిమానాలను హెచ్చించడం జరుగగలదని, జరిమానా హెచ్చింపు నూటికి నూరు శాతం వుండవచ్చునని పెచ్చరించారు.

కంట్రోలువస్త్రాల ఉత్పత్తిని ప్రస్తుత 40 కోట్ల చదరపుమీటర్ల నుంచి 80 కోట్ల చదరపుమీటర్లకు హెచ్చించాలని సంకల్పించినట్లు మంత్రి తెలియజేశారు.

పంపిణీయంత్రాంగాన్ని కూడా విస్తృత పరచడానికి కృషిజరగగలదని ఆయన చెప్పారు.

కొన్ని అంశాలను గురించి ఇంకా పారిశ్రామికాభివృద్ధి మంత్రిత్వ శాఖతో చర్చించి, నిర్ణయించవలసివున్న దృష్ట్యా, నూతనవిధానాన్ని నిర్దిష్ట గడువులో ప్రకటించడం సాధ్యం కాదని ఆయన అన్నారు.

"ప్రస్తుతం కంట్రోలు వస్త్రాలఉత్పత్తి మొత్తం వస్త్రాల ఉత్పత్తిలో పన్నెండున్నర శాతం మేరకు జరుగుతున్నది. దీనినిహెచ్చించడంతోపాటు, సమాజంలోని పేదవర్గాలవారి అవసరాలను తీర్చడానికి మరికొన్ని రకాలవస్త్రాలను కంట్రోలు తరగతి క్రిందకు తేవాలని సంకల్పించడం జరిగింది" అని శ్రీ చటోపాధ్యాయ వివరించారు.

కంట్రోలు వస్త్రాల పంపిణీలో లోటుపాట్లు వుండక పోలేదని ఆయన అంగీకరించారు.

కంట్రోలు వస్త్రాల పంపిణీ మరింత సమర్థవంతంగా జరగడానికి వీలుగా, పంపిణీ యంత్రాంగాన్ని పటిష్ఠం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి అన్నారు.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వంతో కేంద్రం ఉత్తరప్రత్యుత్తరాలు జరుపుతున్నట్లు శ్రీ చటోపాధ్యాయ తెలియజేశారు.

హరిజనులకు ఇండ్లసలాల పంపిణీ పథకం

ఏప్రిల్ 1 నుండి క్రాష్ కార్యక్రమం ద్వారా అమలు

విజయవాడ (?), మార్చి 16: ఏప్రిల్ 1వ తేదీనుండి గిరిజనులకు, హరిజనులకు ఇండ్ల స్థలాలను మంజూరుచేసే కార్యక్రమాన్ని కూడా "క్రష్" కార్యక్రమంలో ప్రభుత్వం చేరుస్తున్నట్లు మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి ఇక్కడ తెలియచేశారు. ఇందుకోసం ప్రభుత్వం భూమిని సేకరిస్తుందనీ దళితజాతులకు ఆశ్రయాలను కలుగచేస్తుందనీ ఆమె అన్నారు. గిరిజన మహిళా మండలి ఏర్పాటు చేసినవారు ఉత్పత్తి కేంద్రాన్ని యూవాదివాడలో మంత్రి ప్రారంభించారు. (పి. టి. ఐ.)

నిజామాబాద్ జిల్లాలో అక్రమరవాణాదార్లపై పోలీసు కాల్పులు

హైదరాబాద్, మార్చి 15: నిజామాబాద్ జిల్లాలోని అంతపూర్ గ్రామం సమీపంలో ఒక అక్రమ రవాణాదార్లముఠాపై పోలీసులు నిన్న కాల్పులు జరిపినట్లు ఇక్కడి పోలీసు కార్యాలయానికి వార్త అందినది.

కాల్పులలో ఎవరికీ గాయాలు తగలలేదు.

సుమారు 100 మంది 25 ఒంటెలపై బియ్యాన్ని తీసుకుపోతుండగా పోలీసులు వారిని ఆపడానికి ప్రయత్నించారు. అక్రమ రవాణాదార్లు పోలీసులపై రాళ్ళు విసరడంతో ఆత్మరక్షణార్థం పోలీసులు కాల్పులు జరిపినట్లు తెలుస్తున్నది.

పాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 16: మార్చి 19న జరగనున్న పాత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం వాయిదా పడింది.

పాత కాంగ్రెస్-నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ అహమ్మదాబాదులో నిరవధిక నిరాహార దీక్ష సాగిస్తున్న కారణంగా ఈ సమావేశం వాయిదా పడింది.

ఇటీవల ఉత్తరప్రదేశ్, ఒరిస్సా ఎన్నికల గురించి ఈ సమావేశం చర్చించ నున్నందున ఇట్టి ముఖ్యసమావేశానికి శ్రీ దేశాయ్ హాజరు కావడం అవసరమని, అదీగాక ఉద్రిక్త వాతావరణంలో సమావేశం జరగడం వాంఛనీయం కాదని పార్టీ అధ్యక్షుడు శ్రీ అశోక్‌మెహతా భావించి, సమావేశాన్ని వాయిదా వేయాలని కామరాజుకు, శ్రీ నిజలింగప్పకుసూచించినట్లు తెలుస్తున్నది.

మాల్దీవుల సందర్శనకు ప్రధానికి ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 16: మాల్దీవులను సందర్శించవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని మాల్దీవుల ప్రధాని శ్రీ అహమ్మద్ జాకీ ఆహ్వానించారు. ఆయన స్వదేశంలో ఒక వారం అధికార పర్యటన జరిపిన అనంతరం శ్రీమతి గాంధీని ఆహ్వానించారు. భారత ప్రధాని మాల్దీవుల పర్యటన సందర్శనకు తేదీ త్వరలో నిర్ణయిస్తారు.

తిరుపతికి అధికసంఖ్యలో యాత్రికుల రాక

ధరల పెరుగుదల

తిరుపతి, మార్చి 16: అధిక సంఖ్యలో యాత్రికులు రావడంవలనా, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగటంవలన, తిరుపతి పౌరుల జీవితం దుర్భరంగా ఉన్నది.

తిరుమలలోనైనా, తిరుచానూరులోనూ ఎక్కువగా వివాహాలు జరిగాయి. దాంతో కూరగాయల ధరలు పెరిగాయి.

శ్రీ వేంకటేశ్వరస్వామి సన్నిధిలో వివాహాలు చేయడానికి ముహూర్తం అక్కర్లేదు. అక్కడ ప్రతినిమిషం కూడా శుభప్రదమైనదే.

అధికారం లేని గైడ్లకు సొమ్ము ఇచ్చి సామాను క్యూలను దాటి దైవదర్శనం చేసుకునే వారిసంఖ్య పెరిగినందువల్ల అసలు క్యూలు కదలడంలేదు.

అల్యూమినియం దిగుమతికై త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 16: దేశంలో ప్రస్తుతం ఉన్న అల్యూమినియం కొరతను ఎదుర్కోవడానికి 10 వేల టన్నుల అల్యూమినియంను దిగుమతి చేసే విషయంపై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుంది.

ఖనిజాలు, లోహాలు వాణిజ్య సంస్థ ఈ లోహాన్ని దిగుమతి చేసుకోడానికి వీలు లేనందున ప్రభుత్వం ఈ చర్య తీసుకున్నదని వాణిజ్యశాఖ డిప్యూటీమంత్రి శ్రీ ఏ. సి. జార్జి లోక్‌సభలో నిన్న శ్రీ రామవతార్ శాస్త్రికి చెప్పారు.

విద్యుచ్ఛక్తి కొరత కారణంగా అల్యూమినియంకు కొరత ఏర్పడడం ఇదే మొదటి సారి అని ఆయన అన్నారు.

22న శాసనసభకు ప్రభుత్వోద్యోగుల ఊరేగింపు

హైదరాబాద్, మార్చి 16: ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. ఒ. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావును తిరిగి పనిలోకి తీసుకోవాలని, ధరలను తగ్గించాలని, ఆత్యవసర వస్తువులను చౌక ధరలకు సరఫరా చేయాలని, వేతనాలను సవరించాలని, గుంటూరు, విజయవాడలోని ఉద్యోగులకు ఇంటిఅద్దె అలవెన్సు ఇవ్వాలని కోరుతూ ప్రభుత్వ ఉద్యోగులు మార్చి 22 శాసనసభకు ఊరేగింపు జరుపుతారు.

గుంటూరులో జరిగే రాష్ట్ర ఎన్.జి.ఒ.ల కార్యవర్గ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నారు.

ఆంధ్ర జిల్లాలకు, హైదరాబాద్ నగరానికి చెందినవేలాది మందిఉద్యోగులు ఒకపిటిషన్‌ను సమర్పించడానికి శాసనసభకు ఊరేగింపు జరుపుతారని సంఘం అధ్యక్షుడు శ్రీ రామకృష్ణారావు ఒక ప్రకటనలో నిన్న తెలియజేశారు. ఇంత వరకు 60 వేల మంది సంతకాలు సేకరించబడినట్లు పిటిషన్ సమర్పించే సమయానికి లక్ష సంతకాలు సేకరించ వచ్చునని ఆయన భావిస్తున్నారు.

కోరికలను ఆమోదించనిపక్షంలో ప్రత్యక్ష చర్య తీసుకోవడానికి తయారు కావలసిందిగా సంఘానికి చెందిన వివిధ విభాగాలకు సూచించడం జరిగిందని ఆయన చెప్పారు.

తిరుపతి-పుదుచ్చేరీ బస్సు సర్వీస్

నెలాఖరునుండి ప్రారంభం

హైదరాబాద్, మార్చి 14: తిరుపతి—పుదుచ్చేరీల మధ్య మార్చి నెలాఖరు నుండి బస్సు సర్వీసు ప్రారంభమవుతుంది.

ఈ రూట్‌లో మొత్తం మూడు బస్సులు తిరుగుతాయి.

ఒక బస్సు సర్వీస్‌ను ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా సంస్థ నిర్వహిస్తుంది. మిగిలిన రెండు సర్వీసులను తమిళనాడు, పాండిచ్చేరి నిర్వహిస్తాయి.

ఆర్. టి. సి. డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ ఎం. పి. వి. అనంతు యీ విషయం ఇక్కడ ప్రకటించారు.

తిరుపతి ఎక్స్‌ప్రెస్సుకు అదనపు బోగీలు

హైదరాబాద్, మార్చి 15: విజయవాడ—తిరుపతి (తిరుమల) ఎక్స్‌ప్రెస్‌కు 20వ తేదీనుండి అదనంగా త్రిటయర్ స్లీపర్‌కోచ్ తగిలిస్తారు. అదే విధంగా 21వ తేదీన తిరుపతిలో బయలుదేరే ఈ ఎక్స్‌ప్రెస్‌కు అదనపు కోచ్ వుంటుంది.

గోల్కొండ ఎక్స్‌ప్రెస్‌లో హైదరాబాద్, సికిందరాబాద్‌ల నుండి తిరుపతి వెళ్లే ప్రయాణీకులకు యీ అదనపు సౌకర్యంవుంటుంది. వీరు విజయవాడలో యీ రైలు మార్తారు.

సురాజ్‌మల్స్

నాణ్యమైన వజ్రాలు

గ్యారంటీయైన

22 క్యారట్

బంగారు నగలు

313, నేతాజీ రోడ్, మద్రాసు-1.

కేంద్ర కార్మిక విద్యా సంస్థ

కార్మికసంఘాలవారు స్వయంగా కార్మిక విద్యా కార్యక్రమములను ఏర్పాటు చేసుకొనుటకై తెలిపిన షరతులమీద గ్రాంటులను ఏర్పాటు చేయుచున్నది. ఈ సంస్థ అనుమతించు వివిధ కార్మిక విద్యా కార్యక్రమములలో 1 నుంచి 14 రోజులకాలపరిమితిగలఫుల్‌టైమ్, పార్ట్‌టైమ్, రెసిడెన్షియల్, నాన్‌రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమములు గలవు. కార్యక్రమములో పాల్గొను వ్యక్తుల సంఖ్యనుబట్టి, కార్యక్రమ కాలపరిమితినిబట్టి యీ గ్రాంటులు యివ్వబడును.

ఈ గ్రాంటులను వినియోగించుకొనుటకు కార్మిక సంఘాల వారు ఉత్సాహంతో ముందుకు రావాలని ఈ సంస్థ అభిలషిస్తున్నది.

పూర్తి వివరములకు నాగపూరులో నున్న కేంద్రకార్మిక విద్యాసంస్థ డైరెక్టరుగారినిగానీ, లేక, మీ సమీపములో నున్న ప్రాంతీయకార్మికవిద్యా కేంద్రమునుగానీ సంప్రదించవచ్చును.

ఎన్నికల ఖర్చుకై రాజకీయ పార్టీలకు ప్రభుత్వ గ్రాంట్లు

శ్రీ వాజ్‌పాయ్ తీర్మానానికి లోక్‌సభ తిరస్కృతి

న్యూఢిల్లీ, మార్చి 16: ఎన్నికల ప్రయోజనార్థం వివిధ రాజకీయ పార్టీలకు ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేయాలని కోరుతూ శ్రీ ఎ.బి.వాజపేయ్ (జనసంఘ్) ప్రతిపాదించిన ఒక ప్రైవేట్ తీర్మానాన్ని లోక్‌సభ నేడు త్రోసిపుచ్చింది.

ఎన్నికలు సక్రమంగా, న్యాయంగా జరగడానికి ఉద్దేశించిన ఈ తీర్మానం పట్ల ప్రతిపక్షాలవారు విస్తృతంగా మద్దతువ్యక్తం చేశారు. కాని వాంచూ కమిటీ చేసిన సిఫార్సు భారతదేశ పరిస్థితులకు వర్తించదని మంత్రి శ్రీ నీతిరాజసింగ్ చెప్పారు. అటువంటి గ్రాంట్లను జపాన్, పశ్చిమజర్మనీలలో మంజూరు చేస్తున్నారు. కాని ఇండియాలో గుర్తించబడిన అఖిలభారత పక్షాలు ఏడు వున్నాయి. 19 రాష్ట్ర స్థాయి పార్టీలు, ప్రాంతీయ రాజకీయ సంస్థలు అనేకం వున్నాయి. వాటికి అయ్యే ఖర్చు చాలా ఎక్కువ. ఆ ఖర్చును ప్రభుత్వము భరించలేదని మంత్రి చెప్పారు.

ఒక ఎలక్షన్ కమిషనర్‌కన్నా ఎక్కువ మంది కమిషనర్లు వుండాలన్న సూచనను కూడా శ్రీ చౌదరి తిరస్కరించారు. దీనిమూలాన ఘర్షణ పెరుగుతుందని ఆయన అన్నారు. ఎన్నికల కార్యక్రమాలకు రేడియో ప్రసారాలవ్యవధి ఇవ్వడంపై ఒక అనధికార సంఘం ఏర్పాటుకు మంత్రి ప్రతిపక్షాలను ఆహ్వానించగా, శ్రీ వాజపేయి కాంగ్రెస్‌ను నిందించారు. అధికార యంత్రాంగాన్ని కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని పెక్కు మంది సభ్యులు చేసిన ఆరోపణను ఖండిస్తూ మంత్రి కొన్ని ప్రాంతాలలో అధికారులు ప్రతిపక్షాలపట్ల అనుకూలత వ్యక్తం చేశారని అన్నారు.

సక్రమంగా ఎన్నికలు జరగడానికి అనువైన పరిస్థితులు ఎన్నికల వివాదాల సత్వర పరిష్కారానికి ..., ప్రజా ప్రాతినిధ్య చట్టం సవరణలు పరిశీలనలో వున్నవని శ్రీ చౌదరి చెప్పారు.

కిరోసిన్ కొరత నివారణకు వంటబొగ్గు సరఫరా

లోక్‌సభలో సూచన

న్యూఢిల్లీ, మార్చి 15: పట్టణ ప్రాంతాలలో వంటబొగ్గు దొరికేటట్లు చూస్తే కిరోసిన్ కొరతను తొలగించవచ్చునని పెట్రోలియం, రసాయనాలశాఖ మంత్రి శ్రీ డి. కె. బారువా లోక్‌సభలో 14న తెలియచేశారు.

వివిధ రాష్ట్రాలలో కిరోసిన్ కొరతపై అరగంటసేపు జరిగిన చర్చలో శ్రీ బారువా సమాధానం చెబుతూ, పట్టణాలలో కిరోసిన్ ముఖ్యఇంధనంగా వాడబడుతున్నదని, కిరోసిన్ ఉత్పత్తిలో 15 శాతం ఒక్క బొంబాయి నగరానికి సరిపోతున్నదని చెప్పారు.

పట్టణ ప్రాంతాలలో వంటకు కిరోసిన్ బదులు వేరొక ఇంధనాన్ని లభ్యమయ్యేటట్లు చేయగలిగితే కిరోసిన్ కొరత సమస్య పరిష్కారం కాగలదని ఆయన అన్నారు.

రష్యా నుండి దిగుమతి చేయబడుతున్న కిరోసిన్ ఆలస్యంగా సరఫరా కానున్నందున ఈ కొరత ఏర్పడుతున్నదని శ్రీ బారువా తెలిపారు. కిరోసిన్ దిగుమతి మొత్తాన్ని 5 నుండి 10 లక్షల టన్నులకు పెంచారని కూడా ఆయన తెలియజేశారు.

మే, జూన్, జులై మాసాలలో రష్యా నుండి కిరోసిన్ దిగుమతి అయిన తరువాత కిరోసిన్ సరఫరా పెరుగుతుందని శ్రీ బారువా చెప్పారు.

భారతీయ కమ్యూనిస్టు పార్టీ సభ్యుడు శ్రీ జ్యోతిర్మయిబసు కిరోసిన్ చోరతనాన్ని ప్రోత్సహిస్తున్నారు. ఒరిస్సాలో ఎన్నికలు జరిగినప్పుడు ఆరాష్ట్రానికు ఎక్కువ మొత్తంలో కిరోసిన్ కేటాయించారని ఆయన ఆరోపించారు.

కేంద్ర కార్మిక విద్యా సంస్థ

ఈ క్రింది విషయములపై శులభ శైలిలో, సంస్కరింపబడిన, పెక్కు చక్కని ఉదాహరణలతో గూడిన కార్మికులకు ఆసక్తి కలిగించు చిన్నచిన్న పుస్తకములను ప్రచురించి యున్నది.

పాఠ్యపుస్తకములు: కార్మిక సంఘ ఆర్థిక వ్యవస్థ. కార్మిక సంఘ నిర్వాహణము. కార్మిక సంఘ సమావేశములు. అంతర్జాతీయకార్మిక కోద్యమము. మన స్థాయి నివారణపద్ధతి. వర్క్సు కమిటి సభ్యులకు సలహాలు. పరిశ్రమ యాజమాన్యంలో కార్మికులు పాల్గొనుట.

రిట్రెంచిమెంటు.

ఉత్పాదనాశక్తి.

కుటుంబ ఆదాయవ్యయపట్టిక.

సచిత్ర పుస్తకములు: కార్మిక సంఘంలో ఎందుకుచేరాలి? ప్రమాదములు నివారణ ఎందుకు?

ఒక్కొక్క పుస్తకము వెల: 15 పైసలు మాత్రమే.

పై పుస్తకములు కావలసిన వారు మీ ప్రాంతములోని కార్మిక విద్యా ప్రాంతీయ కేంద్రము రీజనల్ డైరెక్టరుగారినిగానీ, లేక, నాగపూరులో గల కేంద్ర కార్మిక విద్యాసంస్థ డైరెక్టరుగారినిగానీ సంప్రదించవచ్చును.

శ్రీ మోహన్ లకీ పాకెట్ టెస్టు పేపర్సు

7 వ, 10 వ తరగతి అన్ని సబ్జక్ట్సులకు గలవు

శ్రీ మోహన్ మినీ పాకెట్ గైడ్స్,

10 వ తరగతి, ఇంటర్‌మీడియట్‌కు గలవు

శ్రీ మోహన్ లకీ పాస్ కీలు

3, 4, 5, 6, 7, 8, 9, 10 వ, ఇంటర్‌మీడియట్‌కు గలవు.

శ్రీ మోహన్ వ్యాకరణ మందారము వెల: రు. 2—00

శ్రీ మోహన్ పాకెట్ డిక్షనరీ [ఇం—తె] వెల రు. 3—00

ఫోన్స్. షాప్. 61403: ఇల్లు 61204.

శ్రీ మోహన్ బుక్ డిపో, విజయవాడ-1

SUVARNA

తులసీ రామాయణము

(కొంగ్రొత్త మెరుగులతో ద్వితీయ ముద్రణము)

తులసీదాసు రామచరితమానసానికి విఖ్యాతాస్కర శ్రీ దినవహి సత్యనారాయణగారి చక్కని సరియైన తెలుగు వచనము. శ్రీరామనవమికి విడుదల. 1/8 డెమ్మీ—గ్లేజు కాగితం — క్యాలికో బైండు — పవిత్రం — సుమారు 800 పుటలు. వెల రు. 25—. 31—3—74 లోగా సొమ్ము పంపిన వారికి రు. 20— మాత్రమే. పోస్టేజి అదనం. ఉత్తర ప్రత్యుత్తరాలు:

దినవహి సత్యనారాయణ,

సౌభాగ్యకుటీర్-శ్రీరామనగర్-రాజమండ్రి-533101

"గ్రాండ్ బేసిక్ స్లాగ్"కు

డిస్ట్రిబ్యూటర్లు కావలెను

ఒరిస్సా, ఆంధ్ర, మధ్యప్రదేశ్ జిల్లాలలోని ఆమ్లసార ప్రదేశములలో ఫాస్ఫేట్ ఉత్పత్తికి సాధనము. నేలను తదనుగుణంగా సరిచేయునది (Soil Conditioner). ఆర్థిక స్తోమత, వ్యవసాయోత్పత్తుల వ్యాపారంలో పూర్వానుభవం, ఆసక్తి కల పార్టీలు సంప్రదించవచ్చు.

ప్రాజెక్టు డైరెక్టర్,

స్లాగ్ ప్రాజెక్టు

ఎక్సేవియర్ లేబర్ రిలేషన్స్ ఇన్‌స్టిట్యూట్

జంషెడ్‌పూర్

దీర్ఘకాలం పనిచేయునవి విద్యుచ్ఛక్తి వాడకం తక్కువైనవి

సాఫీగా విశ్వాసంగా పనిచేస్తాయి. నిర్వహణ ఖర్చు స్వల్పం ఒక సంవత్సరం గ్యారంటీ.



చెరుకు క్రషర్లు

హాజరు స్టాకునుంచి లభిస్తున్నాయి.

వివరములకు:

బాలగణేశర్

ఫౌండ్రి అండ్ ఇంజనీరింగ్ వర్క్సు

గుడియాత్తం (తమిళనాడు)

ఫోన్: 187.

వినికిడి సమస్యా



మీ చెవుడుకు తగిన తాజా ఆర్పి—ఒటికన్ ట్రాన్సిస్టరైజ్డ్ వినికిడి సాధనం ఉచిత ప్రదర్శనకు, ఉచిత సలహాకు మా వినికిడి సాధనాల సలహాదారును సంప్రదించండి.

వేర్వేరు రకాల వినికిడి సాధనాలు కలవు. మీకు కావలసినవాటికి ఆయన ద్వారా ఆర్డరు బుక్‌చెయ్యవచ్చు.

సంప్రదింపు వేళలు: ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 1 గం.

మధ్యాహ్నం 2 గం. నుంచి సాయంత్రం 6 గం.

చివరి రోజు ప్రతిచోటా మధ్యాహ్నం 1 గంటవరకు మాత్రమే.

విశాఖపట్నం లాడ్జి బృందావన్, డాబాగార్డెన్ మార్చి 20, 21

HEARING AID CENTRE

Post Box No. 9122, BOMBAY-400025.

Brranch: 13/5, Sivagnanam Road, Pondy Bazaar, T. Nagar, MADRAS-600017.

CHARI

లోకసత్త చదవండి

అనన్య సామాన్యమైన ప్రచారంకల

మరాఠీ దిన పత్రిక

ఈసన్

వారి

బుల్‌డోజర్స్,

క్రేన్స్

(75 టన్నుల వరకు ఎత్తగలవి

డంపర్స్



స్వల్ప/దీర్ఘకాల పద్ధతుల మీద

(అరువుగా) ఇస్తుంది.

అనుభవంగల ఇంజనీరింగ్ పనివారు ఈ పరికరాలను పనిచేయించుతారు; జాగ్రత్తగా ఉంచుతారు.

కావాలనుకునే సివిల్, రైల్వే, క్వారీ, హార్బరు కాంట్రాక్టర్లు దయయుంచి ఈ చిరునామాకు వ్రాయండి

ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్

(కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ డివిజన్)

రిజిస్టర్డ్ ఆఫీసు:

5-7, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు-600001.

టెలిఫోన్: 25792,

టెలెక్స్: 041-7200.

వసతైన
వసతి గృహము
అస్టోరియా హోటల్
చర్చ్‌గేట్, బొంబాయి-20
అందుబాటులో అత్యున్నతమయిన ఆధునిక సౌకర్యములతో, అందమయిన రూములు, స్నాన వసతితో, టెలిఫోను, బారు, బ్యాండు మరియు కాబరాలు డాన్సులతో, స్నేహపూర్వక గమనింపు నిచ్చునది.
సింగిల్—Rs. 56—69
డబుల్—Rs. 82—95
తంతి: CASABLANCA టెలి. 299171



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్

తమ బ్రాండ్ల సిగరెట్లు మరియు ధూమపానపు పొగాకుల సూచించబడిన గరిష్ట చిల్లర ధరలను దిగువ ప్రకటించు చున్నారు.

సిగరెట్లు.	10 లు. రు. పై.	20 లు. రు. పై.
ఇండియా కింగ్స్ ఫిల్టర్ టిప్డ్.	—	6—00
త్రీ కాజిల్ ఎఫ్ టి కింగ్స్.	—	5—25
విల్స్ గోల్డ్‌ఫ్లేక్ ఎఫ్ టి కింగ్స్	2—50	5—00
విల్స్ గోల్డ్‌ఫ్లేక్.	2—25	4—50
విల్స్ మెంథాల్ కింగ్స్.	—	4—00
విల్స్ ఫిల్టర్ కింగ్స్.	2—00	4—00
కాప్‌స్టన్ మీడియం.	1—70	—
విల్స్ ఫిల్టర్ టిప్డ్.	1—50	3—00
విల్స్ ఫ్లేక్ ఫిల్టర్ టిప్డ్.	1—25	2—50
చినార్ ఫిల్టర్ కింగ్స్.	—	2—30
విల్స్ నేవీకట్.	1—10	—
బ్రిస్టల్ ఫిల్టర్ టిప్డ్.	1—10	2—20
విండ్సర్ ఫిల్టర్ టిప్డ్	1—10	2—20
బెర్క్లీ.	1—00	—
సిజర్సు	1—00	—
సిమ్లా ఫిల్టర్ టిప్డ్.	0—95	1—90
చినార్ ఫిల్టర్ టిప్డ్.	—	1—70
ఎంబసీ	0—75	—
ప్లాజా ఫిల్టర్ టిప్డ్.	0—73	—
విల్స్ 99	0—70	—
ప్లేయర్స్ నేవీ బ్లూ.	0—70	—
హాసిడ్యూ.	0—70	—
వైల్డ్ వుడ్ బైన్.	0—70	—
బెర్స్ ఎలిఫెంట్.	0—60	—
బెర్స్ స్పెషల్స్.	0—50	—
ప్లాజా స్పెషల్.	0—48	—
పాసింగ్ షో టిప్డ్.	0—48	—
స్టార్.	0—48	—
అక్బర్ షా	0—47	—
రెడ్‌లాంప్	0—47	—
సావరిన్ గోల్డ్‌ఫ్లేక్.	0—47	—
బెరిగ్రాఫ్	0—45	—
పెడ్రో.	0—43	—
బాట్.	0—40	—
టైగర్.	0—40	—
రెడ్ బర్డ్.	0—40	—

పొగాకు ఫ్లేక్‌లు	20 గ్రాం. రు. పై.	50 గ్రాం. రు. పై.
కాప్‌స్టన్ నేవీకట్ మీడియం.	3—00	7—00
కాప్‌స్టన్ నేవీకట్ మీడియం ఫైన్‌కట్.	3—00	7—00
విల్స్ నేవీకట్.	2—60	6—00
విల్స్ నేవీకట్ ఫైన్‌కట్.	2—60	6—00
పొగాకు (మిక్శ్చర్స్)		
బ్లాక్ ప్రిన్స్.	1—75	—

ధరలు అమలులో ఉన్న చోట స్థానిక పన్నులకు లోబడి యుండును.

రాష్ట్రంలో స్పాంజిఐరన్ ఫ్యాక్టరీ స్థాపన

సహాయం మంజూరుకు సమితి అభివృద్ధి సంస్థ సమ్మతి

హైదరాబాద్, మార్చి 15: రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ ఖమ్మంజిల్లాలో నెలకొల్ప సంకల్పించిన స్పాంజి ఐరన్ ప్రాజెక్టుకు సహాయం మంజూరు చేయడానికి ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమ సంస్థ అంగీకరించింది.

స్పాంజి ఐరన్ ప్రాజెక్టు ప్రతిపాదనను గురించి ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ అధికారులతో చర్చించి పథకానికి తుది రూపానిచ్చే నిమిత్తం ఐక్యరాజ్యసమితి నిపుణుల బృందం ఇక్కడకు చేరుకొన్నది.

రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో ఒకటైన కొత్తగూడెం సమీపంలోని పాల్వంచ వద్ద ఈ ప్రాజెక్టును నెలకొల్పుతారు.

ఈ ప్రాజెక్టు దేశంలోకి నెలకొల్పబడిన మొట్ట మొదటి స్పాంజి ఐరన్ ప్రాజెక్టు కాగలదు. సుమారు 300 మందికి దీని ఉపాధి లభిస్తుంది.

కార్బొనైజేషన్ ఫ్యాక్టరీ

న్యూఢిల్లీ, మార్చి 15 ఆంధ్రప్రదేశ్‌లోని రామకృష్ణాపురం వద్ద 7 కోట్ల వ్యయంతో కార్బొనైజేషన్ ఫ్యాక్టరీని నెలకొల్పాలని నిర్ణయించినట్లు ఉక్కు గనుల మంత్రి శ్రీ [illegible] నేడు రాజ్య సభలో లిఖితపూర్వక తెలియజేశారు.

ఈ కర్మాగారం ఒకేజాకు 500 టన్నుల కోల్ బొగ్గును ఉత్పత్తి చేయగలదని ఆయన అన్నారు.

హైదరాబాద్, మార్చి 15 భారత సైనిక దళాంకు చెందిన సిపాయ్ కె. జె. సింగ్‌ని నగర క్రైం స్టేషన్ అధికారులు అరెస్టు చేశారు.

లిట్‌క్విజ్ నెం. 128 కి సొల్యూషన్
211212112111122
SOLUTION TO NC-91
2112121111.
లిట్‌క్విజ్ నెం. 129లో రు. 25,000 గెలవండి. (ముగింపు 27—3—'74) పిక్చర్ న్యూ కంటెస్ట్ 93 లు రు. 6,000 (ముగింపు 27—3—74). సొల్యూషన్ ప్రచురణలు బహుమతుల పంపకం — 31—3—74 (లిట్‌క్విజ్ వీక్లీ. ఉచిత ప్రతి కోరండి లేదా 6 సంచికలకు రు.1 —చందా పంపండి. లిట్‌క్విజ్ ప్రైవేట్ లిమిటెడ్, బొంబాయి—400007.

FRENCH
పోస్టుద్వారా ఉచిత ట్యూషను. నాలుగు నెలల సర్టిఫికెట్ కోర్సు. ఇంటివద్దనే ఇంగ్లీషు ద్వారా నేర్చుకోండి. వివరములకు: అడ్మిషన్ ఫారమునకు స్వంత అడ్రసు వ్రాసిన పోస్టు కవరు పంపవలెను.
IMPERIAL INSTITUTES (A.P.) DORIWALAM, DELHI-5.

బంగారు నగలు
అమూల్యములైన రత్నాలు
చక్కని వెండి సామగ్రి
ఇవి సదా ఆనందకరం. మావద్ద కొనండి మాది పూచీ
[illegible] జ్యూయలర్స్ 1893 నుంచి
112, నేతాజీ రోడ్డు మద్రాసు-1
ఫోన్: 31408

దీర్ఘ రోగులకు ఉత్తమ సిద్ధవైద్యము,

ఎరిబీజము(బుడ్డ)లకు అచ్చటి వరపుల బలహీనతచేత క్లైబ్యము నపుంసకత్వం, మూత్ర వ్యాధులు ఆపరేషన్ లేకుండా నమ్మకముగా చేయబడును.
స్వయంగా రండి.
శ్రీ బాలాజీ వైద్యశాల, డా॥ దేవర టి. బి. రోడ్, పోస్: 551, తెనాలి.
బ్రాంచి: 9. డి. జాజీ స్ట్రీట్, మద్రాస్.17.
SUVARNA

క్రీడా లోకం:

రాజస్థాన్, హైదరాబాద్ రంజీపోటీ

హైదరాబాద్, మార్చి 16: లాల్‌బహదూర్ స్టేడియంలో జరుగుతున్న రంజీ క్రికెట్ సెమీఫైనలులో, రాజస్థాన్ ఇన్నింగ్సుకు 196 పరుగులకు పరిమితంచేసి, హైదరాబాద్ నేటి లంచ్‌వేళకు 3 వికెట్ల నష్టానికి 144 పరుగులు చేసింది.

లంచ్‌వేళకు, హైదరాబాద్ పెద్ద ఆధిక్యం పొందే సూచన కాలంలో రాజస్థాన్ ఇన్నింగ్సులో పార్థసారథిశర్మ 86 పరుగులతో ఆటను ఆదుకొన్నాడు.

హైదరాబాద్ స్పిన్నర్ నౌషిర్ మెహతా 74 పరుగులకు 6 వికెట్లు తీసుకొని రాణించాడు.

స్కోరు: రాజస్థాన్: 196.

విశ్వనాథ్, పటేల్ సెంచరీలు

బెంగుళూరు, మార్చి 16: ఇక్కడ చాంపియన్ బొంబాయి, కర్నాటకకు మధ్యజరుగుతున్న రంజీ క్రికెట్ సెమీఫైనలులో, కర్నాటక మొదటి ఇన్నింగ్సులో 385 పరుగులుచేసింది.

భారత టెస్టు బాట్స్‌మన్ 162 పరుగులతో, యువ బాట్స్‌మన్ బి. పి. పటేల్ 106 పరుగులతో సెంచరీలుచేసి, కర్నాటక పెద్దస్కోరు చేయుటానికి కారకులయ్యారు.

స్కోరు:
కర్నాటక: 385 (ఎస్. దేశాయి 28, సుధాకరరావు 23, జయప్రకాష్ 23).

ఇతర వార్తలు

ఆంధ్ర విశ్వవిద్యాలయ సెంట్రల్ జోన్ కాలేజి టోర్నమెంటు చీరాలలో ఏప్రియల్ 2 నుండి జరుగును. అంతర్ కళాశాల 'డి' జోన్ పోటీలు చీరాలలో 21 నుండి జరుగును.

రేడియో

శక 1815 ఫాల్గుణ 27
సోమవారం మార్చి 18

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—06 మంగళధ్వని, 6—10 భక్తిరంజని, 6—30 సూక్తిముక్తావళి, 6—45 వార్తలు, 6—55 పాడిపంట, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయము, 7—30 సంగీతసుధ, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రసీమ, 8—20 వచ్చుతోరణం, 8—25 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్. మధ్యాహ్నం: 12—05 సంగీత సుధ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 సంగీతసుధ, సాయంత్రం: 5—30 విజయవాడ ఎలె, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 6—30 గ్రామసీమలు, 6—55 సేద్య సమాచారం, 7—00 మాటామంతి, 7—15 ఇల్లూ—వాకిలి, 7—45 మీరు కోరిన పాటలు, 8—15 షేక్ హుస్సేన్ సాహెబ్: క్లారినెట్, 9—15 సమైక్య భారతి, 9—30 గులాబి ముళ్ళు నాటిక. 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 6—40 సూక్తిముక్తావళి, 6—45 పొలం పనులు, 6—55 వాద్య బృందం, 7—15 సంస్కృత పరిచయం, 7—30 వార్తా వ్యాఖ్య, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 సంగీతశిక్షణ (జూనియర్లకు). మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 వాద్యబృందం, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 పసిడి పంటలు, 1—20 చిత్రతరంగిణి, 1—30 కె. యదుగిరితాయారు 2—10 చిత్రతరంగిణి. సాయంత్రం: 5—30 కె. యదుగిరి తాయారు, 5—55 సుఖసంసారం, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 బాలవిహార్, 6—45 కబుర్లు, 6—55 సేద్య సమాచారం, 7—00 రసమాధురి, 7—15 పంటసీమలు, 7—45 యువవాణి, 8—25 యువవాణి, 9—15 ప్రసంగం, 9—30 గులాబిముల్లు నాటికారచన: ఫ. జె. రావు, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళగానం, 6—35 సంగీతామృతం: తిరుచ్చి ఎస్. బాలచంద్రన్: వేణువు, 7—25 మెల్లిశై, 7—45 సెంట్రల్ కర్నాటక సంగీత కాలేజి రజతోత్సవాల నుండి కొన్ని పాట్లాలు, 9—04 చిత్రగానం. మధ్యాహ్నం: 12—04 చిత్రగానం, 12—50 సంగీత మంజరి, 1—04 పామాలై: వేదారణ్యం వేదమూర్తి: నాదస్వరం, 1—30 మాతిలీ కస్తూరి రంగన్, 2—10 వాద్యగోష్ఠి, 2—30 ఎల్. ఎస్. స్వామినాథన్. సాయంత్రం: 5—04 ఎల్. ఎస్. స్వామినాథన్, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 9—15 సెంట్రల్ కర్నాటక సంగీత కాలేజి రజతోత్సవాల నుండి కొన్ని పాట్లాలు, 10—30 చిత్రగానం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు - బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—15 మద్రాస్ ఎ ఎలె, 7—45 జానపద గేయాలు, మధ్యాహ్నం: 12—30 తె. వా., 1—00 కార్యక్రమ వివరణ. సాయంత్రం: 6—30 ముళ్ళ కిరీటం నాటిక, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తె. వా., 8—25 గీత మాలిక, 11—00 ప్రసార సమాప్తి.

వివాహాలు

ఇబ్రహీంపట్నం వాస్తవ్యులు శ్రీ శరణం లక్ష్మీపతిరావు చతుర్థపుత్రుడు, స్వర్గీయ మాచేటిగుర్నాథం దత్తపుత్రుడు చి. పాపారావుకు, గుంటూరువాస్తవ్యులు శ్రీ గ్రంధి సుబ్బారావు చతుర్థపుత్రిక చి. సౌ. కాంతిమతికి గుంటూరు శ్రీరామనామ క్షేత్రంలో మార్చి 10 వ తేదీన వివాహం జరిగింది.

గుంటూరు, మార్చి 14. గుంటూరు వాస్తవ్యులు, శ్రీ పెంటుగు భీమశంకరరావు ప్రథమపుత్రి చి. సౌ. రామశేషు (ఎం.బి ఎస్.) ను, శ్రీ అన్నే సీతారామయ్య ద్వితీయ పుత్రుడు, డా. చంద్రశేఖరరావు (పి.హెచ్. డి.)కు ఈ మార్చి 13రాత్రి గుంటూరులో వివాహం జరిగింది.

విజయవాడ వాస్తవ్యులు శ్రీ దండాబత్తుల సుందరరావు బావమర్ది చి. రామకృష్ణారావును (చంటిబాబు) కంకిపాడు గ్రామస్థులు ఎడ్లపల్లి వీరాస్వామి పుత్రిక చి. సౌ. [illegible]కు ఈ నెల 14 వ తేదీన కంకిపాడులో వివాహం జరిగినది.

బస్సు ప్రమాదంలో 17 మంది మృతి

రాజకోట, మార్చి 16: జునాగఢ్‌కు సమీపాన నిన్న మధ్యాహ్నం జరిగిన బస్సు ప్రమాదంలో 17 మంది అక్కడికక్కడే మృతిచెందారు. 40 మంది గాయపడ్డారు. ఈ బస్సు వెరావల్ నుండి ఉనా వెళ్ళుండగా ప్రమాదం సంభవించింది. వంతెనపై ట్రక్కుతో ఢీకొని వంతెనపై నుండి జారిపడి ప్రమాదానికి గురిఅయినది.

ఉగాది కథానికల పోటీ

హైదరాబాదు, మార్చి 15: సాహిత్య, సాంస్కృతిక సంస్థ కళాప్రవంతి తెలుగు ఉగాదికి నాటికల పోటీ నిర్వహించనున్నది. కథానికల ఎంట్రీలు పంపడానికి ఆఖరురోజు మార్చి 24. వివరాలకు కళాప్రవంతి కార్యదర్శి, 2—2—1129, న్యూనల్లకుంట, హైదరాబాదు—44 అను చిరునామాకు వ్రాసి తెలుసుకోవచ్చును.

హుస్సేన్ సాగర్‌లో స్త్రీ శవం

హైదరాబాద్, మార్చి 15: సుల్తాన్ బజార్ నివాసి అయిన శ్రీమతి సి. హెచ్. విజయలక్ష్మి (శ్రీరామమూర్తి) (27) అనే గృహిణి శవాన్ని హుస్సేన్‌సాగర్‌లో పోలీసులు గుర్తించారు. గృహసంబంధమైన కలతలవల్ల ఆమె ఇంటినుండి మంగళవారం నాడు వచ్చివేశారు. ఈ కేసుపై దర్యాప్తు జరుగుతోంది.

అస్సాం ప్రభుత్వం

ఆఫీస్ ఆఫ్ ది డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, అస్సాం, గౌహతి

NO. DSL. 358/73/22 Dated Barpeta, the 7th March, 1974.

32 వ డ్రా ఫలితాలు

7—3—74 న బార్పేట టి. ఆర్. ఫుఖన్‌హాలులో జరిగినఅస్సాం స్టేట్ లాటరీస్ ఫలితాలు క్రింద యివ్వబడినవి.

మొదటి బహుమతి (1) రు. 1,00,000 (అన్ని సీరీస్‌కు ఉమ్మడి) :— ఎస్. 276686.

రెండవ బహుమతి (1) 25,000 (అన్ని సీరీస్‌కు ఉమ్మడి):— ఎస్. 191598.

మూడవ బహుమతి (3) రు. 5,000— (ప్రతీ సీరీస్‌లోను ఒకటి)—

ఎఫ్. 264031	జి 279325	ఎస్ 150965

నాలుగవ బహుమతి (6) రు. 1000— (ప్రతీ సీరీస్‌లోను రెండు)

ఎఫ్ 144195	జి 126697	ఎస్ 107038
ఎఫ్ 159975	జి 164012	ఎస్ 159107

అయిదవ బహుమతి (15) రు. 500 (ప్రతీసీరీస్‌లోను అయిదు)

ఎఫ్ 119195	జి 225563	ఎస్ 153491
ఎఫ్ 121222	జి 208621	ఎస్ 150903
ఎఫ్ 263876	జి 147539	ఎస్ 129623
ఎఫ్ 176700	జి 225831	ఎస్ 137226
ఎఫ్ 151575	జి 152437	ఎస్ 242162

ఆరవ బహుమతి (60) రు. 100— (ప్రతీ సీరీస్‌లోను ఇరవై.
చివరి నాలుగంకెలు క్రింది నెంబర్లతో ముగిసే అన్ని టిక్కెట్లు

ఎస్ 2474	జి 8193	ఎస్ 2720

ఏడవ బహుమతి (510) రు. 50— (ప్రతీ సీరీస్‌లోను 170)
చివరి నాలుగంకెలు క్రిందివాటితో ముగిసే అన్ని నెంబర్లు

F 3355	G 4609	N 1378
F 2759	G 7257	N 6498
F 9641	G 7643	N 0625
F 6107	G 7229	N 4655
F 8791	G 6598	N 2845
F 5372	G 1063	N 9178
F 0455	G 0451	N 7334
F 6262	G 4626	N 3807
F 8255	G 6052	N 2984

మొదటి రెండవ బహుమతుల విజేతలు అతడు / ఆమె టిక్కెట్టు స్వయంగా అందజేయవలెను. ఇతర బహుమతుల విజేతలు టిక్కెట్టు వెనుకభాగంపై సంతకంచేసి, పూర్తి చిరునామావ్రాసి బహుమతి సొమ్ముకు అడ్వాన్సుగా స్టాంపు అంటించిన రసీదుతోపాటు రిజిస్టర్డ్ పోస్టులో డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, అస్సాం, గౌహతి—1 కి ఫలితాలు ప్రచురించబడిన తేదీనుండి ఒక నెలలోపుగా పంపవలెను.

సెల్లర్స్ బోనసు క్లెయిం చెయ్యడానికి 1 నుంచి 4 వ బహుమతి గెలుపు టిక్కెట్లు అమ్మినవారు ఆ టిక్కెట్ల కౌంటర్ ఫాయిల్సునూ బహుమతి సొమ్ము క్లెయించేసిన పద్ధతిలోనే ఫలితాలు ప్రచురించబడిన తేదీ నుండి 30 రోజుల లోపుగ పంపవలెను.

ఈ డ్రాలో అత్యధిక సంఖ్యలో అమ్మిన ఏజంట్లకు స్పెషల్ బహుమతి:

మొదటి బహుమతి రు. 1000— శ్రీ ఎం. పి. జోగాని, హాస్పిటల్ రోడ్, సిబ్‌సాగర్, అస్సాం పిన్ 464

ఇతర ప్రముఖ ఏజంట్లు: శ్రీ ఖగేన్‌దాస్, బార్పేట, అస్సాం. మెసర్స్ వి. కుమార్ లాటరీవాలా, న్యూ ఢిల్లీ. ప్రకాష్ లాటరీ కార్నర్ గౌహతి, ఎస్. పాల్ కలకత్తా, మెసర్స్ నూర్ ఏజన్సీ, టిన్‌సుకియా, ప్రభాత్‌దాస్, బార్పేట, చక్రపాణిదాస్, బార్పేట, లక్కీ కార్నర్, గౌహతి,—ఫి. బి. సాహా, గౌహతి, ఎస్. కె. దాస్, షిల్లాంగ్.

రాబోవు అస్సాం స్టేట్ లాటరీ రంగాలీ బిహూ కానుక —600 ఆకర్షణీయమైన బహుమతులలో రెండు లక్షలు మరియు ఇతర ఆకర్షణీయమైన బహుమతులు, ప్రముఖ ఏజంట్లకు బోనసు —రాష్ట్రంలోను పెలుపల కూడ.

రంగాలి బిహు - 33 వ డ్రా 19—4—74

నేడే ఒక టిక్కెట్టు కొని, మీకుటుంబకు మీరు సహాయ్యంచేసుకోవడమే గాక ఇబ్బందిలో వున్న మీ ఇరుగు పొరుగువారికి కూడా తోడ్పడండి. ఈసారి మీరే అదృష్ట విజేతలు కావచ్చు. ఎవరు చెప్పగలరు?

షరా: ఫలితాల ప్రచురణలో ఏమైనా అచ్చు తప్పులు పడితే డైరెక్టరేటు బాధ్యత వహించదు.

కె. సి. మజుందార్,
డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్. అస్సాం, గౌహతి—1
క్యాంప్: బార్పేట

(డైరెక్టర్ ఆఫ్ స్టేట్ లాటరీస్, అస్సాం, గౌహతి—1 చే జారీ చెయ్యబడినది)
PRESSMAN.





ఇంత డబ్బు వెచ్చించి మంచి మోటారును కొని, దానిని రక్షించటానికి ఒక మంచి స్టార్టరు కొనటానికి వెనుదీయటం తెలివైన పనికాదు, దేశమంతటా విద్యుచ్ఛక్తి సరఫరాలో హెచ్చుతగ్గులు ఎక్కువ. వాతావరణం దుమ్ముతో నిండి ఉంటుంది. ఆ పరిస్థితులలో ఇతర స్టార్టర్లు సరిగ్గా పని చెయ్య లేవు. జ్యోతి స్టార్టరు ఒక్కటే సరియైనది. సింగిల్ ఫేజింగ్ ఓవర్ లోడ్ లో ఓల్టేజ్ మొదలైన వాటినుండి మోటారును రక్షిస్తుంది. మీకు ఇబ్బంది కలుగజేయక ఏ విధమైన హాని రానివ్వదు.
జ్యోతి లిమిటెడ్
బరోడా 390 003
quality is our creed.
everest/555/JY/8
బ్రాంచి: టెలిఫోన్ ఎక్స్ఛేంజి ఎదురుగ, 69-సి, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్-3. ఫోన్: 74605.

నిన్న రాత్రి మిమ్మల్ని దోమలు కుట్టాయా?
నేడే రిప్లెక్స్ క్రీమ్ కొనండి
ఇవాళ రాత్రి దోమల్ని పారద్రోలండి



ఆహ్లాదకర సువాసన గల రిప్లెక్స్ మేలు రకపు దోమల-వ్యతిరేక క్రీమ్. ఎంత సురక్షితము మరియు మృదులము అంటే, మీరు పాప ముక్కు, లేత చర్మము పైన గూడా రాసుకోవచ్చును.
బయటికి అగుపడు శరీర భాగముపై రాత్రిపూట రిప్లెక్స్ రాయండి. రాత్రి అంతా అది మీకు నిరాటంకంగా నిద్ర కలిగిస్తుంది.
రిప్లెక్స్ చర్మముపై తేలికగా మాయమయే తెల్లని క్రీమ్. బట్టలపై మరకలు పడవు; చర్మముపై జిడ్డుగా నిలువదు.
పరిమళ భరితం రిప్లెక్స్
దోమలను పారద్రోలుతుంది!
ఒక టాటా ఫైసన్ తయారీ



28-4-74 న విజయవాడ నుండి
60 రోజులు

1 వ తరగతి, 3 వ తరగతి రైలు ప్యారేజీలలో సుఖమైన ప్రయాణం. కాశీ, గయ, ప్రయాగలు, పశుపతినాథ్, బదరి, కేదార్, కాశ్మీర్, పంచద్వారకలు, ఢిల్లీ, బొంబాయి మొ. 50 క్షేత్రములతో

సంపూర్ణ
ఉత్తర దేశ యాత్ర

ఈ సఫల యాత్రలో భగవాన్ శ్రీ శ్రీ శ్రీ నాగసాయిబాబా (మోటూరు) తమ భక్త బృందముతో పాల్గొనుచున్నారని తెల్పుటకు ఆనందించుచున్నాము. కొద్ది టిక్కెట్లు మాత్రమే కలవు. మీ సీట్లు నేడే రిజర్వు చేసుకోండి.

ఆగష్టు నెలలో "సిలోన్" యాత్రకు నేడే సంప్రదించండి

పూర్తి వివరములకు : దొడ రామారావు,
ఆర్గనైజర్, శ్రీ కన్యకాపరమేశ్వరీ ట్రావెల్స్. ఫోన్: 73946. విజయవాడ 520001

మీకు నచ్చే డిజైనులలో
రంగులలో
నేడే ఖరీదు చేయండి!

ధనరూప్స్
గొప్పతగ్గింపు ధరల అమ్మకం
చీరలు, షర్టింగులు
మరియు సూటింగులు
SAVE 25% AND MORE

జిన్నా టవరు వద్ద
స్టేషన్ రోడ్డు, గుంటూరు
ఫోన్ : 22550

కనీస వేతనాలకై 25 నుండి ఆందోళన

హైదరాబాద్, మార్చి 16: 28 పెద్ద ఎంప్లాయిమెంట్ల (రెండవ ఉప్ప) 70 నుండి 80 లక్షల మంది ఉద్యోగులకు కనీస వేతనాలను సంపాదించే నిమిత్తం రాష్ట్ర వ్యాప్తంగా మార్చి 25 నుండి మూడు రోజులపాటు ఆందోళన జరుగుతుందని కాపుసుండలి సభ్యుడు ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. ఎల్. మహేంద్ర మొన్న ఒక్కడ ఒక పత్రికావిలేఖరుల గోష్ఠిలో ప్రకటించారు.

మార్చి 25 నుండి సెక్రెటేరియట్ వద్ద, అన్ని జిల్లా ప్రధాన కార్యాలయాలవద్ద సామూహిక నిరాహార దీక్ష జరుపుతారని, 27 న సామూహిక ఊరేగింపులు జరుగుతాయని ఆయన తెలిపారు.

వచ్చే మే నెలలో కనీసవేతనాల్ని జిల్లాల వారిగా ట్రేడ్‌యూనియన్ సదస్సులు జరుగుతాయని, పెద్దఎత్తున ఎంప్లాయ్‌మెంట్లలో మెరుపు సమ్మెలు జరుగుతుంటాయని శ్రీ మహేంద్ర అన్నారు.

నేడే చూడండి!
ఉదయం ఆటతో ప్రారంభం
విశాఖపట్టణం - నవరంగ్ థియేటర్
నవకేతన్స్
జ్యూయల్ థీఫ్
(ఈస్ట్‌మన్ కలర్)
దేవానంద్, వైజయంతిమాల, తనూజ.
సంగీతం: ఎస్. డి. బర్మన్.
శ్రీ లక్ష్మీనారాయణ రిలీజ్.

సెక్సు హాస్పిటల్
మగత్వానికి లోపించే దాంపత్య సౌఖ్యం అనుభవించ లేనివారు వెంటనే సంప్రదించండి!
డా॥ A. పూర్ణచంద్రరావు
సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్స గలదు

"వరలక్ష్మి ప్రత్తి విత్తనములు"
మా వద్ద వరలక్ష్మి ప్రత్తి విత్తనములు రెడీ స్టాకు అమ్మకమునకు కలదు. కొద్ది సరకు మాత్రమే కలదు!
వివరములకు :
ప్రగతి ఏజన్సీస్ - రాజవిహార్ బిల్డింగ్స్, కర్నూలు
ఫోన్: ఆఫీసు — 699 రెసిడెన్సు: 766
బాలకృష్ణ ట్రేడర్స్ - సాంబశివపేట, గుంటూరు.
2వ లైను, ఫోన్: 20642

శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవములు

గుంటూరు జిల్లా బాపట్ల తాలూకా (వయా పెదనందిపాడు) నాగులపాడు గ్రామమునందు స్వయంభువైయున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవము యీ దిగువ సుదహరించిన క్రమముగా జరుగును.

శ్రీ స్వామివారి గుడి నిర్మాణమునకు 9 అ. వెడల్పు, 9' అ. పొడవు 49 అడుగుల ఎత్తుతో నూతనముగా విజయవాడలో నిర్మించబడియున్న శ్రీ స్వామివారి కాంచనగోపుర కలశ ప్రతిష్ఠ ది 23-4-1974న నాగులపాడు గ్రామము వేంచేసి తర్వాత, ది 24.4.1974 న ప్రతిష్ఠ జరుగుటకునూ, యీ సందర్భమున 101 మానికల మల్లెపూలతో అభిషేకము 101 మంది దంపతులతో స్వామివారికి తలంబ్రాలు పోయుటయును ది 23.4.74 నుండి 25-4-74 వరకు సుమారు 50 వేలమందికి నిరతాన్న దానము జరుగును.

గాన యావన్మంది విచ్చేసి శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామివారి క్షేత్రమున స్వామివారిని దర్శించి తీర్థప్రసాదములు స్వీకరించి తరించ వలసినదిగా విన్నవించ కోరుచున్నాము.

భక్తులకు మనవి : చందాలు పంపగోరువారు పై అడ్రసుకు పంపగోరెదము.

నిర్యాణము



రేపల్లె రెడ్‌క్రాస్ సొసైటీ సెక్రెటరీ, రేపల్లె బెంచి కోర్టు మాజీ మేజిస్ట్రేటు, రేపల్లె లైన్స్ క్లబ్ సభ్యులు, అనేక సాంఘిక కార్య ములందు పాల్గొనిన శ్రీ రెడ్డిబత్తుల రామిరెడ్డిగారు ది 8-3-1974 శుక్రవారము రేపల్లెలో నిర్యాణము చెందిరని చెలియపరచుటకు చింతిల్లుచున్నాము. పెద్ద కర్మ 22-3-1974 శుక్రవారము పెనుమూలి (వయా దుగ్గిరాల)లో జరుగును. జననము: 12.4.1906.

ఇట్లు, చింతాక్రాంతులైన,
భార్య: నాగమ్మ, చెల్లెలు: [illegible],
బావమరిది: [illegible] రెడ్డి.

ఆదివారం 4 ఆటలు!
విజయవాడ: శ్రీ కనకదుర్గ A/c
వైజాగ్ : గీత్ థియేటర్ A/c
ఆగలే లగ్‌జా
సంగీతం: R. D. బర్మన్
ఈస్ట్‌మన్ కలర్

స్త్రీలు, పిల్లలు, ప్రశంసలుకూడా అందుకున్న చిత్రం!
శ్రీ వెంకట రమణా రిలీజ్

రికార్డ్ బ్రేక్ కలక్షన్స్
3 వ వారం
రాజమండ్రి ఊర్వశి A/c
యాదోంకి బారాత్
ఈస్ట్‌మన్ కలర్
హౌస్‌ఫుల్ కలక్షన్స్!!
ఏలూరు వేదరాజ్
కడప శ్రీనివాస్

సంజయ్ సమర్పించు
దామన్ ఔర్ ఆగ్
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: శంకర్ జైకిషన్
శ్రీ గజలక్ష్మి పిక్చర్స్ రిలీజ్

సైరాబాను
సంజయ్
మదన్‌పురి
షెట్టి
రాజేంద్రనాథ్
బలరాజ్ సహాని
మార్చి 22 విడుదల!
ఉదయం ఆటతో
విజయవాడ: అలంకార్
అత్తి తవరలో!
వైజాగ్: లీలామహల్
గుంటూరు: నాజ్ అమర్

రుచులు చిందేది.
ఘుమ్మదనాలు విరిసేది.
ఉత్సాహాన్ని పెంచేది.
దాహాన్ని తీర్చేది.
ఉత్తేజాన్నిచ్చేది.
గోల్డ్ స్పాట్®
అందరూ కలిసినప్పుడు
ఆనందోత్సాహాలనిచ్చేది!
అంతం చేస్తుంది దాహాన్ని,
ఓడిపోయిన నిరాశను,
డబ్బు పోగొట్టుకొన్న నిస్పృహను!
నూతనోత్సాహం పొందాలంటే
ఇకముందు తాగండి గోల్డ్ స్పాట్!



జి...వ్...వ్...వ్...
ఆరెంజ్ సువాసన మనసుకు విందు,
కమ్మని రుచి మరెంతో పసందు!

® రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్స్.
ఆరెంజ్ కమ్మదనాలు గల 'గోల్డ్ స్పాట్'
ఆమోదింపబడిన సువాసనలు, రక్షణ పదార్థాలు కలవి.

AIMARS-PB.12 TL

నేటి నుండి మ్యాట్నీతో - విజయనగరం - శ్రీ వెంకటేశ్వరలో!

మొనగాళ్ళలో
సాటిలేని వాడు!
మోసగాళ్ళను
హడలెత్తించినవాడు!
క్రైమ్ చిత్రాలలో
మేటి చిత్రం!
అని అందరూ
అంటున్న...

10 వ రోజు

కాంతారావు సమర్పించు
సంజీవిని ఫిలింస్
గుండెలు తీసిన మొనగాడు (A)
దర్శకత్వం: చక్రవర్తి * సంగీతం: సత్యం * ఛాయ: కన్నప్ప

ఆంధ్ర కృష్ణా గుంటూరు నెల్లూరు జిల్లాలకు: శ్రీ బాలాజీ రిలీజ్ * శ్రీకాకుళం, వైజాగ్, తూర్పు పశ్చిమ గోదావరి జిల్లాలు: కిరణ్ పిక్చర్స్ రిలీజ్
రాయలసీమ: నటేష్ ఫిలిం ఎక్స్ఛేంజ్ రిలీజ్ * తెలంగాణ: అలైడ్ ఫిలింస్ రిలీజ్ * మైసూరు: అజంతా మూవీస్ రిలీజ్
సెంట్రల్ కంట్రోల్ పై: కె. N. బాబూజీ & కంపెనీ 10 బి. రామానుజ అయ్యర్ స్ట్రీట్ మద్రాస్-1.



నడుతెనే ఆడది
ఈస్ట్‌మన్ కలర్

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 75 విజయవాడ 18-3-1974 సోమవారం 4 పేజీలు 20 పైసలు

ధాతు వృద్ధి (మాత్రలు)

పురుషులకు అత్యుత్తమ ఆరోగ్య ప్రదాయిని. పురుషులు తమశక్తి యుక్తులు నిర్భయముగాను, నిశ్చయముగాను వినియోగించుటకు ఈ మాత్రలు సర్వదా మీకు తోడ్పడును.

ఇది MAN PHARMA

P.B. No. 353 VIJAYAWADA-2 వారినమ్మకమైన తయారీ

40 మాత్రలు రు. 5—25, పోస్టేజి 2—25. ఒకేసారి 3 సీసాలు తెప్పించుకొనువారికి పోస్టేజి ఉచితము. అడ్వాన్సుగా రు. 5— ఎం. ఓ ద్వారా పంపండి.

జీవకణాలను రక్షించే కొత్త రసాయనం

...కోవ్, (రష్యా), మార్చి 17: అతిశీతల వాతావరణంలో జీవకణాలను నిలువ చేయవలసి వచ్చినప్పుడు అవి చెడిపోకుండా వుండే కొత్త రసాయనాన్ని రష్యాలోని యుక్రేనియా శాస్త్రవేత్తలు తయారు చేశారు. సామాన్యంగా జీవకణాలను అతి శీతలీకరణ పద్ధతిలో నిలువచేసినప్పుడు నీరు ఘనీభవించి, హిమస్ఫటికాలు పదును అంచులు జీవకణాల పొరలను చీల్చివేయడం వలన అవి చెడిపోతున్నాయి. ఈ ప్రమాదాన్ని అరికట్టడానికి పోలిమెర్స్' ప్రాతిపదికపై 'క్రైయోపిలాక్టిక్' రసాయనాన్ని తయారుచేశారు. దీనిలో వుంచిన జీవకణాలు చెడిపోవు. ఇందువల్ల అంగాల మార్పిడిలో కొన్ని సమస్యలు ఉండవు.

'దేశాన్ని సర్వనాశనం చేస్తున్న సమ్మెలు, లాకౌట్లపై నిషేధం ఎంతైనా అవసరం'

గవర్నర్ ఉద్ఘాటన: కార్మికోద్యమాలను స్వప్రయోజనాలకు వినియోగించుకునే రాజకీయవాదులపై కఠినచర్యలు గైకొనాలని సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 17:

దేశాన్ని ఇటీవల ఐదుసంవత్సరాలుగా నాశనం చేస్తున్న సమ్మెలు, లాకౌట్లకు ఇక స్వస్తిచెప్పడం ఎంతైనా అవసరమని రాష్ట్ర గవర్నర్ శ్రీ ఖండూభాయ్ దేశాయ్ నేడిక్కడ ఉద్ఘాటించారు. అంతేకాక శ్రామిక వర్గం సమస్యలకు, కార్మికోద్యమానికి రాజకీయ స్వరూపాన్ని తీసుకొని వచ్చేవారిపై కఠినచర్యలు గైకొనాలని కూడా ఆయన అన్నారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయానికి చెందిన న్యాయశాస్త్ర విభాగం నేటి ఉదయం 'సమ్మెలపై నిషేధం' అనే అంశంపై ఏర్పాటు చేసిన సదస్సును ప్రారంభిస్తూ గవర్నరు పై విధంగా అన్నారు.

పనివారికి, యాజమాన్యానికీ సంబంధించిన సమస్యల పరిష్కారానికై న్యాయస్థానాలకు వెళ్ళడం సరియైన పద్ధతి కాదని స్పష్టం చేస్తూ, అటువంటి సమస్యలన్నింటినీ పరస్పర సంప్రతింపుల ద్వారా, చర్చల ద్వారా, పరిష్కరించుకోవాలని శ్రీ దేశాయ్ సూచించారు. అవకాశాన్ని వినియోగించుకుని షరతులు పెట్టే పద్ధతులను విడనాడి, ఇచ్చి పుచ్చుకునే ధోరణి అలవరచుకోవాలనీ, యజమానులు, పనివారిని కేవలం జీవనంకోసం తను క్రింద పని చేస్తున్న కూలి వారుగా భావించక, వారు కూడా సంస్థ పురోభివృద్ధికి పాటు పడేభాగస్వాములుగా పరిగణించాలని శ్రీదేశాయ్ అన్నారు.

రాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి అధ్యక్షత వహిస్తూ, చట్ట రీత్యా, సమ్మెలపై నిషేధం విధించడం, సుహృద్భావ వాతావరణానికి దోహదం చేయ జాలని దృష్ట్యా, శ్రామికవర్గం, యజమానులు తమంతటతామే అటువంటి నిర్ణయాలు గైకొనాలని అన్నారు.

గవర్నర్ అభిప్రాయాలతో ఏకీభవిస్తూ, రాజకీయవాదులను కార్మిక సంఘాలకు దూరముగా ఉంచవలసిన అవసరం ఉన్నదనిఆయన స్పష్టం చేశారు.

ఉస్మానియా విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ శ్రీ ఎస్. నరోత్తమరెడ్డి మాట్లాడుతూ రాజకీయ నాయకుల జోక్యం లేకపోతే, ఈనాడు విద్యాసంస్థలలో ఇన్ని సమస్యలుని ఉండేవికాదని అన్నారు.

విద్యార్థి సమస్యల పరిష్కారంలోనూకు అడ్డు తగలకపోతే, విద్యార్థుల సమ్మెలు ఉండవు అని కూడా ఆయన అన్నారు.

హార్బింగ్ లా కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ టి. ఎస్. అనంతనారాయణన్, ఈవినింగ్ కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ కె. నటేశన్ ప్రసంగించారు. ఈ సదస్సు రెండు రోజులపాటు జరుగుతుంది.

వలే-చత్తే

మనం అవినీతిపరులమే అని నేను ఒప్పుకుంటాను. అయితే మాత్రం రాజీనామా చేయాలని ప్రజలు ఇలా ఒత్తిడి చేస్తే ప్రజాస్వామ్యం ఎలా మనగలుగుతుంది?



విజయవాడ — విశాఖపట్నం సూపర్ ఎక్స్‌ప్రెస్‌కు విజయవాడ ఆర్. టి. సి. బస్సు స్టాండులో ఆదివారంనాడు రవాణాశాఖమంత్రి శ్రీ జె. చొక్కారావు ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం. రోడ్లు, భవనాల మంత్రి శ్రీ సిహెచ్. వెంకట్రావు ఆర్. టి. సి. ఛైర్మన్ కమాలుద్దీన్, జనరల్ మేనేజర్ శ్రీ అజిత్‌సింగ్‌లను ఈ చిత్రంలో చూడవచ్చు.

ఆర్. టి. సి. చే రాష్ట్రంలో మరో టైర్ల ఫ్యాక్టరీ

రవాణాశాఖమంత్రి శ్రీ జె. చొక్కారావు వెల్లడి: మంగళగిరి ఫ్యాక్టరీ పని త్వరలో ప్రారంభం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) విజయవాడ, మార్చి 17: రాష్ట్రంలో టైరుల కొరత పరిష్కరించడానికి ప్రభుత్వ రంగంలో ఒక టైరుల ఫ్యాక్టరీని నెలకొల్ప వలసినదిగా ఇటీవల ఆంధ్రప్రదేశ్ రోడ్డు రవాణా కార్పొరేషన్‌కు సూచించడమైనదని రాష్ట్ర ప్రభుత్వ రవాణా శాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు నేటి ఉదయం ఇక్కడ కృష్ణా జిల్లా లారీ ఓనర్లుల సంఘం సమావేశంలో తెలియ జేశారు. ఇందు నిమిత్తం లైసెన్సు ఇవ్వడానికి కేంద్రంతో చర్చించినట్లు ఆయన తెల్పుతూ, ఇందుకవసరమైన నిధులు త్వరలో సమకూర గలవన్నారు.

మంగళగిరి వద్ద ప్రైవేటు రంగంలో నిటిసె సంస్థ సహాయంతో నెలకొల్ప బడనున్న టైరుఫ్యాక్టరీ పని అతిత్వరలో ప్రారంభం కాగలదని ఆయన హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. రాష్ట్ర అవసరాలకు ఒక ఫ్యాక్టరీ చాలదని మరో ఫ్యాక్టరీ కూడా అవసరమని ఆయన అన్నారు.

టైరుల కొరత ఉన్నమాట వాస్తవమేనని అంగీకరిస్తూ విద్యుత్‌కోత ముడిపదార్థాల కొరత వల్ల ఇటీవల ఉత్పత్తి తగ్గి కొరత ఏర్పడినదన్నారు. టైరులను సక్రమంగా సంపిణీ చేసే విషయమై అవలంబించాల్సిన విధానంపై కేంద్ర ప్రభుత్వంతో సంప్రతిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఉత్పత్తిదారులు, డీలర్లు కృత్రిమంగా కొరతసృష్టిస్తున్నట్లుగా కనిపిస్తున్నదని మంత్రి అభిప్రాయపడ్డారు. జిల్లా కలెక్టర్లు తదితర అధికారులకు పంపిణీ విషయమై తగు ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. బ్లాక్ మార్కెట్‌లో టైరులను లారీ యజమానులు కొనకపోతే నెల రోజులలో పరిస్థితి చక్కబడగలదన్నారు.

విజయవాడ ప్రాంతంలో పరిశ్రమలు ఎక్కువగావాలని అందరు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పడగలవని మంత్రి చెప్పారు. అంతర్రాష్ట్ర పర్మిట్ల విషయమై చేయగలిగిన సహాయం చేస్తున్నానని మంత్రి హామీ యిచ్చారు. రవాణా శాఖను పునర్వ్యవస్థీకరించడానికి యోచిస్తున్నట్లు తెలిపారు.

లారీ యజమానులకు పర్మిట్లు

పోలీసు శాఖనుంచి జిడదలేకుండా నివారించడానికి హోం సెక్రటరీ, ఐ. జి. పి, ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌తో ఏర్పడిన కమిటీ పరిశీలిస్తున్నదని త్వరలో దీనిపై నిర్ణయం రాగలదని మంత్రి శ్రీ చొక్కారావు అన్నారు. దీనిని శాశ్వతంగా పరిష్కరించగలమన్నారు.

సభకు రోడ్లు భవనాల శాఖ మంత్రి శ్రీ సి.హెచ్. వెంకట్రావు అధ్యక్షత వహిస్తూ రోడ్ల మరమ్మత్తులకు నిర్మాణానికి వీలయినన్ని హెచ్చునిధులు లభించేటట్లు చూడగలనన్నారు. శ్రేయుతులు అక్కినేని భాస్కరరావు (ఎం. ఎల్. ఏ), పి. కోటేశ్వరరావు (పరిషత్ చైర్మన్) లారీ యజమానుల ఇబ్బందులను వివరించారు. శ్రీపి. కేశవరావు (జిల్లాసంఘాధ్యక్షుడు) స్వాగతం పలికారు. శ్రీ కె. సాంబశివరావు (జిల్లా కార్యదర్శి) మంత్రులకు వినతిపత్రం సమర్పించారు. శ్రీ చెన్నుపాటి శేష గిరిరావు వందన సమర్పణ గావించారు.

టూరిస్టు యజమానులకు హామీ

అనంతరంటూరిస్టు బస్ ఆపరేటరులనుద్దేశించి మంత్రి శ్రీ చొక్కారావు ప్రసంగిస్తూ టూరిస్టు ఆపరేటరుల ప్రతినిధులు నలుగురైదుగురు హైదరాబాద్ వస్తే వున్న స్థలను కూలంకషంగాపరిశీలించి న్యాయమైన వాటిని పరిష్కరించగల మని హామీ యిచ్చారు. అయితే పెళ్ళికి, యాత్రలకు దేవాలయ సందర్శనలకు వాడే కాంట్రాక్టు క్యారేజిలను ట్ బీ క్యారేజీలుగా నడపడం సమంజసం కాదన్నారు. దీనివల్ల ఆర్ టి. సి. కి నష్టం వస్తున్నదని మంత్రి చెప్పారు. ప్రజా సౌకర్యార్థం ఆపరేటర్లు తప్పుడువిధానాలకు స్వస్తి చెప్తే అని అప్పుడు ఆపరేటరులకు కావలసిన సహాయం చేయగలమని మంత్రి అన్నారు.

పర్మిట్లు మంజూరు విషయం జాప్యం జరుగదని మంత్రి హామీ యిచ్చారు.

శ్రీ పి.కోటేశ్వరరావు (పరిషత్ చైర్మన్) అధ్యక్షత వహించారు. మంత్రి శ్రీ సిహెచ్. వెంకట్రావు సభలో పాల్గొన్నారు. తొలుత శ్రీ ఆర్.ఎస్. మూర్తి (ట్రాన్స్‌పోర్టు డెవలప్‌మెంట్ కౌన్సిల్ సభ్యులు) వినతి పత్రం సమర్పించి టూరిస్టుబస్సు యజమానులఇబ్బందులను వివరించారు. శ్రీ వెంకటేశ్వరరావు (కార్యదర్శి) కూడా మాట్లాడారు.

తెలుగును బోధనాభాషగా చేయడంలో నష్టాలు

విద్యావేత్తలు పరిశీలించాలని హైదరాబాద్ సదస్సులో ముఖ్యమంత్రి సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 17: విద్యార్థుల విస్తృత శ్రేయఃప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని, ఎటువంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా తెలుగులోకి బోధనా భాషను మార్చుచేసే విషయమై విద్యావేత్తలు తగిన పరిశీలన జరుపాలని నేటి సాయంత్రం జూబిలీ హాలులో ఆఖరిరోజు విద్యాసదస్సులో సీద్ధాంలు ప్రసంగం చేస్తూ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు విజ్ఞప్తి చేశారు.

తెలుగు బోధనాభాష చేయడంతో అఖిల భారత సర్వీసులలో కాంపిటీటివ్ పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే అవకాశాలను తగ్గించడం వలన విద్యార్థులకు ఉద్యోగావకాశాలపై ఈ మార్పునకు గల హానికరమైన ప్రభావాన్ని విద్యావేత్తలు గుర్తుపెట్టుకోవాలని శ్రీవెంగళరావు అన్నారు. తెలుగును బోధనా భాషగా చేయాలన్న లోగడ నిర్ణయాన్ని ప్రభుత్వం మార్చే ప్రశక్తిలేదు. తెలుగును బోధనా భాషగా చేయడం వల్ల ఈ పరీక్షలలో ఉత్తీర్ణులయ్యే అవకాశాలను కొంతమంది విద్యార్థులు కోల్పోయేవారని ఆయన చెప్పారు.

ప్రైవేటు యాజమాన్యం క్రింద గల కొన్ని విద్యాసంస్థలలో వ్యవహారాలు చాలా అస్తవ్యస్తంగావున్నాయని ముఖ్యమంత్రి విమర్శించారు.

విద్యపై సమగ్రబిల్లువచ్చేలోగా ప్రైవేటు సంస్థలపై ప్రభుత్వానికి అజ్మాయిషీ అధికారాన్ని కల్పిస్తూ, ఒక ఆర్డినెన్సును జారీచేసే అవసరాన్ని గూర్చి విద్యామంత్రి పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచన చేశారు. కొంతమంది మేనేజిమెంట్లు తమ సంస్థలను 'రాజ్యాలుగా రాజకీయ కేంద్రాలుగా' మలుచుకున్నారని ఆయన అన్నారు. ఈ సంస్థలలో రాజకీయ ప్రయోజనాలకు సాధనాలు గా విద్యార్థులనే ఉపయోగించడం తగదని ముఖ్యమంత్రి అన్నారు.

శ్రీ మండలి ప్రసంగం

విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు సదస్సు చర్చల్ని ముగించుచేస్తూ, ఈ సదస్సులో వివిధ వర్గాల సిఫార్సులకు తుదిరూపం యిచ్చి, విద్యా రంగంలో పొందు పరచడానికి ఒక సారథ్య సంఘాన్ని ఏర్పాటు చేసినట్లు ఈ సంఘానికి పంచాయితీరాజు కార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ అని, యింకా యిందులో మూడు విశ్వవిద్యాలయాల వైస్ ఛాన్సలర్లు టీచర్ ఎం. ఎల్. సి.లు, కొంత మంది శాసనసభ్యులు, విద్యార్థి ప్రతినిధులు వుంటారని శ్రీ మండలి కృష్ణారావు ప్రకటించారు. బిల్లును ప్రజాభిప్రాయ సేకరణకు జాయింటు సెలక్టు కమిటీకి నివేదించిన పిమ్మట జూన్, ఆగస్టు లసెంబ్లీసమావేశాలలో బిల్లును ప్రతిపాదించే అవకాశం వున్నట్లు తాను విశ్వసిస్తున్నట్లు మంత్రి చెప్పారు. సదస్సు సూచనలపై తగు చర్యలను ప్రభుత్వము గైకొనగలదని ఆయన హామీయిచ్చారు. ముసాయిదా బిల్లును రూపొందించే బాధ్యతను సారథ్య సంఘానికి అప్పగిస్తారు. రాష్ట్రంలో విద్యాభివృద్ధికి మంజూరు చేసిన రు. 77 కోట్లను సక్రమంగా పూర్తిగా వినియోగించవలసిన అవసరం ఎంతైనావున్నదని, విద్యామంత్రి అన్నారు. ఇందుకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, అన్నివర్గాలవారు కష్టపడి పని చేయాలని అన్నారు. సామూహికంగా కాపీకొట్టే పద్ధతిని నిర్మూలించాలని, ఈ విధంగా జరిగే సాటకాలను, హెడ్‌మాస్టర్లు, కాలేజీల ప్రిన్సిపాల్స్ పైన చర్య తీసుకోవడానికి ప్రభుత్వం వెనకాడదని పరీక్షా కేంద్రాలను రద్దు చేయడం జరుగుతున్నదని ఆయన అన్నారు. ఆరోగ్యవిద్య విద్యలో సమగ్రభాగం కావాలని, కొన్ని సిఫారసులను అమలు జరుపడం వలన అయ్యే అదనపు ఖర్చును భరించడానికి, నిధులను పెరుగు పరచడానికి, విద్యా సెసును పెంచాలన్న సూచనను పరిశీలిస్తారని ఆయన అన్నారు.

వివిధ వర్గాలవారు చేసిన సిఫారసులను, సదస్సుకు సమర్పించారు. విద్యాశాఖ అధికారి శ్రీ వి. రామచంద్రన్ వందన సమర్పణ చేశారు.

రాబీ పంటలో గోధుమ సేకరణకు కొత్త విధానం

కేంద్రమంత్రివర్గ రాజకీయవ్యవహారాలకమిటీ పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 17: కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ నేడు సమావేశమై, నిన్న ఇక్కడ ముఖ్యమంత్రుల సమావేశంలో జరిగిన చర్చల సరళిని దృష్టిలో ఉంచుకుని, రాబీ పంట కాలంలో గోధుమకు కొత్తధరల, సేకరణ విధానాన్ని చేపట్టే విషయమై సమాలోచనలు జరిపారు.

అయితే ఈ సమావేశంలో ఎటువంటి నిర్ణయం గైకొనలేదనీ, రాజకీయ వ్యవహారాల కమిటీ ఈ విషయంపై ఒక నిర్ణయానికి రావడానికి మరికొన్నిసార్లు సమావేశాలు జరపవలసి ఉంటుందనీ అభిజ్ఞవర్గాలవారు చెప్పారు.

రాబీపంట కాలంలో గోధుమసేకరణ వ్యవసాయ ధరల కమిషన్ సూచించినట్లుగా క్వింటాల్‌కు రు. 90ల నుంచి రు. 110 లకుకాక, రు. 110 ల నుంచి రు 115 ల వరకు పెంచడానికి గల అవకాశాలను గురించి రాజకీయ వ్యవహారాల కమిటీ చర్చించినట్లు తెలుస్తున్నది.

క్వింటాల్‌కు రు 85 ల రేటును దృష్టిలో ఉంచుకొని 1974—75 బడ్జెట్‌లో ఆహార ధాన్యాల సబ్సిడీకి రు 120 కోట్ల మాత్రమే కేటాయించడం జరిగింది. ఇంతకుముందే ప్రకటించిన గోధుమ తాత్కాలిక ధర క్వింటాల్‌కు రు. 85 లు మాత్రమే. పంజాబ్, హర్యానా, యు. పి. వంటి గోధుమ ఉత్పత్తి చేసే ముఖ్యమైన రాష్ట్రాలు కోరుతున్నట్లుగా ఈ రేటును హెచ్చిస్తే, కేంద్రంపై అధికభారం ఎక్కువ అవుతుంది. అంతేకాక, బడ్జెట్‌లో లోటుకూడా హెచ్చే ప్రమాదం ఉంది.

ఆహారధాన్యాల సేకరణపై కూడా రాజకీయ వ్యవహారాలకమిటీ ఎటువంటి నిర్ణయాలు గైకొనలేదు. టోకువ్యాపారం స్వాధీనానికి ప్రభుత్వం స్వస్తి చెప్పనున్నట్లు స్పష్టమవుతున్నది.

అయితే దీనికి ప్రత్యామ్నాయ మార్గాలను నిర్ణయించుకోవలసి ఉంది.

నేడే ఉస్మానియా సిబ్బంది ఆందోళన ప్రారంభం

హైదరాబాద్, మార్చి 17: ఉస్మానియా యూనివర్సిటీలోని సుమారు 5 వేలమందిగల సిబ్బంది తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రేపటినుండి 'పని విలుపుదల' సమ్మె ప్రారంభిస్తారు. అనియా ఉద్యోగుల సంయుక్త కార్యాచరణ మండలి నాయకులు శ్రీ ఎం. ఇబ్రహీం, శ్రీ పి. ఎల్లప్ప, శ్రీ బి. ఎం. నరసింహా నేడిక్కడ తెలిపారు.

నాలుగవ తరగతి ఉద్యోగులు కూడా యీ ఉద్యమంలో పాల్గొంటున్నందువల్ల యూనివర్సిటీ, ఆవరణలోని వివిధ కళాశాలల కార్యాలయాలను, తరగతి గదులను శుభ్రం చేసే వారు కూడా వుండరు.

రిటైర్‌మెంటు వయోపరిమితిని 55 నుండి 60 ఏళ్ళకు హెచ్చించాలని, వేతనాలను స్కేళ్ళను సవరించాలని వీరు కోరుతున్నారు.

అధికార భాషా కమిషన్ ఏర్పాటు: శ్రీ హయగ్రీవాచారి హర్షం

హైదరాబాద్, మార్చి 17: శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య అధ్యక్షతన అధికార భాషా కమిషన్ ఏర్పాటుకు రాజ్య భాషా ప్రచార సమితి అధ్యక్షుడు, పి. పి. సి. ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ టి. హయగ్రీవాచారి నేడిక్కడ హర్షం ప్రకటించారు.

అన్ని స్థాయిలలోను తెలుగును, అధికార భాషగా ప్రవేశపెట్టడానికి అనువైనసిఫార్సులను యీ కమిషన్ చేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

బెంగాల్‌లో ఇంజనీర్లు, డాక్టర్ల సమ్మె

ఐ. ఏ. ఎస్. అధికారులతో సమానంగా జీతవాలు పెంచాలని కోరుతూ పశ్చిమ బెంగాల్‌లో గత మూడు వారాలుగా ఇంజనీర్లు డాక్టర్లు చేస్తున్న సమ్మెపై ముఖ్యమంత్రి శ్రీ సిద్ధార్థ శంకర్ రే పంపిన నివేదికను కూడా మంత్రివర్గ రాజకీయ వ్యవహారాలకమిటీ పరిశీలించింది.

ఈ సమ్మెపట్ల రాష్ట్ర ప్రభుత్వం కటినంగా ఉంటుందని శ్రీ రే తన నివేదికలో స్పష్టంచేసినట్లు తెలుస్తున్నది.

ముజీబ్ ఆరోగ్యపరిస్థితి

ఢాకా, మార్చి 17: బాంగ్లాదేశ్ ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రెహమాన్‌ను యింకా కొద్దిరోజులపాటు విశ్రాంతి తీసుకొన వలసినదిగా వైద్యులు సలహా యిచ్చినట్లు నేడిక్కడ విశ్వసనీయవర్గాల ద్వారా తెలియ వచ్చింది.

నేపాల్‌రాజు చర్చలు జరుపుతున్న భవనంలో ప్రేలుడు

ఇద్దరి మృతి

ఖాట్మండూ, మార్చి 17: నేపాల్‌లోని బిరాట్ నగర్ అనే పట్టణంలో నిన్న రాజా బీరేంద్ర, అధికారులు చర్చలు జరుపుతున్న భవనంలో పెద్ద ప్రేలుడు సంభవించింది. ఈ సంఘటనలో కనీసం ఇద్దరు మరణించారు. 37 మంది తీవ్రంగా గాయపడ్డారు. రాజా బీరేంద్ర చర్చలుజరుపుతున్న చోటుకు రెండు మూడు వందలకు గజాల దూరంలోనే ఈ సంఘటన జరిగింది. ఈ ప్రేలుడుకు కారణం ఏమిటో తెలియలేదు.

ఆయిల్ ధరల స్తంభన

వియన్నా సభ నిర్ణయం

న్యూయార్క్, మార్చి 17: ఆయిల్ ధరలను వచ్చే మూడు నెలలు వరకుస్తంభింప చేయాలని నిన్న వియెన్నాలో సమావేశమైన ఆయిల్ ఉత్పత్తి చేసే దేశాల మంత్రులు నిర్ణయించారని కొలంబియా రేడియో ప్రకటించింది.

పారిశ్రామిక దేశాలుప్రస్తుత ద్రవ్యోల్బణ పరిస్థితులను తొలగించడానికి తీవ్రంగా కృషి చేసే పక్షంలో ఆయిల్ ధరలు వచ్చే మూడు నెలలో పెరగడంకాని, తగ్గడంకాని జరగదని ఇరాను ఆర్థికమంత్రి శ్రీ జంషెడ్ అమవుజగార్ ప్రకటించారు.

కయిరోకు స్వర్ణసింగ్ ఆగమనం

కయిరో, మార్చి 17: భారత విదేశాంగ మంత్రి సర్దార్ స్వర్ణసింగ్ ఈజిప్టులో ఒకరోజు పర్యటన నిమిత్తం నేడు కయిరో చేరుకొన్నట్లు మధ్యప్రాచ్యవార్తాసంస్థ తెలియ జేసింది.

శ్రీ స్వర్ణసింగ్ ఇక్కడకు వచ్చిన వెంటనే ఒక ప్రకటనచేస్తూ మధ్యప్రాచ్యంలో శాంతి సాధన కృషిలో అరబ్ రాజ్యాలకు అలీనదేశాల మద్దతు వుండగలదని అన్నారు.

భారత - ఏమెన్‌ల సాంస్కృతిక సహకార ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 17: భారతదేశం, ఏమెన్‌లు నేడు ఒక సాంస్కృతిక సహకార ఒప్పందం కుదుర్చుకున్నాయి. విద్య, సంస్కృతి, విజ్ఞాన శాస్త్రం, సాంకేతిక శాస్త్రం, క్రీడారంగం, జర్నలిజం—మొదలైన వివిధ రంగాలలో ఉభయదేశాలు పరస్పర సహకారం పెంపొందించుకొనటం ఈ ఒప్పందం లక్ష్యం.

ఒప్పందంపై భారత విద్యాశాఖ మంత్రి శ్రీనూరుల్ హసన్, ఏమెన్ విదేశాంగమంత్రి మహమ్మద్ సాలేముటే నేడు ఢిల్లీలో సంతకాలు చేశారు.

హైదరాబాద్, మార్చి 17 లంబాడీలను, ఎరుకలను షెడ్యూల్డు తెగల జాబితాలో చేర్చడానికి అనువుగా ఒక బిల్లునురూపొందించాలని కోరుతూ బంజారా యువజన, విద్యార్థి కార్యాచరణ సంఘం అధ్యక్షుడు శ్రీ డి. రవీంద్రనాయక్ నిన్న యిక్కడనుంచి ప్రధానికి టెలిగ్రాం యిచ్చారు.

పోటీరేడియో కేంద్రం: వాజ్‌పాయ్ ఖండన

గయ, మార్చి 17: జనసంఘ, ఆకాశవాణికి పోటీగా, మరొక రేడియో కేంద్రాన్ని ఏర్పాటు చేయ దలచినట్లు వచ్చిన వార్తలను జనసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజపేయ్ ఖండించారు.

విలేఖరులతో మాట్లాడుతూ, అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ ఆకాశవాణిని తన ప్రచారానికి వినియోగించుకుంటే, దానికి జనసంఘ తప్పక అంతరాయం కలిగించగలదని శ్రీ వాజపేయ్ అన్నారు.

అయితే పోటీ రేడియో కేంద్రం స్థాపించడం అది ఎలా సాధ్యమవుతుందో వివరించడానికి ఆయన నిరాకరించారు.

ఆరోగ్యమంత్రి రాజమల్లుపై జూనియర్ డాక్టర్ల ఘెరావ్

మంత్రి ప్రసంగించవలసివున్న సభలో అలరి: కోర్కెల సాధనకై ముగ్గురు డాక్టర్ల ఆమరణ దీక్ష

హైదరాబాద్, మార్చి 17: గత 26 రోజులుగా సమ్మె చేస్తున్న రాష్ట్రంలోని జూనియర్ డాక్టర్లు నేడు తమ ఆందోళనను తీవ్రతరం చేశారు. జూనియర్ డాక్టర్లకు చెందిన ముగ్గురు నాయకులు నిన్న అర్ధరాత్రి నుంచి ఆమరణ నిరాహార దీక్షను ప్రారంభించారు.

ఆమరణనిరాహారదీక్ష ప్రారంభించినడాక్టర్ల పేర్లు: ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ టి. గోపాలరావు, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఇంద్రమోహన్, అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఆర్. క్రాంతినాద్.

సమ్మె చేస్తున్న డాక్టర్ల ప్రతినిధి ఒకరు నేటి సాయంత్రం పత్రికల వారితో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తమ సమస్యలను పరిష్కరించగలరన్న ఆశతో 12 రోజులపాటు తాము తమ కార్యకలాపాలను సస్పెండ్ చేయడం జరిగిందని, కాని, ప్రభుత్వంతో చర్చలు విఫలమయ్యాయని అన్నారు.

ఆరోగ్యశాఖ మంత్రి ఆరోగ్యశాఖ కార్యదర్శి, వైద్య, ఆరోగ్య శాఖ డైరెక్టర్‌ల "ఏకండ వైఖరి" కారణంగానే చర్చలు విఫలమైనట్లు ఆయన ఆరోపించారు.

హవుస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్లకు మధ్య విలీకి తుడవటానికి ఆర్యోగ్... అనుసరిస్తున్న "విచ్ఛిన్నకర ఎత్తు..." తమ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం తెలియ చేసినట్లు ఆయన చెప్పారు.

జూనియర్ డాక్టర్ల ఆత్మస్థైర్యాన్ని దెబ్బతీయడానికి ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తున్నదని, చర్చల పేరుతో కాలయాపన చేస్తున్నదని కూడా ఆయన ఆరోపించారు.

పబ్లిక్ సర్వీస్ కమిషన్ 1969 నుండి రిక్రూట్‌మెంటుకు ఏవిధమైన పరీక్షలు జరుప లేదని, దీనివల్ల అనేకమంది జూనియర్ డాక్టర్లకు నిరుద్యోగులకు, ప్రమోషన్ అవకాశాలు 'జాడ తెల్పుతిన్నాయని' ఆయన అన్నారు.

ఆరోగ్యమంత్రిపై ఘెరావ్

సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు నేడు రాష్ట్ర ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లును ఘెరావ్‌చేసి, ఆయనను గేరి చేశారు.

రాష్ట్ర సివిల్ సర్జన్ల అసోసియేషన్ తెలంగాణా రీజనల్ శాఖ ప్రారంభం సందర్భంగా నేటిరాత్రి ఉస్మానియా మెడికల్ కాలేజీ ఆడిటోరియంలో జరుగవలసిన సమావేశం గందరగోళ దృశ్యాలమధ్య రద్దు చేయబడింది.

ప్రారంభోత్సవ సభ నేటి సాయంత్రం ఆరు గంటలకు జరుగవలసి ఉంది. ఆరోగ్య మంత్రి శ్రీ కె. రాజమల్లు సమావేశాన్ని ప్రారంభించవలసి ఉంది. ఆర్థికమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించవలసివుంది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు కూడా విర్శిత కార్యక్రమం ప్రకారం సభలో ప్రసంగించవలసి వుంది.

అయితే, పరిస్థితులు తారుమారు కావడంతో ముఖ్యమంత్రి అసలు సమావేశ స్థలానికి రానేలేదు. అయితే, తక్కిన ఇద్దరు మంత్రులు మాత్రం సమావేశానికి వచ్చారు. వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టరు కూడా హాజరయ్యారు.

ఇద్దరు మంత్రులు వచ్చినవెంటనే గ్రూపు ఫొటోకోసం సమావేశం ఆర్గనైజింగ్ కమిటీ

మిగతా 2 వ పేజీలో

నిక్సన్‌చే పన్నుల చెల్లింపులో అవకతవకలు

శ్రకమెంటో, మార్చి 17: ప్రెసిడెంట్ నిక్సన్ పూర్వం ఉపాధ్యక్షుడుగా ఉన్ననాటి తన అధికార పత్రాలను జాతీయ చారిత్రికపత్రాల కార్యాలయానికి బహూకరిస్తూ వ్రాసిచ్చిన దానపత్రం కనిపించటంలేదని, ఈ పత్రాన్ని 1970 ఏప్రిల్ లో చింపివేసినట్లు నిక్సన్ తరపున న్యాయవాది ఫ్రాంక్ డిమార్కో తెలియ జేశారు.

1969 జూలై నుండి అమలులోకి వచ్చిన ఒక శాసనం ప్రకారం, ఈ అధికారిక పత్రాల బహూకరణ ఫలితంగా నిక్సన్ చెల్లించవలసిన పన్నులలో కొంత రాయితీ లభిస్తుంది. నిక్సన్ ఆ మేరకు తక్కువ పన్నులు చెల్లించారు. అయితే ఈ పత్రాల బహూకరణ 1969 జూలైకి ముందుగానే జరిగిందని, ఆనాడు అమలులో ఉన్న శాసనం ప్రకారం నిక్సన్‌కు రాయితీలు లభించవని, తేలనున్నది.

మైసూరు ఉపఎన్నికలో ప్రశాంతంగా పోలింగ్

మైసూరు, మార్చి 17: 'కృష్ణరాజ' నియోజక వర్గంనుండి కర్నాటక అసెంబ్లీ ఉపఎన్నికకు నేడు పోలింగ్ ప్రశాంతంగా జరిగింది.

కాంగ్రెస్ సభ్యుడు శ్రీ డి. సూర్యనారాయణ మృతివలన యీఎన్నిక జరుగుతోంది.

సుమారు 73,712 మంది వోటర్లు పాల్గొంటున్న యీ ఎన్నికలో కాంగ్రెస్, జనసంఘ, పాతకాంగ్రెస్, ఎ. డి. ఎం. కె. మున్నగు పార్టీ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్లు కూడా పోటీ చేస్తున్నారు.

మొత్తం 74080 మంది పాక్ జాతీయుల తరలింపు

న్యూఢిల్లీ, మార్చి 17: భారత దేశంలో నిర్బంధంలో ఉన్న పాక్ పౌరులు, యుద్ధ ఖైదీలలో ఇప్పటికి 74080 మంది తిరిగి పాకిస్తాన్‌కు చేరుకున్నట్లు పాక్ రేడియో నిన్న ప్రకటించింది.

19న ఢిల్లీకి చకొస్లొవేకియా ప్రతినిధివర్గం రాక

న్యూఢిల్లీ, మార్చి 17: సందొమ్మిది మంది సభ్యులు గల చకొస్లొవేకియా పార్లమెంటరీ ప్రతినిధి బృందం 8 రోజులపాటు మన దేశంలో పర్యటించే నిమిత్తం 19 వ తేదీన యిక్కడకువస్తారు.

ఈ పర్యటనలో వీరు ఆగ్రా, చండీఘర్, మద్రాసు, బొంబాయి సందర్శిస్తారు.

వికలాంగుల భృతికై ప్రత్యేక సెస్ విధింపు

— రాష్ట్రపతి శ్రీ గిరి సూచన

న్యూఢిల్లీ, మార్చి 17: దేశంలో వికలాంగులకు భృతి కల్పించటానికై ప్రత్యేకంగా సెస్ విధించాలని రాష్ట్రపతి శ్రీ గిరి నేడు సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్యోగాలలో వికలాంగులకొరకు రిజర్వేషన్‌లు చేయాలని కూడా శ్రీ గిరి సూచించారు.

వికలాంగులకు ఈఉద్యోగాలు కల్పించటంలో ప్రత్యేక శ్రద్ధ చూపిన వారికి, తమ విధులను అత్యంత శక్తి సామర్థ్యాలతో నిర్వహించిన 20 మంది వికలాంగులకు రాష్ట్రపతి నేడు జాతీయ అవార్డులను బహూకరించారు.

వికలాంగులకు సులభంగా సమాజంలో పునరావాసం కల్పించటానికై వారిపట్లవారుల వైఖరి, ప్రవర్తనలలో మార్పు అవసరమని రాష్ట్రపతి విజ్ఞప్తి చేశారు. వికలాంగుల పునరావాసం మన సామాజిక ధర్మం అని, వారి పట్ల ప్రతి ఒక్కరు సహాయం ఆదరాభిమానాలు చూపాలని, రాష్ట్రపతి అన్నారు.

వికలాంగుల పునరావాస కార్యక్రమాల కొరకు ఐదవ ప్రణాళికలో కేంద్ర ప్రభుత్వ రంగంలో రు. 11 కోట్లు కేటాయించినట్లు విద్యా మంత్రి శ్రీ నూరుల్ హసన్ తెలియ జేశారు.

హైదరాబాదులో వికలాంగుల దినోత్సవం

హైదరాబాద్, మార్చి 17. ఆంధ్రప్రదేశ్ శిశు సంక్షేమ మండలి నేడిక్కడ వికలాంగుల ప్రపంచ దినోత్సవం జరిపింది. ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొన్నారు. శ్రీ బత్తిన సుబ్బారావు ప్రసంగించారు. అనరరీ జనరల్ సెక్రటరీ డాక్టర్ పి. తిరుమలరావు శ్రీమతి లలితా మేల్కోటే ప్రభృతులు ప్రసంగించారు.

బీహార్‌లో కాల్పులు: 5గురు మృతి

పాట్నా, మార్చి 17: నిన్న బేటియా కలెక్టర్ కార్యాలయంవద్ద జరిగిన పోలీసు కాల్పులలో గాయపడిన వారిలో మరొక నలుగురు ఆస్పత్రిలో మరణించడంతో మృతుల సంఖ్య ఐదుకు పెరిగింది.

పోలీసు కాల్పులలో మొత్తం 16 మంది గాయపడ్డారు.

న్యూస్ ప్రింట్ ఉత్పత్తి హెచ్చింపునకు చర్యలు

శ్రీ గుజ్రాల్ హామీ: పత్రికలకు కేటాయింపులోని 30 శాతం కోత త్వరలో రద్దు అయ్యే సూచన

అమృతసర్, మార్చి 17: దేశంలో న్యూస్ ప్రింట్ ఉత్పత్తిని హెచ్చించటానికి ప్రభుత్వం తీవ్రప్రయత్నాలు సాగిస్తున్నదని సమాచారశాఖ మంత్రి శ్రీ ఐ.కె. గుజ్రాల్ నేడు తెలియజేశారు. ఈ చర్యల ఫలితంగా ఐదవ ప్రణాళిక ముగిసేనాటికి దేశంలో 3.5 లక్షల టన్నుల న్యూస్ ప్రింట్ ఉత్పత్తి కాగలదని ఆశిస్తున్నట్లు ఆయన నేడు పత్రికా ప్రతినిధులతో ప్రసంగిస్తూ అన్నారు.

పత్రికలకు న్యూస్ ప్రింట్ కేటాయింపులో విధించిన 30 శాతం కోతను త్వరలో సడలించడానికి యోచిస్తున్నట్లు శ్రీ గుజ్రాల్ సూచించారు. మార్చి 25న జరిగిన ఢిల్లీలో జరిగే వార్తాపత్రికల సంపాదకుల సంఘం సమావేశంలో ఈ విషయం చర్చకు రాగలదని ఆయన తెలియజేశారు.

నేపా న్యూస్ ప్రింట్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి పూర్వం 2500 టన్నులు మాత్రమే ఉండగా ఇప్పుడు సంవత్సరానికి ఐదువేల టన్నులు ఉత్పత్తి అవుతున్నదని శ్రీ గుజ్రాల్ తెలియజేశారు.

గత ఏడాది విదేశాల నుండి మొత్తం 1.26 లక్షల టన్నుల న్యూస్ ప్రింట్ దిగుమతి కాగలదని ఆశించగా, ఫిబ్రవరి వరకు, మొత్తం 55 వేల టన్నుల మాత్రమే సరఫరా అయిందని, న్యూస్ ప్రింట్ కొరతకు ప్రధాన కారణం ఇదేనని, శ్రీ గుజ్రాల్ అన్నారు.

అంతర్జాతీయ రంగంలో న్యూస్ ప్రింట్ కొరత, ధరపెరుగుదల, సమస్యలపై చర్చలు జరపటానికై ఐక్యరాజ్య సమితి విద్యా, సాంస్కృతిక వ్యవహారాల సంస్థ సమావేశం ఏప్రిల్‌లో బసెల్సులో, ఐక్య రాజ్యసమితి సమావేశం నేపాల్‌లోను జరుగుతాయని శ్రీ గుజ్రాల్ తెలియజేశారు.

గార్డుల సమ్మె విరమణ

న్యూఢిల్లీ, మార్చి 17: ఈనెల 10వ తేదీ నుంచి సమ్మె చేస్తున్న ఆలిండియా గార్డ్స్ కౌన్సిల్‌కు చెందిన రైల్వే గార్డులు నేడు తమ ఆందోళనను విరమించారు.

ఈ కౌన్సిల్ నాయకులు నేడిక్కడ రైల్వేల డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్ షఫీ కురేషితో సమావేశం జరిపిన పిమ్మట సమ్మె విరమణకు నిర్ణయించారు.

ఈ కౌన్సిల్ తెలిపిన గార్డుల సమస్య లన్నిటినీ తగువిధంగా పరిశీలించ గలమని రైల్వే మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు తెలిపారు. ఈ ఆందోళనలో పాల్గొన్న వారిపై ప్రతీకార చర్యలు తీసుకొనబోమని కూడా ప్రభుత్వం హామీ ఇచ్చింది.

ఆహారధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ విధానంలో మార్పులు

ముఖ్యమంత్రుల సమావేశంలో విభిన్నాభిప్రాయాలు

న్యూఢిల్లీ, మార్చి 17: ఆహారధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ విధానంలో మార్పుల ప్రతిపాదనపై నిన్న నిక్కడ ముఖ్యమంత్రుల సమావేశంలో విభిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. వ్యవసాయ ధరల కమిషన్ సిఫారసుచేసిన ప్రొక్యూర్‌మెంట్ ధరలకు ఒరిస్సావంటి కొన్ని రాష్ట్రాలు తమ ఆమోదాన్ని తెలియజేయగా కొన్ని రాష్ట్రాలు మాత్రం ప్రొక్యూర్‌మెంట్ విధానంలో సవరణలు చేయాలని గట్టిగా కోరడం జరిగింది.

వ్యవసాయ ధరల కమిషన్ సిఫారసుచేసిన ధరల కంటే రబీ గోధుమకు ప్రొక్యూర్‌మెంట్ ధరను హెచ్చించాలని పంజాబ్, హర్యానా వంటి మిగులు రాష్ట్రాల ముఖ్యమంత్రులు కోరారు.

ప్రొక్యూర్‌మెంట్ ధరలను గణనీయంగా హెచ్చించాలని పంజాబ్ ముఖ్యమంత్రి శ్రీ జెయిల్‌సింగ్ కోరారు. ప్రొక్యూర్‌మెంట్ ధరలను హెచ్చించని పక్షంలో, ప్రొక్యూర్‌మెంట్ కార్యక్రమం సఫలం కాబోదని ఆయన హెచ్చరించారు.

ఎరువులు, విత్తనాల వంటి వాటి ధరలు విపరీతంగా హెచ్చిన దృష్ట్యా, రైతులకు గిట్టుబాటు ధరలను నిర్ణయించవలసిన ఆవశ్యకత గురించి శ్రీ జెయిల్‌సింగ్ ఉద్ఘాటించారు. ధరలు గిట్టుబాటుగా లేనందున, అనేకమంది రైతులు ముతక ధాన్యాలను ఇప్పుడు పండించడానికి యోచిస్తున్నారని ఆయన అన్నారు.

గత సెప్టెంబర్‌లో ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ ధరను హెచ్చించిన దృష్ట్యా, ఇప్పుడు గోధుమ ధరలను కూడా హెచ్చించడం అన్ని విధాలా న్యాయమని ఆయన అన్నారు.

అయితే ఆహారధాన్యాల ప్రొక్యూర్‌మెంట్ విధానంలో మార్పు చేయాలన్న ప్రతిపాదనను శ్రీ జెయిల్‌సింగ్ తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ విధానం పంజాబ్‌లో విజయవంతమయినా, తక్కినచోట్ల ఎందుకు విఫలమైనదో ప్రభుత్వం దర్యాప్తు చేయాలని ఆయన సూచించారు.

గోధుమ ధరలను హెచ్చించాలన్న ప్రతిపాదనను జమ్మూ కాశ్మీర్ ఆహారమంత్రి శ్రీ గులాం రసూల్ తీవ్రంగా వ్యతిరేకించారు.

గోధుమ వాణిజ్యం స్వాధీనాన్ని ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీమతి నందినీ శతపథి గట్టిగా సమర్థించారు. అయితే ధరలను హెచ్చించాలన్న సూచనకు ఆమె తమ అభ్యంతరం తెలియజేశారు.

గోధుమ టోకు వాణిజ్యం స్వాధీనానికి స్వస్తి చెప్పాలన్న సూచనకు పలువురు ముఖ్యమంత్రులు సుముఖత వ్యక్తంచేసినట్లు తెలుస్తున్నది.

ఈ సమావేశానికి ముందుగా రాష్ట్రాల ముఖ్యమంత్రులు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీని కలుసుకుని, దాదాపు అరగంటసేపు చర్చలు జరిపారు. తమ రాష్ట్రాలలో ప్రొక్యూర్‌మెంట్ పరిస్థితి గురించి, వ్యవసాయ ధరల కమిషన్ సిఫారసుల పై తమ ప్రభుత్వాల అభిప్రాయం గురించి ప్రధానికి వారు వివరించారు.

హైదరాబాద్‌లో సింహాల పార్కు

సరోజిని మహిషి ప్రారంభోత్సవం

హైదరాబాద్, మార్చి 17: నెహ్రూ జూలాజికల్ పార్కు సమీపంలో రు. 6 లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన సింహాల పార్కు (లయన్ సఫారీ పార్కు) కు వినోదపర్యాటకశాఖ కేంద్ర మంత్రి డాక్టర్ సరోజినీ మహిషి నేడిక్కడ ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అధ్యక్షత వహించారు.

ఇలాంటి సింహాల పార్కును నిర్మించడం మన దేశంలో ఇదే ప్రథమం. భారత ప్రభుత్వం బహూకరించిన ప్రత్యేక మినీ బస్సులో ప్రధాన అతిథులు, బంగ్లాదేశ్ కాన్సల్ డాక్టర్ సిరాజ్ — ఉల్ — ఇస్లాం ప్రభృతులు యీ పార్కును సందర్శించారు. బోను వంటి అమరికగల యీ బస్సులో ప్రయాణించడం వల్ల సింహాలవల్ల యిబ్బంది వుండదు. ఈ సందర్భంగా విడుదల చేసిన ఒక బ్రోచర్‌ను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు.

మామూలుగా 'జూ'లలో అయితే సింహాలను బోనులలో ఉంచుతారు. అయితే యీ పార్కులో సింహాలను యధేచ్ఛగా వదిలివేశారు. వీటివల్ల ఎలాంటి ప్రమాదం లేకుండా 18 అడుగులఎత్తున రక్షణవలయంఅల్లారు. మొత్తం 30 ఎకరాల విస్తీర్ణంగల యీ పార్కులో ప్రస్తుతం అయిదు సింహాలను విడిచిపెట్టారు. త్వరలో యీ సంఖ్యను 12కు పెంచుతారు. ఈ పార్కులో సింహాలను చూచినట్లయితే అటవీ సహజ వాతావరణంలో వాటిని చూచిన అనుభూతి కలుగుతుంది.

శ్రీమతి సరోజిని మహిషి ప్రసంగిస్తూ "విదేశీయాత్రికులను ఆకర్షించడానికి ఇలాంటి పార్కుల ఏర్పాటుతోబాటు, భోజన, వసతి సదుపాయాలు మెరుగు పరచాలని" ఉద్బోధించారు. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రసంగిస్తూ, పోచంపాడు ప్రాజెక్టు ప్రాంతం, పాడేరు వైజాగ్‌వంటి ప్రదేశాలను అభివృద్ధి చేయడం ద్వారా వాటిని వినోదయాత్రగల ఆకర్షక కేంద్రాలుగా మెరుగు పరచవచ్చునని, సూచించారు.

పౌర సంబంధాల శాఖ డైరెక్టర్ శ్రీ పి. వాసుదేవరావు ప్రసంగించారు.

అటవీ శాఖ చీఫ్ కన్సర్వేటర్ శ్రీ పి. ఎస్. రావుస్వాగతం చెప్తూ, 'సింహాలపార్కు' లో యాత్రికుల సౌకర్యార్థం 4 లేదా 5 మినిబస్సులను సమకూర్చాలని కోరారు.

అటవీ శాఖ అడిషనల్ చీఫ్ కన్సర్వేటర్ శ్రీఎం. ఎస్. ఖాన్ వందన సమర్పణ చేశారు.

జిరాఫీ పిల్లకు నామకరణం

నెహ్రూ జూలాజికల్ పార్కులో 15 రోజుల క్రితం జన్మించిన జిరాఫీ పిల్లకు ముఖ్యమంత్రి 'శకుంతల' అని నామకరణం చేశారు. దేశంలోని జూలలో జిరాఫీ పిల్ల పుట్టడం యిదే ప్రథమం. ఈపిల్లకుహిమాలయ, కన్యాకుమారి వంటి పేర్లను పెట్టవలసినదిగా పలువురు సూచించడం జరిగిందని, అయితే ముఖ్యమంత్రి పెట్టిన పేరును అందరూ ఆమోదించారని, యీ పార్కు నిర్వాహకుడు శ్రీ పుష్పకుమార్ తెలిపారు.

తెలుగునాడు

వెంట్రప్రగడ

వెంట్రప్రగడ పుసుకొల్లు సూర్యనారాయణ స్మారక జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల వార్షికోత్సవం ఇటీవల జరిగింది. శ్రీపుసుకొల్లు కృష్ణ ప్రసాద జాతీయ పతాకాన్ని, శ్రీకూచిపూడికుటుంబరావు పాఠశాల పతాకాన్నిఆవిష్కరించారు. విద్యార్థులకు మిఠాయి పంచిపెట్టారు. సభకు డాక్టరు వై. వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ తాతినేని వెంకటేశ్వరరావు నివేదికను సమర్పించారు. శ్రీ కూచిపూడి పిచ్చైశాస్త్రి ఉపాధ్యాయులు నూతన వస్త్రాలు యిచ్చి సన్మానించారు. శ్రీబండ్లమూడి ఆంజనేయులు శ్రీ సూతలపాటి రాఘవరావు శ్రీ బి.వి.నరసింహారావు, డాక్టర్ కె.సురేంద్రనాధ బెనర్జీ మాట్లాడారు. శ్రీమతి పద్మా సులోచన విద్యార్థులకు బహుమతులందచేశారు. విద్యార్థినీవిద్యార్థులు నృత్యాలు, నాటకాలు, విచిత్రవేషాలు ప్రదర్శించారు. శ్రీ పి. ఆశీర్వాదం వందన సమర్పణ చేశారు.

నర్సరావుపేట

నర్సరావుపేట పట్టణ రిటైర్డు టీచర్లు (నాన్ గవర్నమెంటు అసోసియేషన్‌కు ఈక్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు: శ్రీ టి. వి. ఎల్. నరసింహారావు, ఉపాధ్యక్షులు: శ్రీఆర్. కృష్ణయ్య, శ్రీదమ్మాలపాటి శేషగిరిరావు, కార్యదర్శి: శ్రీ బొగ్గరం వెంకట చంద్రమౌళి, సంయుక్త కార్యదర్శి: శ్రీ తుర్లపాటి వెంకటావధాని, సభ్యులు: శ్రీఅబ్దుల్‌ఖాదర్, శ్రీమతిదావల సుజ్ఞానమ్మ, శ్రీ అన్నాప్రగడ గోపాలరావు, శ్రీ మోతెవెంకటేశ్వర్లు.

కందుకూరు

కందుకూరు తాలూకా రచయితల సంఘం ప్రథమ సమావేశం మార్చి 10న శ్రీ పవని శ్రీధరరావు అధ్యక్షతను జరిగింది. ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు, గౌరవాధ్యక్షులు: శ్రీ వి. శేషాచార్యులు, శ్రీమతి పవని నిర్మల ప్రభావతి, అధ్యక్షుడు: శ్రీఆర్. అనంత పద్మనాభరావు, ఉపాధ్యక్షులు: శ్రీ ఎం. వెంకటసుబ్బయ్య, ఎ. ప్రమీలాదేవి, అర్గనైజింగు కార్యదర్శి: శ్రీకె. సుబ్బారావు, కార్యదర్శి: శ్రీడి. శ్రీరామచంద్రమూర్తి, కోశాధికారి: శ్రీబి.వి.వి. ప్రసాదరావు, సలహా సంఘ చైర్మన్: శ్రీ వి. ఎల్. నారాయణ. తరువాత వివిధ ప్రాంతాలనుండి వచ్చిన కవి పండితులు, స్వీయ కవితాగానంచేశారు. వివిధ రచయితల పుస్తక ప్రదర్శనను సబ్‌జడ్జి శ్రీ బి. వి. నరసింహం ప్రారంభించారు. శ్రీఆర్. అనంతపద్మనాభరావుస్వాగతంచెప్పారు. సభకు శ్రీ జి. వసంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ జె. వీరాస్వామి సభను ప్రారంభించారు. తాలూకా రచయితల కవితా సంకలనాన్ని శ్రీమతి పవని నిర్మల ప్రభావతిఆవిష్కరించారు. శ్రీవిక్రాల శేషాచార్యులకు సన్మానంజరిగింది. శ్రీ కె. రామానుజాచార్యులు, శ్రీశమని దయానంద మాట్లాడారు. శ్రీ కె. సుబ్బారావు వందన సమర్పణచేశారు. రచయితల సహకార వరపతి సంఘం స్థాపనకు నిర్ణయించారు.

తుని

తుని రాజావారి జూనియర్ కళాశాలలో డాక్టర్ కుడిపూడిరచించిన 'ఉదయ కిరణాలు' (గంధావిష్కరణ సభ ప్రిన్సిపాల్ శ్రీ అచ్యుత రామారావు అధ్యక్షతన జరిగింది. ఎస్. ఆర్. వి. వి. కృష్ణంరాజు బహద్దూరు (బాల్లిబాబు ఆవిష్కరించారు.

ఏలూరు

శ్రీరామనవమి సందర్భంగా ఆర్. టి. సి. పశ్చిమ గోదావరి డివిజన్‌లోని ఏలూరు, కొవ్వూరు, నిడదవోలు, నరసాపూర్, తణుకు, తాడేపల్లిగూడెం, భీమవరం, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, ఆకివీడు, పాలకొల్లు ప్రాంతాల నుండి భద్రాచలానికి ప్రత్యేక బస్సులను మార్చి 25 నుండి ఏప్రిల్ 7 వరకు నడపడానికి విస్తృతంగా ఏర్పాట్లు చేస్తున్నది. 15 రోజులు ముందుగా రిజర్వేషన్ చేసుకో వచ్చును.

ఏలూరు పట్టణ ఇన్‌స్టిట్యూట్ చేంజర్సు అధ్యక్షుడుగా శ్రీ హనుమాన్ సెట్టి రామారావు, కార్యదర్శిగా శ్రీ జిల్లెళ్లమూడి నరసింహారావు ఎన్నికైనారు.

రాజమండ్రి

వాగ్గేయకారకళాప్రపూర్ణ జి. పైడిస్వామి 24వ వర్ధంతి ఉత్సవాలు ఇటీవల జరిగాయి. వీరభద్రం అధ్యక్షతవహించారు. శ్రీ వార్ని కేదారేశ్వరుడు సభను ప్రారంభించారు. శ్రీదుగ్గాపపయ్యశాస్త్రి, శ్రీమతి తలగిరాల సత్యలక్ష్మిదేవి ప్రసంగించారు. రెండవరోజు సభకు శ్రీ మేడూరి సత్యనారాయణ అధ్యక్షత వహించారు. శ్రీ మేడపాటి సత్యనారాయణరెడ్డి సభను ప్రారంభించారు. పలువురు ప్రసంగిస్తూ పైడిస్వామి ప్రతిభా విశేషాలు దబోధిస్తుందని ప్రశంసించారు.

'ప్రైవేట్ వర్తకులచే ధాన్య సేకరణ ప్రమాదకరం'

9 మంది కాంగ్రెస్ ఎం. పి. ల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 17: ప్రభుత్వం పక్కన ప్రైవేటు వర్తకులు వ్యవసాయదారుల నుండి ఆహారధాన్యాలను సేకరించటానికి అనుమతించాలన్న ప్రతిపాదనను తిరస్కరించాలని తొమ్మిది మంది కాంగ్రెస్ ఎం. పి. లు నిన్న ప్రధానికి వ్రాసిన ఒక లేఖలో విజ్ఞప్తి చేశారు. ఆహార ధాన్యాలను ప్రభుత్వమే సేకరించి పంపిణీ చేసే విధానం కాక మరే ఇతర విధానమైనా దేశంలో వివత్కర పరిణామాలకు దారితీయగలదని వీరు హెచ్చరించారు.

"సమాజంలో దుర్బల వర్గాల వారికి ప్రభుత్వమే చౌక దుకాణాలద్వారా ఆహార ధాన్యాలను పంపిణీ చేయటం తప్ప మార్గాంతరం లేదు. ప్రభుత్వ పంపిణీ యంత్రాంగాన్ని రద్దు చేయాలన్న సూచన ఆత్మహత్యాసదృశ్యం" అని ఈ పార్లమెంటు సభ్యులు స్పష్టం చేశారు.

ఆహార ధాన్యాల సేకరణ బాధ్యతను ప్రభుత్వమే చేపట్టాలన్న ప్రతిపాదనకు వ్యతిరేకులుగా ఉన్నముఖ్యమంత్రులు పదవుల నుండి వైదొలగాలని వీరు సూచించారు. ప్రభుత్వ విధానాలను సమర్థించాలని కోరుతూ ప్రధాని దేశంలోని వ్యవసాయదారులకు విజ్ఞప్తి చేసి, ముఖ్యమంత్రులతో దృఢవైఖరితో వ్యవహరించినట్లయితే ఆహార ధాన్యాల సేకరణ జయప్రదంగా జరుగుతుందని వీరు అన్నారు.

ఈ లేఖపై శ్రీ సత్‌పాల్ కపూర్ శ్రీ అమృతనహతా, శ్రీ కె. పి. ఉన్నికృష్ణన్ శ్రీ వయలార్‌రవి, శ్రీ హెచ్.డి. మాలవ్యా మొదలైన వారు సంతకాలు చేశారు.

హైదరాబాద్, మార్చి 17: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరిశ్రమల సంఘం నిన్న యిక్కడ భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్‌ను సందర్శించింది. శ్రీ కాజ రామనాథం యీ కమిటీకి నాయకత్వం వహిస్తున్నారు.

సిటీడెవలప్‌మెంట్ బోర్డులో హైదరాబాద్ ఆంధ్రులకు స్థానం

ఆంధ్ర మహాసభ విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 17: జంటనగరాలలోని సిటీడెవలప్‌మెంట్ బోర్డు వంటి సంస్థలలో నగరంలోని ఆంధ్రులను కూడా చేర్చుకోవాలని, ఆంధ్రమహాసభ ఉపాధ్యక్షుడు శ్రీ జి. గోపాలకృష్ణమూర్తి నిన్న యిక్కడ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

ఆంధ్రప్రాంతంలోని వివిధ జిల్లాలకు చెందిన వీరు హైదరాబాద్, అదితర తెలంగాణా జిల్లాలలో పెద్ద మొత్తాలను పెట్టుబడిగాపెట్టి ఈ ప్రాంతం అభివృద్ధికిదోహదం చేశారని, అట్టి ఆంధ్రులకు పైరకం బోర్డులలో కలుపుకొనడం తెలుగు ప్రజల ఐక్యతకు దోహదం కాగలదని ఆయన అన్నారు.

రాజమల్లుపై ఘెరావ్

(1వ పేజీ తరువాయి)

చైర్మన్ డాక్టర్ ఎ. గోపాలకృష్ణ తీసుకుని వెళ్లారు.

మెడికల్ కాలేజి గేటు సమీపంలో కాంపౌండు లోపల నిర్మించిన గుడారంలో ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్‌కు చెందిన ముగ్గురు నాయకులు నిన్న అర్ధరాత్రి నుంచి నిరవధిక నిరాహారదీక్ష చేస్తున్నారు.

గ్రూపు ఫోటోకోసం మంత్రులు వేదికపై సమయంలో సమ్మె చేస్తున్న దాదాపు 350 మంది జూనియర్ డాక్టర్లు "సిగ్గు" "సిగ్గు" అంటూ కేకలు వేశారు. జూనియర్ డాక్టర్ల ప్రతినిధులు నిరాహారదీక్షలు చేస్తుండగా, సభ జరగడం ఫోటోగ్రాపులు తీసుకోవడం పట్ల వారు ఆక్షేపణతెలియచేశారు.

మంత్రులు ఆడిటోరియంకు వచ్చి, వేదికపై ఆసీనులు కాగానే జూనియర్ డాక్టర్లు కూడా అధిక సంఖ్యలో ఆడిటోరియంలో ప్రవేశించారు.

ప్రార్థనతో సభ ఆరంభమయింది. జూనియర్ డాకర్లు కూడా సవినయంగా లేచి నిలబడ్డారు. ప్రార్థన ముగియగానే జూనియర్ డాక్టర్లు నినాదాలు చేయడం ప్రారంభించడంతో సభలో దాదాపు అరగంటసేపు గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

రాజమల్లు డవున్ డవున్'' ''సీనియర్స్ డవున్ డవున్'', ''జూనియర్ డాక్టర్స్ జిందాబాద్'', ''బాబా డవున్ డవున్'' (ఆరోగ్య కార్యదర్శి) ''మాకు న్యాయం కలగాలి'' అంటూ జూనియర్ డాక్టర్లు నినాదాలు చేయడం కానవచ్చింది.

ఈ దశలో ఉస్మానియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్. రఘుచంద్రరావు మైకువద్దకు వెళ్లి స్వాగతోపన్యాసం చేయడానికి ప్రయత్నించారు. కానీ, గందరగోళంలో ఆయన ఏం మాట్లాడుతున్నదీ ఎవరికీ వినిపించలేదు.

వెంటనే ఆర్గనైజింగ్ కమిటి చైర్మన్ డాక్టర్ గోపాలకృష్ణ మైకువద్దకువచ్చి ఏదో చెప్పబోగా, జూనియర్ డాక్టర్లు నినాదాలు చేయడంతీవ్రమయింది. ఆయన మాట్లాడుతుండగానే జూనియర్ డాక్టర్లనుంచి డాక్టర్ శ్రీ కాంతరెడ్డి లేచి మైకువద్దకు వెళ్లి జూనియర్ డాక్టర్ల వైఖరి గురించి వివరించడానికి అవకాశ మివ్వాలని కోరారు. డాక్టర్ గోపాలకృష్ణ కొంతసేపు తటపటాయించిన పిమ్మట డాక్టర్ శ్రీకాంతరెడ్డి మైకులో మాట్లాడడానికి అనుమతి నిచ్చారు.

డాక్టర్ శ్రీకాంతరెడ్డిచేసిన ఉపన్యాసాన్ని జూనియర్ డాక్టర్లు నిశ్శబ్దంగావిన్నారు. జూనియర్ డాక్టర్లు సమ్మె చేస్తున్న సమయంలో సీనియర్ డాక్టర్లు సభలుజరుపుకోవడం పట్ల ఆయన తన అసమ్మతిని వెలిబుచ్చారు. వైద్యవృత్తిలోని ఒకవర్గంమరొకవర్గంవారిని "మోసం" చేస్తున్నట్లు ఆయన విమర్శించారు. డాక్టర్ శ్రీకాంతరెడ్డి ప్రసంగం ముగియగానే జూనియర్ డాక్టర్లు తిరిగి నినాదాలు చేయడం ప్రారంభించారు. డాక్టర్ గోపాలకృష్ణకు ప్రసంగించడానికి వారు అవకాశమివ్వ లేదు.

గందరగోళ పరిస్థితి ఏర్పడటంతో సభను వాయిదా వేస్తున్నట్లు డాక్టర్ గోపాలకృష్ణ ప్రకటించారు.

తిరుమలలో దేవస్థాన ఉద్యోగుల ప్రదర్శన

తిరుపతి, మార్చి 17: దేవస్థానాల ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగా ఐ. ఎ. ఎస్. ఆఫీసర్‌ను ఉంచాలని దేవస్థానాల సిబ్బందిని తగ్గించరాదని కోరుతూ మార్చి 16న మూడు గంటలపాటు తిరుమలలో తిరుమలతిరుపతి దేవస్థానం ఉద్యోగులు ప్రదర్శనలు జరిపారు. తమ కోర్కెలకు మద్దత్తుగా వారు ముఖ్య వీధులలో నినాదాలు చేస్తూ ఊరేగింపు జరిపారు. ఆలయ సత్రములలోను, బస్సు స్టాండులోను పనిచేసే అన్ని వర్గాలవారు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీ విద్యార్థులచే తరగతుల బహిష్కరణ

తిరుపతి శ్రీ వేంకటేశ్వరా మెడికల్ కళాశాల విద్యార్థిని సంఘం వారు మార్చి 16న సమావేశం జరిపి, జూనియర్ డాక్టర్ల సమ్మెకు కోర్కెలకు మద్దత్తుగా మూడు రోజులపాటు తరగతులను బహిష్కరించటానికి తీర్మానించుకున్నారు. ఈ విద్యార్థులు మార్చి 18వ తేదీ నుండి తరగతులను బహిష్కరిస్తారు. జూనియర్ డాక్టర్ల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని వారు ఖండించారు.

బియ్యంధర పెరుగుదలకు ప్రదర్శనలు

బియ్యం ధరలు పెరిగినందుకు నిరసనగా మార్చి 18 నుండి ప్రదర్శనలు జరుపటానికి తిరుపతిలోని వివిధ కళాశాలల విద్యార్థి ప్రతినిధులు నిర్ణయించుకున్నారు. ఈ సందర్భంగా మంగళవారంనాడు (మార్చి 19) తిరుపతిలో హర్తాల్ జరుపాలని కూడా వారు ప్రయత్నిస్తున్నారు.

ప్రజాసమితి నాయకుని ప్రకటన

హైదరాబాద్, మార్చి 16: వరంగల్ నుండి శాసనసభ్యుడు శ్రీ టి. పురుషోత్తమరావుతోబాటు 200 మంది ప్రజాసమితి సభ్యులు కాంగ్రెస్‌లో చేరారని ముఖ్యమంత్రి చేసిన ప్రకటనను నేడ యిక్కడ ఒక ప్రకటనలో తెలంగాణా ప్రజాసమితి అధ్యక్షుడు శ్రీ బి.సత్యనారాయణరెడ్డి ఖండించారు.

బనగానిపల్లి దోపిడీ కేసులో ఆరుగురి అరెస్టు

గుంటూరు, మార్చి 17: బనగానపల్లి బ్యాంకుదోపిడీ కేసుసందర్భంగా నూ ఆర్టుపురానికి చెందిన మరి ఇరువుర్ని అరెస్టు చేసినట్లుగా పోలీసు ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ అబ్దుస్ సలాంఖాన్ పత్రికల వారికి చెప్పారు. వారితోకలిపి ఇంతవరకూ అరెస్టు అయిన వారిసంఖ్య 6 అయింది. ఈ దోపిడీలో పోయిన మొత్తం ఆస్తి విలువ రు 11 లక్షలు అని ఇదివరలో పత్రికలలో ప్రకటించబడినట్లు రు. 14లక్షలు కాదని ఆయన అన్నారు.

మిగిలిన ముద్దాయిలు ముగ్గురికోసం వెతుకుతున్నారు. వారిలో ఒకరుమాత్రమే మ్యాఆర్టుపురానికి చెందిన వ్యక్తి.

లక్కవరం, చీరాల దొమ్మీ—మ్యాఆర్టుపురంవద్ద గూడ్సురైలు దొమ్మీ కేసులను దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసు ఐ. జి. నంబూరు గ్రామస్థులు పక్కలైట్ల ముఠాను ధైర్యంగా ఎదుర్కొని నాయకుని పట్టుకున్నందుకు వారికి అభినందనలు తెలిపారు.

మార్చి 31న పోలీసు రాఫిల్ డ్రా లాల్ బహదూర్ స్టేడియంలో జరుగుతుందని ఆయన చెప్పారు.

అంతకుముందు ఆయన ఇండియన్ ఛాంబర్ ఆఫ్ కామర్సు సమావేశంలో ప్రసంగించారు. నేరాలను అరికట్టడంలో ప్రజలు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

శ్రీ మద్దిరామకృష్ణ అధ్యక్షత వహించారు.

పోలీసు ఐ. జి. నంబూరువెళ్లి అక్కడ గ్రామస్తులను స్వయంగా అభినందించారు. జిల్లా పోలీసు అధికారి శ్రీ ఆర్. ప్రభాకరరావు కూడా ఆయన వెంటవున్నారు.

ఖాదిబోర్డు చైర్మన్‌గా కె. కె. రెడ్డి నియామకం

హైదరాబాద్, మార్చి 16: మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ కె. కె. రెడ్డి రాష్ట్ర ఖాదీబోర్డు చైర్మన్‌గా నియమితులైనట్లు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న ఇక్కడ ప్రకటించారు.

ప్రొద్దుటూరు ఎమ్. ఎల్. ఏ. శ్రీ కె. సుబ్బారావును ఆంధ్రప్రదేశ్ లఘుపరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్‌గా నియమించినట్లు కూడా ఆయన వెల్లడించారు.

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి కార్పొరేషన్ త్వరలోనే పునర్నిర్మింపబడుతుందని ఆయన చెప్పారు.

వెల్లూరు బాలికను అపహరించిన యువకుల అరెస్టు

వెల్లూరు, మార్చి 17: నిన్న వెల్లూరులో పట్టపగలు అపహరించబడిన 'పుదస' అనే బాలికను, పోలీసులు ఆర్కోణం తాలూకాలోని మిన్నాల్ గ్రామంలో కనుగొన్నారు.

ఆమె వెంటవున్న మరొక ఇద్దరు యువకులను కూడా పోలీసులు కస్టడీలోకి తీసుకున్నారు. ఆ యువకులు, పుదసవెల్లూరులో ఒకే వీధిలో ఉంటున్నట్లు తెలుస్తున్నది.

ప్రపంచం అంతటా కనీవిని ఎరుగని ఆహార సంక్షోభం

వాషింగ్టన్, మార్చి 17: ప్రపంచంలో ఆహారధాన్యాల నిల్వలు కేవలం రెండు నెలలకు మాత్రమే సరిపోయేటంత తక్కువగా ఉన్నాయట! కాగా ఈ ఏడాది వేసవి పంట పూర్తిగా దెబ్బతిని, ప్రపంచం అంతటా ఆహారధాన్యాల ధరలు గతంలో కనీవినీ ఎరుగనంతగా పెరుగుతాయనీ, ఇది ఒక మహా సంక్షోభంగాపరిణమించవచ్చునని కొందరు నిపుణులంచనా.

అయితే, ఈ ఏడాది ప్రపంచ దేశాలలో పంటలు పుష్కలంగా పండుతాయని, అమెరికా వ్యవసాయశాఖ జోస్యం చెబుతున్నది. ఇకముందు పరిస్థితి మెరుగవుతుందని కూడా భావిస్తున్నది. ఈ జోస్యం ఎంతవరకూ నిజం కాగలదో చెప్పలేం.

అమెరికా ప్రభుత్వాధికారులు, ప్రెసిడెంట్ నిక్సన్‌కూడా ఆహార, ఇంధనసంక్షోభాలను గురించి ఇటీవల పదేపదే చెబుతూనే ఉన్నప్పటికీ, అసలు సమస్యను నిక్సన్ ప్రభుత్వం పరిష్కరించలేకపోతున్నదని అమెరికా కాంగ్రెస్‌లో కూడా ఈ విషయంపై అభిప్రాయాలు ఉన్నాయి.

అమెరికా అంతటా నిత్యావసర వస్తువులధరలు క్రిందటి సంవత్సరం 14.5 పెరిగాయి.

ఇవి ఈ ఏడాది ఇంకా మరొక 8 నుంచి15 శాతం పెరుగుతాయని అమెరికా వ్యవసాయ శాఖ అంచనా.

ఈ పరిస్థితివల్ల, అమెరికన్లు నిత్యావసర వస్తువుల వాడకం, గత 40 సంవత్సరాలలో ఎన్నడూలేనంతగా తగ్గించుకున్నారు.

ఆహారధాన్యాల కొరత కారణంగా ఇండియాలో ఈ ఏడాది క్షామం తల ఎత్తవచ్చునని కూడా అమెరికా రాయబారి శ్రీ మొయినిహాన్ అభిప్రాయపడుతున్నారు.

సహకార వ్యవసాయంపై కమిటి నివేదిక సమర్పణ

హైదరాబాద్, మార్చి16: శ్రీ జి.శివయ్య అధ్యక్షతన రాష్ట్ర ప్రభుత్వము సహకార వ్యవసాయంపై ఏర్పాటు చేసిన కమిటీ తన నివేదికను నిన్న సమర్పించింది.

సిద్యా, సహకార వ్యవసాయ సిబ్బందిశిక్షణ, భూమిశిస్తు, ఋణాలు, పట్టిడిలు పద్ధతిలో సంస్కరణలు చేయాలని కమిటీ సిఫార్సు చేసింది.

రాజీనామా చేయాలని మణిపూర్ మంత్రికి సోషలిస్టుపార్టీ ఆదేశం

ఇంఫాల్, మార్చి 17: మణిపూర్‌లో శ్రీ అలీముద్దీన్ మంత్రివర్గంలో స్టేట్‌మంత్రిగా ఉంటున్న శ్రీ బోరో ఠాకూర్ శర్మను వెంటనేమంత్రి పదవికి రాజీనామా చేయవలసిందిగా సోషలిస్టు పార్టీ మణిపూర్ విభాగం ఆదేశించినట్లు రాష్ట్ర సోషలిస్టుపార్టీ అధ్యక్షుడు శ్రీ ఎల్. అచాసింగ్ ప్రకటించారు.

అయితే యునైటెడ్ లెజిస్లేచర్ పార్టీకి సోషలిస్టు పార్టీ మద్దత్తు మామూలుగానే కొనసాగగలదని కూడా ఆయన వివరించారు.

ఏప్రిల్ 15న రైల్వే వారోత్సవాలు

న్యూఢిల్లీ, మార్చి 17: ఏప్రిల్ 10 నుండి 16వ తేదీవరకు రైల్వే వారోత్సవాలను విరాడంబరంగా జరపాలని రైల్వే బోర్డు నిశ్చయించింది.

గత 18 సంవత్సరాలుగా ఏప్రిల్ నెలలో ఏడు రోజులపాటు రైల్వే వారోత్సవాలు జరుగుతున్నాయి. ఈ సంవత్సరం మాత్రం ఈ ఉత్సవాలు ఒక్క రోజున మాత్రమే ఏప్రిల్ 15న జరుగుతాయి.

డిటెన్యూ విడుదలకు హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 17: నిత్యావసర వస్తువుల సరఫరాలో అక్రమంగా వ్యవహరించారన్న ఆరోపణపై యీ ఏడాది ఫిబ్రవరి 18న తేదీన అరెస్టు చేసిన హైదరాబాద్ చౌక డిపో యజమానుల సంఘం ఉపాధ్యక్షుడు, శ్రీ బి. హీరాలాల్‌ను విడుదల చేయవలసినదిగా జస్టిస్ ఎ. సాంబశివరావు, జస్టిస్ కె. ఎ. ముక్తాధర్‌లతో ఏర్పాటు చేసిన హైకోర్టు డివిజన్ బెంచ్ 15వ తేదీన తీర్పు చెప్పింది.

శ్రీ హీరాలాల్‌ను నిర్బంధంలోనికి తీసుకొనడం చట్టవిరుద్ధమని డివిజన్ బెంచ్ అభిప్రాయపడింది.

శ్రీ చటోపాధ్యాయ కైరో పర్యటన

న్యూఢిల్లీ, మార్చి 17: వాణిజ్య శాఖ కేంద్ర మంత్రి శ్రీ డి. పి. చటోపాధ్యాయ ఇండో—ఈజిప్టు వాణిజ్య, ఆర్థిక సంబంధాల గురించి చర్చలు జరిపే నిమిత్తం రేపుయిక్కడ నుండి బొంబాయి మీదుగా కైరో వెడతారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ బహుళ దశమి

1974 మార్చి 18. సోమవారం

బహుళ దశమి సా. 6-45

ఉత్తరాషాఢ పూర్తిగా

వర్జ్యం: ప. 12-23 ము 2-09 వ

మీ సందేహాలకు ... సమాధానాలు

శ్రీ గిరి

[హస్త సాముద్రిక శాస్త్రవేత్త]

శ్రీ పి. ఎస్. ఆర్. (అనకాపల్లి

మీ వృత్తికి సంబంధించినంతవరకు మీ గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. అయితే అభివృద్ధి కొంత మందకొడిగా సాగవచ్చు. 1977 తొలి మాసాల్లో వ్యాపార రీత్యా అభివృద్ధి ప్రారంభమవుతుంది. స్థలం మార్పు సూచించబడటంలేదు.

శ్రీమతి కె.వి.ఆర్. (కాకినాడ

వారసత్వం ఆస్తిలో మీకు సగభాగంవచ్చే అవకాశం ఉంది. మిగతావాటికోసం కోర్టుకు వెళ్ళండి. 1975 చివరకు ఈ సమస్య పరిష్కరమవుతుంది.

శ్రీ యస్. యం. యస్. (కడప

ప్రస్తుత వ్యాపారంలో మీకు విజయం లభించదు. అసలు వ్యాపారం ప్రారంభిస్తారా అనేది కూడా సందేహమే. ట్రాన్సుపోర్టుకు సంబంధించిన ఏ వ్యాపారంలోనైనా మీకు విజయం తథ్యం. 1975 జూన్‌లో మీరు సరైన వ్యాపారంలో ప్రవేశిస్తారు.

శ్రీమతి వి. (విజయవాడ

వచ్చే ఏడు ఏప్రిల్ నాటికి మీ కష్టాలు యీడేరవచ్చు. విహాస్వంతజనమే మీకు యిబ్బందులు కలిగిస్తారు. ఉమ్మడికుటుంబం నుండి విడిపోయి స్వతంత్రంగా జీవిస్తారు. 1974 ఫిబ్రవరిలోనే యిది జరిగిఉండాలి.

శ్రీ ఆర్. యస్. ఆర్. (కొడగండ్ల

మీ బంధువులతో ఆస్తికి సంబంధించిన వివాదాలు మరో నాలుగు సంవత్సరాల పాటు సాగుతాయి. ఫలితం శూన్యం. పైగా మీకు విపరీతమైన ఆర్థికనష్టం సంభవిస్తుంది. 1978 ఏప్రిల్ నుండి మీరు కొత్త జీవితం ప్రారంభిస్తారు.

కుమారి జి.యం. (విజయనగరం

ఈ సంవత్సరం ద్వితీయార్ధంలో వివాహం జరిగే సూచనలున్నాయి. ప్రస్తుతం మీరు సంబంధం పెట్టుకున్న వ్యక్తితోనే వివాహం జరుగుతుంది. కాని అతడు సరైన వ్యక్తి కాదని తర్వాత గ్రహిస్తారు. మీ గృహజీవితం సౌఖ్య దాయకంగా ఉండదు. మీరు యీ విషయంలో దురదృష్టవంతులనే చెప్పాలి.

శ్రీటి.ఆర్.పి. (బరంపురం

మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. డిసెంబర్ చివరివారంలో మీరు విదేశాలను దర్శిస్తారు. దాదాపు మూడేళ్ళపాటు అక్కడ ఉండవచ్చు.

శ్రీ ఆర్. ఆర్.బి. (గుంటూరు

మీకు ఉద్యోగం సూచించబడటంలేదు.

ఈ మార్చిలోఒకస్వతంత్ర వ్యాపారాన్నిప్రారంభిస్తారు. దీనిలో తప్పకవిజయం సాధిస్తారు.

శ్రీ యస్.వి.బి. (చీరాల

కోర్టు నిర్ణయం మీకు అనుకూలంగా పోదు. మీరు నిర్వర్తించ వలసిన పనులన్నీ పూర్తి చేయవలసి ఉంటుంది. అధికారుల్ని మీరు మోసం చేయలేరు. ఇతరులనష్టంతో మీరు లాభం పొందలేరు.

శ్రీ వి. ఏ. ఆర్ (విశాఖపట్నం

మీ వృత్తిలో అభివృద్ధి పొందాలంటే మీరుఆత్మవిశ్వాసంతో, ధైర్యంతోపనిచేయాలి మీరు సినిమారంగంలో ప్రవేశించి నటించే సమయంలో 1974 మార్చి, ఏప్రిల్ మాసాల్లో మీ ఉద్యోగంలో కొన్నాళ్ళుఅంతరాయం ఏర్పడవచ్చు. నిదానయుతతో బాటు పేరు ప్రఖ్యాతులు కూడా అభివృద్ధి చెందగలవు.

శ్రీ జి. ఆర్. (నెల్లూరు

1975 ఆగస్టు వరకు మీ వైవాహిక జీవితంలో కొన్ని కష్టాలు ఎదుర్కొనక తప్పదు.

ఆతర్వాత నుంచి సుఖప్రదంగా ఉంటుంది. ద్వితీయ వివాహం సూచించబడటంలేదు. 1974 మార్చి ఏప్రిల్‌మాసాల్లో పునరాలోచన చేస్తారు. శ్రీ వి.యస్.ఏ (ఖరగ్‌పూర్!

1976 తొలిమాసాల్లో మీ కుమార్తె వివాహం చేయకలుగుతారు. అంతవరకు మీ ప్రయత్నాలేవీ ఫలించవు. ఆమెకు మంచి కుటుంబంలోని వరుడు లభిస్తాడు.

శ్రీ ఏ.వి.ఎస్.వి. (తుని!

మీ ఆరోగ్యం విషయంలో విపులుని సలహా తీసుకుని జాగ్రత్తగా ఉండండి. మూడు ఏడేళ్ళ వరకు మీ ఆరోగ్యస్థితి సామాన్యంగా ఉంటుంది.

శ్రీమతి పి. యస్. (రాజమండ్రి!

మీ ప్రస్తుత ప్రణయం విజయవంతంకాదు. 1974 మార్చి ఏప్రిల్‌మాసాల్లో దీనికై హెచ్చు మూల్యాన్ని చెల్లించవలసి వస్తుంది. గ్రహచ్ఛిద్రాల ఫలితంగా మీరు ఉమ్మడి కుటుంబం నుంచి చీలి పోవటంకూడా జరుగవచ్చు.

శ్రీ యం. యస్. (ఒంగోలు !

మీరు భాగస్తులవల్ల విజయం పొందలేరు. ప్రస్తుత భాగస్వామ్యం కూడా విచ్ఛిన్నం కాకతప్పదు. మీరు స్వతంత్రంగా వ్యాపారాన్ని నిర్వహించుకుంటారు. ఆర్థిక నష్టాలు రావు.

శ్రీ పి. ఆర్. యస్.వి. (కాకినాడ!

ఈసంవత్సరంలో మీపథకాలన్నీ విద్యుత్ రూపం దాలుస్తాయి. మీపరిశ్రమకుప్రభుత్వ సహాయం పూర్తిగా లభిస్తుంది. ఆర్థికంగా బాగా లాభాలు సంపాదిస్తారు.

శ్రీమతి యం. (రెంటచింతల!

మీరు స్వార్థపరుల చేతుల్లో చిక్కుకుని ఉన్నారు. ఈ విషయ పరిస్థితినుండి బయట పడటం చాలాకష్టం. మీ గౌరవ మర్యాదలన్నీ మంట గలిసిపోతాయి. ఈ సంవత్సరం మార్చి నెలలో మీరు అన్నీ కోల్పోతారు.

కుమారి కె. యస్. (తెనాలి!

మీరు ఉద్యోగం చేసే సూచనలు లేవు. చక్కని గృహిణిగా సాంసారికజీవితాన్ని అనుభవిస్తారు.

శ్రీ యస్. పి. ఆర్. (నర్సరావుపేట!

మీ భవిష్యత్తు గురించి అనవసరంగా అపోహలు పడకండి. ప్రస్తుత క్లిష్టపరిస్థితి ఎల్లకాలమూ ఉండదు. మీ గౌరవానికి హాని కలుగదు.

శ్రీ యం. కె. ఆర్. (ఆముదాలవలస!

మీకు పూర్వీకుల ఆస్తివచ్చే అవకాశం లేదు. కోర్టుకు పోయినా ప్రయోజనంలేదు. తీర్పు మీకు అనుకూలంగా రాదు.

శ్రీ యస్.పి. ఆర్. (గుంటూరు!

ఆ కేసులో గెలుపుతథ్యం. జనవరి మొదటి వారంలోనే మీకు పై పదవి వచ్చి ఉంటుంది.

శ్రీ కె. ఆర్.జె. (విజయవాడ!

ప్రస్తుతం మీవృత్తిలోమార్పుసూచన లేదు. ఈర్ష్యాపరులైన మీ ప్రత్యర్థులు మిమ్మల్ని కూలద్రోయటానికి నిష్ఫలప్రయత్నంచేస్తారు. 1975 ద్వితీయార్ధంలో గతంలోచేసిన తప్పులకు ప్రతిఫలం అనుభవిస్తారు.

కుమారి యం. (కాకినాడ!

1975 చివరిమాసాల్లో ఒక విదేశీ యువతితో మీవివాహం జరుగుతుంది. మీ జీవితంలో ఎక్కువభాగం విదేశాల్లోనే గడుపుతారు. మీ వైవాహిక జీవితం ఆద్యంతం సుఖప్రదంగా గడుస్తుంది.

శ్రీబి. (టెక్కలి!

మీ ప్రస్తుత పథకాలేవీ విజయవంతం కావు. వాటిని ఆచరణలో పెట్టలేరు. ప్రస్తుతం మీరు చిక్కుకున్న రొంపి యీమాత్రం మీరుబైటపడలేరు.

శ్రీ ఆర్. (ఏలూరు !

మీ చిరకాలయం నెరవేరుతుంది. 1978 వేసవి మాసాల్లో మీసాహిత్యం విశేషంగా అభిరుచిపేరు ప్రఖ్యాతులను తెస్తుంది. అనుకోని ఆర్థిక లాభాలు పొందుతారు. నిశ్శాంతిగా గడుపుతూ కృషి కొనసాగించండి.

గ్రహబలం

19-3-74 మంగళవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ ఏకాదశి రాత్రి 8—38 ఉత్తరాషాఢ ఉదయం 6.25, అహః ప్రమాణము సమానము. అందరికి ఉపవాసదినము. ఈ రోజు పర్వ — దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారం చేయవచ్చును.

మేషం : అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగావుంటాయి. సంఘంలో కీర్తి ప్రతిష్టలు వృద్ధిపొందుతాయి. కుటుంబ సౌఖ్యం వుంటుంది.

వృషభం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. బంధు మిత్రుల సహకారం లభిస్తుంది. వినోద జీవనం గడుపుతారు.

మిథునం : ప్రయాణ తొందరలుంటాయి. కుటుంబ సమస్యలు వేధిస్తాయి. ఆదాయాన్నిమించిన ఖర్చులుంటాయి. వృత్తిలో శ్రమకు గురిఅవుతారు.

కర్కాటకం : అనుకూలమయిన రోజు. పలుకుబడితో కార్యాలు సాధిస్తారు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. విందులు — వినోదాలు అనుభవిస్తారు.

సింహం : శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వృత్తి ఉద్యోగాలు శ్రమకరంగా వుంటాయి. చేసిన ప్రయత్నాలు నెరవేరుతాయి.

కన్య : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ప్రయత్నాలు నిరాటంకంగా కొనసాగుతాయి. ఆలోచనలు కలిసి వస్తాయి. విలాస జీవనం సంభవం.

తుల: బంధు మిత్రుల బాధ్యతలుంటాయి. వృత్తితో భారం వున్నా ప్రోత్సాహం లభిస్తుంది. ప్రయత్నాలు నెరవేరుతాయి. ముఖ్య కార్యాలు ఈ రోజు పూర్తిచేయండి.

వృశ్చికం : తలచిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తి ఉద్యోగాలలో బరువు — బాధ్యతలున్నా ఆదాయం వుంటుంది. సహచరుల సహకారం లభిస్తుంది.

ధనుస్సు : మీ మాటలతో పరిహాసాలు అపార్థంకలిగించవచ్చు. మధ్యంగా మీకార్యక్రమాలు సాగించండి. కుటుంబ సమస్య భారంగా వుంటాయి. అయితే భోజనాది సౌఖ్యం లభిస్తుంది.

మకరం : అనుకూలమయిన రోజు. సంఘంలో గౌరవ ప్రాబల్యాలు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా సాగుతాయి. తలచిన పనులు శీఘ్రంగా నెరవేరుతాయి.

విందులు వినోదాలు అనుభవిస్తారు.

కుంభం : ప్రయాణాలోచనల లుంటాయి. శత్రు రోగ ఋణాల ప్రభావం పరోక్షంగా వుంటుంది. వృత్తిలో వ్యయ ప్రయాసలుంటాయి. మెలకువ మంచిది.

మీనం : అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. ప్రయత్నాలు నిరాటంకంగా కొనసాగుతాయి. శుభ వార్తలు వింటారు.

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

ఏ స్త్రీనా జాతకు ప్రశ్నలుంటాయా మీ పేరు, తండ్రిపేరు, మతము తేది వయస్సు, కార్డు వ్రాసి కొన్ని ప్రశ్నలతో పంపండి. రాబోవు 12నెలలలో జరుగు పేజీలచిన విషయములు, ప్రశ్నలకు జవాబులు వ్రాసి వి.పి. ద్వారా పంపగలము. చార్జి రు. 2—00 లు. వంశపారంపర్యంగా హస్తజ్యోతి గాంచిన ఎస్. ఎ. షరీఫ్, జ్యోతిష్కులు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

అమ్మకము

గుంటూరు బ్రాడీపేట 4వ లైను 13—ఎ (నాన్‌రోడ్‌లో రెండు విడివిడి భాగాలుకల పక్కా మాబా ఇల్లు (డోంనెంబరు 5—49—11) వెంటనే అమ్మబడును. ఇంటివద్ద సంప్రతించండి.

ఎడ్యుకేషనల్

పైని చేటుగా మెట్రిక్, పి. యు. సి. (8వ తరగతి ప్యాసైనవారు అర్హులు) ఇంటర్ ప్యాసు కాండి. లేబొరేటరీ వసతులు గలవు. (ప్రాస్పెక్టసు రు. 1—జెమినీ ట్యుటోరియల్స్ బాలాజీరావుపేట, ఒంగోలు.

ప్రకటన

పునర్జన్మ

మీకో జన్మ వుందా..? అయితే ఈ జీవితం పూర్వకర్మల శిక్షయా? సత్యా సత్యములు ఉచితముగా తెలుసుకొనుటకు—

పి. బి. 1588,
సికింద్రాబాద్. 500003.

అమలాపురం మునిసిపాలిటి

1974—75 సం. రమునకు అమలాపురం మునిసిపల్ కబేళాలో ఫీజులు వసూలు చేసికొను హక్కు ది 30—3—74 తేదీ శనివారం మధ్యాహ్నం 3—00 గంటలకు అమలాపురం మునిసిపల్ ఆఫీసులో శ్రీ కమీషనరుగారిచే గాని వారిచే నియమింపబడిన అధికారిచే గాని బహిరంగముగా వేలమువేయబడును. పాటలో పాల్గొనదలచినవారు వేలము షరతులకు లోబడి పాడుకొనవచ్చును. పాట వివరములు, షరతులు మునిసిపల్ ఆఫీసు పని వేళలు కాలములో తెలిసికొనవచ్చును.
అమలాపురం, (సం) కె. వెంకటరెడ్డి,
ది 12.3.74. కమీషనరు.

టెండరు నోటీసు

విస్సన్నపేట పంచాయితీ సమితి

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా విస్సన్నపేట పంచాయితీసమితి ఆధ్వర్యములో విస్సన్నపేట గ్రామములో నడుపబడుతున్న కృత్రిమ గర్భోత్పత్తి కేంద్రమునకు ఈ క్రింది వస్తువులు సప్లయి నిమిత్తము ఉత్పత్తి దార్లనుండి ది 21—3—74 సాయంత్రము 4గం.లోపు సీల్డు టెండరులు విస్సన్నపేట సమితి డెవలప్‌మెంటు ఆఫీసరువారికి చేరునట్లు పంపవలసినదిగా కోరడమైనది.

1. ఆర్టికల్ స్టీలు రిఫ్రిజిరేటరు 3.5 cuft of 100 litre capacity
2. టేకుకర్రతో చేయబడు బీరువా—1 (కొలతలు 7'×4'×15") (6 సారుగులు)
3. టేకుకర్రతో చేయబడు టేబులు రెండు సారుగులు కలవి 1 (కొలతలు 5'—6"×3'×2½')
4. టేకుకర్రతో కాంపౌండింగ్ టేబులు—1 కొలతలు (6'×3¾'×3')

(సం) ఎ. సత్యనారాయణ
బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు.

గ్రామ పంచాయితీ ఆఫీసు, గొల్లప్రోలు
తూ. గో. జిల్లా.
Roc. No. 150/74 A2 Dt. 12-3-74

తూర్పుగోదావరిజిల్లా, గొల్లప్రోలు గ్రామ పంచాయితీకి 1974—75 సం.మునకు ఈ క్రింది దిగువ పదహారించిన ఆయిటములు సదరు పంచాయితీకి సప్లయి చేయుటకుగాను ది 29—3—74 సం.ను శుక్రవారము మధ్యాహ్నం గం. 2—30ని. లకు సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండరు దాఖలు చేయుటనిలచినవారు ఆఫీసు పని వేళలయందు వచ్చి మిగిలిన వివరములు తెలుసుకొని టెండరు ధరావత్తు సొమ్ము చెల్లించి సదరు రసీదుతో టెండరు దాఖలు చేసుకొనవచ్చును. అదే రోజున సాయంత్రము 3 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో సదరు టెండర్లు యీ దిగువ సంతకము చేసిన వారిచే గాని వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని తెరువబడును.

నెం.	టెండరు వివరములు	చెల్లించవలసిన ధరావత్తు
1	కిరసనాయిలు	50—
2	చెత్తబండ్లు లాగుటకుగాను రెండు ఎద్దులు	50—
3	ఆఫీసునకు కావలసిన స్టేషనరీ (వివరములు ఆఫీసులో తెల్సుకొనకోరాను)	50—
4	పబ్లిక్ హెల్తు సామాన్లు (వివరములు ఆఫీసులో తెలుసుకొనకోరాను.)	50—
5	ఎలక్ట్రికల్ బల్బులు 40 డబ్ల్యుయు ట్యూబు బల్బులు 40 డబ్ల్యుయు 4 అడుగుల ట్యూబులు	50—

కె. నరసింహారావు.
Executive Officers,
Gollaprolu Panchayat.

వేలం ప్రకటన

తూర్పుగోదావరి జిల్లా సామర్లకోట పంచాయితీ సమితి గొల్లల మామిడాడ గ్రామంలోని సమితి వార్కి చెందిన కూరలు, పశువులసంత మార్కెట్టులలో 1974—75సంవత్సరములో రుసుములు వసూలు చేసుకొనే హక్కు బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గారిచేగాని లేదా వారివలన అధికారముపొందిన వారిచేగాని ది 28—3—74వ తేదీ మధ్యాహ్నం 2గంటలకు జి. మామిడాడ గ్రామపంచాయితీ కార్యాలయములో వేలంపాట జరుపబడును. పాట షరతులు, సమితి ఆఫీసు పని చేయువేళలో పొంద వచ్చును.

సామర్లకోట (సం) నింజమూరి పరశురామం
ది 14.3.74. బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు
పంచాయితీసమితి,
సామర్లకోట.

R.C. A1-3654/74 Dt. 15-3-74

విజయవాడ మునిసిపాలిటీ

1974—75సంవత్సరమునకు (1) అన్ని మునిసిపల్ మార్కెట్లలో రుసుము వసూలు చేసుకొను హక్కునూ (2) కబేళాలో రుసుము వసూలు చేసుకొను హక్కునూ (3)నూయిజా ఫారంప్లాటులలో గడ్డి కోసుకొని అమ్ముకొను హక్కునూ (4) నూయిజా ఫారం వెలుపలకు ప్రవహించు అధిక మురుగు నీటిని వుపయోగించుకొనుహక్కునూ (5) మునిసిపల్ హద్దులలో ఏలూరు రోడ్డు ప్రక్కన 271/1.2 మైలు నుండి 272/2—3—మైలు వరకున్నూ, మచిలీపట్నం—హైదరాబాద్ రోడ్డు ప్రక్కన 39/7—8మైలు నుండి 41/2—3 మైలు వరకున్నూ వున్నచింతచెట్ల ఫలసాయము అనుభవించు హక్కునూ (6) కృష్ణలంకజామతోటలోని జామచెట్ల ఫలసాయము అనుభవించు హక్కునూ, (7) మునిసిపల్ ఆవరణలోనిస్థలములో క్యాంటీను నడుపుకొను హక్కునూ (8)అజిత్ సింగ్‌నగర్‌లో టేట్‌మెంటు వరక్సుక్రిందనున్నస్థలములో గడ్డి కోసుకొను హక్కున్నూ ది. 26—3—1974 ఉదయం 11—00 గంటల నుండి మునిసిపల్ ఆఫీసు ఆవరణ (జవహర్‌లాల్ నెహ్రూ బిల్డింగ్స్)లో మునిసిపల్ కమీషనరుగారిచేగాని లేక వారి అధికారము పొందిన యితర అధికారిచే గాని బహిరంగముగా వేలమువేయబడును. అవసరమగుచో తరువాతి తేదీలలో వేలము పొడిగింపబడును.

వేలమునకు సంబంధించిన షరతులు ధరావత్తు సొమ్ము వివరములు మునిసిపల్ ఆఫీసు నుండి పనిచేయు వేళలలో దరఖాస్తు చేసి పొందవచ్చును.

(సం) జి. పి. రావు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

నోటిఫికేషన్

గుంటూరు మునిసిపాలిటీ.

(సవరించబడిన 1965 సంవత్సరపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటీల చట్టముయొక్క సెక్షన్ 83 క్రింద చేయబడిన ప్రకటన)

ఇందుమూలముగా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సవరించబడిన 1965 సం. రపు ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటిల చట్టంలోని సెక్షన్ 81(2) ప్రకారము ది 1.4.74 నుండి ఆస్తులయొక్క సాలుసరి అద్దెవిలువపై ప్రస్తుతము అమలులోవున్నలైటింగ్‌టాక్సును అర్థ సంవత్సరమునకు 1% నుండి 3% పెంచుటకుగాను మునిసిపల్‌కౌన్సిలువారు తమ ది. 21—12—73 తేదీగల నం. 748వ తీర్మానములో ఉద్దేశించియున్నారు. సదరు తీర్మానములో ఉద్దేశింపబడిన రేటు పన్నై రాల విషయముపై ఆక్షేపణలున్న చో నోటీసు ప్రకటింపబడిన తేదీనుండి నెల రోజులలోపల కౌన్సిలువారి పరిశీలనకొరకు తెలియపర్చుకునే నిమిత్తము సదరు చట్టములోని 81(2) సెక్షను ననుసరించి ది. 22—1—1974 తేదీ సంగసవారము "ఆంధ్రప్రభ" దినపత్రిక లోను మునిసిపల్ ఆఫీసు తదితర పబ్లిక్‌ఆఫీసులవద్దను దండోరా మూలమునగాను నోటీసు ప్రకటింప బడినది.

కౌన్సిలు వారు గడువులోపల వచ్చిన ఆక్షేపణలను పరిశీలించి లోగడ తమ నం. 748 తీర్మానము ప్రకారము ఆస్తి సాలుసరి అద్దెవిలువపై పెంపుదల చేసిన శాతం రేటు ప్రకారము లైటింగ్ టాకులు ఈ క్రింది షెడ్యూలులో చూపబడిన ప్రకారము ది 1.4.74 నుండి అమలుజరుపుటకు ది 2—3—74 తేదీ నం. 1074వ కౌన్సిలు తీర్మానములో భావపరచి యున్నారు.

షెడ్యూలు

(సవరింపబడిన 1965 సం. ఆంధ్రప్రదేశ్ మునిసిపాలిటిల చట్టములోని 85 సెక్షను ప్రకారము)

వరుస నం.	ఆస్తిపన్ను తరహా
(1)	(2)
1.	లైటింగ్ టాక్సు.

(ప్రస్తుతము అమలు ది 1—4—1974 లో నున్న పన్ను రేటు. నుండి వసూలు చేయుబడే పన్నురేటు.

ఆస్తుల సాలుసరి అద్దె ఆస్తుల సాలుసరి విలువపై అర్థ సంవత్సరం అద్దె విలువపై రము నకు 1% అర్థ సంవత్సరమునకు (1 శాతము) నకు 3% (3 శాతం)

సం. యుమ్. ఎ. జబ్బార్,
గుంటూరు, కమీషనరు మరియు స్పెషల్
ది. 13.3.74 ఆఫీసరు,
గుంటూరు మునిసిపాలిటి.

వ్యాపారము

ట్రేడ్‌మార్కులు, పేటెంట్లు, డిజైనులు, కాపీరైటులు, ఆగ్మార్కు, ఫారములు, సౌకైటీలు, అసోసియేషనులు, కంపెనీ అగ్రిమెంట్లు, ప్లాంటేషన్స్, రిజిస్ట్రేషన్ ఇబ్బందులకు సంప్రదించండి. BICCONS 8—2—15 నల్లార్కెట్‌వీధి, సికింద్రాబాద్, ఫోన్:72478

ప్రకటన

నంద్యాల పి.డి.ఎం. కోర్టులో
ఒ.ఎస్. 476/72
నంద్యాలమనీ ఫైనాన్స్ కార్పొరేషన్ రిజిష్టర్డు బై బొగ్గవరపు సుబ్రమణ్యం సెట్టి . . . . —వాది
శ్రీ సయ్యద్ మూసా అహమ్మద్ — ప్రతివాది

వాది మీ పన్నైరాలప్పైన ప్రాంసరీ నోటు బాపతు రు. 3587.50లకు దావా దాఖలు చేసినాడు. నీవు స్వయంగాగాని వకీలు ద్వారా గాని 25.3.74తేదీన పగలు 11గంటలకు కోర్టువారి యెదుట హాజరుఅయి నీఅక్షేపణలు తెలుపుకోనంతట ఎకుపార్టీగా తీర్మానించ బడుదువు.

నంద్యాల, కె. రామచంద్రన్, బి.ఏ.బి.ఎల్.
18.1.74 వాది తరం అడ్వకేటు.

ప్రకటన

విజయవాడ—1 యిస్లాంపేట అబ్దుల్ అజీం వీధి కాపురస్తులు లేటు మొగిలినీడు అనసూయమ్మగారి తాలూకు మునిసిపల్ డోర్ నెం. 11—6—25 రెవిన్యూవార్డు 4 బ్లాకు 8 ఎ8. టి. ఎస్. 585 అసిస్మెంటు నెం. 6217 రు గల రెండు ఖయిదుస్తావేజుల దాఖలాగల స్థిరాస్తి షుమారు ఆ. ౫. 413—2—6 లు వినేకన స్థలములో కట్టబడియున్న డాబా, పెంకుటిల్లు, పెంకుటి వసారా వగైరాలను సదరు అనసూయమ్మ భర్తగారైన మొగిలినీడు రాజా, వారి కుమారులు మరియు కుమార్తెలుగార్లవద్ద క్రయంపొందుటకు యేర్పాటు చేసికొని సాపేర ఏగ్రిమెంటు వ్రాయించుకొని యున్నాను. సదరు రాజాగారు గాని, వారి కుమారులు, కుమార్తెలు జాయింటుగా గాని, విడివిడిగా గాని యెవరికైన ఎట్టి తనఖా, ప్రోనోట్లు, మార్ట్‌గేజిబై డిపాజిట్, ఆల్ కైటిల్ డీడ్సు వగైరా బాకీలు గాని, డిక్రీ బాకీలుగాని వున్నచో యీ దిగువ అడ్రసుకు లిఖితపూర్వకముగా తెలియపరచనచో సదరు బాకీలన్నియు మేము చెల్లించ వలసిన క్రయ ప్రతిఫలం నుండి చెల్లించి సదరు క్రెడిటార్స్ వల్ల రశీదులు పొందుటకు గాను యీ ప్రకటన చేయడమైనది. సదరు గడువులోగా మాకు తెలియపరచని క్రెడిటార్స్ బాకీలు మమ్ముగాని, సదరు క్రయ స్థిరాస్తిని గాని యే విధముగాను బైండింగ్ చేయునవి యుండవు మూలముగ తెలియచేయడమైనది.

నేరెళ్ల రఘునాధరావు, సన్ ఆఫ్ సుబ్బారావు.
శ్రీ లక్ష్మీ సత్యనారాయణ జనరల్ స్టోర్సు,
మెయిన్ బజార్, విజయవాడ—1.
ఫోన్ నెం : 74917

నవాలు మరియు టెండరు నోటీసు

ROC. No. 174 Dt. 9-3-1974

ఇందుమూలముగా తెలియ జేయడమేమనగా కడపజిల్లా, బద్వేలితాలూకా, పోరుమామిళ్ల గ్రామపంచాయితీకి సంబంధించిన బస్సుస్టాండులో బస్సుల రుసుములు వసూలు చేయుట మరియు బండ్లమెట్ట రుసుములు వసూలుచేయుట అను హక్కులు 1974—75 సంవత్సరమునకు 25—3—74వ తేదీ సాయంత్రము 3 గంటలకు బహిరంగ వేలము వేయబడును. మరియు 1974—75సంవత్సరమునకు కసువుబండికి ఎద్దును, డ్రైవరును, కిరోసిన్ వగైరాలు, కరంటుదీపములకు కావలసిన వస్తువులు, పబ్లిక్ హెల్త్ ఆర్టికల్సు సప్లయి చేయుటకుగాను 25—3—74 తేదీ సాయంత్రము 4 గంటలవరకు సీల్డు టెండర్లు పంచాయితీ కార్యాలయములో ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచేగాని లేక వారి అనుమతిపొందినవారిచేగాని తీసుకొనబడి అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు టెండరుదారుల సమక్షములో తెరువబడును. పై అంశములకు పాల్గొనదలచినవారు యీ క్రింద కనపరచినమేరకు డిపాజిట్లు చెల్లించి సవాలు చేయువచ్చును. వివరములు పంచాయితీ ఆఫీసు పనిచేయు కాలమందు తెలిసికొనవచ్చును.

వివరములు :

1. బస్సుస్టాండులో రుసుముల వసూలు చేయు సవాలు.
డిపాజిట్టు మొత్తం రు. 100—
2. బండ్లమెట్టలో రుసుములు వసూలుచేయు సవాలు.
డిపాజిట్టు మొత్తం రు. 50—
3. కసువుబండికి ఎద్దు, డ్రైవరు, సప్లయి చేయు సవాలు.
డిపాజిట్టు మొత్తం రు. 50—
4. కిరోసిన్ వగైరాలు సప్లయిచేయు సవాలు.
డిపాజిట్టు మొత్తం రు. 50—
5. ఎలక్ట్రిక్ సామానులు సప్లయి చేయు సవాలు.
డిపాజిట్టు మొత్తం రు. 50—
6. పబ్లిక్ హెల్త్ వస్తువులు సప్లయిచేయు సవాలు.
డిపాజిట్టు మొత్తం రు. 50—

స్థలం:పోరుమామిళ్ల, (సం) ఎస్. అబ్దుల్ నబి
తేదీ: 9.3.74. ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
గ్రామపంచాయితీ.

నిజము! ఉచితము!

తెల్లపచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.

PREM TRADING CO. (S.N.),
P.O. Katri Sarai (GAYA).

ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్

ఒరిస్సా ప్రభుత్వ సంస్థ

దిగువ పేర్కొనబడిన వేర్వేరు గోడవున్సులో నిల్వచేయబడివున్న వేర్వేరు యూనిట్లకు చెందిన షుమారు 600 బస్తాల కెండూ ఆకులు అమ్మకానికి సాదా కాగితంపై సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

టెండర్లు 26—3—74 తేదీ మధ్యాహ్నము 3—00 గంటలవరకు స్వీకరించబడి అదేరోజున 3—30 గంటలవరకు టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో దిగువ సంతకందారు ఆఫీసులో తెరువబడును.

ఇతర వివరాలకు దిగువ సంతకందారును లేదా సబ్‌డివిజనల్ మేనేజర్, ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్., కెండూలీవ్స్,సబ్—డివిజన్, భవానీపట్నను సంప్రదించవచ్చు.

ఫర్ ది ఒరిస్సా ఫారెస్టు కార్పొరేషన్ లిమిటెడ్
(సం) పి. కె. దాస్,
డివిజనల్ మేనేజరు,
ది ఒరిస్సా ఫారెస్ట్ కార్పొరేషన్ లిమిటెడ్
కెండూ లీవ్స్ డివిజన్,
భవానీపట్న.

యూనిట్ నెం.	గోడవున్.	కెండూ ఆకుల పరిమితి.
66—ఎ	భవానీపట్న	200 బస్తాలు
64	కెసింగా	200 బస్తాలు
54—బి	గుడ్వేల	షుమారు
	ధరమ్‌గఢ్	200 బస్తాలు

కాఫీ బోర్డు

మార్కెటింగ్ డిపార్టుమెంట్

టెండరు నోటీసు

క్రింద వివరించిన విధంగా కర్నాటక, మెట్టుపాలయంలవద్ద వున్న కాఫీ బోర్డు స్టోరేజి డిపోలవద్దను కోయంబత్తూరు సబ్ ఆఫీసు గోడవునులవద్దను పడివున్న ఖాళీ గోనెసంచుల కొనుగోలుకు రిజిస్టర్డుపోస్టుద్వారా సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

1. స్టోరేజి డిపో కర్నాటక :

ఎ.) 50,000 నెంబర్లు ఖాళీ గోనెసంచులు ఫస్టుక్వాలిటి — 80 కేజీ. కెపాసిటి—ఒకసారి ఉపయోగించబడినవి. (డిపాజిట్ మొత్తం కాఫీబోర్డు బెంగుళూరు పేర డిమాండు డ్రాఫ్టు రూపంలో రు. 600 — చెల్లించవలెను)

బి.) 157 నెంబర్లు ఖాళీ గోనెసంచులు సెకండ్ క్వాలిటి. 80కేజి. కెపాసిటి ఒకసారి వాడినవి. (కాఫీ బోర్డు బెంగుళూరు పేర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో డిపాజిట్ చెయ్యవలసిన సొమ్ము రు. 50 —)

సి.) 419 నెంబర్లు సర్వీస్ చేయుడానికి వీలు లేని ఖాళీ గోనెసంచులు.

2. స్టోరేజి డిపో : మెట్టుపాలయం:

ఎ.) 30,200 నెంబర్లు ఖాళీగోనెసంచుల సెకండ్ క్వాలిటి — 80 కెజీ కెపాసిటి ఒకసారి వాడినవి. (కాఫీ బోర్డు, బెంగుళూరు పేర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో డిపాజిట్ చేయవలసిన సొమ్ము రు. 450 —)

బి) 500 నెంబర్లు సర్వీసింగ్ చెయ్యడానికి వీలులేని ఖాళీ గోనె సంచులు.

3. సబ్ ఆఫీస్ గోడవున్, కోయంబత్తూరు:

ఎ.) 5000 నెంబరు ఫస్ట్ క్వాలిటీ కాఫీ గోనె సంచులు—80 కెపాసిటి కెజీ. ఒకసారి వాడినవి (కాఫీబోర్డు, బెంగుళూరు పేర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో చెల్లించవలసిన డిపాజిట రు. 100)

బి.) 350 నెంబర్లు ఖాళీ గోనెసంచులు సెకండ్ క్వాలిటి, 80 కేజీ. కెపాసిటి ఒకసారి వాడినవి (కాఫీ బోర్డు బెంగుళూరు పేర డిమాండ్ డ్రాఫ్టు రూపంలో డిపాజిట్ చెల్లించవలసిన సొమ్ము రు. 50 —)

ఇతరవివరాలుఅసిస్టెంట్ మార్కెటింగ్‌ఆఫీసర్, కాఫీబోర్డు పోస్ట్‌బాక్సు నెం.705,ఆర్.ఎస్.పురం, కోయంబత్తూరు—641002 నుంచి పొందవచ్చును.

టెండరుదారులు తమ టెండర్లను సీలు వేసిన కవర్లలో కవరుపై 'గోనె సంచుల కొనుగోలుకు టెండరు'' అని వ్రాసి రిజిష్టర్డు పోస్టుద్వారా పంపవలెను.

రేటు 100 గోనెసంచుల కింత అని తెలుపవచ్చును. వేర్వేరుచోట్లగల గోనెసంచులకు విడివిడిగా టెండర్లు పంపవచ్చు.

టెండర్లు దిగువ సంతకందారుచే స్వీకరించబడుటకు తుది తేదీ 28—3—74 సాయంత్రం 4—00 గం.

ఎ. వి. మాధవ మీనన్,
కోయంబత్తూరు డిప్యూటి చీఫ్ కాఫీ మార్కెటింగ్ ఆఫీసరు.
8.3.'74.

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6వ అంతస్తు, శాస్త్రిభవన్,
35 హాడోస్‌రోడ్, మద్రాసు—6.

TENDER NOTICE NO. CED/CNE/145 Dt. 1-3-74

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట (వయా సూళ్లూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద ఈ క్రింది పనులు చేయుటకు ఇటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవంకల కంట్రాక్టరులనుంచి భారత రాష్ట్రపతి తరపున సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వరుస నెం.	వివరములు.	మమూరుగా ఖరీదు రు.	ఎర్నెస్ట్‌మనీ ధరావతు రు.	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు.	పూర్తి చేయు గడువు
1.	శ్రీహరికోటవద్ద హౌసింగ్‌కాలనీ ఫేజ 2 నిర్మాణం: సివిల్ అండ్ ఇంటర్నల్ పి. హెచ్. వర్క్స్.				
	(గ్రూప్ ఏ. (క్వార్టర్సు తరహాలు 2,3 4, 7, 8 మరియు గారేజీలు. మొత్తం 272 క్వార్టర్స్).	65.00 లక్షలు	20,000	100+ అమ్మకం పన్ను	21 నెలలు
	(గ్రూప్ బి. (క్వార్టర్స్ తరహాలు 3.4 7,8 మరియు గారేజీలు మొత్తం 267 క్వార్టర్స్)	75.00 లక్షలు	20,000	100+ అమ్మకం పన్ను	21
	(గ్రూప్ సి. (క్వార్టర్స్ తరహా 7, 8 మొత్తం 450 క్వార్టర్సు)	70.00 లక్షలు	20,000	100+ అమ్మకంపన్ను	21 నెలల

గమనిక: టెండరుదారు ఏ ఒక గ్రూపు పనికైనా లేక అన్ని గ్రూపుల పనికి అను ఋషిద్ననుసారం రేట్లు తెలుపవచ్చు. ప్రతిగ్రూపును వేర్వేరు టెండరుదారులకు లేదా అన్ని గ్రూపులను ఒకే టెండరుదారుకుఇచ్చే అధికారం డిపార్టుమెంటుకు కలదు.

షరతులు, టెండరు డాక్యుమెంట్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హాడోస్‌రోడ్, మద్రాసు—6 వారి ఆఫీసునుంచి 15—3—74 నుండి 16—4—74 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఉదయం 10—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటల లోపు పైన పేర్కొన్న నిర్ణీతరుసుము చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచిన వారు తమకుఇటువంటి భారీపనుల నిర్వహణకు సాంకేతికంగానేమి, సిబ్బంది పరంగానేమి తగుసామర్థ్యత కలదని నిరూపించే దాఖలాను టెండరుకు రకు పెట్టుకొనే దరఖాస్తుతోపాటే పంపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సి. ఇ. డి. డి. ఒ. ఎస్. 6వ అంతస్తు శాస్త్రి భవన్, 35, హాడోస్‌రోడ్డు, మద్రాసు—6 వారికి 20—4—74 తేదీ మధ్యాహ్నం 2—30 గంటలవరకు స్వీకరించబడి, ఆయనచే అదేరోజున తన ఆఫీసులో హాజరుకాగోరిన టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో మధ్యాహ్నం 3—00 గంటలనుండి తెరువబడును.

ఎర్నెస్టుమనీ ధరావతు టెండరు డాక్యుమెంట్లలో సూచించబడిన విధంగా టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడును. ఏ టెండరునైనా ఏ కారణము తెలుపకనే తిరస్కరించుటకు డిపార్టుమెంటుకు అధికారం కలదు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రిందిపనులకు పి. డబ్ల్యుయు. డి. రిజిష్టర్డ్ కంట్రాక్టరుల నుంచి పేరు పొందిన ఫరంలనుంచి సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకందారుచే కోరబడుతున్నవి.

పనిపేరు.	మమూరుగా ఖరీదు. రు.	ఎర్నెస్టుమనీ (పని విలువలో మమూరుగా 2%) రు.	టెండరు ఫారం ఖరీదు రు.	పూర్తిచేయు గడువు
1. గోదావరి ఖని — రామగుండం వద్ద ఎస్. ఆర్. టి. ఎస్.న 100 నెంబర్లు 'డి' క్లాస్ క్వార్టర్సుగా మార్పుట.	3,25,000 —	6,500 —	10 —	పని యిచ్చిన తేదీనుంచి తొమ్మిది నెలలు
2. డివిజనల్ స్టోర్సు, గోదావరి ఖని, రామగుండం వద్ద అదనంగా షెడ్లు.	80,000 —	1,600 —	5 —	పని యిచ్చిన తేదీ నుండి ఆరు మాసాలు
3. రామకృష్ణాపూర్ వద్ద 'సి' క్లాస్ క్వార్టర్స్ 16 నెంబర్ల నిర్మాణం.	2,00,000 —	4,000 —	10 —	పని యిచ్చిన తేదీ నుండి తొమ్మిది నెలలు

1. టెండరు ఫారాలు 2—4—1974 తేదీ సాయంత్రం 4—00 గంటలవరకు అమ్మబడును.
2. టెండర్లు 3—4—1974 తేదీ సాయంత్రం 5—00 గంటలవరకు స్వీకరించబడును.
3. టెండర్లు 8—4—1974 తేదీ మధ్యాహ్నము 12—00 గంటలకు తెరువబడును.
4. టెండరు ఫారం, పరిమితుల షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లతో పనికి ఎదురుగా సూచించబడిన అక్కౌంట్స్ ఆఫీసర్ 3, ది సింగరేణి కాలరీస్ కో లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్‌పోస్టు లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, ది.ఎస్.సి. కో. లిమిటెడ్ బెల్లంపల్లి లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, ది ఎస్.సి. కో లిమిటెడ్ రామగుండం డివిజన్స్ పోస్టు, గోదావరి ఖని వారి ఆఫీసులవద్ద ఆఫీసు పనిచేసే రోజులలో ఉదయం 9—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటలలోపుగా అమ్మబడును.
5. ఎర్నెస్టుమనీ అక్కౌంట్స్ ఆఫీసర్, 3, కొత్తగూడెం కాలరీస్, లేదా ది డిప్యూటీ రీజి జనరల్ మేనేజర్, బెల్లంపల్లి లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, రామగుండం డివిజన్స్ పోస్టు, గోదావరి ఖని వారి ఆఫీసులలో రొఖపూర్వకంగా గాని, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ పేర షక్రమంగా ఎండార్సు చెయ్యబడిన గవర్నమెంటు సెక్యూరిటీల రూపంలోగాని, డిపాజిట్ చెయ్యవలెను. ఎర్నెస్టుమనీ రసీదుగాని సెక్యూరిటీలుగాని టెండరుకు జతపరచి, టెండరు పంపే సీలువేసిన కవరుపై ఆనివరాలు వ్రాయకపోతే టెండరు పనికిరాదు. ఎర్నెస్టుమనీ క్రింద పెండింగ్ బిల్లులు సరిపెట్టవలసిందన్న అభ్యర్థనలు అంగీకరించబడవు.
6. ఏటెండరునైనా పూర్తిగాగాని, భాగంగాని అంగీకరించుటకు లేదా ఏ ఒక టెండరునైనా లేక అన్ని టెండర్లను గాని ఏకారణము తెలుపకనే తిరస్కరించుటకు దిగువ సంతకందారుకు అధికారం కలదు.
7. కంట్రాక్టర్లు టెండరు షెడ్యూల్సుకు జతపరచబడిన రిజిస్ట్రేషన్ ఫారం పూర్తిచేసి తమ పేర్లను సింగరేణి కాలరీస్ లిమిటెడ్‌తో రిజిస్టర్ చేయించుకోవలెను.

జనరల్ మేనేజర్,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.,
కొత్తగూడెం కాలరీస్ పోస్టు,
ఖమ్మం జిల్లా, ఎ. పి.,

మీ వివాహాదులకు కొనుగోలుచేసి 50 శాతం మిగుల్చుకోండి.

విక్రయ వేళలు : 15 నుండి మార్చి 23 వరకు (ఆదివారాలు కూడ తెరచివుంటుంది. ఉ. 10 నుండి మ. 2 గం.వరకు. సా. 4నుండి రా. 8 గం. వరకు.

లక్కీ బహుమతి డ్రాకి రా. 9 గంటలకు. 12—3—74 న జరిగిన డ్రాలో గెలుపొందిన లక్కీ క్యాష్‌బిల్లు నెం. 9486.

NSF

వేలం నోటీసు

1973—74 సంవత్సరపు ఇప్పటి పంటలో మా ఫ్యాక్టరీ ఫారమ్స్‌లో ఉత్పత్తి చెయ్యబడిన ప్రత్తి విత్తనాలు (కాపాలు) 29—3—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలకు షకర్‌నగర్, నిజామాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఫ్యాక్టరీ సెంట్రల్ ఆఫీసువద్ద వేలంద్వారా అమ్మబడును.

1. హెచ్. 4. ప్రత్తి ... 950 క్వింటాల్స్.
2. ఎంసియు—5 ప్రత్తి... 750 క్వింటాల్సు.

ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనడానికి స్వయంగారావచ్చు. లేదా తమ ప్రతినిధులకు అధికారమిచ్చి పంపవచ్చు. నెగ్గిన టెండరుదారు వేలం ముగియగానే లేదా డిపాజిట్ చెయ్యడానికి అనుమతించ బడగానే క్వింటాల్‌కు మరో రు.100 చొ.న తరువాతి బ్యాంకింగ్ రోజున పని ముగిసేలోపుగా డిపాజిట్ చెయ్యాలి. మిగిలినది 10 రోజులలో చెల్లించవచ్చు.

ఇతర షరతులు, నిబంధనలు దిగువ సంతకందారుకు రు. 1 — మనియార్డరు చేసి లేదా నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ పేర పోస్టల్ ఆర్డరుపంపి, పొందవచ్చు.

స్టోర్స్ అండ్ పర్చేజి మేనేజర్,
ది నైజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
షకర్‌నగర్ వయా నిజామాబాద్—ఏ. పి.

AA /NSF/21





ఉషా ఎలక్ట్రిక్ పంప్‌సెట్

- ఐ ఎస్ ఐ ISI IS 325/1970 ఆమోదించిన మోటరు
- అమ్మకాల తర్వాత సర్వీసు అత్యుత్తమమును.

ప్రత్యేకాంశాలు:

- 5 గంటకు 1,00,000 లీటర్ల (22,000 గాలన్లు) నీరు తోడుతుంది.
- ఎక్కువ గమనించే అవసరం లేకనే మోటారు ఎన్నో గంటలు పని చేస్తుంది.
- 380-440 ఓల్టుల రేంజిలో 'ఒడుదుడుకులు' లేకుండా, వేడెక్కిపోకుండా మోటారు పనిచేయగలదు.
- 'ఇ' క్లాస్ ఇన్సులేషన్.
- రెండు నమూనాల్లో లభిస్తుంది: 3 ఇంకా 5 హార్స్‌పవర్
- ఒక సంవత్సరం గ్యారంటీ

'ఉషా' ఎలెక్ట్రిక్ పంప్ సెట్ల తయారీదార్లు 'ఉషా' మేలిరకం డీసెల్ పంప్ సెట్లు కూడా తయారు చేస్తారు.

SHRIRAM

US-5017/TL

ఉషా ఎలక్ట్రిక్ పంప్ సెట్ పెట్టుకోండి— బంగారు పంటలు పండించుకోండి
మైసూర్ సేల్స్ కార్పొరేషన్
జాస్మిన్ బిల్డింగ్, 19, గురుచిద్దరాజు మఠ రోడ్,
బెంగుళూరు-560002. టెలిఫోన్ 4181

కర్నూలుకు మొదటి
ఐ.ఓ.బి బ్రాంచి వస్తున్నది
ఐ.ఓ.బి ఆంధ్రప్రదేశ్‌లో
నేడు తన 28వ బ్రాంచిని
పార్కురోడ్డు
కర్నూలు (ఆం.ప్ర.) నందు
తెరచుచున్నది.
[ఇండియాలో 388 వ బ్రాంచి]
అదృష్టపు ఖాతాదారు పోటి
వివరాలనుగురించి ఈ బ్రాంచి యందు
వాకబుచెయ్యండి.
ఇండియన్
ఓవర్‌సీస్ బ్యాంక్
జాతి ప్రజకు, జాతీయ లక్ష్యాలకు
చాల సన్నిహితమైనది.

బాగా ముదిరిన ఆస్మా, మూర్ఛలకు ప్రపంచంలో తొలిసారిగా చికిత్స

ప్రసిద్ధ భారతీయ సాధువు బాబా బహదూర్ షా వ్యక్తిత్వముఖంలో వడివున్న వేలాది ప్రజల ప్రశంసలను తానుస్వయంగా కనిపెట్టిన 'నీడిల్ క్యూర్ ట్రీట్‌మెంటు' (ఆకుపంక్చర్) ద్వారా కాపాడివారు. రోగి చెవి నరానికి ఏ మాత్రం నొప్పి కలగకుండా, హాని లేకుండా ఈ విచిత్రమైన పద్ధతి ద్వారా సూది (గుచ్చి) వ్యాధి కారణమే తొలగించబడును.

ఇండియాలోని వేలాది రోగులేకాక ఈ వ్యాధులనుంచి బాధపడుతున్న ప్రపంచం లోని అన్ని ప్రాంతాల వారు ఈ అపూర్వ చికిత్సా విధానం ఫలితంగా తరతరాలుగా పడుతున్న బాధనుంచి విముక్తులై నవజీవనం పొందినారు. ఇండియాలో పర్యటిస్తూ బాబా బహదూర్ హుబ్లి, బెంగుళూరులు దర్శించి ప్రజల కోరికపై అక్కడ ఒక్కొక్కరోజు — ఆరేసిగంటలు మకాం చేస్తారు. రోగులు, సోదర సోదరీమణులు చికిత్సవిషయంలో నిరాశపడి, నూతన జీవితాన్ని అనుభవించ కోరుతున్నవారు బాబా సాహెబ్‌ను క్రింది చిరునామాలవద్ద చూడవచ్చు.

హుబ్లి : 20—3—74 ఉదయం 6 గంటలనుంచి మధ్యాహ్నం 12 గం. వరకు అశోక్ హోటల్, లేమింగ్టన్‌రోడ్, హుబ్లి.

బెంగుళూరు : 21—3—74 ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 2 గం. వరకు ఉడ్‌లాండ్స్ (నందిహోటల్) 5. సంపంగిటాంకురోడ్, ఫోన్: 74111

చెవిలో గుచ్చుటకు చార్జీలులేవు. మందులకు మాత్రమే చార్జీలు తీసుకొన బడును.

బాబా బహదూర్ షా, ఆర్. ఎం. పి.
(రిజిస్టర్డ్)

బొంబాయి హెడ్డాఫీసు: బాబా సాహెబ్‌ను బొంబాయి ఆఫీసులో ప్రతి ఆదివారం సరంగ్‌హౌస్, వెర్సోవా రోడ్, శాంతాక్రజ (వెస్ట్) బొంబాయి— 55 వద్ద చూడవచ్చు. ఫోన్: 533300.

గమనిక : చికిత్సకు సర్వవిధాలా ప్రయత్నించబడును. ఫలితం దైవాధీనమే. అద్భుతాలు చేస్తామని చెప్పడంలేదు. బోగస్ స్పెషలిస్టులను నమ్మవద్దు. కొందరు వంచకులు బాబా సాహెబ్ పేరుతో తప్పుపనులు చేస్తున్నారు. ప్రతికొత్త రోగి, పాతరోగులు సంప్రదింపునకుముందు తల వెంజర్ పొందవలెను. రోగులు ఉదయం 6 గం. నుంచి 8 గంటలవరకు తమవీలునుబట్టి వెంజర్లు తీసుకొనవలెను. వెంజర్లు కల రోగులుమాత్రమే చూడబడుదురు.

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజినల్ ఆఫీసు: హైదరాబాద్—500004
No. E. 25(20)/74-C. Dt. 4-3-74.

టెండరు నోటీసు

విశాఖపట్నం పోర్టు, డాక్సు/ట్రాన్సిట్ షెడ్లనుంచి, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గోడవునులకు, రైల్‌హెడ్సుకు, మరియు ఇంటర్ గోడవున్ ట్రాన్స్‌పోర్టుకు, వైజాగ్‌లోని కొన్ని డిపోలవద్ద హేండ్లింగ్‌కు 31—5—1974 నుంచి రెండు సంవత్సరాలపాటు ఆహారధాన్యాలు ఎరువులు గోనె సంచులు, ట్వయిన్, ఇతర స్పెషల్ ఎక్విప్‌మెంటు వగైరా రవాణాపనుల నిమిత్తం కంట్రాక్టరును నియమించడానికి ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తరపున సీలువేయబడిన టెండర్లను సీనియర్ రీజినల్ మేనేజర్, హైదరాబాద్ వారు కోరుతున్నారు.

టెండర్లు (ట్రాన్స్‌ఫర్‌కు వీలులేదు) రు. 15—60 (పదిహేను రూపాయల అరవై పైసలు) చెల్లించి (వాపసు యివ్వబడదు) పొందదగు నిర్ణీత ఫారంలో సీనియర్ రీజినల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్‌కు 9—4—74 తేదీమధ్యాహ్నం 3—00 గంటల లోపుగా చేరునట్లు పంపవలెను. టెండర్లు అదే రోజున రీజినల్ ఆఫీసులో మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును. టెండర్లతోపాటు రు. 5,000 — (అయిదువేల రూపాయలకు) ఎర్నెస్టుమనీ క్రింద ఏ షెడ్యూల్డు బ్యాంకు/లేదా జాతీయం చెయ్యబడిన బ్యాంకు నుంచయినా (చెక్కులు అంగీకరించ బడవు) సీనియర్ రీజినల్ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్ పేర డిమాండు డ్రాఫ్టు తీసుకొని పంపవలెను. ఎర్నెస్టుమనీ జతపరచబడని టెండర్లు, కండిషనల్ టెండర్లు తిరస్కరించబడగలవు. నెగ్గిన టెండరుదారు రు. 25,000 — (ఇరవై అయిదు వేలు మాత్రం) సెక్యూరిటీ డిపాజిట్‌గా చెల్లించవలెను. ఈ సెక్యూరిటీ డిపాజిట్టులో 50% లంప్సమ్‌గా టెండరు అంగీకరించిన తేదీనుండి ఒక వారంలోపుగా చెల్లించి, మిగిలిన సొమ్ము కంట్రాక్టుకు సంబంధించి అంగీకరించ బడిన ప్రతిబిల్లునుండి 5% మినహాయింపుల రూపంలో రాబట్టుకొనే సౌకర్యం కలిగించబడును.

టెండర్లు పెట్టదలచిన వారు ఈ పనికి సంబంధించిన రేవు / డిపోలు సందర్శించి, రవాణా పనితో పరిచయం కలిగించుకొనడం వారికే ప్రయోజన కరంకాగలదని సలహా యివ్వబడుతున్నాం.

టెండరు ఫారాలు 20—3—1974 నుంచి 8—4—1974 వరకు ఆఫీసుపనిచేసే అన్ని రోజులలోను ఉదయం 10—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటల లోపుగా సీనియర్ రీజినల్ మేనేజర్ హైదరాబాద్ 500004 వద్దను, సీనియర్‌డిప్యూటీ మేనేజర్ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నంవద్దను అమ్మకానికి లభించగలవు.

టెండరు ఫారాలకు దరఖాస్తులు 8—4—1974 తర్వాత అందినవి అంగీకరించబడవు. టెండరుదారులు టెండరు ఫారాలను బాగా ముందుగానేకొని, కంట్రాక్టు షరతులతో పరిచయం కలిగించుకొని ఎలిసిపదిగా సలహా యివ్వబడుతున్నారు.

కర్నూలు - నవరంగ్ టాకీస్‌లో
2 వ వారము

నేడే చూడండి!
విజయవాడ - మేనక (ఏ.సి)
వైజాగ్ - మనోరమ (డీలక్స్)
గుంటూరు - శ్రీ విజయలక్ష్మి
మీ పట్టణంలో వినోదాత్మకమైన చిత్రం.
ధర్మా

స్క్రీన్ చదవండి
మ ప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

శ్రీ ఆనంద నామ సంవత్సర తెలుగు ఉగాదికి
కోప్‌ఫాబ్రిక్స్ శుభాకాంక్షలు
చేనేత వస్త్రాల రిటైల్ అమ్మకంపై 10% ప్రత్యేక రిబేటు
ప్రభుత్వం వారిచే అనుమతించబడినది.
మార్చి 19 వ తేదీనుండి 23 వ తేదీవరకు 5 రోజులు మాత్రమే మా అన్ని విక్రయశాలల్లోను, అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాల విక్రయశాలల్లోనూ యీ రిబేటు యివ్వబడును.
(సం) జి. సూర్యం, బిజినెస్ మేనేజర్.
ఆంధ్ర చేనేత సహకార సంఘం లిమిటెడ్, విజయవాడ.

ఎస్. ఎస్. సి. ప్రభుత్వ పరీక్షలు 1974
విద్యార్థి డైమండ్ పాకెట్ గైడ్లు
ఎస్. ఎస్. సి. 10 వ తరగతి ప్రభుత్వ పరీక్షలకు ఇంగ్లీషు, తెలుగు, హిందీ, సామాన్యశాస్త్రము, జీవశాస్త్రము, సాంఘికశాస్త్రము, జనరల్ లెక్కలు మరియు కాంపొజిట్ లెక్కలకు పరీక్షలలో వచ్చు ముఖ్యమైన ప్రశ్నలకు జవాబులు ఇవ్వబడినవి. ఈ పుస్తకములు చదివిన వారు తప్పకుండా ప్యాసుకాగలరు. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని పుస్తకముల షాపులలో లభించును. లేదా మొత్తం రు 20—50 పోస్టేజి క్రింది విలాసమునకుపంపి పోస్టులో తెప్పించుకొనగలరు.
విద్యార్థి పబ్లికేషన్స్
పుస్తక విక్రేతలు
2. లాల్ బహద్దూర్ స్టేడియం. హైదరాబాదు.

శ్రేష్ఠమైన రైవెట్లర్లు, సెండివరలు, ఓడెంట్ గేటర్లు, కాఫీ గ్రైండర్లు మరియు రోస్టర్లు, రోటరీ మరియు పింటో అంటాల మిల్లులు, మెకానికల్ సార్టింగ్ హావర్లు, డికార్టికేటర్లు మరియు డికార్టికేటర్ షీట్లు సేమ్యా మరియు మిశ్రణ యంత్రములు, కాస్ట్ ఐరన్ అండ్ రాట్ ఐరన్ పుల్లీలు, కౌంటర్‌షాఫ్టింగ్ బాల్ బేరింగ్స్ మరియు బ్లాకులు, రింగ్ ఆయిల్ బేరింగులు మరియు బ్లాకులు, 8' x 3' x 22 G.P.S. షీట్లు, రబ్బర్, కాటన్ మరియు స్వాన్ బ్రాండ్ 100% శుద్ధమైన హెంకార్ బెల్టింగులు వగైరా, వగైరాలకు దయచేసి వ్రాయండి.
నవీన్ చంద్ర అండ్ కం.,
18, లింగిచెట్టి వీధి
మద్రాసు - 1.
(ఫోను : 24595)

వైద్య నిపుణుల రాక!



చర్మవ్యాధులు, ఆస్తామ, నరముల బలహీనత నిపుణులు
మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి. ఇండి) ఎస్. ఎం. పి. క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, నవామేహం, ఆస్మ, దగ్గు, రొమ్ముపడిశం, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించు వేళలు ఉ 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు
సంప్రదింపునకు ఫీజు రు 3—00

ప్రతినెల :	బసచేసే ప్రదేశములు.
17, 18	హైదరాబాద్ తాజమహల్ హోటల్, అబిడ్ రోడ్.
19	వరంగల్ హోటల్ -నటరాజా, స్టేషన్ రోడ్.
20	ఖమ్మం: శేష్‌మహల్ లాడ్జి, (మైసూర్‌కేఫ్) బస్‌స్టాండ్‌దగ్గర
21	రాజమండ్రి: శాంతినివాస్, మెయిన్‌రోడ్డు.
22	తాడేపల్లిగూడెం, శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ: మోడరన్ కేఫ్, (సామారంగం చౌకు)
24	గుంటూరు ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్
25	చిలకలూరిపేట ఉడిపి లాడ్జి, ఆంధ్రబ్యాంక్ ఎదుట.
26	ఒంగోలు : హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్డు
27	నెల్లూరు : శ్రీ కోమలా లాడ్జి, జె. జి. స్ట్రీట్
28	తిరుపతి : హోటల్ టీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు : ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
Palani-624601, Tamil Nadu

బుర బుర పొంగే నురుగు
తళతళ మెరిసే తెలుపు
బోనస్ మీకు రెట్టింపు
గ్యారంటీకూడా ఇస్తుంది!
1. బట్టలను అతి తెల్లగా ఉతుకుతుంది.
2. సబ్బు కంటే అతి తక్కువ ఖర్చుతో

ఇదిగో మీ బోనస్: ఉత్తమ సబ్బుకంటే 50% ఎక్కువ బట్టలను ఉతుకుతుంది. అతి తెల్లగా కూడా ఉతుకుతుంది. దీనిలో తెలుపుచేసే ప్రత్యేక పదార్థం ఉన్నది.
బోనస్‌లో ఉతికిన బట్టలకు నీలిమందు అసలు అవసరంలేదు.

రెట్టింపు గ్యారంటీతో గూడిన తెలుపు- బోనస్
టాటావారి తయారి
CHTB-15-203 TE

పవరాయిల్®
బనానా స్ప్రే ఆయిల్
చీడలను, తెగుళ్ళను అరికడుతుంది

మీ ప్రయత్నాలు ఎలా ఫలవంత-మవుతాయో చూడండి!



పవరాయిల్ బనానా స్ప్రే ఆయిల్— భారతీయ వ్యవసాయ రంగంలో ఒక క్రొత్త ఫలవంతమైన ప్రయోగం
- బుజువు కాబడ్డ సార్థకత గలది—ఆకు మచ్చలను అమోఘంగా అరికడుతుంది.
- ఎక్కువ పోడిమి గలది—ఎకరానికి 4/5 లీటర్లే చాలు—మీ కాలము, శ్రమ కూడా మిగులుస్తుంది.
- సురక్షితమైనది—దుష్ఫలితాలేమీ లేనిది.

వాడేందుకు సూచనలు :
మొక్కలపై దుష్ఫలితాలేమీ లేకుండా వుండేందుకుగాను అల్ట్రా లో వాల్యూమ్ స్ప్రేయింగ్ చేయమని మా సలహా. ఫలవంతమైన స్ప్రేయింగ్ కొరకు మంచి స్ప్రే జల్లు (అతి సూక్ష్మ రేణువులు) సాధ్యపరచే రోటరీ అటమైజర్ మరియు ఆయిల్ వెలువడే రేటును (12 నిమిషాలలో 1 లీటర్) అదుపులోవుంచే ఒక రెస్ట్రిక్టర్ న్యూక్లియస్ మోటా రైజ్డ్ స్ప్రేయర్ (మిస్ట్ బ్లోవర్) వాడండి. తోట యొక్క 3వ/4వ నెల నుంచి మొదలు పెట్టి 15/20 రోజుల వ్యవధిలో 4/5 సార్లు స్ప్రే చేయాలి.

పవరాయిల్ మీ డబ్బుకు అత్యధిక లాభాలను చేకూరుస్తుంది.
వెంటనే ఉచిత సాంకేతిక సహాయం కోసం అడగండి.
స్పెషల్ ఆయిల్స్ రిఫైనరీ-ట్రాంబే
(పవర్ కేబుల్స్ ప్రై. లి. వారి యొక్క ఒక డివిజన్)
- మాహుల్, ట్రాంబే, బొంబాయి 400 074, టెలిఫోన్: 523803-4-5, టెలిగ్రామ్స్: 011-3534
- 184-185 గార్ఫ్ లింక్స్ ఏరియా, పోస్ట్ బాక్స్ 3004, న్యూ ఢిల్లీ 110 003, టెలిఫోన్: 617654 టెలెక్స్: 031-832
- 24, సర్ మొహర్ బిల్డింగ్స్, 6-సి మిడిల్‌టన్ స్ట్రీట్, కలకత్తా-700 016, టెలిఫోన్: 446368 టెలెక్స్: 021-3926
- 43, జనరల్ పేటర్స్ రోడ్, మద్రాసు 600 002, టెలిఫోన్: 844630 టెలెక్స్: 041-7344
- 15/1 కన్నింగ్‌హామ్ రోడ్, 13-13A బిల్డింగ్ గాంధీ రోడ్, బెంగళూరు 560 001, టెలిఫోన్: 54946
- 'A' బ్లాక్ ఎదుట, ఆశ్రమ రోడ్, అహ్మదాబాద్-380 002, టెలిఫోన్: 8827 టెలెక్స్: 017-220

TSL SPECIAL OILS POWEROIL SORBA

GEC తుఫాన్ సీలింగ్ ఫ్యాన్
ఈ రోజే వేయించండి —
జీవిత పర్యంతం హాయిగా సుఖించండి!
6 సాంకేతిక కాంశములు గొప్ప మన్నికనూ ఎక్కువ గాలినీ కలుగ జేయును

1 సమర్థంగా రూపొందించబడిన మోటారు మిశ్రమ్యయంతో కూడిన అధిక మన్నికను కలుగ జేయును.
2 శాస్త్రీయంగా కోణంపబడి సరిసమాన టూకం కల రెక్కలు విస్తారమైన గాలిని చాలా మెరమీదలా చేసి, టూలు, అదురు లాంటి వాటిని పూర్తిగా తొలగించును. దృఢమైన నిర్మాణం వల్ల రెక్కల సరిసమైన కోణాన్ని చాలా కాలం కలిగిఉంటాయి.
3 కండెన్సర్ సరిగా మోటారుపైనే ఎక్కించ సదుటవల్ల సులభ అమరికకు పోషణకు వీలగును.
4 ఒక బాల్, ఒక బుష్‌లకు బదులుగా రెండు బాల్ బేరింగ్‌ల ఏర్పాటు వల చాలా కాలం శబ్దం, చికాకు లేని పనితనాన్ని ఫలింపచేయును.
5 ఆ రూపొందించబడిన రెగ్యులేటరు ఉపరితల వైరింగ్‌కు, కనపడకుండా ఉండెడి వైరింగ్‌కు తగినది—అదనంగా సరియైన తాకిడి మరియు సరిసమమైన వేగ క్రమము
6 ఆ ప్రఖ్యాతియైన మృదువైన శైలి ఆధునిక గృహములు మరియు కార్యాలయముల అలంకారములకు ఆదర్శవంతమైనది.



GEC
GEC రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు అనుసరింపబడిన ఉపయోగదారు— ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
GECGJ4 TEL

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd. and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి: 39 సంచిక: 76 విజయవాడ 19-3-1974 మంగళవారం 6 పేజీలు 20 పైసలు

ఎల్లప్పుడుయిల్లుమరియుఆఫీసులకు 'అరిష్టా' మన్నికగల కాంతివంతమైన బల్బులనే వాడండి.
తయారుచేయువారు అరిష్టా ఎలక్ట్రిక్‌లాంప్‌వర్క్సు హైదరాబాద్-37
డిస్ట్రిబ్యూటర్స్ అక్షయ్ ట్రేడ్ ఏజన్సీస్ విజయవాడ-1.

పోలీసు స్టేషన్‌లోనే దొంగతనం

మ్యూనిచ్, మార్చి, 18:- మ్యూనిచ్ పోలీసు హెడ్‌క్వార్టర్స్ నుంచి హఠాత్తుగా ఓ రోజున 30 వేల మార్కుల ధనం మాయం అయిందట. ఇది బయటవాళ్లు చేసిన దొంగతనం కాదంటున్నారు పోలీసులు. గత ఏడాది సరిగ్గా ఇలానే 9,500 మార్కులు పోయాయట. ఇంతవరకూ వాటిని ఎవరూ దొంగిలించారో తేలలేదు. ఇలా పోలీసు స్టేషన్‌లోనే దొంగతనం జరగడం చాలా విచిత్రం కదూ!

1974-75 తాత్కాలిక బడ్జెట్‌లో రు. 17·2 కోట్లు లోటు

ఉభయ శాసనసభలలో ప్రతిపాదన: స్టాంప్ డ్యూటీ క్రమబద్ధం చేస్తూ బిల్లు ప్రవేశపెట్టనున్నట్లు ఆర్థికమంత్రి ప్రకటన

రు. 128·39 కోట్ల పెట్టుబడితో వార్షిక ప్రణాళిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 18: ఆర్థిక మంత్రి శ్రీ ఎస్ రామచంద్రారెడ్డి, రెవిన్యూ ఖాతాలో రు. 14.71 కోట్లు మిగులు చూపిస్తూ, 1974-75 సంవత్సరానికి వోట్ ఆన్ అక్కౌంట్ బడ్జెట్‌ను నేటి ఉదయం శాసనసభలో ప్రతిపాదించారు. బడ్జెట్‌లో మొత్తంమీద లోటు రు 17.2 కోట్లు ఉంటుందని ఆయన తెలియజేశారు.

అదనంగా రు 1.2 కోట్లు ఆదాయం లభించే విధంగా, ప్రస్తుతం అమలులో ఉన్న స్టాంపు డ్యూటీలను క్రమబద్ధం చేయాలని ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించడం విశేషం.



ఈ ఏడాది ఏప్రిల్‌లో రాష్ట్ర శాసనసభకు ఉపఎన్నికలు జరుగనున్న దృష్ట్యా, నాలుగునెలలకాలానికి ఇప్పుడు "వోట్ ఆన్ అక్కౌంట్ మాత్రమే ప్రతిపాదిస్తున్నామని, పూర్తి బడ్జెట్‌ను తరువాత ప్రవేశపెట్టడం జరుగుతుందని ఆర్థికమంత్రి తెలియచేశారు.

శ్రీ రామచంద్రారెడ్డి 1974—75 సంవత్సరానికి రెవిన్యూ ఖాతాలో రు448.79 కోట్లు ఆదాయం, రు. 434.08 కోట్లు వ్యయం చూపించారు. అంటే రెవిన్యూ ఖాతాలో రు. 14.71కోట్లు మిగులు వున్నది.

అయితే వివిధ పద్దులలో ఆదాయవ్యయాల సర్దుబాట్ల వల్ల మొత్తం మీద రు.17.2 కోట్లు లోటు వుంటుంది. ప్రస్తుతం ఉన్న శిస్తు, పన్నుల యంత్రాంగాన్ని క్రమబద్ధం చేసి రెవిన్యూ వసూళ్లను పెంచడం ద్వారాను, కేంద్రం నుంచి ఎక్కువ సహాయం పొందడం ద్వారాను, అదనపు వనరుల సమీకరణ ద్వారాను ఈ లోటును భర్తీచేయాలని ఆర్థిక మంత్రి ప్రతిపాదించారు.

ప్రజల నుంచి, భారత ప్రభుత్వం నుంచి బుణాల సేకరణ వంటి చర్యల ద్వారా రు. 138.9 కోట్లు రాగా, ఖర్చు రు. 170.8 కోట్లువుంది. కాగా లోటు రు31.9 కోట్లు. రెవిన్యూ ఖాతాలో మిగులు రు14.7 కోట్లు పోను, మొత్తం మీద లోటు రు17.2 కోట్లు వుంటుంది.

స్టాంపుడ్యూటీ క్రమబద్ధం చేస్తూ సవరణ బిల్లు

అదనపు వనరుల సమీకరణలో ఒక భాగంగా కన్వేయన్సెస్, బాటమ్రీ బాండ్లు వంటి కొన్ని విషయాలలోను, స్టాంపుడ్యూటీలను క్రమబద్ధం చేయడానికి వీలుగా ప్రస్తుతం అమలులో వున్న 1889 భారతీయ స్టాంపు డ్యూటీ చట్టాన్ని సవరిస్తూ ప్రస్తుత శాసన సభ సమావేశంలోనే ఒక బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు శ్రీ రామచంద్రారెడ్డి తెలియచేశారు. దీనిని పురస్కరించుకుని ప్రస్తుతం అమలులో వున్న కొన్ని స్టాంపు డ్యూటీలలో స్వల్పంగా మార్పులు జరుగుతాయి. దీనివల్ల అదనంగా రు. 1.2 కోట్లు ఆదాయం వస్తుంది.

వార్షిక ప్రణాళిక

1974—75 వార్షిక ప్రణాళిక మొత్తం పెట్టుబడి రు. 136.94 కోట్లు అవి, అయితే ఇంతకుముందు ప్రణాళికేతరమైన అంశాలుగా పరిగణించిన కొన్ని అంశాలు ఇందులో చేర్చబడి వుండడం వల్ల యిది నికరంగా రు. 128.39 కోట్లు అవుతుందని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

1973—74 సవరించిన వార్షిక ప్రణాళికపెట్టుబడి రు. 81.21 కోట్లుమాత్రమే. ఆరవ ఫైనాన్స్ కమిషన్ అవార్డు ఫలితంగాను, అదనపు వనరుల సమీకరణ వల్లను ఈ పెట్టుబడిని పెంచడానికి వీల్కైందని ఆర్థికమంత్రి వివరించారు. కాగా కేంద్ర సహాయం రు. 53.15 కోట్లు మాత్రమే. ఇది 1973—74 ప్రణాళికలో మొదట నిర్ణయించుకున్న మొత్తం కంటె తక్కువేనని ఇప్పుడు ఐదవ పంచవర్ష ప్రణాళిక ప్రారంభంలో ఆశించిన అభివృద్ధి సాధించడానికి కేంద్ర సహాయాన్ని పెంచవలసిన అవసరం వున్నదని శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

ఐదవ ప్రణాళిక మొత్తం పెట్టుబడిని తాత్కాలికంగా రు. 1105 కోట్లుగా నిర్ణయించడం జరిగిందని రాష్ట్రాలకు కేంద్ర సహాయంపై జాతీయ అభివృద్ధిమండలి ఒక సూత్రాన్ని నిర్ణయించిన తరువాత, ప్రణాళికా సంఘంతో చర్చించి, పెట్టుబడి మొత్తంపై తుది నిర్ణయం గైకొనే వీలుంటుందని ఆర్థిక మంత్రి చెప్పారు.

శ్రీ రామచంద్రారెడ్డి తెలుగులో బడ్జెట్ ప్రసంగం పూర్తిచేయడానికి సుమారు ఒక గంటసేపు పట్టింది.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రతిపాదిస్తున్నప్పుడు సభలో సభ్యులందరూ లేరు. మంత్రులు కూడా కొందరు మాత్రమే వున్నారు.

బడ్జెట్ ప్రసంగం పూర్తయిన తరువాత శాసనసభ సమావేశం బుధవారం మధ్యాహ్నం మూడుగంటలకు వాయిదా పడింది.

శాసనమండలిలో

బడ్జెట్‌ను శాసనమండలిలో మధ్యతరహా నీటిపారుదల విషయాల మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు ప్రతిపాదించారు. శ్రీ తోటరామస్వామి అధ్యక్షత వహించారు. అనంతరం కౌన్సిల్ సమావేశం బుధవారం మధ్యాహ్నం గం.4లకు వాయిదా పడింది.

ఆర్థికమంత్రి ప్రసంగం పూర్తిపాఠం

శ్రీ రామచంద్రారెడ్డి ఇలా అన్నారు: 1974 ఏప్రిల్‌లో శాసనసభకు జరుగనున్న బై—ఎలెక్షన్ల దృష్ట్యా శాసనసభ సమావేశం కొద్దిపాటి కాలం మాత్రమే ఉంటుంది. కాబట్టి 4 నెలల కాలంకోసం వోట్—ఆన్ అకౌంట్ ను మాత్రమే కోరుతున్నాను. బడ్జెట్టును సవివరంగా పరిశీలించేందుకై ఈ ఏడాది మళ్లీ మనం కలుసుకునేదాకా, పరిపాలనకు అవసరమైన నిధులు ఈ విధంగా సమకూరుతై.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా, 1972—73సంవత్సరం చాలా ప్రతికూలమైన సంవత్సరం అని చెప్పాలి. వర్షాభావ పరిస్థితి తీవ్రంగా వుండుటంవలన, రాష్ట్ర ఆదాయం బాగా క్షీణించింది. అయితేవాతావరణ పరిస్థితులు బాగుండటం మూలంగాన్నూ, 1973—74 లో సాధారణ స్థితి తిరిగి ఏర్పడటంవాతావరణం మళ్లీ అనుకూల పరిస్థితి సమకూరింది. 1973ఖరీఫ్‌తరుణంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి గరిష్ట స్థాయిని చేరింది. ఇంతవరకు సుమారు 57 లక్షల టన్నుల మేరకు ఉత్పత్తి పెరిగింది. శ్రీకాకుళం, విశాఖపట్నం, ఏలూరులో జిల్లాల్లోని కొన్ని ప్రత్యేక ప్రాంతాలనుమినహాయిస్తే, రబీ పంట పరిస్థితి కూడా ఆశాజనకంగానే వుంది. ఈ ప్రస్తుత సంవత్సరంలో ఆహార ధాన్యాల ఉత్పత్తి ఇది వరలో ఎప్పుడూలేని 80 లక్షల టన్నులకు పైగా వుంటుంది.

వ్యావసాయికరంగంలో పరిస్థితి ఉత్సాహజనకంగా ఉన్నమాట నిజమే గాని, పారిశ్రామిక రంగంలో మాత్రం అంతగాలేదు. పారిశ్రామిక ఉత్పత్తి సూచీ సంఖ్య (ప్రాతిపదిక 1960—100) 1971—72 లో 303, 1972—73 లో 281 నుంచి 262 కు తగ్గిపోయింది. వ్యావసాయిక ఉత్పత్తిలో పెరుగుదలవలన కలిగిన మంచిని కాస్త పారిశ్రామిక ఉత్పత్తిలో తరుగుదల నిరుపయోగం చేసింది. వ్యవసాయం ఆధారంగా వున్న పరిశ్రమలకు వ్యావసాయిక ముడి పదార్థాలు అందుబాటులో లేకపోటం, ఈ ఏడాది విద్యుచ్ఛక్తి కొరత—ఉత్పత్తి క్షీణించటానికి ఇవి ప్రధాన కారణాలు. అయినప్పటికి 1973—74 లో రాష్ట్ర ఆదాయంలో పెరుగుదల సూచన ప్రాయంగా 1972—73 లోకన్న 5.9శాతం మాత్రమే.

ధరల పెరుగుదల

ధరలదోరణినిఅరికట్టేందుకై ప్రభుత్వం కొన్ని చర్యలను ప్రారంభించింది. ప్రజలకు ఉపయోగపడే పటిష్టమైన పంపిణీ విధానాన్ని నిర్వహించేందుకై మొదటి మెట్టుగా ధాన్యాన్ని, బియ్యాన్ని సేకరించుటానికి తీవ్రంగా ప్రయత్నించటం జరిగింది. ఇలా సేకరించటం వలన, రాష్ట్రానికి తగినంత నిల్వ చేకూరుతుంది. ఉత్పత్తిదార్లు, మిల్లర్లు లేవీ విధానం ప్రవేశపెట్టబడింది. సంవత్సరానికి 6 లక్షల టన్నులు లక్ష్యంగా. ఇందులో 5.10 లక్షల టన్నులు అప్పుడే సేకరించబడినై. అయితే కొరత భీతి ఏర్పడి ధరలు పెరుగుతున్న తరుణంలో పంపిణీ విధానం కనుక అసమర్థంగా, మందకొడిగా వుంటే, ఈ అధికోత్పత్తి ప్రయోజనాలు వ్యర్థమై పోగలవు అని ప్రభుత్వానికి పూర్తిగా తెలుసు. అందుకనే అమలు జరపటంపైనే రావిషయాల్లో పంపిణీ యంత్రాంగాన్ని పటిష్టం చేయటం జరిగింది. కార్డు పద్ధతిపై కంట్రోలు వస్తువులను సరిగా పంపిణీ చేసేందుకుగాను, రాష్ట్రమంతటా 13,320 చౌకధర దుకాణాలను ఏర్పాటు చేయవలసిందిగా కలెక్టర్లకు అధికారమిచ్చింది. ఇందునిమిత్తం 1973 ఆం. ప్ర. షెడ్యూల్డు వస్తువుల (కార్డు పద్ధతిన పంపిణీని క్రమబద్ధం చేయటం) ఉత్తర్వును ప్రభుత్వం జారీ చేసింది కూడ. సివిల్‌సప్లయిస్‌శాఖ పూర్తిగా పటిష్టం చేయబడింది. ముఖ్యంగా అమలు జరిపే విభాగం. ఒక పోలీస్ సూపరింటెండెంట్ (నిఘా విభాగం) దీనికి అధికారిగా ఉంటాడు. రాష్ట్ర సరిహద్దులలోని చెక్ పోస్టులు మరింత పటిష్టం చేయబడినై. సరుకులను దాచివేయటం, బ్లాక్ మార్కెట్ చేయటం వగైరా సంఘ వ్యతిరేక కార్యకలాపాలను అరికట్టటానికై, వేలమంది ప్రజల ఇబ్బందులను కొద్ది మంది అవినీతి పరులు తమ స్వార్థానికై ఉపయోగించు కొనకుండా వుండేందుకై అంతరంగిక భద్రతా చట్టం క్రింద వివిధ కంట్రోలు ఆర్డర్ల క్రింద తగు శాసన నిబంధనలను అమలు జరపవలసిందిగా కలెక్టర్లను, పోలీస్ సూపరింటెండెంట్లను ప్రభుత్వం ఆదేశించింది.

ఆరవ ఆర్థిక సంఘం

ఆరవ ఆర్థిక సంఘపు సిఫార్సుల గురించి వాటి సారాంశాన్ని గత సమావేశంలో నివేదించటం జరిగింది. ఆరవ ఆర్థిక సంఘపు తీర్పు ప్రకారం, రాజ్యాంగపు 275 (1) వ సూత్రం క్రింద పన్నులు, సహాయక గ్రాంట్ల క్రింద లభించే ఆర్థిక వనరులను పూర్తిగా రాష్ట్రానికి సరఫరాయించటం జరుగుతుంది. ఇందుమూలంగా రూ. 776.01 కోట్లు లభించగలవు—అయిదవ ఆర్థికసంఘపుతీర్పుక్రింద లభించిన మొత్తం రూ. 412.79 కోట్లు. ఇందుకనవంతా

బడ్జెట్ సంగ్రహ స్వరూపం

	1973—74 బడ్జెట్ అంచనా (కోట్లలో)	73—74 సవరించిన అంచనా (కోట్లలో)	74—75 బడ్జెట్ అంచనా (కోట్లలో)
1. రెవిన్యూపద్దు:			
ఆదాయం	378.54	410.53	448.79
వ్యయం	423.35	415.31	434.08
మిగులు, లేక, లోటు	(—) 44.8	(—) 47.7	(+) 14.7
2. రెవిన్యూపద్దుకాక తక్కినవి.			
మొత్తం రాబడి	244.73	273.13	138.9
మొత్తం వ్యయం	199.84	284.94	170.8
మొత్తంమీద లోటు	448.8	(—) 118.1	(—) 31.9

రెవిన్యూ ఖాతాక్రింద మిగులు పోను నికరపు లోటు రు 17.2 కోట్లు.

ఋణభారపు తగ్గింపు పథకంక్రింద, ఆర్థిక సంఘం 31—3—74 తేదీన వర్తించేట్టుగా కొందరి బుణాలన్నిటినీ లెక్కించి, చెల్లింపు నిబంధనలను సవరించాలని సిఫార్సు చేసింది. ఇందుమూలంగా రాష్ట్రానికి సమకూర్చే వెసులుబాటు అయిదవ ప్రణాళికా కాలంలో రూ. 191.20 కోట్లవరకు ఉంటుంది.

1974—75వార్షిక ప్రణాళిక

అయిదవ పంచవర్ష ప్రణాళిక 1974—75 సంవత్సరములో ప్రారంభం కానున్న నాల్గవ ప్రణాళిక కాలం మన రాష్ట్రానికి సంబంధించి వంతవరకు ఆర్థికంగా 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్న విధంగా ఉంది. ఇది దురదృష్టకరమైన పరిస్థితి అని ఇంతకు ముందు ప్రస్తావించాను. ఇందుకుగల కారణాల్లో ఒకటి అవసరమైన మేరకు పెట్టుబడులను అధికం చేయలేక పోవటం అని కూడా సూచించాను. మన నాల్గవ ప్రణాళికా వ్యయ వినియోగంలో పెరుగుదల మూడవ ప్రణాళికలోకన్న 19 శాతం మాత్రమే—మొత్తం రాష్ట్రాలన్నిటి పెరుగుదల 62 శాతం; కొన్ని రాష్ట్రాల విషయంలో పెరుగుదల ఎంత ఎక్కువగా వుందంటే, 117 శాతం వుంది. ముఖ్యంగా నీటి పారుదల, విద్యుచ్ఛక్తి రంగాల్లో, పాతపెట్టుబడుల ఫలితాలివ్వాలంటేనూ, రాష్ట్రంలో ప్రధానమైన ఆర్థిక అంతర్ వ్యవస్థ (ఇన్ ఫ్రాస్ట్రక్చర్) ను నిర్మించాలంటేనూ, కొరదలా కార్యక్రమాలను పూర్తిచేయుక తప్పదు. ఇందుకోసం కావలసిన కనీసపు కేటాయింపుకు గరిష్ట ప్రాధాన్యం చూపాలి. కాగా, రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల త్వరిత అభివృద్ధికి, దుర్బలవర్గాల అభివృద్ధికి సంబంధించిన సమస్యలపట్ల ఎక్కువ శ్రద్ధ చూపవలసి వుంది. ఈ లక్ష్యాల సాధనకోసం కనీస అవసరాల కార్యక్రమం రూపొందించబడింది. మన అయిదవ పంచవర్ష ప్రణాళికా ముసాయిదా ఈ లక్ష్యాల నుద్దేశించుకొని రూపొందించబడింది. ప్రణాళికా వ్యయం రూ. 1,274 కోట్లు అని భావించబడింది. ఈ ప్రతిపాదనల గురించి ప్రణాళికా సమితితో సంప్రదింపులు జరిగినై. మొత్తంవ్యయం రూ. 1,105 కోట్లు అని ప్రస్తుతానికి నిశ్చయించబడింది. జాతీయ అభివృద్ధి సమితి రాష్ట్రాలకు లభించే కేంద్ర సహాయాన్ని గురించి ఒక విధానాన్ని రూపొందించాకగాని, మన ప్రణాళిక తుదిరూపం నిర్ణీతం కాజాలదు. ఏమైనా, ఇంతటి ప్రమాణంగల వ్యయానికి, రాష్ట్ర వనరులనుకూడా ప్రణాళికా కాలంలో సమాయత్తం చేసుకోవలసి వుంటుంది.

1974—75 వార్షిక ప్రణాళికవ్యయం రూ. 136.94 కోట్లు వుంటుంది. ఇంతవరకు ప్రణాళికేతరంగా పరిగణింపబడిన అంశాలు కూడా కొన్ని ఇందులో చేర్చబడి వుండటం కాబట్టి, రాష్ట్ర ప్రణాళిక రూ. 128.39 కోట్లుగా వుండగలదు. 1973—74 సవరించిన ప్రణాళిక మొత్తం రూ. 81.28 కోట్లు. రాష్ట్ర వనరుల్లో పెరుగుదలే ఈ అధికమైన కేటాయింపుకు కారణం. ఆర్థిక సంఘపు తీర్పు ఫలితంగానూ, అదనపు వనరులను సమీకరించుకొనటంవల్లనూ ఇది జరిగింది. రాష్ట్ర వనరులను అధికం చేసుకుంటుండగా, కేంద్ర సహాయం మాత్రం రూ. 53.15 కోట్లు. 1973—74 వార్షిక ప్రణాళికలో మొదట్లో అంగీకరించిన దానికన్నకూడా తక్కువే. అయిదవ ప్రణాళికను సరిగా ప్రారంభించాలంటే, అందుకు కేంద్ర సహాయాన్ని కొంతమేరకు అధికం చేయక తప్పదు.

నీటిసాగు, విద్యుచ్ఛక్తి రంగాల్లో కొరదలా కార్యక్రమాలదృష్ట్యా, మొత్తం వ్యయంలో 61 శాతానికి ఈ రెండురంగాలకూ కేటాయించాం—నీటిసాగుకు 25 శాతం, విద్యుచ్ఛక్తికి 36 శాతం. వ్యవసాయం, అనుబంధ కార్యక్రమాల కేటాయింపు రూ. 11.50 కోట్లనుంచి రూ. 15.35 కోట్లకు పెంచబడింది. డి. పి. ఎ. పి., యస్. యఫ్. డి. ఎ., యమ్. యఫ్. ఎ. యల్. కార్యక్రమాల విషయంలో రాష్ట్ర వాటాను

మిగతా 2 వ పేజీలో

చలే-చల్తే



ఆదుర్దాపడకండి ! క్లోరోఫారం స్టాకులో లేకపోయినా యిబ్బందిలేదు. ఇవాల్టి పేపరు తెచ్చి పన్నుల వివరాలన్నీ వినిపించండి, చాలు!

బాంగ్లా హోంమంత్రి నివాసంపై ప్రదర్శకుల దాడి

కాల్పులలో ముగ్గురి మృతి

ఢాకా, మార్చి 18: జాతీయ సమాజ తాంత్రికదళ్ కార్యకర్తలు బాంగ్లా హోం మంత్రి నివాసం వద్ద నిన్న ప్రదర్శనలు జరిపి దవుర్జన్యకాండ జరపడంతో పారామిలటరీ దళాలయిన రాఖీబాహిని జరిపిన కాల్పులలో ముగ్గురు మరణించారు. 58 మంది గాయపడ్డారు.

ఈ కాల్పుల అనంతరం దళ్ కార్యదర్శిని, అధ్యక్షుని అరెస్టు చేశారు.

ఇది యిలా వుండగా నగరంలో శాంతికి భంగం వాటిల్లకుండా పరిరక్షించే నిమిత్తం ప్రభుత్వం పారా యుద్ధ పోలీసులను, రాఖీబాహినిని నియమించింది. అంతేకాక జాతీయ సమాజ తాంత్రికదళ్ చిట్టగాంగ్ రేవును, ఖుల్నా వంటి పారిశ్రామిక ప్రాంతాలను ధ్వంసం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నాయని వార్తలు అందిన దృష్ట్యా బాంగ్లా ప్రభుత్వం యిక్కడ జాతీయ మిలిటరీని ఆయత్తం చేసింది.

సినీనటివిజయశ్రీ మృతి

మద్రాసు, మార్చి 18: చలనచిత్ర నటి విజయశ్రీ నిన్నరాత్రి యిక్కడ మరణించింది. విషం తీసుకొన్నదన్న అనుమానంపై ఆమెను ఆస్పత్రికి తీసుకువెళ్తుండగా దారిలోనే ఆమె కన్నుమూసింది.

ఇరవైరెండు సంవత్సరాల విజయశ్రీ ఎన్నో మళయాళం, తమిళం, తెలుగు, హిందీ చిత్రాలలో నటించింది.

బీహార్ అసెంబ్లీవద్ద విద్యార్థుల దౌర్జన్యకాండ; కాల్పుల్లో 5 గురి మృతి

శాసనసభల సమావేశం ఘెరావ్‌కు విఫల యత్నం; పాట్నా వీధుల్లో సైన్యం కావలా

పాట్నా, మార్చి 18: బీహార్ ఉభయ శాసనసభల బడ్జెట్ సమావేశాలను ఘెరావ్ చేసి, సభా కార్యక్రమాలు కొనసాగకుండాచేయాలని, రాష్ట్రం నలుమూలలనుండి యిక్కడకు చేరిన వందలాది విద్యార్థులు పేడు హింసాకాండకు పాల్పడడంతో పోలీసులు నగరంలోని ఏడు ప్రదేశాలలో కాల్పులు జరపగా అయిదుగురుమరణించారు. మరెందరో గాయపడ్డారు.

సుమారు 10 వేలమంది విద్యార్థులు రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలను ప్రతిఘటించడానికై యిక్కడ జరిపిన బీభత్సకాండలో ఎన్నో ప్రభుత్వ కార్యాలయాలను, ప్రైవేటు భవనాలను, హోటళ్ళను, రెస్టారెంట్లను, పెట్రోల్‌బంకులను, షాపులను దగ్ధంచేశారు.

అసెంబ్లీ సెక్రటరీ శ్రీ బిశ్వనాద్ మిశ్రా కార్యాలయంభవనం, మున్సిపల్ కార్పొరేషన్ భవనం, పి. ఐ. డి., టూరిస్టు శాఖ భవనాలు యింకా మండుతూ ఉన్నాయి.

పరిస్థితులు పూర్తిగా అదుపు తప్పడంతో శాంతిభద్రతల పరిరక్షణలో సివిల్ అధికారులకు సహకరించే నిమిత్తం సైన్యాన్ని పిలిపించారు. పాట్నానగరం వీధులలో ప్రస్తుతం సైన్యం గస్తీయిస్తున్నది.

మాజీ విద్యామంత్రి శ్రీ రామానంద సింగ్ నివాసభవనాన్ని కూడా తగులబెట్టారు. అంతేకాక ఆందోళనకారులు ఇండియన్ నేషన్ ఆర్యావర్త, సెర్చ్‌లైట్ ప్రదీపు వంటి ప్రముఖ దినపత్రికలలో కార్యాలయాలపై దాడికి వ్యూహం పన్నుతున్నారు.

రక్షకవలయాన్ని ఛేదించుకొని చొచ్చుకు వస్తున్న విద్యార్థి సమూహాలను చెదరగొట్టడానికి పోలీసులు సచివాలయం వద్ద విద్యామంత్రి విద్యాకర్‌కవి నివాసం వద్ద పలుమారులు బాష్పవాయువు ప్రయోగించి, లాటీచార్జి జరిపి ప్రయోజనం లేక పోగా కాల్పులు జరిపారు.

విద్యార్థుల దవుర్జన్య కాండ బయట సాగు తుండగా అసెంబ్లీ సిబ్బంది అసెంబ్లీ సెక్రటరీని రక్షించలేని ప్రభుత్వ భద్రతా చర్యలకు నిరసన తెలుపుతూ కొందరు మంత్రులపైన కాంగ్రెస్ సభ్యులపైనా అఘాయిత్యం జరిపారు. ఈ గందరగోళ పరిస్థితులలో సభను వాయిదా వేశారు.

మంత్రులపై అఘాయిత్యం

తరువాత కూడా అసెంబ్లీ సిబ్బంది మంత్రులపై చేయిచేసుకొనడానికి ప్రయత్నించడంతో సెక్యూరిటీగార్డులు కాల్పులు జరిపి, సిబ్బందిని బయటకు తరిమారు. ఈ కాల్పులలో మాత్రం ఎవరూ గాయపడలేదు.

అంతకు ముందు ప్రతిపక్ష సభ్యులు మినహా మొత్తం 240 మందిలోను 160 మంది మాత్రమే హాజరయిన అసెంబ్లీ సంయుక్త సమావేశం లో గవర్నరు శ్రీ ఆర్.డి బండారె ఉభయ సభలనుద్దేశించి ప్రసంగించారు.

బడ్జెట్ సమావేశాలకు హాజరయిన సభ్యులకుస్వాగతం చెప్పిన అనంతరం స్పీకర్ శ్రీహరినాద్ మిశ్రా గవర్నరుకు స్వాగతమివ్వడానికై సభనువాయిదా వేశారు.

శ్రీరాజమల్లుతో జూనియర్ డాక్టర్ల చర్చలు విఫలం

భవిష్యత్ కార్యక్రమ నిర్ణయానికై నేడే సమావేశం

హైదరాబాద్, మార్చి 18: ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధులకు, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు మధ్య చర్చలు విఫలమైనందున యీ డాక్టర్లు భవిష్యత్తులో గైకొనవలసిన చర్యలగురించి చర్చించే నిమిత్తం యీ సంఘం సర్వసభ్య సమావేశం రేపు యిక్కడ జరుగుతుంది.

ఆరోగ్యశాఖమంత్రి జూనియర్ డాక్టర్ల స్టయిఫెండ్‌ను కొద్దిపాటిగా మాత్రమే పెంచడానికి ప్రతిపాదిస్తున్నారని, యిది తమకు అంగీకారంకాదని జూనియర్ డాక్టర్ల సంఘం ప్రతినిధి నేడిక్కడ తెలిపారు.

ఇది యిలా వుండగా ఎందరో జూనియర్ డాక్టర్లు రాష్ట్ర అసెంబ్లీ వద్ద చేరి ఆరోగ్యశాఖమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. వీరు తమ సమస్యల గురించి వివరిస్తూ శాసన సభ్యులకు కరపత్రాలు పంచిపెట్టారు.

కోర్కెల సాధనకై నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించిన ముగ్గురు జూనియర్ డాక్టర్లు నేడు రెండవ రోజున దీక్ష కొనసాగించారు.

కాకినాడ, వరంగల్లు వైద్యకళాశాలల స్వాధీనానికి విజ్ఞప్తి

ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్లు, కాకినాడ మెడికల్ కాలేజీలతోసహా దేశంలోని మొత్తం 9 వైద్య కళాశాలలకు గుర్తింపు రద్దుచేయాలంటూ వైద్య వ్యవహారాల భారతీయమండలి చేసిన నిర్ణయాన్ని ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘ కార్యవర్గం నేడిక్కడతీవ్రంగా ఖండించింది.

మెడికల్ కౌన్సిల్ ప్రతిపాదనల మేరకు ఆయా కళాశాలల్లో ప్రమాణాలు పెంపుదలకు తగు చర్యలు గైకొనే నిమిత్తం ప్రభుత్వం కాకినాడ, వరంగల్లు వైద్యకళాశాలలనుస్వాధీనం చేసుకోవాలని, యీ కార్యవర్గం విజ్ఞప్తి చేసింది.

ఈ వ్యవహారంలో కనుక ప్రభుత్వం చొరవ చూపకపోతే పక్షంలో జూనియర్ డాక్టర్లు ముందుకు వచ్చి తగు చర్యలు గైకొనగలరని అనంతరం పరిణామాల గురించి యీ కార్యవర్గం బాధ్యతవహించదని, వీరు హెచ్చరించారు.

ఈజిప్టు అధ్యక్షునితో స్వరణ్‌సింగ్ చర్చలు

కైరో, మార్చి 18: భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నిన్న యిక్కడ ఈజిప్టు అధ్యక్షుడు శ్రీ అన్వర్ సాదత్‌తో చర్చలు జరిపారు.

శ్రీ స్వరణ్ సింగ్ సుమారు ఒక గంటసేపు పశ్చిమాసియా పరిస్థితిని గురించి, భారత ఉపఖండం సమస్యలనుగురించి, కొన్ని అంతర్జాతీయ సమస్యలను గురించి శ్రీ సాదత్‌తో చర్చించారని భారత ప్రతినిధి ఒకరు చెప్పారు.

అంతకుముందు శ్రీ స్వరణ్ సింగ్, ఈజిప్టు విదేశాంగ మంత్రి శ్రీ ఇస్మాయిల్ ఫామీని కూడా కలుసుకుని అల్జీర్స్‌లో జరుగనున్న అలీన రాజ్యాల సంస్థ సమావేశాన్ని గురించి సుమారు 45 నిమిషాల సేపు చర్చించారు.

భారత విదేశాంగ మంత్రి అల్జీర్స్ సభలో పాల్గొనడానికై వెళ్తూ నిన్న కైరోలో ఆగారు.

బడ్జెట్‌పై అసెంబ్లీ సభ్యుల భిన్నాభిప్రాయాలు

హైదరాబాద్, మార్చి 18: బడ్జెట్‌పై అసెంబ్లీ సభ్యులలో నేడు భిన్నాభిప్రాయాలు వ్యక్తమయ్యాయి.

"ఇది నిస్సారమైనబడ్జెట్" అని సి. పి. ఐ. గ్రూపు నాయకుడు శ్రీ వి. శ్రీకృష్ణ వ్యాఖ్యానించారు.

"విద్యుచ్ఛక్తి కొరతకారణంగా పంటలకు వాటిల్లిన నష్టం గురించి బడ్జెట్‌లో అసలు ఉదహరించలేదు. విద్య, ఆరోగ్య శాఖలకు కేటాయించిన నిధులు చాలా తక్కువగా వున్నవి" అని ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. రంగదాసు విమర్శించారు.

శ్రీ అనంత వెంకటరెడ్డి (కాంగ్రెసు):—"కృష్ణానది జలాల అవార్డు ప్రకటించిన తరువాత కూడా సిద్దేశ్వరం ప్రాజెక్టును దీనిలో చేర్చలేదు. దీనివల్ల రాయలసీమకు తీరని అన్యాయం జరుగుతుంది"

శ్రీ వంకా సత్యనారాయణ (సి. పి. ఐ.):—"కొన్ని వందల కోట్లు ఖర్చుకాగల దాదాపు 176 పారిశ్రామిక, ఉపాధి, అభివృద్ధి పథకాలను ముఖ్యమంత్రి ప్రకటించారు. అయితే వాటిని గురించి బడ్జెట్‌లో ఎట్టి ప్రస్తావన లేదు. ఇది ప్రజలను మోసం చేయడమే"

శ్రీ ఎన్. వెంకటరత్నం (ఇండి):—"పట్టాల్ని ప్రవిధకాన్ని అమలుచేయడంలో ఇదివిఫలమయింది. వెనుక బడిన తరగతులకు కేటాయింపు కూడా చాలా స్వల్పంగా వున్నది. చెక్‌పోస్టులు రద్దు చేసినప్పటికీ కూడా ఆహార ధాన్యాల ధరలు ఆకాశాన్నంటుతున్నాయి"

శ్రీ సి. వి. కె. రావు (ఇండి):—నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెంచడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న కష్టాలు, నిరుద్యోగ సమస్య మున్నగునవి ఈ విధమైన బడ్జెట్‌ను ప్రవేశ పెట్టడం వల్ల పరిష్కారం కాజాలవు. రాజకీయంగా, ఆర్థికంగా సామాన్య ప్రజలను దోచుకు తింటున్న వారిని అణచివేయ డానికి ప్రభుత్వం చర్యలు గైకొంటేనే తప్ప సామాన్య ప్రజల కష్టాలు తీరవు"

శ్రీ పి. హెచ్. పరశురాంనాయుడు, శ్రీ పి. శ్రీరామమూర్తి (ప్రొగ్రెసివ్ డెమొక్రాట్):—'వ్యవసాయం, మౌలిక పరిశ్రమల సత్వరాభివృద్ధికి అదనపు నిధులను కేటాయించడం జరగలేదు. గ్రామీణప్రాంతాలలో నిరుద్యోగ సమస్య, జనాభా కంట్రోలు సమస్యలు అదే విధంగా వున్నవి. ధరలపై కంట్రోలు లేనే లేదు" ఇది నిర్జీవమైన బడ్జెట్"

శ్రీ పి. రాజగోపాలనాయుడు (ఇండి):—విద్యుచ్ఛక్తి కోత రద్దుకు ప్రభుత్వం గైకొనబోతున్న చర్యలు గురించి, అనకాపల్లితదితర ప్రాంతాలలోని బెల్లం నిల్వలను తరలించడానికి వ్యాగన్ల సప్లయి గురించి బడ్జెట్‌లో ఎట్టి ప్రస్తావన లేకపోవడం విచారకరం"

శ్రీ కె. లక్ష్మీనారాయణయాదవ్ (కాంగ్రెసు) 'ప్రస్తుత పరిస్థితులలో ఇది అత్యంత ఉత్తమమైన బడ్జెట్"

శ్రీ డి. ఎస్. సుబ్రహ్మణ్యం (గ్రాడ్యుయేట్) "టీచర్లకు సకాలంలో జీతాలు చెల్లింపునకు సంబంధించిన ఏర్పాట్ల విషయమై ఎట్టి ప్రకటన లేకపోవడం శోచనీయం. మునిసిపల్ కౌన్సిల్స్ క్రింద వున్న టీచర్లకు జీతాల బకాయిల చెల్లింపుగురించి కూడా ఎట్టి ప్రస్తావన లేదు. మొదట కమిషన్‌వల్ల టీచర్లకు జరిగిన నష్టాలను సవరించ లేదు"

శ్రీ ఎస్. టి. పి. వి. కూర్మాచార్యులు (టీచర్సు):—'పెరుగుతున్న ధరలను అదుపు చేయ డానికి ఏ విధమైన చర్యలను బడ్జెట్‌లో వివరించ లేదు"

ధరల పెరుగుదలను అరికట్టడానికి ఎట్టి చర్యలు గైకొనకపోవడం పట్ల శ్రీ వై. సి. రంగారెడ్డి (జనసంఘం) విచారం వ్యక్తం చేశారు.

10%
మంచి తరుణము
ఉగాది పండుగకుగాను
ప్రత్యేక రిబేటు

మా అన్ని ఎమ్మిగనూరు చేనేత సహకార వస్త్ర విక్రయశాలలందు తేది 19-3-74 నుండి 23-3-74 వరకు అనగా (5 ఐదు రోజులు మాత్రము) చేనేత వస్త్రముల చిల్లర అమ్మకముపై ఒక రూపాయకు 10 పైసలు ప్రత్యేక రిబేటు ఇవ్వబడును.

మా వస్త్రములు మంచి నాణ్యతకు, మన్నికకు, నిఖరమైన కొలతలకు, సరసమైన ధరలకు పేరుగాంచినవి. ప్రస్తుతము "మర్సిరైజ్డు" మాలుతో, బెడ్‌షీట్లు, షర్టింగులు, రెడీమేడ్ దోమతెరలు మంచి నిగనిగ కాంతి అదనపు మన్నికతో తయారు చేయుచున్నాము. ఈ సదవకాశమును వినియోగించుకొని తమకు కావలసిన వస్త్రములను విరివిగా కొని రూపాయకు 10 పైసలు పొదుపు చేయండి.

ఎమ్మిగనూరు చేనేత సహకార ఉత్పత్తి మరియు విక్రయ సంఘము లిమిటెడ్
నెం. వై. 298.
ఎమ్మిగనూరు పోస్టు, కర్నూలు జిల్లా, ఏ. పి.

గమనిక:— శలవు దినములలో కూడా మా అన్ని డిపోలలో — అమ్మకము చేయబడును.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ బహుళ ఏకాదశి

1974 మార్చి 19, మంగళవారం
బహుళ ఏకాదశి రా. 9-17
ఉత్తరాషాఢ ఉ. 6-56
వర్జ్యం: ప. 11-21 మొ 1-07 వ

దివ్యశక్తికే ప్రభుత్వపీఠం

మహత్తర దివ్యేచ్ఛయే, —దివ్యశక్తియే, మనయందు జాగరితమై ప్రభుత్వపీఠ మలంకరించవలెను. ఇప్పటివలె నది మన జాగ్రద్చేతనకు అతీతమై, ప్రచ్ఛన్నముగ మాత్రమే మన కర్మ ప్రవృత్తుల నెనువు తించి పోషించు సడిగ నుండరాదు. సర్వజ్ఞమైన ఒక దివ్యశక్తి, — సర్వశక్తమైన ఒక దివ్యజ్ఞానము,— మనలోపల దాగియున్నది. దాని ఆశయమూ, దాని విధానమూ నిర్వక్రముగ మన ద్వారమున ప్రవరించునట్లు చేయవలెను.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 19, మంగళవారం

ఆహార విధానంలో మార్పు అవసరం

కేంద్ర ప్రభుత్వ ఆహార విధానం పూర్తిగా విఫలమైంది. ధాన్యం టోకు వ్యాపారాన్ని నిర్వహించాలన్న నిర్ణయాన్ని మార్చుకోవలసిన పరిస్థితులు ఏర్పడినవి. రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి కూడా ఈ విధానం సక్రమంగా అమలు జరగలేదని అనేక సందర్భాలలో ప్రకటించారు. అయినా కేంద్ర ప్రభుత్వం యథార్థ పరిస్థితిని పరిశీలించి అందుకు అనుగుణంగా క్రొత్త విధానాన్ని అనుసరించేందుకు ఇప్పటివరకూ సిద్ధం గాకపోవడం ఆశ్చర్యంగా ఉంది. రబీ పంటకాలానికి ముందు అయినా కేంద్ర ప్రభుత్వం ధాన్యం ధరలు, టోకు వ్యాపార నిర్వహణ మొదలైన విషయాలపై నిర్ణయాలు తీసుకోజాలని పక్షంలో, ధాన్య సేకరణ విఫలమయ్యే ప్రమాదం వుంది. వ్యవసాయోత్పత్తుల ధరల కమిషన్ గోధుమ ధరను క్వింటాలుకు పది రూపాయలు పెంచడం అవసరమని సూచించింది గాని ఈ హెచ్చింపు రైతులనే గాక రాష్ట్ర ప్రభుత్వాలను కూడాతృప్తి పరచలేదు. హర్యానా, పంజాబు రాష్ట్ర ప్రభుత్వాలు ధరలను నూటికి పదిశాతం అయినా పెంచాలని కోరుచున్నవి. ఈ మేరకు ధర పెంచితే ప్రభుత్వం వినియోగదారులకు చెల్లింపవలసిన సబ్సిడీ వల్ల ఎక్కువ నష్టం రాకుండా వుండేందుకు విక్రయధరను కూడా పెంచాలని అధిక ధరలను కోరుతూ వున్నవారు సూచించడం జరిగింది. గోధుమ బస్తా 100 కిలోగ్రాములు 105 రూపాయిలకు సేకరించాలన్న పంజాబ్, హర్యానా ప్రభుత్వాల కోరికలను మన్నించి సేకరణ కార్యక్రమం విజయవంతం కావచ్చునుగాని ఇప్పటికే తీవ్రంగా వున్న ద్రవ్యోల్బణం సమస్య మరింత విషమించే ప్రమాదం వుంది.

రాష్ట్ర ప్రభుత్వాలు సూచించినట్లు ధాన్యం విక్రయం ధరను సేకరణ ధరలకు అనుగుణంగా పెంచినందువల్ల ఉద్యోగుల కరువు భత్యాన్ని తిరిగి హెచ్చింపవలసిన అవసరం కలుగుతుంది. ఇందువల్ల తిరిగి నిత్యావసర వస్తువుల ధరలు పెరగడమే జరుగుతుందిగాని ఆహార సమస్యకు శాశ్వత పరిష్కారం లభించదు. కేంద్ర ప్రభుత్వం ఇంతవరకూ ధరలను అదుపులో వుంచేందుకు గట్టి చర్యలు ఏవీ తీసుకోలేదు. ధరలు పెరిగి పోతూనే వున్నవి. క్రిందటి దఫా ధరల సూచిని అనుసరించి కరువుభత్యాన్ని పెంచిన తరువాత తిరిగి ధరలు పెరిగినందున మరొకసారి కేంద్ర ప్రభుత్వోద్యోగుల కరువుభత్యాన్ని పెంచడం అవసరమౌతున్నది. పార్లమెంటులో 1974—75 వ సంవత్సరం బడ్జెట్ పై జరుగుచున్న చర్చలో పాల్గొన్న సభ్యులందరూ ద్రవ్యోల్బణం విష ఫలితాలను, అధిక ధరల విపరిణామాలను ఎదుర్కొనేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలనే హెచ్చరిక చేస్తూ వచ్చారు. అయినా ప్రభుత్వానికి ఇందుకు సంబంధించి స్పష్టమైన పథకం ఏదీ లేక పోవడంవల్ల ప్రవాహంలో కొట్టుకు పోవడమే జరుగుతూ వుంది. ఈ అవకాశాన్ని వినియోగించుకుని ధాన్యం వ్యాపారస్థులు ప్రభుత్వం టోకు వ్యాపారాన్ని వదిలివేస్తే పూర్వం వలెనే వ్యాపారస్థులు లెవీ పద్ధతిలో ధాన్యం సేకరించే అవకాశం వుంటే, ధనికవంతులనుంచి దాదాపు 60 లక్షల టన్నుల గోధుమను ప్రభుత్వానికి సప్లయి చేయగలరని ప్రధానమంత్రికి వివరించారు. కేంద్ర ప్రభుత్వానికి వ్యాపారస్థులు అరవై లక్షల టన్నుల గోధుమను సప్లయి చేయ కలిగితే ఏ ప్రాంతంలోనూ కొరత ఏర్పడకుండా ప్రభుత్వ ధాన్యం పంపకం యంత్రాంగం దెబ్బతినకుండా ముందు జాగ్రత్త చర్య అను తీసుకోవడం సాధ్యమవు తుంది.

ఈ ఏర్పాట్లలో ప్రభుత్వం ఎదుర్కోవలసింది హెచ్చు సేకరణ ధర. కిందటి రెండు సంవత్సరాలుగా ప్రతి సంవత్సరం ధాన్యం సేకరణ ధర పెరుగుతూ వున్నందున జీవితావసర వస్తువుల ధరల నూచి పెరగడం, ఆ కారణంగా ఉద్యోగుల జీతాలను పెంచవలసిరావడం, ఈ పెరుగుదల వల్ల మొత్తం ఆర్థిక పరిస్థితులే విషమించడం జరుగుతూవుంది. కేంద్ర ప్రభుత్వం సేకరణ ధరను పెంచని పక్షంలో పంపకానికి కావలసిన గోధుమను సేకరింపటం సాధ్యం గాదు. టోకు వ్యాపారాన్ని విరమించే పక్షంలో ముందుగానే ధాన్యం సేకరణ ధరను నిర్ణయించ వలసి వుంటుంది. ముఖ్యమంత్రులు సేకరణ ధరను పెంచాలని సూచించారు. ఈ పరిణామాలన్నింటి దృష్ట్యా ప్రభుత్వంఆహార ధాన్య విధానాన్ని పునఃపరిశీలించి క్షామానికి దారి తీయగల విధానాలను వ్యస్తి చేసవలసి వుంటుంది.

9 ఏండ్ల తరవాత కార్మికులకు అనుకూలమైన తీర్పు

విశాఖపట్నం, మార్చి 18 విజయనగరంలోని ఒక్కఫాక్టరీ కార్మికులకుకోర్టుల ద్వారా న్యాయం చేకూరడానికి 9 సంవత్సరాలు పట్టింది. అప్పటికి యజమానులు దివాలాతీశారు. ఈ విషయాన్ని విజయనగరం కార్మిక నాయకుడు శ్రీ ఎం.సత్యప్ సమ్మెలపై సదస్సులో వెల్లడించారు.

తన అనుభవాలు వివరిస్తూ 47 వేల మందికి తాను అవార్డు సాధించేటప్పటికి యజమానులు బుణగ్రస్తులైనారని ఆయన అన్నారు. మేనేజిమెంట్లు కన్సిలియేషన్ను కోరుతూ వుంటాయని అందుకు కారణం కోర్టుల ద్వారా కార్మికుల బలాన్ని' తగ్గించడానికి వీలు కలుగుతుందని పలువురు వక్తలు అన్నారు.

విద్యుత్ కొరతవల్ల పొగాకు పరిశ్రమకు నష్టం

విజయవాడ, మార్చి 18 : రాష్ట్ర ప్రభుత్వ ఎలెక్ట్రిసిటీ బోర్డు విధించిన విద్యుత్ కోతవల్ల పొగాకు పరిశ్రమ ఎగుమతి వ్యాపారానికి తీవ్ర నష్టం కలుగగలదని ఇండియన్ టొబాకో అసోసియేషన్ కోశాధికారి శ్రీ ఎం. ఇస్సయ్య హెచ్చరించారు. గుంటూరులోని అనేక పొగాకు రీడ్రైయింగ్ ఫ్యాక్టరీలలో పని విద్యుత్ కోతవల్ల మందకొడిగా సాగుతున్నదని, పొగాకు నిల్వలుపురో నైపు పెరుగుతున్నవని ఆయనన్నారు.

విద్యుత్ కోతను తొలగించకపోతే మే లోగా బ్రిటన్, జపాన్లకు పొగాకు ఎగుమతులు నిలిచిపోయే ప్రమాదం ఏర్పడగలదన్నారు. విద్యుత్కోతవల్ల కాటన్, జిన్నింగ్ మిల్లులలో కూడ పని దెబ్బతిన్నదని పేర్కొన్నారు. వెంటనే పొగాకు, ప్రత్తి పరిశ్రమలకు విద్యుత్ కోతను తొలగించి అమూల్యమైన విదేశీద్రవ్యం నష్టంకాకుండా చూడాలని ప్రభుత్వాన్ని ఆయన కోరారు.

ఆలిన్ కంపెనీ సిబ్బంది యూనియన్ అధ్యక్షునిగా శ్రీ బల్రాజ్

హైదరాబాద్, మార్చి 18: హైదరాబాద్ ఆలిన్ మెటల్ వర్క్స్ సిబ్బంది యూనియన్ అధ్యక్షునిగా శ్రీ బల్రాజ నేడు ఎన్నికైనారు. తన సమీప ప్రత్యర్థి శ్రీ రామస్వామిపై 27 వోట్ల మెజారిటీతో ఆయన గెలిచారు.

లేపాక్షి చేతివస్తువుల విక్రయశాలలో అమ్మకాలపై రిబేటు

విజయవాడ, మార్చి 18: లేపాక్షి ప్రభుత్వ చేతివనుల విక్రయశాలలో చేతివస్తువుల అమ్మకాలపైన, చేనేత ఉత్పత్తుల అమ్మకాలపైన ఉగాది సందర్భంగా 18వ తేదీ నుండి 23 వరకు, 10 శాతం రిబేటు వుంటుందని విక్రయశాల మేనేజర్ ప్రకటించారు.

ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగం పూర్తి పాఠం

(1వ పేజీ తరువాయి)

భరించటానికిగాను ఒకకోటి రూపాయలు ప్రత్యేకంగా కేటాయించబడింది. ఇదికాక, అదనపు కేంద్ర సహాయం ఈ కార్యక్రమాలకు లభించగలదని అనుకుంటున్నాం. పరిశ్రమల కేటాయింపు ప్రస్తుత సంవత్సరపు రూ. 2.21 కోట్లనుంచి రెట్టింపుకు రూ. 4.4 కోట్లకు పెంచబడింది. అలాగే సాంఘిక సౌకర్యాలకు గాను కేటాయింపు రూ. 14.86 కోట్ల నుంచి రూ. 20.43 కోట్లకు పెంచబడింది. ఈ మొత్తంలో చేర్చిన అంశాలు — కనీస అవసరాల కార్యక్రమంక్రింద ప్రాథమిక విద్యకుగాను రూ. 135 లక్షలు, ప్రజారోగ్యంక్రింద రూ. 100 లక్షలు, హరిజనులు, గిరిజనులు, మిగతా వెనుకబడినవర్గాల వారికి ఇళ్లస్థలాల సంపాదనకుగాను రూ. 150 లక్షలు. ప్రణాళికలోని కేటాయింపులను పరిశీలించేప్పుడు ప్రస్తుత సంవత్సరాంతంలో చాలా సందర్భాల్లో నిర్దిష్టమైన ఖర్చు కుతగు కేటాయింపులు చేయబడి 1974—75 లో ఇప్పుడు చేసిన కేటాయింపులు క్రొత్త పథకాలకు కూడా పూర్తిగా వర్తిస్తాయి. ఇప్పుడు నేను రాష్ట్ర ప్రణాళికలో సంగ్రహంగా సూచించిన కేటాయింపులకు అదనంగా, కేంద్రం ప్రతిపాదించే పథకాలకై దాదాపు రూ. 16 కోట్లను సమకూర్చాం.

పంచ ప్రణాళికా పథకాల పూర్తి ప్రయోజనాలు ప్రజలకు లభించాలంటే, అమలుజరిపే సామర్థ్యాన్ని మెరుగు పరచటం ఎంతో అవసరం. యాజమాన్య యంత్రాంగాన్ని కూడా మెరుగు పరచవలసిన అవసరం ఉంది. ఎందుకంటే, రెవిన్యూ వసూళ్ల విషయంలో, ఇంకెక్కువ శ్రద్ధ, అభివృద్ధి రంగానికి చెందని ఇతర వ్యయంలో పొదుపు — ఇవి పరిపాలనా యంత్రాంగాన్ని చక్కబరచటంవలన సిద్ధించి, తద్వారా ప్రణాళికకు ఇంకెక్కువ వనరులు సమకూరగలవు. 1974 మార్చి 1 వ తేదీ నుంచి 3 వ తేదీ వరకు ఇటీవల జరిగిన జిల్లా కలెక్టర్ల సమావేశంలో ఈవిషయాలన్నీ చర్చింపబడినై. తత్ఫలితంగా నిర్దేశించిన నిర్ణయాల విషయంలో అనుసరణ కార్యక్రమాన్ని త్వరితంగా చేపట్టాలని ప్రభుత్వం తీవ్రంగా అభిలషిస్తోంది.

వ్యవసాయం

వ్యవసాయిక ఉత్పత్తిని అభివృద్ధి పరచే మన వ్యూహంలో ఒక భాగంగా, ఎక్కువ దిగుబడినిచ్చే రకాల కార్యక్రమాలకు తగు ప్రాముఖ్యాన్ని చూపుతున్నాం. కొద్ది సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన ఈ కార్యక్రమం చురుగ్గా కొనసాగుతూ వుండడం మనకు సంతోషించవలసిన విషయం. ఈ రకాల ప్రభావం ఆహారపు పంటలపై ముఖ్యంగా వరిధాన్యాలపై బాగా వుంది. 1972—73 సం. లో ఈ ఎక్కువ దిగుబడినిచ్చే రకాల క్రిందభూమి 6 లక్షల హెక్టార్లకు తక్కువగా ఉండేది. కాని 1973 ఖరీఫ్లో 13.6 లక్షల హెక్టార్లకు పెరిగింది. 1973—74 రబీలో మరొక 5 లక్షల హెక్టార్ల అధికోత్పత్తి శక్తి ద్వారా 1973 ఖరీఫ్లో ఆహారధాన్యాల అధికోత్పత్తి సాధ్యమయిందంటే అందులో ఆశ్చర్య పడవలసిందేమీ లేదు. ఈ రకాల క్రింద పంటలను 1974—75 లో 22.14 లక్షల హెక్టార్లకు విస్తరించాలని పథకాలు వేయబడినై.

వ్యాపార పంటల విషయంలో, వర్షపాతం నిశ్చయంగా వున్న ప్రాంతాల పట్ల, నీటిసాగు ప్రాంతాలపట్ల, ముఖ్యంగా రబీ తరుణంలో, శ్రద్ధను కేంద్రీకరించాలనేది మన వ్యూహం. వేరుశనగ, ఆముదం, ప్రొద్దుతిరుగుడు పువ్వు, నూనె గింజలు — వీటి గరిష్ఠ ఉత్పత్తిని సాధించే పథకాలను జయప్రదంగా అమలు జరపడం వలన, 1973—74 లో అదనపు ఉత్పత్తి అంచనా సుమారు 46,000 టన్నులు ఉంటుంది. 1974—75 లో ఇది ఇంకా 1.5 లక్షల మేరకు అధికం చేయబడుతుంది. పత్తి, పంచదార పంటల విషయంలో కూడా ఎంతో అభివృద్ధి జరిగింది. ప్రస్తుత సంవత్సరం చెప్పుకోతగిన విషయం ఏమిటంటే, యస్. సి. యు.—5 పత్తి రకాన్ని త్వరితంగా అభివృద్ధి పరచటం. గుంటూరు, ప్రకాశం జిల్లాల్లో నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రింద సుమారు 2.25 లక్షల ఎకరాల్లో అదనంగా నిడివిగల పత్తి రకాన్ని వేయటం జరిగింది. ఈ ప్రాంతాన్ని మరొక 5 లక్షల మేరకు విస్తరింతం చేయాలని ఉద్దేశం. చెరకు అభివృద్ధి పథకంక్రింద, వచ్చే ఏడాది, అదనంగా 6 లక్షల టన్నుల ఉత్పత్తి శక్తిని సమకూర్చటానికి తగు కార్యక్రమాలు రూపొందించ బడినై.

వ్యవసాయిక ఉత్పత్తి గురించి మాట్లాడే సందర్భంలో, వచ్చే ఏడాది ఎరువుల విషయంలో తీవ్రంగాఏర్పడే కొరతగురించి ప్రస్తావించవలసివుంటుంది. మాసెవసస్య ఫలితంగా ఎరువుల దిగుమతి విషయమై ఏర్పడ అనిశ్చయ పరిస్థితి, ఉత్పత్తి శక్తిని వినియోగించుకొనటంలో దేశంలోని ఎరువులసంస్థలు ఎదుర్కొంటున్న కష్టాలు — వీటి ఫలితంగా ఎరువుల కొరత ఏర్పడిందని నాకు తెలుసు. ఎక్కువ దిగుబడినిచ్చే రకాల క్రింద, ఇతర కార్యక్రమాల క్రింద 1973—74 లో మన వినియోగశక్తిని ఆధారం చేసుకొని, ఎరువులను గరిష్ఠ స్థాయిలో ఉపయోగించగలమనసామర్థ్యం బట్టి 1974—75 లో ఎరువుల కేటాయింపులు జరగాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం. అవసరం వున్న రైతులకు సక్రమంగా సరఫరా అయ్యే పంపిణీ విధానాన్ని పటిష్టంగా రూపొందించటం వెంటనే చేయవలసిన పని. కాగా, సరైన పరిష్కార మార్గం ఏమిటంటే, ఉన్న ఎరువుల నుంచి సాధ్యమైనంత ఎక్కువ దిగుబడిని పొందే విధంగా వ్యవసాయిక ఉత్పత్తి వ్యూహాన్ని తీర్చి దిద్దుకోవాలి. ఎరువుల పంపిణీవిషయం గురించి పరిశీలించేందుకు మంత్రిమండలి ఉపసంఘం ఒకటి ఏర్పాటు చేయబడినట్లు గౌరవ సభ్యులకు తెలుసు. ఈ సంఘపు సిఫార్సుల ననుసరించి తగిన సరైన విధానాని రూపొందించటానికి తగు చర్య తీసుకోబడుతుంది.

పాడి అభివృద్ధి

పాడి పరిశ్రమకు ప్రాధాన్యం చూపబడుతూనే వుంది. కేవలం పాల సప్లయిను అధికం చేయటంకోసమే కాదు. చిన్నరకం, సన్నకారు రైతుల ఆర్థిక పరిస్థితిపై దీని ప్రభావం ఎంతగానో ఉంటుంది. ఎందుకంటే పనిపాటల అవకాశాలు ఎక్కువవుతై. ఆవిధంగా వారి ఆదాయాలు పెరగగలవు. ప్రస్తుత సంవత్సరం చెప్పుకోదగిన విషయాలు — విశాఖపట్నం వద్ద సహకార రంగంలో నడిచే పాడి కేంద్రపు మంజూరు, ఇందుకు ఖర్చు అంచనా సుమారు రూ. 63 లక్షలు. భారత పాడిసంఘ సహకారంతో సంగం జాగర్లమూడి వద్ద ఫీడర్ బాలన్సింగ్ పాడి కేంద్రం మంజూరు చేయబడింది — ఖర్చు అంచనా రూ. 168 లక్షలు. కృష్ణా, గుంటూరు, ఒంగోలు ప్రాంతాల్లో పాడికంతకూ ఈ కేంద్రం ఉపకరిస్తుంది.

పాడి పరిశ్రమ రంగంలో మరొక ముఖ్యసంఘటన — ఆంధ్రప్రదేశ్ పాడి అభివృద్ధి సంస్థను నెలకొల్పటం. ఈసంస్థ రాష్ట్రంలోని పెద్ద పాడి కేంద్రాలను నిర్వహిస్తుంది. వచ్చే ఏడాది ఖమ్మం, తాడేపల్లిగూడెములవద్ద క్రొత్త పాడికేంద్రాలను ఏర్పాటు చేయాలని అనుకుంటున్నాం. నెల్లూరు, మల్లేపల్లివద్ద, పశ్చిమగోదావరిజిల్లాలో మరొకటి క్రొత్త శీతల కేంద్రాలను ఏర్పాటు చేయాలని కూడా వుంది. కర్నూలు జిల్లాలో రెండు కూలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఉద్దేశ్యం. వెనుకబడ్డ రాయలసీమ ప్రాంతంలో పాలపొడి కర్మాగారం ఒకటి ఏర్పాటు కావచ్చు. సరైన తిండికినోచుకోని ప్రజల ఆహారపుష్టి స్థాయిని మెరుగుపరచేందుకై తీసుకుంటున్న చర్యలో భాగంగా, హైదరాబాద్ కేంద్ర పాడి క్షేత్రంలో ఒక మిల్కోఫుడ్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని వుంది. వేరుశనగ ఆధారంగా వుండే టోన్డ్ పాల ఉత్పత్తికి, పంపిణీకి ఇది ఉద్దేశించ బడింది. రోజుకు సుమారు 3,000 లీటర్ల పాలు తయారు కావచ్చు.

మత్స్యపరిశ్రమ

కోస్తాతీరం సుదీర్ఘంగా ఉండటం వలన సముద్రంలో చేపలువేట్టే అవకాశాలు బాగా ఉన్నాయి. ప్రజల్లో దుర్బల వర్గాలకుచెందిన బెస్తవారి ఆర్థిక పరిస్థితులను అభివృద్ధి పరచటానికి కూడా మత్స్య పరిశ్రమ ఉపకరిస్తుంది.

పరిశ్రమలు

రాష్ట్రంలో పరిశ్రమల వ్యాప్తికి రెండు ముఖ్య విషయాలు అడ్డు పడుతున్నాయి. (1) ఉత్సాహవంతులకు తగినంత ప్రోత్సాహం లేకపోవటం (2) ఆర్థిక అంతర్ వ్యవస్థ తగినంతగా లేకపోవటం రాష్ట్ర ప్రభుత్వ సూచనపై కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో వివిధ ప్రాంతాలను పారిశ్రామికంగా వెనుకబడ్డట్లు ప్రకటించింది. ఈ ప్రాంతాల్లో పరిశ్రమలకు పెట్టుబడిలో 15 శాతం కేంద్రంనుంచి విరాళం లభిస్తుంది. కాగా రాష్ట్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ను ఏర్పాటు చేసింది. రాష్ట్రంలో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల్లో పారిశ్రామిక ఇన్ఫ్రాస్ట్రక్చర్ సౌకర్యాలను అభివృద్ధి పరచే నిర్దిష్ట లక్ష్యంతో ఈ సంస్థ ఏర్పాటు చేయబడింది. రాష్ట్రంలో పారిశ్రామికీకరణను త్వరితం చేయటానికి ఈ రెండూ దోహదపడగలవని నా విశ్వాసం. జిల్లా, రాష్ట్ర స్థాయిలో సమన్వయ సంఘాలను ఏర్పాటు చేయటానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఉత్సాహశీలురు ఒక ఆఫీసునుంచి మరొక ఆఫీసుకూ తిరుగుతూ వుండకుండా, వారికి తోడ్పడి క్రొత్త పరిశ్రమలకు తగు సౌకర్యాలను సమకూర్చటానికి, అవసరమైన వివిధ అంశాలను పూర్తి చేయటానికి ఈ సంఘాలు తోడ్పడుతాయి.

రాష్ట్రంలోని రెండు ప్రాంతాల్లో ఇప్పుడున్న రెండు పారిశ్రామిక సహాయ చట్టాల స్థానే రాష్ట్రమంతటికీ ఒకే సమగ్ర చట్టాన్ని రూపొందించాలని ప్రభుత్వం అనుకుంటోంది.

తెలంగాణా ప్రాంతంలో పరిశ్రమల అభివృద్ధికిగాను ఉపయోగపడేందుకై ఒక పారిశ్రామిక ట్రస్ట్ నిధి పూర్వ హైదరాబాద్ రాష్ట్రంలో ఏర్పాటు చేయబడింది. ఈ నిధి యొక్కరొక్కపు నిల్వలోంచి రూ. 85 లక్షల మొత్తం తెలంగాణాలో పరిశ్రమల అభివృద్ధికి 1974—75 లో ప్రత్యేకంగా కేటాయించబడింది. ప్రణాళికా కేటాయింపులకు అదనంగా.

రాష్ట్ర ప్రభుత్వ పరిశ్రమల ప్రోత్సాహం కోసం ఏర్పాటు చేసిన సంస్థలు — ముఖ్యంగా ఎ.పి.ఐ.డి.సి., ఎ.పి. యస్. యస్. ఐ. డి.సి. ఎ.పి.య.ఫ్.యఫ్.సి. మంచి పని చేస్తున్నాయి. ఎ. పి. ఐ. డి. సి. సంయుక్తరంగంలో చేపట్టిన మినీస్టీల్ ప్లాంట్ (కొత్తగూడెం), స్పన్పైప్ ఫ్యాక్టరీ (రంపచోడవరం తాలూకు గోదావరి జిల్లా ఏజన్సీ ప్రాంతం) ఇటీవల ప్రారంభింపబడటం గౌరవ సభ్యులకు తెలుసు.

మన రాష్ట్రంలో ఎన్నిటిని నెలకొల్పటానికి వీలుందో అన్ని కేంద్ర ప్రాజెక్టులకోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తోంది. వైజాగ్ స్టీల్ ప్లాంట్ కోసం భూమి సంపాదన కార్యక్రమం తృప్తికరంగా కొనసాగుతోంది. సివిల్ నిర్మాణ కార్యక్రమం 1974—75 లో ప్రారంభంకావచ్చు. స్థానికులకు పనిపాటలు లభిస్తాయి. కాకినాడలో ఫెర్టిలైజర్ ప్లాంటుకు, అనంతపురంజిల్లా తాడపత్రి సిమెంటు ఫ్యాక్టరీకి, ప్రైవేటు రంగానికి ఇంటెంట్ లెటర్సను కేంద్ర ప్రభుత్వం జారీ చేసింది. సిమెంటు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా పబ్లిక్ రంగంక్రింద అయిదవ ప్రణాళికాకాలంలో తాండూరు, ఆదిలాబాద్, ఎర్రగుంట్లవద్ద సిమెంట్ ప్లాంట్లను నెలకొల్పుతోంది. ఈ ప్రాజెక్టులన్నిటి పని 1974—75 లో ప్రారంభం కావచ్చునని అనుకుంటున్నాం.

దేశంలో విద్యుచ్ఛక్తి కొరత తీవ్రంగా ఏర్పడిన ఫలితంగా, బొగ్గు ఉత్పత్తిని తక్షణం అధికం చేయటం జాతీయ అవసరంగా పరిగణించింది. ఇందుకని సింగరేణి బొగ్గుగనుల విస్తరణ కార్యక్రమాన్ని అయిదవ ప్రణాళిక కాలంలో చేపట్టాలని ఉద్దేశించబడింది. ఖర్చు అంచనా రూ. 60 కోట్లు. ఇప్పటి 5 మిలియన్ల టన్నుల ఉత్పత్తి, అయిదవ ప్రణాళిక ముగింపునాటికి 12 మిలియన్ల టన్నులకు పెరుగుతుంది. సింగరేణి బొగ్గుగనుల్లో రాష్ట్ర ప్రభుత్వపు పెట్టుబడికై గాను, వచ్చే ఏడాది ఒక కోటి రూపాయల మొత్తం కేటాయించబడింది. ఈ విస్తరణ కార్యక్రమం ఫలితంగా, అదనంగా 35,000 మందికి ఉద్యోగావకాశాలు లభించగలవు.

చేనేత పరిశ్రమ

చేనేత పనివారల సమస్యలపట్ల ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధను చూపుతోంది. వీరి స్థితిగతులను మెరుగుపరచేందుకై కచ్చితమైన ప్రతిపాదనలను రూపొందించేందుకుగాను, అధికారులతోనూ, చేనేత పరిశ్రమప్రతినిధులతోనూ ఒక ప్రత్యేక సంఘాన్ని ఏర్పాటు చేయటానికై ప్రభుత్వం నిశ్చయించింది. చేనేత వస్త్రాలపై ముందరకు సంబంధించిన అన్ని విధులను 1974 మార్చి ఆఖరువరకూ సమకూర్చటానికి కూడా ప్రభుత్వం నిశ్చయించింది. సహకార, ప్రైవేటు రంగాలనుంచి చేనేత పరంగా రంగానికి నూలును సరస ధరలకు సప్లై చేసే పథకానికై ఉద్దేశించిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోంది. 12,400 పవర్ మగ్గాలకోటా పూర్తిగా వినియోగమయ్యేందుకుగాను ఈ మగ్గాలను ప్రైవేటు రంగానికి కేటాయించటాన్ని మంజూరుచేస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినై. రాష్ట్రంలో ఒక్కొక్కదానికి 25,000 కదురుల్లుండే నాలుగు సహకార నూలు మిల్లులను నెలకొల్పడానికి కేంద్ర ప్రభుత్వం లైసెన్సు లభించిందన్న సంతోషవార్తను గౌరవ సభ్యులకు తెలియ జేస్తున్నాను.

నీటిసాగు

నాగార్జునసాగర్ ప్రాజెక్టు విషయంలో 1974—75 ప్రణాళిక కేటాయింపు రూ. 5 కోట్లు. ఇదికాక, ప్రణాళికా సమితి ప్రణాళికలో కాకుండా రూ. 10 కోట్ల కేంద్ర సహాయాన్ని అదనంగా సమకూర్చడానికి అంగీకరించింది. 1975 జూన్నాటికి అదనంగా 61,200 ల హెక్టార్లకు నీటిసాగు లభిస్తుంది.

పోచంపాడు ప్రాజెక్టు పనికూడా వేగంగా కొనసాగుతోంది. 42/4 మైలుదాకా పెద్ద కాలవ తవ్వకం పూర్తిఅయింది. 58,500 ఎకరాల భూమికి నీటిసాగు వసతి ఏర్పడింది. రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నిర్మాణ సంస్థకు లైనింగ్ పని అప్పగించబడింది. పనులు అమలుజరుగుతున్నాయి. పెద్దకాలవ, పంట కాల్వల తవ్వకపు పనులు కూడా జరుగుతున్నాయి. 1974—75 బడ్జెట్ అంచనాలో రూ. 14 కోట్లు కేటాయించబడినై. ప్రపంచ బ్యాంక్ కార్యక్రమం క్రింద కావలసిన కేటాయింపుఇది. 1975 జులై నాటికి 1.5 లక్షల ఎకరాలకు నీటిసాగు వసతి లభిస్తుంది.

గోదావరి బ్యారేజి వ్యయపు కేటాయింపు కూడా హెచ్చు చేయబడుతోంది. ప్రస్తుతం రాబీ అంశాలపై పని జరుగుతోంది. 1973—74 ఆఖరుకు రూ. 342.67 లక్షల మొత్తం ఖర్చు అయివుంటుంది. వచ్చే ఏడాది కేటాయింపు రూ. 210 లక్షలు.

వచ్చే ఏడాది తుంగభద్ర ఎగువకాలువ రెండవదశ క్రింద పనులకుగాను రూ. 240 లక్షలు కేటాయించబడినై. గుంటకల్ బ్రాంచ్ కాలువను పూర్తి చేసే కార్యక్రమం రూపొందించబడింది. నైవలవరం ఆనకట్ట ఎగువ కాలువను, కె. సి. కాలువను వెడల్పు చేసే పని వచ్చే ఏడాది కూడా కొనసాగింపబడుతుంది. గుంటకల్ బ్రాంచ్కాలువ క్రిందఅదనంగా 17,000 ఎకరాలకు నీటిసాగు వసతి లభించవచ్చు.

పూర్తికాని భారీ ప్రాజెక్టుల్లో వంశధార ప్రాజెక్టు ఒకటి. దీని బ్యారేజి నిర్మాణంపై జరిగే ఖర్చు రూ. 80 లక్షలు వుంటుంది. సాధ్యమైనంత తక్కువ కాలంలో పూర్తిగా ప్రయోజనాలను పొందే దృష్టితో ఈ ప్రాజెక్టు దశలను పునఃపరిశీలించడానికి ప్రణాళికా సమితి అంగీకరించింది. ఈ విషయమై ఒక నిపుణుల సమితికి సమర్పించ బడింది.

నిజాంసాగరు ప్రాజెక్టు పునరున్నతులకు గాను, రూ. 60 లక్షలు కేటాయించబడినై. సుమారు 6 టి. యం. సి. నీరును తిరిగి నిలువ చేసుకోగలిగేందుకు నీలంగా జలాశయ శక్తిని కొంత వరకు భర్తీ చేయాలని ఉద్దేశించబడింది. ఇందువలనంగా ఇప్పటి ఆయకట్టుకు భద్రత చేకూరుటయే కాక, ఇప్పటికి అభివృద్ధి చెందని 35,000 ఎకరాలకు కూడా ప్రయోజనం లభిస్తుంది. స్పిల్వేట్ల ఎత్తును పెంచేపని కూడా ప్రారంభింపబడింది. ఈ పని వచ్చే ఏడాదిలో పూర్తి కావచ్చు.

పని సాగుతున్న మధ్యరకం పథకాల పనిని త్వరితం చేసేందుకై, రూ. 230 లక్షలు కేటాయించబడినై. ఈ కేటాయింపులో హెచ్చు భాగం తాండవ జలాశయం, ఒట్టిగెడ్డ, గాజులదిన్నె, స్వర్ణ, పూకిచెట్టె వాగు ప్రాజెక్టులపై ఖర్చు అవుతుంది. వీటి ప్రయోజనం ప్రణాళిక కాలంలోనే లభించగలదు.

చిన్నతరహా నీటిసాగు పథకాల క్రింద కేటాయింపు రూ. 210 లక్షలు. వచ్చే ఏడాది తక్షణ ప్రయోజనాన్ని యిచ్చే కొరదలా పనులను కొనసాగింపటానికి ఈ మొత్తం వినియోగింపబడుతుంది. ఈ టాయింపు ఫలితంగా, అదనంగా 38,000 ఎకరాలకు 1974—75 లో నీటిసాగు వసతులు ఉంది. 24,000 ఎకరాలకు నీటిసాగు స్థిరపడుతుంది. 1974 జూన్ నాటికి పూర్తి అయ్యే చిన్నతరహా నీటిసాగు పనులను 1975 మొదటి మూడు నెలలలో 'ప్రాధాన్యత' ప్రాతిపదికపై చేపట్టాలని కూడా ఉద్దేశించబడింది.

విద్యుచ్ఛక్తి

ప్రస్తుత సంవత్సరం విద్యుచ్ఛక్తి పరిస్థితి తీవ్రంగా దిగనాసిల్లటం మూలాంగా, ఉన్న యూనిట్ల శక్తిని అభివృద్ధిపరచటం అదనపు ఉత్పాదక శక్తిని సృజించటం తక్షణ అవసరాలని గుర్తించ బడింది. శక్తి ఉత్పాదనలో కలిగిన తరుగుదల ప్రభావం ఉత్పత్తిపై ముఖ్యంగా పారిశ్రామిక ఉత్పత్తిపై ప్రతికూలంగా పడింది. 1973—74 లో ఋతుపవనాల వైఫల్యం, తత్ఫలితంగా హైడ్రో—జనరేషన్ తరుగుదల విద్యుచ్ఛక్తి సమస్యను మరింత జటిలండేసినై. పరిశ్రమకు, వ్యవసాయానికి రెండింటికి అవసరమైన ఇన్ఫ్రాస్ట్రక్చర్లో ముఖ్యాంశం విద్యుచ్ఛక్తి మనందరకూ తెలుసు. రాష్ట్ర అభ్యుదయానికి, ఆర్థిక వ్యవస్థలో వైవిధ్యానికి విద్యుచ్ఛక్తి అభివృద్ధి అవసరం కదా అందుకని వచ్చే ఏడాది విద్యుచ్ఛక్తి ఉత్పాదనకు అధిక ప్రాధాన్యం ఇవ్వబడుతోంది.

1973—74 లో సవరించిన అంచనాలోని రూ. 34.16 కోట్ల నుంచి వచ్చే ఏడాదిలో రూ. 46.50 కోట్లకు విద్యుచ్ఛక్తి కేటాయింపు పెంచబడిందని గౌరవ సభ్యులు గుర్తించి ఉంటారు. దిగువసీలేరు 3వ దశ కొత్తగూడెం లాంటి ఆన్గోయింగ్ ప్రాజెక్టులను త్వరితంగా పూర్తి చేయటానికి అత్యంత ప్రాధాన్యం ఇవ్వబడింది. ఈ రెండు ప్రాజెక్టులను ప్రణాళికలో ఒక్కొక్క దానికి ఉద్దేశించిన రూ. 8 కోట్లకు అదనంగా ప్రస్తుత సంవత్సరం కొత్తగూడెం 3 వ దశకు రూ. 2.45 కోట్లమేరకు దిగువ సీలేరుకు రూ. 5.62 కోట్లు అదనపు కేంద్ర సహాయాన్ని పొందగలిగాం. 3 వ దశ కొత్తగూడెపు 110 మెగావాట్ల మొదటియూనిట్టు త్వరలో ఉపయోగంలోకి రావచ్చునని అనుకుంటున్నాం. 1974 సెప్టెంబరులో రెండవ యూనిట్టు కూడా పనిచేయవచ్చు. కొత్తగూడెం 3వ దశను పూర్తి చేయటానికి గాను రూ 3.17 కోట్ల మొత్తం కేటాయించబడింది.

దిగువ సీలేరు ప్రాజెక్టు పని వేగాన్ని మరింత వేగిరపరచాలని అనుకుంటున్నాం. ఒక్కొక్కటి 110 మెగావాట్లు ఉండే నాలుగు యూనిట్లు ఈ ప్రాజెక్టు క్రింద ఏర్పాటు చేయబడతాయి. 1975 జూన్కి మొదటి యూనిట్ పనిలోకి వస్తుంది. వచ్చే సంవత్సరం ఈ ప్రాజెక్టుకై రూ. 14 కోట్ల మొత్తం కేటాయించబడింది.

1977 జూన్ నాటికి మొదటి యూనిట్ పనిలోకి వచ్చేటట్లుగా శ్రీశైలం ప్రాజెక్టు పనిని దశలవారీగా రూపొందించాలని అభిప్రాయపడుతున్నాం. శ్రీశైలం కేటాయింపును 1974—75 లో రూ. 11 కోట్లకు పెంచాం.

కొత్త ప్రాజెక్టుల గురించి: కొత్తగూడెం వాల్గపథకకు గాను రూ. 4 కోట్లు కేటాయించబడినై. ఇది కాక, విజయవాడ థర్మల్ పథకానికి కావలసిన కనీసపు కేటాయింపు సమకూర్చ బడింది.

గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాల పని 1973—74 లో ఉత్సాహ జనకంగా వుంది. విద్యుత్తు పొందవలసిన 13,000 పంపుసెట్ల స్థానే 1973 డిసెంబర్ ఆఖరుకు 16,000 కు పైగా పంపు సెట్లకు విద్యుచ్ఛక్తి లభించింది. వచ్చే ఏడాది,గ్రామీణ విద్యుదీకరణ కార్యక్రమాలకుగాను. రూ. 4.50 కోట్ల మొత్తం కే టాయించబడింది.

విద్య

ప్రణాళికక్రింద విద్యారంగపు కేటాయింపు రూ. 400 లక్షలు. ఇందులో ప్రాథమిక విద్యకు, కనీసావసరాల కార్యక్రమానికి రూ. 135 లక్షలు కేటాయించబడినై.

ప్రాథమిక విద్యారంగంలో, బాలుర విషయంలో 100 కి నూరుపాళ్ళు, బాలికల విషయంలో 80 శాతం మందికిని (6—11 సంవత్సరాలు) అయిదవ ప్రణాళిక ఆఖరులోగా చేర్చుకొనటానికిగాను అదనపు వసతులను అయిదవ ప్రణాళిక ఆఖరులోగా సమకూర్చాలని ఉద్దేశం. అంటే అదనంగా రూ. 12 లక్షల మంది పిల్లలను చేర్చుకొనటం, అదనంగా సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులను 31,000 మందిని నియోగింపటం అన్న మాట.

పిల్లల ప్రవేశాన్ని, హాజరును, ముఖ్యంగా బాలికల విషయంలోనూ దుర్బల వర్గాలవారి పిల్లల విషయంలోనూ మెరుగు పరచేందుకై పిల్లలకు ఒక్కొక్కళ్ళకు రు. 5 లు చొప్పున 60,000 మంది పిల్లలకు బుక్ గ్రాంట్లను ఇవ్వాలని ఉద్దేశింపబడింది. అలాగే పిల్లకు రూ. 40 లు చొప్పున 10,000 మంది బాలికలకు హాజరు స్కాలరుషిప్పుల నివ్వాలని అనుకుంటున్నాం. ప్రైమరీ, సెకండరీ విద్యాస్థాయిని అభివృద్ధి పరచేందుకని ఉద్దేశింపబడిన కార్యక్రమాల్లో ఒకటి— సమ పద్ధతి గ్రాంట్ల విధానం ప్రకారం 640 తరగతి గదుల నిర్మాణానికిగాను వచ్చే ఏడాది బడ్జెటులో రూ. 19.20 లక్షలు మొత్తం కేటాయించబడింది.

5 మైళ్ళలోపు ఏ ఉన్నత పాఠశాలలూ లేని ప్రాంతాల్లో 40 కొత్త హైస్కూళ్ళను ఏర్పాటుచేయటానికై రు. 14.80 లక్షల మొత్తం కే టాయించ బడింది.

ఉన్న కళాశాలల్లో అదనపు సిబ్బందికి, పరికరాలకగాను, 7 కొత్త జూనియర్ కళాశాలల స్థాపనకుగాను రూ. 8 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఎంపికచేసిన ఇంటర్మీడియట్ కళాశాలల్లో వొకేషనల్ జాబ్ కోర్సెస్ను సమకూర్చడానికికూడా కేటాయింపు చేయబడింది.

తెలుగు భాష అభివృద్ధికి, అనుబంధ కార్యకలాపాలకు వచ్చే ఏడాది రూ. 23 లక్షల మొత్తం కేటాయించబడింది గౌరవ సభ్యులకు తెలుసుననుకుంటాను. ఈ సందర్భంలో ఒక విషయం చెప్పాలి. ఉగాదినుంచి అనగా 1974 మార్చి 24 వ తేదినుండి రాష్ట్ర మంతటా తాలూకాస్థాయిలో తెలుగు భాష అధికార భాషగా ఉండాలని ప్రభుత్వం నిశ్చయించింది.

రాష్ట్ర రాజధానిలోని విద్యావంతులను అధికం చేయటంకోసం ఆరు అంశాల సూత్రం ప్రకారం హైదరాబాద్లో ఒక కేంద్ర విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన ఉన్నట్లు గౌరవ సభ్యులకు తెలుసు. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ అధ్యక్షులు డా. జార్జిజాకబ్ ఆధ్వర్యాన విద్యా మంత్రిత్వ శాఖ నియమించిన పరిశీలన సంఘం ఒకటి ఈ విషయమై తొలి సంప్రదింపులకై రాష్ట్రానికి రావటం జరిగింది. వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఈ విశ్వ విద్యాలయం పని చేస్తుందని ఆశిస్తున్నాం.

నేను చెప్పదలచుకొన్న మరొక ముఖ్య విషయం — ఒక సమగ్ర విద్య బిల్లును ప్రవేశ పెట్టడం. విద్యారంగానికి చెందిన అన్ని అంశాలకు వర్తించే ఈ బిల్లు ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఉద్యోగావకాశాల కార్యక్రమాలు

విద్యావంతుల్లో నిరుద్యోగాన్ని తగ్గించేందుకై ప్రభుత్వం ఈ ఏడాది "5 లక్షల ఉద్యోగాల కార్యక్రమాన్ని" ప్రారంభించింది. ఇందుకు రూ. 5.50 కోట్ల మొత్తం మంజూరు చేయబడింది. ఇందులో రూ. 3.5 కోట్లు పారిశ్రామిక రంగంలోని పథకాలకు, రూ. 2 కోట్లు ఇతర రంగాల పథకాలకు కేటాయించబడినై.

పారిశ్రామిక రంగంలో స్వయం ఉపాధి కార్యక్రమం క్రింద పరోక్ష ఉద్యోగావకాశాలతోసహామొత్తం ఉద్యోగావకాశాలు 50,000 మందికి లభించగలవు. ఇతర రంగాల్లో వైద్య పట్ట భద్రులకు, దంతవైద్యపట్ట భద్రులకు, భారతీయ వైద్యంలో, హోమియో పతిలోపట్టభద్రులకు, పశువైద్య, వ్యవసాయిక పట్టభద్రులకు, మొత్తం 850 మందికి వర్తించే 5 స్వయం ఉపాధి పథకాలు ఆమోదించబడినాయి. ఈ కార్యక్రమం క్రింద ప్రభుత్వం యిచ్చే మార్జిన్ ధన సహాయానికి ప్రతిగా, వ్యాపార బ్యాంకులు బుణాలను మంజూరు చేస్తాయి. కాగా ఈ పథకాలు వర్తించే వారికిస్టైపెండ్లు కూడా ఇవ్వబడుతున్నాయి.

పరిశ్రమల రంగంలో, సుమారు 31,340 మందికిఉద్యోగావకాశాలను సమకూర్చే పథకాలు ఆమోదించబడినాయి. స్వయం ఉపాధి వెంచర్లవగైరాల స్థాపనకు ఈ పథకాలు వర్తిస్తాయి. ప్రభుత్వం మార్జిన్ ధనం ఇస్తే, బ్యాంకులు బుణాలను సమకూరుస్తాయి.

ఈ కార్యక్రమాన్ని వచ్చే ఏడాది కూడా కొనసాగించాలని అనుకుంటున్నాం.

గ్రామాల్లో మంచినీటి సప్లయి నగర అభివృద్ధి

గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి వసతులను సమకూర్చటం ఈ రంగంలోని ప్రధాన లక్ష్యం. మంచినీటిసీరు అత్యంతగా లేని గ్రామాలకు, ముఖ్యంగా హరిజనవాడలు వగైరాలకు ఈ పథకం వర్తింప జేయబడుతోంది.

ప్రస్తుత సంవత్సరం మంచినీటి కొరతను తగ్గించేందుకుగాను, మంచినీటి సప్లయి కార్యక్రమానికై సుమారు రూ. 116 లక్షల మొత్తం కేటాయించ బడింది. ఈ కేటాయింపు వచ్చే ఏడాది రూ. 160 లక్షలకు పెంచబడింది.

దుర్బలవర్గాల క్షేమం

దుర్బల వర్గాలవారి సమస్యలపట్ల ప్రభుత్వ దృక్పథం ఇదివరకటి పంచవర్ష ప్రణాళికల్లోని సహాయక కార్యక్రమాలను త్వరితం చేయటం మాత్రమే కాదు. విద్య, ఆర్థిక అభివృద్ధి, మంచి జీవన స్థితిగతులు, సాంఘిక వసతులు — ఇలాంటి వివిధాంశాలతో కూడుకొన్న విస్తృత పథకాన్ని చేపట్టటం ప్రభుత్వ లక్ష్యం. అయిదవ ప్రణాళికలోని కనీస అవసరాల కార్యక్రమం ప్రజల్లో దుర్బలవర్గాలవారికి చాలా వరకు ఉపయోగపడుతాయి.

ప్రస్తుత సంవత్సరంలో చెప్పుకోదగ్గ విషయం — ప్రైవేటు సంస్థలు నిర్వహించే హాస్టళ్లకు విరాళంద్వారా ప్రభుత్వం సమకూర్చే పథకాన్ని రద్దుచేసి, వీటి స్థానే 766 కొత్త ప్రభుత్వ హాస్టళ్లు ఏర్పాటు చేయటం. ప్రభుత్వ హాస్టళ్లలో ఆహారపు వ్యయాన్ని పెంచటం కూడా జరిగింది. వచ్చే సంవత్సరంలో అదనంగా 6,000 మందికి కేటాయింపు చేయబడింది.

దుర్బలవర్గాలకు, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, జాతులు, వెనుకబడ్డవర్గాలవారికి ఇళ్ల స్థలాలను సమకూర్చే సత్వర పథకాన్ని వచ్చే సంవత్సరంలో ప్రారంభించాలని కూడా ప్రభుత్వం ఉద్దేశిస్తోంది. ఇందుకుగాను 1974—75 బడ్జెట్ అంచనాలోరూ. 150 లక్షల మొత్తం కేటాయించబడింది.

భూమి సంస్కరణలు

వ్యవసాయిక కమతాలకు సంబంధించి సవరించిన సమగ్ర పరిమితి చట్టం గురించి గౌరవ సభ్యులకు తెలుసు — ఆంధ్రప్రదేశ్ భూమి సంస్కరణలు(వ్యవసాయికకమతాలపై పరిమితి) చట్టం, 1973. రాష్ట్రపతి ఆమోదాన్ని పొందాక, 1—1—1973 న గెజెట్ చేయబడింది. ఈ చట్టానికి కొన్ని సవరణలను శాసనసభ, శాసనమండలి ఆమోదించినై. సవరణ బిల్లు రాష్ట్రపతి ఆమోదానికై కేంద్ర ప్రభుత్వానికి పంపబడింది. భారత రాజ్యాంగపు తొమ్మిదవ షెడ్యూలులో ముఖ్యచట్టం, సవరణ చట్టం చేర్చబడిన వెంటనే, చట్టాన్ని అమలు జరపటానికి పూనుకుంటాం.

1972-73 లెక్కలు

అనుకున్న రూ. 48.09 కోట్ల రెవిన్యూ తరుగు బదులు, రెవిన్యూ మిగులు రు. 4.26 కోట్లు అని లెక్కలవలన తేలింది. ఇందుకు ముఖ్య కారణం — రాష్ట్రంలో విస్తృత ప్రాంతాల్లో అనిశ్చిత పరిస్థితుల ఫలితంగానూ, ఆందోళనకాలాన పథకాల అమలులో జాప్యం కలగటం వలన రెవిన్యూ ఖర్చులో విశేషమైన తరుగుదల ఏర్పడటం. 31—3—1972న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలో వున్న రూ. 72.72 కోట్ల ఓవర్ డ్రాఫ్ట్ ఈ ఏడాదిలో చెల్లించబడింది. రూ. 76.82 లక్షల రొక్కపు నిల్వతో సంవత్సరం ముగిసింది.

1973-74 సవరించిన అంచనా

ప్రస్తుత సంవత్సరంలో అనుకొన్న బడ్జెటరీ రెవిన్యూ తరుగు రూ. 44.80 కోట్లకు బదులుగా, తరుగు ఇప్పుడు రూ. 4.78 కోట్లు మాత్రమేనని భావిస్తున్నాం. రెవిన్యూ వసూళ్ళు ప్రోత్సాహకరంగా వుండటం, 1973 సెప్టెంబరులో ఎన్ జి ఓ పొదుపు కార్యక్రమాలను ప్రవేశపెట్టడంవలన రెవిన్యూ ఖర్చుల్లో తగ్గటం — ప్రధానంగా వీటివల్ల ఇది సమకూరింది. పెట్టుబడి ఖర్చు విషయంలో చెప్పుకోతగ్గ మార్పులు లేవు. 1973—74 బడ్జెట్ అంచనాలను తయారుచేసే సందర్భంలో, సంవత్సరం పెద్ద తరుగుదల లేకుండా ముగుస్తుందని అనుకున్నా ఇప్పుడు తరుగుదల తప్పదనే అనిపిస్తోంది. ఇందుకు కనీసం రెండు కారణాలు ఉన్నాయి. మొదటి కారణం—ఈ ఏడాది కూడా విస్తార స్థాయిలో వర్షాభావ ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలను కొనసాగించవలసి వచ్చింది. మొదట్లో ఈ విషయం గురించి ఇంతగా అనుకోలేదు. బడ్జెట్లో అందుకు తగిన కేటాయింపు చేయబడలేదు. రెండవ కారణం, ఆందోళన సమయంలో సమ్మెచేసిన ఉద్యోగులకు ప్రభుత్వం మంజూరు చేసిన సెలవుజీతం, అడ్వాన్సు జీతం — ఈ మొత్తాలు బడ్జెట్లో కేటాయించబడలేదు. కాబట్టి ఈ సంవత్సరం రూ. 15.82 కోట్ల తరుగు రొక్కపు నిల్వతో ముగుస్తుందని అనుకుంటున్నాం. అనుకున్న దానికన్నా, ఇంతమేరకు రెవిన్యూ వసూళ్ళు మెరుగు పడితే, ముగింపు నిల్వ విషయంలో అభివృద్ధి వుండగలదు.

1974-75 బడ్జెట్ అంచనా

ఈ ఏడాది రెవిన్యూ జమల్లో కన్పించిన ఉత్సాహకర ధోరణులు ఇలాగే వుంటాయని అనుకుంటున్నాం. 1973—74 సవరించిన అంచనాలో పేర్కొన్న రూ. 410.54 కోట్లస్థానే, వచ్చే ఏడాది రెవిన్యూ జమలు రూ. 448.79 కోట్లు ఉండగలవు. రెవిన్యూలనుంచి ఆదాయం రూ. 229.95 కోట్లు ఉంటుంది. 1973—74 సవరించిన అంచనా రూ. 213.25 కోట్లు. సవరించిన అంచనా రూ. 107.14 కోట్లస్థానే, గ్రాంట్స్—ఇన్—ఎయిడ్, కంట్రిబ్యూషన్ల క్రింద ఎక్కువ జమ (రూ. 131.33కోట్లు) చూపబడింది. ఇందుకు ముఖ్యకారణం —ఆరవ ఆర్థిక సంఘపు తీర్పు ఫలితంగా, కేంద్ర ప్రభుత్వం నుంచి వసతులు భారీస్థాయిలో, రాష్ట్రానికి బదిలీ అవటం. వచ్చే ఏడాది బడ్జెట్లో చూపిన రెవిన్యూ ఖర్చు రూ. 434.08కోట్లు — ప్రస్తుత సంవత్సరపు సవరించిన అంకె రూ. 415.31 కోట్లు. ఈ అధిక రెవిన్యూ ఖర్చుకు కారణాలు ఎన్నో ఉన్నాయి. వాటిలో ముఖ్యమైనవి— (1) 1974 జనవరిలో ప్రభుత్వంమంజూరుచేసిన అడ్హాక్ కరువుభత్యం, (2) విస్తృతమైన ప్రణాళిక రెవిన్యూ ఖర్చు,(3)అధికం చేయబడిన నిర్వహణఖర్చు— ముఖ్యంగా నీటిసాగు, రోడ్డు రవాణా, వైద్య, ఆరోగ్య రంగాలలో, రెవిన్యూ ఖాతాక్రింద వ్యవహారాల నికర ఫలితం రూ. 14.7 కోట్ల రెవిన్యూ మిగులు వుండవచ్చు. ఇంతకు ముందు నిర్వచించిన లక్ష్య విధానాన్ని అనుసరించి, వచ్చే ఏడాది ప్రణాళిక పెట్టుబడి ఖర్చు రూ. 62.56 కోట్లు అని అంచనా వేయబడింది. 1973—74 సవరించిన అంచనా రూ. 4.77 కోట్లు. పెట్టుబడివ్యయంలో ఈ విశేషమైన పెరుగుదల ఫలితంగా, ప్రజలకు, ముఖ్యంగా దుర్బల వర్గాల వారికి ఇంకెక్కువ విస్తృత ప్రయోజనాలు సమకూరగలవని నేను గాఢంగా ఆశిస్తున్నాను.

వచ్చే సంవత్సరపు వ్యవహారాలన్నిటి ఫలితంగా, మొత్తం తరుగుదల రూ. 17.20 కోట్లు వుండవచ్చు. ఈ తరుగును ఈ విధంగా భర్తీచేసుకోవచ్చునని అనుకుంటున్నాం.— (1)వసూళ్ల యంత్రాంగాన్ని పటిష్ఠం చేయటంద్వారా బకాయిల, ఇప్పటి మొత్తాల క్రింద ఇంకెక్కువ రెవిన్యూ వసూళ్ళు, (2) ఇంకెక్కువ స్థాయిలో కేంద్ర సహాయం, (3) అదనంగా వనరులను సమీకరించటం. గౌరవ సభ్యులకు తెలుసు, అదనపు వనరులను సమకూర్చే కొన్ని విధానాలను గత సమావేశంలో సభ ఆమోదించింది. ఈ ప్రయత్నంలో ఒక భాగంగా, కన్వేయన్సెస్, బాండ్లు, వగైరాలన్నీ విషయాల్లో విధించే స్టాంపు డ్యూటీని క్రమబద్ధం చేసేందుకుగాను, 1899 ఇండియన్ స్టాంపు చట్టాన్ని సవరించే శాసన కార్యక్రమాన్ని ఈ సమావేశంలో ప్రవేశ పెట్టాలని అనుకుంటున్నాం. దీనిద్వారా కొన్నిసందర్భాలలో కొద్దిపాటి పెరుగుదల ద్వారా ఇప్పటి డ్యూటీలను (రౌండు ఆఫ్) సంపూర్ణం చేయాలనుకుంటున్నాం. కొన్ని పత్రాల విషయంలో స్టాంపు డ్యూటీ సవరణలు కొన్ని ఇతర విషయాలకు కూడా వర్తిస్తాయి. తత్ఫలితంగా జరిగే సవరణ కూడా మార్పు చెందుతుంది. దీని మూలాంగా రూ. 1.2 కోట్ల అదనపు ఆదాయం లభించవచ్చు.

అగ్ని ప్రమాదంలో 4 గురి మృతి

విశాఖపట్నం, మార్చి 18: ఇక్కడికి 60 కిలోమీటర్ల దూరంలో గల బూరుడుపాలెంలో గత శనివారంనాడు సంభవించిన ఘోర అగ్ని ప్రమాదంలో పలుగురు మరణించారు. వారిలో ముగ్గురు పిల్లలు. ఈ అగ్ని ప్రమాదంలో600పూరిండ్లు దగ్ధమైనాయి అని నేడు జిల్లాకలెక్టరుకు అందినసమాచారాన్ని బట్టి తెలుస్తున్నది.

‘బొగ్గు కొరతవల్ల థర్మల్ కేంద్రాలు మూతపడలేదు’

రాజ్యసభలో శ్రీ మాలవీయా స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 18: గత కొలది రోజులుగా బొగ్గు సరఫరా పరిస్థితి సౌచనీయంగా ఉన్నప్పటికీ బొగ్గు లేమివల్ల థర్మల్ కేంద్రాలేవీ మూతపడలేదని, ఉక్కు, గనుల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయా రాజ్యసభలో నేడు విస్పష్టంగా ప్రకటించారు.

సి. పి. ఐ. సభ్యుడు శ్రీ కళ్యాణ రాయ్ ప్రవేశ పెట్టిన సావధాన తీర్మానానికి ఆయన బదులు చెప్పారు.

కొన్ని రాష్ట్రాలలో విద్యుత్ కోత విధించి నప్పటికీ అది బొగ్గు కొరత వలన ఉత్పన్నమైన సమస్యగాదని, ఆయన పేర్కొన్నారు.

రైల్వేలలో యెన్నో సంక్షోభాలు వున్నప్పటికీ బొగ్గు రవాణాకు అంతరాయం కలగకుండా తగుచర్యలు తీసుకొంటున్నారని, యీ కార్యక్రమం సఫలీకృతం కావడానికి రైల్వేలలో మామూలుపరిస్థితుల పునరుద్ధరణ జరగాలని అందుకు ప్రతి పక్షాలు, పార్లమెంటు సభ్యులు దోహదం చేయాలని, ఆయన విజ్ఞప్తి చేశారు.

1972 నుండి బొగ్గు ఉత్పత్తి పెరుగుతున్నదని, అయితే సరఫరా విధానంలో అవాంతరాలవల్ల వినియోగదారులు కొన్ని యిబ్బందులకు గురవుతున్నారని, శ్రీ మాలవీయాఅన్నారు.

కొన్ని నెలలలోనే బొగ్గు కొరత నివారణ

ఉక్కు గనుల మంత్రిత్వ శాఖ రైల్వేలతో కలిపి ఒక సమన్వయ విధానాన్ని అనుసరించి, బొగ్గుకొరత సమస్యను కొన్ని నెలలలోనే అధిగమించడానికి తగు చర్యలు తీసుకొన్నదని, శ్రీ మాలవీయ హామీని యిచ్చారు.

బొగ్గు అవసరమైన ప్రాంతాలకు దీనిని సత్వరం రవాణా చేసే నిమిత్తం రవాణా నౌకాయాన శాఖను సంప్రదిస్తున్నారని, 10 లేక 20లక్షల టన్నుల బొగ్గును జలమార్గాలద్వారా రవాణా చేయడానికి సంప్రదింపులు జరుగుతున్నాయని ఆయన అన్నారు.

బొగ్గుధర హెచ్చింపునకు యోచన

ఇది యిలాఉండగాకొన్నిస్థాయిలలో బొగ్గు ధరను హెచ్చించడానికి ప్రభుత్వం యోచిస్తున్నదనిఆయన సూచన ప్రాయంగా తెలిపారు.

జాతీయాకరణ అనంతరం బొగ్గు ఉత్పత్తి పెరిగినప్పటికీ వినియోగ దారులకు మాత్రం ఈ సరుకు సరిగా లభ్యం కావడంలేదని సభ్యులుచేసినవిమర్శతోఆయన ఏకీభవించారు.

కొన్నిచోట్ల గట్టి బొగ్గును దుర్వినియోగం చేయడం లేదావృధాగా వినియోగించడం పట్ల ఆందోళన వెలిబుచ్చుతూ ఆయన గట్టి బొగ్గును పొడి బొగ్గుగా మార్పుచేసే అవకాశాల గురించి పరిశీలిస్తున్నారని శ్రీ మాలవీయా విశదం చేశారు.

చంద్రతలంపై క్రేటర్‌కు విక్రమ్‌సారాభాయ్ పేరు

అహమ్మదాబాద్, మార్చి 18: చంద్రమండలంలో ఒక బిలం (క్రేటర్) కు ప్రాంతానికి స్వర్గీయ విక్రమ్ సారాభాయ్ పేరును పెట్టడానికి ఆస్ట్రేలియాలోని సిడ్నీలో ఇటీవలనే సమావేశమయిన అంతర్జాతీయ ఖగోళ శాస్త్ర విజ్ఞాన యూనియన్ నిర్ణయించింది. ఇది నిజంగా శ్రీ విక్రమ్ సారాభాయ్‌కు అపురూపమైన సన్మానంగా భావించవచ్చును.

చంద్రునిలో ప్రశాంత సముద్రంలోగల బెసెల్ క్రేటర్‌కు ‘సారాభాయ్ క్రేటర్’ అని ఈ యూనియన్ నామకరణం చేసింది. ఈవిషయాన్ని ఈనెలలో వచ్చిన ‘స్కై అండ్ టెలిస్కోపు’ పత్రిక ప్రకటించింది.

రష్యానుంచి క్రూడ్‌ఆయిల్ సరఫరా: వార్తలకు మంత్రి ఖండన

న్యూఢిల్లీ, మార్చి 18: ఇటీవల ఇండియా సోవియట్ యూనియన్ల మధ్య కుదిరిన 15 సంవత్సరాల ఆర్థిక సహకార ఒప్పందాన్ని పురస్కరించుకుని సోవియట్ యూనియన్ మనదేశానికి క్రూడ్ ఆయిల్ సరఫరా చేయడానికి సమ్మతించినట్లు వచ్చిన వార్తలను పెట్రోలియం, రసాయనాలమంత్రి శ్రీ డి.కె. బారువా నేడు రాజ్యసభలో ఖండించారు.

ప్రభుత్వంచే హైకోర్టులో కౌంటరు అఫిడవిట్లు దాఖలు

హైదరాబాద్, మార్చి 18: జిల్లాజడ్జీల నియామకాలపై పిటిషనర్లు దాఖలుచేసిన రిట్‌లో ప్రభుత్వంపై చేసిన ఆరోపణలకు జవాబుగా — ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తులు శ్రీ టి. లక్ష్మయ్య, శ్రీ వి. మాధవరావులఎదుట—ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌంటర్‌అఫిడవిట్లుదాఖలుచేసింది.

ఈ అఫిడవిట్‌లో — జడ్జీల నియామకాలు సమర్థత ప్రాతిపదికగా జరిగినవేనని ప్రభుత్వం విశదీకరించింది.

కేడ్‌బరీసంస్థ వ్యవహారంపై దర్యాప్తు: రాజ్యసభలో మంత్రిప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18: మన దేశంలో వున్న కేడ్‌బరీ(ప్రై)ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌సంస్థ తయారుచేస్తున్నఉత్పత్తుల ధరలను తగ్గించడానికై ప్రభుత్వం గుత్తాధిపత్యం, అక్రమ వాణిజ్య నిరోధం చట్టాన్ని అమలు జరపగలదని కంపెనీ వ్యవహారాల శాఖ స్టేట్ మంత్రి శ్రీ వేదవ్రతబారువా నేడు రాజ్యసభలో ప్రకటించారు. ఈ సంస్థ తాను ఉత్పత్తి చేసిన చాక్‌లెట్లు వంటి ఉత్పత్తులను విపరీతమైన ధరలకు విక్రయిస్తూ చాలా ఎక్కువగా లాభాలు ఆర్జిస్తున్నదని కూడా మంత్రి చెప్పారు.

శ్రీ హెచ్.డి. మాలవీయ యింకా మరి కొందరు సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ కంపెనీ విదేశాలలో గల తన ప్రధాన సంస్థలకు పెద్ద మొత్తంలో ధనం పంపిస్తున్నదని, ఈ సంస్థకు కొన్ని సంవత్సరాలలో 200 శాతం మేరకు కూడా లాభాలు ఆర్జించిందని శ్రీ బారువా అంగీకరించారు.

ఈ కారణాల వల్ల ప్రభుత్వం గుత్తాధిపత్యం, అక్రమ వ్యాపార నిరోధ చట్టంలోని 44వ సెక్షన్‌ను పురస్కరించుకొని దర్యాప్తు జరిపించిందని, ఈ దర్యాప్తు నివేదిక ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో వున్నదని కూడా ఆయన వివరించారు. అయితే నివేదికలోని అంశాలను వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

శ్రీ సర్దార్ అమజద్‌అలీ, శ్రీ వీరేన్‌ఘోష్ యింకా మరికొందరు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ, ఈ కంపెనీ 1973లో రు. 9.63 లక్షలు విదేశాలకు పంపించిందని, అంటే అన్ని పన్నులు చెల్లించగా మిగిలిన మొత్తం లాభంలో యిది 37.1 శాతం మాత్రమేనని శ్రీ బారువా చెప్పారు.

శ్రీ భూపేష్‌గుప్తాకు సమాధానమిస్తూ ఈ కంపెనీని జాతీయం చేసే ప్రసక్తి లేదని ఆయన స్పష్టం చేశారు.

జులై 1వ తేదీవరకు ఆయిల్ ధరలు స్తంభన

పెట్రోల్ ఎగుమతి దేశాల మంత్రుల నిర్ణయం

వియన్నా, మార్చి 18: జులై 1వ తేదీ వరకు ఆయిల్ ధరలను స్తంభింపజేయాలని ప్రపంచంలో ఆయిల్‌ను ఎగుమతిచేసే ముఖ్య దేశాల మంత్రులు నిర్ణయించినట్లు ఇరాన్ ఆర్థికమంత్రి శ్రీ జమ్షీద్ అమౌజిగర్ నిన్న వెల్లడించారు.

ఆయిల్‌ను వినియోగించే పారిశ్రామిక సంపన్న దేశాలు నానాటికీప్రబలుతున్న ద్రవ్యోల్బణాన్ని అదుపు చేయకపోతే ఈ మూడునెలల వ్యవధి ముగిసిన వెంటనే ఆయిల్ ధరలు తిరిగి పెరుగగలవని ఆయన హెచ్చరించారు.

గత అక్టోబరునాటి నుంచి ఆయిల్ ధరలు మూడొంతులు హెచ్చాయి.

పెట్రోలుఎగుమతిచేసే 13దేశాల సంస్థల అధ్యక్షులు కూడా అయిన శ్రీ అమౌజిగర్ పత్రికలవారితో మాట్లాడుతూ, నిన్న జరిగిన ఆయిల్ మంత్రుల రహస్య సమావేశంలో ఆయిల్‌ధరలను స్తంభింపచేయాలన్న కీలక నిర్ణయాన్ని తాము తీసుకొన్నట్లు తెలియజేశారు.

అయితే,ఆయిల్‌ధరలనుతగ్గించాలని ప్రబోధిస్తున్న సౌదీ అరేబియాకు, ఆయిల్ ధరను హెచ్చించాలన్న దేశాలకు మధ్య రాజీ పథకంగా ఆయిల్ ధరలను స్తంభింపజేయాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలవారు వెల్లడించారు.

ఆయిల్ ఎగుమతిచేసే దేశాల మంత్రులు నిన్న తమ సమావేశంలో అజెండాను పూర్తి చేయనందున నేటి ఉదయం జరుగవలసిన ఆయిల్ మంత్రుల సమావేశం సాయంత్రం వరకు వాయిదా పడింది.

ఆయిల్ ధరలు పూర్తిగా అరేబియన్ క్రూడాయిల్ ధరపై ఆధారపడి ఉంటాయి.

క్రూడాయిల్ ధరల హెచ్చింపు ఫలితంగా క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్న వర్ధమాన దేశాల సహాయార్థం అభివృద్ధి నిధిని నెలకొల్పే అవకాశాల గురించి నేటి సమావేశంలో ఆయిల్ మంత్రులు చర్చించారు.

గ్రామోద్యోగులపై భూస్వాముల దౌర్జన్యం

పోలీసు రక్షణకై విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 18: భూమిశిస్తు వసూళ్లకై గ్రామాలకువెళ్లినప్పుడు భూస్వాముల దౌర్జన్యం నుండి గ్రామోద్యోగులకు పోలీసు రక్షణ ఏర్పాటు చేయాలని తెలంగాణా గ్రామవతందార్ల అసోసియేషన్ కార్యదర్శి శ్రీ పి.లక్ష్మీనరసింహారావు 15న ఒక ప్రకటనలో ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వరంగల్ జిల్లా డోర్నకల్ తాలూకాకు చెందిన ముగ్గురు గ్రామోద్యోగులు శ్రీ తిరుపతయ్య, శ్రీ పి. లచ్చయ్య, శ్రీ ఎస్. ఆర్.వెంకటేశ్వరరావు భూమిశిస్తు చెల్లించవలసిందిగా కోరినప్పుడు భూస్వాములు వారిని కొట్టినట్లు ఆయన చెప్పారు. భూమిశిస్తు చెల్లించడానికి వారు తిరస్కరించారని ఆయన అన్నారు.

డిప్యూటీ స్పీకర్ శ్రీ జగన్నాధరావు రాజీనామా

హైదరాబాద్, మార్చి 18: రాష్ట్ర శాసనసభ డిప్యూటీస్పీకర్ శ్రీ పి. జగన్నాధరావు రాజీనామాచేశారనీ,ఆయన రాజీనామాను ఆమోదించడం జరిగిందనీ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ జగన్నాధరావు, తెలంగాణా ప్రాంతీయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడుగా నియమితులైన విషయం తెలిసినదే.

చికిత్సకై నేడే మాస్కోకు ముజీబ్ పయనం

ఢాకా, మార్చి 18: బాంగ్లా ప్రధాని షేక్ ముజిబుర్‌రెహమాన్ వైద్యచికిత్స నిమిత్తం 19న యిక్కడ నుండి మాస్కోకు వెళతారు. ఆయన వెంట యిక్కడ గల సోవియట్ వైద్యులు వెళతారు.

శ్వాసకోశ సంబంధమైన రుగ్మతతో ఆయన గత మంగళవారం నుండి బాధపడుతున్నారు. మాస్కో నుండి తిరిగి వచ్చేటప్పుడు ఆయన ఢిల్లీలో ఆగవచ్చునని తెలుస్తున్నది.

తొలుత ప్రకటించిన ప్రకారం ముజీబ్ ఈ నెల 28న ఇండియా పర్యటించవలసింది. అయితే ఈ పర్యటన వాయిదా పడే అవకాశాలున్నాయని విశ్వసనీయవర్గాల ద్వారా తెలియవచ్చింది.

బియ్యానికి దక్షిణాదిన ఒకే ఆహార మండలం

కేంద్రం సూచించినట్లు లోక్‌సభలో మంత్రి ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 18: దక్షిణాది రాష్ట్రాలన్నింటికీ కలిపి బియ్యానికి సంబంధించినంత వరకు ఒకేఆహారమండలం ఏర్పాటు చేసుకోవచ్చునని కేంద్రం సూచించిందని, వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ.పి. షిండే నేడు లోక్‌సభలో ప్రకటించారు. ఆవిధమైన ఆహారమండలం ఏర్పాటుకు దక్షిణాది రాష్ట్రాలన్నీ నిర్ణయించుకుంటే కేంద్రానికి ఎట్టి అభ్యంతరం వుండబోదని కూడా ఆయన ప్రశ్నల సమయంలో శ్రీ సి. కె.చంద్రప్ప అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ వివరించారు.

యు.పి.లో ఎన్నికలకు ముందు కేంద్ర నిల్వల నుండి ఆ రాష్ట్రానికి ఎక్కువగా ఆహార ధాన్యాలు కేటాయించడానికి సంబంధించి సభ్యులు అడిగిన అనేక ప్రశ్నలకు సమాధానమిస్తూ, దీనికి రాజకీయమైన కారణాలేవీ లేవని శ్రీ షిండే స్పష్టం చేశారు.

శ్రీ జ్యోతిర్మయబోసు అడిగిన మరొక ప్రశ్నకు సమాధానమిస్తూ, దేశానికి అంతకూ ఒక జాతీయ ఆహార బడ్జెట్ పద్ధతిని ప్రవేశ పెట్టాలని వెంకటప్పయ్య కమిటీ చేసిన సిఫార్సును ప్రభుత్వం పరిశీలించిందనీ అది ఆచరణ సాధ్యం కాదని భావించిందనీ ఆయన చెప్పారు.

శ్రీ షిండే కొన్ని వివరాలు ప్రకటిస్తూ, వాణిజ్యపు పంటలు ఎక్కువగా పండించే పశ్చిమబెంగాల్, మహారాష్ట్ర, కేరళ వంటి రాష్ట్రాలకే కేంద్ర నిల్వల నుంచి చాలా ఎక్కువగా ఆహారధాన్యాలు అందించామని చెప్పారు.

డిటెన్షన్‌నుండి వర్తకుని విడుదలకు హైకోర్టు ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 18: హైదరాబాద్‌కు చెందిన వర్తకుడు శ్రీ లక్ష్మీనివాస్‌ను వెంటనే విడుదల చేయాలని న్యాయమూర్తులు శ్రీ ఎ. సాంబశివరావు, శ్రీ కె.వి. ముక్తాదర్‌తో ఏర్పాటయిన హైకోర్టు డివిజన్ బెంచి నేడు ఆదేశించింది—1973డిసెంబర్ 28వ తేదీన హైదరాబాద్ కార్పొరేషన్ ఫుడ్‌ఇన్‌స్పెక్టర్‌తనిఖీ చేసినప్పుడు శ్రీ లక్ష్మీనివాస్ అంగడిలో వేరుశనగ కల్తీ చేసినట్లు కను గొన్నారు.

తనిఖీ సందర్భంగా ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ రాజమల్లు కూడా ఉన్నారు. తరువాత శ్రీ లక్ష్మీనివాస్‌ను ఆంతరంగిక భద్రతా చట్టం క్రింద నిర్బంధించారు. డిటెన్షన్ ఉత్తర్వును సవాల్ చేస్తూ శ్రీ లక్ష్మీనివాస్ రిట్‌పిటిషన్ దాఖలు చేసుకోగా ఆయనను విడుదల చేయాలని డివిజన్ బెంచి ఉత్తర్వు చేసింది.

అమృతసర్, మార్చి 18: అమృతసర్‌లోని ఒక యింటిపై కప్పు కూలినందువల్ల నిన్న 8 మంది మరణించారు.

తొమ్మిది ప్రయివేట్ మెడికల్ కాలేజీలకు గుర్తింపు రద్దు

బోధనా ప్రమాణాలు సక్రమంగా లేనికారణంగా ఆలిండియా మెడికల్ కౌన్సిల్ నిర్ణయం

బరోడా, మార్చి 18: దేశంలోని మొత్తం పది ప్రయివేట్ మెడికల్ కాలేజీలలో తొమ్మిది కాలేజీలకు గుర్తింపును రద్దు చేయాలని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖకు సిఫారసు చేయాలని ఆలిండియా మెడికల్ కవున్సిల్ నిర్ణయించింది.

మెడికల్ కౌన్సిల్ కార్యవర్గ సభ్యుడు డాక్టర్ ఠాకూర్ భాయ్ పటేల్‌నిన్న ఇక్కడ పత్రికా గోష్ఠిలో ఈ విషయాన్ని వెల్లడించారు.

ఈ ప్రయివేట్ కాలేజీలన్నీ దక్షిణ భారతంలోనే వున్నాయని, విద్యా ప్రమాణాలు ఎక్కువగా వున్నందున, వీటిని గుర్తింపుకు ఉపసంహరించాలన్న నిర్ణయాన్ని ఇటీవల ఢిల్లీలో జరిగిన సమావేశంలో మెడికల్ కౌన్సిల్ తీసుకొన్నదని ఆయన తెలియజేశారు.

విద్యార్థులనుంచి అధిక మొత్తాలలో డొనేషన్లను స్వీకరించి, వారికి కాలేజీలలో ప్రవేశం కల్పించడం జరుగుతున్నదని, ఫలితంగా వైద్య విద్యా ప్రమాణాలు తగ్గిపోయాయని ఆయన అన్నారు.

ఈ కాలేజీలు అనుసరిస్తున్న అనైతిక పద్ధతులపై అనేక ఫిర్యాదులు వచ్చాయి. రెట్టింపు సంఖ్యలో విద్యార్థులను ఈ కాలేజీలు చేర్చుకొంటున్నవి. అయితే అదనపు సౌకర్యాలు మాత్రం కల్పించడంలేదు. అంతేకాకుండా వైద్య విద్యాబోధనలో ప్రమాణాలను పరిరక్షించడంలేదు అనిఆయన వివరించారు.

గుర్తింపు రద్దు చేయాలని మెడికల్ కౌన్సిల్ నిర్ణయించిన ప్రయివేట్ మెడికల్ కాలేజీలు ఇవి: మణిపాల్, బెల్గాం, దావణగిరి, గుల్‌బర్గా,బెంగుళూరు,బళ్లారి,సోలాపూర్, కాకినాడ. కాకతీయ.

దాదాపు వేయిమంది మెడికోలకు దీనివల్ల నష్టం వాటిల్లగలదని, ఎందుకంటే వారి డిగ్రీలను స్వీకరించడం జరుగదని ఆయన అన్నారు.

పలుకుబడి వర్గాలనుంచి ఎంతగా వత్తిడి వచ్చినప్పటికీ, మెడికల్ కవున్సిల్‌లెక్కచేయకుండా మెజారిటీ ఓటుతో ఈ తీర్మానాన్ని ఆమోదించినట్లుడాక్టర్ పటేల్ చెప్పారు.

జనరల్ బేవూర్ బాగ్దాద్‌కు రాక

బాగ్దాద్, మార్చి 18: భారత సైనిక దళ సిబ్బంది ప్రధానాధికారి జనరల్ జి. జి. బేవూర్ వారంరోజులు అధికార పర్యటనకై నిన్న యిక్కడకు చేరుకొన్నారు. భారత సైనిక ప్రతినిధివర్గానికిఆయన నాయకత్వం వహిస్తున్నారు.

బుద్ధదేవ్ బోస్ కాలధర్మం

ప్రముఖ బెంగాలీ సాహిత్యవేత్త

కలకత్తా, మార్చి 18: ప్రముఖ బెంగాలీ సాహిత్యవేత్త శ్రీ బుద్ధదేవ్‌బోస్ మెదడులో రక్తనాళాలు చిట్లి నేటి ఉదయం యిక్కడ మృతిచెందారు.ఆయన వయస్సు 64 సంవత్సరాలు.

ఆధునిక బెంగాలీ సాహిత్యంలో టాగోర్ శకం తర్వాత అత్యాధునిక సాహితీ ప్రస్థానంలో ఆయన ఒక వాదాస్పదమైన వ్యక్తిగా నిలిచారు. ఇటీవల ఆయన వ్రాసిన “రాత్‌భోరే బ్రిష్టి” నవలకుగాను ఆయనను— నిర్బంధింపడం జరిగింది.

అవిభక్త బెంగాల్‌లోని తూర్పు పాకిస్తాన్ ప్రాంతంలో మధ్యతరగతి కుటుంబంలో ఆయన జన్మించారు. ఢాకా విశ్వవిద్యాలయంలో అత్యున్నతమైన పద్ధతిలో విద్యార్జన చేసిన ఆయన అమెరికాలోని ఎన్నో విశ్వవిద్యాలయాలకు విజిటింగ్ ప్రొఫెసర్‌గా పనిచేశారు. శ్రీ బోస్ మొత్తం 200 నవలలు, ఎన్నో కథానికలు, గేయాలు, నాటకాలు, వ్యాసాలు వ్రాశారు.

“తపస్వీ — ఓ — తరంగిణి” అనే ఆయన నాటకానికి 1967లో ఆయనకు సాహిత్య అకాడెమీ బహుమతిని యిచ్చింది.

ఆయనకు భార్య, నవలా రచయిత్రి అయిన ప్రతిభాబోస్, ఒక కుమారుడు, యిద్దరు కుమార్తెలు వున్నారు.

డిప్యూటీ స్పీకర్ పదవికి రహమత్ అలీ

హైదరాబాద్, మార్చి 18: శాసనసభ డిప్యూటీ స్పీకర్ పదవికి రాజీనామా చేసిన శ్రీ పి. జగన్నాధరావు స్థానంలో శ్రీ సయ్యద్ రహమత్ అలీని అభ్యర్థిగా కాంగ్రెస్ శాసనసభాపార్టీ నిర్ణయించవచ్చునని తెలియవచ్చింది.

శ్రీ జగన్నాధరావు రాజీనామాను ఆమోదిస్తున్నట్లు స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి శాసనసభలో నేడు ప్రకటించారు. తెలంగాణా ప్లానింగ్ కమిటీ అధ్యక్షుడుగా పదవీస్వీకారం చేసినందున శ్రీ జగన్నాధరావు డిప్యూటీస్పీకర్ పదవికి రాజీనామా యిచ్చారు.

SISTA'S-DIL-312 tel
డుఫార్-ఇంటర్‌ఫ్రాన్ లిమిటెడ్, బొంబాయి 400 018

కొత్తగా ఉన్నప్పుడు అన్ని పంకాలూ బాగానే కనిపిస్తాయి—

ఒక ఏడాది వాడిన మీ ర్యాలిఫాన్‌తో, ఏడాది వాడిన మరి ఏ యితర టేబుల్ ఫాన్‌తోనో పోల్చి చూస్తే తెలుస్తుంది. ర్యాలిఫాన్ యివాళ కూడా మీరు ఏడాది క్రితం కొన్నప్పుడు ఎంత కొత్తగా ఉందో అదే విధంగా కొత్తగా కనిపిస్తుంది. ఈ నాడు కూడా మీరు కొన్న రోజున ఏ విధంగా నిరాటంకంగా, చాలా బాగా పనిచేసేదో అదే విధంగా పనిచేస్తుంది. ఏళ్ళ తరబడి పేచీ లేకుండా కొత్త పంకా లాగ పనిచెయ్యగలిగి వుండటమే ర్యాలిఫాన్ యొక్క నాణ్యతకు తార్కాణం. ర్యాలిఫాన్ వలన కలిగే లెక్కలేనన్ని వీళ్ళని గనక మీరు పరిశీలిస్తే మీకే అనిపిస్తుంది, యీ పంకా కోసం మరి కాస్త డబ్బు ఎక్కువ యిచ్చినా మీకు లాభమేనని: □ నాలుగువైపులా, ఎక్కువ వేగంతో, సమంగా గాలి వీచటం కోసం ప్రత్యేకమైన ‘బ్లేడ్ కాంటూర్’ □ మోటారు దీర్ఘకాలం పనిచెయ్యటం కోసం ఎంతో వీలుగా బాలన్సు చేయబడిన బ్లేడ్లు □ ప్రతి కోణంలోనూ సహజంగా వీలుగా తిరగటానికి సరిగ్గా అమర్చబడిన ప్రత్యేకమైన స్టాండు □ నిపుణతతో చేయబడిన ‘బేస్’ వలన బరువు తక్కువైనా స్థిరంగా నడుస్తుంది □ ఆధునికమైన ‘స్టో ఎనామెలింగ్’ మరియు ‘ఇన్‌ఫ్రా-రెడ్ బేకింగ్’ వలన ఏళ్ళ తరబడినిలిచే ఆకర్షణీయమైన కొత్త ఫినిష్ □ మీకు నచ్చే తీరుల్లో 7 పసందైన ‘2-టోన్’ రంగుల్లో లభ్యం అవుతుంది. సైజులు: డీలక్స్: 400 మి.మీ. మరియు 300 మి.మీ. ఎలిగెంట్: 400 మి.మీ.

కాని ఏడాది దాటిన తర్వాతే తెలుస్తుంది ర్యాలిఫాన్ కోసం మరికాస్త డబ్బు ఇయ్యటం తెలివిగల పనీ అని



ర్యాలిఫాన్

కాలానికి నిలుస్తుంది—ఎంతో అందంగా

ULKA-RTF-1 TEL

ర్యాలిఫాన్‌లోని వివిధ రకాలు: టేబుల్, వాల్, సీలింగ్, పెడస్టల్, పౌల్టర్, మినీ మల్టీపర్పస్ మరియు కార్ పంకాలు.

డిస్ట్రిబ్యూటర్: బెల్గె ఎంటర్‌ప్రైజెస్, 141, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

సంగ్రహ ప్రకటనలు

కావలెను

విజయవాడలో ఇంటింటికీ వెళ్లి నిత్య వాడకం వస్తువుల అమ్మకానికి అందమైన చదువుకున్న అనుభవం గల సేల్స్‌గరల్స్ తక్షణం కావలెను. దరఖాస్తు చెయ్యండి. లేదా స్వయంగా కలుసుకోండి. ఫోన్: 77839, జేపీ ఎంటర్‌ప్రైజెస్,

11—12—158, కెనాల్‌రోడ్, విజయవాడ—1.

టెండరు నోటీసు

శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానం విజయవాడ—1.

1974—75 సంవత్సరములో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామివార్ల దేవస్థానము వకు సంబంధించిన అన్నివిధముల్లైన అచ్చుపనులు, స్టేషనరీసామానులు, ఎలక్ట్రికల్ సామానులు, కొబ్బరికాయలు, వంటచెరకు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు తేది 27—3—74 సాయంకాలము 3 గం. లకు చేరునట్లుగా స్వయముగా గాని పోస్టుద్వారా గాని పంపవచ్చును. ది. 28—3—74 వ తేదీ సాయంకాలము 4 గంటలకు అప్పటికి హాజరయిన టెండరుదార్ల ఎదుట సదరు టెండర్లు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుగారిచే తెరువబడును. టెండరు షరతులు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

టెండరు ధరావత్తు రు. 200—లు (అక్షరముల రెండు వందల రూపాయలు) అచ్చు పనులకు వస్త్రతము కట్టి రశీదు పొందవలెను.

సూచిక: విజయవాడ పట్టణములోని సంస్థల నుండి వచ్చు టెండర్లు మాత్రమే స్వీకరించబడును.

P. NARASIMHA RAO,
Executive Officer,
(Assistant Commissioner,
Endowments Department).
Sri Durga Malleswaram
Warla Devastham,
16-3-74 Vijayawada-1.

గుంటూరుజిల్లా తెనాలి తాలూకా, ఈమని పంచాయతీ సమితికి 15 సింగర్ లేక మెరిట్ లేక ఉషా కుట్టుమిషన్లు సప్లయిచేయుటకు గాను, సీలువేసిన టెండర్లు ది 18.3.74 నుండి 29—3—74 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు, బ్లాకు అభివృద్ధి అధికారివారిచే తీసుకొనబడును. టెండర్లతోపాటు ధరావత్తు సొమ్ము రు. 200 —లు సమితి సాధారణ నిధులకు జమకట్టిన రశీదు పొందుపరచవలెను.

టెండర్లు అదేరోజు సాయంకాలం, 4 గంటలకు, సమితి కార్యాలయములో హాజరైన టెండరుదార్లు, లేదా వారి అధికారం పొందిన ఏజంట్లు సమక్షమున బ్లాకు, అభివృద్ధి అధికారి వారు లేక, వారిచే అనుమతి పొందిన వారిచే తెరువబడును.

టెండర్లు తీసుకొనుట లేక నిరాకరించుటకు బ్లాకు అభివృద్ధి అధికారివార్కి, సర్వహక్కులు గలవు. ఇంకా యితరవివరములు, ఆఫీసు పనిచేయట వేళలలో పొందవచ్చును.

మిషన్లు 31—3—74 లోపల సప్లయి చేయవలయును. మిషన్లు సమితి ఆఫీసు వకు టెండరుదార్లు సొంతబాధ్యతలతో చేర్చవలయును.

(Sd.) A. RAMAIAH,
Block Development Officer,
EMANI.

ప్రొద్దుటూరు పురపాలక సంఘము

1974—75 వ సంవత్సరమునకు ఈ క్రింద కనబరచిన వస్తువులను ప్రొద్దుటూరు మునిసిపాలిటి వారికి సరఫరాచేయుటకు తేది 28—3—74 సాయంత్రము 4—00 గంటలకు కాని అంతకు మునుపుగాని మునిసిపల్ కమీషనరు వారికి చేరునట్లు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. అదేరోజు సాయంత్రము 4—30 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షములో టెండర్లు తెరువబడును. టెండరు షరతులు, తదితర విషయములు ఆఫీసు పనిచేయు వేళలలో తెలుసుకొన వచ్చును. టెండరు షెడ్యూలు మునిసిపల్ ఆఫీసులో రూ. 5—లు చెల్లించి 23—3—74 తేదీ నుండి 27—3—74 తేదీ వరకు పొందవచ్చును.

వ. నెం. వస్తువు వివరము

1. 1974—75 వ సంవత్సరమునకుగాను ప్రజారోగ్య శాఖకు గాను కావలసిన కంస ర్వెంసీ ఆర్టికల్సు.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 500—
2. 1974—75 వ సం. కావలసిన మొదటి రకపు ఫినాయల్.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 100—
3. 1974—75 వ సం. కావలసిన బ్లీచింగు పౌడరు.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 100—
4. 1974—75వ సం. కావలసినపొడిసున్నం.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 100—
5. 1974—75 వ సం. కావలసిన 501 1/2 బారు లేక విరాల సబ్బులు
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 100—
6. 1974—75 వ సం. కావలసిన కల్తీలేని కొబ్బరినూనె.
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 200—
7. 1974—75 వ సం. కావలసిన ఫుడ్ సాంపిలు సామాగ్రి.
(food sample articles)
చెల్లించవలసిన డిపాజిట్టు రు. 50—

ప్రొద్దుటూరు, (సం) జె.యు. భాస్కరరావు,
తేది: 13.3.74. కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.

బహిరంగ ప్రకటన

కడప జిల్లా, పులివెందల తాలూకా, పులివెందుల టవున్, గాడిచెర్ల వారి వీధిలోవుండే మైనరు వేంపల్లి వెంకట నారాయణ, తండ్రి మరియు గార్డియన్ అగు వేంపల్లె వెంకట రామయ్య ప్రకటించు బహిరంగ నోటీసు.

సదరుజిల్లా, సదరు టవున్‌లో రెండవవార్డు నందు నివసించుచున్న కొంగనపల్లె కొండయ్య కుమారుడు నారాయణ తనకు పుత్రసంతానం లేనందున ద్వితీయ పుత్రిక అచ్చమ్మకుమారుడగు వెంకటనారాయణకు క్రింద వివరించిన షెడ్యూలు దాఖలా ఆస్తిని తన మనఃపూర్వకముగా రాజీనా దాన సెటిల్‌మెంట్ దస్తావేజు 27—12—71 తేదీన వ్రాయించి యున్నాడు. సదరు దస్తావేజు కడప జిల్లా రిజిస్ట్రారు గారి ఆఫీసులో నెం. 5710 ఆఫ్ 1971 నందు రిజిష్టరు చేయించియున్నాడు.

ఈదస్తావేజు షెడ్యూలు దాఖలా ఆస్తిని యెవరికిని విక్రయం చేయుటగాని లేక మరే విధముగా అన్యా క్రాంతములు చేయుటకు హక్కులేదు. అట్లువర్తైనా చేసిన యెడల లేక వారివల్ల పొందు విక్రయము వగైరా ట్రాన్స్‌ఫర్లు చట్టవిరుద్ధము మైనరు వెంకటనారాయణ యొక్క హక్కులను బాధించవు. అట్లు జరిగిన యెడల మైనరు వెంకట నారాయణ తరఫు తేబోవు వ్యాజ్యపు ఖర్చులు మైనరుకు కలుగునష్టము వగైరాలకుజవాబుదారు అగుదురు.

షెడ్యూలు.

కడపజిల్లా, పులివెందుల సబ్ డివిజన్, పులివెందుల గ్రామము పొలములోని పెద్ద కాల్వఆధారము, తరిజిరాయితీ. నెం.4223 యం. 59 సెంట్లు, 5—19 పి 0—238 హెక్టార్లు యాభై తొమ్మిది సెంట్లు పూర

తండ్రి మరియు గార్డియన్,
పులివెందుల.
20.2.74.

టెండరు నోటీసు

ఆఫీసు ఆఫ్ ది గ్రామ పంచాయతీ, సడకుదురు, కాకినాడ తాలుకా, తూ.గో.జిల్లా.

తూర్పుగోదావరి జిల్లా, కాకినాడ తాలూకా సడకుదురు గ్రామపంచాయతీకి ఈ దిగువ నుదహరించిన పనులు చేయుటకు సీలువేసిన టెండర్లు కార్యనిర్వాహక అధికారికిగాని వారి అధికారము పొందిన మరియొకరికి గాని ది. 26.3.74 తేదీ మంగళవారం సాయంత్రం నాల్గు గంటలు వరకు దాఖలు చేసుకొనబడును. మరియు రు. 100కి రు. 5—లు చొప్పున ఇనీషియల్ డిపాజిట్టు చెల్లించి రశీదుతో సహా దాఖలు చేయవలెను. అదేరోజు సాయంత్రం 4.30ని. టెండరుదారుల సమక్షమున తెరువబడును. డిపాజిట్టు లేని టెండర్లు ఆమోదింపబడవు. మిగిలిన వివరములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

1. సమితి అప్పర్ ప్రైమరీ స్కూలు నుండి రాలుబయలు క్రాటిన్ వరకు గ్రావెలు రోడ్డు వేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1350—
2. బ్రాహ్మణవీధి రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1900—
3. రాములవారి గుడి నుండి మెయిన్‌వీధికి రోడ్లునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1250—
4. నారాయ్యగారి వీధి రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1500—
5. హరిజనుల క్రాటిన్ నుండి హరిజనుల నూతివరకు గల రోడ్డునకు మెటలింగ చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 900—
6. సడకుదురు గ్రామములో హరిజనుల నూతి నుండి ఆదిఆంధ్రుల నూతి వరకు గల రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1350—
7. మహాలక్ష్మమ్మపేటలో చిటిమిరెడ్డి అప్పలస్వామి గారి ఇంటినుండి శింగంపల్లి అప్పన్నగారి ఇంటివరకు గల రోడ్డు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 410—
8. గురజనాపల్లి రోడ్డు నుండి శింగంపల్లి మహాలక్ష్మి గారి ఇంటివరకు గల అడ్డు రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1850—
9. మహాలక్ష్మమ్మపేటలో శింగంపల్లె సింహాచలం గారి వీధికి గల రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 825—
10. సడకుదురు గ్రామములో మహాలక్ష్మమ్మ పేటలో బండారువారి వీధికి గల రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1500—
11. సడకుదురు గ్రామములో మహాలక్ష్మమ్మ పేటలో గుల్లిపల్లి వారి వీధికి గల రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1500—
12. మహాలక్ష్మమ్మపేటలో సామిరెడ్డి వారి వీధికి గల రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1500—
13. మహాలక్ష్మమ్మపేటలో చిప్పురుపల్లి వారి వీధికి గల రోడ్డునకు మెటలింగు చేయుట
ఎస్టిమేటు మొత్తం రు. 1500—
14. మహాలక్ష్మమ్మపేటలో బర్లవారి వీధికి గల రోడ్డునకు మెటలింగు చేయుట.
ఎస్టిమేటు మొత్తం రు. 1500—

ది.28.2.74 గుల్లిపల్లి, రామారావు, సడకుదురు. సర్పంచ్.

ఏజంట్లు కావలెను

తగిన జీతములు లేక కమీషన్‌పై ఆంధ్రప్రదేశ్ అన్ని పట్టణములు, గ్రామాలలో ఆయుర్వేద మందులు టానిక్‌లు అమ్ముటకు ఏజెంట్లు కావలెను. వివరములకు స్వంత చిరునామాకల కవరుతో బాక్స్ నెం. 3275, ఆంధ్రప్రభ, విజయవాడ—3 కు వ్రాయండి.

ప్రకటన

మోడీవారి ఎగుమతి ప్రామాణ్యంగల వర్కుషాపు (లేతులు, డ్రిల్లింగులు, వెల్డింగ్ ట్రాన్ ఫార్మర్లు, గ్రైండర్లు ఎస్. షేపర్స్, స్లైట్రెస్డ్) ప్రింటింగు ప్రెస్‌లు, సామిల్లు మెషినులు కొనండి. దక్షిణాదిని వేరొదిగా మెషిన్లుపనిచేస్తున్నవి. అయిదేళ్లు గ్యారంటీ. అతితక్కువధర. వందలాదిగా మెషిన్లు అప్పటి కప్పుడు లభించును. 28/బి/2పోస్టాఫీసువీధి, మద్రాసు—1 లోని షోరూమ్‌ను దర్శించి మీ అంతవీరారు సంతృప్తిచెందండి. వాయిదా పద్ధతి కొనుగోలు సౌకర్యాలు కూడా కలవు.

ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటు
టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ

వేలం ప్రకటన

మెస్సర్స్ శ్రీ వేంకటేశ్వర ఫెర్రీ కంపెనీ రాజమండ్రి వారి నుండి ఇన్‌కమ్ టాక్సు బకాయి రాబట్టుటకు సదరు ఫర్మ్‌లోని పార్ట్‌నరు శ్రీ ద్వారంపూడి లక్ష్మణారెడ్డి, రామకోట వారికి చెందిన ఈ దిగువషెడ్యూలు స్థిరాస్తులు 30—3—1974 వ. 2.00 గంటలకు కాకినాడ గ్రామములో గాంధి నగరం, టాక్సు రికవరీస్క్వాడ్ ఆఫీసువద్ద ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సు రికవరీ స్క్వాడ్, కాకినాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

1. తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా, పులగుర్త శివారు రామకోట గ్రామంలో గల ఈ దిగువ స్థిరాస్తులు.
1.5—22 నెంబరు గల పెంకుటిల్లు.
2.5—24 నెంబరు గల డాబా పెంకుటిల్లు.
2. తూర్పు గోదావరి జిల్లా రాజమండ్రి తాలూకా కడియము గ్రామంలో గల 224 చ. గ. ల అనగా 187.5 చ. మీ. ల ఖాళీస్థలము.

సరిహద్దులు:
తూ: రాజవీధి.
ప: కో ఆపరేటివ్ బ్యాంకు.
ఉ: శ్రీ దొంతరాజు శ్రీరామ నరసింహారావుగారి ఇల్లు.
ద: శ్రీ చల్లా వెంకట సుబ్రహ్మణ్యం గారి ఇల్లు.

వేలం షరతులు, వివరములు ఇన్‌కమ్ టాక్సు ఇన్‌స్పెక్టర్, టాక్సు రికవరీస్క్వాడ్, కాకినాడ టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ వారినుండి పొందవచ్చును.

(సం) ఎ. సుబ్బారావు,
విజయవాడ, టాక్సు రికవరీ ఆఫీసరు,
తేదీ: 25—2—74. విజయవాడ.

ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటు
టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ

వేలం ప్రకటన

మెస్సర్స్ శ్రీ వేంకటేశ్వర ఫెర్రీ కంపెనీ, రాజమండ్రి వారినుండి ఇన్‌కమ్‌టాక్సు బకాయి రాబట్టుటకుగాను సదరు ఫరములో పార్ట్‌నర, అయిన శ్రీ నల్లమిల్లి రామమోహనరెడ్డి, అను పర్టీవారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తి 30—3—1974 ఉదయం 11—00 గం. లకు కాకినాడ గ్రామములో గాంధినగరం, టాక్సు రికవరీస్క్వాడ్, ఆఫీసు వద్ద, ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సు రికవరీస్క్వాడ్, కాకినాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా అనపర్తి గ్రామములో గల ఈ దిగువ పేర్కొనబడిన జిరాయితీ పల్లపు భూమి.

ఆర్. ఎస్. నెం. విస్తీర్ణము.
ఎ — సెం.
235 పూరా 4—34 లో తూర్పు వైపు యు. 1—44 2/3 ట్లు (అనగా 0.58 హెక్టార్లు).

సరిహద్దులు:
తూ: చమారి యీనాం.
ప: నల్లమిల్లి అప్పారెడ్డిగారి భూమి.
ఉ: కొవ్వూరి సంగిరెడ్డిగారి భూమి
ద: సర్కారుపుంతకొంత, సాపర్లకోట కాలువ రోడ్డు

వేలం షరతులు / వివరములు వలయు గోరువారు ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సు రికవరీ స్క్వాడ్, కాకినాడ/టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ వారినుండి పొందవచ్చును.

(సం) ఎ. సుబ్బారావు,
విజయవాడ, టాక్సు రికవరీ ఆఫీసరు,
తేదీ: 25—2—74. విజయవాడ.

ఆంధ్రప్రదేశ్‌లో సూపర్‌థర్మల్ కేంద్రం

ఏర్పాటుకు పారిశ్రామిక వాణిజ్య మండలుల సమాఖ్య విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 18 : ఆంధ్రప్రదేశ్‌లోని బొగ్గుగనుల ప్రాంతంలో 2000 లేక 3000 మెగావాట్ల శక్తిగల సూపర్ థర్మల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం సర్వవిధాలా శ్రేయస్కరమని, రాష్ట్ర వాణిజ్య, పారిశ్రామిక మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి. వి. సీతారామస్వామి కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.

ప్రణాళికా మంత్రి శ్రీ డి. పి. ధర్‌కు, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్‌కు ఆయన యీమేరకు లేఖలు వ్రాశారు.

అనేక కారణాలవల్ల ప్రతి సంవత్సరం విద్యుత్ కొరత సమస్యను ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్‌లోని బొగ్గుగనుల ప్రాంతంలో కేంద్రం ఏర్పాటు చేయదలచిన సూపర్ థర్మల్ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం మంచిదని ఆయన స్పష్టం చేశారు.

స్వేచ్ఛా జీవి

“ మన దేశంలో ఆకలి కడుపులు, నిరుద్యోగులు వున్నంతవరకు తృప్తిగా భుజించడానికి మనం సిగ్గుపడాలి” — గాంధిజీ. అవును బాపూజీ కలలుగన్న రామరాజ్యం ఎక్కడుంది? ఉచితవివరాలకు:
పి. బి. నెం. 1588,
సికింద్రాబాద్—500003.

సంగ్రహ ప్రకటనలు

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్, వ్యాపారము, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ వగైరామీద అభివృద్ధి నిమిత్తము ఇరువది ఐదువేల రూపాయల నుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY, 101, C P. Tank Road, Ist Flour, Bombay-4

ప్రకటన

పునర్జన్మ

మరో జన్మ వుందా..? అయితే ఈ జీవితం పూర్వకర్మల శిక్షయా? సత్యా సత్యములు ఉచితముగా తెలుసుకొనుటకు—
పి. బి. 1588,
సికింద్రాబాద్. 500003.

సవరణ

ది. 18.3.74న 3వ పేజీ 3వ కాలంలో శ్రీ నేరెళ్ల రఘునాథరావుగారు లేటు మొగిలి నీడు అనసూయమ్మ గారి ఇల్లు, ఖాళీస్థలం కొనుగోలు ప్రకటనలో అభ్యంతరములున్న వారు నెల రోజులలోగా పైవారికి తెలియ చేయవలసియున్నదని గమనించ ప్రార్థన.

VOLTAS

పుష్కలమైన శక్తి
పుష్కలమైన పంటలు

వోటా
ఎలెక్ట్రిక్ పంప్‌సెట్‌తో

- బాగుగా, ఎన్నో గంటల కాలము పనిచేసేలా తయారుచేయబడినది.
- దిట్టముగా ఉంటుంది, ధక్కాముక్కీలతో తట్టుకొంటుంది, మరియు పొదుపైనది.
- నిమిషమునకు 451నుంచి 3825 లీటర్ల నీటిని సరఫరాచేయగలదు.

వాల్టాస్—పుష్కలమైన, నాణ్యమైన పంటలు పండించుకొనుటలో వ్యవసాయదారులకు సహాయపడుతోంది.



వాల్టాస్ వారి మరియు వారి దేశమంతటా గల డీలర్ల నమ్మకమైన అమ్మకము తరువాత సర్వీసు లభిస్తుంది.

ఏకైక డిస్ట్రిబ్యూటర్లు :
వాల్టాస్ లిమిటెడ్
అగ్రో-ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్ డివిజన్
87/డి రాష్ట్రపతిరోడ్, సికిందరాబాద్.

డీలర్లు :
ఆటో డీసెల్ వర్క్స్ తాడేపల్లిగూడెం — శ్రీ గోపాల్ ఆటో సర్వీసెస్, వల్లభాయ్ వీధి, కాకినాడ—1 — గారపాటి గరాజ్ (1959), గాంధినగర్, విజయవాడ—3 బాలాజీ ఏజెన్సీస్ అండ్ ఇండస్ట్రీస్, స్టోన్ హవుస్‌పేట, నెల్లూరు—2, - మదురై మోటార్స్, బి—1—59/60 బషీర్‌బాగ్, హైదరాబాద్—1.

కుటుంబము అంతటికీ

ఫోస్‌ఫోమిన్

వల్ల ఆరోగ్యము కలుగును



ఫోస్‌ఫోమిన్
బి కాంప్లెక్స్ విటమిన్లు మరియు మల్టిపల్ గ్లిసరోఫాస్ఫేట్లు గలది

- శక్తిని పెంపొందించును
- ఆకలిని అధికము చేయును
- సహన శక్తిని హెచ్చించును
- శరీరము యొక్క రోగనిరోధక శక్తిని ఎక్కువచేయును.

ఫోస్‌ఫోమిన్...
ఆకుపచ్చని పండ్ల రుచిగల విటమిన్ టానిక్

SQUIBB SARABHAI CHEMICALS

Shilpi HPMA 7/72 Tel

ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటు
టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ.

వేలం ప్రకటన

శ్రీ కర్రి రామచంద్రారెడ్డి పార్టనరు, మెస్సర్స్ శ్రీ వేంకటేశ్వర ఫెర్రీ కంపెనీ, రాజమండ్రి వారినుండి ఇన్‌కమ్‌టాక్సు బకాయి రాబట్టుటకుగాను సదరు ఆసామికి చెందిన ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తులు 30—3—74 మధ్యాహ్నం 4 గం. లకు కాకినాడ గ్రామంలో గాంధినగరం, టాక్సు రికవరీస్క్వాడ్ ఆఫీసువద్ద, ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టర్, టాక్సు రికవరీస్క్వాడ్, కాకినాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం తాలూకా సోమేశ్వరం గ్రామంలో గల ఈ దిగువ స్థిరాస్తులు.

1. (అసెస్మెంటు నెం. 255—256 రు) డోరు నెం. 3—19 గల పెంకుటిల్లు గాదెలులో అవిభక్తపు జాయింటు అర్ధభాగము.
2. ఈ దిగువ పేర్కొనబడిన జిరాయితీ పల్లపుభూమి.

వరుస నెం.	రివిజనుసర్వే నెం.	పూరాపరిమితం ఎ — సెం.	వైపు	వేలంవేయబడు ఎ — సెం.	పరిమితం హెక్టార్లు.
1.	267/5	0—73	తూర్పు	0—27	0.108
2.	267/7	0—06	తూర్పు	0—02	0.008
3.	267/8	0—97	తూర్పు	0—38	0.152
				0—67	0—268

వేలం షరతులు, వివరములు ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టరు, టాక్సు రికవరీస్క్వాడ్ కాకినాడ/టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ వారినుండి పొందవచ్చును.

విజయవాడ-2, (సం) ఎ. సుబ్బారావు,
తేదీ : 25-2-74. విజయవాడ,

భీమునిపట్టణం మునిసిపాలిటీ

ప్రకటన

ఇందుమూలంగా యావన్మందికి తెలియజేయడ మేమనగా ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ చట్టమునందలి 81, 83 సెక్షనుల ప్రకారం, భీమునిపట్నం మున్సిపల్ కౌన్సిలు వారు తే 18—2—'74 దీ గల ఆంధ్రప్రభ దినపత్రికలో ప్రకటించిన ఇండ్లపన్నుల రేట్లను తే. 1—4—1974దీ నుండి విధించు విషయమై చేసిన ప్రకటనపై ఎట్టి ఆక్షేపణలు నిర్ణీతకాలములో మునిసిపల్ ఆఫీసుకు చేరనందున భీమునిపట్నం మున్సిపల్ కౌన్సిలు వారు తేదీ. 28.2.'74దీ తీర్మానము నెం. 119 రులోగల ఈ దిగువ కనబరచిన రేట్లు తే 1.4.'74 దీ నుండి అమలులోనికి వచ్చునట్లు తీర్మానించియున్నారు.

పన్ను వివరము.	ప్రస్తుతమున్న రేట్లు సం. పు. అద్దె విలువపై అర్థ సం. నకు.	1—4—1974 నుండి సం. పు. అద్దెవిలువపై అర్థ సం. నకు పన్ను రేట్లు.
1. సాధారణ పనులకు.	5%	5%
2. పాయిఖానా వగైరా పారిశుద్ధ్య పనులకు.	1%	2%
3. విద్యుచ్ఛక్తి పనులకు.	3%	3%
4. మంచినీటి సరఫరా పనులకు.	½%	3½%
5. మురికినీటి కాలువ పనులకు.	½%	½%
6. విద్యాపన్ను	27% ఆస్తిపన్ను పై సర్‌ఛార్జిగా విధింపబడినది.	2½%

డి. జయరాం శెట్టి. బి. ఎ.,
పురపాలక సంఘం, భీమునిపట్నం, మున్సిపల్ కమీషనరు మరియు
4—3—1974. స్పెషలాఫీసరు.

శక్తివంతముగా
నిశ్శబ్దముగా పనిచేయునది!

బెడ్ రూమ్‌లోగాని, మీ డ్రాయింగ్ రూమ్‌లోగాని ఎక్కడైనా, ఆల్‌మొనార్డ్ వారి 'ఫ్లెక్' పెడస్టల్ ఫ్యాన్ ఇంట్లో ఉన్నంత సౌకర్యంగా ఉంటుంది. దానిని ఒకసారి ప్రయత్నించి చూసి తేడాను గమనించండి.

ఇది శీఘ్రంగా, చక్కగా, చాలా విశాలమైన స్థలములకు చల్లదనము నిస్తుంది. సున్నితమైన, కంటి కింపైన, వీలుగా నుంచబడిన కంట్రోల్ పేనల్ మరియు అద్భుతమైన ఆల్‌మొనార్డ్ నాణ్యత మీరు దానిని ఠీవిగా కొనగల్గిన ఆశ్చర్యకరమైన పెడస్టల్ ఫ్యానగా చేయుచున్నవి. ఈ వేళే దాని చల్లదనమును అనుభవించండి.

శక్తివంతమైన, శబ్దము లేని, మోటార్ :
విద్యుచ్ఛక్తి వాడకమును, ఖర్చును తగ్గించి, మిక్కిలి నాణ్యము కలది.

సరిసమానమైన, ఎట్టి వంకరలు హెచ్చుతగ్గులు లేని బ్లేడ్స్ :
అతి తక్కువ శబ్దముతో, ఎక్కువ చల్లదనము నిచ్చు శక్తి కలది.

రక్షణ చట్రం :
చూడటానికి ఎంతో బాగుంటుంది కూడా!

మామూలు పద్ధతులలోనే తయారు చేయబడినది :
ఆసిలేటింగ్ యంత్ర వ్యవస్థలో విశిష్టమైనది.

అనుకూలముగా ఉంచబడిన కంట్రోల్ పేనల్ :
వేలి త్రిక్కుతో అతి తేలికగా నొక్కటానికి వీలుగా ఉంటుంది.

ఒక ప్రత్యేకమైన "ఫ్లోటింగ్" మెకానిజమ్:
వల్ల, శ్రమ లేకుండా, ఒక నమ్మకమైన లాకింగ్ పద్ధతితో కావలసిన విధంగా ఎత్తును సరిచేసుకొనవచ్చును.

హెవీ పెడస్టల్ :
అధిక స్థిరత్వముకు కేంద్రీయ బరువు సున్నితంగా అందమైనది:
కంటి కింపైన రంగులలో పొందికగా చేయబడిన డిజైన్.



5 సంవత్సరముల గ్యారంటీ కొన్న తర్వాత సర్వీస్ ఏమీ సమస్య కాదు.

అన్ని ప్రముఖ ఎలెక్ట్రికల్ స్టోర్స్ వద్ద లభించును

ఆల్వొనార్డ్
పొటీలేని శ్రేష్ఠత

ఆల్వొనార్డ్
ప్రయివేట్ లిమిటెడ్
ఆఫీసు: సాకి-విహార్ రోడ్, సాకి-నాకా, బొంబాయి-72ఏ ఎస్
టెలిఫోన్ : 581650.584603
టెలిగ్రాం : స్లిక్

NAC-217-TEL.

ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంట్
టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ.

వేలం ప్రకటన

మెస్సర్ శ్రీ వెంకటేశ్వర ఫెర్రీకంపెనీ రాజమండ్రివారి నుండి ఇన్‌కమ్‌టాక్సు బకాయి రాబట్టుటకుగాను సదరు ఫరములో పార్ట్‌నర్ అయిన శ్రీ గొందేశి అప్పలరెడ్డి, రాజమండ్రి వార్కి చెందిన ఈ దిగువ షెడ్యూలు స్థిరాస్తులు 29—3—74 ఉదయం 11—00 గంటలకు రాజమండ్రి ఆల్కాట్ గార్డెన్స్ గొందేశి వారి వీధిలో 2—11—24 నెం. ఇంటివద్ద ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్, టాక్స్ రికవరీస్క్వాడ్, కాకినాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

రాజమండ్రి గ్రామములో ఆల్కాట్ గార్డెన్స్‌లో గల స్థిరాస్తులు.

వరుస నెం.	వీధిపేరు.	పాత డోరు నెం./ కొత్త డోర్ నెం.	వివరము.
1.)	వినాయక వీధి.	2/45/4—21—11	పెంకుటిల్లు
2.)	గుడ్లవారి వీధి.	1/386/2—12—9	పెంకుటిల్లు
3.)	గొందేశి వారి వీధి.	1/402—జ/2—11—9	పెంకుటిల్లు
4.)	గొందేశి వారి వీధి.	1/405 2—11—24	డాబా యిల్లు
5.)	కన్నమ్మ గుడి వీధి.	1/428—ఎ/2—7—18	పూరిల్లు
6.)	గొందేశి వారి వీధి.	1/402—క/2—11—20	డాబా యిల్లు
7.)	గొందేశి వారి వీధి.	1/402—ఎ/2—11—19	పెంకుటి కారుషెడ, ఖాళీ స్థలము — (53'×22' అనగా 108.4 చ. మీ.)
8.)	గుడ్లవారి వీధి.	టి. ఎస్. నెం. 940	ఖాళీ స్థలము — (40'×37' అనగా 137.7 చ. మీ.)

వేలం షరతులు, వివరములు వలయు గోరువారు ఇన్‌కమ్‌టాక్స్ ఇన్‌స్పెక్టర్, టాక్స్ రికవరీ స్క్వాడ్, కాకినాడ/టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ వారి నుండి పొందవచ్చును.

(సం.) ఎ. సుబ్బారావు,
విజయవాడ—2, టాక్సు రికవరీ ఆఫీసరు,
తేదీ. 25—2—'74. విజయవాడ.

చెవిటివారికి శుభవార్త!

మీ వినికిడి సాధనం అప్పటి కప్పుడు బాగుచేసి యివ్వబడుతుంది. మాట స్పష్టంగా వినిపించి, గంట వినికిడికి బ్యాటరీ ఖర్చు 2 పైసలే అయ్యే మా 5 ట్రాన్సిస్టర్ వినికిడి సాధనాలు ఉచితంగా ప్రదర్శించబడతాయి.

మా సర్వీస్ ఇంజనీర్‌ను క్రిందిచోట స్వయంగా కలుసుకోండి.

అనంతపూర్: విశాల్ లాడ్జి, బస్‌స్టాండ్ ఎదుట. 1974 మార్చి 20, 21 తేదీలు.

కర్నూలు: వెంకటేశ్వర లాడ్జి, పోర్చ్, బస్‌స్టాండ్ దగ్గర. 1974 మార్చి 22, 23 తేదీలు.

హైదరాబాద్: నియో మైసూర్ కేఫ్, నాంపల్లి రైల్వే స్టేషన్ రోడ్. 1974 మార్చి 24, 25, 26 తేదీలు.

విచారించి ఆసంప్రదింపు మధ్యాహ్నం 12—00 గంటల వరకు మాత్రమే.

మాడరన్ రేడియో కంపెనీ (స్థాపితం: 1946)
మద్రాసు-600010

సంపూర్ణ ఉత్తరదేశ యాత్రల పూర్తి వివరములకు:

సీతారామ యాత్రా స్పెషల్

తిరుపతి (ఏ. పి.)

ఫోన్: 2209

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధమైన ఫిలిం వారపత్రిక

బెల్లం రవాణాకు మూతపున్న వ్యాగెన్ల ఆవశ్యకత

అనకాపల్లిలో రు. 6 కోట్లు విలువగల పదుకు నిల్వలు వున్నట్లు పరకసభ ప్రతినిధి విజప్తి

హైదరాబాద్, మార్చి 18: ఇతర రాష్ట్రాలకు ఎగుమతి అయేందుకు గాను విశాఖపట్నం జిల్లా అనకాపల్లిలో పేరుకుపోయిన 15,000 బెల్లపు దిమ్మలను త్వరగా రవాణా చేయడానికి అవసరమైన వ్యాగన్లను సరఫరాచేసేందుకు దక్షిణ మధ్య రైల్వే అధికారులపై — రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవలసిన ఆవశ్యకతనుగూర్చి అనకాపల్లి వర్తక సంఘ కార్యవర్గ సభ్యుడు శ్రీ వి. ఉమామహేశ్వరరావు ఇక్కడ విజ్ఞప్తి చేశారు. ఈ బెల్లం దిమ్మల విలువ రు. 6 కోట్లు ఉంటుంది.

ఆయన ఇక్కడ ముఖ్యమంత్రి ప్రైవేటు కార్యదర్శి శ్రీ కృష్ణస్వామిరావుసాహెబ్‌తోనూ, సికిందరాబాద్‌లోని దక్షిణ మధ్య రైల్వే అధికారులతోనూ చర్చలు జరిపారు.

ఆంధ్రప్రభ ప్రతినిధితో మాట్లాడుతూ, మూతపున్న వ్యాగన్లను సరఫరా చేయవలసినదిగా వర్తకులు కోరిన కోర్కెను రైల్వే అధికార్లు అంగీకరించేటట్లు కనిపించడంలేదనీ మూతలేని వ్యాగన్లలో బెల్లం రవాణా చేయడానికివర్తకులు అంగీకరించే స్థితిలో లేదని అందులో చాలా వ్యయ ప్రయాసలు కలవనీ ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం రైల్వే అధికారులు మూత వున్న వ్యాగెన్లు ఇచ్చేటట్లు చూడాలి లేదా — ఇన్సూరెన్సు రిస్కు భరించేవిధంగా ధ్రువపత్రం అయినా కనీసం ఇవ్వాలి అని శ్రీ ఉమామహేశ్వరరావు అన్నారు.

రాజమండ్రిలో దొంగ వసువుల స్వాధీనం

పోలీసు, కస్టమ్స్ శాఖల దాడులు

రాజమండ్రి, మార్చి 18 రాజమండ్రిలో మార్చి 16 వ తేదీన అసిస్టెంట్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ జస్పాల్ సింగు, సెంట్రల్ ఎక్సైజు, కస్టమ్స్‌శాఖ సూపరింటెండెంట్ శ్రీ బి. వి. జగన్నాథరావులు హఠాత్తుగా దాడులుజరిపి రు. 4,174 ల విలువగల దొంగ రిస్టువాచీలు, ట్రాన్సిస్టరు రేడియోలు, టెరికాటన్ షర్టుల ముక్కలు స్వాధీనపర్చుకున్నారు. మరొక దాడిలో వార రు. 4,700 ల విలువగల టెరికాట్ బ్లౌజులు, ప్యాంట్‌ముక్కలు, చీరెలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా యిద్దరిని కస్టడీలోకి తీసుకున్నారు. వారిపై కేసులు నమోదు చేశారు.

మూలశంకకు త్వరగా నమ్మకమైన హెడన్‌సా విరేపనముతో చికిత్సను పొందండి — శస్త్రచికిత్స అవసరములేదు!

Bensons-2141-TEL

తెల్లమచ్చలు

సేమం గొప్పగా చెప్పుకోవడములేదు. మా ఆయుర్వేదమందు "శ్వేత మోచన్" 3 రోజులలో రంగుమార్చి కొద్ది రోజులలో తెల్ల మచ్చలను తొలగించును. వేలాది మంది ప్రశంసించారు. ప్రచారానికి ఒక ఔన్సుమందు ఉచితముగా పంపుతాము.

ELEGANT TREATMENT CENTRE, P.O. Katrisarai. (GAYA).

S. R. R. & C. V. R. GOVT. COLLEGE, Vijayawada-4.

వేలం ప్రకటన

ఈ కళాశాల యందలి సైకిలు స్టాండు కంట్రాక్టు పద్ధతిని 1—4—74 నుండి 31—3—1976 వరకు అనగా రెండు సంవత్సరముల కాలము నడుపుకొను హక్కును సవరించిన తేదీ ప్రకారం అనగా 21.3.1974 తేదీన 4 గంటలకు కాలేజీ ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. వేలము పాటలోని షరతులు కాలేజీ ఆఫీసు పనిచేయు వేళలలోవచ్చి స్వయముగా తెలుసుకొనవలెను. షరతులనకు అంగీకరించిన వారు పాటలో పాల్గొనదలచిన వారు 100 (నూరు రూపాయలు) ధరావతు ముందుగా చెల్లించి పాల్గొనవలయును.

(Sd) P. ROSAYYA, Principal.

పేటెంట్ నోటీసు

మా క్లయింట్లు:—
టాప్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్.,
సుందర్ మహల్—141, మెరైన్ డ్రైవ్, బొంబాయి—400020
అండ్ 53/57, లక్ష్మి ఇన్‌స్యూరెన్స్ బిల్డింగ్, సర్ పి. ఎం. రోడ్, బొంబాయి—400001.

'ప్రెషర్ వెసెల్స్‌లో లేదా వాటికి సంబంధించిన అభివృద్ధి పనుల'కు 1966 వ సం. పేటెంట్ నెం. 101597 కు యజమానులు, రిజిస్టర్డ్ ప్రొప్రయిటర్లు అని దీనికి సంబంధించిన వారి కందరికీ యిందుమూలంగా నోటీసు యివ్వబడుతున్నది.

ఈ పేటెంట్‌లో మూడు ఫంక్షనల్ అసెంబ్లీలు చేరివున్నాయి. (1) ఫ్యూయెల్ ట్యాంక్ ప్రెషర్ క్రింద లిక్విడ్ పెట్రోలియం గ్యాస్‌తో ముందుగా నింపబడుతుంది. దీనిలోని ప్రత్యేకత ఏమంటే స్వతంత్రంగా పనిచేస్తుంది. విడదీయడానికి వీలుండి తిరిగి తిరిగినింపడానికి వీలైనకార్ట్రిడ్జి—టైపు కంటెయినర్‌గాపనిచేస్తుంది. (2) బర్నర్‌అసెంబ్లీఒక కొనను మూడి వుంటిది ఏర్పాటు చెయ్యబడివుంది. బర్నర్ అసెంబ్లీ ఫ్యూయెల్‌కార్ట్రిడ్జి పైన అమర్చినపుడు లేదా అనుసంధించబడినప్పుడు మూదిపంటిసాధనంకార్ట్రిడ్జి—వాల్వు తెరుచుకొనేటట్లుచేస్తుంది గాస్‌ను అదే రూపంలో ప్యాసేజీలద్వారాను ఫ్లేమ్ కంట్రోల్ వాల్వుద్వారాను ఎయిర్ ఇన్—లెట్ హోల్‌ద్వారా ఫ్లేమ్ స్ప్రెడర్ చేరునట్లు పంపుతుంది. (3) బర్నర్ అసెంబ్లీపై దానికి అలంబనగా బిగించబడిన ఒక యుటెన్సిల్.

సదరు ఇండియన్ పేటెంట్ హక్కులుంటులకు, వారిఏజంట్లకు లేదా లైసెన్సీలకువేరెవరైనా పై పేటెంట్‌కు సంబంధించిన ఇన్వెన్షన్ నిర్మాణం ఉపయోగం, విక్రయం, పంపిణీలు ఇండియాలో కొనసాగించుకొనే అధికారమున్నది.

ఏ వ్యక్తి అయినా లేదా ఫరం అయినా సదరు పేటెంట్ నెం.101597 కు లోబడిన పరిధిలో స్టవ్‌లను దిగుమతిచేసినా, ఉత్పత్తిచేసినా, తయారుచేసినా లేక అమ్మినా, లేక అమ్మకానికి పెట్టినా చట్టరీత్యా చర్యలు తీసుకొనబడి, నష్టపరిహారం, ఖర్చులు రాబట్టుకొనబడునవి ప్రజలు, వ్యాపారస్థులు యిందుమూలంగా హెచ్చరించబడుతున్నారు.

1974 ఫిబ్రవరి 21 వతేదీ.

దేవన్ ఇంద్రకుమార్ అండ్ కో.,
పేటెంట్ అండ్ ట్రేడ్‌మార్క్స్ అటార్నీలు,
58—గ్రేట్ వెస్ట్రన్ బిల్డింగ్,
లేక్‌హౌస్ లేన్, ఫోర్ట్,
బొంబాయి—400001, టెలిఫోన్: 254506.

కోళ్ళు, పశుగణములు అధిక ఉత్పాదన శక్తి పొందేందుకు... లక్ష్మీ కోళ్ళ మేత మరియు పశుగ్రాసములు

మీ పశుసంపదకు సరియైన గ్రాసమును సమకూర్చుస్తే వాటినుండి అత్యధిక లాభాలను ఆర్జించే అవకాశముంది. సరియైన గ్రాసము మీ ఆవులు, గేదెలయొక్క ఆరోగ్యాభివృద్ధికి, అధిక పాల ఉత్పత్తికి మరియు ఎద్దులు అధిక బలంతో పనిచేసేందుకు దోహదం చేస్తుంది. అది కోళ్ళ పెంపకంలో, ఎక్కువగా గుడ్లు ఉత్పత్తి చేసేందుకు, బలమైన, మేలు రకపు కోడిపిల్లల ఉత్పాదనకు తోడ్పడుతుంది. వీటన్నిటి ఫలితంగా మీకు అధిక లాభాలు.

ఈ ఫలితాలను పూర్తిగా సాధించేందుకు లక్ష్మీ పశుగ్రాసము మరియు కోళ్ళ మేత మీకు సాయపడుతుంది. మీ యొక్క పశు సంపదకు పరిశోధన ద్వారా సాధించబడిన సంపూర్ణ పోషకాహారాన్ని తక్కువ ఖర్చుతో సమకూర్చేందుకు లక్ష్మీ పశుగ్రాసములు ప్రత్యేకముగా తయారుచేయబడ్డాయి. ఉచితంగా లభించే మా వివరణాత్మక పుస్తకం కొరకు నేడే వ్రాయండి.

LAXMI లక్ష్మీ పౌల్ట్రీ & క్యాటిల్ ఫీడ్స్
జమ్నాదాస్ మాధవ్‌జీ అండ్ కంపెనీ (ఏనిమల్ ఫీడ్స్ డివిజన్)
హెడ్ ఆఫీస్: జమ్నా హౌస్, నథాలాల్ డి. పారిఖ్ మార్గ్, బొంబాయి-400 001 టెలిఫోన్: 214211
ఫ్యాక్టరీలు: ఎం. ఐ. డి. సి. ఎస్టేట్, మన్‌పాడా రోడ్, డోంబివిలి, జిల్లా థాణా
విజయవాడ: పి. ఎ. కిస్త్నా సిమెంట్ వర్క్స్, న్యూ విజయవాడ (ఆం. ప్ర.)
టెలిఫోన్ నం.: 77241, 76936 గ్రామ్స్: LAXMIFEEDS

సంగారెడ్డిలో సహకార వసతివాడకు శంకుస్థాపన

హైదరాబాద్, మార్చి 18:-మెదక్‌జిల్లా సంగారెడ్డిలో గవర్నమెంటు నాలుగవతరగతి ఉద్యోగులకై నిర్మించ దలచిన సహకార గృహ వసతి వాడకు సహకార శాఖమంత్రి శ్రీ బత్తినసుబ్బారావుపెన్నసాయంత్రం శంకుస్థాపన చేశారు. 110 గృహాలు నిర్మించడానికై నివేశన స్థలాన్ని జిల్లా కలెక్టరు కేటాయించారు.

రేడియో

శక 1895 ఫాల్గుణ 29
బుధవారం మార్చి 20

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—30 సంగీత సుధ, 7—40 ప్రాంతీయ వార్తలు, 7.45 లలిత సంగీతం, 8—20 ఎస్. మీనాక్షి: వయొలిన్, మధ్యాహ్నం: 12—05 సంగీత సుధ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 మహిళా సమాజం, సాయంత్రం: 5—30 విజ్ఞానదవళి 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 7—15 ఇల్లూ వాకిలి 8—00 ఎస్. మీనాక్షి: వయొలిన్, 8—30 మీరుకోరినపాటలు: 9—15 లలిత సంగీతం, 9—30 సంక్షిప్త శబ్దచిత్రం (విజయవాడ నుండి రిలే) 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 6—55 వాద్యబృందం, 7.15 లయవిన్యాసం 7—40 ప్రాంతీయవార్తలు 8—20 హైదరాబాదువళి, మధ్యాహ్నం 11—45 చిత్రతరంగిణి, 12—05 ఎస్. కె. వెంకటాచారి: గాత్రం, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి. 1—30 మహిళా సమాజం, 2—10 కల్పలత, సాయంత్రం: 5—30 ఎస్. కె. వెంకటాచారి: గాత్రం, 6—05 ప్రాంతీయవార్తలు 6—20 చిత్రతరంగిణి, 6—30 మధువని, 7—15 పంటసీమలు, 8—00 యువవాణి, 9—15 భారత భారతి, 9—30 చిత్ర కల్యాణవారి అందాల రాముడు సంక్షిప్త శబ్ద చిత్రం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—35 సంగీతామృతం: చెంబై వైద్యనాథ భాగవతార్, 7—25 మెల్లిసై, 7—45 సేలం ఎస్. జయలక్ష్మి, మధ్యాహ్నం: 12—04 పరూర్ ఎస్. అనంతరామ అయ్యర్ వయొలిన్, 12—50 సంగీత మంజరి, 1—30 సీతానారాయణన్, 3—04 పరూర్ ఎస్. అనంతరామ అయ్యంగార్: వయొలిన్ సాయంత్రం: 5—04 జానకీ రామనాథన్: వీణ, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—30 జానకీ రామనాథన్: వీణ, 9—15 ఇన్నిసై వెళ్ళం ఎం. ఎ. కళ్యాణకృష్ణ భాగవతార్, 9—45 ఇన్నిసై 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు - బి 211.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె. వా., 7—15 మద్రాస్ ఎ వళి, మధ్యాహ్నం: 12—30 తె. వా. సాయంత్రం: 6—30 గేలం కోరికిన చేప: నాటిక, 7—05 తె. వా., 8—15 హిందూస్థాని సంగీతం, 11—00 ప్రసార సమాప్తి.

నోటీసు

1913 సం. రపు ఇండియన్ కంపెనీల చట్టం విషయంలో
మరియు
మెసర్స్ విజయవాడ ఇంజనీరింగ్ మెటల్ కో. ప్రైవేట్ లిమిటెడ్ విషయంలో.
(వలంటరీ లిక్విడేషన్‌లో)

1913 సం. రపు ఇండియన్ కంపెనీల చట్టం సెక్షన్ 209 (జి) క్రింద పైన పేర్కొనబడిన కంపెనీ ఋణదాతల, వాటాదారుల సమావేశం అఫీషియల్ లిక్విడేటర్ హైకోర్టు ఆఫ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ 'గృహకల్ప' ముకరంజాహీ రోడ్, గాంధీభవన్ ఎదుట, హైదరాబాద్—500001 వద్ద వారి ఆఫీసులో 24—4—1974బుధవారం ఉదయం11.00 గంటలకు మరియు మధ్యాహ్నం2—00 గం.టలకు లిక్విడేటర్ తీసుకొన్న చర్యలను, లావాదేవీలను గురించి లిక్విడేషన్ పరిస్థితినిగురించి తెలుసుకొనడానికి సమావేశమవుతుంది.

గమనిక: సభ్యుడు లేదా ఋణదాత హాజరై వోటు/చేయవచ్చు లేదా ప్రాక్సీని నియమించవచ్చు. ప్రాక్సీ సభ్యుడై వుండ వగత్యం లేదు.

15—3—1974.

అఫిషియల్ లిక్విడేటర్,
లిక్విడేటర్ ఆఫ్ మెస్సర్స్ విజయవాడ ఇంజనీరింగ్ మెటల్ కో. ప్రైవేట్ లిమిటెడ్ (వలంటరీ లిక్విడేషన్‌లో)

ఎన్సర్ సమర్పించు రజత విప్లవము

ఎన్సర్ సోర్డ్ షార్ప్ సిల్వర్ క్రోమ్ అంచు గల ఈ బ్లేడు ఉత్తమ నిర్వహణగలది..



ప్రప్రథమంగా క్రొత్త అనుపమ కార్ట్రిడ్జ్ డిస్పెన్సర్ లో

ఎన్సర్ సోర్డ్ షార్ప్ సిల్వర్ క్రోమ్ అంచు గల ఈ బ్లేడు ... ఎన్సర్ అంచు కలిగి యున్నది!

ప్రత్యేక కాఫీ విప్లవం విస్తరిస్తూంది

దక్షిణ దేశంలో కాఫీ త్రాగే వారందరూ రికరీ ప్రత్యేక రుచిని ఆస్వాదించడం మొదలుపెట్టారు, సమృద్ధిగా సంతృప్తినిచ్చే రికరీ. ఈ రోజే విశిష్టమైన కాఫీ రుచిని చూడండి. మీరూ ఎంతో ఇష్టపడతారు.



రికరీ ఇన్‌స్టెంట్

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

[ACIL-RIC-73-4-Tel.]

ఆదా చేసుకోండి!



దాని వర్గంలోని మరే యితర నాణ్యమైన సీలింగ్ ఫ్యాన్ కన్నా డిప్లొమాట్ ఖరీదు 30 రూ॥లు తక్కువ.

కేవలం ఉషా ప్రావీణ్యం మీకు దానిని సమకూర్చగలిగింది!

- సామర్థ్యం గలది
- నమ్మతగినది
- నిక్కుల్లేకుండా పని చేస్తుంది.

ఉషా నే కొనుక్కోండి—దాన్ని మించిన పంకా లేదు.

ఆగలేలగ్ జా

శత్రుఘ్నసిన్హా, శశికపూర్, శర్మిలాటాగూర్ నటించిన అత్యుత్తమ వినోదాత్మక చిత్రంగా ప్రజలు, పత్రికలు వేనోళ్లతో ప్రశంసిస్తున్నవి. ఈ చిత్రం యింత చక్కగా వుండటం వలననే ప్రఖ్యాత దర్శక, నిర్మాత వి. బి. రాజేంద్రప్రసాద్ గారు, స్కేటింగ్ మాస్టరుగా శోభన్ బాబును అతని జంటగా మంజులతో తెలుగులో నిర్మిస్తున్నారు.

చిలకలూరిపేట, నర్సరావుపేట, సత్తెనపల్లి మరియు తెనాలి ప్రాంతములలోని డయాబిటిస్ (చక్కెరవ్యాధి) రోగులకు సదవకాశం అన్నం-పంచదార నిషేధం లేదు

హైదరాబాద్ వాస్తవ్యులు శ్రీ ఎస్.ఎం. ఖాద్రి మార్చి 19సా. 7గం.వరకు అజంతా లాడ్జి (స్టేషన్‌రోడ్) గుంటూరులో వుంటారు. చక్కెరవ్యాధి నయం చేయుటలో వారి వంశపారంపర్య వస్తున్న మహత్తర విధానముతో రోగగ్రస్తులు నూతన జీవితమును పొందండి. గుంటూరు తరువాత చక్కెరవ్యాధి రోగుల కోరికపై ఈదిగువ ప్రాంతములలో మకాం చేస్తారు.

1. చిలకలూరిపేట:— మార్చి 20 నుండి 22 వరకు ఉడిపి కృష్ణకేఫ్
2. నర్సరావుపేట:— మార్చి 23నుండి 25వరకు శ్రీనివాసలాడ్జి, ఆరండల్‌పేట
3. సత్తెనపల్లి:— మార్చి 26 నుండి28 వరకు న్యూదుర్గాభవన్, క్లాక్‌టవర్ వద్ద.
4. తెనాలి:— మార్చి 29నుండి 31వరకు, రత్నంలాడ్జి, శ్రీవేణుగోపాలస్వామి గుడివీధి

ఆదివారంతో సహా సంప్రదించు వేళలు: ఉ. 9నుండి మ. 1, సా: 4 నుండి 7గం.వరకు

ఎం.ఎస్. పాషా, పేషేంటు, హౌస్.ఓ. యాకుత్‌పూరా, హైదరాబాద్—500023

SUVARNA

రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల డి. ఎ. హెచ్చింపు అవసరం

శ్రీ రామకృష్ణరావు విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 18 : రాష్ట్ర ప్రభుత్వోద్యోగులకు కూడా కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా డి. ఎ. చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ.బి.రామకృష్ణారావు నిన్నిక్కడ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. ఎన్. జి. వో. ల డి. ఎ. ను, ఈ సంవత్సరం జనవరిలో ఒక పర్యాయం, మార్చిలో ఒక పర్యాయం, సవరించవలసి ఉండగా, ప్రభుత్వం ఇప్పటివరకు సవరించలేదని ఆయన అన్నారు.

ఈమార్చిలోనే హఠాత్తుగా ధరలు పెరిగిపోయినాయని, కాని డి. ఎ. ను హెచ్చిస్తున్నట్లు ప్రభుత్వం ఇంకా ప్రకటించకపోవటం ఉద్యోగులలో ఆందోళన కలిగిస్తున్నదని శ్రీ రామకృష్ణారావు అన్నారు.

వికంసిస్ బంగారు నగలు అమూల్యములైన రత్నాలు చక్కని వెండి సామగ్రి

నమ్మకంగా కొనే రోజు —

వికంసి జ్యూయలర్సు 1893 నుండి

112, వేరకి రోడ్డు, మద్రాసు-1

ఫోన్: 81406

ఢిల్లీ జాతీయ బాల్‌బాడ్మింటన్ పోటీలకు ఆంధ్ర జట్లు

నూజివీడు, మార్చి 18: న్యూఢిల్లీలో ఏప్రియల్ 24 నుండి 28 వరకు జరిగే జాతీయ బాల్‌బాడ్మింటన్ పోటీలలో పాల్గొనేందుకు బాలుర జట్టులో ఎ.సుబ్రహ్మణ్యం (కెప్టెన్), కె.రాంబాబు, ఎల్.వెంకటరమణ, బి.రాజేశ్వరరావు, జి.రామారావు, ఎస్. జె. అప్పన్న, వి.భీమేశ్వరరావు, ఎ. రామమోహన రావులు ఎన్నికైనారని ఆంధ్ర బాల్‌బాడ్మింటన్ సంఘం కార్యదర్శి శ్రీ కరెడ్ల విశ్వనాధశర్మ ప్రకటించారు.ఈ జట్టుకు మేనేజరుగా శ్రీ బి.చంద్రశేఖరరావు వుంటారు.

మహిళ జట్టులో కుసుమగుప్త (కెప్టెన్) సి.కల్పకం, ఎం.వి.అన్నపూర్ణ, జి. ఇందిర, జి. సుందరి, ఎస్. అజంతాకుమారి, డి. బాలత్రిపురసుందరి వుంటారు. మేనేజరుగా సి.బాలకృష్ణ వుంటారు. పురుషుల జట్టులో డి.భావనారాయణ (కెప్టెన్) ఎ.ఖాన్, జి. రాంబాబు, ఎం.శాయిలాం, ఎం.గోపాలకృష్ణ, పి.సత్యనారాయణ, వి. రామచంద్రరావు వుంటారు. మేనేజరుగా ఎం. రామచంద్రరావు వుంటారు.

హైదరాబాద్, మార్చి 18 : విశ్వభారతి ట్రస్టు ఏర్పాటుచేసిన చాచా నెహ్రూ బంగారు పతకం న్యసతుంద హైస్కూలు విద్యార్థిని కుమారి సలివి గెలుచుకొన్నారు. వ్యాసరచన పోటీలో యీ బహుమతి యీమెకు లభించింది.

ఢిల్లీ సంస్థకు బస్ బాడీల నిర్మాణానికి ఆల్విన్‌కు కంట్రాక్టు

హైదరాబాద్, మార్చి 18: ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు 625 బస్ బాడీలు నిర్మించటానికి హైదరాబాద్‌లోని ఆల్విన్ మెటల్‌వర్క్సు సంస్థకు కాంట్రాక్టు లభించింది.

ప్రభుత్వ రంగంలోని ఈసంస్థపూర్వం ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్‌కు కొన్ని బస్ బాడీలు నిర్మించింది. కాని ఇంత పెద్ద సంఖ్యలో బాడీల నిర్మాణానికి కాంట్రాక్టు లభించటం ఇదే మొదటి పర్యాయం.

ఈ కాంట్రాక్టులో ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ మామూలుగా ఇతర సంస్థలకు చెల్లించే ధరకంటె పదిశాతం ఎక్కువ ఆల్విన్ మెటల్ సంస్థకు చెల్లించటానికి అంగీకరించిందని సంస్థ మేనేజర్ శ్రీ బి. కె. ఖాన్ తెలియజేశారు. ఇది కాక, బాడీల నిర్మాణానికి అవసరమైన సామగ్రి సేకరణకై తక్కువ వడ్డీ రేటుకు రు. 20 లక్షలు ఋణం ఇవ్వడానికి కూడా ఢిల్లీ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ అంగీకరించింది.

రజతోత్సవ సంవత్సరం

హైకో ఫ్యాబ్రిక్స్

ఉగాది పండుగ సువర్ణావకాశం

ది 19-3-74 నుండి 23-3-74 వరకు

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే అనుమతించబడిన

10%

ప్రత్యేక రిబేటు

మా అన్ని హైకో ఫ్యాబ్రిక్స్ విక్రయశాలలలో మరియు అన్ని ప్రాథమిక చేనేత సహకార సంఘాలలో మరియు

2 4—437 రాంగోపాల్ పేట, సికింద్రాబాద్, 8/81, స్టేషన్ రోడ్ వరంగల్‌లో తగ్గింపు కౌంటర్లలో 10% నుండి 50% ధర తగ్గింపుతోపాటు 10% రిబేటు కూడా ఇవ్వబడును.

హైద్రాబాదు కేంద్ర చేనేత సహకార సంఘం లి.,

నారాయణగూడ, హైద్రాబాదు-500029, ఆం. ప్ర.

ఎఫ్ ఐ ఎల్!

ఖచ్చితమునకు మరియు నాణ్యతకు మారు పేరు!

ఎఫ్ ఐ ఎల్ ఫ్యూయల్ ఇంజెక్షన్ ఎక్విప్‌మెంట్‌లో నాణ్యత మరియు ఖచ్చితము అంతర్భాగమై ఉన్నాయి. హెచ్చు అభివృద్ధి సాధించిన తయారీ పద్ధతుల ఫలితమైన ఎఫ్ ఐ ఎల్ నాజిల్స్, ఎలిమెంట్స్ మరియు డెలివరీ వాల్వ్స్ ఎంతో సరియైన టాలరెన్స్‌తో తయారుచేయబడినవి కనుక అవి మీరు కోరుకునే మరియు నిరాటంక సేవ సాధ్యపరుస్తాయి. వాటిని అగ్రికల్చరల్ డీసెల్ ఇంజిన్లలో మొదటి ఉపకరణములుగా అమర్చుటకు మరియు ఆటోమొబైల్ మరియు ట్రాక్టరు ఇంజిన్లలో అసల్మైన విడి భాగములుగా మార్చిపెట్టుటకు ఎన్నుకుంటున్నారంటే ఏమి ఆశ్చర్యము లేదు.

ఎఫ్ ఐ ఎల్ నాణ్యతకు మరియు ఖచ్చితమునకు మారు పేరు!



ఫ్యూయల్ ఇంజక్షన్ లిమిటెడ్

సితాపోర్, మునీహెడ, మూడ్ ఇంటర్ రోడ్, బొంబాయి మహారాష్ట్ర (ఇం) టెలిఫోన్ 592671, 592257(3 లైన్లు) తంతి: 'INJECTION' టెలెక్స్: 011-4180

బ్రాంచి ఆఫీసు : 33, ఎగ్మోర్‌హైరోడ్, మద్రాసు—1.

అధికారం పొందిన డిస్ట్రిబ్యూటర్లు : మెసర్స్ ఐ. సి. ఇ. సి. (హైదరాబాద్) ప్రైవేట్ లిమిటెడ్, 1-98, 2వ అంతస్తు, పత్తర్ గట్టి రోడ్డు, హైదరాబాద్--4.

వీరహనుమాన్ పేలస్

21-3-74 ఉదయం 9-40 లకు ప్రారంభం

పాలకొల్లు

అల్లూరి వెంకటరత్నం(ప్రొప్రైటర్) — రేపాక సూర్యనారాయణ [పర్యవేక్షణ సహకారం]



ప్రారంభకులు : శ్రీ పర్వతనేని చంద్రశేఖరరావు,
మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీనివాస్.
ప్రొజెక్టర్ స్విచింగ్: శ్రీమతి దేవిక
వెండితెర ఆవిష్కరణ: శ్రీ ఎస్. ఎస్. దేవదాస్

టెక్నీషియన్స్!

ఎక్విప్ మెంట్	దేవి (స్టీరియో సౌండ్ సిస్టమ్)	వైరింగ్	కె. అంజయ్య
బాక్స్ మేస్త్రి	శి. నాగేశ్వరరావు	పర్నిచర్	వైన్‌వర్క్స్, నెల్లూరు
కార్పెంటర్	ఎన్. సుబ్బారాజు	సీటింగ్	కె. బాలకృష్ణ
సీలింగ్	ఎమ్. పేర్రాజు	సౌండ్ ఇంజనీర్	ఎమ్. మోహనరావు

ప్లైవుడ్ డెకొరేషన్ - ఎ. రాజా

ప్రారంభ చిత్రం

దేవిక సమర్పించు రాధామాధవ్ మూవీస్

స్త్రీ గౌరవం

దర్శకత్వం యస్‌యస్‌దేవదాస్

Impeccable...

Mohmeaks

డిప్లొమేట్ డీలక్స్

అత్యంత మేటిగా బ్లెండ్ చేయబడిన
అత్యంత మధురమైన మాల్టు

విస్కీ

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్ స్థాపితం. 1855

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36



ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 77 విజయవాడ 20-3-1974 బుధవారం 6 పేజీలు 20 పైసలు

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార నియుక్తులగు ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక్క నెలకు	6—20	7—70
3 నెలలకు	18—60	23—10
6 నెలలకు	37—20	46—20
సంవత్సరానికి	74—40	92—40

ఈ రేటు చందా అడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

బీహార్ అంతటా అల్లర్ల ప్రజ్వలన: పోలీసు కాల్పులలో పదిమంది మృతి

విశృంఖలంగా లూటీలు, గృహదహనాలు: ఉభయశాసనసభలు వాయిదా: మూడుపట్టణాలలో కర్ఫ్యూ

పాట్నా, మార్చి 19: బీహార్ అంతటా నేడు అల్లర్లు ప్రజ్వరిల్లి, పెద్దఎత్తున ప్రభుత్వ, ప్రయివేట్ ఆస్తులకు విశేషంగా నష్టంవాటిల్లింది. గృహదహనాలకు, దౌర్జన్య కాండకు దిగిన ప్రజాసమూహంపై పోలీసులు నేడు అనేక పట్టణాలలో జరిపిన కాల్పులలో కనీసం పదిమంది మరణించినట్లు 31 మంది గాయపడినట్లు అధికారరీత్యా ప్రకటించారు. శాంతి, భద్రతల పరిరక్షణకై అదనపు సైనికదళాలను తరలించవలసిందిగా కేంద్రాన్ని రాష్ట్రప్రభుత్వం అభ్యర్థించినట్లు తెలుస్తున్నది.

పాట్నా నగరంలో నిన్న జరిగిన పోలీసు కాల్పులలో నలుగురు వ్యక్తులు మరణించారు.

నేటిరాత్రి యిక్కడకు అందిన అధికార సమాచారం ప్రకారం తూర్పు పాట్నా, సహరాంపూర్, రాంచీ, ఉమోధూర్, మధేపురా, జమాల్‌పూర్, హిల్సాలలో జరిగిన దౌర్జన్య కాండకు దిగిన అల్లరి గుంపుపై పోలీసులు కాల్పులు జరిపారు.

జమూర్, హిల్సా, పట్టణాలలో జరిగిన కాల్పులలో ప్రాణనష్టం ఏమీ సంభవించ లేదని తెలుస్తున్నది.

పాట్నా, బెటియా, ముజఫర్‌లలో నేటి రాత్రి కర్ఫ్యూ విధించారు.

సివిల్ అధికారులకు తోడ్పడు నిమిత్తం నిన్న రప్పించబడిన సైనిక దళాలు, సెంట్రల్ రిజర్వు పోలీసు దళాలు నేడు పాట్నా వీధులలో కవాతు జరిపారు. నగరమంతా సైనిక గస్తీ కొనసాగుతున్నది.

పాట్నాలో మొత్తం యూనివర్సిటీ ఆవరణ అంతా సైన్యం హస్తగతం చేసుకుని దుండగుల కోసం గాలింపు చర్యలు జరుపుతున్నారు.

రాష్ట్ర శాసనసభ, శాసన మండలి కూడా మార్చి 21 వరకు వాయిదా పడ్డాయి. రాష్ట్ర సచివాలయం, ఇతర ప్రభుత్వ కార్యాలయాలు రెండురోజులపాటు మూసివేశారు. సెకండరీ స్కూలు పరీక్షలు నిరవధికంగా వాయిదా పడినవి.

పరిస్థితిని స్వయంగా పరిశీలించి, వ్యవహారాన్ని అదుపులో పెట్టడంలో రాష్ట్ర ప్రభుత్వానికి తోడ్పడే నిమిత్తం కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్, రక్షణమంత్రి శ్రీ జగ్జీవన్‌రావ్ నేడిక్కడికి వచ్చారు. వీరు రాష్ట్ర మంత్రులను, శాసనసభ్యులను, అధికారులను కలుసుకుని, పరిస్థితిని గురించి చర్చిస్తున్నారు.

పెద్ద పెట్టున హింసాకాండ నేడు కూడా కొనసాగడంతోసరి 18 కంపెనీల సరిహద్దు భద్రతా దళాలను, 9 కంపెనీల కేంద్ర రిజర్వు పోలీసు దళాలను బీహార్ ప్రభుత్వం కోరింది. ఇప్పటికే 4 కంపెనీల సైన్యం, 10 కంపెనీల సి. ఆర్. పి. దళాలు బీహార్‌లో ఉండి పౌర అధికారులకు సహాయ పడుతున్నవి.

ఎస్.ఎస్.పి., జనసంఘ్ నాయకుల అరెస్టు

నలుగురు ఎస్. ఎస్. పి., నాయకులు కర్పూరీఠాకూర్, శ్రీ భోలా ప్రసాద్‌సింగ్, శ్రీ పూరన్‌చంద్, శ్రీ ధనిక్‌లాల్ మండల్ ఇద్దరు జనసంఘ నాయకులు శ్రీ ఠాకూర్ ప్రసాద్, శ్రీ రుద్ర ప్రతాప్ సారంగిలను పోలీసులు అరెస్టు చేశారు.

కర్ఫ్యూ కొనసాగింపు

పాట్నాలో నిన్న విధించిన కర్ఫ్యూ, నేటి ఉదయం మూడు గంటలు సడలించిన పిమ్మట తిరిగి 10 గంటలనుండి కర్ఫ్యూ విధించారు. ఇది రేపు ఉదయం 5 గంటల వరకు అమలులో ఉంటుంది.

సైనికులు, పోలీసులు వీధులలో గస్తీ తిరుగుతూ బయటికి రావలదని ప్రజలను హెచ్చరిస్తున్నారు. బ్యాంకులతోసహా దుకాణాలు, మార్కెట్లు, వ్యాపార సంస్థలు — అన్నీ మూసివేశారు.

నిన్నటి పోలీసు కాల్పులలో నలుగురు మరణించినట్లు ఆస్పత్రి వర్గాలవారు వెల్లడించారు.

రైలు సేషనుపై దాడి

తూర్పు రైల్వేలోని పాట్నా — గయా సెక్షన్‌లో నిన్న రాత్రి పూన్‌పూన్ రైల్వే స్టేషన్‌పై ఒకగుంపు దాడిచేసిందని, అక్కడ అసిస్టెంట్‌స్టేషన్‌మాస్టర్‌ను కొట్టి, కొంత నగదు దోచుకున్నారని రైల్వే వర్గాలవారు తెలియ జేశారు.

ముజఫర్‌పూర్‌లో కూడా అల్లర్లు జరిగాయి. రాందయాళ్ నగర్ రైల్వే స్టేషన్‌వద్ద గృహదహనకాండ సంఘటన జరిగినట్లు తెలియ వచ్చింది. ముజఫర్‌పూర్ సబ్‌డివిజనల్ ఆఫీసర్ నివాసభవనంపైన, ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి పైన నిన్న జనం రాళ్ళతో దాడిచేశారు. మోతీహారీలో కూడా దహనకాండ, అల్లర్లు జరిగినట్లు తెలియ వచ్చింది.

నిన్న పాట్నాలో కేంద్ర టెలిగ్రాఫ్ కార్యాలయంవద్ద విచక్షణ రహితంగా కాల్పులు జరిగినవని, ఒక పోస్టల్ ప్యూన్ చనిపోయాడని మరి 4 గురు గాయపడ్డారని పాట్నా 3, 4 తరగతి టెలిగ్రాఫ్ ఉద్యోగుల యూనియన్ తెలిపింది. వీరు బీహార్ గవర్నర్, ముఖ్యమంత్రి పాట్నా సర్కిల్ పి. ఎం. జి. కి లేఖలు వ్రాశారు. న్యాయవిచారణ జరగాలని కోరారు.

ప్యాసింజరు రైలుకు నిప్పు

ముంఘీర్ జిల్లాలో కూడా నేడు హింసాకాండ ప్రజ్వరిల్లింది. తూర్పు రైల్వేలలోని సహాంఘీర్ అమలేపూర్ బ్రాంచ్ లైన్‌లో ఒక ప్యాసింజరు రైలుకుకొందరు నిప్పుపెట్టినట్లు పాట్నాకు అందిన వార్తవల్ల తెలియ వచ్చింది. అయితే, డ్రైవరు వెంటనే రైలు

మిగతా 2 వ పేజీలో

ఏప్రిల్ 4, 5 తేదీలలో పాతకాంగ్రెస్‌వర్కింగ్ కమిటీ సమావేశం

ఢిల్లీ, మార్చి 19: పాత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశం ఏప్రిల్ 4, 5 తేదీలలో జరుగుతుంది.

శ్రీ మురార్జీ దేశాయ్ గతవారంలో నిరాహార దీక్ష ప్రారంభించిన దృష్ట్యా నిర్ణీత కార్యక్రమం ప్రకారం నేడు జరగవలసిన ఈ సమావేశం ఏప్రిల్ 4, 5 తేదీలకు వాయిదా పడింది.

వైస్ - ఛాన్సలర్‌కు నానక్‌రామ్ భగవాన్‌దాస్ కళాశాల విద్యార్థుల విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 19: నానకరామ్ భగవాన్‌దాస్ సైన్సు కళాశాలను పోస్టు గ్రాడ్యుయేట్ సంస్థ స్థాయికి పెంచాలని కోరుతూ ఆ కళాశాలకు చెందిన ఒక విద్యార్థుల ప్రతినిధివర్గం ఉస్మానియా విశ్వవిద్యాలయ వైస్—ఛాన్సలర్‌కి ఒక వినతి పత్రాన్ని నేడు సమర్పించారు.

పార్లమెంట్‌లో ప్రతిపక్ష సభ్యుల ఆగ్రహావేశాలు

న్యూఢిల్లీ, మార్చి 19: నిన్న బీహార్‌లో జరిగిన సంఘటనలను గురించి నేడు పార్లమెంటు ఉభయ సభలలోనూ కాంగ్రెస్. ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్ర వాదోపవాదాలు చెలరేగినవి.

ఈ సమస్యను గురించి చర్చించడానికి ఒక వాయిదా తీర్మానం ప్రవేశపెట్టాలని లోక్‌సభలో ప్రతిపక్ష సభ్యులు ప్రయత్నించారు. అయితే, తగినంతమందిసభ్యుల మద్దతు లభించని కారణంగా ఆ ప్రయత్నం విఫలమైంది.

రాజ్య సభలో పలువురు సభ్యులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గుజరాత్ వల్ల గుణపాటం నేర్చుకుని, ఇప్పుడు పాట్నాలో పరిస్థితి క్షీణించకుండా చూడాలని వారు అన్నారు. నిన్న పాట్నాలో కాల్పులు,పోలీసు దౌర్జన్యాలకు నిరసనగామార్క్సిస్టు సభ్యులుసభనుంచివాకౌట్ చేశారు.

లోక్‌సభలోపార్లమెంటరీవ్యవహారాలమంత్రి మంత్రి శ్రీ కె. రఘురామయ్య మాట్లాడుతూ, చర్చించడం ప్రభుత్వానికి ఇష్టంలేదన్న ప్రతిపక్ష సభ్యుల ఆరోపణలను ఖండించారు. హోంమంత్రి పాట్నా వెళ్ళారని, రేపు ఆయన తిరిగి వస్తారని చెప్పారు. హోంమంత్రి ప్రకటన చేసిన పిదప ఈ సమస్యను గురించి సభ చర్చించవచ్చునని ఆయన అన్నారు.

హోంమంత్రి ప్రకటన చేసిన తరువాత చర్చించే విషయమై తాను ఒక నిర్ణయం తీసుకొంటానని స్పీకర్ శ్రీ థిల్లాన్ సభకుహామీ ఇచ్చారు.

పాట్నాతోను, బీహార్‌లోని ఇతర ప్రాంతాలలోను మామూలు పరిస్థితులు ఏర్పడడానికి గాను అన్ని రాజకీయ పక్షాలవారి సహకారంతో కృషి చేయాలని డిప్యూటి హోంమంత్రి శ్రీ మోహసిన్ తెలియజేశారు.

25 న పార్లమెంటువద్ద కాలేజీ అధ్యాపకుల ప్రదర్శన

కొట్టాయం, మార్చి 19: తమకోర్కెలను పరిష్కరించాలని కోరుతూ దేశం మొత్తంమైన కొన్నివేలమందికళాశాల, యూనివర్సిటీల అధ్యాపకులు మార్చి 25 న న్యూఢిల్లీలో పార్లమెంటు భవనంవద్ద ప్రదర్శన జరుపుతారు.

అఖిలభారత కళాశాల అధ్యాపకు సంఘాల సమాఖ్య కార్యవర్గ సభ్యుడు ప్రొఫెసర్ కె. సి. చాకో నేడిక్కడ యీ విషయాన్ని తెలియజేశారు.

పేకమిషన్ సిఫారులను అమలుజరపాలని ఉద్యోగ భద్రత కల్పించాలని యీ అధ్యాపకులు కోరుతున్నారు.

తమిళనాడు విద్యుచ్ఛక్తి కార్మికుల కరువు భత్యం హెచ్చింపు

మద్రాసు, మార్చి 19: నెలకు రు. 750 లు వేతనం తీసుకొంటున్న ఎలక్ట్రిసిటి బోర్డు ఉద్యోగుల కరువుభత్యాన్ని 1973 అక్టోబరు 1 వ తేదీనుండి పెంపుచేసినట్లు, తమిళనాడు విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ రామన్ అసెంబ్లీలో నేడు ప్రకటించారు.

ప్రభుత్వానికి, యీ ఉద్యోగుల ప్రతినిధులకు మధ్యకుదిరిన ఒక ఒప్పందం ప్రకారం తాత్కాలిక కార్మికులకు రు. 30 వంతున కరువుభత్యాన్ని పెంపుచేశారు. ఇదేవిధంగా పర్మనెంటు కార్మికులకు రు. 33 వంతున పెంపుచేశారు.

ఈ హెచ్చింపువల్ల విద్యుచ్ఛక్తి బోర్డుకు రు. 5 కోట్లమేరకు అదనపువ్యయ మవుతుంది అని ఆయన అన్నారు.

చలే-చల్తే



ప్రజావ్యతిరేకతను మనము ఎదుర్కొన్న నీని పక్షంలో క్విట్‌ఇండియా ఉద్యమంనాటి మాదిరిగా అజ్ఞాతవాసం చేసే అవకాశం ఎంకైనా వుంది.

మెడికల్ కౌన్సిల్ సిఫార్సులపై ఆరోగ్య మంత్రిత్వశాఖ ఖండన

న్యూఢిల్లీ, మార్చి 19: దేశంలోని 9 వైద్య కళాశాలల గుర్తింపును రద్దుచేయ వలసినదిగా మెడికల్ కౌన్సిల్ సిఫార్సు చేసిన దంటూవెలువడిన వార్తలను కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు నిన్న యిక్కడ ఖండించారు.

ఈ మంత్రిత్వశాఖకు యింతవరకు అట్టి సిఫార్సులేవీ అందలేదని, ఒకవేళ మెడికల్ కౌన్సిల్ అట్టిసిఫార్సులు చేసినా అని ప్రభుత్వానికి వర్తించవని, ఆ కౌన్సిల్ సహజంగా సిఫార్సులు చేస్తూంటుందని ఆయన స్పష్టంచేశారు.

ఇండియా, పోలెండ్‌లమధ్య విజ్ఞాన, సాంకేతిక శాస్త్రరంగాలలో సహకారానికి సంబంధించిన ఒప్పందంపై ఈ నెల 15వ తేదీన న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్, పోలెండ్‌విదేశాంగమంత్రి శ్రీ హెచ్.ఇ. సెఫాన్ ఆల్సెవిస్కీ సంతకాలు చేసినప్పటి చిత్రం

కళాశాలల తీరుతెన్నుల పరిశీలనకు ఉన్నతాధికార సంఘాల ఏర్పాటు

విద్యామంత్రి ప్రకటన: ఉపాధ్యాయుల సంక్షేమానికి మరొక కమిటి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 19. ఆంధ్రప్రదేశ్‌లోని మూడు విశ్వవిద్యాలయాల అజమాయిషీ క్రింద ఉన్న వివిధ కళాశాలలు పనిచేస్తున్న తీరుతెన్నులు — వాటి ఆవసరాలు గురించి పరిశీలన జరిపి సమగ్రమైన నివేదికలు సమర్పించడానికి ప్రభుత్వంలోనిముగ్గురు సీనియర్ అధికారుల నేతృత్వంలో 'మూడు సంఘాల'ను త్వరలో నియమింత నున్నటు, రాష్ట్ర విద్యా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు నేడిక్కడ పత్రికాగోష్ఠిలో ప్రకటించారు.

ప్రైవేటు కళాశాలల యజమానుల సంఘాల ప్రతినిధులు, విద్యాశాఖ కార్యదర్శి, అధికారులు, తాను మూడుదఫాలు జరిపిన చర్చల పర్యవసానంగా యీ కమిటీల నియామకానికి నిర్ణయం గైకొన్నారని, ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర, ఉస్మానియా విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు కూడా యీ సమావేశాలకు హాజరయినారని, ఆయన తెలిపారు. ఈ కమిటీల స్వరూపం గురించి శ్రీ కృష్ణారావు వివరించారు.

ఒక్కొక్క కమిటీలో అయిదుగురు సభ్యులు ఉంటారు. విశ్వవిద్యాలయ ప్రతినిధి, మరొకరు ప్రైవేటు కళాశాలల యజమానుల ప్రతినిధి, డి. ఇ. ఒ., ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్, ఒక శాసనసభ్యుడు యీ కమిటీలో సభ్యులుగా వుంటారు.

ఈ కమిటీలు రాష్ట్రంలోని అన్ని కళాశాలలు పనిచేస్తున్న తీరుతెన్నుల గురించి వాటి అవసరాల గురించి సమగ్రమయిన దర్యాప్తు జరిపి, ప్రభుత్వానికి 1974 మే ఆఖరునాటికి నివేదికలు అందజేస్తాయి.

ఈ నివేదికల ప్రాతిపదికపై రాష్ట్రంలో విద్యారంగం మెరుగుదలకు తగుచర్యలు గైకొనడం సాధ్యంకాగలదని, శ్రీ కృష్ణారావు ఆశాభావం వ్యక్తంచేశారు.

స్టాటినీ కమిటి

ఇది యిలా వుండగా హైదరాబాద్‌లో మార్చి 18 వ తేదీన ముగిసిన ''విద్యారంగంపై రాష్ట్రస్థాయి సదస్సు'' చేసిన సూచనలను పరిశీలించి, అమలుకు అనుకూలమైన సిఫార్సులను ఎంపిక చేసే నిమిత్తం పంచాయితీరాజ సెక్రటరీ శ్రీ ఎం. వి. రాజగోపాల్ నేతృత్వంలో ఒక 'స్టాటిని కమిటీ'ని ప్రభుత్వం నియమించిన దని, శ్రీ కృష్ణారావు వెల్లడించారు.

విద్యాశాఖ ప్రతినిధులు, మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు, జవహర్‌లాల్‌నెహ్రూ టెక్నాలాజికల్ యూనివర్సిటీ వ్యవసాయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు, విద్యావేత్తలు, ఎం. ఎల్. ఎ. లు, జిల్లాపరిషత్‌సభ్యులు, విద్యార్థి ప్రతినిధులు సభ్యులుగా గల యీ కమిటీ తన పరిశీలనలను ఒక నెలలో సమర్పిస్తుంది.

అంతేకాక విద్యావిధానాన్ని తిరిగి రూపొందించడంతోపాటు విశ్వవిద్యాలయాలచట్టాలకు సవరణలను సైతం ఈ కమిటీ సూచిస్తుంది.

తెలుగులో విద్యాబోధన సమస్య?

విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులతో తాను జరిపిన చర్చలలో తెలుగులో విద్యాబోధన సమస్య ప్రస్తావనకు వచ్చినదని ఆయన అన్నారు.

విద్యార్థులు తమ విద్యార్జన గురించి, మీడియమ్ ఆఫ్ లాంగ్వేజి గురించి వారికి పూర్తి స్వేచ్ఛ వుండాలని, అయితే తెలుగులో విద్యాబోధన కొనసాగడానికి ఈ మీడియంతో చదివే విద్యార్థులకు ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఏర్పాటుచేయాలని ఈ సమావేశంలో అభిప్రాయపడినట్లు ఆయన అన్నారు.

యూనివర్సిటీ పాలనలో విద్యార్థులకు ప్రాతినిధ్యం

యూనివర్సిటీ పాలనా విభాగాల సెనేట్, సిండికేట్, ఎకడమిక్ కౌన్సిల్స్‌లో విద్యార్థుల ప్రాతినిధ్యం అంశాన్ని సూత్రప్రాయంగా అంగీకరించారని, అయితే దీనిని అమలు జరిపే విషయాన్ని ప్రభుత్వం ఆలోచిస్తుందని ముఖ్యమంత్రి విద్యార్థి ప్రతినిధులకు హామీని యిచ్చారని శ్రీ కృష్ణారావు తెలిపారు.

అయితే ఈ విషయమై మూడు విశ్వవిద్యాలయాల ఉపాధ్యక్షులు చర్చలు జరిపి, తగు సిఫార్సులు చేయగలరని ఆయన అన్నారు.

ఉపాధ్యాయులసంక్షేమానికి స్థాయీ సంఘం

రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సంక్షేమానికై విద్యాశాఖ కార్యదర్శిలో ఒక స్థాయీ సంఘాన్ని నియమించాలని ఈ సమావేశం నిర్ణయించింది. విద్యాశాఖ డైరెక్టరు, ఆర్థిక శాఖ డిప్యూటి కార్యదర్శి ఈ సంఘంలో అధికారిక సభ్యులుగా వుంటారు.

కాగా శాసనమండలి సభ్యులు శ్రీయుతులు డి.సుబ్రహ్మణ్యం, జి.భుజంగరావు, పి. రామబ్రహ్మం అనధికార సభ్యులుగా వుంటారు.

పబ్లిక్ పరీక్షలలో కాపీలు జరగకుండా అరికట్టడానికై ప్రభుత్వం సమర్థవంతమైన కటిన చర్యలు గైకొంటున్నదని శ్రీ కృష్ణారావు తెలియజేశారు.

---

17 వేల టన్నుల బియ్యం విడుదలకు ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 19: ధరల పెరుగుదలను అరికట్టే నిమిత్తం ఏప్రిల్ నెలలో ప్రజలకు బియ్యాన్ని పంపిణీ చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 17 వేల టన్నుల బియ్యాన్ని విడుదల చేయాలని నిర్ణయించింది.

తక్కువ వేతనాలు పొందుతున్న ఉద్యోగులు నివసించే ప్రాంతాలలో అవసరమైతే చౌక దుకాణాలను ప్రారంభించవలసిందిగాజిల్లాకలెక్టర్లను కోరారని ఒక ప్రతినిధి ఇక్కడ తెలియజేశారు.

రాజ్యసభకు శ్రీ కె.ఎ.ఖాన్ ఏకగ్రీవ ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 19: కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ కె. ఎ. ఖాన్ ఢిల్లీ నుండి రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికైనారు. జనసంఘం సభ్యుడు శ్రీ భాయ్ మహావీర్ పదవీ విరమణతో ఈ స్థానానికి ఖాళీ ఏర్పడింది.

ఏప్రిల్ 15 తర్వాత రైల్వే ఉద్యోగుల సమ్మె

కోర్కెలకు సమ్మతించాలని విజ్ఞప్తి: మార్చి 30 న ధర్నాకు నిర్ణయం

హైదరాబాద్, మార్చి 19: భారత రైల్వే ఉద్యోగుల కార్యాచరణ సమితి ఏప్రిల్ 15న ఢిల్లీలో సమావేశమై, తమ కోర్కెలకు మద్దతుగా నిరవధిక సమ్మెను ప్రారంభించడానికి తేదీని నిర్ణయిస్తుందని అఖిలభారత రైల్వే సిబ్బంది సమాఖ్య అధ్యక్షుడు శ్రీ జార్జిఫెర్నాండజు నేడు చెప్పారు.

భారత రైల్వే సిబ్బంది జాతీయ సమ్మె సందర్భంగా ఇక్కడకు వచ్చిన శ్రీ ఫెర్నాండెజు ప్రభుత్వం కనుక వారి కోర్కెలకు సమ్మతించనిచో, ఏప్రిల్ 10 పిమ్మట ఏ రోజునైనా సమ్మె ప్రారంభం కాగలదని ఆయన అన్నారు.

దక్షిణరైల్వేలోని అన్ని బ్రాంచీలలో ఉద్యోగులు మార్చి 30 న 24గంటలపాటు ధర్నా జరపడానికి దక్షిణమధ్యరైల్వే మజ్దూర్‌యూనియన్ నిర్ణయించింది. నేటి సాయంత్రం ఈ విషయాన్ని శ్రీ ఫెర్నాండెజు ప్రకటించారు. మజ్దూర్ యూనియన్ అధ్యక్షుడు శ్రీ జి. ఎం. పఠాన్, కార్యదర్శి శ్రీ ఎ. వి. కె. చైతన్య విలేఖరుల సమావేశానికి హాజరైనారు. దక్షిణమధ్య రైల్వేలో 50 కేంద్రాలలో 1200 మంది ఈ ధర్నాలోపాల్గొంటారు.

ఫిబ్రవరి 27న రైల్వే సిబ్బంది జాతీయ సభలో ఏప్రిల్ 10 పిమ్మట ఏ రోజునైనా సమ్మెచేయాలని నిర్ణయాన్నిమజ్దూర్ యూనియన్ నేడు ధృవీకరించింది.

ఒక్క ఐ. ఎన్. టి. యు. తప్ప మిగతా అన్ని యూనియన్ల ప్రతినిధులు గల కార్యాచరణ సమితి పరిస్థితిని బట్టి ఏప్రిల్ 15కి ముందే సమావేశం కాగలదని శ్రీ ఫెర్నాండెజు అన్నారు.

రైల్వే ఉద్యోగులందర్ని పునర్వర్గీకరించి, తిరిగి గ్రేడేషన్ రూపొందించాలని, ప్రభుత్వ రంగం సంస్థలతో సమానంగా జీతాలు ఇవ్వడానికి ముందు, బోనస్ ఇవ్వాలని, జీవన వ్యయ సూచిలో కరువుభత్యం పూర్తిగా విలీనం చేయాలని, 5 లక్షల మంది క్యాజువల్ కార్మికుల ఉద్యోగాలను ఖరారు చేయాలని, సరిపడా ఆహారధాన్యాలను హేతుబద్ధమయిన ధరలకు విక్రయించాలని రైల్వే ఉద్యోగులు కోరుతున్నారు.

ఇండియన్ రైల్వేలలోని ప్రముఖ నాయకుల్ని, ట్రేడ్ యూనియన్‌నాయకుల్ని ప్రభుత్వము కక్షసాధించడం, బెదిరించడం వంటి చర్యలకు పూనుకొంటున్నదని ఆయన ఆరోపించారు. గత 10 రోజులలో ఈశాన్య సరిహద్దు రైల్వేలో 600 మంది కార్మికుల్ని సస్పెండ్ చేశారని, అంతరంగిక భద్రతాచట్టం, దేశ రక్షణనిబంధనల క్రింద 60 మంది కేడర్లను నిర్బంధించారని ఆయన అన్నారు.

ఫిబ్రవరి 27న సమ్మె చేయాలనినిర్ణయించిన పిమ్మట, లక్నోలోనిరైల్వే డివిజనల్ సూపరింటెండెంట్ ఆర్గనైజేషన్‌లోని ప్రధానకార్యకర్తలందర్ని బదిలీచేయడమేగాక, ఈశాన్య రైల్వేలో క్రియా శీలక యూనియన్ నాయకుల్ని, కార్మికుల్ని బదిలీచేశారని ఆయన ఆరోపించారు.

సి. పి. ఐ. కు అనుబంధమైన ఇండియన్ రైల్వేకార్మికుల సమాఖ్య సమ్మెలో పాల్గొనడం లేదన్న వార్తను ప్రస్తావిస్తూ సి. పి. ఐ. చైర్మన్ శ్రీ ఎస్. ఎ. డాంగే కూడా సమావేశంలో, మద్దత్తును ప్రకటించారని ఫెర్నాండెజు అన్నారు.

[మిగతా 2వ పేజీలో]

యు. పి. అసెంబ్లీలో తీవ్ర గందరగోళం

గవర్నర్ ప్రసంగం కొనసాగించలేని స్థితి; ప్రతిపక్షాల వాకౌట్

లక్నో, మార్చి 19. నేడిక్కడ ఉత్తర ప్రదేశ్ ఉభయ శాసనసభల సంయుక్త బడ్జెట్ సమావేశం ప్రారంభమైన సందర్భంలో సమావేశాన్ని ఉద్దేశించి గవర్నర్ శ్రీఅక్బర్‌అలీఖాన్, ప్రసంగించే సమయంలో పెద్ద గొడవ గందరగోళం జరిగాయి. ప్రతిపక్ష సభ్యులు కొందరు గవర్నరు దగ్గర నుంచి ప్రసంగం ప్రతిని లాక్కొని, అవతల విసిరివేశారు.

గవర్నరు ప్రసంగిస్తుండగా ప్రతిపక్ష సభ్యుల నుండి ''వెనుకకు వెళ్లిపో!''— అని అరుపులు వినిపించారు. కొందరు బల్లలపై పెద్దగా గుద్దుతూ గొడవ చేశారు. అసెంబ్లీ గార్డులను కూడా లెక్కచేయకుండా కొందరు ప్రతిపక్ష సభ్యులు వేదిక దగ్గరికి వెళ్లి గవర్నర్ చేతిలోని ప్రసంగం ప్రతిని లాక్కొని, నేలమీద గిరవాటు వేశారు. గవర్నర్ నిస్సహాయస్థితిలో తన స్థానం దగ్గరికి వెళ్లి కూచున్నారు. అప్పుడు ప్రతిపక్షసభ్యులు, కాగితాలు చుట్టలు చుట్టి, గవర్నర్‌పై వర్షంలా గిరవాటు వేశారు.

ఈ గందరగోళంలో గవర్నర్ తన ప్రసంగాన్ని ముగించలేకపోవడం చూచి కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ వీరేంద్రస్వరూప్ లేచి నిలచున్నారు. పూర్తికాని గవర్నర్ ప్రసంగాన్ని తాను చదవడం ప్రారంభించారు.

అప్పుడు బి.కె.డి. నాయకుడు శ్రీ చరణ్‌సింగ్‌నాయకత్వాన ప్రతిపక్షంయావత్తూ నిరసన సూచకంగా సభ నుంచి వాకౌట్, చేసింది.

సభలో యింత గలభ జరుగుతున్నా అధికార పక్ష సభ్యులు నోరు మెదపలేదు చూస్తూ కూచున్నారు. ప్రతిపక్ష నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ కూడా మౌనంగా చూస్తూ వుండిపోయారు.

శ్రీ స్వరూప్ గవర్నర్ ప్రసంగం చదవడం పూర్తిచేసేటప్పటికి ప్రతిపక్షసభ్యులు ఎవరూ సభలో లేరు. గవర్నర్ వెళ్లి పోయిన తరువాత సభ మరుసటిరోజుకు సాయంత్రానికి వాయిదా పడింది.

గతనెలలో అసెంబ్లీ ఎన్నికలలో అవకతవకలు జరిగినందుకు నిరసనగా వీరు ఈ చర్యకు దిగారు.

గవర్నర్ ప్రసంగిస్తుండగా ప్రతిపక్ష సభ్యులు కొందరు మైకులు కూడా తీసివేశారు. అజెండా కాగితాలు, పేపరువెయిట్లు వేదికపైకి విసిరారు.

వాకౌట్ చేసిన సభ్యులలో బి.కె.డి. ముస్లింమజ్లిస్, ఎస్.ఎస్.పి., జనసంఘం, పాత కాంగ్రెసు, సోషలిస్టు, మార్క్సిస్ట్ పార్టీల వారున్నారు.

అవకతవకలుగా ఎన్నికలు జరిపి, అక్రమంగా అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం తయారు చేసిన ప్రసంగాన్ని చదివే హక్కు గవర్నర్‌కు లేదని ప్రతిపక్ష సభ్యులు అభ్యంతరం తెలిపారు. అవినీతి తాండవం చేస్తున్నదని ఆహార కొరత వల్ల, అధికధరలవల్ల ప్రజలు క్రుంగిపోతున్నారని ఈపరిస్థితిలో శాసన సభ్యులను ఉద్దేశించి ప్రసంగించే హక్కు గవర్నర్‌కు లేదని వారు పేర్కొన్నారు.

తీవ్రవాదశక్తుల ప్రోద్బలం

కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 19. గుజరాత్‌లో తీవ్ర సంక్షోభాన్ని సృష్టించిన అతివాద, మితవాద వర్గాలలోని తీవ్రవాద శక్తులు బీహార్‌లో తిరిగి కల్లోలం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నాయని, కాంగ్రెస్ పార్లమెంటరీపార్టీ కార్యవర్గం నేడిక్కడ జరిపిన సమావేశంలో పలువురు ఆందోళన వెలిబుచ్చారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి, హోంశాఖ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ కూడా యీ సమావేశానికి హాజరయారు.

ఈ తీవ్రవాద శక్తులను రాజకీయ స్థాయిలో ప్రతిఘటించడానికి కాంగ్రెస్ కార్యకర్తలు ఐక్యతతో వ్యవహరించాలని, యీ సమావేశం విజ్ఞప్తి చేసింది.

కార్యవర్గంలోని 10 మంది సభ్యులూ యీ సమావేశానికి హాజరయారు.

ఈ తీవ్రవాద శక్తులు తమస్వార్థ ప్రయోజనాల సాధనకై సమైక్యమవుతున్నాయని, ఇందునిమిత్తం కాంగ్రెస్ వారిలో అనైక్యతను ప్రబోధిస్తున్నాయని, యీ వ్యూహాలను అప్రమత్తంగా తిప్పికొట్టాలని, కార్యవర్గం అభిప్రాయ పడింది.

గుజరాత్‌లో వలె బీహార్‌లో కాంగ్రెస్ అనైక్యంగా లేదని, అందుచేత బీహార్ ప్రస్తుత సంక్షోభాన్ని ఎదిరించగలదని, కార్యవర్గం భావించింది.

అయితే పార్టీలో క్రమశిక్షణను పటిష్ఠం చేసే నిమిత్తం జిల్లా, బ్లాక్ స్థాయిలలో పార్టీని పునర్నిర్మించాలని కార్యవర్గం అభిప్రాయ పడింది.

సూయజ్‌కాల్వ పునరుద్ధరణకు అమెరికా తోడ్పాటు

కయిరో, మార్చి 19: సూయజు కాలవలోని మందుపాతరలను తొలగించి దాన్ని నౌకాయానానికి సిద్ధం చేయడంలో ఈజిప్టుకు అవసరమైన సహాయం అందజేయడానికి అమెరికా అంగీకరించినట్లు ఈజిప్టు విదేశాంగ మంత్రిత్వశాఖ నేడొక ప్రకటనలో వెల్లడించింది. అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కీసింగర్ ఇటీవల కయిరో వచ్చినప్పుడు ఈ మేరకు కొన్ని హామీలు ఇచ్చినట్లు, వచ్చే అక్టోబర్ నాటికి సూయజు కాలువను తిరిగి నౌకాయానానికిసిద్ధంచేయవచ్చునని ఈజిప్టు ఆశిస్తున్నట్లు ఈ ప్రకటన వివరించింది.

ఈజిప్టు ప్రభుత్వం విజ్ఞప్తిపై సూయజు కాల్వ పునరుద్ధరణకు సాంకేతికమైన సలహా సహకారాలను అందజేయడమే గాక, మందు పాతరలను వెలికి తీయడంలో ఈజిప్షియన్లకు శిక్షణ ఇవ్వడానికి అమెరికా అంగీకరించినట్లు ఈ ప్రకటన వివరించింది.

కాంగ్రెసు కమిటీకి గ్రాండ్ జ్యూరీ రహస్య నివేదిక: న్యాయమూర్తి ఉత్తర్వు

వాటర్‌గేట్, మార్చి 19. వాటర్‌గేట్ వ్యవహారంలో ప్రెసిడెంట్ నిక్సన్ పాత్రకు సంబంధించిన గ్రాండ్‌జ్యూరీ రహస్య నివేదికను ప్రెసిడెంట్ అభిశంసన విషయాన్ని పరిశీలిస్తున్న కాంగ్రెసుకమిటీకి నివేదించవలసినదిగా న్యాయమూర్తి జాన్‌సిరికా నిన్న ఉత్తర్వు చేశారు.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ బహుళ ద్వాదశి

1974 మార్చి 20. బుధవారం
బహుళ ద్వాదశి రా. 11-46
శ్రవణం ఉ. 10-01
వర్జ్యం: ప. 2-25 మొ 4-11 కు

పూర్ణకర్మ యోగపు స్వరూపం

సర్వజ్ఞమైన దివ్యశక్తి తన విధానమునో నిర్వ్యక్తముగా మన ద్వారమున ప్రసరింప జేయునపుడు, పరివర్తితమైన మన ప్రకృతి సంతసా అయ్యది తన శక్తి నవ్యాహతముగ కొనసాగించగల నిశుద్ధోపకరణముగ తీర్చిదిద్దుకొనును. ఈ సమగ్ర నివేదనము, సంపూర్ణ సమర్పణము, నీటి ఫలితముగా గలుగు అఖండ పరివర్తనము, అవ్యాహతదివ్యశక్తి ప్రసారము— వీటియందే పూర్ణకర్మయోగపు సాధ్య సాధన స్వరూప మంతయూ ఇమిడి యున్నది.

— శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ

1974 మార్చి 20, బుధవారం

రాష్ట్ర బడ్జెట్

1974-75 సంవత్సరానికి రాష్ట్ర ఆర్థిక మంత్రి సమర్పించిన బడ్జెట్ తాత్కాలిక బడ్జెట్. ఏప్రిల్‌లో శాసనసభకు ఉపఎన్నికలు జరగనున్న దృష్ట్యా, ఇప్పుడు నాలుగు నెలలకు 'వోట్ ఆన్ అక్కౌంట్' మాత్రమె ప్రతిపాదిస్తున్నట్లు శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు. అంటే, పూర్తి బడ్జెట్‌ను తరువాత ప్రవేశ పెడతారన్న మాట.

తాత్కాలిక బడ్జెట్‌లో మొత్తం మీద రు. 17.2 కోట్లు లోటు చూపించారు. అదనపు వనరుల సమీకరణ, కేంద్రం నుంచి హెచ్చుసహాయం లాంటి చర్యల ద్వారా ఈ లోటు భర్తీ చేసుకోవచ్చు. పరిశీలించగా రాష్ట్ర ఆర్థిక పరిస్థితి మెరుగైనట్లు ఈ ప్రతిపాదనలు సూచిస్తున్నవి.

నిజానికి ఈనాడు పెక్కు రాష్ట్రాల పరిస్థితి అయోమయంగా ఉంది. రానున్న సంవత్సరంలో అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమగు వనరులు సమకూర్చుకునే స్థితిలో అవి లేవు. కాగా, ఆంధ్రప్రదేశ్ వచ్చే సంవత్సరం ప్రణాళికా కార్యక్రమాల పెట్టుబడులు తగినంతగా హెచ్చించుకోగల స్థితిలో వుండడం సంతోషకరమైన విషయం.

ఈ పరిస్థితికి కారణం లేకపోలేదు, ఆరవ ఫైనాన్సు కమిషన్ సిఫార్సుల మూలంగా రాష్ట్రానికి దాదాపు రు. 555 కోట్ల మేరకు ప్రయోజనం చేకూరుతున్నది. కనుకనే ఆర్థిక మంత్రి ధైర్యంగా వ్యవహరించి, వచ్చే సంవత్సరంలో అభివృద్ధి పథకాలకు రు. 136.94 కోట్లు కేటాయించగలిగారు. ఈ కేటాయింపులు ఎక్కువగా ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి కార్యక్రమాలకు ఉద్దేశించినట్టివి. రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయంపై ఆధారపడి వున్నది కనుక. ఆ రంగానికి హెచ్చు మొత్తాలు వ్యయంచేయక తప్పదు. నాగార్జున సాగర్, పోచంపాడు, తుంగభద్ర హైలెవెల్ మున్నగు ప్రాజెక్టుల క్రింద ఆయకట్టు పద్ధతులను మరింత సక్రమంగా, చురుకుగా అమలుపరచవలసి వుంది. ఇందుకు రాష్ట్ర ప్రణాళికతో నిమిత్తం లేకుండా కేంద్రం తగినంత సహాయం అందజేయవలసి వుంటుందికూడా. నాగార్జునసాగర్ ప్రాజెక్టుపని ఆశించినంత వేగంగా జరగడంలేదు. అది జరిగి వున్నట్లయితే రాష్ట్రంలో భారీ ఇరిగేషన్ పరిస్థితి ఇంకా మెరుగ్గా వుండేది. పూర్తికాని పథకాలకు హెచ్చు ప్రాధాన్యత ఇవ్వడంతోపాటు, మరిన్ని ప్రాంతాలకు నీటి పారుదల సౌకర్యాలు లభింపజేయవలసి వుంటుంది కూడా.

విద్యుచ్ఛక్తి కొరత రాష్ట్ర ప్రగతికి పెద్ద అవరోధమైన మాట నిజమే. ఇటు వ్యవసాయానికి అటు పరిశ్రమలకు కూడా విద్యుచ్ఛక్తి అత్యంత ప్రధానమైనది కనుక, కొత్తగూడెం మూడవదశ దిగువ సీలేరు ప్రాజెక్టులకు హెచ్చుగా కేటాయింపులు. కేంద్ర సహాయం అవసరం అవుతున్నవి.

రాష్ట్రంలో పరిశ్రమల అభివృద్ధికి ఇంకా ఎంతగానో కృషి జరగవలసి వుంది. పారిశ్రామికంగా మిక్కిలి వెనుకబడి వున్న రాష్ట్రం మనది. స్థానిక పరిశ్రమలు విరివిగా వర్ధిల్లడానికి రాష్ట్ర ప్రభుత్వం పలు చర్యలు తీసుకోవలసి వుంది. కేంద్ర పరిశ్రమలు కూడా మరిన్ని ఏర్పాటుఅయ్యేలా కృషి జరగవలసి వుంది. ఇప్పుడు సంకల్పించిన ఉపాధి కల్పన పథకాలు అవసరాలకు సరిపోవు.

బడ్జెట్ ప్రతిపాదనలను బట్టి వ్యయం హెచ్చు స్థాయిలో ఉన్నప్పటికీ, రెవిన్యూ ఖాతాలో రు. 14.71 కోట్లు మిగులు చూపించారు. అయినా మొత్తం మీద రు. 17.2 కోట్లు లోటు కనిపిస్తున్నది. అంటే, రు. 31.9 కోట్లు పెట్టుబడి ఖాతాలో లోటువల్ల ఏర్పడిన పరిస్థితి ఇది.

ప్రస్తుతం అమలులో వున్న స్టాంపు డ్యూటీలను క్రమబద్ధం చేయాలని సంకల్పించడంవల్ల అదనంగా రు 12 కోట్లు రెవిన్యూ వస్తుంది. శేషించిన రు. 16 కోట్లు భర్తీ చేసికోవాలంటే. పన్నుల వసూళ్ల యంత్రాంగాన్ని మరింత పటిష్టం చేయడం ప్రణాళికేతర వ్యయం తగ్గించుకోడం, అవసరమైతే తరవాత దశలో కొన్ని కొత్తపన్నులు విధించడం లాంటి చర్యలు తప్పకపోవచ్చు.

అయిదవ ప్రణాళిక మొత్తం పెట్టుబడి తాత్కాలికంగా రు 1105 కోట్లుగా నిర్ణయించినట్లు శ్రీ రామచంద్రారెడ్డిచెప్పారు. మరి, ఇంత పెద్ద మొత్తం పెట్టుబడిగల ప్రణాళికను అమలుపరచి లక్ష్యసిద్ధిని పొందాలంటే, మరింతగా వనరుల సమీకరణకు ఇంకా పెద ఎత్తున రాష్ట్రం కృషి చేయవలసి వున్నమాట వాస్తవం. ఆంధ్రప్రదేశ్ సహజ వనరులకు పుట్టినిల్లు. అయితే. వాటిని సక్రమంగా సమీకరించుకుని, సద్వినియోగ పరచుకోడానికి ప్రభుత్వ యంత్రాంగం దీక్షతో, చిత్తశుద్ధితో కృషి చేయవలసి వుంటుంది.

వ్యవసాయ-పరిశ్రమల సంస్థ ఛైర్మన్‌గా శ్రీ ఎం. నారాయణరెడ్డి

హైదరాబాద్, మార్చి 19: ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ, పరిశ్రమల సంస్థ ఛైర్మన్‌గా శాసనసభ్యుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి నియమించారు. శాసన సభ్యులు శ్రీయుతులు, కుడిపూడి ప్రభాకరరావు, హెచ్. సత్యనారాయణను సంస్థకు అనధికార సభ్యులుగా ఉంటారు.

వ్యవసాయ శాఖ డైరెక్టరు, గ్రౌండ్ వాటర్ శాఖ డైరెక్టరు, ఆర్థికశాఖ డిప్యూటీ కార్యదర్శి, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ మేనేజింగ్ డైరెక్టరు, కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖకు చెందిన ముగ్గురు ప్రతినిధులు అధికార సభ్యులుగా వ్యవహరిస్తారు.

ఈ సంస్థకు శ్రీ బి. ప్రతాపరెడ్డి ఐ. ఏ. ఎస్. మేనేజింగ్ డైరెక్టర్‌గా ఉంటారు.

అమ్ముడుపోని కోటి రూపాయిల పుస్తకాలు

న్యూఢిల్లీ, మార్చి 19: కేంద్ర హిందీ డైరెక్టరేటు, జాతీయ బ్యాంకు ట్రస్టు, సాహిత్య అకాడెమీ, లలితకళా అకాడెమీలలో కోటి రూపాయలు విలువ జేసే పుస్తకాలు అమ్ముడుపోకుండా ఉన్నాయని విద్యాశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ డి. పి. యాదవ్ లోక్ సభలో తెలియ జేశారు.

హిందీ డైరెక్టరేటులో రు. 18.60 లక్షలు, జాతీయ బ్యాంకు ట్రస్టులో రు. 53 లక్షలు, సాహిత్య అకాడెమీలో రు. 25 లక్షలు, లలిత కళ అకాడెమీలో రు. 9.10 లక్షలు విలువ జేసే పుస్తకాలు విక్రయం కాకుండా మిగిలిపోయాయని శ్రీ యాదవ్ వ్రాతపూర్వకంగా శ్రీ శంకర్‌దయాళ్‌సింగ్‌కి తెలియ జేశారు.

అక్రమరవాణా నేరంపై రు. 53 వేల ఎరువులు, ఆహార ధాన్యాలుస్వాధీనం

నెల్లూరు, మార్చి 19: ఈ నెల 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు 8 సందర్భాలలో అక్రమంగా రవాణా చేయబడుతున్న రు. 53,040లు విలువగల ఎరువులను, ఆహార ధాన్యాలను అక్రమ రవాణా నిరోధక డిప్యూటీ పోలీసు సూపరింటెండెంట్, తన సిబ్బంది సహాయంతో స్వాధీనం చేసుకున్నారు.

వాటిలో రు. 18,500లు విలువగల ధాన్యం, రు. 13,640లు విలువగల బియ్యం, రు. 20,900లు విలువగల ఎరువులు వున్నాయి. ఈ సరుకు రవాణా చేయడానికి పర్మిట్లు, బిల్లులు, లెవీ చెల్లించబడినట్లు సర్టిఫికేట్లు లేనందున ఈ సరుకు తీసుకు వెడుతున్న ఎనిమిది లారీలను కూడా స్వాధీనం చేసుకున్నారు.

పారిస్, మార్చి 19: దక్షిణ వియత్నాంలో రాజకీయ పరిష్కార సాధనకై సైగాన్ ప్రభుత్వ ప్రతినిధులు, తాత్కాలిక విప్లవ ప్రభుత్వ ప్రతినిధులు శుక్రవారంనాడు ఇక్కడ చర్చలు జరుపుతారు.

పేరుభొట్లపాలెం తవ్వకం అవకతవకలపై విచారణ 25 కి వాయిదా

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 18: నాగార్జున సాగర్ ప్రాజెక్టు క్రింద గల పేరుభొట్లపాలెం కాల్వ త్రవ్వకం వ్యవహారంలో వచ్చిన అవకతవకలపై దర్యాప్తునకు శ్రీ అల్లాడి కుప్పుస్వామి అధ్వర్యాన ఏర్పాటయిన ఏకసభ్య సంఘంఎదుట ఇరిగేషన్‌శాఖలో మాజీ సంయుక్త కార్యదర్శి శ్రీ జి. డి. కురేషి, సుప్రీం కన్‌స్ట్రక్షన్ కంపెనీ భాగస్వామి శ్రీ టి. సుబ్బరామరెడ్డిపై నేడు విచారణ జరిగింది.

టెండర్లను ఆదేశించ డానికి చీఫ్ ఇంజనీర్‌కు అనుమతి ఇస్తూ ఫైలునురూపొందించి, చివరికి దానిని మటుమాయం చేయడం ఏమీ తెలియ కుండా చేయాలనే వుద్దేశంతోనే జరిగిందని పి. డబ్ల్యు. డి. కార్యదర్శి వెలిబుచ్చిన అభిప్రాయంలో నిజంలేదని శ్రీ కురేషి అన్నారు.

1971, జూలై 27న తాను సంయుక్త కార్యదర్శి పదవిలోకి వచ్చానని, అప్పటికి మూడు రోజులు ముందుగా అంటే జూలై 24న రాజగోపాలరెడ్డి కంపెనీ కాంట్రాక్టును రద్దు చేయాలని ఉత్తర్వు చేశారని శ్రీ కురేషి అన్నారు.

అందు చేత అన్నివిషయాలలోను సమగ్రంగా పరిశీలించే అవకాశం నాకు లేదు' అని ఆయన అన్నారు.

పేరుభొట్లపాలెం కాల్వత్రవ్వకానికిసంబంధించిన కాంట్రాక్టు ఒప్పందం సరియైనదేనని, ఇందులో అవకతవకలు ఏవీ లేవని శ్రీటి. సుబ్బరామరెడ్డి అన్నారు.

పబ్లిక్‌వర్క్సుశాఖకార్యదర్శి శ్రీ బి.సి.గంగోపాధ్యాయపై విచారణ సోమవారంనాటికి వాయిదా పడింది.

పత్రాలు, డాక్యుమెంట్లను పరిశీలించడానికి ఇంకా వ్యవధి అవసరమని న్యాయవాదులు చేసిన విజ్ఞప్తికి సమ్మతిస్తూ, ఈ వ్యవహారంపై విచారణను మార్చి 25నాటికి కమిషన్ వాయిదా వేసింది.

రు 720 లక్షలతో వికలాంగులకు జాతీయ కేంద్రాలు

న్యూఢిల్లీ, మార్చి 18: అంధులు, బధిరులకు ఒకటి మానసిక రోగులకు మరొకటి జాతీయ సేవా కేంద్రాలను ఏర్పాటు చేయాలనుకొంటున్నట్లు లోక్‌సభలో సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ అరవింద నేతమ్ నేడు తెలిపారు.

ఈ కేంద్రాలలో పైరకం వికలాంగులకు మేలురకం కృత్రిమ అంగాల తయారీకై పరిశోధనలో వారికి సేవాకార్యక్రమాలు అమలు జరుపుతారు. ఇందు నిమిత్తం రు. 720 లక్షలతో ఐదవ ప్రణాళికలో కొన్ని పథకాలు రూపొందించినట్లు శ్రీ నేతమ్ వెల్లడించారు.

హైదరాబాదుకు బ్రహ్మానందరెడ్డి రాక

హైదరాబాద్, మార్చి 19 : కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి ఢిల్లీనుండి నేడిక్కడకు వచ్చారు.

పని ఎగవేసేవారికి వేతనాల నిలిపివేత

అల్లరులకు కారకులైనవారిపై చర్యలకు వెనకాడబోమని రైల్వే డిప్యూటీమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 19: రైల్వేల నిర్వహణలో ముందు ముందు సమ్మెలు వాటిల్ల కుండా అరికట్టడానికై యూనియన్లలో కలో, లాలను సృష్టించి ఆందోళనకు కారకులైన వారిపై కటిన చర్యలు గైకొనాలని, పని మేరకు వేతనం చెల్లించాలని, పని ఎగవేసిన వారికి వేతనాలు చెల్లించరాదని, ప్రభుత్వం దృఢంగా నిశ్చయించినదని రైల్వే శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ మహమ్మద్‌షఫీ ఖురేషీ లోక్‌సభలో నేడు విస్పష్టంగా ప్రకటించారు.

1973 లో రైల్వేలలో జరిగిన పెక్కు సమ్మెలవల్ల రు. 80 కోట్ల వరకు నష్టం వాటిల్లినదని ఆయన పేర్కొన్నారు.

రైల్వేలలో గుర్తించబడని యూనియన్లకు చెందిన కార్మికుల, ఉద్యోగుల సమస్యల గురించి సభలో వచ్చిన పెక్కు ప్రశ్నలకు ఆయన బదులు చెప్పారు.

రైల్వేలలో కాటగిరీ వంతుగా ఉన్న గుర్తింపబడని యూనియన్ల సమస్యలను రైల్వే మంత్రిత్వశాఖ ముందుసభ్యులు ప్రస్తావించవచ్చునని, యూనియన్ల గుర్తింపు ప్రసక్తి లేదని ఆయన వివరించారు.

శ్రీ అటల్‌బిహారీ వాజపాయ్ అడిగిన ప్రశ్నకు బదులుచెప్తూ, లోకోసిబ్బంది సమస్యలను చాలా వరకు పరిష్కరించడం జరిగినదని, యూనిసిబ్బందికి 10 గంటలపనికాలంపద్ధతిని అమలుజరిపే విషయంపై ఖురేషికమిటీ వచ్చే నెలలో సమావేశం కాగలదని ఆయన వివరించారు.

గయలో రైల్వే జోనల్ మేనేజర్ ఒకరు పార్లమెంటు సభ్యునిపై అసభ్యంగా ప్రవర్తించడం విషయమే కనక వాస్తవమైనదైతే ఆ అధికారిపై చర్యలు గైకొంటారని శ్రీ ఖురేషి హామీ యిచ్చారు.

రైల్వే గార్డుల సమస్యల గురించి పరిశీలనజరపడానికి లోగడ నియమించిన 'ఖురేషి కమిటీకి' సూచించడం జరగలేదని ఆయన అన్నారు.

అసిస్టెంటు స్టేషనమాస్టర్ల బాధ్యతలు విధులు గురించి సభలో వచ్చిన కొన్ని సందేహాలకు ఆయన బదులు చెప్పారు.

అవసరమైనప్పుడు అసిస్టెంటు స్టేషన్ మాస్టర్లే హెచ్చు బాధ్యతలను నిర్వహించవలసి ఉంటుందని, అలా చేయడానికి తిరస్కరించిన వారి వేతనాలలో కొంత శాతం. కోత విధించవలసినదిగా సూచించారని శ్రీ ఖురేషి వివరించారు.

కాంగ్రెసుల విలీనానికి మురార్జీ ప్రాతికూల్యం

బొంబాయి, మార్చి 19: రెండు కాంగ్రెసుల విలీనానికై తాను కృషి చేస్తున్నట్లు కొన్ని పత్రికలలో వెలువడిన వార్తలను పాతకాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ నిన్న ఖండించారు.

అహమ్మదాబాదునుంచి వచ్చిన వెంటనే పత్రికలవారితో శ్రీ మురార్జీ దేశాయ్ మాట్లాడుతూ, కాంగ్రెసుల విలీనాన్ని తానుకోరుతున్నట్లు వెలువడిన వార్త పూర్తిగా నిరాధారమైనదని స్పష్టంచేశారు.

ఉభయ కాంగ్రెస్‌ల విలీనం సమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీకి, శ్రీ కామరాజుకు జరుగుతున్న చర్చలపై కూడా వ్యాఖ్యానించడానికి తాను నిరాకరించినట్లు శ్రీమురార్జీ దేశాయ్ చెప్పారు.

''మౌలిక సమస్యలపై మనసువమార్చుకొనే పద్ధతి కాదు నాది'' అని ఆయన సమాధానమిచ్చారు.

మహాత్మాగాంధీ ప్రభావంవల్ల గుజరాత్‌లో క్రమశిక్షణగల సాంఘికజీవనం నెలకొనివున్నదని, అయితే ఇందిరాగాంధీనాయకత్వంలో కాంగ్రెసు అధికారంలోకి వచ్చిన పిమ్మట, ఈ క్రమ శిక్షణ నశించిపోయి, యువజనులు తిరుగు బాటు చేయ డానికి ఆస్కారం ఏర్పడినదని శ్రీ మురార్జీ అన్నారు.

గుజరాత్ ఉద్యమం పరిణామాల గురించి శ్రీ మురార్జీ దేశాయ్ ప్రస్తావించి, ''మహారాష్ట్రలో ఇదే విధమైన ఆందోళనను గుజరాతీ వ్యతిరేకంగా వక్రంగా చిత్రించడానికి శివసేనను ప్రభుత్వం వినియోగించింది. ప్రత్యేక బొంబాయి సిటి రాష్ట్రం అవతరణ జరగగలదన్న భయసందేహాలను నకూడా సృష్టించడం జరిగింది''అని అన్నారు.

ఎన్నికలు జరప డానికి సముచితమైన వాతావరణం వుండాలని, పాతకాంగ్రెసుకు విజయావకాశాలు ఇప్పుడు బాగా మెరుగుగావున్నాయని శ్రీ మురార్జీ పేర్కొన్నారు.

మరొక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, ఉత్తర ప్రదేశ్‌లో మాదిరిగా అసెంబ్లీ ఎన్నికలు అక్రమ రీతిలో జరగడానికి గుజరాత్ ప్రజలు అనుమతించబోరన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

న్యూఢిల్లీ, మార్చి 18: యు.పి.నుంచి రాజ్యసభకు జరిపే ఎన్నికలలో, ప్రొఫెసర్ సుబ్రహ్మణ్యన్‌స్వామిని జనసంఘ అభ్యర్థిగా నిలబెట్టడానికి పార్టీ కేంద్ర పార్లమెంటరీ బోర్డు నిర్ణయించింది.

తక్కువ పెట్రోల్‌తో ఎక్కువ 'మైలేజి'

జీపు ఉత్పత్తిదారుల నూతన పరిశోధన

విజయవాడ, మార్చి 18: పెట్రోల్ కొరత దృష్ట్యా లీటరు పెట్రోల్ నుండి వీలయినంత ఎక్కువ 'మైలేజి' ని పొందుడానికి 'జీపు' ఉత్పత్తి దారులైన మహేంద్ర అండ్ మహేంద్ర సంస్థవారు 'ఆపరేషన్ మాక్సీ మైలేజ్' అనే కార్యక్రమాన్ని ప్రారంభించి జీపు వాడకం దారులకు ఉచిత సేవ చేస్తున్నారు. విజయవాడ గొరపాటి గ్యారేజిలో మార్చి 19, 20 తేదీలలో ఈ నూతన పద్ధతిని ప్రదర్శనాత్మకంగా నిర్వహిస్తారు. కోస్తా ఆంధ్రలోని ఏ ప్రాంతం జీపు యజమానులైనా ఈ సదుపాయం పొందవచ్చు.

జీపు వాహనం గ్యారేజిలోకి, రాగానే 45 నిముషాలసేపు ఆ జీపును పరీక్షించి డిస్ట్రిబ్యూటర్స్, కార్బురేటర్, బ్రేకులు, క్లచ్ చక్రాలు ఎలా పనిచేస్తున్నవీ తెలుసుకుని, వాటిలో ఏమైన మరమ్మత్తు చేయాల్సి ఉంటే మరమ్మత్తు చేయాలని, కొత్త పార్ట్సు వేయాల్సి ఉంటే వాటిని వేయాలని సూచిస్తారు. గొరపాటి గ్యారేజి 1959 మేనేజింగ్ పార్ట్‌నర్ శ్రీ గొరపాటి వెంకటేశ్వరరావు మహేంద్ర అండ్ మహేంద్ర రీజనల్ సేల్స్ మేనేజర్ శ్రీ ఎ. జె. ఈరావెల్స్ ఈ చెకప్ ఉచితంగా చేస్తామని తెలిపారు. స్పేరు పార్టులు, లేబర్ చార్జీలపై 4 నుంచి 10 శాతం వరకు మినహాయింపు నిస్తారు. మూడు నెలలవరకు చెకప్' అమలులో ఉంటుంది.

రాష్ట్రంలో 8150 జీపులున్నాయని వాటిలో 70 శాతం ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నాయని శ్రీ ఈరావెల్స్ చెప్పారు. హైదరాబాద్ జరిపిన పరీక్షలద్వారా లీటరు పెట్రోల్‌కు లోగడ అరు 8 మై. దూరం వచ్చేది పరీక్షల అనంతరం 10 కిలో మీటరుల దూరంవరకు వచ్చిందని వెల్లడయింది. శ్రీయుతులు వి. నాగరాజన్, పి. ఎ.సాంపుకార్ జి.పుల్లి ప్రసాద్, బి. గంగాధరరావు, పి. జయరావ్‌నాయుడు పాల్గొన్నారు.

దేశం పెట్రోల్ కొరతను ఎదుర్కొంటున్న ఈ తరుణంలో ఇటువంటి పద్ధతులు వినియోగదారులకెంతగానో తోడ్పడగలవు. ఇటువంటి ప్రదర్శనలు త్రివేండ్రం, మద్రాసులలో జరిగినవి.

మూడు బ్రిటిష్ పత్రికల ప్రచురణ నిలిపివేత

లండన్, మార్చి 19. సుప్రసిద్ధ వార్తాపత్రికల ప్రచురణసంస్థ బీవర్‌బ్రూక్ కంపెనీ మార్చినెలాఖరునుండి మూడుప్రముఖ దిన పత్రికలు ది స్కాటిష్ డైలీ, ఎక్స్‌ప్రెస్, ది స్కాటిష్ సన్‌డే ఎక్స్‌ప్రెస్, ది గ్లాస్గో ఈవినింగ్ సిటిజన్ పత్రికల ప్రచురణను నిలిపివేస్తున్నట్లు, ఆ సంస్థ ప్రతినిధి ఒకరు నిన్నరాత్రి ప్రకటించారు.

1973 వ సంవత్సరం ద్వితీయార్థంలో ఆ సంస్థ నిర్వహణలో 25 లక్షల పౌండ్ల మేరకు నష్టంవచ్చినట్లు బీవర్‌బ్రూక్ డైరెక్టర్లు లోగడ తెలియజేశారు.

కాంగ్రెస్ శాసనసభా పార్టీ సమావేశం

హైదరాబాద్, మార్చి 19: శాసనసభా కాంగ్రెస్ పార్టీ నేటి సాయంత్రం సమావేశమై రాష్ట్రంలో ఎరువుల పంపిణీ, ధరల పెరుగుదల, విద్యుచ్ఛక్తి కొరత మొదలైన సమస్యలపై చర్చ కొనసాగించింది.

రాజ్య సభకు పోటీ చేస్తున్న ఆరుగురు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ జలగంవెంగళరావు కాంగ్రెస్ శాసన సభ్యులందరికీ విజ్ఞప్తి చేశారు. ప్రతి కాంగ్రెస్ అభ్యర్థికి వోటు చేయ వలసిన కాంగ్రెస్, ఇండిపెండెంట్ సభ్యులను నిర్ణయించారు. తమకు కేటాయించిన అభ్యర్థికి ఖచ్చితంగా వోటు వేయవలసిందని సభ్యులందరికీ ఆదేశాలు యివ్వడం జరిగింది. రాజ్యసభకు ఎన్నిక కావడానికి ప్రతి అభ్యర్థికి కనీసం 40 వోట్లు రావలసిఉన్నది. సి. పి. ఐ. శాసన సభ్యులు, ఒకే ఒక మార్క్సిస్టు సభ్యుడు శ్రీ రఘునాథరెడ్డికి వోటు వేయగలరని తెలియవచ్చింది.

గోధుమ సేకరణపై నూతనవిధానం

వారంరోజుల్లో ప్రభుత్వం ప్రకటించే అవకాశం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 19: గోధుమసేకరణపై నూతన విధానాన్ని కేంద్ర ప్రభుత్వం ఒక వారం రోజులలో ప్రకటిస్తుంది.

ఈ విధానానికి ప్రస్తుతం తుదిమెరుగులు దిద్దుతున్నారు. సేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వాల పర్యవేక్షణక్రింద టోకు వ్యాపారులకు ప్రధానమైన పాత్రను ఈ విధానం కల్పిస్తుంది.

వారు సేకరించిన గోధుమలో కొంతశాతాన్ని రాష్ట్ర ప్రభుత్వం నియమించిన ప్రభుత్వ ఏజెన్సీకి, లేదా ఫుడ్‌కార్పొరేషన్‌కు బదలాయిస్తారు. ఎంత శాతం టోకువ్యాపారుల్లు ఈ సంస్థలకు యిస్తారో యింకా తెలియరాలేదు. కాని వారు సేకరించిన గోధుమలో సగం శాతాన్ని ప్రభుత్వ సంస్థకు ఇవ్వవచ్చునని తెలియ వచ్చింది. ప్రభుత్వం ఎంత శాతం నిర్ణయించినా అందుకు టోకువ్యాపారులు అంగీకరించడానికి ఒప్పుకొంటున్నారు.

టోకు వ్యాపారులతో ఆహార కార్పొరేషన్ పోటీ చేయదు. కాని కొనుగోళ్లను, రవాణాను, నిల్వలను ఈ సంస్థ సమన్వయం చేస్తుంది. మార్కెట్‌లోకి వచ్చి, వ్యాపారులచేత కొనుగోలు చేయబడని గోధుమలను ఇది కొనుగోలు చేసే స్థితిలో వుంటుంది. మండీలలోకి గోధుమ ఎక్కువగా వచ్చినప్పుడు, గోధుమను త్వరగా అమ్మివేయడంతో రైతులకు ఎక్కువ ఇబ్బంది ఉండదు.

గోధుమపై తుది విధానాన్ని ప్రకటించే ముందు, కాలవ్యవధి చాలనందున కాంగ్రెస్ పార్టీకి చెందిన వివిధ సంప్రతింపుల సంఘాలతోసంప్రతించే అవకాశంలేదు. ఈవిధానాన్ని రూపొందించడంలో ప్రధానపాత్ర వహించిన అగ్రనాయకులు కాంగ్రెస్ వర్కింగ్‌కమిటీ సభ్యులే. వారుఇటీవల జరిగిన ముఖ్యమంత్రుల సమావేశానికి హాజరైనారు.

గోధుమటోకువాణిజ్యం స్వాధీనం లక్ష్యం, రాష్ట్ర ప్రభుత్వాలు ఈ విషయమై వ్యవహరించిన తీరు, గోధుమమొత్తం ఎంత లభ్యం కాగలదన్న అంశం, ఈ ప్రయోగంపై నేర్చుకోవలసిన పాటాలు ఈ అంశాలను కేంద్ర ప్రభుత్వం ఆ సమావేశంలో మనసులో వుంచుకొని పరిశీలన జరిపింది.

రైతులకు ప్యాసు పుస్తకాలు

ఇవ్వాలని గ్రామ మునసబుల సంఘం విజ్ఞప్తి

విజయువాడ, మార్చి 18: రైతులకు ప్యాసు పుస్తకాలు యిప్పించవలసినదిగా ఆంధ్రరాష్ట్ర గ్రామ హెడ్‌మన్‌ల (మునసబుల) కృష్ణాజిల్లా శాఖ సమావేశం నిన్న గొల్లపూడిలో కోరింది. గ్రామ సిబ్బంది రెండు సంవత్సరాలు పైగా డ్యూటీలో నున్న వారికి సర్వీసు క్రమబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆంధ్రరాష్ట్ర గ్రామ హెడ్ మునలసంఘాన్ని గుర్తించాలనికూడా కోరారు.

భూమిశిస్తు బకాయిల వసూలు విషయంలో కమిషన్ యివ్వాలని విజ్ఞప్తి చేశారు. ఎరువుల కార్డుల కమిటీలో మునసబులను స్థానం యివ్వాలని కోరారు. శ్రీ ఎం. వి. ఆర్. అప్పారావు చౌదరి అధ్యక్షులుగా శ్రీ వై. బి. హెచ్. జనార్ధనరావు కార్యదర్శిగా, శ్రీ గన్నె సత్యనారాయణ కోశాధికారిగా ఎన్నికయినారు.

ఇరాన్ ప్రెసిడెంట్‌తో జనరల్ బెహూర్ సమావేశం

బాగ్దాద్, మార్చి 19. భారత సైనిక దళాల ప్రధానాధిపతి జనరల్ జి.జి.బెహూర్ నిన్న యిక్కడ ఇరాక్ అధ్యక్షుడు అహమ్మద్ హసన్ బకర్‌ను కలిసికొన్నారు. ఇరాక్‌లో వారం రోజుల అధికార పర్యటన సందర్భంగా జనరల్ బెహూర్ గత శనివారం యిక్కడికి వచ్చారు.

వాషింగ్టన్, మార్చి 19: గోలాన్‌హైట్స్ నుంచి సేనల తరలింపు విషయంలోపై ఇజ్రేల్, సిరియాలతో అమెరికా విదేశాంగ మంత్రి హెన్రీ కీసింగర్ జరుపబోయే కీలక చర్చలకు రెండు వారాలు వ్యవధి ఇవ్వబడవచ్చునని తెలుస్తున్నది.

నిత్యావసర వస్తువులకు రెండుఅంచల ధరలపద్ధతి

శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 19: నిత్యావసర వస్తువులపై రెండు అంచల ధరల పద్ధతిని ప్రవేశపెట్టే అంశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని, ఆర్థిక మంత్రి శ్రీ చవన్ రాజ్యసభలో నేడు ప్రకటించారు. ధరలఅదుపునకై ప్రణాళికాసంఘంనియమించినకమిటి సిఫార్సులను ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అయితే హెచ్చు ఉత్పత్తి ఒక్కటే ధరల పెరుగుదలను అరికట్టడానికి మార్గమని, ఆయన స్పష్టం చేశారు.

బీహార్ అల్లరపై పోలీసు కాల్పులు

[1వ పేజీ తరువాయి]

ఇంజన్ను విడదీసి, మంటలు వ్యాపించకుండా తప్పించ గలిగాడు.

మాంఘీర్ పోర్ట్ ప్రాంతంలో విద్యార్థులు పోస్టల్ ఉద్యోగులు పెద్ద ఎత్తున ప్రదర్శనలు జరిపారు.

సోషలిస్టుపార్టీ బెదరింపు

తమ నాయకుడు శ్రీ కర్పూరీ ఠాకూర్ మున్నగు వారిని వెంటనే విడుదల చేయనట్లయితే, ప్రభుత్వానికి వ్యతిరేకంగా తాము ప్రత్యక్ష చర్య ప్రారంభిస్తామని బీహార్ సోషలిస్టు పార్టీ నేడు హెచ్చరించింది.

నిన్న గుంపుల దాడులకు గురి అయిన దిన పత్రికలు 'ఇండియన్ నేషన్', 'ఆర్యవర్త' నేడు కూడా వెలువడలేదు. పత్రికల కార్యాలయ భవనానికి నిన్న నిప్పు పెట్టబడిన కారణంగా సెర్చిలైట్, ప్రదీప్ దినపత్రికలు కూడా నేడు వెలువడలేదు. వీరి రోటరీమిషన్ పాడై పోయిందని, పేపరు నిల్వలన్నీ తగులబడిపోయినవని తెలుస్తున్నది.

పాట్నా యూనివర్సిటి ప్రాంతంలో ఒక పాలబూత్‌కు నిప్పు పెట్టారు.

తూర్పు పాట్నాలోని గుల్జీ ప్రాంతంలో ఒక కార్యాలయ భవనాన్ని కొందరు నేడు తగులబెట్టారు. ఆలంజగంజి ప్రాంతంలో పోలీసులు నేడు కాల్పులు జరపడానికి ముందు జనం గుంపులు గుంపులుగా వచ్చి అనేక దుకాణాలను తగులబెట్టారు. పెక్కు షాపులను లూటీచేశారు. పోలీసు కాల్పులలో గాయపడిన వారిని నలుగురిని ఆస్పత్రిలో చేర్చారని, ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నదని తెలుస్తున్నది.

రైల్వేఉద్యోగుల సమ్మె

[1వ పేజీ తరువాయి]

మార్చి 30న ధర్నా పిమ్మట,''అభ్యర్థన దినవారంగా'' పరిగణిస్తారని ఆయన ప్రకటించారు.

పార్లమెంటు, రాజ్యాంగం రద్దుకు సూచన

ఇప్పుడున్న వ్యవస్థ వర్తమాన సమస్యల్ని పరిష్కరించడంలో విఫలం అయినందున, పార్లమెంటును, రాజ్యాంగాన్ని రద్దు చేయాలని శ్రీ ఫెర్నాండెజ్ సూచించారు. ప్రస్తుత రాజకీయ ఆర్థికవ్యవస్థను పూర్తిగా నాశనం చేసి, ఆ స్థానంలో కొత్త వ్యవస్థను నెలకొల్పడానికి ఒక వుద్యమం, అవసరం అని ఆయన అన్నారు.

గుజరాత్ పిమ్మట ఆ ఆదర్శం అనుసరిస్తూ ప్రస్తుతం బీహార్‌లో తలఎత్తినఆందోళనలో తనపార్టీ (సోషలిస్టుపార్టీ)కి ప్రోత్సాహం వున్నదని, బీహార్ పిమ్మట ఉత్తర ప్రదేశ్‌లో ఈ ఆందోళన రాగలదని, యు. పి. అటువంటి పురోగమానికి తయారుగా వుందని ఆయన అన్నారు. బీహార్‌లోని ఆందోళనలో సి.పి. ఐ.లో ఒక వర్గం వారు మాత్రమే పాల్గొన్నారని, మొత్తం పార్టీకి ఆందోళనతో ప్రమేయం లేదని ఆయన అన్నారు.

తెలుగునాడు

తెనాలి

తెనాలి అర్బన్ బ్యాంక్‌లో 14 వ తేదీన రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు స్వర్గీయ దామోదరంసంజీవయ్య చిత్ర పటాన్ని ఆవిష్కరించారు. తరువాత ఆయన శ్రీ సంజీవయ్య సేవలను ప్రస్తుతించారు. బ్యాంకు అధ్యక్షుడు శ్రీ ఆలపాటి ధర్మారావు స్వాగతం చెప్పారు. తమిళి సమితి అధ్యక్షుడు శ్రీ పుతుంబాక శ్రీరాములు సమావేశానికి అధ్యక్షత వహించారు. శ్రీ పగడాల లక్ష్మయ్య ఒక విజ్ఞప్తి పత్రం సమర్పించారు.

* * *

తెనాలి రైల్వే స్టేషన్ సమీపంలో 14 వ తేదీన సహకార శాఖ మంత్రి శ్రీ బత్తిన సుబ్బారావు కేంద్ర రక్షణ శాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. మంత్రి శ్రీ సుబ్బారావు, శ్రీ జగజీవన్‌రాం చేసిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా జరిగిన సభకు మహిళా సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి అధ్యక్షత వహించారు. శ్రీపి. రాజనరసింహ సావనీర్ ఆవిష్కరించారు. శ్రీపి.రాజారావుస్వాగతంచెప్పారు. శ్రీయుతులు నన్నపనేని వెంకటరావు, బల్లా శ్రీనివాసరావు, కె. ఆదంసు, ఆలపాటి ధర్మారావు, పి. సాంబశివరావు, డాక్టర్ పి. ప్రభుదాసు టి. జియ్యర్‌దాసు, పుతుంబాక శ్రీరాములు, ఎం. జోసెఫు, ఎ. సత్యనారాయణ టి. సుబ్రహ్మణ్యం, ప్రభృతులుమాట్లాడారు. శ్రీ అత్తోట రత్న కవి పద్యాలు చదివారు. శ్రీ పి. రాజారావు వందన సమర్పణ చేశారు.

దేవరకొండ

నల్లగొండ జిల్లా దేవరకొండలో భారత సోవియెట్ సాంస్కృతిక సంఘం ఎన్నికలు ఇటీవల జరిగాయి. ఈ దిగువ వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. శ్రీ ఎస్. సోమన్న: అధ్యక్షుడు, శ్రీయుతులు టి. దామోదర్ రెడ్డి, వి. భాస్కరరావు, ఎం. రంగారెడ్డి, ఎం. కొండలరావు, బి. రామశర్మ: ఉపాధ్యక్షులు, శ్రీ ఎస్. ఎ. రవూఫ్, శ్రీ ఎం. ఎ. ఖాన్, శ్రీ ఎం. సుధాకరరెడ్డి: కార్యదర్శులు, శ్రీ సయ్యద్ హుసేన్, శ్రీ ఎ. వి. జి. శాస్త్రి, శ్రీ ఎస్. వాసుదేవ్, శ్రీ జి బి. లింగయ్య, శ్రీ డి. జనార్దన్‌రెడ్డి, శ్రీ సుస్రతఆలి శ్రీ బి. నారాయణరావు: సభ్యులు.

పెద్దపల్లి

పెద్దపల్లి పంచాయితీ సమితి భవనానికి మార్చి 13 వ తేదీన ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభోత్సవం చేశారు. ఆయన వెంట మంత్రి శ్రీ జె. చొక్కారావు, శాసన సభ్యులు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి అధ్యక్షుడు ప్రభృతులు ఉన్నారు. తరువాత ముఖ్యమంత్రి సమితి సర్వ సభ్య సమావేశంలో ప్రసంగించారు. సమితి అధ్యక్షుడు శ్రీ జి. రామగోపాలరావు సభ్యులందరిని పరిచయం చేసి, స్వాగత పత్రం సమర్పించారు. సమితి తరఫున కూడా ఆయన ఒక విజ్ఞప్తి పత్రాన్ని ముఖ్యమంత్రికి అందజేశారు. శ్రీ జిన్నా మల్లారెడ్డి (ఎం. ఎల్. ఎ) ముఖ్యమంత్రికి, రవాణా మంత్రికి స్వాగత పత్రాలు సమర్పించారు. మంత్రి శ్రీ జె. చొక్కారావు కూడా ప్రసంగించారు. శ్రీ మల్లారెడ్డి వందన సమర్పణ చేశారు.

కళ్ళేపల్లి

కళ్ళేపల్లి గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదం జరిగి 88 ఇళ్ళు, పంటధాన్యం, ఆవులు, గడ్డివాములు దగ్ధమయ్యాయి. ముగ్గురు పిల్లలకు ఒళ్లు కాలింది ఒక రైతు యింట్లో ప్రామిసరీనోట్లు, కరెన్సీ నోట్లుకాలిపోయాయి. ఈ ప్రమాదంవల్ల లక్షరూపాయలకు పైగా ఆస్తి నష్టం జరిగినట్లు అంచనా వేయబడింది.

సైదేపూడి

సైదేపూడి గ్రామ పంచాయితీ భవనానికి శ్రీ ఘంటా కృష్ణమూర్తి (ఎం. ఎల్. సి.) ప్రారంభోత్సవం చేశారు. శ్రీ కె. జి. అప్పారావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కటారి సత్యనారాయణరావు (ఎం. ఎల్. ఎ) శ్రీ ఘంటా కృష్ణమూర్తి చిత్రాన్ని ఆవిష్కరించారు. శ్రీ బుచ్చిరాజు, శ్రీ అడ్డమిల్లి శ్రీ రామమోహనరావు, శ్రీరామారావు మాట్లాడారు. సర్పంచ్ శ్రీ వల్లభనేని గోపాల కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

మార్కాపురం

మార్కాపురం శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్ట్స్, సైన్స్, కామర్స్ కళాశాల వార్షికోత్సవాల సందర్భంగా శ్రీ బి. సోమశేఖర శర్మ అధ్యక్షతన శ్రీ ఆరుద్రకు సన్మానం జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ సుబ్రహ్మణ్యం, శ్రీ రాజమల్లాచారి, శ్రీ టి. శంకర నారాయణరావు, శ్రీ యంక్కలి బాలరత్నం, ప్రభృతులు మాట్లాడారు. శ్రీ ఆరుద్ర కృతజ్ఞతలు చెప్పారు. శ్రీమతి పి. చంద్ర జహునవతుందన చేశారు. అధ్యాపకులు, విద్యార్థులు నాటకాలు ప్రదర్శించారు.

ఇనుకపల్లి

ఇనుకపల్లిలో శ్రీ సాయి మందిరం 27 వ వార్షికోత్సవములు మార్చి 3 నుండి 14 రోజులపాటు జరిగాయి. నగర సంకీర్తనలు, అభిషేకాలు, ఆకుపూజలు, భజనలు, హరికథలు, లలిత సంగీత కచ్చేరీలు. తరంగ కాలక్షేపాలు, కుంకుమార్చనలు, భరతనాట్యాలు, నాటిక ప్రదర్శనలు జరిగాయి.

తిమ్మారెడ్డి పాలెం

ప్రకాశం జిల్లా కందుకూరు తాలూకా వీరరాఘవునికోటలోని 23 కుటుంబాల బోయవారికి కందుకూరు తహసిల్దార్ శ్రీ షేక్ హుస్సేన్ తిమ్మారెడ్డి పాలెంలోని 23 ఎకరాల బంజరుభూమిని పంచి పెట్టారు. శ్రీ రామివేనిరఘుపతి కృతజ్ఞతలు తెలిపారు.

ఏలూరు

పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన స్వాతంత్ర్య సమర యోధులకు మార్చి24న ఏలూరులో తామ్ర పత్రాలు బహూకరించబడతాయని కలెక్టరు ప్రకటించారు.

గుడివాడ

గుడివాడలో నెలకొల్పనున్న ప్రాంతీయ పశుగణాభివృద్ధి కేంద్రం నూతన భవన నిర్మాణానికి 14 న జిల్లా పరిషత్ ఛైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు శంకు స్థాపన చేశారు. ఈ భవనం సుమారు రు. 60 వేలతో నిర్మింపబడుతున్నది.

* * *

కొత్త కొమరవోలు గ్రామంలో ఆర్. సి. యం. మేనేజిమెంటు క్రింద కొత్తగా ఏర్పాటు చేసిన రోమన్ కథలిక్ ప్రాథమిక పాఠశాలకు కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారి శ్రీ కె. సత్యనారాయణ ప్రారంభోత్సవం చేశారు. రెవరెండ్‌ఫాదర్ ఫ్రాన్సిస్ పేర్స్, శ్రీ యం. మాగ్రసుడు, ప్రభృతులు ప్రసంగించారు. శ్రీ జి. రాజారావు కృతజ్ఞతలు తెలిపారు.

బందరు

బందరు జైహింద్ సెకండరీ పాఠశాల రజతోత్సవ సభకు ముఖ్యఅతిథిగా మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు వచ్చారు. క్రమశిక్షణ విద్యాలయాలను గురించి ఆయన మాట్లాడారు. శ్రీ ఎం ఎస్. రావు చిత్రపటాన్ని మంత్రి ఆవిష్కరించారు. శ్రీ ఎ. ఉదయ భీమరాజ సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కె. కోటేశ్వరరావు (ఎం. ఎల్. సి.) శ్రీ విన్నకోట వెంకటస్వామి నాయుడు శ్రీ మండల సత్యనారాయణమూర్తి నాయుడు, మాట్లాడారు. శ్రీ వి. వి. నరసింహారావు నివేదిక చదివారు. శ్రీ పల్లాప్రగడ శ్రీ రంగరావు వినతిపత్రం సమర్పించారు.

భీమవరం

పశ్చిమ గోదావరి జిల్లాలోని, భీమవరం అంబికా ఆర్ట్సు అకాడమీ రాష్ట్ర స్థాయిలో నిర్వహించే 10 వార్షిక చిత్రకళా ప్రదర్శన 1974 ఏప్రిల్‌లో జరపాలని శ్రీ ఆకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన సభలో నిర్ణయించారు. సృజనాత్మక చిత్రకళతోబాటు ఈ ఏడు కొండ ఆడమంగారాలచిత్రకళకు కూడా ప్రత్యేకంగా నగదు బహుమతులు ఇస్తారు.

గృహబలం

21-3-74 గురువారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ త్రయోదశి రాత్రి 12—01 కు, ధనిష్ఠ పగలు 11—1 కు, మేషాయనం ఈ రోజు వర్జ్య దుర్ముహూర్తములుగమనించి ప్రయాణములు నూతన వృత్తి స్వీకారము, అద్దె ఇండ్లు మారుట చేయవచ్చు.

మేషం : ప్రయాణాలలో మెలకువ చూపండి. కుటుంబ సమస్యలు — ఆర్థిక సమస్యలు భారంగావుంటాయి. వృత్తి ఉద్యోగాలలో తొందర అధికంగావుంటాయి. శ్రమాధిక్యతగల కార్యాలు నిర్వహించినా ఫలితం వుంటుంది.

వృషభం : కళత్రమూలకమయిన సమస్యలు, కోపతాపాలు — పట్టుదలలు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో వ్యయప్రయాసలధికం. రోహిణివారికి ఒక్కరు మంచిది.

మిథునం : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి.

కర్కాటకం : వివా ఆలోచనలు తీవ్రంగా వుంటాయి. కోపతాపాలు — చికాకులు అధికంగా వుంటాయి. వృత్తి ఉద్యోగాలలో శ్రమాధిక్యతకు లోనవుతారు.

సింహం : సుఖ — శాంతులు లోపిస్తాయి. స్థిరాస్థి విషయాలలో శ్రద్ధ చూపుతారు. బంధుమిత్రుల సమస్యలతో సతమత మవుతారు. వృత్తిలో కొంత ప్రోత్సాహం సంభవం.

కన్య : అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగ నెరవేరుతాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి.

తుల : కుటుంబ సమస్యలున్నా వృత్తి ఉద్యోగాలు కొంత ప్రోత్సాహకరంగా వున్నాయి. నేత్ర సంబంధమయిన బాధలుంటాయి. మాటలలో పొరపాట్లు దొర్లనీయకండి. మెళుకువగా కార్యాలు సాధించండి.

వృశ్చికం : విషాగ్ని శస్త్ర చోరాది బాధల నుండి — ప్రమాదాలనుండి జాగ్రత్తపడండి. ఉష్ణ ప్రకోపంవల్ల చర్మవ్యాధులు — తలనొప్పి — కార్యక్రమాలలో చిరాకు కోపతాపాలు సంభవం.

ధనుస్సు : వ్యయ ప్రయాసలుగల కార్యక్రమాలుంటాయి. ప్రయాణాలలో మెలకువ చూపండి. వృత్తి వ్యవహారాలలో శ్రమాంతర ఫలితం సంభవం.

మకరం : అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపారాలు, లాభసాటిగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వ్యవహారాలు విజయవంతంగా సాగుతాయి. స్థిరాస్తి విషయాలలో ప్రోత్సాహం వుంటుంది.

కుంభం : వృత్తిఉద్యోగాలలోవొత్తిడి సలుపదు. తొందరగల కార్యక్రమాలలో నిద్రాహారాలు విడిచి సతమతమవుతారు. అన్ని విషయాలలో అనుకూలత సంభవం.

మీనం : ప్రయాణ తొందరలుంటాయి. ఆర్థిక విషయాలలోఆసక్తి పెరుగుతుంది, వృత్తి వ్యాపార రంగంలో తగిన ప్రోత్సాహం లభిస్తుంది.

కాంగ్రెస్ ఎం.ఎల్.ఏ.పై రైతుల అఘాయిత్యం

కలకత్తా, మార్చి 19: ఎరువుల కొరతతో విసుగెత్తిపోయిన రైతులు బర్ద్వాన్ జిల్లా మెమారివద్ద పశ్చిమ బెంగాల్ అసెంబ్లీలో కాంగ్రెస్ సభ్యుడు శ్రీ శివకుమార్ చటర్జీపై శుక్రవారంనాడు అఘాయిత్యం చేసినట్లు స్పీకర్ నిన్న శాసనసభలో ప్రకటించారు.

శ్రీ చటర్జీ పంపిన ఒక టెలిగ్రాంను ఆయన సభలో చదివి వినిపించారు. ఆయనకు బలమైన గాయాలు తగిలాయి.

మెమారిలోని మండల సరఫరాధికారి కార్యాలయం వద్ద ఎరువులు కావాలని గుమిగూడిన సుమారు 15 వందలమంది రైతులు గొడవచేశారు. అయితే అక్కడ వారికి ఎరువులు లభించలేదు. దానితో వారు ఆ భవనంపై రాళ్లు రువ్వసాగారు. వారిని శాంతింప జేయాలని వచ్చిన కాంగ్రెస్ ఎం.ఎల్.ఎ. శ్రీ చటర్జీకి కూడా బలంగా గాయాలు తగిలాయి.

ముజిబుర్ రెహమాన్ మాస్కో పయనం

ఢాకా, మార్చి 19: బాంగ్లాదేశ్ ప్రధాని శ్రీ షేక్ ముజిబుర్ రెహమాన్ వైద్య చికిత్సకై నేడిక్కడ నుండి మాస్కోకు బయలుదేరి వెళ్ళారు. ఆయన వెంట బేగమ్ ముజిబ్ వెళ్ళారు.

బాంగ్లా అధ్యక్షుడు శ్రీ మహమ్మదుల్లా, ఇతరమంత్రులు, దవుత్యప్రతినిధులు, బాంగ్లా త్రివిధ సైన్యాధిపతులు శ్రీ ముజీబ్‌కు విమానాశ్రయంలో వీడ్కోలు యిచ్చారు.

ఉత్తమమైన ఫలితాలకు
ఎల్లప్పుడూ
బెంగాల్ 'కాళీఘాట్'
దంత చూర్ణము వాడండి!
ఇది చిగుళ్ళకు బలమిచ్చి
దంతాలను తెల్ల బరుస్తుంది.
ఉత్పత్తిదార్లు
యూనివర్సల్ కెమికల్ ఇండస్ట్రీస్,
28, వెంకటాచల ముదలి వీధి, మద్రాసు-7.

మీ తలనొప్పులు
అన్నీ
మటుమాయమవుతాయి



ఒకే ఒక సారిడన్‌తో
(ట్రేడ్ మార్కు 'రోష్')

ఒకే ఒక సారిడన్
నొప్పిని పోగొట్టును,
నీదదేర్చును,
నవోత్సాహమును
కలిగించును.

రోష్ వారి ఒకే నాణ్యమైన తయారు

భద్రాచల క్షేత్రం

శ్రీరామనవమి, శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణోత్సవములు

ది 24-3-1974 నుండి ది 6-4-1974 వరకు వైభవముగా జరుగును.

ది 1-4-74 సోమవారము పగలు 10-30 గం. నుండి 12-30 గం. ల వరకు

శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణము. విజయవాడ ఆల్ ఇండియా రేడియోవారి సౌజన్యమున కళ్యాణ మంత్రములలో ప్రత్యేక వ్యాఖ్యానము రిలే గావించబడును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

మనవి:— రూ. 616—లకు కళ్యాణం టిక్కెట్టు కొన్న భక్తులకు వుచిత వసతి సౌకర్యములు, కళ్యాణం తిలకించుటకు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడును. మూలవరుల దర్శనమునకుకూడ ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడును.

(సం) అల్లూరి మూర్తిరాజు,
చైర్మెన్ అండ్
ట్రస్టుబోర్డు మెంబర్లు

(సం) వి జానిరెడ్డి,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అండ్
అసిస్టెంటు కమీషనర్.

ఉగాది శుభాకాంక్షలు!
కొత్త సంవత్సరాన్ని
కొత్త చీరెలతో ఆరంభించండి

శివును, ఉగాది శోభను ఉద్దీపింప జేసే అందమైన చీరెలు: వెంకటగిరి, గద్వాల్, పోచంపల్లి, ధర్మవరం, సిద్దిపేట, గుంటూరు వగైరా వివిధ కేంద్రాలనుంది వచ్చియున్నాయి. హాండ్‌లూమ్ హౌస్ మాత్రమే వీటన్నిటిని కలిగియుంది. విశిష్టమైన డిజైన్లలో మీకోసం.

మద్రాసులో ఒకే ఒక
హాండ్‌లూమ్ హౌస్
శ్రీ రత్నబజారు సందు

ద్రవ్యోల్బణ ప్రమాద నివారణయే బడ్జెట్ ప్రతిపాదనల ప్రధాన లక్ష్యం

ఆర్థిక వనరుల సమీకరణకు ప్రాధాన్యం ఇచ్చినట్లు రాజ్యసభలో చవన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 19: ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని అరికట్టి ఆర్థికాభివృద్ధికి దోహదం చేసేవిధంగా ఆర్థికవనరులను సమీకరించేలక్ష్యంలోనే నూతన బడ్జెట్ ప్రతిపాదనలను ప్రవేశ పెట్టడం జరిగిందని ఆర్థికమంత్రి శ్రీ చవన్ రాజ్యసభలో నిన్న స్పష్టం చేశారు. బడ్జెట్‌పై జరిగిన సుదీర్ఘ చర్చకు సమాధానమిస్తూ, బడ్జెట్ ప్రతిపాదనలు దేశంలోఅత్యద్భుతమైన మార్పులను కావిర్భావించడానికి ఉద్దేశించలేదని కేవలం ద్రవ్యోల్బణ ప్రమాదాన్ని అరికట్టడానికి అవసరమైన చర్యలు తీసుకోవడం జరిగిందని వివరించారు.

గంటసేపు యిచ్చిన సమాధానంలో కొత్త పన్నులలో మార్పులు చేసే అవకాశాలు ఎంత మాత్రం లేదని ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. టూత్‌పేస్టు మొదలైన వాటిపై ఎక్సైజు సుంకాలను విధించడం సరియైనదేనని గట్టిగా సమర్థించారు. తాను ప్రతిపాదించిన పరోక్షపు పన్నుల ప్రతిపాదనలు సామాన్య మానవునకు అవసరమైన వస్తువుల జోలికి పోలేదని అన్నారు. టూత్ పేస్టుపై పన్నులను సమర్థిస్తూ దేశంలో టూత్ పేస్టు కంపెనీలు అమితంగా లాభాలను ఆర్జిస్తున్నవని అందుచేత మొదట సారిగా ఎక్సైజు సుంకాలనువిధించడం సరిఅయినదేనని అన్నారు.

వాస్తవానికి టూత్ పేస్టు కంపెనీల విషయంలో ఇతర విధానాలను అనుసరించవలసి ఉంటుందని హెచ్చరించారు.

కేవలంలోటు ఆర్థికవద్ధతులకు మాత్రమే అనుసరించకుండా ఆర్థికాభివృద్ధికి దోహదం చేసేవిధంగా ఆర్థికవనరులు సమీకరణక ప్రయత్నాలు జరుగుతున్నవని, వ్యవసాయరంగాన్ని, దానికి అనుబంధమైన రంగాలను ఏర్పాటుచేసినమాటనిజంకాదనిస్పష్టంచేశారు. వాస్తవానికి వ్యవసాయాభివృద్ధికి పెట్టుబడులను పెంచడం జరిగిందని పేర్కొన్నారు.

ధరల పెరుగుదలతో పాటు ద్రవ్య చెలామణి పెరగనందున గుప్తధనాన్ని వెలికి తీయడానికి ప్రభుత్వం తీవ్ర చర్యలుతీసుకొంటున్నదని, పన్నులు ఎగవేతను అరికట్టడమే దీనికి సరిఅయిన మార్గమని అన్నారు.

ప్రత్యక్ష పన్నులలో యిచ్చినరాయితీలను సమర్థిస్తూ పన్నుల ఎగవేత నివారణకు ఇది ఒక మార్గమని అన్నారు.

నోటరద్దు సమస్యలేదు

పెద్ద కరెన్సీ నోట్లను రద్దు చేయాలన్న ప్రతిపాదనలను ప్రభుత్వం పరిశీలించడం లేదని, ప్రజలలో బియ్యాన్ని కలిగించడానికి ఇది ఒక సాధనం అయినప్పటికీ నోట్లరద్దును పిటికీ మాటికీ అమలు జరపడం వీలుకాదని అన్నారు.

గుప్తధనాన్ని అరికట్టడానికి పన్నుల ఎగవేత నివారణతోపాటు, సరకుల ఉత్పత్తిని బాగా పెంచాలని అన్నారు.

దేశం ఆర్థికంగా తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటున్నదని అందుచేతనే ప్రభుత్వం తీవ్ర చర్యలను అమలు జరపవలసి ఉంటుందని అన్నారు.

లోక్‌సభలో విమర్శ

లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చకొనసాగినప్పుడు ప్రతిపక్ష సభ్యులతోపాటు, కాంగ్రెస్ సభ్యులు కూడా కొత్త పన్నుల ప్రతిపాదనలను తీవ్రంగా విమర్శించారు. మాజీ విదేశాంగమంత్రి దినేశ్‌సింగ్ తన ప్రసంగంలో ధరల పెరుగుదలను అరికట్టడానికి ప్రజలలో విశ్వాసం కలిగించే ప్రతిపాదనలు ఆర్థికమంత్రి ప్రకటించాలని సూచించారు. ఆర్థిక పరిస్థితి ఏ మాత్రం సంతృప్తికరంకాదని, ప్రభుత్వం వ్యవహరించేపద్ధతి కూడా బాగా లేదని మరొక కాంగ్రెస్ సభ్యుడు శ్రీ దాన ఆన్‌వాస్ అన్నారు.

నేటి పరిస్థితుల్లో ఇప్పటి బడ్జెట్ చాల వరకే సరి అయినదేనని కొందరు సభ్యులు సమర్థించారు. రాబడే పన్నుల్లో ప్రకటించిన రాయితీలు, పన్నుల ఎగవేత నివారణకు తోడ్పడగలవని వీరు అన్నారు.

పాతకాంగ్రెస్ గెలుపు

మైసూరు, మార్చి 19: కృష్ణరాజ అసెంబ్లీ నియోజకవర్గం ఉపఎన్నికలో పాత కాంగ్రెస్ అభ్యర్థి శ్రీ ఆర్. ఎమ్. వెంకటలింగయ్య 3700 వోట్ల మెజారిటీతో గెలుపొందారు. ఆయన సమీప అభ్యర్థి శ్రీ హెచ్. గంగాధరావ్ (జనసంఘం) ఆదివారం నాడు ఇక్కడ పోలింగ్ జరిగింది. కాంగ్రెస్ పార్టీనుండి పాత కాంగ్రెస్ ఈ స్థానాన్ని సాధించడం విశేషం.

అమెరికాకు నూనెసప్లయిపై ఆంక్షలు రద్దు

వియన్నా, మార్చి 19 అమెరికాకు నూనె సరఫరాకై విధించిన ఆంక్షలను పూర్తిగా తొలగించడానికి అరబ్‌దేశాలు నిర్ణయించినట్లు సౌదీ అరేబియా నూనె వ్యవహారాల మంత్రి షేక్ అహమ్మద్‌జాకియమానీ ప్రకటించారు. తొమ్మిది అరబ్‌దేశాలనూనె వ్యవహారాల మంత్రుల సమావేశం అనంతరం ఆయన ఈ విషయం తెలియజేశారు.

90 నిముషాలపాటు సమావేశం అనంతరం యమానీ విలేకర్లతో మాట్లాడుతూ ఆంక్షలనుతొలగించడానికి సిరియా అంగీకరించలేదని నూనె ఉత్పత్తిలో అగ్రస్థానం వహించిన తమ దేశం ముందుగా ఆంక్షలను తొలగించగలదని అన్నారు.

అప్పు లభించును

రు. 10,000కు తక్కువగాని బంగారు, ఇంకా అంతకు మించిన నీ పెద్ద మొత్తాలకు స్థిరాస్తులు, వస్తువులు, విలువైన సెక్యూరిటీలపై ఎంతమొత్తం నైనా, దీర్ఘకాలిక సులభ వాయిదాలపై తిరిగి చెల్లించు పద్ధతిని ఏర్పాటు చేయబడును. ఇతర వివరాలు, శీఘ్ర పరిష్కారాలు. మీ ప్రతిపాదన వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్
శాంతినివాస్, సెకండ్ ఫ్లోర్ ప్రార్థనసమాజ్
292/302, వి. పి. రోడ్డు,
బొంబాయి-4. టెలిఫోన్: 381131.

Elektra
జనరేటింగ్ సెట్లు
1 కిలోవాట్ల నుండి 50 కిలోవాట్ల కెపాసిటి
అధికృత విక్రయదారులు: BATLIBOI బాట్లీబాయ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
రిజిష్టర్డ్ ఆఫీసు: ఫోర్బ్స్ స్ట్రీట్, బొంబాయి-400 001
ఇండియా అన్ని ప్రాంతాలలోను బ్రాంచీలు, అసోసియేట్, ఏజెన్సీలు గలవు.

'బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధర హెచ్చించే ప్రసక్తిలేదు'

లోక్‌సభలో శ్రీ ఏ. పి. షిండే స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 19: ప్రొక్యూర్‌మెంట్ ఇప్పటి వరకు సంతృప్తికరంగా వున్న దృష్ట్యా బియ్యం ప్రొక్యూర్‌మెంట్ ధరను తిరిగి హెచ్చించాలని ప్రభుత్వం యోచించడంలేదని వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ ఏ. పి. షిండే నిన్న లోక్‌సభలో వెల్లడించారు.

అయితే రానున్న సీజనుకు గోధుమ ప్రొక్యూర్‌మెంట్ ధరలను మాత్రం రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి త్వరలోనే నిర్ణయించడం జరగగలదని ఆయన సూచించారు.

1973—74 కాలానికి నిర్ణయించిన 50 లక్షల టన్నుల లక్ష్యంలో 60 శాతానికి పైగా ఇప్పటికే సాధించడం జరిగిందని, వివిధ రాష్ట్రాలలో ఇంత వరకు 36 లక్షలటన్నుల బియ్యాన్ని సేకరించడం జరిగిందని శ్రీ షిండే వివరించారు.

వీటిలో 8.62 లక్షల టన్నులను పంజాబ్‌లో సేకరించగా, తర్వాత స్థానం 4.53 లక్షల టన్నులను సేకరించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందుతుందని ఆయన చెప్పారు.

బీహార్, హర్యానా, కేరళ, పంజాబ్, రాజస్థాన్, మహారాష్ట్ర, ఉత్తర ప్రదేశ్‌లలో కొన్ని ప్రాంతాలు పంటలకు తెగుళ్ళవల్ల పంటలకు విశేషనష్టం వాటిల్లినదని మంత్రి తెలియ జేశారు.

జలాల వినియోగంపై జాతీయ విధానం

నీటి వినియోగంపై జాతీయ విధానాన్ని అభివృద్ధి చేయడం కోసం రాజ్యాంగానికి ఏ విధమైన సవరణలు చేసినా, నీటి వినియోగం, కంట్రోలుకు సంబంధించి తమకు గల అధికారాలకు భంగం కలుగగలదన్న భయ సందేహాలను అనేక రాష్ట్రాలు వ్యక్తంచేశాయి.

రాజ్యాంగ సవరణల లక్ష్యం, అంతర్—రాష్ట్రీయ నదీవివాదాలకు మాత్రమే పరిమితం కావాలని అనేక రాష్ట్రాలు కోరాయి.

కేంద్ర జలవిద్యుత్‌శాఖ డిప్యూటీమంత్రి శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ నిన్న రాజ్యసభలో ఈ విషయాన్ని లిఖిత పూర్వకంగా తెలియజేశారు.

విద్యార్థుల ప్రదర్శనలను అణచి వేయడం కోసం, బీహార్‌లో సైన్యాన్ని రప్పించినట్లు వెలువడిన వార్తల పట్ల లోక్‌సభలో నిన్న పలువురు ప్రతిపక్ష సభ్యులు తీవ్రంగా ఆక్షేపణ తెలియ జేశారు. ఈసమస్యపై ప్రభుత్వం వెంటనే ఒక ప్రకటనచేయాలని వారు పట్టు బట్టారు.

స్పీకర్ శ్రీ జి.ఎస్.ధిల్లాన్ వెంటనే జోక్యం చేసుకొని, సైన్యాన్ని రప్పించిన విషయం నిజమైతే, దానిపై ప్రకటన చేయవలసిందిగా తాను ప్రభుత్వాన్ని కోరగలనని హామీ ఇచ్చారు.

బీహార్ సమస్యను గురించి లేవనెత్తడానికి శ్రీయుతులు జ్యోతిర్మయిబోసు (మార్క్సిస్టు) ఎస్. ఎమ్. బెనర్జీ (సి. పి. ఐ.), రామావతార శాస్త్రి (సి. పి. ఐ.), ప్రొఫెసర్ మధుదండవతే ప్రభృతులు ప్రయత్నించారు.

సైన్యాన్ని రప్పించడం పట్ల శ్రీ జ్యోతిర్మయిబోసు ఆశ్చర్యం వెలిబుచ్చారు. నిన్న పోలీసుల కాల్పులలో ఏడుగురు మరణించినట్లు ఆయన తెలియ జేశారు.

ధరల పెరుగుదలకు నిరసనగా తిరుపతిలో హర్తాళ్

కళాశాలల విద్యార్థులచే రెండు రోజులుగా తరగతుల బహిష్కరణ

తిరుపతి, మార్చి 19: నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు నిరసనగా తిరుపతిలో నేడు హర్తాళ్ జరుపబడింది. నిత్యం వినియోగించే అన్ని రకాల సరుకుల ధరలు అసాధారణంగా పెరిగిపోవడం పట్ల అసంతృప్తిని వెల్లడిస్తూ స్థానిక కళాశాలలవిద్యార్థులు నిన్న, నేడు తరగతులను బహిష్కరించారు. ధరల పెరుగుదల మూలంగా హాస్టళ్ళలో భోజన ఫలహారాది రేట్లు, మూడు సంవత్సరాల క్రితం వుండే రు. 60 లనుంచి ఇప్పుడు రు. 150 లకు పెరిగాయి. డజను 20 పైసలు వుండే తెల్లకాగితాల ధర, ఇప్పుడు డజను 75 పైసలున్నది. విద్యార్థులకు అవసరమయ్యే అన్ని వస్తువుల ధరలు కూడా తీవ్రంగా పెరిగిపోయినందున విద్యార్థి అధికంగా వ్యయం చేయవలసి వస్తోంది.

తిరుపతి, యాత్రాస్థలం గనుక ధరలు తీవ్రంగా పెరిగి పోయాయని, ముఖ్యమంత్రి అంగీకరించారు. శ్రీ వెంగళరావు ఆ మధ్య తిరుపతి సందర్శించినపుడు రాష్ట్రంలో జీవన ప్రమాణ సూచి నిర్ణయించడానికి తిరుపతిలో ధరలు ప్రమాణంగా తీసుకోరాదని అన్నారు. ధరలుఆకాశాన్నంటుతున్నందున ప్రజలు కూడా విద్యార్థుల ఆందోళనలో ప్రవేశించారు.

కామన్స్ సభలో విల్సన్ ప్రభుత్వానికి తొలివిజయం

లండన్, మార్చి 19. ప్రధాని హెరాల్డ్ విల్సన్ నాయకత్వంలోని లేబర్‌పార్టీ ప్రభుత్వం సంకల్పించిన నూతన శాసన కార్యక్రమానికి గతరాత్రి పార్లమెంటు ఆమోదముద్ర లభించింది. ప్రతిపక్షాలైన కన్సర్వేటివ్‌లు, లిబరల్ పార్టీల సభ్యులు నెదుర్కొని కామన్స్ సభ వోటింగ్‌లో అధికార పక్షం విజయాన్ని సాధించడం, మైనారిటీ స్థితిలో వున్న లేబర్ ప్రభుత్వానికి పెద్ద గండం గడిచినట్లుగానే పరిగణించవచ్చు. లేబర్ పార్టీ నూతన శాసన కార్యక్రమానికి సంబంధించిన తీర్మానంపై వోటింగ్‌లో ప్రభుత్వానికి అనుకూలంగా 294 వోట్లు రాగా, 7 వోట్లు ప్రతికూలంగావచ్చాయి. కన్సర్వేటివ్‌లు వోటింగులో పాల్గొనలేదు.

ప్రభుత్వ తీర్మానానికి ప్రతిపాదించిన సవరణను కన్సర్వేటివ్‌లు ఉపసంహరించుకొనడంతో పరిస్థితి తారుమారై లేబర్ పార్టీ మనుగడకు సంబంధించిన భయసందేహాలు ప్రస్తుతానికి తొలగిపోయాయి.

తెల్లని బట్టలు నీరకాయ పట్టుతున్నయ్యా?

నీరకాయ రంగును అలా ఒలిచేసే పౌడరు కొత్త రిన్సో

సబ్బు వాడుతూ వుండటం వల్ల మీ తెల్లని బట్టలు నీరకాయరంగు కావటం గమనించారా? అలాటి వాటిని తొలగించేది రిన్సో: డిటర్జంట్—ఉతుకు—విధానంలో రిన్సో ప్రతిభావంతమైన ప్రగతి సాధనం. ఆశ్చర్యాలా మిరుమిట్లు గొలిపేలా తెల్లగా చేస్తుంది అది. అతి సరసమైన ధరకు అమూల్యమైన నాణ్యత.

మిరుమిట్లు గొలిపే తెల్లని ఉతుకు కోసం రిన్సో

హిందుస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి
RINSO.1-140 TL



గమనించండి!

Indane వాడకందార్లు

మా పంపకపు పరిధిలో ఇంతవరకు లేనట్టి టౌన్లలోను ప్రదేశములలోను కొన్ని ఇళ్ళ వారిచే ఇండియన్ ఆయిల్‌యొక్క వంట గ్యాస్ అయిన ''ఇండేన్'' అనధికారముగ వాడబడుచున్న సందర్భములు కొన్ని కానవచ్చినవి ఈ గ్యాస్ సిలెండర్లు మా పంపకపు పరిధిలో చేరియుండిన ప్రదేశములనుండి పొందబడి మాడిస్ట్రిబ్యూటర్లచే సరఫరా చేయబడని చోట్లలో వాడకమునకుగాను చేరవేయబడుచున్నవని తెలియుచున్నది.

అధికారపరచబడని వారిచే ఈ గ్యాస్ సిలెండర్లు ఒక చోటు నుంచి మరొక చోటుకు మార్చబడుట చట్టవిరుద్ధము. మరియు గ్యాస్ కనెక్షన్లు ఇవ్వబడిన షరతు నిబంధనల అతిక్రమణము. ''ఈ సాధనము మొదట ఏ డిస్ట్రిబ్యూటరు వద్ద నుంచి తీసికొనబడినదో ఆ డిస్ట్రిబ్యూటరుచే సర్వీసుచేయబడు ప్రదేశము వెలుపలికి వాడకందారు దీనిని తీసుకు వెళ్లకూడదు'' అని షరతు నిబంధనలలో నిర్దేశింపబడియున్నది.

గ్యాస్ సిలెండర్లను కార్లలోను, జీపులలోను, ఇతర రకం రవాణా బండలోను అనధికారముగ చేరవేయుట మరియు ట్రెయినింగు పొందని వారిచే సిలెండర్లు తగిలింపబడుట లేక ఊడదీయబడుట ఫలితముగ తీవ్రమైన ప్రమాదములు కలుగుట, చుట్టు ప్రక్కలవారు ప్రాణములు పోగొట్టుకొనుట లేక తీవ్రముగ గాయపడుటకూడ జరిగినట్లు తెలియవచ్చినది.

మా ఇండేన్ పంపకపు పరిధిలోలేనట్టి అనధికార ప్రదేశములలో ఇండేన్ సిలెండరను వాడు వారికి ఈ గ్యాస్ కనెక్షన్లను దుర్వినియోగపరచుటచే కలుగగల ప్రమాదములను గురించి హెచ్చరిక చేయవలసినైనది. అట్టి సిలెండర్లను వీరు తమ ముందు కొరకే డిస్ట్రిబ్యూటర్లకు వాపసు చేయవలెను.

INDIANOIL ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్

ఆలిండియా పాప్యులారిటీ పోటీ

మొత్తం 38. ఎంట్రీ ఫీ లేదు. మీరు బహుమతి గెలుపొందగలరు.

6	9	12	11
10	10	7	8
16	16	5	2
4	3	14	17

మొదటి బహుమతి: ఒక వెస్పా స్కూటరు లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్ లేదా టెలివిజన్ సెట్టు. 2 వ బహుమతి టేపు రికార్డర్ లేదా ఆటోమేటిక్ కెమేరా.

మూడవ బహుమతి: నగదు ధరకు 100 టోయో జపాన్ మోడల్ 3 బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టరు ఖరీదు రు.275. ప్రతికుటుంబానికి యావజ్జీవితపు కానుక. 3 (మూడు) నుంచి 18 (పద్దెనిమిది) వరకు గల అంకెలను నిలువుగా అడ్డముగా అయి మూలాంగా ఎటుకూడినా మొత్తం 42 (నలభై రెండు వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి ఉపయోగించిపై ఖాళీ గడులను పూరించవలయును. ఎంట్రీలకు సాదాకాగితాన్నే వాడాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ 22—4—74. ఫలితం తేదీ: 24—4—74

పోటీ నిబంధనలు: 1. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియు చట్టబద్ధముగా న్యాయమైనది. ఈ పోటీవిషయంలో ఒక ముఖ్యమైన షరతు. 2. ఎంట్రీల రైటు మా అఫీషియల్ సీల్డ్ సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. 3. ఏ బహుమతికి రొక్కం ఇవ్వబడదు. 4. మొదటి బహుమతి 1 అఫీషియల్ సొల్యూషన్‌తో సక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. 5. రెండవ బహుమతి 1 పైన అడ్డముగావున్న మూడు వరుసలలో సమంగావున్నదానికి ఇవ్వబడును. 6. మూడవ బహుమతి (100) మా అఫీషియల్ సొల్యూషన్‌తో ఏ వరుసలోనైనా, ఏ అంకెలోనైనా సరుంగా వున్నదానికి ఇవ్వబడును. 7. గెలుపొందినవారు సదరు బహుమతులను పొందుటకు పోస్టేజీ, ప్యాకింగ్ లైసెన్సు ఫీజు చెల్లించవలయును 8. రిజల్టు పొందుటకు 45 పైసల పోస్టేజిస్టాంపులు పంపాలి. 9. కటింగ్ లేక నిబంధనకాపీ భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి.

Director-Contest Department
JAPAN ENTERPRISES (APV—42) P.O. Box No. 1094, Delhi-6.

5 ఏళ్లవరకు సమ్మెలు, లాకౌట్లపై మారటోరియం

మంత్రి శ్రీ లక్ష్మణదాసు సూచన

హైదరాబాద్, మార్చి 19: అయిదు సంవత్సరాల వరకు ఉమంతలాను స్వయంగా లాకౌట్లు, సమ్మెలపై మారటోరియం విధించుకోవాలని కార్మికమంత్రి ఎల్. లక్ష్మణదాసు నిన్న యజమానులకు, ఉద్యోగులకు విజ్ఞప్తి చేశారు.

ఉస్మానియా యూనివర్శిటీ, న్యాయశాస్త్ర విభాగం సమ్మెలపై మారటోరియం అను అంశంపై నిర్వహించిన సదస్సులో విద్యార్థులు ప్రసంగం చేస్తూ శ్రీ లక్ష్మణదాసు ఉద్యోగులు, యజమానులు తమ అభిప్రాయాలను పరస్పరమంది పుచ్చుకొనే ధోరణిని అనుసరిస్తే సమ్మెలకు, లాకౌట్లకు ప్రత్యామ్నాయ మార్గాలు అనేకం కలవని మంత్రి అన్నారు. సమ్మెలు, లాకౌట్లు అభివృద్ధికి ఆయుధాలుగా పరిగణించరాదు. పారిశ్రామిక అశాంతి వలన ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందని మంత్రి అన్నారు.

లాకాలేజీ ప్రిన్సిపాల్ శ్రీ లక్ష్మీకాంతారావు స్వాగతం చెప్పారు. సాయంత్రం కళాశాల ప్రిన్సిపాలు శ్రీ నటేశన్, వ్యవసాయ విద్యాలయం వైస్ చాన్సలర్ శ్రీ ఒ. పుల్లారెడ్డి మాట్లాడారు.

పాక్, బాంగ్లాల సఖ్యత భారత్‌కు ఇష్టంలేదట!

ఇస్లామాబాద్ పత్రికల దుష్ప్రచారం

న్యూఢిల్లీ, మార్చి 19: భారత—పాకిస్తాన్—బంగ్లాదేశ్‌ల మధ్య త్వరలో త్రైపాక్షిక సమావేశం జరుగనుండగా, పాకిస్తాన్—బంగ్లాదేశ్‌ల మధ్య సత్సంబంధాలు నెలకొనకుండా, భారతదేశం దుష్ప్రచారాలను నిర్వహిస్తున్నదని పాకిస్తాన్‌లోని కొన్ని పత్రికలు ఒక ఉద్యమాన్ని ప్రారంభించాయి.

ఏప్రియల్ నెల 5వ తేదీన త్రైపాక్షిక సమావేశం చర్చల ఫలితంగా 195 మంది యుద్ధఖైదీల విచారణ ఉపసంహరించబడుతుందని చాలావార్తాపత్రికలు ఆశాభావాన్ని వ్యక్తం చేశాయి.

ప్యూపుల్స్ పార్టీ పత్రిక ముస్సావత్ త్రైపాక్షిక సమావేశానికి భారతదేశం అడ్డంకులు సృష్టించవచ్చునని, పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల మధ్య ఎట్టి రాజకీయ, ఆర్థిక సంబంధాలు ఏర్పడడం భారతదేశానికి ఇష్టంలేదనే భయాన్ని ప్రకటించింది.

ఢాకా నాయకులు, భారతదేశం యొక్క అదుపు ఆజ్ఞలలో వున్నారని వారు భారతదేశానికి అసంతృప్తి కలిగించడానికి ఇష్టపడరని ఆ పత్రిక వాదించింది. దీనికి నాందిగా త్రైపాక్షిక సమావేశాలకు వారం రోజులు ముందుగానే భారతదేశానికి బంగ్లాప్రధాని షేక్‌ముజిబుర్ రెహ్మాన్ పర్యటనను ఆ పత్రిక ఉదహరించింది. (యు. ఎన్. ఐ.)

కామన్‌వెల్త్ ప్రాంతీయ యువజన సంక్షేమ అధ్యయన కేంద్రం

భారతదేశంలో ఏర్పాటుకు నిర్ణయం

న్యూఢిల్లీ, మార్చి 18: కామన్వెల్తు దేశాలకు చెందిన మూడు వేర్వేరు సమావేశాలు ఢిల్లీలో నేటినుండి మార్చి 29 వరకు జరుగుతున్నాయి.

యువజన సంక్షేమం విషయంలో ఉన్నత విద్యాభ్యాసం కొరకు కామన్‌వెల్తు ప్రాంతీయ అధ్యయన కేంద్రం ఒకటి భారతదేశంలో నెలకొల్పనున్నారు. ఈ కేంద్రానికి భారతదేశంలో తగిన ప్రదేశాన్ని నిర్ణయించడానికై కామన్‌వెల్తు దేశాల ప్రతినిధులు నేడు ఢిల్లీలో సమావేశమవుతారు.

రు. 7 లక్షల విలువగల దొంగకరెన్సీ స్వాధీనం

న్యూఢిల్లీ, మార్చి 19. 1973 వ సంవత్సరంలో దేశం మొత్తంమీద రు. 5,83,934 విలువగల దొంగ కరెన్సీ నోట్లను, 1972 లో రు. 1,38,227 విలువ గల దొంగకరెన్సీనోట్లను స్వాధీనం చేసుకున్నారనీ ఈ సందర్భంగా మొత్తం 254 మందిని అరెస్టు చేశారని ఆర్థిక శాఖ స్టేట్ మంత్రి శ్రీ కె. ఆర్. గణేశ్ రాజ్య సభలో నేడు ప్రకటించారు.

వేలం నోటీసు

1973—74 సంవత్సరపు ఇప్పటి సంబంలో మా ఫ్యాక్టరీ ఫారమ్సులో ఉత్పత్తి చెయ్యబడిన ప్రత్తి విత్తనాలు (కాపాలు) 29—3—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలకు షకర్‌నగర్, నిజామాబాద్ జిల్లా, ఆంధ్రప్రదేశ్‌లోని ఫ్యాక్టరీ సెంట్రల్ ఆఫీసువద్ద వేలంద్వారా అమ్మబడును.

1. హెచ్. 4. ప్రత్తి ... 950 క్వింటాల్స్.
2. ఎంసియు—5 ప్రత్తి... 750 క్వింటాల్సు.

ఆసక్తి కలవారు వేలంలో పాల్గొనడానికి స్వయంగారావచ్చు. లేదా తమ ప్రతినిధులకు అధికారమిచ్చి పంపవచ్చు. నెగ్గిన టెండరుదారు వేలం ముగియగానే లేదా డిపాజిట్ చెయ్యడానికి అనుమతించ బడగానే క్వింటాల్‌కు మరో రు.100 చొ.న తరువాతి బ్యాంకింగ్ రోజున పని ముగిసేలోపుగా డిపాజిట్ చెయ్యాలి. మిగిలినది 10 రోజులలో చెల్లించవచ్చు.

ఇతర షరతులు, నిబంధనలు దిగువ సంతకందారుకు రు. 1 — మనియార్డరు చేసి లేదా నైజామ్ షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్ పేర పోస్టల్ ఆర్డరుపంపి, పొందవచ్చు.

స్టోర్స్ అండ్ పర్చేజ్ మేనేజర్,
ది నైజాం షుగర్ ఫ్యాక్టరీ లిమిటెడ్
షకర్‌నగర్ వయా నిజామాబాద్—ఏ. పి.

AA /NSF/21

నూతన విప్లవ కమ్యూనిస్టుపార్టీ త్వరలో అవతరణ

శ్రీ టి. నాగిరెడ్డి వెల్లడి

త్రిచూర్, మార్చి 19: నూతన విప్లవ కమ్యూనిస్టుపార్టీ స్థాపన నిమిత్తం, దేశంలోని వివిధ విప్లవ గ్రూపులన్నీ త్వరలో ఏకంకాగలవని విప్లవ కమ్యూనిస్టు నాయకుడు శ్రీ టి. నాగిరెడ్డి నేడిక్కడ వెల్లడించారు.

కేరళ ట్రేడ్ యూనియన్ ఫ్రంట్ ఆధ్వర్యాన జరిగిన బహిరంగసభలో శ్రీ నాగిరెడ్డి ప్రసంగిస్తూ కొత్తపార్టీకి అవసరమైన యంత్రాంగం ఇప్పటికే ఏర్పడినట్లు చెప్పారు.

సాయుధ విప్లవానికి తగిన కార్యక్రమం రూపొందించడమే కొత్తపార్టీ ముఖ్యోద్దేశమని ఆయన అన్నారు.

దేశంలోపెట్టుబడిదారీవ్యవస్థనుసాయుధ విప్లవం ద్వారా మాత్రమే తుడిచివేయడం సాధ్యమని తాము విశ్వసిస్తున్నట్లు శ్రీ నాగిరెడ్డి తెలియజేశారు.

ఇండియాలో యూరప్ ఉమ్మడి మార్కెట్ వాణిజ్య సహకారం

ఒప్పందానికి ఆమోదం

స్ట్రాస్‌బర్గ్, మార్చి 19: యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలకు, భారతదేశానికి మధ్య "వాణిజ్య సహకారం" ఒప్పందాన్ని ఉమ్మడి మార్కెట్ దేశాల పార్లమెంటరీ ప్రతినిధుల సభ 13న ఆమోదించింది. ఈ ఒప్పందంపై గత డిశంబర్‌లో సంతకాలు జరిగినాయి.

యూరప్ ఉమ్మడి మార్కెట్ దేశాలు భారతదేశంతో వాణిజ్యసంబంధాలు పెంచుకోవలసిన అవసరాన్ని పార్లమెంటరీ ప్రతినిధుల సభలో పలువురు సభ్యులు ఉద్ఘాటించారు.

భారతదేశంతో వాణిజ్య సహకారం కొరకు కుదుర్చుకున్న ఈ ఒప్పందం ఇతర ఆసియా దేశాలతో కూడా ఒప్పందాలకు మార్గదర్శకం అవుతుందని ఫ్రాన్స్ ప్రతినిధి అన్నారు.

భారతీయులచే కెన్యాలో పరిశ్రమలు

నైరోబీ, మార్చి 18 భారతీయ పారిశ్రామికులు తమ సాంకేతిక నైపుణ్యంతో కెన్యాలో పరిశ్రమలు నెలకొల్పటం పట్ల భారత పారిశ్రామికాభివృద్ధి వ్యవహారాలమంత్రి శ్రీ కె. సుబ్రహ్మణ్యంవెన్న హర్షం ప్రకటించారు.

బిర్లాలు కెన్యాలో నెలకొల్పిన పాన్ ఆఫ్రికన్" కాగితపుమిల్లును, రేమాండ్ 'పులెన్ ఫ్యాక్టరీని శ్రీ సుబ్రహ్మణ్యం సందర్శించారు. ఈ ఫ్యాక్టరీలలో ఉన్నతోద్యోగాలన్నీ సాధ్యమైనంత వరకు కెన్యా పౌరులకే ఇవ్వాలని ఆయన సూచించారు.

కెన్యాకుతోడ్పడమే భారతీయ పారిశ్రామికుల లక్ష్యంగా ఉండాలని శ్రీ సుబ్రహ్మణ్యం ఉద్ఘాటించారు.

మార్చి 24 న మాస్కోకు డాక్టర్ కీసింగర్ రాక

న్యూయార్క్, మార్చి 19 అమెరికా విదేశాంగశాఖ కార్యదర్శి డాక్టర్ హెన్రీ కీసింగర్ మార్చి 24 న యిక్కడికి వస్తున్నట్లు అధికారికంగా యిక్కడ ప్రకటించారు.

అమెరికాలో ప్రెసిడెంట్ రిచర్డ్ నిక్సన్ రష్యా పర్యటనపై సోవియట్ అధికారులతో చర్చించే నిమిత్తం ఆయన యిక్కడికి వస్తున్నారు.



అతుల్యనీయమైన మన్నికైన నిర్భరయోగ్యమైన రంగం
దీర్ఘకాలం మెరుస్తూ ఉండేది

సిమోపా పెయింట్ వర్క్స్
17-బి సీతలత లేన్, కలకత్తా-11
ఫోన్: 35-7542
కార్‌ఖానా:బాదూ రోడ్. పి. ఒ. కదంబగాచీ బారాసాత్, 24 పరగణా. ఫోన్: 61.433
Progressive/SPW-3/72

సంగ్రహ ప్రకటనలు

ప్రకటన

వి. పి. పి. డిపాజిట్ స్కీము వారి మార్చి నెల ఫలితాలు 1238, 0096, 1169 0750, 2362. ఇట్లు, విజయవాడ బాట్లింగ్ కంపెనీ లిమిటెడ్.

పునర్జన్మ

మరో జన్మ వుందా..? అయితే ఈ జీవితం పూర్వకర్మం శిక్షయా? సత్యా సత్యములు ఉచితముగా తెలుసుకొనుటకు—
పి. బి. 1588,
సికింద్రాబాద్. 500003.

కావలెను

బిన రేటుగల కావలెను

120 కెవిఎ. లేక 60 కెవిఎ. సరికొత్తది గాని, మంచి రన్నింగు కండిషన్‌లో నున్నదిగాని కావలెను. దర యితర వివరములతో సంప్రదించవలెను.

జగదాంబ, 70 ఎం.ఎం.
విశాఖపట్నం—2, (ఫోన్:4796)

పబ్లిక్ నోటీసు

మెసర్స్ శ్రీ ధనలక్ష్మీ రైస్ మిల్ ఓనర్సు వగైరా, గుడివాడ.

గుడివాడలోని శ్రీ ధనలక్ష్మీ రైస్‌మిల్ ఓనర్సు వగైరా వారివద్దనుండి ఫ్యాక్టరీని ఆవగా కట్టడములు, మెషినరీ దానికి సంబంధించిన యావత్తు పరికరములు హక్కులు సహా సదరు వగైరా వారివద్దనుండి విక్రయమునకు పొందియుంటిని. సదరు ఆస్తిపైన చెల్లదగిన క్లెయిమ్స్ ఏమయినా యున్నయెడల యీ దిగువ సంతకం చేసిన వారికి ఒక వారములోపుగా తెలియ చేయవలసినదనియూ లేనియెడల నిరాక్షేపణీయమైన ఆస్తిగా యెంచి విక్రయము పొందబడుననియూ అందరికీ యిందు మూలముగా తెలియచేయటమయింది.

గుండు అప్పారావు మరియు యితరులు
పాడిపేట, విజయవాడ—1.

జ్యోతిష్యము

12 నెలలకు జరిగే జాతకఫలితములున్ను మీకు అవసరమైన 3 ప్రశ్నలకు జవాబులు, మా వంశపారంపర్యంగా వున్న కేరళ జ్యోతిష్య శాస్త్రరీత్యా వివరములు వ్రాసి రూ. 2—75 కు వి. పి. చేయబడును. ఒక పండు పేరు. మీమూరువయస్సు కార్డు వ్రాసేప్పుడు పూర్తి పేరు, అడ్రస్సు వ్రాయండి. ఎం. షరీఫ్ జ్యోతిష్య పాత్రూరివారితోట, గుంటూరు—1, (ఏ.పి.)

టెండరు నోటీసు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ కో—ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ లి. ఆర్.నెం. జె. 455, అద్దంకి, (ప్రకాశంజిల్లా)

రు. 2,91,500 — విలువలో పైన సొసైటీవారికి 15 యిండ్లు కట్టుటకు రిజిస్టర్డు కంట్రాక్టరుల నుండి సీలు వేసిన టెండర్లు 5—4—74 వరకు శక్రటరీ గారిచే స్వీకరించబడి 6—4—74 వ. సా 5 గం. లకు హాజరయిన టెండరుదార్ల ముందు తెరువబడును. టెండరు షెడ్యూలు 1 కి రూ. 50 లు సొసైటీ పేర డిమాండ్ డ్రాఫ్ట్ — 26—3—74 లోపల చేరవలసియున్నది. ఈ సొమ్ము వాపసు చేయబడదు. 28.3.74 నుండి టెండరుషెడ్యూలుసప్లయిచేయబడును ఏ టెండరు / అప్లికేషన్‌నైనా తిరస్కరించుటకు క్రింది వారికి పూర్తిఅధికారములుకలవు.

సి. యస్. యన్. మూర్తి, శక్రటరీ.

ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటు
టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ

వేలం ప్రకటన

లేటు శ్రీ యెడిద ఏడుకొండలు, గోకవరం (ఎల్/ఆర్ శ్రీ యెడిద నాగేశ్వరరావు) వారినుండి ఇన్‌కమ్‌టాక్స్ బకాయి రాబట్టుటకు గాను వారికి చెందిన ఈదిగువ పేర్కొనబడిన షెడ్యూలు స్థిరాస్తులు ది 28—3—74 మధ్యాహ్నం 3 గంటలకు, రాజమండ్రి గ్రామములో ఇన్‌కమ్ టాక్స్ఆఫీసువద్ద ఇన్‌కమ్ టాక్సు ఇన్‌స్పెక్టర్, టాక్స్ రికవరీఆఫీసర్, కాకినాడ వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

షెడ్యూలు

రాజమండ్రి తాలూకా గోకవరం గ్రామంలో పట్టా నెం. 101లో గల ఈదిగువ భూములు

సర్వే నెం.	విస్తీర్ణము	
573/3	0—68	మెరక—పల్లము
572/3	0—52	మెరక—పల్లము
509/3	0—90	పల్లము
502/3	0—42	పల్లము
	2—52	సెంట్లు లేదా
	(1.01979 హెక్టారులు)	

వేలం షరతులు వలయునవారు ఇన్‌కమ్ టాక్స్ ఇన్‌స్పెక్టర్, టాక్సు రికవరీ ఆఫీసర్, కాకినాడ/ టాక్స్ రికవరీ ఆఫీసరు, విజయవాడ వారిని సంప్రదించవచ్చును.

గమనిక: పై ఆస్తిపై మెసర్స్ వల్లభసెట్టి రాములు, సూర్యారావు అండ్ తమ్ముళ్ళు ఏలూరువార్ల వార్కు సివిలెట్టైన హక్కు లేదని వారు పెట్టుకున్న పిటిషన్ విచారించి ది. 24—5—1972 న కొట్టివేయబడినది పాటదార్లుకు తెలియచేయడమైనది.

విజయవాడ, (సం) ఎ. సుబ్బారావు,
తేది. 8.2.74. టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పశువుల అభివృద్ధి కేంద్రము, సిద్ధాపురం, రెడ్డిపల్లి యూనిట్

అనంతపురం జిల్లా సిద్ధరాంపురము—రెడ్డిపల్లి యూనిట్‌లో పాడి పశువుల అభివృద్ధి కేంద్రములోనున్న పశువులకు, మరియు రెడ్డిపల్లి సెమెన్‌బ్యాంక్ పశువులకు, ప్రభుత్వ గొర్రెలఫారం పెనుకొండ గొర్రెలకు 1974—75 సంవత్సరము 31—3—1975 వరకు కావలసిన దానా దినుసులకు (అనగా వరిత్తవుడు, జొన్నలు, వేరుశనగచెక్క, వరిగడ్డి వగైరాలకు టెండర్లు కోరడమైనది. టెండర్లు పంపుకొనుటకు ఆఖరు తేదీ 5—4—1974 సాయంత్రము 4 గం.లు. అదేరోజున 4—30 గం.లకు టెండర్లు తెరువబడును.

టెండరు ఫారము షరతులు వగైరా సెట్టు 1—కి రూ. 5—15 చెల్లించి ఫారము సూపరింటెండెంట్ వారినుండి పొందవచ్చును. ఒకరు కొన్న టెండర్లు మరియొకరికి చెల్లనేరవు.

జి భీమ్‌రెడ్డి,
సూపరింటెండెంట్,
క్యాటిల్ కమ్ డైరీ ఫారము,
సిద్ధరాంపురము — రెడ్డిపల్లి యూనిట్
వయా బుక్కరాయసముద్రము పోస్టు,
అనంతపురము జిల్లా.

విజయవాడలో మదర్ థెరిసా శరణాలయం

విజయవాడ, మార్చి 19 విజయవాడ బందర్ రోడ్డులో ఇంతవరకు సౌత్‌ఇండియా అసోసియేషన్ క్లబ్ ఆధీనంలో ఉంటూవచ్చిన 1000 గజాల స్థలాన్ని జిల్లా అధికారులు నెహ్రూ అవార్డు విజేత, కలకత్తాకు చెందిన మెషనరీ మదర్‌థెరిసాకు అందజేశారు. అనాథలై దుర్భర జీవితం గడుపుతున్న వారిసేవకై ఒక శరణాలయాన్ని ఈస్థలంలో నెలకొల్పుతారు. మదర్‌థెరిసా మిషనరీసంఘ సిస్టర్ గత కొద్ది నెలలుగా సేవా కార్యక్రమాలకై గల అవకాశాలపై పరిశీలన జరుపుతున్నారు. త్వరలో ఈ శరణాలయం ప్రారంభంకావచ్చు.

శనివారంనాడు రాత్రి అసోసియేషన్ క్లబ్ భవనాన్ని అధికారులువిధ్వంసంచేసిన విషయం పాఠకులకు విదితమే.

భద్రాచలానికి ఆర్. టి. సి. స్పెషల్ బస్సులు

కృష్ణా డివిజన్‌నుండి

విజయవాడ, మార్చి 19 శ్రీరామనవమి సందర్భంగా ఆర్. టి. సి. కృష్ణా డివిజన్ వారు మార్చి 28 నుండి ఏప్రిల్ 2 వ తేదీ వరకు యాత్రికుల సౌకర్యార్థం ఈదిగువ మార్గాలలో స్పెషల్ బస్సులను నడుపుతారని డివిజనల్ మేనేజర్ శ్రీఎస్. వెంకటనారాయణ తెలిపారు.

విజయవాడ, భద్రాచలం, బందరు భద్రాచలం, గుడివాడ భద్రాచలం, నూజివీడు భద్రాచలం, తిరువూరు భద్రాచలం, జగ్గయ్యపేట భద్రాచలం, బస్సుల రాకపోకల వేళలు, చార్జీలు ఆయా డిపోలనుండి తెలుసుకోవచ్చు.

మూడునెలలు గాజీతాలు లేని చీరాల పాఠశాల ఉపాధ్యాయులు

నిరవధిక నిరాహారదీక్షకు నిర్ణయం

చీరాల, మార్చి 19. స్థానిక ఎస్. ఆర్. (వి. ఎస్. ఆర్) ఎయిడెడ్ ఎలిమెంటరీ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు 1973 డిశంబరునుంచి వేతనాలు చెల్లింప ఒడలేటనీ, ఈ సందర్భంలో విద్యాశాఖా అధికారులకు చేసిన విజ్ఞప్తుల వలన ప్రయోజనం కలుగలేదని చీరాల ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ. టి. సుబ్బారావు నేడొక ప్రకటన చేశారు.

అధ్యాపకుల కోరికలు మార్చి 25 వ తేదీ లోపున నెరవేర్చనిచో వారు చీరాల తాలూకా ఆఫీసు యెదుట నిరవధిక నిరాహారదీక్ష జరపడానికి నిర్ణయించుకున్నారని ఆయన అన్నారు.

స్వేచ్ఛా జీవి

"మన దేశంలో ఆకలి కడుపులు, నిరుద్యోగులు వున్నంతవరకు తృప్తిగా భుజించడానికి మనం సిగ్గుపడాలి" — గాంధీజీ, అదును బాపూజీ కలలను గన్న రామరాజ్యం ఎక్కడుంది? ఉచితవివరాలకు:
పి. బి. నెం. 1588,
సికింద్రాబాద్—500003.

దోమలు జీవితాన్ని దుర్భరం చేస్తాయి
మీకు కావాలి ఓడోమాస్
మచ్చర్ కా దుష్మన్



లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది
పసిపాపలకు కూడా నిరపాయకరమైనది
బల్సారా
CHAITRA-BLS-5-Tel

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

క్రింది పనులకు పి. డబ్ల్యు. డి.కి చెందిన రిజిస్టర్డు కాంట్రాక్టరులనుంచి పేర పొందిన ఫారంలనుంచి సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

పని వివరము.	సుమారుగా ఖరీదు రు.	ఎర్నెస్ట్‌మనీ సుమారుగాపని విలువలో (2%) రు.	టెండరు ఫారం ఖరీదు రు.	పూర్తిచేయు గడువు
1. జిడికె నెం. 5 ఎ ఇన్‌క్లైయిన్ రామగుండంవద్ద బ్యాంకీ హెడ్ వగైరాలకు ఆర్. సి. సి. గ్రాంటి ఎక్స్‌టెన్షన్ నిర్మాణము.	1,50,000 —	3,000 —	10 —	పని యిచ్చిన తేదీ నుంచి
2. డిటో జిడికె. నెం. 6 ఎ ఇన్‌క్లైయిన్ వద్ద రామగుండం.	1,50,000 —	3,000 —	10 —	తొమ్మిది నెలలు

1. టెండరు ఫారాలు 15—4—1974తేదీ సాయంత్రం 4—00గం. వరకు— అమ్మబడును.
2. టెండర్లు 16—4—1974 తేదీ సాయంత్రం 5—00 గంటలవరకు స్వీకరించబడును.
3. టెండర్లు 20—4—1974తేదీ మధ్యాహ్నము 12—00గంటలకు తెరువబడును.
4. పరిమితుల షెడ్యూలుతోను, స్పెసిఫికేషన్లతోను టెండరు ఫారం అక్కవుంట్స్ ఆఫీసర్ 3 ది సింగరేణి కాలరీస్ కో—లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్‌పోస్టు, లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, ది. ఎస్. సి. కో లిమిటెడ్ బెల్లంపల్లి, లేదా డిప్యూటీ జనరల్ మేనేజర్, రామగుండం డివిజన్స్, పోస్టు గోదావరిఖని వారి ఆఫీసుల నుండి ఆఫీసుపనిచేసే రోజులలో ఉదయం9—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటలవరకు పనిఏర్పాటుసూచించబడిన సొమ్ము చెల్లించికొనవచ్చును.
5. ఎర్నెస్టుమనీ అక్కౌంట్స్ ఆఫీసర్ (3) కొత్తగూడెం కాలరీస్ లేదా డిప్యూటీ జనరల్ మేనేజరు బెల్లంపల్లి లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజరు, రామగుండం డివిజన్ పోస్టు గోదావరిఖని వారి ఆఫీసులలో రొక్కంగాగాని సింగరేణి కాలరీస్ కో లిమిటెడ్, పేర సక్రమంగా ఎండార్సు చేయబడిన గవర్నమెంట్ సెక్యూరిటీల రూపంలోగాని చెల్లించవలెను. అలా చెల్లించినట్టుకున్న ఎర్నెస్టుమనీ రశీదుగాని, గవర్నమెంట్ సెక్యూరిటీలుగాని టెండరుకు జతపరచి ఆనేరకు టెండరుపంపే సీలువేసిన కవరుపై వివరాలు వ్రాయవలెను. ఎర్నెస్టుమనీ క్రింద పెండింగ్‌బిల్లులు సరిపుచ్చవలసిందన్న అభ్యర్థనలు అంగీకరించబడవు.
6. ఏటెండరునైనా పూర్తిగాగాని, పాక్షికంగాగాని అంగీకరించడానికిలేదా ఏటెండరు. నైనా లేక అన్నిటెండర్లను తిరస్కరించడానికి దిగువసంతకందారుకు అధికారంకలదు.
7. కంట్రాక్టర్లు టెండరు షెడ్యూల్సుకు జతపరచబడినఫారం పూర్తి చేసిపంపుతూ తమ పేర్లను సింగరేణి కాలరీస్ కో లిమిటెడ్‌తో నమోదు చేసుకొనవలెను.

జనరల్ మేనేజర్
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.,
కొత్తగూడెం కాలరీస్ పోస్టు,
ఖమ్మం జిల్లా (ఏ.పి.)

తేదీ 9—3—1974.

ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్

టెండరు నోటీసు

ఈ క్రిందిపనులకు పి. డబ్ల్యు. డి. రిజిస్టర్డ్ కంట్రాక్టరుల నుంచి పేరు పొందిన ఫారంలనుంచి సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకందారుచే కోరబడుతున్నవి.

పని పేరు.	సుమారుగా ఖరీదు. రు.	ఎర్నెస్టుమనీ (పని విలువలో సుమారుగా 2%) రు.	టెండరు ఫారం ఖరీదు రు.	పూర్తిచేయు గడువు
1. గోదావరి ఖని — రామగుండం వద్ద ఎస్. ఆర్. టి. ఎస్.నం 100 నెంబర్లు 'డి' క్లాస్ క్వార్టర్సుగా మార్పుట.	3,25,000 —	6,500 —	10 —	పని యిచ్చిన తేదీనుంచి తొమ్మిది నెలలు
2. డివిజనల్ స్టోర్సు, గోదావరి ఖని, రామగుండం వద్ద అదనంగా షెడ్లు.	80,000 —	1,600 —	5 —	పని యిచ్చిన తేదీ నుంచి ఆరు మాసాలు
3. రామకృష్ణాపూర్ వద్ద 'బి' క్లాస్ క్వార్టర్స్ 16 నెంబర్ల నిర్మాణం.	2,00,000 —	4,000 —	10 —	పని యిచ్చిన తేదీ నుంచి తొమ్మిది నెలలు

1. టెండరు ఫారాలు 2—4—1974 తేదీ సాయంత్రం 4—00 గంటలవరకు అమ్మబడును.
2. టెండర్లు 3—4—1974 తేదీ సాయంత్రం 5—00 గంటలవరకు స్వీకరించబడును.
3. టెండర్లు 8—4—1974 తేదీ మధ్యాహ్నము 12—00 గంటలకు తెరువబడును.
4. టెండరు ఫారం, పరిమితుల షెడ్యూల్సు, స్పెసిఫికేషన్లతో పనికి ఏదురుగా సూచించబడిన అక్కౌంట్స్ ఆఫీసర్ 3, ది సింగరేణి కాలరీస్ కో లిమిటెడ్, కొత్తగూడెం కాలరీస్‌పోస్టు, లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, ది.ఎస్.సి. కో. లిమిటెడ్ బెల్లంపల్లి లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, ది ఎస్.సి. కో లిమిటెడ్ రామగుండం డివిజన్స్ పోస్టు, గోదావరి ఖని వారి ఆఫీసులవద్ద ఆఫీసు పనిచేసే రోజులలో ఉదయం 9—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటలలోపుగా అమ్మబడును.
5. ఎర్నెస్టుమనీ అక్కౌంట్స్ ఆఫీసర్, 3, కొత్తగూడెం కాలరీస్, లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, బెల్లంపల్లి లేదా ది డిప్యూటీ జనరల్ మేనేజర్, రామగుండం డివిజన్స్ పోస్టు, గోదావరి ఖని వారి ఆఫీసులలో రొక్కంగాగాని, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ కొత్తగూడెం కాలరీస్ పేర సక్రమంగా ఎండార్సు చెయ్యబడిన గవర్నమెంటు సెక్యూరిటీల రూపంలోగాని, డిపాజిట్ చెయ్యవలెను. ఎర్నెస్టుమనీ రసీదుగాని సెక్యూరిటీలుగాని టెండరుకు జతపరచి, టెండరు పంపే సీలువేసిన కవరుపై ఆనివరాలు వ్రాయబడితే టెండరు పరిశీలించబడదు. ఎర్నెస్టుమనీ క్రింద పెండింగ్ బిల్లులు సరిపెట్టవలసిందన్న అభ్యర్థనలు అంగీకరించబడవు.
6. ఏ టెండరునైనా పూర్తిగాగాని, భాగంగాని అంగీకరించుటకు లేదా ఏ ఒక టెండరునైనా లేక అన్ని టెండర్లను గాని ఏకారణము తెలుపకనే తిరస్కరించుటకు దిగువ సంతకందారుకు అధికారం కలదు.
7. కంట్రాక్టర్లు టెండరు షెడ్యూల్సుకు జతపరచబడిన రిజిస్ట్రేషన్ ఫారం పూర్తిచేసి తమ పేర్లను సింగరేణి కాలరీస్ లిమిటెడ్‌తో రిజిస్టర్ చేయించుకోవలెను.

జనరల్ మేనేజర్,
ది సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్.,
కొత్తగూడెం కాలరీస్ పోస్టు,
ఖమ్మం జిల్లా, ఏ.పి.,

మాయమైన హంతకుడు

అవును. ఒక అందమైన నాయిక తన అభిమాన హీరోను హత్యచేసింది. క్రైం బ్రాంచి (పోలీసు) గొప్ప బహుమానం ప్రకటించింది. ఇది మా తరువాతి చిత్రంలోని ప్రణయ సన్నివేశాలలో ఒకటి. దీనితో ప్రతిభావంతులైన దర్శకులు, నటీనటులు పాల్గొంటున్నారు.

ధర్మేంద్ర, రాజేష్‌ఖన్నా, జెమినీ గణేశన్, హేమమాలిని, జయభాదురి, అంతర్జాతీయ ప్రఖ్యాతి పొందారంటే దానికి వారు చేసిన అపూర్వ కృషే కారణం. మీరు కొత్త ముఖాలకోసం చూస్తున్న మా సంస్థద్వారా పేరు ప్రఖ్యాతులు పొంది గొప్ప స్టార్ కావచ్చు. మీరు అబ్బాయి లేదా అమ్మాయిఅయినపుండి (అంటే పెద్దవారే) నగరవాసులైనా లేక గ్రామస్తులు అయినా తప్పక దరఖాస్తు చెయ్యవచ్చు.

మీరు హీరో — హీరోయిన్, తల్లి—తండ్రి, చెల్లి—అన్న, విలన్, కామెడియన్, జూనియర్ ఆర్టిస్టుగాను ఇంకా అనేక ఇతర పాత్రలకు ఎన్నికకావచ్చు. ఎన్నికైన వారికి రు. 25,000 — వరకు (ఉభయుత్రా నిర్ణయం చేసుకోవచ్చు) రూల్సు ప్రకారం ప్రతిఫలం యివ్వబడగలదు. వివరాలకు 55 పైసలు పోస్టలు స్టాంపులు పంపండి. ఈ గొప్ప అవకాశం జారవిడుచకండి.

DIRECTOR (APV) P.B. No. 1052 No. 1052, DELHI-6

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంట్, ప్రాజెక్టు విభాగము
పోచంపాడు ప్రాజెక్టు

TENDER NOTICE No. 16|GVC iv|73-74

క్రింది పనులకు ఇటువంటి భారీపనుల నిర్వహణలో తగు అనుభవంకల 1, 2 లకు చెందిన రిజిష్టర్డు కంట్రాక్టరుల నుండి పేరుపొందిన ఫరంల నుంచి సీలు వేయబడిన టెండర్లు ఆహ్వానించబడుతున్నవి.

వరుస నెం.	వివరములు	సుమారుగా పనివిలువ రూపాయలలో	1½% వంతున వాపసు పూర్తి ఎర్నెస్టుమనీ యివ్వబడని చేయు ధరావతు	టెండరుఖరీదు రూపాయలలో (అమ్మకం పన్నుసహా)	గడువు
1.	2.	3.	4.	5.	6.
1.	జిఎన్. నెంబర్ కెనాల్ పోచంపాడు ప్రాజెక్టు డి/83 బ్రాంచికెనాల్‌కు చెందిన డి/83—బి డిస్ట్రిబ్యూటరీకి మట్టి త్రవ్వకంపని, గట్లు వేయుట. కి.మీ. 00 నుంచి 6.40 (మై 0/0 నుంచి 4/0 వరకు)	5,73,140	8,598	70.04	12 నెలలు
2.	జిఎన్. మెయిన్ కెనాల్ పోచంపాడు ప్రాజెక్టు డి/83 బ్రాంచి కెనాల్‌కు చెందిన డి/83—బి డిస్ట్రిబ్యూటరీకి మట్టి త్రవ్వకం పని, గట్లు వేయుట కి.మీ. 6.40 నుంచి 16.00 (మై 4/0 నుంచి 10/0 వరకు)	5,20,000	7,898	70.04	12 నెలలు

2. పై పనికి కాంట్రాక్టు తిరహో లంప్సమ్.

3 ఏ) టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసులో 1—4—1974 నుంచి ఆఫీసు పనిచేసే అన్ని రోజులలోను దొరకగలవు. ఈ డాక్యుమెంట్లు 9—4—1974 నుండి 11—4—1974 వరకు అమ్మకానికి వుంచబడును. టెండరు డాక్యుమెంట్లు కోసం వాటి ఖరీదును పే అండ్ అక్కౌంట్సు ఆఫీసర్, ఎల్ఎండి కాలనీ పేర తీసుకున్న డిమాండు డ్రాఫ్టు జతపరచిన దరఖాస్తులు 4—4—1974 వరకు స్వీకరించబడును. టెండరు డాక్యుమెంట్ల ధర జతపరచబడని దరఖాస్తులు 4—4—1974కు పిమ్మట అందిన దరఖాస్తులు తిరస్కరించబడగలవు. టెండరు డాక్యుమెంట్లు ఖరీదు ఏపరిస్థితిలోను వాపసు యివ్వబడదు.

టెండర్లు షెడ్యూలు 11—4—1974 తేదీ మధ్యాహ్నం 3 గంటలవరకు వర్లయి చెయ్యబడును.

4. టెండర్లు 16—4—1974 తేదీ మధ్యాహ్నం-3 గంటలవరకు దిగువసంతకందారుచే స్వీకరించబడి అవి అదేరోజున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును.

5 ఏ) ఎర్నెస్టుమనీ ధరావతు (ఇ. ఎం.డి.) పైన సూచించబడినవిధంగా పే అండ్ అక్కౌంట్సు ఆఫీసర్, ఎల్.ఎం.డి. కాలనీ, కరీంనగర్ జిల్లా, ఏ.పి. పేర రెవిన్యూడిపాజిట్సు, వద్దుకు జమకట్టవలెను.

బి) చీఫ్ ఇంజనీర్, పిడబ్ల్యుయుడి. పోచంపాడు ప్రాజెక్టు, హైదరాబాద్ వద్ద రు. 50,000 (యాభై వేల రూపాయలు మాత్రం) రొక్కంగాని లేదా బ్యాంక్ గ్యారంటీ గానిడిపాజిట్ చేసేటెండరుదారుల పైన చెప్పినట్లు 1½%గాక1% చొప్పున నగరిష్ఠంలో రు. 75,000—కు లోబడి ఎర్నెస్టుమనీ చెల్లించే కన్సెషన్ యివ్వబడగలదు.

6. ఏటెండరునైనా లేక అన్ని టెండర్లను పాక్షికంగాగాని పూర్తిగాగాని కారణాలు తెలుపకనే తిరస్కరించే అధికారం దిగువ సంతకందారుకు కలదు.

[సం] ఎ. సత్తార్‌ఖాన్,
సూపరింటెండింగ్ ఇంజనీర్, పి. డబ్ల్యుయు.డి.,
జిసి ఏ4 ఎల్. ఎం. డి. కాలనీ,
కరీంనగర్ జిల్లా, ఏ.పి.

ఎల్ఎండి కాలనీ,
కరీంనగర్,
7—3—1974.

రేడియో

శక 1895 ఫాల్గుణ 30
గురువారం మార్చి 21

హైదరాబాదు—ఎ 495.4 మీ

ఉదయం. 6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయం 7—30 లలితసంగీతం 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 విజయవాడ వని, మ. 12—05 చిత్తూర్ సుబ్రహ్మణ్యపిళ్ళై, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 ఎమ్మి సోమేశ్వరరావు: వీణ, సా: 5—30 నిత్యవిద్యాంసుడు: వేణు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 6—30 గ్రామలక్ష్మి, 7—45 చిత్రసీమ, 8—15 లలిత సంగీతం, 8—45 జానపద గేయాలు, 9—15 రాళపల్లి కచేరి, 9—0 రసమంజరి, 10—00 ఎమ్మి సోమేశ్వరరావు: వీణ, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 6—55 వాద్యబృందం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 కోపూరి సూర్యనారాయణ: నాదస్వరం, మ: 11—45 చిత్రతరంగిణి, 12—05 టి.ఎన్. రాజాలయ్యంగార్: అరియక్కుడి రామానుజ అయ్యంగార్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి, 1—30 కోపూరి సూర్యనారాయణ: నాదస్వరం, 2—10 చిత్రతరంగిణి, సా:5—30 హైదరాబాద్ వని, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30 గ్రామలక్ష్మి, 7—15 పంటసీమలు, 7—45 యువవాణి, 8—00 పుర వేదిక, 9—30 రసమంజరి, 10—00 మోహిదిహసన్, బేగంఅఖ్తర్, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు—ఎ 416.7

ఉదయం: 5—55 వందేమాతరం మంగళధ్వని, 6—35 సంగీతామృతం, 7—25 పెళ్ళిపై, 7—45 సేలం డి. చెల్లం అయ్యంగార్, 9—04 చిత్రగానం, మ: 12—04 భోగం ఎ.కె.సాంబశివం, 12—50 సంగీతమంజరి, 1—04 చిత్రగానం, 1—30 ఎస్పిపాటం రామచంద్రన్, 2—10 వాద్యగోష్ఠి, 2—30 భోగం ఎ.కె.సాంబశివం, 3—04 ఎస్పిపాటం రామచంద్రన్, సా: 5—04ఎస్.ఎన్.సుందరన్, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 8—04 సంగీతం, 10—00 చిత్రగానం, 10—30 ఇష్టపై: షేక్ చిన్నమౌలానా: నాదస్వరం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు—బి 241.3 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తెలుగులో వార్తలు, 7—15 మద్రాసు ఎవని, మ:12—30 తెలుగులో వార్తలు, సా: 5—30 మహిళా మండలి, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 తెలుగులో వార్తలు, 8—25 అంజలి, 11—00 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పాడి అభివృద్ధి శాఖ

కర్నూలు డైయిరీ, కర్నూలు.

టెండరు ప్రకటన

No. 304/B/74 — Dt. 2-3-74

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ డైయిరీ కర్నూలు మేనేజరు గారిచే కర్నూలు డైయిరీ నుండి, కర్నూలు పట్టణములో పాల వ్యానులను, పాల సీసాలను బూతులవద్దకు తీసుకునిపోవుట, ఖాళీ పాల వ్యానులను, సీసాలను తిరిగి కర్నూలు డైయిరీకి చేర్చుటకు ది. 9—4—74 సాయంత్రము 2—00 గం. ల వరకు సీలువేసిన టెండర్లు కోరడమైనది.

పని వివరములు.	లారీ తిరుగవలసిన దూరము.	డిపాజిట్టు కట్టవలసిన మొత్తము.
కర్నూలు డైయిరీ నుండి కర్నూలు పట్టణమునకు పాల వ్యానులను, సీసాలను బూతులవద్దకు తీసుకొని పోవుట. అదె ఖాళీ పాల వ్యానులను, సీసాలను తిరిగి కర్నూలు డైయిరీకి చేర్చుటకు.	80 కి. మీ. రోజుకు రాను పోను దూరము	రూ. 1000 — వెయ్యి రూపాయలు

2. టెండర్లు 9—4—74 సాయంత్రము 3—00 గంటలకు టెండరుదారులు లేక వారి తరుపున వచ్చినవారి సమక్షమున తెరువబడును.

3. లారీ 7 టన్నుల బరువు తక్కువ కాకుండా మోయగలిగి, తగినవిధముగా కవరు కలిగి యుండవలెను.

4. టెండరు రేటు ప్రతియొక్క కి. మీ. కు మీటరుకు ఎంత కావలయునో తెలుపవలెను.

5. టెండరుదారులు వెయ్యి రూపాయలు రెవిన్యూ డిపాజిట్టు క్రింద కర్నూలు ట్రెజరీలో జమకట్టి, ఆ సదరు చలానును టెండరు ఫారమునకు జతచేసి పంపవలెను.

6. టెండరుదారులు ఆస్తి సర్టిఫికెట్టు, ఆదాయపు పన్ను బాకీలేదు అను సర్టిఫికెట్టు టెండరు ఫారమునకు జత చేయవలెను.

7. టెండరు ఫారములో చూపిన విధముగా కొత్త బూతులు తెరచుటవలనగానిలేక పాత బూతులను మూసివేయుటవలన గాని లేక పాలు ఒకేసారి తీసుకుని పోవుటవలన గాని దూరములో హెచ్చు, తగ్గు మార్పులుండును.

8. టెండరుదారుని యొక్క నియామకము తేదీ నుండి కాంట్రాక్టు కాలము ఒకసంవత్సరము మాత్రమే.

9. ఆమోదింపబడిన టెండరు దారు ప్రభుత్వము యిచ్చు మొత్తములో 5% సెక్యూరిటీ డిపాజిట్టు కట్టవలెను.

టెండరు ఫారము ఖరీదు రూ. 5—15 లు టెండరు కండిషన్ వివరములు క్రింద చూపబడిన అధికారిగారి కార్యాలయమునుండి ది. 15—3—74 మొదలు ఆఫీసు పనిచేయు వేళలలో (ఆదివారములు, ఇతర ప్రభుత్వ సెలవులలో తప్ప) పొందవచ్చును.

డా॥ వి. రాజగోపాలరాజు,
మేనేజరు,
ప్రభుత్వ డెయిరీ, కర్నూలు.

వైద్య కళాశాలల గుర్తింపు రద్దు సమస్యపై ప్రధానితో చర్చలు

23 న శ్రీ వెంగళరావు ఢిల్లీ పయనం

హైదరాబాదు, మార్చి 19: వరంగల్లులోని కాకతీయ మెడికల్ కాలేజీ, కాకినాడలోని రంగరాయ వైద్య కళాశాలల గుర్తింపును రద్దుచేయాలని మెడికల్ కవున్సిల్ తీసుకొన్న నిర్ణయంపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతోను, కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి శ్రీ కరణ్ సింగ్‌తోను చర్చించే నిమిత్తం ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 23 వ తేదీన ఢిల్లీ వెళతారు.

ఈ కళాశాలలలోని విద్యార్థుల శ్రేయస్సుకు ఏవిధంగానూ భంగం కలగకుండా వుండ డానికై ఆయన ప్రధానితోను, ఆరోగ్యశాఖా మంత్రితోను సుదీర్ఘమైన చర్చలు జరుపుతారు.

చర్చల అనంతరం ఆరోజునే ఆయన హైదరాబాద్‌కు తిరిగివస్తారు.

ముఖ్యమంత్రి ఈ విషయాన్ని కేంద్ర అధికారులతో చర్చించనున్నట్లు తెలుస్తున్నది.

మొన్న సాయంతం జరిగిన కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ఈ విషయం ప్రస్తావనకు వచ్చినట్లు తెలుస్తున్నది.

కాకినాడ జూనియర్ డాక్టర్ల సమావేశం తీర్మానం

కాకినాడ, మార్చి 19. ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ డాక్టర్ల సమ్మె గత 27 రోజులుగా జరుగుతున్నప్పటికీ, వారి సమస్యలు పరిష్కరించుటలో విఫలమైనందుకు అసమర్థులైన ఆరోగ్య శాఖా మంత్రి, వైద్య సర్వీసుల డైరెక్టరు వెంటనే రాజీనామా చేయాలని కోరుతూ కాకినాడ జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ సర్వసభ్య సమావేశం విన్నతీర్మానించింది.

ఇతర రాష్ట్రాలు స్వల్పవ్యవధిలో అనగా ఏడు నుంచి పదిరోజుల లోపుననే ఆ రాష్ట్రాలలో జూనియర్ డాక్టర్ల సమస్యలు పరిష్కరించాయని ఈ తీర్మానంలో పేర్కొన్నారు. సమ్మెను తీవ్రతరం చేయడానికి ఈ సమావేశం నిర్ణయించింది. రాష్ట్ర సంఘ కార్యవర్గ చర్యల పట్ల హర్షం ప్రకటించింది.

భారత వైద్యమండలి చర్యపై జూనియర్ డాక్టర్ల కార్యవర్గం విమర్శ

హైదరాబాద్, మార్చి 19: ఆంధ్ర రాష్ట్రంలోని రెండు వైద్య కళాశాలతో సహా భారత దేశంలో తొమ్మిది వైద్య కళాశాలల గుర్తింపు రద్దు చేస్తూ భారత వైద్య మండలి తీసుకున్న చర్యను ఆంధ్రప్రదేశ్ జూనియర్ డాక్టర్ల సంఘం రాష్ట్ర కార్యవర్గం విమర్శించింది.

ఈ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం కలిగించుకొని, వైద్య కళాశాలలను గుర్తించడానికి భారత వైద్య మండలికి వలసిన రెగ్యులేషన్‌ను పూర్తి చేసి ఆ కళాశాలలను స్థిరం చేసుకోవాలని కోరింది.

ఆంధ్రప్రదేశ్‌లోని వరంగల్, కాకినాడ వైద్య కళాశాలలను ఈ మండలి గుర్తించలేదు.

వైద్య కళాశాలలను గుర్తించడానికి భారత వైద్య మండలి తెలిపిన నిబంధనలు ఉండక పోవడం వల్ల విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురి కావలసివస్తుందని కార్యవర్గం తెలియజేసింది.

జూనియర్ల డాక్టర్ల సంఘం ప్రతినిధులు రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లును కలుసుకున్నారు. వారి కోరికలపై ఎటువంటి ఒప్పందం కుదరలేదు.

వైద్య విద్యార్థుల ఆందోళన

వరంగల్‌లోని కాకతీయ వైద్య కళాశాలను, కాకినాడలోని వైద్య కళాశాలను భారత వైద్య మండలి గుర్తించకపోవడంతో ఆ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఆందోళన చెందుతున్నారు.

వైద్య మండలి చర్య ఫలితంగా ఈ రెండు కళాశాలలు విద్యార్థులకిచ్చే డిగ్రీలు కూడా గుర్తింపబడవు.

లారీ ప్రమాదంలో ఒకని మృతి

విజయనగరం, మార్చి 18: ఇక్కడ పూల్‌బాగ్ రోడ్డుపై ఎదురుగా వస్తున్న ఒక రిక్షాను ఒక ఇసుకలారీ ఢీకొనగా రిక్షా డ్రైవర్ మరణించాడు. రిక్షాలోని ప్రయాణికులైన ముగ్గురు. స్త్రీలు గాయపడ్డారు. వారిని ప్రభుత్వ ఆసుపత్రిలో చేరారు. లారీ డ్రైవర్‌ను పోలీసులు అరెస్టుచేశారు.

కారు డ్రైవరు అపహరణ యత్నం

హైదరాబాద్, మార్చి 19: నెల్లూరు కడప రోడ్డులో ఒక కారు డ్రైవరు ఇద్దరు ప్రయాణికులను కత్తితో బెదిరించి రు. 1200 లు తీసుకున్న సంఘటన గురించి ఇక్కడి పోలీసు హెడ్‌క్వార్టర్స్‌కు సమాచారం అందినది.

నెల్లూరు వద్ద శ్యామ్‌సుందర్ పేరుగల వ్యక్తికి, మరొక వ్యక్తికి కారుడ్రైవరు లిఫ్టు ఇచ్చినట్లు కారు 15 మైళ్ళదూరం వెళ్ళిన తరువాత ముగ్గురుసహచరులు, ఆ డ్రైవరు ప్రయాణికులను బెదిరించి వారి దగ్గర ఉన్న డబ్బును వస్తువులను తీసుకొని వదిలి క్రిందకు దిగమనిచెప్పిఆ తరువాతవెళ్ళిపోయాడట.

ఈ సంఘటనసందర్భంగా ఖాజాఅహమ్మద్ అనే వ్యక్తిని అరెస్టు చేశారు. మిగిలిన ముగ్గురు కోసం పోలీసులు గాలిస్తున్నారు.

ఒకే వ్యక్తిచే కాదు,అనేకులచే ప్రశంసించ బడుచున్నది

మిలెక్స్ పి.వి.సి.వైర్స్ మరియు కేబుల్స్

ఎందుకనగా
మిలెక్స్ వైరులు తయారు చేయుటలో ఉపయోగించే నాణ్యత గల కాపర్ అల్యూమినియం యొక్క కరెక్ట్ గేజ్, పర్‌ఫెక్ట్ ఇన్సులేషన్, శ్రీరామ్ పి.వి.సి గాని ఉపయోగించ బడటమేకాకుండా ఒక తీగెలో అనేక తీగలు చుట్టబడి (ట్విస్టింగ్) లేక బంధించిగలలో లభించుచున్నవి. అతయుపరి వైర్ మరియు కేబుల్‌ను తగిన శక్తి కలిగి పంపుటకు వీలుండు. మేము వీటిని తయారు చేయుటలో అత్యంత శ్రద్ధ చూపితిమి. అందువలన ప్రజలు మిలెక్స్‌నే ఉపయోగించుచున్నారు, కారణం మీరు పెట్టిన ఖర్చుకు తగిన ఫలితం ఇస్తుంది.

మిలెక్స్ కేబుల్ ఇండస్ట్రీస్ గ్రామ్ : మిలెక్స్
రఖియాల్ స్టేషన్.డి. అహమ్మదాబాద్ ఫోన్:60 రఖియాల్ (R.S.)





వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన పెద్దవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి. ఇండి) ఎస్. ఎం. పి. క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, నవామేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్మువడికం, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకొనండి.

సంప్రదించు వేళలు ఉ 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు
సంప్రదింపునకు ఫీజు రు 3—00

ప్రతినెల :	బసచేసే ప్రదేశములు.
20	ఖమ్మం: శేష్‌మహల్ లాడ్జి, (న్యూ మార్కెట్) బస్‌స్టాండ్‌దగ్గర
21	రాజమండ్రి: శాంతినివాస్, మెయిన్‌రోడ్డు.
22	తాడేపల్లిగూడెం, శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ: మోడరన్ కేఫ్, (సాహరంగం చౌకు)
24	గుంటూరు: ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్
25	చిలకలూరిపేట ఉడిపి లాడ్జి, ఆంధ్రబ్యాంక్ ఎదుట.
26	ఒంగోలు : హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్డు
27	నెల్లూరు : శ్రీకోమల లాడ్జి, జె. జి. స్ట్రీట్
28	తిరుపతి : హోటల్ టివాన్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు : సెం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
Palani-624601, Tamil Nadu

సన్నని టైరులతో పంటలు పండవు... టివియస్ రిట్రెడ్‌లతో పుష్కలంగా పంటల లాభాలను పొందడం ప్రారంభించండి.

అరిగిపోయిన సన్నని ట్రాక్టరు టైరులు వల్ల వృథా కాల యాపన, శ్రమ, ఖర్చు కూడాను. అతి నిశితంగా ఖచ్చితంగా ట్రెడ్ చేయబడిన టైరు మాత్రమే దుక్కి సామర్థ్యతను అధికంచేసి పంటలను పుష్కలంగా పండింప జేస్తుంది. టివియస్ దానినే మీకు ప్రసాదించేది.

అతి ఖచ్చితంగా 24 గంటలలో రిట్రెడ్ చేయబడిన టైరు వెల క్రొత్త దానికంటె 30% తక్కువ.

కలుసుకోండి: టివియస్ విజయవాడ. బెంగళూరు

మా టివియస్‌ను రిట్రెడ్ చేయించండి
సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
విజయవాడ - బెంగళూరు.



SAA/SI/1269 TEL

మీ ఖర్చుకు 30% ఎక్కువ లాభం!

A TATA DEAL

అధిక ధర గల డిటర్జెంట్ పౌడర్లకు బదులుగా టాటాస్ తేజ్ వాడండి ప్రతిసారీ ఆదా చేసుకోండి.



ఎందుకనగా టాటాస్ తేజ్ కాంపేక్ట్ పౌడర్. ధరను పెంచే పనికిరాని వస్తువులను తీసివేశాం. కనుక అధిక ధర అక్కర్లేదు. ఫాస్పేట్స్ లేవు— కాబట్టి వాతావరణం కలుషితమయే వల్ల వచ్చే చిక్కులు లేవు.

ఇంకా టాటాస్ తేజ్ మీ బట్టలన్నింటిని అతి తెల్లగాను కాంతివంతంగాను ఉతుకుతుంది. అర పాల్చీడు నీళ్ళలో ఒక్క పెద్ద చెంచాడు మాత్రము చాలు.

భారతదేశపు మొట్టమొదటి కాంపేక్ట్ డిటర్జెంట్ పౌడర్ మీ కష్టార్జితపు సొమ్మును ఆదా చేస్తుంది.

క్లబ్ యజమానులకు గమనిక!
మీకు కావలసిన అన్నిరకాల
PLAYING CARDS
సంప్రదించండి:
తేజ్ బంధాస్ మనోహరలాల్
21, మంగళవార్ రోడ్డు, ప్రిన్సెస్ స్ట్రీట్,
బొంబాయి—2 ఫోన్: 315531. తంతి: 'PLAYCARDS'
ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీషులో మాత్రమే.

రంజీ ఫైనల్‌లో కర్ణాటక, రాజస్థాన్

విజయవాడ, మార్చి 19: ఈ సంవత్సర రంజీ క్రికెట్ టోర్నమెంటులో రెండు సెమీఫైనల్సు జరిగిన తర్వాత, కర్ణాటక, రాజస్థాన్ ఫైనలు చేరాయి.

బెంగుళూరులో జరిగిన ఒక సెమీఫైనల్‌లో 15 సంవత్సరముల నుండి రంజీట్రోఫీ గెల్చి ఒక అపూర్వ రికార్డు స్థాపించిన బొంబాయి జట్టు, సెమీఫైనలులో కర్ణాటకపై మొదటి ఇన్నింగ్సు మేర వెనుకబడి ఓడింది. అయితే కర్ణాటక జట్టు ఆడిన పోటీలన్నీ గెల్చిన వైనం బట్టి చూస్తే, వారి విజయం సరైన అంచనాల మేర వున్నది. బాటింగ్‌లో విశ్వనాథ్ బి.పి.పటేల్, బవులింగులో ప్రసన్న, చంద్రశేఖర్ పట్టు తప్పకుండా తమ జట్టుకు బలం చేకూర్చగా ఇతర యువకులు తమ శాయశక్తులా వారికి తోడ్పడుతూ వచ్చారు. జట్టులకి పొందికయే వారి గెలుపుకు దోహదమయింది. ప్రతిగా వాడేకర్, మన్కడ్ మినహా ఇతరులందరూ (గవాస్కర్, సోల్కర్‌తో సహా) తమ సత్తా చూపలేకపోయారు.

స్కోరు.—

కర్ణాటక 385 (విశ్వనాథ్, పటేల్ సెంచరీలు), 279 (8 వికెట్లకు, విశ్వనాథ్ 42, పటేల్ 63)

బొంబాయి 307 (వాడేకర్ 62, అశోక్ మన్కడ్ 84, ప్రసన్న 117—5వి, చంద్రశేఖర్ 145—4వి)

హైదరాబాద్‌లో జరిగిన 2వ సెమీ ఫైనలులో, హైదరాబాద్ తప్పక గెలుస్తుందను కొన్న పరిస్థితిలో, వికెట్లు స్పిన్‌కు అనుకూలంగా వున్న వేళ, దురాని లేకపోయినప్పటికీ షెకావత్ 34 పరుగులకు 6 వికెట్లు తీసుకొని, రాజస్థానుకు ఘన విజయం చేకూర్చాడు. ఒకనాటి పేరుగన్న బాట్సుమెన్ హైదరాబాద్‌లో వున్నా, వారంతా వైఫల్యం చూపటం ఎంతో జుగుప్సాకరం. హైదరాబాద్ కూడా కర్ణాటక వలె యువకులపై ఆధారపడి తమ జట్టు రూపొందించుకొనుట సర్వోత్తమము.

స్కోరు:—

రాజస్థాన్: 196, 247

హైదరాబాద్: 276 (జయసింహ సెంచరి) 155.

రేపే విడుదల
రాధామాధవ్ మూవీస్
స్త్రీ గౌరవం
స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: యస్.యస్.దేవదాస్
ఈ దిగువ కేంద్రములలో
ఉదయం ఆటతో ప్రారంభం

1.	శ్రీ లక్ష్మీటాకీస్	విజయవాడ
2.	శ్రీ సరస్వతీపిక్చర్ ప్యాలెస్	గుంటూరు
3.	సంగీత్ థియేటర్	విశాఖపట్నం
4.	స్వామి టాకీస్	రాజమండ్రి
5.	వెంకటేశ్వర టాకీస్	కాకినాడ
6.	న్యూ టాకీ పిక్చర్‌ప్యాలెస్	నెల్లూరు
7.	శ్రీ సత్యనారాయణ టాకీస్	తెనాలి
8.	శ్రీ గోపాలకృష్ణా టాకీస్	ఏలూరు
9.	యస్.సి.యస్. థియేటర్	విజయనగరం
10.	కృష్ణ కిశోర్ టాకీస్	మచిలీపట్టణం
11.	శ్రీ వెంకట్రామా టాకీస్	భీమవరం
12.	శ్రీ వెంకటేశ్వర థియేటర్స్	గుడివాడ
13.	మురళీ టాకీస్	శ్రీకాకుళం
14.	శ్రీపరమేశ్వరీ ప్యాలెస్	అనకాపల్లి
15.	శ్రీ కృష్ణ బాలాజీ టాకీస్	తాడేపల్లిగూడెం
16.	శ్రీనివాస డీలక్స్ థియేటర్	ఒంగోలు
17.	వీర హనుమాన్ ప్యాలెస్	పాలకొల్లు
18.	రమేష్ థియేటర్	కడప
19.	నేతాజీ థియేటర్	కర్నూలు
20.	శ్రీకంఠం టాకీస్	అనంతపురం
21.	రామ్‌రాజ్ టాకీస్	తిరుపతి
22.	సంగమ్ థియేటర్	బళ్లారి
23.	బసంత్ టాకీస్	హైదరాబాద్
24.	రిగల్ టాకీస్	హైదరాబాద్
25.	అజంతా టాకీస్	సికిందరాబాద్
26.	అలంకార్ థియేటర్	వరంగల్

సోల్‌డిస్ట్రిబ్యూటర్స్: అనిల్‌ప్రభాస్ ఎంటర్‌ప్రైసెస్

స్త్రీలు మాత్రమే పాల్గొనే అంత్యాక్షరి పాటల పోటీలు

దరఖాస్తుతో పాటు వారి పెద్దవారి లిఖితపూర్వక అనుమతిని పంపవలయును. శ్రుతి తాళం, లయ, స్వరం వీనిని పరిశీలనకు తీసుకొనబడును. అశ్లీల పదజాలం వాడరాదు. భానుమతి సుశీల, లీల, జానకి, జిక్కి, జమునారాణి, ఎల్.ఆర్. ఈశ్వరి, యింకా యితరగాయనీమణులు పాడిన యే పాటనయినా పాడవచ్చును. లలిత సంగీతంపాటలను, పద్యాలను శ్రుతి, లయ తప్పకుండా పాడగలిగే వారు పాడవచ్చు. వివరాలు ఇవ్వగలగాలి. ఆశువుగా రంజింపజేసే పాటలు కూడ పాడవచ్చును. ఒకసారి పాడిన పాట తిరిగి యే ఒక్కరు పాడకూడదు. 31—3—74వ తేది చేరు దరఖాస్తులు స్వీకరింపబడవు. ప్రవేశ పరీక్షలలో నెగ్గినవారు మాత్రమే పోటీలో, పాల్గొనడానికి అర్హులు.

"స్త్రీ గౌరవం" ప్రదర్శించే హాలు వద్ద వివరములు తెలుసుకొనవలయును.

:- ప్రత్యేక ప్రదర్శనము :-

విజయవాడ లయోలాకాలేజీలో మాస్‌కమ్యూనికేషన్ కోర్సు (రేడియో, ప్రొడక్షన్, స్క్రిప్టు తయారి, డ్రామా, స్టుడియో, ఎక్స్‌పెరిమెంటు, జర్నలిజం కోర్సులు) ప్రవేశపెట్టుటకు ఉదారంగా విరాళాలిచ్చిన దాతలకు ప్రత్యేకంగా రాధామాధవ్ మూవీస్ వారి "స్త్రీగౌరవం" చిత్రము ప్రిమియర్ షో విజయవాడ అలంకార్ థియేటర్‌లో 20—3—74 రాత్రి 9—30 గం.లకు ప్రదర్శింపబడుతుంది.

పాలకొల్లులో నూతనంగా నిర్మింపబడిన "వీరహనుమాన్ పేలస్" ప్రారంభోత్సవంలో శ్రీమతి దేవిక, శ్రీ దేవదాస్ లు పాల్గొనెదరు.

తప్పక చూడండి!
ఇంతవరకూ హిందీ చిత్ర జగత్‌లో కనీ వినీ ఎరుగని బందిపోటు కథ!
ధర్మా
సంగీతం: సోనిక్ ఓమి
ఆంధ్రా: కనకదుర్గా ఫిలింస్

సంగీత ప్రియులకు శుభవార్త
మార్చి 29 విడుదల!
T.V. ఫిలింస్ మద్‌హోష్
సంగీతం: R.D. బర్మన్

ఒలింపిక్ స్టీల్ ఫర్నిచర్
గృహములు, ఆఫీసులు మరియు పరిశ్రమలకు.



ఆల్ స్టీల్ సేల్స్ ఆఫీసు బొంబే మ్యునిసిపల్ టెర్రెస్, 534, సర్దార్ పటేల్ రోడ్, బొంబాయి 400 007, టెలి: 382721/382724. ప్రధాన కార్యాలయము, 'సీత' 90 మెరెన్ డ్రైవ్, బొంబాయి 400 002. టెలి. 297881. షోరూమ్: 'గీత', రామాభాయ్ రోడ్, గామ్‌దేవి, బొంబాయి 400 007 టెలి: 381237. వర్క్స్: కాశి మీరా రోడ్, భయాందర్, బొంబాయి, జిల్లా. థానా. టెలి: 662016/662951

అధికారంపొందిన డీలర్లు:

★ విజయవాడ—2. సూర్యనారాయణ సేల్స్ అండ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏలూరు రోడ్ ఫోన్: 72571, ★ విశాఖపట్నం—2: మన్‌మోహన్ సేల్స్ అండ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్. జగదాంబా బిల్డింగ్స్, సూర్యాబాగ్, ఫోన్: 4663, ★ కాకినాడ: లక్ష్మి ఏజన్సీస్, రాజా రామమోహన్ రాయ్ రోడ్, ఫోన్: 594, ★ కర్నూలు: ఆల్‌స్టీల్ కార్పొరేషన్, 25, శ్రీనివాస క్లాత్ మార్కెట్, ఫోన్: 750, ★ నెల్లూరు: సుబోధ్ ఏజన్సీస్, సి—ఎ. పి. బిల్డింగ్స్, ట్రంక్ రోడ్, ఫోన్: 449, ★ బొబ్బిలి: రోహిణి ఏజన్సీస్, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా, ఫోన్: 80,

ప్రాతినిధ్యంలేని ఏరియాలలో డీలర్‌షిప్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

ఉచితం!
ఈ అందమైన రు.38 ఖరీదు చేసే వెస్ట్‌క్లాక్స్ పెండ్యులమ్ గోడగడియారం ప్రతి ఒక్క 400 మి.మి. టేబుల్ ర్యాలిఫాన్‌తో





ఆంధ్రప్రదేశ్‌కే యిది పరిమితం.
డిస్ట్రిబ్యూటర్లు: ఫెల్డె ఎంటర్‌ప్రైసెస్, 141, దుర్గా భవన్, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు (ఆ.ప్ర.) ఫోన్ నం. 76516

ఆంధ్ర: విశ్వశాంతి డిస్ట్రిబ్యూటర్సు, సీడెడ్: విజయలక్ష్మి మూవీస్, నైజాం: శ్రీ తారకరామా, వైజాగ్, శ్రీకాకుళం: రవి ఫిలిమ్స్, నెల్లూరు: భవాని ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్, హక్కుదార్లు: గుంటూరు: భాగ్యలక్ష్మి ఫిలిమ్స్, తూర్పుగోదావరి, నెల్లూరు శ్రీ చిత్ర, నైజాం సౌజన్యచిత్ర.

ప్రొద్దున్నే ఉండే తాజాతనపు అనుభవము రోజంతా ఉంటుంది

దస్నీళ్ల స్నానమిచ్చే తాజాదనము గంటల కొలదీ-పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఆ అనుభవమును రోజంతా యిస్తుంది. దానిని మీ ఒళ్లంతా జల్లుకోండి. మీరు తాజాగా, స్వచ్ఛముగా మరియు చల్లగా ఉంటారు. దాని తేలికైన సువాసన మిమ్మల్ని పట్టి ఉంచి, అది చెమ్మను పీల్చి మిమ్మల్ని పొడిగా, సౌఖ్యముగా ఉంచుతుంది, ముఖ్యంగా మండు ఎండా కాలములో. చెమట వాసన, చర్మము నిగనిగలాడు ఉండవు. పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్ ఎంత మెత్తగా ఉంటుందంటే దానిని మీ ముఖము మీద కూడ రాసుకోవచ్చును.

పాండ్స్ డ్రీమ్‌ఫ్లవర్ టాల్క్

చీస్‌బ్రో-పాండ్స్ ఇన్‌కార్పొరేటెడ్ (పరిమితమైన బాధ్యతలో యు.ఎస్.ఎ. లో స్థాపితము)

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITARADHYULA NAGESWARA RAO

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం

THE LARGEST CIRCULATED TELUGU DAILY

★★

Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39   సంచిక : 78   విజయవాడ   21-3-1974   గురువారం   6 పేజీలు   20 పైసలు

ఆంధ్రప్రభ చందా వివరాలు

అధికార ఏజంట్లుగల ప్రదేశాలలో

	ఏజంట్లద్వారా రూ. పై.	పోస్టుద్వారా రూ. పై.
ఒక్క నెలకు	6—20	7—70
3 నెలలకు	18—60	23—10
6 నెలలకు	37—20	46—20
సంవత్సరానికి	74—40	92—40

ఈ రేటు చందా ఆడ్వాన్సుగా చెల్లించినవారికిమాత్రమే వర్తించును.

కుజగ్రహంపై నదీగర్భాల జాడలు

న్యూఢిల్లీ, మార్చి 20 : అంగారక గ్రహ ఉపరితలంపై 'నదీగర్భాల' జాడలు ఉన్నట్లు సోవియట్ శాస్త్రవేత్తలు గుర్తించారు. మార్స్—6 రోదసీనౌక పంపిన ఛాయాచిత్రాల పరిశీలనలో ఈ అంశం వెల్లడి అయింది. అయితే, చాలా స్వల్పమయిన వాతావరణ పీడన గల కుజగ్రహ ఉపరితలంపై సున్నా డిగ్రీ ఉష్ణోగ్రత వద్ద కూడ నీరు ఆవిరైపోయే అవకాశం ఉన్నందువల్ల ఇక్కడ ప్రవహించిన 'నీటి ఉనికి' శాస్త్రవేత్తలకు ఆశ్చర్యం కలిగిస్తున్నది— అని ఇజ్వెస్తియా వార్తాసంస్థ ప్రకటించింది.

బీహార్ కాల్పులలో 22 మందికి పైగా మృతి; దౌర్జన్య శక్తుల ప్రతిఘటనకు రాష్ట్రమంతటా ప్రత్యేకసంఘాలఏర్పాటు

పాట్నా, మార్చి 20

బీహార్‌లో నేడు కూడా దౌర్జన్య సంఘటనలు జరిగినట్లు తెలియవచ్చింది. ఉత్తర బీహార్‌లోని ఖరియావద్ద హింసాకాండకు ఒడిగట్టిన గుంపును చెదరగొట్టడానికై పోలీసులు 14 రౌండ్లు కాల్చారు. నలుగురు గాయపడ్డారు. వారిలో ఒకరి పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

ఇది ఇలా వుండగా గత నాలుగు రోజులలోనూ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో జరిగిన పోలీసు కాల్పులలో ఇంతవరకు కనీసం 22 మంది మరణించి వుంటారని నేడిక్కడకు అందిన వార్తలు పేర్కొన్నాయి. కొద్ది గంటల విరామం పిమ్మట పాట్నాలో నేడు తిరిగి కర్ఫ్యూ విధించారు.

నిన్న, మొన్న తీవ్రమైన కల్లోలాలకు ఆలవాలంగా ఉన్న పాట్నా పట్టణంలో నేడు ఎలాంటి తీవ్రమైన సంఘటన జరగలేదు. పాట్నా నగరాన్ని మూడు మండలాలుగా విభజించి సైన్యం, సరిహద్దు భద్రతా దళాలు పోలీసులు కాపలా కాస్తున్నారు. నేడు ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్‌గఫూర్ నివాసభవనంవద్ద జరిగిన ఉన్నతాధికార సమావేశంలో ఈమేరకు ఒక నిర్ణయం తీసుకొనడం జరిగింది.

పాట్నాతోపాటు మరి 5 పట్టణాలలో — బెట్టియా, ధన్‌బాద్, రాంచీ, ముజాఫర్‌పూర్, చాప్రాలలో కూడా నేటి రాత్రి కర్ఫ్యూ విధించారు.

ప్రత్యేక కమిటీల ఏర్పాటు

సంఘ వ్యతిరేక శక్తులను, గూండాయిజాన్ని, హింసాకాండను అన్ని దశలలోనూ ప్రతిఘటించాలని బీహార్ కాంగ్రెస్ నిర్ణయించింది.

పార్టీ నాయకులు నేడు జరిపిన సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ చంద్రజిత్ యాదవ్, ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్, శ్రీ జగ్జీవన్‌రామ్, శ్రీ లలిత్ నారాయణ మిశ్రా, ఇంకా శాసనసభ్యులు హాజరైనారు.

తరవాత శ్రీ యాదవ్ విలేఖరులతో మాట్లాడుతూ, హింస, దుర్మార్గాలను అన్ని దశలలోనూ ప్రతిఘటించడానికిగాను ప్రత్యేక కమిటీలు ఏర్పాటు అవుతాయని తెలియజేశారు. హింస, దుర్మార్గాలను వ్యతిరేకించే ఇతర రాజకీయ పక్షాలతోను, వ్యక్తులతోను కూడా కాంగ్రెస్ సంబంధాలు పెట్టుకుంటుందని ఆయన అన్నారు.

ఈ ప్రత్యేక కమిటీలకు అన్నివిధాల అవసరమగు సహాయాన్ని అందజేయవలసినదిగా ప్రభుత్వాధికారులను ఆదేశించమని శ్రీ యాదవ్ ముఖ్యమంత్రిని కోరారు.

22 మంది మృతి

గత నాలుగు రోజులలోనూ బీహార్ అంతటా విస్తృతంగా హింస, దుర్మార్గాలు చెలరేగి, పెక్కుచోట్ల పెక్కుసార్లు పోలీసు కాల్పులు జరిగిన ఫలితంగా ఇంతవరకు కనీసం 22 మంది మరణించారని వివిధ ప్రాంతాలనుంచి నేడు ఇక్కడికి అందిన వార్తలవల్ల తెలియవచ్చింది.

6 పట్టణాలు — బెట్టియా, పాట్నా, ధన్‌బాద్, రాంచీ, ముజాఫర్‌పూర్, చాప్రాలలో రాత్రిపూట కర్ఫ్యూ విధించారు.

పాట్నాలో నేడు మధ్యాహ్నం 1—00 గంట నుండి సాయంత్రం 5 గంటల వరకు, తిరిగి సాయంత్రం 6 గంటల నుండి రేపు ఉదయం 7 గంటలవరకు కర్ఫ్యూ విధించారు. కర్ఫ్యూ సడలించినప్పుడు కూడా నగరంలో పెద్దపెద్ద షాపులు ఏవీ తెరవలేదు. అల్లరుల ఫలితంగా కూరగాయలు, ఖాద్యధాన్యాల ధరలు రెట్టింపు అయినాయి. సరిహద్దు భద్రతాదళాలు నిన్న రాత్రి అన్ని డివిజనల్ ప్రధాన కార్యాలయాలు గల పట్టణాలకు తరలివెళ్ళి, పోలీసులకు తోడ్పడుతున్నవి.

మార్చి 23 న బీహార్ బంద్ జరపాలని యూనివర్సిటీ ప్రాంతంలోను, సెంట్రల్ పాట్నాలోను, గోడలకు విద్యార్థులు పోస్టర్లు అతికించారు.

పోలీసు కాల్పులను ఖండిస్తూ నిన్న, నైన్యాన్ని

మిగతా 2 వ పేజీలో

నెల్లూరులో తరగతుల బహిష్కరణ

నగరంలో పోలీసు గస్తీ

నెల్లూరు, మార్చి 20: అహింసాయుత నిరసనగా, గుజరాత్‌లో మృతి చెందిన విద్యార్థులకు సంతాపం ప్రకటిస్తూ నెల్లూరు విద్యార్థులు నేడు తరగతులను బహిష్కరించారు. నగరంలోని ఒక్క మహిళా కళాశాల తప్ప మిగిలిన అన్ని విద్యాసంస్థలు పనిచేయలేదు. నెల్లూరు ప్రధాన వీధులలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

ప్రభుత్వ విధానాలే సంక్షోభానికి కారణం

శాసనసభలో బడ్జెట్‌పై చర్చలో ప్రతిపక్షనాయకుడు శ్రీ శ్రీకృష్ణ విమర్శ

హైదరాబాద్, మార్చి 20: కాంగ్రెసు ప్రభుత్వం అనుసరిస్తున్న లోపభూయిష్టమైన విధానాలే దేశంలోని ప్రస్తుత అశాంతికర పరిస్థితులకు, ఆర్థికరంగంలో సంక్షోభానికి ప్రధాన కారణాలని శాసనసభలో ప్రతిపక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ నేడు విమర్శించారు. ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల ఫలితంగా దేశంలో ఆర్థికాభివృద్ధి ఆగిపోయిందని, ధరలు విపరీతంగా పెరిగిపోతున్నాయని ఆయన అన్నారు. లోటు బడ్జెట్ విధానాన్ని వదిలివేయకపోతే ద్రవ్యోల్బణం మరింత పెరిగిపోగలదని శ్రీ శ్రీకృష్ణ హెచ్చరించారు.

పంపిణీ యంత్రాంగంలో పెరిగిపోతున్న అవినీతిని నిర్మూలించటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీ సి.హెచ్. కాశయ్య (కాంగ్రెసు) విజ్ఞప్తి చేశారు.

దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ వున్నంతకాలం ఆర్థిక పరిస్థితి ఏమాత్రం మెరుగుపడదని శ్రీ ఓంకార్ (మార్క్సిస్టు) హెచ్చరించారు.

రాష్ట్రంలో ఉపాధి కల్పనకు భారీ పథకాన్ని అమలు జరపాలని శ్రీ పెం.సత్యనారాయణరావు (కాంగ్రెసు) విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలో వ్యవసాయిక పరిశ్రమలను శీఘ్రంగా అభివృద్ధి చేయుటానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని శ్రీ చికటి పరశురామనాయుడు (పిడిఎఫ్) సూచించారు.

శ్రీశైలం ప్రాజెక్టు రిజర్వాయర్ క్రింద మునిగిపోయే దాదాపు 90 గ్రామాల వారికి తగిన పునరావాస సౌకర్యాలను కల్పించాలని శ్రీ కె.రంగదాస్ (పి.ఎస్) విజ్ఞప్తి చేశారు.

నల్గొండ జిల్లాలో దేవరకొండ వద్ద ఆముదం ఫ్యాక్టరీని నెలకొల్పాలని శ్రీ బి. రామశర్మ (కమ్యూనిస్టు) సూచించారు.

పోచంపాడు ప్రాజెక్టును శీఘ్రంగా పూర్తి చేయుటానికై రాష్ట్ర ప్రభుత్వం కేంద్రం నుండి గాని, ప్రపంచ బ్యాంకు నుండి ఆర్థిక సహాయం అభ్యర్థించాలని శ్రీ వి.చక్రధరరావు (సి.పి.ఐ) సూచించారు.

రాష్ట్రంలో ధరలు నానాటికీ పెరిగిపోతున్నాయని, కంట్రోలు ధరలకు నిత్యావసర వస్తువులు దొరకటం లేదని శ్రీ జె.దామోదరరావు (డి.ఎస్) అన్నారు.

ప్రభుత్వ పంపిణీ యంత్రాంగాన్ని మెరుగు పరచాలని శ్రీ వి.సూర్యనారాయణ (కాంగ్రెస్) అన్నారు.

శాసనమండలి చర్చ

బడ్జెట్‌ను నాలుగు మాసాలకు మాత్రమే తయారుచేసి శాసనసభలో ప్రతిపాదించటం సమంజసంకాదని శాసనమండలిలో బడ్జెట్‌పై చర్చను ప్రారంభిస్తూ జనసంఘం సభ్యుడు శ్రీ జూపూడి యజ్ఞనారాయణ విమర్శించారు. శాసనసభకు జరుగనున్న ఉపఎన్నికలను దృష్టిలో వుంచుకొని ప్రభుత్వం ఈవిధంగా చేసిందని ఆయన ఆరోపించారు.

ధరల పెరుగుదలను అరికట్టటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయిందని శ్రీ కె.ఎల్.మహేంద్ర (కమ్యూనిస్టు) అన్నారు.

అప్పర్ సెకండరీ పాఠశాలలో పరీక్షలను రద్దు చేయటం పెద్ద తప్పిదమని, ఇందువలన విద్యార్థులకు చదువుల మీద పూర్తిగా నిర్లక్ష్యం ఏర్పడిందని శ్రీ పొన్నపు గిరిధరరావు విమర్శించారు.

బీహార్‌లో రాజ్యసభకు ఎన్నికలు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 20 . బీహారు అసెంబ్లీ నుండి రాజ్యసభ ఏడు స్థానాలకు రేపు జరుగవలసిన ఎన్నికలను అక్కడ కల్లోలం దృష్ట్యా 28 వ తేదీకి వాయిదా వేసినట్లు ఎలెక్షను కమీషనరు నేడిక్కడ ప్రకటించారు.

భూమి తనఖా బ్యాంకుల ఉద్యోగుల నిరవధికసమ్మె

హైదరాబాద్, మార్చి 20 . గత పది హేను సంవత్సరాలుగా తమకు చెల్లిస్తున్న ఇంటిఅద్దె అలవెన్సు, కాంపెన్సేటరీ అలవెన్సులను ఉపసంహరించినందుకు నిరసనగా రాష్ట్రములోని సహకార భూమితనఖా సెంట్రలు బ్యాంకు ఉద్యోగులు నేటినుండి నిరవధిక సమ్మె ప్రారంభించారు.

సుమారు 450 మంది గల యీ ఉద్యోగులు యీ మేరకు ముఖ్యమంత్రికి ఒక వినతి పత్రం సమర్పించారు. ఈ సమస్యలను సానుభూతితో పరిశీలించగలనని ముఖ్యమంత్రి వారికి హామీని యిచ్చారు.

వరంగల్ జిల్లా గ్రామంలో అగ్నిప్రమాదం

రు 1 లక్ష విలువగల ఆస్తి నష్టం

హైదరాబాదు, మార్చి 20 . వరంగల్లు జిల్లా, సోగులపల్లి గ్రామంలో మంగళవారం నాడు సంభవించిన అగ్నిప్రమాదంలో 26 గుడిసెలు, 16 గడ్డివాములు తగులబడిపోయాయి. రు. 1 లక్ష విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేశారు.



రాష్ట్ర అసెంబ్లీలో మార్చి 18వ తేదిన ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. రమణారెడ్డి తాత్కాలిక బడ్జెట్‌ను ప్రవేశ పెట్టినప్పటి చిత్రం

నిర్ణీత లెవీని మించి రైతులవద్ద బలవంతంగా ధాన్య సేకరణ

రెవిన్యూ అధికారులలో ప్రబలిన అవినీతిపై అసెంబ్లీలో ప్రతిపక్ష సభ్యుల నిశితవిమర్శ

హైదరాబాద్, మార్చి 20 : నిర్ణయించిన లెవీ శాతాన్ని వసూలు చేసిన తర్వాత కూడా రైతులవద్ద నుంచి బలవంతంగా ధాన్యం సేకరిస్తున్న విషయమై సివిల్ సప్లయి మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు అసెంబ్లీలో ప్రతిపక్షాలనుంచి తీవ్ర విమర్శలకు గురి కావలసి వచ్చింది.

రెవిన్యూ అధికారులలో అవినీతి ప్రబలడం గురించి బాహాటంగా లంచాలు తీసుకుంటున్న విషయం గురించి రైతులు చేసిన ఫిర్యాదులను ప్రభుత్వం విస్మరించినదని, మొత్తం పరిస్థితిని సమర్థనీయంగా పరిశీలించి చర్యలు తీసుకొనడంలో ప్రభుత్వం విఫలమైనదని, పలువురు ప్రతిపక్ష సభ్యులు ఆరోపించారు.

రైతులను ప్రోత్సహించుటకు గురిచేసి, బలవంతంగా వారివద్దనుండి ధాన్యాన్ని అధికారులు స్వీకరించిన అనేక సందర్భాలను మంత్రి దృష్టికి తేవడం జరిగింది.

ఈ విషయం గురించి పరిశీలించగలనని మంత్రి వాగ్దానం చేశారు.

రెండున్నర ఎకరాలకంటే తక్కువ భూమి గల రైతులను లెవీ నుండి మినహాయించినట్టు శ్రీ సి.హెచ్. పరశురామనాయుడుకు శ్రీ సుబ్బారాయుడు యిచ్చిన సమాధానం సభ్యులకు సంతృప్తిని కలిగించ లేదు.

శ్రీ . రంగదాసు(పి.ఎస్) అడిగిన ప్రశ్నకు ఆరోగ్యశాఖా మంత్రి శ్రీ రాజమల్లు సమాధానమిస్తూ, పెటీ ఆసుపత్రులలో అనేకమంది నర్సులు వున్నారని, వారిని జిల్లా ఆసుపత్రులకు పంపడం జరుగగలదని అన్నారు.

విద్యాసంస్థలకు గ్రాంట్లు

శ్రీ ఎస్. శ్రీనివాసులరెడ్డి అడిగిన ప్రశ్నకు విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు సమాధానమిస్తూ, ఎయిడ్ కాలేజీలకు, విద్యాసంస్థలకు ఇవ్వబడిన ప్రభుత్వ గ్రాంటులు దుర్వినియోగం చేయబడటం, టీచర్ల కు జీతాలు చెల్లించకుండా వుండడానికి సంబంధించిన అనేక సందర్భాల గురించి ప్రభుత్వానికి తెలుసునని అన్నారు.

మునిసిపాలిటీలలో నిర్వహింప బడుతున్న ఆంధ్ర విద్యాసంస్థలకు నూటికి నూరుశాతం గ్రాంటు (ప్రస్తుతం 50 శాతం మాత్రమే లభిస్తున్నది) సు తెలంగాణా సంస్థలకు లభిస్తున్న మాదిరిగానే ఇచ్చే విషయాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నదని విద్యామంత్రి తెలియజేశారు.

ఒకే విధమైన గ్రాంటు పద్ధతి, ఒకే విధమైన విద్యా ప్రమాణాలు వుండవలసిన ఆవశ్యకత వున్నట్లు ఆయన ఒప్పుకున్నారు.

పత్రికా ప్రతినిధులచే పార్లమెంట్ ఉభయ సభల బహిష్కరణ

లోక్‌సభలో పి. టి. ఐ. విలేఖరి మృతి ఫలితం: వెంటనే వైద్యసహాయం లభించనందుకు నిరసన

న్యూఢిల్లీ, మార్చి 20: లోక్‌సభ సమావేశాల వార్తలను పంపే పి.టి.ఐ. ప్రత్యేక విలేఖరి శ్రీ కె.సుబ్రహ్మణ్యం నేటిఉదయం లోక్‌సభ ప్రెస్ గ్యాలరీలో అకస్మాత్తుగా హృద్రోగానికి గురియై ఆసుపత్రిలో మరణించారు.

బ్రహ్మచారి అయిన శ్రీ సుబ్రహ్మణ్యం పి.టి.ఐ. సంస్థలో 20 సంవత్సరాలుగా పని చేస్తున్నారు. ఆయన కొంతకాలం పాటు సిమ్లాలో పి.టి.ఐ. ప్రతినిధిగా పని చేశారు.

శ్రీ సుబ్రహ్మణ్యం లోక్‌సభ ప్రెస్‌గాలరీలో వుండగానే హృద్రోగానికి గురి అయ్యారు. ఆయనకు సకాలంలో పార్లమెంట్ డాక్టర్ చికిత్స చేయలేక పోయినందుకు నిరసనగా పత్రికా విలేఖరులంతా నేటి మధ్యాహ్నం పార్లమెంట్ ఉభయ సభలను బహిష్కరించారు.

శ్రీ సుబ్రహ్మణ్యం మరణానంతరం విలేఖరులంతా సమావేశమై పార్లమెంట్ డాక్టర్ నైతికవిధి గర్హిస్తూ యీవిషయంలో తగుచర్య తీసుకోవలసిందని స్పీకర్ శ్రీ జి.యస్.ధిల్లాను కోరుతూ ఒక తీర్మానం ఆమోదించారు.

శ్రీ సుబ్రహ్మణ్యంమృతికి సంతాపం వ్యక్తం చేస్తూ మరొక తీర్మానాన్ని కూడా ఆమోదించారు.

లోక్‌సభలో ప్రస్తావన

శ్రీ సుబ్రహ్మణ్యంకు పార్లమెంట్ భవనం లోవుండగానే హృద్రోగంవచ్చిన వెంటనే వైద్య సిబ్బంది తగిన కనీస చికిత్సచేయలేకపోవటంగురించి శ్రీ మధులిమయె లోక్‌సభలో ప్రస్తావించారు.

ప్రశ్నోత్తరాల సమయం మధ్యలో శ్రీ లిమాయె లేచి పి.టి.ఐ. సీనియర్ విలేఖరి అయిన శ్రీ కె.సుబ్రహ్మణ్యంకు హృద్రోగం రాగా, వారాసుపత్రికు ఆయనను ఆస్పత్రికి తీసుకెళ్లడానికి స్ట్రెచర్‌ను కూడా అందచేయలేదని స్పీకర్ శ్రీ ధిల్లానుకు ఫిర్యాదు చేశారు. శ్రీ యస్.యం.బెనర్జీ, శ్రీ ఎ.బి.వాజపాయ్, శ్రీ జ్యోతిర్మయ్ బసు కూడా స్పీకర్ ఈ విషయం గురించితాను వెంటనే స్వయంగా విచారణ జరపగలనని, పార్లమెంట్ సెక్రెటేరియట్ అధికారులను కూడా తగువిధంగా ఆదేశించగలనని హామీ ఇచ్చారు.

కూడా యం.పి.ల విషయంలో కూడా చాలా సార్లు ఇలాగే జరిగిందని చెప్పారు.

మురార్జీతో కామరాజ్ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 20: పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ కామరాజ్ నేడు ఇక్కడ శ్రీ మురార్జీ దేశాయిని కలిసికొని, దాదాపు అరగంటసేపు సంభాషణలు జరిపారు. ఉభయ నాయకులు ప్రధానంగా ఇటీవలి ఎన్నికల ఫలితాలను గురించి చర్చించినట్లు భావించబడుతున్నది.

గుజరాత్ అసెంబ్లీ రద్దుకై శ్రీ మురార్జీ నిరాహార దీక్ష విరమించిన తర్వాత శ్రీ కామరాజ్ ఆయనను కలిసికొనడం ఇదే ప్రథమం.

'ప్రస్తుతానికి ఐ. బి, ఆమోస్‌లను తిరిగి చేర్చుకునే ప్రతిపాదన లేదు'

అసెంబ్లీ ప్రశ్నోత్తరాలసమయంలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 20 . ఆంధ్ర యన్. జి. ఒ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావును, తెలంగాణా యన్. జి. ఒల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ ఆమోస్‌ను తిరిగి ఉద్యోగాలలో చేర్చుకునే ప్రతిపాదన ఏది 'ప్రస్తుతానికి' లేదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు రాష్ట్ర శాసనసభలో ప్రకటించారు.

అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి ఈ విషయం చెప్పారు.

శ్రీ రామకృష్ణారావును ఆంధ్రోద్యమం ముమ్మరంగా సాగుతుండగా గవర్నర్ ఆయనను రాజ్యాంగంలో 371 వ ఆర్టికల్‌ను అనుసరించి ప్రభుత్వ సర్వీసునుంచి తొలగించారు. శ్రీ ఆమోస్‌ను తెలంగాణా ఆందోళన సమయంలో తొలగించారు.

శ్రీ ఎ. శ్రీరాములు (పి. డి.) మాట్లాడుతూ శ్రీ రామకృష్ణారావును విషయంలో ప్రభుత్వ వైఖరితో తొలగించారని, కనీసం అందుకుగల కారణాలను కూడా తెలుపలేదని ఈ పద్ధతి ప్రజాస్వామ్య విరుద్ధమని, ఆందోళనలో పాల్గొన్న కొందరు మంత్రులకు మంత్రివర్గంలో తిరిగి స్థానాలు లభించాయని, కాని 'దురదృష్టవంతుల' విషయంలో ఇలావ్యవహరించడం ఎందుకని అన్నారు.

అందుకు ముఖ్యమంత్రి "నా మంత్రివర్గంలో అర్హతవు అయిన ఉద్యోగులెవరూ లేరు" అన్నారు.

శ్రీరాములు, అది తప్పించుకొని చూచే సమాధానం.

శ్రీ యస్. శ్రీనివాసులురెడ్డి ప్రశ్నకు శ్రీ వెంగళరావు సమాధానం ఇస్తూ ఒక్క ఉద్యోగిని మాత్రమే సర్వీసునుంచి తొలగించారని, ఈ విషయంలో రెవెన్యూ, న్యాయశాఖల వివరాలకోసం ఎదురు చూస్తున్నామని, "ప్రభుత్వ సర్వీసులలో కొనసాగటానికి తగిన వ్యక్తి కాదు" అన్న కారణంతో శ్రీ రామకృష్ణారావును తొలగించినట్లు వివరించారు.

పెక్కు అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ వారిని తిరిగి చేర్చుకోవాలన్న సూచన మంచిదే అయినా, ప్రస్తుతానికి అట్టి ప్రతిపాదన ఏదీలేదని చెప్పారు.

వారిని తిరిగి చేర్చుకుంటే ఉగాది పండగ సందర్భంగా శుభసూచకం కాగలదని శ్రీమతి ఈశ్వరీబాయి (రిప), శ్రీ కుడిపూడి ప్రభాకరరావు (కాం.) అనగా, ముఖ్యమంత్రి తన వైఖరినే పునరుద్ఘాటించారు.

శ్రీమతి ఈశ్వరీబాయి : ఆందోళనలో ఉద్యోగులు, మంత్రులు పాల్గొన్నా ఉద్యోగులు నిష్క్రమించారు గనుక, ఆంధ్ర మంత్రులు పలుకుబడిగలవారు గనుక ఈ వివక్షత గోచరిస్తున్నది.

శ్రీ ప్రభాకరరావు : తొలగించిన ఉద్యోగు

[మిగతా 2వ పేజీలో]

ఢిల్లీలోని 'తీహార్ జైలు' నుండి విడుదలైన పిమ్మట గుజరాత్ విద్యార్థులు రాష్ట్ర అసెంబ్లీ రద్దును పురస్కరించుకొని శనివారంనాడు విజయోత్సవం జరుపుకొన్నప్పటి చిత్రం

దేశంలో నానాటికి తీవ్రరూపం ధరిస్తున్న అరాచక ధోరణులు

త్వరలోనే కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం; ఆర్. ఎస్. ఎస్. చర్యలపట్ల అప్రమత్తంగా ఉండాలని రాష్ట్రాలకు కేంద్రం హెచ్చరిక

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 20: దేశ రాజకీయాలలో యిటీవలి పరిణామాలు నానాటికీ తీవ్రరూపం ధరిస్తున్న అరాచక ధోరణులు ముఖ్యంగా గుజరాత్ సంక్షోభం, కొత్తగా బీహార్‌లో ప్రారంభమయిన అలజడిగురించి చర్చించే నిమిత్తం కాంగ్రెస్ కార్యవర్గం త్వరలో యిక్కడ సమావేశమయ్యే అవకాశాలు హెచ్చుగా కానవస్తున్నాయి.

పార్టీ విధాన నిర్ణయంలో అత్యంతము బాధ్యతగల కార్యవర్గం గత కొన్నినెలలుగా సమావేశం కాలేదు. అయితే ప్రస్తుత పరిణామాల దృష్ట్యా కార్యవర్గం సమావేశంకాక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. అందుచేత యీ సమావేశం రేపని ఈ వారాంతానికి నిర్ణయించే అవకాశం ఉన్నదని, కొందరు పార్లమెంటు సభ్యులు భావిస్తున్నారు.

ఇది యిలా వుండగా బీహార్‌లో పరిణామాల గురించి పరిశీలనలు జరుపుతున్న కేంద్ర మంత్రి ద్వారా కేంద్రం ఎప్పటికప్పుడు అక్కడి పరిస్థితులను ఆకళింపు చేసుకొంటున్నది.

అయితే బీహార్‌లోని పెక్కు పట్టణాలకు దర్భంగా కొండ విస్తరిస్తున్నప్పటికీ కేంద్రం యీ విషయంపై తగుశ్రద్ధ చూపినట్లు కానరావడంలేదు. అయినప్పటికీ కాంగ్రెస్ కార్యవర్గం యీ అంశంపైనే ప్రత్యేకించి చర్చలు జరుపుతుంది.

ప్రధానిసైతం నిన్న విలేఖరులతో మాట్లాడుతూ "గుజరాత్ పరిణామాలే బీహార్ వంటి కొన్ని రాష్ట్రాలలో పొడగడుతున్నాయని యీ రకం పుద్యమం ఆయా రాష్ట్రాలకు వ్యాపిస్తున్నదని అన్నారు.

అయితే ఆమెమాత్రం తన యీ వ్యాఖ్యపై వివరణలు యివ్వలేదు. కాని ఆ వ్యాఖ్యను బట్టి ఒకటి అర్థమవుతున్నది.

గుజరాత్ ఉద్యమంలో బలిపశువులుగా శాసనసభ్యులకు పెట్టిన గతి మిగతా చోట్లకు వ్యాపించడం, యీ హింసాకాండలో ఒక ప్రత్యేకతగా కానవస్తున్నది.

పలుకారణాలు

ఏప్పటికి నప్పటికి వివిధ రాష్ట్రాలలో చెలరేగుతున్న హింసాకాండకు, ఆందోళనలకు ప్రస్తుత ఆర్థికపరిస్థితి, అధిక ధరలు, కొరత సమస్య ప్రధాన మూలకారణాలని ఒప్పుకొనక తప్పదు.

అయితే యీ అంశాలను పూర్వపక్షం చేస్తూ కాంగ్రెస్‌వర్గాలు మరొక విధంగా వ్యాఖ్యానిస్తున్నాయి.

ఇటీవలి శాసనసభ ఎన్నికలలో ఓటమిపాలైన ప్రతిపక్షాలు, హతాశులై తమ రాజకీయప్రయోజనాలకు విద్యార్థులను రెచ్చగొట్టి, రాజకీయాలను బజారుపాలు చేశారని, కాంగ్రెస్ అధినాయకులు ఆరోపిస్తున్నారు.

ఈ ఆరోపణం మాట యెలా వున్నప్పటికీ గుజరాత్, బీహార్ రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీవ్యవస్థ ఛిన్నాభిన్నమై, అనైకమత్యంలో బలహీనమై ఉన్నదన్న వాస్తవాన్ని కాంగ్రెస్ నాయకులు మరుగుపరచలేరు.

పార్టీ పటిష్టత ఆవశ్యకత

ఈ పరిస్థితులలో యీ రాష్ట్రాలలో పార్టీ వ్యవస్థను యేవిధంగా పటిష్టవంతం చేయాలా? అనే అంశంపై కాంగ్రెస్ కార్యవర్గం తీవ్రంగా యోచించవలసి వుంటుంది అంతేకాక ప్రతిపక్షాల సవాళ్లను ఎదురించడం తప్పనిసరి అయేపరిస్థితులలో పార్టీ పటిష్టత ప్రధానలక్ష్యంగా కార్యవర్గం ఎంచవలసి వుంటుంది.

ప్రధానిసైతం పార్లమెంటు సభ్యులలో జరిపిన సమాలోచనలలో పార్టీ వ్యవస్థలోని లోపాల గురించి చర్చించారు.

అంతఃకలహాలు

గుజరాత్‌లో మహోద్యమం సాగుతుండగా చాలామంది పార్లమెంటు సభ్యులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, పరస్పర అంతఃకలహాలతో కీచులాడుకొంటూ, ఢిల్లీలో వుండిపోయారు.

ఇదేవిధంగా బీహార్ కాంగ్రెస్‌లో వర్గకలహాలు చాలా కాలంగా కొనసాగుతున్నాయి. ఇందువల్ల యిక్కడపార్టీ ప్రతిష్ఠ, కాంగ్రెస్ మంత్రివర్గం గౌరవం బాగా దెబ్బతిన్నాయి.

గుజరాత్ పరిణామాలు దృష్టిలో వుంచుకొన్నందువల్లనేమో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఢిల్లీలో వున్న బీహార్ ఎం. పి. లను స్వరాష్ట్రానికి వెళ్ళవలసినదిగా కోరారు.

పాట్నాలో ఆందోళన ప్రారంభం కాగానే రావున్న పరిణామాలను దృష్టిలో వుంచుకొని, పార్టీప్రతిష్టకై ఆయా నియోజక వర్గాలలో పర్యటించి, ప్రజలకు వాస్తవాలను విడమర్చి చెప్పి, వారిలో కలిసి పని చేయవలసినదిగా ప్రధాని యీ రాష్ట్ర ఎం. పి.లకు సూచన చేశారు.

ఆర్.ఎస్.ఎస్. చర్యలపట్ల అప్రమత్తత

ఇది యిలావుండగా ఆందోళనల్లో కొంత అధికంగా గల రాష్ట్రాలలో దుర్నీతి నిర్మూలించే ప్రబలే అవకాశాలు హెచ్చుగావున్న దృష్ట్యా ఆర్. ఎస్. ఎస్. యితర మతతత్వ సంస్థలు, ప్రతిపక్షాల కార్యకలాపాలపట్ల అప్రమత్తంగా వ్యవహరించవలసినదిగా వివిధ రాష్ట్రాలకు కేంద్రం తాఖీదులు యిచ్చింది. ఈ రాష్ట్రాలలో పై వర్గాలతోపాటు సంఘవిద్రోహశక్తులు సైతం శాంతి భద్రతలను భగ్నంచేసే, ప్రజా జీవనస్థితులను పెద్దగా భయాలకు గురిచేసే అవకాశాలు వున్నాయని, అందుచేత తగుహెచ్చరికతో మెలగవలసినదని, కేంద్రం హెచ్చరించింది.

ఏప్రిల్ 6, 7 తేదీలలో ఆంధ్రకు ప్రధాని రాక

విజయవాడ, మార్చి 20. ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి ఏప్రిల్ మొదటివారంలో రెండు రోజులపాటు ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించ గలరని తెలుస్తున్నది. ఇప్పటికి అందిన తాత్కాలిక పర్యటన కార్యక్రమాన్ని అనుసరించి ప్రధాని శ్రీమతి గాంధి ఏప్రిల్ 6 వ తేది ఉదయం ఢిల్లీనుంచి విమానంలో హైదరాబాద్ వస్తారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని గురించి హైదరాబాదులో అధికార, అనధికార ప్రముఖులతో చర్చించినతర్వాతఆమె బహిరంగసభలో మాట్లాడతారు. బీబీనగర్ వెళ్లి అక్కడ నడికుడి—బీబీనగర్ రైలుమార్గానికి శంకుస్థాపన చేస్తారు.

ఏప్రిల్ 7 వ తేది ఉదయం హైదరాబాద్ నుండి విజయవాడకు విమానంలో వచ్చి ఇబ్రహీంపట్నం వెళ్లి అక్కడ డాక్టర్ జకీర్ హుసేన్ మెమోరియల్ కాలేజీకి, విజయవాడ రైల్వే స్టేషన్ రిలే ఇంటర్ లాకింగ్ షెడ్డుకు విజయవాడ థర్మల్ స్టేషనుకు శంకుస్థాపన చేస్తారు. అనంతరం బహిరంగసభలో ప్రసంగిస్తారు.

ఇజ్రేల్ ఉపసైన్యాధిపతి రాజీనామా

టెల్ అవీవ్, మార్చి 20 : ఇజ్రేల్ ఉపసైన్యాధిపతి మేజర్ జనరల్ ఇజ్రాయల్ టాల్ తన పదవికి రాజీనామా సమర్పించారు రాజీనామాకు కారణాలను ప్రభుత్వం వెల్లడించలేదు.

చలే—చక్తే



భారతదేశం అభివృద్ధి కాలేదని నీవులంటావు గాని నా విషయమే తీసుకో! స్వాతంత్ర్యం రాక ముందు పనివాళ్ళు? పాలు అమ్మేవాళ్ళు గదా!

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణబహుళ త్రయోదశి

1974 మార్చి 21, గురువారం
బహుళ త్రయోదశి రా. 12-34
ధనిష్ట ప. 11-32
వర్జ్యం రా. 7-27 ము 9-05 వ

కర్మనివేదనావశ్యకత

బుద్ధిని దాని జ్ఞాన వ్యాపారములనూ, భోక్తృ స్వాదువులనూ దాని రసభావములనూ, ఈశ్వరునికి నివేదించుకొని, పూర్ణ సమర్పణము ద్వారా ఆ బుద్ధినిగాని హృదయమును గాని పూర్ణ పరివర్తనము నొందింపు ప్రయత్నములో సాధన నుపక్రమించువారికైననూ, కర్మనివేదనము అత్యవసరమే యగును. ఏలనన, కర్మనివేదనము లేనియెడలవారు పరశివనమునందీశ్వరోపలబ్ధిని గాంచ గల్గినా సాక్షీసనమందీశ్వర విశ్లేషణము సఫల మొనర్ప జాలరు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 21, గురువారం

బీహార్ సంఘటనలు

నిన్న మొన్నటిదాకా గుజరాత్‌లో దౌర్జన్యాలు. అంతకు ముందు మహారాష్ట్రలో అల్లర్లు. ఇప్పుడు బీహార్‌లో హింసాకాండ. ఏమిటీ పరిస్థితి? దేశంలో ఎప్పుడూ ఏదో ఒక చోట హింసాత్మక శక్తులు విచ్చలవిడిగా విలయ తాండవం చేస్తూ ఉండవలసిన దేనా?

సోమ, మంగళవారాలలో బీహార్‌లో జరిగిన సంఘటనలు ప్రజాస్వామ్యవాదుల హృదయాలను కల్లోలితం చేస్తాయి. విజ్ఞులకు మిక్కిలి సంతాపం కలిగిస్తాయి. సభ్యత, నాగరికత నేర్పిన ఏ సమాజమూ వీటిని హర్షించదు, ఆమోదించదు.

ధరల పెరుగుదల, నిత్యావసర వస్తువుల కొరత, నిరుద్యోగం, పరిపాలనాయంత్రాంగంలో అవినీతి-ఇవి దేశంలో సర్వత్రా తాండవిస్తున్న మాట నిజమే. యువతరంలో - ముఖ్యంగా విద్యార్థులలో అసంతృప్తి, ఆందోళనలకు ఇవే ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నవి; బీహార్‌లో కూడా ఇదే పరిస్థితి. బీహార్‌లో దీర్ఘకాలంగా పటిష్ఠమైన ప్రభుత్వాలు లేకపోవడం దురదృష్టం. నిజాయితీ, చిత్తశుద్ధిగల పరిపాలన కావాలని కోరుతున్న బీహార్ ప్రజలు విసిగి, వేసారి, సహనాన్ని కోలుపోవడంలో ఆశ్చర్యం లేదు. దీని ఫలితంగా విద్యార్థులు ఆందోళన ప్రారంభించడం న్యాయ సమ్మతమే, అయితే, ఆందోళనలో వారు అనుసరించిన పద్ధతులను మాత్రం ఎవరూ హర్షించజాలరు.

శాసనసభల సమావేశాన్ని దిగ్బంధం చేయాలని ప్రారంభించిన ఈ ఉద్యమం దారుణ హింస, దౌర్జన్యాలకు త్రోవ తీసింది. లూటీలు, గృహదహనాలు విశృంఖలంగా కొనసాగినవి. ప్రభుత్వ, ప్రయివేటు ఆస్తులకు అపారమైన నష్టం వాటిల్లింది. రెండు రోజులు జరిగిన కాల్పులలో దాదాపు పాతిక మంది ప్రాణాలు కోలుపోయారు. పాట్నాతో సహా పెక్కు బీహార్ పట్టణాలు అరాజకానికి ఆలవాలమైనాయి. శిర్ఫ్యూ అమలు పరిచి, శాంతి భద్రతల పరిరక్షణ బాధ్యత సైన్యానికి అప్పగించవలసి వచ్చింది.

ఏ లక్ష్యసాధనకైనా హింస, దౌర్జన్యాలు సాధనాలు కాకూడదు. అటువంటి చర్యలు ఎవరి సానుభూతినీ పొందలేకపోవడమే కాక, ప్రధాన లక్ష్యమే దెబ్బతిని పోవడానికి ఆస్కారమిస్తాయి. గుజరాత్‌లో విద్యార్థుల ఆందోళన విజయవంతమైంది. బీహార్‌లో ఉద్యమానికి ఇదే ప్రేరణ కావచ్చు. కాని గుజరాత్‌లో ఏ రాజకీయపార్టీ ప్రభావ, ప్రమేయాలకు అవకాశం ఇవ్వకుండా పోరాటం సాగించారు. అది నిజంగానే ప్రజా ఉద్యమంగా రూపొందినదని చెప్పవచ్చును. ఇప్పుడు బీహార్‌లో మొదలైన ఆందోళన న్యాయమైనదే అయినప్పటికీ, అసెంబ్లీ భవనాలను ఘెరావ్ చేయడంవల్ల కాని, శాసనసభలో ప్రసంగించకుండా గవర్నర్‌ను నిరోధించడం వల్ల కాని ఆందోళనకారులు సాధించదలచుకున్న దేమిటో అర్థం కాదు. ఈ చర్య ప్రభుత్వంతో బాహాటంగా సంఘర్షణకు దిగి, శాంతి భద్రతలకు భంగం కలిగించే ప్రయత్నమే అవుతుంది. సచివాలయం సిబ్బందే మంత్రుల పైన, కాంగ్రెస్ వాదులపైన దౌర్జన్యం జరపడం మిక్కిలి శోచనీయం. అసంతృప్తిని వ్యక్తం చేయడానికి మార్గం ఇది కానే కాదు.

పాట్నా సంఘటనల వెనుక ఏదైనా కుట్ర వున్నదీ, లేనిదీ చెప్పలేము. అయితే, గుజరాత్‌లో తీవ్ర సంక్షోభాన్ని సృష్టించిన అతివాద, మతవాద వర్గాలలోని తీవ్రవాద శక్తులే ఇప్పుడు బీహార్‌లో కూడా కల్లోలాన్ని రేకెత్తించడానికి ప్రయత్నిస్తున్నవని కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ కార్యవర్గం అభిప్రాయపడింది. బీహార్‌లో పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికై వెళ్ళిన కేంద్ర హోం మంత్రి కూడా ఇదే అభిప్రాయాన్ని వ్యక్తం చేయడం జరిగింది.

ఇటువంటి ఆరోపణలు చేస్తూ ఉండడం అధికారపక్షానికి అలవాటే! అవకాశం చిక్కితే వినియోగించుకోవాలని ప్రయత్నించడం ప్రతిపక్షాలకు పరిపాటే! కాని, ఇలాంటి సందర్భాలలో ఆరోపణలు, ప్రత్యారోపణల వల్ల ఫలితం శూన్యం. వీటివల్ల సమస్యలు పరిష్కారం కావు. పరిస్థితిని సవ్యంగా అంచనా వేసుకోవడంతో పాటు, తమ విధానాలలో లోపాలను సరిదిద్దుకోడానికి ప్రభుత్వం పూనుకోవలసి వుంటుంది. అలాగే విద్యార్థులు కాని, ఇతర రాజకీయ పార్టీలవారు కాని ఆందోళన ప్రారంభించినప్పుడు, సంఘ వ్యతిరేక శక్తులకు ఎంతమాత్రం అవకాశం ఇవ్వకుండా జాగ్రత్త వహించవలసిన అవసరం ఎంతైనా వుంది. అంతేకాదు. శాంతియుత విధానాల ద్వారా, ప్రజాస్వామ్య పద్ధతులద్వారా సమస్యల పరిష్కార సాధనకు ప్రయత్నం జరగాలే కాని, బలప్రయోగం ద్వారా కాదని వారు గుర్తించవలసి వుంది. బీహార్‌లో విషాదకర సంఘటనలకు బాధ్యులు ఎవరైనా, నష్టపోయేది బీహార్ ప్రజలే. అక్కడ నాయకులు, ప్రజా ప్రతినిధులు ముఖ్యంగా ప్రతిపక్షాలు తమ కర్తవ్యాన్ని, బాధ్యతను విస్మరించక సముచిత పాత్ర నిర్వహించినప్పుడే సమస్యా పరిష్కారానికి తోడ్పడినవారు, రాష్ట్రప్రజల శ్రేయస్సును పరిరక్షించినవారు అవుతారు.

రాజ్యసభ పోటీనుండి శ్రీ షఫీ ఉర్ రెహమాన్ ఉపసంహరణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 20: రాష్ట్రం నుంచి రాజ్యసభకు జరుగనున్న ద్వైవార్షిక ఎన్నికలలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలుచేసిన శ్రీ షఫీ ఉర్ రెహమాన్ (ఎస్. ఎస్. పి.) పోటీ నుంచి వైదొలగుతున్నట్లు నేడు ప్రకటించారు.

నేటి సాయంత్రం ఒక ప్రకటన చేస్తూ, ముఖ్యమంత్రి విజ్ఞప్తిని పురస్కరించుకుని, దేశంలో ప్రస్తుతం ఏర్పడి ఉన్న రాజకీయ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని తాను ఈ నిర్ణయం గైకొన్నట్లు శ్రీ రెహమాన్ తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు మరొక ప్రకటన చేస్తూ, కాంగ్రెసుకు అనుకూలంగా శ్రీ రెహమాన్ ఎన్నికల రంగంనుంచి ఉపసంహరించుకోడంపట్ల హర్షం వ్యక్తం చేశారు.

అయితే, శ్రీ రెహమాన్ పేరు అభ్యర్థుల అధికార జాబితాలో ఉంటుంది.

పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి లోక్‌సభ స్వాగతం

న్యూఢిల్లీ, మార్చి 20: చెకొస్లొవేకియా ఫెడరల్ అసెంబ్లీ చైర్మన్ శ్రీ ఎలాయ్ ఇంద్రా నాయకత్వాన గల చెక్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గానికి లోక్‌సభ నేడు ఘనస్వాగతం ఇచ్చింది.

ఈ ప్రతినిధివర్గ సభ్యులు ప్రత్యేకమైన బాక్స్ లో ఆసీనులై పార్లమెంట్ కార్యక్రమాలను తిలకించారు.

స్పీకర్ శ్రీ జి. యస్. ధిల్లాన్ ఈ ప్రతినిధి వర్గానికి స్వాగతం చెబుతూ భారతప్రజలు, పార్లమెంట్ తరఫున చెక్ ప్రజలు, పార్లమెంట్ ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు.

ఇన్‌లాండు కవరకు మంచి కాగితం

న్యూఢిల్లీ, మార్చి 20: ఇన్‌లాండ్ కవర్లకు ప్రస్తుతం ఉపయోగిస్తున్న దానికంటె మంచి కాగితాన్ని ఉపయోగించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు లోక్‌సభలో నేడు కమ్యూనికేషన్ల శాఖ స్టేట్ మంత్రి శ్రీ షేర్‌సింగ్ తెలియజేశారు.

బీహార్ కాల్పులలో 22 మంది మృతి

(1వ పేజీ తరువాయి)

ఉపసంహరించుకోవాలని కోరుతూను బీహార్ రాష్ట్ర యునైటెడ్ విద్యార్థులు, యువజన ఫ్రంట్ ఒక సంయుక్త ప్రకటన చేశాయి.

నేటి నుంచి 15 రోజులపాటు 'అణచివేత వ్యతిరేక పక్షం' పాటించాలని ఫ్రంట్ పిలుపు ఇచ్చింది కూడా. భారతీయ యువ సంఘం బీహార్ శాఖ కార్యదర్శి ఒక ప్రకటన చేస్తూ, పత్రికా కార్యాలయాలపై దాడులను ఖండించారు. ఇందుకు కమ్యూనిస్టులే బాధ్యులని ఆయన పేర్కొన్నారు.

ప్రభుత్వ కార్యాలయాల మూసివేత

పాట్నాలో నేడు రెండవ రోజు కూడా కర్ఫ్యూ విధించడం వల్ల రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలన్నీ మూసివేశారు.

రాంచీలో కాల్పులు

నిన్న పోలీసు కాల్పులకు నిరసనగా బంద్ జరపాలని కోరుతూ రాంచీలో విద్యార్థులు బలవంతంగా దుకాణాలను మూయించడానికి ప్రయత్నించిన సందర్భంలో నేడు అల్లర్లు చెలరేగాయి. పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. విద్యార్థులు, జనం రెచ్చిపోయి అనేక ప్రభుత్వ భవనాలపై దాడిచేసి, వాటిని ధ్వంసంచేయ నారంభించారు. అప్పుడు పోలీసులు కాల్పులు జరపగా ఒకరు మరణించారు. పలువురు గాయపడ్డారు.

హెడుపోస్టాఫీసుకు నిప్పు

ఇది ఇలా ఉండగా మరొక గుంపు హెడ్ పోస్టాఫీసుకు, టెలిఫోన్ సబ్‌డివిజనల్ ఆఫీసర్ కార్యాలయానికి నిప్పుపెట్టారు. అప్పుడు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించి గుంపును చెదరగొట్టారు.

కమ్యూనిస్టు ఎం. ఎల్. ఏ. అరెస్టు

సోమవారంనాడు పాట్నాలో అసెంబ్లీ భవనాన్ని విద్యార్థులు చుట్టుముట్టినప్పుడు సి. పి. ఐ. శాసనసభ్యుడు శ్రీ లాల్ బిహారీ ప్రసాద్‌ను పోలీసులు అరెస్టుచేశారని సి. పి. ఐ. కార్యాలయం నేడిక్కడ ఒక ప్రకటనలో తెలియచేసింది. నిన్న రాత్రి అసెంబ్లీ గేటువద్ద మరొక అసెంబ్లీ సభ్యుని కూడా గృహ దహనాలకు పాల్పడుతుండగా అరెస్టు చేసినట్లు పాట్నా జిల్లా మేజిస్ట్రేట్ చెప్పారు. అయితే ఆ సభ్యునిపేరు, అతను ఏపార్టీకి చెందినదీ వెల్లడించడానికి అతను నిరాకరించాడని మేజిస్ట్రేట్ అన్నారు.

ఒక మేజిస్ట్రేట్‌ను, ఒక పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌ను గుంపులు బలాత్కారంగా ఎత్తుకుపోయి, వారిద్దరిని బాగా కొట్టి తరవాత విడిచిపెట్టారని, మేజిస్ట్రేట్ పరిస్థితి ఇప్పటికీ ప్రమాదకరంగా ఉన్నదని తెలుస్తున్నది.

40 భవనాల దగ్ధం

గత 36 గంటలలోనూ రాష్ట్ర రాజధానిలో ప్రభుత్వ, ప్రయివేటు భవనాలు దాదాపు 40 దాకా దగ్ధం చేయబడినట్లు పాట్నా జిల్లా మేజిస్ట్రేట్ శ్రీ వి. ఎస్. దూబే నేడిక్కడ విలేకరులకు తెలియ జేశారు. వార్తాపత్రికల కార్యాలయాలు, పెద్ద హోటళ్ళు, షాపులు, పెద్ద పెద్ద భవనాలు అనేకం కాలి బూడిదైపోయినవని ఆయన చెప్పారు.

ఇంతవరకూ విద్యార్థులతో సహా 85 మందిని అరెస్టు చేశారని శ్రీ దూబే అన్నారు.

ప్రభుత్వ డిస్పెన్సరీ ధ్వంసం

సోనేబార్సా పోలీసుస్టేషన్ క్రిందగల ఖాతాహా గ్రామంలో యువకులు, విద్యార్థుల పెద్ద గుంపుగా వెళ్ళి ఒక పోస్టాఫీసును, ప్రభుత్వ డిస్పెన్సరీని, సబ్-రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ధ్వంసం చేశారు. టెలిఫోన్ స్తంభాలకు, తీగెలకు కూడా హాని కలిగించారు. సబ్-ట్రెజరీ కాగితాలకు కూడా నిప్పుపెట్టారు.

ఈ సందర్భంగా 7గురిని అరెస్టు చేశారు.

సటాహిలో బ్లాక్ డెవలప్‌మెంట్ కార్యాలయాన్ని ధ్వంసంచేసి, తరవాత దానిని తగులబెట్టినట్లు మోతీహారీనుంచి వచ్చిన ఒక వార్త తెలియజేసింది.

శాసనసభ్యుల ఖండన

బీహార్‌లో అతి పురాతనమైన దినపత్రిక సెర్చ్‌లైట్‌పై గుంపులు దాడిచేయడాన్ని గర్హిస్తూ బీహార్ శాసనసభ్యులు 4 గురు నేడొక సంయుక్త ప్రకటన చేశారు. వీరు నలుగురూ కాంగ్రెస్ సభ్యులు. పత్రికా కార్యాలయాలపై ఇలాంటి దౌర్జన్యాలు జరగడం శోచనీయమని, పత్రికలకు, జర్నలిస్టులకు కూడా ప్రభుత్వం రక్షణ ఇవ్వలేకపోయిందని వీరు అన్నారు.

తీవ్ర చర్యలకై హోంమంత్రి సూచన

పరిస్థితిని చక్కబెట్టడానికిగాను తీవ్ర చర్యలు తీసుకోవలసినదిగా కేంద్ర హోంమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్ రాష్ట్ర ప్రభుత్వానికి, కాంగ్రెస్ పార్టీకి సలహా ఇచ్చారు. ప్రభుత్వ స్థాయిలోనూ, పార్టీ స్థాయిలోనూ కూడా గట్టి చర్యలు తీసుకుని, పరిస్థితిని చక్కదిద్దాలని ఆయన సూచించారు.

పరిస్థితిని స్వయంగా పరిశీలించడానికై లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో ప్రసంగించారు. ప్రస్తుత ధోరణి ప్రజాస్వామ్యానికే ప్రమాదమని, ఈ సవాలును కాంగ్రెస్ వాదులందరూ జయప్రదంగా ఎదుర్కోవాలని ఆయన అన్నారు.

రక్షణ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ మాట్లాడుతూ, ఈ సమయంలో విభేదాలు విస్మరించి, సమైక్యతతో వ్యవహరించవలసినదిగా పార్టీ సభ్యులను కోరారు. పరిస్థితిని చక్కదిద్దడంలో ప్రభుత్వం విఫలమైనదని పలువురు శాసనసభ్యులు విమర్శించారు. ప్రస్తుత సంక్షోభ నివారణకు హేతువుగా ఆహార ధాన్యాల కోటాను అందచేయాలని సభ్యులు సూచించారు.

ఆంధ్ర సాహితీ నందనవనంలో శ్రీ విశ్వనాథ కల్పవృక్షం

నన్నయ, తిక్కనల అపరావతారమని సన్మానసభలో ప్రసిద్ధకవుల ప్రశంసలు

బెంగుళూరు, మార్చి 20: బెంగుళూరు కవులారా, బంధుగులారా అని సంబోధిస్తూ ఆంధ్రప్రాంతంలో జరిగిన సన్మానాలకు రెట్టింపు ఘన సత్కారం ఇచ్చట లభించడం సాహిత్యబంధువులైన బావుకుల రసహృదయమే కారణమని, అభిమానపురస్కారంగా ఈ స్వాగతతరువాతర్వాతో మరో జన్మలోగాని తీర్చడం తనకు సాధ్యంకానిదని కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ కృతజ్ఞతలు తెల్పించారు.

విశ్వనాథసన్మానసంఘం ఆధ్వర్యాన మార్చి 17న గాయకసమాజంలో బెంగుళూరు విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు డాక్టర్ హెచ్. నరసింహయ్య అధ్యక్షతన జరిగిన సన్మానానికి, ప్రముఖ సాహితీవేత్తల ప్రశంసలకు ఆయన సమాధానం చెబుతూ, ప్రపంచవాఙ్మయం లోనే శ్రీ మద్రామాయణం ఏకైక సంపూర్ణ కథయని ప్రస్తుతించారు. రామాయణమునకు పలువురు ప్రసిద్ధ కవులు పూర్వం భాష్యాలు రచించారని, తాను వ్రాసిన రామాయణ కల్పవృక్షం ఒక మహాభాష్యమని పేర్కొన్నారు. నన్నయ, తిక్కన, నాచన సోముడు, అల్లసాని పెద్దన, శాల్బికంగా తెనాలి రామలింగ కవివరేణ్యుల రచనా వైశిష్ట్యం హెచ్చుగా తన్నాకర్షించినవని, శ్రీనాథుని శిల్ప విన్యాస పద్ధతి, ఎర్రాప్రగడ శైలి తనకంతగా నచ్చలేదని, అందరికంటె వాల్మీకి ఒక్కడే సంస్కృతంలో మహాకవియని ఆయన వివరించారు.

తెలుగులో ఎం. ఏ. కోర్సు

ఇందరు తెలుగువారు, భాషాభిమానులుగల బెంగుళూరు విశ్వవిద్యాలయంలో ఎం. ఏ. తెలుగు కోర్సును పెట్టించడం సముచితమని శ్రీ విశ్వనాథ కోరగా సభాధ్యక్షత వహించిన యూనివర్సిటీ ఉపాధ్యక్షుడు శ్రీ హెచ్. నరసింహయ్యగారు 1974 జూలై నుండి ఎం.ఏ.లో కి తెలుగు కోర్సును ప్రవేశపెట్ట దలచామని హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. శ్రీ నరసింహయ్య చాల సాధుపుంగవుడని, సమర్థుడని శ్రీ విశ్వనాథ ఆయనను అభినందించారు.

ప్రార్థనానంతరం సన్మాన సంఘాధ్యక్షుడు శ్రీ కె. బి. రావు స్వాగతం తెలిపారు.

డాక్టర్ విశ్వనాథశాస్త్రి పరిచయం గావిస్తూ, విశ్వనాథమహాకవి హిమాలయ శిఖరం వంటివారని, వెయ్యేండ్ల తెలుగు వాఙ్మయచరిత్రలో ఆదికవుల వరవడులలో మహర్షిభవించిన మహాకవియని, ఆ కవితామూర్తి ఆర్షసంప్రదాయం వెలియారిక్కట్టుతో, వేయిపడగలతో, రామాయణ కల్పవృక్షంతో, ఆరాధిక గ్రంథాలతో పాఠకుల హృదయాలను దోచుకొన్నారని ప్రశంసించారు.

డాక్టర్ శివరుద్రప్ప (యూనివర్శిటీ కన్నడ విభాగ అధ్యక్షుడు) ప్రసంగిస్తూ, విశ్వనాథ బహుముఖ ప్రజ్ఞాశాలియని, ఆయన సంగీత, సాహిత్య జలాశయం వంటివారని ప్రస్తుతించారు.

శ్రీ ఆర్. శంకరనారాయణరాజు (స్పెన్స్ కాలేజి ఆంధ్రోపన్యాసకుడు) ప్రసంగిస్తూ, కర్ణాటక రాజధాని విద్యానగరంలో ఆనాడు శ్రీనాథునికి మహాసన్మానం జరిగినట్లు జ్ఞానపీఠ బహుమతి గ్రహీత, సర్వభారత ప్రసిద్ధి పొందిన విశ్వనాథకు ఇక్కడ సన్మానం జరుగుతుండడం సాహితీరసహృదయులు అందరికి పర్వదినమన్నారు.

ఆయన రచించిన నవలలు భారతీయ సంస్కృతికి పెన్నిధివంటివని, ఎన్నిజన్మల సంపాదనమో తప్ప యింత శాస్త్ర పాండిత్యం, అపార లౌకిక శాస్త్రజ్ఞానం పొందడం సాధ్యం కాదంటూ, ఆయన నన్నయ అపరావతారంగా పేర్కొన్నారు. దీర్ఘాయుష్మంతులై ఆయన మరికొన్ని మహాకావ్యాలు ప్రసాదించాలని కోరారు.

శ్రీ జి. నారాయణ (కన్నడ సాహిత్య పరిషత్ అధ్యక్షుడు) ప్రసంగిస్తూ, వారు కళాప్రపూర్ణ, పద్మభూషణ, కవిసామ్రాట్ వంటి బిరుదులు వరించిన జ్ఞాన, వయోవృద్ధులని, వారి కావ్యాలలో ప్రౌఢత్వం, గద్యాలలో సరళశైలి గలదని, లోగడ వారి 'మధ్యాక్కరలకు' సాహిత్య అకాడమీ బహుమతి, 'రామాయణ కల్పవృక్షానికి' జ్ఞానపీఠ అవార్డు లభించడం ఎల్లరకు సంతోషకరమని ప్రశంసించారు.

భారతీయ విద్యాభవన్ డైరెక్టర్ శ్రీ బి. శ్రీనివాసరావు ప్రసంగిస్తూ ప్రాచీన సంప్రదాయ ప్రభావం తగ్గి, నేటి విలువలు మారుతున్న నేటిదశలో విశ్వనాథవంటి మహాపండితులు వుండేగాని ప్రాచీన ప్రజాస్థాయి, సంస్కృతి పెరగదన్నారు.

సాహిత్యం ఉన్నత నాగరికతకు, సంస్కృతికి ప్రబల చిహ్నమని, గొప్ప తపశ్శక్తిగా ఆయన సాహిత్యారాధన గావించారని అన్నారు.

'ఆంధ్ర సారస్వత ఉద్యానవనంలో విశ్వనాథ ఒక మహావృక్షమని' పేర్కొంటూ, ఇందరు ఆంధ్ర, కర్ణాటక ప్రసిద్ధ పండితులు ఈ సభలో పాల్గొనడం సాహిత్యానికి సంకుచిత భాషా సరిహద్దులు లేవని స్పష్టమైనదని, సుఖ దుఃఖాలలో అందరం పాలుపంచుకుంటున్నామని చెప్పారు. కావ్యరచనా వ్యాసంగం ప్రకృతి ప్రసాదించిన వరమని, ఆయన మేధస్సు సంప్రదాయసిద్ధమైనదని, ఆయన సాహిత్య సేవ శాశ్వతమైనదని ప్రశంసించారు.

ప్రారంభంలో శ్రీ విశ్వనాథ గాయక సమాజంవద్దకు రాగానే సనాతన ఆచార సంప్రదాయాలతో పండితులు వేదమంత్రాలను పఠిస్తుండగా సదస్యులంతా లేచి హార్దిక స్వాగతం తెల్పారు.

నగరంలోని తెలుగువారే గాక, తుంకూరు, మైసూరు ప్రాంతాలనుండి, అనంతపురం పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రం నుండి పలువురు సాహిత్యాభిమానులు, అధ్యాపకులు సభకు హాజరైనారు.

శ్రీ విట్ఠాల్ రావు (శ్రీనివాసరావు) (రిటైర్డు చీఫ్ జస్టిస్) ఆంధ్ర—కన్నడ సోదరులు చిరకాలంనుండి అవినాభావ సంబంధాలు కలిగినవారని చెబుతూ, బెంగుళూరు నగరంలో బళ్ళారి రాఘవవంటి కళాకారులు 'భక్త రామదాసు' మున్నగు నాటకాలు ప్రదర్శించేవారని, 'త్రివేణి' సంపాదకుడు శ్రీ కె. కోలవెన్ను రామకోటేశ్వరరావు, శ్రీ రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ—మొదలగు ప్రముఖులు, ఆప్తమిత్రులు నాకు అతిథులుగా వుండేవారని ఉభయ ప్రాంతాల పూర్వ అనుబంధాలను వివరించారు.

శ్రీ విశ్వనాథవారికి సన్మానసంఘం పక్షాన రు. 1116లు, పట్టు వస్త్రాలతో ఫల పుష్ప చందన తాంబూలాదులతో సత్కారం గావించారు. నగరంలోని వివిధ తెలుగు సాంస్కృతిక సంస్థలవారు, తెలుగు విద్యార్థులు, కర్ణాటక సంఘాలవారు పండితశాల్వలు, పుష్పహారాలు, గ్రంథాలు యిచ్చి గౌరవించారు.

ఈ సందర్భంలో 'హిందీలో ఆధునిక కవితలో మానవతావాదం' అను అంశంపై డాక్టరేట్ పట్టం పొందిన శ్రీ సరుగు కృష్ణమూర్తి తెలుగులో సంగ్రహాన్ని, డాక్టర్ అంగిరాల వెంకట సుబ్బారావు తమ గేయ కవితను సమర్పించారు.

కార్యదర్శి శ్రీ వెన్నప్రగడ తిరుపతిరావు సన్మానపత్రం చదివి, ప్రముఖుల శుభాకాంక్షలను వినిపించారు.

అనంతరం శ్రీ విశ్వనాథ సముచితరీతి కృతజ్ఞతలు తెల్పి, హరిహరప్రియుచే కన్నడీకరింపబడిన చిన్న పుస్తకాన్ని ఆవిష్కరించి ఆశీర్వదించారు. కార్యదర్శి వందన సమర్పణ గావించారు.

కుమారి రమణి భరతనాట్యం ప్రదర్శించారు.

వనస్పతి పరిశ్రమ జాతీయం ప్రసక్తిలేదు

న్యూఢిల్లీ, మార్చి 20: వనస్పతి పరిశ్రమను జాతీయం చేయాలన్న ప్రతిపాదన యేదీ ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో లేదని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. పి. మౌర్య నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ముఖ్యమంత్రి వివరణ

[1వ పేజీ తరువాయి]

లను తిరిగి చేర్చుకున్న సంఘటనలు పశ్చిమ బెంగాల్‌లో వున్నాయి.

ముఖ్యమంత్రి: అయితే ఆ వివరాలు తెప్పిస్తాను.

శ్రీ వి. శ్రీకృష్ణ (కమ్యూ.) పదవీ స్వీకార సమయంలో చేసిన ప్రమాణాన్ని ఉల్లంఘించి ఆందోళనలకి పాల్గొన్న ఆంధ్ర మంత్రులను తిరిగి మంత్రివర్గంలోకి ఎందుకు తీసుకునారని ప్రశ్నించారు.

అందుకు ముఖ్యమంత్రి ఈ రెండిటికీ సంబంధం లేదని సమాధానం ఇచ్చారు.

శ్రీ యస్. శ్రీనివాసులురెడ్డి ఆంతరంగిక భద్రతా నిర్వహణ చట్టంక్రింద అరెస్టయిన బ్లాక్‌మార్కెట్ వ్యాపారులను విడుదల చేసినప్పుడు, గవర్నర్, శ్రీ రామకృష్ణారావు బర్తరఫ్ ఉత్తరువులను ఎందుకు రద్దు చేయకూడదని అన్నారు.

శ్రీ ఇ. అయ్యపురెడ్డి, శ్రీరామకృష్ణారావు తనుతిరిగి సర్వీసులో చేర్చుకోవలసిందని దరఖాస్తు పెట్టారా? అప్పుడు శ్రీ రామకృష్ణారావు వ్యక్తిత్వం పెరిగినందున ఆయన తిరిగి సర్వీసులో చేరతారా అన్నది అనుమానం.

ముఖ్యమంత్రి: శ్రీ రామకృష్ణారావు నుంచి అట్టి దరఖాస్తు ఏదీ రాలేదు.

శ్రీ యస్. శ్రీరాములు: శ్రీ రామకృష్ణారావును తిరిగి చేర్చుకోవాలని కోరుతూ ఆంధ్ర యన్. జి. ఒల సమర్థించిన ఒక తీర్మానం గవర్నర్‌కు పంపబడింది.

అందుకు ముఖ్యమంత్రి తిరిగి చేర్చుకునే ప్రతిపాదన ఏదీ ప్రస్తుతానికి లేదని చెప్పారు.

ఉద్యోగాల నియామకాలపై ఆంక్షల సడలింపు సమస్య

ఉద్యోగాలకు సంబంధించి భవిష్యత్ నియామకాలపై ఆంక్షలను సడలించడం జరుగబోదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీలో ప్రకటించారు. కొన్ని అనుబంధ ప్రశ్నలకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, నాన్ గెజిటెడ్ ఉద్యోగులకు వయః పరిమితి 28 సంవత్సరాల వరకు వున్నది. ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో ఎనిమిది సంవత్సరాలకు పైగా తమ పేర్లను రిజిష్టరు చేసుకున్న అభ్యర్థులకు వయఃపరిమితి దాటిపోతున్న విషయం నాకు తెలుసునని, ఉద్యోగాలలో నియమించే సమయంలో అభ్యర్థులు ఎంప్లాయిమెంటు ఎక్స్‌ఛేంజిలో తమపేర్లను నమోదు చేసుకుని దీర్ఘకాలం నిరీక్షించిన విషయాన్ని ప్రభుత్వం తప్పకుండా పరిగణన లోనికి తీసుకుంటుంది" అని అన్నారు.

అటువంటి కేసులలో అభ్యర్థులకు వయః పరిమితి నిబంధనను సడలిస్తూ ప్రభుత్వం ఏదైనా ఉత్తర్వును జారీ చేస్తుందా అని సి. పి. ఐ. సభ్యుడు శ్రీ వి. శ్రీకృష్ణ అడిగారు. దీన్ని పరిశీలించ గలనని ముఖ్యమంత్రి సమాధాన మిచ్చారు.

తెలుగునాడు

గుంటూరు

గుంటూరులో హిందూ ధర్మ ప్రతిష్ఠాన అనుబంధ సంస్థలైన గుంటూరుజిల్లా భజన సమాజ అధ్యక్ష, కార్యదర్శుల సమావేశం శ్రీరామనామ క్షేత్రంలో శ్రీ రాగం ఆంజనేయులు ఆధ్వర్యంలో జరిగింది. తాడికొండ భజన సమాజం రామనామ సంకీర్తనం చేశారు. శ్రీమాన్ టి. టి. రామానుజాచార్యులు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ రాగం ఆంజనేయులు, శ్రీ తాతాచార్యులు, శ్రీ ప్రతాప శ్రీరామమూర్తి వివిధ విషయాలపై మాట్లాడారు.

మోటూరు

మోటూరు ఆదర్శ సాంస్కృతిక సమాఖ్య సర్వసభ్య సమావేశం ఇటీవల శ్రీ సిహెచ్. పాండురంగారావు అధ్యక్షతన జరిగింది. నూతన సంవత్సరానికి సమాఖ్య అధ్యక్షుడుగా డాక్టర్ జి. లింగేశ్వరరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ వి. వి. సుబ్బారావు, కార్యదర్శిగా శ్రీ జి. సీతారామయ్య, కోశాధికారిగా శ్రీ సిహెచ్. పాండురంగారావును, మరి పదిమందిని సభ్యులుగా ఎన్నుకున్నారు.

బ్రాహ్మణకోడూరు

బ్రాహ్మణకోడూరులోని శ్రీ గోఖలే జిల్లా పరిషత్ హైస్కూలు వార్షికోత్సవం 15వ. శ్రీ జి. ఎన్. శేషయ్య అధ్యక్షతన జరిగింది. డాక్టర్ కొడాలి వీరయ్య, డాక్టర్ ఎం. బి. ప్రసాదరావు వివిధ విషయాలపై మాట్లాడారు. శ్రీ తుమ్మలసీతారామమూర్తికి సన్మానం జరిగింది. సర్పంచ్ శ్రీ రామినేని నాగేశ్వరరావు బహుమతులు పంచిపెట్టారు. శ్రీ ఎం. రత్తయ్య స్వాగతం చెప్పారు. శ్రీ ఎం. వెంకటరత్నం వందన సమర్పణ చేశారు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు యిచ్చారు. శ్రీ నాగా నాట్యమండలి వారు 'శ్రీకృష్ణ రాయబారం' నాటకం ప్రదర్శించారు.

మచిలీపట్నం

మచిలీపట్నం రాబర్ట్సన్‌పేటలోని శ్రీ రంగనాయకస్వామివారి దేవాలయంలో శ్రీ లక్ష్మీచరణ సేవా సమితి ఆధ్వర్యంలో మార్చి 8 నుండి ప్రారంభమైన శ్రీ పౌండరీకయజ్ఞం, శ్రీలక్ష్మీ జయంతి 14వ వార్షికోత్సవాలు పూర్ణాహుతితో 18వ ముగిశాయి. నిత్యం హరికథా కాలక్షేపాలు, పాటకచేరీలు, నాటకాలు జరిగాయి. పలువురు కవులు సమ్మేళనంలో పాల్గొన్నారు.

నెల్లూరు

నెల్లూరు ఫిలిపిన్స్ అసోసియేషన్‌కు ఈ క్రింది వారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు: శ్రీ పి. గోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీమహమ్మద్ మంజూరు అహ్మద్, శ్రీ డి. పి. హరిబాబు, కార్యదర్శి: శ్రీ ఎన్. ఎస్. సచిన్‌చందర్, సంయుక్త కార్యదర్శులు: శ్రీ ఎన్. సంతానగోపాల్, శ్రీ ఎస్. వి. కృష్ణమూర్తి, కోశాధికారి: శ్రీ టి. ఏ. పద్మనాభరావు, మరి 8 మంది సభ్యులు.

హుజూరాబాద్

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ తాలూకా స్వాతంత్ర్య సమరయోధుల సంఘం సమావేశం శ్రీ డి. వెంకటరావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. ఈ క్రిందివారితో తాలూకా అడ్‌హాక్ కమిటీ ఎన్నికయింది. శ్రీ డి. వెంకటరావు: అధ్యక్షుడు, శ్రీ కొత్త కృష్ణారెడ్డి, శ్రీ వంచికట్లవీరయ్య, శ్రీ ఎం. నర్సోజీరావు: ఉపాధ్యక్షులు, శ్రీ ఎం. ఇస్మాయిల్ ప్రధాన కార్యదర్శి, శ్రీ దేవరకొండ బుచ్చయ్య కార్యదర్శి, శ్రీ కె. జనార్దనాచారి: సహాయ కార్యదర్శి, శ్రీ బి. వెంకటయ్య: కోశాధికారి, కోశాధికారి, మరి 13 మంది సభ్యులు.

నేలకొండపల్లి

నేలకొండపల్లిలో శ్రీ రాజగోపాలస్వామి ఆలయంలో స్వామివారి కళ్యాణ ఉత్సవాలు ఆరురోజులపాటు జరిగాయి. పలువురు ప్రముఖులు హరికథా కాలక్షేపాలు, భక్తి ప్రసంగాలు చేశారు.

రాజమండ్రి

శ్రీ అవల వెంకట అప్పారావు (60) మార్చి 10వ తేదీన రాజమండ్రిలో హృద్రోగంవల్ల మృతిచెందారు. ఆయనకు భార్య, యిద్దరు కుమార్తెలు ఉన్నారు. శ్రీ అప్పారావు రాజమండ్రి చాంబర్ ఆఫ్ కామర్స్‌కు లోగడ అధ్యక్షుడుగానూ, చింతపండు వర్తకుల సంఘం అధ్యక్షుడుగానూ పనిచేశారు.

పెంటపాడు

పెంటపాడు ఎస్. టి. వి. ఎన్. హెచ్. ఉన్నత పాఠశాల 54వ వార్షికోత్సవం మార్చి 8న జరిగింది. శ్రీ పి.రాజారావు ప్రభృతులు మాట్లాడారు. తహశీల్‌దారు శ్రీ ఎన్. శ్రీరామమూర్తి సభకు అధ్యక్షత వహించారు. ప్రధానోపాధ్యాయుడు శ్రీ కె. ఆర్. వి. ఎస్. మూర్తి నివేదిక సమర్పించారు. శ్రీ వత్తిరుమల భాగ్యలక్ష్మి అమ్మగారు నగాకాలము ఆవిష్కరించారు. డాక్టర్ పి. శ్రీహరిరావు ప్రదర్శనను ప్రారంభించారు. శ్రీమాన్ హెచ్. ఎల్. వి. రామారావు, డాక్టర్ కె. శ్రీరాములు మాట్లాడారు. శ్రీమాన్ వి. రామానుజాచార్యులు బహుమతులు పంచిపెట్టారు. సాంస్కృతిక ప్రదర్శనలు జరిగాయి.

మాచర్ల

మాచర్ల కళాశాలలో పనిచేస్తున్న శ్రీ వి. వి. ఎల్. నరసింహారావుకు పి. హెచ్. డి. పట్టం వచ్చిన సందర్భంగా మాచర్ల లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ ప్రాంగణంలో శ్రీ జూలకంటి నాగిరెడ్డి (ఎం. ఎల్. ఏ.) అధ్యక్షతన సన్మానం జరిగింది. శ్రీ ఎం. విశ్వనారాయణ చౌదరి సభను ప్రారంభించారు. డాక్టర్ నరసింహారావును శ్రీమారం సుబ్బారావు సన్మానించారు. శ్రీయుతులు పి. వేణుగోపాలరావు, పి. సత్యనారాయణరాజు, డి. చక్రపాణి, కర్నాటి రపు కోటయ్య, టి. రామానుజయ్య, వి. ఆర్. ప్రసాదరావు ప్రభృతులు మాట్లాడారు. శ్రీ మేడం జాలిరెడ్డి వందన సమర్పణ చేశారు.

కోరుకొండ

కోరుకొండలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఉత్సవాలు యిటీవల వైభవంగా జరిగాయి. హరికథలు, నాటకాలు, బుర్రకథలు, పురాణ కాలక్షేపాలు, భజనలు జరిగాయి. రథోత్సవం కూడా జరిగింది. శ్రీ రంగ రాజస్వామివారి కళ్యాణం కూడా జరిగింది.

గ్రహబలం

22-3-74 శుక్రవారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ చతుర్దశి రాత్రి 1—19 శతభిషం ప 1—00కు, మాస శివరాత్రి, శాలివాహన శకం 1896 ప్రారంభం. ఈ రోజు ప్రయాణాది కార్యములు విడుచుట మంచిది.

మేషం: ఉదయం శ్రమాధిక్యత గల కార్యక్రమాలు మీ ఓర్పును పరీక్షిస్తాయి. మధ్యాహ్నం వృత్తి, వ్యాపార రంగాలలో తగిన ఆర్థిక ప్రోత్సాహం లభిస్తుంది. శుభవార్తలు వింటారు.

వృషభం: పట్టుదలతో కార్యసాధనకు పూనుకుంటారు. దాని ఫలితం మధ్యాహ్నం అందుకుంటారు. సహచరులతో వృత్తి, ఉద్యోగాలు నిర్వహించి లాభం పొందుతారు. సంఘంలో పలుకుబడి సంభవం.

మిథునం: అనుకూలమయిన రోజు. ప్రయత్నాలు నెరవేరుతాయి. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. ఆధ్యాత్మిక విషయాలలో ఆసక్తి, కుటుంబ సౌఖ్యం సంభవం.

కర్కాటకం: ఇంటబయట సుహృద్భావికంగా వుంటాయి. ప్రయాణాలలో ఫలితం వుంటుంది. అంతరంగికంగా శత్రురోగ ఋణాల ప్రభావం సంభవం.

సింహం: శుభ పుణ్య కార్యాలకై ధనవ్యయం చేస్తారు. బంధుమిత్ర సమాగమం, అధిక ఆహార భక్షణం వల్ల ఆరోగ్య లోపం. అధ్యాత్మిక విషయాసక్తి సంభవం.

కన్య: అనుకూలమయిన రోజు. శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. వృత్తిలో ప్రోత్సాహం సంభవం.

తుల: కుటుంబ సమస్యలు వాద వివాదాలు ఉదయం వున్నా, వృత్తి, వ్యాపారాలలో మధ్యాహ్నం ప్రోత్సాహం లభిస్తుంది. అధ్యాత్మిక విషయాసక్తి, శుభకార్యాలోచనలు సంభవం.

వృశ్చికం: ఉదయం కొన్ని చికాకు పరిస్థితులుంటాయి. ఓర్పు చూడండి. మధ్యాహ్నం బంధుమిత్రులతో కాలం గడుపుతారు. విద్యా, వైజ్ఞానిక విషయాలలో ఆసక్తి చూపుతారు.

ధనుస్సు: ఏపని తలపెట్టినా భారంగా వుంటుంది. అయితే వృత్తిలో మధ్యాహ్నం అనుకూల వాతావరణం ఏర్పడుతుంది. బంధుమిత్రుల బాధ్యతలు నిర్వహిస్తారు.

మకరం: మాటల తొందరపనికిరాదు. మంచిగా కార్యాలు సాధించండి. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. కుటుంబంలో సుఖశాంతులు లభిస్తాయి.

కుంభం: కుటుంబంలో శత్రురోగ ఋణాల ప్రభావం వుంటుంది. అయినా దైవబలం వల్ల ప్రత్యక్షమయిన హాని వుండదు. వృత్తిలో ప్రత్యర్థుల పోటీ వుండవచ్చు. పూర్వాభాద్ర వారికి ఓర్పు అవసరం.

మీనం: శుభపుణ్య కార్యాలకై ప్రయాణాలు, లేక వాటికై అధిక వ్యయం, వృత్తిలో ఫలితం సంభవం. పూర్వాభాద్ర వారికి ఓర్పు మంచిది.

లేఖలు:

'తిరుపతి లడ్డు' ధర పెంపుదల

ఆర్యా, తిరుపతి లడ్డుధర ఒక రూపాయి నుండి మూడు రూపాయలకు పెంచుతూ దేవస్థానం పాలకవర్గం నిర్ణయం చేయటం నిజంగా దురదృష్టకరం. ఈ పద్ధతి క్రింద సంవత్సరానికి దేవస్థానం 50 వేల రూపాయలు నష్టం వస్తున్నదని చెబుతున్నారు. నష్టపడటమంటే యిక్కడ అర్థమేమిటో యోచించాలి. నిజానికి దేవస్థానం దీనిలో డబ్బు పెట్టుబడి పెట్టలేదు పైగా అది ఒక ఫ్యాక్టరీగాని, వర్తకమునుగాని నడపటంలేదు. అయినప్పుడు నష్టపడటం అంటూ వేరే ఉండదు. వాస్తవానికి దేవస్థానం ఆదాయం ప్రతి సంవత్సరం వృద్ధి చెందుతున్నది. గత పది సంవత్సరాలలో ఆదాయాభివృద్ధితో బాటు ఎన్నో కార్యకలాపాలు సమర్థవంతంగా నిర్వహించబడ్డాయి. ఆయా కార్య నిర్వహణాధికారులు శ్లాఘనీయమైన కృషి చేశారని నిస్సందేహంగా చెప్పవచ్చునుకూడా.

అత్యధిక సంఖ్యాక యాత్రికులు ధర్మ సత్రాల్లో బసచేసి, స్వామి దర్శనానికి గంటల తరబడి క్యూలో నిలబడి, తిరిగి యింటికు చేరేటప్పుడు దేవుని ప్రసాదంగా ఒక లడ్డూనో లేక వడనో కొనుక్కు వెళ్ళటం పరిపాటిగా జరుగుతుంది. ఒక లడ్డుకు మూడు రూపాయలు చెల్లించమనటం ద్వారా దేవస్థానం బోర్డు భక్తులను యిబ్బంది పెట్టిందని చెప్పవచ్చు. అభిషేకం, వాహనం, ఉత్సవం యిత్యాది కైంకర్యాలకు రేట్లు హెచ్చించటం జరిగినా యాత్రికులకు అదనపు సౌకర్యాలేవీ జరగలేదని భావించబడుతున్నది. దేవస్థానం నిధులను వినియోగించే విషయంలో వివిధ సంస్థల నుండి వస్తున్న అనేక అభ్యర్థనలను పరిశీలించి బోర్డు అతిజాగ్రత్తగా నిర్ణయాలు చేయవలసి ఉంటుందనేది అందరికీ తెలిసిన విషయమే.

ప్రాచీనకాలం నుండి దేవాలయ పూజలు సేవలు నిర్వహిస్తున్న అర్చకులు, గణికలు, ఆచార్యపురుషులకు అన్ని విషయాలలో అగ్రతర ప్రాధాన్య మివ్వవలసి ఉంటుంది. వీరితో పాటు దేవస్థాన ఉద్యోగుల పట్ల కూడా సానుభూతి కలిగి వారి జీతములు, ఉద్యోగ స్థితి గతులు అభివృద్ధి పరచవలసి ఉంటుంది. తిరుమలకొండను సందర్శించే ప్రముఖుల కొరకు చేస్తున్న అధిక వ్యయం ఆపవలసి ఉంటుంది.

తిరుమల తిరుపతి దేవస్థాన పాలకవర్గం యీ సమస్యలన్ని అమలు జరిపినట్లయితే లడ్డు ఖరీదు 3 రూపాయలకు హెచ్చింపు చేయవలసిన అవసరం రాదు. ఇంతకు ముందు మాదిరిగా రూపాయికే స్వామివారి లడ్డు యాత్రికులకు లభింపచేయవచ్చు.

యం. కృష్ణస్వామి
మద్రాసు

శ్రీ అనంతశయనం అయ్యంగార్ విజ్ఞప్తి

తిరుపతి, మార్చి 19: తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో లడ్డూ ధరను దాని పూర్వపు ధరకు తిరిగి నిర్ణయించాలని కోరుతూ తిరుపతి ధర్మరక్షా సంఘం అధ్యక్షుడు, మాజీ బీహారు గవర్నరు శ్రీ ఎం., అనంతశయనం అయ్యంగార్ నేడు విజ్ఞప్తి చేశారు.

శ్రీ వేంకటేశ్వరస్వామి దర్శనంచేసుకుని దానికి చిహ్నంగా యాత్రికులు తీసుకువెళ్ళే లడ్డూ, వడల ధరలను తిరుమల—తిరుపతి దేవస్థానం అధికారులు అవసరమైతే సబ్సిడైజ్‌చేసి నష్టం భరించాలని ఆయన ఈ ప్రకటనలో అన్నారు.

ఇటీవలనే లడ్డూ ధరను రూపాయి నుంచి మూడు రూపాయలకు పెంచారు.

గూఢచారి కారిగిన్ — విలియమ్సన్ ఆర్చి గుడ్విన్



అధికోత్పత్తి సాధనకు తోడ్పడగల బడ్జెట్

లోక్‌సభ చర్చకు సమాధానమిస్తూ శ్రీ చవన్ ఉద్ఘాటన; పన్నుల తగ్గింపు అసాధ్యమని వివరణ

న్యూఢిల్లీ, మార్చి 20: 1974–75 సంవత్సరానికి బడ్జెట్ ప్రతిపాదనలు దేశంలో ఉత్పత్తి హెచ్చింపునకు తోడ్పడగలవని ఆర్థిక మంత్రి శ్రీ చవన్ నిన్న ఉద్ఘాటించారు. కొత్త బడ్జెట్ ప్రతిపాదనలు దేశంలో ద్రవ్యోల్బణ సమస్య పరిష్కారానికి కూడా తోడ్పడగలవని శ్రీ చవన్ నిన్న లోక్‌సభలో బడ్జెట్‌పై చర్చకు సమాధానమిస్తూ ఉద్ఘాటించారు.

బడ్జెట్‌లో లోటు వేస్తూ, మొదలైన నిత్యావసర వస్తువులపై పన్నులను తగ్గించాలని పలువురు సభ్యులు చేసిన సూచనను శ్రీ చవన్ తిరస్కరించారు. పోస్టుకార్డు ధర హెచ్చింపు ప్రతిపాదనను కూడా ఉపసంహరించుకునే ప్రశ్న లేదని ఆయన స్పష్టం చేశారు.

గుప్తధనం బహిర్గతం చేయడానికి పెద్ద కరెన్సీనోట్ల రద్దు తగిన మార్గం కాదని శ్రీ చవన్ అన్నారు.

ద్రవ్యోల్బణాన్ని అరికట్టే విధంగా బడ్జెట్ ప్రతిపాదనలను రూపొందించినప్పటికీ, కేవలం బడ్జెట్ ప్రతిపాదనల ద్వారా మాత్రమే ధరలను తగ్గించడం సాధ్యంకాదని, ఆర్థికమంత్రి స్పష్టం చేశారు. దేశంలో ఉత్పత్తిని హెచ్చించడం ద్వారా మాత్రమే ధరల పెరుగుదలను అరికట్టి ఆర్థికాభివృద్ధిని సాధించగలమని ఆయన ఉద్ఘాటించారు. కొత్త బడ్జెట్ ప్రతిపాదనల లక్ష్యం ఇదేనని ఆయనఅన్నారు.

శరణార్థులకు పునరావాసం, రక్షణవ్యయం హెచ్చింపు, ఉద్యోగుల వేతనాల హెచ్చింపు, ప్రకృతి వైపరీత్యాలు, మొదలైనవాటి ఫలితంగా ఈ ఏడాది కూడా బడ్జెట్‌లో లోటు తప్పనిసరి అయిందని శ్రీ చవన్ వివరించారు.

ప్రత్యక్ష పన్నులను తగ్గించడం ద్వారా పౌరులు మిగులు నిధులను "పెట్టుబడులుగా" వినియోగించి, పారిశ్రామికాభివృద్ధికి తోడ్పడగలరని శ్రీ చవన్ ఆశాభావం వెల్లడించారు.

పన్నుల ఎగవేతను అరికట్టడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నదని, ఈ విషయంలో కొత్త శాసనం తయారవుతున్నదని శ్రీ చవన్ తెలియజేశారు.

బడ్జెట్‌లోని లోటు ప్రస్తుత అంచనాల ప్రకారం రు. 125 కోట్లు కాగా, వాస్తవానికి లోటు సంవత్సరాంతానికి ఇంతకంటే మించిపోయే అవకాశం లేకపోలేదని ఆర్థికమంత్రి అంగీకరించారు. అయితే, లోటు పెరిగిపోకుండా ప్రభుత్వం సాధ్యమైనన్ని చర్యలు తీసుకొన గలదని ఆయన హామీ ఇచ్చారు.

జడ్జీల సర్వీసు పరిస్థితులను మెరుగుపరచడానికి యోచన

న్యూఢిల్లీ, మార్చి 20: సమర్థులైన న్యాయవాదులు జడ్జి పదవులను స్వీకరించటానికి అంగీకరించేటట్లు చేయడానికై సుప్రీం కోర్టు, హైకోర్టుల జడ్జీల సర్వీసు పరిస్థితులను మెరుగుపరచటానికి ప్రభుత్వం యోచిస్తున్నది. న్యాయశాఖ మంత్రి శ్రీ గోఖలే నిన్న లోక్ సభలో ఈ విషయం వెల్లడించారు.

రైతులకు చక్కెర మిల్లుల బకాయిల చెల్లింపుపై ఉత్తర్వులు

ప్రభుత్వం జారీచేసే సూచన

న్యూఢిల్లీ, మార్చి 20: రైతులు చెరకును సరఫరా చేసిన పది రోజులలోగా మిల్లుల వారికి ఆ చెరకు ధరలను చెల్లించాలని ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేసే విషయం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదని వ్యవసాయశాఖ సహాయ మంత్రి శ్రీ బి. పి. మౌర్య నిన్న లోక్‌సభలో తెలియజేశారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం ఈ గడువు 14 రోజులు.

చక్కెరమిల్లులు చెరకు రైతులకుచెల్లించవలసిన బకాయిలు పేరుకుపోవటం పట్ల పలువురు సభ్యులు ఆందోళన వెల్లడించారు. 1973–74లో దేశంలోని చక్కెర ఫ్యాక్టరీలుమొత్తం రు.254.76కోట్ల విలువ గల చెరకును రైతుల నుండి సేకరించగా ఈ మొత్తంలో రు. 193.24 కోట్లు రైతులకు చెల్లించినాయని, ఇంకా రు. 52.52 కోట్లు బకాయిలు ఉన్నాయని, శ్రీ మౌర్య తెలియజేశారు.

చెరకు మిల్లుల జాతీయకరణ సమస్యపై భార్గవ కమిటీ నివేదికను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ మౌర్య అన్నారు.

23 న బీహార్ బంద్: విద్యార్థుల నిర్ణయం

పాట్నా, మార్చి 20: పోలీసుకాల్పులకు నిరసనసూచకంగా మార్చి 23వ తేదీన "బీహార్ బంద్" జరపాలని బీహార్ విద్యార్థి సంయుక్త కార్యాచరణసమితి సంఘం నేడు ఆదేశించింది.

సంయుక్త కార్యాచరణసంఘం నేడిక్కడ సమావేశమై, మౌనంగా ఊరేగింపులు జరపడం ద్వారా మృతవీరులకు జోహార్లర్పించే నిమిత్తం మార్చి 21వ తేదీన 'దీక్షాదినం'గా పాటించాలని కూడా నిర్ణయించింది.

విద్యార్థులపై 'దమనకాండ' జరగడానికి శ్రీ అబ్దుల్‌గఫూర్ నాయకత్వంలోనికాంగ్రెస్ మంత్రివర్గం పూర్తి బాధ్యత వహించవలసి వుంటుందనికూడా స్పష్టంచేస్తూ సంయుక్త కార్యాచరణ సంఘం ఒక తీర్మానం ఆమోదించింది.

గుజరాత్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 20: గుజరాత్‌లో చట్టాలను రూపొందించడానికి రాష్ట్రపతికి అధికారం యిచ్చే గుజరాత్ లెజిస్లేచర్ (అధికారాల) బిల్లు, 1974 ను రాజ్యసభ యెట్టి చర్చ జరపకుండా నేడు ఆమోదించింది.

నేషనల్ బుక్‌ట్రస్టులో పుస్తక ప్రచురణ నిలిపివేత

సూచనకు మంత్రి తిరస్కృతి

న్యూ ఢిల్లీ, మార్చి 20. అమ్ముడు కాక ఎన్నో పుస్తకాలు నిలువ వుండిపోయినందువల్ల నేషనల్ బుక్ ట్రస్టు సంస్థలో పుస్తకాల ప్రచురణను నిషేధించవలసినదిగా సభ్యులు చేసిన సూచనను విద్యాశాఖ మంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ నేడు రాజ్యసభలో తిరస్కరించారు.

ఈ అంశంపై వచ్చిన పలు ప్రశ్నలకు ఆయన బదులు చెప్పారు. నేషనల్ బుక్ ట్రస్టువద్ద మిగిలిపోయిన పుస్తకాలలో చాలా భాగం వివిధ ప్రాంతీయ భాషలలో ముద్రించినవని, ఆయా ప్రాంతీయ భాషల అభివృద్ధికై కృషి చేస్తున్న నేషనల్ బుక్‌ట్రస్టు ప్రచురణను నిలిపివేయమనడం సబబుకాదని శ్రీ హసన్ స్పష్టీకరించారు.

గఫార్‌ఖాన్‌పై పాక్ కొత్త ఆంక్షలు

న్యూఢిల్లీ, మార్చి 20: దేశరక్షణ నిబంధనల క్రింద ఫక్తూన్ నాయకుడు ఖాన్ అబ్దుల్ గఫార్‌ఖాన్‌పై పాక్‌ప్రభుత్వం కొత్త ఆంక్షలు విధించింది.

గఫార్‌ఖాన్ తన స్వగ్రామమైన ఉత్మాన్‌జైనుంచి బయటికి కదలడానికి వీలులేదని నిషేధాజ్ఞలు జారీచేయబడినట్లు పాక్ రేడియో నేటి ఉదయం ప్రసారంలో వెల్లడించింది.

గఫార్‌ఖాన్ వయస్సు 83. ఆఫ్ఘనిస్థాన్‌లో ఎనిమిదేళ్ల స్వచ్ఛంద ప్రవాస జీవితం గడిపి 1972లో ఆయన పాకిస్తాన్‌కు తిరిగి వచ్చారు.

మాస్కో, మార్చి 20: ఉత్తర వియత్నాం ప్రధాని శ్రీ ఫామ్‌వాన్‌డాంగ్ నాయకత్వంలో ఒక ప్రతినిధివర్గం నిన్న ఇక్కడకు వచ్చింది. ఈ ప్రతినిధివర్గం పార్టీ, ప్రభుత్వ ప్రతినిధులున్నారు.

ప్రకృతి వనరులపై వర్థమానదేశాల అదుపు

విదేశీ ప్రాబల్యం నుండి విముక్తికి ఆయుధంగా వినియోగించాలని అల్జీర్స్ సభలో సూచనలు

అల్జీర్స్, మార్చి 20: ప్రపంచంలోని వర్ధమానవర్ధమాన దేశాలు తమ ప్రకృతి వనరులు, సంపదను పూర్తిగా తమ అధీనంలోనేతమ వుంచుకొని, వాటిని వినియోగించుకునే దేశాలు ఎక్కువధరలు చెల్లించేట్లు చూడాలని అల్జీరియా విదేశాంగమంత్రి శ్రీ అబ్దుల్ అజీజ్ బౌటెఫ్లికా నిన్న అలీనదేశాలకు విజ్ఞప్తిచేశారు.

మూడు రోజులపాటు జరిగే అలీనదేశాల విదేశాంగమంత్రుల సమావేశాన్ని ఆయనప్రారంభిస్తూ అరబ్‌దేశాలు, ఆయిల్‌ను ఒకఆయుధంగా జయప్రదంగా వినియోగించడం పేదదేశాలు తమ హక్కులకోసం సాగించే పోరాటంలో మొదటి మెట్టు అని అభివర్ణించారు.

ఈ పోరాటం ఇప్పుడే ఆరంభమైంది. అని శ్రీ బౌటెఫ్లికా అంటూ మనం అప్పుడేపాశ్చాత్య సామ్రాజ్యవాద దేశాలను వెనుక్కుతగ్గేట్టు దెబ్బతీశాం. పేద దేశాలు తాము ఇతరుల దయా దాక్షిణ్యాలమీద ఇక ఆధారపడ పనిలేదని తమ భవిష్యత్‌ను నిర్ణయించుకొనే సాధన సంపత్తి తమకు గలదని గ్రహించాయి. అని వక్కాణించారు.

శ్రీ బౌటెఫ్లికా చైర్మన్‌గా వున్న అలీన దేశాల కార్యవర్గం ప్రపంచంలోకి ముడిసరుకు సమస్యలగురించి చర్చించడానికి ఏప్రిల్ 9 నుంచి న్యూయార్క్‌లో ప్రారంభం కానున్న సమితి జనరల్‌అసెంబ్లీ అసాధారణ సమావేశంలో అలీనదేశాలు అవలంబించవలసిన సమిష్టి వ్యూహం గురించి చర్చిస్తున్నది.

శ్రీ బౌటెఫ్లికా తన ప్రసంగంలో పేద దేశాలను స్వప్రయోజనాల కోసం అణచివేస్తూ, వాటి సాంఘిక, ఆర్థికాభివృద్ధినిరోధిస్తూ అన్యాయాలకు పాల్పడుతున్న పాశ్చాత్య సామ్రాజ్య వాదాన్ని పలుమార్లు ఖండించారు.

వర్ధమాన దేశాలమధ్య చీలికలు తేవడానికి పాశ్చాత్య దేశాల ప్రయత్నాలను ఆయన ఖండిస్తూ, ఈ సామ్రాజ్య వాదులను పేదదేశాలు సమిష్టిగా, ఐకమత్యంతో ఎదుర్కొని తమ హక్కులను సాధించుకోవాలని ఉద్ఘాటించారు.

వర్ధమాన దేశాలు తమ ముడిసరుకులకు లభిస్తున్న ధరల విషయంలో జాగ్రత్త పడాలని, అంతేకాక అదే సమయంలో సంపన్న దేశాలు తాము ఉత్పత్తి చేసే వస్తువుల ధరలను పెంచకుండా జాగ్రత్తపడాలని శ్రీ బౌటెఫ్లికా అభిభాషించారు.

డిగో గార్సియాలో సైనిక స్థావర నిర్మాణానికి సెనేటర్ల ప్రతిఘటన

ఆయుధ పోటీ నివారణకై రష్యాతో చర్చలు జరపాలని నిక్సన్‌కు సూచన

వాషింగ్టన్, మార్చి 20: హిందూమహాసముద్ర ప్రాంతంలో ఆయుధాల పోటీనివారణపై సోవియట్ యూనియన్‌తో చర్చలు జరిగేవరకు, డిగోగార్సియాదీవిలో అమెరికా సైనిక స్థావర నిర్మాణాన్ని నిరోధించాలని ఎడ్వర్డ్ కెనడీతో సహా ప్రముఖ సెనేటర్లు కొందరు నిన్న తమ సహచర సభ్యులకు విజ్ఞప్తి చేశారు.

సెనేట్ విదేశీవ్యవహారాల సంఘంలో ముగ్గురు సభ్యులు, సెనేటర్ ఎడ్వర్డ్ కెనడీతోసహా మొత్తం 8మంది సెనేటర్లు హిందూ మహాసముద్రంలో నౌకాబలాన్ని పరిమితంచేసే విషయమై సోవియట్ యూనియన్ తోచర్చలు ప్రారంభించవలసిందని ప్రెసిడెంట్ నిక్సన్ కోరుతూ ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టారు.

ఇదిలావుండగా సెనేట్ విదేశీవ్యవహారాల సంఘంలో ఇద్దరు సభ్యులు సెనేటర్ శ్రీ క్లైబోర్న్‌పెల్, జార్జ్‌మెక్ గవర్నలు ఇండియాకు దక్షిణంగా 2000 కిలోమీటర్ల దూరంలో బ్రిటన్ యాజమాన్యం క్రింద గల డిగోగార్సియాలో స్థావరం నిర్మాణానికి 2కోట్ల 90లక్షల డాలర్లను కేటాయించవలసియున్నదన్న నిక్సన్ విజ్ఞప్తిని త్రోసిపుచ్చవలసిందిగా సాయుధ సర్వీసుల కమిటీని కోరింది.

సెనేటర్ కెనడీ తీర్మానం ప్రవేశపెడుతూ సూయజుకాల్వను రాకపోకలకు తెరచిన పిమ్మట సోవియట్‌యూనియన్ హిందూ మహాసముద్రంలో తన నౌకా, మిలిటరీ బలాన్ని పటిష్టంచేసుకునే వీలున్నా కాల్వను తెరవడానికి ముందే డిగోగార్షియాలో మనం స్థావరం నిర్మాణానికి పూనుకోవడం తగదని అభిప్రాయపడ్డారు.

విదేశాంగశాఖ విశ్వాసం

ఇదిలావుండగా డిగోగార్షియాలో నౌకా స్థావరంనిర్మాణం మిలిటరీసౌకర్యాల కల్పనలో సంయుక్తకృషిని బ్రిటిష్ లేబర్ ప్రభుత్వం తన విదేశాంగ విధానాన్ని పరిశీలించిన పిమ్మట బలపరచవచ్చుననే విశ్వాసాన్ని అమెరికా విదేశాంగ శాఖ నిన్న వ్యక్తం చేసింది.

ఈ అంశంతో సహా బ్రిటీష్‌విదేశాంగ విధానం అంతాప్రభుత్వ పరిశీలనలో వున్నట్టు, బ్రిటీష్‌నూతన ప్రధాని శ్రీ హెరాల్డ్‌విల్సన్ తెలిపారని విదేశాంగశాఖ ప్రతినిధిచెప్పారు...

వచ్చేకొద్దివారాలలో ఈ సమీక్ష పూర్తికాగానే బ్రిటిష్ ప్రభుత్వం తన పూర్తి అండదండలందచేయగలదనే విశ్వాసాన్ని ఆయన వ్యక్తంచేశారు.

తిరుపతిలో వైద్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఘెరావ్

తిరుపతి, మార్చి 20. సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు, తిరుపతి మెడికల్ కాలేజి విద్యార్థులు నిన్న ఇక్కడ మెడికల్ కాలేజి వద్ద రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ రంగనాథరావును కొంతసేపు 'ఘెరావ్' చేశారు.

అసిస్టెంట్ డైరెక్టర్, వారి సమక్షంలో, పత్రికా విలేకరులకు ఒక ప్రకటన చేస్తూ వారి న్యాయమైన కోరికలను సానుభూతితో పరిశీలించ వలసిందిగా ప్రభుత్వానికి అందచేస్తానని అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామారావు కూడా వారి కోరికలను ప్రభుత్వం శీఘ్రంగా పరిశీలనకు పంపుతామన్నారు.

సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు, విద్యార్థులు నిన్న ప్రసూతి ఆసుపత్రి వద్ద కొంతసేపు పికెటింగ్ జరిపారు.

ఆంధ్ర సివిల్ సర్జన్స్ అసోసియేషన్ తిరుపతిశాఖ నిన్న సమావేశమై, జూనియర్ డాక్టర్ల కోరికలపట్ల సానుభూతిని వ్యక్తపరచి తీర్మానించారు. ఈ సమ్మె మూలంగా ఆస్పత్రులలో రోగులు తీవ్రబాధననుభవిస్తున్నందున, అంత ఆలస్యం లేకుండా వారి కోరికలను ఆమోదించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.



వీరహనుమాన్ పిక్చర్ ప్యాలెస్
పాలకొల్లు వారి కివే
మా శుభాభినందనలు
దేవి
ప్రొడక్షన్ అండ్ సాంగ్
నెల్లూ మద్రాసు, సికింద్రాబాద్-బెంగుళూరు వారిచే మార్కెట్ చెయ్యబడి సర్వీసింగ్ చెయ్యబడుతున్నది.

పెళ్ళిచేసిచూడు! వివాహాది శుభకార్యములలో మీ అందరి అభిరుచులకనుగుణమైన క్రొత్తఫ్యాషన్ వస్త్రములు తప్పక విచ్చేయండి
శ్రీకృష్ణాషోరూమ్

ఏలూరు వేదరాజ్ లో ప్రతి రోజు మధ్యాహ్నం 12-30 గం॥ ఆట కలదు.
యాదోం కీ బారాత్ ఈస్ట్‌మన్ కలర్
తప్పక చూడండి! రాజమండ్రి ఊర్వశి కడప శ్రీనివాస్







ఆంధ్రప్రదేశ్ ప్రెస్ ప్రచురణకర్తలు: హిందూస్థాన్ ప్రెస్ లిమిటెడ్, 4–3–33ఎ, సుల్తాన్‌బజార్, హైదరాబాద్–500001 ఫోన్: 43458. విజయవాడ బ్రాంచి: గాంధీనగర్, విజయవాడ–520001 ఫోన్: 75691

టి. టి. డి. ట్రాన్స్‌పోర్టు కమిటీఏర్పాటుకునిర్ణయం

తిరుపతి, మార్చి 18: తిరుమల—తిరుపతి దేవస్థానం ట్రస్టు బోర్డు గత బుధవారం నాడు సమావేశమై దేవాలయం గోడలకు సున్నం గాని, మరే రంగుగాని వేయరాదనీ, అలా చేసేయెడల వాటిపై శిల్పిర విక్కృతాకృతి పొందగలదనీ, వాటి సౌందర్యాన్ని కాపాడేందుకు వాటిని యధాతథంగా వుంచాలనీ తీర్మానించింది.

తిరుమల—తిరుపతిదేవస్థానం ట్రాన్స్‌పోర్టు సర్వీసు సంతృప్తికరంగా నిర్వహించబడడానికి గాను టి. వి. ఎస్, ఆంధ్రప్రదేశ ఆర్. టి. ఒ.ల నుంచి ఒక్కొక్క ప్రతినిధితో కూడా కని ట్రాన్సుపోర్టు కమిటీనిఏర్పాటు చేయడానికి తీర్మానించింది.

చీరాలలో ఎంపోర ప్రదర్శన

చీరాల, మార్చి 20 : భారతదేశంలో స్వాతంత్ర్య పోరాటం 1947 తర్వాత పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో స్వయం సమృద్ధిని సాధించడానికి జరుగుతున్న కృషి, ఇతర అభివృద్ధి కార్యక్రమాలను చిత్రించే 300 ల ఫోటోగ్రాఫులు గల సంచార ప్రదర్శన జాండ్రపేటలోని బి. వి. అండ్ బి. ఎన్. హైస్కూలులో మార్చి 15, 16 తేదీలలో ఏర్పాటు చేశారు.

కేంద్ర ప్రభుత్వ రేడియో సమాచార శాఖ ఫీల్డు ఎగ్జిబిషన్ ఆఫీసరు శ్రీ వి. ఎస్. శర్మ ఈ ప్రదర్శనను హైస్కూలు హెడ్మాస్టరు శ్రీ వి. జి. కృష్ణ విజ్ఞప్తిపై యిక్కడ ఏర్పాటు చేశారు. కొన్ని ఫిల్ములను కూడా ప్రదర్శించారు.

స్వేచ్ఛా జీవి

"మన దేశంలో ఆకలి కడుపులు, నిరుద్యోగులు పున్నంతవరకు తృప్తిగా జీవించడానికి మనం సిగ్గుపడాలి" — గాంధిజీ. ఆపును బాపూజీ కలలను గన్న రామరాజ్యం ఎక్కడుంది? ఉచితవివరాలకు:
పి. బి. నెం. 1688,
సికింద్రాబాద్—500003.

నాయుడుపేట, గూడూరు హత్య కేసులలో ముద్దాయిల అరెస్టు

నెల్లూరు, మార్చి 20 : 1973 నవంబరు 23 వ తేదీ రాత్రి నాయుడుపేటలో భాగ్యవంతుడైన శ్రీ నారాయణప్పగారి ఆదినారాయణచెట్టిని ఆయన ఇంటిలో వంటరిగా నిద్రిస్తూ వుండగా గొంతునులిమి హత్యచేసి ఆయన ఇనుపపెట్టెలోని నగదు, బంగారు నగలు దోచుకోబడిన కేసులో నాయుడుపేట సబ్ ఇనస్పెక్టర్ శ్రీ టి. వి. రమణయ్య, గూడూరు సర్కిల్ యినస్పెక్టర్ శ్రీ టి. ఎన్. జోసఫ్‌లు గూడూరు డి. ఎస్. పి. శ్రీ మహమ్మద్ హిదయతుల్లా పర్యవేక్షణలో తీవ్ర దర్యాప్తు అనంతరం ముద్దాయిలు రాయపాటి ప్రకాశం, నాయనప్పగారి రఘురామయ్య అను మార్చి 16వ తేదీనఅరెస్టు చేసి, ప్రకాశం వద్దనుండి రు. 5700 లు విలువగల ఆస్తిని స్వాదీనంచేసుకున్నారు. ప్రకాశం నాయుడుపేట లోకల్‌ఫండు ఆసుపత్రిలో మగ నర్సు. మరి కొంతమంది ముద్దాయిలు పరారీలో వున్నారు. ఇంకా కొన్ని వేల రూపాయల విలువగల ఆస్తి వారినుంచి స్వాదీనం కావలసి యున్నది. ముద్దాయి రఘురామయ్య హత్య చేయబడిన శ్రీ ఆదినారాయణచెట్టి బంధువు.

గూడూరు జంట హత్య కేసు

1974 జనవరి 7వ తేదీ రాత్రి గూడూరులో నూతనంగానిర్మించుకున్న తమగృహంలో తండ్రి, కొడుకూ ఇద్దరూ నిద్రిస్తూ వుండగా వారిని హత్యచేసి నగదు, బంగారు ఉంగరం, చేతి గడియారం దొంగిలించ బడిన కేసులో తీవ్ర దర్యాప్తు జరిపి సబ్ యినస్పెక్టర్ శ్రీ వాసుదేవరెడ్డి, సరిరాల్ యినస్పెక్టర్ శ్రీ టి. ఎన్. జోసెఫ్, డి. ఎస్. పి. శ్రీ మహమ్మదీ హిదయతుల్లా పర్యవేక్షణలో ముద్దాయిలలో ఒకడైన గండ్ల శ్రీనివాసులును మార్చి 16 వ తేదీన అరెస్టు చేశారు. మిగతా ముదాయిలు పరారీలో వున్నారు.

ఈ రెండు కేసుల దర్యాప్తు అడిషనల్ పోలీసు సూపరింటెండెంట్ శ్రీ ఎన్. వి. నరసింహులు పర్యవేక్షించారు.

మద్రాసు, మార్చి 20. దొంగతనం చేశారన్న ఆరోపణపై అరెస్టు చేసిన తమ సహోద్యోగులను విడుదలచేయాలని కోర్తూ, మద్రాసు జనరల్ హాస్పిటల్ నర్సులు నేడు మూడవ రోజున కూడా సమ్మె చేశారు.

చిన్న పట్టణాలలోని కాలేజీలలో ఇంగ్లీషు మీడియమ్ సౌకర్యం

ప్రభుత్వం త్వరలో నిర్ణయం గైకొనగలదని ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 20: చిన్న పట్టణాలలోని కళాశాలలో చేరివచ్చే విద్యార్థులకు ఇంగ్లీషుమీడియంలో విద్యాభ్యాసానికి అవకాశాలు కల్పించాలని ఈ మేరకు వచ్చే విద్యాసంవత్సరంలోగా ప్రభుత్వం ఒక నిర్ణయాన్ని గైకొన గలదని ముఖ్య మంత్రి శ్రీజలగం వెంగళరావు నిన్న యిక్కడ ప్రకటించారు.

హైదరాబాద్‌లోని రాజాబహదూర్ వెంకటరామారెడ్డి మహిళా కళాశాలా వార్షికోత్సవానికి ఆయన అధ్యక్షత వహించారు.

పెద్ద పెద్ద పట్టణాలలోని కళాశాలలో చేరివచ్చే విద్యార్థులకు ఇంగ్లీషుమీడియంలో చదివే సౌకర్యాలు ఉండగా చిన్న చిన్నపట్టణాలలోని కళాశాలల విద్యార్థులకు యీసౌకర్యం లేకపోవడం శోచనీయమని యీలోపం వల్ల తెలివైన విద్యార్థులు కేంద్ర ప్రభుత్వ సర్వీసులలో రిక్రూట్ కాలేకపోతునారని, అందుచేత యితర కళాశాలలో ఇంగ్లీషు మీడియంలో విద్యాభోధనకు తగు సౌకర్యాలుకలిగించ వలసి వున్నదని ఆయన అన్నారు.

ఆయన ప్రసంగం కొనసాగిస్తూ యీ మహిళాకళాశాల సాధిస్తున్న ఉన్నత ప్రమాణాలపట్ల హర్షం ప్రకటించారు.

ప్రిన్సిపాల్ శ్రీమతి టి.ఇందిరా లక్ష్మయ్య నివేదిక సమర్పించారు. విద్యార్థిని సంఘం అధ్యక్షురాలు కుమారి కె.తారావిమానస్ స్వాగతం చెప్పారు. ఈ సంఘం ప్రధాన కార్యదర్శి కుమారి కామినీ జైస్వామి నివేదిక సమర్పించగా శ్రీమతి జె. మంగమ్మ బహుమతిప్రదానం చేశారు.

విశాఖ జూనియర్ డాక్టర్ల పికెటింగ్‌లో పోలీసుల జోక్యం

రెచ్చకొట్టే చర్యలను నివారించాలని మేజస్ట్రేట్ కు సమ్మెదార్ల విజ్ఞప్తి

విశాఖపట్నం, మార్చి 20. ఇక్కడ జూనియర్ డాక్టర్ల ప్రతిరోజు జరుపుతున్న విధంగానే నేడు కూడా సివిల్ అసిస్టెంట్ సర్జన్లను, అందరు సివిల్ సర్జన్లను శాంతి యుతంగా పికెటింగ్ జరుపడానికి ప్రయత్నించగా పోలీసులు జోక్యం కలిగించుకొని కొందరు జూనియర్ డాక్టర్లను ఇవతలకు లాగివేశారు. పోలీసులు, జూనియర్ డాక్టర్ల మధ్య దాదాపు ఒక గంటసేపు వాగ్వివాదం జరిగింది.

కార్యాచరణ సంఘ సభ్యులలో ఒక ప్రముఖ సభ్యుని అరెస్టు చేస్తామని పోలీసులు బెదరించారు. దీనికి జూనియర్ డాక్టర్లు తీవ్ర అభ్యంతరం తెలియజేశారు. వారు అసంఖ్యాకంగా కలెక్టొరేట్ వద్దకు నిరసన యాత్రను జరిపి, ఇలాంటి రెచ్చగొట్టే చర్యలనుంచి పోలీసులను ఇకముందు నివారించ వలసిందని కోరుతూ జిల్లా అడిషనల్ మేజిస్ట్రేట్‌కు ఒక మెమొరాండం సమర్పించారు.

పోలీసులు ఆసుపత్రిపై దాడి జరపడాన్ని ప్రతిఘటిస్తూ వారు వినాదాలుచేసి, అరెస్టు చేయబడిన జూనియర్ డాక్టర్లను విడుదల చేయాలని కోరారు. జూనియర్ డాక్టర్ల కార్యాచరణ సంఘం అత్యవసర సమావేశం జరిపిన అనంతరం, పోలీసులు, అధికారంలో వున్నవారిఇలాంటి రెచ్చగొట్టే చర్యల మూలంగా పరిస్థితి విషమించి తీవ్ర పరిణామాలకు దారి తీసి వారి అదుపులో లేకుండా పోగలదనీ, దానికి ప్రభుత్వమే బాధ్యత వహించవలసి వుంటుందనీ విజ్ఞప్తి చేశారు.

డాక్టర్ కె. సూర్యనారాయణమూర్తి, డాక్టర్ ఎస్. సుధాకర గుప్తా నేడు రిలే నిరాహారదీక్ష జరిపారు.

రంగరాయ మెడికల్ కాలేజీ పాలకవర్గం ఏకగ్రీవ ఎన్నిక

గుర్తింపు రద్దు సమస్యపై విద్యార్థుల అండదండలు

కాకినాడ, మార్చి 20: రంగరాయ మెడికల్ కాలేజి ఏర్పాటుచేసి నిర్వహిస్తున్న కాకినాడ వైద్య విద్యా సంఘం, సర్వసభ్య సమావేశం నూతన పాలకవర్గాన్ని ఎన్నుకునేందుకు గత సాయంత్రం గం. 5—30 లకు ప్రారంభంకాగానే, కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యాకులు సమావేశంహాలులో ప్రవేశించి కొన్ని కళాశాల గుర్తింపురద్దు వార్త విషయమై, ఆందోళన ప్రకటించి ప్రిన్సిపాల్, పదవీ విరమణ చేస్తున్న పాలకవర్గం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు తమ సమావేశంలో వెంటనేప్రసంగించాలని పట్టుబట్టి, అప్పుడు సర్వసభ్య సమావేశాన్ని జరుగనీయలేదు. అదేవిధంగా ఆ సమావేశాన్ని రాత్రి గం.9 లకు వాయిదావేసి, పాలకవర్గం అధ్యక్షుడు డాక్టర్ పి.వి.ఎన్.రాజు, ఉపాధ్యక్షుడు డాక్టరు బేతిన వెంకటరాజు, ప్రిన్సిపాల్ డాక్టర్ డి. సుందరరావులు వెళ్ళి విద్యార్థుల సమావేశంలో గుర్తింపు రద్దు సమస్యపై తమ వైఖరిని వివరించగా విద్యార్థులు సంతృప్తి చెంది, పాలకవర్గాన్ని తాము పూర్తిగా బలరచగల మని వాగ్దానం చేసినట్లు తెలియజేయబడింది.

ఆ తరువాత రాత్రి గం. 9 లకు జరిగిన వైద్య, విద్యా సంఘం సర్వసభ్య సమావేశంలో వర్గానికి డాక్టర్ పి.వి.ఎన్. రాజు అధ్యక్షుడుగాను, డాక్టర్ ఏ. పేరిశాస్త్రి ఉపాధ్యక్షుడుగానూ, శ్రీ జి. సోమరాజు కోశాధికారిగాను, డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి రిజిస్ట్రారుగాను ఏకగ్రీవంగా ఎన్నుకోబడ్డారు. డాక్టర్ కె.వి. పి. ఆర్. విశ్వనాధరాజులు పాలకవర్గ సభ్యులుగాను, డాక్టర్ బి. రామ చంద్రరావు, డాక్టర్ ఆర్. నరసింహరాజు వైద్య సంఘ కార్యవర్గ సభ్యులుగానుకూడా ఎన్నుకోబడ్డా ప్రిన్సిపాల్, కళాశాల పాలకవర్గంఎక్స్ అఫీషియో కార్యదర్శిగా వుంటారు.

వాషింగ్టన్, మార్చి 20: అమెరికా విదేశాంగమంత్రి శ్రీ హెన్రీ కీసింగర్ మార్చి 28 న మాస్కోనుంచి తిరుగు ప్రయాణంలో లండన్ ఆగి బ్రిటిష్ విదేశాంగ మంత్రితో చర్చలు జరుపుతారు.





CTC
Garuda

గరుడ
ఛిట్ అండ్ ట్రేడింగ్ కో (ప్రై) లిమిటెడ్
115-డి, మౌబ్రేస్ రోడ్, మదరాసు-600018.
తమ నంద్యాల బ్రాంచిని
21-3-'74 తేదీ ఉదయం 9 గంటలకు ప్రారంభిస్తున్న సందర్భమున విచ్చేయవలసినదిగా మిమ్ము ఆహ్వానిస్తున్నారు.
పూజ : శ్రీ పసుపుల సుబ్బారాయుడు సెట్టి
మాజీ మ్యునిసిపల్ చైర్మన్, నంద్యాల
ప్రారంభకులు : శ్రీ బి. వెంకటరెడ్డి
(ఎం. ఎల్. ఏ. నంద్యాల)
శ్రీ బి. రామభూపాలరెడ్డి
సమితి ప్రెసిడెంటు ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు.

U.P. STATE LOTTERY

RESULT OF THE 35th DRAW HELD AT LUCKNOW ON 17.3.74

17—3—74 తేదీన లక్నోలో జరిగిన 35 వ డ్రా ఫలితం.

మొదటి బహుమతి రు. 1,25,000 ఎక్స్. 173276. — రెండవ బహుమతి రు. 50,000 డబ్ల్యు. 012776
4 మూడవ బహుమతులు ఒక్కొక్కటి రు. 5,000. —డబ్ల్యు. 023417 ఎక్స్. 245860 వై 271105 జడ్ 181011
8 నాలుగవ బహుమతులు ఒక్కొకటి రు. 1,000. — డబ్ల్యు 042655 ఎక్స్ 021663 వై 135466 జడ్ 141943
డబ్ల్యు 064738 ఎక్స్ 182816 వై 143916 జడ్ 169670.
8 అయిదవ బహుమతులు ఒకొక్కటి రు. 500. — డబ్ల్యు 053678 ఎక్స్ 077768 వై 076405 జడ్ 043759
డబ్ల్యు 154986 ఎక్స్ 014510 వై 144774 జడ్ 126361
కన్సొలేషన బహుమతులు ఒక్కొకటి రు. 50 —(చివరిమూడు అంకెలు క్రిందివి అదేసీరీస్‌లో కల అన్ని టిక్కెట్లు)
డబ్ల్యు 298 డబ్ల్యు 857 ఎక్స్ 469 ఎక్స్ 891 వై 074 వై 589 జడ్ 456 జడ్ 633
స్పెషల్ బహుమతులు రు.1,000 — ఎక్స్ 173275 ఎక్స్ 173277. రు. 500 —డబ్ల్యు 12775 డబ్ల్యు 012777

మినీ డ్రాల ఫలితం

28—2—74 వరకు అమ్మిన టిక్కెట్ల ఆధారంగా 4—3—74 తేదీన జరిగిన

మినీ డ్రా ఫలితం

మొదటి బహుమతి రు. 10000 జడ్ 066669
రెండవ బహుమతి రు. 1,000 డబ్ల్యు 233600
ఎక్స్ 253757 వై 206948 జడ్ 067458
మూడవ బహుమతి రు. 500 — డబ్ల్యు 128716,
ఎక్స్ 117329 వై 093793 జడ్ 151139.

4—3—74 వరకు అమ్మిన టిక్కెట్ల ఆధారంగా 12—3—74 న జరిగిన

మినీ డ్రా ఫలితం

మొదటి బహుమతి రు. 10,000 — ఎక్స్ 252159.
రెండవ బహుమతి రు. 1,000 — డబ్ల్యు 034090
ఎక్స్ 156189. వై 224790 జడ్ 258820.
మూడవ బహుమతి రు. 500 — డబ్ల్యు 166970
ఎక్స్ 042071, వై 062219 జడ్ 150972.

Fourth Prize: Rs. 50/-
Series W

023697	043697	053697	063697
083697	103697	123697	133697
143697	163697	173697	183697
193697	203697	213697	223697
233697	273697	283697	293697
023879	043879	053897	063897
083879	123879	133879	143879
173879	183879	193879	203879
213879	223879	233879	273879
283879	293879	006045	026045
086045	166045	176045	186045
196045	216045	236045	246045
266045	296045		

Series X

033316	043316	053316	073316
083316	113316	123316	133316
143316	153316	213316	243316
253316	096426	136426	146426
156426	186426	206426	216426
226426	236426	256426	266426
276426	296426	078636	088636
148636	158636	178636	188636
218636	228636	238636	248636
268636	278636		

Series Y

012086	052086	062086	092086
102086	122086	152086	162086
172086	182086	192086	202086
212086	232086	242086	252086
262086	272086	282086	292086
064502	074502	084502	094502
104502	114502	124502	134502
154502	184502	194502	214502
224502	234502	244502	264502

015244	025244	035244	055244
075244	135244	175244	195244
205244	215244	235244	255244
265244	275244	285244	295244

Series Z

151144	171144	201144	211144
221144	241144	251144	261144
093442	163442	263442	293442
034638	074638	084638	154638
174638	184638	194638	214638
224638	284638	213442	

Special Prize: Rs. 500/-
Z 066668 Z 066670

Fourth Prize: Rs. 50/-
Series W

000398	020398	050398	070398
090398	130398	160398	170398
180398	190398	260398	270398
290398	000636	020636	050636
070636	090636	130636	160636
170636	180636	190636	260636
270636	280636	290636	005813
015813	025813	035813	045813
065813	095813	105813	135813
155813	175813	205813	235813
245813	255813	265813	275813
285813	295813		

Series X

011857	021857	051857	061857
071857	091857	111857	121857
191857	211857	221857	241857
251857	271857	291857	012899
022899	042899	052899	072899
082899	132899	142899	192899
212899	222899	242899	252899

262899	272899	056094	076094
086094	096094	136094	146094
156094	186094	196094	206094
216094	226094	236094	266094
276094	296094		

Series Y

002041	012041	052041	062041
082041	092041	102041	122041
132041	142041	152041	162041
172041	182041	192041	202041
212041	232041	242041	252041
282041	272041	282041	292041
005521	015521	035521	055521
075521	065521	135521	175521
195521	205521	235521	255521
265521	275521	285521	295521
017070	057070	027070	077070
087070	097070	117070	147070
157070	167070	177070	197070
217070	247070	257070	267070
277070	287070	297070	

Series Z

151920	171920	201920	221920
241920	251920	261920	007089
027089	057089	047089	067089
077089	097089	117089	127089
137089	147089	157089	167089
197089	207089	217089	237089
247089	267089	277089	007596
027596	037596	047596	067596
077596	117596	127596	137596
147596	157596	167596	187596
197596	247596	267596	277596

Special Prize: Rs. 500/-
X 252158 X 252160

LIST OF AGENTS WHO ARE ENTITLED TO RECEIVE SPECIAL PRIZES IN 35TH DRAW.

1. M/s. Iqbal Chand Khurana, 3, Khurshid Market, Sadar Bazar, Delhi/47-Mohan Singh Place, Irwin Road, New Delhi. Phone Nos. 511414, 312714. — 3000 Tickets of the Next Draw.
2. M/s Nootan Book Depot, 6-M, Bhagat Singh Market, New Delhi. — 1500 Tickets of the Next Draw.
3. M/s. Avadh Lottery Agency, 30, Hazrat Ganj, Lucknow. Partner: Shri Chaman Lal Arora, Arora Lottery House, 27/28 Mohan Market, Aminabad, Lucknow. Phone No. 26878. — 1500 Tickets of the Next Draw.
4. M/s. V. Kumar, 12-Amar Nath Moola Mal Building, Connaught Place, New Delhi. Phone No. 44505. NDMC Booth, T.C. Building, Opp. Cycle Stand, Connaught Place, New Delhi. Model Kiosks, Opp. PTI Building, Parliament Street, New Delhi. — 1500 Tickets of the Next Draw.
5. Shri Anurik Singh, New India Lottery Agency, Opp. Mehra Cinema, Aminabad, Lucknow. Phone No. 27614. — 1500 Tickets of the Next Draw.
6. Shri K. G. Bhatia, Bhatia Lottery Centre, Charbagh, Lucknow. Phone No. 25764. — 700 Tickets of the Next Draw.

SURENDRA MOHAN, I.A.S.,
DIRECTOR, STATE LOTTERY, U.P.

NOTE: The papers have been instructd to carefully check the numbers before printing, but the U.P. State Lottery will not be itself responsible for any mistake in printing for any reason whatsoever. Winners are advised to check up the numbers finally in the Official Gazette.



మొదటి బహుమతి రు. 1,25,000 — రెండవ బహుమతి రు. 50,000
4 మూడవ బహుమతులు ఒక్కొకటి రు. 5,000
20 నాలుగవ బహుమతులు ఒక్కొకటి రు. 1,000
వేలాదిగా ఆకర్షణీయమైన ఇతర బహుమతులు
ప్రత్యేకాకర్షణ - మినీ డ్రా 4—4—1974 లక్నోలో
(28—3—74 వరకు అమ్మబడిన టిక్కెట్ల ఆధారంగా)
మొదటి బహుమతి (4) ఒక్కొకటి రు. 5,000 (ప్రతిసీరిస్‌లోను ఒకటి
రెండవ బహుమతి (4) ఒక్కొకటి రు. 1,000 (ప్రతిసీరిస్‌లోను ఒకటి
ఇంకా అనేక బహుమతులు. ప్రతి వెయ్యి టిక్కెట్లకు మూడు బహుమతులు గ్యారంటీ.
డ్రా తేదీ: 17—4—1974 — టిక్కెట్టు ధర రు 1/-

సంగ్రహ ప్రకటనలు

కనబడుట లేదు

ఎన్. మోహనరావు 9.2.74 నుండి కనబడుటలేదు. వయస్సు 17 సం. ఎత్తు 5'7" ఎరుపు రంగు.ఎడమ కంటిక్రింద, కుడిభుజము క్రింద పుట్టుమచ్చలు కలవు. అప్పగించినవారికి తగు బహుమానము ఇవ్వబడును. మోహన్, ఇంటికి రాను భయపడవలదు. వెంటనే రమ్ము.

తల్లిదండ్రులు,
యస్. చెంగల్రాయులు,
పి. సరోజమ్మ, టీచర్,
సీతారాంపేట,
ఏర్పేడు పోస్టు,
శ్రీకాళహస్తి తాలూకా.

అమ్మకము

బంగళా అమ్మబడును

గుంటూరుజిల్లా బాపట్ల విజయలక్ష్మీపురంలో 38 సెంట్ల స్థలములో సిమెంటుతో కట్టబడిన బంగళా అమ్మబడును. 45 వేల పైన ధరపెట్టగలవారు ఎం. వి. రామమూర్తి, అడ్వకేటు, గాంధినగరం, విజయవాడకు వ్రాయుండి.

FINANCIAL

భూములు, ఇన్స్యూరెన్సు, షేర్లు, డిబెంచర్, వ్యాపారాలకు, ఫిల్ములు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ పరిశ్రమాభివృద్ధి నిమిత్తము ఇరువది అయిదువేల రూపాయల నుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY, 101, C. P. Tank Road, 1st Flour, Bombay-4

ప్రకటన

పునర్జన్మ

మరో జన్మ వుందా..? అయితే ఈ జీవితం పూర్వకర్మల శిక్షయా? సత్యా సత్యములు ఉచితముగా తెలుసుకొనుటకు—
పి. బి. 1588,
సికింద్రాబాద్. 500003.

4½', 6', 8', 10' లేతు మిషన్లు, డ్రిల్లింగ్, వెల్డింగ్ మిషన్లు,ఆర్కువెల్డింగ్ రాడ్లు, కేబులు సరసమైన ధరలకు లభించును. వివరములకు:
కుమార్ మెషినరీ సేల్స్ (ఇండియా)
సూర్యారావు వెల్డింగ్ షాప్ ఎదుట
బాబూ రాజేంద్రప్రసాద్ రోడ్డు
విజయవాడ—1.

వ్యాపారము

ట్రేడ్‌మార్కులు, పేటెంట్లు, డిజైనులు, కాపీరైటులు, ఆగ్మార్కు, ఫారములు, సొసైటీలు,అసోసియేషనులు, కంపెనీ అగ్రిమెంట్లు, ప్రాంచేషన్స్,రిజిస్ట్రేషన్ ఇబ్బందులకు సంప్రదించండి. BICCONS 8—2—15 మార్కెట్‌వీధి,సికందరాబాద్, ఫోన్:72478

టెండరు నోటీసు

తూ. గో. జిల్లా, కాకినాడ తాలూకా పెదపూడి పంచాయతీఏరియాలోగల కామమ్మ చెరువు త్రవ్వుటకు సీలువేసిన టెండర్లు యీ క్రింద సంతకము చేసిన ఇ.ఒ. గారిచే 5—4—74 వ తేదీ మధ్యాహ్నం 3.00 గంటలవర్కు తీసుకొనబడిఅదేరోజున 3.00 గంటలకు తెరువబడును. టెండరు షరతులు, ఇతర వివరములుఆఫీసునుండి తెలుసుకోవచ్చును. పని విలువ రు. 10,000 — టెండరు ధరావత్తు రు. 500 —

(సం.) రేలంగి వీరభద్రరావు,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

డెయిరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్

వేలం నోటీసు

సర్వీసింగ్‌కు పిలువని 256 నెంబర్ల టైర్లు అమ్మకానికి మిల్కుపౌడర్ ఫ్యాక్టరీ విజయవాడలో 30—3—1974 తేదీ మధ్యాహ్నం 3—30 గంటలకు బహిరంగ వేలం జరుగును. పాడదలచిన వారు పాటలో పాల్గొనడానికిముందు రు. 1,000— డిపాజిట్ చెయ్యవలెను. నెగ్గని పాటదారులకు ఈ సొమ్ము వాపసుచెయ్యబడుతుంది.

జనరల్ మేనేజరు,
మిల్కుపౌడర్ ఫ్యాక్టరీ విజయవాడ.

ఆగ్నేయ రైల్వే

లోకల్ మరియు ఫారిన్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ టిక్కెట్టు బుక్కు వగైరా గల్లంతు.

లోకల్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ టికెట్ బుక్ నెం. 117550 నుంచి 99 (117565నుంచి 99 వరకు వాడలేదు) మరియు ఫారిన్ ఎక్స్‌ప్రెస్ ఫేర్ టికెట్‌బుక్ నెం. 325950 నుంచి 99(325954 నుంచి 99 వరకు వాడలేదు) మనీ రసీదు పుస్తకం నెం. 995700 నుంచి 49 (995746 నుంచి 99 వరకు వాడలేదు) మరియు హాండింగ్ఓవర్ మెమోబుక్‌నెం.435450 నుంచి 99 (435458 నుంచి 99 వరకు వాడలేదు) వాల్తేరులోని తన ఇంటినుండి 28—1—1974 న పోయినవని టిటిఇ. (సి) టిటిలాఫర్ తెలియజేస్తున్నారు.

వీటి దుర్వినియోగానికి అవకాశమివ్వకుండా జాగ్రత్తగాగమనిస్తూ,ఆవి తమ కంట పడితే దగ్గరలోని రైల్వే స్టేషన్ మాస్టర్‌కు తెలుపవలసినదిగా ప్రజలు కోరబడుతున్నారు.

డివిజనల్ సూపరింటెండెంట్,
(కమర్షియల్) వాల్తేరు.

ఆంధ్రప్రభ
సచిత్ర వార పత్రిక
చదవండి.

సాధారణ విద్యా డైరెక్టరేట్ వికేంద్రీకరణ

హైదరాబాద్ సదస్సు సిఫారు

హైదరాబాద్, మార్చి 20 సాధారణ విద్యా డైరెక్టరేట్‌ను వికేంద్రీకరించి ప్రాథమిక మాధ్యమిక, ఉన్నత విద్యా డైరెక్టరేట్‌లను విడివిడిగా ఏర్పాటు చేయాలని ఆదివారం నాడు ఇక్కడ సమావేశమైన విద్యా వ్యవహారాల రాష్ట్రస్థాయి సదస్సు సిఫార్సు చేసింది.

ఈ సదస్సు విద్యారంగం అభివృద్ధికై చేసిన సిఫార్సుల వివరాలను విద్యామంత్రి శ్రీ ఎం. వి.కృష్ణారావు నిన్న ఇక్కడ విలేఖరులకు విడుదల చేశారు.

పైన పేర్కొన్న డైరెక్టరేట్‌లలో విద్యారంగం ప్రణాళికా రచనకు పరిశోధనలకు, నూతన అంశాల ప్రతిపాదనలకు ఒక ప్రత్యేక విభాగం ఉండాలని యీ సదస్సు సిఫార్సు చేసింది.

తాలూకాకు ఒక ఉన్నత పాఠశాల

రాష్ట్రంలోని ప్రతి తాలూకా ప్రధాన కేంద్రంలోనూ, ఒక బాలికోన్నత పాటశాలను నెలకొల్పాలని సదస్సు పేర్కొన్నది.

పాటశాలల అభివృద్ధి కార్యక్రమాల పరిశీలనకు, ముఖ్యమంత్రి అధ్యక్షతన ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించాలని, కోఠారి కమిషన్ సిఫార్సులను అమలు జరపాలని యీ సదస్సు కోరింది.

వరంగల్లు, గుంటూరు, అనంతపురంలో పోస్టు గ్రాడ్యుయేట్ కేంద్రాలను అనుబంధ విశ్వవిద్యాలయాలుగా అప్‌గ్రేడ్ చేయాలని యీ సదస్సు సిఫార్సు చేసింది.

ఆంధ్ర ఫిలిం ఛాంబర్ నూతన కార్యవర్గం

విజయవాడ, మార్చి 20: ఆంధ్ర ఫిలిం ఛాంబర్ ఆఫ్ కామర్స్‌కు 1973—74 సంవత్సరానికి ఈ దిగువ నూతన కార్యవర్గం ఎన్నికయింది.

శ్రీయుతులు బి. శివరామకృష్ణయ్య: అధ్యక్షులు, పి. చంద్రశేఖరరావు, జి. కావు రాజు: ఉపాధ్యక్షులు, కె. అప్పారావు: కార్యదర్శి., డి. సత్యనారాయణ: కోశాధికారి. కార్యవర్గ సభ్యులు (పంపిణీదారుల గ్రూపు నుండి శ్రీయుతులు వి. కృష్ణప్రసాద్, ఎం. సీతారామారావు, కె.వి. కృష్ణారెడ్డి, ఎస్. రామచంద్రన్, కె. నారాయణరావు., జి.వి. కృష్ణారావు, ఎగ్జిబిటరుల గ్రూపు నుండి శ్రీయుతులు ఆర్. జి.వి. ప్రసాద్, కె. వెంకటేశ్వరరావు, హెచ్.వి. ఎస్. ఎస్. జె. మల్లీశ్వరరావు, సి. ఎస్. శ్రీనివాసరావు, కె. విజయకుమార్., ఎం. పులిరాజు, కొత్తగా ఎన్నికైన కార్యవర్గం శ్రీయుతులు పి. పుల్లయ్య, డి. వి. ఎస్. రాజు, పి. ఎస్. రామకృష్ణారావులను విద్యాతల గ్రూపునుండి కో ఆప్టు చేసుకున్నది.

నరసీపట్నంలో మహిళల స్వయం ఉపాధి పథకాలు

విశాఖపట్నం, మార్చి 20. విశాఖజిల్లా నరసీపట్నంలో రు. 5000 లు స్టేట్‌బ్యాంకు ఆర్థిక సహాయంతో మహిళలకు రెండు స్వయం ఉపాధి పథకాలు ప్రారంభమైనవి. ఈ పథకాన్ననుసరించి ఇద్దరు విద్యావంతులైన నిరుద్యోగ మహిళలు వేడువాడ, నరసీపట్నంలలో 'శేకిన్ కార్నర్' ను ప్రారంభించారు. ఇక్కడ మహిళలకు అవసరమైన ఫ్యాన్సీ తదితర వస్తువులు లభిస్తాయి. ఈ దుకాణాలు అధికంగా మహిళా వినియోగదారులను ఆకర్షిస్తూ, అమ్మకాలు ప్రోత్సాహకరంగా వున్నట్లు తెలియజేయబడింది.

హైదరాబాద్‌లో జూనియర్ డాక్టర్ల అరెస్టు: విడుదల

హైదరాబాదు, మార్చి 20: నేటిపుదయం యిక్కడ జూనియర్ డాక్టర్లను సిటీ పోలీసులు నిర్బంధంలోకి తీసుకొని, తర్వాత జామీనుపై విడుదలచేశారు. అరెస్టయినవారిలో మెడికల్ సర్వీసెస్ సంస్థ పోస్టు గ్రాడ్యుయేట్ అసోసియేషన్ కార్యదర్శి శ్రీ కె. రంగారావు కూడా వున్నారు.

తమ సమ్మె కార్యక్రమాన్ని సమీక్షించిన పిమ్మట జూనియర్ డాక్టర్లు వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరేట్‌కు వెళ్లి డైరెక్టర్ శ్రీ ఎన్. వి. ఆర్. స్వామి ఆఫీసు గదిలోకి బలప్రయోగంతో వెళ్లారు. లోపల ఫర్నిచర్‌ను వారు ధ్వంసంచేశారని, కొంతమంది సిబ్బందిని బయటకులాగినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా తెలిసింది. శ్రీ స్వామి గదిలోకి వెళ్లినప్పుడు ఆయన అక్కడ లేకపోవడంతో వారు మరీ రెచ్చిపోయి నినాదాలు చేశారు.

ఫర్నిచర్‌ను ధ్వంసం చేయలేదని, రెండు ఫ్లవర్ వేజులను మాత్రం ధ్వంసం చేసినట్లు డాక్టర్ల ప్రతినిధి చెప్పారు. ఇలా వుండగా ముగ్గురుజూనియర్ డాక్టర్ల నిరవధిక నిరాహార దీక్ష నేడు మూడవరోజులో ప్రవేశించింది.

హైదరాబాద్ హోమ్ సైన్స్ కాలేజి దినోత్సవం

హైదరాబాద్ మార్చి 20: హోటల్ వ్యాపార నిర్వహణకు దోహదం చేసే హోమ్ సైన్స్ కోర్సును మహిళలతో బాటు యువకులు కూడా అభ్యసించాలని, పౌరవిమానయానశాఖమంత్రి డాక్టర్ సరోజినీమహిషి యిక్కడ ఉద్బోధించారు.

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి అనుబంధమైన హోమ్ సైన్స్ కాలేజిదినోత్సవంలో ఆమె ప్రధాన అతిధిగా పాల్గొన్నారు.

ఉత్తరాది రాష్ట్రాలలో కన్న దక్షిణాది రాష్ట్రాలలో హోమ్ సైన్స్‌పట్ల ఎక్కువ ఆసక్తి కనపరుస్తున్నందుకు ఆమె హర్షం ప్రకటించారు.

వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. ఆర్. పాయ్ యీ కార్యక్రమానికి అధ్యక్షతవహించారు. మహిళా సంక్షేమశాఖ మంత్రి శ్రీమతి ఎం. లక్ష్మీదేవి బహుమతిప్రదానం చేశారు.

హోమ్‌సైన్స్ శాఖాధిపతి శ్రీమతి దుర్గా దేవాల్కర్ స్వాగతం చెప్పారు. కాలేజీ ప్రిన్సిపాల్ కుమారి టి. సి. కమల నివేదిక సమర్పించారు.

ఖమ్మంజిల్లాలో ముగ్గురు ఉగ్రవాదుల అరెస్టు

హైదరాబాదు, మార్చి 20 : ఖమ్మం జిల్లా, బూర్గంపాడ్ తాలూకాలోని రేగులగూడెం సమీపంలో ముత్తన్నదళానికి చెందిన ముగ్గురు ఉగ్రవాదులను పోలీసులు నిన్న అరెస్టుచేసి రెండు తుపాకులను, మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు.

రేడియో

శక 1815 చైత్ర 1
శుక్రవారం మార్చి 21

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉ:6—00 వందేమాతరం, 6—04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7—04 కార్యక్రమ వివరణ, 7—25 చిత్రసీమ, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 టి.హొదయ్య, వి.దొరైస్వామి అయ్యంగార్ వయొలిన్, వీణా యుగళం, మధ్యాహ్నం 12—05 సంగీత సుధ, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 సంగీత సుధ, 1—30 తరుణిమండలి, సాయంత్రం 5—30 విజయవాడ వతె, 6—05 ప్రాంతీయవార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 7—15 గ్రామస్థుల రేడియో గోష్ఠి, 7—45 చిత్రసీమ, 8—30 లలిత సంగీతం, 8—45 మధుర స్మృతులు, 9—15 చిత్రసీమ, 9—45 ఎస్.సి.సత్యనారాయణ, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 457.1 మీ

ఉదయం 6—00 వందేమాతరం,శుభోదయం, ప్రసంగవిశేషాలు, 6—05 భక్తి రంజని, 6—55 వాద్యబృందం, 7—25 సుబద్దసంగీత్, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 హైదరాబాద్‌వతె, మధ్యాహ్నం: 11—45 చిత్రతరంగిణి, 12—05 సుందరంపల్లి సూర్య నారాయణ మూర్తి క్లారినెట్, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి, 1—30 తరుణిమండలి, 2—10 చిత్రతరంగిణి, సాయంత్రం 5—30 సుందరపల్లి సూర్యనారాయణ మూర్తి, క్లారినెట్, 6—05 ప్రాంతీయవార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 7—45 యువవాణి, 8—15 ఉభయ కుశలోపరి 8—30 యువవాణి, 9—15 చిత్రతరంగిణి, 9—45 హైదరాబాద్‌వతె, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 5—55 వందేమాతరం, మంగళనాదం, 7—25 [illegible], 7—45 టి.ఆర్.గణపతి, చిత్తూర్ జి.వెంకటేశన్ వేణువు యుగళం, 9—04 చిత్రగానం, మధ్యాహ్నం 12—04 కె.శాంతి, 12—50 సంగీతమంజరి, 1—30 వెంగల్పట్టు ఎస్. వి.నటరాజసుందరం నాదస్వరం, 2—30 అల్లగాసం ఎస్.రామచంద్రన్, 3—04 కె. శాంతి, సాయంత్రం 50—4 వెంగల్పట్టు ఎన్.వి.నటరాజసుందరం నాదస్వరం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—55 [illegible], టి.ఆర్.మహాలింగం, 9—15 [illegible], వోలేటి వెంకటేశ్వర్లు 10—30 హిందూస్థానీ సంగీతం, 11—04 ప్రసారసమాప్తి.

మద్రాసు - బి 211 3 మీ

ఉదయం 6—55 వందేమాతరం, మంగళధ్వని 7—05 తె.వా., 7—15 మద్రాస్ ఎ.వతె, 7—45 మహిషాసురమర్దిని శెంగాలిపురం అనంతరామ దీక్షితార్, మధ్యాహ్నం: 12—30 తె.వా., సాయంత్రము: 7—05 తె.వా., 8—15 అల్లగామంరామచంద్రన్, 11—00 ప్రసారసమాప్తి.

చిత్తూరుజిల్లా పంట చేలకు విద్యుచ్ఛక్తి సరఫరా

తిరుపతి, మార్చి 18 : ఈ ప్రాంతంలో ప్రస్తుతం చేలలో వున్న పంటలకు ప్రతిరోజు ఆరు గంటల వంతున విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిర్ణయించారని, హైదరాబాదులో ముఖ్యమంత్రిని కలుసుకున్న రైతుల ప్రతినిధివర్గం నాయకుడు చిత్తూరు జిల్లా కాంగ్రెసు నాయకుడు శ్రీ ఆర్. వాడమునిరెడ్డి నిన్నయిక్కడ తెలియచేశారు.

ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు వెల్లడిస్తూ ప్రస్తుతం పొలాలలోని పంటల కోతలు జరిగే వరకు ఇంకా అధికగంటల విద్యుచ్ఛక్తి సరఫరా చేయాలని ఆయన అన్నారు.

"ఇందిర ప్రభుత్వం ఉన్నంతకాలం అశాంతి, అలజడి తప్పవు"

శ్రీ మురార్జీదేశాయ్ విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 20: దేశంలోని ప్రస్తుతం అల్లకల్లోలంగా వున్న పరిస్థితి మెరుగు పడాలంటే కేంద్రంలో ప్రభుత్వం సిద్దెసుండదిగాలని, ఇందిర ప్రభుత్వం వున్నంత కాలం దేశంలో అశాంతి, అలజడి తప్పదని పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ మురార్జీ దేశాయ్ నేడు అన్నారు.

ఉభయ కాంగ్రెస్‌లు విలీనం కప్పి వెలువడుతున్న వదంతులను ఖండిస్తూ శ్రీ దేశాయ్ తమిళనాడు, పుదుచ్చేరిలలో ఉభయ కాంగ్రెస్‌లు అవగాహనకు రావడంవల్ల యు. పి. లో ప్రవహాదకర ఫలితాలువచ్చాయని, ఆరాష్ట్రంలో ఈ ప్రయోగం విఫలమై నదనిఆయన అన్నారు. ఈ ప్రయోగాన్ని ఇతర రాష్ట్రాలకు విస్తరించడం జరగదని ఆయన పత్రికా విలేఖరులతో అన్నారు.

ఢిల్లీలోని తన నివాస భవనానికి వచ్చినపుడు శ్రీ మురార్జీ దేశాయ్‌కి సాంప్రదాయ పద్ధతిలో ఆరతితో స్వాగతం చెప్పారు. పాత కాంగ్రెస్ ఎం. పి. లు, వర్కింగ్ కమిటీ సభ్యులు స్వాగతం చెప్పారు.

వర్కింగ్ కమిటీ చర్చల పర్యవసానం ఏమిటని ప్రశ్నించగా శ్రీ దేశాయ్ శ్రీ కామరాజు కలుసుకొన్నప్పుడు కాంగ్రెస్ సహకారం విషయమై మాట్లాడుతానని అన్నారు. తమిళనాడులో కాంగ్రెస్‌తో అవగాహనవల్ల యు. పి. లో కలిగిన దుష్ప్రభావం గూర్చి కూడా తాను ఆయనతో చర్చిస్తానని చెప్పారు.

బీహార్‌కు తాను వెళ్లనని శ్రీ దేశాయ్ స్పష్టం చేశారు. "గుజరాత్ నా స్వంత రాష్ట్రం గనుక అక్కడికి వెళ్లాను. అక్కడ నేను 20 ఏళ్ళు గడిపాను" అని ఆయన అన్నారు. దేశంలో పరిస్థితుల్ని బాగుచేయడానికి గుజరాత్ ఆందోళనవంటి పరిష్కారం ఇస్తారా అని అడుగగా, మిగతా రాష్ట్రాలు అలా చేస్తే తాను సంతోషిస్తానని, అవినీతితో పతనమైన ప్రభుత్వంపట్ల ప్రజలు ప్రతిఘటన ఇవ్వాలని నా కాంక్ష, ప్రజలే అంతిమ న్యాయస్థానం అని ఆయన అన్నారు.

గుజరాత్‌లో ఎప్పుడు ఎన్నికలు జరుగుతాయని అడుగగా, త్వరలో ఎన్నికలు జరగాలని తాను అభిప్రాయపడుతున్నట్లు శ్రీ దేశాయ్ చెప్పారు.

మృతి

రాజమండ్రి, మార్చి 20: రాజమండ్రి రోటరీక్లబ్ మాజీ అధ్యక్షుడు డాక్టర్ ఎన్. ఎస్. ప్రకాశరావు (70) మార్చి 16 వ తేదీన రాజమండ్రిలో మృతి చెందారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. శ్రీ ప్రకాశరావు ఆనరరీ సర్జన్‌గా పనిచేశారు.

రాజమండ్రి ప్రభుత్వ కళాశాలలో ఫిజికల్ ఎడ్యుకేషన్ శాఖ హెడ్‌మాస్టర్‌గా పనిచేసి, రిటైరు అయిన శ్రీ బల్లవు రాజగోపాలుడు (80) మార్చి 18 వ తేదీన రాజమండ్రిలో మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, అయిదుగురు కుమార్తెలు ఉన్నారు. శ్రీ రాజగోపాలుడు గాంధీ ప్రజ్ఞానగర్ పంచాయితీలో సభ్యుడు కూడా.

ఆటో మొబైల్ పరిశ్రమ ఎదుర్కొంటున్న ఇంధనం సంక్షోభం

కేంద్రం సహాయం చేయగలదని మంత్రి శ్రీ పాయ్ హామీ

న్యూఢిల్లీ, మార్చి 19 : ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమలకు చెందిన ఉత్పత్తిదారులు ధరల అదుపుకు చర్యలు తీసుకోవాలని భారీ పరిశ్రమల మంత్రి శ్రీ టి. ఎ. పాయ్ విజ్ఞప్తి చేశారు. వాహనాలపై చట్టబద్ధమైన కంట్రోలు ఉన్నది కాని, అనుబంధ పరిశ్రమల ఉత్పత్తులపై కంట్రోలు లేదని, ఆయన అన్నారు.

ఆటోమొబైల్ అనుబంధ పరిశ్రమల అభివృద్ధి మండలి సమావేశంలో మాట్లాడుతూ శ్రీ పాయ్ ఇంధనం, రసాయనిక నిర్మాణం మార్పు చేసి, ఇంజన్ సిస్టంలను మెరుగు పరచి విదేశాలలోనివారు ఎలా ఇంధనం సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నారో దర్యాప్తు చేయాలని ఆయన కోరారు. ఈ మార్గంలో పరిశోధనకు అభివృద్ధికి, పరిశ్రమకు ప్రభుత్వం సహాయం చేయగలదని శ్రీ పాయ్ అన్నారు. వాహనాల ఉత్పత్తిలో ప్రాధాన్యతలను మార్పు చేయాలని, బస్సులు, స్కూటర్లు, ఆటో సైకిళ్ళు వంటి వాణిజ వాహనాల ఉత్పత్తి పెంచాలని శ్రీ పాయ్ అన్నారు.

మౌలిక పరికరాల ఉత్పత్తిదారుల ప్రతినిధులు, అనుబంధ పరిశ్రమల ఉత్పత్తిదారుల ప్రతినిధులు అభివృద్ధి మండలిలో వున్నప్పటికీ ప్రధాన అనుబంధ పరిశ్రమల ఉత్పత్తిదారులకు వాహనాలఉత్పత్తిదారులమధ్య ఉమ్మడి ఉత్పత్తి పథకాన్ని ఈ మండలి రూపొందించలేకపోయిందని ఆయన అన్నారు. ఈ మండలి అనేక పనులను నిర్వర్తించ వలసి ఉన్నదని శ్రీపాయ్ చెప్పారు. 5వ ప్రణాళికా లక్ష్యాలకు సంబంధించి ఒక ఉత్పత్తి పథకాన్ని ఈ మండలి ముఖ్యంగా రూపొందించవలసి ఉన్నది. 1974—75 కు కేటగిరి వారిగా ఉత్పత్తుల సరళి, కొన్ని లక్ష్యాల్ని మండలి ప్రభుత్వానికి అందచేయాలని శ్రీ పాయ్ అన్నారు.

శ్రీలంకకు ఇండియా ఆహార సహాయం

కొలంబో, మార్చి 20: శ్రీలంక ప్రస్తుతం ఎదుర్కొంటున్న ఆహారసమస్య పరిష్కారంలో దోహదం చేసే నిమిత్తం 10 వేల టన్నుల బియ్యాన్ని ఎగుమతి చేయడానికి ఇండియా అంగీకరించినదని, అధికార వర్గాలవారు నిన్న యిక్కడ ప్రకటించారు.

శ్రీలంక ఉప ప్రధాని శ్రీ మైత్రిపాల సేనానాయకేగారితోవారం ఢిల్లీలో జరిపిన చర్చల అనంతరం ఇండియా ఆ బియ్యం ఎగుమతి చేయడానికి అంగీకరించింది. ఇండియా నుండి బియ్యం తీసుకురావడానికై శ్రీలంక ఒక నౌకను సిద్ధం చేసింది.

దేశంలో ఉక్కు ఫ్యాక్టరీలవద్ద పేరుకొనిపోతున్న ఉక్కునిల్వలు

సమస్య పరిష్కారానికై యాజమాన్యం, కార్మిక సంఘాల ప్రతినిధుల చర్చలు

ఢిల్లీ, మార్చి 20 : వారంరోజుల క్రితం ఉక్కు ఫ్యాక్టరీలవద్ద పేరుకొనిపోయినవిమాత్రం 3 లక్షల టన్నుల ఉక్కు నిల్వలు ఇంకా తగ్గలేదు. తగ్గకపోగా ఇప్పుడు ఈనిల్వలు 3.80 లక్షల టన్నుల మేరకు పెరిగినట్లు వెల్లడయింది. ఈ ఉక్కు నిల్వల విలువ సుమారు రు. 100 కోట్ల మేరకు వుంటుంది.

పరిస్థితిని గురించి సమీక్షించి వచ్చే సంవత్సరాంతానికి ఉత్పత్తి లక్ష్యాలను నిర్ణయించే నిమిత్తం భిలాయ్, రూర్కెలా తాతా ఐరన్ కంపెనీ బొకారో ఇండియన్ ఐరన్ కంపెనీలతోసహా యాజమాన్యాల ప్రతినిధులు ఎ. ఐ. టి. యు. సి., ఐ. ఎన్. టి. యు. సి. హెచ్. ఎమ్. ఎస్. వంటి కేంద్ర ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులతో ఏర్పాటైన సంయుక్త సంప్రతింపుల సంఘం నేడు సమావేశమయింది.

ఉత్పత్తి లక్ష్యాలకు సంబంధించి ఇప్పటికే కొన్ని చర్చలు జరిగాయి.

ఉక్కు ఉత్పత్తిని హెచ్చించడంతో తోడ్పడవలసిందిగా కార్మికులకు కార్మిక సంఘాలకు కేంద్ర ఉక్కు, గనుల మంత్రి శ్రీ కె. డి. మాలవీయా విజ్ఞప్తి చేశారు. ఉక్కు, బొగ్గు ఉత్పత్తితోను రైల్వేల నిర్వహణతోను నిమగ్నమైన కార్మికులకు తగినంతగాఆహారధాన్యాలు వీరు వైద్య సహాయం లభించేటట్లు చేయవలసిన ఆవశ్యకత గురించి ఆయన ఉద్ఘాటించారు.

భారత ఉక్కు వ్యవహారాల సంస్థ ఛైర్మన్ శ్రీ ఎస్. ఎ. వదూద్‌ఖాన్ తొలుత సభ్యులకు స్వాగతం చెబుతూ ఫ్యాక్టరీ స్థాయిలో జరిగిన చర్చల సరళిని వివరించారు.

ఉత్పత్తి లక్ష్యాలను గురించి వేరు ప్రముఖంగా చర్చించడం జరిగింది. ఆచరణ సాధ్యం కాని లక్ష్యాలను నిర్ణయించడంవల్ల ప్రయోజనం శూన్యమన్న అభిప్రాయాన్ని దాదాపు అందరూ వ్యక్తం చేయడం జరిగింది.

ప. గో. జిల్లా జూనియర్ కాలేజి, హైస్కూలు అధ్యాపకుల సంఘం

ఏలూరు, మార్చి 19: పశ్చిమ గోదావరి జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ, హైస్కూలు అధ్యాపకులఆసోసియేషను మొన్న శ్రీ వి. వెంకటశాస్త్రి, శ్రీ టి. పేర్రాజులు వరుసగా అధ్యక్ష, కార్యదర్శులుగా ఏర్పడింది. హైస్కూలు సిబ్బందిని రాష్ట్ర సర్వీసులోకి విలీనం చేయవలసిందిగా కోరారు.

హతుని మృతదేహం గుర్తింపు

హైదరాబాద్, మార్చి 20 : జూబిలీహిల్స్ ప్రాంతంలో గత శనివారంనాడు పోలీసులు కనుగొన్న యువకుని మొండెం నాంపల్లిలోని ప్రగతి విద్యాలయానికి చెందిన బి. కాం విద్యార్థి శ్రీ వినోద్‌కుమార్ దని గుర్తించారు. ఈ మృతదేహాన్ని డిటెక్టివ్ సబ్ ఇన్స్పెక్టరు శ్రీ అశోక్‌కుమార్, మృతునిసోదరుడు; తండ్రి నేటి ఉదయం గుర్తించారు. దుస్తులు, జోళ్లను బట్టి మృతదేహాన్ని గుర్తించారు. శ్రీ వినోదకుమార్ మార్చి 5 నుండి ఇంట్లో కనుపించడం లేదని తమకు ఫిర్యాదులు వచ్చినవని పోలీసులు తెలిపారు. తొలిసారిగా ఈ మృతదేహాన్ని ఒక ఇండివాడు చూసి పోలీసులకు తెలిపాడు. ఒక గుహలో నుండి ఈ శవాన్ని కొన్ని కుక్కలు కొంత భాగం తినివేసి మిగతా భాగాన్ని రోడ్డు మీదకు లాక్కుని వచ్చాయి. ఈ గుహలో దుస్తులు, ఒక 5 రూ. నోటు ఒక కత్తి, దోమల బెడద నివారణ మందు కనుపించాయి.

జగ్గయ్యపేటనుండి ఇండిపెండెంట్‌గా శ్రీ కోటేశ్వరరావుపోటీ

షెడ్యూలు, గిరిజన అభ్యర్థి

విజయవాడ, మార్చి 20 : జగ్గయ్యపేట నియోజకవర్గం ఉప ఎన్నికలో షెడ్యూలు, గిరిజన తరగతులకు శ్రీ సాద్న కోటేశ్వరరావు పోటీ చేస్తున్నట్లు తెలుస్తున్నది. కృష్ణాజిల్లాలోని షెడ్యూల్డు తరగతులు, హరిజనులు, వెనుకబడిన తరగతులవారి అండదండలు వీరికి లభించవచ్చు.

శ్రీ కోటేశ్వరరావు జగ్గయ్యపేట ప్రాంతం వ్యక్తి. 1962 జనరల్ ఎన్నికలలో రిజర్వుడు నియోజకవర్గ మయిన జగ్గయ్యపేట నుండి పోటీచేసి కొద్ది ఓట్ల తేడాతో శ్రీ కోటేశ్వరరావు ఓడిపోయారు. శ్రీ కోటేశ్వరరావు అనేక పత్రికలలో పనిచేసిన ప్రముఖపాత్రికేయుడు, గ్రంథకర్త.

హైదరాబాద్, మార్చి 20 : రాష్ట్రంలో ఈ సంవత్సరం 32,58,300 హెక్టేర్లలో బియ్యం పండించబడుతున్నది. గత సంవత్సరం 29,28,100 హెక్టేర్లలో మాత్రమే ఈ పంట సాగుచేశారు.

నిజము! ఉచితము

తెలపచ్చలు

ఎన్నిరకాల మందులను వాడినను పోని తెల్లమచ్చలు "BOMRAJT" మందు అంటుటి రోజులలో మాయమగును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయుండి.

PREM TRADING CO. (S.N.), P.O. Katri Sarai (GAYA).



అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్

5¾% అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ బాండ్స్ జారీ - 1986 : (Issue) (ఆరవ సిరీస్-అదే ధరకు (at par)

కార్పొరేషన్ రు. 10 కోట్ల విలువ మేరకు బాండ్లు జారీచేస్తుంది. బాండ్లకు సాలుకు 5¾ వంతున వడ్డీ యివ్వబడుతుంది. వడ్డీ అర్థ సంవత్సరానికి ఒకసారి—ప్రతి ఏడూ మార్చి 28న, సెప్టెంబర్ 28న చెల్లించబడుతుంది. బాండ్ల తాకాకు అసలు,వడ్డీ చెల్లించడానికి 1963 సం. రపు అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ యాక్టు సెక్షన్ 20 (1) (ఎ) క్రింద కేంద్ర ప్రభుత్వంచే గ్యారంటీ చెయ్యబడింది.

బాండ్లు 1882 సం. రపు ఇండియన్ ట్రస్ట్ చట్టంక్రింద ట్రస్ట్ సెక్యూరిటీలుగాను 1938 సం. రపు ఇన్సూరెన్స్ యాక్టు క్రిందను 1949 సం. రపు బ్యాంకింగ్ రెగ్యులేషన్స్ చట్టంక్రిందను పూర్తి సెక్యూరిటీలుగాను వుండగలవు. ఈ బాండ్లు జారీచేయుట 1969 సం. రపు అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ (ఇష్యూ అండ్ మేనేజిమెంట్ ఆఫ్ బాండ్స్) రెగ్యులేషన్స్‌కు లోబడి వుండును. ఈ ఇష్యూకు చందాలు ప్రత్యేకంగా స్టేట్ కో-ఆపరేటివ్ బ్యాంకులు, సెంట్రల్ కో-ఆపరేటివ్ బ్యాంకులు ఇతర కో-ఆపరేటివ్ బ్యాంకులు, కో-ఆపరేటివ్ లాండ్ మార్టిగేజి బ్యాంకులనుంచి మాత్రమే స్వీకరించబడును. కో ఆపరేటివ్ బ్యాంకులనుంచి ఇతరసంస్థలనుంచిదరఖాస్తులు స్వీకరించబడవు. దరఖాస్తు చేసే ప్రతి రు. 100 బాండ్ ఇష్యూధర రు. 100. చందాలు 28.3.74 నుంచి 30.3.1974 వరకు రెండురోజులు మాత్రమే స్వీకరించబడును. చందాలు ఈలోపుగానే పూర్తిగా చేయబడితే ఇంకా ముందుగానే ముగించబడును. బాండ్లకు దరఖాస్తులు రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా, బొంబాయి, కలకత్తా, మద్రాసు, న్యూఢిల్లీ, బెంగుళూరు, హైదరాబాద్, పాట్నా, అహమ్మదాబాద్, కాన్పూర్ ఆఫీసులలోను ఈ కేంద్రాలలోని అగ్రికల్చరల్ రీఫైనాన్స్ కార్పొరేషన్ ఆఫీసులలోను లభించే ఫారాలలో స్వీకరించబడును.

ఇది కేవలం ప్రకటన మాత్రమే. ప్రాస్పెక్టస్ కాపీలు రిజర్వు బ్యాంక్ ఆఫీసులు దేనిలోనైనా లేక పై కార్పొరేషన్‌లో అభ్యర్థనపై లభించగలవు.

బొంబాయి. ఎం. ఎ. చిదంబరం, మేనేజింగ్ డైరెక్టర్.

రింగెక్స్

తెల్లని ఆయింట్‌మెంట్

తామర, ఎగ్జిమా, గజ్జి మీద అమోఘంగా పనిచేస్తుంది.

ది జోన్ కెమికల్ కో.

నెల్కో

టాటావారి ఉత్పత్తి

వెల రూ. 275/-

రూ. 305/-

3 బ్యాండ్ల నెల్కో ఎలెక్ట్రా

CU-867-Tel.

దేవి ఎలక్ట్రానిక్స్
స్టేషన్ రోడ్
ఏలూరు

నవాజ్ ఎలక్ట్రానిక్స్
ట్రంకురోడ్
ఒంగోలు

వాణి రేడియో హౌం
మెయిన్‌రోడ్,
అనకాపల్లి

ఎంపైర్ స్టోర్సు
25—8—272, మెయిన్‌రోడ్,
విశాఖపట్టణం.

లాక్స్ అండ్ లాక్స్
సైకిల్ మార్టు
25—8—95, మెయిన్‌రోడ్,
విశాఖపట్టణం.

డి బ్రాస్
మెయిన్‌రోడ్
విజయనగరం—1.



డిస్ట్రిబ్యూటర్ : బెల్లె ఎంటర్‌ప్రైజెస్, 141. దురాభవన్, రాష్ట్రపతిరోడ్. సికింద్రాబాద్

చేతోడుగావుండే సహాయకారులు.

- ఖచ్చితంగా పనిచేసే విధంగా తయారయినవి.
- మేలు రకాల ఉక్కుతో చేసినవి.
- బాగా మన్నిక వుండేటట్టు తయారయినవి.
- నాణ్యతకోసం బాగా పరీక్షించబడ్డవి.

GEDORE

గెడోర్ చేతిపనిముట్లు

నాణ్యతలో అసమానమైనవి, రకాలలో అసమానమైనవి.

గెడోర్ టూల్స్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
151, గోల్ఫ్ లింక్స్,
న్యూ ఢిల్లీ-110003

పశ్చిమ, దక్షిణ మరియు ఉత్తర భారత దేశానికి అమ్మకం ఏజెంట్లు:
ఝూలానీ అండ్ కంపెనీ
68, కమర్షియల్ చేంబర్స్,
మజిద్ బందర్ రోడ్,
బొంబాయి-400009
కలకత్తాలో కూడా.

G.T-3229 TEL

ఇంటింటికీ ఒక సందేశం!
కుటుంబమంతటికీ వినోదం!
సుమధుర సంగీతం!
సున్నితమైన హాస్యం!
అందరి అభిరుచుల సమ్మేళనం...

3 వ వారం

భరణి కంబైన్స్

అమ్మాయిపెళ్ళి

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: పద్మశ్రీ భానుమతీ రామకృష్ణ

సంగీతం: భానుమతీ రామకృష్ణ, సత్యం

సూర్యా రిలీజ్

Veekay

విశాఖ శ్రీకాకుళం జిల్లాలకు హక్కుదారులు: అమరజ్యోతి పిక్చర్సు

వీనస్ కంబైన్స్

మంచివాడు

ఈస్ట్‌మన్ కలర్

దర్శకత్వం: వి. మధుసూదనరావు, నిర్మాత: టి. గోవిందరాజన్

5 వ వారం



నవయుగ

ఘంటసాల అంత్యాక్షరి పాటలపోటీ వివిధభారతిలో 22-3-74 రాత్రి గం. 9-30 లకు వినండి!

నేడే విడుదల!
ఉదయం ఆటతో ప్రారంభం!

దేవిక సమర్పించు
రాధామాధవ్ మూవీస్

స్త్రీ గౌరవం

వయసు పెరిగినా మనసు పెరగని
ఒక అమాయకురాలి విచిత్రగాథ!



స్క్రీన్‌ప్లే-దర్శకత్వం
యస్.యస్. దేవదాస్

సంగీతం: వి. కుమార్
రచన: జూ॥ సముద్రాల
పాటలు: డా॥ సి. నారాయణరెడ్డి, కొసరాజు
కెమెరా: యం. కృష్ణస్వామి
కళ: అనంతరావ్
నిర్మాతలు: కె. యస్. నాగేశ్వరరావు

ఈ చిత్రం ముగింపు ఎవరికీ చెప్పవద్దు

నవయుగ
సౌత్ డిస్ట్రిబ్యూటర్సు:
అవిన్ ప్రభాకర్ ఎంటర్‌ప్రైసెస్



Veekay KalaMandir

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H/VJ-36

చక్కగా వ్రాయుటకు
న్యూరిట్ ఇంక్
7 రంగులలో లభించును

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు శుక 188

సంపుటి : 39 సంచిక : 79 విజయవాడ 22-3-1974 శుక్రవారం 4 పేజీలు 20 పైసలు

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ వారి ప్రకటన
ఖాళీ సీసాలు, కార్కులు, డబ్బాలు, పేపరు, ట్రాన్స్‌పోర్ట్ మరియు ఔషధములలో కలియు మూలికలు, రసవస్తువుల ధరలు విపరీతముగా పెరిగినందున మా ఔషధముల ధరలు 1—4—74 నుండి హెచ్చించినామని తెలియచేయుచున్నాము.
క్రొత్త ఔషధ ధరల పట్టికకొరకు మా డిస్ట్రిబ్యూటర్సు
M/s. Man Pharma Agencies, P.B. No. 353
విజయవాడ—2 వారికి వ్రాయండి.

రాష్ట్రానికి ఒకే ఆహారమండలం సూచనకు కేంద్రం తిరస్కృతి

మంత్రి శ్రీ సుబ్బారాయుడు వెల్లడి; చట్టరీత్యా అంతర్‌మండలాలుఇంకా కొనసాగుతున్న స్థితి

హైదరాబాద్, మార్చి 21: రాష్ట్రం అంతటినీ ఒకే ఆహారమండలంగా చేయాలన్న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సూచనకు కేంద్రం అంగీకరించలేదని మునిసిపల్ వ్యవహారాల మంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు శాసనమండలిలో తెలియజేశారు.

ప్రశ్నోత్తరాల సమయంలో మాట్లాడుతూ మంత్రి, స్వంత వాడకానికై ఒకచోట నుంచి మరొక చోటికి బియ్యం తీసుకుని వెళ్ళడానికి నిర్బంధాలు ఉండరాదని ఉత్తర్వులు జారీచేసినప్పటికీ, చట్టరీత్యా రాష్ట్రం వేర్వేరు ఆహార మండలాలుగా విభజింపబడే ఉన్నదని చెప్పారు.

రాష్ట్రాన్ని ఒకే ఆహార మండలంగా చేయాలని రాష్ట్ర ప్రభుత్వం సూచించినప్పటికీ, కేంద్ర ప్రభుత్వం సమ్మతించనందున, ఆహార మండలాల రద్దు చేసున్నట్లు 'రాష్ట్ర ప్రభుత్వం ఎట్టి ప్రకటన చేయలేదని ఆయన అన్నారు.

ఆహార మండలాలు రద్దు చేశామని, రాష్ట్రం అంతటినీ ఒకే ఆహార మండలంగా చేశామని ముఖ్యమంత్రి ప్రకటించినప్పటికీ బియ్యం, ధాన్యం రవాణాలపై ప్రభుత్వం నిర్బంధాలు పెడుతున్నదని పలువురు కాంగ్రెస్ సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు అన్నారు. స్వంత వాడకానికి కొద్దికొద్ది మొత్తాలలో బియ్యం, ధాన్యం తీసుకుపోతున్నా చెక్‌పోస్టులవద్ద ఆపి వేస్తున్నారని వారు అన్నారు.

ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి జోక్యం కలిగించుకుంటూ, అంతర మండల చెక్‌పోస్టులు అవినీతికి ఆలవాలంగా ఉంటున్నందున వాటిని రద్దు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించారని, అయితే చెక్‌పోస్టుల రద్దును దుర్వినియోగం చేయకుండా నిరోధించడానికి గ్రామ బియ్యం, ధాన్యం రవాణాపై న్యాయమైన నిర్బంధాలు విధించాలని జిల్లా కలెక్టర్లనుఆదేశించడం జరిగిందనివివరించారు.

ఇప్పుడు రాష్ట్రంలో ఒకే ఆహార మండలం ఉన్నాదా, అనేక ఆహార మండలాలు ఉన్నాయా స్పష్టంగా చెప్పవలసినదని కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యులు కూడా మంత్రిని ఒత్తిడి చేయడంవల్ల ఈ విషయమై ఒక స్పష్టమైన ప్రకటన చేయవలసినదిగా కౌన్సిల్ అధ్యక్షుడు శ్రీ టి. రామస్వామి మంత్రిని ఆదేశించారు. రేపు ఒక ప్రకటన చేస్తానని మంత్రి శ్రీ సుబ్బారాయుడు చెప్పారు.

శ్రీకాకుళం జిల్లాలో పిల్లల విక్రయం

హైదరాబాద్, మార్చి 21: శ్రీకాకుళం జిల్లాలోని గిరిజనులు కొందరు తమ పిల్లలను రు. 200 లేదా రు. 300 లకు ఒరిస్సావారికి విక్రయిస్తున్నారని, ఈవిధంగా బానిసవ్యాపారం పునః తలఎత్తినదని, జనసంఘంసభ్యుడు శ్రీ ఎల్. ఎస్. రాజు శాసనమండలిలో నేడు ప్రభుత్వ దృష్టికి తెచ్చారు.

ఒక తెలుగు దినపత్రికలో వచ్చిన వార్తలను సభ ముందుంచారు ఆయన.

శ్రీకాకుళంజిల్లా పెదబాయలసమితి అధికారి శ్రీ పి. రాజయ్య యిలాంటి సంఘటన ఒకటి చెప్పినట్లు వార్తలు వచ్చాయి. శ్రీకాకుళంజిల్లాలో యీ బానిస వ్యాపారం ముమ్మరంగా సాగుతున్నదని యీ గిరిజనులు తమ పిల్లలను శాశ్వతంగా విక్రయిస్తున్నారని, యీవార్తా పత్రిక ప్రచురించింది.

ఈ విక్రయాన్ని, ఆయన "సిగ్గుచేటు అని అభివర్ణించారు.

ఈ ఆరోపణపై సభా నాయకుడు శ్రీ కృష్ణమూర్తి నాయుడు బదులు చెప్తూ, "ఈ వార్తను తను యిప్పుడే వింటున్నానని, దీనిపై దర్యాప్తు జరుగగలదని హామీ యిచ్చారు.

కర్నూల్‌సమీపంలోపేపరు మిల్లు ఏర్పాటుకు చర్యలు

అసెంబ్లీలో పరిశ్రమలమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 21 : రాష్ట్ర ప్రభుత్వంకర్నూలుసమీపంలోఒకకొత్తపేపరు మిల్లు స్థాపించడానికి రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధి విషయాల కార్పొరేషన్ ద్వారా చర్యలు గైకొంటున్నదని పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) రాష్ట్రములో వ్రాతకు వినియోగించే కాగితాల కొరతకు సంబంధించి ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ, కర్నూలువద్ద క్రొత్తగా ఒక పేపరు మిల్లును స్థాపించడంతో రాష్ట్రంలో వచ్చే రెండు మూడేండ్లలో కాగితం ఎక్కువగా లభించగలదని మంత్రి వివరించారు. దేశం మొత్తంమీద కూడా కాగితానికి కొరత ఉన్నదనీ, అంతేకాక, కాగితం ధర పంపిణీలపై చట్టబద్ధంగా కంట్రోలు విధించే అవకాశం ప్రస్తుతం లేదనీ, శ్రీ బసిరెడ్డి చెప్పారు.

ప్రభుత్వానికి చట్టరీత్యా అధికారాలు లేకపోవడం వల్ల ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న రెండు పేపరు మిల్లులను ఎంతో కొంత శాతం కాగితాన్ని రాష్ట్రంలోనే విక్రయించ వలసిందిగా ఆదేశించే వీలు లేదని పరిశ్రమల మంత్రి స్పష్టం చేశారు.

అయితే, ఈ మిల్లులు విద్యార్థులకు, విద్యా సంస్థలకు సరసమైన ధరలలో కాగితం సరఫరా చేయడానికి హైదరాబాద్, రాజమండ్రి, విజయవాడలలో గల తమ డీలర్ల ద్వారా ఏర్పాట్లు చేశామని శ్రీ రెడ్డి చెప్పారు.

చలే–చత్తే

యు. పి. కి వీటిని పంపటం ఆపుచేయండి. అక్కడ ఎన్నికలు అయిపోయినయ్.

క్రొత్త ఎరువుల పంపిణీ విధానంపై ప్రతిపక్షాలకు ముఖ్యమంత్రి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 21 : క్రొత్త ఎరువుల పంపిణీ విధానానికి ఒక అవకాశం ఇవ్వవలసిందిగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు శాసనసభలో నేడు ప్రతిపక్షాలను కోరారు.

పంపిణీ విధానంలో ఏవైనా లోపాలుంటే వాటిని పరిశీలించి సరిదిద్దుకోవచ్చునని ఆయన చెప్పారు.

అంతకుముందు కమ్యూనిస్టు నాయకుడు శ్రీ వి. కృష్ణ మాట్లాడుతూ ఎరువుల పంపిణీలో డబ్బుకు సంబంధించిన వ్యవహారాలలో అవకతవకలు జరుగుతున్నాయని, సక్రమంగా పంపిణీ చేయడానికి రాష్ట్ర స్థాయినుండి గ్రామాల స్థాయి వరకు అన్ని పార్టీలుగల సంఘాలను ఏర్పాటు చేయాలని అన్నారు.

రాజ్యసభ డి.ఎమ్.కె. సభ్యుని నిరాహారదీక్ష

న్యూఢిల్లీ, మార్చి 21 : దేశంలో షెడ్యూలు తరగతుల పరిస్థితిని మెరుగు పరచాలని కోరుతూ డి. ఎమ్. కె. రాజ్యసభ సభ్యుడు శ్రీ జి. ఎ. అప్పన్ ప్రారంభించిన నిరవధిక నిరాహారదీక్ష రెండవరోజు ప్రవేశించింది. రాష్ట్రపతి భవన్ ముందు శ్రీ అప్పన్ నిరాహార దీక్ష ప్రారంభించారు. పోలీసులు నిషేధాజ్ఞలు అమలు జరిపిన ప్రాంతంలో నిరాహార దీక్ష సాగిస్తున్నందున అధికారులు ఆక్షేపణలు తెలుపగా శ్రీ అప్పన్ తన నివాస గృహంవద్దకు వెళ్లి దీక్షను కొనసాగిస్తున్నారు. పార్లమెంటు సభ్యులు చాలమంది వెళ్లి శ్రీ అప్పన్‌ను పరామర్శించారు.

నేడే రాష్ట్రప్రభుత్వోద్యోగుల ప్రదర్శన

హైదరాబాద్, మార్చి 21 : రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ఊరేగింపు ఇక్కడి సుల్తాన్ బజార్‌లోని క్లాక్ టవర్ నుండి రేపు సాయంత్రము 5 గంటలకు బయలుదేరుతుంది.

నగరంలోని అనేక ముఖ్య వీధుల గుండా ఊరేగింపు జరిపి చివరికి రాష్ట్ర శాసనసభ భవనాలవద్ద ప్రదర్శన జరుపుతారు.

మహారాష్ట్ర రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల సమాఖ్యకు చెందిన శ్రీ ఆర్. జి. కర్నిక్‌తోపాటు అనేకమంది శాసనసభ్యులు ప్రసంగిస్తారు.

రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల నుండి 20 కు పైగా బస్సులలో ఉద్యోగులు ఇక్కడకు వచ్చి ప్రదర్శనలో పాల్గొంటారని రాష్ట్ర ఎన్. జి. ఓ. ల అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణరావు తెలియజేశారు.

మున్సిఫ్ పదవులకు అభ్యర్థుల ఎన్నికలో అవకతవకలు

శాసనసభలో సభ్యుల విమర్శలు

హైదరాబాద్, మార్చి 21 : ఆంధ్ర, తెలంగాణా ప్రాంతాలలో జిల్లామున్సిఫ్‌ల ఎన్నికల విషయంలో జరిగిన అవకతవకలను గురించి శాసనసభ ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు విమర్శించారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ రెండు ప్రాంతాలలో మున్సిఫ్‌ల ఎన్నికలలో ఒకే విధానాన్ని ప్రభుత్వం రూపొందించగలదని హామీ యిచ్చారు.

శ్రీ చీకటి పరశురామనాయుడు ప్రశ్నకు సమాధానమిస్తూ, సరాసరి మున్సిపు పదవులకు ఎన్నికైనవారు బదిలీ ద్వారా నియమించబడిన వారు శిక్షణ పొందవలసి ఉన్నదని, అయితే, సరాసరి ఎన్నిక అయినవారికి నెలకు 250 రూపాయలు, బదిలీ అయినవారికి వారి పూర్తి వేతనాలు లభించగలవని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. అయితే, శిక్షణ కాలాన్ని ఆరు నెలల నుండి నాలుగు నెలలకు తగ్గించాలన్న సూచనను ఆయన తిరస్కరించారు. జాగా పరిశీలన తరువాతనే అభ్యర్థులను నియమించడం జరిగిందని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు. అయితే, హైకోర్టు సూచనపై 50 శాతం అభ్యర్థులకు తాత్కాలిక ప్రాతిపదికపైన, మిగిలిన 50 శాతం మందికి శిక్షణ నిమిత్తం నియమించడం జరిగిందని వివరించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాంగ్రెస్) మాట్లాడుతూ, రెండుపద్ధతుల ద్వారా మున్సిపులను నియమించడం వల్ల తెలంగాణా ప్రాంతాల వారికి యిబ్బంది కలిగిందని పేర్కొన్నారు. ఉభయ ప్రాంతాలకు చెందిన అభ్యర్థులు పరీక్షలకు హాజరయినారని, అయితే, వారిలో చాలా మంది అనుకున్న ప్రమాణాలను అందుకోలేదని ఉప ముఖ్యమంత్రి అన్నారు.

తాత్కాలిక పద్ధతిపై నియామకాలను విరమించాలని శ్రీ ఎ. శ్రీరాములు అభ్యర్థించారు. మున్సిపు పదవులకు ఎన్నికైన అభ్యర్థులలో ఒకరు సస్పెండ్ అని సభ్యులు ప్రస్తావించినప్పుడు సమాధానం యివ్వడంలో శ్రీ సుబ్బారెడ్డి కొంత ఇబ్బందికి గురియయ్యారు.

రాష్ట్రంలోని జైళ్ల అభివృద్ధి; రు. 15 లక్షలు కేటాయింపు

అసెంబ్లీలో శ్రీ సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 21: రాష్ట్రంలోని జైళ్ళ స్థితి గతులను మెరుగుపరచడానికి రు. 15 లక్షలు కేటాయించారని, జైళ్ల సంస్కరణల గురించి కేంద్ర అధ్యయన బృందం చేసిన సిఫార్సులపై ఆంధ్రప్రదేశ్ తన సమాధానాన్ని త్వరలో అందజేయగలదని, ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అసెంబ్లీలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రశ్నకు బదులు చెప్తూ ఆయన, జైళ్ల సంస్కరణల గురించి భారత ప్రభుత్వం సూచనలు అందిన పిదప "జైళ్ల కమీషన్ ను ఏర్పాటు చేయాలంటూ జైల్స్ ఇన్‌స్పెక్టర్ జనరల్ చేసిన సూచనను పరిశీలించడం జరుగుతుందని చెప్పారు.

మరికొన్ని అనుబంధ ప్రశ్నలకు బదులు చెప్తూ ఆయన, రెండుదశాబ్దాలకు పూర్వం కన్న యిప్పుడు జైళ్ల స్థితిగతులు మెరుగుపడ్డాయని అన్నారు.

ఐదవ ప్రణాళికలో జైళ్లలో ఎన్నో పథకాలు ప్రవేశపెట్టడం జరుగుతుందని, జైళ్లలో బోర్స్టల్, సర్టిఫైడ్ పాఠశాలలు ప్రారంభించడం, ప్రొబేషన్ ఆఫీసర్ల నియామకం వంటివి వీటిలో కొన్ని అని శ్రీ సుబ్బారెడ్డి ప్రకటించారు.

హైదరాబాద్, విజయవాడలలోని "రిమాండ్ ఆక్జిలరీ హోమ్ అను మరీ మెరుగు పరుస్తారని ఆయన అన్నారు.

ఈ అంశంపై సభలో చర్చ జరిగింది.

శ్రీ సి. వి. కె. రావు : ఖైదీలతో సంప్రదించి, వారి అవసరాలను తెలుసుకొని యీ సంస్కరణలు ప్రవేశపెడతారా? లేక శ్రీ సుబ్బారెడ్డి జైళ్లను సందర్శించి, యీ విషయం తెల్సుకుంటారా?

స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి : ఉపముఖ్యమంత్రి కనక జైళ్లను సందర్శించలేనిపక్షంలో ఆయన శ్రీ రావును జైళ్లకు పంపగలరు. (సభలో నవ్వులు.)

శ్రీనివాసులురెడ్డి : జైళ్లలోని సి తెగ ఖైదీల పరిస్థితులు మెరుగు కాలేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ : రాష్ట్రంలోని జైళ్లలో స్థితిగతుల గురించి ప్రభుత్వానికి ఒక నివేదిక పత్రం అందజేయడం జరిగింది. దానిని ప్రభుత్వం పరిశీలిస్తుందా?

సమాధానం : తప్పకుండా.

టైర ధరలు

ఇది యిలా వుండగా టైర్ల ధరలు బ్లాక్ మార్కెట్లో విపరీతంగా పెరిగిపోవడం, వాటిని అదుపు చేయలేకపోవడం పట్ల సభ్యులు విమర్శలు చేయగా రవాణా మంత్రి శ్రీ చొక్కారావు యీ అంశంపై తమ అసహాయతను వ్యక్తం చేశారు.

అయితే యితర రాష్ట్రాలలో కన్న మన రాష్ట్రంలో ట్రక్కు టైర్ల బ్లాక్ మార్కెట్ ధర తక్కువని ఆయన చమత్కరించారు.

ఆంధ్రప్రదేశ్ టైర్లు, ట్యూబులు వర్తకుల లైసెన్సు ఆర్డర్ (1973 హైకోర్ట్ కొట్టివేసినందున యీ విషయంలో ప్రభుత్వం ఏమీ చేయజాలదని ఆయన అన్నారు.

అయితే లారీ యజమానుల సంఘానికి 80 శాతం టైర్ల పంపిణీకి అనుమతించారని, మిగిలిన 10 శాతం టైర్లు కలెక్టర్ల ఆజమాయిషీలో పంపిణీ జరుగుతాయని ఆయన అన్నారు.

లారీ రవాణాను జాతీయం చేసే ప్రతిపాదన లేదని ఆయన స్పష్టం చేశారు.

జంఝావతి ఆనకట్ట

శ్రీకాకుళం జిల్లాలోని జంఝావతి ఆనకట్ట పని త్వరలో పూర్తికాగలదని, సుమారు 19 వేల ఎకరాలకు సేద్యపునీరు లభించేలా ప్రాజెక్టును రు. 57.71 లక్షలతో నిర్మిస్తున్నారని, మధ్యతరహా ఇరిగేషన్ మంత్రి శ్రీ ఐ. కృష్ణమూర్తి నాయుడు తెలిపారు.

బెల్లం ఎగుమతికి ఓపెన్ వ్యాగన్లు

హైదరాబాద్, మార్చి 21 అనకాపల్లి నుండి ఒరిస్సా, మధ్యప్రదేశ్‌లకు బెల్లాన్ని ఎగుమతిచేసే నిమిత్తం'' ఓపెన్ వ్యాగన్ల'ను సమకూర్చడానికి దక్షిణ మధ్యరైల్వే అంగీకరించినదని, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి శాసన మండలి నేడు ప్రకటించారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి, శ్రీ వై. వి. కృష్ణారావు యీ అంశంపై ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి ముఖ్యమంత్రి తరపున ఆయన బదులుచెప్పారు.

ఓపెన్ వ్యాగన్లనే ఉపయోగించుకొనవలసినదిగా అనకాపల్లి బెల్లంవర్తకులకు నచ్చచెప్పడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని రైల్వే అధికారులైతేం అవసరమైతే వారితో చర్చలు జరపడానికి అనకాపల్లి వెళ్ళడానికి సంసిద్ధంగా వున్నారని, శ్రీ శ్రీరామమూర్తి విశదీకరించారు.

కాంట్రాక్టులు ఇవ్వడంలో ప్రభుత్వం అవకతవకలు

అసెంబ్లీలో బడ్జెట్‌పై చర్చసందర్భంగా శ్రీ శ్రీనివాసులురెడ్డి విమర్శ

హైదరాబాద్, మార్చి 21: కాంట్రాక్టులివ్వడంలో పేరుబొట్లపాలెం కాలువ త్రవ్వకం కాంట్రాక్టు కుంభకోణంకంటె, మరింత తీవ్రమైన అవకతవకలు జరిగినవని సోషలిస్టు డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి నేడు రాష్ట్ర శాసనసభ దృష్టికి తీసుకుని వచ్చారు.

'ఓట్—ఆన్—అక్కౌంట్ బడ్జెట్‌పై సాధారణచర్చలోఆయనమాట్లాడారు.కాంట్రాక్టులు ఇవ్వడంలో పేరుబొట్లపాలెం కాలువ త్రవ్వకం కంటె మరింత తీవ్రమైన కుంభకోణాలు అనేకం జరిగినవని చెపుతూ ఆయన, వరసగా వాటిని పేర్కొన్నారు. దిగువసీలేరు కాంట్రాక్టు విషయంలో కూడా టెండర్లు సవరించారని, జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు, అధికారులతో లాలూచీఅయి యు.పి. కాంట్రాక్టరుకు ఇవ్వడం జరిగిందని, రు. 48 లక్షలు అడ్వాన్సుగా చెల్లించారని, కాని పనిమాత్రం జరగలేదనిఆయన వెల్లడించారు. ఒక కాంట్రాక్టరు, ఒక ట్రక్కు మాత్రం పదిరోజులుంచారని రు. 39లక్షలకుపైగా గంగలో కలిపినవని ఆయన చెప్పారు.

అగ్ని గుండాల కాలువ త్రవ్వకం వ్యవహారాన్ని గురించి కూడా శ్రీ శ్రీనివాసులురెడ్డి ప్రస్తావించారు. సులభమైన భాగం మాత్రమే కంట్రాక్టరు పనిచేసి,లాభం దేజిక్కించుకుని తరవాత పని పూర్తి చేయకుండా వదిలిపెట్టి అదృశ్యమైనాడని అన్నారు. ప్రభుత్వం కాంట్రాక్టరు డిపాజిట్ దిగబట్టి ఉంచవలసినదని, పూర్వపు ముఖ్యమంత్రి డిపాజిట్ వాపసు చేయమని ఫైల్‌పై వ్రాశారని, గవర్నర్ సలహాదారుల పరిపాలనలో డిపాజిట్ వాపస్ చేయడం జరగలేదని, అయితే, శ్రీ శరీఫ్‌పై ఎవరు ఎలాంటి ఒత్తిడి తెచ్చారో తెలియదు కాని, డిపాజిట్ వాపస్‌చేశారని, అంతా గందరగోళంగా ఉందని ఆయన వివరించారు.

సిమెంటు బస్తాల గల్లంతు

"దిగువ సీలేరుకు 35 వేల సిమెంటు బస్తాలు మూతలేని వ్యాగన్లలో రవాణాచేశారు. కాని ఆ బస్తాలు ఏమైనవో ఈనాటికీ ఎవరికీ తెలియదు. ఎగువ సీలేరు జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు వర్క్ షాపు మెషినరీ విలువైనది. దీనిని ఒక పార్టీకి లీజుకు ఇచ్చారు. ఆ కంపెనీ, ప్రాజెక్టు పనులనింటికీ గుత్తాధిపత్యం వహిస్తున్నది. బలిమెల ప్రాజెక్టు నుంచి హెచ్చు రేటుకు విద్యుచ్ఛక్తిఎందుకురాష్ట్రప్రభుత్వం కొనుగోలు చేస్తున్నదో అర్థంకాదు. ఈ అవకతవకలనింటిపైన దర్యాప్తు జరపాలి — అన్నారు శ్రీనివాసులు రెడ్డి.

జూనియర్ డాక్టర్లు సమ్మె విరమించాలని శ్రీ ఎం.ఆర్. జీస్ (కాంగ్రెస్)కోరారు. యూనివర్శిటీలపై విద్యార్థులకు కూడా ప్రాతినిధ్యం ఇవ్వాలని ఆయన అన్నారు.

ప్రతి 5 వేల జనాభాకు ఒక మెడికల్ ఆఫీసర్‌ను నియమించాలని శ్రీమతి షరీమున్నీసా బేగం (కాంగ్రెస్) సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు మందుల కోటా యింపు పెంచాలని ఆమె అన్నారు.

ప్రస్తుతం సంకల్పించుకున్న పథకంక్రింద ఎరువుల పంపిణీలో గట్టి జాగ్రత్తలు, నిఘా చర్యలు అవలంబించాలని శ్రీపి. శ్రీరామమూర్తి కోరారు. వంశధార ప్రాజెక్టులోపాటు ఒక రిజర్వాయర్‌ను కూడా నిర్మించాలని అన్నారు.

కేంద్ర యూనివర్శిటీ స్థాపన విషయంలో సత్వర చర్యలు తీసుకోవాలని శ్రీ ఎం. ఆర్ అప్పారావు(కాంగ్రెస్) అన్నారు. ఎరువులపంపిణీని స్వాధీనపరచుకోవాలని నిర్ణయించుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందించారు.

గ్రామాలకు చౌక దుకాణాలను కేటాయించడంలో అవినీతి సాగుతున్నదని శ్రీ ఎన్. నారాయణరెడ్డి (కాంగ్రెస్) అన్నారు. ప్రతి తాలూకాకు ఒక పరిశ్రమ ఏర్పాటు చేయాలని ఆయన సూచించారు.

ధరల పెరుగుదలను అరికట్టాలని, అన్ని ప్రదేశాలకూ ఆహారధాన్యాలు తప్పక సకాలంలో సరఫరా అయ్యేలా చూడాలని శ్రీ పి. పద్మాసి రావు(సి. పి. ఐ.) ప్రభుత్వాన్ని కోరారు.

కడప జిల్లాలో మరిన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరాజరపాలని శ్రీ ఆర్. సీతారామయ్య (కాంగ్రెస్) కోరారు.

బోధనాభాష విషయంలో క్రొత్తగా పరిశీలించాలని ప్రభుత్వం నిర్ణయించుకోవడం పట్ల శ్రీ కె. ప్రభాకర్ రావు (కాంగ్రెస్)హర్షం వెలిబుచ్చారు. అన్ని పాఠశాలలోను, అన్ని తరగతులలోను ఇంగ్లీషు మీడియం సెక్షన్లకు అవకాశంకల్పించాలనిసూచించారు. దొంగ ఎరువుల కార్ఖానాలు జారీచేయకుండా చూడాలని హెచ్చరించారు.

అనంతపురం జిల్లా ఉరవకొండలో స్పిన్నింగ్ మిల్లు పెట్టాలని శ్రీ బి. బసప్ప (ఇండి) కోరారు.

పరిపాలనలో అవినీతినే బ్లాక్ మార్కెటింగ్ నిర్మూలన కానంతవరకూ ప్రభుత్వం తీసుకునే సంక్షేమ కార్యక్రమాలు సఫలం కావని శ్రీ ఎన్. రాములు(కాంగ్రెస్) అన్నారు.

విద్యావంతులైన నిరుద్యోగులకు ఉద్యోగాలు చూపడంలో ప్రభుత్వం విఫలమైందని శ్రీ సి. వి. కె. రావు (ఇండి) విమర్శించారు. రాష్ట్రం ఎదుర్కొంటున్న ఏ సమస్యకూ కూడా షట్సూత్ర పథకం పరిష్కారం కాదని ఆయన అన్నారు.

ఓటింగ్ వయస్సు 18 సంవత్సరాలకు తగ్గించాలని శ్రీ పి. జనార్దనరెడ్డి (పి.డి.ఎఫ్.) సూచించారు.

అన్ని గ్రామాలలోనూ చౌక దుకాణాలు తెరవాలని శ్రీమతి భావతిలకం(కాంగ్రెస్)అన్నారు.

రాజ్యసభకు శ్రీ బ్రహ్మానందరెడ్డి, శ్రీ రఘునాథరెడ్డి ప్రభృతుల ఎన్నిక

మొత్తం ఆరుస్థానాలు కాంగ్రెస్ కైవసం; కర్నాటక, మహారాష్ట్రలలోకూడా అధికారపక్షం విజయం

హైదరాబాద్, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ నియోజక వర్గంనుంచి రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో పోటీచేసిన ఆరుగురు కాంగ్రెస్‌అభ్యర్థులు మొదటిసారి ఓట్ల లెక్కింపులోనే గెలుపొందినట్లు నేడిక్కడ ప్రకటించారు. అలాగే కర్నాటక, మహారాష్ట్ర అసెంబ్లీల నుంచి పోటీచేసిన కాంగ్రెసు అభ్యర్థులందరూ కూడా గెలుపొందినట్లు వార్త లందినవి.

ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియోజకవర్గం నుంచి రాజసభకు ఈ క్రింది ఆరుగురు ఎన్నిక అయ్యారు.

కేంద్ర మంత్రులు శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి, శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, ప్రస్తుత సభ్యుడు శ్రీ ఎం. ఆనందం, శ్రీ వి. సి. కేశవరావు, శ్రీ ఆర్. నరసింహారెడ్డి, కేంద్ర మాజీ డిప్యూటీ మంత్రి శ్రీ యూనస్ సలీమ్.

మొత్తం 279 వోట్లలో పోల్ అయిన వోట్లు 270. రెండు వోట్లు చెల్లలేదు. ఎనిమిది మంది వోటింగులో పాల్గొనలేదు.

ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ షఫీ ఉద్ రెహమాన్ (ఎం. ఎల్. ఏ.) శ్రీ అలీ సిద్దికీ పోటీ నుండి ఉపసంహరించుకున్నారు.

వోటింగు సరళిని పరిశీలిస్తే, శ్రీ బ్రహ్మానందరెడ్డికి అందరికంటె ఎక్కువ అనగా 50 వోట్లు, శ్రీ రఘునాథరెడ్డికి 46, శ్రీ కేశవరావుకు 45, శ్రీ నరసింహారెడ్డికి 43, శ్రీ యూనుస్ సలీంకు 42, శ్రీ ఎం. ఆనందంకు 42 వోట్లు వచ్చాయి.

ఫలితాలు ప్రకటించగానే శ్రీ బ్రహ్మానందరెడ్డి అభిమానులు శ్రీ రఘునాథరెడ్డి అభిమానులు వారిని పూలహారాలతో ముంచెత్తివేశారు. ఫలితాలు వెలువడిన తరువాత శ్రీ బ్రహ్మానందరెడ్డి అసెంబ్లీకి వచ్చారు.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి రాష్ట్రంలో లోగడ ఎవరికీ రానంత ఎక్కువగా వోట్లు రావడం గమనార్హమని రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు. సి. పి. ఐ. సభ్యులతో సహా వామపక్షాలకు చెందినవారందరూ శ్రీ రఘునాథరెడ్డికి వోటు చేశారు.

ఆంధ్రప్రదేశ్‌కు చెందిన పార్లమెంటు సభ్యులు, ఒక ఎ. ఐ. సి. సి. పరిశీలకుడు ఎన్నికల కార్యక్రమానికి హాజరయ్యారు.

కాంగ్రెసు అభ్యర్థులు అందరూ మొదటి లెక్కింపులోనే గెలుపొందినట్లు ప్రకటించారు. ముఖ్యమంత్రి గెలుపొందిన అభ్యర్థులను అభినందిస్తూ, శాసనసభ్యులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ప్రతిపక్ష సభ్యులలో నలుగురు మినహా తక్కినవారందరూ కాంగ్రెస్‌కే వోటుచేశారు.

శ్రీ సి.వి.కె. రావుచే ఎన్నికల బహిష్కరణ

వోటింగులో పాల్గొనని వారిలో ఇండిపెండెంటు సభ్యుడు శ్రీ సి. వి. కె. రావు కూడా వున్నారు.

"అధికార కాంగ్రెసు ప్రోద్బలంతో రాజకీయ రంగంలో అవినీతి పెచ్చుపెరిగిపోవడం వల్ల, తిండి పెట్టమని అడుగుతున్న ప్రజలకు తుపాకి గుళ్లు సమాధానం అవుతున్నందువల్ల నేను ఈ ఎన్నికలను బహిష్కరిస్తున్నాను అని శ్రీ రావు ప్రకటించారు.

శ్రీ ఎం. నాగిరెడ్డి (సి. పి. ఐ.) ప్రస్తుతం దేశంలో లేరు. ఇద్దరు మజ్లిస్ సభ్యులు కూడా వోటింగులో పాల్గొనలేదు.

కర్నాటకలో

బెంగుళూరు, మార్చి 21 : కర్నాటక అసెంబ్లీ నుంచి రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో పోటీచేసిన ముగ్గురు కాంగ్రెసు అభ్యర్థులు గెలిచారు.

వారి పేర్లు : శ్రీయుతులు కొల్లూరు మల్లప్ప, బి. రాచయ్య, శ్రీమతి మార్గరెట్ ఆల్వా.

నాల్గవ స్థానానికి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ యు. ఆర్. లక్ష్మణగౌడ, గెలిచారు. ఆయన రెండవసారిలెక్కింపులో పాత కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. ఎస్. గురుపాదస్వామిని ఓడించారు.

కాంగ్రెసు అభ్యర్థులు ముగ్గురు మొదటి లెక్కింపులోనే గెలిచారు. వీరిలో ప్రస్తుత సభ్యుడైన శ్రీమల్లప్పకు 48, శ్రీమతిఆల్వాకు 47, శ్రీ రాచయ్యకు 45 వోట్లు లభించాయి.

మహారాష్ట్ర

బొంబాయి, మార్చి 21 : మహారాష్ట్ర అసెంబ్లీ నుండి నేడు రాజ్యసభకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులు ఐదుగురు గెలిచారు. ఆరవస్థానానికి పెజెంట్స్ వర్కర్స్ పార్టీకి చెందిన శ్రీ కె. ఎన్. దులుప్ గెలిచారు.

ఎన్నికైన కాంగ్రెసు అభ్యర్థులు వీరు: ప్రస్తుత సభ్యుడు శ్రీ జె. ఎస్. తిలక్, శ్రీ జె. డి. జతీబ్ అవల్గోంకర్, శ్రీ ఎస్. డబ్ల్యు. ధాబే, శ్రీ దేవరావు పాటిల్, శ్రీ ఎన్. ఎం. కాంబ్లే.

తమిళనాడులో డి. యం. కె. విజయం

మద్రాసు, మార్చి 21 : తమిళనాడు అసెంబ్లీ నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో డి. ఎం. కె. నిలబెట్టిన నలుగురు అభ్యర్థులతో పాటు ఉభయ కాంగ్రెసు పార్టీలు బలపరచిన ఇండిపెండెంట్, ఒకముస్లింలీగ్ అభ్యర్థి గెలుపొందారు.

వీరి పేర్లు : శ్రీ జాన్ (ఎలియాస్), వలంపురి జాన్, శ్రీ జి. లక్ష్మణన్, శ్రీ ఖాదిర్‌షా, శ్రీ సి. డి. నటరాజన్ (డి. ఎం. కె.) శ్రీ ఖాజా మొహిదీన్ (ముస్లింలీగ్), శ్రీ యస్. రంగనాథన్.

వీరిలో శ్రీ నటరాజన్ తమిళనాడు అసెంబ్లీలో రిక్వైరయిన కార్యదర్శి కాగా, శ్రీ రంగనాథన్ ఇండియా ప్రభుత్వ ఆడిటర్ జనరల్.

కేరళలో

త్రివేండ్రం, మార్చి 21 : కేరళ అసెంబ్లీ

మిగతా 2 వ పేజీలో

దేశ సమస్యల తక్షణ పరిష్కారానికి కేంద్రంలో ప్రత్యేక అంతరంగిక మండలి

న్యూఢిల్లీ, మార్చి21:దేశాన్నికల్లోలపరుస్తున్న ప్రస్తుత అరాచక, సంక్షోభ పరిస్థితులను చక్కపరచడానికి ప్రభుత్వ విధానాలన్నింటిపైన పూర్తి బాధ్యతగల ఒక'అంతరంగికమండలి నిమంత్రివర్గంలో ఏర్పాటు చేయవలసిన అవసరమెంతైనా ఉన్నదని, యీ కమిటీకి 'అసాధారణ పరిస్థితులలో యుద్ధ వ్యవహారాల మండలికి ఉండే హెచ్చు అధికారాలు ఉండాలని, అభిజ్ఞవర్గాలవారిక్కడ సూచిస్తున్నారు.

గత రెండు సంవత్సరాలుగా దేశంలో యేర్పడివున్న ఆర్థిక సంక్లిష్ట పరిస్థితుల దృష్ట్యా తలయెత్తుతున్న ఆందోళనలను పోలీసుబలగంతో అణచి వేయడం ఒక్కటే సరిపడదన్న దూరదృష్టితో యీ మండలిని ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడం యెంతైనా సబబుగా వుంది.

మంత్రివర్గంలో ఆంతరంగిక మండలిని యేర్పాటు చేయాలని ప్రతిపాదించిన (కాంగ్రెస్ పార్లమెంటుసభ్యులు, మంత్రివర్గ సభ్యులు) వారు సైతం యీనాడు సర్వేసర్వత్రా కొనసాగుతున్న ఆందోళనలు అలజడులు యింతకాలంగా దేశంలోను సరిస్తూ వచ్చిన రాజకీయ, ఆర్థిక విధానాల విషపరిణామాలని యీ పరిస్థితే కొనసాగినట్లయితే పరిణామాలుతీవ్రంగాఉండగలవని, ప్రస్తుత అలజడులు కేవలం పైపై విధానాలపట్ల అసంతృప్తికిమాత్ర సూచన మాత్రమేనని, ఏకాభిప్రాయంతో ప్రకటించారు.

అంతేకాక కొత్తగా తల యెత్తే ప్రతి ఆందోళనను శాంతి భద్రతల పరిరక్షణ సమస్యగా భావించి, పరిష్కారానికి పూనుకొనడంమాత్రమే సరిపడదని, కొందరు అభిప్రాయ పడుతుండగా, మరి కొందరు కేంద్రమంత్రులే ప్రతి ఆందోళనగురించి ప్రభుత్వం కేవలం ఊహలతో అంచనాలు వేయడం తగదని వ్యాఖ్యానిస్తున్నారు.

శీఘ్ర గతిని విషమ స్వరూపం సంతరించుకుంటున్నఆందోళనలను తిప్పికొట్టిశాంతి భద్రతలనుపరిరక్షించి, తగు రీతిగాపరిష్కరించడానికి కేంద్రమంత్రివర్గ మంతా పరస్పర సమన్వయంతోతమతమ యంత్రాంగాలను వినియోగించవలసి వుంది.

ఇది యిలా వుండగా ప్రస్తుతంప్రభుత్వానికి మంత్రివర్గానికి సలహాలుయిస్తున్న రాజకీయ వ్యవహారాలకమిటీ, ఆర్థికవ్యవహారాల సమన్వయకమిటీలు రెండు కూడా అసాధారణ పరిస్థితులలో అన్ని రకాల సమస్యలను పరిమిత కాలంలో ప్రభుత్వం ఎదుర్కొనడానికి అనువైన సూచనలు చేసే అవకాశాలు లేనందున అంతరంగికమండలి నియామకం అవసరమని, కాంగ్రెస్‌లో ఒక వర్గం భావిస్తున్నది. వాస్తవానికి పై రెండు కమిటీలు ఎన్నోరకాల అభిప్రాయాలను, ప్రయోజనాలను దృష్టిలో వుంచుకొని పెక్కుసమస్యలపై సిఫార్సులు చేయవలసి వుంది. ఇది ఒక అవరోధం.

కమ్యూనిస్టు వర్గాల ఊహాపోహలు

కాంగ్రెస్ వర్గాలు ప్రస్తుత పరిస్థితులు పునరావృతం కాకుండా గైకొనవలసిన చర్యల గురించి పైరకం అభిప్రాయాలతో వుండగా కమ్యూనిస్టుపార్లమెంటరీవర్గాలు గుజరాత్, బీహార్,ఉత్తరప్రదేశ్ పరిణామాలను వేరేవిధంగా అంచనా వేస్తున్నాయి. ఈ రాష్ట్రాలలో'అసంతృప్తి' ఒక్కటే ప్రస్తుత కల్లోలాలకు మూలకారణం కాదని, ఇటీవల ఎన్నికలలో తమ అంచనాలు తల్లక్రిందులయిన ప్రతిపక్షాలు, వాస్తవంగా ప్రజలలోవ్యాపించివున్న అసంతృప్తినిఆసరాగా తీసుకొనిప్రస్తుత అలజడులను సృష్టిస్తున్నాయని,వ్యాఖ్యానిస్తున్నాయి. ఇది వాస్తవం.

అంతేకాక యీ రాష్ట్రాలలో ప్రస్తుతం కొన్ని ప్రయోజనాలు సాధించుకొన్నప్పటికీ సంతృప్తి చెందక ప్రధాని ఇందిరాగాంధి ప్రభుత్వాన్ని పతనం చేసేందుకు యీవర్గాలలోని కొన్నిశక్తులు ప్రయత్నించగలవని, కమ్యూనిస్టు ఎం.పి.లు భావిస్తున్నారు.

ఇదే యిలా వుండగా పై సంక్షోభం గురించి పార్లమెంటులో అలజడిలేనగా, అంతలోనే లక్నోలో తిరిగి ఉద్రిక్తతఏర్పడినదన్న వార్తలు కేంద్రాన్ని, పార్లమెంటును మరీ కలవర పరిచాయి.

పోతే శ్రీ బహుగుణ నాయకత్వంలో ఉత్తర ప్రదేశ్‌లో సుస్థిర ప్రభుత్వం సాధించుకుంటున్నదన్న ఆశలు కల్పిస్తుండగా లక్నోలో ఉద్రిక్తత ఏర్పడడం, అదేసమయంలో శ్రీ బహుగుణ అస్వస్థులవడం పట్ల కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీలో నిరాశ కల్గిస్తున్నది. ఇది ఒక దురదృష్టకర పరిణామమని వీరు భావిస్తున్నారు.

శ్రీ ప్రమాదీచనామ సం॥ర
ఫాల్గుణబహుళ చతుర్దశి
1974 మార్చి 22. శుక్రవారం
బహుళ చతుర్దశి రా. 1-50
శతభిషం ప. 1-32
వర్జ్యం: రా. 8-21 మొ 9 52 కు

ఇహజీవన రహస్యం భేదించబడదు

కర్మనివేదనము చేసినయెడల, బుద్ధివృత్తులనూ హృదయ భావనలను మాత్రము నివేదించుకొని వాటి పూర్ణ సమగ్రతను ద్వారా ఆ బుద్ధిని హృదయమునూ పూర్ణ పరివర్తనము నొందింపనేరరు జ్ఞాన భక్తి యోగులకుకూడ, ఇహజీవనము అల్పమైనదేసి అప్రయోజనము రహితమైన అధీశ్వర విషయముగ గోచరించును. ఇహజీవన రహస్యమును, భేదింపగల యదార్థవిషయము అట్టి వారికి సిద్ధింపనేరదు. వారి ప్రేమ ఆత్మ విజయమును సాధించు అఖండ ప్రేమ కానేరదు. వారి జ్ఞానము సర్వమునూ భుక్తము చేసికొనగల సంపూర్ణ జ్ఞానము కానేరదు.

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 22, శుక్రవారం

పాకిస్తాన్ ప్రచారం

సరిగ్గా నెలరోజుల క్రితం పాకిస్తాన్ బాంగ్లాదేశ్‌ను గుర్తించడంతో, ఉపఖండంలో సుస్థిర శాంతి స్థాపనకు మార్గం నిష్కంటకమవుతుందని అంతా ఆశించారు. ఢిల్లీ ఒప్పందంలో ఉద్దేశించిన ప్రకారం అపరిష్కృత సమస్యల పరిష్కారానికి గాను భారత, బాంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల మధ్య త్రైపాక్షిక సమావేశం జరగడానికి కూడా దీనివల్ల అవకాశం కలిగిందని సంతోషించారు. 195 మంది పాకిస్తాన్ యుద్ధ నేరస్థుల భవితవ్యాన్ని గురించి నిర్ణయించే నిమిత్తం ఈ సమావేశం ఏప్రిల్ 5న జరగవలసి వుంది. ఒక వైపు ఈ సమావేశానికి సన్నాహాలు జరుగుతున్న తరుణంలో, మరొకవైపు ఉపఖండంలో కలవరింత ఇతర ధోరణులు అంత ఆశాజనకంగా కనిపించడంలేదు. చర్చలు జరగబోయ్యే సమయానికి పాకిస్తాన్ రేడియో, పత్రికలు ఇండియా వ్యతిరేక ప్రచారాన్ని ప్రారంభించడాన్ని బట్టి చూస్తే, సుహృద్భావ వాతావరణాన్ని కలుషితం చేయడమే పాకిస్తాన్ ప్రధానోద్దేశ్యమైనట్లు కనిపిస్తున్నది.

పాకిస్తాన్ యుద్ధఖైదీలలో హెచ్చుమందిని తిరిగి స్వస్థలాలకు పంపివేయడం జరిగింది. బాంగ్లాదేశ్ విమోచనం పొందిన తరువాత ఇక్కడ 93 వేల మంది యుద్ధ ఖైదీలు, పౌరులు నిర్బంధంలో వున్నారు. అయితే, ఈ మార్చి 17 వరకు వీరిలో దాదాపు 74 వేల మందిని పాకిస్తాన్‌కు పంపివేశారు. ఇక యుద్ధనేరస్థులు 195 మంది విషయమై త్రైపాక్షిక సమావేశంలోనే ఒక నిర్ణయం జరగాలని పాక్, బాంగ్లాదేశ్‌లు కోరినప్పటికీ, ఈ సమస్యపై ప్రతిష్టంభం కలిగించుకోడం ఇండియాకు మొదటినుంచీ అంత ఇష్టంలేదు. అయినా, ఈ ఇరుపురి బలవంతంవల్ల, చర్చలలో పాల్గొనడానికి భారత ప్రభుత్వం అంగీకరించింది.

మరీ వాస్తవ పరిస్థితి ఇలా వుండగా, ఇప్పుడు పాకిస్తాన్ పత్రికలు, రేడియో ఇండియాపై దుష్ప్రచారం సాగించడం విజ్ఞులైన వారికి విడ్డూరంగా తోచక మానదు. ఢాకా, ఇస్లామాబాద్‌లు పరస్పరం గుర్తించుకోడం, సన్నిహితం కావడం ఇండియాకు ఇష్టంలేదన్న అభిప్రాయం ప్రపంచానికి కలిగించడమే పాకిస్తాన్ రేడియో ప్రకటనల, పాక్ పత్రికల వ్రాతల ప్రధాన లక్ష్యంగా కనిపిస్తున్నది. అయితే, ఇట్టి అసత్యప్రచారాన్ని గుడ్డిగా విశ్వసించేటంత అజ్ఞానంలో నేటి రాజకీయ ప్రపంచం లేదని ఖచ్చితంగా చెప్పవచ్చు.

ఉపఖండంలో సమస్యలపట్ల ఇండియా వైఖరి ఆదినుంచీ విస్పష్టంగానే ఉంటున్నది. ఉపఖండంలో సుస్థిర శాంతిస్థాపనకు అది చేస్తూవచ్చిన కృషి, నిర్విఘ్నంగా వచ్చిన పాతలోకానికి తెలిసినదే. ఈ విషయం తెలిసి కూడా పాక్ అధినేతలు, ఇప్పుడీ వైఖరి అవలంబిస్తున్నారంటే, అలవాటుగా వస్తున్నవారి కుటిల రాజనీతికి అది మరొక తార్కాణమే అవుతుంది.

పాకిస్తాని ప్రచారాన్ని గురించి భారత అధికారవర్గాలవారు ఎట్టి వ్యాఖ్యానమూ చేయలేదు. కాని పాక్ వైఖరి ఢిల్లీవర్గాలకు మిక్కిలి ఆశాభంగంతోపాటు విస్మయాన్ని కూడా కలిగిస్తున్నది. ఉపఖండంలో పరిస్థితులు పూర్తిగా చక్కబడడానికి అనువగు వాతావరణం ఏర్పడుతున్న తరుణంలోనే పాక్ పత్రికలు, రేడియో ఇట్టి ప్రచారాలకు ఒడిగట్టడం మిక్కిలి శోచనీయం. యుద్ధనేరస్థులను బేషరతుగా విడుదలచేయడానికి బాంగ్లాదేశ్ సమ్మతిస్తే తప్ప, సమితిలో బాంగ్లాదేశ్ సభ్యత్వం పొందడానికి అవసరమగు విధానాన్ని తాము అనుసరించబోమని పాక్ విదేశాంగ మంత్రి లోగడనే స్పష్టంచేశారు. మరి, యుద్ధ నేరస్థుల విషయంలో బాంగ్లా ఎట్టి వైఖరి అవలంబించినా, ఇండియాకు నిమిత్తం లేదు. అలాంటప్పుడు పాకిస్తాన్ మరల ఈ కుత్సితపు ధోరణులను, ప్రచారాలను చేపట్టడంద్వారా పొందనున్న ప్రయోజనాలు ఏమిటో అనూహ్యం. ప్రయోజనం మాట ఎలా వున్నా, ఈ వైఖరి ఉపఖండంలో సమస్యల పరిష్కారానికి ఎంతమాత్రం దోహదం చేయజాలదు.

జూనియర్ డాక్టర్ల సమ్మెపై శుక్రవారం అసెంబ్లీలో ప్రకటన

హైదరాబాద్, మార్చి 21: జూనియర్ డాక్టర్ల సమ్మెపై ఆరోగ్యమంత్రి శ్రీ కె. రాజమల్లు శుక్రవారంనాడు శాసనసభలో ఒక ప్రకటన చేస్తారు.

శాసనసభలో నేటి మధ్యాహ్నం శ్రీ సి.వి.కె. రావు ఇంకా మరికొందరు సభ్యులు ప్రవేశపెట్టిన వాయిదా తీర్మానం నోటీసుకు సమాధానంగా శ్రీ రాజమల్లు ఈవిషయం ప్రకటించారు.

ఈవిషయంపై పూర్తి వివరాలు లేకుండా అప్పటికప్పుడు ప్రకటన చేయలేననీ, అందుచేత తనకు రెండురోజులు వ్యవధి అవసరమనీ కూడా శ్రీ రాజమల్లు చెప్పారు.

సమ్మెచేస్తున్న డాక్టర్లలో ప్రతినిధులు జరుగుతున్నాయనీ, ఇంతవరకు జరిగిన చర్చలు సుహృద్భావ వాతావరణంలో జరిగాయనికూడా ఆరోగ్యమంత్రి వివరించారు.

ఈ విషయానికి సంబంధించిన వివరాలు ప్రకటించాలని సభ్యులు ఒత్తిడిచేయగా, మంత్రి రెండురోజులు గడువు ఇవ్వవలసిందిగా స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డిని కోరారు. శ్రీ రంగారెడ్డి అందుకు సమ్మతించారు.

స్పీకర్‌కు జూనియర్ డాక్టర్ల మెమొరాండం

ఇది ఇలా ఉండగా, సమ్మెచేస్తున్న జూనియర్ డాక్టర్లు నేటిమధ్యాహ్నం ఉస్మానియా వైద్యకళాశాలనుంచి శాసనసభ భవనంవరకు ఊరేగింపుగా వచ్చి, స్పీకర్ శ్రీ రంగారెడ్డికి ఒక మెమోరాండం సమర్పించారు.

అసెంబ్లీ భవనం ఆవరణచుట్టూ వలయంగా నిలబడిన సాయుధ పోలీసులు, డాక్టర్లను ఫతేమైదాన్ స్విమ్మింగ్ పూల్ సమీపంలో ఆపివేశారు. అసెంబ్లీ భవనంలోనికి ఆరుగురు ప్రతినిధులు వెళ్ళడానికి పోలీసులు అనుమతించారు.

ఆరోగ్యమంత్రి ఈ విషయంపై అసెంబ్లీలో శుక్రవారం ప్రకటన చేయగలరని స్పీకర్ వారికి తెలియజేశారు.

రాష్ట్రం అంతటాగల అండర్ గ్రాడ్యుయేట్ విద్యార్థులు నిన్న సమ్మె ప్రారంభించారనీ, డాక్టర్ల సంఘానికి చెందిన ముగ్గురు నాయకులు నిరవధిక నిరాహారదీక్ష ప్రారంభించి నేటికి నాలుగు రోజులైందని డాక్టర్ల సంఘం ప్రతినిధి ఒకరు చెప్పారు.

నిన్న రాష్ట్ర వైద్య ఆరోగ్య సర్వీసుల శాఖ డైరెక్టరేట్ వద్ద జరిగిన సంఘటనల పట్ల ఈప్రతినిధివర్గం విచారం వ్యక్తంచేశారు. అయితే అరెస్టయిన డాక్టర్లపై పెట్టిన కేసులన్నింటిని ఉపసంహరించుకోవాలని ఆయన ఉద్ఘాటించారు.

చీరాలలో రు 80 వేలు విలువగల బంగారం స్వాధీనం

విజయవాడ, మార్చి 21 : గుంటూరు కస్టమ్సుఅధికారులు చీరాలలోని ఒక బంగారం వర్తకుని యింటిపై దాడిచేసి రు. 80 వేలు విలువగల రెండు కిలోల బంగారు ఆభరణాలను నేడు స్వాధీనం చేసుకున్నారు. కస్టమ్సు సూపరింటెండెంట్ శ్రీ జి. ఎస్. చౌదరి నేతృత్వంలో యీ దాడి జరిగింది.

బంగారు కంట్రోలు చట్టం క్రింద కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

మార్చి 26న డిప్యూటీ స్పీకర్ ఎన్నిక

హైదరాబాద్, మార్చి 21: ఆంధ్రప్రదేశ్ శాసనసభ క్రొత్త డిప్యూటీ స్పీకర్ ఎన్నిక ఈ నెల 26న జరుగుతుందని స్పీకర్ శ్రీ రంగారెడ్డి రాష్ట్ర శాసనసభలో నిన్న తెలియజేశారు.

డిప్యూటీ స్పీకర్ పదవికి శ్రీ సి. జగన్నాథరావు రాజీనామాచేసినకారణంగా ఈఎన్నిక జరుగవలసివున్నది

ఉక్కు ఫ్యాక్టరీ స్థల సేకరణలో జాప్యం

అసెంబ్లీలో సభ్యుల తీవ్ర విమర్శ

హైదరాబాద్, మార్చి 21 విశాఖపట్నంలో రు. 1000 కోట్ల వ్యయంతో నెలకొల్పనున్న ఉక్కు ఫ్యాక్టరీ 1986 నాటి ఉత్పత్తి ప్రారంభించ గలదని, ప్రాథమిక అంచనాల వల్ల విశదమవుతున్నదని, పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి అసెంబ్లీలో నేడు ప్రకటించారు.

సి. పి. ఐ. సభ్యుడు శ్రీ ఎం. నాగిరెడ్డి అడిగిన ప్రశ్నకు జవాబు చెప్తూ ఆయన "యీ ఉక్కు ఫ్యాక్టరీకి స్థలం సేకరించడానికై రు. 50 లక్షలు సమకూర్చిన కేంద్రం త్వరలో రు. 45 లక్షలు మరల అందజేయగలదని, యీ సంవత్సరం జూన్ మాసాంతానికి యీ స్థల సేకరణకై మొత్తంమీద రు. 2 కోట్లు అందజేయగలదని" వివరించారు.

అత్యంత ప్రాధాన్యం గల యీ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని ఐదవ ప్రణాళికలో చేర్చకపోవడం పట్ల, స్థల సేకరణలో జరుగుతున్న అనవసర జాప్యం పట్ల పలువురు సభ్యులు తీవ్రంగా విమర్శించారు.

ఈ అంశంపై సభలో ప్రశ్నలు — సమాధానాలు కొంతసేపు జరిగాయి.

శ్రీ వెంకటసత్యనారాయణ ఉక్కు ఫ్యాక్టరీ స్థల సేకరణలో అనవసరంగా యింత ఆలస్యం జరుగుతున్న దెందుకు?

శ్రీ బసిరెడ్డి జూన్ నెలాఖరునాటికి స్థల సేకరణను పూర్తి చేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు గైకొంటున్నది.

శ్రీనివాసులురెడ్డి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీతోనే మంజూరు చేసిన సేలం, హాస్పేట ప్రాజెక్టులు త్వరితగతిని ప్రగతి సాధిస్తున్నాయి. సేలం ఫ్యాక్టరీ పూర్తి కావస్తున్నది. హాస్పేటలో స్థల సేకరణ పూర్తి అయింది. మరి విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ స్థల సేకరణ యింత మందకొడిగా ఎందుకు సాగుతోంది?

ఈ ప్రశ్నోత్తరాలు జరుగుతుండగా ముఖ్యమంత్రి కలుగ జేసుకొని "సేలం కర్మాగారం చాలా చిన్నదని, అక్కడ 'స్టెయిన్‌లెస్ స్టీలు' ఉత్పత్తి చేస్తారని, దానితో పోల్చి చూచినప్పుడు హాస్పేట, విశాఖ కర్మాగారాలు చాలా పెద్దవని, ఏటికి సుమారు రు. 1700 కోట్లు వ్యయమవుతుందని, విశాఖ ఫ్యాక్టరీ స్థల సేకరణ విషయంలో హిందుస్తాన్ స్టీల్ సంస్థ ఛైర్మన్ శ్రీ వహీద్ ఖాన్ విశాఖ వెళ్ళి వచ్చారని అన్నారు.

అంతే 1986 లో యీ కర్మాగారం ఉత్పత్తి ప్రారంభిస్తుందని శ్రీ బసిరెడ్డిచేసిన ప్రకటనతో ఆయన ఏకీభవించలేదు.

కర్మాగారంలో దశలవారీగా 'స్ట్రైన్' ల నిర్మాణం చేస్తారని, యీ స్థితిలో 1986 కన్న ఐదవ ప్రణాళిక అంతానికి ముందుగానే పని ప్రారంభించ గలదని ఆయన స్పష్టం చేశారు.

ఈ కర్మాగారం గురించి సమగ్ర నివేదికను కేంద్రం పరిశీలనకై త్వరలో పంపించగలరని శ్రీ బసిరెడ్డి అన్నారు.

సి. వి. కె. రావు ఉక్కు ఫ్యాక్టరీని ఐదవ ప్రణాళికలోనే ఎందుకు పూర్తి చేయరు?

ముఖ్యమంత్రి ఐదవ ప్రణాళికలో భవనాల నిర్మాణం పూర్తిచేసి, ఒక ఫర్నెస్ ప్రారంభించడానికి అవకాశం ఉంది.

జకర్తా, మార్చి 19: ఎలిజబెత్ రాణి ఇండోనేసియాలో అధికార హోదాలో పర్యటించడానికై నిన్న ఇక్కడకు వచ్చారని టాస్ వార్తాసంస్థ ప్రకటించింది. ఆమె ప్రెసిడెంట్ సుహార్తోను కలుసుకున్నారు కూడా.

ప్రధానితో కామరాజ్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 21 : పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజ నేడు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని, దాదాపు గంటకు పైగా ఆమెతో చర్చలు జరిపారు.

పుదుచ్చేరి, కోయంబత్తూరులలో ఇటీవల జరిగిన ఉప ఎన్నికల ఫలితాలను గురించి వీరు సమీక్షించినట్లు తెలుస్తున్నది. ఈ ఎన్నికలలో రెండు కాంగ్రెసు పార్టీలు పరస్పరం సహకరించుకున్నాయి.

దేశంలోని ప్రస్తుత పరిస్థితి, వివిధ రాష్ట్రాలలో వ్యాపిస్తున్న దవుర్జన్య చర్యలు, మొదలైన విషయాలపై కూడా శ్రీ కామరాజ శ్రీమతి ఇందిరాగాంధి చర్చించినట్లు తెలుస్తున్నది.

అంతకుముందు శ్రీకామరాజ శ్రీ మురార్జీ దేశాయిని కలుసుకున్నారు.

ప్రిన్సెస్ ఆనీ అపహరణకు యత్నం: లండన్ కాల్పుల్లో నల్గురికి గాయాలు

లండన్, మార్చి 21: ఎలిజబెత్ రాణి కుమార్తె, ప్రిన్సెస్ ఆనీని అపహరించే యత్నంతో గతరాత్రి లండన్ నగరం నడిబొడ్డులో పిచ్చలపిడిగా జరిపిన కాల్పులలో నలుగురు గాయపడినట్లు హోంశాఖ మంత్రి శ్రీ రాయ్ జెంకిన్స్ నేడు కామన్స్ సభలో ప్రకటించారు.

ప్రిన్సెస్ ఆనీ, ఆమెభర్త కెప్టెన్ మార్క్ ఫిలిప్స్‌లు కారులో బకింగ్‌హామ్ పాలెస్‌కు తిరిగివెళుతుండగా ఈ సంఘటన జరిగింది. వీరిద్దరు కారులో వెళుతుండగా వెల్లంటి ఫోర్డ్ కారులోనుంచి ఒక వ్యక్తి బయటకు దూకి తన పిస్టల్‌తో ఆరుసార్లు వారిపై కాల్పులు జరిపారు. తర్వాత ఆ పిస్టల్ ఒక వీధిలో కనుపించింది.

కామన్స్ సభలో మెజారిటీ నాయకుడు శ్రీ ఎడ్వర్డ్ షార్ట్ ఒక రేడియో విలేఖరితో మాట్లాడుతూ ఈ కాల్పులు జరిపిన వ్యక్తి వద్ద ఎలిజబెత్‌రాణికి ఉద్దేశించిన ఒక లేఖ వుందని, ఆ సుదీర్ఘమైన లేఖలో — ప్రిన్సెస్ యానీని అపహరించిన పిమ్మట విడుదల చేయడానికి కొంత ధనాన్ని కోరారని, ఆ లేఖను తామచూశానని చెప్పారు.

ఆ వ్యక్తి ప్రిన్సెస్ ఆనీ, ఆమెభర్త వున్న కారుపై కాల్పులు జరుపుతుండగా నివారించ యత్నించిన ప్రిన్సెస్ అంగరక్షకుడు, కారు డ్రైవర్, ఒక పోలీసు, టాక్సీలో వెళుతున్న ఒక పత్రికా ప్రతినిధి గాయపడ్డారు.

ఈ సందర్భంగా పోలీసులు ఒకరిని అరెస్టు చేసి, ప్రశ్నిస్తున్నారని, శ్రీ జెంకిన్స్ తెలిపారు. అయితేతేతలనెవరో ఆయనతెలుపలేదు. అయితే ఆ వ్యక్తి ఇంగ్లీషువాడేనని పోలీసులు చెప్పారు.

అబుల్ గఫూర్ రాజీనామా చేయటం మంచిది

శ్రీ జయప్రకాశ్ నారాయణ్ సూచన

పాట్నా, మార్చి 21 : గత సోమవారం నాడు పాట్నాలో సంభవించినట్లుగా ప్రభుత్వ యంత్రాంగం మరే ఇతర దేశంలో నైనా విఫలమైనట్లయితే ప్రభుత్వం వెంటనే రాజీనామా సమర్పించి ఉండేదని శ్రీ జయప్రకాశ్ నారాయణ్ నిన్న అన్నారు. కాని ఈదేశంలో మాత్రం మనం అన్ని అనర్థాలకు ఇతరులను బాధ్యులుగా చిత్రిస్తూ ఏవో సాకులు చూపటంతో ప్రవీణులము అని ఆయన విమర్శించారు.

కాంగ్రెస్ అధిష్టానవర్గం ఆదేశం ఏవిధంగా ఉన్నప్పటికీ, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ ఆత్మ పరిశీలన చేసుకొని, తన స్వప్రయోజనాల దృష్ట్యాను, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యాను, ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయటం మంచిది అని శ్రీ జయప్రకాశ్ అన్నారు.

శ్రీ గఫూర్ మంత్రివర్గం రాజీనామా చేయటమే కాక, ప్రభుత్వ యంత్రాంగంలో ప్రస్తుతం అత్యున్నత పదవులలో ఉన్నవారిని, పోలీసు శాఖలోని ఉన్నతాధికారులను తక్షణమే బదిలీచేసి, కొత్తవారిని నియమించాలని కూడా శ్రీ జయప్రకాశ్ సూచించారు. ఈ సూచనలు చేయటంలో తనకు ఏవిధమైన దురుద్దేశాలు లేవని, ప్రజా సంక్షేమం ఉన్నతమైన ప్రజాస్వామ్య వస్తుల దృష్ట్యా మాత్రమే తాను ఈవిధంగా సూచిస్తున్నానని శ్రీ జయప్రకాశ్ స్పష్టం చేశారు.

యువతరం వారిని తాను తన ప్రసంగాల ద్వారా రెచ్చగొట్టినట్లు విల్లిలకేసు, పాట్నా లకేసు కొన్నివర్గాల వారు ఆరోపించటాన్ని శ్రీ జయప్రకాశ్ ఖండించారు. తన మాటలకు కొందరు వక్రభాష్యాలు చెప్పటం మామూలేనని ఆయన అన్నారు.

గోదావరిలో లాంచీనుంచి పడి యువకుని మృతి

కొవ్వూరు, మార్చి 21: రాజమండ్రి నుంచి వస్తున్న ఒక లాంచి మెట్లుపైనుంచి 20 సంవత్సరాల వయస్సు గల గుర్తింపబడని ఒక యువకుడు నిన్న ఉదయం కాలుజారి గోదావరిలో పడి మరణించినట్లు తెలియజేయబడింది.

ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులవల్ల ప్రమాదం

హింసాత్మక ధోరణులను సమైక్యంగా ప్రతిఘటించాలని ప్రజలకు ప్రధానమంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, మార్చి 21: ఈనాడు దేశంలోని కొన్ని ప్రాంతాలలో సాగుతున్న హింస, దౌర్జన్యాలను ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి తీవ్రంగా నిరసించారు. దేశం అనుసరిస్తున్న సిద్ధాంతాలపైన, ఆదర్శాలపైన, ప్రజాస్వామ్యంపైన కొన్ని శక్తులు దాడి చేస్తున్నాయని కూడా ఆమె ఉద్ఘాటించారు.

వక్రమార్గాలద్వారా ఎన్నికల ఫలితాలను తారుమారు చేయాలని ఈ శక్తులు వాంఛిస్తున్నవని, ఇటువంటి వ్యక్తులు కొద్దిమంది భయోత్పాత వాతావరణం సృష్టించడానికి ప్రయత్నిస్తున్నారని, అత్యధిక సంఖ్యాక ప్రజలకు ఈ ఆందోళనలతో సంబంధంలేదని, ఆమెఅన్నారు.

భారత జాతీయ గనుల పనివారి సమాఖ్య రజతోత్సవాలను నేడిక్కడ ప్రారంభిస్తూ, ప్రధాన మంత్రి ప్రసంగించారు.

ఇలాంటి శక్తులు తెచ్చిపెట్టిన సవాళ్ళను ప్రజలు సమైక్యంగా ఎదుర్కోవాలని, ఈ హింసాత్మక శక్తులను ప్రతిఘటించడం ప్రతి ఒకపౌరుని కర్తవ్యమని, ప్రభుత్వంపైన సమాజంపైన ఇలాంటి దాడులు, హింసాకాండ సాగుతున్నప్పుడు ఇండియా భవిష్యత్తు ఏరీతిగా ఉంటుందో ఆలోచించడం ప్రతిఒక్క పౌరుని ధర్మమని శ్రీమతిగాంధి ఉద్బోధించారు.

బీహార్‌లో దౌర్జన్యాలను గురించిప్రస్తావిస్తూ, శ్రీమతి గాంధి, రైల్వే ఆస్తులకు విపరీతమైన నష్టం వాటిల్లినదని అన్నారు. ఆస్తుల నష్టం కంటె, జాతి ఆదర్శాలు ధ్వంసం కావడం మరింత పెద్ద నష్టమని ఆమె ఆవేదన వ్యక్తంచేశారు.

కాల్పులలో మరణించినవారి కుటుంబాల పట్ల ప్రధాని తమ సానుభూతిని ప్రకటించారు.

"వ్యక్తులు మరణించడం ప్రశ్నకాదు. ఒక జాతి నిర్దిష్టమైన ఆశయాలతో, సిద్ధాంతాలతో మాత్రమే జీవించ గలుగుతుంది. అంతేకాని, హింస, దౌర్జన్యాలతో జీవించలేదు" అన్నారు ప్రధానమంత్రి.

రెండు రోజులు జరిగే ఈ ఉత్సవాలకు సుమారు 300 మంది ప్రతినిధులు హాజరైనారు.

కొన్ని శక్తులు అనుగుణంగా ప్రభుత్వ విధానాలు ఏర్పరిచేవిగానే ఉంటవని, గోధుమల టోకువాణిజ్య స్వాధీనం, ఇలాంటి వ్యతిరేకత వస్తుందనే అనుకున్నంతగా జయప్రదం కాలేదని ప్రధాని తెలియజేశారు.

బయటనుంచి వచ్చే ప్రమాదాలనుగురించి కూడా శ్రీమతి గాంధి ప్రస్తావించారు. ప్రజలు అప్రమత్తులై సమైక్యంగా వ్యవహరించినప్పుడే ఎన్ని ప్రమాదాలైనా దేశం ఎదుర్కొనగలుగుతుందని ఉద్ఘాటించారు.

'డిగో గార్సియాలో సైనిక స్థావర నిర్మాణంపై పునరాలోచన'

అల్జీర్స్ సమావేశంలో అమెరికా, బ్రిటన్‌లకు శ్రీ స్వరణ్ సింగ్ విజ్ఞప్తి

అల్జీర్స్, మార్చి 21: హిందూమహాసముద్ర ప్రాంత దేశాల కోర్కెను మన్నించి, డిగో గార్సియా దీవిలో నౌకాదళ స్థావరాన్ని నిర్మించే నిర్ణయాన్ని విరమించవలసిందని ఇండియా విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్ నిన్న అమెరికా, బ్రిటన్‌లకు విజ్ఞప్తి చేశారు.

ఆయన అలీన దేశాల విదేశాంగమంత్రుల సంఘ సమావేశంలో ప్రసంగిస్తూ అమెరికా, బ్రిటన్‌ల నిర్ణయం, హిందూ మహాసముద్ర ప్రాంతాన్ని అగ్రరాజ్యాల ఉద్రిక్తతలు, శత్రుత్వాలకు అతీతంగా శాంతిమండలంగా చేయాలన్న ఆ ప్రాంతంలో అత్యధిక దేశాల కోర్కెకు విరుద్ధమైనదని అన్నారు.

అలీన దేశాలు లుసాకా సమావేశం నాటి నుంచి హిందూమహాసముద్ర ప్రాంతాన్ని శాంతిమండలంగా చేయాలని కోరుతున్నాయి, దానిని, జనరల్ అసెంబ్లీ ఆమోదించిన ప్రకటనను కూడా అమెరికా, బ్రిటన్‌లు ఉల్లంఘించాయని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఇప్పటికైనా దీనితో సంబంధంగల అగ్రరాజ్యాలు తమ నిర్ణయాన్ని పునరాలోచించుకొని హిందూమహాసముద్ర ప్రాంతదేశాల కోర్కెననుసరించగలవని తాను ఆశిస్తున్నట్లు శ్రీ స్వరణ్ సింగ్ అభిభాషించారు. ఈ లక్ష్యసాధనకు అలీనదేశాలు ఐక్యరాజ్యసమితిలోను, ఇతరత్రాకూడా కృషి చేయాలని ఆయన ఉద్ఘాటించారు.

శ్రీ స్వరణ్ సింగ్ తమ ప్రసంగంలో పశ్చిమాసియాలో ఇటీవలి పరిణామాలను గురించి ప్రస్తావించి దురాక్రమణ దారులు పాలస్తీనా, పాలస్తీనాలు న్యాయంచేయాలని అరబ్‌లు అని వేదిక అపై సమర్థించాలని అలీన దేశాలకు విజ్ఞప్తి చేశారు.

కల్తీ నిరోధచట్టం వచ్చే అసెంబ్లీ సమావేశానికి వాయిదా

హైదరాబాద్, మార్చి 21 కల్తీ నేరస్థులకు కఠిన శిక్షలు విధించడానికి అవకాశం యిచ్చే బిల్లును వచ్చే అసెంబ్లీ సమావేశాలలో ప్రవేశపెడతారని, ఆరోగ్య శాఖమంత్రి శ్రీ కె. రాజమల్లు శాసనమండలిలో నేడు ప్రకటించారు. ఈ అంశంపై వచ్చిన పలు అనుబంధ ప్రశ్నలకు ఆయన జవాబులు చెప్పారు.

కల్తీ మందులు విక్రయిస్తున్నవారిని విజయవాడలో కనుగొనడం జరిగినదని, దర్యాప్తు జరుగుతున్నదని ఆయన వివరించారు.

విద్యార్థులపై కేసుల ఉపసంహరణ

ప్రత్యేకాంధ్రోద్యమంలో పాల్గొన్నందుకుగాను విద్యార్థులపై రిజిస్టరయిన 44 కేసులు పెండింగ్‌లో ఉన్నాయని, హత్యలు జరిగిన సంఘటనలతో సంబంధంగల కేసులు మినహా మిగిలిన వారిపై అన్ని కేసులను ఉపసంహరించారని శ్రీ కృష్ణమూర్తి నాయుడు నేడు శాసనమండలిలో ప్రకటించారు.

శాసనసభకు అనుబంధపద్దుల సమర్పణ

హైదరాబాద్, మార్చి 21 : ఆర్థిక మంత్రి శ్రీమాకలరామచంద్రారెడ్డి 180.85 కోట్ల రూపాయల మేరకు శాసనమండలికి అనుబంధ పద్దులను సమర్పించారు. శాసనసభకు కూడా ఈ పద్దులను అందజేశారు.

మొత్తం 43 పద్దులకు సంబంధించిన సొమ్మును కేటాయింపవలసిందని ఆయన కోరారు.

రఘునాథరెడ్డి ప్రభృతుల ఎన్నిక

[1వ పేజీ తరువాయి]

నుంచి నేడు రాజ్యసభకుముస్లింలీగ, కాంగ్రెసు, పార్టీలను అభ్యర్థులైన శ్రీ బి. వి. అబ్దుల్లా కోయా, శ్రీమతి లీలా దామోదర మీనన్, శ్రీ వి. విశ్వనాథ మీనన్ గెలుపొందారు. వీరు ముగ్గురు మొదటి లెక్కింపులోనే గెలుపొందారు.

పోటీలో పాల్గొన్న అభ్యర్థి అయిన శ్రీ జి. విశ్వంభరన్‌కు 21 వోట్లు మాత్రమే వచ్చి ఓడిపోయారు.

హిమాచల్ ప్రదేశ్

సిమ్లా, మార్చి 21 : హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీనుంచి రాజ్యసభకు పూర్వపు పంజాబు రాష్ట్ర డిప్యూటీ మంత్రి, కాంగ్రెసు అభ్యర్థి అయిన శ్రీ గ్యాన్‌చంద్ టోటూ నేడు గెలుపొందారు.

ఆయనకు 60 వోట్లు రాగా, ప్రత్యర్థి అయిన శ్రీ సుదర్శ గోపాల్ (జ. సం) కు 4 వోట్లు మాత్రం వచ్చాయి.

త్రిపురలో 'టాస్'తో కాంగ్రెస్ అభ్యర్థి ఓటమి

అగర్తాలా, మార్చి 21 : త్రిపుర అసెంబ్లీ నుంచి రాజ్యసభకు పోటీ చేసిన ఇద్దరు అభ్యర్థులైన శ్రీ బీర్‌చంద్రదేవ్‌వర్మకు, కాంగ్రెసు అభ్యర్థి శ్రీ డి. ఆర్. నందికి సమానంగా 29 వోట్లు రావడంతో 'టాస్' వేసిన పిమ్మట ప్రతిపక్షాలు బలపరచిన శ్రీ బీర్ చంద్రదేవ్ వర్మ గెలుపొందారు.

మద్రాసు, మార్చి 20. ఒక హోటల్‌లో జనవరిన కానిస్టేబుల్ నిన్న రాత్రి యిక్కడ హత్యచేశారు. ఇతడి తలపై బలమైన గాయాలు తగలడంతో ఆస్పత్రికి తీసుకు వెళ్ళుండగా దారిలోనే మరణించాడు.

తెలుగునాడు

శ్రీకాకుళం

శ్రీకాకుళం జిల్లాపరిషత్తు సర్వసభ్య సమావేశం శ్రీ జి. శ్రీరాములునాయుడు అధ్యక్షతన జరిగింది. జిల్లాలోని ఎరువుల పంపిణీ, పశుపోషణ, పరిశ్రమలు, ఆర్థిక, ఆహార పరిస్థితులను ఈ సమావేశం సింహావలోకనం చేసింది. శ్రీమతి మజ్జి వరలక్ష్మి, శ్రీ వేతల సీతయ్య, శ్రీ పి. యజ్ఞేశ్వరరావు ప్రత్యేక సభ్యులుగా ప్రమాణం స్వీకరించారు. సీతంపేట పంచాయతీ సమితి అధ్యక్షుడుగా ఎన్నికైన శ్రీ ఆరిక భద్రయ్య జిల్లాపరిషత్తు సభ్యుడుగా ప్రమాణం స్వీకరించారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానం చెప్తూ వ్యవసాయశాఖ డిప్యూటీ డైరెక్టరు శ్రీ శర్మ — జిల్లాలో ఎకరానికి 25 కిలోలచొప్పున 1120 టన్నుల అమ్మోనియా సరఫరా చేసినట్లు చెప్పారు.

ఒంగోలు

ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఇన్స్పెక్టర్ల సంఘం ప్రకాశం జిల్లా శాఖ సమావేశం శ్రీ కె. రాధాకృష్ణమూర్తి అధ్యక్షతన జరిగింది. శ్రీ పి. కోటయ్య అధ్యక్షుడుగా, శ్రీ జి. వి. ఎస్. చలపతిరావు కార్యదర్శిగా, శ్రీ ఎస్. ఖాసింసాహెబ్ కోశాధికారిగా ఎన్నికైనారు.

తెనాలి

ఆంధ్రప్రదేశ్ హెల్త్ ఇన్స్పెక్టర్ల సంఘం గుంటూరు శాఖకు అధ్యక్షుడుగా శ్రీ బి. వి. రమణారావు, కార్యదర్శిగా శ్రీ డి. రామారావు, కోశాధికారిగా శ్రీ ఎస్. వెన్నిస్వామి ఎన్నికైనారు.

తెనాలిలో శ్రీ వివేకానంద విద్యా మందిర్ రెండవ వార్షికోత్సవం శ్రీ కమల్ కుమార్ 17న ప్రారంభించారు. డాక్టర్ వి. లక్ష్మీనారాయణమూర్తి అధ్యక్షత వహించారు. కుమారి కె. అరుణాదేవి స్వాగతం పలికారు. శ్రీమతి టి. కుమారి నివేదిక సమర్పించారు. శ్రీ పి. లక్ష్మీనరసింహమూర్తి కార్యదర్శి నివేదిక సమర్పించారు. శ్రీ వేదాంతం కృష్ణప్రసాద్, శ్రీ గుడివాడ హనుమంతరావు, కుమారి పి. లలితాకుమారి మాట్లాడారు. శ్రీమతి ఇలా కమలకుమార్ బహుమతులు పంపిణీ చేశారు. విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.

తెనాలి అరవింద సాహిత్య సేవాసమితి వారు డాక్టర్ బసిరి వెంకట లక్ష్మీనరసింహారావుకు 17న సన్మానం చేశారు. డాక్టర్ జి. వి. కృష్ణారావు అధ్యక్షత వహించారు. శ్రీ పి. ఆర్. కోటేశ్వరరావు స్వాగతం చెప్పారు. శ్రీ కొంపెల్ల సుబ్బారావుపరాశరాచార్యులు, శ్రీ అగ్నిహోత్రం వాసుభూషణం, శ్రీ జి. సత్యనారాయణ ప్రభృతులు మాట్లాడారు. శ్రీమతి ఎస్. అచ్యుతాంబ పండిత శాలువా బహూకరించారు. శ్రీ నరసింహారావు సన్మానం లక్ష్యలక్షణ గురించి చెప్పారు. శ్రీ పి. ఆర్. కోటేశ్వరరావు వందన సమర్పణ చేశారు.

మార్కాపురం

మార్కాపురం వాసవి కన్యకా పరమేశ్వరీ ఆర్ట్స్ సైన్సు కామర్స్ కళాశాల స్నాతకోత్సవం హైదరాబాదు సెంట్రల్ యూనివర్శిటీ ఇన్‌స్టిట్యూట్ ప్రిన్సిపాలు శ్రీ పి. సోమరాజారావ్ అధ్యక్షతన జరిగింది. ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. శ్రీరాములు డిగ్రీలు బహుకరించారు.

మార్కాపురంలోని శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆర్ట్స్ సైన్స్ కామర్స్ కళాశాల శాశ్వత భవనాలకు విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మార్చి 10న శంకుస్థాపన చేసి ప్రసంగించారు. సభకు శ్రీకందుల ఓబులరెడ్డి అధ్యక్షత వహించారు. కళాశాల కమిటీ కార్యదర్శి వివరణప్రతం సమర్పించారు. శ్రీ జూపూడి యజ్ఞనారాయణ (ఎం. ఎల్. సి.), శ్రీ ఎం. నాసర్‌బేగ్ (ఎం. ఎల్. ఎ.), కమిటీ అధ్యక్షుడు శ్రీ యక్కలి బాలరత్నం, శ్రీ యక్కలి కృష్ణయ్య మాట్లాడారు. ఈ భవన నిర్మాణానికి రు. 6— లక్షల వ్యయాన్ని అంచనా వేశారు. శ్రీ వేగినాటి కోటయ్య తాలూకాలోని కరువు పరిస్థితులను తెలిపారు. శ్రీ ఎస్. సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

కొల్లేటికోట

కైకలూరు తాలూకా కొల్లేటికోట గ్రామంలో వేంచేసియున్న శ్రీ పెద్దింటి అమ్మవారి జాతర మహోత్సవాలు ఇటీవల జరిగాయి. సుమారు 60 వేలమంది యాత్రికులు పాల్గొన్నారు. మార్చి 5న జలదుర్గ అమ్మవారికి కళ్యాణ మహోత్సవం జరిగింది.

జాంగ్రపేట

జాంగ్రపేట భట్ల వీరన్న, మీగడ నాగయ్య ఉన్నత పాఠశాల ద్వాదశ వార్షికోత్సవం విజయవాడ ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ శ్రీ బి. రజనీకాంతరావు అధ్యక్షతన జరిగింది. విద్యార్థులు మంచి క్రమశిక్షణను అలవర్చుకుని, ఆదర్శ పౌరులుగా వాలని ఆయన హితవు పలికారు. కప్రధానోపాధ్యాయులు శ్రీ వి. జి. కృష్ణ వార్షిక నివేదిక సమర్పించారు. ఆత్మ

పోటీలలో గెల్చిన విద్యార్థిని, విద్యార్థులకు శ్రీ గోరాబత్తుని వెంకటేశ్వర్లు బహుమతి ప్రదానం చేశారు. శ్రీ వేరక వెంచయ్య కూడా మాట్లాడారు. విద్యార్థుల వైజ్ఞానిక ప్రదర్శనలతో శ్రీ రజనీకాంతరావు రచించి వుగాలస్తంభాలు, యింకా యక్షగానక నృత్యాలు, పాటలు, కోలాటములు ఉన్నాయినే శ్రీ పి. సోమశేఖరరావు అనే విద్యార్థిని ఆనేకులు ధనరూపంతో ప్రోత్సహించి, ఆతని ప్రతిదినను కొనియాడారు. శ్రీ వి. జి. కృష్ణ వందన సమర్పణ చేశారు.

రేపల్లె

రేపల్లెలో శ్రీ గంగా సర్వరవర్షిని సమేత స్వయంభూ రామలింగేశ్వరస్వామి వారి కల్యాణోత్సవాలు యిటీవల జరిగాయి. కల్యాణ మండపానికి శిఖర ప్రతిష్ఠ, స్వామి కల్యాణం, శ్రీ చిరుకోలు పంచ నారాయణ దంపతులు జరిపి అన్నదానం చేశారు.

పెదపులిపర్రు

పెదపులివర్రులోని శ్రీ భూనీలా సమేత వరదరాజుస్వామి వారి కల్యాణ మహోత్సవాలు యిటీవల అయిదురోజులు జరిగాయి. నాటక ప్రదర్శనలు జరిగాయి. రథోత్సవం కూడా జరిగింది.

రేపల్లెలో శ్రీ పట్టాభిరావు దేవాలయంలో డిసెంబర్ 16 నుండి భాగవత పురాణ కాలక్షేపాలుజరిగాయి. మార్చి 10న శ్రీరుక్మిణి సత్యభామా సమేత వేణుగోపాలస్వామి వారి కల్యాణం శ్రీ తడవర్తి రామమోహనరావు శ్రేష్ఠి జరిపించారు.

గ్రహబలం

23-3-74 శనివారం

శ్రీ ప్రమాదీచ ఫాల్గుణ బహుళ అమావాస్యరా 12—13 కు, పూర్వాభాద్ర పగలు 2—39కు, ఈ రోజు ప్రభావాది వాక్యములు పెడుతుంది.

మేషం: వ్యవహారములు కార్యాలు అధికంగా వుంటాయి. ఖర్చులు అధిక మయిన ప్రయాణాలు గురవుతారు. ప్రయాణాలలో అన్నివిధాల జాగ్రత్త వహించండి.

వృషభం : అనుకూలమయిన రోజు. వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. ప్రయత్నాలు నెరవేరుతాయి. మాట పలుకుబడి వుంటుంది.

మిథునం: అనుకూలమయిన రోజు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. దైవబలంవల్ల కార్యక్రమాలు విజయవంతాలవుతాయి. ఆధ్యాత్మిక విషయాలు

కర్కాటకం: తిప్పట ఉసుగుల కార్యక్రమాలు కుటుంబ సమస్యలు అధికంగా వుంటాయి. తీవ్రాలోచనలు విఘ్నాభంగం సంభవం. పున్యవ్యవహారాలకు జాగ్రత్త సూచన.

సింహం: ప్రయాణాలలో అన్నివిధాల జాగ్రత్త చూపండి. ఆహార విహారాలలో మెలకువ మంచిది. తలచినపనులు శ్రమానంతర ఫలితం ఇస్తాయి.

కన్య: వృత్తి వ్యాపారాలలో పోటీవున్నా ప్రోత్సాహం లభిస్తుంది. పలుకుబడితో కొన్ని కార్యాలు సాధిస్తారు. అయితే తీవ్రాలోచనకు గురవుతారు.

తుల: అనుకూలమయిన రోజు. శత్రువులు లొంగి వుంటారు. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వృత్తిలో ప్రోత్సాహం సంభవం.

వృశ్చికం: ఇంట—బయట సమస్యలు అందక్షకలిగిస్తాయి. విఘ్నాభంగం ఆరోగ్యభంగం ఏర్పడవచ్చు. స్థిరాస్తి వానిజ్యాలలో శ్రద్ధ చూపండి. అనూరాధ వారికి శ్రమాధిక్యత.

ధనుస్సు: తలచిన పనులు విరామంగా నైనా ఫలిస్తాయి. సుఖ— శాంతులులోపించినా వృత్తి వ్యాపారాలలో శ్రమానంతర ఫలితం అందుకుంటారు.

మకరం: అనుకూలమయిన రోజు. వృత్తి వ్యాపారాలు అభివృద్ధిదాయకంగా వుంటాయి. శత్రువులుగ బులాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారాలువిజయవంతమవుతాయి.

కుంభం: కుటుంబంలో వివిధ రకాల సమస్యలు ఆలోచనలోకి వస్తాయి. ధనవ్యయం వున్నా ఆదాయం వుంటుంది. దైవ ధ్యానం వల్ల కొంత శాంతి లభించవచ్చు.

మీనం: కార్యక్రమాలలో విరుత్సాహంఎక్కువగా వుంటుంది. ప్రయత్నాలు విరామంగా ఫలిస్తాయి. సుఖ శాంతులకై తాపత్రయపడతారు. బంధు మిత్రుల వల్లవ్యయం సంభవం.

గూఢచారి కారిగిన్

విలియమ్సన్ ఆర్చి గుడ్విన్



ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ (సెంట్రల్) హైదరాబాద్

ఎం. పి. 147/73

ది సింగరేణి కాలరీస్ కో లిమిటెడ్ రామగుండం డివిజన్ 2 పోస్ట్: గోదావరి ఖని.

ఎదిరి

శ్రీ టి. నారాయణరెడ్డి ఎక్స్‌నావల్ ఎస్. అండ్ పి. సి., రామగుండం డివిజన్.

పిటిషన్ 26—3—1974తేదీ ఉదయం 11గంటలకు ట్రిబ్యునల్‌లో విచారణ చెయ్య బడినప్పుడు నీవు హాజరుకావలసి వున్నదని, గ్రహించవలెను. అలా హాజరై నీవు వాదించుకోని పక్షంలో ఎక్స్‌పార్టీ నిర్ణయం జరుగగలదు.

ఏజెంట్,
సింగరేణి కాలరీస్ కో లిమిటెడ్,
రామగుండం డివిజన్ 2

ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ (సెంట్రల్) హైదరాబాద్

ఎం. పి. 148 ఆఫ్ 73

ది సింగరేణి కాలరీస్ కో లిమిటెడ్ రామగుండం డివిజన్ 2 పోస్టు: గోదావరి ఖని

ఎదిరి

శ్రీ హాసన్ బహదూర్ వన్ ఎక్స్‌వాచ్‌మన్ ఎస్. అండ్ పి. సి. రామగుండం డివిజన్.

పిటిషన్ 26—3—74 తేదీ ఉదయం 11గంటలకు ట్రిబ్యునల్‌లో విచారించబడగలదని ఆ సమయంలో నీవు హాజరుకావలసివున్నదని గ్రహించవలెను. నీవుహాజరై వాదించుకోని యెడల ఎక్స్‌పార్టీ నిర్ణయం జరుగగలదు.

ఏజెంట్,
సింగరేణికాలరీస్ కో, లిమిటెడ్,
రామగుండం డివిజన్ 2.

శ్రీరామనవమి వ్యవసాయ, పారిశ్రామిక ఎగ్జిబిషన్
మునిసిపల్ స్టేడియం, రాజమండ్రి.
24—3—74 నుండి 23—4—74 వరకు
ఆనంద సంవత్సర ఉగాది ! సమస్త కార్యకలాపాలకు ఉగాది !
సమస్త వ్యవహారపరులకి ఉగాది ! సర్వరాగానంద భావములకు ఉగాది !
కనుక 17—3—1974 నకు బదులు ఆనంద సంవత్సర ఉగాది నుండి (24—3—74) ఎగ్జిబిషను ప్రారంభోత్సవము నెరపబడును. కనుక ఆసక్తిపరులు ఈ మార్పును గమనించ ప్రార్థన.
ఎగ్జిబిషన్ కమిటీ, ఫోను 2116.

22 కే. టి. బంగారు అందమైన నగలు & ఆకర్షణీయమైన వెండి పాత్రలు
మా సీలు నాణ్యతకు ప్రతిరూపము
బాపాలాల్ & కం.,
నగల ఉత్పత్తిదార్లు, రతన్ బజారు, మద్రాస్-3

నయమైన సరకులను కొనండి!! ప్రతిరోజు అదృష్ట బహుమానంగా ట్రాన్సిస్టర్ గెలువండి!!!
తక్కువధరలో బట్టలు కొనండి! మా ఉగాది బడ్జెట్‌లో 50% మిగుల్చు కొనుటకు గొప్ప అవకాశం. ఇంక 16 గంటలు మాత్రమే ఈ రోజు మరియు రేపు మాత్రమే వేడే దయచేయండి.

46 గంటలు బ్రహ్మాండమైన అమ్మకం
అసలు సిల్కు చీరలు 20%
మరియు బట్టలు రెడీమేడ్ దుస్తులు * ఉగాది పండుగకోసం తక్కువ ఇవ్వబడును
వై. హెచ్. వెంకటరమణప్పస కళ్యాణమందిరం (మహారాణి కాలేజి సమీపంలో) ప్యాలెస్‌రోడ్డు, బెంగుళూరు-1
విక్రయవేళలు మార్చి 22 అండ్ 23 రోజు ఉ. 10 నుండి మ. 2 గం. వరకు మరియు సా. 4 నుండి రా. 8 గం. వరకు.
ప్రతిరోజు లక్కీ గిఫ్టు డ్రా రాత్రి గం. 9 కు.
18—3—74 లక్కీ గిఫ్టు కూపన్ 15124.

లోకసత్త చదవండి
అనన్య సామాన్యమైన ప్రచారంకల
మరాఠీ దిన పత్రిక

వినికిడి సమస్యా

మీ చెవుడుకు తగిన తాజా ఆర్సి—ఒటికన్ ట్రాన్సిస్టరైజుడ్ వినికిడి సాధనం ఉచిత ప్రదర్శనకు, ఉచిత సలహాకు మా వినికిడి సాధనాల సలహాదారును సంప్రదించండి.
వేర్వేరు రకాల వినికిడి సాధనాలు కలవు. మీకు కావలసినవాటికి ఆయన ద్వారా ఆర్డరు బుక్‌చెయ్యవచ్చు.
సంప్రదింపు వేళలు: ఉదయం 9 గం. నుంచి మధ్యాహ్నం 1 గం.
మధ్యాహ్నం 2 గం. నుంచి సాయంత్రం 6 గం.
చివరి రోజు ప్రతిచోటా మధ్యాహ్నం 1 గంటవరకు మాత్రమే.

వరంగల్	: హోటల్ నటరాజ్, స్టేషన్ రోడ్.	మార్చి 23, 24
హైదరాబాద్	: వియో మైసూర్ కేఫ్, నాంపల్లి — స్టేషన్ రోడ్.	మార్చి 25, 26, 27
కర్నూలు	: వెంకటేశ్వర హోటల్, బస్సుస్టాండు దగ్గర, పోర్టు.	మార్చి 28, 29
కడప	: హోటల్ ప్రతాప్ బోర్డింగ్ అండ్ — లాడ్జింగ్, రైల్వే స్టేషన్ రోడ్.	మార్చి 30, 31
తిరుపతి	: భీమాస్ లాడ్జి (అనెక్సి) రైల్వేస్టేషన్— దగ్గర.	ఏప్రిల్ 1, 2.

HEARING AID CENTRE
Post Box No. 9122, BOMBAY-400025.
Brranch: 13/5, Sivagnanam Road, Pondy Bazaar, T. Nagar, MADRAS-600017.
CHARI

రాయలసీమ ఫైనాన్సియర్స్
(రిజిస్టర్డు) ప్రొద్దుటూరు
'11' వ డ్రా ఫలితములు.
5 బహుమతులు — ఒక్కొక్కరికి రు. 300లు నెం. 1856 (సి.నాగసుబ్బారెడ్డి, వేంపల్లి) 1042 (పి. జయరామిరెడ్డి, మడూరు) 988 (జి. బొజ్జమ్మ, పి. రామేశ్వరం), 6908 (విజయలక్ష్మి, మినరల్స్ ట్రేడింగ్ కంపెనీ, కోడూరు), 1251 (కె. రాజ్యలక్ష్మి ప్రొద్దుటూరు).
10 కన్సొలేషన్ బహుమతులు—ఒక్కొక్కరికి ఒక పెన్ సెట్.
1855 1857 1041 1043 987 939 607 609 1250 1252.
ప్రొద్దుటూరు, కె. రామసుబ్బారెడ్డి,
12.3.1974. మేనేజింగ్ పార్ట్నర్.

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

రాహోవు 12 నెలల అదృష్టం

కొర్చునిచ్చే పేరు, తండ్రిపేరు, పండుగపేరు, మునాలు వయస్సు, మీఆడ్రసు, పంపితే, వంశపారంపర్యంగా వస్తున్న కేరళజ్యోతిష్యముతో వ్యాపారం, వృత్తి, ఉద్యోగ, ఆరోగ్యం, లాటరీ, ధన అదృష్టం వగైరాలు నెలవారీగా వ్రాసి వి. పి. చేయబడును. రు. 2.40 ప్రపంచ విఖ్యాత ఎం. ఖాసిం, (బి.ఏ.), జ్యోతిష పండితులు, పాతూరు పేట, గుంటూరు—1. ఎ. పి.

ఎడ్యుకేషనల్

బుక్ సెల్లర్స్ గమనించ కోరిక

ప్రతి నకు కావలసిన మాప్స్, చార్ట్సు, గ్లోబులు మరియు ఇతర విద్యాపరికరములకు వ్రాయండి.
CLIFTON & Co. (P) Ltd. 63/1. Pan Bazaar, Secunderabad-500003

ప్రకటన

స్టెయిన్‌లెస్‌స్టీల్ షీట్‌మెటల్ ఇండస్ట్రీస్ అన్ని ముఖ్యమైన అప్రూవుడ్ యంత్రాలు రెడీస్టాకునుంచి లభించగలవు. వాయిదా సదుపాయం చెల్లింపుల గురించి కూడా ఆలోచించబడగలదు. మోడి 28/జి/3 పోస్ట్‌ఆఫీసువీధి, మద్రాసు—1.

స్వేచ్ఛా జీవి

మన దేశంలో ఆకలి కరువులు, నిరుద్యోగులు ఉన్నంతవరకు తృప్తిగా భుజించడానికి మనం సిగ్గుపడాలి — గాంధీజీ.

అసలు బాపూజీ కలలను గన్న రామ రాజ్యం ఎక్కడుంది? ఉచిత వివరాలకు, పి. బి. 1588, సికింద్రాబాద్. 500003.

ప్రకటన

పొన్నూరులో కళాపరిషత్.

పొన్నూరులో 74 మే 12 తేది నుండి 16 వ తేదీవరకు కాస్మోపాలిటన్ రిక్రియేషన్ సెంటర్ వారి ఆధ్వర్యమున నాటకలు, ఏకపాత్రల పోటీలు భారీ ఎత్తున జరుపుటకు కార్యవర్గం నిర్ణయించినది. కళాకారులందరు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచ కొనవలసిందిగా ఆహ్వానించడమైనది. మిగతా వివరములకు శ్రీ ఆరి వెంకటరత్నం, జనరల్ సెక్రటరీ కేలస్ స్వెటైట్, పొన్నూరు, గుంటూరు (జిల్లా), వారికి వ్రాసి తెలుసుకొనవచ్చును.

పొన్నూరు, కాస్మోపాలిటన్ రిక్రియేషన్
18.3.74. సెంటర్.

టెండరు నోటీసు

Rc. PDL. IA/74 A1
మునిసిపల్ ఆఫీసు, ధర్మవరం
తేదీ 11—3—74

ధర్మవరం పురపాలకసంఘమువారి మరియు దినసరి మార్కెట్టులు, జంతువధశాలలకు, 1974—75 సంవత్సరమునకు సుంకములను వసూలు చేసుకొను హక్కుకై సీలు వేసిన టెండర్లు 25—3—74 వ తేదీ సాయంత్రము 4.00 గంటలవరకు కోరబడుచున్నవి. పదరు టెండర్లు ఈ క్రింది సంతకపుదారుచే గాని లేదా వారియధికారము పొందినవారిచేగాని, ఆదేరోజు సాయంత్రము 4—00 గంటలకు తెరువబడును. వివరములు ఆఫీసులో ఆఫీసు పనిచేయు వేళలందు తెలుసుకొనవచ్చును.

(సం.) ఎ. సుందరరాజన్,
కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్,
ధర్మవరం మునిసిపాలిటీ.

టెండరు నోటీసు

"పమునూరు.—పూనూరురోడ్డులో మై. 4/4 వద్దఎనమకలవాగుపై కాజవే నిర్మాణము" అనుపనికి పిలువేసిన టెండర్లు ఈ జిల్లాపరిషత్తు యొక్క రిజిస్టర్డు కంట్రాక్టర్లవద్ద నుండి కోరబడుచున్నవి. టెండర్లు 23—3—74 సాయంత్రం 4 గం. ల వరకు తీసుకొనబడి ఆదేరోజు సాయంత్రం 4—30గం. లకు కంట్రాక్టర్ల లేక వారి ఏజెంట్ల సమక్షమున తెరువబడును. టెండరు ఫారములు 23—3—74 సాయంత్రం 3 గంటలవరకు అమ్మబడును. ఇతర వివరములు షరతులు ఈ ఆఫీసు పనిచేయు వేళలలో స్వయముగా తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఇంజనీయరు, ఎ/సి
జిల్లాపరిషత్తు, ఒంగోల్

కాఫీ బోర్డు బెంగుళూరు

1974 ఏప్రిల్‌కు బహిరంగ వేలం ద్వారా పూల్ కాఫీసేల్స్ అమ్మకం కార్యక్రమం

బహిరంగ వేలంద్వారా పూల్ కాఫీ అమ్మకాలు 1974 ఏప్రిల్‌లో క్రింద వివరించిన చోట్ల వాటి కెదురుగా సూచించబడిన తేదీలలో జరుగును.

1. బెంగుళూరు: 3—4—1974 — (ఉదయం 11.00 గం)
2. కోయంబత్తూరు: 16—4—74 — (ఉదయం 10—15 గం.)
3. విజయవాడ: 20—4—1974 — (ఉదయం 10—30 గం.)

1974 ఏప్రిల్‌లో కేరళ రాష్ట్రంలోని పూల్ ఏజంట్లు/డిపోలవద్ద వున్న స్టాకుల నుంచి విడుదల చెయ్యదలచిన పరిమితి సాధ్యమైనంతవరకు కోయంబత్తూరు వద్ద జరిగే వేలంలో బహిరంగ పరచబడును.

విజయవాడ పూల్ వేలంలో విజయవాడ సేల్స్ డిపోవద్దను సర్నిపట్నం పూల్‌డిపో వద్దను వున్న స్టాకు బహిరంగ పరచబడును.

బెంగుళూరు వద్ద 3—4—1974 తేదీన క్లోజుడ్ ఆక్షన్ జరుపబడును. బిడ్సు ఉదయం 11.00గంటలనుంచి సాయంత్రం 4—00 గంటలవరకు స్వీకరించబడును.

1974 ఫిబ్రవరికి సగటు ధరలు

1974 ఫిబ్రవరి పూల్ అమ్మకాలలో బహిరంగ వేలంద్వారా రాబట్టబడిన సగటు ధరలు (ఎక్సైజు సుంకం సహా—అమ్మకం పన్నుగాక

50 కేజీలకు రు.

1.	ప్లాంటేషన్ పిబి	434.00
2.	ప్లాంటేషన్ ఏ	402.00
3.	ప్లాంటేషన్ బి	369.75
4.	ప్లాంటేషన్ ట్రియేజి.	351.25
5.	ప్లాంటేషన్ ఇఫ్. బల్క్	370.50
6.	అరబికా చెర్రీ పిబి.	368.25
7.	అరబికా చెర్రీ ఏబి.	348.00
8.	అరబికా చెర్రీ ట్రియేజి	342.00
9.	అరబికా చెర్రీ ఇఫ్‌బల్క్	326.75
10.	రోబస్టా చెర్రీ పిబి.	372.75
11.	రోబస్టా చెర్రీ ఏబి	357.75
12.	రోబస్టా చెర్రీ ట్రియేజి	343.00
13.	రోబస్టా చెర్రీ ఇఫ్‌బల్క్	341.75

పి. వి. సుబ్రమణియన్,
చీఫ్ మార్కెటింగ్ ఆఫీసర్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

డెయిరీ డెవలప్‌మెంట్ డిపార్టుమెంట్
మిల్క్ పౌడర్ ఫ్యాక్టరీ: విజయవాడ

విజయవాడ నుంచి తిరుపతికి మరియు విజయవాడ నుంచి సికింద్రాబాద్‌కు పాల ఉత్పత్తుల రవాణాకు సీలువేయబడిన టెండర్లు 30—3—1974 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలవరకు కోరబడుతున్నవి. టెండర్లు సాదా కాగితంమీద పంపవలెను. 10 టన్నుల కెపాసిటీ కారియర్లలో, 7 టన్నుల కెపాసిటీ కారియర్లకు టక్కు లోడ్‌కు టక్కుకింత అని రేటు తెలుపవలెను. అంగీకరించబడిన టెండరుదారు 31—12—74 తేదీవరకు అమలులోవుండే అగ్రిమెంటు ఇవ్వవలెను. ప్రతి టెండరుతోను రు. 2,000 కు ఒక డిమాండ్ డ్రాఫ్టు ఎర్నెస్టుమనీ క్రింద అక్కౌంట్స్ ఆఫీసర్, మిల్కు పౌడరు ఫ్యాక్టరీ విజయవాడ పేర పంపవలెను.

ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను తిరస్కరించే అధికారం జనరల్ మేనేజరుకు కలదు.

(సం) కె. రామకృష్ణారావు,
జనరల్ మేనేజరు,
మిల్కు పౌడర్ ఫ్యాక్టరీ, విజయవాడ.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక

సంగ్రహ ప్రకటనలు

వేలం నోటీసు

సరదన్ రోడ్ వేస్ ప్రైవేట్ లిమిటెడ్ బందరు రోడ్, లబ్బీపేట, విజయవాడ—10

షార్ట్ లాస్ట్ ప్రోపర్టీ డిపో విజయవాడ నుండి డెలివరీ తీసుకొనక నిల్వయున్న సామానులు ది. 31—3—74 ఆదివారం ఉదయం గం. 11—00 వరకు పై సుదహరించిన మా ఆఫీసు ఆవరణలో బహిరంగముగా-వేలము వేయబడును.

వేలములో పాల్గొన గోరు వారు ది 31—3—74 ఆదివారం ఉదయం గం. 9—00 నుండి 10—30 వరకు పై మా ఆఫీసునందు రు. 25—00 లు డిపాజిటు కట్టి రసీదు పొందియుండవలెను.

మేనేజరు,
సదరన్ రోడ్‌వేస్ ప్రైవేట్ లిమిటెడ్.

అత్యధిక వెల 1 రూ. కి 10
స్థానిక పన్నులను అనుసరించి

యొక్క హెచ్చు వర్గపు నాణ్యతను అందుకోండి
Kajori
TRADE MARK NO. 207156
కాజోరి బనియన్

శ్రీపతి హొసియరి మిల్స్ ప్రవేట్ లిమిటెడ్, కలకత్తా-12



NGEF LTD LICENSEES AND AGENTS OF AEG West Germany
ఎన్‌జిఇఎఫ్ లైసెన్సీ ఏఇజి పశ్చిమ జర్మనీ
హెడ్ ఆఫీసు: పోస్టుబాక్సు 3876, బెంగుళూరు-560 038
ఫ్యాక్టరీ: బైయ్యప్పనహళ్ళి బెంగుళూరు-560 038
ఎక్స్‌పోర్టు డిపార్టుమెంట్: పోస్టుబాక్సు 6794, బెంగుళూరు-560 002
ప్రాజెక్టు డిపార్టుమెంట్: పోస్టుబాక్సు 3876, బెంగుళూరు-560 038
సేల్స్ ఆఫీసులు: పోస్టుబాక్సు 6832, బెంగుళూరు-560 002 ■ పోస్టుబాక్సు 6279, బొంబాయి-400 011 ■ పోస్టుబాక్సు 762, మద్రాసు-600 008 ■ పోస్టుబాక్సు 633, న్యూ ఢిల్లీ-110 001 ■ పోస్టుబాక్సు 9122, కలకత్తా-700 016.
ఆంధ్రప్రదేశ్‌లో అధికారంపొందిన డీలర్లు: యునైటెడ్ అగ్రో ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్, 147, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్ (అదిలాబాద్, కరీంనగర్, నిజామాబాదు, మెదక్, వరంగల్, హైదరాబాద్, మహబూబ్ నగర్, నల్గొండ, మరియు ఖమ్మం జిల్లాలకు) ఇ. కృష్ణారావు అండ్ బ్రదర్స్, అల్లూరి సీతారామరాజు రోడ్, సూర్యబాగ్, విశాఖపట్నం — 4, (విశాఖపట్నం, శ్రీకాకుళం జిల్లాలకు), శ్రీ సి. ఎన్. రెడ్డి, 40/441/డి. రైల్వేస్టేషన్ రోడ్, కర్నూలు (అనంతపూర్, కర్నూలు, మరియు కడప జిల్లాలకు).
AIYARS-NGEF-705 REV. II TEL

వైద్య నిపుణుల రాక!
చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు
మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు (ఆర్. ఎం. పి. ఇండి) ఎస్. ఎం. పి. క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవామేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్మునొప్పి, సరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యులని సంప్రదించి మందులు పుచ్చుకోండి.
సంప్రదించు వేళలు: ఉ 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు
సంప్రదింపునకు ఫీజు రు 3—00
ప్రతినెల : బసచేసే ప్రదేశములు.

22	తాడేపల్లిగూడెం, శాంతినివాస్, రైల్వేస్టేషన్ ఎదుట.
23	విజయవాడ: మోడరన్ కేఫ్, (సామారంగం చౌకు)
24	గుంటూరు: ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్
25	చిలకలూరిపేట ఉడిపి లాడ్జి, ఆంధ్రబ్యాంక్ ఎదుట.
26	ఒంగోలు: హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్డు
27	నెల్లూరు: శ్రీ కోమలా లాడ్జి, జి. టి. స్ట్రీట్
28	తిరుపతి: హోటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు: ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
Palani-624601, Tamil Nadu

ఫోలిథియాన్ కాంబి
ప్రత్తిపై వచ్చే అన్ని చీడ పురుగులను ముఖ్యంగా ప్రత్తికాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టే, తక్కువ విషప్రమాణం గల కీటకనాశిని.

- మిస్టు బ్లోయర్లతో చల్లుటకు వీలైనది.
- ప్రత్తికాయను తొలిచే పురుగులను, ప్రత్తిపై వచ్చే ఇతర చీడ పురుగులను వెంటనే అరికట్టుటయే కాక, ఎక్కువ కాలం నిలిచి పనిచేస్తుంది.
- ఎర్రతెగులును రానీయదు.

ఫోలిథియాన్ కాంబిలో ప్రత్తిపై వాడే రెండు శక్తివంతమైన క్రిమినాశక మందులు—
ఫోలిథియాన్ (ఫెనిట్రొథియాన్), డి.డి.టిలు కలవు. అందుచేతనే "కాంబినేషన్"కు వుండే విశిష్టగుణములన్నీ దీనికి వున్నాయి
BAYER నాణ్యతగల బేయర్ క్రిమినాశక మందులు

నేడే చూడండి!
వైజాగ్ - మనోరమ (డీలక్స్)
సమాధి
ఈస్ట్‌మన్‌కలర్
ధర్మేంద్ర, జయాబాదురి, ఆశాపరేఖ్
సంగీతం ఆర్. డి. బర్మన్.
ఎస్. ఎస్. ఫిలింస్ రిలీజ్.

పునర్జన్మ
మరో జన్మ వుందా...? అయితే
ఈ జీవితం పూర్వ కర్మల శిక్షయా ?
సర్వ సత్యములు ఉచితముగా తెలుసు
కొనుటకు—
పి. బి. 1588
సికింద్రాబాద్ — 500003.

న్యూ ఇయర్ స్పెషల్!
క్రొత్త సంవత్సరంలో
మిమ్మల్ని అన్నివిధాల
ఎన్నో ఆశ్చర్యాలు-ఎన్నో ఆశలు!
మీకు నచ్చేవి ఎన్నుకొనండి!
నేడే మా షోరూముకు
విచ్చేయండి!
మిల్క్‌హాట్
సెంటర్

నేటి నుండి : భీమవరం - శ్రీ లక్ష్మీలో
4 వ వారం
ధర్మా
ఈస్ట్‌మన్‌కలర్
విజయవాడ: మేనక
గుంటూరు: శ్రీ వి.సాయిలక్ష్మి
సంగీతం: సోనిక్ ఓమి
ఆంధ్రా: క.వి. ఫిలింస్

త్వరలో : రాజమండ్రి - ఊర్వశి (ఎ. సి.)
అతి త్వరలో : కడప ★ కర్నూలు

విజయవంతమైన
2 వ వారం
మూడు ప్రశ్నలకు సమాధానాలు చెప్పగలరా?
1. అన్నికాలాల ప్రేక్షకులు చూచి ఎందుకు ఆనందిస్తున్నారు?
2. స్త్రీల ప్రశంసలు ఎందుకు అందుకుంటున్నది ?
3. పిల్లలు మొదటినుంచి చివరివరకు ఎందుకు చూస్తున్నారు?
ఎ. కె. మూవీస్
ఆ గలే లగ్ జా
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: R.D.బర్మన్
శత్రుఘ్నసిన్హా
శశికపూర్
షర్మిలాఠాగూర్
ఓం ప్రకాష్
మాస్టర్ టిటూ
శ్రీ వెంకటరమణా రిలీజ్.

GOLDEN
ముఖ్య గమనిక: గీత్ థియేటర్ (ఎ. సి) - వైజాగ్
బాల్కనీ క్లాసు రేటు తగ్గింపు
3 రూ॥ తీసుకునే బాల్కనీ టిక్కెట్టు అధిక పన్నులతో కలిపి 3-50 రూ॥ అయినది. కాని యిప్పుడు అన్ని పన్నులతో కలిపి 2-90 రూ॥ లకు తగ్గించబడినది.

నైనా
విడుదల!
విజయవాడ:
అలంకార్
(ఎయిర్ కూల్డ్)

సైరాబాను నటించారు
సంజయ్ సమర్పించారు
కళాయిగ్ వారి
దామన్ ఔర్ ఆగ్
ఈస్ట్‌మన్‌కలర్
సంజయ్..మదన్‌పురి
షెట్టి..రాజేంద్రనాథ్ &
సుజాత బలరాజ్ సహాని
కథ-దర్శకత్వం:
వినోద్ కుమార్
సంగీతం:
శంకర్ జైకిషన్
❋ అతి త్వరలో! ❋
వైజాగ్: లీలామహల్ [A.C]
గుంటూరు: నాజ్ అప్సర (A.C)
శ్రీగజలక్ష్మీ పిక్చర్స్ రిలీజ్

రేపే విడుదల!
విజయవాడ: వెంకటేశ్వర A.C
గుంటూరు: నాజ్ అప్సర A.C
కిరణ్ కుమార్
కుంకుం
రేఖా &
పద్మాఖన్నా
రామానంద్ సాగర్
సమర్పించు
జలతే బదన్
ఈస్ట్‌మన్ కలర్

రచన-నిర్మాత:
రామానంద్ సాగర్
సంగీతం:
లక్ష్మీకాంత్ ప్యారేలాల్

కాంతారావు
సమర్పించు
సంజీవిని ఫిలింస్
గుండెలు తీసిన
మొనగాడు
ఈస్ట్‌మన్‌కలర్
దర్శకత్వం:
చక్రవర్తి
సంగీతం
సత్యం
కనీవినీ
ఎరుగని
రికార్డు
కలెక్షన్లతో
నడుస్తోంది!
3 వ వారం
A

ఆంధ్ర: కృష్ణ, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు: శ్రీ బాలాజీ రిలీజ్ ● శ్రీకాకుళం, వైజాగ్, తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలు: కిరణ్ పిక్చర్స్ రిలీజ్
రాయలసీమ: నటరాజ్ ఫిలిం ఎక్స్చేంజ్ రిలీజ్ ● నైజాం: అలైడ్ ఫిలింస్ రిలీజ్ ● మైసూరు: అజంతా మూవీస్ రిలీజ్
నెగెటివ్ రైట్స్ కంట్రోల్స్: కె. N. బజాజ్ & కంపెనీ 10. బి. రామానుజ అయ్యర్ స్ట్రీట్ మద్రాస్-1

AA ANIL ARTS అనిల్ ఆర్ట్స్ సమర్పించు
గాలిపటాలు
స్క్రీన్‌ప్లే, దర్శకత్వం, నిర్మాత: తాతినేని ప్రకాశరావు
సంగీతం: టి. చలపతిరావు
4 వ వారం

ఈ జీవితాలు ఎగరేసిన గాలిపటాలు
కనిపించని చెయ్యేదో విసిరేసిన
జాతకాలు
ఆంధ్రా:
తారకరామ
సీడెడ్:
నవభారత్
నైజాం:
శ్రీ తారకరామ
మైసూర్:
మూవీలాండ్ మూవీస్
నైజాం హక్కుదారులు:
రాజన్న చిత్ర
శ్రీ తారకరామ
ద్వారా

ఆంధ్రుల అందాల అభిమాన నటుని చలనచిత్ర చరిత్రలో మరో మైలురాయి కాబోతున్నది
6 వ వారం

శ్రీ బాలాజీ చిత్ర
ఖైదీ బాబాయ్
దర్శకత్వం: టి. కృష్ణ బి.ఎ. నిర్మాతలు: టి. బాబుల్‌నాథ్. సంగీతం: కె.వి.మహదేవన్ ఈస్ట్‌మన్ కలర్
జె. లక్ష్మణరావు లక్ష్మీ ఫిలింస్

LAKSHMI PUBS

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3, Editor: PANDITARADHYULA NAGESWARA RAO

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE

ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36



ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 80 విజయవాడ 23-3-1974 శనివారం 6 పేజీలు 20 పైసలు


సంపూర్ణ ఆరోగ్యం పొందండి
నరముల బలహీనతకు ఉబ్బసం, మూలవ్యాధి మున్నగు వ్యాధులకు, ప్రత్యేక సుఖవ్యాధులకు చికిత్స చేయబడును.
డా. రాయ్
గుహ్యరోగముల నివారణ నిపుణులు.
అలంకార్ టాకీసు ఎదుట,
గాంధినగరం, విజయవాడ—3.
సంప్రదించు వేళలు. ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు.

ఒరిస్సా అసెంబ్లీ ప్రారంభ సమావేశంలోనే ముష్టియుద్ధం: తీవ్ర గందరగోళం ఫలితంగా సభనుంచి గవర్నర్ నిష్క్రమణ

భువనేశ్వర్, మార్చి 22

ఒరిస్సాలో కొత్తగా ఏర్పడిన శాసనసభ నేడిక్కడ ప్రారంభం కాగానే సభలో తీవ్ర గందరగోళం తలఎత్తడంతో గవర్నర్ శ్రీ బి. డి. జెట్టి తమ ప్రారంభోపన్యాసాన్ని కొద్దిగా మాత్రమే చదివి సభ నుంచి నిష్క్రమించవలసివచ్చింది. ఈ గందరగోళంలో అధికార ప్రతిపక్షాల సభ్యులు సభలో విచ్చలవిడిగా రెచ్చిపోయి నినాదాలు చేస్తూ కొంతసేపు ముష్టి యుద్ధానికి కూడా పాల్పడ్డారు. తర్వాత అసెంబ్లీ పునఃప్రారంభం కాగానే గవర్నర్ తమ ప్రసంగాన్ని చదివినట్లే పరిగణిస్తూ స్పీకర్ శ్రీ బ్రిజ్‌మోహన్ మహంతి రూలింగ్ ఇచ్చారు.

అసెంబ్లీ సమావేశం ప్రారంభం కావడానికి ముందు మార్షల్ గవర్నర్ రాక గురించి ప్రకటించగానే అధికారపక్షం తమ న్యాయ్యసభ్యులు, కొందరు ఇండిపెండెంటు సభ్యులు గౌరవసూచనగా లేచి నిల్చున్నారు. కాని మిగతా ప్రతిపక్షం వారు తమ ఆసనాలనుంచి కదలకుండా అలాగే కూర్చుండిపోయారు.

గవర్నరు, స్పీకరు వేదికపై తమ ఆసనాలలో కూర్చోకముందే ప్రతిపక్ష నాయకుడైన శ్రీ బిజూ పట్నాయక్ ఒక ప్రకటన చదవనారంభించడంతో సభలో గొడవ ఆరంభమయింది. ఆ వెంటనే అపేకుంది ప్రతిపక్ష సభ్యులు ఒక్కసారిగా గవర్నర్‌కు వ్యతిరేకంగా నినాదాలుచేయగా, అధికారపక్షం సభ్యులు కూడా లేచి ప్రతినినాదాలు ప్రారంభించారు.

ప్రతిపక్ష సభ్యులు "జెట్టి వెనుతిరిగి పో", "ప్రజాస్వామ్య హంతకుడా వెనుతిరిగిపో" అని నినాదాలు చేశారు. అధికారపక్షం సభ్యులు "గవర్నర్ జిందాబాద్", "ప్రజాస్వామ్యం జిందాబాద్", "ఇందిరాగాంధి జిందాబాద్" అని నినాదాలు చేశారు.

గవర్నర్ జెట్టి ఈ గందరగోళాన్ని ఏమీ లెక్క చేయకుండా తమ ప్రసంగాన్ని చదవడం ప్రారంభించారు. దానితో కొందరు ప్రతిపక్ష సభ్యులు వేదికపైకి దూసుకురాగా మరి కొందరు బల్లలు గుద్దుతూ కూర్చున్నారు.

ప్రతిపక్షాలవారిని దూరంగా వుంచడానికి భద్రతా సిబ్బంది, అధికారపక్షం సభ్యులు, గవర్నర్, స్పీకర్‌లచుట్టూ వలయంగా నిల్చున్నారు.

అప్పుడు అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య కుమ్ములాట కూడా సాగి ఆఖరికి ఒకరి నొకరు పిడికిళ్లు బిగించి కొద్ది నిముషాలసేపు కొట్టుకున్నారు కూడా.

ఈ సంఘర్షణలో సభ్యులు కుర్చీలు, ఎజెండా కాగితాలు, పేపరు వెయిట్లను వేదికపైకి విసిరారు.

అనేకమంది సభ్యుల దోవతులు, చొక్కాలు చిరిగి, ఆఖరికి కొందరి ఒళ్లు తీసుకుపోయింది. ఎవరో ఒక పేపర్ వెయిట్‌ను వేదికపైకి విసరగా, అది స్పీకర్ మైకుకి తగిలింది గవర్నరు మాత్రం తప్పుకో కలిగారు.

సభలో జరుగుతున్న ఈ గందరగోళాన్ని ప్రతిపక్ష నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులు డాక్టర్ హరే కృష్ణ మెహతాబ్, శ్రీ ఆర్. ఎన్. సింగ్‌దేవ్, ముఖ్యమంత్రి శ్రీమతి నందిని శత్పతి, ఆమె ఇరువురు సీనియర్ సహచరులు శ్రీ బినాయక్ ఆచార్య, శ్రీ బంక బిహారీదాస్‌లు ప్రేక్షకులవలె చూస్తూ కూర్చున్నారు.

సభలో ఈ గందరగోళం ప్రభావం ప్రేక్షకుల గ్యాలరీకి కూడా వ్యాపించి, కొందరు యువకులు ప్రభుత్వానికి అనుకూల, వ్యతిరేక నినాదాలు చేయడమే గాక, ముష్టియుద్ధానికి కూడా దిగారు. గాలరీలో ఆ రెండు వర్గాలవారినీ విడదీయడానికి భద్రతా సిబ్బంది నానా యిబ్బంది పడవలసి వచ్చింది.

ఈ గందరగోళం ఫలితంగా గవర్నర్ తన ప్రసంగంలో మొదటి పేరాలను మాత్రం చదివి సభనుంచి నిష్క్రమించారు.

అసెంబ్లీ తిరిగి సమావేశం కాకుండానే చీఫ్ విప్ శ్రీ శైలేష్ మహాపాత్ర గవర్నర్ ప్రసంగానికి కృతజ్ఞత తెలిపే తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. దాన్ని శ్రీమతి సైరంధ్రి నాయక్ (కాం) బలపరిచారు.

ఆరంభంలో శ్రీ బిజూ పట్నాయక్ చదివిన ప్రకటనలో గవర్నర్ చర్యలు కొన్నింటిని విమర్శించారు.

తర్వాత స్పీకర్ శ్రీ మహంతి విలేఖరులతో మాట్లాడుతూ, రాజ్యాంగంలో 176 వ ఆర్టికల్ ప్రకారం గవర్నర్ ప్రసంగంలోనే అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమవుతాయనీ, అందువల్ల అంతకు ముందు శ్రీ పట్నాయక్ చదివిన ప్రకటన సభా కార్యక్రమాలలో భాగం కాదని వివరించారు.

రాజమండ్రి పేపర్‌మిల్లులో న్యూస్‌ప్రింట్ విభాగం

రు. 20 కోట్లతో ఏర్పాటుచేయనున్నట్లు శాసనమండలిలో శ్రీ బసిరెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 22: రాజమండ్రి లోని ఆంధ్ర పేపర్‌మిల్లులో రు. 20 కోట్లతో న్యూస్‌ప్రింట్ ఉత్పత్తి విభాగాన్ని ఏర్పాటుచేసే విషయమై ఒక ప్రతిపాదన పరిశీలనలో వున్నట్లు నేడు శాసనమండలిలో పరిశ్రమల మంత్రి శ్రీ పి. బసిరెడ్డి శ్రీ ఎస్. రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ సందర్భంగా సాధ్యా సాధ్యాలపై ఒక నివేదికను తయారు చేస్తున్నట్లు, నివేదిక పూర్తి అయిన పిమ్మట పూర్తి వివరాలు ఇవ్వడం సాధ్యపడుతుందని శ్రీ బసిరెడ్డి అన్నారు.

శ్రీ బి. కృష్ణమోహన్ అడిగిన మరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ, కాకినాడలో ఎరువుల ఫ్యాక్టరీ స్థాపనకు కేంద్రం అనుమతించిందని శ్రీ బసిరెడ్డి తెలియజేశారు.

ఈ ఫ్యాక్టరీలో 850 మంది వుద్యోగులను నియమించే అవకాశం వున్నది.

ఈ ఫ్యాక్టరీకి భూమి సేకరణ, నీటి సప్లయి పథకాన్ని తయారు చేయడానికి సంబంధించిన ప్రాథమిక పనులు సాగుతున్నాయని ఆయన చెప్పారు.

ఈ సందర్భంగా హపుస్ కమిటి రికార్డులను సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది.

ఈ తీర్మానం సభలో చర్చకు వచ్చినప్పుడు శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) మాట్లాడుతూ రిట్ పిటిషన్‌ను ఉపసంహరించడానికి శ్రీ విఠల్‌రెడ్డి అంగీకరించారని అన్నారు.

ఈ తీర్మానానికి శ్రీ సి. వి. కె. రావు (ఇండి) తీవ్ర అభ్యంతరం చెప్పారు. ఈ కేసులో ముఖ్యమంత్రి ఏ వివరాలు ఇవ్వలేదని, హటాత్తుగా తీర్మానం ప్రతిపాదించారని ఆయన అన్నారు. కేసును వివరించాలని స్పీకర్ ముఖ్యమంత్రిని కోరారు. మొత్తం సంఘటనపై స్పీకర్ కూడా వివరాలు యిచ్చారు. హైకోర్టు అడిగిన డాక్యుమెంట్లు సమర్పించాలా, లేక వ్యవహారాన్ని హక్కుల కమిటీకి నివేదించాలా అన్న విషయంలో సభవారి అనుమతిపై స్పీకర్ కోరారు.

ఏ పరిస్థితులలో ఈ తీర్మానం ఉత్పన్నమైనదీ వాటిని గూర్చి వివరాలు యివ్వకుండా ముఖ్యమంత్రి ఏ తీర్మానాన్ని ప్రతిపాదించలేదని శ్రీ సి. వి. కె. రావు అన్నారు. ఎట్టి పరిస్థితులలో, ఎందుకు, ఎలా ఈ సంఘటన జరిగిందో తెలుపాలని శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ కోరారు.

హైకోర్టు కోరిన రికార్డులు శాసనసభకు చెందినవి. అందుచేత వాటిని సమర్పించే ముందు సభ్యుల అభిప్రాయాన్ని తెలుసుకోవలసి యున్నదని, శాసనసభ కార్యకలాపాల నిబంధనలలో ఇది స్పష్టంగా వున్నట్లు స్పీకర్ తెలిపారు.

ఇది శాసనసభకు, హైకోర్టుకు సంఘర్షణ వంటిదా అని శ్రీ గోవర్ధనరెడ్డి (కాం) అడిగారు.

ఈ తీర్మానంపై మొదట చర్చ జరగాలని శ్రీ సి. వి. కె. రావు అన్నారు. ఈ దశలో ఈ అంశాన్ని మార్చి 26 కి వాయిదా వేశారు.

ఎం. ఎల్. ఎ. హాస్టల్‌లో సభ్యుని క్వార్టర్స్ రద్దుపై తీర్మానం

మార్చి 26 నాటికి వాయిదా

హైదరాబాద్, మార్చి 22: కొత్త ఎం. ఎల్. ఎ. హాస్టల్‌లో అసెంబ్లీ సభ్యుడు శ్రీ విఠల్‌రెడ్డికి యిచ్చిన క్వార్టర్స్‌ను రద్దు చేయడానికి సంబంధించిన రికార్డులను హైకోర్టులో సమర్పించాలని కోరుతూ ముఖ్యమంత్రి ప్రతిపాదించిన తీర్మానాన్ని స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి మార్చి 26 కు వాయిదా వేశారు.

శ్రీ విఠల్‌రెడ్డికి ఎం. ఎల్. ఎ. హాస్టల్‌లో క్వార్టర్సు యిచ్చారు కాని తరువాత అసెంబ్లీ సిబ్బంది దానిని స్వాధీనం చేసుకున్నది.

శాసనసభ్యుడు తన క్వార్టర్స్‌లో ప్రవేశించి, హైకోర్టులో రిట్‌పిటిషన్ దాఖలు చేశారు.

రాంచి, మార్చి 22 : అల్లరి మూకలు కొన్ని రాంచీలోని పెక్కు షాపులను, రైసు మిల్లులను నేడు పెద్ద యెత్తున లూటీచేసి, దహనకాండకు పాల్పడటంతో నిన్న ఉదయం నం. 7 ల నుండి కర్ఫ్యూ విధించారు.

ఆంధ్రప్రభ

ఉగాది ప్రత్యేక సంచిక

మార్చి 24వ తేదీ ఆంధ్రప్రభ దినపత్రిక ఉగాది ప్రత్యేక సంచిక వివిధ వ్యాసాలతో, చిత్రాలతో, ఆదివారం అనుబంధంతో సహా సర్వాంగ సుందరంగా 18 పేజీలతో రప్పుడు లేకుండా వెలువడు తున్నది. ధర 20 పైసలు.

మేనేజర్,
ఆంధ్రప్రభ.

జూనియర్ డాక్టర్లతో చర్చలు

తుదిఘట్టం చేరుకున్నట్లు మంత్రి శ్రీ రాజమల్లు ప్రకటన

హైదరాబాద్, మార్చి 22: సమ్మె చేస్తున్న జూనియర్ డాక్టర్లు, రాష్ట్ర ప్రభుత్వం మధ్య సాగుతున్న సంప్రదింపులు తుది ఘట్టం చేరుకొన్నాయని, అవి 'ఫల ప్రదమైనాయని' నేడు శాసనసభలో శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, మరో 8 మంది ప్రవేశపెట్టిన సావధాన తీర్మానానికి సమాధానంగా ఆరోగ్య మంత్రి శ్రీ కె. రాజమల్లు ప్రకటించారు. డాక్టర్ల ప్రతినిధులు వివ్వన ఎద్దకు వచ్చారని, నేడు తాను చేయనున్న ప్రకటనను వాయిదా వేయాలని అర్థించారని శ్రీ రాజమల్లు చెప్పారు.

తమ ప్రతిపాదనలపై పరిశీలనజరపడానికై వాటిని సమర్పించడానికి వారు సభ్యుల వద్దకు వెళ్లారని ఆయన అన్నారు.

ప్రస్తుతం పరిస్థితి అదుపులోకి వచ్చిందని, 'ఆశావహంగా' వున్నదని, అందువల్ల మూడు రోజులలో ఒక ప్రకటన చేస్తానని ఆయన అన్నారు.

డాక్టర్ల అభ్యర్థనలు విశ్వేతుక మైనవి కావని, వాటిని త్వరలో అంగీకరించవలసి ఉంటుందని చాలా మంది సభ్యులు అన్నారు.

జూనియర్ డాక్టర్లతో చర్చలు ఫలప్రదమై, తుది ఘట్టానికి చేరుకొన్నాయని శాసనమండలిలో శ్రీ రాజమల్లు వేరు ప్రకటించారు.

వివరాలపై అడుగగా సోమవారంనాడు ఒక ప్రకటన చేయగలనని మంత్రి అన్నారు.

జూనియర్ డాక్టర్ల సామూహిక నిరాహారదీక్ష

హైదరాబాద్, మార్చి 22: జూనియర్ డాక్టర్లు 24 గంటలపాటు జరిపే సామూహిక నిరాహారదీక్ష నేటి ఉదయం ప్రారంభమైనది.

కొద్దిమంది మెడికల్ విద్యార్థులతోపాటు మొత్తం 100 మంది జూనియర్ డాక్టర్లు సెక్రటేరియట్ వద్ద బైటాయించారు. వారు రేపు ఉదయం పది వరకు ఈ దీక్ష జరుపుతారు.

ఇలా ఉండగా ముగ్గురు డాక్టర్ల నిరవధిక నిరాహారదీక్ష నేడు 6 వ రోజులో ప్రవేశించింది. వారిలో ఒకరు జ్వరంతో బాధపడుతున్నారు.

కంట్రోల్ ధరలకు ఆహారధాన్యాల పంపిణీ

పర్యవేక్షణకు ప్రజాసంఘాలు ఏర్పాటు చేయాలని శాసనమండలిలో సూచన

హైదరాబాద్, మార్చి 22: ఆహార ధాన్యాలు, ఇతర నిత్యావసర వస్తువులు చౌక దుకాణాలద్వారా కంట్రోల్ రేట్లకు పంపిణీ చేయడానికిగాను రాష్ట్రంలో వివిధ దశలలో క్రమబద్ధం చేయడానికి, పర్యవేక్షించడానికి ప్రజా సంఘాలు ఏర్పాటు చేసే విషయమై ప్రభుత్వం ఆలోచించాలని నేడు రాష్ట్ర శాసన మండలిలో శ్రీ వై. వి. కృష్ణారావు (సి. పి. ఐ.) కోరారు.

బడ్జెట్ అంచనాలపై (వోట్ ఆన్ అకౌంట్) ఆయన ప్రసంగించారు. డిప్యూటి చైర్మన్ శ్రీ సయ్యద్ ముఖాసిర్‌షా అధ్యక్షత వహించారు.

అత్యవసర వస్తువుల ధరలు అంతులేకుండా పెరిగిపోవడం వల్ల ప్రజలు విపరీతంగా బాధపడుతున్నారని ధరల పెరుగుదలకు తగ్గించే చర్యలు తీసుకుని పరిస్థితి ఉద్రిక్తం కాకుండా చూడాలని శ్రీ కృష్ణారావు అన్నారు.

రామ గుండంవద్ద 2 వేల మెగావాట్ల సూపర్ థర్మల్ కేంద్రం నెలకొల్పేటట్లు చేయడానికి కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం గట్టి ఒత్తిడి తేవాలని ఆయన చెప్పారు. స్థల నిర్ణయ కమిటి ఈ ప్రాజెక్టుకు రామగుండం సరియైన ప్రదేశమని సిఫార్సుచేసింది. తరువాత ఏమీ జరగలేదని ఆయన అన్నారు.

రాష్ట్రంలో రెవిన్యూ పరిపాలనను పునర్వ్యవస్థీకరించవలసిన అవసరం కలదని కూడా శ్రీ కృష్ణారావు సూచించారు. ప్రస్తుతం 'చిట్స్' ఇష్టేచ్ఛగా దుర్వినియోగానికి అవకాశం ఇస్తున్నందువల్ల దానిని చిన్న చిన్న రైతులకు లబ్బి చేసేటట్లు జారీ చేయాలని ఆయన అన్నారు. బంజరు భూములు పేదలకు పంపిణీ చేసే కార్యక్రమాన్ని పూర్తిచేయాలని ఆయన అన్నారు.

గోదావరి బరాజికు హెచ్చు నిధులు కావాలని శ్రీ ఎం. వి. సుబ్బారావు కోరారు. ప్రభుత్వం ఇంతవరకు రైతులనుండి వసూలు చేసిన రు. 6 కోట్లలో రు. 3 కోట్లు మాత్రం ఖర్చుపెట్టిందని, బరాజు ప్రస్తుత సంవత్సరంలో రు. 2 కోట్లు మాత్రమే పెట్టాయించడం తోచేసియని ఆయన అన్నారు.

హరిజనులకు, విద్యావంతులైన నిరుద్యోగులకు చౌక దుకాణాలు కేటాయించాలని శ్రీ పాలడుగు వెంకట్రావు (కాంగ్రెసు) సూచించారు. ఈ విషయంలో కృష్ణా జిల్లా కలెక్టర్ తీసుకున్న చర్యపట్ల ఆయన హర్షం వెలిబుచ్చారు.

బడ్జెట్ సమావేశాలలో ఉన్నదని శ్రీ బి. కృష్ణమోహనరావు (కాంగ్రె.) ప్రసంగించారు. అత్యవసర వస్తువుల ధరలు అరికట్టడానికి ప్రభుత్వం తీవ్రచర్యలుతీసుకోవాలని ఆయన కోరారు.

సివిల్ సహకార సంఘాలవద్ద పేరుకుని పోయిన చెరకు పన్నుల విల్యులు బకాయిలు వసూలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, రైతులకు కంట్రోలు ధరలకు తగినంతగా ఎరువులు సరఫరా చేయాలని శ్రీ అక్కల కోటయ్య (కాంగ్రెస్) సూచించారు.

రాష్ట్రంలో రెవిన్యూ పరిపాలనను పటిష్ఠం చేయాలని శ్రీ డి. సూర్య ప్రకాశరెడ్డి (జనసంఘం) సూచించారు. రెవిన్యూ బకాయిలు పెద్ద మొత్తాలలో రాబట్టుకోకుండా ఉండిపోయినవని, అవి వసూలుచేసి ఉన్నట్లయితే కొత్త పన్నుల అవసరం లేదని ఆయన అన్నారు.

ఈ దశలో సభ సాయంత్రం 4 గంటలకు వాయిదా పడింది.

రాష్ట్రంలో 20 లక్షల టన్నుల మేరకు బియ్యం నిల్వ అవసరం

అసెంబ్లీలో సూచన: బడ్జెట్‌పై చర్చ కొనసాగింపు

ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 22: పీపుల్స్ డెమాక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ ఎ. శ్రీరాములు నేడు అసెంబ్లీలో రాష్ట్ర బడ్జెట్‌పై చర్చలు ప్రారంభిస్తూ, రాగల నెలల్లో గడ్డు పరిస్థితిని ఎదుర్కోవడానికై 20 లక్షల టన్నులవరకు బియ్యాన్ని నిల్వచేయవలసిందిగా ప్రభుత్వానికి సూచించారు. ఆహార కార్పొరేషన్ నిర్వహణ వ్యయం ఎక్కువగా ఉండడం కూడా రాష్ట్రంలో ఆహార ధాన్యాల ధరలు పెరుగుదలకు ఒక కారణమనీ అందుచేత, బియ్యం, తదితర ఆహార ధాన్యాల సేకరణకై ఒక సివిల్ సప్లయిస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని కూడా ఆయన సూచించారు.

ఒకవంక పాడుపనులను గురించి ఉపన్యాసాలిస్తూనే, మంత్రుల నివాసాలలోను, ప్రభుత్వ అధికారుల నివాసాలలో నువిలాస వస్తువులపై పెద్ద మొత్తాలు ఖర్చు చేస్తున్నారని కూడా శ్రీ శ్రీరాములు అన్నారు.

సాయంత్రం అసెంబ్లీ తిరిగి సమావేశమైనప్పుడు శ్రీమతి జె. ఈశ్వరీబాయి (రిపబ్లికన్) చర్చ కొనసాగిస్తూ, జంటనగరాలలోను, తక్కిన ముఖ్య పట్టణాలలోను ప్రభుత్వం ప్రజలకు తగినంతగా నిత్యావసర వస్తువులు సరఫరా చేయలేకపోతున్నదని విమర్శించారు. ప్రస్తుతం ఉన్న చౌక దుకాణాలలో కిరోసిన్, బియ్యం పప్పు, చక్కెర, మైదా, గోధుమలవంటి నిత్యావసర సరుకులు తగినంతగా లేనప్పుడు, ప్రభుత్వం ఇంకా ఎక్కువగా చౌక దుకాణాలను ఏ విధంగా ఏర్పాటు చేస్తుందో అర్థం కావడంలేదని శ్రీమతి ఈశ్వరీబాయి అన్నారు.

పోలీసుశాఖలో, ముఖ్యంగా ట్రాఫిక్ విభాగంలో అవినీతి నానాటికీ హెచ్చు పెరిగిపోతున్నదని పేర్కొంటూ, కిరోసిన్ దొరకడం లేదని అందరికి తెలిసిన విషయమే అయినా, రాత్రి వేళల్లో లైటు లేకుండా సైకిళ్ళపై వెళ్లే వారిని అన్యాయంగా బాధపెడుతున్నారని కూడా ఆమె అన్నారు.

ప్రస్తుత పరిస్థితులు చక్కబడకపోతే, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా, గుజరాత్‌లో వలెనే అధికారం నుంచి వైదొలగవలసిన పరిస్థితి ఉత్పన్నం కాగలదని ఆమె హెచ్చరించారు.

డాక్టర్ వి. కళావతి (కాం) మాట్లాడుతూ, దేశంలో ప్రస్తుతం ఏర్పడిన ఉన్న క్లిష్ట పరిస్థితులను, అభివృద్ధి వినోధక శక్తులు స్వప్రయోజనాలు సాధించుకోడానికి వినియోగించుకొంటున్నాయని అన్నారు.

కృష్ణాజిల్లా, గన్నవరంలో, ఒక అగ్ని మాపక కేంద్రం ఏర్పాటు చేయవలసిందిగా శ్రీమతి టి. ఇ. సరోజినీ ఆనందబాయి (కాం) కోరారు.

హైదరాబాదులో ఏర్పాటుకానున్న కేంద్ర విశ్వవిద్యాలయంలో ఉర్దూ మీడియం తరగతులు ప్రారంభించాలని శ్రీ సుల్తాన్ సలా ఉద్దీన్ ఒవైసీ (ఇండి) సూచించారు.

పెన్షన్‌దారుకు సహాయం

పెన్షన్‌దార్లకు ఆర్థిక సహాయం అంది [మిగతా 3 వ పేజీలో]

రాష్ట్రంలో బంజరుభూముల సత్వర పంపిణీకి చర్యలు

శాసనసభలో ముఖ్యమంత్రి వెంగళరావుహామీ

హైదరాబాద్, మార్చి 22: రాష్ట్రంలోని హరిజనులకు, గిరిజనులకు, భూములు లేని నిరుపేద రైతులకు అందుబాటులోవున్న బంజర్ భూములను పంపిణీచేయడం జరుగుతుందని, వారికి ఇళ్ళ స్థలాలను కేటాయిస్తామని, రాష్ట్ర ప్రాజెక్టుల క్రింద చేపట్టే ఉదాత్తలక్ష్యం సాధనకు దీక్షతో కృషిజరుగుతుందని నేడు శాసనసభలో ఆర్థికమంత్రి శ్రీ ఎస్. ఆర్. రామచంద్రారెడ్డి,లనగిరవార తీర్మానంపై చర్చకు సమాధానం ఇస్తూ తెలియజేశారు. రాష్ట్ర ప్రభుత్వానికి ప్రస్తుతం నాలుగున్నలక్షల ఎకరాల బంజరు భూములు గలవని ఆయన అన్నారు.

అవసరమైతే ప్రత్యేక సిబ్బందిని నియమించి, ఎడ్యాలు కులాలు, తెలంగాణకి, బలహీన వర్గాలకు ఆర్థికంగా వెనుకబడిన తరగతుల వారికి ఇళ్ళ స్థలాలు, సాగుచేయడానికి వీలయిన భూములకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వానికి సిఫార్సుచేసిన సోషలిస్టు డెమోక్రాటిక్ ఫ్రంట్ నాయకుడు శ్రీ ఎస్. శ్రీనివాసులరెడ్డి తీర్మానం ప్రతిపాదించారు.

పూరిళ్లకు గ్రాంట్లను రు. 100 ల నుండి రు. 300 లకు పెంచాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం అమలులో అనవసరంగా జాప్యం జరుగుతున్నదని ఆయన అన్నారు.

కొల్లేరు సరస్సు బంజర్లు 20 వేల ఎకరాలు సంపన్న భూస్వాముల వశంలో వున్నాయని శ్రీ వంకా సత్యనారాయణ అన్నారు.

శ్రీమతి ఎన్. పద్మాలు, శ్రీ వి. వి. తిరుమలయ్య, శ్రీ రజాబ్ అలీ, శ్రీ డి. వెంకటేశం, శ్రీ కె. దామోదరరావు, శ్రీ బి. బసప్ప, శ్రీ జి. సైదయ్య తీర్మానాన్ని బలపరుస్తూ బంజరు భూములు సత్వరం పంపిణీకి చర్య తీసుకోవాలని విజ్ఞప్తిచేశారు.

భూముల పంపిణీని క్రమంగా జరపడానికి క్రేడ్ ట్రిబ్యునల్స్‌లు ఏర్పాటు చేయాలని శ్రీ సి. హెచ్. పరశురామనాయుడు సూచన చేశారు.

తుదిపరిష్కారం లేకుండా సమస్యను అలానే అట్టిపెట్టడంవల్ల ప్రమాదాలు రాగలవని శ్రీ బి. రామశర్మ, శ్రీ కే. రంగదాస్, శ్రీ సి. వి. కె. రావు హెచ్చరించారు.

భూముల సత్వర పంపిణీకి ప్రభుత్వం తీసుకున్న చర్యల గూర్చి శ్రీ రామచంద్రారెడ్డి వివరించారు. ప్రాజెక్టుపల్ల తెల్లబడినే ప్రాంతాలలోని భూములు, అభ్యంతరములున్న భూములు, రిజర్వు అడవులలోని భూములు, చెరువుల పరివాహక ప్రాంతాల భూముల్ని ప్రభుత్వం పంపిణీ చేయడం జరగదని ఆయన స్పష్టంచేశారు.

ఈ కార్యక్రమానికి ప్రాధాన్యం ఇవ్వాలని, కలెక్టర్ల సమావేశంలో ఆదేశాలు ఇచ్చారని, ఈ కార్యక్రమం అమలుకు అదనపు సిబ్బందిని కూడా నియమించినట్లు మంత్రి చెప్పారు.

ప్రభుత్వం కూడా ఈ విషయంలో సభ్యులతోపాటే ఆందోళన చెందుతున్నదని, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు అన్నారు. అత్యంత శ్రద్ధతో కార్యక్రమాన్ని పూర్తిగా అమలు చేయడం జరుగుతుందని ఆయన హామీయిచ్చారు.

ముఖ్యమంత్రి హామీ దృష్ట్యా తన తీర్మానాన్ని ఉపసంహరించుకోడానికి శ్రీనివాసులురెడ్డి ప్రతిపాదించగా అందుకు మూజువాణి వోటులో సభ అనుమతించింది.

పొగాకుబోర్డు ఏర్పాటుకు త్వరలో శాసనం

న్యూఢిల్లీ, మార్చి 22: చట్టబద్ధమైన పొగాకుబోర్డు ఏర్పాటు చేయడానికై త్వరలోనే పార్లమెంటులో ఒక శాసనం ప్రవేశపెట్టనున్నారు.

నేడు లోక్‌సభలో ఒక సభ్యుని ప్రశ్నకు వ్రాత పూర్వకంగా సమాధానమిస్తూ ఈ విషయం తెలియ జేయ బడింది.

మే నెలాఖరులో కిసింగర్ ఇండియా పర్యటన

వాషింగ్టన్, మార్చి 22: తాత్కాలికంగా నిర్ణయించిన కార్యక్రమం ప్రకారం అమెరికా విదేశాంగ మంత్రి డాక్టర్ హెన్రీకిసింగర్ మే నెలాఖరులోగాని, జూన్ ఆరంభంలోగాని దేశాన్ని సందర్శించవచ్చు.

ప్రెసిడెంట్ నిక్సన్ మాస్కో పర్యటన పశ్చిమాసియా సమస్యపై సంప్రతింపులపర్యవసానం— వీటిని బట్టి కిసింగర్ పర్యటన ఆధారపడి ఉంటుంది.

భారతరాయబారి శ్రీ టి. ఎన్. కౌల్ నిన్న ఇక్కడ డాక్టర్ కిసింగర్‌ను కలిసికొన్న సందర్భంలో ఆయన పర్యటన కార్యక్రమాన్నిగురించి ఉభయ దేశాలకు సంబంధించిన ఇతర విషయాలను గురించి చర్చించినట్లు తెలుస్తున్నది.

తన పర్యటన కేవలం నామమాత్రమైనది కాక, కొన్ని నిర్దిష్టమైన ఫలితాలను సాధించాలని తాను ఆశిస్తున్నట్లు, భారతదేశంతో సంబంధాలను పెరుగు పరుచుకోవాలని ప్రెసిడెంట్ నిక్సన్ మనఃపూర్వకంగా కోరుతున్నట్లు శ్రీ కౌల్‌కు శ్రీ కిసింగర్ ఈ సందర్భంగా చెప్పినట్లు కూడా తెలుస్తున్నది.

డిగో గార్షియాలో స్థావరంపై అలీన దేశాల ఖండన

అల్జీర్స్, మార్చి 22: హిందూమహాసముద్రంలోని డిగో గార్షియాదీవిని ఆంగ్లో— అమెరికన్ సైనిక స్థావరంగా మార్చాలన్న నిర్ణయాన్ని 17 అలీన దేశాల బృందం నేడిక్కడ తీవ్రంగా ఖండించింది.

ఈ బృందం మూడు రోజుల సమావేశాలు ముగిసిన పిమ్మట వెలువడిన ఒక సంయుక్త ప్రకటనలో అమెరికా బ్రిటన్ల నిర్ణయం హిందూమహాసముద్ర ప్రాంతంలో వర్ధమాన దేశాల శ్రేయస్సుకు, శాంతికి భంగకరమని గర్హించారు.

ఈ నిర్ణయం వల్ల ఉద్రిక్తతలు పెరిగి అగ్రరాజ్యాల శత్రుత్వాలు తీవ్రం కాగలవని ఈ సంయుక్త ప్రకటనలో అభిప్రాయని పడ్డారు.

ఈ అంశంపై సాగిన చర్చలో ఇండియాతో పాటు శ్రీలంక, టాంజానియాలు కూడా ఈ నిర్ణయం పట్ల తీవ్రాందోళనను వ్యక్తం చేశాయి.

ఢిల్లీకి నేడే ముఖ్యమంత్రి ప్రయాణం

వైద్య కళాశాలలదురించి ప్రధానితో చర్చించే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 22: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధిని కలుసుకునే నిమిత్తం రేపు ఇక్కడకు వస్తారు.

శ్రీమతి గాంధివచ్చే నెలలో ఆంధ్రప్రదేశ్‌లో పర్యటించనున్న దృష్ట్యా శ్రీ వెంగళరావు ముఖ్యంగా, ఆమె పర్యటన వివరాలను గురించి చర్చిస్తారు. ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్‌లో ఇటీవల విభజనోద్యమం చెలరేగిన అనంతరం రాష్ట్రానికి వెళ్ళడం ఇదే మొదటిసారి కాగలదు.

శ్రీ వెంగళరావు ప్రధానమంత్రితో పార్టీ వ్యవహారాలను గురించికూడా చర్చించవచ్చు. రాష్ట్రంలో ప్రస్తుతం అడ్‌హాక్ కమిటీ మాత్రమే ఉన్నది. దానిస్థానే పూర్తి ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీని ఏర్పాటు చేయవలసివుంది.

దేశవ్యాప్తంగా బోధనా ప్రమాణాలు తక్కువగా గల వైద్య కళాశాలలను మూసివేయాలని ఇటీవల నైతిక నిర్ణయంవల్ల, ఆంధ్రప్రదేశ్‌లో రెండువైద్య కళాశాలలను మూసివేయవలసిన పరిస్థితి వచ్చింది. శ్రీ వెంగళరావు ప్రధానమంత్రితో ఈ విషయంపై కూడా చర్చించవచ్చు.

ప్రైవేటు వైద్య కళాశాలలు విరాళాలు వసూలు చేయడం ఎంతమాత్రం తగదని ఆరోగ్య మంత్రిత్వశాఖ, భారతీయ వైద్య సంస్థ అభిప్రాయపడుతున్నాయి. దేశంలో కొన్ని వైద్య కళాశాలలు రు. 35 వేల వరకు విరాళం తీసుకుంటున్నాయి. ఈ పద్ధతిని రూపుమాపడానికై లోగడ చేసిన ప్రయత్నాలన్నీ విఫలం కావడంతో నాటి గుర్తింపును రద్దు చేయడం ఒక్కటే మార్గమని భావించడం జరిగింది.

అయితే వైద్య కళాశాలల వ్యవహారం మొత్తం దేశానికి సంబంధించినది కావడం వల్ల శ్రీమతి గాంధి కూడా శ్రీ వెంగళరావుకు వెంటనే ఏదో ఒక నిర్ణయం తెలియజేసే అవకాశం లేదు.

శ్రీ వెంగళరావు రేపు సాయంత్రానికి హైదరాబాదు తిరిగి వెళ్తారు.

తెలంగాణా నిధులలో మిగిలిన రు 6. 7 కోట్లు ఆ ప్రాంతానికే వినియోగం

అసెంబ్లీలో ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 22: తెలంగాణా మిగులు నిధులలో ఇప్పుడు మిగిలిన మొత్తం రు 6.73 కోట్ల మేరకు వుంటుందని, ఈ మొత్తాన్ని ఈ ఏడాది తెలంగాణాలో ఖర్చుచేస్తారని ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు శాసనసభలో చెప్పారు.

శ్రీమతి ఈశ్వరీబాయికి సమాధానమిస్తూ అఖిలపక్ష నివేదికను మార్చి పరిశీలించడానికై తెలంగాణా ప్రాంతీయ సంఘం ఏర్పాటు చేసిన అడ్‌హాక్‌కమిటి 1956 నవంబర్ 1 నుండి 1968 మార్చి 31 వరకురు 107. 13 కోట్లు తెలంగాణా మిగులు నిధులు వున్నట్లుగా లెక్కించిందనీ, అయితే భారత ప్రభుత్వం నియమించిన భార్గవ కమిటి ఆదేశంలో రు 28.34 కోట్లు నిధులు వున్నట్లుగా నిర్ధారించిందని ముఖ్యమంత్రి చెప్పారు.

భార్గవకమిటి నివేదికను ఆమోదిస్తూ భారత ప్రభుత్వం 1968 ఏప్రిల్ 1వ తేదీ నుండి నాల్గవ ప్రణాళిక చివరివరకు తెలంగాణా అభివృద్ధికి రు 45 కోట్లు ఖర్చు చేయవలసిందిగా రాష్ట్రానికి సలహాయిచ్చింది. నాల్గవ ప్రణాళికా కాలానికి భారతప్రభుత్వం రు 43.72 కోట్లు సమకూర్చింది. ఇందులో 1972—73 సంవత్సరానికి అయిన ఖర్చు రు 36.99 కోట్లు. మిగతా రు 6.73 కోట్లు ఈ ఏడాది ఖర్చు చేయడానికి వుద్దేశించినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

సర్వే ఉద్యోగుల ధర్నా

హైదరాబాద్, మార్చి 22: తమ సమస్యలను సత్వరం పరిష్కరించాలని కోరుతూ సర్వే మరియు లాండ్ రికార్డులశాఖ ఉద్యోగులు 75 మంది నిన్న ఇక్కడ ధర్నా జరిపారు.

రిట్రెంచ్ చేసిన ఉద్యోగులను తిరిగి చేర్చుకోవాలని, వేతనాలస్కేళ్ళను సవరించాలని వీరు కోరుతున్నారు.

భూముల పరిమితి చట్టం సవరణకు రాష్ట్రపతి ఆమోదముద్ర

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 22 : రాష్ట్ర ఉభయ శాసనసభలు ఆమోదించిన భూ కమతాల పరిమితి చట్టం సవరణ బిల్లుకు రాష్ట్రపతి ఆమోదముద్ర లభించింది. రాష్ట్రపతి దీనిని మార్చి 17న తేదీన ఆమోదించినట్లు రాష్ట్ర ప్రభుత్వ గెజెట్‌లో ప్రకటించారు.

ఈ కొత్త చట్టం ప్రకారం ప్రైవేటు గొట్టపు బావులపై రెండుపంటలు పండించే మాగాణి భూమి పరిమితి 25 శాతానికి పెరుగుతుంది. అయితే, ఇది ఎట్టి పరిస్థితులలోను 18 ఎకరాలకు మించరాదు.

ఇదే విధంగా కొబ్బరి తోటలు జీడిమామిడి తోటలు ద్రాక్ష తోటలు, ఉన్నలంకభూములు కాని, ఇతర రకాల భూములకు కాని గరిష్ఠ పరిమితి 27 ఎకరాలు ఉంటుంది.

స్టాంపు డ్యూటీచట్టానికి సవరణబిల్లు ప్రతిపాదన

ఆర్థికమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి 1899 భారత స్టాంపుడ్యూటీ చట్టాన్ని సవరిస్తూ ఒక బిల్లును నేటి ఉదయం శాసనసభలో ప్రతిపాదించారు.

ఈ బిల్లును పురస్కరించుకుని ప్రస్తుత రాష్ట్ర ఆర్థిక స్థితిని మెరుగు పరచడానికి వీలుగా కొన్ని లావాదేవీలలో స్టాంపు డ్యూటి పెరుగుతుంది.

1967 లో రేట్లు సవరించడం వల్ల క్రమపద్ధతి లో లేకపోవడం వల్ల కొన్ని స్టాంపులు దొరకని పరిస్థితి ఏర్పడింది. అందుచేత ఇప్పుడు ఈ సవరణబిల్లు ఫలితంగా అటువంటి రేటుసు స్వల్పంగా హెచ్చిస్తూ క్రమబద్ధం చేయడానికి వీలవుతుంది.

శ్రీ బ్రహ్మానందరెడ్డికి తిరుపతిలో స్వాగతం

తిరుపతి, మార్చి 22 : నేటి ఉదయం యిక్కడకు వచ్చిన కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి తిరుపతి పుర ప్రముఖులు ఘన స్వాగతం యిచ్చారు. రాజసభకు ఎన్నికైన సందర్భంగా పత్రికా విలేఖరులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ శ్రీ బ్రహ్మానందరెడ్డి ఆర్థిక ప్రగతికి వ్యవసాయం ముఖ్య ప్రాతిపదిక అన్న విషయాన్ని ఏనాడు కూడా మనం నిర్లక్ష్యం చేయరాదని ప్రస్తుతానికి ఆహార కొరత ప్రపంచ సమస్యగా వుందని అన్నారు. శ్రీ పురుషోత్తమరెడ్డి నాయకత్వాన విద్యార్థులు శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకుని ఆహారం, విద్యుచ్ఛక్తి ఇబ్బందులను గూర్చి తెలియజేశారు.

శ్రీమతి సీతాదేవికి రాజ్యసభ శ్రద్ధాంజలి

న్యూఢిల్లీ, మార్చి 22: నిన్న మరణించిన రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సీతాదేవికి సంతాప సూచకంగా రాజ్యసభ నేడు ఎట్టి సభా కార్యక్రమాలను నిర్వహించకుండా వాయిదా పడింది.

చలే-చత్తే



కొట్లాటలు జరిగిన ప్రాంతాల్లో శాంతి భద్రతలు ఏర్పడగానే నాకు కబురు పంపు. నేను అక్కడి ప్రజల్ని కలుసుకుని శాంతి భద్రతలను పునరుద్ధరించమని విజ్ఞప్తి చేయాలి.

శ్రీ ప్రమాదీచనామ సంవత్సర ఫాల్గుణ బ అమావాస్య

1974 మార్చి 23 శనివారం
బహుళ అమావాస్య రా 2-30
పూర్వాభాద్ర ప. 3-07
వర్జ్యం: రా. 1-06 ను 2-51 వ

ఒక చిక్కున్నది

యోగసాధనను కేవలం భక్తితోనో లేక జ్ఞానం తోనో, లేక రెండింటితోనో జోడించి నియోగించినది, కర్మలను తప్పించుకు చేయుటకు వీలున్న ఏకైక విజయము. కాని, అందొకచిక్కు వున్నది. బాహ్య ప్రపంచము నుండి వేరుపడి, కేవలము అంతర ప్రపంచమునందే నివసించుటకు మనం మలవాటుపడిపోవుటచే పరాప్రకృతి యందు మనము పొందిన సిద్ధిని బహిఃప్రకృతి యందు కుంటితనము ... కష్టమైనది తోచవచ్చును.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 23, శనివారం

దేవస్థానాల నిధుల దుర్వినియోగం

దేవాదాయ, ధర్మాదాయ సంస్థలు ఒకానొక పవిత్రమైన భావనకు ప్రతిరూపాలు. వీటి నిర్వహణ వహింతం ఒక పవిత్రమైన కార్యమే. వీటి నిర్వహణ బాధ్యతలు స్వీకరించినవారికి కొంతలో కొంత దైవచింత పాప భీతి, సత్ప్రవర్తన ఉంటే తప్పు, ఇవి సక్రమంగా నడపజాలనేది సుస్పష్టం. మరి, ఇలాంటి సంస్థల లోనే అవినీతి, అవకతవకలు ప్రవేశిస్తే, ఇక, మానవుని ఆధ్యాత్మిక, నైతిక జీవనానికి ఎక్కడా ఆస్కారం లేదనే అనుకోవలసి వస్తుంది.

ప్రసిద్ధమైన ప్రాచీన దేవాలయాలకు తెలుగుదేశం పుట్టినిల్లు. అయితే, మడులు, మాన్యాలుగల గుళ్లు కూడా సరియైన పోషణ, పోషణ లేక క్షీణస్థితిలో వున్నాయి. జీర్ణస్థితిలో వున్న పురాతన దేవాలయా లెన్నింటినో పునరుద్ధరించవలసిన అవసరం వున్నది. దేవాదాయ, ధర్మాదాయ శాఖను పునర్వ్యవస్థీకరించి, ఈ సంస్థలను సక్రమంగా, ప్రయోజనకరంగా నడపాలని ప్రభుత్వం కొంత కృషి చేస్తున్నప్పటికీ పరిస్థితులు ఇప్పటికీ చక్కబడినట్లు కనిపించవు. నెల్లూరుజిల్లాలో 84 ప్రాచీన దేవాలయాల పునరుద్ధరణ కార్యక్రమాలకు గాను, తిరుమల-తిరుపతి దేవస్థానంవారు నాలుగు లక్షలదాకా నిధులు మంజూరు చేస్తే, ఆ ద్రవ్యం దుర్వినియోగం అయిందట! అసలు లేనేలేని ఆలయాల పేరుతో ఆర్థికసహాయం అందజేశారట! రాష్ట్ర శాసనసభలో వచ్చిన ఆరోపణ ఇది. ఇదే నిజమైతే, ఇంతకంటె అవమానకరమైన విషయం మరొకటి వుండదు. తిరుపతి దేవస్థానం ఏ గ్రామాలలోని దేవాలయాలకైతే సహాయం మంజూరు చేసిందో, ఆ గ్రామాలలో ఆ దేవాలయాలు లేవని కొందరు గ్రామస్థుల నుంచి ప్రభుత్వానికి ఫిర్యాదులు అందినవని, దేవాదాయ, ధర్మాదాయమంత్రి అంగీకరించడం వల్ల, ఈ ఆరోపణలు అవశ్యం కావని అనుకోవలసి వస్తున్నది. ఈ వ్యవహారాన్ని గురించి దర్యాప్తు జరపవలసినదని, ఈ నెల 30 నాటికి పూర్తి సమాచారాన్ని అందజేయవలసినదని మంత్రి సభాపతి ఆదేశించారు. తహశీల్దార్ల ద్వారా తక్షణం అవసరమగు వివరాలను సేకరించమని కలెక్టర్లను కోరవలసినదిగా కూడా ఆయన సలహా ఇవ్వడం జరిగింది.

దేవస్థానాల నిర్వహణలో ఇలాంటి అక్రమాలు, అవకతవకలు జరిగిన సందర్భాలు ఇంతకు ముందు కూడా లేకపోలేదు. దేవుడిసొమ్ము తినడంకన్న పాపం మరొకటి వుండదని పురాణాలు చెపుతాయి. కాని, నోరులేని దేవుని నిధులనే కైంకర్యం చేస్తున్నవారు నిలవ ఇంగా సుఖశాంతులతో వుండడం ఈనాడు చూస్తున్నాము. దేవాలయ ధర్మకర్తలు, గ్రామపెద్దలు, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు, కమిషనర్లు-అంతా, తాము నిర్వహిస్తున్నది ఒకానొక పవిత్ర కార్యమన్న భావన కలిగి చిత్తశుద్ధితో పనిచేస్తే తప్ప, ఈ దేవాదాయ, ధర్మాదాయ సంస్థల స్థితిగతులు బాగుపడవు. అది లేనప్పుడు ఎవరెన్ని నిధులు మంజూరు చేసినా, ఎవరెన్ని కార్యక్రమాలు తలపెట్టినా ప్రయోజనం వుండదు.

అపారమైన ఆదాయంవల్ల పుష్కలంగా నిధులుండి అనేక ప్రజాహిత కార్యాలు చేపట్టుతున్న తిరుపతి దేవస్థానంవారు, రూపాయి అమ్మే లడ్డు ధరను, యాభై పైసలు నష్టం వస్తుందన్న పేరుతో మూడు రూపాయలకు పెంచడం చోద్యంగానే వున్నది. నిత్యం అసంఖ్యాక యాత్రికులు దైవదర్శనార్థంగా, కాని తిను గానిపోళ్లే 'లడ్డు' విషయంలో దేవస్థానం పాలకవర్గం, ఇదేదో పరిశ్రమ అయినట్లుగా లాభనష్టాల బేరీజు కట్టి వ్యవహరించడం మిక్కిలి విచారకరం, కోటానుకోట్ల భక్తుల కానుకలు స్వీకరిస్తూ, వారి బరువు-బాధ్యతలు మోస్తూ, వారిని కటాక్షించే శ్రీ వేంకటేశ్వరస్వామివారు ఈ నష్టం సునాయాసంగా భరించగలరు. దేవస్థానం పాలకవర్గం ఈ విషయంలో నిర్ణయం మార్చుకోడం అవసరం.

రాష్ట్రంలో స్థల మహాత్మ్యాది, చారిత్రక ప్రసిద్ధిగన్న ఎన్నో దేవాలయాలునామమాత్రావశిష్టమై వున్నవి. వాటి పునరుద్ధరణకు, నిత్య పూజలు ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవలసి వున్నది. ఎక్కడ ఎటువంటి లోపాలు, అవకతవకలు జరగకుండా - ముఖ్యంగా నిధులు దుర్వినియోగం కాకుండా అన్ని దశలలోనూ అధికారులు సరియైన చర్యలు తీసుకున్నప్పుడే, దేవాదాయ, ధర్మాదాయ సంస్థలు మానవ నైతిక, ఆధ్యాత్మిక జీవనానికి ఆధారాలు కాగలవు.

పోస్టల్ రేట పెంపుదలపై విశాఖలో జనసంఘ కార్యకర్తల ప్రదర్శనలు

నలుగురి అరెస్టు

విశాఖపట్నం, మార్చి 22 : జనసంఘం కార్యకర్తలు జిల్లా శాఖ అధ్యక్షులు శ్రీ ఎన్. ఎస్. ఎన్. రెడ్డి, శ్రీ వీరన్న, శ్రీ పి.వి. చలపతి రావుల నాయకత్వాన ... పోస్టల్ రేట్లు పెంచినందుకు నిరసిస్తూ ప్రదర్శనలు జరిపారు.

ఈ ప్రదర్శనలో పోలీసులు నలుగురిని అరెస్టు చేశారు.

శ్రీ రెడ్డి ప్రభృతుల సంతకాలతో విశాఖపట్నం హెడ్ పోస్టుమాస్టర్కు సమర్పించిన ఒక మెమోరాండంలో 1974—75 బడ్జెట్లో పోస్టల్ రేట్లు, కార్డులు, ఇన్లాండు లెటర్ల ధరలతోసహా పెంచి సామాన్య మానవునిపట్ల భారత ప్రభుత్వం ఉదాసీనతను ప్రదర్శించుచున్నదని, ఏప్రిల్ 1 వ తేదీ నుండి పోస్టల్ రేట్ల పెంపుదలని తాము చేసిన విజ్ఞప్తిని కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి కి, పి.ఎం. జి. కి తెలియజేయ వలసిందని కోరారు. అలా జరుగనిచో జనసంఘ సభ్యులు ప్రత్యక్ష చర్యలో పెద్ద ఎత్తున జరుపవలసి వస్తుందని కూడా వారు ఈ మెమోరాండంలో హెచ్చరించారు.

వరంగల్లో ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజి

శ్రీ బ్రహ్మానందరెడ్డికి జిల్లా ప్రతినిధివర్గం విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 22: వరంగల్లో ఆటోమేటిక్ టెలిఫోన్ ఎక్స్ఛేంజిని నెలకొల్పవలసిందిగా నిన్న కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డికి సమర్పించిన వినతిపత్రంలో వరంగల్ జిల్లాకు చెందిన ప్రముఖ నాయకుల ప్రతినిధివర్గం విజ్ఞప్తి చేసింది. ఈ వినతిపత్రంపై 10 మంది శాసనసభ్యులు, పంచాయితీరాజ్ మాజీ మంత్రి శ్రీ టి. హయగ్రీవాచారి, వరంగల్ జిల్లాపరిషత్ చైర్మన్ శ్రీ బి. జనార్దనరెడ్డి, రాష్ట్ర పంచాయితీరాజ్సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. యతిరాజరావు సంతకాలు చేశారు.

1968లోనే ఆటోమేటిక్ ఎక్స్ఛేంజిని నెలకొల్పాలనుకున్న అధికారులు ... ప్రతిపాదించారు. ... ఇప్పుడు వరంగల్లో పనిచేస్తున్న ఎక్స్ఛేంజి చందాదారులకు చాలా ఇబ్బంది కలుగచేస్తున్నదని వారు అన్నారు.

నాన్ జర్నలిస్టులకు చట్టబద్ధమైన వేజ్బోర్డు ఏర్పాటుపై పరిశీలన

హైదరాబాద్, మార్చి 22: నాన్-జర్నలిస్టులకు చట్టబద్ధమైన వేజిబోర్డును ఏర్పాటు చేసే విషయాన్ని తమ మంత్రిత్వశాఖ యోచిస్తున్నదని కేంద్ర కార్మికశాఖ మంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి ఢిల్లీకి చెందిన విలేకరులకు తెలిపారు.

ఇందుకై ఉద్యోగుల ... పరిశీలించవలసివుందని, ఈ విషయం పరిశీలనలో వున్నదని ఆయన తెలిపారు.

రాజ్యసభలో కాంగ్రెస్ బలం పెరుగుదల

41 స్థానాలలో 27 సీట్లు అధికారపక్షం కైవసం

న్యూఢిల్లీ, మార్చి 22: రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికల తొలిఘట్టంగా నిన్న 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీనుంచి జరిగిన ఎన్నికలలో అధికారంలోని కాంగ్రెస్ పార్టీ పెద్దసంఖ్యలో స్థానాలను అధికంగా గెలిచి మరింత బలపడింది.

నిన్నటి ఎన్నికలలో గెలుపొందిన వారిలో కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి, పెట్రోలియం, కెమికల్స్ మంత్రి శ్రీ డి. కె. బారువా, కార్మికమంత్రి శ్రీ కె. వి. రఘునాథరెడ్డి, హోంశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. యన్. మీర్ధా వున్నారు.

ఈ ప్రథమ ఘట్టంలోని మొత్తం 41 స్థానాలలో 24 స్థానాలను కాంగ్రెస్ గెలుచుకున్నది. ఇక పోతే డి. యం. కె. కు 4, ముస్లింలీగ్కు 2, జనసంఘ, మార్క్సిస్టు, పెజంట్స్ అండ్ వర్కర్స్ పార్టీ ఒక్కొక్క స్థానాన్ని, నాగాలాండ్లో యు. డి. యఫ్. ఒక స్థానాన్ని, ఇండిపెండెంటు మూడు స్థానాలను గెలుచుకున్నారు.

నిన్నటి ఫలితాలలో స్వతంత్రపార్టీ మూడు స్థానాలను కోల్పోగా, జనసంఘ, మార్క్సిస్టు పార్టీలకు ఒక్కొక్క స్థానమే లభించింది. ఈ రెండు పార్టీలలో ఇద్దరు చొప్పున పాతసభ్యు లున్నారు. అలాగే కమ్యూనిస్టు, ఆర్. యస్. పి., సోషలిస్టు పార్టీలు ఒక్కొక స్థానాన్ని కోల్పోయాయి.

మరొక 29 స్థానాలకు ఉత్తరప్రదేశ్ 12, బీహార్ 7, ఒరిస్సా 2, హర్యానా 2 అసెంబ్లీలు వచ్చే నెలలో అభ్యర్థులను ఎన్నుకుంటాయి. గుజరాత్ అసెంబ్లీ రద్దు అయినందున అక్కడనుంచి ఎన్నికలు జరగవు.

రాజంపేటనుండి శ్రీమాధాల జానకిరాం పోటీ

ఆంధ్రసేన మద్దతులో

విజయవాడ, మార్చి 21 : ఆంధ్రప్రదేశ్ శాసనసభకు జరుగనున్న ఉప ఎన్నికలలో రాజంపేట నియోజకవర్గం నుండి శ్రీ మాధాల జానకిరాం పోటీ చేయడానికి నిన్న ఇక్కడ జరిగిన ఆంధ్రసేన కేంద్ర కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు. మిగిలిన అన్ని నియోజకవర్గాలలకి ప్రత్యేక వాదులైన అభ్యర్థులను బలపర్చడానికి తీర్మానించారు. ఉప ఎన్నికలకు అభ్యర్థులుగా కాంగ్రెసువారు ధనిక వర్గాలకు బదులుగా అగ్ర వర్ణాలవారిని నిలబెట్టడాన్ని సమావేశం తీవ్రంగా ఖండించింది.

రాష్ట్రంలో నానాటికి పెరిగిపోతున్న అవినీతి నిరుద్యోగం, అధికధరలు, ఆంధ్ర ప్రాంతంలో కేంద్ర విశ్వవిద్యాలయం ఏర్పాటు ఆవశ్యకత మున్నగువాటిపై చర్చించి కార్యక్రమం నిర్ణయించడానికి ఏప్రిల్ మొదటివారంలకి ఆంధ్ర, శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయాల కళాశాల విద్యార్థి ప్రతినిధులతో, యువజన నాయకులతో ఉద్యోగులతో సమావేశం జరపాలని నిర్ణయించారు. సమావేశ తీర్మానాలను శ్రీ ఎ. వి. ఎస్. నరసింహారావు (ప్రధాన కార్యదర్శి) పత్రికల వారికి నేడు విడుదల చేశారు. శ్రీ మాధాల జానకిరాం అధ్యక్షత వహించారు.

శాసనసభ ఉపఎన్నికలకు రాజంపేటనుండి శ్రీమతి మారారెడ్డి పోటీ

హైదరాబాద్, మార్చి 21: రాష్ట్ర శాసనసభకు జరుగనున్న ఉప ఎన్నికలలో కడప జిల్లాలోని రాజంపేట నియోజకవర్గం నుండి కాంగ్రెసు అభ్యర్థిగా శ్రీమతి మారారెడ్డి పోటీ చేయనున్నట్లు తెలుస్తున్నది.

మాతృశ్రీ జిల్లెళ్ళమూడి అమ్మ ఖమ్మం సందర్శన

ఖమ్మం, మార్చి 22: ఖమ్మంలో మార్చి 20వ తేదీన పెవిలియన్ గ్రౌండ్స్లో మాతృశ్రీ జిల్లెళ్లమూడిఅమ్మ 20,000 మందికి పైగా దర్శనం ఇచ్చారు. ఆహ్వాన సంఘం అమ్మ దర్శనం చేసుకునేందుకు ఖమ్మంలకు చక్కని ఏర్పాట్లు చేశారు.

తెనాలిలో కార్యక్రమము

తెనాలి, మార్చి 22: మాతృశ్రీ అనసూయాదేవి (జిల్లెళ్లమూడి అమ్మ) గుంటూరుజిల్లా తెనాలి పట్టణాన్ని మార్చి 24,25 తేదీలలో రెండు రోజులు సందర్శిస్తారు. ఆమె తాలూకా జూనియర్ కాలేజిలో ప్రసంగం చేస్తారు. టి. జె. కాలేజి ఆవరణలో ఉగాది సందర్భంలో మార్చి 24న సాయంత్రం గం. 5 లకు భక్తులకు దర్శనం ఇస్తారు. మార్చి 25న తేదీన ఆమె తెనాలిలోని హరిజన, కార్మిక, వెనుకబడిన వర్గాల వారి కాలనీలు సందర్శిస్తారు. ఈ సందర్భంలో ఏర్పాట్లు జరుపడానికి శ్రీ గోనుగుంట్ల సీతారామాంజనేయులు అధ్యక్షుడుగా, శ్రీ నేరెళ్ళ సుబ్బారావు కార్యదర్శిగా ఒక ఆహ్వాన సంఘం ఏర్పాటైంది.

సంతాపం

విశాఖపట్నం, మార్చి 22: కెమిస్ట్రీ శాఖలో రీసెర్చి స్కాలర్ గా ఉన్న శ్రీ జి. మురళి కృష్ణ మృతికి ఆంధ్ర యూనివర్సిటీ సైన్స్ రీసెర్చి స్కాలర్సు అసోసియేషన్ టెక్నాలజీ, ఇంజనీరింగు అసోసియేషన్ వారు 20 న సమావేశమై సంతాపం తెలియ చేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

ఉక్కు, బొగ్గువంటి రంగాలలో ఉత్పత్తుల హెచ్చింపునకు కృషి

కేంద్రమంత్రి శ్రీ మాలవీయ ఉద్ఘాటన

న్యూఢిల్లీ, మార్చి22: 1974—75లో దేశంలో ఉక్కు, బొగ్గు, అయోరహిత లోహాలు (నాన్ ఫెర్రస్ లోహాలు) ఉత్పత్తిని పెద్ద ఎత్తుగా హెచ్చించడానికై ఒక పటిష్టమైన కార్యక్రమాన్ని రూపొందించే నిమిత్తం కేంద్ర ఉక్కుగనుల మంత్రిత్వశాఖ ఉన్నతాధికారులు, ఉక్కు, బొగ్గు, నాన్ ఫెర్రస్ లోహాలు, ఉత్పత్తి చేస్తున్న సంస్థల ప్రధానాధికారులు ఢిల్లీలో సమావేశమవుతారు. ఈ సమావేశాలు మూడు రోజులపాటు జరుగుతాయి.

కేంద్ర ఉక్కుగనుల శాఖ మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ఈ సమావేశాలను ప్రారంభిస్తూ, ప్రధానమైన ఈ రంగంలో ఉత్పత్తి స్థాయిని హెచ్చించడానికి నిర్విరామంగా కృషి జరగాలని ఉద్ఘాటించారు.

దేశ ఆర్థిక వ్యవస్థకు, ఉక్కు, బొగ్గు, మూలస్తంభాలవంటి ప్రధాన రంగాలని, ఈ రంగాలలో వైఫల్యంతో జాతీయ ప్రగతినేదే దెబ్బతినే ప్రమాదం ఉన్నదని శ్రీ మాలవీయా అన్నారు. అందుచేత ఈ రంగాలలో ఉన్న లోపాలను కనుగొని వాటిని తొలగించడానికి తగు చర్యలు గైకొన వలసిన అవసరం ఎంతైనా ఉన్నదని ఆయన ఉద్ఘాటించారు.

నిర్ణయాలు గైకొనడంలో జాప్యం వల్ల దేశం ఎంతో నష్టపడుతున్నదని పేర్కొంటూ, సిద్ధాంతపరమైన కసరత్తులకు స్వస్తి చెప్పి, నిర్మాణాత్మక దృక్పథంతో ధైర్యంగా వ్యవహరిస్తే సత్ఫలితాలు తప్పక సాధించవచ్చు నని కూడా ఆయన ఉద్ఘాటించారు.

దేశాభివృద్ధికి తోడ్పడే ముఖ్యమైన సంస్థలు ఇచ్చే ఉన్నతాధికారులకు ప్రతిఫలంగా ఏవో కొన్ని సౌకర్యాలు కల్పించే పథకాన్ని చేపట్టడం అవసరమని కూడా ఆయన అభిప్రాయ పడ్డారు.

1973—74ఉత్పత్తిలో ఉక్కు ఉత్పత్తి లక్ష్యం 54 లక్షల టన్నులు కాగా, 43 లక్షల టన్నులు మాత్రమే ఉత్పత్తి అయ్యిందని, శ్రీ మాలవీయ అంగీకరించారు.

ఈనాడే మనం ఎదుర్కొంటున్న సమస్యల వల్లనే ముఖ్యంగా తగినంత విద్యుచ్ఛక్తి సరఫరా చేయలేకపోవడం, ముడి సరుకుల రవాణాకు ఎక్కువ సదుపాయాలు లేకపోవడం వంటి కారణాలవల్లనే ఉత్పత్తి పడిపోయిందని మంత్రి అన్నారు.

తగినంతగా విద్యుచ్ఛక్తి లభించడానికై ఉక్కు కర్మాగారాలు మూడేండ్లవరకూ ఆగలేనవి, అందుచేత వెనువెంటనే విద్యుచ్ఛక్తి కొరతను ఎదుర్కొనడానికి స్వల్పకాలికమైన సర్వలను కనుగొనాలని కూడా ఆయన స్పష్టం చేశారు.

పత్రికా విలేకరికి లోక్సభ జోహార్లు

న్యూఢిల్లీ, మార్చి 21. లోక్సభ నేడు అన్ని సంప్రదాయాలను ప్రక్కకునెట్టి నిన్న మరణించిన పార్లమెంటు పత్రికా ప్రతినిధులలో ఒకరైన పి. టి. ఐ. విలేఖరి శ్రీ కె. సుబ్రహ్మణ్యంకు జోహార్లు ఘటించింది.

స్పీకర్ సాట్ సభా కార్యక్రమాలను ప్రారంభిస్తూ, నిన్న ప్రెస్ గాలరీలో హృద్రోగానికి గురియై తర్వాత ఆస్పత్రిలో మరణించిన శ్రీ సుబ్రహ్మణ్యం గురించి ప్రస్తావించి ఆయన మృతికి సంతాప సూచకంగా రెండు నిముషాలు మౌనం పాటించవలసిందిగా సభ్యులను కోరారు.

సభలో సభ్యుల గురించి తప్ప ప్రస్తావించే వీలు లేకున్నా, తాను అన్ని సంప్రదాయాలను ప్రక్కకునెడుతున్నానని, ఎందుకంటే పత్రికలు పార్లమెంట్లో ముఖ్యభాగమని, పత్రికలు లేనిదే ప్రజాస్వామ్యం విక్రమంగా పనిచేయజాలదని, అందువల్ల పత్రికలవారికి తగిన గౌరవం ఇవ్వాలని స్పీకర్ అన్నారు.

శ్రీ సుబ్రహ్మణ్యం మృతితో మనం ఒక గొప్ప స్నేహితుని కోల్పోయామని, ఆయన పార్లమెంటు పత్రికాప్రతినిధులలో చాలా పాతవారని, ఆయన చిత్తశుద్ధితో కృషిచేస్తూ తన స్మృతిలో పేరుగాంచారని స్పీకర్ అన్నారు.

విశాఖపట్నానికి ప్రత్యేక టెలిఫోన్ డివిజన్

శ్రీ బ్రహ్మానందరెడ్డికి విజ్ఞప్తి

హైదరాబాద్, మార్చి 22: అనేకరకాలుగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్టణం నగరానికి ప్రత్యేక టెలిఫోన్ డివిజన్ను ఏర్పాటు చేయవలసిన అవసరంగలదని, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక, వాణిజ్య మండలుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సి.వి. సీతారామస్వామి కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డికి ఒక లేఖ వ్రాశారు.

పారిశ్రామికంగా ప్రగతి సాధిస్తున్న వెనుకబడిన ప్రాంతాలకు టెలెక్స్, టెలి ప్రింటర్, టెలిఫోన్ సర్వీసులను కల్పించాలని, కడపటిదిగా గుంతకల్లు, ... మధ్య టెలిఫోన్ లైనులను పూర్తి చేయాలని ఆయన యీ లేఖలో కోరారు.

విజయవాడకు రాష్ట్రం నలుమూలల నుండి గల టెలిఫోన్ లైనులను మెరుగు పరచాలని, కమ్యూనికేషన్లశాఖ కార్యాలయాలకు మంచి భవనాలను సమకూర్చాలని, ఆయన సూచించారు.

పాట్నా, మార్చి22 : వర్ధమానసి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జరిగిన ఉప ఎన్నికలో గెలుపొందిన ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నిన్న శాసన సభ్యునిగా పదవి స్వీకారం ప్రమాణం చేశారు.

ఖమ్మంజిల్లాలో గుర్తింపు కార్డులు, సర్టిఫికెట్లపై కిరసనాయిలు సరఫరా

కలెక్టర్ ఆదేశం

ఖమ్మం, మార్చి 22: పట్టణాలలో ఇది వరలో ఇవ్వబడిన గుర్తింపు కార్డులపైన, గ్రామీణ ప్రాంతాలలో గ్రామోద్యోగుల సర్టిఫికెట్లపైన వినియోగదారులకు తలకు రెండు లీటర్ల చొప్పున కిరసనాయిలు ఇవ్వవలసిందిగా జిల్లాకలెక్టరు, ఆర్. డి. ఓ. లకు, తాసిల్దార్లకు ఆదేశాలు పంపారు.

రెవిన్యూ ఆఫీసర్లు ఇచ్చే సర్టిఫికెట్లపై వ్యవసాయదారులకు ఆయిల్ ఇంజన్లకు ఎకరాకు 15 లీటర్ల వంతున ఇవ్వబడుతుందని తెలియజేశారు.

* * *

హైదరాబాదు డివిజన్లో ప్రస్తుత సంవత్సరం జీవితభీమా కార్పొరేషన్ వ్యాపారం రు. 1 కోటి వరకు చేసి 1025 పాలసీలు జారీచేయబడిన పాల్వంచ ప్రథమ స్థానం అలంకరిస్తున్నదని ఖమ్మం ఎల్. ఐ. సి. బ్రాంచి మేనేజరు శ్రీ వై. నాగేశ్వరరావు తెలియజేశారు.

ఏప్రిల్ 1 వరకు గుంటూరులో మిర్చి కొనుగోలు నిలిపివేత

గుంటూరు, మార్చి 21: రైల్వేవాగనులు లభించనందునను, బ్యాంకులు ఋణాలివ్వడం నిలిపివేసినందునను మార్చి 25 నుంచిఏప్రిల్ 1వరకు మిర్చి కొనుగోలును నిలిపివేయడానికి గుంటూరు మిర్చి వర్తకుల అసోసియేషన్ నిర్ణయించింది.

ఈ సమావేశానికి సంఘం అధ్యక్షుడు శ్రీ జి. వీరనారాయణ అధ్యక్షతవహించారు.

పశ్చిమ బెంగాల్, బీహార్, యు. పి., గుజరాత్, రాజస్థాన్లకు మిర్చి ఎగుమతి చేయడానికి రోజుకు 25 నుంచి 30 వ్యాగన్లవరకు కావాలని ఆయన న్నారు. ప్రస్తుతం రోజుకు నుంచి 10 వరకు మాత్రమే వ్యాగన్లు సప్లై చేయబడుతున్నవన్నారు.

ఎగుమతులు లేక నిలిచిపోయిన రు. 40 కోట్ల విలువ చేసే 80,000 బేళ్ళ మిర్చి ఎగుమతి చేయడానికిదాదాపు 1000వ్యాగన్లు అవసరం కాగలదన్న తెలియజేశారు. ఇదిలా కృష్ణా జిల్లాలు ... వివిధ ప్రాంతాల నుంచి ప్రతిరోజు 6000 క్వింటాలు మిర్చి మార్కెట్ యార్డులోకి వస్తున్నది.

కాకినాడలో జూనియర్ డాక్టర్ల పికెటింగ్

మెడికల్ కాలేజి విద్యార్థుల నిరవధిక సమ్మె

కాకినాడ, మార్చి 20: ఇక్కడ పనిచేస్తున్న జూనియర్ డాక్టర్లు నిన్నటినుండి జనరల్ ఆసుపత్రి గేటువద్ద పికెటింగ్ జరుపు తున్నారు.

జనరల్ ఆసుపత్రికి ఎదురుగా తాము త్వరలో ఒక ఉచిత వైద్యాలయాన్ని నిర్వహించనున్నట్లు సంఘం కార్యదర్శి డాక్టర్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు.

నేడు జరిగిన జూనియర్ డాక్టర్ల సర్వసభ్య సమావేశంలో హైదరాబాదులో సమ్మె చేస్తున్న పదిమంది జూనియర్ డాక్టర్లను అరెస్టు చేయడాన్ని ఖండిస్తూ తీర్మానించారు. డాక్టర్ నరసింహారావు అధ్యక్షత వహించారు.

వైద్య విద్యార్థుల నిరవధిక సమ్మె

స్థానిక రంగరాయ మెడికల్ కాలేజీతో ... మెడికల్ కాలేజీల గుర్తింపును రద్దు చేయడానికి ఇండియన్ మెడికల్ కౌన్సిల్ సిఫార్సు చేయడంపట్ల నిరసన సూచకంగాను, జూనియర్ డాక్టర్ల సమ్మెను బలపరుస్తూను నేటినుండి నిరవధిక సమ్మె చేస్తున్నారు.

గూండాల దాడికి గురియై 20 హరిజన కుటుంబాల పలాయనం

కొత్తగూడెం, మార్చి 20 : ఖమ్మం జిల్లా ఎల్లెందుతాలూకాలోని చెంబునిగూడెం గ్రామానికి చెందిన దాదాపు ఇరవై హరిజన కుటుంబాలు కొందరు గూండాలు వారిపై దాడిచేయగా మార్చి 15 వ తేదీన పారిపోయారు. వారు ఒక రాత్రి దట్టమైన అడవులలో తలదాచుకున్నారు.

వారు అడిషనల్ పోలీసు సూపరింటెండెంటుకు సమర్పించిన ఒక మెమోరాండంలో కొందరు పోలీసులు కూడా ఆ గూండాలతో చేరి తమపై దాడి జరిపారని ఆరోపించారు.

దెబ్బలకు గురియై ఒక హరిజనుని మృతి

కొత్తగూడెం తాలూకాకు చెందిన కొండాయగూడెం గ్రామానికి చెందిన ఒక హరిజనుడు తనకు కొంత ధాన్యం బాకీ వున్నాడనే ఆరోపణతో రాములయ్య అనునాతడు ఆ హరిజనుని కొట్టగా, తీవ్రమైన గాయాలకు గురియై మరణించినట్లు తెలియవచ్చింది. ఆ హరిజనుని మృతదేహాన్ని శవ పరీక్షకై నిన్న యిక్కడ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకు వచ్చారు.

బరోడాలో విద్యార్థుల విధ్వంసకాండ

బరోడా, మార్చి 21. ఇక్కడి యం. యస్. విశ్వవిద్యాలయ విద్యార్థులు నేడు విధ్వంస కాండకు పాల్పడి వైస్ చాన్సలర్ నివాసాన్ని ధ్వంసంచేసి, యూనివర్సిటీలో కొన్ని భవనాలపై రాళ్లు రువ్వి ఆస్తినష్టం కలిగించారు.

ఖమ్మంజిల్లా పరిషత్తు బడ్జెట్కు ఆమోదం

ఖమ్మం, మార్చి 20. ఖమ్మం జిల్లా పరిషత్తు సర్వసభ్య సమావేశంలో గత శనివారంనాడు 1973—74 సవరింపబడిన బడ్జెట్ అంచనాలు 1974—75 బడ్జెట్ అంచనాలు ఆమోదింపబడినవి.

పరిషత్ అధ్యక్షులు, శ్రీ ఆర్. భువనసుందర రెడ్డి అధ్యక్షత వహించారు.

1974—75 బడ్జెట్లో ఆదాయం రు. 157 లకలు కాగా, వ్యయం రు. 149 లకలు. కాగా, బడ్జెట్లో రు. 18 లకలు మిగులు చూపబడింది.

సెకండరీ విద్యకు రు. 70 లకలు, గ్రామీణ నీటిసరఫరా పథకాలకు రు. 33 లకలు, రోడ్లకు రు. 16 లకలు, సాంఘిక సంక్షేమానికి రు. 5 లకలు, వైద్యానికి రు. 2 లకలు, కేటాయించబడినవి.

గ్రామంలో కంట్రోలు సరుకులైన బియ్యం, పంచదార, కిరసనాయిలు వంటివాటి పంపిణీ కట్టుదిట్టంగా జరిగేందుకు రెవిన్యూ ఇన్స్పెక్టర్ సర్పంచ్, గ్రామోద్యోగి, ఒక హరిజన్, లేదా గిరిజనుతో తాసిల్దారు గ్రామ సంఘాలను, జిల్లా అంతటా ఏర్పాటు చేస్తారని కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారధి తెలియజేశారు. జిల్లాలో హరిజనులకు, ఇతర వెనుకబడిన వర్గాలకు వచ్చే ఏప్రిల్ నుంచి నివేశన స్థలాలు ఇవ్వబడతా యన్నారు.

అమలాపురం కాలేజీలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులకు విజ్ఞప్తి

అమలాపురం, మార్చి 21 వచ్చే విద్యా సంవత్సరంనుండి అమలాపురం ఎస్.కె.బి.ఆర్. కళాశాలలో కామర్స్, పొలిటిక్స్, మేథమేటిక్స్లలో పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సు లను ప్రవేశ పెట్టాలని, ఆంధ్ర విశ్వ విద్యాలయం అధికారులను కోరుతూ ఒక తీర్మానాన్ని గత ఆదివారంనాడు యిక్కడ జరిగిన కళాశాల పాలకవర్గం సమావేశంలో ఆమోదించారు. ఈ సమావేశానికి శ్రీ ఎస్. రామభద్రరాజు అధ్యక్షత వహించారు.

పాఠశాల భవనం ప్రారంభం

నూరియం పిల్లలగృహంలో గత ఆదివారం నాడు అప్పర్ ప్రయిమరీ పాఠశాలభవనానికి టూరిజం మంత్రి శ్రీ సి. హెచ్. దేవానంద రావు ప్రారంభోత్సవం చేశారు. శ్రీ పి.కోసన పల్లి స్వాగతం చెప్పారు. శ్రీ థామస్ (డి.ఇ.బి.) ప్రభృతులు మాట్లాడారు. శ్రీ జె.వి. రమణ అధ్యక్షత వహించారు. పీటర్ పి. ఎల్.వరం జ్యోతిసందన సమర్పణ చేశారు.

(వ.వి)

పుదుచ్చేరిలో కమ్యూనిస్టు మంత్రి ప్రమాణ స్వీకారం

పుదుచ్చేరి, మార్చి 21 : పుదుచ్చేరి అసెంబ్లీలో సి. పి. ఐ. సభ్యుడు శ్రీ వి. సుబ్బయ్య అన్నా డి. ఎం. కె. ప్రభుత్వంలో మంత్రిగా నేడు ప్రమాణస్వీకారం చేశారు. దీనితో పుదుచ్చేరి మంత్రివర్గ సభ్యుల సంఖ్య 5 కు పెరిగింది.

రాజనివాస్లో జరిగిన ఒక రహస్య కార్యక్రమంలో శ్రీ సుబ్బయ్యచేత పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నరు శ్రీ చేదీలాల్ పదవీ ప్రమాణ స్వీకారం చేయించారు.

తెలుగునాడు

నిడదవోలు

నిడదవోలు జూనియర్ కళాశాల వార్షికోత్సవం యిటీవల జరిగింది. శ్రీ ఎస్. వెంకటరత్నం అధ్యక్షత వహించారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎస్. వి. సుబ్బారావు స్వాగతం చెప్పి, నివేదిక సమర్పించారు. శ్రీ ఎ. నరసింహులు కూడా నివేదిక సమర్పించారు. శ్రీ పి. వి. సుబ్రాజు, శ్రీ పి. సత్యనారాయణరాజు మాట్లాడారు. శ్రీ రాజా పెద్దా లు పంచారు. శ్రీ జొన్నల శంకరం బహుమతులు అందచేశారు. డాక్టర్ బి. అప్పారావు కూడా కొన్ని బహుమతులు యిచ్చారు. విద్యార్థులునాటకం ప్రదర్శించారు.

అచ్చంపేట

సత్తెనపల్లి తాలూకా అచ్చంపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 24వ వార్షికోత్సవం మార్చి 7వ సత్తెనపల్లి స్టేట్ బ్యాంకు శాఖ మేనేజర్ శ్రీ జి. ఎస్. ఆర్. ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. ప్రధానోపాధ్యాయుడు శ్రీ ఎస్. జైనుల్ ఆబ్దీన్, డాక్టర్ వై. ఆర్. గిరిరావు ప్రభృతులు మాట్లాడారు. విజేతలకు ఫైనాన్సర్ శ్రీ డి. నాయుడు బహుమతులు అందచేశారు.

బోడపాడు

బోడపాడులో శ్రీ వేద సప్తాహ సహిత శ్రీ రామలింగేశ్వరస్వామి కళ్యాణం మార్చి 5న జరిగింది. ధర్మకర్త శ్రీ చిమలకొండ సింహాద్రి శాస్త్రి, శ్రీ సరస్వతుల వేంకటేశ్వర్లు వైదికంగా శ్రీ స్వామివారి కళ్యాణం వైభవంగా జరిపించారు. మార్చి 1న శ్రీ ఎస్. ఎన్. బాబు విశ్రాంతి భవనంపై శ్రీ లక్ష్మీ గణపతి విగ్రహం ఆవిష్కరించారు. రుద్రాభిషేకము, గాయత్రి, సహస్ర నామార్చన వేదపారాయణ, సూర్యనమస్కారములు జరిగాయి. శ్రీ చిర్రావూరి అనంతపద్మనాభ శాస్త్రి భాగవతం పురాణ కాలక్షేపం, వేద పండితులచే ఘన, స్వస్తి జరిపించారు.

కాకినాడ

ఆయిల్స్ అధిక ధరలు, సరఫరా కొరత వల్ల చేపల పడవులు మూతపడేస్థితి కలుగుతున్నదని, ఆహార సమస్య పరిష్కారానికి, విదేశీ మారక ద్రవ్య సంపాదనకు ఆధారమైన పట్టుబడి పరిశ్రమ కుంటుపడకుండా ఉండాలంటే ప్రభుత్వం వెంటనే, కాకినాడ, విశాఖపట్నం రేవులలో ఆయిల్స్ బంకులు ఏర్పాటు గావించి, 25 శాతం సబ్సిడీపై ఆయిల్స్ను సప్లయి చేయించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతూ రాష్ట్ర మత్స్య పారిశ్రామికుల సంఘం అధ్యక్షుడు శ్రీ మల్లాడి స్వామి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

వెంకటగిరి

వెంకటగిరి నట సమాఖ్య ఆధ్వర్యాన నాటక నాటికల పోటీ ప్రదర్శనలు మే నెలలో వెంకటగిరి టవున్ హాలులో జరుగుతాయి. దరఖాస్తులు మార్చి 31 వ తేదీలోగా పంపుకోవాలి. వివరాలకు శ్రీ పి. రాజయ్య, కార్యదర్శి, నటసమాఖ్య, రాజవీధి, వెంకటగిరి టవున్, నెల్లూరు జిల్లాకు వ్రాసుకోవాలి.

సిద్దిపేట

సిద్దిపేటలో శ్రీ వేంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవ సందర్భంలో మార్చి 4 న 'కనక సభ' అనే సాహిత్య గోష్ఠి జరిగింది. ఈ కార్యక్రమాన్ని పండిత శ్రీ పరాశరం గోపాలకృష్ణమూర్తి రూపొందించి నడిపించారు. ఈ సభలో సమస్యా పూరణం, కావ్య ప్రయోజనం మొదలగు వాటిపై చర్చలు, ప్రసంగాలు జరిగాయి. ప్రతాప రుద్రుడుగా శ్రీ శేషగిరిరావు, ఇందులూరి అన్నయ మంత్రిగా శ్రీ గౌరిభట్ల మెట్టు రామశర్మ, విద్యానాథ కవిగా శ్రీ ఎరశరం గోపాలకృష్ణమూర్తి, నాచన సోమనగా శ్రీ వేముగంటి నరసింహాచార్యులు, హుళక్కి భాస్కర కవిగా శ్రీ ఉమాపతి పద్మనాభశర్మ, మల్లికార్జున భట్టుగా శ్రీ లక్ష్మీ నరసింహాశర్మ, త్రిపురాంతక కవిగా శ్రీ తంగిరాల సుబ్రహ్మణ్యశర్మ పాల్గొన్నారు. శ్రీయుతులు కె. సదాశివశర్మ కృష్ణమాచార్య కవిగా, శ్రీ పి. శ్రీనివాస మూర్తి, డి. సీతారామమూర్తి వార్తాహరులుగా, యు. నారాయణశర్మ తిమ్మయ్యగా నటించారు. ముఖ్య అతిథిగా శ్రీ హనుమంతు వెంకట కృష్ణారావు మాట్లాడారు. తరువాత దేవస్థానం కమిటీవారు పండితులను శాలువలతో సత్కరించారు. శ్రీ బాల నర్సయ్య కృతజ్ఞతలు చెప్పారు.

కనిగిరి

కనిగిరి తాలూకా రిటైర్డ్ టీచర్లు సమావేశమై, ఇటీవల రిటైర్డు టీచర్ల అసోసియేషన్ను ఏర్పాటు చేసుకున్నారు. శ్రీయుతులు సి. సి. సుబ్రహ్మణ్యం: అధ్యక్షుడు, ఎం. జాన్ సూరజా: ఉపాధ్యక్షుడు, ఎస్. సూర్యనారాయణ: కార్యదర్శి, కోశాధికారి, ఎం. వి. సుబ్బారావు: సహాయ కార్యదర్శి, ఆర్. రామయ్య, ఎస్. పాపిరెడ్డి, జి. వి. రమణయ్య, కె. బసవ, వై. బార్జి, ఆర్. సీతారామారావు, శ్రీమతి జి. మాలకొండమ్మ సభ్యులుగా ఎన్నుకోబడ్డారు. 1969 ముందు రిటైరు అయిన ఉపాధ్యాయులకు కనీసం రు. 100 లు పెన్షన్ వుండాలని తీర్మానం చేశారు.

కైకలూరు

గత నవంబరు నుండి ఋణాలను అందక రావడం వల్లతో చెల్లించిన రైతులకు అందక రాడవు వడ్డీని వాపసు యివ్వవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ కైకలూరు సమితి సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశానికి సమితి అధ్యక్షుడు శ్రీ నంబూరి వెంకట నరసింహరాజు అధ్యక్షత వహించారు. గొనెపాడు గ్రామ సర్పంచ్గా ఎన్నికైన శ్రీ సరసా ఆదిశేషు సమితి సభ్యుడుగా ప్రమాణ స్వీకారం చేశారు. బి.డి. ఓ. శ్రీ బి. చంద్ర రావు మాట్లాడారు.

కంభం

కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల వార్షికోత్సవాలు మూడు రోజుల పాటు జరిగాయి. ముగింపు నాడు సభకు చిప్పాడి రంగయ్య అధ్యక్షత వహించారు. శ్రీ ముక్కరా రామిరెడ్డి మాట్లాడారు. వక్తృత్వ పోటీలు, నృత్య, నాట్య, నాటిక, ప్రదర్శనలు జరిగాయి. శ్రీ రంగయ్య బహుమతులు అందచేశారు.

గ్రహబలం

24-3-74 ఆదివారం

శ్రీ ఆనంద సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమి రాత్రి 2—40 ఉత్తరాభాద్ర, పగలు 3—57కు, ... ఈరోజు రేవతిలోను తిథ్యంతం, పంచాంగ శ్రవణం, ఉదయం గం 8—20 గం 9—00 మధ్య కాలమున నవనూతన వస్త్ర ధారణము చేయవచ్చును. ...

మేషం: వ్యక్తుల ప్రయాణములు... కార్యక్రమాలు విజయవంతంగా వుంటాయి. సహోదరుల సహకారం లభిస్తుంది. వృత్తిలో శ్రమ వున్నా ఫలితం సంభవం.

వృషభం: అనుకూలమైనయిన రోజు. వృత్తి వ్యాపారరంగాలలో అభివృద్ధి ప్రోత్సాహం లభిస్తుంది. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి. కుటుంబసౌఖ్యం వుంటుంది.

మిథునం: విధానంగా వివాహ కార్యక్రమాలు ఒక నాటికి ... ఆధ్యాత్మిక వైజ్ఞానిక రంగాలలో ఆసక్తి వుంటుంది. వృత్తి వ్యాపారాలు భారంగావున్నా ప్రోత్సాహం లభిస్తుంది.

కర్కాటకం: శుభకార్యక్రమాల వృత్తి ఉద్యోగాల నిర్వహణ వ్యయ, ప్రయాసలుగల కార్యక్రమాలు అధికంగా వున్నా క్రమంగా సాయంకాలానికి శాంతి ఏర్పడుతుంది. పుణ్య మిత్రుల జాగ్రత్త సూచన.

సింహం: అనుకూలమైనయిన రోజు బాధ్యతగల కార్యక్రమాలు విజయవంతంగా ముగిస్తారు. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి.

కన్య: వృత్తి వ్యాపారరంగాలలో పోటీవున్నా, శుభాధిపత్యగల కార్యక్రమాలున్నా క్రమంగా అనుకూల పరిస్థితులు ఏర్పడతాయి.

తుల: అనుకూలమైనయిన రోజు. వృత్తి ఉద్యోగాలు అభివృద్ధి దాయకంగావుంటాయి. శత్రురోగ ఋణాల ప్రభావం అదుపులో వుంటుంది. వ్యవహారాలు నిదానంగా శాంతంగా వుంటాయి.

వృశ్చికం: త్వరగా శుభసంగం కార్యక్రమాలు విసుగు కలిగిస్తాయి. స్థిరాస్తి విషయాలలో ఆందోళన వుంటుంది. ప్రయత్నాలు వాయిదా వేయండి అనూరాధ వారికి ఒప్పు మంచిది.

ధనుస్సు: కుటుంబ సమస్యలు బంధుమిత్రుల సమస్యలు ఉంటాయి. ఏపని చేయాలన్నా ఉత్సాహం వుండదు. సాయంకాలానికి కొంత శాంతి లభిస్తుంది.

మకరం: యోగావంతమైనయిన రోజు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. ప్రయత్నాలు శీఘ్రంగా నెరవేరుతాయి. వ్యవహారాలు విజయవంతం అవుతాయి. శత్రువులుపరాజయం మిత్రలాభం పొందుతారు.

కుంభం: కుటుంబ—ఆర్థిక విషయాలలోనూ, ఆధ్యాత్మిక విషయాలలోను ఆసక్తి చూపుతారు. వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. అయితే శ్రమ అధికం.

మీనం: బంధు మిత్రుల సమస్యలున్నా విద్యా వైజ్ఞానిక వ్యాసంగం సుఖ శాంతులు లోపించినా, క్రమంగా కార్యసాధనసంభవం.

గూఢచారి కారిగన్ — విలియమ్సన్ ఆర్చి గుడ్విన్

బీహార్ పరిస్థితిపై పార్లమెంటులో గందరగోళం

హింసా దౌర్జన్యాలను ఖండించే పరిస్థితి అదుపు తప్పవని ప్రతిపక్షాలకు శ్రీ దీక్షిత్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 22 : బీహార్‌లో ప్రస్తుతం జరుగుతున్న అల్లర్లలో, ప్రాణ నష్టం, ఆస్తినష్టం సంభవించకుండా రక్షించగలిగే శక్తి బీహార్ ప్రభుత్వానికి ఉన్నదని తాను విశ్వసిస్తున్నానని హోం మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ ప్రకటించారు.

అయితే, ఆందోళనలు లేవదీసినపుడు, ప్రతిపక్షాలకు చెందిన నాయకులు, హింసా దౌర్జన్యాలను ఖండిస్తూ బహిరంగంగా ప్రకటనలు చేస్తే, ఆయా ప్రాంతాలలో మామూలు ప్రశాంత పరిస్థితులు సత్వరం పునరుద్ధరించడానికి వీలవుతుందని శ్రీ దీక్షిత్ అన్నారు.

నేడు పార్లమెంటు ఉభయ సభలలోను బీహార్ పరిస్థితిపై జరిపిన చర్చకు సమాధానమిస్తూ హోంమంత్రి పై విధంగా అన్నారు.

ఉభయ సభలలోను ముఖ్యంగా లోక్‌సభలో కాంగ్రెస్, ప్రతిపక్ష సభ్యుల మధ్య, కమ్యూనిస్టు సభ్యులకు ఇతర ప్రతిపక్ష సభ్యులకు మధ్య తీవ్రంగా వాగ్యుద్ధం జరిగింది. శ్రీ దీక్షిత్ లోక్‌సభలో ప్రసంగించిన 90 నిమిషాల సేపు సభలో వాతావరణం ఉద్రిక్తంగా ఉంది.

సభ్యులు పదేపదే ఆయన ప్రసంగానికి అడ్డు తగులుతూ పెద్దగా కేకలు వేయసాగారు. కొన్ని సందర్భాలలో సభలో ఏమి జరుగుతున్నదో పత్రికలవారికి తెలియని గందరగోళ పరిస్థితి ఏర్పడింది.

ప్రజాస్వామ్యంలో విశ్వాసం ఉన్నదని చెబుతూ, ప్రతిపక్షాలు, బీహార్‌లో విద్యార్థుల ఉద్యమాన్ని ప్రభుత్వంపై ధ్వజం ఎత్తడానికి వినియోగించుకోడం అవివేకమని శ్రీ దీక్షిత్ అన్నారు.

పరిస్థితులు ఇలా విషమిస్తాయని ముందే వూహించకపోయినా, ఉద్యమం తప్పుదారి పడుతున్నప్పుడైనా ప్రతిపక్షాలు కళ్ళు తెరిచి ఉండవలసిందని కూడా హోంమంత్రి అన్నారు.

బీహార్ ముఖ్యమంత్రి విద్యార్థి నాయకులతో సంభాషణలు జరిపారని, వారి కోర్కెలను ఆమోదించారని, ఇది నిజంగా విద్యార్థి ఉద్యమమే అయితే, ఆ తరువాతనైనా అల్లర్లు సద్దుమణిగి ఉండవలసిందని శ్రీ దీక్షిత్ అన్నారు.

లోక్‌సభలో ఈ విషయంపై చర్చను శ్రీ జ్యోతిర్మయి బాసు (మార్క్సిస్టు) రాజ్యసభలో శ్రీ యోగీంద్రశర్మ (సి. పి. ఐ.) ప్రారంభించారు.

ఈ అల్లర్ల వెనుక ఆర్. ఎస్. ఎస్., జనసంఘ, ఆనందమార్గ్, సోషలిస్టు పార్టీ ఎస్. ఎస్. పి., మార్క్సిస్టు పార్టీ, మార్క్సిస్టు లెనినిస్టు పార్టీ, కొంతవరకు పాత కాంగ్రెసులు ఉన్నాయని ఉభయ సభలలోను ఈ విషయంపై ప్రసంగించిన కాంగ్రెస్ సభ్యులందరూ అన్నారు.

ఈ పార్టీలు ఎన్నికలలో గెలుపొందలేక, నైరాశ్యంతో, ఇప్పుడు రాజ్యాంగవిరుద్ధమైన చర్యలకు దిగుతున్నవని కూడా వారు విమర్శించారు.

బీహార్‌లో కల్లోలానికి జనసంఘ్ కారణం

ముఖ్యమంత్రి శ్రీ గపూర్ ఆరోపణ

పాట్నా, మార్చి 22 : ఆర్. ఎస్. ఎస్., జనసంఘ, ఆనందమార్గ్ వంటి ప్రతీప శక్తులు రాష్ట్రంలో గత ఆరురోజులుగా జరుగుతున్న హింసాకాండకు దోహదం చేస్తున్నాయని, బీహార్ ముఖ్యమంత్రి శ్రీ అబ్దుల్ గఫూర్ నేడు అసెంబ్లీలో ఆరోపించారు.

ఈ అంశంపై నాలుగు గంటలపాటు జరిగిన చర్చను ఆయన ప్రారంభించారు.

ఒక ప్రముఖ పారిశ్రామికవేత్తకు చెందిన దినపత్రిక సైతం బీహార్ సంక్షోభానికి దోహదం చేసినదని ఆరోపిస్తూ 'రాష్ట్రంలో ప్రస్తుతం పరిస్థితి అదుపులో వున్నదని ఆయన అన్నారు.

పారిశ్రామిక మంత్రి శ్రీ చంద్రశేఖరసింగ్ కూడా యిదేరకంగా శాసనమండలిలో సైతం ఒక ప్రకటన చేశారు.

ప్రజాస్వామిక రాజ్యాంగవిహిత పద్ధతులలో కాంగ్రెసును పతనం చేయడం అసాధ్యమని నిశ్చయించుకున్న ఆర్. ఎస్. ఎస్. జనసంఘం వంటి శక్తులు యీ దారుణ్యకాండకు పాల్పడ్డాయని, వారికి నక్సలైట్లు సాయం చేశారని ఆయన స్పష్టం చేశారు.

అసెంబ్లీలో గందరగోళం

బీహార్ శాసనసభలో నేడు తీవ్ర గందరగోళం చెలరేగడంతో సమావేశాన్ని గంటసేపు వాయిదా వేశారు. ఈ గందరగోళం కారణంగా ఆర్థిక మంత్రి శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ 1974—75 వ సంవత్సరం బడ్జెట్ ప్రసంగం చేయకుండా బడ్జెట్‌ను సభకు సమర్పించి పూరుకున్నారు.

నేడు అసెంబ్లీ ప్రారంభం కాగానే జనసంఘ సభ్యుడు శ్రీలాల్ ముని చౌబే మాట్లాడుతూ ప్రభుత్వం పరిపాలించే హక్కును కోల్పోయినందున అబ్దుల్ గఫూర్ మంత్రివర్గ సభ్యులకు అధికార పక్షంలో కూర్చునే హక్కు లేదని అన్నారు.

స్పీకర్ శ్రీ హరీంద్రనాద్ మిశ్రా మాట్లాడుతూ రాష్ట్రం ఇపుడు మున్నెన్నడూ కనీవినీ ఎరుగని విషమ సుట్టంలో వుందని, అందువల్ల సభ్యులు ఉద్రేకాలకు లోనుగాక సభా కార్యక్రమాల నిర్వహణకు తోడ్పడవలసిందని సభ్యులను కోరారు.

రాష్ట్రంలో పరిస్థితి గురించి ప్రభుత్వం ఒక ప్రకటన చేయగలదని, పిమ్మట దానిపై ఐదుగంటలపాటు చర్చ జరుగుతుందని కూడా ఆయన ప్రకటించారు.

పిమ్మట స్పీకర్, ఆర్థిక మంత్రిని బడ్జెట్ ప్రసంగాన్ని ప్రారంభించవలసిందని కోరడంతో సభలో గందరగోళం ప్రారంభమైంది.

ఆ గందరగోళంలోనే ఆర్థిక మంత్రి బడ్జెట్ ప్రసంగాన్ని సభకు సమర్పించారు. తర్వాత స్పీకర్ గంటసేపు సమావేశాన్ని వాయిదా వేశారు.

రు 13 కోట్ల లోటుబడ్జెట్

బీహార్ ఆర్థికమంత్రి శ్రీ దరోగా ప్రసాద్ రాయ్ 1974—75 సంవత్సరానికి రు. 13.81 కోట్ల లోటు బడ్జెట్టును నేడు అసెంబ్లీకి సమర్పించారు.

రూపాయినోట్ల బదులు నాణేలు

కేంద్రమంత్రివర్గం పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 22 : రూపాయి కరెన్సీ నోట్ల బదులు రూపాయి నాణెములను క్రమంగా చలామణిలో ప్రవేశపెట్టే విషయమై కేంద్ర మంత్రివర్గం నిన్న చర్చించింది. అయితే రూపాయి నాణేలను ముద్రించడానికి అవసరమైన లోహముల ఖరీదు పెరిగినందున ఈ ప్రతిపాదనను సమగ్రంగా పరిశీలించడానికై వాయిదా వేశారు.

రూపాయి నోటు కొత్తగా ముద్రించిన తరువాత ఆరునెలల్లో అది పాతబడిపోతుంది. రూపాయి నాణేను అయితే 35 సంవత్సరాల వరకు అది పనికివస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ ఒక పత్రంలో సూచించింది. రూపాయి నాణెం ముద్రించడానికి 28 పైసలు అయితే రూపాయి నోటు ముద్రణకు ఇంకా ఖర్చు అవుతుందని తెలియజేశారు.

తరువాత ఇంధనం సంబంధం దృష్ట్యా బొగ్గు ఉత్పత్తిని పెంచే విషయమై కూడా మంత్రివర్గం చర్చించింది.

రాజకీయ వ్యవహారాల ఉపసంఘం సమావేశంలో బీహార్ పరిస్థితిని చర్చించారు. కల్లోలాన్ని అదుపులో పెట్టడానికి బీహార్ జిల్లా అధికారులు తీవ్ర చర్యలు తీసుకొన్నందుకు మంత్రివర్గం సంతృప్తిని ప్రకటించింది. రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులయిన శ్రీ జగ్జీవన్‌రామ్ శ్రీ స్వరణ్ సింగ్ సమావేశానికి హాజరు కాలేదు.

బీహార్‌లో పరిస్థితి కొంత మెరుగయినంత మాత్రాన పూర్తిగా ప్రశాంతపరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయంతో మంత్రులు ఏకీభవించడంలేదు. విద్యార్థులలో రెండు వర్గాలవారు బంద్‌లు నిర్వహించడానికి సన్నాహాలు సాగిస్తున్నందున జాగరూకతతో వ్యవహరించడానికి మంత్రులు నిర్ణయించారు.

దక్షిణాది ఆహారమండలాల పునరుద్ధరిస్తే తీవ్ర ప్రతిఘటన

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి ప్రకటన

మద్రాసు, మార్చి 22: దక్షిణాది ఆహార మండలం ప్రతిపాదనను పునరుద్ధరించడానికి కేంద్రం ఎట్టి ప్రయత్నం చేసినా, తాము తీవ్రంగా వ్యతిరేకిస్తామని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు రాష్ట్ర అసెంబ్లీలో తెలియజేశారు.

ఈవిషయంలో తాముపోరాటం సాగించడానికి కూడా సిద్ధం కాగలమని ఆయన అన్నారు. ఈ ప్రతిపాదన అమలు జరిగితే తమిళనాడు ప్రమాదం ఎదుర్కోవలసి వస్తుందని ఆయన అన్నారు. ఈ సమస్యపై తమిళనాడులో కాంగ్రెస్ పార్టీ వైఖరి ఏమిటో తాను తెలుసుకొన గోరుతున్నానని, రాష్ట్ర ప్రజలందరికీ నష్టదాయకమైన ఈ సమస్యపై అన్ని పార్టీల వారు ఒక అవగాహనకు రావాలని శ్రీ కరుణానిధి చెప్పారు.

ముతక ధాన్యాల అంతర రాష్ట్ర రవాణాపై కంట్రోలు తొలగించాలని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రతించకుండానే కేంద్రం నిర్ణయించడం పట్ల ఆయన విచారం వ్యక్తం చేశారు. ఈవిషయంలో రాష్ట్ర ఆహార మంత్రి, ఇటీవల ముఖ్యమంత్రుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ వైఖరిని గురించి వివరించారని ఆయన అన్నారు.

రాష్ట్ర ప్రయోజనాలు దెబ్బతింటవనే విషయాన్ని తాను అంగీకరిస్తున్నానని కాంగ్రెస్ సభ్యుడు శ్రీ మారిముత్తు అన్నారు.

దక్షిణ ఆహార మండలాన్ని పునరుద్ధరించినప్పటికీ తమిళనాడుకు ఆంధ్రప్రదేశ్ నుండి బియ్యం లభించే అవకాశం ఉన్నదని శ్రీమతి ఆనందనాయకి (కాంగ్రెస్) తెలియజేశారు.

రాష్ట్రానికి రోజుకు 4 లక్షల యూనిట్ల విద్యుచ్ఛక్తి కొరత

అసెంబ్లీలో మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 22: పొరుగు రాష్ట్రాల నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా అవుతున్నప్పటికీ, రాష్ట్రంలో రోజుకు సుమారు 40 లక్షల యూనిట్ల మేరకువిద్యుచ్ఛక్తి కొరత ఉంటున్నదని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి. రాజారామ్ నిన్న శాసనసభలో ప్రకటించారు.

శ్రీ ఎం. నారాయణరెడ్డి ప్రవేశ పెట్టిన కాల్అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ రాష్ట్రానికి రోజుకు 140 లక్షలయూనిట్ల విద్యుచ్ఛక్తి అవసరమని కూడాఆయన చెప్పారు.

ప్రాచీన దేవాలయాలకు తిరుపతి దేవస్థానంసహాయం

రాష్ట్రంలో కొన్ని ప్రాచీన దేవాలయాల పునరుద్ధరణకై, తిరుమల తిరుపతి దేవస్థానం మంజూరు చేసిన నిధులు దుర్వినియోగం అయినట్లు పేర్కొంటూ శ్రీ ఎన్. శ్రీనివాసులరెడ్డి ప్రవేశపెట్టిన కాల్అటెన్షన్ తీర్మానంపై, మార్చి 30 వ తేదీన ప్రకటన చేయగలనని దేవాదాయ ధర్మదాయ శాఖమంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు సమ్మతించారు.

తిరుపతి దేవస్థానం, అసలు దేవాలయం అంటూ లేకపోయినా, వాటి పేరుతో ఆర్థిక సహాయంఅందచేస్తున్నదని శ్రీ శ్రీనివాసులరెడ్డి ఆరోపించారు.

తిరుపతి దేవస్థానం, నెల్లూరు జిల్లాలో ఉన్న 84 సంస్థలకు సుమారు నాలుగులక్షల రూపాయలవరకు సహాయం అందచేసిందని, దీనిపై ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా పూర్తిగా దర్యాప్తు చేసి, నివేదిక పంపవలసిందిగా దేవాదాయ శాఖ కమిషనర్‌ను ఆదేశించడం జరిగిందని మంత్రి వివరించారు.

కమిషనర్ నివేదికను సభవారి ముందు ఎందుకుఉంచలేకపోతున్నారని శ్రీ శ్రీనివాసులు రెడ్డి ప్రశ్నించగా, 84 సంస్థలకు సంబంధించిన సమాచారాన్ని స్వల్ప వ్యవధిలో సేకరించడం సాధ్యంకాదని మంత్రి శ్రీ సూర్యనారాయణరాజుసమాధానమిచ్చారు.

అయితే ఈ విషయంపై మార్చి 30 వ తేదీన ప్రకటన చేయాలని స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి రూలింగు ఇచ్చారు. మంత్రి దానికి సమ్మతించారు.

వాకాడు విద్యాసంస్థల వ్యవహారంపై దర్యాప్తు నివేదిక

శాసనమండలికి సమర్పణ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21 : సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నెల్లూరు జిల్లా, వాకాడు విద్యాసంస్థలు పనిచేస్తున్న తీరు తెన్నులపై జరిపిన దర్యాప్తు నివేదికను నేడు శాసనమండలికి సమర్పించారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ వై. సి. రంగారెడ్డి దాఖలు చేసిన ఒక పిటీషన్‌ను దృష్టిలో ఉంచుకుని, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలను పురస్కరించుకుని సాంఘిక సంక్షేమశాఖ డైరెక్టరు శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ వాకాడు విద్యాసంస్థలవ్యవహారంపై 1972 ఆగస్టు 18 నుండి ఆగస్టు 30 వరకు దర్యాప్తు జరిపారు.

శ్రీ రంగారెడ్డి తన పిటీషన్‌లో చేసిన ఆరోపణలపైన మాత్రమే కాక, ఇంకా ప్రభుత్వ నిబంధనలకు లొంగి హాస్టళ్లను నడపవలసిన అనేక ఇతర అంశాలపై కూడా దర్యాప్తు జరిగింది.

శ్రీ వేణుగోపాల్ 82 పేజీలు గల తన దర్యాప్తు నివేదికను 1972 సెప్టెంబరు 6 వ తేదీన ప్రభుత్వానికి సమర్పించారు. ఇందులో హరిజన విద్యార్థి ఉద్ధారక సంఘం చేసినట్లు ఆరోపించిన అవకతవక లన్నింటినీ వివరించారు. ప్రస్తుతం వాకాడలో ఉన్న హాస్టళ్ల గ్రూప్‌ను చిన్న చిన్న విభాగాలుగా విభజించాలని, వాటికి సంబంధించిన భవనాలను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని, ఏదో కొంత ఆర్థిక సహాయం అందచేస్తూ, వాటి నిర్వహణను మెరుగు పరచాలని, శ్రీ వేణుగోపాల్ తన నివేదికలో సిఫారసు చేశారు.

పంచాయతీరాజుశాఖకార్యదర్శి శ్రీ ఎం. వి. రాజగోపాల్ శ్రీ వేణుగోపాల్ దర్యాప్తుపై తన నివేదికను ఈ ఏడాది జనవరి 7 వ తేదీన ప్రభుత్వానికి సమర్పించారు.

ప్రస్తుతం ఈ హాస్టళ్ల నిర్వహణతో వున్న లోపాలను తొలగించవచ్చునని శ్రీ రాజగోపాల్ తన నివేదికలో పేర్కొన్నారు.

గవర్నరుకు గుంటూరు ముస్లింనాయకుని వినతిపత్రం

హైదరాబాద్, మార్చి 20: ముస్లింల పట్ల ఉన్న భేదాభిప్రాయాలను తొలగించి, దేశంలోని ఇతరులతో సమానంగా ఉండేటట్లు చూడాలని కోరుతూ గుంటూరు ముస్లిం, సాంస్కృతిక, సాంఘికసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎస్. ఒమర్ ఆయన సహచరులు ఒకవినతిపత్రాన్ని రాష్ట్రగవర్నర్‌కు మొన్న ఇక్కడ సమర్పించారు.

శ్రీ శివరామకృష్ణ క్షేత్రంలో వసంత నవరాత్రి ఉత్సవాలు

విజయవాడ, మార్చి 22: విజయవాడ సత్యనారాయణపురం స్టేషన్‌వద్దనున్న శ్రీ శివరామకృష్ణ క్షేత్రంలో శ్రీరామ నామ సంకీర్తన సంఘం ఆధ్వర్యాన మార్చి 24 నుంచి ఏప్రిల్ 2 వ తేదీ వరకు వసంత నవరాత్రి ఉత్సవాలు జరుపబడును. ప్రతిదినంసాయంత్రం దూసాటి రాజ్యలక్ష్మమ్మ గారిచే రామాయణం పురాణం, సుప్రసిద్ధ హరిదాసుచే కథాగానాలు జరుగుతాయి.

ప్రకటన

మెస్సర్సు మదార్ మోటార్సు, చిత్తూరు వారు బజాజ్ 150 స్కూటర్లకు గాని లేలండు కామెట్ ట్రక్కులకుగాని ఆర్డర్లు రిజిస్టరు చేసుకొనుటకు అనుమతించబడలేదు. ఎవరైన అట్లు రిజిస్టరు చేసినచో, అది వారి స్వంత బాధ్యత మీదనే చేసుకొనవలసివుంటుంది.

ఆటో మోటివ్ మాన్యుఫాక్చరర్సు ప్రైవేటు లిమిటెడ్
8571, రాష్ట్రపతి రోడ్
సికింద్రాబాద్-500003.

శ్రీ జ్ఞానప్రసూనాంబ శ్రీ కాళహస్తీశ్వర స్వామిదేవస్థానము, శ్రీ కాళహస్తి.

చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్.

శ్రీచక్ర ప్రతిష్ఠ, కలశ ప్రతిష్ఠ మరియు అష్టబంధన మహా కుంభాభిషేక మహోత్సవములు. ది. 24—3—74 నుండి 1—4—74.

శ్రీ కాళహస్తి క్షేత్రము పంచభూత లింగక్షేత్రములలో ప్రశస్తమగు వాయులింగ క్షేత్రము. ఈక్షేత్రము దక్షిణకైలాసమని పురాణ ప్రసిద్ధము. ఈ పురాతన క్షేత్రమందు కొన్ని శతాబ్దముల క్రిందట కట్టబడిన గోపురములు మరియు ఇతర కట్టడముల జీర్ణోద్ధరణములు జరుగుచున్నవి. పై మహోత్సవములు శ్రీకంచి కామకోటి పీఠాధిపతుల అనుజ్ఞతో జరుపబడుచున్నవి.

నవకుండ యాగము, పంచకుండయాగము, ఏకకుండ యాగము, మరియు స్థండిల యాగములకు వరుసగా రోజుకి రు. 600—250—100—50— చొప్పున చెల్లించిన భక్తుల నామగోత్రములతో, సంకల్పపూర్వకముగా పూజా హోమములు జరుపబడును. వివరములకు ఈ క్రింది అడ్రసుకు వ్రాసిన తెల్పబడును.

ఆస్తిక మహాశయులు, భూరి విరాళములనొసగి, పై పవిత్ర కార్యక్రమములలో పాల్గొని శ్రీ స్వామివారి కృపకు పాత్రులుగా ప్రార్థన.

షరా:— 1. మరమ్మత్తులు మరియు జీర్ణోద్ధరణములకు చెల్లించిన విరాళములకు ఇన్‌కంటాక్సు మినహాయింపబడును.
2 విరాళములు, 'సెక్రటరీ మహా కుంభాభిషేకం కమిటీ'పేర పంపవలయును.
3. చెల్లించిన విరాళములకు రశీదు పొందప్రార్థన.

సెక్రటరీ, మహాకుంభాభిషేకం కమిటీ.

పాక్ ఆక్రమితకాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమే: అబ్దుల్లా స్పష్టీకరణ

జమ్మూ, మార్చి 22 పాకిస్తాన్ ఆక్రమణలోగల కాశ్మీర్ ఇండియాలో అంతర్భాగమని "దాన్ని మనం విముక్తి చేయాలి" అని షేక్ అబ్దుల్లా నిన్న స్పష్టంగా ప్రకటించారు.

ఆయనక్కడకు 80 కి. మీ. దూరంలోని కథువాలో జరిగినసభలో ప్రసంగిస్తూ "ఇండియా నాదేశం. ఇండియాలో కాశ్మీర్ విలీనీకరణ పత్రాలపై సంతకాలు చేసిన వారితో నేను ఒకరిని" అని కూడా ప్రకటించారు.

"గతంలో కొన్ని అభిప్రాయ భేదాలు వున్నవి. కాని ఇపుడు మనం అందరం ఏకమై ఇండియాను ఒకటిగా, సమైక్యం చేయాలి" అని షేక్ అబ్దుల్లా ఉద్ఘాటించారు.

1953 లో తన ప్రభుత్వంపై కొందరు స్వార్థపరులు కుట్ర పన్నారని ఆయన అన్నారు.

శ్రీ షేక్ అబ్దుల్లా నిన్న జమ్మూ ప్రాంతంలో పర్యటనను ప్రారంభిస్తూ కథువాకు రాగానే కొత్తగా నియమితులైన రెవిన్యూమంత్రి శ్రీ ముబారక్ షా, నేషనల్ ఫ్రంట్ నాయకుడు శ్రీ అఫ్జల్ బేగ్ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ మంగత్‌రామ్ శర్మ స్వాగతం చెప్పారు.

ఆ తర్వాత ఆయనకు ఇక్కడకు 50 కి. మీ. దూరంలోని సాంబాలో సన్మానం జరిగింది.

దేవాదాయశాఖ నిర్వహణపై తీవ్ర విమర్శ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 21 : శాసనమండలిలో తాత్కాలిక బడ్జెట్ ప్రతిపాదనంపై రెండవ రోజున చర్చను కొనసాగిస్తూ, రాష్ట్రంలో దేవాలయాలను రాష్ట్ర దేవాదాయశాఖ నిర్వహిస్తున్న విధానాన్ని శ్రీ కూర్మాచార్యులు తీవ్రంగా విమర్శించారు. పెద్ద దేవాలయాలలో పూజలు కూడా క్రమ పద్ధతిలో నిర్వహించ లేదని అన్నారు. తిరుపతి వేంకటేశ్వర స్వామి ప్రసాదమైన లడ్డు ధరను మూడు రూపాయలకు పెంచడం పట్ల ఆయన ఆశ్చర్యం ప్రకటించారు. స్వామివారి ప్రసాదం అమ్మకంవల్ల నష్టం వస్తుందన్న కారణంతో ధర పెంచడం సమంజసం కాదని, నష్టానికి కారణాలను పరిశీలించవలసి ఉన్నదని అన్నారు.

ఉపాధ్యాయుల వేతనాలలో కరువు భత్యాన్ని విలీనంచేసే ప్రతిపాదనను పరిశీలించాలని ఆంధ్ర ప్రాంతంలోని మునిసిపల్ పాఠశాలలకు నూటికి నూరు వంతుల టీచింగ్ గ్రాంటును మంజూరు చేయాలని కోరారు.

శ్రీమతి కనకరత్నమ్మ ప్రసంగిస్తూ, బడ్జెట్ ప్రతిపాదనలను ప్రశంసించారు. ఉపాధ్యాయ ప్రతినిధి శ్రీ పి. రామబ్రహ్మం ధరల పెరుగుదల పట్ల నిరసన తెలిపారు. అనకాపల్లిలో బెల్లం విక్రయాలపట్ల శ్రీ కె. రోశయ్య ఆందోళన వ్యక్తం చేశారు. రైల్వే వ్యాగన్ల సరఫరా విషయమై తగిన శ్రద్ధ తీసుకోవాలని ఆయన కోరారు.

తాలూకా స్థాయి వరకు తెలుగును అధికార భాషగా ప్రవేశపెడుతున్నందుకు శ్రీ అబూ యూసఫ్ అభినందించారు.

శ్రీ పి. రాజగోపాలనాయుడు ప్రసంగిస్తూ ప్లానింగ్ శాఖను ఆర్థికమంత్రి నిర్వహించడం మంచిదని సూచించారు. ప్రణాళికా సంవత్సరంలో వివిధ శాఖలకు నిర్ణయించిన సొమ్మును ఖర్చు చేయించడానికి ఇది అవసరమని అన్నారు. శ్రీమతి పార్వతీదేవి, శ్రీ వై. పి. రంగారెడ్డి ప్రసంగించారు.

శ్రీ రావుల దేవేంద్రనాథం షష్ట్యబ్ది పూర్త్యుత్సవం

కేంద్రమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య ప్రభృతుల ప్రశంస

చీరాల, మార్చి 18: ప్రపంచం యావత్తు ఆహార ధాన్యాల కొరత, ఆదితర సమస్యల నెదుర్కొంటున్నప్పటికీ, అదృష్టవశాత్తూ, ఆంధ్రప్రదేశ్‌కు అలాంటి సమస్యలేమీ లేవని ధరల పెరుగుదలను అరికట్టవలసి వున్నదని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, చీరాల తాలూకా ప్రెస్ ఫోరం ఆధ్వర్యాన జరుగుతున్న శ్రీ రావుల దేవేంద్రనాథం షష్ట్యబ్ది పూర్త్యుత్సవాలకు అధ్యక్షత వహిస్తూ అన్నారు. పేద ప్రజల సేవకై శేషజీవిత కాలాన్ని వినియోగించవలసిందిగా ఆయన శ్రీ నాథంకు సలహా ఇచ్చారు.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకట నారాయణ ఈసందర్భంలో ప్రచురించిన సావనీర్‌ను ఆవిష్కరిస్తూ, శ్రీనాథం, ఆంధ్రరత్న నెలకొల్పిన ఆంధ్ర విద్యాపీఠ గోష్ఠికి చేసిన సేవను ప్రస్తుతించారు. ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం కార్యదర్శి శ్రీ ప్రగడ కోటయ్య తన ప్రారంభోపన్యాసంలో ప్రముఖ జర్నలిస్టును సత్కరిస్తున్నందుకు ప్రెస్ ఫోరంను అభినందించారు.

ప్రెస్ ఫోరంతరపున రాష్ట్ర రోడ్లు, భవనాల మంత్రి శ్రీ చనుమోలు వెంకటరావు, శ్రీ దేవేంద్రనాథంను నూతన వస్త్రాలతో సత్కరించారు.

ప్రెస్ ఫోరం అధ్యక్షుడు శ్రీ పింగళి పరశురామయ్య స్వాగతం చెప్పారు. శ్రీ వి. బలరామకృష్ణమూర్తి సందేశాలు చదివారు. శ్రీ ఏ. రాధాకృష్ణమూర్తి మంత్రులను సత్కరించారు. శ్రీ ఉపేంద్ర గుప్త, శ్రీ ఆనందరావులు శ్రీ దేవేంద్రనాథం గుణగణాలను ప్రస్తుతించారు. శ్రీ వి. వెంకటేశ్వర్లు వందన సమర్పణ చేశారు.

అంతకుముందు పరుచూరులో రైతు ఫోరంలో ప్రసంగిస్తూ కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాలమంత్రి శ్రీ కొత్త రఘురామయ్య సమైక్య రాష్ట్ర అభివృద్ధికి, అభ్యుదయ పథకాలు అమలుజరుపుతున్న ముఖ్యమంత్రిని బలపరచవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

ప్రదేశ్ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలతో కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. శ్రీ ఎం. నారాయణరావు అధ్యక్షత వహించారు. శ్రీ డి. సూర్యనారాయణ, వినతిపత్రం సమర్పిస్తూ నాగార్జున సాగర్ 11, 12 బ్లాకులు పూర్తిచేసే 20 గ్రామాలకు ఇరిగేషన్, మంచినీటి సౌకర్యం కలిగించాలని కోరారు. [illegible] కలుగగలదన్నారు.

రాజ్యసభ సమావేశాలు రెండురోజులపాటు పొడిగింపు

న్యూఢిల్లీ, మార్చి 22: మార్చి 22 లో వాయిదా పడవలసిన ప్రస్తుత రాజ్యసభ సమావేశాలను రెండు రోజులపాటు పొడిగించినట్లు డిప్యూటీ చైర్మన్ శ్రీ జి. మురహరి సభలో నేడు ప్రకటించారు.

ఈ సమావేశాలు మార్చి 25, 26 న జరుగుతాయని ఆయన చెప్పారు.

లోక్‌సభలో జనసంఘ సభ్యుని ఫిర్యాదు

న్యూఢిల్లీ, మార్చి 22: తమ పార్టీ సభ్యులను పార్లమెంటుభవనంలో పోలీసులు అటకాయించి, వేధిస్తున్నారని జనసంఘం సభ్యుడు శ్రీ కచ్వాయ్ నేడు లోక్‌సభలో ఫిర్యాదుచేశారు.

భద్రతా సిబ్బంది సభ్యులను అటకాయిస్తే తాను అర్థం చేసుకోగలనని కాని పోలీసులు అటకాయించడం ఆశ్చర్యంగా ఉన్నదని ఆయన అన్నారు.

నవ నవీన సకలములను కొనండి!! ... అద్భుత ...

తక్కువధరలలో బట్టలు కొనండి! మీ ఉగాది బడ్జెట్‌లో 50% మిగుల్చుకొనుటకు గొప్ప అవకాశం. ఇంక 16 గంటలు మాత్రమే ఈ రోజు మరియు రేపు మాత్రమే నేడే దయచేయండి.

46 గంటలు బ్రహ్మాండమైన అమ్మకం

చీరలు 20%

మరియు బట్టలు రెడీమేడ్ దుస్తులు * ఉగాది పండుగకోసం తక్కువ ఇవ్వబడును

మై. హెచ్. వెంకటరమణప్పాస్ కళ్యాణమందిర (మహారాణి కాలేజి సమీపంలో) పాలెస్‌రోడ్, బెంగుళూరు-9.

...వేళలు మార్చి 23 రోజు ఉ. 10 నుండి మ. 2 గం. వరకు మరియు సా. 4 నుండి రా. 8 గం. వరకు.

ప్రతిరోజు లక్కీ గిఫ్టు డ్రా రాత్రి గం. 9 కు.
18—3—74 లక్కీ గిఫ్టు, క్యాష్‌బిల్ 15124.

టెండర్లు లేకుండా జాతీయరక్షణనిధి రసీదుల ముద్రణ

శాసనమండలికి సమర్పించిన అధికారపత్రంలో వెల్లడి

హైదరాబాద్, మార్చి 22: రు. 4 కోట్లు విలువజేసే జాతీయ రక్షణ నిధి రసీదులను ముద్రించడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎటువంటి టెండర్లనుఆహ్వానించకుండా, ముద్రించడానికి ఎక్కువ వ్యవధి లేనందున నగరంలోని అయిదు ముద్రణాలయాలను టెలిఫోన్ల ద్వారా సంప్రతించి చివరికి వాటి ముద్రణను రెండు ప్రైవేటు ప్రెస్‌లకు అప్పగించింది.

సభా నాయకుడు శ్రీ జె. కృష్ణమూర్తి నాయుడు ముఖ్యమంత్రి తరఫున, శాసనమండలిలో సమర్పించిన అధికార పత్రంలో ఈ విషయం వెల్లడ అయింది.

ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకంటె అయిదు శాతం తక్కువ రేట్లకు ముద్రించడానికి కమల్ (ప్రింటర్స్), వెంకటరామ పేపర్ (ప్రొడక్ట్స్) వారు అంగీకరించినందున ఈ పని వారికి అప్పగించబడినదని ఈ పత్రంలో తెలియజేశారు.

కమల్ ప్రింటర్స్ రిజిస్ట్రేషన్ రుసుమును చెల్లించకపోవడంతో అప్రూవ్డ్ జాబితా నుండి తొలగించారు.

ఇతర ప్రెస్‌లవారు వాటిని ముద్రించడానికి అంగీకరించనందున, ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవలసిన ప్రశ్నలేదని, శీఘ్రంగా ముద్రించవలసి ఉన్నందున ఎంబర్గు లేకుండా ముద్రించారని, ఈ విషయంపై కూడా విచారణ జరిపే ప్రశ్నలేదని అధికార పత్రంలో పేర్కొన్నారు.

అంతకుముందు శ్రీ సూర్యప్రకాశరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సభ్యులను సంతృప్తి పరచలేకపోయినందువల్ల చైర్మన్ శ్రీ తోట రామస్వామి మార్చి 25 కు వాయిదా వేశారు.

పార్లమెంటు సభ్యురాలు శ్రీమతి సీతాదేవి మృతి

న్యూఢిల్లీ, మార్చి 21 : రాజ్యసభ సభ్యురాలు శ్రీమతి సీతాదేవి నేటిరాత్రి ఇక్కడ వెల్లింగ్టన్ ఆస్పత్రిలో హృద్రోగంవల్ల మరణించారు.

శ్రీమతి సీతాదేవి వారంరోజుల క్రితం ...లో చేరారు.

...కల్, ... భర్త, నలుగురు కుమార్తెలు, ...డు ఉన్నారు.

—3— 74.

20 లక్షల టన్నుల బియ్యం నిల్వలు

[1వ పేజీ తరువాయి]

చేయాలని, వారికి ప్రస్తుతం చెల్లిస్తున్న పెన్షన్ మొత్తాలనుహెచ్చించాలని శ్రీ ఎం. ఎల్లప్ప (కాం) సూచించారు.

శ్రీ కె. వి. ఎస్. పద్మనాభరాజు (కాం) శ్రీ వి. జోగిరాజు (కాం) తమతమ నియోజకవర్గాలలో మంచినీటి సరఫరా పథకాలను త్వరిత గతిని అమలు పరచాలని కోరారు.

రాష్ట్రంలోని చక్కెర ఫ్యాక్టరీలను, సిగరెట్ ఫ్యాక్టరీలను జాతీయం చేయాలని శ్రీ ఎస్. పాపిరెడ్డి (ఎస్. డి. ఎఫ్) ఉద్ఘాటించారు.

ఆర్థిక వ్యవహారాల కమిషన్ ఏర్పాటుకు సూచన

శ్రీ ఎం. నారాయణరెడ్డి (కాం) మాట్లాడుతూ, స్థానికసంస్థలకు నిధులు సమకూర్చడానికి వీలైనపద్ధతులను కనుగొనడానికై రాష్ట్ర స్థాయిలో ఒక ఆర్థిక వ్యవహారాల కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రస్తుతం అమలులో ఉన్న నిబంధనల ప్రకారం అమ్మకం పన్నును ఎగవేసే అవకాశం ఇవ్వకుండా పనులు చేయగలిగితే కొత్తగా పన్నులు విధించవలసినఅవసరం ఉండదని కూడా ఆయన అన్నారు. ప్రస్తుతం వసూలు అవుతున్న అమ్మకం పన్ను మొత్తం రు. 82 కోట్లుకాగా, ఎగవేసే మొత్తం కూడా దాదాపు రు. 82 కోట్లు ఉంటుందని ఆయన అభిప్రాయ పడ్డారు.

పేద ప్రజలకు ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని శ్రీ డి. సత్యనారాయణరెడ్డి (కాం) అన్నారు. నాగార్జున సాగర్ నీటిని, ప్రారంభంలో అనుకున్నట్లుగా, జగ్గయ్యపేట, నందిగామ తాలూకాలకు సరఫరా చేయాలని శ్రీ వసంత నాగేశ్వరరావు (కాం) అన్నారు.

కొన్ని సంవత్సరాల క్రితం కూలిపోయిన సంకిలిపంచెలను పునర్నిర్మించడానికి చర్యలు [illegible] శ్రీమతి వి. రుక్మిణమ్మ (కాం) ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

బనగానపల్లి దోపిడీ కేసు: అసెంబ్లీలో ప్రస్తావన

హైదరాబాద్, మార్చి 22: కర్నూలు జిల్లాలో బనగానపల్లిలో సిండికేట్ బ్యాంక్ నుండి ఫిబ్రవరి 15న అపహరించబడిన ఆస్తిలో మూడింట రెండువంతులు స్వాధీనం అయినట్లు, ఈ దోపిడీలో జోక్యం ఉన్న9 మందిలో 7గురిని అరెస్టు చేసినట్లు ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడు అసెంబ్లీలో చెప్పారు. శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ప్రవేశపెట్టిన సావధాన తీర్మానంపై సమాధానం యిస్తూ నేరస్తులంతా గుంటూరుజిల్లాకు చెందినవారనివారిలో 6గురు స్టువర్ట్‌పురంకు ఇరువురు మంగళగిరికి, ఒకరు పెనుమాకకు, చెందిన వారని ముఖ్యమంత్రి చెప్పారు. పోలీసులు ఈ విషయంలో సాగించిన కృషిని ముఖ్యమంత్రి వారిని అభినందించారు.

స్టువర్ట్‌పురం వాసులకు చెందినవారినిసంస్కరించడానికి చర్యలు తీసుకొంటున్నట్లు, 25 మంది నేరస్తులపై కేసులు బనాయించినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

బెంగుళూరులో అఖిలభారత తెలుగు రచయితల సమావేశం ఏర్పాటు

బెంగుళూరు, మార్చి 22: అరవ అఖిల భారత తెలుగు రచయితల సమావేశం మే 31 నుండిమూడురోజులపాటుఇక్కడజరుగుతుంది

సమావేశఆహ్వాన సంఘం చైర్మన్ అయిన కర్నాటక రవాణా శాఖ మంత్రి శ్రీ కె. హెచ్. రంగనాద్ ఈ విషయాన్ని నేడు ఒక పత్రికా విలేఖరుల గోష్ఠిలో ప్రకటిస్తూ, దేశంలోని వివిధ ప్రాంతాలనుండి సుమారు 500 మంది ప్రతినిధులు, మలేసియా, ఫిజీ దీవులకు చెందిన కొందరుకూడా ఈ సమావేశానికి హాజరుకాగలరని చెప్పారు.

దొంగ వ్యాపారితో ఇంటర్వ్యూ వార్తలపై ప్రధాని ఖండన

న్యూఢిల్లీ, మార్చి 22: బొంబాయిలో పెద్ద దొంగ వ్యాపారస్తుడుగా పేరు మోసిన కాలీ మస్తాన్‌కు తాముఇంటర్వ్యూ ఇచ్చినట్లు వన్న ఆరోపణలను ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి నేడు ఖండించారు.

రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానం యిస్తూ ప్రధాన మంత్రి "నాకు తెలిసినంత వరకూ నేనెప్పుడూ ఆ వ్యక్తిని కలుసుకోలేదు. నేనెప్పుడూ అతని దగ్గర నుంచి ఏదీ పుచ్చుకోలేదు. ఒకవేళ ఏదైనా గుంపులోకలిసి నన్ను అతను చూడడానికి వచ్చాడేమో నాకు తెలియదు —అని స్పష్టం చేశారు.

కాలీమస్తాన్ అనే బొంబాయి స్మగ్లింగ్ వ్యాపారి కాంగ్రెస్ ఎన్నికల నిధికి రు. 1.01 కోట్లు విరాళంఇచ్చిన కారణంగా ప్రధాన మంత్రితో ఇంటర్వ్యూ సంపాదించాడని కొన్ని వారాల క్రితం శ్రీ నిరేన్ ఘోష్ (సి. పి. ఎం.) సభలో ఆరోపించడం జరిగింది.

ఎంతో విశిష్టమైన ఫిల్టర్‌తో సంపూర్ణమైన రుచి నిస్తుంది



విల్స్ బ్రిస్టల్ ఫిల్టర్

ఈ ధరలో అత్యధికంగా ...

ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్‌వారి శ్రేష్ఠమైన తయారీ.

... 1-10 ... 10. ...

ఆయిల్ అండ్ నేచురల్ గాస్ కమిషన్

(ప్రకటన నెం. 4/74)

కావలెను

1. సెకండ్ ఇంజనీర్ (మెరైన్) జీతం స్కేలు: రు. 1100—50—1300—ఇబి—60—1600 (ఒక ఉద్యోగం)

అర్హతలు, అనుభవం:— ఎం.ఒ.టి. ఫస్టుక్లాసు లేదా సమర్థతను తెలిపే సెకండ్‌క్లాస్ మోటార్ సర్టిఫికెట్

అనుభవం:—

1. సెకండ్‌క్లాస్ మోటార్ సర్టిఫికెట్ హోల్డరైతే:— విదేశయానం చేసే నౌకపై 2వ/3వ/4వ ఇంజనీర్‌గా 3 సంవత్సరాల అనుభవం. అందులో 2వ ఇంజనీరుగా కనీసం ఒక సం.రం అనుభవం వుండాలి.
2. ఫస్టుక్లాస్ మోటార్ సర్టిఫికెట్ హోల్డరైతే:— 2వ ఇంజనీర్‌గా ఒక సం.రం. అనుభవం.

వయస్సు:— 45 సంవత్సరాల లోపు.

గమనిక:— ఇది అన్‌రిజర్వుడు ఉద్యోగం.

2. అసిస్టెంట్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్: జీతం స్కేలు: రు. 460—40—820—ఇబి—50—1020—80/2—1100. (ఒక ఉద్యోగానికి అవకాశం వుండవచ్చు)

అర్హతలు, అనుభవం:— ముఖ్యంగా కావలసినది: అభ్యర్థి రికగ్నయిజ్డు యూనివర్సిటీ డిగ్రీ కలిగివుండాలి. అభ్యర్థి భారీ ఎక్విప్‌మెంట్‌ను, సిబ్బందిని రైలు మరియు రోడ్డు ద్వారా రవాణా చేయుటలో 5 సం.రాల అనుభవం కలిగి వుండాలి. పెద్ద రవాణా సంస్థతో కార్మికులపై అజమాయిషీ వ్యవహారాలలో కూడా అనుభవం వుండాలి.

అభిలషణీయం:— ఆటోమొబైల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా అదనపు అర్హతగా భావించబడి ప్రాధాన్యమీయబడును.

వయస్సు:— 35 సం. రాల లోపు.

గమనిక:— ఈ ఉద్యోగం షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు రిజర్వుచెయ్యబడినది. షెడ్యూల్డు కులాల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చెయ్యాలి.

3. జూనియర్ డ్రిల్లర్: జీతం స్కేలు: రు. 460—40—820—ఇబి—50—1020—80/2—1100—(ఒక ఉద్యోగం)

అర్హతలు, అనుభవం:— ఒక రికగ్నయిజ్డు యూనివర్సిటీ లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా తత్సమానమైన అర్హత. ఆయిల్ వెల్ డ్రిల్లింగు రిగ్సులో 2సం.రాల ప్రాక్టికల్ అనుభవం.

వయస్సు:— 35 సం.రాల లోపు

గమనిక:— ఇది అన్ రిజర్వుడు ఉద్యోగం.

4. టెక్నికల్ అసిస్టెంట్: గ్రేడ్ I (డ్రిల్లర్) జీతం స్కేలు: రు. 350—20—450—ఇబి—25—600 ఇబి—30—720 — (మూడు ఉద్యోగాలు)

అర్హతలు, అనుభవం:— రికగ్నయిజుడు యూనివర్సిటీ లేదా ఇన్‌స్టిట్యూట్ నుంచి ఆటో ఇంజనీరింగ్‌లో డిప్లొమా. పేరుపొందిన డ్రిల్లర్ రిగ్ డింగ్ ఫరంలో లేదా డ్రిల్లర్ రిగ్ టెడింగ్ ప్లాంటు కల జాతీయం చెయ్యబడిన రవాణా సంస్థలో 8 సం.రాల అనుభవం.

వయసు :— 30 సం.రాల లోపు. ఇంజనీరింగ్ డిగ్రి/డిప్లొమా హోల్డరులైతే గరిష్ట వయఃపరిమితి 5 సం.రాల మేరకు సడలింపు.

గమనిక:— మూడు ఉద్యోగాలలోను ఒకటి షెడ్యూల్డు కులాలకు రిజర్వు చెయ్యబడినది. మిగిలిన రెండు ఉద్యోగాలు అన్ రిజర్వుడు.

5. హెడ్ సర్వేయర్: జీతం స్కేలు:— రు. 350—20—450—ఇబి—25—600—ఇబి—30—720 — (ఒక ఉద్యోగం)

అర్హతలు, అనుభవం:— మాథమెటిక్స్ ఒక సబ్జక్టుగా సైన్సులో గ్రాడ్యుయేటు మరియు సీనియర్ సర్వేయర్ డిప్లొమాతో థియోడొలైట్, డంప్ లెవెల్, టెలిస్కోపిక్ అలిడేట్స్ వగైరా ఉపయోగిస్తూ సర్వేయింగ్‌లో 3 సం.రాల అనుభవంతో.

లేదా

మాథమెటిక్స్ ఒక సబ్జక్టుగా సైన్సులో ఇంటర్మీడియట్, సీనియర్ సర్వేయర్ డిప్లొమాతో థియోడొలైట్ డంప్‌లెవెల్ టెలిస్కోపిక్ అలిడేట్స్ వగైరా ఉపయోగిస్తూ, సర్వేయింగ్‌లో 5సం.రాల అనుభవం.

లేదా

సీనియర్ సర్వేయర్ డిప్లొమాతో మెట్రిక్యులేటి, థియోడొలైట్, డంప్ లెవెల్ టెలిస్కోపిక్ ఎలిడేట్స్ వగైరా ఉపయోగిస్తూ సర్వేయింగ్‌లో 7 సం.రాల అనుభవం కలిగివుండాలి.

వయస్సు:— 30 సం.రాల లోపు.

గమనిక :— ఇది అన్‌రిజర్వుడు ఉద్యోగం.

6. సీనియర్ ఇంజనీర్: (సివిల్) జీతం స్కేలు: రు. 1100—50—1300—ఇబి—60—1600 —(ఒక ఉద్యోగం)

అర్హతలు, అనుభవం:— ముఖ్యంగా కావలసినది:— సివిల్ ఇంజనీరింగ్‌లో డిగ్రీ లేదా తత్సమానమైనది. రోడ్లు/బిల్డింగ్స్ వాటర్ సప్లయి డ్రెయినేజి, ప్రిఫాబ్రికేటెడ్ కట్టడాలు, వంతెనలు, కల్వర్టులు పరిశ్రమల కట్టడాల ప్లానింగ్ నిర్మాణంలో 10 సంవత్సరాల అనుభవంతో.

పి.డబ్ల్యు.డి./సి.పి.డబ్ల్యు.డి. రూల్సు కంట్రాక్టుల సరతులు వగైరా క్షుణ్ణంగా తెలిసివుండాలి.

అభిలషణీయం:— ఆర్.సి.సి. హెవీ (స్ట్రక్చర్స్), ప్రీస్ట్రెస్సుడు కాంక్రీట్, మరియు స్టీల్ స్ట్రక్చర్లను గురించి తెలిసివుండడం అభిలషణీయం.

వయస్సు:— 45 సం.రాలలోపు.

గమనిక:— ఇది అన్‌రిజర్వుడు ఉద్యోగం.

7. అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) జీతం స్కేలు రు. 460—40—820—ఇబి—50—1020—80/2—1100 — (అయిదు ఉద్యోగాలు)

అర్హతలు, అనుభవం — ముఖ్యంగా కావలసినవి — సివిల్ ఇంజనీరింగ్‌లో రికగ్నయిజుడు యూనివర్సిటీ నుంచి డిగ్రీ లేదా డిగ్రీతో సమానమైన డిప్లొమా.

అభిలషణీయం — సివిల్ ఇంజనీరింగ్‌లో ఒక సంవత్సరం అనుభవం. ఎగ్జిక్యూటివ్ చార్జివర్క్‌లో ఇంజనీర్‌గాలేదా డ్రాయింగ్ ఆఫీసులో కనీసం ఒక సంవత్సరం అనుభవం అభిలషణీయం.

వయస్సు — 30 సం.రాలలోపు. ఇంజనీరింగ్ డిగ్రీ/డిప్లొమా హోల్డరుల విషయంలో గరిష్ట వయఃపరిమితి 5సం.రాల మేరకు సడలింపు.

గమనిక — అయిదు ఉద్యోగాలలోను 2 ఉద్యోగాలు షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు రిజర్వు చెయ్యబడినవి. 3 ఉద్యోగాలు అన్‌రిజర్వుడు.

8. అసిస్టెంట్ ఇంజనీర్ (ప్రొడక్షన్) జీతం స్కేలు రు. 460—40—820—ఇబి—50—1020—80/2—1100 — (ఒక ఉద్యోగం)

అర్హతలు, అనుభవం — మెకానికల్ లేదా మైనింగ్ లేదా కెమికల్ ఇంజనీరింగులో లేదా పెట్రోలియం టెక్నాలజీలో డిగ్రీ లేదా తత్సమానమైనది. లేదా ఒక విదేశ యూనివర్సిటి నుంచి తత్సమానమైన అర్హతలు.

వయస్సు — 30 సం.రాలలోపు. ఇంజనీరింగ్ డిగ్రీ/డిప్లొమా హోల్డరుల విషయంలో గరిష్ట వయఃపరిమితి 5సం.రాల మేరకు సడలించబడగలదు.

గమనిక — ఇది అన్‌రిజర్వుడు ఉద్యోగం.

9. టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడ్ 1 (ఆటో) జీతం స్కేలు రు. 350—20—450—ఇబి—25—600.—ఇబి—30—720 — (నాలుగు ఉద్యోగాలు)

అర్హతలు, అనుభవం — ఆటో ఇంజనీరింగులో డిగ్రీ లేదా తత్సమానమైన అర్హతలు

లేదా

ఆటో ఇంజనీరింగ్ (3 సం.రాల వ్యవధి)లో డిప్లొమా, ట్రాన్స్‌పోర్టు వెహికిల్సు, ఎక్విప్‌మెంట్ రిపేర్లు, మెయింటెనెన్సు చేసే సంస్థలో 4సం.రాల అనుభవంతో.

వయస్సు — 25 సం.రాల లోపు ఇంజనీరింగ్/డిప్లొమా హోల్డరులైతే గరిష్ట వయఃపరిమితిలో 5 సం.రాల మేరకు సడలింపు.

గమనిక:నాలుగు ఉద్యోగాలు అన్‌రిజర్వుడు.

10. టెక్నికల్ అసిస్టెంట్ గ్రేడు 1 (సిఅండ్‌ఎం)సివిల్/మెకానికల్ ట్రేడ్స్. జీతం స్కేలు రు. 350—20—450—ఇబి—25—600—ఇబి—30—720 — (మూడు ఉద్యోగాలు— 2 ఉద్యోగాలు మెకానికల్ ట్రేడ్ లోను, ఒక ఉద్యోగం సివిల్ ట్రేడ్‌లో వచ్చే అవకాశం వుంది)

అర్హతలు, అనుభవం — మెకానికల్/సివిల్ ఇంజనీరింగులో డిగ్రీ

లేదా

మెకానికల్/సివిల్ ఇంజనీరింగ్‌లో డిప్లొమా ఆయిల్ ఫీల్డులో లేదా ప్రొడక్షన్ ఇన్‌స్టలేషన్సు మరియు పైపులైన్సు నిర్మాణం, మెయింటెనెన్సులలో 2 సంవత్సరాల అనుభవంతో.

లేదా

సైన్సు గ్రాడ్యుయేటు, ఆయిల్ ఫీల్డు లేదా ప్రొడక్షన్ ఇన్‌స్టలేషన్ పైపులైన్సు నిర్మాణం, మెయింటెనెన్సులలో 4సంవత్సరాల అనుభవంతో

వయస్సు.—25సం.రాలలోపు.ఇంజనీరింగ్ డిగ్రీ/డిప్లొమా హోల్డరుల విషయంలో గరిష్ట వయఃపరిమితి 5 సం.రాల మేరకు సడలించబడగలదు.

గమనిక.— మూడు ఉద్యోగాలూ షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు రిజర్వు చెయ్యబడినది.

11. ఓవర్సీర్ (సివిల్) జీతం స్కేలు. రు. 260—10—290—15—335—ఇబి—15—470 (ఒక ఉద్యోగం)

అర్హతలు, అనుభవం:— రికగ్నయిజు చెయ్యబడిన ఇన్‌స్టిట్యూట్ నుంచి సివిల్ ఇంజనీరింగ్‌లో మూడు సంవత్సరాల డిప్లొమా.

వయస్సు:— 25 సంవత్సరాల లోపు. ఇంజనీరింగ్ డిగ్రీ/డిప్లొమా హోల్డరుల విషయంలో గరిష్ట వయఃపరిమితి 5 సంవత్సరాల మేరకు సడలించబడగలదు.

గమనిక:— ఈ ఉద్యోగం షెడ్యూల్డు జాతుల అభ్యర్థులు లభించేపక్షంలో వారికి రిజర్వు చెయ్యబడినది. వారు లభించక పోతే అన్‌రిజర్వుడుగానే భావించబడగలదు.

జీతంగాక ఈ ఉద్యోగాలకు ప్రస్తుతం డియర్‌నెస్ అలవెన్సు, డియర్‌నెస్ పే, ఇంటెరిమ్‌రిలీఫ్, ఇంటి అద్దె అలవెన్సు, కొన్నిచోట్ల (డ్రిల్లింగ్ అలవెన్సు, మరియు కమిషన్ సమయానుగుణంగా నిర్ణయించిన రేట్లకు సిటీ కంపెన్సేటరీ అలవెన్సు యివ్వబడతాయి. కనీసం జీతం, స్కేలుమీద వరుస నెంబరులోని 1, 6 ఉద్యోగాలకు మొత్తంమీద అనుమతించబడే అలవెన్సులు నెలకు రు. 242 — నుంచి రు. 457 — వరకు మారుతూ వుంటాయి. వరుస నెంబర్లలోని 2,3, 7 ఉద్యోగాలకు రు. 247 నుంచి రు.389 వరకు వరుస నెంబరులోని 4, 5, 9,10 ఉద్యోగాలకు రు. 220 — నుంచి రు. 359 —వరకు ఉద్యోగానికి నియమించబడిన చోటునుబట్టి మారుతూవుంటాయి. ఇవిగాక కమిషన్ ఉచిత వైద్యసహాయం, లీవుఫేర్, ఆసిస్టెన్సు, పిల్లల చదువుల అలవెన్సు బోనసు/ఎక్స్‌గ్రేషియాలు చెల్లిస్తుంది.

షెడ్యూల్డు కులాలు/ షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు రిజర్వు చెయ్యబడిన ఉద్యోగాలు పెర్మనెంట్ కావచ్చు.

గవర్నమెంట్ ఉద్యోగులకు వయస్సు పరిమితి నిబంధన సడలించబడుతుంది. షెడ్యూల్డు కులాలు/జాతుల అభ్యర్థుల విషయంలో 5 సం. రాలు సడలించబడుతుంది. పూర్వపు తూర్పు పాకిస్తాన్ నుంచి 1—1—1964 నగాని ఆతరువాతగాని ఇండియాకు వలస వచ్చిన వారికి 45 సం.రాల వరకు అనుమతించబడుతుంది. ఖాళీలు.ంఖ్య మారవచ్చు.

చీఫ్ పెర్సన్నల్ ఆఫీసర్, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్, తెల్ భవన్, డెహ్రాడూన్ నుంచి 23×10 సెం. మీ.కవరు స్టాంపులు అంటించకుండా స్వంతచిరునామా వ్రాసిండి పంపి అభ్యర్థనపై పొందదగు నిర్ణీత ఫారాలలోనే దరఖాస్తులు 25—4—1974లోపుగాచేరునట్లు పంపాలి. ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్ ఆఫీసులు ప్రాజెక్టులవద్ద దరఖాస్తు ఫారాలు లభించగలవు.

దరఖాస్తు ఫారాలతోపాటు వరుస నెంబరు 1, 2, 3, 6 నుంచి 8 ఉద్యోగాలకు రు 7—50 లకు (షెడ్యూల్డు కులాలు/జాతుల అభ్యర్థులకు రు. 1—87), వరుస నెంబర్లు 4, 5, 9, 10 లకు రు. 5—00 (షెడ్యూల్డు కులాలు/జాతుల అభ్యర్థులకు రు. 1—25) వరుస నెంబరు 11 వ ఉద్యోగానికి రు. 2—00(షెడ్యూల్డుకులాల/జాతుల అభ్యర్థులకు రు. 0—50 పైసలు) కు సెక్రటరీ టు ది ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కమిషన్, డెహ్రాడూన్‌కు సొమ్ము చెల్లించబడగు విధంగా క్రాస్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు జతపరచి పంపాలి. దరఖాస్తులు విద్యార్హతలు సాంకేతికార్హతలు డివిజన్, ప్యాసైన సంవత్సరాలు, అనుభవం (తేదీలతో) వయస్సు, ఏమైనా ఉద్యోగాలు చేసి వుంటే ఆ వైనం, ఆ వివరాలకు దాఖలాగా సర్టిఫికెట్లు/యోగ్యతా పత్రాల ధృవీకరించబడిన కాపీలు కూడా పంపాలి. అలా పంపని దరఖాస్తులు పరిశీలించబడవు.

గవర్నమెంట్‌లో లేదా ప్రభుత్వ రంగంలోని సంస్థల్లో పని చేస్తున్న అభ్యర్థులు డిపార్టుమెంట్ ద్వారానే దరఖాస్తులు పంపాలి.

ఇంటర్వ్యూకు పిలిపించబడిన అభ్యర్థులకు వీలునుబట్టి హిల్‌కన్సెషన్ రేటుకు అతి తక్కువ దారిలో సింగిల్ సెకెండ్ క్లాస్ రిటర్న్ రైలు/బస్సు చార్జీలివ్వబడును.

1966 సం. రం. జనవరి 22 వ నాటి హోం వ్యవహారాల మంత్రిత్వశాఖ ఓ. ఎం. ప్రకారం తమ అసలు ఆఫీసులలో తమ పెర్మనెంట్ ఉద్యోగాలపై లీన్ (lien) అట్టేపెట్టుకొనడానికి అనుమతించబడిన పెర్మనెంట్ గవర్నమెంట్ ఉద్యోగుల విషయంలో కమిషన్ ఒక సంవత్సరంపాటు సెలవు, జీతం, పెన్షన్ కంట్రిబ్యూషన్ ఇస్తుంది. ఒక వేళ కమిషన్‌చే వారు పెర్మనెంట్‌గా సర్వీసులోకి తీసుకోబడితే 1922 ఏప్రిల్ 21 వ తేదీనాటి డిపార్టుమెంట్ ఆఫ్ పెర్సన్నల్ ఒ. ఎం. నెం. 8/1/72—ఇఎస్‌టిటి. (సి) ప్రకారం వారు రిట్మెర్మెంట్ బెనిఫిట్స్‌కు అర్హులు కాగలరు.

నోటీసు

నీలామా నోటీసు

నా క్లయింటు అనుకులాజాకా పెనుగొండ గ్రామపురుస్తులు తాళ్ళూరి తిరువెంగళయ్య గారికుమారుడు నమ్మయ్యగారు ఇచ్చిన సంజాయిషీ పై ప్రజలకు తెలియ చేయునదేమనగా.

నా క్లయింటు ది. 19—12—1970 న తేదీన ఒక నీలామాహా వ్రాసి దానిని ఏలూరు జిల్లా రిజిస్ట్రారు వారి ఆఫీసులో నీలుచేసి వుంచినారు. సదరు విల్లులోని సంగతులు ఏమి రించవలసినదిగాను, లేదా మరియొక విల్లు వ్రాయవలసిందిగాను నాక్లయింటు అన్నపైన శ్రీ తిరుపతి రామనాధం, వారి బావమంది యుతలాజి హనుమంతరావు, వారి తండ్రి శ్రీ శేషగిరిరావు, నా క్లయింటు అన్నగారు తాళ్ళూరి శేషయ్య కుమారుడు నమ్మయ్యగారలు నా క్లయింటు పై ఒత్తిడి చేయుచున్నారు. సదరు విల్లును మార్పించుటకు నా క్లయింటు పై దౌర్జన్యము జరిపి, ప్రాణాపాయ పరిస్థితిని తీసుకువచ్చెదరేమో అని నా క్లయింటుకు అనుమానము కలుగుచున్నది. ది. 19—12—1970 తేదీ గల విల్లును మార్చే ఉద్దేశ్యము నాక్లయింటుకు లేనందున ఏదైన బలవంతముపై ఒత్తిడిచేసి విల్లు అట్లు మార్చవలసివచ్చినా, అట్లు మార్చబడిన విల్లు లావాకారం చెల్లనేరదని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

తణుకు, అయినపూడి రామకృష్ణారావు,
5.3.74 అడ్వకేటు.

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన ఫిలిం వార పత్రిక

ది ఫర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్
(రామగుండం డివిజన్)
(భారత ప్రభుత్వ సంస్థ)

పత్రికా ప్రకటన నెం. 41

గోదావరిఖని వద్ద రామగుండం ప్రాజెక్టుకు క్రింది ఉద్యోగాలకు భారతీయ పౌరుల నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

1. ఫైర్‌డ్రైవర్ ఆపరేటర్ ;

జీతం, స్కేలు: రు. 150—5—175—6—205 —
(కనీసం జీతం స్కేలుపై కిట్టే మొత్తం వేతనం సుమారుగా రు. 365)

అర్హతలు: 8 వ తరగతి ప్యాసై వుండాలి. మెట్రిక్యులేట్‌లకు ప్రాధాన్యం. ఇంగ్లీష్/తెలుగు చదివి వ్రాయగలిగి వుండాలి.

అనుభవం: వాలిడ్ హెవీ వెహికిల్ డ్రైవింగ్ లైసెన్సు కలిగి వుండాలి. ఒక పారిశ్రామిక లేదా ప్రభుత్వ ఫైర్ బ్రిగేడ్‌లో ఫైర్ డ్రైవర్ ఆపరేటరుగా కనీసంతో అయిదేళ్ళ అనుభవం కలిగి వుండాలి.

అభ్యర్థులకు వేర్వేరు రకాల ఫైర్ ఇంజన్లు (టెండర్లు), పంపులు ఇతర ఫైర్ ఫైటింగ్ ఎక్విప్‌మెంట్ రిపేర్లు, సర్వీసింగ్, క్లీనింగ్ తెలిసి వుండాలి.

దేహదార్ఢ్య ప్రమాణాలు

కనీసం ఎత్తు	163 సెం.మీ.	
,, బరువు	50 కేజీలు.	
,, చెస్ట్	81 సెం.మీ. (మామూలుగా)	
,, చెస్ట్	86 సెంమీ. (ఎక్స్‌పాన్షన్)	

2. డిస్పెన్సర్ / కాంపౌండర్

జీతం స్కేలు: రు. 110—3—131—4—175—5—180) కనీసం జీతం స్కేలుమీద కిట్టే మొత్తం వేతనం సుమారుగా రు. 300 —)

అర్హతలు: అభ్యర్థులు మెట్రిక్యులేట్లయి వుండాలి. కాంపౌండర్ షిప్/డిస్పెన్సర్ షిప్‌లకు రికగ్నయిజ్డు ఇన్‌స్టిట్యూట్ నుంచి ఒక సర్టిఫికెట్ కలిగివుండాలి.

అనుభవం: పెద్ద ఆసుపత్రిలో కనీసం ఒక సంవత్సరం కాంపౌండర్‌గా/డిస్పెన్సర్‌గా పనిచేసిన అనుభవం వుండాలి.

వయస్సు: పై ఉద్యోగాలకు 35 సంవత్సరాల లోపు.

ఉద్యోగాలలో 25% షెడ్యూల్డు కులాలు/షెడ్యూల్డు జాతుల అభ్యర్థులకు 17½% మాజీ సైనిక సిబ్బందికి ప్రత్యేకించబడినవి షెడ్యూల్డు కులాలు/షెడ్యూల్డు జాతులు, మాజీ సైనిక సిబ్బందినుండి తగిన అభ్యర్థులు లభించని పక్షంలో సమర్థత కల ఇతర అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు నియమించబడగలరు. ఇతర విషయాలు సమంగా వుండగా, ఎంప్లాయ్‌మెంట్ ఎక్స్చేంజీలలో తమ పేర్లు నమోదు చేయించుకున్నవారికి రక్షణ సిబ్బందిపై వున్నవారికి ప్రాధాన్య మివ్వబడును.

అర్హులైన అభ్యర్థులకు హెచ్చు ప్రారంభ జీతం యివ్వడం విషయమై ఆలోచించబడగలదు. జీతంగాక ఈఉద్యోగాలకు కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్‌ఫండ్ రిట్మెర్మెంట్ (గ్రాట్యుయిటీ, ఫామిలీ పెన్షన్ స్కీము, ప్రయాణ ఉచిత వైద్య సహాయం సెలవు, ప్రయాణ సౌకర్యాలు యాజమాన్యం సమయానుగుణంగా మంజూరు చేసే ఇతర అలవెన్సులు యివ్వబడును.

టైపు చేసిన దరఖాస్తులలు (ఏ) దరఖాస్తు చేసిన ఉద్యోగం, (బి) పూర్తిపేరు, (సి). తండ్రిపేరు, (డి) వయస్సు పుట్టినతేదీ, (ఇ) విద్యార్హతలు, వృత్తి అర్హతలు, (ఎఫ్.) ప్రస్తుత చిరునామా, (జి) దగ్గరి రైల్వే స్టేషన్ (హెచ్.)శాశ్వతనివాసస్థానంచిరునామా (ఐ) ఇంతకుముందు చేసిన ఉద్యోగాలు, వాటి తరహా, ప్రతి ఉద్యోగానికి తీసుకున్న జీతం సర్టిఫికెట్లు/యోగ్యతాపత్రాల ధృవీకరించబడిన కాపీలు, రు.5 — లకు ఫైనాన్స్ మేనేజర్, ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, (రామగుండం డివిజన్) పోస్టు గోదావరి ఖనిపేర తీసుకున్న క్రాస్‌చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరు (షెడ్యూల్డు కులాల జాతుల అభ్యర్థులకు రు. 1—25 తో —ది సీనియర్ పెర్సన్నల్ ఆఫీసర్, ది ఫెర్టిలైజర్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్, (రామగుండం డివిజన్,), గోదావరి ఖని పోస్ట్, 505209 కరీంనగర్ జిల్లా, (ఎ.పి.) కి 16—4—1974 తేదీని గాని అంతకుముందు గాని చేరునట్లు పంపవలెను.

గవర్నమెంట్ / సెమీ గవర్నమెంట్ లేదా ప్రభుత్వరంగంలోని సంస్థలలో పని చేస్తున్న అభ్యర్థులు తమదరఖాస్తులను డిపార్టుమెంట్ ద్వారా పంపవలెను. సాధారణంగా వారిని ట్రాన్స్‌ఫర్ మీదగాని, పారిన్ సర్వీస్ షరతులమీదగాని తీసుకోబడరు అర్హత వున్నంత మాత్రాన దరఖాస్తుదారులకు ఇంటర్వ్యూకు పిలిపించాలనే హక్కులేదు

పై ఉద్యోగాలకు పిలిపించబడిన అభ్యర్థులకు అతి తక్కువ దారిని సింగిల్ మూడవ తరగతి రాకపోకల రైల్వే చార్జీని లివ్వబడును.

గడువు తేదీకి పిమ్మట అందిన దరఖాస్తులు పోస్టల్ ఆర్డర్ జతపరచబడని దరఖాస్తులు, అసంపూర్తి దరఖాస్తును తిరస్కరించబడగలవు. ఇ. పి. ఒ. ఎస్. ఎస్. ఎస్. పి. ఒ. లు దరఖాస్తు రుసుము చెల్లించ నగత్యం లేకుండామినహాయింపు యివ్వబడినది

సెలెక్షన్ విషయంలో యాజమాన్యందే తుది నిర్ణయం. ఈవిషయంలో అది ఎటువంటి ఉత్తర ప్రత్యుత్తరాలు జరపదు. అభ్యర్థి ఏరూపంలో కాన్వాసింగ్ చేసినప్పటికి అది ఆఉద్యోగానికి అతనిని అనర్హుని కావించగలదు.

4 వ్యవసాయ యూనివర్శిటీలు

న్యూఢిల్లీ, మార్చి 19: 1974 సంవత్సరంలో నాలుగు కేకమూడు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు ఏర్పాటు చేయబడతాయని వ్యవసాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షిండే నిన్న లోక్‌సభలో తెలిపారు.

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ఫైజాబాద్ కాన్పూర్‌లలో రెండు వ్యవసాయ విశ్వవిద్యాలయాలు, జమ్మూ కాశ్మీర్‌లో ఒకటి, కర్నాటక ప్రభుత్వం ధార్వార్‌లో ఒక విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయాలనుకొంటున్నట్లు ఆయన వివరించారు.

కలగర శివారు గ్రామం హత్యకేసులో ముద్దాయి విడుదల

మచిలీపట్నం, మార్చి 22: కలగర గ్రామ శివారు గ్రామానికి చెందిన శ్రీ కర్నటి వెంకటరెడ్డి హత్యలో అదే గ్రామానికి చెందిన ముద్దాయిలైన మొత్తం ముగ్గురు కంసా హోషయ్య, చిట్టెపోలినాగులు, దర్శనల నివాసులు కేసును ప్రాసెక్యూషన్ రుజువు చేయలేక పోయినారని సెషన్సు కృష్ణాజిల్లా సెషన్సుజడ్జి శ్రీ మహబూబ్ ఇలాహిఖాన్, విడుదల చేస్తూ తీర్పు చెప్పారు.

లిఫ్టు ఇచ్చి, ప్రయాణీకుని దోపిడీ

హైదరాబాదు, మార్చి 20 : కార్లలో లిఫ్టు ఇస్తామని చెప్పి, కార్లలో ఎక్కిన ప్రయాణికులను కత్తులు, తుపాకులతో బెదిరించి వారిదగ్గరవున్న వస్తువులు, డబ్బును దోచుకోవడం వంటి సంఘటనలు జిల్లాలలో ఈ మధ్య విపరీతంగా జరుగుతున్నవి.

ఇటీవల సంగారెడ్డి వ్యక్తులు శ్రీ గుర్రం శ్రీరాములు అనే ఆసామికి విజయవాడ నుండి తల్పాడ వెళ్ళడానికి లిఫ్టు ఇచ్చారు.

తల్పాడ వచ్చేసరికి ఆ వ్యక్తులు శ్రీ శ్రీరాములును కొట్టి రివాల్వర్‌తో బెదిరించి రు. 18,000 లు నగదును ఒక చేతి గడియారాన్ని, కొన్ని బంగారు ఉంగరాలను దోచుకుని అయనను కారునుండి నెట్టివేసినట్లు ఇక్కడి పోలీసు కార్యాలయానికి నేడు సమాచారం అందినది.

ఎరువుల పంపిణీ స్వాధీనం ఉత్తరువు అసెంబ్లీకి సమర్పణ

హైదరాబాదు, మార్చి 20: రాష్ట్రంలో ఎరువుల పంపిణీ స్వాధీనం చేసుకుంటూ, మంత్రివర్గ నిర్ణయం మేరకు జారీచేసిన ప్రభుత్వ ఉత్తరువు ప్రతిని ముఖ్యమంత్రి శ్రీ జె. వి. సుబ్బారెడ్డి నేడు అసెంబ్లీకి సమర్పించారు. శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ వి. సత్యనారాయణ ఇచ్చిన నోటీసును పురస్కరించుకుని మంత్రి ప్రభుత్వ ఉత్తరువును సభ ముందుంచారు.

రాష్ట్రానికి లభించే ఎరువులలో 45 శాతం ఆహార ధాన్యాలు పండించే రైతులకు, 25 శాతం ఇతర పంటలకు కార్డులపై ఇస్తారని ఈ ఉత్తరువులో పేర్కొన్నారు.

సంగ్రహ ప్రకటనలు

పోయినది

వెంకటేశ్వరటెక్స్‌టైల్స్‌కుసంబంధించి సం ఎ 6601నుంచి ఎ 6700మరియు గిల్ట్ లీసెన్స్‌కు సంబంధించి నం. 2701 నుంచి 2800గల రశీదు బుక్కులు ది 20.3.74న సంధ్యాలలో పోయినవి. గనుక చెల్లనేరవు. ఎవరైన సదరు రశీదులు దుర్వినియోగపరచిన మాకు ఎట్టి సంబంధములేదు గాన తెలియజేయడమైనది. పేర్ల చినవెంకటేశ్వరరావు.

కావలెను

అన్ని పట్టణములలోను చురుకుగా పనిచేసే సేల్సు రిప్రజెంటేటివ్‌లు కావలెను. జీతం రు. 500 — మీ సొంత చిరునామాగల స్టాంపు అతికించిన కవరును జతపరుస్తూ దరఖాస్తు చేసేది.

AMUL GRIPE WATER FACTORY
KURNOOL

రాజమండ్రి ఎగ్జిబిషన్‌లో మాస్టాలు నెం. 3 నందు పనిచేయుటకు స్థానిక సేల్సు గరల్స్ కావలెను. 25—3—74 సోమవారం ఉదయం గం. 10 కు మాస్టాలు నందు ఇంటర్వ్యూలు జరుపబడును.

(శ్రీ దుర్గా ఇండస్ట్రీస్ (రిజిస్టర్డు) గాంధినగరం: ఏలూరు—2, ప. గో. జిల్లా.

వ్యాపారము

ట్రేడ్‌మార్కులు, పేటెంట్లు, డిజైనులు, కాపీరైటులు, ఆగ్మార్కు, ఫారములు, సొసైటీలు,అసోసియేషనులు, కంపెనీ అగ్రిమెంట్లు, ప్లాంటేషన్స్,రిజిస్ట్రేషన్‌ఇబ్బందులకు సంప్రదించండి. BICCONS 8—2—15 మార్కెట్‌వీధి,సికింద్రాబాద్, ఫోన్:72478

ప్రకటన

స్వేచ్ఛాజీవి

మన దేశంలో ఆకలి కరువులు, నిరుద్యోగులు ఉన్నంతవరకు తృప్తిగా భుజించడానికి మనం సిగ్గుపడాలి — గాంధీజీ.

అవును బాపూజీ కలలను గన్న రామరాజ్యం ఎక్కడుంది? ఉచిత వివరాలకు, పి. బి. 1588, సికింద్రాబాద్. 500003.

FINANCIAL

భూమి, కట్టడము: షాపులు, థియేటర్, వ్యాపారము, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ వగైరా మీద అభివృద్ధి నిమిత్తము ఇరువది అయిదువేల రూపాయల నుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY, 107, C. P. Tank Road, Ist Flour, Bombay-4

ఫిలింస్ డివిజన్, బొంబాయి
కావలెను

1. కామెంటరీ స్పీకర్ (తెలుగు)

జీతం స్కేలు రు. 280—20—400—25—600. అర్హతలు, మరియు అనుభవం. మంచి జనరల్ ఎడ్యుకేషన్, ప్రస్తుత వ్యవహారాలతో పరిచయం. యూనివర్సిటి డిగ్రీకల అభ్యర్థికి ప్రాధాన్యం. భాషాంతరీకరణ కొరకు తెలుగులో ఉన్నత ప్రమాణంలో పరిజ్ఞానం. ఇంగ్లీషు భాషలో నైపుణ్యం. అదనపు భాష(ల) పరిజ్ఞానం అభిలషణీయం సరియైన స్థాయిలలో వ్యాఖ్యానాలు (కామెంటరీస్) మాట్లాడడం, వ్యాఖ్యలలో వచ్చే భారతీయ, విదేశీయ ప్రముఖుల పేర్లు,స్థలాల పేర్లు సరిగా ఉచ్చరించే సమర్థత కలిగి వుండాలి. వయస్సు 40 సంవత్సరాలలోపు.

2. ఒక గాయకుడు : జీతం, స్కేలు. గ్రేడ్ 1 కి 215—10—245—15 380—20—540. గ్రేడ్. 2 కు రు. 133—7 — 175 — 10 — 265—15—340. అర్హతలు, అనుభవం మంచి జనరల్ ఎడ్యుకేషన్, పఖ్వాజ్, తబలా, డోల్కి, నాల్, జలతరంగ్, తబలా తరంగ్, డోల్ ఖోల్, స్వరమండల్ గుబ్‌గుబి, మోర్చింగ్, దుగ్గితరంగ్, మైక్రోఫోన్, క్లేవైలిన్, బోంగా, సైడ్‌డ్రమ్, ఎలెక్ట్రిక్ గిటార్ వగైరాల వాద్యంలో ఉన్నతస్థాయి ప్రావీణ్యం. అన్నితరహాల జంత్రవాద్యాలతోను సంగీత ధ్వనులు సృజించగలిగి వుండాలి. ఫిలిం/రేడియో రికార్డింగ్సు/ప్రదర్శనలలో పాల్గొనడంలో కనీసం మూడు సంవత్సరాల అనుభవం వుండాలి. అత్యధిక సంఖ్యలో సంగీత జంత్రవాద్యాలను వాయించగల అభ్యర్థులకు ప్రాధాన్యం. వయస్సు40 సంవత్సరాల లోపు.

3 ఒక టైటిల్ ఆర్టిస్టు : జీతం, స్కేలు రు. 215—10—245—15 —380

అర్హతలు, అనుభవం. (ఎ) మెట్రిక్, (బి) కమర్షియల్ ఆర్ట్సులో డిప్లొమా, (సి) ఇంగ్లీష్ హిందీ మరియు ప్రాంతీయ భాషలలో లెటరింగ్‌లో కనీసం 1 నుంచి రెండు సంవత్సరాల అనుభవం. వయస్సు. 35 సం. రాలవరకు.

జనరల్. ఫీజుగాక ఫిలింస్ డివిజన్‌లో ఇతర ఫీ పద్ధతి ఉద్యోగులకు అనుమతించబడే అలవెన్సులు — ప్రభుత్వం సమయానుగుణంగా నిర్ణయించిన విధంగా యివ్వబడును. ఇతర సౌకర్యాలు. సెలవు ప్రయాణం సౌకర్యం, వైద్యచికిత్స, కంట్రిబ్యూటరీ ప్రావిడెంట్ ఫండ్, గ్రాట్యుయిటి వగైరా ఫిలింస్ డివిజన్‌లోని ఇతర ఫీ పద్ధతి ఉద్యోగులకు అనుమతించబడే విధంగా. ఎన్నికైన అభ్యర్థులు ట్రయల్‌గా మూడు నెలలు అట్టేపెట్టబడతారు. తృప్తి కలిగితే మూడు సంవత్సరాలకు కాంట్రాక్టు యివ్వబడుతుంది. పనిచేసే చటు బొంబాయి. టెలిటెస్ట్ / ఆడిటెస్ట్/ఇంటర్వ్యూలకు పిలిపించబడినపుడు టి.ఏ. గాని, డైలీ అలవెన్సుగాని ఏ ఇతర ఖర్చులు గాని యివ్వబడవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయాలలో గాని, సెమీ గవర్నమెంట్ సంస్థలలోగాని పనిచేస్తున్న అభ్యర్థులు కాంట్రాక్టు ఫీ పద్ధతిని ఉద్యోగం చెయ్యడానికి ఇష్టపడితే డిపార్టుమెంట్ ద్వారా దరఖాస్తు చెయ్యాలి. షెడ్యూల్డు జాతులు/షెడ్యూల్డు కులాల అభ్యర్థులకు ప్రాధాన్యం. అనుభవం, అర్హతలు కల అభ్యర్థులకు వయస్సు పరిమితి సడలించబడగలదు.

(1) పూర్తిపేరు. ఇంటిపేరుతో ప్రారంభించి పెద్ద అక్షరాలలో, (2) చిరునామా, (3) టెలిఫోన్ లేదా పేజీ ఫోన్ నెంబరు, (4) పుట్టిన తేదీ, (5) విద్యార్హతలు, (6) వృత్తిలో అనుభవం, (7) షెడ్యూల్డు జాతులు/కులాలకు చెందినవారా? అయితే పూర్తి వివరాలు సర్టిఫికెట్లు ప్రమాణాలు (ఒరిజినల్ సర్టిఫికెట్లు పంపరాదు) దరఖాస్తు లోపాటు దరఖాస్తులు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, ఫిలింస్ డివిజన్ మినిస్ట్రీ ఆఫ్ ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్‌కాస్టింగ్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా— 24, పెడ్డర్ రోడ్, బొంబాయి—400026 కు 6—4—1974 లోపుగా పంపాలి.

DAVP-571(83)/73

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
పబ్లిక్ వర్క్సు (ఆర్. అండ్ బి.) డిపార్టుమెంట్.

సేల్ నోటిఫికేషన్

మెమో నెం. 349/74/ఏ 7.
తేదీ: 6—3—74.

సర్వీసింగ్‌కు వీలులేని ఈ డిపార్టుమెంట్‌లోని దిగువ వివరించబడిన మెషినరి 9—4—74 తేదీ ఉదయం 11—00 గంటలకు అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి.) టి అండ్ ఎం రాజమండ్రి వారిచే అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి) టి అండ్ ఎం. రాజమండ్రి సబ్‌డివిజన్ రాజమండ్రి వారిఆఫీస్ ఆవరణలో బహిరంగంగా వేలం వేయబడును.

పాడదలచినవారు ప్రతి ఐటం పాటమొత్తంలోను ¼ వంత పాటతో పాల్గొనడానికి ముందు డిపాజిట్ చెయ్యవలెను. హెచ్చని పాటదారులకు ఈసొమ్ము వేలం ముగిసిన వెంటనే వాపస్ చెయ్యబడును.

వస్తుసామగ్రి టి అండ్ ఎం. సబ్ డివిజన్ రాజమండ్రి వద్ద వున్నది. ప్రజలు సెలవుదినాలు గాక రోజున అయినా మధ్యాహ్నం 1—00 గంట నుంచి సాయంత్రం 5—00 గంటలలోపుగా తనిఖీ చేసుకోవచ్చు. ఇతర వివరాలు ఏమైనా కావాలంటే అసిస్టెంట్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి.) టి అండ్ ఎం. సబ్‌డివిజన్ రాజమండ్రిని సంప్రదించవచ్చు. హెచ్చని పాటదారులు మిగిలిన మొత్తాన్ని అమ్మకం ధృవీకరించినట్లు తెలియచేసినది మొదలు 30 రోజులలోపుగా చెల్లించాలి. అలా చెల్లించకపోతే ఎసెంబిల్స్ —ఎక్స్ ఎ. పి. డబ్ల్యు.డి. కోడ్‌లో నిర్ణయించబడిన విధంగా ప్రభుత్వంచే స్వాధీనం చేసుకోబడును.

వరుస నెం. వస్తుసు వివరాలు.

1. సర్వీసింగ్‌కు వీలులేని స్టీమ్ రోడ్‌రోలర్ 17278 —ఉన్నమేరకు కాంపొనెంట్ పార్ట్సుతో (8 టన్నులు) పరిమితి 1 నెంబరు.

ప్రభుత్వం పాట మొత్తం రు. 2,000

ఎస్. ఎస్. శాస్త్రి.
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్. అండ్‌బి.), టి అండ్ ఎం. డివిజన్, విజయవాడ.

ఆలిండియా పాప్యులారిటీ పోటీ

సహాయానికి నమూనా మొత్తం 21. ఎంట్రీఫీలేదు. మీరు బహుమతి గెలిచితీరాలి.

6	5	10
11	7	3
4	9	8

మొదటి బహుమతి. రాజదూత్‌మోటారుసైకిల్ లేదా టెలివిజన్ సెట్టు. 2వ బహుమతి. ఒకటేప్ రికార్డరు లేదా ఆటోమేటిక్ కెమేరా, 3వ బహుమతి.(100) టోయో జపాన్‌మోడల్ 3బ్యాండ్ ఆల్‌వరల్డ్ ట్రాన్సిస్టర్ రు. 275 ఖరీదు కలది. సగం ధరకు ప్రతి కుటుంబానికి జీవితకాలపు కానుక. మీరు ఏం చెయ్యాలి ?

4 (నాలుగు) నుంచి 12 (పన్నెండు) వరకు గల అంకెలను ఖాళీ గళ్ళలో విలువ జమూల అడ్డం ఎటు కూడినా మొత్తం 24 (ఇరవై నాలుగు) వచ్చేట్లు ఒకఅంకె ఒకేసారి వాడుతూ పూర్తిచెయ్యాలి. ఎంట్రీలకు సాదా కాగితం వాడాలి. విజేతలు తాము గెలుచుకొన్న బహుమతులకు పోస్టేజి, ప్యాకింగ్, లైసెన్సు ఫీజుల్లించాలి. రిజల్టుకు 45 పైసల స్టాంపు పంపండి.

ఆఖరు ముగింపు తేదీ. 17—4—74. రిజల్టు తేదీ. 19—4—74.

Director—Crown Agencies (APV-24) P.O. Box No. 1186, Delhi-6.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పబ్లిక్‌వర్క్సు శాఖ-ప్రాజెక్టు వింగ్
ఎన్. ఎస్. కెనాల్సు సర్కిలు మిర్యాలగూడ నల్లగొండ జిల్లా

టెండరు నోటీసు నెం. 3/73-74.
తేదీ: 28—2—74

నాగార్జునసాగర్ ఎడమ కాలువకు సంబంధించి ఈ క్రింద యివ్వబడిన పనులకై రిజిస్టర్డు కాంట్రాక్టరులనుండి మరియు ఇంజనీరింగ్ సంస్థలనుండి సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి. పూర్తి వివరములు, టెండరు షెడ్యూళ్ళు, ప్లానులు మొదలగునవి పబ్లిక్‌వర్క్సు శాఖ, సూపరింటెండింగ్ ఇంజనీరు, నాగార్జునసాగర్ కెనాల్సు సర్కిల్ మిర్యాలగూడ, నల్లగొండ జిల్లా కార్యాలయములో తేది. 25-3-74 నుండి 28-3-74 వరకు ఆఫీసు వేళలలో ఉదయము 11—00 గంటలనుండి సాయంత్రము 4—30 గంటల వరకు క్రింద సూచించిన పనుల కెదురుగా నుండు మూల్యము "పే అండ్ ఎకౌంట్స్ ఆఫీసర్" విజయపురి (నార్త్) నల్లగొండ జిల్లా పేరున ఒక బ్యాంక్ డ్రాఫ్టు రూపములో చెల్లించి పొందవచ్చును టెండరు పత్రములు పోస్టు ద్వారా పంపబడవు.

వరుస	పనివివరము	అంచనా ధనము రు.	పని పూర్తి కావలసిన కాలము	టెండరు పత్రము విలువ రు.	కాంట్రాక్ట్ పద్ధతి	టెండరు స్వీకరించు తుది తేదీ.
1.	2	3	4	5	6	7
1.	నాగార్జున సాగర్ ఎడమ కాలువ మైలు 14లోని కి. మీ. 21.55నుండి కి. మీ. 21.86వరకు 707 నుండి 717.50 వరకుగల బ్యాంకును మరమ్మత్తు చేయుట.	7300	2 నెలలు	10.35	యల్.ఎస్.	30.3.74
2.	నాగార్జున సాగర్ ఎడమ కాలువ మైలు 29లోని కి. మీ. 45.91నుండి కి. మీ. 46.22వరకు 1503 నుండి 15. 3 వరకు గల బ్యాంకును మరమ్మత్తు చేయుట.	5600	2 నెలలు	10.35	యల్.ఎస్	30.3.74

టెండరు పత్రములు కోరుతూ వచ్చే దరఖాస్తులు పై కార్యాలయమునకు 20.3.74 తేదీలోగా చేరవలయును.

నోట్ : బ్యాంక్ డ్రాఫ్టులు లేకుండావచ్చు దరఖాస్తులు నిరాకరించబడును. టెండర్లు పై సుదహరించబడిన పనుల కెదురుగా సూచించబడిన తేదీన సాయంత్రం 3—30 గం. లకు స్వీకరించబడి అదే రోజు సాయంత్రము 4—30 గంటలకు తెరువబడును.

టెండర్లు యివ్వదలచినవారు ఈ క్రింద వివరించబడిన పత్రములను దాఖలు చేయవలయును.

1. టెండర్లు ఇవ్వదలచిన వారి వద్ద పనిచేయుచున్న యంత్రముల పట్టిక
2. ఇదివరలో పూర్తి చేసిన పనులపట్టిక వాటి మూల్యము మరియు గడువు
3. టెండర్లు ఇవ్వదలచిన వారివద్ద పనిచేయుచున్న సాంకేతిక నిపుణుల పట్టిక

నోట్ : టెండరుకై చెల్లించిన మూల్యము ఏ పరిస్థితులలో నైనను తిరిగి ఇవ్వబడదు.

మిర్యాలగూడ,
నల్లగొండజిల్లా. **సూపరింటెండింగ్ ఇంజనీర్**

విద్యుచ్ఛక్తి కోత సమస్య అయిందా?

వెడిస్టాకు మంచి. లేదా త్వరలో డెలివరీ యిచ్చే పద్ధతిని డీసెల్ సెట్లు, ఆయిల్ ఇంజన్లు లభించగలవు.

సంప్రదించండి:

చంపక ఏజన్సీస్
"గౌరి"
శివషణ్ముగం పిళ్లై స్ట్రీట్, ఈరోడ్ - 638001.

ఏ చల్లని పానీయమైనా మీ దాహాన్ని తీర్చుతుంది.

షర్బత్ **రూహ్ అఫ్జా**



మీ దేహాన్ని చల్లబరుస్తుంది, మీ దాహాన్ని తీర్చుతుంది, ఎండాకాలపు బడలికను తొలగిస్తుంది, ఇంకేదీ యివ్వలేని ఉత్తేజాన్ని యిస్తుంది.

తాజా పండ్ల రసాలు చల్లదనాన్నిచ్చే 16 మూలికలు కలది!

త్రాగండి Hamdard రూహ్ అఫ్జా ఒకే ఒక చల్లని పానీయం.

బెంగుళూరులో విశ్వనాథ సాహిత్య సదస్సు

బెంగుళూరు, మార్చి 21: గత ఆదివారం ఉదయం ఇక్కడ విశ్వనాథ సాహిత్య సదస్సు జరిగింది.

కారణాంతరములచే డాక్టర్ దివాకర్ల వేంకటావధాని రాజాలనందున ఉదయం డాక్టర్ తుమ్మపూడి కోదండరామయ్య సాహిత్య సదస్సుకు అధ్యక్షత వహించారు.

విశ్వనాథవారిపై భక్తి, వారి కవిత్వంపై అమిత ఆసక్తి తనకు గలదని, 1962 లో వారు రామాయణ కల్పవృక్షం 'అయోధ్య కాండ'ను స్వయంగా కావ్యగానం చేస్తుండగా 10 రోజులు వినే భాగ్యం కలిగిందని, వారి అభిమాని ఎన్నదగు, కావి వారిది తిక్కన శైలియని వివరించారు. 'సస్య సంతానము'లో ఫలము గానిది సత్కృతి యని, అట్టి కృతులను అతాధికంగా తెలుగుసరస్వతికి సమర్పించిన మహనీయుడు విశ్వనాథ వారని చెప్పారు. ఆయన మేధస్సు పాదరసం వంటిదని, భావావేశాన్నిగూడా మించిన పద ప్రయోగాలు చేస్తుంటారని, సాహిత్యంలో ఆయన చెప్పని ప్రక్రియ అంటూ లేదని ఆయన అత్యున్నత కవితా పీఠాన్నిఅధిష్ఠించారని, కవిత్వాన్ని తపస్సులాగా అనుష్ఠించి రామాయణ కల్పవృక్షం ద్వారా 'సిద్ధి' పొందారని వివరించారు.

డాక్టర్ కె. రామకోటీశ్వరశాస్త్రి (వరంగల్లు విశ్వనాథ పరిశోధన కేంద్ర డైరెక్టర్) ప్రసంగిస్తూ, రామాయణ కల్పవృక్షంలో వివిధ పాత్రలను విశ్వనాథవారు తీర్చిదిద్దారని, కర్మజ్ఞాన సంబంధం యొక్క వివరించారని, చిరకాలం నిలిచివుండే సాహిత్య సృష్టి గావించిన ఆయన వర్తమాన సమకాలికుడుగా వుండడం మన అదృష్టమని అన్నారు. తమ 'పరిశోధన మండలి' ఏర్పాటు లభించినంతవరకూ వారి వాఙ్మయ సూచికను సంగ్రహంగా ప్రకటించామని, వారి సాహిత్యంపై ప్రశంసలు, విమర్శలు సేకరించి భద్రపరచదలిచామని ఆయన చెప్పారు.

శ్రీ 'ఉషశ్రీ' ప్రసంగిస్తూ, రేడియో ప్రసారాలలో గూడా హాస్యరసాన్ని పోషించడం విశ్వనాథ వారి విశిష్టత అని కల్పవృక్షంలోని కొన్ని సన్నివేశాలను ఉదాహరణలతో పేర్కొన్నారు.

విశ్వనాథవారి ఖండకావ్యాలను గురించి ప్రొఫెసర్ శ్రీ టి. వి. ఎం. అయ్యవారు ప్రసంగించారు, డాక్టర్ ధూళిపాళ శ్రీరామమూర్తి విశ్వనాథవారి రసపుటాలను వివరిస్తూ, వారి రచనాశిల్పాన్ని, కవితా సమత్కృతులను, శబ్ద భావ గాంభీర్యాలను, రసానుభూతి కలిగించే పద ప్రయోగాలపై శ్రోతల్ని ఉగ్గడించారు. కొన్ని పద్యాలను ఆయన శ్రావ్యంగా గానం చేశారు. సన్మానసంఘ పక్షాన నూతనవస్త్రాలతో వక్తలను గౌరవించారు. కార్యదర్శి శ్రీ సి. తిరుపతిరావు వందన సమర్పణ చేశారు.

వైనతేయ సిస్టర్స్ వారిచే తోలుబొమ్మలతో వినోద కార్యక్రమము జరిగింది.

విలేఖరుల గోష్ఠి

శనివారం సాయంత్రం జరిగిన గోష్ఠిలో విలేఖరులు అడిగిన ప్రశ్నలకు శ్రీ విశ్వనాథ సమాధానం చెపుతూ, భగవత్కృపవలన 1933 లో ప్రారంభించిన రామాయణకల్పవృక్ష రచన 1962 లో ముగించగలిగానని, 1972 లో జ్ఞానపీఠ అవార్డు ఆ గ్రంథాన్ని వరించిందని అన్నారు.

లలితసంగీతం వేరు, ఆయుజ్ఞాన సంపన్నమైన శాస్త్రీయ సంగీతం వేరని త్యాగరాజ స్వామివారి కీర్తనలు ఆలాపించి, అలాంటి రీతులే సాహిత్యంలో కూడా వుండడం సహజమన్నారు.

తెలుగు సాహిత్యంనుండి యితర సోదరులు గ్రహించవలసిన దెంతో వున్నదని చెప్పారు. దేశ స్వాతంత్ర్యానంతరం సాహిత్య విలువగల నవలలు, నాటకాలు, కావ్యాలు కొన్ని రాకపోలేదని, సత్యం—అసత్యం, పవిత్రులు—అపవిత్రులు ఎల్లప్పుడు వుంటున్నట్లుగానే సాహిత్యంలోగూడా వుంటవని ఆయన వివరించారు. ఇండియన్ ఇన్స్టిట్యూట్ వారుగావించిన సన్మానసభకు, కన్నడ సాహిత్య పరిషత్ వారి స్వాగతసభకు శ్రీ విశ్వనాథ హాజరై ప్రసంగించారు.

మద్రాసు, మార్చి 20: రికార్డింగ్ డ్యాన్సుల పేరుతో ప్రదర్శించబడుతున్న అసభ్య నృత్య ప్రదర్శనలను నిషేధించే విషయమై తమిళనాడు ప్రభుత్వం యోచిస్తున్నదని, ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడు అసెంబ్లీలో ప్రకటించారు.

మానవకోటి మనశ్శాంతికి భగవన్నామమే తారకం

గూడూరు సభలో శ్రీ స్వామి కేశవయ్యాజీ ప్రబోధం

గూడూరు, మార్చి 22: గూడూరు దివ్య జీవన సంఘం ఆధ్యాత్మిక మహాసభలో శ్రీ షిర్డీ సాయిబాబా భక్తాగ్రగణ్యులు శ్రీ స్వామి కేశవయ్యాజీ యీ నెల 16వ తేదీ సాయంత్రం అశేష ప్రజలనుద్దేశించి మాట్లాడుతూ సాయి సర్వాంతర్యామి యని, సర్వశక్తి సంపన్నుడని, శ్రీ సాయి దివ్య లీలలను సామాన్యులు సైతం అర్థము చేసుకోగల్గిన భాషాసరళితో ఆధ్యాత్మిక అనుభూతి కల్గిన చిన్న చిన్న పుటంతములతో శ్రోతల హృదయములలో ఆనంద అమృత బిందువులను వర్షింపజేసే సుగంధంగా వించారని అన్నారు. ప్రహ్లాదుని, అర్జునుణ్ణి, ధ్రువుని, భక్తి కాపాడిందని వివరిస్తూ అసత్యమునకు, అధర్మమునకు దైవం దూరంగా వుంటాడని, నేడు ప్రతి మానవుడు సత్యవాక్పాలన అవలంబించాలని, సమాయితికి మించిన సుగుణము మరొకటి లేదని, తమ వాళ్ల సందేశాన్ని ఉంచుతూ, మానవ శరీరము పాపంకిలమని, శరీరము పుష్టంతవరకు కష్టసుఖములు సంభవించునని, భక్తితో సద్భావన మందినచో ప్రపంచములో మరొకటి లేదని, నేడు ప్రతి ఇంటిలో ఒక దుర్యోధనుడు, రాక్షసుడు జనిస్తున్నాడని, మానవకోటి మనశ్శాంతికి భగవన్నామమే తారకమని అన్నారు. న్యాయమార్గాన్ని మానవునికి ఆనందమును, సుఖమును, శాంతిని కలుగజేయునని, అక్రమంపై అనుకోకుండా దుర్వినయాలనడుచుకోక, ప్రతిమానవుడు అనుకున్న దానితో తృప్తి పడి సంతృప్తితో జీవించాలని, పరుల సంపద, ఆస్తులను చూసి, అసూయ, ఈర్ష్య, ద్వేషాలను దరిచేర్చరాదని, సాయి సత్ చరిత్ర సాయి భక్తులకు నిత్యపఠనీయమన్నారు.

"ప్రతి వొక్కరు వారి నిద్యుక్త ధర్మాలను సక్రమంగా నిర్వర్తిస్తూ నైతికంగా ఆలోచిస్తూ జీవించుకోవాలి. గృహస్థాశ్రమ ధర్మాలను నిర్వర్తిస్తూ భగవంతునిపై దృష్టిని నిలుపుకొని భక్తి శ్రద్ధలతో మెలగాలన్నదే మహర్షుల ఆదేశం. ఆ కోవకు చెందిన సాయిబాబా కూడా దానినే ప్రబోధిస్తూ వచ్చారు. మానవుడు కనీసం రోజుకు రెండునిముషాలు దైవమును మనసారా స్మరించగలగాలి. సోదర భావం సౌఖ్యాలు కర్తవ్యములు మానవులపట్ల ప్రేమ, వాత్సల్యాలు కల్గివుండటం, కష్టాలలో వున్నవారికి నిరుపేదలకు శక్తిని బట్టి తోడ్పడడం, సహనశక్తిని అలవరచుకోవడం ముఖ్యం.

శ్రీ సాయిబాబా షిర్డీకి చేరిన విషయాన్ని వివరిస్తూ తొలుదొల్త "ద్వారకామాయి"లో నీళ్ళతో దీపాలు వెలిగించిన ఘట్టాల షిర్డీ ప్రజలు ఆయనను మహనీయునిగా గుర్తించడం మొదలు పెట్టారు.

స్వామీజీ తనకు 1939సం.లో నవవి సుబ్రహ్మణ్యస్వామివారు తనకు కల్పించిన దివ్య అనుభూతిని, 1939 జూలై 1 న సాయిబాబా సాక్షాత్కరించిన విషయమును వివరించారు. స్వామీజీ భక్తుడు గాక పూర్వం సత్యం పలకడం, వినయంగా, బుజుకర్తవ్యమునకై వృత్తి నిర్వహణలో నిర్విరామంగా పనిచేసి, ఉన్నతాధికార్ల ప్రశంసలను పొందిన ఘట్టాలను వివరించారు.

"కాడి చేప బురదలో వుంటూ ఎలా బురద అంటకుండా వుండగల్గుతున్నదో, సంసారం అంటకుండా, జీవితాన్ని గృహస్థాశ్రమ ధర్మాన్ని నిర్వర్తించవచ్చునని అన్నారు. ముక్తి కొరకు సంసారాన్ని వదలి అడవులకు వెళ్ళవసరం లేదన్నారు. అహర్నిశం భగవన్నామ స్మరణ చేయు నారదునికి, మనసా రోజుకు రెండు పర్యాయాలు మాత్రమే భగవంతుని స్మరించు "రామన్న" భక్తుని భక్తి విశిష్టతను వివరించారు.

తనకున్న దానితో తృప్తిపడి, తనకున్న దానిలో కొంత భాగం దానధర్మాలు చేయమన్నారు. మనతో వచ్చేవి దానధర్మాలే అని అన్నారు. ఎవ్వరికి వాగ్దానాలు చేయవద్దు. చేస్తే తప్పక నెరవేర్చు. అప్పుచేసి దానం చేయవద్దన్నారు. ధర్మం చేయలేక పోయినా, ఆర్తులను కసురవద్దన్నారు. తన స్నేహితుడు శ్రీ పులిరెడ్డి ఒక రోజున తనకు విందు చేసి, విందు తర్వాత, తనను అర్థించిన పేదవాని కసర, గొట్టిన విషయాన్ని వివరించి, ధర్మం చేయకపోయినా ఆర్తులను కసర వద్దన్నారు. సాక్షాత్తు శ్రీ మహావిష్ణువు అయినా తానిచ్చిన మాటను తప్పనేసేగాని, శ్రీ సాయిబాబా తప్పనేతప్పరని, వారి అనుభవాలను వివరించారు. మానవుడు ధర్మము ఐద్యుక్తై వుంటాడని, భగవంతుడు కూడా ధర్మంలో ఐక్యం కలుగజేసునని చెప్పారు.

కాని శ్రీ సాయిబాబావారు భక్తుడు కర్మను అనుభవిస్తూ వున్నా, తనను నమ్మి ప్రార్థించిన భక్తుడు ఏ జన్మలోనైనా పుణ్యం చేసివుంటే, ఆ పుణ్యఫలాన్ని యీ జన్మ కర్మను విచ్ఛిన్నంచేసేందుకు వినియోగిస్తారు.

స్త్రీలు సద్భావించి, భక్తి, పాతివ్రత్యము శక్తి వలననే సావిత్రి సాధించగల్గిందని, నేటి యువతరమును పుణ్య పురుషులుగా తీర్చిదిద్దే బాధ్యత గృహిణులపై ఆధారపడివున్నదని, ధర్మభావాలతో సంచరించాలని, నేటి పిల్లలను, జాతి అమూల్య రత్నాలుగా అలంకరింపజేయుమని కోరుతూ, తల్లులు బిడ్డలకు అతి చిత్రములైన భగవంతుని, లీలలను, శ్రీ సాయిబాబా, రామ, కృష్ణ, చరిత్రలను వివరిస్తూ పిల్లల గొప్ప స్థితికి కారణభూతులు కమ్మని కోరుతూ, కష్టపడుటకే మానవుడు జన్మించాడని, కష్టసుఖములు మానవునికెప్పుడూ వుంటాయని, అనుష్ఠాన, జప, తపములతో సమయమును గడిపి, మానవుడు మనస్సాక్షియై మనస్ఫూర్తిగా, త్రికరణ శుద్ధిగా, దైవాన్ని నమ్మి జీవించాలని, సృష్టియందలి ప్రతి జీవియందు నేను జీవించు చున్నాను అని సాయిబాబా చెప్పారని ఆయన అన్నారు.

శ్రీవారి ప్రబోధమును గూడూరు పౌరులు దివ్యఅనుభూతితో భక్తిపరవశులై ఆలకించారు. శ్రీ షిర్డీ సాయిబాబా తన అనంత లీలా విభూతులలో ఒక్క మహాశక్తిని వీరికి అనుగ్రహించి, శ్రీ బాబా సహాయులను వీరి ద్వారా లోక కళ్యాణార్థముకొరకు వినియోగిస్తున్నారు.

గూడూరు ఆంధ్ర మహిళా మండలి జయలక్ష్మి ఓపెన్ ఎయిర్ థియేటర్ లో, నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఒబయ్య అధ్యక్షతన ప్రముఖులైన ఏర్పాట్లుతో జరిగిన ఆధ్యాత్మిక మహాసభ ప్రారంభంలో లయన్స్, రోటరీ, దివ్యజీవన సంఘాల తరపున డాక్టర్లు సి. ఆర్. రెడ్డి, శ్రీ. యస్. రెడ్డి, సి. వి. కృష్ణయ్యలు స్వామివారిని పూలమాలలతో సత్కరించారు.

అంతకు పూర్వం స్వామి కేశవయ్యాజీ మహిళా మండలి భవనంలోకి ప్రవేశించగానే మహిళా మండలి కార్యకర్తలు శ్రీమతులు చెశెట్టి కృష్ణవేణమ్మ, సి. వనజాక్షమ్మ, యస్. గంగాభవానమ్మ, పి. యస్. లక్ష్మీనరసమ్మ ప్రభృతులు వేదమంత్రాలు నాదస్వరంతో స్వాగత సత్కారాలు అందజేశారు. వేదికను ఆసీనులైన మహిళాలంకారా దేవివలె పొందారు.

దివ్య జీవన సంఘాధ్యక్షులు శ్రీ సి. వి. కృష్ణయ్య, కార్యదర్శి శ్రీ పి. హెచ్. వి. శేషయ్య స్వామివారికి స్వాగతం పలుకుతూ వారి మహిమలను వివరించి అపరసాయి అవతార విశేషాలను వివరించారు.

కార్యదర్శి శ్రీ చదలవాడ వెంకటశేషయ్య గారు స్వామివారికి స్వాగతకుసుమాంజలి చదివి సమర్పించారు.

మహాసభాధ్యక్షులు నెల్లూరు జిల్లా కలెక్టరు శ్రీ కె. ఒబయ్య అధ్యక్షోపన్యాసం చేస్తూ, ఆధ్యాత్మిక చింతను భగవద్భక్తి నేడు సన్నగిల్లుతున్నదని పుణ్యపురుషులు, మహాయోగులు జన్మించిన యీ పవిత్ర భారత భూమిలో ఆధ్యాత్మిక చింతన సన్నగిల్లుట చాలా విచారించ తగిన విషయమన్నారు. ఇట్టి తరుణంలో యీ మహనీయుని దివ్యప్రభావము మనం పొందటం అపూర్వ విషయమన్నారు. నీతిమార్గాలను వల్లించుటకంటె వాటిని నిత్యజీవితంలో అనుసరించి సంఘ శ్రేయస్సుకై పాటు పడుట కనీసధర్మమన్నారు.

శ్రీమతి చెశెట్టి వనజాక్షమ్మ స్వామికేశవయ్యాజీకి సన్మానంచేసి నూతన వస్త్రములను బహూకరించారు.

శ్రీ రామరక్ష పున్నారావుచే దేశమునందు నలుదిశలా ప్రచారం గావింపబడుచున్న "శ్రీరామరక్ష సర్వజగద్రక్ష" అను దివ్యనామ ఫలకములను స్వామివారు స్వయంగా జిల్లా కలెక్టరు, సబ్ కలెక్టరు, తదితర పుర ప్రముఖులకు విభూది ప్రసాదముతో అందజేశారు.

డాక్టర్ సి. ఆర్. రెడ్డి వందన సమర్పణ చేశారు. (మ. వి.)

మార్చి 31 న 'తెలంగాణా దినం'

వరంగల్, మార్చి 21 తెలంగాణా ఎన్.జి.ఓ.ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఎన్. జగన్మోహనరావు, ప్రత్యేక తెలంగాణా రాష్ట్రం ఏర్పాటు పట్ల తమ విశ్వాసాన్ని పునరుద్ఘాటిస్తూ మార్చి 31వ తేదీన తెలంగాణా దినం జరపాలని ఎన్. జి. ఓ.ల అన్ని యూనిట్లకు, బ్రాంచిలకు విజ్ఞప్తిచేస్తూ ఒక ప్రకటన చేశారు.

60,000 మంది యూనియన్ ప్రాథమిక సభ్యులు ఐక్యతా విధానానికి కట్టుబడి వుండాలని కోరారు. తమ సమస్యలు ప్రత్యేక తెలంగాణాలో మాత్రమే తీరగలవని వేర్పాటు పట్ల తమ వైఖరిని మరోసారి పునరుద్ఘాటిస్తున్నామని ఆయన అన్నారు.

నిజము! ఉచితము!

తెల్లపచ్చలు

అన్నికాల మచ్చలను, నిరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అంబరు రోజులలో నూన్నును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయుండి.

PREM TRADING CO. (S.N.), P.O. Katri Sarai (GAYA).

బంగారు నగల విషయంలో మా పేరు మీకు శ్రీరామరక్ష

వికంసి జ్యూయలర్స్ 1893 నుండి

112, నేతాజీ రోడ్డు, మద్రాసు-1 ఫోన్: 31406

రిజిస్ట్రేషను ప్రకటనలు

వీలునామా విచారణ నోటీసు

కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెదమద్దాలి గ్రామ కాపురస్తురాలు తుమ్మలపల్లి సత్యనారాయణగారి భార్య లక్ష్మీనరసమ్మ కృష్ణా జిల్లా గుడివాడ తాలూకా పెదమద్దాలి గ్రామంలో కాపురం ఉండి ది. 14.2.74 వ తేదీన ఒక వీలునామా వ్రాసి ది. 16—2—1974న మరణించినారని తెలుపుచూ వారి భర్తగారైన తుమ్మలపల్లి సత్యనారాయణగారు ది. 16—3—1974న సదరు వీలునామాను విచారణ జరిపించి రిజిష్టరు చేయవలసిందిగా ఈ ఆఫీసులో దాఖలు చేసినారు. సదరు వీలునామాలో వారి తాలూకు పెదమద్దాలి గ్రామంలోని ఆస్తి ఆమె భర్త, ... కుమార్తె ... (2 వ కుమార్తె) ... వ్రాయబడి యున్నది గాన సదరు వీలునామా వ్రాయబడిన విషయమై ఆక్షేపణలున్న వారు ఈ తేదీనుండి 30 దినములలోగా ఈ ఆఫీసుకు వచ్చి తమ ఆక్షేపణలను తెలియజేసుకొనవచ్చును.

కె. జీవరత్నం,
సబ్ రిజిస్ట్రారు ఆఫీసు సబ్ రిజిస్ట్రారు.
పామర్రు, 16.3.1974.

కల్తీ నేరస్తునకు నడివీధి శిక్ష

జైపూర్, మార్చి 21: కల్తీ నేరానికి పాల్పడిన రాజస్థాన్ వర్తకు డొకరిని చేతులకు బేడీలు వేసి, జోధ్‌పూర్ వీధులలో ఊరేగిస్తూ తీసుకు వెళ్ళారు. కల్తీ నివారణకి రాజస్థాన్ ప్రభుత్వం తీసుకుంటున్న తీవ్ర చర్యలలో ఇది ఒకటి అని ముఖ్యమంత్రి శ్రీ హరిదేవ్ జోషి నేడు అసెంబ్లీలో తెలిపారు.

కర్నూలు మెడికల్ కాలేజి విద్యార్థుల నిరవధిక సమ్మె

కర్నూలు, మార్చి 21: జూనియర్ డాక్టర్ల సమ్మెను బలపరుస్తూ, నేటినుంచి నిరవధిక సమ్మె చేయడానికి కర్నూలు మెడికల్ కాలేజి విద్యార్థులు సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు. జూనియర్ డాక్టర్ల సమస్యను వెంటనే పరిష్కరించవలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

దక్షిణ రైల్వే — గుంతకల్ డివిజన్

Tender Notice No. G/TP.68/P-74-76. of 15-3-74

1—5—74 నుంచి 30—4—76 వరకు పాకాల లోకో షెడ్ వద్ద ఫ్యూయల్ హేండ్లింగ్‌కు సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

పని వివరము.	సుమారుగా ప్రతిరోజు హేండ్లింగ్ చేసే పరిమితి (టన్నులు)	సుమారుగా కాంట్రాక్టు సొలు పని విలువ రు.	నిర్ణయించబడిన ఎర్నెస్టుమనీ రు.
1. బొగ్గు/కోకను బొగ్గుమసి వాగన్లనుంచి అన్‌లోడింగ్ చేసి తీసుకుపోయి కుప్పగా పెట్టుట.	765		
2. ఇంజన్ టెండర్లతో బొగ్గు/మసి — (సిండర్స్) వస్తువులు మోసుకుపోయి లోడింగ్ చేయుట. (హెడ్‌లోడింగ్)			
3. బొగ్గు/మసి నేలనుంచి వేగన్లలోనికి లోడింగ్ చేయుట.	772	36,000—	1800—

టెండరు ఫారములు జారీచేయుటకు తుది తేదీ 15—4—74
ఎర్నెస్టుమనీ చెల్లించుటకు తుది తేదీ 15—4—74
టెండర్లు స్వీకరించడానికి తుదితేదీ 16—4—74 మధ్యాహ్నం 3.00గం.
టెండర్లు తెరచు తేదీ, టైము. 16.4.74 సాయంత్రం 4.00 గం.

ఎర్నెస్టుమనీ డివిజనల్ కాషియర్ (పే) గుంతకల్‌కు చెల్లించవలెను.

టెండరు ఫారాలు (ట్రాన్స్‌ఫరుకు వీలులేదు) రు. 5 — (ఐదు రూపాయలు మాత్రం) (వాపసుయివ్వబడదు) డివిజనల్ కాషియర్ (పే) గుంతకల్‌కు చెల్లించి తీసుకున్న రసీదు చూపి డివిజనల్ సూపరింటెండెంట్ (మెకానికల్) గుంతకల్ వారి ఆఫీసునుంచి స్వయంగా పొందవచ్చును. పోస్టుద్వారా పొందగోరువారు టెండరుడాక్యుమెంట్లు రిజిస్టర్డు పోస్టుద్వారా మాత్రమే పంపబడగలవు కనుక రిజిస్ట్రేషన్ చార్జీల క్రింద అదనంగా రు. 2 — చెల్లించవలెను.

గుంతకల్,
15—3—74. డివిజనల్ సూపరింటెండెంటు

సెంట్రల్ పి. డబ్ల్యు డి — టెండరు

ఈ క్రింది పనులకు పి.డబ్ల్యు.డి.కి చెందిన అర్హతగల అప్రూవుడు కంట్రాక్టర్లనుంచి, ఎం.ఇ.ఎస్. మరియు రైల్వేలకు చెందిన తగు జాబితాలోని వారి నుంచి భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్, సెంట్రల్ డివిజన్ నెం.11, సెంట్రల్ పి.డబ్ల్యు.డి. వారిచే సీలువేయబడిన ఐటం రేటు టెండర్లు కోరబడుతున్నవి.

వ.నెం.	పనివివరము	అంచనా వేయబడిన ఖరీదు	ఎర్నెస్టుమనీ
1.	పి.ఆర్.పి.ఎఫ్. గ్రూపు సెంటరు హైదరాబాద్‌కు బిల్డింగ్సు నిర్మాణం, బారక్స్, వాన్ రెసిడెన్షల్ వసతి— రోడ్ల నిర్మాణం (సర్లతారు పూతతో)	రు. 57,529—	రు. 1,438
2.	పి.ఆర్.పి.ఎఫ్.కు హైదరాబాద్ ఎస్.హెచ్. వద్ద నివాస గృహాలు (రెసిడెన్షల్ క్వార్టర్సు) నిర్మాణం. రోడ్ల నిర్మాణం (సర్లతారుపూతతో)	రు. 32,080—	రు. 802

టెండర్లు అదేరోజున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును. ఎర్నెస్టుమనీ స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియాలో చెల్లించి తీసుకొన్న చలాను గాని, రిజర్వు బ్యాంకు ఆఫ్ ఇండియా గ్యారంటీ గలషెడ్యూల్డు బ్యాంకినుంచి డిపాజిట్ ఎట్ కాల్ రిసీట్ గాని తీసుకొని టెండర్లతో పాటు పంపవలెను. షరతులు, టెండరు ఫారాలు ఈ ఆఫీసు నుంచి సాయంత్రం 5—00 గంటల వరకు అన్ని పనిదినాలలో ఒక్కొక్క ఫారానికి రు. 5 — (ఐదు రూపాయలు మాత్రం) (వాపసు యివ్వబడదు) చెల్లించి 30—3—74 వరకు పొందవచ్చును.

పైన చెప్పిన విధంగా ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెయ్యని కంట్రాక్టరుల టెండర్లు తిరస్కరించబడగలవు.



ఈ దివ్యమైనది మీదే

ప్రత్యేకతలన్నింటికి జతగూడే 6 అత్యద్భుతమైన రంగులలో రాజసమైన రీతిలో దివ్యముగా వ్రాసేవి మానసోల్లాసాన్ని కలిగించే మనోహరమైనది విల్సన్ కారొనెట్ పెన్.

Telex: 011-4141 SANGHVI

ADVERTS-WP-119 TEL

THE MOST DEPENDABLE NAME IN WRITING

లోకసత్తా చదవండి

అనన్య సామాన్యమైన ప్రచారంకల మరాఠీ దిన పత్రిక

అది భారతదేశంలోని పెద్దదైన మరియు అత్యుత్తమమైన ఉపకరణములతో కూడిన ఫ్యాక్టరీలో తయారు చేయబడింది. అందుకే అది మీరు నూటికి నూరు పాళ్ళు నమ్మదగిన నాణ్యత గలది. అది నీటి పంపులు, చెరకు క్రషర్లు, కాంక్రీట్ మిక్సర్లు, జెనరేటింగ్ సెట్లు మొదలైన వాటికి ఎంతో అనువైనది. అది కొనడం వల్ల మీకనేక లాభాలు... అది మీ అభివృద్ధికి మహోత్కృష్టమైన మార్గం కావచ్చు.

విశేష లక్షణాలు:
- అత్యంత దృఢమైనది, మన్నిక గలది.
- ఫ్యూయల్ ఖర్చు తక్కువ.
- సంరక్షణ, రిపేర్ల ఖర్చులు తక్కువ.
- ఒక సంవత్సరం గ్యారంటీ.
- కొనేముందు మరియు అమ్మకము తరువాత సర్వీస్.



రీజనల్ ఆఫీసులు: కిర్లోస్కర్ (బ్రదర్స్) లిమిటెడ్, ... రోడ్, మద్రాస్—600002.
కిర్లోస్కర్ (బ్రదర్స్) లిమిటెడ్, 23, శ్రీ నరసింహరాజరోడ్, బెంగుళూరు—560002.
ప్రాతినిధ్యం లేని జిల్లాలకు జిల్లా వారి డీలర్లు కావలయును. సంప్రదించండి.
మెస్సర్స్ కిర్లోస్కర్ (బ్రదర్స్) లిమిటెడ్, 338, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్—500003.

నేడే విడుదల! ఈ దిగువ కేంద్రములలో

రాజమండ్రి - కృష్ణా | నెల్లూరు - వినాయక
అమలాపురం - కమలేశ్వర | భీమవరం - స్వామిజీ

మాయి మిత్రులు

కృష్ణా, శోభన్‌బాబు కలిసి నటించిన గొప్ప ఎక్స్‌ప్రెస్ క్రైమ్ చిత్రం.

ఫోన్ నం. 77170, 77180 — అప్సర ఫిలింస్ రిలీజ.

నెల్లూరు జిల్లా రిలీజ — అప్సర పిక్చర్స్ — బృందావనం, నెల్లూరు.

నర్సరావుపేట ప్రాంతములోని డయాబిటిస్ (చక్కెర వ్యాధి) రోగులకు మహదవకాశం - అన్నం, పంచదార నిషేధంలేదు

హైదరాబాద్ వాస్తవ్యులు, శ్రీ ఎస్. ఎం. క్వాద్రి, మార్చి 23 ఉ 9 గం నుండి 25 సా 7 గం వరకు నర్సరావుపేట, శ్రీనివాస లాడ్జి (అరండల్‌పేట) లో మకాం చేస్తారు. చక్కెరవ్యాధి నయంచేయుటలో వారి వంశపారంపర్య పద్ధతిని మహత్తర విధానముతో రోగగ్రస్తులు నూతన జీవితము పొందండి. నర్సరావుపేట తరువాత ఈ దిగువ ప్రాంతములలో మకాం చేస్తారు. సత్తెనపల్లి మార్చి 26 నుండి 28 వరకు ఎవ్వార్లు భవన, కాకెటవర్ వద్ద. తెనాలి మార్చి 29 నుండి 31 వరకు రత్నంలాడ్జి, శ్రీ వేణుగోపాలస్వామి గుడివీధి. ఆదివారంలో సహా సంప్రదించు వేళలు ఉ 9 నుండి మ 1, సా 4 నుండి 7 గం వరకు. ఎం. ఎస్. పాషా, మేనేజరు, హెచ్. ఒ., యూకుట్‌పురా, హైదరాబాద్—500023.

olympic ఒలింపిక్ స్టీల్ ఫర్నిచర్

గృహములు, ఆఫీసులు మరియు పరిశ్రమలకు



ఆల్‌స్టీల్ సేల్స్ ఆఫీసు: బొంబే మ్యునిసిపల్ స్ట్రీట్, 534, సర్దార్ పటేల్ రోడ్, బొంబాయి 400 007, ఫోన్: 382721/382724. ప్రధాన కార్యాలయము, 'సీత' 90 మెరైన్ డ్రైవ్, బొంబాయి 400 002. ఫోన్: 29/881. షోరూమ్ 'సీత', రామాభాయ్ రోడ్, గామ్‌దేవి, బొంబాయి 400 007 ఫోన్ - 381237. వర్క్స్: కాశి మీరా రోడ్, భయాందర్, బొంబాయి, జిల్లా థానా. ఫోన్: 662016/662951. TL.

అధీకారంపొందిన డీలర్లు:

★ విజయవాడ—2 సూర్యవంశీ సేల్స్ అండ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏలూరు రోడ్ ఫోన్ 72571, ★ విశాఖపట్నం—2 మన్‌మోహన్ సేల్స్ అండ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ జగదాంబా బిల్డింగ్స్, సూర్యాబాగ్, ఫోన్ 4663, ★ కాకినాడ లక్ష్మి ఏజన్సీస్, రాజా రామమోహన్ రాయ్ రోడ్, ఫోన్ 594, ★ కర్నూలు. ఆల్‌స్టీల్ కార్పొరేషన్, 25, శ్రీనివాస క్లాత్ మార్కెట్, ఫోన్ 750, ★ నెల్లూరు సుభాష్ ఏజన్సీస్, సి—ఏ సి బిల్డింగ్స్, ట్రంక్ రోడ్ ఫోన్ 449, ★ బొబ్బిలి లోహార్సి ఏజన్సీస్, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా, ఫోన్. 80,

ప్రాతినిధ్యంలేని ఏరియాలలో డీలర్‌షిప్ దరఖాస్తులు కోరబడుచున్నవి.



సిటీ క్లబ్ టెన్నిస్‌లో కృష్ణన్ గెలుపు

విజయనగరం, మార్చి 22: స్థానిక సిటీ టెన్నిస్ క్లబ్ వారిచే నిర్వహించబడిన ఓపెన్ టెన్నిస్ టోర్నమెంటులో భారత మేటి రామనాథ కృష్ణన్, సింగిల్స్ ఫైనలులో, జయదీప్‌ముఖర్జీని 6—2, 6—0తో సునాయాసంగా ఓడించాడు.

సీనియర్ డబుల్సులో లాల్, ముఖర్జీ కలిసి కృష్ణన్, అక్తర్ అలీని 6—4, 6—4తో ఓడించారు.

జూనియర్స్ ఫైనలులో, విందీప్ ముఖర్జీ రాజేష్ జ్ఞానిని 6—8—6, 6—3తో ఓడించారు.

జిల్లా కలెక్టర్ శ్రీ జయభారత రెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో, వారి శ్రీమతి అరుణాదేవి బహుమతీ ప్రదానం చేశారు.

జాతీయ హాకీ చాంపియన్ షిప్స్

పూనా, మార్చి 22 ఇక్కడజరుగుతున్న హాకీ జాతీయ చాంపియన్ షిప్సులో, రైల్వేస్, పూర్వ వాగా, సర్వీసెస్ (హాట్ల్డర్సు), రైల్వేస్, పంజాబు, తమిళనాడు, బొంబాయి భోపాల్, యు పి. కర్ణాటకక్వార్టరు ఫైనలుకు చేరారు.

ఈ సంవత్సరం పోటీలలో బెంగాల్ విశ్వవిజేత చెప్ప తగ్గది లోకాక్ కుమార్ యు పి జట్టులో గోవింద తమిళనాడు జట్టులో ఆడుతున్నారు.

నేటి సాయంత్రం, సర్వీసెస్ బొంబాయితో, రైల్వేస్ ఉత్తరప్రదేశ్‌తో క్వార్టరు ఫైనలులో ఆడతారు.

నాల్గవ క్రికెట్ టెస్టుకు ఇంగండ్ జట్టు

జార్జిటవున్, మార్చి 22: వెస్టిండీస్ ఇంగ్లండ్, వెస్టిండీసు మధ్య ప్రారంభమగు నాల్గవ క్రికెట్ టెస్టుకు ఇంగ్లండ్ ఈ క్రింది జట్టును ఎన్నిక చేసింది.

'డెన్నెస్ (కెప్టెన్), ఎ. యస్. ట్, ఎమిస్, హేయెస్, ఫ్లెచర్, గ్రెగ్, నాట్, బర్కెన్‌షా, పోల్కు, ఆర్నాల్డు, అండర్‌ఉడ్, హెండ్రిక్ ఫైవారిలో బహుశ, హెండ్రిక్ 12వ ఆటగాడుగా వుంచబడే సూచన కలదు.

ఈ టెస్టులో వెస్టిండీసు జట్టులో తాను ఆడతానని గారిసోబర్సు తెలియ చేశాడు. 30వ తేదీ ప్రారంభమయ్యే 5వ టెస్టులో ఆడటలేదని, ఈ లోపల తను విశ్రాంతి కావలయునని ఆయన వివరించాడు.

4వ వారం HOUSE FULL
రాజమండ్రి ఊర్వశి A/c

యాదోం కీ బారాత్ ఈస్ట్‌మన్ కలర్

2వ వారం
ఏలూరు వేదరాజ్
కడప శ్రీనివాస్

రేడియో

శక 1815 చైత్ర 3
ఆదివారం మార్చి 24

హైదరాబాద్—ఎ 485 4 మీ

ఉదయం 4—30 వందే మాతరంకుంకల సుంట షేక్‌లాల్ సాహెబ్ నాదస్వరం, 6—04 కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వార్తలు, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 అమరవాణి, 7—20 సంగీతము, 7—40 ప్రాం. వా, 7.45 చిత్రసీమ, 8—20 ఉగాది పద్యాలు, 8.20 బి ఎన్ బాలసుబ్రహ్మణ్యం వారెల్ల కేంద్రం ఏయమైన్, వీణ, ఎన్ లక్ష్మీనారాయణ మృదంగం, 9—0 "కొత్తసంవత్సరము మేలు చేకూర్పుగాక" ఉపన్యాసం. డా దివాకర్ల వెంకటావధాని మధ్యాహ్నము 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 రంగవల్లి, 2—10 బాలవినోదం, 3—05 ఉగాది కదంబ కార్యక్రమము. సాయంత్రం: 5—30 బిస్మిల్లాఖాన్, బృందం: షెహనాయ్, 6—05 ప్రాం. వా., 6—25 స్థానిక ప్రకటనలు, 6—30 గ్రామసీమలు, 7—50 చిత్రసీమ, 8—00 ప్రత్యేకము ఉగాది సంగీతం: పి. విశ్వనాథం, 8—45 భ్రమర విన్యాసం: వార్యవృత్తి రచన: ఈమని శంకరశాస్త్రి, 9—15 లయవిన్యాసం, 9—45 ఎస్. రమణ, ఎస్. ఎస్. శ్రీనివాసన్: వేణువు, 10—15 చిత్రసీమ, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 4—25 వందేమాతరం, శుభోదయం, 4—30 నాదస్వరకచేరి (హైదరాబాద్ నుండి రిలే), 6—00 ప్రసారవిశేషాలు, 6—05 భక్తిరంజని, 6—56 వాద్యబృందం, 7—15 అమరవాణి, 7—30 'చెణుకులు' రేడియో కార్టూన్, 7—40 ప్రాం. వా, 8—20 బొమ్మరిల్లు, 9—00 ఉపన్యాసం (హైదరాబాద్ నుండి రిలే), మధ్యాహ్నం 11—45 కల్పన, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి, 1—30 రంగవల్లి, 2—10 ద్వారం నారాయణరావు అప్పవరపు రామస్వామి: వయొలిన్, దండమూడి రామమోహనరావు: మృదంగం, 3—05 ఉగాది కదంబం ఉగాది స్వరమేళ, బృందగానం, హాస్యనాటిక. సాయంత్రం 5—30 హైదరాబాద్ రిలే, 6—05 ప్రాం. వా., 6—15 స్థానిక ప్రకటనలు, 7—15 ఎంటసీసులు, 4—45 యువవాణి, 8—30 సరసవినోదిని సమస్యా పూరణం, 9—30 జానపదగేయాలు, 9—45 శిరాముఖసంకథాకాలక్షేపం, 10—45 ప్రసారసమాప్తి.

మద్రాసు—ఎ 416.7 మీ

ఉదయం: 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—35 సంగీతామృతం, 7—2 మెల్లక్షే, 7—45 టి. వి. సమష్టిహారం, పి. సేతురాసుబ్రహ్మణ్య యువిన్ కోయంబత్తూర్ ఎస్. రామస్వామి: మృదంగం, ఆర్. ఎస్. కృష్ణమూర్తి: మహారాఘవుమ్, 9—30 పి. రామన్, 10—04 ఎస్. స్వై. లక్ష్మి, మధ్యాహ్నం: 12—50 సంగీత మంజరి శీర్కాళి గోవిందరాజన్, సాయంత్రము 5—04 సీలా కృష్ణమూర్తి, 6—05 గానం, 8—04 సీలా కృష్ణమూర్తి, 8.30 తాళవాద్య కచేరి, 9—15 డి. కె. పట్టమ్మాళ్, 10—30 హిందుస్తానీ సంగీతం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 213 మీ

ఉదయం: 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 ఆ. వా., 7—45 వాసంతిక: ఉగాది గీతావళి, 8—20 ఆటవిడుపు 9.20 ఉగాది కవి సమ్మేళనం, మధ్యాహ్నం: 12.30 ఆ. వా., 1—30 విద్యాలయాలపబ్లిక్‌వారి చేపట్టిన సమస్యలు, 2—30 పరిణామం, సాయంత్రము: 4—10 బాలల సమితి, 6—30 పి. రామన్, 7—04 కార్యక్రమ వివరణ, 4—05 ఆ. వా., 11—00 ప్రసార సమాప్తి.

దోమలు జీవితాన్ని దుర్భరం చేస్తాయి

మీకు కావాలి ఓడోమాస్



లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది ● పసిపాపలకు కూడా నిరపాయకరమైనది

బల్సారా BALSARA

CHAITRA BLS 45 TEL

జిఇసి ఆస్రామ్

ఉజ్జ్వలమైన కాంతినిచ్చే అత్యుత్తమమైన ట్యూబ్ లైట్లు, బల్బులు

✻ వాటి దీర్ఘాతి దీర్ఘ జీవితంలో ఏ ఇబ్బంది పెట్టక పనిచేస్తాయి—మార్పులు గల వోల్టేజి పరిస్థితులలో గూడా.

✻ అవి గరిష్టమైన వెలుగునిస్తాయి—అత్యంత దీర్ఘకాలం.

మీరు చవుక ట్యూబ్‌లైట్లు, బల్బులు కొనేముందు బాగా ఆలోచించండి. వాటిలో మీకు ప్రప్రథమంగా కంటికి కనుపించని లోపాలు ఉండవచ్చును గుర్తుంచుకోండి. జిఇసి ఆస్రామ్ ట్యూబ్‌లైట్లు మరియు బల్బులు అత్యుత్తమమని గుర్తింపబడిన ఫ్యాక్టరీ నుంచి వస్తున్నాయి.

జిఇసి ఆస్రామ్ ట్యూబ్‌లైట్లకు అంత ప్రత్యేకత ఏమిటి?

1. గ్లాసు ట్యూబింగ్‌కు వేయబడిన ఫ్లోరసెంట్ పౌడరు సరియైన రంగుతో వెలుగును ఇచ్చుటను ధృవపరుస్తుంది. మూలమైన ఈ పౌడరు తయారీలోన మరియు దాని వాడకంపట్ల గల నాణ్యత అదుపులో అంతర్జాతీయ ప్రఖ్యాతి చెందినది.

2. ఆస్రామ్ ట్యూబ్‌లోగల గ్యాస్ స్పెక్ట్రోస్కోప్ దృష్ట్యా స్వచ్ఛమైనది. దాని నింపబడు ప్రెషర్, వెలుగు మరియు దీర్ఘకాలపు పనితనాల మధ్య పరిపూర్ణమైన సంతులితత్వం పొందు నిమిత్తం విశిష్టంగా అదుపు చేయబడింది.

3. జి.ఇ.సి. ఆస్రామ్ కేథోడ్‌లు కూడా దీర్ఘ జీవితానికి గాను డిజైను చేయబడినవి. జి.ఇ.సి. తయారీ ప్రక్రియ కేథోడ్‌లకు ప్రత్యేకంగా సూత్రీకరించబడిన కిరణ ప్రసారకం సక్రమ మొత్తంలో పూయుట ద్వారా ధృవపరుపబడుతుంది.

జిఇసి ఆస్రామ్ బల్బుల ప్రత్యేకత ఏమిటి!

1. జి.ఇ.సి. ఆస్రామ్ గ్లాస్ షెల్ అతి తక్కువ వెలుగును ఆకట్టుకొనునట్లు డిజైను చేయబడింది—మీకు అతి ఎక్కువ వెలుగును ఇచ్చునట్లుగా, ఎంతో స్వచ్ఛంగా, ఎంతో దృగ్గోచరంగా అది ప్రతి వెలుగు రేఖను ప్రసరింపచేస్తుంది.

2. ఆస్రామ్ బల్బులోగల గ్యాస్ నాణ్యత కోసం విశ్లేషించిగా అదుపు చేయబడింది. సక్రమమైన తయారీ మరియు సక్రమమైన ప్రెషర్ నింపుడు వలన గరిష్ఠ జీవితం మరియు వెలుగు లభించగలవు.

3. జిఇసి ఆస్రామ్ ఫిలమెంట్ వలనే వెలుగులో అత్యంత తేడా కలుగుతుంది. అది అతి చక్కని టంగ్‌స్టన్ తీగె చేత తయారుచేయబడింది. తీగె సక్రమంగా చుట్టబడి ఆస్రామ్ బల్బులో నెలకొల్పబడింది. ఫలితం? అతి దీర్ఘకాలపు మనుగడ.



జిఇసి ఆస్రామ్ ట్యూబ్‌లైట్లు, బల్బులు సరియైన ధరలో సరియైన లైట్లు

లింటాస్-GEC.OTL.14-208 TL IR.

Printed and Published by S. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Publishers at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు

సంపుటి : 39 సంచిక : 81 విజయవాడ 24-3-1974 ఆదివారం 22 పేజీలు 25 పైసలు


నాణ్యతకు, మన్నికకు
JANCHE WICK STOVE
తయారు చేయువారు: JANCHE INDUSTRIES, MADURAI
వివరములకు: ట్రేడ్ ప్రమోటింగ్ కార్పొరేషన్, విజయవాడ—10.

డా. పి. వి. కె. రావ్, బి. ఎ.
వైద్యాచార్య— సెక్సుస్పెషలిస్టు. దురభ్యాసములవలన కలిగిన నరముల బలహీనత, నపుంసకత్వము, శీఘ్రస్ఖలనము, సుఖవ్యాధులకు, వరాప పీక వ్యాధులకు శాస్త్రీయ చికిత్స. విద్యుచ్ఛక్తితో చికిత్స. పోస్టు ద్వారా చికిత్స కలదు.
రాఘవ్ క్లినిక్
టి. వి. రోడ్ — తెనాలి

ఉభయదేశాల ప్రయోజనాలదృష్ట్యా ఇండో-పాక్ సమస్యల సత్వర పరిష్కారం

శ్రీ స్వర్ణసింగ్ పునరుద్ఘాటన: త్రైపాక్షిక సమావేశంలో యుద్ధఖైదీల వ్యవహారాన్ని తక్కినఅంశాలతో జోడించే ప్రసక్తిలేదని స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 23: ఇండియా, పాకిస్తాన్ల ప్రయోజనాల దృష్ట్యా, రెండు దేశాల మధ్య సత్సంబంధాలు నెలకొనడానికి అవరోధంగా వున్న అన్ని సమస్యలను శీఘ్రంగా పరిష్కరించుకొనడం అత్యంతావశ్యకమన్న ఇండియా దృఢవిశ్వాసాన్ని విదేశాంగ మంత్రి శ్రీ స్వరణ్‌సింగ్ నేడు పునరుద్ఘాటించారు.

ఈ లక్ష్య సాధనకు ఇండియా తన కృషిని కొనసాగించ గలదని ఆయన అన్నారు.

ఆల్జీర్స్‌లో అలీన దేశాల మహాసభకు హాజరైన పిమ్మట నేటి ఉదయం ఇక్కడకు తిరిగి వచ్చినవెంటనే శ్రీస్వర్ణసింగ్ పత్రికల వారితో మాట్లాడుతూ పై విధంగా అన్నారు.

ఏప్రిల్ ఐదవ తేదీన ఇక్కడ జరగనున్న త్రైపాక్షిక సమావేశంలో 195 మంది యుద్ధ ఖైదీల సమస్యను, ఇతర సమస్యలతో జోడించాలని ఇండియా అభిలషిస్తున్నట్లు పాకిస్తాన్ చేసిన ఆరోపణను శ్రీ స్వర్ణసింగ్ ఖండించారు.

ఇండియా పై ఇలాంటి సందేహాలను వ్యక్తం చేస్తూ ఈమేరకు పాకిస్తాన్ విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చేసిన ప్రకటనను పత్రికల వారు శ్రీ స్వర్ణసింగ్ దృష్టికి తెచ్చారు.

"పాకిస్తాన్ విదేశాంగ మంత్రి త్వరలో ఢిల్లీని సందర్శించి నప్పుడు, ఈ అంశాలను ద్వైపాక్షికంగా చర్చించడానికి పాకిస్తాన్ ప్రతినిధివర్గం సుముఖ్యం చూపే పక్షంలో తర్వాత కొన్ని సమావేశాలను ఏర్పాటుచేసి, వాటిలో మనం వాటిని చర్చించ వచ్చును అని శ్రీ స్వర్ణసింగ్ సమాధానమిచ్చారు.

"అన్ని సమస్యలను ద్వైపాక్షికంగా పరిష్కరించుకోవడానికి ఇండియా, పాకిస్తాన్ లుఅంగీకరించాయని, అందువల్లఒప్పందంలో ఈ భాగం ఈ సమావేశంలో అమలు జరిగినా లేదా తర్వాత సమావేశంలో అమలు జరిగినా పెద్ద తేడా ఏమీ వుండదు అని ఆయన అన్నారు.

ఇండియా, పాకిస్తాన్, బాంగ్లాదేశ్ల త్రైపాక్షిక సమావేశాన్ని, ఇండో — పాకిస్తాన్ ద్వైపాక్షిక సమస్యల గురించి చర్చించడానికి ఇండియా వినియోగించబోదని శ్రీ స్వర్ణసింగ్ తిరిగి స్పష్టం చేశారు.

సిమ్లా ఒప్పందం ప్రకారం తమ మధ్య గల అన్ని సమస్యలను ద్వైపాక్షిక చర్చలలో పరిష్కరించుకొనడానికి రెండు దేశాలు అంగీకరించాయన్న విషయాన్ని ఈసందర్భంగా ఆయన ఉదాహరించారు.

ఆల్జీర్స్ సమావేశంవివరాలు

ఆల్జీర్స్ సమావేశంలో చర్చకు వచ్చి ముఖ్యాంశాలు గురించి శ్రీ స్వరణ్‌సింగ్ వివరించారు. పాకిస్తాన్‌తో చర్చల అవకాశం గురించి, పశ్చిమాసియాలో పరిస్థితి గురించి కూడా ఆయన మాట్లాడారు.

తమ విదేశ పర్యటన సమయంలో అల్జీర్స్ ప్రెసిడెంట్ బౌమెదియెన్‌ను, ఈజిప్టు ప్రెసిడెంట్ సాదత్‌ను శ్రీ స్వర్ణసింగ్ కలుసుకొన్నారు.

"గోలాన్ కనుమ ప్రాంతంలో శతతలో యుద్ధ రంగంనుంచి వెంటనే ఉభయపక్షాల సేనలు వైదొలగాలన్న అభిప్రాయాన్ని ఆయన వ్యక్తం చేశారు.

ఆల్జీర్స్‌లో జరిగిన 17 అలీనదేశాల సంప్రదింపు సమావేశం గురించి శ్రీ స్వర్ణసింగ్ ప్రస్తావించి, పారిశ్రామిక వనరులు గల దేశాలు, తమ వనరులను స్వప్రయోజనం కోసం వినియోగించుకొనే అధికారాన్ని అందరూ సమర్థించారని, అయితే వర్ధమాన దేశాలు ఎదుర్కొంటున్న చిక్కులను కూడా పరిగణనలోనికి తీసుకోవాలన్న అభిప్రాయాన్ని వ్యక్తంచేయడం జరిగిందని అన్నారు.

వర్ధమాన దేశాలలో పేదదేశాలు ఎదుర్కొంటున్న చిక్కుల గురించి ఆయిల్ ఎగుమతి చేసే దేశాలు అవగాహన చేసుకొన్నాయని, సమితి జనరల్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశంలో హేతుబద్ధమైన వైఖరిని వహించాలని తాను విజ్ఞప్తి చేయడం జరిగిందని శ్రీ స్వర్ణసింగ్ చెప్పారు.

"అక్కడ సూత్రప్రాయంగా మాత్రమే ఒక అభిప్రాయానికి రావచ్చు. కాని తర్వాత కార్యాచరణను నిర్ణయించడానికి ప్రాంతీయ, ద్వైపాక్షిక చర్చలు జరగడం అవసరం అని కూడా ఆయన వివరించారు.

ఆల్జీర్స్ మహాసభ ఏమీ సాధించజాలక పోయినదన్న విమర్శలను శ్రీ స్వర్ణసింగ్ ఖండించారు.

"ఆయిల్ సమస్యను అల్జీర్స్ సభ పరిష్కరిస్తుందని ఆశించడం పొరపాటు. కనీసం అలీన వ్యవస్థకు చెందినఆయిల్ ఎగుమతిచేసేరాజ్యాలు కూడా అల్జీర్స్ సభకు హాజరుకాలేదు' అని ఆయన సమాధానమిచ్చారు.

విద్యార్థులపై తేనెటీగల దాడి

అహమ్మదాబాద్, మార్చి23: శుక్రవారం నాడు ఇక్కడ గుజరాత్ యూనివర్శిటీలో రిజిస్ట్రారులకు, సిండికేట్ హాలుకు, కాంటీన్ ఫర్నిచర్‌కు విద్యార్థులు నిప్పు పెట్టిన సందర్భంలో పోలీసులు వారిని చెదరగొట్టడానికి వందలాది తేనెటీగలు సహాయపడినవి. లేకపోతే పోలీసులకు ఇదిచి సాధ్యమయ్యేదికాదు.

యూనివర్శిటీ ఆవరణలో ఒక చెట్టుపై తేనెపట్టు ఉన్నది. విద్యార్థులు ఫర్నిచర్‌కు, తక్కిన వస్తువులకు నిప్పు పెట్టినప్పుడు పెద్దఎత్తున పొగరావడంతో, తేనెపట్టులో తేనెటీగలన్నీ ఒక్కసారిగా పైకి లేచి విద్యార్థులను కుట్టిపెట్టడం ప్రారంభించాయి.

అప్పుడు విద్యార్థులు తమ ప్రయత్నాన్ని విరమించి పారిపోవలసి వచ్చింది. ఈ అదను చూచుకుని పోలీసులు కూడా వారిని తరిమి వేయగలిగారు.

సూర్యాపేటలో చిట్‌ఫండ్ కంపెనీపై రిజిస్ట్రార్ దాడి

పత్రాలన్నీ స్వాధీనం

సూర్యాపేట, మార్చి 23: ట్రస్ట్ సిటీ ఫైనాన్స్ అండ్ చిట్‌ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ, సూర్యాపేట బ్రాంచిపై చిట్‌ఫండ్ కంపెనీల రిజిస్ట్రారు, పోలీసుల సహాయంతో నిన్న దాడిచేసి, ఈ కంపెనీకి సంబంధించిన అన్ని పత్రాలను స్వాధీనం చేసుకున్నారు.

టాంకర్‌లో నింపిన ఆల్కహాల్ మటుమాయం

దానిస్థానేనీళ్లునింపినసంఘటనపై నిజామాబాద్ కలెక్టర్ దర్యాప్తు: అసెంబ్లీలో ఆర్థికమంత్రి వెల్లడి

హైదరాబాద్, మార్చి 23: నిజామాబాదు సమీపంలో గత నెలలో ఒక టాంకర్ నుంచి ఆల్కహాల్‌ను అపహరించినట్లు చెప్పబడుతున్న సంఘటన విషయమై దర్యాప్తు జరిపి, శాసనసభలోగా ఒక నివేదిక సమర్పించ వలసిందిగా నిజామాబాద్ కలెక్టర్‌ను ఆదేశించినట్లు ఆర్థికమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి నిన్న అసెంబ్లీలో వెల్లడించారు.

శ్రీ ఎమ్. నారాయణరెడ్డి ప్రతిపాదించిన సావధాన తీర్మానానికి సమాధానమిస్తూ ఆయన ఈ విషయాన్ని తెలియజేశారు.

"ఫిబ్రవరి 22వ తేదీన మౌలాలి స్టేషన్ వద్ద సుమారు 10 వేల లీటర్ల రెక్టిఫైడ్ స్పిరిట్ ఆల్కహాల్‌ను ఒక టాంకర్‌లో నింపడం జరిగింది. ఆ టాంకర్ నిర్ణీత రోడ్డుద్వారా బోధన్‌లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీని చేరవలసి వుంది.

అయినా ఫ్యాక్టరీ కార్మికులు ఈ టాంకర్ సీళ్లు పగులగొట్టి వున్నట్లు చూడడంతో, టాంకర్‌ను అన్‌లోడ్ చేయడానికి నిరాకరించారు. టాంకర్‌లోని కొన్ని కంపార్ట్‌మెంట్లలో స్పిరిట్ ఆల్కహాల్‌కు బదులు, నీరు వున్నది. దాచేపల్లి సమీపంలో ఈ టాంకర్‌నుంచి, ఆల్కహాల్‌ను అపహరించి, దాని స్థానే టాంకర్ కంపార్ట్‌మెంటులను నీటితో నింపినట్లు తెలుస్తున్నది.'' అని శ్రీ నారాయణరెడ్డి ఆరోపించారు.

దర్యాప్తులో ప్రమేయమైన నేరస్తులను వదిలివేసి, ఇతరులను సస్పెండ్ చేయడం జరిగిందని శ్రీ నారాయణరెడ్డి ఆరోపించారు.

కమిటీని నియమించ వలసిందిగా శ్రీ వి. శ్రీకృష్ణ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

వెంటనే ముఖ్యమంత్రి సమాధానమిస్తూ ప్రజలు చట్టాన్ని తమ చేతులలోనికి తీసుకొనడాన్ని ప్రభుత్వం అనుమతించబోదని స్పష్టంచేశారు.

రైతులపై లాఠీచార్జీ

నల్గొండజిల్లా హుజూర్‌నగర్‌కు చెందిన కొందరు రైతులపై గత ఫిబ్రవరి 15వ తేదీన 'విచక్షణారహితంగా' లాఠీచార్జీ చేసినట్లు వచ్చిన వార్త సత్యదూరమైనదని శ్రీ వెంగళరావు చెప్పారు.

శ్రీ బి. వెల్లారెడ్డి, మరిఇద్దరుసభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానంగా ముఖ్యమంత్రి పైవిధంగా తెలియజేశారు.

ఎరువులను తీసుకొని వెడుతున్న లారీని అడ్డగించిన కొందరు రైతులను పోలీసులు లాఠీచార్జీచేసి, బ్లాక్ మార్కెట్‌దార్లను రక్షించారని సభ్యులు ఆరోపించారు.

పోలీసుల నివేదికపై ఆధారపడకుండా, ఈ సంఘటనపై దర్యాప్తుకు

'వీర్ సావర్కార్ హిందూసభ': కొత్తపార్టీ అవతరణ

న్యూఢిల్లీ, మార్చి 23: 'అఖిల భారత వీర సావర్కార్ హిందూ సభ' అనే పేరుతో ఒక నూతన రాజకీయపక్షం నేడిక్కడఅవతరించింది.

ఈ కొత్త పార్టీకి శ్రీ జెలానంద్ అధ్యక్షులుగాను, శ్రీ దివాన్ ఖటూరాం ప్రధాన కార్యదర్శిగాను వ్యవహరిస్తారని ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ఈ పార్టీ దేశంలోని, విదేశాలలో ఉన్న, వుంటున్నహిందువుల శ్రేయస్సుకై నిర్విరామంగా కృషిచేస్తుందని, తగు సమయం వచ్చినప్పుడు భారతదేశాన్ని మత ప్రసక్తిలేని ఆర్య రాజ్యంగా అవతరింప చేస్తుందనీ, స్వేచ్ఛా వాణిజ్యాన్ని ప్రోత్సహిస్తూ వ్యాపార, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలలో ప్రభుత్వగుత్తాధిపత్యాని అంతం చేస్తుందనీ కూడా ఈ ప్రకటనలో వివరించారు.

రైళ్లలో రెండవ తరగతి రద్దు

న్యూఢిల్లీ, మార్చి 23: రైలు బండ్లలో "రెండవ తరగతి" ని ఏప్రిల్ 1వ తేదీ నుండి రద్దు చేస్తున్నారు. ప్రస్తుతపు మూడవ తరగతి ఇక మీదట రెండవ తరగతి అవుతుంది.

రైల్వేలలో రెండవ తరగతిని రద్దు చేయాలని ప్రభుత్వం గత ఆగస్టులో నిశ్చయించింది. అప్పటినుండి వివిధ రైళ్లలో రెండవ తరగతి బోగీలను క్రమంగా తగ్గిస్తూ వస్తున్నట్లు అధికార ప్రతినిధి ఒకరు తెలియజేశారు.

ప్రధానమంత్రితో శ్రీ వెంగళరావు చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 23 : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నేడిక్కడ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకుని, వచ్చేనెల రాష్ట్రంలో ఆమె పర్యటన వివరాలను గురించి చర్చించారు.

శ్రీమతి గాంధి ఏప్రిల్ 6, 7 తేదీలలో హైదరాబాద్‌కు, విజయవాడకు వెళ్తారు. రాష్ట్ర కాంగ్రెసు శాసనసభ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించడంతో పాటు, ఆమె రెండు రైల్వే పథకాలకు శంకుస్థాపన చేస్తారు.

రైల్వేమంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా కూడా ప్రధాని వెంట వెళతారు.

శ్రీ వెంగళరావు నేటి మధ్యాహ్నం కేంద్ర ఆరోగ్య మంత్రి డాక్టర్ కరణ్‌సింగ్‌ను కలుసుకుని రాష్ట్రంలో రెండు వైద్య కళాశాలలను మూసివేయ వలసిందిగా భారతీయ వైద్య వ్యవహారాల మండలి చేసిన నిర్ణయాన్ని గురించి చర్చిస్తారు.

ఏప్రిల్ 3న ఢిల్లీకి శ్రీ కమల్‌హుస్సేన్ రాక

ఢాకా, మార్చి 23: ఏప్రిల్ 5న ఇండియా, పాకిస్తాన్, బంగ్లాదేశ్ల మధ్య త్రైపాక్షిక చర్చలు ప్రారంభం కానున్నందున ఇండియా విదేశాంగమంత్రి శ్రీ స్వరణ్ సింగ్‌తో చర్చలు జరుపడానికై బంగ్లాదేశ్ విదేశాంగమంత్రి శ్రీ కమల్ హుస్సేన్ ఏప్రిల్ 3న ఢాకా నుండి ఢిల్లీ వెడతారు.

కొన్ని సమస్యలు ఉభయ దేశాలపై ఆధారపడి వున్నందున ఈ ప్రాథమిక చర్చలు అవసరమైనట్లు విదేశాంగశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు.

న్యూఢిల్లీ, మార్చి 23: 1973లో భారతదేశంలో ఎగుమతుల ఉత్పత్తి విలువ రు. 543 కోట్ల వరకు ఉన్నది.

ముఖ్యమంత్రి ఉగాది సందేశం

తెలుగుభాషా సంస్కృతుల సముజ్జ్వల వికాసానికి అకుంఠిత దీక్షతో కృషి

హైదరాబాద్, మార్చి 23: "తెలుగు వారికి ఉగాది నూతన సంవత్సరాది మాత్రమేకాదు. తెలుగు సంస్కృతి పునాదిగాగల కల్యాణప్రదమైన ఈ ఉగాది తెలుగు వారికి ముఖ్యమైన పండుగ. కొంగ్రొత్త ఆశలకు, ఆశయాలకు రూపకల్పన చేసే 'ఆనంద' నామ సంవత్సరానికి సుస్వాగతం పలుకుతూ శుభప్రదమైన రోజున రాష్ట్ర ప్రజలకు నా మనఃపూర్వక శుభాకాంక్షలు అందచేస్తున్నాను'' అని ఉగాది పండగ సందర్భంగా హైదరాబాద్ రేడియో కేంద్రం నుండి ప్రసారమైన సందేశంలో ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు అన్నారు.

ముఖ్యమంత్రి తమ సందేశంలో ఇంకా ఇలా అన్నారు. హిందీ తర్వాత దేశంలో అధిక సంఖ్యాకులు మాట్లాడే భాష తెలుగు. తెలుగుభాష చాలా తీయనిది. 'ప్రాగ్దేశాలలో ఇటాలియన్ భాష' అని పేర్కొనబడినది. 'దేశభాషలందు తెలుగు లెస్స' అని తెలుగు భాష మధురాతి మధురమైనదని శ్రీకృష్ణదేవరాయలు కీర్తించారు. తెలుగును జాతీయభాష చేయాలని శ్రీ జె. బి. ఎస్. హాల్డేన్ సూచించారు. తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో, మారిషస్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బర్మా, మలేసియా, సింగపూర్, ఇండోనేషియాలలో కూడా లక్షలాది తెలుగు ప్రజలు నివసిస్తున్నారు. వారిభాష తెలుగు. వారు ఎక్కడవున్నా ఏమిచేస్తున్నా వారు అనుసరించేది ఉజ్జ్వలమైన తెలుగు సంస్కృతే. తెలుగువారిని సమైక్యపరచి, సన్నిహితుల్ని చేసే అవిచ్ఛిన్నబంధం తెలుగు భాష. తెలుగు మాట్లాడే ప్రజల సంఘీభావాన్ని సుసంఘటితం చేయడానికి, రాష్ట్ర సమగ్రతను మరింత పటిష్టం చేయడానికి తెలుగు సంస్కృతి సర్వతోముఖంగా పూర్ణవికాసం చెందడానికి తెలుగు భాషను అభివృద్ధిచేసి సముచిత స్థానంలో ప్రతిష్ఠించాలని నా అభిప్రాయం.

ఉగాదినుండి తాలూకా స్థాయిలో తెలుగును అధికారభాషగా చేయాలన్న నిర్ణయం రాష్ట్ర పాలనావ్యవస్థలో ఆభాషకు సముచితస్థానం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం జరుపుతున్న కృషిలో ఒక భాగం మాత్రమే. 'ఉగాది' రోజు నుండి అఖిలభారత స్థాయిలో తెలుగు సాంస్కృతిక ఉత్సవాలు ప్రారంభం అవుతున్నవి. ఈ ఉత్సవాలు తెలుగు ప్రజల సమైక్యతను పటిష్టంచేయడానికి, తెలుగు భాషా సంస్కృతులు అభివృద్ధి చెందడానికి దోహదం చేయగలవని నేను ఆశిస్తున్నాను.

భాషా వాఙ్మయాలు మన అపూర్వమైన అమూల్యమైన వారసత్వసంపద. తెలుగుజాతి మనఃఫలకాలపై చిరంతన జ్ఞాన దీపికలై భాసించిన వారిలో నాగార్జున, కృష్ణదేవరాయలు, రుద్రమ, వేమన, పోతన, త్యాగయ్య, క్షేత్రయ్య యింకా ఎంతమందో ఉన్నారు. మనకు నిరంతరం ఆశ, ఉద్వేగాలను కలిగించే చిరస్మరణీయ రమణీయ చరిత్ర అధ్యాయాలు అవి.

అనుత్తర సంఘటనలన్నీ స్వర్ణాక్షరాలతో లిఖితమై 'అక్షరమై'పోయాయి. శాతవాహనుని కాలంనుండి మనల్ని ఉత్తేజితుల్ని చేసే మహనీయులు ఎందరో ఉన్నారు. మన సాహిత్య, సంగీత, కళా ప్రపంచాలను వారంతా కాంతివంతం చేశారు.

ఈశుభప్రదమైన సమయంలో వారిని ఒక్కసారి సంస్మరిద్దాము. తెలుగు భాష, తెలుగు సంస్కృతి అభ్యుదయమే, తెలుగు ప్రజల ఐక్యతే వారి ఏకైక ధ్యేయం. ఈ మహోన్నతలక్ష్యం ఆదర్శాలను సాధించడానికి మనం ఈ పుణ్యదినాన పునరంకితులం కావాలి.

ఆంధ్రప్రదేశ్ సర్వతోముఖ సమగ్ర ప్రగతికి మనకృషిని ద్విగుణీకృతం చేద్దాం.

రాష్ట్ర అభివృద్ధికి మేము జరిపే కృషిలో ప్రజలంతా హృదయపూర్వకంగా సహకరించాలని కోరుతూ, వారికి ఉగాది, నూతన సంవత్సరం అంతా ఆనందమయం కావాలని వాంఛిస్తూ మరొక్కసారి వారికి నా శుభాకాంక్షలు అందిస్తున్నాను.''

నిబంధనల ప్రకారం పనికి సివిల్ అసిస్టెంట్ సర్జన్‌ల నిర్ణయం

జూనియర్ డాక్టర్ల కోర్కెలపట్ల సానుభూతిగా

హైదరాబాద్, మార్చి 23: సమ్మె చేస్తున్న జూనియర్‌డాక్టర్ల కోర్కెలను బలపరచడానికి 'నిబంధనల ప్రకారం పని' ఉద్యమాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ సివిల్ అసిస్టెంట్ సర్జన్‌లసంఘంతెలంగాణా ప్రాంత విభాగం నిర్ణయించింది.

గతవారం ఇక్కడ జరిగినతెలంగాణా ప్రాంత సివిల్ అసిస్టెంట్ సర్జన్ల సమావేశంలో ఈ నిర్ణయం గైకొన్నారు. ఈ సమావేశం నిర్ణయాలనుఅసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ ఎ. గోపాలకిషన్ నేడు పత్రికలకు విడుదల చేశారు.

జూనియర్‌డాక్టర్ల సమస్యలు, కోర్కెలను పరిష్కరించవలసిందని ఈ సమావేశం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది.

తగు వ్యవధిలోగా సముచిత పరిష్కారం కుదరకపోతే తమ సంఘం తీవ్రచర్యలు గైకొనవలసి వుంటుందని ఈ సమావేశం అభిప్రాయపడింది.

రాష్ట్రంలో సివిల్‌అసిస్టెంట్ సర్జన్లు దేశంలో తక్కువ వేతనాలు పొందే ఉద్యోగులలో ఒకరని, అందువల్ల వారి వేతనాలను ఇప్పటి రు.400—800నుంచిరు.600—1200కు పెంచాలని, తాత్కాలికఅసిస్టెంట్ సర్జన్ల సర్వీసులను క్రమబద్ధం చేయాలని ఈ సమావేశం కోరింది.

రాష్ట్రంలోని 8 వైద్య కళాశాలలలో సిలబస్‌ను, కోర్సులను సమన్వయం, క్రమబద్ధం చేయడానికి రాష్ట్రంలో ప్రత్యేక మెడికల్ యూనివర్శిటీని నెలకొల్పాలని ఈ సమావేశం సూచించింది.

కుటుంబ డాక్టర్లపథకాన్ని ప్రవేశపెట్టాలని ఈ పథకం ప్రకారం 3,000—6000 మధ్య జనాభాగల ప్రాంతాన్ని ఒక్కొక్క డాక్టర్‌కు అప్పచెపితే, నిరుద్యోగ డాక్టర్లకు ఉద్యోగాలు లభించడంతో పాటు ప్రజలకు వైద్య సౌకర్యాలు విరివిగాలభించగలవని కూడా సూచించారు.

మెడికల్ సర్వీసులను సాధారణ పరిపాలన నుంచి వేరు చేయాలని, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని వేరు చేయాలని, నాన్—ప్రాక్టీసు అలవెన్సును జీతాలలో 50 శాతానికి పెంచాలని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను పంచాయితీరాజ్ ఆజమాయిషి నుంచి తప్పించాలని, వైద్య సర్వీసులకు, ఐ. ఎ. ఎస్. ఐ. పి. ఎస్. హోదా కల్పించాలని కూడా ఈ సమావేశంలో కోరారు.

తాలూకా స్థాయిలో తెలుగు

రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు

హైదరాబాద్, మార్చి 23: ఉగాదిపండుగరోజు నుండి కొన్ని అధికార ప్రయోజనాల నిమిత్తం, తాలూకా స్థాయి, అందుకు దిగువ స్థాయిలోను గల అన్ని శాఖలలో ప్రభుత్వ కార్యాలయాలలో తెలుగు భాషనే వినియోగించాలని, ఆంగ్లభాషను వాడరాదని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నేడు ఆదేశించింది. కార్యాలయాల మధ్య చట్టాల పరిధిలోకి రాని ఉత్తర ప్రత్యుత్తరాలు సాగించడం కొరకు తెలుగును ఉపయోగించాలని ప్రభుత్వం ప్రకటించింది.

పెద్దనగరాలకు కిరోసిన్ బదులు బొగ్గు గ్యాస్ సరఫరా

ప్రభుత్వ పరిశీలనలో కలదని కేంద్రమంత్రి శ్రీ మాలవీయా వెల్లడి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 23 : నైవేలి వద్ద 70లక్షల టన్నుల లిగ్నైట్ ఉత్పత్తికి బొగ్గు గనుల త్రవ్వకాన్ని విస్తృతం చేయడానికి 300కోట్ల రూపాయలను ఖర్చుపెట్టే విషయాన్ని ఆలోచిస్తున్నారని పశ్చిమ జెర్మనీ నుంచి దీనికి అవసరమయ్యే సాంకేతిక సహాయాన్ని సంపాదించాలని కేంద్ర గనుల, ఉక్కు మంత్రి శ్రీ కె. డి. మాలవియా ప్రకటించారు. వేయి మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి చేసే బ్రహ్మాండమైన థర్మల్ కేంద్రం నిర్మాణానికై నైవేలి వద్దరెండవబొగ్గుగనిత్రవ్వకానికి ఈ పెట్టుబడి అవసరమని అన్నారు.

కేంద్ర గనుల, ఉక్కు శాఖ అధికారుల సమావేశం అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ దేశంలో నానాటికీ పెరిగిపోతున్న బొగ్గు గిరాకీని తీర్చేనిమిత్తం బొగ్గుఉత్పత్తిని పెంచడానికి అధిక ప్రాధాన్యం యివ్వబడుతున్నదని శ్రీ మాలవీయా అన్నారు.

బొగ్గు ఉత్పత్తి పెంచడంతోపాటురవాణాకు ప్రాధాన్యం యివ్వవలసివుంది బొంబాయి, ఢిల్లీ, కలకత్తా, హైదరాబాద్ వంటి నగరాలకు కిరోసిన్ సరఫరా తగ్గించి, బొగ్గుగ్యాస్‌ను సరఫరా చేయాలనే ఆలోచన గలదని అన్నారు.

విద్యుచ్ఛక్తి సరఫరా త్వరలోనే పెరుగగలదన్నఆశాభావాన్నివెలిబుచ్చారు. రవాణాలో అంతరాయం ఏర్పడడానికి రైల్వే సిబ్బంది ఆందోళన ప్రధాన కారణమని, దేశ ఆర్థిక ప్రగతికి విఘాతంగా రైల్వే సిబ్బంది ఆందోళన విరమించాలని శ్రీ మాలవీయా కోరారు.

మార్చి నెలాఖరుతో అంతమయ్యే ఈ సంవత్సరంలో దేశవ్యాప్తంగా 480లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి అయినదని, 1974—75లో 950 లక్షల టన్నుల వరకు బొగ్గు ఉత్పత్తి చేయాలన్నది ప్రణాళికా లక్ష్యమని వివరించారు.

ఇంధన సంక్షోభానికి ముందు అయిదవ ప్రణాళికా కాలంలో 12.5 కోట్ల టన్నుల బొగ్గును ఉత్పత్తిచేయాలని నిర్ణయించామని, కాని, ఉత్పత్తి లక్ష్యాన్ని 16.5 కోట్ల టన్నులకు పెంచాలని ఇంధన వ్యవహారాల కమిటి సిఫార్సు చేసిందని అన్నారు.

జనసంఘం అధ్యక్షుడుగా తిరిగి శ్రీ అద్వానీ ఎన్నిక

న్యూఢిల్లీ, మార్చి 27 : జనసంఘం అధ్యక్షుడుగా శ్రీ ఎల్. కె. అద్వానీ నేడు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

ఏప్రిల్ 5 వ తేదీ నుండి ఉజ్జయినిలో జరిగే జనసంఘం అఖిలభారత ప్రతినిధి సభకు శ్రీ అద్వానీ అధ్యక్షత వహిస్తారు.

లండన్, మార్చి 23. బ్రిటన్‌లో 1971 వలస చట్టం అమలు జరిపిన మొదటి సంవత్సరమైన గత ఏడాది 25633 మంది కామన్‌వెల్త్ దేశాల నుండి వలస వచ్చారని శుక్రవారం నాడు ప్రకటించిన హోంశాఖ వివరాలనుబట్టి తెలుస్తున్నది.

ప్రశాంతంగా బీహార్ బంద్: 13 పట్టణాలలో కర్ఫ్యూ విధింపు

వీధులలో గట్టి బందోబస్తు ఏర్పాట్లు

పాట్నా, మార్చి23: పోలీసుల అణచివేత చర్యలకు నిరసనగా విద్యార్థుల కార్యాచరణ సంఘం విజ్ఞప్తి మేరకు నేడు బీహార్ బంద్ ప్రశాంతంగా జరిగింది. ఈ బంద్‌దృష్ట్యా ముందు జాగ్రత్తకై రాజధానిలోను, పాట్నాజిల్లాలోను అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ప్రకటించడం కర్ఫ్యూను కొనసాగించిన ఫలితంగా నగరం అంతా దాదాపు నిర్మానుష్యంగా కనుపించింది.

మార్చి 18వ అల్లర్లు ప్రారంభమైనప్పటినుంచి మూతపడిన షాపులు, బ్యాంకులు, వాణిజ్య సంస్థలు, ఇతరకార్యాలయాలను నేడు ఆరవరోజు కూడా మూసివేశారు.

కర్ఫ్యూఅమలులోవున్న గయ పట్టణంలో జనసంఘ శ్రీ ఈశ్వర్ చౌదురి (యం.పి.) నాయకత్వంలో ఊరేగింపు జరిపింది. కర్ఫ్యూను ఉల్లంఘించినందుకు ముగ్గురిని అరెస్టుచేశారు.

ఇక్కడికి సమీపంలోని దినాపూర్‌లో కర్ఫ్యూ లేకపోయినా అన్ని షాపులనుమూసివేయడంతో పట్టణం అంతా నిర్మానుష్యంగా కనుపించింది.

దర్భాంగా, భాగల్పూర్, ముజఫర్‌పూర్‌పట్టణాలలో జయప్రదంగా బంద్ జరిగినట్లు 13 పట్టణాలలో కర్ఫ్యూను విధించినట్లు ఇక్కడకు అందినవార్తలు తెలుపుతున్నవి.

కర్ఫ్యూను విధించిన పట్టణాలుఇవి: పాట్నా, బీహార్ షరీఫ్, జహనాబాద్ గయ, రాంచి, చప్రా, బెట్టియా, ఖగారియా జమల్పూర్, మాంఘీర్, సనరం, గిరిధి [illegible].

నేటి బంద్ దృష్ట్యా ముందు జాగ్రత్తకై అరాహ పాట్నాల మధ్య రైళ్ల రాకపోకలను రద్దు చేశారు.

పాట్నాలో కర్ఫ్యూను నేటి ఉదయం 7 గంటలకు తొలగించి తిరిగి 9 గంటల నుండి ప్రవేశ పెట్టారు.

సరిహద్దు భద్రతా దళాలకు, మిలిటరీ దళాలకు చెందిన సిబ్బంది పట్టణంలో గస్తీ తిరుగుతున్నారు. అల్లర్లు మొదలైన మార్చి18 నుంచి పరిస్థితి ఇలాగే వున్నందున నేడుబంద్ ప్రభావం అంతగా కనుపించలేదు.

పట్టణంలో మామూలు ప్రజా జీవనం స్తంభించి,, అంతా నిర్మానుష్యంగా జరిగింది. అవాంఛనీయ సంఘటనలు జరిగిన వార్తలేవీ అందలేదు.

గయ, జహనాబాద్‌లలో నేటి ఉదయపు 10 గంటల నుంచి22 గంటలపాటు కర్ఫ్యూ విధించారు. గయలో ముగ్గురిని, జహనాబాద్‌లో 20 మందిని కర్ఫ్యూను ఉల్లంఘించినందుకు అరెస్టు చేయడంతో జిల్లాలో ఇంతవరకు అరెస్టయినవారి సంఖ్య 303 మందికి పెరిగింది.

ఇద్దరు విద్యార్థులను అరెస్టు చేసినందుకు ఆగ్రహపూరితులైన విద్యార్థులు దినాపూర్‌లోని రెండు ఆహార ధాన్యాల గిడ్డంగులకు నిప్పుపెట్టారు.

రైళ్ళకు, రైలు మార్గాలకు గట్టి బందోబస్తు ఏర్పాట్లు చేయడంతో రైళ్లరాక పోకలకు అంతరాయం కలుగకున్నా అవి ఆలస్యంగా నడుస్తున్నాయి.

సెలవు

తెలుగు సంవత్సరాది సందర్భంగా మార్చి 24వ తేదీ ఆదివారం మా కార్యాలయానికి "సెలవు".

కనుక 25వ తేదీ సోమవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం మార్చి 26వతేదీమంగళవారం.

—మేనేజరు

తమిళనాడులో తిరిగి విద్యుత్ కోత

మద్రాసు, మార్చి 23: తమిళనాడు ప్రభుత్వం నేడు మరికొంత విద్యుచ్ఛక్తికోతను విధించింది. విద్యుచ్ఛక్తిశాఖమంత్రి శ్రీ బి.పి. రామన్ నేడు అసెంబ్లీలో ఈ విషయాన్ని ప్రకటిస్తూ ప్రస్తుత 15 శాతం కోతను 30 శాతానికి పెంచుతున్నట్లు, ఈ కోత అన్ని రకాల వాడకం దార్లకు వర్తిస్తుందని వివరించారు.

అయితే రైల్వేలు, ఆస్పత్రులు, మంచినీటి సరఫరా, తంతి, తపాలాశాఖ, పత్రికలు వంటి నిత్యావసరసర్వీసులకు మాత్రం ఈ కోతను 10 శాతం బదులు 15 శాతం చేశారు. ఈ ఉత్తర్వులు ఏప్రిల్ 1 నుంచి అమలులోకి వస్తుంది.

గృహావసరాలకు 150 యూనిట్లగరిష్ట పరిమితి విషయంలో ఎట్టి మార్పు వుండదు. ఇంతకుమించి వాడిన విద్యుచ్ఛక్తికి మామూలు రేటుమీద రెట్టింపు చార్జి వసూలుచేస్తారు.

క్లోరిన్ వాయువును పీల్చిన 45 మందికి అస్వస్థత

మద్రాసు, మార్చి 23: నిన్న ఉత్తర మద్రాసులో పగిలిన ఒక సిలిండర్ నుండి బయటకు వస్తున్న విషపూరితమైన క్లోరిన్ వాయువును పీల్చిన 45 మంది అస్వస్థతకు గురికాగా వారినందర్ని ఆసుపత్రిలో చేర్చారు. ఒక పసిపాపపరిస్థితిమాత్రం ప్రమాదకరంగా వున్నట్లు తెలిసింది. మొత్తం 20 మంది పిల్లలు, 8 మంది స్త్రీలు 17 మంది పురుషులు ఈ విషవాయువు ప్రభావానికి గురి అయినారు.

అక్కడేవున్న ఒక ఆవుదూడ ఈ వాయువు పీల్చడంవల్ల మృతి చెందినది. సాసగరంలో రద్దీగావుండేచోట సిలిండర్లను ఒకలారీ నుండి దింపుతుండగా ఈ ప్రమాదం జరిగింది.

అహ్మదాబాద్‌లో బస్సులపై విద్యార్థుల దాడి

అహమ్మదాబాద్, మార్చి 23: కాలేజీ విద్యార్థులవలెనే తాము కూడా పరీక్షలకు హాజరు కానవసరం లేదని కోరుతూ తరగతులు బహిష్కరించిన అనేక స్కూళ్ళవిద్యార్థులు నేటి ఉదయం ఇక్కడ బస్సులపై రాళ్ళు రువ్వారు.

పదవతరగతి వరకు విద్యార్థులు ఒక్క లెక్కలలోతప్ప తక్కిన సబ్జెక్టులలో మౌఖిక పరీక్షలకు మాత్రమే హాజరుకావాలని ఇటీవల విద్యాశాఖ, స్కూలు విద్యార్థి ప్రతినిధుల మధ్య ఒప్పందం కుదిరింది.

సుమారు 3 గంటలసేపు నగరంలోని ప్రాంతాలలో విద్యార్థులు బస్సులపై రాళ్ళు రువ్వినందున, బస్సుసర్వీసులను నిలిపివేశారు. 16 బస్సుల అద్దాలు బద్దలైనాయి.ఒక బస్సుకు నిప్పు పెట్టే ప్రయత్నం జరగ్గా పోలీసులు దానిని విఫలం చేశారు.

ఆత్మహత్యా ప్రయత్నానికి కేసు

మద్రాసు, మార్చి 23: ఇటీవల మరణించిన సినీనటి విజయశ్రీ ఇంటిలో అద్దెకుంటున్న శ్రీమతి మోహినా సల్లాల మందు తిన్నందున ఆమెను నిన్న ఆస్పత్రిలో చేర్చారు. శ్రీమతి మోహినా కోలుకుంటున్నది.

ఆత్మహత్య చేసుకున్నట్లు భావించబడుతున్న సినీనటి విజయశ్రీ గృహంలో అద్దెకుంటున్న శ్రీమతి మోహినాపై పోలీసులు ఆత్మహత్యకు యత్నించినందుకు కేసు పెట్టారు.

బందరులో పాల ప్రాజెక్టు వ్యానుకు ప్రమాదం

మచిలీపట్నం, మార్చి 23 : విజయవాడ నుండి పాల సీసాలతో వస్తున్న మిల్క్ ప్రాజెక్టు వాను మచిలీపట్నం పొలిమేరలో నేటి ఉదయం ఒక తాటిచెట్టును ఢీకొనగా క్లీనరుకు తీవ్రమైన గాయాలు కలిగాయి. వ్యాను బాగా దెబ్బతిన్నది. దాదాపు మూడువేల రూపాయల విలువగల పాల సీసాలు నష్టమైనవి. క్లీనరును ప్రభుత్వఆసుపత్రిలో చేర్చారు.

విశాఖలో స్టువార్టుపురం దొంగలముఠా అరెస్టు

విశాఖపట్నం, మార్చి 23 : విశాఖపట్నం నగరంలోను, పరిసరాలలోను, అనేక దొంగతనాలు, బందిపోటు దొంగతనాలు, లూటీలలో నేరస్తులైన ఐదుగురు గల స్టువార్టుపురం దొంగల ముఠాను ఇక్కడ స్పెషల్ పోలీసులు అరెస్టు చేసి రు. 5,450 ల విలువ చేసే బంగారం, వెండి, నగలు స్వాధీనం చేసుకున్నారు. ఈ ముఠాతో మరి కొందరు పరారిలో ఉన్నారు. ముద్దాయిలను రిమాండుకు పంపారు. అరెస్టు చేయబడిన నేరస్థులు దాసగురు జానకిరాం, కామయ్యాల్, మరియమ్మ, సంలమ్మ, మరియమ్మలు.

శ్రీ ఆనందనామ సంవత్సర
చైత్ర శుద్ధ పాడ్యమి
1974 మార్చి 24 ఆదివారం
శుద్ధ పాడ్యమి రా. 2-53
ఉత్తరాభాద్ర సా. 4-12
వర్జ్యం: రా. 4-3? మొ 6-14కు

అసమర్థత

కర్మలను జ్ఞాన భక్తి సాధనల అనంతరము కట్టెలు రుదుకు చేసట్లు దలుపుసేన, అంతస్సామ్రాజ్యమును జయించుటతోపాటు బాహ్య సామ్రాజ్యమును జయించుటకై మనము నుదరినప్పుడు, మన ప్రవృత్తి కేవలము అంతరిక జీవనమునకె పరిమితిని అలవాటుపడి పోయి యుండుట వలన, బాహిక జగత్తు నందు పనిచేయుటకది అసమర్థమై పోవచ్చును. అట్టి యెడ, శరీరమునూ బాహ్య జీవనమునూ రూపాంతరమునొందించుట అత్యంత కష్టమగును.

శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 24. ఆదివారం

వైద్య కళాశాలల పరిస్థితి

దేశంలో ఈనాడు వైద్య కళాశాలల సంఖ్య ఎంతో పెరిగింది. ఈ కళాశాలలలో చదువుకునే విద్యార్థుల సంఖ్య కూడా ఎంతగానో హెచ్చింది. అయితే ఈ పెరుగుదలకు తగినటుగా వైద్య విద్యాప్రమాణాలు మాత్రం పెరగ లేదు. ఇది యధార్థం.

ముఖ్యంగా ప్రయివేటు మెడికల్ కాలేజీలలో పరిస్థితి మిక్కిలి అసంతృప్తి కలిగిస్తుంది. దేశంలో పెక్కు ప్రయివేటు కళాశాలలో ప్రవేశం కోరే విద్యార్థులు విధిగా చాలా హెచ్చు మొత్తంలో విరాళాలు చెల్లించాలి. ఇది అందరికీ తెలిసిన విషయం. ఇలా విరాళాలు వసూలుచేసి సీటు ఇస్తున్నప్పుడు, అర్హత లేనివారికి ప్రవేశం లభించడం, తత్ఫలితంగా విద్యాప్రమాణాలు తగ్గిపోవడం సహజమే. ఈ ఆరోపణల పెనసే తొమ్మిది మెడికల్ కాలేజీలకు గుర్తింపు రద్దు చేయాలని అలిండియా మెడికల్ కౌన్సిల్ సిఫార్సు చేయడం జరిగింది. ఈ తొమ్మిది కళాశాలలలో ఆరు కర్నాటకలోను, రెండు ఆంధ్ర ప్రదేశ్‌లోను, ఒకటి మహారాష్ట్రలోనూ వున్నవి. విశ్రాంతి కలిగించే విషయం ఏమిటి అంటే, గుర్తింపు రద్దుచేయాలని సూచించిన వాటిల్లో రెండు ప్రభుత్వ కళాశాలలు కూడా వుండడం కొన్నిచోట ప్రభుత్వ కళాశాలలలో నయితం అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నవని చెప్పడానికి ఇది మరొక తార్కాణం.

ఈనాడు మెడికల్ కాలేజీలలో ప్రవేశంకోసం అత్యధిక సంఖ్యలో యువతీ యువకులు ఎగబడుతున్నారు. అన్ని సందర్భాలలోనూ ప్రతిభ, యోగ్యతల ఆధారంగానే వారికి సీటు లభిస్తున్నవని చెప్పలేము. నిర్వాహకులు విరాళాలు వసూలుచేసి, సీటు పెంచడంలో వున్న ఆసక్తి, విద్యా సదుపాయాలను మెరుగుపరిచే విషయంలో వున్నట్లు కనిపించదు. పెక్కు వైద్యకళాశాలలలో అవసరముగు శిక్షణ సదుపాయాలు పుష్కలంగా లేవు. లేబొరేటరీ సౌకర్యాలు శూన్యం. బోధనా సిబ్బంది కొరత సంగతి చెప్పక్కర్లేదు. అనేక కాలేజీలను గురించి ఇలాంటి ఫిర్యాదులు ఇంతకు మునుపే వచ్చాయి.

కొన్ని సందర్భాలలో అధికారులు తగు చర్యలు తీసుకున్నా కొన్ని కాలేజీలకు గుర్తింపు రద్దు చేయాలని ఇప్పుడు మెడికల్ కౌన్సిల్ నిర్ణయించినా, అంత మాత్రంతో పరిస్థితి చక్కబడుతుందని ఆశించలేము. కొన్ని నంవత్సరాలపై చర్య తీసుకోవలసి వుంది. మొత్తం వైద్య విద్యా వ్యవస్థనే సరియైన పద్ధతులలో పునర్వ్యవస్థీకరించడం అవసరంగాను, శ్రేయస్కరంగాను కనిపిస్తున్నది.

మెడికల్ కౌన్సిల్ సిఫార్సువల్ల రాష్ట్రంలో రెండు వైద్యకళాశాలల విద్యార్థులు తీవ్ర కష్టనష్టాలకు గురికావలసి వస్తున్నది. ముఖ్యమంత్రి ఢిల్లీ వెడుతున్న సందర్భంగా ఈ సమస్యపై ప్రధాన మంత్రితో చర్చించే అవకాశం వున్నది. ఇది ఒక్క రాష్ట్రానికే కాక దేశమంతటికీ సంబంధించిన విషయం కనుక, వెంటనే ఒక పరిష్కారం లభిస్తుందని ఆశించవచ్చు. వ్యాపారదృష్టితో కాక ఉన్నత విద్యాప్రమాణాల అభివృద్ధికి విద్యానంస్థలు పాటుపడేటట్లు చేయడానికి తగు చర్యలు తీసుకోవడంతోపాటు, కళాశాలల గుర్తింపు రద్దులాంటి నిర్ణయాలవల్ల విద్యార్థులు నష్టపడకుండా చూచే బాధ్యత కూడా ప్రభుత్వంపై వున్నది.

కేంద్ర ఆరోగ్య మంత్రిత్వశాఖలో ఒక కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సంకల్పించుకున్నారు. ఈ కమిషన్ అయినా, దేశంలో వైద్యకళాశాలలకు సంబంధించిన అన్ని సమస్యలను కూలంకషంగా పరిశీలించి, కళాశాలలలో అవకతవకలు తొలగించడానికి, ఆధునిక శిక్షణ, పరిశోధనా సౌకర్యాలు విస్తృతం చేయడానికి తక్షణం చర్యలు తీసుకుంటే, వైద్య విద్య అర్థవంతము, ప్రయోజనాత్మకము అవుతుంది.

రాజకీయ పక్షాలకు వినోబాభావే విజ్ఞప్తి

నాగపూర్, మార్చి 23: దేశంలో పెక్కు ప్రాంతాలలో జరుగుతున్న హింస, దుర్మార్గాలను గర్హించవలసినదని, శాంతియుత వాతావరణం ఏర్పడడానికి తోడ్పడవలసినదని సర్వోదయ నాయకుడు ఆచార్య వినోబాభావే నేడు అన్ని రాజకీయ పక్షాలకు విజ్ఞప్తి చేశారు.

దేశంలో ఈనాడు జరుగుతున్న హింసాకాండ, దేశశ్రేయస్సుకు భంగకరమని ఆయన పొనార్ ఆశ్రమంనుండి విలేఖరులతో మాట్లాడుతూ అన్నారు.

శాసనసభకు రాష్ట్ర ఉద్యోగుల బ్రహ్మాండమైన ఊరేగింపు

శ్రీ ఐ. బి. రామకృష్ణరావును తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరుతూ పిటిషన్ సమర్పణ

హైదరాబాదు, మార్చి 23: ఆంధ్ర ఎన్. జి. వో. సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణరావును తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరుతూ ఆంధ్ర ఎన్. జి. వో. లు నిన్న సాయంత్రం ఇక్కడి సుల్తాన్‌బజార్‌లోని బ్లాకుటవర్ నుండి రాష్ట్ర శాసనసభకు బ్రహ్మాండమైన ఊరేగింపు జరిపారు.

శ్రీకాకుళం నుండి నెల్లూరు వరకు వివిధ ప్రాంతాలకు చెందిన రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల ప్రతినిధులు ఈ ఊరేగింపులో పాల్గొన్నారు.

శ్రీ ఐ. బి. రామకృష్ణారావును తిరిగి పనిలోకి చేర్చుకోవాలని, భారత ప్రభుత్వం నిర్ణయించిన కనీసవేతనాన్ని (రు. 196) రాష్ట్ర ఉద్యోగులకు ఇవ్వాలని నినాదాలు చేస్తూ జాంబాగ్, మొజాంజాహి మార్కెట్, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్ రోడ్డు మీదుగా శాసనసభ భవనాలకు ఊరేగింపు జరిపారు.

శ్రీ ఐ. బి. రామకృష్ణారావు, శ్రీ పోతె గౌండయ్య, శ్రీ యు. ఎస్. శాస్త్రి ఊరేగింపులో ముందుగా నడిచారు.

ఉద్యోగాలలో చేర్చుకోవాలని కోరుతూ రాష్ట్ర ఉద్యోగుల సంఘాలు చేసిన పిటిషన్‌ని శ్రీ వి. పి. రాఘవాచారి, శాసనమండలిలో శ్రీ తోట రామస్వామికి సమర్పించారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య, శ్రీ గుంటూరు బాపనయ్య, శ్రీ ఎల్. ఎస్. రాజు అరిపుగ ఈ పిటిషన్‌ని సమర్పిస్తున్నట్లు ఆయన తెలియజేశారు. కొన్నిచోట్లనుండి రాష్ట్ర ఉద్యోగుల సంఘాలు చేసిన పిటిషన్‌ని శాసనమండలికి సమర్పించడం చరిత్రాత్మకమైనదని ఆయన పేర్కొన్నారు.

తెలంగాణా ప్రాంతీయ సంఘాన్ని, ముల్కీ నిబంధనలను రద్దు చేయాలని వేతనాల స్కేళ్ళను సవరించాలని కేంద్ర ప్రభుత్వోద్యోగులతో సమానంగా కరువుభత్యాన్ని హెచ్చించాలని కూడా ఈ పిటిషన్‌లో కోరారు.

వరంగల్ ఉద్యోగులతో సమానంగా గుంటూరు, విజయవాడ ఉద్యోగులకు సిటీ కాంపెన్సేటరీ అలవెన్సును ఇవ్వాలని కోరికను కూడా ప్రభుత్వం పరిశీలించాలని శ్రీ రాఘవాచారి అన్నారు.

శాసనసభ స్పీకర్‌కి పిటీషన్ సమర్పణ

శ్రీ ఐ. బి. రామకృష్ణారావును తిరిగి ఉద్యోగంలో చేర్చుకోవాలని కోరుతూ కొన్ని వేలమంది సంతకాలు చేసిన పిటిషన్‌ని, రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘం మాజీ అధ్యక్షుడు పీపుల్స్ డెమొక్రట్స్ నాయకుడు శ్రీ వి. శ్రీరాములు, స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డికి సమర్పించారు.

ఆంధ్రప్రదేశ్ ఎన్. జి. వో. ల సంఘం అధ్యక్షుడు శ్రీ ఐ. బి. రామకృష్ణారావును, తెలంగాణా ఎన్. జి. వో. ల సంఘం మాజీ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. ఆమోస్‌ను తిరిగి

బియ్యం సేకరణ, బుణాలు, శిస్తుల వసూలులో కృష్ణాజిల్లా అగ్రస్థానం

సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ రామిరెడ్డి ప్రకటన: ఏప్రిల్ నుండి జిల్లాలో చౌకడిపోలు ప్రారంభం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

విజయవాడ, మార్చి 23: బియ్యం, ధాన్యసేకరణ విషయంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాలను కృష్ణా జిల్లా అధిగమించినదని సివిల్ సప్లయిల కమిషనర్ శ్రీ ఇ. వి. రామిరెడ్డి నేటి ఉదయం ఇక్కడ పత్రికా విలేఖరులతో అన్నారు. ఈ ఏడాది 1,50,000 టన్నుల బియ్యాన్ని సేకరించవలసి యుండగా కృష్ణా జిల్లా 1,50,845 టన్నులు సేకరించి రాష్ట్రం మొత్తంమీద ప్రథమ స్థానం పొందింది.

ధాన్యసేకరణ, బుణాల వసూలు, భూమి శిస్తు వసూలు, రాబిస్తంటకు అన్న్యాల విక్రయం మొదలగు విషయాలపై సమీక్షించే నిమిత్తం కోస్తా ఆంధ్ర కలెక్టర్ల సమావేశం నేడిక్కడ జరిగింది. శ్రీ ఇ. వి. రామిరెడ్డి అధ్యక్షత వహించారు. కలెక్టర్లు శ్రీయుతులు కె. ఆర్. వేణుగోపాల్ (కృష్ణ) జి. కుమారస్వామిరెడ్డి (పశ్చిమ గోదావరి) రంగాచారి (తూర్పు గోదావరి) కె. చంద్రయ్య (గుంటూరు) ఈ సదస్సుకు హాజరయారు. ఆహార కార్పొరేషన్ రీజినల్ మేనేజర్ శ్రీ జి. ఎం. సయ్యిద్ కూడా పాల్గొన్నారు. రాష్ట్రం మొత్తంమీద 6 లక్షల టన్నులకు 5.5 లక్షల టన్నుల బియ్యం వసూలు అయినట్టు శ్రీ రామిరెడ్డి తెలిపారు. పశ్చిమ గోదావరి 1,10,000 గుంటూరు 79,404 తూర్పు గోదావరి 55,000 టన్నులు బియ్యాన్ని సేకరించాయి.

కృష్ణాజిల్లా 253.48 లక్షలు భూమి శిస్తు, రు. 89.73 లక్షలు రివెన్యూ బుణాలు, రు. 77.81 లక్షలు పంచాయితీ రాజ బుణాలు, రు. 147 లక్షలు ప్రయివేజి సెస్సు వసూలు చేసింది. ఇంత పెద్ద మొత్తంలో బుణాలు, శిస్తు లోగడ ఎన్నడు వసూలు కాలేదని గ్రామోద్యోగులు, రివెన్యూ అధికారుల తోడ్పాటువల్ల ఇది సాధ్యమైనదని కృష్ణా జిల్లా కలెక్టరు శ్రీ వేణుగోపాల్ చెప్పారు. ధాన్యసేకరణలో తోడ్పడిన మిల్లర్లకు, రైతులకు, ఆహార కార్పొరేషన్‌కు ఆయన కృతజ్ఞతలు చెప్పారు.

అగ్ని ప్రమాదాల నివారణకు చర్యలు

ఈ ఏడాది ఏప్రిల్ 1 వ తేదీనుండి ఆహార ధాన్యాల పంపిణీ విధానాన్ని పూర్తిగా పునరుద్ధరించి చౌక డిపోలు ప్రారంభించి స్వల్పాదాయ వర్గాలవారికి కిలో బియ్యం రు. 1.42 పైసలకు అందేటట్లు చూడగలమని శ్రీ వేణుగోపాల్ వెల్లడించారు. కార్డుమీద యిస్తే కోటాలను వినియోగదారులు నెలలో రెండుసార్లు ఏక మొత్తంగా తీసుకోవచ్చు. జూన్‌వరకు హరిజన హాస్టళ్ళకు తక్కువ ధరకు బియ్యం లభ్యమయేటట్టు చూడగలమన్నారు. ఏప్రిల్ నుండి గ్రామీణ ప్రాంతాలలోని 250 హరిజన చౌక డిపోల ద్వారా చౌక ధరకు బియ్యం పంపిణీకి ఏర్పాట్లు గావించారు.

ఈ వేసవికాలంలో అగ్ని ప్రమాదాల నివారణకు విజయవాడ మున్సిపాలిటిలో 82 ఫైర్ హైడ్రెంట్లు సిద్ధంగా వున్నవనీ, 10 ట్యాంకులు, మూడు ఎ. ఆర్. పి. ట్యాంకులు నీటితో నింపి ప్రమాదాల నివారణకు తోడ్పడగలవని చెప్పారు. వాటివెంట నీరు 24 గంటలు ఉంటుంది. మంచినీటి సరఫరాకు నాలుగు ట్యాంకరులను ఏర్పాటు చేసినట్టు మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ శ్రీ జి. పి. రావు చెప్పారు.

పంచాయితీ రాజ సంస్థలలో ఖర్చు లేకుండా ఉన్న సంక్షేమ నిధులు రు. 18 లక్షలను సెంట్రల్ బ్యాంకు సహాయంద్వారా అందుబాటులోనికి తెచ్చి రు. 90 లక్షలతో సీమ పందులు, గొర్రెల పెంపకం, కుట్టు మిషన్ కేంద్రాలు మొదలగునవి చేపట్టదలచామని కలెక్టరు చెప్పారు. 554 కుట్టు మిషనులను జిల్లాలోని స్త్రీలకు అందజేస్తారు.

వాల్తేరు రైల్వే పనివారి సమన్వయ సంఘం సంయుక్త సమావేశంలో నిర్ణయం

విశాఖపట్నం, మార్చి 23: రైల్వే పనివారికి చెందిన వాల్తేరులోని వివిధ యూనియన్‌లకు చెందిన ప్రతినిధులతో స్థానిక ఆగ్నేయ రైల్వేమెన్స్ యూనియన్, శ్రీ ఎన్. చిట్టిబాబు అధ్యక్షతను ఏర్పాటుచేసింది.

సంయుక్త కార్యాచరణకు జాతీయ సమన్వయసంఘం నిర్ణయించిన, సమ్మె నిర్ణయం దక్షిణపూర్వ రైల్వే ఆసమ్మె నిర్ణయాన్ని అమలు పరచి పోరాటం సాగించడానికి వాల్తేరుతో ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేయడానికి యూనియన్‌లన్నీ ఏకగ్రీవంగా అంగీకరించాయి.

ఏప్రిల్ 2 వ తేదీనుంచి 'కోరికల వారం' సంయుక్తంగా జరపడానికి కూడా ఈ సమావేశం నిర్ణయించింది.

అధిక ధరలు పన్నులకు నిరసనగా మార్చి 29 న రాజమండ్రి బంద్

రాజమండ్రి, మార్చి 23: రాజమండ్రి ఆర్ట్సు కాలేజీ విద్యార్థి యూనియన్ సమావేశంలో ధరల పెరుగుదల, అధిక పన్నుల విధింపులను నిరసిస్తూ, మార్చి 29 వ తేదీన రాజమండ్రి బంద్ జరుపాలని నేడు నిర్ణయించారు. వర్తకులను, ఇతర ప్రజా సంస్థలను, విద్యాసంస్థల విద్యార్థులను, ఈ బంద్‌లో పాల్గొని విజయవంతం చేయవలసిందిగా యూనియన్ విజ్ఞప్తి చేసింది.

మద్రాసుకు శ్రీ బ్రహ్మానందరెడ్డి రాక

మద్రాసు, మార్చి 23: కేంద్ర హోమ్ శాఖామంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి రెండు రోజుల పర్యటనకై నేటి ఉదయం మద్రాసు వచ్చారు. అడయారులో కొత్తగా ప్రారంభించిన ట్రాన్స్‌బార్ ఎక్స్‌చేంజిని ఆయన సందర్శించి, ప్రశంసించారు. నుంగంబాక్కంలోని ట్రాన్స్‌జార్ ఎక్స్‌చేంజిని కూడా ఆయన సందర్శించారు. అనంతరం పెరంబూరులోని హిందుస్తాన్ టెలిప్రింటర్స్ ఫ్యాక్టరీని సందర్శించారు.

రు. 10 లక్షలు విలువచేసే అపురూప రసాయనిక ఔషధం

బొంబాయి శాస్త్రజ్ఞుని పరిశోధన

బొంబాయి, మార్చి 23: 5 సంవత్సరాలకాలంలో కొలెస్టరాల్‌ను తగ్గించే విదేశీ సూరకం ద్రవ్యాన్ని ఉత్పత్తి చేయగల కొత్త, అపురూపమైన రసాయనిక అవుషధాన్ని దేశంలో మొట్టమొదటిసారిగా యువ శాస్త్రజ్ఞుడు శ్రీ వసంత ఎస్. పట్కర్ తయారుచేశారు. దీనిపేరు సోడియం బి.2 పాస్ఫేట్ సోడియం. ఇది మానవ ఆరోగ్య రక్షణకు అత్యంత ముఖ్యమైన మందు.

బి-కాంప్లెక్స్, ఇంజక్షన్లకు సెలైన్, టాబ్లెట్లు తయారీకి ఈ మందు అవసరం. ఈ యౌషధాన్ని యూరప్‌నుండి దిగుమతి చేసుకోవడాన్ని లేబ్ కంట్రోలర్ త్వరలో నిషేధించనున్నారు.

గత రెండు సంవత్సరాలుగా పరిశోధనశాలలో అవిరళ పరిశోధన సాగించి రు. 10 లక్షలు విలువచేసే రసాయనికాన్ని ఆ సైంటిస్టు తయారుచేశారు.

అంధేరీలోని కొత్త ఫ్యాక్టరీలో ఈ మందును విరివిగా ఉత్పత్తి చెయ్యడానికి ఆయన సంకల్పించారు. పూనాలోని జాతీయ రసాయనిక లేబరేటరీ అధిపతి శ్రీ బి. డి. తిలక్ ఈ ఫ్యాక్టరీని ప్రారంభించారు. ఈ ప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వం రు. 2 లక్షల బుణం ఇచ్చింది.

హైదరాబాద్‌లో 27న చర్మకార సంఘం సమావేశం

హైదరాబాద్, మార్చి 23: ఆంధ్రప్రదేశ్ చర్మకార సంఘం రాష్ట్ర స్థాయి మహాసమావేశం మార్చి 27న జరుగుతుంది. ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ఈ సమావేశాన్ని ప్రారంభిస్తారు. శాసనసభకు శ్రీ పి. నరసింహం అధ్యక్షత వహిస్తారు.

42మంది ఉస్మానియా విశ్వవిద్యాలయ ఉద్యోగుల అరెస్టు

హైదరాబాద్, మార్చి 23: ఉస్మానియా విశ్వవిద్యాలయ ఆవరణలో నిషేధాజ్ఞలను ఉల్లంఘించి సమ్మె చేస్తున్న విశ్వవిద్యాలయ ఉద్యోగులలో 42 మందిని పోలీసులు నేడు నిర్బంధించారు.

ఉద్యోగులు జట్టులు జట్టులుగా వైస్ చాన్సలర్ లాడ్జి వద్ద సత్యాగ్రహం జరిపి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

అరెస్టయిన వారిని తరువాత విడుదల చేశారు.

భద్రాచలంకు ప్రత్యేక బస్సులు

హైదరాబాద్, మార్చి 20. శ్రీరామనవమి ఉత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు భద్రాచలంకు మార్చి 25 నుండి ఏప్రిల్ 7 వరకు ప్రత్యేక బస్సులను నడుపుతారు.

ఈ ప్రత్యేక బస్సులు విజయవాడ, భీమవరం, నర్సాపూర్, కాకినాడ, గుంటూరు, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, కొవ్వూరు, ఏలూరు, కరీంనగర్, హైదరాబాద్, నల్గొండ, సూర్యాపేట, వరంగల్ పంబీటిపట్నం, చీరాల నుండి భద్రాచలం వరకు నడుపుతారు.

సర్వోదయ సమ్మేళనం వాయిదా

హైదరాబాద్, మార్చి 23. ఏప్రిల్ 7 నుండి 3 రోజుల పాటు జరగనున్న సర్వోదయ సమ్మేళనం వారం రోజులకు వాయిదాపడింది. నిజామాబాదులో గాంధీపర్వతంపై ఏప్రిల్ 14న ఈ సమ్మేళనం ప్రారంభమవుతుంది.

నైరోబీ, మార్చి 23. ఏప్రిల్ 1నుండి విసుగుం సెలవు అంక్షలన్నిటిని కెన్యా ప్రభుత్వము తొలగించ నున్నది.

ఢిల్లీలో శ్రీ వాజ్‌పాయ్ ప్రభృతుల అరెస్టు

రైల్వే బడ్జెట్‌పై నిరసనప్రదర్శనలు

న్యూఢిల్లీ, మార్చి 23: నేడు న్యూఢిల్లీ రైల్వే స్టేషన్ బయట నిషేధాజ్ఞలను ఉల్లంఘించినందుకు జనసంఘ నాయకుడు శ్రీ ఎ. బి. వాజపాయ్‌ని 500 మంది పార్టీ కార్యకర్తలతో పాటు అరెస్టు చేశారు.

రైల్వే బడ్జెట్‌లో రైల్వే చార్జీలను హెచ్చించినందుకు నిరసనగా జనసంఘ కార్యకర్తల ప్రదర్శన సందర్భంగా ఈ అరెస్టులు జరిగాయి.

జనసంఘ ఢిల్లీ శాఖ మార్చి 16 నుంచి జరుపుతున్న 'బడ్జెట్ వ్యతిరేక వారం' చివరి రోజు సందర్భంగా నేడీ ప్రదర్శన నిర్వహించింది.

అరెస్టయిన వారిలో ఢిల్లీ మెట్రోపాలిటన్ కౌన్సిల్‌లో జనసంఘ నాయకుడు శ్రీ వి. కె. మల్హోత్ర, ఢిల్లీ కార్పొరేషన్‌లో ఆపార్టీ నాయకుడు శ్రీ బలరాజ ఖన్నా, శ్రీ ఐ. డి. మహాజన్, ఢిల్లీ డిప్యూటి మేయర్ శ్రీ యస్. సి. ఖండేల్వాల్ ప్రభృతు లున్నారు.

అరెస్టుకు ముందు శ్రీ వాజపాయ్ ఢిల్లీ రైల్వే స్టేషన్ బయట ప్రదర్శకుల నుద్దేశించి ప్రసంగిస్తూ బీహార్ సంఘటనలకు జనసంఘ కారణమన్న ప్రభుత్వ ఆరోపణను తీవ్రంగా ఖండించారు.

హింసా విధానాల పట్ల తమ పార్టీకి ఎన్నడూ విశ్వాసం లేదని, రాజధానిలో గుజరాత్, బీహార్‌లలో వంటి సంఘటనలను రెచ్చగొట్టే ఉద్దేశం లేదని ఆయన స్పష్టం చేశారు.

దేశంలోని పెక్కు ప్రాంతాలలో ప్రస్తుత తీవ్ర పరిస్థితులకు అధికార పక్షానిదే బాధ్యత అని శ్రీ వాజపాయ్ అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ అధికారాన్నంతటిని హస్తగతం చేసుకో యత్నిస్తున్నారని, అయితే ఆమె ఈ దేశానికి హిట్లర్ కావడానికి అనుమతించబోమని శ్రీ వాజపాయ్ పేర్కొన్నారు.

బీహార్‌లో హింసాకాండకు జయప్రకాశ్ ప్రోద్బలం

సి. పి. ఐ. ఆరోపణ

పాట్నా, మార్చి 23: మార్చి 18 వ తేదీన రాష్ట్రంలో జరిగిన దారుణ దుర్ఘటనకాండకు సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ప్రోద్బలమున్నదని భారత కమ్యూనిస్టు పార్టీ బీహార్ విభాగం నిన్న ఆరోపించింది. మార్చి 23 వ తలపెట్టిన బీహార్ బంద్‌ను ఉపసంహరించవలసిందిగా విద్యార్థుల కార్యాచరణ సంఘానికి ఆయన చేసిన విజ్ఞప్తి మభ్యపరచేదిగా వున్నదని కూడా సి. పి. ఐ. విమర్శించింది.

సి. పి. ఐ. బీహార్ విభాగం కార్యదర్శి శ్రీ జగన్నాథ సర్కార్ నిన్న ఒక ప్రకటన చేస్తూ, మార్చి 18 వ తేదీన లూటీలు, దహనకాండలు విచ్చలవిడిగా సాగించిన సంస్థలనుంచి, ఆనంద మార్గ్, జనసంఘ, ఆర్. ఎస్. ఎస్. ల నుంచి వైదొలగ వలసిందిగా శ్రీ జయప్రకాశ్ నారాయణ్ ఇంతవరకు విద్యార్థులకు విజ్ఞప్తి చేయలేదని అన్నారు.

"ప్రతపంపూర్ణ సమితిలో వున్న ఈసంఘాలున్నంతకే శ్రీ జయప్రకాశ్ ఆందదండ లున్నవి. గుజరాత్‌లో మాదిరి ఆందోళనను ప్రారంభించ వలసిందిగా శ్రీ జయప్రకాశ్ వారిని ప్రేరేపింతారు. చత్ర సంఘర్ష సమితిలో చేరవలసిందిగా తమ అరుణ్ శాంతి సేనను కూడా ఆయన సలహానిచ్చారు" అని శ్రీ జగన్నాథ సర్కార్ విమర్శించారు.

యువతరం వారికి మార్గదర్శకత్వాన్ని సమకూర్చాలని శ్రీ జయప్రకాశ్ నిజంగా అభిలషిస్తున్న పక్షంలో జనసంఘం, ఆర్. ఎస్. ఎస్., ఆనందమార్గ్‌ల వల్ల వాటిల్లే ప్రమాదం గురించి యువజనులను ఆయన హెచ్చరించాలని శ్రీ సర్కార్ సూచించారు.

'పుదుచ్చేరిలో అన్నా డి. యం. కె. ప్రభుత్వాన్ని బలపరిచేది లేదు'

శ్రీ కామరాజ్ స్పష్టీకరణ

మద్రాసు, మార్చి 23. పుదుచ్చేరిలో అన్నా డి. యం. కె. మైనారిటీ ప్రభుత్వాన్ని కాంగ్రెసు పార్టీ బలపరిచే ప్రసక్తిలేదని పాత కాంగ్రెస్ నాయకుడు శ్రీ కె. కామరాజ్ నేడిక్కడ స్పష్టంచేశారు.

శ్రీ కామరాజ్ ఢిల్లీ నుంచి తిరిగి రాగానే విలేఖరులతో మాట్లాడుతూ అన్నా డి.యం.కె. తో ఒక ఒప్పందానికి వచ్చే ప్రశ్నేలేదని అన్నారు.

తమిళనాడునుంచి రాజ్యసభ ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీలు బలపరిచిన శ్రీ యస్. ఎస్. మరిసామిని అన్నా డి.ఎం.కె. బలపర్చినందుకు అందుకు ప్రతిగా పుదుచ్చేరిలో అన్నా డి.ఎం.కె. ప్రభుత్వాన్ని కాంగ్రెస్ పార్టీలు బలపరుస్తాయా అన్న ప్రశ్నకు శ్రీ కామరాజ్ పైవిధంగా సమాధానం ఇచ్చారు.

తమిళనాడు కౌన్సిల్‌కు జరిగే ద్వైవార్షిక ఎన్నికలకు కాంగ్రెస్ తన అభ్యర్థిని ప్రకటించినందున రెండు కాంగ్రెసులు అన్నా డి. యం. కె.ను బలపరిచే ప్రసక్తి లేదని కూడా శ్రీ కామరాజ్ చెప్పారు.

అన్నా డి. యం. కె. నాయకుడు శ్రీ కె. మనోహరన్ నిన్న తనను కలుసుకొని కౌన్సిల్ ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ సహాయాన్ని కోరగా ఈ విషయమే స్పష్టంగా చెప్పినట్లు ఆయన తెలిపారు.

ఢిల్లీలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో చర్చల పిమ్మట ఇక్కడకు తిరిగివచ్చిన శ్రీ కామరాజ్ పుదుచ్చేరిలో రాజకీయ పరిస్థితిని గురించి పుదుచ్చేరి కాంగ్రెస్ నాయకులు శ్రీ శ్రీ ధనకాంతిరాజ శ్రీ అణ్ణామరి దురైస్వామి ప్రభృతులతో చర్చలు జరిపారు.

24 న శ్రీ పి. వి. నరసింహారావు లండన్ పయనం

హైదరాబాద్, మార్చి 23: "ఇండస్ట్రియల్ సొసైటీలో పాలుపంచుకోవడం అనే అంశంపై జరుగనున్న సదస్సుకు హాజరు అయ్యే నిమిత్తం మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు మార్చి 24 న లండన్ వెళ్ళనున్నారు. ఈ సదస్సు 5 రోజులపాటు జరుగుతుంది.

భారత సాంఘిక పరిశోధనా మండలి తరుపున శ్రీ నరసింహారావు ఈ సదస్సుకు హాజరవుతున్నారు. శ్రీ నరసింహారావు అమెరికా, పశ్చిమ జర్మనీ కూడా సందర్శిస్తారు. ఒక నెల పిమ్మట తిరిగి వస్తారు.

సంక్షేమ పథకాల అమలులో సమన్వయానికై రెండు కమిటీల ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 23: ప్రభుత్వం, సాంఘిక సంక్షేమ పథకాల అమలులో సమన్వయం ఏర్పరచుటకై రెండు కమిటీలను ఏర్పాటు చేసింది.

మొదటి కమిటీకి శ్రీ అయ్యప్ప, ఎం. ఎల్. ఎ., అధ్యక్షులుగా ఉంటారు. శ్రీ జి. కోటయ్య ఎం. ఎల్. ఎ., శ్రీ ఎం. శేషన్న ఎం. ఎల్. ఎ., శ్రీ లక్ష్మీనారాయణ ఎం. ఎల్. ఎ., శ్రీమతి శ్యామలాదేవి ఎం. పి., సభ్యులు ఉంటారు.

రెండవ కమిటీకి శ్రీ పి. వి. రమణ ఎం. ఎల్. ఎ., అధ్యక్షులు శాసన సభ్యులు శ్రీ ఎస్. వీరప్ప, శ్రీ కె. ప్రభాకరరావు, శ్రీ ఎం. నం. రత్నం, కుమారి ఎం. కమలమ్మ సభ్యులు.

ఈ కమిటీల తొలి సమావేశం మార్చి 26 న జరుగుతుంది.

వృద్ధ కాంగ్రెసు నాయకుడు జుగల్ కిశోర్ మృతి

ఆగ్రా, మార్చి 22: ప్రముఖ కాంగ్రెసు వృద్ధ నాయకుడు ఆచార్య జుగల్ కిశోర్ నేటి రాత్రి యిక్కడ మరణించారు. ఆయన వయస్సు 82 సంవత్సరాలు. శ్రీ జుగల్ కిశోర్ ఉత్తర ప్రదేశ్ విద్యామంత్రిగా కూడా పనిచేశారు. ఆయనను రెండు వారాలక్రితం ఆస్పత్రిలో ప్రవేశపెట్టారు. ఆయనకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.

గ్వాలియర్, మార్చి 23: గతరాత్రి ఇక్కడ పోలీసులు ఒక వ్యాపారస్థుని ఇంటిపై దాడి జరిపి రు. 2 లక్షల కరెన్సీ నోట్లు, 600తులాల బంగారం, బంగారు ఆభరణాలు, 6 లక్షల విలువగల హుండీలను స్వాధీన పరుచుకొన్నారు.

గుంటూరులో రు 8 కోట్ల వ్యయంతో వస్త్రాల మిలు

పొన్నూరు, మార్చి 23: గుంటూరులో రు. 8 కోట్ల వ్యయంతో ఒక వస్త్రాలమిల్లు నెలకొల్పబడుతుందని జిల్లాకలెక్టరు శ్రీ కె. చంద్రయ్య నిన్న ఇక్కడ, స్వయం సహాయ పథకం క్రింద ఒక పరిశ్రమను ప్రారంభిస్తూ అన్నారు. జిల్లాలో ఒక లక్షా అరవైవేల ఎకరాలలో ప్రత్తి పండింపబడుతూ, జిన్నింగ్ మిల్లుల సంఖ్య కూడా ప్రత్తి పండించే భూమి విస్తీర్ణంతోపాటు పెరుగుతున్నందున వస్త్రాల మిల్లు ఏర్పాటు కానున్నదన్నారు.

స్వయం సహాయ పథకం క్రింద జిల్లాలో 2010 దరఖాస్తులు రాగా 507 దరఖాస్తులు వివిధ స్థాయిలలో వుండగా వాటిలో 97 పథకాలు, రు. 16 లక్షల వ్యయంతో 400 మందికి ఉపాధి కల్పించేవి ఏర్పాటైనవన్నారు. నిన్న ప్రారంభింపబడిన ఎలక్ట్రిక్ తిగిరి రక్‌క్లిక్ పరిశ్రమకు రు. 10,200లు వ్యయం కాగలదు. ఇండియన్ బ్యాంకు దానికి రు. 7000 లు పెట్టుబడి పెట్టింది.

ఇండియన్ బ్యాంకు మేనేజర్ శ్రీ రంగారావు అధ్యక్షత వహించారు.

పరిశ్రమ యజమాని శ్రీ నారాయణరావు పరిశ్రమలో వివిధ యూనిట్లను గూర్చి, వివరించారు.

సంస్కృతకళాశాల ప్రిన్సిపాల్ శ్రీ కృష్ణభగవాన్ కూడా ప్రసంగించారు.

గుంటూరు వైద్య విద్యార్థుల సమ్మె

గుంటూరు, మార్చి 21: జూనియర్ డాక్టర్ల కోరికలకు మద్దతు సూచకంగా గుంటూరు వైద్య కళాశాల విద్యార్థులు నేడు సమ్మె చేశారు. జూనియరు డాక్టర్లు సమ్మెను కొనసాగిస్తున్నారు.

లేఖలు:

శ్రీశైలం ప్రాజెక్టు త్వరితగతి నిర్మాణావశ్యకత

ఆర్యా,

రాయలసీమ, నెల్లూరు, ఒంగోలు జిల్లాలకు భిక్ష పెట్టు శ్రీశైలం విద్యుత్ ప్రాజెక్టు పని చాలా మందకొడిగా జరుగుతుంది. ఈ ప్రాజెక్టువల్ల విద్యుదుత్పత్తి పెరుగుటేగాక, యీ కరవు వాతపడు జిల్లాలకు నీటి సాగు వసతి కూడా కలుగుననే ఆశలున్నవి. నీటిసాగు దేవుని కెరుక. అసలు విద్యుత్తు త్వరగా సన్నయి అయితే రైతులు తల తాకట్టు పెట్టి అయినా వుపయోగించుకొనుటకున్నా, పరిశ్రమల స్థాపనకు ఎంతో అవకాశ ముండునని నమ్ముకుంటే, ఆర్థిక వసతి తక్కువ కల్గించుచున్నందున ప్రాజెక్టు పనులు కుంటుపడుతూ, ఏటేటా ఖర్చులు కోట్లకు పెరుగుచున్నవి. ఇక శ్రీశైలం విద్యుత్తు ప్రాజెక్టు వివరాలు పరికించండి. ఇంజనీరింగు సిబ్బంది అమిత కష్టాలకోర్చి, ప్రపంచంలోని యింజనీర్ల మన్ననలు పొందేట్లు యీ ప్రాజెక్టు పనులు తీర్చి దిద్దుతున్నారు.

కృష్ణానది నల్లమల కొండలలోయలలో 54 మైళ్ళ పొడవున ప్రవహించుచున్నది. నేడు శ్రీశైలం ప్రాంతములో పాతాళ గంగ అనబడుచోట + 333.00 లెవెలులో నీరు వున్నచో కృష్ణానది 207 అడుగు లోతు గలదు. అక్కడినుండి క్రమముగ లోతు తగ్గుతూ + 500 లెవల్‌తో బాగా లోతుతగ్గి నకారణంగా శ్రీశైలండాము కట్టుటకు అక్కడ నిర్ణయించబడినది. ఈ శ్రీశైలం డాం నిర్మించు ప్రాంతమున నది పరీవాహక ప్రదేశము 79,553 చ. మైళ్ళు. శ్రీశైలం హైడ్రో ఎలెక్ట్రిక్ ప్రాజెక్టు మొదటిదశలో 440 మెగావాట్లు, రెండవ దశలో 770 మె. వాట్లు విద్యుచ్ఛక్తి తయారగుటకు నిర్మించబడుచున్నది. ఈడాము 1680 అ. పొడవున, రోడ్డు ముట్టమునకు కట్టబడుచున్నది.

దిగువ భాగములోని శాశ్వత కాంక్రీటు డాము. నిర్మించిన రాక్‌ఫిల్ కాపరు డాము 1966 లో వచ్చిన వరదలకు కొంత కొట్టుకపోయినది. కాఫరు డాము నిర్మాణము మిగిలివున్న భాగము పైననే నిర్మించవలెనని నిపుణుల సంఘం అభిప్రాయపడిరి. మొత్తము 5,50,000 ఘ. అ. కాంక్రీటు పని మార్చి 1967 నాటికి పూర్తి అయినది. రోజుకు 900 ఘ. గ. రాళ్ళతో కాంక్రీటు పని జరిగినది. ఈవిధంగా శాశ్వత కాఫరు డాం నిర్మించి యీ రెండు డాములకు మధ్యనున్న నీరు 8 గంటలలో 130 క్యూసెక్కుల పంపింగ్ కెపాసిటిలో 2-5-1967 నాటికి తోడివేయడం జరిగి నదీ గర్భము బయటకు కన్పించినది. ఈవిధంగా కాఫరు డాముల నిర్మాణము, పుల్లింపు కార్యక్రమములే చాల కష్టతరమైనవి. ఇంజనీర్లు, చేసిన కృషి మరువరానిది. ప్రస్తుతము 1680 అ పొడవు 400 అ. ఎత్తున జల విద్యుత్ పథకము క్రింద నిర్మించవలసిన ప్రధానమైన డాము పని తొందరలో పూర్తి చేయవలసి వున్నది.

భారత రత్న జవహర్‌లాల్ నెహ్రూ 24-7-63 న శంకుస్థాపన చేసిన యీ ప్రాజెక్టు, పని దేశములో ప్రస్తుతము ఎదుర్కొనుచున్న విద్యుత్ కొరత దృష్ట్యా కొంత తొందరలో పూర్తి చేయవలసిన అవసరమెంతయో వున్నది. అనాదిగా, ఆధ్యాత్మిక ఆరాధనలకు యోగ్యమైన శ్రీశైల మల్లికార్జుని నిలయము దేశ సౌభాగ్యమునకే నవీన దేవాలయము; యీ పథకం పూర్తి అగుటతో కాగలదు. సామాన్య ప్రజల మన్నన అందుకొంటున్నమన ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ప్రభుత్వము కనీసము 1975-76లో నైనా యీ పథకం పూర్తి చేయించాలి.

రావిపాటి మహానంద,
దర్శి.

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి నిధులు

ఆర్యా,

యావద్భారతదేశమునకు జ్ఞానోదయము కలిగించు మీ సంపాదకీయము చాల ప్రశంసనీయమైనది. తిరుమల దేవుని నిధులను పరిశ్రమలు నెలకొల్పుటకు వినియోగించిన ప్రభుత్వము వారి యాలోచన కడు శోచనీయము. ఇప్పటికే తగిన సౌకర్యములు లేక యాత్రికులు యనేక యిక్కట్లకు లోనగు చున్నారు. భక్తులు సమర్పించు కానుకల పరిశ్రమల పెట్టుబడికి ఉపయోగించుట కంటే — మన రాష్ట్రములో శిథిలావస్థలో నున్న దేవాలయములను తిరిగి నిర్మించుట కున్నూ, నిరుపేదలకు విద్య, వైద్య సౌకర్యములు కల్పించుటకున్నూ, వికలాంగులకు శరణాలయములు యేర్పరచుట కున్నూ, నిస్సహాయ స్థితిలో నున్న కళాకారులను పోషించుటకున్నూ, హిందూజాతిని ఉద్ధరించుటకున్నూ ఉపయోగించిన యెడల పుణ్యము, పురుషార్థములు లభించునని భావించుచున్నాను.

ఆందే వెంకటేశ్వరరావు
హైదరాబాద్.

ప్రమాదకరమైన దమ్మెన్ను వంతెన

ఆర్యా! పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం నుంచి పాలకొల్లు, లంకల కోడేరు, ఇరగవరం మీదుగా తణుకు, తణుకునుంచి ఉండ్రాజవరం, నెవార్త దమ్మెన్నుబాణాలు మీదుగా నిడదవోలుకు ఆర్. టి. సి. బసు సర్వీసును ప్రారంభించినారు. ఈ సర్వీసువలన ఆయా గ్రామాలకు వాటికి చేరినప్పు అనేక గ్రామ ప్రజలకు ప్రయోజనకరంగా ఉన్నది.

బస్సు అప్పనేలల నడిచేటందుకు తగినరోడ్డు సదుపాయము లేదు. ఎదురుగావచ్చే వాహనాలు తప్పుకోవడానికి అనేక గ్రామాల వద్ద రోడ్డు ఇరుకుగా ఉన్నది. ఆర్. టి. సి. బస్సు నడపడము కష్టంగా ఉన్నది. అన్నిటిని మించి, ప్రమాదకరమైన విషయము, దమ్మెన్ను కాలువ మీద వంతెన దాటటం. ఈ వంతెనమీదకు వేసిన రోడ్డు నిట్టనిలువుగా వున్నది. రోడ్డుకు యిరుప్రక్కల రక్షణ ఏర్పాట్లు లేవు. క్రిందకు చూస్తే బ్రహ్మాండమైన అగాధం. ఈ లోయలో గతంలో ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు కూడా వెనుకకు జారి పడిపోవడం, ప్రాణ నష్టం జరిగింది. ఈపరిస్థితుల్లో ఆర్. టి. సి. బస్సుకు ఎలా పరిణమను రోయించా తెలియదు. ఇప్పటికైనా ఈ యిరిది ఉపయుక్తమైన సర్వీసు గనుక మరి ఆవంతెనవద్ద సరైన రక్షణ ఏర్పాట్లు చేయవలసిన బాధ్యత ప్రభుత్వానిది. వర్షాకాలం రాకుండానే అతి త్వరలో తగు జాగ్రత్త తీసుకోవాలని కోరుతున్నాను. ప్రయాణ సౌకర్యం లేక నానా అగచాట్లు పడుతున్న ప్రజలు, ప్రాణాలు అరచేతితో పట్టుకుని తప్పనిసరిగా ప్రయాణం చేస్తున్నారు. ప్రమాదం జరుగకముందే జాగ్రత్త పడడం శ్రేయస్కరమని మనవి చేస్తున్నాను.

కె. హనుమంతరెడ్డి, కానూరు.

'సెర్చ్‌లైట్' పత్రికకు సహాయం: కేంద్రం హామీ

పాట్నా, మార్చి 22: 'సెర్చ్‌లైట్', ప్రదీప్ పత్రికలలో న్యూస్‌ప్రింటు వస్తువులు, యంత్రాలు, పరికరాలు కొల్పోయిన వస్తువులు చేయ్యడంలోనూ, అవసరమయిన సహాయం కేంద్రం చేయగలదని నిన్న కేంద్ర రేడియో సమాచారశాఖ ఉపమంత్రి శ్రీ ధర్మవీర్ సిన్హా బీహార్ వర్కింగ్ జర్నలిస్టుల యూనియన్ అధ్యక్షుడు శ్రీ హీరా ప్రసాద్ చతుర్వేదికి హామీయిచ్చారు.

మార్చి 18 న ఆందోళనలో అల్లరి మూకలు తగలపెట్టిన 'సెర్చ్‌లైట్' భవనం, ప్రెస్‌ను శ్రీ సిన్హా చూశారు. ఈ పత్రికకు న్యూస్‌ప్రింట్ స్పెషల్ కోటా కేటాయించే విషయమై పరిశీలించగలనని ఆయన అన్నారు.

గృహబలం

25-3-74 సోమవారం

శ్రీ ఆనంద చైత్ర శుద్ధ విదియ రాత్రి 2-36 కు, రేవతి సాయంకాలం 4-40 కు, దక్షిణ శృంగ చంద్రోదయము ఈరోజు వర్జ్యం — దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన పదవీ స్వీకారము, అద్దె ఇండ్లు మారుట, క్రయ — విక్రయములు ఆభరణాది ధారణము చేయవచ్చును.

మేషం: త్రిపుట — శ్రమగల కార్యక్రమాలున్నా అవి నెరవేరుతాయి. వృత్తి వ్యాపారాలు భారంగా వున్నా ఫలితం వుంటుంది. ఇచ్చిన బుణాలు వసూలు చేస్తారు.

వృషభం: అనుకూల మయిన రోజు. మీ ఆలోచనలు కలిసివస్తాయి. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా వుంటాయి. విందులు విలాసాలు అనుభవిస్తారు.

మిథునం: ఆరోగ్య విషయంలో జాగ్రత్త చూపండి. ముఖ్య కార్యక్రమాలలో దైవబలం వుంటుంది. వృత్తి వ్యాపారాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ఆధ్యాత్మిక వైజ్ఞానిక రంగాలలో ఆసక్తి చూపుతారు.

కర్కాటకం: ఆరోగ్యం లోపిస్తుంది తొందరగల కార్యక్రమాలు — నిలకడలేని వృత్తి వ్యవహారాలు నిర్వహిస్తారు. ఆశ్రీవారికి శ్రమాధిక్యత.

సింహం: వ్యయ ప్రయాణాలు గల కార్యక్రమాలు — ఆరోగ్య లోపం — ప్రయాణాలలో ప్రమాద సూచనలు. అకాలంలో ఆహార విహారాలు సంభవం. జాగ్రత్త సూచన.

కన్య: అనుకూల మయిన రోజు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. ముఖ్య కార్యక్రమాలు ఈరోజు పూర్తి చేయండి. నెరవేరతాయి.

తుల: అనుకూల మయిన రోజు. బంధుమిత్రులతో విద్యా వైజ్ఞానిక వ్యాసంగాలతో కాలం గడుపుతారు. ప్రయత్నాలు శ్రీఘ్రంగా నెరవేరుతాయి.

వృశ్చికం: విందులకు విలాసాలకు అధికవ్యయం చేసినా, వృత్తి వ్యాపారాలు లాభించి ఆదాయం కూడా వుంటుంది. కుటుంబ సౌఖ్యం ఏర్పడుతుంది. ముఖ్య కార్యాలు ఈరోజు పూర్తి చేయవచ్చు.

ధనుస్సు: వాటలలో పొరపాట్లవల్ల కార్య హాని సంభవించే సూచనలున్నాయి. మామూలుగా మీ కార్యక్రమాలు నిర్వహించి లాభం పొందండి.

మకరం: అనుకూల మయిన రోజు. ముఖ్య కార్యాలు — వ్యవహారాలు ఈరోజు పూర్తి చెయ్యండి. ఫలితం వుంటుంది. వృత్తి వ్యాపారాలు కూడా లాభిస్తాయి. ఆలోచనలు కలిసి వస్తాయి.

కుంభం: మీ తెలివితేట లుపయోగించి కొన్ని కార్యాలు నెరవేరుతాయి. ప్రయత్నాలు సాగించవచ్చు. వృత్తి వ్యవహారాలలో ఆలోచనలు కలిసివస్తాయి. ముఖ్య వ్యవహారాలు ఈరోజు పూర్తి చేయండి.

మీనం: బంధు మిత్రుల సహాయ్యంలో సతమతమవుతారు. సుఖ — శాంతులు లభించినా ఏదో ఒక లోటు కనిపిస్తుంది. ముఖ్య కార్యాలు రేపటికి వాయిదా వేయండి.

ఓపెన్ వ్యాగన్ స్పెషల్ రైళ్లలో బెల్లం ఎగుమతులు ప్రారంభం

ప్రభుత్వ డిప్యూటీ కార్యదర్శి, రైల్వే అధికారులచే అనకాపల్లి మార్కెట్ పరిశీలన

అనకాపల్లి, మార్చి23: ఇక్కడ బెల్లం మార్కెట్ పరిస్థితులను పరిశీలించడానికి ప్రభుత్వ ఆహార, వ్యవసాయశాఖ కార్యదర్శి శ్రీ ఎస్. పేర్మాలు నిన్న ఇక్కడకు వచ్చి వర్తక ప్రతినిధులతోనూ, అధికారులతోనూ చర్చించారు. వర్తక సంఘం కార్యదర్శి శ్రీ కె.వి. వి.సూర్యరాజు రు. 6 కోట్ల విలువచేసే2000 వ్యాగన్ల బెల్లం ఎగుమతులులేక నిలిచి పోయినందున వర్తకులు, రైతులు, కార్మికులు తీవ్ర కష్ట నష్టాలకు గురిఅవుతున్నారని తెలియజేశారు. ప్రభుత్వం వెంటనే పూనుకొని పరిస్థితి ఇంకనూ విషమించకుండా వ్యాగన్లు సప్లయి చేయ అనికోరారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ ఈ సందర్భంలో ఆగు విధంగా వ్యవహరించలేదని అసంతృప్తిని ఆయన వెల్లడించారు.

ఓపెన్ వ్యాగన్లలో ఎగుమతి చేయడానికి వర్తకులు అంగీకరించినందువల్ల నిన్న బండి ఒకటి రాయపూర్ దు బయలుదేరివెళ్ళింది మధ్యప్రదేశ్‌లోని కాట్ని, సాగర్‌లకు కూడా ఓపెన్ వ్యాగన్ స్పెషల్స్‌తో సరుకు పంపడానికి వర్తకులు సంసిద్ధంగావున్నారు.

బెల్లం నిల్వల ఎగుమతుల విషయంలో ఇంతవరకు అలసత్వంగా వున్న సమస్యలను సరిష్కరించాలని దక్షిణామధ్య రైల్వే జనరల్ మేనేజర్ నిక్కోలి గ్రహించినారని ఆయనచే ప్రత్యేకంగా పంపబడిన దక్షిణ మధ్య రైల్వే మార్కెటింగ్, సేల్సు సూపరింటెండెంట్ శ్రీ ఎస్.ఏ. సజ్జద్ అన్నారు.

డిప్యూటీ కార్యదర్శి, రైల్వే అధికారులు ఇక్కడ బెల్లం మార్కెట్ సమస్యను సత్వరంగా పరిష్కరిస్తామని తెలియజేశారు.

విశాఖజిల్లా కలెక్టరు శ్రీ కె. జయభారత రెడ్డి నిన్న ఇక్కడకు వచ్చి బెల్లం మార్కెట్ పరిస్థితిని పరిశీలించారు.

రైల్వే బడ్జెట్‌కు లోక్‌సభ ఆమోదం

సమ్మెకు దిగవలదని పనివారలకు మంత్రి ఎల్. ఎన్. మిశ్రా విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి23: ఏప్రిల్ 10తరువాత తలపెట్టిన సమ్మెను విరమించవలదని రైల్వే పనివారికి, ట్రేడ్ యూనియన్ నాయకులకు మంత్రి ఎల్. ఎన్. మిశ్రా విజ్ఞప్తి చేసిన అనంతరం 1974—75 సంవత్సరం రైల్వే బడ్జెట్‌ను లోక్‌సభ నేడు ఆమోదించింది. ఏడు గంటలసేపు జరిగిన చర్చకు సమాధానమిస్తూ, రైల్వే పనివారల కోర్కెలన్నింటినీ ఆమోదిస్తే ఏడాదికి 450 కోట్ల రూపాయలు మేరకు అదనపు ఖర్చును రైల్వేలు భరించవలసి ఉంటుందని, ఆర్థికంగా ప్రస్తుతం ఉన్న ఇబ్బందులను దృష్టిలో పెట్టుకున్నప్పుడు ఇది సాధ్యం కాదని శ్రీ మిశ్రా అన్నారు.

అయితే, రైల్వే పనివారల న్యాయసమ్మతమైన కోర్కెల విషయంలో చర్చలకు తాము ఎప్పుడూ సిద్ధమేనని శ్రీ మిశ్రా స్పష్టం చేశారు.

పే కమీషన్ సిఫారసులవల్ల రైల్వే పనివారల వేతనాలలకి ఏర్పడిన అస్తవ్యస్త పరిస్థితి పరిశీలనకు నియమించిన ఉపసంఘం నివేదిక ప్రభుత్వానికి అందిన తరువాత నిర్ణయించగలమని అన్నారు. రైల్వే పనివారలతో సత్సంబంధాలు నెలకొల్పడానికి, 'పర్సనల్ సర్వీస్' విభాగాన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి శ్రీ మిశ్రా ప్రకటించారు.

నిరుద్యోగ విద్యావంతులకు రైల్వే బుక్‌స్టాల్స్ నిర్వహణకు సంబంధించిన పథకం నిబంధనలను మరింతగా సడలించనున్నట్లు తెలియజేశారు. రైల్వేలలో పనివారల కాలల నిర్వహణ బాధ్యతను కూడా నిరుద్యోగ విద్యావంతులకు అప్పగించడానికి సిద్ధమేనని పేర్కొన్నారు.

ఉక్కు కర్మాగారాల వద్ద నిల్వ ఉండిపోయిన దుక్క ఇనుము, ఉక్కు నిల్వలను తరలించడంలో రైల్వేవారు విఫలమైనట్లు వచ్చిన ఆరోపణలను ప్రస్తావించి, పనివారల ఆందోళనల వల్ల కొన్ని చిక్కులు ఎదుర్కొనవలసి వచ్చిన మాట నిజమేనని అంగీకరించారు.

నూతన రైల్వే మార్గం నిర్మాణంలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యం ఇవ్వగలమని శ్రీ మిశ్రా హామీ యిచ్చారు.

ప్రధానమంత్రి ఆంధ్రప్రదేశ్ పర్యటన వివరాలు

హైదరాబాద్, మార్చి 23: ప్రధాని మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆంధ్రప్రదేశ్ పర్యటన కార్యక్రమం ప్రకారం ఆమె ఏప్రిల్ 6న యిక్కడికి వస్తున్నారు.

శ్రీమతి గాంధి ఏప్రిల్ 7వ తేదీ ఉదయం బీబీనగర్—నడికుడిరైల్వేలైనుకు శంకుస్థాపన చేసిన తరువాత, హైదరాబాద్ సమీపంలోని చెర్లపల్లిలో కేబుల్స్ ఫ్యాక్టరీకి ప్రారంభోత్సవం చేస్తారు.

మధ్యాహ్నం హైదరాబాద్‌లో కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో తరువాత విమానంలో విజయవాడకు వెడతారు.

విజయవాడలో రైల్వేవ్యాగన్ల రిపేరు వర్క్‌షాపునకు శంకుస్థాపన చేసిన పిమ్మట, బాపూజీహౌస్ స్మారక కళాశాలకు ప్రారంభోత్సవం చేస్తారు. తరువాత థర్మల్ కేంద్రానికి శంకుస్థాపన చేసి సాయంకాలం హైదరాబాద్‌కి తిరిగివస్తారు.

ఏప్రిల్ 7 రాత్రి శ్రీమతి గాంధి విమానంలో ఢిల్లీకి వెడతారు.

కేంద్ర రైల్వే మంత్రి శ్రీఎల్. ఎన్. మిశ్రా, పారిశ్రామికాభివృద్ధి శాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం కూడా ఈ కార్యక్రమాలలో పాల్గొననున్నట్లు తెలుస్తున్నది.

ప్రధానితో కామరాజ్ రెండవ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 23 : పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కె. కామరాజ నేడిక్కడ రెండవ పర్యాయం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని కలుసుకున్నారు. ఆయన ఇంతకు ముందు బుధవారంనాడు ప్రధానమంత్రిని కలుసుకున్నారు.

తమిళనాడులోను, మొత్తం దేశ రాజకీయ పరిస్థితిని గురించి, దేశంలో కొన్నిచోట్ల జరుగుతున్న హింసాకాండను గురించి వారు చర్చించినట్లు తెలుస్తున్నది.

శ్రీ కామరాజ రేపు మద్రాసువెళ్ళి, పాత కాంగ్రెసు వర్కింగ్ కమిటీ సమావేశాలకు హాజరయ్యే నిమిత్తం ఏప్రిల్ 3 వ తేదీన తిరిగి ఇక్కడకు వస్తారు.

యు. పి. బడ్జెట్‌లో రు. 23 కోట్లు లోటు

లక్నో, మార్చి 22 : 1974—75 సంవత్సరానికి సమర్పించిన ఉత్తర ప్రదేశ్ తాత్కాలిక బడ్జెట్‌లో 23.57 కోట్ల రూపాయల లోటు మొత్తంమీద ఉండగలదని అంచనా వేయబడింది. రాష్ట్ర శాసనసభకు నేడు సమర్పించిన బడ్జెట్ అంచనాలబట్టి, రెవిన్యూ ఖాతాక్రింద రాబడి 621.84 కోట్లు, పెట్టుబడి ఖాతాక్రింద సమకూర్పు 138.53 కోట్లు ఉండగలదని ఆర్థికమంత్రి శ్రీ తివారీ తెలియజేశారు. రెవిన్యూ ఖాతా క్రింద ఖర్చు 605 కోట్లు, పెట్టుబడిఖాతా క్రింద ఖర్చు 173.85 కోట్లు ఉండగలవని అన్నారు.

పూనా, మార్చి 23: ర్యాలీలో విషపూరితమైన కల్లు త్రాగిన 30 మందిని ఇక్కడ ఆస్పత్రిలో చేర్చారు. వీరిలో 20 మంది ఆరోగ్యం కుదుటపడటంతో వారిని మధ్యాహ్నం విడుదల చేశారు.

డాక్టర్ చెన్నారెడ్డి హైదరాబాద్ తిరిగి రాక

హైదరాబాద్, మార్చి 23: తెలంగాణా కాంగ్రెసు నాయకుడు డాక్టర్ ఎం.చెన్నారెడ్డి ఢిల్లీలో నెలరోజులు గడిపిన పిమ్మట నేడిక్కడికి తిరిగివచ్చారు.

ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నాయకత్వంపై ప్రజలకు వున్న నమ్మకం ఉత్తరప్రదేశ్, ఒరిస్సా ఎన్నికలు రుజువు చేశాయని ఆయన అన్నారు.

డాక్టర్ చెన్నారెడ్డి ఉత్తరప్రదేశ్, ఒరిస్సాలలో ఎన్నికల పర్యటించారు.

ముఖ్యమంత్రికి శ్రీ రఘునాథరెడ్డి ప్రశంస

హైదరాబాద్, మార్చి 23 : రాష్ట్రం నుంచి రాజ్యసభకు జరిగిన ఎన్నికలలో మొత్తం ఆరు స్థానాలు కూడా కాంగ్రెస్ కైవసం కావడం, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నాయకత్వ ప్రతిభకు నిదర్శనమని కేంద్ర కార్మిక పునరావాసశాఖ మంత్రి నేడు ప్రశంసించారు.

విలేఖరులతో మాట్లాడుతూ, పార్టీలో ఎటువంటి వివాదాలకు తావీయకుండా శ్రీ వెంగళరావు సమర్థంగా వ్యవహరించడం వల్లనే, అధికారపక్షం అన్ని స్థానాలను గెలుచుకో గలిగిందని నిస్సందేహంగా చెప్పవచ్చునని శ్రీ రఘునాథరెడ్డి అన్నారు.

తనకు గుర్తున్నంతవరకు, భారత శాసనసభల చరిత్రలోనే ఇది అపూర్వమైన విషయమని కూడా ఆయన అన్నారు.

అంతేకాక ఈ ఎన్నికలలో కాంగ్రెస్ విజయం అధికార పక్షంపట్ల ప్రతిపక్షాలకు ఉన్న విశ్వాసం కూడా స్పష్టమవుతున్నదని ఇది శుభపరిణామమని కూడా శ్రీ రఘునాథరెడ్డి అన్నారు.

4 వ వారం
రాజమండ్రి: ఊర్వశి A/c
నవశక్తి ఫిలిమ్స్ సమర్పించు
యాదోంకీ బారాత్ కలర్
రామకృష్ణా ఫిలింస్
ఉగాది శుభాకాంక్షలు!
రమ్యమైన 11 వ రోజు
ఏలూరు: దేవరాజ్
కడప: శ్రీనివాస
నిర్మాత: నాసిర్ హుసేన్
సంగీతం: ఆర్.డి.బర్మన్

నూతన సంవత్సర శుభాకాంక్షలతో
నేటి ఉదయం 9 గంటలకు
ప్రకాశం రోడ్, విజయవాడ-520002 లో
"టైరు" సేల్సు బ్రాంచి
ప్రారంభించుచున్నామని తెలియజేయుటకు సంతసించుచున్నాము.
మీకు కావలసిన ట్రక్కు, ట్రాక్టరు, కారు మొ. టైర్లకు మరియు జీప్ అండ్ ఇంటర్‌నేషనల్ ట్రాక్టరు స్పేరుపార్టులకు సంప్రదించండి
గారపాటి గారేజి 1959
ఆథరైజుడు డీలర్సు: జీప్ అండ్ ఇంటర్‌నేషనల్ ట్రాక్టర్సు.
గాంధీనగరం, విజయవాడ-520003.
ఫోన్ నెం. 73663, 73773.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు
మా హృదయపూర్వక
ఉగాది శుభాకాంక్షలు
ప్లైవుడ్ సిండికేట్
బందరు రోడ్డు
(టి. వి. రామయ్యపార్కు ఎదురుగా)
విజయవాడ-520002
ఫోను : 61436

గ్రామ్స్ : "సావరిన్" ఫోన్స్ : 1011 960
ప్రతిమా వైన్స్
కర్నూలు
తమ బ్రాంచిని 43/51 నర్సింగరావు పేట, కర్నూలు వద్ద 24-3-1974 తేది ఉగాదిరోజున తమ ఎఫ్ ఎల్ 15 స్టేట్ వైడ్ లైసెన్సు ద్వారా ఆంధ్రప్రదేశ్ లిక్కర్ డీలర్స్‌కు సేవ చేయ నారంభిస్తుంది.
బీర్ మరియు లిక్కర్ల కోకు ఆర్డర్లు కోరబడుచున్నవి.
దయవుంచి దర్శింపు చేయండి.

సైరాబాను దామన్ ఔర్ ఆగ్
శ్రీగజలక్ష్మీ పిక్చర్స్

పెళ్ళిచేసిచూడు!
వివాహాది శుభకార్యములలో మీ అందరి అభిరుచులకునచ్చే క్రొత్తఫాషన్ వస్త్రాలకు తప్పక విచ్చేయండి!
శ్రీకృష్ణాషోరూమ్
ఫోన్: 74476 విజయవాడ.1

సెక్సు హాస్పటల్
దురభ్యాసాలకు లోనై దాంపత్య సౌఖ్యం అనుభవించలేనివారు వెంటనే సంప్రదించండి!
డా. A. పూర్ణచంద్రరావు
N.D.F.M.P.U (CEYLON) R.A.M.P
గవర్నరుపేట, విజయవాడ-2 (A.P)
సుఖవ్యాధులకు ప్రత్యేక చికిత్సగలదు

నేడే చూడండి!
విజయవాడ : శ్రీ కనకదుర్గ A/c
వైజాగ్ : గీత్ థియేటర్ A/c
ఆ గలే లగ్ జా
సంగీతం: R.D. బర్మన్

నేడే చూడండి!
వైజాగ్ - మనోరమ (డీలక్స్)
అన్ని వయస్సులవారికి అన్ని తరగతులవారికి అత్యంత వినోదాత్మకమైన చిత్రం!
సమాధి
ఈస్ట్‌మన్‌కలర్
ధర్మేంద్ర, జయబాదురి, ఆశాపరేఖ్
సంగీతం ఆర్. డి. బర్మన్.

మార్చి 30 విడుదల!
ఉగాది శుభాకాంక్షలతో
కిరణ్‌కుమార్, రూపేష్‌కుమార్ & ప్రేమ్‌నాథ్ నటించిన
రాజా కాకా
సంగీతం: కళ్యాణ్‌జీ ఆనంద్‌జీ

సకల జనావళికి ఉగాది శుభాకాంక్షలు!
విజయవాడ: వెంకటేశ్వర
గుంటూరు: నాజ్ అప్సర
యువతరానికి రామానంద్‌సాగర్ అపూర్వ కానుక!
కిరణ్‌కుమార్
జల్తేబదన్
శ్రీవిజయలక్ష్మి రిలీజ్

సినిమా థియేటర్ ప్లానులకు, నిర్మాణానికి, సాంకేతిక పర్యవేక్షణకు సంప్రదించండి:
HOWARD ROARK'S
ENGINEERS & ARCHITECTS
GANDHINAGAR, VIJAYAWADA 520003
హొవార్డ్ రొఆర్క్స్ ఇంజనీర్స్ అండ్ ఆర్కిటెక్ట్స్
గాంధినగర్, విజయవాడ-3. ఫోన్: 76482 పి.పి.

ఉగాది శుభాకాంక్షలతో
లక్ష్మీ సారధి కంపెన్ని సమర్పించు
"సంపంగి"
"సౌగంధిక శృంగార్"
"జగదాంబికా దర్బార్"
పరిమళ బత్తీలతో మీ యిష్టదైవాన్ని ఆరాధించి-ఆనందించి-తరించండి!
-: డిస్ట్రిబ్యూటర్సు కావలెను :-
ఆంధ్రప్రదేశ్ లో ప్రతి ముఖ్యమైన పట్టణములోను మా ప్రొడక్టు విక్రయించుటకు అభిలాషగల "డిస్ట్రిబ్యూటర్సు" నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.
లక్ష్మీ సారధి కంపెన్ని,
గంగానమ్మపేట, తెనాలి-1.

కాంతారావు ఫాన్స్ క్లబ్, నర్సరావుపేట (ఏ. పి.) 522601 వారు నిర్వహించు "గుండెలుతీసిన మొనగాడు" చలన చిత్ర పోటీలో పాల్గొనండి. ప్రవేశ రుసుము లేదు. ప్రవేశ పత్రముల అవసరములేదు, సినిమా టిక్కెట్లు జతపర్చనవసరములేదు. మీరు చేయవలసినదంతా 1. మీకు నచ్చిన దర్శకత్వ సన్నివేశం (ఘట్టం) 2. మీకు నచ్చిన పాట, 3. మీకు నచ్చిన ఛాయాగ్రహణ, చిత్రీకరణ, 4. నచ్చిన హాస్య సన్నివేశం, 5. చిత్రంపై అభిప్రాయం.
పై వాటికి సమాధానంతో చిన్న వ్యాసాన్ని వ్రాసి కార్యదర్శి, కాంతారావు ఫాన్స్ క్లబ్, నర్సరావుపేట (ఏ. పి.) 522601 వారికి ఏప్రిల్ 15 లోగా అందేటట్లు పంపాలి. ఉత్తమమైనవి సాంకేతిక నిపుణులే న్యాయ నిర్ణేతలు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే వరుసగా రెండేళ్లు
చెల్లెలికాపురం (1971), కాలంమారింది (1972)
చిత్రాలకు బంగారునంది అవార్డులు
గెలుచుకున్న మా ప్రియతమ దర్శకుడు
శ్రీ కాశీనాథుని విశ్వనాథ్ గార్కి
మా హృదయపూర్వక శుభాభినందనలు



ఆంధ్ర ప్రేక్షకులకు సావరిన్ సినీ ఎంటర్‌ప్రైజెస్ సమర్పించు
అపూర్వ కానుక
శ్రీభరణి — స్క్రీన్: ఎ.ఆర్.ఎస్.శర్మ — సంగీతం: కె.వి. మహదేవన్

సంగ్రహ ప్రకటనలు

కావలెను

ఇం రేటరం కావలెను

120 కెవి.ఎ. లేక 60 కెవిఎ. సరికొత్తది గాని, మంచి రన్నింగు కండిషన్‌లో ఉన్నదిగాని కావలెను. ధర ఇతర వివరములతో సంప్రదించవలెను.

జగదాంబ, 70 ఎం.ఎం.
విశాఖపట్నం—2, (ఫోన్:4796)

అన్ని పట్టణములలోను చురుకుగా పనిచేసే సేల్సు రిప్రజెంటేటివ్‌లు కావలెను. జీతం రు. 500 — మీ సొంత చిరునామాగల స్టాంపు అతికించిన కవరుకు జతపరుస్తూ దరఖాస్తు చేసేది.

AMUL GRIPE WATER FACTORY
KURNOOL.

రాజమండ్రి ఎగ్జిబిషన్‌లో మాస్టాలు నెం. 3 నందు పనిచేయుటకు స్థానిక సేల్సు గర్ల్స్ కావలెను. 25—3—74 సోమవారం ఉదయం గం. 10 కు మాస్టాలు నందు ఇంటర్వ్యూలు జరుపబడును.

(శ్రీ దుర్గా ఇండస్ట్రీస్ (రిజిస్టర్డు)
గాంధీనగరం: ఏలూరు—2, ప. గో. జిల్లా.

ప్రకటన

వెన్వెంటనే కిర్లోస్కర్ (షిమోగా) మ్యాపు (మెషిన్ లక్ స్ప్రోర్ట్సు క్వాలిటీ లేత్‌మెషిన్లు లభించగలవు. వాయిదా పద్ధతి కొనుగోలు సౌకర్యంకూడా తక్షణమే సమకూర్చ బడగలదు. షోరూమ్ దర్శించి తృప్తి పడండి: 'మోడీ'28/2/4పోస్ట్ఆఫీసువీధి, మద్రాస్1.

స్వేచ్ఛా జీవి.

మన దేశంలో ఆకలి కరువులు, నిరుద్యోగులు ఉన్నంతవరకు తృప్తిగా భుజించడానికి మనం సిగ్గుపడాలి — గాంధీజీ.

అపును బాపూజీ కలలను గన్న రామ రాజ్యం ఎక్కడుంది? ఉచిత వివరాలకు, పో. బి. 1588, సికింద్రాబాద్. 500003.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, నూతన ఉగాది శుభాకాంక్షలు!

తమిళనాడు పొంగల్ బంపర్ (డ్రా లో ఎల్.ఏ. సీరీస్‌లో రెండవ బహుమతి మా ఏజన్సీ ద్వారా అమ్మిన టిక్కెట్టులో వచ్చినందువలన వారి వాస్తవ్యులకు లభించినందుకు సంతోషిస్తున్నాము.

రాజస్థాన్ స్టేట్ లాటరీ మినీ బంపర్ రెండు లక్షల ఏభైవేల రూపాయలు, రు. లక్ష మొదలైన 5 బహుమతులు గలవు, మైసూర్ స్టేట్ ఉగాది బంపర్ మూడు లక్షల రూపాయలు ఇవ్వనున్నారు. 10 టిక్కెట్టులకొనువారికిపోస్టేజి ఉచితం.

వనదుర్గా ఏజన్సీ,
దుర్గాభవన్ బిల్డింగ్స్, విజయవాడ—2.
ఫోన్: 74217

యోగ విద్య

యమ, నియమ, ఆసన, ప్రాణాయామాలు పోస్టల్ ట్యూషన్ ద్వారా నేర్పి, ఎట్టి మొండి వ్యాధులయినా నివారించబడును. వివరములకు. నల్లగొండ రామచంద్రరావు,

సత్యనారాయణపురం, విజయవాడ 11.

FINANCIAL

భూమి, కట్టడము, షాపులు, థియేటర్, వ్యాపారము, మిల్లులు, ఫ్యాక్టరీలు, ప్లాంటేషన్ వస్తారాసిన ఆస్తిపన్ను నివేశ ము ఇరవది ఆంబదుడువే రూపాయల నుంచి పదిలక్షల రూపాయలవరకు పెట్టుబడి లభించగలదు. వివరములకు: SHAH & COMPANY,
107, C. P. Tank Road,
1st Flour, Bombay-4

అమ్మకము

4 సి. ఎఫ్.టి. బాటిల్ కూలర్సు ఇంపోర్టెడ్ కంప్రెస్సర్సుతో అమ్మబడును.

వివరములకు, ఎ ప్వార్ ఎం పోరియం
పోస్టు బాక్సు నెం. 19
మచిలీపట్నం — ఫోను నెం.645

ఏజంటు కావలెను

తమ తమ ప్రాంతాలలో ఫుల్‌టైమ్ పద్ధతినిగాని, పార్ట్‌టైమ్ పద్ధతిని గాని ఏజెంట్ కమ్ — గుమాస్తాగా జీతం / కమీషన్‌పై పనిచేయుటకు. స్త్రీలకు, పురుషులకు తొందెై మెగ్గరు లేదా అంతకు మించిన వారికిఉజ్జ్వల భావి నిరీక్షిస్తున్నది. అర్హులైనవారికి పని గ్యారంటీ.

Apply Box 3271 Andhra Prabha,
Viyawada.

వివాహ సంబంధములు

వివాహ సంబంధములు గురించి కాలాన్ని ధనాన్ని దుర్వినియోగం చేయకండి. 25 పై. స్టాంపుతో మా వివరములన్నీ వ్రాయండి. భారతీయ వివాహ కేంద్రం, 11.13.30 సమ్మెటవారి వీధి, విజయవాడ—1.

ఎడ్యుకేషనల్

పైవేటుగా మెట్రిక్ హెచ్. ఎస్. సీ. (శిక్షణగతి వ్యాసాలు వారు అర్హులు) ఇంటర్, బి. ఏ., బి.కాం., ఓ.కాం.వ్రాయుచుండి. లేబొరేటరీ వసతులు గలవు. నాల్గవతరగతి చదివినవారు ఆ రెండేళ్లలో బి.ఏ.పూర్తి చేయ గలరు. (ప్రాస్పెక్టసు రు. 1— జేవియర్ ట్యుటోరియల్సు), బాలాజీరావుపేట, ఒంగోలు".

అమ్మకము

1/3 హెచ్.పి. త్రికంఠా కంప్రెసర్ శ్రీహెచ్. పి.లెక్ట్రామోటారు కలిగిన ఐదు కంపార్టుమెంటులుకల బాటిల్ కూలర్. వివరములకు హోటల్ శ్రీశాంతిగాంధీనగరం,విజయవాడ3.

లాటరీ టిక్కెట్లు

మైసూరు (3), రాజస్థాన్ (5), తమిళనాడు(2) మొత్తం10టిక్కెట్లు రు.10/ పంపినవారికి రిజిష్టర్డ్ పోస్ట్ (ఉచితం)లో పంపగలం. తెలుగు సంవత్సరాది శుభాకాంక్షలతో!

గణేష్ ఏజన్సీ
లాటరీ టిక్కెట్ల డీలర్లు,
బస్ స్టాండు ఎదుట, విజయవాడ.3.

3 సం. లలో ఫలసాయమిచ్చు వేళబారు కొబ్బరి మొక్కలు దొరకును.

Asian Agri-Hortic Traders,
P. Box No. 4956. MADRAS-17.

మానేజింగు: మెస్సర్స్ శ్రీనివాసా అగ్రికల్చరల్ ఏజన్సీస్, రామచంద్రపురం, తూ. గో. జిల్లా.

ప్రకటన

పునర్జన్మ

పునర్జన్మ వుందా...? అంటే ఈ జీవితం పూర్వ కర్మల శిక్షయా? సత్యా సత్యములు ఉచితముగా తెలుసుకొనుటకు—

పి. బి. 1588,
సికింద్రాబాద్ — 500003.

శుభాకాంక్షలు

నా ఖాతాదారులు, శ్రేయోభిలాషులకు ఆనందమయమైన నవవాత్సరసంపత్సర లక్ష్మీచక్ర మా జీవితభీమా సేవాతత్పరతతో

లయిప్ యిం. ఏజంటు,
డైరెక్టు యల్.ఐ.సి. ఏజెంటు, స్టార్ హోమ్,
ఫోను—76622, విజయవాడ—2.

టెండరు నోటీసు

నూజివీడుచెరువు గ్రామ పంచాయితీ కార్యాలయం (విశాఖపట్నంజిల్లా)

Roc. No. 498/74B Dt. 15-3-74

ఈ పంచాయితీకి ది 1974—75 సం.రం.తో ఈ దిగువ వివరించినసామాను సప్లయి చేయు సందర్భంలో తే 28.3.74ది గురువారం మధ్యాహ్నం 4—00గంటలవరకు సీలువేయబడిన టెండర్లు కార్యనిర్వాహక అధికారిచే గాని వారి అనుమతి పొందబడిన వారిచేగాని తీసుకొన బడును. ప్రతి ఒక్క బాపతుకు టెండరు నిర్ణీత నమూనాలో పంచాయితీ షరతులకు లోబడి దాఖలు చేయవలెను. టెండరుతో ధరావతు చెల్లించిన రశీదు జతపర్చవలెను. ఇతర వివరములు ఆఫీసుపనిచేయు కాలంలో తెలుసు కోవచ్చును. టెండరు ఫారం రూ. 1—02 పైసలు చెల్లించి ఆఫీసు నుండి పొందవచ్చును. దాఖలు కాబడిన టెండర్లు అదేరోజు సాయంకాలం గం. 4.05 నిముషములకు టెండరు దార్ల ఎదుట తెరువబడును.

1 కాన్ఫరెన్సు పనులకు మేత్రసామాన్లుసప్లయి చేయుట ధరావత్తు రు 100.00
2 వీధిలైట్లకు ఎల్మెకిరసనాయిలు సప్లయి చేయుట ధరావత్తు రు 50.00
3 వీధి దీపములకు సంబంధించిన సామగ్రి సప్లయి చేయుట (టిన్నుడారంలా) ధరావత్తు రు 50.00

యిం. సంచాలిత పంచాయితీ. ఇ. శ్రీకృష్ణుడు
కార్యాలయం.15.3.74 కార్యనిర్వాహకాధికారి

మానేపల్లి పంచాయితీ సమితి, తూ.గో.జిల్లా

మా రేడుపల్లి పంచాయితీ సమితి 'ఏరియాలో' వ. 600 00 ం ఫలాలు క్రరోపెండలము పెంచుటకు పనుల పత్రులు తీర్మానించియున్నారు. సదరు క్రరోపెండలము పెంచుటకు గాను వలయు క్రరోపెండలము ముక్కలు మార్చి 74 నుండి మే 74 వరకు సమితికి లభ్యు పడిన విధుల నుండి కొనుగోలు చేసి రైతులకు సప్లయి చేయుటకు నిర్ణయించడమైనది. సదరు క్రరోపెండలము ముక్కలు సప్లయి చేయుటకు గాను సీలు వేసిన టెండర్లు తే.27—3—74న సాయంత్రము 3—00 గం.లలోపల బ్లాకు డెవలప్‌మెంటు ఆఫీసరు గార్కి అంద చేయవలెను. సదరు టెండరులో రు. 500— డిపాజిట్టు కట్టిన రశీదు జత పర్చవలయును. టెండరు ఫారములు, నిబంధనలు రు 5— మరియు రు. 0—15 సేల్సు టాక్సు సమితి ఆఫీసులో చెల్లించి రశీదు పొందవలయును. ఇది ది. 25.3.74 లోపల పొందవలయును. మిగిలిన వివరములు క్రింద సంతకము చేసిన వారి నుండి ఆఫీసుపనివేళలలో పొందవచ్చును.

మానేపల్లి, సం. వి. హనుమంతరావు,
19.3.74. బ్లాకుడెవలప్‌మెంట్ ఆఫీసర్.

కలం స్నేహితులు

మా సంఘంలో సభ్యులుగా వున్న ఆదర్శ యువతీ యువకులతో కలం స్నేహం చెయ్యండి. పూర్తి వివరాలకు: 40పై. స్టాంపులు పంపండి.

GRIPEX PEN-PALS' LEAGUE
Kothapet, Vijayawada-520 001

ఆంధ్రప్రదేశ్ అంతటా, ఢిల్లీ, బొంబాయి, లలోను, అమెరికా ... విదేశాలలోను స్త్రీ పురుషులైన విద్యార్థులు, ఇంజనీర్లు, డాక్టర్లు, కళాకారులు ... సభ్యులుగాగల ఈ సంస్థలో చేరండి: మీకు మంచి మిత్రులను ఏర్పరచవచ్చును. వివరాలకు 20పై. స్టాంపు పంపండి.

అభ్యుదయ కలం స్నేహితుల సంఘం,
అప్పర్ రెల్లి స్ట్రీట్, విశాఖపట్నం—1.

టెండరు నోటీసు

ద్రాక్షారామ గ్రామపంచాయితీకి క్రరతో ఆధారు చేయబడిన (క్రరచక్రములు)ఒక ఎద్దులతో లాగబడు చెత్త బండ్లు రెండింటికి ది 28—3—74వ తేదీ గురువారంమధ్యాహ్నము గం 3—00లు లోగా సీలువేసిన టెండర్లు పంచాయితీ ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరు గారికి గాని, వారి అధికారము పొందినవారికిగాని చేరు లాగున కోరబడుచున్నవి. టెండరు డిపాజిట్టుగా రు. 100—లు పంచాయతీలో చెల్లించి రశీదు టెండరుకు జతపర్చనిదే టెండరు విచారించ బడదు. ఇతర విషయములు ఆఫీసు పనివేళలయందు తెలుసుకొనవచ్చును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు
ద్రాక్షారామ గ్రామపంచాయితీ.

ప. గో. జిల్లా వరింపూడి గ్రామపంచాయితీ ఏరియాలోని మంచినీటి సరఫరా కేంద్రము వద్ద నుండి బండేల దొడ్డివర్కు మంచినీటి సరఫరా నిమిత్తం కావలసిన 1½" జి. ఐ. పైపులుబెండులువగైరాసామానులుసప్లయి చేయుటకు గాను సీలువేసిన టెండర్లు ది. 27—3—74వ తేదీ మధ్యాహ్నం 12.00 గంటల వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరువారిచే సదరు పంచాయితీ ఆఫీసులో తీసుకొనబడి అదే రోజుమధ్యాహ్నం 12—30 గంటలకు హాజరైన టెండరుదార్లు లేదా వారి ఏజంట్ల సమక్షము లో తెరువబడును. డిపాజిట్టుచెల్లించని టెండర్లు అంగీకరించబడవు. టెండరు షరతులు ఇతర వివరములు ఆఫీసుపనిచేయు వేళలలో తెల్సుకొన వచ్చును.

చెల్లించవలసిన డిపాజిట్టురు.200—00
(సం) పి. వెంకటేశ్వరరావు
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు.
16-3-74

పబ్లిక్ వేలం నోటీసు

P.R.No. 4/74

చింతపల్లి గ్రామపంచాయితీ
విశాఖపట్నం జిల్లా.

తే. 27—3—74 బుధవారం మధ్యాహ్నము 2గంటల నుండి చింతపల్లి గ్రామ పంచాయతీ ఆఫీసు వద్ద, చింతపల్లి గ్రామ పంచాయతీ సర్పంచివారిచే యీ దిగువనుదహరించినవి బహిరంగవేలం పాడబడును. ప్రతి పాటదారుడు సదరు పాటలో పాల్గొనుటకు ముందుగా నిర్ణీతమైన డిపాజిట్టు కట్టి సాల్వెన్సీ సర్టిఫికెట్టు—దాఖలు చేసి పాల్గొనవచ్చును. వేలము యొక్క షరతులు, నిబంధనలు, యితర వివరములు గ్రామపంచాయతీ కార్యాలయములో అడిగి తెలిసికొనవచ్చును. విశాఖపట్నం డిస్ట్రిక్టు గెజెట్టుసప్లిమెంటు అక్టోబరు 1965 సంవత్సరము ప్రచురింపబడిన సాధారణ సరకులు షెడ్యూల్ ఫీజులు ప్రకారం వసూలు చేసుకొనే పద్ధతిపైనే వేలం వేయుబడును.

1974—75 సంవత్సరమునకు
(1—4—74 నుండి 31—3—75)

1) వారంసంతలో(బుధవారం)ఫీజులువసూలు చేసుకునే హక్కు
కట్టవలసినడిపాజిట్టు రు 200.00
2) రోజువారీ మార్కెట్టుఫీజులు వసూలు చేసుకొనే హక్కు
కట్టవలసిన డిపాజిట్టు సారు 50.00
3 వారంసంతలో, రోడ్లపైని ప్రోగుచేయు బడిన చెత్త వేలం
కట్టవలసిన డిపాజిట్టు రు 5.00

(సం) యం. వి. రమణ
సర్పంచి
గ్రామపంచాయతీ, చింతపల్లి.

మారుజాతి కలపకోత సెజులు వేలము

స్థలము:గవర్నమెంటు సామిల్లు, రాజమండ్రి తేదీ కాలము: 2—4—74, 8.4.74, 15—4—74, 22—4—74మరియు 29—4—74.

పరిమాణము:ప్రతి పాటకు సుమారు300 ఘ. మీ. లాట్లువారిగా.

ఇతర వివరములు జిల్లా ఫారెస్టు ఆఫీసర్ సామిల్లు డివిజన్, రాజమండ్రి—2 నుండి పొందవచ్చును.

(సం) కె. సుబ్బారావు
జిల్లా అటవీశాఖాధికారి, సామిల్లు డివిజన్,
రాజమండ్రి.

ఇన్‌కమ్ టాక్సు డిపార్టుమెంటు
టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ

వేలం ప్రకటన

విజయనగరం వాస్తవ్యులు శ్రీ పువ్వాడ భాస్కరరావు గారి నుండి రావలసిన ఆదాయపు పన్ను బకాయి వసూలు నిమిత్తం, వారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్తి, ది. 29—3—1974 వ తేదీ ఉదయం 11—00 గంటలకు విజయనగరం ఇన్‌కమ్ టాక్సు ఆఫీసు: ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టర్ టాక్సురికవరీ స్పెక్టరు, విశాఖపట్నం వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

ఆస్తి షెడ్యూలు

'విజయనగరం కొత్త గ్రామంలో' నున్న ఇంజనీరియరింగు వర్క్‌షాపు సరిలను పేరుతో చలామణి అగుచున్న పువ్వాడ అయిలు రిఫైనరీ (టి. ఎస్. నెం. 8/3 అండ్ టి. ఎస్. నెం. 8) మెషినరీ తదితర కట్టడములతో'' వేలం షరతులు వలయువారు టాక్సు రికవరీ స్పెక్టరు విశాఖపట్నం వారిని సంప్రదించవచ్చును.

విజయవాడ—2(సం) ఎ. సుబ్బారావు,
ది. 21—3—74. టాక్సు రికవరీఆఫీసరు,
విజయవాడ.

ఆదాయపు పన్ను శాఖ

టాక్సురికవరీ ఆఫీసు, విజయవాడ

వేలం ప్రకటన

(శ్రీకాకుళంవాస్తవ్యులు లేటు శ్రీ కుర్ర నరసింగరావు, బై శ్రీమతి సుందరమ్మగారి నుంచి రావలసిన ఆదాయపుపన్నుబకాయి మూలకు గాను వారికి చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తి ది. 30—3—74 వ. 2—00 గంటలకు శ్రీకాకుళం గ్రామములో ఇన్‌కమ్ టాక్సు ఆఫీసువద్ద, ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టర్, టాక్సు రికవరీ స్పెక్టరు, విశాఖపట్నం వారిచే బహిరంగముగా వేలం వేయబడును.

ఆస్తి షెడ్యూలు

శ్రీకాకుళం జిల్లా, శ్రీకాకుళం తాలూకా బాదాడ గ్రామములో నున్న తడిగుడు పల్లపు భూమి.

ఆర్. ఎస్. నెం. 886
విస్తీర్ణము: ఎ. సి. 3—37½ (లేదా 1.36578 హెక్టార్లు)
శిస్తు. రు. 100—00

వేలం షరతులు వలయువారు, టాక్సు రికవరీ స్పెక్టరు, విశాఖపట్నం వారిని సంప్రదించవచ్చును.

విజయవాడ—2 (సం) ఎ. సుబ్బారావు,
తేది. 21—3—1974. టాక్సు రికవరీ ఆఫీసరు, విజయవాడ.

నోటిఫికేషన్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
డిపార్టుమెంట్ ఆఫ్ ఫిషరీస్

అనంతపురం పెనకచర్లలోని డీప్‌వాటర్ నెట్టింగ్ ట్రెయినింగ్ సెంటరు వద్ద 1974—75లో డీప్‌వాటర్ నెట్టింగ్ ఆపరేషన్స్‌లోమొదటి బాచ్‌లో శిక్షణపొందడం నిమిత్తం జాలరుల కులం మరియు పేరు, వయస్సు, చిరునామా, నెలసరి రాబడి, ఆధార పడివున్నవారు వగైరా వివరాలతో దరఖాస్తులు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, అనంతపూర్‌వారికి 30—3—74 తేదీనిగాని, అంతకుముందుగాని చేరునట్లు కోరబడుతున్నవి. చేపలు పట్టుట తెలిసినవారికి మాత్రమే శిక్షణ ఇవ్వబడును. వారికి మత్స్యములు పట్టుకొనుట తోను—ముఖ్యంగా లోతునీటిలో వలసన్ని చేపలు పట్టుకునే విధానం (డీప్‌వాటర్ నెట్టింగ్ ఆపరేషన్స్)తోను శిక్షణ యివ్వ బడును.

అభ్యర్థులలో ఇంటర్వ్యూ మరియు సెలెక్షన్ తేదీ ఆ తరువాత ప్రచురింప బడును.

అభ్యర్థులు ఇంటర్వ్యూకు తమ స్వంత ఖర్చులపై అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్, అనంతపూర్‌వారి ఆఫీసుకు రావలెను.

శిక్షణకాలం మూడు నెలలు, శిక్షణకుఎన్నికైన అభ్యర్థులు ఒక్కొక్కరికి బోర్డింగ్ లాడ్జింగ్ ఖర్చుల నిమిత్తం నెలకు రు.60— వంతున యివ్వ బడును. అభ్యర్థులు ట్రెయినింగ్ కాలంలో శిక్షణ యివ్వ బడే చోటనే వుండవలెను.

ఈ శిక్షణ రాయలసీమ ప్రాంతంలో నివసించే జాలరులకు మాత్రమే యివ్వ డానికి అభిలషించబడింది. బోధన తెలుగులో యివ్వ బడును. మత్స్య కేంద్రాలు (fish farms) లోను రిజర్వాయర్‌లలోను ప్రాక్టికల్ ట్రెయినింగ్‌కు ప్రాధాన్యమివ్వ బడును.

వయస్సు:18—30సంవత్సరముల మధ్య వయస్సు కలఅభ్యర్థులకు యీ శిక్షణపొందే అర్హత కలదు. సెలెక్షన్ కమిటీచే ప్రత్యేక సందర్భాలలో వయఃపరిమితి సడలించబడవచ్చును.

అర్హతలు: 5వ క్లాసువరకు, ఆ పైన చదువుకొన్నవారికి ప్రాధాన్య మీయ బడును అంతవరకు చదివి పుస్తక పోతే చదవను, వ్రాయను తెలిసి వుండడం చాలని భావించబడగలదు.

ఇతర వివరాలు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ అనంతపురంవారినుంచిపొందవచ్చు

డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్.

రాష్ట్ర అసెంబ్లీ ఉపఎన్నికల కార్యక్రమం వివరాలు

హైదరాబాద్, మార్చి 23: జగ్గయ్యపేట, ఉయ్యూరు, కాళహస్తి, చిత్తూరు, రాజంపేట, ఆలంపూర్, లక్సెట్టిపేట, రామన్నపేట నియోజకవర్గాల నుంచి రాష్ట్ర అసెంబ్లీకి ఉపఎన్నికల నిర్వహణకై ఈ క్రింది కార్యక్రమాన్నిఎలెక్షన్‌కమిషన్ ఆమోదించింది.

మార్చి 26 వతేదీన ఎన్నికల నోటిఫికేషన్ ను జారీచేస్తారు. నామినేషన్ల దాఖలు చేయడానికి ఆఖరుతేదీ ఏప్రిల్ 2. ప్రస్తుటనీ ఏప్రిల్ 3 వ తేదీన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 5 వ తేదీ. అవసరమైతే పోలింగ్ ఏప్రిల్ 28 వ తేదీన జరుగుతుంది.

పోలింగ్ ఉదయం 7—30 గంటలకు ప్రారంభమై, సాయంత్రం 5—30 గంటలతో పూర్తి అవుతుంది.

సవరణ

ఆంధ్రప్రభ 20—3—74 తేదీ సంచికలో 4 వ పేజీలో ప్రచురించబడిన షైజాం సుగర్ ఫ్యాక్టరీ వేలంనోటీసు రెండవ పేరాలో "పాటపాడదలచినవారు పాటలో పాల్గొనడానికి ముందు క్వింటాలుకు రు. 100 —చొ. న. డిపాజిట్ చెయ్యవలెను అని చదువుకోవలెను.

43 వ డ్రా
రాజస్థాన్ స్టేట్ లాటరీస్

22.3.74న జరిగిన డ్రాయింగ్‌లో ప్రదానితం.
5 బహుమతులు ఒక్కొక్కటి రు.500

ఏ—377858 సి—109948
ఇ—303059 బి—491660
డి—139101

కన్సొలేషన్ బహుమతి ఒక్కొక్కటి రు. 50 —. ఇలం సీరీస్‌లోవి ఇవే నెంబర్లకు.

డైరెక్టర్,స్మాల్‌సేవింగ్స్అండ్‌స్టేట్‌లాటరీస్, రాజస్థాన్, జైపూర్.

ప్రకటన

పోలీస్ రేడియో ఆర్గనైజేషన్

ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్

1. ఆంధ్రప్రదేశ్ పోలీసు రేడియో ఆర్గనైజేషన్‌లో గ్రేడ్ 2 ఆపరేటర్ల (పి.సి.ఎస్) ఉద్యోగాలకు రు. 70—3—100—5—130 పైన స్పెషల్ పేగా నెలకు రు. 16— మరియు మామూలు అలవెన్సులపై దరఖాస్తులు కోరబడుతున్నవి. స్త్రీ అభ్యర్థులును, అంగవైకల్యం కలవారు దరఖాస్తు చెయ్యనక్కరలేదు.

2. అర్హతలు:
1. ఎస్.ఎస్.ఎల్.సి. లేదా హెచ్.ఎస్.సి. లేదా తత్సమానమైనదైనా ముఖ్యంగా మాథమెటిక్సు, ఫిజిక్సులేదా కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా ప్యాసై వుండాలి.
2. ఎత్తు 5అ. 6 అం. తక్కువ కాకుండా 34" చెస్టు ఇన్‌స్పిరేషన్ మీద కనీసం 2"ఎక్స్‌పాన్షన్‌తో (ఈ దేహదార్ఢ్య ప్రమాణం లేనివారు దరఖాస్తు చెయ్య నవసరం లేదు.)
3. వయస్సు 18—25 సం. రాల మధ్య

3. నిర్ణీత దరఖాస్తు ఫారాలు, ఇతర వివరాలు దగ్గరలోని ఎంప్లాయిమెంటు ఎక్చేంజి నుంచి లేదా ఈ ఆఫీసు నుండి పొందవచ్చును. ఈ ఆఫీసుకు పంపే అభ్యర్థనలతో పాటు స్వంత చిరునామా వ్రాసిన (తగు స్టాంపు అంటించిన) కవరు పంపి పొందవచ్చును.

పూర్తి చేసిన దరఖాస్తు ఫారం 15.5.74 తేదీ లోపుగా ఈ ఆఫీసుకు చేరవలెను.

సూపరి. టెండెంట్,
పోలీసు కమీషనర్స్ ఆఫీసు,ఏ.పి.
పి.పి.2.3— హైదరాబాద్.

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

గంజాం జిల్లా పంపాబారు గ్రామ పంచాయతీ ఏరియాలో యీ క్రింది పనులకు ది. 28—3—74 వ తేదీ సాయంత్రము గం. 2—00లు వరకు సంజూరు గ్రామ పంచాయతీ ఎగ్జిక్యూటివ్‌ఆఫీసరుగారికే గాని వారి అధికారము పొందిన వారిచేగాని సీలు వేసిన టెండరులు తీసుకొనబడి అదేరోజు సాయంత్రము గం. 2—30 లకు హాజరైన టెండరుదారుల సమక్షములో సదరు టెండర్లు తెరువబడును. సకాలములో రాని టెండరులు, ధరావతులేని టెండరులు అనుమతించబడవు. ఇతర వివరములు ఆఫీసులో పని చేయువేళలందు తెలిసికొనవచ్చును.

1. ఆర్.యస్. రోడ్డు నుండి ఆకిలా రైస్ మిల్ వరకు రచ్చసు రోడ్ మరమ్మత్తు చెయుట.
ఎస్టిమేటు రు. 4300
ధరావతు రు. 215.00
2. శంభుడు తాన్కులోని మంచి నీళ్లబావి మరమ్మత్తు చేయుట.
ఎస్టిమేటు రు. 1320
ధరావతు రు. 70—00
3. గోళ్లమూడి డొంక మట్టి రోడ్డుగవేసి పెంచుట.
ఎస్టిమేటు రు. 5000
ధరావతు రు. 250.00

సంజూరు, (సం.) కె. పాపిరెడ్డి
20 3.74. కార్యనిర్వాహణాధికారి.

సోమవారం ఢిల్లీలో అధ్యాపకుల ప్రదర్శన

దేశం నలుమూలలనుంచి ప్రతినిధుల రాక

న్యూఢిల్లీ, మార్చి 23: విశ్వవిద్యాలయాలు, కళాశాలల వ్యవస్థలను ప్రజాస్వామికం చేయాలనిసరీణులకు చట్టబద్ధమైన భద్రతకల్పించాలని కోరడానికి సోమవారం పార్లమెంటు భవనం వద్దకు వెళ్లే ఊరేగింపులో పాల్గొనడానికి దేశం నలుమూలలనుంచి విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకులు రాజధానికి చేరుకొన్నారు.

ఈ ఊరేగింపులో రెండు వేలమందికిపైగా అధ్యాపకులు పాల్గొనగలరని విశ్వవిద్యాలయాలు, కళాశాలలఅధ్యాపకుల సంస్థల అఖిల భారత సమాఖ్య ప్రధానకార్యదర్శి శ్రీ అమియాదాస్ గుప్తా తెలిపారు.

తమ కోర్కెల విషయంలో ప్రభుత్వం తగు చర్యలు గైకొనకపోతే అధ్యాపకులు ప్రత్యక్ష చర్యకు పాల్పడగలరని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

యూనివర్సిటీ గ్రాంట్సు కమిషన్ సిఫార్సు చేసిన వేతనాలకు తమ సమాఖ్య చేసిన సవరణలతో అమలుజరుపాలని తమ సమాఖ్యను భారతీయ విశ్వవిద్యాలయాలు, కళాశాలల అధ్యాపకులకు ప్రాతినిధ్యంవహించే సంస్థగా గుర్తించాలని కూడా అధ్యాపకులు కోరుతున్నారు.

గత ఇరవై ఏండ్లలో శ్రీ వేంకటేశ్వర యూనివర్సిటి ప్రగతి

తిరుపతి, మార్చి 23: క్రీ1954లో శ్రీ వేంకటేశ్వరా యూనివర్సిటీ ప్రారంభించబడినప్పటినుంచి 1974 వరకు ఈ 20 సంవత్సరాలలోను సాధించిన అభివృద్ధిపై విజ్ఞాన శాస్త్ర, సాంస్కృతిక ప్రదర్శనానికి యూనివర్సిటీ వైస్ చాన్సలర్ డాక్టర్ జగన్నాథరెడ్డి యూనివర్సిటీఆవరణలో నిన్న ప్రారంభోత్సవం జరిపారు. యూనివర్సిటీవిద్యార్థులు, పల్లెంగిరి అనేక ఇతర సంస్థలు ఈ ప్రదర్శనలో పాల్గొంటున్నాయి. ఈ ప్రదర్శన ఐదు రోజులపాటు, జరుగుతుంది.

ప్రదర్శన సంఘం అధ్యక్షురాలు శ్రీమతి లక్ష్మీ జగన్నాథరెడ్డి స్వాగతం చెప్పారు. ఈ ప్రదర్శనకు ప్రవేశరుసుము వలన వచ్చే ఆదాయం అరుహులైన వారికి స్కాలర్‌షిప్పు ఇవ్వడానికి వినియోగించ బడుతుందని అన్నారు. తిరుపతి ఇంజనీరింగు కాలేజి విద్యార్థులు నిర్మించిన రేడియో ట్రాన్స్‌మిషన్ యంత్రాంగం కూడా ప్రదర్శించ బడింది.

తిరుపతిలో శాశ్వత మ్యూజియం నెలకొల్పాలని డాక్టర్ జగన్నాథరెడ్డి తమ ప్రారంభోపన్యాసంలో అన్నారు.

పాకాడుకు చెందిన శ్రీ బాలకృష్ణారెడ్డి సావనీర్‌ను ఆవిష్కరించారు.

ప్రదర్శన సంఘం ఉపాధ్యక్షులు శ్రీ ఎం. బసవనిరెడ్డి, శ్రీ బాలకృష్ణారెడ్డి, విద్యార్థులకు చేసిన సేవకు ప్రశంసా సూచకంగా ఆయనకు కొన్ని పుస్తకాలు సమర్పించారు.

డాక్టర్ ప్రసాద్ వందన సమర్పణ చేశారు.

చిలీనుండి 'డివైన్‌లైట్' సంస్థ అనుయాయుల బహిష్కరణ

శాంటియాగో, మార్చి23: చిలీలో 'డివైన్ లైట్' అనే ఆధ్యాత్మిక సంస్థను నడుపుతున్న 'గురుమహరాజ్ జై' శిష్యులు మొత్తం 12 మందిని దేశంనుండి బహిష్కరిస్తూ చిలి మిలిటరీ ప్రభుత్వం ఉత్తర్వు జారీ చేసింది. వారంతా విదేశస్థులని చిలి పోలీసులు తెలియచేశారు. కాని ఒక్క భారతీయుడు మినహా మిగతావారిని ఎవరినీ గుర్తించలేకపోయారు. ఆభారతీయుని పేరు 'మహాత్మా ఆధారానంద' అని పోలీసులు తెలియచేశారు.

గత బుధవారం రాత్రి చిలీ పోలీసులు ఒక సమావేశంపై దాడిజరిపి, ధ్వంసంచేయ డానికై గుమిగూడిన 250 మంది యువకుల్ని అరెస్టుచేశారు. వారిలో 45 మంది మైనరను విడుదల చేశారు. ఈ సంస్థలో చేరిన యువకుల కుటుంబాలలో కలతలు కలిగడానికి దేశ బహిష్కరణ చేయబడిన విదేశీయులు బాధ్యులని పోలీసులు ఆరోపించారు.

మార్చి 25 న ఢిల్లీకి ఇరాక్ వైస్ ప్రెసిడెంట్ రాక

న్యూఢిల్లీ, మార్చి 23 : ఇరాక్ వైస్ ప్రెసిడెంట్ సద్దామ్ హుసేన్ మూడు రోజుల ద్వైపాక్షిక చర్చలకై మార్చి 25 న ఇక్కడకు వస్తున్నారు.

ఆయన మార్చి 28 న బాగ్దాద్‌కు తిరిగి వెళతారు.

సేఫ్ డిపాజిట్ లాకర సౌకర్యం ఇప్పుడు కెనరా బ్యాంకు క్రింది బ్రాంచివద్ద కలదు

ఆర్ పి. పి రోడ్డు,
భీమవరం
పశ్చిమ గోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్.
టెలిఫోన్ నెం : 587

నగలు, శిఖాపట్టాలు, విలువైనామాలు, దస్తావేజులు మున్నగు మీ విలువైనవి లాకర్లలో భద్రంగా వుంచుకోండి.

కెనరా బ్యాంక్

హెడ్ ఆఫీసు : బెంగుళూరు-560002.

ఇండియా అంతట 740 బ్రాంచిలకు పైగా.
ప్రపంచం అంతట కరస్పాండెంట్లు
ఇంకా అనేక బ్రాంచిలు ప్రారంభించబడుతున్నవి.

ఉగాది శుభాకాంక్షలు

మీరు యెల్లప్పుడు
"ఎస్ ఎస్ బి"
శ్రేష్ఠమైన రకం
వసంతమాల
అగరు వత్తులనే వాడండి!



మరియు
మొగలి, రోజా, చందనం,
మల్లి మరియు లోబన్ అగరు వత్తులనుకూడా వాడండి.

తయారుచేయువారు:
మెసర్స్ శివసెంపెడ్ బీటల్‌నట్ కంపెనీ,
తంజావూరు (దక్షిణ ఇండియా)

కృష్ణా జిల్లా డిస్ట్రిబ్యూటర్లు:
లక్ష్మి ఏజెన్సీస్, తవ్వావారి వీధి, విజయవాడ.
ఇతర జిల్లాలకు డిస్ట్రిబ్యూటర్లు కావలెను
ఇంగ్లీషులో మాత్రమే ఉత్తర ప్రత్యుత్తరాలు వ్రాయండి.
Kiron

ది ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

రీజనల్ ఆఫీసు
10-2-2 ఏసి గార్డ్స్, హైదరాబాద్-4.

టెండర్లను పిలిచే నోటీసు

క్రింది పనిక్కిగాను: పి. డబ్ల్యుయు. డి. ఎం.ఇ.ఎస్./రాష్ట్ర సిడబ్ల్యుయుడి./రైల్వేలకు చెందిన క్లాసు 3 ఆపై తరగతుల అప్రూవుడు కాంట్రాక్టరులనుండి సీలువేయబడినటెండర్లు 10—4—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం.	పని వివరము	పనిచేయు చోటు	ఇ. ఎం. డి. రు.	పూర్తిచేయు గడువు.
1.	నిర్మాణంలోవున్న గోడవున్ ప్లింత్‌లో వేయుటకు ఇసుక మన్ను (sandy earth) సప్లయి చేసి పూడ్చి దానిని దిమ్మిసాచేసి బిగపరచుట.	ఆకివీడు	600	2 నెలలు

టెండరు డాక్యుమెంట్లకోసం దరఖాస్తులు స్వీకరించడానికి తుది తేదీ 2—4—74

టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు. 15 — (పదిహేను రూపాయలు మాత్రం) (సిఫారస్సతోను వాపసు యివ్వబడదు) 2—4—74 తేదీలోపుగా నగదు రూపంలో రీజనల్ ఆఫీసు, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్—4 లేదా సీనియర్ రీజనల్ మేనేజర్, ఫుడ్‌కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్—4కు పేర డిమాండ్ డ్రాఫ్టు తీసుకుని నగదు రసీదుగాని, డ్రాఫ్టుగాని టెండరుకు పెట్టుకునే దరఖాస్తుకు జతపరచాలి. మనియార్డర్లు అంగీకరించబడవు.

2—4—74 కు పిమ్మట అందిన దరఖాస్తులు పరిశీలించబడవు.

పూర్తి వివరాలు కల టెండరు డాక్యుమెంట్లు దరఖాస్తుదారులకు 4—4—74 మరియు 5—4—74 తేదీలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సి) ఎఫ్.సి.ఐ.హైదరాబాద్‌వారి ఆఫీసునుంచి పర్కింగ్ రోజులలో ఉదయం 10 గంటలనుంచి సాయంత్రం 5గంటలలోపుగా జారీచెయ్యబడును.

టెండరు డాక్యుమెంట్లు పోస్టుద్వారా పంపబడవు.

ఎర్నెస్టు మనీ పైన సూచించబడిన విధంగా డిమాండ్ డ్రాఫ్టు/రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా గ్యారంటీకల షెడ్యూల్డు బ్యాంకి స్వంచిడిసొట్ ఎట్ కాల్ రసీదుల రూపంలో సీనియర్ రీజనల్ మేనేజర్ ఎఫ్‌సిఐ. హైదరాబాద్ పేర తీసుకున్నది ప్రతి టెండరుకు జతపరచవలెను. ఇవండి. జతపరచబడకుండా అందిన టెండర్లు తిరస్కరించబడగలవు.

అవసరమైతే పైన చెప్పబడిన ఇవండి. ని మించని మొత్తాన్ని అదనపు సెక్యూరిటీ డిపాజిట్‌గా కోరే అధికారం దిగువ సంతకందారుకు కలదు.

టెండర్లు సీలువేయబడిన కవర్లలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (సివిల్) ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, రీజనల్‌ఆఫీసు, హైదరాబాద్—4 కు 10—4—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరాలి. అవి అదేరోజున మధ్యాహ్నం3—30 గంటలకు తెరువబడును.

ఏ టెండరునైనా ఏ కారణాలు తెలుపకనే తిరస్కరించుటకు లేదా అంగీకరించుటకు దిగువ సంతకందారుకు అధికారం కలదు.

టెండరు షెడ్యూలు తమ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్లు చూపించే క్లాసు 3కు చెందిన అప్రూవుడు కాంట్రాక్టరులకు మాత్రమే జారీచెయ్యబడును.

సీనియర్ రీజినల్ మేనేజర్.

నేడే ఎన్నుకోండి



పిన్నలు పెద్దలు అందరూ ఎల్లప్పుడు ధరించి ఆనందించు, రకరకాల ఆకర్షణీయమైన రంగులలోను, డిజైనులలోను, మరియు స్త్రీలుగూడ మెచ్చుకొను,

భిక్షు మార్కు

బనీనులను, చేతిరుమాళ్లను ఉపయోగించండి.
పురుషులకు అనువైనవి-స్త్రీలు కోరుకొనునవి.

తయారుచేయువారు: ఆభితూరు దొరస్వామి శెట్టి & కంపెనీ,
నెం. 37, గిడంగి వీధి, మద్రాసు-600001. ఫోన్: 28269



ఆంధ్రప్రభ



ఎడిటర్ : పండితారాధ్యుల నాగేశ్వరరావు

ఆధునికాంధ్ర సాహిత్యంలో ఉగాది వన్నెచిన్నెలు

శ్రీ గుమపాటి భోగీశ్వరం

ఉగాది శుభవేళ తెలుగు సంస్కృతి వివిధ రూపాలలో ప్రత్యక్షమై తెలుగునాట సజీవ చైతన్యంతో సరస విన్యాసాలతో తొణికిసలాడుతుంది. ప్రకృతి కాంతనవవసంత శోభతో కళకళలాడుతుంది. పికశుకములు నవవసంతునికి స్వాగతగీతాలు పాడుతూంటే పుష్పించిన తరులతానికుంజాల చుట్టూ పరిభ్రమించే భ్రమరగీతాలు వసంత లక్ష్మిని ఆహ్వానిస్తాయి. నవవసంతోదయంలో ప్రకృతి శోభించినట్లు జ్ఞానోదయంతో మానవజీవితంలో జ్యోతి వెలుగుతున్నది. ఈ అనుభూతిని కలిగించే ఉగాది వన్నెచిన్నెలు ఆధునికాంధ్ర కవివరుల భావనాబలాన్ని ఆకట్టుకోవడంలో ఆశ్చర్యం ఏముంది?

ఆధునికాంధ్ర కవివరుల శ్రేణిలో అగ్రస్థానము పొందిన ఆచార్య ఆత్రేయ గారు తన సౌవ్యగీతిలో ఉగాది కీవిధంగా స్వాగతం పలికియున్నాడు:

స్వాగతమమ్మా.... ఉగాది!
సామరస్యమునకీవే పునాది!
సామరస్య సౌరభమే వీచెను,
సౌభ్రాత సహకారమె పూచెను,

అనుమానం పొగమంచు కొలగెలే
అనురాగం చిగురాకు తొడిగెలే
సమన్వయ భ్రమరమ్ము తిరిగెలే
సమానతా సుమమధువు త్రాగెలే

ప్రజ్ఞాపికం గళమెత్తి పాడెలే
ప్రగతికేకి పురివిప్పి ఆడెలే
ప్రకృతి కాంత పులకించి పించెలే
ప్రజాకోటి హృదయాలు పొంగెలే

ఆధునికాంధ్ర సాహిత్యపు లోతుపాతులను సమగ్రంగా పరిశీలించిన సి. నారాయణరెడ్డి గారు ఉగాది పండుగ పరమార్థాన్ని ఇలా నిర్వచించాడు:

ఉగాదంటే మరేమీ కాదు.
గొరజిడు మొలిపించే మామిడిమొక్క కాదు
పండుటాకులు డుల్లినకుదుళ్లలో
పసరుటాకులు మొలవడం ఉగాది.

జిగితప్పిన పిరికి కండరాలలో
చేతనజ్యోతులు పొడవడం ఉగాది.
కుళ్లిపోయిన నరాలనుంచి
పళ్లిపోయిన కీళ్లనుంచి
క్రొత్త తరహా రక్తసారణులు
తరగెత్తి రావడం ఉగాది.

రానున్నతరానికది కాంక్రీటు పునాది.
విధిని సవాల్ చేసి
విషమ జాతకాల దస్త్రాలు దులిపేసి
సాటిమనిషి జీవితాన్ని సరిదిద్దేదే ఉగాది!
రేపటి మనిషి భవితవ్యానికి పూపిరిపోసే ఉగాది!

శ్రీ ముదిగొండ వీరభద్రమూర్తి గారు ఉగాది సంపద్విలసిత నయగారాలను తిలకించి తన్మయావస్థకు లోనై ఉగాది హేలాస్వరూపమువెలా వర్ణించాడో తిలకించుడు:

కిసలిత రసాలతరుగతకింకిరాత
గణము శ్రవణ తర్పణ నిత్యవదేమకాని
హృదయ తర్పణశక్తి వీయదియకద! మ
హోజ్జ్వల శుభమ్ము లవునాది! ఒఉగాది!

రంగులనద్ది మా ప్రకృతి రామహారంగు దిద్దినావు శ్రీ
రంగముగాది! మావునను రమ్మిక నయ్యన పల్లె పల్లెలన్
మంగళదేవతా మృదుల మంజుల భవ్య కటాక్ష వీక్షణా
తింగవలంగనల్ తెనుగు లేమలు వేచిరి నీదు రాకకై'

ఆధునిక కవితా పయోనిధి దాశరధి తన నవవసంతవైభవముల ఉగాది నుద్దేశించి వ్యూహాగానము సలిపినరీతి ఎంత రమ్యముగా నున్నదో పరికింపుడు:

ముసలిమొగము పడినవసుధకుయవ్వన
మొసగ వచ్చినట్టి ఒ ఉగాది!
మోడులందుజీవములుపోయువాసంత
శిలకెల్ల నీవెలే పునాది!

ఒకటకోకిలపల్కె, నొకటశారికకుల్కె
నొకకొమ్మపై చిల్క హాయలు పల్కె
ఒకట నుల్లియపూచె, నొకట సంపెగతోచె
నొక్క కేసముందార మురిపిముచూచె
ఒకట తుమ్మెదపాడె, నొకట తెమ్మెరలాడె
కానినీమణి మూగనోమువీడె
ఒకటనవ్వులుహెచ్చె, నొకటమోదుపువిచ్చె

అనిసెట్టి సుబ్బారావు' గారు తన ఉగాది సంగీతం'' అనే గేయంలో ఉగాది విశ్వరూపాన్ని విశ్వజనులకీవిధంగా విశదపరుచుచున్నాడు:

ఇది ఉగాది.- ఇది ఉగాది
ఇది కాలపు జీవనది.
పండించిన పెన్నిధి
ఇది యుగాది
ఇది యుగాలసంధి
ఇది భావికి పునాది
నీడలలో పొగురొత్తి కళ్ళుతెరచి చూచింది
నిద్రలలో తూగుద్ధాత్తి ఒళ్ళు విరిచిలేచింది
ఉదయం పొడచూపింది
ఉగాది ప్రభవించింది. . . .

ఉగాది పాట

శ్రీ కె. వి. సత్యనారాయణాచార్య

చైతన్య లహరివై
శ్రిత కల్పవల్లివై
నవ ఉగాదీ! నీవు
నడచి రావమ్మా!
కవి హృదయమున మెదలు
కమనీయ గీతమై
మకరందములు చిందు
మధుర సంగీతమై
కలల పంటగ నీవు
కదలి రావమ్మా!
కనులలో కదలాడు
కల్పనల రూపమై
కాంతులను వెదజల్లు
కళల మణి దీపమై
చెలువు మీరగ నీవు
తరలి రావమ్మా!
మనసు మనసున, రాగ
మంజరిని వెలయించి
పలుకు పలుకున తేనె
జల్లులను కురిపించి
అభయ సందేశమును అందింపవమ్మా!
అక్షరాంజలి యిదియె అందుకోవమ్మా!

వసంతశోభ — చిత్రం: శ్రీ సి హెచ్. రాధాకృష్ణమూర్తి

ఆధునికాంధ్ర సాహిత్యంలో పలో అణిముత్యం పిలకా గణపతి శాస్త్రిగారి ''నేడే ఉగాది'' కవిత. ఉగాది ఆగమన మును హృదయంగమముగా ఇలా వర్ణించియున్నాడు:

నీవె వచ్చితివి నాజీవిత నిధానమా
నిజముగా నేడేసుమా, ఉగాది.
ఈవేసవత్తు నేనిక మాటతప్పనని
ఎన్నో విధాల కికురించినావింకనురి
రావు, నాబ్రతుకు సర్వమ్ము వమ్మయ్యెనని
భావించితిని కాని భ్రమకాదు కాదహో
జీవనాధారమా నీవె వచ్చితివింక
నిశ్చయమ్మిదె, నేడే ఉగాది.

జానపద వాఙ్మయరాజు కొనరాజు 'ఉగాదిరాక' కై ఉవ్విళ్ళూరుతూ కవితాగానమెలా చేసాడో పరికించండి.

మిగతా 3 వ పేజీలో

ఉగాది-వసంతాగమనము

దాసరి శారద

ఉగాది, వసంతఋతువు రెండూ ఒకదాని వెంట ఒకటి పెనవేసుకొని వస్తాయి. వసంత ఋతువు ఉగాది పండుగతోనే ఆరంభం. చైత్ర వైశాఖ మాసములు వసంతకాలము. ఆరు ఋతువుల్లో మొట్ట మొదటిది ఇది. వసంతకాలము తారుణ్యానికి, తరళతకూ చిహ్నం. నూతన భావాలు, అనుభవాలు రాణించే మధురసీమ. పండిపోయిన ఆకులు రాలి చెట్లు చిగురించే సుమ పల్లవ సమయమది.

వసంత సమయే ప్రాప్తే, కాకః కాకః పికః పికః కోయిలలు చైత్రమాసంలోనే కూస్తాయి. దానికూత వసంతాగమనాన్ని సూచిస్తుంది. కాకేదో కోకిలేదో వసంత కాలమే చెప్తుతుందట. మరి కాకీసలుపు, కోకిలానలుపే గదా.

రామరాజ భూషణుడు వ్రాసిన వసు చరిత్రము మొదట పూర్వ పక్కని పుర వర్ణనతో ఆరంభింపబడ్డా, వసంతఋతు వర్ణన మొదలుకొని కథసాగుతుంది. శిశిరవ్యపగమ తస్యా స్సేద్ధే హిందోళరాగక అని సంగీత శాస్త్రము. హిందోళమని ఒకరాగమున్నది. అది ఋషభ, పంచమ స్వరములు రెండు నుగాక మిగిలిన ఐదు స్వరములతో కూడి ఉన్న యౌడవరాగమనియు శిశిరు వసంత ఋతువులయొక్క సంధి కాలమందు గానము చేయ దగ్గది. ఆరాగము స్త్రీలుగానంచేయుగా కోకిలలు తమ స్వీయ రవమైన పంచమ స్వరం లేకపోగా బర్హ భక్షణచేసి తపస్సు చేసినవని, వసంతఋతువురాగా స్త్రీలు ఋషభ పంచమాలతో సప్తస్వర సహితమైన వసంత రాగమును పాడిరని రామరాజ భూషణుడు తన కావ్యంలో చక్కగా వర్ణించి వున్నాడు. ఈయన సంగీత శాస్త్రములో నైతే నేమి జ్యోతిశ్శాస్త్రములో నైతేనేమి అనేక చోట్ల తన పరిజ్ఞానములను ఈ శ్లేషకావ్యంలోనే ప్రదర్శించి ఉన్నాడు.

ఈ వసంత కాలంలోనే ఉగాదిపండుగ ఆరంభమా అంటే చరిత్రను తిప్పిచూచితే ఈ సంవత్సరాది అనేక ఋతువుల్లో మారుతూ వస్తున్నట్లు శాస్త్ర గ్రంథాలు చెప్తున్నవి. రఘువంశరాజుల కాలంలో వైశాఖ మాసంలో సంవత్సరాది వచ్చేదనీ, హేమంత ఋతువులో ఉగాది వస్తుందని కాత్యాయనుడూ, ఇతరులు రకరకాలుగా చెప్పి ఉన్నారు. వరాహ మిహిరుడు తన సిద్ధాంతాన్ని ఇట్లా నిర్వచించాడు. వసంత విషువత్తు అనగా వసంత ఋతువున రేయింబవళ్లు సమంగా ఉండే కాలంలో ఉగాది అని నిర్ణయించాడు. ఆ ప్రకారంగా యిప్పటి వరకూ చైత్రశుద్ధ ప్రతిపత్తు ఉగాదిగా పాటిస్తున్నారు. మన తెనుగు పండుగల్లో ఉగాది ప్రప్రథమ పండుగ. హేమాద్రి పండితుడు తన చతుర్వర్గ చింతామణిలో చైత్ర శుద్ధ ప్రతిపత్తు సృష్ట్యారంభమని చెప్పాడు. ఏది ఏమైనా ఈ వసంతఋతువు శాశ్వతంగా ఉగాది ఏర్పడింది. భాస్కరాచార్య కృత మైన సిద్ధాంత శిరోమణిలో కూడా చైత్ర శుక్ల ప్రతిపత్తునాటి సూర్యోదయంతోనే సంవత్సరం, నెల రోజు ప్రారంభ మవుతవని ఉన్నది. చాంద్రమానం అనుసరించే వారందరికీ ఉగాది పర్వదినమే. ఈనాడే వసంతోత్సవాలు గూడ తొమ్మిది రోజులు చేసే వాడుక ఉన్నది. ఈ కాలంలో ప్రకృతి అంత పచ్చ పచ్చగా కొత్త చిగుళ్ళు తొడిగి కోకిల కుహూకుహూరావముతో ఆనంద దాయకంగా ఉంటుంది. అందుకే వసంతాగమనము అంటే అందరికీ ఆమోదమే.

మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు,
అభిమానులకు

SRMT

ఉగాది శుభాకాంక్షలు

★

శ్రీ రామదాసు మోటారు ట్రాన్సుపోర్టు
ప్రయివేటు లిమిటెడ్.

కాకినాడ-1

ఉత్తమ చిత్రాలను ఆదరించడంలో
తెలుగు ప్రేక్షకులెప్పుడూ అగ్రశ్రేణిలో వుంటారని

కోడెనాగు

ఈస్ట్‌మన్ కలర్

చిత్రంద్వారా మరోసారి ఋజువు చేసిన మీకు
ఇవే
మా
ఉగాది శుభాకాంక్షలు

యం.యస్.రెడ్డి
కె.యస్.ప్రకాశరావు
ఆచార్య ఆత్రేయ
కె.యస్.ప్రసాద్
పెండ్యాల
మోహన
మార్తాండ్

ఆనందనామ సంవత్సర ఫలాలు

ఈసంవత్సరము ప్రపంచమందుండు ప్రజలకు ఆనందము కలుగ జేయుటచే ఆనంద అను వ్యవహార నామము ఏర్పడినది. సమస్త ప్రజలు ఆనందములో వుందురు. రాజులు సుఖముగా నుందురు.

నవనాయక ఫలం.

ఈ సంవత్సరమున నవనాయకులలో ముగ్గురు శుభులు ఆరుగురు పాపులు. రాజా, ప్రధాని — రవి, సేనాధిపతి శుక్రుడు, సస్యాధిపతి — కుజుడు, ధాన్యాధిపతి —శని, అర్ఘాధిపతి — శని, మేఘాధిపతి—శని, రసాధిపతి —గురు, నీరసాధిపతి —కుజః

రవి రాజ్యాధిపత్యం.

రాజులకుపరస్పర వైరములున్నూ, సామాన్య వృష్టి, రాజభయం, శస్త్రభయం, అగ్ని భయాలు.

రవి మంత్రిత్వ ఫలం.

రాజులకు అన్యోన్య వైరములునూ, అనావృష్టి, యుద్ధములు, ప్రజలకు అధర్మాసక్తి మిక్కుటముగా నుండును.

రాజ మంత్రి ఒకరగుచో

చోరభయం, అగ్నిభయం, రాజభీతి ఎక్కువగా వుండును.

శుక్రుడు సేనాధిపతి ఫలం.

సువృష్టి సస్యసమృద్ధి, సుభిక్షము వస్తు సౌలభ్యం స్త్రీ పురుషులకు కామసుఖం ఎక్కువగా వుంటుంది.

ప్రజలు కొనలేని స్థితి ప్రభుత్వము కల్పించుటయు నిరుద్యోగం ప్రబలముగా వ్యాపించుటయు ఉద్యోగులు క్రమశిక్షణ కొరవడి ప్రభుత్వమునకు వ్యతిరేకముగా సమ్మెలు జరుపుటయు ప్రభుత్వపు అన్నిశాఖలలోనూ అవినీతి లంచగొండితనం విపరీతంగా పెరుగుటయు అగ్నిప్రమాదాలు విపరీత వర్షములు కనివిని ఎరుగని ఎండలు, చలిగాలులు ఎక్కువగా వుండగలవు. ప్రజలలో కుల మతతత్వములు ఎక్కువగా వుండగలవు. దేశమందున మఠములను, దేవాలయములను రాజకీయ ప్రయోజనాలకు వినియోగించు కొనుటయు, మతములను దూషించుటయు మత కలహములు గుళ్ళు గోపురాల ద్రవ్యం దుర్వినియోగమగుటయు ప్రభుత్వ సంస్థలలో జరిగిన మోసములు బయటపడుటయు ప్రభుత్వములు అప్రతిష్ట పాలగుటయు నైతిక బలహీనముచేత ధర్మము బోధించు గురువులపట్ల కష్టనష్టములు చుట్టుముట్టుకొనగలవు. దేశమునందు ఇన్‌ఫ్లేషన్ వల్ల నోట్ల ముమ్మరము అరికట్టుటకు పెద్దనోట్ల చలామణి నుండి ఉపసంహరింతురు. దేశమందుండు కొన్ని రాజకీయ వర్గాలు అల్లకల్లోలాలను సృష్టించుటకు, అరాజకపు శక్తులనుసృష్టించి విధ్వంసన కార్యక్రమాలను బందులను ప్రేరేపింతురు. కన్ని మత సంబంధించిన సంస్థలను

సాముదాయక ఫలం

బు	ర	కే	కు శ
శు గు	జగల్లగ్నం 13—4—1974		
ల			
చ	రా		

రచ		కు	శ కే
గు బు	వర్ష లగ్నం 24—3—1974		
ల శు			
రా			

జగల్లగ్నాధిపతి శని షష్ఠమందు చతుర్థ లాభాధిపతి కుజునితోనూ, తృతీయ వ్యయాధిపతి గురువు పంచమ రాజ్యాధిపతి శుక్రుని తోనూ కలిసి ద్వితీయమందున్నూ, పంచమ స్థానమందు కేతువునూ, షష్ఠ భాగ్యాధిపతి బుధుడుతృతీయమందు నీచస్థితియున్నూ, సప్తమాధిపతిచంద్రుడువ్యయస్థానమందున్నూ, లాభమందు రాహువున్నూ వుండిరి. వర్ష లగ్నాధిపతి శని షష్టమందు కేతువుతోనూ, తృతీయ వ్యయాధిపతి గురువు షష్టభాగ్యాధిపతి బుధునితోనూ కలిసి ద్వితీయమందున్నూ, చతుర్థ లాభాధిపతి కుజుడు పంచమ స్థానమందున్నూ, పంచమ రాజ్యాధిపతి శుక్రుడు లగ్నమందున్నూ, సప్తమ అష్టమాధిపతులు రవి చంద్రులు కలసి తృతీయమందున్నూ, వ్యయమందు రాహువుయున్నూ ఉండిరి. జగల్లగ్న వర్షకుండములను బట్టిఈసంవత్సరము రాజా, మంత్రి వుభయుల ఆధిపత్యములు రవికిన్నీ, సేనాధిపతి ఆధిపత్యం శుక్రునకున్నూ వచ్చినవి. రాజా, మంత్రి అయిన రవికిన్నీ, సేనాధిపతి అయిన శుక్రునకున్నూ వకరికొకరు శత్రువు లైనందున ప్రపంచదేశ రాజ్యాధిపతులు వకరి నొకరు అనుమానించుకుంటూ ద్వేషభావముతో కలహించుకుంటూ యుందురు. గ్రహరాజున్నూ ఆత్మకారకుడున్నూ, రాజకీయ కారకుడున్నూ, రాజ్యాధిపత్యము వహించువాడున్నూ న్యాయ సత్యధర్మములు గల రవి రాజా, మంత్రి అయినందువల్ల దేశములకు మధ్య మధ్య యెట్టి ఆరిష్టములు వాటిల్లినను మరల వాటినన్నిటిని సక్రమమార్గములద్వారా పరిపాలించగలడు. యుద్ధ భయోత్పాతములు హెచ్చుగావుంటవి. ప్రపంచమందున్న ప్రజలు నీతినియమములకు దూరముగుదురు. యువ జనులు ఒక్కుమ్మడిగా ఎదురుతిరుగుదురు. పెద్దలయొక్క ధర్మనీతిబోధనలు తలకెక్కవు. నిరుద్ధ పోకడలుగల నడవడిని ప్రదర్శింతురు. కార్మికవర్గం జబాబుదారీ తెలియని వారలై పాలకులమీద, ప్రభుత్వాలమీద తిరగబడుదురు. సమ్మెలు, విధ్వంసన కాండలూ బాహాటముగా చేతురు. లా అండ్ ఆర్డరును ధిక్కరింతురు. ఉన్నతస్థితియందుండు వారికి గౌరవ భంగము లునూ, ప్రముఖ నాయకులకు పదవిచ్యుతులు, గౌరవభంగాలు ప్రవాదాలు వుంటవి. ప్రభుత్వ వర్గములలోను, సంస్థలలోను అవినీతివలన బాహాటంగా భేదాభిప్రాయాలు కల్గి రెండు కూటాలుగా విడిపోవు సూచనలున్నాయి. ప్రపంచమందుండు అనేక రాజ్యములలోను ఆహార పదార్థములు ధరలు విపరీతముగా పెరుగుటయుప్రజలకొనుగోలుశక్తి క్షీణించుటయు ఇన్‌ఫ్లేషన్‌వలన ధనముయొక్కవిలువ పూర్తిగా తగ్గుటయు, ఆర్థికమాంద్యములునూ, అంటు వ్యాధులు ప్రబలముగా వ్యాపించుటయు తుపానులు, ఉప్పెనలు, భూకంపాలు, నదులు విపరీతముగా పొంగుటయు, పంటలు బాగా నష్టపడుటయు, విమాన, రైలు,మోటారుకార్ల ప్రమాదములు,యుద్ధ ప్రమాదములు హెచ్చుస్థాయిలో వుంటవి. ది. 5—6—1974 తేదీనయున్నూ, 29—11—1974 తేదీన యున్నూ రెండు చంద్రగ్రహణములున్నూ వైశాఖ మాసములో సూర్యగ్రహణమున్నూ శని, కుజులు మిథున రాశిలో ఆరుద్రా నక్షత్రమునందు సంచరించుటయు,మరియుతూర్పున ధూమకేతు కనిపించుటయు, మొదలగు వాటి వలన దేశములకు అంత శుభకరము కాదు. భారతదేశ గ్రహస్థితులనుబట్టి దేశమునకు ఏలినాటిశని జరుగుచున్నది. అందువలన ప్రత్యేకముగా ప్రభుత్వమునకు కష్టనష్టాలను ఎదుర్కొనవలసి వుంటుంది. అందు ముఖ్యముగా [illegible] మాసమునుండి మార్గశిర మాసము వరకు ప్రభుత్వము చాలా అప్రమత్తతతో వ్యవహరించవలసి వుంటుంది. ప్రభుత్వం [illegible] ప్రజలమీద అక్రమంగా [illegible] ఆహార పదార్థములు

ప్రభుత్వము నిషేధించెదరు. ప్రభుత్వ అధికార దుర్వినియోగాలు హెచ్చుగా వుంటవి. కేంద్ర ప్రభుత్వములో మార్పులు జరుగగలవు వార్తాపత్రికలను అదుపులో పెట్టుటకు చట్టములు చేతురు. భూ గృహ సంస్కరణ చట్టములు తయారుచేసి అమలుపర్చెదరు. ప్రజాబాహుళ్యములో నీతినియమ,న్యాయ,సత్య,ధర్మములు పూర్తిగా అడుగంటుతవి. శుక్రుడు సేనాధిపతి అగుటచేత సాయుధ బలములు సుఖలాలసులకు లోనయి ప్రభుత్వపు ఆజ్ఞలను తిరస్కరింతురు. ప్రజా భద్రత ఎంత మాత్రము వుండదు. దేశరక్షణశాఖకు దేశ భద్రతకు ఎక్కువ డబ్బు వినియోగింతురు. స్త్రీలు సంఘసంస్కరణలలో ముందంజ వేయుదురు. ఈవత్సరం బుధునకు ఆధిపత్యం లేకుండుటయు మీనరాశిలో నీచ స్థితివలన కొన్ని వ్యాపార సంబంధించిన పరిశ్రమలు బాగా నష్టపడినందున ప్రభుత్వము తీసుకొని జాతీయము చేయగల సూచనలున్నాయి. ప్రత్యేకముగా ఆహార పదార్థములు ఆషాఢమాసము నుండి క్రమేపి తగ్గుముఖం పట్టగల సూచనలున్నాయి. దేశమందు ఆర్థికమాంద్యం వచ్చే సూచనలు హెచ్చుగావున్నవి. బ్యాంకులలోని ఖజానా బాగా తరుగుతుంది. ప్రభుత్వపు సంస్థలలో దుబారా హెచ్చుగా వుండును.ప్రభుత్వమునకు కావలసిన ఋణములు విదేశప్రభుత్వములనుండి స్వీకరించి ప్రణాళికలను అమలుపర్చెదరు. కొన్ని రాష్ట్రములలో అధికార వర్గంలో వర్గాలు ఏర్పడి కలహ స్థితివలన రాష్ట్రపతి పరిపాలన ఏర్పడి బై ఎలక్షన్లు జరుగగలవు. భారత దేశమునకు ఇంకా యుద్ధ ప్రమాదములు తొలగిపోలేదు. భారత బాంగ్లా దేశ ముల స్నేహ సహకారములు అభివృద్ధి పొంది జాతక గ్రహస్థితులనుబట్టి జీర్ణావస్థ చెందు సూచనలున్నవి. పాకిస్థాన్‌తో అరాజకము ఎక్కువగా ప్రబలు తుంది. ప్రధాని భుట్టో పదవిభంగ సూచనలు హెచ్చుగా వున్నవి.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రము.

ఈవత్సరముఆంధ్రప్రదేశ్‌రాష్ట్ర గ్రహస్థితి మేలుగా వున్నది. రాష్ట్రములో శాంతియుత వాతావరణము బాగా ఏర్పడగలదు. ప్రజా ప్రతినిధులగు ప్రస్తుత మంత్రివర్గ పరిపాలన ప్రజలకు అనుకూలంగా వుండగలదు. రాష్ట్ర ప్రభుత్వము ఆరు సూత్రముల పథకమును కట్టుదిట్టముగా అమలుజరిపి ప్రజామన్నన లను పొందగలదు. లా అండ్ ఆర్డరును కట్టుదిట్టంగా అమలు చేయగలదు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి పరచుటకు పారిశ్రామిక వాడలను రూపొందించ గలదు. ఆంధ్ర మంత్రివర్గము స్థిరముగా పనిచేయగలదు. మిగిలిన రాష్ట్రములకన్న మెరుగనిపించు కొనగలదు.

మేషం
(అశ్వని, భరణి, కృత్తిక 1 పా)

ఈరాశివారికి ఈ సంవత్సరము ఆదాయము 2, వ్యయం 14, పూజ్యం 5, అవమానం 7, ముఖ్యమైన గ్రహాలు గురు, శనులుఈ సంవత్సరము చాల అనుకూలంగా వున్నారు. గురు శనుల బలంవల్ల నూతన రంగాల్లో ప్రవేశిస్తారు. అనుకున్న పనులన్నీ ఎక్కువ శ్రమ, ఖర్చు లేకుండానే నిర్విఘ్నంగా కొనసాగుతవి. చేసే వృత్తులందు ఆదాయాలుకూడా క్రమంగా పెరుగుతవి.శుభ, పుణ్యకార్యాలు కలిసివస్తాయి. క్షేత్ర సందర్శన లుంటవి. భూ, గృహ లాభము లుంటవి. రాజకీయ రంగాల్లో వుండువారికి అధికార, అనధికార పదవులు ప్రాప్తిస్తవి. గౌరవ సన్మానాలు పొందగలరు. కుటుంబ సుఖ సంతోషాలతో హాయిగా కాలక్షేపం చేయగలరు. ఋణాలు తీరుసవాసం చేస్తారు. డబ్బు నిల్వ చేయుగల తాహతు ఏర్పడుతుంది. అన్ని విధాలా ఆండగా నిల్చి ఆదుకునే బంధుమిత్రులు

శ్రీ యల్లంరాజు గోపాలకృష్ణమూర్తి

సమయానికి లభిస్తారు. కోర్టు వ్యవహారాలు అనుకూలిస్తాయి. గృహనిర్మాణ మవుతుంది. కర్షకులకు పంటలవల్ల ఆదాయాలు బాగుంటవి. లాభప్రయాణాలు విరివిగా చేస్తారు. ఉద్యోగులకు ప్రమోషన్లు గాని, ఇంక్రిమెంట్లు గాని, స్థానికమార్పులతో వుంటవి. విద్యార్థులు గట్టిగా కృషిచేస్తే ప్రథమ తరగతిలో ఉత్తీర్ణ లవుతారు. మొత్తంమీద పుష్యమాసము వరకు ఆర్థిక పరిస్థితి దినదినాభివృద్ధి చెందుతుంది. సంవత్సర మొత్తముమీద వైశాఖ, ఆశ్వయుజ మాసములు బాగా చెప్పుకోతగ్గవి. మనస్సుకు ఎట్టి భయాందోళనలు లేకుండా ప్రశాంతత కలిగిస్తుంది. సంఘంలో మీ మాట బాగా చలామణి అవుతుంది. మంచి ధైర్య సాహసాలు కూడా కల్గుతవి. గొప్ప వారితో పరిచయాలు, కోరిన సహాయాలు పొందగలరు. స్థిరాస్తులు కొనే కాలం. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు హెచ్చుగా వున్నాయి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. మాఘమాసము నుండి మిశ్రమ ఫలితా లుంటవి. అశ్వని, భరణి నక్షత్ర జాతకులకంటే కృత్తికా నక్షత్ర జాతకులకు మేలుగా ఉంటుంది.

వృషభం
(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా)

ఈ రాశివారికి ఈ సంవత్సరం ఆదాయము 11, వ్యయం 5. రాజపూజ్యం 1, అవమానం 3. ఈ సంవత్సర మంతా గ్రహస్థితి శుభాశుభ మిశ్రమ ఫలితా లిస్తవి. ద్వితీయ శనివల్ల ధనవ్యయం, మాటల్లో పొరపాట్లు, సుఖస్థితి తక్కువ, రుణాలు వారివిగా చేయడం మధ్య మధ్య అనారోగ్యాలు, మొదలగు వాటితో పరిస్థితి అస్థిమితంతో కూడుకుని వుంటుంది. ఏలినాటిశని యింకా సంవత్సరం ఆరు నెలలును లుంటుంది. రాజ్యస్థానములో గురువుండటం, శనిని వీక్షించడం అంత మంచిది కాదు. ప్రత్యేకంగా మీ ఆరోగ్యాలు జాగ్రత్తగా కాపాడుకుంటూ వెళ్ళాలి. స్థిరాస్తికి సంబంధించిన విషయాల్లో గాని, వృత్తులకు సంబంధించిన వాటిల్లో గాని చిక్కులు అలాగే వుంటూ వుంటవి, ఆర్థిక పరిస్థితి కూడా ఒకప్పుడున్న పరిస్థితి మరొకప్పు డుండదు. అందువలన మానసిక అశాంతి, ఆందోళనలు హెచ్చుగా వుంటవి. కుటుంబంలో ఖర్చు బాగా పెరుగుతుంది. పేరు ప్రతిష్ఠలకు భంగ రావిధంగా మీ పనులు మీరు నిర్వర్తించుకుంటూ అమిత జాగ్రత్తతో వ్యవహరిస్తూ వుండాలి. శ్రమతో కూడిన ప్రయాణాలున్నా ఎక్కువగా లాభించవు. ప్రయాణాలలో జాగ్రత్త అవసరం. ఉద్యోగుల ఆదాయాలు కుటుంబ ఖర్చుకు సరిపోని స్థితి ఉంటుంది. ఆర్థిక వత్తిడులు హెచ్చుతవి. అధికారవర్గంతో మంచిగా వుంటూ పోవాలి. లేకపోతే యిష్టంలేని ట్రాన్స్‌ఫర్లకు గురికావలసి వస్తుంది. దైవాన్ని నమ్మి మీ పనులు మీరు సక్రమంగా నిర్వహించుకుంటూ వెడితే ప్రమాదాలేమీ రావు. నిర్లక్ష్యం ఎంతమాత్రం పనికిరాదు. తగాదా, మధ్యవర్తి తీర్పులకు దూరంగా వుండాలి. పరులకు ఎట్టి హామీ లుండవద్దు. మాటలలో పొరపాట్లు రానీయకండి. అనుకున్న పనులు జరుగుటలో ఆలస్యమున్నా, ఖర్చు, శ్రమ బాగా వుంటుంది. సంవత్సరము మొత్తంమీద ఆషాఢ, శ్రావణ అధిక, నిజ భాద్రపద మాసములు ఆశ్వయుజ మాసములు ప్రత్యేకంగా చెప్పుకోతగ్గవి. మిగతా మాసముల కన్నా మేలుగా వుంటవి. మొత్తంమీద ఈ సంవత్సరము చాల జాగ్రత్తగా వుండవలసిన వత్సరము. ఓర్పుతో కాలం గడపాలి. మాఘమాసము నుండి గ్రహస్థితి క్రమేపీ బాగుంటుంది. అప్పటినుండి అనుకున్న పనులు శ్రమ ఎక్కువ లేకుండా జరుగుతూ వుంటవి. శుభకార్యాలు కలసివస్తవి. క్షేత్ర సందర్శన లుంటాయి. కర్షకులకు పంటలవల్ల ఆదాయాలు బాగుంటవి. విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తీర్ణ లవుతారు. వ్యాపారాలు అందుబాటులోకివచ్చి ఆదాయాలు అనుభవిస్తారు. గ్రహస్థితి తక్కువకాలంలో శివాభిషేకం చేయించుకొనిన శాంతి నిస్తుంది. రోహిణి, కృత్తికా నక్షత్ర జాతకులకంటే మృగశిరా నక్షత్ర జాతకులకు కొంత మేలుగా వుండొచ్చు.

మిథునం
(మృగశిర 3, 4 పా, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పా)

ఈ రాశివారికి ఈ సంవత్సరము ఆదాయం 14, వ్యయం 2. రాజపూజ్యం 4, అవమానం 3. గ్రహస్థితి యోచించగా గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరము వైశాఖ మాసము నుంచి పుష్యమాసము వరకు నా పరిస్థితు లన్నీ కొంతవరకు దక్కబడి స్వస్థత సమకూరుతుంది. ఈ రాశివారికి ఏలినాటి శని జరుగుతున్నది. అందువల్ల ఆరోగ్యాలు జాగ్రత్తగా కాపాడుకుంటూ పోవాలి. నా వృత్తి వ్యాపార ఉద్యోగ వర్గాలలో అతి ఆశలు పెంచుకోనకుండా ఆందినదాంతో సంతృప్తి పడుతూ కాలక్షేపం చేయాలి. మీ మనోభావాలకు తగిన అవకాశాలు ఉన్నత స్థితిలో ఉన్నవారి సహాయ సహకారాలు లభించి, రుణబాధలనుండి కొంత వరకు విముక్తి పొందగలుగుతారు. రాజకీయ రంగాల్లోవుండువారికి శ్రమ, ఖర్చులతోఅధికార కార, అనధికార పదవులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఉద్యోగులు అధికారవర్గంతో వినయ విధేయతలతో వుంటే ప్రమోషన్లు గాని, ఇంక్రిమెంట్లుగాని వుండవచ్చు. కవులకు, పండితులకు, కళాకారులకు అనుకూలమైన కాలం. కోర్టు వ్యవహారాలు రాజీమార్గాల పరిష్కార మవుతవి. సంఘంలో, మాట, మంచి, పలుకుబడి, గౌరవ మర్యాదలు బాగా పెరుగుతవి. కర్షకులకు పంటలవల్ల ఆదాయాలు బాగానే వుంటవి. నూతన వ్యాపారాలు ప్రారంభించుకొలం.శుభకార్యాలుకలిసివస్తాయి. క్షేత్రాలు పందర్శిస్తారు. విద్యార్థులు క్రమ

శుభసందేశం

—శ్రీ యం. రవీంద్ర

శిక్షణతో కష్టపడి చదివితే ఉత్తీర్ణ లవుతారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు వున్నాయి.స్పెక్యులేషన్‌సామాన్యం.ఆదాయాలు బాగావున్నా ఖర్చుసు తట్టుకోవడం కష్టమనిపిస్తుంది. తగాదా వ్యవహారాలకు దూరంగా వుండటం మీకే మంచిది. మాఘమాసము నుండి సంవత్సరాంతము వరకు మిశ్రమ ఫలితా లుంటవి. మృగశిర, పునర్వసు నక్షత్ర జాతకులకంటే ఆర్ద్ర నక్షత్ర జాతకులకు మేలుగా ఉంటుంది.

కర్కాటకం
(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

ఈ రాశివారికి ఈ సంవత్సరం ఆదాయం 8, వ్యయం 2. రాజపూజ్యం 3, అవమానం 3. సంవత్సర మొత్తంమీద చైత్ర, వైశాఖ అధిక నిజ భాద్రపద, ఆశ్వయుజ మాసములు సామాన్యంగా ఉంటవి. మిగతా మాసముల గ్రహస్థితి అంత అనుకూలంగా వుండదు. మాఘమాసమునుండి గ్రహస్థితి బాగుంటుంది. ఏలినాటిశని ఇంకో ఆరున్నర సంవత్సరాలుంది. అందువలన కుటుంబంలో అధిక ఖర్చులున్నూ, మధ్య మధ్య కుటుంబ సుఖం లోపిస్తూ ఉంటుంది. మానసిక ప్రవృత్తి క్షణ క్షణానికి మారుతూ వుంటుంది. తొందరకు మించిన పనులు పూనుకుని మధ్య మధ్య తికమకలు పడుతూ వుంటారు. శుభాశుభాలు చేరిసమానంగా వుంటవి. మొత్తం మీద సంవత్సరకాలమంతయూ కొంతవరకు జాగ్రత్తగావ్యవహరించడం మంచిది.ఒక్కొక్కప్పుడు మీరు తలచేది ఒకటయితే, జరిగేది మరొకటిగా వుంటుంది. కుటుంబ సంబంధించిన సమస్యలు అధికంగా వేధిస్తూ వుంటవి. ఆరోగ్యాలు అంతగా తృప్తి నివ్వవు. పరుల కార్యభారం కూడా మోసుకుని శ్రమ పడవలసి వస్తుంది. అయినవారితోగాని, కానివారితో కాని జాగ్రత్తగా వ్యవహరించాలి. సహనంతో వ్యవహరించ గలిగితే కొంతవరకు లాభం పొందగలరు. రాజకీయ రంగాల్లో అంతగా అనుకూల ముండదు. వ్యాపారాలు విరివిగా సాగించ గలిగినా విశేష లాభాలు సమకూర జాలవు నష్టాలు కూడా వచ్చే సూచన లున్నాయి. ఆదాయాలు మధ్య మధ్య మందగించడం, రుణాలు చేయడం, ఆర్థిక వత్తిడులు ఎక్కువగా వుంటూ వుంటవి. ఖర్చు బాగా తగ్గించుకొనండి.విచారకరవార్తలువింటారు. ప్రయోజనం లేని ప్రయాణాలు ఎక్కువగా వుంటవి. అజాగ్రత్త లవసరం. కర్షకులకు పంటలవల్ల ఆదాయాలు సామాన్యం. విద్యార్థులు గట్టిగా కృషిచేస్తే ఉత్తీర్ణ లవుతారు. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరించాలి. మాఘమాసము నుండి గ్రహస్థితి క్రమేపీ బాగుంటుంది. అందువల్ల అనుకున్న పనులు నెరవేరడం ఆదాయాలు బాగుండటం శుభకార్యాలు నెరవేరడం, క్షేత్ర దర్శనాలు, గౌరవాలు మొదలగునవి క్రమేపీ బాగుంటవి. గ్రహస్థితి బాగుండని కాలంలో శివాభిషేకాలు చేయించుకొనిన కొంత శాంతి నిస్తుంది. ఆశ్లేష, పునర్వసు నక్షత్ర జాతకులకంటే పుష్యమి నక్షత్ర జాతకులకు కొంత మేలుగా ఉంటుంది.

సింహం
(మఘ, పుబ్బ, ఉత్తర 1 పా)

ఈ రాశివారికి ఈ సంవత్సరము ఆదాయం 11, వ్యయం 11. రాజపూజ్యం 3, అవమానం 6. ముఖ్యమైన గ్రహాలు గురు, శనులు ఈ సంవత్సరము బాగా అనుకూలంగా వున్నాయి. గురు,శనుల ప్రభావం వలననూతన రంగాల్లో ప్రవేశిస్తారు. సంవత్సరం ప్రారంభం నుండి పుష్యమాసము వరకు ఆర్థిక పరిస్థితులు క్రమేపీ బాగుంటవి. మీ కుటుంబంతో శుభకార్యాలు కలిసివస్తాయి.మనస్సున్న వేధిస్తున్న అనేక సమస్యలు తేలికగా పరిష్కారమవడం, ఆరోగ్యాలు కుదుట పడటం మొదలగు శుభ ఫలితాలు హెచ్చుగా వుంటాయి. గృహ నిర్మాణం, సంఘంలో పేరు ప్రతిష్ఠలు గౌరవ మర్యాదలు, బాగా పెరుగుతవి. అన్ని రంగాలలోను వుండువారికి గత సంవత్సరము కంటే అన్నివిధాలా అభివృద్ధి బాగా వుంటుంది. మిమ్ములను చాలాకాలంనుండి వేధిస్తున్న రుణబాధలు తీరుతవి. రాజకీయ రంగాల్లో వుండువారికి అధికార, అనధికార పదవులు ప్రాప్తిస్తవి. దూర ప్రయాణాలు చేయడం, కోర్టు వ్యవహార అనుకూలతలు, మీ మాట పదుగురి మెప్పు, గౌరవం బాగా లభిస్తుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు, ప్రమోషన్లు కోరిన ప్రదేశములకు ట్రాన్స్‌ఫర్లు అధికార వర్గం ఆండదండలు బాగా ఏర్పడుతాయి. జీవితం మరొక క్రొత్త మలుపు తిరుగుతుంది. వ్యాపారస్తులకు ఆదాయాలు అనుకొనని రీతిగా అభివృద్ధి చెందుతవి. కర్షకులకు పంటలవల్ల బాగా లాభిస్తుంది. విద్యార్థులు కష్టపడి చదివితే మొదటి తరగతిలో ఉత్తీర్ణ లవుతారు. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు హెచ్చుగా వున్నాయి. మీ మనస్సు ప్రశాంతత ఏర్పడి, చేసే కృషితో బాగా లాభిస్తుంది.

ఎక్కువ శ్రమలేకనే పనులన్నీ నెరవేరుతూ వుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. మాఘ మాసము నుండి సంవత్సరాంతము వరకు మిశ్రమ ఫలితాలుంటవి. పుబ్బ, ఉత్తర నక్షత్ర జాతకుల కంటే మఘ నక్షత్ర జాతకులకు బాగా మేలుగా ఉంటుంది.

కన్య
(ఉత్తర 2, 3, 4 పా, హస్త, చిత్త 1, 2 పా)

ఈ రాశివారికి ఈ సంవత్సరము ఆదాయం 14, వ్యయం 2. రాజపూజ్యం 6, అవమానం 6. ఈ సంవత్సరము పుష్యమాసము వరకు మిశ్రమ ఫలితాలే హెచ్చుగా వుంటవి. గ్రహగతుల ననుసరించి చూడగా, శుభాశుభములు, జయాపజయములు సమానంగా సాగిపోతూ వుంటవి.తలచిన ప్రతిపనీమిగుల శ్రమ, ఖర్చుతో సాధించుకొనవలసి వస్తుంది. ఆదాయం ఎంత వచ్చినా సుఖం ఎక్కువగా కనుపించదు. ఆపదలో నున్న బంధువులను ఆదుకునే సందర్భంలో అనేక అగచాట్లు పడవలసి వస్తుంది. ఖర్చుతో శ్రమను భరిస్తూ కష్టనష్టాలకు గురికాకుండా మీ ధర్మాన్ని మీరు నెరవేర్చ గలుగుతారు. సంవత్సరం మొత్తం మీద జ్యేష్ఠ ఆషాఢ, శ్రావణ, మార్గశిర మాసములు కొంత మేలుగా ఉండవచ్చు. వృత్తి వ్యాపారాలలో కొంత స్వస్థత చిక్కుతుంది. కానీ, మిగతా మాసము లన్నీ మిశ్రమ ఫలితాలే హెచ్చుగా వుంటవి. జాయింటు వ్యాపారాలు చేసేవారు భాగస్వాములతో ఎట్టి తగాదా వ్యవహారాలు రాకుండా మెళుకువతో వ్యవహరించుకుంటూ పోవాలి. కోర్టు వ్యవహారాలు రాజీమార్గంగా పోవడం మీకు ఎంతైనా మంచిది. రాజకీయాలు అంత సుముఖంగా ఉండవు. కుటుంబ ఖర్చు బాగా పెరగటం, మధ్య మధ్య అనారోగ్యాలు, రుణాలు విరివిగా చేయడం, శుభ కార్యాలు చాలా శ్రమపడ్డ మీదట నెరవేర్చడం ఉంటుంది. ప్రయాణాలు విరివిగా చేస్తారు. పరుల కెట్టి హామీ లుండవద్దు. ప్రమాదాలున్నవి. ఉద్యోగులు ప్రవర్తనలు సరిచేసుకొనవలసి ఉంటుంది. వ్యాపారస్తులు మెళుకువతో వ్యాపారాలు సాగించుకుంటూ పోవాలి. తగాదాలకు దూరంగా ఉండాలి. క్షేత్రాలుసందర్శిస్తారు.కర్షకులకుపంటలవల్ల ఆదాయం సామాన్యంగా ఉంటుంది. విద్యార్థులు గట్టిగా కృషిచేస్తే శుభఫలితం పొందగలరు. స్పెక్యులేషన్ సామాన్యం. మాఘ మాసం నుండి సంవత్సరాంతము వరకు గ్రహస్థితి అనుకూలంగా వుండుటనుబట్టి చేసే వృత్తులలో ఆదాయాలు క్రమేపీ వృద్ధి పొందడం అనుకున్న పనులు నెరవేరడం గౌరవ మర్యాదలు మొదలగు శుభ ఫలితాలే హెచ్చుగా వుంటవి. హస్త, చిత్త నక్షత్ర జాతకుల కంటే ఉత్తరా నక్షత్ర జాతకులకు కొంత మేలుగా ఉంటుంది.

తుల
(చిత్త 3. 4 పా స్వాతి, విశాఖ 1, 2, 3పా)

ఈ రాశివారికి ఈ సంవత్సరము ఆదాయం 11, వ్యయం 5, రాజపూజ్యం 2, అవమానం 2. ఈ సంవత్సరము ప్రారంభం నుండి మాఘ మాసము వరకు గ్రహస్థితి బాగానే వుంది. గురుబలంవల్ల ఎన్ని ప్రమాదావస్థలు వచ్చినప్పటికీ అన్నింటినీ వల్ల తట్టుకుని బయట పడగలరు. అనుకున్న పనులన్నీ కొంత వ్యయ ప్రయాసలతో సాధించుకొనగలుగుతారు. ఆదాయంలో అభివృద్ధి బాగా కనబడినా సుఖం తక్కువగా ఉంటుంది. మిగుల ఓర్పుతో శ్రమనుభరిస్తూ కష్టనష్టాలకు ఎక్కువగా గురికాకుండ మీ ధర్మాన్ని నెరవేర్చ గలుగుతారు. సంవత్సరం మొత్తం మీద విశాఖ, జ్యేష్ఠ,ఆషాఢమాసములు ఆర్థిక పరిస్థితులు మెరుగుగా వుంటవి. మిగతా మాసములు సామాన్యంగా ఉంటూ వుంటవి. కాని, ఆరోగ్యాలు జాగ్రత్తగా కాపాడుకుంటూపోవాలి వృత్తి వ్యాపారాల్లో కొంతవరకు స్వస్థత చిక్కుతుంది. జాయింటు వ్యాపారాలు చేసేవారు కొంత నిగ్రహంతో భాగస్వాములతో వ్యవహరించాలి. కోర్టు సంబంధించిన వ్యవహారాలు కొంత వరకు అనుకూలిస్తవి. రాజకీయ రంగాల్లో అతి కష్టం మీద పదవులు లభించే కాలం. కుటుంబంలో దుబారా వ్యయం హెచ్చుగా వుంటుంది. దూర ప్రయాణాలు చేస్తారు. కుటుంబ శుభకార్యాలు కలసివస్తాయి. క్షేత్రాలు దర్శిస్తారు. ఉద్యోగులకు ప్రమోషను ఇంక్రిమెంట్లు స్థానమార్పులు వుంటవి ఆదుకునే బంధువులు వచ్చి కోరిన సహాయాలు అందిస్తారు. జీవితం మరొక క్రొత్త మలుపు తిరుగుతుంది. నూతన రంగాల్లో ప్రవేశిస్తారు. జయాలు, గౌరవాలు, మరియాదలు పొందగలరు. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. కుటుంబ సుఖ సంతోషాలతో సుఖంగా కాలక్షేపం చేయగలరు. కర్షకులకు పంటలవల్ల ఆదాయం బాగా లభ్యమవుతుంది. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు హెచ్చుగా వున్నాయి విద్యార్థులు కష్టపడి చదివితే మొదటి తరగతిలో ఉత్తీర్ణ లవుతారు. స్పెక్యులేషన్ లాభిస్తుంది. మాఘమాసము నుండి మిశ్రమ ఫలితాలే హెచ్చుగా ఉంటవి. చిత్త, విశాఖ నక్షత్ర జాతకులకంటే స్వాతి నక్షత్ర జాతకులకు మేలుగా ఉంటుంది.

వృశ్చికం
(విశాఖ 4 పా, అనూరాధ, జ్యేష్ఠ)

ఈ రాశివారికి ఈ సంవత్సరము ఆదాయం 2, వ్యయం 14. రాజపూజ్యం 5, అవమానం 5. మీకు ఈ సంవత్సరము శని ఎనిమిదింట కొంతవరకు బాధిస్తూ ఉంటుంది. సంవత్సర ప్రారంభం నుండి పుష్యమాసము ఆఖరు వరకు అన్ని మిశ్రమ ఫలితాలే ఎక్కువగా వుంటాయి. అందువలన మీ మానసిక ప్రవృత్తులు క్షణ క్షణానికి మారుతూ ఉంటవి. తొందరకు మించి పనులకు పూనుకుని మధ్య మధ్య తికమక పడుతూ ఉంటారు. శుభా శుభాలు సమంగా ఉంటవి. పరుల కార్యభారం కూడా మోసుకుని శ్రమ పడవలసి వస్తుంది. వ్యాపారాలు విరివిగా సాగించగలిగినా విశేష లాభములు సమకూరకపోగా, నష్టాలు కూడా వచ్చేసూచనలున్నాయి. జాగ్రత్తగా వ్యవహరించుకుంటూ పోవాలి. మీ ఆరోగ్యం పట్ల ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవలసిఉంటుంది. అశుభవార్తలు వింటారు. కుటుంబంలో మధ్యమధ్య వివాదాభిప్రాయాలు [illegible] శాంతంగా పరిష్కరించుకుంటూ పోవాలి. అయినదానికి, కానిదానికి ఆవేశాలకు లోనుకాకుండా వుండాలి. కుటుంబంలకి ఖర్చు బాగా పెరుగుతుంది. రుణాలు చేయడం తప్పదు రావలసిన బాకీలు సక్రమంగా రావు. ఆర్థిక వత్తిడులున్నూ ఉంటవి. కోర్టు వ్యవహారాలకు దూరంగా ఉంటూ వుండండి. రాజీ మార్గం చాలా మంచిది. రాజకీయాలలోకి తల దూర్చకండి. జాయింటు వ్యాపారాలు చేసేవారు భాగస్వాములతో విడిపోతారు. ఉద్యోగాలలో అనిశ్చిత పరిస్థితి ఉంటుంది. అధికారవర్గ ఆదరణలు సంపాదించుకుంటూ పోవాలి. లేకపోతే యిష్టంలేని ట్రాన్స్‌ఫర్లకు గురి కాబడవలసి వస్తుంది. అనవసర తగాదాలకు పోకండి. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు. కర్షకులకు పంటల వలన సామాన్య ఫలితం ఉంటుంది. విద్యార్థులు గట్టిగా కృషి చేయవలసి ఉంటుంది. సంవత్సర మొత్తం మీద ఆషాఢ, శ్రావణ అధిక నిజ భాద్రపద ఆశ్వయుజ మాసములు కొంత వరకు బాగుండవచ్చు. మాఘమాసమునుండి గ్రహస్థితి మేలుగా ఉంటుంది. అప్పటినుండి అనుకున్న పనులన్నీ సక్రమంగా నెరవేరుతూ మనసుకు స్థిమితం దక్కుతుంది. విశాఖ, అనూరాధ నక్షత్ర జాతకులకంటే జ్యేష్ఠ నక్షత్ర జాతకులకు మేలుగా ఉండవచ్చును.

ధనుస్సు
(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1పా)

ఈ రాశివారికి ఈ సంవత్సరం ఆదాయం 5 వ్యయం 5 రాజపూజ్యం 1, అవమానం 5 గ్రహస్థితి చూడగా సంవత్సరాంతము వరకు మిశ్రమ ఫలితాలే ఎక్కువగా వుంటవి. సప్తమ శని ప్రభావం వలన చేసే వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో మధ్య మధ్య మార్పులు వస్తూంటవి. మీ మానసికప్రవృత్తి క్షణక్షణానికి మారుతూ వుంటుంది తొందరకుమించినపనులకుపూనుకుని మధ్య మధ్య తికమకలు పడుతూ వుంటారు. శుభా శుభాలు సమంగాఉంటవి. సంవత్సరం మొత్తంమీద ఆషాఢ, శ్రావణ కార్తీక మాసములు గ్రహస్థితి అంతగా బాగుండదు. మిగతా మాసములు కొంతవరకు మెరుగ్గా ఉంటవి. అందువల్ల సంవత్సర మంతయూ కడు జాగ్రత్తగానూ, మెళుకువతోనూ వ్యవహరించాలి. ఈ సంవత్సరము ఎక్కువగా ఎదురు చూడని ఆటంకాలతో తలచినపనులుసవ్యంగాకొనసాగడం చాలా కష్టం. కుటుంబంలో ఖర్చు మాత్రం తెలియకుండా పెరుగుతుంది. ఆరోగ్యాలు కూడా అంతగా తృప్తి నివ్వవు. వ్యాపార ఉద్యోగాలలో వుండువారికిఆదాయాలుఅంతంతమాత్రంగానే వుంటవి. ఒక్కొక్కప్పుడు మీ శక్తి సామర్థ్యాల—చేస్తున్న ప్రయత్నాలు ఎందుకూ కొరకాకుండా పోతూ ఉంటవి. నిరుత్సాహం సకల్పించుకొనకుండా ధైర్యంతో మార్పులకు తగినట్లు విధానాలను కూడా మలుపుకొనుచూ ముందుకు సాగిపోతూ ఉండాలి. సంఘంలో గౌరవభంగ మయ్యే పనులకు దూరంగా వుంటూ వుండండి. ప్రస్తుతం అభివృద్ధి కి చేయు యోచనలు అంతగా కలసిరావు. వ్యాపారాలు చేసేవారు భాగస్వాములతో తగాదా లు పడకుండ జాగ్రత్తగా వ్యవహరించాలి. వ్యాపారాల్లో నష్టాలు కూడా వచ్చే సూచన లున్నాయి. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ వుండాలి. కోర్టు వ్యవహారాలు రాజీమార్గంగా పోవడం ప్రస్తుతానికి మంచిది. రాజకీయాలతో తలదూర్చకండి.ప్రయాణాలు ఎక్కువగాలాభించవు. కర్షకులకు పంటలవల్ల ఆదాయం సామాన్యంగా వుంటుంది. విద్యార్థులు కష్టపడి చదివితే ఉత్తీర్ణులగుటకు సూచన లున్నాయి. స్పెక్యులేషన్ లాభించదు. శుభ కార్యాలు చాలా కష్టంమీద నెరవేరవచ్చు. క్షేత్రాలు సందర్శిస్తారు. కర్చులు ఎక్కువగా చేయవలసి వస్తుంది. గృహసమస్య లన్నీవున్నా మనస్సు ప్రశాంతంగా ఉంచుకోవాలి. సహనం చాలా మంచిది. శివాభిషేకములు చేయించిన కొంత శాంతి నిస్తుంది. పూర్వాషాఢ, ఉత్తరాషాఢ నక్షత్ర.జాతకులకంటే మూలా నక్షత్ర జాతకులకు కొంతవరకు మేలుగా ఉంటుంది.

మకరం
(ఉత్తరాషాఢ 2,3,4 పా శ్రవణం ధనిష్ఠ 1, 2 పా)

ఈ రాశి వారికి ఈ సంవత్సరము ఆదాయం8. వ్యయం 14. రాజపూజ్యం 4. అవమానం. 5. ఈ సంవత్సరం ముఖ్యమైన గ్రహాలు గురు శనులు. బలం బాగా అనుకూలిస్తుంది. గత సంవత్సరముకన్నా ఈ సంవత్సరము మీకు అన్నివిధాలా అనుకూలంగా

మిగతా 3వ పేజీలో

రైతాంగమునకు ఉగాది శుభాకాంక్షలు!
వరి వంగడములకు, వాణిజ్య పంటలకు, అత్యధిక దిగుబడి నిచ్చుటకు శాస్త్రీయమైన
N. P. K. కాంప్లెక్సు ఎరువులు
యానాం ఫెర్టిలైజర్స్ అండ్ కెమికల్స్, యానాం
వారిచే, వారి ఫ్యాక్టరీలో తయారు చేయుటకు ఏర్పాట్లు చురుకుగా జరుగుచున్నవి.
ప్రథమంగా
20 : 20 : 10
26 : 26 : 0 రానున్నవి.
ప్రమోటర్సు:—
అన్నె శేషారావు డి. సూర్యనారాయణ, M. Tech.

Built to last!
CLIMATIZER

the climate creator for the great indoors
1 hp and 1.5 hp capacities
BLUE STAR
Bombay • Calcutta • New Delhi • Madras
Secunderabad • Jamshedpur • Ahmedabad
Kanpur • Cochin • Bangalore
క్లైమెటైసర్

మా శ్రేయోభిలాషులందరికీ
ఉగాది శుభాకాంక్షలు!
మా వద్ద మీకు కావలసిన శ్రేష్ఠమైన
వజ్రాలు
మాణిక్యాలు
మరకతములు
నీలాలు
వైడూర్యములు
గోమేధికం
చిత్రపనులతో
కూడిన
22 కారట్ బంగారు నగలు
వెండి పాత్రలు
ఇంకా అందమైన
బహుమతి వస్తువులు
(Cups - Trophies - Caskets & Replicas)
అసంఖ్యాకముగా మా వద్ద లభించును.
మా షో రూముకు విజయం చేయ
మిమ్ము కోరుచున్నాము
బాపాలాల్ అండ్ కో.,
వజ్రాలు, బంగారు నగల వ్యాపారులు.
రతన్ బజారు, మద్రాసు - 3.

కిర్లోస్కర్
మోనోబ్లాకు పంపుసెట్లు
టైప్ KDS
అనగా తక్కువ ఖర్చులో కావలసినంత నీరు ఖచ్చితముగా యిచ్చునవి.

హార్సుపవర్	3 నుండి 10
నీటి సరఫరా (గంటకు)	10,800 నుండి 90,000 లీటర్లు
టోటల్ హెడ్	8 నుండి 84 మీటర్లు

● అమర్చుటకు కావలసిన స్థలము చాల తక్కువ ● పని చేయించుట—రిపేరు చేయుట సులభము ● విడి సామానులు తయారుగా దొరకును ● విక్రయమునకు ముందు తరువాత కూడ సర్వీసు కలదు.
అధిక వివరములకై దయచేసి సంప్రదించండి:
కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్, పోస్టు బాక్సు నం. 1580 [illegible] 338, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాదు-500003.
శ్రీ వి. కె. తెర్గావ్కర్, రెసిడెంట్ డిస్ట్రిక్ట్ రిప్రెజెంటేటివ్, 11-5-9, లాసన్స్ బే, విశాఖపట్టణం-3.

STUSA/22/73

ఆనందనామ సంవత్సర ఫలాలు

(2 వ పేజీ తరువాయి)

వుంటుంది. అనుకున్న పనులన్నీ ఎక్కువ శ్రమలేక తృప్తికరంగా నెరవేరుతవి. ఏ రంగంలో వ్యవహరించువారికైనా శక్తి సామర్థ్యాలు బాగా రాణింపుకువచ్చి తగిన ప్రోత్సాహ సహకారాలు సమకూరుతవి. మంచి మంచి ప్రయోజనాలు పొందగలుగుతారు. జీవితం మరొక క్రొత్త మలుపును తిరుగుతుంది. వాహనాలు లాభదాయకంగా కలిసివస్తాయి. ఉద్యోగులకు ప్రమోషను ఇంక్రిమెంట్లు స్థానమార్పులతో కూడివుంటవి. నిరుద్యోగులకు ఉద్యోగాలు ప్రాప్తిస్తవి. వ్యాపారంలో మధ్యమధ్య పోటీదార్లు ఎదురైనా మీ స్థితికి ఎట్టిభంగం వాటిల్లదు. ఇందుకు ముందు ఏర్పడిన ఋణభారం తొలగించుకొని విముక్తి పొందగలుగుతారు. కోర్టు సంబంధించిన వ్యవహారాలు మీకు అనుకూలంగా తీర్పువస్తుంది. రాజకీయ సాంఘిక కళా సాహిత్యరంగాలలో మీ సేవా ప్రఖ్యాతులు బాగా పెరుగుతవి. రాజకీయ పదవులు సునాయాసంగా లభ్యమవుతవి గౌరవ సన్మానాలు పొందగలరు. శుభకార్యాలు కలిసివస్తాయి. క్షేత్రాలు సందర్శిస్తారు. గృహ నిర్మాణం ప్రారంభిస్తారు. కుటుంబంలోని వారి ఆరోగ్యాలు మధ్యమధ్య కుంటుపడినా దైవానుగ్రహం వలన బాగానే వుంటవి. సంఘంలో మాట మంచి మన్ననలు గౌరవాలు బాగా పెరుగుతవి. శత్రువులు మిత్రులయి సాయాలుచేస్తారు. కర్షకులకు పంటల వలన ఆదాయం బాగా లభిస్తుంది. విద్యార్థులు కష్టపడి చదివితే మొదటి తరగతిలో ఉత్తీర్ణులవుతారు. దూరప్రయాణాలుంటవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది. మాఘ మాసమునుండి గ్రహస్థితి వలన మిశ్రమ ఫలితాలుంటవి. ధనిష్ఠ ఉత్తరాషాడ నక్షత్ర జాతకులకంటే శ్రవణ నక్షత్ర జాతకులకు మేలుగా వునటుంది.

కుంభం

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం పూర్వాభాద్ర 1, 2, 3 పా)

ఈ రాశివారికి ఈ సంవత్సరం ఆదాయం 8, వ్యయం 14. రాజపూజ్యం 7, అవమానం 5. ఈ సంవత్సరం ముఖ్య గ్రహస్థితి వ్యతిరేకంగా వున్నవి. అందువల్ల మిశ్రమ ఫలితాలే హెచ్చుగా వుంటవి. సంవత్సరం మొత్తం మీదనైతే శాఖ జ్యేష్ఠ, అధిక నిజ భాద్రపద, ఆశ్వయుజ, కార్తీక, పుష్య మాసములు అంత సుముఖంగా వుండవు. వైశాఖమాసము నుండి గ్రహస్థితి అనుకూలంగా ఉంటుంది. అందువలన విశేష శ్రమ పడినను ఫలితం ఆశించినంతగా వుండదు. త్రిప్పట, శ్రమ, ధనవ్యయం, సుఖ స్థితిలేకుండుట, ఋణాలు చేయడం, అనారోగ్యాలు మొదలగునవి అస్థిరతంతో కూడుకుని వుంటవి. మీ అస్తిపాస్తుల విషయంలో గాని, వృత్తికి సంబంధించిన వాటిలో గాని, చిక్కులు అలాగే వుండటూ వుంటవి. రాజకీయాలలో కూడా అంతగా అనుకూలించవు. ఆదాయం మించిన ఖర్చు చిలిపి తగాదాలు పనులు సకాలంలో పూర్తి కాకపోవడం, అనవసర భయాందోళనలు, సుఖంలేని దండుగ ప్రయాణాలు పెద్దలను వారివలన మధ్య మధ్య కొంత అశాంతిగా ఉంటూ వుంటుంది. దీనికి తోడు ఆర్థిక ఒత్తిడులు హెచ్చుగా ఉంటవి. రావలసిన బాకీలు సక్రమంగా రావు. కోర్టుకు సంబంధించిన వ్యవహారాలు అంతగా అనుకూలించవు. వ్యాపారాలన్నీ కష్టనష్టాలతోనూ మందకొండిగానూ సాగిపోతూ వుంటవి. భాగస్వాములతో కలిసి చేసే వ్యాపారాలు తగాదాలొచ్చే సూచన లున్నాయి. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరించాలి. అధికార వర్గంతో మంచిగా వుంటూ పోవాలి. లేకపోతేయిష్టంలేని ట్రాన్సు ఫర్లకు గురి కావలసి వస్తుంది. శ్రద్ధాభక్తులతో మీ పనులను నిజాయితీ చిత్తశుద్ధితో నడుచుకుంటూ వేడితే ప్రమాదా లేవీ ఉండవు. తగాదా వ్యవహారాలకు దూరంగా ఉంటూ ఉండాలి. మాట తొందరలు తగ్గించుకోవాలి. పరులను అనవసరంగా అనుమానించటం తగ్గించుకోవాలి. సహనంతో వుంటే జంగే పనులు అవే నెమ్మది మీద జరుగుతూ వుంటవి. వివాహ శుభాలు చేయించిన కొంతవరకు శాంతిస్తుంది. కర్షకులకు పంటలవల్ల ఆదాయాలు సామాన్యంగా ఉంటవి. విద్యార్థులు గట్టిగా చదివితే ఉత్తీర్ణులుకావచ్చు. స్పెక్యులేషన్ లాభించదు. ధనిష్ఠ, పూర్వాభాద్ర నక్షత్ర జాతకులకంటె శతభిషా నక్షత్ర జాతకులకు కొంత మేలుగా ఉంటుంది.

మీనం

(పూర్వాభాద్ర 4 పా, ఉత్తరాభాద్ర రేవతి)

ఈ రాశివారికి ఈ సంవత్సరము ఆదాయం 8, వ్యయం 5. రాజపూజ్యం 3, అవమానం 1. సంవత్సరం మంతా శుభాశుభ మిశ్రమ ఫలితాలే హెచ్చుగా ఉంటవి. గురు, శని రాహువులు వ్యతిరేకంగా ఉన్నవి. అందువల్ల మీ ఆరోగ్యం, కుటుంబంలోని వారి ఆరోగ్యాలు, అంత అనుకూలం ఉండవు. కష్టం. కళత్ర ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం ఎంతమాత్రం పనికిరాదు. కుటుంబ సంబంధించి సమస్యలు ఒక ప్రక్క వేధిస్తూ వుంటాయి. వాటినన్నింటినీ సహనంతో పరిష్కరించుకుంటూ పోవాలి. ఆగ్రహావేశాలకు గురి కాకుండా ఓర్పుతో మాత్రం కాలక్షేపం చేయాలి. ఖర్చు పెరగడం, ఋణాలు చేయడం, ఆర్థిక ఒత్తిడులు రావలసినబాకీలు సక్రమంగా రాకపోవడం, వ్యవహారాలు వచ్చిపడటం మొదలగునవి మనస్సుకు కొంత ఆందోళనకరంగా వుంటుంది. రాజకీయాల జోలికి వెళ్లకండి. పట్టుదలలు తగ్గించుకుంటూ మీ కృషి మీరు చేసుకుంటూ వెళ్లండి. వ్యాపారాల్లో జాయింటు భాగస్వాములతో అనవసరంగా తగాదా తేర్పడి విడిపోవడం ఉంటుంది. ఆదాయాలు సరిగా రావు నష్టాలు వచ్చే సూచన లున్నాయి. ఉద్యోగంలో అనిశ్చిత పరిస్థితి వుంటుంది. అధికారవర్గ ఆదరణను బాగా సంపాదించాలి. లేకపోతే యిష్టంలేని ట్రాన్సుఫర్లకు గురి కావల్సి వస్తుంది. పరుల వ్యవహారాల్లోకి అనవసర జోక్యాలు తగ్గించండి. కోర్టువ్యవహారాలు రాజీమార్గాన పోవడమంచిది దండుగ ప్రయాణాలు ఎక్కువగా వుంటవి. శుభకార్యాలు కలసిరావడం చాలా కష్టం. క్షేత్రాలు సందర్శిస్తారు. భూ గృహ అమ్మకము లుంటవి. కర్షకులకు, విద్యార్థులకు, గ్రహస్థితి అంత అనుకూలంగా లేదు. ఈ సంవత్సరము మధ్య మధ్య శివాభిషేకములు చేయించిన కొంత శాంతి విస్తుంది. స్పెక్యులేషన్ లాభించదు. పూర్వాభాద్ర రేవతి నక్షత్ర జాతకులకంటే ఉత్తరాభాద్ర నక్షత్ర జాతకులకు మేలుగా ఉంటుంది.

స్వాగతనంరంభ — చిత్రం: విజయలక్ష్మి.

ఉగాది - స్వామి కేశవయ్యజీ సందేశం

మానవుడు ఆశాజీవి. నేటి కంటె రేపు సౌఖ్యవహంగా వుంటుందని అతడు ఆశిస్తాడు. ఈ ఆశతోనే కొత్త సంవత్సరాన్ని కూడా ఆహ్వానిస్తాడు.

ఈనాడు మనం ఎన్నో యిబ్బందులు ఎదుర్కొంటున్నాము. ఇవన్నీ తొలగి 'ఆనంద' మనకు ఆనందదాయకంగా వుండగలదని ఆశిద్దాము.

ఇబ్బందులు తొలగినంత మాత్రాన మానవుడికి నిజమైన ఆనందం కలగదు. అందుకు దైవచింతన, ధర్మచింతన చాలా అవసరం ఇవి లోపించడం వల్ల, ఈనాడు మానవుడు దురాశలకు పాల్పడుతున్నాడు. కష్టాలకులోనవుతున్నాడు. కనుక ఆనంద సముపార్జనకు మానవుడు త్రికరణశుద్ధిగా భగవంతుని విశ్వసించడం అవసరం. నే నుండగా నీ కెందుకు భయం అని అభయహస్తమిచ్చిన ప్రత్యక్ష దైవం శ్రీ సాయిబాబా. బాబా దివ్యవాణి మనకు ఎల్లవేళలా శ్రీరామరక్షగా వుంటుంది.

భగవత్ సాక్షాత్కారానికి భక్తిమార్గం చాలా శ్రేష్ఠమయింది. భక్తి వినా సంగీత జ్ఞానం వృథాయని త్యాగయ్య సెలవిచ్చినట్లుగా, భక్తి లేని యే జ్ఞానమూ కూడా వృథా అని నిస్సందేహంగా చెప్పవచ్చు. కనుక భక్తిమార్గ మును అనుసరించి, భగవంతుని దయను పొందడానికి మనము కృషి చెయ్యాలి.

ఈ 'ఆనంద'లో సర్వమానవులు సుఖ సంతోషాలతో జీవించాలని బాబాని ప్రార్థిస్తున్నాను.

స్వాగతము

ఈ ఉగాదివేళ నన్ను
కోర్కెలమ్మ రమ్మన్నది
చిగురించిన వే మొదలలో
కోరికలను తెమ్మన్నది.

ఈ మావపులు సుమియించినవేళ
వేదు కొనలు ఫలియించిన వేళ
వలపుల సరిగమలను పలికించిన వేళ
పంచోకిలగానమ్ముల పలకరించు యీవేళ.

ఈ ఉగాది హేల నన్ను
కోరికలను తెమ్మన్నది

ఈ మోదుగులో ఎదగిన
తక్తారుణ రాగమ్ములు
నుతిమెత్తని పెదవులలో
సుత కింశిని నాదమ్ములు

కనుపాతరలోని కలలు
ఏకాముగ గ్రుమ్మరించు
గానన మధుమాసనిలో
పులూనిన చూతమ్ములు

ఈ ఉగాదివేళ నన్ను
స్వాగతమ్ము రమ్మన్నది.

— శ్రీ ఎస్. రామానుజాచార్యులు

ఉగాది వచ్చె చిన్నెలు

(1 వ పేజీ తరువాయి)

ఎప్పుడు పుట్టిందో ఏమో ఈ ఉగాది
ఎవరు వేసి పోయినారో ఈ పునాది
రాజులంతమారినా రాష్ట్రాలేమారినా
ఆ వేషం మారకుండ వచ్చిపోవు ఈ ఉగాది
ఎప్పుడూ,

గులాబిల ఘుమఘుమతో
కోయిలమ్మ కూతలతో
వసంతుణ్నీ కలుపుకొని
హుషారుగా వస్తుందీ
తీపిలోన చేదుగలిపి తినమని శాసిస్తుందీ
పంచాంగ శ్రవణమ్మున ఫలితం వినిపిస్తుందీ
—ఎప్పుడూ:

నవకవితా రచనలో నిగ్గులుదేరిన నాగభైరవ కోటేశ్వరరావుగారు ఉగాది పర్వాన్ని బహుచమత్కారంగా వర్ణించియున్నారు:

మనసులు కలిపెడి వారధి
మమతలకిది పెను వార్నిధి
నీమదిలో నామదిలో
నిరురించే నెమ్మదియిది
నీహృదిలో నా హృదిలో
నినదించే తుమ్మెదయిది,

ఆంధ్ర సాహితీ యోషకు మరో మల్లె పూదండ వక్కలంక లక్ష్మీపతిరావు గారు రచించిన వసంతసందేశం గేయం. ఉగాది శోభను వర్ణించక ఉగాది ఉత్కృష్ట సందేశాన్ని అతిరమణీయంగా ఇలా చెప్పియున్నారు:

నవవసంత సందేశము, నవలతాంత
దరహాసము
విన్నారా? జనులారా కన్నారా కనులారా?
శిశిరహతమవు ప్రకృతిలోనే వసంతాలు
పూస్తాయని
వసంతాలు వస్తూనే వలపులు తెస్తాయని
పువ్వులాగే నువ్వుకూడ నవ్వుకొంటూవుండి
పొమ్మని
విరులలాగే నరులుకూడ పరులకోసం
బ్రతుకవలెనని
కూర్మికారు, నెడదకొమ్మ క్రొత్త చిగురు
తొడగాలని

చేదెక్కినమనసులో వేరుకు తీపిపండాలని
ఎడదగుడిని బూజుదులిపి యెల్లరొకటి
కావాలని
అంతరములు పోవాలని అంతరంగ
మరయాలని
మనిషితనం నిండాలని మంచితనం పండాలని
నాడే పండుగరోజని నాడే శుభదని స్వర్గంబని
పరజాతికి ఈయుగాది నవయుగాది కావాలని
నవవసంత మంటున్నది నవలతాంత
మంటున్నది

అరచినకొద్దీ మదీర్ఘ సాగరంనుండి అనర్ఘ రత్నాలు వెలువడుతూనే యుంటాయి. సాహితీసాగరమూ అంతేమరి

మనంకూడ శ్రీ బృందావనం రంగాచార్యులు గారితో బాటు. . . . .

క్రొత్త కోరికలకు సత్వ్రత గూర్చును
వ్యధలు తొలగిపోవు పథముజూపి
ఈ ఉగాది మనయ భీష్ట ఫలాలు, నిండించి శాంతినే సృజించుగాక

నిరుపమానమైన విశ్వలానందమునే
గలుగజేసి వేల్పుగలుగజేసి
ఒయుగాది ప్రజలనుత్సాహపూర్ణుల
సలుపుమమ్మ యశమునిలుపుమమ్మ
అంటూ యుగాది యామినిని ప్రార్థిద్దాం

ఆనంద చైత్రము

వెలుగుల నిచ్చును వెలుగుల కిప్పుడు
పరుగున వచ్చెను ఆనంద
చైత్ర మెచ్చెను చిగుర్చు చెట్లు
చిత్రవిచిత్రపు రంగులతో
వసంత శోభను వడిగా తెచ్చెను

వయ్యారంబులు వొలుకుచును
షడ్రుచులన్నీ సమముగ నుండక
ఉగాది పచ్చడి రుచిలేనట్లే
మతములలో భేదము మరచి
మనుషులందరూ ఏకము కావలె

ఇందిరగాంధీ పాలన ఇప్పుడు
ఇంతుల కిచ్చెను అవకాశం
కళలను కరుణతో కన్నతల్లివలె
కాంచును కన్నుల వేడుకగా!

శ్రీమతి ఎ. అరుంధతీరావు,
శ్రీమతి వ. సుమ.

స్థాపితం: 1911 ఫోన్: 32128

GRAMS: KARIMBIDI

మా క్లయింట్లకు అభిమానులకు, డీలర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు, మిత్రులకు ఎల్లరకు మా హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు

ఆహ్లాదకరమైన ధూమపానానికి అవశ్యం వాడవలసినవి

కరీం బీడీలు
అండ్
కరీం జూనియర్ బీడీలు

అరువది సంవత్సరాలపైబడి అశేష ప్రజలు ప్రప్రథమంగా కోరుకొంటున్నవి.

మేనేజ్‌మెంట్ :
ఎం. జహురుల్ హక్
కరీం బీడీ ఫ్యాక్టరీ
55 బేసిన్ బ్రిడ్జి రోడ్డు,
మద్రాసు-600021.



ఒక చక్రవర్తి ప్రేమకు నిష్కళంకమైన జ్ఞాపక చిహ్నం

కేవలం మూర్ఖతవలన పాడుచేయబడుతూంది!

కళాఖండాలను పాడుచేసే దురలవాటు దేశవ్యాప్తముగా నడుస్తున్న పాత కథే. చిన్న పిల్లలు చిలిపితనంగా రసివించే పేర్లు చెక్కడంతో అపూర్వ సౌందర్యముతో విరాజిల్లే ప్రాచీన కళాఖండాలు నామమాత్రావశిష్టముగా తయారౌతున్నాయి. ఆఖరుకు అద్వితీయ శిల్ప సౌందర్యములో విరాజిల్లే తాజ్‌మహల్‌ని కూడా విడిచిపెట్టడంలేదు: పాలరాతిలో పొదగబడిన నగిషీలను పెల్లగించి లేనివేస్తున్నారు: మిలమిలా మెరిసే పైభాగముమీద నడుచుయిపెట్టి పాడుచేస్తున్నారు. అందమైన ఉద్యాన వనాలలోని పూలన్నిటినీ త్రుంపి, చెత్త చెదారంతో నింపుతున్నారు. అందమైన సముద్రతీరాలను చెంపపోగుల మయముగా చేస్తున్నారు.

ఆయినా, ఈ జ్ఞాపక చిహ్నాలూ, ఉద్యాన వనాలూ, సముద్ర తీరాలు అమూల్యమైన మన వారసత్వములో ఒక భాగమే. అమూల్యమైన ఈ సంపద దేశదేశాల యాత్రికులను మన దేశానికి ఆకర్షించుచున్నది. విలువైన విదేశ మారక ద్రవ్యాన్ని సంపాదించి పెడుతూంది. మారుమూల గ్రామాలలో కూడా సంపదనూ, ఉద్యోగావకాశాలనూ కలిగిస్తూంది. అద్భుతమైన ఈ సౌందర్యానికే, కళకళలాడే వారసత్వమైన మన భారతీయ సంపదకు ఏకం చేస్తూంది.

అపూర్వమైన ఈ వారసత్వ సంపదకు గర్వించుతూ, ప్రతి భారతీయుడూ వీటిని పాడుచేసే దురలవాటును శక్తివంచనలేకుండా ప్రతిఘటించే సమయ మాసన్నము కాలేదా? ఈ అపూర్వ కళాఖండాలను సంరక్షించుకొనే బాధ్యత మనపైన వున్నది. ఒక్క ప్రభుత్వము దీనుకొనే చర్య మాత్రమే సరిపోదు. మనలో ప్రతి ఒక్కరూ శక్తివంచనలేకుండా కృషిచేసి ఈ జ్ఞాపకచిహ్నాలను పాడుచేయకుండా చూడాలి. ఉద్యానవనాలలోనూ, సముద్రతీరాలలోనూ చెత్త, చెదారంవేసి పాడుచేసే అలవాటును మాన్పించాలి. అమూల్యమైన ఈ వారసత్వాన్ని కాపాడుకొనవలెననే సగర్వమైన జాతీయ భావాన్ని యువకులలో రేకెత్తించాలి. తగినంత శ్రద్ధ తీసుకొంటేనేగాని అద్భుతమైన మన వారసత్వ సంపద నాశనమయ్యే ప్రమాదం వున్నదనే విషయం మనం మరచిపోరాదు.

మనకు అద్భుతమైన వారసత్వము వుంది
మనం దీనిని పరిరక్షించుకోవాలి
ఇండియా టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వారిచే

డిపార్ట్‌మెంట్ ఆఫ్ టూరిజం భారత ప్రభుత్వమువారికై విడుదల చేయబడినది

ASP/ITDC 3/73 TEL

పంకాలన్నీ గాలిని ఇవ్వటానికే ఉన్నాయి

ఏ మాత్రం చప్పుడు చేయకుండా, ఎంతో బాగా...యిదే ర్యాలిఫాన్‌లోని కిటుకు. దీని ఉత్తమమైన డిజైను వలన, యిది ఏ కోణంలోంచైనా ఎంతో వీలుగా తిరుగుతుంది. 'బ్లేడ్ కాంటూర్' ప్రత్యేకంగా నిపుణతతో తయారుచేయబడటం వలన, నాలుగు వైపులా చల్లని గాలిని సమానంగా యిచ్చి ఎక్కువ ప్రదేశాన్ని చల్లగా ఉంచుతుంది. తిరిగేటప్పుడు శక్తివంతమైన బ్లేడ్లవల్ల మోటారుపైన సమంగా భారంపడుతుంది గనక, ఏళ్ళ తరబడి నడుస్తుంది. దీనివల్ల లాభం ఏమిటంటే, యితర పంకాలు పాతవి కాగానే పనికిరాకుండా పోతాయి, కాని ర్యాలిఫాన్ మాత్రం అప్పుడు కూడా ఎంతో చల్లగా, వీలుగా, చప్పుడు చేయకుండా నడుస్తుంది. ఇంతేకాదు, దీనిలో యింకా ఎన్నో లాభాలు ఉన్నాయి: □ నిపుణతతో చేయబడిన 'బేస్' వలన వంకర తక్కువ బరువున్నా, స్థిరంగా ఉంటుంది □ దీనికి వేయబడిన పెయింట్ ఏళ్ళతరబడి ఆకర్షణీయంగా ఉంటుంది. దీనిలోని రహస్యం, ప్రత్యేకమైన 'స్టా ఎనామెలింగ్' మరియు 'ఇన్‌ఫ్రా-రెడ్ బేకింగ్' □ మీకు నచ్చే తీరుల్లో 7 పసందైన '2-టోన్' రంగుల్లో లభ్యం అవుతుంది. సైజులు: డీలక్స్: 400 మి.మీ. మరియు 300 మి.మీ. ఎలిగెంట్: 400 మి.మీ.



ర్యాలిఫాన్ మాత్రమే ఏ కోణంనుంచైనా వేగంగా గాలి వీచేలా చేస్తుంది... నిరాటంకంగా, ఏళ్ళతరబడి

ర్యాలిఫాన్
కాలానికి నిలుస్తుంది—ఎంతో అందంగా

ర్యాలిఫాన్‌లోని వివిధ రకాలు: టేబుల్, వాల్, సీలింగ్, పెడస్టల్, ఫ్లోర్‌ఫ్లోర్, మినీ మల్టీపర్పస్ మరియు కార్ పంకాలు

డిస్ట్రిబ్యూటర్: బెల్లె ఎంటర్‌ప్రైజెస్, 141, దుర్గాభవన్, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాద్.

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు ఇవే మా హృదయపూర్వక
ఉగాది శుభాకాంక్షలు
REPUTED FOR RELIABLE SERVICE



★ మోనోబ్లాక్ సెట్ ★ హారిజాంటల్ పంపు ★ ఎలక్ట్రిక్ మోటార్ ★ బెల్ట్ పంపు
★ ఎలక్ట్రిక్ సైరన్ ★ షుగర్ కేన్ క్రషర్ ★ ఆయిల్ ఇంజన్ కపుల్డ్ పంపు ★ డొమెస్టిక్ పంపు
మా వ్యాపార వివరాలకు దయచేసి సంప్రదించండి.
ఉత్పత్తిదారులు: సుబ్బయ్య ఫౌండ్రీ
కోయంబత్తూరు - 641018. (సౌత్ ఇండియా)
Phone: 22935, 35390 Grams: 'FOUNDRY'
వ్యాపార దర్యాప్తు కోరబడుతున్నది.

జానపద వాఙ్మయంలో శ్రీ సీతారామచంద్రులు

శ్రీ జయధీర్ తిరుమలరావు

శ్రీ సీతారామచంద్రులు హిందువులకు పరమ దైవస్వరూపులు. అందునా ఆంధ్రులకు వారి సీతాకల్యాణాలు, తెలుగువారి హృదయాలు సీతారాములకే అంకితాలైనవి.

ఆదివారికి ముల్లు తగిలినా, హృదయంలో ఇనుమడించిన ఆనందం కల్గినా శ్రీరామచంద్రుడే మన నోటికి వస్తారు. ఆదికావ్యమైన రామాయణ ప్రభావం ఆంధ్రులపై ఉన్నంత మరే ఇతర కావ్య ప్రభావం లేదు. శిష్టసాహిత్యంలో గల సీతారాములెందరో. జానపద వాఙ్మయము నందుగల సీతారాములెందరో. శిష్టవాఙ్మయము నందు గల ప్రసిద్ధ రామాయణ గాథ అన్ని జానపద వాఙ్మయంలో చూడగలము. ఇంకా కొన్ని ఎక్కువ విశేషాలతో చూడగలము. రామాయణ కథపై మన ప్రజానీకానికున్న భక్తి చెప్పనలవిగానిది.

ఆదికవి వాల్మీకి రామాయణాన్ని సంస్కృతంలో కుశలవులచే గానం చేయించారు. ఆ కవులు పండిత భాషలో కెక్కించారు. మన తెలుగు జానపదులు తమ కళ్ళముందే సీతారామచంద్రులను చూస్తున్నారు. ఆ దంపతులు నివసించిన పర్వతాలు, వనాలు సీతమ్మ స్నానం చేసిన గోదావరి తీరాలు రాముడు మాయ లేడిని వేసిన చోటు (కోరంగి) వంటి వాటి గురుతులు స్థలాలతో సహ ప్రత్యేకమైన తెలుగు దేశంలో ఉన్న జానపదుల గుండెల్లో వారి కథ ఉత్సాహాలనొగించుటలో ఆశ్చర్యం లేదు.

పదహారు—పద్యమా అల్లినచ్చిన శ్రీనాయకుడు భక్త్యానురాగములై గేయాలు అల్లారు. శిష్ట సాహిత్యంలో రామాయణ గ్రంథాలున్నవి మరో ఇతర గ్రంథాలు లేవు. అయినా అవి పరిమితాలే. కాని తెలుగు జానపదుల అముద్రిత రామాయణగాథలకు అన్యం తాలు లేవు.

సీతారాముల సుఖ దుఃఖాలు జానపదుల జీవితములందు అంకితాలయ్యాయి. వారి ఆటలు ఆటలుగా పాటలు పాటలుగా తమ నిత్య జీవితంలో మలుచుకొన్నారు. ఒక్క సీతమ్మను గూర్చే సీత పుట్టుక, సీతకల్యాణం, సీతను అత్తవారింటికి పంపుట, సీతసమర్త, సీత గడియ, సీతమ్మ అలుక, సీతవేవిళ్ళు, సీత ఆనవాలు, కోవెల రాయబారం మొదలైనగేయాలే కాక మరెన్నో ముద్రిత అముద్రిత గేయాలు కోకొల్లలు. ఇవన్నీయు శిష్టుల రచనల్లో లేవు.

ఇక శ్రీరామచంద్రుని గూర్చి జానపదులకు తెలిసినన్ని విషయాలు ఇతర పండితులెవరికీ తెలియవు. వీరు భక్తిపూర్వముగ రాములవారిని సిద్ధ్యము గావించుకొన్న ధన్యులు. శ్రీరామ జననము, రాములవారి తొట్టి, రాములవారి అలుక, శ్రీరామపట్టాభిషేక పూజ, శ్రీరామ దండకము, శ్రీరామ పట్టాభిషేకము మొదలగునవి రాముల వారికి సంబంధించిన గేయాలు. ఇవి కాక ఇరువురికి సంబంధించిన గాథలు చాల గలవు. ఇవి జానపదుల స్వంత ఆస్తి. ఈ జానపదులు తమ కష్ట సుఖాలే ఆ దంపతుల కష్టసుఖాలుగా, ఆ దంపతుల కష్టసుఖాలే తమవిగా భావించుకొని తాదాత్మ్యము అనుభవించారు.

'శ్రీరామ జననమునకు సంబంధించిన ఈ పైన్ని చూడండి. ''అష్టమి దినమున ఆదివారమున కాకుస్థ కులమునందే శుభ సంతసిల్ల

చన్నీళ్ళు వేన్నీళ్ళు సమముగా దొల్చిమూడు
దోసిళ్ళ నీళ్ళు ముందుగ బోసి—

మూడు దోసిళ్ళ నీళ్ళు ముందుగా బోయడం నేటికి ఆచరణలో ఉంది. రాఘవుడైన లేవేమి, రంగయ్యవై లేవేమి ముందుగా మూడు దోసిళ్ళ నీళ్లు పోయాలి—దేవుడని మూడ్పైన దోసిళ్ల పన్నీరు పోయించరు! ఇదే పాటలోని ప్రత్యేకత అప్పడు,

'ముత్యాల ముగ్గు లిడిరి రత్నాల రంగువల్లులే వేసిరి'

ఈ శుభ సమయంలో వారు నార కుణ్ణి మరువారు.

''నారదుడు వీణమీటు, రంభలు నాట్యమాడుచు నుండగ బంగారు నూలి(తాళ్ళను మంచలకు శృంగారముగ చుట్టిరి.''

రామలక్ష్మణులనుపు ఆ రోజు నామకరణము చెయగా విప్రులు వేదాలు చదివారు.

''ముత్తైదువులు ప్రేమతో బిరిబి: పొద్దు
పదిలముగ చేతులకు యిచ్చి
అనురంగ చైత్రశుద్ధ పునర్వసు నక్షత్రమున
దొడ్డలగ్నమున అనుకుతొట్టెలో సంచిరి.''

పాటలు గంధాలు పెళులు పాడుతారు. కొమ్మ జవాదులు ఉంచుతారు. ఆ సమయంలో లోకమంతటా సంతోషం తాండవించినట్లు పాటలో మనకు గోచరిస్తుంది. ఎటు చూసినా, శైల రమ్యతలో మన కళ్ళెదుట జరుగుతున్నట్లు అన్పిస్తుంటుంది వర్ణన.

'శ్రీరామ కంజనములు' అనే పాటలో,

''అన్నదమ్ములు వలసగురవాలినా రావా
ఆనంద భాగ్యశాల వసువిహా రామహిళాటకేతర్పుము
అలిచిన రావా కౌశికుని యాగమును గాచి
రావా''

అన్నదమ్ములు అపురడం ఏమిటి? సూక్ష్మ దృష్టితో పరిశీలించి చూస్తేగాని రహస్యం తెలియదు. భరతలక్ష్మణ శత్రుఘ్నుల మధ్య బిగుసుకు పోయాడు రాముడు. నాల్గు చిత్త ప్రవృత్తులకు కట్టుబడి పోయిమూందు జరుగ బోలే నన్నకు సిద్ధాంతానుగుణంగా పాయె మనస్తత్వాన్ని చెప్పక చెపుతున్నదీపాట.

అదే పాటలో,

''పరిణింతో హరివిల్లు విరిచినా రావా
సీతను జూచివరించినా రావా''

జానపదులు తమ జీవితంలో కల్యాణానికి ఎంత ప్రాధాన్యత నిస్తారో అంటే శ్రీరాముల వారి కల్యాణానికి విలువిస్తారు. చాల పాటలందు వీరి కల్యాణమహోత్సవాన్ని వర్ణించేఘ ప్రణాళం గాను. ప్రతి పట్టంలో తమ పూర్వీకుల్లో జరుగు వాచారాలన్నీ పురాణదంపతులకు అంట గడుతారు.

''రామచంద్రునికి రఘురాముడివిరావా
ప్రేమ తోడుత పెనగి పసుపు పూసేరావా
అంగి పాగా చుట్టి అడుగడుగునా''

తరువాత రఘురామునిలో చూడండి,

''దాచిన తీసితే శ్రీరాముల జాచి దేవి
తానుపొంగే
మంగళ స్నానములు రామచంద్రులు
వేడుకతో
పసుపుతో శ్రీరామచంద్రులు తాను సీత
మెడగట్టెను
ఆదిసూర్యుని తలంబ్రాలు ఆ రామ
చంద్రులు వేడుకతో
సన్నుతా శ్రీరామచంద్రులూ తాను సీత
శిరసున వోసెను''

పెళ్లి సమయంలో సీతనెంత ఉదాత్తంగా చిత్రించారో చూడండి—'దేవి తానుప్పొంగె' ఎప్పుడూ చెరచిర తీసినప్పుడు శ్రీరాముణ్ణి కళ్ళారా చూసి మనసులోనే పొంగి పోయింది. అరమోడ్పు నయనాలు, మితారి చూపులు ఏవీ అంట గట్ట లేదు.

జనకుని కూతురు, దశరథకుమారుని వివాహానికి 'చిరోను' వెరగా తెడ్డుంచారట!

తరువాత ఆచారానుసారం పెళ్లికొడుకు అలగాలి. 'శ్రీరాములవారి అలక' గేయం చూడండి.

''రఘుకుల పుంగవుడు రామచంద్రుడు
చెంబు చేతబట్టి అలిగిపో దలచె''

అనుకోవడం ఏమిటి అలిగేపోయాడు. కౌశల్య, కైకమ్మ, సుమిత్రాదేవి కొమారుని చూచి చాల సంతోషించారు. ఎందుకు సంతోషించరు కొడుకు చేసిన ఘనకార్యానికి? చెంబు పట్టుకొని అలిగిపోవడం నేటికీ ఆచారంగా ఉంది—

పాపం జనకుడు సీతమ్మతో సహా సపరివారంగా వచ్చి,

''సూడిదమ్ములుపెట్టి సుదతి వచ్చినదీ
చుక్కల్ల చంద్రుడా లేచిరావయ్యా'' అంటే ప్రియురాల శ్రీరామచంద్రుడే మంటున్నాడో చూడండి:

''ధర్మ సరుకులు రెండు జారి చెంబులనూ
అరణమిస్తేగాని లేచిరానేనూ
మంచి గంధపు చెక్క చుక్కల్లసాన
అరణమిస్తే గాని లేచ రానేనూ''

జనకుడు కోరిన కోరికలన్నీ తీరుస్తానన్నాడు. అదే చాన్స అనుకొని తనకేందాకా అన్నీ కోరుకున్నాడు. అయినా లేచిరాడు. ఇదేమి రహస్యమని ఆశ్చర్యపోయాడు జనకుడు. మనసులో ఏదో కోరిక పెట్టుకొని ఉన్నాడయె. తుదకు,

''రంబిల్లుచును సీత దగ్గరకు వస్తే
సిగ్గున శ్రీరాము, దిగ్గనాలేచే''

మనసులోని కోరిక నెరవేరే. అందులో సీత రంబిల్లను దగ్గరకొచ్చె. ఇక ఎందుకు లేడు? సామాన్యులుగా లేచేటు దిగ్గున లేచాడు—

ఇదే అలక సందర్భంలో శ్రీరాముణ్ణి హీరోకి నాయకుడిగా మర్చిపోయి జానపదులెలా హాస్యమాడుతున్నారో క్రింద చూడండి.

''గుర్రము లేదని యెల అలిగినావు, గుడ్డ
ముక్కానెక్కి లేచి రావయ్యా
పల్లకీ లేదని యేల అలిగినావూ, పందిసిల్లా
నెక్కి లేచిరావయ్యా
పత్తి గింజల కుడితి పాచి యున్నది, పాలేరోగా పెండ్లి కొడుకా లేచిరావయ్యా''

మామగారి అంతస్థుకు మించిన అలక కట్నాలు కోరితే ఎవరికీ కోపం రాదు? అందునా ఆంధ్రపురంధ్రులకు—ఇక్కడ చమత్కారం, వారి భక్తిభావంలోని ఆప్యాయత చూడాల్సిందే గాని అక్షరరస్యతను కాదు.

అలకతోటి పెండ్లి వేడుకలు అంతపోవు.

''నాలుగో దినమున నాగవల్లి గడిచె
నాలాలాడును వసంతనాడు
ఆర్కొక్క దినమున హస్తకంకణము
భూరికట్నముతో బ్రాహ్మణుల్ల విప్పె'

ఇవన్నీ ఒకెత్తు. అప్పగింతలొకెత్తు. 'సీత అప్పగింతలు' గేయంలో సీతతల్లి (వసంత),

''నేయుకాచనేరని నెంతనుమినా పదిన, అకలికి ఒర్వని అలల సుమినా పదిన''

సీతమ్మకు నేయు కాచరాదట గాని అన్నం బోకి నెయ్యి కావాలి. అందులో ఆకలైతే ఆపలేదట.

సీతతల్లి తనలో తాను:

''బంతినారుపోసి పూవాడ్డినిండ చెట్టి వరు పెంచెదరు చేడంసీత'' అని దుఃఖపడుతుంది. ఇందులో సేజానపదుల మాతృస్వభావం కనిపిస్తుంది.

రాగహేల....ఈ ఉగాదివేళ. —చిత్రం: శ్రీ యస్. యస్. శర్మ.

పెండ్లికూతురు అత్తగారింటికి వెళ్ళిపోతుంటె తుది సారిగా తనవైపు చూడాలని బంధుమిత్రులందరూ కోరుతారు. ఇది మానవ నైజం. దాన్ని వాస్తవంగా అందంగా చెప్పుతున్నారో ఈ క్రింద చూడండి:

''పచ్చల భాషికం అల్లాడగానూ వడతిరో
మాసీత తిరిగి చూడవే విలాల భాషికం
అల్లాడగానూ నెంతలో మాసీత తిరిగిచూడవే''

పల్లకి కదిలి పోతుంటే, పెండ్లికూతురు నలుదిక్కుల చూడటమనే దృశ్యం కళ్ళకు కట్టినట్లుంది గేయంలో.

ఇక అయోధ్యకు పోయిన తర్వాత కొత్త పెండ్లి కొడుక్కు పనుంటుంది. అందుకే వామనగుంటలాట ఆడుతారు. ఆటలోఎప్పుడూ శ్రీరాముడే ఓడిపోతుంటే ఏం సుఖాగా ఉంటుంది. లాభంలేదని పందెంపెట్టి ఆడ్డారు. ఆ ఆటలో రాములవారే ఓడిపోతాడు. అప్పుడెవరూరుకుంటారు చెప్పండి! తప్పుకోబోతున్న రాముణ్ణి సీత,

''ఆటకరవైవేలు యువ్వలెక్కలున్నవి
ఒలిగట్టక అడుగుదాటి కదలనివ్వనూ''

అంటూ విలేసి అడుగుతుంది—కొంగుచాపి.

''నేను గెలిచినా ఓడినా నీసొమ్ము గాదటే
నీవు గెలిచితేని నాసొమ్ము గాదా''

అని బుకాయింపు జాస్పాడు. ఎందుకంటే భరత లక్ష్మణులు వింటే గేలిచేస్తారని. కాని సీత పట్టింపు చూసి యివ్వక తప్పలేదు. కౌసల్య ఆటలో ఎవరు గెలిచారని అడిగితే సీత శ్రీరాముడే గెలిచాడని బొంకుతుంది. ఎందుకంటే అడిగింది పూజ్యశ్రీ అత్తగారాయె. కాని ఆడబడుచులతో మాత్రం తానే పదివేల కట్నాలు గెల్చుకొన్నానని గొప్పగా చెబుతుంది.

ఇక్కడ ఆలంకారికులు రాముణ్ణి ధీరోదాత్తుడు కాదని వాదింపవచ్చు. కాని సీతారాముల అనుకూలదాంపత్యమూ, అరమరికలు లేని సరససల్లాపాలు జానపదుల దాంపత్య జీవనానికి ఒరవడిలాంటివి.

ఇక రాములవారు అడవులకు పోవడం అక్కడ సీతమ్మను రావణుడు అపహరించడం అందరికి విదితమే.

సీతమ్మను వెతికించేందుకు హనుమన్నను పంపుతాడు సీతను గుర్తుపట్టేందుకు కొన్ని ఆనవాళ్ళ విన్నూ (సీతాదేవిఆనవాళ్ళ గేయంలో),

''తల అంటు అడకే ఆడినట్లుండు
పచ్చిపసుపుసరలకే అదిరినట్లుండు
పెట్టక కాటుక పెట్టినట్లుండు
దిద్దక తిలకమ్ము దిద్దినట్లుండు''

జానపదుల ఈ సీతమ్మ శరీర వర్ణన వంటిది ఏ కావ్య సుందరీమణులకు లేదు. ఇంత టూకీగా వర్ణించడంలో వారికి వారే సాటి. ఈ విధమైన వర్ణనా ఘట్టము జానపదసాహిత్యంలోనే కాదు సకల శిష్టసాహిత్యానికే తలమానికం.

రావణాసురుని చెరలో అశోకవృక్షం క్రిందున్న సీతమ్మ కోయిలను రాయబారం పంపుతుంది.

(కోవెల రాయబారమనే గేయంలో)

''మేదరి హారంవిన్నూ కోవెలారో
ప్రాణేశు దోడ్తెమ్ము కోవెలారో''

అని బతిమిలాడుతుంది. కోయిలమ్మకు లంచమిస్తానని ఆశపడుతుంది సీతమ్మ. భర్త నెడబాసిన ఈ స్త్రీ హృదయం అలిగిపోయి పుట్టింటిలోనున్న జానపదస్త్రీ హృదయంగా కన్పిస్తుంది.

''సీతాదేవి అలుక'' గేయంలో—ఒకసారి శ్రీరాముడు గగడిపాదుచేసే అలిసొచ్చి సీతమ్మను చెనుల తుడవమంటాడు. ఆమె తన పైట విసిరేసని ఎర్రని కనుల కోపము హెచ్చి చెలియందున్న పూలబంతితో కొడతాడు. ఆమెకు కోపం వచ్చి ఒంటిస్తంభం మేడలో అలిగి పడుకుంటుంది. అప్పుడు పెంపుడు చిలుక వచ్చి సముదాయించబోతే ''తలబద్దలుకొట్టి తప్పి చంపేసు'' అని బెదిరిస్తుంది.

అలిగి ఎడుకున్నప్పుడే ఉప్పలు వచ్చి చూసినా సముదాయించ బోయినా కోపం ముంచుకు వస్తుంది ఎవరికైనా. అందుకే సీతమ్మ పెంపుడు పక్షినే అలా పసుర గొయ్యం తర్వాత—ఉప్పు చంపుతుంది. ఆ అలకలో ఎంత కోపం ఉందో గమనించండి.

అదే చిలుక మళ్ళీ వచ్చి ''రఘురాముని పంటల్లోను లఘువు తప్పింది'' అనగానే సీతమ్మ చటుక్కున లేచి చిలుకను బుజ్జగించి సంగతి తెలుసుకోవడానికి ప్రయత్నిస్తుంది.

'లఘువు' అనే పదం లఘువుగా నున్నా ఇందు గల అర్థం ఎంత పుహించుకుంటే అంత విశాలమైంది.

భర్తకు లఘువు తప్పిందని తెలియగానే ఆలుక మాని రాములవారి దగ్గరకు వెళ్ళిపోతుంది సీత. అక్కడ రామునికేమీ కాదు నిక్షేపంలా ఉంటాడు. కథ సుఖాంతం.

ఇక్కడ స్త్రీ సహజమైన మనోప్రవృత్తిని, నిత్యజీవితంలో మనకు జరిగే సంఘటనను ఆ పురాణ దంపతులకు అంటగట్టి చూపుతున్నారు.

'సీత గడియ' అను మరో పాటలో—వంటింటి పనుల వల్ల సీతమ్మకు శయనాగారానికి రావడం ఆలస్యమవుతుంది. అందుకు రాముడు కోపించి గొళ్ళెమేసుకుని పడుకుంటాడు. తలుపులు తీయమని దీనంగా ప్రార్థించినా తీయడు. ఇక లాభం లేదని కాళ్ళ దగ్గర నిద్రైనా పోతానంటుంది. అంతకన్నా ఏ స్త్రీ ఇంకెక్కువేమంటుంది. అప్పుడు రాముడు,

''నిద్ర నీకు లేకుంటే నాకేమి సీత
గంటవలె దీపమ్ము అదినాకు తోడు
నీవు విల్చుంటె నాకేమి సీత
గంధము కస్తూరి అది నాకు తోడు
నీవు విల్చుంటె నాకేమి సీత
పట్టెమంచం పరుపు అది నాకు తోడు''

ఈ వాక్యాల్లో ఎంత గూఢార్థముందో విజ్ఞులకు తెలిసే ఉండాలి. ఇక్కడ దీపాన్ని ఉపమానంగా తీసుకోవడం గొప్ప వ్యూహం. దీపం కాలుతుంది—తాను కాలుతున్నాడు. పైగా ఆ దీపమే అతనికి తోడట! తన గదిలో గంధము కస్తూరి ఉండనే ఉంది ఇక నీ అవసరంనావేమిటి అని అర్థం. తుదకు నీవొస్తే ఏం? రాకుంటే ఏం? పట్టె మంచం, పరుపు నాకు తోడుండగా—ఇందులో ఎంత సున్నితమైన వ్యంగ్యం కనిపించిందో చూడండి.

జానపదులకు రావణుని సంహారంతో రాముని త్రేతాయుగ వీరునిగా ఉంచటం తృప్తి కల్గించ లేదు. అందుకే శతకంఠ, సహస్ర కంఠరావణులను సృష్టించి వారిని రాముడు జయించడం వంటి కథలను కల్పించారు.

తెలుగువారి దైవము భద్రాద్రి రామచంద్రుని పై ఎనలేని భక్తి గేయాలు జానపద సాహిత్యానికి తలమానికాలు.

భద్రాద్రి రామయ్య పేరు వినగానే రామదాసు స్మరించని ఆంధ్రుడుండడు. రామదాసు స్మరించగానే అతని గేయాలు గుర్తుకురాక మానవు.

ఇతని మృదుమధురగానం, భక్త్యావేశంవల్ల జనించిన సహజమైన కవితాధార, తేటతెలుగు దనం నిండిన కీర్తనలు తెలుగు దేశమంతా వ్యాపించాయి. రామదాసుగా మారిన గోపన్న రాముణ్ణి తెలుగు వారికి మరింత సన్నిహితునిగా చేసాడు.

''హెందుకైతే వుంచినావూ బందిఖానాలోనా', అని అక్షసాంకర్యంతో, అచ్చమైన జానపద భాషలోనైనా రాముని ఆరంపించని విరక్షరాప్యభక్తులుగాని కన్పించరు లేదు. ఎన్ని అభిప్రాయ భేదాల ఆంధ్రదేశంలో కల్పించినా రామభక్తి ప్రధానమైన రామదాసుకీర్తనల మాధుర్యాన్నిగురించి వాటికి గల పామరామోదాన్ని గురించి అభిప్రాయ భేదం కన్పించదు.

జానపద వాఙ్మయంలో అన్నివిధాలైన కథావస్తువులున్నను రామాయణానికి అగ్రతాంబూలం. అందులో సీతారాములకే ప్రాధాన్యం తమ నిత్య జీవితమునందలి ప్రతికంపనాన్ని, ప్రతి నిశ్వాసాన్ని సీతారాములవిగానే భావించారు. తెలుగువారి గృహసీమలలో ఈ సాహిత్యం ద్వార సీతారాములు శిలాపహారం చేస్తున్నారు.

ఈ గేయాలను ఉత్సవాలందు, శుభకార్యాలందు పాడుకొంటారు. ఈ పాటల చివర చాలమట్టుకు 'ఫలశ్రుతి' ఉంటుంది. ''పాడినవారికి బ్రహ్మలోకమూ విన్నవారికి విష్ణులోకమూ రాఘవుడే యిచ్చును......''

వివిధ ప్రాంతాలలో ఉగాది రీతులు

— శ్రీ ఎస్. బాబా

సనాతన ధర్మాచరణ పరాయణులైన హిందువుల పర్వదినాలలో 'ఉగాది' అగ్రస్థానం వహించియున్నది. యుగాది సంస్కృత శబ్దానికి తెలుగురూపం 'ఉగాది'. కాలగమనానికి అనుకూలంగా ఏర్పడిన ఆరంభ దినమే ఉగాది. సంవత్సరాదియే ఉగాదిగా పేర్కొనబడుచున్నది. మన దేశంలో కొన్ని చోట్ల శాలివాహనశకం, మరికొని చోట్ల విక్రమశకం వాడుకలో నున్నాయి. వారివారి కాలమానాల ననుసరించి వివిధప్రాంతములలో ఉగాది వేడుకలు వివిధరీతులలో ఆచరించబడుచున్ననూ ఆచరణలోని వైవిధ్యం మాత్రం ఒక్కటే.

ఆంధ్రప్రదేశ్‌లో ఉగాది

మన ఆంధ్రులు ఉగాది ఏటేటా చైత్ర శుద్ధ పాడ్యమినాడు జరుపుకొంటారు. ఆనాడు సూర్యోదయానికి పూర్వమే తైలాభ్యంగనం గృహపరిసర ప్రదేశాలను శుభ్రపరచి రంగవల్లులు రమ్యముగా తీర్చిదిద్ది మామిడి ఆకులతో తోరణాలతో ద్వారములను అలంకరించి

ప్రతిఇంట మంటపము నిర్మించి అందు నూతనసంవత్సరపంచాంగమును, సంవత్సరాధిదేవతను షోడశోపచారములతో అర్చించి షడ్రసాత్మకమైన ఉగాది రసాయనాన్ని సంవత్సరాది దేవతకు నివేదించుతారు. మామిడి ముక్కలు, బెల్లం, చింతపండు, వేపపూత, పచ్చిమిరపకాయలు, ఉప్పు మున్నగునవి కలిపి ఉగాది పచ్చడి తయారుచేసి సేవించుట మన ముఖ్యాచారము. ఈ ఉగాదిపచ్చడి సుఖదుఃఖ సమ్మిశ్రితమగు మానవుని సంవత్సర జీవితానికి ఉపలక్షణముగా ఆంధ్రులు పేర్కొంటారు.

ఇంకనూ పంచాంగ శ్రవణం, కందాయఫలములు తెలుసుకొనుట. ఆలయాలలో అర్చనలు—మొదలైనవి ఉగాదినాటి ఆంధ్రుల ముఖ్యాచారాలుగా పేర్కొనవచ్చును.

కేరళలో కొల్లవర్షం

కేరళప్రాంతంలో సంవత్సరాది పర్వాన్ని 'కొల్లవర్షం' అనిసంబోధిస్తారు. పండుగనాటి ముందురోజురాత్రి విలువైన బంగారు వస్తువులను, అమూల్యాభరణములను దేవుని గదిలోపెట్టి ఆ గదిని మూసియుంచుతారు. మరునాడు అనగా ఉగాదిరోజు తెల్లవారగానే నిద్రలేవగానే తొలుత ఆ గదిలో ఉంచిన వస్తువులనే చూచుట ఆచారముట. అనగా క్రొత్తసంవత్సరాది రోజు నిద్రలేవగానే మొదట ఏ వస్తువులను చూస్తారో వారికి ఆ సంవత్సరమంతా అట్టి అమూల్యవస్తువులతో అభివృద్ధి కలుగునని వారి నమ్మకం. పంటకోతల కాలంలో వచ్చే ఈ పండుగను కేరళీయులు క్రొత్త ధాన్యం, ఆవుపాలూ, కొబ్బరికాయకోరు కలిపి పొంగలి చేసి పంటల కధిదేవతైన ఇంద్రునికి నైవేద్యంపెట్టి భుజిస్తారు. మన ఆంధ్రులలో సంక్రాంతి సమయంలో గొబ్బిపాటలు పాడినట్లు కేరళీయులు ఈ పండుగ సమయంలో స్త్రీలు చప్పట్లుకొడుతూ పాటలు పాడుతూ నృత్యంచేస్తారట. ధాన్యపుకంకులు, లేతకొబ్బరి ఆకులు తలపాగలలోనూ, సిగలలోనూ ధరించుట ఈ వర్షసందర్భంలో మరో ప్రత్యేకత.

మహారాష్ట్రంలో ధ్వజారోహణం

మహారాష్ట్రులు మనవలెనే చైత్రశుద్ధ పాడ్యమినాడు సంవత్సరాది పండుగను జరుపుకొంటారు. వారుఆ పర్వాన్ని ''గుడి—పడవా'' అంటారు. గుడిపడవా అనగా 'ధ్వజారోహణం' అని తెలుగులర్థము. ఈ ఆచారం మహారాష్ట్రులలో అనాదిగా నున్నది.

పూర్వం వసురాజు అనేరాజు దేవేంద్రుని గూర్చి తపస్సుచేసి ఇంద్రుని అనుగ్రహము పొంది ఆయన నుండి ఒక విమానాన్ని, పూలహారాన్ని పొందగలిగాడట. ఆ సుందర విమానం వలన ఎన్నటికీ వాడని ఆ పూలమాలవలనా అతనికి ఎన్నటికీ విజయమే చేకూరునని ఇంద్రుడు తెలిపెనట. అట్టి వింతవస్తువులు వరముగాపొంది రాజా చైత్రశుద్ధపాడ్యమినాడు తనపురమునకు తిరిగిరాగా పురజనులందరూ ఆనందోత్సాహాలతో దేవేంద్రునికి కృతజ్ఞతా సూచకంగా గొప్ప ఉత్సవం చేసారట. నాటి ఆ ఉత్సవమే ఈ ధ్వజప్రతిష్ఠామహోత్సవం.

ఒక పొడుగైన కర్రనుతీసుకొని దానికి మామిడి ఆకులు, పూలదండలు కట్టి ఒక పట్టువస్త్రమును దానికికట్టి ఒక వెండి పాత్రను దానిపై బోర్లించి ఇంటిప్రాంగణముల ప్రవేశద్వారస్తంభములాగా ప్రతిష్ఠించి పూజిస్తారు. దీనినే ఇంద్రధ్వజ మంటారు.

పంజాబ్‌లో వైశాఖి

పంజాబ్‌లో ఈ సంవత్సరాది పర్వాన్ని వైశాఖపండుగ'గా వ్యవహరిస్తారు. ఈ శుభ 'దినమునసే సిక్కులగురువు గురుగోవింద సింగ్ ఖాల్సా ధర్మాన్ని స్థాపించెనని వారి నమ్మకం. ఇది చారిత్రక వృత్తాంతం కనుక విశ్వసనీయమైనదనే చెప్పవచ్చును. ఆనాడు వారు నృత్యాలుచేయుచూ పాటలు పాడుచూ ఉత్సాహంగా గడుపుతారు. సిక్కుమతస్థులు హరిమందిర్ ప్రార్థనా స్థలాలలో విశేష ప్రార్థనలు ఉత్సవాలూ, ఊరేగింపులతో ఆడంబరంగా జరుపుతారు. నూతనవివాహాలు చేసుకోవటం కూడా ప్రత్యేక ఆచారము. నూతన వివాహితులైన దంపతులు, చిరకాలం అన్యోన్యంగా ఆనందంగా వుంటారని వారి ప్రగాఢ విశ్వాసం.

ఉగాది పండుగయే ఇరాన్ దేశంలో 'నౌరోజ' అనేపేరుతోను, బర్మాలో 'తిజాంవ' అని, దక్షిణాఫ్రికాలో 'యూ—క్వా—నా' (దేవునికి అంజలి) అనేపేరు తోనూ పలుప్రాంతాలలో పలురకాలుగా పిలువబడుచూ వివిధరీతులలో ఆచరించ బడుచున్నది. ఉగాది పర్వం గురించి సంక్షిప్తంగా చెప్పాలంటే హైందవ సంస్కృతి సంస్కారాలకు పునాది. మానవుని ఆనందానుభూతికి నాంది ఉగాది.

భారత దేశపు మొదటి పౌడరు సంపూర్ణమైన ఉతుకునిచ్చి మరకలను నిర్మూలించే ఎన్‌జైమ్స్ కలది

ఎన్-డెట్
ఎలాటి మరకలనైనా తొలగించే ఉతుకుకోసం
టీ,కాఫీ మరకలు
నెత్తురు మరకలు
చెమట మరకలు
పసుపు, మసాలా మరకలు
మరిడుండవు

ఎన్-డెట్ మరికిని, మరకలను తొలగించి, మీ బట్టలను పరిశుభ్రపరచి వాటిని పువ్వుల వలె చేసుంది. ఎన్-డెట్‌లోని రంగు నలుసులు గుణకరమైన ఎన్‌జైమ్స్ కలవి. ఎంత కఠినమైన మరకలయినా పూర్తిగా మాయమవును; మీ బట్టలకే మాత్రం హాని కలగదు; రంగుపోదు. వాడటం చాలా తేలిక. ఎన్-డెట్—గుణకరమైనది, హాని చెయ్యదు. ఎన్-డెట్ కలిపిన నీళ్లలో మీ బట్టలను రెండు గంటలు నానబెట్టండి. లేక రాత్రి అంతా వుంచండి. ఉతకండి. తర్వాత జాడించండి. మరకలన్నీ ఎలా మటు మాయమవుతాయో చూడండి. మీ బట్టలకు దివ్యమైన, శుభ్రమైన ఉతుకు!

Shilpi HPMA-20 B/73 Tel

ప్రత్తి పండించే రైతులకు హెచ్చరిక!

మెటాసిస్టాక్స్‌ను వాటి సారాన్ని పీల్చే పురుగుల నుండి మీ పంటను కాపాడుకోండి.

ఫోలిథియాన్ కొరికి తినే సమీలే అన్ని చీడ పురుగులను గొప్పగా నివారిస్తుంది.

మెటాసిడ్ కాంబి (పొడి లేక ద్రవము) ప్రత్తి కాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికట్టుతుంది.

మెటాసిస్టాక్స్, ఫోలిథియాన్, మెటాసిడ్ కాంబిలను వాటి ప్రతి ప్యాక్‌తో వుండే కరపత్రాన్ని చదివి ఆప్లై వాడండి. చీడపురుగుల వలన ప్రత్తి పంటకు వచ్చే నష్టాన్ని పూర్తిగా అప్పటికు తప్పక వాడండి.

4/152A (743)

నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

కళా సాహిత్య విజ్ఞాన వేదిక

కవిపుంస్కోకిలగా ఉగాది గీతం వినిపించిన బాలగంగాధర తిలక్

శ్రీ మిరియాల రామకృష్ణ

కోకిల గొంతువిప్పడానికి వసంతం రావాలి. ఈ పాత ప్రపంచంలో ఏ కొత్తదనమైనా వచ్చినప్పుడు కోకిలకు రసావేశం కలిగిస్తోంది. అంతవరకూ మూగగా బాధపడుతున్న ఆ పక్షి ఒక్కసారిగా గొంతెత్తుతోంది. ఇందుకు కాలం ఒక ప్రేరణ. అలాంటి ప్రేరణే కవికి కూడా అవసరమవుతూ ఉంటుంది. ఏ వసంత మైతే కోకిలకు ఉద్దీపకమయిందో అదే కవికీ ప్రేరకమయితే ఒకానొక రసవద్ఘట్టం రావచ్చు అలవి మించి.

ఆధునిక కవుల్లో గురజాడ, రాయప్రోలు అనుంచి వసంతాన్ని కవితావస్తువుగా ముట్టని వాళ్లెందరుంటారు? కోకిలను కవికి ప్రతీకగా తీసుకోవడం కూడా ఆదికవి నుంచీ ఆరంభమై నేటికీ కొన సాగుతోంది. అందుకే కోకిలనుద్దేశించి ''పాడిన పాటేనా ఇంకా పాతపాటయేనా'' అంటూ తాపీ ధర్మారావు వంటి అభ్యుదయ కవులు పాతపాట పాడవద్దని కోరారు.

పత్రికా సాహిత్యం ప్రారంభమయ్యాక వీడాదివొక వారు ఉగాది మీద వందలకవితలు రాసాగాయి. స్వాతంత్ర్యం వచ్చాక ఉగాది కవిసమ్మేళనాలు ఎక్కువ సాగాయి. ఆకాశవాణిలో కవికోకిలలుపోటాపోటిగాక్షుతులూ ప్రతులూ వినిపించసాగాయి. ఇలా వసంతోదయం ఏ వర్గానికి చెందిన కవికైనా తన గొంతువిప్పడానికి ఒక అవకాశంగా మారింది. సమర్థుడైన కవివసంతాన్ని ఒక ప్రతీకగా మాత్రమే వాడుకుంటాడు. ఆ వసంతం ఒక నూత్నచైతన్యం కావచ్చు. ఒక పరిణామం కావచ్చు. కవి దృష్టిలోని జీవశక్తి మీద అది ఆధారపడి ఉంటూంది. సజీవమైన ఒక కవితలో సమకాలీన సమాజం ప్రతిబింబిస్తూ పార్శ్వశాలిసమైన ఒక సందేశం రసవహితంగా వినవస్తుంది.

'ఇలాంటి సజీవరచనలు ఆధునిక కవిత్వంలో ఎన్ని ఉన్నాయి? ప్రతి ఉగాది సంచికలోనూ ప్రతి ఉగాది కవి సమ్మేళనంలోనూ మనం చదువుతున్న వింటున్న కవితలన్నీ అలాంటి విలువలు గలవేనా? ఈ దృష్టితో వెదికితే గత దశాబ్దంలో వచ్చిన రచనలలో స్వర్గీయ దేవరకొండ బాలగంగాధరతిలక్ రచించిన 'శిఖరారోహణ' శిఖరప్రాయంగా కనిపించకపోదు. 'శిఖరారోహణ' ఒక ఖండకావ్యం. ఖండకావ్యమైనా ఒక మహాకావ్యంచదివినంత అనుభూతి ఇవ్వగలిగిన భవ్యకావ్యం. దీన్ని 1966 ఉగాది నాడు ఆ రచయిత రేడియోలోంచి చదివి వినిపించారు. బహుశా ఇది ఆ కవి చిట్టచివరి రచన అయి ఉంటుంది. ఆ విధంగా ఆ కవి కవితా జీవితంలో ఇది శిఖరారోహణమే!

'శిఖరారోహణ' ఒకే ఖండకావ్యమనడంకన్నా నాలుగైదు ఖండికల మాలిక అనవచ్చు. అనేక వస్తువులను కలిపి ఏక సూత్రంలోనే గుచ్చి దండగా తయారుచేసే చతురత్వం కవులకు సహజంగా ఉంటుంది. అలా భిన్నత్వంలో ఏకత్వాన్ని కూర్చగలిగే నేర్పు లేనివాడు కళాకారుడే కాకుండా పోతాడు.

దేశంలో, సమాజంలో ఉంటున్న రాజకీయ సాంఘిక సాంస్కృతిక సాహిత్య పరిస్థితుల నేపథ్యంలో కొత్త సంవత్సరాన్ని వసంతుణ్ణి, మన్మథుణ్ణి రంగంమీదికి తీసుకువస్తాడు తిలక్. వర్తమానమానవుడికి గతకాల మానవుడి ఆదర్శాన్ని ప్రదర్శిస్తూనే భవిష్యన్మానవుడెలా ఉండాలో సూచిస్తూ కావ్యం ముగిస్తాడు. వర్తమానంలోని నైరాశ్యానికి హేతుభూతమైన వ్యవస్థను మనస్సుకు తట్టేలా చూపిస్తాడు. కావ్యం పూర్తిచేసే సరికి మనకు ఆశ్చర్యకరమైన ఒక లోకాన్ని చూసి తిరిగి వెనక్కు వచ్చినప్పటి అనుభవం కలుగుతుంది. అదే సజీవరచనవల్ల కలగవలసిన ప్రయోజనం, ఆ ఆశ్చర్యంలో కవి అభిప్రాయాలతో మనం సాధారణంగా ఏకీభవిస్తాము. ఒకవేళ అతని అభిప్రాయాలతో ఏకీభవించ లేకపోతే, అతని కవితా కళావైభవానికి మనం చకితులమవుతాము. ఇలా కవి మనల్ని ప్రభావితుల్ని చేస్తాడు.

స్వతంత్ర ప్రతిభగల కవులు తాను కాలంలో తాను అనుభవిస్తున్న వస్తుజాలాన్ని కవిత్వం లోకి తెస్తాడు. కవి ఏ కొత్త వస్తువును తీసుకున్నా అది ఉపమానంగా తీసుకోబడినప్పుడు అతని ప్రతిభ ధగధగలాడుతుంది. ఆ ఉపమానం చాతుర్యం జతమయినప్పుడు సహృదయులు ముగ్ధులు కాకమానరు. కొత్త వత్సరాన్ని వర్ణించదలచిన కవికి ఈ కాలమంతా ఒకరైలు రోడ్డుగానూ నూత్నసంవత్సరం ఒక రైలుబండిగానూ కనిపించింది. మన సమాజమంతా ఒక స్టేషన్‌గా తోచింది. అయితే రైలు బండి వచ్చినా స్టేషన్‌లో కాంతి లేకపోతే, చీకటి నిండితే ఏపని జరగదు. ఆ కొత్తసందు కోవడం కష్టమవుతుంది. అందుకే—

''ఈసారి ప్లాట్ ఫారమంతా చీకటిగాఉంది''

అంటాడు. ఈ 'ప్లాట్ ఫారం' అనే మాటకు ఆంగ్లభాషలో రెండు ముఖ్యార్థాలున్నాయి. స్టేషన్‌లో ప్రయాణీకులు బండిలోకి ఎక్కడానికి ఎత్తుగా కట్టిన ప్రదేశమని ఒక అర్థం. లెక్చర్లు, కవులు ... సభావేదిక అని మరో అర్థం. ఏదైనా ఒక పార్టీవారు ... ఇచ్చిన సూత్రాలను కూడా ప్లాట్ ఫారం అంటారు. ఈ అర్థాలన్నీ ఇక్కడ అనువర్తించేలా ప్రయోగిస్తాడు కవి. అందుకే వెంటనే

పాతిమాటల మూటలలో కవులూ
పట్టి మాటలసంచులతో రాజకీయవేత్తలూ
హైపాటలంలేకుండా ముందెక్కి
కూతున్నారు''.

అని—విమర్శింపగలుగుతున్నాడు కవి. కొత్త సంవత్సరం రాగానే సందడి అంతా కవులదీ రాజకీయ వ్యక్తులదీ. కాలంతో పేరె ప్రధాన ప్రయాణీకులు. సమకాలీన కవిత్వాన్ని రాజకీయాల్ని కవి సుతారంగా వేళాకోళం చేస్తున్నాడిక్కడ. కవులూ మంత్రులూ కూడా ప్రజల్ని మరిచి పోయారు. కొత్తను మరిచి పోయారు. మరి ప్రజలేలాగున్నారు?

రైలింగ్ అవతల టికెట్లు దొరక్క
ప్రజలు దిగాలుపడి నుంచున్నారు

'రైలింగ్' అంటే స్టేషన్‌కు చుట్టూ కట్టిన కంచె. రైలుబండి పాతకవిత్వంతో రిక్త రాజకీయాలతో నిండిపోగా బుకింగ్ ఆగిపోయింది. పైగా అంతా చీకటి. ప్రజలకు ప్రవేశం లేదు. కాలంతోపాటు వాళ్ళు వెళ్లలేక పోతున్నారు. అందుకు కారణాలు కవిత్వాలూ ప్రభుత్వాలూను. ఇలాంటిపరిస్థితుల్లో ప్రజలు తిరుగుబాటు చేస్తారు. అదే సూచిస్తున్నాడు.

రేపటి ఉదయానికి
వేసిన పట్టాల్ని ఎవరో తొలగించివేశారు''

ఇంతకన్నా కవులకూ నాయకులకూ ఏం చెప్పాలి? ఎలా చెప్పాలి? భావ వ్యక్తీకరణంలో కొత్తదనం, అలంకార సామగ్రిలో ఆధునికత్వం ఈ చిన్ని ఖండికలో ఎవరికైనా ఆశ్చర్య పరచకమానవు. అన్నిటినిమించిన వ్యంగ్యవైభవం.

వసంతాగమనంతో మన్మథాగమనం చెప్పడం కవుల సమయం, మన్మథుడు శృంగార ప్రభువు. అతడి ధనువు చెరుకుగడ. దానికి అల్లెత్రాడు తుమ్మెదల బారు. ఈ నారిని కదిలించగానే లోకంలో శృంగారం ఆరంభమవుతుంది. శృంగారం సంతాన హేతువవుతుంది. పరిమిత కుటుంబవ్యవస్థకై పాటుపడుతున్న ఈ కాలంలో శృంగారాన్ని నిరోధించవలసివస్తున్నది. ఈ విషయాన్ని ఎంతో వక్రంగా చెబుతాడికవి.

ఇక్షుకోదండ జ్యావల్లి సారించబోయి
చటుక్కున ఎందుకో మన్మథుడు వెనక్కి
అడుగు వేశాడు''

కవి ఈ విధంగా సాహిత్య సంప్రదాయాన్ని కొత్త పద్ధతిలో వాడు కుంటున్నాడు. మన్మథుడు వెనకడుగు వేయడం వల్లనే పుంస్కోకిల మామిడి కొమ్మమీద కూచుని కూడా చివురాకు ముట్టడంలేదని గొంతుక విప్పడం లేదని వర్ణిస్తూ దాంపత్యంలోని విషమ విపరీత పరిస్థితిని పదాల సామర్థ్యంద్వారా వ్యక్తం చేశాడు. పల్లవం ముట్టడం వగైరా ఇక్కడ మనోహరమైన అర్థాంతరాల్ని వ్యక్తం చేస్తున్నాయి. అవే తుంబవాదులు.

ఆమ్రశాఖాగ్ర పుంస్కోకిల నమ్మె ప్రక
పల్లవం ముట్టదు గొంతుక విప్పదు

పుంస్కోకిల అ పదం కూడా ఇక్కడ గృహస్థునికి ప్రతీకగా మారిపోతున్నది. ఇదే విషయాన్ని మరింత ఆధునికంగా ధ్వనిగర్భితంగా చెబుతూ—

అన్యోన్యానురక్తులైన యువతీయువక
లొక్కసారిగా
హులాహూప్ ట్విస్ట్ లోపేసి అసమ్మతి
ప్రకటించారు

అంటాడు. తెలుగు కవిత్వంలోకి కొత్త పదాలే కాదు కొత్త భావాలూ వస్తున్నాయి. హులాహూప్ అలాంటిదే. పిల్లలు ఆటల్లో శారీరక వ్యాయామం కోసం వాడే ప్లాస్టిక్ వలయమే హులాహూప్. ఈ పదాన్ని ఎన్నుకోవడంలోనే కవి కనబరచిన మర్మజ్ఞత రసికజన వేద్యమయినది. ట్విస్ట్ అనేది శరీర చలనం గల విలక్షణ నాట్యవిశేషం. అనురక్తి ఉన్నప్పటికీ దాని వల్ల పర్యవసానం భరించరానిది కాగా యువతీయువకులు తమదాంపత్య జీవన విలాసాన్ని ఎలా కోల్పోతున్నారో కవి అతిమర్మంగా చెప్పాడు. కవిత్వంలోని కొన్ని అందాలు చెప్పరానివి. వాటినిఆస్వాదించి తెలుసుకోవలసిందే. వసంతం సమాజంలోకి రాలేదు. అది పూరిశివారున తుమ్మల తోపుల్లో స్తంభించి పోయిందని చమత్కరిస్తున్నాడు కవి.

కవిత్వం, రాజకీయాలు, యువతరం ఈ విధంగా ఉండగా వచ్చిన ఆ కొత్త సంవత్సరం ఎలా ఉంటుంది?

గుమ్మం తగిలి గొప్పికట్టినా
గొప్పికి వచ్చిన కొత్తకోడలులా
వచ్చి నిలుచుంది కొత్త సంవత్సరం

అన్నాడు. అసలే కొత్తకోడలు గృహప్రవేశ సమయంలోనే గుమ్మం తగిలి ... శుభసమయంలో బాధను ప్రకటించ ... కనుకనే నవ్వుతుంది. ఇంతకూ ఆ ఇల అలా దేనికి ప్రతీక? మన దేశాన్నే కవి ఇల్లు ... న్నాడు. ఆ ఇల్లు అలా ఎందుకుంది? ఉపమేయాల్ని తెల్పకుండా ఆ ఉపమానాల్నే చెబుతూ —

జడుసుకున్న పకీరువాడు మగడు
జాలిలేని గయ్యాళి అత్త
తన పూర్వపు హోదాని నెమరేస్తూ
బతికే మామగారు

ఇదీ ఆ ఇంటి పరిస్థితి. ఇలాంటి ఇల్లు అలాగే ఉంటుంది. మనమంతా భీరువులుగాఉంటున్నా మనే గత వైభవ స్మరణంతో కర్తవ్య మూఢులమవుతున్నామని అందువల్ల పరిస్థితులు తారుమారవుతున్నాయని కవి ఆవేదన పడుతున్నాడు. ఇక ఈ దేశంలో మూఢ విశ్వాసాలింకా తొలగిపోలేదు. ఒక ప్రక్క పొరుగుదేశాల అకారణ వైరం రగులుతూనే ఉంది. వీటిని ఎలాంటి ప్రతీకలతో చెబుతాడో చూడండి—

ఇంటి చూరును పట్టుకు వేలాడే ప్రేతా
త్ములు గబ్బిలాలు
ఇంటి వెనుక పాడునూతిలిక మొలిచిన
పిచ్చి మొక్కలు
ఇదే సమయం అని వీధిలో నిలిచి
కన్ను గీటే మొనగాళ్ళు

ఇలాంటి పరిస్థితుల్లో వచ్చిన కొత్త సంవత్సరానికి ఎలా స్వాగతగీతం పాడాలని ప్రశ్నిస్తాడు.

ఇలా కవి దృష్టి రాజకీయాల్ని, సాహిత్యాన్ని సమాజాన్ని, దేశాన్ని దాటి ప్రపంచంవైపు పరుగులు తీస్తుంది. అతనికి ఒక స్వప్నం వస్తుంది. ఆ స్వప్నాన్ని తానొక్కడే దర్శిస్తాడు. ఆ స్వప్నస్థితిలో అతను కాంతిరంలో ఒంటరిగా చరిత్ర సముద్రాన్ని తరుస్తూ నడుస్తాడు. ఆ తుంపరల్లో తడుస్తాడు. అప్పుడు భవిష్యత్తు కనిపించి ఏ రహస్యమో చెబుతుందతనికి. అప్పుడతనికి జ్ఞానం కలుగుతుంది.

చెదిరిన మబ్బుల మధ్య
సూర్యుణ్ణి చూశాను''.

అంటాడు. ఈ సూర్యుడే జ్ఞానం. వెంటనే అతను గత చరిత్రనంతా అవలోకిస్తాడు. దేశదేశాల సంస్కృతిని చూస్తాడు. అంతేకాదు సృష్ట్యాది వరకూ వెనక్కు చూడగల్గుతాడు.

సృష్టి సింహం చేసిన
ప్రథమ గర్జన విన్నాను.

అంతకు ముందరి ప్రళయాన్ని కూడా చూస్తాడు.

పెనుతుపానులో సముద్రాల ఉప్పెనలో
పూగి పూగి అంగలు చుట్టుకుపోతున్న
భూమి సేగుర్ని చూశాను

అని బొమ్మవేసి చూపిస్తాడు. మళ్లీ ముందుకు వస్తాడు ఈమాటు ప్రాణపరిణామాన్నిచూస్తాడు భూమిపచ్చబడుతుంది. సూర్యుడు సంతోషంగా నవ్వుతాడు. ఆ సూర్యుడెలా ఉన్నాడు?

విచ్చిన ప్రాణం చుట్టూ
ఉడికిన వెన్నని ఎర్రని నెత్తురు

లాగున్నాడు. ఆదిమానవుడు పూరించిన శంఖం లాగున్నాడు. మనిషి జ్ఞానానికి ఈ సూర్యోదయమే అంకురం. తొలిదశలో సంగ్రామాలు మొదలయ్యాయి. సీజర్, అలగ్జాండర్‌వంటి వీరులు కవికి కనిపించారు.

సీజర్ కొక్కెయుదార మెరిసింది
అలెగ్జాండర్ అశ్వరింఖాపుట్టన మెరిసింది.

అని వారి ఉన్మాదాలను వర్ణిస్తాడు. మానవ జాతి చరిత్ర సనాతనాశ్చర్యం యుద్ధాలు ముగిశాకనే మొదలౌతుంది.

రాజ్యం, గణతన్ని పెంచిన
రష్య భావన విరిసింది

అని మానవుని చైతన్యాన్ని వ్యక్తం చేస్తాడు. ఆ భావన వలనే ఎందరో మహనీయ భావుకులు విశ్వ సౌందర్యాన్ని దర్శించగలిగారని ఒక్కొక్కరినీ ... అలాంటి వారిని కొందరిని పేర్కొంటాడు.

షేక్స్పియర్, డాంటే
కాళిదాసూ, శంకరుడూ
మార్క్సూ, మహాత్ముడూ
పికాసో, సార్త్రే

వీరంతా కళలను, రాజకీయాలనూ, జీవితాన్నూ పరిదిద్దారు. వారిలాగే మానవుడు నిరంతర నూతన పరిశోధనతో శిఖరారోహణం చేయాలని స్ఫురింప జేస్తాడు. కవికున్న అంతర్దృష్టి ఈ ఖండికలో వ్యక్తమవుతుంది.

వ్యక్తి, సమాజం, దేశం, ప్రపంచం— ఈ అన్నింటి ప్రభావం కాలంమీద ఉంటుంది. వీటన్నిటి తీరుతెన్నులే కాలం రూపురేఖలు అందుకే చివరి ఖండికలో కాలాన్ని వర్ణిస్తాడు కవి. కాలానికి ప్రత్యేకంగా రూపం లేదంటాడు. అది భావనకే కనిపించే సత్యం. కాలానికి పాపం కూడా లేదంటాడు. నిజమే. అదే అందరినీ శిక్షించేది. మనల్ని మనం సరిదిద్దుకోకపోతే కాలం హింసింతకమానదు. ఆదిదాపాపం వారు. కాలం మనల్ని ప్రతిబింబించే అద్దం అంటాడు. మనఆశయాలు, ఆచరణలు ఎలాంటివో వాటిని బట్టే కాలం కనిపిస్తుంది. ఒక యుగం గొప్పదో చెడ్డదో కావడానికి కారణం ఆ యుగంలోని మనుష్యులే. అందువల్ల మనుష్యులే మారాలి కాని కాలం మారదు ముందర. బింబం మారగానే ప్రతిబింబం మారుతుంది.

అంధయుగమైనా స్వర్ణయుగమైనా
అది మన ప్రతిబింబం''

అయితే మన కాలాన్ని అందంగా దిద్దడానికి మనమంతా ఇష్టాపూర్వకంగా ప్రయత్నం చెయ్యాలి. ఇదే కవి ఇస్తున్న సందేశం.

కాలం వలయం లాంటిది
దానికి కేంద్రం లేదు
ఎవడికి వాడే యివ్వా ప్రయత్న బలంతో
వర్ణోజ్జ్వల వలయాలను సృష్టించగలుగు
తాడు

అని చక్కని భావచిత్రం గీస్తాడు. రసావేశం కలిగిస్తాడు. మనిషి ఏనాడూ 'నాకేమిటిలే' అని విరసీగుతూ భోగలాలసుడుగా ఉండటానికి వీలులేదు. ఎందుకంటే, ఆ ప్రవృత్తి అతన్ని చివరికి బంధిస్తుంది. ఈరహస్యాన్నే—

''కాలం జాలం లాంటిది
కళ్ళు మూసుకు విడిస్తే
ఉచ్చులో పడతాడు
శక్తి పరుడు, యుక్తి పరుడు
దాన్ని ఛేదిస్తాడు'.

అని తెలుపుతాడు. భీరుత్వాన్ని ఈ కవి క్షమించలేదు. సాహసం దేవికైనా అవసరం. అదే అభ్యుదయానికి మార్గం. శిఖరారోహణకు అవసరం.

మిగతా 2వ పేజీలో

సూర్యారాధనవిశిష్టత

శ్రీ ఇప్పిలి బాలసూర్య ప్రసాదరావు

ఏ దేశమం దైనను, ఏ కాలమం దైనను మానవ జీవితమునందు పురుషార్థ సాధన ఆవశ్యకము గనుక అట్టిసాధనకు ఆయుష్షు, ఆరోగ్య, ఐశ్వర్యముల పొందుటకు ... భగవానుని ఆరాధనయే సులభ మార్గమునో ఉండి సమస్త ప్రజానీకమునే ఆచరించబడుచున్నది. మహోన్నతమైన భారతదేశమునందే కాక, ఖండాంతరములలో కూడ నేటియైనా యొక్క రూపమును ఆచరింపబడుచున్నది. గ్రీకు దేశీయులు అపోలో అను పేరుతో జగదాధారమైన సుందర వీర శిఖామణిగా సూర్యుని కొలిచెడివారు. రోమన్ మేధావులు మార్తాండుని మిత్రా'' అను వేదాదేవతగాలారాధించారు. ... దేశీయులు పాసించినారు. పర్షియావాసులు కేవలం సూర్యోపాసకులని డా. భండార్కర్ పేర్కొనినారు. సూర్య శక్తియగు ఉషా దేవతను ... ఆరాధించి తరించినారు ఆర్యులు. దీనినిబట్టి సూర్యపూజయందు సనాతనధర్మము ప్రతిబింబించుచున్నదని నిర్ధారణ చేయవచ్చు. సూర్యపూజ యనునది యుగయుగాలుగా వచ్చుచున్నది. కాబట్టి మనము ఆచరించవలసిన విధియై యున్నది. అంతేగాక ... మన జీవితములలో మిళితమైన ప్రాణశక్తియై యున్నది. విశ్వవ్యాప్తమైన యీ మహా తేజోమూర్తిని కాదని మనుగడ సాగించగల మహిమ యీ విశాల విశ్వంలో ఎవరికీ లేదు. తన అద్భుత మహిమాన్వితమైన కాంతిచే చీకటిని పారద్రోలి, జ్ఞానమార్గము చూపించి ప్రాణశక్తినిచ్చు మహోదాత యగు సూర్యుని కిరణ కాంతి ఎస్కిమో నుండి నీగ్రో వరకు సమస్త జనావళిపై ప్రసరింపబడుచున్నది.

సూర్యుని వలననే సమస్త జీవవ్యవహారము జరుగుచున్నదని ఆధునిక విజ్ఞాన శాస్త్రము చెప్పుచున్నది. సౌరకుటుంబమునందు పున్న గ్రహములను, నవగ్రహములని అంటారు. భూమండలముతోసహా యున్నీయు సూర్యునిపై ఆధారపడి యున్నవి. సమస్త ప్రాణులకు తమకు కావలసిన శక్తిని, కాంతి — వేడిమి రూపములో సూర్యమండలము నుండి పొందుతున్నవి. భూ పరిభ్రమణమునకు కారణము సూర్యుడు అగుట వలన పగలు, రాత్రి యేర్పడి, ఋతువులు, మాసములు, సంవత్సరములు, యుగములు మొదలుగాగల అనంతమైన కాలచక్రము తిరుగుచున్నది. అంతరిక్షశాస్త్రము ప్రకారము సూర్యుని యందలి వేడిమి మూడుకోట్ల డిగ్రీ లుంటుందని అంచనా. సెకండునకు నలభై లక్షల టన్నుల శక్తిని సూర్యుడు శూన్యంలోనికి పంపించుచుండగా, భూమి కేవలం రోజుకి 173 టన్నుల శక్తిని మాత్రమే గ్రహించుచున్నది. ప్రకృతి కార్యములు వేరువేరుగుచున్నది.

ఈ విషయమునే తైత్తిరీయ ఆరణ్యకం ప్రథమ ఖండంలో చెప్పబడినది. సూర్యుని మరిచి మాధవే ... న్మృతం కాల విశేషణ'' సూర్యుడు సర్వ ప్రపంచమునకు పై భాగమున నుండి కిరణములను ధరించి ప్రకాశింప చేయుచుండుటచే వారి సంకోచము ... ఆయువు, కాంతి, మాస, దినము మొదలుగా కాలభేదము లేర్పడినవి. మరియు విత్తనముల, మొలకెత్తు, పెరుగుట, పంటలు పండు చెట్లు, చేమలు పుష్పించుట మున్నగు కార్యమ్ములన్నియు సూర్యకిరణ ప్రకాశం పరిపాకము వలననే గలుగుచున్నవనుట నిస్సందేహము.

దేహమందలి సమస్త అవయవముల నాడీ మండలము క్రమముగా పనిచేయుటకు రక్త ప్రసరణకు, ప్రాణ ఉత్పత్తి యగుటకు, సూర్యుడే కారకుడందువలన హృషీకేశ'' అని పిలువబడుచున్నాడు. ఈ ప్రాణశక్తి వాయురూపంలో ఊపిరిగా మానవ దేహంతో ఉండును. ఇదిశరీరమునుండి నిష్క్రమించినవాడు మృత్యువు సంప్రాప్త మగును. కాబట్టి సూర్యుని యమ రూపంలో మహా కాలు డందురు. జీవుల ఆయువును హరింతువున్నారు. ... యాత్ర పుణ్యకృతో జనా—నీ మనుష్యులు నిత్య బాహ్యతై ప్రవర్తించుచున్నారో వారు ఆత్మ సుఖము లేనివారై, సూర్య సంబంధమ మృత్యువుచే జనన మరణములు కలిగి మరల మరల శరీరమును పొందుచున్నారు. ... పై విషయమునే ఆరుణములో ఉటంకించి బడినది. రాత్రింబగళ్లు కల్పించి, సమస్త ప్రాణుల ఆయుర్దాయమును నశింపచేయుచుండుటచే వైదిక ఋషు లీ విధముగా ప్రార్థించినారు. ... మావే ప్రజాయా మాపశూనాం మామమ ప్రాణనో దయోదగా', ఓ సూర్యదా నాయొక్కయు, నా కుటుంబము యొక్కయు నా పశువుల యొక్కయు ఆయుర్వ్యయము క్షీణింప చేయకుము. మాకు ఆరోగ్యము, ధనము, ప్రసాదింపుము.

ప్రాణుల ఆయుఃశక్తిని గ్రహించుట వలననే వారు ఆదిత్యులని పిలువబడుచున్నారని శాకల్యునకు యాజ్ఞవల్క్య మహర్షి చెప్పినట్లు బృహదారణ్యకోపనిషత్‌యందున్నది. (3.9.5

భూమికి సుమారుగా పదిహేను కోట్ల కిలోమీటర్ల దూరములో నున్నను సూర్యుని ప్రభావము భూమండలముపై మానవ దేహంపై అమోఘమై యున్నది. సూర్య కిరణము లందలి అద్భుత శక్తిని క్రోడీకరించుటకై ఆధునిక విజ్ఞానశాస్త్రవేత్తలు నిరంతరం కృషి చేయుచున్నారు. మానవుని మేధాశక్తి పురోగమించిన కొలది సూర్యుని శక్తి అనంతమై యున్నది. ఈ సౌరశక్తిని మానవ కల్యాణమునకు వినాశమునకు కూడ వినియోగించవచ్చును. నాశయత్యేషవై భూతం తదేవ సృజతి ప్రభు'' అని పై విషయాన్నే వాల్మీకి మహర్షి ప్రవచించినాడు.

సాధారణముగా ఔషధము సేవించుట వలన రోగ నిర్మూలనము జరుగును. కాని, వైద్యశాస్త్రము యెంత అభివృద్ధి చెందినను కొన్ని వ్యాధులు నయముగుట లేదు. కారణము విచారించిన యెడల శారీరక వైద్యము కన్నను ముఖ్యమైనది ఒకటి కలదు. అది మానవశరీరమందలి మానసిక కేంద్రము అందలి దోషములను పరిశుభ్రము చేయుట. ఇది కేవలము సూర్యారాధన వలననే సాధ్యపడును. కొన్ని నిర్దిష్టమైన మంత్రముల జపించుట వలన ఉత్పన్నమైన శబ్దతరంగ ప్రభావము వలన రోగవిముక్తు అగుట నేటికిని సౌ... పాము యుండుగల ప్రత్యేకత. ఉగ్రస్వ శుష్క, క్షయ, కన్నాళము, హృదయరోగముల కాక, ప్రత్యక్షముగా కలిగించెడి. ... బాహ్యరక్షణాంతర రోగములు నశింపచేయు దీనికి ప్రత్యక్ష నిదర్శనము. భాస్కరుని అతిలోక ... కిరణములందు వ్యాధి నిర్మూలనాశక్తి కలదని శాస్త్రజ్ఞులు చెప్పుదురు. ... వైద్యనారు ... స్తుతించుట నేటికి జరుగును.

వేదములందు కొన్ని ప్రత్యేక మంత్రములు ఆరోగ్యమునకు, మహాభాగ్యమునకు పేరుపేరుగా ప్రతిపాదింపబడినవి. ... యుండుగల ధ్యానంవలన, అంగారు మున్నగు రోగములు, చర్మములు మొదలగు పీడలన్నియు భానుని వలననే అభ్యమగుచున్నవి కదా!

సూర్యునికి ... ఋణము వలన గావి, యేమి ఫలము కలుగు వన్న ప్రశ్నకు సూర్యుని ప్రత్యక్షము చేయుటవలన ఆ సూర్యమండల మధ్యవర్తియగు ఆదినారాయణుని సాయుజ్యము పొందుట, మరియు ఇహలోకమునందు ఆరోగ్య, భాగ్యములు లభించునని శంఖిల మహర్షి వక్కాణించినాడు.

పరమేశ్వరు ... సూర్య తేజము ... సూర్యస్వరూపము ... పేర్కొన్నది. సూర్యే జ్యోతి జ్యోతి సూర్యః'' అను సామవేద ప్రమాణానుసారము పరమ...

మిగతా 2వ పేజీలో

విజయవంతంగా ప్రదర్శింపబడుతున్న మా చిత్రములు

ప్రేక్షక మహాశయులకు మా ఉగాది శుభాకాంక్షలు!

శ్రీ విజయదుర్గా ఫిలింస్
విజయవాడ

నటసామ్రాట్ పద్మశ్రీ అక్కినేని నాగేశ్వరరావు నటించిన భక్తిరస సంగీత చలన చిత్రం
భక్త జయదేవ
అంజలి-రేలంగి-రాజసులోచన

శ్రీ శివాజీ గణేశన్ జానపద చిత్రం
జన్మభూమి
కాంతారావు-...

ఏ.వి.ఎమ్. వారి
జీవితం
వైజయంతిమాల-జెమినీగణేశన్-సావిత్రి-నారాయణరావు

భక్తిరస పౌరాణిక చిత్రం
గంగా-గౌరి సంవాదం
జానకి-కృష్ణకుమారి-కాంతారావు

మా అన్నయ్య
...

పౌరాణిక చిత్రం
సంపూర్ణ రామాయణం
కలర్

గన్ ఫైటర్ కమరిగావరోస్
స్కోప్ కలర్ (ఇంగ్లీషు)

అఖిలాంధ్ర ప్రజానీకానికి
శ్రీ ఆనందనామ సంవత్సర
శుభాకాంక్షలు!
— డి. రామానాయుడు



త్వరలో సమర్పించు
సురేష్ మూవీస్
చక్రవాకం
ఈస్ట్‌మన్ కలర్
కథ: అరికెపూడి (కోడూరి) కౌశల్యాదేవి రచన: ఆచార్య ఆత్రేయ కెమెరా: మార్కస్ బార్ట్లే
సంగీతం: కె.వి. మహదేవన్ దర్శకత్వం: వి. మధుసూదనరావు
నిర్మాత: డి. రామానాయుడు

ప్రణవస్వరూపమైన సంగీతశాస్త్రం - త్యాగరాజు అవిరళ కృషి

త్యాగరాజు వాల్మీకిరామాయణమును వాల్మీకి 'రామ' మంత్రమును తదేకదీక్షతో జపించి మహా జ్ఞానిగా రూపొందగా త్యాగయ్య శివ మంత్రమునకు 'మ' జీవము నారాయణ మంత్రమునకు 'రా' జీవము అని తారక మంత్ర ప్రాశస్త్యము గుర్తించి శ్రీరామమంత్రము 620 కోట్లు తదేక దీక్షతో జపించి మహా భక్తుడుగా రూపొందెను.

త్యాగయ్య తారక మంత్ర దీక్ష పొందిన నాడే దేవర్షి నారదుడు ప్రత్యక్షమై స్వరార్ణవము అను సంగీత గ్రంథముతో పాటు ఆ గ్రంథమును స్వయంగా త్యాగయ్యకు అందజేసి నాదోపాసన ద్వారా లోకాన్ని ఉద్ధరించమని ఆశీర్వదించగా ఉపనిషత్సారమైన సంగీత శాస్త్రమును విశదమైన భాషలో సంకీర్తనల ద్వారా భావి తరములకు అందించిరి..

నాదోపాసనా లోలుడు

ఋగ్వేదములో ఒక స్వరము యజుర్వేదములో రెండు స్వరములు సామవేదములో మూడు స్వరములు ఉదాత్త అనుదాత్తములతో విస్తరించి చివరకు సప్త స్వరములుగా సంగీతము రూపొందినది. అష్టాక్షరి, పంచాక్షరికి సప్తస్వరములైన సరిగమపదని అనే సప్తాక్షరి కూడా మహా మంత్రరాజము. ఈ సప్తాక్షరి, రాగ ఆలాప్తి, రూపక ఆలాప్తి అను రెండు విధములుగ ప్రదర్శింప బడుచున్నది. మొదటిదానిలో నాదము రెండవదానిలో పదములతో గూడిన కీర్తన గర్భి యుండును. నాదమునకు ఓంకారము స్వరూపము. ఓంకారనాదమును గూర్చి త్యాగయ్య నాదసుధారసంబిలను నరాకృతాయెను మనసా అనియు ప్రాణానలసంయోగమువల్ల ప్రణవ నాదము సప్తస్వరములై బరగే, అనియు వివరించిరి. అనగా నాదము సప్తస్వరమునై బరగె అనియు వివరించిరి. అనగా నాదము అనే అమృతము శ్రీ రామ చంద్రమూర్తిగా అవతరించెననియు ప్రణవమే సరిగమపదని అనుసప్తస్వరములుగా రూపొందెననియు స్పష్టీకరించిరి. గానలగ ఆలాపనలో నాద బ్రహ్మన్ని అందుకు తగిన ఓం, అనంతం లాంటి పదములు ఉచ్చరించుట ద్వారా పరమాత్మనామము అను పందించారి అని త్యాగయ్య అభిమతమై ఉన్నది. రాముడ అయోధ్యా పురవాసులనే తరింప జేయగా తారకమంత్రమైన ఆయన నామము సర్వ లమ తరింప చేస్తుంది అని హనుమంతుడు మూరాముడల సముద్రము దాటుట ద్వారా నిరూపించి యున్నాడు. సప్తస్వరములు ఉచ్చరించుటలోనూ, రాగాలాపనలోనూ పరమాత్మ నామమే ఉచ్చరించ బడుతూంది. రాగ ఆలాప్తిలోనూ, రూపక ఆలాప్తిలోనూ చిత్తము పరమాత్మ ఆయత్తము చేసి నాదోపాసనమూలమైన సంగీతము ప్రదర్శించాలి--అని త్యాగయ్య అభిమతమై యున్నది ఇంతటి ఉత్కృష్ట విద్యయగుటచే గీతార్థము సంగీతానందము, నీవాపున చూడరా, మనసా! అని గీత సారాంశముగా సంగీతమును త్యాగయ్య ఉగ్గడించారు. వాగ్గేయకారక కీ శే హరి నాగభూషణంగారు (బందరు) తమ కచేరీలను ఇలా ప్రదర్శించేవారు. ముఖ్యంగా రాగాలాపనలో నారాయణ తోం లాంటి అనంతపదములు వాడుటవల్ల తమ ఆవేదన సప్త సంగీత సభలలో వెల్లబుచ్చియున్న సంగీత వయో వృద్ధులైన సంగీతాభిమానులెల్లరకు సువిదితమే. ఇలాంటి సంగీత ప్రదర్శనే శుశ్రూషత్తి, పశుశ్రేష్ఠి వేత్తి గాన రసం ఫణి అనుశ్లోకోక్తి ఋజువుపర్చగలదు. ఈనాదోపాసనే పరాకాష్ఠ కొందిన సందర్భములలో మహా భక్తులు పరమాత్మను ఏక వచనముతో సంబోధించిరి. త్యాగయ్య ఆరాధన దైవమును సోదరుడు జపే పుడు కావేరిలో పారవేయగా వరల అభ్యంకాగానే పరవశముతో రారా మమాయింటిదాకా అని ఏక వచనముల కీర్తన చెప్పిరి. ప్రణవ స్వరూపమై భాసించుటచే సంగీత జ్ఞాన విహీనులకు మోక్షముగలదా అని హెచ్చరించిరి. ఈ విద్యను ధనాపేక్ష లేకుండా దానము చేయవలెనని త్యాగయ్య అభిమతము. పారుపల్లి రామకృష్ణయ్యగారి తరము వరకు ఈ నియమముపాటించుచూవచ్చిరి.

సంగీత సార్వభౌముడు

అనాదినుండి యుకరుడు కట్టిన నాట, గౌళ, శ్రీరాగము మొదలగు ఘనరాగములను మన్నితములైన శ్రీరంజని, కన్నడ, ఖమాస మొదలైన రాగములకు స్వర ఉచితములైన స్థానములు కుదిరి వాటిని చిట్టిస్వరములు లగాయతు పల్లవి వరకు పాడుటకీలుగా విస్తరించిరి. ఇలాగే మారు మహాలనన్న తూరిని, జంగలా, వరళి, జవళి మొదలైన రాగములను జనకరాగములనాయు ఆరోహణ, అవరోహణమొదలైన గమకాతి భేదములతో అనేక మిశ్రమ జన్యరాగములు స్వరపర్చినవేటి సంగీతకళానిధి.

ఉత్తరదేశపురాగముతోడి. దక్షిణ దేశపు రాగము శంకరాభరణము. ఈ రెంటికి జన్యమైన చారుకేసి రాగములో ఆడమోడిగలదే సామయ్య మాట' అనుకీర్తన జెప్పిరి. ఉత్తరదేశపు శైలిలో నగుమోము గనలేని'' యున్నా పాశ్చాత్యశైలిలో 'రఘువంశ,'' ''శరశరసమరై''యున్నా మన కర్నాటక సంగీతమునకు సమన్వయపర్చిరచించిరి. 72 మేళ కర్తలలోనూ కృతులు రచించిరి. వీరి కవిత్వము, పాండిత్యము కూడా అసాధారణమైన దగుటచే అలనా కీర్తనలలోని భావ ముకు తగిన రాగములను ఎంచి రచించిరి. శాంతములేక సౌఖ్యరాగమైన సామతోనూ ఎవరని నిర్ణయించేదిరా అను కీర్తనను పరమాత్మ తత్వమునకు అనువైన దేవామృత వర్షిణి''రాగములోనూ, ఇలాగే ఇతర కీర్తనలునూ రచించిరి. గాంధర్వ విద్యమైన సంగీత శాస్త్రమును స్వరార్ణవ గ్రహణ సహాయంతో మధించి నూతన రాగముల నవీనభావములతో, నూతన స్వర గతులతో రచించి సంగీత సౌధమున స్థానం అలంకరించిరి. వీరు ప్రహ్లాద రామవిజయము, నౌకా చరిత్ర, ప్రహ్లాద భక్తివిజయము అను మూడు కావ్యములను కూడా రచించిరి. ఇందులో మొదటి గ్రంథమును ఇప్పుడు ఎచ్చటా లభించుట లేదని విని యుంటిని. రెండవది కృష్ణ పరమాత్మ గోపి

శ్రీ ముక్తేవి
శ్రీరంగాచార్యులు

కలతో యమునా తీరమున విహరించిన ఘట్టము కథా భాగము. నాయకా నాయకీ భావముతో రంగరించిన కృతి యిది. మూడవ గ్రంథములో ప్రహ్లాదుడు కథానాయకు. వాని హరి హోరావేదగలదు. వీరి కావ్యాలు దక్షిణావనిలోని పండిత ప్రకాండుల ప్రశంసను అందుకొన్నవి.

సంఘసంస్కర్త

త్యాగయ్య స్వయంగా శ్రీ రామపూజా దురంధరుడు అయినా శివ, వీరశైవ, మతసామ్యములు గర్భియుండిరి. శివశివయనరాదా'' శంభోశివశంకర'', శంభోమహాదేవ అనుమా శివుని స్తోత్రము చేసిరి పరదేవతారాధన మహనముతో పర్యమానస సౌభ్రాతృత్వము గలదని హెచ్చరించిరి. మతభేదములేక సదానుదిని మరలకొన్న సదా'' అని పేర్కొనిరి.

మతము పేరుతో సంఘములో జరిగే కుళ్ళను విమర్శించుటకు వీరు వెనుకాడలేదు. సోమయాజులు సోవి దేవమ్మలగూర్చి సోవిదమ్మ సొగసుగాంధ్ర గోరిన, సోమయాజి స్వర్గార్హుడెట్లగు అని యు కాపిని వేషధారికి సాధ్వినడతలేమైనా తెలుసునా?

దారధనములాదులక్కై, పారెకు భక్తివేషము గొనువారికి అనియు హెచ్చరించిరి. అంతఃకరణ శుద్ధిలేని బాహ్యాచారములన్న తెలియలేదు రామ భక్తి మార్గమును వేగ లేచి నీటమునిగి భూతి పూసి వెళ్లాంచినెరిక్కి శ్లాఘనీయులై బాగుమ్మైక మార్గనలో రైరేగాని అనియు అతినిశితముగా విమర్శించిరి. దేవతాబలులు, జీవహింసలు లాంటి మూఢనమ్మకములను విమర్శించిరి.స్వలాభ ముకొనకు కపటవేషములు ధరించే వారిని కఠినరుల అనే కీర్తనలో నిరసించిరి.

తంజావూరు సంస్థానాధిపతి శరభోజి మహారాజా, వీరికి కానుకలను పంపి ఆహ్వానించగా నిధి చాలాసుఖమా రాముని సన్నిధి సుఖమా'' అనియు, తిరువాన్కూర్ ప్రభు స్వాతితిరునాళ్ తన ఆస్థాన గాయకుడు వడివేలు ద్వారా ఆహ్వానించగా వరదనీ సర్వశక్తి గల్గుటే గాని ధనదారనుతాదుల సంపదల ధరణీశులచేతిమొక సుఖమా అనియు కీర్తన నల్వ్రాసి పంపి వారి నాగిరుపుర కోర్కెలను నిరాకరించిరి. ఐహిక సంపదలు తుచ్ఛమని పేర్కొని పరమాత్మ కరుణపొందుటకు ఉండవలసిన అర్హతలు ఇలా పేర్కొన్నారు.

''కరుణ ఏలాగంటే నీవిధమే కల్యాణ మందరరామ''అన్యతం వాడకు అల్పులవేడకు సున్పపుల గొలువకు మూర్ఖుని మరువకు, మాంసము ముట్టకు, మధువును త్రాగకు పరహింసలను చేయకు యెరుకను మరువకు మూఢీమణముల వాడకు జీవనమ్మకున్నై తిరుగు మదముము జూసకు. వంచన చేయకు వరులతో కొంకకు చంచల చిత్తుడై సౌఖ్యము విడువకు.

అనాదికాలమువాడే మన ఋషులు స్వర ప్రకృతులను విక్రుతులను దృష్టిలో నిడుకొని సంగీతమునకు సమయాసమయములను నిర్ధారణచేసి యుండిరి.వసంత ఋతువునకు పూసెలను స్వయముగా పూపింపచేసి, గ్రీష్మానికి శరీరమును భస్మం జేసే దీపకము, వర్షఋతువుకు వర్షాన్ని గొని తెచ్చే మేఘ రంజని, శరత్తుకు రాత్రిను కరగించే మాల్కోస్, హేమంతమునకు ఎండిన పూఎలు చిగురించే శ్రీరాగము, శశిరానికి వలసినగాను స్వయంగా తిరిగే భైరవి నిర్ణయించిరి. ఇందులో దీపక రాగాన్ని నిశ్చయించిరి. వర్షింగలేని తరుణములో గాయకులు మేఘ రంజని గానముచేయుట ద్వారా వాయు మండలములోని అణువులను విఘటితము జేసి విద్యుత్ కణములుగా మారి మేఘమును రంజింపజేసి వర్షమును కురిపించేవారు. మేఘ సందేశములో కొన్ని వృక్షాలకు సంగీతము దోహదకారి అని కాళిదాసు వర్ణించిరి. అంతేగాదు. ''ఏణాక్షవీణా వ పనలాలయంతిం వందాలసాపంచంజలావ్యాలాపం'' అనియు ''వీణావాదనరసికే' అనియు కూడా ప్రయోగాలు చేసిరి.

నేటి వైజ్ఞానికులు తమ పరిశోధనలలో ఈ సత్యమును గుర్తించిరి. సంగీతమును ఒక కళగా ఎంచి అందులో నిమగ్నమై ఆరాధిస్తే కళారూపాన్ని సృష్టించ వచ్చునని పలు పరిశోధనలు జరిపి ఋజువు పర్చిరి. క్రీ.శ. 1876.80లో మన దేశములో లార్డు లిట్టన్ వైస్రాయిగా నున్నప్పుడు ఆయన వివాహ గృహములో శ్రీమతి మార్గనెట్ హెచ్ అను ఆమె రాగాలు పాడి తెరమీద ఆకారాలు సృష్టించినది. చెట్లు సంగీతము వల్ల చిగురించును—అన్న డాక్టర్ బోస్ సిద్ధాంతాన్ని ఆధారముగా గైకొని అన్నామలై విశ్వవిద్యాలయములో డాక్టర్ సింహా మొక్కలకు సంగీతము వినిపించి ఏపుగా పెంచాడు. ఇలాగే పలురకములైన వ్యాధులను సంగీతముఎల కుదురుస్తున్నారు. మన శరీరములోని వాగ్ముల పెట్టాన్ని ''ధ—తు—లు వాతాన్ని రి—పులు కఫాన్ని ప్రభావితము చేస్తాయి— అని మన వైద్యులఅభిప్రాయమై ఉన్నది. సంగీతమువల్ల రోగములుకుదిరే పద్ధతికి ''మ్యూజిక్ థెరపీ'' అంటారు. ఇలా ప్రాన్సు, ఇటలీ, అమెరికా, రష్యా, ఇంగ్లాండు దేశాలలో పలు ప్రయోగములు జరిపి బొంబాయి దేశాలలో పలు ప్రయోగాలు జరిపింది. రష్యాలో ''కాటరాక్ట్'' అమెరికాలో వికలాంగులైన సైనికులలో ఉత్సాహము కలుగజేయుటకేగాక ఉన్మాదములలాంటి వ్యాధులు కూడానివారించిరి. కాల్కట్. విశ్వ విద్యాలయమునకు చెందిన సంగీతా చార్యుడైన విలియం స్కెల్టన్ మనదేశంవచ్చి కర్ణాటక సంగీతములో నిపుణత్వం సాధించినప్పుడు కర్నాటక సంగీతానికి సంబంధించిన ఒక కంప్యూటరైజుడు కాటలాగ్(జాబితా)తయారు చేస్తున్నాననీ ఇటీవల మద్రాసులోని సంగీత అకాడమీలో చెప్పాడు.. కర్నాటక సంగీతములో ఏప్రశ్న అడిగినా కంప్యూటర్ సమాధానమిస్తుందని కూడా ఆయన తెలియపర్చి, ఆద్యతనభావిలో తన జీవితాన్నికర్నాటక సంగీత పరిశోధనకు సమర్పించు కొంటానన్నారు. ఇలాగే డాక్టర్ మాన్యువల్ ఆండర్సన్ అనుమరొక ప్రముఖ విద్యాంసులు మద్రాసు మ్యూజిక్ అకాడమీలో ఇటీవల మాట్లాడుచూ న్యూయార్క్ సంగీత పాఠశాలలో కూ పేరాస్తులకు చక్కని శిక్షణ ఇచ్చుచున్నారని తెలియ పర్చిరి.ఇలాగే సుఖ ప్రసవమునకు, పశువులు సమృద్ధిగా పాలు యిచ్చుటకు, పంటలు బాగాపండుటకు రాగములు ఎన్నిక జేసి ఫలితములు సాధించిరి.

ఈ పరిశోధనలన్నింటిని సమన్వయపర్చి త్యాగయ్యకు సముచిత స్మారక చిహ్నము ఏర్పర్చుట మన కర్తవ్యము. త్యాగయ్య పేరున -సంగీత విశ్వవిద్యాలయము నెలకొల్పి అందులో ఇంతవరకు జరిగిన పరిశోధనలన్నింటిని సమన్వయపర్చిఒక్కొక్క విషయముపై ఒక్కొక్క విభాగము ఏర్పర్చి అందులో పరిశోధకులకు విరివిగా అన్ని వసతులు కల్పించాలి. ఆనాడు ఆధిభౌతిక రోత్పత్తి, వర్షములు అభివృద్ధి, కుటుంబ నియంత్రణలాంటి వాటిపై నేడు జరుగుచున్న కోటానుకోట్లు ఖర్చు చేసి పొందుటకు మారు ఆశ్చర్యకరమైన ఫలితాలను జాతికి అందించగలము. ఇందుకై రాష్ట్ర ప్రభుత్వం ధనాభావంచే పూనుకొన జాలకపోయినా, కేంద్రమునై ఒత్తిడి తెచ్చి పూనుకోవాలి. ఇలాగే తమిళులు తిరువయ్యూరులో భారీ ఎత్తున త్యాగయ్య ఆరాధన ఉత్సవములు జరుపు చందన మనం మన రాష్ట్రంలో ఒక కేంద్రమును ఎంచి ఆరాధన ఉత్సవాలు ఆయన వర్ధంతి నాడుగాని జయంతి నాడుగాని జరిపించాలి.

సూర్యారాధన విశిష్టత

(1వ పేజీ తరువాయి)

అగ్ని తత్త్వ కాంతి సంపన్నుడు త్రిమూర్తి స్వరూపుడును నగు అరుణుని అర్చించుటకు వేద వేదాంగములు బోధించుచున్నవి. ఋగ్వేదము నందలిమహాసౌరసూక్తముతోడను, యజుర్వేదము నందలి అరుణ మంత్రముల తోడను అథర్వణవేద మందలి అష్టాక్షరీ మంత్రముల తోడను, సూర్యారాధన ఆచరింపబడుచున్నది. సూర్య నమస్కారములు, పద్మపురాణాంతర్గత మగు ఆదిత్య కవచము అగస్త్యమహర్షి శ్రీరామ చంద్రునకుపదేశించిన ఆదిత్యహృదయము పాఠ యుల అద్భుతమైన శక్తిని కల్గి పఠించు వారలకు పూర్ణఆరోగ్యము, ఐశ్వర్యముల కలుగుట నేటికినీ మనము కాంచుచున్న పరమ సత్యము. ప్రత్యేకముగా ఆరోగ్య భాగ్యముల కొరకే రథసప్తమి నాటి సూర్య జయంతికిగల విశిష్టతను శ్రీ కృష్ణుడు ధర్మరాజున కుపదేశించెను. ఆరోగ్యార్ధే కృయే భాస్కరం' అను శ్రుతివచనానుసారముగ అనేకులు బాహ్యాభ్యంతర వ్యాధుల నిర్మూలనకై సూర్య భగవానుని ఆరాధించుచున్నారు.

ఓం అథపురుషోహవై నారాయణో ...'' అని ఋగ్వేదమందు, ఓం అథ నిత్యో నారాయణః అని యజుర్వేద మందును, ఓం మిత్ర్యగ్ వ్యాహరేత్'' అని సామవేదము నందు ప్రత్యగానందం బ్రహ్మపురుషం అని అథర్వణమునందు స్తుతింపబడి యీ నాలుగు వేదముల సారమే నారాయణోపనిషత్తునందు ప్రతిపాదించబడినది. దీనిని సూర్యుని కభిముఖముగా, నిశ్చల మనముతో ముమ్మారు పఠించిన పంచమహాపాతకములు కూడ నశించునని వేదములు ఘోషించుచున్నవి. మహా నముద్రమునుండిదేదీప్యమానముగ ప్రకాశించుచున్న సూర్యుడు నన్ను పవిత్రుని చేయునుగాక అని. తైత్తిరీయోపనిషత్‌లో గలదు. సత్యరూపుడు, కర్మసాక్షి, ప్రత్యక్ష దైవము నగు మార్తాండుడు మాకు ఆరోగ్య ఐశ్వర్యముల నిచ్చి, సత్కర్మలందు ప్రేరేపించి, సర్వత్ర విజయము చేకూర్చునట్లు ప్రార్థించుచున్నాను అని ఈశోపనిషత్ చాటుచున్నది. అందరిచేత చూడబడినవాడయ్యు, నేత్రదోషము కలగని వాడు సూర్యుడు అని కఠోపనిషత్తు వర్ణించినది. ఆదిత్యానామహం విష్ణుః అని శ్రీ కృష్ణుడే సెలవిచ్చినాడు. లలితా సహస్ర నామములందు భానుమండల మధ్యస్థా అని యున్నందున దేవీ ఉపాసకులు సూర్యమండలాంతర్గత శక్తిని ధ్యానించుదురు. సప్తాశ్వ రథారూఢుడై యేడు లోకములను ప్రకాశింప చేయుచున్న శబ్దబ్రహ్మయగు సూర్య భగవానుని, రథసప్తమీ దివసమున గాని; ఉగాది నాడుగాని, సేవించిన వారికి ఏడు జన్మల యందలి రోగ, దారిద్ర్యములు నశించి, సంతాన సంపదలు పొందుదురని భారతీయ వైదిక ఋషులు అభయ మిచ్చినారు.

చర్మ రోగములు, నేత్ర రోగములు, హృదయరోగములు, సమస్తేంద్రియ జన్యము లగు ఏ యే మహా రోగములు ఉన్నవో వాటిని దోషమ్నుడగు సూర్యుడు రశ్మిరాతి కోపాగ్నిచే (కిరణ లేశముచే) కాల్చుగాక'' అని వేద మంత్రార్థము. ఈ విధముగా తన కిరణ ప్రసారముచే రోగములను హతమార్చి ఆరోగ్యము పోషించువాడు కావున పూష' అని ఆరాధించబడుచున్నాడు. సూర్య ఆత్మా జగతస్తస్థుషశ్చ సమస్త దేవతలకు నేత్రప్రాయముగా ఉన్న సూర్యమండలము భూలోక, స్వర్గ, అంతరిక్షముల తన కాంతిచే నిండి ప్రకాశించుచున్నది. అట్టి సౌరాధిపతియగు దివాకరుడు స్థావర జంగమాత్మకమగు ప్రపంచమునం దంతటను అంతర్యామిగ నున్నా వైశంపాయన మహర్షి తెలియచేసెను.

అశుభములను పారద్రోలి, మంగళమును కలిగించువాడు సవిత'' అని ఋగ్వేద, యజుర్వేదము లందు చెప్పబడెను. ప్రాణము నిచ్చు పూర్ణ జీవితమును ప్రసాదించువాడు కావున 'సవిత' అని పిలువబడెను. విశ్వరథమా చక్రవర్తియగు దినకరునిగూర్చి శ్వేతాశ్వతరోపనిషత్తు యిట్లు చెప్పుచున్నది. కాలు చేతులు లేనివాడై యుండి గ్రహించ గలవాడు, గమన శక్తి కలవాడు, నేత్రములు లేనివాడై సర్వమును వీక్షించువాడు, కర్ణములు లేనివాడైనను సకల ప్రార్థనలు వినువాడు, తెలుసుకోవలసిన దంతయు తెలుసుకున్నవాడు, గాని యితరులచే తన తత్వము తెలియబడనివాడు అగు మహా పురుషుడు సూర్యుడే''. ఈ కారణము వలననే అథర్వణ వేదమునందు ప్రత్యక్ష దైవమనిడని స్తుతింప బడినాడు.

ఎవరు నిలబడినను, నడచినను, ఏకాంతముగ నివసించినను, రహస్యములో నైనను, ఇద్దరు వ్యక్తులున్నప్పుడు మాట్లాడు నప్పుడు, యింతేకాక, యెట్టిస్థితులందైనను, సూర్యుని సమక్షము వున్నదనుట నిశ్చయము. అనగా, నీతడు సర్వాంతర్యామి. మనలను నిత్యము, ఆలింగనము చేసుకొనియే వున్నాడు. యిది గ్రహించవలెను ఇదే విషయము వాలఖిల్యం కూడా సమర్థించుచున్నది. ఏ యితర దైవమునకు ప్రజాజీవితంతో యింత సన్నిహిత సంబంధము ఉండి ఉండదు. అందువలననే సకల భువనానికి ఆప్త మిత్రుడు' అని వేదముల ప్రస్తుతించినవి.

ఆదిత్యుడు క్షత్రియుడని, కాశ్యప గోత్రోద్భవుడని, కళింగదేశమందు జనించెనని, సింహముఅతని గుర్తు యని కొన్ని వేదవచనములు తెలుపుచున్నవి. మనము చేయు సమస్త కర్మలను పరిశీలించుచు, దాని కనుగుణ్యముగు ఫలితముల నిచ్చుచున్నాడు కాబట్టి యెక్కడనో అంతరిక్షములో మేఘముల చాటున వున్నాడని భావించుట పొరపాటు. అందువలన కర్మసాక్షి అనబడెను. ధాతు, మిత్ర, ఆర్యమ, రుద్ర వరుణ, సూర్య, భాను, విశ్వావసు, పూష, సవిత, త్వష్ట, విష్ణు' అనునవి ద్వాదశాదిత్యుల పేర్లు వీరి స్థానము హృదయమున్న అందలి అనాహత పద్మపు ద్వాదశ దళములు. ఇవి మేషాది ద్వాదశ రాసులు. ఇందు నెల కొకటిగా పండ్రెండు రాశులందు సంచరించి' మానవుని బుద్ధిని స్వాధీనపరచుకుని వారిచేత కర్మలు చేయించి, జీవులకు శుభా శుభ ఫలితములు కల్గచేయుచున్నారు. పండ్రెండు మాసములను ఒకదాని తరువాత యింకొకటిగా ప్రభావితం చేస్తూ, సంవత్సర కాలమును నడిపించుచున్నారు. జగత్ సృష్టికాలంలో బ్రహ్మగను, విష్ణురూపంలో కాపాడి, రుద్ర రూపంలో నాశనం చేయుచున్నాడు. గనుక త్రిమూర్తి స్వరూపు డందురు. ఏ మహిమాన్వితమైన సూర్యకాంతికరా అర్జునను, చిత్తవృత్తులను ప్రేరేపించుచున్నదో అట్టి దివ్యమైన, శ్రేష్ఠమైన, తపోనివారణమైన, మహత్తర పర తేజస్సును ధ్యానించుచున్నాము అని గాయత్రి మంత్రము కూడా సూర్యారాధననే నిర్దేశించుచున్నది.

ఒకను, భారతదేశమందు భావ్యాలాయములు అరుదుగానుండుటకు కారణము ఆదిదేవుడు అనునిత్యము మన కనులయందుండుటయే. శైవ, వైష్ణవ మత వివిధ దో..ఱులవలం (క్రీ. శ. రెండవ శతాబ్ది నుండి— ఆనాటి రాజ్యాధినేతలు, కుల, మత, జాతి వివక్షత లేకుండా ఆరాధించేడి దైవమును అన్వేషించి, సూర్యారాధనను ఆపులు పరచిరి, ఆచరించిరి. తద్వారా దేశంలో శాంతి భద్రతలను, ఆధ్యాత్మిక వికాసము — సామాజిక పురోభివృద్ధి గావించి కృతకృత్యులైనారు. దీని పర్యవసానంగా భారతదేశంలో కొన్నిచోట్ల సూర్యాలయములు నిర్మింపబడినవి. అట్టి వానిలో కాశ్మీరునందుగల మార్తాండ దేవాలయ మొకటి. ఇది క్రీ. శ. 5వ శతాబ్ద యందు రామాదిత్య మహారాజుచే నిర్మింప బడినది. మరియొకటి ఒరిస్సా రాష్ట్రంలో గల 'కోనారక్' నందు, క్రీ. శ. 13వ శతాబ్దమునందు ఒకటవ నరసింహదేవవర్మచే ప్రతిష్ఠింపబడినది. గాని ప్రస్తుతము అర్చనాదులులేని శిల్ప విన్యాసముతో యున్నది. వేరొకటి యిప్పటి పాకిస్తానులో 'ముల్తాన్' వద్ద గలదు. భారతదేశంలో, యిప్పటికినీ నిత్య త్రికాలములందు ఆగమ శాస్త్రయుక్తముగ పూజలు, సేవలు జరుగుచున్న అతి ప్రాచీనమైన సూర్య దేవాలయము అరసవల్లి యందుగలదు. ఇది ఆంధ్రదేశమున జిల్లా ముఖ్య పట్టణమైన శ్రీకాకుళములోనున్నది. కళింగ ప్రాంతాన్ని పరిపాలించిన గాంగవంశస్థుడగు దేవేంద్రవర్మ అరసవల్లియందు క్రీ. శ. 673 లో సూర్యదేవాలయము నిర్మించినట్లు తామ్ర, శిలా శాసనములవలన తెలియు చున్నది.

ఈ సందర్భంగా అరసవల్లి సూర్యదేవాలయమునందుగల అద్భుతములు చెప్పవలసి యున్నది: సూర్యమూర్తిని అద్భుతమైన శిల్పకళానైపుణ్యముతో, సుమారు ఆరు అడుగుల పొడవు, మూడు అడుగుల వెడల్పుగల సాలగ్రామ శిలపై మలచబడిన అద్వితీయమైన జగన్మోహన రూపము | తూర్పుముఖముగ ప్రాణప్రతిష్ఠ గావించబడిదిన. భగవానుని పాద, పార్శ్వములవద్ద, ఉషా, పద్మినీ, ఛాయలు — స్వామి దేవేరులు గలరు. ఇరువైపుల మాటరుడు, పింగళుడు ద్వారపాలకులుగనున్నారు. పైభాగపు ఉభయ పార్శ్యములందు సనక, సనందనులు వింజామరలు వీచుచున్నారు. దిగువ భాగములో అనూరుడు రథసారథిగ ఏడుగుర్రముల రథముపై, అభయ ముద్రలోనున్న రెండు హస్తములందు పద్మములను ధరించి మానవుల అజ్ఞాన, రోగ, దారిద్ర్యములను నశింప జేయుటకై భువినుండి అవతరించిన ఈ రంజిమూర్తి — సూర్యుని విగ్రహము మహేంద్రునిచే ప్రతిష్ఠింపబడినట్లు స్థలపురాణము వందుగలదు.

పైనుడివిన మూర్తియందలి రూప కల్పనలో అంతరార్థము యిచట వివరించు చున్నా''జాగల్స్వప్న సుషుప్త్యాది ప్రపంచ యం తుర్యం తత్ స్వప్రకాశిజ్ఞానార్ధ మందై: ప్రముచ్యతే'' యను శ్రుతి వచనానుసారము అవస్థాత్రయ సాక్షిజ్ఞానమే పరమాత్మయై యున్నందున —ముగ్గురు భార్యల సంకేతము జాగ్రత, స్వప్న, సుషుప్తి, అవస్థలు, తెలుపు, నలుపు వారి వర్ణములు: భూమి, అంతరిక్షము, స్వర్గలోకములు వారి ఆవాసములు. ఋక్, యజుర్, సామవేదములు ప్రాతఃకాలము, మధ్యాహ్నము, సాయంతనము. వారి కాలములు. సృష్టి, స్థితి, లయములు వారు చేయుచున్న కార్యములు; సత్వ, రజ, తమస్సులు వారి గుణములు. ద్వారపాలకు లిరువురు, దివారాత్రములని తెలియజేసెను. వింజామరలు వీచుటందలి రహస్యము, మానవునిలోని అహంకార మమకారములు భగవానునికి అర్పించుట. అతిసారథి, మానవుని బుద్ధికి ప్రతీకం, మానవ శరీరమందలి సప్తధాతువులే సప్తాశ్వములు. సంగీతమునందలి సప్తస్వరములు సూర్యునివలనే ఉత్పన్నమైనవనిగాన నిడు గుర్రములను సప్తస్వరముల క్రింద సంగీతజ్ఞులు భావించుచున్నారు. సౌరశక్తియందు పద్మముల ధరించుటా అవగా అని మానవుల హృదయ పద్మములందు తన ఆదిసముల మందుకొనుచు. అందుకే వానిని పద్మబాంధవుడు లేక జీవబాంధవుడని యుందురు.

''ఆదిత్య విష్ణువాదిత్యో హిరణ్మయః...'' అను వచన ప్రకారము, ఛాందోగ్యోపనిషత్‌లో వర్ణించిన ప్రకారము, సూర్యుని స్వర్ణాంగరములతో పూజించి రక్తనేత్రములను ధరించి, బంగారు ప్రకాశములు, స్వర్ణనేత్రములు, వజ్ర కవచముతో అలంకరించి అర్చింపబడుచున్నది. భగవానుని సన్నిధి యందు తారయంత్రము గలదు. యంత్రమనగా భగవానుని దివ్యశక్తిని కేంద్రీకరించు కొని, భక్తులకు ప్రసాదించు పీఠము. ఈ యంత్రమును సూర్యమండలం అని అంటారు. ఇంద్ర ధనుస్సునందలి ఏడు రంగులతోను యిది రచింపబడినది. భారతదేశంలో చాల యిండ్లముందు యీ యంత్రమును ఒంటికి రూపంలో మూర్ఖేతరు మనుషులలో వేస్తారు దీనిని ఆంధ్రదేశంలో ముగ్గు' అని తమిళ దేశంలో 'కోలం' అని వివిధ నామములతో వ్యవహరిస్తారు. దాని అర్ధం యిదే:ఇంగా, సుమున్త తులాలని ఆహ్వానించడం, దుష్టశక్తులను పారద్రోలడం. అరసవల్లియందుగల యింకొక విశేషము. ఉత్తరాయణ, దక్షిణాయణ మార్పు సమయములలో — పంచభూతములకు ప్రత్యానాయనముగ మున్న అయిదు అంచుల మహా ద్వారములు దాటి, ఉదయ భాస్కరుని బంగారు కిరణములు, ఆలయమునందలి సూర్య భగవానునిపై తోలివాడు పాదములపై నుండి వాడు వారిపై, మూడుఋతా. ఆ ప్రపై ప్రసరించుతు. మనము సూర్యుని స్తుతించి తరిద్దాం.''

వారంవారం ఆకాశవాణి

[మార్చి 3వ తేదీ ఆదివారంనుంచి మార్చి 9వతేదీ వరకు]

ఈ వారం ప్రసారమయిన రెండు నాటికలూ, అంటే మంగళవారం, శనివారం ప్రసారములయినవి అంత చెప్పుకోతగ్గట్టుగాలేవ. ఆ రెంటిలో, మంగళవారం ప్రసారమయిన నాటిక, ''ప్రేమించి పెళ్ళిచేసుకో'' కొంత నయం, ప్రేమించిన యువతి యువకులు పెళ్లి అయేటట్టు చూడ్డంకోసం, వాళ్లకి ప్రేమలేఖలు వ్రాసిపెట్టి, అనుకూలమయిన సలహాలిచ్చి, ఒక యింటి వాళ్లను చేసిన ఒకతాతన ప్రేమకు ఒక సానుకూలత కల్పించుకోలేక, చివరకు ఆ ప్రేమించిన యువతి అనురాగాన్ని సంపాదించుకునే అదృష్టంలేకి, చివరకు హతాశుడై, ఆత్మహత్య చేసుకుంటాడు. అయితే యీ విషాద సంఘటన కూడా నాటికకు జీవం పోయలేకపోయింది. మిగిలిన నాటిక అంతా హాస్యదోణిలో నడచింది. దానికి తగిన బలమును యిచ్చేటట్లుగ కథను నడిపించ లేకపోయారు రచయిత. ఇంకా కొంచెం కాలంతో కథను నడిపించి ఉంటే, యీ, నాటికే, యింకా హృద్యంగా ఉండేదనిపించి పాత్రధారులు బాగానే చేశారు. ఒప్పించడానికి ఏ పాత్రలోనూ బరువు లేదు, ఒక్క కళ పాత్రలో తప్ప.వినడానికిబాగానేఉందనిపించింది. మొత్తంమీద.

యింక, ఆరెండవ నాటిక, సుఖాంతం'' చాలా అతుకుల బొంతలావుంది. మొత్తం మీద ఆనాటికతో ఏకోశాన్ని పెల్చడానికి వీలు లేకపోయినా, ఈ నాటిక, ''మోలియర్'' ను గుర్తుకు తెచ్చింది. చాలా చప్పని నాటిక.

7 వ తేదీ నాటి రాత్రి, హైదరాబాదు నుంచి ప్రసారమయిన చర్చ, మొత్తానికి కుటుంబ నియంత్రణ కార్యక్రమం. అయితే తప్పులేదు, కానిఆవిషయాన్నిమరుగు పరచడం కోసం, ఒక శీర్షికనిచ్చి, ఆ చర్చలో పాల్గొన్నవారందరితో ''మీరు ఏమి చర్చించినా మాకు అభ్యంతరం లేదుగాని, చివరకు మాత్రం చిన్న కుటుంబం చాలా మంచిది, అనడం మరిచిపోకండి'' అని ఒక పేజీ రేడియోవారు సూచన యిచ్చారా అనిపించింది. విషయ మేదయినా సమంజసంగా ఉన్నా ఉండకపోయినా, చివరకు కుటుంబ నియంత్రణ ప్రచారం ముడిపెట్టడం చాలా హాస్యాస్పదంగా తయారవుతుంది ఒక్కొక్కప్పుడు. రేడియో కార్యక్రమ నిర్వాహకులు యిది గుర్తుంచుకోవాలి.

యిక మార్చి 8వ తేదీన ప్రసారమయిన ''నడుస్తున్న చరిత్ర'' ప్రసంగం, రచన, విషయం చాలా బాగున్నాయి. కాని ఎత్తెందుకోగాంతిత్తి, ఉద్వేగంతో మాట్లాడారు. మైక్రోఫోను ఉందికాబట్టి అంత గట్టిగా ఎలా ట్లాడనవసరంలేదు. యిది సాధారణంగా వేదికపైన మాట్లాడడం అలవాటున్నవారు చేసే పొరపాటు.

రేడియో ప్రసంగాలలో, వేదికపై యిచ్చే ప్రసంగాలవలెగాక, ఆత్మీయత కావాలి. వినేవారికి, ఆవక్త, తమతో మాత్రమే మాట్లాడుతున్నారన్నభావం కలగాలి. రేడియో ప్రసంగానికి ముఖ్యలక్షణంయిది, ఆత్మీయ సంభాషణరీతి. అది లోపించింది. ప్రసంగం నిర్వహించిన రేడియో వారు కూడా ఈ విషయాన్ని సరిదిద్దలేక పోయారా, లేక, గమనించనైనా లేదా?

యిక, ఆ నాడే 8—45 నిముషాలకు, రాత్రి, హైదరాబాద్ నుంచి ప్రసారమయిన కార్యక్రమం, 'మధురస్మృతులు'', చాలాపేలవంగా ఉంది. కార్యక్రమం, శ్రీ బళ్లారి రాఘవనుగురించి, వారిని గురించి చెప్పదగ్గ విషయాలెన్నో ఉన్నాయి. ''రామదాసు'', ''హిరణ్యకశిపుడు'', ''పాపా'' మొదలయిన వారు ప్రత్యేక ప్రతిభ చూపిన, పాత్రలెన్నోఉన్నాయి. యివ్వి ఉండగ వారి ''తప్పెవరిది'' నాటికలోని భాగాలను వినిపించడంలోగల ఆంతర్యం తెలియలేదు. ఆ నాటికు రికార్డింగులు దొరకవా? మొత్తం మీద కార్యక్రమం ఆయన ''మధుర స్మృతి'' కి న్యాయం చేకూర్చలేదు.

ఈ వారంలో చేర్చదగ్గ ఒక విషాద సంఘటన ''శశాంక'' హఠాన్మరణం. మంచి ప్రతిభ కలిగి అందరికీ స్నేహపాత్రుడయి, ఆత్మీయత సంపాదించుకొని, నవ్వుతూ నవ్విస్తూ, నిండా నలభై అయిదు సంవత్సరాలయినా పూర్తి కాకుండానే కన్నుమూశాడంటే, విధివైపరీత్యం కాక ఏమనాలి! అంతకు రెండు దినాల కితమే ఒక వివాహ సందర్భంలో కలుసుకున్నప్పుడు చక్కని ఆరోగ్యంలో ఉన్న వ్యక్తికి యింక 48 గంటలే ఆయుఃపరిమాణం అని ఎవరనుకోగలరు? శనివారం రాత్రి, అతని జ్ఞాపకార్థం ఒక శ్రద్ధాంజలి కార్యక్రమం ఏర్పాటు చేశారు. సోదర రచయితలు, ఆత్మీయ స్నేహితులు,సన్నిహితులు తమవిచారాన్ని వ్యక్తంచేస్తూ అంజలి ఘటించారు. వారి రుద్ధ కంఠాలు వింటుంటే వారి హృదయాలలో శశాంక ఎంతటి ఆత్మీయ స్థానం ఏర్పరచుకొన్నాడో విశదమవుతుంది. అంతటి స్నేహశీలి, శశాంక. ఆతని పవిత్రాత్మకు శాంతి చేకూరుగాక!

''కౌండిన్య''

బాలగంగాధర తిలక్

(1 వ పేజీ తరువాయి)

మువ్యల్ని ఛేదించడానికి 'సాహసం' కావాలి. రాజకీయ నేతలకిది మరీ అవసరం. ఒక సమస్యనుపరిష్కరిస్తేమరో సమస్య పుట్టుకువస్తుంది. ఇది కాలం యొక్క లక్షణం. ''కాలం మరాక్ నంటది''అంటాడు. దాన్ని ఎదుర్కొనడానికి సాహసం కావాలి.

కాలగతిలో ఎదురవుతున్న సమస్యలనేకం ఈనాడు మనల్ని చుట్టుముడుతున్నాయి. అలాంటి వాటిని పేర్కొంటూ వాటికి మూలకారణాల్ని కుండబద్దలు కొట్టే ధోరణిలో చెప్పే సాహసం ఈ కవి కుంది. అయితే అందులో కవిత్వం కన్నా కవిత్వమే ఉంటుంది. ఇది ఏహించే సామాజిక బాధ్యత ఆ మాటల్లో గోచరిస్తుంది. అంతేకాని అరాజక ధోరణి వినిపించదు.

ఆకలి మనుష్య ఆయువు
అజ్ఞాన్ని విత్తువులు
ఆకలి రోగం రణం ప్రణం వెర్రి నా
ఈ ధర్మశీసుదనాన్ని నిశ్చలం చేసే
ఈ మనుగడని భారం చేసే
దుష్టపాపరిస్థితి
ఆవివేకులు స్వార్థపరులు
కలిగించిన ఫలితం.

ఇది మొదటికారణం. స్వార్థపరులు ఈ రోజు మన్ని నృష్టిస్తున్నారు. వారి ప్రయత్నాల్ని చేయ్యడానికే సాహసం కావాలి. అయితే అందుకు రాజ్యాంగ సూత్రాలు,విశ్వాసాలు అడ్డువస్తాయి. వీటిని త్రెంచుకోనంతకాలం సమస్యలు అలాగే ఉండిపోతాయి. ఇది రెండో కారణం. పెటి నాయకులంతా కొత్తదారి తొక్కలేకపోవడంమూడో కారణం. గతంలో ప్రపంచంలో జరిగిన ''నిరంతర నూతన పరిశోధన'' ప్రస్తుతం ప్రపంచంలో స్తంభించింది.

''కొత్తదారి తొక్కలేని
కొత్త మలుపు తిరగలేని
కుంటి గుడ్డి వాళ్లు''

ఈనాడు నాయకత్వం వహిస్తున్నారని కవి చెబుతున్నాడు. ఆ కొత్తదారి, కొత్త మలుపు కవి దృష్టిలో విజయమైన కొత్త సంవత్సరం తెస్తాయి. ఆదే వసంతం. అందుకోకే వసంతం వెల్లాలేకాని ఆదే మన దగ్గరికి రాదు.

''మురికి కాల్వ మీద
ముసలి తనం మీద
వృషా జగతి మీద''

వసంతం హసించదని చెబుతాడు. మనసులోని మురికితనం, ముసలితనం, పంచని ఎగ్గైరా పోయినప్పుడే వసంతం వస్తుందని వ్యంగ్యం ఇక్కడ మళ్లీ రైలుబండి ఎక్కి గుత్తగొన్నట్లు కూచున్న కవుల్ని, రాజకీయ నేతల్ని మళ్లీ ఒక్క సారు జ్ఞాపకం మస్తా—.

''గదిలో కూర్చునివసంతం వసంతం అని - తన మదిలో మలిన శృంగార తృప్తి పొందేవాడు వికారుడు శశారుడు'' అని అవహేళన చేస్తాడు.

సంప్రదాయం ఎంత గ్రుడ్డిదైనా దాన్ని జవదాటరాదనే వాడు భీరువు. అతడికి కొత్తదనం లేదు. అంటే వసంతం లేదు. సంప్రదాయా భీరువు తిరిగి పెళ్లాడడానికి భయపడే నితంతువులాంటివాడు. వాడికి సౌభాగ్యం లేదు. ఆ సౌభాగ్యం సంపాదించుకోడానికి సాహసం కావాలి.

''సంప్రదాయ భీరువుకీ
అవ్యతంత్ర నితంతువుకీ
వసంతం లేదు''

అని తుల్యయోగం చెబుతాడు.సాహసం కూసిన వాడే శిఖరం ఎక్కగలడు. శిఖరమున్నది ప్రతీక. ఒకా ఏకవిషయంలో అద్వితీయం పొందడమే శిఖరారోహణం. దీన్ని సాధ్యవారికి ముడిపెట్టి చమత్కారంగా వివరిస్తాడు. ఔన్నత్యాన్ని సాహసం గలవాడు కనకనే ఎవరెస్టు నెక్కగలిగాడు. అలాంటి సాహసం గల ప్రతిభాశాలి ఒక టెన్సింగ్, అలాంటి వాడే వసంతాన్ని లోకంలోకి ఆహ్వానించగలడని ఈ కవి కంటి కృష్ణా తెలుపుతాడు.

స్వర్గీయ బాలగంగాధర తిలక్ తెలుగు కవిత్వానికి టెన్సింగ్ లాంటివాడు. కోటి కాంతివాడు. ఒక అద్భుతాన్ని అందుకోవడంలో ఎన్నో శృంగాలు పరిశీలించుట్ట సాహసి. ప్రయోగవేత్త. అతని కవిత్వంలో అతని ప్రతిభతో పాటు స్ఫూర్తి గుబాళించింది. అతని కవిత్వం ఆధునికతను సాధించింది ఇదే అతని శిఖరారోహణం.

సాహిత్య కౌముది–ఒక సమీక్ష

శ్రీ కసిరెడ్డి వెంకటరెడ్డి

ఇది ఎం.ఏ. డిగ్రీ తరగతులకు తెలుగు పాఠ్య గ్రంథము. శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారి విరచితము. శ్రీనాథ మహాకవిలోని నిగ్గులను, నివాసంపులను పైకెత్తి యాంధ్ర సాహితీ రసాస్వాదన పరులకందించిన ఉత్తమ సాహితీ విమర్శనా గ్రంథమిది. ఇందిందెడనెడ కొన్ని అనౌచిత్యములు చోటు చేసుకొన్నవి. వాటి నెత్తి చూపుటయే ఈ సమీక్ష ప్రధానోద్దేశ్యము.

శ్రీనాథుని రసకండూళిర పద్యము సముద్రగళత్ పసన్నము. శారద రాత్రులుజ్జ్వల లసత్తర తారకహార పంక్తులం జారుతరంబు లయ్యె'' అన్నప్పుడుగాని, నళినదళంబులన్ వ్యరు మృణాళములన్ మనసార పాంసులన్ దరిరుల శయ్యలన్ సలిలధారల చందన చారు చర్చలన్' అన్నప్పుడుగానీ, ఒక విధమైన యవ్యక్త మధుర ధ్వని వినియోగము సిద్ధించు చున్నదేగాని దిజ్మత్తవారణ గండస్థల కుంభ కూలములతో రాయుబ్ దివారాత్రములే' అన్నప్పుడు గలుగు ఒకానొక జీవగర్వ నిర్వేదక పమర్దంభ స్ఫూర్తి కలుగుటలేదు'' (పు.17) అని శ్రీనాథ కవితా రహస్య భేదనము గావించిన శ్రీ శర్మగారి ఈ వ్యాఖ్యానము సరసమైనది. కాని శ్రీనాథుని కవిత సంస్కృత భాషాజుష్టమును సప్రత్రికలదని, నన్నయలో శ్రీనాథుని కన్న యెక్కువ సంస్కృతము కలదని, అతని కాయసఖ్యాతి రాలేదని, సంస్కృత మెక్కువగా నన్నయ వాడినను దానినంచి తెలుగులో వంగరించి తెలియనీకుండా చేసి తెలుగు వారిచేత సేవింపజేసెనని వ్రాయుచు ఇది పోకిరి తనము వంటిది (పు. 20) అనివారు వీరు తానెంత శ్రీనాథ పక్షపాతి యైననూ పాప మా నన్నయ్య గారేమన్నారు. వీరిని మరొక చోట శ్రీనాథుని తెలుగున కున్నంత కమ్మదనము, లాలిత్యము, లావణ్యము ప్రౌఢిమయున పూర్వులైన నన్నయాదు లెవ్వరిలోను లేవు'' (పు. 22) అని రాసినారు. ఒక్కొక్కప్పుడు మనోమూలశే పక్షపాతమును జూపించుట చింతించవలసిన విషయమే.

పద్య శిల్పశాస్త్రమను రెండవ వ్యాసమున - కుంచన — తన కృపా జలధికి ధరణీతలము పై మానవేంద్రులు నీటి మానిసులుగా— వనచు తనతన అని వాల్గు పాదములు చెప్పి చివర గీతపద్యమునందు మరింత నిబిడమ్మైన పదా పుటనలో అతని గుణోత్కర్షచేసి పేరు చెప్పి ముగించుట, దాని గీతము — బిగడు బ్రహ్మవంశ వరధి సంపూర్ణ చంద్రుడు . . . . . నందూరి గుండన మంత్రి రిది మంత్రి మండనంబు (కే. చ. 1 ఆ. 63) అని రాసినారు. కాని తనకృపాజలధికి' అనువా సీసపద్యము క్రింద నీయబడలేదు. పీఠికగ్రిన్నది గీతము కాదు — ఆటవెలది. అదియును సంపూర్ణముగా పైన శ్రీ శర్మగారు ఉదాహరించి, కృతిభర్తను వర్ణించిన పద్యములు సంఖ్య 48. తర్వాత కథా ప్రారంభము ఇది 63 వ పద్యము. ఈ పద్యమును క్రిందచూపి వీరు, చెప్పదలచుకున్న దేదో తెలియ జేయుదురు.

తనకృపా జలధికి ధరణీ తలంబు పై
మానవేంద్రులు నీటి మానిసులుగ
దనకీర్తి శశదిశాంగనల పావటబొట్టు
లకునుముత్తెంపు సూచకము గాగ
దనవాల రెపుసంఘమునకు బద్ధకవాట
గోద్వారమున గుంచెకోలగాగ
దనమూర్తి కామినీ జన చకోరికలకు
బార్వణ చంద్రబింబంబు గాగ
దనరు సదమయస్తు శిఖరుడు దనప్రతాప
దీప్తికాస్తంభయుగ్మమై తేజరిల్ల
నెగడె నది మహీనాథ విభుమహాప్ర
భావుడైన జాలు కేయూరబాహు విభుడు
(ఆం. సా. అ.పు.13)

ఈ పద్యమిటుండ మొదటి పాదము జెప్పి గుండన మంత్రిని వర్ణించినదని యను యెంత పరకకినదో ఇప్పట్టున వీరి రచ తనతన యుని చెప్పటలోని చమత్కారమును సూచించునది. తనతనయుని వాల్గు పర్యాయములు చెప్పి గుండన మంత్రిని వర్ణించిన ఆ పద్యము సంఖ్య6. వీరు చెప్పిన ఆ గీత (ఆటవెలది) పద్యమున్న సీ సమిచట ఉదాహరింపబడుచున్నది.

తన పేరిసొబగు మేదిని నెల్లవారికి
వీనుల కమ్మతెంపు వాన గురియు
దనువాశ్రయించిన జనుల మందిరములు
తొమ్మిది నిధులను దొంగలింప
దనకీర్తికామిని యనిశంబు గైసేసి
యొడళి పంద్రములందు పికజాడ
దనయొప్పుసూచు కాంతలకొందువరూండ
లేడను బుద్ధి గల్గించు చుండ
నెగడు బ్రహ్మవంశ నీరధి సంపూర్ణ
చంద్రముడు కళానిశారదుండు
వైజధర్మికుండు నందూరి గుండన
మంత్రి ఖలమంత్రి మండనంబు''
(ఆం. సా. అకాడమీ పు .2)

ఈపై సీసము క్రిందిది గీతమని శ్రీ శర్మగారొక్కరే రాయలేదు. ఆంధ్ర సాహిత్య అకాడమీ వారిచే ప్రచురింపబడిన కేయూర బాహు చరిత్రమునకు పరిష్కర్తలైన శ్రీ గడియారము రామకృష్ణశర్మ గారును నట్లే రాసిరి. వీరి యొక్క గీతమునేకాదు ఈ కావ్యమందున్న ఆ లకు గీ లనే తగిలించిరి.

ఇక మూడవ వ్యాసమున శ్రీ శర్మగారు రెండవ కవిత్రయముని శ్రీనాథ జక్కన పిన వీరనలను గూర్చి రాసినారు. మొదటి కవిత్రయము వారి మధ్య వున్న పరస్పర సంబంధ మెట్టిదో తదనంతర కవుల మీద వారి ప్రభావమెట్టిదో రెండవ కవిత్రయము వారిది కూడా అట్టిదే. ఈ విషయ మెందరంగీకరింతురో!

ఆంధ్ర భారతములో నొక త్రాటిమీద నడిచినందు వలన నన్నయ తిక్కన యెఱ్ఱనలకు కవిత్రయమను పేరు వచ్చినది. ఒక త్రాటిమీద నడువకున్నను శ్రీనాథ జక్కన పినవీరనలను రెండవ కవిత్రయముగ నాంధ్ర సాహితీలోకమునకు పరిచయము చేయుచు శ్రీ గుంటూరు శేషేంద్రశర్మగారు సాహసమే చేశారు. అప్పుడప్పుడిలాంటి ప్రయత్నములు శంకరాచార్యులకు కీర్ల పండుగకు ముడిపెట్టినట్లని పించును. ప్రయత్న సాఫల్యము లేక చెప్పినది పేలవమైనట్లనిపించును.

తొలి పవిత్రయము పరిణతి చెందిన రూపే రెండవ కవిత్రయమట (పు. 63) మొదటి కవిత్రయములో సహానా లక్షణ మేదియును లేదట (పు. 68) ముగ్గురు మూడు త్రోవల వెళ్ళిరట (పు.68). జక్కన శ్రీనాథుల కాలనిర్ణయము పట్టుకొన కుండిన బాగుండెడిది. శర్మగారు వీరిరువురి కవితాను సరణముల నిర్ణయించు సందర్భమున వెనుక ముందులు చేశారు. 70 పుటలో నాచనాదాలని వాడారు. సోమునాటనవలయునేమో. సోముని లో ఉన్నది తిక్కన తెనుగు (పు.71) రెండవ కవిత్రయమును గీ వ్యాసమున వరు శ్రీనాథ జక్కనల పరిణామ కరణములవేశిలి పారు. తీసుకున్న శీర్షికకు న్యాయము చేకూర్చలేకపోయారు.

తీసుకున్న శీర్షికకు న్యాయము చేకూరలేనప్పుడు, ఆ శీర్షిక తీసుకొనక పోవుట ఉత్తమము. ఎవరుచెప్పినది చెప్పవలయునన్న తహతహ కాకున్న రెండవ కవిత్రయమేమిటి? ఆ పిదప మూడవ కవిత్రయమేమిటి?

శ్రీనాథుడు శృంగార నైషధమును, పిన వీరన శృంగార శాకుంతలమును, జక్కన శృంగారమున కలవని ముంచి విక్రమార్క చరిత్రను, రాసెనని, వాటివాటి శృంగార సారాస్వా నమాన లక్షణములను నిరూపించుచు రచన సాగించినచో ముగ్గురిని ముడిపెట్టుటకు చేసిన ప్రయత్నము సఫలమయ్యెడిదేమో? అయినను ప్రయత్నము ప్రయత్నమే. అది తప్పక కృతకత్వపంక సంకలితమై పోవును విమర్శనలో కొత్తదనమున్నను వినూపాలనలో సామంజస్యము లేనప్పుడేమగును?

శ్రీనాథ పినవీరనల నాల్గవ వ్యాసమున శర్మగారి విమర్శనా పాటవమునకు నికషోపలము వారి యత్నగడ ముగింపులు ముచ్చట గొలుపుచున్నవి. ఈ వ్యాససారాంశమిది. ఒక కవిమీద ప్రఖ్యాతి గాంచిన మరొక కవి ప్రభావము తప్పక ఉండగలదు. వారు సమకాలీనులు గావచ్చును. భిన్న కాలములవారై యుండవచ్చును. శ్రీనాథుని ప్రభావము పినవీరభద్రుని పైనున్నది. అది మొదట గ్రంథ నామము లోనే ఉన్నది. గ్రంథాంతర్భాగమున నిండుగ నున్నది. అయినను ఆతనిలో విశిష్టమైన నవీన సృష్టియున్నది. అట్టి సృష్టిగల కావ్యములే కలకాల మాలోకమున నుండును.

చివరి వ్యాసము ప్రబంధకవుల — పద్య శిల్పము... అనుదానిలో అనుసరణలు మొదలగు వానినే చూపించారు గాని శిల్పసంపత్తను తెల్పి చెప్పలేక పోయారు. చందఃశిల్పము లేక పద్య శిల్పము అనదగిన ఒక శిల్పసంపద యావత్ప్రపంచ కవితారంగము లన్నిటిలో నా, ఒక్క తెలుగు కవితా రంగము నందే ఉన్నది అనవలసి యుండును. ఉర్దూ, పారసీ, అరబ్బీ, ఇంగ్లీషు ఇత్యాది భాషలందు గానీ, భారత దేశ మందలి అన్య ప్రాంతముల యందలి భాషల యందుగానీ తెలుగు పద్యమునకున్నంత శిల్ప సౌందర్య సంపద లేదనియే చెప్పవలెను. తుదకు సంస్కృతము నందు కూడ తెలుగు వారు తెలుగు పద్యమునందు సాధించినంత శిల్పసంపద సాధింపబడలేదు. వాల్మీకి సవితయందు కూడ పద్య శిల్పమను దగినది యేదియును లేదు.

శ్రీ శేషేంద్ర శర్మగారు ఈ వాదమును సంస్కృత భాషాభిమానులైన రసగ్రహణ పారీణులెంతవర కామోదింతురో!

ఇకముద్రా రాక్షసాలు కొల్లలు. ఎచ్చు ఎకు రెండు తన వ్రాయు గంటంబు మెం వాడి'' అని యుండుటకు 'ఇలుగ 'తన వ్రాయు గటం మెం .వాడి' (పు. 40) యనిరు, 42 వ పుటలో '(కంజ గతాళి ధూమమున్...సరోలలామమున్ '' అని యుండుటకు బదులుగ ''కంగజే తాళిధటము మున్. . . శిరోలలామమున్'' అని ముద్రితము.

ఈ సాహిత్యకౌముది ఆంధ్రప్రదేశమునందలి డిగ్రీ తరగతులకు తెలుగు పాఠ్య గ్రంథము. ఇంతేకాక దీనికి మరికొన్ని విశిష్టమైన అర్హతలు ఉన్నవి. ఈ కృతికి భర్తలు శ్రీ దేవులపల్లి రామానుజరావుగారు, పీఠికాకర్తలు శ్రీ డా. పాటిబండ మాధవశర్మగారు, గ్రంథ పరిచయ కర్తలు శ్రీ డా. కేతవరపు రామకోటిశాస్త్రిగారు. ఈ వ్యాసాలన్నీ (ఒకటి తప్ప) ఆంధ్రప్రభ సారస్వతా నుబంధంలో పూర్వం ప్రకటింపబడినవే. ఆంధ్రప్రదేశ్ విద్యార్థుల భాగ్యం కొద్దీ ఇది పాఠ్య గ్రంథమయింది.

స్వీకారం

గేయమాల
(ప్రథమ భాగము)
పుటలు: 20, వెల: రు. 0–75 పై. గ్రంథకర్త: కోగంట దుర్గామల్లికార్జున రాయకవి, భారతీసమితి, పామర్రు, కృష్ణా జిల్లా.

వాకులాంబ దండకము
పుటలు: 16, వెల ఉచితము, రచయిత: ఎడ్ల సుబ్బారావు, ప్రతులకు: శ్రీ గోరిదండక శతక వాఙ్మయ మండలి, అల్లవరం, తూర్పు గోదావరిజిల్లా.

పుస్తకపరిచయం

జీవన మాధురి

జీవనమాధురి (నవల) శ్రీమతి హజిరా. పేజీలు 196. వెల.రు 4–50. ప్రతులకు: శ్రీ కవితాపబ్లికేషన్స్, విజయవాడ–2.

సుశీలకు శాంతికి ప్రాణస్నేహం. ఇరువురకూ తల్లు లుండరు. మరాటితల్లులు పెట్టే బాధలతో యువుగాతనలు పడుతూ ఉంటారు. బాధలతో యువుగాతనలు పడుతూ ఉంటారు. సుశీల అన్నరాముకు ప్రసాద్ అనే ఒకస్నేహితుని దయవల్ల ఉద్యోగం దొరుకుతుంది మద్రాసులో. సుశీలను కూడా తనతోపాటే మద్రాసు తీసుకు వెళ్తాడు. శాంతికి శేఖర్ అనే ధనవంతునితో వివాహం జరుగుతుంది ఆ శేఖర్ భారతి అనే ఆమెను గాఢంగా ప్రేమించి పెళ్ళాడదాముకుంటాడు. భారతి పాము కాటుతో మరణిస్తుంది. అనికి జీవితం మీదనే ఎంతో విరక్తి పుడుతుంది. చివరికి ఆ బాధ నుంచి కొంత కోలుకుంటాడు అయితే శాంతితో పెదవి విప్పి మాట్లాడడు ఆమె మొహం కూడా చూడడు. శాంతి దుఃఖపడుతూ ఉంటుంది. రాముకు కంపెనీలో అంచెలు అంచెలుగా ప్రమోషన్లు వస్తూ ఉంటాయి. సుశీల కష్టపడి చదివి డిగ్రీ పొందుతుంది. రాముం హైట్ కాలేజీలో ఎమ్. ఎ. చదువు తూ ఉండగా విజయ అనే అందమైన యువతితో పరిచయమై ఆ పరిచయం ప్రేమగామారుతుంది. విజయకు ఒకనాయనమ్మ తప్ప ఎవరూ ఉండరు. వారిది బ్రాహ్మణకుటుంబం. అయి నప్పటికి విజయనుఖాసెదకాంక్షించిన ఆమెను లాం తకుబవకులంవాడైనప్పటికి విజయ వివాహాన్ని రాముంతో జరిపిస్తుంది. అమె సంపాదనికి రాముం జోహార్లు అర్పించాడు! పెళ్ళయిన కొద్ది రోజులకే ముసలామె మరణిస్తుంది. యూభైలక్షల రూపాయల ఆస్తితో విజయ రాముం మద్రాసు చేరుకుంటారు. సుశీలను రాముం స్నేహితుడు ప్రసాద్ ప్రేమిస్తాడు. ఆమె అతణ్ణి సోదరునిగా భావిస్తుంది! అతను బాధ పడినా ఆ బాధను దిగమ్రింగి సుశీ స్నేహితుగాలైన సురేఖను పెళ్ళాడు తాడు! సుశీల జాం అనే యువకుణ్ణి ప్రేమిస్తుంది. వారిద్దరూ వివాహం చేసుకోవాలను కుంటారు. కొంత తరచనతరన జరిగిన తరువాత రాముం వారివివాహానికి అంగీకరిస్తాడు. సుశీల జాన్ల వివాహం జరుగుతుంది. శేఖర్లో కూడా శాంతిపట్ల మార్పు వస్తుంది. శాంతి దుఃఖం దూరమవుతుంది. ఆమె కలలు ఫలిస్తాయి!

ఇది ఈ నవలలోని కథ. ఇది ఈ రచయిత్రి తొలి నవల. రచన ప్రాథమిక దశలో ఉంది. కథలో పటుత్వం లేదు. బలమైన ఇతివృత్తాన్ని తీసుకుని ఓపికతో రచయిత్రి మున్ముందు మంచి నవల వ్రాయగలరనిపిస్తుంది. శైలి విషయములో శ్రద్ధ తీసుకుని చక్కని ఇతివృత్తంతో ఓ మంచి నవల శ్రీమతి హజిరా వ్రాస్తారని ఆశిస్తాను!

—కొడిమెల శ్రీరామమూర్తి

సాహిత్య ప్రబోధము

సాహిత్య ప్రబోధ గ్రంథమును సాహితీ సదస్సు కార్యవర్గము – 60–371 విద్యానగరు కర్నూలు–1–వారు ప్రచురించిరి. దీని మూల్యము పదిరూపాయలు.

మహా వ్యక్తుల యుత్తమ యభిభాషణము లను సంతరించుకొని చక్కని భాషాశిష్టుమతో సుగంధపరిమళముల వెదజిమ్మ సాహిత్య కావ్య కుసుమమీ గ్రంథము. 'రసోవై సః' యన్న సూక్తికి తగిన సాహిత్యకృషిచేసి యున్నెన్నో యమూల్య వ్యాసముల సమాకలనజేసి యనంత శోభతో అలరిగే వసంత రేఖవలె ఈ సాహితీ ప్రబోధాన్ని తీర్చిదిద్ది సాహిత్యసమారాధన జేసియున్నారీ హితీసదస్సువారు. సాహిత్య విమర్శ వ్యాసముల తోపాటు వేదోడువాదోడుగా హైందవ ధర్మ త్రిపాదకములైన పురాణేతిహాసయుష్మద్ షణ్మంత్రముల తో నిండ విభినీకృతమైన వ్యాస సంపుటితో యభివ్యంజన మగుట ఈ గ్రంథమందిమిడియున్న విశిష్టత.

భారతీయ సంస్కృతికి పునాది వంటిదైన, వేద వాఙ్మయము, ఉపనిషత్తులు, తన వివాద సంబంధముగలవవి, సర్వదుఃఖోపశమనముతో వాక్సాధ ములవి, ఈ వ్యాసముల, రచయితలందరు, యమందానందము: కూర్చి విధంగా, మనోజ్ఞంగా రచించారు. మొదట కొంచెము విసుగని పించినను, చదివిన కొలది మహత్తరానందము జేకూరును. మొత్తము మీద ఈ వ్యాస సంపుటి భారతమాత గళమందు వెలుగొందు సుగంధ పరిమళాల దివ్య హారమువంటిది. ఇదే "ధింగా, ఈ సాహితీ సదస్సువారు యెన్నో మహత్తర గ్రంథముల వెలువరించి భారతీయతాస్వరూప స్వభావాలను గన్నులకు గట్టినట్లు జగతం చేసారని యాశించుచున్నాము. ఈ భావములు ప్రతిలు చదివినవారి యువతల్లో యా ప్లాదముగల్గించును. ఇదియమూల్యమైన గ్రంథము.

—శ్రీ కుందురి సత్యనారాయణమూర్తి

స్వీకారాలు

గుడిసెగుండె
పుటలు: 66, వెల: రు. 2–, రచన: దేవరాజ మహారాజ, ప్రచురణ: చైతన్య ఆర్గనైజర్స్, 1–10–132, అశోక్ నగర్, హైదరాబాద్.

ఆర్తవిపంచి
పుటలు: 78, వెల: రు. 2–, రచన: జి. వెంకటేశ్వర్లు, ప్రతులకు: జి. వెంకటేశ్వర్లు, ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజి, మహబూబ్‌నగర్, ఆం. ప్ర.

గాంధి తత్వము
పుటలు:52, వెల: రు. 2–50, రచయిత: జి. వి. ఆర్. కృష్ణారావు, ప్రతులకు: జి. వి. ఆర్. కృష్ణారావు, లెక్చరర్, గవర్నమెంటు కాలేజి ఆఫ్ ఎడ్యుకేషన్, మహబూబ్‌నగర్.

అఖిలాంధ్ర సాధుపరిషత్తు
(అష్టమ వార్షికమహాసభల సంచిక)
పుటలు: 97, వెల: రు. 1–, ప్రాప్తిస్థానము: శ్రీ మాతా నిరంజనానందగిరిగారు, శ్రీ ఆత్మారామాశ్రమము, గౌతమీనగర్, కొవ్వూరు పోస్టు, ప. గో. జిల్లా.

వరూధిని
(నృత్య నాటిక)
పుటలు: 14, వెల: రు. తెలియదు, రచయిత. డాక్టర్ శంకర శ్రీ రామారావు, ప్రతులకు. డాక్టర్ శంకర శ్రీరామారావు, ఏలూరు.

హిందూ ఉపాసనలు గాయత్రి
పుటలు. 65, వెల రు. 2--50, రచయిత. గరిమెళ్ల వీరరాఘవులు, ప్రతులకు: విజయవాడ–2.

గరిమెళ్ల వీరరాఘవులు, 7–3–17 ప్రకాశంరోడ్. రామారావుపేట, కాకినాడ–4.

కుమారి మంగళగౌరి
నృత్య ప్రదర్శన
ప్రతులకు: సావెనీర్ కమిటి, సెయింట్ ఆన్స్ హైస్కూలు, తార్నాకా, సికింద్రాబాద్.

శబ్దోత్పత్తి శతకము
పుటలు 20. వెల: రు. 0–50 గ్రంథకర్త: ప్రచురణ కోగంటి దుర్గామల్లికార్జునకవి, పామర్రు, కృష్ణాజిల్లా.

జాతిరత్నాలు
పుటలు: 44, వెల: రు. 2–, రచన: టి. పెద్దన్నకవి, ప్రతులకు: టి. పెద్దన్న ప్రతులకు: టి. పెద్దన్నకవి, 14 91ఎ దన్నగిరిపేట, ప్రొద్దుటూరు.

ది థియరీ అండ్ ప్రాక్టీస్ ఆఫ్ మృదంగ
పుటలు: 312, వెల: రు. 50– రచయిత: ధర్మాల రామమూర్తి, ప్రతులకు ధర్మాల రామమూర్తి, రామావిలాసాటడివీధి రాజమండ్రి–1.

క్షమాపణ
పుటలు: 53, వెల: రు. 1–50, రచన: బ్రహ్మచారి, ప్రచురణ: స్టూడెంట్ బుక్ సెంటర్, ట్రంకురోడ్, ఒంగోలు.

అనల తల్పం
పుటలు 96, వెల రు. 4–, రచయిత రావెళ్ల వెంకటరామారావు, ప్రతులకు విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, ఏలూరురోడ్.

మా అభిమానులకు మా హృదయపూర్వక ఉగాది అభినందనలు

బాపుటా బీడీలు
ఉత్పత్తిదారులు:
షేక్ ఇస్మాయిల్ అండ్ సన్స్
వాషర్‌మన్‌పేట : : మద్రాసు-600021.
CHARI

రైతు సోదరులకు ఉగాది శుభాకాంక్షలు
ఆనందనామ సంవత్సర పంచాంగ ఫలితములు
"భగవంతునిచే సృష్టి అయిన అజో రైజో బాక్టీరియా క్రిములవల్ల ఈ సంవత్సరము పంటల ఆధిక్యత, మానవ నిర్మితములయిన రసాయనిక ఎరువులఅదృశ్యత''
వ్యవసాయ రంగంలో కొత్త మలుపు
పేద రైతులకు వరప్రసాదము - తక్కువ ఖర్చు, ఎక్కువ లాభం.
ఇప్పుడు అజో, రైజో బాక్టీరియా కల్చరు ఆంధ్రులందరికి అందుబాటులోకి వచ్చింది.
అజో లాభములు : 1. విత్తనములు బాగా మొలకెత్తును 2. మొక్కలు త్వరగా పెరుగును. 3. గాలిలోని నత్రజనిని మొక్కలకు అందించును 4. వేర్ల జబ్బులు అరికట్టును. 5. నేల సారము పెంచును
అజో లేక రైజో పాకెట్ ధర రూ. 5-00 మాత్రమే.

నిర్మాత: బాఫ్లాబ్, పూనా—4. వివరాలకు: డిస్ట్రిబ్యూటర్సు: (ఫోను: 53596)
మైక్రో ఫెర్టిలైజర్సు అండ్ అలైడ్ ఏజన్సీస్,
4-4-397, ఆదర్శ లాడ్జి వెనుక, సుల్తాన్ బజారు, హైదరాబాదు-500001
AA

ఫిలిం వ్యాపారం చేస్తున్నవారి కందరికీ

ఆనందదాయకమైన ఉగాదిని కోరుతున్నాము

ఇంటర్నేషనల్ టాకీ ఎక్విప్‌మెంట్ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్

18, మౌంట్ రోడ్, మద్రాసు-600002

ఫోన్ : 84276

హెడ్ ఆఫీసు : బొంబాయి.

బ్రాంచీలు : ఢిల్లీ, కలకత్తా, కడప, కాలికట్.

ఆదిత్య మినరల్ ట్రేడర్స్

కొండాపురం (ఆర్.ఎస్.) కడపజిల్లా (ఆం. ప్ర.)

జ్యోతీ బ్రాండ్ క్రిమిసంహారకములు

ఉత్పత్తిచేయువారు ;

మరియు ఖనిజములు, ఖనిజ చూర్ణములు సప్లయి చేయువారు

ఆనంద సంవత్సర

ఉగాది శుభసమయాన

తమ ఖాతా దార్లకు, హితైషులకు, ఎల్లరకు తమ శుభాకాంక్షలు అందజేయు చున్నారు.



"మా ఉషా ఎలక్ట్రిక్ పంప్ నాకు చాల సంతృప్తికరంగా పనిచేస్తోంది."



ఉషా ఎలక్ట్రిక్ పంప్ సెట్

- ఐ.ఎస్.ఐ అమోదించిన మోటరు
- అమ్మకాల తర్వాత సర్వీసు అత్యుత్తమము.

ప్రత్యేకాంశాలు:

- 5 గంటకు 1,00,000 లీటర్ల (22,000 గాలన్లు) నీరు తోడుతుంది.
- ఎక్కువ గమనించే అవసరం లేకనే మోటారు ఎన్నో గంటలు పని చేస్తుంది.
- 380-440 ఓల్టుల రేంజిలో 'ఒడుదుడుకులు' లేకుండా, వేడెక్కిపోకుండా మోటారు పనిచేయగలదు.
- 'ఇ' క్లాస్ ఇన్సులేషన్.
- రెండు నమూనాల్లో లభిస్తుంది: 3 ఇంకా 5 హార్స్‌పవర్
- ఒక సంవత్సరం గ్యారంటీ

'ఉషా' ఎలెక్ట్రిక్ పంప్ సెట్ల తయారీదార్లు 'ఉషా' మేలిరకం డీసెల్ పంప్ సెట్లు కూడా తయారు చేస్తారు.

ఉషా ఎలెక్ట్రిక్ పంప్ సెట్ పెట్టుకోండి— బంగారు పంటలు పండించుకోండి

మైసూర్ సేల్స్ కార్పొరేషన్

జాస్మిన్ బిల్డింగ్, 19, నరసింహరాజా రోడ్, బెంగుళూరు-560002. టెలిఫోన్ 24181

US-5017 Tel

'అడవి దొంగలు'లో రాజకుమార్, కల్పన

"ఖైదీ బాబాయి" బృందంతో గోష్ఠి

బాలాజీచిత్ర ఖైదీబాబాయ్ (ఈస్ట్‌మన్ కలర్) చిత్రం విజయవంతంగా నడుస్తున్న సందర్భంగా విజయవాడ విచ్చేసిన ఆచిత్ర నిర్మాత శ్రీ టి. బాబుల్‌నాథ్, దర్శకుడు శ్రీ టి.కృష్ణ, నటీనటులు శ్రీ శోభన్‌బాబు, కుమారి వాణిశ్రీల గౌరవార్థం చిత్రం పంపిణీ దారులు లక్ష్మీ ఫిలిమ్స్‌వారు మార్చి 7 వ తేదీ సాయంత్రం హోటల్ నటరాజలో ఇష్టాగోష్ఠి సమావేశం జరిపారు. సభకు దర్శకుడు శ్రీ వి. మధుసూదనరావు అధ్యక్షత వహించారు. లక్ష్మీ కంబైన్స్ అధినేత శ్రీ కానూరిజయదేవ్, కడియం వెంకటేశ్వరరావు (అప్సర థియేటర్) ముఖ్య అతిధులకు పూలమాలలువేశారు. లక్ష్మీ ఫిలిమ్స్ అధినేత శ్రీ బి. శివరామకృష్ణయ్య వేదిక నలంకరించారు.

ఖైదీ బాబాయ్ చిత్రం హిందీచిత్రం దుష్మన్ ఆధారంగా నిర్మించినదైనప్పటికీ ఎక్కడ లోపాలు ఎన్నడానికి వీలులేనంతగా, చక్కగా ఉందని ఇందులో నటుడు శోభన్ బాబు చాలెంజీగా స్వీకరించి అత్యుత్తమంగా నటించారనీ, పాత్ర చిన్నదైనా కుమారి వాణిశ్రీ ఎంతో ప్రతిభావంతంగా నటించారని సభాధ్యక్షులు శ్రీ మధుసూధనరావు అన్నారు. దర్శకుడు కృష్ణను ఉత్తమ చిత్రాన్ని నిర్మించిన నిర్మాత బాబుల్‌నాథ్‌ను ఆయన కొనియాడారు. శ్రీ రెంటాల గోపాలకృష్ణ, శ్రీ తుర్లపాటి కుటుంబరావు నేరస్తుణ్ణి శిక్షించడంకన్న అతనిని సంస్కరించడమే ఈ రోజులలో కావలసినదని అటువంటి ఉత్తమ సందేశం గల చిత్రాని అందించిన నిర్మాత అభినంద నీయుడని అన్నారు ఈచిత్రం శోభన్‌బాబు నటనా జీవితంలో మరొక మైలురాయి అని వారు అభివర్ణించారు.

దర్శకుడు కృష్ణ, నటుడు శోభన్‌బాబు నటి కుమారి వాణిశ్రీ ఉచితరీతిని కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ ఎం. సీతారామయ్య (లక్ష్మీఫిలిమ్స్ మేనేజర్)వందన సమర్పణ గావించారు. ఈ సభలో సుప్రసిద్ధ దర్శకుల శ్రీ తాతినేని ప్రకాశరావు, నిర్మాత శ్రీ డి. రామానాయుడు, శ్రీ చిన్నపరెడ్డి ప్రభృతులు పాల్గొన్నారు.

రాకీ మేరా నామ్

సేట్‌దేవిదాస్‌గుప్త నిధుల ఉనికిని వెల్లడించే మ్యాపు కోసం వెళ్ళిన రాకీ దానిని దొంగల గ్యాంగు మెంబరైన తన ప్రియురాలి కివ్వడంతో ఏర్పడ్డ ప్రమాదకర పరిణామాల కథయిది. ఈ క్రయం చిత్రంలో సంజీవకుమార్, బిలాబోస్, నివేదిత, సుందర్, ఏ.కె.హంగల్, దిలీప్‌దత్ మున్నగువారు నటించారు. దర్శకుడు: సత్తాంరోహి. సంగీతం: సబ్‌జగ్ మోహన్. ఆంధ్రలో ఎస్.టి.ఎస్. ఫిలింస్ ద్వారా ఈ నెలలోనే విడుదల.



కాగితంతో తమాషా

విజ్ఞానవీధి

కావలసినవి :

తెల్లకాగితం, కత్తెర.

చేయవలసినపని:

తెల్లకాగితాన్ని బొమ్మలో చూపినట్లుగా కత్తెరతో కత్తిరించండి. అప్పుడు బొమ్మలో లాగానే ఆ కాగితం అంచులు పట్టుకోండి. ఒకేసారి, కత్తిరించినచోట్ల కాగితం చింపాలని చూడండి. ఎనిసార్లు ప్రయత్నించినా అలా చింపలేరు.

ఎందుచేత ?

కాగితాన్ని మీరు ఎంతజాగ్రత్తగా కత్తిరించినప్పటికీ, ఆ కత్తిరింపులు ఒకేనొస్తరుగా ఎప్పుడూ ఉండవు. కాగితంకూడా — రెండు కోతలమధ్య ఒక్కలాగే ఎప్పుడూ ఉండదు. ఈ కారణాలవల్ల కాగితం ఒకేలాగ, రెండుకోతలవద్ద చిరగదు.

—బాబ్ బ్రౌన్

రూపవాణి

ఏప్రిల్ 12 న విడుదల శ్రీ రమణ చిత్రవారి 'తులాభారం'

జీవితమే ఒ తులాభారం
తూచేదీ ఆ దైవం
విజం, నీతి, సత్యం, ధర్మం, వీటితో వరితూగేదే "జీవితం," అనే తులాదండం మానవజీవితం ఒకవిచిత్రమైన ప్రయాణం దారిపొడుగునా ఎన్నో పరిచయాలూ స్నేహాలు, అనుబంధాలూ ఏర్పడుతూ వుం ౦ాయి
వాటి ఫలితంగా ఎన్నో బాధలూ, సుఖాలూ అనుభవిస్తాం —
వాటికి ప్రతిబింబమే ఈ "తులాభారం" చిత్ర కథ—

తులాభారం చిత్రంలో చలం, శారదలతో పాటు కాంతారావు, పద్మనాభం, రమాప్రభ, శాంతకుమారి, సాక్షిరంగారావు, రమణారెడ్డి, కె. వి. చలం, సూడా వెంకటేశ్వరరావు, పొట్టిప్రసాద్, సిహెచ్. కృష్ణమూర్తి, ముంకర లక్ష్మి తదితరులు నటించారు.

రచన: రాజశ్రీ, సంగీతం: సత్యం, ఛాయ: మధు, కూర్పు: అంకిరెడ్డి, కళ: సోమునాద్, నృత్యం: రాజానంబి, పి. నాగాంజనేయులు. ఏప్రిల్ 12వ తేదిన శ్రీ ఫిలిమ్స్‌ద్వారా విడుదల కానున్నది.

కళ్ళ చూస్తూనికన్నకొడుకు ఆవేశాన్ని నిలవరించలేక జీవన్మరణ పోరాటంలో కొట్టుమిట్టాడిపోయిన ఒక అభాగ్యురాలి కరుణామయుగాదే ఉత్తమ ఇల్లాలు చిత్రం.

గుండెల్ని పిండే అనేక ఐరుద్వైన సన్నివేశాలతో అపురూపంగా తీర్చి దిద్దబడుతున్న ఈ కుటుంబగాథాచిత్రంలో కృష్ణ, వాగభూషణం, రాజబాబు, విక్కీలిదేవి, ధూళిపాళ, ప్రభాకర మోహన్, త్యాగరాజు, అంజలీదేవి, చంద్రకళ, విజయలలిత, విజయభాను, కృష్ణకుమారి, ప్రధాన పాత్రలు ధరిస్తున్నారు.

పి. సాంబశివరావు దర్శకత్వంలో తుదిమెరుగులు దిద్దుకొంటున్న ఈ చిత్రానికి జి. బాల సుబ్రహ్మణ్యం కథ, ఆదుర్తి నరసింహమూర్తి, భీసెట్టి లక్ష్మణరావు మాటలు, సి. నారాయణరెడ్డి, దాశరథి పాటలు వ్రాయగా, మాస్టర్ వేణు సంగీతం సమకూర్చారు. ఎస్. కృష్ణారావు, ఛాయాగ్రాహకుడు విఖ్యాతి ఎం. వాగేశ్వరరావు త్వరలో ఆంధ్రలో వీసివ ద్వారా విడుదల.

మిస్టర్ మర్డర్

నక్వీజహాన్‌కిషన్ (కొత్త హీరో) అన్సారీ, చాంద్‌ఉస్మాణి, మాస్టర్ షహీద్, రాజర్‌కపూర్ మున్నగు వారితో ఎస్.ఏ.అన్సారీ దర్శకత్వాన చాందేఖండ్ ఫిలింస్ నిర్మించిన క్రయం సస్పెన్స్ మిస్టరీ చిత్రం మిస్టర్ మర్డర్— త్వరలోనే ఆంధ్రలో ఎస్.టి.ఎస్. ఫిలింస్ ద్వారా విడుదల కానుంది.

ఈ చిత్రానికి సోనిక్ ఒమీలు సంగీత దర్శకులు.

'మద్రాసు ఫిలిం యాక్టింగ్ స్కూలుకు తోడ్పడండి'

విజయవాడ, మార్చి 20: 'నన్ను బి.ఎన్ అని పిలుస్తేనే ఆప్యాయతగా వుంటుంది. పద్మభూషణ్ బిరుదువల్ల నాకు ఒరిగిందేమీ లేదు. ఆ బిరుదు లేకపోవున్న గౌరవంకన్న మీ ప్రేమాదరణలు వెయ్యి పద్మభూషణ్‌లకు సమానం'అని ప్రముఖ దర్శక నిర్మాత పద్మ భూషణ్ శ్రీ బి. ఎన్. రెడ్డి ఇటీవల ఆయనకు ఫిల్మ్ ఛాంబర్ చేసిన సన్మానానికి కృతజ్ఞతలు తెలుపుతూ ఉద్ఘాటించారు.

ఆకాశవాణి రేడియో కేంద్రం డైరెక్టరు శ్రీ బాలాంత్రపు రజనీకాంతరావు అధ్యక్షత వహించారు. శ్రీ బి. ఎన్.తో తమకు పూర్వంగల పరిచయాన్ని వివరించి కలకత్తాకు శ్రీ బి. ఎన్. సర్కార్ ఎటువంటివాడో దక్షిణాదికి శ్రీ బి. ఎన్. రెడ్డి అంత ఘనతను చేకూర్చారని అన్నారు.

ఫిల్మ్ వాణిజ్యమండలి అధ్యక్షుడు శ్రీ పర్వతనేని చంద్రశేఖరరావు, ఇంకా వివిధ ఫిలిం సంస్థలు, ప్రదర్శకులు పద్మశ్రీ పి.పుల్లయ్య ప్రభృతులు శ్రీ బి. ఎన్.రెడ్డికి పూలమాలలు వేశారు. శ్రీ కంచర్ల అప్పారావు సన్మానపత్రం చదివారు. శ్రీ బి. శివరామకృష్ణ మండలి తరుపున ఖద్దరు వస్త్రాలు, వెండితో శాలువ బహూకరించారు. తర్వాత ఆకాశవాణి మాజీ డిప్యూటీ డైరెక్టర్ జనరల్ శ్రీ ఎస్. ఎస్.మూర్తి ప్రసంగిస్తూ తనకు భారతదేశంలో ప్రఖ్యాతి చెందిన దర్శకులైన దేవకీబోస్, శాంతారాంలతో పరిచయం వుందనీ శ్రీ బి. ఎన్. ను కూడా మొదట్నుంచీ ఎరుగుదుననీఆయన మానవతావాది అని, సంపూర్ణత్వం కోసం కృషి చేస్తారని అన్నారు. సినిమా తియ్యడంతో ప్రేక్షకులకు తాను ఇవ్వనున్న సందేశం ఏమిటో ఆలోచించి మరీ తీస్తారని అన్నారు.

శ్రీ రెంటాల గోపాలకృష్ణ మాట్లాడులూ శ్రీ బి. ఎన్. డబ్బు వచ్చినా రాకపోయినా కళాత్మక చిత్రం తీస్తారనీఆయన చిత్రం ప్రతిదీ అవార్డు చిత్రమేననీ గొప్ప భావకుడనీ ఈనాటి వరకు తెలుగులో వచ్చిన గొప్పచిత్రాలు ఆయన తిసినవేనని అన్నారు.

శ్రీ తుర్లపాటి కుటుంబరావు ప్రసంగిస్తూ బి. ఎన్. చిత్రాల నాలోత్సవాలు నిర్వహించాలని అన్నారు.

శ్రీవల్లి ప్రియనాగరాజా శ్రీ బి. ఎన్. సంగీత, సాహిత్య, నృత్య కళాభిమాని అన్నారు.

శ్రీ పి. పుల్లయ్య—శ్రీ బి. ఎన్.ను అభినందించారు. ఈనాడు న్యూవేవ్ చిత్రాలు అంటే అడమగకు తేడా తెలియడం లేదని తనకు అర్థం అయిందన్నారు.

శ్రీ బి. ఎన్. సమాధానం ఇస్తూ మద్రాసు ఫిలిం యాక్టింగ్ స్కూలు దక్షిణ భారత ఫిలిం వాణిజ్య మండలి ప్రారంభించినదనీ దానికి సహాయంచేసి అది నిలబడేటట్లు చేస్తే మనకు కొత్తనటులు లభిస్తారని పేద విద్యార్థులకు స్కాలర్‌షిప్పులు ఇవ్వవలసినదిగా కోరారు.

పద్మభూషణ్ బి. ఎన్. రెడ్డికి. విజయవాడలో ఫిలిం వాణిజ్యమండలి ఆధ్వర్యాన సన్మానం జరిపినప్పటి చిత్రం. మండలి నూతన అధ్యక్షుడు శ్రీ బి. శివరామ కృష్ణయ్య (లక్ష్మీఫిలింస్) శ్రీ బి. ఎన్.ను నూతన వస్త్రాలు, దుశ్శాలువతో సత్కరిస్తున్నారు

'మధోష్'లో రీనారాయ్, మహేంద్ర సందూ

ఉత్తమ ఇల్లాలు

కాంతా కనకాలకు బానిసై, తన్ను తన బిడ్డల్ని నిజీవదహనంచెయ్యడానికి వెనుకడని భర్త సుఖసంతోషాలకోసం పడరానిపాట్లు పడుతూ, మరొకవైపున ఆ దారుణ వారణ హోమానికి ప్రతీకగా కన్నతండ్రి రక్తాన్నే

మద్‌హోష్

మార్చి 29 విడుదల

భోగలాలసుడైన రాజకుమార్—అతన్ని అపమార్గం నుంచి తప్పించడానికి ప్రయత్నించిన మిత్రుడు గోల్డీ—పల్లెటూరి పిల్ల మీనాల్, గతిలేక కేబరా నాట్యం చేపట్టిన మీనాల మధ్య సంఘర్షణ యిది. ఒకరు విలాస జీవితానికి, ఒకరు సౌజన్యానికి ప్రాధాన మిచ్చే మిత్రులు ఎలా శత్రువులైనదీ వివరించే చిత్రమిది.

కారవాన్, అవామిక వంటి బాక్సాఫీసు హిట్ సిల్వర్‌జూబిలీ చిత్రాల నిర్మాత తాహిరు హుస్సేన్ యీసారి అందాలబాల రీనారాయ్ మహేంద్రసంధు, రాకేష్ కిషన్, వీణ వ్యాస్ జయశ్రీ టి.హెలెన్, జానీవాకర్ మున్నగు వారితో ఈస్ట్మన్‌కలర్‌లో నిర్మించిన ఈ చిత్రానికి దేన్‌గౌతమ్ దర్శకుడు. ఆర్.డి. బర్మన్ సంగీత దర్శకుడు.

నేటి సనతరం యువతీ యువకులకు నూతన యవ్వన విగాధ ప్రణయస్మృతుల స్వప్నసీమ యిది.

ఆంధ్రలో రామకృష్ణాఫిలింస్ ద్వారా విడుదల.



'గుండెలు తీసిన మొనగాడు' విడుదల సందర్భంగా విజయవాడ నటరాజ హోటల్లో పంపిణీదారులు బాలాజీ చిత్ర వారు గోష్ఠి ఏర్పాటు చేశారు. నటుడు శ్రీ కాంతారావు, శ్రీ ఎం. శీతారామయ్య (అధ్యక్షుడు), శ్రీ కన్నప్ప శ్రీ ప్రసాద్, శ్రీ వి. ఎస్. ఆర్. ఆంజనేయులు చిత్రంలో వున్నారు.

మా బహేన్ ఔర్‌బీవీ

ప్రేమనారాయణ్, కబీర్‌బేడి, సుషమా, రాజకిశోర్, జానకీదాస్, డేవిడ్, అంజనా, తబ్బసుమున్నగు నటీనటులతో గ్లోబల్‌ఫిలింస్ బ్యానర్‌క్రింద నెస్టెండిస్ అట్లాంటాగోల్డ్ మెడల్‌విజేత, లైట్ అండ్ రాంగ్, కరబియన్ ఫ్లోస్ వంటి చిత్రాలను నిర్మించిన హర్బన్స్ కుమార్‌తాన్ కథ, స్క్రీన్‌ప్లే దర్శకత్వం నిర్వహించి ఈస్ట్మన్‌కలర్‌లో నిర్మించిన యీచిత్రం వసుంధరా పిక్చర్స్‌ద్వారా విడుదల

చిత్రసమీక్ష

కోడెనాగు

చరిత్ర ప్రసిద్ధిగన్న చంద్రగిరిలో ఒక విద్యార్థి. పేరునాగరాజు. స్వతహాగా మంచివాడు. స్నేహానికి ప్రాణం ఇస్తాడు. ద్రోహానికి ప్రాణంతీస్తాడు. అందుకే అతన్ని అంతా కోడెనాగు అన్నారు. అమృతవల్లిని ప్రేమించాడు. కాని కుల, మతములపేరుతో సమాజం అంగీకరించలేదు. మాస్టారు మాట విని నాగరాజు ఆశపదులుకున్నాడు. తనను ప్రేమించిన జూలీకోసం జీవించాడు. మళ్ళీ సంఘం అడ్డుకున్నది. మాస్టారును పంపింది

కాని నాగరాజు, తన గురువును అవమానించకుండా, తనదీక్ష నువదలుకోకుండా ప్రియురాలితో ప్రాణత్యాగంచేశాడు.

కన్నడంలో ఘనవిజయం సాధించిన ఈ కథనునిర్మాత ఎం. ఎస్. రెడ్డి తెల్గులో భారీఎత్తున రంగులో నిర్మించాడు. టైటిల్ పాత్రలో శోభన్‌బాబు నటుడుగా మరో మెట్టు పైకివెళ్ళాడు. అమృతవల్లిగా చంద్రకళ, జూలీగా లక్ష్మి చక్కగా నటించారు. ఆత్రేయ ఈ చిత్రానికి సంభాషణలు రాయడమేకాక పూర్వస్మరణస్మరణానుభవంతో మాస్టారుగా ప్రధానపాత్రను ధరించి, దానికి జీవంపోశారు. చిత్రంలో ఇంకా జగ్గయ్య, చంద్రమోహన్, ధూళిపాళ, రామన్నపంతులు, ముక్కామల, రావుగోపాలరావు, అల్లురామలింగయ్య, నిర్మల, డా. శిరంజని, పుష్ప కుమారి మున్నగువారున్నారు.

అవుట్‌డోర్ లొకేషన్స్, ఫొటోగ్రఫీ గొప్పగా ఉన్నాయి. సంగీతం పెండ్యాల. సాంఘిక ప్రయోజనంగల ఈ చిత్రాన్ని విజయా పిక్చర్స్ వారు విడుదలచేశారు.

'కోడెనాగు'లో శోభన్‌బాబు, లక్ష్మి

—రెంటాల

ఆగలేలగ్‌జా

మన్‌మోహన్‌దేశాయ్ దర్శకత్వంలో వెలువడిన ఈస్ట్మన్ కలర్ చిత్రం ఇది. ప్రేమ కథ అయినప్పటికీ, మామూలు ప్రేమకథల్లా కాక కొంతపసున్నతను సంతరించుకున్నది. బలమైన హాస్యాన్ని డ్రామా, నైసర్గికంగల పాత్రలు, నటీనటుల పెర్ఫార్మెన్స్ ఈ చిత్రంలో ప్రత్యేకతలు. చైల్డ్ సెంటిమెంట్ కూడా ఉంది.

శశికపూర్, శర్మిలాటాగోర్, శత్రుఘ్న సిన్హా ప్రధాన పాత్రలకు జీవంపోశారు. చిత్రంలో ఇంకా జాగీర్దార్, సులోచన, ఓంప్రకాష్ మున్నగు వారున్నారు. చిత్రం చివరవరకూ ఉత్కంఠ కలిగిస్తుంది. ఆర్. డి. బర్మన్ సంగీతం హాయిగొలుపుతుంది.

'ఆ గలే లగ్‌జా'లో శశికపూర్, మాస్టర్ టిట్టో

మేరే గరీబ్ నవాజ్

ముస్లింసంప్రదాయాలు, అల్లాకృప త్యాగం — ఇవన్నీ సమ్మిళితమైన ఒక చక్కని కుటుంబ చిత్రం మేరే గరీబ్ నవాజ. తమ విధి నిర్వహణలో త్యాగం చూపిన పలువురి గాథ ఇది. జయపూర్‌లోని ఖ్వాజా గరీబ్ నవాజ యొక్క దర్గా దగ్గర ప్రారంభం అయింది.

అజ్మీర్, ఉజ్జయిని నగరాలలో ముస్లిముల ప్రార్థనా సమావేశాలు, మక్కా యాత్ర ఇవన్నీ భారీయెత్తున రంగులో నిర్మించారు. హసేన్ పిక్చర్సు వారు ఈ చిత్రానికి బి. ఈశ్వర్ దర్శకుడు. సంగీతం కమల్ రాజస్తాని. నిర్మాత అబిద్ హుస్సేన్ —ఉస్మాన్ షెరీఫ్—ఫొటోగ్రఫీ ఆనంద్ వి. గద్దిని.

ఈ చిత్రంలో నజ్నీన్ సల్మా పాత్రను చాలా హుందాగా పోషించింది. సతీష్ అరోరా, వీణ, నజీర్‌హుస్సేన్, ఆద, ముక్రి, ఇంకా భరత్‌భూషణ్. మొదలగువారు నటించారు. శ్రీ రామకృష్ణా ఫిలింస్ విడుదలచేశారు.

చిలక - కోయిల

నీజీవితం నీకు సుఖమైతే కావచ్చు,
అసుఖమేదో నాకు లేదని
వంతాపాలనా, సానుభూతులనా చెప్పారు.
ఎందుకంటావా,

ఆ వూరికి ఈ వూరెంత దూరమో
ఈ వూరికి ఆ వూరూ అంతే.
ఆరవుగ్గిన దోరపండ్లను ఆరగిస్తున్నావు
విజమే,

అయినా, నీది బావిన బతుకు
నీవు తినేది ఎంగిలి మెతుకు.
మనుష్యుల మధ్య మసలుతూ
మంచి మాటలు వినివి

ఆ పలుకుతే పలుకుతావు నీవు
వాళ్ళ మాటలే నీనోట విని
మురిసి పోతారు వాళ్ళు—
నీ పలుకు నీ గొంతు కాదు,

ఆదరించే వాళ్ళని ఆదరించేటందుకు
అహరహం తంటాలు పడుతున్నావు నువ్వు
అందలం ఎక్కిస్తున్నారు వాళ్ళు

ఒకప్పుడు విన్నా — నులోకన్నుడు
వినకున్నా,
కన్నెత్తి నీ వంక చూచినా చూడకున్నా
పలుకుతూనే ఉండు,

పలకరిస్తారనే ఉండు
ఎందుకు పాపం వామీద జాలి?
వగరు చిగురాకులు తింటేనేం
అస్వతంత్రపానం నాకవి—

మంచి మాటలు నేను పలకను
అనుకరిస్తారు నన్నే వాళ్ళు
వాళ్ళకు గానం నేర్పుతాను,
జీవిత మాధుర్యం నేర్పుతాను

కొసరి పాడించుకుంటారు
కోర్కెలు తీరుస్తాను నేను
నేనాలాపిస్తే ఆదినవాద్యానికి నాంది
వసంత గమనానికి పట్టిన కహళి
సంతోషానికి, జీవచైతన్యానికి
సంకేతాన్ని నేను.

—శ్రీ ఎం. వి. శాస్త్రి

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు
హృదయపూర్వక ఉగాది అభినందనలు
నాదెళ్ళ సంపత్తుశెట్టి అండ్ సన్
కన్నులకు మిరుమిట్లు గొలుపు సరికొత్త డిజైనులలో
నిమకమలములు బంగారు నగల వర్తకులు
177, ఎన్.ఎస్.సి. బోస్ రోడ్, మద్రాసు-1. (ఎయిర్ కండిషన్డ్)
ఫోన్: 32002, 35937. గ్రామ్స్: "NATHELLA"

మా అభిమానులకు, ఖాతాదార్లకు, ప్రజలకు ఎల్లరకు
ఉగాది శుభ దాయకము, ఐశ్వర్యప్రదముసుగుగాకయని
కోరుచున్నాము.
అరుణ అండ్ కంపెనీ
అన్ని రకముల పేపరు మరియు బోర్డుల డీలరు
55, అండర్సన్ వీధి (ఫోన్: 26949) మద్రాసు-600001.
మైసూర్ పేపర్సు డీలర్లు

క్షణములో స్టార్ట్ చేయుటకు అత్యుత్తమ
కార్యనిర్వహణకు
వెస్టా
బ్యాటరీలు


తయారుచేయువారు: వాణి ఎంటర్‌ప్రయిజెస్
8/1, నెల్సన్ మాణిక్య మొదలియార్ రోడ్డు, మద్రాసు-29.



లంసా
చాకొలెట్ టీ
లాంసా
స్పెషల్ టీ
మంచి వాసనకు, రుచికి ఒకసారివాడి చూడండి నీ కోసమనిను.
నీల్‌గిరి టీ ఎంపోరియం
మొజాంజాహి మార్కెట్, హైదరాబాద్-.

ప్రశస్తంగా పనిచెయ్యటంలో
ప్రథమస్థానం పొందినవి


బాలసుబ్రమణ్య
పంపులు-మోటార్లు-మోనోబ్లాక్సు
బాలసుబ్రమణ్య ఫౌండ్రి
కోయంబత్తూర్
PHONE: 24313 GRAMS: RUNWELL

మా అభిమానులు, ఖాతాదారులు అందరికి
హృదయపూర్వక ఉగాది శుభాభినందనలు
శ్రీ రాజలక్ష్మి ఇండస్ట్రియల్
సప్లయిస్
38 సిల్వర్ జూబిలీ పార్కు రోడ్,
బెంగుళూరు-560002.
ఫోన్: షాపు: 26966 మరియు 25286. రెసిడెన్సు: 75233
కర్నాటక రాష్ట్రానికి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
ప్రీమియర్ పంపులు, మోటార్లు, సీకో కౌంటర్ స్కేలు, రైస్‌మిల్ హల్లర్, ఆయిల్ ఎక్స్‌పెల్లర్, డిసెంటిగ్రేటర్, డికార్టికేటర్, పెర్కిలీ మెషిన్, కాఫీ గ్రైండర్ మరియు రోస్టర్.
రాజలక్ష్మి ఇడ్లి, దోసె, మసాలా గ్రైండర్లు, ఇనపపెట్టెలనే ఎల్లప్పుడూ కోరండి.
ఇవి మావద్ద సరసమైన ధరలకు లభించగలవు.

తారాబలం-చంద్రబలం

[మార్చి 24వ తేదీ మొదలు, మార్చి 30వ తేదీ వరకు]

గ్రహస్థితి

గ్రహస్థితి: కుజ కేతువులు — వృషభంలో, శని— మిథునంలో, రాహువు— వృశ్చికంలో, శుక్రుడు — మకరంలో, గురు రవి బుధులు — కుంభంలో, చంద్రుడు— మీన మేష వృషభ రాసులలో.

ఈవారము పేరు శనగనప్పు_ నూనె ధరలు హెచ్చుతవి.

మేషం

(అశ్వని భరణి కృత్తిక 1 పా

ఈవారము గురు బుధ శనులు అనుకూలురు. ఈవారము మంచి ధైర్య సాహసాలతో ప్రయత్నాలు కొనసాగించుకొన గలుగుతారు. మధ్య మధ్య చికాకులున్నా విజయం సాధించ గలరు. శత్రువులు మీకు లొంగి వస్తారు. సంఘంలో గౌరవాలు వృత్తి వ్యాపారాలలో లాభాలున్నూ బాగా వుంటవి. రాజకీయ రంగాల్లో వుండువారికి ఎక్కడికి వెళ్ళినా స్వాగత సత్కారాలు వుంటవి. ఉద్యోగులకు ఆదాయాలు పలుకుబడి బాగా ఏర్పడుతుంది. సాంఘిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఋణ సంబంధించిన విషయాలు ఒక పరిష్కారానికి వస్తవి. ఆదుకునేవారు వచ్చి సహాయాలు అందిస్తారు. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృషభం

(కృత్తిక2 3 4పా రోహిణి మృగ 1 2పా

ఈవారము రవి బుధ శుక్రులు అనుకూలురు. ఈవారము ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా వుండవు. కాని ఆదాయం వచ్చినది వచ్చినట్లుగా ఖర్చవుతుంది. ఆరోగ్యం భంగమయ్యే ఆహారపదార్థాలు ఎక్కువగా తినకండి. సాహిత్య విదా గోష్టులు వుంటవి. వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు బాగానే వుంటవి. శుభ కార్యాలోచనలు సాగిస్తారు. సంఘంలో గౌరవ మరాదలు బాగానే వుంటవి. పరులతో అనవసర వాగ్వివాదాలకు దిగకండి. మంగాచినే పోతూ వుండండి. కోర్టు వ్యవహారాలకు దూరంగా వుంటూ వుండండి. రాజీమార్గమే మంచిది. కుటుంబ ఖర్చు బాగా తగ్గించండి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ సామాన్యం.

మిథునం

(మృగశిర 3 4పా ఆర్ద్ర పునర్వసు1 2 3పాద

ఈవారము గురు రవి శుక్రులుఅనుకూలురు. ఈవారము మీ ముఖ్య కార్యక్రమాలుతొందరగా పూర్తి చేసుకొనటానికి అనుకూల పరిస్థితి కనపడుతుంది. శ్రమ అనుకోక పూర్తిచేసుకొననటం చాలా మంచిది. వృత్తి వ్యాపారాలు వారం ప్రారంభమునుండి బాగానే నడుస్తు ఆర్థిక లాభాలు పొందగలరు. ఉద్యోగులకు ఆదాయాలు బాగానే వుంటవి. వ్యవహారాలు అనుకూలిస్తవి. సంఘంలో పలుకుబడి బాగానే వుంటుంది. మాట మంచి మన్ననలు బాగానే వుంటవి. అందని ఆశలు కల్పించుకొని అశాంతికి గురికాకండి. శుభ కార్యాలు చాలా శ్రమపడ్డ మీదట అనుకూలించ వచ్చు. దైవ పుణ్యకార్యాలు కూడా కలసివస్తాయి. కుటుంబంలో ఆరోగ్యాలుజాగ్రత్తగాచూసుకోవాలి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కర్కాటకం

(పునర్వసు4పా పుష్యమి ఆశ్లేష)

ఈవారము బుధ కుజ కేతువులు అనుకూలురు. ఈవారము ఎక్కువగా అధికమయిన ఖర్చులతో కూడిన కార్యక్రమాలుంటవి. కాని శ్రమ మాత్రం మిగులుతుంది. మధ్య మధ్య కుటుంబంలో ఆర్థిక ఇబ్బందులు కలతలు వ్యాపార వృత్తులలో వడిదుడుకు పరిస్థితులు అధిక వ్యయం ఆరోగ్య భంగాలు మొదలగునవి హెచ్చుగా వుండి కొంత మనశాంతి తకురావగా వుంటుంది. ఉద్యోగాల్లో అధిక శ్రమ అదనపు బాధ్యతలు ఎకురావగా వుండి చికాకుగా వుంటుంది. మాట్లాడితే పోట్లాటలు వచ్చే పరిస్థితి వుంది. జాగ్రత్తగా వ్యవహరించాలి. అప్పుడప్పుడు ఋణాలు కూడా చేయవలసి వస్తుంది. సహనంతో కాలక్షేపం చేయవలసి వస్తుంది. ఉద్యోగులు క్రమశిక్షణతో వ్యవహరించాలి. ప్రయాణాలు ఎక్కువగా లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

సింహం

(మఖ పుబ ఉత్తర 1 పా)

ఈవారము గురు శనులు అనుకూలురు. ఈ వారము కంతవరకు అన్ని కార్యక్రమాలతోనూ అనుకూల వాతావరణం వుంటుంది. వృత్తి వ్యాపార మూలకంగా ఆదాయం కూడా కలిసివస్తుంది. చేసేకృషిలోమంచి ఉత్సాహం ధైర్యం కూడా ఏర్పడుతుంది. అనుకున్న పనులు తో పోటీ బాగా ఏర్పడ్డా కొంత శ్రమ, ఖర్చులతోపూర్తి అవుతాయి. కుటుంబ సౌఖ్యం కొంచెం తక్కువగా వుంటుంది. శుభ కార్యాలు కలిసివచ్చే కాలం శత్రువర్గాన్ని వక కంట కనిపెడుతూ వుండండి. సంఘంలో గౌరవ మర్యాదలు బాగానేవుంటవి. కోర్టు వ్యవహారాలు వకదారికి వచ్చే సూచన లున్నాయి. ఉద్యోగాల ఆదాయాలు బాగానే వుంటవి. ఆరోగ్యాలు జాగ్రత్తగా కాపాడుకోవాలి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కన్య

(ఉత్తర2 3 4పా హస్త చిత్త1 2పా)

ఈవారము బుధ శుక్ర రాహువులు అనుకూలురు. ఈవారము మీ మనసులో నిలకడ చాలా తక్కువగానున్నా వృత్తి వ్యాపారాలు లాభించగల సూచనలున్నాయి. మంచి ధైర్యం వస్తుంది. ఉద్యోగులకు కూడా ఆదాయాలు బాగుంటవి. కాని ముఖ్యంగా క్రమశిక్షణతో వ్యవహరించాలి. కోపతాపాలు వెళ్ళ

రానీయకండి. ప్రమాదాలు తొలిగ్గవి. కుటుంబ ఖర్చు బాగా పెరిగినా సమయానికి ఏదోవిధంగా సర్దుబాటు చేసుకొన గలుగుతారు. ఆరోగ్యాల విషయంలో శ్రద్ధ బాగా కావటం ముఖ్యం. మధ్య మధ్య శ్రమతో కూడిన ప్రయాణాలు హెచ్చుగా వుంటవి. జాయింటు వ్యాపారస్తులు భాగస్వాములతో కలసి మెలసి పోతూ వుండాలి. గౌరవ హాని కలిగే పనులకు పోకండి. స్పెక్యులేషన్ సామాన్యం.

తుల

(చిత్త3 4పా స్వాతి విశా1 2 3పా)

ఈవారము గురు రవి శుక్రులు అనుకూలురు. ఈవారము మీ మంచి మాటలు లాభాల మాటలు కావచ్చు. వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో పలుకుబడి మోదాలు పెరుగుతవి. కోర్టు సంబంధించిన వ్యవహారాలు ఒకదారికి వచ్చే సూచన లున్నాయి. మంచి ధైర్య స్థైర్యాలు ఏర్పడతాయి. సంఘంలో పేరు ప్రతిష్ఠలు బాగా పెరుగుతవి. ఇంట శుభ కార్య ప్రస్తావన లుంటాయి. మాట మంచి గౌరవ మర్యాదలు బాగానేవుంటవి. అనుకున్న పనులు నిదానంతో పూర్తి చేయగలుగుతారు. గతంలో పడ్డ శ్రమ ఉమాదాలు కొంతవరకు తగ్గుతవి. శత్రువులు మిత్రు లవుతారు. ఋణాల వత్తిడులు క్రమేపిగాని తగ్గవు. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

వృశ్చికం

(విశాఖ 4 పా అనూరాధ జ్యేష్ఠ)

ఈవారము బుధ శుక్రులు అనుకూలురు. ఈవారము మీ వృత్తి వ్యాపారాల్లో కలహాలు గాని నీచులతో వాగ్వివాదాలు గాని చేయకండి. బాధపడవలసి వస్తుంది. మనశాంతి లేకుండా రాత్రిం బగళ్లు అతి ఆవేశంతో ఆలోచనలు మాత్రం చేయకండి. ఇంట ఆర్థిక వత్తిడి ఇబ్బందులు వున్నా ఏదోవిధంగా సర్దుకుపో గలుగుతారు. సహనంతో మీరు కృషి చేసుకుంటూ పోతే కొంతవరకు ఫలిస్తుంది. కుటుంబంలోనివారి ఆరోగ్యాలు జాగ్రత్తగా చూసుకోవాలి. ఆదాయం మించిన ఖర్చు బాగా వుంటుంది. అనుకున్న పనులు ప్రస్తుతానికి తీరవు. కొంతకాలం పడుతుంది. పోర్చుకల్గి వ్యవహరించాలి. ఉద్యోగులు అధికార వర్గంతో సహకరించుకుంటూ పోవాలి. లేకపోతే ప్రవాదాలు వస్తవి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

ధనుస్సు

(మూల పూర్వాషాఢ ఉత్తరాషాఢ 1పా)

ఈవారము శుక్ర కుజ కేతువులు అనుకూలురు. ఈవారము మీరు చేయు వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో శ్రమ అధికంగా వున్నా కొంతవరకు లాభిస్తుంది. కుటుంబ ఖర్చు బాగా పెరిగినా బాధలేదు. రాజకీయ కార్యక్రమాల జోలికి పోకండి. ప్రేక్షకునివలె చూస్తూ వూరుకోనండి. పరులతో కొంచెం జాగ్రత్తగా మాట్లాడుతూ వుండండి. శత్రువులు కొనితెచ్చుకోకండి. ఉద్యోగులు అధికార వర్గంతో మంచిగా వుంటూ పోవాలి. ఆత్మవిశ్వాసంతో ధైర్యంగా మీ కృషి మీరు చేసుకుంటూ వెళ్లండి. కుటుంబంలోనివారి ఆరోగ్యాలు అంతగా తృప్తి నివ్వవు. సంఘంలో గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. ప్రయాణాలు కొంతవరకు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభించదు.

మకరం

(ఉత్తరాషాఢ 234పా. శ్రవణంధనిష్ఠ12పా)

ఈవారము గురు శుక్ర రవి శనులు అనుకూలురు. ఈవారము మీ పలుకుబడిని బాగా వుపయోగించి మీ పనులన్ని తేలికగా కొనసాగించుకొనగలరు. వృత్తి వుద్యోగ వ్యాపారాల్లోనూ సంఘంలోనూ గౌరవమర్యాదలతో పాటు ఆదాయాలు కూడా బాగా వృద్ధిచెందుతవి. ఆర్థిక లోప ముండదు. మీ లౌకిక పరిజ్ఞానం వలన వ్యవహార విజయం లభిస్తుంది. గతంలో చేసిన ఋణాలు తీరుమానాలు చేస్తారు. కాని ఆరోగ్యాలు జాగ్రత్తగా చూసుకొంటూ పోవాలి. రాజకీయ రంగాల్లో వుండువారికి అధికార అనధికార పదవులతో పాటు గౌరవాలు పేరు ప్రతిష్ఠలు బాగా వస్తవి. ఇప్పటినుండి మీ మాట సంఘంలో బాగా చలామణి అవుతుంది. ఉద్యోగులకు ఇంక్రిమెంట్లు గాని, ప్రమోషన్లు గాని వస్తవి. నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు బాగా వున్నవి. ప్రయాణాలు లాభిస్తవి. స్పెక్యులేషన్ లాభిస్తుంది.

కుంభం

(ధనిష్ఠ34పా శతభిషంపూ.భా. 1 2 3పా)

ఈవారము శుక్రుడు మాత్రం అనుకూలం. ఈవారం గ్రహస్థితిఎక్కువ అనుకూలించదు. స్థిర చరాస్తుల వ్యయం గాని లేక ఇతరత్రా మార్పుల ఆలోచనలు గాని వుంటవి. గ్రహ సంబంధించిన చికాకులు ఎక్కువగా వుంటవి. వృత్తి ఉద్యోగ వ్యాపారాల్లో ఆర్థిక మాంద్యం బాగా అలముకుంటుంది. వ్యాపారాల్లో నష్ట కష్టాలు వచ్చే సూచనలున్నాయి. ఖర్చును తట్టుకొనటం కష్టమనిపిస్తుంది. అనుకున్న పనులు జరగటం చాలా కష్టం. శ్రమ, త్రిప్పట అకాల భోజనం, నిద్రాసౌఖ్యం లేకుండుట అనారోగ్యాలు మొదలగునవి వుంటవి. చేసే ప్రయత్నాలలో ఆటంకాలు ఎక్కువగా వుంటవి. సంఘంలో గౌరవ మర్యాదలు కుంటుపడకుండా వ్యవహరించుకుంటూ పోవాలి. ఉద్యోగులు క్రమశిక్షణలో వ్యవహరించాలి. ప్రయాణాలు లాభించవు. స్పెక్యులేషన్ లాభించదు.

మీనం

(పూ. భా. 4 పా ఉ. భా. రేవతి)

ఈవారము శుక్ర కుజ కేతువులు అనుకూలురు. ఈవారం గత వారముకన్న కొంతవరకు మెరుగ్గా వుంటుంది. చేయు వృత్తి వ్యాపార ఉద్యోగాల్లో ఆదాయాలు బాగున్నా ఖర్చు శ్రమ బాగా వడవలసి వస్తుంది. సుఖం బాగా లోపిస్తుంది. గృహ సంబంధించిన సమస్యలు ఎక్కువగా పీడిస్తూ వుంటాయి. రావలసిన బాకీలు కొద్ది కొద్దిగా వసూలవుతాయి. సంఘంలో గౌరవ మర్యాదలు బాగానే వుంటవి. ఉద్యోగులు అధికార వర్గంతో మంచిగా వుంటూ పోవాలి. కోప తాపాలు విసర్జించండి. ఓర్పుతో వ్యవహరించాలి. అనుకున్న పనులు నెమ్మది నెమ్మదిగా జరుగుతాయి. ప్రయాణాలు కొంతవరకు లాభించగలవు. స్పెక్యులేషన్ సామాన్యం.

—శ్రీ యల్లంరాజు
గోపాలకృష్ణమూర్తి

నేటి రైతాంగం

పాడి పరిశ్రమ పశుగ్రాసం

పాల ఉత్పత్తిని ఎక్కువ చేయుటకై మనదేశములో భారీయెత్తున ఒక కార్యక్రమము తలపెట్టబడింది. దీనికై జర్సీ, బ్రౌన్‌స్విస్, రెడ్‌డేన్ అనే విదేశీ రకములు దిగుమతి చెయబడుతున్నాయి. వీటిద్వారా ఉత్పత్తి అయ్యే సంకర రకములు ఎక్కువగా పాలనిచ్చుటచే వాటికి మేతగా ఎక్కువ పోషక పదార్థములను సరఫరా చేయవలసివుంది. వాని, మనదేశములో తగినంతగా పశువుల మేతలు ఉత్పత్తి చెయబడుటలేదు. వాస్తవముగా కావలసిన పచ్చి మేతలో మూడవవంతు, పుష్టికరమైన మేతలలో 7 వ వంతు మాత్రమే మనదేశములో తయారు చెయ గల్గుతున్నాము. అందుచేతనే పశువులకు తగినంత పుష్టికరమైన ఆహారము లభింపక అవి నీరసించిపోతున్నాయి. అందుచేతనే పాడిపశువులు తగినంతగా పాల ఉత్పత్తికై తోడ్పడలేకపోతున్నాయి.

పశువులకు పుష్టికరమైన మేతను సరఫరా చేయవలసిన అవసరమును గుర్తించి 1962 లో ఝాన్సీలో ఇండియన్ గ్రాస్‌లాండ్స్ అండ్ ఫాడర్ రీసెర్చ్ సంస్థ స్థాపించబడింది. సహజమైన పచ్చిక బీళ్లను అభివృద్ధి చెయుట, ఎక్కువగా పండే పుష్టికరమైన పశుగ్రాసపు రకములను పండించుటకై తగిన పరిశోధనలు కొనసాగించుట ఈ సంస్థ ప్రధాన లక్ష్యము.

ఈ సంస్థలో సుమారు 8 వేల విదేశీ, స్వదేశీ రకముల చిక్కుడుజాతి పశుగ్రాసపు పంటలు, పచ్చగడ్డి రకములు పరీక్షింపబడినాయి. వీటిలో మేలిరకపు పశుగ్రాసము లైన జొన్న, బొబ్బర, ఓట్, లూసర్న్, బెర్సీమ్, గోరుచిక్కుడు రకములు, కొన్ని ముఖ్యమైన దేశీ గడ్డిరకములు ఎన్నుకోబడినాయి. ఈ సంస్థలో ఏడాది పొడవునా పశువులకు పచ్చగడ్డిని సరఫరాచేసే పద్ధతులు, కొన్ని ముఖ్యమైన గడ్డికోత పరికరములు రూపొందించబడినాయి. ఈ పరికరముల ద్వారా అనేకమంది చేసే పనిని మలభముగాను, శీఘ్రముగాను పూర్తిచేయవచ్చును. అంతేకాక, ఎక్కువ పశుగ్రాసపు పంటనిచ్చే విత్తనములను కూడా అభివృద్ధి చేసే కార్యక్రమము ప్రాంతీయ కేంద్రములైన హిస్సార్, కల్యాణిలలో ప్రారంభించబడింది.

హిల్లవ పంచవర్ష ప్రణాళికా కాలములో విదిర వ్యవసాయ — శీతోష్ణ పరిస్థితులకల ప్రాంతములలో పశుగ్రాసపు పంటల ఉత్పత్తికై ప్రాంతీయ కేంద్రములలో పని ప్రారంభించబడింది. ఆయా ప్రాంతములకు రైతులకు ఆధునిక పద్ధతులలో అత్యధికమైన పశుగ్రాసపు పంటలను పండించే మెలకువలను, పద్ధతులను తెలియచేయుటకు ఈ కార్యక్రమము యొక్క ప్రధాన లక్ష్యము దీనికై ఆధునిక పరికరములను, సాంకేతిక పరిజ్ఞానమును అందజేయుటకు విస్తరణ సమితి అభివృద్ధి, కార్యక్రమ విభాగమువారు అంగీకరించారు. 1974 ఏప్రిల్ నెలనుండి ఈ పథకము క్రింద పని ప్రారంభించడం జరుగుతుంది. ఆయా రాష్ట్ర ప్రభుత్వముల సహకారముతో ఈ ప్రాంతీయ కేంద్రములు పనిచేస్తాయి.

ప్రస్తుతము రూపొందించబడుతున్న ఐదవ ప్రణాళికలో పాడిపరిశ్రమ అభివృద్ధికై పచ్చిక బీళ్లు, పశుగ్రాసము, అను శీర్షికను తగినంత ప్రాముఖ్యం కేటాయించబడుతుంది.

ప్రస్తుతము ఆహారధాన్యముల నిచ్చే పంటలకు ఎక్కువ ప్రాధాన్యత వుండుటచే పశుగ్రాసము నిచ్చే పంటలకు భూమి తక్కువగా కేటాయించడం జరుగుతోంది. అందుచేతనే పశువులకు తక్కువగా ప్రొటీనులు, కాల్షియం, ఫాస్ఫరము లభించే ఎండు గడ్డి రకములపై ఆధారపడవలసి వస్తోంది. ప్రస్తుతము పంటలు పండించే నేలలో 4.4 శాతము నేలలో మాత్రమే పుష్టికరమైన పశుగ్రాసము పండించబడుతోంది. అందుచేతనే 15 శాతము మంచి ప్రొటీనుల నిచ్చే ఎక్కువ పండే గడ్డిరకములను పెంచుటకై పరిశోధనలు ముమ్మరముగా కొనసాగుతున్నాయి. అంతేకాక, వర్షాభావమునకు తట్టుకొని, సహజముగా పెరిగే గడ్డిరకముల అభివృద్ధికి కూడా తగిన ప్రయత్నములు జరుగుతున్నాయి. వర్షాభావమునకు లోనయ్యే ప్రాంతాలలో కూడ దాగాపెంపకము పశువు జాతుల అభివృద్ధి చేయగలుగుట మన పాడిపరిశ్రమ అభివృద్ధికి ఎంతో ప్రోత్సాహకరముగావుంటదని చెప్పాలి.

ఐ.సి.ఏ.ఆర్.

సూరజ్‌మల్స్
నాణ్యమైన వజ్రాలు
గ్యారంటీయైన
22 క్యారట్
బంగారు నగలు
313, నేతాజీ రోడ్,
మద్రాసు-1.

దీర్ఘ రోగములకు ఉత్తమ సిద్ధ వైద్యము

హస్త ప్రయోగం, నరముల బలహీనతచే శుక్ల నష్టమునపుంసకత్వము, ఉబ్బసము, కుష్ఠు, బొల్లి చర్మవ్యాధులకు, కడుపునొప్పి, వెవుడు పోన్నుద్వారా కూడా చికిత్స చేయబడును.
శ్రీ బాలాజీ వైద్యశాల డా॥ దేవర (ట్రావెలర్స్) బంగళారోడ్, ఫోన్:551 తెనాలి.
బ్రాంచి: 9డి, ఇబ్రాహీ స్ట్రీట్, మద్రాస్.17.

దేవ పిల్స్
REGD.
వాడండి ముఖ్యంగా అలసటమైన.
క్రమముగాకాక పోయిన, బుద్ధితోకూడిన.
లేక ఆగిపోయినబహిష్టుకు
పనిలేమి ఆరోగ్యము ఎల్లప్పుడూ కలుగును
SEALED PACKING 28 & 14 TABLETS
AVAILABLE AT ALL CHEMISTS
MFRS: SEENU & CO., MADRAS-21

చితము! ఉచితము!
తెలపచ్చలు
ఎప్పటికీ మచ్చలను, ఎరుపురంగుమ మా ప్రఖ్యాత "SOMRAJI" మందు. అందరు రోగులకి మాన్చును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. వివరాలకి ఒక సీసా ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.
PREM TRADING CO. (S.N.),
P.O. Katri Sarai (GAYA)

శ్రీ మోహన్ లఘు పాకెట్ జెన్ను పేపర్సు
7 వ, 10 వ తరగతి అన్ని సబ్జెక్టులకు గలవు
శ్రీ మోహన్ మినీ పాకెట్ గైడ్సు.
10 వ తరగతి, ఇంటర్మీడియట్‌కు గలవు
శ్రీ మోహన్ లఘు పాఠాలు
3, 4, 5, 6, 7, 8, 9, 10 వ, ఇంటర్మీడియట్‌కు గలవు.
శ్రీ మోహన్ వ్యాకరణ మందారము వెల: రు 2-00
శ్రీ మోహన్ పాకెట్ నిఘంటువు [ఇం—తె] వెల రు. 3-00
ఫోన్సు. షాప్. 61403: ఇల్లు 61204.
శ్రీ మోహన్ బుక్ డిపో, విజయవాడ - 1
SUVARNA

రిజిస్టర్డు 1911 లో
ప్రవేశపెట్టబడినది.

ట్రేడ్ మార్కు:
రిజిస్టర్ నం. 35690
పేరు: "KINGBIRD".
మా అభిమానులకు, క్రయంటులకు,
డీలర్లకు, డిస్ట్రిబ్యూటర్లకు ఎల్లరకు
మా హృదయపూర్వక
ఉగాది శుభాకాంక్షలు
60 సంవత్సరముల పైబడి అక్కడి ప్రజలు సేవించి ఆనందించుచున్నవి సుప్రసిద్ధమైన మా
కరీం బీడీలు
మరియు
కరీం జూనియర్ బీడీలు
తయారు చేయువారు: ఎ. సత్తార్ ఖాన్
ప్రొప్రయిటర్,
కరీం బీడీ ఫ్యాక్టరీ,
55-సి, బేసిన్ బ్రిడ్జి రోడ్డు, మద్రాసు-600021.
అనుకరణలను చూచి మోసపోకండి.

కిర్లోస్కర్
మోటారులు
పరిశ్రమలోను, వ్యవసాయ
పనులలోను ఉపయోగించడానికి
అన్ని విధాలా తగినవి


ఇండియాలో ఎలక్ట్రిక్ మోటారుల ఉత్పత్తి చేసేవారిలో కిర్లోస్కర్ వారు పాతవారు మాత్రమేగాక అతి అనుభవం కలిగివున్నవారు.
ఇండియాలో అతి విస్తృతమైనదేగాక అతి సమర్థవంతమైనది. సర్వీసు చేయడానికి విశేషంగా వనరులు కలిగివున్న సంస్థ కిర్లోస్కర్‌కు ప్రాధాన్యం వహిస్తున్నది.
కిర్లోస్కర్ ఇతరత్రా ఎక్కువగా నమ్మకం పొందివున్న పేరు—వాటికి 65 మంది కొత్త ఎలక్ట్రిక్ మోటారులనే అడుగుతారు.
OBM: 2710 TG
కిర్లోస్కర్ ఎలక్ట్రిక్ కంపెనీ లిమిటెడ్
పోస్టుబాక్సు నెం. 317, బెంగుళూరు-560 055
సోల్ డిస్ట్రిబ్యూటర్లు: పార్ & కంపెనీ లిమిటెడ్
పోస్టుబాక్సు నెం. 12, మద్రాసు-600 001 • పోస్టుబాక్సు నెం. 200, కలకత్తా-700 001.
పోస్టుబాక్సు నెం. 506, బొంబాయి-400 001 • పోస్టుబాక్సు నెం. 172, న్యూఢిల్లీ-110 001.



సిల్వర్ ప్రిన్స్-క్షౌరం చేసుకొన్నప్రతిసారి ఆనందానుభూతినిచ్చేందుకు
SILVER PRINCE
సిల్వర్ ప్రిన్స్ స్టెయిన్‌లెస్ స్టీల్ బ్లేడ్‌తో శుభ్రమైన నున్నని క్షౌరం పొందగలరు. ప్రతి సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్ పరిశోధించిన తరువాత స్టెయిన్‌లెస్ స్టీల్‌తో తయారుచేయబడుతుంది. ఈ కారణంవల్ల క్షౌరం చేసుకొనేటప్పుడు మీకు అపూర్వమైన ఆనందానుభూతి కలుగుతుంది. సిల్వర్ ప్రిన్స్ బ్లేడ్‌తో క్షౌరం గొప్పదానుభూతిని

28-3-74 రాత్రి 9-30 గం.లకు స్త్రీ గౌరవం [illegible] కార్యక్రమం ఉంది.
[illegible]

మీ కేశ సంపదకు

జుట్టు అద్భుతంగా ఉండేటట్టు చేసేది రీటా దానిలో అటువంటి శక్తి, సువాసనా ఉన్నాయి శిరోజాలు సహజంగా, చక్కగా పెరగడానికి, చల్లదనానికీ, దానికదేసాటి.

రీటా వాడి మీ కురుల సౌభాగ్యాన్ని వృద్ధి చేసుకోండి. మీ శిరోజాలు ఏపుగా, ఒత్తుగా పెరిగి నిగనిగలాడుతూ మెత్తగా ఉంటాయి.

★ స్త్రీలూ పురుషులూ వాడవచ్చును

రీటా

నేడే ఒక సీసా కొనండి ప్రతిచోటా దొరుకును

రీటో కంపెన్నీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు



ఇండియా టొబాకో కంపెనీ లిమిటెడ్ వారి శ్రేష్ఠమైన తయారి

WP 7643-IR

అత్యధిక వెల రూ. 1-10 పైలకు 10. స్థానిక పన్నులను అనుసరించి

ఉగాది అభినందనలు!

పి. వి. రాజన్ అండ్ కో

(శ్రేష్ఠమైన మద్రాసు నశ్యం అండ్ ఆర్. యస్. సుగంధ నుక్కుపొడి తయారు చేయువారు!

అరక్కోణం (N.A. Dt.) & మద్రాసు-1

వసతైన వసతి గృహము

అస్టోరియా హోటల్

అందుబాటులో అత్యున్నతమయిన ఆధునిక సౌకర్యములతో, అందమయిన రూములు, స్నాన వసతితో, టెలిఫోను, బారు, బ్యాండు మరియు కాబరాటు డాన్సులతో, స్నేహపూర్వక గమనింపు నిచ్చునది.

సింగిల్—Rs. 56—69

డబుల్—Rs. 82—95

తంతి: CASABLANCA టెలి. 299171



రాగ జలధి

పతకీన మహీజ పల్లవోత్సతిగా
జిగురింప నాశలే జీవితమున
ఫుల్ల పుష్ప మనోజ్ఞ పూర్ణ రూపమ్ముగా
విశ్వాస మాత్మలో విరియ నటుల

మన చూత శాఖన కలకంఠ గీతిమై
మధురానుభూతియే మదిని మెదల
వింబాగ్ర శేలాది నిరత కిరోత్తులై
మైత్రీ నినాదాలు ధాత్రి దనర

సుప్రతిష్ఠ నొంది సుస్థిరమ్ముగ సదా
దేశ భద్రత కదు దీటు కొనగ
వకల సుఖకరమగు సానంద పర్వమై
రాగదే ఉగాది! రాగ జంది!!

— 'శంఖనాద్'

ప్రభుత్వోద్యోగులకు

భారతం యిచ్చే సలహాలు

ఉష శ్రీ
(ఆకాశవాణి)

(అజ్ఞాతవాసానికి ముందు పాండవులకు సభామర్యాదలను, ప్రభుసమక్షంలో అవలంబించవలసిన మర్యాదలను వివరిస్తున్నాడు ధౌమ్యులవారు).

ధర్మనందనా

ప్రభువును దర్శించాలని ఉన్నప్పుడు ముందుగా ద్వారపాలుని ద్వారా కబురుచేసి కాని వెళ్లకూడదు. ఏసమయంలోనూ అధికారిమీద పరమవిశ్వాసం ఉంచి చరించకూడదు. ఆ సభాస్థలంలో ప్రతిష్ఠగల పురుషులు ఆసీనులయ్యే ఆసనాలమీద మనం కూర్చోవడానికి ప్రయత్నించకూడదు. మనం కూర్చున్న స్థలంనుంచి ఎవరూ మనలను లేపకుండా ఉండేస్థానమే చూచుకోవాలి. అధికారి గౌరవం లభించింది కదా అనేగర్వంతో ప్రభువు అధిరోహించే వాహనాలు ఎక్కటం కానీ, ఆయన కూర్చునే ఆసనాలు స్వీకరించటంకానీ ఎంతమాత్రం తగదు.

మనం ఎక్కడ కూర్చుంటే అధికారులు శంకించరో అక్కడే కూర్చుంటూ ఉండాలి. యజమాని ఆజ్ఞకోసం నిరీక్షిస్తూ కూర్చోక కొన్ని కొన్ని పనులు వ్యసనమే నిర్వర్తిస్తూ అవసరాను సారంసాహస పరాక్రమాలు ప్రదర్శిస్తూ ఆయన అభిమానానికి పాత్రులవుతూ ఉండాలి. అబద్ధమాడే అసూయకు కూడా ప్రభువునుండి తిరస్కారమే లభిస్తుంది కనక అసత్యభాషణమే సాగించరాదు.

ప్రాజ్ఞుడైనవాడు ఎప్పుడూ రాణివాసం వారితో ఏవిధమైన పరిచయాన్ని పెంచుకోకూడదు. వారితో మైత్రి అనేది ఎంతమాత్రమూ కూడదు. రాణివాసంలోని వారి జనంతోనే కాదు ఆ అంతఃపురంతో సంబంధం కలవారితోనూ అతిగా చరించకూడదు. యజమానితో శత్రుత్వం ఉన్నవారితోకానీ, ఆయనమీద విద్వేషాభిప్రాయం ఉన్నవారితోకానీ ఏవిధమైన సఖ్యమూ పనికిరాదు.

ఇకపోతే—

ఏపాటి చిన్నపని అయినా యజమానికి నివేదించకుండా చెయ్యకూడదు. ఆయన ఏస్థితిలో ఏదశలో ఉన్నా ఆయన అడగనిదే ఏమీ చెప్పకూడదు. ఆయన చూడకపోతే మనంచూచినా చూడనట్లే ఉండాలి.

యుద్ధసమయంలో ఆయన నిన్ను అవమానించినా అది మనసులో ఉంచుకోకుండా నిష్కపటంగానే ఆయనను గౌరవించాలి.

మనకు యజమాని ఏపని నియోగిస్తే అదే చెయ్యాలి. ఆయన ఏ ప్రశ్న అడిగితే దానికే జవాబు చెప్పాలి. గర్వం, కోపం అనేవి మనకు పనికిరావు. రాజసభలో ఉండదలచినవాడు ఏమాత్రమూ ప్రమత్తుడుగా చరించకూడదు.

కార్యారంభ సమయంలోనూ, చివరిలోనూ, మంగళకర శబ్దాలేవినాలి. హితవు పలకాలే కాని ప్రియవాక్యాలతో గడపకూడదు. ఏదిమాట్లాడినా అది అధికారికి సర్వవిధాలా అనుకూలించేదిగానే ఉండాలి. ఆయనకు ప్రియంగా వుంటుందని అహితవు చెప్పకూడదు. అటువంటి విషయం వచ్చినప్పుడు మనం సహించడం చాలా తెలివైన పని.

ధీ చాతుర్యంకలవాడు అతిజాగ్రత్తతో రాజసేవ చేస్తాడు. ఏ వ్యక్తి యజమానికి అనిష్టం కలిగించకుండా ప్రవర్తిస్తాడో ఏవ్యక్తి ఆయన శత్రువులతో భాషించకుండా ఉంటాడో, అధికారి ఆజ్ఞానుసారమే ప్రవర్తిస్తాడో వారే యజమానికి పార్శ్వంలో ఉంటూంటాడు. శస్త్రధారియైన అంగరక్షకుడు వెనుక భాగంలో వుంటాడు.

ఎంతటి శూరుడైనా, మహావీరుడైనా, పండితుడైనా రాజసింహాసనాన్ని అధిరోహించే ఆసనం అధిష్ఠించకూడదు. రహస్యవిషయాలు సభామధ్యంలో పలకకూడదు. అవి ఒక్కొక్కప్పుడు యజమానికే అవమానకరా లవుతాయి. యజమాని అప్రియం పలికినా అది మరోచోట చెప్పకూడదు. ప్రపంచంలోని కొందరు పూజ్యులైనవయస్కులైన పెద్దలను అవమానించడానికి ప్రయత్నిస్తూ ఉంటారు. అటువంటివాటికి అవకాశం ఇవ్వకూడదు.

సభామధ్యంలో మన ఘనతను ప్రశంసించుకుంటూ అహంకారంతో భాషించకూడదు. యజమాని మనస్సును సదా అలరిస్తూనే భాషించాలి. అనితరంగా రాజభోగాలు అనుభవించడానికి ప్రయత్నించాలి. యజమాని వల్ల ఐశ్వర్యాలు పొందినవాడు సదా ఆయన హితవునే కోరుతుండాలి. ఆయన అనుగ్రహిస్తే లక్ష్మైశ్వర్యాలూ లభిస్తాయి. ఆగ్రహిస్తే దుఃఖపరంపరలే ప్రాప్తిస్తాయి.

అధికారి ఎదుట చేతులూ కాళ్ళూ కదపకుండా పెదవులు విప్పకుండా భుజాలనూ నోరాళ్ళనూ స్థిరంగా ఉంచుకుని నిలబడాలి. ఆయన ఎదురుగా ఉమ్మటం, ఆవులించడం వంటి పనులు చెయ్యకూడదు. పళ్ళు కనపడేలా నవ్వకూడదు. పొగడ్తలు నడుస్తున్నప్పుడు పెకిలివవ్వులు నవ్వకూడదు. అలా అని మౌనంగా ఉండకూడదు. మందహాసంతో ఆ సందర్భాన్ని గడపాలి. అనుగ్రహానికి పొంగిపోతూ ఆగ్రహానికి లొంగిపోతూ ప్రవర్తించేవారు ప్రభుసేవకు పనికిరారు. అధికారినీ, వారి పుత్రులనూ అభినందనలతో మెప్పించేవాడు వారికి అభిమానపాత్రుడవుతాడు.

ఒకప్పుడు మంచిపదవిలో ఉండి అనానంగా పదచ్యుతుడు అయినప్పటికీ అధికారిని నిందించనివాడే తిరిగి ఉన్నతస్థితి పొందగలుగుతాడు.

ప్రత్యక్షంలోనూ పరోక్షంలోనూ యజమానిని అభినందించేవాడు కార్యకుశలు డనిపించుకుంటాడు.

అధికారిని తన అధీనంలో ఉంచుకోవాలని అడిగిన ప్రశ్నకు సమాధానం చెప్పకుండా శాఖాచంక్రమణం చేస్తూ విషయాలను దాటవేస్తూ పోయేవాడు ఎంతోకాలం పదవిలో ఉండడు. వాడికి జీవితంకూడా చాలా కష్టంగా సాగుతుంది. స్వలాభార్థం శత్రువులతో విగ్రహంకాని సంధికాని చెయ్యకూడదు. ఉత్సాహంతో, శూరత్వంతో, సత్యవాక్యంతో, శాంతస్వభావంతో జితేంద్రియుడై యజమాని వెనుక నీడలా చరించేవాడు రాజభవనంలో ఉండటానికి అర్హుడవుతాడు.

సేవకులకు ఆజ్ఞలు ఇచ్చేటప్పుడు తన పని తానే అడిగేవాడు, యజమాని స్వీయ రక్షణార్థంకాని అంతఃపుర రక్షణార్థంకాని, శత్రువులను హోడించుటకు కాని నియోగించినప్పుడు ఎవరు నిర్భయంగా నిలబడతాడో వాడు రాజసౌధంలో ఉండటానికి అర్హుడు.

దేశాంతరాలు వెళ్ళవలసి వచ్చినప్పుడు మిత్ర పుత్ర పత్నీ వియోగాలను సహించగలవాడుకూడా రాజసేవకు అర్హుడే.

అతిగా నవ్వనివాడూ అన్యులతో దీర్ఘ ప్రసంగాలు రహస్యంగా సాగించనివాడూ లంచగొండికానివాడూ యజమాని బహూకరించిన వస్తువులను ధరించేవాడూ ఆయనకు ప్రియులౌతారు.

అని ముగించాడు ధౌమ్యులవారు.

(భావవన 'భారతం' నుండి)

అదే ఉగాది

సీ. పిడికె డన్నముంలేని పేదల కడుపుల
నిండ గంజి యొకింత నింపువాడు
గొచి పాతయులేని కోట్లాది ప్రజలకు
కట్ట బట్టల నీయ గల్గునాకు
తలదాచుకొన నెట్టి తావులేని జనాళి
నిలువగ నీడైన నిచ్చునాకు
తుది భారతీయుకన్ తుడిచి కన్నీటిని
చెరపి చిన్నగవుల బరచునాకు

తే. గీ. పట్టణాలను పల్లెల ప్రజలు సతము
శాంతియుత జీవనమ్మునుసలుపునాడు
విజముగ 'ఉగాది' యైనాడె వేడు
—సదియె
నూత్న యుగమున కాదిగా నౌనరు
కదా!

సీ. చిరునవ్వు చిందించి చిత్తవృత్తిని దాచి
సయువంచన సదాన నడచువారి
చెప్పున దొక్కటి చేయున దొక్కటి
ప్రకటముగ జగతిని వంచు వారి
పరధనమ్ములకు వెంపరలాడి ధనదులై
పెత్తనమ్ములు చేయు పెద్దవారి
అధికార మిచ్చిన యండచే సంధులై
కన్ను మిన్ను గానకున్నవారి

తే. గీ. ఎదుట శ్రీరంగ నీతుల నెన్నిచెప్పి
ఉదకు దొమ్మరి గుడిసెల దూరు వారి
డొక్క చించును కవిపెట్టి యుక్కడంచ
గలుగు దిన మొండె నిజముగ నిల 'ఉగాది'

సీ. ఆలోచనల విరాహోశము జయించి
సరుల దాసవులుగా జరగనీక
నీతిని ధర నవనీతి జయించి నైతిక బల సమున్నతి నీక
సత్యమ్ము జంపి యసత్యమ్మునుసుపట్ట
ముసుగుమ్ము లుంతసుమ్ము సాగనీక
మంచిని ఉగతిలో మహాయుమ్ము నేయుచు
చెడునుసెంచు ప్రవృత్తి గడన నీక

తే. గీ. నాగరికత పేర ధర నవనాగరికత
తాండవంపు సరికట్టి తద్యుగమగు
ధరను రక్షింపగల యట్టి ప్రొద్దు పొడుపు
పుట్టినదినె జగాన నప్పుడె 'ఉగాది'

—శ్రీ మధిర భానుమూర్తి



పచ్చి పాలనుండి వెన్న తీయుటకు మిషన్స్ మావద్ద లభించును. 1 గంటకు 120 లీటర్ల నుండి తీయవచ్చును. ఆంధ్రప్రదేశ్‌లో 100 మిషన్స్ వరకు సప్లయి చేసినాము. కావలసినవారు ఈ క్రింది అడ్రసుకు సంప్రదించవలెను.

మెసర్స్ సునీల్
ఇంజనీరింగ్ కంపెనీ,
(తారాపేట గూడ్సుషెడ్డు ఎదురుగా,
విజయవాడ-1.

మైక్రోఫైన్ అనాసిన్

త్వరగా కరుగుతుంది, త్వరగా ఇముడుతుంది
కనుకనే మామూలు బిళ్ళల కన్నా
రెట్టింపు త్వరగా పనిచేసి నొప్పిని తొలగిస్తుంది.



మైక్రోఫైన్ అనాసిన్: తలనొప్పి, ఒళ్ళునొప్పి, జలుబు, జ్వరం, గొంతునొప్పి వంటి నొప్పులకు వాడండి.
మోతాదు: పెద్దవారికి: రెండు బిళ్ళలు, అవసరమైతే మళ్ళీ వేసుకోండి. పిల్లలకు: ఒక బిళ్ళ లేక మీ డాక్టరు సలహా ప్రకారం వేసుకోవాలి.

నొప్పిని అతి శీఘ్రంగా
తొలగించడానికి అనాసిన్
మాత్రమే మైక్రోఫైన్ చేయబడినది

A.G.531

ఇన్‌ఫాంటోన్

చంటిపిల్లల
గ్రైప్ వాటర్‌కు
నమ్మదగ్గ పేరు
వారికి జీర్ణశక్తి నిచ్చి
ఉల్లాసంగా ఉంచుతుంది.
కెమిస్టు స్టోర్సు అన్నిట
లభించును.

ఉత్పత్తిదారులు:
హైదరాబాద్ కెమికల్ అండ్
ఫార్మస్యూటికల్ వర్క్సు లిమిటెడ్
అజామాబాద్-ఇండస్ట్రియల్ ఏరియా, హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రత్తి పండించు రైతులకు
మంచి అవకాశము
మీ ప్రత్తిపంటను తెగుళ్ళనుండి కాపాడుకొనుటకు సస్యరక్షణపరికరములు



ఆస్పీబోలో మిస్ట్ బ్లోయరు కమ్ డస్టర్సు　　ఓరియంట్ హాండ్ రోటరీ డస్టర్సు
మరియు అన్నిరకముల సస్యరక్షణ మందులు
(పొడి—ద్రవముల రూపములో)

ఈ తరుణంలో మీరు వీటిని నిల్వచేసికొనుట మంచిది. సీజను ప్రారంభమైన తర్వాత యివి దొరుకుట కష్టతరమని రైతు సోదరులందరికి అనుభవైక వేద్యమే గదా? గనుక త్వరపడి సంప్రతించండి.

శ్రీ రామా కార్పొరేషన్

పి. బి. నెం. 303, ఫోన్ 74428—29, ఏలూరురోడ్డు, విజయవాడ—2.
స్టార్ నెం. 11 లాల్‌బహదూర్ స్టేడియం, హైదరాబాద్. ఫోన్ 38180.
40/30, పార్కు రోడ్డు, కర్నూలు, ఫోన్: 765.

మా కాతాదారులకు శ్రేయోభిలాషులకు మా
హృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు



మీ కుటుంబం ఉండవలసినంత ఆరోగ్యంగా ఉంటోందా?

మీ పిల్లలు చదువులకు ఆటలకు తగినంత శక్తి కలిగిఉన్నారా?

మీ భర్త ఆఫీసు పని తరువాత కుటుంబంలో కాలక్షేపం చేయలేనంత అలసిపోయారా?

మీరు ఈ మధ్య ఇంట్లో పనితో సతమతమవుతున్నట్లు అనుకుంటున్నారా?

మీరు మీ కుటుంబానికి అవసరమైన ప్రత్యేక పోషకత్వం చేకూరుస్తున్నారా?



ASP/JIL/V-1/73 Tel

వారికి వివా ఇవ్వండి! అది ఎంతో మేలైనది

వివా ఆధునిక ఆహార సాంకేతిక శాస్త్రపు ఉత్పత్తి. అది స్వచ్ఛమైన నిండు మీగడ పాలు, బార్లీ మాల్టుతో తయారైంది—మిగతా ఆరోగ్యకరమైన ఆహార పానీయాల వలెనే. కాని గోధుమ మాల్ట్ ఒక్క వివాలో మాత్రమే ఉన్నది.

గోధుమ మాల్ట్ ఎందుకు?

ఎందువలనంటే అది కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, విటమిన్లు మరియు ఖనిజములను అతి తేలికగా జీర్ణమయ్యే రూపంలో సమృద్ధిగా సమకూరుస్తుంది.

గోధుమ మాల్ట్ వివాను అధిక పోషక కారిగా చేస్తుంది. దానికి ప్రియతమమైన రుచిని కల్పిస్తుంది. చక్కని బంగారు రంగు చేకూర్చి తక్షణం కరిగిపోయేట్లు చేస్తుంది.

అందువలననే, రోజువారి ఆహారంలో పాలను భర్తీచేయుట విషయంలో సక్రమమైన పోషక పదార్థం కావాలంటే, వివావలె పనిచేయగలది వేరే లేదు.

ఎన్నికకు ఎన్నో, అత్యుత్తమమైనది ఎన్నుకోండి.

ఎన్నుకోండి—వివా!



వివా

వివా-ఎప్పుడూ ఆరోగ్యంగా ఉంచే రోజువారీ పానీయం

భారతదేశంలో తయారుచేయువారు
జగజిత్ ఇండస్ట్రీస్ లిమిటెడ్

వేప పువ్వుతో చేసిన ఉగాది పచ్చడితో
క్రొత్త సంవత్సరాన్ని ఆహ్వానించడం తెలుగువారి సంప్రదాయం



"ఉగాది శుభాకాంక్షలు"

శుభప్రదమైన ఉగాదినాడు తెలుగు సంప్రదాయనుసారంగా ఆంధ్రప్రదేశ్ ప్రజలకివే మా నమోవాకాలు. అయితే మా శుభసందేశం మాత్రం ఒక్కటే— అదే భారతాభ్యుదయం.

ఇండియన్ బ్యాంక్
(పూర్తిగా భారత ప్రభుత్వాధీనం)
హెడ్ ఆఫీసు: 17, నార్త్ బీచ్ రోడ్, మద్రాసు-600001

ఇండియాలో 437 బ్రాంచీలు

కర్నూలు, ఖమ్మం, నెల్లూరు, వరంగల్లు, చిత్తూరు, కాకినాడ, రాజమండ్రి, గుంటూరులో 3 బ్రాంచీలు విజయవాడలో 4 బ్రాంచీలు, హైదరాబాద్‌లో 4 బ్రాంచీలు విశాఖపట్నంలో 2 బ్రాంచీలతో ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 68 బ్రాంచీలు కలవు.

జీవిత నందనోద్యానవనంలో :

ఆనంద కుసుమం

శ్రీ వారణాసి వేంకటేశ్వరశాస్త్రి

సృష్టి కడు విచిత్రమైనది. ఈసృష్టి ఎప్పుడారంభమైనదో తెలిసికొనుట మానవుని వూహకు అతీతమైన విషయం. అయినప్పటికి మేధావంతుడైన మానవుడు కొన్ని వూహలను ఆలంబనము చేసికొని గంభీరమైన సృష్టికి కొలమానములను ఏర్పాటు చేసికొన్నాడు. బట్టను కొలుచుటకు మీటరుబద్దవలె కాలమును కొలుచుటకు దినము, మాసము, సంవత్సరము అను మానదండములను ఏర్పరచుకొన్నాడు.

చంద్రుని వృద్ధిక్షయములను బట్టి ఏర్పడిన మాసములను ఆధారముగా చేసికొని, మాసములను, ఋతువులను, అయనములను సంవత్సరమును కాలగణనమునకు ప్రమాణము అయ్యాయి. ఆయా నక్షత్రములతో కూడిన పూర్ణిమలకు ఆ నక్షత్ర నామంతో మాసాన్ని వ్యవహరించడం మొదలుపెట్టినాడు. చిత్తా నక్షత్రముతో కూడియున్న పూర్ణిమగల మాసమును చైత్రమాసమంటారు. విశాఖా నక్షత్రముతో కూడినపూర్ణిమగల మాసమును వైశాఖమాసమంటారు. ఈవిధంగాపండ్రెండు మాసాలను నక్షత్ర నామంతోనే వ్యవహరించడం జరిగింది.

ఉగాది

ఉగాది అను పదము యుగాది అను దానికి వికృతియై యుండవచ్చును. యుగము అనునది ఒక కాల విభాగము. యుగము ఆదిగా కలది కనుక యుగాది యైనది. అంతేకాని, ఉగాది అనునదే మొట్టమొదటి రూపమని మనము భావించినచో దానిని సమర్థించుట నిజముగా సమర్థించుటే అవుతుంది. ఈ ఉగాది క్రమక్రమంగా మనలో సంవత్సరాదిగా మార్పుచెందివ్యవహారంలో స్థిరపడిపోయింది.

మన ఆంధ్ర సంవత్సరాది చైత్రశుద్ధ పాడ్యమితో ప్రారంభమవుతుంది — అని నిర్ణయ సింధుకారుడైన కమలాకరభట్టు, స్మృతికౌస్తుభకర్తయైన అనంతదేవుడు మొదలుగాగల ధర్మశాస్త్రవేత్తలు నిర్ణయించారు. సంవత్సరాది దినమున ఆస్తికులు, పితృకర్మలు మొదలైనవి ఆచరించి, తాము తరించి, పితృదేవతలను కూడ తరింపచేశామనే సంతృప్తిని పొందుతారు.

అయితే, ఈ సంవత్సరాది చైత్రశుద్ధ పాడ్యమితోనే ఎందుకు ప్రారంభము కావాలి? —అనే ప్రశ్న సర్వజన సామాన్యమైనది. రామాయణము మొదలైన ప్రాచీన ప్రమాణ గ్రంథాలను పరిశీలించినట్లయితే— ఫాల్గుణ బహుళ పాడ్యమి సంవత్సరాదిగా తెలుస్తుంది. ఈ విషయం యిప్పటి పంచాంగకర్తలు కూడా తమ పంచాంగాలలో వసంతోత్సవ, చూత కుసుమభక్షణమ్ అని వ్రాస్తున్నారు. అంటే మనకు నింబ కుసుమభక్షణం మాదిరిగా, ఉత్తరాహులకు చూతకుసుమ భక్షణం ప్రధానమై వుండివుంటుంది.

కృష్ణపక్షము, శుక్లపక్షము, అధిక మాసములు, లుప్త మాసములు— ఇవన్నియు ఒకదాని కొకటి ముందుముందుకు దేకుచువచ్చి, ఈనాడు చైత్రశుద్ధపాడ్యమి మనకు సంవత్సరాదిగా స్థిరపడిపోయింది.

చైత్రవైశాఖ మాసములకు వసంత ఋతువని పేరు. కొందరు సంవత్సరాది ప్రారంభించి వసంత నవరాత్రులు జరుపుతారు. వీటినే రామనవరాత్రులు అనికూడ అంటారు. (గణపతి నవరాత్రులు, దేవీనవరాత్రముల లేక శరన్నవరాత్రముల వలె (ఈ వరుసలో తొమ్మిదవ రోజు శ్రీరామనవమి. కొందరు శ్రీరామనవమి ఆదిగా అయిదు రోజులు శ్రీరామ కళ్యాణోత్సవాలు జరుపుతారు. ఈ కార్యక్రమాలన్నీ కూడ మానవునితో నైతిక ప్రవర్తనని ధ్రువీకరించడానికి, ఆతడు అన్యమనస్కుడై కాలాన్ని దుర్వినియోగపరచుకోడానికి వీలులేకుండా చేయడానికి సహకరిస్తాయి.

ఉగాది పచ్చడి

ఈ పండుగలో ''ఉగాది పచ్చడి'' ఒక ప్రధానాంగము. పిల్లలు, పెద్దలు అందరు కూడ సూర్యోదయానికి ముందే అభ్యంగన స్నానాలు చేసి ఇష్టదేవతలను ఆరాధిస్తారు. తరువాత ''వేపపూవు, అరటిపండు, మామిడి పిందె ముక్కలు, చెరకుముక్కలు, క్రొత్త బెల్లము, క్రొత్త చింతపండు, పచ్చిమిరపకాయ ముక్కలు, తగినంత లవణము''— చేసితయారు చేసిన షడ్రసోపేతమైన రసాయనాన్ని ఆస్వాదిస్తారు. దీనికే ఉగాది పచ్చడి అనిపేరు. 'జీవితము సుఖదుఃఖాది భావసమ్మిళితము సుమా'— అని సంవత్సరాదినాటి ఈ రసాయనము, సంవత్సరానికొక పర్యాయం గుర్తుచేస్తూ మానవుని సత్క్రమ ప్రవర్తనకు సహకరిస్తుందని ఒకింతటి ఆశయం. సంవత్సరాదినాడు వేపపూవుగాని, వేపచిగుళ్లు గాని తింటే అశుభములు నశించి, శుభపరంపర కలుగుతుందని భవిష్యత్పురాణం కంఠోక్తిగా చెబుతున్నది.

పంచాంగ శ్రవణము

భోజనములైపోయిన తరువాత దేవాలయమునందో, ప్రాచీన ఆర్ష విద్యాలయమునందో, రచ్చసావడుల యందో— తీరుబడిగా కూర్చుండి పంచాంగశ్రవణం చేయడం పరిపాటి. ఈనాడు తప్పకుండా పంచాంగం వినాలి. ఇందులో ఆదాయ వ్యయాలు, కందాయ ఫలితాలు, తమతమ నక్షత్రాలను బట్టి తెలిసికోవచ్చు. అలా తెలిసికొని తమతమ భవిష్యత్కార్యక్రమానికి నాందిపలుకుతారు కూడా.

కవుల కవిసమ్మేళనాలతో, గాయకుల సంగీత ప్రసంగాలతో, పండితుల అవధానాలతో 'రసజ్ఞులవితరణలలో ఈనాటి మధ్యాహ్నం కార్యక్రమం ఆనందాన్ని కలిగిస్తుంది.

ఎడ్ల పందెములు

సంక్రాంతికి గాదెలు నింపుకొన్న రైతులు రాబోయే సంవత్సరాది ఎడ్ల పందెములను వూహించుకుంటూ తమతమ ఎడ్లను చక్కగా మేపి, బలిష్టములుగా జేసి పందెములకు తయారు చేస్తారు. బాగా ముస్తాబు చేసి ఎడ్లను బండికి కట్టి విశాల మైదానంలో పరుగుపందెమునకు విడిచిపెడతారు. గల్లుగల్లుమనే మువ్వల సవ్వడులకి అడుగులతో లయవేస్తూ తీసేపరుగులకి ప్రేక్షకుల హృదయాలు నిజంగా ఆదోళాకంలో విహరిస్తాయి.

కాలాన్ని బట్టి, దేశాన్ని బట్టి, ఆచారాలను అనుసరించి ఈ సంవత్సరాది ఒక్కొక్కరికి ఒక్కొక్కప్పుడు వస్తుంది. ఎప్పుడు వచ్చినా, ఎలావచ్చినా—అందులోని అంతర్యమేమిటంటే సంవత్సరాదినాడు మంచి ఏదైనా సత్కార్యక్రమం ప్రారంభిస్తే సంవత్సరమంతా అటువంటి సత్కార్యాచరణలో నిమగ్నులమవుతామని. ఇదే భారతీయులకి, అన్యదేశీయులకి వున్న భేదం.

ఈనాడు 'ఆనంద' సంవత్సరాది. జీవితనందనోద్యానవనంలో ఈ సంవత్సరం ఆనందకుసుమాలు వికసిస్తాయని ఆశిస్తూ 'ఆనంద'కు స్వాగతం పలుకుదాం!

శాకపాకాలు ఘుమ ఘుమలాడుతూ
రుచులూరుతుండేందుకు గృహిణులు సదావాడునది
గోల్డెన్ లయన్ ఇంగువ

52 ప్యాకెట్లు నంచి 1 రు. 27 పన్నులు అదనం.

హీరాలాల్ అండు కం., 41, నారాయణ ముదలి వీధి, మద్రాసు-600001

స్కూలుకు వెళ్లేప్పుడు,
స్కూల్లోను
స్కూలునుంచి వెళ్లేప్పుడు

మీరు న్యూట్రిన్ మిఠాయిలలో ఒక నూతన రుచుల ప్రపంచాన్ని అన్వేషించారు. పుష్టికరమైన పాలు, తేనె, మాల్ట్, చక్కెరలతో మిళితమైన కోకోనట్ బాన్ బాన్‌లు, ఆరెంజ్ క్యాండీలు, ల్యాక్టో బాన్ బాన్‌లు, కాఫీ టాఫీలు. నోరూరించే సంతోషపూరితమైన మిఠాయిలు. ఇవేకాక మరెన్నో రుచులు, రకాలలో న్యూట్రిన్ మిఠాయిలు.
అద్భుతమైన న్యూట్రిన్ ప్రపంచానికి మీ పిల్లలనుకూడా పరిచయం చేయండి.



సర్వదా మీరు న్యూట్రిన్ గురించే మాట్లాడుకుంటుంటారు
న్యూట్రిన్
nutrine
ఒక్కొక్క మిఠాయి యందు ఫలరస పూరిత విందు
న్యూట్రిన్ కన్ఫెక్షనరీ కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్, పలమనేరు రోడ్, చిత్తూరు (ఆం.ప్ర.)
NCM— 44

వెంకటరాఘవన్ కి ప్రియమైన కాఫీ:



"ఉత్తేజ భరితమయిన మెస్ఖు ఆఖరున ఒక కప్పు వేడి వేడి నెస్‌కాఫే విలువ తెలుస్తుంది. అలసట తీరాలంటే దానితోనే."



ఆరవికి తెలుసు కాఫీకి అలవడినవారికి తెలిసినట్టు. ఇతర ఇన్‌స్టంట్ కాఫీ అన్నిటికన్న నెస్‌కాఫే విశిష్టమని దానిని ప్రత్యేకం తవవంటి కాఫీ కాముకులకోసంతయారుచేశారని అత్యుత్తమమయి 100% పరిశుద్ధమయిన దక్షిణాది కాఫీ గింజలతో.



నెస్‌కాఫీ
నెస్‌కాఫీ మిక్కిలి ప్రియమైనవారికి అత్యంత ప్రియమైనది

ACIL-90 (1) 253 TEL

G.E.C. టైఫూన్ సీలింగ్ ఫ్యాన్
ఈ రోజే వేయించండి —
జీవిత పర్యంతం హాయిగా సుఖించండి!
6 సాంకేతిక కాంశములు గొప్ప మన్నికనూ ఎక్కువ గాలినీ కలుగ జేయును

1 సమర్థంగా రూపొందించబడిన మోటారు మితవ్యయంతో కూడిన అధిక మన్నికను కలుగ జేయును.
2 శాస్త్రీయంగా కోణింపబడి సరిసమాన తూకం కల రెక్కలు విస్తారమైన గాలిని చాలా మనవిచేలా చేసి, దూలు, అదురు లాంటి వాటిని పూర్తిగా తొలగించును. దృఢమైన నిర్మాణం వల్ల రెక్కలు సరియైన కోణాన్ని చాలా కాలం కలిగిఉంటాయి.
3 కండెన్సర్ సరిగా మోటారుపైనే ఎక్కించ బడుటవల్ల సులభ అమరికకు పోషణను ఫీలగును.
4 ఒక బాల్. ఒక మఫ్‌లకు బదులుగా రెండు బాల్ బేరింగుల ఏర్పాటు వల చాలా కాలం శబ్దం, ఏకాకు లేని పనితనాన్ని ఫలింపచేయును.
5 ఆ రూపొందింపబడిన రిస్కోలేటరు ఉపరితల వైండింగ్సు, కదపకుండా ఉండెడి వైరింగ్‌కు తగినది—అదనంగా సరియైన శాక్తి మరియు సరిసమమైన వేగక్రమము
6 ఆ ప్రఖ్యాతియైన మృదువైన శైలి ఆధునిక గృహములు మరియు కార్యాలయముల అలంకారములకు ఆదర్శవంతమైనది.



G.E.C.
G.E.C. రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కు అనుమతింపబడిన ఉపయోగదారు— ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్
GEC-14 TEL


ఉగాది ఉదయించింది-వసంతం విరబూసింది-
త్వరలో తెలుగునాట-చల్లని చందన పరిమళాలు!
శ్రీధర్ కంబైన్స్
చందన
దర్శక నిర్మాత:
గిరిబాబు
సంగీతం:
రమేష్ నాయుడు
మాటలు: ఎన్.ఆర్.నంది
పాటలు: డా॥ సి.నారాయణరెడ్డి
ఛాయాగ్రహణం: ఎ.ఎస్.ఎన్.అయ్యంగార్
కూర్పు: బి.గోపాలరావు
ప్రొడక్షన్ ఎక్జిక్యూటివ్: బి.జి.నాయుడు
ఆంధ్ర: రఘురామ ఫిలింస్
నైజాం: శ్రీ తారకరామ ఫిలింస్
TARAKARAMA


ఉగాది శుభాకాంక్షలతో వస్తున్నాడు!!
శ్రీ భాస్కర చిత్ర వారి
మనుషుల్లో దేవుడు
నిర్మాత: ఎ.పుండరీకాక్షయ్య దర్శకత్వం: బి.వి.ప్రసాద్
ANNAPURNA
అన్నపూర్ణా ఫిలిమ్స్


ఉగాది శుభాకాంక్షలతో!
లక్ష్మీచిత్ర వారి
సత్యానికి సంకెళ్లు
కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం
కె.యస్.ప్రకాశరావు
నిర్మాతలు
పి.రామకృష్ణారావు. ఆర్.ఏకాంబరం.
సంగీతం: చక్రవర్తి
కెమెరా: శ్రీకాంత్
ఆంధ్ర: విజయా కంబైన్స్
సీడెడ్: జయలక్ష్మీ పిక్చర్స్
VIJAYA


ప్రేక్షక మహాశయులకు ఉగాది శుభాకాంక్షలు.
ఆంధ్ర సచిత్ర వార పత్రికలో నాడు సీరియల్‌గా ప్రచురింపబడి మీ మన్ననలందుకొన్న నవల - నేడు చలన చిత్రంగా రూపొందుతూంది!
లావణ్యా పిక్చర్స్
అనగనగా ఒక తండ్రి
దర్శకత్వం... సి.యస్.రావు బి.ఎ.(ఆనర్స్)
కథ, నిర్మాత... మహేష్
సంగీతం... చక్రవర్తి
ఛాయ... జి.కె.రాము
మాటలు... దాసం గోపాలకృష్ణ
పాటలు... ఆరుద్ర, నారాయణరెడ్డి, దాశరథి, వేటూరి
కూర్పు... ఆర్.హనుమంతరావు
సహకార దర్శకుడు... వి.యస్.రంగస్వామి
స్టూడియో... వాహిని
ఆంధ్ర... విజయా కంబైన్సు, సీడెడ్... జయలక్ష్మీ పిక్చర్సు, మైసూరు... సుధా చిత్ర
VIJAYA

112 కేంద్రాలలో అధికారభాషా దినోత్సవాలు

హైదరాబాద్, మార్చి 23: దక్షిణ భారత హిందీ ప్రచారసభ (ఆంధ్ర) వ్యవస్థాపనలో రాష్ట్రమంతటా మొత్తం 112 కేంద్రాల్లో 'అధికారభాషగా తెలుగు' దినోత్సవాలు జరుగుతాయి.

23 వ తేదీన హైదరాబాద్‌లో జరిగే ఉత్సవానికి పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ ... హనుమగీచారి అధ్యక్షత వహిస్తారు. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ప్రారంభోత్సవం చేస్తారు. అధికారభాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, వి. పి. రాఘవాచారి, డాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రభృతులు ప్రసంగిస్తారు.

వ్యాపారస్తులకు గొప్ప అవకాశం!
ది ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చరల్ అండ్ ఇండస్ట్రియల్ ఎగ్జిబిషన్
గుంటూరు గుంట గ్రౌండులో
(ఎగ్జిబిషన్ సొసైటీ గుంటూరు, ఎ. పి. వారిచే నిర్వహణ)
ది 25 ఏప్రియల్ నుండి 31 మే 1974 వరకు.
దరఖాస్తులు 15—4—74 కు అందచేయ్యాలి.
వివరములకు:
కార్యదర్శి, ఎగ్జిబిషన్ సొసైటీ,
కొత్తపేట, గుంటూరు—1.



హైదరాబాద్, సికింద్రాబాద్ నగరములలో మా హోర్డింగ్స్ విభాగం వ్యాపార విస్తరణ నిమిత్తము ముఖ్యమైన కూడలి స్థలములలో స్థలము ఎన్నికచేసి, అడ్వర్‌టయిజ్‌మెంట్ హోర్డింగులు నిర్మించుటకు, వాటికి సంబంధించిన వ్యవహారములు నిర్వహించుటకు స్థానికులైన ప్రైవేట్ సంస్థలలో పూర్వానుభవముగలవారున్నూ, ఇంగ్లీషులో కరస్పాండెన్సు, టైపు పనిచేయుటకు మంచి అనుభవముగలవారున్నూ, అడ్వర్‌టయిజ్‌మెంట్ బోర్డులు పెయింటింగుచేయుటకు అనుభవముగల పెయింటర్లు, ఉద్యోగములకై 1—4—74 లోపల దరఖాస్తులు పంపుకోవలెను. విద్యార్హతలకన్న పూర్వానుభవము గలవారికి ప్రాధాన్యమివ్వబడును.

ప్రకాష్ ఆర్ట్స్,
మ్యూజియం రోడ్డు,
విజయవాడ-2.

కావలెను
ఒక శీఘ్రముగ విస్తరించుచున్న టూల్ రూము దిగువ తెల్పిన మెషీన్ల మీద పనిచేయుటకు ఉన్నత నైపుణ్యతగల ఆపరేటర్లు కావలెను.
Tool Milling
Optical Profile Grinding
Surface Grinding
Tool and Cutter Grinding
Jig Boring
కోరగడ జీతము తెల్పుచు పూర్తివివరములతో వెంటనే దరఖాస్తు పంపండి.
The Managing Director,
AUTOMAC (MYSORE) PRIVATE LIMITED
17, Tumkur Road Yeshwanthpur Bangalore-560 022

మా ఖాతాదార్లకు, శ్రేయోభిలాషులకు ఇవే మా ఉగాది శుభాకాంక్షలు

శిస్తు బకాయీలపై పెనాల్టీల రద్దుకు ముఖ్యమంత్రి తిరస్కృతి

బోగస్ హాస్టల్ విషయమై తీవ్రచర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడి

హైదరాబాద్, మార్చి 23: భూమిశిస్తు బకాయీల సందర్భంగా విధించిన పెనాల్టీలను తరువాత శిస్తు వసూళ్ళ సందర్భంగా అందులో భాగంగా జమ చేయాలన్న ప్రతిపాదనను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తిరస్కరించారు. అంతేలే, మార్చి 31 వ తేదీ నుండి బకాయీలను రుణాలను చెల్లించినవారి విషయంలో పెనాల్టీలను రద్దు చేయవలసిందని ఉత్తర్వులను జారీ చేసినట్లు ముఖ్యమంత్రి వివరించారు.

పెనాల్టీలను, తరువాత శిస్తు వసూళ్లలో భాగంగా జమ చేయాలని సభ్యులు ఎంత ఒత్తిడి చేసినా ప్రయోజనం లేకపోయింది. ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు ఈ విషయంలో ఎట్టి హామీ ఇవ్వడానికి నిరాకరించారు. అంతేలే మార్చి 31 నాటికి చెల్లించే శిస్తు బకాయీలపై పెనాల్టీలను రద్దుచేయాలన్న ఉత్తర్వులను మరి కొంతకాలంవరకు పొడిగించే ప్రతిపాదనను పరిశీలించ గలమని హామీ ఇచ్చారు.

జంటనగరాలలో దోమల బెడద

జంటనగరాలలో దోమల బెడద గురించి పలువురు సభ్యులు ప్రస్తావించారు. దోమల బాధను పూర్తిగా నివారించగలదని ఆరోగ్యమంత్రి శ్రీ రాజమల్లు సభ్యులకు హామీ ఇవ్వలేకపోయారు. హైదరాబాద్, సికింద్రాబాద్‌ల మధ్య 10 చ. మైళ్ళ ... ఆక్రమణ స్థలాలు ఉన్నవని, దోమల నిర్మూలనకు తీవ్ర చర్యలు తీసుకున్నామని శ్రీ రాజమల్లు వివరించారు. దోమలను చంపడానికి ప్రభుత్వం వినియోగిస్తున్న రసాయనాల మందు ... పేర్కొన్నారు.

శాసనసభ్యులు నివసించే గృహాల ప్రాంతాలలో రెండు సంవత్సరాలుగా డి. డి. టి. పొడరు చల్లలేదని, ఆరోగ్య మంత్రిని దోమలు కాటు వేసినట్లు లేదు అని ఒక సభ్యుడు చలోక్తి విసిరారు. మంత్రులు, సభ్యులు ... దోమలు ప్రవర్తించడం లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

బోగస్ హాస్టళ్ళు, అనాధ శరణాలయం

తరువాత రాష్ట్రంలో బోగస్ హాస్టళ్ళు, అనాథశరణాలయాలపై సభ్యుల దృష్టి మళ్లింది. శ్రీ ఎన్. శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వం ఈ విషయంలో ఎట్టి చర్య తీసుకోవడం లేదని, బోగస్ హాస్టళ్ళు, అనాథ శరణాలయాలకు ఇచ్చిన గ్రాంటులో పెద్ద మొత్తం దుర్వినియోగం జరుగుతున్నదని విమర్శించారు.

గ్రాంట్లను దుర్వినియోగ పరచినవారిపై కఠిన చర్యలు తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి తెలియజేశారు. ... సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి తెలియజేశారు. బోగస్ హాస్టళ్ళు, అనాథ శరణాలయాలు, 93 ఉన్నట్లు తేలింది, ... విషయమై చర్య తీసుకోబోతున్నామని హామీ ఇచ్చారు.

సహకార సొసైటీలలో ఎరువుల పంపిణీలో అవకతవకలు

శాసనమండలిలో మంత్రి శ్రీ సుబ్బారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 22: కర్నూలు, అనంతపూర్‌లలోని రెండు జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీలలో ఎరువుల పంపిణీలో జరుగుతున్న అవకతవకలు కనుగొనబడినట్లు రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ బి. సుబ్బారెడ్డి శాసనమండలిలో నేడు తెలియజేశారు.

అకౌంట్లలో అవకతవకలు కూడా బయల్పడినట్లు మంత్రి శ్రీ డి. సూర్య ప్రకాశరెడ్డికి చెప్పారు.

ఎరువుల విక్రయానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ రద్దు చేసినట్లు గత నవంబరు 2 న కర్నూలు సొసైటీకి చెందిన నలుగురు డైరెక్టర్లను పోలీసు నిర్బంధంలోనికి తీసుకున్నట్లు హైకోర్టులో కేసు పెండింగ్‌లో ఉన్నదని శ్రీ సుబ్బారెడ్డి తెలియజేశారు.

పెన్షన్ కోసం వరంగల్ జైలు రికార్డుల మార్పిన వారిపై దర్యాప్తు

హైదరాబాద్, మార్చి 23: స్వాతంత్ర్య యోధుల పెన్షన్ కోసం వరంగల్ సెంట్రల్ జైలులోని రికార్డులను మార్పు చేస్తున్నట్లు ఫిర్యాదులు అందాయని నేడు శాసనమండలిలో సాధారణ పరిపాలనా శాఖ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

1969 సంవత్సరానికి సంబంధించిన ఫిర్యాదులపై దర్యాప్తు చేస్తున్నట్లు శ్రీ ఎల్. ఎస్. రాజా, శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి, శ్రీ వై. సి. రంగారెడ్డిలకు సమాధానంగా శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

ఈ రికార్డులను మార్పుచేసిన వారిపేర్లు ఇవ్వవలసిందిగా సభ్యులు పట్టుబడితే, ... పేర్లను అందివ్వగలనని శ్రీ కృష్ణమూర్తి నాయుడు చెప్పారు.

వ్యవసాయ రంగానికి చాలినంత విద్యుత్ సప్లయి

కోతఏదీ విధించ కాదని మంత్రి శ్రీ రాజారామ్ ప్రకటన

హైదరాబాద్, మార్చి 22: రొటేషన్ పద్ధతిలో క్రమబద్ధమైన సప్లయి మినహా వ్యవసాయ రంగానికి విద్యుచ్ఛక్తి కోత ఏదీ విధించలేదని నేడు శాసనమండలికి విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జి. రాజారాం చెప్పారు. శ్రీ పి. రాజగోపాలనాయుడు, శ్రీ ఎ. పంగల్ రెడ్డి, శ్రీ కె. రోశయ్య లు ప్రతిపాదించిన సావధాన తీర్మానంపై ప్రకటన చేస్తూ మంత్రి ఈ వ్యవసాయ రంగానికి అవసరమయిన విద్యుత్తును సప్లయి చేయడంలో ఇబ్బందులు ఎదుర్కొనవలసివస్తున్నదని అవసరమైనప్పుడు హై టెన్షన్ పరిశ్రమలనుండి సహాయం అర్థిస్తున్నట్లు చెప్పారు. వ్యవసాయానికి సరిపడా విద్యుత్ సప్లయి లేనట్లు చిత్తూరు నుండి ఫిర్యాదులు వచ్చాయనీ, 6 గంటలపాటు సప్లయి ఇవ్వడానికి చర్య తీసుకున్నారని, పరిస్థితిని యింకా మెరుగు పరచడానికి ప్రయత్నిస్తున్నట్లు శ్రీ రాజారాం చెప్పారు.

కోరంలేక కొద్దిసేపు అసెంబ్లీ వాయిదా

హైదరాబాద్, మార్చి 22: నేటి మధ్యాహ్నం కోరంలేని కారణంగా, అసెంబ్లీ అరగంట సేపు వాయిదా పడింది. మధ్యాహ్నం 3 గంటలకు సభ సమావేశమైనప్పుడు ముఖ్యమంత్రి, ఆర్థికమంత్రి మాత్రమే హాజరైనారు. అధ్యక్షస్థానంలో వున్న శ్రీ బి. యెల్లారెడ్డి కొంత సేపు వాయిదా వేశారు.

సమావేశానికి హాజరు కావలసినదిగా మంత్రులకు అప్పుడు ఫోను చేశారు.

మున్సిపల్ ఉద్యోగుల తొలగింపు తగదు

విజయవాడ, మార్చి 22: గత దశాబ్దంగా పనిచేస్తున్న ఉద్యోగులను క్రమబద్ధం చేయకుండా ఉద్యోగాలనుండి తొలగించాలని మున్సిపల్ పరిపాలనాశాఖ నిర్ణయించడం శోచనీయమైన విషయమని అఖిలభారత స్థానిక సంస్థల సహాయ్య ఉపాధ్యక్షుడు శ్రీ కె. వై. గుప్తా పేర్కొన్నారు. ఒకవైపు మున్సిపల్ ఉద్యోగుల పని ఒత్తిడి అధికమవుతున్న రోజులలో ఉద్యోగులను తగ్గించడంపట్ల ఆయన నిరసన వ్యక్తంచేశారు. ఈ విషయంలో మంత్రి శ్రీ వల్లూ సుబ్బారాయుడు జోక్యం చేసుకొని నిరుద్యోగం బారి నుండి ఉద్యోగులను కాపాడాలని కోరారు. హైదరాబాదులో మార్చి 26,27 తేదిలలో జరిగే మున్సిపల్ మినిస్టీరియల్ ఉద్యోగుల సంఘం సమావేశం ఈ నిర్ణయం తీసుకుంటున్నారు.

13 లక్షల టన్నుల మేరకు ఎరువుల కొరత

లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 23: 1973—74 లో దేశంలో సుమారు 26 లక్షల టన్నుల మేరకు రసాయనిక ఎరువుల ఉత్పత్తి కాగా, కొరత సుమారు 13 లక్షల టన్నులకు పైగా ఉన్నదని కేంద్ర పెట్రోలియం, రసాయనశాఖ స్టేట్‌మంత్రి శ్రీ షానవాజ్ ఖాన్ నేడు లోక్‌సభలో చెప్పారు.

దేశంలో ఉత్పత్తులు పెంచడం ద్వారాను, విదేశాలనుంచి దిగుమతులను కూడా విస్తృతంగా పెంచడం ద్వారాను రైతులకు తగినంతగా ఎరువులు లభించేలా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంటున్నదని కూడా ఆయన చెప్పారు.

శ్రీ సమర్‌గుహ, ఇంకా మరికొందరు సభ్యులు ప్రవేశపెట్టిన కాల్ అటెన్షన్ తీర్మానానికి సమాధానమిస్తూ, ఎరువుల కొరతపై సభ్యులు వ్యక్తం చేసిన అభిప్రాయాలతో శ్రీ షానవాజ్‌ఖాన్ ఏకీభవించారు. ఎరువుల పంపిణీ సక్రమంగా జరగడంలేదనీ, పెద్ద ఎత్తున దొంగ వ్యాపారం జరుగుతుందనీ సభ్యులు అన్నారు.

ఎరువు పంపిణీలో లోపాలు ఉన్నట్లు అంగీకరిస్తూ, దానిని క్రమబద్ధం చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి చెప్పారు.

సీనియర్ ఉద్యోగులకు ఐ. ఎ. ఎస్. తరగతి వేతనాలు

మంత్రుల సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, మార్చి 22: ఐ. ఎ. ఎస్., ఇతర సీనియర్ కేంద్ర ఉద్యోగులకు పే కమిషన్ సిఫార్సులను అమలు జరిపే సమస్యపై కేంద్ర మంత్రివర్గ ఉపసంఘం నేడు పరిశీలించింది. 90 నిముషాలపాటు జరిగిన ఈ సమావేశంలో ఎట్టి నిర్ణయం జరుగలేదు.

ఆర్థికమంత్రి శ్రీ చవాన్, హోం మంత్రి శ్రీ దీక్షిత్, రైల్వే మంత్రి శ్రీ మిశ్రా, ఆరోగ్య మంత్రి శ్రీ కరణ్‌సింగ్, హోం శాఖ సహాయమంత్రి శ్రీ ..., ఇరిగేషన్ మంత్రి శ్రీ కె. సి. పంత్ హాజరయ్యారు. ... శ్రీ జగజీవన్‌రాం, శ్రీ స్వరణసింగ్ శ్రీ బ్రహ్మానందరెడ్డి హాజరు కాలేదు.

ఐ. ఎ. ఎస్. స్కేళ్ళను సీనియర్ ఉద్యోగుల విషయంలో అమలు జరిపితే ప్రభుత్వానికి అయ్యే అదనపు ఖర్చును గురించి అంచనా వేయాలని సమావేశం నిర్ణయించింది. సీనియర్ గ్రేడ్ ఉద్యోగుల ప్రాంతీయ వేతనం విషయంలో ... అభిప్రాయాన్ని రాబట్టారు. ఐ. ఎ. ఎస్. ఉద్యోగులకు ... ప్రారంభ వేతనం ఉండాలని సమావేశం భావించింది.

విశాఖజిల్లా అగ్ని బాధితులకు రు 3 లక్షలు మంజూరు

విశాఖపట్టణం, మార్చి 23: ఫిబ్రవరి, మార్చి నెలలలో సంభవించిన 19 అగ్ని ప్రమాదాలలో బాధితులైన వారి సహాయార్థం జిల్లాకలెక్టరు మార్చి మొదటి వారంలో రు. 3 లక్షలు మంజూరు చేశారు. భారీ ఎత్తున అగ్ని ప్రమాదాలు సంభవించిన ఒక్క చోడవరం తాలూకాలోనే 1160 మంది అగ్ని బాధితులకు రు. 97,000 లు పంపిణీ చేయడానికి ఉత్తర్వు తీయబడినవి. నరసీపట్నం తాలూకాలోని నిడుగొండ, పాపలపాడు గ్రామాలలోని 636 కుటుంబాలకు రు. 62,550 లు పంపిణీ చేయబడతాయి. చోడవరం తాలూకాలోని రాజాం, దిబ్బిడి, పెదనదండిపల్లి గ్రామాలలోనూ, గజపతినగరం తాలూకా ఆండ్ర గ్రామంలోనూ, విజయనగరం తాలూకా కోర్లాంలలోను ఈ అగ్ని ప్రమాదాలు సంభవించాయి.

అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీకి వర్తక ప్రతినిధుల ఎన్నిక

అనకాపల్లి, మార్చి 22: అనకాపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీకి వర్తకుల నియోజకవర్గం నుంచి శ్రీ ఉప్పల సన్యాసయ్య శెట్టి, శ్రీ బి. సన్యాసినాయుడు, శ్రీ కోరుకొండ బుచ్చిరాజు, శ్రీ విజ్జపు రాజేశ్వరరావులు ఎన్నికొబడ్డారు. మొత్తం 821 మంది సభ్యులలోను 756 మంది వోటింగ్‌లో పాల్గొనగా 11 వోట్లు రద్దైనవి. 1956లో ఈకమిటీ ఏర్పడిన అనంతరం ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం. ఇదివరలో మార్కెటింగ్ డైరెక్టర్ కమిటీని నామినేట్ చేస్తూవుండేవారు. అనకాపల్లి, చోడవరం, యలమంచిలి, నరసీపట్నం తాలూకాలకు ఈ కమిటీ ప్రాతినిధ్యం వహిస్తుంది. గెలుపొందిన నలుగురిలో శ్రీ రాజేశ్వరరావు చోడవరంకు చెందినవాడు కాగా మిగతా ముగ్గురు అనకాపల్లి పట్టణానికి చెందినవారు. ఈ ఎన్నికలలో పది మంది పోటీ చేశారు. వ్యవసాయ దారులకు ప్రాతినిధ్యం వహించేవారిని 9 మందిని, సహకార రంగం నుంచి ఒకరిని ఈకమిటీకి ప్రభుత్వం నామినేట్ చేస్తుంది. మునిసిపల్ చైర్మన్, వ్యవసాయ ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు కూడా సభ్యులుగా వుంటారు. ఈ విధంగా ఈ కమిటీలో 116 మంది సభ్యులు వుంటారు.

మృతి

విజయవాడ, మార్చి 22: స్థానిక ఆంధ్ర చేనేత సహకార సంఘం సూపరింటెండెంట్ శ్రీ టి. మునలయ్య (52) నేటి ఉదయం ఇక్కడ హృద్రోగంతో మరణించారు. ఆయనకు భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు.

లాండు సీలింగు చట్టము
1973 సం. రపు ల్యాండు సీలింగ్ చట్టము తేట తెలుగులో వ్రాయబడినది. సవరణలన్నియు చేర్చబడినవి. కొద్ది రోజులలో అమలులోనికి రానున్నది. చట్టము అమలులోనికి వచ్చిన 30 రోజులలో డిక్లరేషను ఇవ్వాలి. లేనిచో జరిమానాకుగాని జైలు శిక్షకుగాని పాత్రులగుదురు. పుస్తకం ధర రూ. 4—లు మాత్రమే. వి. పి. చార్జి అదనము. ఆర్డరు: వర్ధమాని వెంకటరమణ, బి. ఎ., బి. ఎల్., అడ్వొకేట్, ప్రేజరుపేట, కాకినాడ—1.

ఆనందనామ సంవత్సర శుభోదయ సందర్భంలో మా ఖాతాదారులకు, శ్రేయోభిలాషులకు, ఇవే మా శుభాకాంక్షలు!
ఉగాది పండుగకు సరిక్రొత్త స్టాకులో మీకు కావలసిన రకములను నేడే కొనుకోండి!
ధనరూప్స్
తగ్గింపుధరల అమ్మకం
చీరలు, షర్టింగులు సూటింగులు
SALE 25% AND MORE

మా శ్రేయోభిలాషులకు ఖాతాదారులకు మాహృదయపూర్వక ఉగాది శుభాకాంక్షలు
స్థాపితము: 1907 పండిత సూర్యరామశాస్త్రులవారి
ఆయుర్వేద నిలయము
ప్రొప్రయిటర్: రామకృష్ణశాస్త్రి D.A.M.
పోస్టుబాక్స్ నెం 32 విజయవాడ-1
క్షీరవర్ధని
తల్లిపాలను వృద్ధి చేయును.
65 సంవత్సరాల నుండి తల్లివిగలతల్లులచే వాడబడుచున్నది.

ఆనంద శుభోదయ సమయాన
మా ఉగాది శుభాకాంక్షలు
డాక్టర్ యవాల్కర్ మరియు అన్ని ప్రఖ్యాత సంస్థల క్రిమినాశక మందులు
బి. హెచ్. సి, డి. డి. టి., పెరాథియన్, ఎండ్రిన్, కార్బరిల్, హెలియటాక్స్, ఒ ఫెడ్రిన్, థయడాన్, ఫాలిడాల్, వగైరా మావద్ద రెడీస్టాకు నుండి లభించును.
గ్రామ్స్: "WELCOME" ఫోన్: ఆఫీసు: 61432, 73703 రెసిడెన్సు: 75130 73518
ఆకి క్రిష్ణయ్య అండ్ కో [స్థాపితం]
(శ్రీ రామకృష్ణా రైస్ మిల్ బిల్డింగ్స్)
డిస్ట్రిబ్యూటర్స్: మెసర్సు యవాల్కర్ ఇన్‌సెక్టిసైడ్స్ ... నాగపూర్.
కందులవారి వీధి, విజయవాడ - 520 001.

REGD No 10907
మా ఖాతాదారులకు, అభిమానులకు
ఉగాది శుభాకాంక్షలు
లక్షలాది ప్రజలు కోరుకొనే
ఎస్ మార్కు బీడీలనే కాల్చండి.
తయారుచేయువారు:
M/S ఎస్ బీడీ ఫ్యాక్టరీ
పోస్టు బాక్సు నెం. 7
వంతపేట, గుడియాత్తం.
(తమిళనాడు)



సుదర్శన్ చిట్స్ (ఇండియా) లిమిటెడ్
(సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్ యొక్క అనుబంధ సంస్థ)
రిజిస్టర్డు ఆఫీసు: కాలికట్-673011
సెంట్రల్ ఆఫీసు: మద్రాసు-600014
ప్రకటన
మా అనంతపురం బ్రాంచి
... బిల్డింగ్, బళ్ళారి రోడ్డు, అనంతపురం-515001 (ఆం. ప్ర.) నందు
1974 మార్చి 25 వ తేదీ సోమవారం ఉ॥ 9-30 గం. లకు
ప్రారంభించబడుచున్నదని ప్రకటించ సంతసించుచున్నాము.
శ్రీ జి. చెల్లారావు,
రీజనల్ ట్రాన్స్‌పోర్టు ఆఫీసర్, అనంతపూర్. ప్రారంభోత్సవం జరిపెదరు.
శ్రీ మేడా సుబ్బయ్య చెట్టి
ఎం. ఎల్. సి., మరియు మున్సిపల్ చైర్మన్, అనంతపురం, అధ్యక్షత వహించెదరు.
ఎల్లరకు మా హృదయపూర్వక ఆహ్వానము.

నేడే ప్రారంభం సుభాష్ రోడ్, కైలాస్ మార్కెట్ దగ్గర, సికిందరాబాద్ (ఏ. పి.)

మెసర్సు టెక్స్‌టైల్స్ కంబైన్
ఫోన్ నెం. 75738
టెలిగ్రామ్: "PURECSA"
ముచ్చట గొలిపే సూటింగ్, అత్యద్భుతం మరియు అపురూపం
గ్వాలియర్ సూటింగ్
గ్వాలియర్ షర్టింగ్

నేడే ప్రారంభం
హైద్రాబాద్ నర్సింగ్‌హోం అండ్ మెడికల్ సెంటర్
బషీర్‌బాగ్, హైదరాబాద్

గౌ. శ్రీ కె. రాజమల్లు
వైద్య, ఆరోగ్య శాఖామంత్రిచే
సాయంత్రం 5-30 గం. కు ప్రారంభం
అధ్యక్షులు: డాక్టర్ బంకట్ చంద్ర ఎం. ఆర్. సి. పి.
థియేటర్స్ ప్రారంభకులు: డాక్టర్ జి. పి. రామయ్య, ఎఫ్. ఆర్. సి. ఎస్.


రోడ్డు నుంచి చూసినపుడు నర్సింగ్ హోమ్ భవనం
13 లక్షల ఖర్చుపై నిర్మించబడ్డ పోలీక్లినిక్. అందరికి వీలుగా టాంక్‌బండ్‌కు చేరువగా నిర్మించబడింది.

హైద్రాబాద్ నర్సింగ్ హోం

పది లక్షల రూపాయల ఖర్చుపై నిర్మించబడిన పోలీ క్లినిక్ "హైద్రాబాద్ నర్సింగ్ హోం"కు 24.3.1974న ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖామంత్రి ప్రారంభోత్సవం చెయ్యడంతో జంటనగరాల ప్రజలకు లభించగల ప్రయివేటు వైద్య చికిత్స సౌకర్యంలో ఒక నూతన దశ ప్రారంభమవుతున్నది. గతదశాబ్దంలో జంటనగరాల జనాభా ద్విగుణీకృతమైనప్పటికీ జనాభా పెరుగుదలతో పాటు నర్సింగ్‌హోమ్‌ల సంఖ్య, వైద్యసౌకర్యాలు పెరగలేదు. ఈనాడు కూడా స్థానిక ప్రజలు అనుభవము సమృద్ధిగా గలవారి వైద్యులదగ్గరకు వెళ్లలేకపోతున్నారు గాని, ఇండియా లోని బొంబాయి, మద్రాసు, ఢిల్లీ, కలకత్తా వంటి మహానగరాలతో వైద్యచికిత్సకు ప్రత్యేక విస్తృత విధానాల ననుసరించే స్పెషలిస్టులను, కన్సల్టెంట్స్‌ను సంప్రదించడానికి అంతగా ఉత్సాహించడం లేదు. బ్రహ్మాండమైన ఈ పోలీ క్లినిక్ స్థాపనతో హైదరాబాద్ వైద్యం విషయంలో ఇండియా లోని పెద్ద నగరాలతో సమానస్థాయి నందుకోడమేగాక పాశ్చాత్య దేశాలలో ప్రతి రంగంలోను అత్యున్నత శిక్షణ పొందిన కొందరు స్పెషలిస్టులు ఒకే చోట చేరి రోగులకు చికిత్స చేయడానికి ప్రారంభించిన నూతన సంప్రదాయంలో మరికొన్ని అడుగులుముందుకు వేస్తున్నది. ఈనాడు ధరలు పెట్రోలు ఖరీదు నిరంతరంగా పెరిగిపోయిన సందర్భంలో నర్సింగ్‌హోం రోగులకు కాలాన్ని డబ్బును కూడా పొదుపు చేసుకోవడంలో ఒక పెద్ద వరంగా ఉపకరిస్తున్నది.

హైద్రాబాద్ నర్సింగ్‌హోం ఆంధ్ర ప్రదేశ్‌లో యిటువంటి వాటిలో మొట్టమొదటిది. ఇది సమష్టిగా జరిగిన కృషి ఫలితం. డాక్టర్ పి. కిషన్ (ఎం.ఎస్) డాక్టర్ జి.రాములు (ఎం.ఎస్) 1970, డిసెంబరులో బషీర్‌బాగ్ పేలస్ వద్ద స్థలాన్ని ఎన్నుకున్నారు. 1971 ఫిబ్రవరిలో శంకుస్థాపన జరిగింది. పైఇద్దరు డాక్టర్లు తోను, డాక్టర్ (మిసెస్) రమాబాత్రా ఎఫ్.ఆర్.సి.ఎస్, ఎం.ఆర్.సి.ఒ.జి, ఎఫ్.ఎ.సి.ఒ.జి. (అబ్‌స్టెట్రీషియన్ అండ్ గైనకాలజిస్టు) డాక్టర్ మధుసూధనరావు ఎం.బి.బి.ఎస్.డి.ఎమ్.ఆర్.డి. (లండన్) రేడియాలజిస్టు, డాక్టర్ నీలకంఠం రమేష్‌కుమార్‌లు త్వరితంగా చేతులు కలిపారు. డాక్టర్ రమేష్ యిప్పుడు పోస్టుగ్రాడ్యుయేట్ స్టడీస్ నిమిత్తం విదేశాలలో వున్నారు. ఆయన తరుపున డైరెక్టర్ల బోర్డులో ఆయన మామగారు శ్రీ ఎం. జనార్దనరావు, డైరెక్టర్, రేవతి టొబాకో కంపెనీ, ప్రైవేట్ లిమిటెడ్, పార్ట్‌నర్ ఆంధ్రో ప్రొడక్ట్సు లిమిటెడ్ వ్యవహరిస్తున్నారు.

ఐదుగురు భాగస్వాములు నర్సింగ్ హోం పెట్టడానికి సమకూర్చిన పెద్ద మొత్తాలను యిచ్చినప్పటికీ, అది ఇప్పుడు బ్రహ్మాండమైన వైద్యాలయంగా రూపొందుతున్న ఘనత ముఖ్యంగా సమయానికి సన్నెంటునే సహాయం చేసిన బ్యాంక్ ఆఫ్ ఇండియాకే చెందుతుంది. డైరెక్టర్లు, జంటనగరాలు కూడా తమ వద్ద యిటువంటి అపూర్వమైన వైద్యాలయం రూపొందడానికి బ్యాంక్ ఆఫ్ ఇండియాకు కృతజ్ఞులై వుండగలరు.

అమెరికాలోను, అభివృద్ధి పొందిన ఇతరదేశాలలోను వున్న ఆస్పత్రుల పద్ధతిలో డాక్టర్లే, బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా వ్యవహరిస్తూ, యాజమాన్య, నిర్వహణలు రెంటినీ కొనసాగిస్తున్నట్లే, ఈ నర్సింగ్‌హోంను కూడా నిర్వహించడానికి వీలుగా 1973 జూన్‌లో ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీగా మార్చబడింది.

భవన నిర్మాణం మొత్తం మీద శ్రీ మహమ్మద్ ఖాజానే డిజైన్ చెయ్యబడింది. అయితే కట్టడం (స్ట్రక్చరల్) డిజైనింగ్‌ను శ్రీ మురళీధర్‌సింగ్, వైద్యావసరాలకు తగినట్లుగా గదులు, థియేటర్లు వగైరా ఇంటర్నల్ డిజైనింగ్ డాక్టర్ పి. కిషన్ చేశారు. సికింద్రాబాద్, హైదరాబాద్ నగరాల రెండింటిలోని ప్రజలకు సులభంగా అందుబాటులో వుండేటట్లు నర్సింగ్‌హోం కేంద్రస్థానమనదగ్గ టాంక్ బండ్ సమీపంగా నిర్మించబడింది. అన్ని రవాణా సదుపాయాలకు అది చేరువగా వుంది. పై అంతస్తు నుంచి చూస్తే హుసేన్‌సాగర్ దృశ్యం మనోహరంగా కనిపిస్తుంది. చుట్టూ ప్రధాన రహదారులున్నప్పటికీ, జనం రద్దీకి దూరంగా నర్సింగ్‌హోమ్‌కు అవసరమైన ప్రశాంతి నిచ్చే చోట నెలకొల్పబడింది.

నర్సింగ్‌హోం 2,41,000 చ.అడుగుల స్థలంలో చక్కని ప్లాను ప్రకారం నిర్మించబడింది. మొత్తం 70 పడకలున్నాయి. అన్నితరహాల ప్రజల అవసరాలకు వీలుగా ఎయిర్‌కండిషన్డ్ గదులు, ఎయిర్‌కూలర్డు గదులు, సింగిల్ రూమ్స్, డబుల్ రూమ్స్, పురుషులకు, స్త్రీలకు వేర్వేరు వార్డులు— యింతవిరివిగా లాభం ఏమీ వుండని ప్రాతిపదికపై నిర్వహించబడుతున్నాయి. అన్ని గదులు సువిశాలమైనవి, స్నానశాలలు, క్లోజెట్, బాల్కనీలు కలిగివున్నాయి. అటెండెంట్స్ సౌకర్యానికి కూడా ఏర్పాటు జరిగింది. ఈనాలుగంతస్తుల భవనంలో అనేక వైద్య సదుపాయాలు సమకూర్చబడ్డాయి.

నర్సింగ్‌హోం గ్రౌండ్‌ఫ్లోర్‌లో ఎడమవైపు ప్రవేశించగానే విశాలమైన లాంజి, నిరీక్షించే స్థలం కనిపిస్తాయి. ఎదురుగా రిసెప్షనిస్టు, టెలిఫోన్ ఎక్స్‌ఛేంజి, కుడివైపున సెంట్రల్ అక్కౌంటింగ్ విభాగాలున్నాయి. ఎదురుగా రోగుల నిత్యావసరాలకు మందులు విక్రయించే మందుల షాపుంది. ఎడమవైపునే ఒక డెంటిస్టు, ఆప్తాల్మిక్ సర్జన్ ప్రతి చికిత్సా రంగంలోను స్పెషలిస్టుల కన్సల్టింగ్ రూమ్‌లున్నాయి.

చక్రాల కుర్చీలు, స్ట్రెచర్లు, ట్రాలీలు మేడమీదికి వెళ్లడానికి వీలుగా పెద్ద రాంపు వుంది. ఇప్పుడును భవనానికి అదనంగా కొత్త అంతస్తులు నిర్మించబడినప్పుడు లిఫ్టు ఏర్పాటుకు కూడా అవకాశం వుంది.

భవనం గ్రౌండ్‌ఫ్లోర్‌లో కుడివైపున అవుట్‌పేషెంట్ల కోసం అన్నిరకాల సౌకర్యాలు సమకూర్చబడ్డాయి. ఒక పెద్ద ఎక్స్-రే, ఇ.సి.జి, ఫిజియోథెరపీ డిపార్టుమెంటు వున్నాయి. ఎక్స్-రే యూనిట్ మోటారు సహాయంతో పనిచేసే టేబిల్స్‌తో 200 మి.ఏంపి. అతిసంపూర్ణంగా యంత్రపరికరాలమర్చినది కలదు. రోగి కదిలినప్పుడు ఎక్స్‌పోజర్ ఎక్స్‌రే పిక్చర్లు తీయవచ్చు. ఈ సౌకర్యాల అజమాయిషీ డాక్టర్ మధుసూదనరావుది.

ఎక్స్‌రే యూనిట్‌కు అభిముఖంగా డాక్టర్ చంద్రశేఖర్ ఎం.డి. ఆధ్వర్యం వహించే పాథాలజీ డిపార్టుమెంట్ వుంది. ఇక్కడ అన్నిరకాల లేబరేటరీలలోను బయోకెమికల్, ఎలెక్ట్రొలైట్, బాక్టీరియాలాజికల్ మరియు ఎండోక్రినాలాజికల్ పరిశోధనలు కొనసాగించబడతాయి. నర్సింగ్‌హోం అవసరాలకే గాక ఇరుగుపొరుగు వైద్యులకు, ఇతర నర్సింగ్ హోంలకు కూడా ఉపకరిస్తుంది.

బ్లడ్‌బాంక్ నర్సింగ్‌హోంలోని అపూర్వ విశేషం. బ్లడ్ (రక్తం) సేకరణ, టైపింగ్, టెస్టింగ్ యిక్కడ జరుగుతాయి. స్వల్ప వ్యవధిలో నర్సింగ్‌హోంకేగాక జంటనగరాలలోని యితర ప్రైవేటు నర్సింగ్ హోంలకు కూడా బ్లడ్ లభిస్తుంది. విశేషంగా ప్రయివేట్ నర్సింగ్‌హోంలకు (ప్రభుత్వ బ్లడ్‌బ్యాంకులు గాక) అవసరాలను తీర్చే ఏకైక బ్లడ్ బ్యాంకు యిదే.

ఇక్కడ కొత్తగా ప్రవేశపెట్టబడిన వాటిలో ఎమర్జెన్సీ యూనిట్ ఒకటి. అతి జరుగురు కేసులను చేపట్టి చికిత్స చెయ్యడానికి 24 గంటలు ఒక క్వాలిఫైడ్ మెడికల్ ఆఫీసర్ వుంటారు. ముందు రోగిని చూసి, ఆ రోగానికి సంబంధించిన చికిత్సలో నిపుణుడైన స్పెషలిస్టుకు కబురు చేస్తాడు. ఈ ఎమర్జెన్సీ సర్వీసు నిమిత్తం రోగులను నగరంలోని ఏభాగం నుంచి అయినా రప్పించడానికి ఒక అంబ్యులెన్సు వుంటుంది. కొంత రుసుము చెల్లిస్తే ఇతర నర్సింగ్‌హోమ్‌లకు కూడా ఈ అంబులెన్సు సర్వీసు సమకూర్చబడుతుంది.

యజమానులు గాక కన్సల్టెంట్స్ పానెల్‌లో డాక్టర్ రఘునాథన్ ఫిజీషియన్, డాక్టర్ హైదర్‌ఖాన్, కార్డియాలజిస్టు డాక్టర్ యాదగిరిరావు, డాక్టర్ రామచంద్రన్ ఐ స్పెషలిస్టులున్నారు. వీరు ఉదయం, సాయంకాలాలలో నర్సింగ్‌హోం భవనంలో అవుట్‌పేషంటు డిపార్టుమెంటులో వుంటారు. ఒక ఇ.ఎన్.టి. స్పెషలిస్టు, డెర్మటాలజిస్టు, న్యూరో సర్జన్, సైకియాట్రిస్టు, ఆర్థోపెడిక్ సర్జన్, డెంటల్ సర్జన్, పీడియాట్రీషియన్ల కోసం ఏర్పాట్లు చెయ్యబడుతున్నాయి. నర్సింగ్‌హోం నిబంధనలకు అనుగుణంగా నడిచే పద్ధతిని బయటి స్పెషలిస్టులు తమ రోగుల చికిత్స నిమిత్తం నర్సింగ్‌హోం సౌకర్యాలను వినియోగించుకొనే అవకాశమివ్వబడుతుంది.

మొదటి అంతస్తులోని ప్రధాన విశేషం ఆపరేషన్ థియేటర్ యూనిట్. దీనిలో మేజర్, మైనర్ శస్త్రచికిత్సల కోసం రెండు పెద్ద ఎయిర్‌కండిషన్డ్ థియేటర్లున్నాయి. సాంకేతిక శాస్త్రనిపుణులు లభించినపుడు మెదడుకు, గుండెలకు శస్త్రచికిత్స చెయ్యడానికి కిడ్ని ట్రాన్స్‌ప్లాంటింగ్‌కు ఉపయోగపడే విధంగా నిర్మించబడిన ఈ థియేటర్లలో అతి సున్నితమైన యంత్రపరికరాలు సమకూర్చబడివున్నాయి. మెయిన్ థియేటరులో జనరల్ కాన్సర్ శస్త్రచికిత్సకు వీలుగా డ్యూయల్ లైటింగ్ ఏర్పాటు వుంది.

థియేటర్ యూనిట్‌ను అనుసంధించి స్టెరిలైజేషన్ రూమ్ వుంది. ఈ రాష్ట్రానికి కొత్తయైన పెద్ద సీమెన్స్ హారిజాంటల్ ఆటోక్లేవు దీనిలో వున్నది. నర్సుల లాంజి, ప్రత్యేకమైన థియేటర్ యూనిట్‌లో భాగాలే. ప్రసూతి సౌకర్యానికి పూర్తి సౌకర్యాలు వున్నాయి. ఈ యూనిట్‌కు అనుసంధించే సెంట్రల్ నర్సుల ఏరియా, అనస్తటిస్టు వసతి కల గది వున్నాయి. కొన్ని దేశాలలో ప్రభుత్వ ఆస్పత్రులలోనే గాని లభించని సౌకర్యాలు—ఇంటెన్సివ్ కార్డియాక్ కేర్, మానిటరింగ్ సదుపాయాలు ఏర్పాటు చెయ్యబడతాయి.

మొదటి అంతస్తులోనే ఎయిర్ కండిషన్డ్, ఎయిర్‌కూల్డు గదులున్నాయి. ఫలహారాలు అందించడానికి బయట కేటరర్‌తో ఏర్పాటు చెయ్యబడింది.

రెండవ అంతస్తులో అబ్‌స్టెట్రిక్స్ డిపార్టుమెంటున్నది. అమెరికా లోని క్లినిక్స్ పద్ధతిలోనే ఏర్పాటైన ఈ అంతస్తులో ప్రసవమయ్యేందుకు ముందు వుండడానికి రెండు పడకలతో ఒక గది వుంది. ఈ గదిలో బంధువులు కూడా వుండవచ్చు. ప్రధాన ప్రసవమందిరం ఎయిర్‌కండిషన్ చెయ్యబడింది. రెండు డెలివరీ టేబుల్సు వున్నాయి. అబ్‌స్టెట్రీషియన్ స్వయంగా ఈ ప్రసవాలు నిర్వహిస్తారు. అనస్తీషియా యివ్వడానికి ఒక ఫుల్‌టైమ్ అనస్థటిస్టు వున్నారు. ఇందులో ఒక ఇన్‌క్యుబేటర్ యంత్రం కూడా వుంది. ఇది 14 వారాలకే పుట్టిన శిశువులకు ఉపకరిస్తుంది. ఇటువంటిది జంట నగరాలలో యిది ఒక్కటే.

నర్సింగ్‌హోంలో అత్యంత ఆకర్షణీయమైన విశేషం ప్రజలలో పేద వారైన పురుషులకు, స్త్రీలకు జనరల్ వార్డులు. వారికి ప్రత్యేకంగా డాక్టర్ల సేవ యిక్కడ లభిస్తుంది. రెండవ అంతస్తు కుడి భాగంలో నర్సింగ్ స్టేషన్‌కు కాల్ బెల్‌కల సింగిల్ డబుల్ రూమ్సున్నాయి. థియేటర్, లేబర్ రూమ్స్‌లో ప్రత్యేక శిక్షణ పొందిన నర్సులుగాక ప్రతీ ముగ్గురు రోగులకు ఒక నర్సు వుండేటట్లు ఏర్పాటు చెయ్యబడింది. అకాల ప్రసవాల బిడ్డలకోసం ఇన్‌క్యుబేటర్ వుంది.

మూడవ అంతస్తులో నర్సులు, టెక్నీషియనులకు వసతులు, కమ్యూనిటి కిచెన్ వున్నాయి.

చుట్టూ విశాలమైన పచ్చిక మైదానాలు, పూలమొక్కలు విశ్రాంతి తీసుకునే రోగులకు ఉల్లాసం కలిగిస్తాయి.

రోగులందరివి రిజిస్టరు చేసుకొని, ఇండెక్స్ నెంబర్లు యిస్తారు. వారి మెడికల్ హిస్టరీ రికార్డు చేసి ఫైల్ చేస్తారు. పరిశోధనలకు, స్టాటిస్టికల్ వివరాల సేకరణకు అవకాశం వుంది. సెర్వికల్ కాన్సర్‌ను కనిపెట్టడానికి ప్రత్యేక ఏర్పాట్లున్నాయి.

సమాజంలోని అన్ని వర్గాల శక్తిసామర్థ్యాలకు తగినట్లు న్యాయమైన ఫీజు ఏర్పాటు చెయ్యబడింది. జంటనగరాలలో ప్రయివేటు వైద్యచికిత్స ప్రమాణాలను హెచ్చించడమే నర్సింగ్‌హోం లక్ష్యం. డైరెక్టర్ల బోర్డు ఈ లక్ష్యాలన్నీ ఫలించగలవనే ఆశిస్తోంది.


సుఖదాయకము, సుసంఘటితమూ అయిన ఎయిర్ కండిషన్డు రూమ్


సంపూర్ణమైన ఎక్స్-రే యూనిట్ - మోటార్‌తో పనిచేసే టేబుల్‌తో

డాక్టర్ [శ్రీమతి] రమాబాత్రా
ఎఫ్.ఆర్.సి.ఎస్. (కెనడా)
ఎం.ఆర్.సి.ఒ.జి. (లండన్)
ఎఫ్.ఎ.సి.ఒ.జి. (అమెరికా)

డాక్టర్ బాత్రా హైదరాబాద్ నర్సింగ్ హోమ్‌లో కన్సల్టింగ్ అబ్‌స్టెట్రీషియన్, గైనకాలజిస్టు. వైద్యవిద్యలో బ్రహ్మాండమైన ప్రావీణ్యం సంపాదించుకున్నటువంటి యిట్టి డాక్టర్ లభించడం నర్సింగ్‌హోమ్ అదృష్టమనే చెప్పాలి. ఆమె 1959లో లేడీ హార్డింజ మెడికల్ కాలేజి నుంచి ఎం.బి.బి.ఎస్. 'డిస్టింక్షన్'లో ప్యాసై, ఆ తర్వాత అబ్‌స్టెట్రిక్స్‌లో పోస్టుగ్రాడ్యుయేషన్‌కు కెనడా వెళ్లారు. 1965లో మెక్‌గిల్ అండ్ బ్రిటిష్ కొలంబియా విశ్వవిద్యాలయాల నుండి ఎఫ్ ఆర్ సి.ఎస్. (కెనడా) డిగ్రీతీసుకున్నారు. 1966లో ఎం.ఆర్.సి.ఒ.జి. (లండన్)లో ప్యాసయినారు. కెనడా లోని సస్కాచెవాన్ విశ్వవిద్యాలయంలో గైనకాలజీలో అసిస్టెంట్ ప్రొఫెసరుగా వుంటూ దానికి అనుబంధాలుగా వున్న పెక్కు ఆస్పత్రులలో కన్సల్టెంట్‌గా వుండి, 11 సంవత్సరాల బోధనానుభవం సంపాదించారు. 1970లో అమెరికన్ కాలేజ్ ఆఫ్ అబ్‌స్టెట్రీషియన్స్ అండ్ గైనకాలజిస్ట్స్‌లో ఫెలోగా ఎన్నికై బహు కొలదిమంది భారతీయులకు మాత్రమే లభించిన గౌరవం పొందారు. విదేశాలలో యిటువంటి పోలిక్లినిక్స్‌లో పనిచేసిన అనుభవాన్ని నర్సింగ్‌హోంలో వినియోగిస్తారు.

ఆసుపత్రి ప్రజలకు తెరచి వుంచబడు వేళలు: సా.5-30 గం. నుంచి రాత్రి 8-30 గం. వరకు

డాక్టర్ జి. రాములు
1952లో ఉస్మానియా యూనివర్సిటీ నుండి ఫస్ట్ డివిజన్‌లో ఎం.బి.బి.ఎస్. ప్యాసైనారు. 1965లో అదే విశ్వవిద్యాలయం నుంచి ఎం.ఎస్. (జనరల్ సర్జరీ) ప్యాసైనారు. 1968లో ప్రైవేట్ ప్రాక్టీసు విశేషించబడిన వెంటనే ప్రభుత్వోద్యోగానికి రాజీనామా యిచ్చి స్వంత నర్సింగ్‌హోం ప్రారంభించారు. వేర్వేరు పత్రికలలో ఆయన అరడజన్ వ్యాసాలు (పేపర్స్) ప్రకటించారు. 1968 నుంచి అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజి ఆఫ్ ఇండియాలో మెడికల్ ఆఫీసర్‌గా వున్నారు.

డాక్టర్ మధుసూదనరావు
మృదుభాషి నిరాడంబరులైన డాక్టర్ మధుసూదనరావు హైద్రాబాద్ నర్సింగ్ హోంలో రేడియోలజిస్టు. 1964లో విశాఖపట్నం ఆంధ్ర మెడికల్ కాలేజి నుంచి ఎం.బి.బి.ఎస్. ప్యాసైనారు. తదుపరి డి.ఎం.ఆర్.డి. లో (లండన్) ఉత్తీర్ణులైనారు. పిన్నవయస్కులైనప్పటికీ అచిరకాలంలోనే డాక్టర్ మధుసూదనరావు విస్తృతానుభవం సంపాదించి జంటనగరాలలో చాలా పెద్దదైన ప్రయివేట్ ఎక్స్‌రే క్లినిక్సు నడుపుతూ ప్రాక్టీసు కొనసాగించారు. ఆయన రోటేరియన్ కూడా. అటువంటి సమర్థుడు, అనుభవశాలి అయిన రేడియోలజిస్టు లభించడం నర్సింగ్‌హోం అదృష్టం.

డాక్టర్ నీలకంఠం రమేష్‌కుమార్
ఈ ప్రయత్నంలో చేతులు కలిపిన అతి పిన్నవయస్కుడైన కొత్తడైరెక్టర్ డాక్టర్ నీలకంఠం రమేష్‌కుమార్. 1970 లో ఏప్రిల్‌లో ఉస్మానియా మెడికల్ కాలేజి నుంచి ఎం.బి.బి.ఎస్. ప్యాసైనారు. ఉస్మానియా, నీలోఫర్ ఆస్పత్రులలో రెండున్నర సంవత్సరాలు పనిచేసిన పిదప పోస్టుగ్రాడ్యుయేట్ ట్రెయినింగ్‌కు ఆస్ట్రేలియా వెళ్లారు. ఈ రంగంలో ఉన్నత విధానాలు నేర్చుకొని 1975 సెప్టెంబరులో తిరిగి రాగలరను కొంటున్నారు. ఆయన లేని సమయంలో ఆయన ప్రయోజనాలను శ్రీ జనార్దనరావు డైరెక్టర్, రేవతి టొబాకో కంపెనీ, భాగస్వామి ఆంధ్రో ప్రొడక్ట్సు చూస్తున్నారు. ప్రముఖ ఆర్థికవేత్తగా ఈయన జంటనగరాలకు సుపరిచితులు.

డాక్టర్ కిషన్
హైద్రాబాద్ నర్సింగ్‌హోం సంస్థాపన ప్రతిపాదన తలపెట్టినదే డాక్టర్ పి.కిషన్. నర్సింగ్‌హోం చైర్మన్‌గా ఆయన తొలి ప్రయత్నాలు, మార్గదర్శకత్వం యితరులకు అత్యధికమైన ఉత్తేజాన్ని కలిగించాయి. డాక్టర్ కిషన్ విస్తృతానుభవం కల సర్జన్. 1956లో ఉస్మానియా మెడికల్ కాలేజీ నుండి ఎం.బి.బి.ఎస్. పూర్తిచేసి అదే కాలేజీ నుంచి 1961లో ఎం.ఎస్ ప్యాసైనారు. 15 సంవత్సరాలు ప్రభుత్వ సేవచేసి, ఉస్మానియా అండ్ గాంధీ మెడికల్ కాలేజీలలో అధ్యాపకులుగా వున్నారు. డాక్టర్ కిషన్ ఇంటర్నేషనల్ కాలేజి ఆఫ్ సర్జన్సులో ఫెలో కూడా.


అపూర్వమైన డ్యూయల్ లైట్ ఏర్పాటు కల ఆపరేషన్ థియేటర్

హైదరాబాద్ నర్సింగ్ హోమ్‌కు
హృదయపూర్వక శుభాభినందనలు

ఇంట్రావెన్ ఫార్మస్యూటికల్స్ ప్రైవేట్ లిమిటెడ్
బాలనగర్, హైదరాబాద్.

ఆంధ్రా సర్జికల్ ఎంపోరియం
స్టేషన్ రోడ్, హైదరాబాద్.

ఉదయ్ ఇంజనీరింగ్ కో.
తిలక్ రోడ్, హైదరాబాద్.

కవితా మెడికల్ హాల్
నాంపల్లి, హైదరాబాద్.

ఫైలాజికల్ ఎవాన్స్ లిమిటెడ్
ఆజామాబాద్, హైదరాబాద్.

కదియవార్ స్టోర్సు
ఆబిడ్ రోడ్, హైదరాబాద్.

సీమెన్స్ ఇండియా లిమిటెడ్
ఫతే మైదాన్, హైదరాబాద్.

జైన్ ఫార్మసీ
సిద్దియంబర్ బజార్, హైదరాబాద్.

ఖంధారీ బ్రదర్స్
గోషామహల్ రోడ్, హైదరాబాద్.

అఫ్‌జల్ మోటార్స్
హైదరాబాద్.

ఏబట్ లేబరేటరీస్
'మైక' హైదరాబాద్.

సన్ - సిప్
హైదరాబాద్.


ఎలెక్ట్రానిక్ డిటెక్టరుతో పాథాలజీ లేబరేటరీ

హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు

మాడరన్ ట్రేడ్ లింక్స్ వారికి

మెయిన్‌రోడ్డు, నిడదవోలు, పశ్చిమ గోదావరిజిల్లా

AARARO

వివిధ పాలు పట్టు సీసాలకు

ఆంధ్రప్రదేశ్‌కు హోల్ డిస్ట్రిబ్యూటర్లు

నేడు వారి షో రూం తెరచుచున్న తరుణమున

మా హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు

ప్లాస్కాన్స్

ఆరారో ఉత్పత్తిదార్లు

35, వేలాచెరిమెయిన్‌రోడ్డు, మద్రాసు-600032.

భద్రాచల క్షేత్రం

శ్రీరామనవమి, శ్రీ సీతారామచంద్ర

స్వామివారి కళ్యాణోత్సవములు

ది 24-3-1974 నుండి ది 6-4-1974 వరకు

వైభవముగా జరుగును.

ది 1-4-74 సోమవారము పగలు 10-30 గం. నుండి 12-30 గం.ల వరకు

శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణము. విజయవాడ ఆల్ ఇండియా రేడియోవారి సౌజన్యమున కళ్యాణ మండపములో ప్రత్యేక వ్యాఖ్యానము రిలే గావించబడును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

సూచన:— రూ. 616—లకు కళ్యాణం టిక్కెట్లు కొన్న భక్తులకు వుచిత వసతి సౌకర్యములు, కళ్యాణం తిలకించుటకు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడును. పుణ్యాలవారల ధర్మనమునకుకూడా ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడును.

(సం) అల్లూరి మూర్తిరాజు, చైర్మెన్ అండ్ ట్రస్టు బోర్డు మెంబర్లు

(సం) వి నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అండ్ అసిస్టెంటు కమీషనర్.



వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు, ఆర్. ఎం. పి. ఇండ్ ఎస్. ఎం. పి. క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, మేహమచ్చలు, సవాయేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్మునొప్పి, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి. మందులు పుచ్చుకోనండి.

సంప్రదించు వేళలు ఉ. 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు

సంప్రదింపునకు ఫీజు రు 3—00

ప్రతినెల :	బసచేసే ప్రదేశములు
24	గుంటూరు ఉడిపి శ్రీ కృష్ణభవన్, స్టేషన్ రోడ్
25	చిలకలూరిపేట ఉడిపి లాడ్జి, ఆంధ్రబ్యాంక్ ఎదుట
26	ఒంగోలు : హొటల్ అభిలాష్, మెయిన్ రోడ్డు
27	నెల్లూరు : శ్రీ కోమల లాడ్జి, జి. జి. స్ట్రీట్
28	తిరుపతి : హొటల్ భీమాస్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు : ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్.

KARTHIKEYA VAIDYASALAI,
Palani-624601, Tamil Nadu

మ్యునిసిపల్ ఆఫీసు, కాకినాడ, 19-3-74.

టెండరు నోటీసు నెం. 19/73—74.

టెండరు నోటీసు

క్రింది పనులకు కమీషనర్ అండ్ స్పెషల్ ఆఫీసర్, కాకినాడ మ్యునిసిపాలిటీ లేదా ఆయన ప్రతినిధిచే 9—4—74 తేదీ మధ్యాహ్నం3—00 గంటలవరకు సీలువేయబడిన టెండర్లు స్వీకరించబడి, అదేరోజున మధ్యాహ్నం 3—30గంటలకు తెరువబడును. టెండరు షెడ్యూల్స్ షరతులు మ్యునిసిపల్ ఇంజనీర్ కాకినాడ వారి నుంచి ప్రతి ఐటం ఎదుట సూచించబడిన ఖరీదును మ్యునిసిపల్ ట్రెజరీ, కాకినాడలో రొక్కంగాని, మనియార్డరుద్వారా గాని 9.4.74 తేదీ మధ్యాహ్నం 12—00 గంటలలోపుగా చెల్లించి పొందవచ్చును. ప్రతి ఐటం ఎదుట ఎర్నెస్టు మనీ క్రింద సూచించబడిన మొత్తమును 9—4—74 తేదీ మధ్యాహ్నం 2—00 గంటల లోపుగాగాని, అంతకుముందు గాని రొక్కంగాగాని, మనియార్డరుగాగాని చెల్లించవలెను. డిమాండ్ డ్రాఫ్టులు అంగీకరించబడునుగాని చెక్కులు అంగీకరించబడవు. ఎర్నెస్టుమనీధరావతు లేకుండా అందిన టెండర్లు తిరస్కరించబడగలవు. ఏ టెండరునైనా లేక అన్ని టెండరలను ఏకారణాలు తెలుపకనే అంగీకరించే హక్కు లేదా తిరస్కరించే హక్కు సందర్భానుసారంగా కొన్నిటికు లేదా కాంట్రాక్టు కమిటీకి కలదు.

వరుస నెం.	పనివివరము	షెడ్యూలు ఖరీదు రు.	ఇ. ఎం. డి. మొత్తము రు.
1.	రామారావు పేట నాగేశ్వరరావు వీధిలో పట్టాభి వీధినుంచి సాంబమూర్తి వీధివరకు మేస్నరీ డ్రెయిన్ నిర్మాణం.	5—15	333—00
2.	మ్యునిసిపల్ ఆఫీసు, ట్రావెలర్స్ బంగళా, పెటబుల్ మార్కెట్, వాటర్ వర్క్సులకు ఐరన్ గేటంగ్స్ సమకూర్పుట.	10—30	395—00
3.	కాకినాడ మ్యునిసిపల్ ఆఫీసు కాంపౌండ్‌లో సైకిల్ షెడ్ నిర్మాణం.	10—30	390.00
4.	జగన్నాయకపూర్ మార్కెట్ వీధికి స్పెషల్ రిపేర్లు.	15—45	968—
5.	వాటర్ వర్క్స్ స్మిత్ గేట్ నుంచి రాజా రామమోహన రాయ్ రోడ్డు (డి. ఎం. జ. బంగళారోడ్డు) వరకు వి. టి. సర్ఫేస్ పునరుద్ధరణ.	10—30	538—00

కమిషనర్ అండ్ స్పెషల్ ఆఫీసరు ఇన్‌ఛార్జి,
కాకినాడ మ్యునిసిపాలిటి.

తెలుగునాడు

గుంటూరు

ఆంధ్ర ఆర్. టి. సి. సిబ్బంది సహకార పరపతి సంఘం వార్షికోత్సవం శ్రీ తుమ్మల రంగారెడ్డి అధ్యక్షతన జరిగింది. శ్రీ కాకాని రామమోహనరావు గౌరవ అధ్యక్షులుగా శ్రీ గాదె లింగనేయులు అధ్యక్షులుగా శ్రీమతి విజయరామానుజం శ్రీ కస్తూరి సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా శ్రీ పేరి కృష్ణమూర్తి ప్రధాన కార్యదర్శిగా శ్రీ అద్దంకి వెంకటేశ్వరరావు అర్గనైజింగ్ కార్యదర్శిగా శ్రీ పి.వి. పి. యస్. రెడ్డి కోశాధికారిగా ఎన్నికైనారు. సంఘ సభ్యులు స్పెషల్ సెంటర్ మహాసభ జరుపాలని తీర్మానించారు. సహకార పంపిణీ ఎన్నికలు జరిపించడం సభ్యుల విధులను తెల్పారు. ఉపాధ్యాయ మాజీల సహకార సంఘం సమావేశంలో శ్రీ ఎన్. సింగారం కన్వీనర్‌గా ఎన్నుకోబడ్డారు. కార్యదర్శి శ్రీ డి. నరసింహులు కృతజ్ఞతలు తెలియచేశారు.

బయ్యారం

ఖమ్మంజిల్లా యెల్లెందుతాలూకా బయ్యారం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలవార్షికోత్సవం 13వ జరిగింది. శ్రీ ఆర్. సుబ్బ సుందరరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. శ్రీ ఎన్. పురుషోత్తంరెడ్డి సభకు అధ్యక్షత వహించారు. శ్రీ ఎన్. నాగేశ్వరరావు, శ్రీ సాంబయ్య శ్రీ రాఘవేంద్రరావు, శ్రీ జి. చలపతిరావు ప్రసంగించారు. శ్రీ తిరుమల వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

నర్సాపురం

నర్సాపురం వై. యన్.కాలేజీ ద్వితీయ స్నాతకోత్సవం ఆర్. డి.ఒ. శ్రీ యూసుఫ్ అధ్యక్షతనజరిగింది. జిల్లా రెవిన్యూ అధికారి శ్రీ టి.వి.ఆనందకుమార్ విద్యావిధానం గూర్చి ప్రసంగించారు. కళాశాల కార్యదర్శి శ్రీ చెన్నప్రగడ సభ్యులు డాక్టర్ ఎం. ఎస్. శాస్త్రి పంజారి రామచంద్రరావు ప్రభృతులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ శ్రీ కె. సత్యనారాయణ స్వాగతం పలికారు. 595 మంది విద్యార్థులు డిగ్రీలు తీసుకున్నారు.

తెనాలి

తెనాలి తాలూకా పట్టణ కాపు, తెలగ, బలిజ జనాభా సంఘం శ్రీ సజ్జాల సుబ్బారాయుడు అధ్యక్షతనజరిగింది. శ్రీ లోటుకూర వెంకటేశ్వరరావు అధ్యక్షుడుగా శ్రీమతి సోం ... ఉపాధ్యక్షులుగా శ్రీ శీలం గురవయ్య కార్యదర్శిగా శ్రీ ... సుబ్బారావు ... కారిగా ఎన్నికయ్యారు. ... కమిటీ ఏర్పాటైంది.

కొవ్వూరు

ఆంధ్ర గీర్వాణ విద్యాపీఠం 61వ వార్షికోత్సవం ఆంధ్ర విశ్వవిద్యాలయం భాషా ప్రవీణ తృతీయ స్నాతకోత్సవంప్రిన్సిపాల్ తల్లావఝల సూర్యనారాయణరావు వర్ధంతి మార్చి 14న జరిగాయి.

సబ్‌జడ్జి శ్రీ కె. దారాబ్ అధ్యక్షతన జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీ ... రావు సంగ్రహ వార్షిక నివేదికను చదివారు. విద్యాపీఠం కార్యదర్శి శ్రీ ... ప్రముఖ శ్రీ ... మోసం ... శ్రీ సూర్యనారాయణరావు ... శ్రీ కె.వి.ఎస్. అప్పారావు ప్రభృతులు ప్రసంగించారు.

రేపల్లె

గుంటూరుజిల్లాలో ఇప్పటికి 2 లక్షల 50 వేల ... పెనాలు ... కొంపనీలు ... రెడ్డి ... శ్రీ ... లక్ష్మి నారాయణ తెలియు చేశారు. ... ఇంకా ... గలదని ఆశిస్తున్నామని ఆయన చెప్పారు.

నర్సంపేట

నర్సంపేట తాలూకా యువజన కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి శ్రీ ... అధ్యక్షతన నర్సంపేట గ్రామ పంచాయితీ హాలులో నర్సంపేట యువజన కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం జరిపి ఈ దిగువ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శ్రీయుతులు కె. లక్ష్మయ్య, కె. నరసయ్య, ఆర్. కొమరయ్య, కె. ఆనంద్ ప్రస్తుతులు ... వారు. కార్యవర్గం: అధ్యక్షుడు: శ్రీ కె. లక్ష్మయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ ఇ. కృష్ణారావు, ప్రధానకార్యదర్శి: శ్రీ ఆర్. కొమురయ్య, సంయుక్త కార్యదర్శి: శ్రీ కె. శంకరయ్య, కోశాధికారి: శ్రీ కె. ఆనంద్ ఆర్గనైజర్స్: శ్రీ కె. నర్సయ్య, శ్రీ ఆర్. సాంబయ్య, ఆఫీసు కార్యదర్శి: శ్రీ యు. సాంబయ్య, సభ్యులు: శ్రీయుతులు టి. సమ్మయ్య, సిహెచ్. చక్రపాణి, ఎ. రామిరెడ్డి.

ఏలూరు

ఏలూరులో శ్రీ పేరుపోల్న శ్రీరామమూర్తి (55) మార్చి 17వ తేదీన మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు కలరు. శ్రీ శ్రీరామమూర్తి చాలాకాలం ఆంధ్రాబ్యాంక్ లో ఏజెంటుగా పనిచేశారు.

సంగం జాగరమూడి

సంగం జాగర్లమూడి గ్రామంలో క్రొత్తగా నిర్మించిన ప్రసూతి కేంద్రానికి శ్రీ కొత్త సూర్యనారాయణ తమ భార్య శ్రీమతి తోఫె మ్ముద్దిస్మారకార్థం పదివేల రూపాయలు విరాళమిచ్చారు.

గిద్దలూరు

రాజంపేటజిల్లా పారెస్టు ఆఫీసర్ శ్రీ సిహెచ్. లక్ష్మీపతి, గిద్దలూరు జిల్లా పారెస్టు ఆఫీసర్ శ్రీ ఎస్. చంద్రపాల్, తమిళనాడు అటవీశాఖాధికారి సహకారంలో కడప, చిత్తూరుజిల్లాలలో దొరికే రక్త చందనపు కర్ర సంబంధించి ... గోడవున్స్ పుండగా వచ్చి చేశారు. దీనివిలువసుమారు నాలుగు లక్షల రూపాయలు. ఇది జపాన్‌కు ఎగుమతి చేయబడుతున్నది.

ఒంగోలు

ప్రకాశంజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం 16న యిక్కడ ఛైర్మన్ శ్రీ డి.వి. రమణారెడ్డి అధ్యక్షతన జరిగింది. రు.69 లక్షల మిగులు బడ్జెటును సమావేశం ఏకగ్రీవంగా ఆమోదించింది. మొత్తం ఖర్చు రు. 2.55 కోట్లు.

నిజామాబాద్

నిజామాబాద్‌జిల్లా ... కార్యకర్త ... శ్రీ ఎ. ... అధ్యక్షతన ... జరిగింది. ... మొత్తం ... ప్రాథమిక ...

సహకార పంచాయితీ ఎన్నికలు జరిపించడం ... (continued from above)

నడకుదురు

కాకినాడ తాలూకానడకుదురు గ్రామ పంచాయితీకి చెందిన 1972—73 సంవత్సరం 1973—74 సంవత్సరం యూనిట్ ఎన్నికలు, పంచాయితీ సర్పంచ్ శ్రీ గుల్లిపల్లి రామలు, సభ్యుల ఆధిపత్యంలో పునర్నిర్మాణం చేయబడ్డాయి.

తాడేపల్లిగూడెం

తాడేపల్లిగూడెం తహశీల్దారు శ్రీ ఎస్. శ్రీరామమూర్తి అగ్నిబాధితులకురు.22,750 లను పంచిపెట్టారు.

ముక్కేపల్లి

మంత్రి శ్రీ పత్తిపాటి సుబ్బారావు మునుపు పల్లిలోని సహకార మార్కెటింగు సొసైటీని సందర్శించారు. సంఘాధ్యక్షులు సొసైటీ పనిచేసే విధానాన్ని వివరించారు.

పామర్రు

మంత్రి శ్రీ పత్తిపాటి సుబ్బారావు యిటీవల పామర్రులోగల కృష్ణాజిల్లా ప్రత్తి ఉత్పత్తిదార్ల సహకార మార్కెటింగు సొసైటీని దర్శించారు. అధ్యక్షుడు శ్రీ వాసుదేవ దత్త ప్రసాదరావు, వైస్ ప్రెసిడెంట్లు స్వాగతం చెప్పారు. తర్వాత మంత్రి సొసైటీని, అందలి భాగాలను చూసి, సంఘం కృషిని అభినందించారు. ప్రత్తి ఉత్పత్తిదార్ల గోష్ఠిలో మంత్రి ప్రసంగించారు.

సత్తుపల్లి

సత్తుపల్లి తాలూకాలో ఆంధ్ర ప్రదేశ్ హరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘానికి ఈ క్రింది సభ్యులను ఎన్నిక చేశారు. అధ్యక్షుడు : శ్రీ బి. ఆదాం, కార్యదర్శి : శ్రీ బి. ... కోశాధికారి : శ్రీ పి. ... ప్రభృతులు శ్రీ ఎం. కె. ... శ్రీ బి. పరిపాలనందం.

విశాఖపట్నం

విశాఖపట్నం నౌకాశాల అధినాయకుడు సంఘానికి శ్రీమతి బాలకృష్ణ చెట్టి ప్రారంభోత్సవం చేశారు.

ఐలవరం

ఐలవరంలో అగ్ని ప్రమాదం జరిగి 61 ఇళ్ళు, పశువుల పాకలు, గడ్డివాములు, కాలిపోయాయి. ఒక బ్రాహ్మణ యువకుని ... ఆస్తినష్టం ... ధాన్యం, ఖరీదు, కొంత రేణ్ణి, బంగారం కాలిపోయాయి.

మంచిలి

మంచిలి గ్రామపంచాయితీవారు1973—76 సంవత్సరం పన్నులు ఆదాయం ... చేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ మంతెన భూపరాజు పూర్తి సహకారం అందించారు.

విజయనగరం

ఆంధ్ర అభ్యుదయ రచయితల సంఘం విజయనగరం శాఖ నాటిక రచనల పోటీ నిర్వహిస్తున్నది. ప్రథమ బహుమతి రు. 100—లు, ద్వితీయ బహుమతి రు. 75—లు, ప్రవేశ రుసుముతో ఏప్రిల్ 30 వ తేదీలోగా రచనలు ఈ క్రింది చిరునామాకు చేరాలి. బహుమతి పొందిన రచనలతోపాటు మరి మూడు ఉత్తమ రచనలు ఈ సంఘం తరఫున ప్రచురించ బడతాయి. వివరాలకు సీరపాణి, కార్యదర్శి, అభ్యుదయ రచయితల సంఘం శాఖ, వెరుటూరివారి వీధి, విజయనగరం — 2.

అత్తిలి

పశ్చిమ గోదావరి జిల్లా అత్తిలిలో యువజన కళాసమితి ద్వితీయ నాటికపోటీలు ఏప్రియల్ 19, 20, 21 తేదీలలో జరుగును. మార్చి 30 లోగా దరఖాస్తులు పంపాలి. వివరాలకు తమ పేర వ్రాయాలని కార్యదర్శి శ్రీ పోతురాజు సూర్యనారాయణ వ్రాస్తున్నారు.

పెడన

కృష్ణా జిల్లా పెడనలో సుమారు రు. 2 లక్షలతో శ్రీ ఆర్యవైశ్య సంఘంచే శ్రీ వాసవీ కన్యకా పరమేశ్వరీ ఆలయం నిర్మించబడింది. శ్రీ కన్యకా పరమేశ్వరి, బాలత్రిపుర సుందరీ, మహిషాసుర మర్దని విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఆలయ ప్రాంగణంలో నవగ్రహాలు, శ్రీ వెంకటేశ్వరస్వామి, శివపార్వతి ప్రతిష్ఠ సందర్భంగా అన్నదానం జరిగింది. వారంరోజులపాటు హరికథలు, సంగీత కచేరీలు జరిగాయి.

బందరు

బందరులోని ఈడేపల్లి, చిలకలపూడి ప్రాంతాలలో భారతీయ విద్యాపీఠం ఆధ్వర్యాన నిర్వహింపబడే శిశు విద్యా మందిరాల ప్రథమ వార్షికోత్సవ సభ 9 న యిక్కడ జరిగింది శ్రీ ... అధ్యక్షత వహించారు. ... శ్రీ ... రావు ...

రేడియో

శక 1895 చైత్ర 4
సోమవారం మార్చి 25

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయం:6—00 వందేమాతరం,6.04 మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—40 సూక్తిసుధానిధి, 6—45 వార్తా సేకరణ, 7—04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయం 7—30 సంగీత సుధ, 7—40 ప్రాం.వా., 7—45 చిత్రసీమ, 8—25 సుస్వరశివరం, మధ్యాహ్నం: 12—05 సంగీతసుధ ఎస్. ఎల్. గానసరస్వతి, 12—40కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ, 1—30 సుస్వర శివరం, సాయంత్రం: 5—30 విజయవాడ రిలే, 6—05 ప్రాం. వా., 6—25 స్థానిక ప్రకటనలు, 6—30 గ్రామసీమలు, 7—45 మారు కోరినపాటలు. 8—15 రాల్లపల్లి జి. జయరామన్:జయబెన్, 9—30 లలితసంగీతం, 9—40 ఆసర భారతి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 సంస్కృత పరిచయం, 7—40 ప్రాం. వా., 7—45 సంగీత శిక్షణ, 8—25హైదరాబాద్ రిలే. మధ్యాహ్నం 11—45 చిత్రతరంగిణి, 12—05 వార్త్య బృందము, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి, 1 30 పంజుపూరి లక్ష్మి, 2—10 చిత్రతరంగిణి. సాయంత్రం 5—30 పంజుపూరి లక్ష్మి, 6—05 ప్రాం. వా., 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 6—30బాలవినోద్, 6—40 కబుర్లు, 7—40 యువవాణి, 9—30 ప్రాదేశిక సుగం సంగీత్, 9—45 ... శాంతి, 10—30 ప్రసారసమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 5—55వందే మాతరం, మంగళ గానం, 6—35సంగీతామృతం రామపాదపురం కృష్ణన్, 7—25 సెల్లిక్షే శ్వాస్కరం, 7—45వి. ఆర్. గజ ... 9—04 చిత్రగానం. మధ్యాహ్నం 12—04 చిత్రగానం,12—50 సంగీత మంజరి, 1—04సుమార్లి సుదుర్లె ఎస్. సోమసుందరం, 2—10 వార్త గోష్ఠి, 2—30 టి. కె. వెంకట్రామన్, 3—04 ... సాయంత్రము 5—04టి. కె. వెంకట్రామన్, 6—05 చిత్రగానం, 6—15 వర్తగోష్ఠి,7—00 చిత్రగానం, 9—15 నాద, ఇయలిసై నాటకం, 10—30 చిత్రగానం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు - బి 211 3 మీ

ఉదయం.6—55వందేమాతరం, మంగళ ధ్వని, 7—05 ఇ. వా., 7—15 ... విశేష, మధ్యాహ్నం. 12—30 ఇ. వా., సాయంత్రం: 6—30 నాటక, 7—05 ఇ. వా., 11—00 ప్రసారసమాప్తి.

నిడుప్రోలులో అగ్నిప్రమాదం

26 ఇళ్ళు దగ్ధం

నిడుప్రోలు, మార్చి 23: నిడుప్రోలు రైల్వేస్టేషన్ సమీపంలోని రేపుపాలెంలో ఇటీవల సంభవించిన అగ్నిప్రమాదంలో 26 పూరిండ్లు, రెండు గడ్డివాములు, రెండుధాన్యపురాసులు,ఇంటిసామానులు దగ్ధమైనాయి. అగ్నిమాపకదళం సకాలంలో వచ్చి ప్రమాదాన్ని ఆపు చేశారు. (సం. వి.)

అతి ప్రశస్తమైన

వరలక్ష్మి

ప్రతి సీజను తాజా స్టాక్ నుండి లభించును.

వివరాలకు సంప్రదించండి లేదా వ్రాయండి

మెస్సర్స్ పటేల్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్,

153, పాటిల్‌పేట్, జల్గాన్

425001, జల్గాన్‌జిల్లా (మహారాష్ట్ర)

సంపూర్ణఆరోగ్యం పొందండి

నరముల బలహీనతకు, ధక్తినష్టమునకు, శీఘ్ర స్ఖలనమునకు, ప్రత్యేక మహావ్యాధులకు, చికిత్స చేయబడును.

డా॥ రాయ్

గుప్తరోగముల నివారణ నిపుణులు.

అలంకార్ టాకీసు ఎదుట, గాంధీనగరం : : విజయవాడ-3.

(సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు

TELEVISION COURSE

35 సంవత్సరముల అనుభవము కలిగి దక్షిణ ఇండియాలో ప్రధానమైన ఈ సంస్థచే పటువైన ప్రాక్టికల్ ట్రెయినింగ్‌తో-కోర్సు మెటీరియల్ ప్రతి విద్యార్థికి ఇవ్వబడును - ప్రాస్పెక్టస్ కొరకు రు. 2/- లు ఎం. ఓ. చెయ్యండి :

V. S. RAJAGOPALAN'S TECHNICAL INSTITUTE
(Established 1938) Smith Lane Madras-2
(Near TVS — Opp Indian Overseas Bank)
Phone: 86113.

మా హృదయపూర్వక శుభాకాంక్షలు



ఇందుకు సంబంధించిన అదన వివరములకు ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు నందలి మా బ్రాంచిలలో దేనినైనా సంప్రదించండి.

ది కరూర్ వైశ్య బ్యాంక్ లిమిటెడ్.

రిజిస్టర్డు ఆఫీసు: కరూరు

వివాహాలు

విజయవాడ, మార్చి 23: ప్రగతినికేతన్ హెడ్మాస్టరు శ్రీ కోటగిరి సీతారామమూర్తి కుమార్తె చి. సౌ. వేదవతికి, వెంకటగిరి వాస్తవ్యులు శ్రీ కె. రామయ్యనాయుడు కుమారుడు చి. విశ్వనాథంకు మార్చి 13 న కానాని గిల్డ్ హోంలో వివాహం జరిగింది.

• • •

గుంటూరు, మార్చి 23: రిటైర్డు సహకార సంఘాలడిప్యూటీ రిజిస్ట్రార్, శ్రీ ఎస్. ఆర్. నారాయణస్వామి నాయుడు, కుమారుడు చి. గోపాలకృష్ణకు, తాడికొండ వాస్తవ్యులు శ్రీ బండ్లమూడి మల్లికార్జునరావు కుమార్తె, చి. సౌ. రాజకుమారికి మార్చి 10 న గుంటూరులో వివాహం జరిగింది.

• • •

విజయ వాడ, మార్చి 23: బెజవాడ మెడికల్ అసోసియేషన్‌సహాయ కార్యదర్శి డాక్టర్ అయ్యంకి శ్రీరంగ కుమార్తె చి. సౌ. వసంతలక్షకు,మద్రాసువాస్తవ్యులు శ్రీమునులుగుబ్బి.శంబమూర్తి కుమారుడుయుం. ఎస్.సుబ్రహ్మణ్య స్వరశర్మ (టెక్స్ టాస్ క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్ ఇన్‌ఛార్జి)కూ మార్చి 10 న వివాహం జరిగింది.

• •

తెనాలి,మార్చి23: శ్రీ కారుమంచి పాండురంగప్రసాదు సోదరి చి. సౌ. పద్మజకి, శ్రీ ప్రత్తిపాటి అప్పారావు కుమారుడు చి. వెంకట సత్యనారాయణ (హెచ్. పి. ఎల్. కలకత్తా) కు మార్చి 10 న తెనాలిలో వివాహం జరిగింది.

• •

విజయవాడ వాస్తవ్యులు శ్రీ యు. డి. ప్రసాదరావు జ్యేష్ఠకుమారుడు చి. సుబ్బరాయ శర్మకు, హైదరాబాదు వాస్తవ్యులు శ్రీ కె. వి. రంగారావు తృతీయ కుమార్తె చి. సౌ. ప్రసూనకు మార్చి 9 న తేదీన హైదరాబాదులో సచ్చిదానంద ఆశ్రమంలో వివాహం జరిగింది.

• • •

శ్రీ పాటిబండ కె. వి. ప్రసాదరావు తృతీయ కుమారుడు చి. వెంకట సుబ్బారావుకు, చీరాల వాస్తవ్యులు శ్రీరాజమహేంద్ర వెంకట సుబ్బారావు ద్వితీయ కుమార్తె చి.సౌ. సుశీలాదేవికి మార్చి 9 వ తేదీన చీరాల ఆర్యవైశ్య కళ్యాణమంటపంలో వివాహం జరిగింది.

• • •

విజయవాడ రామమోహన్ ... శ్రీ టి. వెంకయ్యనాయుడు కుమార్తె చి. సౌ. దుర్గాకుమారికి, మద్రాసు వాస్తవ్యులు డాక్టర్ కె. రామనారాయణనాయుడు కుమారుడు డాక్టర్ కృష్ణారావుకు మార్చి 10న ... వారి ఆవరణలో వివాహం జరిగింది.

ముగింపుతేదీ ఏప్రిల్ 15 వరకు పొడిగింప బడినది

గెలుచుకోండి వేసవి శెలవలలో ఉచిత ప్రయాణము



5 మొదటి బహుమతులు
విమానంలో మీరు కాశ్మీర్‌వెళ్ళి 6 రోజులు ఉండి తిరిగిరావచ్చు.

10 రెండవ బహుమతులు
విమానంలో బెంగుళూరు వెళ్ళి అచటి నుంచి మైసూరు పరిసర ప్రాంతాలలో 8 రోజులు గడిపి రావచ్చు.

35 మూడవ బహుమతులు
మద్రాసు పరిసర సుందర ప్రదేశాలు స్పెషల్ టీలక్స్ బస్‌లో 3 రోజులపాటు యాత్రలు చేసి రావచ్చు.

ఒకేసారి రెండు లాభాలు

ampro GLUCOSE BISCUITS

నిబంధనలు

ఉగాది శుభాకాంక్షలు!

మార్చి 29 విడుదల!

విజయవాడ: శ్రీ వెంకటేశ్వరా A/c

గుంటూరు: నాజ్ అప్సరా A/c

తాహిర్ హుసేన్ సమర్పించు

మద్‌హోష్

రామకృష్ణ ఫిలింస్

నిర్మాత: తాహిర్ హుసేన్. సంగీతం: R.D.బర్మన్

అశేష ఆంధ్రప్రభ పాఠకులకు మా ఉగాది శుభాకాంక్షలు!

విజయవంతంగా ప్రదర్శింపబడుచున్న మా శతదినోత్సవ చిత్రం..

శ్రీ గౌతమ్ పిక్చర్స్

వాడే వీడు

నిర్మాత. యస్.రామబ్రహ్మం దర్శకత్వం: డి.యోగానంద్

కథ, మాటలు. డి.వి.నరసరాజు

నర్సీపట్నం	వీరరాజు
పామూరు	సుబ్బరాయ
కాశీబుగ్గ	దుర్గా కళామందిర్
సూళ్ళూరు పేట	కనకదుర్గ
పుక్కిలంక	ప్రసాద్
కోట	రాజరాజేశ్వరి
పందలపాక	వెంకటకృష్ణ
అత్తిలి	కనకదుర్గ
వడాలి	లక్ష్మి
కూచిపూడి	సీతారామ
వాండ్రప్రాడి	వెంకటేశ్వర
కారంచేడు	లక్ష్మి
నాగాయలంక	గాయత్రి
అనంతపల్లి	విజయ
తిమ్మసముద్రం	శ్రీనివాస
అమరావతి	శ్రీనివాస

గౌతమి రిలీజ్.

ప్రముఖ తారాగణంతో మా రాబోవు చిత్రం!

శ్రీ గౌతమ్ పిక్చర్స్ ప్రొడక్షన్ నెం. 3.



ఉగాది శుభాకాంక్షలతో అతి త్వరలో!

శత్రుఘ్న సిన్హా, షర్మిలా టాగోర్.. అజిత్ భవన్... పద్మ ఖన్నా బిందు అరుణా ఇరానీ

సంగీతం: R.D.బర్మన్

A.B. ఫిలింస్ (ప్రై) లి. వారి

సైతాన్

ఆంధ్ర: శ్రీ విజయలక్ష్మి కి.పి.జయలక్ష్మి పిక్చర్స్

జాంగో హీరో ఫ్రాంకో నీరో మరియు ప్రమీలా టెక్నిక్ హీరో భయంకర గూఢచారి చిత్రం!

29—3—74 ఉదయం ఆటలో భారతదేశంలో ప్రథమ విడుదల!

వి. యవాం — అలంకార్

విశాఖపట్నం — సపరంగ్

నెల్లూరు — శ్రీ లీలామహల్

వేర్ ది వల్చర్స్ ఫ్లై

(కలర్)

WHERE THE VULTURES FLY IN COLOR

నిర్మలా రిలీజ్

లోకసత్త చదవండి

అనన్య సామాన్యమైన ప్రచారంకల —

మరొక దిన పత్రిక

ఉగాది శుభాకాంక్షలతో!

నళినశ్రీ కళానిలయం (కాకినాడ) సమర్పించు నళినశ్రీ ప్రొడక్షన్స్

నిత్యసుమంగళి

నిర్మాత, దర్శకుడు బి.యస్.ఆర్

కథ ఆర్.కె.ధర్మరాజ్ మాటలు విజయరత్నం పాటలు దాశరథి, కొసరాజు ... యస్.రాజేశ్వరరావు ... రాజేంద్రకుమార్ ... అంకిరెడ్డి ... రామారావు

... అశోక్ కుమార్ పిక్చర్స్ రిలీజ్

ఉగాది శుభాకాంక్షలతో!

భారతి
సావిత్రి
జి. వరలక్ష్మి
బేబి సరళ
భానుమతి (జూ)
సుజాత
ఉషా చౌదరి
వసంతమాల
జయవిజయ
మరియు
ప్రఖ్యాత దక్షిణ భారత నటి
కల్పన
(తెలుగుతెరకు తొలిపరిచయం)

కృష్ణంరాజు
సుమ్మడం
రావు గోపాలరావు
మాడా
లకనం
బాలకృష్ణ
సీతారాం
రమేష్
రామ్ చందర్
మోదుకూరి సత్యం
మరియు
జగ్గయ్య

అతిథి నటులు.
రాజబాబు
అల్లు రామలింగయ్య
ప్రభాకర రెడ్డి
రాజనాల
డా॥ శివరామకృష్ణయ్య

కథ: గుల్షన్ నందా
మాటలు: పినిసెట్టి
పాటలు: ఆత్రేయ, సి.నారాయణరెడ్డి, దాశరథి, ఆరుద్ర, కొసరాజు
సంగీతం: ఘంటసాల
నేపథ్య సంగీతం: యస్. రాజేశ్వరరావు
కెమేరా: అన్నయ్య
కళ: ...
నృత్యం: వెంపటి సత్యం
ఎడిటింగ్: ...
...

రామవిజేతా ఫిలింస్

తులసి

స్క్రీన్‌ప్లే - దర్శకత్వం: కె.బాబూరావు నిర్మాత: కె.వి.ప్రభాకర్

లక్ష్మీ ఫిలింస్ రిలీజ్

ముహూర్తం కోసం ఎదురు చూస్తున్న

శ్రీ లక్ష్మీ నరసింహా ప్రొడక్షన్స్

రాధమ్మ పెళ్లి

కథ-మాటలు-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: దాసరి నారాయణరావు

నిర్మాతలు: మావుళ్ళయ్య, రామతారకం

సంగీతం: రమేష్ నాయుడు కెమేరా: కన్నప్ప

ఆంధ్ర: రఘురామ ఫిలింస్ (తారకరామ రిలీజ్) సీడెడ్: నవభారత్ ఫిలింస్ నైజాం: శ్రీ తారకరామ

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA N... RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం   THE LARGEST CIRCULATED TELUGU DAILY   ★★   4/VJ-36

ఎల్లప్పుడుయిల్లు మరియుఆఫీసులకు
"అరిష్టా"
మన్నికగల కాంతివంతమైన బల్బులనే వాడండి.
తయారుచేయువారు అరిష్టా ఎలక్ట్రిక్‌లాంప్‌వర్క్సు హైదరాబాద్-37
డిస్ట్రిబ్యూటర్సు అక్షయ్‌ట్రేడ్‌ఏజన్సీస్ విజయవాడ-1

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు శంకా191

సంపుటి : 39   సంచిక : 82   విజయవాడ   26-3-1974   మంగళవారం   6 పేజీలు   20 పైసలు

ఆరోగ్యకరము పుష్టికరము అయిన నరములకు
సాధన శుక్రసంజీవన్
మిక్కిలి శక్తివంతమైన టానిక్ & ఆరోగ్యము
సాధన ఔషధాలయం

వివిధ పరిశ్రమలకు సరఫరాచేసే "నాఫ్తా" ధర తగ్గింపు: రాజ్యసభలో శ్రీ బారువా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 25 : ఎరువుల తయారీ పరిశ్రమలకు కాక, ఇతర పరిశ్రమలకు సరఫరా చేసే "నాఫ్తా" ధరను టన్నుకు రు 2,320 ల నుంచి రు. 1000 లకు కేంద్ర ప్రభుత్వం తగ్గించింది. ఈ తగ్గింపుధర ఈ నెల 26 నుంచి అమలులోకి వస్తుంది.

కేంద్ర పెట్రోలియం, రసాయనాల శాఖ మంత్రి శ్రీ డి కె బారువా ఈ క్రొత్తధరను నేడు రాజ్యసభలో ప్రకటించారు.

రసాయనిక పరిశ్రమ, ఉపాధిరంగం, ఉత్పత్తి, ఎగుమతుల రంగాలలో నాఫ్తా ధర ఇటీవల పెరిగిన దృష్ట్యా కలిగే తీవ్ర పరిణామాలను దృష్టిలో వుంచుకొని ఈ ధరను తగ్గించటం జరిగిందని ఆయన వివరించారు. ప్రభుత్వం ఈవిషయాన్ని చాలా జాగరూకతతో పరిశీలించినట్లు శ్రీ బారువా తెలిపారు. క్రూడ్ ఆయిలు ధరలు పెరిగి నందున అభరాన్ని కొంతవరకు తగ్గించే నిమిత్తం లోగడ నాఫ్తా ధరను ఈ నెల 2 నుంచి పెంచడం జరిగిందని ఆయన తెలిపారు.

అణువిద్యుచ్ఛక్తి ఉత్పత్తికి పథకాలు

న్యూఢిల్లీ, మార్చి 25 1975—76 నాటికి దేశంలో విద్యుచ్ఛక్తి తలసరి ఉత్పత్తి 180 కిలోవాట్లు గంటల వరకు ఉండగలదని అంచనా వేశారు. ఈపరిస్థితులలో అణువిద్యుచ్ఛక్తి ఉత్పత్తికి ప్రత్యేక ప్రాధాన్యం యివ్వబడింది 1980 నాటికి 3000 మెగావాట్ల మేరకు అణు విద్యుచ్ఛక్తిని మన దేశంలో ఉత్పత్తిచేస్తారు.

ఇండియాలో యురేనియమ్ నిలువలు తక్కువ అయితే దోరియమ్ నిలువలు ప్రపంచం అంతటిలోను ఇండియాలోనే ఎక్కువ. దీనిని దృష్టిలో పెట్టుకుని దోరియమ్ నిల్వల వినియోగానికి వీలుగా అణువిద్యుచ్ఛక్తి కార్యక్రమాని రూపొందిస్తున్నారు.

1909 లో కేరళ సముద్ర తీరంలో దోరియమ్ ఉనట్టు కనిపెట్టారు. అప్పటి నుండి విదేశాలకు దోరియమ్‌గల ఇసుకను ఎగుమతి చేసేవారు 1947 తరువాత దోరియమ్ ఇసుక ఎగుమతులను నిలిపివేశారు.

రైల్వేసిబ్బంది సమస్యల పరిష్కారానికి అఖిలపక్ష సమావేశం
ప్రధాని ఏర్పాటు చేయాలని రాజ్యసభలో సభ్యునిసూచన

న్యూఢిల్లీ, మార్చి 25. రైల్వే ఉద్యోగుల సమస్యలను గూర్చి చర్చించడానికి, వెంటనే పరిష్కరించడానికి అన్ని రాజకీయ పార్టీల నాయకులతో ప్రధాని ఒక సమావేశాన్ని ఏర్పాటు చేయాలని నేడు రాజ్యసభలో శ్రీ టి వి ఆనందన్ (పాతకాం) సూచించారు. వచ్చే నెలలో కొంతమంది రైల్వే ఉద్యోగులు సమ్మె చేయగలం అని తెలియజేయటం దృష్ట్యా ఈ సమావేశం అవసరం అని ఆయన అన్నారు.

అప్రాప్రియేషన్ బిల్లుపై చర్చలో పాల్గొంటూ, పే కమిషన్ నివేదిక అమలు చేసినందున, ఉద్యోగులకు రావలసిన జీతాల బకాయిలు వచ్చే మార్చి 31 లోగా చెల్లించడానికి రైల్వే శాఖ చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

1974—75 లో రైల్వేలకు రు. 2,510 కోట్లు చెల్లించవలసిందిగా లోక్‌సభ ఆమోదించిన బిల్లు అధికారం కల్పిస్తున్నది

రైల్వే ఉద్యోగు లందరికి ఒకే ఫెడరేషన్ ఉండలన్న సూచన ఆచరణయోగ్యం కాదని, గతంలో ఇది విఫలమైనదని శ్రీ ఆనందన్ అన్నారు. ప్రతిరోజూ 4 వేల వ్యాగన్ల కొరత వున్నందున వ్యాగన్ ఉత్పత్తిదారులకు ప్రోత్సాహం యివ్వాలని శ్రీ యశ్‌పాల్ కపూర్ కోరారు.

గాజా, మార్చి 25 పాలస్తీనా విమోచన సంఘం నాయకులలో ఒకరికి ఇజ్రేల్ సైనిక న్యాయస్థానం యావజ్జీవ శిక్ష విధించింది ఈయనతోపాటు ఇద్దరు అరబ్ యువతులకు కూడా శిక్ష విధించారు.

రాష్ట్రంలో విద్యుత్ సరఫరా అభివృద్ధికి రు. 50 కోట్ల పథకం
ప్లానింగ్ కమిషన్‌కు పంపినట్లు కౌన్సిల్‌లో శ్రీ రాజారాం ప్రకటన

హైదరాబాద్, మార్చి 25. రాష్ట్రంలో విద్యుత్ సరఫరా విధానాన్ని మెరుగు పరచడానికి రు. 50 కోట్లు వ్యయం కాగల ఒక పథకాన్ని ప్రణాళికా సంఘం ఆమోదానికి పంపడం జరిగినదని, ఆపథకాన్ని 1974—75లో ప్రారంభించాలనుకుంటున్నారని, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ జి రాజారామ్ శాసన మండలిలో నేడు ప్రకటించారు.

ఈ పథకంక్రింద బూస్టర్లు, సబ్ స్టేషన్లు ఎక్కువగా నిర్మిస్తారు — అంటూ ఆయన పథకం సమగ్రస్వరూపాన్ని మాత్రం తెలియ జేయలేదు.

ఇది యిలాఉండగా ప్రస్తుతం విద్యుత్ సంక్షోభం దృష్ట్యా రాష్ట్రంలో ఎక్కడా క్రొత్తగా విద్యుత్ సరఫరా కనెక్షన్లు యివ్వరని ఆయన ప్రకటించారు

విద్యుత్ కొరతగా వున్నప్పటికీ వ్యవసాయ వినియోగాలకు దినంవారీగాసరఫరా అవుతుందని, విద్యుత్ సరఫరాను నిలుపుచేసే వేళల గురించి స్థానికాధికారులు రైతులకు తెలియ జేస్తారని, శ్రీ రాజారాం తెలిపారు.

విద్యుత్ సంఫరా నిలుపుదల వేళల గురించి రేడియో ద్వారా ప్రకటించాలని పలువురు ప్రతిపక్ష సభ్యులు కోరారు

కేరళనుండి అదనప విద్యుత్తుకై అభ్యర్థన
ప్రస్తుతం రోజుకు 2 లక్షల యూనిట్లు

విద్యుత్తు సరఫరా చేస్తున్న కేరళ నుండి అదనంగా విద్యుత్ సరఫరా చేయవలసినదిగా ఆ రాష్ట్రంతో సంప్రదింపులు జరుపనున్నట్లు శ్రీ రాజారాం తెలిపారు

తమిళనాడులో విద్యుత్ కొరతగా వున్నందున అక్కడ నైవేలినుండి మనకు విద్యుత్ సరఫరా ప్రసక్తి వుండదని, ఆయన అన్నారు.

అయితేకల్పకం విద్యుత్కేంద్రం నుండి వివిధ రాష్ట్రాలకు విద్యుత్‌ను కేటాయించే విషయమై కేంద్రంతో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతున్నదని, యీ అంశంపై త్వరలో తుది నిర్ణయం తీసుకోగలదని, శ్రీ రాజారాం తెలిపారు.

సాగర్ కాలువకు నీటి విడుదల: ముఖ్యమంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 25 నాగార్జున సాగర్ కుడి, ఎడమ కాలువలలోనికి 132 శతకోటి ఘనపుటడుగుల వంతున కృష్ణా జలాలను విడుదల చేస్తారని, యీ రీతిగా రెండు కాలువల క్రిందిఆయకట్టులకు సమంగా నీటి సరఫరా చేయడం జరుగుతుందని, ఖమ్మం నల్గొండ జిల్లాలలోకి 8 36 లక్షల ఎకరాలకు అక్కరకు వచ్చే విధంగా ఎడమ కాలువకు కేటాయించిన 132 శతకోటి ఘనపుటడుగుల నీటిని పూర్తిగా వినియోగిస్తారని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అసెంబ్లీలో నేటి సాయంత్రం తెలిపారు

కుడి, ఎడమ కాలువలకు కృష్ణా నీటి విడుదల విషయమై శ్రీయుతులు టి పురుషోత్తమరావు, పి జనార్దనరెడ్డి, ఒంకార్, రజాబ్ ఆలీ శ్రీమతి ఈశ్వరీబాయి ప్రభృతులు అడిగిన ప్రశ్నకు ఆయన బదులు చెప్పారు.

నాగార్జున సాగర్ ఎడమ కాలువకు కేటాయించిన 132 శతకోటి ఘనపుటడుగుల నీటిలోను 121 2 శతకోటి ఘనపుటడుగుల నీటిని విడుదల చేశారని, ఇందువల్ల 7 36 లక్షల ఎకరాలు సాగు అవుతున్నాయని, ఇకమిగిలిన 10 8 శతకోటి ఘనపుటడుగుల నీటిని ఖమ్మం, నల్గొండ జిల్లాలలో లిఫ్టుయిరిగేషన్ పథకాలకు గాని, బ్రాంచి కాలువద్వారా కాని వినియోగిస్తారని, యిందువల్ల మరి యొక లక్ష ఎకరాల భూమి సాగుఅవుతుందని ఆయన వివరించారు.

ఇదేవిధంగా కుడి కాలువకు కేటాయించిన 132 శతకోటి ఘనపుటడుగుల నీటిని వినియోగించడం ద్వారా కృష్ణా జిల్లా 2 లక్షల ఎకరాలు అదనంగా సాగులోనికి వస్తాయి — అని శ్రీ వెంగళరావు తెలిపారు.

జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణ; మార్చి 1 నుంచి హౌస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్ల అలవెన్సుల హెచ్చింపు

హైదరాబాద్, మార్చి 25 : ఆంధ్రప్రదేశ్‌లో జూనియర్ డాక్టర్లు నేడు సమ్మె విరమించారు 33 రోజులుగా ఈ సమ్మె సాగుతున్నది. పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులు కూడా సమ్మె విరమించారు.

నేటి మధ్యాహ్నం ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె రాజమల్లు అసెంబ్లీలో ఈ విషయం తెలియచేశారు. జూనియర్ డాక్టర్ అసోసియేషన్ కార్యవర్గంకూడా ఈ విషయం తెలుపుతూ ఒక ప్రకటన చేసింది.

ఆరోగ్యమంత్రి ఈ క్రింది సదుపాయాలు కల్పించనున్నట్లు తెలియ జేశారు,

1. ఇంటర్నీలు హవుస్‌సర్జనులు పోస్టు గ్రాడ్యుయేట్‌విద్యార్థులందరికీతాత్కాలికసహాయం, దశలవారీగా ఉచిత వసతి సౌకర్యం (విద్యుచ్ఛక్తి, నీటి సదుపాయాలతో సహా) వైద్య కళాశాలలకు అనుబంధంగా ఉన్న వివిధ ఆస్పత్రులలో ఉచిత వసతి

2. ఇంటర్నీలకు(హవుస్ సర్జనులకు)1974 మార్చి 1 నుండి నెలకు రు. 250 లు లభిస్తుంది రు. 10 లు ఇంటి అద్దె అలవెన్సు కూడా ఇస్తారు. పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులకు 1974 మార్చి 1నుంచి నెలకు రు. 300 లు లభిస్తుంది

3. 1974 జూలైనుంచి హవుస్ సర్జన్లకు, పోస్టు గ్రాడ్యుయేట్లకు అలవెన్సులు మళ్ళీ పెంచుతారు. వివరాలు, అమలు పరిచే పద్ధతి రూపొందించే నిమిత్తం వైద్య కళాశాల ప్రిన్సిపాల్సు కొందరితోను, జూనియర్ డాక్టర్ల అసోసియేషన్ ప్రతినిధులతోను ఒక కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది

4. ఎమ్ప్లాయిమెంటు ఎక్స్చేంజిల ద్వారా కాకుండా వైద్య, ఆరోగ్య సర్వీసుల డైరెక్టరు ద్వారానే వైద్యసహాయకుల డైరెక్టు రిక్రూట్‌మెంటు జరుగుతుంది.

5. ప్రయివేటు విభాగాలలో లేదా ప్రభుత్వ వైద్య కళాశాలలలో పనిచేసే హవుస్ సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్లు — అందరికీ, వారు డ్యూటీలో చేరిన తేదీలగాయతూ స్టయిఫండ్ చెల్లిస్తారు. 12 మాసాలపాటు ఈ స్టయిఫండ్ లభిస్తుంది. క్యాజువల్ సెలవు, ఇతర సౌకర్యాలు ఉంటాయి.

6. రెగ్యులర్ కేడర్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ల ఖాళీలను సత్వరం భర్తీ చేస్తారు.

7. సీనియర్ హవుస్ సర్జన్ల నుండి ప్రస్తుతం వసూలు చేస్తున్న ఫీజును రద్దు చేస్తారు.

8. ప్రత్యేకాంధ్రోద్యమంలోపాల్గొన్నపోస్టు గ్రాడ్యుయేటు విద్యార్థులపై, హవుస్ సర్జన్లు (ఇంటర్మీడ్‌ల)పైన పగసాధించడం జరగదు.

9. ఇంటర్నీప్ (హవుస్ సర్జన్ల) ల సమ్మె కాలాన్ని 'కాజువల్' సెలవుతో సర్దుతారు. వారి యోగ్యతాపత్రాలలో వారు సమ్మెలో పాల్గొన్నట్లు వ్రాయరు.

10. పోస్టు గ్రాడ్యుట్ల సమ్మె కాలాన్ని 'క్యుములేటివ్' సెలవుగా పరిగణిస్తారు.

శ్రీ రాజమల్లు యిదే రకమయిన ఒక ప్రకటనను శాసన మండలిలో కూడా చేశారు.

ఇది యిలాఉండగా ఆరోగ్యశాఖ మంత్రి అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల జూనియర్ డాక్టర్ల సంఘ కార్యవర్గం హర్షం ప్రకటించి సమ్మె విరమణకు నిర్ణయించింది.

ఉగాండాలో సైనిక తిరుగుబాటు విఫలం
పరిస్థితి అదుపులో వున్నట్లు ప్రెసిడెంట్ జనరల్ అమిన్ ప్రకటన

నైరోబి, మార్చి 25 ఉగాండాలో పరిస్థితి తన అదీనంలో వున్నట్లు ఉగాండా అధ్యక్షుడు శ్రీ ఇ డి అమిన్ నిన్న ప్రకటించారు.

ఉగాండా రాజధానికంపాలాలోమొన్నరాత్రి అంతా కాల్పులు జరిగి పరిస్థితి గందరగోళంగా తయారైంది.

సైన్యంలో "అయోమయ పరిస్థితిని" సృష్టించడానికి ప్రయత్నం జరిగినట్లు ఉగాండా రేడియో ప్రకటించింది ఈ గందరగోళాన్ని సృష్టించిన సైనికాధికారి తుపాకితో కాల్చుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు జనరల్ అమిన్‌కు కొన్ని వార్తలు అందాయని కూడా ఆ రేడియో పేర్కొన్నది

పరిస్థితి అంతా పూర్తిగా అదుపులోవున్నదని, ఆందోళనచెందనవసరం లేదని జనరల్ అమిన్ అన్నట్లు ఆ రేడియో తెలియజేసింది.

తనంటే ఇష్టం లేక పోతే తననుకాల్చి వేయవచ్చునని, లేదా తనచేత రాజీనామా చేయించవచ్చునని, రాత్రివేళలో ఉగాండా ప్రజలను భీతితో రోడ్లపై పరుగులెత్తేటట్లు చేయడం సరికాదని జనరల్ అమిన్ తన సన్నిహితులతో అన్నట్లు ఉగాండా రేడియో పేర్కొన్నది.

సైనిక తిరుగుబాటుకు విఫల ఉదయం ప్రయత్నం జరిగినట్లు ఉగాండా సైనిక ప్రతినిధి ఒకరు గతరాత్రి అంగీకరించారు. ఈ తిరుగు బాటుకు బ్రిగేడియర్ చార్లెస్అరూబె నాయకత్వం వహించారని, ఈయన గతంలో తాత్కాలికంగా సైనికాధికారిగా పనిచేశారని, రష్యాలో సైనిక శిక్షణలో పాల్గొన్న తర్వాత ఆయన ఇటీవలనే తిరిగి వచ్చారని ఆ ప్రతినిధి వివరించారు తిరుగు బాటు విఫలమైనదని తెలియ గానే అందుకే తుపాకితో తనతలపై రెండు పర్యాయాలు కాల్చుకొని ఆత్మహత్య చేసుకొన్నారని కూడా ఆ ప్రతినిధి తెలిపారు

అసెంబ్లీ డిప్యూటీస్పీకర్‌గా శ్రీ రెహమత్ అలీ ఎన్నిక

హైదరాబాద్, మార్చి 25. కాంగ్రెస్ సభ్యుడు శ్రీ సియాద్ రెహ్మత్ అలీ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటి స్పీకర్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యే అవకాశాలు కనబడుతున్నాయి ఈ పదవికై జరిగే పోటీకి నామినేషన్ల గడువు నేటి సాయంత్రం 5 గంటలతోముగిసింది అయితే శ్రీ అలీ ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. రేపు స్క్రూటినీ అనంతరం ఆయన ఎన్నికను ప్రకటించవచ్చును.

అగ్నిగుండాల డిప్‌కట్ కాంట్రాక్టు వ్యవహారం
కాంట్రాక్టర్ల పరంపై చర్య గైకొనగలమని అసెంబ్లీలో ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25· నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు చెందిన కుడి కాల్వలో "అగ్నిగుండాల డిప్‌కట్" కు సంబంధించిన కాంట్రాక్టు వర్కులో 75 శాతం పనిని మాత్రమే పూర్తిచేసి, తక్కిన 25 శాతం పనిని వదిలివేసిన కాంట్రాక్టర్ల పరంపై చర్య గైకొనడం జరుగగలదని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియ జేశారు.

ప్రాజెక్టులో "సులభమైన వర్క్సును" మాత్రమేపూర్తిచేసి, "కఠినమైన" భాగాన్ని వదిలివేసిన కాంట్రాక్టర్ల పరంపై ప్రభుత్వం ఎందుకు చర్య గైకొనలేదని శ్రీ ఎన్ శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించగా, ముఖ్యమంత్రి పైవిధంగా హామీనివ్వడం జరిగింది

మరొక ప్రశ్నకు మీడియం ఇరిగేషన్ మంత్రి శ్రీ వి కృష్ణమూర్తినాయుడు సమాధానమిస్తూ, "ప్రాజెక్టు తొలుత వేసిన ఎస్టిమేట్ విలువ రు 41.60 లక్షలు మాత్రమే అన్నిటికంటే తక్కువ టెండర్ మెస్సర్స్ జి రామచంద్రారెడ్డి కంపెనీ వారిది. అందువల్ల వారికె కాంట్రాక్టు ఇవ్వడం జరిగింది. కాంట్రాక్టర్లు మొత్తం పనిలో 75 శాతం మాత్రమే పూర్తిచేసి, తక్కిన ప్రదేశమంతా కటినశిలామయమై వున్నదని, దానిని పూర్తిచేయడం కష్టమని భావించి మిగిలిన 25 శాతం పనిని పూర్తిచేయకుండా వదిలివేశారు.

కాంట్రాక్టులు ముగిసిన తర్వాత తక్కిన పనికి సంబంధించిన ఎస్టిమేట్‌ను సవరించారు. దానితో అది తొలుతవేసిన అంచనా కంటే బాగా పెరిగిపోయింది ఫలితంగా సవరించిన ఎస్టిమేట్ కంటే 101 శాతం మొత్తాన్ని అదనంగా చెల్లించాలని టెండర్‌దారులు కోరడం జరిగింది" అని వివరించారు

శ్రీ శ్రీనివాసులురెడ్డి అడిగిన అనుబంధ ప్రశ్నకు మీడియం ఇరిగేషన్ మంత్రి సమాధానమిస్తూ, నేలంతా కటినశిలామయమై వున్న కారణంగా, కాంట్రాక్టును నిర్ణీత కాలంలో పూర్తి చేయడం సాధ్యం కాలేదని అన్నారు.

"కాంట్రాక్టు వర్కులో కాంట్రాక్టరుకు అనుకూలంగా వున్న భాగాన్ని మాత్రమే నిర్వహించడానికి కాంట్రాక్టర్లకు ఇంజనీర్లు ఏవిధంగా అనుమతించారు? ఈపనికి వచ్చిన టెండరుదారులంతా ఒకే కుటుంబీకులని పూర్తిగా తెలిసివుండీ కూడా, కాంట్రాక్టు నుంచి తప్పుకొనడానికి ఈ పరంకు ఎందుకు అనుమతించారు?" అని సభ్యుడు ప్రశ్నించారు

వెంటనేముఖ్యమంత్రి జోక్యం చేసుకొంటూ "కాంట్రాక్టును పూర్తిచేయనందుకు, కాంట్రాక్టు నిబంధనలను అతిక్రమించినందుకు రు. 70 వేల జరిమానాను విధించడం జరిగింది అంతేకాకుండా కాంట్రాక్టు నిబంధనలను ఉల్లంఘించినందుకు కూడా ఇతరమైన చర్యలు గైకొనడం జరుగుతుంది మేము ఎవరినీ రక్షించడం లేదు" అని స్పష్టం చేశారు.

బీహార్ అసెంబ్లీలో ముష్టి యుద్ధం

పాట్నా, మార్చి 25. జనసంఘం, సి. పి. ఐ సభ్యులు తొలుత వాగ్వివాదానికి దిగి, క్రమంగా పరస్పర శారీరకదాడులకు పాల్పడి పెద్ద పెట్టున ముష్టియుద్ధానికి సిద్ధంకావడంతో గందరగోళంచెందే విధిలేక బీహార్ అసెంబ్లీని, డిప్యూటీ స్పీకర్ శ్రీ షకూర్ అహ్మద్ నేడు 15 నిముషాలసేపువాయిదా వేసి, సభనుండి నిష్క్రమించారు

జనసంఘం సభ్యుడు శ్రీ లాల్ మునిచౌబే సభలో ఒక ప్రకటన చేస్తూ "కాంగ్రెస్— సి పి ఐ ల పొత్తును ఒక పరిణామం గా చిత్రీకరించి హాస్యం చేయడంతో అసలు గొడవ ప్రారంభమైంది. ఆయన విమర్శకు సి పి. ఐ. సభ్యులు అభ్యంతరం చెప్పి గొడవ చేశారు.

ఈ గొడవ జరుగుతుండగా గం.12—30 లకు సభను వాయిదా వేశారు

పాట్నా కల్లోలాలసందర్భంగా శ్రీకర్పూరీ టాకూర్ ప్రభుత్వకార్యాలయాన్ని దగ్ధంచేయ గలనంటూ ఒక లేఖ వ్రాశారని, ఆ లేఖను ఆధారం చేసుకొని ఆయనను అరెస్టు చేయడం జరిగినదని అయితే ఫిబ్రవరి 28 తర్వాత శ్రీ టాకూర్‌ఏమైనా ఉత్తరం వ్రాశారా? అని, అలా వ్రాసివుండకపోతే సభను తప్పుదారి పట్టించిన ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పుకోవాలని, శ్రీ చౌబే సభలో తొలుత గొడవ చేశారు

ఈ అంశంపై సభలో వాగ్వాదం జరుగుతుండగా జనసంఘం— సి. పి. ఐ. సభ్యుల్లొ ఒకపెట్టు నకేకలు వేయసాగారు. అప్పుడు శ్రీ చౌబే కలుగజేసుకొని నేను ప్రస్తావిస్తున్నది సి పి. ఐ కాంగ్రెస్‌ల వివాహం గురించి కాదు శ్రీ ఠాకూర్ బలగురించి" అని వివరణ యిచ్చారు దీనితో గొడవ పెరిగి యీ రెండు వర్గాల వారు ముష్టి యుద్ధానికి సిద్ధంగావడంతో సీనియర్ సభ్యులు వారించారు.

కాలేజి టీచర్ల వేతనాల స్కేళ్ళపై నెలాఖరుకు నిర్ణయం
లోక్‌సభలో కేంద్ర విద్యామంత్రి వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 25 · యూనివర్శిటి కళాశాలల అధ్యాపకులకు సవరించిన వేతనాల స్కేళ్ళపై ఈ నెలాఖరుకు ఒక నిర్ణయాన్ని ప్రకటించడం సాధ్యం కాగలదని ప్రభుత్వం ఆశిస్తున్నట్లు కేంద్ర విద్య, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నూరుల్ హసన్ నేడు లోక్‌సభకు తెలియ జేశారు.

యూనివర్శిటి, కళాశాలల అధ్యాపకుల అసోసియేషన్ల సమాఖ్య తాలూకు ప్రతినిధి వర్గాన్ని కలుసుకొనడానికి కూడా ఆయన అంగీకరించారు పార్లమెంట్ ఎదుట తమ కోర్కెలను ప్రభుత్వ దృష్టికి తీసుకువచ్చే ఉద్దేశ్యంతో యూనివర్శిటి, కళాశాలల అధ్యాపకులు నేడు జరుపదలచిన ప్రదర్శన గురించి శ్రీ ఇంద్రజిత్‌గుప్తా (సి పి ఐ) సభలో ప్రస్తావించిన మీదట శ్రీ హసన్ ఆయనకు సమాధానమిస్తూ, యూనివర్శిటి, కళాశాలల అధ్యాపకుల సర్వీసుకు చట్టబద్ధమైన భద్రత కల్గించవలసిందిగా కేంద్రం రాష్ట్రాలకు సలహా ఇచ్చిందని, అనేక రాష్ట్రాలు దీనికి సంబంధించిన బిల్లులను ఆమోదించాయని, మిగిలిన రాష్ట్రాలు కూడా త్వరలోనే ఈ విధంగా చేయగలవని చెలిపారు.

కేంద్ర పాలిత ప్రాంతమైన ఢిల్లీలో ఈ అధ్యాపకుల సర్వీసు భద్రత విషయాన్ని గురించి కేంద్రం పరిశీలించింది ఢిల్లీ యూనివర్శిటి కొన్ని నిబంధనలను కూడా రూపొందించింది వీటిని కేంద్రం ఆమోదించింది. ఢిల్లీ యూనివర్శిటి నియమావళిని సవరించేటందుకు ఉద్దేశించిన బిల్లు సభ ముందుకు వచ్చిన సందర్భంలో వీటిని అందులో చేర్చడం జరుగుతుందని ఆయన తెలియచేశారు.

యూనివర్శిటి, కళాశాలల అధ్యాపకులకు రిటైరయ్యేటప్పుడు అందచేసే ప్రయోజనాలపై విశ్వవిద్యాలయాల నిధుల సంఘం చేసిన సిఫార్సులను ప్రభుత్వం ఆమోదించింది ఈ సిఫార్సులను ఆమోదించవలసిందిగా కేంద్రం రాష్ట్రాలకు సలహా ఇచ్చింది.

రాజ్యసభలో

యూనివర్శిటి, కళాశాలల అధ్యాపకుల అఖిలభారత సమాఖ్య కోర్కెలను ఆమోదించవలసిందిగా రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్తా (సి పి ఐ), డాక్టర్ కె మాథ్యూ కురియన్ (సి పి ఎం) ప్రభుత్వాన్ని కోరారు.

ఉభయ కాంగ్రెస్‌ల విలీనానికి శ్రీ మురార్జీ ప్రయత్నం వార్తల ఖండన

అహమ్మదాబాద్, మార్చి 25 గుజరాత్ మాజీ ముఖ్యమంత్రి శ్రీ హితేంద్ర దేశాయ్, పాత కాంగ్రెస్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీబాబాభాయ్ పచ్‌భాయ్‌పటేల్ కాంగ్రెస్‌లో చేరడానికి యోచిస్తున్నారని, శ్రీ మురార్జీ దేశాయ్ ఉభయ కాంగ్రెస్‌ల విలీనకరణకు ప్రయత్నిస్తున్నారన్న వార్తలు 'నిరాధారమని' గుజరాత్ పి. సి. సి. పాత కార్యదర్శిశ్రీదినేష్ షా నిన్న తెలిపారు.

శ్రీ షా ఒక ప్రకటనలో రాష్ట్రంలో పాత కాంగ్రెస్ ప్రాబల్యం పెరగడంపట్ల అసూయ చెందిన కొందరు స్వార్థ పరులు ఇట్టి వదంతులు వ్యాప్తి చేస్తున్నారని అన్నారు

తివారి ప్రభృతుల అరెస్టు

పాట్నా, మార్చి 25 నిషేధాజ్ఞలను ధిక్కరించి ఊరేగింపు జరపడానికి ప్రయత్నించినందుకు బీహార్ రాష్ట్ర ఛాత్ర సంఘర్ష సమితి అధ్యక్షుడు శ్రీ రామానంద తివారీ, సంయుక్త ప్రజా సోషలిస్టు పార్టీకి చెందిన మరి కొంత మందిని పోలీసులు నిన్న ఇక్కడ రైల్వేస్టేషన్ సమీపంలో అరెస్టు చేశారు.

రానున్న ఉపఎన్నికలలో వేర్పాటువాదులమధ్య సహకారం
జైఆంధ్ర ఫ్రంట్ సారధ్యసంఘం విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 25 : రానున్న ఉప ఎన్నికలలో విజయాన్ని సాధించడానికిగాను ప్రత్యేకవాదులు, ఆంధ్ర సేన, ఇతర స్వచ్ఛంద సంస్థలు, విద్యార్థులు, ఉపాధ్యాయులు, న్యాయవాదులు, వ్యాపారస్తులు, మహిళలు, ఉద్యోగులు, యువజనులు, ప్రభుత్వ సేవకులు అంతా ఒక వేదికపైకి రావాలని జై ఆంధ్ర ఫ్రంట్ విజ్ఞప్తి చేసింది.

మార్చి21,22 తేదీలలో ఇక్కడ జరిగిన జై ఆంధ్ర ఫ్రంట్ సారధ్య సంఘం సమావేశం తీర్మానాలను, కార్యదర్శి శ్రీ ఎం. వి. రామమూర్తి పత్రికలకు నేడు విడుదల చేశారు.

ఈ సమావేశానికి శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

పూర్తిబడ్జెట్‌ను ప్రవేశపెట్టడానికిఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి కావలసినంత వ్యవధి వున్నప్పటికీ, రానున్న ఉప ఎన్నికల దృష్ట్యా బడ్జెట్‌లో పేస్ రు 60 కోట్ల వరకూ వుండగల అతి భారమైన పన్నులను వేయడం, కప్పిపుచ్చడానికిగాను దానిని వాయిదా వేయడం ప్రజాస్వామ్య విరుద్ధంఆని జైఆంధ్ర ఫ్రంట్ సారధ్య సంఘం ప్రజల దృష్టికి తీసుకువస్తు ఒక తీర్మానం ఆమోదించింది.

గుంటూరులో విద్యార్థులు, ఉపాధ్యాయులు శాసనసభ్యులు ప్రభుత్వాన్ని లొంగతీయడంలో జరిపిన విజయవంతమైన పోరాటానికి అక్కడి ప్రజలకు ఈ సమావేశం అభినందనలు అందచేసింది

బీహార్, ఉత్తర ప్రదేశ్ రాష్ట్రాలలో కొనసాగిన నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల వ్యతిరేకోద్యమాలను జై ఆంధ్ర ఫ్రంట్ బలపరుస్తు తీర్మానించింది

తిరుపతి శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం విద్యార్థులు నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా జరిపిన ప్రదర్శనకు వారిని అభినందించింది. ఆదేవిధంగా స్థానిక, జిల్లాలలో జై ఆంధ్ర ఫ్రంట్, ఇతర యువజన సంస్థలు, ట్రేడ్ యూనియన్లు జరిపిన ప్రదర్శనలు బలపరుస్తు శాంతియుతంగా ధరల వ్యతిరేక ఉద్యమం కొనసాగించవలసినదిగా ఫ్రంట్ విజ్ఞప్తి చేసింది.

జూనియర్ డాక్టర్ల కోర్కెలను బలపరుస్తూ — ఇండియన్ మెడికల్ కౌన్సిల్, కాకినాడ మెడికల్ కాలేజి, వైద్య కళాశాలల గుర్తింపు రద్దు ప్రతిపాదనల విషయంలో జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేసింది

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకంగా గాని, పరోక్షంగాగాని, రానున్నఉప ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థుల విజయానికి గాను తన పలుకుబడిని వినియోగించరాదని అలా చేస్తే సంభవించే పర్యవసానాలకు ప్రజలు బాధ్యత వహింపజాలరని తీర్మానించింది

రక్షణ, ఆర్థికావసరాలలో పాకిస్తాన్ చిక్కులు
ప్రధాని భుట్టో అంగీకారం

రావల్పిండి, మార్చి 25 · పాకిస్తాన్ ఆర్థిక, రక్షణావసరాలను తీర్చడం కష్టంగా వుందని ప్రధాని శ్రీ జుల్ఫికర్ అలీ భుట్టో నిన్న అంగీకరించారు.

ఒక టెలివిజన్ ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ఇండియా రక్షణ వ్యయం విపరీతంగా పెరిగిన దృష్ట్యా తామీ విషమ పరిస్థితిలో వున్నామని, ఆర్థిక, రక్షణావసరాల మధ్య సమతూకం వుంచేసే విజయమైన ఆర్థిక ప్రగతి సాధ్యమని అన్నారు.

లక్కవరం బందిపోటు హత్య కేసులో ఇద్దరు ముద్దాయిల అరెస్టు
బంగారు నగలు, వెండి, నేరంలో ఉపయోగించిన కారు పోలీసుల స్వాధీనం

బాపట్ల, మార్చి 2౦ లక్కవరం బందిపోటు—హత్యకేసులో ముద్దాయిలైన లక్కవరంకు చెంది ఇప్పుడు స్టూవర్టుపురంలో నివసిస్తున్న బుల్లాని అక్కుడు, స్టూవర్టుపురం పెటెమ్మంటుకుచెందిన గజ్జల శ్యామసుందర్‌లను క్రైంబ్రాంచి డి. ఎస్ పి శ్రీ సుబ్బారాయుడు తన ఇతర సిబ్బందితో కలిసి, నిన్న అరెస్టుచేసి ముద్దాయి ఒక టిస్టర సావరిన్ల బంగారునగలు, రెండు వరదల తులాల వెండిని ఆ నేరం జరపడానికి వినియోగింప బడిన ఏ. డి. ఎక్స్ 7277 నంబరు ఎంబాసడర్ కారును వారివద్ద నుంచి స్వాధీనం చేసుకున్నారు.

స్టూవర్టు పురంకు చెందిన ఫురిణా పేర మొస్తుడు గజ్జల ప్రసాద్‌తోసహా ఎనిమిదిమంది ఈ నేరం జరిపినట్టు తెలియజేయ బడింది. ముద్దాయిలలో ఒకడుగా అనుమానించబడుతున్న గజ్జల జానకిరామయ్య విశాఖపట్టణంలో అరెస్టు చేసి అతని వద్దనుంచి రు. 1350లు విలువగల ఆస్తిసగలు స్వాధీనం చేసుకున్నారు దొంగిలించబడిన ఆస్తి విక్రయించినట్లు అంగీకరించాడు.

గజ్జల ప్రసాద్ నాయకత్వం

స్టూవర్టుపురం పేరుమోసిన ప్రసన్నలో వార్షిక సంస్కారం సందర్భంగా గజ్జల ప్రసాద్ పేరు ప్రముఖంగా పేర్కొనబడింది అతనికి భూమి, వ్యవసాయ పరికరాలు ఖాళా ఇవ్వబడినవి కొత్తఎలవ దోపిడీ కేసు ఎంకకొర్టులో గత వారంలో విశాఖపట్టణం పోలీసులు అతనిని అరెస్టు చేయడానికి ప్రయత్నించగా తప్పించుకుపోయాడు

ఇటీవలి రైల్వే వ్యాగన్ల లూటి రాష్ట్రంలో తదితర భారీ దోపిడీలకు అతను నాయకత్వం వహించినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మ. ప.

కడపలో పోలీసు కాల్పులకు బాధ్యులైన అధికారులపై చర్యలు
అసెంబ్లీలో ముఖ్యమంత్రి వెంగళరావు హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25 ఇటీవల ప్రత్యేక ఆంధ్రరాష్ట్రోద్యమం సందర్భంగా అరెస్టయిన వారిలో, హత్యలువంటి తీవ్ర నేరాలుచేసిన వారిని మినహా, తక్కినవా రందరినీ విడుదల చేయడం జరిగిందని 'ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు నేటి మధ్యాహ్నం అసెంబ్లీలో ప్రకటించారు.

శ్రీ సి వి కె రావు, శ్రీ ఎన్ శ్రీనివాసుల రెడ్డి, శ్రీమతి జె ఈశ్వరీబాయి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, అనంతపురం, నాగాయలంక, ఒంగోలు, కాకినాడలలో జరిగిన పోలీసు కాల్పులపై మెజిస్ట్రేట్ దర్యాప్తు నివేదికలను సభకు సమర్పించడానికి నిరాకరించారు ఆందోళన సమయంలో, ఆస్తులు నష్టపోయిన వారికి ప్రభుత్వం పరిహారం చెల్లించే విషయం కూడా ఆయన హామీ ఇవ్వడానికి నిరాకరించారు

"ఆందోళన కాలంలో మొత్తం 16204 మంది వ్యక్తులను అరెస్టు చేయడం జరిగింది. వారిలో 7046 మందిపై చార్జిషీట్లు దాఖలు చేశారు. 3032 మందిని శిక్షించగా, 1147 మందిని విడుదల చేయడం జరిగింది. నష్టమైన ఆస్తి విలువ ప్రభుత్వ ఆస్తి రు. 1 52 కోట్లు కాగా, ప్రయివేట్ ఆస్తి రు. 17 75 లక్షలు" అని వివరించారు.

కడపలో ఎన్ జి వో లపై పోలీసులు కాల్పులు జరిపిన సంఘటనపై జరిగిన న్యాయవిచారణలో వెల్లడైన అంశాల గురించి ముఖ్యమంత్రి ప్రస్తావించి, నివేదికలో వ్యాఖ్యలు చేయబడిన అధికారులపై చర్య గైకొనడం జరుగుతున్నదని అన్నారు.

ఎన్ జి వో లపై నిష్కారణ రహితంగా కాల్పులు సాగించిన పోలీసులపై, మిలిటరీ సిబ్బందిపై ప్రభుత్వం చర్య గైకొనగలదా? అని శ్రీ శివరాములు ప్రశ్నించగా, "న్యాయ విచారణలో వెల్లడైన అంశాలకు అనుగుణంగా

మిగతా 2 వ పేజీలో

శ్రీ ఆనందనామ సంవత్సర
చైత్ర శుద్ధ తదియ
1974 మార్చి 26 మంగళవారం
శుద్ధ తదియ రా 2-02
అశ్విని సా. 4-58
వర్జ్యం: ప. 12-55 ను 2-32ల

అఖాతం

కర్మలను జ్ఞాన భక్తి సాధనల అనంతరము చేపట్టదలచుటతో మరొక పరిస్థితి ఏర్పడుటయు కలదు. మన బయటి చేష్ట మనలో వెలుగున కనుగుణమైనది కాకపోవచ్చును. అలవాటుపడిన త్రోవ్వదారులలోనే తిరుగుచు దోషయుక్తములైన ప్రాత, యోత్తిడులలో లొంగిపోవుచుండవచ్చును. మన అంతరము నందలి సత్యమునకునూ, మన బాహ్య ప్రకృతి యందలి అజ్ఞానమునకునూ మధ్య నుండు అఖాతము అటులే యుండిపోవచ్చును

—శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 26, మంగళవారం

ప్రభుత్వ వ్యవహారాలలో తెలుగు వాడకం

ఈ ఉగాదినుంచీ రాష్ట్రంలో తాలూకా స్థాయివరకు పరిపాలనా వ్యవహారాల నిమిత్తం తెలుగు వాడకాన్ని ప్రవేశ పెడుతున్నారు. ఇందుకు అవసరమైన ఉత్తర్వులను రాష్ట్ర ప్రభుత్వం జారిచేసింది కూడా. నిజంగా సంతోషించవలసిన విషయం ఇది.

ఎందుచేతనంటే భాషాప్రాతిపదికపై ఏర్పడిన మొట్టమొదటి రాష్ట్రం మనది. ఇప్పటికైనా తెలుగు భాషకు అధికార ప్రతిపత్తి కలిగించడం సముచితము, సమాదరణీయమూను. ఇది పూర్తిగా కొత్త పథకం. దీనిని అమలుపరచడానికి అవసరమగు అన్ని చర్యలూ ప్రభుత్వం తీసుకునే ఉంటుంది.

అయితే ఈ సందర్భంలో ఒక విషయం ప్రస్తావించవలసి ఉంటుంది. భాష — సంస్కృతమే పది భారతీయ భాషలన్నింటికీ మూలం సంస్కృతమే అయినా, ఈ భాషలు వేటికవి ప్రత్యేకతను సంతరించుకుని, వేటి పరిధిలో అవి వర్ధిల్లినవి ముఖ్యంగా తెలుగు-తీయని భాష. దేశ భాషలందు తెలుగు లెస్స—అన్నాడు కదా! అన్ని భాషలకు వలెనే తెలుగులోకి కూడా ఇంగ్లీషు, హిందీ మున్నగు భాషల నుంచి కొత్తమాటలు ఎన్నో వచ్చి చేరాయి. కాలక్రమేణా భాషకు ఇటువంటి పరిణామం సహజం.

భాషకు ప్రమాణం నిత్య వ్యవహారమే కాబట్టి, వ్యవహారంలో ఉన్న పదాలను స్వీకరించడానికి ప్రభుత్వం సందేహించవలసిన పనిలేదు. ప్రజాప్రభుత్వంలో ప్రజల భాష వాడడం న్యాయం. ఇతర భాషా పదాలన్న పేరుతో, అందరూ అలవాటుపడిన మాటలు తొలగించి, వాటి స్థానే ఎవరికీ అర్థంకాని కొత్తపదాలు సృష్టించడానికి ప్రయత్నిస్తే, ఏమాత్రం ప్రయోజనం ఉండదు. కాగా, తెలుగును అధికారభాషగా చేయడంలో గల లక్ష్యమే నిరర్థకమవుతుంది. ఇంతకుమునుపు తెలుగు అనువాదాలలో ప్రభుత్వం యిట్టి ప్రయత్నం చేసినందువల్లనే, ఇప్పుడీ విషయం ఇంతగా చెప్పవలసి వస్తున్నది.

అధికార భాషగా తెలుగునకు సముచిత స్థానం కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న కృషిలో ఒక భాగమే ఈ నిర్ణయము అని భావించవచ్చు. చీలిపోయే ప్రమాదంనుంచి బయటపడిన తెలుగు ప్రజల సమైక్యతకు, తెలుగు సంస్కృతీ సంప్రదాయాల పరిరక్షణకు ఈ నిర్ణయం దోహదం చేయగలదనడంలో సందేహం లేదు.

మారిషస్, దక్షిణాఫ్రికా, శ్రీలంక, బర్మా, మలేసియా, సింగపూర్, ఇండొనేసియాలాంటి ఇతర దేశాలలోనే కాక తమిళనాడు, కర్నాటక, ఒరిస్సా, మహారాష్ట్ర లాంటి ఇరుగుపొరుగు రాష్ట్రాలలో కూడా లక్షలాది తెలుగు ప్రజలు జీవిస్తున్నారు. వీరు ఎక్కడున్నా, ఏం చేస్తున్నా వీరి భాష తెలుగు. వీరి సంస్కృతి, సంప్రదాయాలు తెలుగు. ముఖ్యమంత్రి తన ఉగాది సందేశంలో పేర్కొన్నట్లు, ఈ భాష, సంస్కృతి, సంప్రదాయాలే తెలుగు ప్రజలందరినీ ఎన్నటికీ విచ్ఛిన్నం కాని బంధంతో కట్టివేస్తున్నవి

తెలుగు ప్రజల సమైక్యత మరింత పటిష్ఠం కావాలన్నా, తెలుగు రాష్ట్రం మరింత సుస్థిరతను సంపాదించుకోవాలన్నా తెలుగు భాష, సంస్కృతులు ఇంకా ఇంకా పరిపుష్టమై, మరల ప్రాచీన వైభవంతో వర్ధిల్లవలసి ఉన్నవి. పరిపాలనావ్యవహారాలలో తెలుగు వాడకం క్రమేణా, దశలవారీగా జిల్లా, రాష్ట్ర స్థాయిలలో కూడా అమలులోనికి రాగలదని ఆవిధంగా భాషాప్రాతిపదికపై ఏర్పడిన ఈ రాష్ట్రం సార్థకత గాంచగలదని ఆశిద్దాం.

40 మంది స్వాతంత్ర్య యోధులకు తామ్ర పత్రాలు

పశ్చిమగోదావరిజిల్లా కలెక్టరుచే బహూకరణ

ఏలూరు, మార్చి 25 పశ్చిమ గోదావరి జిల్లా కలెక్టర్ శ్రీ జి కుమారస్వామి రెడ్డి సుమారు 40 మంది స్వాతంత్ర్యయోధులకు, శ్రీ వంగళపూడి చంద్రశేఖరం అధ్యక్షతన జరిగిన సభలో ఆనందనామ సంవత్సర ఉగాదినాడు తామ్రపత్రాలు బహూకరించారు ఇంతవరకు ఈజిల్లాలో 400మంది స్వాతంత్ర్య యోధులకు పెన్షన్ లు మంజూరు అయినాయని కలెక్టర్ చెప్పారు తాలూకాస్థాయిలో పరిపాలన కొనసాగాలని నిర్ణయం గైకొన్నప్పటికీ డివిజను స్థాయిలోనూ జిల్లా స్థాయిలోనూ ప్రజలఅవసరాలు తీర్చడానికి తెలుగు భాషను వినియోగించడానికి ప్రయత్నం జరుగుతుందని ఆయన అన్నారు.

పరిపాలనలో, అవినీతి నివారించడానికి స్వాతంత్ర్యయోధులు గట్టి కృషిచేయాలని శ్రీ గరికపాటి మల్లావధాని అన్నారు

పండిత సత్యనారాయణరాజు, జిల్లా రిజిస్ట్రార్ అధికారి శ్రీ టి వి ఆనందకుమార్, ప్రభృతులు ప్రసంగించారు

శ్రీ జి శ్రీరామరాజు తమకు జరిగిన సన్మానానికి కృతజ్ఞతలు తెలిపారు

శ్రీ జి బాలకృష్ణమూర్తి అభినందనలు తెలిపారు శ్రీ డి రామలింగేశ్వరరావు అభినందనలు తెలిపారు.

జిల్లా సప్లయి ఆఫీసరు శ్రీ డి ఎస్ వరప్రసాదరావు అధ్యక్షతన కుటుంబ నియంత్రణపై కవిసమ్మేళనం జరిగింది

వ్యాగనుల కొరతవల్ల నష్టపోతున్న ఆంధ్రప్రదేశ్

విజయవాడ, మార్చి 25 : రైల్వే వ్యాగనుల కొరతవల్ల ఆంధ్ర ప్రదేశ్‌లో అభివృద్ధికార్యక్రమాలుదెబ్బతినడంమాత్రమే కాకుండా సిమెంట్, ఉక్కు, పచనదార్లు ఉప్పు వంటి ముఖ్యమైన సరుకుల్ని సకాలంలో అందకపోవడంవల్ల ప్రజలు ఇబ్బంది పడుతున్నారు వ్యాగనులు సమృద్ధిగా లభించనందున బొగ్గు చేరక రాజమండ్రిలోని ఆంధ్రప్రదేశ్ పేపర్‌మిల్సు వారు గతవారం ఉత్పత్తి నిలిపివేశారు

గుంటూరులో మిర్చి వ్యాపారస్థులు వ్యాగను కొరతవల్ల మార్కెట్టును మూసివేయవలసి వచ్చింది విశాఖ జిల్లాలోని అనకాపల్లి బెల్లం మార్కెట్‌కు కూడా ఇదే గతి పట్టింది విశాఖలో రు 72 కోట్లు వ్యయమయ్యే అవుటర్ హార్బర్ ప్రాజెక్టు పని సిమెంట్, ఉక్కు, కొరతవల్ల మందకొడిగా సాగుతున్నది.

మహారాష్ట్ర, ఒరిస్సా, మధ్యప్రదేశ్, ఆంధ్ర ప్రదేశ్‌లలో వినియోగించే నిమిత్తం పంపాల్సిన 390 టన్నుల వంట గ్యాసు విశాఖ కాల్టెక్సు రిఫైనరిలో నిల్వ ఉండిపోయింది ప్రస్తుతం అత్యవసరమైన ఒపెన్ టైపు వ్యాగనులకు టార్పాలిన్సు అమర్చి కొంతవరకు ఈ సమస్యను రైల్వే అధికారులు పరిష్కరిస్తున్నారు ఎక్కువ భాగం వ్యాగనులను ఆహార ధాన్యాల రవాణాకు ఉపయోగిస్తున్నారు.

దుకాణాలు, సంస్థల చట్టం అమలుకు చర్యలు

రాష్ట్ర కార్మికమంత్రి లక్ష్మణదాసు హామీ

హైదరాబాద్, మార్చి 25 దుకాణాలు, సంస్థల చట్టాన్ని సమర్థవంతంగా అమలు జరిగేటట్లు చూడడానికి కార్మిక శాఖను పటిష్ఠపరచడం జరుగుతుందని రాష్ట్ర కార్మికశాఖామంత్రి శ్రీ లక్ష్మణదాసు నిన్న తెలియజేశారు.

హైదరాబాద్ దుకాణాల ఉద్యోగుల అసోసియేషన్ రజతోత్సవాలను ఆయన ప్రారంభిస్తూ, చట్టం అమలులో కొన్నిలోపాలు కలవని, చట్టాన్ని అమలు పరిచే సిబ్బందిని బలపరచడం జరుగుతుందని అన్నారు.

ఉద్యోగుల ప్రయోజనాలను ప్రభుత్వం పరిరక్షించగలదని ఆయన హామీ ఇస్తూ, కనీసం వచ్చే అయిదేళ్ళలోను సమ్మెలు, లాకౌట్లు జరగకుండా ఉద్యోగులు, యజమానులు సహకరించాలని కోరారు ఈ విషయంలో కార్మిక సలహా సంస్థను ఏర్పాటు చేయడం జరుగగలదని ఆయన సూచించారు.

- కేంద్ర పునరావాసశాఖ డిప్యూటిమంత్రి శ్రీ జి వెంకటస్వామి, సావనీర్‌ను ఆవిష్కరించారు

దుకాణోద్యోగులకు "గ్రాట్యుయిటీ సౌకర్యాలను" విస్తరింప చేయడానికి వెంటనే చర్యలు గైకొనాలని అంతకు ముందు ఈ సమావేశం ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించింది రాష్ట్రమంతటికి చట్టాన్ని వర్తింపచేయాలని మరొక తీర్మానంలో ఈ సమావేశం కోరింది జంటనగరాలలో కార్మికులకు సంబంధించిన కేసులు, దుకాణోద్యోగులకందరికి ప్రావిడెంటుఫండు, బోనస్ చెల్లింపువిషయాలను చూడడానికి జ్యుడిషియల్ అథారిటిని ఏర్పాటు చేయాలని కోరుకోవడం జరిగింది.

టెలివిజన్‌ద్వారా శ్రీరామనవమి ఉత్సవాల ప్రసారం

భద్రాచలం, మార్చి 25 1974 ఏప్రిల్ 1న జరిగే శ్రీరామనవమి కల్యాణోత్సవాలను మొట్టమొదటిసారిగా టెలివిజన్ ద్వారా ప్రసారం చేస్తారని దేవస్థానం ధర్మకర్తల సంఘం అధ్యక్షుడు శ్రీ అల్లూరి మూర్తిరాజు తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని హైదరాబాద్ టెలివిజన్ అధికారి శ్రీ ఎస్ ఆర్ కె రావు నిర్వహిస్తారు.

పరిసరప్రాంతాలలోని యాత్రికులు కూడా ఈసారికల్యాణోత్సవాన్ని తిలకించడానికి వీలు వుంటుంది విజయవాడ ఆకాశవాణి కేంద్రం అనాడు ఉదయం గం 10 నుండి మధ్యాహ్నం గం 12—30 వరకు రేడియోద్వారా ప్రసారం చేస్తుంది ప్రసాదాలు, తలంబ్రాలు పంపడానికి తపాలు శాఖ ఏర్పాట్లు చేసినట్లు కార్యనిర్వాహకాధ్యక్షుడు శ్రీ సి నాగిరెడ్డి తెలియజేశారు.

మధ్యప్రదేశ్‌లో నాయకత్వం మార్పు సమస్య

ప్రధానితో గౌతమశర్మ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 25: రాష్ట్రంలో నాయకత్వాన్ని మార్చాలని కాంగ్రెస్ శాసనసభ్యులు గట్టిగా కోరుతున్నారని, వారి అభిప్రాయాన్ని తాను ప్రధానమంత్రికి తెలియజేశానని మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌లెజిస్లేచర్ పార్టీలో అసమ్మతివర్గనాయకుడు శ్రీ గౌతమ శర్మ నేడు అన్నారు

శ్రీ శర్మ నేటి ఉదయం ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనికలుసుకున్నారు అరగంట సేపు జరిగిన ఈ సమావేశంలో రాష్ట్రములో నాయకత్వాన్ని మార్చాలనడానికి గల వేర్వేరు కారణాలను గురించిశ్రీ శర్మ, ప్రధానికి వివరించారు.

శ్రీ శర్మ, అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ ఈ విషయం తెలియజేశారు.

భోపాల్ నుంచి వస్తున్న వార్తలను బట్టి 80 మందికి పైగా కాంగ్రెస్ ఎం. ఎల్ ఏ లు ముఖ్యమంత్రి శ్రీ పి సి. సేథీని మార్చాలని కోరుతున్నట్లు తెలుస్తున్నది

పరస్పరం సుహృద్భావంతోను, సామరస్యంతోను పనిచేయవలసినదిగా ప్రధానమంత్రి మధ్యప్రదేశ్ కాంగ్రెస్‌వాదులకు సలహా ఇచ్చినట్లు శ్రీ శర్మ చెప్పారు

శ్రీ శర్మ నిన్న రాత్రి హోంమంత్రి శ్రీదీక్షిత్‌ను కలుసుకుని రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలను గురించి వివరించారు. అంతకు ముందు ఆయన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ శర్మను కూడా కలుసుకున్నారు.

గుజరాత్ అల్లర్లలో ఆర్. టి. సి. కి రు.2 కోట్లు నష్టం

అహమదాబాద్, మార్చి 25 గుజరాత్ రాష్ట్రంలో ఇటీవల 9వారాలపాటు జరిగిన అల్లర్లలో ఆర్. టి సి కి దాదాపు రు 2కోట్లు మేరకు నష్టం వాటిల్లినట్లు జి ఎస్ ఆర్ టి సి అధ్యక్షుడు శ్రీ నట్వర్ లాల్ షా నిన్న విలేఖరులకు తెలిపారు.

ఆందోళన సందర్భంగా రాళ్ళు విసిరివేత సంఘటనలలో సుమారు 115 మంది డ్రైవర్లు, కండక్టర్లకు గాయాలు తగిలినట్లు ఆయన తెలియజేశారు.

మూడేళ్లలో సెక్రటేరియట్ స్థాయిలో అధికారభాషగా తెలుగు

ప్రభుత్వం ప్రయత్నించగలదని విద్యామంత్రి ప్రకటన

ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 25 రాష్ట్రంలో వచ్చే మూడేళ్ళలోను, తాలూకా, జిల్లా స్థాయిలలో తెలుగులో ఉత్తర ప్రత్యుత్తరాల వంటి అధికార కార్యకలాపాలన్నీ సక్రమంగా కొనసాగుతున్నట్లు స్పష్టమైతే, అప్పటినుంచి, తెలుగును సెక్రటేరియట్ స్థాయిలో అధికార భాషగా తప్పక ప్రవేశపెట్టగలనని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు హామీ ఇచ్చారు.

తెలుగును అధికార భాష చేయాలని రాష్ట్ర ప్రభుత్వం చాలా కాలం క్రితమే నిర్ణయించినప్పటికీ వివిధస్థాయిలో అధికారుల వైముఖ్యంవల్లఅది పూర్తిగా అమలు కాలేదని అందుచేత తాలూకా స్థాయిలో అధికార భాషగా వినియోగించడం ప్రారంభించడానికి నిర్ణయించడం జరిగిందని శ్రీకృష్ణారావు వివరించారు. ప్రభుత్వం గైకొన్న ఈ నిర్ణయం, ప్రజలపూర్తి సహాయ సహకారాలు ఉన్నప్పుడే విజయవంతం అవుతుందని పేర్కొంటూ, ప్రజలు దరఖాస్తులన్నింటినీ తెలుగులోనే వ్రాస్తూ, వాటికి సంబంధించి సమస్యలని తెలుగులోనే అధికారులకు స్పష్టం చేయాలని విద్యా మంత్రి చెప్పారు ఈ నిర్ణయం సక్రమంగా అమలు జరిగితే, ఆరునెలల్లో తెలుగును జిల్లాస్థాయికి, మూడేళ్ళలో సెక్రటేరియట్ స్థాయికి తప్పక విస్తరించవచ్చునని కూడా ఆయన అన్నారు.

తెలుగు అధికారభాష కానున్న సందర్భాన్ని పురస్కరించుకునిఇక్కడ దక్షిణభారత హిందీ ప్రచారసభ ఆధ్వర్యంలో జరిపిన ఒక సభలో విద్యామంత్రి ప్రసంగించారు ఎ పి. సి సి ప్రధాన కార్యదర్శి శ్రీ టి. హయగ్రీవాచారి అధ్యక్షత వహించారు.

ప్రఖ్యాత తెలుగు కవిడాక్టర్ సి. నారాయణరెడ్డి ప్రసంగిస్తూ, నేటి అవసరాలకు వీలుగా తెలుగును ఏవిధంగానైనా మలుచుకోవచ్చునని అన్నారు. అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య మాట్లాడుతూ, తాలూకా స్థాయిలో అధికారభాషగాతెలుగుకు ప్రత్యామ్నాయంగా ఉర్దూనికూడా వినియోగించుకోవచ్చునని అన్నారు

శ్రీ పి వి రాఘవాచారి, హిందీ ప్రచార సభ కార్యదర్శి శ్రీ వి. రాధాకృష్ణమూర్తి ప్రసంగించారు

విద్యామంత్రి, ఉగాది శుభాకాంక్షలు తెలియచేస్తూ ఒక సందేశం ఇచ్చారు.

ఆంధ్రప్రభ గ్రూప్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు

విజయవాడ, మార్చి 25. ఆంధ్రప్రభ గ్రూప్ ఎంప్లాయీస్ యూనియన్,(విజయవాడ) సర్వసభ్య సమావేశం మార్చి 24న జరిగింది. నూతన సంవత్సరానికి అధ్యక్షుడుగా శ్రీ వై వి హనుమంతరావు, ఉపాధ్యక్షుడుగా శ్రీ పి కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిగా శ్రీ బాడుగు అప్పారావు, సహాయ కార్యదర్శిగా శ్రీ కె హెచ్ శివస్వామి, కోశాధికారిగా శ్రీ కె వి ఆర్ రాజు ఎన్నికైనారు.

సభ్యులుగా శ్రీయుతులు ఎ సత్యనారాయణ, ఎం కె కోటేశ్వరరావు, వి సుబ్బారావు, యస్ సత్యనారాయణ, డి వి.-ఆంజనేయులు, పల్లపోతు రవీంద్రనాథ్‌ఠాగూర్ కె వి నాగయ్య, ఎ ఎల్ కాంతారావు యస్ కె బాషా, జి సుందరరావు, వై ఎ లక్ష్మయ్య కె ముత్తుక్రిష్ ఎన్నికైనారు

వాన్—జర్నలిస్టులకు వేజ్‌బోర్డు సిఫార్సు వెంటనే చట్టబద్ధంచేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

డాక్టర్ ఎస్.ఆర్.వి. స్వామి

హైదరాబాద్, మార్చి 25 : ఆరోగ్య వైద్యసర్వీసుల డైరెక్టర్ డాక్టర్ ఎస్.ఆర్, వి స్వామిని ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ సభ్యులుగా డాక్టర్ కె రమేష్‌సాయి స్థానంలో గవర్నరు నియమించారు.

శివాజీ సంస్మరణార్థం ప్రత్యేక స్టాంపు

న్యూఢిల్లీ, మార్చి 25 ఛత్రపతి శివాజీ త్రిశతి జయంతి సందర్భంగా జూన్ 2 వ తేదీన తంతితపాలా శాఖ ఒక సంస్మరణ స్టాంపును విడుదలచేయనున్నట్లు కమ్యూనికేషన్ల శాఖ స్టేట్ మంత్రి శ్రీ సిద్దేశ్వర్‌ప్రసాద్ లోక్‌సభ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

ఆహారధాన్యాల ప్రభుత్వ పంపిణీ విధానం

శాశ్వతంగా కొనసాగాలని చవన్ సూచన

న్యూఢిల్లీ, మార్చి 25 ఆహార ధాన్యాల ప్రభుత్వ పంపిణీ పద్ధతి శాశ్వతంగా కొనసాగాలని ఆర్థికమంత్రి శ్రీ వై. బి చవన్ అభిప్రాయ పడ్డారు.

ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ భవిష్యత్తుపై ఇటీవల చెలరేగిన వివాదపరిధులపై వ్యాఖ్యానిస్తూ శ్రీ చవన్ పత్రికావిలేఖరుల గోష్ఠిలో పై విధంగా అన్నారు.

అందుబాటులో వున్న ఆహార ధాన్యాలకు ప్రభుత్వ పంపిణీ స్వరూపం, ప్రమాణాలు ముఖ్యంగా సంబంధించి ఉన్నాయి. కావి భూములు లేని పేద గ్రామీణుల అవసరాలతో బాటు, పట్టణ ప్రజల అవసరాల విషయంలో ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకోవలసియున్నదని శ్రీ చవన్ అన్నారు

పట్టణ కేంద్రాలలో ధాన్యాల పంపిణీకి రెండు అభిప్రాయాలు వున్నవని ఇప్పటివరకు మొత్తం జనాభా అంతటికీ ఈ పంపిణీని వర్తింప చేయాలని కొంతమంది, సమాజంలో అవసరంగా వున్న వర్గాలకు దీనిని పరిమితం చేయాలని మరికొందరు అభిప్రాయ పడుతున్నారు అని ఆయన అన్నారు.

రబీపంటకు ప్రభుత్వ ప్రొక్యూర్‌మెంట్ విధానంపై వ్యాఖ్యానించడానికి తిరస్కరిస్తూ శ్రీ చవన్ గోధుమధరలపైన ఏ ఆహారవిధానమైనా మరింత ఎక్కువ సేకరణకు, నిల్వలు చేయడానికి కూడా తోడ్పడాలని ఆయన అన్నారు.

ద్వంద్వధరల విధానాన్ని కొన్ని అత్యవసర వస్తువులకు జయప్రదంగా విస్తరించవచ్చునని ఆయన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించారు ఉక్కు, చెక్కెర విషయంలో ఈ విధానం జయప్రదం అయినది

ఎరువుల వస్తువులకు కూడా దీనిని వర్తింపచేయవచ్చును ఈ మార్గంలో కొన్ని పరిశోధనలు జరపాలని అన్నారు. ఏయేవస్తువులకు ఈ విధానాన్ని అమలు జరుపుతారో ఆయన తెలుప లేదు

ఆహార ధాన్యాలకు ద్వంద్వధరల విధానం వుండదని ఆయన స్పష్టం చేశారు.

బియ్యం, గోధుమ విషయంలో ఈ విధానం పనిచేయదని ఆయన అన్నారు. ఆహార ధాన్యాల హెచ్చు ఉత్పత్తికి గత ఏడాది ప్రారంభించిన ముమ్మర కార్యక్రమం విఫలమైందన్న అభిప్రాయంతో ఆయన అంగీకరించలేదు.

ధరల సమస్యను ప్రస్తావిస్తూ, ధరల పెరుగుదలను అరికట్టడానికి, వాటి ధరలను స్థిరం చేయడానికి హెచ్చు ఉత్పత్తి ముఖ్యంగా వ్యవసాయ ఉత్పత్తి హెచ్చింపు ఒక్కటే మార్గం

ఈ మేరకు కొన్ని విధానాలపై ప్రభుత్వం పరిశోధన జరుపుతున్నది అని ఆయనఅన్నారు

శ్రీ చవన్ రాష్ట్ర బడ్జెట్లు గూర్చి ప్రస్తావిస్తూ నానాటికి పెరుగుతున్న లోటు ఎడల ఆందోళన వ్యక్తం చేశారు.

కడప కాల్పులు: ముఖ్యమంత్రి ప్రకటన

(1వ పేజీ తరువాయి]

చర్య గైకొనడం జరుగుతున్నది'' అని ముఖ్యమంత్రి సమాధానమిచ్చారు.

ప్రభుత్వ "షెడ్", బంగళాలలో వసతి సౌకర్యం విషయమై కొన్ని ప్రశ్నలకు ఉపమంత్రి శ్రీ చెన్నమనేని వెంకటరావు సమాధానమిస్తూ, "ప్రభుత్వ ట్రావెలర్స్ బంగళాలలో గాని, లేదా ప్రభుత్వ గెస్ట్‌హౌసులలో గాని వసతి సౌకర్యం విషయంలో శాసనసభ్యులకు అగ్ర ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుంటుంది'' హామీ ఇచ్చారు

బ్రిటిష్ పాలనల కాలంలో రూపొందించిన నిబంధనలకు తగువిధంగా సవరించడం జరుగగలదని కూడా ఆయన హామీ ఇచ్చారు.

శ్రీ వస్సంట్ ఫైరర్ ఏసా విషయమై శ్రీ ఎస్ శివప్రసాదరెడ్డి అడిగిన ప్రశ్నకు ముఖ్యమంత్రి సమాధానమిస్తూ, "పాపర్ ఫైరర్ నీనా సదుపు 1974 మార్చితో ముగుస్తుంది దీనిని పొడిగించే విషయం భారత ప్రభుత్వం పరిశీలిస్తున్నది'' అని అన్నారు.

క్రెమ్లిన్ నాయకులతో కీసింగర్ చర్చలు ప్రారంభం

అణ్వాయుధాల పరిమితి ఒప్పందం సమస్యపై

మాస్కో, మార్చి 25 సోవియెట్ కమ్యూనిస్టుపార్టీ ప్రధానకార్యదర్శి శ్రీ లియోనిడ్ బ్రెజ్నెవ్, అమెరికా విదేశాంగ మంత్రి శ్రీ హెన్రీ కీసింగర్‌లు అణ్వాయుధాల పరిమితిపై ఒక ఒప్పందం కుదర్చడానికి నాందిగా నేడిక్కడ క్రెమ్లిన్‌లో చర్చలు ప్రారంభించారు ఈ చర్చలలో సోవియెట్ విదేశాంగ మంత్రి శ్రీ ఆండ్రె గ్రోమికో కూడా పాల్గొన్నట్లు 'టాస్' ప్రకటించింది

డాక్టర్ కీసింగర్ ఈ చర్చలకై నిన్న ఇక్కడకు వచ్చారు.

వచ్చే వేసవిలోఅమెరికా ప్రెసిడెంట్ నిక్సన్ అణ్వాయుధాల పరిమితి ఒప్పందంపై సంతకాలు చేయడానికి ఈ చర్చలు నాంది కాగలవని శ్రీ బ్రెజ్నెవ్, డాక్టర్ కీసింగర్ ఆశిస్తున్నారు

అయితే ఏయే సంఖ్యలో అణ్వాయుధాలు అమర్చబడిన రాకెట్ల నిర్మాణాన్ని ఎలా పరిమితం చేయాలన్నది ఈ చర్చలలో ప్రధాన అంశంగా గోచరిస్తున్నది

సోవియెట్ విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికో ఫిబ్రవరి ఆరంభంలో అమెరికా సందర్శించినపుడు సోవియెట్ రాయబారి శ్రీ అనటోలి డాబ్రినిన్‌తో కలసి డాక్టర్ కీసింగర్‌ను కలుసుకున్నపుడే ఈచర్చలకు అంకురార్పణ జరిగింది

అపుడు వాషింగ్టన్ నుంచి విమానంలో వస్తుండగా జరిగినసమావేశంలో శ్రీడాబ్రినిన్ ఒక సందర్భంలో విలేకరులతో ఈ ప్రయాణం ఫలప్రదం కాగలదనే ఆశాభావం వెలిబుచ్చారు 'దానితో డాక్టర్ కీసింగర్ పర్యటన ఏర్పాటును ఇరువర్గాలు కాంక్షించే పూర్వరంగాల ఆరంభమైనవి

అంతేగాక జెనీవాలో అమెరికన్, సోవియెట్ ప్రతినిధులు గత నాలుగు వారాలుగా ఈవిషయంలో సాంకేతికపరోధాల గురించి పరిశీలిస్తున్నారు

డాక్టర్ కీసింగర్ ఇక్కడి చర్చల గురించి ఈవారాంతంలో వాషింగ్టన్‌కు తిరిగి వెళ్లగానే జాతీయ భద్రతాసంఘానికి నివేదిస్తారు

ఈ చర్చలలో అమెరికా విదేశాంగ మంత్రి పశ్చిమాసియా పరిస్థితి గురించి, సెంట్రల్ యూరోప్‌లో సైనిక దళాలను పరస్పరం తగ్గించడం గురించి వియన్నా చర్చలగురించి కూడా సంప్రదిస్తారు.

వివాహం

శ్రీ దాసునూరి ముత్తయ్య కుమార్తె చి సౌ లక్ష్మీ, తిరుపూరు వాస్తవ్యులు శ్రీ పైడితల్లి ముత్తయ్య కుమారుడు చి సత్యనారాయణకు 10 వ తేదీన శ్రీశైలంలో వైభవంగా వివాహం జరిగింది

జంటనగరాలలో నీటి సరఫరా అభివృద్ధికి పథకం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 25. జంటనగరాలలో మంచినీటి సరఫరా పద్ధతిని మార్చడానికి సంబంధించి రు 8 కోట్లు ఖర్చు కాగల ఒక పథకాన్ని ప్రభుత్వం ఆమోదించింది మునిసిపల్ వ్యవహారాలమంత్రి శ్రీ చల్లా సుబ్బారాయుడు నేడు శాసన మండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ఈ విషయం ప్రకటించారు.

శ్రీ వి పి రాఘవాచారి, శ్రీ పి రామబ్రహ్మం అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ పథకం 1975 సంవత్సరాంతానికిపూర్తి కాగలదని, దీనివల్ల జంటనగరాలకు రోజుకు 2 1 కోట్ల గాలన్ల మంచినీటి సరఫరా కాగలదని కూడా మంత్రి వివరించారు

ప్రస్తుతం జంటనగరాలలో నీరు సక్రమంగా లభించని మారుమూల ప్రాంతాలవారి సౌకర్యార్థం రు 50 వేల ఖర్చుతో కొత్త పంపులు వేయడం వంటి పథకాలను ప్రభుత్వం అమలు జరుపుతున్నదని కూడా ఆయన చెప్పారు ఈ ప్రాంతాలు ఉప్పుగూడ చాంద్రాయణ గుట్ట, పత్తిబురుజు, నారాయణగూడ

అనంతపురం ప్రాంతంలో పశుగణాభివృద్ధి కేంద్రం

అనంతపురం ప్రాంతంలో రు 36 లక్షల ఖర్చుతో ప్రాంతీయ పశు గణాభివృద్ధి బ్యాంకును ఒక దానిని నెలకొల్పనున్నట్లు, ఉప ముఖ్యమంత్రి శ్రీ బి వి సుబ్బారెడ్డి ప్రకటించారు శ్రీ సూర్యప్రకాశరెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, ఏయేయం లభిస్తుందనీ, ప్రస్తుతం అనంతపురం వద్దగల పాలకేంద్రాన్ని ఒక డైరీగా మార్చే ప్రతిపాదన ఒకటి ఉన్నదని కూడా ఆయన చెప్పారు

గుజరాత్‌లో పరీక్షలు లేకుండానే ప్రమోషన్

అహమ్మదాబాద్, మార్చి 25 . గుజరాత్‌లో 10 వ తరగతి వరకు అన్ని తరగతుల విద్యార్థులను ఈ ఏడాది ఎట్టి పరీక్షలు లేకుండా పై తరగతులకు ప్రమోషన్ చేయనున్నారు

పాఠశాలల మేనేజిమెంట్లు, విద్యార్థులు, అధ్యాపకులు, విద్యాసంస్థల అధికారుల మధ్య నిన్న ఈ మేరకు ఒక ఒప్పందం కుదిరింది.

బంకర్ నూనె ధర తగ్గింపు

న్యూఢిల్లీ, మార్చి 25 ఇతర దేశాలలోని ధరలకనుగుణంగా బంకర్స్‌నూనెధరలు తగ్గించాలని భారత ప్రభుత్వం నిర్ణయించింది.

జనవరి 11 నుండి కొత్తరేట్లు అమలులోకి గలవని లోక్‌సభలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రభుత్వం తెలియజేసింది

మీ సందేహాలకు ... సమాధానాలు

శ్రీ గిరి

[హస్త సాముద్రిక శాస్త్రవేత్త]

శ్రీ వి యల్. అమలాపురం! :
ప్రస్తుత వ్యాపారం ద్వారా మీకు ఎక్కువ సంపాదన ఉండదు 1974 వేసవి నాటినుంచి మీరు సొంతంగా వ్యాపారం ప్రారంభించి లాభాలు గడిస్తారు

శ్రీ వై. కె ఆర్ రామకృష్ణపురం! :
ప్రస్తుత వ్యాపారంలో నష్టపోరు. కష్టసమయంలో ధైర్య శిఖరాలు ప్రదర్శించండి. వచ్చే ఏడు సెప్టెంబర్‌నాటికి మీ డబ్బంతా తిరిగి వస్తుంది

శ్రీ యం ఆర్ కాకినాడ! :
మీకు కేవలం అదృష్టం వల్ల వచ్చే ఆర్థిక లాభాలేవీ లేకపోయినా మీ 42 వ సంవత్సరం నుంచి స్పెక్యులేషన్‌లో లాభిస్తుంది. కష్టించి పనిచేసి ధనాన్ని సంపాదించండి

శ్రీ యస్. సి. చీరాల! :
మీ ఆరోగ్య విషయంలో శ్రద్ధ తీసుకోండి ఇది కొంచెం క్లిష్టమైన సమయం.

శ్రీ యస్ ఆర్. వి గుంటూరు! :
1974 శ్రావణ మాసాల్లో మీ ఇంట్లో శుభకార్యం జరుగుతుంది మీ కుమార్తె వివాహం చేస్తారు. అయితే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనవచ్చు.

శ్రీ ఎ సి తణుకు! :
ప్రస్తుత వ్యాపారంలో మీరు లాభాలు సంపాదించలేరు మిమ్మల్ని ఇతరులు మోసం చేస్తారు. మీరు ఆర్థికంగా ఎక్కువ నష్టపోవటమే గాక కోర్టులకు వెళ్ళవలసి వస్తుంది.

శ్రీమతి జె. మద్దిపల్లి :
మీరు ఉద్యోగం చేయాలనే ప్రయత్నం ఫలించదు ఉద్యోగంకోసం మీరు ఆ పెద్ద మనిషికి ఇచ్చిన డబ్బుకూడా తిరిగిరాదు.

శ్రీ జి ఆర్ మధిర :
మీరు ఆఫీసు డబ్బు విషయంలో అత్యంత జాగరూకతతో ఉండాలి మీ ఉద్యోగం పోయే ప్రమాదం కూడా ఉంది మీ గౌరవ మర్యాదలు కూడా దెబ్బతింటాయి

శ్రీ వై. ఆర్. కె రేపల్లె :
ఒక పరిశ్రమ పెట్టడానికి మీరు చేస్తున్న కృషి ఫలిస్తుంది ప్రభుత్వం మీకు అన్నివిధాల సహాయపడుతుంది. 1974 జూన్ నుండి మీ పథకాలన్నీ కార్యరూపం దాలుస్తాయి.

శ్రీ బి ఆర్ ఆర్ పిమ్మకోట :
గృహ సంబంధమైన ఇబ్బందులు మార్చిలో తీరిపోతాయి. ఇటుగోష్ఠి ఏమీ రాదు.

శ్రీ యస్. ఆర్ నిజామాబాద్! :
ఉద్యోగం నుంచి విరమించిన మీరు సొంతంగా స్వతంత్ర వ్యాపారాన్ని ప్రారంభిస్తారు.

కుమారి డి. (విశాఖపట్నం) :
సంగీత నృత్యాది లలితకళలు మీకు అబ్బుతాయి. 1977డిసెంబర్ నాటికి మంచి పేరులోకి వస్తారు 1975 ద్వితీయార్థంలో సినిమారంగంలోకి ప్రవేశిస్తారు

శ్రీ బి వి ఆర్ (నరసరావుపేట) :
ఆస్తి వ్యవహారాలకు సంబంధించి నంతవరకు యిప్పుడు మీకు లాభదాయకంగా ఉండదు ఆస్తి అమ్మకంలో కూడా ఎంతో వ్యతిరేకత ఎదుర్కోవాల్సి వస్తుంది 1977 లో కోర్టు డిక్రీ ద్వారా మాత్రమే ఆస్తి అమ్మగలుగుతారు.

శ్రీ యం. పి. (రుద్రవరం) :
ఈ సంవత్సరం విదేశాలకు వెళ్లలేరు మీ ప్రయత్నాలు ఫలించవు ప్రస్తుతసంస్థలోనే ఉండవలసి వస్తుంది.

కుమారి బి (మచిలీపట్నం) :
1975 చివరి రెండు మాసాల్లో మీ వివాహం జరగవచ్చు అయితే మీరు ప్రస్తుతం సంబంధం పెట్టుకున్న వ్యక్తితో పెండ్లి జరగదు. ప్రేమాభిమానాల విషయంలో మీరు ఆశాభంగం పొందక తప్పదు.

శ్రీ ఆర్ పి కె (కరీంనగర్)
అవ్యక్తికి సంబంధించినంతవరకు గతంలో చేసిన తప్పులకు ఫలితం అనుభవించాలి.

శ్రీ ఎం. యస్. (తాడేపల్లిగూడెం) :
ద్వితీయ వివాహం సూచించబడటంలేదు. మీ భార్యతో సమాధానపడి ఏప్రిల్ నుండి సుఖప్రదమైన జీవితాన్ని ప్రారంభిస్తారు.

శ్రీ జి యస్ (మాచర్ల) :
కోర్టు వ్యవహారంలో మీరు విజయం పొందలేరు తీర్పు మీకు వ్యతిరేకంగా వస్తుంది. అపీలు చేసుకున్నా ఫలితం ఉండదు ఆర్థిక నష్టం సూచించబడుతోంది.

శ్రీమతి యస్ (విజయనగరం) :
మీ భర్త ఆస్తి మీకు తప్పక వచ్చి తీరుతుంది మీ దగ్గర బంధువుల వ్యతిరేకత ఎంత ఎక్కువగా ఉన్నప్పటికీ మీకు ఈ ఆస్తి వస్తుంది. 1975 మార్చి నాటికి ఆందోళన నుంచి బయట పడతారు.

శ్రీ యస్ వి ఆర్. (విజయనగరం) :
మీరు తలపెట్టిన పని దిగ్విజయంగా నెరవేరుతుంది. అక్టోబర్ నుండి ఉత్పత్తి ప్రారంభం అవుతుంది.

గోలన్‌హైట్ నుంచి సేనల తరలింపు

29న వాషింగ్టన్‌లో చర్చలు

వాషింగ్టన్ మార్చి25. గోలన్ హైట్స్ నుంచి సేనల తరలింపు విషయంపై అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కీసింగర్ ఏర్పాటుచేస్తున్న చర్చలకు ఇజ్రేల్ ప్రభుత్వం తన ప్రతినిధిగా రక్షణమంత్రి శ్రీ మోషీ డాయన్‌ను మార్చి 29 న వాషింగ్టన్ పంపుతున్నది

డాక్టర్ కీసింగర్ నిన్న ఇక్కడ ఇజ్రేల్ విదేశాంగమంత్రి అబ్బా ఎబాన్‌తో చర్చల పిమ్మట ఈ తేదీని నిర్ణయించడం జరిగినది

చర్చలలో పాల్గొనడానికి సిరియా ప్రభుత్వాన్ని కూడా ఒక ప్రతినిధిని పంపవలసినదిగా కోరుతానని హెన్రీ కీసింగర్ అన్నారు.

ఐదవ ప్రణాళికలో 20 వేల గోబర్ గ్యాస్ ప్లాంట్ల ఏర్పాటుకు పథకం

న్యూఢిల్లీ, మార్చి 25 ఐదవ పంచవర్ష ప్రణాళిక మొదటి రెండేళ్ళలోను దేశం మొత్తంపై 20 వేల గోబర్ గ్యాస్‌ప్లాంట్లు నెలకొల్పడానికి ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ ఒక పథకాన్ని రూపొందించినట్లు ప్లానింగ్ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ధరియా 23న లోక్‌సభలో తెలియజేశారు. ఈ ప్లాంట్లవల్ల సాలీనా 3 20 లక్షల టన్నుల సేంద్రియ ఎరువులు మాత్రమేగాక 490 లక్షల ఘనపుటడుగుల గ్యాస్ (320 లక్షల లీటర్ల కిరోసిన్‌తోసమానం) ఉత్పత్తి కాగలదు

చెరుకు ఉత్పత్తి పథకానికి ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి 25 1974—75లో 141,8 మిలియన్ల టన్నుల చెరుకును ఉత్పత్తి చేసే పథకాన్ని భారత చెరుకు అభివృద్ధి మండలి ఆమోదించింది.

ఐదవపంచవర్ష ప్రణాళికలోని మొదటి సంవత్సరంలో ఉత్పత్తి కావలసిన మొత్తం కంటే 78 లక్షలు అధికంగా ఉత్పత్తి చేయాలని నిర్ణయించారు.

జూన్ 30న ట్రక్కు ఆపరేటర్ల సమ్మె

న్యూఢిల్లీ మార్చి 25 స్పేర్ పార్ట్‌ల పంపిణీని క్రమబద్ధంచేసి ఆల్ ఇండియా పర్మిట్ రద్దుచేయాలన్న తమ కోర్కెలను ప్రభుత్వం పరిశీలించకపోతే జూన్ 30 నుంచి నిరవధికంగా రోడ్లపై నడపడం నిలిపివేయగలమని ట్రక్కు ఆపరేటర్లు తెలియజేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ట్రక్కు ఆపరేటర్లు ఇక్కడ జరిపిన రెండురోజుల సమావేశంలో ఈనిర్ణయంతీసుకున్నారు

గ్రహబలం

27-3-74 బుధవారం

శ్రీ ఆనంద చైత్రశుద్ధ చవితి రాత్రి 12—58కు, భరణి సాయంకాలం 4—46 కు, ఈరోజు అన్ని కార్యములు విడుచుట మంచిది

మేషం కుటుంబ సమస్యలున్నా సౌఖ్యం వుంటుంది మాటలలో జాగ్రత్త చూపితే కార్యాలు సాధిస్తారు. సంఘంలో కీర్తి ప్రతిష్ఠలుంటాయి. వృత్తిలో ఆదాయం సంభవం.

వృషభం. అంతులేని కోరికలతో సతమతమవుతారు. విందులువినోదాలు అనుభవిస్తారు తలచిన పనులు శ్రమానంతర ఫలితంఇస్తాయి. ప్రయాణ సూచన ఉంటాయి.

మిథునం సంతానవర్గంవారి సమస్యలు వేధిస్తాయి ఆరోగ్యంలోపిస్తుంది వృత్తి ఉద్యోగాలలో ప్రోత్సాహం వున్నాశ్రమాధిక్యత తప్పదు

కర్కాటకం. అనుకూలమైనరోజు. వృత్తి వ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. బంధుమిత్రులతో విందులు వినోదాలు అనుభవిస్తారు సాహిత్య కళారంగాలలో ఆసక్తి చూపుతారు.

సింహం వృత్తి ఉద్యోగాలలో శ్రమకు గురవుతారు ప్రయత్నాలు వ్యయ ప్రయాసలకు లోను చేస్తాయి సహచరుల సమస్యలుంటాయి ఇప్పటికి ఓర్పువహించండి.

కన్య శ్రమాధిక్యతవున్నా వృత్తిలో ఆదాయం వ్యయప్రయాసలున్నా కార్య సాఫల్యం విందులు వినోదాలు ప్రయాణ తొందరలు సంభవం

తుల బంధు మిత్రుల బాధ్యత అధికంగా వుంటాయి. సాహిత్య కళా రంగాలలో ఆసక్తి చూపుతారు సమస్యలున్నాకు కుటుంబసౌఖ్యం సంభవం

వృశ్చికం ఆదాయాన్ని మించిన ఖర్చులుంటాయి శ్రమానంతరం తలచినపనులు నెరవేరుతాయి సహచరుల సహకారంలభిస్తుంది

ధనుస్సు పరస ప్రసంగాలు విరసంగామారకుండా చూచుకోండి కుటుంబంలో సమస్యలున్నా సౌభాగ్యం లభిస్తుంది వృత్తిలో పోటీవున్నా ప్రోత్సాహకరంగా వుంటాయి.

మకరం అనుకూలమైన రోజు పట్టుదలతో కార్యాలుసాధిస్తారు వృత్తివ్యాపారాలు ప్రోత్సాహకరంగా వుంటాయి విందులు వినోదాలు అనుభవిస్తారు కుటుంబంలో సుఖ శాంతులు లభిస్తాయి.

కుంభం గృహ సమస్యలపై ఆడంబరాలకై అధికవ్యయంచేస్తారు. వృత్తి ఉద్యోగాలు ప్రోత్సాహకరంగా సాగుతాయి. ప్రయాణ సూచనలుంటాయి.

మీనం అనుకూలమైన రోజు వృత్తివ్యాపారాలు లాభసాటిగా వుంటాయి. శుభవార్తలు వింటారు. ప్రయత్నాలు నెరవేరుతాయి

ఇద్దరు ఇసిఇ పైనే ఆధారపడతారు



ఎలెక్ట్రిక్ కన్‌స్ట్రక్షన్ అండ్ ఎక్విప్‌మెంట్ కో., లిమిటెడ్
8, కాన్‌వాన్ స్మిత్ రోడ్, గోపాలపురం, మద్రాసు-6.

'బియ్యం సేకరణలో ప్రస్తుత పద్ధతిని మార్చే యోచన లేదు'

రబీ పంట విధానంపై త్వరలో తుదినిర్ణయం: లోక్‌సభలో వ్యవసాయశాఖ మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 25 : బియ్యం, ముతక ధాన్యాల విషయంలో ప్రస్తుత సేకరణ పద్ధతిని మార్చే యోచన లేదని వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ బి. పి. మౌర్య నేడు లోక్‌సభలో తెలిపారు.

ఆయన శ్రీ భాయ్ సాహెబ్ ధావడ్కర్ ప్రశ్నకు సమాధాన మిస్తూ, వచ్చే రబీపంటకు అనుసరించవలసిన విధానాన్ని త్వరలో నిర్ణయించనున్నట్లు చెప్పారు.

మరొక ప్రశ్నకు శ్రీ మౌర్య సమాధాన మిస్తూ, బడ్జెట్‌కు ముందుగాని, తర్వాతగాని బియ్యం, ముతకధాన్యాల ధరలు అసాధారణంగా ఏమీ పెరగలేదని చెప్పారు.

చక్కెర ఎగుమతి

వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్, శ్రీ సమర్ లస్కర్ ప్రశ్నకు సమాధానమిస్తూ, ఈ ఏడాది ఎగుమతి చేయదగు చక్కెర పరిమాణం గురించి ఇంకా పరిశీలిస్తున్నట్లు చెప్పారు.

ప్రపంచ వ్యాప్తంగా చక్కెర కొరత దృష్ట్యా ప్రభుత్వం చక్కెర పరిస్థితి సమీక్షించి, ఉత్పత్తి అవకాశాలు, అంతర్జాతీయ గిరాకీ, ధరలను దృష్టిలో వుంచుకొని ఈ ఏడాది ఎగుమతి గురించి నిర్ణయం గైకొనగలదని ఆయన చెప్పారు.

శ్రీ త్రిదిబ్ చౌదరి ప్రశ్నకు శ్రీ ఫక్రుద్దీన్ సమాధానం ఇస్తూ, ఇంగ్లాండ్, అమెరికాలతో కుదిరిన ఒప్పందాల ప్రకారం ఆ రెండు దేశాలకు లక్ష టన్నులను ఎగుమతి చేయవలసి వుందని, ఆ ఒప్పందం ఈ సంవత్సరంతో ముగుస్తుందని, అంతర్జాతీయ ధరలకు అనుగుణంగా మన చక్కెర ధరను పెంచే విషయమై ప్రభుత్వం ఆ రెండు దేశాలతో సంప్రదిస్తున్నదని వివరించారు.

ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ, అని రాష్ట్రాలకు చక్కెర కోటాలను పెంచినట్లు చెప్పారు.

ప్రపంచ ప్రజలకు అనుకూలంగావున్న అంతర్జాతీయ పరిస్థితి

చైనా ప్రధాని చౌ ఎన్ లై వివరణ

టోకియో, మార్చి 25: అంతర్జాతీయ పరిస్థితి ఇపుడు ప్రపంచ ప్రజలకు మున్నెన్నడూ లేనంత అనుకూలంగాను, సామ్రాజ్యవాదులకు, అభ్యుదయ నిరోధకులకు ప్రతికూలంగాను పరిణమిస్తున్నదని చైనా ప్రధాని చౌ ఎన్ లై పేర్కొన్నారు.

చైనాలో అధికార పర్యటనకై నిన్న పెకింగ్‌కువచ్చిన టాంజానియా ప్రెసిడెంట్ జూలియస్ నైరేరీ గౌరవార్థం ఇచ్చిన విందులో చౌ ఎన్ లై ప్రసంగిస్తూ "అగ్రరాజ్యాలో ఒకటి దేశంలోను, విదేశాలలోను సంక్షోభంలో చిక్కుకున్నది. మరొక అగ్రరాజ్యానికి ఎన్నో ఆశలున్నా, వాటిని సాధించుకోడానికి తగినంతబలం లేదు", అని అన్నట్లు ఒక వార్తా సంస్థ ప్రకటించింది.

ఈ రెండు అగ్ర రాజ్యాలు ఒక్కొకసారి సద్భావం, శాంతి గురించి వల్లిస్తున్నా, నిజానికి అవి తీవ్ర శత్రుత్వం తో వున్నాయని చౌ ఎన్ లై అభిభాషించారు.

వారి దురాక్రమణ విధానాలు, ఇతర దేశాల వ్యవహారాలలో జోక్యం, స్వతంత్ర దేశాలపై పెత్తనం చేయాలన్న వైఖరి సమకాలీన ప్రపంచంలో క్రమేణా కొట్టుకు పోతూ మూడవ కూటమి రాజ్యాలను సన్నిహితం చేస్తున్నవని చైనా ప్రధాని అన్నారు.

ఆఫ్రికా ప్రజలు ప్రస్తుత దాస్యం నుంచి విముక్తిని సాధించి సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని సంపాదించగలరని, చైనా ప్రజలు వారికెల్లపుడూ అండదండలు అందజేయగలరని కూడా చౌ ఎన్ లై అన్నారు.

'ప్రస్తుత దేశపరిస్థితులలో మరింత బాధ్యతతో వ్యవహరించాలి'

లేకపోతే ఫాసిస్టుశక్తులు విజృంభించగలవని ప్రభుత్వానికి నలుగురు యువజననాయకుల హెచ్చరిక

న్యూఢిల్లీ, మార్చి 25 : ప్రజలు సహేతుకమైన సాధక బాధకాలు, అసంతృప్తి విషయంలో ప్రభుత్వం కఠిన వైఖరిలో వ్యవహరించరాదని, అందువల్ల పరిస్థితి మరింత క్షీణించగలదని, ప్రస్తుత విపత్కర పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలని నలుగురు అఖిల భారత యువజన సంస్థల ప్రతినిధులు నిన్న ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

దేశంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితి గురించి మూడురోజులపాటు సమావేశాలు ముగిసిన పిమ్మట వీరు నిన్న విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రస్తుత పరిస్థితి తీవ్రతను గమనించకుంటే ఫాసిస్టు శక్తులు (ప్రజాస్వామ్యవ్యతిరేక) కూటమి పెకలించి, అవి ప్రజాస్వామ్య, అభ్యుదయ ఉద్యమాలపై దెబ్బ తీయ గలవని, అందువల్ల ఈ ప్రమాదాన్ని ప్రభుత్వం మరింత బాధ్యతాయుత దృక్పథంతో ఎదుర్కొనాలని కోరారు.

ఈ సమావేశంలో భారతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. ఆర్. దాస్‌మున్షి, జాతీయ విద్యార్థి యూనియన్ కన్వీనర్ శ్రీ పి. రంగరాజన్‌కుమారమంగళం, అఖిల భారత విద్యార్థి సమాఖ్య ప్రధాన కార్యదర్శి శ్రీ అజీజ పాషా, అఖిల భారత యువజన సమాఖ్య అధ్యక్షుడు శ్రీ సుధాకరరెడ్డి మాట్లాడారు.

యువకులు, విద్యార్థుల సమస్యల విషయంలో ప్రభుత్వ అసమంజసమైన వైఖరితో, వారి అభిప్రాయాలను గమనించాలని ఈ యువజన నాయకులు కోరారు.

దేశరక్షణ విబంధనలు, అంతరంగిక భద్రతా నిర్వహణ చట్టాన్ని అవినీతిపరులైన అక్రమ విక్రయదారులు, బ్లాక్ మార్కెట్ వ్యాపారులు, సంఘ వ్యతిరేక శక్తులకే పరిమితం చేయాలని కూడా వీరు కోరారు.

పాకిస్తాన్‌నుంచి బెంగాలీ పౌరుల తరలింపు సమాప్తం

కరాచి, మార్చి 25 : పాకిస్తాన్‌లోని బంగ్లాదేశ్ పౌరుల తుది జట్టును నిన్న ప్రత్యేక విమానంలో ఢాకాకు పంపడంతో పాకిస్తాన్‌లోని బంగ్లా పౌరుల తరలింపు పూర్తి అయింది.

వారికి విమానాశ్రయంలో పాకిస్తాన్ ప్రభుత్వ సీనియర్ అధికారులు, సమితి శరణార్థుల వ్యవహారాల హైకమిషన్‌కు చెందిన కరాచీ ప్రతినిధి శ్రీ యం. ఫ్రాంకోయిస్ కౌచెట్ వీడ్కోలిచ్చారు.

న్యూఢిల్లీ ఒప్పందం ప్రకారం గత ఆగస్టులో ఈ పౌరుల తరలింపు ప్రారంభమైనప్పటి నుంచి నిన్నటివరకు లక్షా 20 వేల మంది బంగ్లాదేశ్ పౌరులను తరలించినట్లు శ్రీ కౌచెట్ విలేఖరులకు తెలిపారు.

విద్యా, వైద్య కారణాలవల్ల ఇంకా పాకిస్తాన్‌లో 1500 మంది బంగ్లాదేశ్ ప్రజలు ఇక్కడ వున్నారని, వీరిని కూడా నిదరకు బంగ్లాదేశ్‌కు తిప్పి పంపుతామని ఆయన చెప్పారు.

బంగ్లాదేశ్ నుంచి 65 వేలమంది పాకిస్తానీలు ఇంతవరకు వచ్చారని, ఇంకా 4 వేలమంది ప్రత్యేక విమానాలలో ఢాకానుంచి రాగలరని శ్రీ కౌచెట్ చెప్పారు.

బంగ్లాదేశ్ నుంచి నేపాల్‌కు పారిపోయిన 11008 మంది పాకిస్తానీల తరలింపు కూడా పూర్తి అయినట్లు ఆయన చెప్పారు.

మీ స్వగృహాలు — మీ వ్యాపార స్థలాలు — మా క్షేమం
11 సం. ల నుండి ఆంధ్రప్రదేశ్ ప్రజల మన్ననలను పొంది దృఢమైన నాణ్యమైన పనులు తయారుచేయుచున్న ప్రఖ్యాత



స్టీలు రోలింగ్ షట్టర్స్, రోలింగ్ గ్రిల్స్, కొలాప్సిబుల్ గేట్లు అండ్ SECTIONAL WINDOWS
అత్యంత ఆధునికంగాను, అతితక్కువ శక్తి గలవిగాను తయారు చేయుచున్నారు.
నమ్మకం — నాణ్యం — వాడుకకు మా రు పే రు.
వీనస్ బ్రాండ్ నే
నమ్మండి! మా వద్ద కొనుగోలు చేసిన ప్రతి వస్తువు 2 సం. గ్యారంటి
వివరాలకు — విచారణలకు:
గ్రామ్స్: "SHUTTER" ఫోన్: 74983

శ్రీనివాస ట్రేడింగ్ కార్పొరేషన్

ఫ్యాక్టరీ: మొగల్‌రాజపురం రోడ్డు, విశాలాంధ్ర ప్రెస్ దగ్గర.
ఆఫీసు: దుర్గాగ్రహారం, ఏలూరురోడ్, విజయవాడ — 2.
బ్రాంచీలు: 1. 28-15-10, సూర్యాబాగ్, విశాఖపట్నం, ఫోన్: 2097
2) పులవర్తి వారి వీధి కాకినాడ.
ఏజంట్లు: 1) పాదర్తి రంగారావ్, కేర్ ఆఫ్ బొమ్మిశెట్టి కస్తూరయ్య, నెల్లూరు వారి వీధి, ఒంగోలు ఫోన్: 30. 2) టి. సుబ్రహ్మణ్యం, 150/3, బైరవునిపేట సంద్యాల. 3) భట్టిప్రోలు పరుచూరి దసంధు, ధీమవరం.
అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలకు ఏజంట్లు కావలెను.

హిందూమహాసముద్రంలో చైనా నౌకాబలం: మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 25: హిందూమహాసముద్ర ప్రాంతంలో చైనా ఇటీవల తన నౌకా బలాన్ని విస్తరించుకున్నట్లు భారత ప్రభుత్వానికి ఎటువంటి సమాచారం అందలేదని విదేశాంగశాఖ స్టేట్‌మంత్రి శ్రీ సురేంద్రపాల్ సింగ్ నేడు రాజ్యసభలో వ్రాత పూర్వకంగా తెలియజేశారు.

భారత — అమెరికా సంయుక్త కమిషన్‌ను ఏర్పాటు చేసే ప్రతిపాదన ఒకటి ప్రస్తుతం ప్రభుత్వ పరిశీలనలో ఉన్నదనీ, అయితే దీనిపై ఇంతవరకు ఎటువంటి నిర్ణయం గైకొన లేదనీ కూడా ఆయన చెప్పారు.

శ్రీమతి ఇందిరాగాంధికి భుట్టో ఆహ్వానం

న్యూఢిల్లీ, మార్చి 25 : పాకిస్తాన్ పర్యటించవలసినదిగా ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధిని తాను ఆహ్వానించినట్లు పాక్ ప్రధాని భుట్టో వెల్లడించారు.

ఏప్రిల్ 5 వ తేదీన ఢిల్లీలో ఇండియా, బంగ్లాదేశ్, పాకిస్తాన్‌ల సమావేశం జరిగిన తర్వాత తాను శ్రీమతి ఇందిరాగాంధితో సమావేశం జరుపడం మరింత అవసరం కాగలదని భుట్టో అన్నట్లు పాక్ రేడియో తెలియజేసింది.

మీ పంటలను కీటకములు నాశనం చేయకుండా అరికట్టుటకు రోగోర్ మరియు హెలియోటాక్స్

ఈ ఆధునిక శాస్త్రీయ క్రిమిసంహారిణి* మీ ప్రత్తి, మిరప, కూరగాయలు మరియు వేరుశనగ పంటలను సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంచగలదు — దీనివలన మీకు అధిక పంటల ద్వారా అధిక ఆదాయం లభించగలదు.
పూర్తి వివరాలకు వ్రాయండి.
రాలీస్ ఇండియా లిమిటెడ్
ఫెర్టిలైజర్స్ అండ్ పెస్టిసైడ్స్ డివిజన్
21 రేవరిన్ స్ట్రీట్, బొంబాయి 400 001
మద్రాసు, కలకత్తా, ఢిల్లీ నగరాలలో గూడా
TATA FISON RALLIS
* మనుష్యులకు మరియు జంతువులకు విషపూరితం.

బి. వి. సుబ్బారెడ్డి ప్రభృతులకు "తామ్ర పత్రాలు" ప్రదానం

హైదరాబాద్, మార్చి 25 : రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు నిన్న తమ అధికార నివాసమైన "గ్రీన్‌లాండ్స్"లో జరిగిన ఒక ఉత్సవంలో శ్రీయుతులు బి. వి. సుబ్బారెడ్డి, డాక్టర్ మేల్కోటే, టి.హయగ్రీవాచారి ప్రభృతులకు "తామ్రపత్రా"లను అందజేశారు.

కేంద్ర మాజీ మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ మునుస్వామి, శ్రీ పి. శేషావతారం, శ్రీ వంకా సత్యనారాయణ (సి. పి. ఐ., ఎం. ఎల్. ఏ. లు తామ్ర పత్రాలను స్వీకరించారు.

స్వర్గీయ కాకాని వెంకటరత్నంకు ప్రకటించిన తామ్రపత్రాన్ని ఆయన మనుమడు స్వీకరించారు.

తామ్రపత్ర గ్రహీతలను ముఖ్యమంత్రి అభినందించారు. సభికులకు ఆయన నూతన సంవత్సర శుభాకాంక్షలను తెలియ చేశారు.

ఉత్సవానికి హాజరైన వారిలో రాష్ట్ర మంత్రులు, ఎం. ఎల్. ఏ. లు, ఎం. ఎల్. సి. లు, పార్లమెంటు సభ్యులు, ఎ. పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ వి. వెంకటనారాయణ, స్పీకరు శ్రీ పి. రంగారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీ భగవాన్‌దాస్, పోలీసు ఐ. జి. శ్రీ అబ్దుస్ సలాం ఖాన్, ఇతర ఉన్నతాధికారులు, అనధికారులు వున్నారు.

తామ్రపత్రాల స్వీకరణ కార్యక్రమానికి శ్రీయుతులు వెలిగళ్ళ సత్యనారాయణ, ఆర్. సీతారామయ్య, వై. మహానందిరెడ్డి, భావయ్య చౌదరి, ఎ. . చిదంబరరెడ్డి హాజరు కాలేదు.

విదేశీశక్తుల కుట్రలపట్ల అప్రమత్తత

షేక్ అబ్దుల్లా హెచ్చరిక

జమ్ము, మార్చి 25 : "మన సమైక్యతను, బలాన్ని" విచ్ఛిన్నంచెయడానికి కొన్ని విదేశాలు చేస్తున్న కుట్రల పట్ల దేశ ప్రజలు అప్రమత్తులై వ్యవహరించాలని షేక్ అబ్దుల్లా నిన్న హెచ్చరించారు. నేడు దేశంలో సమైక్యత మత సామరస్యం, అత్యవసరమని షేక్ అబ్దుల్లా నేడు జమ్మూలోని ఉదంపూర్, రియాసి, రాజోరీ మొదలైన పట్టణాలలో బహిరంగసభలలో ప్రసంగిస్తూ ఉద్ఘాటించారు.

భారతదేశంలో కాశ్మీర్ విలీనం కొన్ని "సిద్ధాంతాల" ప్రాతిపదికపై జరిగిందనీ, ఆ సిద్ధాంతాలు నేటికీ వర్తిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

మే 29న హిందీతార ముంతాజ్ వివాహం

న్యూఢిల్లీ, మార్చి 24: ప్రఖ్యాత హిందీ తార ముంతాజ్ ఈ సంవత్సరం మే 29 న పెళ్ళిచేసుకో బోతున్నది. వివాహ నంతరం ఆమె సినీరంగంనుండి వైదొలగుతుంది.

వరుడు మాజీ ఉగాండా కోటీశ్వరుడు మయూర్‌మధ్వాని. ఇప్పుడు ఆయన లండన్‌లో స్థిరపడ్డారు.

ముంతాజ్ సినిమాలలో ప్రవేశించినుమారు 15 సంవత్సరాలైంది. అనేక చిత్రాలలో నాయిక పాత్ర ధరించింది.

ప్రస్తుతం ఆమె 5 సినిమాలలో నటిస్తున్నది. పెళ్ళిచేసుకొనేలోగా ఈ చిత్రాలను పూర్తి చేయాలని అనుకుంటున్నది.

మిస్ డింపుల్ కపాడియా (ఇప్పుడు మిసెస్ రాజేష్‌ఖన్నా! పెళ్ళిచేసుకుని, సినీ జీవితానికి స్వస్తి చెప్పినందువల్ల, ఆ వేషం ఒకటి ఇప్పుడు ముంతాజ్ ధరిస్తున్నది. ఈమెకూడా పెళ్ళిచేసుకో బోతూ ఉండడం విచిత్రంకదూ!

ముంతాజ తన భర్తతోపాటు లండన్‌లోనే ఉండిపోతుంది. శ్రీ మధ్వాని వంశీకులు ఉగాండాలో పెద్దపారిశ్రామికవేత్తలు. శ్రీమంతులు. ఉగాండా అధ్యక్షుడు తీసుకున్న కొన్ని ఆర్థికచర్యలం ఫలితంగా శ్రీ మధ్వాని అక్కడి నుంచి లండన్ వెళ్ళిపోయి స్థిరపడడం జరిగింది.

ఆయన ముంతాజ కంటె వయస్సులో చిన్నవాడు.

ఐ.ఎన్.టి.యు.సి. సమావేశం వాయిదా

హైదరాబాద్, మార్చి 25. మార్చి 31న ఇక్కడ జరుగవలసి వున్న ఐ.ఎన్.టి.యు.సి. (ఆంధ్రప్రదేశ్ విభాగం) వార్షిక సమావేశం వాయిదా పడింది.

సమావేశం తిరిగి ఎప్పుడు జరుగుతుందో తరువాత ప్రకటిస్తారని రాష్ట్ర విభాగం అధ్యక్షుడు శ్రీ జి.సంజీవరెడ్డి తెలియజేశారు.

మద్రాసు, మార్చి 25. రద్దీ ఎక్కువగా వున్న రోడ్లపై 'అడ్డదిడ్డంగా' నడిచేవారికి రు. 10 వరకు జరిమానా విధించాలని తమిళనాడు ప్రభుత్వం యోచిస్తున్నదని రవాణా మంత్రి శ్రీ ఎస్. రామచంద్రన్ అసెంబ్లీలో ప్రకటించారు.

రాజ్యసభ ఎన్నికలలో ముఖ్యమంత్రి వ్యూహానికి ఘనవిజయం

హైదరాబాద్, మార్చి 25: రాజ్యసభ ఎన్నికలలో ఆంధ్రప్రదేశ్ నుండి పోటీ చేసిన కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థులు ఆరుగురూ ఎన్నిక కావటంకోరకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు అనుసరించిన వ్యూహం జయప్రదం కావటంతో రాజకీయ దురంధరుడుగా ఆయన కీర్తి ప్రతిష్ఠలు మరింత పెరిగినాయి.

శాసనసభలోని మొత్తం ఎనిమిది మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యుల వోట్లను కాంగ్రెస్ పార్టీకే సంపాదించటంతో ముఖ్యమంత్రి కృతకృత్యులైనారు. (ఈ ఎనిమిది మంది కమ్యూనిస్టు పార్టీ శాసన సభ్యులు శ్రీ కె. వి. రఘునాథరెడ్డికి వోటు చేశారు.)

ఇందుకు ప్రతిఫలంగా, జూన్‌లో శాసన మండలికి జరిగే ఎన్నికలలో ఒక స్థానాన్ని కమ్యూనిస్టు పార్టీకి ఇవ్వటానికి ముఖ్యమంత్రి అంగీకరించినట్లు తెలుస్తున్నది.

ఇండిపెండెంట్ శాసనసభ్యులు 48 మంది కాంగ్రెస్ పార్టీలో సభ్యత్వం కొరకు దరఖాస్తులు దాఖలు చేసి ఉన్నారు. రాజ్యసభ ఎన్నికలలో వీరుకూడా కాంగ్రెస్ అభ్యర్థులను సమర్థించే విషయమై, ముఖ్యమంత్రి వీరితో కూడా మంతనాలు జరిపారు. ఈ చర్చల అనంతరం, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల విజయం నిస్సందేహంఅని తనకు పూర్తి విశ్వాసం ఏర్పడినందువల్లనే, మొత్తం ఆరుగురు అభ్యర్థులు కూడా, మొదటి లెక్కింపులోనే గెలుపొందగలరని శ్రీ వెంగళరావు ప్రధానికి, కాంగ్రెస్ అధ్యక్షునికి హామీ ఇచ్చారు.

అసలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఆరుగురూ, పోటీ లేకుండానే ఎన్నిక అయ్యేటట్లు చూడటానికి ముఖ్యమంత్రి కృషి చేశారు. అయితే కాంగ్రెస్ పార్టీలోనే ఒక వర్గానికి చెందిన కొందరు శాసన సభ్యులు మాత్రం ఒక ఇండిపెండెంట్ సభ్యుని ప్రోత్సహించి, ఆయనచేత నామినేషన్ దాఖలు చేయించినట్లు తెలుస్తున్నది. మరొక ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ షఫీపుర్ రహమాన్‌ను కూడా ఐదుగురు కాంగ్రెస్ శాసన సభ్యులే ప్రోత్సహించి నామినేషన్ వేయించారని, కాని చివరకు శ్రీ రహమాన్ తనను బలవంతంగా పోటీనుండి విరమింపచేశారని, ముఖ్యమంత్రి వెల్లడించారు.

(శ్రీ బ్రహ్మానందరెడ్డికి 44, శ్రీ రఘునాథరెడ్డికి 45, శ్రీ ఆనందంకు 44, శ్రీ నరసింహారెడ్డికి 43, శ్రీ సీతారామయ్యకు 44, శ్రీ ఉమాపతికి 43, వోట్లను శ్రీ వెంగళరావు కేటాయించారు. అలాగే, కాంగ్రెస్ పరిశీలన బట్టి అవసరమైతే వినియోగించటానికి 9 వోట్లను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా కేటాయించి ఉన్నారు.

శ్రీ యూనుస్ సలీం గెలుపొందే అవకాశాల గురించి, ప్రధాని కార్యాలయం నుండి ఆమె కార్యదర్శి టెలిఫోన్‌ద్వారా పదేపదే దర్యాప్తు చేస్తూ వచ్చారని, "కాంగ్రెస్ అభ్యర్థులు ఆరుగురూ గెలుపొంది తీరగలరని తాను ఆయనకు హామీ ఇచ్చానని, ముఖ్యమంత్రి తెలియ జేశారు.

ఇండిపెండెంట్ అభ్యర్థులకు ఒక్క వోటు కూడా లభించలేదు.

రష్యన్ హెలికాప్టర్ చే చైనాలో గూఢచారిచర్యలు — కింగ్ నిరసన

పెకింగ్, మార్చి 25 : "చైనాలో గూఢచారి చర్యలకై సోవియట్ రష్యా 9 రోజుల క్రిందట ఒక హెలికాప్టర్‌ను చైనా భూభాగంపైకి పంపినందుకు చైనా మొన్న సోవియట్ రష్యాకు తీవ్ర నిరసన తెలియజేసింది.

సోవియట్ రష్యాకు చెందిన ఒక హెలికాప్టర్ చైనాలోని సికియాంగ్ రాష్ట్రంలో పలు పర్యాయాలు దిగిందనీ, దానిలోనివారు గూఢచారి చర్యలు జరుపుతున్నారని చైనా ప్రభుత్వం మొన్న పెకింగ్‌లోని సోవియట్ రాయబార కార్యాలయానికి అందజేసిన నిరసన పత్రంలో తెలియచేసింది. ఈ హెలికాప్టర్‌లోని ముగ్గురు సైనికాధికారులను చైనా సైనికులు నిర్బంధించినట్లు కూడా పెకింగ్ తెలియచేసింది.

అవుషధాలను రవాణా చేస్తున్న తమ హెలికాప్టర్ ఒకటి దారితప్పి చైనా సరిహద్దులను అతిక్రమించిందని, పెట్రోల్ అయిపోయిన ఫలితంగా ఆ విమానం చైనా భూభాగంలో దిగవలసి వచ్చిందని సోవియట్ వార్తాసంస్థ "టాస్" మూడు రోజుల క్రిందట ప్రకటించింది.

ఇండియాచే భూటాన్‌లో జలవిద్యుత్ కేంద్ర నిర్మాణం

న్యూఢిల్లీ, మార్చి 25 : భూటాన్‌లో ఒక జల విద్యుత్ కేంద్రాన్ని నిర్మించడానికి భారతదేశం అంగీకరించింది. 300 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి సంబంధించిన ఈ కేంద్రాన్ని బ్రహ్మపుత్ర ఉపనది అయిన వాంగ్ చూనదిపై నిర్మిస్తారు.

రెండు దేశాలమధ్య దీనికి సంబంధించిన ఒక ఒడంబడికపై సంతకాలు జరిగాయి.

పార్లమెంటులో వచ్చేవారం ఈ ఒడంబడికకు సంబంధించిన సమాచారాన్ని ప్రభుత్వం అందచేస్తుంది.

హై-లైఫ్ అతిఖరీదైన భారతీయ మరియు విదేశీయ ఏ ఇతర బ్లేడ్లతోనైన సాటిగా నిలబడుతుంది. మరియు దీని ఖరీదు 25 పైసలు మాత్రమే!



హై-లైఫ్ వాడిన తర్వాత
ఇంక ఇతర ఎన్నికల ప్రస్తావనే ఉండదు.
mcm/ci/111 tel

రిజర్వేషన్, బుకింగ్
దక్షిణ రైల్వే



ముందుగానే ఏర్పాటుచేసుకోండి

అన్ని తరగతులకు రిజర్వేషనులు ముందుగానే

1 సంవత్సరం ముందుగా		20 రోజులు ముందుగా
మద్రాసు	బొంబాయి కలకత్తా ఢిల్లీలకు	అన్ని ఇతర ప్రయాణాలకు

1—4—1974 నుంచి అమలు

జారీచేసినది: చీఫ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్
దక్షిణ రైల్వే

నవ్వుతూ వెలిగించండి చిరునవ్వుతో కాల్చండి పనామా



పనామా
గోల్డెన్ టొబాకో వారి ఉత్పత్తి
GT (P)-709-Tel

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

5 సం.లలో మీ అదృష్టము: తెలుసుకొనే వారు, పండుపేరు, షుమారువయస్సు, కార్డు వ్రాసే టైం, పూర్తిపేరు, అడ్రసు వ్రాస్తే కేరళజ్యోతిషశాస్త్రరీత్యావివరములుతోజాతకం రూ. 3.50, వి.పి. చేయబడును. వంశపారంపర్యంగా ప్రఖ్యాతిగాంచిన పండిట్ ఖాన్ జ్యోతిషాలయం, బాలాజీనగర్ తెనాలి—2 (ఏ.పి.)

కావలెను

అనుభవము కలిగి ఇంటింటికి తిరిగిఆర్డర్సు కాన్వాసుచేయుగల యువతీయువకులుమరియు ప్యాకర్సు కావలెను. వెంటనే సంప్రదించండి సరస్వతీ ఏజన్సీస్, [illegible] వద్దగ, సూర్యారావుపేట, ఏలూరు—2.

CHILDREN'S IDEAL SCHOOL
Old Post Office Building
CHODAVARAM, Vizag Dt.

మా కాన్వెంటులో ఏడవతరగతికి 10వ తరగతి పైన చదివిన యువతీయువకులు కావలెను. [illegible] చిరునామా, కరస్పాండెంట్.

ఆంధ్రప్రదేశ్ ఫ్యాక్టరీలలో 76—వి రూలు ప్రకారం లేబర్ ఆఫీసరు కావలెను. వారిలో 3సం ల అనుభవం కల వారికి ప్రిఫరెన్సు [illegible] వేతనం తో దరఖాస్తులు బాక్స్ నెం. 3246 కేరాఫ్ ఆంధ్రప్రభ, విజయవాడ—3 వారికి 25 ఏప్రియల్ 74 నాటికి అందచేయవచ్చు.

ప్రకటన

ఇందు మూలముగా అందరికి తెలియజేయుడమునగా కర్నూలు కింగ్ మార్కెటు ముందర కొత్తగా కట్టిన అంగళ్ళు అద్దెకిచ్చుటకు 30—3—74 వతేదీన ఉదయం 11 గంటలకు కర్నూలు మునిసిపల్ ఆఫీసులో కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసర్ వారు గాని లేక వారి అనుమతిని పొందిన వారు గానివేలము వేయుదురు. వేలము 1—4—74 నుండి 5 సంవత్సరములవరకు వేయబడును.

వేలములో పాల్గొనదలచినవారు రు. 300—00 డిపాజిట్టు మునిసిపల్ ఆఫీసులో చెల్లించి మిగతా నిబంధనలకు వేలపు కండిషనులను ఆఫీసు పనివేళలయందు పొందవచ్చును.

(సం) శేషేంద్రశర్మ,
కమీషనర్ మరియు స్పెషల్ ఆఫీసరు.

విశాఖపట్నం తాలూకా గాజువాక గ్రామం ఎస్టేటునెం. 127, సర్వేనెం. 160రు గల మెట్టభూమి యం. 2—34 సెంట్లు అనగా గాజువాక జంక్షను నుంచి బాలచెరువు వెళ్లే రోడ్డుకు ప్రక్కగా నున్నది. ఈ దిగువ సంతకందారుని పూర్ణ హక్కుభుక్తములో వున్నది గాన ఎవరైనా మోసానికి గురియై క్రయములు పొందిన యెడల నష్టపోవుదురనియు అలాంటి క్రయవిక్రయ ఎగ్రిమెంట్లు గాని, పూర్ణక్రయవిక్రయములు గాని చెల్లనేరవని తెలియపర్చడమైనది. పై సుదహరించిన భూమిలో ఏమైనా క్రయము పొందదలచిన వారు ఈ క్రింది సంతకము గల వారిని సంప్రదించగోరుచున్నాము. ఈ పై భూమి విషయములో అన్యాక్రాంతము చేసు కొనదలచిన వారిపై ఈ దిగువ సంతకము చేసిన వారు మల్కాపురం పోలీసు స్టేషనులో రిపోర్టు దాఖలు చేసినట్లుగూడా తెలియపరచడమైనది.

అడ్డూరి శాంతిజీ,
గాజువాక (విశాఖపట్నంజిల్లా)

విశాఖపట్టణము పురపాలక సంఘం
లైటింగు సెస్సు

1965 సంవత్సరము ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టం సెక్షను 81 ననుసరించి విశాఖపట్టణంమున్సిపల్ కవున్సిలువారు తే. 12—12—1973 తీర్మానము నెం 4019 నందు లైటింగు టాక్సు ఈ క్రింద చూపబడినరేట్ల ప్రకారము క్రొత్తగా విధించుటకు గాను ప్రతిపాదించి సదరు విషయము ఆంధ్రప్రదేశ్ మున్సిపాలిటీల చట్టముసెక్షను 81 (2) మొదటిప్రొవిజో క్రింద ప్రచురించుచూ ఆక్షేపణములున్న ప్రచురింపబడిన 30 దినములలోగా మునిసిపల్ కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు వారికి అందజేయవలసినదిగా కోరటమైనది. సదరు ప్రతిపాదనపై ఎట్టి ఆక్షేపణములు రానందున విశాఖపట్నం మున్సిపల్ కవున్సిల్ వారు తే 16—2—74 తీర్మానము 1225 నందు సదరు ప్రతిపాదనను ఖాయపరచడమైనదని యిందు మూలముగా తెలియ పరచడమైనది. ఈ దిగువ సుదహరించిన ప్రకారము లైటింగు పన్ను 1—4—1974 తేదీ నుండి విధింపబడునని యిందు మూలముగా తెలియపరచడమైనది.

భవనములపై సంవత్సరము అద్దె విలువపైన మరియు ఖాళీనివేశన స్థలముల యొక్క విలువపై 1—4—1974 తేదీ నుండి విధించుటకు.

నిర్ణయింపబడిన లైటింగు పన్ను 1% అర్ధ సంవత్సరమునకు.

పురపాలక సంఘ. (సం)ఎం. ఎస్ చెన్నారెడ్డి,
కార్యాలయము, కమీషనర్ అండ్ స్పెషల్
విశాఖపట్నం ఆఫీసరు.

పుస్తకములు

భారతం

రేడియోలో మీరు వింటున్న భారతానికి రూ. 10 చందాలు కట్టిన వారందరికీ నేడే పోస్టు చేశాం. అందగానే సూచనలు వ్రాయండి. కాగితం కరువు కారణంగా చందాదారులకే ముద్రించాం. ప్రతులు అయిపోయాయి. కాన ఇక చందాలు కట్టవద్దని మనవి.

రాఘవ, విజయవాడ.

200 వర్తక రహస్యములు, సెంటు, సోపు హేర్‌ఆయిల్, సిరా, పౌడరు, అగరువత్తులు, సాంబ్రాణి మైనపువత్తులు, స్నో, పండ్లపొడి వగైరా చేయు విధానము రు. 5—00. ప్రాచీన కొక్కోకము(బొమ్మలతో) రు.3.25 కుట్టుపని స్వబోధిని(పటములతో) రు. 5.00

KASTURI AGENCY No 34,
F K G Street 1st Lane, Madras-1

ఎడ్యుకేషనల్

ప్రైవేటుగా మెట్రిక్ హెచ్. ఎస్. సి. (8వ తరగతి ప్యాసైనవారు అర్హులు) ఇంటర్, బి.ఏ., బి.కాం., డి.కాం. ప్యాసుకాండి లేబొరేటరీ వసతులు గలవు నాల్గవతరగతి చదివినవారు ఆ రెండేళ్లలో బి.ఏ పూర్తి చేయ గలరు. ప్రాస్పెక్టసు రు. 1— జెమినీ ట్యుటోరియల్సు, బాలాజీరావుపేట, ఒంగోలు''.

ఏజంటు కావలెను

హై క్లాసు సిల్కు, కాటన్ జంపఖానములు, దుప్పట్లకు చక్కటి కమీషన్‌పై ఏజెంట్లు కావలెను. ఎల్ ఐ సి. ఏజెంట్లకు, రిటైర్డు ఆఫీసర్లకు స్పెషల్ ఆఫర్

THE KALINA TEXTILES
Bhavani P O 638302-Tamil Nadu

నోటిఫికేషన్

విస్సన్నపేట పంచాయతీ సమితి గ్రామములలో షుమారు 130 పాడిగేదెలు కావలసి యున్నది. ఒక్కొక్క గేదె ఖరీదు రు.1000 లకు లోపు వుండవలయును. రోజుకు 5 లీటర్ల పాలు యివ్వవలయును. పశువుల డిపార్టుమెంటు వారిచే తనిఖీ చేయించి తీసు కొనబడును. కాబట్టి పై షరతులకు లోబడి ఎవరైనా పాడిపశువులను అమ్మదలచిన వారు విస్సన్నపేట పంచాయతీ సమితి ఆఫీసుకు సదరు పశువు వివరములు తెలియపరచవలసినదిగా కోరడమైనది.

ఇట్లు,
బ్లాకు డెవలప్‌మెంట్ ఆఫీసర్,
విస్సన్నపేట పంచాయతీ సమితి.

తిరుమలతిరుపతిదేవస్థానం వారి విద్యాసంస్థలు

ఎస్. వి. ఓరియంటల్ కాలేజీ, తిరుపతి.

ఎస్. వి. ఓరియంటల్ కాలేజి, తిరుపతి ప్రిన్సిపాల్ ఉద్యోగం నిమిత్తం క్రింద యివ్వబడిన అర్హతలు కలవారినుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి.

(ఎ) అర్హతలు: ఫస్టు లేదా సెకండ్‌క్లాసుపోస్టు గ్రాడ్యుయేట్ డిగ్రీ (ఎం. ఏ.,) బి. ఏ., (ఆనర్స్), బి ఓ. ఎల్. (ఆనర్సు), ఎం. ఓ ఎల్. భాషలో లేదా వాటికి సమానమైన. అర్హతలు అంటే ఆంధ్ర యూనివర్సిటి భాషా ప్రవీణ, ఎస్. వి. యూనివర్సిటి లేదా మద్రాసు యూనివర్సిటి విద్వాన్, ఎస్. వి. యూనివర్సిటి లేదా మద్రాస్ యూనివర్సిటీల శిరోమణి గాని లేదా మోడరన్ ఇండియన్ లాంగ్వేజెస్‌లో తత్సమానమైన ఓరియంటల్ టైటిల్ 50% తక్కువ కాని మార్కులతో ఫస్టు లేదా సెకండ్ క్లాసుతో.

(బి) అనుభవం ఒక్సు లేదా ఓరియంటల్ కాలేజీలో కనీసం 10 సంవత్సరాల బోధనానుభవంతో.
(గమనిక లెక్చరర్‌గా అనుభవాన్ని పరిగణించడంలో ట్యూటర్‌గా లేదా పార్టు టైమ్ లెక్చరర్‌గా పనిచేసిన అనుభవం లెక్కకు తీసుకోబడదు.

(సి) జీతం, స్కేలు: రు. 700—50—1100 (ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంవారి 20—11—1970 నాటి నెం. 2040 జి. ఓ. ప్రకారం)

దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, టి టి. దేవస్థానములు తిరుపతి వారి ఆఫీసుకు తేదీ 3—4—1974 న గాని, అంతకుముందుగాని చేరవలెను. అభ్యర్థులు తమ విద్యార్హతలకు, అనుభవానికి, పుట్టిన తేదీ వగైరాలందా లాకు యోగ్యతాపత్రాల ట్రూకాపీలతోపాటు దరఖాస్తులు గడువు తేదీలోపుగాపంపవలెను.

తమ దరఖాస్తు ఫారాల ట్రూకాపీలను అభ్యర్థులు సరాసరిగా రిజిస్ట్రార్, ఎస్. వి. యూనివర్సిటీ, తిరుపతికి, డిస్ట్రిక్టు ఎడ్యుకేషనల్ ఆఫీసర్, చిత్తూరుకు కూడా పంపుతూ అలా పంపిన సంగతి ఈఆఫీసుకు తెలియజేయవలెను. గడువు తేదీకి పిమ్మట అందిన దరఖాస్తులు తిరస్కరించబడగలవు.

(సం) ఎస్ వి. సుబ్రమణియన్,
ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు,
18—3—1974.

స్వల్ప వ్యవధి వేలం నోటీసు

10,000 ఘ. అ. సుంద్రవి,10,000 ఘ. అ. కోసిన కలప జగన్నాధపూర్ సేల్సు డిపో వద్ద తగు లాట్లలో పేర్చబడినవి—29—3—'74 నుండి ఉదయం 10 గంటలనుంచి బహిరంగ వేలంలో అమ్మబడును. వివరాలకు దిగువ సంతకందారును లేదా మా సేల్సు మేనేజర్, జగన్నాధపూర్‌ను సంప్రదించవలెను.

(సం) డి. నాయక్,
డివిజనల్ మేనేజరు,
పోస్టు బాక్సు నెం. 7, (జైపూర్)
పి. సి. నెం 764001 (కొరాపుట్)

ప్రకటన

కళ్యాణోత్సవం, సహస్ర కలశాభిషేకం వంటి అర్చనల సేవలు — అర్జితసేవలతో తిరుపతి (శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం తిరుమలలో 4—4—1974 నుంచి — 6—4—1974 వరకు (రెండు రోజులు మాత్రమే) (శ్రీవారికి మూడురోజులు అంటే — 4—4—1974 నుంచి 6—4—1974 వరకు జరిగేటువంటి సాలకట్ల వసంతోత్సవం కారణంగా అంగీకరించబడవని ప్రజలకు యిందుమూలంగా తెలియచేయబడుతున్నది.

(సం) టి వెంకటేశ్వర్లు,
డిప్యూటి ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్
18—3—74.

నోటిఫికేషన్

కాకినాడ మున్సిపాలిటీ

ది. 28—3—1974 వ తేదీ గురువారం మధ్యాహ్నం 3—00 గంటలకు కాకినాడ మున్సిపల్ ఆఫీసులో కాకినాడ మునిసిపాలిటీ లోని మార్కెట్లలో 1974—75 సం. పకు ఫీజులు వసూలుచేసే కొను హక్కు శ్రీ కమీషనరు వారిచే బహిరంగముగా వేలము వేయబడును. సదరు వేలం పాటకు సంబంధించిన షరతులు వగైరాలు ఆఫీసు పనివేయు కాలములో తెలుసుకొనవచ్చును.

షరా: — పాటలో పాల్గొనదలచిన వారు ది. 27—3—1974వతేదీ బుధవారం మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా 50,000/— రూపాయలకు తగ్గకుండా సాల్వెన్సీ సర్టిఫికెట్ కమీషనరు గారి ముందు దాఖలుపర్చవలయును. అట్లు దాఖలు పర్చనిచో వారికి 28 3.74వ తారీకున పాటలో పాల్గొనుటకు అర్హత వుండదు.

(సం.) ఎస్. వెంకటేశ్వరరావు,
కమీషనరు అండ్ స్పెషల్ ఆఫీసరు
ఇంచార్జి, కాకినాడ మున్సిపాలిటీ.

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
—శస్త్రచికిత్స
అవసరములేదు!
Bensons-2141-TEL

సంగ్రహ ప్రకటనలు

టెండరు నోటీసు

కడప మ్యునిసిపాలిటీ

1974—75 కు యీ క్రింది ఐటములు సప్లయికి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ఫారములు రు. 2— మునిసిపల్ ట్రెజరీలో చెల్లించి ఆఫీసు వేళలలో పొందవచ్చును. టెండర్లు 8 4 1974 తేదీ సాయంత్రము 4—00 గంటలలోపుగా గాని, ఇంకా అంతకుముందే గాని చేరవలెను. టెండర్లు అదేరోజు సాయంత్రం 4 30 గంటలకు మునిసిపల్ ఆఫీసులో టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లతోపాటు ప్రతీ ఐటం ఎదుట సూచించిన డిపాజిట్ చెల్లించవలెను.

ఐటం నెం సప్లయి వగైరా వివరాలు.

1. ప్రింటింగ్ మరియు బైండింగ్ పని. టెండరు డిపాజిట్ రు. 200 00
2. స్టేషనరీ ఎన్సు సామగ్రి సప్లయి టెండరు డిపాజిట్ రు. 300.00
3. కన్సర్వెన్సీ అరి సెస్సు సప్లయి టెండరు డిపాజిట్ రు. 200.00
4. బార్ సబ్బుల సప్లయి. టెండరు డిపాజిట్ రు. 100 00
5. ప్యూర్‌కోకోనట్ ఆయిల్(కొబ్బరినూనె) సప్లయి. టెండరు డిపాజిట్ రు 200.00
6. స్లాకెడ్ (Slacked lime) లైమ్ సప్లయి. టెండరు డిపాజిట్ రు. 100 00
7. చెత్త తొలగించుటకు రెండెడ్ల బండి, ఎద్దులబండి తోలేవారితోపాటు సప్లయి. టెండరు డిపాజిట్ రు 500.00
8. ఆహార శాంప్లింగ్ వస్తువులు. టెండరు డిపాజిట్ రు. 50 00
9. దిక్కులేని అనాధల శవాల తొలగింపునకై న్యూమాటిక్‌బండికి ఒకసెట్టు సప్లయి టెండరు డిపాజిట్టు రు. 20.00
10. టైర్లు, ట్యూబులు, టెండరు డిపాజిట్ రు. 50.00
12. పాన్సు, వీధిదీప పలకు వస్తు సామగ్రి. టెండరు డిపాజిట్ రు. 50 00

మున్సిపల్ ఆఫీసు, వి. శ్రీపతి,
కడప, కమీషనర్ అండ్ స్పెషల్—
12.3.1974 ఆఫీసర్ కడప మ్యునిసిపాలిటీ.

టెండరు నోటీసు

అవిల్‌ప్రభాస్ ప్రైవేట్ లిమిటెడ్, నెం. 5—9—22, సెక్రటేరియట్ రోడ్డు, హైదరాబాద్—500022వారిచే ఒకకొత్త హోటల్ నిమిత్తం సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

ఈహోటల్, షాపూర్వాలి, హైదరాబాద్ వద్ద నిర్మించవలసివుంది. పై చిరునామా నుంచి సెట్టు 1కి రు. 100 — (వంద రూపాయలు) చెల్లించి టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చును. టెండర్లు పంపడానికి తుది తేదీ 26—4—1974 ఎర్నెస్టుమనీ ధరావతు : రు. 10,000 — టెండరు డాక్యుమెంట్లు మెసర్స్ కింగ్స్‌వే కన్సల్టింగ్‌ఇంజనీర్స్, 20/21 కాసాచేజర్‌రోడ్, ఎగ్మూర్ మద్రాసు—8 వారి నుంచి లేదా శ్రీ పి. ఎస్. గోవిందరావు, ఆర్కిటెక్టు, బిషప్‌వాలర్స్ అవెన్యూ, మద్రాసు—4 నుంచి కూడా పొందవచ్చు.

ఆలిండియా పాప్యులారిటీ పోటీ

సహాయానికి నమూనా మొత్తం 34. ఎంట్రీ ఫీ లేదు. మీరు బహుమతి గెలుపొందగలరు.

5	8	11	10
12	9	6	7
14	15	4	1
3	2	13	16

మొదటిబహుమతి: ఒక వెస్పా స్కూటరు లేక ఆల్విన్ రిఫ్రిజిరేటర్ లేదా టెలివిజన్ సెట్టు 2 వ బహుమతి టేపు రికార్డర్ లేదా ఆటోమేటిక్ కెమేరా.

మూడవ బహుమతి: సగం ధరకు 100 టోయో జపాన్ మోడల్ 3బ్యాండ్ ఆల్ వరల్డ్ ట్రాన్సిస్టరు ఖరీదు రు.275. ప్రతికుటుంబానికి యావజ్జీవితపు కానుక 2 (రెండు) నుంచి 17 (పదిహేడు) వరకు గల అంకెలను నిలువుగా అడ్డముగా అయి మూలగా ఎటుకూడినా మొత్తం 38 (ముప్పైఎనిమిది) వచ్చునట్లు ఒకఅంకెను ఒకసారి ఉపయోగించిపై ఖాళీ గడులను పూరింపవలయును. ఎంట్రీలకు సాదాకాగితాన్నే వాడాలి.

ఆఖరి పోస్టింగ్ తేదీ 28—4—74. ఫలితం తేదీ · 30—4—74

పోటీ నిబంధనలు : 1. ప్రమోటర్ల తీర్మానము ఖాయమైనది. మరియు చట్టబద్దముగా న్యాయమైనది. ఈ పోటీవిషయంలో ఒక ముఖ్యమైన షరతు. 2. ఎంట్రీల రైటు మా అఫీషియల్ సీల్డు సొల్యూషన్‌తో సరిపోల్చి ఖచ్చితంగా చూడబడును. 3. ఏ బహుమతికి రొక్కం యివ్వబడదు. 4. మొదటి బహుమతి 1 అఫీషియల్ సొల్యూషన్‌లో పక్రమముగా వున్నట్లు కనుగొనబడినదానికి ఇవ్వబడును. 5. రెండవ బహుమతి 1 పైన అడ్డముగావున్న మూడు వరుసలలోసమంగావున్నదానికి ఇవ్వబడును. 6. మూడవ బహుమతి (100) మా అఫీషియల్ సొల్యూషన్‌లో ఏ వరుసలోనైనా, ఏ అంకెలోనైనా సమంగా వున్నదానికి ఇవ్వబడును. 7. గెలుపొందినవారు సదరు బహుమతులను పొందుటకు పోస్టేజి, ప్యాకింగ్ లైసెన్సు ఫీజు చెల్లించవలయును 8. రిజల్టు పొందుటకు 45పైసల పోస్టేజిస్టాంపులు పంపాలి. 9. కటింగ్ లేక నిబంధనలకాపీ భవిష్యత్తులో ఉపయోగార్థం ఉంచుకోండి.

Director-Contest Department
B B & C. CORPORATION (APV-38) P O Box No. 1635, Delhi-6

అత్యవసర ప్రమాదాల భీమా పథకం 1971

(గుడ్సు మరియు అండర్‌టేకింగ్స్)

1974 ఏప్రిల్-జూన్ క్వార్టరుకు రేట్లు

1—4—1974— 30—6—1974 క్వార్టరుకు భారత ప్రభుత్వం క్రిందివిధంగా ప్రీమియం రేటును ప్రకటిస్తున్నది.

31—3—74 తేదీని ఏ స్కీము క్రిందనైనా అమలులో వున్న పాలసీకి ప్రీమియం చెల్లించ నగత్యం లేదు.

1—4—1974న గాని, ఆ తర్వాత గాని మొదటిసారిగా గుడ్సు/ఆస్తులు భీమాచెయ్యవలసినప్పుడు, దానిపై 31.3.1974 తేదీ నాటికి అమలులో వున్న పాలసీ క్రిందభీమా చెయ్యబడిన గుడ్సు / ఆస్తుల విలువలో ఏదైనా హెచ్చుదల వుంటే దానిపైన క్రిందివిధంగా ప్రీమియం చెల్లించవలసి వుంటుంది.

''గుడ్సు'' స్కీము —భీమా చెయ్యబడ్డ విలువలో ప్రతీ రు. 100 కి లేదా అందులో భాగానికి ఆరుపైసలు వంతున.

'అండర్‌టేకింగ్స్'' స్కీము —భీమా చెయ్యబడ్డ విలువలో ప్రతీ రు. 100 లకు లేదా అందులో భాగానికి ఎనిమిపైసలు వంతున.

ముఖ్యము :

ప్రీమియం చెల్లింపులోని ప్రభుత్వట్రెజరీ/స్టేట్‌బ్యాంకు ఆఫ్ ఇండియా/రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాలలో క్రింద పేర్కొనబడిన పద్దులకు చెల్లించవలెను.

గుడ్సు'' స్కీము — L II మిస్‌లేనియస్ ఎమర్జెన్సీ రిస్క్సు(గుడ్సు) ఇన్సూరెన్స్‌స్కీము 1971 ఇన్సూరెన్సు ప్రీమియం.

''అండర్‌టేకింగ్స్'' స్కీము — L II మిస్‌లేనియస్ ఎమర్జెన్సీ రిస్క్సు (అండర్‌టేకింగ్స్) ఇన్సూరెన్స్ స్కీము 1971— ఇన్సూరెన్సు ప్రీమియం.

ఈ ప్రీమియములు గుడ్సు/ఆస్తుల (1974 మొదటి క్వార్టర్ పాలసీల క్రింద భీమా చెయ్యబడిన గుడ్సు/ఆస్తి విలువలోని హెచ్చుదల పై) పంద్రాప్పునిబట్టి తప్పనిసరిగా భీమా చెయ్యవలసిన తేదీకి ముందుగా చెల్లించవలెను.

ది ఓరియంటల్ ఫైర్ అండ్ జనరల్ ఇన్స్యూరెన్స్ కో. లిమిటెడ్

(గవర్నమెంట్ ఏజంట్స్)

భారత ప్రభుత్వం

డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6 వ అంతస్తు, శాస్త్రిభవన్,
35 హాడోస్‌రోడ్, మద్రాసు- 6.

TENDER NOTICE No. CED|CNE|145 Dt. 1.3.74

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట (వయా) సూళ్లూరుపేట, నెల్లూరుజిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద యీ క్రింది పనులు చేయుటకు ఇటువంటి భారీపనుల నిర్వహణలో అనుభవంకల కాంట్రాక్టరులనుంచి భారత రాష్ట్రపతి తరఫున సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

పనుల నెం.	వివరములు	సుమారుగా ఖరీదు రు.	ఎర్నెస్టుమనీ ధరావతు రు.	టెండరు డాక్యుమెంట్లు ఖరీదు రు.	పూర్తి చేయు గడువు
1.	శ్రీహరికోటవద్ద హౌసింగ్‌కాలనీ ఫేజ 2 నిర్మాణం: సివిల్ అండ్ ఇంటర్నల్ పి. హెచ్. వర్క్సు.				
	గ్రూప్ ఏ. (క్వార్టరు తరహాలు 2, 3 4, 7, 8 మరియు గారేజీలు. మొత్తం 272 క్వార్టర్స్).	65.00 లక్షలు	20,000	100+ అమ్మకం పన్ను	21 నెలలు
	గ్రూప్ బి. (క్వార్టర్స్ తరహాలు 3, 4 7, 8 మరియు గారేజీలు మొత్తం 267 క్వార్టర్స్)	75.00 లక్షలు	20,000	100+ అమ్మకం పన్ను	21 నెలలు
	గ్రూప్ సి. (క్వార్టర్స్ తరహా 7, 8 మొత్తం 450 క్వార్టర్సు)	70.00 లక్షలు	20,000	100+ అమ్మకంపన్ను	21 నెలలు

గమనిక: టెండరుదారు ఏ ఒక గ్రూపు పనికైనా లేక అన్ని గ్రూపుల పనికి తమ యిష్టానుసారంరేట్లు తెలుపవచ్చు. ప్రతిగ్రూపును వేర్వేరు టెండరుదారులకు, లేదా అన్ని గ్రూపులను ఒకే టెండరుదారునకుయిచ్చే అధికారం డిపార్టుమెంటుకు కలదు.

షరతులు, టెండరు డక్యుమెంట్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్టుమెంట్ ఆఫ్ స్పేస్, 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35 హాడోస్‌రోడ్, మద్రాసు—6 వారి ఆఫీసునుంచి 15—3—74 నుండి 16—4—74 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజైన అయినా ఉదయం 10—00 గంటలనుండి సాయంత్రం 4—00 గంటల లోపు పైన పేర్కొన్న నిర్ణీత రుసుము చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచిన వారు తమకుయిటువంటి భారీపనుల నిర్వహణకు సాంకేతికంగానేమి, సిబ్బంది పరంగానేమి తగుసోమత కలదని నిరూపించే దాఖలాను టెండరుఫారకు పెట్టుకొనే దరఖాస్తుతోపాటు పంపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సి. ఇ. డి డి. ఒ. ఎస్. 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35, హాడోస్‌రోడ్డు, మద్రాసు—6 వారిచే 20—4—74 తేదీమధ్యాహ్నం 2—30 గంటలవరకు స్వీకరించబడి, ఆయనే ఆదేరోజున తన ఆఫీసులో హాజరుకాగోరిన టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో మధ్యాహ్నం 3—00 గంటలనుండి తెరువబడును.

ఎర్నెస్టుమనీ ధరావతు టెండరు డాక్యుమెంట్లలో సూచించబడిన విధంగా టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు జతపరచబడని టెండర్లు తిరస్కరించబడును. ఏ టెండరునైనా ఏ కారణమును తెలుపకనే తిరస్కరించుటకు డిపార్టుమెంటుకు అధికారం కలదు.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

ఫోన్: 38
తంతి: ''ఎలక్ట్రిక్''

ఆఫీసు ఆఫ్ ది
డివిజనల్ ఇంజనీర్, ఎలెక్ట్రికల్,
ఆపరేషన్ డివిజన్, ఖమ్మం.

టెండరు నోటీసు

ఆర్.సి.సి.పి.ఎస్.సి.సి.పోల్సు ఇతర మెటీరియల్సు రవాణా నిమిత్తం రిజిస్టర్డు ట్రాన్స్‌పోర్టు కంట్రాక్టరుల నుంచి విడివిడిగా సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి.

వ.నెం.	పనివివరము	పనివిలువ	ఇ.ఎం.డి.	సబ్‌డివిజన్ పేరు	షెడ్యూలు
1.	ఖమ్మం జిల్లాలోని వేర్వేరు ఉత్పత్తి కేంద్రాల నుంచి ఆర్‌సిసి మరియు పిఎస్‌సిసి పోల్సును ఖమ్మం జిల్లాలోని వేర్వేరు వర్కుస్పాట్సుకు రవాణా.	25,000	625—	ఆర్‌ఇసి/అండ్ కన్‌స్ట్రక్షన్ ఖమ్మం.	5.20
2.	రాష్ట్రంలోని వేర్వేరు ఏపిఎస్‌ఇబి సెంట్రల్‌స్టోర్స్ నుంచి ఖమ్మంకు ఆర్‌సిసి, పిఎస్‌సిసి పోల్సు రవాణా.	25,000	625—	ఆర్‌ఇసి అండ్ కన్‌స్ట్రక్షన్ ఖమ్మం	5.20
3.	ఖమ్మం సెంట్రల్ స్టోర్స్ నుంచి ఖమ్మం జిల్లాలోని వేర్వేరు వర్కుస్పాట్సుకు ఆర్‌సిసి, పిఎస్‌సిసి పోల్సుగాక ఇతర మెటీరియల్సు రవాణా	25,000	625—	డిటో	5.20

పనివివరమైన స్టాండర్డు స్పెసిఫికేషను, వర్కుషెడ్యూలు, దిగువ సంతకందారు నుంచి ఆఫీసు వేళలలో 3—4—74 నుండి 8—4—74 వరకు పొందవచ్చును.

సీలువేయబడిన టెండర్లు కొన్నటెండరు కాపీలతో 10—4—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటల వరకు స్వీకరించబడి ఆదేరోజున టెండరుదార్ల సమక్షంలో సాయంత్రం 4—00 గంటలకు తెరువబడును.

ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా ఏ కారణములు తెలుపకనే అన్ని టెండర్లను తిరస్కరించుటకు దిగువ సంతకందారుకు అధికారం కలదు.

కె. వి. కుమారదత్తు,
డివిజనల్ ఇంజనీర్, ఎలెక్ట్రికల్,
ఆపరేషన్ డివిజన్, ఖమ్మం.

టౌన్ ప్లానింగ్ ట్రస్టు, విశాఖపట్నం

టెండరు నోటీసు

దిగువ సూచించబడిన పనులకు సీలువేయబడిన టెండర్లు 10—4—74 తేది మధ్యాహ్నం 3—00 గంటల లోపుగా దిగువ సంతకందారుచే ఆహ్వానించబడుతున్నవి. టెండరు షరతులు, ఇతర వివరాలు టెండరు షెడ్యూలు 1కి స్వయంగా అయితే రు. 10.20 లు, పోస్టు ద్వారా అయితే రు. 12 00 లు చెల్లించి టవున్‌ప్లానింగ్ ట్రస్టు, విశాఖపట్నం వారి నుంచి పొందవచ్చును. ఈ సొమ్ము చైర్మన్, టవున్‌ప్లానింగ్ ట్రస్టు, విశాఖపట్నంకు క్రాస్ చేసిన బ్యాంకు డ్రాఫ్టు ద్వారా చెల్లించవలెను. ఈ సొమ్ము వాపసు యివ్వబడదు. టెండరు ఫారాలు 10—4—74 తేదీ మధ్యాహ్నం 1—00 గంట వరకు పొందవచ్చును. ఎర్నెస్టుమనీ ధరావతు కూడా బ్యాంకు డ్రాఫ్టుద్వారా చైర్మన్, టవున్‌ప్లానింగ్ ట్రస్టు, విశాఖపట్నంకు చెల్లించవలెను. బ్యాంకు చెక్కులు అంగీకరించబడవు టెండర్లు 10—4—74 తేది సాయంత్రం 4—00 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరువబడును. ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను పూర్తిగాగాని, పాక్షికంగాగాని అంగీకరించడానికి లేదా ఏఒక టెండరునైనా గాని, లేక అన్ని టెండర్లను గాని ఏ కారణాలు తెలుపకనే తిరస్కరించడానికి చైర్మన్‌కు అధికారం కలదు.

నెం.	పనివివరం	అంచనా వేయబడిన మొత్తము రు	టెండరు పెట్టదగిన సొమ్ము రు	ఇ.ఎం.డి. రు	కాలపరిమితి
1.	సైహానగర్‌లో ఇ. డబ్ల్యు.ఎస్. ఫ్లాట్స్ 6 బ్లాకులు (ఒక్కొక బ్లాకుకు12యూనిట్లు) నిర్మాణం. మొదటి సెట్టు	5,76,000	4,67,562	17,280	ఒకసం.రం.
2.	డిటో రెండవసెట్టు	డిటో	డిటో	డిటో	డిటో
3.	సైహానగర్‌లో ఇ. డబ్ల్యు.ఎస్. ఫ్లాట్స్ 4 బ్లాకులు (ఒక్కొక్క బ్లాకుకు 12 యూనిట్లతో) నిర్మాణం. 5వ సెట్టు	4,80,000	3,89,635	14400	డిటో
4.	సైహానగర్‌లో ఇ. డబ్ల్యు.ఎస్. ఫ్లాట్స్ 4 బ్లాకులు (ఒక్కొక బ్లాకుకు 12 యూనిట్లతో) నిర్మాణం. ఆరవసెట్టు	3,84,000	3,11,708	11,520	డిటో
5.	సీతమ్మధారలో 14 ఎల్.ఐ.జి. బిల్డింగు (హోలో బ్రిక్స్) కప్పుపై రెండువరుసల ఫ్లాట్ టైల్స్ (Flat-tiles) వేయుడం ద్వారా వెదర్ ప్రూఫ్ కోర్సు సమకూర్చుట.	8,460		254	2 నెలలు
6.	టౌన్స్ జె తీలక్‌కు వాటర్‌సప్లయిసౌకర్యాలు ఎ) ఏ.సి. క్లాసు 3 ప్రెషర్ పైపులకు అనుగుణంగా తగిన ఏ.సి.క్లాసు3 ప్రెషర్ పైపులు, సి.ఐ. స్పెషల్స్ సప్లయి, డెలివరీలు.	1,08,105	1,08,105	3,243	డిటో
	బి) పైపులు, స్పెషల్స్ వగైరా వేసి, జాయింట్‌కుపిమ్మట త్రవ్విన మన్నుతో పూడ్చటం వంటి ఎర్త్‌వర్కు ఎక్స్‌కవేషన్ లేబరు పని మరియు వాల్వ్‌లు వగైరాకు మెసన్రీ పిట్స్ నిర్మాణం వగైరా పూర్తిపని.	57,630	57,630	1,729	3 నెలలు

(సం) కె. జయభారతరెడ్డి,
కలెక్టరు అండ్ చైర్మన్.

Chaitra-JEW-45 TEL

76 నాటికి రాష్ట్రస్థాయిలో అధికారభాషగా తెలుగు

శ్రీ మండలి కృష్ణారావు ఆశాభావం: ముఖ్యమంత్రిచే అధికార భాషా కమిషన్ ప్రారంభం

హైదరాబాద్, సోమవారం 25 రాష్ట్రంలో ఇంగ్లీషును తొలగిస్తూ తాలూకా స్థాయిలో పరిపాలనా భాషగా నిన్నటి నుండి తెలుగు అమలులోకి వచ్చింది. ఉగాదినాడు అఖిలభారత తెలుగు సాంస్కృతిక వారోత్సవాల సందర్భంగా జరిగిన సమావేశంలో విద్యామంత్రి శ్రీ మండలి కృష్ణారావు ఈ విషయాన్ని ప్రకటించారు. ఈ వారోత్సవాలను ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రారంభించారు.

రాష్ట్రంలో నాలుగుకోట్ల మందికిపైగా ప్రజలు తెలుగు మాట్లాడుతున్నారు. వచ్చే ఉగాది నుండి జిల్లాస్థాయిలో తెలుగును అధికార భాషగా చేసే దానికి కృషి జరుగుతుందని శ్రీ కృష్ణారావు ప్రకటించారు.

తెలుగు ప్రజలంతా ... అని విజ్ఞప్తి చేస్తూ, ప్రజల సమైక్యత ... తెలుగు భాషకు కలదు. ఆ భాషకు సముచిత స్థానం కల్పించక ... గతంలో అపార్థాలు, పొరపాట్లు ... శ్రీ వెంగళరావు అన్నారు. ప్రజాబాహుళ్యాని చెందిన ఈ భాష ఒక్కటే వారి సమస్యల్ని ... చేసి, రాష్ట్ర అభ్యున్నతికి దోహదం చేయగలదని, ప్రజాస్వామ్యవ్యవస్థను పటిష్ఠం చేయడంలో సహాయపడగలదని ఆయన అన్నారు.

గతంలో అభివృద్ధి కార్యక్రమాలకు విఘాతం కల్గింది. ముందుకు త్వరగా పురోగమించడం తప్ప వేరే మార్గం మనకు లేదు అని అన్నారు ఆయన. ప్రస్తుతం ప్రజలు బీహార్, గుజరాత్ సంక్షోభాలు గూర్చి మాట్లాడుకొంటున్నారు. అట్టి భావాలు మర్చిపోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు.

తెలుగు ప్రజల భాష అయినప్పుడు, శాసనసభల బయట, లోపల తెలుగు మాట్లాడడం చిన్నతనంగా భావించడం తప్పు అని అన్నారు.

రాష్ట్ర అధికార భాషా కమిషన్ అధ్యక్షుడు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య సావనీర్‌ను ఆవిష్కరిస్తూ, ఆంగ్లభాషకు రాష్ట్ర పాలనా వ్యవస్థలో స్థానం లేదని అన్నారు. శాసన మండలి అధ్యక్షుడు శ్రీ తోటరామస్వామి అధ్యక్షత వహించారు. శాసనాల కార్యకలాపాలలో 90 శాతం తెలుగులోనే జరుగుతున్నది. ప్రభుత్వ పాలనలో ... గ్రామాలలోను చిన్నపట్టణాలలోను సేవాభావం ... ప్రభుత్వయంత్రాంగము పనిచేస్తున్నదని ఆయన అన్నారు.

హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి శ్రీ గోపాలరావు ఎక్బోటే పుస్తకాలు, చిత్రకళా ప్రదర్శనను ప్రారంభించారు.

అధికారభాషా కమిషన్ ప్రారంభం

నిన్న మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు రాష్ట్ర అధికార భాషాకమిషన్‌ను లాంఛనప్రాయంగా ప్రారంభించారు.

రాష్ట్రంలో అన్ని స్థాయిలలో తెలుగును అధికార భాషగా రూపొందింప చేయడానికి కమిషన్ తోడ్పడగలదని ఆయన ఆశించారు.

తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టాలని ప్రభుత్వంపై ఒత్తిడి తేవడానికి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య చేసిన ప్రయత్నాలను ముఖ్యమంత్రి ప్రశంసిస్తూ జోహారులర్పించారు. శ్రీ గోపాలకృష్ణయ్య, తదితరులు తమ లక్ష్యం విజయవంతం అవడానికి శాయశక్తులా కృషిచేయగలరని ఆయన ఆశించారు.

మూడేళ్లపాటు, దశలవారీ కార్యక్రమం క్రింద తెలుగును అధికార భాషగా ప్రవేశపెట్టడానికి ప్రభుత్వం నిర్ణయించిందని విద్యామంత్రి శ్రీ కృష్ణారావు అన్నారు.

1976 నాటికి తెలుగు భాష రాష్ట్రస్థాయిలో అధికార భాషకాగలదని ఆయన ఆశించారు. కమిషన్‌కు పూర్తి సహకారం ఇవ్వగలం అని ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. భగవాన్‌దాస్ అన్నారు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య, తదితర సభ్యులు మినిట్స్ పుస్తకంలో సంతకాలు చేశారు. ఈ కమిషన్‌లో శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి, శ్రీ వి. పి. రాఘవాచారి, శ్రీమతి అనసూయమ్మ, శ్రీ టి. నాగేశ్వరరావు సభ్యులు.

కవున్సిల్ ఛైర్మన్ శ్రీ తోట రామస్వామి, ఎం. ఎల్. సి. శ్రీ వి. పి. రాఘవాచారి మాట్లాడారు.

దేశవ్యాప్తంగా ఏప్రిల్ 9 న రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమ్మె

సండిఘర్, మార్చి 25: ధరలపెరుగుదలతోపాటు, విద్యాపరమైన ... కోరుతూ నిరసనగా ఏప్రిల్ 9 వ తేదీన దేశం మొత్తంమీద వివిధ రాష్ట్ర ప్రభుత్వాలకు చెందిన దాదాపు 40 లక్షలమంది ఉద్యోగులు ఒక రోజు సమ్మె జరుపుతారని అఖిలభారత రాష్ట్ర ప్రభుత్వాల ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షుడు శ్రీ అరవిందఘోష్ ఇక్కడ ప్రకటించారు.

రు 250 ల మేరకు కనీసవేతనం, జీవితావసర వేతనాన్ని నిర్ణయించేందుకు ఇంటర్ జీతాలసంఘం, ... బోనస్, ట్రేడ్‌యూనియన్ హక్కుల పునరుద్ధరణ, ఇత్యాది సమస్యల పరిష్కారానికై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తేవడానికి ఈ సమ్మె తలపెట్టినట్లు ఆయన అన్నారు.

కాంట్రాక్టు లేబర్ చట్టం రాజ్యాంగ సమ్మతమైనదే

న్యూఢిల్లీ, మార్చి 25: కాంట్రాక్టు లేబర్ చట్టం (1970), ఈ చట్టం క్రింద కేంద్ర ప్రభుత్వం రూపొందించిన నిబంధనలు, రాజస్థాన్, మహారాష్ట్ర ప్రభుత్వాలు రూపొందించిన నిబంధనలు రాజ్యాంగ సమ్మతమైనవేనని సుప్రీంకోర్టు తీర్పు చెప్పింది. ఒక లేబర్ కాంట్రాక్టర్ నియమించిన కార్మికులకు ఏ ప్రదేశంలోనైనా ... నిబంధనలు పేర్కొన్న ప్రాథమిక సౌకర్యాలు కల్పించవలసిన బాధ్యత కాంట్రాక్టర్లకు ఉన్నదని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.

ఏప్రిల్ 1 నుండి కొత్త రైలు ఛార్జీలు

హైదరాబాద్, మార్చి 25: ఏప్రిల్ 1 నుండి ప్రయాణికుల రైళ్లలో అన్ని తరగతులకు చార్జీలను పెంచుతారు.

ఇప్పుడున్న చార్జీలను ఏప్రిల్ 1 న గాని, అటుతర్వాత గాని ప్రయాణీకులు రిజర్వు చేసుకొన్న పక్షంలో టిక్కెట్లు యిచ్చే స్టేషన్‌మాస్టర్‌గాని, ... తేడాను చెల్లించిన వారికి, కొత్త చార్జీలు తేడాను చెల్లించి, లదాపు చార్జీ టిక్కెట్లు తీసుకోవలసి వుంటుంది. ఏప్రిల్ 1 న, అటుతర్వాత ఇప్పుడున్న టిక్కెట్లపై సీలుతో కొత్త ధరలు వేసి ఇస్తారు.

కొచ్చిన్‌లో కనకదుర్గ భరత నాట్య ప్రదర్శన

కొచ్చిన్, మార్చి 25: కేరళ ఫైన్ ఆర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యాన ఇక్కడ శ్రీమతి వాసిరెడ్డి కనకదుర్గ భరతనాట్య ప్రదర్శనలు జరిపారు.

విశాఖజిల్లాలో ఒక గ్రామం అగ్నికి ఆహుతి

రు. 2 లక్షల ఆస్తి నష్టం

హైదరాబాద్, మార్చి 25: విశాఖజిల్లా గ్రామంలో బుధవారంనాడు సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో సుమారు ... ఇళ్ళు మొత్తం గ్రామమంతా అగ్నికి ఆహుతిఅయింది. ఒకస్త్రీ, 48 గొర్రెలు యీ మంటలకు ఆహుతిఅయ్యారు. సుమారు రు. 2 లక్షలు విలువగల ఆస్తి నష్టమైనట్లు అంచనా వేశారు.

బొబ్బిలిలో సంభవించిన అగ్ని ప్రమాదంలో 500 పుడిసెలు, రెండు జనప నార గోడవునులు ఒక కట్టెల అడితి దగ్ధమయాయి.

కడపజిల్లా గంగాపురం గ్రామంలో బుధవారం సంభవించిన అగ్నిప్రమాదంలో 14 గుడిసెలు దగ్ధంకాగా, ఒక మహిళ కాలిపోయింది.

తెనాలి సమీపంలోని సుల్తాన్‌బాగ్‌లో జరిగిన అగ్నిప్రమాదంలో ... ఇళ్ళు దగ్ధమయాయి.

హైదరాబాద్ జనరల్ పోస్టాఫీసు వద్ద జనసంఘ్ సత్యాగ్రహం

20 మంది అరెస్టు

హైదరాబాద్, మార్చి 25: తపాలా చార్జీల పెంపు ప్రతిపాదనను ఉపసంహరించాలని కోరుతూ హైదరాబాద్‌లో 20 మంది జనసంఘ కార్యకర్తలు శ్రీ ఎస్. శంకర్ నేతృత్వంలో యిక్కడ జనరల్ పోస్టాఫీసు వద్ద సత్యాగ్రహం చేశారు.

ఈ సత్యాగ్రహ వారోత్సవం జరపాలని అఖిలభారతీయ జనసంఘ ... పిలుపును యిచ్చింది.

ఈ కార్యకర్తలకు 8 రోజులు జైలు శిక్ష విధించారు.

సూయజ్ కాల్వ పునః ప్రారంభం

కయిరో, మార్చి 25: ఈజిప్టు అధికారులు సూయజ్ కాల్వను తిరిగి ... ప్రారంభించనున్నట్లు ... ప్రకటించారు.

ఈ వార్తను ధ్రువపరచడానికి సూయజ్ కాల్వ అధికారులు వెంటనే అందుబాటులో లేరు.

164 కి మీ. పొడవుగల ... కాల్వ ... 70 వేల టన్నుల ... 21 ... కు ... వున్నవి.

ఎం సి యు 5

డిలింటెడ్ ప్రత్తి విత్తనాలు

(అసత్తి నవని ... విత్తనాలు)

(అనేక రకాలు ...)

మంచి పంట — ప్రశస్తమైన రకం. ...

స్టాకు లభించును. — ...

లక్ష్మి ట్రేడింగ్ కంపెనీ,

91—... రోడ్, కోయంబత్తూరు—641011, ...

నల్లులా?

శక్తివంతమైన క్రొత్త టిక్-20

నల్లులను కొల్లలు కొల్లలుగా చంపుతుంది

వాటిని త్వరగా చంపుతుంది

నల్లి మరియు నుండి జాగ్రత్త పడండి

టాటా ఫైసన్ లిస్టాదివిక్కై చూడండి

TF/T-9

ప్రతిరోజూ ఉదయం మిమ్ము మేల్కొలుపడానికి చక్కని ముఖం కావాలా?



ఇదిగో! ది జేకో వికాస్ 1974 మోడల్

★ అందమైన ముఖం రాత్రిపూట ... మెరుస్తుంది.
(...)

★ విరామంగా, ... మేల్కొలుపుతుంది

ఆంధ్రప్రదేశ్, ... సోల్ డిస్ట్రిబ్యూటర్:
జేకో సేల్స్ కార్పొరేషన్,
7/32, దర్యాగంజ్, ఢిల్లీ—110006.
సబ్ డిస్ట్రిబ్యూటర్
మెసర్స్ సి జె షేత్ ఏజన్సీస్,
2, బందరు స్ట్రీట్, మద్రాసు—600001.

జేకో అలారం గడియారాలు

ప్రముఖ వాచ్ స్టోర్సు అన్నిటిలోను లభించును.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

PROCEEDINGS No. CEC/SE (D&P)/E3/A6/F.106/308/74 Dt. 18-3-1974.

పాల్వంచ, ఖమ్మం జిల్లా, ఆంధ్రప్రదేశ్. వద్ద ... వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంటును రిజిష్టర్డ్ కాంట్రాక్టర్లనుండి సీలువేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజినీర్, డిజైన్స్ అండ్ ప్లానింగ్, ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాదు—500049 ఏ.పి. వారిచే 15—5—1974 తేదీ మధ్యాహ్నం 2—00 గంటల వరకు కోరబడుచున్నవి.

స్పెసిఫికేషన్ — నెంబరు	పని వివరము	ఎర్నెస్ట్‌మనీ	అనుకొనబడిన సహా టెండరు షెడ్యూలు ఖరీదు	కాంట్రాక్టు వ్యవధి	టెండరు షెడ్యూల్సుకు దరఖాస్తులు స్వీకరించే తుది తేదీ	టెండరు స్వీకరించుటకు తుది తేదీ	కాంట్రాక్టు తరహా
సి. 380 ఎల్.ఎస్. 86/74	1) 14 మీటరు నష్ట్ హెడ్‌మీద, అగు పంపు హవుస్ డిజైన్ నిర్మాణంతో సహా 150 బి. హెచ్. పి. కెపాసిటీ కలిగి, ఎలెక్ట్రిసిటీతో నడుపబడే 2 నెంబర్ల పంపుసెట్లు డిజైన్ చేసి సప్లయి చేసి అమర్చుట. 2) రోజుకు 150000 గాలన్ల ఫిల్టర్ వాటరు సప్లయి చెయ్యడానికి అవసరమైన అన్ని స్పేర్లతోసహా అవసరమైన — ఫిల్టర్ బెడ్‌ల తోసహా — ఫిల్టర్ హవుస్ డిజైనింగ్ నిర్మాణం.	టెండరు విలువలో— 2½%	రు. 61.80	10 నెలలు	10.5.74	15.5.74 మధ్యాహ్నం 2—00గం. వరకు	లంప్సమ్

2. టెండర్లు 15—5—1974 తేదీ మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరుకాగోరిన టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో తెరువబడును. టెండర్లు పెట్టదలచినవారు టెండరు స్పెసిఫికేషన్సును చీఫ్ ఇంజినీర్ (సివిల్) ఎలెక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్‌సౌధ, గ్రౌండ్‌ఫ్లోర్, హైదరాబాద్—49 నుంచి అభ్యర్థనపై 22—4—1974 నుండి అన్ని పనిదినాలలో టెండరు ఖరీదును పే ఆఫీసర్, ఏ. పి.ఎస్.ఇ బోర్డు, విద్యుత్‌సౌధ, హైదరాబాద్—49 పేర తీసుకొన్న డిమాండ్ డ్రాఫ్టు జతపరిచి పంపి పొందవచ్చును. ఇతర పద్ధతులలో చెల్లింపు లేదా పే ఆఫీసర్ ఏ. పి. ఎస్. ఇ. బోర్డు పేర గాక మరో ఆఫీసర్ పేర తీసుకున్న డిమాండ్ డ్రాఫ్టు అంగీకరించబడదు.

3. టెండరు షెడ్యూల్సు స్వయంగా తీసుకోవచ్చు లేదా తమ అధికారం పొందిన ఏజంట్ల ద్వారా తెప్పించుకోవచ్చు. టెండరు షెడ్యూల్సు దరఖాస్తుదారులు ప్రత్యేకంగా కోరి, టెండరు షెడ్యూలు ఖరీదుతోపాటు అదనంగా పోస్టు 1 కి రు. 10 ... చెల్లించిన పోస్టుద్వారా పంపబడును. పోస్టుద్వారా పంపిన టెండరు షెడ్యూల్సు అందకపోయినా, ఏకారణంచేతనైనా ఆలస్యంగా అందినా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు బాధ్యత వహించబోదు.

4. టెండరు షెడ్యూల్సు, స్పెసిఫికేషన్ల ఖరీదు ఒకసారి చెల్లించిన తర్వాత తిరిగి ఏపరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు.

5. ఎర్నెస్ట్‌మనీ ఈ క్రింది పద్ధతులలో దేనిద్వారానైనా చెల్లించవచ్చు.

1. పూర్తిమొత్తం డిమాండు డ్రాఫ్టుద్వారా లేదా
2. రు. 5,000 (అయిదువేల రూపాయలు మాత్రం) డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించి, మిగిలిన మొత్తం బ్యాంక్ గ్యారంటీగా చెల్లించవచ్చు. లేదా
3. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు వద్ద టెండరుదారులు ఎర్నెస్ట్‌మనీ క్రింద రు. 25,000 — (ఇరవై అయిదు వేల రూపాయలు) శాశ్వతంగా డిపాజిట్ చేయవచ్చు. అటువంటి టెండరుదారులు ప్రతీ టెండరుకు విడిగా ఎర్నెస్ట్‌మనీ చెల్లించకుండా తమ టెండర్లను పరిశీలింప చేసుకునే అర్హత కలిగివుంటారు.

6. లోయర్ సీలేరు ప్రాజెక్టు విశాఖపట్నం జిల్లా ... వాల్తేరు విజయవాడ సెక్షన్‌లోని నర్సీపట్నం రోడ్ రైల్వే స్టేషన్‌కు సుమారుగా 185 కిలోమీటర్ల దూరంలో వుంది.

7. ఏకాలం ... చీఫ్ ఇంజినీర్ (సివిల్) ఏ. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్ సౌధ — హైదరాబాదు—500049 వారి ఆఫీసునుంచి లేదా సూపరింటెండింగ్ ఇంజినీర్ పవర్ హవుస్ సర్కిల్, ఎల్. ఎస్. హెచ్. ఇ. స్కీము, ... వారి ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

సి. రామచంద్రరావు,
చీఫ్ ఇంజనీర్ (సివిల్),
ఏ. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్ సౌధ,
హైదరాబాద్—600049.

గ్రామ్స్: 'హైడ్రాలిక్'
ఫోన్: నెం. 33505.

పేరు గొప్పది పని గొప్పది



మీ గ్యారంటీ

ది జనరల్ ఎలక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ కలకత్తా. భువనేశ్వర్. పాట్నా. కాన్పూరు. న్యూ ఢిల్లీ. జైపూరు. చండీఘర్. మద్రాసు. బెంగుళూరు. కోయంబత్తూరు. సికింద్రాబాద్. ఎర్నాకులం. బొంబాయి. అహ్మదాబాద్. నాగపూరు. జబల్‌పూరు.

TRADE MARKS GEC PERMITTED USER—THE GENERAL ELECTRIC COMPANY OF INDIA LIMITED

GEC-18A/74TEB

శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కం., మెయిన్‌రోడ్, శ్రీకాకుళం, ది ... ఇంజనీరింగ్ కో., ట్రంక్‌రోడ్డు, అనకాపల్లి, విశాఖపట్నం జిల్లా, ఎం. జి. రోడ్, దాబా గార్డెన్స్, విజయనగరం, శ్రీదారా ... జగ్గంపేట, ... చోదరి అగ్రికల్చరల్ ఏజన్సీ, మెయిన్ రోడ్, రాజమండ్రి, వేణుగోపాల్ ఇంజనీరింగ్ కో మెయిన్‌రోడ్, ... పి. శివరామయ్య అండ్ సన్స్, ... విజయవాడ ... ఎలెక్ట్రిక్ కో, ఆంధ్రరత్న రోడ్, చీరాల, పద్మజా ఏజన్సీస్, నేతాజీ రోడ్, తిరుపతి, శ్రీరామ్ సెంటర్ ... కోనేటి వీధి, ... వెంకటేశ ఎలెక్ట్రికల్ ... బిల్డింగ్స్, మద్రాసు రోడ్డు, కడప, లక్ష్మీ ట్రేడింగ్ కార్పొరేషన్, మునిసిపల్ బిల్డింగ్, ... అనంతపూర్, ... అనంతపూర్, శ్రీ ... ఎలెక్ట్రికల్ స్టోర్స్, బన్స్‌ప్లాండ్, గుంతకల్, శ్రీహెచ్. ఏ. ... ఎలెక్ట్రికల్ కంట్రాక్టర్, ... అనంతపూర్, ... పట్టికొండ శ్రీ సత్యనారాయణస్వామి ఎలెక్ట్రికల్ అండ్ ఇంజనీరింగ్ కో, ... సికింద్రాబాద్, ... జహీరాబాద్, మెదక్‌జిల్లా, ప్రీమియర్ ఎలెక్ట్రికల్స్, జె. పి. ఎన్. రోడ్, వరంగల్, వెంకటేశ్వర ... కో., నిజామాబాద్, ... కొండయ్య అండ్ ... కరీంనగర్, వెంకటరమణా ఇంజనీరింగ్ కో., కామారెడ్డి నిజామాబాద్‌జిల్లా, పవి పెట్ట ఇంజనీరింగ్ కో., మెయిన్‌రోడ్, మెదక్, సరస్వతి ఫర్టిలైజర్స్ అండ్ ... జనగాం, వరంగల్ జిల్లా.

సంవత్సరాల క్రితం
ప్రపంచం ఒక
ప్రతిభాశాలిని
కనింది

వైద్య ప్రపంచంలో విప్లవాత్మకమైన మార్పులను కోరిన ఈ ప్రతిభాశాలి వైద్యరత్నం పి. ఎస్. వారియర్ 1869 వ సంవత్సరాన కేరళలో ఒక గ్రామంలో జన్మించారు. ఈయన జీవిత చరిత్ర భారత ఆయుర్వేద పునరుజ్జీవన చరిత్ర.

మహోన్నతమైన ఈ మహా వ్యవస్థాపకుని అడుగుజాడల ననుసరించుచు వ్యాధిగ్రస్త ప్రజాసేవకు నేడు మేము వినమ్ర పూర్వకంగా చేయుచున్నాము.

ఒక ప్రతిభాశాలియొక్క జీవిత కృషి అవశ్యం అనుసరణీయమైనది.

వైద్యరత్నం పి. ఎస్. వారియర్ వారి

ARYA VAIDYA SALA

స్థాపితం 1902 ఆయుర్వేదమునకు పరోపకారులు.

కొట్టాక్కల్, కేరళ స్టేట్.

రేడియో

శక 1896 చైత్ర 6
బుధవారం మార్చి 27

హైదరాబాద్ - 1 ...

ఉదయం: 6-00వందేమాతరం 6-04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6-10 భక్తిరంజని, 6-45 వార్తలు, 7-04 కార్యక్రమ వివరణ, 7-30 సంగీతసుధ, 7-40 ప్రాం. వా., 7-45 లలితసంగీతం, 8-20 బి ఆర్ సి. అయ్యంగార్ సంగీతం; మధ్యాహ్నం: 1-05 బి. ఆర్. సి. అయ్యంగార్, 12-40 కార్మికుల కార్యక్రమము: 1-10 చిత్రగీతాలు, 1-30 మహిళా సమాజం, సాయంత్రం: 5-30 విజయవాడ వార్తలు, 6-05 ప్రాం. వా., 6-25 స్థానిక ప్రకటనలు, 6-30 గ్రామసీమలు, 8-00 బి. ఆర్. సి. అయ్యంగార్, 8-30 మీరు కోరిన పాటలు, 9-15 భారత భారతి, 9-30 హరికథ, 10-0 ప్రసార సమాప్తి.

విజయవాడ 357.1 మీ

ఉదయం: 6-00 వందేమాతరం, శుభోదయం ప్రసార విశేషాలు, 6-05 భక్తిరంజని, 6-55 వాద్య బృందం, 7-15 ఆయుర్వేదం, 7-40 ప్రాం. వా., 8.20 హైదరాబాద్ వలె, మధ్యాహ్నం: 11-45 చిత్రతరంగిణి, 12-05 సాగి వెంకటేశ్వరరావు, 12-40 కార్మికుల కార్యక్రమము 1-20 చిత్రతరంగిణి, 1-30 మహిళా సమాజం, 2-10 కట్టుకథ, సాయంత్రం: 5-30 సాగి వెంకటేశ్వరరావు, 6-05 ప్రాం. వా., 6-15 స్థానిక ప్రకటనలు 6-20 చిత్రతరంగిణి: 6-30 మధువన్, 9-15 భారతిభారతి, 9-00 హరికథ, 10-30 ప్రసార సమాప్తి.



గోధుమ టోకు వ్యాపారం స్వాధీనానికి స్వస్తి తప్పని స్థితి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 25: ప్రభుత్వం ఈ ఏడాది విదేశాలనుంచి గోధుమ పెద్దయెత్తున దిగుమతి చేసుకొని లేకపోతే, ప్రస్తుతం తన ఆధీనంలో ఉన్న సంపూర్ణమైన టోకు వ్యాపారానికి స్వస్తి చెప్పి ప్రైవేటు వాణిజ్యానికి అనుమతించక తప్పదు.

1972-73 వ్యవసాయ సంవత్సరంలో ప్రభుత్వం గోధుమ టోకు వాణిజ్యం స్వాధీనం చేసుకున్న దృష్ట్యా, 84 లక్షల టన్నుల గోధుమ సేకరించింది. అయితే, 1973 ప్రారంభానికి 34 లక్షల టన్నులు మాత్రమే నిల్వలు ఉన్నాయి. మరొక 42 లక్షల టన్నులు దిగుమతి చేసుకున్నది. అయినప్పటికీ అనేక రాష్ట్రాలకు సరిపడి నంతగా గోధుమ సరఫరా చేయడం చాలా కష్టమైపోయింది.

1974 ప్రారంభనాటికి ఈ నిల్వ 28 లక్షల టన్నులు మాత్రమే ఉంది. సోవియట్ యూనియన్ నుంచి గోధుమ రావలసి ఉంది. అందుచేత ఈ ఏడాది సుమారు 112 లక్షల టన్నుల మేరకు గోధుమ నిల్వ చేయవలసివుంది. ఇంతవరకు బియ్యం సేకరణ కూడా 40 లక్షల టన్నుల వరకు మాత్రమే జరిగింది. ఈ ఏడాది గోధుమ మొతక ధాన్యాలు మొత్తం మీద 50 లక్షల టన్నులకు మించి లభించవచ్చు.

ఏది ఏమైనా ప్రభుత్వం ల్యాలో వే ప్రకటించనున్న సేకరణ ధరపై, గోధుమ ఈ పండే విస్తీర్ణం పైన ఈ ఏడాది పరిస్థితి ఆధారపడి ఉంటుందని, చెప్పవచ్చు. ఈ ఏడాది గోధుమ పంట సుమారు 220 లక్షల టన్నుల నుంచి 240 లక్షల టన్నుల మేరకు పండ వచ్చు అని పరిశీలకుల అంచనా. సేకరణ ధర ఎక్కువగా ఉంటే, దాదాపు 50 లక్షల టన్నుల వరకు సేకరించే వీలుంటుంది. ఉత్పత్తి 220 లక్షల టన్నులకు మించకపోతే, సేకరణ కూడా తగ్గే అవకాశముంది.

శీతాకాలంలో వర్షాలు అసలే లేకపోవడం, ఎరువుల కొరత, తెగుళ్లు, మొదలైన కారణాలవల్ల పంట పరిస్థితి ఆశాజనకంగా లేదని చెప్పాలి.

హైదరాబాద్‌లో వాటర్ మీటర్ల దొంగలముఠా అరెస్టు

హైదరాబాద్, మార్చి 25: నగరంలోని వివిధ ప్రాంతాలలోని వాటర్ మీటర్లను అపహరించే ముగ్గురిని సెంట్రల్ క్రైమ్ స్టేషన్ అధికారులు అరెస్టు చేసి రు. 10,000 విలువచేసే 60 మీటర్లను స్వాధీనం చేసుకున్నారు. డిటెక్టివ్ ఇన్‌స్పెక్టరు శ్రీ ఎం. వి. రషీద్ ఈ ముఠాని 21న అరెస్టు చేశారని పోలీసు డిప్యూటీ కమిషనర్ శ్రీ జగన్మోహన్ తెలియజేశారు.

కావలెను

'బహార్ స్ప్రే' మల్టిమైక్రో న్యూట్రియెంట్ ఫర్టిలైజర్లు 'గ్రోఫాస్' ఎస్.పి.కె కాంప్లెక్స్, ఎలిక్విడ్ లీఫ్ ఫర్టిలైజర్లకు ఆంధ్రప్రదేశ్‌లో తూర్పు గోదావరి, వైజాగ్, శ్రీకాకుళం జిల్లాలకు ఏరియావారీ స్టాకిస్టులు, డీలర్లు కావలెను. సంప్రదించండి.

యూనివర్సల్ అలయిడ్ ఏజన్సీ,
కాంగ్రెస్ ఆఫీస్ రోడ్, విజయవాడ-2.

నర్సరావుపేట ప్రాంతములోని డయాబిటిస్ (చక్కెర వ్యాధి) రోగులకు మహదవకాశం - అన్నం, పంచదార నిషేధంలేదు.

హైదరాబాద్ వాస్తవ్యులు, శ్రీ ఎస్. ఎం. ఖాద్రి, మార్చి 26 ఉ. 9 గం. నుండి 28 సా. 7 గం. వరకు నర్సరావుపేట స్వాతి టూర్స్ భవన్ (...) లో క్యాంపు చేస్తారు. చక్కెరవ్యాధి నయంచేయుటలో వారి వంశపారంపర్య వస్తున్న మహత్తర విధానములో రోగగ్రస్తులు నూతన జీవితము పొందండి. నర్సరావుపేట తరువాత ప్రోగ్రాము. తెనాలి: మార్చి 29 నుండి 31 వరకు రత్నంలాడ్జి, శ్రీ వేణుగోపాల స్వామి గుడివీధి. ఆదివారంతో సహా సంప్రదించు వేళలు ఉ 9 నుండి మ. 1, సా. 4 నుండి 7 గం. వరకు.

ఎం ఎస్. పాషా, మేనేజరు,
హెచ్. ఒ., యాకుత్‌పురా, హైదరాబాద్-500023.



పూజ్యులు శ్రీ అనాల వెంకట అప్పారావుగారు తమ 60 వ ఏట 10.3.1974 ఆదివారంనాడు స్వర్గస్థులైనారని తెలుపుటకు చింతిస్తున్నాము. పెద్దకర్మ 30.3.1974 శనివారం నాడు రాజమండ్రిలో అనాల వెంకట అప్పారావు రోడ్‌లోని మా స్వగృహంలో జరుపుతాము. ఇట్లు,

అనాల లక్ష్మి వెంకట అప్పారావు (భార్య), డా. రామనారాయణం జగదీశ్వర రావు డా. మాడేపు వీరవెంకటసత్యనారాయణ (అల్లుళ్ళు) రామనారాయణం నాగమణి మాడేపు అన్నపూర్ణ (కుమార్తెలు).



వైద్య నిపుణుల రాక!

చర్మవ్యాధులు, ఆస్త్మా, నరముల బలహీనత నిపుణులు

మా ప్రధాన సిద్ధవైద్యులు డాక్టర్ ఆర్. వి. రాజన్ గారు, ఆర్. ఎం. పి. ఇండ్ ఎస్. ఎం. పి. క్రింది కేంద్రములకు ప్రతినెలా వస్తున్నారు. తామర, బొల్లి, తెల్లమచ్చ, దేహమచ్చలు, మహామేహం, ఆస్త్మా, దగ్గు, రొమ్మునొప్పి, నరముల బలహీనత, ధాతుబలహీనత, జీవితసుఖం లేనివారు వెంటనే మా వైద్యుని సంప్రదించి మందులు పుచ్చుకోండి.

సంప్రదించు వేళలు ఉ 8 నుండి 12, సా 2 నుండి 4 వరకు
సంప్రదింపునకు ఫీజు రు 3-00

ప్రతినెల :	ఉచిత ప్రవేశములు.
26	ఒంగోలు : హోటల్ అభిలాష్, మెయిన్ రోడ్డు
27	నెల్లూరు : శ్రీ కోమలా లాడ్జి, జి. జి. స్ట్రీట్
28	తిరుపతి : హోటల్ దివాన్, రైల్వేస్టేషన్ దగ్గర
29	చిత్తూరు : ఎం. ఎస్. ఆర్. లాడ్జి, హైరోడ్

KARTHIKEYA VAIDYASALAI,
Palani-624601, Tamil Nadu

ప్రత్యేక కాఫీ విప్లవం విస్తరిస్తూంది

దక్షిణ దేశంలో కాఫీ త్రాగే వారందరూ రికరి ప్రత్యేక రుచిని ఆస్వాదించడం మొదలుపెట్టారు, సమృద్ధిగా సంతృప్తినిచ్చే రికరి. ఈ రోజే విశిష్టమైన కాఫీ రుచిని చూడండి. మీరూ ఎంతో ఇష్టపడతారు.



రికరి
ఇన్‌స్టెంట్

ప్రత్యేక రుచిలో ప్రత్యేక కాఫీ

ICIL-RIC-73-4-Tel.

VOLTAS

పుష్కలమైన శక్తి
పుష్కలమైన పంటలు

వోల్టా
ఎలెక్ట్రిక్ పంప్‌సెట్‌తో

- బాగుగా, ఎన్నో గంటల కాలము పనిచేసేలా తయారుచేయబడినది.
- దిట్టముగా ఉంటుంది, ధక్కామొక్కీలకు తట్టుకొంటుంది, మరియు కొదుమైనది.
- నిమిషమునకు 451 నుంచి 3825 లీటర్ల నీటిని సరఫరా చేయగలదు.

వోల్టాస్-పుష్కలమైన, నాణ్యమైన పంటలు పండించుకొనుటలో వ్యవసాయదారులకు సహాయపడుతోంది.



వోల్టాస్ వారి మరియు వారి గుర్తింపుపొందిన కంపెనీల ... అమ్మకము తరువాత సర్వీసు లభిస్తుంది.

ప్రత్యేక డిస్ట్రిబ్యూటర్లు:
వోల్టాస్ లిమిటెడ్
అగ్రో-ఇండస్ట్రియల్ ప్రోడక్ట్స్ డివిజన్
87/డి లాన్సరు, సికిందరాబాదు.

డీలర్లు:
ఆటో డీజిల్ ఏజన్సీస్ తాడేపల్లిగూడెం — శ్రీ గోపాల్ ఆటో సర్వీసెస్, ... కాకినాడ-1 — గాంధీ ... (1959), గాంధీనగర్, విజయవాడ-3 ... మోటార్స్, ఐ-1-59/60 ... హైదరాబాద్-1.

మదురా బట్టలతో తయారు చేయబడిన దుస్తులను ధరించేవారు నూటికి ఒక్కరే.

ఆ కోవాను అత్యంత కాలికి వమకూర్చబడే మార్గం— మదురావారి అద్భుతమైన అట్టం గ్రేడలోని వేద్దాం ధరించడమే మరి.

అద్భుతమైన నాణ్యతగల 'టెరీన్' మిశ్రిత సూటింగులను 260 రకాల ధాయిల్లో మదురా మిల్స్ సమర్పిస్తోంది. అంతేకాదు, ఎన్నో రకాల 'టెరీన్' మిశ్రిత షర్టింగులను కూడా. అన్నీ ఉత్తేజాన్ని కలిగించేవే. అన్నీ విలక్షణమైనవే. అన్నీ ప్రత్యేకతను చెంతించేవే.



వారేమరి అందరికన్న తేడాగా ఉండాలని కోరేవారు

మదురా బట్టలు
మదురా మిల్స్
మదురై, దక్షిణ ఇండియా.

డిస్ట్రిబ్యూటర్స్: మదుర కోట్స్ ఇండియా కార్పోరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, బెంగుళూరు- 9.
రిటెయిల్ షోరూమ్: చెట్టినాడ్ ఏజన్సీ సి. 7, యూనిటీ బిల్డింగ్, జె. సి. రోడ్ బెంగుళూరు.
మదుర కోట్స్ ఇండియా కార్పోరేషన్ (ప్రైవేట్) లిమిటెడ్, విజయవాడ.

విటమిన్లు మరియు ఖనిజములు మీ కుటుంబము యొక్క ఆరోగ్యమునకు ఎంతో అవసరము

వారికి తగినన్ని లభిస్తున్నాయా?

విటమిన్లు మరియు ఖనిజముల లోపముతో మీ కుటుంబపు ఆరోగ్యము పాడవవచ్చును. అలసట, జలుబు, ఆకలి లేకపోవడము, నిరుత్సాహము, చర్మము మరియు పళ్ల బాధలు మొదలైనవన్నీ అవసరమైన విటమిన్లు మరియు ఖనిజముల లోపమువల్ల మామూలుగా కలుగుతాయి.

విటమిన్లు మరియు ఖనిజముల లోపము సమృద్ధియైన ఆహారములో కూడ ఉండవచ్చును. కనుక మీ కుటుంబములో ప్రతి ఒక్కరికి నిశ్చయముగా యీ అవసరమైన పోషక పదార్థములు కావలసిన పరిమాణములో లభించుటకు, వారికి రోజు ఒక విమ్‌గ్రాన్ బిళ్ల యివ్వండి.

విమ్‌గ్రాన్‌లో ముఖ్యమైన 11 విటమిన్లు మరియు 8 ఖనిజ పదార్థములు ఉన్నాయి: ఇనుము—రక్త వృద్ధికి, జీర్ణపు పనులను యిచ్చుటకు, కేల్షియమ్—ఎముకలను మరియు పళ్లను బలిష్టముగా చేయుటకు, విటమిన్ సి—జలుబు రాకుండా అడ్డుటకు, విటమిన్ ఎ—తేటయైన కళ్ల మరియు ఆరోగ్యమైన చర్మమునకు, విటమిన్ B_{12}—ఆకలిని అధికము చేయుటకు మరియు శరీర ఆరోగ్యమునకు. ఇంకా యితర ముఖ్యమైన పోషక పదార్థములు ఉన్నాయి

విమ్‌గ్రాన్

వివిధ విటమిన్లు మరియు ఖనిజములుగల బిళ్లలు
11 విటమిన్లు + 8 ఖనిజ పదార్థములు



SQUIBB
SARABHAI CHEMICALS PVT. LTD.
® ఇ. ఆర్. స్క్విబ్ & సన్స్ ఇన్‌కార్పొరేటెడ్ వారి రిజిస్టర్డ్ ట్రేడ్ మార్కు. ... సారాభాయ్ కెమికల్స్ ... ఎస్‌సిపిఎల్.

ఒక విమ్‌గ్రాన్ మిమ్మల్ని రోజంతా శక్తివంతముగా ఉంచుతుంది

Shilpi HPMA 2/74 Tel

Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADURTULA NAGESWARA RAO

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం THE LARGEST CIRCULATED TELUGU DAILY Regd. No. H/VJ-36
ఆంధ్రప్రభ
ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు
సంపుటి : 39 సంచిక : 83 విజయవాడ 27-3-1974 బుధవారం 6 పేజీలు 20 పైసలు

SPUTNIK
BRASS HOLDERS & SWITCH GEARS
ఏజంట్లు: సచిత్ర ఏజన్సీస్, విజయవాడ-4.

కవిరాజ్ యన్. యన్. సేన్ & కంపెనీ
సిద్ధమకరధ్వజం

క్రిందిస్థాయినుండి పరిపాలనా వ్యవస్థ సంస్కరణకు చర్యలు

ఆర్థికమంత్రి శ్రీ రామచంద్రారెడ్డి హామీ: అప్రోప్రియేషన్ బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

(ఆంధ్రప్రభ ప్రతినిధి) హైదరాబాద్, మార్చి 26: క్రిందిస్థాయి నుండి పరిపాలనా వ్యవస్థను క్రమబద్ధం చేయడానికి తగిన చర్యలు తీసికొనదలచినట్లు ఆర్థికమంత్రి శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి శాసనసభలో నేడు తెలియజేశారు. ఆర్థిక వనరులను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చడానికి ప్రభుత్వం ఖచ్చితంగా ప్రయత్నించగలదని ఆయన హామీ యిచ్చారు.

రు. 178.75 కోట్ల రూపాయల మేరకు ఖర్చుకు అనుమతించే అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చకు సమాధానమిస్తూ పి. డబ్ల్యు. డి. పనులకు టెండర్లను జారీ చేయడంలో నిబంధనలను క్రమబద్ధం చేయగలమని, అదేవిధంగా వివిధ అభివృద్ధి పథకాల కయ్యే ఖర్చులు, అంచనాల మధ్య వ్యత్యాసాలు లేకుండా చూడగలమని ఆర్థిక మంత్రి హామీ యిచ్చారు. వచ్చే ఏడాదినుండి బడ్జెట్ స్వరూపంలో మార్పు తీసికొని రావడానికి ప్రయత్నించగలమని అభివృద్ధి పథకాల అమలుకు వీలుగా మార్పు ఉండగలదని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

మంత్రి సమాధానం అనంతరం అప్రోప్రియేషన్ బిల్లును శాసనసభ ఆమోదించింది.

కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బద్దం ఎల్లారెడ్డి చర్చను ప్రారంభిస్తూ యువకులు, రైతులు, సమాజంలోని ఇతర వర్గాలవారిలో అసంతృప్తి ప్రబలుతున్నదని విమర్శించారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి ప్రసంగిస్తూ ఉపాధి కల్పనకు వీలుగా ప్రైవేటు రంగాన్ని ప్రోత్సహించాలని కోరారు. నిరుద్యోగులుగా ఉన్న 300 తెలుగు స్పెషలిస్టులకు ఉద్యోగావకాశాలు కల్పించడంతోపాటు, ప్రస్తుతం ఉన్న ఇంగ్లీషు స్పెషలిస్టులు తెలుగు స్పెషలిస్టుగా మార్చుకొనడానికి అవకాశం కల్పించాలని సూచించారు.

తాలూకా ఆస్పత్రులలో లేడీ డాక్టర్లను నియమించాలని శ్రీ కె. రంగదాసు (పి. ఎస్.) కోరారు.

నందిగామ తాలూకాలో ఏప్రిల్ నుండి డాక డిపోలు ప్రారంభించాలని శ్రీ వసంత నాగేశ్వరరావు కోరారు. ప్రభుత్వ విధానాలను అమలు పరచడానికి వీలుగా బడ్జెట్‌ను రూపొందించాలని శ్రీ ఎ. శ్రీరాములు సూచించారు. చేనేత పరిశ్రమకు ఎంత ఖర్చు పెట్టినది విడిగా లెక్కలు చూపించాలని శ్రీ జి. కోటయ్య (కాం.) కోరారు.

రక్షణ నిబంధనల క్రింద అరెస్టయిన వ్యాపారస్తులను విడుదల చేయడంపట్ల శ్రీమతి ఈశ్వరీబాయి నిరసన తెలిపారు. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ పనిని త్వరితగతిని ప్రారంభించాలని శ్రీ ఎ. పాలవెల్లి (కాం.) సూచించారు.

శ్రీ సి. వి. కె. రావు ప్రసంగిస్తూ పదవుల పంపిణీ మినహా ప్రజలకు యిచ్చిన హామీలను పాలక పక్షం ఎంతవరకు నెరవేర్చగలదన్న అనుమానం వ్యక్తం చేశారు. ఎన్. జి. ఒ.ల కోర్కెలను ఆయన బలపరిచారు.

ప్రభుత్వ రంగంలోని పరిశ్రమల కార్యకలాపాలను సమన్వయం చేయడానికి పరిశ్రమల శాఖలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలని శ్రీ ఎం. నారాయణరెడ్డి అభ్యర్థించారు.

కార్మికులకు కనీస వేతనాలను అమలు జరపకుండా లేబర్ డిపార్టుమెంటు, పరిశ్రమల మేనేజిమెంట్లతో లాలూచీ అవుతున్నదని శ్రీ పి. సన్యాసిరావు (సి. పి. ఐ.) విమర్శించారు.

అప్రోప్రియేషన్ బిల్లును ఆమోదించిన అనంతరం 1973—74 సంవత్సరానికి 85.13 కోట్ల మేరకు సప్లిమెంటరీ పద్దులను, 45.66 కోట్ల మేరకు గ్రాంట్లను శాసనసభ ఆమోదించింది.

శిస్తు బకాయిలపై పెనాల్టీల రద్దుకు వ్యవధి పొడిగింపు

ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26: భూమి శిస్తు బకాయిలపై పెనాల్టీలు రద్దు చేయడానికి వ్యవధిని జూన్ ఆఖరువరకు పొడిగించడానికి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు రాష్ట్ర శాసనసభలో ఈ విషయం తెలియచేశారు. అప్రోప్రియేషన్ బిల్లుపై చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి సమాధానం ఇస్తున్న సమయంలో ముఖ్యమంత్రి జోక్యం కలిగించుకున్నారు.

ప్రోగ్రెసివ్ ఫ్రంట్ నాయకుడు శ్రీ కె. రంగదాస్ చేసిన విజ్ఞప్తిని పురస్కరించుకుని ముఖ్యమంత్రి ఈ ప్రకటన చేయడం జరిగింది.

న్యూఢిల్లీ, మార్చి 26: అల్పభాషావర్గాల కమిషనర్‌గా శ్రీమతి నీలాద్రీగారు నియమించినట్లు ఒక అధికార వార్తా ప్రకటనలో పేర్కొన్నారు.

నిరుద్యోగ వ్యవసాయ పట్టభద్రులకు ఉపాధి

కల్పించడానికి చర్యలు గైకొంటున్నట్లు అసెంబ్లీలో శ్రీ బి. వి. సుబ్బారెడ్డి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26: నిరుద్యోగులైన వ్యవసాయ పట్టభద్రులను తగువిధమైన ఉద్యోగములలో నియమించడం జరుగుతుందని నేడు అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో ఉప ముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి చెప్పారు.

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డికి జవాబిస్తూ శ్రీ సుబ్బారెడ్డి 735 మంది వ్యవసాయ పట్టభద్రులు నిరుద్యోగులుగా వున్నట్లు తెలిపారు. పాడి పరిశ్రమ, కోళ్ల పెంపకం, ఇతర స్వయం ఉపాధి స్కీములను చేపట్టడానికి వారికి ప్రోత్సాహం యిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఉపాధి కల్పనలో పురోగతి మందంగా ఉన్నట్లు ఆయన ఒప్పుకున్నారు. వారికి యిచ్చిన ఆర్థిక సహాయం కూడా చాల తక్కువ అని ఆయన ఒప్పుకున్నారు.

శ్రీనివాసులురెడ్డి: కాలేజీలనుండి వేలాది మంది వ్యవసాయ పట్టభద్రులై వస్తుండగా, భారీయెత్తున గల వ్యవసాయం పరిధి పరిమితమైనప్పుడు వ్యవసాయ కాలేజీలను మూసివేయడం అభిలషణీయం కాదా?

శ్రీ సుబ్బారెడ్డి: వారికి సాధ్యమైనంత వరకు సహాయం చేస్తున్నాము.

స్వయం ఉపాధి స్కీములలో గల పారిశ్రామిక అవుత్సాహికులకు బ్యాంకులు ఆర్థిక సహాయం చేస్తున్నవని పరిశ్రమల మంత్రి శ్రీ బసిరెడ్డి అన్నారు. యిందుకు హైదరాబాద్ స్టేట్ బ్యాంకుపరపతి సౌకర్యాలు కల్పిస్తున్నదని మంత్రి అనుబంధ ప్రశ్నలకు సమాధానం యిచ్చారు.

రాష్ట్రంలో తీవ్రవిద్యుత్ కొరత

రాష్ట్రంలో తీవ్రమైన విద్యుచ్ఛక్తి కొరత ఏర్పడిందని, విద్యుచ్ఛక్తి మంత్రి శ్రీ జి. రాజారాం ఒప్పుకున్నారు. మార్చి 26 నుండి ప్రారంభం కావలసిన రెండు జనరేటర్లలో లోపాలు వున్నందున, అదనంగా 120 మెగావాట్లు ఉత్పత్తి చేయడానికి రూపొందించిన కార్యక్రమం తలక్రిందు లైనదని చెప్పారు. రెండు జనరేటర్లలోని లోపాలను 15 రోజులలో సవరించగలరని మంత్రి చెప్పారు.

ఉత్పత్తి తగ్గుదల, విద్యుత్ సప్లయిలపై ఆంక్షలవల్ల తక్కువ వోల్టేజి సంభవిస్తున్నదని శ్రీ రాజారాం శ్రీ ఎన్. నారాయణరెడ్డికి చెప్పారు.

రాబీపంట కోతల వరకూ వ్యవసాయదారులకు విద్యుత్ కోతను వర్తింపజేయరని ఆయన హామీ యిచ్చారు.

విద్యుచ్ఛక్తి సప్లయి వేళలను రైతులకు తెలియజేయగలందుకు డివిజనల్ ఇంజనీర్లకు ఆదేశాలు యిచ్చారు. పనులు మొదలుపెట్టే ముందు కంట్రాక్టర్లకు పెద్దయెత్తున అడ్వాన్సు మొత్తాలు చెల్లించే పద్ధతిని అప్పు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

చలే-చత్తే



పెరుగు వస్తువుల ధరింపు విషయంలో మీరు ఎంతో ధైర్య సాహసాలు ప్రదర్శించారు, సందేహం లేదు. అయితే ప్రజల్ని కుసుకోవలసింది, ఫలితాలు అనుభవించవలసిందీ మేము కాని మీరు కాదనేది ఎపుడూ గుర్తుంచుకోండి!

పైప్ లైన్లద్వారా బొగ్గు రవాణాకు అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 26: బొగ్గును దేశంలోని ఒక ప్రాంతంనుండి మరొక ప్రాంతానికి పైపులైన్లద్వారా రవాణాచేసే అవకాశాన్ని ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

ఈపథకం ప్రకారం బొగ్గును నీటితో కలిపి ఆ మిశ్రమాన్ని పైపులద్వారా రవాణా చేస్తారు. బొగ్గును రైళ్లద్వారా కంటే ఈ విధంగా రవాణాచేయడం చౌకగలదని, శాస్త్రీయ, సాంకేతిక వ్యవహారాల జాతీయ మండలి భావిస్తున్నది. ఈ మండలి తయారుచేసిన ముసాయిదా పత్రాన్ని ప్రభుత్వం నేడు లోక్‌సభకు సమర్పించింది.

ఒక్క బొగ్గు సేకరణ [illegible] రవాణా చేయవచ్చునని శాస్త్రీయ, సాంకేతిక వ్యవహారాల మండలి భావిస్తున్నది. ఇటీవల పైపులైన్ల ద్వారా రవాణా చేసే అవకాశాలపై పరిశీలన ఇప్పటికే ప్రారంభం అయింది.

రాజ్యసభ సమావేశాలు వాయిదా

న్యూఢిల్లీ, మార్చి 26: రాజ్యసభ నేడు నిరవధికంగా వాయిదా పడింది.

రాజ్యసభ తిరిగి ఏప్రిల్ 22 వ తేదీ సమావేశం కావచ్చు.

దక్షిణాదిలోని సిమెంటు ఫ్యాక్టరీలకు బొగ్గుసరఫరా: కేంద్రం హామీ

మద్రాసు, మార్చి 26: దక్షిణ భారత దేశంలోని సిమెంటు ఫ్యాక్టరీలకు, రాణిగంజ్ బొగ్గుగనులనుండి రోజుకు 100 వ్యాగనుల బొగ్గును సరఫరాచేయడానికి కేంద్రప్రభుత్వం హామీ యిచ్చినట్లు తమిళనాడు పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ ఎస్. మాధవన్ రాష్ట్ర శాసనసభలో నేడు తెలియజేశారు.

రాష్ట్రంలో సిమెంటు ఫ్యాక్టరీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కేంద్రానికి తెలియ చేసినట్లు ఆయన చెప్పారు.

తమిళనాడులోని ఎనిమిది ఫ్యాక్టరీలకు నెలకు 84,900 టన్నుల బొగ్గు అవసరం కాగా, 1973 అక్టోబరు నుండి 1974 ఫిబ్రవరి వరకు 2,20,613 టన్నుల బొగ్గు

మిగతా 6వ పేజీలో

ప్రాజెక్టులవద్ద కాంట్రాక్టర్లకు అడ్వాన్సులు నిలిపివేత

ప్రభుత్వ నిర్ణయంపై ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26: రాష్ట్రంలో ప్రాజెక్టులపై పనిచేసే కాంట్రాక్టర్లకు అడ్వాన్సులు యివ్వడం నిలిపివేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు అసెంబ్లీలో తెలియచేశారు.

ప్రశ్నోత్తరాలసమయంలో ముఖ్యమంత్రి ఈ విషయంలో ఇప్పటికే చర్యలు తీసుకున్నామని: అడ్వాన్సులు యివ్వడం ప్రభుత్వం నిలిపివేసినదని చెప్పారు.

దీనికి ముందు విద్యుచ్ఛక్తిశాఖా మంత్రి శ్రీ జి. రాజారాం శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డికి సమాధానమిస్తూ: దిగువసీలేరు జలవిద్యుచ్ఛక్తి పథకం వద్ద పనిచేస్తున్న కాంట్రాక్టరు మెసర్సు జి. ఎస్. అత్వాల్ అండ్ కంపెనీకి ఇచ్చిన మొత్తం అడ్వాన్సు 10 లక్షలు ప్రభుత్వం తిరిగి తీసుకున్నదని వెల్లడించారు.

ఆ కాంట్రాక్టరు సుమారు రు. 20 లక్షల విలువగల యంత్రాలను ప్రాజెక్టు స్థలానికి తీసుకొని వచ్చాడని, అందువల్ల పని సంతృప్తికరంగా కసాగుతున్నందున ఇచ్చినమొత్తం అడ్వాన్సు తిరిగి తీసుకోవడం జరిగిందని మంత్రి వివరించారు.

పంచాయతీచట్టం సవరణబిల్లుప్రతిపాదన

హైదరాబాద్, మార్చి 26: ఆంధ్రప్రదేశ్ గ్రామపంచాయతీ చట్టం సవరణ బిల్లును ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసనసభలో నేడు ప్రతిపాదించారు. పంచాయతీ ప్రాంతంలోని ఫ్యాక్టరీలు, ఇళ్ళు, కాలనీలలోని స్వంతఇళ్ళపై లెవీ విధించడానికి బిల్లు అవకాశం కల్పిస్తున్నది. పశువులసంతలు, కోళ్లపెంపకం కేంద్రాలు, పాడిపరిశ్రమ కేంద్రాలపై కూడా లెవీని ఈ బిల్లును అనుసరించి విధించవచ్చు.

రాష్ట్రంలోని ఫ్యాక్టరీలలో పనిచేసే పనివారలకు జాతీయ సెలవు దినాలలకేగాక, పండుగలలోను సెలవులు యివ్వడానికి వీలుగా మరొక బిల్లును కార్మిక మంత్రి శ్రీ లక్ష్మణదాసు ప్రతిపాదించారు. రిపబ్లిక్, స్వాతంత్ర దినోత్సవాలు, గాంధిజయంతితోపాటు, ఎనిమిది సెలవులను మంజూరు చేయడానికిబిల్లు అవకాశం కల్పిస్తున్నది. ఈ సెలవులలో పని వారలకు జీతాలు చెల్లించవలసి ఉంటుంది.

తిరుమల కొండపై బస్సుప్రమాదంలో 8 మంది మృతి; 30 మందికి గాయాలు

తిరుపతి, మార్చి 26: నేటి ఉదయం తిరుమల కొండపైకి వెడుతున్న దేవస్థానం బస్సు పిట్టగోడకు ఢీకొని రెండువందల అడుగులు క్రిందికిదొర్లిపోగా సంభవించిన ఘోర ప్రమాదంలో ఎనిమిది మంది మరణించారు. ముప్పది మంది గాయ పడ్డారు.

ఈ ప్రమాదంలో మరణించిన వారిలో బస్సు డ్రైవరు కూడా వున్నారు. కండక్టరు రెండు కళ్ళు పోయినవి.

బస్సు కొండపై పదిమైళ్ళువెళ్ళి, ఇంకా రెండుమైళ్ళు మాత్రమే వెళ్ళవలసివున్న సందర్భంలో దాదాపు ఉదయం గం.6 లకు ఈ ప్రమాదం సంభవించింది.

గాయ పడినవారిని తిరుపతి ప్రభుత్వ ఆసుపత్రిలోను, దేవస్థానం ఆసుపత్రిలోను చేర్చారు.

పిట్ట గోడకు ఢీకొన్న బస్సు లోయలో దాదాపు 200 అడుగులు దొర్లిన తర్వాత దానికి ఒక మహావృక్షం దైవికంగా అడ్డుపడినది గాని, లేనిచో, అది లోయలో దిగువకుమొత్తం 500అడుగులు దొర్లి తునాతునకలైపోయి వుండేది.

తిరుపతిలో ఆసుపత్రిలో చేర్చబడిన 21 మందిలో ముగ్గురి పరిస్థితి ఆందోళన కరంగా వున్నట్లు తెలియజేయ బడింది.

ప్రయాణికులలో హైదరాబాద్‌కు చెందిన ఒక కుటుంబంలోని 16 మంది సభ్యులు కూడా వున్నారు.

మరణించినవారి కుటుంబాలకు దేవస్థానం సహాయం

ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రు 1000 లు, తీవ్రంగా గాయపడిన వారికి ఒక్కొక్కరికి రు. 500 లు, గాయపడిన వారికి ఒక్కొక్కరికి రు. 200 లు వంతున తిరుమల — తిరుపతి దేవస్థానం సహాయక భృతి ప్రకటించినట్లు ఒక అధికారప్రతినిధి తెలియజేశారు.

ముఖ్యమంత్రి, దేవాదాయ శాఖామంత్రి సంతాపం

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, దేవాదాయ శాఖ మంత్రి శ్రీ రాజా సాగి సూర్యనారాయణరాజు తిరుపతి బస్సు ప్రమాదం పట్ల నేడిక్కడ ప్రగాఢ సంతాపం ప్రకటించారు. ప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు వీరు విడివిడిగా సానుభూతి సందేశాలు పంపారు.

గత 30 యేళ్ళలో ఘోర సంఘటన

తిరుపతి, మార్చి 26: ఆపదమొక్కులవాడని భక్తజనావళి కీర్తించే శ్రీనివాసుని ఆవాసం తిరుపతి క్షేత్ర చరిత్రలో యాత్రికులు [illegible] దుర్ఘటనలు మొత్తం మూడు యిటీవల జరిగాయి.

తిరుమల దేవాలయంవద్ద స్వామి దర్శనార్థం బారులుతీర్చి నిలిచిన జన సందోహపు త్రొక్కిసలాటలో 15 మంది మరణించినసంఘటన మొదటిది. కాగా దేవాలయ రథోత్సవం సందర్భంగా రథం క్రిందపడి గత సంవత్సరం ముగ్గురు మరణించినదుర్ఘటన రెండవది.

ఇక మూడవది. నేటి ఉదయం తిరుపతి బస్సుకు జరిగిన ఘోరప్రమాదం. ఈ ప్రమాదంలో సుమారు 7 గురు మరణించారు.

30 సంవత్సరాల యీ రోడ్డు చరిత్రలో ఇంతవరకు యిలాంటి ఘోర ప్రమాదం జరగడం యిదే ప్రథమం.

'క్యూ' లో తీర్థయాత్రికుల మృతి, రథోత్సవంలో భక్తుల మృతి ప్రభుత్వ దృష్టికి రాగా, కొన్నిరక్షణ చర్యలు గైకొనడం జరిగింది. అయినప్పటికీ నేడు జరిగిన యీ దుర్ఘటన తిరుపతి — తిరుమల దేవస్థానం బస్సుల నిర్వహణకు ఒకహెచ్చరిక వంటిది.

మూడు దశాబ్దాల క్రితం యీ రోడ్డు నిర్మించిన పిదప దేవస్థానం బస్సులకు జరిగిన ప్రమాదాలను అంతగా పరిగణించనవసరం లేదు. అయితే నేడు ఘాట్‌రోడ్డువద్ద జరిగిన యీ దుర్ఘటన కేవలం బస్సుల నిర్వాహకులకు ఒక హెచ్చరిక చేయుటకే భగవానుడువూహించినట్లు కానవస్తున్నదని, భక్తులు భావిస్తున్నారు.

నేటి దారుణ విషాద సంఘటనను దృష్టిలో వుంచుకొని దేవస్థానం బస్సులను లాభ దృష్టితోకాక, ప్రయాణీకుల భద్రతకు ప్రాముఖ్యం యిచ్చి నిర్వహించేటట్లు చూడడం యీ సంఘటనపై దర్యాప్తు కమిటీని ఏర్పాటుచేయడం ప్రభుత్వ తక్షణ కర్తవ్యాలు అవుతాయి.

పదవీ విరమణచేస్తున్న 70 మంది సభ్యులకు రాజ్యసభ వీడ్కోలు

న్యూఢిల్లీ, మార్చి 26: రాజ్యసభ ఆఖరి రోజు సమావేశాలు జరుగుతున్న నేడు 70 మంది పదవీవిరమణ చేస్తున్న సభ్యులకు వీడ్కోలు యిచ్చింది.

ఏప్రిల్ 2 న పదవీవిరమణ చేస్తున్న సభ్యులకు చైర్మన్ శ్రీ జి.ఎస్. పథక్ వీడ్కోలు ఇస్తూ సభ సక్రమంగా, సాఫీగా పనిచేయడానికి సహాయంచేసి, సహకరించిన సభ్యులతో గడిపిన రోజులు అస్మృతులను మరిచిపోలేనని అన్నారు.

సభ డిప్యూటీ చైర్మన్ శ్రీ బి. మురహరికి శ్రీ పథక్ ప్రత్యేకంగా జోహార్లు అర్పిస్తూ, ఆయన తన కార్యకలాపాలను నిష్పక్షపాతంగా నిర్వర్తించి, సభ్యుల గౌరవ విశ్వాసాలను పొందారు అని శ్రీ పథక్ అన్నారు.

సభలో సత్సంప్రదాయాలను కాపాడినందుకు సభ్యులకు హోంమంత్రి శ్రీ ఉమా శంకర్ దీక్షిత్ జోహార్లు అర్పించారు.

జనసంఘ నాయకుడు శ్రీ పీతాంబరదాస్ గూర్చి శ్రీ దీక్షిత్ ప్రశంసా పూర్వకంగా మాట్లాడారు.

సభలో సభ్యులమధ్య ఆగ్రహావేశాలు పెరిగినపుడు, శ్రీ పీతాంబరదాస్ కమ్మని ఉర్దూ కవిత్వం వినిపించేవారు. దానితో వాతావరణం చల్లబడేది. శ్రీ పీతాంబరదాస్ పదవీ విరమణ చేయడంవల్ల కలిగే లోటుని ఎవరూ భర్తీచేయలేరు అని శ్రీ దీక్షిత్ అన్నారు.

శ్రీ మురహరిగార్ని ప్రశంసిస్తూ శ్రీ దీక్షిత్ ఆయన తిరిగి త్వరలోనే రాజ్యసభకు వచ్చి, మన కార్యక్రమంలో సలహాలు ఇస్తూ మార్గదర్శకంగా వుండాలని నేను ఆశిస్తున్నాను అని అన్నారు.

పదవీ విరమణ చేస్తున్న సభ్యులు జాతీయ కార్యకలాపాలలో శ్రద్ధ తీసుకుని, దేశసమైక్యత కొరకు పనిచేయగలరని, ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేయగలరని నేను ఆశిస్తున్నానని శ్రీ పథక్ అన్నారు.

రు. 70 లక్షలతో రెండు పశు సంవర్ధక ప్రాజెక్టులు

హైదరాబాద్ చినవాసిలవద్ద ఏడాదిలోగా నెలకొల్పే సూచన

హైదరాబాద్, మార్చి 26. రు. 70 లక్షలు వ్యయంతో కర్నూలు జిల్లాలో బనవాసివద్ద, హైదరాబాద్‌లోను ఒక సంవత్సరంలోగా పశువుల ఉత్పత్తి కేంద్రాన్ని అత్యంత ఆధునిక పశువుల కృత్రిమ సంపర్క కేంద్రాన్ని నెలకొల్పనున్నట్లు డేనిష్ ప్రతినిధిబృందం నాయకుడు శ్రీ కారల్ క్రిష్టియన్ థాంప్సన్ నేటి ఉదయం చెప్పారు.

రెండు ప్రాజెక్టులకు 300 మేలురకం జెర్సీ, ఫ్రాజియన్ పశువులు, అందుకు అవసరమైన పరికరాలు, డేనిష్ అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ సప్లయి చేస్తుందని శ్రీ థాంప్సన్ చెప్పారు.

ఈ ప్రాజెక్టుకు అవసరమైన స్థలం, ఇతర ముఖ్య సాధనాలను రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చవలసి ఉంటుంది. అని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లోని కృత్రిమ సంపర్క కేంద్రం, భువనగిరి లోని పాల సేకరణ కేంద్రంలో సాగుతున్న కృషిని ఆయన ప్రశంసించారు. గడ్డకట్టిన వీర్యం కేంద్రాన్ని నెలకొల్పడం వల్ల వీర్యాన్ని నిల్వచేయడానికి దానిని ఆవులకు సకాలంలో అందజేయడానికి వీలవుతుందని శ్రీ థాంప్సన్ చెప్పారు.

ఈ ప్రాజెక్టులకు కావలసిన శిక్షణను డెన్మార్క్‌లో ఈ అభివృద్ధిసంస్థ ఇస్తుందని, ఈ సంస్థ కర్నాటక, మహారాష్ట్రలో అట్టి ప్రాజెక్టులను నెలకొల్పుతోందని, ఒరిస్సా, కాశ్మీరులలో ఇంకా ఎక్కువ కేంద్రాలు నెలకొల్పడానికి ప్రతిపాదన వున్నట్లు ఆయన చెప్పారు.

ప్రస్తుత పర్యటనలో ఈ బృందం రాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరిపింది. ఈ బృందం బనవాసి, భువనగిరి, లలో పర్యటించింది.

రైతులకు ప్రోత్సాహం ఇవ్వాలని ఏప్రిల్ 1 నుండి ఏర్పాటు అవుతున్న డయిరీ డెవలప్‌మెంటు కార్పొరేషన్ ఈ విషయంపట్ల శ్రద్ధ వహించాలని కూడా శ్రీ థాంసన్ అన్నారు.

వరంగల్లులో వైద్యవిద్యార్థుల నిరాహారదీక్ష

వరంగల్, మార్చి 26: కాకతీయ వైద్య కళాశాల గుర్తింపును రద్దు చేయాలంటూ మెడికల్ కౌన్సిల్ గైకొన్న నిర్ణయంపై ప్రభుత్వం సత్వరం చొరవచేసుకొని, కేంద్రంతో యీ అంశాన్ని గురించి చర్చించాలని కోరుతూ వరంగల్లు వైద్య విద్యార్థులు శ్రీ ఎం. శంకరరెడ్డి, శ్రీ డి. సూర్య ప్రకాశ్, ఎం. రామచంద్రరావు, శ్రీ పి. విజయపాల్‌రెడ్డి, శ్రీ ఎ. సతీశ్ కుమార్, సాంబా ప్రసాద్, కొలను కృష్ణ నేడిక్కడ రిలే నిరాహారదీక్ష ప్రారంభించారు.

ఈ వైద్య కళాశాల విద్యార్థి సంఘం సర్వసభ్య సమావేశంలో యీ అంశంపై ప్రభుత్వదృష్టిని కేంద్రీకరింప జేసే నిమిత్తం నిరవధిక నిరాహార దీక్ష చేయాలని విద్యార్థులు తీర్మానించారు.

మద్రాసు సమీపాన లారీతో బస్సుఢీకొని ఏడుగురి మృతి

మద్రాసు, మార్చి 26: ఇక్కడకు 56 కిలోమీటర్ల దూరంలో వున్న ఒరగడం సమీపంలో ఒక బస్సు ఎదురుగా వస్తున్న లారీని ఢీకొనడంతో, బస్సులోవున్న ప్రయాణికులలో ఏడుగురు మరణించారు. 35 మందికి గాయాలు తగిలాయి.

ఒక మహిళ అక్కడి కక్కడే మరణించగా, తక్కిన ఆరుగురు ప్రయాణికులు కాంచీపురం ఆసుపత్రిలో మరణించారు. బస్సు మద్రాసునుంచి కాంచీపురం వెళుతుండగా ఈ దుర్ఘటన సంభవించింది.

రక్షణనిధి రసీదుల ముద్రణ వ్యవహారంపై దర్యాప్తుకు కమిషన్

శాసనమండలిలో ముఖ్యమంత్రి ప్రకటన

హైదరాబాద్, మార్చి 26: రు. 4 కోట్ల విలువగల జాతీయ రక్షణనిధి రసీదుల ముద్రణకు సంబంధించిన వ్యవహారంపై దర్యాప్తుకు కమిషన్‌ను నియమించగలనని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నేడు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో ప్రకటించారు.

హైకోర్టు [illegible] ఈ వ్యవహారాన్ని దర్యాప్తు చేసే కమిషన్‌గా వ్యవహరింప గలరని ఆయన చెప్పారు.

1971—72 కాలంలో రెండు ప్రయివేట్ ప్రింటింగ్ ప్రెస్సులు — కమల్ ప్రింటర్స్, వెంకట్రామా పేపర్ ప్రొడక్ట్సు లు ఈ జాతీయ రక్షణనిధి రసీదులను ముద్రించాయి.

తొలుత ఈ విషయంపై శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (జనసంఘం) ప్రస్తావించి, నెంబర్లు లేకుండా రసీదులు ముద్రించి నందుకు ఆడిటర్లు ఏమైనా వ్యాఖ్యలు చేశారా? అని ప్రశ్నించగా, సభానాయకుడు శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు సమాధానమిస్తూ, తనవద్ద దీనికి సంబంధించిన సమాచారం లేదంటూ, తర్వాత జవాబివ్వగలనని అన్నారు.

మొత్తం వ్యవహారం అనేక కోట్ల రూపాయలకు సంబంధించి యున్నది, దీనిని గురించి దర్యాప్తు చేయడానికి సభాకమిటీని ఒకదానిని నియమించాలని శ్రీ ఎల్. ఎస్. రాజు (జనసంఘం) సూచించారు.

ఈ 'బూటింగ్' లో ప్రభుత్వం,మంత్రులు కూడా భాగస్వాములని, కొందరు వ్యక్తులను దాయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని జనసంఘం సభ్యుడు శ్రీ రామారావు ఆరోపించారు.

ఆ తర్వాత ముఖ్యమంత్రి [illegible] ప్రకటించారు.

శ్రీ పి. వి. రంగారావు నిరశనదీక్ష

హైదరాబాద్, మార్చి 29 ఏ తేదీ నుంచి అసెంబ్లీ ఎదుట నిరవధిక నిరశన దీక్ష ప్రారంభించ గలనని హైదరాబాద్‌లోని శ్రీమతి సత్యమ్మ నరసింహారావు మెమోరియల్ కాలేజీ చైర్మన్ శ్రీ పి. వి. రంగారావు నేడు ప్రకటించారు.

మూడు సంవత్సరాల క్రితం నెలకొల్పబడిన ఈ కాలేజీని మూసివేయడంపట్ల నిరసనగా తానీపని గైకొనాలని నిర్ణయించినట్లు ఆయన వివరించారు.

ఈ కాలేజీ వ్యవహారం గురించి కొంతకాలం క్రితం అసెంబ్లీలో ప్రస్తావనకు రావడం, కాలేజీలో విద్యాభ్యాసం కొనసాగించజాలని విద్యార్థులను ఇతర కాలేజీలలో సీట్లు సమకూర్చడం జరగగలదని ముఖ్యమంత్రి హామీ ఇవ్వడం, కాలేజీని స్వాధీనం చేసుకోవడానికి ముఖ్యమంత్రి నిరాకరించడం అందరికీ తెలిసిందే.

విద్యాసంస్థను అనవసరంగా పాడుచేయవలదని ప్రభుత్వానికి శ్రీ రంగారావు విజ్ఞప్తి చేశారు. కాలేజీ యాజమాన్యంలో అవకతవకలకు బాధ్యులైన వారిపై చర్యతీసుకునే నిమిత్తం హైకోర్టు జడ్జిచేత దర్యాప్తు జరిపించాలని కూడా ఆయన కోరారు.

విజిలెన్స్ కమిషనర్‌గా శ్రీ వి. కె. రావు నియామకం

హైదరాబాద్, మార్చి 26: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ వి.కె. రావును రాష్ట్ర విజిలెన్సు కమిషనర్‌గా నియమించారు.

ఇండియన్ సివిల్ సర్వీసుకు చెందిన శ్రీ రావు, ఆంధ్రప్రదేశ్‌లో [illegible] పదవులను నిర్వహించారు.

అసెంబ్లీ ఉపఎన్నికలకు కాంగ్రెసు అభ్యర్థుల జాబితా ప్రకటన

హైదరాబాద్, మార్చి 26: అసెంబ్లీ ఉప ఎన్నికలలో పోటీచేసే కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు ప్రకటించారు. ఎనిమిది నియోజకవర్గాలలో ఉపఎన్నికల కార్యక్రమాన్ని ఇదివరకే ప్రకటించడం జరిగింది.

ఈ అభ్యర్థుల జాబితాను కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు ఆమోదించింది.

అభ్యర్థుల పేర్లు ఇవి: ఉయ్యూరు: శ్రీ కాకాని రామమోహనరావు, జగ్గయ్యపేట: రాజలక్ష్మీ దేవి, కాళహస్తి: శ్రీ వి. దశరథరామరెడ్డి, చిత్తూరు: శ్రీనివాసులు నాయుడు, రాజంపేట: శ్రీమతి ప్రభావతమ్మ, అలంపూర్: శ్రీ టి. రాజశేఖరరెడ్డి, లక్సెట్టిపేట: శ్రీ కె. వి. కిషన్‌రావు, రామాయంపేట: శ్రీ రాజరత్నారావు.

డిప్యూటీ స్పీకరుగా రెహ్మత్ ఆలీ ఏకగ్రీవంగా ఎన్నిక

హైదరాబాద్, మార్చి 26: రాష్ట్ర అసెంబ్లీ డిప్యూటీ స్పీకరుగా శ్రీ సయ్యద్ రెహ్మత్ అలీ నేడు ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

స్పీకరు శ్రీ పిడతల రంగారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు ప్రభృతులు శ్రీ రెహ్మత్ అలీని అభినందించారు.

'డీసెల్ ఆయిల్, కిరోసిన్‌ల ధరల తగ్గింపు ప్రసక్తి లేదు'

లోక్‌సభలో శ్రీ షా నవాజ్‌ఖాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, మార్చి 26: డీసెల్ ఆయిల్ కిరోసిన్‌ల ధరలను తగ్గించే ప్రసక్తి లేదని పెట్రోలియం, రసాయనాల శాఖ సహాయ మంత్రి శ్రీ షా నవాజ్‌ఖాన్ నేడు లోక్‌సభలో స్పష్టం చేశారు. అయితే, [illegible] శ్రీ జగన్నాథరావు జోషి అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ హామీ యిచ్చారు.

ఉత్తర ప్రదేశ్, పంజాబు, హర్యానా, మొదలగు రాష్ట్రాలలో వ్యవసాయదారులకు డీసెల్ సరఫరాచేసే విధానం అమలు జరుగుతున్నదని, ఈ ప్రకారం రైతులకు పంపుసెట్లపై 100 లీటర్లు, ట్రాక్టర్లకై 300 లీటర్లు డీసెల్ ఆయిల్ సరఫరా చేస్తున్నారని, శ్రీ షానవాజ్‌ఖాన్ వివరించారు.

[illegible] చేయడానికి పెట్రోలియంశాఖ రైల్వేశాఖలో [illegible]

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి

విద్యుచ్ఛక్తి ఉత్పత్తి గత సంవత్సరం కంటే ఈ ఏడాది పెద్దగా అధికం కాలేదని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తిశాఖ ఉపమంత్రి శ్రీ సిద్ధేశ్వర్ ప్రసాద్ నేడు లోక్‌సభలో అంగీకరించారు. విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పథకాలలో జాప్యం, ఈలోగా విద్యుచ్ఛక్తి అవసరాలు పెరిగిపోవడం మొదలైన కారణాలవల్ల దేశంలో ఈ సంవత్సరం కూడా విద్యుచ్ఛక్తి కొరత సమస్య తీవ్రంగానే ఉన్నదని శ్రీ సిద్ధేశ్వర ప్రసాద్ తెలియజేశారు.

విద్యుత్కేంద్రాల పనితీరు మెరుగుపరచడానికై రాష్ట్ర విద్యుచ్ఛక్తి సంస్థలు కేంద్ర జల విద్యుత్ కమిషన్‌తో సంప్రదింపుల అనంతరం ఒక పథకాన్ని రూపొందించినాయని శ్రీ ప్రసాద్ తెలియజేశారు.

శ్రీ ఆనందనామ సంవత్సర
చైత్ర శుద్ధ చవితి
1974 మార్చి 27, బుధవారం
శుద్ధ చవితి రా. 12-09
భరణి పా. 4-05
వర్జ్యం: తె. 4-27 మొదలు

అంతర్వ్యాలీనస్థితి

కర్మలను జ్ఞానశక్తి సాధనల అనంతరం చేపట్టదలచు పద్ధతియందు శక్తి జ్ఞానములు తమలో తాము విలీనమై యుండునే కాని ఇహజీవనమునందు తమ్ము దామ ప్రకటించు కొనుట కిచ్చగింపవు. పృథ్వికి నిర్ణీతమైన భౌతికసాధనమునుపయోగించుటకిష్టపడవు. విశాలతరమూ, సూక్ష్మతరమూనగు మరొక ప్రపంచములో మనము నివసించుచున్నట్లు ఈ భౌతిక ప్రపంచముపై మనకు ఈశ్వర సంబంధమైన అధికారమునుగాని, మరేవిధమైన అధికారముగాని బొత్తుగా లేనట్లుగతోచును.
— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ

1974 మార్చి 27, బుధవారం

జూనియర్ డాక్టర్ల సమ్మె విరమణ

రాష్ట్ర ప్రభుత్వానికి, జూనియర్ డాక్టర్లకు మధ్య ఎట్టకేలకు ఒక అంగీకారం కుదిరింది. జూనియర్ డాక్టర్లు సమ్మె విరమించారు. అందరికీ సంతోషకరమైన విషయం ఇది.

హెచ్చు వేతనాలు కావాలని, జీవనపరిస్థితులు మెరుగుపరచాలని కోరుతూ రాష్ట్రంలో దాదాపు 3700 మంది హౌస్‌సర్జన్లు, పోస్టు గ్రాడ్యుయేట్ విద్యార్థులు ఫిబ్రవరి 20 నుంచీ సమ్మె చేస్తున్నారు. ఈ ఆందోళన రానురాను ఉధృతమైంది. సమస్య పరిష్కారమయ్యే సూచనలు అంతగా కనిపించలేదు. డాక్టర్లు కొందరు ఆమరణ నిరాహారదీక్ష ప్రారంభించడం కూడా జరిగింది. ఆరోగ్యశాఖ మంత్రిని ఘెరావ్‌చేసే పరిస్థితిదాకా వెళ్ళింది వ్యవహారం. వీరి కోర్కెలకు మద్దతుగా సివిల్ అసిస్టెంట్ సర్జన్లు ఉద్యమం ప్రారంభించాలని నిర్ణయించారు కూడా. దాదాపు నెల రోజులుగా ఆస్పత్రులలో పరిస్థితి అస్తవ్యస్తమైంది. రోగులు, ముఖ్యంగా పేద ప్రజలు సకాలంలో సరియైన వైద్య సహాయం అందక ఎన్నో కష్టనష్టాలకు గురికావలసి వచ్చింది.

ఇట్టి క్లిష్ట స్థితిలో సమస్య పరిష్కారం కావడం ముదావహం. రాష్ట్ర ప్రభుత్వం — ముఖ్యంగా ఆరోగ్యశాఖమంత్రి ఈ విషయంలో చేసిన కృషి ప్రశంసనీయం. ప్రభుత్వ సూచనలను విజ్ఞతతో సమ్మతించి సమ్మె విరమించాలని నిర్ణయించినందుకు డాక్టర్లను కూడా అభినందించవలసినదే.

హౌస్‌సర్జన్లకు, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులకు హెచ్చువేతనం ఇవ్వడానికి ప్రభుత్వం అంగీకరించింది. ఇంకా అనేక ఇతర సదుపాయాలు కల్పించడానికి, లోగడ ప్రత్యేక ఆంధ్రోద్యమంలోపాల్గొన్న హౌస్‌సర్జన్లు, పోస్టుగ్రాడ్యుయేట్ విద్యార్థులపై ఎలాంటి చర్య తీసుకోకుండా ఉండడానికి ప్రభుత్వం సమ్మతించింది.

జూనియర్ డాక్టర్ల కోర్కెలు చాలవరకు న్యాయసమ్మతమైనవే. వారి వేతనాలుగాని, ఇతర సదుపాయాలుగాని ఉండవలసినంతగా లేనిమాట నిజమే. అయితే ఆర్థిక సంబంధమైన విషయం కనుక, ప్రస్తుత పరిస్థితులలో ప్రభుత్వం ఇంతకంటే చేయగలుగుతుందని ఆశించలేము. ఇవి తాత్కాలిక స్వభావం గల చర్యలు మాత్రమే. ప్రభుత్వం క్రమేణా, దీర్ఘకాలికంగా సమస్యకు శాశ్వత పరిష్కారాన్ని సాధించవలసి ఉంటుంది.

ముఖ్యంగా మెడికల్ సర్వీసులను, సాధారణ పరిపాలననుంచి వేరుచేయడం, వైద్య సర్వీసులకు ప్రత్యేక హోదా, ప్రతిపత్తులు కల్పించడం లాంటి చర్యలను గురించి ప్రభుత్వం ఆలోచించడం అవసరమేమో అనిపిస్తుంది. అయితే ఇటువంటి చర్యలు అమలుపరిచేటప్పుడు పరిపాలనాసంబంధమైన చిక్కులు, ఇతర విధాలయిన ఇబ్బందులు ఎదుర్కొనవలసి రావచ్చు. అన్ని విషయాలు పరిశీలించి సరియైన విధానం అవలంబించవలసి ఉంటుంది.

ఈలోగా వైద్య కళాశాలల ప్రిన్సిపాల్సుతోను, జూనియర్ డాక్టర్ల ప్రతినిధులతోను ప్రభుత్వం ఏర్పాటుచేసే కమిటీ ప్రస్తుత నిర్ణయాలు సక్రమంగా అమలుజరిగేటట్లు చూడవలసి ఉంటుంది. తన బాధ్యతలను సవ్యంగా నిర్వహించడానికి ఆ కమిటీ చేసే ప్రయత్నంలో జూనియర్ డాక్టర్లు సంపూర్ణంగా సహకరించవలసి ఉంటుంది కూడా. కాగా, ప్రజలకు ఎంతో అవసరమగు వైద్య సర్వీసులలో పనిచేసేవారు ప్రతిదానికీ అనాలోచితంగా ఆందోళనలకు దిగడంకాని, వారు ఆందోళనలు ప్రారంభించే పరిస్థితులు ప్రభుత్వం కల్పించడం కాని ఎవరికీ శ్రేయస్కరం కాదన్న విషయం అందరూ గ్రహించడం కూడా అవసరమే.

ప్రజాభిప్రాయాన్ని మన్నించని ప్రధాని పర్యటన

ఆంధ్ర ప్రజలు నిరసించాలని జైఆంధ్ర ఫ్రంట్ విజ్ఞప్తి

విజయవాడ, మార్చి 26. ప్రత్యేక ఆంధ్ర, తెలంగాణా రాష్ట్రాలను కోరుతూ, ఉభయ ప్రాంతాల ప్రజల అభిప్రాయాలను, చేసిన త్యాగాలను విస్మరించిన ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఈనెల 7వ తేదీన విజయవాడ రానున్న సందర్భంలో ప్రజలు తమ నిరసనను ప్రకటించాలని జైఆంధ్ర ఫ్రంట్ సారథ్యసంఘం తీర్మానించింది. ప్రజలు శాంతియుతంగా ప్రదర్శనలు జరపాలని ఈ సమావేశం విజ్ఞప్తి చేసింది.

శ్రీ వెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

ఉపఎన్నికలు

రాష్ట్రంలో జరుగనున్న ఉపఎన్నికలలో జైఆంధ్ర ఫ్రంట్ తరఫున అభ్యర్థులను ఎన్నిక చేయుడానికి శ్రీ జి. సి. కొండయ్య కన్వీనర్‌గా ఏర్పాటైన ఉపసంఘానికి అధికారం ఇస్తూ తీర్మానించారు. రాజంపేట, చిత్తూరు, కాళహస్తి, నియోజకవర్గాలలో అభ్యర్థుల నిర్ణయించుటకు ఈ ఉపసంఘం మార్చి 28న కడపలో సమావేశం అవుతుంది.

ఈ ఉపసంఘం ఉయ్యూరు, జగ్గయ్యపేట నియోజకవర్గాలలో అభ్యర్థులను నిర్ణయించే విషయాన్ని పరిశీలించిన తర్వాత శ్రీ జి.సి. కొండయ్య నేడొక పత్రికా ప్రకటనలో, జగ్గయ్యపేట నియోజకవర్గంనుంచి జైఆంధ్ర ఫ్రంట్ అభ్యర్థిగా శ్రీ కొమరగిరి కృష్ణమోహనరావును నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఆ నియోజకవర్గంలో ఉపసంఘం సేకరించిన అభిప్రాయాలకు అనుగుణంగా ఈ నిర్ణయం జరిగింది. శ్రీ కృష్ణమోహనరావు జైఆంధ్రఫ్రంట్ కార్యదర్శులలో ఒకరు.

ఉయ్యూరు నియోజకవర్గంలో అభ్యర్థిని నిర్ణయించే విషయం మార్చి 28న శ్రీ గౌతు లచ్చన్నతో సంప్రదించి నిర్ణయించనున్నట్లు శ్రీ కొండయ్య ప్రకటించారు.

కనీసవేతనం రు. 250 లకై నిరాహార దీక్షలు

విజయవాడ, మార్చి 26 : నెలకు కనీస వేతనం రు. 250 లు గా ప్రభుత్వం నిర్ణయించాలని కోరుతూ, విజయవాడ పౌండ్రీ అండ్ ఇంజనీరింగ్ వర్కర్సు యూనియన్, ఫలిం డిస్ట్రిబ్యూషన్ ఎంప్లాయీస్ యూనియన్, బిల్డింగ్ వర్కర్సు యూనియన్, ప్యాక్టరీ వర్కర్సు యూనియన్ సభ్యులు నిన్నటినుండి తాలూకా ఆఫీసు వద్ద నిరాహార దీక్షలు కొనసాగిస్తున్నారు.

కనీస వేతనాలపై ఆల్ ఇండియా ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఎ. ఐ. టి. యు. సి. అధ్వర్యాన జరిగిన సదస్సు రాష్ట్రవ్యాప్తంగా నిరాహార దీక్షలు కొనసాగించాలని 27 న ప్రదర్శనలు సభలు, జరపాలనీ ఇచ్చిన పిలుపు ననుసరించి ఈ దీక్షలు కొనసాగిస్తున్నారు.

రిక్షా డ్రైవర్‌కే బండి లైసెన్సు ఇవ్వాలని నినాదాలు చేస్తూ పట్నంలో వివిధ ప్రాంతాల నుండి వందలాది రిక్షా కార్మికులు నినాదాలు చేస్తూ బండ్లతో సహా పి. డబ్ల్యు. డి. గ్రౌండ్సులోని ఎ. ఐ. టి. యు. సి. వద్ద చేసిన నిరాహార దీక్షా శిబిరం వద్దకు చేరుకున్నారు. యూనియన్ కార్యదర్శి దేవిన సింహాచలం నిరాహార దీక్ష కార్యక్రమాన్ని ప్రారంభం చేస్తూ 3 రోజులపాటు జరుగు నిరాహార దీక్షల ప్రాముఖ్యతను వివరిస్తూ, రిక్షా కార్మికులందరూ ఐక్యతతో తమ కోర్కెలను సాధించుకోవాలని చెప్పి నిరాహార దీక్షలకి పాల్గొన్న వారిని అభినందించారు.

మార్చి 25 తేదీన యూనియన్ అధ్యక్షుడు శ్రీ జల్లిపల్లి శ్రీరాములు నాయకత్వాన 32 మంది రిక్షా కార్మికులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

బందరులో

ఆంధ్ర ప్రదేశ్ ట్రేడ్ యూనియన్సు కాంగ్రెసు పిలుపు ననుసరించి వివిధ ట్రేడ్ యూనియన్లకు చెందిన కార్మికులు, రిక్షా డ్రైవర్లు, వ్యవసాయ కూలీలు మార్చి 25 న ఉదయం రాబర్టు సన్ స్క్వేర్‌లో రిలే నిరాహార దీక్షలు ప్రారంభించారు.

పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకర్‌గా అన్నా డి. ఎం. కె. అభ్యర్థి ఎన్నిక

గవర్నరు ప్రసంగానికి ముందుగానే మిశ్రమప్రభుత్వం బలం తేలాలని ప్రతిపక్షాల వాదం

పుదుచ్చేరి, మార్చి 26: అన్నా డి. ఎం. కె. కు చెందిన శ్రీ ఎస్. ఏక్కియప్పం నేడు పుదుచ్చేరి అసెంబ్లీ స్పీకరుగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు.

పుదుచ్చేరి అసెంబ్లీకి ఇటీవలజరిగిన ఎన్నికలలో ఆయన బుస్సీ నియోజకవర్గంనుంచి ఎన్నికైనారు.

స్పీకరు ఎన్నిక పూర్తికాగానే అసెంబ్లీలోని కాంగ్రెసుపార్టీ నాయకుడు శ్రీ ఫక్షీకాంతరాజా, సహా ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ మారికార్ (డి. ఎం. కె.) అన్నా డి. ఎం. కె., సి. పి. ఐ. లు మిశ్రమ ప్రభుత్వం తన బలాన్ని రుజువు పరచవలసిందిగా కోరడానికి విఫలయత్నం చేశారు.

లెఫ్టినెంటు గవర్నరు ప్రసంగాన్ని ప్రారంభించడానికి ముందుగానే ప్రభుత్వం తన మెజారిటీని రుజువు చేసుకోవాలని శ్రీకాంతరాజా పాయింట్ ఆపు ఆర్డరు తీసుకువచ్చి కోరారు.

గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై ఓటింగుజరిగేసందర్భంలో మంత్రివర్గం తన బలాన్ని రుజువు చేయగలదని ముఖ్యమంత్రి శ్రీ ఎస్. రామస్వామి అన్నారు. తన పార్టీ బలాన్ని గురించి వివరించినప్పుడే లెఫ్టినెంట్ గవర్నరు మంత్రివర్గం ఏర్పాటు కావడానికి అనుమతించారని, కేంద్ర హోంశాఖ కూడా మంత్రివర్గ ఏర్పాటుకు అనుమతించిందని ఆయన అన్నారు. అన్నా డి. ఎం. కె., సి. పి. ఐ. ప్రభుత్వం చట్టసమ్మతంగా ఏర్పడినట్లే దేనికైనా ఆయన స్పష్టం చేశారు.

మిశ్రమ ప్రభుత్వం చట్టసమ్మతంగా ఏర్పడినదా లేదా అనే విషయాన్ని గురించి తాము ప్రశ్నించడంలేదని, సభలో అధికారపూర్వకమైన కార్యక్రమం ప్రారంభం కావడానికి పూర్వమే ప్రభుత్వం తన బలాన్ని రుజువు పరచుకోవడం తప్పనిసరి ప్రజాస్వామిక సంప్రదాయం కాగలదని శ్రీ ఫరూక్ మారికార్ వాదించారు.

ప్రపంచ తెలుగు సదస్సు

వచ్చే ఉగాదినాడు ఏర్పాటు కానున్నట్లు శ్రీమండలి వెల్లడి

హైదరాబాద్, మార్చి 26: వచ్చే ఉగాదినాడు ప్రప్రథమ ప్రపంచ తెలుగు సదస్సు జరుగుతుందని విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు చెప్పారు. నిన్న యువభారతి ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీ కృష్ణారావు ఒకే భాష ఒకే సంస్కృతి, సంప్రదాయాలకు చెందిన ప్రజలమధ్య పటిష్టమైన సంబంధాలు నెలకొల్పడం ముఖ్యం. జాతీయ సమైక్యతను సాధించడానికి ఇది చాలా అవసరం అని అన్నారాయన.

శాసనమండలి సభ్యుడు శ్రీ వి.పి. రాఘవాచారి అధ్యక్షత వహించారు. ఉగాదినుండి తెలుగును అధికారభాషగా చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలుపుతూ త్వరలో ప్రపంచ తెలుగు సదస్సును ఏర్పాటు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

సాహిత్య అకాడమీ కార్యదర్శి శ్రీ దేవులపల్లి రామానుజరావు యువభారతి ప్రచురణలు — "వేమన వేదం, భోగినీలాస్యం" అను గ్రంథాలను ఆవిష్కరించారు. ఈ రెండు గ్రంథాల రచయితలు శ్రీ ఆరుద్ర శ్రీ వానమామలై వరదాచారిని యువభారతి సన్మానించింది.

వేమన్న అనుకున్నంతటి గొప్పవాడని, తెలుగు సాహిత్యంలోకి నైతిక ఆలోచనా సరళిని ప్రవేశపెట్టిన మొదటి మానవతావాది అని ఆరుద్ర అన్నారు.

'భోగినీలాస్యం' గ్రంథంలో సంగీత, భరత నాట్యాలకు సంబంధించినది.

యువభారతి అధ్యక్షుడు శ్రీ కృష్ణమూర్తి, శ్రీ జి.వి. సుబ్రహ్మణ్యం ప్రభృతులు ప్రసంగించారు.

ఒరిస్సా తాత్కాలిక బడ్జెట్

భువనేశ్వర్, మార్చి 26. 1974—75 సంవత్సరానికి ఒరిస్సా తాత్కాలిక బడ్జెట్‌ను రాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ వినాయక ఆచార్య నేడు రాష్ట్ర శాసన సభలో ప్రతిపాదించారు.

తాత్కాలిక బడ్జెట్‌లో రు. 39కోట్ల మేరకు లోటు కనిపిస్తున్నది.

ప్రాచ్యభాషా కళాశాలల హిందీ విద్యార్థుల ఉపకార వేతనాల హెచ్చింపునకై విజ్ఞప్తి

తిరుపతి, మార్చి 26 : తిరుపతి, విజయవాడలలోని ప్రాచ్య భాషా కళాశాలల్లో హిందీ అభ్యసించే విద్యార్థులకు ఆరతి ప్రాతిపదికగా ఉపకార వేతనాలను ఇస్తున్నారు. 1958 నుంచే ఈ ఉపకార వేతనాల మొత్తాలు ఏమీ పెరగలేదు. ధరల పెరుగుదల దృష్ట్యా ఉపకార వేతనాలను పెంచాలని ప్రభుత్వానికి విద్యార్థులు విజ్ఞప్తి చేశారు. ప్రిలిమినరీ జూనియర్ క్లాసు విద్యార్థులకు రు. 15, సీనియర్‌లకు రు. 25, హైస్కూల్ జూనియర్ విద్యార్థులకు రు. 30, సీనియర్ లకు రు. 40 లు ఇస్తున్నారు. హిందీని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ ఉపకార వేతనాల మొత్తాలు పెంచాలని హిందీ ఉపాధ్యాయులు విజ్ఞప్తి చేశారు.

బాంగ్లాదేశ్ మూడవ స్వాతంత్ర్య దినోత్సవం

ఢాకా, మార్చి 26. బాంగ్లాదేశ్ నేడు మూడవ స్వాతంత్ర్య దినోత్సవం జరుపుకున్నది.

"మహోన్నత త్యాగాలు చేసి సాధించుకొన్న స్వాతంత్ర్యాన్ని రక్షించుకొనడానికి బాంగ్లా ప్రజలు అప్రమత్తులై ఉండాలని ప్రధాని షేక్ ముజిబ్ తన స్వాతంత్ర్యోత్సవసందేశంలో విజ్ఞప్తి చేశారు.

5 వ ప్రణాళికలో కేరళలోని అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా

త్రివేండ్రం, మార్చి 26: అయిదవ ప్రణాళికలో రెండవ సంవత్సరం ఆఖరులోగా కేరళలోని అన్ని గ్రామాలకు విద్యుచ్ఛక్తి సరఫరా చేయబడుతుందని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ టి. వి. థామస్ అసెంబ్లీలో నేడు తెలియజేశారు.

శ్రీ ఎం. ఎన్. గోవిందన్‌నాయర్ తరఫున శ్రీ పి. వి. కన్‌హంబు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ ఆయన ఈ విషయాన్ని ప్రకటించారు.

ఆర్థిక సహకారంపై ఇండియా, ఇరాక్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి26: భారతదేశాన్ని సందర్శిస్తున్న ఇరాక్ ఉపాధ్యక్షుడు శ్రీ సద్దాం హుస్సేన్ నేటి ఉదయం ఇక్కడ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితో రెండు గంటలసేపు చర్చలు జరిపారు. ఉభయదేశాల మధ్య ఆర్థికపరమైన సహకారానికి సంబంధించి, వీరు ఉభయులు చర్చించినట్లు తెలుస్తున్నది.

మొదట్లో సుమారు 70 నిముషాలపాటు ఉభయదేశాల నాయకులు ఏకాంతంగా చర్చలు జరిపారు. అందుచే ఆ తర్వాత ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలు కూడా ఈ చర్చలకు హాజరైనాయి.

ఉభయ దేశాల ప్రతినిధి వర్గాలలోను విదేశాంగమంత్రులు ఉభయదేశాల విదేశాంగ కార్యాలయంలోని సీనియర్ అధికారులు, ప్రణాళిక, మాపీ వ్యవహారాల చూచే మంత్రులు వున్నారు.

12 సంవత్సరాల కాలంలో 112 మిలియన్ టన్నుల ఇరాక్ నూనె దిగుమతి చేసుకొనడానికి ఉభయదేశాల మధ్య నిన్ననే ఒక ఒప్పందం కుదిరి వున్నది.

ఉభయదేశాల నాయకులు తిరిగి రేపు సమావేశం కానున్నారు. ఈలోపుగా విదేశాంగశాఖ, ప్రణాళికాశాఖ రక్షణ, వ్యవసాయ శాఖల మంత్రులు ఇరాక్ ఉపాధ్యక్షునితో చర్చలుజరుపుతారు. నేటి చర్చలగురించి, ఉభయ పక్షాలు వెల్లడించలేదు. కాని అంతర్జాతీయ పరిస్థితిని గురించి, ప్రత్యేకించి మధ్యప్రాచ్యం, భారత ఉపఖండంలోని పరిస్థితిగురించి వీరు చర్చించినట్లు తెలుస్తున్నది.

సౌదీ అరేబియాచే అమెరికాకు ఆయిల్ సరఫరా

బీరూట్, మార్చి 26 . సౌదీ అరేబియా అమెరికాకు తిరిగిఆయిల్ సరఫరాలు ప్రారంభించినట్లు "అరేబియన్ అమెరికన్ ఆయిల్ కంపెనీ ప్రతినిధి ఒకరు నిన్న తెలియజేశారు.

విదేశాలకు గోమాంసం ఎగుమతి పట్ల రాజ్యసభలో ఆందోళన

న్యూఢిల్లీ, మార్చి 26: విదేశమారకం ఆర్జించడానికి కువాయిట్, ఇతర పెర్షియన్ గల్ఫ్ దేశాలకు గోమాంసం ఎగుమతి చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు వెలువడిన వార్తలపట్ల రాజ్యసభలో నేడు జనసంఘ సభ్యుడు శ్రీ ఒ. పి. త్యాగి ఆందోళన వెలిబుచ్చారు.

ఈ విషయాన్ని సమగ్రంగా ప్రభుత్వం పునరాలోచించాలని శ్రీ త్యాగి కోరుతూ, ఈ విధంగా చేస్తే, 1967లో నిషేధం గోవధ నిషేధం చేసే మరొక ఉద్యమం బయలుదేర గలదని అన్నారు.

గల్ఫ్ దేశాలకు ఎగుమతులు పెంచడానికి తీసుకున్న చర్యలలో భాగంగా గోమాంసం ఎగుమతి చేయడానికి వాణిజ్యశాఖ యోచిస్తున్నట్లు వార్తలందాయి. దేశం సెంట్రల్ ... ఇతర జంతువులు ... వల్ల ఆర్థిక వ్యవస్థ ... అన్నారు.

ఏప్రిల్‌లో హెన్రీ కీసింగర్ ఇండియా సందర్శన?

వాషింగ్టన్, న్యూఢిల్లీలమధ్య సంబంధాలలో పెద్ద మార్పు రానున్నట్లు అభిజ్ఞవర్గాల ఆశాభావం

లండన్, మార్చి 26. ఈ వసంతకాలంలో భారత దేశాన్ని సందర్శించవలసిందిగా అందచేసిన ఆహ్వానాన్ని అమెరికా విదేశాంగమంత్రి డాక్టర్ హెన్రీ కీసింగర్ ఆమోదించారు. దీనితో ఉభయ దేశాల మధ్య క్రమంగా మెరుగవుతున్న సంబంధాలు మరొక మలుపుతిరిగినట్లయింది.

శ్రీ కీసింగర్, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధితోనూ, ఇతర ప్రముఖ భారతీయ నాయకులతోనూ అనేక విషయాలపై చర్చలు జరుపగలరని భారతీయ అభిజ్ఞవర్గాలుతెలియ చేశాయి.

ఆసియా భద్రతా ప్రతిపాదన దృష్ట్యా రష్యా, చైనా, అమెరికాల వైఖరి గురించి, వాణిజ్యాభివృద్ధి, భారత ఉపఖండంలో వర్ధమాన భూతకాలాలకు సంబంధించిన సంఘటనలపైన, భవిష్యత్తు విషయాలపైన వీరు చర్చించే అవకాశాలు కనిపిస్తున్నాయి.

శ్రీ కీసింగర్ భారత పర్యటన ఎంతో ప్రాముఖ్యం కల్గినట్టిదని అమెరికా, భారత ప్రభుత్వాలు రెండూ భావిస్తున్నట్లు ఈ వర్గాలు తెలిపాయి.

శ్రీ కీసింగర్ భారత పర్యటనకు ఇంకా తేదీలు నిర్ణయించలేదు. కాని, ఆయన ఏప్రిల్ లేదా మే నెలలో భారత్‌ను సందర్శించవచ్చునని అభిజ్ఞవర్గాలు తెలిపాయి.

1971లో భారత ఉపఖండంలోయుద్ధం సంభవించిన సమయంలో భారత, అమెరికాల మధ్య సంబంధాలు బాగా అడుగంటిపోయాయి. తూర్పు బెంగాలీలు అణచివేయబడుతున్న సందర్భంలో నిక్సన్ ప్రభుత్వం పాకిస్తాన్‌నే సమర్థించింది. ఆ తర్వాత జరిగిన యుద్ధంలో భారతదేశం దురాక్రమణకు దిగిందని కూడ అమెరికా ఆరోపించింది. ఆ తర్వాత అమెరికా, భారత దేశానికి ఆర్థిక సరమైన సహాయం అందజేయడాన్ని నిలిపివేసింది. పాకిస్తాన్‌కు అమెరికా ఆయుధాలు అందుతున్నాయి. అని భారత్ ఆరోపించింది. ఇటీవల డీగోగార్సియా దీవిలోనైమానిక, నౌకాస్థావరాలను అభివృద్ధి చేయాలని అమెరికా సంకల్పించడంతో హిందూమహాసముద్ర ప్రాంతంలోని దేశాలు తీవ్రంగా నిరసన ప్రకటించడం జరిగింది.

రష్యా నాయకులతో కీసింగర్ చర్చలు

మాస్కో, మార్చి 26 . అమెరికా విదేశ వ్యవహారాల మంత్రి డాక్టర్ కీసింగర్ నిన్న క్రెమ్లిన్‌లో సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి లియోనిడ్ బ్రెజ్నేవ్‌ను రెండు పర్యాయాలు కలుసుకొని, ఉభయ దేశాల సంబంధాలు, ఆయుధాల పరిమితి ఒప్పందం, ప్రెసిడెంట్ నిక్సన్ రష్యా పర్యటన మొదలైన వివిధ అంశాలపై సుదీర్ఘమైన సమాలోచనలు జరిపారు.

ఇరుపురు నాయకులు నిన్న దాదాపు ఎనిమిది గంటలసేపు చర్చలు జరిపినప్పటికీ, ఏ సమస్యపైనా ఒక ఏకాభిప్రాయానికి రాజాలక పోయినట్లు తెలుస్తున్నది.

ప్రెసిడెంట్ నిక్సన్ సోవియట్ పర్యటన వలన అమెరికా, రష్యాల సంబంధాలు మరింత మెరుగుపడగలవని రష్యా విదేశాంగ మంత్రి ఆంద్రే గ్రోమికో నిన్న ఆశాభావం వెల్లడించారు. నిక్సన్ రష్యా పర్యటన ఫలప్రదం కావటానికై డాక్టర్ కీసింగర్ ప్రస్తుతం మాస్కోలో జరుపుతున్న చర్చలు అత్యంత ఉపయుక్తమైనవని గ్రోమికో నిన్న కీసింగర్ గౌరవార్థం ఏర్పాటు చేసిన విందులో ప్రసంగిస్తూ అన్నారు.

జపాన్‌లో 20 లక్షలమంది కార్మికుల ఆందోళన

టోక్యో, మార్చి 26 . జపాన్‌లో 20 లక్షలమంది ప్రభుత్వ, ప్రైవేట్ కార్మికులు హెచ్చు వేతనాలు, ఇతర సంక్షేమ సదుపాయాల కొరకు దేశ వ్యాప్తంగా నేడు ఆందోళన జరుపుతూ వాకౌట్‌లు చేశారు. 12 నుండి 24 గంటలపాటు వారు వాకౌట్లు జరిపారు. ఈ ఆందోళనవల్ల రైల్వే రాకపోకలు, ప్రభుత్వ కార్యాలయాలకు అంతరాయం కల్గింది.

జూనియర్ డాక్టర్ల సమస్యలపై తుది నిర్ణయం

ఈవారంలోగా కేంద్రం చైకొనే అవకాశం

న్యూఢిల్లీ, మార్చి 26 : సమ్మెచేస్తున్న జూనియర్ డాక్టర్ల సమస్యలపై ఈ వారాంతంలోగా తుది నిర్ణయాన్ని కేంద్ర మంత్రివర్గం చైకొన గలదని విస్సరావ్ గారి ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి ఒకరు చెప్పారు. ప్రతిఖా సమావేశంలో జూనియర్ డాక్టర్ల సమస్యా ప్రతినిధివెల్లడించినట్లు సమ్మెచేస్తున్న డాక్టర్లకు ఈ నిర్ణయంఅనుకూలంగాఉంటుందా అని అడిగినప్పుడు అందుకు ఆ ప్రతినిధి ఎట్టి సమాధానం చెప్పలేదు.

సమ్మె చేస్తున్నవారితో కక్ష సాధింపు చర్యలు తీసుకోవాలని నిర్దేశిస్తున్న ప్రభుత్వ ముసాయిదా లోని 7వ క్లాజుపై ప్రభుత్వం అనుకూలంగా నిర్ణయం చైకొన గలదని ఆరోగ్య సర్వీసుల డైరెక్టర్ జనరల్ తమకు హామీ యిచ్చినట్లు ప్రతినిధి అన్నారు.

డాక్టర్లకు ఈ నిర్ణయం అనుకూలంగా వుంటుందో వుండదో అనకేసిపా చెప్పలేనని ఆరోగ్య మంత్రిత్వశాఖ ప్రతినిధి చెప్పారు.

అరబ్‌లీగ్ విదేశాంగ మంత్రుల సమావేశం

ట్యునిస్, మార్చి 26: అరబ్ దేశాల ఆర్థిక, రాజకీయ, సైనిక రంగాలలో ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరపడానికై అరబ్ లీగ్ విదేశాంగమంత్రుల సమావేశం నిన్న ట్యునిస్‌లో ప్రారంభం అయింది. ఈ సమావేశం వారం రోజులపాటు జరుగుతుంది.

మావోతో టాంజానియా అధ్యక్షుని చర్చలు

టోక్యో, మార్చి26: ప్రస్తుతం చైనాలో పర్యటిస్తున్న టాంజానియా అధ్యక్షుడు జూలియస్ నైరేరే నిన్న పెకింగ్‌లో మావో సేటుంగ్‌ను కలుసుకున్నారు. ఆసక్తిమైన అంశాలపై వీరు చర్చలు జరిపినట్లు సిన్‌హువా వార్తాసంస్థ తెలియ జేసింది.

చైనా ప్రధాని చౌఎన్‌లై, టాంజానియా విదేశాంగమంత్రి జాన్ మలిసెలా కూడ ఈ చర్చలకు హాజరైనారు.

గ్రహబలం

28-3-74 గురువారం

శ్రీ ఆనంద చైత్ర శుద్ధ పంచమి రాత్రి 11—14కు, కృత్తిక సాయంకాలం 4—06కు, ఈ రోజు వర్జ్యం—దుర్ముహూర్తములు గమనించి ప్రయాణములు, నూతన వృత్తి స్వీకారం చేయవచ్చును.

మేషం: సంతాన వర్గవారి సమస్యలుం టాయి. వృత్తి ఉద్యోగాలలో స్థానచలనసూచనలుం టాయి. త్రిప్పట—శ్రమగల్పవ్యవహారాలు అధికంగా వుంటాయి. ముఖ్య కార్యాలు వాయిదా వేయండి. కృత్తికవారికి మేలకువ మంచిది.

వృషభం: అనుకూలమైన రోజు. వృత్తి ఉద్యోగాలు లాభసాటిగా వుంటాయి. అధికారుల ఆదరణ లభిస్తుంది. ప్రయత్నాలు నెరవేరుతాయి. స్థిరాస్తి విషయాలు సంతృప్తికరంగా వుంటాయి.

మిథునం: బాధ్యతలకల కార్యక్రమాలతో వ్యవహారాలతో సతమతమవుతారు. ప్రయాణాలలో జాగ్రత్త వహించండి. వృత్తి ఉద్యోగాలలో శ్రమానంతరంఫలితంసంభవం.

కర్కాటకం: కుటుంబ—ఆర్థిక— ఆరోగ్య సమస్యలు చికాకు కలిగిస్తాయి. వృత్తి వ్యాపారాలు బరువు బాధ్యతలతో వేదిస్తాయి. మనుసంగా కాలం గడుపడం మంచిది.

సింహం: త్రిప్పట—శ్రమలకల కార్యక్రమాలు వ్యయ ప్రయాసలు గల వృత్తివ్యవహారాలు స్థాన చలన సూచనలు, ఆరోగ్య భంగం ఆర్థిక సమస్యలు సంభవం. ఉత్తరవారికి వ్యతిరేక ఫలితాలెక్కువ.

కన్య: పెక్కురకాల అనుకూలమైన సమస్యలుంటవి. ప్రయాణాలలో మెలకువ అవసరం. ప్రయత్నాలు ముందుకు సాగవు. ఉత్తర వారు ఓర్పు చూపాలి.

తుల: మిశ్రమ సమస్యలువిచిత్రంగా వుంటాయి. ఒక వైపు ఆర్థిక లాభాలు వృత్తిలో ప్రగతి, స్థాన చలన సూచనలు, వ్యయప్రయాసలు మరొక వైపు ఉన్నవి. ప్రయాణాలలో మెలకువ మంచిది.

వృశ్చికం: ఆందోళన, ఆవేశం, కోపతాపాలు, ప్రతిష్ఠాభంగం, ఆరోగ్య లోపం, అధికారులతో పేచీలు వృత్తివిషయాలలో తొందరలు సంభవం.

ధనుస్సు: సుఖ— శాంతులు లోపిస్తాయి. కుటుంబ సమస్యలుచికాకుపెడతాయి. శ్రమతో కూడిన కార్యక్రమాలు సాగిస్తారు. ఉత్తరాషాడవారు ఓర్పు చూపడంమంచిది.

మకరం: అనుకూలమైన రోజు. వృత్తి ఉద్యోగ రంగాలలో అధికప్రయోజనాలు ప్రోత్సాహం లభిస్తుంది. శత్రుపీడ ఋణబాధలు అదుపులో వుంటాయి. వ్యవహారాలు విజయవంతంగా వుంటాయి.

కుంభం: కుటుంబ ఆర్థిక ఆరోగ్య సమస్యలుంటాయి. నూతనాల్లో పాల్గొనరాదు. నేత్రసంబంధమయిన అనారోగ్య బాధలకు లోనవుతారు.

మీనం: ఆరోగ్యం బాగుంటుంది. ఉద్యోగుల శ్రమభారంగా వుంటాయి. వృత్తిలో పోటీ అధికం. ఫలితం తక్కువ.

తెలుగునాడు

అలంపురం

అలంపురం జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల 14 వ వార్షికోత్సవం 16 న శ్రీ గద్వాలరి సత్యనారాయణమూర్తి (ఎం.ఎల్.ఎ.) అధ్యక్షతన జరిగింది. సభను శ్రీ గోరంట్ల వెంకటశివనాగరాజు ప్రారంభించారు. హెడ్‌మాస్టరు శ్రీ గరిమెళ్ళ అచ్యుత నారాయణ నివేదిక సమర్పించారు. పాఠశాల పత్రిక 'మా పాఠశాల వాణి' తృతీయ సంచిక ఆవిష్కరించడం జరిగింది. సందర్భ శ్రీ జనార్దనుల జీవనాథం తెలుగు పాత్రత్వాల్ని గురించి మాట్లాడారు. విద్యార్థులు వారిని సన్మానించారు. శ్రీ కర్నూలు వెంకట్రామరాజు బహుమతులు పంచిపెట్టారు. విద్యార్థినీ, విద్యార్థులు నాటికలు, ఏకపాత్రాభినయాలు, వివిధ వేషాలు ప్రదర్శించారు. శ్రీ నూనె రామకృష్ణ, వందన సమర్పణ చేశారు.

అమలాపురం

అమలాపురం పంచాయితీ సమితి స్త్రీ సంక్షేమ శాఖవారి ఆధ్వర్యంలో ఇటీవల రంగవల్లి, ఆటలపోటీలు నిర్వహించబడ్డాయి. మొత్తం 25 మహిళా మండలుల సభ్యులు పాల్గొన్నారు జిల్లా స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి పి. రాజరాజేశ్వరి ప్రారంభోత్సవం చేశారు. విజేతలకు శ్రీమతి ఎన. కనకమహేశ్వరి బహుమతి ప్రదానం చేశారు. సమితి స్త్రీ సంక్షేమ శాఖాధికారిణి శ్రీమతి జి. శోభనాచలమ్మ వందన సమర్పణ చేశారు.

గుత్తాపిలి

శ్రీకాకుళంజిల్లా,గుత్తావిల్లి జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం 14 న శ్రీ పేరుకొట్ల నారాయణనాయుడు అధ్యక్షతన జరిగింది. శ్రీ సనపల నరసింహ ఆస్సాదపు, డాక్టర్ టి. వాగభూషణం, డాక్టర్ వై. రాజశేఖర్ పాల్గొన్నారు. శ్రీ జి. జాన్ నివేదిక సమర్పించారు. శ్రీయుతులు ఎ వి. కోటరెడ్డి, బాలగోపాలం, జి. రాజారావు, ఎన్. వెంకటనాయుడు ప్రసంగించారు. వివిధ పోటీలలో గెల్చినవారికి శ్రీ పి. నారాయణనాయుడు బహుమతులందజేశారు. శ్రీ సి హెచ్ ప్రభాకరరావు వందనసమర్పణ చేశారు. వినోద ప్రదర్శనలు జరిగాయి.

తెనాలి

తెనాలి విశ్వబ్రాహ్మణ విద్యాపీఠం అధ్యక్షుడు శ్రీ యుద్దోజు నాదనవాచార్యులు, కార్యకర్త శ్రీ కొండూరి వీరరాఘవాచార్యులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావుకు ఒక విజ్ఞప్తిపత్రం సమర్పిస్తూ కంసాలి, గొల్ల సైరాల కులాల పేర్లను యింకా కొందరు రచయితలు పాఠ్యపుస్తకాలలో వాడుతూ ఉన్నారని, యిలా వాడి ఆ కులాలకు అవమానం కలిగిస్తున్నారని వివరించారు. తెలుగు అకాడమీ ప్రచురించిన 'భరతదేశ చరిత్ర— సంస్కృతి' అనే గ్రంథంలో యీ కులాల పేర్లను ఉదహరించారని వారు చెప్పారు.

తెనాలి స్పోర్ట్సు సరీస్ ఫ్రానిగుడ్స్ మర్చెంట్ అసోసియేషన్‌కు ఈ క్రింది వారితో నూతన కార్యవర్గం ఎన్నికైంది. శ్రీ ఆలపాటి మల్లికార్జునరావు: అధ్యక్షుడు, శ్రీ దివేల జగన్మోహనరావు: ఉపాధ్యక్షుడు, శ్రీ చింతలపాటి చంద్రమౌళి శాస్త్రి: ప్రధాన కార్యదర్శి శ్రీ తోట వెంకట కృష్ణారావు: సంయుక్త కార్యదర్శి, శ్రీ సుడివాడ జవహర్: కోశాధికారి, మరి 10 మంది సభ్యులు.

కోడూరు

రాష్ట్ర విద్యుచ్ఛక్తిశాఖ మంత్రి శ్రీ జి. రాజారాం 7 వ దిని తాలూకా కోడూరు గ్రామంలో జరిగిన బహిరంగసభలో మాట్లాడుతూ మార్చి నెలలో కోడూరు గ్రామంలో విద్యుచ్ఛక్తి పథకం నాలుగు లక్షల రూపాయల ఖరుతో ప్రారంభించగలమని వాగ్దానం చేశారు. విద్యాశాఖ మంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు ఆ పథకం గురించి చెప్పారు. సర్పంచ్ శ్రీ పాలేటి వెంకటేశ్వరరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ కోట కేశవ పెరుమాళ్ళు, శ్రీ అన్నపరెడ్డి సత్యనారాయణ మాట్లాడారు. తర్వాత మంత్రి శ్రీ రాజారాం వి. కొత్తపాలెం గ్రామంలో రు. 4—లక్షల విద్యుత్ పథకానికి ప్రారంభోత్సవం చేశారు. తరువాత ఆయన విశ్వనాథపల్లికి విద్యుద్దీపాలకు ప్రారంభోత్సవం చేశారు. పై రెండు గ్రామాల్లో సభలు జరిగాయి. విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణారావు మాట్లాడారు. శ్రీ విన్నకోట్ల సూర్యనారాయణ స్వాగత పత్రం సమర్పించారు. విద్యుత్ శాఖ సూపరింటెండింగ్ ఇంజనీరు శ్రీ కె. గౌరీశంకర శాస్త్రి కూడా మాట్లాడారు.

రేపల్లె

రేపల్లెలో శ్రీ శంకర సంస్కృత కళాశాల పంచమ వార్షికోత్సవం మార్చి 8 న జరిగింది శ్రీ డి వేషగిరిరావు సభకు అధ్యక్షత వహించారు. శ్రీ నోరి నరసింహశాస్త్రి సభను, కాలేజ్ సంచికను ఆవిష్కరించారు. ప్రిన్సిపాల్ శ్రీ ముక్కామల నరసింహశాస్త్రి స్వాగతం చెప్పారు. శ్యామల్ శ్రీ ఎం. ఆర్. సుబ్రహ్మణ్య శాస్త్రి నివేదిక చదివారు. ఆస్థాన దిగాకన్ల వెంకటాచలం, శ్రీ ఏలూరిపాటి అనంతరామయ్య మాట్లాడారు. శ్రీ రాజా అండనానందం బహుమతి ప్రదానం చేశారు. శ్రీ నారాయణశాస్త్రి వందన సమర్పణ చేశారు. నాటిక, నాటిక ప్రదర్శనలు జరిగాయి.

సత్తుపల్లి

సత్తుపల్లిలో శ్రీ జండి శోభనాచలం జూనియర్ కళాశాల దినోత్సవం శ్రీయుత సత్యం అధ్యక్షతన యిటీవల జరిగింది. ముఖ్య అతిథిగా శ్రీ ఆదినారాయణ పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ నివేదిక సమర్పించారు. విద్యార్థులు నాటకం ప్రదర్శించారు.

సత్తుపల్లి తాలూకా లారీ డ్రైవర్సు యూనియన్‌కు శ్రీ సింతలపూడి సత్యనారాయణ అధ్యక్షుడుగా ఎన్నికయ్యారు.

నర్సారావుపేట

నర్సారావుపేట పట్టణ కార్యకర్తల సభ పౌరగ్రంథాలయంలో 17 న జరిగింది సభకు 300మంది కార్యకర్తలు హాజరయ్యారు. శ్రీ ఎం. వి. చౌదరి అధ్యక్షత వహించారు. స్వర్గీయ శ్రీ కాకాని వెంకటరత్నం విగ్రహాన్ని పట్టణంలో గడియారం స్తంభం వద్ద ప్రతిష్ఠించడానికి ఏకగ్రీవంగా తీర్మానించారు. నర్సరావుపేటలోని విశాలమైన పశువుల కేంద్రం పోకను పేద ప్రజానీకానికి ఇండ్ల స్థలాలకు పట్టాలు మంజూరు చెయ్యాలని ప్రభుత్వాన్ని కోరారు. పట్టణంలో వెంటనే చౌక డిపోలు తెరిపించాలని, ఆహారకొరతవున్న పేద ప్రజలకు బియ్యం అమ్మించాలని తీర్మానించారు. శ్రీయుతులు ఎం. వి. చౌదరి, షేక్ మహమూద్, వ్యాసా వెంకటేశ్వరరావు, టి. ఈశ్వర రెడ్డి, బి. చర్చిలబాబు, ఎం. వి. రంగారావు మాట్లాడారు. శ్రీ అన్నాప్రగడ సుబ్రహ్మణ్యం వందన సమర్పణ చేశారు.

ఖమ్మం

ఖమ్మం గ్రంథాలయ సేవకులలో ప్రముఖులు, శ్రీ యుగ్రంధవిశ్వనాథగుప్త ఆసుష్టి పూర్తి ఉత్సవం శ్రీ బోధనందపురి మహాంతస్వామి వారి ఆధ్వర్యంలో వైదికయుక్తంగా జరుపుకున్నారు. సభకు శ్రీ కొమరగిరి యోగానంద లక్ష్మీనరసింహారావు అధ్యక్షత వహించారు. శ్రీ గెల్లి కేశవరావు, శ్రీ పుల్లాభొట్ల వెంకటేశ్వర్లు, శ్రీ కోలిపాకమధుసూదనరావు, శ్రీ రావెళ్ళ వెంకట్రామారావు, శ్రీ ఉప్పురాఘగోపాలం ప్రభృతులు, శ్రీ విశ్వనాథ గుప్త కవి గుణ విశేషాలను శ్లాఘించారు. శ్రీ గుప్త ఉచితరీతిన సమాధానమిచ్చి, పండితులకు, కవులకు, పురోహితులకు శాలువలు బహూకరించి సత్కరించారు. శ్రీ బి. ఎస్. గుప్త కృతజ్ఞతలు తెలియ చేశారు.

పేరువంచ

ఖమ్మంజిల్లా కల్లూరు సమితి అధ్యక్షుడు శ్రీ వై. రంగారెడ్డి పేరువంచ జిల్లా పరిషత్తు ఉన్నతపాఠశాల వార్షికోత్సవసభకు అధ్యక్షత వహిస్తూ విద్యార్థులు మెరుగు పరచుటకు తగిన సలహాలను యివ్వవలసిందిగా విద్యావేత్తలను కోరారు. శ్రీ పి. రావు జగన్నాథం (ఎం ఎల్. సి.), శ్రీ ప్రభాకరం, శ్రీ వేణుమాధవ ప్రసంగించారు. విద్యార్థి సంఘాధ్యక్షుని శ్రీ ఎ. సుబ్బారావు, శ్రీ కె. మధుసూదనరావు నివేదికను సమర్పించారు.

విజయపురి

విజయపురి నాగార్జునసాగర సాంస్కృతిక సమితి ఆధ్వర్యాన హిల్‌కాలనీలోని రంగనాథ రంగశాలలో శ్రీ నటరాజ రామకృష్ణ దర్శకత్వాన శ్రీ సుదర్శన్ అనే కళాకారుడు 'పేరిణి తాండవం' ప్రదర్శించాడు. ప్రారంభంలో కుమారి విజయదుర్గ అలయ నృత్యం ప్రదర్శించారు. శ్రీ డి.వి. ఎస్.రాజా కళాకారులను సత్కరించారు. శ్రీ మాచిరాజు సుబ్బారావు స్వాగతం పలికారు.

విజయపురి విశ్వహిందూపరిషత్ సర్వసభ సమావేశం యిటీవల శ్రీ జి. దశరథరామ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు: శ్రీ జె. నారయ్య, ఉపాధ్యక్షుడు: శ్రీ బి. సుబ్బారావు, కార్యదర్శి: శ్రీ పూజారి మునికృష్ణయ్య, సహాయకార్యదర్శి: శ్రీ ఎం. వెంకట... రావు, కోశాధికారి: శ్రీ పి. వెంకటసుబ్బయ్య.

అవనిగడ్డ

శ్రీమతి కరిపినేని రంగనాయకమ్మ మెమోరియల్ బాలికోన్నత పాఠశాల ఆరవ వార్షికోత్సవం శ్రీ ఎం. వి. కృష్ణారావు అధ్యక్షతన జరిగింది. వార్షిక నివేదికలు శ్రీ సైనేని రామారావు, శ్రీమతి డి. ఎల్. జనవపూర్ణమ్మ చదివారు. శ్రీయుతులు కె. అదినారాయణశర్మ, కె.కె. పెరుమాళ్ళు, గద్దె వెంకట సత్యనారాయణ, డాక్టర్ ఎస్. కృష్ణమూర్తి మాట్లాడారు. డాక్టర్ కుమారి డి. విజయలక్ష్మి బహుమతి ప్రదానంచేశారు.

గిద్దలూరు

గిద్దలూరులో 18న జరిగిన అగ్నిప్రమాదంలో మూడు కొట్టాలు ప్రమాదవశాత్తూ కాలిపోయాయి. దాదాపు రు. 4వేల విలువగల ఆస్తికి నష్టం ఏర్పడినట్లు తెలుస్తున్నది. ప్రభుత్వ వైద్యశాల సమీపాన 8 కుటుంబాలు నివసించే ఆరుకొట్టాలు కాలిపోయాయి. దాదాపు రు. 6 వేలు విలువగల ఆస్తికి నష్టం సంభవించింది.

విశాఖపట్నం

శ్రీ పైడిపాటి సుబ్బారావు భాగవతార్‌కు మార్చి 19 న ఇక్కడ మాజీ మునిసిపల్ ఛైర్మన్ శ్రీ జి. వి. రమణ అధ్యక్షతను జరిగిన సమావేశంలో రు. 2116 లు సమర్పించి సత్కరించారు. శ్రీయుతులు బి. వి. ఎస్. పాత్రుడు, జి. అచ్యుతరామరాజు, శ్రీమతి బొడ్డు సీతాలక్ష్మం ప్రభృతులు ప్రసంగించారు. మానవ సేవాసంఘం అధ్వర్యాన 500 మంది పేదలకు అన్నదానం జరిగింది.

గుమ్మలగూడెం

మేడిపల్లి వాస్తవ్యుడైన చెరుకువల్లి వెంకట సర్వయ్య (14) అనే విద్యార్థి గుమ్మలగూడెంలో కోడూరునుండి ఖమ్మం వెడుతున్న ఒక లారీ క్రిందపడి దుర్మరణంచెందాడు. లారీతో సహా డ్రైవర్ పరారీ అయ్యాడు. పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

గుంటూరు

గుంటూరులో శ్రీ ప్రపోలింఉలగనాథయ్య అధ్యక్షతను ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల సమావేశం జరిగింది. ఆంధ్రప్రదేశ్ సంచార జాతుల కాంగ్రెస్ సమితిలను త్వరలో జరపాలని నిర్ణయించారు. మెండుజండ, భిక్షకుంటి, ... పిచ్చిగుంట, దొమ్మర సంఘాల నుండి 150 మంది కార్యకర్తలు హాజరైనారు. శ్రీ ప్రసాదం అంజనేయులు అధ్యక్షుడుగా అయిన సంఘం ఏర్పాటయింది.

అమృతసర్ ఉపఎన్నికలో జనసంఘం గెలుపు

చండీఘడ్, మార్చి 26 అమృతసర్ తూర్పు నియోజకవర్గంనుండి పంజాబ్ అసెంబ్లీకి జరిగిన ఉప ఎన్నికలో జనసంఘం అభ్యర్థి డాక్టర్ బలదేవ్ ప్రకాశ్ గెలుపొందినట్లు, నేడు ప్రకటించారు

ఇక్కడ 12 మంది అభ్యర్థులు పోటీ చేయగా శ్రీ ప్రకాశ్ తన సమీప ప్రత్యర్థి కాంగ్రెస్ అభ్యర్థి అయిన శ్రీ జగమోహన్ భాటియాను 10 వేల మెజారిటీతో ఓడించారు



'ఒక సంవత్సరం గ్యారంటీ' మీకు ఎవరైనా ఇవ్వగలరు.
కాని 3000 మంది విక్రేతలు ఆదరించేది- టైమ్‌స్టార్ గ్యారంటీ!



TIMESTAR
టైమ్‌స్టార్
భారతదేశపు వాచ్‌లు
ఇండో-ఫ్రెంచ్ టైమ్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, 12 ఉద్యోగ నగర్, ఎస్. వి. రోడ్, గోరేగావ్ (వెస్ట్), బొంబాయి-400 062
ODM/0952 Tel

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్లు:
సి జె. షేత్ ఏజన్సీస్, 2, బందర్ స్ట్రీట్, మద్రాసు-1.
డీలర్లు:
నాగరాజు బ్రదర్సు, మెయిన్‌రోడ్డు, విశాఖపట్నం; వాచ్ హౌస్, మెయిన్ రోడ్, విశాఖపట్నం; షేక్ మీరా అండ్ సన్స్, పార్క్‌రోడ్, విజయవాడ. కంజానీ రేడియో హౌస్, ఆదోని, హైదరాబాదు బెస్ట్ ఇండ్ వాచ్ కో, మెయిన్‌రోడ్, కాకినాడ, సాంబశివ వాచ్ కో, మెయిన్‌రోడ్ కాకినాడ, ఆషా వాచ్ కంపెనీ, అబిడ్‌రోడ్, హైదరాబాదు, దావూద్ వాచ్ కో, గుల్జార్‌హౌస్, హైదరాబాదు, నోబుల్ వాచ్ కో, అబిడ్‌రోడ్, హైదరాబాదు, హీరా అండ్ కంపెనీ అబిడ్‌రోడ్, హైదరాబాదు, రాయల్ వాచ్ కో, అబిడ్ రోడ్, హైదరాబాద్.

విశ్వాసపాత్రులైన రైల్వే పనివారికి సదుపాయాలు

మంత్రి శ్రీ మిశ్రా ప్రకటన; సమ్మె విషయం పునః పరిశీలించమని ట్రేడ్‌యూనియన్లకు విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 26 విశ్వాసపాత్రులైన రైల్వే పనివారికి ఇంక్రిమెంట్, పదవీ విరమణ వయసు దాటిన తరవాత కూడా సర్వీసు పొడిగింపు రూపంలో తగు ప్రోత్సాహం ఇవ్వగలరని విధి నిర్వహణలో మరణించిన వారి కుటుంబాలకు పూర్తి నష్టపరిహారం చెల్లించగలరని రైల్వే మంత్రి శ్రీ ఎల్ ఎన్ మిశ్రా రాజ్యసభలో తెలియ జేశారు

రైల్వే అప్రాప్రియేషన్ బిల్లు (1974)పై జరిగిన చర్చకు ఆయన సమాధానం ఇచ్చారు యువకులైన పనివారు విశ్వాసపాత్రులుగా ఉంటే, ఒకటి, రెండు ఇంక్రిమెంట్లు ఇస్తారని, పదవీ విరమణ వయస్సులో ఉంటే 6 మాసాలు లేదా సంవత్సరం సర్వీసు పొడిగిస్తారని ఆయన వివరించారు

ఏప్రిల్ 10 న సమ్మె జరిగితే ఆర్థిక పరిస్థితి మరీ క్షీణిస్తుందని ఈ విషయమై తీవ్రంగా యోచించవలసినదని అన్నిరాజకీయ పక్షాలవారికి, ట్రేడ్ యూనియన్‌లకు రైల్వేమంత్రి విజ్ఞప్తి చేశారు

''అందరినీ కలిసి చర్చించడానికి నేనెప్పుడూ సిద్ధంగా ఉన్నాను కనుక చర్చలకు రండి'' అని శ్రీ మిశ్రా ట్రేడ్ యూనియన్ నాయకులను ఆహ్వానించారు సామాన్య మానవుని భారం తగ్గించడానికి తాను చేసిన ప్రయత్నం విఫలమైనదని, అయితే సరియైన పంథాలో చర్య తీసుకున్నామని, వచ్చే బడ్జెట్ మరింత అభ్యుదయకరంగా ఉంటుందని రైల్వే మంత్రి తెలియ జేశారు రైల్వే బోర్డునుండి తనకెప్పుడూ సహకారం అందుతూనే ఉన్నదని, అయితే రైల్వే బోర్డు పని తీరును మెరుగు పరచడానికి సరియైన సూచనలువస్తే పరిశీలించడానికి అభ్యంతరం ఉండదని ఆయన అన్నారు

రైల్వేలో దొంగతనాలు తగ్గినవని, రైల్వే రక్షణ సిబ్బంది సంఖ్యను ప్రస్తుతపు 60 వేల నుంచి ఒక లక్షకు పెంచే విషయం ఆలోచిస్తున్నామని ఆయన చెప్పారు

అన్ని మండలాలలోనూ 54 మొదలు 71 శాతంవరకు రైళ్ళు ఆలస్యంగా నడుస్తున్నవని రైల్వే మంత్రి అంగీకరించారు.

వ్యాగన్ల కొరత సమస్యను అధిగమించడానికి రైల్వేశాఖ ప్రయత్నిస్తున్నదని శ్రీ మిశ్రా చెప్పారు. ఏడాదికి 27 వేల వ్యాగన్లను ఉత్పత్తి చేయగలమని, అయితే క్రిందటి సంవత్సరం 9 వేల వ్యాగన్లు మాత్రమే తయారు చేయగలిగామని, ఈ ఏడాది 14 వేల వ్యాగన్లు తయారు చేయగలమని ఆశిస్తున్నామని ఆయన అన్నారు.

తరవాత అప్రాప్రియేషన్ బిల్లును సభ ఆమోదించింది.

పైప్‌లైన్ల ద్వారా బొగ్గు రవాణా

(1 వ పేజీ తరువాయి)

మాత్రమే సరఫరా చేయబడిందని శ్రీ మాధవన్ అన్నారు

ఫ్యాక్టరీలు మూతపడకుండా చూడడానికి తగినంత బొగ్గునుగాని, ఇంధనం ఆయిల్‌ను గాని సరఫరా చేయవలసిందిగా కేంద్రానికి విజ్ఞప్తి చేశారు

బొగ్గు కొరత ఫలితంగా ఉక్కు ఫ్యాక్టరీలలో ఉత్పత్తి తగ్గుదల

న్యూఢిల్లీ, మార్చి 26 ఉక్కు ఫ్యాక్టరీలకు, ఇతర భారీ పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థాలు నిరాటంకంగా సరఫరా చేయడానికి గైకొనదగిన చర్యల విషయమై, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ త్వరలోనే వివిధ మంత్రులతో సమాలోచనలు జరపగలరని తెలుస్తున్నది

ప్రస్తుతం ఉక్కు ఫ్యాక్టరీలకు బొగ్గు కొరత ప్రధాన సమస్యగా వుంది బొగ్గు అధికంగా ఉత్పత్తి అయే బెంగాల్, బీహార్ ప్రాంతాలలో రైళ్ల రాకపోకలకు తరచుగా అంతరాయాలు కలుగుతున్న ఫలితంగా ఉక్కు ఫ్యాక్టరీలకు బొగ్గు తగినంతగా రవాణాకావటం అసాధ్యం అవుతున్నది ఇందువలన ఉక్కు ఉత్పత్తి ఆశించిన మేరకు జరగటం లేదు ఉత్పత్తి జరిగిన ఉక్కు కూడా ఫ్యాక్టరీల నుండి సక్రమంగా రవాణా కాకపోవటంతో ఫ్యాక్టరీల వద్ద నిల్వలు పేరుకు పోతున్నాయి

ఉక్కు ఫ్యాక్టరీల ఉన్నతాధికారుల, కార్మికుల ప్రతినిధుల సమావేశం ఇటీవల జరిగిన సందర్భంలో, ఉత్పత్తి లక్ష్యాలవిషయంలో అధికారులు, కార్మిక ప్రతినిధులు కూడా ఒకేవిధమైన అభిప్రాయాలు వెల్లడించడం గమనార్హమని పరిశీలకులు భావిస్తున్నారు ప్రస్తుత పరిస్థితులలో ఉక్కు ఉత్పత్తికి హెచ్చు స్థాయిలో లక్ష్యాలు నిర్దేశించటం పూర్తిగా అవాస్తవిక దృక్పథమే కాగలదని ఈ సమావేశంలో అధికారులు, కార్మికుల ప్రతినిధులు కూడా స్పష్టం చేశారు

గుజరాత్ అప్రాప్రియేషన్ బిల్లుకు రాజ్యసభ ఆమోదం

న్యూఢిల్లీ, మార్చి26 గుజరాత్ అప్రాప్రియేషన్ బిల్లును రాజ్యసభ నేడు ఆమోదించింది

బిల్లుపై చర్చకు ఆర్థిక మంత్రి శ్రీ చవాన్ సమాధానమిస్తూ, గుజరాత్‌లో విద్యుచ్ఛక్తి సరఫరాకు ఐదవ ప్రణాళికలో ప్రభుత్వం తగిన ప్రాముఖ్యం ఇవ్వగలదని తెలియజేశారు.

ఆర్. టి. సి. ఎంప్లాయీస్ నిరాహారదీక్ష

మేనేజ్‌మెంటు వైఖరికి నిరసనగా

విజయవాడ, మార్చి 26 సమస్యల పరిష్కారంలో మేనేజిమెంట్ అవలంబిస్తున్న జాప్య వైఖరికి నిరసనగాను, తమ అపరిష్కృత సమస్యలను పరిష్కరించుకొనేందుకుగాను ఆర్ టి సి ఎంప్లాయీస్ యూనియన్ సబ్ స్టాఫ్ కమిటీ నిర్ణయంమేరకు, సబ్‌స్టాఫ్ కార్మికులు నేటి ఉదయం గం 9—30 లకు తమ 72 గంటల రిలే నిరవధిక నిరాహారదీక్షను ప్రారంభించారు ఈ నిరాహార దీక్షా శిబిరాన్ని కృష్ణాజిల్లా ఎంప్లాయీస్ యూనియన్ మాజీ ఉపాధ్యక్షులు శ్రీ కె బి కృష్ణారావు ప్రారంభించారు

మొదటిసారి 72 గంటల నిరాహార దీక్షలో, సబ్‌స్టాఫ్ కమిటీ సహాయకార్యదర్శి కె వి మల్లికార్జునరావు, కమిటీ మెంబర్లు కె ఎన్ భాస్కరరావుతోపాటు శ్రీ కె రవికిరణ్, శ్రీ ఎస్ సాంబశివరాజు పాల్గొన్నారు

ఈ నిరాహారదీక్షా శిబిరాన్ని కేంద్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కె పి హెచ్ సుఖదేవ్, జిల్లా కోశాధికారి కా వి ఆదినారాయణ సందర్శించారు

మధ్యాహ్నం జరిగిన సబ్‌స్టాఫ్ కార్మికుల సమావేశంలో కమిటీ తరఫున కె బి ఎస్ ఎన్ వి ప్రసాదరావు ప్రసంగించారు

మిర్చి కొనుగోలు నిలిపివేతకు నిర్ణయం

గుంటూరు వ్యాపారస్థుల సంఘం అధ్యక్షుని ప్రకటన

గుంటూరు మార్చి 26 రైల్వే వ్యాగన్ల కొరత బ్యాంకుల ఋణాల మంజూరుపై ఆంక్షల కారణంగా నిన్నటినుంచి వారం రోజుల పాటు మిర్చి కొనుగోలు చేయరాదని గుంటూరు మిర్చి వ్యాపారస్థుల సంఘం నిర్ణయించింది

గుంటూరు నుంచి పశ్చిమ బెంగాల్, బీహార్ ఉత్తరప్రదేశ్ గుజరాత్, రాజస్థాన్‌లకు మిర్చి ఎగుమతి చేయడానికై రోజుకు సుమారు 25 నుంచి 30 వాగన్ల వరకు అవసరమని, అయితే రైల్వే అధికారులు రోజుకు ఐదు నుంచి పది వాగన్లవరకు మాత్రమే అందచేయగలుగుతారని ఈ సంఘం అధ్యక్షుడు శ్రీ వీరనారాయణ ప్రకటించారు

బ్యాంకులు ఇదివరకటి వలె, మిర్చి కొనుగోలుకు ఋణాలు మంజూరు చేయపోవడం వల్ల పరిస్థితి మరింత అధ్వాన్నంగా తయారైందని కూడా ఆయన చెప్పారు

ప్రస్తుతం పేరుకు పోయి ఉన్న రు. 40 కోట్లు విలువచేసే 80 వేల బేళ్ళ మిర్చిని ఎగుమతి చేయడానికి సుమారు వెయ్యి వాగన్లు అవసరమవుతాయి. ప్రతి రోజు గుంటూరు మార్కెట్‌కు కృష్ణాజిల్లా నుంచి, భద్రాచలం నుంచి ఇంకాఅనేక ప్రాంతాల నుంచి సుమారు ఆరువేల క్వింటాళ్ల మిర్చి అమ్మకానికి వస్తుంది

భారత కమ్యూనిస్టుపార్టీలో 3,30,000 మంది సభ్యులు

న్యూఢిల్లీ, మార్చి 26 భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యుల సంఖ్య 3,30,000కు చేరుకున్నదని, ఇంతకు ముందెప్పుడూ పార్టీలో అంతమంది సభ్యులు లేరని పార్టీ కేంద్ర కార్యవర్గ సభ్యుడు శ్రీ మోహిత్‌సేన్ నిన్న విలేఖరులకు తెలియజేశారు.

అన్ని రాష్ట్రాలనుండి సభ్యత్వాలకు సంబంధించిన వివరాలు వచ్చిన తరువాత ఈ సంఖ్య 3,40,000 లకు పెరుగవచ్చునని ఆయన అన్నారు బీహార్‌లో 88,000, ఆంధ్రప్రదేశ్‌లో 58,000, కేరళలో 48,000 మంది సభ్యులు ఉన్నారని శ్రీ సేన్ చెప్పారు

ముతక ధాన్యాలపై ఆంక్షలు రద్దువల్ల ధరలు పెరుగుదల

ఆర్థికమంత్రి ఒప్పుకోలు: బడ్జెట్‌కు అసెంబ్లీ ఆమోదం

ఆంధ్రపత్రిక ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 26 ప్రస్తుత 1974—75 సంవత్సరంలో నాలుగు నెలలకు సమర్పించినవోట్—ఆన్—ఎక్కౌంట్ బడ్జెట్‌ను రాష్ట్ర అసెంబ్లీ నేడు మూజువాణి వోటుతో ఆమోదించింది

అంతకు పూర్వం, ప్రతిపక్షాల సభ్యులు ప్రతిపాదించిన కోత తీర్మానాలను అసెంబ్లీ త్రోసిపుచ్చింది

బడ్జెట్‌పై నాలుగు రోజులపాటు జరిగిన చర్చకు ఆర్థికమంత్రి శ్రీ సూకల రామచంద్రారెడ్డి సమాధానమిస్తూ, ధరల పెరుగుదలను అరికట్టడానికి, ధరలను అదుపుచేయడానికి ప్రభుత్వం గైకొన్న చర్యలను గురించి వివరించారు ధరలను అదుపుచేయడానికి గైకొన్న చర్యలలో ఒకటి — ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యాన్ని హెచ్చించడమని ఆయన తెలియజేశారు ముతకధాన్యాల రవాణాపై గల కంట్రోళ్లను తొలగించడం ధరలు పెరగడానికి దోహదం చేసినట్లు శ్రీ రామచంద్రారెడ్డి ఒప్పుకొన్నారు.

కేంద్ర వైఖరిపై విమర్శ

రాష్ట్రాలపై విపరీత ప్రభావం ప్రసరించగల కొన్ని నిర్ణయాలను, రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించకుండా కేంద్ర ప్రభుత్వం గైకొనడం వల్ల రాష్ట్ర ప్రభుత్వాలకు మిక్కిలి 'అసౌకర్యం' కలుగుతున్నదని, ఇది శోచనీయమైన విషయమని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తరచుగా తన సిబ్బందికి కరవుభత్యం, ఇంటి అద్దె, సిటీ అలవెన్సులను హెచ్చిస్తూ నిర్ణయాలు గైకొనడంవల్ల, ఆ నిర్ణయాల ప్రభావం రాష్ట్ర ప్రభుత్వాలపైన, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులపైన పడుతున్నదని ఈ సందర్భంగా శ్రీ రామచంద్రారెడ్డి ఉదాహరించారు.

''ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు ఇప్పటికే ఈ వ్యవహారాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తెచ్చారు. కేవలం ఆంధ్రప్రదేశ్ మాత్రమే కాదు. దాదాపు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కేంద్ర వైఖరిపట్ల ఇదేవిధంగా అభిప్రాయ పడుతున్నవి'' అని ఆయన వివరించారు.

కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రతించకుండా, ఏక పక్షంగా నిర్ణయాలు గైకొనడం విరమించగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

రాష్ట్రానికి కేంద్రం సహాయం

షట్సూత్ర పథకం క్రింద రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి కేంద్రం నుంచి రాగలదని ఆశిస్తున్న ఆర్థిక సహాయం విషయమై, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తమ ఆంధ్రప్రదేశ్ పర్యటన కాలంలో ఒక ప్రకటన చేయగలరన్న ఆశాభావాన్ని ఆర్థిక మంత్రి వ్యక్తం చేశారు.

కాంగ్రెసు సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు బడ్జెట్‌పై చేసిన విమర్శలకు ఆర్థికమంత్రి సముచిత రీతిన సమాధానమిచ్చారు

''గత కొద్ది సంవత్సరాలుగా ప్రకృతి వైపరీత్యాలకు తోడు, ఆందోళనలు సంభవించడం వల్ల నాలుగవ ప్రణాళికా కాలంలో ఆర్థిక వనరుల సమీకరణ ప్రభుత్వానికి అసాధ్యమయింది ఫలితంగా ఆర్థిక మాంద్యం ఏర్పడింది రాష్ట్రంలో ధరల పెరుగుదలకు ఇది కూడా ఒక కారణం'' అని ఆయనఅన్నారు

''ఉద్యోగాలలో ఖాళీలు భర్తీ విషయమై నిషేధాన్ని తొలగించడం జరిగింది ఇందుకు సంబంధించి ఉత్తర్వులు కూడా జారీచేయడం జరిగింది అని ఆయన ప్రకటించారు.

ఉద్యోగాలను సమకూర్చడంలో ప్రాంతీయ అసమానతలవిషయమై ఆయన ప్రస్తావించి, రీజినల్ డెవలప్‌మెంట్ బోర్డులు త్వరలోనే పనిచేయడం ప్రారంభించ గలవని, ప్రాంతీయ అసమానతలను తొలగించడానికి పథకాలను రూపొందించ గలవని తెలియజేశారు.

పెద్ద ఎత్తున పారిశ్రామికీకరణ వల్లనే ఎక్కువమందికి ఉద్యోగాలను సమకూర్చడం సాధ్యమని ఆర్థికమంత్రి ఉద్ఘాటించారు.

రాష్ట్రానికి ఎరువుల కోటాను హెచ్చించవలసిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు ఆయన వెల్లడించారు.

మద్రాసు, మార్చి 25: కోయంబత్తూరు జిల్లాలో 40 లక్షల రూపాయల ఖర్చులో గంధపు చెక్కలనుండి నూనెతయారు చేసే ఫ్యాక్టరీని నెలకొల్పాలన్న ప్రతిపాదనను తమిళనాడు ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

జీవిత బీమా సంస్థ పాలసీదారుల లాభము కొరకు ప్రకటించబడింది.
జీవిత భీమా సంస్థ నుండి అద్వితీయమైన "మీ పాలసీ రక్షణ" సదుపాయము
1 ఏప్రిల్ - 31 మే
ఇంకా మిగిలిన ప్రకటనల కొరకు నిరీక్షించండి
ఈలోపుగా, మీ ఏజంటుతో ఒకసారి ఎందుకు మాట్లాడకూడదు?
సగములో ఆపివేసిన పాలసీ మీ కుటుంబానికి ఆధారము కాజాలదు
లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

ఒకే వ్యక్తిచే కాదు, అనేకులచే ప్రశంసించ బడుచున్నది
మిటెక్స్® పి.వి.సి.వైర్స్ మరియు కేబుల్స్
ఎందుకనగా
మిటెక్స్ వైరులు తయారు చేయుటలో ఉన్నత నాణ్యత గల కాపర్ అల్యూమినియం యొక్క కరెక్ట్ గేజ్, పర్‌ఫెక్ట్ ఇన్సులేషన్, కీప్రాసెక్ పి వి సి గాని ఉపయోగింప బడలేదు. ఒక తీగెలో అనేక తీగెలు చుట్టబడి (ట్విస్టింగ్) చేసి బంచింగ్‌లలో లభించుచున్నవి ఆతరువాత వైర్ మరియు కేబుల్‌ను తగిన శక్తిగలిగి పంపుటకు వీలుండును. మేము వీటిని తయారు చేయుటలో అత్యంత శ్రద్ధ చూపితిమి. అందువలన ప్రజలు మిటెక్స్ నే ఉపయోగించు చున్నారు. కారణం మీరు పెట్టిన ఖర్చుకు తగిన ఫలితం ఇస్తుంది.
మిటెక్స్ కేబుల్ ఇండస్ట్రీస్ గ్రామ్: మిటెక్స్
రఖియాల్ స్టేషన్.డి. అహమ్మదాబాద్ ఫోన్: 60 రఖియాల్ (R.S.)

తెల్లని బట్టలు నీరకాయి పట్టుతున్నయ్యా?



నీరకాయ రంగును అలా ఒలిచేసే పొడరు కొత్త రిన్సో
పబ్బు వారంతా ఉతకటం వల్ల ఏ తెల్లటిబట్టలు నీరకాయరంగు క్రావటం గమనించారా? ...
రిన్సో: డిటర్జంట్—ఉతుకు—విధానంలో రిన్సో ప్రతిభావంతమైన ప్రగతి సాధనం. అలరాలా మిరుమిట్లు గొలిపేలా తెల్లగా చేస్తుంది అది. అతి చవకమైన ధరకు అమూల్యమైన నాణ్యత.
మిరు మిట్లు గొలిపే తెల్లని ఉతుకు కోసం రిన్సో
హిందుస్థాన్ లివర్ వారి విశిష్ట ఉత్పత్తి

దోమలు జీవితాన్ని దుర్భరం చేస్తాయి

మీకు కావాలి ఓడోమాస్



లక్షలాది ప్రజలు నమ్మకంతో వాడేది ● పసిపాపలకు కూడా నిరపాయకరమైనది
బల్సారా — సౌఖ్యమైన జీవనానికి ఆధునాతన సాధనాలు
BALSARA
CHAITRA BL 45 TEL

గిరిజన డెవలప్‌మెంటు ఏజన్సీ, శ్రీకాకుళం

టెండరు నోటీసు

ఛైర్మన్, గిరిజన డెవలప్‌మెంటు ఏజన్సీ, శ్రీకాకుళం వారి తరపున ఈ దిగువ పేర్కొనబడిన పనికిగాను సీలువేసిన టెండరు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, ఇన్‌వెస్టిగేషను కమ్ ఎక్జిక్యూషన్ డివిజను, గిరిజన డెవలప్‌మెంటు ఏజన్సీ శ్రీకాకుళంవారిచే శ్రీకాకుళంలో వారి కార్యాలయములో 25—4—1974 తేది సాయంత్రం గం 4—00 వరకు తీసుకొనబడును. అదేరోజున సాయంత్రము గం 4—30 ని లకు హాజరుతోవున్న టెండరన్ల సమక్షములో తెరువబడును.

వరుస నెం.	పనిపేరు	ఎర్నెస్టు మనీ డిపాజిటు (డిమాండ్ డ్రాఫ్టు ద్వారా) రూ.	కాంట్రాక్టు ఫారము	కాంట్రాక్టు కాలపరిమితి	ఒక టెండరు ఫారము ఖరీదు	టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తు తేదీలు	టెండరు ఫారముల యిచ్చు ఆఖరుతేది
1.	శ్రీకాకుళంజిల్లా సీతంపేట పంచాయితి సమితిలో గొంది గ్రామము వద్ద సమ్మిడిగెడ్డకు కొత్తగా చెరువు నిర్మించుట.	12400	అంప్‌సమ్ (ఎల్.ఎస్)	15 నెలలు	31 00	17 4 74 నుండి 22 4.74	17.4.74

షరతులు :

(1) టెండరు షెడ్యూలుకు దరఖాస్తులు ఎగ్జిక్యూటివ్ యింజనీరు, ఇన్‌వెస్టిగేషన్ కమ్ ఎక్జిక్యూషన్ డివిజను, గిరిజన డెవలప్‌మెంట్ ఏజన్సీ శ్రీకాకుళంవారిచే తేది 17 4 74 వరకు తీసుకొనబడును.

(2) టెండరు పత్రముల మూల్యమును, డిమాండ్ డ్రాఫ్టు ద్వారా ఎగ్జిక్యూటివ్ యింజనీరు, ఇన్‌వెస్టిగేషను కమ్ ఎగ్జిక్యూషన్ డివిజన్, గిరిజన డెవలపమెంట్ ఏజన్సీ శ్రీకాకుళం వారిపేరున స్టేటు బ్యాంకు ఆఫ్ యిండియా, శ్రీకాకుళం వద్ద టెండరు పత్రములకొరకు పంపుకొను దరఖాస్తునకు జతపరచవలెను.

(3) టెండరు షెడ్యూలు కొనిగోరు టెండరర్లకు తే 17—4—1974 నుండి 22—4—1974 వరకు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు ఇన్‌వెస్టిగేషను కమ్ ఎగ్జిక్యూషన్ డివిజన్, గిరిజన డెవలపమెంటు ఏజన్సీ శ్రీకాకుళం వారి కార్యాలయములో టెండర్ షెడ్యూలు సరఫరా చేయబడును.

(4) ఎర్నెస్టు మనీ డిపాజిట్టు డిమాండ్ డ్రాఫ్టు ద్వారా, ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు, ఇన్‌వెస్టిగేషన్ కమ్ ఎక్జిక్యూషన్ డివిజను, గిరిజన్ డెవలప్‌మెంటు ఏజన్సీ, శ్రీకాకుళం వారికి స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా శ్రీకాకుళంవద్ద ముట్టునట్లు చెల్లించవలెను.

(5) ఛైర్మన్ ప్రాజెక్టు ఆఫీసరు, గిరిజన్ డెవలప్‌మెంట్ ఏజన్సీ శ్రీకాకుళంవారు ఎట్టి విధమయిన టెండరుగాని, లేక మొత్తము టెండర్లుగాని, ఏవిధమయిన కారణములు తెలుపకనే తిరస్కరించుహక్కును కలిగియున్నారు.

సి. సత్యనారాయణరావు, ఐ.ఏ.ఎస్.
ప్రాజెక్టు ఆఫీసర్,
గిరిజన డెవలప్‌మెంటు ఏజన్సీ, శ్రీకాకుళం.

లోకసత్త చదవండి

అనన్య సామాన్యమైన ప్రచారంకల

మరాఠి దిన పత్రిక

సంగ్రహ ప్రకటనలు

అమ్మకము

తూర్పు గోదావరి జిల్లా, పెద్దాపురంలో మిషను హైస్కూలు వెనుక కాంపౌండులో నున్న 30'—30' వైశాల్యము గల గట్టి పెంకుటిల్లు, దానికి సంబంధించిన 1000 చ గ దొడ్డి కొనదలచిన వారు ఈ క్రింది చిరునామాకు వ్రాయవచ్చును

వి ఆనందరావు, నగరంపాలెం, గుంటూరు

కావలెను

తక్కువ ఖర్చు, అధిక ఫలసాయానికి ప్రకాష్ బ్రాండ్ ఎన్‌పికె ఆర్గనిక్ మిశ్రమ ఎరువు ప్రశస్తమైనది అన్నిచోట్ల సేల్స్ ఏజంట్లు కావలెను వివరాలకు

ప్రకాష్ కాటేజి ఇండస్ట్రీస్,
5, శ్రీరామమందిరంరోడ్డు, బెంగుళూరు—7

ఆదాయపు పన్ను శాఖ

టాక్సు రికవరీ ఆఫీసు, విజయవాడ

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా యావన్మందికి తెలియ జేయునది ఏమనగా, గంగాపూరు రాజవాత శ్రీమతి రాణి రుక్మిణీదేవి గారినుంచి, ఆదాయపుపన్ను మరియు సంపదపన్ను బకాయిల క్రింద షుమారు రు 5,67,000 — ల వరకు వసూలు కావలసి యున్నది సదరు బాకీ ఇంతవరకు ఆమె చెల్లించలేదు పైగా తనస్థిర చరాస్తులు ఖరీదులకు దఖలు చేయు ప్రయత్నములో ఉన్నట్లుగా మా దృష్టికి తేబడినది పై చెప్పబడిన బకాయి వసూలు నిమిత్తం, ఆమెకు చెందిన ఈ దిగువ స్థిరాస్తి జప్తు చేయబడినది

1. వాల్తేరు గార్ప్ గ్రౌండ్ వద్ద నున్న ఖాళీస్థలము
2. లక్ష్మీ మహల్, వాల్తేరు, పరిసరములలో ఉన్న ఖాళీస్థలము
3. పాత గంగాపూర్ హవుస్ మరియు
4. సెంట్రల్ హవుస్ సమీపములో ఉన్న భూమి

ఆదాయపుపన్నువట్టము, 1961 యొక్క సెకెండ్ షెడ్యూలు 16 వ రూలు ననుసరించి, ఈ పై చెప్పబడిన శ్రీమతి రాణి రుక్మిణి దేవితో గాని, లేక ఆమె జనరల్ పవర్ ఆటార్నీ హోల్డరుతోగాని, ఆదాయపు పన్ను బకాయి ఉన్నంతవరకు, ఆమె ఆస్తి పాస్తులకు సంబంధించిన వ్యవహారములు ఎవరైనా జరిపిన వాటిల అది చెల్లనేరదనియు, ఆదాయపుపన్నుశాఖ వారి క్లయిములకు ఏ మాత్రము భంగము కల్గించ లేదనియు, ఇందుమూలముగా అందరికీ తెలియ జేయడమైనది

(సం) ఎ. సుబ్బారావు,
విశాఖపట్నం క్యాంపు టాక్సు రికవరీ ఆఫీసరు,
ది 19 3 1974 విజయవాడ

75 టన్నుల కెపాసిటీ గల డి. స్మిత్/సాల్వెంటు ప్లాంటుకుగాను మంచి అనుభవము కలిగిన ఆపరేటర్లు కావలయును కనీసము 5 సంవత్సరముల అనుభవము కలిగి వుండవలయును యస్ యస్ యల్ సి. పాసై యుండవలయును ఒరిజినల్ సర్టిఫికెట్టు —మరియు డిప్లమాతో స్వయముగ వచ్చి సంప్రదింపవలయును

మేనేజరు ఆలించంద్ టోపన్‌దాసు,
ఆయిల్ మిల్సు — ఆదోని పోస్టు.

ప్రకటన

విజయవాడ మల్లికార్జున పేట కాపు ఒబ్బుడు యోగి సన్యాశిగారి కుమార్తు వెంకట లాజ తన తాలూకు విజయవాడ మల్లికార్జునపేటలోనున్న ప్రస్తుతం డి నెం 10—4—2రు గల బిల్డింగును తన జయంతులు కుటుంబ లాభక్షేమముల కొరకు సివిల్ రుణముల తీర్మానము నిమిత్తమున్నా పిహా క్లరు లతు అయిన కూనిశెట్టి వెంకట్రావుగార్కి విక్రయించుటకు ఖరారుచేసి లోని అగ్రిమెంటు తీసుకొని మాక్లయింటు పేర టైటిలు వెంక్రటాజా పెనైనా ఒక విక్రయము యొక్క గ్రహణము నుంచి యిచ్చియున్నారు సదరు వెంకటాజుగాని నరి కుమార్తుగాని బాయింటుగా గాని విడివిడిగా గాని రుణపడిరుండే యెడల అట్టి రుణదాతలు ది 8 4 74 వ తేదీలోపల వ్రాతపూర్వకముగా తెలియ జేయవలెసినది లేని యెడల ఒకచో రుణాలుండే ట్లు దరిని తెలే యెడల అట్టివి మాక్లయింటును బైండ్ చేయుజాల నని యిందు మూలముగా తెలియ చేయడమైనది.

టి కె విశ్వనాథం,
26 3 74 అడ్వకేటు
పూజారివారి సందు, విజయవాడ—1

ప్రత్తి, వేరుశెనగ, వంట నూనెల సేకరణకు కార్పొరేషన్ ఏర్పాటు

ప్రభుత్వం యోచిస్తున్నట్లు లోకసభలో శ్రీ ఫక్రుదీన్ అలీ అహమ్మద్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 26 ప్రత్తి, వేరుశెనగ, వంటనూనెలు, ఇతర ఎదార్థాల సేకరణకు, వాటిని ప్రాసెసింగ్ చేయడానికి ఒక కార్పొరేషన్‌ని నెలకొల్పే విషయాన్ని ప్రభుత్వము పరిశీలింపనున్నదని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్‌అలీ అహ్మద్ లోకసభలో నేడు తెలియజేశారు

డాల్డా నుత్పత్తి చేస్తున్న హిందూస్తాన్ లివర్స్‌లిమిటెడ్‌ని జాతీయం చేయాలన్న సి పి ఐ. సభ్యుల కోరికను మంత్రి త్రోసిపుచ్చారు

డాల్డా కొరతపై శ్రీ సి కె చంద్రప్పన్ (సి పి ఐ) ప్రారంభించిన చర్చలో శ్రీ అహ్మద్ మాట్లాడుతూ, వేరుశెనగనూనె కొరత ఉన్నప్పుడు వనస్పతి తయారు చేసే సంస్థలు ఇతర లాభదాయకమైన వస్తువులను ఉత్పత్తి చేయడం ప్రారంభించాయని పేర్కొంటూ, ఈ విషయంపై వచ్చిన ఆరోపణను ఆయన ధ్రువీకరించారు

వేరు శనగ నూనె కొరత కారణంగా వనస్పతి, డాల్డాల కొరత ఏర్పడిందని, నూనె ఇప్పుడు లభిస్తున్నందున కొరత ఏర్పడుతుంది ఉత్పత్తి తిరిగి పెరుగుతున్నదని శ్రీ అహ్మద్ వివరించారు

వనస్పతిని దొంగిలించిగా నిల్వచేసేవారిపై ప్రభుత్వం ఎట్టి చర్యలను తీసుకోవడంలేదన్న వార్తను ఆయన ఖండించారు వివిధ రాష్ట్రాలలో అరెస్టయిన వారి సంఖ్యలు కూడాలయన చెప్పారు

ఇండోర్‌కు చెందిన ఒక ఉత్పత్తిదారును విడుదల చేయడంలో కేంద్ర ప్రభుత్వం సహాయపడినదన్న వార్తను కూడా శ్రీ అహమ్మద్ ఖండించారు ఈ ఆరోపణను పరిశీలించగలనని ఆయన అన్నారు

బొంబాయిలో పనిచేస్తున్న ఆంధ్ర అగ్నిమాపక దళాకారికి అవార్డు

బొంబాయి, మార్చి 26 · బొంబాయి అగ్నిమాపక దళానికి చెందిన స్టేషన్ ఆఫీసర్ శ్రీ వేటెండ్ల వెంకటేశ్వరరావుకు 22న ఇక్కడ జరిగిన ఒక ఉత్సవంలో మునిసిపల్ కమిషనర్ శ్రీ ఎస్ డబ్ల్యు. దేశాయ్ ఒక రజతపతకాన్ని బహూకరించారు రు 250 నగదు బహుమతిని, ప్రతినెల రు 5 ల రికరింగ్ అవార్డును కూడా ఆయనకు అందజేశారు

గత సంవత్సరం ఆగస్టు నెలలో తీరానికి 400 అడుగుల దూరంలో సముద్రంలోని ఒక బండపై చిక్కుపడిన ఒక స్త్రీని శ్రీ వెంకటేశ్వరరావు ధైర్యసాహసాలు ప్రదర్శించి రక్షించారు

శ్రీ వెంకటేశ్వరరావు ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు తాలూకా పున్నులపాడు గ్రామానికి చెందినవారు గత 1962 నుంచి ఆయన బొంబాయిఅగ్నిమాపక దళంలో పనిచేస్తున్నారు.

దక్షిణ రైల్వే

1974 ఏప్రిల్ 1 నుంచి ప్రయాణపు ఛార్జీలు వగైరాల సవరణ

1974 ఏప్రిల్ 1 మొదలు అన్ని తరగతులకు ప్రయాణపుఛార్జీలు సవరణ చేయబడును సవరింపబడిన చార్జీలు స్టేషన్లకు తెలియబరచ బడుచున్నవి 1974 ఏప్రిల్ 1 నుంచిగాని, ఆ తరువాతగాని ఆరంభించబడు ప్రయాణములకు అడ్వాన్సు రిజర్వేషను ఇప్పటికే ఆరంభమైనది గనుక తాత్కాలికముగ ఇప్పటి రేట్ల ప్రకారము చార్జీలు వసూలుచేసి ఇప్పుడు వసూలుచేసిన చార్జీలు, 1974 ఏప్రిల్ 1 నుంచి వసూలు చేయవలసిన చార్జీలకు గలతేడా మొత్తము వసూలుచేయ బడదగి యుండుటను గురించి హెచ్చరిక చీటీతో టిక్కెట్లు జారీచేయ బడుచున్నవి ఈ చార్జీల తేడా మొత్తమును ప్రయాణికులు ప్రయాణము ప్రారంభించునప్పుడుగాని, అంతకు ముందుగాని బుక్కింగ్ ఆఫీసుకుగాని టిక్కెట్లు వసూలుచేయు సిబ్బందికిగాని చెల్లించవలెను ట్రావెల్ ఏజంట్ల వద్ద కొన్న టిక్కెట్ల విషయమున ఈ చార్జీలతేడా మొత్తము ప్రయాణము ప్రారంభించుటకు ముందుగ ట్రావెల్ ఏజంట్లకుగాని, రైల్వే సిబ్బందికిగాని చెల్లించి రసీదులు పొందవలెను అయినను, కొత్త టిక్కెట్లు అచ్చువేయబడువరకు ఇప్పుడున్న టిక్కెట్లు చార్జీలలో గలతేడాలు వాటిపైన సిరాతో నమోదుచేయబడినవై అమలులో ఉండి చెల్లుబడి కాగలవు

2 1—4—74 మొదలు రైలుబండ్లలో రెండవ తరగతి వసతి ఎత్తివేయబడి ఇప్పటి మూడవ తరగతి రెండవ తరగతిగ పేర్కొనబడును

3 పార్సెళ్ళు 1974 ఏప్రిల్ 1 మొదలు పార్సెళ్ళమీద విధించబడు సప్లిమెంటరీ ఛార్జి 5% నుంచి 15% కి పెంచబడును. కూరగాయలు, పండ్లు, పాలు వగైరా కొద్ది సరుకులకు మాత్రము ఇట్టి హెచ్చింపు మినహాయించబడును

4 సరుకులరవాణా సరుకుల రవాణాకు చార్జీల నిర్మాణము,(freight structure) ఇప్పుడున్న సరుకుల వర్గీకరణను కదల్చకుండ 1—4—74 నుంచి సవరించబడును ప్రజలకు బొగ్గు రేట్లుకూడ, ఇవియును ప్రామాణిక సరుకుల రవాణాచార్జీల నిర్మాణము క్రిందికి తీసుకురాబడినవి గనుక, సవరణ చేయబడును. ధాన్యములు, పప్పుదినుసులు, ఈ సంబంధమైనవి మటుకు ఇప్పుడున్నట్లు ఎట్టిమార్పును లేకుండ చార్జిచేయబడును. వివరములు సమీపమున గల రైల్వేస్టేషనునుంచి పొందవచ్చును

చీఫ్ కమ్మర్షియల్ సూపరింటెండెంట్

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

టెండరు నోటీసు

Specification No. SE|TLCH|1|74

భీమడోలు, పెరియు పెవాచెర్ల 132 కెవి సబ్ స్టేషనులవద్ద కంట్రోల్ హవుసెస్ విద్యుదీకరణకు సూపరింటెండింగ్ ఇంజనీర్ టి ఎల్ సి. సర్కిల్, మింట్ కాంపౌండ్ హైదరాబాద్—500004 వారిచే రిజిస్టర్డ్ లైసెన్సుడు కాంట్రాక్టరులనుంచి సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి టెండర్లు 26—4—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా చేరవలెను [illegible] టెండర్లు అదేరోజున సాయంత్రం 4—00 గంటలకు టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో తెరువబడును

టెండరుస్పెసిఫికేషనుల రు 8—77 (ఎనిమిది రూపాయల డెబ్బై ఏడు పైసలు మాత్రం) ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీబోర్డు కరెంటు లక్కౌంటు నెం 4(రిసీట్స్) ఆఫ్ టి ఎల్ సి సర్కిల్, హైదరాబాద్ పేరిట డిమాండుడ్రాఫ్టు తీసుకుని పంపిన్నయెడలగాని, పోస్టు ద్వారాగాని సూపరింటెండింగ్ ఇంజనీర్ టి ఎల్ సి సర్కిల్, మింట్‌కాంపౌండ్ హైదరాబాద్—500004 వారి ఆఫీసునుంచిగాని లేదా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ టి ఎల్ సి /సి పి ఎస్ ఇ బోర్డు ప్రెమిసెస్, రాజమండ్రి—3 వారి ఆఫీసు నుంచిగాని పొందవచ్చును టెండరు ఖరీదుకు డిమాండుడ్రాఫ్టు స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్ వద్ద గాని లేదా హైదరాబాద్‌లోని ఏ ఇతర షెడ్యూల్డు లేదా జాతీయం చేయబడిన బ్యాంకులోగాని సొమ్ము చెల్లించబడే విధంగా తీసివుంచి పంపవలెను టెండరు స్పెసిఫికేషన్లు సెట్లు 26—3—74 నుంచి 25—4—74 వరకు పనిచేయు రోజుల అన్నిరోజులు ఉదయం 11—00 గంటలనుంచి మధ్యాహ్నం 3—00 గంటలలోపుగా పొందవచ్చును సెట్లుకు సొమ్ము అంగీకరించబడు 25—4—74 మధ్యాహ్నం 3—00 గంటలకు స్వీకరించబడే అభ్యర్థనలు అంగీకరించబడవు టెండరుసెట్లు కోరు ఎవరిస్థితిలోను వాపసు యివ్వబడదు

టెండరుసెట్లు ఎక్సిసేట్ ఆఫ్ పోస్టింగ్ క్రింద వాయిదాలు పోస్టులోనే పంపబడును

పోస్టులో ఆలస్యాలు, లేక టెండరుదారులు స్పెసిఫికేషన్లు పొందడంలో ఏవిధమైన ఆలస్యం జరిగినప్పటికీ ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు బాధ్యత వహించదు.

[illegible] 4—74 తేదీ మధ్యాహ్నం 3—00 గంటలకు పిమ్మట అందిన టెండర్లు కేసరుపై వివరాలు [illegible] టెండర్లు తిరస్కరించబడును

సూపరింటెండింగ్ ఇంజనీర్ టి ఎల్ సి/హైదరాబాద్‌కు ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను ఏ కారణాలు తెలుపకనే తిరస్కరించే అధికారంవున్నది

తంతి SETLICON — **సూపరింటెండింగ్ ఇంజనీర్**
పోను 32017 36509 — టి ఎల్ సి సర్కిల్, హైదరాబాద్.

హిందూస్థాన్ కేబుల్స్ లిమిటెడ్

(భారతప్రభుత్వ సంస్థ)

హైదరాబాద్-500051 ఏ పి.

TENDER NOTICE NO. HD|ST-1007|74.

20—3—1974

టెండరు అంగీకరించబడిన తేదీనుండి ఒకసంవత్సరంపాటు మౌలాలాలీ ఇండస్ట్రియల్ ఎస్టేట్, పోస్టు హిందుస్తాన్ కేబుల్స్, హైదరాబాద్—500051 వద్దనున్న మా ఫ్యాక్టరీ స్థలానికి దేశంలోని వేర్వేరుప్రాంతాలకు వేర్వేరు చోట్లనుంచి మా ఫ్యాక్టరీస్టేట్ వస్తు సామగ్రి రవాణాకు రోడ్ రవాణాదారులనుండి సీలువేయబడిన టెండర్లు కోరబడుతున్నవి

టెండరు డాక్యుమెంట్లు రు 10 — (పది రూపాయలు మాత్రం) హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్ పేర హైదరాబాద్ జి పి ఒ వద్ద సొమ్ము చెల్లించబడేవిధంగా క్రాస్ చేసిన పోస్టల్ ఆర్డరుపంపి ఫైనాన్స్ అండ్ అక్కౌంట్స్ మేనేజర్ హిందూస్తాన్ కేబుల్స్ లిమిటెడ్, మౌలాలీ ఇండస్ట్రియల్ ఎస్టేట్ పి ఒ హిందుస్తాన్ కేబుల్స్, హైదరాబాద్—500051 ఏ పి వారి ఆఫీసునుంచి 29—4—74 వరకు అన్ని పనిచేయు రోజులలోను ఉదయం 8—00 గంటలనుండి సాయంత్రం 4—30 గంటలలోపుగా పొందవచ్చును.

టెండర్లు సీనియర్ పర్చేజి ఆఫీసర్, హిందుస్తాన్ కేబుల్స్ లిమిటెడ్, హైదరాబాద్—500051 వారిచే 30—4—74 తేదీమధ్యాహ్నం 2—00 గంటలవరకు స్వీకరించబడి ఆరోజునే ఆదేరోజున మధ్యాహ్నం 2—30 గంటలకు హాజరుకాగోరిన టెండరుదారుల సమక్షంలో తెరువబడును.

ఏ టెండరునైనా అంగీకరించుటకు లేదా ఏ కారణము తెలుపకనే ఏ టెండరునైనా తిరస్కరించుటకు కంపెనీకి అధికారంవున్నది

సీనియర్ పర్చేజి ఆఫీసర్

ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

TENDER NOTICE NO SE|Opn|Wgl|1|74-75

దిగువ సంతకందారుచే సీలువేయబడిన టెండర్లు 10—4—1974 తేది మధ్యాహ్నం 3—00 గంటలవరకు స్వీకరించబడి, ఆ మరుసటిరోజున అంటే 11—4—1974 తేది ఉదయం 11—00 గంటలకు హాజరైన టెండరుదారుల లేదా వారి అధికారం పొందిన ప్రతినిధుల సమక్షంలో తెరువబడును

వరుస నెం	స్పెసిఫికేషన్ నెం	వివరాలు	ఇ ఎం డి
1.	హెచ్‌సి 1/74—75	టెక్నికల్ ఫారాలు రిజిస్టర్లు ముద్రణ, సప్లయి	కంట్రాక్టు విలువలో $2\frac{1}{2}$%
2.	హెచ్‌సి 2/74—75	రెవెన్యూ ఫారాలు రిజిస్టర్ల ముద్రణ, సప్లయి	కంట్రాక్టు విలువలో $2\frac{1}{2}$%
3	హెచ్‌సి 3/74—75	అక్కౌంట్స్ ఫారాలు, రిజిస్టర్ల ముద్రణ సప్లయి	కంట్రాక్టు విలువలో $2\frac{1}{2}$%
4	హెచ్‌సి 4/74—75	కాసుల్ ఫారాలు ముద్రణ, సప్లయి	కంట్రాక్టు విలువలో $2\frac{1}{2}$%

కొటేషన్లు తెలుపుటకు కావలసిన సవివరమైన స్పెసిఫికేషన్ల కాపీలు, ప్రతి టెండరు స్పెసిఫికేషన్ కాపీ ఖరీదు రు 5—20 లెక్కింగావి పోస్టలార్డరుద్వారా గాని, చీఫ్ అక్కౌంటెంట్, ఎక్సుపెండిచర్, ఆపరేషన్ సర్కిల్, వరంగల్ పేర చెల్లించి దిగువ సంతకందారు ఆఫీసు నుంచి పొందవచ్చును తిరస్కృతులలో చెల్లింపు అంగీకరించబడదు స్పెసిఫికేషన్ ఖరీదు క్రింద చెల్లించిన సొమ్ము ఏ పరిస్థితులలోను వాపసు యివ్వబడదు పోస్టులో జరిగే ఎట్టి ఆలస్యాలకైనా బోర్డు బాధ్యతవహించదు టెండరు స్పెసిఫికేషన్లు 30—3—1974 నుండి 10—4—1974 వరకు ఆఫీసు పనిచేయు వేళలలో మాత్రమే పొందవచ్చును. స్పెసిఫికేషన్ కొన్నవారికే రేటువిలువ వలెను.

(సం.) బి. టి. రేవతి,
సూపరింటెండింగ్ ఇంజనీర్
ఆపరేషన్ : వరంగల్.

తంతి. ఆపరేషన్
ఫోన్లు 7441 అండ్ 7251.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజాపనులు రహదారులు మరియు భవనములశాఖ

సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయం
నెల్లూరు సర్కిలు, నెల్లూరు
టెలిఫోను నంబరు 1035

సవరణ నోటీసు

నంబరు 11422/డి1/72
తేది 17—3—74

చిట్ టెండరు నోటీసు నంబరు 12/73—74 తేదీ 11—12—73 మరియు సవరణ నోటీసు నంబర్లు 11422/డి1/72 తేది 7—1—74 అండ్11422/డి1/72 తేది 7—2—74 కు గాను సవరణ

పైన ఉదహరించిన టెండరు నోటీసులో కనపరచిన క్రింది పనులకు టెండర్లు తీసుకొనబడు గడువుతేది 29—3—74 నుండి 30—4—74 తేదికి పొడిగించడమైనది

1. నెల్లూరులో కోర్టుభవనము నిర్మించుట
2. మదనపల్లిలో సబ్ కోర్టు భవనము నిర్మించుట

టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తుల తేది 17—4—74 సాయంత్రం 5 గంటల వరకు సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయములో తీసుకొనబడును సదరు టెండరు షెడ్యూలు తేది 22—4—74 నుండి 24—4—74 వరకు ఆఫీసు పని చేయు కాలపరిమితులలో సూపరింటెండింగు ఇంజనీరువారి కార్యాలయమునుండి పొందవచ్చును

షరా ఇతర నిబంధనలలో ఏలాంటి మార్పులు లేవు

సయ్యద్ బాద్‌షా మొహియుద్దీన్,
సూపరింటెండింగు ఇంజనీరు,
ప్రజాపనులు, రహదారులు మరియు
భవనములశాఖ, నెల్లూరు సర్కిలు
నెల్లూరు

స్క్రీన్ చదవండి

సుప్రసిద్ధమైన

ఫిలిం వార పత్రిక

చెవిటివారికి శుభవార్త!

మీ వినికిడి సాధనం అప్పటికప్పుడు బాగుచేసి యివ్వబడుతుంది ఉచితంగా ప్రదర్శించబడు మా 5 ట్రాన్సిస్టర్ వినికిడి సాధనాలలో వినికిడి స్పష్టంగావుంటుంది ప్రతివినికిడి గంటకు బ్యాటరీ ఖర్చు 2 పైసలు వినికిడి సాధనాల వాడకందారు అందరికీ ఎవరికీ కనిపించకుండా చెవిలో అమర్చుకొనే ఫిట్టింగ్స్, విడిభాగాలు లభించగలవు

మా సర్వీస్ ఇంజనీర్‌ను క్రిందిచోట స్వయంగా కలుసుకోండి.

శ్రీకాకుళం. శ్రీనివాసలాడ్జి, ట్రంకు రోడ్డు, 1974 మార్చి 28, 29 తేదీలు.
విశాఖపట్నం లాడ్జి బృందావన, డాబాగార్డెన్స్, 1974 మార్చి 30,31, ఏప్రిల్ 1తేదీలు
చివరిరోజున సంప్రదింపు ఉదయం 12—00 గంటల వరకు మాత్రమే.

మాడరన్ రేడియో కంపెనీ (స్థాపితం: 1946)
మద్రాసు-600010

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

రహదార్ల భవనముల శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు, నేషనల్ హైవేస్ సర్కిలు కార్యాలయము, విశాఖపట్నం.

చిట్ టెండరు నోటీసు నెం. 15/డి4/73

14—3—74

ఈ క్రింద తెలుపబడిన పనికి 1,2 మరియు 3 తరగతులలో సమాహారైన కంట్రాక్టర్లవద్దనుండి మరియు పేరుపొందిన ఫరమ్‌లనుండి సీలువేసిన టెండర్లు లంప్‌సమ్ కాంట్రాక్టు పద్ధతిపై రహదార్ల ఒక మంజూరు నేషనల్ హైవేస్ సర్కిలు సూపరింటెండింగు ఇంజనీరు వారి ఆఫీసునందు తే 30—4—74 మధ్యాహ్నము 3—00 గం. ల వరకు తీసుకొనబడి అదేరోజున మధ్యాహ్నము 3—30 గం లకు టెండర్లు తెరువబడును.

వరుస నెంబరు	పనిపేరు	ప్రథమదరావత్తు సొమ్ము చలానా $1\frac{1}{2}$%	ధరావత్తు బ్యాంకుగ్యారంటీ సొమ్ము 1%	ఎవరి కాతాకు జమకట్టవలసినది	టెండరు షెడ్యూలు ఖరీదు అమ్మకపు పన్నుతోసహా	పనిపూర్తి చేయు కాలము
1	విశాఖపట్టణము భువనేశ్వరము రహదారి (ఎన్ హెచ్ 5)కి 195 00 నుండి 199 00 మరియు కి. 201 నుండి 205 నకు ప్రత్యేక మరమత్తులు చేయుటకు	రూ 3300	రూ. 2200	ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) నేషనల్ హైవేస్ డివిజను టెక్కలి	రూ 51 60	6 నెలలు

టెండరు ఫారములకొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు ఆర్ అండ్ బి నేషనల్ హైవేసు సర్కిలు విశాఖపట్టణము వారికి టెండరు షెడ్యూళ్లు ఖరీదును "పి. డబ్ల్యు 3 ఎ ఆర్" అను పద్దుకు పైన తెలుపబడిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు కాతాకు చెల్లించిన చలానాతో జతపరచి రిజిస్టర్డు బుక్‌పోస్టులో ది 20—4—74 తేది లోపున పంపవలెను

టెండరు షెడ్యూళ్లు ది 23—4—74 నుండి ది 26—4—74 వరకు పై కార్యాలయములో పొందవచ్చును పోస్టు ద్వారా పంపబడవు

ఏ కారణము తెలుపకయే ఏ ఒక్క టెండరుగాని అన్ని టెండర్లుగాని నిరాకరించుటకు అధికారము ఈ క్రింది సంతకముదారునకు కలిగియుండును

టెండరు షెడ్యూళ్ల ఖరీదు ఎట్టిపరిస్థితులలోను వాపసు యివ్వబడదు.

(సం) పి. ఎతిరాజులు.
సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి
నేషనల్ హైవేసు సర్కిలు, విశాఖపట్టణము.



ది రాయలసీమ ఏజన్సీస్, ఖమ్మం డ, అనంతపూర్ వెంకటేశ్వర ఏజన్సీస్, కావేరి సెంటర్, ఎమ్మిగనూరు శ్రీనివాస హార్డ్‌వేర్ మార్ట్, స్టేషన్‌రోడ్, చిత్తూరు భవాని ఏజన్సీస్, మెయిన్‌బజార్, మార్కాపూర్, ఏలూరు జిల్లా శ్రీ వాలం రాజారావు, రాజమండ్రి. షేర్ అండ్ రావ్, కాన్వెంట్‌వీధి, విజయవాడ సుందరరాజులు అండ్ కో, గాంధీనగర్, నెల్లూరు జనతా ఇంజనీరింగ్ కో, నెల్లూరు గోవర్ధన్ (బెంగళూర్), పెన్నారోడ్, ఏలూరు ది యునైటెడ్ ఏజన్సీస్, మెయిన్‌బజార్, మదనపల్లి రవి అగ్రికల్చరల్ (స్టోర్స్), స్టేషన్‌రోడ్, కడప శ్రీ రామా మోటార్స్ అండ్ జనరల్ స్టోర్సు గాంధీబజార్, అనంతపూర్ బొబ్బిలి ఎలెక్ట్రికల్స్ అండ్ కో, మెయిన్‌రోడ్, కదిరి. వెంకటస్వామి కార్పొరేషన్, కల్యాణ్‌దుర్గ్, అనంతపూర్ జిల్లా డి ఏ సత్యనారాయణ అండ్ బ్రదర్స్, హిందూపూర్ నవభారత్ ఏజన్సీస్, హిందూపూర్. మహేశ్ ఇంజనీరింగ్, ఆదోని. మల్లికార్జున ఏజన్సీస్, ఎమ్మిగనూరు శ్రీ కుసుమహరనాథ్ ఇంజనీరింగ్ కో, ఆర్ పి రోడ్, సికింద్రాబాద్.

olympic ఒలింపిక్ స్టీల్ ఫర్నిచర్
గృహములు, ఆఫీసులు మరియు పరిశ్రమలకు



ఆల్‌స్టీల్ సేల్స్ ఆఫీసు బాంబే మ్యూచువల్ టెర్రెస్, 534, సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ రోడ్, బొంబాయి 400 007, టెలి 382721/382724. ప్రధాన కార్యాలయము, 'సీత' 90 మెరైన్ డ్రైవ్, బొంబాయి 400 002 టెలి 297881. షోరూమ్: 'గీత', రామాభాయ్ రోడ్, గామ్‌దేవి, బొంబాయి 400 007 టెలి: 381237 వర్క్స్: కాశీ మీరా రోడ్, భయాందర్, బొంబాయి, జిల్లా థానా. టెలి: 662016/662951

అధికారంపొందిన డీలర్లు:

★ విజయవాడ—2 సూర్యవంశీ సేల్స్ అండ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్, ఏలూరు రోడ్ ఫోన్ 72571, ★ విశాఖపట్నం—2 మన్‌మోహన్ సేల్స్ అండ్ సర్వీస్ ప్రైవేట్ లిమిటెడ్ జగదాంబా బిల్డింగ్స్, సూర్యాబాగ్, ఫోన్ 4663, ★ కాకినాడ లక్ష్మి ఏజన్సీస్, రాజా రామమోహన్ రాయ్ రోడ్, ఫోన్ 594, ★ కర్నూలు ఆల్‌స్టీల్ కార్పొరేషన్, 25, శ్రీనివాస క్లాత్ మార్కెట్, ఫోన్. 750, ★ నెల్లూరు స్టాండర్డ్ ఏజన్సీస్, పి—ఎ పి బిల్డింగ్స్, ట్రంక్ రోడ్, ఫోన్ 449, ★ బొబ్బిలి: లోకార్జున ఏజన్సీస్, బొబ్బిలి, శ్రీకాకుళం జిల్లా, ఫోన్ 80,

ప్రాతినిధ్యం లేని ఏరియాలలో డీలర్‌షిప్ దరఖాస్తులు కోరబడుతున్నవి.

సెంట్రల్ పి. డబ్ల్యు. డి - టెండరు

ఈ క్రింది పనులకు పి డబ్ల్యు డి కి చెందిన అర్హతగల అప్రూవుడు కంట్రాక్టర్లనుంచి ఎం ఇ ఎస్ మరియు రైల్వేలకు చెందిన తగు జాబితాలోని వారినుంచి భారత రాష్ట్రపతి తరఫున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, హైదరాబాద్, సెంట్రల్ డివిజన్ నెం 11, సెంట్రల్ పి. డబ్ల్యు. డి వారిచే సీలు వేయబడిన ఐటం రేటు టెండర్లు 2—4—1974 తేదీ మధ్యాహ్నం 3 గంటల వరకు కోరబడుతున్నవి

క్ర. నెం.	పని వివరము	అంచనా వేయబడిన ఖరీదు	ఎర్నెస్టు మనీ
1.	పి ఆర్ పి ఎఫ్. గ్రూపు సెంటరు హైదరాబాద్‌కు బిల్డింగ్సు నిర్మాణం, బారక్స్, నాన్ రెసిడెన్షల్ వసతి — రోడ్లనిర్మాణం (నల్లతారు పూతతో)	రు 57,529—	రు. 1,438
2.	పి ఆర్ పి ఎఫ్ కు హైదరాబాద్ ఎన్ హెచ్. వర్గ నివాసగృహాలు (రెసిడెన్షల్ క్వార్టర్సు) నిర్మాణం, రోడ్ల నిర్మాణం (నల్లతారుపూతతో)	రు. 32,080—	రు 802

టెండర్లు అదే రోజున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును. ఎర్నెస్టుమనీ స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియాలో చెల్లించి తీసుకున్న చలానుగాని, రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా గ్యారంటీగల షెడ్యూల్డు బ్యాంకినుంచి డిపాజిట్ ఎట్ కాల్ రిసీట్ గాని తీసుకుని టెండర్లతో పాటు పంపవలెను. షరతులు, టెండరు ఫారాలు, ఈ ఆఫీసునుంచి సాయంత్రం 5—00 గంటలవరకు అన్ని వర్కింగ్ రోజులలోను ఒక్కొక్క ఫారానికి రు 5— (అయిదు రూపాయలు మాత్రం)(వాపసు యివ్వబడదు) చెల్లించి 30—3—74 వరకు పొందవచ్చును.

పైన చెప్పిన విధంగా ఎర్నెస్టుమనీ డిపాజిట్ చెయ్యని కంట్రాక్టర్ల టెండర్లు తిరస్కరించబడ గలవు

తీరిక వేళలలో వేలు సంపాదించండి

ఈ క్రింది తరం తమస్కాళ్ళు అంటే టెరికాట్, టెరిలిన్ గుడ్డలకు, కాశ్మీర్ సిల్కు చీరలకు, కాశ్మీర్ శాలువలు వగైరాలకు ఆకర్షణీయమైన కమిషన్‌పై ఏజంట్లను నియమించ గోరుతున్నది తీరిక వేళలలో పని చెయ్యవచ్చు అనుభవం అనవసరం. ఉచిత లిటరేచరు, ఉచితశాంపిలు కోరిన వారికి పంపబడును ఈ ప్రకటన తేదీనుండి 15 రోజులలోగా విద్యార్థులు, అనుభవం (ఏదైనావుంటే) పూర్తి వివరాలతో దరఖాస్తు చెయ్యండి

ORIENTAL AGENCIES,
686 Joshi Road, Karol Bagh
New Delhi-110005

బంగారు నగలు
అమూల్యములైన రత్నాలు
చక్కని వెండి సామగ్రి
ఇవి సదా ఆనందకరం
మావద్ద కొనండి మరి చూడి
[illegible] జ్యూయలర్స్
1893 నుంచి
112 నేతాజీ రోడ్డు మద్రాసు-1
ఫోన్ 31408

INDIANOIL

ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లి.,

స వ ర ణ

ఖమ్మంజిల్లా, ఖమ్మం వద్ద 'ఏ' సైట్ (ప్రపోజల్‌కు రిటైల్ అవుట్‌లెట్ డీలరు కొరకు ఈ పత్రికలో 12 3 1974 తేదీన వెలువడిన మా డీలర్‌షిప్ ప్రకటనలో 2వసెరా (అర్హత)లో 1 మరియు 3 క్లాజుల స్థానమున దిగువ ఇవ్వబడినవి చేర్చుకోగోరెదము

2. అర్హత—దరఖాస్తుదారులలో దిగువతెల్పిన వారి నుంచి సెలెక్షను జరుపబడును.
1) ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్లు/డిప్లమా హోల్డర్లు/సాధారణ గ్రాడ్యుయేట్లు
3) వరంగల్, నల్గొండ, పశ్చిమ గోదావరి, తూర్పుగోదావరి మరియు కృష్ణా జిల్లాలు

స్వకీయముగ పూర్తి చేయబడిన దరఖాస్తులు 26—4—1974 తేదీనాటికి చేరవలెను

ఇతర వివరములలో మార్పులేదు.

జిల్లా పాలకవ్యవస్థలో తెలుగు టైప్‌రైటర్లు, టైపిస్టుల కొరత

ఉగాది ఉత్సవ సందర్భంలో ప్రసంగిస్తూ కృష్ణాకలెక్టరు శ్రీ వేణుగోపాల్ ప్రకటన

మచిలీపట్నం, మార్చి 26. కృష్ణా జిల్లాకు చెందిన 96 మంది స్వాతంత్ర్య యోధులకు నిన్న ఉదయం కలక్టరేటులో జరిగిన ప్రత్యేక సభలో జిల్లా కలెక్టరు శ్రీ కె ఆర్ వేణుగోపాల్ తామ్రపత్రాలు పంపిణీ చేశారు.

ఆ తరువాత సాయంత్రం కలెక్టరు తాలూకా స్థాయిలో తెలుగు అధికార భాషగా ప్రవేశపెట్టబడిన సందర్భాన్ని పురస్కరించుకొని చిలకలపూడిలో కలెక్టరేటులోని ఆరుబయలు థియేటరునందు ఉగాది ఉత్సవానికి ప్రారంభోత్సవం జరిపారు

ప్రభుత్వం ఈ సందర్భంలో అవసరమైన శిక్షణ, సామగ్రి (తెలుగు టైపురైటర్లు) సమకూర్చగలదని ఆయన ఆశిస్తూ, జిల్లాలోని ఎనిమిది తాలూకాలలోను ఐదు తాలూకాలలో మాత్రమే తెలుగు టైపురైటర్లు వున్నవనీ, 94 మంది శిక్షణ పొందిన టైపిస్టులున్నారనీ, మరో 70 మందికి శిక్షణ నీయవలసి వున్నదని కలెక్టరు అన్నారు. ఉత్తర ప్రత్యుత్తరాలలో సామాన్య ప్రజలకు సులభంగా అవగాహన మయ్యే విధంగా భాష వుండాలని అన్నారు

జిల్లాపరిషత్తు అధ్యక్షుడు శ్రీ పిన్నమనేని కోటేశ్వరరావు, అధ్యక్షత వహించారు. ఈ సందర్భంలో అధికారులు, అధికారేతరుల సహకారానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఇతర రాష్ట్రాలలోవలె ధరల పెరుగుదల మూలంగాను, పరిపాలనా లోపాల వలనను మన రాష్ట్రంలో కూడా ఆందోళనలు రాకుండా చూడవలసిందిగా ఆయన పరిపాలకులను హెచ్చరించారు.

ఆంధ్ర జాతీయ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ బి కె టుంబురావు ప్రసంగిస్తూ, తెలుగుకు పరిపాలనలో అర్హమైన స్థాన మివ్వవలసిన ఆవశ్యకతను గూర్చి పేర్కొన్నారు.

ఉగాది, తెలుగుభాష ప్రాముఖ్యతలపై శ్రీ కాకాని నరసింహారావు పద్యాలు చదివారు

ఆ తరువాత కుమారి వి నాగమణి, నిర్మల కాన్వెంటు విద్యార్థుల భరతనాట్య ప్రదర్శనం జరిగింది.

కాకినాడలో

కాకినాడ, మార్చి 25. ఉగాది ఉత్సవం నిన్న ఇక్కడ సూర్యకళా మందిరంలో, ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిక్ సర్వీస్ కమిషన్ మాజీ అధ్యక్షుడు శ్రీ సి వివేకానందమూర్తి అధ్యక్షతను జరిగింది

జిల్లాకలెక్టరు శ్రీ సి ఎస్ రంగాచారి తూర్పు గోదావరి జిల్లాకు చెందిన 35 మంది స్వాతంత్ర్య యోధులకు తామ్రపత్రాలు అందజేశారు. వీటితో జిల్లాలో స్వాతంత్ర్య యోధుల సంఖ్య 148 అయింది

శ్రీ రంగాచారి, తాలూకా స్థాయిలో తెలుగు అధికారభాషగా ప్రవేశ పెట్టబడుతున్నట్లు ప్రకటించారు

శ్రీ వివేకానందమూర్తి ప్రసంగిస్తూ, తెలుగు అధికారభాషగా ప్రవేశ పెట్టే విషయమై ఇదివరలో ఇలాంటి ప్రయోగం విఫలమైనదనీ, ఇప్పుడు ప్రజలే దానిని కోరుతున్నందున విజయవంతం కాగలదనీ అన్నారు

అంతకుముందు కలెక్టరు పర్సనల్ అసిస్టెంటు శ్రీ సి వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు.

తెలుగు, సంస్కృత పండితులు శ్రీయుతులు భావ్యం అప్పలాచార్యులు, బులుసు వెంకటేశ్వర్లు, జి ప్రభాకరశాస్త్రి, బులుసు చిన వెంకటేశ్వర్లు తెలుగు భాష ప్రాముఖ్యాన్ని గూర్చి ప్రసంగించారు

ఆర్ డి ఒ శ్రీ జి ఎస్. రాజేంద్రరావు వందన సమర్పణ చేశారు.

ఆఫీసర్సు క్లబ్‌లో ఉగాది ఉత్సవం జరపబడింది. నల్గొండ జిల్లా కలెక్టరుగా ప్రమోషన్‌పై వెడుతున్న జిల్లా రెవిన్యూ ఆఫీసరు శ్రీ పి పి. విరియమ్మకు వీడ్కోలు ఇవ్వబడింది క్లబ్ కార్యదర్శి శ్రీ పి వెంకటేశ్వరరావు స్వాగతం చెప్పారు క్లబ్ అధ్యక్షుడు కలెక్టరు శ్రీ సి. ఎస్ రంగాచారి అధ్యక్షత వహించారు. డాక్టర్ పి. ఎస్. మూర్తి, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి సి రాజన్‌లు ప్రసంగించారు. తరువాత వినోద కార్యక్రమం జరిగింది.

రేడియో

శక 1895 చైత్ర 7
గురువారం మార్చి 28

హైదరాబాద్-ఎ 405 4 మీ

ఉదయం 6—00 వందేమాతరం, 6 04 మంగళధ్వని, కార్యక్రమ వివరణ, 6—10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7 04 కార్యక్రమ వివరణ, 7—15 సంస్కృత పరిచయం, 7—30 లలితసంగీతం, 7 40 ప్రాం వా, 8—20 విజయవాడ వశె, మధ్యాహ్నం 12—05 సంగీత సుధ, ఈమని శంకరశాస్త్రి వీణ, 1—10 చిత్రసీమ, 1—30 కె చంద్రశేఖర్, సాయంత్రము 5—30 కె చంద్రశేఖరర్, 6 05 ప్రాం వా, 6—25 స్థానిక ప్రకటనలు, 6—30 బాలవిహార్, 7—45 చిత్రసీమ, 8—45 జానపదగేయాలు, 9—15 తాళ వాద్య కచేరి, 9—30 అఖిలభారతనాటకం 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ 457.1 మీ

ఉదయం 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 7—15 సంస్కృత పరిచయం 7—40 ప్రాం వా., 8—20 కొమ్మూరి షేక్ సిలార్ సాహెబ్ నాదస్వరం, మధ్యాహ్నం 11—45 చిత్రతరంగిణి, 12—05 గంగూభాయ్ హంగల్ సిద్ధేశ్వరిదేవి, 12 40 కార్మికుల కార్యక్రమము, 1—20 చిత్రతరంగిణి, 1—30 కొమ్మూరి షేక్‌సిలార్ సాహెబ్ నాదస్వరం, 2—10 చిత్రతరంగిణి సాయంత్రం 5—30 హైదరాబాద్ వశె, 6—05 ప్రాం వా, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 7—45 యువవాణి, 8—00 ఉభయకుశలోపరి, 9—30 అఖిలభారత నాటకం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం. 5—55 వందేమాతరం, మంగళగానం, 6—30 కార్యక్రమ వివరణ, 6 35 సంగీతామృతం, 7—25 వెర్బ్లిక్షే, 7—45 చలం, 9—04 చిత్రగానం మధ్యాహ్నం 12—00 ప్రత్యేక కార్యక్రమాలు, 12—04 కల్పకం విశ్వనాథన్, 12—50 సంగీత మంజరి, 12—04 చిత్రగానం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 కల్పకం విశ్వనాథన్, 3—04 కె పి సుబ్రహ్మణ్యం సాయంత్రం 5—04 వి ఆర్. శ్రీనివాసన్, 6—05 చిత్రగానము, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, మైథిలి శేషాద్రి, 9—30 అఖిల భారత నాటిక, 10—00 చిత్రగానం, 10—30 ఇన్నిక్షే వామగిరిపేట్ కృష్ణన్ నాదస్వరం, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు - బి 2 1 3 మీ

ఉదయం 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 తె వా., 7—15 మద్రాస్ ఎ వశె, 7—45 భక్తి గేయాలు. మధ్యాహ్నము 12—30 తె. వా., 1—00 కార్యక్రమ వివరణ, సాయంత్రం 6—30 మహిళా మండలి, 7—05 తె. వా , 7.15 ఇతయ భారతం, 8—25 అంజలి, 11 00 ప్రసార సమాప్తి.

పార్లమెంటువద్ద కాలేజీ అధ్యాపకుల ప్రదర్శన

న్యూఢిల్లీ, మార్చి 25 తమ కోర్కెలను వెంటనే నెరవేర్చాలని కోరుతూ దేశం నలుమూలల నుండి వచ్చిన సుమారు 2 వేల మందికి కళాశాలల, యూనివర్సిటీల అధ్యాపకులు పార్లమెంటు భవనంవద్ద నేడు ప్రదర్శన జరిపారు

అఖిల భారత కళాశాల, విశ్వవిద్యాలయాల అధ్యాపకుల సంఘాల సమాఖ్య పిలుపు ననుసరించి ప్రదర్శన జరిగిన అనంతరం, జరిగిన సభలో ప్రముఖ ప్రతిపక్ష నాయకులు శ్రీ అటల్‌బిహారీ వాజపేయ్, శ్రీ ఎ కె గోపాలన్, శ్రీ పీలూమోడి, ప్రభృతులు ప్రసంగించారు.

యు జి సి సిఫార్సుల మేరకు వేతనాలు సవరించాలని, ఉద్యోగ భద్రత చేకూర్చాలని వీరు కోరుతున్నారు

ఈ అధ్యాపకులు తమ కోర్కెల పత్రాన్ని ఆర్థిక మంత్రికి అందజేశారు

ఇది భారతదేశంలోని పెద్దదైన మరియు అత్యుత్తమమైన ఉపకరణములతో కూడిన ఫ్యాక్టరీలో తయారు చేయబడింది. అందుకే అది మీరు నూటికి నూరుపాళ్ళు నమ్మదగిన నాణ్యత గలది. ఇది నీటి పంపులు, చెరకు క్రషర్లు, కాంక్రీట్ మిక్సర్లు, జెనరేటింగ్ సెట్లు మొదలైన వాటికి ఎంతో అనువైనది. ఇది కొనడం వల్ల మీకనేక లాభాలు... ఇది మీ అభివృద్ధికి మహోత్కృష్టమైన మార్గం కావచ్చు.

విశేష లక్షణాలు:
- అత్యంత దృఢమైనది, మన్నిక గలది.
- ఫ్యూయల్ ఖర్చు తక్కువ.
- సంరక్షణకు, రిపేర్లకయ్యేఖర్చు తక్కువ.
- ఒక సంవత్సరం గ్యారంటీ
- కొనేముందు మరియు అమ్మకము, తరువాత సర్వీస్.



రీజినల్ ఆఫీసులు: కిర్లోస్కార్ బ్రదర్స్ లిమిటెడ్, పట్టుల్లాస్ రోడ్, మద్రాస్—600002.
కిర్లోస్కార్ బ్రదర్స్ లిమిటెడ్, 23, శ్రీ నరసింహరాజరోడ్, బెంగుళూరు—560002.
ప్రాతినిధ్యం లేని జిల్లాలకు జిల్లా వారీ డీలర్లు కావలయును. సంప్రదించండి.
మెస్సర్స్ కిర్లోస్కార్ బ్రదర్స్ లిమిటెడ్, 338, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్—500003.

ప్రీమియర్ మీద నడవండి



మీ వాహనం దీర్ఘకాలం పనిచేసేందుకు
ఎట్టి ఇబ్బంది లేకుండా బండి
స్టార్టు కావటానికి ఎప్పటికప్పుడు
మీకు అమిత విశ్వాసాన్ని
కలుగచేయడానికి
మీకు కావలసింది ప్రీమియర్ బ్యాటరీ

ప్రీమియర్ బ్యాటరీస్ ప్రైవేట్ లిమిటెడ్
ఎమ్ ఎస్ ఆర్. ఇండస్ట్రియల్ ఎస్టేట్ బెంగుళూరు-560054

డిస్ట్రిబ్యూటర్:
మెస్సర్స్ ట్రిపుల్ అలయన్స్ సేల్స్ అండ్ సర్వీస్,
నాంపల్లి, స్టేషన్‌రోడ్, హైదరాబాద్-1.

లూకాస్-టీవియస్ రెగ్యులేటర్‌తో మీ బ్యాటరీ దీర్ఘకాలం శక్తివంతంగా మన్నాలని కోరిక

మీ బ్యాటరీ, జనరేటర్, వాస్తవానికి మీ బండి పూర్తి విద్యుద్విధానం లూకాస్-టీవియస్ రెగ్యులేటర్‌తో దీర్ఘకాలం బాగా పనిచేస్తుంది. మీ బండి బానెట్ క్రింద ఇది సదా అప్రమత్తమైన రక్ష.

లూకాస్-టీవియస్ రెగ్యులేటరు విద్యుద్విధాన అవశ్యకతలను తీర్చుటకు అనుకూలతమమైన డైనమో ఔట్‌పుట్‌ను కలిగి వుంటుంది. క్రొత్త బ్యాటరీ కొనడానికి ఖర్చులను చాలా ఖర్చులతో కూడిన డైనమో రిపేర్లను అరికట్టును.

ఇంకా లూకాస్-టీవియస్ రెగ్యులేటర్‌లో ఉండే చాలా విడి భాగాలలో ఏదైన ఒకటి ఫిరాయించవలసి వస్తే అసలైన లూకాస్-టీవియస్ విడి భాగాన్నే అమర్చుకొనేటట్టు జాగ్రత్త పడండి.

ఎందుకంటే మీరు కొనే లూకాస్-టీవియస్ వారి [illegible] మీరు కొనే విడి భాగాలు ప్రతి రకమైన బండి అవసరాలకు ఖచ్చితంగానప్పుతాయి. అంతేగాక ప్రతి విడిభాగపు తయారీలోను గల లోపాలకు 6 మాసాల గ్యారంటీని ఇస్తారు.

లూకాస్-టీవియస్ రెగ్యులేటర్‌ను అమర్చి—మీ బ్యాటరీని దీర్ఘకాలం మన్ననీయండి.

మీకు ఉచితము!
లాభకరంగా బండిని నిర్వహించే విధానాన్ని వివరించే చిన్న పుస్తకమును నేడే వ్రాయండి వీరికి:
లూకాస్ ఇండియన్ సర్వీస్ లిమిటెడ్
9 పటుల్లా రోడ్డు
మద్రాసు 600002.

లూకాస్-టీవియస్ లిమిటెడ్ పాడి, మద్రాసు 600058
అమ్మకము మరియు సర్వీసు:
లూకాస్ ఇండియన్ సర్వీస్ లిమిటెడ్
మద్రాసు-బొంబాయి-కలకత్తా-న్యూఢిల్లీ-బెంగళూరు.
టివి సుందరం అయ్యంగారు అండ్ సన్స్ ప్రైవేట్ లిమిటెడ్,
మదురై మరియు వారి ఇతర బ్రాంచీలు.
సుందరం మోటార్స్ వారి ఇతర బ్రాంచీలు.
మద్రాసు ఆటో సర్వీసు, వారి ఇతర బ్రాంచీలు.
వీరి అనుమతి పొందిన డీలర్లు.

LUCAS-TVS
లూకాస్-టీవియస్
ఆటో ఎలక్ట్రికల్ ప్రొడక్టులు. అభివృద్ధి పరచబడిన పనితనం
మీ బండికి, అధికపరచబడిన పొదుపు విధానం.



ఫోలిథియాన్ కాంబి

ప్రత్తిపై వచ్చే అన్ని రకాల పురుగులను ముఖ్యంగా ప్రత్తి కాయను తొలిచే పురుగులను అమోఘంగా అరికడుతుంది. తక్కువ విషప్రమాణం గల కీటకనాశని.

- [illegible]
- ప్రత్తికాయను తొలిచే పురుగులను, ప్రత్తిపై [illegible] చీడ పురుగులను వెంటనే అరికట్టుటయే కాక, [illegible] కాలం పనిచేస్తుంది.
- ఎర్రతెగులును రానీయదు.

ఫోలిథియాన్ కాంబి [illegible] క్రిమినాశక మందులు—

ఫోలిథియాన్ (ఫెనిట్రోథియాన్) [illegible]

నాణ్యతగల బేయర్ క్రిమిసంహారక మందులు

రేపే విడుదల!
(ఉదయం ఆటతో ప్రారంభం)

విజయవాడ : వినోదా పిక్చర్ ప్యాలెస్
విజయవాడ : శ్రీ మారుతీ సినిమా
గుంటూరు : అలంకార్ టాకీస్
గుంటూరు : రాధాకృష్ణా టాకీస్
వైజాగ్ : లక్ష్మీ టాకీస్
వైజాగ్ : జ్యోతి థియేటర్
రాజమండ్రి : విజయ టాకీస్
రాజమండ్రి : అప్సర
కొకినాడ : సత్యగౌరి టాకీస్
నెల్లూరు : శ్రీ వినాయక సినిమా
నెల్లూరు : శ్రీ విజయ మహల్
తెనాలి : శ్రీ వెంకటేశ్వర టాకీస్
ఏలూరు : పాండురంగా టాకీస్
విజయనగరం: వెంకటేశ్వర టాకీస్
విజయనగరం: లక్ష్మీ సరస్వతి టాకీస్
మచిలీపట్టణం: నవకళ
భీమవరం : శ్రీనివాస మహల్
గుడివాడ : బాలాజీ థియేటర్
శ్రీకాకుళం : అంజనేయ టాకీస్
అనకాపల్లి : సత్యనారాయణ టాకీస్
అమలాపురం : కమలేశ్వర టాకీస్
తణుకు : వెంకటేశ్వర టాకీస్
చీరాల : శాంతి థియేటర్
పాలకొల్లు : మారుతి సినిమా
పార్వతీపురం : పద్మశ్రీ పిక్చర్ ప్యాలెస్

కడప : రహమతియా పిక్చర్ ప్యాలెస్
కర్నూలు : అలంకార్ టాకీస్
అనంతపురం : నీలం థియేటర్
తిరుపతి : పళని పిక్చర్ ప్యాలెస్
బళ్ళారి : ముబారక్ టాకీస్
చిత్తూరు : శ్రీ గురునాథ టాకీస్

హైద్రాబాద్ : సుదర్శన్
హైద్రాబాద్ : మీరా
హైద్రాబాద్ : కమల్
సికింద్రాబాద్ : రాజేశ్వర్
వరంగల్ : సరోజ్
మహబూబ్‌నగర్... భారత్ టాకీస్

శుభలక్ష్మీ ప్రొడక్షన్స్ వారి
పెద్దలు మారాలి
నిర్మాత: పి. చంద్రశేఖరరెడ్డి
దర్శకత్వం: డి. ఎస్. నారాయణ - జి. మాధవరావు
విశ్వశాంతి రిలీజ్

సీడెడ్: విజయలక్ష్మీ మూవీస్, గుంతకల్లు
నైజాం: శ్రీ తారకరామా, సికింద్రాబాద్
వైజాగ్, శ్రీకాకుళం, రవి పిక్చర్స్, విజయనగరం
నెల్లూరు: భవాని ఫిలిమ్ డిస్ట్రిబ్యూటర్స్, నెల్లూరు

పెట్రోలు క్రూడ్ దిగుమతులపై పరిమితి

న్యూఢిల్లీ, మార్చి 26. ప్రస్తుత సంవత్సరంలో పెట్రోలియం ఉత్పత్తులు, క్రూడ్ దిగుమతిపై రు 950 కోట్ల పరిమితిని ప్రభుత్వం నిర్ణయించింది దీనికోసం రు 1200 కోట్ల ఎస్టిమేట్‌కు పెట్రోలియం, రసాయనాల మంత్రిత్వ శాఖ సమర్పించగా, దానిని రు 950 కోట్లకు ప్రభుత్వం తగ్గించింది

నేడిక్కడ జరిగిన కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల కమిటీ, ఆర్థిక విధాన కమిటీల సంయుక్త సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకొన్నారు.

ఈ నిర్ణయం ఫలితంగా పెట్రోలియం ఉత్పత్తులు, క్రూడ్ దిగుమతిని 20 లక్షల టన్నులకు తగ్గించవలసి వుంటుంది గత సంవత్సరం కేవలం క్రూడ్‌దిగుమతులే దాదాపు 160 లక్షల టన్నులు వున్నవి

విదేశ మారక ద్రవ్య పరిస్థితిని సమీక్షించిన పిదప, పెట్రోలియం మంత్రిత్వ శాఖ సమర్పించిన ఎస్టిమేటును సవరించాలని సంయుక్త సమావేశంలో నిర్ణయించారు.

సవరణ

నర్సరావుపేట (ఆంధ్రప్రభ, 26)కు బదులు శ్రీ ఎస్ ఎం శాస్త్రి ఎత్తిపల్లి, ... దుర్గా భవన్‌లో మార్చి 26 నుండి 28 వరకు క్యాంపులో వున్నారని చదువుకోవలెను

మార్చి 30 విడుదల!

'బాలి' బాబు ఉరఫ్ ప్రేమ్‌నాథ్ నటించి సమర్పించిన సంచలన చిత్రం!
విజయవాడ: మేనక (A/c)
వైజాగ్: మనోరమ (DE-LUXE) మరియు 9_



రాజా కాకా
ఈస్ట్‌మన్ కలర్
పూర్ణాంరజ్.

కృతజ్ఞత



...ఆసోసియేషన్ ప్రెసిడెంటు శ్రీ తేలి అప్పారావుగారు ది 18.3.74న పరమపదించారు. సంఘ స్థాపనకు, అభివృద్ధికి చేసిన ఎనలేని సేవలకు కృతజ్ఞత తెలుపుకొంటూ, పరమేశ్వరుడు వారి ఆత్మకు శాంతి ప్రసాదించ ప్రార్థిస్తూ, వారికుటుంబ సభ్యులకు మా ప్రగాఢ సంతాపము తెలియ జేస్తున్నాం.

సెక్రటరీ సభ్యులు.

తాడేపల్లిగూడెం ప్లాంటేషన్ వర్కర్స్ అసోసియేషన్

అప్పు లభించును

రు. 10,000కు తక్కువగాని బుణాలు, ఇంకా అంతకు మించిన ఏ పెద్ద మొత్తాలైనా స్థిరాస్తులు, వర్తకాలు, విలువైన సెక్యూరిటీలపై పరపతి పక్షి, దీర్ఘకాలిక నెలసరి వాయిదాలపై. తిరిగి చెల్లింపు పద్ధతిని ఏర్పాటు చెయ్యబడును. సత్వర నిర్ణయాలు, శీఘ్ర పరిష్కారాలు. మా ప్రతిపాదన వివరాలు ఇంగ్లీషులో వ్రాయండి.

స్వస్తిక్ ఫైనాన్స్ కార్పొరేషన్
శాంతినివాస్, సెకండ్ ఫ్లోర్ ప్రార్థనసమాజ్
292/302, వి. పి. రోడ్డు,
బొంబాయి-4. టెలిఫోన్: 381131.

Ravi
ఫాన్‌లతో
చల్లదనం అనుభవించండి



సుందరమైనది — పాడుపడనిది
ఆంధ్రప్రదేశ్‌లో డిస్ట్రిబ్యూటర్లు.
ఆర్. కె. ఎంటర్‌ప్రైజెస్
కేరాఫ్ ... ఎలెక్ట్రిక్ స్టోర్స్ ... హైదరాబాద్.
ప్రాతినిధ్యం లేని ప్రాంతాలలో డీలర్లు కావలెను.

రంజీ ఫైనల్‌లో కర్నాటక ముందంజ

జైపూర్, మార్చి 26: ఇక్కడ జరుగుతున్న రంజీట్రోఫీ క్రికెట్ ఫైనల్‌లో నిన్న 3వ రోజు ఆట ఆఖరుకు, కర్నాటక, 2వ ఇన్నింగ్సులో ఇంకా 3 వికెట్లుండగా, 297 పరుగుల ఆధిక్యంతో వుంది.

మొదటి ఇన్నింగ్సు మీద 100 పరుగుల ఆధిక్యం సాధించిన తర్వాత, కర్నాటక 2వ ఇన్నింగ్సులో ఒక దశలో 83 పరుగులకు 6 వికెట్లు కోల్పోయింది. క్వార్టరు, సెమీఫైనల్ పోటీలతో, అద్భుత విజయాలు సాధించిన, రాజస్థాన్ మరొకసారి నైపుణ్యం కల్పించగలదని తోచింది. కాని, కిర్మాని(60), జయప్రకాశ్ 51నాటౌట్, కర్నాటక గెలిచే సుస్థిర పరిస్థితి కల్పించారు. విశ్వనాథ్(0), పటేల్(9) మరొకసారి విఫలులయ్యారు. గట్టాని, దుర్రాని బాగా బౌల్ చేశారు.

స్కోరు:
కర్నాటక:276, 197 (7వికెట్లకు)—రాజస్థాన్ 176 (ప్రసన్న 56—4వి, విజయకుమార్ 9—4వి, చంద్రశేఖర్ 81—2వి

ఇతర వార్తలు

1975 ప్రపంచ హాకీ పోటీలు బొంబాయిలో నిర్వహించవలసినది. భారతసమాఖ్య అధ్యక్షుడు, కార్యదర్శి మధ్య చెలరేగుతున్న దుమారముపల్ల, ప్రపంచ హాకీ ఫెడరేషన్ ఇప్పుడు 1975 చాంపియన్ షిప్పు మలేషియా నిర్వహించుటకు అనుమతించింది. ఒలింపిక్స్‌లో అసభ్యంగా ప్రవర్తించారని ముగ్గురు పాకిస్థాన్ ఆటగాళ్లపై విధించిన బహిష్కరణ రద్దు చేయ బడింది.

ఇంగ్లండ్‌లో పర్యటించుటకు వెళ్లే భారత క్రికెట్ జట్టుకు కెప్టెన్ అజిత్‌వాడేకర్ ఏకగ్రీవంగా ఎన్నిక చేయ బడ్డాడు.

చక్కెర పరిశ్రమ జాతీయ కరణపై భార్గవకమిటీ నివేదిక పరిశీలన: లోక్‌సభలో వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 25. చక్కెర పరిశ్రమను జాతీయం చేయడంపై భార్గవ కమిషన్ సమర్పించిన నివేదికను కేంద్రం పరిశీలిస్తున్నట్లు నేడు లోక్‌సభలో తెలియచేశారు.

చక్కెర పరిశ్రమను జాతీయం చేసే విషయంలో దేశంలోని ప్రస్తుత ఆర్థికస్థితి, సాంకేతికపరమైన సమస్యలు ఎట్లైనా గురించి సమగ్రంగా పరిశీలన జరుపుతున్నట్లు కేంద్ర వ్యవసాయశాఖ స్టేట్‌మంత్రి శ్రీ ఎ. పి. [illegible] తెలిపారు.

విశాఖలో స్వాతంత్ర్య యోధులకు తామ్రపత్రాలు కలెక్టరు ప్రదానం

విశాఖపట్టణం, మార్చి 26: జిల్లా కలెక్టరు శ్రీ కె. జయభరత్‌రెడ్డి, నిన్న కలెక్టరేట్‌లో జరిగిన సభలో ఎందరో స్వాతంత్ర్య యోధులకు తామ్రపత్రాలు పంపిణీ చేశారు. జిల్లా స్వాతంత్ర్యయోధుల సంఘాధ్యక్షుడు శ్రీ జి. వి. అప్పారావు కూడా వారిలో వున్నారు.

అతి ప్రశస్తమైన
వరలక్ష్మి
ప్రత్తి విత్తనం తాజా స్టాక్ నుండి లభించగలదు.
వివరాలకు సంప్రదించండి లేదా వ్రాయుండి
మెసర్స్ పటేల్ సీడ్స్ ప్రైవేట్ లిమిటెడ్,
153, పోలన్‌పేట్, జల్గాన్
425001, జల్గాన్‌జిల్లా (మహారాష్ట్ర)

Electra
జనరేటింగ్ సెట్లు
1 కిలోవాట్లు నుండి 50 కిలోవాట్ల కెపాసిటీ
అధీకృత విక్రయదారులు: BATLIBOI బాట్లీబాయ్ & కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్
రిజిస్టర్డ్ ఆఫీసు: ఫోర్బ్స్ స్ట్రీట్, బొంబాయి.400 001
ఇండియా అన్ని ప్రాంతాలలోను బ్రాంచీలు, ఆఫీసులు, ఏజెన్సీలు గలవు.





ఈ ప్రీమియర్ యొక్క పలువిధములైన వాహనములు దృఢమైనవి, వేగమైనవి మరియు సురక్షితమైనవి. మూడు కంట్రోలులు కలవు—ఫుల్ ఫార్వర్డు, సెమి ఫార్వర్డు మరియు నార్మల్ ఇంకా నాలుగు రకాల ఇంజన్లు మూడు డీజల్ మరియు ఒక పెట్రోల్, అన్ని విధాల పనిచేయుటకు పనికివచ్చే చక్రాధారములు (వీల్ బేస్‌లు) కలవు. 1½ టన్నుల నుండి 7½ టన్నుల బరువు ప్రమాణముతో ఏదైనా ఎన్నుకోండి అన్నీ అసమానమైనవి

ప్రీమియర్ రోడ్‌మాస్టర్ (డీజెల్) పయనీర్ (పెట్రోల్)

PAL ప్రీమియర్ ఆటోమొబైల్స్ లిమిటెడ్, బొంబాయి 400 070

డీలర్లు: [illegible] మోటార్స్, బందరు రోడ్డు, పటమట, విజయవాడ—6, ది ఆటో ఇంజనీరింగ్ కం. (ప్రై.) లిమిటెడ్, రాష్ట్రపతి రోడ్డు సికింద్రాబాద్, సుందరం మోటార్స్, విజయవాడ, సుందరం మోటార్స్ 2/2, ఏ కస్తూర్బా రోడ్డు, బెంగుళూరు—1.

HTA-PAL-4657-A Tel

బ్యాటరీని పొదుపుచేయగల
కొత్త ఫిలెట్టినా డిలక్స్
ప్రపంచపు స్టేషన్లన్నిటినీ—బిగ్గరగా మరియు స్ఫుటంగా
బ్యాటరీ శక్తియొక్క అంతిమ కణము వరకు మీకు వినిపిస్తుంది!

ఎలాగో తెలుసా!

ఇంతవరకు ఎక్కువ ధర కల్గిన ఫిలిప్స్ ట్రాన్సిస్టర్లలో వాడబడుతున్న రెండు సాంకేతిక ఆవిష్కారాలు ఇందులో పొందుపరచ బడినాయి: 1) ప్రత్యేకముగా అభివృద్ధిపరచబడిన స్టెబిలైజ్డ్ సర్క్యూట్ మరియు 2) విశిష్టమైన హై 'అవుట్‌పుట్' స్పీకర్. ఇవి మీ బ్యాటరీ నుండి చిట్టచివరి కణమువరకు శక్తినిగ్రహించి కలుగుతాయి. అందువల్ల బ్యాటరీలు పాతబడి మిగతా సెట్లు సరిగా వినబడని పరిస్థితిలో, క్రొత్త ఫిలెట్టినా ప్రపంచపు స్టేషన్లన్నిటినీ బిగ్గరగా మరియు స్ఫుటంగా వినిపిస్తూనే ఉంటుంది. అంటే మీరు ఇంకా ఎక్కువ గంటలు సెట్‌ను వినగలుగుతారన్న మాట. ఎంతో పొదుపు కూడా. సంవత్సరాల తరబడి.

ఈ సెట్ సులభంగా లభించే మామూలు సుంద్రమైన సెల్స్ పై నడవగలదు కూడా. వీటిలో ఎక్కువ శక్తి ఉంటుంది, అందువలన చాలా కాలం పనిచేస్తాయి.

ప్రపంచ స్టేషన్లన్నిటినీ వినండి

మీరు ప్రపంచములోని అన్ని స్టేషన్లను వినవచ్చును. బిగ్గరగా మరియు స్ఫుటంగా ఎటువంటి గడబిడ లేకుండా. ఎందువల్లనంటే, షార్ట్ వేవ్ మరియు మీడియమ్ వేవ్ బ్యాండ్లకోసం అత్యంత సూక్ష్మ గ్రాహ్యశక్తిగల రెండు విడివిడి ఏరియల్స్ ఇందులో అంతర్నిర్మితమై ఉన్నాయి. సులభంగా ట్యూనింగ్ చేసుకునేందుకు, ఇదే తరగతి ఏ ఇతర సెట్‌లో ఉండేదానికన్నా దాదాపు రెండురెట్లు పొడవైన డయల్ కలిగి ఉంది. స్టేషన్లు గుమిగూడకుండా ఉంటాయి!

సుందరమైనది మరియు దృఢమైనది

అందమైన దీని క్యాబినెట్ హై-ఇంపాక్ట్ పాలిస్టిరిన్‌తో చేయబడింది. దీని అసెంబ్లీ అధిక రక్షణకోసం ఒక ఫ్రేముపై అమర్చబడింది. దృఢమైన హ్యాండిల్ ఇంకా ఎక్కువగా ఉపయోగపడేట్లు చేయబడింది. ఫిలిప్స్ అన్నిటికీ ఇవన్నీ సరిపోయేట్లు [illegible]. నేడే వినండి. స్విచ్ ఆన్ చేసినప్పుడల్లా [illegible] ఎంతో సంతోషిస్తారు

ఫిలిప్స్ ఇండియా లిమిటెడ్



కొత్త ఫిలెట్టినా
కుటుంబానికి అనువైన ట్రాన్సిస్టర్.

మీకు సర్వశ్రేష్ఠమైన దానిని అందించటమే మా ఆశయం ఫిలిప్స్

CMPR-205-295 TEL

Printed and Published by E. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.

ANDHRA PRABHA, VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE.
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY ★★ Regd. No. H/VJ-36

కడుపునొప్పులు పురుషులనరముల బలహీనత
పరిణామకరమైన మొ. కడుపునొప్పులకు ఆపరేషన్ లేకుండ చికిత్స.
స్త్రీల వ్యాధులు, చర్మవ్యాధులు, సుఖవ్యాధులకు కూడ ప్రత్యేకసలహో.
గుంటూరు: ఉడిపి శ్రీకృష్ణ భవన్ మార్చి 27, 28 తేదీలు.
విజయవాడ: మోడరన్ కేఫ్‌లాడ్జి, బీసెంట్ రోడ్ 29, 30 తేదీలు.
తెనాలి: రత్నం లాడ్జి 31 వ తేదీ.
వివరములకు: డా. ఏ. ఆర్. ప్రసాద్, బి. ఎం. ఎం.ఎస్.
రవీంద్ర నర్సింగ్ హోం, చీరాల
పి. పి. ఫోన్: 259.

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు
సంపుటి: 39 సంచిక: 84 విజయవాడ 28-3-1974 గురువారం 6 పేజీలు 20 పైసలు


అవతారమూర్తి, అనురాగమూర్తి
జిల్లెళ్ళమూడి అమ్మ
52వ జన్మదినోత్సవం
జిల్లెళ్ళమూడి అమ్మ మాతృశ్రీ అనసూయా 52వ జన్మ దినోత్సవం 3—4—1974 వ తేదీన జిల్లెళ్ళమూడిలో వైభవోపేతంగా జరుగుతుంది. వీరెల్లరు విచ్చేసి అమ్మ ఆశీస్సులు పొందగోరుచున్నాము. ధన, వస్తు రూపేణా విరాళాలు యివ్వగోరువారు "కార్యదర్శి, శ్రీ విశ్వ జననీ పరిషత్, జిల్లెళ్ళమూడి, గుంటూరు జిల్లాకు" పంపవచ్చును.

పుదుచ్చేరి మిశ్రమప్రభుత్వం రాజీనామా

తాత్కాలిక బడ్జెట్‌పై ఓటింగులో ఒక్క ఓటు తేడాతో మంత్రివర్గం ఓటమి

అసెంబ్లీ రద్దుకై రాష్ట్రపతికి సిఫార్సు చేయాలని గవర్నర్‌కు సలహా

పుదుచ్చేరి, మార్చి 27: నేడు పుదుచ్చేరి శాసనసభలో వోట్ ఆన్ అకౌంట్‌పై వోటింగు జరిగినప్పుడు, ఉభయకాంగ్రెస్, డి. ఎం. కె. పక్షాలకు చెందిన 14 మంది సభ్యులు, ఒక ఇండిపెండెంట్ సభ్యుడు వ్యతిరేకంగా వోటు చేయడంతో 21 రోజుల క్రితమే శ్రీ ఎస్. రామస్వామి నాయకత్వంలో అధికారంలోకి వచ్చిన అన్నా డి ఎమ్.కె. సి.పి.ఐ. మిశ్రమప్రభుత్వం వోడిపోయింది. స్పీకర్ శ్రీ ఎస్. పకీయా, ప్రభుత్వం వోడిపోయినట్లు ప్రకటించి, శాసనసభ సమావేశాలను నిరవధికంగా వాయిదా వేశారు. అనంతరం మిశ్రమ ప్రభుత్వం రాజీనామా చేసింది.

ముఖ్యమంత్రి శ్రీ రామస్వామి, నాలుగు నెలలకు వోట్ ఆన్ అక్కౌంట్ ప్రతిపాదించిన అనంతరం, దానిపై వోటింగు జరగాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ ధనకాంతిరాజా కోరారు. వోటింగు జరిగినప్పుడు అన్నా డి. ఎమ్. కె., కమ్యూనిస్టు పార్టీలకు చెందిన 14 మంది సభ్యులు అనుకూలంగాను, ఉభయ కాంగ్రెస్ పక్షాలకు చెందిన 12 మంది సభ్యులు, ఇద్దరు డి. ఎమ్. కె. సభ్యులు, ఒక ఇండిపెండెంట్ సభ్యుడు — మొత్తం 15 మంది వ్యతిరేకంగాను వోటు చేశారు. తత్ఫలితంగా శ్రీ రామస్వామి ప్రభుత్వం ఒక్క వోటు తేడాతో వోడిపోయింది.

తరువాత శ్రీ రామస్వామి విలేఖరులతో మాట్లాడుతూ, తాను లెఫ్టినెంట్ గవర్నర్‌ను కలుసుకుని రాజకీయ పరిస్థితిని గురించి తెలియ చేయగలనని చెప్పారు.

మంత్రివర్గం రాజీనామా చేస్తుందా అని ప్రశ్నించగా, అన్నా డి. ఎమ్. కె., సి. పి. ఐ. పక్షాలు రెండూ సమావేశమై ఒక నిర్ణయం గైకొంటాయని ఆయన సమాధానమిచ్చారు.

అన్నా డి. ఎమ్. కె. సభ్యుడు స్పీకర్‌గా ఎన్నిక కావడంతో, మిశ్రమ ప్రభుత్వం మైనారిటీ ప్రభుత్వం (అన్నా డి. ఎమ్. కె. 11, సి. పి. ఐ. 2) అయిపోయినందున మంత్రివర్గం పతనం కాక తప్పదని పరిశీలకులు ముందే వూహించారు.

సభలో గందరగోళం

అంతకుముందు, పుదుచ్చేరి బడ్జెట్ శాసనసభలో ప్రతిపాదించడానికి ముందే బయటకు వచ్చిందని మాజీ ముఖ్యమంత్రి, డి. ఎమ్. కె. పక్షం నాయకుడు అయిన శ్రీ బి. హెచ్. ఫరూక్ సభలో ప్రకటించడంతో దాదాపు అరగంటసేపు తీవ్రంగా గందరగోళం జరిగింది.

ముఖ్యమంత్రి శ్రీ రామస్వామి బడ్జెట్ ప్రసంగం ప్రతిని సభ్యులకు చూపిస్తూ, ఇంత ముఖ్యమైన పత్రం, శాసనసభలో ప్రతిపాదించడానికి ముందే ఎలా బయట పడిందని ప్రశ్నించారు. వెంటనే ప్రభుత్వ పక్ష సభ్యులు, ప్రతిపక్ష సభ్యులు ఒకసారి నిలబడి కేకలు వేయడం ప్రారంభించారు.

ప్రశాంతంగా ఉండవలసిందిగా స్పీకర్ శ్రీ ఎస్. పకీయం పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ ప్రయోజనం లేకపోయింది.

ఈ విషయంపై ప్రభుత్వం దర్యాప్తు జరిపించగలదని పరిశ్రమల మంత్రి శ్రీ డి. రామచంద్రన్ సభ్యులకు హామీ ఇచ్చిన తరువాతనే సభలో తిరిగి ప్రశాంతి ఏర్పడింది.

పెట్టుబడిదార్లకు సహాయ పడేనిమిత్తమే బడ్జెట్‌ను ముందుగానే రహస్యంగా విడుదల చేశారనీ, ఇది సభా హక్కులను భగ్నం చేయడమేననీ, అందుచేత మంత్రివర్గం రాజీనామా చేయాలనీ ప్రతిపక్ష నాయకుడు శ్రీ ధనకాంతరాజా ఉద్ఘాటించారు.

అయితే ఇది సభాహక్కులకు భంగకరం కాదని, స్పష్టంచేస్తూ, ముఖ్యమంత్రి, ఒక పార్లమెంటు రూలింగును ఉటంకించారు.

సభలో గందరగోళం సద్దుమణిగిన తర్వాత ముఖ్యమంత్రి బడ్జెట్‌ను ప్రతిపాదించారు. ముఖ్యమంత్రి తన ప్రసంగం పూర్తి చేసుకుని నాలుగు నెలలకు వోట్ ఆన్ అక్కౌంట్‌ను ప్రతిపాదించగానే, ప్రతిపక్ష నాయకుడు శ్రీ కాంతరాజా నిలబడి, దీనిపై వోటింగు జరగాలని కోరారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఫరూక్ కూడా శ్రీ కాంతరాజాను బలపరుస్తూ, వోటింగు జరపాలని కోరారు.

వోట్ ఆన్ అక్కౌంట్ ప్రతిపాదించడం సర్వసాధారణమైన విషయమేననీ, ప్రతిపక్ష సభ్యులు, అవసరమనిపిస్తే, వోట్ ఆన్ అకౌంట్‌పై చర్చ సందర్భంగా ప్రభుత్వాన్ని దుయ్యబట్టవచ్చునని ముఖ్యమంత్రి అన్నారు.

ముఖ్యమంత్రి ప్రకటన చేసిన తరువాత స్పీకర్ శాసనసభ సమావేశాన్ని ఒక గంటసేపు వాయిదా వేశారు.

అసెంబ్లీ గం. 12—25 లకు తిరిగి సమావేశమైనప్పుడు, ముఖ్యమంత్రిని మాట్లాడవలసిందిగా స్పీకర్ కోరారు.

శ్రీ రామస్వామి మాట్లాడుతూ, మిశ్రమ మంత్రివర్గం ఏర్పాటుకు దారితీసిన పరిస్థితులను వివరించారు.

అన్నా డి. ఎమ్. కె. మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి ఆదివార కాంగ్రెస్ మొదట అనుమతించిందనీ, అయితే, ఈ మంత్రివర్గం తరువాత తప్పక పతనం కాగలదనే ఉద్దేశ్యంతోనే కాంగ్రెస్ సమ్మతించినట్లు స్పష్టమవుతున్నదని కూడా ఆయన అన్నారు.

మిగతా 2 వ పేజీలో

పలే-చల్తే



సమ్మెవల్ల మా సిరంజాలన్నీ తుప్పుపట్టిపోతున్నాయి. రంగు నీళ్ళు చల్లుకునేందుకు వీటిని పిల్లలకు యిచ్చేదా?

ఫిలిం షూటింగుతో మలినమైన గాంధి ఆస్పత్రి ఆపరేషన్ థియేటర్

ప్రభుత్వ వైఖరిపై రాష్ట్ర అసెంబ్లీలో పలువురు సభ్యుల ఆగ్రహావేశాలు

హైదరాబాద్, మార్చి 27: నవ శక్తి ప్రొడక్షన్సువారు తాము నిర్మిస్తున్న "నీడలేని ఆడది" అనే చలన చిత్రం షూటింగ్‌కై సికింద్రాబాద్‌లోని గాంధీ ఆస్పత్రి శాలాకు చెందిన ఆపరేషన్ థియేటర్ లో గత ఏడాది నవంబరు 29, 30 తేదీలలో కొంతభాగం చిత్రీకరించడానికి వారికి అనుమతి ఇవ్వడం జరిగిందని రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి కె. రాజమల్లు నేడు అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు. అప్పటి ఆ ఆస్పత్రి సూపరింటెండెంట్ సిఫార్సుపై అప్పటి వైద్య సర్వీసుల డైరెక్టర్ ఈ అనుమతి ఇచ్చారు.

ఆపరేషన్ థియేటర్ సవ్యంగా వుండేటట్లు చూడడానికై సిస్టర్ ఇన్‌చార్జి తగు జాగ్రత్త వైకొనడం జరిగిందని మంత్రి తెలిపారు.

ఈ విషయంపై సభలో పలువురు సభ్యులు తీవ్రంగా నిరసన తెలియజేశారు.

ఈ విషయాన్ని గురించి ప్రశ్నించిన శ్రీ రంగదాస్ మాట్లాడుతూ, ఈ చిత్ర నిర్మాణసంస్థకు తమిళనాడు ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదు కాని, ఇక్కడ ఆపరేషన్ థియేటర్‌లో చిత్రీకరించడానికి ఈ సంస్థకు అనుమతిలభించిందని తెలియజేశారు. 'ఇన్‌ఫెక్షన్' ఫలితంగా ఈ ఆపరేషన్ థియేటర్‌లో శస్త్ర చికిత్స పొందినవారిలో ఒకరు మరణించినట్లు ఆయన ఆరోపించారు.

ఈ ఆపరేషన్ థియేటర్‌లో అనేక మంది హావభావాలు ధరించి, సిగరెట్లు బీడీలు కాలుస్తూ సంచరించి, థియేటర్‌ను పరిశుభ్రతా రహితంగా వుపయోగించినందు ఫలితంగా ఒక వారం పైగా ఈ థియేటరును ఉపయోగించకుండావుండడం జరిగిందని, ప్రజా సేవకు విరుద్ధంగా ఆపరేషన్ థియేటర్ దుర్వినియోగ పరచడానికి ప్రభుత్వం అనుమతించిందని కూడా ఆయన ఆరోపించారు. ఇటువంటి విషయాన్ని ఖండించాలని శ్రీ రంగదాస్ అన్నారు.

స్పీకర్: ఆపరేషన్ థియేటర్‌లో చిత్రీకరించడానికి ఫిలిం కంపెనీకి అనుమతి ఇచ్చినందువల్ల ప్రభుత్వానికి కల్గిన ప్రయోజనమేమిటి?

మంత్రి: కంపెనీ చిత్ర నిర్మాణాన్ని పూర్తి చేయవలసివున్నందున అనుమతి ఇవ్వడం జరిగింది.

ఒక సభ్యుడు: ప్రభుత్వానికి ఆ విషయంలో ప్రమేయం ఏమి వుంది?

శ్రీ శ్రీనివాసులురెడ్డి: థియేటర్‌లో షూటింగ్ జరిగిన సందర్భంలో ఆర్. ఎం. ఒ. సిస్టర్ ఇన్‌—చార్జి కూడా ఆ చిత్రంలో నటించినమాట యదార్థమేనా?

ఆరోగ్య మంత్రి: "సిస్టర్, ఆర్. ఎం. ఒ. నటించి వున్నప్పటికీ, అందులో తప్పేమీలేదు

అయితే మంత్రిఇచ్చిన ఈ సమాధానంపై అనేక అనుబంధ ప్రశ్నలు వచ్చాయి.

వైద్య అధికారుల చర్యను ఆరోగ్యమంత్రి ఖండించడానికిబదులు వారి చర్యను సమర్థించటంపట్ల సభ్యులు ఆశ్చర్యం వ్యక్తపరిచారు.

శ్రీ కే. ప్రభాకరరావు: ఒక ప్రభుత్వోద్యోగి, ఈ కేసులో ఆపరేషన్ థియేటర్ ఆర్. ఎం. ఒ., సిస్టర్—ఇన్ చార్జి ముందుగా ప్రభుత్వం అనుమతి పొందకుండా ఒక చలన చిత్రంలో నటించవచ్చునా? ఇందులో తప్పేమీలేదని ఆరోగ్యశాఖ మంత్రి అన్నందువల్ల ఉపయోగమేమీ లేదు. ఇది ఒక సిద్ధాంతానికి సంబంధించి నట్టి విషయం. నాకు నిర్దుష్టమైన సమాధానం కావాలి.

శ్రీ కే. రాజమల్లు: వైద్య వృత్తిని అపహాస్యమైన పద్ధతిలో ప్రదర్శించకుండా వుండాలన్నది షూటింగ్‌కు థియేటర్‌ను ఇవ్వటంలో రూపొందించిన షరతులలో ఒకటి.

శ్రీ ఏ. శ్రీరాములు, శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి: ఇక్కడి ముఖ్యాంశమేమిటంటే వైద్యాధికారులు చలన చిత్రాలలో ఎలా నటించారన్నదే?

మిగతా 2 వ పేజీలో

భారత వాణిజ్య ప్రతినిధివర్గం సోమాలియా పర్యటన

హైదరాబాద్, మార్చి 27: సోమాలియాతో పేపర్, వస్త్రాల మిల్లులను నెలకొల్పడానికి గల అవకాశాలను పరిశీలించే నిమిత్తం భారతదేశానికి చెందిన ఒక వాణిజ్య ప్రతినిధివర్గం సోమాలియాలో పర్యటించనున్నట్లు, అక్కడ భారత రాయబారిగా ఉంటున్న శ్రీ జె. బి. ముత్యాల్‌రావు ఇక్కడ ఆంధ్రప్రభ ప్రతినిధికి తెలియజేశారు.

శ్రీ ముత్యాలరావు, అస్వస్థతగా ఉన్న తన తల్లిని చూసే నిమిత్తం ఇక్కడికి వచ్చారు.

సోమాలియా, భారత ప్రభుత్వాల మధ్య సంబంధాలు అభివృద్ధి చెందుతున్నట్లు ఆయన చెప్పారు.

సోమాలియా ప్రెసిడెంట్, విదేశాంగ మంత్రి భారతదేశంలో త్వరలో పర్యటించనున్నట్లు తెలియజేశారు.

మంత్రుల సమాధాన సరళిపట్ల అసెంబ్లీలో తీవ్ర అభ్యంతరం

పాలకొల్లు చక్కెర ఫ్యాక్టరీ వ్యవహారంపై వాగ్వాదం

హైదరాబాద్, మార్చి 27: శాసనసభ్యుల ప్రశ్నలకు మంత్రులు తప్పించుకునే ధోరణిలో సమాధానాలు యివ్వడం పట్ల తప్పుచేసిన అధికారులను మంత్రులు సమర్థించడానికి ప్రయత్నించడం పట్ల నేడు శాసనసభలో పలువురు ప్రతిపక్ష సభ్యులు మాజీ మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తీవ్రంగా అభ్యంతరం తెలియజేశారు.

స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి వారిని సమర్థించి, ఏవో సాంకేతికమైన కారణాలను చూపించి సభ్యులు ఏ దృష్టితో సమాచారాన్ని కోరినదీ అదే వైఖరితో సమాధానం యివ్వాలని మంత్రికి స్పష్టంచేశారు.

గుంటూరు జిల్లా ముసునోడు గ్రామంలో ముస్లిములను వెలివేశారని ముస్లిం సభ్యుడు శ్రీ నిజాముద్దీన్ ఒవైసీ ప్రశ్నల సమయంలో అడిగారు.

ముఖ్యమంత్రి దానిని ఖండించారు. తరువాత సభ్యులు పదే పదే ప్రశ్నించినప్పటికీ అంతకు మించి వివరాలు రాలేదు.

ఇటువంటి వార్తలు తన దృష్టికి కూడా వచ్చాయని శ్రీమతి షరీఫున్నీసాబేగం (కాం) చెప్పారు.

సభ్యులు కోరుతున్న దృష్ట్యా దీనికి సంబంధించిన వివరాలు ఇంకా ఏమైనా ఉంటే వాటిని సేకరించి తెలియజేయగలనని ముఖ్యమంత్రి చెప్పగా, అప్పుడు సమాచారం అందజేసినందుకు ఆ జిల్లా కలెక్టరును సస్పెండు చేయాలని ఒక ప్రతిపక్ష సభ్యుడు సూచించారు.

అధికారులు పూర్తి వివరాలు సంపాదించి, సభ్యులు పేర్కొన్న విధంగా సాంఘిక బహిష్కరణ అంటూ ఏదీ లేదని ముఖ్యమంత్రి చెప్పారు.

శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ (కాం): ఇటువంటి సంఘటనలు జరిగినట్లు బాధ్యతగల ఒక సభ్యుడు చెప్పినప్పుడు, సభలో దానికి సంబంధించిన పూర్తి సమాచారాన్ని ప్రకటించకపోవడం సమంజసం కాదు.

స్పీకర్: ముఖ్యమంత్రి వివరాలన్నీ సేకరిస్తారు.

తరువాత పాలకొల్లు సహకార చక్కెర ఫ్యాక్టరీ మేనేజింగ్ డైరెక్టరు నిధులు దుర్వినియోగం చేయడానికి సంబంధించి కొన్ని ప్రశ్నలకు ముఖ్యమంత్రి తరఫున పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ జి. రాజారాం సమాధానమిస్తున్నప్పుడు ఆయనకు కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వి. శ్రీకృష్ణ, శ్రీ ఎంకా సత్యనారాయణలకు మధ్య కొంతసేపు వాగ్వాదం జరిగింది. లోగడ మేనేజింగ్ డైరెక్టరుగా ఉన్న శ్రీ ఎస్. వెంకటరామయ్య (ఐ. ఎ. ఎస్.) నిధులు దుర్వినియోగం చేసిన విషయంపై విచారణ జరిపించాలని, పాలకొల్లు సహకార చక్కెర ఫ్యాక్టరీ జనరల్ బాడీ 1971 నవంబరు 5వ తేదీన ఏకగ్రీవంగా తీర్మానించిన విషయం నిజమేనా అని శ్రీ ఎంకా సత్యనారాయణ ప్రశ్నించారు. 'లేదు' అని మంత్రి సమాధానమిచ్చారు.

అయితే, నిధుల దుర్వినియోగం, అవినీతి బ్లాక్ మార్కెట్‌లో చక్కెర అమ్మకం వల్ల ఫ్యాక్టరీకి నష్టం రావడం మొదలైన విషయాలను గురించి పార్లమెంటు సభ్యుడు శ్రీ బలరామరాజు తనకు తెలియజేశారని తరువాత మంత్రి ప్రకటించారు.

దీనితో సభలో గందరగోళం ప్రారంభమైంది. మంత్రి అప్పుడు సమాధానాలు ఇస్తున్నారని ప్రతిపక్ష సభ్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారని మంత్రి ఒకరు కొకరు స్పష్టం చేసుకున్నారు.

ఈ దశలో స్పీకరు కల్పించుకుని సాంకేతికంగా మాత్రమే మంత్రి "లేదు" అని సమాధానం చెప్పడం సక్రమమే కావచ్చుననీ, అయితే చక్కెర ఫ్యాక్టరీ జనరల్ బాడీలో ఆ అధికారిపై ఆరోపణ చేసిన విషయం నిజమేననీ, అన్నారు.

అధికారిని సమర్థించవలసిన అగత్యం మంత్రికి లేదనీ, తప్పును అంగీకరించడమే మేలనీ కూడా శ్రీ రంగారెడ్డి అన్నారు.

తాను ఆ పోర్టుఫోలియోను స్వీకరించినప్పుడు చర్య గైకొన్నాననీ, ఈ ఫ్యాక్టరీ వ్యవహారాలను ఒక ప్రత్యేక ఆడిట్ పార్టీ పరిశీలించి సహకార సంఘాల రిజిస్ట్రార్‌కు రెండు నెలల క్రితం నివేదిక సమర్పించిందనీ, రిజిస్ట్రార్ తగు చర్య గైకొనగలరని కూడా మంత్రి చెప్పారు.

ఆ అధికారి ఒక సినిమాహాలు కట్టుకున్నాడని ఒక సభ్యుడు ఆరోపించగా, తనకు ఆ విషయం తెలియదని మంత్రి చెప్పారు.

ముఖ్యమంత్రి కల్పించుకుని ప్రభుత్వం ఏ అధికారినీ సమర్థించవలసిన అవసరం లేదనీ, స్పష్టం చేశారు. ఈ విషయంలో ప్రభుత్వానికీ, ప్రతిపక్షాలకూ మధ్య అభిప్రాయభేదం లేనేలేదనీ, నివేదిక పది రోజుల క్రితమే వచ్చిందనీ, రిజిస్ట్రార్ తగు చర్య గైకొనగలరని చెప్పారు.

శ్రీ డి. వెంకటేశం: ఈ సంఘటన జరిగి మూడేళ్ళు అయింది. ఆడిట్ పార్టీ పరిశీలనకు కొంతకాలం పట్టింది. ఈలోగా ఆయన దగ్గర నుండి డబ్బు వసూలు చేయడానికి ఏమైనా చర్యలు తీసుకున్నారా?

మంత్రి: చర్య తీసుకోవడానికి ముందు ఎంతమేరకు నిధులు దుర్వినియోగం అయినదీ నిర్ణయించాలి.

తిరుమల సందర్శనకు సాగి సూర్యనారాయణ రాజు నిర్ణయం

ఘాట్ రోడ్డుపై బస్సు ప్రమాదం జరిగినసందర్భంగా

హైదరాబాద్, మార్చి 27: తిరుమల ఘాట్ రోడ్డుపై నిన్న బస్సు ప్రమాదం జరిగిన సందర్భంగా తాను రేపు తిరుమలకు వెళ్తున్నట్లు రాష్ట్ర ధర్మాదాయశాఖ మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణరాజు నేటి ఉదయం అసెంబ్లీకి తెలియజేశారు.

అసెంబ్లీ నియమావళిలోని 341 వ నిబంధన క్రింద ఆయన మాట్లాడుతూ, ప్రమాదానికి సంబంధించిన వివరాలను ఆయన తెలియజేశారు. దేవస్థానం బస్సు ఒక చోట మలుపు తిరుగుతూ రోడ్డు చివరనగల గోడకు గుద్దుకుని 200 అడుగుల క్రిందకు దొర్లిపడిపోయింది. ఈ ప్రమాదం గురించి న్యాయ విచారణ జరిపించాలని శ్రీ సి. వి. కె. రావు కోరారు. ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు, క్షతగాత్రులకు, స్వల్ప మొత్తంలో నష్టపరిహారం చెల్లించడాన్ని గురించి శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి ప్రస్తావించారు. ఈ ప్రమాదం గురించి సమాచారం స్వయంగా తెలుసుకునే నిమిత్తం తాను తిరుమలకు వెళుతున్నట్లు మంత్రి సమాధానమిచ్చారు.

శాసనసభ్యుల దిగ్భ్రాంతి

హైదరాబాద్, మార్చి 27: తిరుమల కొండఘాట్ రోడ్డుపై నిన్న జరిగిన బస్సు ప్రమాదం దిగ్భ్రాంతిని కలిగించిందని శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం బోర్డు సభ్యులు శ్రీమతి సుమిత్రాదేవి, శ్రీమతి కమలాదేవి నేడు తెలియజేశారు.

ప్రమాదంలో మరణించిన వారికి సంతాపం ప్రకటిస్తూ, గాయపడినవారికి సానుభూతిని తెలియజేశారు.

కాలేజీలలో తెలుగు మీడియమ్ బోధన

అసెంబ్లీలో మంత్రి భాట్టం వివరణ

హైదరాబాద్, మార్చి 27: 1969—70 నుండి ప్రారంభం అయిన ఇంటర్ మీడియట్ కోర్సులలో తెలుగు మీడియం ప్రవేశపెట్టాలని 1968 లో ప్రభుత్వం నిశ్చయించిందనీ, 70—71 లో డిగ్రీ తరగతులలో కూడా తెలుగు మీడియం ప్రవేశపెట్టాలని నిశ్చయించిందనీ, సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి నేడు శాసనసభలో విద్యామంత్రి శ్రీ కృష్ణారావు తరఫున ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ తెలియజేశారు.

శ్రీ ఎస్. పాపిరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు ఆయన సమాధానమిస్తూ 1968 లో ప్రభుత్వం గైకొన్న నిర్ణయం ప్రకారం పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సులలోను, ప్రొఫెషనల్ కాలేజీలలోను ఇంగ్లీషు మీడియం కొనసాగుతుందని తెలియజేశారు.

కళాశాలలలో తెలుగు మీడియం సులభంగా అమలు జరగటానికై ముందుగా అన్ని పాఠశాలలలో కూడా తెలుగులోనే పాఠ్య బోధన జరగటం అత్యవసరమని శ్రీ శ్రీరామమూర్తి అన్నారు. అయితే ప్రైవేట్ మేనేజిమెంట్‌లోని పాఠశాలలు ఇతర భాషలలో కూడా విద్యాబోధన చేయవచ్చుననీ, కాని ఆ సందర్భాలలో తప్పనిసరిగా తెలుగును ఒక పాఠ్యాంశంగా ఉంచాలని, మంత్రి వివరించారు.

తెలుగు మీడియంలో ఇంటర్ మీడియట్ పరీక్షలో ఉత్తీర్ణులయిన విద్యార్థులను మెడిసిన్, ఇంజనీరింగ్ మొదలైన కోర్సులలో చేర్చుకోరాదన్న నిబంధనలేదని శ్రీ శ్రీరామమూర్తి స్పష్టం చేశారు.

యూనివర్సిటీ సంఘాలలో విద్యార్థులకు ప్రాతినిధ్యం

సెనెట్, సిండికేట్ మొదలైన వాటిలో విద్యార్థులకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని యూనివర్సిటీలు చేసిన సూచనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శ్రీ శ్రీరామమూర్తి శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డికి తెలియజేశారు. ముందుగా యూనివర్సిటీల చట్టాలను సవరించిన తర్వాతనే ఈవిధంగా విద్యార్థులకు ప్రాతినిధ్యం ఇవ్వటం సాధ్యం అవుతుందని ఆయన అన్నారు.

నాన్ గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ ఇంజనీర్లు

పబ్లిక్ వర్క్సు శాఖలో ఇరిగేషన్ విభాగానికి చెందిన 51 మంది నాన్ గ్రాడ్యుయేట్ అసిస్టెంట్ ఇంజనీర్లను భవనాలు, రహదారుల విభాగానికి కేటాయించారని, వీరి సర్వీసులను ఇంకా రెగ్యులరైజు చేయలేదని, పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ పి. హెచ్. వెంకట్రావు శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డికి తెలియజేశారు.

అధిక ధరలకు వ్యతిరేకంగావిద్యార్థుల ప్రదర్శన

విజయవాడలో ఏప్రిల్ 3 న హర్తాల్

విజయవాడ, మార్చి 27: దేశంలో నానాటికి పెరుగుతున్న అధిక ధరలకు నిరసనగా స్థానికంగా వున్న అన్ని కళాశాలల విద్యార్థులు నిరసన సమ్మె చేసి ప్రదర్శనలు, వూరేగింపు జరిపారు.

ఈ వూరేగింపులో ప్రభుత్వ కళాశాల, లయోలా కళాశాల, కె.బి.ఎన్. కళాశాల శాతవాహన కళాశాల ఇంకా ఇతర కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

పెరుగుతున్న ధరల వల్ల విద్యార్థులకు కలుగుతున్న అసౌకర్యాలను నివారించాలని స్థానిక ప్రభుత్వ కళాశాల విద్యార్థులు పట్టణంలో పెద్ద ప్రదర్శన జరిపారు.

మాంటిసోరికళాశాల విద్యార్థినులు కూడా పాల్గొన్నారు. స్థానిక మేరీస్టెల్లా కళాశాలకు అధికారులు సెలవు ప్రకటించారు.

పట్టణంలోని వివిధ కళాశాలల విద్యార్థులు తలపెట్టిన ఏప్రియల్ 3 హర్తాల్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ప్రభుత్వ కళాశాల విద్యార్థి సంఘం కార్యదర్శి శ్రీ కృష్ణరాజు విద్యార్థులకు నేడొక ప్రకటన చేశారు. విద్యార్థులు జరుపుతున్న అధికధరల వ్యతిరేక పోరాటంలో భాగంగా ఏప్రియల్ 3 హర్తాల్‌ను జయప్రదం చేయాలని ఆయన వివిధ ప్రజాసంస్థలకు, వర్తకులకు విజ్ఞప్తి చేశారు.

పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు

నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగినందుకు నిరసనగా ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులు తరగతులు బహిష్కరించి నేడు వూరేగింపు ప్రదర్శనలు జరిపారు. ఈ వూరేగింపు బందరు రోడ్డు నుంచి ఆంధ్రప్రభ కార్యాలయం మీదుగా బస్‌స్టాండు వరకు జరిగింది. 4వందల మంది విద్యార్థులు పాల్గొన్నారు. వూరేగింపుకు సంఘ కార్యదర్శి శ్రీ కె. బోస్ నాయకత్వం వహించారు. ఏప్రిల్ 3న హర్తాలు జయప్రదం చేయాలని విద్యార్థులు పురజనులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

ఐ.టి.ఐ. విద్యార్థులు అధిక ధరలకు నిరసన తెలియజేస్తూ ఈ రోజు క్లాసులకు వెళ్లకుండ బహిష్కరించిరి. వీరందరు కలిసి విజయవాడ పట్టణములో బెంజ కంపెనీ మీదుగా గవర్నరుపేట వరకు వూరేగింపు జరిపినారు.

అధిక ధరలతో పాటు విద్యార్థులకు యిచ్చు ఉపకార వేతనములు యిప్పటి కాలానుసారముగా పెంచవలసినదిగా ఆలాగే ఐ.టి.ఐ. అప్రెంటిస్ పీరియడ్‌లో యిచ్చుచున్న రు. 90లను రు. 120లకు పెంచవలసినదిగా ఐ.టి.ఐ. విద్యార్థులు విజ్ఞప్తి చేశారు.

నిత్యావసర వస్తువుల ధరలు ఎలా పెరిగిపోయాయో చెప్పడానికి ఒక ఉదాహరణగా అగ్గిపెట్టెలను చెప్పవచ్చు. డజను రు.1.15 పైసలు ఉంటుంది. మామిడికాయ మార్కు అగ్గిపెట్టెలు అమ్ముతున్నారు. దాని మీద ప్రకటనలు వేస్తున్నారు. ఒక పైపునే భాస్వరం వుంటున్నది.

అలాగే హాస్టలుకు [illegible] ప్రభుత్వ [illegible] వల్ల నూటికి 60 వంతులు

మిగతా 2 వ పేజీలో

చీకటిబజారు వ్యాపారం. ఆహార కల్తీల నిరోధానికి కఠిన చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 27: చీకటి బజారు వ్యాపారం, ఆహారం, ఔషధాల కల్తీని నిరోధించడానికి ప్రస్తుతం వున్న చట్టాన్ని మరింత కటినంగా రూపొందించాలనిచ్చిన ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని దేశీయాంగ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఆర్. ఎస్. మిర్ధా నేడు లోక్‌సభకు తెలియజేశారు.

శ్రీ వాయలార్‌రవి ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ అత్యావసర వస్తువుల చట్టానికి సంబంధించి లా కమిషన్ ఈ సందర్భంలో కొన్ని సూచనలు చేసిందని అన్నారు. వాణిజ్య శాఖ అత్యావసర వస్తువుల చట్టం క్రింది తప్పులకు సరిగా శిక్ష విధించాలని ప్రతిపాదించింది.

కల్తీ, చీకటి బజారు వ్యాపారం చేసినవారికి విధించే గరిష్ఠ కారాగారశిక్షను అయిదేండ్ల నుండి ఏడేండ్లకు హెచ్చించాలని, నేరస్థులకు బెయిల్ మంజూరు చేయరాదని లా కమిషన్ సిఫారసు చేసింది. కొన్ని కేసులలో నేరస్థులను బహిరంగంగా విమర్శించడానికి వీలుకల్పించే క్రొత్త ప్రతిపాదన చేయాలని కూడా సిఫార్సు చేయడం జరిగింది.

ఒక అనుబంధ ప్రశ్నకు శ్రీ మిర్ధా సమాధానమిస్తూ, ఆహార కల్తీని నిరోధించే ప్రభుత్వ యంత్రాంగాన్ని అయిదవ ప్రణాళికలో పటిష్ఠవంతం చేయనున్నట్లు తెలిపారు.

సాంస్కృతిక కార్యకలాపాలకై సెస్సువసూలు

సమీక్షాసంఘం సిఫార్సు

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27: రాష్ట్రంలో సాంస్కృతిక కార్యకలాపాలకు వనరులను హెచ్చించడానికై ప్రత్యేకంగా సెస్సు వసూలు చేయాలనీ, నిధులకు వినియోగించే మొత్తంలో ఒక శాతం సాంస్కృతిక కార్యకలాపాలకు కేటాయించాలనీ, సంగీత, నాటక, సాహిత్య లలితకళా అకాడమీల నిర్వహణపై పరిశీలన జరిపిన సమీక్షా సంఘం సిఫార్సు చేసింది.

సాంస్కృతిక కార్యకలాపాలపై ఎక్కువ మొత్తాలు ఖర్చు చేయాలని సూచిస్తూ, అది ఎంత మాత్రం వృధాకాదని కూడా ఈ కమిటీ స్పష్టంచేసింది.

ఈ కమిటీ నివేదిక నేటి ఉదయం శాసన సభకు సమర్పించారు.

సాంస్కృతిక వ్యవహారాలకు రాష్ట్ర స్థాయిలో ఒక కౌన్సిల్‌ను, ఒక ప్రత్యేక డైరెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలనీ రాయలసీమ తెలంగాణ, కోస్తా జిల్లాలలోను మరిరెండు ఫైన్ ఆర్ట్సు కళాశాలలను స్థాపించాలనీ, లలితకళా అకాడమీ పేరును రూపకళా అకాడమీగా మార్చాలని కూడా ఈ కమిటీ సిఫార్సు చేసింది.

అంతేకాక రవీంద్రభారతివంటి నాటకశాలలను విశాఖపట్నం, విజయవాడ, తిరుపతి, వరంగల్, సికింద్రాబాద్‌లలో నెలకొల్పాలని సమీక్షా సంఘం ఉద్ఘాటించింది.

తమిళనాడు. కర్నాటకల్లో పేదలకు సబ్సిడీగృహాలు

న్యూఢిల్లీ, మార్చి 27: గృహ నిర్మాణ, పట్టణ అభివృద్ధి సంస్థ మంజూరు చేసిన ఒక పథకం క్రింద ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, కర్నాటక, గుజరాత్‌లలో నిరుపేదలకు సబ్సిడీతో ఇండ్లకు గృహాలు లభిస్తాయి.

ఈ గృహాల ఖరీదు రు. 867 1700 మధ్య ఉండవచ్చును.

దక్షిణాది ఆహారమండలానికి రాష్ట్రప్రభుత్వ ప్రాతికూల్యం

అసెంబ్లీలో ఆర్థికమంత్రి స్పష్టీకరణ: మరికొన్ని అప్రోప్రియేషన్ బిల్లులకు ఆమోదం

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 27: దక్షిణాది రాష్ట్రాలను ఒకే ఆహారమండలంగా ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం అనుకూలం కాదని ఆర్థిక శాఖ మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి శాసనసభలో స్పష్టంచేశారు. అమ్మకంపన్ను ఎగవేత నివారణకు తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం కలదని అమ్మకం పన్ను శాఖను పటిష్ఠం చేయడానికి తగిన చర్యలను తాము, అవసరాన్ని బట్టి అదనపు సిబ్బందిని నియమించడానికి సంసిద్ధమని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు.

సప్లిమెంటరీ గ్రాంట్లకు అవసరమైన 180.85 కోట్ల మేరకు అప్రోప్రియేషన్ బిల్లుతో పాటు 1966—67లో అదనపు బిల్లుకు కావలసిన 6.31 కోట్ల వద్దులను శాసనసభ ఆమోదించింది.

ధరల పెరుగుదల పట్ల ప్రభుత్వం అప్రమత్తంగా ఉన్నదని ప్రభుత్వం ఈ విషయంలో జాగరూకతతో వ్యవహరిస్తున్నదని శ్రీ రామచంద్రారెడ్డి అన్నారు.

ఆహారరంగంలో ఉత్పత్తిదారులు, వినియోగదారుల ప్రయోజనాల మధ్య సమన్వయం సాధించ ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఆర్థిక మంత్రి వివరించారు. ఈ యేడాది ఆహారధాన్యాల సేకరణలో ప్రభుత్వం [illegible] ఆహారధాన్యాల [illegible] యంత్రాంగం పటిష్ఠం చేయగలదని అన్నారు. లేత కొబ్బరికాయలపై పన్ను తగ్గించే విషయమై పరిశీలించగలనని హామీ యిచ్చారు.

సభ్యుల విమర్శలకు సమాధానమిస్తూ, ధరల పెరుగుదల నిరోధానికి, బ్లాక్‌మార్కెట్ అరికట్టడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోగలదని అన్నారు.

బియ్యం టోకు వ్యాపారాన్ని స్వాధీనం చేసుకునే ప్రసక్తి లేదని దేశవ్యాప్తంగా అనుసరించవలసిన విధానమని ఆర్థిక మంత్రి స్పష్టం చేశారు. అంతమాత్రాన, రాష్ట్ర ప్రజల ఆహార అవసరాలను తీర్చడంలో ప్రభుత్వం వెనుదీయబోదని అన్నారు.

దక్షిణాది ఆహారమండలాన్ని ఏర్పాటు చేయడం వల్ల ఆంధ్రప్రదేశ్‌కు ప్రయోజనం ఉండదని, రాష్ట్రంలో ధరల పెరుగుదలకు అది దోహదం చేయగలదని ఆర్థికమంత్రి వివరించారు.

ఆహారధాన్యాల సేకరణను తీవ్రతరం చేయడమే కాక, ఆహారధాన్యాల ధరలను అదుపులో ఉంచడానికి ఎక్కువ డిపోలను ప్రారంభించ వలసి ఉంటుందని అన్నారు.

ఈ ఏడాది ఆరులక్షల టన్నుల [illegible] సేకరించాలని నిర్ణయించినప్పటికీ, ఇప్పటికే అయిదు లక్షల టన్నులను సేకరించడం జరిగింది. రాష్ట్రానికి ప్రత్యేకంగా ఆహారధాన్యాల కార్పొరేషన్ను ఏర్పాటు చేయడం మంచిదికాదని ఇప్పుడున్న కార్పొరేషన్‌లో లోపాలు వున్నప్పటికీ సవరించవచ్చునని అన్నారు.

గుజరాత్, బీహార్‌లలో ఇటీవల సంభవించిన సంఘటనలను ప్రస్తావించి, రాష్ట్ర ప్రభుత్వాన్ని భయపెట్టడానికి సభ్యులు ప్రయత్నించరాదని, ఆహారసమస్యలతోపాటు, ఇతర సమస్యలను పరిష్కరించడంలో ప్రభుత్వంతో సహకరించాలని మంత్రి శ్రీ రామచంద్రారెడ్డి విజ్ఞప్తి చేశారు.

అప్రోప్రియేషన్ బిల్లులపై చర్చను ప్రారంభిస్తూ అవినీతి నిరోధక శాఖను విజిలెన్సు విభాగానికి [illegible] చేయాలని శ్రీ ఎంకా సత్యనారాయణ కోరారు. పరిపాలనా వ్యవస్థలో మార్పులవసరమని శ్రీ సి. వి. కె. రావు సూచించారు.

శాస్త్రీయ పద్ధతులలో నాగార్జునసాగర్ ఆయకట్టును తిరిగి నిర్ణయించి అభివృద్ధిపరచాలని శ్రీ ఆంజనేయశర్మ కోరారు. కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ బి. రామశర్మ ప్రసంగిస్తూ, అమ్మకం పన్ను, ఎక్సైజు, విద్యుచ్ఛక్తి శాఖల్లో పెచ్చుపెరిగిన అవినీతి గురించి ఉదాహరణలు యిచ్చారు.

ధరల [illegible] శ్రీయుతులు [illegible] రెడ్డి, డాక్టర్ బి. చంద్రశేఖర్, కె. [illegible], కె. సత్యనారాయణ, శ్రీమతి సదాలక్ష్మి, కె. రంగదాసు,

(మిగతా 2వ పేజీలో)

శ్రీ ఆనందనామ సంII
చైత్ర శుద్ధ పంచమి
1974 మార్చి 28, గురువారం
శుద్ధ పంచమి రా. 11-14
కృత్తిక సా. 4-06
వర్జ్యం: ఉ. 6-00 వరకు

భగవద్గీత మనత

ఆధ్యాత్మిక కర్మానుష్ఠానమును గురించి మానవ జాతికి ఇంతవరకూ ప్రసాదించబడిన పవిత్ర సందేశములలోకెల్లా ఉత్తమోత్తమ సందేశము భగవద్గీతలో కానవగును. కర్మయోగ పద్ధతిని ఇంత నిర్దుష్టముగా నిరూపించిన గ్రంథము మరొకటి లేదు. మహాభారత సంహితాంతర్గతమైన ఆ ప్రసిద్ధాఖ్యానిక యందు, కర్మయోగపు మూలసూత్రములు అసమాన ప్రౌఢితోను, సునిశ్చితానుభవపూర్వకమైన అమోఘ దృష్టితోను, చిరస్థాయిగా ప్రతిపాదించబడి యున్నది.

—శ్రీ అరవిందుడు

ఆంధ్రప్రభ
1974 మార్చి 28, గురువారం

తిరుపతి కొండపై దుర్ఘటన

తిరుపతి కొండపై మరొక దుర్ఘటన. మంగళవారం ఉదయం ఘాట్ రోడ్డుపై స్వామి సన్నిధికి వెడుతున్న దేవస్థానం బస్సు ఘోరమైన ప్రమాదానికి గురి అయింది. ఎనిమిదిమంది ప్రాణాలు కోల్పోయారు. ముప్పయిమందికి పైగా గాయపడ్డారు. క్షతగాత్రులయినవారిలో కొందరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నట్లు తెలియవచ్చింది. చనిపోయినవారిలో డ్రైవర్ కూడా ఉన్నాడు. కండక్టరుకు రెండు కళ్లూ పోయాయి.

విచిత్రమేమిటి అంటే, కొండపైకి పదిమైళ్లు వెళ్లినతరవాత ఒకచోట పిట్టగోడను ఢీకొని రెండువందల అడుగుల లోయలోనికి దొర్లిపడిపోయిన బస్సును, అక్కడ ఒక పెద్దచెట్టు అడ్డుకోడం! నిజంగా ఇది ఆ శ్రీనివాసుని లీల అయి ఉండాలి. ఆపదమొక్కులవాడే ఆ మహావృక్షం రూపంలో అడ్డుకొని ఉండాలి. లేకపోతే బస్సు దాదాపు అయిదువందల అడుగుల అగాధంలోకి పడిపోయి తునాతునకలై ఉండేది. యాత్రికులందరూ నామరూపాలు లేకుండా ఘోరమరణం పొందేవారు.

సుమారు ముప్పయి ఏండ్లనాడు నిర్మాణమైన ఘాట్ రోడ్డు ఇది. అప్పటినుంచీ ఈ రోడ్డుపై కొన్ని ప్రమాదాలు జరగకపోలేదు. అయితే ఇంతటి దారుణమైన సంఘటన ఎన్నడూ జరగలేదు. ఇటీవల తిరుపతి చరిత్రలో యాత్రికులకు సంబంధించి చెప్పుకోదగిన దుర్ఘటనలు మూడు సంభవించాయి. తిరుమల దేవాలయం వద్ద స్వామివారి దర్శనార్థం బారులు తీర్చి నిలచిన జనసందోహంలో త్రొక్కిసలాటవల్ల పదిహేనుమంది ప్రాణాలు కోల్పోవడం జరిగింది. తరవాత నిరుడు రథోత్సవం సందర్భంగా రథం క్రిందపడి ముగ్గురు మరణించారు. ఇప్పుడీ సంఘటన మూడవది.

ఈ ప్రమాదానికి కారణం ఇదమిత్థంగా తెలియలేదు. ప్రమాదం సంభవించినది ఉదయం సుమారు ఆరుగంటలకు కనుక, ఆ సమయంలో కొండపై పొగమంచు క్రమ్ముకొనడం సహజం. కాని దేవస్థానం బస్సు డ్రైవర్లకు ఇది అలవాటైన వాతావరణమే. అలాంటప్పుడు ప్రమాదం ఎందుకు సంభవించినదని ప్రశ్న. ప్రభుత్వమే ఈ సంఘటనపై దర్యాప్తు జరిపి, ఈ ప్రశ్నకు సమాధానం చెప్పవలసి ఉన్నది.

తిరుపతి కొండపై వాహనాల రాకపోకలకు ప్రభుత్వం ఎన్నో భద్రతాచర్యలు గైకొన్నమాట వాస్తవమే. కాని, అవి చాలవని ఈ ప్రమాదం మరొకసారి స్పష్టం చేస్తున్నది.

ఘాట్ రోడ్డుపై పిట్టగోడను మరింత బలంగా, ఎత్తుగా నిర్మించడం అవసరంగా కనిపిస్తున్నది. అంతేకాదు, నిత్యం ఏడుకొండలవాని సందర్శనార్థం వెళ్లే వేలాది భక్తులలో, దేవస్థానం బస్సులలో వెళ్లేవారి సంఖ్యే చాల ఎక్కువ. అందువల్ల కొండమీదికి వెళ్లే యాత్రికుల ప్రాణాలన్నీ డ్రైవర్ల చేతులలో ఉంటాయని వేరే చెప్పనక్కరలేదు. అట్టి ప్రమాదకరంగా, పెక్కు మలుపులు తిరిగి ఉండే కొండపైకి ఘాట్ రోడ్డుమీద వాహనాలనడిపేటప్పుడు డ్రైవర్లు, ఇతర సిబ్బంది ఎంతో జాగ్రత్తగా మెలకువతో ఉండడమే కాక దాక్షచక్యాన్ని, బుద్ధికుశలతను ప్రదర్శించవలసి ఉంటుంది. నిజానిజాలు తెలియవు కాని, వీరు కొన్ని దురలవాట్లకులోనై ఉంటారన్న ఆరోపణ ఉన్నది. అదే నిజమైతే, ఇక అందరినీ రక్షించవలసినవాడు ఆ వేంకటేశ్వరుడే! ఏమైనా డ్రైవర్లు అలక్ష్యంతో ఉండకుండా వారికొక ప్రవర్తన నియమావళి లాంటిది ప్రవేశపెట్టవచ్చునేమో ఆలోచించవచ్చు.

ప్రమాదంలో మరణించినవారి కుటుంబాలకు దేవస్థానం ధనసహాయం ప్రకటించడం ధర్మమే. కాని ఇట్టి దారుణమైన సంఘటనలు పునరావృతం కాకుండా దేవస్థానం గట్టిచర్యలు తీసుకోవాలి. రోప్ వే, రెండవ ఘాట్ రోడ్డు నిర్మాణాలు సత్వరం పూర్తిచేయడంతోపాటు, దేవస్థానం ట్రాన్స్‌పోర్టు వ్యవహారాలపై సమగ్రమైన పరిశీలన జరపడానికి ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటుచేయడం కూడా అవసరంగా కనిపిస్తున్నది. ఎందుచేతనంటే అత్యధికమైన ఆదాయం వచ్చే తిరుపతి దేవస్థానం అనేక ప్రజాహిత కార్యక్రమాలు చేపట్టుతున్నా, విద్య, సాంస్కృతిక రంగాలలో ఎనలేని కృషి చేస్తున్నా, స్వామిని సేవించడానికి వచ్చే భక్తుల విషయంలో మాత్రం తగినంతగా శ్రద్ధ తీసుకొనడంలేదనే చెప్పవలసి ఉంటుంది. ఇటువంటి మహత్తరమైన దేవస్థానాల నిర్వహణలో వ్యాపారదృష్టి కాదు కావలసినది. నీతి, నిజాయితీ చిత్తశుద్ధి అవసరం. దేవస్థానం పేరుతో పలువురు వ్యాపారం చేస్తున్నారు. ఆధ్యాత్మిక చింతనకు, మానసిక వికాసానికి ఏకాంత, ప్రశాంత మందిరాలుగా విలసిల్లవలసిన దివ్యక్షేత్రాలు నానారకాల వ్యాపార కాలుష్య కేంద్రాలుగా తయారైనప్పుడు, పాపం పండుతున్నది, దేవుడి అనుగ్రహం తప్పుతున్నది. అందుకే ఇలాంటి అనర్థాలు సంభవిస్తున్నవి అని ప్రగాఢ విశ్వాసం కల భక్తులు అనుకోవడంలో తప్పులేదు.

ప్రమాదస్థలాన్ని సందర్శించడానికి వెడుతున్నట్లు దేవాదాయశాఖ మంత్రి ప్రకటించారు. ప్రమాదంపై దర్యాప్తు జరిపించడంతోపాటు, ఇకముందైనా ఇలాంటి దారుణాలు సంభవించకుండాను, దేవస్థానం యంత్రాంగం సక్రమంగా, శక్తివంతంగా పనిచేసేలాగును, తిరుపతి యాత్రికులకు సంపూర్ణ భద్రత, సౌకర్యాలు లభించేటట్లుగాను తగు చర్యలు తీసుకుంటారని ఆశిద్దాం.

ఆస్పత్రిలో ఫిలిం షూటింగుపై విమర్శ

(1వ పేజీ తరువాయి)

శాసనసభలో ముఖ్యమంత్రి జోక్యం కల్పించుకొంటూ, ముందుగా ప్రభుత్వం అనుమతి పొందకుండా ప్రభుత్వోద్యోగులు షూటింగులో పాల్గొన రాదన్న సభ్యుల వాదంతో ఏకీభవిస్తున్నానని, ఈ విషయాన్ని గురించి ఆరోగ్య శాఖ మంత్రికి సరిగా సమాచారం అందినట్లుగా కన్పించలేదని అన్నారు. (ప్రతి పక్షాల నుంచి హర్షధ్వానాలు).

శ్రీ రాజమల్లు: అప్పుడు. వారు ముందుగా అనుమతి తీసుకోవాలి. ఇకమీదట ఈవిధంగా అనుమతించడం జరుగదు.

శ్రీ వి. శ్రీకృష్ణ: ప్రకాశం జిల్లాకు చెందిన ఒక రోగికి "సెప్టిక్" అయిందని నాకు బాగా తెలుసు. ఆపరేషన్ థియేటర్ను దుర్వినియోగపరచడమే దీనికి కారణమని డాక్టర్లు అన్నారు.

శ్రీ రాజమల్లు: ఆవిషయానికి సంబంధించి నావద్ద సమాచారం లేదు.

శ్రీ వి. శ్రీకృష్ణ: వైద్యాధికారులు వాస్తవాలను మంత్రికి తెలియచేయకపోవడమే ఇందుకుగల కారణం.

శ్రీ పి. జనార్దన రెడ్డి: ఆపరేషన్ థియేటర్ను, అందులోని పరికరాలను ఇతర సామగ్రిని, విద్యుచ్ఛక్తిని ఉపయోగించినందుకు సినిమావారినుంచి ఏమైనా ఫీజు వసూలు చేశారా?

ఆరోగ్యమంత్రి: ఫీజు ఏమీ వసూలు చేయలేదు.

ఖాదీ ఉద్యోగుల ఊరేగింపు

హైదరాబాద్, మార్చి 27: సమ్మె చేస్తున్న ఆంధ్రప్రదేశ్ ఖాదీ, గ్రామీణ పరిశ్రమల బోర్డు ఉద్యోగులు, రేపు ఉదయం [illegible] ప్రశాంతంగా ఊరేగింపు జరుపుతారు.

ఉద్యోగుల నాయకులు శాసనసభ స్పీకర్ శ్రీ పి. రంగారెడ్డి, ముఖ్యమంత్రి శ్రీ జె. వెంగళరావు, ఆర్థిక మంత్రి శ్రీ ఎమ్. [illegible] చెన్నారెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీ ఎ. [illegible]

పుదుచ్చేరి మంత్రివర్గం రాజీనామా

(1వ పేజీ తరువాయి)

తరువాత వోట్ ఆన్ అకౌంట్ తీర్మానంపై వోటింగు జరిగింది.

శ్రీ కరుణానిధి మౌనం

మద్రాసు, మార్చి 27: పుదుచ్చేరిలో అన్నా డి. ఎమ్. కె.; సి. పి. ఐ. మిశ్రమ మంత్రివర్గం వోడిపోయిన విషయాన్ని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎమ్. కరుణానిధికి తెలియచేయగా, ఆయన దీనిపై వ్యాఖ్యానించడానికి నిరాకరించారు.

ప్రతిపక్షాలపై శ్రీరామస్వామి విమర్శ

గవర్నర్కు రాజీనామా సమర్పించిన అనంతరం శ్రీ రామస్వామి ఒక ప్రకటన చేస్తూ, తన ప్రభుత్వాన్ని వోడించాలనే ఏకైక లక్ష్యంతో, పాత కాంగ్రెస్, కొత్త కాంగ్రెస్, డి. ఎమ్. కె. పార్టీలు మౌలిక సూత్రాలను సైతం విస్మరించి చేతులు కలిపి వ్యవహరించాయని విమర్శించారు.

కొత్త కాంగ్రెస్, నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా మాత్రమే వ్యవహరిస్తుందని పార్టీ అధ్యక్షుడు డాక్టర్ శంకర్ దయాల్ శర్మ స్పష్టం చేసినప్పటికీ, ఇప్పుడు తద్భిన్నంగా వ్యవహరించిందని కూడా శ్రీ రామస్వామి పేర్కొన్నారు.

ఇటీవల జరిగిన ఎన్నికలలో ప్రజలు అత్యధికంగా వోట్లువేసి అన్నా డి. ఎమ్. కె., సి. పి. ఐ. లను గెలిపించారని పేర్కొంటూ, కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్, డి. ఎమ్. కె. లు అనుసరించిన ప్రజావ్యతిరేక, ప్రజాస్వామ్య వ్యతిరేక కార్యకలాపాలను తుదముట్టించి, వారికి గుణపాఠం చెప్పగలరనే విశ్వాసం తనకు ఉన్నదని శ్రీ రామస్వామి ప్రకటించారు.

గవర్నర్కు రాజీనామా సమర్పణ

అసెంబ్లీలో, మంత్రివర్గం పడిపోయిన కొద్దిసేపటికే ముఖ్యమంత్రి, మంత్రివర్గాన్ని సమావేశపరచి, రాజీనామా నిర్ణయం గైకొన్నారు. తరువాత ఈ నిర్ణయాన్ని మిశ్రమ ప్రభుత్వాన్ని బలపరుస్తున్న పార్టీలకుచెందిన శాసనసభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు.

శ్రీ రామస్వామి తన మంత్రివర్గ సహచరులతో కలిసి రాజభవన్కు వెళ్లి, రాజీనామాను సమర్పించారు. అంతేకాక, నూతన ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి అవసరమైన మెజారిటీ ఏ ఒక్క పార్టీకీ లేనందున, తిరిగి ఎన్నికలు జరపడానికి వీలుగా అసెంబ్లీని రద్దుచేయవలసిందిగా రాష్ట్రపతికి సిఫార్సు చేయవలసిందని ఆయన గవర్నర్ని కోరారు.

పుదుచ్చేరిలో అన్నా డి. ఎమ్. కె. మంత్రివర్గం మార్చి ఆరవ తేదీన పదవీస్వీకార ప్రమాణం చేసింది. సి. పి. ఐ. సభ్యుడు శ్రీ వి. సుబ్బయ్య తరువాత మంత్రివర్గంలో చేరారు. శాసనసభ తొలి సమావేశాలు నిన్ననే ప్రారంభమయ్యాయి.

సైనిక స్థావరాలపై నిక్సన్ యత్నాలకు ప్రతిఘటన

వాషింగ్టన్, మార్చి 27: నిక్సన్ ప్రభుత్వం హిందూ మహాసముద్రంలో ఒక సైనిక స్థావరం ఏర్పాటుచేసే ప్రయత్నాలకు ఆటంకాలు కల్పించగల ఒక కొత్త శాసనం చేయటానికి అమెరికా కాంగ్రెస్లో కొన్ని వర్గాలవారు యోచిస్తున్నట్లు విశ్వసనీయంగా తెలుస్తున్నది.

హిందూమహాసముద్ర ప్రాంతంలో ఆయుధ పోటీలు విరమించాలని కోరుతూ ఆస్ట్రేలియా ప్రభుత్వం ఇటీవలనే అమెరికాకు, రష్యాకు సందేశాలు పంపింది.

ఆస్ట్రేలియా ప్రభుత్వం చేసిన ఈ విజ్ఞప్తిని అమెరికా ప్రభుత్వం ఆమోదించటం అవసరమని సెనేటర్ పెల్ విస్పష్టం చేశారు. డీగో గార్షియాలో సైనిక స్థావరం ఏర్పాటుచేసే ప్రతిపాదనను ఆయన తీవ్రంగా ప్రతిఘటిస్తున్నారు.

రంజీ ట్రోఫీ:

కర్నాటక ప్రథమ విజయం

జైపూర్, మార్చి 27: నేడు ముగిసిన క్రికెట్ ఫైనలులో రాజస్థాన్ను 185 పరుగుల తేడాతో వోడించి, కర్నాటక మొదటి సారిగా రంజీట్రోఫీ గెల్చింది.

మొదటి ఇన్నింగ్సు మీద 100 పరుగుల అధిక్యం సాధించి, రెండవదానిలో 212 పరుగులు చేసినపిదప, కర్నాటక ప్రసన్న 5 వికెట్లతో, చంద్రశేఖర్ (3), విజయకుమార్, జయప్రకాష్ (చెరొకటి) తోడ్పాటుతో, రాజస్థాన్ 2వ ఇన్నింగ్సు 127 పరుగులకు కట్టడి చేసి, తన జట్టుకు చారిత్రాత్మక విజయం సాధించాడు. ఈఫలితం వల్ల ప్రసన్న ఇంగ్లండ్కు వెళ్లే భారత క్రికెట్ జట్టుకు వైస్ కెప్టెన్గా వెళ్లే అవకాశం బాగా పెరిగింది. వెంకట రాఘవన్ జట్టులో స్థానం పొందుట కూడా అనుమానాస్పదమని చెప్పవచ్చు.

స్కోరు: కర్నాటక: 276, 212
రాజస్థాన్: 176, 127 (పార్థసారథి శర్మ 51, హనుమంతసింగ్ 20)

పార్థసారథిశర్మ ఇంగ్లండ్ పర్యటనకు ఎన్నిక కావటం కష్టమని తోచినా, నేటి బాటింగ్ వల్ల సెలక్టర్ల పునరాలోచనకు అవకాశం [illegible] చేయవచ్చునని తోస్తుంది.

సహకార చక్కెర ఫ్యాక్టరీల ఆర్థిక పరిస్థితిలో మెరుగుదల

శాసనసభలో మంత్రి శ్రీ రాజారాం వివరణ

హైదరాబాద్ మార్చి 27: రాష్ట్రంలో సహకారరంగంలో [illegible], ప్రైవేటు రంగ యాజమాన్యంలో 9, ప్రభుత్వ రంగంలో 2 చక్కెర ఫ్యాక్టరీలు ఉన్నాయని, [illegible] శాఖామంత్రి శ్రీ రాజారాం నేడు శాసనసభకు శ్రీ ఎం. నారాయణరెడ్డి అడిగిన ఒక ప్రశ్నకు ముఖ్యమంత్రి తరఫున సమాధానమిస్తూ తెలియజేశారు. సహకార చక్కెర ఫ్యాక్టరీలు రోజుకు 7,550 టన్నులు, ప్రైవేటు ఫ్యాక్టరీలు 16 వేల టన్నులు, ప్రభుత్వ రంగంలోని ఫ్యాక్టరీలు 5,250 టన్నులు చెరకును వినియోగించగలవని ఆయన తెలియజేశారు.

సహకార రంగంలోని చక్కెర ఫ్యాక్టరీల ఆర్థిక పరిస్థితి పూర్వంకంటే ఇటీవల కొంత మెరుగు పడినట్లు శ్రీ రాజారాం తెలియచేశారు. వర్షాభావం వలన చెరకు పంట తగ్గిపోవటం, పండిన చెరకులో కూడా కొంతభాగం బెల్లం ఉత్పత్తికి, ఖండసారి ఉత్పత్తికి సరఫరా కావటం మొదలైనవాటి ఫలితంగా చక్కెర ఫ్యాక్టరీలకు తగినంత చెరకు సరఫరా కావడం లేదని, ఇందువలన ఫ్యాక్టరీలకు నష్టం వస్తున్నదని, శ్రీ రాజారాం వివరించారు.

బోధన్లోని సహకార చక్కెర ఫ్యాక్టరీకి ఇప్పటికి దాదాపు రు. 90 లక్షలు నష్టం వచ్చిన దృష్ట్యా ఈ ఫ్యాక్టరీని నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అప్పగిస్తారా అని శ్రీ నారాయణరెడ్డి ప్రశ్నించారు. అయితే ఈ సహకార చక్కెర ఫ్యాక్టరీకి 1971—72 లో రు. 11.2 లక్షలు లాభం వచ్చిందనీ, దీనిని నిజాం షుగర్ ఫ్యాక్టరీకి అప్పగించే ప్రశ్న లేదని, శ్రీ రాజారాం స్పష్టం చేశారు.

చేనేతపరిశ్రమ సమస్యలు

చేనేత పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను పరిశీలించి, ఈ పరిశ్రమ అభివృద్ధికి తగిన సూచనలు చేయడానికై కేంద్రప్రభుత్వం ఒక ఉన్నతాధికార సంఘాన్ని నియమించిందని, ఈ సంఘంలో శ్రీ కొండా లక్ష్మణ్ కూడా సభ్యుడని, శ్రీ రాజారాం శ్రీ ఎ. నాగిరెడ్డికి తెలియజేశారు.

ఈ సంఘంలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధి అయిన పరిశ్రమలశాఖ కార్యదర్శి ఒక్క సమావేశానికి కూడా హాజరు కానిమాట వాస్తవమేనా అని ప్రశ్నించగా, ఆ విషయం తనకు తెలియదని మంత్రి సమాధానమిచ్చారు.

తణుకు తాలూకాలోని వేల్పూరుకు చెందిన వరసన్నపేట చేనేత సహకారసంఘంవారు దొంగలెక్కలతో రు. 10,395 మేరకు రిబేట్ను ప్రభుత్వం నుండి వసూలు చేసినమాట వాస్తవమేనని శ్రీ రాజారాం అంగీకరించారు. ఇందుకు బాధ్యులైన వారిపై చర్యలు గైకొంటున్నట్లు ఆయన శ్రీ వంకా సత్యనారాయణకు తెలియచేశారు.

అనంతపురం జిల్లాలో కూడా ఇటువంటి సంఘటన ఒకటి జరిగినట్లు ఒక సభ్యుడు మంత్రి దృష్టికి తేగా, స్పష్టమైన సందర్భాలు తనకు తెలియజేసినట్లయితే తాను దర్యాప్తు జరిపించగలనని శ్రీ రాజారాం హామీ యిచ్చారు.

సిమెంట్ పేరుతో మట్టి అమ్మకం

న్యూఢిల్లీ, మార్చి 27: దేశంలో బ్లాక్ మార్కెట్లో అమ్మకం అవుతున్న సిమెంటులో దాదాపు 65 శాతం కేవలం మన్ను మాత్రమే అని ఇటీవల భారతీయ వినియోగదారుల మండలి జరిపిన పరిశీలనలో తేలింది.

దేశంలోని వివిధ ప్రాంతాలలో అమ్మకం అవుతున్న 'సిమెంటు' శాంపుల్సును ఈ మండలి సేకరించి పరిశీలన జరిపించగా, ఈ "సిమెంటు" పేరుతో అమ్మకం అవుతున్నది 'మన్ను' మాత్రమేనని వెల్లడి అయింది.

ఢిల్లీ, కలకత్తా, మద్రాసు, బొంబాయి, మొదలైన పెద్ద నగరాలలో సిమెంటు ధర బ్లాక్ మార్కెట్లో బస్తాకు రు. 36 వరకు ఉన్నట్లు ఈ మండలి జరిపిన పరిశీలనలో తెలియ వచ్చింది.

5వ ప్రణాళికలో చెరకు ఉత్పత్తి లక్ష్యంపై రాష్ట్రాల అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 27: అయిదవ ప్రణాళిక మొదటి సంవత్సరంలో చెరకు ఉత్పత్తిపై నిర్ణయించబడిన లక్ష్యాన్ని సాధించలేకపోవచ్చునని ఆంధ్రప్రదేశ్, గుజరాత్ తప్ప చెరకును ఉత్పత్తి చేసే అన్ని రాష్ట్రాలు భావిస్తున్నాయి.

ఉత్పత్తి మొత్తాన్ని పెంచాలంటే అధిక హెక్టార్లలో ఈ పంటను పండించాలని, [illegible] ఎరువుల సరఫరా పరిస్థితిలో ఇది అసాధ్యమని భావించబడుతున్నది.

అయిదవ ప్రణాళికా కాలంనాటికి అంటే 1978—79లో 1170 మిలియన్ల టన్నుల చెరకు ఉత్పత్తి కావాలని నిర్ణయించారు. ప్రణాళిక మొదటిసంవత్సరంలో 134 టన్నుల ఉత్పత్తి కావాలని అంచనా వేశారు. ఈ అంచనా ప్రకారం 1973—74 లో 2.88 లక్షల హెక్టార్లలో ఈ పంటను పండించవలసి ఉంటుంది. నిరుడు 2.80 లక్షల హెక్టార్లలో మాత్రమే చెరకును పండించారు.

చెరకు పంటకు నీటివసతి హెక్టార్లు, ఎరువుల సరఫరా సక్రమంగా జరగనందువల్ల ఈ లక్ష్యాన్ని సాధించలేదు.

కాంగ్రెస్ గడ్డి

బరోడా, మార్చి 27: బొంబాయి విక్టోరియా టెర్మినస్ రైల్వే స్టేషన్ 10వ నెంబరు ప్లాట్‌ఫారమ్కు సమీపాన దిశగా విపరీతంగా పెరిగిన "కాంగ్రెస్ గడ్డి" వలన దురద, తామర, వాపు వంటి రుగ్మతలు పొడసూపుతున్నాయట.

బ్రెజిలు జన్మస్థానమైన యీ కాంగ్రెస్ గడ్డి కలుపు మొక్కల జాతికి చెందినది. మన దేశంలో పూనాలో దీనిని ప్రప్రథమంగా గుర్తించారు. ప్రత్యేకవిశేషమేమంటే యీ గడ్డి మహిళలకు, పిల్లలకు ఎలాంటి హాని కలిగించదు. ఒక్క పురుషులకే యిది పైరకం వ్యాధులు కలిగిస్తుంది.

ప్రముఖ చర్మ రోగ శాస్త్ర వేత్త డాక్టర్ బి. ఎస్. వర్మ యీ అంశాలను బరోడాలో పత్రికా విలేఖరులకు తెలిపారు.

దక్షిణాది ఆహార మండలం

(1వ పేజీ తరువాయి)

ఎ. వెంకటరెడ్డి, కుమారి కె. కమల, సిహెచ్. కాశయ్య, శ్రీమతి రాణి మందిరేఖ, శ్రీ జె. దామోదరరావు అనేక సూచనలు చేశారు.

ఆ ప్రశ్నలలో జరిగే క్రమాలను గురించే శ్రీమతి ఈశ్వరీబాయి ఉదహరించారు. అతి విధంగా రాష్ట్రంలో శాంతిభద్రతల పరిస్థితి క్షీణిస్తున్నదని, మార్చి నెలలోపే ఆరుగురు మార్క్సిస్టు సభ్యులు హత్య గావించబడినారని పేర్కొన్నారు.

శాసనసభ ఆవరణలో పి. ఎ. సి. పోలీసుల ఉనికి పట్ల సయ్యద్ హసన్ అభ్యంతరం తెలిపారు. చర్చను ముగిస్తూ ధరల పెరుగుదల నరికట్టుటలో ప్రభుత్వ వైఫల్యానికి చూపిన కారణాలు ఏమాత్రం సమంజసంగా లేవని కమ్యూనిస్టు పక్ష నాయకుడు శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ పేర్కొన్నారు. చక్కెర ఫ్యాక్టరీలను, టెక్స్‌టైల్ మిల్లులను జాతీయం చేయాలని భూసంస్కరణల అమలుకు ప్రత్యేక యంత్రాంగాన్ని నెలకొల్పాలని సూచించారు.

విజయవాడలో విద్యార్థుల ప్రదర్శన

(1వ పేజీ తరువాయి)

పెంచారు. ఇంకా ఉత్పత్తి సన్నాలు తన ధరల పెరుగుదలను ప్రకటించాల్సి వున్నది. ఒక మధ్యతరగతి కుటుంబికుడు టూత్ పేస్టులు మానివేసి మళ్లీ పండుం పుల్లలకు పద్దాం అన్నాడు.

పండ్లరసాల ధరలు వేసవి కాలం రాగానే కొద్దిగా పెరగడం కద్దు. ఈ యేడాది రస్ఫలు ప్రూట్ 680 మి.లీ. సీసా రు. 7.75పైసలు చెప్తున్నారు.

విద్యార్థి నాయకుల ప్రకటన

అధిక ధరలకు నిరసనగా ఈ రోజు విద్యార్థులందరు సమ్మెలో పాల్గొని విజయవంతం చేసినందుకు ఎస్.ఆర్.ఆర్.అండ్ సి.వి.ఆర్. ప్రభుత్వ కళాశాల విద్యార్థి నాయకులు కె.జేవిడ్ జ్యోతి, కె.హరిప్రసాద్, బి. జానకి రామారావు అభినందనలు తెలియచేస్తూ, విద్యార్థి లోకము యొక్క ఈ నిరసనను ప్రభుత్వము వెంటనే గుర్తించి ధరలను అదుపులోనికి తేవాలని ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. 3వ తారీఖున జరిగే హర్తాల్ను జయప్రదం చేయాలని కోరుతున్నాము.

అనంతరం లయోలా కళాశాల, కె.బి.ఎన్. కళాశాలవారు ఊరేగింపుగా కలెక్టర్ కార్యాలయముకు వెళ్లి మెమోరాండం సమర్పించారు. మెమోరాండం సమర్పించిన వారికి ఆంధ్ర లయోలా కళాశాల అధ్యక్షుడు శ్రీ ఎం.ఎస్. ఆర్.కె.రెడ్డి, ఆంధ్ర [illegible] ప్రధాన కార్యదర్శి ఎ.వి.ఎల్.నరసింహారావు, కె.బి.ఎస్. కళాశాల అధ్యక్షుడు శ్రీ సి.హెచ్. [illegible] నాయకత్వం వహించారు. బ్లాక్‌మార్కెట్‌వారిపై [illegible] విద్యార్థుల సహాయాన్ని కోరారు.

'మార్చి 30న కాకినాడ బంద్'

కాకినాడ, మార్చి 27: విద్యార్థి యువజన [illegible] ఆధ్వర్యంలో ధరల పెరుగుదలకు నిరసనగా 30వ తేదిన కాకినాడ బంద్ జరుపుతున్నారు. [illegible]

[illegible] గోదావరి జిల్లా [illegible] జిల్లా కార్యదర్శి శ్రీ కె. జగ్గారావు అధ్యక్షుడుగా [illegible] ఎన్నికయ్యారు. శ్రీ [illegible] నారాయణ (ఉపాధ్యక్షులు), శ్రీ డి. పి. [illegible] (కార్యదర్శి), శ్రీ [illegible] (సంయుక్త కార్యదర్శి), శ్రీ కె. వెంకట రత్నం (కోశాధికారి), కూడా ఎన్నికయ్యారు.

తుంగభద్రలో లెవెల్ కాలువకు నీరు సరఫరా

శ్రీ కృష్ణమూర్తినాయుడు వివరణ

హైదరాబాద్, మార్చి 27: తుంగభద్ర ప్రాజెక్టు లో లెవెల్ కెనాల్ ఆయకట్టు క్రింద ఆంధ్రప్రదేశ్లో ఉన్న భూములకు తగినంతగా నీరు సరఫరా చేయటానికి తుంగభద్ర ప్రాజెక్టు బోర్డు హామీ ఇచ్చిందని మధ్యతరహా ఇరిగేషన్ మంత్రి శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు నేడు శాసనసభలో తెలియజేశారు.

శ్రీ హెచ్. సత్యనారాయణరావు, శ్రీ రాజరత్నారావు నోటీసు ఇచ్చిన ఒక సావధాన తీర్మానానికి శ్రీ కృష్ణమూర్తి నాయుడు సమాధానమిస్తూ, లోలెవెల్ కెనాల్కు మొత్తం 731 క్యూసెక్కుల నీరు కేటాయించగా, కాలువలోని లోపాలవలన ఈ నీరు సక్రమంగా అందటంలేదని వివరించారు. ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం తుంగభద్ర ప్రాజెక్టు బోర్డుతో సంప్రదింపులు జరుపుతున్నదని, ఆయన తెలియ జేశారు.

కడప-కర్నూలు కాలువకు నీటి సరఫరా

శ్రీ ఎం. సుబ్బారెడ్డి, శ్రీ బి. వెంకటరెడ్డి, శ్రీ కె. బి. నరసప్ప, నోటీసు ఇచ్చిన మరొక సావధాన తీర్మానానికి శ్రీ కృష్ణమూర్తి నాయుడు సమాధానమిస్తూ, జిల్లా కలెక్టర్ల కడప — కర్నూలు కాలువకు ఏప్రిల్ 30 వరకు నీటిని సరఫరా చేయాలని ఆదేశిస్తూ ప్రభుత్వం ఉత్తరువులు జారీచేసినట్లు తెలియ చేశారు.

ఇంగ్లీషుమీడియం సెక్షన్లు

శ్రీ ఎస్. శ్రీనివాసులురెడ్డి నోటీసు ఇచ్చిన ఒక సావధాన తీర్మానానికి విద్యామంత్రి తరఫున సాంఘిక సంక్షేమ మంత్రి శ్రీ శ్రీరామమూర్తి సమాధానమిస్తూ, డిగ్రీ తరగతులలో ఇంగ్లీషు మీడియం కోరేవారు కనీసం 65 మంది విద్యార్థులు ఉన్నట్లయితే ఇంగ్లీషు మీడియం సెక్షన్ లను ప్రారంభించటానికి ప్రభుత్వం అనుమతిస్తున్నదని తెలియజేశారు. ఈవిధంగా ఈ సంవత్సరంలో 9 కాలేజీలకు అనుమతిని మంజూరు చేసినట్లు ఆయన వెల్లడించారు.

న్యూఢిల్లీ, మార్చి 27 బాబా అణుశక్తి పరిశోధన కేంద్రంలో పనిచేసే ఇద్దరు శాస్త్రజ్ఞుల మరణంపై పోలీసుల నివేదిక కోసం ప్రభుత్వం ఎదురు చూస్తున్నట్లు లోకసభలో తెలియ జేయబడింది.

ఫ్లూరోసిస్ వ్యాధి నివారణకు రక్షిత నీటిసరఫరా పథకాల అమలు

అసెంబ్లీలో శ్రీ రాజమల్లు వెల్లడి

హైదరాబాద్, మార్చి 27: రాష్ట్రంలో 80 గ్రామాలలో జరిపిన సర్వేలో ఫ్లూరోసిస్ వ్యాధి కొన్నిచోట్ల వున్నట్లు కనుగొన్నదని మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలలో లభించే నీటిలో వున్న ఫ్లూరోసిస్ ను నిరోధించే నిమిత్తం రక్షిత జలాలను సరఫరాచేసే పథకానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి శ్రీ కె. రాజమల్లు నేడు అసెంబ్లీకి తెలియ చేశారు.

ఫ్లూరోసిస్ను అరికట్టడానికి రక్షిత నీటిసరఫరా ఒక్కటే మార్గమని ప్రభుత్వం అభిప్రాయ పడినట్లు శ్రీ రాజమల్లు అనుబంధప్రశ్నలకు సమాధానమిస్తూ తెలిపారు.

నిధులు లభించినంత మేరకు, ఈ పథకాలను చేపట్ట వలసిందిగా పంచాయతీసమితులకు సలహా ఇవ్వనున్నట్లు ఆయనసూచించారు.

జాతీయ పౌష్టికాహారసంస్థ (ఎన్.ఐ.ఎన్.) గతఏడాది గుంటూరు, నల్గొండ జిల్లాలలోని

హైదరాబాద్లో ఏప్రిల్ 5న మహారుద్రయజ్ఞం

హైదరాబాద్: మార్చి 27: శ్రీ [illegible] ఏర్పాటు చేసింది.

ఏప్రిల్ 4న [illegible] ఊరేగింపు జరుగుతుంది. ఏప్రిల్ 5న [illegible] మంత్రి శ్రీ సాగి సూర్యనారాయణ రాజు [illegible] చేస్తారు.

ఏప్రిల్ 7న పూర్ణాహుతి, జరుగుతుంది. 8న [illegible] అన్నదానం చేస్తారు.

సుప్రసిద్ధ స్వాతంత్ర్య యోధుడు శ్రీ కాకుమాను నరసింహారావు మృతి

తెనాలి, మార్చి 27: సుప్రసిద్ధ స్వాతంత్ర్య యోధుడు శ్రీ కాకుమాను నరసింహారావు (70) నేటి ఉదయం [illegible] రు. 200 [illegible] [illegible]

తెలుగునాడు

పాయకరావుపేట

పాయకరావుపేటలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మార్చి 15న మెడికల్ ఆఫీసర్ శ్రీ యు.వి. ఎస్. దాస్ కుటుంబ నియంత్రణకు సంబంధించిన అభిప్రాయ సేకరణ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శిక్షణ కార్యక్రమానికి 25 మంది ప్రముఖ గ్రామస్తులను ఎన్నిక చేశారు. కుటుంబ నియంత్రణ పై ఇంకా ఎక్కువగా ప్రచారం చేయడానికి, ఎక్కువ మంది గ్రామస్తులు ఈ కుటుంబ నియంత్రణ అనుసరించేటట్లు చేయుటయే ఈ శిక్షణ లక్ష్యం. ఈ సందర్భంగా 'జనాభా పెరుగుదల, కుటుంబ నియంత్రణ ప్రాధాన్యత' అను అంశం పై డాక్టర్ యు.వి.ఎస్. దాస్ ప్రసంగించారు. "అభిప్రాయాల గూర్పి" అనే అంశం పైన ఆయన ఒక సదస్సును కూడ నిర్వహించారు. కుటుంబ నియంత్రణ శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీ ఉపాధ్యక్షుడు శ్రీ కె. వెంకటరావు ప్రారంభించారు. కుటుంబ నియంత్రణకు సంబంధించిన వివిధ పరికరాలు, చార్టుల ప్రదర్శనను శ్రీ రాజా సాగి సూర్యనారాయణ రాజా ప్రారంభించారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. సీతారామ రాజా హాజరైనారు. శ్రీ కె. వి. రాజారావు వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

మేడూరు

మేడూరులోని శ్రీ యలమంచి వెంకటరత్నం మెమోరియల్ జిల్లాపరిషత్తు ఉన్నత పాఠశాల వార్షికోత్సవం శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షతన 14న జరిగింది. మంత్రి శ్రీ చనుమోలు వెంకట్రావు విద్యార్థులకు బహుమతులు అందచేశారు. శ్రీ కంపాల సూర్య ప్రకాశరావు, శ్రీ కాకాని రామమోహనరావు, శ్రీ ని. రామారావు ప్రసంగించారు. శ్రీ డి.వి. ఎస్. హయగ్రీవం వందన సమర్పణ చేశారు. విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలు యిచ్చారు.

విజయనగరం

విజయనగరం ప్రభుత్వ మహారాజా సంస్కృత కళాశాల మాజీ ఆంధ్రోపన్యాసకులు శ్రీ శ్రీ పైష్యం వెంకట నరసింహభాష్యకరాచార్యులు (62) మార్చి17న విజయనగరంలో కాలధర్మం చెందారు ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు.

శ్రీ ఆచార్యుల వారు ప్రౌఢ-వ్యాకరణానికి, అనంతుని ఛందోదర్పణానికి వ్యాఖ్యానాలు, శ్రీకూర్మనాథ స్వామి సుప్రభాతం ఉత్తర హరివంశానికి వ్యాఖ్యానం మొదలైనవి వ్రాశారు.

ఒంగోలు

ఒంగోలు జిల్లా మెడికల్, హెల్త్ ఆర్గనైజేషన్ వారు ఇటీవల ఎ. బి. ఎం. జూనియర్ కళాశాలలో జనాభా సమస్యపై సదస్సు నిర్వహించారు. దీనిలో పట్టణంలోని విద్యార్థి నాయకులు పాల్గొన్నారు. ప్రిన్సిపల్ శ్రీ జె. [illegible] అధ్యక్షత వహించారు. శ్రీ వి. వి. రత్నం స్వాగతం చెప్పారు. డాక్టర్ బి.వి.ఎల్. నారాయణ, శ్రీమతి ఎం. బి. సావిత్రి డాక్టర్, వై. ప్రభావతి వివిధ విషయాలపై మాట్లాడారు.

డోర్నకల్

జిల్లెళ్లమూడి అమ్మ, మాతృశ్రీ అనసూయాదేవి మార్చి 9వ తేదీ రాత్రి డోర్నకల్ వచ్చారు. అమెకు భక్తకోటి పూర్ణకుంభంతో, వేదపారాయణతో ఘన స్వాగతం యిచ్చారు. అమ్మ తెలంగాణాలో పర్యటించడం యిదే మొదటిసారి అవడం వల్ల వివిధ కులాలవారు, జాతులవారు వచ్చి అమ్మను సందర్శించి, పూజించి, ఆశీస్సులందారు. వాటర్ టాంకుకు మైదానంలో వేదికపై నుండి అమ్మ భక్తులకు దర్శనం యిచ్చారు. పెద్ద ఊరేగింపు జరిగింది. శ్రీ కొండముది శ్రీరామచంద్రమూర్తి భక్తి విపురించి మాట్లాడారు. శ్రీ ముదిపాక అప్పలాచార్య హరికథ చెప్పారు. భక్త సంకీర్తనలు జరిగాయి. హనుమాన్ చాలీసా సేవా మండలివారు ఏర్పాట్లు చేశారు.

మార్కాపురం

మార్కాపురంలోని పట్టు బీడీ, సిగరెట్, పప్పుల బంపు యజమానుల సంఘం ఏర్పాటు సమావేశం శ్రీ గడ్డం వెంకటేశర్లు అధ్యక్షతన జరిగింది.

కాకినాడ

కాకినాడ రోటరీ క్లబ్కు అధ్యక్షుడుగా శ్రీ మూలా మాణిక్యం, ఉపాధ్యక్షుడుగా శ్రీ రేపాక నరసింహమూర్తి, కార్యదర్శిగా శ్రీ డి. కేశవరావు, కోశాధికారిగా శ్రీ గుడిమెట్ల వెంకటరత్నం, సంయుక్త కార్యదర్శిగా శ్రీ వి. రామసుబ్బారావు, సార్జంట్ ఎట్ ఆర్మ్స్‌గా శ్రీ పి. రాజగోపాల్, శ్రీ చల్లా సీతారామయ్య, శ్రీ పి. ఎస్. మూర్తి, శ్రీ జి. రామమోహన్, శ్రీ ఎం. రామచంద్రరావులు డైరెక్టర్లుగా ఎన్నికయ్యారు. శ్రీ పి. ఎస్. శ్రీనివాసరావు సమావేశానికి అధ్యక్షత వహించారు.

పాలకొల్లు

పాలకొల్లులో నూతనంగా నిర్మించిన ఆధునిక సినిమా థియేటర్ [illegible] ప్యాలెస్కు 21వ తేదీన ప్రముఖ సినీనటి శ్రీమతి దేవిక ప్రొజెక్టర్ స్విచ్ ఆన్ చేశారు. డైరెక్టర్ శ్రీ ఎస్. ఎస్. దేవదాస్ వెండితెరను ఆవిష్కరించారు. సభకు శ్రీ వి. వి. ఎస్. వి. ప్రసాదరావు అధ్యక్షతవహించారు. శ్రీ అర్జేపల్లి సత్యనారాయణమూర్తి, డాక్టర్ ఎ. పి. గోపాలం మాట్లాడారు. థియేటర్ యజమాని [illegible] వెంకటరత్నం, శ్రీ రేపాక సూర్యనారాయణ స్వాగతం చెప్పారు. శ్రీ కొప్పర్తి సూర్యనారాయణ వందన సమర్పణ చేశారు.

కృష్ణవరం

సత్తుపల్లి తాలూకా కృష్ణవరం గ్రామంలోని జిల్లా పరిషత్తు హైస్కూలులో ఇంటి వల దొంగలుపడి రెండు పెట్రొమాక్సు లైట్లు, ఒక కెమెరా దొంగిలించారు. వేంసూరు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అనకాపల్లి

పొట్టి శ్రీరాములు జయంతి సందర్భంగా 16వ తేదీన అనకాపల్లిలోని కొట్టి సీదిరోగల స్పెషల్ మునిసిపల్ ఎలిమెంటరీపాఠశాల బాలబాలికలకు ఆటలపోటీలు, వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలపోటీలు శ్రీ వి. నరసింహం ఆధ్వర్యంలో జరిగాయి. శ్రీ పి. మధుసూదనరావు బహుమతులు పంచిపెట్టారు.

సమాచార శాఖ ఉద్యోగుల ఉగాది వేడుకలు

హైదరాబాద్, మార్చి 27: ఉగాది పర్వదిన సందర్భమునగా సమాచారశాఖ ఉద్యోగుల సాంస్కృతిక, సంక్షేమసంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని సమాచార, పౌరసంబంధ శాఖ కార్యాలయంలో కవి సమ్మేళనం జరిగింది. డాక్టర్ దివాకర్ల వేంకటావధాని అధ్యక్షత వహించారు.

శ్రీ బాపురెడ్డి, శ్రీమతి నాయని కృష్ణకుమారి, శ్రీ కె. శివారెడ్డి, ఆరిపిరాల విశ్వం, శ్రీ ఎ. మురళీధర్, శ్రీ దేవీప్రియ, శ్రీ కె. లక్ష్మణశాస్త్రి, శ్రీ కె. ఆంజనేయులు, శ్రీ కమల్ ప్రసాద్ కమల్ వంటి ప్రముఖ కవులు యీ కవి సమ్మేళనంలో పాల్గొన్నారు.

డాక్టర్ దివాకర్ల వేంకటావధాని ప్రసంగిస్తూ, ప్రతినెలా సమాచారశాఖ [illegible] కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని సంఘసభ్యులకు ఉద్బోధించారు. సంఘసభ్యులలో నిక్షిప్తమైవున్న ప్రతిభా వ్యుత్పత్తులు వెలుగులోకి [illegible] ఆశాభావాన్ని వ్యక్తపరిచారు.

సమాచార, పౌర సంబంధశాఖ డైరెక్టరు శ్రీ పి. వాసుదేవరావు ప్రసంగిస్తూ [illegible]

అంతకుముందు సంఘం అధ్యక్షులు శ్రీ ఎన్. ఆర్. కృష్ణారావు సభకు స్వాగతం చెప్పారు. కార్యదర్శి శ్రీ వై. వి. సోమసుందరం కృతజ్ఞతలు తెలిపారు.

ఇస్లామియా పాఠశాల

హైదరాబాద్, మార్చి 27: సికింద్రాబాద్ [illegible] 1880 లో [illegible] ప్రారంభించారు.

[illegible] ఉత్సవాలను [illegible] ప్రారంభోత్సవం చేశారు. డా. [illegible] సాంఘిక సంక్షేమశాఖ మంత్రి శ్రీ [illegible] శ్రీ బార్ మహమ్మద్ అద్యక్షత వహిస్తారు.

యు. పి. అసెంబ్లీలో కరపత్రాలు విసిరిన ఇద్దరు యువకుల అరెస్టు

లక్నో, మార్చి 27: నిన్న ఉత్తరప్రదేశ్ విధాన సభలో విజిటర్స్ గ్యాలరీనుంచి చెప్పులు, కొన్ని కరపత్రాలు విసిరివేసినందుకు ఇద్దరు యువకులను పోలీసులు అరెస్టు చేశారు.

[illegible] నాయకుడు శ్రీ రాజ్ [illegible] స్పీకర్ [illegible] సభలో తెలియజేశారు. [illegible] శ్రీ యాదవ్ స్పష్టం చేశారు.

యువకుల కేసును పరిశీలించేందుకు [illegible] విధాన సభ నిర్ణయించింది.

ప్రధానితో వాజ్‌పాయ్ చర్చలు

న్యూఢిల్లీ, మార్చి 27. జనసంఘ నాయకుడు శ్రీ అటల్ బిహారీ వాజపాయ్ ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీని కలుసుకొని నిన్నరాత్రి కొంతసేపు చర్చలు జరిపారు.

ఈ సమావేశం ధ్యేయం గురించి ఆయన వెల్లడించలేదు.

న్యూఢిల్లీ, మార్చి 27: ఒరిస్సాలోని గోపాల్‌పూర్ జిల్లాలో సముద్రతీరం [illegible] ఏర్పాటు చేయాలన్న ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ఈరోజు లోక్ సభకు తెలియచేశారు.



క్లబ్ యజమానులకు గమనిక!
మీకు కావలసిన అన్నిరకాల
PLAYING CARDS
సంప్రదించండి:
తేజ్‌బంధాస్ మనోహరలాల్
21, మంగళదాస్ రోడ్డు, ప్రిన్సెస్ స్ట్రీట్.
బొంబాయి—2 ఫోన్: 315531. తంతి: PLAYCARDS
ఉత్తర ప్రత్యుత్తరములు ఇంగ్లీసులో మాత్రమే.



దొంగ సైనికాధికారి అరెస్టు: లోక్‌సభలో మంత్రి వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27: ఒక కేంద్ర మంత్రికి పర్సనల్ అసిస్టెంట్‌గా ఉంటున్న శ్రీ సుల్తాన్ ఫరూకీ, ఒక పాకిస్తాన్ గూఢచారికి సహకరించి, ఉత్తరప్రదేశ్ గెస్ట్‌హౌసులో నివాస సౌకర్యం కల్పించారని వచ్చిన ఆరోపణలపై డిప్యూటీ హోం మంత్రి శ్రీ ఎఫ్. హెచ్. మొహిసిన్ నేడు లోక్‌సభలో వ్రాతపూర్వకంగా సమాధానమిచ్చారు.

ఈ వ్యవహారంలో శ్రీ సుల్తాన్ ఫరూకీ నేరస్థుడని రుజువు కాలేదని మంత్రి చెప్పారు.

దర్యాప్తు వివరాలు ప్రకటిస్తూ తాను సైన్యంతో మేజర్‌గా పనిచేస్తున్న వజీర్ ముజఫర్ హసన్, శ్రీ ఫరూకీ క్రిందటి సంవత్సరం అక్టోబర్ 12 వ తేదీన అలీఘర్ ముస్లిమ్ యూనివర్సిటీ గెస్ట్‌హౌస్ వద్ద కలుసుకున్నారని, అక్కడ మేజర్ హసన్ కోసం శ్రీ ఫరూకీయే గది బుక్‌చేశారని అనడానికి ఆధారాలు లభించలేదని శ్రీ మొహిసిన్ చెప్పారు.

శ్రీ హసన్, శ్రీ సుల్తాన్ అహమ్మద్ ఫరూకీ బంధువైన శ్రీ ఇర్ఫాన్ ఫరూకీ అక్టోబరు 17 వ తేదీన అలహాబాద్ వెళ్ళారనీ, అక్కడ ఆర్మీ మెస్‌వద్ద సైనికాధికారులు వారిని అరెస్టు చేశారని కూడా మంత్రి చెప్పారు.

అయితే యు. పి. పోలీసులు ఇంతవరకు జరిపిన దర్యాప్తును చూసి, ఈ ఉదంతం వెనుక గూఢచారి కార్యకలాపాలు ఉన్నట్లు వెల్లడి కాలేదని ఆయన స్పష్టంచేశారు.

స్టేట్ బ్యాంకు లాభాలు పెరుగుదల

న్యూఢిల్లీ, మార్చి 27: 1973లో స్టేట్‌బ్యాంకునకు 4.12 కోట్ల రూపాయల మేరకు లాభాలు వచ్చినవని వార్షిక నివేదిక వల్ల తెలుస్తున్నది. 1942లో స్టేట్‌బ్యాంకు లాభాలు 3.85కోట్లు మాత్రమే. బ్యాంకు డిపాజిట్లు గతఏడాదిలో 346 కోట్ల మేరకు అనగా 20.2 శాతం పెరిగాయి.

కంట్రోలు వస్త్రాల ధర హెచ్చింపునకు యోచన

న్యూఢిల్లీ, మార్చి 27: కంట్రోలు వస్త్రాలపై హోల్‌సేల్, రిటైల్ ధరల తేడాను ప్రస్తుతం వున్న 12.5 శాతం నుండి 20 శాతానికి పెంచాలని ప్రభుత్వం యోచిస్తున్నది.

మిల్లులలో ఉత్పత్తి అయ్యే ప్రతి వస్త్రాలపై రూపొందించబడిన క్రొత్త పథకం క్రింద ఈ చర్య తీసుకోనున్నట్లు తెలుస్తున్నది.

1972 అక్టోబర్ కంట్రోలు వస్త్రాల పంపిణీని ఎట్టకేలకు కంట్రోల్ క్రిందికు తీసుకువచ్చినప్పుడు ఈ ధరను 20 శాతం నుండి 12.5 శాతానికి తగ్గించారు.

కంట్రోలు వస్త్రాలను ఉత్పత్తి చేయని మిల్లులు ప్రతి చదరపు మీటరుకు ఒక రూపాయి జరిమానాను చెల్లించి కంట్రోల్ వస్త్రాల కోటాను యివ్వకుండా చేసుకోవచ్చును.

భారత ప్రత్తి మిల్లుల సమాఖ్య సహాయంతో నిర్వహించబడుతున్న ఎంపిక పథకంలో భాగంగా ఈ జరిమానా వసూలు చేయబడుతుంది. జరిమానాను చదరపు మీటరుకు రు. 2.25కు పెంచాలనే సలహాను వాణిజ్య మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నది.

ప్రస్తుతం సంవత్సరానికి ఉత్పత్తి చేయబడుతున్న 400 మిలియన్ల మీటర్ల కంట్రోలు వస్త్రాలను, 8800 మిలియన్ల మీటర్లకు పెంచాలని ప్రభుత్వం కోరుతున్నట్లు వాణిజ్య శాఖ మంత్రి శ్రీ చటోపాధ్యాయ యిటీవల పార్లమెంటులో చెప్పారు.

కంట్రోలు వస్త్రాల పథకం క్రింద ప్రస్తుతం ఐదు రకాలు వున్నవి. మీడియం వస్త్రాలను కూడా ఈ జాబితాలో చేర్చనున్నట్లు తెలుస్తున్నది.

తమిళనాడు అసెంబ్లీ స్పీకర్‌పై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదన

శాసనసభ అనుమతి

మద్రాసు, మార్చి 27: తమిళనాడు శాసనసభ స్పీకర్ శ్రీ కె. గోవిందన్‌పై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు శాసనసభ నేడు అనుమతించింది.

పాత కాంగ్రెసు, కాంగ్రెసు, సి.పి.ఐ. అన్నా డి.ఎం.కె., స్వతంత్ర పార్టీలు ఈ తీర్మానాన్ని ప్రతిపాదించాయి.

సభకు సంబంధించిన వ్యవహారాలను నిర్వహించటంలో విఫలమైనందుకు, ప్రతిపక్ష సభ్యులు చెప్పిన అభ్యంతరాలను త్రోసిపుచ్చినందుకు, ప్రతిపక్ష సభ్యులపై అధికార పార్టీ సభ్యులు చేస్తున్న ఆరోపణలను అనుమతించినందుకు గాను స్పీకర్ శ్రీ గోవిందన్‌ను తొలగించాలని సభ తీర్మానించినట్లు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

తీర్మానాన్ని ప్రతిపాదించినప్పుడు అధికార డి. ఎం. కె. పార్టీ సభ్యుడు శ్రీ సుబ్రైమణ్యం డిప్యూటీ స్పీకర్ సీటులో ఉన్నారు. శ్రీ గోవిందన్ అంతకుముందే సీటునుంచి లేచివెళ్ళారు.

తీర్మానాన్ని 35 మంది బలపరిచారు. మార్చి 9న ఈ తీర్మానంపై చర్చలు జరుగుతాయి.

ప్రైవేటు రంగంలో చేతి గడియారాల తయారీకి 17 సంస్థలకు అనుమతి

లోక్‌సభలో సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 27: ప్రైవేట్ రంగంలో చేతిగడియారాల తయారీకి సంబంధించి 17 సంస్థలు సమర్పించిన పథకాలను ఆమోదించినట్లు కేంద్ర పారిశ్రామికాభివృద్ధిశాఖ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభకు తెలియజేశారు. వీటిలో 9 సంస్థలకు విదేశీ తోడ్పాటు లభిస్తుంది.

విదేశీ తోడ్పాటును ఎందుకు అనుమతించారని ప్రశ్నించగా, గడియారాల తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం ఇంకా భారతదేశానికి లభించలేదని, కొన్ని అభివృద్ధి చెందిన దేశాలు కూడా గడియారాల తయారీకి సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం కోసం కొన్ని చిన్న దేశాలపై ఆధారపడివున్నాయని శ్రీ సుబ్రహ్మణ్యం తెలియజేశారు.

గడియారాల విభాగాలను తయారుచేసే అనుబంధ పరిశ్రమలకు యిచ్చినట్లను లఘుపరిశ్రమల రంగానికి కేటాయించవచ్చునేమో పరిశీలించవలసిందిగా లఘుపరిశ్రమల డైరెక్టరేటును ప్రభుత్వం ఆదేశించినట్లుగా కూడా ఆయన తెలిపారు.

రుమేనియా ప్రధానిగా మానెస్కూ నియామకం

వియన్నా, మార్చి 27: రుమేనియా ప్రధాని జార్జి మారర్ నిన్న పదవినుండి విరమించారు. ఉప ప్రధాని మానెస్కూ నూతన ప్రధానిగా నియమితులైనారు.

ప్రభుత్వంలో మరింతగా వామపక్ష శక్తులకు స్థానం

ఆర్థిక విధానాలలో కూడా తీవ్రమార్పులకై కేంద్రంపై సి. పి. ఐ. ఒత్తిడితెచ్చే సూచన

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

న్యూఢిల్లీ, మార్చి 27: ప్రభుత్వ ఆర్థిక విధానాలు వామపక్షం వైపుకు మొగ్గుచూపాలని మాత్రమే కాకుండా, ప్రభుత్వ స్వరూప స్వభావాలలో కూడా మార్పు రావాలని భారత కమ్యూనిస్టు పార్టీ అభిలషిస్తున్నది. నేడిక్కడ జరిగిన పార్టీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో ఈమేరకు ఏకాభిప్రాయం వ్యక్తమయింది.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ తన ప్రభుత్వం నుంచి "మితవాద శక్తులను" వైదొలగించి, వారిస్థానే వామపక్ష విధానాల ఎడల మొగ్గు చూపేవారిని ప్రభుత్వంలో చేర్చుకోవాలని భారత కమ్యూనిస్టుపార్టీ ఆశిస్తున్నది.

కేంద్రంలో వామపక్ష, ప్రజాస్వామిక శక్తులతో సంఘటితమైన ప్రభుత్వం ఏర్పడడం కోసం కృషి చేయాలని కొద్ది సంవత్సరాల క్రితం కొచ్చిన్ మహాసభలో సి. పి. ఐ. ఆమోదించిన మౌలిక విధానాన్ని అద్యతన భావిలో కూడా కొనసాగించాలని జాతీయ కౌన్సిల్ అభిప్రాయపడింది.

జాతీయ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించిన వారిలో శ్రీయుతులు ఎన్. కె. కృష్ణన్, భూపేష్ గుప్తా, రమేష్‌చంద్ర, అవతార్‌సింగ్ మల్హోత్రా వంటి సి. పి. ఐ. అగ్రనాయకులు ఇదేవిధమైన అభిప్రాయాన్ని పునరుద్ఘాటించడం జరిగింది. ప్రభుత్వ స్వరూప స్వభావాలలో మార్పు తేవడం కోసం ప్రజా ఉద్యమాన్ని నిర్వహించడం అత్యంతావశ్యకమని వారు స్పష్టం చేశారు.

వామపక్ష విధానం వైపు ప్రభుత్వం మొగ్గు చూపాడమంటే, ప్రభుత్వంలో మితవాద అభివృద్ధి నిరోధక శక్తులను, ఏజంట్లను వైదొలగించాలని పార్టీ అధికార ప్రతినిధి ఒకరు పత్రికలవారితో చెప్పారు.

అయితే ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వం నుంచి ఎవరిని వైదొలగించాలనే విషయాన్ని ఆయన నిర్దిష్టంగా చెప్పలేదు.

"మితవాద శక్తుల నుంచి ప్రమాదాన్ని తగ్గించడానికి వీలులేదు. యథాతథ పరిస్థితిని పునరుద్ధరించడం సి. పి. ఐ. ఉద్యమ లక్ష్యం ఎంతమాత్రమూ కాదు. మితవాద శక్తులపై పోరాటం అర్థవంతం కావాలంటే, వామపక్ష విధానాలవైపు మొగ్గు చూపాలి" అని ఆయన వివరించారు.

శ్రీమతి ఇందిరాగాంధీ ప్రభుత్వాన్ని కూలద్రోయడానికి అంతర్జాతీయ సామ్రాజ్యవాద శక్తులు మిక్కిలి ఆసక్తితో వుంటూ, గట్టి ఒత్తిడి తెస్తున్నప్పటికీ, ఇండియాలోని వాతావరణం "వామపక్ష, ప్రజాస్వామిక శక్తుల"కు అనుకూలంగా వున్నట్లు జాతీయ కౌన్సిల్ సమావేశంలో ప్రసంగించిన అగ్రనాయకులు పేర్కొనడం జరిగింది.

తొలుత ఆహార పరిస్థితిపై, పార్టీ కార్యదర్శి శ్రీ జగన్నాథ సర్కార్ సమర్పించిన నివేదికను జాతీయ కౌన్సిల్ పరిశీలించింది.

తెనాలిలో పశు ప్రదర్శన పోటీలు

ఏప్రిల్ మొదటివారంలో

తెనాలి, మార్చి 27: శ్రీరామనవమి ఉత్సవాల సందర్భంగా తెనాలిలో ఏప్రిల్ 1 నుండి 10 వ తేదీవరకు ఎడ్ల, ఎనుముల ప్రదర్శన పోటీ జరుగుతుంది.

ఈ పోటీలలో విజేతలకు రు. 10 వేల మేరకు బహుమతులు యిస్తారు. ఈ పోటీలో రైతులు తమ పశువులను విరివిగా ప్రదర్శించి, జయప్రదం చేయవలసినదని, ఆంధ్రప్రదేశ్ పశు ప్రదర్శన శాఖ చైర్మన్ విజ్ఞప్తి చేశారు.

భీమా ఉద్యోగుల సమ్మె

విజయవాడ, మార్చి 27: సాధారణ భీమా సంస్థల ఉద్యోగులు తమ కోర్కెలకు మద్దతుగా ఇక్కడ నేడు మధ్యాహ్నం 12 గంటలనుండి 1 గంట వరకు లాంఛన ప్రాయంగా సమ్మె జరిపారు.

నేడే ఉదయం ఆటతో
విజయనగరం-న్యూపూర్ణాలో



క్రిక్కిరిసిన ప్రేక్షకులతో 2 వ వారం
నెల్లూరు - శ్రీ వెంకటేశ్వర

మార్చి 30 విడుదల!
విజయవాడ - మేనక (ఏ.సి.)
వైజాగ్ - మనోరమ (డిలక్స్)
మచిలీపట్టణం - లక్ష్మి
రాజా కాకా ఎవరు? గజ దొంగా? బందిపోటా? మోసగాడా? చూడండి!
సాహస భరిత స్టంట్ చిత్రం.



సంస్మరణ

అద్దేపల్లి శైవలీలావతి

గత సంవత్సరం, ఈ రోజున (ది.28.3.73) మమ్ములను అందర్నీ దుఃఖసాగరంలో ముంచి స్వర్గస్థురాలైన ఆమె ఆత్మశాంతిని కోరుతూ

గుండా కనకదుర్గాంబ	- తల్లి
గుండా జగన్ మోహనరావు గుండా ధర్మారావు	సోదరులు
అద్దేపల్లి పురుషోత్తమరావు	- భర్త

స్క్రీన్ చదవండి
సుప్రసిద్ధమైన
ఫిలిం వార పత్రిక



రేపే విడుదల!
ఈ దిగువ కేంద్రములలో
ఉదయం ఆటతో ప్రారంభం

విజయవాడ	శేష్‌మహల్ [ఏ.సి.]
గుంటూరు	లిబర్టీ థియేటర్
విశాఖపట్నం	రాజేశ్వరి కళామందిర్
రాజమండ్రి	శ్యామలా టాకీస్
కాకినాడ	పద్మనాభా టాకీస్
నెల్లూరు	విజయలక్ష్మి టాకీస్
విజయనగరం	శ్రీకృష్ణ సినిమా
ఏలూరు	రహమహల్
భీమవరం	పద్మశ్రీ పిక్చర్‌ప్యాలెస్
మచిలీపట్నం	నటరాజ్‌పిక్చర్‌ప్యాలెస్
గుడివాడ	నీలామహల్
తణుకు	నరేంద్రచిత్రమందిర్
ఒంగోలు	జయరామ్ టాకీస్
అమలాపురం	లీలామహల్
తాడేపల్లిగూడెం	ప్రభాత టాకీస్
చీరాల	శ్రీ గోపాలకృష్ణటాకీస్

త్వరలో
తెనాలి - అనకాపల్లి - శ్రీకాకుళం
★ ★ ★

గుంతకల్	శ్రీవెంకటేశ్వరటాకీస్
తిరుపతి	వి. వి. మహల్
కర్నూలు	చాంద్ టాకీస్
కడప	అప్సరపిక్చర్‌ప్యాలెస్
ఆదోని	నిర్మల టాకీస్







ఆంధ్ర: లక్ష్మీఫిలింస్ రిలీజ్ ★ సీడెడ్: విజయలక్ష్మి మూవీస్, గుంతకల్
తూర్పుగోదావరిజిల్లా హక్కుదార్లు: శ్రీవెంకటరమణా పిక్చర్సు, కాకినాడ.

ఆంధ్రా బ్యాంక్

ప్రారంభం

1. గురువారం, 28-3-74

పెనమలూరు, కృష్ణా జిల్లా
(314 వ బ్రాంచి)

లంకలకోడేరు, పశ్చిమ గోదావరి జిల్లా
(315 వ బ్రాంచి)

పేరాల, ప్రకాశం జిల్లా
(316 వ బ్రాంచి)

కొల్లూరు, గుంటూరు జిల్లా
(317 వ బ్రాంచి)

పామూరు, ప్రకాశం జిల్లా
(318 వ బ్రాంచి)

2. శనివారం, 30-3-1974

కాశీనగర్, గంజాం జిల్లా (ఒరిస్సా)
(319-వ బ్రాంచి)

ఆంధ్రప్రదేశ్‌లో 280 బ్రాంచీలు, ఇండియాలో 319 బ్రాంచీలు

త్వరలోనే ప్రారంభం!
సీతానగరం, శ్రీకాకుళం జిల్లా.

యం. వి. సుబ్బారావు, జనరల్ మేనేజర్. కె. కె. నారాయణ్, చైర్మన్.

CU-860-Tel

బ్రాడ్వే ఎంటర్‌ప్రైజెస్
మెయిన్ రోడ్,
హనుమకొండ.

వై. మల్లయ్య రేడియోహౌస్
స్టేషన్ రోడ్,
వరంగల్.

భార్గవి ఎలక్ట్రికల్స్
రేడియో డీలర్సు,
భీమవరం.

ఆడియో అండ్ రేడియో - కార్పొరేషన్
స్టేషన్ రోడ్,
ఏలూరు.

హాపీ హోంగాన్ కంపెనీ
16—4—99, మెయిన్‌రోడ్,
పాలకొల్లు.

దివాకర్ ఎలక్ట్రానిక్సు
మెయిన్ రోడ్డు. తణుకు.

సంగ్రహ ప్రకటనలు

జ్యోతిష్యము

ఏవైనా మూడు ప్రశ్నలున్నా మీ పేరు, తండ్రిపేరు, షుమారు వయస్సు, కార్డు వ్రాసి పంపండి. రాబోవు 12నెలలలో జరుగు మీజీవిత విషయములు, ప్రశ్నలకు జవాబులు వ్రాసి వి. పి. ద్వారా పంపగలము. చార్జి రు. 2—00 లు. వంశపారంపర్యంగా ప్రఖ్యాతి గాంచిన ఎస్. వి. షరీఫ్, జ్యోతిష్కులు, నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

ప్రకటన

మోడిని సంప్రదించండి. ప్రశస్తమైన వాకగా లభించే వర్క్‌షాపు (లేతులు, డ్రిల్లింగులు, వెల్డింగ్ ట్రాన్స్‌ఫార్మర్లు, గ్రైండర్లు షేపర్సు, ఫ్లై (ప్రెసెస్) ప్రెటింగ్ ప్రెస్సులు, సామిల్లు మెషిన్లు దక్షిణాదిగా వేలాదిగా మెషిన్లు పని చేస్తున్నవి. 28/బి/పోస్ట్‌ఆఫీసువీధి, మద్రాసు1వద్దనున్న షోరూమ్‌ను దర్శించండి. మా అంతనిరాశ తృప్తి చెందండి. వాయిదాపద్ధతి కొనుగోలు సౌకర్యంకూడా వెన్వెంటనే లభించగలదు.

కావలెను

పరిమిత పెట్టుబడి: గ్యారంటీగా తిరిగి చేతికివచ్చే పద్ధతి: బ్యాంకు హామీతో మీ సుటుకు మీరు స్వంత వ్యాపారం పెట్టి మీ రాబడిని నెలకు 250,500వరకు హెచ్చించుకోండి. జిల్లావారీ సెలక్షన్. ప్రభుత్వోద్యోగులకు లేదా వ్యాపారస్తులకు పార్ట్‌టైమ్ పనిచేసి ఆర్జించే గొప్ప అవకాశం. సంప్రదించండి:

ఓరియంటల్ టార్పాలిన్ ఇండస్ట్రీ,
నెం. 1 జితేంద్ర సొసైటీ,
దాదాబాయ్ క్రాస్‌రోడ్ నెం. 1
బొంబాయి. 400056

వివరాలకు వెంటనే వ్రాయండి.
ఆశాభంగం పొందకండి.

C. No. 98/74 B Dt. 21-3-74
కలెక్టరు ఆఫీసు,
విశాఖపట్నం

వేలము నోటీసు రద్దు

విశాఖపట్నం స్టీల్‌ప్లాంటుకు గాను స్వాధీనపరచుకొనబడిన భూముల మీద చెల్లు వేలము బాలచెరువు వద్ద 30.3.1974 జరగునట్లు చేయబడిన 28.2.1974 తేదీ వేలం నోటీసు ఇందుమూలముగ రద్దు చేయబడినది.

(సం) కె జయభారతరెడ్డి,
22.3.74 కలెక్టరు, విశాఖపట్నం.

కనబడుట లేదు

మూరా వెంకటేశ్వర్లు (బి. ఏస్‌సి)

నీవు ఇల్లు వదిలినప్పటినుంచి మీ తల్లి మంచము పట్టినది మీతండ్రిగారు చాల చింతతో వున్నారు. నీవు భయపడవద్దు, వెంటనేబయలుదేరి రావలసినది.

ఇట్లు మీ తండ్రి,
మూరా వెంకటరమణయ్య,
నంద్యాల, కర్నూలు జిల్లా.

టెండరు నోటీసు

నెం. 22/73
రెండవ పిలుపు

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆఫీసు,
జడ్.పి.నెల్లూరు, తే. 23 3 74

విషయం:పి.డబ్ల్యు.ఎస్. స్కీములకు పి.వి.సి పైపులు ఇతర స్పెషల్స్ సప్లయి 1974—75 సం.రానికి కొటేషన్లకు పిలుపు.

వేర్వేరు వ్యాసాలకు చెందిన పి.వి.సి పైపులు, స్పెషల్సు సప్లయి చెయ్యడానికి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, జడ్.పి. నెల్లూరు వారిచేసీలుచేయ బడినకొటేషన్లు 9.4.1974 తేదీ సాయంత్రం 4గంటల వరకు ఆయన ఆఫీసుకు పంపవలసినదిగా కోరబడుతున్నవి. అవి అదేరోజున సాయంత్రం 4 15 గంటలకు టెండరుదారుల లేదా వారి ఏజంట్ల సమక్షంలో తెరువబడును.

టెండరు డాక్యుమెంట్లు టెండర్లు పెట్టదలచిన వారికి అభ్యర్థనతో పాటు టెండరు ఖరీదు రు. 10 — నెల్లూరు జిల్లా పరిషత్ జనరల్ ఫండుకు టెండరు షెడ్యూల్సు ఖరీదు ట్రెజరీలో చెల్లించి తీసుకొన్న చలాను, సేల్స్‌టాక్సు క్రింద '12—ఏ—జనరల్ సేల్స్‌టాక్సు'' పద్దుకు రు 0 30 పైసలు ట్రెజరీలోనే చెల్లించి తీసుకున్న మరొక చలాను జతపరచినచో పంపితే 8 4 74 వరకు ఆఫీసు వేళలలో జారీచెయ్యబడును. ఈ సొమ్ము ఏ పరిస్థితిలోను తిరిగి యివ్వబడదు.

(సం) ఎం. భాస్కరరావు,
ఇ.ఇ.జడ్.పి. నెల్లూరు.

ప్రభుత్వ చర్యల ఫలితంగా పన్ను బకాయిల తగ్గుదల

ప్రకృతి వైపరీత్యాల వల్ల లోటు బడ్జెట్ అనివార్యమైనట్లు రాజ్యసభలో శ్రీ చవన్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27 పన్ను బకాయిల సమస్యను పరిష్కరించడానికి ప్రభుత్వం అనేక పరిపాలనా సంబంధమైన చర్యలు తీసుకొంటున్నదని, ఫలితంగా పన్నుల బకాయిలు ఇప్పటికే తగ్గుముఖం పట్టాయని ఆర్థికమంత్రి శ్రీ వై. బి. చవన్ నేడు రాజ్యసభలో తెలియజేశారు.

ఆప్రోప్రియేషన్ బిల్లుపై జరిగిన చర్చకు శ్రీ చవన్ సమాధానమిస్తూ, ప్రస్తుతం ప్రభుత్వం ముందున్న కొత్త చర్యలన్నీ చట్ట బద్ధమైనవి, అమలు జరిగే పక్షంలో పన్నుల బకాయిలను అరికట్ట వచ్చునని అన్నారు.

1972 మార్చి 1 వ తేదీ నాటికి రు. 805 కోట్లు మేరకు పన్ను బకాయిలు, 1973 మార్చి 31 వ తేదీనాటికి రు 790 కోట్లకు తగ్గాయని, అవి 1973 డిసెంబర్ 31 వ తేదీ నాటికి రు 714 కోట్లకు తగ్గాయని ఆయన తెలియజేశారు.

పన్నులు బకాయిలు పడడానికి పన్నుల వసూలు పద్ధతి అసమర్థంగా వుండటం కారణంగా, అసలు పన్నులు బకాయిలు లేకుండా వుండే రోజు తమకు ఇప్పట్లో కానరావడంలేదని శ్రీ చవన్ అన్నారు.

లోటు బడ్జెట్ విధానం గురించి ప్రస్తావించి, వివిధ చర్యల ద్వారా పెద్ద ఎత్తున పొదుపు కార్యక్రమాన్ని చేపట్టినప్పటికీ, ప్రకృతి వైపరీత్యాలు, ఆహార సబ్సిడీ, కేంద్ర ప్రభుత్వోద్యోగులకు కరువుభత్యం చెల్లింపు వంటి కొన్ని నిర్బంధ పరిస్థితుల కారణంగా లోటు బడ్జెట్ విధానాన్ని అవలంబించడం తప్పడంలేదని ఆయన తెలియజేశారు.

పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ మహావీర్ త్యాగి చేసిన కొన్ని ఆరోపణలకు శ్రీ చవన్ సమాధాన మిస్తూ, తన అధికార బాధ్యతల నిర్వహణలో ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నుంచి తనకు పూర్తి సహకారం లభిస్తున్నదని స్పష్టం చేశారు.

శ్రీ చవన్, ఇతర కేంద్ర మంత్రులు సర్వస్వతంత్రంగా వ్యవహరించడం లేదని,వారు ఏమి చేసినా శ్రీమతి ఇందిరాగాంధి ఆదేశాల మేరకు చేస్తున్నారని శ్రీ త్యాగి ఆరోపించారు.

శ్రీ త్యాగి ఆరోపణలను శ్రీ చవన్ ఖండిస్తూ, ''నేను ఏమి నిర్ణయాలు తీసుకొనా, సర్వస్వతంత్రంగానే తీసుకొంటాను'' అని పునరుద్ఘాటించారు.

1973—74 సంవత్సరానికి రు. 8,65,62,65000ల చెల్లింపునకుఅధికారమిస్తున్న ఆప్రోప్రియేషన్ బిల్లును తరువాత రాజ్యసభ ఆమోదించింది.

ఇటీవలి ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి అధిక వోట్లు

లోక్‌సభలో మంత్రి శ్రీ నితిరాజ్ సింగ్ వివరణ

న్యూఢిల్లీ, మార్చి 27. ఉత్తరప్రదేశ్ విధానసభకు గతనెల జరిగిన ఎన్నికలలో పోల్ అయిన 2,74,74,548 వోట్లలో కాంగ్రెసుపార్టీకి 88,45,409 (32.19 శాతం) వోట్లు, భారతీయ క్రాంతిదళ్‌కి 57,95,219 (21 09 శాతం) వోట్లు, జనసంఘంకి 47 లక్షల 693 (17 11 శాతం) వోట్లు, పాత కాంగ్రెసుకు 23,18,038 (8 44 శాతం) వోట్లు వచ్చినట్లు న్యాయశాఖ స్టేట్ మంత్రి శ్రీ నితిరాజసింగ్ లోకసభలో నేడు తెలియజేశారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, నాగలాండ్, మణిపూర్, కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలో గతనెల జరిగిన ఎన్నికలలో పోల్ అయిన వోట్ల సంఖ్య వివరాలను మంత్రి నేడు సభకు సమర్పించారు.

ఉత్తరప్రదేశ్, ఒరిస్సా, మణిపూర్‌లలో కాంగ్రెసుకు అత్యధిక సంఖ్యలో వోట్లు వచ్చాయి. పుదుచ్చేరిలో అన్నా డి. ఎం. కె. కు ఎక్కువ వోట్లు వచ్చినవి. నాగాలాండ్ ఎన్నికలలో కాంగ్రెసుపార్టీ పోటీచేయలేదు.

ఒరిస్సాలో కాంగ్రెసుకు 21,52,818 (37 46 శాతం) వోట్లు భారతీయకాంత్రిదళ్‌కి 15,20,564 (26.46 శాతం) వోట్లువచ్చాయి. ఈ రాష్ట్రంలో మొత్తం 57,47,417 వోట్లు పోల్ అయ్యాయి.

అయిదవ ప్రణాళికలో ఖాదీ, గ్రామీణకమిషన్‌కు రు. 180 కోట్లు

న్యూఢిల్లీ, మార్చి 27 ఖాదీ గ్రామీణ పరిశ్రమల కమిషన్ నిర్వహించే కార్యక్రమాలకు ఆర్థిక సహాయం చేసే నిమిత్తం అయిదవ ప్రణాళికలో రు. 180 కోట్లు కేటాయించనున్నట్లు తెలుస్తున్నది.

అయిదవ ప్రణాళికా కార్యక్రమంతో ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి, ఖాదీ పరిశ్రమలో ఆధునిక సాంకేతిక విధానాన్ని అవలంబింప చేయడానికి ఎక్కువ కృషి చేస్తారు.

గ్రామీణ వస్త్ర కేంద్రాలను నెలకొల్పి ప్రతి వస్త్రాలను ఉత్పత్తిచేసే పథకాన్ని కూడా ప్రవేశపెడతారు.

విశాఖ ఉక్కు ఫ్యాక్టరీకి రు. 2 కోట్లు

రాజ్యసభలో మంత్రి శ్రీ కె. డి. మాలవీయ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 27 : ఆర్థిక వనరుల కొరత కారణంగా, 1974—75 లో విశాఖపట్నం, విజయనగరం ఉక్కు ఫ్యాక్టరీలకు రు. 2 కోట్లు మాత్రమే కేటాయించడం సాధ్యపడిందని, రాజ్యసభలో ఉక్కు, గనుల మంత్రి శ్రీ కే. డి. మాలవీయ లిఖితపూర్వకంగా తెలియచేశారు.

ఆరవ ప్రణాళికా కాలంలో దశలవారీగా ప్రాజెక్టులు ప్రారంభించబడనున్నది బట్టి ఈ కారణంగా 5 వ ప్రణాళికలో ఉక్కు సప్లయి పరిస్థితి దెబ్బతినబోదని ఆయన అన్నారు, అయితే ఈ ప్రాజెక్టుల ప్రారంభంలో జాప్యం జరిగితే, 6 వ ప్రణాళికలో ఉక్కు సప్లయికి అంతరాయం కలుగవచ్చునని, సమగ్రమైన ప్రాజెక్టు నివేదికలు రాగానే ఈరెండు ప్రాజెక్టులకు దశలవారీ కార్యక్రమం రూపొందించడం, సరిపడా నిధులు సమకూర్చడంవంటి విషయాలను ప్రభుత్వం శ్రద్ధతో పరిశీలిస్తుందని మంత్రి చెప్పారు.

విశాఖపట్నం ఉక్కు ఫ్యాక్టరీ ప్రమాణం 30 లక్షల టన్నులు వుంటుందని, ప్రాజెక్టు నివేదికను తయారుచేసిన పిమ్మట మిగతా వివరాలు తెలుస్తాయని మంత్రి చెప్పారు.

ఫ్యాక్టరీ ప్రమాణం, ప్రొడక్టు మిక్సుకు సంబంధించిన నివేదికలకు స్టీల్ అథారిటీ తుదిరూపం ఇచ్చిందని ఆయన చెప్పారు.

అనకాపల్లి సహకార విద్యుదీకరణ సంస్థకు రు 1 లక్ష సహాయం

న్యూఢిల్లీ, మార్చి27. ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా ఏర్పాటైన అనకాపల్లి (గ్రామీణ) విద్యుత్ సరఫరా సహకార సంఘానికి రాయితీ (గ్రామీణ) విద్యుత్ సహకార సంఘానికి ప్రాథమిక అవసరాలకు నిమిత్తం రు 1 లక్ష రుణం మంజూరు గ్రామీణ విద్యుదీకరణ కార్పొరేషన్ మంజూరు చేసింది.

అంతేకాక యీ సహకార సంస్థలలో షేరు కాపిటల్ గా పెట్టేందుకు రు 20 లక్షల రుణం ప్రభుత్వానికి ప్రత్యేకంగా నిధి నుండి మంజూరు చేశారు.

ఇంతవరకు ఆంధ్రప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర, కర్నాటక, ఉత్తరప్రదేశ్‌లలో ఐదు సహకార సంస్థలకు ప్రాథమిక యీ ఆర్థిక రుణ సహాయం చేశారు.

భారత ప్రభుత్వం
డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్
సివిల్ ఇంజనీరింగ్ డివిజన్

6వ అంతస్తు, శాస్త్రిభవన్,
35, హాడోస్‌రోడ్, మద్రాసు—6

Tender Notice No. CED|CNE|152, 154, 155, 156, 157, 158 & 159 of 1973-74 Dt. 24-3-74.

శ్రీహరికోట రేంజి, శ్రీహరికోట (వయా) సూళ్ళూరుపేట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వద్ద క్రింది పనులు చేయుటకు తగునంటి భారీపనుల నిర్వహణలో అనుభవం కల కాంట్రాక్టరుల నుంచి భారత రాష్ట్రపతి తరఫున సీలువేయబడిన టెండర్లు కోరబడుచున్నవి

వ.నెం.	పనివివరము	సుమారుగా ఖరీదు రు.	ఎర్నెస్టుమనీ ధరావతు రు	టెండరు డాక్యుమెంట్ల ఖరీదు రు
1.	వేర్వేరు సబ్‌స్టేషనులకు 2.44 మీ. ఎత్తున గొలుసు లింకు కంచె (chain link fencing) సమకూర్చుట.	19,000—	475—	5 + అమ్మకం పన్ను
2.	స్టెక్స్ (Stex) ఏరియా వద్ద ఎక్విప్‌మెంటు స్టోర్‌చేయుటకు హేంగర్ పైపు బిల్డింగు నిర్మాణం— సివిల్ ఇంజనీరింగ్ వర్క్సు.	20,300—	508—	5 + అమ్మకం పన్ను
3.	స్టెక్స్ (Stex) ఏరియా వద్ద ఎక్విప్‌మెంటు స్టోర్ చేయుటకు హేంగర్ పైపు బిల్డింగు నిర్మాణం.	10,600—	265—	5 + అమ్మకం పన్ను
4.	స్కూలు వసతికి హేంగర్ పైపు బిల్డింగ్ నిర్మాణం. సివిల్ ఇంజనీరింగ్ వర్క్సు —అండ్ ఇంటర్నల్ పి హెచ్ వర్క్సు.	61,000—	1525—	5 + అమ్మకం పన్ను
5.	స్కూలు వసతి నిమిత్తం హేంగర్ పైపు బిల్డింగ్ నిర్మాణం—ఫాల్స్ సీలింగ్ వర్క్సు	17,800—	445—	5 + అమ్మకం పన్ను
6.	ఆస్పత్రి వసతికి హేంగర్ పైపు బిల్డింగ్ నిర్మాణం— సివిల్ ఇంజనీరింగ్ అండ్ ఇంటర్నల్ పి హెచ్.వర్క్సు.	76,000—	1,900—	5 + అమ్మకం పన్ను
7.	ఆస్పత్రి వసతికి హేంగర్ పైపు బిల్డింగ్ నిర్మాణం— ఫాల్స్ సీలింగ్ వర్క్సు (False ceiling works)	13,000—	325—	5 + అమ్మకం పన్ను

షరతులు, టెండరు డాక్యుమెంట్లు దిగువ సంతకందారు ఆఫీసు నుంచి మరియు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ స్పేస్, శ్రీహరికోట, నెల్లూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్ వారి ఆఫీసు నుంచి 29—3—74 నుండి 20—4—74 వరకు ఆఫీసు పనిచేసే ఏరోజున అయినా ఆఫీసు వేళలలో పైన పేర్కొన్న నిర్ణీత ధర చెల్లించి పొందవచ్చును. టెండర్లు పెట్టదలచిన వారు పైన పేర్కొన్నటువంటి భారీపని నిర్వహణకు సాంకేతికంగానేమి, సిబ్బందిపరంగానేమి తాము సమర్థులమని నిరూపించే దాఖలాలు టెండరు డాక్యుమెంట్లకొరకు పెట్టుకొనే దరఖాస్తులతో పాటు పంపవలెను.

టెండర్లు కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్ 6వ అంతస్తు, శాస్త్రిభవన్, 35, హాడోస్‌రోడ్, మద్రాసు—6 నుంచి 22—4—74 తేదీ మధ్యాహ్నం2—30 గంటల వరకు స్వీకరించబడి, అదేరోజున ఆయన చేతన ఆఫీసులో టెండరుదారుల లేదా వారి ప్రతినిధుల సమక్షంలో మధ్యాహ్నం 3—00 గంటల నుంచి తెరువబడును

టెండరు డాక్యుమెంట్లలో పేర్కొనబడిన విధంగా ఎర్నెస్టుమనీ ధరావతు టెండర్లతో పాటు పంపవలెను. ఎర్నెస్టుమనీ ధరావతు లేకుండా వచ్చిన టెండర్లు తిరస్కరించబడును.

కన్‌స్ట్రక్షన్ ఇంజనీర్.

సంగ్రహ ప్రకటనలు

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్‌లోని ఎలెక్ట్రికల్ డీలర్లతో బాటు, అందర్కి తెలియచేయునది ఏమనగా మా సేల్సు రిప్రెజెంటేటివ్‌గా పని చేయుచున్న శ్రీ కె. శేషగిరిరావు ఇప్పుడు మాసర్వీసులో లేడు. మా ప్రతినిధిగా అతనితో, ఎవ్వరైనా, ఎట్టి వ్యాపార లావాదేవీలు కొనసాగించిన, వారు తమ స్వంత బాధ్యతపైనేజేసి, మమ్ము బాధ్యులుగా చేయవద్దని తెలియచేస్తున్నాం.

మెసర్సు ప్రదీప్ లాంప్ వర్క్సు,
43, జనరల్ పాటర్సు రోడ్,
మద్రాసు—600002.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్

నోటిఫికేషన్

గవర్నమెంటు టెక్నికల్ ఎగ్జామినేషన్స్
జూన్ 1974
హేండ్‌లూమ్ వీవింగ్ పరీక్షలు లోయర్ అండ్ హయ్యర్ గ్రేడ్లు

హేండ్‌లూమ్ వీవింగ్ (చేనేత)లో గవర్నమెంటు లోయర్ గ్రేడ్, మరియు హయ్యర్ గ్రేడ్ పరీక్షలను సెక్రటరీ, స్టేట్‌బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్ అండ్ ట్రెయినింగ్ ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్ వారిచే 1974 జూన్‌లో నిర్వహించబడును. ఈ పరీక్షలలో అడ్మిషన్‌కు దరఖాస్తులు నిర్ణీత ఫారంలో ఈ ఆఫీసులో పీ లేట్ ఫీ లేకుండా 6.5.1974 వరకున్ను లేట్ ఫీ రు. 1—తో 16 5.1974 వరకున్ను స్వీకరించబడును.

పై పరీక్షలకు అడ్మిషన్‌కు సంబంధించిన నిబంధనలు, పరీక్షా కేంద్రాలు, టైంటేబిల్ ఇతర వివరాలు ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో త్వరలోనే ప్రకటించబడగలవు.

(సం) పి. హెచ్.ఎన్.బి. శర్మ,
సెక్రెటరి,
స్టేట్ బోర్డు ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్,
అండ్ ట్రెయినింగ్, ఏ.పి. హైదరాబాద్.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

పబ్లిక్ వర్క్సు డిపార్టుమెంటు
ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు వారి కార్యాలయము:
నీటిపారుదల శాఖ: ఖమ్మం

ప్రకటన

ఖమ్మం జిల్లా, భద్రాచలం తాలూకాలోని దుమ్ముగూడెం వద్దనున్న గోదావరి మీది నావిగేషన్ కాలువ మరమ్మత్తు నిమిత్తము ది. 16ఏప్రిల్ 1974 ఉదయం 6గం. నుండి మూయబడి తిరిగి ది.15 జూన్ 1974 సాయంత్రం6గం.లకు తెరువబడును

శ్రీ జీవనసింగ్, బి. ఇ.,
ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి.డబ్ల్యు.డి.
నీటిపారుదలశాఖ, ఖమ్మం.

SISTA'S NIMA 472 A TL



మనమిద్దరమే ఈగదిలో నీమాచల్లని పవనముతో!

మీరు నీమా ఫ్యాన్లతో ఎక్కువ గాలిని, పొదుపును, కష్టరహితమైన సేవను పొందగలరు. ఆకర్షణీయమైన డిజైన్లతో అందమైన రంగులలో మీ గృహమునకు సరిపోయే విధంగా దొరుకుతాయి.
నీమా యొక్క వివిధ రూపాలు — టేబిల్, పెడెస్టల్, సీలింగు, మరియు ఎగ్జాస్ట్ ఫ్యాన్లు!



నీమా ఫ్యాన్లతో వేసవి వేడిని, తరిమి వేయండి
నీమా ప్రైవేట్ లిమిటెడ్,
బరోడా-5

హెచ్చరిక



రిజిష్టర్డు ట్రేడ్ మార్కు
నెం. 280881

ఇందుకు సంబంధించిన వారికెల్లరకు ఇందుమూలముగ తెలియబరచున దేమన ఈ ప్రక్కన చూపబడియున్న ట్రేడ్‌మార్కు (ట్రేడ్ అండ్ మర్కండైజు, మార్క్సు ఆక్టు, 1958 క్రింద, రిజిస్ట్రేషన్ నం. 280881 క్రింద 24 వ తరగతిలో చేనుగ్గ ప్రమరియుమరముగ్గసు బట్టలు అనగా ధోవతులు, షర్టింగులు మరియు తుండు గుడ్డల విషయమున దిగువ తెల్పబడిన మా క్లయింట్లు పేర సక్రమముగ రిజిష్టరు చేయబడియున్నది.

అలగప్ప టెక్స్‌టయిల్స్

162—ఏ, ఈశ్వరన్ కోయిల్ వీధి,
ఈరోడ్డు-638001.

ఇందుమూలముగ నోటీసు యివ్వునదేమనగా పైన వివరించబడిన సరుకుల విషయమున ఏ ఇతర వ్యక్తిచే, లేక ఫరముచే లేక కంపెనీచేగాని పై ట్రేడ్‌మార్కు మరియు/లేక, పై ట్రేడ్‌మార్కును లేక పై ట్రేడ్‌మార్కును పరిపోలియుండు లేక మోసగించునట్లు పోలియుండు ఏగుర్తు వాడబడుట పైరిజిస్ట్రేషను క్రింద సదరు ట్రేడ్‌మార్కును వాడుటకు మాక్లయింట్లకు చట్టరీత్యాగల ప్రత్యేకహక్కును అతిక్రమించడమగును. కాగా అట్టి వ్యక్తి లేక ఫరము లేక కంపెనీ మీద మా క్లయింట్లు సివిల్, క్రిమినల్ లేక రెండు విధములగాను చర్యలు వెనువెంటనే ఒరిపించగలరు. మరియు ఇందుకుగాను నుణహాలములగు నష్టపరిహారములు మరియు ఖర్చులు కూడ రాబట్టుకొనగలరు.

ఎల్. ఆర్. స్వామి కం.,
ట్రేడ్ మార్కు అండ్ పేటెంట్ అటార్నీస్,
తేనాంపేట, మద్రాసు—600018. ఫోన్: 443629.
బ్రాంచీలు: మదురై—1, తిరుచ్చి—2 మరియు బెంగుళూరు—53.

అదనపు శక్తి
ఉత్తమమైన అంకో బ్యాటరీగా మార్చుకొని

బ్యాటరీ తొందరను మరువండి

అదియెంతయు నిజము. ముఖ్యంగా తొందరలుండవు. తొందరలు కలుగునను భయము కూడ వుండదు. అంకో బ్యాటరీ నమ్మినబంటులా పనిచేస్తుంది. మీ డ్రైవింగు ఆనందదాయకము చేస్తుంది.

బ్యాటరీ పరిశ్రమలో మార్గదర్శకులైన అంకో బ్యాటరీస్ సంస్థ ప్రతి బ్యాటరీని, ఆధునిక సాంకేతిక విజ్ఞానము, ఖచ్చితమైన నాణ్యతానుభవము, యిక అన్నిటిని మించిన సుమారు నాలుగు దశాబ్దాల అనుభవమును మేళవించి తయారు చేస్తున్నారు. మీ యవసరాలకు తగిన రీతిగా అంకో బ్యాటరీ లభిస్తుంది. ఉత్తమమైన అంకో బ్యాటరీనే వాడండి. అంకో బ్యాటరీలు ద్విధంగా, దీర్ఘకాలము పనిచేస్తాయి.



MAC (B) AM-98 TEL

అంకో బ్యాటరీస్ లిమిటెడ్,
యూనిటీ బిల్డింగ్సు, బెంగళూరు—2.

రీజినల్ ఆఫీసు: స్పెన్సర్ బిల్డింగ్, 201 మౌంట్‌రోడ్, మద్రాసు—600002. ఫోన్: 810221. తంతి: AMCOBAT
కోయంబత్తూర్ ఆఫీసు: 89, అవనాషిరోడ్, సెంట్రల్ పోస్టు ఆఫీసు దగ్గర, అన్నాస్టాట్యూస్క్వేర్, కోయంబత్తూర్—18 ఫోన్: 24866. తంతి AMCOBAT
త్రిచూర్ ఆఫీసు: 320 అండ్ 322. రైల్వేస్టేషన్‌రోడ్, త్రిచూర్ (కేరళ) ఫోన్: 2595. తంతి AMCOBAT

సంపూర్ణఆరోగ్యంపొందండి

నరముల బలహీనతకు, శక్తినష్టమునకు, శీఘ్ర స్ఖలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు, చికిత్స చేయబడును.

డా॥ రాయ్

గుప్తరోగముల నివారణ నిపుణులు.
అలంకార్ టాకీసు ఎదుట,
గాంధీనగరం : : విజయవాడ 3.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు

విలువు! ఉచితము!

తెల్లమచ్చలు

అన్నిరకాల మచ్చలను, ఎరుపురంగును మా ప్రఖ్యాత "SOMRAJI" మందు అయిదు రోజులలో మాన్పును. త్వరలోనే చర్మము మామూలు రంగును పొందును. ప్రచార నిమిత్తము ఒక సీసామందు ఉచితముగా పంపబడును. వెంటనే వ్రాయండి.

PREM TRADING CO. (S.N.),
P.O. Katri Sarai (GAYA)

రేడియో

శక 18 6 చైత్ర 8
గురువారం మార్చి 29

హైదరాబాద్-ఎ 405.4 మీ

ఉదయము. 6—00 వందేమాతరం, 6 04 మంగళధ్వని, వారం వారి వివరణ, 6 10 భక్తిరంజని, 6—45 వాద్యగోష్ఠి, 7 04 కార్యక్రమ వివరణ, 7—25 చిత్రమాల, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 ఉ. సరోజ, సంధ్యావందనము 12 00 సంగీతసుధ. సేతురామన్, పొన్నుస్వామి నాదస్వరం, 12—40 కార్మికుల కార్యక్రమము, 1—10 ఓ. సరోజ, 1—30 ఈనాటి సుండలి, సాయంత్రము. 5—30 సీతారాం వార్తలు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—25 స్థానిక ప్రకటనలు, 7—45 చిత్ర సుమ, 8—30 లలిత సంగీతం, 8—45 పల్లె సీమలలో విద్యుద్దీకరణ. నాటిక, 9 15 ప్రాంతీయ సంగీతం, 9—45 రాగం, తానం, పల్లవి, 10—30 ప్రసార సమాప్తి.

విజయవాడ — 457.1 మీ

ఉదయం. 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, 6—55 వాద్యబృందం, 7—25 సుబ్బడు సంగీతం, 7—40 ప్రాంతీయ వార్తలు, 8—20 హైదరాబాద్ ఏ ఠి, మధ్యాహ్నము. 11—45 చిత్రతరంగిణి, 12—05 వెలిది సుబ్బారావు. వేణువు, 12—40 కార్మికుల కార్యక్రమము, 1.20 చిత్రతరంగిణి, 1—30 అరుణసుండలి, 2—10 చిత్రతరంగిణి, సాయంత్రము. 5—30 వెలిది సుబ్బారావు. వేణువు, 6—05 ప్రాంతీయ వార్తలు, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 చిత్రతరంగిణి, 7—00 రసవాహిని, 7—45 యువవాణి, 8—15 పురవేదిక, 9—15 చిత్రతరంగిణి, 9—45 రాగం, తానం, పల్లవి. మొక్కపాటి నాగేశ్వరరావు. వీణ, డి. రామమోహనరావు మృదంగం, 10—30 ప్రసార సమాప్తి.

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం. 5—55 వందేమాతరం, మంగళధ్వని. 7—25 పెళ్లిళ్ళే. ఎస్. ఎల్ గానసరస్వతి, వి. శ్రీవతి, ఎస్. సరళ, 7.45 ఎస్. రాధాకృష్ణనాయుడు. క్లారినెట్, 9.04 చిత్రగానం, మధ్యాహ్నము. 12—04 శ్యామలా బాలకృష్ణన్, 12—30 సంగీత సుందరం, 1—30 వి. ఎస్. సంపత్. నాదస్వరం, 2—10 వాద్యగోష్ఠి, 2—30 వి. రామనాథన్, 3—04 శ్యామలా బాలకృష్ణన్, సాయంత్రము. 5—04 వి. ఎస్. సంపత్, నాదస్వరం, 6—05 చిత్రగానం, 6—15 వాద్యగోష్ఠి, 7—00 చిత్రగానం, 8—55 పెళ్లిళ్ళే, ఎమ్. అంగప్పన్, 9.15 ఇన్నిళ్ళే, అయలూర్ కృష్ణన్, 10—30 హిందూస్థానీ సంగీతం, వినాయకరావ్ పట్వర్ధన్, 11—04 ప్రసార సమాప్తి.

మద్రాసు బి 211 3 మీ

ఉదయం. 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 ఈ. వా., 7—15 మద్రాస్ ఎ వలె, 7—45 సంగీత సుంజరి, మధ్యాహ్నము. 12—30 ఈ.వా., సాయంత్రము. 4—15 ఆటల సమీక్ష, 7—04 కార్యక్రమ వివరణ, 7—05 ఈ. వా., 8—30 ఇన్నిళ్ళే. ద్వారం మంగతాయారు. ఏ యొబిన్, 11—00 ప్రసార సమాప్తి.

ప్రెస్ క్లబ్ లో సాహిత్య గోష్ఠి

విజయవాడ, మార్చి 27: స్థానిక ప్రెస్ క్లబ్ భవనంలో ప్రెస్ క్లబ్ ఆధ్వర్యాన సాహిత్య గోష్ఠి జరిగింది. ఈ గోష్ఠికి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు శ్రీ అడుసుమిల్లి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

పత్రికా రచయితల స్వీయ కవితాగోష్ఠిలో శ్రీయుతులు వి. ఎ. పి. ఎస్. శర్మ కె. అచ్యుతరామశాస్త్రి, మోహన్, పరగతి ప్రకాశ రావు, రా ప్రభృతులు తమ స్వీయ కవితలను వినిపించారు.

ప్రత్తి పండించే రైతులకు గమనిక

మేలురకం విత్తనములతో అధిక దిగుబడిని పొందండి

గౌతమ సీడ్స్ కార్పోరేషన్ వారి వాణ్యమైన యం. సి. యు—5 (కోయంబత్తూరు) ప్రత్తి విత్తనములు, శుద్ధి చేయబడి, తెగుళ్ళు రాకుండా పంగస్పైడు కలుపబడి సిద్ధముగా వున్నవి. వలయువారు ఈ క్రింది అడ్రసులో పొందండి.

నాగార్జున ఫర్టిలైజర్స్
స్టేషన్ రోడ్, నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

డిస్ట్రిబ్యూటర్ : డా. ఎస్. నరసింహారావు, M.Sc. (Ag), Ph D.
డైరెక్టర్, డి. ఎస్. పి. జెనిటిక్ లాబొరేటరీస్,
నర్సరావుపేట, గుంటూరు జిల్లా.

గేదె కొమ్ములు కావలెను

హాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ కేరళ లిమిటెడ్ వారికి క్రమబద్ధంగా 25 సెం.మీ. అంతకు పైబడిన గేదె కొమ్ములు కావలసి వుంది ప్రస్తుతానికి నెలకు 4 మెట్రిక్ టన్నులు కావాలి. ఆ తర్వాత అది 10 మెట్రిక్ టన్నులకు పెరుగవచ్చు. ఆసక్తి కల నమ్మకమైన వారు పూర్తి వివరాలతో వ్రాయండి.

దీ మేనేజింగ్ డైరెక్టరు,
హాండిక్రాఫ్ట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఆఫ్ కేరళ లిమిటెడ్
పోస్ట్ బాక్సు నెం. 171, త్రివేండ్రం-1.

భద్రాచల క్షేత్రం

శ్రీరామనవమి, శ్రీ సీతారామచంద్ర స్వామివారి కళ్యాణోత్సవములు

ది 24-3-1974 నుండి ది 6-4-1974 వరకు వైభవముగా జరుగును.

ది 1-4-74 సోమవారము పగలు 10-30 గం. నుండి 12-30 గం. ల వరకు

శ్రీ సీతారామచంద్రస్వామివారి కళ్యాణము. విజయవాడ ఆల్ ఇండియా రేడియోవారి సౌజన్యమున కళ్యాణ మంటపములో ప్రత్యేక వ్యాఖ్యానము రిలే గావింపబడును.

భక్తులెల్లరు విచ్చేయ ప్రార్థన.

మా వనవి :— రూ. 616—లకు కళ్యాణం టిక్కెట్టు కొన్న భక్తులకు వుచిత వసతి సౌకర్యములు, కళ్యాణం తిలకించుటకు ప్రత్యేక స్థలము ఏర్పాటు చేయబడును. మూలవరుల దర్శనమునకుకూడ ప్రత్యేకముగా ఏర్పాట్లు చేయబడును.

(సం) అల్లూరి మూర్తిరాజు, చైర్మెన్ అండ్ ట్రస్టు బోర్డు మెంబర్లు

(సం) పి. నాగిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ అండ్ అసిస్టెంటు కమీషనర్.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటీ బోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

PROCEEDINGS No. CEC/SE (D&P)/E3/A6/F.106/308/74
Dt. 18-3-1974.

క్రింద పేర్కొన్న పనికి ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు రిజిస్టర్డు కంట్రాక్టరుల నుంచి సీలువేయబడిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీర్ డిజైన్ అండ్ ప్లానింగ్ ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్ సౌధ, హైదరాబాద్—500049, ఎ.పి. వారిచే 15—5—1974 తేదీ మధ్యాహ్నము 2—00 గంటలవరకు కోరబడుతున్నవి.

స్పెసిఫికేషన్ — నెంబరు	వివరములు	ఎర్నెస్టుమనీ	అమ్మకం పన్ను సహా టెండరు షెడ్యూలు ఖరీదు	కంప్లీట్ కు వ్యవధి	టెండరు షెడ్యూలుకు దరఖాస్తులు స్వీకరించే తుది తేదీ	టెండరు స్వీకరించుటకు తుది తేది	కంట్రాక్టు తరహా
ఎ. 380 ఎల్. ఎస్./హెచ్.ఇ./86/74	1) 14 మీటర్లు ఎక్స్టెన్ టెండరు వేరు తగు పంప్ హౌస్ విలువలో — పంపు హౌస్ డిజైన్ నిర్మాణ 2½% లతో సహా 150 జి. పి. ఎం. కెపాసిటీ కలిగి, ఎలక్ట్రిసిటీతో నడుపబడే 2 నెంబర్ల పంపుసెట్లు డిజైన్ చేసి స్థాపించి అమర్చుట. 2) రోజుకు 150000 గాలన్ల ఫిల్టరు వాటరు సప్లయి చెయ్యడానికి అవసరమైన అన్ని స్పేర్లతోను అవసరమైన — ఫిల్టర్ బెడ్లతోను — ఫిల్టర్ హౌస్ డిజైనింగ్ నిర్మాణం.		రు. 6?.50	10 నెలలు	10.5.74	15 5 74 మధ్యాహ్నం 2 00 గం లకు	లంప్సమ్

2. టెండర్లు 15—5—1974 తేదీ మధ్యాహ్నం 3.00 గం లకు హాజరువాగోరు టెండరు దారులు లేదా వారి అధికారం పొందిన ఏజంట్ల సమక్షంలో తెరువబడును. టెండర్లు పెట్టదలచువారు టెండరు స్పెసిఫికేషన్లకు చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఎలక్ట్రిసిటీ బోర్డు, విద్యుత్సౌధ, (గ్రౌండ్ఫ్లోర్), హైదరాబాద్—49 నుంచి అభ్యర్థనపై 22—4—1974 నుండి అన్ని పనిచేసే రోజులలోను టెండరు ఖరీదును పే ఆఫీసర్, ఎ. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్సౌధ, హైదరాబాదు—49 పేర తీసుకొన్న డిమాండ్ డ్రాప్టు జతపరిచినచో పంపి పొందవచ్చును. ఇతర పద్ధతులలో చెల్లింపు లేదా పే ఆఫీసర్ ఏ. పి.ఎస్. ఇ. బోర్డు పేర గాక మరో ఆఫీసర్ పేర తీసుకున్న డిమాండ్ డ్రాప్టు అంగీకరించబడదు.

3. టెండరు షెడ్యూళ్ళు స్వయంగా తీసుకోవచ్చు లేదా తమ అధికారం పొందిన ఏజంట్లద్వారా తెప్పించుకోవచ్చు. టెండరు షెడ్యూళ్ళు దరఖాస్తుదారులు ప్రత్యేకంగా కోరి, టెండరు షెడ్యూళ్ళు ఖరీదుతోపాటు అదనంగా సెట్టు 1 కి రు. 10 చొప్పున చెల్లిస్తే పోస్టుద్వారా పంపబడును. పోస్టుద్వారా పంపిన టెండరు షెడ్యూళ్ళు అందకపోయినా, ఏ కారణంచేతనైనా అందుటలో ఆలస్యం జరిగినా ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీ బోర్డు బాధ్యత వహించజాలదు.

4. టెండరు షెడ్యూళ్ళు, స్పెసిఫికేషన్ల ఖరీదు ఒకసారి చెల్లించిన తర్వాత తిరిగి ఏ పరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు.

5. ఎర్నెస్ట్ మనీ ఈ క్రింది పద్ధతులలో దేనిద్వారానైనా చెల్లించవచ్చు

1. పూర్తి మొత్తం డిమాండు డ్రాప్టు ద్వారా లేదా
2. రు. 5,000 అయిదు వేల రూపాయిలు మాత్రం డిమాండు డ్రాఫ్టు రూపంలో చెల్లించి, మిగిలిన మొత్తం బ్యాంక్ గ్యారంటీగా చెల్లించవచ్చు. లేదా
3. ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలక్ట్రిసిటీబోర్డు వద్ద టెండరుదారులు ఎర్నెస్టుమనీ క్రింద రు. 25,000 — (ఇరవై అయిదు వేల రూపాయిలు) శాశ్వతంగా డిపాజిట్ చేయవచ్చు. అటువంటి టెండరుదారులు ప్రతి టెండరుకు విడిగా ఎర్నెస్ట్ మనీ చెల్లించకుండా తమ టెండర్లను పరిశీలింపచేసుకునే అర్హత కలిగి వుంటారు.

6. లోయరు సీలేరు ప్రాజెక్టు దక్షిణ మధ్య రైల్వే, వాల్తేరు విజయవాడ సెక్షన్లోని నరసీపట్నం రోడ్ రైల్వే స్టేషన్కు సుమారుగా 185 కిలోమీటర్ల దూరంలో వుంది.

7. నిషితర వివరాలైనా కావలసినపుంటే చీఫ్ ఇంజనీర్ (సివిల్) ఏ. పి. ఎస్. ఇ. బోర్డు, విద్యుత్ సౌధ—హైదరాబాద్—500049 వారి ఆఫీసునుంచి లేదా సూపరింటెండింగ్ ఇంజనీర్ పవర్ హౌస్, సర్కిల్ ఎల్. ఎస్. హెచ్. ఇ. స్కీము, మోతుగూడెం వారి ఆఫీసునుంచి ఆఫీసు వేళలలో పొందవచ్చును.

సి. రామచంద్రరావు,
చీఫ్ ఇంజనీర్ (సివిల్),
ఏ. పి. ఎస్. ఇ.. బోర్డు, విద్యుత్సౌధ,
హైదరాబాదు — 500049.

గ్రామ్స్ 'హైడ్రాలిక్స్'
ఫోన్. నెం. 33505.

కిర్లోస్కర్ బేరింగులు మాత్రమే విభిన్న లోహ పదార్థాలలో వివిధ రకాల బుష్-లతో లభిస్తాయి

కాపర్-లెడ్ (సి/ఎల్) — వైట్ మెటల్ (డబ్ల్యు/ఎమ్) — అల్యూమినియం-టిన్ (ఎ/టి)

మావద్ద మాత్రమే మీకు ఇవి లభిస్తాయి

- కాపర్-లెడ్ వి గాని అల్యూమినియం-టిన్ వి గాని, ఒక్కొక్కప్పుడు వైట్ మెటల్ వి గాని కాపర్-లెడ్ వి గాని అల్యూమినియం-టిన్ వి గాని, మీకు కావలసిన రకం బేరింగులను ఎన్ను కొనే అవకాశం (అంబాసిడర్ ఒ హెచ్ వి కాన్ రాడ్ బేరింగుల వంటివి)
- స్టీల్ బాక్ కలిగియున్న నానా రకాల బై మెటాలిక్ బుష్ లు మరియు థ్రస్ట్ వాషర్లు





బేరింగ్ డివిజన్
కిర్లోస్కర్ ఆయిల్ ఇంజన్స్ లిమిటెడ్
పూనా 3
వ్యాపారం చాలిగా కోసం మీ కరపత్రం అడగండి.

Pratibha 173 TL

KIRLOSKAR ® Registered User—Kirloskar Oil Engines Ltd., Poona-3.

కేరళ ప్రభుత్వం — కేరళ స్టేట్ లాటరీస్

No. 56|Results|73|DSL. **Dated: 23-3-1974.**

ఈ క్రిందివి 23—3—1974న త్రివేండ్రం లోని జవహర్ బాలభవన్ ఆడిటోరియంలో జరిగిన కేరళ స్టేట్ లాటరీస్ ఫలితాలు.

మొదటి బహుమతి రు. 1,00,000 — (అన్ని సీరీస్ కు ఉమ్మడి)
యు—279562

అన్ని సీరీస్ లోను '562' తో ముగిసే అన్ని టిక్కెట్లకు రు. 100— పంతున లక్కీ బహుమతి

రెండవ బహుమతి రు. 50,0000 (అన్ని సీరీస్ కు ఉమ్మడి) పి—369141

THIRD PRIZE (5) — Rs. 25,000/-
(One in each series)

P	Q	S	T	U
290867	155092	162272	230563	240715

FOURTH PRIZE (5) Rs. 10,000/-
(One in each series)

P	Q	S	T	U
305281	161487	275282	260683	372854

FIFTH PRIZE (5) Rs. 5,000/-
(One in each series)

P	Q	S	T	U
151192	186602	377352	247588	355024

SIXTH PRIZE (25) Rs. 1,000/-
(Ten in each series)

P	Q	S	T	U
299391	296229	215488	198800	378536
231119	132364	172571	126631	273417
117362	111062	362093	190329	129182
160223	231670	331671	240115	317187
151974	111504	198658	330192	228474

SEVENTH PRIZE (50) Rs. 500/-
(Ten in each series)

P	Q	S	T	U
291304	150268	153708	164405	363944
334790	353784	272722	295262	137367
262002	351331	240511	393005	140963
386292	340341	298802	227316	205769
130765	227908	207438	128827	123298
395534	322129	386130	162643	309006
162557	254985	229771	199320	233414
281161	247774	242584	346164	276501
334856	145628	200794	105029	265671
316882	116995	397116	335789	129352

DEPUTY DIRECTOR OF STATE LOTTERIES-in-charge.

Agent's prize will be paid at 5% of the prize amount of the Drawn-out prizes. This amount will be deducted from the prize amount of each prize and paid to the respective Agents.

The holders of the prize winning tickets in the State, expect I, II, III, IV & V prizes are requested, to produce their tickets in person to the District Lottery Officers concerned. The holders of the prize winning tickets of I, II, III, IV & V prizes are requeseld to produce their tickets to the Director of State Lotteries Trivandrum-1, in person. Persons outside Kerala may send their prize winning tickets to the Director of State Lotteries Trivandrum-1, by registered post. In all cases of tickets surrendered, the **claimants should affix their signature on the reverse of the tickets with full address** (in BLOCK Capitals and **accompanied by a stamped receipt** towards the prize money for each prize winning ticket. All prize winning tickets should be surrendered within 60 days from the date of draw. **Prize amounts will be issued from the Directorate in the form of Bank Drafts on the State Bank of India.**

P.S. THOSE WHO WISH TO GET THE PRIZE LIST SHOULD FORWARD STAMPED SELF ADDRESSED ENVELOPE

(Every care has been taken to maintain the accuracy in publishing the results)

STATEMENT I

NAME OF AGENT WHO HAVE SOLD THE MAXIMUM NO OF TICKETS IN INDIA

	Name and Address	Agency No.	Prize amount.
1.	Smt K S R Money Lucky Agency Main Road Quilon.	Q-349	Rs 1000/-

STATEMENT II

NAME AND ADDRESS OF AGENTS WHO HAVE SOLD THE MAXIMUM NO OF TICKETS BOTH INSIDE AND OUTSIDE TEH STAET
(a) INSIDE THE STATE

	Name and Address	Agency No	Prize amount.
1	G L Agarwal, 23/419 Nalchanal Trichur-1.	R-372	Rs 500/-
2	M S Rameed, C/o Lucky Centre East Fort Trivandrum	T-1366	250/-
3	N D Purushothama Shenal, 33/862, T D Road, Ernakulam Cochin-11	E-692	150/

(b) OUTSIDE THE STATE

	Name and Address.	Agency No.	Prize amount.
1.	Sri Sat Dev Bharti, 11/5 Nehrunagar, New Delhi.	DL-139	Rs. 500/-
2.	M/s. Nootan Book Depot, C/o Jain Guest House, 4M, Bhagat Singh Market, New Delhi	DL-147	250/-
3.	Sri S. S. Marwah, 12, Mohan Singh Place Connaught place, New Delhi-110001	DL-165	150/-

STATEMENT NO. III FOR 56th Lottery

Name and Address.	Agency No.	Prize amount.
TRIVANDRUM		
B Kumaresan, C/o Siraj Centre, Chalai, Trivandrum	T-1447	Rs. 100/-
QUILON		
G. Sumughan, Lottery Centre Hospital Road, P.O. Quilon.	Q-511	100/-
ALLEPPEY		
Babu George, Gaylord Agency, Bank Road, Kayamkulam.	A-404	100/-
KOTTAYAM		
C I. Xavior, Swapna Agencies, Thayyil House, Moolavattam P O Kottayam.	K-445	100/-
ERNAKULAM		
M Sinkarani, Maruthivilas Hotel Broadway, Ernakulam, Cochin-11	E-476	100/-
TRICHUR		
T. V. Devassy, Thattil House, P O Cherpu, Trichur Dist.	R-637	100/-
PALGHAT		
B Chella, Parakunnam, Palghat	P-732	100/-
MALAPPURAM		
Sri N. Ibrahim Kutty Moulali, Managing Partner, M/s Janatha Enterprises, P.O. Maranchery, Ponnani.	M-111	100/-
KOZHIKODE		
M Balan, Kukvin Agencies, P T Road, Badagara.	D-1026	100/-
CANNANORE		
P Sedhu, State Lottery Distributors, Kasaragod.	C-8	100/-

మరి ఇప్పుడు ఆశ్చర్యకరమైన బహుమతి విధానంతో మా విషూ బంపర్ (57)

బంపర్ బహుమతి	రు. 5,00,000
2 వ బహుమతి	రు. 50,000 × 7
3 వ బహుమతి	రు. 10,000 × 7

ఇంకా అనేక బహుమతులు మొత్తం 16 లక్షలు

విడుదల తేదీ 25—3—1974 డ్రాయింగ్. 5—5—1974

డైరెక్టరు ఆఫ్ స్టేట్ లాటరీస్, (ఇన్—చార్జి)

సన్నని టైరులతో పంటలు పండవు... టివియస్ రీట్రెడ్ లతో పుష్కలంగా పంటల లాభాలను పొందడం ప్రారంభించండి.

అరిగిపోయిన సన్నని ట్రాక్టరు టైరులు వల్ల వృథా గాలి యాపన, శ్రమ, ఖర్చు కూడాను. అతి విశిష్టంగా శ్రద్ధతో గ్రేడ్ చేయబడిన టైరు మాత్రమే దుక్కి సామర్థ్యతను అధికం చేసి పంటలను పుష్కలంగా పండించ వేస్తుంది. టివియస్ దానినే మీకు ప్రసాదించేది.

అతి ఖచ్చితంగా 24 గంటలలో రీట్రెడ్ చేయబడిన టైరు వెల క్రొత్త దానికంటె 30% తక్కువ.

కలుసుకోండి: టివియస్ విజయవాడ, బెంగళూరు

మీరు టివియస్ ను విశ్వసించవచ్చు
సుందరం ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్
విజయవాడ - బెంగళూరు.



SAA/SI/1269 TEL

ఆంధ్ర: కృష్ణా, గుంటూరు, నెల్లూరు జిల్లాలకు: శ్రీబాల ఫిలింస్ రిలీజ్; శ్రీకాకుళం, వైజాగ్, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాలు: కిరణ్ పిక్చర్స్ రిలీజ్...
రాయలసీమ: నటేశ్ ఫిలిం ఎక్స్ఛేంజ్ రిలీజ్, నైజాం: అలైడ్ ఫిలింస్ రిలీజ్, మైసూరు: అజంతా మూవీస్ రిలీజ్...
ఓవర్సీస్ రైట్స్ కంట్రోలర్స్: కె.ఎన్. బజాజ్ అండ్ కంపెనీ 10-బి, రామానుజఅయ్యర్ స్ట్రీట్ మద్రాస్-1 SUVARNA



విజయవాడ, హైదరాబాదు వివిధభారతిలో 30-3-74 రాత్రి 9-30 గం. లకు ప్రత్యేక రేడియో కార్యక్రమం వినండి!

Printed and Published by E. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO

ANDHRA PRABHA. VIJAYAWADA
SIMULTANEOUSLY PUBLISHED FROM VIJAYAWADA, BANGALORE
ఉదయం
THE LARGEST CIRCULATED TELUGU DAILY
Regd. No. H/VJ-36

ఆంధ్రప్రభ

ఎడిటర్: పండితారాధ్యుల నాగేశ్వరరావు 805194

సంపుటి : 39 సంచిక : 85 విజయవాడ 29-3-1974 శుక్రవారం 6 పేజీలు 20 పైసలు

ఇండియన్ మెడిసిన్ హౌస్
విజయవాడ వారి ప్రకటన
ఖాళీ సీసాలు, కార్కులు, డబ్బాలు, పేపరు, ట్రాన్స్‌పోర్ట్ మరియు ఔషధములలో కలియు మూలికలు, రసపుష్పుల ధరలు విపరీతముగా పెరిగినందున మా ఔషధముల ధరలు 1—4—74 నుండి హెచ్చించినామని తెలియజేయుచున్నాము.
కొత్త ఔషధ ధరల పట్టికకొరకు మాడిస్ట్రిబ్యూటర్సు
M/s. Man Pharma Agencies, P.B. No. 353
విజయవాడ—2 వారికి వ్రాయండి.

పుదుచ్చేరిలో రాష్ట్రపతిపాలన: తిరిగి ఎన్నికలకు వీలుగా శాసనసభ రద్దుకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, మార్చి 28: పుదుచ్చేరిలో రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు రాష్ట్రపతి భవన్‌నుండి అధికార ప్రకటన వెలువడింది. పుదుచ్చేరి శాసనసభలో ఏపార్టీకి మెజారిటీ లేనందున అసెంబ్లీని కూడా రద్దు చేస్తున్నట్లు రాష్ట్రపతి ప్రకటనలో స్పష్టం చేయబడింది.

పుదుచ్చేరిలో రాష్ట్రపతిపాలనను ప్రవేశపెట్టడానికి కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది. తిరిగి ఎన్నికలు జరిపించడానికి వీలుగా శాసనసభ రద్దుకుకూడా నిర్ణయించింది.

శాసనసభలో ఉన్న పరిస్థితి గురించి పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ చేదిలాల్ పంపిన నివేదిక ఉదయం అందింది. ఏ పార్టీకి శాసనసభలో నిర్దిష్టమైన మెజారిటీ లేదని గవర్నర్ తన నివేదికలో పేర్కొన్నారు. ఇట్టి పరిస్థితిలో ప్రత్యామ్నాయ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటికీ అస్థిర పరిస్థితి కొనసాగగలదని గవర్నర్ తన నివేదికలో స్పష్టం చేశారు.

అందుచేతశాసనసభనురద్దుచేసి రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టాలని గవర్నర్ చేదిలాల్ సిఫార్సు చేయుటానికి నిర్ణయించారు.

21 రోజుల క్రితం ఏర్పాటయిన పుదుచ్చేరి మిశ్రమ మంత్రివర్గం తాత్కాలిక బడ్జెట్‌పై వోటింగు సందర్భంగా శాసనసభలో చిత్తుగా ఓడిపోయింది.

పుదుచ్చేరి 1964 లో కేంద్ర పాలిత ప్రాంతమైన తర్వాత అక్కడ రాష్ట్రపతి పాలనను విధించడం ఇది మూడవసారి కాగా, గత మూడు నెలల్లో ఇది రెండవసారి.

1968లో శ్రీ పి. వెంకటసుబ్బారెడ్డి యిటర్ కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేసిన పిమ్మట మొదటిసారిగా రాష్ట్రపతి పాలన విధించారు. గత జనవరి 3న డి. యం. కె. ప్రభుత్వం రాజీనామాతో రెండవసారి రాష్ట్రపతిపాలన విధించారు.

కేంద్ర మంత్రివర్గం నేడు లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ చేదీలాల్ నివేదికను పరిశీలించిన పిమ్మట ఈ నిర్ణయం గైకొన్నది. ఈ నిర్ణయము మేరకు రాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి ఒక ప్రకటన జారీచేశారు. రాష్ట్రపతి పాలన విధింపు నిర్ణయం గురించి హోంశాఖస్టేట్ మంత్రి శ్రీ ఆర్. యస్. మిర్ధా లోక్‌సభకు తెలిపారు.

తిరిగి ఎన్నికలు జరపడానికి వీలుగా అసెంబ్లీని కూడా రద్దు చేసినందున ఇపుడిక పుదుచ్చేరి బడ్జెట్‌ను పార్లమెంట్ ఆమోదించవలసి వుంది.

శ్రీ రామచంద్రన్ నిశిత విమర్శ

మద్రాసు, మార్చి 28: డి. ఎం. కె.తో చేతులు కలిపి ఉభయ కాంగ్రెస్ పార్టీలు పుదుచ్చేరి మంత్రివర్గాన్ని కూలద్రోయడమేకాక ప్రజాస్వామ్య వ్యవస్థకు తీరని విఘాతాన్ని కలిగించినవని అన్నా డి. ఎం. కె. నాయకుడు శ్రీ ఎమ్. జి. రామచంద్రన్ వ్యాఖ్యానించారు.

పుదుచ్చేరిలో ఏర్పడిన మిశ్రమ ప్రభుత్వానికి ఏ క్షణంలోనయినా ప్రమాదం ఉన్నదని తమకుతెలుసునని, అయితే ప్రతిపక్షం పేరుతో, ప్రజాస్వామ్య వ్యతిరేక శక్తులు అన్నీ ఏకం కాగలవని తాము ఊహించ లేకపోయామని శ్రీ రామచంద్రన్ అన్నారు.

పుదుచ్చేరి మంత్రివర్గం పరిపాలనను నిర్వహించ డానికి కొంత అవకాశం యిచ్చిఉండవలసిందని, ఆ తరువాతనే మంత్రివర్గాన్ని కూలద్రోసిఉన్నా పరవాలేదని శ్రీ రామచంద్రన్ అన్నారు.

పుదుచ్చేరి శాసనసభను రద్దు చేసి రాష్ట్రపతి పాలనను ప్రవేశ పెట్టడానికి నిర్ణయించడం పట్ల మాజీ ముఖ్యమంత్రి శ్రీ రామస్వామి హర్షం వెలిబుచ్చారు. శాసన సభను కొనసాగించకుండా రాష్ట్రపతి పాలనను ప్రవేశ పెట్టడం సరి అయినదేనని శ్రీ రామస్వామి అన్నారు.

పుదుచ్చేరి మంత్రివర్గంలో పని చేసిన కమ్యూనిస్టు నాయకుడు శ్రీ సుబ్బయ్య కూడా హర్షం వెలిబుచ్చారు. త్వరలోనే పుదుచ్చేరిలో ఎన్నికలు నిర్వహించడం మంచిదని శ్రీ రామస్వామి, శ్రీ సుబ్బయ్య సూచించారు.

చలే-చల్తే



ఇప్పుడు మనం విద్యుచ్ఛక్తి, బొగ్గు, మానెల మీద ఆధారపడవలసిన అవసరంలేదు.

నైవేలీ, కల్పకం నుండి ఆంధ్రకు విద్యుచ్ఛక్తి

ఇంతవరకు సరఫరా కాలేదని మంత్రి జి. రాజారామ్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 28: నైవేలీ వద్ద కేంద్ర ప్రభుత్వం నెలకొల్పిన థర్మల్ కేంద్రంలో విద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గిపోయినందున ఆంధ్రప్రదేశ్‌కు ఉపయోగం లేకుండా ఉన్నదని అసెంబ్లీలో విద్యుచ్ఛక్తిమంత్రి శ్రీ రాజారాం ప్రకటించారు. శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ ప్రశ్నకు సమాధానమిస్తూ, నైవేలీవద్ద 600 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కావలసి వుండగా, 300 మెగావాట్ల విద్యుచ్ఛక్తి మాత్రమే ఉత్పత్తి అవుతున్నదని, ఇటీవల ఇంతకంటే ఉత్పత్తి తగ్గుతున్నదని మంత్రి తెలియచేశారు.

నైవేలీ నుండి 100 నుండి 150 మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఆంధ్రప్రదేశ్‌కు సరఫరా కావలసి కూడా ఉన్నదని, అయితే, ప్రస్తుత పరిస్థితులలో నైవేలీలో ఉత్పత్తి అయ్యే విద్యుచ్ఛక్తిని తమిళనాడుకు సరఫరా చేస్తున్నారని పేర్కొన్నారు.

నైవేలీ కేంద్రంనుండి ఆంధ్రప్రదేశ్‌కు కొంత వాటా యివ్వాలని చాలాకాలం నుండి కోరుతున్నామని, కేంద్రం ఈ విషయంలో హామీ యిచ్చినప్పటికీ, ఇంతవరకు విద్యుచ్ఛక్తి సరఫరా జరుగలేదని మంత్రి శ్రీ రాజారాం వివరించారు. కల్పకం అణువిద్యుత్‌కేంద్రం రెండవదశ ప్రారంభమైనతరువాత నయినా దక్షిణాదిరాష్ట్రాలకు న్యాయమైనపద్ధతిలో విద్యుచ్ఛక్తి సరఫరా కాగలదన్న ఆశాభావాన్ని మంత్రి వెలిబుచ్చారు. మంత్రి అభిప్రాయంతో ఏకీభవిస్తూ నైవేలీ, కల్పకం, కేంద్రాలనుండి ఆంధ్రకు విద్యుచ్ఛక్తి విషయంలో అన్యాయం జరుగదన్న ఆశాభావాన్ని శ్రీ వేములపల్లి శ్రీకృష్ణ వెలిబుచ్చారు.

కృష్ణాజలాల అవార్డుపై వ్యాఖ్యకు ముఖ్యమంత్రి తిరస్కృతి

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28: కృష్ణా జలాల ట్రిబ్యునల్ అవార్డుపై వ్యాఖ్యానించడానికి ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు శాసన మండలిలో నిరాకరించారు. ప్రతిపక్ష సభ్యులు ఎంత ఒత్తిడిచేసినప్పటికీ "ఈదశలో నేను ఎట్టి వ్యాఖ్యానం చేయబోను" అని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి, శ్రీ ఎల్. ఎస్. రాజు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ అవార్డుపై కొన్ని వివరణలు యివ్వాలని కేంద్రానికి వ్రాయడం జరిగిందని ముఖ్యమంత్రి తెలియజేశారు. అయితే ఆ వివరణలు ఏమిటో వెల్లడించడానికి ఆయన నిరాకరించారు.

కొంత సమాచారం యివ్వాలని సభ్యులు కోరినప్పటికీ అవార్డు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అందచేయడం జరిగిందని, సభ్యులకు ఇప్పుడే అన్నివిషయాలు చెప్పడం సమంజసం కాదని ముఖ్యమంత్రి అన్నారు.

సిమెంటుపై తిరిగి కంట్రోలు?

త్వరలోనే ప్రభుత్వ నిర్ణయం

హైదరాబాద్, మార్చి 28: సిమెంటుపై తిరిగి కంట్రోలు విధించ డానికి రాష్ట్ర ప్రభుత్వం యోచిస్తున్నది. ఈ విషయమై కొద్ది రోజులలోనే ప్రభుత్వం ఒక నిర్ణయం గైకొనగలదని పరిశ్రమల శాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి నేడు శాసన సభలో ప్రకటించారు.

రైల్వే వాగన్‌లు, బొగ్గు, మొదలైనవాటి కొరత ఫలితంగా రాష్ట్రంలో కొన్ని సిమెంటు ఫ్యాక్టరీలను మూసివేసిన విషయమై శ్రీ ఎన్. శ్రీనివాసులు రెడ్డి నోటీసు ఇచ్చిన ఒక సావధాన తీర్మానానికి శ్రీ బసిరెడ్డి సమాధానమిస్తూ, పైన పేర్కొన్న కారణాల వలన కొన్ని సిమెంటు ఫ్యాక్టరీలను మూసివేసినమాట వాస్తవమేనని అంగీకరించారు. వాగన్ల సరఫరా కొరకై రాష్ట్ర ప్రభుత్వం రైల్వే శాఖతో సంప్రదింపులు జరుపుతున్నదని ఆయన తెలియ జేశారు.

శాసనసభ్యులకు అదనపు సౌకర్యాలు

బిల్లుకు అసెంబ్లీ ఆమోదం

హైదరాబాద్, మార్చి 28: శాసన సభ్యులకు ఇప్పటికంటె మరికొన్ని అదనపు సౌకర్యాలు కల్పించటానికి అవకాశం కల్పించే 'వేతనాల చెల్లింపు, అనర్హతలతొలగింపు (సవరణ) బిల్లును శాసనసభనేడు ఆమోదించింది.

బిల్లుపై చర్చకు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సమాధానమిస్తూ శాసనసభ్యులకు రైళ్లలోను,ఆర్.టి.సి.బస్సులలోను ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించటం ప్రస్తుతానికి సాధ్యంకాదని తెలియజేశారు.

శాసనసభ్యుల హాస్టల్‌లో ప్రతిగదిలో కూడా టెలిఫోన్ ఏర్పాటు చేయాలని శ్రీ వంకా సత్యనారాయణ సూచించారు.

నియోజకవర్గంలో పర్యటనకు అలవెన్సు ఇవ్వటం కంటె శాసన సభ్యులకు రైళ్లలోను, ఆర్. టి.సి. బస్సులలోను ఉచిత ప్రయాణ సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

నియోజకవర్గంలో పర్యటనకై శాసన సభ్యులకు అలవెన్స్‌ఇచ్చే ప్రతిపాదనను శ్రీ కె. రంగదాస్ సమర్థించారు.

శాసనసభ్యులు తమ విధుల నిర్వహణకై హైదరాబాద్‌కు వచ్చినప్పుడు వారికిఎం.ఎల్. హాస్టల్‌లో ఉచిత నివాసం కల్పించాలనిశ్రీ జి. కోటయ్య సూచించారు. ఈ సూచనను శ్రీ ఎం. నారాయణరెడ్డి సమర్థించారు.

శాసనసభ్యులకు లైబ్రరీ సౌకర్యాలుఅవసరమని శ్రీ ఎ. శ్రీరాములు అన్నారు.

మిగతా 3 వ పేజీలో

మంగళవారంనాడు ఢిల్లీలో ఇరాక్ ప్రతినిధివర్గంతో ప్రధాని ప్రభృతులు సంభాషణలు జరిపినప్పటి చిత్రం

ఇరాక్‌నుండి ఈ ఏడాది 20 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్ దిగుమతి

ఢిల్లీలో ఒడంబడికపై సంతకాలు: ఆయిల్ దిగుమతికై 11 కోట్ల డాలర్ల ఋణం ఇవ్వడానికి ఇరాక్ సమ్మతి

న్యూఢిల్లీ మార్చి 28: 1974 లో ఇరాక్‌నుండి 20లక్షల టన్నుల క్రూడ్‌ఆయిల్ దిగుమతి నిమిత్తం 11కోట్ల డాలర్ల ఋణానికి సంబంధించిన ఒడంబడికపై ఢిల్లీలో సంతకాలు జరిగాయి. రెండు దేశాలు అంగీకరించే ధరను అనుసరించి క్రూడ్ ఆయిల్‌ను ఇరాక్ సరఫరా చేస్తుంది. 11 కోట్ల డాలర్ల ఋణాన్ని 1979 తరువాత రెండున్నర శాతం వడ్డీ రేటుతో చెల్లించ వలసి ఉంటుంది.

ఇరాక్ ఇండియాల మధ్య ఉమ్మడి ఆర్థిక సహాయ కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన ఒడంబడికపై కూడా సంతకాలు జరిగాయి. నాలుగు రోజులపాటు ఇరాక్ ఉపాధ్యక్షునితో సుదీర్ఘ సంభాషణల అనంతరం ఈ ఒడంబడికలను కుదుర్చుకోవడం జరిగింది.

పెట్రోలియం: రసాయనిక పరిశ్రమల మంత్రి శ్రీ బారువా ఇరాక్ ఆర్థిక వ్యవహారాల మండలి అధ్యక్షుడు ఫక్రి కుదార్ ఒడంబడికపై సంతకాలు చేశారు.

11 కోట్ల డాలర్ల ఋణాన్ని 1979 తరువాత అయిదు సంవత్సరాలలో గా ఇండియా చెల్లించ వలసి యున్నది. మన్న 10 సంవత్సరాలలో 11.2 కోట్ల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను ఇరాక్ నుండి దిగుమతి నిమిత్తం ఇండియా ఒక ఒడంబడిక కుదుర్చుకున్నది. ఆయిల్ మధుర వద్ద నూనెశుద్ధి కర్మాగార నిర్మాణం పూర్తి అయిన తరువాతనే ఈ క్రూడ్ ఆయిల్ సరఫరా కావలసి ఉన్నది. కాని దేశంలో నూనె కొరత తీవ్రంగా ఉన్నందున 1974లోనే 20 లక్షల టన్నుల క్రూడ్ ఆయిల్‌ను ఇరాక్ సరఫరా చేయడానికి అంగీకరించింది.

రెండుదేశాలమధ్యఆర్థిక, సాంకేతిక రంగాలలో పరస్పర సహకారానికి సంబంధించిన శాశ్వత కమిషన్ ఏర్పాటుకు సంబంధించిన ఒడంబడికపై సంతకాలు జరిగాయి. గత ఏప్రిల్‌లో ప్లానింగ్ మంత్రి శ్రీ డి. పి. ధర్ ఇరాక్‌ను సందర్శించినప్పుడు ఆర్థిక సహకారంపై అంగీకారం కుదిరింది. ఈ ఒప్పంద ప్రాతిపదికపై ఆర్థిక సహకారానికి ఇరాక్ సంసిద్ధత వెలిబుచ్చినందున ఈ కమిషన్ ఏర్పాటు చేయబడింది. దీనివల్ల రెండు దేశాల మధ్య వాణిజ్యాభివృద్ధికి అవకాశాలు ఏర్పడతాయి.

ఒడంబడిక పత్రాలపై సంతకాలు జరిగిన సమయంలో ఇందిరాగాంధి, ఇరాక్ ఉపాధ్యక్షుడు సదామ్ హుస్సేన్ హాజరైవారు.

నాలుగు రోజులలోను ఇరాక్ ఉపాధ్యక్షుడు హుస్సేన్ రెండుసార్లు ప్రధాని ఇందిరాగాంధీతో చర్చలు జరిపారు.

రాజ్యసభకు రాజ్‌నారాయణ్ ఎన్నిక

లక్నో, మార్చి 28 రాజ్యసభకు నేడిక్కడ జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో గెలుపొందిన ఏడుగురు అభ్యర్థులలో ఎస్ ఎస్ పి నాయకుడు శ్రీ రాజనారాయణ కూడా ఎన్నికైనట్లు ప్రకటించారు.

మిగిలిన ఆరుగురు అభ్యర్థులు కాంగ్రెసుకు చెందినవారు.

స్వర్ణకారుల ఋణాల రద్దుకై కేంద్రప్రభుత్వానికి సిఫారసు

అసెంబ్లీలో మంత్రి శ్రీ బసిరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్రంలోని స్వర్ణ కారులకు ఇచ్చిన ఋణాలను పూర్తిగా రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కేంద్రానికి సిఫారసు చేసింది.

శాసన సభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో పరిశ్రమలశాఖ మంత్రి శ్రీ పి. బసిరెడ్డి అనుబంధ ప్రశ్నలకు సమాధానాలిస్తూ రాష్ట్రంలోని స్వర్ణ కారులకు ప్రభుత్వం రు. 1.35 కోట్లు ఇచ్చిందని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం తమిళనాడులో వలె, ఋణాలను రద్దు చేయడానికి నిర్ణయించినా కూడా రాష్ట్ర ప్రభుత్వం 50 శాతం ఋణాలు ఇచ్చే పరిస్థితిలో లేదని ఆయన చెప్పారు.

ప్రభుత్వం ఇంతవరకు రు. 8 లక్షలపైగా అసలును, రు. 70 వేలు వడ్డీని వసూలు చేసినట్లు శ్రీ బసిరెడ్డి తెలియజేశారు.

స్వర్ణకారులకు యిచ్చిన ఋణాలను రద్దు చేయడానికి సాధ్యంకాదని కూడా ఆయన చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో, స్వర్ణకారులకు రు. 1.5 కోట్లు ఋణం ఇచ్చిందని, ఈ మొత్తంలో రు. 8 లక్షలు మాత్రం వసూలు అయిందని శ్రీ బసిరెడ్డి అన్నారు.

పశు గణాభివృద్ధికి రు. 32 కోట్లు

పశు వైద్య శాస్త్ర పట్టభద్రులకు ఉపాధి కల్పించే నిమిత్తం 1974—75 ప్రణాళికలో పశుగణాభివృద్ధి శాఖకు రు. 32.35 కోట్లు కేటాయించినట్లు ఉప ముఖ్యమంత్రి శ్రీ బి.వి. సుబ్బారెడ్డి, శ్రీ ఎస్. శ్రీనివాసులు రెడ్డికి తెలియజేశారు. పశు అభివృద్ధికి కార్యక్రమం క్రింద మరో రు. 5 లక్షలు కూడా కల్పించ బడినట్లు ఆయనచెప్పారు.

భారతి డైరీ సంస్థ గుంటూరు జిల్లాలో ఒక 'ఫీడర్ బాలన్సింగ్ డైరీ'ని నెలకొల్పనున్నట్లు, దీనికోసం రు. 10 కోట్లు మంజూరు చేయబడి నట్లు ఉప ముఖ్య మంత్రి శ్రీ వి. శ్రీకృష్ణకు తెలియజేశారు.

కల్తీ గోధుమ పిండి కలి ఉన్న వర్తకునికి ఏడాది జైలు శిక్ష

విజయవాడ: మార్చి 28: స్థానిక వర్తకుడు మాటూరి రాధాకృష్ణమూర్తి కల్తీ గోధుమ పిండిని కలిగివున్నాడనే నేరారోపణపై అదనపు ఫస్టుక్లాసు మేజిస్ట్రేటు శ్రీ ఎ. వి. సుబ్బారెడ్డి ఆ వర్తకునికి ఒక ఏడాది కఠిన శిక్ష, వెయ్యిరూపాల జుల్మానా, అది చెల్లించకపోతే 4 నెలలు కాలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు. విజయవాడ మునిసిపల్ ఆహార ఇన్‌స్పెక్టరు శ్రీ జి. సత్యనారాయణ కేసు దాఖలు చేశారు.

విద్యుచ్ఛక్తిమంత్రితో కార్మిక నాయకుల చర్చలు

హైదరాబాద్, మార్చి 28: రాష్ట్ర విద్యుచ్ఛక్తి బోర్డు కార్మికుల వివాద పరిష్కారానికై వారి నాయకులకు, రాష్ట్ర విద్యుచ్ఛక్తి మంత్రికి మధ్య నేటి సాయంత్రం ప్రారంభమైన చర్చలు నేటి రాత్రి వరకు కొనసాగుతూనే వున్నవి.

గోధుమ టోకు వాణిజ్యం స్వాధీనానికి స్వస్తి: ప్రైవేట్ వర్తకులదారా ప్రొక్యూర్‌మెంట్

కేంద్ర నిర్ణయం: లోక్‌సభలో నూతన ఆహారవిధానం ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28: గోధుమటోకు వాణిజ్యంలో తన గుత్తాధిపత్యానికి ప్రభుత్వం నేడు స్వస్తి చెప్పి, గోధుమసేకరణలో ప్రైవేట్ వ్యాపారులను అనుమతించడానికి నిర్ణయించింది. ఆహార వ్యవసాయశాఖ మంత్రి శ్రీ ఫక్రుద్దీన్అలీఅహ్మద్ నేడు లోక్‌సభలో ఈ నూతన విధానాన్ని ప్రకటిస్తూ ఈ పద్ధతి క్రింద ప్రైవేట్ వ్యాపారులు ప్రభుత్వానికి 50 శాతం లెవీని చెల్లించాలని తెలిపారు.

లైసెన్స్, కంట్రోలు పద్ధతులుండే ఈ విధానంలో ప్రైవేట్ హోల్‌సేల్ వ్యాపారులతో పాటు సహకార సంఘాలుకూడా పని చేస్తాయి. ఇదే సమయంలో అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వ ఏజన్సీల ద్వారా గోధుమసేకరణ కొనసాగుతుందని శ్రీ అహమ్మద్ వివరించారు.

గోధుమలకు ఇపుడున్న రాష్ట్రాలవారీ మండలాలు కొనసాగుతాయని, రాష్ట్రం మధ్య వర్తకానికి సంబంధించి గోధుమలరవాణాపై ఆంక్షలుండవని ఆయన తెలిపారు.

1974—75 మార్కెటింగ్ సీజన్‌కు ప్రభుత్వం కొనుగోలు చేసే ధరంగా అన్నికాల గోధుమలకు క్వింటాలీ 1కి రు 105 గా నిర్ణయించినట్లు శ్రీ అహమ్మద్ ప్రకటించారు.

ప్రైవేటు వ్యాపారులు, సహకార సంఘాలు రోజువారీగా మండీల నుంచి, పంజాబ్, హర్యానా, ఉత్తర ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్ వంటి మిగులు రాష్ట్రాలలోని కొనుగోలు కేంద్రాల నుంచి కొనుగోలు చేసే మొత్తంపై 50 శాతం లెవీ విధించబడుతుందని వ్యవసాయ మంత్రి తెలిపారు. అట్టి లెవీ ద్వారా సేకరించే గోధుమలకు క్వింటాలీ 1కి రు. 105 చెల్లిస్తారు.

ప్రైవేట్ వ్యాపారులు, సహకార సంస్థలు ఈ లెవీని చెల్లించిన పిమ్మటమిగతా గోధుమలను రాష్ట్రంలోగాని, పర్మిట్ పద్ధతిపై రాష్ట్రం బయట గాని విక్రయించుకోవచ్చు.

పైన తెలిపిన వాటు రాష్ట్రాలలోగాక, గోధుమలు పండే మిగతా రాష్ట్రాలలో, రాష్ట్ర ప్రభుత్వాలు ధాన్య సేకరణ క్రింద రైతులపై లెవీ విధించవచ్చునని శ్రీ అహమ్మద్ చెప్పారు.

ఎంతో జాగ్రత్తగా పరిశీలించిన పిమ్మట ప్రైవేట్, సహకార సంస్థలలో హోల్‌సేల్ వ్యాపారులతో పాటు అన్ని రాష్ట్రాలలో ప్రభుత్వాలు కూడా గోధుమసేకరణను కొనసాగించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు.

ఖచ్చితమైన కంట్రోలు, నిబంధనలతో ఈ నూతన విధానం అమలు జరుగుతుందని, ధరలపై పరిమితి విధింపు, నిబంధనలను ఉల్లంఘించినవారిపై తీవ్రచర్యలు వుంటాయని, ఈ నూతనవిధానం విజయవంతంగా అమలు జరిగేటట్లు చూడడానికి విధిగా [illegible]లలో అనధికార సంఘాలు నెలకొల్పబడతాయని వ్యవసాయమంత్రి వివరించారు.

1973లో ఖరీఫుపంట బాగా పండినా, కొరతవున్నదనే మనస్తత్వం దేశంలో వున్నందున, అన్ని స్థాయిలలో అక్రమ నిల్వలుజరుగుతున్నవని, 1974లో విధానాన్ని నిర్ణయించేటప్పుడు దీనిని దృష్టిలో వుంచుకొని జాతీయ ఆహార సలహా మండలి పరిశీలించిందని, పార్లమెంట్ సలహా సంఘం, ముఖ్యమంత్రుల సమావేశం కూడా శీతాకాల సెలారంభంలోనే ఈ విషయాన్ని పరిశీలించాయని శ్రీ అహమ్మద్ తెలిపారు.

కేంద్ర మంత్రివర్గ రాజకీయ వ్యవహారాల, ఆర్థిక విధానాల ఉపసంఘాలు అనేకమార్లు సంయుక్త సమావేశాలు జరిపి, సుదీర్ఘమైన చర్చలు సాగించిన అనంతరం ఈ కొత్త విధానాన్ని రూపొందించడం జరిగింది. ప్రభుత్వానికి, టోకు ధాన్యం వ్యాపారుల సమాఖ్య ప్రతినిధులకు మధ్య కూడా చర్చలు జరిగాయి.

మిగతా 3 వ పేజీలో

కాకినాడ మునిసిపల్ అధికారులపై ఆరోపణలు

దర్యాప్తు జరుగుతున్నట్లు శాసనసభలో మునిసిపల్ వ్యవహారాల మంత్రి వివరణ

హైదరాబాద్, మార్చి 28: కాకినాడ మునిసిపల్ అధికారులలో అవినీతిని అరికట్టటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలం అయినట్లు నేడు శాసన సభలో శ్రీ పి.వి.కె.రావు, తదితర ప్రతిపక్ష సభ్యులు నిశితంగా విమర్శించారు. ఈ సందర్భంలో మునిసిపల్ పరిపాలనా వ్యవహారాల మంత్రికి, ప్రతిపక్ష సభ్యులకు తీవ్ర వాగ్వివాదం జరిగింది.

అధికారులపై ప్రతిపక్ష సభ్యులు తీవ్రమైన ఆరోపణలు చేస్తున్నారని మునిసిపల్ వ్యవహారాల మంత్రి వ్యాఖ్యానించారు. అయితే అవినీతి పరులైన అధికారులపై ప్రభుత్వం తగిన చర్యలుగైకొనకుంటేతాత్సారం చేస్తున్నదని ప్రతిపక్ష సభ్యులు విమర్శించారు.

కాకినాడ మునిసిపల్ టవున్ ప్లానింగ్ శాఖలో ఒక అధికారి లంచం తీసుకుంటుండగా పోలీసు-అధికారులు అరెస్టు చేసిన మాట వాస్తవమేనని నేడు శాసన సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి అంగీకరించారు. అయితే ఆ అధికారి హైకోర్టు నుండి స్టే ఉత్తరువు తెచ్చుకొని తిరిగి డ్యూటీలో చేరారని, ఆయనను కాకినాడ నుండి మరొక పట్టణానికి బదిలీ చేయటానికి ప్రభుత్వం చర్యలు గైకొంటున్నదని, మంత్రి తెలియ జేశారు.

ఆ అధికారి పై ఆరోపణల గురించి జిల్లా కలెక్టర్ దర్యాప్తు జరుపుతున్నారని కూడా మునిసిపల్ వ్యవహారాల మంత్రి తెలియజేశారు.

దర్యాప్తు జరుగుతున్న సమయములో ఆ అధికారిని ప్రభుత్వం వేరొక పట్టణానికిబదిలీ చేసి ఉండవలసిందని శ్రీ పి. వి. కె. రావు అన్నారు. జిల్లాఅధికారులు కూడాఈ టవున్ ప్లానింగ్ అధికారితోలాలూచీ అవుతున్నారన్న ఆరోపణలు ఉండగా, దర్యాప్తు బాధ్యతను జిల్లా కలెక్టర్‌కే అప్పగించటం వలన ప్రయోజనం ఏమిటని శ్రీ వి. శ్రీకృష్ణ ప్రశ్నించారు. ఆ అధికారిని ప్రభుత్వం తక్షణమే బదిలీచేసి ఉండ వలసిందని శ్రీ కుడుపూడి ప్రభాకర రావు, శ్రీ మదన్ మోహన్ ప్రభృతులు అన్నారు. ఆయనను ప్రభుత్వంవెంటనే బదిలీ చేయగలదని మంత్రి హామీ ఇచ్చారు.

మున్సిపల్ కమిషనర్‌పై దర్యాప్తు

శ్రీ పి. వి. కె. రావు అడిగిన మరొక ప్రశ్నకు మునిసిపల్ వ్యవహారాల మంత్రి సమాధానమిస్తూ కాకినాడ మునిసిపాలిటీకి పూర్వం స్పెషల్ ఆఫీసర్‌గా పని చేసిన అధికారి పైగల కొన్ని ఆరోపణలపై జిల్లా కలెక్టర్ దర్యాప్తు జరుపుతున్నారని తెలియజేశారు.

జిల్లా కలెక్టర్ కూడా ఆ అధికారితో లాలూచీ అవుతున్నారని శ్రీ పి.వి.కె. రావు ఆరోపించారు.

ఇటుకలు మోసిన బీహార్ మంత్రి

పాట్నా,మార్చి 28 పాట్నానగరంలో కర్ఫ్యూ నిబంధనలను ఉల్లంఘించిన ఒక బీహార్ మంత్రిచేత సాధారణ పౌరులవలె ఇటుకలను సరిహద్దు రక్షణ పోలీసులు మోయించిన ఉదంతం బయట పడింది. బీహార్ శాసనసభలో సోషలిస్టు సభ్యుడు శ్రీ వినాయక్‌ప్రసాద్ యాదవ్ ఈ ఆరోపణ చేశారు. కర్ఫ్యూను ఉల్లంఘించిన మంత్రి తన పేరు చెప్పినప్పటికీ రిక్షా కార్మికులు, తదితర పౌరులకంటే మంత్రులు ఎక్కువేమీ కాదని అంటూచేత ఇటుకలు మోయించవలసిందేనని పోలీసులు ఆజ్ఞాపించారు.

ఆర్థిక మంత్రి తన సమాధానంలో శ్రీ యాదవ్ ఆరోపణకు సమాధానం ఇవ్వలేదు.

14 మంది ఉన్నతాధికారులపై అవినీతి ఆరోపణల దర్యాప్తు

విజిలెన్స్ కమిషన్ సిఫార్సు మేరకు చర్య తీసుకుంటున్నట్లు ముఖ్యమంత్రి హామీ

(ఆంధ్రప్రభ ప్రతినిధి

హైదరాబాద్, మార్చి 28: 14 మంది ఉన్నతాధికారులపై చర్య తీసికోవలసిందని విజిలెన్స్ కమిషన్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫార్సు చేసినట్లు ముఖ్య మంత్రి శ్రీ వెంగళరావు శాసనమండలిలో తెలియజేశారు. శ్రీ వి. రామారావు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ విజిలెన్స్ కమిషన్ సూచించిన అధికారులలో తొమ్మిదిమంది ఐ. ఎ. ఎస్.తరగతి ఉద్యోగులు, ముగ్గురు ప్రభుత్వ కార్యదర్శులు, ఇద్దరు ప్రభుత్వ విభాగాల అధిపతులు ఉన్నారని పేర్కొన్నారు.

వీలయినంత త్వరలో వీరిపై చర్య తీసికో దలచినట్లు ముఖ్య మంత్రి హామీ యిచ్చారు.

విజిలెన్సు కమిషన్ సూచించిన ఉన్నతాధికారులపై వచ్చిన అవినీతి ఆరోపణలపై దర్యాప్తు సాగుతున్నదని ముఖ్య మంత్రి పేర్కొన్నారు. దర్యాప్తు పూర్తిచేసి తగిన చర్య తీసికోవడంలో ఆలస్యం జరగదని, అవినీతి నిరోధక శాఖకు ఈ విషయంలో ఆదేశాలు జారీచేశామని, పేర్కొన్నారు.

దర్యాప్తు ప్రస్తుతం సాగుతున్నదని విజిలెన్సు కమిషన్ సిఫార్సుచేసిన అధికారుల పేర్లను వెల్లడించడానికి ముఖ్యమంత్రి నిరాకరించారు.

నాగార్జున సాగర్ నీటిలో ఫ్లోరోసిస్

నాగార్జునసాగర్ ఎడమ కాల్వ ఫ్లోరోసిస్ వ్యాధి వ్యాపిస్తున్నదని మంత్రి శ్రీ [illegible] అంగీకరించారు. ప్రకాశం, మహబూబ్‌నగర్, వరంగల్, కరీంనగర్, కృష్ణా [illegible] ఫ్లోరోసిస్ ఎక్కువగా వ్యాపిస్తున్నట్లు ముందు మునిసిపల్ వ్యవహారాల శ్రీ చల్లా సుబ్బారాయుడు వెల్లడి[illegible] తరువాత ఆరోగ్య మంత్రి జోక్యం కలిగించుకుని నాగార్జునసాగర్ నీరు ప్రవహించే ప్రాంతాలలో ప్రభావం పట్ల ఫ్లోరోసిస్ వివరించారు. ఫ్లోరోసిస్ తగిన చర్యలు తీసుకుంటున్నా[illegible] రసాయనిక ప్రక్రియలను ఫ్లోరోసిస్ నివారణకు ఒక పద్ధతి హైదరాబాద్ ఇంజనీరింగ్ సంస్థ రూపొందించిందని శ్రీ సుబ్బారాయుడు పేర్కొన్నారు.

శ్రీ ఆనందనామ సంవత్సర
చైత్ర శుద్ధ షష్ఠి
1974 మార్చి 29 శుక్రవారం
శుద్ధ షష్ఠి రా. 9-58
రోహిణి సా. 3-26
వర్జ్యం: ఉ. 7-41 మొ 9-14 వరకు రా. 8-48 కు

సిద్ధిస్వరూప గోపనము

భగవద్గీతయందు, మన పూర్వికులకు గాన వచ్చిన రీతిగా కేవలము సాధన క్రమము మాత్రమే సమగ్రముగ నిరూపితమైనది గాని, సిద్ధి స్వరూపము చక్కగా వివరించబడలేదనుమాట నిజము. ఆ పరమ సిద్ధి రహస్యమును దిజ్మాత్రముగా సూచించి, అవ్యక్తరూపమునవే దానిని గోపనము చేయుట జరిగినది. ఈ మవునముద్రకు కారణము సుస్పష్టమే. సిద్ధి యెప్పుడునూ అనుభవైక వేద్యము. ఎట్టి వివరణయూ దానిని వ్యక్తపరుపజాలదు.

— శ్రీ అరవిందుడు.

ఆంధ్రప్రభ
1974 మార్చి 29 శుక్రవారం

పుదుచ్చేరి పరిణామాలు

అధికారం చేపట్టిన మూడు వారాలలోనే పుదుచ్చేరిలో అన్నా డి. ఎం. కె. మితవాద కమ్యూనిస్టుపార్టీల మిశ్రమ ప్రభుత్వం రాజీనామా చేసింది. రాష్ట్ర శాసన సభలో వచ్చే నాలుగు మాసాలకు అడ్వాన్స్ గ్రాంటుకు సంబంధించిన అధికార తీర్మానంపై ప్రభుత్వం పరాజయం పొందిన ఫలితం ఇది.

అసెంబ్లీలో సభ్యుల సంఖ్య ముప్పయి. అన్నా డి. ఎం. కె. సభ్యులు పన్నెండుమంది సి. పి. ఐ. సభ్యులు ఇద్దరు, ఒకే ఒక సి. పి. ఎం. సభ్యుడు మొత్తం 14 మంది తీర్మానానికి అనుకూలంగాను, అధికార కాంగ్రెస్ సభ్యులు ఏడుగురు, పాతకాంగ్రెస్ సభ్యులు ఆరుగురు ఇద్దరు డి. ఎం. కె సభ్యులు, యానాంకు చెందిన ఒక ఇండిపెండెంట్ సభ్యుడు మొత్తం పదిహేనుమంది వ్యతిరేకంగాను ఓటుచేశారు. ఒక్క వోటు తేడాతో తీర్మానం వీగిపోయింది.

పుదుచ్చేరిలో ఈ పరిణామం ఎవరికీ [illegible] కలిగించదు. [illegible] అన్నా డి. ఎం. కె సభ్యుడు స్పీకర్‌గా ఎన్నిక కావడంతో; అసలే తగినంత బలం లేకుండా ఉన్న మిశ్రమ ప్రభుత్వం, ఇంకా మైనారిటీ ప్రభుత్వం అయిపోయిందని పరిశీలకులు ముందుగానే ఊహించారు. మైనారిటీ మంత్రివర్గాలు ఎప్పుడైనా ఇలాగే పతనం కాకతప్పదని ఈ సంఘటన మరొక మాటు ఋజువు చేస్తున్నది.

అయితే, వింతగా కనిపించే విషయం ఒక్కటే- పుదుచ్చేరిలో మిశ్రమ ప్రభుత్వం ఎక్కువకాలం మనజాలదని తెలిసికూడా అసలు ఈ ప్రభుత్వం ఏర్పడడానికి అవకాశాలు ఎందుకు కల్పించినట్లు? అన్నా డి. ఎం. కె. నాయకత్వాన గల మిశ్రమ ప్రభుత్వం కొంత కాలం కొనసాగనివ్వదలచుకుంటే ఉభయ కాంగ్రెస్‌లు బాధ్యతాయుతమైన ప్రతిపక్షంగా వ్యవహరించ వలసిన మాట. మరి ఇంతలోనే ఏదు ప్రభుత్వ పతనానికి త్రోవతీసే వైఖరిని ఎందుకు అవలంబించినట్టు? ఉభయ కాంగ్రెసుల అగ్ర నాయకులు పనికట్టుకుని ఈ పని చేశారా అని అనుకోవలసివస్తుంది.

ఏమైనా పుదుచ్చేరి వోటర్ల తీర్పు అనిశ్చితంగా ఉన్నదనేది స్పష్టం. డి. ఎం. కె. మంత్రివర్గ విధానాలు తమకు నచ్చలేదని మొన్నటి ఎన్నికలలో వోటర్లు సూచించారు. అయితే అన్నా డి. ఎం. కె. అధికారంలోకి రావాలని కూడా వారు వాంఛించినట్లు కనిపించదు. ఉభయ కాంగ్రెసుల పట్ల [illegible]గా వోటర్లు ఇదే వైఖరి అవలం[illegible]రు. ఈ ధోరణి సరిమైనది

మొన్నటి ఎన్నికల ఫలితాలలో సుస్థిర ప్రభు[illegible] ఏర్పడడానికి అవకాశం లేదు 1967 ఎన్నికల [illegible] రాష్ట్రాలలో ఏర్పడిన [illegible] ఎన్నికలతరవాత [illegible]డం శోచనీయం. [illegible]రిలలో ఏర్పడిన [illegible] నారిటీ ప్రభు[illegible] [illegible] కమ్యూనిస్టు కాంగ్రెసు కొను, [illegible]న్నా డి. ఎం. కె [illegible] కలవాట్లు పుదుచ్చు

తున్నది. పరస్పర విరుద్ధమైన రాజకీయ పార్టీల విధానాలనుబట్టి చూస్తే ఏ పార్టీకి కూడా ఒక ఖచ్చితమైన సిద్ధాంతం ఉన్నట్లు కనిపించదు తమ ప్రాబల్యం కోసము, అధికారం హస్తగతం చేసుకోడం కోసము ప్రతిపార్టీ పైకి ఏవో సాకులు చెపుతూ, తమకు అనుకూలమైన రీతిలో సర్దుబాట్లు చేసుకునే పద్ధతిని అనుసరిస్తున్నట్లు విశదమవుతున్నది. ప్రజాశ్రేయస్సు కోసం కాక, రాజకీయ పార్టీలు స్వప్రయోజన సాధనకు అవకాశవాద ధోరణితో వ్యవహరించినంత వరకూ దేశంలో ఇలాంటి రాజకీయ అనిశ్చిత పరిస్థితులు తప్పవు

పుదుచ్చేరిలో పరిణామాలపై అటు డి. ఎం. కె. అధ్యక్షుడు. తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి కాని, ఇటు పాత కాంగ్రెసు నాయకుడు శ్రీ కామరాజు కాని ఎట్టి వ్యాఖ్యానమూ చేయ లేదు. అయినా పరిస్థితిని సవ్యంగా అవగాహన చేసుకున్న కేంద్ర మంత్రివర్గం, పుదుచ్చేరిలో రాష్ట్రపతిపాలన విధించాలని నిర్ణయించింది ఇది సముచితమైన నిర్ణయం. రాష్ట్రపతిపాలన విధించడం వల్ల కొత్తగా ఎన్నికలు జరగడానికి వీలు కలుగుతుంది. ఈసారి ఎన్నికలలోనైనా పుదుచ్చేరి వోటర్లు తమ రాష్ట్ర భవితవ్యంపై స్పష్టమైన అభిప్రాయం వెల్లడిచేసి రాజకీయ సుస్థిరతను సంపాదించుకోవడం అవసరం.

మద్యపానీయాలకు సంబంధించిన ప్రకటనలపై నిషేధం

న్యూఢిల్లీ: మార్చి 28: మద్యాలను గురించిన ప్రకటనలను నిషేధిస్తూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు శాసనాలు చెయ్యాలని కేంద్ర మద్య నిషేధం దర్యాప్తు సంఘం సూచించింది.

దేశం అంతా క్రమంగా తిరిగి మద్య నిషేధాన్ని అమలు జరపాలని ప్రభుత్వం యోచిస్తున్న దృష్ట్యా మద్యాలను గురించిన ప్రకటనలపై నిషేధం విధించటానికి చర్యలు తీసుకోవాలని ఈ సంఘం సూచించింది.

మద్యాలకు సంబంధించిన ప్రకటనలలో 13 రాష్ట్ర ప్రభుత్వాలు అప్పటికే నిషేధం విధించివాయి.

బొంబాయివద్ద నూనెకై అన్వేషణ కొనసాగింపు

న్యూఢిల్లీ, మార్చి 28: బొంబాయిలో నూనె, సహజ వాయువుల కమిషన్ ఇటీవల ఒక బావిలో కనుగొన్న నూనెకు సంబంధించిన మదింపు ఒక నెలలో రూపొందడం జరుగుతుంది.

1970 మీటర్ల లోతున నూనె కనబడింది. 2 వేల మీటర్ల వరకు త్రవ్వటం జరుగుతుందని అంచనా. ఈ త్రవ్వకం పని రెండు వారాలలో పూర్తి అయిన తరువాత ఇక్కడ ఎంతనూనె లభించగలదో అంచనా వేయడం ప్రారంభిస్తారు.

కాకినాడలో 'ఉదయిని' తెలుగుదిన పత్రిక

కాకినాడ, మార్చి 27: పట్టణ కాంగ్రెస్ సంఘం అధ్యక్షుడు శ్రీ తల్లాప్రగడ రామచంద్ర రావు సంపాదకత్వాన వెలువడిన ఉదయిని' అనే నూతన తెలుగు దినపత్రికను, జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ అధ్యక్షుడు శ్రీ పల్లావరి సత్తిరాజు ఆవిష్కరిస్తూ, చిన్నపత్రికల సమస్యలను వివరించి, శ్రీ రామచంద్రరావుకు పూర్తి సహకారమివ్వవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

శాసనమండలి సభ్యుడు శ్రీ రేమెళ్ళ తిరుపతిరావు అధ్యక్షత వహించారు.

శ్రీ రామచంద్రరావు స్వాగతం చెప్పారు. శ్రీ బి. వి. ఎస్. పాత్రుడు, శ్రీ ఎస్. రంగయ్య, శ్రీ సూరికలరాధ, స్వామి సత్యప్రకాష్ ప్రభృతులు ప్రసంగించారు.

కంప్యూటర్ల నిర్వాహణకు ప్రత్యేక కార్పొరేషన్

న్యూఢిల్లీ, మార్చి 27: కంప్యూటర్ల నిర్వాహణకు పబ్లిక్ రంగంలో ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, నేడు లోక్‌సభలో తెలియజేశారు.

సిరియా సేనలతో సంఘర్షణలో ఇద్దరు ఇజ్రేలీ సైనికుల మృతి

టెల్ అవీవ్, మార్చి 28: గోలన్ ప్రాంతంలో ఇజ్రేల్, సిరియా సేనలమధ్య వరుసగా 16 రోజులుగా జరుగుతున్న కాల్పుల సందర్భంగా నేడు మూడు గంటలసేపు జరిగిన పోరాటంలో ఇద్దరు ఇజ్రేలీ సైనికులు మరణించినట్లు ఇజ్రేలీ సైనిక ప్రతినిధి తెలిపారు.

సిరియా కాల్పులవల్ల సమితి పరిశీలక బృందం గస్తీ కేంద్రం, పరిశీలకుల వాహనం ఒకటి ధ్వంసమైనట్లు ఆయన చెప్పారు.

ఉదయం 7-20 నుంచి 11-30 గంటల వరకు (భారత కాలమానం ప్రకారం 10-50 నుంచి 2-0 గంటల వరకు) జరిగిన ఈ పోరాటంలో ఉభయపక్షాలూ శతఘ్నులు, టాంకులు, టాంక్ విధ్వంసక రాకెట్లు ప్రయోగించారు.

ఐదవప్రణాళికలో విద్యుదుత్పత్తి లక్ష్యంతగ్గబోదు: శ్రీ పంత్ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28: ఐదవ ప్రణాళికలో, విద్యుచ్ఛక్తి ఉత్పత్తికి మొదటి ఆర్థిక అంచనాలు, ధరల పెరుగుదల దృష్ట్యా చాలక పోయినా విద్యుచ్ఛక్తి ఉత్పత్తి లక్ష్యాన్ని మాత్రం తగ్గించడం జరగదని ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడిక్కడ విలేఖరులకు తెలిపారు.

ప్రస్తుతం ఏటా ఉత్పత్తి అవుతున్న 18.85 మిలియన్ల కిలో వాట్లను ఐదవ ప్రణాళికాంతానికి సంవత్సరానికి 16.5 మిలియన్ కిలోవాట్లను పెంచాలన్నది లక్ష్యమని, వ్యవసాయ పారిశ్రామికోత్పత్తుల పెరుగుదలకు విద్యుచ్ఛక్తి ముఖ్యమని అందువల్ల దాని ఉత్పత్తిని పెంచాలని శ్రీ పంత్ అన్నారు.

కొంతకాలంగా దేశంలో విద్యుచ్ఛక్తి అవసరాలు సంవత్సరానికి 12.5 శాతం చొప్పున పెరుగుతున్నవని, అందువల్ల ఐదవ ప్రణాళికలో 18 శాతం విద్యుచ్ఛక్తి అవసరాల పెరుగుదలను వూహించామని శ్రీ పంత్ వివరించారు.

హర్యానా, పంజాబ్, తదితర ప్రాంతాలలో పరిశ్రమలకు ప్రస్తుతం ఏర్పడిన విద్యుచ్ఛక్తి కొరతకు సంబంధించిన ప్రశ్నలకు మంత్రి సమాధానమిస్తూ విద్యుచ్ఛక్తిని వ్యవసాయావసరాలకు మళ్ళించడం ఒకకారణమని, అదీగాక ఈ సంవత్సరం కొన్ని ప్రాంతాలలో జలవిద్యుచ్ఛక్తి ఉత్పత్తి తగ్గిందని, ఇందుకు కారణం వర్షాలు తక్కువగా పడి, రిజర్వాయర్లలో నీటిమట్టం తగ్గడమని వివరించారు.

రాష్ట్రానికి మరింతగా ఎరువుల సరఫరా
శ్రీ బి.వి. సుబ్బారెడ్డి వెల్లడి

హైదరాబాద్, మార్చి 27: ఎరువుల కోటాకు సంబంధించి కేంద్రం నుంచి సమాధానం కోసం నిరీక్షిస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి నేడు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ ఎస్. రామకృష్ణయ్య అడిగిన ప్రశ్నకు శ్రీ సుబ్బారెడ్డి సమాధానమిస్తూ, రాష్ట్రం ఎరువుల అవసరాల గురించి కేంద్రానికి తెలియజేసినట్లు చెప్పారు.

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు జోక్యం చేసుకుంటూ, గతంలోకి కేంద్రం వేసిన తప్పుడు అంచనాల కారణంగా, రాష్ట్రానికి తక్కువగా మాత్రమే ఎరువులకోటా లభించినదని, కాని ఈ సంవత్సరం తప్పకుండా హెచ్చుగా ఎరువులకోటా లభించడం తథ్యమని అన్నారు.

బ్లాక్‌మార్కెట్‌లో ఎరువుల కొనుగోలుకు రైతులు చెల్లించిన అదనపు సొమ్మును, రాష్ట్ర ప్రభుత్వం తిరిగి ఇప్పగలదా? అని శ్రీ ఎల్. ఎస్. రాజు ప్రశ్నించగా, బుజువు అయిన సంఘటనలలో డబ్బు తిరిగి ఇప్పించడానికి ప్రయత్నించగలమని శ్రీ సుబ్బారెడ్డి అన్నారు.

దక్షిణమధ్యరైల్వేకు యోగ్యతాపత్రం

హైదరాబాద్, మార్చి 28: ఏడిమోదు మంది వికలాంగులకు 1973 లో ఉపాధి కల్పించి, దేశంలోని మూడు కేంద్రాలలో ఒకటిగా పేరుపొందిన దక్షిణమధ్య రైల్వేకు ఇండియా సొసైటీ 'యోగ్యతా పత్రాన్ని' బహూకరించింది.

వికలాంగుల పునరావాసానికి విశిష్ట సేవ చేసే సంస్థలను, ఈ సొసైటీ గుర్తిస్తుంటారు.

మూలకొట్టుటలోని ఆధికారి [illegible] కేంద్రంలో నిన్న వారం జరిగిన 13 వ ప్రపంచ వికలాంగుల దినోత్సవంలో [illegible] మంత్రి శ్రీ కె. [illegible] దక్షిణమధ్య రైల్వేకు అందజేశారు.

రేడియో, టెలివిజన్‌లు వేరేరుగా నిర్వాహణ

న్యూఢిల్లీ, మార్చి 27: టెలివిజన్‌ను రేడియో నుండి వేరుచేసి ప్రత్యేకంగా నిర్వహించటానికి సూత్రప్రాయంగా ప్రభుత్వం నిశ్చయించింది. 1973-74 సంవత్సరానికి సమాచార శాఖ వార్షిక నివేదిక ఈ విషయాన్ని వెల్లడిస్తున్నది.

ఢిల్లీ కేంద్రం టెలివిజన్ కార్యక్రమాలను ఉత్తర ప్రదేశ్‌లో కూడా ప్రసారం చేయటానికి వీలుగా ముస్సోరీవద్ద ఒక ట్రాన్స్ మిటర్‌ను నిర్మిస్తున్నట్లు ఈ నివేదిక తెలియజేస్తున్నది.

ఢిల్లీలోను, పరిసర ప్రదేశాలలోను టెలివిజన్ సెట్‌లు గత ఏడాది 36 వేలు మాత్రం ఉండగా, ఈ ఏడు అవి 50 వేలకు పెరిగినాయి.



శ్రీ కాళహస్తీశ్వర సన్నిధి గోపుర పునరుద్ధరణ దృశ్యం.

శ్రీ కాళహస్తి క్షేత్రంలో మహాకుంభాభిషేకం

జగత్ప్రసిద్ధి కెక్కిన దివ్యక్షేత్రాల్లో శ్రీ కాళహస్తి పరమ పవిత్రమైనది. ఈ స్వామి స్వయంభువు. ఆదియుగాల్లో వాయురూపుడై తరువాత సువర్ణ రజత రూపాల్లో దర్శనమిస్తూ ఇప్పుడు శ్వేత శిలా రూపంలో వాయులింగంగా ప్రత్యక్షమవుతూ నమ్మిన భక్తులకు నేటికీ భుక్తి ముక్తి ప్రదాత అవుతున్న మహామహిమాన్వితుడు. స్వామి ఎంత శక్తిసంపన్నుడైనా కలి మురిదిరి కలుషిత మనస్కులైన ప్రజల వితాదరణవల్ల ప్రతి ముప్పై ఏళ్ళకూ జరుగవలసిన మహా కుంభాభిషేకాలు ఎప్పుడో అరవై రెండేళ్ళ క్రితం జరిగాయి కాని మళ్లీ జరగలేదు: మువారు ఏడాది క్రితం ఆలయంలోకి దొంగలు చొరబడి అమ్మవారి నగలన్నీ దోచుకుపోతూ ఆదిశంకరుల కాలం నుంచి అర్పింప బడుతున్న శ్రీ చక్రాన్ని గూడా ఎత్తుకు పోయారు. అప్పటినుండి ఇదేదో ప్రబలారిష్ట సూచకమని స్థానికుల కాందోళన ఆరంభమైంది. అప్పుడే విభజనోద్యమం బయలుదేరి ఉపద్రవకారి అయింది కూడాను. ఆ పరిస్థితుల్లో — ఏమి చెయ్యాలో తెలుసుకోవాలని పూర్వాల పెద్దలు కొందరు జగద్గురువులు శ్రీ కంచి కామకోటి స్వామివారి వద్దకు వెళ్లారు. వారు అన్ని విషయాలూ తెలిసిన వారు కాబట్టి ఒక్క శ్రీచక్రప్రతిష్ఠ మాత్రమే కాదు, తగిన ప్రయత్నం చేసి ఆలయానికి అవసరమైన మరమ్మతులన్నీ చేయించి నివాన గోపుర కలశ ప్రతిష్ఠ, మహా కుంభాభిషేకాలూ జరిపించండని సెలవు ఇచ్చారు. ఎప్పుడో జరిపించవలసిన వీటిని ఇన్నాళ్ళు ఉపేక్ష చెయ్యడమే మహా దోషమని హెచ్చరించారు. ఆ తర్వాత పెద్ద స్వామివారు కేవలం అంతర్ముఖులై ఏ రేమి చెప్పినా వినడమే కాని సమాధానం చెప్పడమే మానివేశారు. వెళ్ళిన పెద్దలు చిన్న స్వామివారితో సంప్రదించారు. వారూ పెద్దవారు చెప్పినట్లే చెప్పారు. అయితే మహూర్త మెప్పుడు పెట్టుకోవాలన్న ప్రస్తావన వచ్చింది. సుట పండితులెవరూ ఆ పనికి ఉపక్రమించారు. ఇది జరిగి ఏడెనిమిది నెలలు కావస్తోంది. అప్పటికి కొత్త పంచాంగాలు రాలేదు. అమితులు అవలంబించే సౌరమాన పంచాంగమే వారిదగ్గర ఉన్నది. శ్రీ కాళహస్తిలో తెలుగు తమిళ సంప్రదాయాలు రెండూ పాటిస్తున్నారు. సౌరమానంగాని చాంద్రమానం గాని కొత్త పంచాంగాలు లేకుండానే అప్పుడా సుట పండితులు ఈ పెద్దల ఆశీస్సు ననుసరించి — ఏరు ఫలానా తేది లోపున దానాలని హెచ్చు పెట్టారు కాబట్టి — ఉన్నంతలో ఇంత కంటె మంచి మహూర్తం లేదని ఒక మహూర్తం నిర్ణయించి ఇచ్చారట. అది ఆధారంగా పెద్ద మహా కుంభాభిషేకము ప్రయత్నాలు ప్రారంభించారు. ఆలయంలో ప్రధాన గోపురాలు ప్రాకారం లోపల నాలుగున్నాయి. ఇప్పటి మరమ్మతులు కోరుతున్నవే. వీటిలో ఒక్క దానికే మరమ్మతు చేస్తున్నారు. ముఖ్య ప్రవేశ గోపురం, నంది చెప్పుకునే సంతకన్నిరా పీఠం నుంచి ఆలయంలోకి ప్రాణ్ముఖంగా ప్రవేశించే గోపురాన్ని స్పృశించడమే లేదు. ముఖ్య ప్రవేశ గోపురానికి మరమ్మతులు లేకుండా మహా కుంభాభిషేకం జరపవేమాలు. ప్రాకారంలో ని శాల ప్రధాన ఆలయానికి సంబంధించినవి ఉండగా రున్నాయి. వాటి మరమ్మతులు జరుగుతున్నాయి. నియుక్తులైన శిల్పులు శిల్ప సొంపుద్యాలు కలవాళ్ళే. కాని వారికి తగిన వ్యవస్థ ఇవ్వడం లేదు. కింద్యంలో సంబంధించిన సనులు [illegible] అయ్యేనా?

ఇంతవరకూ [illegible] లభించలేదు. శ్రీ వెంకటేశ్వర [illegible] [illegible] బంగారం [illegible] కలశాలకు [illegible] అంగారం రేకును [illegible]

లాగి కలశానికి పట్టేటట్లు చెయ్యాలి. అలా ఒకసారి కాదు అంగుదారుషార్ల అందు దాని రేకులు రేకుసేరి రేకుగా ఎక్కేటట్లు చెయ్యాలి. అంత పని చెయ్యడానికి వ్యవధి లేదు కాబట్టి గిల్టుపూత పూది కలశాలు పెట్టేస్తామంటున్నారు, అపూత రెండు మూడు నెలలు కూడా ఉండదు. అప్పుడు మళ్లీ ఏసి యథాపూర్వంగా బంగారు రేకు రెక్కించాలంటే మళ్లీ కుంభాభిషేకాలు జరపవలసిందేగదా. శ్రీ చక్ర విన్యాసం ఇంతవరకు పూర్తి కాలేదు. రథం లేకుండా కుంభాభిషేకాలు జరపగూడదని పెద్దలు అంటారు.

ఆరంభ దినాన్ని, సమాప్తి దినానా కూడా లగ్నం పాపగ్రహాక్రాన్తమయి ఉన్నది. ద్వితీయంలో మొదటిరోజున శని కేతువు లుండగా ఆఖరిరోజు శని కేతుల కిందా అక్కడే ఉంటున్నారు. లగ్నం పాపగ్రహాక్రాన్తమై ద్వితీయంలో శని స్థిరంగా ఉంటున్నప్పుడు ధనం రమ్మంటే ఎలా వస్తుంది. లగ్నంలో కుజుడుంటున్నాడు కాబట్టి రక్తస్రావం, అగ్నిభయాలు, అంటువ్యాధులు మొదలైనవి హెచ్చుగా ప్రభవించి ప్రబలడానికి అవకాశమున్నది. మీనంలో రవి ఉన్నాడు. మీన క్షేత్రం ఇటువంటి కార్యాలకు వింధ్యకు దక్షిణాన పనికిరాదని తెలిసిన వాళ్ళంటారు. పైగా కుంభాభిషేకం జరిగేరోజు నక్షత్రం పునర్వసు. అది మధ్యాహ్నం ఎన్నిండు గంటలవరకూ ఉన్నది. శ్రీ కాళహస్తీశ్వరుని నక్షత్రం మృగశిర అని సంప్రదాయం చెప్తోంది. వెనుకటి కుంభాభిషేకాలప్పుడు కూడా నక్షత్రాన్నే పాటించారు. అన్ని విషయాలకూ ఆ నక్షత్రాన్నే పాటిస్తున్నారు. ఆ నక్షత్రానికి పునర్వసు విపత్తార అవుతుంది. ప్రధానార్చకుల జన్మనక్షత్రం కృత్తిక అని వింటున్నాం. వారి నక్షత్రానికి పునర్వసు ప్రత్యేక తార అవుతోంది. ఇటు స్వామికీ అటు అర్చకు

లకూ తారాబలం కుదరడంలేదు. ఇన్నింటికీ శుభగ్రహాలేవీ నేక్కీంచటంలేదు. పాపార్గళ యోగం, అతి గండనామ యోగం, సర్వ యోగం మొదలైన అవాంఛనీయ యోగాలు ప్రాప్తిస్తున్నాయి. లగ్నంలో కుజ కేతువు గుండెగానే కాక అనాడు 11 గంటల వరకు చంద్రుడికి పరుగుడి (యురేనస్) ప్రతిర కేంద్ర దృష్టి విర్పడుతోంది. దీని ఫలితంగా అనుకోని ప్రమాదాలు తటస్థించే అవకాశమున్నది. ఏ దృష్ట్యా చూచినా స్పష్టంగా ఇంతవ్యతిరేకమైన మహూర్తాన్ని పెట్టుకుని దాని నిర్వహించాలని ఎట్టుండల ఎందుకు ఏహిస్తున్నారో ఎవ్వరికీ బోధపడడంలేదు.

బృహస్పతి పదమ కేంద్రంలో ఉండి లగ్నాన్ని చూస్తున్నాడు. ఈ శుభగ్రహ వీక్షణంవల్ల మన బుద్ధికందని దోషాలు కొన్ని ఉన్నా వాటిని ఆయన పోగొడ్తాడు. శుక్రుడు సప్తమంలో ఉండడం మంచిది. ఏకాదశంలోని శని కుజ బుధులు కార్య సాధకులు. ద్వితీయంలో చంద్రుడు క్షేమంకరుడు. హస్తా నక్షత్రానికి అధిదేవత గణపతి కాబట్టి నిర్విఘ్నంగా మహాకార్యాన్ని సాగిస్తాడు. ఈ లగ్నాన్ని అంగీకరిస్తే సవాహ్నిక దీక్షను మే 23 జేష్ఠ శుద్ధ విదియా గురువారం ప్రారంభించవలసి వస్తుంది. ఆనాడు రోహిణి నక్షత్రం ప్రశస్తమైనది. మార్చి 24 వ తేదీకీ మే 23 వ తేదికీ ఉన్న వ్యవధానం పెద్ద గణించదగింది కాదు. పైగా ఈమాత్రం వ్యవధానం పనులన్నీ పూర్తి చేయడానికి ఎలాగూ అవసరమై ఉన్నది. అందుచేత సమర్థులైన పెద్దలు పర్యాలోచనచేసి తమ తమ అభిప్రాయాలు అధికారులకు తెలిపి ఈ మహాకార్యం సరియైన ముహూర్తంలో సర్వలక్షణ సమన్వితంగా దేశ క్షేమకరంగా జరిగేటందుకు తమ తమ శక్తి యుక్తుల నన్నింటినీ వినియోగించాలి.

ఇప్పటికి పనులేవీ పూర్తికాకపోవడం అలా ఉండగా సువర్ణముఖిలో నీరు నామ మాత్రంగా గూడా లేదు. ఉన్న దాన్ని నీరనడానికి వీలులేదు. అది కేవలం మురుగు. పరమ పవిత్రంగా ఉంచుకోవలసిన నీరు పూరాంతటికే బాహ్య ప్రదేశంగానే భాసిస్తోంది. ఇరవై రోజుల్లో కుంభాభిషేకాలు జరిపిస్తామంటూ ఆలయం వెంబడినే ఉన్న ఏటిభాగం ఒకటి రెండు ఫర్లాంగుల మేరైనా కనీసం మణికర్ణికా ఘట్టంనుండి వంతెన వరకైనా అపవిత్రం కాకుండా కాపాడలన్న ప్రవేయ ఎవ్వరూ చేయడంలేదు. ఆలయాధికారులు గాని మునిసిపాలిటి వారుగాని శ్రద్ధ తీసుకోవడమే లేదు. ఈ విషయాన్ని ఎంతమంది దృష్టికి ఎన్నిసార్లు తీసుకు వచ్చినా అరణ్య రోదనమే అవుతోంది. యూవద్భారతంలోనూ పంచాయతన పూజలో ఉపయోగించే అమ్మవారి ప్రతీకలు సువర్ణముఖిలో కైలాస గిరులకు (ఏటి ఒడ్డున ఉన్న ఇక్కడి గిరుల పేర్లు) నడుమ ఉత్తర వాహినిగా ఉన్న ఈ ప్రాంతంలో లభించినవే ప్రశస్తమైనవని విజ్ఞులు చెప్తారు. అంటే ఆ ప్రాంతం సాక్షాత్తూ జగజ్జనని భౌతిక రూపం అన్నమాట. అభాగమే అజ్ఞజనంచేత నిత్యము అపవిత్రం చేయబడుతూ ఉంటే భరింపరాని ఆవేదన కలుగుతుంది. ఆ జనాన్ని నిందించి ప్రయోజనం లేదు. వాళ్ళ అభం శుభం తెలియని వస్తవిద్యలైనంటి వారు. తెలిసిన పెద్దలు, అధికారస్థానాల్లో ఉన్నవారు వారికి వేరేచోట్ల సౌకర్యాలు కల్పించి తగిన బందోబస్తు ఏర్పాటు చేసి ఈ భాగమైనా అపవిత్రం కాకుండా రక్షితమయ్యే ఏర్పాట్లు చెయ్యాలి. ఆ పని రోజులా ఏదో చేస్తామంటేసరిపోతుందా? ఎప్పటికీ అది పవిత్రంగా ఉంచేటట్లు ఇప్పటినుంచే కట్టుదిట్టాలు చేయాలి.

— ఒక భక్తుడు

లోక్‌పాల్ నియామకంపై రాష్ట్రప్రభుత్వం పరిశీలన

హైదరాబాద్, మార్చి 28: శ్రీ కె. హనుమంతయ్య నాయకత్వంలోని పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సుచేసిన లోక్‌పాల్, లోక్ ఆయుక్త పదవుల ఏర్పాటు విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు ఆర్థిక మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి 27న శాసనమండలిలో తెలిపారు.

1974 వ సంవత్సరం ఆంధ్రప్రదేశ్ అప్రోప్రియేషన్ 2, 3 బిల్లులపై చర్చకు సమాధానమిస్తూ ఈ విషయం తెలిపారు.

అధికారులు, అనధికారులపై వచ్చే అవినీతి, తదితర చర్యలకు సంబంధించిన ఫిర్యాదుల విచారణకు లోక్‌పాల్, లోక్‌ఆయుక్త [illegible] పరిపాలనా సంస్కరణల సంఘం సిఫార్సు చేసింది.

[illegible] సెక్యూరిటీగా వాణిజ్య పన్నులశాఖ [illegible] విధించే [illegible] రు. 25 వేల రొక్కం వ్యాపారంచేసే [illegible] అన్నదని మంత్రి చెప్పారు.

[illegible] ఉపాధి పథకాల క్రింద [illegible] [illegible] ఆర్థిక సహాయానికి బ్యాంకులు, [illegible] కార్యక్రమాల [illegible] ఆర్థిక శాఖతో ఒక ప్రత్యేక [illegible] శ్రీ రామచంద్రారెడ్డి చెప్పారు.

[illegible] బెల్లం నిల్వ [illegible] పరిమితులు విధించే [illegible] ప్రభుత్వానికి [illegible] ఆర్థికమంత్రి చెప్పారు.

బెల్లం నిల్వల రవాణాకు ఎక్కువ వాగన్ల సరఫరాకై రైల్వేలను కోరవలసిందని శ్రీ పి. రాజగోపాలనాయుడు (ఇండి) ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ యం. గిరిధరరావు రాష్ట్రంలో సంస్కృత విశ్వవిద్యాలయాన్ని నెంకొల్పే విషయాన్ని తీవ్రంగా యోచించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరారు.

శ్రీ కె. రోశయ్య (కాం) చిన్న షాపుల యజమానులకు వాణిజ్య పన్నులశాఖ రిజిస్ట్రేషన్ సెక్యూరిటి ఫీజును మినహాయించాలని కోరారు.

శ్రీ డి. సూర్యప్రకాశరెడ్డి (జ. సం.) రాయలసీమలో మూడు, నాలుగు పంచవర్ష ప్రణాళికలలో మిగిలిపోయిన పథకాలను ఐదవ ప్రణాళికలో సాగించాలని కోరారు.

శ్రీ యస్. రామకృష్ణయ్య పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్ల క్రింద గల ఉపాధ్యాయుల జీతాలను ప్రభుత్వం నిర్ణయించి బకాయిలను జాప్యం లేకుండా చెల్లించాలన్నారు.

శ్రీ యం. వి. యస్. సుబ్బరాజు హరిజనులకు శీఘ్రంగా ఇళ్ల స్థలాలను కేటాయించాలన్నారు.

శ్రీ జి. అప్పలనరసింహరాజు బడ్జెట్ ప్రతులపై తెలుగులో తామ వ్రాసిన నిర్ణయం పడిన [illegible] విశేషానికి వాళ్ళందరి దృష్టి వుంతలో [illegible] పట్లకు తైకొనవలసిందని, ప్రభుత్వాన్ని కోరారు.

[illegible] కౌన్సిల్ సమావేశం రేపు ఉదయం 9-30 గంటలకు వాయిదా పడింది.

కరుణుక్, మార్చి 28: ఉటిపు [illegible] ఆయిల్ అన్వేషణకై [illegible] ఆయిల్ కంపెనీతో రు. 21 కోట్ల 75 లక్షల విలువ చేసే [illegible] ఒప్పందాలను కుదుర్చుకున్నది.

తెలుగునాడు

రెడ్డిగూడెం

తిరువూరు తాలూకా రెడ్డిగూడెంలో నిన్న 16 న అగ్నిప్రమాదం జరిగి సుమారు 40 ఇళ్ళు దగ్ధమైనాయి. ఒక లక్ష రూపాయల వరకు ఆస్తినష్టం జరిగినట్లు అంచనా వేయబడింది. నిరుపదాయులు, [illegible] ఉద్దా [illegible] ఒక పాడ, కొన్ని కోళ్లు కాలిపోయాయి.

చిన్నాపురం

బందరు బ్లాకు చిన్నాపురం గ్రామ పంచాయతీలో సన్మానం మార్చి 9 వ తేదీకి నూటికి నూరు పళ్ళ పనులు చేయించాయి.

బందరు

అంగలూర హత్య కేసులో ముద్దాయిలు గొరిపర్తి గోపీచంద్, గొరిపర్తి మంగరావు అను వీరిద్దరిని నిర్దోషులుగా కృష్ణా జిల్లా అదనపు సెషన్స్ జడ్జి శ్రీ ఎం. ఎస్. రావు 19 వ తీర్పు చెప్పారు. 1973 మే 16 ముద్దాయిలిద్దరూ పరిటి బాలబ్రహ్మయను [illegible] కవులతో నరికి చంపారని నేరారోపణ చేయబడింది.

ప్రభుత్వ వైద్యశాలలలో గౌరవ వైద్యుల పదవులను కొనసాగించ వలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ 18 వ ఇక్కడ జరిగిన కృష్ణా జిల్లా శాఖ ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సమావేశంలో తీర్మానించ బడింది.

ఈ పదవులను రద్దుచేయాలనే ప్రభుత్వ నిర్ణయం పట్ల ఆందోళన వ్యక్తపరుస్తూ ఈవిషయం తిరిగి ఆలోచించ వలసిందిగా వైద్య, విద్య, ఆరోగ్య సర్వీసుల దృష్ట్యా కోరడమైంది. జూనియర్ డాక్టర్లు జరుపుతున్న ఆందోళనపట్ల ఈ సమావేశం సాను భూతిని వ్యక్తపర్చింది ప్రభుత్వం ఈ విషయాన్ని వెంటనే పరిష్కరించ వలసిందిగా కోరుతూ మరొక తీర్మానం చేసింది

యాదవోలు

యాదవోలులో 20 వ కేంద్ర ఉపాధ్యాయుల సభ శ్రీ తాడికొండ వెంకటరత్నం అధ్యక్షతన జరిగింది శ్రీ పి. రఘువాచారి సభను ప్రారంభించారు. శ్రీ పి. నారాయణశాస్త్రి, శ్రీ కె. వి. రమణరావు మాట్లాడారు.

దిప్పకాయలపాడు

దిప్పకాయలపాడులో 20 వ సామాజిక యువజన సమితి సర్వసభ్య సమావేశం శ్రీ పి. బి. రంగాచార్యులు అధ్యక్షతన జరిగింది. శ్రీ వద్దూరి అచ్యుతరామయ్య సభను ప్రారంభించారు. శ్రీ పెదం సూర్యనారాయణశాస్త్రి, శ్రీ కస్తూరి సదాశివరావు మాట్లాడారు. శ్రీ వేమవరపల్లి సత్యనారాయణ స్వాగతం చెప్పారు. ఈ క్రింది కార్యవర్గం ఎన్నికైంది. అధ్యక్షుడు: శ్రీ గద్దె హనుమంతరావు, ఉపాధ్యక్షులు: శ్రీభయపుమరల ధర్మారావు, శ్రీ పెడమటి పరశురామారావు, కార్యదర్శులు: శ్రీ వేమవరపల్లి నారాయణరావు, శ్రీ సిహెచ్. రామాచార్యులు, కోశాధికారి: శ్రీ ఉతరీర బాలకృష్ణ రావు, మరి 11 మంది సభ్యులు.

కందుకూరు

కందుకూరు ప్రభుత్వ కళాశాల భాషాసంఘం ఆధ్వర్యంలో శ్రీ కల్లూరి పూర్ణ విద్యారి శ్రీ దువ్వూరి వెంకటరమణశాస్త్రి ప్రసంగించారు. ప్రిన్సిపాల్ శ్రీ . సుబ్రహ్మణ్యం అధ్యక్షత వహించారు. శ్రీ యల్లంరాజు శ్రీనివాసరావు స్వాగతం పలికారు. శ్రీ వెంకటరమణశాస్త్రి చిన్నయసూరి, వ్యాకరణంలోని 'అలితోక్త' అనువివరించారు. విద్యార్థిసంఘం తరపున ప్రిన్సిపాల్ శ్రీ బి. సుబ్రహ్మణ్యం శ్రీ శాస్త్రిని సన్మానించారు. శ్రీ ఆర్. అవంతి పద్మనాభరావు వందన సమర్పణ చేశారు.

పిడుగురాళ్ళ

పిడుగురాళ్ళలో దాదాపు రు 3 లక్షల విలువతో నిర్మింపబడిన శ్రీజయలక్ష్మీ కాటన్ జిన్నింగు మిల్లులకు కలెక్టర్ శ్రీ కె. చంద్రయ్య ప్రారంభోత్సవం చేశారు. సభకు శ్రీ ఎస్. ఆంజనేయులు శెట్టి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు అంబా కాశీ విశ్వనాథశాస్త్రి, వి. చిన్నపున్నయ్య మాట్లాడారు. శ్రీ కొప్పరాపూరి గోవిందయ్య వందన సమర్పణ చేశారు.

నిజామాబాద్

నిజామాబాద్ జిల్లా తెలుగు రచయితల సంఘం ఎన్నికలు, ఇంటిపల గాజులపేటలోని శ్రీ శ్రీధరలక్ష్మీ సమితి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో జరిగాయి. ఈ క్రిందివారు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు. అధ్యక్షుడు శ్రీ వంటిలింబాద్రి, ఉపాధ్యక్షులు: శ్రీమతి ఎం. సావిత్రి, శ్రీ పాలం గంగారావు, ప్రధాన కార్యదర్శి: శ్రీ తిరుమలగిరి నరసింహారావు, సహాయ కార్యదర్శులు: శ్రీ కె. కోటిరెడ్డి, శ్రీమతి టి. కమలాని, ఆర్థిక కార్యదర్శి: శ్రీ సేవాపతి భాష్యకాచార్యులు

తాడంకి

కృష్ణా జిల్లా, తాడంకి జిల్లా పరిషత్ హైస్కూలు 56 వ వార్షికోత్సవం 21 న పరిషత్ ఛైర్మన్ శ్రీ పి. కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది. శ్రీ గుంటూరు వెంకటేశ్వరరావు పాఠశాల పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ సుతి శ్రీరంగరావు శ్రీ పతాకాన్ని ఆవిష్కరించారు. శ్రీ [illegible] వెంకటేశ్వరరావు బహుమతి ప్రదానోత్సవం చేశారు. సభలో శ్రీయుతులు పెన్నపనేని కోటేశ్వరరావు, కోడెబోయిన సూరనారాయణ, కె. వెంకటగిరిశాస్త్రి, ఎ. వి. ఆనంద్, గుంటూరు వెంకటేశ్వరరావు మాట్లాడారు. శ్రీ ఎం. పూర్ణచంద్రరావు నివేదిక సమర్పించారు. శ్రీమతి సరోజిని గురుకులాలు నాట్యాలు ఉపాధ్యాయులచే పంచిపెట్టారు. డాక్టర్ శ్రీమతి [illegible] రాణి శ్రీవారిరావు బహుమతులు ఇచ్చారు. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల [illegible] ప్రదర్శించారు. శ్రీ జి. భాస్కరరావు వందన సమర్పణ చేశారు.

పిఠాపురం

శ్రీకాకుళం అకస్మిక మరణానికి గురైన [illegible] ఫిల్టర్, పిఠాపురం [illegible] 16 న సభ నిర్వహించి వారి కుటుంబానికి [illegible] సంతాపసూచక తీర్మానం గావించారు.

భద్రాచలం

భద్రాచలంలోని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ ఉద్యోగుల సంఘానికి 1974-75 సంవత్సరానికి శ్రీ ఎం. ఆర్. కె. రాధార్, అధ్యక్షుడుగాను శ్రీ ఎస్. రత్నశేఖరరావు కార్యదర్శిగాను, శ్రీ ఎం. వి. రామచంద్రరావు కోశాధికారిగాను ఎన్నికయ్యారు.

దుమ్ముగూడెం

దుమ్ముగూడెం యువజన కాంగ్రెసుకు శ్రీ కర్ణె వెంకటరత్నం అధ్యక్షుడుగాను, శ్రీ ముజ్జు శ్రీధరరావు కార్యదర్శిగాను, శ్రీ కర్రి అప్పలరావు కోశాధికారిగాను ఎన్నికయారు శ్రీ బి. పి. పూర్ణచంద్రరావు అధ్యక్షత వహించారు.

లక్ష్మీనగరం

లక్ష్మీనగరం యువజన కాంగ్రెస్‌కు శ్రీ శీరపు వెంకట రమణారెడ్డి అధ్యక్షుడుగాను, శ్రీ చింగి శ్రీరామ నారదరెడ్డి కార్యదర్శిగాను, శ్రీ జీరి అప్పారావు కోశాధికారిగాను ఎన్నికయారు.

తిరుమల బస్సు ప్రమాదంలో మృతుల జాబితా

తిరుపతి, మార్చి 28: తిరుమల కొండపై గత మంగళవారంనాడు సంభవించిన దేవస్థానం బస్సు ప్రమాదంలో మరణించిన 9 మందిలోను ఇద్దరి శవాలు ఇంకా గుర్తింపబడలేదు.

గాయపడిన వారిలో చికిత్సపొంది ఆసుపత్రి నుంచి విడుదల చేయబడిన 12 మంది దేవస్థానం బస్సులో ఆదిలాబాద్ జిల్లాలోని వారి స్వగ్రామానికి పంపారు. కొంతమంది తమంత తామే వెళ్లిపోయారు.

దేవస్థానం ట్రస్టు బోర్డు అధ్యక్షుడు శ్రీ పి. అన్నారావు ఈ ప్రమాదంలో మరణించినవారి జాబితాను, గాయపడిన వారి జాబితాను విడుదల చేశారు.

మరణించినవారు: 1. ప్రమాదం సంభవించిన దేవస్థానం బస్సును నడుపుతున్న డ్రైవరు గోవిందస్వామి, 2. ఆదిలాబాద్ జిల్లా హసన్‌పూర్‌కు చెందిన ఆర. ఎట కుమారుడు గోబిరా, 3. ఆదిలాబాద్ జిల్లా హసన్‌పూర్‌కు చెందిన గోబిరా కుమారుడు పోలిరాజన్న, 4. హసన్‌పూర్‌కు చెందిన దేవల భార్య కిసలీబాయి, 5. ఆదోనికి చెందిన చెవేల పారిశ్రామికుడు చిన లక్ష్మణ, 6 కృష్ణా జిల్లా నందిగామ తాలూకా కొణకంచికి చెందిన వీరయ్య కుమారుడు కనకాల లక్ష్మయ్య, 7 హసన్‌పూర్‌కు చెందిన అమర్‌సింగ్ భార్య భీమిని ఇద్దరి శవాలు ఇంకా గుర్తింపబడలేదు

గాయపడినవారిలో ఇద్దరు [1] ఆదిలాబాదు జిల్లా ధర్మపూర్‌కు చెందిన శ్రీరాములు భార్య లక్ష్మీదేవి, 2 మద్రాసుకు చెందిన కె. ఆర్. లక్ష్మీపతినాయుడు ఇంకనూ ఆందోళనకర పరిస్థితిలో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.

బస్సు కండక్టరు శ్రీ గజేంద్రన్ సంతృప్తికరంగా కోలుకుంటున్నాడు. అతని కళ్లు ఇప్పుడు బాగున్నవి.

రాష్ట్ర విభజనకై మార్చి 30 న పోరాటదినం
తెలంగాణా ఉద్యోగుల సమాఖ్య నిర్ణయం

హైదరాబాద్, మార్చి 28: ఆంధ్రప్రదేశ్ విభజనను కోరడానికి మార్చి 30 న పోరాటదినం జరపాలని తెలంగాణా ఉద్యోగుల సంఘాలు, యూనియన్ల సమాఖ్య నిర్ణయించింది.

ఈ సమాఖ్య సంఘసంఘం నిన్న ఇక్కడ దాని ప్రెసిడెంట్ శ్రీ ఆర్. బి. వకార్ అధ్యక్షతన సమావేశమై ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా ఆందోళన సందర్భంలో పాల్గొనాలని కూడా నిర్ణయించింది.

పూర్వ హైదరాబాద్ రాష్ట్రాన్ని 1956 లో ఆంధ్రలో విలీనం చేయడం వల్ల ప్రస్తుతం తలెత్తిన అన్ని సమస్యలకు విభజన ఒక్కటే మార్గమని ఈ సమాఖ్య అభిప్రాయపడింది.

రాష్ట్ర అసెంబ్లీని రద్దుచేసి, రాష్ట్రాన్ని విభజించాలని ఈ సమాఖ్య కోరుతూ షట్సూత్ర పథకం ప్రాథమిక మానవ హక్కులకే భంగకరమని, తెలంగాణా ప్రాంతీయ సంఘాలన్ని ముల్కీనిబంధనలను రద్దుచేయడం తెలంగాణావారి మనుగడకే ఒక సవాల్ అని అన్నది.

ఆందోళనలో తొలగించిన ఉద్యోగుల నాయకులు శ్రీ ఆనోస్, శ్రీ రామకృష్ణారావులను, తిరిగి చేర్చుకోవాలని, ప్రభుత్వోద్యోగులకు ప్రత్యేకంగా చౌకధరల డిపోలను ప్రారంభించాలని, కేంద్రంతో సమానంగా కరువుభత్యం, ఇంటి అద్దె అలవెన్సు, సిటీ అలవెన్సు పెంచాలని కూడా ఈ కమిటీ కోరింది.

పిడుగుపాటుకు నలుగురు మృతి

కొత్తగూడెం, మార్చి 28: క్రిలిక్ జిల్లా నెల్లూరులో పట్టణంలో పిడుగుపాటుకు నలుగురు విద్యార్థులు, ఒక ఉపాధ్యాయుడు నిన్న మరణించారు. గాయపడిన మరి 20 మందిని ఆస్పత్రిలో చేర్పారు.

హైదరాబాద్ వద్ద మిశ్రమ లోహాల ఫ్యాక్టరీ

నెలకొల్పనున్నట్లు లోక్‌సభలో రక్షణ పరికరాల ఉత్పత్తిశాఖ మంత్రి శ్రీ శుక్లా వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28: విమానాలు, ట్యాంకులు, ఎలక్ట్రానిక్స్, మొదలైన వాటికి అవసరమైన ప్రత్యేక మిశ్రమ లోహాల ఉత్పత్తికై హైదరాబాద్ వద్ద నెలకొల్పనున్న కర్మాగారానికి యంత్ర పరికరాలు, సాంకేతిక సహాయం, అందజేయడానికి ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీ అంగీకరించినాయని రక్షణ పరికరాల ఉత్పత్తి శాఖా మంత్రి శ్రీ వి సి శుక్లా నేడు లోక్‌సభలో ఈ విషయం వెల్లడించారు. ఈ కర్మాగారానికి సాంకేతిక సహాయం కొరకై ఫ్రాన్సు, పశ్చిమ జర్మనీలకు చెందిన మూడు ప్రముఖ కంపెనీలతో ఒప్పందాలు కుదిరినాయని, 1978 నాటికి ఈ కర్మాగారంలో ప్రత్యేక మిశ్రమ లోహాల ఉత్పత్తి ప్రారంభం కాగలదని శ్రీ శుక్లా తెలియజేశారు.

ఇటార్సీ వద్ద ఒక ప్రొపెల్లెంట్ ఫ్యాక్టరీని నెలకొల్పడానికి ప్రభుత్వం నిశ్చయించిందని, ఈ ఫ్యాక్టరీలో 1979 నుండి ఉత్పత్తి ప్రారంభం కాగలదని, మంత్రి తెలియజేశారు.

హైదరాబాద్ వద్ద నెలకొల్పే మిశ్రమ లోహాల ఫ్యాక్టరీకి రు. 25 కోట్లు వ్యయం కాగలదని శ్రీ శుక్లా తెలియజేశారు.

శ్రీ కాళహస్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఉత్సవాలు

వేలాది యాత్రికుల సందర్శన

శ్రీకాళహస్తి, మార్చి 28. శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో మహా కుంభాభిషేకం ఉత్సవాలను వేలాది భక్తులు తిలకించారు. ఈ సందర్భంలో పూజలు, అర్చనలు, 40 మంది ఋత్విక్కులచే చతుర్వేదముల పారాయణ, మున్నగునవి ఏర్పాటు చేయబడినవి. ప్రతిరోజు సాయంత్రం సంగీత కచేరీల ఏర్పాటు చేయబడినవి.

పూర్తిగా ఎండిపోయిన స్వర్ణముఖి నదిలో బుల్‌డోజర్ల సహాయంతో నీరు ప్రవహించేటట్లు చేయగా, వేలాది యాత్రికులు అందు స్నానం చేయగలిగారు.

తెనాలి తాలూకా గ్రామాలలో జిల్లెళ్ళమూడి అమ్మ పర్యటన

జిల్లెళ్ళమూడి, మార్చి 28. మాతృశ్రీ అనసూయాదేవి (జిల్లెళ్ళమూడి అమ్మ) తమ పర్యటన ముగించుకొని మార్చి 26వ తేదీ రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

ఆమె తెనాలి తాలూకా పర్యటనలో మార్చి 24న తురుమెళ్ళలో జూనియర్ కాలేజి భవనాలకు శంకుస్థాపన చేశారు. కొడాలి దశరథరామయ్య మెమోరియల్ జూనియర్ కాలేజీ ఆవరణలో ఆమె భక్తులకు దర్శనమిచ్చారు. ఆ రాత్రి కటెవరం గ్రామం సందర్శించి భక్తులకు దర్శనమిచ్చారు. మార్చి 25న ఈమని గ్రామం సందర్శించి సాయంకాలం విహారించారు. మార్చి 26న జంపని, పలివేరు, కొత్తరెడ్డిపాలెం, సందర్శించి ఆ గ్రామాలలో వేలాది భక్తులకు దర్శన మిచ్చారు. కొత్తరెడ్డిపాలెంలో ఆనందాశ్రమాన్ని, గాయత్రీ అమ్మవారి ఆలయాన్ని కూడా సందర్శించారు.

నిడదవోలు - తాడేపల్లిగూడెం జంటరైలు మార్గం

తాడేపల్లిగూడెం, మార్చి 28. దక్షిణ మధ్య రైల్వే నిర్మాణ వ్యవహారాల చీఫ్ ఇంజనీర్ శ్రీ శ్రీరామమూర్తి తాడేపల్లిగూడెం—నిడదవోలు జంట రైలుమార్గానికి ప్యాసింజర్ రైళ్ళ రాకపోకల నిమిత్తం నిడదవోలు వద్ద నేడు ప్రారంభోత్సవం చేశారు.

అతి నిరాడంబరంగా, ఉపన్యాసాలు లేకుండా కేవలం వేంకటేశ్వరునకు పూజారికాలతో జరిగిన యీ కార్యక్రమానికి విజయవాడ డివిజనల్ సూపరిండెంటు శ్రీ టి. వి. శ్రీనివాసన్ అధ్యక్షత వహించారు. డివిజనల్ ఇంజనీరు శ్రీ డబ్ల్యు. ఎ. సామార్ స్వాగతం చెప్పారు.

ఉయ్యూరు నుండి ఇండిపెండెంట్ అభ్యర్థి పోటీ

ఉయ్యూరు, మార్చి 28: ఉయ్యూరు శాసనసభా నియోజకవర్గం నుండి రానున్న ఉపఎన్నికలో ఇండిపెండెంటు అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు మాజీ సర్పంచ్ డాక్టర్ కనకమేడల రంగారావు ప్రకటించారు.

చర్మదుస్తుల తయారీకి లైసెన్సు

న్యూఢిల్లీ, మార్చి 28. మధ్యప్రదేశ్‌లోని దివాస్ వద్ద చర్మదుస్తుల కర్మాగారాన్ని ఏర్పాటు చేయడానికి టాటా సంస్థకు ఇటీవలనే ప్రభుత్వం లైసెన్సు మంజూరు చేసింది. ఈ కర్మాగారంలో తయారయ్యే దుస్తులనెగుమతికి ఎక్కువ అవకాశాలున్నట్లు లోక్‌సభలో తెలియజేశారు.

పెట్రోలియమ్ సరకుల ధరల పరిశీలన

కేంద్రంచే ప్రత్యేక కమిటీ ఏర్పాటు

న్యూఢిల్లీ, మార్చి 28: ప్రపంచ వ్యాప్తంగా ఇంధన సంక్షోభం దృష్ట్యా, పెట్రోలియం సరుకులకు ఆచరణీయమైన ధర నిర్ణయానికి ఒక కమిటీని కేంద్ర ప్రభుత్వం నియమించింది. రిజర్వు బ్యాంకు ఎగ్జిక్యూటివ్ డైరెక్టరు కె. ఎస్. కృష్ణస్వామి ఈ కమిటీకి అధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

1975 సెప్టెంబరు 15 నాటికి లేదా అంతకు ముందు ఈ కమిటీ తన నివేదికను ప్రభుత్వానికి సమర్పించవలసి ఉంది.

పెట్రోలియం ధరలవల్ల పారిశ్రామిక, వ్యవసాయ రంగాలపై ప్రభావం గురించి కూడా కమిటీ పరిశీలిస్తుంది. ప్రభుత్వం కోరే పక్షంలో తాత్కాలిక నివేదికను కూడా కమిటీ నిర్ణయిస్తుంది.

కమిటీలో శ్రీ ఎస్. కృష్ణన్, శ్రీ అజిత్ దాస్ గుప్తా, శ్రీ ఎం. రామకృష్ణ సభ్యులుగా వ్యవహరిస్తారు.

విజయవాడ-గుంటూరు మధ్య టైర్ల ఫ్యాక్టరీ

శాసనసభలో మంత్రి శ్రీ బసిరెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 28: ఆంధ్రప్రదేశ్‌లో టైరు ట్యూబుల ఫ్యాక్టరీ విజయవాడ గుంటూరుల మధ్య నెలకొల్ప బడుతుంది.

విజయవాడ సమీపంలో ఒక స్థలాన్ని గుంటూరు జిల్లాలోని చినకాకాని వద్ద ఒక స్థలాన్ని పరిశీలిస్తున్నారని, ఫ్యాక్టరీ నెలకొల్పే స్థలాన్ని నిర్ణయించే ముందు ఫ్యాక్టరీ నిర్మాణంలో సహకరించే కంపెనీ నిపుణులు ఈ స్థలాన్ని పరీక్ష చేస్తారని రాష్ట్ర పరిశ్రమలశాఖమంత్రి శ్రీ పి బసిరెడ్డి శాసనసభలో నేడు ప్రశ్నోత్తరాల సమయంలో చెప్పారు.

ఈ పథకానికి రు. 18 కోట్లు అవుతుందని అంచనా వేశారని, రెండు సంవత్సరాలలో ఉత్పత్తి ప్రారంభమవుతుందని కూడా మంత్రి అన్నారు.

రైల్వే ఉద్యోగుల సమ్మెవల్ల బొగ్గు రవాణాకు అంతరాయం

న్యూఢిల్లీ, మార్చి 28: రైల్వేలలో వివిధ విభాగాలకు చెందిన సిబ్బంది చేస్తున్న ఆందోళన వల్ల ఆగ్నేయ ప్రాంతాలలో రోజుకు 3000 వ్యాగన్ల బొగ్గు నిలిచిపోతున్నది.

సమ్మె ఆగ్నేయ, తూర్పు రైల్వేలకు చెందినప్పటికి, బొగ్గు సరఫరాకు ముఖ్యమైన సెక్షన్లలో ఈ సమ్మె చేయబడుతున్నది.

పాట్నాలో ప్రశాంత పరిస్థితి

పాట్నా, మార్చి 28: పాట్నాలో పరిస్థితి ప్రశాంతంగా ఉంటున్న దృష్ట్యా కర్ఫ్యూను మరికొంత సడలించనున్నారు. కర్ఫ్యూను నేటి అర్ధరాత్రి నుండి రేపు ఉదయం 5 గంటల వరకు విధిస్తారు.

విద్యార్థులచే 15 రోజుల క్రితం తాళాలు వేయబడిన పాట్నా విశ్వవిద్యాలయ కార్యాలయాలను నిన్న తెరిచారు.

ఇండియాకు బ్రిటన్ చే మూడు కొత్త ఋణాలు

న్యూఢిల్లీ, మార్చి 28: భారత దేశానికి మొత్తం రు. 75 కోట్ల మేరకు మూడు కొత్త రుణాలు మంజూరు చేయటానికి బ్రిటన్ అంగీకరించింది.

భారత దేశానికి 1973 — 74 లో మొత్తం రు. 120 కోట్ల మేరకు ఋణ సహాయం అందజేయగలమని బ్రిటిష్ ప్రభుత్వం గత సంవత్సరంలో భారత సహాయక బృందం దేశాల సమావేశంలో సూచించింది. కాని ఈ మూడు కొత్త రుణాలతో కలిపి బ్రిటన్ భారత ప్రభుత్వానికి ఈ సంవత్సరంలో మొత్తం రు. 138.5 కోట్లు రుణం మంజూరు చేసినట్లు అవుతుంది. అంటె అనుకున్న మొత్తం కంటె రు. 18 కోట్లు ఎక్కువగా సహాయం అందుతున్నాయిది. చేయటాని అంగీకరించేపత్రందంపై నిన్న ఢిల్లీలో బ్రిటిష్ హైకమిషనర్ సర్ మైకెల్ వాకర్, భారత ఆర్థికశాఖ కార్యదర్శి శ్రీ ఎం. జి. కౌల్ సంతకాలు చేశారు.

మెక్సికోసిటీ, మార్చి 28: మెక్సికోలోని హెర్మొసిల్లో నగరంలోని అమెరికన్ వాణిజ్య ప్రతినిధిని గుర్తుతెలియని కొందరు వ్యక్తులు ఎత్తుకొనిపోయారు. మార్చి 22 న ఈ సంఘటన జరిగింది.

ఉద్యోగుల వేతనాలలో డి. ఏ. విలీనం సమస్య

(ఆంధ్రప్రభ ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 28: ప్రభుత్వోద్యోగుల మూల వేతనంతో కరువుభత్యాన్ని విలీనం చేయడమే కాక, ప్రస్తుతం ఉన్న వేతనాలలో అస్తవ్యస్త పరిస్థితిని సరిదిద్దడానికి తగిన యంత్రాంగాన్ని రూపొందించే విషయమై ప్రభుత్వం పరిశీలిస్తున్నదని శాసనమండలిలో ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడు తెలియజేశారు.

శ్రీ వి పి రాఘవాచారి ప్రశ్నకు సమాధానమిస్తూ, ప్రస్తుతం ఉన్న పరిస్థితులలో ఉద్యోగుల వేతనాలు సవరించడం కాని, లేదా అదనపు కరువుభత్యాన్ని మంజూరుచేయటానికాని ప్రభుత్వం ఆలోచించడంలేదని, సమీప భవిష్యత్తులో కూడా ఇది సాధ్యం కాదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

శ్రీ కూర్మాచార్యులు అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, బీబీనగర్ — నడికుడి రైలుమార్గ నిర్మాణానికి ఏప్రిల్ మొదటి వారంలో ప్రధాని ఇందిరాగాంధీ శంకుస్థాపన చేయగలరని పబ్లిక్‌వర్క్సు మంత్రి శ్రీ చనమోలు వెంకటరావు తెలియచేశారు.

ఈ రైలుమార్గం నిర్మాణానికి 20 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది.

గరివిడి ఫ్యాక్టరీ ఎలక్ట్రిసిటీ ఛార్జిల బకాయి రు. 2.65 కోట్లు

హైదరాబాద్, మార్చి 27. శ్రీకాకుళం జిల్లా గరివిడిలో వున్న ఫెర్రో మాంగనీస్ ఫ్యాక్టరీ రు. 2.65 కోట్ల మేరకు విద్యుత్ ఛార్జీల బకాయిపడ్డదని విద్యుచ్ఛక్తి శాఖ మంత్రి శ్రీ కె రాజారావు నేడు శాసనమండలిలో ప్రశ్నోత్తరాల సమయంలో తెలియజేశారు.

శ్రీ వీర్రాఘవరావు, శ్రీ జి బాపనయ్యలు అడిగిన ప్రశ్నకు మంత్రి శ్రీ రాజారాం సమాధానమిస్తూ చెల్లించవలసిన ఎలక్ట్రిసిటీ బకాయిలు 1970 మే నుంచి 1970 అక్టోబర్ కాలానికి, 1972 ఏప్రిల్ నుంచి 1974 జనవరి నెలల కాలానికి సంబంధించినవని అన్నారు.

శాసనసభ కు చెందిన కమిటీ ఈ వ్యవహారాన్ని పరిశీలిస్తున్నందున ప్రస్తుతానికి ప్రభుత్వం ఏమీ చర్యగైకొనడంలేదని ఆయన చెప్పారు.

స్టూవర్టుపురం మాజీ నేరస్థుల సంక్షేమానికి కమిటీ ఏర్పాటు

హైదరాబాద్, మార్చి 28. గుంటూరు జిల్లాలోని స్టూవర్టుపురానికి చెందిన మాజీ నేరస్థుల సంక్షేమానికై ప్రభుత్వం ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీకి జిల్లా కలెక్టరు చెయిర్మన్‌గా ఉంటారు.

అధికార, అనధికార సభ్యులుగా గుంటూరు పోలీసుసూపరింటెండెంట్, పోలీసు అసిస్టెంట్ సూపరింటెండెంట్, తెనాలి రెవిన్యూ డివిజనల్ ఆఫీసర్, గుంటూరు ప్రొబేషన్ ఆఫీసర్, శ్రీమతి జి హేమలత కమిటీలో ఉంటారు.

జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి కన్వీనర్‌గాను, కార్యదర్శిగాను వ్యవహరిస్తారు.

ఖమ్మం మార్కెటింగ్ సొసైటీ రద్దు

భద్రాచలం, మార్చి 28. అక్రమపాలన, నిధుల దుర్వినియోగం ఆరోపణలపై ఖమ్మం జిల్లా మార్కెటింగ్ సొసైటీ మార్చి 27 నుంచి రద్దు చేయబడినట్లు జిల్లా కలెక్టరు శ్రీ ఆర్. పార్థసారథి నేడు ఇక్కడ పత్రికా విలేఖరులకు తెలియజేశారు.

మార్కెటింగ్ సొసైటీ ఇన్‌చార్జిగా జిల్లా సహకార ఆఫీసరు నియమింప బడినట్లు కూడా ఆయన తెలియ జేశారు.

గత 6 సంవత్సరాల ఎకౌంటుల వ్యవహారంపై పూర్తి దర్యాప్తునకు కూడా ఆయన ఉత్తర్వు చేశారు.

ప్రయివేట్ రంగంపై 'కంట్రోలు'కు యోచన

ప్రభుత్వరంగ సంస్థలను మెరుగుపరచడానికి చర్యలుగైకొంటున్నట్లు శ్రీ సుబ్రహ్మణ్యం వెల్లడి

న్యూ ఢిల్లీ, మార్చి 28. పారిశ్రామిక ఉత్పత్తికి, జాతీయ ప్రయోజనాలకు దెబ్బ వాటిల్లకుండా వుండే విధంగా ప్రయివేట రంగంపై 'ఏదో ఒకవిధమైన కంట్రోలు' ను విధించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు పారిశ్రామికాభివృద్ధి శాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడు లోక్‌సభలో వెల్లడించారు.

పారిశ్రామికాభివృద్ధిశాఖ పద్దులపై రెండురోజులపాటు జరిగిన చర్చకు శ్రీ సుబ్రహ్మణ్యం సమాధానమిస్తూ, పెద్ద పారిశ్రామిక సంస్థలను వెంటనే జాతీయం చేయాలన్న వామపక్ష శక్తుల వాదనపట్ల విచారం వెలిబుచ్చారు.

'అన్ని పెద్ద పారిశ్రామిక సంస్థలను జాతీయం చేయాలని మనమంతా అభిలషిస్తున్నాము. అయితే ప్రస్తుత పరిస్థితి అందుకు అనుకూలంగా లేదు. ప్రస్తుత పరిశ్రమల' సమర్థవంతంగా పనిచేసేంతవరకు, పెద్ద పారిశ్రామిక సంస్థలను ఏదో ఒకవిధంగా మనం ఉపయోగించుకోవడం తప్పదు'' అని శ్రీ సుబ్రహ్మణ్యం వివరించారు.

''అయితే కొత్త పారిశ్రామిక వేత్తలను ప్రోత్సహించడానికి పరిశ్రమల యాజమాన్యం విస్తృత ప్రాతిపదికగా వుండడం ఎంతైనా అవసరం. చివరకు పెద్ద పారిశ్రామికసంస్థలపై ఏదో ఒకవిధమైన కంట్రోలు విధించక తప్పదు. అయితే ఉత్పత్తిని, జాతీయ ప్రయోజనాలకు భంగం వాటిల్లకుండా ఈ కంట్రోలును ఏవిధంగా విధించాలా? అనే విషయం గురించి ప్రభుత్వం పరిశీలిస్తున్నది. అని ఇలా పరిశీలనలో వున్నప్పటికీ, మేము దానిపై అధికంగా శ్రద్ధ కనబరుస్తున్నాము'' అని ఆయన అన్నారు.

అన్ని పరిశ్రమలను జాతీయం చేయాలని ఒకవైపు కోరుతూ, మరోవైపు ప్రభుత్వ రంగ ప్రాజెక్టుల తీరుతెన్నులను గురించి విమర్శ చేస్తున్న వామపక్ష రాజకీయ వేత్తల ధోరణిని శ్రీ సుబ్రహ్మణ్యం విశేషంగా విమర్శించారు.

ఈ రాజకీయ వేత్తలకు నిజంగా జాతీయకరణపట్ల ఆసక్తి వున్నపక్షంలో ప్రభుత్వరంగ ప్రాజెక్టులను మరింత సమర్థవంతంగా నిర్వహించే కృషిలో వారు పరిపూర్ణ సహకారాన్ని అందజేయాలని ఆయన అన్నారు.

ప్రభుత్వ రంగ సంస్థలు పనిచేసే తీరు చెపిసల చాలావరకు మెరుగైనట్లు ఆయన చెప్పారు.

30న శాసనసభకు ప్రతిపక్షాల ఊరేగింపు

హైదరాబాద్, మార్చి 27: అత్యవసర వస్తువులపై పెరుగుతున్న ధరలను ప్రభుత్వదృష్టికి తీసుకు రావడానికిగాను ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతిపక్షాలు మార్చి 30న రాష్ట్ర శాసనసభకు ఒక ఊరేగింపు జరపాలని నిర్ణయించారు.

సోషలిస్టుపార్టీ, రిపబ్లికన్: సంయుక్త సోషలిస్టు, రాజపమితి, పార్టీల సంయుక్తంగా ప్రసంగించిన ఒక పత్రికా విలేఖరుల సమావేశంలో ఈ విషయాన్ని 24న సాయంత్రం తెలియ చేశారు.

శ్రీ సలాహుద్దీన్, శ్రీమతి జి. ఈశ్వరీబాయి ఒకవినతి పత్రాన్ని ముఖ్యమంత్రికి సమర్పిస్తారు.

ధరల పెరుగుదలకు వ్యతిరేకంగా కార్యాచరణసమితి తలపెట్టిన ఆందోళనలో ఈ ఊరేగింపు తొలి మెట్టు మాత్రమే, ఆతరువాత బహిరంగసభలు, ఊరేగింపులు, ధర్నాలు, ఘెరావ్‌లు జరప బడతాయని ప్రతిపక్ష నాయకులు చెప్పారు.

అత్యావసర వస్తువుల ధరలు గత మూడు నెలలుగా 50 నుండి 100 శాతం పెరిగిన ప్రభుత్వం వాటిని అరికట్టలేక పోయిందని, దొంగనిల్వదారులు బ్లాకు మార్కెటీర్లపై తగిన చర్యలు తీసుకోలేక పోయిందని వారు అన్నారు.

ప్రభుత్వం వెంటనే పట్టణ ప్రాంతాలలో రేషనింగ్‌ను అములు జరపాలని: ఆహార పదార్థాల కల్తీని అరికట్టాలని కార్యాచరణ సమితి కోరింది.

ఢిల్లీకి ఏప్రిల్ 2 న బాంగ్లా విదేశాంగమంత్రి రాక

న్యూఢిల్లీ, మార్చి 28: బాంగ్లాదేశ్ విదేశాంగ మంత్రి డాక్టర్ కమల్ హుసేన్ ఢిల్లీకి ఏప్రిల్ 2 న రానున్నారు. ఢిల్లీలో జరిగే త్రైపాక్షిక సమావేశాలకు మూడు రోజులు ముందుగానే ఆయన వస్తున్నారు.

ఢిల్లీలో ఉండగా అంబేద్కర్ స్మారకోపన్యాసాలను శ్రీ హుసేన్ యిస్తారు.

కపుతరం స్వాతంత్ర యోధునికి తామ్రపత్రం

కపుతరం, మార్చి 28. కపుతరం స్వాతంత్ర సమర యోధుడు శ్రీ కానూరు చినవెంకటదాసయ్య కు ఈనెల 24న కృష్ణాజిల్లా కలెక్టర్ తామ్ర పత్రాన్ని బహూకరించారు. శ్రీ చినవెంకట దాసయ్య దాదాపు నాలుగు సంవత్సరాలు జైలు జీవితం గడిపారు. తూర్పు కృష్ణాజిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా రెండు సంవత్సరాలు పని చేశారు.

గాంధిజీ మొదటి సారిగా కపుతరం దర్శించినప్పుడు రు. 1116లు సమర్పించారు.

వివాహం

తిరుపతి మార్చి 28 మాజీ ఆర్థికమంత్రి శ్రీ ఆనగాని భగవంతరావు కుమార్తె చి సౌ. జయశ్రీకి, కృష్ణా జిల్లా పెదముత్తేవి వాస్తవ్యులు శ్రీ ఎం గోవిందరావు కుమారుడు చి చంద్రమౌళి (టి ఎ ఆర్ సి సైంటిఫిక్ ఆఫీసరు)కు తిరుచానూరులో మార్చి 25 న వైభవంగా వివాహం జరిగింది.

గోధుమ వాణిజ్యం స్వాధీనానికి స్వస్తి

(1వ పేజీ తరువాయి)

వారి అభిప్రాయాలు కూడా స్వీకరించడం జరిగింది.

ప్రతిపక్షాల విమర్శ

గోధుమల విషయంలో ప్రభుత్వ నూతన విధానాన్ని పలువురు ప్రతిపక్ష సభ్యులు విమర్శించి దీనిపై చర్చ జరగాలని కోరారు.

సభాధ్యక్షుడు శ్రీ డి పి గోస్వామి సభ్యుల అభిప్రాయాలు స్వీకరించి పరిశీలించగలనన్నారు.

ఈ అంశంపై చర్చజరగాలని కోరినవారిలో శ్రీ జ్యోతిర్మయిబసు (మార్క్సిస్టు), శ్రీ హిరేన్ ముఖర్జీ (కమ్యూనిస్టు), శ్రీ మధులిమాయె ప్రభృతులున్నారు.

పంజాబ్ ప్రభుత్వ వైఖరి

చండీఘర్, మార్చి 28 గోధుమల మార్కెట్‌లో హోల్‌సేల్ వ్యాపారులను అనుమతించడానికి పంజాబ్ ప్రభుత్వం సుముఖంగా లేదు.

రాష్ట్ర ఆహారమంత్రి శ్రీ గుర్దర్శన్ సింగ్ విలేఖరులతో మాట్లాడుతూ పంజాబ్‌లో గోధుమల ప్రభుత్వ వాణిజ్యం జయప్రదమైందని, రాష్ట్ర ప్రభుత్వం స్వయంగానె ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యాన్ని సాధించగలదని అన్నారు.

గతఏడాది కేంద్రం నిల్వలలో 60 శాతాన్ని పంజాబ్ సమకూర్చిందని ఆయన చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ వాణిజ్యవర్గాల హర్షం

హైదరాబాద్, మార్చి 28 గోధుమల హోల్‌సేల్ వాణిజ్యం స్వాధీనాన్ని విరమించుకోవాలని కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై ఇక్కడి వాణిజ్య వర్గాలు హర్షం వ్యక్తం చేశాయి.

ఆంధ్రప్రదేశ్ హోల్‌సేల్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడు శ్రీ సత్యనారాయణగుప్తా ఈ నిర్ణయం ఎడల హర్షం వెలిబుచ్చుతూ ఇందువల్ల రైతులకు సముచిత ధర గిట్టుబాటై, వినియోగదారులకు సరసధరలు అందగలవని, ప్రొక్యూర్‌మెంట్ లక్ష్యాలు కూడా తేలికగా నెరవేరగలవని అన్నారు.

హైదరాబాద్ రిటైల్ ధాన్యం, కిరాణా వర్తకుల సంఘ అధ్యక్షుడు శ్రీ టి జగన్నాథం కూడా సంతోషం వ్యక్తం చేశారు.

శాసనసభ్యులకు సౌకర్యాలు

(1 వ పేజీ తరువాయి)

శ్రీ ఎం ఓంకార్, శ్రీమతి కె ఈశ్వరీబాయి, శ్రీ సి వి కె రావు, శ్రీ బి రామశర్మ, శ్రీ కె రామచంద్రరావు, శ్రీ సి దాశయ్య, శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి ప్రభృతులు కూడా చర్చలో పాల్గొన్నారు.

స్టాంపుల చట్టం సవరణబిల్లుకు ఆమోదం

స్టాంపుల చట్టం సవరణ బిల్లును శాసనసభ నేడు ఆమోదించింది. కొన్ని దస్తావేజులపై స్టాంపు డ్యూటీని హెచ్చించడానికి ఈ బిల్లు అధికారం ఇస్తున్నది. ఈ హెచ్చింపు ఫలితంగా ప్రభుత్వానికి ఏడాదికి దాదాపు రు. 1 2 కోట్లు మేరకు అదనపు ఆదాయం లభిస్తుంది.

ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల సంఘం ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 28 ఆంధ్రప్రదేశ్ అడ్వకేట్ల సంఘం నిన్న జరిపిన మహాసభలో 1974—75 కు ఈ క్రింది వారిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నది. సంఘం అధ్యక్షుడు శ్రీ ఆర్ వేణుగోపాల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు శ్రీ ఎం పి ఉత్లే గౌరవ కార్యదర్శులు శ్రీ ఎం రామచంద్రారెడ్డి, శ్రీ జి శ్రీరామరావు.

లైబ్రెరియన్‌ని, కోశాధికారిని, 15 మంది కమిటీ సభ్యులను కూడా ఎన్నుకున్నది.

గుజరాత్‌కు ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీ?

న్యూఢిల్లీ, మార్చి 28 కాంగ్రెస్ అధిష్ఠానవర్గం గుజరాత్‌కు ఒక ప్రదేశ్ కాంగ్రెస్ అడ్‌హాక్ కమిటీని నియమించ వచ్చునని ఇక్కడి సీనియర్ కాంగ్రెసు నాయకులు భావిస్తున్నారు.

రాష్ట్రమంత్రివర్గం 2 నెలల పాటు కబళించిన ఆందోళనను, ప్రస్తుతం ఉన్న కాంగ్రెసు ఎదుర్కోలేకపోయిన దృష్ట్యా అడ్‌హాక్ కమిటీని నెలకొల్ప వలసిన అవసరం ఉందని కాంగ్రెసునాయకులు అనుకుంటున్నారు.

నేడే ఉదయం ఆటతో

కర్నూలు - శ్రీరామ్ 70 ఎం.ఎం.



నిర్మలా రిలీజ్

రేపే విడుదల

ఉదయం ఆటతో

మచిలీపట్టణం - లక్ష్మీ







డీలర్లు కావలెను

ఎస్ పి కె కాంప్లెక్స్, మిక్సడ్ లీఫ్, ఫెర్టిలైజర్ ''గ్రోఫాస్'' మరియు మల్టి మైక్రో న్యూట్రియంట్ ఫెర్టిలైజర్ ''ఎవర్ గ్రీన్''లకు ఆంధ్రప్రదేశ్‌లో గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, నల్గొండ జిల్లాలలో స్టాకిస్టులు డీలర్లు కావలెను.

సంప్రదించండి:

బాంబే అగ్రో కెమికల్స్

గోపాలరెడ్డి రోడ్డు, పి బి నెం. 423, విజయవాడ-520002.

ఫోన్: 75378

తెనాలి ప్రాంతములోని డయాబిటిస్ (చక్కెరవ్యాధి) రోగులకు మహదవకాశం! అన్నం - పంచదార నిషేధం లేదు.

హైదరాబాద్ వాస్తవ్యులు, శ్రీ ఎస్ ఎం ఖాద్రి, మార్చి 29 ఉ 9 గం. నుండి 31 సా 7 గం వరకు (మూడు రోజులు మాత్రమే) తెనాలి రత్నం లాడ్జి (శ్రీ వేణుగోపాలస్వామి గుడివీధి) లో మకాం చేస్తారు. చక్కెర వ్యాధి నయంచేయుటలో వారి వంశపారంపర్య మున్నట్టి మహత్తర విధానముతో రోగగ్రస్తులు నూతన జీవితమును పొందె అవకాశమును వినియోగించుకొనగలరు. ఆదివారంతో సహా సంప్రదించువేళలు ఉ 9 నుండి మ 1 గం సా 4 నుండి రా 7 గం వరకు.

ఎం. ఎస్. పాషా, మేనేజరు,
హెచ్ ఒ, యాకుత్‌పురా, హైదరాబాద్—500023.



సంపూర్ణఆరోగ్యంపొందండి

నరముల బలహీనతకు, శక్తనష్టమునకు, శీఘ్ర స్ఖలనమునకు, ప్రత్యేక సుఖవ్యాధులకు, చికిత్స చేయబడును.

డా. రాయ్

గుప్తరోగముల నివారణ నిపుణులు.

అలంకార్ టాకీసు ఎదుట,

గాంధీనగరం : : విజయవాడ-3.

సంప్రదించు వేళలు : ఉ. 8 నుండి రాత్రి 9—30 వరకు

లఘుపరిశ్రమలకు సమగ్ర సహాయానికై పథకం

లోక్‌సభలో డిప్యూటీమంత్రి అన్సారీ వెల్లడి

న్యూఢిల్లీ, మార్చి 28. ఐదవ ప్రణాళికలో లఘుపరిశ్రమల రంగానికి ఋణసహాయం సమకూర్చడం ద్వారా, దిగుమతి చేసుకొంటున్న ముడి సామాగ్రిని అధికంగా కేటాయించడం ద్వారా సమగ్ర సహాయాన్ని అందజేయడానికి ప్రభుత్వం యోచిస్తున్నదని కేంద్ర పారిశ్రామికాభివృద్ధి శాఖ డిప్యూటీ మంత్రి శ్రీ ఎస్ జె అన్సారీ నేడు లోక్‌సభలో ప్రకటించారు.

పారిశ్రామి కాభివృద్ధి మంత్రిత్వ శాఖ పద్దులపై జరిగిన చర్చలో శ్రీ అన్సారీ జోక్యం చేసుకొంటూ, ముడి సామాగ్రి దిగుమతి అవసరాల గురించి అంచనావేయడానికి లఘుపరిశ్రమలరంగం సెన్సస్ ను ప్రభుత్వం నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు.

సరియైన వివరాలు లేనందున, లఘుపరిశ్రమల రంగంలోని అనేక చిన్న పారిశ్రామిక వేత్తలు తీవ్రంగా నష్టపోయారు. ఐదవ ప్రణాళికలో అట్టి చిన్న పారిశ్రామిక వేత్తలకు విరివిగా ఋణసహాయంతోపాటు, ముడి సామాగ్రికూడా లభిస్తుంది'' అని శ్రీ అన్సారీ వివరించారు

విద్యుచ్ఛక్తి కొరత, ముడిసామాగ్రి కొరత వంటి అనేక చిక్కులు ఎదురౌతున్నప్పటికీ, లఘుపరిశ్రమల రంగం సర్వతోముఖాభివృద్ధి చెందగలదన్న ప్రగాడ విశ్వాసాన్ని ఆయన వ్యక్తం చేశారు

ప్రభుత్వ పారిశ్రామిక విధానాన్ని చర్చలో పాల్గొన్న పలువురు సభ్యులు నిశితంగా విమర్శించారు.

జనసంఘం సభ్యుడు శ్రీ లక్ష్మీ నారాయణ పాండే మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి, సిమెంట్, ముడి సామాగ్రి వంటి వాటికి తీవ్రంగా కొరత ఏర్పడినందువల్ల పరిశ్రమలు బాగా దెబ్బతిన్నవని, వ్యవసాయ రంగంతో సహా అన్ని రంగాలలోని ప్రస్తుత అనర్థాలకు అవకతవక ప్రణాళికా రచనయే మూలకారణమని స్పష్టం చేశారు

శ్రీ ఎమ్. సి. డాగా (కాంగ్రెసు) మాట్లాడుతూ, ముడిసామాగ్రి కేటాయింపునకు, ఋణాల మంజూరునకు నిర్ణీత కాల పరిమితిని అమలు చేయాలని, వివరీతజాప్యాన్ని నివారించాలని కోరారు.

స్వతంత్రసభ్యుడు శ్రీహెచ్. ఎమ్ పటేల్ మాట్లాడుతూ, విద్యుచ్ఛక్తి, బొగ్గు, ఉక్కు, ఇతర ముడిసామాగ్రి సప్లయి ఎప్పుడూ లేని కారణంగా అనేక పరిశ్రమలు మూతపడినవని అన్నారు

వనస్పతి వంటి నిత్యావసర వస్తువుల ఉత్పత్తిని తమ గుప్పెటలో వుంచుకొనడానికి బహుళజాతీయ కంపెనీలను అనుమతించడంతో ప్రభుత్వ విధానం సవ్యమైనదేనా? అని శ్రీ ఎయిలార్ రవి (కాంగ్రెసు) ప్రశ్నించారు

కనీసం కోటి అదనపు ఉద్యోగాలను సృష్టించడం అవసరమని మరొక కాంగ్రెసు సభ్యుడు శ్రీ డి డి దేశాయ్ సూచించారు.

'శ్రీ బాసు ఆరోపణలు నిరాధారమైనవి'

లోక్‌సభలో శ్రీ ఎల్. ఎన్. మిశ్రా ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 28. మార్క్సిస్టుపార్టీ నాయకుడు శ్రీ జ్యోతిర్మయ్‌బాసు మార్చి 21వ తేదిన అసెంబ్లీ చేసిన ఆరోపణలు ''అవాస్తవికాలు నని, నిరాధారమైనవి దుర్బుద్ధి కూడినవి'' అని రైల్వే మంత్రి శ్రీ ఎల్. ఎన్. మిశ్రా నేడు లోక్ సభలో ప్రకటించారు.

మార్చి 21వ తేదీన శ్రీ బాసు చేసిన ఆరోపణలకు శ్రీ మిశ్రా నేడు సమాధానమిచ్చారు అంతే ఈ సమాధానంలోని అంశాలు ముందుగా తనకు తెలుపవలసి ఉన్నదని, కాని అట్లా తెలుపనందున శ్రీ మిశ్రా సభలో నేడు ఈ ప్రకటన చేయరాదని శ్రీ బాసు అభ్యంతరం చెప్పారు ఈ అభ్యంతరాన్ని స్పీకర్ శ్రీ ధిల్లాన్ త్రోసిపుచ్చారు.

పాట్నాలో ఇటీవల జరిగిన ఉపఎన్నిక చర్యలలో ''సెర్చ్‌లైట్'' పత్రిక కార్యాలయంపై జరిగిన దాడిపైనుక శ్రీ మిశ్రా ప్రచ్ఛన్న హస్తం ఉన్నదని శ్రీ బాసు చేసిన ఆరోపణలు శ్రీ మిశ్రా ఖండించారు ''ఈ ప్రముఖ పత్రికకు జరిగిన అన్యాయానికి విచారిస్తున్నాను. ఎందరో స్వాతంత్ర్య సమరయోధుడు డాక్టర్ రాజేంద్రప్రసాద్ వారు కర్తగా ఉన్న పత్రిక ప్రముఖ పత్రిక విస్తృత ప్రాచుర్యం పొందింది'' అని శ్రీ మిశ్రా అన్నారు సెర్చ్ లైట్ పత్రికను లాను కొని వేయడానికి ప్రయత్నించానని ఆరోపించటం ''హాస్యాస్పద''మని ఆయన వ్యాఖ్యానించారు.

మధుబని నియోజకవర్గంలో ఉపఎన్నిక సందర్భంలో ఆ పట్టణానికి రైలు సర్వీసులు తాను రద్దు చేయించినట్లు శ్రీ బాసు చేసిన వ్యాఖ్యను గురించి శ్రీ మిశ్రా ప్రస్తావిస్తూ గత కొద్ది వారాలలో బొగ్గు కొరత వలన దేశంలోని అనేక ప్రాంతాలలో అనేకరైలు సర్వీసులను రద్దు చేయవలసి వచ్చిందని అన్నారు.

ఉజ్బెక్, తజిక్ భాషలలో రామ్‌చరిత్ మానస్

మాస్కో, మార్చి 27. తులసీదాసు చతుశ్శత జయంతి (400 ఉత్సవ వత్సరోత్సవాన్నిపురస్కరించుకొని గత సంవత్సరం నుండి ఇంతవరకు సోవియట్ రష్యా రచయితలు రామచరిత మానస్‌పై ఎన్నో గ్రంథాలు ప్రచురించారు

ప్రముఖ రచయిత యూరీత్సెవెటోక్నోవ్ తులసీదాస్' అనేపేరుతో వ్రాసిన సంగీత రూపకం యీ గ్రంథాలలో పేర్కొనదగినది

అంతేకాక యీ ఉత్సవాల సందర్భంగానే రామచరితమానస్‌ను ప్రప్రథమంగా ఉజ్బెక్ తజిక్ భాషలలోనికి అనువదించారు.

బీహార్‌లో మామూలు పరిస్థితి: సైన్యం ఉపసంహరణ

పాట్నా, మార్చి 27 శాంతి భద్రతల పరిరక్షణకై మార్చి 18 వ తేదీన బీహార్‌లోని కొన్ని పట్టణాలతో సహా పాట్నాలో సైతం నియమించిన సైనిక పటాలాలను నిన్న ఉపసంహరించినట్లు, అధికార ప్రతినిధి ఒకరు యిక్కడ తెలియజేశారు

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో క్రమంగా మామూలు పరిస్థితులు యేర్పడుతున్నందువలన సైన్యాన్ని ఉపసంహరించడానికి ఉత్తర్వులు యిచ్చారు

మహారాష్ట్ర కౌన్సిల్‌కు కాంగ్రెస్ అభ్యర్థుల ఎన్నిక

బొంబాయి, మార్చి 27. మహారాష్ట్ర శాసనమండలికి జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థులు అందరూ 8 మంది ఎన్నికయినారు వీరితోపాటు ఒక జనసంఘ అభ్యర్థి, ఒక ఇండిపెండెంట్ అభ్యర్థి కూడా గెలుపొందారు.

అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఈ 10 స్థానాలకు ఎన్నికలు జరిగినవి ఓడిపోయిన వారిలో పాత కాంగ్రెస్, రిపబ్లికన్, సోషలిస్టు పార్టీల అభ్యర్థులు ఉన్నారు

త్రిపుర మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మానం

అగర్తలా, మార్చి 27: శ్రీ ఎస్ ఎం. సేన్‌గుప్తా నాయకత్వంలోని కాంగ్రెసు మంత్రివర్గంపై అవిశ్వాస తీర్మాన ప్రతిపాదనకు త్రిపుర అసెంబ్లీలో స్పీకర్ నేడు అనుమతించారు

ప్రతిపక్ష నాయకుడు శ్రీ నృపేన్ చక్రవర్తి ఈ తీర్మానాన్ని ప్రతిపాదించారు తీర్మానంపై ఎప్పుడు చర్చ జరిగేదీ ఇంకా తేదీ నిర్ణయం కాలేదు.

అమ్మకము

మారుజాతి సైజులు రసాయనిక పద్ధతిలో సీజన్ చేసినవి సీజన్ చేయనటువంటి సైజులు లనేక సైజులు, చెక్కలు, స్లీపర్సు, ఇతర మారుజాతిరకములు మద్ది, ఏగిశ, బిలుదారు, కాల్చేకట్టె, పట్టు, వగైరాలు అమ్మకమునకు సరసమైన ధరలకు గవర్నమెంటు టింబరుడిపో, ఇంటిగ్రేటెడ్ యూనిట్‌లో స్టాకు కలదు వలయువారు యిక్కడిగువ సంతకందారునివద్దనుండి రేట్లు వివరములు కనుగొనవచ్చును ఆఫీసువేళలలో కనుగొనవచ్చును.

డి. ఎఫ్. ఒ. ఇంటిగ్రేటెడ్ యూనిట్,

బల్లార్షా, జిల్లా చాందా

(DI|615|74)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

(ప్రజా పనుల శాఖ)

సూపరింటెండింగు యింజనీరు, పి డబ్ల్యు డి వారి కార్యాలయము, శ్రీకాకుళం.

టెండర్లు తీసుకునే తేదీ పొడిగింపు

నెంబరు ఎస్‌డి 2/డిబి/601ఎం. తే 21—3—74

పని పేరు శ్రీకాకుళం జిల్లా, పార్వతీపురము గిజ్జువాయి గ్రామందగ్గర పెద్దగెడ్డ మీద రిజర్వాయరు నిర్మించుటకు టెండర్లు —

గట్టు 0 మీటర్ల నుండి 503 మీటర్ల వరకు (మైలు 0/0 నుండి 0/2 + 330 వరకు)

ఈ ఆఫీసు నుండి ప్రకటించిన మొదటి టెండరు నోటీసు నెం. తే 55 M/DB/SD2/Dt 8-1-74 టెండర్లు తీసుకొనుటకు ఆఖరు తేదీ

10—5—74 సాయంకాలము 4 గంటలు వరకు

2. టెండరు షెడ్యూలు కొరకు దరఖాస్తులు పంపుటకు ఆఖరు తేదీ - 3—5—74

3 టెండరుషెడ్యూళ్ళు యిచ్చు తేదీలు · 1—5—74 నుండి 7—5—74 వరకు

4 టెండర్లు తెరచు తేదీ, కాలము : 10—5—74 [illegible] 4—30 లకు

టెండరు షెడ్యూళ్లకొరకు దరఖాస్తులతో పాటు క్లాసు 2 రిజిస్ట్రేషన్ కాపీ జతపరచవలెను.

ఈ ఆఫీసు నుండి ప్రకటించబడిన మొదటి టెండరు నోటీసు నెంబరు 55 M/DB/SD2/Dt 8-1-74 లోని ఇతర షరతులలో ఎట్టి మార్పు లేదు.

(సం) డి. సంజీవరాజు,

21 3 74

సూపరింటెండింగ్ యింజనీరు పి డబ్ల్యు డి శ్రీకాకుళం సర్కిలు, శ్రీకాకుళం.

రేడియో

శక 1896 చైత్ర 9

శనివారం మార్చి 30

హైదరాబాద్-ఎ 405 4 మీ

ఉదయం. 6—00 వందేమాతరం, 6—04 [illegible], 6—10 భక్తిరంజని 6—45 [illegible], 7—04 కార్యక్రమ వివరణ, 7—15 ఎం బాలమురళీకృష్ణ, 7—40 ప్రాంతీయ వార్తలు, 7—45 చిత్రసీమ, 8—20 విజయవాడ వలె, మధ్యాహ్నం 12—40, కార్మికుల కార్యక్రమము, 1—10 చిత్రసీమ 1—30 ఎం. బాలమురళీకృష్ణ, 2—10 చిత్రసీమ,— 2- 30 బాలానందం, సాయంత్రం 5—30 సెకండరీ స్కూల్ ఉపాధ్యాయులకు,5—45 లలిత సంగీతం, 6—05 ప్రాంతీయవార్తలు,6—25స్థానిక ప్రకటనలు 8—00 మీరు కోరిన పాటలు,8—45 వాద్యబృందం, 9—15 నాటిక, 9—30 అఖిలభారత సంగీత కార్యక్రమము, ఉస్తాద్ అలీఖాన్ సరోద్ (ఢిల్లీనుండిరిలే),11—00 ప్రసార సమాప్తి

విజయవాడ 357.1మీ

ఉదయం: 6—00 వందేమాతరం, శుభోదయం, ప్రసార విశేషాలు, 6—05 భక్తిరంజని, శ్రీ వేంకటేశ్వర సుప్రభాతం, అన్నమాచార్య కీర్తనలు, 6—55 వాద్యబృందం, 7—15 పాలవెల్లి, 7—40 ప్రాంతీయ వార్తలు,8—20 రామవరపు సుబ్బారావు వీణ,మ 11—45చిత్రలహరి, 12—40 కార్మికుల కార్యక్రమము, 1 20 చిత్రలహరి, 1- 30 ధర్మ సందేహాలు 2—10 [illegible] వీణ, సాయంత్రం 5- 30 హైదరాబాద్ వలె, 6—15 స్థానిక ప్రకటనలు, 6—20 లలిత సంగీతం,7—45 వార్తావాహిని, 8—00 యువవాణి, 8—30 లలిత సంగీతం, 9 15 ఇంటింటి నాటిక,9—30 అఖిల భారత సంగీత కార్యక్రమము, 11—04 ప్రసార సమాప్తి

మద్రాసు-ఎ 416.7 మీ

ఉదయం 5—55 వందేమాతరం, మంగళధ్వని, 6—35 [illegible] ఎస్ కృష్ణన్ [illegible],7—25 [illegible] ఎం. ఆర్ కృష్ణమూర్తి బృందగానం, 7—45 సితా సుబ్రహ్మణ్యం, 9—04 చిత్రగానం, మధ్యాహ్నం 12—04 ఆర్. రాజలక్ష్మి వీణ,12—50 [illegible], వి. వి [illegible], 1—04 [illegible], 2—10 [illegible], 2 30 [illegible], 3—04 ఆర్ [illegible] వీణ,4—45 [illegible] వేణువు,5—04 [illegible], 6—05 చిత్రగానం,7—00 చిత్రగానం, 8—15 [illegible], 8- 30 [illegible], 9—30 [illegible], 11—04 ప్రసార సమాప్తి

మద్రాసు - బి211 3 మీ

ఉదయం 6—55 వందేమాతరం, మంగళధ్వని, 7—05 [illegible], 7—45 హిందుస్థానీ సంగీతం, మధ్యాహ్నం 12 30 [illegible], సాయంత్రం 6—30 [illegible], 7—05 [illegible], 8—25 [illegible] [illegible],11—00 ప్రసార సమాప్తి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

టెండరు నోటీసు

చిత్తూరు నందలి పౌల్ట్రీ ఫారమునకు, కేంద్రీయ వీర్యసేకరణ కేంద్రము తిరుపతికి కోళ్ల క్షేత్రము అలారుకు నెల్లూరు జిల్లాకు క్రింద కనిపిన ఆహార దినుసులు 1—4—74 నుండి 28—2—75 వరకు కావలసి యున్నది కావున సీల్డు టెండర్లు 15—4—74 ఉదయం 11 గంటల వరకు దాఖలుచేయ కోరబడుతున్నవి.

1. పరిమాణము
2. ఎస్టిమేటు ఖరీదు ఈ క్రింద సంగ్రహించ బడినది.
3 కాంట్రాక్టు కాలము : 1—4—74 నుండి 28—2—75వరకు
4. టెండరు డాక్యుమెంట్లు, మరియు పడతులు కలిపి ఖరీదు . రు 5—15 న.పై. తిరుగుజమ రాదు.
5. చెల్లించవలసిన ఏర్నెస్టుడిపాజిట్టు సామన్లు.1 రూ 500 ఒకసామగ్రికి, 2రూ 1000 లు ఒకటి కంటే మించిన సామగ్రిలకు.
6 టెండరుడాక్యుమెంట్లు జారీకి కాలపరిమితి 15—4—74 సా 3 గం. వరకు
7 టెండర్లు అందుకొనుటకు ఆఖరుతేదీ · 15—4—74 ఉ 11 గం ల వరకు

టెండరు ఫారములు ఇతరులకు మార్చరాదు, ఫారములువిదినములందు పనిదినాలైనను 15—4—74 ఉ ఎం. 11 గం.ల వరకు పౌల్ట్రీ ఆఫీసరు, పౌల్ట్రీ ఫారము చిత్తూరు నుండి పొందవచ్చును.

ఈ క్రింది సంతకముదారు తక్కువ టెండరును అంగీకరింపవలసిన బాధ్యతవహించరు మరియు ఏ వివరములు తెల్పకనే యే టెండరునైననూ లేక అన్నిటెండర్లను విరాకరించుటకు అధికారము కలిగి యున్నారు

వ. నెం.	సామానులు	కేంద్రీయ వీర్య సేకరణ కేంద్రము తిరుపతి మె. ట.	కేంద్రీయ వీర్య సేకరణ ఫారం చిత్తూరు మె ట.	కోళ్ళఫారము అలారు నెల్లూరు జిల్లా మె. ట.
1.	పాలిష్‌తవుడు	11 మె. ట	40 మె ట	8 మె ట
2.	వేరుశనగపిండి	అర్ధ మె ట	40 మె. ట	7 అర్ధ మె. ట.
3.	మొక్కజొన్న, సజ్జ వగైరా	8 మె. ట	50 మె ట	13 మె ట
4	ఎండుచేపలు	—	12 మె. ట.	2 అర్ధ మె. ట
5.	వరిగడ్డి	91 మె ట		
6.	ఉప్పు	260 కే. జి.		
7.	ఎనాకలు	—	—	4 మె. ట.

పౌల్ట్రీ ఫారము

చిత్తూరు

(సం) జె. పెద్దిరెడ్డి,

పౌల్ట్రీ ఆఫీసరు.

సంగ్రహ ప్రకటనలు

ఎడ్యుకేషనల్

అల్లోపతి D.A.M.P. డిప్లొమా అండ్ మోడరన్ మెడిసిన్, ప్రాక్టికల్ ట్రెయినింగ్ 11.5.74 నుండి 26.5.74 ప్రాస్పెక్టసుకు రూ. 2. ఎం. ఓ. పంపవలెను.

GANDHI MEDICAL INSTITUTE

Kalammagudi St, Tirupati.

మెడికల్ ఎంట్రెన్స్ పరీక్షలకు సరియైన పోస్టల్ కోచింగ్! పూర్తి ఫీజు రు 125 వివరాలకు: డి. వి. రావు, యం. ఏ,

యం. ఎస్ సి , ప్రిన్సిపాల్,

వాణి ట్యుటోరియల్ కాలేజి,

(స్థా: 1950), నెల్లూరు—1, (ఏ. పి.)

ప్రకటన

కడప టవున్ డోర్ నెం. 13/324, మునిరావువీధి, కడప నం. 1 టవున్ పోలీసుస్టేషన్, కడప డిస్ట్రిక్టులో ఉండే అడ్వకేటు శ్రీ బి సి నరసింహారావుగారి కుమార్తె జి లక్ష్మిదేవి అయిన నేను నా ఇప్పటి పేరును జి యల్ అనూరాధగా మార్చుచేయు ఉద్దేశముతో యిందుమూలముగా బహిరంగముగా తెలియజేయుచున్నాను.

పాలసీ పోయినది

లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,

హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

శ్రీ గజరాంపల్లి నారాయణరావు సూపరింటెండెంట్, శ్రీరామకృష్ణా జూనియర్‌కాలేజి, నెం వారి పేరితముపై సూచే జారీచేయ, బడిన ఎస్. 37578545 నెంబరుగల పాలసీ పోయినట్లు నోటీసు యివ్వబడినందున ఈ తేదీనుంచి ఒక నెలలోపుగా ఎట్టి ఆక్షేపణ అందనిపక్షంలో డూప్లికేట్ పాలసీ జారీ చేయబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(సం) కె వి. వై. శాస్త్రి,

హైదరాబాద్, డివిజనల్ మేనేజరు.

21—3—74

టెండరు నోటీసు

కల్యాణదుర్గం పంచాయితీ

1973—74 సం నకు కల్యాణదుర్గం పంచాయతీయొక్క పబ్లిక్ హెల్తుసిబ్బందికి ఈ క్రింద కనబరచిన రీతిగా దుస్తులు సప్లయి చేయుటకు సీలువేసిన టెండర్లు 30 3 74 సాయంత్రం 3 గం వరకు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుచే స్వీకరించబడును అదే రోజు సాయంత్రం 4 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును టెండరు పంపుకొనదలచినవారు టెండరు డిపాజిట్టు రు 50 00 పంచాయతీ ఆఫీసుతో చెల్లించి టెండరు పంపుకొనవలయును ఇతర విషయములు ఆఫీసు పనిచేయు కాలములో తెలుసుకొనవచ్చును.

8 షర్ట్లు
8 ట్రవుజర్లు
34 ఆఫారములు
34 నిక్కర్లు
(ఖద్దరు కాకీ గుడ్డతో)

10 చీరలు8 గజములు 70 సం తాడిపత్రి లేక పుల్లంపల్లి చీరలు.

10 జాకెట్లు మీటరు 1కి 4 లేక 5రు.లోపు

22 జతల చెప్పులు (సీలించెప్పులు)

శ్రీ కృష్ణదేవరాయ కో ఆపరేటివ్ హవుస్ బిల్డింగు సొసైటీ లిమిటెడ్ ఆదోని పోస్టు, కర్నూలు జిల్లా

శ్రీ కృష్ణదేవరాయ కాలనీలో ఆర్ ఎస్ నెం 207, 208 (పార్టు) మరియు 210 లో కాలేజీబిల్డింగు దగ్గర రోడ్లు వేయుటకు గాను దిగువ సంతకందారుచే సీలు వేయబడిన టెండరు 30—4—74 తేదీ సాయంత్రం 4—00 గంటల వరకు కోరబడుతున్నవి.

అంచనావేయబడిన మొత్తం: రు. 28,250

టెండరు పెట్టదలచినవారు ఇ ఎం డి క్రింద రు. 1 415 — సొసైటీ ఆఫీసుతో చెల్లించ వలెను.

టెండరు డాక్యుమెంట్లు ఒక్కొక్కటి రు 5 — వంతు 28—3—74 నుండి 29—4—74 వరకు విక్రయించబడును

వివరములకు సెక్రటరీ, శ్రీ కృష్ణదేవరాయ కాలనీ హవుస్ బిల్డింగ్ సొసైటీ, ఆదోనికి దరఖాస్తు చెయ్యవలెను.

(సం) కె. [illegible],

ప్రెసిడెంట్

శ్రీ కృష్ణ దేవరాయ కో ఆపరేటివ్ హవుస్ బిల్డింగ్ సొసైటీ లిమిటెడ్, ఆదోని

20—3—74

ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు

ఆఫీస్ ఆఫ్ ది హౌసింగ్ ఇంజనీర్,

'గృహకల్ప', ఎం. జె. రోడ్, హైదరాబాద్.

TENDER NOTICE No. 3|H.E|74 Dt. 22-3-1974

(రెండవ పిలుపు)

కాంట్రాక్టు తరహా (లంప్సమ్)

విడివిడి పనులకు సీలువేయబడిన టెండర్లు దిగువ సంతకందారుచే యిందులోని భారీ పనుల నిర్వహణలో తగిన అనుభవంకల ఆంధ్రప్రదేశ్ హవుసింగ్ బోర్డుకు చెందినతగినట్టి కల రిజిస్టర్డు కాంట్రాక్టరులనుంచి, పేరుపొందిన ఫరంలనుంచి, క్రింది పనులకు 10—4—1974 తేదీమధ్యాహ్నం 3—00 గంటలవరకు కోరబడుతున్నవి అవి అదే రోజున సాయంత్రం 4—00గంటలకు హాజరై వుండు కాంట్రాక్టరుల సమక్షంలో తెరువబడును.

వరుస నెం.	పని వివరము.	కంట్రాక్టు మొత్తము లక్షలలో	ఇవండి మొత్తం రూపాయలలో	టెండరు డాక్యుమెంటు ఖరీదు (వాపసు ఇవ్వబడదు)	పూర్తి చేయు గడువు
1.	సంగారెడ్డివద్ద గ్రేడ్‌నెం 1 క్రింద 12 'ఏ' టైపు ఇళ్ల నిర్మాణం.	2 80	7,000 00	21 20	9 నెలలు
2.	సంగారెడ్డి వద్ద గ్రేడ్ నెం 3 క్రింద 50 'ఏ' టైపు ఇళ్ల నిర్మాణం.	3 45	8,600 00	21 20	9 నెలలు

1 టెండరు డాక్యుమెంట్లకోసం దరఖాస్తులు డాక్యుమెంట్ల ఖరీదుతో రొఖంగాని, మనియార్డరుగాగాని, జతపరచబడిన 5—4—'74 వరకు స్వీకరించబడు కాంట్రాక్టరులకోరి, టెండరు డాక్యుమెంట్ల ఖరీదుతోపాటు పోస్టల్ చార్జీల క్రింద అదనంగా రు. 5—00 ఎంపితేనే పోస్టు ద్వారా పంపబడగలవు. టెండరు డాక్యుమెంట్ల ఖరీదు ఏపరిస్థితిలోను వాపసు ఇవ్వబడదు

2 టెండరు డాక్యుమెంట్లకోసం దరఖాస్తులతోపాటు క్రింది వివరాలు జతపరచవలెను.

1. తగుక్లాసులో ఏ పి. హవుసింగ్ బోర్డులో రిజిస్టరు చెయ్యబడిన కాపీ.
2. గత ఐదు సంవత్సరాలలోను నిర్వహించిన పనుల జాబితా ఆ పనుల ఇన్—చార్జ ఇంజనీరు ధృవీకరణతో.

3 టెండరు షెడ్యూల్సు అమ్మకానికి 2—4—74నుంచి 9—4—74 వరకు దిగువ సంతకందారు ఆఫీసునుంచి ఆఫీసు పనిచేసే వేళలలో లభించగలవు ఏ ఇతర వివరాలైనా కావలసివుంటే అన్ని పర్కింగ్ రోజులలోను, ఆఫీసు వేళలలో దిగువసంతకందారు ఆఫీసునుంచి పొందవచ్చును.

4 ఇ. ఎం డి రీజనల్ హవుసింగ్ ఇంజనీర్ నెం 2 ఏ పి హవుసింగ్‌బోర్డు, హైదరాబాద్ పేర స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ ఏ బ్రాంచిలో నైనగాని, లేదా ఏ షెడ్యూల్డు బ్యాంకులో నైనాగాని కాల్ డిపాజిట్ రిసీట్ వద్దతివిగాని డిమాండు డ్రాఫ్టురూపంలోగాని డిపాజిట్ చెయ్యవలెను.

5. టెండరుతోపాటు ఇన్‌కం టాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్ తగు ఇన్‌కంటాక్సు అధికారినుంచి తీసుకొన్నది పంపవలెను.

6. ఏ టెండరునైనా లేక అన్ని టెండర్లను ఏ కారణాలు తెలుపకనే తిరస్కరించే అధికారం బోర్డుకుకలదు.

ఆర్. ఎస్. మార్తాండం,

హౌసింగ్ ఇంజనీర్

గమనిక :

వరలక్ష్మి ప్రత్తి విత్తనాల కొనుగోలు దార్లకు

ఆంధ్రప్రదేశ్, తమిళనాడులలోని రైతులు విత్తనం పరిశుద్ధతను, ప్రామాణ్యాన్ని, ఉత్పాదన, ధ్రువీకరణలను పరిశీలించకుండానే వరలక్ష్మి ప్రత్తి కాపాలను కొంటున్నట్లు విచారకరమైన విషయం వచ్చినది. అవి అసలైన విత్తనాలు కాకపోవచ్చు వ్యాపార కాపాలతో కలపబడినవై వుండవచ్చు. అసలు వరలక్ష్మి ప్రత్తి అంకురించకపోవచ్చు కూడా.

ధృవీకరించబడిన వరలక్ష్మి ప్రత్తి విత్తనాల కొనుగోలుదారులకు1973—74, 1974—75 సం రాలకు దేశంలోనే వాటి అధికారంపొందినవిగాసున్న పైన్ ప్రత్తి విత్తనాలస్టాకు పరిమితంగానే వుంది

సహా తగ్గింపు అమ్మకందర కేజీకి రు. 50 — మాత్రమే. తక్షణమే దరఖాస్తు చెయ్యండి

The Karnataka Seeds Marketing Co-operative Federation Ltd, No 10, IV Block, Kumara-Park West, Bangalore-560020

COFED SEEDS

(ఇండియాలో అతి పెద్ద విత్తనాల సహకార సంస్థ)

(No. CITB/EO/DB/D2-688)

ఆఫీస్ ఆఫ్ ది చైర్మన్,

సిటీ ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు,

కాంకి రోడ్ బెంగుళూరు-20.

13—3—1944.

సంక్షిప్త ప్రకటన

ఈ క్రింది పనులకు క్లాసు—3, అప్పై తరగతులకు చెందిన రిజిష్టర్డు కాంట్రాక్టరులనుంచి చైర్మన్, సిటి ఇంప్రూవ్‌మెంట్ ట్రస్టు బోర్డు వారి తరఫున సీలువేయబడిన కొటేషన్లు నిర్ణీతపట్టికలో టెక్నికల్ అసిస్టెంట్ టు ది ఇంజనీర్ ఆఫీసర్ వరకు 4—4—1974 తేదీమధ్యాహ్నం 3—00 గంటలవరకు స్వీకరించబడును.

వరుస నెం	పనివివరము	సుమారుగాపనిఖరీదు	ఇ.ఎం.డి
1	కోరమంగళ లేఔట్ 3వ ఫేజులో 40' అండ్ 30' రోడ్ల చిప్ కార్పెటింగు	రు 27,500—	రు 688—
2	కోరమంగళ లేఅవుట్ 4వ ఫేజులో 60', 40,'30' రోడ్ల చిప్‌కార్పెటింగ్	రు 96,000—	రు 1,250—
3	కోరమంగళ లేఅవుట్ 5,6 ఫేజులో 40', 30' రోడ్ల చిప్‌కార్పెటింగ్	రు 76,500—	రు 1,250—
4	కోరమంగళ లేఅవుట్ 1వ ఫేజులో రోడ్ల చిప్ కార్పెటింగ్	రు 68,000—	రు 1,250—
5	కోరమంగళ లేఅవుట్ 1వ ఫేజు, 2వ ఫేజులో రోడ్ల చిప్‌కార్పెటింగ్	రు 1,23,500—	రు 1,250—
6	కోరమంగళ లేఅవుట్ 2వ స్టేజీ 1వ ఫేజులో 60' రోడ్లకు పడమరగా రోడ్ల చిప్ కార్పెటింగ్	రు 62,500—	రు 1250—
7	కోరమంగళ లేఅవుట్ తూర్పున 2వ స్టేజి, 2వ ఫేజులో రోడ్ల చిప్‌కార్పెటింగ్.	రు 1,26,500—	రు.1,250—
8	హెచ్‌ఏఎల్ 2 వ స్టేజీలో (డొంకసహళ్లి (హెచ్‌ఏఎల్ - రోడ్ల మధ్య) 100' వెడల్పు రోడ్డు చిప్ కార్పెటింగ్.	రు. 46,000—	రు. 1,250—
9	సొన్నేనహళ్లి లేఅవుట్ చెరువ ఎక్స్‌టెన్షన్‌లోని రోడ్ల చిప్ కార్పెటింగ్	రు 43,000—	రు. 1,075—
10.	ఆస్టిన్ టవున్ లేఅవుట్‌లో రోడ్ల చిప్ కార్పెటింగ్.	రు. 45,000—	రు. 1,125—

ఇతర వరతలను ఇంజనీర్ ఆఫీసర్, సిటి ఇంప్రూవ్‌మెంట్ ట్రస్ట్ బోర్డు, బెంగుళూరువారి ఆఫీసులో అన్ని పర్కింగ్ రోజులలోను, ఆఫీసు వేళలలో చూడవచ్చు.

చైర్మన్.

సి. ఐ. టి బి, బెంగుళూరు.

सर्वे भवन्तु सुखिनः सर्वे सन्तु निरामयाः।
सर्वे भद्राणि पश्यन्तु मा कश्चिद् दुःखभाग्भवेत्॥

శ్రీ వల్లభ్ గ్లాస్ వర్క్స్ లిమిటెడ్

హై క్వాలిటీ షీట్ గ్లాసును

పిట్స్ బర్గ్ పద్ధతిని

ఉత్పత్తి చెయ్యడంకోసం తమ కొత్త ఫరేసను

ప్రారంభిస్తున్నందుకు సంతసిస్తున్నారు.

శ్రీ వల్లభ్ గ్లాస్ వర్క్స్ లిమిటెడ్,

వల్లభ్ విద్యానగర్ (వయా ఆనంద్) గుజరాత్.

ఈసన్

వీరికి

బుల్ డోజర్స్ క్రేన్స్

(75 టన్నుల వరకు ఎత్తగలవి)

డంపర్స్



స్వల్ప/దీర్ఘకాల పద్ధతుల మీద (అరువుగా) ఇస్తుంది.

అనుభవంగల ఇంజనీరింగ్ పనివారు ఈ పరికరాలను పనిచేయించుతారు, జాగ్రత్తగా ఉంచుతారు

కావాలనుకునే సివిల్, రైల్వే, క్వారీ, హార్బర్ కాంట్రాక్టర్లు దయయుంచి ఈ చిరునామాకు వ్రాయండి.

ఈసన్ ఇంజనీరింగ్ కంపెనీ లిమిటెడ్
(కన్‌స్ట్రక్షన్ ఎక్విప్‌మెంట్ డివిజన్)
రిజిష్టర్ ఆఫీసు:
5-7, సెకండ్‌లైన్ బీచ్, మద్రాసు-600001
టెలిఫోన్: 25792, 31174 టెలెక్స్: 041-7800.

వికంసీస్
బంగారు నగలు
అమూల్యములైన రత్నాలు
చక్కని వెండి సామగ్రి
నమ్మకంగా కొనే చోటు—
వికంసీ జ్యూయలర్స్ 1898 నుండి
112 నేతాజీ రోడ్డు మద్రాసు-1
ఫోన్ 31406

న్యూ డీలక్స్ బస్సుల ద్వారా

రోజు వారీగాను, వారానికొకసారి

సుందర స్థలాల సందర్శనకు

రిటర్న్ ట్రిప్పులు

తాజ్‌మహల్, ఆగ్రా — ప్రతి ఆది, బుధ, శుక్ర వారాలు హరిద్వారం — ప్రతి బుధవారం, శనివారం ముస్సోరీ — ప్రతి శుక్రవారం

బదరీనాథ్‌కు మా ప్రత్యేక యాత్రలు (బోర్డింగ్, లాడ్జింగులు సహా)

20—4—74, 4—5—74, 18—5—74, 5—6—74

7 రోజులు ప్రయాణం రు 225 — మీ సీటును ముందుగానే, స్వయంగాగాని పోస్టు ద్వారాగాని 25% చెల్లించి బుక్‌చేసుకోండి

టూర్ ఆపరేటర్స్,

పతిక్కర్స్ ట్రావెల్,

8, ఇండియన్ కాఫీహౌస్, టి సి బిల్డింగ్ కన్నాట్‌ప్లేస్, న్యూఢిల్లీ, ఫోన్ 46697,

పి. పి. జి.

ఢిల్లీలో భారీఎత్తున సేల్సుటాక్సు చెల్లింపు ఎగవేత

కేంద్రం ఎటువంటి పరిశీలన జరపలేదని పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ నిశిత విమర్శ

న్యూఢిల్లీ, మార్చి 28 — కేంద్రపాలిత ప్రాంతమైన ఢిల్లీలో అమ్మకం పన్ను చెల్లింపు భారీఎత్తున ఎగవేయబడుతున్న విషయాన్ని ప్రభుత్వం ఇంతవరకు ఒక క్రమపద్ధతిలో పరిశీలన జరపనందుకు లోక్‌సభకు చెందిన పబ్లిక్ అక్కౌంట్స్ కమిటీ కేంద్రాన్ని నిశితంగా విమర్శించింది

అమ్మకంపన్ను బకాయిల సంఖ్య 1971 మార్చి నెలాఖరుకు రు 74,350 గా వున్నదని సేల్సుటాక్సు శాఖవద్ద సమాచారం కలదని ఈ కమిటీ నేడు సభకు సమర్పించిన తన 100 వ నివేదికలో పేర్కొన్నది

పన్నుల ఎగవేత వ్యవహారం గురించి పరిశీలన జరిపేందుకు ఒక ఏడాదిక్రితం ఒక రిసెర్చి విభాగాన్ని ఏర్పాటు చేయాలని ఢిల్లీ పాలక యంత్రాంగం నిర్ణయించింది కాని ఈ విషయంలో ఎంతో జాప్యం జరిగిందని ఈ కమిటీ విచారం వ్యక్తం చేసింది

ఎన్నోయేళ్లు పెరిగిపోతున్న బకాయిలు ఎందుకు సక్రమంగా వసూలు చేయటంలేదో సరియైన కారణాలు తెలియజేయటం లేదని ఈ కమిటీ ఆశ్చర్యం వ్యక్తపరిచింది

ఈ విషయంలో వెంటనే చర్యలు తీసుకొని సమాచారం సేకరించి ఫలితాలను తెలియజేయాలని ఈ కమిటీ కోరింది

చిలీకి బ్రిటిష్ సహాయం నిలిపివేత

లండన్, మార్చి 27 — బ్రిటన్ చిలీకి అన్ని రకాల సహాయాన్ని నిలిపివేస్తున్నట్లు విదేశాంగ మంత్రి శ్రీ జేమ్స్ కల్లాహాన్ కామన్స్ సభలో ప్రకటించారు

అక్కడ సైనిక ప్రభుత్వంతో కొత్తగా ఎట్టి ఆయుధ సరఫరా ఒప్పందాలను కుదుర్చుకోబోమని ఆయన చెప్పారు

ఒరిస్సా అసెంబ్లీనుంచి ప్రతిపక్ష సభ్యుల వాకౌట్

భువనేశ్వర్, మార్చి 28 — గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానాన్ని ఓటింగుకు పెట్టినప్పుడు ఒరిస్సా అసెంబ్లీనుంచి సి పి ఐ, పాత కాంగ్రెసు సభ్యులు మినహా తక్కిన ప్రతిపక్ష సభ్యులందరూ వాకౌట్ చేశారు తీర్మానంతో తమకు ఎట్టి సంబంధం లేదని వారు ప్రకటించారు

తీర్మానం ప్రవేశపెట్టినప్పుడు మూజువాణి ఓటుతో ఆమోదించవలెనని, ప్రభుత్వంనుంచి సమాధానం కావాలని ప్రతిపక్ష నాయకుడు శ్రీ బిజూ పట్నాయక్ అడిగారు అందుకు ముందే ఈ తీర్మానాన్ని ఓటింగుకు పెట్టడంతో, ప్రతిపక్షసభ్యులు వాకౌట్ చేశారు

అధికార భాషా కమిషన్ స్పెషల్ ఆఫీసర్

హైదరాబాదు, మార్చి 28 — రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ అసిస్టెంటు కార్యదర్శి శ్రీ పి వి నరసింహారావును అధికార భాషా కమిషన్ సాధారణ పాలనా విభాగం స్పెషల్ ఆఫీసర్‌గా నియమించారు



హెచ్చరిక

జనులకు ఇందుమూలంగా తెలియపరచునదేమనగా, టాటా ఇంజనీరింగ్ అండ్ లోకోమోటివ్ కం, లి., బొంబాయి హౌస్, 24 హోమిమోడీ స్ట్రీట్. బొంబాయి 400 023, రిజిష్టర్డ్ ట్రేడ్ మార్కునకు యజమానులు. దాని నకలు దిగువ నుదహరించ బడినది ఈ ట్రేడ్ మార్కు నం. 279758 గా 26 ఏప్రిల్ 1972 తేదీన రిజిష్టర్‌చేయ బడింది. రోడ్లపై నడిచే వాహనములు మరియు విడిభాగముల సందర్భంలో ట్రేడ్ అండ్ మర్కెండైస్ మార్క్సు ఆక్టు 1958, 12 వ. క్లాజులో చేర్చబడింది.

ఈ ట్రేడ్ మార్కు రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, టాటా ఇంజినీరింగ్ అండ్ లోకోమోటివ్ కం, లి., వారికి మంజూరు చేయ బడియున్నది.
టాటా ఇంజినీరింగ్ అండ్ లోకోమోటివ్ కం, లి., వారు యజమానులై యున్నటువంటి అదే ట్రేడ్ మార్కు గల ఏ వస్తువునైనా ఎవరైనా నిర్మించిననూ, అమ్మిననూ, లేక అమ్మకమునకై ప్రదర్శించిననూ వారు సివిల్ మరియు/లేక క్రిమినల్ చట్ట రీత్యా శిక్షింప బడుటకు పాత్రులగుదురు

28, ఫిబ్రవరి 1974 వ తేది.

TATA ENGINEERING

టాటా ఇంజినీరింగ్ అండ్ లోకోమోటివ్ కంపెనీ లిమిటెడ్.

aaa T-14 Tel

Enshrined in tradition

Mohmeaks

బ్లాక్ నైటు

నూరుశాతం బాగా తయారయి
శుద్ధమయిన మాల్టు

విస్కి

మోహన్ మీకిన్ బ్రూయిరీస్ లిమిటెడ్, స్థాపితం. 1855

3 వ, వారం

అన్నితరగతుల ప్రేక్షకులను అలరిస్తూ విజయవిహారం చేస్తున్న ఉత్తమ సాంఘిక చిత్రం

కౌముదీ పిక్చర్స్

కోడెనాగు

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: యం.యస్. రెడ్డి

దర్శకత్వం: కె.యస్. ప్రకాశరావు

ఆంధ్ర: విజయా పిక్చర్సు నైజాం: శ్రీనేషనల్ ఆర్ట్ పిక్చర్సు సీడెడ్: జయలక్ష్మి పిక్చర్సు చిత్తూరుజిల్లా: విజయశ్రీ పిక్చర్స్ మైసూర్: సుధాచిత్ర

శ్రీకాకుళం విశాఖపట్నం జిల్లాలు: శ్రీలక్ష్మీనరసింహా పిక్చర్స్ తూర్పుగోదావరిజిల్లా: శ్రీవెంకటరమణా పిక్చర్స్



ఏప్రిల్ 5 విడుదల ఉదయం ఆటతో

శ్రీ భాస్కర చిత్ర వారి

మనుష్యుల్లో దేవుడు

నిర్మాత: ఎ.పుండరీకాక్షయ్య దర్శకత్వం: బి.వి.ప్రసాద్

అన్నపూర్ణా ఫిలిమ్సు రిలీజ్

ఆంధ్ర మరియు నైజాం అన్నపూర్ణ ఫిలింస్, సీడెడ్: శ్రీ బలరాం పిక్చర్స్, చిత్తూరు: విజయనిర్మల పిక్చర్స్, మైసూరు: నవయుగ పిక్చర్స్, [illegible]

నేడే విడుదల!

ఉదయం ఆటతో

నందనరావు సమర్పించు

ఉదయభాను ప్రొడక్షన్స్

నిజరూపాలు

నిర్మాత: B. సరోజినీసీతారాం B.A

సంగీతం: క.హనుమంతరావు కెమెరా: ఆర్.మధు

కూర్పు: బి.గోపాలరావు. ఆర్టు: భాస్కరరాజు

అసోసియేట్ డైరెక్టర్: బండ్రెడ్డి నరసింహారావు

నిర్వహణ: A. ఆనందమోహన్ B.Com, LL.B.

స్క్రీన్‌ప్లే-దర్శకత్వం: K.V. నందనరావు



సీడెడ్: విజయలక్ష్మీమూవీస్

నైజాం: పి.యస్.ఆర్.పిక్చర్స్

మైసూరు: వాణీ ఫిలింస్

తూ॥గో॥ జిల్లా హక్కుదార్లు:

శ్రీ వెంకటరమణా పిక్చర్స్

లక్ష్మీ ఫిలిమ్స్



Printed and Published by R. RAMAKRISHNAN on behalf of Andhra Prabha (Pvt.) Ltd., and Printed at Andhra Prabha Press and Published at Vijayawada-3. Editor: PANDITA ADHYULA NAGESWARA RAO.